నీటిమట్టాల వివరాలు ఆర్‌టీజీకి అనుసంధానం

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు జలాశయం నీటి నిల్వలు ఆర్‌టీజీ (రియల్ టైం గవర్నెన్సు) ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసేలా అవసరమైన పరికరాలు అమర్చడానికి జలవనరులశాఖ బృందం శనివారం సీలేరు వచ్చింది. ఈ మేరకు జెన్‌కో అధికారులతో కలిసి సీలేరు జలాశయం పరిసరాల్లో పర్యటించారు. నీటిమట్టాల వివరాలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని విభాగాలు చూసేలా పరికరాల ఏర్పాటుపై జలవనరులశాఖ, ఏపీ జెన్‌కో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. జెన్‌కో పర్యవేక్షక ఇంజినీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఏఈఈ కె.అనుదీప్, జలవనరులశాఖ ఏఈఈ రఘు పాల్గొన్నారు.

సందడే సందడి

గిరిజన మ్యూజియం వద్ద సందర్శకులు

ఆంధ్రా ఊటీ అరకులోయ శనివారం సందర్శకులతో కళకళలాడింది. పర్యాటక సీజన్ కావడంతో మంచు తెరల నడుమ అరకులోయ సోయగాలను ఆస్వాదించేందుకు పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తున్నారు. పొగ మంచు అందాల నడుమ ఫొటోలు దిగుతూ అమితానందాన్ని పొందుతున్నారు. గిరిజన మ్యూజియం, కాఫీ తోటలు, ఉడెన్ బ్రిడ్జి, వ్యూపాయింట్, మాడగడ సన్‌రైజ్ పాయింట్ తదితరాలు కిటకిటలాడాయి. – అరకులోయ, న్యూస్‌టుడే

ఏఓబీలో భయం భయం

సీలేరు, ఎటపాక, న్యూస్‌టుడే: జిల్లాలో ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్లను నిరసిస్తూ మావోయిస్టు కేంద్ర కమిటీ ఆదివారం భారత్ బంద్‌కు పిలుపునివ్వడంతో ఆంధ్రా- ఒడిశా సరిహద్దుల్లో (ఏఓబీ) ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గత రెండు సంవత్సరాలుగా ఏఓబీలో ప్రశాంత వాతావరణం ఉంది. గత ఏప్రిల్ నుంచి మళ్లీ వరుసగా ఎదురుకాల్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈనెల 18, 19 తేదీల్లో మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా, ఏవోబీ ఇన్‌ఛార్జి జోగారావు అలియాస్ టెక్ శంకర్‌తోపాటు 13 మంది మావోయిస్టులు మృతి చెందారు. మావోయిస్టులు ముఖ్యనేతలు కోల్పోవడంతో బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం నుంచే పెద్దఎత్తున పోలీసు బలగాలు మోహరించి ఘాట్‌రోడ్డులో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపడుతున్నారు. బంద్ సందర్భంగా మావోయిస్టులు ప్రతీకారదాడులకు దిగే అవకాశం ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికతో జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్లను అప్రమత్తం చేశారు. ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు తమ పర్యటనలు రద్దు చేసుకుని మన్యం విడిచివెళ్లిపోవాలని పోలీసులు నోటీసులు జారీ చేశారు.

★ ఎటపాక ఎస్సై అప్పలరాజు అటవీ ప్రాంతం మీదుగా వెళ్లే వాహనాలను దారి మళ్లించారు. భద్రాచలం నుంచి చింతూరు వెళ్లాల్సిన వాహనాలను నెల్లిపాక నుంచి కూనవరం మీదుగా పంపారు.

● ఛత్తీస్‌గఢ్ నుంచి సరిహద్దుల్లోకి ప్రవేశించిన మావోయిస్టుల గురించి పోలీసు నిఘా వర్గాలు ఆరా తీస్తున్నాయి. ఎంతమంది ఏఓబీలోకి ప్రవేశించారు. వారు సంచరిస్తున్న ప్రాంతాల గురించి ఆరాతీస్తున్నారు. ఒడిశా పోలీసుల సహాయం తీసుకుని గాలింపు చర్యలు ముమ్మరం చేస్తున్నారు.

సరిహద్దుల్లో పోలీసుల తనిఖీలు

కొడవలి కణం.. ప్రాణాలే పణం!

పాడేరు పట్టణం, చింతూరు, న్యూస్‌టుడే

మనిషిని ఆరోగ్యంగా ఉంచడంలో ఎర్రరక్త కణాలు ఎంతో కీలకం. ఇవి మృదువుగా, గుండ్రంగా ఉంటాయి. వీటిని కొడవలిలా మార్చి.. గట్టిగా మార్చేసి.. చివరకు ప్రాణాలు పోవడానికి కారణమయ్యే సికెల్‌సెల్ ఎనీమియా వ్యాధి జిల్లాలో చాపకింద నీరులా వ్యాపిస్తోంది. వంశపారంపర్యంగా, జన్యుపరంగా వచ్చే ఈ వ్యాధి ఇటీవల కాలంలో విజృంభిస్తుండటం వైద్య, ఆరోగ్యశాఖకు ఆందోళన కలిగిస్తోంది. పుట్టిన బిడ్డ నుంచి 40 ఏళ్ల లోపు వారు ఎవరైనా ఈ వ్యాధి బారినపడే ప్రమాదముంది. దీనిపై ప్రజల్లో మరింత చైతన్యం రావాల్సిన అవసరం ఉందని ఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్నారు.

● గూడెంకొత్తవీధి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన సచివాలయ ఉద్యోగిని కంకిపాటి అరుణకుమారి సికెల్‌సెల్ ఎనీమియాతో బాధపడుతూ గురువారం మృత్యువాత పడింది.

● విశాఖపట్నంలో ఇంటర్మీడియట్ చదువుతున్న ఓ అమ్మాయి సికెల్‌సెల్ ఎనీమియా, పచ్చకామెర్లు సోకి ప్రాణాన్ని పోగొట్టుకుంది. చదువులో దిట్ట అయిన ఈ అమ్మాయి హఠాన్మరణం కుటుంబీకులను కలిచివేసింది.

● వారం కిందట పెదబయలు మండలం సీకరి గ్రామానికి చెందిన ఓ గృహిణి సికెల్‌సెల్ కారణంగానే మృత్యువాత పడింది. ఇలా బాహ్య ప్రపంచానికి తెలియకుండా ఏటా పదుల సంఖ్యలో మరణాలు సంభవిస్తూనే ఉన్నాయి.

క్షేత్ర స్థాయిలో ఆరోగ్య సూచనలిస్తున్న జిల్లా వైద్యాధికారి కృష్ణమూర్తి నాయక్

జిల్లాలో మండలాలు : 22

సికెల్‌సెల్ ఎనీమియా పరీక్షలు : 4,72,950 మంది

ట్రైట్ రిపోర్టు ఉన్నవారు : 13,903

పాజిటివ్ కేసులు : 1,582

● ఆరు నెలల వయస్సులోనే ఈ వ్యాధి సోకే ఆస్కారముంది. ఓ వ్యక్తి నుంచి మరో వ్యక్తికి విభిన్నంగా ఈ వ్యాధి సోకుతుంది. ఎర్రరక్త కణాలను కొడవలిగా మార్చేసి హరిస్తుంది. మనిషిలో ఎర్ర రక్తకణాలు లోపిస్తే ఆక్సిజన్ సమస్థాయిలో అందదు. ఈ వ్యాధి ఉన్నవారు ఆరోగ్యం త్వరగా క్షీణించి మరిన్ని వ్యాధుల బారినపడే ప్రమాదముంది. తల్లిదండ్రుల ద్వారా పిల్లలకు సంక్రమించే ఈ వ్యాధిని నియంత్రించాలంటే వివాహానికి ముందు పరీక్షలు చేయించుకుంటే మంచిది.

చైతన్య మే కీలకం... వ్యాధి బయటపడిన క్షణం నుంచి నిత్యం పోషకాహారం తీసుకోవడంతోపాటు ఎప్పటికప్పుడు రక్త మార్పిడి అవసరం. ఈ వ్యాధిగ్రస్థులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది. ప్రజల్లో చైతన్యం ద్వారానే వ్యాధిని కట్టడిలో ఉంచగలం. – డాక్టర్ కృష్ణమూర్తి నాయక్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి

దంతెవాడ వరకే కిరండూల్ రైళ్లు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: భద్రతాపరమైన కారణాలతో ఈనెల 23 నుంచి 28 వరకు విశాఖ- కిరండూల్ (58501), 24 నుంచి 29 వరకు కిరండూల్- విశాఖ (58502) రైళ్లు దంతెవాడ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు తెలిపారు.

విశాఖ నుంచి శబరిమలకు బస్సు

విశాఖపట్నం డిపో నుంచి శబరిమల యాత్రకు మొదటి బస్సు శనివారం ప్రారంభమైంది. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఆర్‌ఎం మాట్లాడుతూ అయ్యప్పస్వాములు ఆరు బస్సులు బుక్ చేసుకున్నారని తెలిపారు. ధనుర్మాసంలో పంచవైష్ణవ క్షేత్రాల దర్శనానికి ప్రత్యేక బస్సులు నడుపుతామన్నారు. కార్తిక మాసంలో పంచారామాల యాత్రకు భక్తుల నుంచి స్పందన లభించిందన్నారు.

పోషకాహారం.. మరింత రుచికరం

ఛార్జీలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలులో మరో కీలక నిర్ణయం తీసుకుంది. భోజన పథకం కార్మికులకు చెల్లించే ఛార్జీలను పెంచుతున్నట్లు శుభవార్త చెప్పింది. పాఠశాలల్లో హాజరు శాతం పెంచడం, బడి మానేసే విద్యార్థుల సంఖ్యను తగ్గించాలనే లక్ష్యంతో పిల్లలకు ఇప్పటికే సన్నబియ్యంతో భోజనం పెడుతున్నారు. ఆహారాన్ని మరింత రుచికరంగా అందించాలనే యోచనతో మరిన్ని మార్పులు చేస్తోంది. నిత్యావసర సరకుల ధరలు పెరిగిన నేపథ్యంలో వంట ఛార్జీలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం వంట ఏజెన్సీల (మధ్యాహ్న భోజన పథక) నిర్వాహకులకు ఒక్కొక్కరికి నెలకు రూ.3 వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నారు. దీన్ని కొనసాగిస్తూనే ధరల పెంపును అమలు చేయనుంది. సన్న బియ్యం, గుడ్లు, రాగిపిండి, చిక్కీలను ప్రభుత్వమే సరఫరా చేస్తోంది. మిగిలిన సరకులను నిర్వాహకులు సమకూర్చుకోవాలి.

మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

ఒక్కో విద్యార్థికి వంట ఛార్జీలు ఇలా.. (రోజుకు రూపాయల్లో)

తరగతులు	ప్రస్తుతం	పెంపు తర్వాత
1-5	5.45	6.19
6-8	8.17	9.29
9-ఇంటర్	8.17	9.29

జిల్లాలో పాఠశాలలు: 2,679

రోజూ మధ్యాహ్నం భోజనం చేసే విద్యార్థులు: 96,283

ప్రభుత్వ జూనియర్ కళాశాలలు : 18

మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థులు : 2,208

ముమ్మరంగా కాఫీ పండ్ల సేకరణ

చింతపల్లి, పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో కాఫీ పండ్ల సేకరణ ఊపందుకుంది. మన్యంవ్యాప్తంగా 2.5 లక్షల ఎకరాల్లో ఈ సాగు జరుగుతోంది. ఏటా సుమారు 18 వేల టన్నుల వరకూ ఉత్పత్తి జరుగుతోంది. సుమారు రూ. 150 కోట్ల నుంచి రూ. 200 కోట్ల వరకూ వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 1.5 లక్షల కుటుంబాలు దీనిపై ఆధారపడి జీవిస్తున్నాయి.

✦ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ (ఏపీఎఫ్‌డీసీ) సుమారు 4 వేల హెక్టార్ల విస్తీర్ణంలో ఈ తోటలను సాగు చేస్తోంది. మన్యంలో గిరి రైతులు పండించే కాఫీని అధికంగా వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. రెండో స్థానంలో మ్యాక్స్, జీసీసీ, నాంది, మాతోట వంటి స్వచ్ఛంద సంస్థలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఉన్నాయి. ఈ ఏడాది ఐటీడీఏ ఆధ్వర్యంలో చింతపల్లి కేంద్రంగా పని చేస్తున్న మ్యాక్స్ ద్వారా కిలో నాణ్యమైన కాఫీ పండ్లకు రూ. 60, బీ గ్రేడ్‌కు కిలో రూ. 55 చొప్పున ధరలు నిర్ణయించినట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ ఇటీవల తెలిపారు.

✦ జీసీసీ ఎండీ కల్పనాకుమారి ఆధ్వర్యంలో అపెక్స్ కమిటీ మద్దతు ధరలను ప్రకటించింది. అరబికా పార్చిమెంటు కాఫీ ధర కేజీ రూ. 450, అరబికా చెర్రీ రూ. 270, రొబస్టా చెర్రీ ధర రూ. 170గా నిర్ణయించారు. మరోవైపు ఏపీఎఫ్‌డీసీ తోటల్లో కాఫీ కార్మికులకు చెల్లించే కూలి ధరలను సైతం పెంచింది. రోజు కూలి ధర రూ. 350.82, కేజీ కాఫీ పండ్ల సేకరణ ధర రూ. 6.66 పెంచారు.

కాఫీ పండ్ల సేకరణలో గిరిజన మహిళ

✦ ఈ ఏడాది అరకులోయ, అనంతగిరి, పెదబయలు, చింతపల్లి ప్రాంతాల్లో బెర్రీబోరర్ 150 ఎకరాల్లో ఆశించినట్లు గుర్తించారు. ఆ ప్రాంతాల్లో కాఫీ పండ్లను మిగిలిన పండ్లతోకలిపి విక్రయించకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వాతావరణ పరిస్థితుల ప్రభావం కారణంగా ఈ ఏడాది దిగుబడులు కాస్త తగ్గే అవకాశాలున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. బెంగళూరు అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ ఏడాది ప్రారంభ ధరలు ఆశాజనకంగానే ఉన్నాయి. దీంతో సీజను ప్రారంభంలోనే కొనుగోళ్లకు వ్యాపారులు పోటీ పడుతున్నారు.

మంచు సోయగం.. మది ఉల్లాసం!

జి.మాడుగుల మండలంలోని భీరం పంచాయతీ సలమరంగిలో మంచు అందాలు అలరిస్తున్నాయి. దట్టంగా పొగమంచు కురవడంతో ఉదయం తొమ్మిది గంటలైనా సూర్యుడు కనిపించడం లేదు. సలమరంగి రహదారి పైనుంచి చూస్తే కొండల్లో మంచు పరచుకున్నట్లు కనిపిస్తున్న దృశ్యాలు ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటున్నాయి. – జి.మాడుగుల, న్యూస్‌టుడే

ఆంధ్ర కింగ్ తాలూకా.. హుషారుగా వేడుక

'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్ర బృందం శనివారం రాత్రి బీచ్ రోడ్‌లో ప్రచార కార్యక్రమం నిర్వహించింది. **హీరో రామ్, ప్రముఖ నటుడు ఉపేంద్ర** వేదికపై డ్యాన్స్‌తో సందడి చేశారు. హీరోయిన్ **భాగ్యశ్రీబోర్సే** ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిత్రంలోని పాటలను హీరో రామ్, గాయకులు పాడి అలరించారు. –న్యూస్‌టుడే, విశాఖపట్నం

బాలికా.. దూరా భారం ఉండదిక
నైపుణ్యాలు నేర్పిస్తాం ఉపాధి కల్పిస్తాం ...6లో

WANTED CIVIL ENGINEERS
B Tech/DCE Having Knowledge in execution of Major Building Projects, CC Roads, Drains etc with minimum 5 years experience having knowledge in handling the project individually and knowledge in taking levels to work at Jangareddygudem, Eluru District, A.P.
RVR INFRA DEVELOPERS
2-1-59, 4th floor, Rayanam's Complex,
Opp Subhadra Arcade Complex,
Bhanugudi Junction, KAKINADA.
E mail : rvrinfradevelopers@yahoo.com

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు కళింగ వైశ్య అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

★ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' కళింగ వైశ్య అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం– నవంబరు 23న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ★ వివరాలకు **9154918858, 8008001616** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. –న్యూస్‌టుడే, విశాఖపట్నం

గూడు.. నెలాఖరు వరకే గడువు!

పీఎం ఆవాస్ యోజనలో లబ్ధిదారుల గుర్తింపు

కూనవరం, న్యూస్‌టుడే

గూడు లేని పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు ఉండటంతో లక్ష్యం దిశగా అడుగులు పడుతున్నాయి. ఇప్పటి వరకు సొంతిళ్లు లేని పేదల కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం ఆవాస్ యోజన్ 2.0ను తీసుకొచ్చింది. ఇందులో భాగంగా ఈ ఏడాది మే వరకు సర్వే చేశారు. మరికొందరు నమోదు కాకపోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రంతో మాట్లాడి ప్రత్యేక అనుమతి తీసుకున్నారు. ఫలితంగా మరోసారి లబ్ధిదారుల నమోదుకు ఈ నెల 5 నుంచి 30 వరకు గడువు ఇచ్చారు. మరో వారంలో గడువు ముగియనుండటంతో గృహ నిర్మాణ సంస్థ అధికారులు సర్వే ప్రక్రియను వేగవంతం చేశారు.

✦ పీఎం ఆవాస్ యోజన 2.0లో లబ్ధిపొందేందుకు గడువు పొడిగించడంతో లబ్ధిదారుల సంఖ్య పెరగనుంది. జిల్లాలోని 22 మండలాల నుంచి ఈ ఏడాది మే నెలాఖరు వరకు గృహనిర్మాణ, సచివాలయ ఇంజినీరింగ్ అధికారులు చేసిన సర్వేలో 56,503 మందిని గుర్తించారు. తాజాగా అన్ని మండలాల్లో కలిపి ఇప్పటివరకు 3,819 మందిని గుర్తించారు. నెలాఖరు నాటికి మరో ఐదు వేల మంది నమోదు కావచ్చని అధికారుల అంచనా. జి.మాడుగుల - 5,911, అనంతగిరి - 5,136, ముంచంగిపుట్టు - 5,089, అరకులోయ - 4,835, పెదబయలు - 4,584 మందితో మొదటి ఐదు స్థానాల్లో ఉన్నాయి.

✦ హౌసింగ్, సచివాలయ ఇంజినీరింగ్ అధికారులు నాలుగు మండలాల్లో తక్కువగా ఉండటంతో సర్వే నత్తనడకన సాగుతోంది. గృహ నిర్మాణ సంస్థ సిబ్బంది రాత్రి 7 గంటల వరకు గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తూ స్థానికులకు అవగాహన కల్పించి నమోదు చేయాల్సి వస్తోంది. నాలుగు మండలాల్లో గిరిజనులకే లబ్ధి చేకూరనుంది. గిరిజనేతరులకు పట్టాలున్నా అనర్హులుగానే మిగిలిపోతున్నారు.

✦ విలీన మండలాల్లో పీఎం ఆవాస్ యోజనకు పోలవరం ప్రాజెక్ట్ అడ్డంకిగా మారింది. కూనవరం, వరరామచంద్రాపురం మండలాల్లో ముంపు గ్రామాలకు పరిహారాలు ఇస్తున్న నేపథ్యంలో మిగిలిన గ్రామాల్లోని వారు ఆసక్తి చూపడం లేదు. ఎటపాక మండలంలో 1,655, చింతూరులో 1,602, వరరామచంద్రాపురంలో 316, కూనవరంలో 324 మంది లబ్ధిదారులు నమోదయ్యారు. పోలవరం ముంపు గ్రామంగా పేపర్ నోటిఫికేషన్ రానివారు ఈ నిర్మాణాలు చేసుకుంటే పరిహారాలు వర్తిస్తాయని అధికారులు చెబుతున్నారు.

✦ ఇంటి నిర్మాణానికి తొలుత రూ. 1.8 లక్షలు ఇచ్చేవారు. ప్రస్తుతం 2.0లో రూ. 2.5 లక్షల వరకు పెరగవచ్చని అధికారులు చెబుతున్నారు. నిర్మాణ వ్యయం పెరగడం, అంతకు సమానంగా ప్రభుత్వం ఇచ్చే మొత్తం పెరగనుండటంతో లబ్ధిదారులు ఇంటి కొలతలను కొంతమేర పెంచుకునే వెసులుబాటు ఉంది.



చింతపల్లిలో కలెక్టర్ క్యాంపు కార్యాలయం

చింతపల్లి, న్యూస్‌టుడే: సబ్ డివిజన్ కేంద్రంగా ఉన్న చింతపల్లిలో కలెక్టర్ క్యాంపు కార్యాలయ భవనాన్ని రూ. 1.10 కోట్ల వ్యయంతో గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ శాఖ అధికారులు చేపట్టారు. అందుబాటులోకి వచ్చిన ఈ భవనాన్ని ఇటీవల ప్రారంభించారు. ఇందుకోసం స్పెషల్ సెంట్రల్ అసిస్టెంట్ నిధులు(ఎస్‌సీఏ) ప్రభుత్వం కేటాయించింది. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారుల క్యాంపు కార్యాలయంతో పాటు అవసరాన్ని బట్టివారు ఇక్కడ బస చేసేందుకు వీలుగా ఈ భవనాన్ని నిర్మించారు. పేరుకు సబ్ డివిజన్ కేంద్రం అయినప్పటికీ చింతపల్లిలో అధికారులు ఉండేందుకు సరైన అతిథిగృహాలు, భవనాలు లేవు. గతంలో నిర్మించిన జిల్లాపరిషత్ అతిథిగృహం మరమ్మతులకు గురైంది. ఆర్‌అండ్‌బీ అతిథిగృహం నిర్మించినా ఇది ఇప్పటికీ వినియోగంలోకి రాలేదు. ఏపీఎఫ్‌డీసీ అతిథిగృహం ఉన్నప్పటికీ దీన్ని ఆర్‌ఎం క్యాంపు కార్యాలయంగా మార్చారు. దీంతో మంత్రులు, ఇతర ఉన్నతాధికారుల పర్యటనల సమయంలో వసతి సమస్య ఏర్పడుతోంది. కేవలం లంబసింగిలో పర్యాటకశాఖకు చెందిన హరిత రిసార్ట్సు వద్ద రాత్రి బస చేయాల్సి వస్తోంది. అత్యవసర సమయాల్లో పోలీసు శాఖ గెస్ట్‌హౌస్‌ను అధికారులు వినియోగించాల్సి వస్తోంది. చింతపల్లి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాల ఎదురుగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో ఈ భవనం రూపుదిద్దుకుంది. జిల్లా కలెక్టర్ పర్యటన సమయంలో మాత్రమే దీన్ని వినియోగించేలా అధికారులు వసతి సదుపాయాలను ఇందులో సమకూర్చారు.

చింతపల్లిలో పూర్తయిన భవన నిర్మాణం

వేతనాల్లేక వేదన

పెదబయలు, న్యూస్‌టుడే: కరవమంటే కప్పకు కోపం.. విడవమంటే పాముకు కోపం అన్న చందంగా తయారైంది గురుకులాల్లో పనిచేస్తున్న పొరుగుసేవల ఉద్యోగుల పరిస్థితి. గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో మెగా డీఎస్సీ నియామకాలతో వీరి పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. రెండునెలలుగా వేతనాలు లేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. అల్లూరి జిల్లాలోని సుమారు 20 పాఠశాలలు, 16 కళాశాలలుండగా వీటిలో సుమారు ఐదు వందల వరకు పొరుగుసేవల ఉపాధ్యాయులు, అధ్యాపకులున్నారు. పాఠశాలల్లో పొరుగుసేవల ఉపాధ్యాయుల స్థానాల్లో దాదాపుగా 90 శాతం వరకు మెగా డీఎస్సీ ద్వారా రెగ్యులర్ ఉపాధ్యాయులు వచ్చారు. ఒకేపోస్టులో ఇద్దరు ఉద్యోగులుండడంతో జీతాలు ఎలా చెల్లించాలో తెలియక సంబంధిత డీడీఓలు తలలుపట్టుకుంటున్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ సమయంలో వీరు ఆందోళన చేపట్టారు. ఆ సమయంలో అందరినీ కొనసాగిస్తామని గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి హామీ ఇచ్చారు. దీంతో వారు ఆందోళన విరమించారు. ప్రస్తుతం కొత్త వారు రావడంతో ఏం చేయాలో తెలియని గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారు. కళాశాలల్లో పదోన్నతుల ద్వారా వచ్చినవారికి సర్దుబాటు చేసినా సంస్థ ఒకటే కావడంతో రెండునెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థిక శాఖ కొర్రీ పెడుతుందనే ఉద్దేశంతో సంబంధిత డీడీఓలు జీతాల బిల్లులు పెట్టడం లేదు. గురుకులం నుంచి స్పష్టమైన ఆదేశాలొస్తేనేగానీ బిల్లులు పెట్టలేని పరిస్థితని డీడీఓలు చెబుతున్నారు.

(c) eenadu

పాపికొండలకు మూడు పర్యాటక బోట్లు

దేవీపట్నం, న్యూస్‌టుడే: గండిపోశమ్మ అమ్మవారి ఆలయం నుంచి శనివారం మూడు పర్యాటక బోట్లలో 173 మంది పర్యాటకులు పాపికొండల సందర్శనకు వెళ్లారని కంట్రోల్ రూం అధికారులు తెలిపారు. పోశమ్మగండి చేరుకున్న పర్యాటకులు తొలుత కొండపై నుంచి గండిపోశమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించారు. పోలీసుల తనిఖీల అనంతరం విహారయాత్రకు బయలుదేరి వెళ్లారు. గోదావరిలో వరద తగ్గడంతో అమ్మవారి దర్శనానికి భక్తుల రద్దీ పెరుగుతోంది.

పాపికొండల యాత్రకు వెళ్తున్న పర్యాటకులు

1600 మెట్రిక్ టన్నుల కాఫీ పండ్ల సేకరణ లక్ష్యం

చింతపల్లి ఎకో పల్పింగ్ యూనిట్‌ను పరిశీలిస్తున్న అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ ఫరిన్

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మన్యంలో మాక్స్ ద్వారా 1600 మెట్రిక్ టన్నుల కాఫీ పండ్ల సేకరణ లక్ష్యంగా నిర్ణయించామని సహాయ శిక్షణ కలెక్టర్ ఫరిన్ తెలిపారు. చింతపల్లి ఎకో పల్పింగ్ యూనిట్‌లో కాఫీ పండ్ల ప్రాసెసింగ్‌ను శనివారం ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. ఈ ఏడాది కాఫీ రైతులకు గరిష్ఠ ధరలు అందిస్తామన్నారు. గత ఏడాది కిలో పండ్లకు ధర రూ.44, బోనస్ రూ.16 మొత్తం రూ.60 చెల్లించామన్నారు. ఈ ఏడాది మ్యాక్స్ ద్వారా నాణ్యమైన ఉత్పత్తి చేపట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని పేర్కొన్నారు. మార్కెటింగ్ అయిన తరువాత బోనస్ ప్రకటిస్తామన్నారు. ఈ ఏడాది అరకులోయ, అనంతగిరి, డుంబ్రిగుడ మండలాలకు చెందిన కాఫీ పండ్లను చింతపల్లి తీసుకురావడం లేదని చెప్పారు. ఏపీవో వెంకటేశ్వర్లు, ఏవో హేమలత, ఏడీ బొంజుబాబు, మ్యాక్స్ అధ్యక్ష, ఉపాధ్యక్షుడు సింహాచలం, గోవిందరావు, సభ్యులు పాల్గొన్నారు.

నైపుణ్యాలు నేర్పిస్తాం.. ఉపాధి కల్పిస్తాం..!

★ మహిళలకు అండగా ఎన్టీఆర్ నైపుణ్యాభివృద్ధి కేంద్రం ★ వృత్తివిద్యా కోర్సుల్లో శిక్షణ

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ ఇచ్చి వారి కాళ్లపై వారు నిలబడేలా చేస్తోంది ఆరిలోవలోని ఎన్టీఆర్ నైపుణ్యాభివృద్ధి సాధికారత కేంద్రం (మహిళా ప్రాంగణం). 10వ తరగతి వరకు చదివి, పై చదువులకు వెళ్లలేని ఉత్తరాంధ్ర జిల్లాల్లోని పేద బాలికలకు నర్సింగ్ కోర్సు(జీడీఏ)లో శిక్షణ ఇస్తోంది. అదే విధంగా మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్, రిటైల్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ (మగ్గం వర్క్), డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు.

నర్సింగ్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

★ బ్యూటీషియన్, టైలరింగ్ కోర్సులు చేసినవారు బ్యాంకులు, ఇతర సంస్థల నుంచి ఆర్థిక సహాయం పొందుతూ కేంద్రాలు స్థాపించుకుని స్వయం ఉపాధి పొందుతున్నారు.



శిక్షణ కాలంలో ఉచిత వసతి: నర్సింగ్ కోర్సుల్లో మూడు నెలలపాటు శిక్షణ ఇస్తారు. 15 రోజులపాటు హెల్త్‌సిటీలోని వివిధ కార్పొరేట్ ఆసుపత్రులు, విమ్స్ ఆసుపత్రిలో ప్రాక్టికల్స్ శిక్షణ ఇప్పిస్తారు. ఈ కాలంలో ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తారు. కోర్సు పూర్తి చేసిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి సంస్థ నుంచి ధ్రువపత్రం అందజేస్తారు. అదే విధంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తారు.

తమ్ముడిని చదివిస్తున్నా..: తండ్రి రోజు కూలి. తల్లి గృహిణి. 10వ తరగతి వరకు చదివా. పై చదువులకు వెళ్లేందుకు ఆర్థిక పరిస్థితి సహకరించలేదు. మహిళా ప్రాంగణంలో నర్సింగ్ కోర్సు గురించి స్నేహితురాలి ద్వారా తెలుసుకున్నా. 2024లో చేరి కోర్సు పూర్తి చేశా. ఓ ఆసుపత్రిలో ఉద్యోగం వచ్చింది. నెలకు రూ.21 వేల జీతం ఇస్తున్నారు. కుటుంబం ఆర్థిక పరిస్థితి మెరుగుపడింది. తమ్ముడిని చదివిస్తున్నా. – మెరుగు జనని, మంగమారిపేట

90శాతం మందికి ఉపాధి అవకాశాలు: మహిళా ప్రాంగణంలో నర్సింగ్, బ్యూటీషియన్, కుట్టులో శిక్షణ తీసుకుంటున్న బాలికలు, మహిళల్లో 90శాతం ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుతం బ్యూటీషియన్ కోర్సుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. ఆసక్తి ఉన్నవారు 62812 61415 ఫోన్ నెంబరులో సంప్రదించాలి. – పి.విమల, మేనేజర్, మహిళా ప్రాంగణం

నేడు చీడికాడలో ఉద్యోగ మేళా

చీడికాడ, న్యూస్‌టుడే: ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆదేశాల మేరకు ఆదివారం చీడికాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ జిల్లా అధికారి గోవిందరావు తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిప్లమో, ఐటీఐ, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన 18 నుంచి 35 ఏళ్లలోపు నిరుద్యోగ యువతీ, యువకులు అర్హులన్నారు. 15 ప్రముఖ కంపెనీలు మేళాలో పాల్గొంటాయని పేర్కొన్నారు. విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు నకళ్లు తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాలకు 79811 02224 నంబరులో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

నూకాంబిక ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం వాసుల ఆరాధ్య దైవం నూకాంబిక ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. సభాపతి అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు ఇటీవల రూ.10 లక్షలు అందజేయగా, ప్రభుత్వం నుంచి రూ.40 లక్షలు విడుదలయ్యాయి. ఈ నిధులతో ముఖద్వారం, ఆలయం చుట్టూ ప్రహరీ, విద్యుత్తు, రంగులు తదితర పనులు చేయనున్నారు. కొత్త అమావాస్య జాతర నూతన ఆలయంలో నిర్వహించాలని సభాపతి అయ్యన్న సూచించారని ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు చెప్పారు.

విద్యాప్రమాణాలు మెరుగుపడేలా బోధన

కొయ్యూరు, న్యూస్‌టుడే: విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులంతా బోధన చేయాలని ఎ.ఎం.వో భాస్కరరావు అన్నారు. కొయ్యూరు ప్రభుత్వోన్నత పాఠశాలలో శనివారం ఎస్.జి.టిల క్లస్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏజీసీడీవో, ఏఎంవోలు హాజరయ్యారు. భాస్కరరావు మాట్లాడుతూ.. శిక్షణలో ఇచ్చిన సామగ్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు చదవడం, రాయడం రాకపోతే ఉపాధ్యాయులకు ఇంక్రిమెంట్ కోత విధించనున్నట్లు పేర్కొన్నారు. ఎంఈవో రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఎంవో భాస్కరరావు, పక్కన ఏజీసీడీవో కవిత

సౌర విద్యుత్తుతో ఎంతో మేలు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: సౌర విద్యుత్తుతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తూర్పుప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ పర్యవేక్షక ఇంజినీర్ జి.ఎన్.ప్రసాద్ పేర్కొన్నారు. సౌర విద్యుత్తు వినియోగం, ఉపయోగాలపై శనివారం ఏపీ ట్రాన్స్‌కో ఇంజినీర్లు, ఇతర ఉద్యోగులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాడేరు సబ్ యూనిట్ కార్యాలయం నుంచి అంబేడ్కర్ కూడలి, ప్రధాన రహదారి మీదుగా మండల పరిషత్తు కార్యాలయం వరకూ సాగింది. అంబేడ్కర్ కూడలి వద్ద అవగాహన కల్పించారు. డీఈఈ, ఏఈఈలు, ఇతర ట్రాన్స్‌కో సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

2026 మార్చికి బీఎన్ రహదారి పూర్తిచేస్తాం

కోర్టుకు ఇంజినీరింగ్ అధికారుల హామీ

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం ప్రాంతంలో బీఎన్ రహదారి అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరయ్యాయిని రహదారులు, భవనాల శాఖ ఇంజినీరింగ్ అధికారులు మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, స్థానిక తొమ్మిదో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.హరినారాయణకు తెలిపారు. ఈ మేరకు లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. సబ్బవరం - చోడవరం, వడ్డాది - మాడుగుల రహదారుల దుస్థితిపై బార్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు కాండ్రేగుల డేవిడ్, న్యాయవాదులు అన్నపంతుల భరతభూషణం, భూపతి రాజు మండల న్యాయాధికార సంస్థలో ఈ ఏడాది జులై 26న పిల్ వేసిన విషయం తెలిసిందే. వీరితోపాటు సామాజిక కార్యకర్త డీఎస్ ప్రసాద్ పిల్ దాఖలు చేశారు. ఈ క్రమంలో శనివారం కోర్టు వాయిదాకు ఆర్అండ్‌బీ ఎస్ఈ సుధాకర్, ఈఈ సాంబశివరావు, గుత్తేదారు కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. రహదారి దుస్థితిపై న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేయగా, 2026 మార్చి నాటికి రహదారి నిర్మాణం పూర్తి చేస్తామని ఇంజినీరింగ్ ఉన్నతాధికారులు చెప్పారు. అనంతరం న్యాయమూర్తి తదుపరి వాయిదాను 2026 జూన్ 29కి వేశారు. న్యాయవాదులు భరత్‌భూషణం, రాజు, బార్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు కాండ్రేగుల డేవిడ్ విలేకరుల మాట్లాడుతూ.. రహదారి అభివృద్ధితోపాటు విజయరామరాజుపేట వద్ద తాచేరుపై వంతెన నిర్మాణం చేపడతామని కోర్టుకు అధికారులు చెప్పారన్నారు.

హెచ్ఐవీ ప్రభావిత పిల్లలపై శ్రద్ధ

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: హెచ్ఐవీ ప్రభావిత పిల్లల సంరక్షణ విషయంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని జిల్లా క్షయ నియంత్రణాధికారి డాక్టర్ ఎం. కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. పీఎంఆర్సీ అతిథిగృహం వద్ద శనివారం సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. వ్యాధి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. వ్యాధిగ్రస్తులు ఏఆర్‌టీ మందులతోపాటు పౌష్టికాహారం సక్రమంగా తీసుకుంటున్నారో లేదో తెలుసుకోవాలన్నారు. గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ బాలకృష్ణ, ప్రాథమిక విద్య అసిస్టెంట్ కమిషనర్ శశికుమార్, ఉన్నత విద్యా నోడల్ అధికారి గౌరీశంకర్, సింహాచలం, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

సూచనలిస్తున్న జిల్లా క్షయ నియంత్రణాధికారి డాక్టర్ కిరణ్ కుమార్

కార్యాలయంలో రికార్డుల పరిశీలన

ఎటపాక, న్యూస్‌టుడే: రెవెన్యూ కార్యాలయంలో సమాచారం హక్కు చట్టం సెక్షన్-2 ప్రకారం శనివారం రికార్డుల పరిశీలన జరిగింది. ఈ మేరకు తహసీల్దారు కె.శ్రీనివాసరావు రికార్డులను ఫిర్యాదుదారు గంగాధర కిషోర్‌కుమార్ ముందుంచారు. గతేడాది లక్ష్మీదేవిపేటకు చెందిన ప్రభుత్వ భూముల వివరాలు కోరుతూ స.హ. చట్టం కింద దరఖాస్తు చేసినా రెవెన్యూ సిబ్బంది స్పందించకపోవడంతో రాష్ట్ర కమిషన్‌కు అప్పీలు చేసినట్లు కిషోర్‌కుమార్ చెప్పారు. కమిషన్ నోటీసులు జారీ చేయడంతో రికార్డుల పరిశీలనకు రావాలని తహసీల్దారు కార్యాలయం నుంచి పిలుపువచ్చిందన్నారు. లక్ష్మీదేవిపేటకు సంబంధించి ఆరు రికార్డులు ఉన్నాయని, రాష్ట్ర విభజన అనంతరం తహసీల్దారు కార్యాలయానికి వీటినే అందజేశారని తహసీల్దారు పేర్కొన్నారు. గతంలో తహసీల్దారుగా పనిచేసిన పృథ్వీ టూర్ డైరీ వివరాలు లభించలేదని, సమాచార హక్కు చట్టం దరఖాస్తుకు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవరించారని ఫిర్యాదుదారు పేర్కొన్నారు.

తహసీల్దారుకు ప్రతిని అందజేస్తున్న ఫిర్యాదుదారు కిషోర్‌కుమార్

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech Pvt Ltd. Franchise Offer: @5L/Dist & Investors/ Partners Welcome, Grow with Us: 9908981464

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్, ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

EDUCATION

JOB TRAINING

ప్రోగ్రాం- సోలార్ సూర్యమిత్ర ఫ్రీ ఫుడ్ & హాస్టల్ 100% జాబ్ ప్లేస్మెంట్ లొకేషన్ : డేటాప్రో ద్వారకానగర్ బ్రాంచ్, వైజాగ్. ✆ 7036593053.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

GENERAL

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ళ స్థలాలు, వెంచర్లు, పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్, కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

JOBS

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

రామకృష్ణగ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు పేషెంట్లసేవకు ఇంటి/వంట బేబికేర్‌కు వర్కర్లు కావలెను భో+వ+మంచి జీతం ✆ 90631 72246, 82475 00792

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96769 01122.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నది సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

ఆఫీస్‌బాయ్ కం॥ హెల్పర్ గత 40సం॥ నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛంధసంస్థలో పనిచేయుటకు వ: 45 సం॥లోపు 10th P/F. ✆ 9676116243

FACULTY/ TEACHERS

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

SECURITY GUARDS

కాకినాడ ఏరియాలో ఒంటిమామిడి ప్రాంతం ప్రముఖ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం భోజనం+ వసతి కలదు. డ్యూటీ: 8 గం॥ జీతం: 18,500/- 26 రో॥ ✆ 8374164245, 7893197794.

TOURS AND TRAVELS

95 దివ్యదేశములు గంగాసాగర్ కామాఖ్య పంచద్వారకలు, కాశీ నేపాల్ ముక్తినాధ్ సంపూర్ణ యాత్ర రామేశ్వరం కర్ణాటక సాయిచరణ్ ట్రావెల్స్, ✆ 93983 36779.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

జ్ఞాపకం... కోవెలగా!

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక 74వ వార్డు దల్లివానిపాలెం ఉక్కు నిర్వాసితకాలనీకి చెందిన ఉక్కు ఉద్యోగి పాల వెంకటేశ్వర్లు దంపతులకు ముగ్గురు సంతానం. పెద్దవాడైన అప్పలరెడ్డికి బాల్యం నుంచే ఆర్మీలో చేరాలనే కాంక్ష ఉండేది. తన లక్ష్యాన్ని 18వ ఏటనే చేరుకున్నాడు. మధ్యప్రదేశ్, పంజాబ్, అసోంలో పనిచేశాడు. ఆ తర్వాత జమ్మూలోని లద్దాఖ్‌లో విధుల్లో ఉండగా.. అక్కడ తీవ్ర చలికి అస్వస్థతకుగురై 34వ ఏట మృతిచెందాడు. అప్పటికే అప్పలరెడ్డికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తమ ఆశల దీపం ఆరిపోవడం తట్టుకోలేని ఆ కుటుంబ సభ్యులు తమ ఇంటి ఆవరణలోనే అమరవీరుడికి గుడికట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఏటా జులై 24న జయంతి, ఏప్రిల్ 28న వర్ధంతినాడు ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అతని విగ్రహం వద్ద తల్లిదండ్రులు, సోదరులు, భార్య, పిల్లలు నిత్యారాధన, సంస్మరణ చేస్తుంటారు.

దల్లివానిపాలెంలో అమర జవాను పాల అప్పలరెడ్డి విగ్రహం

బస్సుల్లేక నెలల పాపతో బస్టాండులోనే..

మోతుగూడెం: మారేడుమిల్లి ఘటన నేపథ్యంలో మావోయిస్టులు బంద్‌కు పిలుపునివ్వడంతో శనివారం మంగంపాడు గ్రామానికి చెందిన ఓ గిరిజన కుటుంబం బస్సుల్లేక నెలల పాపతో మోతుగూడెం బస్టాండులో ఉదయం నుంచి ఉండిపోయారు. ఈ విషయం సమాచారం తెలుసుకున్న ఎస్సై సాధిక్ వారికి చలి నుంచి రక్షణగా దుప్పట్లు, ఆహారం, చిన్నారికి పాలు అందజేశారు. ఆదివారం సురక్షితంగా మంగంపాడు పంపిస్తామని చెప్పారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని తడికవాగు ప్రాంతంలోని గిరిజనులతో ఎస్సై సమావేశమయ్యారు. వారికి దుప్పట్లు, సామగ్రిని వితరణగా అందజేశారు.

దంపతులకు దుప్పట్లు, చిన్నారికి పాలు, ఆహారం అందజేస్తున్న ఎస్సై సాధిక్

వంతెన ఇంతే.. కష్టాలు తీరవంతే!

పాయకరావుపేట మండలం రత్నాయంపేట గ్రామస్థులు తీరాన్ని చేరుకోవాలంటే గ్రామాన్ని ఆనుకుని ప్రవహిస్తున్న పంపా నది దాటాలి. గతంలో ఇక్కడ ఉన్న హేచరీలకు సముద్రం నుంచి నీటిని తీసుకొచ్చేందుకు వీలుగా రత్నాయంపేట తీరప్రాంతంలో జెట్టీ నిర్మించారు. దీనికోసం పంపాపై సిమెంట్‌తో కాలువ, చిన్నపాటి వంతెన నిర్మించారు. కొన్నేళ్ల క్రితం ఇది కుప్పకూలిపోయింది. అప్పట్నించి అవస్థలు తప్పడం లేదు. కూలిన శిథిలాలపైనే రాకపోకలు సాగిస్తున్నారు. –న్యూస్‌టుడే, పాయకరావుపేట

కూలిన వంతెనపైనే రాకపోకలు

'ఐడీపీ' ఉందా... 160 దేశాల్లో రయ్‌రయ్!!

మాధవధార, న్యూస్‌టుడే: విశాఖ నగరం నుంచి ఉన్నత విద్య కోసం అధిక సంఖ్యలో విదేశాలకు వెళ్తుంటారు. వీరిలో చాలా మంది ఆయా దేశాలకు వెళ్లే ముందే కచ్చితంగా మన దేశానికి సంబంధించి అంతర్జాతీయ డ్రైవింగ్ పర్మిట్ (ఐడీపీ)ను పొందుతున్నారు. యుఎస్ఏ, కెనడా, యూకే, ఆస్ట్రేలియాలతో పాటు ఉద్యోగ, ఉపాధి కోసం మరికొన్ని దేశాలకు వెళ్లే ఎక్కువ మంది ఈ ఏడాది ఐడీపీలు పొందారని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది దాదాపు 600 మందికి ఐడీపీ జారీ చేసినట్లు జిల్లా అధికారులు తెలియజేశారు.

పొందాలంటే..

★ లైట్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలి.
★ పరివాహన్.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో రుసుం చెల్లించి, స్లాట్ బుక్ చేసుకోవచ్చు.
★ ఏడాది కాలానికి లైసెన్సు జారీ చేస్తారు. ఆ తర్వాత కూడా అక్కడ ఉంటే ఆ దేశ లైసెన్సు పొందాల్సి ఉంటుంది. ఈలోగా తిరిగి మన దేశానికి వస్తే రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది.
★ పాస్‌పోర్టు, వీసా, విద్య, ఉపాధి కోసం ఏ దేశం వెళ్తున్నారో ఆ దేశం జారీ చేసిన ధ్రువీకరణ పత్రం ఉండాలి.

గుర్తింపుతో పాటు.. డ్రైవింగ్‌కు అవకాశం: విద్యార్థులకు ఇతర దేశాల్లో మన ఐడీపీ గుర్తింపు కార్డుగా ఉపయోగపడుతోంది. విదేశాలకు వెళ్లేవారికి ఆయా ప్రాంతాల్లో మొదట్లో ఎటువంటి గుర్తింపు ఉండదు. దీంతో ఐడీపీని ఎక్కువగా వినియోగించుకుంటున్నారు. దీనిద్వారా ఏడాది పాటు విదేశాల్లో డ్రైవింగ్ చేసేందుకు అనుమతి ఉంటుంది. ద్విచక్ర వాహనం నుంచి అన్ని రకాల వాహనాలకు దీనిని వినియోగించుకోవచ్చు. ఏడాది తర్వాత ఆ దేశంలో డ్రైవింగ్ లైసెన్సులు పొందాల్సి ఉంటుంది. సాధారణంగా ఆయా దేశాల్లో లైసెన్సులు పొందాలంటే ఆరు రకాల పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. ఐడీపీ ఉంటే మూడు రకాల పరీక్షలతో లైసెన్సు పొందొచ్చు. 160 దేశాల్లో ఐడీపీ అన్ని విధాలుగా ఉపయోగపడుతుంది.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

సీలేరు, న్యూస్‌టుడే: గూడెంకొత్తవీధి మండలం సీలేరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న **చిన్ని** సివిల్ సర్వీసెస్ జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 21న విజయవాడలో జరిగిన అంతరాష్ట్ర పోటీల్లో సత్తాచాటి ఏపీ జట్టుకు ఎంపికయ్యాడు. త్వరలో దిల్లీలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా చిన్నిని ప్రధానోపాధ్యాయుడు నాగభూషణం, ఉపాధ్యాయుడు అభినందించారు.

'కోడ్'.. తోడుగా!

గిగ్ వర్కర్లకు భద్రత

జిల్లాలో లక్ష మందికిపైగా ప్రయోజనం

ఈనాడు, విశాఖపట్నం: కార్మికులందరికీ సామాజిక భద్రత కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు కొత్త కార్మిక కోడ్‌లపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్లతో సహా మిగిలిన కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ ఇతర బీమా సౌకర్యాలు అమల్లోకి రానున్నాయి. నూతన కోడ్‌ల వద్ద లక్ష మందికిపైగా ప్రయోజనం పొందనున్నారు.

జిల్లాలో పెద్ద పరిశ్రమలు: 51	చిన్న, మధ్య తరహా పరిశ్రమలు: 20,516
పనిచేసే ఉద్యోగులు: 51,900	అందులో పనిచేసేవారు: 1,50,600
గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్లు:	లక్ష పైనే

నగర పరిధిలో: జిల్లాలో ఐటీ, బహుళజాతి సంస్థలు, ప్రైవేటు కంపెనీల్లో కింది స్థాయిల్లో పనిచేసేవారు అధికం. లక్షల మంది రోజువారి విధుల్లో పాల్గొంటారు. నగర వాసుల అవసరాల నేపథ్యంలో ఫుడ్ డెలివరీ, హోంఫుడ్, డైలీ నీడ్స్ డెలివరీ వర్కర్ల సంఖ్య గత కొంతకాలంగా పెరుగుతోంది. గతంలో పది వేల వరకు ఉండే ప్లాట్‌ఫాం కార్మికులు ఇప్పుడు 50 వేల వరకు ఉన్నారనేది అంచనా. గిగ్ వర్కర్లతో కలిపి ఆ సంఖ్య లక్ష పైనే ఉంటుందని కార్మికశాఖ అంచనా.

★ జిల్లాలో నర్సరీల్లో పనిచేసేవారు, డిజిటల్, ఆడియో, వీడియో వర్కర్లు, డబ్బింగు ఆర్టిస్టులు ఎక్కువే. పరిశ్రమల్లో పనిచేసేవారికి తప్పనిసరిగా వార్షిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలనే తప్పనిసరి నిబంధనతో వేల మందికి ఆరోగ్య రక్షణ కలగనుంది.

సామాజిక భద్రత: కొత్త చట్టాలతో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సులభతరం చేసినట్లయింది. గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్లకు సామాజిక భద్రత కలగనుంది. ఎక్కడ ఎంతమందితో పనిచేయిస్తున్నారు, వారికి ఎంత చెల్లిస్తున్నారో గతంలో తెలిసేది కాదు. ఇప్పుడంతా అధికారికంగా సాగనుంది. దీంతో కనీస వేతనాలందుతాయి. – సునీత, కార్మికశాఖ, ఉపకమిషనర్

బాలికా.. దూరాభారం ఉండదిక!

టైప్-4 కేజీబీవీలు సిద్ధం

నక్కపల్లి, న్యూస్‌టుడే

బాలికా విద్య మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన టైప్-4 కేజీబీవీల్లో (వసతిగృహాలు) ప్రవేశాలకు సమగ్ర శిక్షా చర్యలు చేపట్టింది. జిల్లాలో సిద్ధంగా ఉన్న పలు వసతి గృహాల్లో చేరికలకు విద్యార్థినులనుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలలకు చదువుకునేందుకు సమీప గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు రాకపోకలు సాగించడం దూరాభారంగా మారింది. ముఖ్యంగా విద్యార్థినులకు మరింత కష్టమవుతోంది. ఈ క్రమంలోనే కొందరు చదువుకు దూరమవుతున్నారు. ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికే టైప్-4 కేజీబీవీల పేరిట వసతి గృహాలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఇంటర్ విద్య అమలవుతున్న ప్రాంతాల్లోని ఉన్నత పాఠశాల ఆవరణలలో ఈ భవన నిర్మాణాలను చేపట్టారు. గతంలోనే ఇవి మంజూరైనా వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఇవి తుది రూపునకు నోచుకోలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టింది.

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు

అసంపూర్తి భవనాలు పూర్తి చేయడానికి వీలుగా నిధులు మంజూరు చేసింది. దీంతోపాటు అవసరమైన సిబ్బంది నియామకానికి చర్యలు చేపట్టింది. ప్రతి వసతిగృహానికి వార్డెన్, పార్ట్‌టైం టీచర్, ఇద్దరు వంట మనుషులు, చౌకీదార్ కలిపి అయిదుగురిని నియమించారు.

జిల్లాలో నాలుగు మోడల్ పాఠశాలలు సహా 13 చోట్ల ఇలాంటి వసతిగృహాలు ఉండగా, ప్రస్తుతం తొమ్మిది చోట్ల నిర్వహణకు సిద్ధమయ్యాయి. ఇటీవల మాకవరపాలెంలో కార్యకలాపాలు మొదలు కాగా, మిగిలిన వాటిని అందుబాటులోకి తెచ్చేందుకు కార్యాచరణ చేపట్టారు. స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలోనే ప్రవేశాలు చేపడతారు. వీటిలో కేవలం తొమ్మిది, పది, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులను తరగతికి 25 మంది చొప్పున వెరసి ఓ కేజీబీవీకి గరిష్ఠంగా 100 మందిని తీసుకోనున్నారు.

అందుబాటులోకి వచ్చేదిక్కడే..

దార్లపూడి (ఎస్.రాయవరం మండలం) వి.మాడుగుల, డి.యర్రవరం, వడ్డాది, రాంబిల్లి, రోలుగుంట, రాంబిల్లి, కె.కోటపాడు, సబ్బవరం.

నెలాఖరులోగా మొదలు

టైప్-4 కేజీబీవీల్లో కొన్ని తుది దశలో ఉన్నాయి. ప్రస్తుతం నిర్మాణం పూర్తయి, అనుమతులు పొందిన వాటిలో ప్రవేశాలు చేపట్టాలని ఆదేశాలొచ్చాయి. స్థానిక ఉన్నత పాఠశాల పరిధిలోని ప్రధానోపాధ్యాయుల ద్వారా ఈ ప్రక్రియ సాగుతుంది. ఉన్నత పాఠశాలతో పాటు, స్థానిక ఇంటర్ కళాశాల నుంచి విద్యార్థినులు ఇందులో చేరవచ్చు. వీటిలోనూ కేజీబీవీల్లో ఇస్తున్న మెనూనే అమలు చేస్తారు. సిద్ధంగా ఉన్న భవనాల్లో నెలాఖరులోగా కార్యకలాపాలు మొదలైపోతాయి. – డాక్టర్ ఆర్.జయప్రకాశ్, ఏపీసీ, సమగ్రశిక్ష

నక్కపల్లిలో హాకీ అకాడమీ ఏర్పాటుకు కృషి

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లిలో హాకీ అకాడమీ ఏర్పాటుకు కృషి చేస్తున్నానని, ఇందుకు ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. నక్కపల్లి వేదికగా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్-19 బాల బాలికల రాష్ట్ర స్థాయి హాకీ పోటీలను ఆదివారం ఆమె ప్రారంభించారు. మంత్రికి అధికారులు, క్రీడాకారులు ఘన స్వాగతం పలికారు. ఉమ్మడి 13 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులంతా పరిచయం చేసుకుంటూ, మంత్రికి గౌరవ వందనం సమర్పించారు. మంత్రి ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులు అర్పించి జాతీయ, క్రీడాజెండాలు ఎగురవేశారు. తొలుత మంత్రి హాకీ బ్యాటుతో గోల్ వేశారు. ఈ సందర్భంగా వేదికపై మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు సమాంతరంగా మానసిక, శారీరక ఆరోగ్యం అవసరమని, ఇది ఆటల ద్వారా ఇది సాధ్యమని తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, వీటి నుంచి పాఠాలు నేర్చుకుని భవితకు బాటలు వేసుకోవాలన్నారు. నక్కపల్లిలో హాకీ అకాడమీ ఏర్పాటుకు ఎనిమిది ఎకరాల భూమి, కోటవురట్లలో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు అయిదెకరాల భూమి అవసరమన్నారు. నక్కపల్లిలో బీఎస్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక మంది క్రీడాకారులు ఉజ్వల భవిష్యత్తు సొంతం చేసుకుంటున్నారని ప్రశంసించారు. తెదేపా నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులు ఉమారాణి, వినోద్‌బాబు, మురళి, పూజారి శైలజ, పుష్పలత, హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, తెదేపా నేత కొప్పిశెట్టి వెంకటేష్‌ను మంత్రి సత్కరించారు. తోట నగేష్, గింజాల లక్ష్మణరావు, నూకరాజు పాల్గొన్నారు.

హాకీ పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి అనిత

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	100	98
లైవ్	127	118
డ్రెస్డ్	184	206
స్కిన్‌లెస్	210	216

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు: 89853 66570 అరకులోయ: 63034 86346 రంపచోడవరం: 94908 77172

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: రంగబయలు పంచాయతీ పరిధి జర్రిల్‌పోదుర్ గ్రామానికి వెళ్లే రహదారి రాళ్లుతేలి ప్రమాదకరంగా ఉంది. గర్భిణులు, రోగులను ఆసుపత్రికి తరలించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. – లక్ష్మణరావు, స్థానికుడు, ✓: రంగబయలు పంచాయతీలో రహదారులు లేని గ్రామాలను గుర్తించాం. జర్రిల్‌పోదుర్ గ్రామానికి రోడ్డు నిర్మించేందుకు చర్యలు చేపడతాం. – మురళీకృష్ణ, మండల ఇంజినీర్, ముంచంగిపుట్టు

గంగవరం, న్యూస్‌టుడే: పాతగంగవరంలోని ఎస్సీ కాలనీ రహదారిలో కొళాయి పైప్‌లైన్ పగిలిపోయి తాగునీరు వృథాగా పోతోంది. నీటి వృథా అరికట్టాలి. – కోటం హరి, పాతగంగవరం, ✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి మరమ్మతులు చేయిస్తాం. నీటి వృథా కాకుండా చర్యలు తీసుకుంటాం. – వై.లక్ష్మణరావు, ఎంపీడీవో, గంగవరం

హుకుంపేట, న్యూస్‌టుడే: ప్రస్తుతం కొన్ని సచివాలయాల్లో ఆధార్ వివరాల నవీకరణకు రూ.120 తీసుకుంటున్నారు. – ఆనందరావు, పట్టం గ్రామస్థుడు, ✓: పరిశీలన చేయిస్తాం. అధికంగా తీసుకుంటే చర్యలు తీసుకుంటాం. – సన్యాసిరావు, ఎంపీడీవో కార్యాలయ ఏవో

బొర్రాగుహలకు పర్యాటకుల తాకిడి

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: అనంతగిరి మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం బొర్రాగుహలకు పర్యాటకులు పోటెత్తారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు బొర్రాగుహలను సుమారు 3,500 మంది సందర్శించారు. తద్వారా గుహలకు రూ. 3.2 లక్షల ఆదాయం సమకూరిందని యూనిట్ మేనేజర్ గౌరీశంకర్ తెలిపారు.

సూచిక.. పట్టించుకోక!

జి.మాడుగుల, న్యూస్‌టుడే: మన్యంలోని ఘాట్‌రోడ్లలో హెచ్చరిక సూచీలు లేకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఉన్నవి పాడైపోవడం, తుప్పు పట్టి పనికిరాకుండా మారడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కొక్కిరాపల్లి, సొలభం, రచ్చపల్లి ఘాట్‌రోడ్లలో కీలకమైన మలుపుల వద్ద సూచికలు లేకపోవడంతో వాహనదారులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులు మలుపులు గుర్తించలేక ప్రమాదాలకు గురవుతున్నారు.

రచ్చపల్లి మలుపులో సూచిక ఇలా..

పర్యాటక సీజన్‌లో..

శీతాకాలం నేపథ్యంలో మన్యంలోని ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తున్నారు. చింతపల్లి, జి.మాడుగుల, పాడేరు, అరకులోయ ప్రాంతాల్లో పర్యాటక ప్రదేశాలను చూసేందుకు వచ్చే వీరు ఘాట్‌రోడ్లలో ప్రమాదాలబారిన పడుతున్నారు. పాడేరు- చింతపల్లి మార్గంలో నిట్టపుట్టు వద్ద సూచిక బోర్డులు పూర్తిగా చెదిరిపోయి, అక్షరాలు మాయమయ్యాయి. మరికొన్ని బోర్డుల్లో గుర్తులు లేకుండా అలంకారప్రాయంగా మారాయి. చాలాచోట్ల పాత బోర్డులు తుప్పుపట్టాయి. కొన్ని తుప్పల మధ్యలో ఉండిపోవడంతో ప్రయోజనం లేకుండా పోతోంది. రాత్రి వేళల్లో ప్రయాణికులకు ఈ సమస్య మరింత తీవ్రం అవుతోంది. అనేక ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ అధికారులు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రయాణికులలో అసంతృప్తిని కలిగిస్తోంది. పాడైన బోర్డులను మార్చాలని, కొత్త సూచికలు వెంటనే ఏర్పాటు చేయాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

వారోత్సవాలకు నోచని గ్రంథాలయం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: విజ్ఞాన సమాహారమైన గ్రంథాలయాలు వేదికగా నిలుస్తాయి. మన్యం వ్యాప్తంగా మండల కేంద్రాలతోపాటు అవసరమైన చోట శాఖా గ్రంథాలయాలు ఏర్పాటయ్యాయి. ఏటా నవంబరులో వారం రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది మారేడుమిల్లి గ్రంథాలయంలో వారోత్సవాల సందడే లేదు. గ్రంథాలయాధికారిని బదిలీ చేయడం, సిబ్బంది లేకపోవడంతో తెరుచుకోవడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి గ్రంథాలయాన్ని పాఠకులకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

మంచు గూడు.. సొగసు చూడు

మన్యంలో రోజురోజుకూ చలి తీవ్రత విపరీతంగా పెరిగిపోతోంది. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు 10 డిగ్రీలకు పడిపోతున్నాయి. ఉదయం 9 వరకు మంచు వీడడం లేదు. ఉదయం పొలాల్లో గడ్డికి మంచు తుంపర్లు ఇలా గూడు కట్టుకున్నాయి. – ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే

మలుపుల్లో ముప్పు

పాడేరు- జోలాపుట్టు ప్రధాన రహదారిలో కిలగాడ ఘాట్‌రోడ్డు మలుపుల్లో విద్యుత్తు స్తంభాలు ప్రమాదాలను ఆహ్వానిస్తున్నాయి. రోడ్డుకు ఆనుకుని స్తంభాలను ఏర్పాటు చేయటంతో వాహనాలు అదుపుతప్పినప్పుడు వీటిని ఢీకొంటున్నాయి. ఇటీవల కిలగాడ మలుపు వద్ద అదుపుతప్పిన వ్యాన్ విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టింది. ఆ సమయంలో విద్యుత్తు సరఫరా లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఆ మలుపు వద్ద రోడ్డుకు ఇరువైపులా స్తంభాలు ఉన్నాయి. పెదబయలు నుంచి ముంచంగిపుట్టు, జోలాపుట్టు, డుడుమ వరకు రోడ్డు పక్కన ఉన్న స్తంభాలను దూరంగా ఏర్పాటు చేయాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

కిలగాడ ఘాట్‌రోడ్డు మలుపులో విద్యుత్తు స్తంభాలు

రైతు సేవా కేంద్రాల ప్రారంభమెప్పుడు?

గత ప్రభుత్వ నిర్వాకంతో మన్యంలో గిరి రైతులకు వ్యవసాయంలో సహాయపడే రైతు సేవా కేంద్రాలు నేటికీ మోక్షం కలగలేదు. రూ. లక్షలు వెచ్చించి చేపట్టిన నిర్మాణాలు నిధులు విడుదల కాకపోవడం వంటి కారణాలతో ఈ పనులు చాలాచోట్ల అసంపూర్తిగా ఉండిపోయాయి. కొన్నిచోట్ల పూర్తయినా ప్రారంభించలేదు. మాకవరం పంచాయతీ కేంద్రంలో రహదారి పక్కనే దాదాపు భవనం పూర్తయింది. తలుపులు వంటివి ఏర్పాటు చేయకపోవడంతో దీన్ని ప్రారంభించలేదు. కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వీటికి మోక్షం కల్పించాలని రైతులు కోరుతున్నారు. – ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే

మాకవరంలో పూర్తయిన భవనం

వసతి సమస్య గట్టెక్కేలా!

భవనం నిర్మాణానికి చదును చేస్తున్న పొక్లెయిన్

అనంతగిరి మండలం చిలకలగెడ్డ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో వసతిగృహం నిర్మాణానికి రూ.4.70 కోట్లు నిధులు విడుదలయ్యాయని గిరిజన సంక్షేమశాఖ ఏఈ గణేష్ తెలిపారు. పాత భవనాన్ని తొలగించి.. అదే ప్రదేశంలో మూడు అంతస్తుల భవనం నిర్మాణం చేపడతామన్నారు. 24 గదులను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది దీన్ని ప్రారంభిస్తామని చెప్పారు. – అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే

సందడిగా శీతాల పండగ

ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందే సమయంలో రైతుల ఆనందం వెలకట్టలేనిది. మన్యంలో సాగు ప్రారంభం నుంచి పంట దిగుబడి అందే వరకూ గిరి రైతులు ఆదివాసీ సంప్రదాయబద్ధంగా వివిధ పండగలు జరుపుకొంటారు. ప్రస్తుతం పంటలు నూర్పిడి సమయంలో బంధువులు, గ్రామస్థుల సమక్షంలో శీతాల పండగను గిరిజనులు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా అందరూ సహపంక్తి భోజనాలు చేస్తున్నారు. అడపవలస గ్రామంలో గెమ్మెలి రామన్న పొలంలో శీతాల పండగ దృశ్యమిది. – డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

అడపవలసలో శీతాల పండగలో గిరిజనులు

అ వీ ఇ వీ

ఏఎన్‌ఎంను నియమించరూ..

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: రొంపల్లి పంచాయతీ పరిధిలో ఏఎన్‌ఎంను నియమించాలని పంచాయతీ సర్పంచి చిరంజీవి కోరారు. ఏఎన్‌ఎంలు లేకపోవడంతో గ్రామాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. సకాలంలో వైద్యం అందడం లేదని పేర్కొన్నారు.

ఉపాధ్యాయుడి మృతి

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: వంచడిగొంది గ్రామంలో పనిచేస్తున్న రేగం గణేశ్వరరావు శనివారం మృతి చెందారు. అనారోగ్యంగా ఉండడంతో శనివారం పాఠశాలకు వెళ్లలేదు. అప్పటివరకూ బాగానే ఉన్నా ఈయన అకస్మాత్తుగా కుప్పకూలడంతో హుటాహుటిన కుటుంబీకులు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అంబులెన్స్‌లో కేజీహెచ్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ముందు రోజు విధులకు హాజరైన ఉపాధ్యాయుడు ఆకస్మికంగా మృతి చెందడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

క్రీస్తు సంఘాల సమావేశం 15న

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఆల్ ఇండియా చర్చిస్ ఆఫ్ క్రైస్ట్ ఆధ్వర్యంలో డిసెంబరు 15న రంపచోడవరంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన క్రీస్తు సంఘాల పాస్టర్ల సమావేశం జరగనుంది. ఆల్ ఇండియా చర్చిస్ ఆఫ్ క్రైస్టు, ఓవర్సీస్ బోర్డ్స్, ఆర్గనైజేషన్ బోర్డ్స్, ఫైనాన్స్ బోర్డ్స్, కమ్యూనికేషన్ బోర్డ్స్, బెనెవోలాన్స్ బోర్డ్స్ కమిటీ సభ్యులు పాల్గొంటారని డాక్టర్ బి.జాన్‌రత్నం శనివారం చెప్పారు.

నిర్వహణ నిధులు విడుదల చేయాలి

హుకుంపేట, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల్లో ఆసుపత్రుల అభివృద్ధికి నిర్వహణ నిధులు విడుదల చేయాలని ఆదివాసీ గిరిజన సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్ చేశారు. స్థానిక ఆసుపత్రిని శనివారం ఆయన సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. పాడేరు ఏజెన్సీలో 35 ఆసుపత్రులకు నిధులు కాలేదని పేర్కొన్నారు. అంబులెన్సులు మరమ్మతులకు గురై రోగులను తరలించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ఆ సంఘ నాయకులు చిన్నంనాయుడు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

తోటపల్లికి 20 టన్నుల యూరియా

ఎటపాక, న్యూస్‌టుడే: పీఏసీఎస్‌ల ద్వారా యూరియా పంపిణీకి ప్రభుత్వం చర్యలు తీసుకుందని వ్యవసాయశాఖాధికారి దుర్గా రమేష్ చెప్పారు. తోటపల్లి పీఏసీఎస్‌కు శనివారం 20 టన్నుల యూరియా (450 బస్తాలు) రాగా సొసైటీ కార్యదర్శి నాగేశ్వరరావు గోదాములో నిల్వ చేశారు. యూరియా కోసం వచ్చే రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డుతో రావాలని, సోమవారం నుంచి పంపిణీ చేస్తామన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

రంపచోడవరం, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతపై తపాలా శాఖ ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ జరిగింది. 'స్వచ్ఛతా పక్వాడా-2025 కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటైన కార్యక్రమంలో ఆ శాఖ ఇన్‌స్పెక్టర్ తాతునాయుడు మాట్లాడారు. సబ్ పోస్టాఫీసు పరిధిలోని బ్రాంచి పోస్టుమాస్టర్లు, అసిస్టెంటు బ్రాంచి పోస్టుమాస్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తపాలా అధికారి తాతునాయుడు

బెర్రీబోరర్ నివారణకు చర్యలు

కీటకనాశిని వినియోగంపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త ప్రదీప్‌కుమార్

చింతపల్లి, న్యూస్‌టుడే: కాఫీతోటలను ఆశించి నష్టపరుస్తున్న బెర్రీ బోరర్ (కాయతొలుచు) పురుగును సమర్థవంతంగా నివారించేందుకు చర్యలు చేపట్టినట్లు పాడేరు ఏరువాక కేంద్రం విస్తరణ విభాగం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రదీప్‌కుమార్ తెలిపారు. సేంద్రియ విధానంలో గిరిజన రైతులు కాఫీతోటలను సాగు చేస్తుండటం వల్ల నాణ్యత, ఎగుమతుల విషయంలో ఇబ్బందులు రాకుండా జీవ కీటకనాశినిలను వినియోగించేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. బవేరియా బసియానా అనే బయో ఫెస్టిసైడ్ మందు 5 గ్రాములు లీటరు నీటిలో కలిపి తోటల్లో పిచికారీ చేయాల్సి ఉందన్నారు. బెరీ బోరర్ ఆశించిన ప్రాంతాల్లో రైతులకు ఏరువాక కేంద్రం ద్వారా ఈ మందును ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. కాఫీ ఏడీ బొంజుబాబు, సీనియర్ లైజన్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: కాఫీ పండ్ల సేకరణలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని నిట్టాపుట్టు రైతు సాధికార సంస్థ యూనిట్ ఇన్‌చార్జి ప్రసాద్ పేర్కొన్నారు. లువ్వాసింగి పంచాయతీ వలసమామిడిలో కాఫీ పండ్ల కోత, సేకరణపై రైతులకు శనివారం శిక్షణ ఇచ్చారు. రైతులు సేకరించిన పండ్లను నిట్టాపుట్టు ఎఫ్‌పీవోకు విక్రయించాలని కోరారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. లైసెన్స్ లేని వారికి పండ్లను అమ్మరాదని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు సేంద్రియ ధ్రువపత్రాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రైతు సాధికార సంస్థ ఏఎంటీలు రామలింగం, ఐసీఆర్‌పీలు రాంబాబు, బొంజుబాబు, సురేష్ పాల్గొన్నారు.

వలసమామిడిలో శిక్షణ ఇస్తున్న రైతు సాధికార సంస్థ సభ్యులు

మావోయిస్టుల బంద్‌తో అప్రమత్తం

జి.మాడుగుల, న్యూస్‌టుడే: ఈనెల 23న మావోయిస్టుల బంద్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని పాడేరు డీఎస్పీ షహబాజ్ అహమ్మద్ పేర్కొన్నారు. జి.మాడుగుల పోలీస్‌స్టేషన్‌ను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలను పరిశీలించారు. తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. సిబ్బందికి పలు, సూచనలు, సలహాలు చేశారు. సీఐ శ్రీనివాసరావు, ఎస్సై షణ్ముఖరావు, సీఆర్‌పీఎఫ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందికి సూచనలు చేస్తున్న పాడేరు డీఎస్పీ షహబాజ్ అహమ్మద్

నిర్వాసితుల సమస్యలు పరిష్కరించండి

పీవోను సత్కరిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించి అందరికీ న్యాయం చేయాలని తెదేపా మండల అధ్యక్షుడు బొర్రా నరేశ్ చింతూరు ఐటీడీఏ ఇన్‌ఛార్జి పీవో శుభం నొఖ్వాల్‌కు విజ్ఞప్తి చేశారు. వీఆర్‌పురం మండలంలో ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్న పోలవరం పరిహారం నిర్వాసితుల ఖాతాల్లో జమవుతున్న నేపథ్యంలో శనివారం పీవోను సత్కరించారు. సర్పంచి నర్సమ్మ, వైస్ ఎంపీపీ భవాని, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బాసట

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అటవీశాఖలో సీలేరు రేంజ్ పరిధిలో అసిస్టెంట్ బీట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న తిరుపతిరావు అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి భార్యకు సంజీవని పథకంలో భాగంగా మంజూరైన రూ. 5 లక్షల చెక్కును చింతపల్లి అటవీశాఖ డివిజనల్ కార్యాలయం వద్ద డీఎఫ్‌వో నరసింహరావు చేతులమీదుగా శనివారం అందించారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. రేంజ్ ఆఫీసర్లు వెంకటరావు, సింహాచలంపడాల్ పాల్గొన్నారు.

ఉద్యోగి కుటుంబానికి చెక్కు అందిస్తున్న డీఎఫ్‌వో నరసింహరావు

గ్రామసభలో సర్పంచి, టీఏ తదితరులు

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు టెక్నికల్ అసిస్టెంట్ కొండలరావు తెలిపారు. శనివారం కాశీపట్నం గ్రామ సచివాలయంలో సర్పంచి జనపరెడ్డి లక్ష్మి నేతృత్వంలో గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. చేపట్టాల్సిన పనులను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని పేర్కొన్నారు. సర్పంచి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి చర్యలు చేపడుతోందన్నారు. గత పాలనలో పంచాయతీలకు నిధులు రావడమే కష్టంగా ఉండేదన్నారు. ఎంపీటీసీ సభ్యుడు సన్యాసిరావు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. శ్మశానానికి రహదారి నిర్మించాలని కోరారు. గ్రామ కార్యదర్శి రామ్‌శంకర్, కోఆప్షన్ సభ్యుడు మదీనా, ఎర్రిబాబు, పుష్పానంద, రేవతి లక్ష్మి పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ

జి.మాడుగుల, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంచాలని, చదువులో వెనుకబడినవారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏటీడబ్ల్యూవో నాగ శిరీష పేర్కొన్నారు. బందవీధి బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏటీడబ్ల్యూవో శనివారం రాత్రి బస చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండలంలోని అన్ని ఆశ్రమ పాఠశాలల్లో రాత్రి బస నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బందవీధి పాఠశాలలో ముందుగా ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. వసతి గృహంలో వసతులపై చర్చించారు. మరుగుదొడ్ల వద్ద విద్యుత్తు బల్బులు ఏర్పాటు చేయాలన్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. రాత్రి స్టడీ సమయంలో ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఏటీడబ్ల్యూవో నాగ శిరీష

బాలికల భవితకు బాటలు వేద్దాం

ఎటపాక, న్యూస్‌టుడే: బాల్య వివాహాల వల్ల బాలికల భవిష్యత్తు బలవుతోందని ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు రాధ ఆందోళన వ్యక్తం చేశారు. బాలికల సంరక్షణ అందరి బాధ్యతని, వారి భవితకు బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. సీతాపురం జడ్పీ పాఠశాలలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు ఏర్పాటైంది. అంగన్‌వాడీ కార్యకర్తలు సుశీల, శైలజ, పద్మ, మహిళా పోలీస్ లక్ష్మీపార్వతి పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

కస్తూర్బాలో విచారణ

కొయ్యూరు, న్యూస్‌టుడే: రాజేంద్రపాలెం కస్తూర్బా విద్యాలయం నుంచి కొన్ని సరకులు బయటకు వెళ్తుండగా గ్రామస్థులు పట్టుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏజీసీడీవో ఎం.కవిత శనివారం విచారణ చేశారు. ఎస్.వో పరిమళ, గ్రామస్థుడు జి.చిన్నారావు, కిరాణా దుకాణదారు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందితో వేర్వేరుగా మాట్లాడారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

హైడ్రో ప్రాజెక్టులకు వ్యతిరేకంగా తీర్మానం

హుకుంపేట, న్యూస్‌టుడే: మజ్జివలస, బూర్జ పంచాయతీల్లో హైడ్రోపవర్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా మండల నాయకులు తీర్మానం చేశారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం విడుదల చేశారు. ఎంపీపీ రాజుబాబు మాట్లాడుతూ.. ప్రజలకు నష్టం కలిగించే ప్రాజెక్టులకు తాము వ్యతిరేకమని పేర్కొన్నారు. జీవో నం.13ను తక్షణమే రద్దు చేయాలని కోరారు. గతంలో గిరిజన ప్రాంతంలో చేపట్టిన ప్రాజెక్టుల వల్ల గిరిజనులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. వైస్ ఎంపీపీ కొండలరావు, నాయకులు హరి, చిట్టిబాబు, సంతోష్, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట మండల పరిషత్తు కార్యాలయంలో తీర్మానపత్రంతో ఎంపీపీ, నాయకులు

ప్రభుత్వ భూమి స్వాధీనం

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: రింతాడలో ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో 78/1 సర్వే నంబరులోని గ్రామకంఠానికి చెందిన భూములు ఆక్రమణకు గురవుతున్నాయని స్థానికులు పలుమార్లు అధికారులకు వినతులు అందజేశారు. దీనిపై తహసీల్దార్ ఆదేశాలమేరకు సర్వేయర్లు, ఆర్‌ఐలు సర్వే చేసి హద్దులను కొలిచి ప్రభుత్వ భూమిగా నిర్ధారించారు. రెవెన్యూ అధికారులు శనివారం ఆ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఇది ప్రభుత్వ భూమని, ఎవరు ఆక్రమించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్పంచి బొబ్బిలి లక్ష్మి, ఉప సర్పంచి సోమేష్‌కుమార్, ఆర్‌ఐ బాలమజ్జి, సర్వేయరు శ్రీనివాసరావు, వీఆర్‌వో కృష్ణారావు, పెసా కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రూ.2 లక్షలతో బడికి షెడ్డు

ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: వనుగుమ్మ పంచాయతీ తర్లాగుడ గ్రామంలో పాఠశాలకు భవనం లేక విద్యార్థులు ఇబ్బందులు పడేవారు. విద్యార్థులు టార్పాలిన్ కింద చదువుతుండటాన్ని ఎంపీటీసీ సభ్యురాలు సిరగం భాగ్యవతి గమనించి షెడ్ వేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ రూ. రెండు లక్షలతో షెడ్డు నిర్మాణం చేపట్టారు. శనివారం దీన్ని ఎంఈవో కృష్ణమూర్తి, ఎంపీటీసీ సభ్యురాలు భాగ్యవతి, ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి ప్రారంభించారు. గ్రామస్థులు ఎంపీటీసీ దంపతులను సత్కరించారు. విద్యా కమిటీ అధ్యక్షుడు ధనియా, పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్, దేవ తదితరులు పాల్గొన్నారు.

భవనం ప్రారంభించిన ఎంఈవో, నేతలు, సిబ్బంది

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ట్రైకార్ డైరెక్టర్ కృష్ణారావు, భాజపా నేతలు

జ్ఞానేశ్వరరావు సేవలు మరువలేనివి

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: భాజపాకు దుక్కెరి జ్ఞానేశ్వరరావు అందించిన సేవలు మరువలేనివని ఏపీ ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణారావు అన్నారు. దామనాపల్లి పంచాయతీ రామ్‌నగర్‌కాలనీకి చెందిన జ్ఞానేశ్వరరావు ఇటీవల మృతిచెందారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. కృష్ణారావు మాట్లాడుతూ.. మారుమూల గ్రామాల్లో భాజపాను పటిష్ఠం చేసేందుకు ఆయన శ్రమించారని తెలిపారు. జ్ఞానేశ్వరరావు కుమారుడు, భాజపా అరకు పార్లమెంట్ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దుక్కెరి ప్రభాకర్, కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు జైతి ప్రభాకర్, భాజపా జిల్లా ఐటీ కన్వీనర్ పండా ఈశ్వర్‌రావు, నాయకులు వసుపరి శ్రీనివాస్, అరిమెల రాజు, పోటుకూరి శ్రీను పాల్గొన్నారు.

అర్హులందరికీ పక్కాగృహాలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అర్హులైన గిరిజనులందరికీ పక్కా గృహాలు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు అన్నారు. చింతపల్లిలో శనివారం మార్కెట్ కమిటీ సభ్యుడు పెదిరెడ్ల బేతాళుడుతో కలసి ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. పీఎం జన్‌మన్ పథకంలో భాగంగా జిల్లావ్యాప్తంగా 33 వేల గృహాలను పీవీటీజీలకు మంజూరు చేసినట్లు వివరించారు. చింతపల్లి మండలంలో రూ. 100 కోట్లతో రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

లేబర్ కోడ్‌లతో కార్మికులకు నష్టం

రాజవొమ్మంగిలో ప్రతులు దహనం చేస్తున్న సీఐటీయూ నాయకులు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్యపడాల్ డిమాండ్ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట శనివారం లేబర్ కోడ్ జీవో నకళ్లను దహనం చేశారు. ఈ లేబర్ కోడ్‌లతో కార్మికులకు నష్టం జరుగుతుందన్నారు. ఉద్యోగ భద్రత, వేతనాలపై వేటు వేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వీఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షుడు కళ్యాణం, కృపారావు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు రాశీ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: కార్పొరేట్లకు కార్మికవర్గాన్ని కట్టు బానిసలుగా చేసేందుకే కేంద్ర ప్రభుత్వం నూతనంగా నాలుగు లేబర్‌కోడ్లను తీసుకొచ్చిందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు ఆరోపించారు. అరకులోయ ప్రధాన రహదారిపై సీఐటీయూ ఆధ్వర్యంలో పలు విభాగాల కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. జీఓ కాపీలను దగ్ధం చేశారు. ఐటీడీఏ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు, అప్పలరాజు, జీసీసీ సోప్‌యూనిట్ వర్కర్స్ యూనియన్ నాయకులు సత్యారావు, గిరిజన సంఘం నాయకులు రామారావు పాల్గొన్నారు.

చింతపల్లిలో..

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను నోటిఫై చేయడాన్ని నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక అల్లూరి కూడలిలో కార్మికులు శనివారం ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సంఘ జిల్లా నాయకులు రామరాజు, శ్రీను తదితరులు ప్రతులను దహనం చేశారు. వెంకటలక్ష్మి, కుమారి, రాజ్యలక్ష్మి, సూర్యకుమారి, రత్నం పాల్గొన్నారు.

(c) eenadu

అమరావతి రైతులకు భరోసా

సమస్యల మూలాలపై ఆరా

ఆహార ఉత్పత్తులను ఆవిష్కరిస్తున్న కేంద్ర సహాయ మంత్రి చంద్రశేఖర్

ఈనాడు, అమరావతి; న్యూస్‌టుడే, తుళ్లూరు: రాజధాని ప్రాంతంలో రైతుల సమస్యలకు వీలైనంత త్వరగా పరిష్కారం చూపించాలని త్రిసభ్య కమిటీ సీఆర్డీఏ అధికారులకు సూచించింది. సమస్యలకు మూల కారణాలపై ఆరా తీసి.. అధికారులిచ్చిన వివరణలపై రైతు నేతల అభిప్రాయాలు తెలుసుకుంది. సీఆర్డీఏ యంత్రాంగం, గుంటూరు జిల్లా అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయి సమస్యలపై అధ్యయనం చేసి సమగ్ర వివరాలతో నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించింది. శనివారం రాయపూడిలోని సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సభ్యులు కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి పి.నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్.. సీఆర్డీఏ అధికారులు, రైతు నేతలతో సమావేశమయ్యారు. ఆర్-5 జోన్ అంశంలో ఎలా ముందుకెళ్లాలో చర్చించారు. సమాచార లోపంతో సమస్యలేర్పడ్డాయని ఐకాస నేతలు పువ్వాడ సుధాకర్, అనిల్, కిరణ్ చెప్పారు. సున్నితమైన అంశాలను కొంతమంది వైకాపా నాయకులు భూతద్దంలో చూపించి నానాయాగీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కమిటీ సభ్యులు విలేకరులకు వెల్లడించిన వివరాలు...

★ ఉండవల్లి లేఔట్ ఖరారు కాకపోవడంతో 300 ఎకరాలు, లంక గ్రామాల్లో సమస్యల వల్ల 166 ఎకరాలు, న్యాయవివాదాల వల్ల 80 ఎకరాలు, అసైన్డ్ భూములు 37 ఎకరాలు.. వెరసి ఇంకా 700 ఎకరాలకు ప్లాట్లు కేటాయించాల్సి ఉంది.

★ 9,600 ఎకరాల జరీబు భూములకు సమస్య లేకుండా ఎంపికచేశాం. 96 మంది దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉంది. ఇందులో కొన్ని కావాలని చేసినవి ఉన్నాయి. 30 రోజుల్లో పరిష్కరిస్తాం.

★ గ్రామకంఠాల్లో 36 ఎకరాలకు సంబంధించి 370 మందికి సమస్య ఉంది. మార్గదర్శకాలకు విరుద్ధంగా కొంతమందికి అదనంగా గ్రామకంఠాలివ్వడం వల్ల మిగిలినవారూ కోరుతున్నారు. రీసర్వే చేసి అర్హులకే ఇస్తాం.

★ 2014-19 మధ్య 842 ఎకరాల లంకభూములకు ప్లాట్లు ఇవ్వొచ్చని నిర్ణయించారు. 683 ఎకరాలకు కేటాయింపు పూర్తయింది. లంకభూములు అభివృద్ధికి పనికిరాకపోయినా.. భూసమీకరణలో తీసుకుని ప్లాట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు.

★ రాష్ట్రవ్యాప్తంగా అసైన్డుభూములపై మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం ఆధారంగా సానుకూలంగా పరిష్కరిస్తాం.

★ 25 గ్రామాల్లో మౌలికవసతుల కల్పనకు డిసెంబరు 15-30 మధ్య తుది డీపీఆర్ వస్తుంది. జనవరిలో పనులు ప్రారంభించి 6 నెలల్లో మౌలికవసతుల కల్పన పూర్తి చేస్తాం.

రాజధాని మహిళలు
పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ ఇప్పిస్తోందని పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. శనివారం సీఆర్డీఏ కార్యాలయంలో వంటకాల స్టాల్‌లో ఆర్గానిక్ మిల్లెట్స్‌తో తయారు చేసిన స్వీట్లు, కారపు తినుబండారాలు, జ్యూసులు పరిశీలించారు. శిక్షణ పొందినవారికి ధ్రువపత్రాలు అందించారు. మిల్లెట్స్ రాగి జావ రుచి చూశారు. అంతకు ముందు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆహార ఉత్పత్తులను ఆవిష్కరించారు.

చెరువును ఆక్రమించి రోడ్డు నిర్మాణం

చర్యలు తీసుకోని పంచాయతీ, రెవెన్యూ అధికారులు

కొంత భాగమే తొలగిస్తామని అధికారులు వేసిన మార్కింగ్

వెనిగండ్ల (పెదకాకాని), న్యూస్‌టుడే: వెనిగండ్ల మైత్రి కల్యాణ మండపం సమీపంలో ఏడు ఎకరాలు ఉండాల్సిన మురుగు చెరువు ఐదెకరాలే ఉంది. ఉన్న దాంట్లోనే తాజాగా ఓ వ్యక్తి రోడ్డు వేస్తున్నాడు. చెరువు పక్కనున్న తన భూమికి చేరుకునేందుకు రహదారి నిర్మాణం చేపట్టాడు. చెరువులో నుంచి రోడ్డు వేస్తే వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేసినా పట్టించుకోలేదు. సమాచారం అందుకున్న పంచాయతీ, రెవెన్యూ అధికారులు ప్రస్తుతం ఉన్న చెరువును కొలతలు తీయగా సుమారు ఐదు ఎకరాలు ఉన్నట్లు తెలిసింది. రికార్డుల్లో మాత్రం ఏడు ఎకరాల 15 సెంట్లుగా ఉంది. చెరువు పక్కనున్న భూమికి రోడ్డు చూపించి అధిక ధరకు విక్రయించేందుకు సదరు వ్యక్తి రహదారి వేసినట్లు సమాచారం.

స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా.. చెరువు వద్దకు అధికారులు వెళ్లి పూడ్చిన చెరువును పరిశీలించారు. ఒకానొక దశలో వేసిన రోడ్డులో కొంత భాగం అలానే ఉంచాలని ముగ్గు పోశారు. స్థానికులు రహదారి మొత్తాన్ని తీయాల్సిందేనని పట్టుబట్టారు. దీంతో పొక్లెయిన్ వెళ్లగా ఆక్రమణదారుడు అడ్డుకున్నాడు. వెంటనే అధికారులు వెనుదిరిగి వెళ్లడం గమనార్హం. చెరువులు, వాగులు, కాలువలు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సుప్రీం కోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా క్షేత్ర స్థాయిలో అధికారులు విఫలమయ్యారు.

రాజధాని గ్రామాలకు మహర్దశ

మౌలిక సదుపాయాల కల్పనకు రూ.904 కోట్లు

తుళ్లూరు, న్యూస్‌టుడే: అమరావతి నిర్మాణంలో భాగంగా ఉన్న రాజధాని గ్రామాలకు మహర్దశ పట్టింది. 29 రాజధాని గ్రామాల పరిధిలో మౌలిక సదుపాయాలు కల్పనకు రూ.904 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. అమరావతితో సమాంతరంగా రాజధాని గ్రామాల్లో ఆధునిక వసతులు కల్పించడానికి పరిపాలనాపరమైన అనుమతులు జారీ చేసింది. జనవరిలో పనులు ప్రారంభిస్తామని ఏడీసీఎల్ అధికారులు తెలిపారు.

తీరనున్న వెతలు... కృష్ణానది నుంచి ఫిల్టర్ చేసిన తాగు నీటిని గ్రామాలకు అందించే ఏర్పాటు చేయనున్నారు. ఐనవోలు, నేలపాడు, శాఖమూరు, అనంతవరం,

మందడం గ్రామ చిత్రం

నెక్కల్లు, మందడం వంటి గ్రామాల్లో తాగు నీటి కష్టాలు తొలగనున్నాయి. హరిశ్చంద్రపురంలోని రక్షిత తాగు నీటి పథకం ఏర్పాటు చేస్తారు.

★ బోరుపాలెం, వెంకటపాలెం, అనంతవరం, నెక్కల్లు, రాయపూడి, ఐనవోలు, బోరుపాలెం గ్రామాల్లో ముంపు సమస్యకు డ్రెయిన్ల నిర్మాణంతో పరిష్కారం లభించనుంది.

★ తుళ్లూరు మండల గ్రామాల్లో మురుగు నీటిని శుద్ధి చేసి అమరావతి నగరంలోని రహదారుల వెంట నిర్మిస్తున్న మురుగు నీటి వ్యవస్థకు అనుసంధానం చేయనున్నారు.

కేటాయింపు (రూ.కోట్లలో) ఇలా..	
తాగునీటికి	: 64.35
రహదారులకు	: 339.04
మురుగుశుద్ధి ప్లాంట్లు	: 110.72
వీధి దీపాలు	: 12.25

★ ఏడేళ్లపాటు ఈ ప్రాజెక్టుల నిర్వహణతో కలిపి మొత్తం రూ. 904 కోట్లు ఖర్చు చేయనున్నారు.

★ సీసీ రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. 2014-19లో కొన్నిచోట్ల సీసీ రోడ్లు ఏర్పాటు చేశారు. వాటిని మినహాయించి మిగతా చోట్ల నిర్మిస్తారు. భూగర్భ మురుగు నీటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

WALK-IN INTERVIEW
25TH NOVEMBER
Join Dr.Reddy's Foundation as a Community Outreach Executive. Be part of our skilling program and grow in your career.
Eligibility & Requirements:
Age 25-35, 12th pass and above, experience in community mobilization, willingness for field work and tele-calling
Job Locations:
MG Road, Vijayawada, Arundalpet, Guntur
Walk-in Venue:
GROW Centre, Arundalpet 14/1, Opp Federal Bank, Guntur.
Contact @ 9000714836
reena.r@drreddysfoundation.org

101 అడుగుల శివలింగం ఇక్కడ ప్రత్యేకం

ఫిరంగిపురం మండలం వేమవరంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది. ఇక్కడి కోటిలింగాల దేవస్థానాన్ని అదనపు హంగులతో తీర్చిదిద్దుతున్నారు. గుంటూరుకు చెందిన అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో మొత్తం 8 ఎకరాల్లో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇందుకు ఎలాంటి ఇటుకలు, సిమెంట్, ఇనుము వాడకుండా గ్రానైట్ రాళ్లతో దీన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే అక్కడ ఏర్పాటు చేసిన 60 అడుగుల ధ్వజ స్తంభం, 101 అడుగుల ఎత్తు శివలింగం, భారీ నంది భక్తులను ఆకట్టుకుంటున్నాయి. 10 వేల పాలరాతి శివలింగాలు, 108 స్తంభాలతో మహా మండపం, 108 శ్రీచక్రాలతో గుడి, మరకత శివలింగం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఒక పక్క ఇప్పటికే మహాకాళీ, మహాకాళేశ్వరుడు, మహాగణపతి విగ్రహాలు పూజలందుకుంటున్నాయి.

– న్యూస్‌టుడే, ఫిరంగిపురం గ్రామీణం

100 అడుగుల శివలింగం

భారీ నంది విగ్రహం

వేరెవరికీ కడుపుకోత రాకూడదని..

అనారోగ్యంతో కుమారుడు మృతి చెందడంతో విలువైన భూమిని పాఠశాల ఏర్పాటుకు ఉచితంగా అందించారు ఆ దంపతులు. పొన్నూరు మండలం ములుకుదురుకు చెందిన కందుల భూషయ్య, కమలమ్మ దంపతులకు ఆరుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు. గ్రామంలో బడి లేకపోవడంతో అప్పట్లోనే చిన్న కుమారుడు పెద్ద తిరుపతి రాయుడిని గుంటూరులోని ఓ ప్రైవేటు పాఠశాల్లో ఆరో తరగతిలో చేర్చారు. అతను అనారోగ్యానికి గురై 1968లో చనిపోయాడు. తన కుమారుడు విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లడం వల్లనే మృతి చెందాడని భూషయ్య కలత చెందారు. గ్రామంలోనే పాఠశాల ఏర్పాటు చేయాలని అప్పటి రాజకీయ నాయకులు, అధికారులను ఆయన సంప్రదించడంతో అంగీకరించారు. దానికి గుంటూరు- బాపట్ల రోడ్డు వెంట ఉన్న 50 సెంట్ల భూమిని ఉచితంగా అందించాడు. 1970లో ఆ పాఠశాలను ప్రారంభించారు. తర్వాత భూషయ్య కూడా మృతి చెందారు. కుమారుడు జ్ఞాపకార్థం పాఠశాల ఆవరణలో మహాత్మా గాంధీ, కందుల పెద్ద తిరుపతి రాయుడు విగ్రహాలు ఏర్పాటు చేశారు. కందుల భూషయ్య గ్రామ సర్పంచిగా కూడా పని చేశారు. – న్యూస్‌టుడే, పొన్నూరు

కందుల భూషయ్య పాఠశాలకు కేటాయించిన స్థలం

తెలుగు వారి అభిమానం తగ్గేదే లే!

తెలుగువారు అభిమానించడం మొదలు పెట్టారంటే... మనవారా.. పరాయివారా.. అన్న తేడా ఉండదు. గుండెల్లో పెట్టుకుంటారనడానికి ఎన్నో దృష్టాంతాలు. దేశ స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ప్రజలు.. అదే సమయంలో గోదావరి జిల్లాలకు జల సిరులందించిన సర్ ఆర్థర్ కాటన్, తెలుగు భాషకు జీవం పోసిన సీపీ బ్రౌన్ వంటివారి సేవలను మరువలేదు. వారి విగ్రహాలు ఆవిష్కరించారు. కొన్ని చోట్ల గ్రంథాలయాలకు వారి పేర్లు పెట్టి వారిని సదా స్మరించుకుంటూనే ఉన్నారు. గుంటూరు జిల్లాకు వస్తే అరండల్, బ్రాడీ అనే కలెక్టర్లు ఆనాడు అందించిన సేవలకు గుర్తుగా నేటికీ వారి పేరు మీద రెండు ప్రాంతాలు కనిపిస్తున్నాయి. అప్పట్లో కృష్ణా, గుంటూరు జిల్లాలు ఒకే జిల్లాగా ఉండేవి. 1888 ప్రాంతంలో గుంటూరు రైల్వేస్టేషన్ ప్రారంభమైన కొద్దికాలానికి ఈ ప్రాంతంలో సామాజిక సేవలందించారు నాటి కలెక్టర్ అరండేల్. అందుకు కృతజ్ఞతగా ఆయన పేరుమీద గుంటూరు, విజయవాడ నగరాల్లో అరండల్‌పేటలు ఏర్పడ్డాయి. 1905లో అరండల్‌పేటకు పడమర దిక్కున నాటి గుంటూరు జిల్లా రెండో కలెక్టర్ బ్రాడీ పేరుతో బ్రాడీపేట నిర్మితమైంది. 1920 ప్రాంతంలో మహాత్మాగాంధీ ప్రభావంతో అరండల్‌పేట పేరును కొంతమంది గాంధీపేటగా మార్చారు. అలా కొంతకాలం పిలుచుకున్నా.. అనంతర కాలంలో అరండల్‌పేటగానే స్థిరపడిపోయింది.

– న్యూస్‌టుడే, గుంటూరు సాంస్కృతికం

MARGADARSI CHIT FUND PVT LTD.
Chit Groups are available at our ARUNDELPET Branch

Chit Group	Duration In Months	Monthly Installment	Chit Value
LT VV	50	2,00,000	1,00,00,000
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT C	50	30,000	15,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
FT VV	40	2,00,000	80,00,000
FT N	40	12,500	5,00,000
FT B	40	5,000	2,00,000
TT V	30	1,00,000	30,00,000
TT C	30	30,000	9,00,000

Please Contact Branch Manager Mr. G.SIVA RAMA KRISHNA, for further details. Mobile Nos. 96187-71325, 91549-87873 Landline: 0863-2353932.

బాల్ విసిరితే బాస్కెట్‌లో పడాల్సిందే

జాతీయస్థాయిలో రాణిస్తున్న ఈష

బాస్కెట్‌బాల్ కోర్టులో లేడి పిల్లలా గెంతుతూ.. ఎవరికీ చిక్కకుండా... బాస్కెట్‌లో బాల్ వేయడంలో అందె వేసిన చేయి ఆమెది. ఓ వైపు చదువు.. మరోవైపు క్రీడల్లో రాణిస్తోంది గుంటూరు నగరంలోని శ్రీనగర్‌కు చెందిన పదోతరగతి విద్యార్థిని ఈష.

శిక్షణ ఇలా: ఉదయం రెండు గంటలపాటు పాఠశాలలో. సాయంత్రం రెండు గంటలు పాటిబండ్ల సీతారామయ్య పాఠశాలలోని ఎస్‌సీఎస్- హెచ్.ఎఫ్. బాస్కెట్‌బాల్ అకాడమీలో.

ఎందుకిష్టమంటే.. అమెరికన్ బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు స్టెఫెన్ కర్రీని స్ఫూర్తిగా మక్కువ పెంచుకుని తల్లిదండ్రులు శిరీష, శ్రీనివాసరెడ్డికి చెప్పింది. వారి ప్రోత్సాహంతో ఏడో తరగతి నుంచి శిక్షణ పొందుతోంది.

విజయాలు: గుంటూరులో మూడేళ్ల క్రితం నిర్వహించిన రోటోఫెస్ట్ పోటీల్లో ఎక్కువ గోల్స్ చేసి జట్టును ద్వితీయస్థానంలో, రెండేళ్ల క్రితం ప్రథమస్థానంలో నిలిపింది. గతేడాది డెక్కన్ టోర్నమెంట్ పోటీల్లో బెస్ట్‌ప్లేయర్‌గా నిలిచింది. విజయవాడలో రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో రాణించి జట్టు రన్నరప్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించింది. రైఫిల్ షూటింగ్‌లోనూ విజయాలు సొంతం చేసుకుంది. చదువులోనూ 80 శాతం మార్కులతో ప్రతిభను చాటుతోంది.

జాతీయ స్థాయిలో: అండర్-14 స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ రాజస్థాన్‌లో నిర్వహించిన జాతీయపోటీల్లో ఆడింది. అదే సంవత్సరం భోపాల్‌లో జరిగిన పోటీల్లో అత్యధిక గోల్స్ చేసింది. గతేడాది కోల్‌కతాలో అండర్-16 జాతీయ పోటీల్లో, ఫిబ్రవరిలో చెన్నైలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో, పాండిచ్చేరిలో జాతీయస్థాయి పోటీల్లో, గోరఖ్‌పూర్‌లో కౌన్సిల్ ఫర్ ఇండియన్ సర్టిఫికెట్ ఎగ్జామినేషన్ పోటీల్లో గత సెప్టెంబరులో పంజాబ్‌లో జరిగిన జాతీయ జూనియర్ విభాగం పోటీల్లో ఆడింది.

లక్ష్యం: క్రీడా కోటాలో క్లాట్‌లో సీటు సాధించి లా పూర్తి చేయడం. నేషనల్ బాస్కెట్‌బాల్ అకాడమీ ఛాంపియన్ కావడం.

– న్యూస్‌టుడే, గుంటూరు క్రీడలు

మిర్చి... వేలాదిమందికి జీవితమిచ్చి

గుంటూరు మిర్చియార్డు సీజన్‌లో ఇలా...

ఎక్కడైనా పరిశ్రమ ఉందంటే ప్రత్యక్షంగా.. పరోక్షంగా ఎంతోమందికి ఉపాధి అవకాశాలు దొరుకుతుంటాయి. అదే ఒక మార్కెట్‌యార్డు ఏడాది పొడవునా.. వేలాదిమందికి జీవనాధారంగా ఉండడం అరుదైన విషయం. ఆ ఘనత గుంటూరు మిర్చి యార్డు సొంతం. యార్డుకు మిర్చి వచ్చిన వెంటనే వాహనాల నుంచి దించడం.. కమీషన్ ఏజెంట్ల దుకాణాల ఎదుట నెట్టు కట్టడం.. గ్రేడింగ్ చేయడం.. ఎండబెట్టడం.. బస్తాల్లో నింపి కుట్టడం.. బరువు తూచడం.. వ్యాపారులు కొన్నాక వాహనాల్లోకి లోడింగ్ చేయడం.. గోదాముకు తరలించడం.. తొడిమలు తీసే ప్రాంతానికి తీసుకెళ్లడం.. పని పూర్తయ్యాక కంటైనర్లలోకి లోడ్ చేయడం... శీతల గోదాముల్లో నిల్వ చేయడం... ఇలా వివిధ దశల్లో 365 రోజులూ పనులు దొరుకుతున్నాయి. రైతులు... వ్యాపారుల మధ్య కమీషన్ ఏజెంట్లు, వ్యాపారుల వద్ద గుమస్తాలు, లెక్కలు చూసే అకౌంటెంట్లు, మిర్చి రవాణాకు వాహనచోదకులు, ఎత్తుడు, దించుడు కూలీలు, బ్యాంకింగ్ సేవలందించేవారు.. అల్పాహార, భోజనశాలలు.. కారం మిల్లుల్లో పని చేసేవారు.. ఇలా.. యార్డుకు కిలో మీటరు పరిధిలో ఎన్నో విస్తరించాయి.

విభాగం	కార్మికుల సంఖ్య (సుమారుగా)
దింపుడు	5,000
ఎత్తుడు	6,000
రాశులు పోయడం	4,000
తొడిమలు తీసేవారు	20,000
లారీలు	1,000
డ్రైవర్లు, సిబ్బంది	3,000
శీతలగోదాముల్లో	4,000
శ్రీకాకుళం, ఒడిశాకూలీలు	3,000
బిహార్ కూలీలు	2,000

బతుకుదెరువుకు చిరునామా

ఇక్కడ స్థిరంగా పనులు లభిస్తుండడంతో రాష్ట్రం నుంచే కాకుండా బిహార్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల కూలీలు సైతం కుటుంబాలతో ఇక్కడికొస్తున్నారు. మండు వేసవిలో మిరప మంటెక్కిస్తున్నా... శారీరకంగా బాధ పెడుతున్నా.. ఆర్థిక అవసరాల కోసం ఓపిగ్గా భరించి మరీ పనులు చేస్తుంటారు. పదేళ్ల నుంచి ఇక్కడే స్థిరపడ్డ కుటుంబాలెన్నో. శీతలగోదాముల్లో సరకు లోడింగ్, అన్‌లోడింగ్ పనులు ఉత్తరాంధ్రవారే చేస్తున్నారు. గుజరాత్, రాజస్థాన్ సహా ఉత్తరాది రాష్ట్రాల మార్వాడీలు మిర్చి వ్యాపారంలో ప్రత్యేకంగా కనిపిస్తుంటారు. వీరిలో కొందరు ఇక్కడే స్థిరాస్తులు సమకూర్చుకున్నారు. అంతే కాదు.. ఆతిథ్య.. రవాణా రంగ అభివృద్ధిలో మిర్చిదే కీలక పాత్ర.

– న్యూస్‌టుడే, మిర్చియార్డు

WALK - IN INTERVIEWS
MAHAVEER FINANCE INDIA LTD., is looking for the Following Positions:
SALES MANAGERS
Sr.SALES EXECUTIVES
SALES EXECUTIVES
COLLECTION MANAGERS
COLLECTION EXECUTIVES
For Used Commercial Vehicles, Construction Equipment & Cars.
LOCATIONS: Vijayawada, Bhavanipuram, Gudivada, Guntur, Bapatla, Narasaraopeta
Qalification & Exp: 10th & Inter for Sr.Sales Executives & Sales Executives, Minimum Degree For Managers.Min 2 years experience in NBFC for Sales Managers and collection manager positions Min.1 Year Experience in relevant field for Sales Executive and Sr.Sales Excevire,collection executive positions. Freshers also can apply as sales executive.
Interview: 24/11/2025, Monday, 9.30AM onwards
MAHAVEER FINANCE INDIA LTD.,
Above Bakers Inn,# 52-1/1-2A,Arka Plaza,Veternary Colony, Vijayawada-8.
WhatsApp: 8522082223, tvrsarama@mahaveerfinance.com

అన్నదాతల గుండెల్లో విపత్తి

- ఇటీవల కురిసిన వర్షాలతో దెబ్బతిన్న పంట
- చేసేది లేక కలియదున్నేస్తున్న రైతులు

- **ప్రత్తిపాడు మండలంలోని** యనమదలకు చెందిన బొంతు సాంబశివరావు తను పండించిన పది హెక్టార్ల పత్తి పంటను ట్రాక్టర్ డ్రైవర్‌తో దున్నించేశారు.
- **గొట్టిపాడుకు** చెందిన రైతు ఆలపాటి సుబ్రహ్మణ్యం పెదనందిపాడు మండలంలోని కొప్పర్రులో సాగు చేసిన మూడు హెక్టార్లు పీకి గట్టుపై పడేశారు.
- **కొర్నెపాడు** గ్రామానికి చెందిన పి.నాగమల్లేశ్వరరావు రెండు హెక్టార్ల పంటను మేకలకు ఆహారంగా ఇచ్చేశారు.
- **పుల్లడిగుంటలోనూ** పంటను తొలగించేందుకు ఏడుగురు రైతులు సిద్ధమయ్యారు.

యనమదలలో పత్తి పంటను ట్రాక్టర్‌తో దున్నేస్తూ..

కన్న బిడ్డను సాకినట్లు పెంచిన పంటను బరువెక్కిన గుండెతో చేతులారా కలియదున్నేస్తుంటే ఆ రైతు పడే ఆవేదన ఎవరూ తీర్చలేనిది. పత్తి రైతులను సెప్టెంబర్, అక్టోబర్‌లలో కురిసిన వర్షాలు నిండా ముంచేశాయి. రోజుల తరబడి పంట నీటిలో నానడం, మొక్కలు కుళ్లిపోవడంతో గుడ్డి కాయలు ఏర్పడి పంట చేతికి అందకుండా పోయింది. వర్షాలు కురిశాక కూడా మిగిలిన పూత కాయలు ఏర్పడలేదు. మొక్కలు నిలువునా ఎండిపోవడంతో చేసేదిలేక పలువురు కర్షకులు ఆరుగాలం కోటి ఆశలు పెట్టుకుని సాగు చేసిన పంటను పొలంలోనే దున్నేస్తున్నారు. హెక్టారుకు 30 క్వింటాళ్ల దిగుబడి ఆశిస్తే కేవలం రెండు క్వింటాళ్లు మాత్రమే దక్కినట్లు కొందరు చెబుతున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం వ్యాప్తంగా సుమారు 6,019 హెక్టార్లలో రైతులు పత్తి సాగు చేశారు. చాలా మంది రైతులు జులై నెలలో నాట్లు వేసి. . ఎన్నో వ్యయప్రయాసల కోర్చి సాగు చేశారు. నవంబరులో ఫలసాయం కోసం ఎదురు చూస్తుండగా కురిసిన వానలు నష్టాలను మిగిల్చాయి. హెక్టారుకు రూ. లక్ష పెట్టుబడి పెట్టి సాగు చేపట్టారు. ఇప్పుడు పంట అందక అయోమయ స్థితిలో పడ్డారు. పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని ప్రభుత్వమే ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

మండలం	విస్తీర్ణం (హెక్టార్లలో)
కాకుమాను	100
వట్టిచెరుకూరు	977
పెదనందిపాడు	321
గుంటూరు గ్రామీణం	2136
ప్రత్తిపాడు	2485

– న్యూస్‌టుడే, వట్టిచెరుకూరు

రైతులు దాచుకున్న సొమ్ము దోచేశారు

నెలలుగా కొనసాగుతూనే ఉన్న విచారణ

న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించిన బాధితులు

మంగళగిరి, మంగళగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: కురగల్లు, మంగళగిరి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో రైతులు దాచుకున్న సొమ్ము వారికే తెలియకుండా దోచేశారు. ఏడాది కిందట జరిగిన ఈ ఘటనపై విచారణ ఇప్పటికీ కొనసాగుతోంది. పలువురు బాధితులు తమకు న్యాయం చేయాలని శనివారం మంగళగిరి గ్రామీణం పోలీసులను ఆశ్రయించడంతో ఈ అంశం తెరపైకి వచ్చింది. దీనిపై అప్పట్లో జీడీసీసీ బ్యాంక్ అధికారులు విచారణ చేపట్టారు. అప్పట్లో రూ.70 లక్షల వరకు రైతులు దాచుకున్న నగదును దోచుకున్నట్లు ప్రాథమిక విచారణలో గుర్తించారు. అనంతరం పూర్తి స్థాయి విచారణకు మళ్లీ ఓ అధికారిని నియమించారు.

నకిలీ పత్రాలతో ఏమార్చి... కురగల్లు, నీరుకొండకు చెందిన సుమారు 50 మంది రైతులు కురగల్లు సొసైటీలో సుమారు రూ.7 కోట్ల నగదు డిపాజిట్ చేశారు. ఈ నేపథ్యంలో సదరు ఉద్యోగులు రెండు ఖాతా పుస్తకాలను నిర్వహించి.. రైతులకు తెలియకుండానే నగదు విత్ డ్రా చేసుకున్నట్లు తెలిసింది. రైతులకు మాత్రం ఎప్పటికప్పుడు నకిలీ పత్రాలు ఇచ్చారు. ఈ వ్యవహారంలో కీలకంగా ఉన్న ఓ ఉద్యోగి అందుబాటులో లేడని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం జరుగుతుందో లేదోనన్న ఆందోళనలో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే ఉద్యోగి మంగళగిరి సొసైటీలోనూ సుమారు రూ.కోటి స్వాహా చేసినట్లు గుర్తించారు. కురగల్లు సొసైటీలో జరిగిన అవకతవకలపై విచారణ కొనసాగుతోందని, సొసైటీ కార్యదర్శిని అప్పట్లోనే సస్పెండ్ చేశారని జీడీసీసీ సీఈవో ఫణికుమార్ తెలిపారు.

Expert Advice
Exclusive Properties
Title Sponsor
SUNSIRI PROJECTS PVT. LTD.
VIJAYAWADA • AMARAVATI • GUNTUR
29th - 30th November-2025 Saturday - Sunday
Timing: 10am - 8pm
ప్రముఖ బిల్డర్లు, రియల్టర్లు, ఫర్నిచర్, ఇంటీరియర్స్ డెకొరేటర్స్, బిల్డింగ్ మెటీరియల్, సోలార్ మరియు రుణ సౌకర్యం కల్పించే బ్యాంకర్లు మరియు ఫైనాన్స్ సంస్థలు ఒకే వేదికపై. ఈనాడు ప్రాపర్టీ ఎక్స్‌పోకి విచ్చేయండి.
Powered by Sponsor: Harivillu Promoters & Developers Pvt. Ltd.
Diamond Sponsor: HOMELAND Home Land Avenue (P).Ltd
Gold Sponsor: VRR constructions
Silver Sponsor: CHATURBHUJA PROPERTIES & INFRA
ప్రవేశం ఉచితం
స్థలం: A. కన్వెన్షన్ సెంటర్, బందర్‌రోడ్, విజయవాడ
సమయం: ఉ. 10 గంటల నుండి సా. 8 గంటల వరకు
స్టాల్స్ బుకింగ్ కొరకు సంప్రదించండి
80080 03297, 74168 34488
TV Pratner: ETV
Digital Pratner: ETV Win, ఈనాడు.net
Radio Pratner: 91.9 FM Vijayawada

(c) eenadu

దేశభక్తి.. ఉజ్వల భవిత

ఎన్‌సీసీలో సత్తా చాటుతున్న యువతులు

నాయకత్వ లక్షణాలు అలవడ్డాయి

'బి' సర్టిఫికెట్ చేస్తున్నప్పుడు ట్రెక్కింగ్ శిబిరానికి హాజరయ్యా. ఇందులో భాగంగా కొండవీడు, కొండపల్లి కోటలను అధిరోహించాం. మొదట్లో కొంచెం భయంగా అనిపించేది. శిక్షకులు, తోటి క్యాడెట్ల తోడ్పాటుతో ఈ శిబిరం చక్కని జ్ఞాపకంగా మారింది. ఈ ఏడాది సికింద్రాబాద్‌లో జరిగిన ఆర్మీ ఎటాచ్‌మెంట్ శిబిరంలో పాల్గొన్నా. దేశరక్షణ కోసం సైనికులు ఎంతగా శ్రమిస్తున్నారో తెలుసుకున్నా. టీమ్ వర్క్, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడ్డాయి. భిన్న వ్యక్తుల స్వభావాలను అర్థం చేసుకొని వారితో సమన్వయం చేసుకునే లక్షణం ఏర్పడింది. కళాశాలలో సెకండ్ సీనియర్‌గా వ్యవహరిస్తున్నా.

- వెలివెల్లి మైత్రి, పెదగొట్టిపాడు

రాజేంద్రనగర్ (గుంటూరు), న్యూస్‌టుడే

సమాజానికి ఉత్తమ పౌరులను అందించడంలో కీలక పాత్ర వహిస్తూ రెండో సైన్యంగా గుర్తింపు పొందింది ఎన్‌సీసీ. పురుషులతోపాటు మహిళలు కూడా ఇందులో చేరి దేహదారుఢ్యం, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకుంటున్నారు. చక్కగా చదువుకుంటూ ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారు. ఎన్‌సీసీ జాతీయ శిబిరాల్లో పాల్గొనడంతో ఇతర ప్రాంతాల విశిష్టతను తెలుసుకోవడంతోపాటు నూతన పరిచయాలు ఏర్పడ్డాయని, ఫలితంగా కెరీర్‌లో తమ ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందని చెబుతున్నారు ఆర్వీఆర్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు. గత ఏడాది 'బి' సర్టిఫికెట్ పూర్తి చేసుకొని, ప్రస్తుతం 'సి' సర్టిఫికెట్‌కు సిద్ధమవుతున్న ఎన్‌సీసీ మహిళా క్యాడెట్ల గురించి ఆదివారం ఎన్‌సీసీ డే సందర్భంగా తెలుసుకుందాం.

ఆత్మవిశ్వాసం మెరుగు

ఈ ఏడాది మేలో నీలగిరికొండల్లో జరిగిన అఖిలభారత్ ట్రెక్కింగ్ శిబిరానికి హాజరై ఏపీ, తెలంగాణ డైరెక్టరేట్‌కు చెందిన 120 మందికి సీనియర్‌గా వ్యవహరించాను. సమయపాలన పాటిస్తూ, అందరినీ అలాగే ఆచరించేలా చేయడం ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఇతరులతో మాట్లాడడం, పరిస్థితులను అర్థం చేసుకొని దానికి అనుగుణంగా వ్యవహరించడం తెలుసుకున్నాను. ప్రస్తుతం కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లకు సీనియర్‌గా వ్యవహరిస్తున్నాను. ప్రాంగణ ఎంపికల్లో ఆక్మీ గ్రేడ్ కంపెనీకి ఎంపికయ్యాను. భవిష్యత్తులో సివిల్ సర్వీస్ ఉద్యోగిగా సేవలు చేయాలనేది లక్ష్యం.

- పర్వతనేని హర్షిత, వీరాపురం

పారాయణకు పేర్లు నమోదు చేసుకోండి

గుంటూరు సాంస్కృతికం: గుంటూరు శ్రీఆంజనేయం ఆధ్వర్యంలో 17వ ఏకాసన స్థిత లక్ష హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ జూపిటర్ ప్రసాద్ తెలిపారు. డిసెంబర్ 28వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల నుంచి గుంటూరులోని శ్రీపాటిబండ సీతారామయ్య ఉన్నత పాఠశాలలో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. 16 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్యక్రమానికి.. ఈ సంవత్సరం నవంబర్ 23న వెబ్‌సైట్ ద్వారా నమోదు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు www.jaihanuman.co.in లో ఉచితంగా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. పూజాసామగ్రి తదితరాలు తామే సమకూరుస్తామన్నారు. భక్తిభావంతో ఒకే ఆసనం మీద కూర్చుని లక్ష హనుమాన్ చాలీసాలో పాల్గొనేవారు మాత్రమే నమోదు చేసుకోవాలన్నారు. ఎన్ఆర్ఐ కళాశాలలు, సాహితీ సమాఖ్య, ది సెంట్రల్ పబ్లిక్ స్కూల్, ఎలైట్ సంస్థల సహకారంతో కార్యక్రమం జరుగుతుందని ప్రకటించారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
కాపు/ నాయుడు/ తెలగ కుల వధూవరులకు సువర్ణావకాశం
నేడు కాపు/ నాయుడు/ తెలగ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి కాపు/ నాయుడు/ తెలగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (23 నవంబరు 2025) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా యాప్ ద్వారా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: ఆలయాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక లక్ష్మీపద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన తులాభారం, పొంగలి షెడ్డు, కేశ ఖండనశాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆలయ ప్రాంగణంలోని ఖాళీ స్థలంలో భక్తులకు అవసరమైన వసతుల కల్పనకు అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం వంటి దాతలు 60 మంది ఆలయంలో సుమారు రూ.70 లక్షలతో అభివృద్ధి పనులు చేయించడం అభినందనీయమన్నారు. తొలుత అర్చకులు నాదెండ్ల మనోహరం దంపతులకు వేదాశీర్వచనం చేశారు. అనంతరం దాత తాడిబోయిన మల్లికార్జునరావు ఇచ్చిన రూ.5 లక్షల విలువ గల ఇత్తడి తులాభారానికి పూజలు చేసి ప్రారంభించారు. పొంగలి షెడ్డు, కేశ ఖండనశాల నూతన షెడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దుశ్శాలువాలతో దాతలను సత్కరించారు. కార్యక్రమంలో దాత కొత్త సుబ్రహ్మణ్యం, ఆలయ ఈవో వి.అనుపమ పాల్గొన్నారు.

తులాభారానికి పూజలు చేస్తున్న మంత్రి మనోహర్ దంపతులు

భూసేకరణ ఇబ్బందులను సీఎం దృష్టికి తీసుకెళ్తాం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు ఛానల్ విస్తరణకు సంబంధించి నాలుగు గ్రామాల్లో భూములిచ్చే రైతులకు నష్టపరిహారం విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం గుంటూరు ఛానల్ విస్తరణ, ఐసీడీఎస్ పరిధిలోని పథకాల అమలుపై సమీక్షించారు. పెమ్మసాని మాట్లాడుతూ ఏడు గ్రామాల్లో భూ సేకరణ ప్రక్రియ డిసెంబరు నెలాఖరుకు పూర్తవుతుందని, భూములిచ్చిన రైతులకు పరిహారం మంజూరైతే జనవరిలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఏడు గ్రామాల్లో రైతులకు నష్టపరిహారం అందజేయడంపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశామన్నారు. ఏదేమైనా 2026 మార్చి నాటికి భూ సేకరణ పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఐసీడీఎస్ శాఖపై సమీక్షిస్తూ జిల్లాలో అద్దె భవనాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని కేంద్రాల్లో మౌలిక సదుపాయాల అవసరాల వివరాలు అందిస్తే అభివృద్ధికి సీఎస్ఆర్ ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు తక్కువగా ఉంటుందని, అందుకు వివిధ కారణాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలు వాటిని పరిశీలించాలని, తాను కూడా త్వరలో అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలిస్తానన్నారు. గుంటూరు పశ్చిమలో పది అంగన్‌వాడీ కేంద్రాలను మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ మహిళలకు వన్‌స్టాప్ సెంటర్‌ను మరింత పటిష్ఠంగా అమలు చేసేలా కృషి చేస్తామన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు, గుంటూరు ఆర్డీవో కె.శ్రీనివాసరావు, జలవనరుల శాఖ, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పెమ్మసాని చంద్రశేఖర్, చిత్రంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే రామాంజనేయులు

చట్టాలపై అవగాహన అవసరం

పొన్నూరు, న్యూస్‌టుడే: చట్టాలపై ప్రతి పౌరుడికి తప్పని సరిగా అవగాహన ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ బి.సాయి కల్యాణ చక్రవర్తి పేర్కొన్నారు. శనివారం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లా, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ఏఎల్ఎస్ఏ నూతన మాడ్యూళ్లపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకుని దేశానికి బలమైన స్తంభాలుగా ఎదగాలన్నారు. వీటిని తెలుసుకోవడం వల్లే తమ హక్కులు, బాధ్యతలు ఏమిటో ప్రజలు స్పష్టంగా అర్థం చేసుకోగలరన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, సివిల్ జడ్జి(సీనియల్ డివిజన్) సయ్యద్ జియావుద్దీన్, గుంటూరు మొదటి అడిషినల్ సివిల్ జడ్జి(సీనియల్ డివిజన్) వై.గోపాలకృష్ణ, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గాయత్రి, విజ్ఞాన్ అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి కల్యాణచక్రవర్తి

జనసేన కార్యకర్తల కుటుంబాలకు బీమా చెక్కుల పంపిణీ నేడు

తాడేపల్లి, న్యూస్‌టుడే: జనసేన పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేస్తూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన 220 మంది క్రియాశీలక కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆదివారం తాడేపల్లిలోని అన్నపూర్ణ కన్వెన్షన్‌లో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబు చేతుల మీదుగా బీమా చెక్కులు పంపిణీ చేయనున్నట్లు ఆ పార్టీ నాయకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షలు చొప్పున రూ.11 కోట్లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

మొండి బకాయిదారుల నీటి కనెక్షన్లు తొలగిస్తాం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పన్ను వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, మొండి బకాయిదారుల ఇళ్లు, వాణిజ్య సంస్థల నీటి కనెక్షన్లు తొలగించాలని పరిపాలన కార్యదర్శులు, ఆర్ఐలను కమిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం 'ఈనాడు'లో ప్రచురితమైన 'నీటి పన్నంటే.. నిర్లక్ష్యమంట' కథనానికి స్పందించిన ఆయన కౌన్సిల్ హాల్‌లో రెవెన్యూ విభాగం సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ వార్డు సచివాలయాల వారీగా పన్ను వసూళ్లలో నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. పన్ను వసూళ్లలో జీరో శాతంతో ఉన్న పరిపాలన కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అదనపు కమిషనర్‌ను ఆదేశించారు. వచ్చే వారం జరిగే సమీక్షా సమావేశం నాటికి పురోగతి చూపించకుంటే విధుల నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. బకాయిదారులకు నోటీసులు ఇవ్వాలని, స్పందించకుంటే రెడ్ నోటీసులిచ్చాక ట్యాప్, డ్రైయినేజీ కనెక్షన్లు తొలగించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఓబులేసు, డీసీ సీహెచ్.శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు రవికిరణ్‌రెడ్డి, మదన్‌గోపాల్, రెహ్మాన్, సాదిక్ బాషా, ఆర్ఐలు, పరిపాలన కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసులు

వచ్చే ఏడాది మరో 600 మంది విద్యార్థినులకు వసతి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: కమ్మజన సేవా సమితి ఆధ్వర్యంలో అత్యాధునిక వసతులతో నిర్మిస్తున్న నూతన వసతిగృహంలో వచ్చే విద్యా సంవత్సరానికి కనీసం మరో 600 మందికైనా వసతి కల్పిస్తామని ఉపాధ్యక్షులు చుక్కపల్లి రమేష్ వెల్లడించారు. ఆడిటర్ కొమ్మినేని రంజిత్‌కుమార్ తన భార్య రాజ్యలక్ష్మి జ్ఞాపకార్థం రూ.6 లక్షల విరాళం అందజేశారు. దీనికి సంబంధించిన చెక్కును ఆయనతో పాటు కోడళ్లు శ్యామలదేవి, త్రివేణిలు సమితి గౌరవ సలహాదారు వంకాయలపాటి బలరామకృష్ణయ్య, కార్యదర్శి కన్నెగంటి బుచ్చయ్య చౌదరికి ఇచ్చారు. ఆరుగురు విద్యార్థినులకు వసతి కల్పించే ఒక గదికి రూ.6 లక్షలు విరాళం ఇవ్వడం వల్ల తన భార్య ఆత్మ శాంతిస్తుందని రంజిత్‌కుమార్ పేర్కొన్నారు. సమితి ఉపాధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ దాతల స్పందన బాగుందన్నారు. స్వచ్ఛందంగా వచ్చి విరాళాలు అందజేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో కోశాధికారి కావూరి రవిచంద్ర, సభ్యులు వడ్లమూడి శివరామకృష్ణయ్య, మర్రిపూడి సీతారామయ్య, కట్టా శివాజీ తదితరులు పాల్గొన్నారు.

బలరామకృష్ణయ్యకు చెక్కు అందజేస్తున్న రంజిత్‌కుమార్, శ్యామలదేవి, త్రివేణి

తెనాలి మండల పరిషత్తు కార్యాలయంలో

నిధుల వ్యయంపై ఫిర్యాదులు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: తెనాలి మండల పరిషత్తు కార్యాలయం నిధుల వినియోగంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే ఫిర్యాదులు జిల్లా పరిషత్తు అధికారులకు అందాయి. యోగాంధ్ర, స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలకు నిధులు ఖర్చు చేయడంపై ఆరోపణలు వచ్చాయి. ఎన్నికల సమయంలో విడుదలైన నిధుల నుంచి రూ.2 లక్షల చొప్పున రెండు సార్లుగా వ్యక్తిగతంగా చెక్కు రాసుకొని నిధులు డ్రా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో విచారణ చేసి నివేదిక ఇవ్వాలని జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు జడ్పీ గణాంకాధికారి పి.శామ్యూల్‌పాల్‌ని ఆదేశిస్తూ ఉత్తర్వు జారీ చేశారు. దీనిపై పలు అంశాలు వినవస్తున్నాయి. సీఈవో జ్యోతిబసు ఇటీవల మండల పరిషత్తు కార్యాలయాన్ని సందర్శించినప్పుడు రికార్డులు పరిశీలించగా.. నిధుల వినియోగంలో నిబంధనలు అతిక్రమించినట్లు గుర్తించారు. దాంతో పూర్తి స్థాయి విచారణకు అధికారిగా శామ్యూల్‌పాల్‌ను నియమించారు. ఆయన విచారణ చేసిన తర్వాతనే నిధుల దుర్వినియోగం జరిగిందా? లేదా? అనేది తేలనుంది. విచారణకు ఆదేశించిన మాట వాస్తవమేనని సీఈవో జ్యోతిబసు తెలిపారు.

క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న ముఠాను మంగళగిరి గ్రామీణ పోలీసులు పట్టుకున్నారు. డీఎస్పీ మురళీకృష్ణ శనివారం విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. చినకాకాని ప్రాంతంలోని ఎస్వీఎన్ రెసిడెన్సీ అపార్టుమెంట్‌లో క్రికెట్ బెట్టింగ్ జరుగుతోందని ఎస్సై చిరుమామిళ్ల వెంకట్‌కు అందిన సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేశారు. అక్కడ ఉన్న కొక్కిలిగడ్డ ఏసన్నను అదుపులోకి తీసుకుని విచారించగా పలు వివరాలు వెల్లడించాడు. ఆ మేరకు నిందితులు ఇందుకూరి బాలకృష్ణ రాజు, మనోహర్, ప్రవీణ్, సూర్యప్రకాశ్‌లను ఈ నెల 21న ఎన్ఆర్ఐ జంక్షన్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుల నుంచి రూ.6,30,000 నగదు, ఐదు ల్యాప్‌టాప్‌లు, 32 మొబైల్ ఫోన్లు, 22 బ్యాంక్ పాస్‌బుక్స్, 11 చెక్ బుక్స్, 30 ఏటీఎం కార్డులతోపాటు ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ మురళీకృష్ణ వెల్లడించారు. మనోహర్ అనే వ్యక్తి ఆన్‌లైన్ గేమింగ్‌కు అలవాటు పడి టెలిగ్రాం యాప్ ద్వారా 'హుబ్లీ బుక్ డాట్ కామ్' పేరుతో బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బెట్టింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో గ్రామీణ సీఐ ఏ.వి బ్రహ్మం, కె.అంకమ్మరావు, జి.శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ మురళీకృష్ణ

1.8 కిలోల గంజాయి స్వాధీనం

నలుగురి అరెస్టు

పట్నంబజారు, న్యూస్‌టుడే: గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులను శనివారం లాలాపేట పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు తూర్పు విభాగపు డీఎస్పీ అబ్దుల్ అజీజ్ విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. లాలాపేటకు చెందిన షేక్ ఖాజామియా, షేక్ మస్తాన్, షేక్ మహబూబ్ సుబానీ, గన్నవరపు తేజ మునిగడలో గంజాయి కొనుగోలు చేసి... ప్యాకెట్ల రూపంలో పెదకాకాని, పేరేచర్ల తదితర ప్రాంతాల్లో యువకులకు అమ్ముతున్నారు. శనివారం ఎస్సై అనిల్‌రెడ్డికి వచ్చిన సమాచారం మేరకు పోలీసులు బీఆర్ స్టేడియం సెంటర్లోని కోడిగుడ్డు సత్రంలో 10వ నంబరు దుకాణంపై దాడులు చేశారు. ఖాజామియా, మస్తాన్, సుబానీ, తేజలను అరెస్టు చేసి వారి నుంచి 1.800 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కొనుగోలు చేసిన 8మంది యువకుల గురించి ఆరా తీస్తున్నట్లు డీఎస్పీ అబ్దుల్ అజీజ్ తెలిపారు. విలేకర్ల సమావేశంలో సీఐ శివప్రసాద్, ఎస్సై అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ అబ్దుల్ అజీజ్

సహజీవనం చేస్తున్న మహిళపై కత్తితో దాడి

- నేరాన్ని మరో వ్యక్తిపై నెట్టేందుకు నిందితుడి యత్నం
- సాంకేతికత ఆధారంగా అదుపులోకి తీసుకున్న పోలీసులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: సహజీవనం చేస్తున్న మహిళపై విచక్షణా రహితంగా కత్తితో దాడి చేయడంతో పాటు ఆమెను ఆసుపత్రిలో చేర్చి.. ఆ నేరాన్ని మరొకరిపై నెట్టే ప్రయత్నం చేసిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈఘటనకు సంబంధించి తెనాలి ఒకటో పట్టణ పోలీసులు శనివారం తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని రాజుల కాలనీకి చెందిన ఉష భర్తతో మనస్పర్థల కారణంగా 15 ఏళ్లుగా విడిగా ఉంటోంది. ఆమె గతంలో తెనాలి బోస్‌రోడ్డులోని ఓ హోటల్‌లో పని చేస్తున్న సమయంలో.. భార్యతో విడిపోయి అక్కడే టీ మాస్టర్‌గా పనిచేసే విజయ్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆ హోటల్ మూతపడటంతో 2021లో నందిగామ వెళ్లి, అక్కడ మరో హోటల్‌లో పనిచేశారు. ఆ సమయంలో ఉష మరో వ్యక్తితో సన్నిహితంగా ఉండటంతో విజయ్ అతడిని హత్య చేసి, ఉషను కూడా గాయపరిచాడు. ఆ కేసులో విజయ్ అరెస్టయి జైలు నుంచి విడుదలైన తర్వాత, తిరిగి ఉష వద్దకు వచ్చి ఆమెను మచ్చిక చేసుకున్నాడు. ఇద్దరు కలిసి తెనాలిలో ఉంటున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌కు చెందిన అభిషేక్‌తో ఉషకు కొద్ది నెలల క్రితం పరిచయమైంది. తాను అభిషేక్‌తోనే ఉంటానని చెప్పడంతో కోపం పెంచుకున్న విజయ్.. శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ఉషతో గొడవపడి కత్తితో విచక్షణారహితంగా దాడిచేసి గాయపరిచాడు. అనంతరం నేరం చేసింది అభిషేక్ అని పోలీసులకు చెబుతానంటేనే ఆసుపత్రికి తీసుకెళతానని బెదిరించాడు. బాధితురాలు సరే అనడంతో తెనాలి ఆసుపత్రికి తీసుకెళ్లాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి ఆరా తీయగా.. దాడి చేసింది అభిషేక్ అని చెప్పారు. అయితే అభిషేక్ ఫోన్ లొకేషన్ ఆధారంగా అతడు కొద్ది రోజులుగా హైదరాబాద్‌లో ఉంటున్నట్లు తేలింది. అనంతరం పోలీసులు ఘటన జరిగిన ఇంటిని పరిశీలించారు. అక్కడ బాధితురాలి తల్లితో మాట్లాడగా.. రాత్రి ఇద్దరూ గొడవపడ్డారని, విజయ్ ఉషను కత్తితో పొడిచినట్లు చెప్పారు. దీనికి తోడు విజయ్ ఫోన్ లొకేషన్ కూడా అక్కడే చూపడంతో అతడే నిందితుడని గుర్తించి, పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలు గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతోంది. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

నిర్మాణాలను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

స్టీల్ వంతెనను మూడు నెలల్లో పూర్తి చేయండి

తాడేపల్లి, న్యూస్‌టుడే: ప్రకాశం బ్యారేజీ మార్గంలోని పాత జాతీయ రహదారిని అనుసంధానం చేస్తూ సీతానగరంలో కృష్ణా పశ్చిమ డెల్టా కాలువపై స్టీల్ వంతెన నిర్మాణ పనులను మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ, ఏడీసీఎల్, సీఆర్డీఏ అధికారులతో కలిసి శనివారం ఉదయం పరిశీలించారు. పీడబ్ల్యూడీ వర్క్‌షాప్ వద్ద వంతెనకు సంబంధించి ఏర్పాటు చేసిన పిల్లర్లను పరిశీలించారు. పనులను మూడునెలల్లో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి ఉండవల్లి, పెనుమాకలో ఇంకా ఆరెకరాల వరకు భూ సమీకరణ జరగాల్సి ఉంది. ఆ ప్రాంతాన్ని ఆయన అధికారులతో కలసి పరిశీలించి పలు సూచనలు చేశారు.

MARGADARSI CHIT FUND PVT LTD.
Chit Groups are available at our MANGALAGIRI Branch

Chit Group	Duration In Months	Monthly Installment	Chit Value
FT D	40	50,000	20,00,000
FT Z	40	25,000	10,00,000
FT N	40	12,500	5,00,000
FT B	40	5,000	2,00,000
FT W	40	2,500	1,00,000

Please Contact Branch Manager Mr. K. HARI SURI BABU for further details.
Mobile No. 80084-35666, 9381401759 Landline: 08645-297993

అమరేశ్వర ఆలయ ఆదాయం రూ.1.57 కోట్లు

అమరావతి, న్యూస్‌టుడే : పంచారామ క్షేత్రమైన అమరావతి అమరేశ్వరాలయానికి కార్తికమాసం సందర్భంగా రూ. 1,57,82,956 ఆదాయం చేకూరింది. శనివారం ఆలయంలో హుండీలను తెరిచి లెక్కించారు. అనంతరం ఆదాయ వివరాలను ఈవో రేఖ తెలియజేశారు. ప్రత్యేక దర్శనం ద్వారా రూ.46,86,050, అభిషేకాలు రూ.14,91,900 కార్తికమాస పరోక్ష నిత్యాభిషేకాలు రూ.13,95,000, లడ్డూ ప్రసాదం రూ.20,40,495, అన్నదాన విరాళాలు రూ.6,37,384, లక్ష్యబిల్వార్చన ద్వారా రూ.3,02,900, విరాళాలు, ఇతర సేవల ద్వారా రూ.1,95,425, హుండీల ద్వారా రూ.50,33,802 ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. హుండీల లెక్కింపులో ధర్మకర్తల మండలి సభ్యులు వీరబాబు, శివశంకర్, వెంకట్రావు, నాగేశ్వరశర్మ, జ్వాలా, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

హత్య కేసులో నలుగురి అరెస్టు

నిందితుల్లో ఇద్దరు బాలురు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట): వినుకొండలో యువకుడి హత్య చేసిన కేసులో నలుగురిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ హనుమంతరావు తెలిపారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈపూరు మండలం అంగలూరుకు చెందిన అచ్చుకట్ల రాంబాబు (22)కు చిన్నతనంలోనే తల్లిదండ్రులు మృతిచెందారు. ఏడాదిగా వినుకొండ ఓబయ్య కాలనీ మొదటి లైన్‌లో ధనలక్ష్మి అనే మహిళ వద్ద ఉంటూ చిన్న పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 10న పల్లె మరియబాబు అనే వ్యక్తి మద్యం తాగి ఓబయ్య కాలనీలో ఓ చోట నిలుచున్నాడు. అటుగా వెళ్తున్న రాంబాబు తనను చూసి ఉమ్మి వేశాడని ఆరోపిస్తూ అతనిపై దాడి చేశాడు. దీంతో రాంబాబు తిరగబడ్డాడు. ఈ విషయాన్ని భవాని అనే మహిళ మరియబాబు కుమారులు వినయ్, ఇద్దరు బాలురు, అతని బంధువులు మరో ఇద్దరు బాలురకు సమాచారం ఇచ్చింది. వెంటనే అక్కడకు చేరుకున్న వాళ్లు రాంబాబుపై కాళ్లు, చేతులు, రాళ్లతో విచక్షణ రహితంగా దాడి చేశారు. వినయ్ తన చేతికున్న కడియంతో పొట్టలో బలంగా కొట్టడంతో స్పృహ కోల్పోయిన రాంబాబు చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు నమోదు చేసిన వినుకొండ పోలీసులు శనివారం మరియబాబు, వినయ్, ఇద్దరు బాలురను అరెస్టు చేశారు. బాలురను జువైనల్ హోంకు తరలించారు. మరో ముగ్గురు (మహిళ, మరో ఇద్దరు బాలురు) పరారీలో ఉన్నారని త్వరలోనే వారిని అరెస్టు చేస్తామని డీఎస్పీ తెలిపారు. ఆయన వెంట వినుకొండ సీఐ ప్రభాకర్ ఉన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 108, రిటైల్ ధర - 135, చికెన్ విత్‌స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్ - 223.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -103 రిటైల్ ధర 130 చికెన్ విత్ స్కిన్ - 189, చికెన్ స్కిన్‌లెస్ - 215.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 117, 124, 136 చికెన్ విత్ స్కిన్ - 222 చికెన్ స్కిన్‌లెస్ - 232.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 660 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.102/-.

ఒక వారంలో డెంటల్ ఇంప్లాంట్స్ తో మీ చిరు నవ్వును మెరుగు పరుచుకోండి

Elegance Restored. Confidence Redefined.
A Confydentz Smile - Timeless and True.

డా॥ రంజిత్ కుమార్ పెరవలి
MDS; ORAL & Maxillofacial surgeon
Fellow of International Congress of oral Implantology
Masters & Teacher In International Implant foundation
కాన్ఫిడెంట్జ్ డెంటల్ & ఇంప్లాంట్స్ సెంటర్
విద్యానగర్ మెయిన్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు.
095422 76777

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

సాంస్కృతిక ఉత్సవాలతో మనోవికాసం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: యువత విజ్ఞానం, నైపుణ్యంతో అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. జిల్లా యువజన సేవలు, స్టెప్ విభాగం ఆధ్వర్యంలో గుంటూరు బ్రాడీపేటలోని బండ్లమూడి హనుమాయమ్మ మహిళా కళాశాలలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు శనివారం జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన మాధవి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం జ్యోతి వెలిగించి యువజనోత్సవాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొనడం ద్వారా మనోవికాసాన్ని పొందుతారన్నారు. మహిళలు, బలహీనవర్గాల సమానత్వానికి, సాంఘిక దురాచారాలను అరికట్టడానికి కృషి చేసిన త్యాగమూర్తులు నిజమైన హీరోలని.. వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జిల్లా స్టెప్ సీఈవో టి.వి.విజయలక్ష్మి యువతకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి దుర్గాబాయి, బీహెచ్ మహిళా కళాశాల ప్రిన్సిపల్ కౌసల్య, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సుధాకర్, జిల్లా స్టెప్ మేనేజర్ బి.రాధిక, యువతీయువకులు పాల్గొన్నారు. అనంతరం యువత తమ ప్రదర్శనలు ఇచ్చారు.

యువత నృత్య ప్రదర్శన

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

తెనాలి

•తెనాలి •పొన్నూరు

మానవత సంస్థకు పురస్కారం

పురస్కారంతో మానవత ప్రతినిధులు

తెనాలి టౌన్: మానవత సంస్థ, తెనాలి శాఖ సౌత్ ఇండియా సీఎస్ఆర్ సమ్మిట్ పురస్కారం అందుకున్నట్లు ప్రాంతీయ ఛైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం, తెనాలి శాఖ ఛైర్మన్ డాక్టర్ కొలసాని రాంచంద్ శనివారం తెలిపారు. 90 సంవత్సరాల దాటిన పెద్దల యోగక్షేమాలు విచారించి, వారి జీవితానుభవాల్ని సమాజానికి అందిస్తున్న కార్యక్రమానికి ఈ పురస్కారం దక్కిందని, గత వారం హైదరాబాద్‌లో జరిగిన వేడుకలో హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నట్లు వివరించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: లైన్ల నిర్వహణ పనుల నిమిత్తం తెనాలి ఆటోనగర్, పారిశ్రామికవాడ, కొవరం, సోమసుందరపాలెం, తెల్లప్రోలు, కంచర్లపాలెం తదితర ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ ఆశోక్‌కుమార్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం: 1200
అత్యల్పం: 800
సగటు: 1000

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

స్పందనకు వందనం

❑ తెనాలి పట్టణ వెంకటకృష్ణారావు నాయుడు వీధిలో వ్యర్థాలు పేరుకుపోయాయని స్థానికులు 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తేగా.. మున్సిపల్ అధికారులు స్పందించి సమస్య పరిష్కరించారు. ❑ తెనాలి పట్టణ టూటౌన్ పోలీస్‌స్టేషన్ రోడ్డు పాలాద్రి కాలువ పూడికతో నిండిపోయిందని స్థానికులు 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తేగా.. మున్సిపల్ అధికారులు స్పందించి సమస్య పరిష్కరించారు. ❑ తెనాలి పట్టణ గాంధీ నగర్‌లో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. మున్సిపల్ అధికారులు స్పందించి.. మరమ్మతులు చేయించారు. **-న్యూస్‌టుడే, తెనాలి టౌన్.**

❑ 'మేమున్నాం... మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పొన్నూరు వైష్ణవీ నగర్‌లోని మురుగు కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను కార్మికులతో తీయించారు. **- న్యూస్‌టుడే, పొన్నూరు**

? తెనాలి పట్టణ కొత్తపేట పాత ప్రభుత్వ వైద్యశాల వెనుక రోడ్డులో వ్యర్థాలు పేరుకుపోయాయి. **-శ్రీనివాసశాస్త్రి, కొత్తపేట.** ✔ వ్యర్థాలు తరలిస్తాం.

? తెనాలి పట్టణ నాలుగు వరుసల రోడ్డు మార్కెట్ ప్రాంతంలో ప్రధాన దీపాలు వెలగడం లేదు. **-నరేంద్ర, తెనాలి.** ✔ మరమ్మతులు చేయిస్తాం. **-పై ప్రశ్నలకు మున్సిపల్ కమిషనర్ రామఅప్పల నాయుడు సమాధానాలు ఇచ్చారు. -న్యూస్‌టుడే, తెనాలి టౌన్.**

? పొన్నూరులోని 19వ వార్డు ఎస్టీ కాలనీలో వీధి దీపం వెలగడం లేదు. **- సీహెచ్.సుబ్బారావు, 19వ వార్డు .**
✔ పాడైపోయిన వీధి దీపాన్ని బాగు చేయిస్తాం.
- షేక్ హసీనా, పురపాలక సంఘం సహాయ ఇంజినీరు.

? పొన్నూరులోని నేతాజీ నగర్‌లో మూడు రోజులు నుంచి చెత్త తొలగించ లేదు. **- పి.శాంతి, స్థానికురాలు.** ✔ చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. **- పోతురాజు, ప్రజారోగ్యశాఖాధికారి.** – న్యూస్‌టుడే, పొన్నూరు

పెరిగిన ఖర్చులు.. భారమైన కోతలు

పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరు మండల పరిధిలోని గాయంవారిపాలేనికి చెందిన కౌలు రైతు ఈమని సుధాకర్ రెడ్డి 20 ఎకరాలను కౌలుకు తీసుకుని వరి సాగు చేసి దానిపై సుమారు రూ.15 లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. ఇటీవల వచ్చిన మొంథా తుపాను ప్రభావానికి పైరు నేల వాలింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం 16 ఎకరాలు వరి కోత యంత్రం ద్వారా నూర్పిళ్ల నిర్వహించారు. నేల వాలిన పంటను కోయడానికి దాదాపు 52 గంటల సమయం పట్టింది. అందుకు రూ.1.82 లక్షలు చెల్లించినట్లు ఆయన చెప్పారు.

దండమూడి శివారులో యంత్రంతో నూర్పిళ్లు

తేమ శాతం ఎక్కువగా ఉంది..

జిల్లాలో సుమారు 61 వేల హెక్టార్లలో వరి సాగైనట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. గత నెలలో తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిశాయి. దాంతో పంట పొలాల్లో నీరు చేరింది. పైరు భారంగా మారి ఎక్కువ పొలం నేల వాలిపోయింది. దీనికి తోడు ఖర్చులు పెరగడంతో అన్నదాతలు యంత్రాలతో నూర్పిళ్లు నిర్వహించడానికి మొగ్గు చూపుతున్నారు. భూమిలో తేమ శాతం ఎక్కువగా ఉండడంతో, యంత్రాలకు అదనపు సమయం పడుతుంది. ఎకరానికి 3 గంటల నుంచి 3.30 గంటల సమయం పడుతుందని రైతులు చెబుతున్నారు.

ఎకరానికి రూ.7వేల భారం

గతేడాది గంటకు రూ.3 వేలు చెల్లించగా, నేడు గంటకు రూ.3,500 చెల్లిస్తున్నామని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. దీంతో ఎకరానికి అదనంగా రూ.ఏడు వేలు భారం పడినట్లు వాపోతున్నారు. ఇటీవల తుపాను ప్రభావంతో ఈదురు గాలులు వీచి పొన్నూరు, చేబ్రోలు, పెదకాకాని, తెనాలి, కాకుమాను తదితర ప్రాంతాల్లోని వరి పైరు పడిపోయింది. దాన్ని కోసేందుకు కూలీలు ఎకరానికి రూ.7 వేల నుంచి రూ.8 వేల వరకు అడుగుతున్నారు. మరోసారి వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు.

చరవాణులతో సమయం వృథా చేసుకోవద్దు

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలు అందించిన ప్రిన్సిపల్ మాధురి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: చరవాణులతో విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని పలువురు విద్యార్థులు పేర్కొన్నారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా శనివారం పట్టణ చెంచుపేటలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో 'విద్యార్థుల జీవితాలపై చరవాణుల ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు. పోటీలో జి.తేజస్విని (తొమ్మిదో తరగతి), బి.చరిత (పదో తరగతి), ఆర్.వరుణ్‌తేజ్ (ఏడో తరగతి) వరుసగా తొలి మూడు స్థానాలు సాధించగా.. ప్రిన్సిపల్ కె.మాధురి వారిని అభినందించి బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు.

రూ.కోటితో అభివృద్ధి పనులు

భవనాల సముదాయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి మనోహర్, పక్కన సతీమణి మనోహరం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: చారిత్రక ఆలయంలో సుమారు రూ.కోటితో అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక గాడిబావి సెంటర్‌లోని సీతారామాంజనేయస్వామి ఆలయంలో నూతన భవనాల సముదాయాన్ని ఆయన ప్రారంభించారు. తొలుత అర్చకులు మంత్రి మనోహర్, డాక్టర్ మనోహరం దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కోగంటి రాంబాబు, ఈవో అమరనాథ్, ఇన్‌స్పెక్టర్ శారదా తదితరులు పాల్గొన్నారు.

గౌతు లచ్చన్న విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి టాంక్ బండ్‌పై ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు శనివారం కోరారు. ఈ మేరకు మంత్రి నాదెండ్ల మనోహర్‌ను తెనాలిలోని కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించినట్లు వివరించారు. జొన్నాదుల వెంకటేశ్వరరావు, కుర్రా శ్రీను, శ్రీనివాసరావు, స్వాములు, సురేష్, అయ్యప్ప తదితరులు ఉన్నారు.

వారాహిమాత సేవలో పెమ్మసాని

అమ్మవారికి పూజలు చేస్తున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

కొల్లిపర, న్యూస్‌టుడే: కొల్లిపర మండలం కుంచవరం గ్రామంలోని వారాహి అమ్మవారిని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం సాయంత్రం దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై మహాసభల్లో చర్చిస్తాం

ఏఎన్‌యూ : డెహ్రాడూన్‌లో ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించే అఖిల భారతీయ విద్యార్థి ఫెడరేషన్ 71వ మహాసభల గోడపత్రులను రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్లవరపు పవన్ కుమార్ ఏఎన్‌యూలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, యువత, జాతీయత ఆధారంగా ఏబీవీపీ దేశవ్యాప్తంగా ఉద్యమాలను నిర్వహిస్తోందని చెప్పారు. దేశవ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలపై ఈ మహా సభల్లో చర్చిస్తామని చెప్పారు. పలు సమస్యలపై తీర్మానాలను ప్రవేశ పెడతామన్నారు. ఏబీవీపీ నాయకులు గంగాధర్, రామ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

మాటలు కాదు.. మార్చురీ బాక్స్ కావాలి

వైకాపా పాలనలో స్థానిక ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీ బాక్స్ పాడైంది. అప్పటి పాలకులు నూతన బాక్స్ కొనుగోలు చేస్తామని ప్రకటించి ఆ హామీని అమలు చేయలేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్యశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కొంత కాలం క్రితం రూ.6 కోట్లు నిధులు మంజూరు చేసింది. దీనిపై వైద్యశాల సూపరింటెండెంట్ ఫిరోజ్‌ఖాన్ స్పందిస్తూ.. మార్చురీ బాక్స్‌లు పాడైపోవడంతో వాటి స్థానంలో కొత్తవి అందించమని ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపించినట్లు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. **- న్యూస్‌టుడే, పొన్నూరు**

తీగల ఆధారంగా.. నిత్యం భయంగా..!

పట్టణ పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన గోలిడొంక లేఔట్‌లో విద్యుత్తు సరఫరా కోసం మూడేళ్ల కిందట వేసిన స్తంభాల్లో ఒకటి విరిగి.. తీగల ఆధారంతో పక్కకు ఒరిగి ప్రమాదకరంగా ఉంది. దీంతో స్థానికులు అటువైపు వెళ్లాంటేనే భయపడుతున్నారు. ఎప్పుడు కూలి ఎవరి మీద పడుతుందోనన్న ఆందోళన వారిని నిత్యం వెంటాడుతోంది. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. - **తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే:**

వంతెన శిథిలం.. అవస్థలు పదిలం!

మండల పరిధిలోని వడ్డిముక్కల అడ్డరోడ్డు నుంచి జడవల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో సాగునీటి కాలువపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. ఇరువైపులా ఉన్న రక్షణ గోడలు విరిగిపోయాయి. ఆ మార్గంలో రాకపోకలు నిర్వహించే వాహనదారులు ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి నూతన వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు. **- పొన్నూరు, న్యూస్‌టుడే**

చిన్నారులను చరవాణులకు దూరంగా ఉంచండి

వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందించిన డీఎస్పీ జనార్దనరావు

తెనాలి టౌన్: అల్లరి చేయకుండా ఉంటారని తల్లిదండ్రులు వారి చిన్నారులకు చరవాణులు అలవాటు చేస్తున్నారని, అది వారి బంగారు భవితకు నష్టం కలిగిస్తుందని డీఎస్పీ బి.జనార్దనరావు తెలిపారు. తెనాలి బుర్రిపాలెం రోడ్డులోని శ్రీవివేకానంద కేంద్రీయ విద్యాలయంలో శనివారం నిర్వహించిన కళా పండగలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతర్జాలాన్ని విద్యాపర అవసరాలకు మాత్రమే వాడాలన్నారు. అనవసర అంశాల జోలికి వెళ్లవద్దని సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యా సంస్థల అధినేత డాక్టర్ రావిపాటి వీర నారాయణరావు, ప్రిన్సిపల్ శ్రావణి, గుత్తా వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

30లోగా దరఖాస్తు చేసుకోండి

అధికారులతో సమీక్షిస్తున్న గృహ నిర్మాణ సంస్థ ఈఈ భాస్కరరావు

కొల్లిపర, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి ఆవాస్ యోజనకు ఈ నెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ ఈఈ వై.భాస్కరరావు అన్నారు. కొల్లిపర మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం క్షేత్ర స్థాయి సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. గ్రామీణ ప్రాంత లబ్ధిదారులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సొంత, ప్రభుత్వం పంపిణీ చేసిన స్థలాల్లో గృహ నిర్మాణం చేపట్టవచ్చన్నారు. ఇప్పటి వరకు తెనాలి రూరల్ పరిధిలో 160, కొల్లిపర మండల పరిధిలో 78 మంది అర్జీలు సమర్పించారన్నారు. ఏఈ పద్మావతి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో భార్గవ, ఏపీవో వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

పొన్నూరు, న్యూస్‌టుడే : పొన్నూరు తాలుకా యూనిట్ ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ఎన్నికల నోటిఫికేషన్‌ను వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎన్నికల అధికారి బి.కృష్ణ కిశోర్, సహాయ ఎన్నికల అధికారి సూరి, పరిశీలకులు షేక్ జానీ శనివారం విడుదల చేశారు. పొన్నూరు, కాకుమాను, పెదనందిపాడు తాలుకా యూనిట్‌లో ఉన్నట్లు చెప్పారు. ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటలు వరకు ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ నెల 29వ తేదీ మధ్యాహ్నం 2 వరకు నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. డిసెంబరు 6న పొన్నూరు వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎన్నిక జరుగుతుందని ప్రకటించారు. అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు, కార్యదర్శి గారపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రోబోతో మాటామంతి

రోబోతో నిపుణులు, అధ్యాపకులు, విద్యార్థులు

తెనాలి టౌన్: తెనాలి ఎన్ఆర్ఐ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన రోబో ఎక్స్‌పో విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. రానున్న రోజుల్లో రోబో సాంకేతికత మానవాళికి చేకూర్చనున్న మేలును నిపుణులు వివరించారు. విద్యార్థులు రోబోతో ముచ్చటించారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చింది. సీఈవో ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపల్ లాజర్‌బాబు పర్యవేక్షించారు.

యువత సమాజ సేవలో పాల్గొనాలి

పొన్నూరు, న్యూస్‌టుడే : మొక్కలు పెంపకంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని చేబ్రోలు డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రామకృష్ణారావు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో చేబ్రోలు డిగ్రీ కళాశాల విద్యార్థులు చేపట్టిన ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రధాన రహదారిలో ఆయన మొక్కలు నాటారు. నేటి యువత సమాజ సేవలో పాల్గొనాలని కోరారు. సర్పంచి ఇక్కుర్తి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా నామినేషన్లు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి ఎన్జీవో సంఘ నూతన కమిటీ ఎంపిక కోసం పోటీ పడుతున్న ప్రతినిధులు భారీ ప్రదర్శనలతో శనివారం నామినేషన్లు వేశారు. ఈ నెల 29న ఎన్నికల నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

విలువలు నేర్పే సాధనాలు క్రీడలు

క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న న్యాయమూర్తి పవన్‌కుమార్, ఇతర అతిథులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: క్రీడలు కేవలం గెలుపు, ఓటములకు పరిమితం కాదని, క్రమశిక్షణ, పట్టుదల, ధైర్యం వంటి విలువలు నేర్పే అద్భుతమైన సాధనాలని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని న్యాయమూర్తి ఎ.పవన్‌కుమార్ పిలుపునిచ్చారు. తెనాలి వెస్ట్‌బెర్రీ పాఠశాలలో శనివారం నిర్వహించిన వార్షిక క్రీడా మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రిన్సిపల్ టి.వి.సుబ్రహ్మణ్యం పర్యవేక్షించారు. డాక్టర్ హరికిషోర్, డాక్టర్ ప్రసన్న మండవ అతిథులుగా హాజరై తమ సందేశాలు అందించారు. వివిధ క్రీడల పోటీల్లో విద్యార్థులు సత్తా చాటి బహుమతులు అందుకున్నారు.

వీవీఐటీయూ విద్యార్థుల ప్రతిభ

ఉద్యోగాలు పొందిన విద్యార్థులతో అధ్యాపకులు

పెదకాకాని, న్యూస్‌టుడే : నంబూరు వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నోలాజికల్ యూనివర్సిటీకి చెందిన 131 మంది విద్యార్థులు కియా, ఇన్ఫోసిస్ వంటి కంపెనీల్లో ఉద్యోగాలు పొందినట్లు ప్రొ ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ శనివారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ అకాడమి(అపేట)ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ నిర్వహించిన మహిళా ఉద్యోగ మేళాలో యూనివర్సిటీకి చెందిన 69 మంది విద్యార్థులు, నేషనల్ అప్రెంటీస్ ప్రమోషన్ స్కీమ్(న్యాప్)ద్వారా కియాలో 62 మంది విద్యార్థులు ప్రతిభ చూపి ఎంపికైనట్లు చెప్పారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులను ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కొడాలి రాంబాబు, రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి అభినందించారు.

ఫార్మసీ విద్యార్థుల సేవలు స్ఫూర్తిదాయకం

విద్యార్థులకు జ్ఞాపికలు, ధ్రువపత్రాలు అందించిన కరస్పాండెంట్, ప్రిన్సిపల్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఫార్మసీ వారోత్సవాల సందర్భంగా ఉచిత వైద్య, అవగాహన శిబిరాలు, రక్తదానం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో సమాజానికి సేవలు అందించిన విద్యార్థులు అభినందనీయులని ఏఎస్ఎన్ ఫార్మసీ కళాశాల కరస్పాండెంట్ అన్నాబత్తుని సత్యనారాయణ చౌదరి పేర్కొన్నారు. వారోత్సవాల ముగింపు సందర్భంగా కళాశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు జ్ఞాపికలు, ధ్రువపత్రాలు అందజేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటరమణ పర్యవేక్షించారు.

అడవులు, సర్క్యులర్ బయో-ఎకానమీపై సదస్సు

కార్యక్రమంలో అధ్యాపకులు

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఎమ్మెస్సీ ఫారెస్ట్రీ, బోటనీ, మైక్రో బయాలజీ విభాగం ఆధ్వర్యంలో శనివారం అడవులు, సర్క్యులర్ బయో ఎకానమీ పేరుతో అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. దీనికి భోపాల్‌లోని ఐఐఎస్ఈఆర్ సంస్థ ఆచార్య సౌరభ్‌దత్తా హాజరై ప్రసంగించారు. అనంతరం మలేషియాలోని యూనివర్సిటీ టెక్నాలజీ మారా ఆచార్యులు లీ సేంగ్ హువా, అమరావతి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ఆచార్య రంగభాసియం ఏఎన్‌యూతో ఎంవోయూ చేసుకునేందుకు రిజిస్ట్రార్ సింహాచలంతో చర్చించారు. త్వరలోనే ఎంవోయూ చేసుకునే అవకాశం ఉందని అధ్యాపకులు తెలిపారు. ఇందిరా గ్రీన్ టెక్ సీఈవో వెంకటేశ్వర్లు, సదస్సు కన్వీనర్ ఆచార్య మల్లికార్జున, అధ్యాపకులు ఉమామహేశ్వరరావు, నిర్మల మేరీ, అమృతవల్లి పాల్గొన్నారు.

అవీ ఇవీ

ఎన్‌సీసీ క్యాడెట్ల ప్రదర్శన

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ముందస్తు ఎన్‌సీసీ డే వేడుకల నేపథ్యంలో వీఎస్ఆర్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాల, 22 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ విభాగాలు సంయుక్తంగా శనివారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. వృద్ధులకు ఆహార పొట్లాలు అందించారు.

లేబర్ కోడ్లను నిరసిస్తూ ప్రదర్శన

పెదకాకాని, న్యూస్‌టుడే : కార్మికులపై పని భారం మోపేలా ఉన్న లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ డిమాండ్ చేశారు. పెదకాకాని పంచాయతీ కార్యాలయం ఎదుట శనివారం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసనలో ఆయన పాల్గొని మాట్లాడారు.

కొల్లిపర, న్యూస్‌టుడే: కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని సీఐటీయూ నాయకుడు ములకా శివసాంబిరెడ్డి ఆరోపించారు. నాలుగు లేబర్ కోడ్లను నిరసిస్తూ శనివారం కొల్లిపరలో ప్రదర్శన నిర్వహించారు.

బోధనా విధానాలపై అధ్యయనం అవసరం

కొల్లిపర, న్యూస్‌టుడే: బోధనలో నూతన విధానాలపై ఉపాధ్యాయులు అధ్యయనం చేయాలని ఎంఈవో ఝాన్సీలత అన్నారు. కొల్లిపర జిల్లాపరిషత్తు ఉన్నతపాఠశాలలో నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. బోధనోపకరణాల తయారీ, శిక్షణ, విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఎంఆర్సీలు, ఎంఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

29, 30 తేదీల్లో తెనాలి ఉత్సవ్

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: ఈ నెల 29, 30 తేదీల్లో తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో స్వరలయ తెనాలి ఉత్సవ్ నిర్వహించనున్నట్లు స్వరలయ వేదిక వ్యవస్థాపకుడు సాయి లక్కరాజు తెలిపారు. స్థానిక వేదిక కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. తెలుగు సంప్రదాయాలను తలపించే నృత్య ప్రదర్శనలు, ప్రముఖుల ప్రసంగాలు, సాహితీ సభ, 60 మందికి పురస్కారాల ప్రదానం, తెనాలి సినీ కవుల పాటల సంగీత విభావరి వంటి కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. అనంతరం కార్యక్రమ కరపత్రం విడుదల చేశారు.

వీనుల విందుగా గానామృతం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: దాతల సహకారంతో తెనాలి బాలాజీరావుపేటలో నిర్మించనున్న వేంకటేశ్వరస్వామి ఆలయ స్థలంలో స్వామిని కీర్తిస్తూ పంచముఖ ఆంజనేయస్వామి సంకీర్తన బృంద సభ్యులు శనివారం చేపట్టిన గానామృత కార్యక్రమం వీనుల విందుగా సాగింది. ఈ కార్యక్రమం ఏడు వారాలు కొనసాగుతుందని విఖనస శ్రీనివాస ట్రస్టు వ్యవస్థాపకుడు ఆర్వీ కిరణ్ కుమార్, అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి, సురేష్ పేర్కొన్నారు.

బంగారు నగలు మాయంపై ఫిర్యాదు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి పట్టణ హయ్యర్‌పేటలో విమలమ్మ అనే వృద్ధురాలు ఒంటరిగా నివాసం ఉంటున్నారు. ఈ నెల 2న చర్చికి వెళ్లే ముందు నగలు వేసుకుందామని బీరువా తెరచి చూడగా.. అందులో ఉంచిన 68 గ్రాముల బరువు ఉండే బంగారు నగలు కనిపించలేదు. దీనిపై రెండో పట్టణ పోలీసులకు విమలమ్మ శనివారం ఫిర్యాదు చేశారు.

ఏఎన్‌యూ విద్యార్థికి గాయాలు

ఏఎన్‌యూ : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని వసతిగృహంలో ఉంటున్న విద్యార్థులకు, సమీపంలోని గ్రామంలో ఉంటున్న యువకుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో శుక్రవారం వసతిగృహం నుంచి బయటకు వెళ్లిన కొంతమంది విద్యార్థులు సమీపంలో ఉన్న గ్రామంలోని యువకులతో ఘర్షణకు దిగారు. ఈ సంఘటనలో ఓ విద్యార్థికి గాయాలు కావడంతో బాధితుడిని గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఉదయం మరో ఆసుపత్రికి తీసుకెళ్లారు.

శ్రద్ధాంజలి



జననం: 04-01-1936
మరణం: 15-11-2025

శ్రీ కంఠంనేని సుబ్బారావు గారు, తెనాలి
Retd.Employee: APCCAD BANK - HYD

ప్రేమ, ఆప్యాయతానురాగాలు మాకు పంచి, ఉన్నత విద్యాబుద్ధులు నేర్పించి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన మీరు భౌతికంగా మానుండి దూరమైనను... మా జ్ఞాపకాలలో సజీవంగానే ఉంటారు. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: కంఠంనేని ఝాన్సీలక్ష్మి | కుమారుడు - కోడలు: కంఠంనేని శ్రీనివాసరావు - కవిత
కుమార్తెలు - అల్లుళ్ళు: డా॥ మజ్జిగ పద్మ - డా॥ నరేంద్రనాథ్, అట్లూరి హేమలత - వెంకటేశ్వరరావు
వేములపల్లి సుధారాణి - శివరామకృష్ణ ప్రసాద్
మనుమడు: అట్లూరి అఖిల్, మనుమరాండ్రు: వేములపల్లి సౌమ్య, కంఠంనేని శ్రీవితి
కంఠంనేని బ్రదర్స్ మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ: ది: 23-11-2025 ఆదివారం తెనాలి కొత్తపేటలోని శ్రీ రాధాకృష్ణ కళ్యాణమండపం నందు జరుగును. కావున తెలియపరచడమైనది.

(c) eenadu

గుంటూరు తూర్పు

తలుపులు మూసిన ఘటనపై ఈవో వివరణ కోరిన డీసీ

ఈనాడు కథనానికి స్పందన

పట్నంబజారు, న్యూస్‌టుడే: పాతగుంటూరు అగస్త్యేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 19న ఆలయానికి తలుపులు వేసి భక్తులను బయటే ఉంచేసిన వైనంపై దేవాదాయశాఖ డీసీ కేవీ శ్రీనివాసరావు... ఈవో సౌమ్యను వివరణ కోరారు. ఆ రోజు వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు వచ్చారు. చంటిబిడ్డలతో వచ్చిన మహిళలు తాగడానికి నీళ్లు లేక ఇబ్బంది పడ్డారు. ఈ విషయం 'ఈనాడు' వెలుగులోకి తీసుకురావడంతో దేవాదాయశాఖ ఉన్నతాధికారులు స్పందించారు. ఈవో వివరణ అనంతరం తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... టమాట 50, వంగ 40, బెండ 49, పచ్చిమిర్చి 40, కాకర 50, క్యారెట్ 59, క్యాబేజీ 30, బీర 36, దొండ 58, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 17, గోరుచిక్కుళ్లు 58, దోస 32, పొట్ల 45, చామదుంప 25, మునగ 10, గోంగూర 12, తోటకూర 15, చుక్కకూర 14, కొత్తిమీర 25, బీట్‌రూట్ 43, కీర 29, క్యాప్సికం 80, అల్లం 78, ఫ్రెంచి బీన్స్ 50, సొర 20, అరటి 7. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

అర్హత ఉంటేనే పింఛను

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ

- స్వయం ఉపాధి యూనిట్లకు చేయూత
- 'ఈనాడు ఫోన్ ఇన్'లో ఉపా సెల్ పీవో సింహాచలం

మహిళలు ఆర్థికంగా స్థిరత్వం సాధించేందుకు ప్రభుత్వం మెప్మా ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా యూనిట్ల స్థాపనను ప్రోత్సహిస్తోందని జీఎంసీ ఉపా సెల్ పీవో సింహాచలం చెప్పారు. పింఛన్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఆరు దశల్లో (సిక్స్ స్టెప్) పరిశీలించాక అర్హత ఉన్నవారికి మంజూరు చేస్తామని చెప్పారు. శనివారం 'ఈనాడు ఫోన్ ఇన్' కార్యక్రమంలో పాఠకులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. పరిష్కార మార్గాలు చూపించారు.

? వితంతు పింఛను కోసం దరఖాస్తు చేస్తున్నా వార్డు సచివాలయాల సిబ్బంది స్పందించడం లేదు. - ఫాతిమున్నీసా, కుమారి ఆకులవారితోట, బేబీ సరోజిని, సంపత్‌నగర్

✔ దరఖాస్తులను ఆరు దశల్లో పరిశీలిస్తారు. ఎక్కడ తేడా ఉన్నా మంజూరు కాదు. ఆదాయపు పన్ను చెల్లిస్తున్నవారు కుటుంబంలో ఉన్నా.. ప్రభుత్వ ఉద్యోగి ఉన్నా.. నెలకు రూ.12 వేలకు మించి ఆదాయం ఉన్నా.. 750 చదరపుగజాలకంటే ఎక్కువ నివాసస్థలం ఉన్నా.. పింఛనుకు అనర్హులవుతారు.

? ఇంటింటి సర్వేలో మా కుటుంబ వివరాలు నమోదు చేసుకోలేదు. - సుజాత, షాప్ఎంప్లాయిస్ కాలనీ

✔ ఇంటింటి మ్యాపింగ్ సర్వే నగరంలో జరిగింది. మిస్ అయిన వారుంటే మ్యాపింగ్ చేసేలా చర్యలు తీసుకుంటాం.

? నాకు 60 ఏళ్లు పైబడ్డాయి. కొత్త పింఛనుకు ఎవరిని కలవాలి - శంకరరావు, యాదవుల బజారు ✔ ఆన్‌లైన్‌లో సైట్ ఓపెన్ కాగానే వార్డు సచివాలయ సిబ్బందిని కలిసి దరఖాస్తు చేయండి.

? అరకు కాఫీ దుకాణం మంజూరైంది. పూర్తిస్థాయి అనుమతులు ఎప్పుడొస్తాయి. - హసీనా, అల్లీనగర్ ✔ సుద్దపల్లిడొంక ప్రాంతంలో మీరు చూపిన స్థలాన్ని అధికారులు పరిశీలించారు. త్వరలోనే అనుమతులొస్తాయి.

? గ్రూపు సభ్యురాలిగా ఉన్నా. మగ్గంవర్క్ చేస్తున్నా. ఏపీ గ్రామీణ బ్యాంకులో అకౌంట్ ఉంది. అక్కడ రుణం ఇస్తారా? - అనూష, పాతగుంటూరు ✔ గతంలో తీసుకున్న రుణాలు తీర్చి.. సిబిల్ స్కోరు నిర్దేశించిన విధంగా ఉంటే తప్పకుండా రుణం ఇస్తారు.

? వృద్ధాప్య పింఛనుకు దరఖాస్తు చేసుకున్నా రాలేదు. వార్డు సచివాలయంలో అడిగితే నిబంధనల కంటే ఎక్కువ భూమి ఉందంటున్నారు. - గరికపాటి సుబ్బారావు, ద్వారకానగర్, మోపర్తి సుబ్బారావు, ఐపీడీకాలనీ

✔ అర్బన్‌లో 750 గజాల కంటే ఎక్కువ స్థలం ఉంటే అనర్హులవుతారు. వార్డు సచివాలయ విద్య, డేటా ప్రాసెసింగ్ కార్యదర్శిని కలిసి మీ వివరాలివ్వండి. పింఛను మంజూరు అయ్యేలా సలహా ఇస్తారు.

? ఎంబ్రాయిడరీ యూనిట్ ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. ఆప్కాబ్ బ్యాంక్‌లో అకౌంట్ ఉంది. రుణం ఇస్తారా? - షాజిదా, స్తంభాలగరవు ✔ కొత్తగా యూనిట్ స్థాపించాలన్నా. ఉన్నదాన్ని విస్తరించాలన్నా బ్యాంకులు రుణాలిస్తాయి. వడ్డీ బ్యాంకులను బట్టి మారుతూ ఉంటుంది. పీఎంఈజీపీ కింద 25 శాతం సబ్సిడీతో ఇస్తారు.

? గ్రూపుసభ్యులుగా ఉన్నాం సబ్సిడీ రుణాలిస్తే యూనిట్లు పెట్టుకుంటాం. - అచ్చమాంబ, పొత్తూరివారివీధి, ఉషారాణి, పాతగుంటూరు. ✔ బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలిప్పిస్తాం. పీఎంఈజీపీలో 25 శాతం, పీఎంఎఫ్ఎంఈలో 35 శాతం సబ్సిడీతో రుణాలిస్తారు. సీఎంఎం, సీవోలను సంప్రదించండి.

? గత ప్రభుత్వ హయాంలో పింఛను దరఖాస్తు చేయగా ఎన్నికల తర్వాత చూద్దామన్నారు. ఇప్పుడు వెళ్తే సైట్ అందుబాటులో లేదంటున్నారు. - పెద్ది సుబ్బారావు, ఆర్టీసీ కాలనీ ✔ వార్డు సచివాలయం కార్యదర్శుల ద్వారా దరఖాస్తు చేసుకుంటే అర్హత పరిశీలించి మంజూరు చేయిస్తారు.

కవిత్వం... జీవన వేదం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: గత చారిత్రక విశేషాల అవగాహనకు కవిత్వ ఆవశ్యకత ఎంతో ఉందని తెలుగు విభాగాధిపతి డాక్టర్ నల్లపనేని విజయలక్ష్మి అన్నారు. శనివారం ప్రభుత్వ మహిళా కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో 'సమకాలీన కవిత్వం' అంశంపై ఒక రోజు కార్యశాల నిర్వహించారు. సభకు ప్రిన్సిపల్ డాక్టర్ వీఆర్ జ్యోత్స్నకుమారి అధ్యక్షత వహించారు. విజయలక్ష్మి మాట్లాడుతూ అందమైన సంతోషకర జీవన విధానానికి మార్గం కవిత్వమని తెలిపారు. డాక్టర్ సుంకర గోపాలయ్య మాట్లాడుతూ మనకు ఊహ, హృదయ స్పందన ఉంటే మన కంటికి కనిపించే ప్రతీదీ కవితా వస్తువేనని అన్నారు. డాక్టర్ పెళ్లూరి సునీల్ మాట్లాడుతూ కొత్తగా కవిత్వం రాసేవాళ్లు ఎలాంటి మార్గాన్ని అనుసరించాలో వివరించారు. అధ్యాపకులు వి.భవాని, డి.ధాత్రీకుమారి, ఎస్.దివిజాదేవి, పి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

కార్యశాలలో పాల్గొన్న ప్రిన్సిపల్ జ్యోత్స్నకుమారి, అధ్యాపకులు

WANTED
గుంటూరు, 11/2 అరండల్‌పేట SR IMAGE ESTATE సంస్థలో పని చేయుటకు రియల్ ఎస్టేట్ రంగంలో అనుభవం కలిగిన అకౌంటెంట్ కావలెను.
9885510799

ఇంటర్‌తో సెంట్రల్ Govt జాబ్
నెలకు 60 వేల జీతం రావడానికి మీరు చదవాల్సింది
డిప్లొమా ఇన్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్
డిగ్రీ/ఇంజనీరింగ్ చదవాల్సిన అవసరం లేదు.
BBC 5/2 హిమనీనగర్, పట్టాభిపురం, గుంటూరు 91829 50920
రూ. 7500/- ల స్పోకెన్ ఇంగ్లీష్ & గ్రామర్ క్లాసులు ఉచితం.

FLAT FOR SALE
గుంటూరు చంద్రమౌళీనగర్, మెయిన్ రోడ్డు 'హ్యాపీ హోమ్స్' అపార్ట్‌మెంట్ నందు '2BHK ఫ్లాట్' అమ్మకమునకు కలదు.
9700566763

ములాయంసింగ్‌కు నివాళి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: ములాయం సింగ్ యాదవ్ ఆదర్శనీయులని బీసీ మహాజనసభ రాష్ట్ర అధ్యక్షుడు ఉగ్గం సాంబశివరావు అన్నారు. శనివారం శ్రీనగర్‌లోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో ప్రజా, బహుజన సంఘాల ఆధ్వర్యంలో ములాయంసింగ్ యాదవ్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ స్టడీసర్కిల్ వ్యవస్థాపకుడు తోట కోటేశ్వరరావు, రజకజన సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు, బహుజన సంఘాల నాయకులు రమణయ్య, ప్రభుదాసు, మాల్యాద్రి, డెన్నిసేరయ్, వీరాస్వామి, జానీబాబు, నీలాంబరం, కుమార్ పాల్గొన్నారు.

కనుల పండువగా పోలేరమ్మ తిరునాళ్లు

పట్నంబజారు, న్యూస్‌టుడే: పాతగుంటూరు మాచిరాజువారివీధిలోని పోలేరమ్మ దేవస్థానంలో శనివారం ద్వితీయ వార్షికోత్సవ తిరునాళ్లు కనుల పండువగా జరిగాయి. ఉదయం గణపతి పూజ, పలు రకాల పుష్పాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని బొడ్రాయిసెంటర్, ఆంజనేయస్వామిగుడి మెయిన్‌రోడ్డు, పార్కు సెంటర్, అంబేడ్కర్ సెంటర్ల మీదుగా ఊరేగించారు. సాయంత్రం దేవస్థానం వద్ద చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వేడుకల్లో కూరాకుల చిన్న శ్రీనివాసరావు, కొండలు, మధు, వాసు, శ్రీనివాసరెడ్డి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

30 మంది వ్యాపారులపై కేసులు

కాటారాళ్లను స్వాధీనం చేసుకున్న అధికారులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: తూనికలు, కొలతలశాఖ జాయింట్ కంట్రోలర్ ఆదేశాల మేరకు గుంటూరు డిప్యూటీ కంట్రోలర్ హరిప్రసాద్, నెల్లూరు డిప్యూటీ కంట్రోలర్ ఐజాక్ ఆధ్వర్యంలో ఏటుకూరురోడ్డు, పాతగుంటూరు, అమరావతిరోడ్డు, ఆర్టీసీ కాలనీల్లోని వ్యాపార సంస్థలపై శనివారం దాడులు చేశారు. కిరాణా, బేకరీ, కూరగాయల వ్యాపారులు కాటా రాళ్లపై ముద్రలు వేయించుకోకుండా తూకం వేస్తున్నట్లు గుర్తించారు. ఈమేరకు 30 మందిపై కేసులు నమోదు చేశారు. డిప్యూటీ కంట్రోలర్ హరిప్రసాద్ మాట్లాడుతూ వ్యాపారులు విధిగా కాటారాళ్లను తూనికలు, కొలతలశాఖ అధికారులతో తనిఖీ చేయించుకొని ముద్రలు వేయించుకోవాలన్నారు. తనిఖీల్లో తూనికలు, కొలతలశాఖ జిల్లా ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంత అలసత్వమా?

- సచివాలయాల సిబ్బంది తీరుపై ఎమ్మెల్యే నసీర్ ఆగ్రహం
- కలెక్టర్, అసిస్టెంట్ కమిషనర్‌కు ఫిర్యాదు

రిజిస్టర్ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నసీర్

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: సచివాలయ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు... ఎవరూ సమయానికి విధులకు హాజరుకావడం లేదు. ప్రజలకు సక్రమంగా సమాచారం ఇవ్వడం లేదు. ఇంత అలసత్వం తగదు ఎలా... మీ నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడాలా... అని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ మండిపడ్డారు. శనివారం ఆయన 44, 46, 47 సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొన్నిచోట్ల సిబ్బంది అందుబాటులో లేకపోవడాన్ని, రిజిస్టర్ నిర్వహణ లోపాలను గుర్తించారు. సిబ్బంది ఎంతమంది ఉన్నారు? ఎవరెవరు ఏయే విధులకు వెళ్లారో ఆరా తీశారు. ఎమ్మెల్యే నసీర్ వెళ్లినప్పుడు 44వ సచివాలయంలో కుర్చీలన్నీ ఖాళీగా ఉన్నాయి. ప్రజలకు సమాధానం చెప్పేవారే లేరు. దీంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా నేతల ఇళ్లలో ఇప్పటికీ కొంతమంది సచివాలయాల సిబ్బంది పని చేస్తున్నారంటే అధికారుల పర్యవేక్షణ ఏవిధంగా ఉందో అవగతమవుతోందన్నారు. సిబ్బంది గైర్హాజర్, పని తీరుపై కలెక్టర్ తమీమ్ అన్సారియా, జీఎంసీ ఏసీ ఓబులేసుకు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు.

విద్యతోపాటు శారీరక వ్యాయామం అవసరం

ఆక్స్‌ఫర్డ్ కిడ్డీస్ ఫెస్టివల్‌కు హాజరైన ఎమ్మెల్యే మాధవి, విద్యా సంస్థల డైరెక్టర్లు విజయభాస్కర్‌రెడ్డి, జోసఫ్‌రెడ్డి తదితరులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: చిన్నపిల్లల్లో ఊహాశక్తి, గ్రహణ శక్తి ఎక్కువ, మనం ఎంత నేర్పిస్తే దానికి రెండింతలు ఆ వయసులో నేర్చుకుంటారని ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. శనివారం వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించిన ఆక్స్‌ఫర్డ్ ఐబీటీ స్మార్ట్ కిడ్స్ స్కూల్ 27వ కిడ్డీస్ ఫెస్టివల్‌ను ఆమె జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాధవి మాట్లాడుతూ విద్యతోపాటు శారీరక వ్యాయామం కూడా చిన్నవయసు నుంచే అలవడాలన్నారు. విశిష్ట అతిథులు కిమ్స్ కడ్లెస్ ఆసుపత్రి పీడియాట్రిషన్ డాక్టర్ సాహితి, దివ్య ఐ హాస్పిటల్ ఆప్తమాలజిస్ట్ డాక్టర్ టి. దివ్య మాట్లాడుతూ చిన్నారుల పట్ల తల్లిదండ్రులు, గురువులు మానవత్వం బోధించే కథలు చెప్పి ఉన్నత విలువలతో తీర్చిదిద్దాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్లు విజయభాస్కర్‌రెడ్డి, జోసఫ్‌రెడ్డి, జోనల్ ఇన్‌ఛార్జి అమీనాబేగం, స్మార్ట్ కిడ్స్ క్యాంపస్ ఇన్‌ఛార్జి పి.సరోజిని పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం సహించం

- బాధ్యులకు షోకాజ్ నోటీసులు
- జీఎంసీ కమిషనర్

భవనం కొలతలు పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ పరిధిలో నిర్దేశిత అనుమతుల మేరకే భవనాలు నిర్మించాలని, రాజేంద్రనగర్‌లో సెట్ బ్యాక్ డీవియేషన్ ఉన్న భవనానికి మార్ట్‌గేజ్ విడుదలకు సిఫార్సు చేసి విధుల్లో నిర్లక్ష్యం వహించిన టీపీబీవో, ఏసీపీ, డీసీపీ, సీపీలకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నామని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం రాజేంద్రనగర్, ఉద్యోగనగర్, సాయిబాబారోడ్డు, శాంతినగర్, పొత్తూరు ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి పనులు, మార్ట్‌గేజ్ దరఖాస్తులపై అధికారులకు ఆదేశాలిచ్చారు. సాయిబాబారోడ్డు, శాంతినగర్‌లలో డ్రెయిన్‌ల నిర్మాణ పనులపై స్థానికుల ఫిర్యాదుల మేరకు గుత్తేదారు, ఇంజినీరింగ్ అధికారులు వివరాలు ఇవ్వాలని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. పర్యటనలో డీఈఈ రమేష్ బాబు, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు పాల్గొన్నారు.

★ కమిషనర్ మిర్చియార్డు వద్ద అన్న క్యాంటీన్‌ను పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు.

'కార్మికవర్గంపై కేంద్రం దాడి'

మాట్లాడుతున్న అజయ్‌కుమార్

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మోదీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్‌కోడ్స్ తీసుకురావడం కార్మిక వర్గంపై పెద్ద దాడి అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జంగాల అజయ్‌కుమార్ విమర్శించారు. శనివారం కొత్తపేటలోని కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమ్మె చేసే హక్కుతోపాటు ఈఎస్ఐ, పీఎఫ్ రక్షణ, పనికి తగిన వేతనాన్ని అడిగే అవకాశం ప్రమాదంలో పడుతున్నాయన్నారు. పోరాటాలతో సాధించుకున్న హక్కులను ఇలా ఒక్కసారిగా తుడిచిపెట్టడం కార్మిక దోపిడీకి బాటలు వేసినట్టే అని చెప్పారు.



WANTED
గుంటూరు కొత్తపేట శ్రీచక్ర మెడికల్ షాపు లో పనిచేయుటకు అనుభవం గల లేడీస్ & జంట్స్ స్టాఫ్ కావలెను.
ఆకర్షణీయమైన శాలరి ఇవ్వబడును
8464836686
9398995507

ARTICLES/ SEMI-QUALIFIED STAFF REQUIRED
A reputed Chartered Accountants firm invites applications from Article Students and Candidates who have completed their Articleship for immediate engagement.
An attractive stipend / salary will be offered commensurate with merit.
Candidates who have completed Articleship and are willing to join the firm shall be required to provide a minimum commitment of two (2) years of service.
Interested candidates may forward their updated resume to:
Email: recruitments.hr@yahoo.com
Contact: 7382655516

ప్రజారోగ్య వ్యూహాల్లో కీలకం టీకాలు

ఫార్మసీ వీక్ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ రంగరాజు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలు పెంచుకుని వైద్యరంగంలో రాణించాలని పీఎం భారతీయ జనఔషధి పరియోజన నోడల్ అధికారి ఎ. హరికృష్ణ అన్నారు. శనివారం అమరావతిరోడ్డు హిందూ ఫార్మసీ కళాశాలలో జాతీయ ఫార్మసీ వారోత్సవాల్లో భాగంగా 'టీకాలకు మద్దతుదారులుగా ఫార్మాసిస్టులు' అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ఐపీఏ అమరావతి బ్రాంచి కార్యదర్శి డాక్టర్ పి.నాగరాజు మాట్లాడుతూ వ్యాధుల నివారణకు, సహజ ఆరోగ్యం కాపాడటానికి టీకాలు వేయడం అత్యంత ప్రభావితమైన ప్రజారోగ్య వ్యూహాల్లో ఒకటని తెలిపారు. కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజు మాట్లాడుతూ వైద్యరంగంలో ఫార్మాసిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు, శ్రేష్ఠ హాస్పిటల్స్ ఫార్మసీ విభాగాధిపతి బత్తుల ప్రణీత్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మా డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, విభాగాల అధికారులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించాలి

ప్రదర్శనలో ప్రొ.దివ్వతేజోమూర్తి, విద్యార్థులు

గుంటూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేలా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొ. దివ్వతేజోమూర్తి సూచించారు. చిప్స్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో దాసరిపాలెంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని దత్తత తీసుకుని విద్యార్థులు సేవలు అందించటం అభినందనీయమన్నారు. యాంటీబయాటిక్ వినియోగం, స్వచ్ఛత, పరిశుభ్రత తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర, వికసిత్ భారత్ తదితర కార్యక్రమాలపై మరింత దృష్టి సారించాలన్నారు. అనంతరం గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విద్యాధర, ఎన్ఎస్ఎస్ అధికారి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ఇన్‌ఛార్జి రిపోర్టర్లు కావలెను
ఆంధ్రాటుడే తెలుగు దిన పత్రిక, లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్‌లోని 175 నియోజకవర్గాలలో కావలెను
జీతం + కమీషన్ ఇవ్వబడును.
లోకల్ వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలకు మేనేజర్స్ కావలెను
జీతం : 40,000/- ఇవ్వబడును.
ఆసక్తిగల అభ్యర్థులు ఈ మొబైల్ నెం.కు 8309197218 మీ బయోడేటాను వాట్సాప్‌కు పంపించగలరు.
email: andhratoday2004@gmail.com

నిర్మాణరంగ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: భవన నిర్మాణ రంగ కార్మికులకు సంక్షేమ పథకాలు విస్తరించి వారి సమస్యలు పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం నల్లచెరువులో గుంటూరు నగర కార్పొరేటర్స్ కార్మికుల సంఘం నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ, నాయకులు కోట మాల్యాద్రి, మేడా హనుమంతరావు, ఆకిటి అరుణ్‌కుమార్, పుప్పాల సత్యనారాయణ, కాయల రామారావు, జంపని పకీరయ్య, డేగల వెంకటేశ్వరరావు, చిక్కం శ్రీనివాసరావు, జంగాల చైతన్య పాల్గొన్నారు.

పీపీపీపై ప్రభుత్వ వాదన సహేతుకం కాదు

సమావేశంలో పాల్గొన్న డాక్టర్ వెంకటేశ్వర్లు, లక్ష్మణరెడ్డి తదితరులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలలకు సంబంధించిన పీపీపీ విధానంపై ముఖ్యమంత్రి చేస్తున్న వాదన సహేతుకం కాదని ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు అన్నారు. జనచైతన్య వేదిక కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నియంత్రణలోనే వైద్య కళాశాలలు పనిచేస్తాయని సీఎం చెబుతున్నారని... వాటిల్లో ఉద్యోగ నియామకాలను ప్రభుత్వం చేపడుతుందా లేక ప్రైవేటు యాజమాన్యం చేపడుతుందా? రిజర్వేషన్లు అమలవుతాయా లేదా అన్న విషయాలను స్పష్టం చేయాలని కోరారు. ఒకవేళ నియామకాలను ప్రైవేటు యాజమాన్యం చేపడితే అప్పుడు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు ఉన్న వ్యత్యాసం ఏమిటో చెప్పాలన్నారు. జనచైతన్యవేదిక అధ్యక్షుడు లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ పేరుతో కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తే పేదలకు వైద్యం అందే పరిస్థితి ఉండదన్నారు. దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకుడు కొరివి వినయ్‌కుమార్, జనచైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి ధనుంజయరెడ్డి తదితరులు మాట్లాడారు.

(c) eenadu

గుంటూరు పశ్చిమ

జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరణ

గోరంట్ల, న్యూస్‌టుడే: ఏపీ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య ఆధ్వర్యంలో డిసెంబరు 13న జరగనున్న మెగా జాబ్‌మేళా పోస్టర్‌ను నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కోనూరు సతీష్‌శర్మ, జాబ్ మేళా కమిటీ సభ్యులు కొప్పర్తి సీతారమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాటేటి నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాచిరాజు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉంటే పింఛను మంజూరు

న్యూస్‌టుడే – నగరపాలక సంస్థ

- స్వయం ఉపాధి యూనిట్లకు చేయూత
- 'ఈనాడు ఫోన్ ఇన్'లో ఉపా సెల్ పీవో సింహాచలం

మహిళలు ఆర్థికంగా స్థిరత్వం సాధించేందుకు ప్రభుత్వం మెప్మా ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా యూనిట్ల స్థాపనను ప్రోత్సహిస్తోందని జీఎంసీ ఉపా సెల్ పీవో సింహాచలం చెప్పారు. పింఛన్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఆరు దశల్లో (సిక్స్ స్టెప్) పరిశీలించాక అర్హత ఉన్నవారికి మంజూరు చేస్తామని చెప్పారు. శనివారం 'ఈనాడు ఫోన్ ఇన్' కార్యక్రమంలో పాఠకులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. పరిష్కార మార్గాలు చూపించారు.

? వితంతు పింఛను కోసం దరఖాస్తు చేస్తున్నా వార్డు సచివాలయాల సిబ్బంది స్పందించడం లేదు. – ఫాతిమున్నీసా, కుమారి ఆకులవారితోట, బేబీ సరోజిని, సంపత్‌నగర్

✔ దరఖాస్తులను ఆరు దశల్లో పరిశీలిస్తారు. ఎక్కడ తేడా ఉన్నా మంజూరు కాదు. ఆదాయపు పన్ను చెల్లిస్తున్నవారు కుటుంబంలో ఉన్నా.. ప్రభుత్వ ఉద్యోగి ఉన్నా.. నెలకు రూ.12 వేలకు మించి ఆదాయం ఉన్నా.. 750 చదరపుగజాలకంటే ఎక్కువ నివాసస్థలం ఉన్నా.. పింఛనుకు అనర్హులవుతారు. ట్యాక్సీ కాకుండా నాలుగు చక్రాల వాహనం ఉన్నా.. విద్యుత్తు నెలవారీ 300 యూనిట్లకు మించి వాడుతున్నా మంజూరు కాదు.

? విడో పింఛను కోసం పలుమార్లు దరఖాస్తు చేసినా మంజూరు కాలేదు. – షేక్ మొహబున్నీసా, ఆకులవారితోట

✔ ఆన్‌లైన్ సర్వర్ ఓపెన్ కాగానే దరఖాస్తు చేయండి. ధ్రువపత్రాలు సరిగా ఉంటే మంజూరు చేస్తారు.

? సదరం ధ్రువపత్రంలో 70 శాతం వికలాంగత్వం ఉన్నా దివ్యాంగ పింఛను మంజూరు చేయలేదు. – రమేష్‌కుమార్, గుజ్జనగుండ్ల

✔ కనీసం 40 శాతం వికలాంగత్వం ఉంటే పింఛను వస్తుంది. తిరిగి దరఖాస్తు చేసుకోండి.

? ఎంబ్రాయిడరీ యూనిట్ ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. ఆప్కాబ్ బ్యాంక్‌లో అకౌంట్ ఉంది. రుణం ఇస్తారా? – షాజిదా, స్తంభాలగరువు

✔ కొత్తగా యూనిట్ స్థాపించాలన్నా.. ఉన్నదాన్ని విస్తరించాలన్నా బ్యాంకులు రుణాలిస్తాయి. వడ్డీ బ్యాంకులను బట్టి మారుతూ ఉంటుంది. పీఎంఈజీపీ కింద 25 శాతం సబ్సిడీతో ఇస్తారు.

? ఫ్యాన్సీ దుకాణానికి రుణం పొందడమెలా? – సౌజన్య, స్పందన, వెంకటప్పయ్యకాలనీ, శ్రీనివాసరావుతోట

✔ మొదటిసారిగా అయితే రూ.2 లక్షల వరకు బ్యాంకు లింకేజీ ద్వారా ఇస్తారు. యూనిట్ విస్తరణకు రూ.5 లక్షల వరకు ఇస్తారు. సీఎంఎం, సీవోలను కలిసి ధ్రువపత్రాలు చూపండి. గతంలో మీరు తీసుకున్న రుణాలు పక్కాగా చెల్లించి ఉండాలి.

? ఇంటింటి సర్వేలో మా కుటుంబ వివరాలు నమోదు చేసుకోలేదు. పథకాలు రావంటున్నారు. – సుజాత, షాప్‌ఎంప్లాయిస్ కాలనీ

✔ ఇంటింటి మ్యాపింగ్ సర్వే నగరంలో జరిగింది. మిస్ అయిన వారుంటే మ్యాపింగ్ చేసేలా చర్యలు తీసుకుంటాం.

ఇంత అలసత్వమా?

- సచివాలయాల సిబ్బంది తీరుపై ఎమ్మెల్యే నసీర్ ఆగ్రహం
- కలెక్టర్, అసిస్టెంట్ కమిషనర్‌కు ఫిర్యాదు

రిజిస్టర్ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నసీర్

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: సచివాలయ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు... ఎవరూ సమయానికి విధులకు హాజరుకావడం లేదు. ప్రజలకు సక్రమంగా సమాచారం ఇవ్వడం లేదు. ఇంత అలసత్వమైతే ఎలా...మీ నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడాలా.. అని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ మండిపడ్డారు. శనివారం ఆయన 44, 46, 47 సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొన్నిచోట్ల సిబ్బంది అందుబాటులో లేకపోవడాన్ని, రిజిస్టర్ల నిర్వహణ లోపాలను గుర్తించారు. సిబ్బంది ఎంతమంది ఉన్నారు? ఎవరెవరు ఏయే విధులకు వెళ్లారో ఆరా తీశారు. ఎమ్మెల్యే నసీర్ వెళ్లినప్పుడు 44వ సచివాలయంలో కుర్చీలన్నీ ఖాళీగా ఉన్నాయి. ప్రజలకు సమాధానం చెప్పేవారే లేరు. దీంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా నేతల ఇళ్లల్లో ఇప్పటికీ కొంతమంది సచివాలయాల సిబ్బంది పని చేస్తున్నారంటే అధికారుల పర్యవేక్షణ ఏవిధంగా ఉందో అవగతమవుతోందన్నారు. సిబ్బంది గైర్హాజర్, పని తీరుపై కలెక్టర్ తమీమ్ అన్సారియా, జీఎంసీ ఏసీ ఓబులేసుకు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు.

విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం

విజేతలతో హెచ్‌ఎం సీహెచ్ మల్లేశ్వరి

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే : 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం సంపత్‌నగర్‌లోని శ్రీవైష్ణవీ విద్యానికేతన్ పాఠశాలలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉపన్యసించారు. ఈ పోటీల్లో షేక్ యాసమీన్ ప్రథమ, షేక్ సల్మా ద్వితీయ, వై.బాలఆంథోనీ కార్మల్ తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి పాఠశాల హెచ్‌ఎం సీహెచ్ మల్లేశ్వరి బహుమతులు అందించారు.

సత్యం, ధర్మం అలవర్చుకోండి

విద్యార్థులతో డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి తదితరులు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే : సత్యసాయిబాబా శతజయంత్యుత్సవాల్లో భాగంగా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జడ్పీ ప్రాంగణంలోని సత్యసాయిబాబా శాంతిసుధ మందిరంలో జరిగిన కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సత్యసాయి బాబా ప్రబోధించిన సత్యం, ధర్మం, శాంతిని విద్యార్థులు అలవర్చుకుని క్రమశిక్షణతో ఎదగాలన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తపోవన పారాయణం, భజనలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు 'పల్లెలో ఒకరోజు' నాటిక ప్రదర్శించారు. కార్యక్రమంలో డాక్టర్ పి.ఎల్.నరసింహారావు, రామకృష్ణ, కోవెలమూడి అపర్ణ, పి.వి.సీతా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతల సంక్షేమానికే కిల్కారీ

మాట్లాడుతున్న ప్రోగ్రాం అధికారి రాజు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే : కిల్కారీ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం గర్భిణులు, బాలింతల కోసం ప్రవేశపెట్టిందని ప్రోగ్రాం అధికారి రాజు తెలిపారు. శనివారం కేవీపీ కాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో కిల్కారీ ప్రోగ్రామ్ గురించి వైద్య సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఆర్‌సీహెచ్ పోర్టల్‌లో సరైన డేటాని నమోదు చేయాలని సూచించారు. గర్భిణికి నాలుగో నెల మొదలుకొని బిడ్డకు ఏడాది వచ్చే వరకు కిల్కారీ ఫోన్ కాల్స్ వస్తాయని చెప్పారు. వాయిస్ కాల్స్ ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్య క్షేమ సమాచారాన్ని అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌వీ శాంతకుమారి, సీహో భాగ్యం, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యంపై కేసు నమోదు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: విద్యార్థి అదృశ్యంపై అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదైంది. బ్రాడీపేటలోని ఒక ప్రైవేటు హాస్టల్‌లో మార్కాపురం మండలం కాటకాని పల్లికి చెందిన డిగ్రీ విద్యార్థి సాయి వపన్‌కుమార్‌రెడ్డి ఉంటున్నాడు. ఈనెల 20న ఊరు నుంచి రైల్లో వచ్చి మధ్యాహ్నం హాస్టల్‌కు చేరి కొంత సమయం తర్వాత బ్యాగ్ తీసుకుని బయటకు వెళ్లాడు. అప్పటి నుంచి తిరిగి రాలేదు. హాస్టల్ యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చింది. వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఎస్‌బీఐ సేవలకు విశ్వసనీయత

సావనీర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు ఆనందబాబు, మాధవి తదితరులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలు విశ్వసనీయమైనవని ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, గళ్లా మాధవి పేర్కొన్నారు. ఎస్‌బీఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ విజిలెన్స్ అవేర్‌నెస్ వర్క్‌షాప్ జిల్లా పరిషత్తు మీటింగ్ హాల్‌లో జరిగింది. ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ ఎస్‌బీఐ అంటే ఖాతాదారులకు ఒక నమ్మకం. దాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ బ్యాంకులో మహిళా సిబ్బంది సంఖ్య తక్కువగా ఉండడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో పలువురు అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

నిత్యం ట్రాఫిక్ సమస్యలే

కంకరగుంట ఆర్‌యూబీ- బ్రాడీపేట ఒకటో లైన్ దారిలో నిలిచిన వాహనాలు

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: నగరంలో కంకరగుంట ఆర్‌యూబీ నుంచి బ్రాడీపేట వైపు వెళ్లే రోడ్డులో నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా జీఎంసీ అధికారులు రెండు వైపులా మార్కింగ్ చేసి భవనాలను కొట్టేశారు. దాంతో బాధితులు కొత్తగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. ఇటుక, ఇతర నిర్మాణ సామగ్రితోపాటు నీళ్ల ట్యాంకర్లను రోడ్డుకు ఎడమ వైపు పెట్టడంతో ఎదురెదురు వాహనాలు వచ్చినప్పుడు రోడ్డు నిండిపోతుంది. శనివారం ఉదయం 9.30 గంటల సమయంలో ఓ సిటీ బస్సు ముందుకు వెళ్లేందుకు దారి లేకపోవడంతో డ్రైవర్ రోడ్డు మీదనే ఆపేశారు. కొద్దిసేపు ట్రాఫిక్ రద్దీ నెలకొంది. రోజూ ఇలాంటి సమస్యలు ఎదురవుతుండడంతో వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విస్తరణ పనుల కోసం శంకర్ విలాస్ వంతెనను కూల్చేయడంతో మార్కెట్ కూడలి నుంచి వచ్చే వాహనాలను కంకరగుంట ఆర్‌యూబీ వైపు అనుమతించడంతో ట్రాఫిక్ ఇబ్బందులు పడుతున్నారు.

విద్యతోపాటు శారీరక వ్యాయామం అవసరం

ఆక్స్‌ఫర్డ్ కిడ్డీస్ ఫెస్టివల్‌కు హాజరైన ఎమ్మెల్యే మాధవి, విద్యాసంస్థల డైరెక్టర్లు విజయభాస్కర్‌రెడ్డి, జోసఫ్‌రెడ్డి తదితరులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: చిన్నపిల్లల్లో ఊహాశక్తి, గ్రహణశక్తి ఎక్కువని, మనం ఎంత నేర్పిస్తే దానికి రెండింతలు ఆ వయసులో నేర్చుకుంటారని ఎమ్మెల్యే గళ్లా మాధవి అన్నారు. శనివారం వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించిన ఆక్స్‌ఫర్డ్ ఐఐటీ స్మార్ట్ కిడ్స్ స్కూల్ 27వ కిడ్డీస్ ఫెస్టివల్‌ను ఆమె జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాధవి మాట్లాడుతూ విద్యతోపాటు శారీరక వ్యాయామం కూడా చిన్న వయసు నుంచే అలవడాలన్నారు. విశిష్ట అతిథులు కిమ్స్ కడ్లెస్ ఆసుపత్రి పిడియాట్రిషన్ డాక్టర్ సాహితి, దివ్య ఐ హాస్పిటల్ ఆప్తమాలజిస్ట్ డాక్టర్ టి.దివ్య మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులు, గురువులు మానవత్వం బోధించే కథలు చెప్పి ఉన్నత విలువలతో తీర్చిదిద్దాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్లు విజయభాస్కర్‌రెడ్డి, జోసఫ్‌రెడ్డి, జోనల్ ఇన్‌ఛార్జి అమీనాబేగం, స్మార్ట్ కిడ్స్ క్యాంపస్ ఇన్‌ఛార్జి పి.సరోజిని పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించండి

ప్రదర్శనలో ప్రొ.దివ్వతేజోమూర్తి, విద్యార్థులు

గుంటూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేలా ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రొ. దివ్వతేజోమూర్తి సూచించారు. చిప్స్ ఫార్మసీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో దాసరిపాలెంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని దత్తత తీసుకుని విద్యార్థులు సేవలు అందించటం అభినందనీయమన్నారు. యాంటీబయాటిక్ వినియోగం, స్వచ్ఛత, పరిశుభ్రత తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర, వికసిత్ భారత్ తదితర కార్యక్రమాలపై మరింత దృష్టి సారించాలన్నారు. అనంతరం గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విద్యాధర, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులు.. ప్రజల అవస్థలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: విద్యానగర్‌లో డ్రెయిన్ల నిర్మాణ పనులు నెలలుగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఒకటో లైన్‌లో సైడ్ కాలువలను జీఎంసీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్నారు. పనులు పూర్తికాకపోవడంతో ఎక్కడికక్కడ డ్రెయిన్‌లోని నీరు ముందుకు పారకుండా మధ్యలో అడ్డుకట్టలు వేశారు. దాంతో ఇళ్ల ముందే డ్రెయిన్‌లో మురుగు నీరు నిల్వ ఉండి రోడ్డు మీదకు పారుతోంది. దీంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసన వెద జల్లుతుండడంతో ముక్కులు మూసుకుని వెళుతున్నారు. జీఎంసీ అధికారులు స్పందించి గుత్తేదారుతో నిర్మాణ పనులు పూర్తి చేయించేలా చూడాలని కోరుతున్నారు.

విద్యానగర్ ఒకటో వీధిలో డ్రెయిన్‌లో నిలిచిన మురుగు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80086 22566, 97042 53525, 80085 74897

స్పందనకు వందనం

★ గుండారావుపేట చెక్కల బజారులో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లడంతో సమస్యను స్థానికులు 'మేమున్నాం మీకుతోడగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన పారిశుధ్య కార్మికులను పంపి చెత్త, వ్యర్థాలను తొలగింపజేశారు.

★ నల్లచెరువు ప్రధాన వీధుల్లోని మురుగు కాల్వల్లో పూడిక పేరుకుపోయి మురుగు పారుదలకు ఆటంకం ఏర్పడడంతో స్థానికులు సమస్యను 'మేమున్నాం మీకుతోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ చందు దృష్టికి తీసుకు వచ్చారు. ఆయన పారిశుధ్య సిబ్బందిని పంపి కాల్వల్లో పూడిక తొలగింపజేశారు.

-న్యూస్‌టుడే, నగరంపాలెం

'జగన్ కుట్ర రాజకీయాలు చెల్లవు'

పట్టాభిపురం, న్యూస్‌టుడే: జగన్‌రెడ్డి కుట్ర రాజకీయాలు ఎప్పటికీ చెల్లవని తెదేపా మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ లాల్‌వజీర్ పేర్కొన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్ అంచనాలకు మించి విజయవంతం కావడంతో వైకాపా వారికి ఏమి చేయాలో పాలు పోవడం లేదు. మతి భ్రమించి తిక్క పనులన్నీ చేస్తున్నారు. పెట్టుబడిదారులను భయభ్రాంతులకు గురి చేసేందుకు జగన్ అల్లరి మూకను సమీకరించి రప్పా..రప్పా..అంటూ వ్యాఖ్యలు చేయిస్తున్నారు. జగన్‌రెడ్డి ఈ తరహా రాజకీయాలు చేస్తూ..ఎన్ని ఎత్తుగడలు వేసినా, ఎంత బలప్రదర్శన చేసినా ప్రజలు విశ్వసించరని పేర్కొన్నారు. సమావేశంలో తెదేపా మైనార్టీ సెల్ నాయకులు బాజీ మాస్టర్, హుస్సేన్, ఖాదర్, సుభానీ, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు భగవద్గీత పోటీలు

గుంటూరు సాంస్కృతికం: దం దత్తనాథ క్షేత్రంలో గీతా మకరందం బృంద సహకారంతో శ్రీగణపతి సచ్చిదానంద భగవద్గీత టాలెంట్ షో పేరున భగవద్గీత పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు క్షేత్రంలో పోటీలు ప్రారంభమవుతాయని వెల్లడించారు.

WANTED
గుంటూరు, 11/2 అరండల్‌పేట SR IMAGE ESTATE సంస్థలో పని చేయుటకు రియల్ ఎస్టేట్ రంగంలో అనుభవం కలిగిన అకౌంటెంట్ కావలెను.
9885510799

ఇంటర్‌తో సెంట్రల్ Govt జాబ్
నెలకు 60 వేల జీతం రావడానికి మీరు చదవాల్సింది
డిప్లొమా ఇన్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్
డిగ్రీ/ఇంజనీరింగ్ చదవాల్సిన అవసరం లేదు.
BBC 5/2 హిమనీనగర్, నగరాలు, గుంటూరు 91829 50920
రూ. 7500/- ల సాఫ్ట్‌స్కిల్ ఇంగ్లీష్ & గ్రామర్ క్లాసులు ఉచితం.

FLAT FOR SALE
గుంటూరు చంద్రమౌళీనగర్, మెయిన్ రోడ్డు 'హ్యాపీ హోమ్స్' అపార్ట్‌మెంట్ నందు '2BHK ఫ్లాట్' అమ్మకమునకు కలదు.
9700566763

WANTED
గుంటూరు కొత్తపేట శ్రీచక్ర మెడికల్ షాపు లో పనిచేయుటకు అనుభవం గల లేడీస్ & జంట్స్ స్టాఫ్ కావలెను.
ఆకర్షణీయమైన శాలరి ఇవ్వబడును
8464836686
9398995507

ARTICLES/ SEMI-QUALIFIED STAFF REQUIRED
A reputed Chartered Accountants firm invites applications from Article Students and Candidates who have completed their Articleship for immediate engagement.
An attractive stipend / salary will be offered commensurate with merit.
Candidates who have completed Articleship and are willing to join the firm shall be required to provide a minimum commitment of two (2) years of service.
Interested candidates may forward their updated resume to:
Email: recruitments.hr@yahoo.com
Contact: 7382655516

నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రిపోర్టర్లు కావలెను
ఆంధ్రాటుడే తెలుగు దిన పత్రిక, లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్‌లోని 175 నియోజకవర్గాలలో కావలెను
జీతం + కమీషన్ ఇవ్వబడును.
లోకల్ వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలకు మేనేజర్స్ కావలెను
జీతం : 40,000/- ఇవ్వబడును.
ఆసక్తిగల అభ్యర్థులు ఈ మొబైల్ నెం.కు
8309197218
మీ బయోడేటాను వాట్సాప్‌కు పంపించగలరు.
email: andhratoday2004@gmail.com





(c) eenadu

సత్యసాయి శతజయంతి ఉత్సవం నేడు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: భగవాన్ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాన్ని ప్రభుత్వ వేడుకగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సత్యసాయిబాబా జయంతిని రాష్ట్ర పండగగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సత్యసాయి సేవా సమితి సౌజన్యంతో ఆదివారం ఉదయం 11 గంటలకు వేడుకలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉద్యోగినుల భద్రత కమిటీలు ఏర్పాటు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రసూన

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ శాఖలు, ప్రైవేటు సంస్థలు, కంపెనీల కార్యాలయాల్లో ఉద్యోగినుల భద్రత కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ అధికారి పి.పి.జి. ప్రసూన సూచించారు. జిల్లా పరిశ్రమల శాఖ కార్యాలయంలో 'పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం, పరిష్కార చట్టం-2013'పై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రసూన మాట్లాడుతూ 10 మంది కంటే ఎక్కువ సిబ్బంది ఉంటే అక్కడ విధిగా అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఉద్యోగినుల వేధింపుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, శిక్షల గురించి పవర్ పాయింట్ ద్వారా వన్ స్టాప్ కేంద్రం న్యాయవాది ఎ.విజయలక్ష్మి వివరించారు. సమావేశంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టరు విజయలక్ష్మి, తెనాలి తహసీల్దార్ శారద, ఐసీడీఎస్, పరిశ్రమలు, కార్మిక, కర్మాగారాల శాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సివిల్ సర్వీసెస్ పరీక్షల ఉచిత శిక్షణకు అర్హత పరీక్ష 5న

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు విజయవాడ నగర శివారు గొల్లపూడిలోని బీసీ భవన్‌లో ఉచిత శిక్షణకు డిసెంబరు 5న అర్హత పరీక్ష జరగనుందని జిల్లా బీసీ స్టడీ సర్కిల్ ఇన్‌ఛార్జి డైరెక్టరు కె.మయూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను గుంటూరు రాజాగారి తోటలోని జిల్లా బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో నవంబరు 25 లోపు అందజేయాలన్నారు. ప్రాథమిక పరీక్షలో అభ్యర్థులు సాధించిన మార్కులు, రిజర్వేషన్ ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా 100 మందిని ఎంపిక చేసి ఉచిత శిక్షణతోపాటు స్టడీ మెటీరియల్, భోజనం, వసతి సౌకర్యాలను ఏర్పాటు చేస్తారన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ 0863-2358071 నంబరులో సంప్రదించాలని సూచించారు.

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్‌క్యాష్). ✆ 87907 41166.

WANTED DEALERS/AGENTS

మండలాల వారీగా డీలర్లు కావలెను. 0% పెట్టుబడి, ఆకర్షణీయమైన రాబడి పల్నాడు జిల్లాలో సోలార్ పవర్ బిజినెస్. Ph: 79970 18666.

మండలాల వారీగా డీలర్లు కావలెను. 0% పెట్టుబడి, ఆకర్షణీయమైన రాబడి గుంటూరు జిల్లాలో సోలార్ పవర్ బిజినెస్. Ph: 79970 18444.

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech Pvt Ltd. Franchise Offer: @5L/Dist & Investors/ Partners Welcome, Grow with Us: 9908981464.

ముసునూరుపాడు, ఉలిపాడు, [illegible] సంప్ర: 9059290938.

పెట్టుబడికి పూర్తి భద్రత [illegible] FMCG, ఫార్మా, [illegible] Etc. 7659977788, 9966457579.

SOLAR PRODUCTS

PM సూర్యఘర్ 3KW సోలార్ 1.98 వేల బ్యాంకులోన్ 90%, 100% Govt. సబ్సిడీ 78 వేలు మినహా 1.20వేలకే 120 నెలలు EMI 97004 29623.

BUILDING CONSTRUCTION

అనధికారనిర్మాణాలు/ వెంచరు [illegible] భవనములు క్రమబద్ధీకరణ స్కీమ్ (BPS) అమలులో వున్నది. గుడివాడ ఇంజనీర్స్, గుంటూరు. 9642385140.

WATER PROOFING

Sri Balaji Waterproofing. Water Tanks Terrace Walls Cupboards Bath room Grting any Lekgs 15Y Gty. 9703908567.

శ్రీసాయిరామ వాటర్‌ప్రూఫింగ్ [illegible] 8Y గ్యారంటీతో చేయబడును. 9515790732.

బాత్‌రూమ్‌లీకేజీ [illegible] 8096113137, 9642458892.

BOREWELLS

విజయ బోర్‌వెల్స్ 4-1/2, 6-1/2,7"&8" అంగుళం బోర్లు [illegible] చేయబడును. గుంటూరు. సంప్ర: 9866222717, 9848183887.

COMPUTER EDUCATION

Fundamentals, M.S.Office, C, C++, Java, Python, PHP, Web Designing, Spoken English etc., near boring pump center, GNT. 8639367939.

HEALTH & CARE

ACUPUNCTURE

ఆక్యుపంక్చర్/ ప్రెషర్ ద్వారా [illegible] 9912892096.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్ [illegible] UPVC [illegible] Anti Bird [illegible] 98495 69111.

PEST CONTROL

చెద పురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటీ ISO సంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITCదగ్గర, గుంటూరు. ✆: 9030509880, 7702127789.

PEOPLE CARE

OLD AGE HOME

విజయలక్ష్మీ హోమ్‌కేర్ VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి, వంట, బేబీకేర్‌కు దేశమంతటా 20Kకి పంపబడును. ✆ 78424 74996, 83318 21899.

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122.

REAL ESTATE

GENERAL

ఇల్లు, ఇళ్ళ స్థలాలు, పొలాలు, రాజధానిలో ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా సంప్రదించగలరు. పవన్ చంద్ కన్సల్టెన్సీ, గుంటూరు. 89780 56257.

గుంటూరు సిటీలో హాస్పిటల్‌కు [illegible] 98666 68822.

[illegible] 99326 02024.

గుంటూరుసిటీ ఇన్నర్‌రింగ్‌రోడ్డు [illegible] 2BHK [illegible] 96521 94014.

గుంటూరుసిటీ, గోరంట్ల [illegible] 9191562183.

FLAT FOR SALE

BRODIPET

గుంటూరు, 6/18, బ్రాడీపేట, [illegible] 100% వాస్తు [illegible] 2000 S.Ft. [illegible] 1st & 5th ఫ్లోర్స్ [illegible] 9396272999, 9248713999.

NAGARAM PALEM

గుంటూరు, క్వారీరోడ్ 4వ లైన్, Bethel House, 1st ఫ్లోర్, 2bhk 775 sft. [illegible] 53 ల||. 9849371504.

NALLAPADU ROAD

గుంటూరు నల్లపాడు ఏరియాలో [illegible] 1485 sft 3 BHK [illegible] 9492955078.

INNER RING ROAD

ఇన్నర్ రింగ్ రోడ్డు 1, [illegible] 2 ఫ్లోర్, 2 B/R, 1070, E/F, [illegible] 37 ల||లు [illegible] 9866479056.

VIDYANAGAR

విజయ నగర్ [illegible] 5వ ఫ్లోర్ 729 చ.అ., 25 ల.గ. [illegible] 1 B/R [illegible] 9849351256.

విద్యానగర్ 1/7 లో [illegible] 3 BHK 2300 Sft. [illegible] E -1250 W -1225 Sft. [illegible] 97041 39333, 98857 00115.

GENERAL

గుంటూరు మల్లికార్జునపురం [illegible] 3BHK (2900Sft) [illegible] 5 ఫ్లోర్స్, 5 ఫ్లాట్స్ [illegible] 93915 11135.

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్ [illegible] 3BHK (2300Sft) [illegible] 94909 60449.

గుంటూరు సిటీ, పట్టాభిపురం, SBI కాలనీ, పద్మావతి రెసిడెన్సీ, 3వ ఫ్లోర్లో 3BHK(EF), లిఫ్ట్ కారు పార్కింగ్ గల ఫ్లాటు అమ్మబడును. సం.89859 70681.

గుంటూరు పొన్నూరు రోడ్డులో Majestic టవర్స్ నందు 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 89854 09775, 96429 62619.

బ్రాడీపేట 2/17బాలకుటీర్ వద్ద R.V.టవర్స్ నందు 503 Flat, Fully Finished, పడమర ఫేస్, Car పార్కింగ్‌తో అమ్మబడును. 99516 51629.

JKC కాలేజి రోడ్ (Opp) Orion హోటల్ లైన్ రాగా ఇన్‌ఫ్రా అపార్ట్‌మెంట్ 3BHK (E&W) 1732sft గ్రౌండ్, 1,2,4 ఫ్లోర్‌లో అమ్మకమునకు కలవు. ✆: 9849082369, 9441902683.

అమరావతి రోడ్డు BVR కన్వెన్షన్ ఎదురు ప్రశాంతి నగర్ 2వ లైనులో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 3BHK లగ్జరీ ఫ్లాట్ అమ్మబడును. ✆ 9493445666.

గుంటూరు, NGO's కాలనీ, 1 లైన్, న్యూ కన్స్ట్రక్షన్ కావ్య ఆర్చిడ్ 2BHK, 1105 S.Ft., ఈస్ట్‌ఫేస్ గృహప్రవేశానికి కలవు. 9985000673, 9676019172.

5Floors, 5Flats, 5Family's W/F 3bhk (2387Sft) ఫ్లాట్స్ అమ్మబడును. మల్లారెడ్డినగర్, ఇస్కాన్ ఆలయం దగ్గర GNT. 9701162258.

గుంటూరు స్తంభాలగరువు Lic కాలనీ [illegible] 2BHK Sft 1250 [illegible] 9491942233.

విజయవాడ తాడేపల్లిలో 300 గ||లలో 4ఫ్లోర్ల బిల్డింగ్‌లో [illegible] 3BHK [illegible] Rs.1.62 Cr. ✆ 98480 82879.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు సిటీ గోరంట్ల [illegible] 1400 Sft, 2bhk 215 గ||లు [illegible] 98495 10021.

గుంటూరు, అమరావతిరోడ్, పోస్టల్ కాలనీ [illegible] 114గ||లు (18x57) [illegible] 7032500800, 9849082369.

ARUNDELPETA

గుంటూరు, అరండల్‌పేట, 17 లైన్, [illegible] GF FF & [illegible] 166 గ||లు (25x60) [illegible] 8639822627, 9704848597.

A.T.AGRAHARAM

AT అగ్రహారం, [illegible] 275 to 280 గ||లు [illegible] 9848364240.

DONKA ROAD

గుంటూరు, డొంకరోడ్డు, [illegible] 230 గ||లు, [illegible] 50,000/- [illegible] (G+1 [illegible] 83743 09436.

KORITEPADU

ఇండిపెండెంట్ హౌస్ 109 చ.గ. [illegible] 30 yrs old [illegible] 9182105255.

NALLAPADU ROAD

గుంటూరు సిటీ [illegible] MIG టైప్, 202 Sq Yd. [illegible] 9949398786.

PATNAM BAZAR

గుంటూరు పట్నంబజార్ [illegible] 500 గ||ల [illegible] 9959019201.

SATTENAPALLI

బిల్డింగ్ అమ్మకము
సత్తెనపల్లి నడిబొడ్డున NGO హోమ్ సెంటర్‌లో రన్నింగ్ హాస్పిటల్ వున్న బిల్డింగ్ అన్ని వసతులు గల కమర్షియల్ బిల్డింగ్ (360 చ॥గ 74.6 పొడవు, 43.9 వెడల్పు) అమ్మబడును.
Ph: 93971 66333, 94402 01051, 99660 78933

GENERAL

Guntur Svn colony 8th lane, House no.D-64 North face, Indipendent house for sale Cont: 9989300250, 9347536222.

గుంటూరు 2/22, బ్రాడీపేటలో 270 చ||గ||, RCC G+Fబిల్డింగ్ అమ్మబడును. బ్యాంకు లోన్ వచ్చును. అద్దెలు రూ: 25,000/-. 63018 95461, 89787 51714.

న్యూ 2BHK ఇండిపెండెంట్ హౌస్. G+1 అప్రూవ్డ్ ప్లాన్, కో|| 20X45, 30అ||రోడ్డు, N/F, 100చ||గ||, ఫుల్ ఫర్నిష్డ్ 2A.C's, 2గీజర్స్, 5 ఫ్యాన్లు, చిమ్నీతో 65 లక్షలు. Ph: 98480 18386.

చెరుకుపల్లి (పొన్నపల్లి) వద్ద NH 216 ఫేసింగ్ 90 చ||గ||లో గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ డాబా ఇల్లు (గృహ మరియు వాణిజ్యానికి అనుకూలం) అమ్మకమునకు కలదు. సంప్ర|| 94915 41758, 81060 45276.

అమరావతి రోడ్డు నెక్ట్స్ జనరేషన్ స్కూల్ రోడ్డులో 200 చ||గ|| రెండంతస్తులు బిల్డింగు ఈస్ట్ ఫేసింగ్ అమ్మకానికి కలదు నో బ్రోకర్స్. 98481 48728.

గుంటూరు లక్ష్మీపురం 3వ లైన్ UBI దగ్గర 236 చ.గ. 5 ఫ్లోర్ల కమర్షియల్/రెసిడెన్షియల్ బిల్డింగ్ (ఫ్లోర్ 1856చ.అ. 3BHK) ఫ్లోర్‌వైజ్/ పూర్తి బిల్డింగ్ అమ్మకము. ✆ 90256 99999.

LAND FOR SALE

GENERAL

బాపట్ల జిల్లా అమర్తలూరు గ్రామం/ మండలంలో 7.5 ఎకరాల మాగాణి పొలం అమ్మబడును. ✆: 82473 35468.

ల్యాండ్ ఫర్ సేల్ 17.14 సెంట్స్ 44X175 North ఫేస్, రోడ్ టిట్ ఉప్పలపాడు, నరసరావుపేట. Call: 9246597642.

పొలం అమ్మకము
ఏలూరు జిల్లా పెదపాడు మండలం వసంతవాడ గ్రామములో ఎ.28.50 సెంట్లు ఏకప్రతి పంట భూమి మొత్తంగా గాని/ విడిగా గాని అమ్మకము కలదు. కృష్ణా- ఏలూరు కాలువ క్రింద సాగు ఇతర రైతులతో సంబంధంలేని ప్రత్యేక నీటి వనరు, పొలంలోకి కారు వెళ్ళే సౌకర్యం కలదు.
98493 45590, 79013 81590

PLOT FOR SALE

AMARAVATHI ROAD

OPEN PLOTS
318 Sq.yds West facing Plot (40X71.5) @Oldage Home, Near to Titanic Bhashyam School
118 Sq.yds East Facing Plot (26x41) Near to Nextgen School
98855 70666

ARUNDELPETA

గుంటూరు, అరండల్‌పేటలోని 500 గజముల ఇల్లు అమ్మకమునకు కలదు సంప్ర: 63095 33476.

BRUNDAVAN GARDENS

బృందావన్ గార్డెన్స్ 270 గజాలు ప్రధాన రోడ్డు వెనుక వైపు ప్లాట్ N/F, స్టేడియంకు & చౌదరి మెడికల్స్ చాలా దగ్గరగా. సరసమైన ధర ph: 9391032238.

GORANTLA

2 Plots of 198 Sq.Yd and 183 Sq.yd, West Face 40 Feet Roads, CRDA Approved at LAM-Guntur. Contact: 9652210479.

MANGALAGIRI

గుంటూరు-విజయవాడ నేషనల్ హైవే ప్రక్కన కాజా టోల్‌గేట్ దగ్గర APCRDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ స్పాట్ రిజి|| & 70% లోన్ 97014 86924.

GENERAL

East Facing Plot, 266 Sq.Yds 40X60, Rs 39000 sq.yd 3rd Plot Behind Indian Oil Petrol Pump, Mahatmagandhi Inner Ring Road Guntur. No Brokers Contact: 9491877465.

ఫ్లాష్! ఫ్లాష్! చిలకలూరిపేట హైవే ఫేసింగ్ CRDA అప్రూవల్ వెంచర్. బ్యాంకు లోన్ సౌకర్యం. గజం 7500/- మాత్రమే. Phone: 9133574455.

పొన్నూరు-బాపట్లరోడ్, చింతలపూడి గ్రామం ఇంటి నెం౩-117లో తూర్పుఫేస్ 23 సెంట్ల స్థలం, ఇంటితోకలిపి అమ్మబడును. ✆ 96182 99979, 94405 59309.

100Acr Fome, Land, Resorts, గజం కేవలం 1333/- మాత్రమే, ఒక్కసారి పెట్టుబడి చేస్తే మకాడమీయ మొక్కల ద్వారా KG 2500 to 6000 రూపాయల ఆదాయం, క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్. 86886 55551.

Gnt - Hyd హైవే దగ్గర విశదల గ్రామంలో 37సెంట్లు ఖాళీ స్థలము అమ్మకం. (కొత్త ORRకి దగ్గరలో) చుట్టూ ప్లాంట్స్. 77029 95676, 96424 54133.

గుంటూరు-కంకరగుంట గేటు వద్ద గాజుల వారి వీధి, సిమెంట్ వరల ప్రక్కన 100గజాల స్థలం(60x17) తూర్పు ఫేస్ అమ్మకమునకు కలదు. 99489 99895.

133.33 Sq.Yds కేవలం 1,00,000/- మాత్రమే వినుకొండ, పల్నాడు డిస్ట్రిక్ట్‌లో లిమిటెడ్ ఆఫర్. ఫోన్: 9133445755.

గుంటూరు- అమరావతి హైవే అనుకొని నరుకుళ్లపాడు సమీపంలో CRDA ప్లాట్లు కలవు. గజం 19999/-, 80% బ్యాంకులోన్. ✆ 9030746514, 8333046526.

నిడుముక్కల వైష్ణవి టౌన్‌షిప్ నందు CRDA అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. 73069 60568, 93940 75447.

1) రెడ్డిపాలెం, YVS రెసిడెన్సీ 2 BHK, 2) గోరంట్ల శివ గ్రీన్ వ్యాలీ 3 BHK 3) రత్నగిరి కాలనీలో 200 గ|| అమ్మకానికి కలవు. 94926 62195.

హైదరాబాద్, ఔటర్ రింగ్ రోడ్డుకి సిటీకి దగ్గరలో hmda & TS Rera అప్రూవ్డ్‌తో భాష్యం డెవలపర్స్ వారి 58వ ప్రాజెక్ట్ ఆదిబట్లలో ప్లాట్స్ అమ్మకానికి కలవు. 90102 16677.

గుంటూరు, మిర్చి యార్డ్ దగ్గర, సుబ్బారెడ్డి నగర్‌లో ఈస్ట్‌ఫేస్, 74 చ||గ|| ప్లాట్ ఇళ్ళ మధ్యలో తక్కువ ధరకే అమ్మకం. అల్లా రఖ సరాయి. 99080 54955.

216 చ||గ|| (కొ||వె|| 36 లో 54) ఈస్ట్ ఫేస్ స్థలము శ్యామలానగర్ 14 వ లైన్ నందు అమ్మకానికి కలదు. 98489 95914.

తెనాలి, రామలింగేశ్వరపేట తోటావారి వీధి చివర 263 గ|| పడమర & ఉత్తరం బజారులు గల స్థలం అమ్మకం. నో బ్రోకర్స్. 93988 94041.

LEASE/ RENT

GENERAL

Sankarvilas Centre 2500 Sqft. Ground floor & 1st & 2nd Floor for Lease or Sale. Call Dr. Ranga 94402 64541 & Sivaprasad 93465 73583.

PROPERTY FOR SALE

GENERAL

సత్తెనపల్లి మెయిన్‌రోడ్డ్ బస్‌స్టాండ్ దగ్గరలో 291 చ||గ||లు (60'X44') 2640 చ||అ||లు S/E Face RCC బిల్డింగ్ అమ్మకానికి కలదు. జోర్ సౌకర్యము. No Brokers. ✆ 9603202764, 9948297379.

TO LET

గుంటూరు, రాజేంద్రనగర్, 5వ లైను, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్-101, 3BHK-2600S.Ft. ఫుల్ ఫర్నిష్డ్ అన్ని సౌకర్యాలతో అద్దెకు. ✆: 99495 96999.

గుంటూరు, నవభారత్‌నగర్ 3/A లైన్, సమృద్ధి హెవెన్ అపార్ట్‌మెంట్, 2nd ఫ్లోర్, 4B/R లగ్జరీ ఫ్లాట్, అద్దెకు కలదు. 9948617309.

తెనాలి చెంచుపేట డొంకరోడ్‌లో పెద్ద ఫ్యామిలీకి అనువైన 2BHK ఇండిపెండెంట్ ఇల్లు అద్దెకు (10 వేలు) కలదు. హిందువులకు ప్రాధాన్యత. ✆ 94410 41658.

గుంటూరు, బ్రాడీపేట 1వ లైన్ 12-13 మధ్యరోడ్, న్యూహౌస్, 2nd ఫ్లోర్, 2BHK, అద్దెకు కలదు. కార్ పార్కింగ్ కలదు. 70133 00332, 98668 02988.

చెరుకుపల్లి కోఠి (గుళ్ళపల్లి) సెంటర్లో మెయిన్ రోడ్ (గంగరాజు సెంటర్)లో వున్న ఆంజనేయస్వామి గుడి ఎదుట 2500 S.Ft. గల షాపు అద్దెకు ఇవ్వబడును. సంప్ర|| 97042 62662.

గుంటూరు, నగరాలు, హిమనీ నగర్ 5/2 వ లైన్ ఇండిపెండెంట్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ 2 రూమ్స్ (ఫ్యామిలీ) & పెంట్ హౌస్ 1 రూమ్ అద్దెకు కలదు. 9701917849.

గుంటూరు సిద్ధార్థ నగర్ 2 లైన్ నందు ఉత్తరం ఫేసింగ్ డూప్లెక్స్ 4BHK ఫుల్లీ ఫర్నీచర్, 3 కార్ పార్కింగ్ ఇల్లు అద్దెకు కలదు. అద్దె రూ.60,000/-. ✆ 9849719999.

గుంటూరు అరండల్‌పేట 3/2, మార్వాడి గుడి ఎదురు, తులసిమాన్షన్ అపార్ట్‌మెంట్ నందు 2BHK ఫ్లాట్ అద్దెకు కలదు. సం|| 98484 76679.

గుంటూరులో 2/1 గుంటూరు వారి తోట, మెయిన్‌రోడ్డు, రాధికరాయుడు హాస్పిటల్ ప్రక్కన, డ్రీమ్ డెంటల్ మేడపైన 660 Sft. 3 Phase కరెంట్, బాత్‌రూమ్ కలిగిన ఫ్లాట్ అద్దెకు కలదు. ఫోన్ : 9505759093.

COMMERCIAL

TOLET: Ground Floor (1800 Sq.ft) in 2 stairs building for offices & godown at main road, 12th line, Syamalanagar, Guntur. Cell: 9848112366.

ఇన్నర్ రింగ్ రోడ్ ఫేస్-1, డెకత్లాన్ షోరూమ్ దగ్గర మెయిన్ రోడ్ ఫేసింగ్, క్లినిక్స్, ఫార్మసీ, లాబ్స్, ఐస్‌క్రీమ్ పార్లర్స్‌కు అనుకూలమైన 4 షాప్స్ అద్దెకు కలవు. 94403 08961, 91776 02322.

గుంటూరు పొన్నూరు రోడ్డులో Majestic Towers నందు Commercial Space అద్దెకు/లీజుకు ఇవ్వబడును. ✆ 8985409775, 9642962619.

గుంటూరు, గుంటూరు వారి తోట 1వ లైన్, డి.నెం: 13-2-17, గ్రౌండ్ ఫ్లోర్, 1500 S.Ft., హాస్పిటల్స్, క్లినిక్స్, ల్యాబ్స్, ఫార్మసీ అనుకూలం. 97032 22607.

గుంటూరు, గుంటూరు వారి తోట 2వ లైన్, డి.నెం.: 13-2-79, గ్రౌండ్ ఫ్లోర్, 6 పెద్ద గదులు ప్యామిలీస్/ మెడికల్ గోడౌన్స్ అద్దెకు కలదు. 91339 56766.

గుంటూరు, బ్రాడీపేట 4/1 మెయిన్‌రోడ్ నందు 2వ ఫ్లోర్, ఆఫీసులకు, గోల్డ్ వర్క్ షాపునకు గోడౌన్‌ను అద్దెకు ఇవ్వబడును. Ph : 98845 84181.

తుళ్ళూరు నందు, అమరావతి వెళ్ళు రహదారిని ఆనుకొని ఒక్కొక్క ఫ్లోర్ 5,600 అడుగులు కలిగిన 5అంతస్తుల భవనం, సెల్లార్ పార్కింగ్/ అన్ని వసతులతో, విద్య/ వాణిజ్య సంస్థలకు అద్దెకు ఇవ్వబడును. ✆ 9848133344.

సంగడిగుంట, కనకదుర్గ గుడి దగ్గర, G+2 బిల్డింగ్, 1 & 2nd ఫ్లోర్ (ఒక్కొక్క ఫ్లోర్ 1600 చ||అ||) అద్దెకు కలవు. లిఫ్ట్, పార్కింగ్ కలదు. 9441128868.

TO.LET
విద్యా సంస్థలకు, ఆఫీసులకు 12000 వేలు చ॥అ కమర్షియల్ స్పేసు అద్దెకు ఇవ్వబడును.
దాసరి కమర్షియల్ కాంప్లెక్స్
జె.పి.రోడ్,భీమవరం-2
94408 70986, 94403 56099

8000 Sft 6th ఫ్లోర్
మంగళగిరి రతన్‌టాటా హబ్, మయూరి టెక్ పార్క్ నందు 8000 Sft గల 6th ఫ్లోరు కార్పోరేట్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును.
✆ 90004 41211

JOBS

Wanted Civil Engineer or architect, 1-3 years experience, walk in interview between time: 11am 1pm contact: 80089 96555, kskarch17yahoo.in

Wanted Export Company Staff 1.Accountant 2. Supervisor (10th Pass) 3. Security Guard Contact : 7386482800, 99082 14472.

Req. Marketing Managers for a reputed Company. Exp. is Must. Attractive Salary + Incentives + TA & DA. 99663 84666.

Opportunity for everyone Marketing Teams/ Managers/ Team Leaders, Calling Operators, Promotors F/P/T Salary (or) Commission work at Narsaraopet, Chil.pet/ Guntur/ Sattenapalli, Pid ✆ 9398621767.

Wanted MBA Marketing/ Business Development/ Supply chain management to work a reputed company at Guntur. Mini 2 years experience. Contact: ✆ 91333 99257.

Paparao High School K.Uppalapadu, Prakasam (Dt). Wanted High School Telugu Teacher & Primary Hindi Teacher & PET (Male & Female) Female Wardens. Free Boarding & Lodging. Salary Negotiable. ✆ 70193 26579, 93921 82210.

KSP Mall; Guntur Requires Manager, House Keeping Staff; Electricians, Security Guards & Office Staff. ✆ 98493 03869.

Wanted Part Time Teacher for 7th to 10th English Subject at Darahaas School, Gorantla, Guntur. 93928 94999.

Wanted MathsTeacher for 3rdto5th Classes and DTP Operator. St.Patrick's E.M. School, IPD Colony extention, Guntur. 9246480803.

Wanted 8 to 10th English Teachers (Afternoon Session only) & 3rd to 5th E.V.S. (Lady Teachers Only) Katuri Public School, lalpuram Con: 94901 14496, 94908 48753.

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

జై గణేష్ గ్రూప్ గుంటూరులో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (ఆడ/మగ) 34 మెంబర్స్ కావలెను. జీతం: 15000+ PF+ ESI. ✆ 96525 42277.

గుంటూరు, AT అగ్రహారం, రామిరెడ్డినగర్, 8వ తరగతి చదువుతున్న బాబుకి CBSE ఇంటి దగ్గర ట్యూషన్ చెప్పుటకు టీచర్ కావలెను. 73866 42817.

భారతదేశ అగ్రగామి సంస్థలో పార్ట్/ఫుల్ టైం బిజినెస్ పార్ట్నర్‌గా చేరండి అధిక కమిషన్ పొందండి. అ॥ 10th, వ: 30-65 సం||. 7989246788.

WANTED
విజయశ్రీ వారాహి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్
అరండల్‌పేట, 13/2, గుంటూరు నందు పార్ట్‌టైమ్ మరియు ఫుల్ టైం పనిచేయుటకు అనుభవం ఉన్న, ఉత్సాహవంతులైన యువతీ యువకులు మార్కెటింగ్ స్టాఫ్, చిట్ ప్రమోటర్స్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ మరియు లేడీ స్టాఫ్ (కంప్యూటర్ నాలెడ్జి, డిగ్రీ) కావలెను.
98493 96765

జైగణేష్ సెక్యూరిటీ విజయవాడలో ఫీల్డ్ ఆఫీసర్స్ (Ex. సర్వీస్‌లో సివిల్) కావలెను. జీతం: 35,000+ PF+ ESI సంప్ర: 79933 22229.

దేవాన్ష్ గ్రూప్స్ కొలనుకొండలో కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టుకు 5 సం.ల అనుభవంగల మార్కెటింగ్‌స్టాఫ్ M/F కావలెను. కన్‌స్ట్రక్షన్ ఫీల్డ్ వారికి ప్రాధాన్యత. Salary 18,000/- నుండి 25,000/-వరకు సం. ✆ 87900 21648.

రామకృష్ణ గ్రూప్ VJA HYD. న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+ మంచిజీతం. ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

గుంటూరు కొత్తపేటలోని యర్రాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ANM, GNM నర్సులు & వాచ్‌మెన్, ఆయా కావలెను. భర్త వాచ్‌మెన్‌గా, భార్య ఆయాగా పనిచేయుటకు భార్యభర్తలు కావలెను. ఉచిత వసతి కలదు. ✆: 80195 59657, 99491 25425, 91334 30333.

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+ మంచి జీతం 99087 69888, 95420 47788.

గుంటూరు, లాడ్జి సెంటర్‌లో గల శ్రీనివాస ఫాన్సీ & జనరల్ స్టోర్స్ షాప్‌లో పనిచేయుటకు అనుభవమున్న యువతీ/ యువకులు కావలెను. 92468 46815.

రాధాకృష్ణ హోమియో హాస్పిటల్, గుంటూరు, కొత్తపేట నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ 25yrs, ఇంటర్ చదివిన యువతి కావలెను. 94933 19791.

మల్టీమీడియా, యూట్యూబ్ వర్క్ చేయుటకు వీడియో ఎడిటింగ్ &MS Office తెలిసిన వ్యక్తి కావలెను. యర్రాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. సం: 8019559657, 9949125425, 9133430333.

శ్రీ మౌర్య క్యాటరర్స్ నందు పనిచేయుటకు అనుభవం గల సూపర్‌వైజర్స్ (M/F) కావలెను. ✆ 90009 97781.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95025 91122.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG).

పూర్ణ ఎంటర్‌ప్రైజెస్, గోరంట్ల, గుంటూరులో 1-3 సం|| అనుభవమున్న కంప్యూటర్ ఆపరేటర్ (ఫీమేల్) కావలెను. జీ: 10,000/-. 93908 96165.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌స్, క్లాసు ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14,000/- నుండి 21,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: ఇంటర్ నుండి పి.జి. వరకు. వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్ర: ఫోన్: 8978480429.

ఫ్లెక్స్ వర్కర్స్ (అనుభవం ఉన్నవారు) మహిళలకు ప్రాధాన్యం నయన గ్రాఫిక్స్, 5/4, అరండల్‌పేట, గుంటూరు. 98852 11112.

గుంటూరు సిటీలో పనిచేయుటకు తెలుగు & ఇంగ్లీషు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ టైపింగ్ చేయ గలగిన వారు కావలెను. 90003 46060, 98850 90699.

కొటక్ లైఫ్ ఇన్సూరెన్స్ నందు రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్ మరియు గృహిణులుకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. సంప్ర: 93987 36597.

గుంటూరులోని ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు 5 సం.ల అనుభవం కలిగిన అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్స్ (Female) కావలెను. సంప్ర: 9966526666.

గుంటూరు పట్టణంలోని ప్రముఖ హాస్పిటల్‌లో ఈ క్రింది స్టాఫ్ కావలెను. 1.ల్యాబ్ టెక్నీషియన్ 2. రిసెప్షనిస్ట్ 3.డ్యూటీ డాక్టర్ సంప్రదించగలరు. 9142229777.

గుంటూరు పట్టణంలోని ప్రముఖ డయాగ్నోస్టిక్ సెంటర్కు అనుభవంకల PRO కావలెను. సంప్రదించగలరు. 8186899102.

విరూపాక్ష హస్తకళలు అరండల్‌పేట 12వ లైనులో Coreldraw & Photoshop నందు అనుభవం కల్గిన Designer కావలెను. 9346335097.

ప్రముఖ export కంపెనిలో పనిచేయుటకు అనుభవం కలిగిన స్త్రీ/పురుష ఫుల్‌టైం అకౌంటెంట్ కావలెను. Ph: 9642340054.

తెనాలి ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ లోని ప్లాస్టిక్ కంపెనీ నందు పని చేయుటకు వర్కర్లు కావలెను. జీతం : 10 వేలు ✆ 95535 09768.

గుంటూరు, హౌసింగ్ బోర్డు మామిడి కళ్యాణ మండపం నందు గుమస్తా కావలెను. వయస్సు: 30 సం|| - 40 సం||లోపు. ఉ|| 9 గం|| తరువాత సంప్ర|| 9441435555.

గుంటూరు అమ్మప్రాణదానం గ్యాస్ట్రో అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో పనిచేయుటకు ఆయాలు, ANM, GNM నర్సులు, కాంపౌండర్లు, B.ఫార్మసీ, D.ఫార్మసీ, ఫార్మ్-డి, న్యూట్రిషన్ చదివిన వారు కావలెను. 95733 99265.

PARUL University, GNT ఆఫీసులో పనిచేయుటకు టెలీకాలర్స్ & టెక్నీషియన్ కావలెను. జీ|| 10-20K ✆ 83743 25002 & 88858 79076.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌ఛార్జ్‌స్, వార్డెన్స్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతము: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్ర. ✆ : 91000 24059.

AP వ్యాప్తంగా విస్తరిస్తున్న ప్రముఖ సంస్థలో పనిచేయుటకు సేల్స్/ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అ॥ డిగ్రీ ✆ 83741 76134 మెయిల్: royaltuft@mail.com.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు Senior Accountantగా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 30000/- నుండి 35000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: B.Com/M.Com, MS Office, వయస్సు:30 to 45 సంవత్సరముల పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్రదించగలరు. ✆ : 89784 80429.

గుంటూరులోని ప్రముఖ కన్స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు MS Office, Tally లో అనుభవము కలిగిన క్లర్క్ (Male) కావలెను. 7382902349.

పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి దగ్గర (నైట్‌డ్యూటీ) & తుళ్ళూరు దగ్గర కన్‌స్ట్రక్షన్ సైట్‌లో సె||గార్డ్స్ 10 మంది. 12గం|| డ్యూటి, భోజనం + వసతి. ✆ 93911 11702.

చైతన్య సాయి పేపర్‌మిల్స్, యడవల్లి నందు పనిచేయుటకు 1) సీనియర్ అకౌంటెంట్ 2) మెయింటెన్స్ సూపర్‌వైజర్స్ (మేనేజర్) 3) లోడింగ్ సూపర్‌వైజర్స్ (10th క్లాస్) 4) Eicher డ్రైవర్స్ (10th క్లాస్) 5) అటెండర్స్ (గుంటూరు ఆఫీస్). 9059514555.

ప్రముఖ ఓపెన్ ప్లాట్ వెంచర్ నందు టీమ్ లీడర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్ కలవు. 9701122555.

Sales Exe's కావలెను నరసరావుపేట, వినుకొండ, గురజాల, మాచర్ల, సత్తెనపల్లి, పెద్దకూరపాడు, CPT, మంచిజీతం+ ఇన్సెంటివ్ వయస్సు 35లోపు. Ph:7997018666.

Sales Executives కావలెను గుంటూరు, మంగళగిరి, తెనాలి, పొన్నూరు, ప్రత్తిపాడు, తాడికొండ. మంచిజీతం+ఇన్సెంటివ్ వయస్సు 35లోపు. Ph:7997018444.

చీరాల పాపరాజుతోట శ్రీ రాధాకృష్ణ మందిరంకు అర్చకులు కావలెను ఉచిత వసతి + ఆకర్షణీయమైన జీతం సంప్ర: 9441269908.

చందన పిల్లల హాస్పిటల్ నందు పనిచేయుటకు PROలు కావలెను. గుంటూరు, అరండల్‌పేట 18/1, శివా థియేటర్ పక్కన. ✆ 91607 48586.

రేపల్లె - సజ్జావారిపాలెం భారత్ పెట్రోల్ బంకులో పనిచేయుటకు 50 సంవత్సరాల వారు కావలెను. మంచి జీతం+ పని నేర్పించబడును. సెల్: 92461 64672.

గుంటూరు, నరసరావుపేటలో బ్యాంకు వేల్యూర్ ఆఫీసులో పని చేయుటకు డిప్లొమా సివిల్ ఇంజినీర్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. C: 9505799599.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 98662 52220.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి Rs. 25,000/- వరకు ఇవ్వబడును. Hydలో. ✆ 9966568882, 9963489661.

గుంటూరులోని ప్రముఖ ఆర్థోపెడిక్ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన నర్సింగ్ స్టాఫ్, OT టెక్నీషియన్, రిసెప్షనిస్ట్ మరియు ఆయాలు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 98486 50807 / 92475 62921.

మంగళగిరిలో క్రొత్తగా (ప్రారంభం కాబోతున్న) భారత్ పెట్రోలియం బంకులో పనిచేయుటకు పంపు బాయిస్ & గర్ల్స్ మరియు మేనేజరు కావలెను. Ph 9849582369.

ఆఫీస్‌బాయ్ కం॥ హెల్పర్ గత 40సం|| నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛందసంస్థలో పనిచేయుటకు వ: 45 సం||లోపు 10th P/F. ✆ 9676116243.

FACULTY/ TEACHERS

Faculty: Bio Chemistry - B.Sc., MSc&Nursing: B.Sc., M.Sc.&Employ: Inter, Degree, Computer. Age: 19-25, Con: Victoria Paramedical Institute, Gnt. ✆: 0863-2222683, 98481 34028, 8332004478.

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724.

Wanted Primary Lady Principal / ao / Incharge and lady English, Maths, EVs and Mother & Helping Teachers.. apple techno School, Krishna babu Nagar, Gujjan gundla, Guntur. 6301036083.

HOSPITALITY

Pulse Cafe and bakery shops at Mangalagiri Premises Manager post, South Indian cook, North Indian cook Cleaning Sweepers staffs Food supply staff Bill counter staff Security staff Minimum 5 years experience. Contact No: 9885711313.

TOURS AND TRAVELS

డిసెంబర్ 5 - Feb 10 నేపాల్, కాశి, అయోధ్య, గయ, బుద్ధగయ, కాట్మాండు, లుంబిని, కలకత్తా, గంగాసాగర్, పుష్కరయాత్ర స్లీపర్ 19500. ✆ 9848782131.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

(c) eenadu

హానికరమైన అవపాతాలు!

మనుషులు, మొక్కలు, జలచరాలు తదితర జీవులతో పాటు నేలలు, కట్టడాలపైనా ఆమ్లవర్షాలు హానికరమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్ ఉద్గారాలతో వాతావరణంలోని నీటి బిందువులు కలుషితమై వర్షం, మంచు, పొగమంచు, పొడి ధూళి రూపంలో భూమిపై పడుతోంది. వాతావరణంలోని కాలుష్య కారకాలకు తోడు శిలాజ ఇంధనాల దహనంతో తలెత్తుతున్న ఈ పరిస్థితులకు ప్రభావాలు, పర్యవసానాలు, నియంత్రణ చర్యల గురించి పోటీ పరీక్షార్థులకు పరిజ్ఞానం ఉండాలి. ఆమ్ల వర్షాలు ప్రపంచ వ్యాప్తంగా సృష్టించిన అనర్థాలు, పర్యావరణ వ్యవస్థలతో పాటు మనుషుల ఆరోగ్యంపై కలిగిస్తున్న దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించుకోవాలి.

జనరల్ స్టడీస్
పర్యావరణ అంశాలు

ఆమ్ల వర్షాలు

అన్ని రకాల ఆమ్ల అవపాతాలను వివరించడానికి ఉపయోగించే విస్తృత పదం 'ఆమ్ల వర్షం (యాసిడ్ రెయిన్)'.. వాతావరణ కాలుష్య కారకాలైన సల్ఫర్, నత్రజని ఆక్సైడ్‌లు సల్ఫ్యూరిక్, నైట్రిక్ ఆమ్లాలుగా మారినప్పుడు అవపాతం మరింత ఆమ్లంగా మారుతుంది. ఆమ్ల నిక్షేపణ, ఆమ్ల వర్షం, ఆమ్ల అవపాతం తదితరాలన్నీ వాయు కాలుష్య రూపాలే. 'యాసిడ్ రెయిన్' అనే పదాన్ని మొదటగా 1870లో రాబర్ట్ అంగస్ స్మిత్ అనే శాస్త్రవేత్త ఇంగ్లండ్‌లోని మాంచెస్టర్ నగరంలో ఉపయోగించారు. ఆమ్లవర్షం సమస్య కొత్తదేమీ కాదు. కానీ సమస్య స్వభావం పట్టణాలు, నగరాలకు విస్తరించడంతో అంతర్జాతీయ సమస్యగా మారింది. స్మిత్ కాలంలో పట్టణాలు, నగరాల్లో ఆమ్లవర్షం కురిసింది. ప్రస్తుతం వాతావరణంలోకి కాలుష్యాన్ని వెదజల్లే పొడవైన చిమ్నీలను ప్రవేశపెట్టడంతో కాలుష్య కారకాలు వేల కిలోమీటర్లు రవాణా అవుతున్నాయి.

ఆమ్ల కాలుష్య కారకాల మూలాలు: వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ వల్ల అవపాతం సహజంగా ఆమ్ల స్వభావంతో ఉంటుంది. శిలాజ ఇంధనాలను మండించడం వల్ల సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ ఉత్పత్తి అవుతాయి. ఇవి అవపాతం ఆమ్ల గుణాన్ని పెంచుతాయి.

సల్ఫర్ డయాక్సైడ్, నత్రజని ఆక్సైడ్‌ల ఉత్పత్తి, అగ్ని పర్వతాలు, మహాసముద్రాలు, జీవక్షయం, అడవుల్లో మంటలు మొదలైనవి ఆమ్ల కాలుష్యానికి సహజ కారణాలు. వాటితోపాటు దహన వనరులు కూడా కారకాలే. ఇటీవలి దశాబ్దాల్లో విద్యుత్తు డిమాండ్, మోటారు వాహనాల సంఖ్య పెరగడంతో ఆమ్లీకరణ కాలుష్య కారకాలు, ఉద్గారాలు విపరీతంగా పెరిగాయి. 1950 తర్వాత వచ్చిన పరిణామాలతో కాలుష్య కారక ఉద్గారాలు ఉత్తరార్ధ గోళంలో, ముఖ్యంగా ఐరోపా, ఉత్తర అమెరికాల్లో కేంద్రీకృతమయ్యాయి. దీంతో ఆ దేశాల్లో అవపాతం ఆమ్ల స్వభావాన్ని సంతరించుకుంది. 1970, 1980లో స్కాండినేవియన్ దేశాలు చెట్లు, మంచినీటిపై ఆమ్ల ప్రభావాలను గుర్తించాయి. దానికి కారణమైన కాలుష్యాల్లో ఎక్కువ భాగం ఇతర దేశాల నుంచి రవాణా అయినవే అని గ్రహించారు. దీంతో ఆమ్ల వర్షం అంతర్జాతీయ ఆందోళనగా మారింది.



నీటి ద్రావణానికి ఉండే ఆమ్లత్వం లేదా క్షారత్వాన్ని కొలవడానికి పీహెచ్ స్కేలు ఉపయోగిస్తారు. 1909లో సొరెన్‌సన్ అనే డానిష్ శాస్త్రవేత్త ఈ స్కేలును కనిపెట్టారు. ఇందులో '0' (బలమైన ఆమ్లం) నుంచి 14 (బలమైన ఆల్కలీన్) వరకు రీడింగ్ ఉంటుంది. స్కేలులో పాయింట్ 7 తటస్థతను సూచిస్తుంది.

ఆమ్ల వర్షం ప్రభావాలు

చేప జాతులకు ముప్పు

ఆమ్ల వర్షం కారణంగా జర్మనీ, ఇతర ఐరోపా దేశాల్లోని అనేక నీటివనరుల పీహెచ్ విలువ ఐదు కంటే తక్కువగా ఉంటుంది. ఈ ఆమ్ల స్థాయి అనేక చేప జాతులకు ప్రాణాంతకం. ఆమ్ల నీరు మట్టి నుంచి అల్యూమినియాన్ని విడుదల చేస్తుంది. ఇది ప్రవాహాల్లో కలిసి నీటి వనరుల్లోకి చేరుతుంది. ఆల్కలీన్ లేదా న్యూట్రల్ సరస్సుల్లో రాళ్లు, మట్టి, సెడిమెంట్లలో అల్యూమినియం సాంద్రత తక్కువగా ఉంటుంది. పీహెచ్ తగ్గినప్పుడు గతంలో కరగని అల్యూమినియం నీటి ద్రావణంలోకి వెళుతుంది. దాంతో చేపలకు ఆక్సిజన్ సరఫరా తగ్గిపోతుంది.

సరస్సు పర్యావరణ వ్యవస్థపై ప్రభావం

అమెరికా, కెనడా, నార్వే తదితర దేశాల్లో వేలాది సరస్సులు ఆమ్లత్వం వల్ల నిరుపయోగంగా మారాయి. ఇందులో ఫైటోప్లాంక్టన్ తక్కువ స్థాయిలో ఉంటుంది. పెంకులున్న నత్తలు, క్లామ్స్, ఇతర జంతువులు ఆమ్ల నీటిలో సులభంగా కరిగిపోతాయి. వీటితో పాటు చేపలూ మరణిస్తాయి. డ్రాగన్ ఫ్లై లార్వా, వాటర్ బోట్ మ్యాన్ లాంటి కొన్ని కీటకాలు ఆమ్ల సరస్సుల్లో ఆహార గొలుసు పైభాగంలో ఉన్న చేపల స్థానాన్ని భర్తీ చేస్తాయి. నీటి మొక్కలు చనిపోతాయి. సరస్సు నాచుతో నిండిపోయి, ఇతర సూక్ష్మజీవులూ నశిస్తాయి.

మానవాళికి రోగాలు

వాతావరణ ఆమ్లత్వం దీర్ఘకాలిక శ్వాసకోశ సమస్యలను కలిగిస్తుంది. రాగి, కాడ్మియం, జింక్, పాదరసం తదితర భార లోహాలు ఆమ్ల వర్షం ద్వారా నేల, శిలల నుంచి విడుదలవుతాయి. ఇవి ఆహార గొలుసులోని మొక్కలు, జంతువుల ద్వారా లేదా తాగునీటి రూపంలో మనుషుల శరీరంలోకి చేరతాయి. వాహనాల్లో ఇంధనం మండినప్పుడు వాయు కాలుష్య కారకాలు ఉత్పత్తి అవుతాయి. యూఎస్, జపాన్ 1970ల్లో మోటారు వాహనాల ఉద్గారాలను నియంత్రించడానికి కఠినమైన ప్రమాణాలను ప్రవేశపెట్టాయి. వాహన ఉద్గారాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా మనుషుల ఆరోగ్యానికి ప్రమాదకరం. వాటి ప్రభావంతో రక్తానికి ఆక్సిజన్ మోసే సామర్థ్యం క్షీణించడంతోపాటు, శ్వాస సమస్యలు ఏర్పడతాయి. ఉత్ప్రేరక కన్వర్టర్ల వాడకంతో వాహనాల ఉద్గారాలను తగ్గించవచ్చు.

భౌగోళిక పర్యావరణ వ్యవస్థపై ప్రభావం

1) కిరణజన్య సంయోగక్రియ, పెరుగుదల రేటు తగ్గుతుంది. 2) కరవు, వ్యాధులకు సున్నితంగా మారుతుంది. 3) బీన్స్, ముల్లంగి, పాలకూర లాంటి వివిధ రకాల పంటల్లో ఎదుగుదల మందగిస్తుంది. 4) నైట్రోజన్ ఫిక్సింగ్ బ్యాక్టీరియా కార్యకలాపాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. ఇది చివరికి నైట్రోజన్ వలయానికి ఆటంకం కలిగిస్తుంది. 5) స్ప్రూస్, పైన్ బూడిద, బిర్చ్ మొదలైన చెట్లు ఆమ్ల నిక్షేపణకు ఎక్కువగా గురవుతాయి.

నిర్మాణ సామగ్రి నష్టం

ఆమ్ల వర్షంతో రంగులు, స్టీల్, ప్లాస్టిక్ తదితర భవన నిర్మాణ సామగ్రితో పాటు పాలరాయి, సున్నపురాయి మొదలైన వాటికి నష్టం జరుగుతుంది. వాతావరణంలో పెరిగిన ఆమ్లత వల్లే తాజ్‌మహల్ సహజ సౌందర్యం మసకబారుతోంది. దీనికి 40 కిలోమీటర్ల దూరంలో చమురుశుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయడమే ఇందుకు కారణం.

పారిశ్రామిక ఉద్గారాల నియంత్రణ: అనేక పారిశ్రామిక వనరుల్లో దహన ప్రక్రియల కారణంగా సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్‌ల ఆమ్ల ఉద్గారాలు ఉత్పన్నమవుతాయి. వాటిని తగ్గించడానికి పలు సాంకేతికతలు అందుబాటులో ఉన్నాయి. వాటిని దహనానికి ముందు, దహన సమయంలో లేదా తర్వాత ఉపయోగించవచ్చు.

ప్రత్యామ్నాయ ఇంధనాలు: కొన్ని ఇంధనాలు సహజంగానే ఆమ్ల ఉద్గారాల పరంగా తక్కువ కాలుష్యాన్ని ఉత్పత్తి చేస్తాయి.

పరిష్కార మార్గాలు

కాల్చే బొగ్గులో ఉన్న సల్ఫర్ పరిమాణం ఆధారంగా కాలుష్యం పెరుగుతుంది. థర్మల్ కేంద్రాల్లో తక్కువ సల్ఫర్ ఉండే శిలాజ ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించడం, జల, పవన విద్యుత్తు, అలల విద్యుత్తు లాంటి ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ఉపయోగించుకోవడం మొదలైన చర్యలు కాలుష్యాన్ని తగ్గిస్తాయి. డీ-సల్ఫరైజేషన్ ప్రక్రియ వినియోగం, ఇంజిన్లలో మార్పులు తదితర పద్ధతులు కూడా మేలు చేస్తాయి.

ఆమ్ల జలాల్లో హేచరీ చేపలు: ఆమ్లీకరించిన సరస్సుల్లో పర్యావరణ సమతౌల్యత నిర్వహణకు ఈ విధానాన్ని చేపడతారు. చేపల సంఖ్య మరింత క్షీణించకుండా ఈ పద్ధతి ఉపయోగపడుతుంది.

◆ భూమి క్షీణతతో భారత వ్యవసాయ ఉత్పత్తిలో 11%-26% వరకు నష్టపోతుండగా, ఆమ్ల వర్షాలు మరింత పెంచుతున్నాయి.

రచయిత: ఈదుబిల్లి వేణుగోపాల్

స్టడీ స్కిల్స్

శ్రద్ధ ఉంటే గుర్తుంచుకోవడం సులభమే!

'ఎంత చదివినా గుర్తుండటం లేదు' ఎక్కువ మంది విద్యార్థులు చెప్పే మాట ఇదే. కానీ చదివింది గుర్తుండకపోవడానికి ముఖ్యకారణం దానిమీద మనకు శ్రద్ధ లేకపోవడం, ప్రయత్నం చేయకపోవడం, గుర్తుంచుకోవాలనే ఆలోచన కలగకపోవడమే. పట్టుదల ఉంటే ఎంత కఠినమైన విషయాన్ని అయినా గుర్తుంచుకోవడం కష్టం కాదు. అలాగే జ్ఞాపకశక్తికి ముఖ్యమైంది పునశ్చరణ. అనవసరమైన విషయాలకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం, చదివే పాఠ్యాంశంపై అభిరుచి పెంచుకోవడం ద్వారా కూడా 'గుర్తుండటం లేదు' అనే మాట లేకుండా చేయవచ్చు. విద్యార్థులు, పోటీ పరీక్షార్థులు జ్ఞాపకశక్తిని పెంచుకునే అలాంటి కిటుకులు తెలుసుకునేందుకు క్యూఆర్ స్కాన్ చేయండి.

మాదిరి ప్రశ్నలు



కరెంట్ అఫైర్స్

■ భారత్-యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (ఎఫ్‌టీఏ) విజయవంతంగా రూపొందించడంలో కీలకపాత్ర పోషించినందుకు ప్రతిష్ఠాత్మక 'లివింగ్ బ్రిడ్జ్' పురస్కారాన్ని ఎవరికి ప్రకటించారు?
జ: బ్రిటిష్ ప్రధాని కీర్ స్టార్మర్

■ 2025, సెప్టెంబరు 23 నాటికి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని ప్రారంభించి ఎన్నేళ్లు పూర్తయ్యాయి? (ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ నిధులతో కూడిన ఆరోగ్య హామీ పథకమైన ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజనను ఝార్ఖండ్ రాజధాని రాంచీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2018లో ప్రారంభించారు.)
జ: ఏడేళ్లు

■ 2026, మార్చి 31తో ముగిసే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారతదేశ జీడీపీ వృద్ధి రేటును ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ ఎంత శాతంగా అంచనా వేసింది?
జ: 6.5%

■ రైలు ఆధారిత మొబైల్ లాంచర్ నుంచి అగ్ని-ప్రైమ్ క్షిపణిని భారత దేశం ఇటీవల విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి పరిధి ఎంత? (రైలు ప్లాట్‌ఫామ్‌ల నుంచి బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించగలిగే సామర్థ్యం ఉన్న అమెరికా చైనా, రష్యాల సరసన భారత్ చేరింది.)
జ: 2000 కి.మీ.

మరింత సమాచారం

దరఖాస్తు చేశారా?

☛ రైట్స్ లిమిటెడ్‌లో ఇండివిడ్యువల్ కన్సల్టెంట్ పోస్టులు
చివరి తేదీ: 2025 నవంబరు 24.

☛ ఐఐఐఎంలో మల్టీ-టాస్కింగ్ స్టాఫ్ పోస్టులు
చివరి తేదీ: 25.11.2025.

పవనాలు.. ప్రవాహాలను నిర్ణయించే భ్రమణాలు!

భూమి - చలనాలు
అక్షాంశాలు - రేఖాంశాలు

భూమి తన చుట్టూ తాను తిరుగుతూ దీర్ఘవృత్తాకారంలో సూర్యుడి చుట్టూ తిరుగుతుంటుంది. ఈ భ్రమణాల వల్లే పగలు, రాత్రి, రుతువులు ఏర్పడుతుంటాయి. ఈ ఖగోళ ప్రక్రియలో సంభవించే సహజ మార్పులను అర్థం చేసుకోవడానికి, భూమిపై ఏదైనా ప్రదేశానికి సంబంధించి కచ్చితమైన స్థానాన్ని గుర్తించడానికి, దూరాలను లెక్కించడానికి, సమయ మండలాలను నిర్ణయించడానికి భూమధ్యరేఖకు సమాంతరంగా అక్షాంశాలను, ఉత్తర ధ్రువం నుంచి దక్షిణ ధ్రువానికి రేఖాంశాలను గీశారు. ఈ ఊహాత్మక రేఖల ప్రాధాన్యం, ప్రామాణిక రేఖాంశాల గురించి పోటీ పరీక్షార్థులకు సమగ్ర అవగాహన ఉండాలి. భూమి చలనంతో ఏర్పడే అపహేళి, పరిహేళి, విషవత్తులు, సూర్యుడు, భూమి, చంద్రుడు మధ్య సగటు దూరాలు, గ్రహణాలు ఏర్పడే తీరు తదితర అంశాలన్నింటిపై పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి.

ప్రపంచ భూగోళ శాస్త్రం

1. కింది వాటిలో భూభ్రమణానికి సంబంధించిన వాక్యాలను సరిచూడండి?



ఎ) భూమి ఎల్లప్పుడూ తన అక్షాన్ని ఆధారంగా చేసుకుని గంటకు 1610 కి.మీ. వేగంతో పశ్చిమం నుంచి తూర్పునకు తిరుగుతుంది.
బి) భూమి ఒకసారి భ్రమణం చేయడానికి 23 గంటల 56 నిమిషాల 4.09 సెకన్ల సమయం పడుతుంది.
సి) భూభ్రమణం జరిగేటప్పుడు దాని గరిష్ఠ వేగం భూమధ్య రేఖ వద్ద ఉండగా, ధ్రువాల వద్ద శూన్యం.
డి) భూభ్రమణ సమయంలో ఉత్తర, దక్షిణ ధ్రువాలు స్థిరంగా ఉంటాయి.
1) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు
2) ఎ, బి, సి, డి సరైనవి
3) ఎ, బి సరైనవి; సి, డి సరికావు
4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు

2. భూమి పరిభ్రమణంలో భాగంగా విషవత్తులకు సంబంధించిన వాక్యాలను సరిచూడండి.
ఎ) మార్చి 21, సెప్టెంబరు 23 తేదీల్లో విషవత్తులు సంభవిస్తాయి.
బి) విషవత్తుల సమయంలో సూర్యకిరణాలు భూమధ్య రేఖ వద్ద నిటారుగా పడతాయి.
సి) మార్చి 21న ఏర్పడే విషవత్తును 'వసంతకాల విషవత్తు' అంటారు.
డి) సెప్టెంబరు 23 నాడు ఏర్పడే విషవత్తును శరత్కాల విషవత్తు అంటారు.
1) ఎ, బి, సి, డి సరైనవి.
2) ఎ, బి సరైనవి; సి, డి సరికావు
3) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు
4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు

3. కింది వాక్యాలను సరిచూడండి.
ఎ) భూమి కక్ష్యా మార్గం దాదాపుగా దీర్ఘవృత్తాకారంలో ఉంటూ సరాసరి 940 మిలియన్ కి.మీ. పొడవు ఉంటుంది.
బి) భూమిపై ఉన్న ఏదైనా ఒక రేఖాంశాన్ని సూర్యుడు దాటిన సమయం నుంచి తిరిగి అదే రేఖాంశాన్ని సూర్యుడు చేరడానికి పట్టే సమయాన్ని 'సౌరదినం' అంటారు.
సి) భూ పరిభ్రమణ వేగం గంటకు సరాసరి 1,08,000 కి.మీ..
డి) భూమిలో సగభాగాన్ని సూర్యుడు ఎప్పుడూ ప్రకాశమంతంగా చేస్తాడు. ఈ అంచునే ప్రకాశ వృత్తం అంటారు. ఇది ఎల్లప్పుడూ భూభ్రమణం వల్ల మారుతూ ఉంటుంది.
1) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.
2) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.
3) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.
4) ఎ, బి, సి, డి సరైనవి.

4. భూభ్రమణానికి సంబంధించిన వాక్యాలను సరిచూడండి?

ఎ) భూభ్రమణం వల్ల భూమి ఉపరితలం పైన పవనాలు ప్రభావితం చెందుతాయి.
బి) భూభ్రమణం కారణంగా అపకేంద్ర బలం ఏర్పడి కొంత వరకు పోటుపాటులు కూడా ఏర్పడుతున్నాయి.
సి) భూభ్రమణం వల్ల దిక్కులు, సమయభావన లాంటివి కూడా ఏర్పడుతున్నాయి.
డి) భూభ్రమణం కారణంగా పవనాలు, సముద్ర ప్రవాహాలు ఉత్తరార్ధ గోళంలో కుడివైపు, దక్షిణార్ధ గోళంలో ఎడమ వైపు వంగి ప్రయాణిస్తాయి.
1) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.
2) ఎ, బి, సి, డి సరైనవి.
3) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.
4) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.

5. కింది వాక్యాలను సరిచూడండి.



ఎ) భూమి సూర్యుడి చుట్టూ తిరిగే క్రమంలో భూమికి సూర్యుడికి మధ్య అత్యధిక దూరం ఏర్పడే స్థితిని 'అపహేళి' అంటారు.
బి) భూ పరిభ్రమణ సమయంలో భూమికి సూర్యుడికి మధ్య అత్యల్ప దూరం ఏర్పడే స్థితిని 'పరిహేళి' అంటారు.
సి) జనవరి 3 నాడు ప్రధానంగా పరిహేళి ఏర్పడుతుంది. ఈ సమయంలో భూమి అధిక సౌరపటాన్ని పొందుతుంది.
డి) జులై 4 నాడు 'అపహేళి' ఏర్పడుతుంది. ఈ సమయంలో భూమి అత్యల్ప సౌరపుటాన్ని పొందుతుంది.
1) ఎ, బి, సి, డి సరైనవి.
2) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.
3) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.
4) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.

6. భూ పరిభ్రమణంలో భాగంగా జూన్ 21 నాడు జరిగే పరిణామాలకు సంబంధించిన వాక్యాలను సరిచూడండి?
ఎ) జూన్ 21 నాటికి భూ పరిభ్రమణంలో భాగంగా సూర్యకిరణాలు నిటారుగా కర్కటరేఖపై ప్రసరిస్తాయి.
బి) జూన్ 21 నాటికి ఉత్తర ధ్రువం సూర్యుడి వైపు వాలి ఉంటుంది. అందుకే సూర్యకిరణాలు కర్కటరేఖ నుంచి ఉత్తర ధ్రువం వైపు ప్రసరిస్తాయి.
సి) జూన్ 21 నాటికి సూర్యుడు పూర్తిగా ఉత్తరార్ధ గోళంలో ఉంటూ పగటి సమయం ఎక్కువగా, రాత్రి సమయం తక్కువగా ఉండేలా చేస్తాడు.
డి) భూ పరిభ్రమణంలో భాగంగా జూన్ 21 నాటికి ఉత్తరార్ధ గోళంలో వేసవి కాలం, దక్షిణార్ధ గోళంలో శీతాకాలం ఏర్పడతాయి.
1) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.
2) ఎ, బి, సి, డి సరైనవి.
3) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.
4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

7. రేఖాంశాలకు సంబంధించిన వాక్యాలను సరిచూడండి.
ఎ) రేఖాంశాలు మొత్తం భూగోళాన్ని విభిన్న కాల మండలాలుగా విభజిస్తాయి.
బి) రెండు రేఖాంశాల మధ్య దూరం 111.3 కి.మీ., అందువల్ల తూర్పు, పశ్చిమ అర్ధగోళాల మధ్య దూరాన్ని కొలవవచ్చు.
సి) రెండు రేఖాంశాల మధ్య అధిక దూరం భూమధ్య రేఖ వద్ద ఉంటుంది. కాని ధ్రువాల వద్ద ఒకదాంతో కలుస్తాయి.
డి) భారత ప్రామాణిక రేఖాంశం, కర్కటరేఖలు ఛత్తీస్‌గఢ్‌లోని బైకుంఠాపుర్ వద్ద ఖండించుకుంటాయి.
1) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.
2) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.
3) ఎ, బి, సి, డి సరైనవి.
4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

8. కింది వాటిని జతపరచండి.

ఎ) భూమికి, సూర్యుడికి మధ్య సరాసరి దూరం	1) 3,84,400 కి.మీ.
బి) పరిహేళి సమయంలో భూమికి సూర్యుడికి మధ్య దూరం	2) 152 మి.కి.మీ.
సి) అపహేళి సమయంలో భూమికి, సూర్యుడికి మధ్య దూరం	3) 147 మి.కి.మీ.
డి) భూమికి, చంద్రుడికి మధ్య దూరం	4) 150 మి.కి.మీ.

1) ఎ-4 బి-3 సి-2 డి-1 2) ఎ-1 బి-2 సి-3 డి-4
3) ఎ-4 బి-1 సి-3 డి-2 4) ఎ-3 బి-1 సి-4 డి-2

9. భూ పరిభ్రమణంలో భాగంగా డిసెంబరు 22 నాటికి జరిగే పరిణామాలకు సంబంధించిన వాక్యాలను సరిచూడండి?
ఎ) డిసెంబరు 22 నాటికి దక్షిణ ధ్రువం సూర్యుడి వైపు వాలి ఉంటుంది.
బి) సూర్యకిరణాలు డిసెంబరు 22 నాటికి నిటారుగా మకరరేఖ మీద ప్రసరిస్తాయి.
సి) డిసెంబరు 22 నాటికి సూర్యుడు దక్షిణార్ధ గోళంలో అధికంగా ఉంటూ మకరరేఖ నుంచి సూర్యకిరణాలు దక్షిణ ధ్రువం వైపు అధికంగా ప్రసరింపజేస్తాడు.
డి) భూ పరిభ్రమణంలో భాగంగా డిసెంబరు 22 నాటికి దక్షిణార్ధ గోళంలో వేసవి కాలం, ఉత్తరార్ధ గోళంలో శీతాకాలాలు ఏర్పడతాయి.
1) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు
2) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు
3) ఎ, బి, సి, డి సరైనవి
4) ఎ, బి సరైనవి; సి, డి సరికావు

10. గ్రహణాలకు సంబంధించి వాక్యాలను సరిచూడండి?



ఎ) భూమి సూర్యుడి చుట్టూ, చంద్రుడు భూమి చుట్టూ పరిభ్రమించే సమయంలో అవి ఒకే సరళరేఖపై చేరినప్పుడు ఏర్పడే నీడలనే 'గ్రహణాలు' అంటారు.
బి) సూర్యుడికి, భూమికి మధ్య చంద్రుడు వచ్చినప్పుడు సూర్యకాంతి చంద్రుడిపై, చంద్రుడి ఛాయ భూమిపై ప్రసరిస్తే సూర్యగ్రహణం ఏర్పడుతుంది.
సి) సూర్యుడికి, చంద్రుడికి మధ్య భూమి వచ్చినప్పుడు సూర్యకాంతి భూమిపై ప్రసరించి, భూమి ఛాయలోకి చంద్రుడు పూర్తిగా వస్తే చంద్రగ్రహణం ఏర్పడుతుంది.
డి) సూర్యగ్రహణం అమావాస్యనాడు ఏర్పడుతుంది. చంద్రగ్రహణం పౌర్ణమి నాడు ఏర్పడుతుంది.
1) ఎ, బి, సి, డి సరైనవి.
2) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.
3) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.
4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

11. కింది వాటిని జతపరచండి.

జాబితా - 1	జాబితా - 2
ఎ) మహావృత్తం	1) రేఖాంశాలు
బి) అంతర్జాతీయ దినరేఖ	2) 0° రేఖాంశం
సి) ప్రధాన రేఖాంశం	3) భూమధ్య రేఖ
డి) మధ్యాహ్నరేఖలు	4) 180° రేఖాంశం

1) ఎ-1 బి-4 సి-3 డి-2 2) ఎ-4 బి-3 సి-2 డి-1
3) ఎ-3 బి-4 సి-2 డి-1 4) ఎ-3 బి-1 సి-2 డి-4

12. అక్షాంశాలకు సంబంధించిన వాక్యాలను సరిచూడండి.
ఎ) అక్షాంశాలను సాధారణంగా ధ్రువ నక్షత్రం ఆధారంగా గుర్తిస్తారు.
బి) అక్షాంశాలు ప్రధానంగా భూగోళాన్ని విభిన్న శీతోష్ణస్థితి మండలాలుగా విభజిస్తాయి.
సి) రెండు అక్షాంశాల మధ్య సరాసరి దూరం 111 కిలోమీటర్లు. అందువల్ల ఉత్తర, దక్షిణ ధ్రువాల మధ్య దూరాన్ని కొలవవచ్చు.
డి) అక్షాంశాలు పూర్తిగా వృత్తాలుగా సమాంతరంగా ఉంటాయి. ఒకదాంతో మరొకటి ఖండించుకోవు.
1) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు.
2) ఎ, బి, సి, డి సరైనవి.
3) ఎ, బి సరైనవి; సి, డి సరికావు.
4) ఎ, బి, డి సరైనవి; సి సరికాదు.

13. కింది వాటిని జతపరచండి.

కర్కటరేఖను ఖండించే నదులు	రాష్ట్రాలు
ఎ) చంబల్, బెట్వా, కెన్	1) పశ్చిమ బెంగాల్
బి) దామోదర నది	2) గుజరాత్
సి) మహి, సబర్మతి	3) మధ్యప్రదేశ్
డి) హుగ్లీ నది	4) ఝార్ఖండ్

1) ఎ-3 బి-4 సి-2 డి-1
2) ఎ-1 బి-4 సి-3 డి-2
3) ఎ-1 బి-4 సి-2 డి-3
4) ఎ-4 బి-3 సి-2 డి-1

రచయిత: బండ్ల శ్రీధర్

సమాధానాలు

1-2; 2-1; 3-4; 4-2; 5-1; 6-2; 7-3; 8-1; 9-3; 10-1; 11-3; 12-2; 13-1.

(c) eenadu

దావా సమను
మహారాజశ్రీ మంగళగిరి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.299/2025

బిట్వీన్:
బొర్రా సూర్యవతి ... వాది
మరియు
చిల్లపల్లి గోపీకృష్ణ ... ప్రతివాది
టు
చిల్లపల్లి గోపీకృష్ణ, తండ్రి: వెంకట తాతారావు, డోర్ నెం.11-455ఎ, కొప్పురావుకాలనీ, మంగళగిరి, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అనే మీకు శ్రీ కోర్టువారు సమన్స్ పంపించినను అందుకొనక కాలయాపన చేస్తున్నారు. కావున శ్రీకోర్టువారు ప్రతివాది అయిన మీకు దావా సమన్స్ ఈ వార్తా పత్రిక ద్వారా మీకు తెలియజేయుమని ది.16.12.2025వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున సదరు తేదీన ఉదయం 10.30 ని.లకు పై తెలిపిన కోర్టు నందు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో, పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా తేది: 16-12-2025
ఉదయం 10-30 ని॥లకు

మంగళగిరి
ది.23-11-2025

వాకా రామగోపాల్ గౌడ్,
వాది తరుపున న్యాయవాది
మంగళగిరి. సెల్:9848116475

నోటీసు
మహారాజశ్రీ మంగళగిరి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఏ.నెం.862/2025 ఇన్ ఓ.ఎస్.నెం.299/2025

బిట్వీన్:
బొర్రా సూర్యవతి ... పిటీషనర్/ప్లెయిన్‌టిఫ్
మరియు
చిల్లపల్లి గోపీకృష్ణ ... రెస్పాండెంట్/డిఫెండెంట్
టు
చిల్లపల్లి గోపీకృష్ణ, తండ్రి: వెంకట తాతారావు, డోర్ నెం.11-455ఎ, కొప్పురావుకాలనీ, మంగళగిరి, గుంటూరు జిల్లా.

పై పిటీషన్ (పిటీషన్ షెడ్యూల్ ఆస్తి తీర్పుకు ముందు జప్తుచేయమని)లో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు నోటీసు పంపించినను అందుకొనక కాలయాపన చేస్తున్నారు. కావున శ్రీకోర్టువారు రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు ఈ వార్తాపత్రిక ద్వారా మీకు తెలియజేయమని ది.16.12.2025వ తేదీన వాయిదా వేసియున్నారు. సదరు తేదీన ఉదయం 10.30 ని.లకు మీరు స్వయముగా గానీ లేదా ప్లీడరు గారి ద్వారాగానీ సదరు కోర్టుకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా తేది: 16-12-2025
ఉదయం 10-30 ని॥లకు

మంగళగిరి
ది.23-11-2025

వాకా రామగోపాల్ గౌడ్,
పిటీషనర్ తరుపున న్యాయవాది
మంగళగిరి. సెల్:9848116475

వేలం ప్రకటన
మహారాజశ్రీ మంగళగిరి ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. No. 26/2022 in O.S. No. 101/2021

బిట్వీన్
జంజనం శేఖర్‌బాబు ...డిక్రీ హోల్డర్
ఎదిరి
[illegible]

షెడ్యూల్
[illegible]

అప్‌సెట్ విలువ: రూ. 35,00,000/-
రూ. 1,00,00,000/-
రూ. 65,52,000/-
10-12-2025
26-12-2025

దాసరి సురేష్‌కుమార్,
డిక్రీ హోల్డర్ తరుపు న్యాయవాది,
ది.21-11-2025 సెల్ నం. 93462 39098

మంగళగిరి
• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

గణపతికి ప్రత్యేక పూజలు

గోగులమూడి (పెదనందిపాడు) న్యూస్‌టుడే: గోగులమూడిలోని ఆరామ క్షేత్రంలో శనివారం ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా (16 రోజుల పండుగ) మహా గణపతి, పంచ శీర్ష నాగేంద్రస్వామికి భక్తులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భజన బృంద సభ్యులు భజనలు చేశారు. కార్యక్రమాలను డాక్టర్ జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి, కుర్రా వేణుగోపాలరావులు పర్యవేక్షించారు.

దస్తావేజులు పోయినవి
గుంటూరు జిల్లా, పెదనందిపాడు మం, పమిడివారిపాలెం గ్రామ నివాసి పమిడి భావన్నారాయణ చౌదరి, తండ్రి గోపాలక్రిష్ణ మూర్తి (సెల్: 7794015721) పమిడి వారిపాలెం గ్రామంలో నా పేరిటి 2 ఎకరాల పొలంకి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం: 1488/1994 రు కాకుమాను సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ రిజిస్ట్రర్ కాబడినది. సదరు డాక్యుమెంట్స్‌ను నేను జిరాక్స్ నిమ్మితం కాకుమాను సెంటర్‌లో మీ సేవ నుంచి జిరాక్స్ షాప్ వెళ్తుండగా దారి మధ్యలో పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల పైన అడ్రెస్‌కు తెలియజేయగలరు.

బహిరంగ ప్రకటన
నా క్లయింట్ అయిన గుంటూరు జిల్లా, మంగళగిరి, ద్వారకానగర్, డోర్.నెం.5-143, వాస్తవ్యులు బుర్రి వెంకటేశ్వరరావు, తండ్రి లేటు సత్యం వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా నాక్లయింట్ తాతగారు అయిన బుర్రి గోపయ్య గారు వారి జీవితకాలం నందు ఒక వీలునామా పొందపరిచి అట్టి వీలునామా ద్వారా అతని యొక్క ఆరుగురు కుమారులకి అతనికి ఉన్న ఆస్తులను మంగళగిరి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం నందు డాక్యుమెంట్ నెంబరు.15/1970గా వీలునామా రిజిస్ట్రేషన్ చేయించి ఉన్నారు. అప్పటి నుండి సంక్రమించిన ఆస్తులను గోపయ్య గారి ఆరుగురు కుమారులు వారు స్వాధీన పరుచుకొని అనుభవించుచు ఉన్నారు. సదరు గోపయ్యకి నా క్లయింట్ యొక్క తండ్రి అయిన బుర్రి సత్యం నాలుగవ కుమారుడుగా ఉన్నాడు. నా క్లయింట్ తండ్రిగారు అయిన బుర్రి సత్యం గారికి మొత్తం నలుగురు మగ మరియు ఒక ఆడ సంతానం కలరు, వారిలో నాక్లయింట్ మూడవ కుమారుడుగా ఉన్నారు. నా క్లయింట్ తండ్రి గారికి వచ్చిన ఆస్తులని స్వాధీన పరుచుకొని వారి యొక్క అనుభవములో ఉన్నది. ఆ తరువాత నా క్లయింట్ మరియు వారి [illegible]

సూరగాని మురళీకృష్ణ, న్యాయవాది,
సూర్య క్లినిక్ ప్రక్కన, మంగళగిరి. సెల్: 94946 09797

పబ్లిక్ నోటీసు
M/s. LIC Housing Finance Ltd., Vijayawada [illegible] FLAT No. 406 in FOURTH Block-B NCC PARK SQUARE Apartments [illegible] original Regd. Sale deed dt. 19-11-2020 vide Doc. No. 5095/2020 of Nallapadu SRO [illegible] Stock holding Document Management Services, Vijayawada (SDMS) [illegible] certified copy [illegible] public notice [illegible]

P. Ramakrishna Paramahamsa
Advocate, Durga Agraharam,
Vijayawada-2 ✆ 98663 35633
Vijayawada, Date 22-11-2025

మా భూమి కనిపించడం లేదు..!
భూసర్వేలో తప్పులతో రైతులకు తిప్పలు
గత వైకాపా ప్రభుత్వ నిర్వాకం

పెదనందిపాడు, న్యూస్‌టుడే

భూసర్వేలో కొలతలు, పేర్లు తప్పుగా నమోదు అవడంతో తమకు అగచాట్లు తప్పలేదని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. పెదనందిపాడు మండలంలో 2022-23 లో అప్పటి వైకాపా ప్రభుత్వం భూ సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో ఒక రైతు పొలం మరో రైతుకు కలసి కొలతలు తేడా వచ్చి నష్టపోయామని రైతులు వాపోతున్నారు. తమకు తగు న్యాయం చేయాలని తహసీల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా అధికారులు ఇదుగో అదిగో అని కాలయాపన చేస్తున్నారని అన్నదాతలు ఆరోపిస్తున్నారు. వరగానిలో 192 మంది రైతులకు చెందిన 4650 ఎకరాల భూమి ఉంది. ఈ గ్రామంలో భూ కొలతలలో తేడాలు ఎక్కువగా వచ్చాయని వాటిని సరి చేయాలని 167 మంది రైతులు అర్జీలు అందజేశారు. పుసులూరులో 110 మంది, అన్నవరంలో 55 మంది, గోగులమూడిలో 111 మంది, నాగులపాడులో 75 మంది, అన్నవరంలో 25 మంది, గొరిజవోలుగుంటపాలెంలో 61 మంది, కొప్పర్రులో 21 మంది, పాలపర్రులో 68 మంది, పెదనందిపాడులో 43 మంది, రావిపాడులో 16 మంది, ఉప్పలపాడులో 29 మంది ఇలా మొత్తం 781 మంది రైతులు అర్జీలు అందజేసి పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారు.

1.66 ఎకరాలు అడంగల్‌లో లేదు


నా భార్య అరుణ పేరిట 1.66 ఎకరాలు భూమి ఉంది. ఇందుకు సంబంధించిన పత్రాలు తమ వద్ద ఉన్నాయి. సర్వే చేసిన తరువాత ఈ భూమి అడంగులలో కనబడటం లేదు. సరి చేయమని అర్జీ తీసుకుని కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా. నా పేరిట 7.61 ఎకరాలు ఉండాల్సి ఉంది. అయితే 20 సెంట్లు భూమి తగ్గింది. - వై. అంకమ్మచౌదరి, రైతు, వరగాని

5 నెలల నుంచి తిరుగుతున్నా..

నాకు 6.31 ఎకరాల భూమి ఉంది. గత ప్రభుత్వం భూ సర్వే చేసిన తర్వాత 11 సెంట్ల భూమి తగ్గింది. దీన్ని సరి చేయమని 5 నెలల నుంచి తిరుగుతున్నా అతీగతి లేదు. -పి. సాంబిరెడ్డి, రైతు, గొరిజవోలుగుంటపాలెం

మళ్లీ సర్వే చేయాలని లేఖ రాశాం..
వరగానిలో కొలతలలో తప్పులు ఎక్కువగా ఉన్నాయని ఆ గ్రామ రైతులు తిరిగి సర్వే నిర్వహించాలని కోరారు. ఆ మేరకు ఉన్నతాధికారులకు లేఖ రాశాం. అనుమతి రాగానే మళ్లీ సర్వే నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తాం. -హేనాప్రియ, తహసీల్దార్, పెదనందిపాడు

ప్లాస్టిక్ వినియోగం వీడాలి
వింజనంపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: వింజనంపాడులో సేవా శిబిరంలో ఉన్న కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు స్వచ్ఛభారత్‌పై శనివారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించాలని, వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ దిశగా విద్యార్థులు గ్రామస్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యదర్శి కోయి శేఖర్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ ప్లాట్ కావలెను
తాడేపల్లి, కుంచనపల్లి ఏరియాలో 500 నుండి 600 చ॥గ॥ రెసిడెన్షియల్ ప్లాట్ కావలెను.
Phone: 92923 55888

LEASE/ RENT
బాలికల హాస్టల్ కొరకు VIT, SRM కాలేజీల పరిసర ప్రాంతాలలో 10 వేల చ॥అ॥ విస్తీర్ణం గల భవనము కావలెను.
Cell: 88864 17777

కోటేశ్వరరావు సేవలు మరువలేనివి
తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: శాసన సభ్యుడిగా, ఉమ్మడి రాష్ట్ర వైద్యారోగ్య శాఖామంత్రిగా డాక్టర్ ఎంఎస్‌ఎస్ కోటేశ్వరరావు అందించిన సేవలు మరువలేనివని తెదేపా, జనసేన నాయకులు అన్నారు. ఆయన 24వ వర్ధంతి పురస్కరించుకుని మంగళగిరిలోని నియోజకవర్గ తెదేపా కార్యాలయం వద్ద, బస్టాండ్ సెంటర్‌లోని డాక్టర్ ఎంఎస్‌ఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, తితిదే పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, తెదేపా గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, శ్రీశైలం దేవస్థానం పాలకవర్గ సభ్యులు శంకరశెట్టి పిచ్చియ్య, తోట పార్థసారథి తదితరులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ ఎంఎస్‌ఎస్ భవన్‌లో ఆయన సంతాప సభ నిర్వహించారు. ఏపీఎంఎస్‌ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్నివలివెంకటయ్య, మాజీ సర్పంచి బెల్లంకొండ నరసింహారావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న తెదేపా నాయకులు

ఎరువుల విక్రయాల్లో నిబంధనలు పాటించాలి
ప్రత్తిపాడు(కాకుమాను), న్యూస్‌టుడే: ఎరువుల కోసం వచ్చిన రైతులకు పురుగు మందులను, ఇతర ఉత్పత్తులను తీసుకోవాలని ఒత్తిడి చేసే వారిపై చర్యలు తీసుకుంటామని ఏవో సుగుణ బేగం అన్నారు. ప్రత్తిపాడులోని పురుగు మందుల దుకాణాలను శనివారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. ఎరువులు, పురుగు మందులు నిర్ణీత ధర కంటే ఎక్కువకు విక్రయించినా ఆ దుకాణదారులపై చర్యలకు వెనకాడమని స్పష్టం చేశారు.

దావా సమను
Order 5 Rule 1 & 5 C.P.C
మహారాజశ్రీ గా॥ సత్తెనపల్లి 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గారి కోర్టులో ఓ.యస్. 308 / 2018
బిట్వీన్:
గుత్తా శంకరరావు @ శంకరయ్య ....వాది
మరియు
మద్దు రాయన్న మరియు 11మంది ....ప్రతివాదులు
టు
12వ ప్రతివాది
[illegible]
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన చేయటమైనది)
వాయిదా: 03.12.2025
(12వ ప్రతివాది అయిన మీరు హాజరు కావలసిన తేదీన ఉ.10.30ని॥లకు పై తెలిపిన కోర్టులో)
సత్తెనపల్లి
తేది: 22.11.2025
పిన్నమనేని పాములయ్య, బికాం., బియల్.,డి.జె
వాది తరపు న్యాయవాది రోల్. నెం. ఎపి 621/1980
సత్తెనపల్లి, పల్నాడు జిల్లా

పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించాలి
గుంటూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేలా ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రొ. దివ్వతేజోమూర్తి సూచించారు. చిప్స్ ఫార్మసీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో దాసరిపాలెంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రజలకు విద్యార్థులు సేవలు అందించడం అభినందనీయమన్నారు. యాంటీబయాటిక్ వినియోగం, స్వచ్ఛత, పరిశుభ్రత తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర, వికసిత్ భారత్ తదితర కార్యక్రమాలపై మరింత దృష్టి సారించాలన్నారు. అనంతరం గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విద్యాధర, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో ప్రొ.దివ్వతేజోమూర్తి, విద్యార్థులు

ఇటు వరాహాలు.. అటు వానరాలు
దుగ్గిరాల, తాడికొండ, న్యూస్‌టుడే

దుగ్గిరాల గ్రామంలో విచ్చలవిడిగా పందులు తిరుగుతున్నాయని, నేరుగా ఇళ్లలోకి కూడా వచ్చేస్తున్నాయని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ ఎప్పుడు అడిగినా ఇదిగో పట్టిస్తాం అదిగో పట్టిస్తాం అంటూ కాలక్షేపం చేస్తున్నారు. యజమానులు వాటి వెంట ఉండకుండా గ్రామంలోకి వదిలేసి చోద్యం చూస్తున్నారు. దుగ్గిరాలలో ఉన్న వ్యక్తులతో పాటు వేరే ఊరు వాళ్లవి కూడా ఇక్కడ వదిలేస్తున్నారని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ తాడికొండ గ్రామంలో కోతుల బెడద పెరిగిపోయింది. వానరాలు గుంపులుగా తిరుగుతూ ఇళ్లలోకి దూరి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇంటి నుండి ఒంటరిగా బయటికి రాలేని పరిస్థితి ఉందని, చిన్నారులను బయటకు పంపాలంటేనే భయంగా ఉందని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలోని ఆహార పదార్థాలు, కూరగాయలను ఎత్తుకుపోతున్నాయని వారు చెబుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

దుగ్గిరాలలో పందుల స్వైర విహారం

తాడికొండలో ఇళ్ల ముందు కోతులు

శతజయంతి శుభాకాంక్షలు
సకల జనుల ఆరాధ్యదైవం పుట్టపర్తి భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా వారి 100వ జయంతి శుభాకాంక్షలు.
స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా మన అందరిపై ఉండాలని ప్రార్థిస్తూ...
శ్రీ వెంకటత్రివేణి ఫ్లైయాష్ బ్రిక్స్ ఇండస్ట్రీ
ప్రో॥ బత్తుల శ్రీనివాసరావు
సాయిబాబాగుడి రోడ్, నవులూరు, మంగళగిరి మండలం
Ph: 9490924998; 9440257228

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి శుభాకాంక్షలు
ఎగ్జిబిషన్
SK TRADE FAIR EXHIBITION
టికెట్ రూ.30/-
సినీ Square థియేటర్ ప్రక్కన, Opp. KFC, అమరావతిరోడ్, గుంటూరు

WANTED
లర్నింగ్ లింక్స్ ఫౌండేషన్, దేశంలో ప్రముఖ లాభాపేక్షలేని సంస్థ, వివిధ విద్యా ప్రాజెక్టులను అమలు చేస్తోంది. ప్రసిద్ధ ఆటోమోటివ్ కంపెనీ నిధులతో నడుస్తున్న భారీ CSR ప్రాజెక్ట్ కోసం, బాపులపాడు (65) & మంగళగిరి (60) మండలాల్లోని ప్రాథమిక మరియు పైప్రాథమిక పాఠశాలల్లో పనిచేయడానికి అర్హతగల ఉపాధ్యాయులను నియమిస్తోంది
అర్హతలు: ✤ విద్యార్హత: ఏదైనా డిగ్రీతో పాటు M.Ed/ B.Ed/ D.T.E.d
✤ పని అనుభవం: 0-3 సంవత్సరాలు ✤ ఎంపిక విధానం: లిఖిత పరీక్ష
✤ జీతం: చర్చించవచ్చును ప్రాజెక్ట్ వ్యవధి: 3 సంవత్సరాలు
దరఖాస్తు విధానం: అప్లికేషన్లు పంపాల్సిన చిరునామా: apexpansionresumes@gmail.com
లేదా సంప్రదించండి: 97877 13787/ 79895 09053
తేదీలు: 23, 24 & 25 నవంబర్ 2025 ఉ॥ 9.30 ని॥ల నుండి
వేదిక: S.R.S.V. కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్/KBN కాలేజ్, KT రోడ్, కొత్తపేట, విజయవాడ

పంజాబ్ నేషనల్ బ్యాంక్
...విశ్వాసానికి మరో పేరు!
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
CO- SAM(Stressed Asset Management)
డి.నెం.9-35, కావూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్.
ఫోన్ : 6362844637, E Mail: cs8332@pnb.co.in

చరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
[illegible]

ఇ-వేలం తేది మరియు సమయం : 22-12-2025 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

[illegible]

క్ర.సం.	వస్తువు	[illegible]	[illegible]	[illegible]	నికర పరిమాణం MTs/క్వింటాలు/Kg	ప్రస్తుత మార్కెట్ ధర	గోడౌన్ / స్టాక్ / లాట్ నెంబర్
1.	విరుసెనగలు / ఎర్ర మిరపకాయలు (996)	మిరపకాయలు / ఎర్ర మిరపకాయలు (996) - క్వింటాలు / స్టాండర్డ్	356		142.4 క్వింటాలు	రూ. 15,66,400/-	117 / ED118/ FE122FE

రిజర్వు ధర: రూ.15,66,400/-   ధరావత్తు: రూ. 1,56,640/-

ఇ-వేలం నియమ నిబంధనలు:
[illegible]
5. ... https://baanknet.com ... తేది.22.12.2025న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు నిర్వహించబడును.
6. ... https://baanknet.com & www.pnbindia.in ...
SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన
తేది : 20-11-2025, ప్రదేశం : విజయవాడ   సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

బాధితులకు మంత్రి లోకేశ్ భరోసా
తాడేపల్లి, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స పొందుతున్న బాధితులకు మంత్రి నారా లోకేశ్ అండగా ఉంటున్నారని తెదేపా నాయకులు ఈపూరి బాబు అన్నారు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలో పినపాటి సుబ్బారావుకు సీఎం సహాయ నిధి నుంచి రూ.1,17,252 నగదు చెక్కును మంత్రి లోకేశ్ సహకారంతో మంజూరైందని తెలిపారు. ఈ మేరకు చెక్కును బాధిత కుటుంబం నివాసానికి వెళ్లి శనివారం అందజేసినట్లు తెలిపారు. నాయకులు షేక్ నాగూర్‌వలి, గుంపెన నాగేశ్వరరావు, బెజ్జం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

'మాపై తప్పుడు కేసులు తొలగించండి'
తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండ అక్కదేవత చెరువు భూమిలో అక్రమ నిర్మాణాలు చేస్తున్న ఇరు వర్గాలకు చెందిన కట్టడాలను ఇటీవల పోలీసులు, రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో తాడికొండలో ఓ వర్గానికి చెందిన పెద్దలు శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఆ భూమిలో తాము ప్రార్థనా మందిర నిర్మాణానికి అనుమతులు అడిగితే ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి రెహమాన్ లంచం డిమాండ్ చేశారని, ఇవ్వనందునే నిర్మాణాన్ని తొలగించి తమ వర్గానికి చెందిన 15 మందిపై తప్పుడు కేసులు పెట్టించారని ఆరోపించారు. చెరువుకట్టపై అక్రమంగా నిర్మించిన 172 ఇళ్లపై 2023లో తాము కోర్టులో పిటిషన్ వేయగా.. వాటిని కూల్చివేయమని న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చిందన్నారు. కానీ అప్పటి అధికారులు పట్టించుకోలేదన్నారు. దీనిపై మళ్లీ కోర్టులో పిటిషన్ వేశామన్నారు. తమపై పెట్టిన తప్పుడు కేసులను తొలగించాలని డిమాండ్ చేశారు.

ప్రత్తిపాడులో మెగా వైద్య శిబిరం నేడు
ప్రత్తిపాడు(కాకుమాను), న్యూస్‌టుడే: ప్రత్తిపాడులోని అక్షయ విద్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెదేపా మండల అధ్యక్షుడు గింజుపల్లి శివరాం ప్రసాద్ తెలిపారు. మెడ్ స్టార్ ఆసుపత్రి సహకారంతో వైద్య శిబిరం జరపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గుండె సంబంధిత వ్యాధులు ఉంటే వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు కూడా చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అమృతమూర్తికి అశ్రు నివాళి

మరణం : 09-11-2025
కీ॥శే॥ బందలపాటి సామ్రాజ్యం గారు
మాజీ సర్పంచ్ చిన్న పలకలూరు
కల్మషమెరుగని మనస్సుతో మా అందరి హృదయాలలో సుస్థిర స్థానం ఏర్పరుచుకున్న నీవు ఇకలేవు అన్న నిజం మేమునమ్మలేకుండా ఉన్నాము నీ మరణం మాకు తీరని లోటు నీ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని కోరుకుంటూ... శోకతప్త హృదయాలతో...
భర్త: బందలపాటి శివశంకరరావు
కుమారులు: ఇంద్ర బ్రదర్స్ మరియు కుటుంబ సభ్యులు
సంస్మరణ సభ: 23-11-25 ఆదివారం ఉదయం 11 గం॥లకు గుంటూరు రూరల్ మండలం చిన్నపలకలూరు గ్రామంలోని మా స్వగృహంనందు జరుగును. కావున తెలియపరచటమైనది.
గమనిక: సమయాభావం వలన కార్డు అందని వారు ఇదే కార్డుగా భావించి రాగలరని మనవి.

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

వైద్య శిబిరానికి స్పందన

పెదనందిపాడు: పెదనందిపాడు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక అశోక ఉన్నత పాఠశాలలో శంకర కంటి ఆసుపత్రి వైద్యులు రమ్య, ప్రియాంక 95 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించారు. 24 మందికి శస్త్ర చికిత్సలు చేసేందుకు నిర్ణయించారు. 47 మందికి ఎస్సై మధుపవన్ కళ్లజోళ్లు అందజేశారు. కార్యక్రమంలో రోటరీ వ్యవస్థాపక అధ్యక్షుడు జి. వీరయ్య చౌదరి, రోటరీ ప్రాంతీయ ఛైర్మన్ పి. లక్ష్మీనారాయణ, శంకర కంటి ఆసుపత్రి సమన్వయకర్త నాగబాబు పాల్గొన్నారు. అశోక పాఠశాల బాలభటులు రోగులకు తమ వంతు సేవలందించారు.

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు రమ్య

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందనకు వందనం

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి పట్టణ పరిధిలోని మార్కండేయ కాలనీ (16వ సచివాలయం)లో దోమల బెడద ఎక్కువగా ఉన్నాయని స్థానికులు 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ కరుణ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన పారిశుద్ధ్య కార్మికులతో ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించి దోమల నివారణ మందు పిచికారీ చేయించారు.

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండ గ్రామం ఆంధ్రాబ్యాంక్ సమీపంలో ప్రధాన రహదారిపై వ్యర్థాలు పడేస్తున్నారు. దుర్వాసన వ్యాపించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను తాడికొండ ఈవోపీఆర్డీ రమణ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించారు. పంచాయతీ కార్మికులతో వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించి క్లోరినేషన్ చేయించారు.

తాడికొండ, న్యూస్‌టుడే: స్థానిక అడ్డరోడ్డు సమీపంలో పలు చోట్ల విద్యుత్ తీగలు కిందకి వేలాడుతున్నాయి. తరచూ లోవోల్టేజీ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ సమస్యను 'మేమున్నాం మీకు తోడుగా' విద్యుత్‌శాఖ ఏఈ నాగమల్లేశ్వరరావు దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. స్పందించిన ఆయన మరమ్మతులు చేయించారు.

ఎస్టీయూ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) తుళ్లూరు మండలం కార్యవర్గ అధ్యక్షుడిగా ఉపాధ్యాయుడు పి. దిబ్బయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం రాయపూడిలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎస్టీయూ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు తుళ్లూరు మండలం ఎస్టీయూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యవర్గం ప్రధాన కార్యదర్శిగా బి. కృష్ణారెడ్డి, ఆర్థిక కార్యదర్శి వి. సురేష్, గౌరవ అధ్యక్షుడిగా పద్మావతి, మహిళా కన్వీనర్‌గా పి. భవానీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా దేవరాజు, ముఖ్యఅతిథిగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు డి. పెదబాబు తదితరులు హాజరయ్యారు. అనంతరం ఆర్థిక నివేదిక సమర్పించారు.

ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

తాడేపల్లి, న్యూస్‌టుడే: ఇప్పటం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం మండల వ్యవసాయాధికారి శిరీష ప్రారంభించారు. మండలంలో 1540 ఎకరాల్లో రైతులు వరిసాగు చేశారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. దళారులను నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. 75 కేజీలు మద్దతు ధర రూ. 1792గా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని సూచించారు. ముందుగానే తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. పలువురు రైతులు పాల్గొన్నారు.



తాడేపల్లి: ఇప్పటంలో ప్రతులను ఆవిష్కరిస్తున్న ఏవో శిరీష, రైతులు

కాకుమాను, న్యూస్‌టుడే: కాకుమాను మండలంలోని రైతు సేవా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దారు వెంకట స్వామి శనివారం ప్రారంభించారు. తొలిగా ఒక రైతు నుంచి 95 బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. మండలంలో 5 క్లస్టర్లలో కొనుగోలు కేంద్రాలు ఉన్నాయన్నారు. వ్యవసాయాధికారి సుధాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాకుమాను : రైతుకు ధాన్యం కొనుగోలు పత్రాన్ని అందిస్తున్న తహసీల్దారు వెంకటస్వామి, ఏవో సుధాకర్

కారును ఢీకొన్న లారీ.. నిలిచిన ట్రాఫిక్

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి, మంగళగిరి మధ్య 16వ నంబర్ జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం కారును లారీ ఢీకొన్న ఘటనలో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. విజయవాడ నుంచి మంగళగిరి వైపు వెళుతున్న కారును లారీ వెనుక నుంచి ఢీకొనడంతో వెళ్లే కారు రోడ్డుకు అడ్డంగా తిరిగింది. కారు చక్రం సైతం ఊడిపోయి ఒకవైపు పూర్తిగా దెబ్బతింది. ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. ఫలితంగా విజయవాడ నుంచి మంగళగిరి వైపు వెళ్లే వాహనాలు భారీ సంఖ్యలో అరగంటపాటు నిలిచిపోయాయి. సర్వీసు మార్గంలో కూడా వెళ్లేందుకు వీలులేకపోవడంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.

జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు

రామనామ సప్తాహ మహోత్సవాలు ప్రారంభం

వింజనంపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: వింజనంపాడు కోదండ రామస్వామి దేవాలయంలో 61వ రామ నామ సప్తాహ మహోత్సవాలు శనివారం అఖండ దీపారాధనతో ప్రారంభం అయ్యాయి. ఏడు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవాలలో తొలిరోజు పూజలో కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు, కార్యదర్శి కోయి శేఖర్ దంపతులు పాల్గొన్నారు. సహస్ర దీపాలంకరణ, సుదర్శన హోమం కార్యక్రమాలు జరిగాయి. 24న అయ్యప్ప స్వాముల పడి పూజ, 25న అష్టోత్తర శత కలశ స్థాపన, 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ, 26న సీతారాముల దివ్య కల్యాణోత్సవం, 27న శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం, 28న విష్ణుసహస్ర నామార్చన, స్వామివారి తెప్పోత్సవం, శ్రీలక్ష్మీగణపతి హోమం కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

పూజలు చేస్తున్న కోయి సుబ్బారావు దంపతులు

24న మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఈ నెల 24న ఉదయం సఖీ సురక్ష హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ అలీం బాష శనివారం తెలిపారు. మంగళగిరి వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు కళా వేదికలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

'లేబర్ కోడ్‌లతో కార్మిక హక్కులకు విఘాతం'

తాడేపల్లి, మంగళగిరి, తుళ్లూరు, ఫిరంగిపురం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను నోటిఫై చేయడాన్ని నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యాన సీఐటీయూ నాయకులు మంగళగిరిలో శనివారం ఆ పత్రాలను దహనం చేశారు. గౌతమ బుద్ధా రోడ్డులో నిర్వహించిన నిరసనలో నాయకులు జేవీ రాఘవులు మాట్లాడుతూ కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించిన కార్మిక హక్కు చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్రం నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని చెప్పారు. ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ, సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. తుళ్లూరులో రాజధాని ప్రాంతం సీఐటీయూ నాయకుడు ఎం. రవి, ఫిరంగిపురంలో సీఐటీయూ నాయకులు, పంచాయతీ కార్మికులు ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు.



మంగళగిరిలో సీఐటీయూ నాయకుల ఆందోళన

లారీ ఢీకొని కూలీ మృతి

మంగళగిరి గ్రామీణం: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. మరో వ్యక్తికి గాయాలయ్యాయి. ఒడిశా రాష్ట్రానికి చెందిన సచిన్ ఛాత్రియా (26) కూలి పనులకు వెళ్తూ జీవనం సాగిస్తున్నారు. భార్యతో కలిసి కొన్నేళ్లుగా గుంటూరు గ్రామీణం చౌడవరంలో ఉంటున్నారు. శుక్రవారం ఉదయం యథావిధిగా మరో వ్యక్తితో కలిసి పనుల నిమిత్తం విజయవాడ వెళ్తుండగా వారి వాహనాన్ని చినకాకాని వద్ద వెనుక నుంచి లారీ ఢీకొంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే మృతి చెందగా.. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు మంగళగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ఫిరంగిపురం గ్రామీణం: రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలైన ఘటన శనివారం ఫిరంగిపురంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం పుట్టకోట గ్రామానికి చెందిన వెంకట కల్యాణ్ బైక్‌పై గుంటూరు వెళుతుండగా.. ఫిరంగిపురం గోకుల్ టీ స్టాల్ వద్ద ఎదురుగా వచ్చిన మరో ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ఘటనలో అతడి తలకు తీవ్ర గాయమైంది. క్షతగాత్రుడిని 108 వాహనంలో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆటో డ్రైవర్‌కు..

కావలి, న్యూస్‌టుడే: కావలి పట్టణ శివారు మద్దూరుపాడులో జాతీయ రహదారిపై ముందు వెళుతున్న లారీ ఆకస్మికంగా బ్రేక్ వేయడంతో వెనుకగా వస్తున్న ట్రక్కు ఆటో ఢీకొట్టింది. దీంతో ఆటోడ్రైవర్ బెల్లంకొండ గోపీకి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడ్ని చికిత్స నిమిత్తం కావలి ప్రాంతీయాసుపత్రికి తరలించారు. శనివారం రాత్రి 11 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మంగళగిరి నుంచి మదనపల్లెకు ఆటో వెళుతుంది.

వివాహిత అనుమానాస్పద మృతి

రేవేంద్రపాడు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: రేవేంద్రపాడులో వివాహిత షేక్ మీరాబీ(38) శనివారం అనుమానాస్పద మృతి చెందినట్లు ఎస్సై వెంకటరవి తెలిపారు. తల్లి షేక్ మస్తాన్‌బీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరుకు చెందిన మీరాబీకి రేవేంద్రపాడుకు చెందిన నాగుల్‌మీరాతో 14 ఏళ్ల క్రితం వివాహమైంది. ఒక అమ్మాయి. ఒక అబ్బాయి ఉన్నారు. దంపతుల మధ్య కొంత కాలంగా విభేదాలున్నాయి. ఏడాది క్రితం ఆమె గుంటూరు పుట్టింటికి వెళ్లింది. నెల క్రితం భర్త నాగుల్ మీరా కూడా గుంటూరు వెళ్లి ఆమెతో కలిసి ఉంటున్నారు. పదిరోజుల క్రితం భార్యాభర్తలిద్దరూ రేవేంద్రపాడు వచ్చేశారు. ఇక్కడే ఒక ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. శనివారం ఉదయం భార్య చనిపోయిందని, ఆమె ఒంట్లో బాగోక వేసుకున్న మాత్రల కారణంగా కడుపులో గ్యాస్ట్రిక్ సమస్య వచ్చి చనిపోయిందని భర్త.. తన అత్తమామలకు కబురు చేశారు. మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం జరగాల్సి ఉంది.

భార్యను హతమార్చిన భర్త అరెస్ట్

మంగళగిరి గ్రామీణం: సహజీవనం చేస్తుందన్న అనుమానంతో భార్యను హతమార్చిన భర్తను మంగళగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం డీఎస్పీ మురళీకృష్ణ విలేకరుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. కాకినాడ జిల్లా పిఠాపురానికి చెందిన శివశంకర్‌రెడ్డి, శివపార్వతి(30) దంపతులు కొన్నేళ్లగా ఉపాధి నిమిత్తం విజయవాడ నగరానికి వచ్చి ఉంటున్నారు. భర్త ఓ స్వీట్ షాపులో పని చేస్తున్నాడు. కొంతకాలంగా ఇద్దరి మధ్య మనస్పర్థలు నెలకొన్నాయి. దీంతో శివపార్వతి యర్రబాలెం వచ్చి వేరుగా ఉంటోంది. ఈ నేపథ్యంలో ఆమె మరో వ్యక్తితో సహజీవనం చేస్తుందన్న అనుమానంతో ఈ నెల 18న శివశంకర్‌రెడ్డి యర్రబాలెం వచ్చి భార్యను గొంతు నులిమి హత్య చేసినట్లు డీఎస్పీ తెలిపారు. మృతురాలి సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి. నిందితుడిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు.

సత్యసాయి శత జయంతి నేడు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: సత్య సాయి బాబా శత జయంతి పురస్కరించుకుని ఆదివారం సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉప్పలపాడులోని సాయి మందిర్‌లో అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భజనలు, పారాయణలు, అన్నదాన కార్యక్రమం ఉంటాయని వారు పేర్కొన్నారు.

'కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న ప్రభుత్వాలు'

దుగ్గిరాల, న్యూస్‌టుడే: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నాయని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్న శివశంకర్ అన్నారు. సీపీఎం మండల మహాసభ ఎన్. యోగేశ్వరరావు అధ్యక్షతన శనివారం స్థానిక ముర్తుజానగర్ షాదీఖానాలో జరిగింది. ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన మూడు చట్టాలను వెనక్కి తీసుకుని మళ్లీ అమలుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ట్రంప్ విధించిన టారిఫ్‌లను కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించడం లేదన్నారు. వ్యకాసం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు, కార్యదర్శి ఈమని అప్పారావు, యార్లగడ్డ బ్రహ్మేశ్వరరావు, స్టాలిన్, ఆంజనేయులు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు జరిగిన వ్యకాసం సమావేశంలో అప్పారావు మాట్లాడుతూ లంక భూములకు, ఇళ్ల స్థలాలకు పట్టాలివ్వాలని కోరుతూ ఈనెల 27న మంగళగిరిలోని రాష్ట్ర భూపరిపాలన అధికారి కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈనాడు ప్రతిభ

◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net

విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

హానికరమైన అవపాతాలు!

జనరల్ స్టడీస్ — పర్యావరణ అంశాలు

మనుషులు, మొక్కలు, జలచరాలు తదితర జీవులతో పాటు నేలలు, కట్టడాలపైనా ఆమ్లవర్షాలు హానికరమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్ ఉద్గారాలతో వాతావరణంలోని నీటి బిందువులు కలుషితమై వర్షం, మంచు, పొగమంచు, పొడి ధూళి రూపంలో భూమిపై పడుతోంది. వాతావరణంలోని కాలుష్య కారకాలకు తోడు శిలాజ ఇంధనాల దహనంతో తలెత్తుతున్న ఈ పరిస్థితులకు ప్రభావాలు, పర్యవసానాలు, నియంత్రణ చర్యల గురించి పోటీ పరీక్షార్థులకు పరిజ్ఞానం ఉండాలి. ఆమ్ల వర్షాలు ప్రపంచ వ్యాప్తంగా సృష్టించిన అనర్థాలు, పర్యావరణ వ్యవస్థలతో పాటు మనుషుల ఆరోగ్యంపై కలిగిస్తున్న దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించుకోవాలి.

ఆమ్ల వర్షాలు

అన్ని రకాల ఆమ్ల అవపాతాలను వివరించడానికి ఉపయోగించే విస్తృత పదం 'ఆమ్ల వర్షం (యాసిడ్ రెయిన్)'.. వాతావరణ కాలుష్య కారకాలైన సల్ఫర్, నత్రజని ఆక్సైడ్‌లు సల్ఫ్యూరిక్, నైట్రిక్ ఆమ్లాలుగా మారినప్పుడు అవపాతం మరింత ఆమ్లంగా మారుతుంది. ఆమ్ల నిక్షేపణ, ఆమ్ల వర్షం, ఆమ్ల అవపాతం తదితరాలన్నీ వాయు కాలుష్య రూపాలే. 'యాసిడ్ రెయిన్' అనే పదాన్ని మొదటగా 1870లో రాబర్ట్ అంగస్ స్మిత్ అనే శాస్త్రవేత్త ఇంగ్లండ్‌లోని మాంచెస్టర్ నగరంలో ఉపయోగించారు. ఆమ్లవర్షం సమస్య కొత్తదేమీ కాదు. కానీ సమస్య స్వభావం పట్టణాలు, నగరాలకు విస్తరించడంతో అంతర్జాతీయ సమస్యగా మారింది. స్మిత్ కాలంలో పట్టణాలు, నగరాల్లో ఆమ్లవర్షం కురిసింది. ప్రస్తుతం వాతావరణంలోకి కాలుష్యాన్ని వెదజల్లే పొడవైన చిమ్నీలను ప్రవేశపెట్టడంతో కాలుష్య కారకాలు వేల కిలోమీటర్లు రవాణా అవుతున్నాయి.



ఆమ్ల కాలుష్య కారకాల మూలాలు: వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ వల్ల అవపాతం సహజంగా ఆమ్ల స్వభావంతో ఉంటుంది. శిలాజ ఇంధనాలను మండించడం వల్ల సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ ఉత్పత్తి అవుతాయి. ఇవి అవపాతం ఆమ్ల గుణాన్ని పెంచుతాయి.

సల్ఫర్ డయాక్సైడ్, నత్రజని ఆక్సైడ్‌ల ఉత్పత్తి, అగ్ని పర్వతాలు, మహాసముద్రాలు, జీవక్షయం, అడవుల్లో మంటలు మొదలైనవి ఆమ్ల కాలుష్యానికి సహజ కారణాలు. వాటితోపాటు దహన వనరులు కూడా కారకాలే. ఇటీవలి దశాబ్దాల్లో విద్యుత్తు డిమాండ్, మోటారు వాహనాల సంఖ్య పెరగడంతో ఆమ్లీకరణ కాలుష్య కారకాలు, ఉద్గారాలు విపరీతంగా పెరిగాయి. 1950 తర్వాత వచ్చిన పరిణామాలతో కాలుష్య కారక ఉద్గారాలు ఉత్తరార్ధ గోళంలో, ముఖ్యంగా ఐరోపా, ఉత్తర అమెరికాల్లో కేంద్రీకృతమయ్యాయి. దీంతో ఆ దేశాల్లో అవపాతం ఆమ్ల స్వభావాన్ని సంతరించుకుంది. 1970, 1980లో స్కాండినేవియన్ దేశాలు చెట్లు, మంచినీటిపై ఆమ్ల ప్రభావాలను గుర్తించాయి. దానికి కారణమైన కాలుష్యాల్లో ఎక్కువ భాగం ఇతర దేశాల నుంచి రవాణా అయినవే అని గ్రహించారు. దీంతో ఆమ్ల వర్షం అంతర్జాతీయ ఆందోళనగా మారింది.



నీటి ద్రావణానికి ఉండే ఆమ్లత్వం లేదా క్షారత్వాన్ని కొలవడానికి పీహెచ్ స్కేలు ఉపయోగిస్తారు. 1909లో సోరెన్‌సన్ అనే డానిష్ శాస్త్రవేత్త ఈ స్కేలును కనిపెట్టారు. ఇందులో '0' (బలమైన ఆమ్లం) నుంచి 14 (బలమైన ఆల్కలీన్) వరకు రీడింగ్ ఉంటుంది. స్కేలులో పాయింట్ 7 తటస్థతను సూచిస్తుంది.

భౌగోళిక పర్యావరణ వ్యవస్థపై ప్రభావం

1) కిరణజన్య సంయోగక్రియ, పెరుగుదల రేటు తగ్గుతుంది. 2) కరవు, వ్యాధులకు సున్నితంగా మారుతుంది. 3) బీన్స్, ముల్లంగి, పాలకూర లాంటి వివిధ రకాల పంటల్లో ఎదుగుదల మందగిస్తుంది. 4) నైట్రోజన్ ఫిక్సింగ్ బ్యాక్టీరియా కార్యకలాపాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. ఇది చివరికి నైట్రోజన్ వలయానికి ఆటంకం కలిగిస్తుంది. 5) స్ప్రూస్, పైన్ బూడిద, బిర్చ్ మొదలైన చెట్లు ఆమ్ల నిక్షేపణకు ఎక్కువగా గురవుతాయి.

నిర్మాణ సామగ్రి నష్టం

ఆమ్ల వర్షంతో రంగులు, స్టీల్, ప్లాస్టిక్ తదితర భవన నిర్మాణ సామగ్రితో పాటు పాలరాయి, సున్నపురాయి మొదలైన వాటికి నష్టం జరుగుతుంది. వాతావరణంలో పెరిగిన ఆమ్లత వల్లే తాజ్‌మహల్ సహజ సౌందర్యం మసకబారుతోంది. దీనికి 40 కిలోమీటర్ల దూరంలో చమురుశుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయడమే ఇందుకు కారణం.

ఆమ్ల వర్షం ప్రభావాలు

చేప జాతులకు ముప్పు

ఆమ్ల వర్షం కారణంగా జర్మనీ, ఇతర ఐరోపా దేశాల్లోని అనేక నీటివనరుల పీహెచ్ విలువ ఐదు కంటే తక్కువగా ఉంటుంది. ఈ ఆమ్ల స్థాయి అనేక చేప జాతులకు ప్రాణాంతకం. ఆమ్ల నీరు మట్టి నుంచి అల్యూమినియాన్ని విడుదల చేస్తుంది. ఇది ప్రవాహాల్లో కలిసి నీటి వనరుల్లోకి చేరుతుంది. ఆల్కలీన్ లేదా న్యూట్రల్ సరస్సుల్లో రాళ్లు, మట్టి, సెడిమెంట్లలో అల్యూమినియం సాంద్రత తక్కువగా ఉంటుంది. పీహెచ్ తగ్గినప్పుడు గతంలో కరగని అల్యూమినియం నీటి ద్రావణంలోకి వెళుతుంది. దాంతో చేపలకు ఆక్సిజన్ సరఫరా తగ్గిపోతుంది.

సరస్సు పర్యావరణ వ్యవస్థపై ప్రభావం

అమెరికా, కెనడా, నార్వే తదితర దేశాల్లో వేలాది సరస్సులు ఆమ్లత్వం వల్ల నిరుపయోగంగా మారాయి. ఇందులో ఫైటోప్లాంక్టన్ తక్కువ స్థాయిలో ఉంటుంది. పెంకులున్న నత్తలు, క్లామ్స్, ఇతర జంతువులు ఆమ్ల నీటిలో సులభంగా కరిగిపోతాయి. వీటితో పాటు చేపలూ మరణిస్తాయి. డ్రాగన్ ఫ్లై లార్వా, వాటర్ బోట్ మ్యాన్ లాంటి కొన్ని కీటకాలు ఆమ్ల సరస్సుల్లో ఆహార గొలుసు పైభాగంలో ఉన్న చేపల స్థానాన్ని భర్తీ చేస్తాయి. నీటి మొక్కలు చనిపోతాయి. సరస్సు నాచుతో నిండిపోయి, ఇతర సూక్ష్మజీవులూ నశిస్తాయి.



మానవాళికి రోగాలు

వాతావరణ ఆమ్లత్వం దీర్ఘకాలిక శ్వాసకోశ సమస్యలను కలిగిస్తుంది. రాగి, కాడ్మియం, జింక్, పాదరసం తదితర భార లోహాలు ఆమ్ల వర్షం ద్వారా నేల, శిలల నుంచి విడుదలవుతాయి. ఇవి ఆహార గొలుసులోని మొక్కలు, జంతువుల ద్వారా లేదా తాగునీటి రూపంలో మనుషుల శరీరంలోకి చేరతాయి. వాహనాల్లో ఇంధనం మండినప్పుడు వాయు కాలుష్య కారకాలు ఉత్పత్తి అవుతాయి. యూఎస్, జపాన్ 1970ల్లో మోటారు వాహనాల ఉద్గారాలను నియంత్రించడానికి కఠినమైన ప్రమాణాలను ప్రవేశపెట్టాయి. వాహన ఉద్గారాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా మనుషుల ఆరోగ్యానికి ప్రమాదకరం. వాటి ప్రభావంతో రక్తానికి ఆక్సిజన్ మోసే సామర్థ్యం క్షీణించడంతోపాటు, శ్వాస సమస్యలు ఏర్పడతాయి. ఉత్ప్రేరక కన్వర్టర్ల వాడకంతో వాహనాల ఉద్గారాలను తగ్గించవచ్చు.

పారిశ్రామిక ఉద్గారాల నియంత్రణ: అనేక పారిశ్రామిక వనరుల్లో దహన ప్రక్రియల కారణంగా సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్‌ల ఆమ్ల ఉద్గారాలు ఉత్పన్నమవుతాయి. వాటిని తగ్గించడానికి పలు సాంకేతికతలు అందుబాటులో ఉన్నాయి. వాటిని దహనానికి ముందు, దహన సమయంలో లేదా తర్వాత ఉపయోగించవచ్చు.

ప్రత్యామ్నాయ ఇంధనాలు: కొన్ని ఇంధనాలు సహజంగానే ఆమ్ల ఉద్గారాల పరంగా తక్కువ కాలుష్యాన్ని ఉత్పత్తి చేస్తాయి.

పరిష్కార మార్గాలు

కాల్చే బొగ్గులో ఉన్న సల్ఫర్ పరిమాణం ఆధారంగా కాలుష్యం పెరుగుతుంది. థర్మల్ కేంద్రాల్లో తక్కువ సల్ఫర్ ఉండే శిలాజ ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించడం, జల, పవన విద్యుత్తు, అలల విద్యుత్తు లాంటి ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ఉపయోగించుకోవడం మొదలైన చర్యలు కాలుష్యాన్ని తగ్గిస్తాయి. డీ-సల్ఫరైజేషన్ ప్రక్రియ వినియోగం, ఇంజిన్లలో మార్పులు తదితర పద్ధతులు కూడా మేలు చేస్తాయి.

ఆమ్ల జలాల్లో హేచరీ చేపలు: ఆమ్లీకరించిన సరస్సుల్లో పర్యావరణ సమతౌల్యత నిర్వహణకు ఈ విధానాన్ని చేపడతారు. చేపల సంఖ్య మరింత క్షీణించడకుండా ఈ పద్ధతి ఉపయోగపడుతుంది.

◆ భూమి క్షీణతతో భారత వ్యవసాయ ఉత్పత్తిలో 11%-26% వరకు నష్టపోతుండగా, ఆమ్ల వర్షాలు మరింత పెంచుతున్నాయి.

రచయిత: ఈదుబిల్లి వేణుగోపాల్

శ్రద్ధ ఉంటే గుర్తుంచుకోవడం సులభమే!

స్టడీ స్కిల్స్



'ఎంత చదివినా గుర్తుండటం లేదు' ఎక్కువ మంది విద్యార్థులు చెప్పే మాట ఇదే. కానీ చదివింది గుర్తుండకపోవడానికి ముఖ్యకారణం దానిమీద మనకు శ్రద్ధ లేకపోవడం, ప్రయత్నం చేయకపోవడం, గుర్తుంచుకోవాలనే ఆలోచన కలగకపోవడమే. పట్టుదల ఉంటే ఎంత కఠినమైన విషయాన్ని అయినా గుర్తుంచుకోవడం కష్టం కాదు. అలాగే జ్ఞాపకశక్తికి ముఖ్యమైంది పునశ్చరణ. అనవసరమైన విషయాలకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం, చదివే పాఠ్యాంశంపై అభిరుచి పెంచుకోవడం ద్వారా కూడా 'గుర్తుండటం లేదు' అనే మాట లేకుండా చేయవచ్చు. విద్యార్థులు, పోటీ పరీక్షార్థులు జ్ఞాపకశక్తిని పెంచుకునే అలాంటి కిటుకులు తెలుసుకునేందుకు క్యూఆర్ స్కాన్ చేయండి.

మాదిరి ప్రశ్నలు

కరెంట్ అఫైర్స్



■ భారత్-యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (ఎఫ్‌టీఏ) విజయవంతంగా రూపొందించడంలో కీలకపాత్ర పోషించినందుకు ప్రతిష్ఠాత్మక 'లివింగ్ బ్రిడ్జ్' పురస్కారాన్ని ఎవరికి ప్రకటించారు?
జ: బ్రిటిష్ ప్రధాని కీర్ స్టార్మర్

■ 2025, సెప్టెంబరు 23 నాటికి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని ప్రారంభించి ఎన్నేళ్లు పూర్తయ్యాయి? (ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ నిధులతో కూడిన ఆరోగ్య హామీ పథకమైన ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజనను ఝార్ఖండ్ రాజధాని రాంచీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2018లో ప్రారంభించారు.)
జ: ఏడేళ్లు

■ 2026, మార్చి 31తో ముగిసే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారతదేశ జీడీపీ వృద్ధి రేటును ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ ఎంత శాతంగా అంచనా వేసింది?
జ: 6.5%

■ రైలు ఆధారిత మొబైల్ లాంచర్ నుంచి అగ్ని-ప్రైమ్ క్షిపణిని భారతదేశం ఇటీవల విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి పరిధి ఎంత? (రైలు ప్లాట్‌ఫామ్‌ల నుంచి బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించగలిగే సామర్థ్యం ఉన్న అమెరికా, చైనా, రష్యాల సరసన భారత్ చేరింది.)
జ: 2000 కి.మీ.

మరింత సమాచారం

దరఖాస్తు చేశారా?

☛ రైట్స్ లిమిటెడ్‌లో ఇండివిడ్యువల్ కన్సల్టెంట్ పోస్టులు
చివరి తేదీ: 2025 నవంబరు 24.

☛ ఐఐఎంలో మల్టీ-టాస్కింగ్ స్టాఫ్ పోస్టులు
చివరి తేదీ: 25.11.2025.

(c) eenadu

అలరించిన జానపదం

ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం ఆధ్వర్యంలో మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో శనివారం రాత్రి నిర్వహించిన జానపద నృత్య ప్రదర్శనలు అలరించాయి.

- న్యూస్‌టుడే, మొగల్రాజపురం (విజయవాడ సిటీ)

'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' రేపు

కానూరు పి.వి.పి. సిద్ధార్థ ప్రాంగణంలో నిర్వహణ

ఈనాడు – అమరావతి: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. కానూరులోని పి.వి.పి. సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో సోమవారం ఉదయం 9.30 గంటలకు ఈ మెగా సైన్స్ ఫెయిర్ ప్రారంభం కానుంది. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో వివిధ పాఠశాలలకు చెందిన ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు తమ ప్రాజెక్టులతో పాల్గొననున్నారు. విద్యార్థులను వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహించడం 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' ముఖ్య ఉద్దేశం. సుమారు 100 ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారు.

Exclusive
SSC
(Staff Selection Commission)
CGL / CHSL / MTS / GD CONSTABLES
and All other Competitive Exams
Batches on 27-11-2025 (1.30pm - 4.30pm)
Sreedhar's® COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

మాటలే.. చేతల్లేవ్!

వాణిజ్య భవనాలు కట్టేస్తామంటూ నేతల గొప్పలు
ఏళ్లుగా మరమ్మతులు సైతం ఆమోదించని కౌన్సిల్

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం, న్యూస్‌టుడే, గుడివాడ

జిల్లాలోని నగరపాలిక, పురపాలికల్లో వాణిజ్య దుకాణాల నుంచి రూ.కోట్ల ఆదాయం వస్తున్నా వాటి నిర్వహణ మాత్రం అధికారులు, పాలకులకు పట్టట్లేదు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా ఏళ్లుగా మరమ్మతులు సైతం చేయించకపోవడంతో భవనాలు శిథిలమవుతున్నాయి. 'కొత్త భవనాలు కట్టేస్తున్నాం.. భారీ కాంప్లెక్స్‌లు అందుబాటులోకి తెచ్చేసి అందరి అభివృద్ధికి కృషి చేస్తాం' అంటూ ఏళ్లుగా ప్రజాప్రతినిధులు గొప్పలు చెప్పుకోవడం తప్ప నిర్మాణాలకు ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదు. దీంతో ఉన్న భవనాల్లోని దుకాణాలు మూతపడుతుండడంతో పాలికల ఆదాయం తగ్గుతోంది.

మచిలీపట్నంలోని కోనేరుసెంటర్ నుంచి బస్టాండ్ వెళ్లే దారిలో లయన్స్‌క్లబ్ పక్కన నగరపాలిక వాణిజ్య భవనంలో

స్లాబు కుంగడంతో కర్రలతో సపోర్టు పెట్టారిలా. మెట్ల వద్ద ఐరన్ గోడల్లోంచి బయటకు వచ్చాయి. స్లాబు, గోడలు పగుళ్లు, పెచ్చులూడుతున్నాయి. రోడ్డులో డీజేలు పెట్టినప్పుడల్లా పెచ్చులూడుతున్నాయని, ఎప్పుడు కుప్పకూలుతుందోనని చుట్టుపక్కల వారు భయపడుతున్నారు.

గుడివాడలోని శ్రీపొట్టిశ్రీరాములు మున్సిపల్ వాణిజ్య భవనం స్లాబు, గోడల నుంచి పెచ్చులూడుతున్నాయి. మెట్లపై ఉన్న రేకులు విరిగిపోయాయిలా. ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోలేదు. పలు దుకాణాలు వేలం పెట్టినా ఎవరూ తీసుకోవట్లేదు.

★ గుడివాడ పురపాలికలో 207 దుకాణాలకు 16 ఖాళీగా ఉన్నాయి. ఏడాదికి సుమారు రూ.2కోట్ల మేర ఆదాయం వస్తోంది. సుమారు 60 దుకాణాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. డిమాండ్ ఉన్నచోట లీజులు పొందినవారు ఒక్కో షాపును రూ.25లక్షలకు ఏళ్లపాటు సబ్ లీజులకు అమ్మేస్తూ మున్సిపాలిటీ ఆదాయానికి గండికొడుతున్నారు.

RAILWAY RECRUITMENT BOARD
Notifications Released
NTPC UNDER GRADUATES 3058 VACANCIES L D : 27-11-25
JE 2569 VACANCIES L D : 30-11-25
మా ప్రత్యేకతలు :
ఉచిత స్టడీ మెటీరియల్ (తెలుగు / ఇంగ్లీషులలో)
తెలుగు మీడియంలో క్లాసుల నిర్వహణ
అనుభవజ్ఞులైన విషయ నిపుణులచే బోధన
ప్రతిరోజూ 3 గంటల చొప్పున కోచింగ్
లైబ్రరీ సదుపాయం, ఆన్‌లైన్ మోడల్ టెస్ట్‌ల నిర్వహణ
తెలుగు మీడియం క్లాసులు ప్రారంభం 10-12-2025 (5 pm - 8 pm)
Sreedhar's® COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

మచిలీపట్నం నగరపాలక సంస్థలో 402 దుకాణాలకు 383 షాపులే పనిచేస్తుండగా మిగిలినవి మూతపడ్డాయి. ఏటా రూ.కోటిన్నరకుపైగా ఆదాయం వస్తోంది. కోనేరుసెంటర్‌లో 270, తటవర్తి నాగపోతరావు బ్లాకులో 74 షాపుల వద్ద పెచ్చులూడి ఇనుప చువ్వలు తేలాయి. మొత్తం 15 భవనాలూ దెబ్బతిన్నాయి. ఏళ్లుగా గొప్పలు చెబుతున్న నేతలు కనీసం ప్రతిపాదనలూ పెట్టలేదని తెలుస్తోంది. ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన పాలకవర్గం ప్రజా సమస్యలు గాలికొదిలేసి ప్రభుత్వంపై అక్కసుతో కౌన్సిల్ సమావేశాలే పెట్టట్లేదు. దీంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచాయి.

★ పెడనలో వసతుల లేమితోపాటు పలు కారణాలతో వెలవెలబోతున్నాయి. 59 దుకాణాలకు 36 మాత్రమే పనిచేస్తున్నాయి. ఏటా రూ.18లక్షల్లోపే ఆదాయం వస్తోంది. చాలా సముదాయాల్లో పెచ్చులూడుతున్నాయి.

ఓఆర్ఆర్‌లో ముందడుగు!

ఎన్‌హెచ్ఏఐ వద్దకు ఎన్టీఆర్ 3ఏ ప్రతిపాదనలు

ఈనాడు, అమరావతి: అమరావతికి మణిహారంగా నిర్మించనున్న ఓఆర్ఆర్ విషయంలో కీలక అడుగు పడింది. ఎన్టీఆర్ జిల్లాకు చెందిన 3ఏ ప్రతిపాదనలు ఎన్‌హెచ్ అధికారులకు చేరాయి. సోమవారానికి కృష్ణా జిల్లా ప్రతిపాదనలు చేరనున్నాయి. మరికొన్ని దశలు దాటితే భూసేకరణ మొదలవుతుంది.

❖ 18 గ్రామాల్లో పూర్తి: ఓఆర్ఆర్ 23 మండలాల్లోని 97 గ్రామాల మీదుగా వెళుతుంది. ఎన్టీఆర్ జిల్లాలో కంచికచర్ల, మైలవరం, జి.కొండూరు, వీరులపాడు మండలాల్లోని 18 గ్రామాల ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. దీనిపై 6 గ్రామాల ప్రతిపాదనలు ఎన్‌హెచ్ అధికారులకు పంపారు.. లోపాలు ఉన్నాయని వెనక్కి పంపారు. వాటిని సరిచేసి మిగిలిన గ్రామాల వివరాలు జోడించి రెవెన్యూ అధికారులు తాజాగా 3ఏ ప్రతిపాదనలు ఎన్‌హెచ్ అధికారులకు పంపారు. ఇందులో భూమి పూర్తి వివరాలు, సర్వే నంబరులో ఎంత భూమి ఉంది. అందులో రహదారి నిర్మాణ నేపథ్యంలో ఎంత తీసుకుంటున్నామనే వివరాలన్నీ ఉన్నాయి.

❖ భూసేకరణకు కీలక అడుగు: ఎన్‌హెచ్ అధికారులు పోర్టల్‌లో నమోదు చేసి దిల్లీలో ఉన్నతాధికారులకు, సంబంధిత మంత్రిత్వ శాఖకు పంపనున్నారు. ప్రతిపాదనలు ఆమోదిస్తే అభ్యంతరాల స్వీకరణ తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి భూసేకరణ చేపడతారు. ఇప్పటికే ఏలూరు జిల్లా ప్రతిపాదనలు దిల్లీలో ఆమోదం పొందగా గుంటూరు, పల్నాడు జిల్లాలవి దిల్లీకి పంపించారు. మరో వారంలో ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలవి దిల్లీ పంపేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

BANK { Clerks POs
RRB (Railway Recruitment Board)
SSC Staff Selection Commission
and All other Competitive Exams
Batches on 29-11-2025 (10 am - 1 pm)
Sreedhar's® COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

WANTED
LOOKING FOR PART-TIME REMOTE EXECUTIVE ASSISTANT TO SUPPORT US TIME ZONE
PREFERRED TO BE IN & AROUND VIJAYAWADA
VPC HOLDINGS INDIA (P)LTD
LAKSHMIPURAM COLONY
PORANKI, VIJAYAWADA
SEND YOUR RESUME TO
associate@vpcholdings.com
PH : +1 706-664-3415

సత్యసాయి శత జయంతి నేడు

కలక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: జిల్లా స్థాయిలో ఆదివారం సత్యసాయిబాబా శత జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర వేడుకగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. నగరంలోని ఈడేపల్లి సత్యసాయి సేవా మందిరంలో సాయంత్రం 5.30 గంటలకు వేడుకలు ప్రారంభమవుతాయని, నగర ప్రజలు, బాబా భక్తులు తరలి రావాలన్నారు.

రుణాల గోల్‌మాల్‌పై విచారణ

పెనమలూరు: పెనమలూరు వెలుగు కార్యాలయ పరిధిలో రూ.25 లక్షల స్త్రీనిధి రుణాల గోల్‌మాల్‌పై విచారణ ప్రారంభమైంది. ఏపీఎం కె.మునిరత్నం, మేనేజరు కిరణ్ శనివారం పెనమలూరులోని కార్యాలయానికి చేరుకొని డ్వాక్రా సంఘాల సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. విచారణాధికారులు ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ బుక్‌కీపర్ సునీతారాణికి సమాచారం అందించినా ఆమె గైర్హాజరయ్యారు. సునీతారాణి రుణాల్లో చూపిన చేతివాటం, తాము నష్టపోయిన తీరును పలు సంఘాల సభ్యులు అధికారులకు ఏకరవు పెట్టారు. న్యాయం చేయాలని కోరారు. సునీతారాణి నుంచి సభ్యులకు చెల్లించాల్సిన మొత్తాన్ని సాధ్యమైనంత త్వరగా వసూలు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఏజీఎం, మేనేజరు చెప్పారు. సునీతా రాణి బంధువులు శనివారం రాత్రి వెలుగు కార్యాలయానికి వచ్చి డ్వాక్రా సంఘాల సభ్యులతో గొడవకు దిగినట్లు సమాచారం.

WANTED
లర్నింగ్ లింక్స్ ఫౌండేషన్, దేశంలో ప్రముఖ లాభాపేక్షలేని సంస్థ, వివిధ విద్యా ప్రాజెక్టులను అమలు చేస్తోంది. ప్రసిద్ధ ఆటోమోటివ్ కంపెనీ నిధులతో నడుస్తున్న భారీ CSR ప్రాజెక్ట్ కోసం, బాపులపాడు (65) & మంగళగిరి (60) మండలాల్లోని ప్రాథమిక మరియు ప్రైప్రాథమిక పాఠశాలల్లో పనిచేయడానికి అర్హతగల ఉపాధ్యాయులను నియమిస్తోంది
అర్హతలు: ✤ విద్యార్హత: ఏదైనా డిగ్రీతో పాటు M.Ed/ B.Ed/ D.T.E.d
✤ పని అనుభవం: 0-3 సంవత్సరాలు ✤ ఎంపిక విధానం: లిఖిత పరీక్ష
✤ జీతం: చర్చించవచ్చును ప్రాజెక్ట్ వ్యవధి: 3 సంవత్సరాలు
దరఖాస్తు విధానం: అప్లికేషన్లు పంపాల్సిన చిరునామా: apexpansionresumes@gmail.com
లేదా సంప్రదించండి: 97877 13787/ 79895 09053
తేదీలు: 23, 24 & 25 నవంబర్ 2025 ఉ॥ 9.30 ని॥ల నుండి
వేదిక: S.R.S.V. కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్/KBN కాలేజ్, KT రోడ్, కొత్తపేట, విజయవాడ

పేదరికం మోస్తూ..
ప్రతిభతో మెరుస్తూ..

పవర్ లిఫ్టింగ్‌లో ప్రవల్లిక మేటి



ఈనాడు, అమరావతి

పేద కుటుంబం.. ముగ్గురు ఆడపిల్లలు.. తండ్రి జీతం పోషణకే చాలని పరిస్థితి. నాన్న యాతన చూసిన ఆమెలో పవర్ లిఫ్టర్‌గా ఎదగాలన్న స్ఫూర్తి రగిలింది. పేదరికాన్ని జయించాలన్న తపన పెరిగింది. నిరంతర కృషితో అంచెలంచెలుగా ఎదుగుతూ జాతీయ స్థాయి పవర్ లిఫ్టర్‌గా విజయ పథంలో పయనిస్తోంది జగ్గయ్యపేటకు చెందిన పోతిన ప్రవల్లిక.. అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు స్తోమత లేక దాతల సాయానికి ఎదురు చూస్తోంది.

అపజయాల స్ఫూర్తితో.. ప్రవల్లిక తండ్రి నరసింహారావు పేదరికంలో ఉన్నా పవర్ లిఫ్టింగ్‌లో కుమార్తె తపన చూసి ఆయన రెక్కల కష్టంపై శిక్షణ ఇప్పిస్తున్నారు. ప్రవల్లికను పాఠశాల స్థాయిలో అనేక అపజయాలు వెక్కిరించినా కుంగిపోలేదు. ఆ ఓటమి నేర్పిన పాఠంతో మరింత కఠోర సాధన చేసి తన బలహీనతలను బలంగా మార్చుకుంది.

స్ట్రాంగ్ ఉమెన్ ఆఫ్ ఏపీగా..

సబ్ జూనియర్ విభాగంలో 30, జిల్లా స్థాయిలో 30 పతకాలు మంగళగిరి, విశాఖపట్నం, సత్తెనపల్లి, జగ్గయ్యపేట, నెల్లూరు తదితర ప్రాంతాల్లో జరిగిన రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఆమె ఆరు బంగారు పతకాలు సాధించింది. కేరళ, హైదరాబాద్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో ఆరు పతకాలు, రాష్ట్ర స్ట్రాంగ్ ఉమెన్ కేటగిరిలో మూడు పతకాలు సాధించింది. దీంతో 2021లో రాష్ట్ర స్ట్రాంగ్ ఉమెన్ అవార్డు కైవసం చేసుకుంది.

అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించినా..

జాతీయ స్థాయిలో పోటీల్లో అపూర్వ ప్రతిభ చూపిన ప్రవల్లికకు 2019, 2022లో రెండుసార్లు అంతర్జాతీయ ఎంపిక పోటీల్లో పాల్గొనే అవకాశం వచ్చింది. వీటికి ఆస్ట్రేలియా, హాంకాంగ్ దేశాలకు వెళ్లాల్సి వచ్చింది. వీసా, పాస్‌పోర్టు, అక్కడ అయ్యే ఇతర ఖర్చులు కలిపి ఒక్కో చోటికి రూ.5 లక్షల వరకు అవుతుండటంతో అంత స్తోమత లేక.. ఆదరించేవారు రాక వెళ్లలేక పోయింది. జాతీయ స్థాయిలో ఇప్పటికే రాణిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఆసరాగా ఇస్తే అద్భుతాలు ఆవిష్కరిస్తానని అంటోంది.

కొంత సొంతానికి.. మిగిలింది అమ్మకానికి..!

వైకాపా విద్యార్థి నేత కొండారెడ్డి వ్యవహార శైలి

ఈనాడు, అమరావతి

బెంగళూరు నుంచి తెప్పించిన డ్రగ్స్‌లో వైకాపా నేత కొండారెడ్డి కొంత సొంతానికి వాడుకుని.. మిగిలింది ఇతరులకు అమ్మేవాడు. ఎక్కడా తన ప్రమేయానికి సంబంధించి ఆధారాల్లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకునేవాడు. ఆర్డర్లు, విక్రయాలకు ఇతరుల నంబర్ల ద్వారా మాట్లాడి వ్యవహారాలు చక్కబెట్టేవాడని తేలింది. డబ్బులు కూడా నేరుగా తీసుకోకుండా ఇదే పద్ధతిని అనుసరించాడు. విజయవాడలో నమోదైన ఎండీఎంఏ కేసులో కొండారెడ్డిని నిందితుడిగా చేర్చడంతోపాటు పీటీ వారెంట్‌పై విజయవాడకు తెచ్చి కోర్టులో హాజరుపరిచే సన్నాహాల్లో పోలీసులు ఉన్నారు.

శ్రీవాత్సవ్, స్వరూప్‌రాజ్ ఫోన్ల నుంచి..: బెంగళూరులోని మధుసూదన్ అలియాస్ మ్యాడీ ద్వారా విశాఖకు తరచూ కొండారెడ్డి డ్రగ్స్ తెప్పించుకునేవాడు. ఇందుకు శ్రీవాత్సవ్, స్వరూప్‌రాజ్ ఫోన్లను ఉపయోగించాడు. వారి వాట్సాప్ నంబర్ల నుంచి మ్యాడీకి కాల్ చేసి మాట్లాడేవాడు. ఎండీఎంఏను పార్టీల్లో తీసుకునేవారు. కొండారెడ్డి, గీత్ చరణ్, హర్షవర్ధన్, హవీలా, స్వరూప్‌రాజ్, తదితరులు సీతమ్మధారలో సేవించేవారు. మిగిలింది స్వరూప్‌రాజ్, కొండారెడ్డిలు విక్రయించేవారు. విశాఖలో డ్రగ్స్ కొనేవారి డ్రాప్ పాయింట్లను స్వరూప్‌రాజ్‌కు వైకాపా నేత పంపేవాడని లోహిత్.. ఇంటరాగేషన్‌లో వెల్లడించాడు. తాను కొండారెడ్డి తరపున గీత్‌చరణ్, హర్షవర్ధన్‌లకు బీచ్ రోడ్డు, డిఫెన్స్, హిల్‌వ్యూ పార్కుల వద్ద అందజేసేవాడినని లోహిత్ ఒప్పుకొన్నాడు.

లోహిత్ ఫోన్‌లో కీలక సమాచారం!

నిందితుడైన లోహిత్ అరెస్టు వేళ అతడి యాపిల్ ఫోన్‌ను పోలీసులు సీజ్ చేశారు. దాని ఫేస్ లాక్ తీస్తే.. మరిన్ని ఆధారాలు లభించే వీలుంది. ఆ ఫోన్‌లో బెంగళూరు, విశాఖలోని పలువురితో డ్రగ్స్ లావాదేవీలు, ఫోన్ సంభాషణలు, ఛాట్‌లు ఉన్నాయి. చాలా వరకు తొలగించినట్లు విచారణలో లోహిత్ చెప్పాడు. కొండారెడ్డికి సంబంధించి కూడా కొన్ని ఆధారాలు బయటకు వచ్చే వీలుంది. ఫోన్ తెరిచేందుకు 1, 2 రోజుల్లో పోలీసులు కోర్టు అనుమతి కోసం పిటిషన్ దాఖలు చేసి.. అనుమతి వచ్చాక ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తీసుకెళ్లి తెరవనున్నారు. తన పుట్టిన రోజు వేడుక కోసం కొండారెడ్డి సూచనతో 20 గ్రాముల డ్రగ్స్‌ను లోహిత్.. బెంగళూరు నుంచి తెప్పిస్తుండగా శ్రీవాత్సవ్, హవీలాలు పట్టుబడ్డారు. అందులో కొంత తీసుకుంటానని కొండారెడ్డి లోహిత్‌కు చెప్పాడు. దీంతో ప్రేమికులు విజయవాడలో పోలీసులకు దొరికిన రోజు కొండారెడ్డిలో కంగారు పెరిగింది. కొండారెడ్డి అప్రమత్తమై లోహిత్ యాదవ్ ద్వారా శ్రీవాత్సవ్ తల్లితో మాట్లాడించినట్లు తేలింది. అదే రోజు లోహిత్, కొండారెడ్డిల మధ్య చాలా కాల్స్ ఉండడమే ఇందుకు సాక్ష్యం. కొండారెడ్డితో పాటు డ్రగ్స్ తీసుకునే అతని సహచరులంతా వైకాపా ర్యాలీల్లో పాల్గొని హల్‌చల్ చేసేవారు.

WANTED P.R.O's
PUBLIC RELATION OFFICERS
Young and dynamic candidates with pleasing manners and convincing skills.
(Owning a Two wheeler essential)
ATTRACTIVE SALARY FOR DESERVING CANDIDATES
ADITYA DEGREE COLLEGES
♦ BENZ CIRCLE ♦ SINGH NAGAR
VIJAYAWADA
Ph: 9133716667, 7093646662, 7032227162

WALK - IN INTERVIEWS
MAHAVEER FINANCE INDIA LTD., is looking for the Following Positions:
▸ SALES MANAGERS ▸ Sr.SALES EXECUTIVES
▸ SALES EXECUTIVES ▸ COLLECTION MANAGERS
▸ COLLECTION EXECUTIVES
For Used Commercial Vehicles, Construction Equipment & Cars.
LOCATIONS: Vijayawada, Bhavanipuram, Gudivada, Guntur, Bapatla, Narasaraopeta
Qalification & Exp: 10th & Inter for Sr.Sales Executives & Sales Executives, Minimum Degree For Managers.Min 2 years experience in NBFC for Sales Managers and collection manager positions Min.1 Year Experience in relevant field for Sales Executive and Sr.Sales Execurive,collection executive positions. Freshers also can apply as sales executive.
Interview: 24/11/2025, Monday, 9.30AM onwards
MAHAVEER FINANCE INDIA LTD.,
Above Bakers Inn,# 52-1/1-2A,Arka Plaza,Veternary Colony, Vijayawada-8.
WhatsApp: 8522082223, tvrsarama@mahaveerfinance.com

నడిరేయి తిండి.. నాసి కదండి..

విజయవాడలో ఈట్‌స్ట్రీట్ నైట్ ఫుడ్‌కోర్టు ఇది. రాత్రి 10-12 గంటల వరకు, ఆపై మరో గంట అనధికారికంగా ఆహార విక్రయాలు జరుగుతాయి. ఇక్కడ అమ్మే.. బిర్యానీలు, చికెన్, మటన్, ఐస్‌క్రీమ్స్, కుల్ఫీలలో.. కల్తీ, నాసివే అధికం. సత్యనారాయణపురం, తాడిగడప చౌరస్తాలోనూ ఫుడ్‌కోర్టులు ఉన్నాయి. వీటిలో తినే వారిలో 90 శాతం మంది యువతే. ఇదే ఇప్పుడు వారిని అనారోగ్యంపాలు చేస్తోంది.

ఈట్‌స్ట్రీట్లలో కల్తీ ఆహారంతో రోగాలపాలు

ఈనాడు, అమరావతి

హైదరాబాద్, విశాఖ మధ్య కీలక జంక్షన్ విజయవాడ.. తెల్లవార్లూ బస్సులు, రైళ్లలో వేలాది ప్రయాణికులు నిత్యం వచ్చి పోతుంటారు. వీరికి రాత్రుళ్లు ఆహారం దొరకక ఇబ్బంది పడకూడదనే.. ఫుడ్‌కోర్టులు ఆవిర్భవించాయి. నగరపాలిక అనుమతితో.. ఈట్‌స్ట్రీట్‌లో 11 అల్పాహార స్టాళ్లతో మొదలై.. క్రమంగా 98కి పెరిగాయి. ఇప్పుడు.. 126 స్టాళ్లున్నాయి. 80 శాతం స్టాళ్లు నాన్‌వెజ్, బిర్యానీలే విక్రయిస్తున్నాయి. ★ బీఆర్‌టీఎస్ రోడ్డులో ఫుడ్‌కోర్టులో 44 స్టాళ్లున్నాయి. రాత్రివేళ.. బారులు తీరి మరీ తినే వారు పెరగడంతో.. స్టాళ్లు పెరిగాయి.

రూ.కోట్లలో వ్యాపారం.. ఈ ఫుడ్‌కోర్టులలో నెలవారీ రూ.కోట్లలో వ్యాపారం సాగుతోంది. అందుకే.. పోటీ పడి మరీ.. ఎంత డబ్బులను చెల్లించైనా ఇక్కడ స్టాల్ కోసం వ్యాపారులు ప్రయత్నిస్తున్నారు. ఆహార నాణ్యతపై నగరపాలిక వారు తమకు సంబంధం లేదంటే.. ఆహార నియంత్రణ శాఖ.. కన్నెత్తయినా చూడదు.

★ హెపటైటిస్ ఏ: ప్రస్తుతం హెపటైటిస్ ఏ కేసులు ఎక్కువగా వస్తున్నాయి. ఇది పచ్చకామెర్లకు దారితీస్తోంది. పేగుల్లో పుండ్లు, దీర్ఘకాలం విరేచనాలు, భరించలేని కడుపునొప్పి ఎక్కువై చివరకు మూత్రపిండాలు పాడవుతున్నాయి.

★ ఆరోగ్యం గుల్ల: రాత్రుళ్లు నాణ్యత లేని, కల్తీ నూనెలతో చేసిన ఆహారం తిని యువత రోగాల బారిన పడుతున్నారని వైద్యనిపుణులు డాక్టర్ బొర్రాసాయి కిరణ్మయి పేర్కొన్నారు. నిద్రలేమి, కాలేయం, మూత్రపిండాలు, పొట్ట, పేగుల సమస్యలతో ఆసుపత్రులకు వస్తున్నవారు పెరిగారన్నారు.

రోజూ 10-15 వేల మంది.. ఫుడ్‌కోర్టులకు రోజుకు 10-15 వేల మంది వచ్చి తింటున్నారు. వీరిలో హాస్టళ్లు, కళాశాలల విద్యార్థులే అధికం. ఫుడ్‌కోర్టులను అడ్డాలుగా మార్చుకొని.. నిత్యం వచ్చి తినేవారే వందల్లో ఉన్నారు.

వైద్యుల వద్దకు బారులు

నగరంలో జనరల్ ఫిజిషియన్లు, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టులు, నెఫ్రాలజిస్టులు వందకుపైగా.. 25 ప్రముఖ ఆసుపత్రులున్నాయి. నిత్యం ప్రతి వైద్యుడి వద్దకూ 1-2 కేసులివే వస్తున్నాయి.

బందరులో అంతర్జాతీయ పోటీల నిర్వహణకు కృషి

మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం కార్పొరేషన్: మచిలీపట్నంలో అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. స్థానిక నోబుల్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఏపీ స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను శనివారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. 'జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ పోటీలు మచిలీపట్నంలో నిర్వహించాం. దీంతో వారు అంతర్జాతీయ పోటీలు కూడా బందరులో నిర్వహిస్తామంటూ ముందుకు వచ్చారు. అందుకు అవసరమైన ఏర్పాట్లపై ముందునుంచే ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తున్నాం. క్రీడా రిజర్వేషన్ వినియోగించుకుని మెగా డీఎస్సీలో 450 మంది ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు' అని పేర్కొన్నారు. నాయకులు గోపీచంద్, నారాయణప్రసాద్, దుర్గాప్రసాద్, అనిత, గుమ్మడి విద్యాసాగర్, డీఈవో రామారావు, ఏఆర్ ఏఎస్పీ సత్యనారాయణ, చీఫ్ కోచ్ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

నాకేం తెలియదు.. సంబంధం లేదు..!

పోలీసుల కస్టడీలో సహకరించని విజయ్‌భాస్కర్‌రెడ్డి

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: 'నాకేం తెలియదు.. నాకు సంబంధం లేదు.. నా సామాజిక మాధ్యమాల ఖాతాలు హ్యాక్ చేసి.. ఫొటోలు మార్ఫింగ్ చేశారు. మహిళలపై అసభ్య పోస్టులు పెట్టి.. నాపై కుట్రతో కేసుల్లో ఇరికించారు' పోలీసుల కస్టడీలో వైకాపా సోషల్ మీడియా కార్యకర్త మాలపాటి విజయ్‌భాస్కర్‌రెడ్డి చెప్పిన సమాధానాలివే. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వారి కుటుంబ సభ్యులు, పలువురు మహిళలు, న్యాయమూర్తులే లక్ష్యంగా సామాజిక మాధ్యమాల్లో రెచ్చిపోయి అసభ్యకర పోస్టులు పెట్టడంతో విజయ్‌భాస్కర్‌రెడ్డి అరెస్టు అయిన సంగతి తెలిసిందే. శనివారం నెల్లూరు జిల్లాలోని వెంకటాచలం ఠాణాలో విచారణాధికారి వెంకటరమణ నిందితుడిని పోలీసు కస్టడీలోకి తీసుకొని విచారించగా.. పొంతనలేని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. నాలుగున్నర గంటల పాటు సుమారు 25 ప్రశ్నలు అడగ్గా.. భాస్కర్‌రెడ్డికి ఎవరో ముందే చెప్పినట్టు 'నాకు తెలియదు.. నాపై కుట్ర చేశారు.. ఫేస్‌బుక్ హ్యాక్ చేశారంటూ' చెబుతూ విచారణకు సహకరించలేదని సమాచారం. అనంతరం వైద్య పరీక్షలు చేయించి అతడిని తిరిగి నెల్లూరు జైల్లో పోలీసులు అప్పగించారు. ఆదివారం మళ్లీ విచారించనున్నారు.

Expert Advice
Exclusive Properties
29th - 30th November-2025 Saturday - Sunday
Timing: 10am - 8pm
ప్రముఖ బిల్డర్లు, రియల్టర్లు, ఫర్నిచర్, ఇంటీరియర్స్ డెకోరేటర్స్, బిల్డింగ్ మెటీరియల్, సోలార్ మరియు రుణ సౌకర్యం కల్పించే బ్యాంకర్లు మరియు ఫైనాన్స్ సంస్థలు ఒకే వేదికపై..
ఈనాడు ప్రాపర్టీ ఎక్స్‌పోకి విచ్చేయండి.
Title Sponsor
SUNSIRI PROJECTS PVT. LTD.
❖ VIJAYAWADA ❖ AMARAVATI ❖ GUNTUR
Powered by Sponsor: Harivillu Promoters & Developers Pvt. Ltd.
Diamond Sponsor: HOMELAND YOUR OWN SPACE Home Land Avenus (P).Ltd
Gold Sponsor: VRR constructions
Silver Sponsor: CHATURBHUJA PROPERTIES & INFRA
ప్రవేశం ఉచితం
స్థలం: A. కన్వెన్షన్ సెంటర్, బందర్‌రోడ్, విజయవాడ
సమయం: ఉ. 10 గంటల నుండి సా. 8 గంటల వరకు
స్టాల్స్ బుకింగ్ కొరకు సంప్రదించండి
80080 03297, 99590 21800
TV Pratner: ETV ఆంధ్రప్రదేశ్
Digital Pratner: ETV Bharat, ఈనాడు.net
Radio Pratner: 91.9 FM Vijayawada Mee FM

(c) eenadu

AUTO

VEHICLES FOR SALE

2021 July Model, Mahindra Thar M.T-Maroon Colour, 60,000 km is for Sale. ✆ 98482 42831.

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

మంచి కండిషన్‌లో ఉన్న Maruthi Dzire VXI 2018 మోడల్ కార్ 5.8 లక్షలకు (రేట్ నెగోషియబుల్) అమ్మకమునకు కలదు. ✆ 91003 63437

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్‌క్యాష్) ✆ 87907 41166

WANTED DEALERS/AGENTS

మండలాల వారీగా డీలర్లు కావలెను. 0% పెట్టుబడి, ఆకర్షణీయమైన రాబడి NTR జిల్లాలో సోలార్ పవర్ బిజినెస్. Ph: 98492 77733.

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech Pvt Ltd. Franchise Offer: @5L/ Dist & Investors/ Partners Welcome, Grow with Us: 9908981464

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్ ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 76599 77788, 99664 57579.

లైఫ్ టైం స్థిరమైన ఆదాయం కావాలా? ఎలాంటి పెట్టుబడి లేకుండా జీవితకాల అవకాశం కొద్దిమందికే. అవసరం ఉన్నవారు సంప్ర ✆ 90909 00069.

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2015 Certified Co. Household Goods Shifting Any time Any Where. ✆ 97043 64389.

SOLAR PRODUCTS

PM సూర్యఘర్ 3KW సోలార్ 1.98 వేలు బ్యాంక్‌లోన్ 90%-100% Govt. సబ్సిడీ 78 వేలు మిగిలిన 1.20వేలకి 120 నెలలు EMI 97004 29623

BUILDING CONSTRUCTION

BPS&LRS ద్వారా అనధికార బిల్డింగ్స్ & లేఅవుట్స్ క్రమబద్ధీకరించేదుకు సంప్రదించండి ANCISON ఇన్‌ఫ్రాటెక్ AP ఆర్కిటెక్ట్స్ & ఇంజినీర్స్. 94917 55456

ARCHITECT & ENGINEERS

Contact For Building Plan Approvals & BPS, LRS Plans of AP CRDA Vijayawada Municipal Corporation. ✆ 83747 33456

ఈశ్వర్ అసోసియేట్స్: BPS ప్లాన్స్ Govt. లైసెన్స్‌డ్ M.Tech. ఇంజినీర్చే VMC & CRDAలో అప్లై చేయబడును. ✆ 89777 71989.

WATER PROOFING

Tarun Slab Leakage works ★ 25y exp. ★ 5yrs warranty ★ Bathroom Leakage Grouting Epoxy works. ✆ 94940 02285, 99516 07504

FINANCIAL SERVICES

స్థిరాస్తిపై 1% వడ్డీకి తనఖా ద్వారా ఫైనాన్స్ ఇతర బ్యాంకులలో ఉన్న లోన్స్ విడిపించబడును. ప్రోపర్టీ ప్రైవేట్ ఫైనాన్స్+ స్థిరాస్తి అమ్మాలన్నా/ కొనాలన్నాసంప్ర ✆ 98661 54940

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మీ ఇళ్ళు బిల్డింగ్స్ కాంప్లెక్స్‌ల మీద తనఖా పద్ధతిలో రూ.1 వడ్డీకి ఫైనాన్స్ ఇప్పించబడును. వేరే ఏ బ్యాంకులో ఉన్ననూ విడిపించబడును. ✆ 83099 11995.

EDUCATION

పారామెడికల్ Diploma in Medical Laboratory Tech., Diploma in Operation Theater Tech., Diploma in Anaesthesia Tech., Diploma in Cardiology, MPHA కోర్సు, Inter, MLT Inter MPHW (F) అడ్మిషన్లు జరుగుచున్నవి. తమ్మినేని ఇన్‌స్టిట్యూట్, విజయవాడ.డా. టి.రామకృష్ణ ✆ 98482 42880

HOME TUITIONS

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG All Objective సబ్జెక్ట్స్, NEET, IIT ట్యూటర్స్‌కు ✆ 92900 05677, 74165 35749.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్ డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్ బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్ పేపర్, Anti Bird మెష్. ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గా ప్రసాద్. 98495 69111.

PEST CONTROL

Tarun Pest ★25y exp 5yrs Warranty ★ SmellLess ★ Bayers Chemicals(Pest & Other Insects Control) 94940 02285, 9951607504

ప్రియాంక పెస్ట్ & వాటర్ ప్రూఫింగ్ వర్క్స్ 30 సం|| అనుభవం, 5 సం|| గ్యారెంటి, వాసనలేని మరకలు పడని బేయర్ కెమికల్స్‌తో చెదలు నివారణ. బాత్‌రూమ్ లీకేజికి ఎపాక్సి గ్రౌటింగ్ పెట్టబడును. ✆ 93932 30136

PERSONAL INTEREST COURSES

TAILORING

జయ టైలరింగ్ ఇన్‌స్టిట్యూట్ ★ టైలరింగ్, బ్యూటీషియన్ షార్ట్ టర్మ్ కోర్సులు ఉదయం, సాయంత్రం బ్యాచెస్‌లో నేర్పబడును. ఆడవారికి మాత్రమే. ✆ 96523 09860

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 97047 41122

REAL ESTATE

VJA సిటీ, రూరల్ ప్రసాదంపాడు, మురళీనగర్, నిడమానూరు చుట్టు ప్రక్కన స్థలాలు, Old 1,2,3 BHK అ||కొ|| సంప్ర|| SBI 100% లోన్ ✆ 93476 98060

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ళ స్థలాలు. వెంచర్లు, పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్. కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

గుంటూరుసిటీ, గోరంట్ల రెడ్డిపాలెం లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అ/కొ. సం|| 89195 62183.

FLAT FOR SALE

3 B/R + Home Theatre, Fully Furnished, Near Ayush Hospital, Sree Ramachandranagar, VJA. 12 Yrs Old, E/F. ✆ 98495 68939.

సింగ్‌నగర్ తోటవారివీధి 9వ లైన్ శ్రీలక్ష్మీనరసింహ రెసిడెన్సీ నందు న్యూ 2BHK ఫ్లాట్స్ తక్కువ ధరకే అమ్మబడును. సంప్ర. ✆ 98662 01239.

ఇబ్రహీంపట్నం, బ్రిలియంట్ స్కూల్‌రోడ్ 3BHK ఫ్లాట్స్ 2450Sft. 2&5 ఫ్లోర్లు 80ల. గొల్లపూడి, ఆంధ్రహాస్పిటల్, 2BHK ఫ్లాట్స్ 1250Sft. 1st ఫ్లోర్ 52ల. అమ్మకం ✆ 94931 21030,79013 96499

3BHK సెమీ ఇండిపెండెంట్ ఫ్లాట్స్ IMMEDIATE OCCUPATION పోరంకి - నిడమానూరు రోడ్డులో అమ్మకానకు కలవు. ✆ 85229 12999.

VJA రామవరప్పాడు తూర్పు/ పడమర రోడ్లతో ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ చొప్పున నిర్మించిన 3 BHK ఫ్లాట్స్ గృహ ప్రవేశమునకు సిద్ధముగా కలదు. ✆ 98485 98331.

3BHK డ్యూప్లెక్స్ OLD అపార్టుమెంట్ 1550 SFt UDS 48గ||లు పాలీక్లినిక్ రోడ్ ఫేసింగ్‌తో అమ్మకం, గాయత్రి నగర్ VJA . ✆ 93907 78166.

4 BED ROOM LUXURY FLATS
SITE 1477 YARDS
TOTAL FLATS 10 ONLY
EACH FLAT 4260 SQ FEET
UDS 137 YARDS
(INCLOUD 3 CAR PARKINGS)
20X15 BED ROOMS 4
10X15 & 10X8 BATH ROOMS 4
20X15 KITCHAN
20X15 DINNING HALL
20X15 DRAWING HALL
20X10 HOME THEATER
60X17 LIVING HALL
Prime Locality
Beside SIT Office
Prathuru Road, Tadepalli
CONTACT gn-fab DOORS&WINDOWS
92464 95788 / 99

3BHK ఫ్లాట్స్ అమ్మకం.3rd & 5th ఫ్లోర్స్. ప్లింత్:1350Sft, మొత్తం: 1795Sft, ట్రెండ్‌సెట్ మిడోస్, మధురానగర్, VJA. ✆89777 88889,89777 77797

New Luxury 3BHK 1800SF.t 52Sq Yds UDS E/F, 3rd Floor With Full Wood work Marvel Heights Mahanadu Road VJA. ✆ 94405 28023.

3BHK 1930 Sft. N/F 13Y. old Flat at Patamata, Nr. Benz Circle, Lift, Car Park, Generator. ✆ 9701112559, 9840427849, 8826293015.

4 BHK డీలక్స్ ఫ్లాట్ అమ్మకము
విజయవాడ, గురునానక్ కాలనీ NAC ఫంక్షన్ హాల్ దగ్గర, సుబ్బారావు కాలనీ, 4th క్రాస్ రోడ్డు, శ్రీ రాఘవేంద్ర ఎన్‌క్లేవ్ నందు 4 BHK డీలక్స్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు
✆ 97017 88058

Vijayawada Porenki 100 Feet Road Brand New Flat 3rd and 4th floor 3000 Sft North/ East facing 1 Car Parking. Per Sft 7500 Slightly Negotiable Ready to Occupy Cont: 73965 44066

Two BHK Flat Constructed in 2014 With 980 Sft Plinth Area at Ashok Nagar with Car Parking For Sale. ✆ 77023 61362.

3 BHK Flat at Patamata Lanka and 2BHK Flat at Ashok Nagar For rent ✆ 77023 61362

3 BHK PREMIUM FLATS FOR SALE
కరెన్సీనగర్, కనకదుర్గానగర్ కాలనీ, ప్రైమ్ లొకేషన్ 60 అడుగుల మెయిన్ రోడ్డు నందు ఫ్లోర్ ఒక్కటే కేవలం (5) ఐదు ఇండివిడ్యువల్ ఫ్లాట్స్ అల్టిమేట్ ఇంటీరియర్స్‌తో గృహప్రవేశంనకు సిద్ధంగా ఉన్నవి.
✆ 83418 87324

విజయవాడ భారతీనగర్ నందు గృహప్రవేశమునకు సిద్ధముగా 3BHK (3100 SF.t) సెంట్రల్ A/C, 3కార్ల పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 99497 46789.

కానూరు నవతా ట్రాన్స్‌పోర్టు రోడ్డు ఈస్ట్‌ఫేస్ 3BHK సాయినగర్ క్యాపిటల్ ఎమ్‌పైర్ ఎదురుగా శ్రీ సాయి రెసిడెన్సీ నందు 2 ఫ్లోర్ 100% వాస్తు, కార్‌పార్కింగ్‌తో ఫ్లాట్లు అమ్మకం. 97016 99983

విజయవాడ బందరురోడ్డు బస్‌టెర్మినల్ వద్ద వసిష్ఠ ఎన్‌క్లేవ్‌లో E/F 3BHK సూపర్ డీలక్స్ ఫ్లాట్ 2050 S.Ft కార్ పార్కింగ్ తో . ✆ 98663 09134.

FLAT FOR SALE
2620 Sq.ft 3 BHK
Ready to move
Fully Furnished (2 Floor),
Floor Wise Flat
SRI SESHADRINILAYAM
Near Sentini Hospital,VJA.
PH.9848120049

కాసా TVS, అశోక్‌నగర్ బందరు రోడ్డుకి ప్రక్కన నిర్మించిన 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా ఉన్నవి. ✆ 76800 70510.

నందిగామ రైతుపేట సెంటర్ నందు నిర్మించిన ★ విఘ్నేష్ ప్లాజా నందు కమర్షియల్ షాప్స్ & 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 73829 81107.

విజయవాడ గురునానక్‌కాలనీ దగ్గర CTO కాలనీలో 1940Sft గల 5th ఫ్లోర్ 3BHK ఫ్లాట్ 2 కార్ల పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు.✆9440857075

FLATS for SALE
4 BHK Premium
FLATS - 2850 Sft.
(2 Cars Parking)
beside Bhashyam School, KANURU
✆ 9989855219
8977162616

విజయవాడ లబ్బీపేట గ్రీన్‌ల్యాండ్ ఫంక్షన్ హాల్‌ఎదురు వైష్ణవి రెసిడెన్సీ ఫ్లాట్ నెం201 ఈస్ట్‌ఫేసింగ్ 1324SFT 3బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మబడును. 9160002359.

VJA కృష్ణలంక, గీతనగర్ 2వ లైన్‌లో (SBI రోడ్), 2వ అంతస్తులో 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 72078 93551, 90105 63685.

EENADU Classifieds

గన్నవరం సెయింట్ జాన్స్ స్కూల్ శ్రీనగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన భాను ఎంపైర్ నందు 2BHK ఫ్లాట్స్ 2 మాత్రమే అమ్మకమునకు కలవు. 98481 47485.

NEW DELUXE 3 BHK FLATS 1522 S.Ft. For SALE
Near SS Convention,
Y.V. RAO Hospital Road,
Labbipet, Vijayawada
READY TO OCCUPY.
NO GST.
✆ 98481 77277

మొగలరాజపురం వద్ద 2BH, 3BH, లలిత జ్యువెలరీ వద్ద 3 BH, బందర్ రోడ్ స్వీట్ మ్యాజిక్ వద్ద 2BH, 3 BH, రైల్వేస్టేషన్ రోడ్‌లో 330 చ||గ|| కమర్షియల్ స్పేస్. Cell: 92999 99714

భద్రాచలం సెంటర్‌లో రెండంతస్తుల బిల్డింగు రెండు సింగిల్ బెడ్ రూమ్, పోర్షన్ కేవలం1000కి మాత్రమే లక్కీడ్రా ద్వారా పొందే అవకాశం. 70139 39155.

2BHK ఫ్లాట్ 3వ ఫ్లోర్, ఘంటాస్ ఎవెన్యూ నందు కార్‌పార్కింగ్ సౌకర్యంతో అమ్మకం. ఫిల్మ్‌కాలనీ, మాచవరం పోలీస్ స్టేషన్ రోడ్డు, VJA. ✆ 92469 90799.

విజయవాడ తాడేపల్లిలో 300 గ||లలో 4ఫ్లోర్స్ బిల్డింగ్‌లో రెడీ టు ఆక్యుపై ఫుల్లీ ఫర్నిష్డ్ 3BHK ఫ్లాట్ అమ్మబడును. Rs.1.62 Cr. ✆ 98480 82879.

VJA రూరల్ ప్రసాదంపాడు బల్లెంవారివీధిలో సాయికృష్ణ ఎన్‌క్లేవ్ 2వ ఫ్లోర్ 1050 చ.అ. 2BHK ఫ్లాట్ అమ్మకము. 98485 42994, 94406 18108

బ్యాంక్ ఆక్షన్‌లో విజయవాడ, వెటర్నరీ కాలనీ, గొల్లపూడి, తాడిగడప, పాయకాపురం, KLU వడ్డేశ్వరం, ఉప్పులూరులో అమ్మకమునకు కలవు. ✆ 63040 00712, 70134 39314.

తాడిగడప-యనమలకుదురు డొంక రోడ్డు, మెగా గ్యాస్ దగ్గర వెలగపూడి బృందావనం హై ప్రీమియం క్వాలిటీ 2/3BHK ఫర్ సేల్. టాప్ బ్రాండెడ్ మెటీరియల్స్, గుడ్ లొకేషన్. ✆ 76740 82458.

పోరంకి, ప్రియ ఫుడ్స్ ఎదురు రోడ్, శ్రీనివాస రెసిడెన్సీ 3BHK, 5th ఫ్లోర్ ప్రీమియం క్వాలిటీ ఫ్లాట్ కబోర్డ్‌తో క్లాస్ లొకేషన్. రెడీ టూ మూవ్. ✆ 76740 82458.

2 & 3BHK డీలక్స్ ఫ్లాట్స్. 2BHK @ 36L& 3BHK @ 55L గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి. CRDA అప్రూవ్ ఓపెన్‌ప్లాట్స్ M.P. డెవలపర్స్ ✆89856 50007

LICకాలని 3B/R E/F 1400S. 72L, మధుగార్డెన్స్ లో 3B/R W/F 1100S. 64L, గుణదలలో 200 చ||గ|| 90L 12 వేలు రెంటు. ✆ 98661 38032

KANURU

3BHK - 1470Sft North, 2BHK- 1240Sft East, Ready to move at Srinivasa Residency, Near Sitapuram Colony, Aravapalli Purnaiah Veedi, Opp. Priya Foods, Poranki, VJA. (C) 7702876445

FLAT FOR SALE
3 BHK FLAT 1750 S.ft
E/F; 1st Floor;
With Car Parking
Deepika Grandeur Apt.
Road No.3,
Amaravathi Colony,
Kanuru, VJA.
✆ 99081 12244

కానూరు కెనడీ స్కూల్ దగ్గర్లో 3&4 BHK డీలక్స్ ఫ్లాట్స్ మరియు తాడిగడప మనోజ్‌నగర్‌లో G+2 హౌస్ (లిఫ్ట్ సౌకర్యంతో) అమ్మకం. ✆ 70750 17255.

3BHK తూర్పు ఫేస్ డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో అమ్మకం. బల్లెం వారి వీధి, గౌరిశంకర్ నగర్, కానూరు ✆ 97017 98726, 89196 79256.

PENAMALURU

విజయవాడ, పోరంకిలో బందర్ రోడ్డును ఆనుకొని 3BHK రెసిడెన్షియల్ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. ✆ 81437 04122.

CURRENCY NAGAR

VJA, కరెన్సీనగర్, డైమండ్ వ్యాలీ లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్లో 2&3&4 BHK లగ్జరీ ఫ్లాట్స్ అమ్మబడును. ఏసీలు ఫ్రీ ఆఫర్. ✆ 86884 66789.

RAMAVARAPPADU

2BHK ఫ్లాట్స్ బల్లెం వారి St Medplus GF 800 plinth ఉత్తరం 22L SF 850 plinth West 25L. ✆ 79957 69538, 92464 93458.

GOLLAPUDI

గొల్లపూడి వస్త్రలత కాలనీ, వెస్ట్ బైపాస్ దగ్గర, గేటెడ్ కమ్యూనిటీలో 2&3 BHK ఫ్లాట్స్ జిమ్, స్విమ్మింగ్ పూల్ సౌకర్యంతో అమ్మకంనకు కలదు. ✆ 92464 72524

HOUSE FOR SALE

Independent House for sale. Nethaji St, Sitharampuram, Next right to Visalandhra office-Vijayawada, East Face, 279 Sq.Yd. Clear title, Prime location. Ph: 87902 77465

G+1 & పెంట్‌హౌస్ ఇండిపెండెంట్ హౌస్ శ్రీసిటీ ప్లాటిన గోసాల న్యూ కన్‌స్ట్రక్షన్ సోలార్‌తో ప్యూరిఫైడ్ వాటర్‌తోఅమ్మకం. ✆ 94906 08053, 83090 20208.

బందర్‌రోడ్ (గండిగుంట) హరివిల్లు వారి గేటెడ్‌కమ్యూనిటీలో CCరోడ్‌పార్క్, క్లబ్‌హౌస్, 195గ|| 1400SF.t 2BHK E/F 69L W/F67L. ✆ 95427 56666

విజయవాడ ప్రసాదంపాడు బల్లెం వారి వీధిలో పెట్రోల్‌బంక్ దగ్గరలో 135 చ.గ.ల్లో G+2 బిల్డింగ్ ఒకొక్క ఫ్లోర్‌కి 2BHK అమ్మకం. 80740 23492.

నిడమానూరు-పోరంకి రోడ్, నిడమానూరులో (మెయిన్ రోడ్డు నుండి 2వ బిట్టు) 235 చ.గ.లలో నిర్మించిన G+2 బిల్డింగ్ (గ్రౌండ్ ఫ్లోర్ 1BHK+ కార్ పార్కింగ్, 2&3 ఫ్లోర్స్ 2BHK హౌసెస్) మొత్తం వెరసి 3300 Sft అమ్మకమునకు కలదు. 98669 11199, 98668 33383.

విజయవాడ మాచవరం డౌన్ కాటూరి వారి వీధిలో 262 చ||గ||ల వెస్ట్ ఫేస్ G+1 ఇల్లు, కార్ పార్కింగ్ అమ్మకానికి కలదు. ✆ 94401 77350.

VJA గవర్నర్‌పేట, పాలపర్తి వారి వీధి, D.No. 27-31-3లో 156 గ|| G+3 బిల్డింగ్ 4 కార్ల పార్కింగ్ సౌకర్యంతో అమ్మకంనకు కలదు ✆ 99481 14455

పోరంకి G+1 హౌస్ 1.35 కోటి, పెనమలూరు హౌస్ 70 ల., వణుకూరు హౌస్ 45ల, కంకిపాడు హౌస్ 35 ల.కే అమ్మకం. ✆ 93949 64999.

విజయవాడలోని యనమలకుదురు ప్రాంతంలో 22 లక్షల విలువైన 750 చ.అ. ఇల్లు అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్. సంప్ర: జనార్ధన్ ✆ 91766 39245.

లబ్బీపేటలో 188గ||లో G+2 బిల్డింగ్, కొత్త వంతెన దగ్గర 260 గ|| స్థలం, 460 గ|| G+3 బిల్డింగ్ సేల్. బాయిస్ హాస్టల్ లీజుకు కలదు. కమర్షియల్ స్థలాలు కొరకు ✆95420 50403

విజయవాడ, బెంజ్‌సర్కిల్ దగ్గర కమర్షియల్ బిల్డింగ్, ఏలూరు రోడ్డు దగ్గరలో మరియు బందరు రోడ్డుకి దగ్గరలో బిల్డింగ్ అమ్మకం. సంప్ర ✆ 99637 22999.

విజయవాడ బందరురోడ్డు దగ్గరలో ★ తులసీనగర్ 3వ లైన్‌లో 123 చ.గ.ల్లో G+1 తూర్పు ఫేస్ బిల్డింగ్ అమ్మకం. ✆ 82477 82459.

విజయవాడ పైపుల రోడ్డు దగ్గరలో గృహ ప్రవేశానికి సిద్ధంగా 125 చ||గ||లలో న్యూ 3ఫ్లోర్ల బిల్డింగ్ అమ్మకం/అద్దెకు కలదు. ✆ 80746 23884, 83176 37676

విజయవాడ ఎయిర్‌పోర్ట్ దగ్గర కేసరపల్లిలో 150 చ||గ స్థలంలో ఇండివిడ్యువల్ హౌస్‌తో తూర్పుఫేస్ అమ్మకంనకు కలదు. ✆ 79890 42115

LAND FOR SALE

Land for Development/ outright sale for apartments only in Kankipadu Town , Just 750 meters from RTC Bus Stand, Godavarru Main Road Area: 60 Cents/ 2831 Sq.Yards, Call for More Details: Mr. Srikanth Hyderabad Ph: 76619 77789

గుడివాడ మండలం కొమరవోలు శివారు తటివర్రు గ్రామము నందు 20 ఎకరముల మాగాణి పొలము అమ్మకం. ✆ 93462 81147, 83676 38755.

ప్రకాశం జిల్లా కురిచేడు మండలం 30+15 కలిపి లేక విడివిడిగా 45 ఎకరాల మంచి వ్యవసాయ పొలం NSP మేజర్ కాల్వ ఆనుకొని మొత్తం పైపులైన్లతో అమ్మబడును. ✆ 78425 99975

పొలం అమ్మకము
ఏలూరు జిల్లా పెదపాడు మండలం వసంతవాడ గ్రామములో య.28.50 సెంట్లు ఏకప్రతి పంట భూమి మొత్తంగా గాని/ విడిగా గాని అమ్మకము కలదు. కృష్ణా- ఏలూరు కాలువ క్రింద సాగు ఇతర రైతులతో సంబంధంలేని ప్రత్యేక నీటి వనరు, పొలంలోకి కారు వెళ్ళే సౌకర్యం కలదు.
98493 45590
79013 81590

ఖమ్మం జిల్లా, ఎర్రుపాలెం మండలం, కాచవరం గ్రామంలో ఊరికి ఆనుకొని రోడ్డు ప్రక్కన 10 ఎకరాల మెట్ట, మాగాణి భూమి అమ్మకమునకు కలదు. 2 బోర్లు, ట్రాన్స్‌ఫారం కలవు. Ph: 81437 72799

మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలోని రాజుపేట E సేవకి దగ్గర నూరినగర్ నందు 2 ఎకరాలు పొలం అమ్మబడును. డైరెక్ట్‌పార్టీలు ఓన్లీ. ✆ 99087 39516

9 ఎకరాల మామిడితోట అమ్మబడును. విస్సన్నపేట దగ్గర తారు రోడ్డు ఫేసింగ్, ఔటర్ రింగ్‌రోడ్డు లొకేషన్ ఎకరం 35 లక్షలు. ✆77807 25157/ 94915 86009

PLOT FOR SALE

VJA పటమటలంక SBI ప్రక్కరోడ్డు నందు 67 X 41కొ||తో పడమర ఫేస్ 307 చ||గ||ల స్థలము అమ్మబడును. సంప్ర: 98487 14252

బందరురోడ్డు 6లైన్ హైవేకి దగ్గరలో 100Ft.ప్రా. రోడ్డుని ఆనుకొని CRDAప్లాట్ అమ్మకం. 80% బ్యాంక్‌లోన్. గజం: కేవలం 18K మాత్రమే. 94905 14626

విజయవాడ సిటీ, బెంజ్‌సర్కిల్‌కి 5 మినిట్స్ జర్నీలో ★ మంచి ప్రశాంతమైన వాతావరణంలో ఈస్ట్&వెస్ట్ ఫేస్ రెడీటూ కన్‌స్ట్రక్షన్‌కి అనువైన 133 గజాలు ప్లాట్లు కేవలం 30 లక్షలు ఫైనల్‌రేటుతో అమ్మకం. 77320 51576

చతుర్భుజ ప్రాపర్టీస్ గేటెడ్ కమ్యూనిటీలో CRDA అప్రూవ్ ఓపెన్ Plots కంచికచర్ల, పామర్రు, పరిటాల, పెనమలూరులో కలవు. ✆ 99481 10645.

AP రాజధాని అమరావతిలో MLA క్వార్టర్స్ రాయపూడి E-11 రోడ్‌కి దగ్గరగా 780 గ|| & AP సెక్రటేరియట్ ఎదురు 180,360గ|| కమర్షియల్ LPS ప్లాట్లు అమ్మకం. ✆ 92907 63488

చ.గ. 7999/-లకే CRDA అప్రూవల్ వెంచర్ నందు ORRకి దగ్గర కంచికచర్ల సమీపంలో స్పాట్ రిజిస్ట్రేషన్ సంప్ర ✆ 70758 14389.

పొట్టిపాడు NHకి 1/2km తారురోడ్డు ప్రక్కన 5సెంట్లు, 10సెంట్లు బిట్లు సెంటు 2,15,000/- ఇళ్ళ ప్రక్కన 1,60,000/-లకే అమ్మకం. సంప్ర. 78933 89194

హరివిల్లు ప్రీమియం Gatedలో హైరిటర్స్ ప్లాట్స్ @పరిటాల, గన్నవరం, అంబాపురం, పెనమలూరు, ఆకునూరు పోర్ట్ మచిలీపట్నంలో ప్లాట్స్ డైరెక్ట్. ✆ 78937 66996.

పునాదిపాడు చైతన్య కాలేజ్ రోడ్డులో మద్దాలి తిరుమలరావు గారి వెంచరులో ప్లాటు నెం.6, 400 చ.గ. W/F స్థలము అమ్మకము. Contact: 76610 34433.

విజయవాడ -నూజివీడు రోడ్డులో నున్న గ్రామములో 1306 చ.గ.స్థలము వెస్ట్‌ఫేస్ అమ్మకమునకు కలదు. Contact: 76610 34433.

కానూరు-ఆటోనగరు రోడ్డులో SCOTSPINE International School దగ్గర 1084 చ||గ|| స్థలము అమ్మకము. Contact. 76610 34433.

మచిలీపట్నం బీచ్‌రోడ్డులో 120 గజాలు, 7 లక్షలు మాత్రమే సంప్రదించండి. ✆ 92913 64999.

విజయవాడ-అంబాపురం జగన్మాత ఇండస్ట్రీస్ ప్రక్కన R.S.No.104/2 నందు తూర్పుఫేస్ 336 చ||గ||ల స్థలం అమ్మకం. సంప్ర. ✆ 79894 66969.

విజయవాడ గుణదల VMC లేఅవుట్‌నందు, ఫ్లాట్ నెం.254, తూర్పుఫేస్, 40 అ||రోడ్డు, 120 చ||గ|| ప్లాటు అమ్మబడును. ★ చ||గ|| 35,000/- ✆ 94406 61789

133.33 Sq.Yds కేవలం 1,00,000/- మాత్రమే వినుకొండ, పల్నాడు డిస్ట్రిక్ట్‌లో లిమిటెడ్ ఆఫర్. ఫోన్: 91334 45755.

గచ్చిబౌలి, కొండాపూర్, నల్లగండ్ల, తెల్లాపూర్ & మోకిలా, తుక్కుగూడ పరిసర ప్రాంతాలలో ప్లాట్స్ అమ్మదలచిన, కొనదలచిన సంప్రదించండి. 99630 77477.

VJA, పెనమలూరు CRDA LP No.104/25 ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్ లోన్ ★ స్పాట్ రిజి. ✆ 95531 29369, 94404 83810.

బందరురోడ్ నేషనల్ హైవే ఫేసింగ్ నార్త్‌సైడ్ కంకిపాడు దగ్గరలో 810 చ||గ|| ప్లాట్ మొత్తం, లేక సగం కానీ అమ్మకం. ✆ 98483 43355.

గుంటూరు-విజయవాడ హైవేలో కాజా టోల్‌గేట్ దగ్గర CRDA అప్రూవల్ ప్లాట్లు కలవు. చ.గ. రూ. 19,999/-లకే బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 93944 44477.

1000 చ||గ||లు
విజయవాడ, బందరు రోడ్డుకి 2వ బిట్టు టైమ్ హాస్పిటల్ దాటిన తరువాత పిన్నమనేని టీచర్స్ కాలనీ వెళ్ళే రోడ్డులో పశ్చిమం-దక్షిణం 2 రోడ్లు గల 82 x 110 కొ||తో లేఅవుట్ కమర్షియల్ స్థలము అమ్మకమునకు కలదు.
✆ 93470 24215

గూడవల్లిలో పడమర ఫేస్ స్థలం అమ్మకం CRDA అప్రూవ్డ్ రావ్‌ఫిన్ వేణు వెంచర్ లో 278 చ||గ|| స్థలం ఏలూరురోడ్‌కి 300మీ|| దూరంలో రేటు 15 వేలు గజం. ✆ 98661 93232.

తాడిగడప LV ప్రసాద్ హాస్పిటల్ వెనుక గేట్ ప్రక్కన టీచర్స్ కాలనీలో 215 చ||గ|| E/F ప్లాట్ అమ్మకము. వెంటనే ఇల్లు కట్టుకోవచ్చు. ✆ 99518 35086.

VJA రామవరప్పాడు LP No. 62/2024, గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్ లోన్ ★ స్పాట్‌రిజి. ✆ 95531 29369, 97054 33765

విజయవాడ - హైదరాబాద్ హైవే ఆనుకొని నందిగామ సమీపంలో అప్రూవ్ ప్లాట్లు కలవు. గజం : 8999/- & 5999/-. ఫోన్ : 9030746514, 9390685019.

బెంజిసర్కిల్‌కి 8కి.మీ. దూరంలో ఇన్నర్ రింగ్‌రోడ్డుకి ఆనుకొని పెదపులిపాక కరకట్ట మెయిన్‌రోడ్డుకి APCRDA, RERA అప్రూవ్ లేఅవుట్‌లో ప్లాట్లు 60అ||, 40అ|| రోడ్లు, రెస్టారెంట్, మినీ ఫంక్షన్‌హాల్, జిమ్, స్విమ్మింగ్‌పూల్ డెవలప్ చేయబడుచున్నవి. జాతీయ బ్యాంకులు నుంచి 80% రుణ సౌకర్యం. సైట్ విజిట్ కోసం సంప్ర: 79754 89223, 90008 94444.

392 చ.గ.ల కమర్షియల్ సైటు కేసరపల్లి to కంకిపాడు 100 అ.రోడ్డ ఫేసింగ్, గన్నవరం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకిదగ్గరలో అమ్మకం. ✆99851 51976

బందరురోడ్డు కంకిపాడు గాయత్రి విహార్‌లో E/F 230గ|| పునాదిపాడు సాయిచలపతి ఫేజ్-2లో W/F 228గ|| G.కొండూరు హైవే ఫేస్ 150గ|| అం|| 78938 37539

విజయవాడ మహానాడు రోడ్డు ఫేస్, 900గ||, అశోక్‌నగర్‌లో 320గ||, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, హైవేకి 2వ బిట్, 400గ|| అమ్మకం. ✆ 98497 25707.

NTR జిల్లా నందిగామ మున్సిపాలిటీలో 240 గజాల స్థలం అమ్మకానికి ఉన్నది. ఈ స్థలం పప్పులమర, Old బైపాస్‌రోడ్డు Near RTA Office దగ్గర, రెసిడెన్షియల్ ఏరియా 7075982694, 9989786951

NAC ఫంక్షన్‌హాల్ 460, 1500 బాలాజీనగర్ 800, డోర్నకల్‌రోడ్ 290, 300, 700, మొగల్‌రాజపురం 400, 300, 650, 900, Aక్వెన్షన్ 250, భారతీనగర్ 300, 650, బందరు రోడ్‌ఫేస్ 1500, 750, నోవాటెల్ 5000, బీసెంట్‌రోడ్ 450, తాడేపల్లి 800, 1450, 4000, 5500, 2600, కంకిపాడు NH.ఫేస్ 70 సెంట్స్ భవానీపురం 400 NH.ఫేస్ కానూరు 1850 రెసిడెన్షియల్ మరియు కమర్షియల్‌సైట్స్ అమ్మకం. 98484 88999. propertyguru.site

కృష్ణాజిల్లా గుడివాడ దగ్గర పెలికాన్ హాస్పిటల్, పాలిటెక్నిక్ కాలేజ్ మధ్యలో 12 సెంట్ల ఇంటి స్థలం అమ్మబడును. సంప్ర: 94925 74644

KANURU

గజం 68వేలు బందర్‌రోడ్డుకి దగ్గర ★ కానూరు "రత్నదీప్" ఎదురు ★ మైత్రి నగర్‌లో W/F 229 ★282 గ||ల ప్లాట్స్ కలవు 88851 00666

PENAMALURU

పెనమలూరు హైస్కూల్ ప్రక్కన, శ్రీహరి గార్డెన్స్ ఎదురుగా మెయిన్ రోడ్డుకు రెండో ప్లాటు, తూర్పు దక్షిణం రెండురోడ్లు గల 300 చ||గ|| ప్లాటు అమ్మకం ✆ 99636 43786

GANNAVARAM

NH-5 టోల్‌గేట్ దగ్గరలో గన్నవరంకి 4km దూరంలో పొట్టిపాడు గ్రామంలో అమృతగార్డెన్స్ నందు 234 గజముల లేఅవుట్ ప్లాట్ అమ్మకం. ✆ 88856 12593

GOLLAPUDI

విజయవాడ గొల్లపూడి కొత్త బైపాస్ వద్ద C కన్వెన్షన్ ఫంక్షన్‌హాల్ పక్క రోడ్డులో 200, 400 గ|| ఉడా లేఔట్ ప్లాట్లు గజం: 25000/-లకే ✆ 92907 63488

COMMERCIAL SPACE FOR SALE

నందిగామ, చందాపురం బైపాస్ రోడ్‌కి కమర్షియల్ బిట్ 1000 చ||గ|| అమ్మకానికి లేదా డెవలప్‌మెంట్‌కు కలదు. సం||ప్ర|| ✆ 98495 46408.

35 లక్షలకే విజయవాడ, గొల్లపూడి MG కాంప్లెక్స్ దగ్గర కమర్షియల్ షాప్స్ అమ్మకమునకు కలవు. Ready to occupy. సంప్ర ✆ 99851 51976.

హాస్పటల్‌కు బిజినెస్‌కు ఉపయోగపడు పడమట NTR సర్కిల్ రవి స్వీట్స్ ప్రక్కన 233 చ||గ|| ఖాళీ స్థలము, MED PLUS నుండి 5వ ఇల్లు 228 చ||గ|| 300 చ||గ||లు పంట కాలవ రోడ్డు 1st క్రాస్‌కార్నర్ బిల్డింగ్ 290 చ||గ||లు అమ్మకమునకు కలవు. 63000 65270

మహానాడు రోడ్‌లో రాజా గ్యాస్ ఏజెన్సీ గోడౌన్ ఎదురుగా ఫ్లోర్‌కి 90,000/- అద్దె వచ్చే కమర్షియల్ ఫ్లగ్&ప్లే ఆఫీస్ స్పేస్ ఫ్లోర్‌వైజ్ అమ్మబడును. ✆ 98482 54909.

PROPERTY FOR SALE

సత్తనపల్లి మెయిన్‌రోడ్ బస్‌స్టాండ్ దగ్గరలో 291 చ||గ||లు (60'X44') 2640 చ||అ||లు S/E Face RCC బిల్డింగ్ అమ్మకానికి కలదు. బోర్ సౌకర్యము. No Brokers. ✆ 96032 02764, 99482 97379.

కమర్షియల్ బిల్డింగ్ అమ్మకం
విజయవాడ, భవానీపురంలో HYD-VJA బైపాస్ రోడ్డుకి దగ్గర్లో 585 గ||, కమర్షియల్ G+1 బిల్డింగ్ అమ్మబడును.
✆ 92913 23563

TO LET

అయ్యప్పనగర్ ఆర్చ్ ప్రక్కన, లాకుల రోడ్డు ఫేసింగ్‌తో గ్రౌండ్ ఫ్లోరు కమర్షియల్స్‌కు, 1st ఫ్లోరు 2BHK రెసిడెన్స్/ కమర్షియల్స్‌కు అద్దెకు. ✆ 99487 23686.

న్యూ 3BHK తూర్పు ఫేసింగ్ (2500 S.Ft.) 1st ఫ్లోర్, సెమీఫర్నిష్డ్ కారు పార్కింగ్‌తో అద్దెకు. VJA బందరు రోడ్ సిరీస్ కంపెనీ వెనుక (అయ్యప్పనగర్) ✆ 93473 06486, 98490 83118.

3bhk flat with car parking at Maruthinagar. Employees with small families preferred. ✆ 99487 89554

Individual house for rent 2bhk, 1Bhk Penthouse for Bachelor Marutinagar, Eluru Road Vijayawada. ✆ 77993 42228

2BHK Independent House 2nd floor for rent. Near Nalanda School, Beside Trendset Mall, Benzcircle, VJA. ✆ 99497 76210.

1 BHK Semi Furnished. Families / Employees Only, Near SVR Neuro Hospital, Labbipet, VJA ✆ 95024 38911, 94936 85811

Tolet 2 Bhk Flat, Bhuvaneswari residency near Ushodaya techno School Poranki. Ph No: 83097 87789

3 BHK Ind House GR Flr, Near Nelson Mandela Park LIC Colony Vijayawada. ✆ 94407 72381, 94406 56508

2BHK 3rd Floor 858 SFT, GNR towers, Near SER center Prasadampadu, Vijayawada with car parking. ✆ 9490168244

Two Flats 2BHKD With Full Ventilation and Car Parking for Rent at Durgapuram Opp to Music College for Employees. ✆ 94410 72460.

విజయవాడ గవర్నర్‌పేట జైహింద్ టాకీస్ దగ్గర 2300 sft కమర్షియల్ స్పేస్ బాడుగకు ఇవ్వబడును. సంప్ర. 94408 56182, 93631 19793.

VJA 5 నెం. బస్‌రూట్ గాంధీబొమ్మల దగ్గర, నవోదయ స్కూల్ ఎదురు, RK టవర్స్ 2వ ఫ్లోర్‌లో 3 BHK ఫ్లాట్ కారుపార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆ 93919 99973.

3BHK, 2000 S.Ft. డీసెంట్ ఫ్లాట్ 3A/cs తో ఈస్ట్‌ఫేస్, LIC కాలనీ వద్ద రెసిడెన్సీ/ గెస్ట్‌హౌసలకు అద్దెకు. ✆ 98854 42812.

మణిపాల్ హాస్పిటల్ ప్రక్కన వజ్రా రెసిడెన్సీ F-Blockలో 3BHK 204 ఫుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్ కార్‌పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యాలతో అద్దెకు కలదు. ✆94403 53834

1 టౌన్ కృష్ణవేణి మార్కెట్ దగ్గర విల్లా బిల్డింగ్ నందు 3000 చ.అ. గ్రౌండ్ ఫ్లోర్ వ్యాపార సంస్థలకు బ్యాంక్‌లకు, ఆఫీసులకు అద్దెకు. ఫోన్: 98499 13700.

విజయవాడ బందరు రోడ్డులో పెనమలూరు సెంటర్ దగ్గర 2BHK పార్కింగ్‌తో సహా శ్రీ గోపానంద అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ నెం.509 అద్దెకు. ✆ 90143 19721.

COMMERCIAL

Small Office 500 S.Ft. Fully furnish ready to occupy. Plug and play all facilities near Govt. Hospital VJA ✆99599 42178

ఆఫీస్/కమర్షియల్
VJA పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్, సిద్ధార్థ నగర్, 4వ లైను
1800 sft. కమర్షియల్ స్పేస్
F/F ఆఫీసులకు, హాస్పిటల్స్, ఇన్‌స్టిట్యూషన్స్ etc. మొత్తంగా / విడిగా కాని అన్ని సౌకర్యాలతో అద్దెకు
✆ 98481 21161

గాంధీనగర్ డి-మార్ట్ ప్రక్కన అద్దెకు (27 X 54) 1,458 S.Ft, ఆఫీస్, C&F, డిస్ట్రిబ్యూటర్స్, ప్రింటింగ్ ప్రెస్, గోడౌనులకు అనుకూలం. ✆ 98487 74420.

విజయవాడ వెస్ట్ బైపాస్‌నందు చిన్న అవుటపల్లిలో సర్వీస్ రోడ్ ఫేసింగ్ Entry లోనే గొల్లపూడి వెళ్ళే వైపు 1000 చ.గ. స్థలం ఎలక్ట్రికల్ చార్జ్ స్టేషన్ కొరకు లీజుకు ఇవ్వబడును. ✆ 91821 72609.

1,650 Sft Space (2Nos) For Shops / Office / Medical Agencies / Banks. Near Andhra Hospital Gollapudi ✆ 98491 00767.

13'x26' Shop Tolet at Machavaram down, Eluru Road, beside R.R. Chiken. Ph: 94903 66722, 89191 88166.

2,600 S.Ft. Ground and 1st Floor Hospital/ Office Space for Rent. Near Suryaraopet, Vijayawada ✆ 91606 83161, 63052 76554.

8000 Sft 6th ఫ్లోర్
మంగళగిరి రతన్‌టాటా హబ్, మయూరి టెక్ పార్క్ నందు 8000 Sft గల 6th ఫ్లోరు కార్పోరేట్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును.
✆ 90004 41211

VJA గాంధీనగర్ స్వామివీధి, రాజ్‌యువరాజు థియేటర్ దగ్గర 1,500 S.ft & 800 S.ft గ్రౌండ్‌ఫ్లోర్ C&F గోడౌన్/షాప్స్‌కు అద్దెకు కలవు. ✆92464 72524.

బందరురోడ్‌కి 200 మీ.దూరంలో ఈడుపుగల్లు సెంటర్లో ఇండస్ట్రియల్ పవర్ 70 HPగల 3000 to 10000 Sft. షెడ్లు అద్దెకు. ✆ 97911 93789

విజయవాడ రాయనపాడులో RCC బిల్డింగ్ G+1 3000 + 3000SFT 60KV కరెంట్ గూడ్స్ లిఫ్ట్, 40అడుగుల రోడ్డుతో అద్దెకు కలదు ✆ 93464 77774

VJA ఆటోనగర్ 100 ఫీట్‌రోడ్డు కనకదుర్గ ఫైనాన్స్‌ఎదురుగా (G+1) బిల్డింగ్ 13,000 Sft. లోడింగ్, అన్‌లోడింగ్ వీలుగా గోడౌన్ అద్దెకు ✆ 84312 51822.

తుళ్ళూరు నందు, అమరావతి వెళ్ళు రహదారిని ఆనుకొని ఒక్కొక్క ఫ్లోర్ 5,600 అడుగులు కలిగిన 5అంతస్తుల భవనం, సెల్లార్ పార్కింగ్/ అన్ని వసతులతో, విద్య/ వాణిజ్య సంస్థలకు అద్దెకు ఇవ్వబడును. ✆ 98481 33344.

VJA గాంధీనగర్ దుర్గివారివీధిలో వెస్ట్ ఫేస్ 1,100 Sft. 1st ఫ్లోర్, 1,100 Sft 2nd ఫ్లోర్ ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 94412 68670.

విజయవాడ గురునానక్‌కాలనీలో స్టార్‌బక్స్‌కి ఎదురుగా SBH కాలనీలో (ప్లాట్ నెం. 22) 3,000 చ.అ.లు విస్తీర్ణం ఉన్న బిల్డింగ్ ఆఫీసులకు/ బ్యాంకులకు కమర్షియల్‌గా అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి ✆ 98481 21859.

TO-LET
విజయవాడ గవర్నర్‌పేట E సిటీ దగ్గరలో కీర్తి ఏజెన్సీస్ బిల్డింగ్ నందు సెల్లార్- 1500 SFT, ఫస్ట్ ఫ్లోర్ - 1500 SFT, సెకండ్ ఫ్లోర్ 1500 SFT, కమర్షియల్ స్పేస్ ఆఫీసులకు, గోడౌన్లకు, షోరూమ్‌లకు షాపులకు అద్దెకు ఇవ్వబడును.
సంప్రదించండి :
73864 81333

విజయవాడ పటమట ఫన్‌టైమ్స్ క్లబ్ రోడ్డు ఫేసింగ్ గ్రౌండ్ ఫ్లోరునందు 350 Sft. గల షాపు ఆఫీసులకు/ షాపులకు అద్దెకు. ✆ 85007 41501.

పటమట బందరు రోడ్డు ఫేస్ గోల్డెన్ టవర్స్ గ్రౌండ్ ఫ్లోరు నందు 11x26 కొ||గల షాపు ఆఫీసులకు/ షాపులకు అద్దెకు 98669 75877, 93962 03890

TO.LET
విద్యా సంస్థలకు, ఆఫీసులకు
12000 వేలు చ||అ
కమర్షియల్ స్పేసు
అద్దెకు ఇవ్వబడును.
దాసరి కమర్షియల్ కాంప్లెక్సు
జె.పి.రోడ్,భీమవరం-2
94408 70986
94403 56099

విజయవాడ, కేదారేశ్వర పేట మెయిన్‌రోడ్, వేర్ హౌసింగ్ ఎదురు, 1500 చ||అ|| గల షాప్ అద్దెకు కలదు. Ph: 96527 73189.

పటమట పాత దుర్గామహల్ ప్రక్కన గోల్డెన్ టవర్స్‌లో 650S.Ft. గల 2 షాపులు మొత్తంగా / విడిగా ఆఫీసులకు, క్లినిక్‌లకు అద్దెకు కలదు. ✆98499 53900

VJA గొల్లపూడి మైలురాయి సెంటర్, Y జంక్షన్ దగ్గర బైపాస్ రోడ్డుకు ఉత్తరం ఫేస్, గోల్డ్‌మెడల్ బిల్డింగ్ ప్రక్కన (ప్రస్తుతంరాయల్ ఎన్‌ఫీల్డ్ షోరూమ్ కలదు) 7500 చ.అ. అద్దెకు.✆ 96668 09119

2500 SF.t గ్రౌండ్ & 2500 Ist ఫ్లోర్ గోడౌన్‌లకు బ్యాంక్, ఆఫీస్, కాలేజిలకు అనుకూలం RTC వర్క్‌షాప్ రోడ్డు విద్యాధరపురం విజయవాడ - 12. ✆ 98491 48241.

500చ||గ||ల ఖాళీస్థలం-షెడ్ వాటర్ & పవర్‌తో అద్దెకు కలదు. RTC వర్క్‌షాప్ రోడ్డు, విద్యాధరపురం, విజయవాడ-12. ✆ 98491 48241.

VJA భవానీపురం స్వాతి రోడ్డుకి నడక దూరంలో రిలయన్స్ ట్రెండ్స్ ప్రక్కసందులో 150 గజాల ఖాళీ స్థలము అద్దెకు ఇవ్వబడును. ✆ 94908 96803.

SECOND SALE

20 అ||ల పాత షిప్పింగ్ కంటైనర్లు- 3 Nos ఆఫీస్ / గోడౌన్‌లకు అనువైనవి మంచి కండీషన్‌తో విజయవాడలో అమ్మకం. ✆ 94850 59999.

JOBS

WANTED Lady Receptionist & Counselors for a leading edu consultancy in Vijayawada Pushpa Hotel Center 9492441188.

Nero Steels Pvt. Ltd., Required Factory Manager for steel pipes manufacturing company in Surampalli, Vijayawada. Minimum - Degree, Sal: 30K, Exp: 5+Y ✆ 90593 74737.

Wanted Faculty Urgently for Social and Maths for 6th 10th Classes. Interview Dates: 24th Nov to 29 Nov. Timings: 10 AM to 3 PM. ✆ 90101 60282. Address: The Brilliant EM High School, Road No. 12, V.Colony, Gunadala. VJA

Wanted Office Boy and ANM Nursing staff-any Qualification to Work in Pediatric Hospital, Suryaraopet. ✆ 98490 84660.

విజయవాడలోని ప్రముఖ కన్‌స్ట్రక్షన్ ఆఫీస్ నందు పనిచేయుటకు సీనియర్ అకౌంటెంట్ కావలెను. ✆ 94947 87509

MORE CLASSIFIEDS ON PAGES 8

(c) eenadu

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

ఉత్తమ ఫలితాలకు ప్రత్యేక ప్రణాళిక

పెడన గ్రామీణం: కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఈ ఏడాది ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నట్లు ఆ పాఠశాలల డీసీవో మురళీకృష్ణ తెలిపారు. రోజు సాయంత్రం ఒక గంట క్లాసు పూర్తయిన వెంటనే విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ సిలబస్ పూర్తయిందని తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు ఏపీ విద్యాశాఖ ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం రివిజన్ ప్రణాళిక జరుగుతుందని వెల్లడించారు. కుంటుముక్కల అకాడమీలో జేఈఈ, నీట్‌కు 280 మందికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. గతంలో విజయవాడ సమీప ఈడుపుగల్లులో నడిచిన ఈ అకాడమీని కుంటుముక్కలకు మార్పు చేసినట్లు వివరించారు. ఈ ఏడాది జేఈఈ, నీట్‌లో 40 సీట్లు సాధించే దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ప్రతిభ చాటి.. బహుమతులు సాధించి..

విజేతలతో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్, ఉపాధ్యాయుడు

పోటీల్లో విద్యార్థులు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని కేంద్రీయ విద్యాలయంలో ఈనాడు, ఈటీవీ ఆధ్వర్యంలో శనివారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించగా.. వివిధ తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చరవాణి అధికంగా వినియోగిస్తే తలెత్తే సమస్యల గురించి వివరించారు. జె.వర్షిక(9వ తరగతి), ఆర్.హర్షిత(9వ తరగతి), వి.జగపతిబాబు(10వ తరగతి)లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జె.సత్యనారాయణ, ఉపాధ్యాయులు అంకుష్, ముఖర్జీ తదితరులు బహుమతులు అందజేశారు. సత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించేలా ఇలాంటి పోటీలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

చెట్లకొమ్మల వ్యర్థాలను ట్రాక్టర్‌లో తీసుకెళ్తున్న కార్మికులు

✤ నగరంలోని బ్రహ్మపురం పరిసర ప్రాంతాల్లో రహదారి పక్కన చెట్లకొమ్మల వ్యర్థాలు పడేశారని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. కార్మికులను పంపి తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ✤ నగరంలోని చిలకలపూడి పాండురంగ నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాల సమీపంలోని డ్రెయిన్ గుర్రపుడెక్కతో నిండిందని అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. కార్మికులను పంపి యంత్రాల సాయంతో పూడిక తొలగించేలా చర్యలు తీసుకున్నారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

సామాజిక భవనాల నిర్మాణం ప్రారంభం

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కూడూరు, కృష్ణాపురం గ్రామాల్లో రెండు సామాజిక భవనాల నిర్మాణాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఒక్కొక్కటి రూ.25 లక్షల జడ్పీ నిధులతో నిర్మిస్తున్నారు. త్వరలో నిర్మాణాలు పూర్తి చేస్తామని పీఆర్ ఏఈ ధర్మయ్య తెలిపారు.

విశేష పూజలు

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే : పులిగడ్డలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు చేశారు. పంచామృత గోక్షీర అభిషేకాలు చేసి, పట్టువస్త్రాలు, పూలదండలతో అలంకరించారు.

చెత్త సేకరణ రిక్షా వితరణ

గూడూరు, న్యూస్‌టుడే: మండలంలోని కోకనారాయణపాలెం పంచాయతీ పరిధిలోని అనంతాయిపేటలో చెత్త సేకరణకు అవసరమైన రిక్షాను తెదేపా సీనియర్ నాయకులు చోడగం శ్రీనివాసరావు వితరణగా అందించారు. శనివారం రిక్షాను అందించగా మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావుతోపాటు నాయకులు బత్తిన హర్ష, సచివాలయ ఉద్యోగులు, స్థానికులు శ్రీనివాసరావును అభినందించారు.

రిక్షాను అందజేస్తున్న శ్రీనివాసరావు

మూలనపడేసి.. తుక్కుగా మార్చేసి..

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

వాహనాలు పాడైపోయి మరాయిలా..

నగరంలో చేపట్టే పారిశుద్ధ్య పనుల్లో ట్రాక్టర్లు, ఆటోలతోపాటు ఇతర వాహనాల పాత్ర కీలకం. అలాంటి వాహనాల నిర్వహణ గురించి గత వైకాపా పాలకులు పట్టించుకోకపోవడంతో అనేక వాహనాలు పాడయ్యాయి. సకాలంలో మరమ్మతులు చేస్తే వినియోగంలోకి వచ్చేవి కూడా క్రమేపీ తుక్కుగా మారడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇది పారిశుద్ధ్య పనులపై కూడా ప్రభావం చూపుతుంది.

పర్యవేక్షణ కరవు.. : వాహనాలు ఏవైనా మరమ్మతులకు గురైతే వాటికి వెంటనే పనులు చేయించాల్సి ఉన్నా వైకాపా హయాంలో ఆ దిశగా చొరవ చూపకపోవడంతో చాలా వాహనాలు పాడయ్యాయి. మరమ్మతులు చేయకుండా వాహనాలను మూలన పడేయడంతో చాలావరకు తుక్కుగా మారాయి. తెదేపా హయాంలో 18 ట్రాక్టర్లు వినియోగంలో ఉండగా ప్రస్తుతం కేవలం 13 మాత్రమే ఉన్నాయని సిబ్బంది చెబుతున్నారు. అప్పట్లో 10 ఆటోలు ఉంటే ప్రస్తుతం కేవలం రెండు ఆటోలు మాత్రమే పనిచేస్తున్నాయి. అవి కూడా ఎప్పుడు పనిచేస్తాయో ఎన్నిరోజులు ఆగిపోతాయో తెలియని పరిస్థితి. డంపర్‌బిన్‌లు, రహదారులు శుభ్రంచేసే వాహనాలు ఇలా వివిధ రకాల వాహనాలు పాడయ్యి ఉపయోగం లేకుండా తయారయ్యాయి.

పారిశుద్ధ్యంపై ప్రభావం..

నగరంలోని 50 డివిజన్ల పరిధిలోని 56 వేల కుటుంబాలు, వివిధ దుకాణాలు, వ్యాపార సంస్థల నుంచి 84 టన్నులకు పైగా చెత్త వస్తుంది. వచ్చిన చెత్త వచ్చినట్టుగా జిందాల్ ప్లాంట్‌కు వెళ్లేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీంట్లో భాగంగా రెండు పెద్ద కంపాక్టర్‌లను తీసుకువచ్చారు. దీంతో ఇళ్లకు డస్ట్‌బిన్‌లు పంపిణీ చేయడంతో పాటు వివిధ వసతులు కల్పించారు. అయితే సరిపడ ట్రాక్టర్లు లేకపోవడంతో చెత్త తరలింపులో జాప్యం జరుగుతోంది. సకాలంలో ట్రాక్టర్లు రాక, ఇతర వాహనాలు అందుబాటులో లేక చాలా చోట్ల చెత్త పేరుకుపోతుంది. తరచూ ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతూనే ఉన్నాయి. బందరును స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు పలు చర్యలు తీసుకుంటున్నా వాహనాలు లేకపోవడంతో ఇబ్బందికరంగా మారింది. కూటమి ప్రభుత్వం అవసరం మేరకు ట్రాక్టర్లు, ఇతర వాహనాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.

ధర వరలు

టమాట 49, వంగ 50, బెండ 50, పచ్చిమిర్చి 44, కాకర 48, క్యాబేజీ 30, క్యారెట్ 66, దొండ 46, బంగాళదుంప 33, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 60, దోస 36, సొర 25, అరటికాయ 7, చిక్కుళ్లు 90, బీర 36, చామదుంప 26, మునగ 14/12, కంద 44, బీట్‌రూట్ 48, కీరదోస 35, బీన్స్ 65, క్యాప్సికం 75, అలసందలు 60, చిలకడదుంప 40, కొత్తిమీర 22/11, పుదీనా 20/5 ఆదివారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరల వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తిని 9182361295లో సంప్రదించవచ్చు.

- న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

సినిమాలు

రేవతీ: శివ **మినీరేవతి:** ప్రేమంటే; **సిరికృష్ణ:** రాజు వెడ్స్ రాంబాయి ; **సిరివెంకట్:** 12ఏ రైల్వేకాలనీ

స్పర్శలేని మచ్చలపై అప్రమత్తత తప్పనిసరి

ర్యాలీలో సర్పంచి, వైద్యసిబ్బంది, స్థానికులు

గూడూరు, న్యూస్‌టుడే: స్పర్శలేని మచ్చల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యసిబ్బంది పేర్కొన్నారు. కుష్టువ్యాధి నివారణ వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని కల్పటంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్పర్శలేని మచ్చలు ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకుని తగు చికిత్స తీసుకోవాలన్నారు. వివిధ అంశాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. సర్పంచి ఐనాల నాగరాజు, హెల్త్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీతో క్రమశిక్షణ.. ఉత్తమ వ్యక్తిత్వం


విద్యార్థినుల నృత్య ప్రదర్శన

కృష్ణావిశ్వవిద్యాలయం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: ఎన్‌సీసీతో క్రమశిక్షణ.. ఉత్తమ వ్యక్తిత్వం అలవడుతుందని కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి కె.రాంజీ అన్నారు. వర్సిటీలో శనివారం ఎన్‌సీసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వీసీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్‌సీసీ శిక్షణ విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఎన్‌సీసీతో నాయకత్వ లక్షణాలు, దేశభక్తి పెంపొందుతాయని వివరించారు. ఎన్‌సీసీ ధ్రువపత్రాలు ఉన్నవారికి ఉన్నత విద్య, ఉద్యోగాల్లో ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుందని.. శిక్షణను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్‌సీసీ అధికారి రామశేఖర్‌రెడ్డి, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.విజయకుమారి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం 16వ ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో నగరంలో మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమరవాణా నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కల్నల్ ఆర్.కన్నన్, సిబ్బంది లక్ష్మణ్‌పాటిల్, శంకర్, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత టీకాలను సద్వినియోగం చేసుకోండి

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: ఆవులకు సోకే ముద్ద చర్మ (లంపీస్కిన్) వ్యాధి పట్ల పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశుసంవర్ధక అధికారి ఎన్‌ఎస్‌హెచ్ నరసింహులు అన్నారు. నగరంలోని చింతగుంటపాలెం గోసంరక్షణ సంఘంలో ఉన్న ఆవులకు శనివారం ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా అన్ని పశువుల ఆసుపత్రుల్లో వ్యాక్సిన్ అందుబాటులో ఉందని.. రైతులు వినియోగించుకోవాలన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణికుమార్, గోసంఘ ప్రతినిధి పల్లపోతు సుబ్రహ్మణ్యం, పశుసంవర్ధకశాఖ డీడీ ఎన్.నాగభూషణబాబు, ఏడీ కె.రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవాటు చేసుకోవాలి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న సత్యనారాయణ

వన్నారుకానూరు(మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: విద్యార్థులు జీవితంలోనూ క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలని తెలుగురైతు జిల్లా అధ్యక్షుడు గోపు సత్యనారాయణ అన్నారు. జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల క్రై సంస్థ కానూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, కబడ్డీ పోటీలు నిర్వహించారు. అందులో విజయం సాధించిన విద్యార్థులకు శనివారం బహుమతులు ప్రదానం చేశారు. సత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులు పోటీతత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. బొలిశెట్టి నాని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలు

సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: రోగులకు మెరుగైన సేవలు అందించాలని డీఎంహెచ్‌వో యుగంధర్ అన్నారు. నగరంలోని వర్రేగూడెం పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించారు. రికార్డులు తనిఖీ చేసి, సిబ్బంది హాజరు, రోజువారీ నమోదవుతున్న ఓపీ తదితరాలపై ఆరా తీశారు. ప్రభుత్వ పరంగా అమలు చేసే కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలన్నారు. గర్భిణులపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. పరిశుభ్రత అంశాలపై క్రమం తప్పకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వివిధ అంశాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు.

డ్రెయిన్ పొడవునా తూడు.. పట్టించుకోరు గోడు..!

న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

నగరంలోని రాడార్ కేంద్రం సమీపంలోని రైల్వే ట్రాక్ పక్కన ఉన్న డ్రెయిన్ పొడవునా గుర్రపుడెక్క దట్టంగా పెరిగింది. ఎప్పటి నుంచి అలాగే ఉంటున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. మురుగు పారుదలకు ఆటంకంగా మారిందని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తూడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రోడ్డు అధ్వానం... ప్రయాణం భయం భయం

న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

నగరంలోని లక్ష్మణరావుపురంలో అంతర్గత రోడ్డు అధ్వానంగా మారింది. ఆ రోడ్డుపై రాకపోకలు సాగించాలంటే ప్రయాణికులు హడలిపోతున్నారు. సీసీ రోడ్డు పగిలి కొంత మేర పూడిపోయింది. దీంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారడంతోపాటు మురుగు పారుదలకు కూడా సమస్య ఏర్పడిందని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. వెంటనే మరమ్మతులు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వాహనాలు బయటపెట్టి.. నడుచుకుంటూ వెళ్లి

న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య భద్రతలో భాగంగా ప్రతి శనివారం కలెక్టర్ డీకే బాలాజీ కలెక్టరేట్‌కు సైకిల్‌పై వస్తున్న విషయం తెలిసిందే. ఆయన సూచన మేరకు కొంతమంది అధికారులు కూడా అయితే సైకిల్‌పై లేదంటే నడుచుకుంటూ వస్తున్నారు. కలెక్టరేట్ ఆదేశాలతో శనివారం ఉద్యోగులతోపాటు, వివిధ సేవల నిమిత్తం వచ్చిన ప్రజలు తమ వాహనాలను కలెక్టరేట్ గేటు బయట నిలిపివేసి లోపలికి నడుచుకుంటూ వెళ్లారు

ధాన్యం సేకరణ వేగవంతం

ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఈనాడు కథనానికి స్పందన

పెడన, న్యూస్‌టుడే: 'ధాన్యం సేకరణలో వెనుకంజ' శీర్షికన 'ఈనాడు'లో శనివారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. గురివిందగుంటలోని ధాన్యం కొనుగోలు కేంద్రం పనితీరు బాలేదని.. ఫలితంగా ధాన్యం బస్తాలను రహదారులపైనే ఉంచాల్సిన దుస్థితి ఏర్పడిందని రైతులు నిరసించారు. ఈ సమస్యను ఈనాడు వెలుగులోకి తీసుకురాగా తహసీల్దార్ అనిల్‌కుమార్, ఏవో సజ్జా జెన్నీలు శనివారం ఆ గ్రామంలో పర్యటించి రైతుల సమస్యను తెలుసుకున్నారు. తేమ శాతం 17లోపు ఉండేలా ఆరబెట్టాలని రైతులకు సూచించారు. ఇప్పటివరకు జరిగిన ధాన్యం కొనుగోలుపై సమీక్షించారు. ప్రతి రైతు నుంచి ధాన్యం సేకరిస్తామని భరోసానిచ్చారు. కేంద్రం ఇన్‌ఛార్జికి సూచనలు చేశారు. ఆర్ఐ ఈడే విజయలక్ష్మీ, వీఏఏ దాసి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం వెంటనే అందించండి

తహసీల్దార్ పూర్ణచంద్రరావుకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

బంటుమిల్లి, న్యూస్‌టుడే: ఇటీవల తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సంఘ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, తదితర నాయకులు బంటుమిల్లి ఇన్‌ఛార్జి తహసీల్దార్ పూర్ణచంద్రరావుకు వినతిపత్రం అందించారు. వరికోత యంత్రాల యజమానులు ఇష్టానుసారంగా రైతుల నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని.. దానిని నియంత్రించాలని పేర్కొన్నారు. లంకదాసుల అజయ్‌ఘోష్, సుజ్ఞానం జనార్దనరావు, మల్లిశెట్టి శివరామప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని నిరసన

జీవో ప్రతులను తగలబెడుతున్న నాయకులు, కార్మికులు

బంటుమిల్లి, న్యూస్‌టుడే: కేంద్రం ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తూ శనివారం అంబేడ్కర్ కూడలిలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు, నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు జీవో ప్రతులను కాల్చివేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి మాజేటి శివశ్రీనివాసరావు మాట్లాడుతూ.. కార్మికులు అనేక రకాలుగా ప్రభుత్వానికి వ్యతిరేకం తెలిపినప్పటికీ ఇష్టానుసారంగా చట్టాలను తీసుకువచ్చారని మండిపడ్డారు. వెంటనే వాటిని రద్దు చేసి పాత విధంగానే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల నాయకులు నాగరాజు, కస్తూరి, రంగబాబు, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ శనివారం సాయంత్రం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో లేబర్‌కోడ్‌ల ప్రతులను దగ్ధం చేసి ఆందోళన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ.. కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలన్నారు. కేంద్రం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వివిధ సంఘాల నాయకులు ఎస్.ధనుంజయరావు, కొల్లాటి శ్రీనివాసరావు, బూర సుబ్రహ్మణ్యం, జయరావు, కె.రాజారావు, బుల్లెమ్మ, రమాదేవి, ఎన్.దేవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా రామకృష్ణ

కృత్తివెన్ను, న్యూస్‌టుడే: యూటీఎఫ్ కృత్తివెన్ను మండల అధ్యక్షుడిగా సానా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఉండి పురుషోత్తం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం వనరుల కేంద్రంలో జరిగిన సమావేశంలో సంఘ నాయకులు వివరాలు వెల్లడించారు. నాయకులు ఎండీ షౌకత్ హుస్సేన్, లెనిన్ బాబు, రాజా శ్రీధర్, ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

స్వామి సేవలో దేవదాయ శాఖ ఆర్‌జేసీ

మోపిదేవి, న్యూస్‌టుడే : దేవదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర ఆజాద్ శనివారం మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామికి, నాగపుట్ట వద్ద పూజలు చేశారు. అవనిగడ్డ ఎస్సై-2 (మోపిదేవి ఎస్సై) నూతనంగా నియమితులైన పామర్తి గౌతమ్‌కుమార్ బాధ్యతలు చేపట్టే ముందు సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించి నాగదేవతకు పూజలు చేశారు. వారికి ఆలయ పర్యవేక్షకుడు అచ్యుత మధుసూదనరావు స్వామి చిత్రపటాలను అందించారు. ప్రసాదాలు ఇచ్చి శేషవస్త్రాలతో సత్కరించారు.

పాడి రైతుల సంక్షేమమే లక్ష్యం

బంగారు నాణేలు అందజేస్తున్న నగేశ్

పెడన, న్యూస్‌టుడే: కృష్ణా మిల్క్ యూనియన్(విజయ డెయిరీ) పాడి రైతు కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని యూనియన్ డైరెక్టర్ అర్జా నగేశ్ అన్నారు. యూనియన్ అమలు చేస్తున్న కల్యాణమస్తు పథకం కింద శనివారం నడుపూరు, మడక, బల్లిపర్రు గ్రామాల్లో నాలుగు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.20 వేలు విలువ చేసే బంగారు నాణేలు అందజేశారు. పాడి రైతుల కుటుంబాల్లో వివాహాలు జరిగిన సమయంలో ఈ నాణేలను కల్యాణమస్తు కింద యూనియన్ అందజేస్తుందని ఆయన చెప్పారు. విజయ డెయిరీ పాడి రైతుల అభ్యున్నతికి మరిన్ని పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. గుడ్లవల్లేరు చిల్లింగ్ కేంద్రం మేనేజర్ దామోదర కృష్ణ గోపీనాథ్, సంఘాల అధ్యక్షులు చీర్ల కృష్ణ, జోగి సుబ్బారావు, రబ్బానీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో అంగన్‌వాడీ భవనాల నిర్మాణం

కొంకేపూడిలో మధ్యలో నిలిచిపోయి..

న్యూస్‌టుడే, పెడన గ్రామీణం: వైకాపా హయాంలో మండలంలో మధ్యలో నిలిచిపోయిన అంగన్‌వాడీ నూతన భవన నిర్మాణాలు త్వరలో ప్రారంభంకానున్నాయి. ఉపాధిహామీ పథకం నిధులతో భవనాలను ప్రారంభించి మధ్యలో నిధులు సరిపోక నిలిపేశారు. ఇటీవల మండలంలో ఆరు అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ముడా నిధులు మంజూరు చేసింది. మడకకు రూ.10 లక్షలు, బల్లిపర్రుకు రూ.10 లక్షలు, గాయంపాడుకు రూ.10 లక్షలు, కొంకేపూడికి రూ.10 లక్షలు, ఈదుమూడికి రూ.8 లక్షలు, చోడవరానికి రూ.5 లక్షల నిధులు మంజూరయ్యాయి. వీటిలో చోడవరం మినహా మిగిలిన అన్ని గ్రామాలకు టెండర్లు ఖరారయ్యాయి. చోడవరం భవనాన్ని నామినేషన్ పద్ధతిలో నిర్మాణం చేపట్టనున్నారు. త్వరలో వీటి నిర్మాణాలను ప్రారంభిస్తామని పీఆర్ ఏఈ ధర్మయ్య తెలిపారు.

మహిళలకు వృత్తి విద్యా కోర్సుల్లో ఉచిత శిక్షణ

పామర్రు గ్రామీణం: పామర్రు మండలం నిమ్మకూరు నందమూరి తారక రామారావు నైపుణ్యాభివృద్ధి మహిళా సాధికారత కేంద్రంలో మహిళలకు వృత్తి విద్యాకోర్సుల్లో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నామని ప్రాంగణం జిల్లా అధికారిణి జుబేదా పర్వీన్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 నుంచి 35 వయసు కలిగి పదో తరగతి.. ఆపై చదివిన వారికి ఉచితంగా వసతి, సౌకర్యాలతో వివిధ కోర్సుల్లో శిక్షణ ఇస్తామని, 89195 75259 నంబరులో సంప్రదించాలని కోరారు.

ఏడు కిలోల గంజాయి స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న సీఐ నాగేంద్రప్రసాద్, ఎస్ఐ

కృత్తివెన్ను, బంటుమిల్లి, న్యూస్‌టుడే: కృత్తివెన్ను మండలంలోని గ్రామీణ ప్రాంతంలో సుమారు 7 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకుని.. ఆరుగురిని అదుపులోకి తీసుకోవడంతో పాటు కేసు నమోదు చేశారు. వారిని శనివారం బంటుమిల్లి జూనియర్ సివిల్ కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. ఈ మేరకు పెడన రూరల్ సీఐ నాగేంద్రప్రసాద్, ఎస్ఐ పైడిబాబు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. మండలంలోని చిన్నపాండ్రాక పంచాయతీ రామాపురం శివారులో ఉంటున్న పశ్చిమ బెంగాల్‌కు చెందిన సోమనాథ్ బిక్రం గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. మచిలీపట్నం, వివిధ ప్రాంతాల్లో కొంత మందితో కలిసి అమ్మకాలు చేస్తున్నాడని సమాచారం రావడంతో దాడులు చేసినట్లు పేర్కొన్నారు. శుక్రవారం ఆ ప్రాంతంలో దాడులు చేసి 7 కేజీల గంజాయి, ప్రధాన నిందితుడు బిక్రంతో పాటు అతని నుంచి కొనుగోలు చేస్తున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. మచిలీపట్నానికి చెందిన భూక్యా శివాజీ, షేక్ ఆరిఫ్, కృత్తివెన్ను మండలానికి చెందిన పి.వినయ్ కుమార్, ఆనంద్, దుర్గారావుగా గుర్తించినట్లు తెలిపారు. వీరిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ పైడిబాబు, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు
యశశ్రీ గోల్డ్ ప్లేటెడ్ జ్యూయలరీ
గొడుగుపేట, మచిలీపట్నం సంస్థ నందు పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థులు కావలెను.
మచిలీపట్నం పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత.
1) వ్యాను డ్రైవర్స్ కావలెను
2) షోరూమ్‌లో పనిచేయుటకు డిగ్రీ లేదా పీజీ అర్హత గల అభ్యర్థులు కావలెను
కాంటాక్ట్ నెంబర్ : 98481 95661

(c) eenadu

పెనమలూరు

● పెనమలూరు ● గన్నవరం

పన్నుల వసూళ్లలో అలసత్వం తగదు

సమీక్ష నిర్వహిస్తున్న డీఎల్పీవో సంపత్‌కుమారి

హనుమాన్‌జంక్షన్: ఇంటి పన్నుల వసూళ్లలో ఏమాత్రం అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని గుడివాడ డీఎల్పీవో సంపత్‌కుమారి హెచ్చరించారు. శనివారం బాపులపాడు మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఆమె సమీక్ష నిర్వహించారు. పంచాయతీల వారీగా డిమాండ్, వసూళ్ల పురోగతిని తెలుసుకున్నారు. స్వామిత్వ సర్వే కూడా వేగవంతం చేయాలన్నారు.

మెరిసిన విద్యార్థులు

బహుమతులు సాధించిన విద్యార్థినులతో ప్రిన్సిపల్ శ్రీదేవి

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: వీరవల్లి వాణి హైస్కూల్‌లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితంపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన కె.సుష్మరత్నశ్రీ, బి.సత్యశ్రీ, పి.హృతిచంద్రికలకు ప్రిన్సిపల్ పి.శ్రీదేవి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం

☛ గన్నవరం మండలం కేసరపల్లి శివారు వీఎన్‌పురం కాలనీ నాలుగో రోడ్డులో మురుగు ముందుకు కదలడం లేదు. సమస్యను సర్పంచి చేబ్రోలు లక్ష్మీమౌనిక దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. డ్రెయిన్లల్లో వ్యర్థాలను తొలగించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

☛ గన్నవరం రాంనగర్‌లో తాగునీటి పైప్‌లైన్ పగిలి నీళ్లు వృథాగా పోతున్నాయి. సమస్యను స్థానికులు ఈవో చెన్నకేశవుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. సమస్య పరిష్కారం కావడంతో నివాసితులు కృతజ్ఞతలు తెలిపారు.

☛ గన్నవరం మండలం సావరగూడెంలో వ్యర్థాల సేకరణ సక్రమంగా జరగడం లేదని ప్రజలు ఫిర్యాదు చేశారు. సమస్యను కార్యదర్శి నాయక్ దృష్టికి తీసుకెళ్లగా తొలగించిన పారిశుద్ధ్య కార్మికుడి స్థానంలో నూతనంగా ఇద్దరిని నియమించి చెత్త సేకరించారు. - న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం

☛ కానూరు పంట కాలువ రోడ్డు, సనత్‌నగర్‌లో మురుగు కాలువల్లో పూడికతీత పనులు జరగడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. కమిషనర్ షేక్ నజీర్ సిబ్బంది.. సమస్య పరిష్కరించారు. -కానూరు, న్యూస్‌టుడే

సామగ్రి తొలగిస్తున్న పురపాలక సిబ్బంది

ఆక్రమణల తొలగింపు

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు బస్టాండ్ సెంటర్లో పుల్లేరు కాలువ వంతెన వద్ద ఆక్రమణలపై మూడో వార్డు కౌన్సిలర్ పద్మావతి జలవనరుల శాఖ అధికారి గుడివాడ సెక్షన్ అసిస్టెంట్ ఇంజినీరుకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు పురపాలక అధికారులు స్పందించారు. పట్టణ ప్రణాళికాధికారి ఆషా ఆధ్వర్యంలో ఆక్రమణలను శనివారం తొలగించారు. ఆయా సామగ్రిని స్వాధీనం చేసుకొని, పురపాలక సంఘ కార్యాలయానికి తరలించారు.

ఆరోగ్య సురక్ష.. అతివకు రక్ష!

ఉయ్యూరు, న్యూస్‌టుడే

☛ ఉయ్యూరు నాలుగో వార్డుకు చెందిన ఓ డ్వాక్రా మహిళకు తరుచూ దగ్గు వచ్చేది. మందులు వాడినా తగ్గకపోవడంతో పరీక్షలు చేయించగా క్షయ వ్యాధిగా నిర్ధారణైంది.

☛ ఉయ్యూరు 15వ వార్డుకు చెందిన మరో మహిళకు తరుచూ ఛాతి నొప్పి వస్తోంది. నొప్పి నివారణ మాత్రలు వాడుతూ నిర్లక్ష్యం చేసింది. చివరికి అది కాస్త రొమ్ము క్యాన్సర్‌గా మారింది.

పురపాలక సంఘం	డ్వాక్రా సంఘాలు	సభ్యులు
తాడిగడప	1843	18,437
ఉయ్యూరు	871	7,847

☛ నేడు అనేక మంది మహిళలు నిత్యం ఎవరి పనుల్లో వారు నిమగ్నమవుతూ వ్యక్తిగత ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. రక్తహీనతతో అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆరోగ్య సురక్ష పేరుతో ఓ పథకాన్ని అమలు చేస్తోంది. 2016లో డ్వాక్రా మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం అప్పటి తెదేపా ప్రభుత్వం ఆరోగ్య రిసోర్స్ పర్సన్లను నియమించింది. డ్వాక్రా సమావేశాల్లో మహిళల ఆరోగ్య స్థితిగతులపై సమీక్ష జరిగేది. వారికి అవసరమైన రక్త, ఇతర పరీక్షలు నిర్వహించి తగిన వైద్యం అందించేవారు. గత వైకాపా ప్రభుత్వం వారిని తొలగించింది. తిరిగి కూటమి ప్రభుత్వ ఆరోగ్య సురక్ష పథకాన్ని కొనసాగిస్తోంది.

అన్ని చోట్ల అమలుకు వినతి

మహిళలకు ఎంతో మేలు చేసే ఆరోగ్య సురక్ష పథకాన్ని అన్ని పురపాలిక సంఘాల్లోని మెప్మాలో అమలు చేస్తే బాగుంటుందని డ్వాక్రా సంఘాల సభ్యులు కోరుతున్నారు. ప్రస్తుతం మచిలీపట్నం, గుడివాడ పురపాలికల్లోనే అమల్లో ఉంది. తాడిగడప, పెడన, ఉయ్యూరు పురపాలికల్లో లేదు. అన్నింటా దీన్ని ఏర్పాటు చేసి వేలాది మంది మహిళలకు వైద్య సేవలందించేలా చర్యలు తీసుకుంటే బాగుంటుందంటున్నారు. పెనమలూరు నియోజకవర్గంలో సుమారు 25 వేల మందికి ప్రయోజనం చేకూరుతుంది. ప్రభుత్వ నిబంధనల మేరకు 15 డ్వాక్రా సమాఖ్యలకు కలిపి ఓ ఆరోగ్య రిసోర్స్ పర్సన్ ఉంటారు. వాళ్లు ఎప్పటికప్పుడు సంఘాల్లోని మహిళల ఆరోగ్య స్థితిగతుల్ని పర్యవేక్షించాల్సి ఉంటుంది. అనారోగ్య లక్షణాలు గుర్తించిన వారికి అవసరమైన వైద్యశాలల్లో పరీక్షలు చేయించుకొని వైద్యం పొందేందుకు సహాయ పడుతుంటారు.

అనుమానిత వ్యక్తుల సమాచారం తెలపండి

రామవరప్పాడు, న్యూస్‌టుడే: నివాసాల మధ్య అనుమానిత వ్యక్తుల సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని పటమట సీఐ పవన్ కిశోర్ తెలిపారు. ఇటీవల పటమట పోలీస్ స్టేషన్ పరిధిలోని నలుగురు మావోయిస్టుల అరెస్ట్ నేపథ్యంలో శనివారం రామవరప్పాడు, ప్రసాదంపాడు గ్రామాల్లో పటమట సీఐ ఆధ్వర్యంలో విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. రామవరప్పాడు, ప్రసాదంపాడు గ్రామాల్లో తిరుగుతూ స్థానికులతో మాట్లాడారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పించే ఘటనలను నివారించడానికి విజిబుల్ పోలీసింగ్‌తో పాటు ఇంటింటా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇళ్లు అద్దెకు ఇచ్చే క్రమంలో వారి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఎస్సైలు హరికృష్ణ, శ్రీకృష్ణవర్మ, దుర్గాదేవి, రేవతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలతో మాట్లాడుతున్న సీఐ పవన్ కిశోర్

సత్యసాయిబాబా శత జయంతి వేడుకలు

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా కోడూరుపాడు సాయి మందిరంలో శనివారం ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. సుప్రభాతం, నగర సంకీర్తన, అన్న సంతర్పణ తదితర కార్యక్రమాలు చేశారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గరికపాటి రామకృష్ణ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కార్మిక చట్టాలు వ్యతిరేకిస్తూ నిరసన

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే: ఇప్పటి వరకు అమల్లో ఉన్న 36 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను ప్రవేశ పెట్టడాన్ని నిరసిస్తూ శనివారం హనుమాన్ జంక్షన్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కేంద్రం కార్మికుల హక్కులను హరించే వ్యతిరేకంగా చట్టాలు తీసుకు రావడం దారుణమని నాయకులు శ్రీనివాసరావు, నల్లి ఆంజనేయులు పేర్కొన్నారు. నాగరాజు, శ్రీనివాసరావు, మణికంఠ, రాములు తదితరులు పాల్గొన్నారు.

జంక్షన్ కూడలిలో నిరసన తెలుపుతున్న కార్మికులు

పేదలకు అన్నదానం

కంకిపాడు, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన 365 రోజుల అన్న సంతర్పణలో భాగంగా కంకిపాడు శాఖ పూర్వ అధ్యక్షుడు బండి జ్యోతి, నాంచారయ్య దంపతుల కుమార్తెలు సాయివెన్నెల, సాయివర్షిత పుట్టిన రోజును పురస్కరించుకుని స్థానిక బస్టాండ్ కూడలిలో శనివారం పేదలకు అన్నదానం చేశారు. గత జులై 1న ప్రారంభించిన వితరణ వచ్చే ఏడాది జూన్ 30 వరకు కొనసాగుతుందని సంఘ అధ్యక్షుడు మద్దుల యుగంధర్ తెలిపారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతపై దృష్టి పెట్టండి

సమావేశంలో ఎంపీపీ రాజ్యలక్ష్మి, ఎంపీడీవో అనూష

కంకిపాడు: మండలంలో పెద్దఎత్తున జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతపై సంబంధిత అధికారులు దృష్టిపెట్టాలని ఎంపీపీ రాజ్యలక్ష్మి, ఎంపీడీవో అనూష సూచించారు. కంకిపాడు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు అర్హులకు అందేలా చూడాలన్నారు. ధాన్యం సేకరణలో ఇబ్బందులు ఎదురవకుండా కేంద్రాలు నిర్వహించాలన్నారు. సంపద కేంద్రాల నిర్వహణ, పారిశుద్ధ్యం, స్వామిత్వ సర్వే, తుపాను సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడం, పన్నుల వసూలు తదితర అంశాలపై చర్చించారు. పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు స్థానిక సమస్యలను ప్రస్తావించారు. కొందరు అధికారులు గైర్హాజరయ్యారు.

కూలిన గోడ.. సాగునీరందక ఇక్కట్లు

కలవపాముల (ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: ఉయ్యూరు మండలం కలవపాములలోని దోసపాడు ఛానల్ నుంచి ముస్తాబాద్, గరప, వెంట్రప్రగడ కాలువలకు సాగు నీరు వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేసిన లింక్ గోడ కొంత మేర కూలిపోయింది. దీంతో గరప, వెంట్రప్రగడ కాలువలకు నీరు రావడం లేదని ఆ ప్రాంతాల రైతులు చెబుతున్నారు. వీటి పరిధిలో సుమారు 5వేల ఎకరాల వరకు ఆయకట్టు ఉంది. నీరు విడుదల చేస్తే.. మినుము సాగు చేస్తామని రైతులు తెలిపారు. ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

కదలని మురుగు

బాపులపాడు గ్రామ పంచాయతీలో మురుగు సమస్య పరిష్కారం దొరకని అంశంగా మారింది. నిర్వహణ లోపించడం, ప్రవాహం ముందుకు సాగకపోవడంతో ఎక్కడి మురుగు అక్కడే స్తంభించిపోతుంది. దీంతో ఎక్కడ చూసినా దుర్గంధం, దోమల బెడదతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. బాపులపాడు మార్కెట్ యార్డుకు ఆనుకుని ఉన్న ప్రధాన డ్రెయినేజీ నెలల తరబడిగా ప్రవాహం స్తంభించిపోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సత్వరమే అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.
- న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్

'చిరు వ్యాపారుల జోలికి రావొద్దు'

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: చిరు వ్యాపారుల జోలికి రావొద్దని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి చలమలశెట్టి రమేష్ పేర్కొన్నారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో పలు తాత్కాలిక దుకాణాలను ఏపీఐఐసీ అధికారులు ఇటీవల తొలగించిన నేపథ్యంలో, శనివారం ఆయన దుకాణాలను తిరిగి ప్రారంభింపజేశారు. ఏపీఐఐసీ తరపున కొందరు అభ్యంతరం తెలపగా, పొట్టకూటి కోసం రహదారి పక్కన దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారిపై జులుం చేయవద్దని సూచించారు.

ఆగిన పనులతో అవస్థలు

పశువుల ఆసుపత్రి భవనం ఇలా..

గన్నవరం (గ్రామీణం, న్యూస్‌టుడే: సగంలో ఆగిన అభివృద్ధి పనులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గన్నవరం మండలం కేసరపల్లి పశుపోషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2014లో అప్పటి ప్రభుత్వ హయాంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయని చెబుతున్నారు. ☛ కేసరపల్లిలో రూ.30 లక్షలతో నూతన పశువుల ఆసుపత్రి నిర్మాణానికి 2017లో శంకుస్థాపన చేశారు. సాధారణ ఎన్నికలకు ముందు వరకు పనులు వేగంగా చేపట్టారు. అనంతరం అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పనులు 70 శాతంలోనే నిలిచిపోయాయి. దీంతో నాలుగేళ్లుగా స్థానిక రైతు ఇంట్లోనే పశువుల ఆసుపత్రి కార్యకలాపాలు చేపడుతున్నారు. ☛ ప్రాథమిక ఆరోగ్యం కేంద్ర నిర్మాణానికి రూ.30 లక్షలతో 2018లో శంకుస్థాపన చేశారు. పనులు పట్టాలెక్కనే లేదు. ఏళ్లు గడుస్తున్నా నిలిచిన పశువుల ఆసుపత్రి భవనాన్ని అందుబాటులోకి తీసుకుని రావాలని.. ఆసుపత్రికి అనుసంధానమయ్యే మార్గాల్లో మిగిలిన భాగాన్ని పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే మూల్పూరి బాలకృష్ణ సైతం పలుమార్లు సమావేశాల్లో అధికారులకు విన్నవించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సత్వరమే పశువుల ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొని రావాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: జమాయితే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జరుగుతున్న 'పొరుగు వారి హక్కులు' కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే బోడే ప్రసాద్ దృష్టికి జేఐహెచ్ తీసుకెళ్లింది. ఈ నెల 21 నుంచి 30వ తేదీ వరకు జరిగే ఆదర్శ పొరుగువారు-ఆదర్శ సమాజం పిలుపు మేరకు పొరుగు వారి హక్కుల ఉద్యమ సాధన కార్యక్రమం ద్వారా పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే స్వీయ పరిశీలన చేసి, పరిష్కరించాలని జమాయితే ఇస్లామి హింద్ ఉయ్యూరు శాఖ కన్వీనరు అబ్దుల్ రెహమాన్ కోరారు.

పేద కుటుంబాలకు భరోసా

ఉప్పులూరు (కంకిపాడు), న్యూస్‌టుడే: వివిధ కారణాలతో ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న పేద కుటుంబాలకు తెదేపా అండగా ఉంటుందని యువ నాయకుడు బోడే వెంకటరామ్ చెప్పారు. భర్తను కోల్పోయిన ఉప్పులూరుకు చెందిన దండుగుల లక్ష్మీ కుటుంబసభ్యులను శనివారం ఆయన పరామర్శించారు. జీవనోపాధి నిమిత్తం త్వరలో టిఫిన్ బండి అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో జరిగిన అయ్యప్పదీక్షాధారుల ఇరుముడుల పూజల్లో పాల్గొన్నారు.

విజయోత్సవ సభ విజయవంతానికి పిలుపు

యనమలకుదురు, న్యూస్‌టుడే: డిసెంబరు 4న విజయవాడ నగరంలో నిర్వహించే ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్ పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించిన గోడ ప్రతిని యనమలకుదురులో బాబూజగ్జీవన్‌రామ్ యూత్ కమిటీ నేతృత్వంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మొక్కపాటి శ్రీనివాస్, నల్లూరిశేఖర్, పులిపాక ప్రవీణ్, లాం ఏసురత్నం, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తుపాను హెచ్చరికతో అప్రమత్తం

చిన ఓగిరాలలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఛైర్మన్ ప్రవీణ్ తదితరులు

కంకిపాడు: తుపాను హెచ్చరిక నేపథ్యంలో ధాన్యం రక్షణకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచినట్లు మండల ఏవో ఉషారాణి తెలిపారు. దీనిలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల సేకరణ సామర్థ్యానికి అనుగుణంగా శనివారం 8 నుంచి 15 చొప్పున టార్పాలిన్లను అందజేశారు. ఈ నెల 26 నుంచి 30 లోపు తుపాను సంభవించే అవకాశం ఉందని, వాతావరణ శాఖ సమాచారంతో రైతులను అప్రమత్తం చేస్తున్నామన్నారు. వరి కోత, నూర్పిడి పనులను చేపట్టవద్దని సూచించారు. ఈ నెల 24 నుంచి 'రైతన్నా..మీకోసం'లో భాగంగా ఇంటింటికీ వెళ్లి రైతుల సమస్యలు, సూచనలు నమోదు చేస్తామని చెప్పారు. డిసెంబర్ 3న రైతు సేవా కేంద్రాల స్థాయిలో కార్యశాల నిర్వహిస్తామని ఏవో పేర్కొన్నారు.

చినఓగిరాల (ఉయ్యూరు గ్రామీణం): ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆరబెట్టిన ధాన్యం తడవకుండా రైతులకు టార్పాలిన్లు పంపిణీ చేస్తున్నట్లు ఏఎంసీ ఛైర్మన్ కొండా ప్రవీణ్ తెలిపారు. ఉయ్యూరు మండలం చిన ఓగిరాల సొసైటి వద్ద శనివారం రైతులకు టార్పాలిన్లు పంపిణీ చేశారు. అదేవిధంగా కల్లాల్లో ఉన్న ధాన్యం రాశులను పరిశీలించారు. తెదేపా మండల అధ్యక్షుడు యెనిగళ్ల వెంకట కుటుంబరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు పాలడుగు రామకృష్ణ, డైరెక్టర్ దుర్గారావు, హరీష్, రమేష్, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ARTICLES/ SEMI-QUALIFIED STAFF REQUIRED

A reputed Chartered Accountants firm invites applications from Article Students and Candidates who have completed their Articleship for immediate engagement.

An attractive stipend / salary will be offered commensurate with merit.

Candidates who have completed Articleship and are willing to join the firm shall be required to provide a minimum commitment of two (2) years of service.

Interested candidates may forward their updated resume to:
Email: recruitments.hr@yahoo.com
Contact: 7382655516

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RACPC మంగళగిరి బ్రాంచ్, 1వ అంతస్తు, సిఎ-5, సిఎఫ్‌సి ఏరియా, హోండా షోరూమ్ వెనుక, ఆటోనగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.

స్థిరాస్తి ఇ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన

ఇఎమ్‌డి (ధరావత్తు) & ఆన్‌లైన్ డాక్యుమెంట్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 30.12.2025, మధ్యాహ్నం గం. 12-00 లకు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం నోటీసు.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్ వారిచే లాంఛనాత్మకంగా స్వాధీనత చేసుకోబడి దిగువ నిర్దేశించబడిన నియమ నిబంధనలకు లోబడి "ఎక్కడ ఉన్నది. అక్కడ అలానే" "ఏది ఉంటే అది అలానే" ప్రాతిపదికన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఇ-వేలం వెబ్ పోర్టల్ https://www.ebkray.in ద్వారా విక్రయించబడతాయి.

ఆసక్తిగల కొనుగోలుదారు ఏదైనా బ్యాంకు పనిదినములో సంబంధిత అధికారి గారి ముందస్తు అనుమతితో ఆస్తిని తనిఖీ చేసుకొనవచ్చును.

ఋణగ్రహీత : శ్రీ మణికొండ శ్రీ బాలాజీ, తండ్రి : ఎమ్. నాంచారయ్య, డి.నెం.32-2-10సి, హరిబండి శివాజీ రోడ్డు, మధు గార్డెన్స్, మొగల్రాజపురం, విజయవాడ-520010. మరొక చిరునామా : డి.నెం.48-13-3, శ్రీ వైభవ్ విల్లా, ఫ్లాట్ నెం.402, శ్రీ రామచంద్ర నగర్, ఆయుష్ హాస్పిటల్ వెనుక వైపున, విజయవాడ-520008. మరొక చిరునామా : డి.నెం.8-202 దగ్గర, శ్రీరామ్ గోల్డెన్ నెస్ట్ & శ్రీనివాస హేచరీస్ దగ్గర, చినఅవుటుపల్లి గ్రామం, గన్నవరం మండలం, కృష్ణా జిల్లా-521286

బకాయి మొత్తం : 1) HTL కు తేది.21.11.2025 నాటికి రూ.43,84,440/- (అక్షరాల నలభై మూడు లక్షల ఎనభై నాలుగు వేల నాలుగు వందల నలభై రూపాయలు మాత్రమే) + ఫ్లస్ పైన పేర్కొన్న మొత్తం పై కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వితో కలిపి చెల్లించవలెను.

స్థిరాస్తి వివరములు

కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిష్ట్రీ, గన్నవరం గ్రామం యొక్క ఆర్.ఎస్.నెం.371/2 నందు మొత్తం విస్తీర్ణం 338-8 చ॥గ॥లు స్థలం యొక్క ఉత్తరం వైపున విస్తీర్ణం 193-6 చ॥గ॥లు (161-872 మీ॥లు)లోని స్థలం. ఈ ఆస్తి శ్రీ మణికొండ శ్రీ బాలాజీ, తండ్రి : ఎమ్. నాంచారయ్య గారికి చెందినది. దస్తావేజు నెం. 6609/2018, తేది.15-09-2018 ప్రకారం హద్దులు : తూర్పు: డొంక రోడ్డు, దక్షిణం : గాలి లక్ష్మీ కిరణ్మయి గారి ఆస్తి, పడమర : పుసుకొల్లు విమల కుమారి గారి ఆస్తి, ఉత్తరం : పుసుకొల్లు విమల కుమారి గారి ఆస్తి.

రిజర్వు ధర : రూ.64,03,000/- ధరావత్తు : రూ.6,40,300/-
బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-
ఇ-వేలం తేది సమయం: 30.12.2025 మ॥ 12.00 గం॥ల నుండి
(5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో)

ఇ.ఎం.డి (ధరావత్తు) సొమ్మును నెఫ్ట్ / ఆర్ టి జియస్ ద్వారా ఇఎమ్ అకౌంట్ ఈ-ఆక్షన్ అకౌంట్ పేరున, ఖాతా నెం.42341799750, IFSC Code: SBIN0064127 నకు జమచేయవలెను.

అమ్మకం బ్యాంకు వారి నియమ నిబంధనలకు లోబడి జరుపబడును. తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా M/s PSB Alliance, https://www.ebkray.in వారి వెబ్ పోర్టల్ www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices మరియు హెల్ప్ లైన్ నెం.8291220220, హెల్ప్ లైన్ ఇ-మెయిల్ ఐడి: support.ebkray@psballiance.com మరియు ఇ-వేలము నియమ, నిబంధనలు పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరడమైనది.

ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన వివరాలకు చీఫ్ మేనేజర్, మొబైల్: 89217 68455, ఇ-మెయిల్ ఐడి: sbi.64127@sbi.co.in (లేదా) M/s శ్రీ విజయ మార్కెటింగ్ రికవరీ ఏజెన్సీ, బ్రాంచ్ ఆఫీస్, గుంటూరు, సెల్ నెం.93475 44565 మరియు హెడ్ ఆఫీస్, గుంటూరు, సెల్ నెం : 9603061724, ఇ-మెయిల్ ఐడి: srikanthdharmaraju@gmail.com వారిని సోమవారం నుండి శనివారం వరకు పనిదినములలో సంప్రదించవచ్చును.

తేది : 21.11.2025, ప్రదేశం : మంగళగిరి సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఉత్సాహంగా విద్య మహోత్సవం-2025

ఇస్రో ప్రాజెక్టు వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పోరంకి, న్యూస్‌టుడే: పోరంకి రవీంద్రభారతి గ్రీన్ స్కూల్ 43 ఏళ్ల విద్యా ప్రస్థానాన్ని పురస్కరించుకుని శనివారం ఏర్పాటు చేసిన విద్యా మహోత్సవం-2025 కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన 600 ప్రాజెక్టులను వీక్షించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో దేశానికి, సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని ఆకాంక్షించారు. ఇస్రో వీల్స్ ఆన్‌స్పేస్ ద్వారా ఉపగ్రహాలు, రాకెట్లు, అంతరిక్ష పరిశోధనలకు చెందిన ప్రాజెక్టులు విద్యార్థులు ప్రదర్శించారు. కార్యక్రమంలో రవీంద్రభారతి పాఠశాల ఛైర్మన్ వీరమాచనేని వంశీకృష్ణ, డైరెక్టర్ శాంతి, విజ్ఞాన్ భారతి రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్రహ్మణ్యం, కొడాలి రామశేషాద్రిరావు, సీఈవో గౌతమీకృష్ణ, ప్రిన్సిపల్ సాయిఅపర్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలు


సదస్సులో మాట్లాడుతున్న వైద్యుడు డాక్టర్ సమరం

పోరంకి, న్యూస్‌టుడే: నేటి ఆధునిక యుగంలో ఒత్తిడిని అధిగమించేందుకు శారీరక శ్రమ ఎంతో అవసరమని, ఇందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ప్రముఖ వైద్యుడు డాక్టర్ జి.సమరం అన్నారు. శనివారం పోరంకి భాష్యం బ్లూమ్స్‌లో నిర్వహించిన ఇంటర్‌హౌస్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడలతో నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. విద్యార్థులు జంక్ ఫుడ్‌లకు దూరంగా ఉండాలన్నారు. జీవనశైలిలో మార్పుల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. అనంతరం భాష్యం బ్లూమ్స్ జెండాలను ఆయన ఆవిష్కరించారు. క్రీడాజ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విజయవాడ జెడ్‌ఈవో జోషి, గుంటూరు జెడ్‌ఈవో వరలక్ష్మి, ప్రిన్సిపల్ మహాలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్థలాలిచ్చారు.. మౌలిక వసతులు మరిచారు..!

పెనమలూరు, న్యూస్‌టుడే: వణుకూరు జగనన్న కాలనీల వాసుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. మౌలిక వసతులు లేక అవస్థలు పడుతున్నారు. దారీ తెన్నూ లేక బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. కాలనీ-1, 2లకు వచ్చే దారుల నుంచి అంతర్గత మార్గాలు, ఖాళీస్థలాలు బురద మడుగులను తలపిస్తున్నాయి. ఇక్కడ దాదాపు 18 వేల మందికి నివేశన స్థలాలు కేటాయించారు. దాదాపు 500 కుటుంబాల వరకు నివాసం ఉంటున్నాయి. గత వైకాపా ప్రభుత్వం.. కేవలం విద్యుత్తు, ప్రధాన రహదారుల సౌకర్యాలు మాత్రమే కల్పించింది. తాగునీరు సైతం అరకొరగానే అందుతోంది. వర్షాలు కురిసినప్పుడు ఇంటి నుంచి బయటకు కాలుమోపలేని పరిస్థితి నెలకొంది. డ్రెయిన్లు లేక ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోయి చెరువుల్లా తయారవుతున్నాయి. ఈ పరిస్థితులు ఆరేడు నెలల పాటు ఉంటున్నాయి. మిగిలిన లబ్ధిదారులు నివాసాలు కూడా నిర్మించుకోలేకపోతున్నారు.

నివాసాల చుట్టూ నీరు

అమృతమూర్తికి అశ్రునివాళి

శ్రీమతి గుత్తికొండ వెంకట సుబ్బులమ్మ గారు
మరణం : 14-11-2025
కీ॥శే॥ గుత్తికొండ వెంకట్రామయ్య గారి ధర్మపత్ని

శ్లో ॥ జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ । తస్మా దపరిహార్యేర్థే న త్వం శోచితు మర్హసి ॥

మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కుమారులు	కోడళ్ళు	కుమార్తెలు	అల్లుళ్ళు
గుత్తికొండ రవీంద్ర	- కృష్ణవేణి	వీరమాచనేని విజయ సామ్రాజ్యలక్ష్మి (లేటు)	- కృష్ణ భగవానులు
గుత్తికొండ శశిధర్ (లేటు)	- శివకుమారి	పోలవరపు నిర్మలాకుమారి	- నరసింహారావు
గుత్తికొండ మోహనరావు (పసి)	- శ్రీవిజయ	గొట్టిపాటి జ్యోతికిరణ్ (లేటు)	- జయకృష్ణ (లేటు)
గుత్తికొండ లక్ష్మణరావు (పండు)	- రజిని	దోనేపూడి లక్ష్మి (బుజ్జి)	- అర్జునరావు

మనుమలు, మనుమరాండ్రు, మునిమనుమలు, మునిమనుమరాండ్రు

పెద్దకర్మ : ది. 23-11-2025 ఆదివారం ఉదయం 11 గం॥లకు విజయవాడ, బందరు రోడ్, పప్పుల మిల్లు సెంటర్ వద్ద గల ధనేకుల కళ్యాణమండపం (విఘ్నేశ్వర)లో జరుపబడును. గాన తెలియజేయడమైనది. © 98661 39375

గుడివాడ
•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

స్వామి సేవలో దేవదాయ శాఖ ఆర్‌జేసీ

మోపిదేవి, న్యూస్‌టుడే : దేవదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర ఆజాద్ శనివారం మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించారు. స్వామికి, నాగపుట్ట వద్ద పూజలు చేశారు. అవనిగడ్డ ఎస్సై-2 (మోపిదేవి ఎస్సై) నూతనంగా నియమితులైన పామర్రి గౌతమ్‌కుమార్ బాధ్యతలు చేపట్టే ముందు సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించి నాగదేవతకు పూజలు చేశారు. వారికి ఆలయ పర్యవేక్షకుడు అమ్మిశెట్టి మధుసూదనరావు స్వామి చిత్రపటాలను అందించారు. ప్రసాదాలు ఇచ్చి శేషవస్త్రాలతో సత్కరించారు.

ఆజాద్‌కు స్వామి చిత్రపటం అందిస్తున్న మధుసూదనరావు

ఉద్యోగ భరోసా కల్పించడంపై హర్షం

అవనిగడ్డ, న్యూస్‌టుడే : సుదీర్ఘకాలంగా తమకు ఉద్యోగ భరోసా లేకుండా చేసిన కాలపరిమితి జీవోను కూటమి ప్రభుత్వం రద్దు చేసిందని వీఏఓలు (బుక్ కీపర్లు) హర్షం వ్యక్తం చేశారు. శనివారం సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూరి నాని మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవటంలో భాగస్వాములై తమకు మేలు చేసిన ఎమ్మెల్యేలను కలిసి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌ను ఆయన కార్యాలయంలో కలిసి సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు తుంగల లక్ష్మి, రేపల్లె రజని, తోట రాజేశ్వరి, గాజుల వాణి, అనిత పాల్గొన్నారు.

చరవాణి అధికంగా చూస్తే విద్యార్థులకు ఇబ్బందులే

విద్యాలయ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో విజేతలకు బహుమతులు అందిస్తున్న డైరెక్టర్ వెంకట విజయభాస్కర్

విశ్వ విజ్ఞాన్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ప్రశంసా పత్రాలు చూపుతున్న విద్యార్థులు

గుడివాడ, న్యూస్‌టుడే : చరవాణి అధికంగా వినియోగించే విద్యార్థుల కేంద్రియ నాడీ వ్యవస్థపై ప్రభావం ఉంటుంది. వెన్నెముక సంబంధిత సమస్యలు, మానసిక, చలనాత్మక నైపుణ్యాల్లో ఇబ్బందులు వస్తాయని విద్యాలయ ఆంగ్ల మాధ్యమ పాఠశాల డైరెక్టర్ బొప్పన వెంకట విజయభాస్కర్ పేర్కొన్నారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని పాఠశాలలో 'ఈనాడు' ప్రతిభ పాటవ పోటీల్లో భాగంగా 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు శనివారం నిర్వహించారు. వీటిలో విద్యార్థులు అడపా నితిన్ ప్రథమ, ఎం.వి.ఎస్. పునీత్ ద్వితీయ, ఎడి కిశోర తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు డైరెక్టర్ విజయభాస్కర్, కరస్పాండెంట్ బొప్పన శాంతి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.

❖ పట్టణంలోని గౌరీ శంకరపురంలోని విశ్వ విజ్ఞాన్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బొల్లపురపు శామ్యూల్ మనోహర్, పోతర్లంక సుసన్న, అరిసెల నాగ గోపీనాథ్ వరుస విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్.భారతి రాంబాబు, ఉపాధ్యాయులు సీహెచ్ శేషు కుమారి, ఎన్.విజయకుమారి, బి.వరలక్ష్మి పాల్గొన్నారు.

అవనిగడ్డ, న్యూస్‌టుడే : విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంటే మంచిదని వక్తలు పేర్కొన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం శ్రీ చైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు పాల్గొని ప్రసంగించారు. పోటీల్లో వి.కీర్తిక, ప్రథమ, ఆర్.పార్థివిశ్వైత్య, ద్వితీయ, టి.ధన్యశ్రీ, తృతీయ స్థానాలు సాధించారు. అనంతరం ప్రిన్సిపల్ రమేష్ బాబు విజేతలకు బహుమతులు అందజేసి..వారిని అభినందించారు.

విజేతలతో శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపల్ రమేష్‌బాబు

ఎన్‌సీసీ క్యాడెట్ల ర్యాలీ

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే : స్థానిక జీకాసీకి చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు శనివారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎన్‌సీసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. బస్టాండ్ కూడలిలో మానవహారంగా నిలిచారు.

అవనిగడ్డ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్‌సీసీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ సీహెచ్ నాగరాజు (అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్), మాట్లాడుతూ ఎన్‌సీసీ ఆవిర్భావం, దాని లక్ష్యాలు వివరించారు.

గుడ్లవల్లేరు : ర్యాలీ చేస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

అన్నదాతకు భరోసా

- రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు
- అవనిగడ్డ నియోజకవర్గంలో 55 ఏర్పాటు

అవనిగడ్డ గ్రామీణ, మోపిదేవి న్యూస్‌టుడే

సాధారణ రకం క్వింటా :	రూ.2,369
75 కిలోల బస్తా :	రూ.1,777
గ్రేడ్ రకం క్వింటా :	రూ.2,389
75 కిలోల బస్తా :	రూ.1792

రాష్ట్ర పౌర సరఫరా సంస్థ ఆధ్వర్యంలో ఖరీఫ్ కాలానికి సంబంధించి రైతులు పండించిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాలు, వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. రైతులు తమ పంటను నేరుగా రైతు సేవా కేంద్రాల ద్వారా అమ్ముకోవచ్చు. అయితే రైతుకు బ్యాంకు ఖాతా ఉండాలి.

చల్లపల్లిలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

గోనె సంచుల వినియోగానికి సంచికి 40 కిలోల చొప్పున రూ.4.74, హమాలీ ఛార్జీలు క్వింటాకు రూ.22 చెల్లించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రవాణా ఛార్జీలు జిల్లా వారీగా నిర్ణయించిన రేట్ల ప్రకారం చెల్లిస్తారు.

అవనిగడ్డ నియోజకవర్గంలో ఈ ఖరీఫ్ కాలానికి ధాన్యం కొనేందుకు 55 కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అవనిగడ్డ మండలంలో 03, నాగాయలంకలో 09, కోడూరు 11, మోపిదేవిలో 11, చల్లపల్లిలో 09, ఘంటసాల 12 ఉన్నాయి.

నియోజకవర్గంలోని మోపిదేవి, చల్లపల్లి, ఘంటసాల మండలాల్లో వరికోత యంత్రాలతో ధాన్యం నూర్పిళ్లు చేస్తున్నారు. యంత్ర పరికరం ద్వారా నూర్పిన ధాన్యం తేమ శాతం ఎక్కువగా ఉండటంతో జాతీయ రహదారి 216పై, ఆర్‌అండ్‌బీ రహదారులపై రైతులు ధాన్యం ఆరబోస్తున్నారు.

నియోజకవర్గంలోని అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల్లో మరో పది రోజుల్లో వరి కోతలు ప్రారంభించేందుకు అన్నదాతలు సమాయత్తం అవుతున్నారు.

నగదు బ్యాంకు ఖాతాకు జమ: రైతు సేవా కేంద్రాల ద్వారా విక్రయిస్తే గంటల వ్యవధిలో సొమ్ము రైతుల బ్యాంకు ఖాతాలకు జమ అవుతున్నట్లుగా సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు జాప్యం లేకుండా నగదు ఇవ్వడం గతంలో ఏ ప్రభుత్వం చేయలేదని వారు ఆనందంతో చెబుతున్నారు.

వాట్సాప్ నంబరుతో.. అన్నదాతలు ధాన్యం అమ్మేందుకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం వాట్సాప్ నంబరు 73373 59375 కేటాయించింది. రైతులు నేరుగా ఆ నంబరుతో సరైన మార్గదర్శనం పొందవచ్చు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు వరి పంట కోయవద్దు. రైతు సేవా కేంద్రాల ద్వారా టార్పాలిన్ పట్టలు పొందవచ్చు. నియోజకవర్గంలో ఇప్పటికే 3,798.8 మెట్రిక్ టన్నుల ధాన్యం కొని రైతులకు రూ.8.15 కోట్లు వారి బ్యాంకు ఖాతాలకు జమ చేశాం. **- మండలి బుద్ధప్రసాద్, ఎమ్మెల్యే**

మండల సమావేశానికి హాజరుకారా?
అధికారుల తీరుపై సభ్యుల అసంతృప్తి

పమిడిముక్కల, న్యూస్‌టుడే : స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశానికి పలువురు అధికారులు హాజరుకాక పోవటంపై సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత సమావేశానికి 24 శాఖలకుగాను 11 మంది మాత్రమే హాజరయ్యారు. ముఖ్యమైన రెవెన్యూ, పశు వైద్య, విద్య ఇతర శాఖ అధికారులు హాజరు కాలేదని, పంట నష్ట పరిహారం జాబితాల గురించి అడుగుదామంటే పక్కనే ఉన్న రెవెన్యూ కార్యాలయం నుంచి కూడా ఎవరూ రాలేదంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరైన అధికారులు తమ శాఖల వివరాలు తెలిపారు. ఎంపీపీ కాసాని వేద సుప్రజ, ఎంపీడీవో వెంకట రామరాజు, వైస్ ఎంపీపీ కె.మహేష్, కో-ఆప్షన్ సభ్యుడు మీర్జా దియానత్ అలీ పాల్గొన్నారు.

మహిళలకు వృత్తి విద్యాకోర్సుల్లో ఉచిత శిక్షణ

పామర్రు (గ్రామీణం, న్యూస్‌టుడే : పామర్రు మండలం నిమ్మకూరు నందమూరి తారక రామారావు వైద్యశాలలోని మహిళా సాధికారత కేంద్రంలో మహిళలకు వృత్తి విద్యాకోర్సుల్లో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నామని ప్రాంగణం జిల్లా అధికారిణి జుబేదా పర్వీన్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 నుంచి 35 వయసు కలిగి పదో తరగతి.. ఆపై చదివిన వారికి ఉచితంగా వసతి, సౌకర్యాలతో వివిధ కోర్సుల్లో శిక్షణ ఇస్తామని, 89195 75259 నంబరులో సంప్రదించాలని కోరారు.

ధాన్యం కొనుగోళ్లలో సమస్యలొస్తే చెప్పండి

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రస్తుత ధాన్యం కొనుగోళ్లలో పామర్రు నియోజకవర్గ పరిధిలో ఎవరికైనా సమస్యలొస్తే విషయాన్ని తన దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తానని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నదాతలకు భరోసా ఇచ్చారు. శనివారం పామర్రు మండలం కురుమద్దాలి రైతు సేవా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై సిబ్బందిని నుంచి ఆరా తీసి రికార్డులు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా అంతర్ జిల్లాల మిల్లులు లింక్ చేస్తున్నామని.. ఈ విధానం సోమవారం నుంచి అందుబాటులోకి రానుందన్నారు. కొనుగోళ్ల ప్రక్రియలో ఏ అధికారి అయినా స్పందించకపోయినా, ఏదైనా ఇబ్బంది వచ్చినా ఆ అధికారికి మీరు రెండు గంటలు సమయం ఇవ్వండి.. అయినా ఇబ్బంది తొలగకపోతే తన ఫోన్ నంబరు 97059 12243కు కాల్ చేసి చెప్పాలని కోరారు. 24 గంటల్లో సమస్య పరిష్కరించే బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు డీసీ ఛైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కురుమద్దాలిలో సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే కుమార్ రాజా

రూ.12 కోట్లతో విద్యుత్తు శాఖలో అభివృద్ధి పనులు

గుడివాడ, న్యూస్‌టుడే : గుడివాడ డివిజన్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.12 కోట్లతో విద్యుత్తు శాఖలో పలు అభివృద్ధి పనులు చేస్తున్నట్లు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ప్రజావేదికలో విద్యుత్తు శాఖ అధికారులతో అభివృద్ధి పనులపై శనివారం సమీక్ష నిర్వహించారు. ఇందులో ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో నాణ్యమైన విద్యుత్తు అందించడానికి పనులు చేపట్టామన్నారు. నేటికి రూ.6 కోట్లతో నూతన నియంత్రికలు ఏర్పాటు చేసి సరఫరా అందిస్తున్నామని చెప్పారు. మరో రూ.3.08 కోట్లతో పలు ప్రాంతాల్లో తీగల ఏర్పాటు, నియంత్రికలు అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. నందివాడ నుంచి పుట్టగుంట వరకు రూ.1.50 కోట్లతో 33 కేవీ ఇంటర్ లింకింగ్ లైన్లు, రూ.16 లక్షలతో నందివాడ గ్రామంలో పలు పనులు చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో గుడివాడ డివిజన్ ఈఈ జి.బి.శ్రీనివాసరావు, ఏడీఏలు బాబిరాజు, రూరల్ కిరణ్, బాబు, పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాము

ఫార్మసీ వారోత్సవాల ముగింపు

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే : స్థానిక వీవీ ఫార్మసీ కళాశాలలో వారం రోజులుగా నిర్వహించిన ఫార్మసీ వారోత్సవాలు శనివారం ముగిశాయి. చివరి రోజు కార్యక్రమానికి రాజమండ్రి వికాస్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.సుమలత ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య రంగంలో ఫార్మసిస్టుల పాత్ర, ప్రాధాన్యం, పరిశోధనల ఆవశ్యకతను వివరించారు. వారం రోజులుగా పలు అంశాలపై విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు ఏపీప గుడ్లవల్లేరు శాఖ అధ్యక్షుడు డాక్టర్ పి.రవీష, పరిమళ, నాగూర్ మీరావలి తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో ప్రిన్సిపల్ లక్ష్మణరావు, సుమలత

భవనం.. కూలిందా ప్రాణాపాయం

నాగాయలంక తహసీల్దారు కార్యాలయ ఆవరణలోని శిథిల భవనం.. కార్యాలయానికి వచ్చే ప్రజలకు భయాందోళన కలిగిస్తోంది. తీర ప్రాంత వనరుల కార్యాలయ నిర్వహణకు 2008లో దీన్ని నిర్మించారు. తర్వాత కార్యాలయాన్ని మరో భవనంలోకి తరలించగా దీన్ని వినియోగించడం లేదు. దీంతో శిథిలావస్థకు చేరింది. పై కప్పు పెచ్చులూడి ఇనుప చువ్వలు కనిపిస్తున్నాయి. గోడలు బీటలు వారాయి. భవనంపై మొక్కలు చెట్లుగా ఎదిగి గోడలు ధ్వంసం చేస్తున్నాయి. అధికారులు స్పందించి భవనాన్ని తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

–నాగాయలంక, న్యూస్‌టుడే

రహదారులపై విక్రయాలు.. రాకపోకలకు తిప్పలు

చల్లపల్లి, న్యూస్‌టుడే : మండలంలో చల్లపల్లి, లక్ష్మీపురంలో రెండు చేపల విక్రయ కేంద్రాలను మత్స్యశాఖ అధికారులు నిర్మించారు. పదేళ్లుగా అవి నిరుపయోగంగా ఉన్నాయి. దీంతో లక్ష్మీపురం సెంటర్‌లో, రామానగరం చేపల విక్రయ కేంద్రం ఎదురుగా రహదారులపై చేపలు, రొయ్యల అమ్మకాలు సాగిస్తున్నారు. చల్లపల్లిలో చల్లపల్లి- నడకుదురు, చల్లపల్లి- మచిలీపట్నం రహదారుల్లో విక్రయాల వల్ల వాహనాల రాకపోకలకు ఇబ్బంది అవుతోంది. స్థానికులు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి.. చేపల విక్రయాల కేంద్రాల్లో అమ్మకాలు సాగించే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

బీటలు వారింది.. ప్రమాదాలు కలిగిస్తోంది

స్థానిక మూడో వార్డు గుర్రపు చెరువు చుట్టూ మూడు వైపులా రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన సిమెంటు రహదారి ప్రారంభంలో బీటలు వారింది. నాణ్యత లోపం అని అప్పట్లో ఆ ప్రాంత ప్రజలు ఆరోపించారు. అయితే ఇప్పటి వరకు ఒకటి, రెండుసార్లు బీటలు వారిన ప్రదేశాలను సిమెంటు, కంకరతో పూడ్చించారు. అయినా మళ్లీ సమస్య వచ్చిందని, రహదారిపై రాకపోకలు సాగించడం నరకంగా మారిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. –అవనిగడ్డ, న్యూస్‌టుడే

కుంగిన రహదారి

విద్యార్థులకు నాసా కిట్ల పంపిణీ

గుడివాడ : నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) వారి ప్రాజెక్టుల పట్ల 24 మంది ఆసక్తి కనబర్చడం అభినందనీయమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో శనివారం 24 మందికి నాసా వారు అందించిన కిట్లను ఆయన పంపిణీ చేశారు. ప్రిన్సిపల్ విజయ్ భాస్కర్, అకడమిక్ డీన్ డి.మీనాచారి, సీ బ్యాచ్ ఇన్‌ఛార్జి డి.సుధారాణి పాల్గొన్నారు.

ప్రత్యక్ష జ్ఞానంతో అద్భుత నైపుణ్యం

గుడివాడ, న్యూస్‌టుడే : విద్యార్థులకు ప్రత్యక్ష జ్ఞానం అందించి విద్యా బోధన చేస్తే అది జీవితాంతం గుర్తుంటుందని ఎంఈవో బి.బాలాజీ పేర్కొన్నారు. స్థానిక ఎస్‌జీఆర్‌కే ప్రభుత్వ ఉన్నత పాఠశాల సముదాయ సమావేశం శనివారం స్థానికంగా నిర్వహించారు. ఎన్టీఆర్ కాలనీకి చెందిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని బడే భాగ్యలక్ష్మి 4వ తరగతి తెలుగులో 'సంక్రాంతి' పాఠాన్ని బోగి మంటలు వేసి, రేగుపండ్లు, గొబ్బెమ్మలు ఉంచి.. ముగ్గులు వేసి విద్యార్థులకు బోధించారు. సముదాయ ఛైర్మన్ డి.శ్రీనివాసన్, ప్రధానోపాధ్యాయిని కె.రజని, కార్యదర్శి ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు

పాఠం సారాంశం వివరిస్తున్న ఉపాధ్యాయిని

ప్రమాదాలు జరుగుతున్నా లెక్క చేయరా?

వీరంకిలాకు (పమిడిముక్కల), న్యూస్‌టుడే : పరిమితికి మించి ప్రయాణికులతో వెళుతున్న ఆటోలను శనివారం పమిడిముక్కల ఎస్సై బి.శ్రీను ఆపి.. ప్రయాణికులకు సూచనలు చేశారు. శనివారం 18 మంది మహిళా కూలీలతో వెళుతున్న ఆటోను ఆపి.. అందులోని వారికి ఇటీవల మండలంలోని ముళ్లపూడి వద్ద పరిమితికి మించిన ప్రయాణికులతో వెళుతున్న ఆటో పల్టీ కొట్టి పలువురు గాయపడిన చిత్రాలను చరవాణిలో చూపారు. ఇప్పటికైనా మారాలని, లేదంటే ఆటో చోదకుడితో పాటు ఆటోలోని వారికి కూడా జరిమానా విధిస్తానంటూ హెచ్చరించారు. మధ్యలో ఆపివేస్తే మహిళలు ఇబ్బంది పడతారని, ఈసారి పరిమితికి మించి ఆటోలో ఎక్కించుకున్నట్లు కనిపిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని చోదకులను హెచ్చరించారు.

కూలీలకు సూచిస్తున్న ఎస్సై శ్రీను

వరి కోతలు వాయిదా వేసుకోవాలి

నాగాయలంక, న్యూస్‌టుడే : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి కోస్తాంధ్రలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో మండలంలోని రైతులు వరి కోతలను ఈ నెలాఖరు వరకు వాయిదా వేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎ.సంజీవ్ కుమార్ సూచించారు. తప్పనిసరి పరిస్థితుల్లో కోతలు కోయాలనుకుంటే సమీప రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలని కోరారు. వరి కంకులు గింజ కట్టక ముందే త్వరపడి కోతలకు సిద్ధం కావొద్దని ఏఓ సూచించారు.

మద్దతు ధరకే ధాన్యం కొనుగోళ్లు

పెదపారుపూడి, న్యూస్‌టుడే : రైతుల వద్ద ప్రభుత్వ ధరకే ధాన్యం కొనాలని తహసీల్దారు శ్రీనునాయక్ అన్నారు. మండలంలోని వెంట్రప్రగడలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది రైతులు నమోదు చేసుకున్న రిజిస్ట్రేషన్ ప్రకారం ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు. యంత్రాలతో కోసిన ధాన్యాన్ని రైతులు ఆరబెట్టి తేమ శాతాన్ని తగ్గించుకుంటే ధర ఎక్కువ రావడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోవాలని ఆయన సూచించారు. ఆర్.ఐ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

విశేష పూజలు

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే : పులిగడ్డలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు చేశారు. పంచామృత గోక్షీర అభిషేకాలు చేసి, పట్టు వస్త్రాలు, పూలదండలతో అలంకరించారు.

భాజపా మొవ్వ మండలాధ్యక్షుడిగా శ్రీమన్నారాయణ

మొవ్వ (కూచిపూడి), న్యూస్‌టుడే : భాజపా మొవ్వ మండలం అధ్యక్షుడిగా కాజ గ్రామానికి చెందిన జోగి శ్రీమన్నారాయణను శనివారం మొవ్వలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్ నియామక పత్రాన్ని జోగికి అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగల మురళి, ఏఎంసీ ఛైర్మన్ దోనేపూడి శివరామయ్య, పార్టీ నాయకులు పాలన అశోక్ కుమార్, తాతా హరికృష్ణ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్యసాయి జన్మదిన కార్యక్రమం నేడు

అవనిగడ్డ : దివిసీమ ఉప్పెన బాధితులను ఆదుకోవటానికి సేవాదళంతో దివిసీమకు వచ్చిన మహనీయుడు పుట్టపర్తి సత్య సాయిబాబా అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. బాబా జన్మదినం సందర్భంగా స్థానిక వంతెన కూడలిలో ఆదివారం ఉదయం 9.30 గంటలకు కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఆర్ఎంపీల నూతన కార్యవర్గ ఎన్నిక

పామర్రు : పామర్రు ఆర్ఎంపీల నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. సంఘ అధ్యక్షుడిగా పి.అశోక్‌కుమార్, కార్యదర్శిగా మోపిదేవి శివశంకర్, కోశాధికారిగా ఎం.వెంకటేశ్వరరావు, సభ్యులుగా బి.సుబ్రహ్మణ్యం, దారం వెంకటేశ్వరరావు, పాషా, కె.పద్మజ, మంతెన ఇంద్రానిలను ఎంపిక చేశారు. ముఖ్య అతిథిగా రూరల్ వైద్య సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు నందూరు ఉమాశంకర్ పాల్గొని సూచనలు చేశారు. కార్యక్రమంలో పి.శ్రీనివాసరావు, కె.వెంకటేశ్వరరావు, నాగచంద్రశేఖర్, ప్రదీప్‌కుమార్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి విరాళం

ద్వారకాతిరుమల : ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం సమకూరింది. కృష్ణా జిల్లా తోటవల్లూరుకు చెందిన టి.కృష్ణకుమార్ ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో శనివారం జమ చేశారు. ఈ సందర్భంగా ఆలయ సూపరింటెండెంట్ హయగ్రీవాచార్యులు దాతను ప్రత్యేకంగా అభినందించి స్వామి ప్రసాదాలు, నిత్యాన్నదాన పత్రాన్ని అందజేశారు.

శిక్షణ ప్రవేశ రుసుం చెల్లింపు

కూచిపూడి : కూచిపూడిలోని శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్తు ప్రాచ్యోన్నత పాఠశాల విద్యార్థులు పదిమందికి కూచిపూడి నృత్యం నేర్చుకునేందుకు అవసరమైన ప్రవేశ రుసుం మొత్తం రూ.5,500 శ్రీరవిప్రకాష్ సిలికానాంధ్ర హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, కూచిపూడి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జె.హనుమకుమార్ అందజేశారు. ఆయన్ను ప్రధానోపాధ్యాయిని అమిరెడ్డి అనుపల్లవి, ఉపాధ్యాయ బృందం, కమిటీ సభ్యులు అభినందించారు.

ఆలయ అభివృద్ధికి వితరణ

పామర్రు : గంగానమ్మ ఆలయ అభివృద్ధికి హైదరాబాద్‌కు చెందిన పార్వతి ఆమె తండ్రి కుంజేటి కృష్ణారావు జ్ఞాపకార్థం శనివారం రూ.10 వేల విరాళాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బొమ్మారెడ్డి రాముకు అందించారు.

సామగ్రి కొనుగోలుకు..

చల్లపల్లి : డాక్టర్ పట్టాభి రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్, ఐఆర్‌సీఎస్ జిల్లా కార్యాలయంలో వినియోగానికి స్టీలు భోజనం పళ్లాలు, టిఫిన్ ప్లేట్లు, స్టీలు గ్లాసులు, టీ గ్లాసుల కొనుగోలుకు స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్త వేమూరి అర్జునరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వేమూరి మురళి రూ.8,125 మొత్తాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా ఛైర్మన్, స్వచ్ఛ చల్లపల్లి రథసారథి డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్‌ను కలిసి అందజేశారు.

స్వామిత్వ సర్వే సత్వరం పూర్తి చేయండి

మొవ్వ : మొవ్వ మండలంలో తొలి విడతగా ఎంపిక చేసిన ఆరు గ్రామాల్లో వారం రోజుల్లో స్వామిత్వ సర్వే పూర్తి చేయాలని ఎంపీపీ దయ్యాల సుహాసిని సూచించారు. మొవ్వ మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పెదపూడి, యద్దనపూడి, చినముత్తేవి, అవురుపూడి, గూడపాడు, వేములమడలో గృహ స్థలాలకు సంబంధించి సర్వే నిష్పక్షపాతంగా చేయాలని, సర్వే తర్వాత వారికి ప్రాపర్టీ కార్డులు అందజేస్తామన్నారు.

పామర్రు : పామర్రు పంచాయతీ పరిధిలో స్వామిత్వ సర్వేను శనివారం ఉయ్యూరు డీఎల్పీవో రాజేష్ ఆకస్మికంగా పరిశీలించారు. సర్వే స్థితిని తెలుసుకుని స్టాండింగ్ మీటింగ్ నిర్వహించి సిబ్బందికి సూచనలు చేశారు.

నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాల్సిందే

గుడివాడ : కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను తొలగించి, వాటిని నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి అమల్లోకి తెచ్చిందని, వెంటనే వాటిని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌సీపీ రెడ్డి డిమాండ్ చేశారు. గుడివాడ పట్టణం శ్రీనివాస్ సెంటర్‌లో సీఐటీయూ, ఇతర కార్మిక సంఘాలతో కలిసి నిరసన చేపట్టారు.

సంస్థ అభివృద్ధిలో సంస్థాగత నడవడిక కీలకం

గుడివాడ, న్యూస్‌టుడే : సంస్థ అభివృద్ధి చెందాలంటే దాని సంస్థాగత నడవడిక కీలకమని ఏపీ స్టేట్ జియో టీం లీడ్ మేనేజర్ ఎస్.సనాతన్ పేర్కొన్నారు. స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాల కెరీర్ గైడెన్స్ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో సంస్థాగత నడవడికపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంస్థాగత నడవడిక అంటే సంస్థలో వ్యక్తుల వ్యవహార శైలిపై క్రమబద్ధమైన అధ్యయనం చేయడమే అన్నారు. ఆ పరిజ్ఞానంతో వ్యక్తికి, సంస్థకు మధ్య సమన్వయం ఏర్పరచుకోవచ్చని చెప్పారు. కళాశాల పాలక వర్గ అధ్యక్షుడు ఎల్ఆర్‌కే ప్రసాద్, సెక్రటరీ కె.ఎస్.అప్పారావు, ప్రిన్సిపల్ డాక్టర్ పీజేఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ బీఎస్ఎస్ పద్మజ పాల్గొన్నారు.

ఓం శ్రీ సాయిరాం
భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి
శతవర్ష జన్మదినోత్సవ వేడుకలు
Y.RAVEENDRA NATH
Advocate, Gudivada

శ్రీ సత్యసాయి బాబా శత జన్మదినోత్సవ శుభాకాంక్షలు
శ్రీ ఉషోదయ
చేనేత, హస్తకళా మేళా
అఖిల భారత హస్తకళా, చేనేత వస్త్రప్రదర్శన & అమ్మకం
కొద్ది రోజులు మాత్రమే
పోచంపల్లి, మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల, కాటన్ సిల్క్ చీరలు, డ్రెస్ మెటీరియల్స్, బెడ్ షీట్స్, ఖాదీ వస్త్రాలు, అలంకృత ఆభరణాలు మొ॥నవి లభించును.
Exhibition cum Sale
వేదిక : ఆర్యవైశ్య కళ్యాణ మండపము, శరత్ టాకీస్ దగ్గర, గుడివాడ
సమయం : ఉదయం 10-00 గం॥ల నుండి రాత్రి 9-00 గం॥ల వరకు
పాత పట్టుచీరలు కొనబడును.

(c) eenadu

EENADU e Classifieds

JOBS

శ్రీశ్రీశ్రీ హోటల్, ఖమ్మం నందు పనిచేయుటకు నార్త్ ఇండియన్, చైనీస్ మాస్టర్స్ కావలెను. సంప్ర॥ 9949911636.

జైగణేష్ సెక్యూరిటీ విజయవాడలో ఫీల్డ్ ఆఫీసర్స్ (Ex. సర్వీస్‌లో సివిల్) కావలెను. జీతం: 35,000- PF+ ESI సంప్ర: 79933 22229.

దేవాన్ష్ గ్రూప్స్ కొలనుకొండలో కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టుకు 5 సం.ల అనుభవంగల మార్కెటింగ్‌స్టాఫ్ M/F కావలెను. కన్‌స్ట్రక్షన్ ఫీల్డ్ వారికి ప్రాధాన్యత. Salary 18,000/- నుండి 25,000/- వరకు సం. ✆ 87900 21648

వ్యవసాయ యంత్రాల షోరూమ్‌లో టెక్నీషియన్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతభత్యాలు ఇవ్వబడును. మాగంటి ఎంటర్‌ప్రైజెస్, పటమట, VJA ✆ 99896 62172.

హోటల్ కోసం|| అనుభవంగల క్యాషియర్, కిచెన్ సూపర్ వైజర్, స్టోర్ కీపర్, అకౌంటెంట్, వాచ్‌మెన్ కావలెను. ✆ 99856 59070.

Teachers for 6 to 10th Telugu, Hindi, English & Social, Study Hours, Spoken English, Computer faculty, Art Craft & Drawing Teachers. ✆ 80745 28582.

Wanted MBA Marketing/ Business Development/ Supply chain management to work a reputed company at Guntur. Mini 2 years experience. Contact: 91333 99257.

VJA Kanuru Wanted Computer Operators, Accountants, Vice Principals, Incharges & Wardens Sri Gowtham Jr. College. ✆ 94947 42303, 96425 58058.

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

Wanted Female Telecallers for Education Consultancy at Vijayawada Fluency in Eng. Qul Degree. 15K Salary. 93478 91899

రామకృష్ణ గ్రూప్ VJA HYD. న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+మంచిజీతం . ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+ మంచి జీతం 99087 69888, 95420 47788

అలంకార్ థియేటర్ దగ్గర సైట్‌కి సె.గార్డ్స్, 12 గం. డ్యూటీ, జీతం: 15K & తుళ్ళూరులో సె. సూ.వైజర్స్-3 (ఎకామిడేషన్ ఫ్రీ) కావలెను. ✆ 93911 11702.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+ వ+ జీతం. ✆ 95025 91122.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 74186 99978 (AP), 74184 77742 (TG)

ఐశ్వర్య గోల్డ్ కంపెనీ నందు వర్క్ చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ మరియు ఫ్రాంఛైజెస్ ఇవ్వబడును. Con: 99495 63945.

కంకిపాడు యందు స్థిరాస్తికి సంబంధించిన దస్తావేజులు టైప్ చేయడానికి అనుభవం కలిగిన DTP ఆపరేటర్స్ కావలెను. ✆ 92462 97979.

విజయవాడ లయోలా కాలేజ్ దగ్గర హాస్పిటల్ నందు ల్యాబ్ టెక్నీషియన్స్ ★ రిసెప్షనిస్ట్ ★ PRO ★ PA ★ ఫార్మాసిస్ట్ **కావలెను.** ✆ 81426 66222.

విజయవాడలోని ప్రముఖ విద్యాసంస్థలో Telecallers కావలెను. అర్హత: Any Degree, జీతం: 12,000 to 25,000 ✆ 94417 25617

CCTV **కెమెరాలు** ఫిట్టింగ్ కాన్ఫిగరేషన్ ఇన్‌స్టలేషన్ ట్రైనింగ్ కోర్స్ కేవలం 15 రో. మాత్రమే. కోర్స్ తరువాత ప్లేస్‌మెంట్. టెక్నికల్ స్టాఫ్ కావలెను. 94942 33533

Sales Exe's కావలెను Vja, తిరువూరు, గన్నవరం, Penamaluru, మైలవరం, జగ్గయ్యపేట, నందిగామ. జీతం+ ఇన్సెంటివ్. వ: 35 లోపు. ✆ 98492 77733.

ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు రూమ్‌సర్వీస్ బాయ్స్ కావలెను భోజనం+ వసతి కల్పించబడును, విజయవాడ. ✆ 90104 45678, 99666 61817.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు వర్క్‌చేయుటకు అకౌంటెంట్స్ (M) ★ సూపర్ వైజర్స్-2 (Age: 35 లోపు) ★ రిసెప్షనిస్ట్-1 (Qul: ఇంటర్, డిగ్రీ) కావలెను. ✆ 80965 56789.

విజయవాడలో బ్యాంకు వేల్యూర్ ఆఫీసు నందు పనిచేయుటకు Diploma Civil Engg. కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. C: 9505799599.

అమెరికా వీసా ఉన్నవారు వంటపని చేయుటకు, బాబుని చూసుకొనుటకు కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ఆసక్తిగలవారు కాల్ చేయండి. ✆ 99850 84364.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 98662 52220

గవర్నరుపేటలోని ఆయుర్వేదిక్ AC Show roomనందు పనిచేయుటకు షోరూం ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Data Entry మరియు కంప్యూటర్‌నందు అనుభవం కలిగిన అభ్యర్థులు సంప్రదించవలసిన అడ్రస్: మన్‌ఫార్ ఆయుర్వేదిక్ డ్రగ్స్ # 27-11-37, దూబగుంటవారివీధి, గవర్నరుపేట, విజయవాడ. ఇంటర్వ్యూ జరుగుతేది: 25-11-25, మంగళవారం సాయంత్రం 6 గం.లకు.

EXP **నర్సులు/** ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 99665 68882, 99634 89661.

Castrol **ఆయిల్** డిస్ట్రిబ్యూటర్ విజయవాడకు వ్యాన్‌తో వెళ్లి స్టాక్ లోడింగ్/ అన్‌లోడింగ్ చేయుటకు చురుకైన యువకులు కావలెను. ✆ 94939 39411.

కార్పొరేట్ సంస్థలో మేనేజర్స్‌గా పనిచేయుటకు RTD & హౌస్‌వైఫ్స్ కావలెను. రోజుకు 3గం|| పనిచేస్తూ నెలకు అధిక ఆదాయం సంపాదించండి. 9963213247

ప్రముఖ యాడ్ ఏజన్సీలో పనిచేయుటకు ఫొటోషాపి, కొరల్‌డ్రాలో అనుభవం గల డిజైనర్ Part-time కావలెను. ✆ 98663 33787.

యాడ్స్ N లీడ్స్ డిజిటల్ మార్కెటింగ్ ఏజెన్సీ. మాక్రియేటివ్ టీమ్‌లో పనిచేయడానికి డిజైన్ & వీడియో ఎడిటింగ్‌లో నైపుణ్యం ఉన్న క్రియేటివ్ ప్రొఫెషనల్స్ కావలెను. Photoshop, Illustrator, CorelDraw, InDesign, Adobe Premiere, After Effects. అనుభవానికి తగ్గట్టుగా ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 63026 36409

ఆఫీస్‌బాయ్ కం॥ హెల్పర్ గత 40 సం|| నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలో పనిచేయుటకు వ: 45 సం||లోపు 10th P/F. ✆ 9676116243

ఫంక్షన్‌హాల్స్/ రిసార్ట్స్‌లో అనుభవం గల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ (Male), ఆఫీస్ అసిస్టెంట్ కమ్ Accountant (M) any డిగ్రీ మరియు వాచ్‌మెన్ ఫ్యామిలీ కావలెను. ✆ 80193 33377.

విజయవాడలో ఆటోమొబైల్ ఫైనాన్స్ కంపెనీలో ఫైనాన్స్ కలెక్షన్ చేయుటకు టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్సు గల మేల్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ✆ 92478 64544

గొల్లపూడిలో హోల్‌సేల్ ఆయిల్ దుకాణం నందు పనిచేయుటకు లేడీస్ కావలెను. అర్హత ఇంటర్. సంప్రదించండి. ✆ 98486 10316

ప్రముఖ సిగరెట్ కంపెనీ బ్రాండ్స్ విక్రయించుట కొరకు 2 వీలర్ కలిగిన సేల్స్‌మ్యాన్‌లు విజయవాడసిటీలో తిరుగుటకు కావలెను. ✆ 94935 21242/ 77801 31516

కానూరు ఆటోనగర్‌లోని ప్రముఖ గ్లాస్ ఇండస్ట్రీలో పనిచేయుటకు టెలికాలర్స్ కావలెను. ఏదైనా డిగ్రీ వారికి ప్రాధాన్యత ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 98481 62965

MARKETING/ SALES

Wanted Agents for Booking of orders on 25% Commission basis. Items Brass Locks, Key Chains, School Items. Contact: 9837181654, 8909292238. Fine Lock Company, Aligarh- 202001 (UP).

FACULTY/ TEACHERS

Wanted Teachers: Pre Primary, PET, I, II, III Classes. T.T.I.A.A. E.M. High School, Bhavanipuram, VJA. ✆ 96189 70405, 87905 91440.

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

Wanted P.S.Teacher & Computer Teachers. Cont: Kommareddy (EM) High School, Bantumilli, Krishna Dist. ✆ 98480 63355.

DRIVERS

SSC **చదివి** లైసెన్స్ కలిగిన అనుభవంగల Dost గూడ్స్ బండి నడుపుటకు డ్రైవర్ కావలెను. జీతం + బేటా ఇవ్వబడును. సంప్ర ✆ 94939 39411.

విజయవాడ, పటమట ఏరియాలో పనిచేయుటకు కనీసం 10 సం॥లు అనుభవం గల 40 సం॥లు దాటిన
కారు డ్రైవర్ కావలెను
టైమింగ్స్ ఉ॥ 8 గం॥ నుండి రా॥ 9 (విజయవాడ లోకల్ వారు మాత్రమే)
✆ 94911 23645

VJA **అమ్మా** కళ్యాణమండపం దగ్గర్లో ఇంజనీరుగారి కారు నడుపుటకు 10 సం|| అనుభవం ఉన్న డ్రైవరు కావలెను. దగ్గర్లో ఉన్నవారికి ప్రాధాన్యత. ✆ 98485 27537

ACCOUNTING

Accountants & Store Keepers with 5 years experience to work in Jharkhand construction sites. WhatsApp resume to: 9502393999.

ENGINEERING

CIVIL ENGINEERS with 5 yrs exp. to work in Jharkhand Thermal Power Plant. CISCONS Pvt. Ltd, . WhatsApp resume to: 9502393999.

HOSPITALITY

Pulse Cafe and bakery shops at Mangalagiri Premises Manager post, South Indian cook. North Indian cook Cleaning Sweepers staffs Food supply staff Bill counter staff Security staff Minimum 5 years experience. Contact No: 9885711313

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

Book your 5 lines Classified Colour Rs.1200/- | 3Ads Package Rs.3250/-

5 lines Classified B/W Rs.1025/- | 3Ads Package Rs.2575/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

PH: 98496 97616

రైతు బజారు రోడ్డులోకి రావాలంటేనే వాహన చోదకులు భయపడిపోతున్నారు

రహదారికి ఇరువైపులా ఆక్రమించడంతో డివైడర్ మధ్యలోంచి దూసుకుపోతున్న లారీ

ఆక్రమించి.. ఆపై దాడులకు తెగించి!

రహదారిపై చిరు వ్యాపారం చేసుకుని వచ్చే డబ్బులతో బతుకుతారని చనువిస్తే.. క్రమంగా దుస్తులు.. ఆపై పరదాలు, గొడుగులు ఇలా మొత్తం కిలో మీటరు పొడవునా రహదారినే ఆక్రమించేశారు. విజయవాడ పటమట రైతుబజారులో ఈ పరిస్థితి కనిపిస్తోంది. ఏకంగా రహదారినే ఆక్రమించి హోల్‌సేల్ వ్యాపారాలు చేస్తున్నారు. అటుగా ప్రయాణమంటేనే వాహన చోదకులు బెంబేలెత్తుతున్నారు. ఇరువైపులా ఆక్రమణలతో కుంచించుకుపోయిన మార్గంపై వెళ్లలేక విభాగిని మధ్యలోంచి వాహనాలు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. రైతు బజారుకు వచ్చే వారు వాహనాలు నిలిపేందుకు సైతం చోటు ఉండటం లేదు. తమదుకాణం ముందు నిలపొద్దని ఆక్రమణదారులు గొడవ పడటంతో పాటు దాడులకు సైతం దిగుతున్నారు. - ఈనాడు, అమరావతి

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
దూదేకుల/ నూర్ భాషా కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు దూదేకుల/ నూర్ భాషా కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, దూదేకుల/ నూర్ భాషా కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (23 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ప్రతిభను పక్కన పెట్టారా?

మాక్ అసెంబ్లీకి ఎంపిక చేసిన విద్యార్థుల జాబితాలో మార్పు

అవనిగడ్డ, న్యూస్‌టుడే

మాక్ అసెంబ్లీకి 6 రకాల ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించి, అన్ని విధాలా ప్రతిభ చూపిన విద్యార్థిని నియోజవర్గం తరపున ఎమ్మెల్యేగా ఎంపిక చేసి పంపుతామని అధికారులు ప్రకటించారు. ఇలా కోడూరు మండలం, లింగారెడ్డిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు కడవకొల్లు హేమాంజలి, గాదె కావ్య నియోజకవర్గ స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించినట్లు ప్రకటించారు. వారిలో ప్రథమ స్థానం సాధించిన వారిని ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపుతున్నట్లు ప్రకటించారు. అయితే గురువారం ప్రకటించిన పేర్లలో వీరి పేర్లు లేకపోవడం, నాడు మూడో స్థానం వచ్చిన విద్యార్థిని అసెంబ్లీకి పంపుతున్నట్లు జిల్లా అధికారులు ప్రకటించడంతో పలువురు విస్తుపోయారు. మొదటి స్థానం సాధించిన విద్యార్థిని మాత్రమే మాక్ అసెంబ్లీకి ఎంపిక చేయాల్సి ఉండగా విద్యాశాఖ నిబంధనలను విస్మరించి, వారి ఇష్ట ప్రకారం ఎంపిక చేశారని ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు.

☛ రిజర్వేషన్లు అమలు చేయాల్సి వస్తే ఆ విషయం ముందుగా ప్రకటించాలని, కానీ అలా ప్రకటించలేదని చెబుతున్నారు. కృష్ణా జిల్లాలో మచిలీపట్నం నియోజకవర్గం మినహా మిగిలిన 6 నియోజకవర్గాల్లో మొదటి స్థానం వచ్చిన విద్యార్థులను మార్చి ఆ వెనుక వచ్చిన వారిని ఎంపిక చేయడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మొదట ప్రకటించిన విద్యార్థులు తామే అసెంబ్లీకి వెళతామని 15 రోజులుగా పలువురికి చెప్పారు. పలువురు వారిని అభినందించారు. చివరికి వారి పేర్లు లేకుండా వేరే పేర్లు రావడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు.

☛ అవనిగడ్డ నియోజకవర్గంలో కోడూరు మండలానికి చెందిన లింగారెడ్డిపాలెం జడ్పీ విద్యార్థులను మొదట ప్రథమ, ద్వితీయ స్థానాలు వచ్చినట్లు ప్రకటించడంతో కోడూరులో జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ విద్యార్థినులను అభినందించారు. అధికారులు జారీచేసిన మెమోను వారే అమలు చేయకపోతే వారు ఇచ్చిన మెమోకు విలువ ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా నిబంధనలు అమలు చేయాలని కోరుతున్నారు.

కలెక్టరేట్ సుందరీకరణలో భాగస్వాములు కావాలి

కలెక్టరేట్(మచిలీపట్నం): కలెక్టరేట్ సుందరీకరణలో అధికారులు, సిబ్బంది భాగస్వాములు కావాలని కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన స్వచ్ఛ కార్యక్రమంలో ఆయన పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి శనివారం ఉద్యోగులు, సిబ్బంది సైకిల్ లేదా కాలినడకన విధులకు హాజరు కావాలని స్పష్టం చేసిన కలెక్టర్ పరిశుభ్రత కార్యక్రమానికి సైకిల్‌పై వచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అందులో భాగంగా దశలవారీగా కలెక్టరేట్ ప్రాంగణంలోని అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలను సుందరంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావు, పంచాయతీ అధికారిణి అరుణ, డీఈవో రామారావు, తదితర అధికారులు, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

వ్యర్థాలు తొలగిస్తున్న కలెక్టర్ బాలాజీ

పురపాలక సంఘానికి ట్రాక్టర్లు విరాళం

గుడివాడ, న్యూస్‌టుడే : గుడివాడ పట్టణ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఐలవ్ గుడివాడకు సహకారం అందించాలని ఎమ్మెల్యే రాము ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక గౌతమ్ పాఠశాల ఛైర్మన్ కె.అవినాష్ పురపాలక సంఘానికి రూ.20 లక్షల విలువైన రెండు ట్రాక్టర్లను శనివారం అందజేశారు. వాటిని పురపాలక సంఘ కమిషనర్ సింహాద్రి మనోహర్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి పాలనలో రోజు రోజుకూ ఓ కొత్త మార్పు తీసుకుని రావడానికి ఎంతో శ్రమిస్తున్నామని, ఐలవ్ గుడివాడ పేరుతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. గౌతమ్ విద్యాసంస్థల ఛైర్మన్ అవినాష్ మాట్లాడుతూ గుడివాడ వాసిగా ఎమ్మెల్యే రాము స్ఫూర్తితో ఐ లవ్ గుడివాడ కార్యక్రమానికి వంతు సాయం అందించినట్లు చెప్పారు. జనసేన గుడివాడ బాధ్యుడు బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, తెదేపా మండల అధ్యక్షుడు వాసే మురళి, కౌన్సిల్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, సీనియర్ తెదేపా నేత డాక్టర్ గొర్లి సత్యనారాయణ, లింగం ప్రసాద్, పంప్రాజు సాంబయ్య, పాల్గొన్నారు.

ట్రాక్టర్లు ప్రారంభిస్తున్న గౌతమ్ విద్యాసంస్థల ఛైర్మన్ అవినాష్, పక్కన ఎమ్మెల్యే రాము, నాయకులు

24 నుంచి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలు

ఘంటసాల, న్యూస్‌టుడే: వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 212వ కల్యాణ మహోత్సవాలు 24 నుంచి 27 వరకు ఆలయంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు జి.వి.రామారావు, గొర్రెపాటి జగన్మోహనరావు, జి.సురేంద్ర తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -103 రిటైల్ ధర 130 చికెన్ విత్ స్కిన్ - 189, చికెన్ స్కిన్‌లెస్ - 215. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 122, 131, 142 చికెన్ విత్ స్కిన్ - 222 స్కిన్‌లెస్ - 242

నెక్ సూచించిన కోడిగుడ్లు ధర

హోల్‌సేల్ ధర విజయవాడ జోన్ సూచించిన ఫారం లో గుడ్ల ధర 100 గుడ్లకు రూ. 600 (రవాణా & పరిశ్రమ సహాయం కోసం) * నెక్ సూచించిన ధర ఫారం కోడి ఒక కిలో రూ.102/-

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను ఎప్పటికప్పుడు అందిస్తున్న **ఈనాడు**తోపాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.
అర్హత: డిగ్రీ, **వయసు:** 30 సంవత్సరాల లోపు
అభిరుచి: వార్తా రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికంగా పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక-రాజకీయ పరిజ్ఞానం, కలిసిమెలిసి పని చేసే తత్వం కలిగి ఉండాలి.
న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు:
ఉంగుటూరు, నందివాడ, గన్నవరం టౌన్
సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.
ఆసక్తి గలవారు నవంబరు 25, మంగళవారం ఉదయం 10.30 గంటలకు జరిగే అర్హత పరీక్షకు ఈ క్రింది చిరునామాలో హాజరుకాగలరు. గతంలో హాజరైన వారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.
న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్
C/o. ఈనాడు కార్యాలయం
గూడవల్లి గ్రామం, విజయవాడ రూరల్ మండలం, ఎన్టీఆర్ జిల్లా–521 104

చిన్నారులపై దాడులు అరికట్టాలి

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: చిన్నారులపై అఘాయిత్యాలు, లైంగిక దాడులను పూర్తి స్థాయిలో అరికట్టే విధంగా కృషి చేయాలని డీఎంహెచ్‌వో డా. యుగంధర్, ఆర్‌బీఎస్‌కే అధికారి డా.హిమబిందు అధికారులు, సిబ్బందికి సూచించారు. జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో శనివారం లైంగిక దాడుల నివారణపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వారు సిబ్బందికి పలు సూచనలు చేశారు. చిన్నారులతో పాటు తల్లిదండ్రులకు తగు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చైల్డ్ సైకాలజిస్ట్ రత్నకుమారి మాట్లాడుతూ.. లైంగిక దాడులు అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మానసిక ఆరోగ్య కార్యక్రమ సామాజిక కార్యకర్త అనంత్, సైకాలజిస్ట్ సుబ్రమణ్యం, మహిళా, శిశు సంరక్షణ విభాగం, పోలీస్, ఎడ్యుకేషన్, తదితర విభాగాల అధికారులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

చైతన్య ప్రదర్శనలో డీఎంహెచ్‌వో యుగంధర్ తదితరులు

91.9 FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమం	ప్రసార వేళలు
ఉపోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాణి వస	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
# హాష్‌ట్యాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

విజయవాడ(గాంధీనగర్): రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు 50ఏళ్లు దాటిన రైతులు, వ్యవసాయ కార్మికులకు పింఛను ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము సురేష్ డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. రైతులకు 90శాతం రాయితీతో ఎరువులు ఇవ్వాలని, పురుగు మందులు, విత్తనాలు సరఫరా చేయాలని కోరారు.

జీఎస్టీ అధికారులమని తనిఖీలు..!

నున్న, న్యూస్‌టుడే: తాము జీఎస్టీ అధికారులమని నున్న ఎస్బీఐ సెంటర్‌లో ఉన్న పలు దుకాణదారుల వద్దకు వెళ్లి తనిఖీలు చేశారు. సరకు రవాణా చేస్తున్న పలు లారీలు, ఆటోలు ఆపి వేబిల్లులు, పరిశీలించారు. ఈ క్రమంలో ఒక ఐరన్ దుకాణదారుడి వద్దకు వెళ్లి వేబిల్లులు లేవని, నగదు కట్టాలని, లేదంటే సరకును సీజ్ చేస్తానని బెదిరించారు. దీంతో సదరు దుకాణ యజమాని తనకు అన్ని అనుమతులు ఉన్నాయని, కావాలంటే కేసు నమోదు చేసుకుని లారీ సీజ్ చేసుకోవాలని చెప్పినట్లు తెలిసింది. సాయంత్రం వరకు ఉండి వెళ్లిపోయారని.. గవర్నర్‌పేట-1కు చెందిన జీఎస్టీ అధికారులమని బెదిరించినట్టు సదరు వ్యాపారి తెలిపారు.

తలకొరివి పెట్టి రుణం తీర్చుకున్న తనయ

చల్లపల్లి: తండ్రి రుణం తీర్చుకోవడానికి కుమార్తె తలకొరివి పెట్టింది. చల్లపల్లి మండలం నాదెళ్లవారి పాలెంలో 19న గ్రామానికి చెందిన నాదెళ్ల వెంకటరమణ (63) మృతి చెందారు. ఆయనకు భార్య హిమమాధురి, కుమార్తె ప్రత్యూష ఉన్నారు. కుమార్తె యూఎస్‌లో ఉద్యోగం చేస్తుండగా.. తండ్రిని చివరి చూపు చూసుకోవడానికి శుక్రవారం రాత్రి స్వగ్రామం వచ్చారు. వెంకటరమణకు కుమారులు లేకపోవడంతో ప్రత్యూష తండ్రి చితికి నిప్పు అంటించి తండ్రి రుణం తీర్చుకున్నారు.

తండ్రి మృతదేహం ముందు వెళుతున్న ప్రత్యూష

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

ప్రధాన కార్యాలయం : లెవెల్ - 3, ఓక్‌హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : http://www.shriramfinance.in./auction

జోనల్ కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.29-37-141, 2వ అంతస్తు, రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ - 520002 మరియు బ్రాంచ్ ఆఫీస్: విజయవాడ-4

అనుబంధం - IV-A (రూల్ 8(6) r/w 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) r/w 9(1) నందలి నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జి చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ "(గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనపర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు తేది.29-12-2025న ఉ॥ 11.00 గం. నుండి మ.1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వు ధర మరియు ధరావతు మరియు పెంపుదల దిగువనీయబడినవి :

ఋణగ్రస్తులు/సహ ఋణగ్రస్తులు / గ్యారంటీదారులు / మార్టిగేజిదారుల పేరు	తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు	స్వాధీనం తేది & విధం	ఆస్తి వివరాలు (బొబ్బా రాజేష్ గారికి చెందినది)	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించబడాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1. ప్రియాంక లింగం, భర్త: బి. రాజేష్, డి.నెం.36-14-1, గ్రౌండ్ ఫ్లోర్, వివి ప్రసాద్ కాంప్లెక్స్, మొగల్రాజపురం, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా - 520010. వేరొక చిరునామా: ఫ్లాట్ నెం.501, బాబా గార్డెన్స్, ఎల్ఐసి కాలనీ ఏరియా, జెపి నగర్, అమ్మ కళ్యాణ మండపం దగ్గర, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా - 520010. 2. బొబ్బా రాజేష్, తండ్రి : కిరణ్ కుమార్, ఫ్లాట్ నెం.501, బాబా గార్డెన్స్, ఎల్ఐసి కాలనీ ఏరియా, జెపి నగర్, అమ్మ కళ్యాణ మండపం దగ్గర, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా - 520010. 3. నందమూరి శ్రీ వినోద్, తండ్రి : శ్రీ వెంకటేశ్వరరావు, డి.నెం.1-35, నిమ్మకూరు, పామర్రు, కృష్ణాజిల్లా - 521158.	చెల్లించాల్సిన మొత్తం రూ.1,34,89,550/- (అక్షరాల ఒక కోటి ముప్పై నాలుగు లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందల యాభై రూపాయలు మాత్రమే) (27.01.2023 వరకు వడ్డీ చార్జీ చేయబడింది) తో పాటు రుణ ఒప్పందం నెం. VIJA8TF1903300004 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడిన తదుపరి వడ్డీ ప్లస్ చార్జీలు డిమాండ్ నోటీసు తేది : 27-01-2023	03-02-2024 భౌతిక స్వాధీనం ఏవైనా ఎన్‌కంబరెన్స్‌లు : తెలీదు ఉద్దేశించిన అమ్మకం ప్రకటన తేది : 20.08.2025	ఐటమ్ నెం.1: కృష్ణాజిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రీ, గుడివాడ, మున్సిపల్ ఏరియాలోని సమీప డోర్ నెం.1/606, అసెస్మెంట్ నెం.1038, ఆర్.ఎస్.నెం.291 లోని 427.38 చ॥గ॥లు లేదా 357.33 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం. హద్దులు : తూర్పు: చలసాని వెంకటేశ్వరరావు గారి ఆస్తి - 79.6 అ॥లు, దక్షిణం: కనికంటి వెంకట రంగారావు గారి ఆస్తి - 40.6 అ॥లు, పడమర : 30 అ॥ల వెడల్పు బజారు - 77 అ॥లు, ఉత్తరం: బొబ్బా కిషోర్ కుమార్ గారి ఆస్తి - 57.6 అ॥లు., రిజర్వు ధర మొత్తం : రూ.58,79,700/- ఇఎండి మొత్తం : రూ.5,87,970/- ఐటమ్ నెం.2: కృష్ణాజిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రీ, గుడివాడ, మున్సిపల్ ఏరియాలోని సమీప డోర్ నెం.1/606, అసెస్మెంట్ నెం.1038, ఆర్.ఎస్.నెం.291 లోని 100 చ॥గ॥లు లేదా 83.61 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం. హద్దులు : తూర్పు : బొబ్బా కిషోర్ కుమార్ గారి ఆస్తి - 35.05 అ॥లు., దక్షిణం : బొబ్బా బలరామ కృష్ణ గారి ఆస్తి - 23.06 అ॥లు, పడమర : 30 అ॥ల వెడల్పు బజారు - 35.05 అ॥లు, ఉత్తరం : 60 అ॥ల వెడల్పు రోడ్డు - 23.06 అ॥లు, రిజర్వు ధర మొత్తం : రూ.19,12,500/- ఇఎండి మొత్తం : రూ.1,91,250/- పైన తెలిపిన రెండు ఐటమ్‌ల మొత్తం విస్తీర్ణం 527.38 చ॥గ॥లు లేదా 440.94 చ॥మీ॥ల ఖాళీ నివాస స్థలం. రిజర్వు ధర మొత్తం : రూ.77,92,200/- ఇఎండి మొత్తం : రూ.7,79,220/- బిడ్ పెంపుదల : రూ.25,000/- మరియు అలాంటి గుణిజాల్లో గల పెంపుదల. ఇఎండి సమర్పించుటకు చివరి తేది : 27-12-2025, సమయం : ఉ॥ 10.00 గం॥ల నుంచి సా॥ 5.00 గం॥ల వరకు	క్రింద ఇక్కడ వివరించిన ఖాతా వివరాలకు RTGS/ NEFT ద్వారా జమ చేయాల్సిన ఇఎండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట బ్యాంకు పేరు : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బంద్ర కుర్ల కాంప్లెక్స్, ముంబయి (MH). ఖాతా నెం: 230010200005265, IFSC కోడ్ : UTIB0000230	29 డిసెంబరు, 2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి మ॥ 1.00 గం॥ వరకు	సిహెచ్. లక్ష్మీ నారాయణ, 8367466865. కె.సిహెచ్. శ్రీనివాసరావు +91 9989338862 కస్టమర్ కేర్ : 022 -40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 25-12-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు తేది.29-12-2025లోగా పైన తెలిపిన మొత్తముతోపాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము. ఆసక్తి గల బిడ్డర్లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి అసద్ ఖాన్, మొబైల్ నెం.: 7128695102, శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం.9833922941, Mr. GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ లక్ష్మీ నారాయణచిరకాల, మొబైల్ నెం.8367466865 నందు సంప్రదించగలరు. బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ (https:// eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https:// eauctions.Samil.in/home ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడండి.
గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం : విజయవాడ, తేది : 22-11-2025 — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

వరి కళ.. సిరి భళా!

ఒక 20 రోజుల వ్యవధి తేడాతో పక్క పక్క పొలాల్లో వరి నాట్లు వేయడంతో పంట రెండు రంగుల్లో దర్శనమిస్తోంది. జాతీయ రహదారి పక్కనే ఐతవరం గ్రామంలో ముందుగా వేసిన పంట కోత దశకు రావడంతో బంగారు వర్ణంలో కనిపిస్తుండగా.. తర్వాత వేసిన పంట పచ్చగా కనిపిస్తుండటంతో వాహనదారులు ఆసక్తిగా చూస్తున్నారు. **- ఈనాడు అమరావతి**

నాగరాజునూ ఆటాడిస్తా..



జగ్గయ్యపేట పట్టణంలో నివాసముంటున్న సుధాకర్(62) వృత్తిరీత్యా జేసీబీ డ్రైవర్ అయినా.. ప్రవృత్తి పాములు పట్టుకోవడం. ఎలాంటి పామునైనా అవలీలగా పట్టుకోవడం ఆయన ప్రత్యేకత. వాటిని చంపకుండా జాగ్రత్తగా సమీప అడవుల్లో వదిలేయడం ఆయన కార్యక్రమానికి నిదర్శనం. జగ్గయ్యపేట సమీపంలోని కర్మాగారంలో పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. సుధాకర్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి తనకు పాములంటే భయం లేదని, తన బంధువు నుంచి మరిన్ని మెలకువలు నేర్చుకుని వాటిని పట్టివేయడాన్ని ప్రవృత్తిగా మార్చుకున్నట్టు తెలిపారు. వీటికి ఎలాంటి హానీ తలపెట్టకుండా, సమాజ హితానికి పాటుపడడమే తన ధ్యేయమని పేర్కొన్నారు. **- న్యూస్‌టుడే, జగ్గయ్యపేట**

కదిలించిన స్ఫూర్తి.. కరుణించిన దీప్తి

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

ఎంత ఎత్తుకు ఎదిగినా పుట్టిన గ్రామాన్ని మరువకుండా 'ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీ రావు' చేసిన సేవలు.. పెదపారుపూడి గ్రామ యువతలో ప్రేరణ కలిగించాయి. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ గ్రామాభివృద్ధికి 22 మందితో కూడిన యువ కల బృందం అడుగులు వేస్తోంది. 'హెల్పింగ్ హార్ట్స్' పేరుతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.

ప్రతి నెలా రూ.300 గ్రామం కోసం.. ఉద్యోగ, వ్యాపారరీత్యా వేరే ప్రాంతాల్లో స్థిరపడ్డ స్వగ్రామమైన అనర్థ మరిచిపోని వాళ్లు కొందరే. కానీ పెదపారుపూడి యువతలో ఉద్యోగం కోసం ఇతర ప్రాంతాల్లో ఉంటున్నా గ్రామాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషిస్తున్నారు. ఉద్యోగరీత్యా విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్నం, ఇతర రాష్ట్రాల్లో ఉంటున్నవారు 2018లో 'హెల్పింగ్ హార్ట్స్' పేరుతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేశారు. గ్రామ సమస్యలు, అత్యవసరంగా చేపట్టాల్సిన పనులపై చర్చించుకుంటారు. తమ జీతాల్లో నుంచి ప్రతి నెలా మొదట్లో రూ.200.. ఒక ఏడాది నుంచి రూ.300 గ్రామం కోసం జమచేస్తున్నారు. అలా గ్రూప్ సభ్యులు జమచేసిన డబ్బులు రూ.5లక్షలు సిద్ధమయ్యాయి.

పేదలకు ఆర్థిక సాయం చేస్తూ..

తమలా ఇబ్బంది పడకూడదని..

తమలా ఇబ్బంది పడకూడదని పెదపారుపూడి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక టీచర్‌ను నియమించి స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు నిర్వహిస్తున్నారు. ట్యూషన్ పాయింట్లు ఏర్పాటు చేసి చదువుకు ప్రోత్సహిస్తున్నారు. మార్కెట్ కొండల కృష్ణ ఆలయం నిర్మాణంలో రూ.లక్షతో పనులు మొదలుపెట్టగా.. గ్రామ పెద్దల సహకారంతో రూ.50లక్షల వ్యయంతో ఆలయం పూర్తి చేశారు. గ్రామంలో ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబానికి రూ.10వేల నుంచి రూ.20వేల వరకు ఆర్థిక సాయం చేస్తున్నారు. అనారోగ్యం, ప్రమాదాల బారినపడిన పేదలకు వైద్య ఖర్చులకు సాయం చేస్తున్నారు.

అందరూ సహకరిస్తే మరిన్ని సేవలు: శ్రీనివాసరావు

రామోజీరావు స్ఫూర్తితో మొదట 15 మంది వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి నెలనెలా డబ్బులు కూడగడుతూ వచ్చాం. గ్రామం నుంచి వెళ్లి ఇతర ప్రాంతాల్లో స్థిరపడినవారు సహకరిస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టవచ్చు.

కృష్ణమ్మ ఒడిలో జంగమయ్య..!

జగ్గయ్యపేట మండలంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన ముక్త్యేశ్వరపురం(ముక్త్యాల) మహా క్షేత్రానికి శతాబ్దాల చరిత్ర, విశిష్టత ఉంది. కృష్ణా నది ఉత్తర వాహినిలో ఆరు నెలలు జలాంతర్వాసంలో ఉండడం ముక్త్యేశ్వరాలయం ప్రత్యేకత. అలాగే స్వయంభూలింగం నది మధ్యలో మునిగి ఉంటుంది. దీనిని రెండు వేల ఏళ్ల క్రితమే నిర్మించారని స్థలపురాణం చెబుతోంది. వరద వచ్చినప్పుడల్లా మునిగిపోయే ఈ గుడికి ప్రత్యామ్నాయంగా 8వ శతాబ్దంలో గ్రామంలో ప్రస్తుతం ఉన్న భవానీ ముక్తేశ్వరాలయం నిర్మించారు. నది ఒడ్డున ఉండే పురాతన ముక్తేశ్వరుడు మాత్రం ఆరు నెలలు భక్తుల పూజలందుకుంటూ.. ఆరు నెలలు జలాంతరవాసం చేస్తుంటాడు. వరద తగ్గి ఆలయం బయటపడగానే భక్తులు అక్కడికి వెళ్లి పూజలు, అభిషేకాలు నిర్వహిస్తుంటారు. **- న్యూస్‌టుడే, జగ్గయ్యపేట**

ముక్త్యాల వద్ద నదిలో మునిగి ఉండే ముక్తేశ్వరాలయం

గుండె గూటిలో..

చిట్టినగర్, న్యూస్‌టుడే

ఐర్లాండ్ దొర..

జనహితమైన పనులు చేసేవారు ఎవరైనా, ఏ దేశమైన, వారి పేరు శాశ్వతంగా నిలిచిపోతుందని చెప్పడానికి నిదర్శనం టేనర్ పేట. టేనర్‌దొర ఐర్లాండ్‌కు చెందిన వ్యక్తి. ఆ రోజుల్లో ఆంగ్లేయులు ఒక వర్గంగా, ఐరీష్ వారు మరో వర్గంగా ఉండేవారు. 1937 సంవత్సరంలో కృష్ణా జిల్లా కలెక్టర్‌గా ఆయన పని చేశారు.

కృష్ణానది పరివాహక ప్రాంతంలో నివాసితులను వరదల కారణంగా ఖాళీ చేయించారు. వారికి కాళేశ్వరరావు మార్కెట్ ప్రాంతంలోని గాంధీజీ మున్సిపల్ హైస్కూల్‌లో పునరావాసం కల్పించారు. అట్టడుగు వర్గాల ప్రజలు తలదాచుకోవడానికి ఇల్లు, వాకిలి లేకపోవడం చూసి చలించిపోయారు. దీంతో చిట్టినగర్ సొరంగం సమీపంలో లేఅవుట్ చేయించారు. వారి నివాసాలను చట్టబద్ధమైన యోగ్యత కల్పించి అందరికి ఉచితంగా ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు. ఆ మేలుకు కృతజ్ఞతగా ఆ ప్రాంతానికి స్థానికులు 'టేనర్‌పేట'గా మార్చుకున్నారు.

❖ అక్కడి నివాసితుల పిల్లలు చదువుకునేందుకు 10 సెంట్లు పాఠశాలకు, 10 సెంట్లు ఆట స్థలం, 10 సెంట్లు ఉపాధ్యాయులకు క్వార్టర్స్ కోసం, 19 సెంట్లు చర్చి నిమిత్తం మొత్తం 49 సెట్లు స్థలం ఆయన కేటాయించారు. పాఠశాలను నిర్మించి దానికి టేనర్ మెమోరియల్ ఉన్నత పాఠశాలగా నామకరణం చేశారు. నాటి నుంచి నేటికీ ఆ పాఠశాల కొనసాగుతోంది. టేనర్‌దొరకు ఆకస్మికంగా బదిలీ అయినప్పుడు ప్రజలు దానిని వ్యతిరేకిస్తూ ప్రభుత్వానికి వినతిపత్రాలు పంపారు.

జువాలజీ ల్యాబ్‌లో వివరాలు నమోదు చేసుకుంటున్న విద్యార్థులు

ప్రయోగ ఫలం.. విజ్ఞాన బలం

ఎన్టీఆర్ జిల్లా నందిగామ కేవీఆర్ ఎయిడెడ్ కళాశాలలో సైన్స్ ల్యాబ్‌లు ప్రత్యేకత సంతరించుకున్నాయి. ఇంటర్ నుంచి పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు ఇవి ఎంతగానో ఉపకరిస్తున్నాయి. బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రయోగశాలల్లో పరికరాలు, రసాయనాలు విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంచుతున్నాయి. బోటనీ ల్యాబ్‌లో మైక్రోస్కోపులు, ఇరాక్యులేషన్ ఛాంబర్, దాలోఫైట్, బ్రయోఫైట్, టెరిడోఫైట్, ఆవృత, వివృతబీజ మొక్కల భాగాలు కనిపిస్తాయి. జువాలజీ ప్రయోగశాలలో కాంపౌండ్ మైక్రోస్కోప్‌లు, వివిధ రకాల చేపలు, స్పెసిమెన్స్, పాముల రకాలు, ఉప్పునీటి, మంచినీటి చేపలు, పక్షుల నమూనాలు, మానవ అస్థిపంజరం, అనేక రిఫరెన్స్ పుస్తకాలు ఉన్నాయి. ఫిజిక్స్ ల్యాబ్‌లో ఇంటర్ విద్యార్థులకు లెన్స్‌ఫోకల్ లెంగ్త్, కొలత మీటర్, బ్రిడ్జి నియమాల పరిశీలన, డిగ్రీ విద్యార్థులకు సెమీ కండక్టర్, స్పెక్ట్రోస్కోపీ ఆప్టిక్స్, ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఉన్నాయి. కెమిస్ట్రీ ల్యాబ్‌లో లవణ విశ్లేషణ, ఘన పరిమాణాత్మక పరీక్షలు, కార్బన్ పదార్థాల విశ్లేషణ, కర్బన పదార్థాల తయారీ, కండక్ట్ మెట్రిక్ పరీక్షలు, పొటెన్షియో మెట్రిక్ పరీక్షలు, క్రొమటోగ్రాఫిక్, పీహెచ్ మెట్రిక్, కలరోమెట్రిక్ పరీక్షలు చేయడానికి ల్యాబ్‌లో పరికరాలు అందుబాటులో ఉన్నాయి. 1975 నుంచి తమ కళాశాలలో ఈ ల్యాబ్‌లు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాయప్ప తెలిపారు. **- న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం**

వల్లకాని దారిది.. వల్లకాడు వారధి..

విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా.. కృష్ణా తూర్పు ప్రధాన కాలువలో కాస్తంత నిశితంగా గమనిస్తే వంతెన దిమ్మెలు కనిపిస్తాయి. బ్రిటిష్‌కాలంలో కొండరాళ్లు, గానుగ సున్నంతో ఇక్కడ వంతెన నిర్మించారు. ఒకప్పుడు పాత బస్తీలో రాకపోకలకు ఇదే కీలకంగా ఉండేది. కృష్ణలంక శ్మశాన వాటికకు మృతదేహాలను దీని మీదుగానే తీసుకువెళ్లేవారు. దీంతో పీనుగుల వంతెనగా పిలిచేవారు. దాని పక్కనే జంట వంతెనలు నిర్మించారు. వీటిని అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి 1980, అక్టోబరు 4న జాతికి అంకితం చేశారు. తర్వాత పీనుగుల వంతెనను మూసివేశారు. కొన్నాళ్ల వరకు నడకకు మాత్రమే అనుమతించారు. క్రమక్రమంగా వంతెన శిథిలం కావడంతో దిమ్మెలు మాత్రమే ఉంచి మిగిలిన నిర్మాణాన్ని తొలగించారు. **- న్యూస్‌టుడే, సూర్యారావుపేట**

పతాక స్తూపం.. కూచిపూడి వైభవం

కూచిపూడి గ్రామంలో కళాక్షేత్రం నుంచి ఎంతో మంది నాట్యం నేర్చుకుని దేశవిదేశాల్లో ప్రదర్శించి దేశానికి గౌరవం తెచ్చిపెట్టారు. గతేడాది జరిగిన కూచిపూడి నృత్యోత్సవాల్లో ఏర్పాటు చేసిన కూచిపూడి పతాక స్తూపం ఇప్పుడు ప్రత్యేక ఆకర్షణగా మారింది. సుమారు వంద అడుగుల ఎత్తు ఉన్న ఈ పతాక స్తూపంపై చెక్కిన నాట్య ముద్రలు ఎంతో కళాత్మకంగా తీర్చిదిద్దారు. నృత్యంలో విలక్షణత, విశిష్టత చాటి వ్యక్తీకరించే విధంగా ప్రత్యేకంగా దీనిని రూపొందించారు. ప్రస్తుతం ఇక్కడ నాట్యం అభ్యసించడానికి వస్తున్నవారు, పర్యాటకులు మధురానుభూతి పొందుతున్నారు. **- ఈనాడు, కృష్ణా**

మోదుమూడి మోమున అక్షర తిలకం

అవనిగడ్డ మండలం మోదుమూడి సర్కారు యూపీ పాఠశాల వందేళ్లు పూర్తి చేసుకుని విద్యా పరిమళాలు వెదజల్లుతోంది. 1925లో ఓ పూరిపాకలో ప్రాథమిక పాఠశాలగా ఏర్పాటైంది. 1962లో యూపీ పాఠశాలగా రూపుదిద్దుకుని ఎందరికో అక్షర జ్ఞానం కల్పిస్తోంది. ఎమ్మెల్సీగా పనిచేసిన దివంగత సింగం బసవపున్నయ్య, దివిసీమలో తొలిసారిగా సినిమా టాకీసును అవనిగడ్డలో నిర్మించిన సనకా రామ్మూర్తి ఈ పాఠశాలలోనే ఓనమాలు దిద్దారు. సినిమా నటుడు, నాటక ప్రయోక్త దివంగత సనకా దామోదరరావు చదువుకున్నది ఈ పాఠశాలలోనే. 1995-2005 కాలంలో చదివిన వారిలో అనేక మంది ఇంజినీర్లు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులుగా స్థిరపడ్డారు. ❖ విద్యతో అలవడిన విజ్ఞానంతో సమీప గ్రామాల కంటే ముందే మోదుమూడి మౌలిక వసతులు సమకూర్చుకుంది. మండలంలో ప్రత్యేక గ్రామంగా గుర్తింపు పొందటానికి పాఠశాలే దోహద పడింది. ఇక్కడ చదివిన అనేక మంది పాఠశాల అభ్యున్నతికి కృషి చేశారు. **- న్యూస్‌టుడే, అవనిగడ్డ గ్రామీణం**

ఉరిమే ఆపద.. తరిమే యోచన

విజయవాడ, చుట్టు పక్కల ప్రాంతాల్లో కోతుల బెడద అధికంగా ఉంటుంది. నివాసాల్లోకి వచ్చి ప్రజలను భయాందోళనలకు గురి చేస్తుంటాయి. అడవుల్లో ఉండాల్సినవి నగరంలోకి రావడానికి ప్రధాన కారణం అక్కడ పండ్ల చెట్లు లేకపోవడమే. దీంతో నగర పోలీసు కమిషనర్ రాజశేఖర్ బాబు సూచనల మేరకు సురక్ష సంస్థ ఆధ్వర్యంలో కొండలపై సీడ్ బాల్స్ వేసే కార్యక్రమం చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని జగ్గయ్యపేట, తిరువూరు, కొండపల్లి, కొత్తూరు తాడేపల్లి, జక్కంపూడి గ్రామాల్లోని కొండలపై 75 వేల సీడ్ బాల్స్‌ను వేశారు. కేరళ నుంచి తెప్పించిన వీటిని డ్రోన్ల సాయంతో కొండల మీద వేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జామ, నేరేడు, సపోటా, చింత తదితర చెట్లకు సంబంధించిన విత్తనాలను కొండ ప్రాంతంలో చల్లారు. అవి చెట్లుగా మారితే కోతులు కొండ ప్రాంతంలోనే ఉండి అక్కడే ఆహారం సమకూర్చుకుంటాయి. తద్వారా కొండ ప్రాంతంలో పచ్చదనం పెంపొందడంతో పాటు కోతులు నగరంలోకి వచ్చే అవకాశం ఉండదు. **- న్యూస్‌టుడే, గొల్లపూడి**

క్షణాల్లో జీవన ప్రమాణ పత్రం

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులు 'జీవన ప్రమాణ పత్రం' పొందాలంటే ఏటా కార్యాలయాలు, మీసేవా, నెట్ సెంటర్ల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. చరవాణిలోనే ముఖ ఆధారిత ద్వారా సేవలు పొందేందుకు కేంద్రం 'జీవన్ ప్రమాణ్ యాప్'ను అందుబాటులోకి తెచ్చింది.

రిజిస్ట్రేషన్ ఇలా..

❖ గూగుల్ ప్లేస్టోర్, యాప్ స్టోర్‌లో జీవన్ ప్రమాణ్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. ❖ యాప్ ఓపెన్ చేసి ఆధార్ సంఖ్య, చరవాణి నంబరు, ఈమెయిల్ ఐడీ నమోదు చేసి సబ్మిట్ చేయాలి. ❖ ఫోన్‌కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేయగానే, ముఖ ఆధారిత నిర్ధారణ అడుగుతుంది. ❖ రౌండ్ సర్కిల్‌లో స్పష్టంగా ముఖం కనిపించేలా చరవాణి కెమెరా ఉంచాలి. పచ్చటి గీతతో సర్కిల్ వచ్చి సక్సెస్ సందేశంతో రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. అనంతరం యాప్ క్లోజ్ చేసి మళ్లీ తెరవాలి. తరవాత పెన్షనర్ ఆధార్, చరవాణి నంబరు, ఈ మెయిల్ ఐడీ నమోదు చేస్తే వివరాలు వస్తాయి. ❖ గతంలో జీవనపత్రం పొందని వారు తమ వివరాలను కొత్తగా నమోదు చేసుకోవాలి. పేరు, పీపీవో నంబరు, బ్యాంకు డిపార్టుమెంట్, పింఛను మంజూరు ఏజెన్సీ తదితర వివరాలను సరిచూసుకుని సబ్మిట్ కొట్టాలి. తర్వాత ముఖం స్పష్టంగా కనిపించే విధంగా ఫొటో తీసుకుంటే ప్రక్రియ పూర్తయినట్లే.

❖ కేంద్ర ప్రభుత్వ పింఛనుదారులు నవంబరు-డిసెంబరు నెలల్లో.. రాష్ట్రానికి చెందిన వారైతే జనవరి- ఫిబ్రవరిలో నమోదు చేసుకోవాలి.

❖ ఉమ్మడి కృష్ణాలో పింఛనుదారుల సంఖ్య : సుమారు 35వేలు

తపాలా కార్యాలయం లోనూ సేవలు.. దగ్గరలోని తపాల శాఖ కార్యాలయానికి వెళ్లి ఆధార్ అనుసంధాన బయోమెట్రిక్ వేసి జీవన ప్రమాణ పత్రాన్ని పొందవచ్చు. ✦ తపాలా కార్యాలయానికి వెళ్లలేని వారు పోస్ట్ ఇన్ఫో యాప్ ద్వారా అభ్యర్థన పెట్టుకుంటే సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి సేవలందిస్తారు. ✦ ఆధార్ అనుసంధానం అయి ఉండడంతో పింఛను విభాగానికి వివరాలు పంపుతారు. ఇందుకు రూ. 70 నామమాత్రపు రుసుము చెల్లించాలి.

యువ: దీక్షాదక్షుడై... విజయ ధీరజుడై..!

విలువిద్య పోటీల్లో సత్తా ↔ ఒలింపిక్స్‌లో పతకమే లక్ష్యంగా కృషి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే

అయిదేళ్ల ప్రాయంలో విలువిద్యలో అడుగుపెట్టి అంచెలంచెలుగా ఎదుగుతున్నాడు విజయవాడకు చెందిన అంతర్జాతీయ ఆర్చర్ బొమ్మదేవర ధీరజ్. దేశానికి ఒలింపిక్ పతకం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు. బొమ్మదేవర శ్రావణ్‌కుమార్, రేవతి దంపతుల కుమారుడు ధీరజ్. తండ్రికి క్రీడలంటే ఆసక్తి. ఈ నేపథ్యంలో ధీరజ్ ఆర్చరీని ఎంచుకున్నాడు. తొలి రోజుల్లో ఐజీఎంసీ స్టేడియంలో చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీలో కోచ్ దివంగత చెరుకూరి లెనిన్ పర్యవేక్షణలో 2010 వరకు శిక్షణ పొందాడు. అప్పటి వరకు పలు రాష్ట్ర, జాతీయ మినీ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌ల్లో పతకాలు సాధించాడు.

లెనిన్ మరణానంతరం 2010 నుంచి 2017 వరకు అకాడమీ చీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ, కోచ్ శేఖర్ లాగురి పర్యవేక్షణలో సాధన చేశాడు. 2017లో ఢాకాలో జరిగిన యూత్ ఒలింపిక్ క్వాలిఫైయింగ్ పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఈ పోటీలో రికర్వ్ వ్యక్తిగత విభాగంలో రజత పతకం కైవసం చేసుకున్నాడు.
❖ 2024లో పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి మిక్స్‌డ్ (అంకిత భకత్) ఈవెంట్‌లో తలపడిన ధీరజ్ జోడీకి పాయింటు తేడాతో కాంస్య పతకం చేజారింది. దీంతో కుంగిపోకుండా సాధన మరింత తీవ్రం చేశాడు. ఫలితంగా 8 నుంచి 14 వరకు ఢాకా (బంగ్లాదేశ్)లో జరిగిన ఏషియన్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో తలపడి తొలిసారిగా దేశ చరిత్రలో రికర్వ్ వ్యక్తిగత విభాగంలో పసిడి పతకాన్ని సాధించాడు. క్వార్టర్స్, సెమీ ఫైనల్స్‌లో ప్రత్యర్థి కొరియా ఆర్చర్లను మట్టి కరిపించాడు. ఫైనల్‌లో 6- 2 తేడాతో భారత్‌కు చెందిన మరో ఆర్చర్ రాహుల్‌పై గెలుపొందాడు.
❖ 2017 యూత్ ఒలింపిక్ క్వాలిఫైయింగ్ పోటీల్లో పాల్గొనేందుకు అధునాతన పరికరాలు లేక తల్లి రేవతి తన మంగళ సూత్రాన్ని బ్యాంకులో తాకట్టు పెట్టి ధీరజ్‌కు పరికరాలు సమకూర్చారు. చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీలో శిక్షణ పొందిన ధీరజ్.. ఆర్థికంగా, శిక్షణపరంగా బాగా రాణించేందుకు 2021లో పుణే ఆర్మీ స్పోర్ట్స్ ఇనిస్టిట్యూట్‌లో ప్రవేశించాడు. వచ్చే ఏడాది జపాన్‌లో జరిగే ఏషియన్ గేమ్స్‌లో, 2027లో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత రికర్వ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి.. ప్రతిభ చాటి 2028 లాస్ ఏంజిల్స్‌లో జరిగే ఒలింపిక్స్‌లో సత్తా చాటే దిశగా కృషి చేస్తున్నానంటున్నాడు ధీరజ్.

ప్రమాద బీమా.. ప్రాణానికి రక్ష

రూ.0.45 కు రూ.10 లక్షల బీమా

ఐఆర్‌సీటీసీ ఈ టికెట్ ప్రయాణికులకు ప్రయోజనం

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే



ఐఆర్‌సీటీసీ టికెట్ తీసుకునే ప్రయాణికులు కేవలం రూ. 0.45 చెల్లించి టికెట్ బుక్ చేసుకునేటప్పుడు సంస్థ అందించే ప్రయాణ బీమా పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ పథకం ద్వారా ప్రమాదాల కారణంగా మరణం లేదా వైకల్యం సంభవించిన సందర్భాల్లో రూ. 10 లక్షల వరకు బీమా అందిస్తుంది. టికెట్ తీసుకునే అన్ని తరగతుల ప్రయాణికులకు ఇది వర్తిస్తుంది.
✦ ఆన్లైన్ ద్వారా టికెట్ తీసుకునే ప్రయాణికులు అవగాహన పట్టించుకోరు. టికెట్ తీసుకునే సమయంలో ఇన్సూరెన్స్ ఆప్షన్ క్లిక్ చేస్తే సరిపోతుంది. టికెట్‌తో పాటు ఇన్సూరెన్స్ కలిపి నగదు డెబిట్ అవుతుంది. ఇన్సూరెన్స్ వివరాలతో కూడిన ధ్రువపత్రం మనం నమోదు చేసిన ఈ మెయిల్‌కు వస్తుంది.
✦ టికెట్ బుక్ చేసుకునే ప్రయాణికులు పాసింజర్, సబర్బన్ రైళ్లు మినహా అన్ని రిజర్వ్ తరగతుల రైళ్లల్లో ఏదైనా రైలు ప్రమాదం జరిగితే క్లెయిమ్ చేయడానికి అవసరమైన పత్రాలను రైల్వే శాఖ జారీ చేసింది.

★ వైకల్యం ఉన్నట్లయితే ప్రమాదానికి ముందు, తరువాత ఛాయా చిత్రాలు, ఆసుపత్రిలో చేరడానికి సంబంధించిన పత్రాలు, వైద్యుడి తుది నివేదిక, అన్ని బిల్లులపై నంబరు, సంతకం, స్టాంపు, మరణించిన ప్రయాణికుడి వివరాలతో కూడిన అధికారిక నివేదిక (రైలు ప్రమాదంలో), బ్యాంకు ఖాతా వివరాలు, రద్దు చేసిన చెక్కు సమర్పించాల్సి ఉంటుంది. విచారణ అనంతరం నామినీకి పరిహారం చెల్లిస్తారు.

అపూర్వ చరితం.. అద్భుత రూపం

పీబీ సిద్ధార్థ కళాశాల సమీపంలో కొండ వెనుక వైపు ఉన్న గుహ

మొగల్రాజపురం పరిసర ప్రాంతాల్లో గుహలు కనిపిస్తాయి. ఇవి శాతవాహనులు - విష్ణుకుండినుల కాలానికి (1-6 శతాబ్దాలు) చెందినవని చరిత్ర చెబుతోంది. పీబీ సిద్ధార్థ కళాశాల ఎదురుగా గల కొండ, బోయపాటి మాధవరావు రోడ్డులోని ధనకొండ పైన, మధుచౌక్, గిరిపురంలో బౌద్ధ, హిందూ గుహాలయాలున్నాయి. వీటిలో త్రిమూర్తి ఆలయాలు, గణేశ్, మహిషాసురమర్దిని, త్రిమూర్తి శిల్పాలు, కొమ్ములున్న ద్వారపాలకులు, నటరాజ శిల్పం.. అలనాటి వాస్తు శిల్పకళకు అద్దం పడుతూ పర్యాటకుల్ని ఆకర్షిస్తున్నాయి. **- న్యూస్‌టుడే, విజయవాడ సిటీ**

సంస్కృతి చిహ్నాలు.. సుందర చిత్రాలు..

గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లే మార్గం అందంగా ముస్తాబు చేశారు. పచ్చదనంతో పాటు సుమారు 60 అడుగుల వెడల్పుతో, వివిధ సంస్కృతులకు అద్దంపట్టే బొమ్మలను ఏర్పాటు చేశారు. కొత్త టెర్మినల్‌కు వెళ్లే మార్గం, వివిధ ప్రదేశాల్లో 6 బొమ్మలను ఉంచారు. తెలుగు రాష్ట్రాల్లోని విభిన్న సంస్కృతుల మేళవింపుతో సహజత్వం ఉట్టిపడేలా ఈ కళాఖండాలను కొలువుదీర్చారు.



- ఈనాడు, కృష్ణా

మోత మోగించిన ఫిరంగి ఇదే

దివిసీమలో నాటి ఆంగ్లేయుల కాలం నాటి కట్టడాలతో పాటు వారు వినియోగించిన ఫిరంగి నేటికీ పదిలంగా ఉంది. పులిగడ్డలో 1936 కాలంలో ఆంగ్లేయులు అతిథి గృహం నిర్మించారు. ఈ నేపథ్యంలో 1903లో తయారు చేసిన ఫిరంగిని అతిథి గృహం ముందు ప్రాంగణంలో ఉంచారు. స్వాతంత్ర్యం వచ్చాక ఈ భవనాన్ని జల వనరుల శాఖ అతిథి గృహంగా కేటాయించారు. ట్రాలీలో ఉన్న ఫిరంగిని ఇటీవల ఆ శాఖ ఏఈ పి.వెంకటేశ్వరరావు ఓ రాతి దిమ్మెపై పెట్టించారు. రాతి దిమ్మెకు ముందు వైపు జాతీయ జెండా రంగులు అద్దారు. దీన్ని చూసేందుకు ఇప్పటికీ పలువురు వస్తుంటారు. **- న్యూస్‌టుడే, అవనిగడ్డ గ్రామీణం**

అలరించిన జానపదం

ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం ఆధ్వర్యంలో మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో శనివారం రాత్రి నిర్వహించిన జానపద నృత్య ప్రదర్శనలు అలరించాయి.

- న్యూస్‌టుడే, మొగల్రాజపురం (విజయవాడ సిటీ)

'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' రేపు

కానూరు పి.వి.పి. సిద్ధార్థ ప్రాంగణంలో నిర్వహణ

ఈనాడు – అమరావతి: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. కానూరులోని పి.వి.పి. సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో సోమవారం ఉదయం 9.30 గంటలకు ఈ మెగా సైన్స్ ఫెయిర్ ప్రారంభం కానుంది. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో వివిధ పాఠశాలలకు చెందిన ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు తమ ప్రాజెక్టులతో పాల్గొననున్నారు. విద్యార్థులను వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహించడం 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' ముఖ్య ఉద్దేశం. సుమారు 100 ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారు.

నడిరేయి తిండి.. నాసి కదండి..

ఈనాడు, అమరావతి

హైదరాబాద్, విశాఖ మధ్య కీలక జంక్షన్ విజయవాడ.. తెల్లవార్లూ బస్సులు, రైళ్లలో వేలాది ప్రయాణికులు నిత్యం వచ్చి పోతుంటారు. వీరికి రాత్రుళ్లు ఆహారం దొరకక ఇబ్బంది పడకూడనే.. ఫుడ్‌కోర్టులు ఆవిర్భవించాయి. నగరపాలిక అనుమతితో.. ఈట్‌స్ట్రీట్‌లో 11 అల్పాహార స్టాళ్లతో మొదలై.. క్రమంగా 98కి పెరిగాయి. ఇప్పుడు.. 126 స్టాళ్లున్నాయి. 80 శాతం స్టాళ్లు నాన్‌వెజ్, బిర్యానీలే విక్రయిస్తున్నాయి.

★ బీఆర్‌టీఎస్ రోడ్డులో ఫుడ్‌కోర్టులో 44 స్టాళ్లున్నాయి. రాత్రివేళ.. బారులు తీరి మరీ తినే వారు పెరగడంతో.. స్టాళ్లు పెరిగాయి.

రూ.కోట్లలో వ్యాపారం..

ఈ ఫుడ్‌కోర్టులలో నెలవారీ రూ.కోట్లలో వ్యాపారం సాగుతోంది. అందుకే.. పోటీ పడి మరీ.. ఎంత డబ్బులను చెల్లించైనా ఇక్కడ స్టాల్ కోసం వ్యాపారులు ప్రయత్నిస్తున్నారు. ఆహార నాణ్యతపై నగరపాలిక వారు తమకు సంబంధం లేదంటే.. ఆహార నియంత్రణ శాఖ.. కన్నెత్తయినా చూడదు.

విజయవాడలో ఈట్‌స్ట్రీట్ నైట్ ఫుడ్‌కోర్టు ఇది. రాత్రి 10-12 గంటల వరకు, ఆపై మరో గంట అనధికారికంగా ఆహార విక్రయాలు జరుగుతాయి. ఇక్కడ అమ్మే.. బిర్యానీలు, చికెన్, మటన్, ఐస్‌క్రీమ్స్, కుల్ఫీలలో.. కల్తీ, నాసివే అధికం. సత్యనారాయణపురం, తాడిగడప చౌరస్తాలోనూ ఫుడ్‌కోర్టులు ఉన్నాయి. వీటిలో తినే వారిలో 90 శాతం మంది యువతే. ఇదే ఇప్పుడు వారిని అనారోగ్యంపాలు చేస్తోంది.

★ **హెపటైటిస్ ఏ:** ప్రస్తుతం హెపటైటిస్ ఏ కేసులు ఎక్కువగా వస్తున్నాయి. ఇది పచ్చకామెర్లకు దారితీస్తోంది. పేగుల్లో పుండ్లు, దీర్ఘకాలం విరేచనాలు, భరించలేని కడుపునొప్పి ఎక్కువై చివరకు మూత్రపిండాలు పాడవుతున్నాయి.

★ **ఆరోగ్యం గుల్ల:** రాత్రుళ్లు నాణ్యత లేని, కల్తీ నూనెలతో చేసిన ఆహారం తిని యువత రోగాల బారిన పడుతున్నారని వైద్యనిపుణులు డాక్టర్ బొర్రా సాయి కిరణ్మయి పేర్కొన్నారు. నిద్రలేమి, కాలేయం, మూత్రపిండాలు, పొట్ట, పేగుల సమస్యలతో ఆసుపత్రులకు వస్తున్నవారు పెరిగారన్నారు.

రోజూ 10-15 వేల మంది.. ఫుడ్‌కోర్టులకు రోజుకు 10-15 వేల మంది వచ్చి తింటున్నారు. వీరిలో హాస్టళ్లు, కళాశాలల విద్యార్థులే అధికం. ఫుడ్‌కోర్టులను అడ్డాలుగా మార్చుకొని.. నిత్యం వచ్చి తినే వారే వందల్లో ఉన్నారు.

ఈట్‌స్ట్రీట్లలో కల్తీ ఆహారంతో రోగాలపాలు

RAILWAY RECRUITMENT BOARD
Notifications Released
NTPC UNDER GRADUATES 3058 VACANCIES L D : 27-11-25
JE 2569 VACANCIES L D : 30-11-25
ముఖ్య ప్రత్యేకతలు :
తెలుగు మీడియం క్లాసుల ప్రారంభం 10-12-2025 (5 pm - 8 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

వైద్యుల వద్దకు బారులు

నగరంలో జనరల్ ఫిజీషియన్లు, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టులు, నెఫ్రాలజిస్టులు వందకుపైగా.. 25 ప్రముఖ ఆసుపత్రులున్నాయి. నిత్యం ప్రతి వైద్యుడి వద్దకూ 1-2 కేసులివే వస్తున్నాయి.

పేదరికం మోస్తూ.. ప్రతిభతో మెరుస్తూ..

పవర్ లిఫ్టింగ్‌లో ప్రవల్లిక మేటి

ఈనాడు, అమరావతి

పెనుగొలను(గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని పెనుగొలను సమీప మెట్టగుట్టలోని గజలక్ష్మి సమేత శేషాచల శ్రీనివాస స్వామి ఆలయంలో ప్రధానార్చకుడు శ్యామ్ సుందర శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారిని అలంకరించారు. వివిధ గ్రామాల భక్తులు దర్శించుకుని పాల పొంగళ్లతో మొక్కులు చెల్లించారు. గుడి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వెంకట్రావు, సభ్యులు పాల్గొన్నారు.

★ పెనుగొలను బోటి మీద ఉన్న లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమ్మ కల్యాణం నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

గంపలగూడెం: మెట్టగుట్టలో శ్రీనివాస స్వామి

విరాళాలు

గంపలగూడెం : మండలంలోని మెట్టగుట్ట శేషాచల శ్రీనివాస స్వామి ఆలయానికి పెనుగొలనుకు చెందిన కంభంపాటి శ్రీనివాసరావు, నాగలక్ష్మి దంపతులు రూ.1,01,116 విరాళం అందజేశారని గుడి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పి.వెంకట్రావు శనివారం తెలిపారు. కమిటీ సభ్యులు వై.విజయ్ కుమార్, వి.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి శనివారం ఇబ్రహీపట్నం నివాసి ఎ.రవీంద్రనాథ్ రూ.లక్ష విరాళం అందజేశారు. ఆలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్ వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

పట్టభద్రులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : మండలంలోని కొండపర్వలో జరిగిన అగ్రి క్లినిక్ అగ్రి బిజినెస్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎలీప్ ఛైర్‌పర్సన్ కనకదుర్గ, కృష్ణ సుధా అకాడమి డైరెక్టర్ నాయుడు, అన్నపూర్ణ, మాధవి, శ్రీనివాసరావు, ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ పోలవరపు శోభారాణి పాల్గొన్నారు. అనంతరం శిక్షణ పొందిన వ్యవసాయ పట్టభద్రులైన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు.

లేబర్ కోడ్స్ రద్దు చేయాల్సిందే..

గొల్లపూడి, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌లను ఏకపక్షంగా అమలులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ పేర్కొన్నారు. లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ గొల్లపూడిలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. పలువురు కార్మిక నాయకులు పాల్గొన్నారు.

తిరువూరు: నినాదాలు చేస్తున్న కార్మికులు

గొల్లపూడిలో నిరసన తెలుపుతున్న రవీంద్రనాథ్, నాయకులు

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే : నూతన లేబర్ కోడ్స్‌పై సీఐటీయూ ఆధ్వర్యంలో తిరువూరులో కార్మికులు ధర్నా నిర్వహించారు. కాంట్రాక్టు కార్మికుల హక్కులు, భద్రత, వేతనాలు, పని గంటలు వంటి వాటిపై ఇవి తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు.

ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ చేయాలని వినతి

తిరువూరు ఆర్టీసీ బస్టాండ్ ఎదుట సీపీఐ నాయకుల ఆందోళన

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో చేస్తున్న బూటక ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. మావోయిస్టులపై బూటకపు దాడులు, ఎన్‌కౌంటర్లు చేస్తున్నారని ఆరోపిస్తూ తిరువూరు ఆర్టీసీ డిపో ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఆందోళనలో ఆయన పాల్గొని మాట్లాడి ఈ చర్యలను ఖండించారు. నాయకులు టి.కృష్ణయ్య, ఎస్‌కే.నాగుల్‌మీరా, సీహెచ్.వెంకటేశ్వరరావు, ఎం.ఉదయ్, ఎం.డేవిడ్, ఎం.త్యాగరాజు పాల్గొన్నారు.

అమ్మ మృతితో అనాథలైన చిన్నారులు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : పిల్లలను అల్లారు ముద్దుగా లాలన చేసి పెంచి విద్యాబుద్ధులు నేర్పించి పోషించాల్సిన తల్లిని విధి వక్రీకరించి విద్యుదాఘాతం రూపంలో కబలించి బలి తీసుకోవడంతో చిన్నారులు అనాథలుగా మారిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. విస్సన్నపేటకు చెందిన భోగిని శ్యామల(25) అనే మహిళ ఫ్యాన్ స్విచ్ ఆన్ చేస్తున్నప్పుడు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమెకు భర్త, ముగ్గురు పిల్లలు ఉన్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అందరితో కలుపుగోలుగా ఉండే మహిళ ప్రమాదంలో హఠాత్తుగా మరణించడంతో విస్సన్నపేటలో విషాదఛాయలు అలముకున్నాయి. తల్లి మృతితో అనాథలైన ముగ్గురు చిన్నారులు రోదిస్తున్న తీరు చూపరులను కంటనీరు పెట్టించింది.







నందిగామ

•నందిగామ •జగ్గయ్యపేట

ఉత్సాహంగా ప్రతిభా పాటవ పోటీలు

నందిగామ: విజేతలతో పాఠశాల ప్రిన్సిపల్ వీరేష్‌కుమార్

జగ్గయ్యపేట: బహుమతులు అందజేస్తున్న జ్వలిత్, బదరీ

నందిగామ గ్రామీణం: నందిగామ నారాయణ ఆంగ్లో వేదిక్ ఉన్నత పాఠశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అన్న అంశంపై ఉపన్యాసం పోటీలు నిర్వహించారు. ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వి.హర్ష (ఎనిమిదో తరగతి), జె.దీక్షిత్(ఏడో తరగతి), ఎస్.శివరామ్(ఏడో తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీకాకుళపు వీరేష్‌కుమార్, ఉపాధ్యాయిని హీరా ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు.

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఇదే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను గెలుచుకున్న విద్యార్థినులు బి.మేఘన, వై.రాజేశ్వరి, పి.మమతలకు కళాశాల ప్రతినిధులు జ్వలిత్, బదరీలు బహుమతులు అందజేశారు. కళాశాల వ్యవస్థాపక ప్రతినిధులు బుస్సాసురేష్, సరిత దంపతులు వారిని అభినందించారు.

మరింత ఉత్సాహంగా ముందుకు సాగుదాం!

చైర్మన్ రాఘవేంద్రతో కలిసి విజయ సంకేతం చూపుతున్న కౌన్సిలర్లు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పురపాలన పగ్గాలు చేపట్టిన నాలుగేళ్లలో రూ.40 కోట్ల అభివృద్ధి పనులతో ప్రజల మన్ననలు అందుకున్న తాము..మిగిలిన పాలనా కాలంలో మరింత ఉత్సాహంగా ముందుకు సాగుతామని జగ్గయ్యపేట ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర సహా పాలకవర్గ సభ్యులు ప్రకటించారు. శనివారం పలు టెండర్ల ఆమోదం, తీర్మానాల కోసం నిర్వహించిన అత్యవసర సమావేశంలో పలు కీలకమైన అంశాలపై చర్చించిన కౌన్సిల్ ముగింపు సమయంలో నాలుగేళ్ల పండగను కేక్ కటింగ్‌తో పూర్తిచేసి పరస్పరం కేకు తినిపించుకొని అభినందనలు తెలుపుకున్నారు. కౌన్సిల్ సమావేశంలో రాఘవేంద్ర మాట్లాడుతూ గతంలో ఏ కౌన్సిల్‌కి లేని అనేక ప్రత్యేకతలు, రికార్డులు సాధించామని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికే మిగిలిన పదవీకాలం పనిచేస్తానన్నారు. ఇంకా వందకోట్లకు పైగా పనులకు టెండర్లు పిలిచే అవకాశం ఉందన్నారు. కౌన్సిలర్లు సంగెపుబుజ్జి, గొట్టెం నాగరాజు, రోశయ్య, రాము, ప్రభాకర్, రామలక్ష్మి, వెంకట్, గీతారాణి, విజయలక్ష్మి, అనూరాధ, శాంత కుమారి, అఫీజున్నిసా, వట్టె మనోహర్ తదితరులు నాలుగేళ్ల పాలనపై తమ అభిప్రాయాలు పంచుకున్నారు. కూటమి సభ్యులంతా నాలుగేళ్ల పాలనలో సాధించిన పురోగతితోపాటు ఇంకా సంస్కరించుకోవాల్సిన పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు, ఇతర ప్రజా సమస్యలను ప్రస్తావించగా, వైకాపా ప్రతినిధులు మంజూరై కూడా మొదలుకాని పనులు, నిర్వహణ వైఫల్యాలు గురించి ఆక్షేపించారు. ఇటీవల జాతీయ సదస్సులో పాల్గొనే అవకాశాన్ని పొందిన ఛైర్మన్‌ను పలువురు అభినందించారు. సమావేశంలో పాల్గొన్న అధికారులు సైతం కౌన్సిల్ నాలుగేళ్ల పాలనపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

బాలలకు ఉపకరణాల నిర్ధారణ శిబిరం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రత్యేక అవసరాలు కలిగిన బాలలకు ప్రభుత్వం ద్వారా ఉచిత ఉపకరణాల పంపిణీ కోసం వైకల్య నిర్ధారణ శిబిరాన్ని శనివారం చిల్లకల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. సమగ్ర శిక్షా విభాగం నుంచి సహిత విద్య సమన్వయకర్త కె.నారాయణ, ఎంఈవో ఎల్.చిట్టిబాబు ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో 100 మంది విద్యార్థులకు ఉపకరణాల అర్హతను, మెరుగైన వైద్య అవసరాలను గుర్తించారు. శిబిరానికి వచ్చిన వారికి జగ్గయ్యపేట నాయకులు శ్రీరాంచినబాబు చొరవతో ఏర్పాటైన భోజనాన్ని ఆయనే స్వయంగా వడ్డించారు. ఎంఈవో డి.రవీంద్ర, ఐఆర్టీలు డి.ఉదయలక్ష్మి, ఎస్.విష్ణు, వి.శివపార్వతి, ఎన్.భారతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అక్కరకు రాని ఆరోగ్య మందిరాలు!

చిల్లకల్లులో వినియోగంలోకి రాని విలేజ్ హెల్త్ క్లినిక్

జగ్గయ్యపేట, వత్సవాయి, న్యూస్‌టుడే: కేంద్రప్రభుత్వం ఉన్నతాశయంతో చేపట్టిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల వినియోగం గత ప్రభుత్వ నిర్వాకంతో నీరుగారి పోయింది. పేరుకు ఊరూరా నిర్మాణాలు చేపట్టినా..అవి నిలిచిపోవడమో..నిర్మాణం పూర్తయినా సౌకర్యాలు లేక నిరుపయోగంగా ఉండడమో అధిక సంఖ్యలో కనిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇటీవల మళ్లీ రెండో విడతగా మండలానికి నాలుగేసి ఆరోగ్య కేంద్రాలు మంజూరయ్యాయి. వీటితో పాటు గతంలో ఆగిపోయిన మందిరాల నిర్మాణాలు కూడా పూర్తి చేస్తే గ్రామీణ ప్రజలకు విలువైన వైద్యసేవలు అందుతాయి.

మౌలిక సదుపాయాలు సమకూరక..

జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల్లో కలిపి గత ఏడాది వరకు మంజూరై..నిర్మాణాలు ప్రారంభించిన ఆరోగ్య మందిరాలు 29 ఉండగా..నాలుగు మాత్రమే పూర్తయ్యాయి. మిగిలిన నిర్మాణాలు వివిధ దశల్లో ఆగిపోయాయి. కేంద్రప్రభుత్వ నిధులతో జరిగే ఈ నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లినిక్ అనే పేరుపెట్టింది. జగ్గయ్యపేట మండలంలో నిర్మాణాలు మొదలైన 21 భవనాల్లో కేవలం బండిపాలెం గ్రామంలో మాత్రమే వైద్యసేవలు ప్రారంభమయ్యాయి. చిల్లకల్లు, వేదాద్రి, మల్కాపురం గ్రామాల్లో నిర్మాణాలు దాదాపు పూర్తయినా కూడా మౌలిక సదుపాయాలు సమకూరక ఉపయోగంలోకి రాలేదు. కొన్ని గ్రామాల్లో స్థలాల ఎంపికే జరగలేదు. ఇప్పుడు రెండో విడతలో షేర్‌మహ్మద్‌పేటలో రెండు కేంద్రాలు, అగ్రహారం, తొర్రగుంటపాలెంలలో ఒక్కొక్క కేంద్రానికి రూ.36 లక్షల చొప్పున మంజూరయ్యాయి. ఇంకా వీటికి స్థలాలు నిర్ణయించాల్సి ఉంది.

వత్సవాయి మండలంలో..

వత్సవాయి మండలంలో గత ఏడాది వరకు మంజూరైన 8 కేంద్రాల్లో 3 మాత్రమే పూర్తయి.. వినియోగంలోకి రాగా..ఇంకా ఐదు కేంద్రాలు వివిధ దశల్లో ఉన్నాయి. గోపినేనిపాలెం, చిట్యాల, పోలంపల్లి గ్రామాల్లోని భవనాల్లో వైద్యసేవలు ప్రారంభం కాగా..మక్కపేట తదితర గ్రామాల్లో నిర్మాణాలు పూర్తి చేయాల్సి ఉంది. తిరిగి ఈ ఏడాది 4 కొత్త కేంద్రాలకు రూ.36 లక్షల చొప్పున మంజూరయ్యాయి. తాజాగా మండలంలోని భీమవరం, డబ్బాకుపల్లి, వత్సవాయి, చినమోదుగపల్లి గ్రామాలకు అవకాశం లభించింది. ఏళ్ల తరబడి జరుగుతున్న జాప్యాన్ని ఇప్పటికైనా నివారించి వీలైనంత త్వరగా నూతన కేంద్రాల పనులను ప్రారంభించాలని, ఆగిపోయిన పాత కేంద్రాలను వినియోగంలోకి తీసుకు రావాలని ప్రజలు కోరుతున్నారు.

'ఆ లేబర్ కోడ్‌లతో కార్మికులకు అన్యాయం'

నందిగామ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ నందిగామలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళన చేశారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి గోపాల్, కార్మికులు జీవో ప్రతులను దహనం చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సైదా, నాయకులు సలికేటి నరేష్, నాగరాజు, సతీష్, రాజారత్నం, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌పై అవగాహన

నందిగామ గ్రామీణం: విద్యార్థులు ఇంటర్నెట్‌కు బానిసలుగా మారడం వల్ల డ్రాపవుట్స్ పెరుగుతున్నారని డాక్టర్ హోమీ జహంగీర్ బాబా విక్రమ్ సారాభాయ్ శాస్త్రీయ విద్యా ట్రస్ట్ కార్యకర్తలు, సాఫ్ట్‌వేర్ నిపుణుడు జి.భాస్కర, ఎం.నరసింహారావు పేర్కొన్నారు. శనివారం లింగాలపాడు జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన కల్పించారు.

WANTED FACULTY
Wanted Trained and Experienced Teachers for High School **English, General Science** and **Social Subjects.**
Attend to Interview with True Copies
Ph.No: 99123 78988
08654 22383
LITTLE ANGELS (E.M) HIGH SCHOOL
Ayyappa Nagar, Kodada Road, Jaggayyapet-521175

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని ఎస్సై అర్జున్ తెలిపారు. శనివారం రాత్రి పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ సెంటర్‌లో ద్విచక్ర వాహనాల డ్రైవింగ్ చేస్తున్న 8 మంది మైనర్లను పోలీసులు పట్టుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో వారికి ఎస్సై కౌన్సెలింగ్ ఇచ్చారు. శిక్షణ ఎస్సై గిరి సాయి తదితరులు పాల్గొన్నారు.

బూదవాడలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

పలువురికి గాయాలు.. ఆసుపత్రికి తరలింపు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట మండలం బూదవాడలో ఇటీవల తలెత్తిన వివాదాలు మరోసారి ఘర్షణగా పరిణమించాయి. శనివారం రాత్రి గ్రామ శివారులో ఒకే కుటుంబ దాయాదులుగా ఉన్న ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో పలువురికి గాయాలయ్యాయి. ఇందులో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో విజయవాడ తరలించారు. గాయపడిన వారిలో నాగేశ్వరరావు, నరేష్, ప్రవీణ్, సైదులు, తిరుపతిరావు ఉన్నారు. మరికొందరికి కూడా గాయాలైనట్లు సమాచారం. రెండురోజుల కిందట మొదలైన ఘర్షణ వారం కిందట మళ్లీ పోలీసుల జోక్యంతో సద్దుమణిగింది. అవే వర్గాల మధ్య శనివారం మళ్లీ వివాదం చెలరేగగా..రాళ్లు, కర్రలతో దాడులు చేసుకున్నారు. దీంతో పోలీసులు వెంటనే తరలివెళ్లి క్షతగాత్రులను ఆసుపత్రికి పంపించారు. గ్రామంలో పికెట్ ఏర్పాటు చేశారు. కుటుంబాలు, వర్గాల మధ్య తలెత్తిన వివాదాలు రాజకీయ రంగు పులుముకోవడంతో తీవ్ర రూపం దాల్చినట్లు తెలుస్తోంది. ఇటీవల ఘర్షణల్లో రాజీ కుదిర్చినా మళ్లీ చెలరేగడంతో పోలీసులకు తలనొప్పిగా మారింది. బైండోవర్ కేసులు నమోదు చేసి ఉంటే పరిస్థితి ఇక్కడివరకు వచ్చేది కాదని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ తీవ్రత దృష్ట్యా గ్రామంలో పరిస్థితిని సీఐ, డీఎస్పీ సమీక్షిస్తున్నారు.

ఇళ్ల మధ్య పొదలు.. నివాసితుల్లో గుబులు

జగ్గయ్యపేట పట్టణం అమ్మాణి కళాశాల రోడ్డులోని ఖాళీ స్థలంలో పిచ్చిమొక్కలు పెరగడమే కాకుండా అక్కడ చెత్త డంపింగ్ జరుగుతుండడంతో ఆ ప్రాంతవాసులు ఇబ్బందులు పడుతున్నారు. పూర్తిగా నివాస ప్రాంతాల నడుమ, ఒక విద్యా సంస్థ సమీపంలో ఇలాంటి వాతావరణం ఉండటంతో దుర్వాసన, దోమలు, విషసర్పాలు, కీటకాల సంచారంతో స్థానికులు అవస్థల పాలవుతున్నారు. పురపాలక సంఘం అధికారులు ఈ సమస్యను తీర్చడంతో పాటు పునరావృతం కాకుండా చూడాలని పలువురు 'ఈనాడు' ద్వారా మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు విన్నవించారు. ఆయన వెంటనే స్పందించి సిబ్బందిని పంపి చెత్త తొలగింపు కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. స్థలం యజమానులకు నోటీసులు పంపి పిచ్చిచెట్లను తొలగిస్తామని తెలిపారు. -న్యూస్‌టుడే, జగ్గయ్యపేట

ఎన్‌జీవో ఎన్నికలకు నోటిఫికేషన్

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట తాలూకా ఏపీఎన్‌జీవో సంఘం ఎన్నికలకు ఈనెల 29 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఎన్నికల అధికారిగా నియమితులైన సంఘం పశ్చిమ కృష్ణా ఉపాధ్యక్షులు జి.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఒక మహిళా కార్యదర్శి సహా 11 మంది ప్రతినిధులను ఎన్నుకునేందుకు జరిగే ఎన్నికలకు 25న ఓటర్ల తుది జాబితా ప్రకటించి, 29న ఉదయం 10 గంటల నుంచి 12.20 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అనంతరం 1 గంట నుంచి పరిశీలన, 3 గంటల్లోపు ఉపసంహరణకు అవకాశం ఉంటుందని, డిసెంబర్ 6న ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. ఎన్నికలకు నజీరుద్దీన్, వి.వి.ప్రసాద్ పరిశీలకులుగా వ్యవహరిస్తారని తెలిపారు.

పట్టణ శివారులో పోలీసుల తనిఖీలు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట పట్టణ పోలీసులు శనివారం రాత్రి విద్యానగర్, ధనంబోడు, చెరువుబజార్, ఆర్టీసీ డిపో, హైవే క్రాస్‌రోడ్డు తదితర శివారు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. గంజాయి విక్రేతలు, మద్యం తాగి వాహనాలు నడిపేవారు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి కోసం ఈగల్ టీమ్‌తో కలిసి ఎస్సై రాజు తనిఖీలు చేశారు. అనుమానితులను ప్రశ్నించి పేర్లు, వివరాలు నమోదు చేసుకున్నారు.



సకల జనుల ఆరాధ్య దైవం, కలియుగ ప్రత్యక్ష దైవ సమానులు పుట్టపర్తి భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్య సాయిబాబా గారి 100వ జయంతి శుభవేళ స్వామివారి ఆశీస్సులు మనందరిపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థిస్తూ.. జయంతి నీరాజనాలతో..
భక్తులు - శ్రీ సత్యసాయి సేవాసమితి, రైతుపేట, నందిగామ

ఇంటింటికీ తాగునీరు కలేనా?

మాగల్లులో నిరుపయోగంగా ట్యాంకు

ఆరు వేల జనాభా ఉన్న మాగల్లు గ్రామంలో ఇంటింటికీ తాగునీటి సరఫరా కలగా మిగిలింది. రామాపురం పైలెట్ ప్రాజెక్టు ద్వారా గ్రామానికి తాగునీటి సరఫరా అవుతున్నా వరదల సమయంలో సరఫరా నిలిచి ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. పంచాయతీ నిర్వహణలో మరో తాగునీటి స్కీం ఉన్నా సగం గ్రామానికి పరిమితం చేశారు. గ్రామంలో మిగిలిన ప్రాంతానికి తాగునీటి సరఫరా కోసం రూ.25 లక్షల సీఎం డీప్ నిధులతో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించారు. మునేటి నుంచి ట్యాంకు వరకు పైపులైన్ విస్తరించారు. దీని ద్వారా తాగునీటి సరఫరా ప్రారంభించలేదు. మరోవైపు జలజీవన్ మిషన్ నిధులు రూ.70 లక్షలతో ఇంటింటికీ కుళాయి ఏర్పాటుకు మూడు మాసాల క్రితం విస్తరణ పనులు సగం వరకు పూర్తి చేసిన గుత్తేదారు ఆ తర్వాత వదిలేశాడు. రహదారుల వెంట తాగునీటి పైపులు వృథాగా ఉన్నాయి. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ ఎంవీవీఎస్ శాస్త్రిని వివరణ కోరగా.. గుత్తేదారుకు మరోసారి నోటీసులిచ్చి పైపులైన్ విస్తరణ పనులు పూర్తి చేయిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

పంచలోహ విగ్రహాలకు గ్రామోత్సవం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామలో అయ్యప్ప గురుస్వామి కొప్పు రమేష్ పీఠానికి దాతలు తాళ్లూరి శ్రీనివాసమూర్తి, శ్రీదేవి దంపతులు రూ.2.56 లక్షలతో వితరణగా ఇచ్చిన గణపతి, కుమారస్వామి, అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహాలకు శనివారం గ్రామోత్సవం నిర్వహించారు. స్థానిక గీతామందిరం నుంచి సీఎం రోడ్డు, ప్రధాన రహదారి మీదుగా దాతలు, రమేష్ గురుస్వామి, అయ్యప్ప మాలధారులు ఊరేగింపుగా పీఠానికి విగ్రహాలను తీసుకువచ్చారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి స్వామివారిని దర్శించుకున్నారు. అయ్యప్ప సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మఠం శివాలయానికి విరాళం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పాలేటి ఒడ్డున సంపూర్ణ కృష్ణశిలలతో నిర్మాణమవుతున్న మఠం శివాలయానికి జగ్గయ్యపేటకు చెందిన గంటా బాబూరావు, పద్మావతి దంపతులు శనివారం రూ.లక్ష విరాళం అందించారు. వారి నుంచి చెక్కు అందుకున్న ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు దాతలకు జ్ఞాపికలు బహూకరించారు. నీలిశెట్టి వాసు, కొత్తమాసు మల్లికార్జునరావు, అత్తులూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీమతి & శ్రీ శ్రీరామ్ సుబ్బారావు - శ్రీరామ్ సూర్యకాంతం (సునీత) గార్లు
అధ్యక్షులు: జగ్గయ్యపేట వెండి, బంగారు నగల వర్తక సంఘం, మాజీ మున్సిపల్ ఛైర్మన్, జగ్గయ్యపేట
గత 75 సంవత్సరాలు పైబడి బంగారు ఆభరణాల వ్యాపారంలో కొనసాగుతున్నందుకు ఎ.పి. జెమ్ అండ్ జ్యూయలరీ ఫెయిర్, ఎపి బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ వారు సంయుక్తంగా అందించిన ఉత్తమ అవార్డు అందుకున్న శుభ సందర్భంగా మాకు అత్యంత ఆప్తులు, మా అందరి శ్రేయోభిలాషులు
శ్రీరామ్ సుబ్బారావు - శ్రీరామ్ సూర్యకాంతం (సునీత)
దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.
చింతా రమేష్ - వెండి, బంగారం, రాళ్ళు, నగల వ్యాపారం
బంగారు నాగేశ్వరరావు సన్స్ జ్యూయలర్స్ - ప్రొ: జంగాల నాగరాజు
వంశీ జ్యూయలర్స్ - కూకుట్ల శివ శేషగిరిరావు (శివ)
దుగ్గి ఈశ్వరరావు & సన్స్
న్యూ V.S. మహేశ్ జ్యూయలరీ మార్ట్ - ప్రొ: గన్నవరపు శ్రీనివాసరావు
శ్రీ ఆదిత్య జ్యూయలర్స్ - ప్రొ: మామిడి నాగరాజు
శ్రీశ్రీ వెంకటసాయి జ్యూయలర్స్ - తుమ్మేపల్లి సాయిచంద్, సంతోష్
శ్రీ సాయిరాం జ్యూయలర్స్ - బొడ్డు వెంకటేశ్వర్లు, రవితేజ
నాగమణి జ్యూయలర్స్ - కాకరపర్తి గురుమూర్తి, నవీన్‌కుమార్
ఓం శ్రీ సాయి జ్యూయలర్స్
ఆదిత్య జ్యూయలరీ - ప్రొ: A.హరీష్
శ్రీ వెంకటేశ్వర జ్యూయలరీ మార్ట్
విజయ జ్యూయలరీ మార్ట్
శ్రీ సత్యనారాయణ జ్యూయలరీ
శ్రీరామ్ గోపాల్ సన్స్ జ్యూయలర్స్
శ్రీ విజయ రాజరాజేశ్వరి జ్యూయలర్స్ - ప్రొ: దేవత రంగారావు గుప్త

ఘనంగా సత్యసాయిబాబా జయంతి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ రైతుపేట సత్యసాయి మందిరంలో పుట్టపర్తి భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి వేడుకలను పురస్కరించుకుని శనివారం రాత్రి బాబా చిత్రపటాన్ని పూల రథంపై ఊరేగించారు. ఈ రథోత్సవాన్ని సీఐ వైవీఎల్ నాయుడు ప్రారంభించారు. వాసవీ మందిర కమిటీ అధ్యక్షుడు చవట నాగేశ్వరరావు, శిరీష దంపతులు స్వామివారిని పూర్ణకుంభంతో స్వాగతించారు. సత్యసాయి సేవా సమితి కన్వీనర్ వాసుదేవరావు, సభ్యులు కొత్త సంగమేశ్వరరావు, అత్యం వెంకటేశ్వరరావు, సాయి, మహిళా సేవాదళ్ సభ్యులు సుశీల, చిట్టెమ్మ పాల్గొన్నారు.

✦ నందిగామ రైతుపేట భగవాన్ సత్యసాయి మందిరంలో బాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో విజేతలకు సమితి కన్వీనర్ వాసుదేవరావు ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. స్థానిక కేవీఆర్, చైతన్య, అక్షర కళాశాలల ప్రిన్సిపల్స్ రాయప్ప, కార్తీక్, శ్రీరామ్‌లు బహుమతులు ప్రదానం చేశారు.

మార్మోగిన అయ్యప్ప శరణు ఘోష

నందిగామ గ్రామీణం: మండలంలోని లింగాలపాడు గ్రామం అయ్యప్ప శరణుఘోషతో మార్మోగింది. పారుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో లక్ష్మీ పేరంటాలు అమ్మవారి దేవాలయ ఆవరణలో అరటి దొప్పలతో భారీ మండపం నిర్మించి గణపతి, కుమారస్వామి, అయ్యప్పలను కొలువుదీర్చారు. మురుగన్ గురుస్వామి ఆధ్వర్యంలో 18 మెట్లపై హారతులు వెలిగించి పడిపూజ నిర్వహించారు. గజ్జెల శ్రీను బృందం అయ్యప్ప భక్తి పాటలు ఆలపించింది. నందిగామ, చందర్లపాడు, పెనుగంచిప్రోలు మండలాల నుంచి అయ్యప్ప మాలధారులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే ఎం.జగన్మోహనరావు స్వామివారిని దర్శించుకున్నారు.

లారీని ఢీకొన్న ఆటో.. ఐదుగురికి గాయాలు

పెండ్యాల(కంచికచర్ల), న్యూస్‌టుడే: ఆగి ఉన్న లారీని ఆటో ఢీకొని ఐదుగురికి గాయాలైన ఘటన శనివారం పెండ్యాలలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొందరు చందర్లపాడు మండలం తుర్లపాడులో జరుగుతున్న శుభకార్యానికి హాజరయ్యేందుకు ఆటోలో బయల్దేరారు. ఆటో పెండ్యాల కాలనీ వద్దకు చేరుకున్న సమయంలో అక్కడ ఆగి ఉన్న లారీని ఢీకొంది. దీంతో ఆటోలో ఉన్న జె.రమాదేవి, బి.భాగ్యలక్ష్మి, ఎం.రమాదేవి, సుజాత, ఎం.అఖిల, ఎం.వెంకటేశ్వర్లుకు గాయాలయ్యాయి. వారిని నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మిద్దెలపై మొక్కల పెంపకంతో ఆరోగ్యం

గార్డెన్ పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ సౌమ్య

నందిగామ, న్యూస్‌టుడే: మిద్దెలపై కూరగాయలు, ఇతర మొక్కలు సాగు చేయడం వల్ల ఆరోగ్యకరంగా జీవనం సాగించవచ్చని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. నందిగామ 15 వార్డులో షేక్ షకీరా.. మెప్మా ఆధ్వర్యంలో టెర్రస్ గార్డెన్ పెంపకంతో స్వచ్ఛ భారత్ అవార్డు సాధించగా.. గార్డెన్‌ను శనివారం సౌమ్య పరిశీలించారు. డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించారు. షేక్ షకీరాను అభినందించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండల కృష్ణకుమారి, మేనేజర్ దేవి, రాష్ట్ర దాసర కార్పొరేషన్ డైరెక్టర్ మనబోతుల శ్రీరామ్, పార్టీ నాయకులు షేక్ కాజా, ఇమామ్ జానీ, అచ్చి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంసుబ్బారావుకు అభినందన

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: స్టోర్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అవార్డుతో జిల్లా నుంచి పురస్కారాన్ని అందుకున్న జగ్గయ్యపేట బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరాంసుబ్బారావును శనివారం జగ్గయ్యపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆత్మీయంగా అభినందించింది. అధ్యక్షులు సోమేశ్వరరావు సహా ముఖ్య ప్రతినిధులు నరేంద్ర, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, తిరుపతిరావు, భోజనపల్లి కామేశ్వరరావులు ఆయనను సత్కరించారు.

భక్తితో సంకీర్తనల గానం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: రాఘవాపురం భక్తాంజనేయస్వామి దేవాలయంలో శనివారం రాత్రి మహిళలు భగవన్నామ సంకీర్తనలు ఆలపించారు. మద్ది పుల్లారావు బృందం ఆధ్వర్యంలో హనుమాన్‌చాలీసా పారాయణం చేసింది. గోపు నాగలక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 250 మందికి ఉద్యోగాలు

ఎంపికైన వారితో ఎమ్మెల్యే తాతయ్య తదితరులు

జగ్గయ్యపేట: నైపుణ్యాభివృద్ధి సంస్థ శుక్రవారం జగ్గయ్యపేటలోని జేఆర్‌సీ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాలో నియోజకవర్గంలోని 250 మంది యువతకు ఉద్యోగావకాశాలు లభించడం శుభ పరిణామమని ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య అన్నారు. వీరిలో కొందరికి శనివారం నియామకపత్రాలు అందజేసిన ఆయన..ఇంకా సాఫ్ట్‌వేర్ తదితర కంపెనీల వారికి మెయిల్ ద్వారా నియామక పత్రాలు వస్తాయని తెలిపారు. కొత్తమాసు మల్లికార్జునరావు, రంగాపురం నరసింహారావు, నైపుణ్యాభివృద్ధి కేంద్రం ప్రతినిధులు పాల్గొన్నారు.

పశుపోషకులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే మేలు

నందిగామ గ్రామీణం: పశుపోషకులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే పాడి పరిశ్రమ లాభసాటిగా మారుతుందని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్(జేడీ) హనుమంతరావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని పెద్దవరంలో ఏపీ పశుగణాభివృద్ధి శాఖ సహకారంతో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల శిబిరం నిర్వహించారు. దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. జేడీ మాట్లాడుతూ ఎదలో ఉన్న పశువులకు లింగనిర్ధారణ వీర్యం(ఎస్ఎస్ఎస్) చేయించాలని అన్నారు. పశుసంవర్ధక శాఖ నందిగామ డిప్యూటీ డైరెక్టర్ మోజెస్‌వెస్లీ పశుగ్రాసం, సమీకృత దాణా ప్రాముఖ్యత వివరించారు. 91 పశువులకు వైద్యం అందించారు. పశుపోషకులకు మందులు పంపిణీ చేశారు. సర్పంచి బి.చినదేవిలి, ఏడీ వెంకట్రావు, పశువైద్యుడు వి.చంద్రశేఖర్‌నాయక్, ఎంపీటీసీ సభ్యుడు ఎస్.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ పని కల్పించేలా చర్యలు

పేరకలపాడు(కంచికచర్ల), న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో గుర్తించిన పనులను ప్రాధాన్య క్రమంలో పూర్తి చేయాలని సర్పంచి మన్నె సాత్విక సూచించారు. శనివారం పేరకలపాడు పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభలో ఆమె మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పని కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. గతంలో జాబ్ కార్డు పొందిన అనర్హులను గుర్తించి, వారిని తొలగించేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

సనాతన ధర్మంపై ప్రచారం

జగ్గయ్యపేట: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రతినిధులు శనివారం పలు ప్రాంతాల్లో సనాతన ధర్మ విశిష్టతపై అవగాహన కల్పించారు. ఖండ కార్యవాహ బాలగంగాధర్‌తిలక్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలను కలిసి భారతీయ జీవన విశిష్టతను కాపాడుకోవాల్సిన అంశాలను, అందుకు అనుసరించాల్సిన మార్గాలను కరదీకలను పంచుతూ అవగాహన కల్పించారు. సహప్రముఖ పి.చంద్రశేఖర్, ప్రతినిధులు ఉదయభాను, బన్సీలాల్, సైదులు, గండికోట శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు ప్యానల్ కౌన్సిల్‌గా క్రాంతికుమార్

నందిగామ, న్యూస్‌టుడే: సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం తరపున కేసులు వాదించేందుకు ప్యానల్ కౌన్సిల్ న్యాయవాదిగా నందిగామ మండలం చందాపురానికి చెందిన చిరుమామిళ్ల క్రాంతికుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ న్యాయ మంత్రిత్వ శాఖ లీగల్ అఫైర్స్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. గత కొన్నేళ్లుగా ఆయన సుప్రీంకోర్టులో న్యాయవాదిగా పని చేస్తున్నారు. ప్యానల్ కౌన్సిల్‌గా మూడేళ్లు ఉంటానని న్యాయవాది క్రాంతికుమార్ తెలిపారు.

(c) eenadu

విజయవాడ తూర్పు

ఉత్సాహంగా ప్రతిభా పాటవ పోటీలు

బహుమతులు అందుకున్న విజేతలతో ప్రిన్సిపల్ వి.శ్రీరంజని, డీన్ జి.గోపాల్ రావు తదితరులు

పటమట, న్యూస్‌టుడే: అశోక్‌నగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో శనివారం 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎల్. లోహితారెడ్డి(8వ తరగతి), అబ్దుల్ సనా(9వ తరగతి), కె.భవ్యశ్రీ(8వ తరగతి)లు విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ వి.శ్రీరంజని, డీన్ గోపాల్‌రావు, ఇన్‌ఛార్జ్ వీరరాబు, వైస్ ప్రిన్సిపల్ నాగారాజు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపు

లాటరీ ద్వారా గృహాలు పొందిన పేదలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని పలు ప్రాంతాల్లో రహదారులను ఆక్రమించుకుని జీవిస్తున్న పేదలను గుర్తించి తొలగించడంతో పాటు, వారికి ప్రత్యామ్నాయంగా నగరపాలక సంస్థ అధికారులు జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం ఇళ్లు కేటాయించారు. ఈ మేరకు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆక్రమణదారులైన లబ్ధిదారులకు లాటరీ ద్వారా ఇళ్లు కేటాయించారు. 'ఆక్రమణలు తొలగించారు.. అర్హులకు ఇవ్వరు!' శీర్షికన ఈ నెల 15న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. నగరంలోని పాత ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలోని రహదారిని ఆక్రమించుకుని కాలువ గట్టున జీవిస్తున్న పేదలను గుర్తించారు. ప్రధాన కార్యాలయంలో లాటరీ ద్వారా 16 మంది లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించారు. మరికొందరు మిగిలిపోగా ఆ తదుపరి వారికి కేటాయిస్తామని అధికారులు వెల్లడించారు. అమృత్ పథకం జాయింట్ డైరెక్టర్ లత మాట్లాడుతూ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు.. పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో ఈ కేటాయింపు ప్రక్రియ చేపట్టామని వెల్లడించారు. ఆ ప్రాంతంలో తిరిగి ఆక్రమణలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

ఈనాడు కథనానికి స్పందన

రూ.కోట్ల వ్యయం.. చెత్తమయం

అధికారుల పర్యవేక్షణ లోపం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

కాలువలో భారీగా పేరుకున్న వ్యర్థాలు

నగరంలో ఉత్పత్తి అయ్యే చెత్త ఎక్కువగా కాలువలు, డ్రెయిన్లలోకి చేరుతోంది. తిరిగి తీసేందుకు ఏటా రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా ఫలితం ఉండడం లేదు. నగరపాలక సంస్థ పరిధిలో రోజూ 550-610 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అవుతుండగా.. అందులో 20 టన్నుల వరకు కాలువల్లోకి, మరో 20 టన్నులు డ్రెయిన్లలోకి చేరుతోంది. 5 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు కూడా కలిసిపోతూ మురుగుపారులకు ఆటంకం కలిగిస్తున్నాయి.

మూడు నియోజకవర్గాల్లోని 64 డివిజన్లు ఉండగా అన్నిచోట్లా భారీగా చెత్త ఉత్పత్తి అవుతోంది. వ్యర్థాలు, ప్లాస్టిక్ ఉత్పత్తులను సేకరించి సింగ్‌నగర్, ఆటోనగర్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లకు తరలించి అక్కడ నుంచి జిందాల్ సంస్థకు చేర్చాల్సి ఉంది. కానీ పారిశుద్ధ్య సిబ్బంది మాత్రం చాలా వరకు వ్యర్థాలను డ్రెయిన్లు, కాలువల్లోకి పడేస్తున్నారు. అయినా అధికారులు, శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలు పట్టించుకోవడం లేదు. ఉదయం మస్తరు అయ్యాక 7 గంటల వరకు ప్రధాన, అంతర్గత రహదారులను ఊడ్చి చెత్తను పుష్‌కార్ట్సుతో బిన్‌పాయింట్ల వద్దకు చేర్చాలి. కొందరు కార్మికులు సమీప డ్రెయిన్లలోకి వ్యర్థాలను కలిపేస్తున్నారు.

అమలుకాని కమిషనర్ ఆదేశాలు

బుడమేరు వరదల సమయంలో గత ఏడాది పూడికల తొలగింపునకు రూ.2.50 కోట్లు ఖర్చు కాగా.. ఆ తర్వాత డ్రెయిన్లలో పూడిక తొలగింపునకు రూ.3.45 కోట్లు ఖర్చు చేశారు. సమస్యలు ఉత్పన్నం కాకుండా నిత్యం పూడిక తీయాలని కమిషనర్ అధికారులను ఆదేశిస్తున్నా ఫలితాలు ఆశాజనకంగా ఉండడం లేదు. ఈ సమస్యపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

ఈ ప్రాంతాల్లో సమస్యలు అధికం

★ ఏలూరు, బందరు, రైవెస్ కాలువల్లోకి ప్లాస్టిక్ వ్యర్థాలు అధికంగా చేరుతున్నాయి. వాటిని దిగువకు వెళ్లకుండా ఆడ్డుకునేందుకు ఏలూరు, బందరు లాకుల వద్ద ఫ్లోటింగ్ వలలు అమర్చారు. అయినా సమస్య తీరకపోగా రెండు, మూడు రోజులకే టన్నుల కొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాలు కాలువల్లో పేరుకుపోతున్నాయి.

★ బుడమేరు కాలువలోకి నిత్యం 10 టన్నుల చెత్త చేరి మురుగు పారుదలకు ఆటంకం కలిగిస్తోంది. సింగ్‌నగర్ రైల్వే ట్రాక్, ఎనికేపాడు, ప్రసాదంపాడు ప్రాంతాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. వ్యర్థాలను డ్రోన్ల సాయంతో గుర్తించి లాంగ్ ఆర్మ్ జేసీబీలను పంపి తొలగించాల్సి వస్తోంది.

★ నైజాంగేటు, చనుమోలు వెంకట్రావు బ్రిడ్జి, గాంధీహిల్ ప్రాంతాల్లో డ్రెయిన్లలోని వ్యర్థాలను తొలగించేందుకు రూ.లక్షల వ్యయంతో కన్వేయర్ బెల్ట్‌లు అమర్చినా దాదాపు 8 టన్నుల చెత్త నిత్యం అక్కడ ఉత్పత్తి అవుతూ మురుగు పారుదలకు అవరోధంగా నిలుస్తోంది.

★ కేఎల్ రావునగర్, గుణదల పుల్లేటికట్ట, కరెన్సీనగర్, రాజరాజేశ్వరీపేట జీరో బల్బ్ ఏరియా, బాంబే కాలనీ అవుట్‌ఫాల్ డ్రెయిన్లలో రోజూ 5 టన్నుల చెత్త చేరుతోంది. తొలగించేందుకు జేసీబీలు, యంత్రాలను ఉపయోగించాల్సి వస్తోంది.

పరిశోధనా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ఫార్మసీ విద్యార్థులు పరిశోధనా నైపుణ్యాలు పెంపొందించుకుంటూ నూతన ఆవిష్కరణలు రూపొందించి దేశానికి ఖ్యాతి తీసుకురావాలని ఎలిఎంఎస్ సంస్థ ఎండీ డాక్టర్ వి.నాగలక్ష్మీ అన్నారు. ఈ నెల 17 నుంచి ప్రారంభమైన ఫార్మసీ వారోత్సవాలు శనివారంతో ముగిశాయి. ప్రిన్సిపల్ ఆచంట సునీత మాట్లాడుతూ టీకాలపై విస్తృతంగా అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహించామన్నారు.

ఉర్దూ అకాడమీ ఛైర్మన్‌గా ఫరూక్ షిబ్లీ

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: తూర్పు నియోజకవర్గంలోని మొగల్రాజపురానికి చెందిన మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫరూక్ షిబ్లీని ఉర్దూ అకాడమీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమిస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన మొగల్రాజపురం కేంద్రంగా మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితిని స్థాపించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కార్యవర్గాలను నియమించారు. ముఖ్యంగా వైకాపా ప్రభుత్వంలో ముస్లింలపై జరుగుతున్న దాడులకు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. షిబ్లీ మాట్లాడుతూ తాను చేసిన పోరాటాలను గుర్తించి ఉర్దూ అకాడమీ ఛైర్మన్‌గా నియమించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.

అంతరిక్ష విజ్ఞానంపై శ్రద్ధ

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయి నుంచే అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆంధ్రా లయోలా కళాశాల వైస్ ప్రిన్సిపల్ వై.సుధాకర్ అన్నారు. నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్(నాసా) నిర్వహిస్తున్న అంతరిక్ష గృహ నిర్మాణ పోటీలో పాల్గొంటున్న కరెన్సీనగర్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు నాసా కిట్స్ అందజేశారు. పాఠశాల ఏజీఎం మురళీకృష్ణ, ఆర్.ఐ నరేంద్ర, హెచ్.ఎం. పి.సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌కు స్పందన

అర్జీలు స్వీకరిస్తున్న క్రాంతి కుమార్ తదితరులు

కృష్ణలంక, న్యూస్‌టుడే: ప్రతి నిరుపేదకు పక్కా గృహాన్ని అందించడమే చంద్రబాబు లక్ష్యమని తెదేపా యువ నాయకుడు గద్దె క్రాంతికుమార్ అన్నారు. కృష్ణలంక 22వ డివిజన్‌లో శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. గొరిపర్తి నామేశ్వరావు, పెద్ది అన్నారావు, తోట శ్రీను, అప్పన్న, శివ, దుర్గారావు, పీరుబాబు, రాజు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సమ్మిట్

పటమట: గుణదలలోని నెక్స్‌జెన్ స్కూల్‌లో శనివారం ఎడ్యుకేషన్ సమ్మిట్-2కె25 పేరుతో నిర్వహించిన సైన్స్ ప్రదర్శన ఆకట్టుకుంది. పాఠశాల ఛైర్మన్ వీరమాచనేని వంశీకృష్ణ, ప్రొ.నరసింహరాజులు ముఖ్యఅతిథిగా హాజరై ప్రదర్శన ప్రారంభించారు. డైరెక్టర్ శాంతి, సీఈవో గౌతమికృష్ణ, ప్రిన్సిపల్ సుధా, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రత్యేక కమిటీల భేటీ

పలు ప్రతిపాదనలకు ఆమోదం

విజయవాడ నగరపాలక సంస్థ: నగరపాలక సంస్థ పరిధిలోని పలు ప్రత్యేక కమిటీల సమావేశాలు శనివారం ప్రధాన కార్యాలయంలో జరిగాయి. డ్రెయిన్లు, వంతెనలు, భవనాల నిర్మాణాల ప్రత్యేక కమిటీ, క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ, లైటింగ్ పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశాలు ఆ కమిటీ ఛైర్మన్ల అధ్యక్షతన జరగ్గా.. పలు ప్రతిపాదనలు ఆమోదించారు. వాటిని కౌన్సిల్ ముందుంచాల్సిందిగా తీర్మానించారు. రోడ్లు, డ్రెయిన్లు, వంతెనలు, భవనాల నిర్మాణాల ప్రత్యేక కమిటీ ముందు 49 ప్రతిపాదనలు చర్చించి ఆమోదించారు. లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీలో 13 అంశాలపై చర్చించి కౌన్సిల్ ముందుంచేందుకు తీర్మానించారు. క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ ముందు 36 ప్రతిపాదనలు ప్రవేశపెట్టగా.. ఒకటి తిరస్కరించగా.. మూడు వాయిదా వేశారు. మరొకటి ఆఫీసు రిమార్కుల కోసం తీర్మానించారు. నగరంలోని 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురీ లావణ్య తన డివిజన్‌లోని రోటరీ నగర్ పక్కన రహదారికి మైలవరపు వారిధి వీధిగా పేరు పెట్టాలన్న ప్రతిపాదన ప్రవేశపెట్టగా తిరస్కరించారు. జూన్‌లో ఇదే ప్రతిపాదన ప్రత్యేక కమిటీ ముందుంచగా అప్పట్లో వాయిదా వేశారు. 16వ డివిజన్‌లోని కర్మల భవనంపైన అదనపు అంతస్తు నిర్మించాలన్న స్థానిక కార్పొరేటర్ ప్రతిపాదనను వాయిదా వేశారు.

వీధులకు కొత్త పేర్లు .. భారతీనగర్ 5వ లైన్‌కు కడియాల బుచ్చిబాబు పేరు పెడుతూ తీర్మానించారు. 3వ డివిజన్ గుణదల పుల్లేటి కట్ట రోడ్డుకు దేవినేని రాజశేఖర్(నెహ్రూ) పేరు పెట్టాలన్న ప్రతిపాదన ఆమోదించారు. పలువురు కార్పొరేటర్లు పలు వీధులకు తమ కుటుంబ సభ్యుల పేర్లు పెట్టే ప్రతిపాదనలు తేగా.. ఆమోదించారు. కృష్ణా నది ఒడ్డున నిర్మించిన 12 చేపల దుకాణాల సముదాయానికి జగనన్న ఫిష్ మార్కెట్‌గా పెట్టేందుకు తీర్మానించారు. ప్రభుత్వ ఆస్పత్రి సెంటర్‌లో దేవినేని రాజశేఖర్(నెహ్రూ) విగ్రహం ఏర్పాటు కోసం తీర్మానించారు 41 డివిజన్లలోని రెండు రోడ్లకు రతన్‌టాటా, అబ్దుల్ కలాం పేర్లు పెట్టాలన్న ప్రతిపాదనలు వాయిదా వేశారు.

పల్లవించిన జానపదం!

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం ఆధ్వర్యంలో మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో శనివారం రాత్రి జానపద నృత్యాల ప్రదర్శన నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, మణిపురి, గుజరాతీ, ఛత్తీస్‌గఢ్, అస్సామీ గిరిజన, సంప్రదాయ, జానపద నృత్యాలు కనువిందు చేశాయి. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ అలరించాయి. మొత్తం 19 నృత్యాంశాల్లో మహా భారత్, గణేశా వందనం, బిహు(బెంగాల్), తెలుగు వైభవం, తల్లి భారతీ వందనం, ఝూమూర్(విశాఖ), మైలా జాడా(ఒడిశా) నృత్యాంశాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కళాకారులను సిద్ధార్థ కళాపీఠం ప్రధాన కార్యదర్శి బి.వి.ఎస్. ప్రకాశ్ సత్కరించారు.

నోటి క్యాన్సర్‌పై అవగాహన

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: దంత వైద్య కళాశాలలో విద్యార్థులకు ఓరల్ అండ్ మ్యాక్సిలోఫేషియల్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో కంటిన్యూయింగ్ డెంటల్ ఎడ్యుకేషన్ కార్యక్రమం నిర్వహించారు. నోటి క్యాన్సర్, వివిధ చికిత్సా విధానాల గురించి ప్రముఖ వైద్య నిపుణులు డా.ప్రవీణ్ రాయల్ అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డా.కె.శ్రీనివాసరావు, ఓరల్ అండ్ మ్యాక్సిలోఫేషియల్ సర్జరీ విభాగాధిపతి డా.కె.సురేఖ, దంత వైద్య కళాశాల ప్రొఫెసర్లు డా.మెహబూబ్, డా.ఎన్.కోటేశ్వరరావు, డా.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కావలెను
Nursing కాలేజ్‌లో
కంప్యూటర్ కమ్ అడ్మినిస్ట్రేషన్ వర్క్
చేయుటకు ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన స్త్రీలు కావలెను.
ఆయుష్ హాస్పిటల్ దగ్గర, క్రాంతి హౌస్ 1, నాగార్జున నగర్, విజయవాడ.
ఇంటర్వ్యూలు : ఉ. 11 గం. నుండి సా. 5 గం.ల వరకు
FLORENCE NIGHTINGLE SCHOOL OF NURSING
9346577765
9550155709

ARTICLES/ SEMI-QUALIFIED STAFF REQUIRED
A reputed Chartered Accountants firm invites applications from Article Students and Candidates who have completed their Articleship for immediate engagement.
An attractive stipend / salary will be offered commensurate with merit.
Candidates who have completed Articleship and are willing to join the firm shall be required to provide a minimum commitment of two (2) years of service.
Interested candidates may forward their updated resume to:
Email: recruitments.hr@yahoo.com
Contact: 7382655516

IN THE COURT OF THE HON'BLE IV SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT:HYDERABAD.
I.A No 85 of 2016
IN
O.S.No. 916 of 2008
Between:
V.V. Kalyani (died per Lrs) and others ..Petitioners/Plaintiffs
And
V.V. Sailaja and others ...Respondents/ Defendants
To,
Vippagunta Suresh, S/o Koteswara Rao, aged about 54 years, Occ: Business, R/o, 54-16-1/27-A, Opp. Community Hall, Vijayawada., A.P.
Sir,
Please take notice that my clients V.V. Kalyani (died per Lrs) and others have filed the above suit against you and others. In which you have arrayed as defendant No. 2. As per the orders passed by the above Hon'ble Court, you are hereby directed to appear before the said court on 24-12-2025 at 10-30 AM in respect of the above said matter as otherwise, the matter will be decided in your absence.
(By ORDER OF THE COURT)
VIVEK JAIN, ADVOCATE
3-6-305/8, Avanthinagar Colony Basheerbagh, Hyderabad, 500029
Mobile No: 9848810605

పర్యావరణ పరిరక్షణకు సాంకేతికత తోడు

దినేష్‌రెడ్డిని అభినందిస్తున్న కార్పొరేషన్ అధికారులు

పటమట, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు సూచనలతో పర్యావరణ పరిరక్షణలో సాంకేతిక సాయం జోడించి చక్కటి ఫలితాలు సాధిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ పర్యావరణ నిర్వహణ కార్పొరేషన్(ఏపీఈఎంసీ) ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. ఏపీఈఎంసీ ఛైర్మన్‌గా దినేష్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా శనివారం ఏపీఐఐసీ కాలనీలోని కార్యాలయంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. కార్పొరేషన్ కార్యాలయ సిబ్బంది ఆయనను సన్మానించారు.

ఐఎంఏ విజయవాడ అధ్యక్షుడికి పురస్కారం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్‌లోని ఐ.ఎం.ఎ. శాఖల్లో ఉత్తమ అధ్యక్షుడిగా విజయవాడ శాఖ అధ్యక్షుడు డాక్టర్ బోడేపూడి హనుమయ్య ఎంపికయ్యారు. అన్నమయ్య జిల్లా రాజంపేటలో శనివారం రాత్రి రాష్ట్రశాఖ 67వ వార్షిక సదస్సు నిర్వహించారు. జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దిలీప్ భానుషాలి చేతుల మీదుగా హనుమయ్య ఈ అవార్డు అందుకున్నారు. నగర అధ్యక్షుడిగా వైద్య ఆరోగ్యం, సమాజ ఆరోగ్యం, ప్రజారోగ్య కార్యక్రమాల ప్రచారంలో విశేష పురోగతి సాధించారు. ఐ.ఎం.ఎ. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జి.నందకిషోర్, డాక్టర్ సుభాష్‌చంద్రబోస్, డాక్టర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలో కృష్ణా జిల్లా సత్తా

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: గుంటూరులోని మాజేటి గురవయ్య హైస్కూల్‌లో శనివారం ముగిసిన ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-14 క్రికెట్ టోర్నీ(టుడే)లో కృష్ణా జిల్లా విజేతగా నిలిచింది. కృష్ణా, గుంటూరు జట్లు చెరో రెండు మ్యాచ్‌లు విజయం సాధించడం ద్వారా ఆరేసి పాయింట్లతో సమానంగా నిలిచాయి. రన్ రేట్ ఆధారంగా కృష్ణా ప్రథమ, గుంటూరు ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. విజేతగా నిలిచిన కృష్ణా జట్టు ఈ నెల 25 నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు కడపలో జరిగే ఏసీఏ ఇంటర్ జోనల్ అండర్-14 క్రికెట్ టోర్నీలో తలపడుతుందని జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎం.రవీంద్రచౌదరి తెలిపారు.

ముగిసిన రాష్ట్ర క్రీడ, సాంస్కృతిక జట్ల ఎంపికలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ) ఆధ్వర్యంలో నాలుగు రోజులు నిర్వహించిన సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల రాష్ట్ర క్రీడ, సాంస్కృతిక జట్ల ఎంపిక పోటీలు శనివారం ముగిశాయని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కాకర్ల కోటేశ్వరరావు తెలిపారు. చివరి రోజైన శనివారం స్థానిక ఐజీఎంసీ స్టేడియంలో జరిగిన క్రికెట్ జట్టు ఎంపికలో 145, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్‌లో 57, బెస్ట్ ఫిజికల్‌లో 11, డ్యాన్స్, మ్యూజిక్, షార్ట్‌ప్లేలో 14 మంది ఉద్యోగులు తమ ప్రతిభ ప్రదర్శించారని పేర్కొన్నారు. వీరి ప్రతిభ ఆధారంగా ఎంపిక కమిటీ సభ్యులు రాష్ట్ర జట్లను ఎంపిక చేశారన్నారు. క్రికెట్ ఎంపికల్లో 30 మందితో కూడిన ప్రాబబుల్స్‌ను ఎంపిక చేశామని, త్వరలో మ్యాచ్‌లు నిర్వహించి తుది జట్టు ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు.

'వృద్ధుల ఒంటరి జీవనం సామాజిక సమస్యే'

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ప్రేమ ఇతివృత్తంగా సాగే తన రచనల్లో సామాజిక కోణం ఉంటుందని, వృద్ధులు ఒంటరితనంలో ఉండడం కుటుంబ సమస్య కానేకాదని, అది ముమ్మాటికీ సామాజిక సమస్యేనని ప్రముఖ రచయిత రవి మంత్రి అన్నారు. పీబీ సిద్ధార్థ కళాశాల గ్రంథాలయ విభాగంలో రచయితతో శనివారం ముఖాముఖి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2019లో కథా రచయితగా తెలుగు సాహిత్యంలోకి అడుగు మోపానని, 2022లో తాను రాసిన అమ్మ డైరీలో కొన్ని పేజీలు 2023లో ప్రచురితమైనప్పుడు 500 ప్రతులు అమ్ముడు పోవడానికి మూడు నెలల సమయం పట్టిందని, ఇన్‌స్టా, ఇతర సామాజిక మాధ్యమాల్లో ప్రాచుర్యంలోకి రాగానే కుటుంబ శుభకార్యాలకు కానుకగా తన పుస్తకం ప్రజల్లోకి వెళ్లిందన్నారు. డీన్ రాజేష్ సి.జంపాల, కళాశాల కన్వీనర్ నిమ్మగడ్డ లలితప్రసాద్, ఉపాధి కల్పనాధికారి కావూరి శ్రీధర్, గ్రంథాలయ పాలకురాలు కె.వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

బొల్లా వెంకటేశ్వరరావుకు సన్మానం

ఆటోనగర్, న్యూస్‌టుడే: గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన బొల్లా వెంకటేశ్వరరావును శనివారం ఆటోనగర్ తెదేపా కార్యాలయంలో రాష్ట్ర గౌడ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ్‌ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో తెదేపా బీసీ నేతలు సన్మానించారు. ఎన్టీఆర్ జిల్లా బీసీ గౌడ సాధికారిక కన్వీనర్ పామర్తి కిషోర్‌బాబు, నాయకులు బొల్లా నరసింహారావు, వీరంకి కుటుంబరావు, అనగాని కొండలరావు, పరిసే గోపి తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానం పెంపునకు సదస్సులు దోహదం

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: ప్రజలకు విజ్ఞానాన్ని సరళతరం చేసేందుకు సైంటిఫిక్ సదస్సులు ఉపయోగపడతాయని డీఎంఈ డా.రఘునందన్‌రావు అన్నారు. శనివారం ఎన్టీఆర్ విశ్వవిద్యాలయంలో ఏపీఎన్ఎస్ఏ(ఏపీ న్యూరో సైంటిస్ట్ అసోసియేషన్) ఆధ్వర్యంలో సిద్ధార్థ వైద్య కళాశాల ఆధ్వర్యంలో న్యూరాలజీ, న్యూరో సర్జరీ సైంటిఫిక్ సదస్సు నిర్వహించారు. న్యూరాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు న్యూరోసర్జన్(కిమ్స్) డా.మానస్ పాణిగ్రాహితో కలిసి డీఎంఈ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. న్యూరాలజిస్టులు డా.ఎస్.గోపీ, డా.సుందరాచారి, విభాగాధిపతి డా..అరుణకుమారి, సిద్ధార్థ వైద్య కళాశాల విభాగాధిపతి డా.బాబ్జీశ్యామ్‌కుమార్, డా.సురేష్‌నాయర్, డా.ఈశ్వర్, డా.బీఎన్ ప్రసాద్, డా.విజయసారథి, డా.ఆలెక్స్, డా.సంపత్‌కుమార్, వివిధ ప్రాంతాల నుంచి 200 నుంచి వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం

తొలి రౌండ్‌ను ప్రారంభిస్తున్న శాప్ ఎండీ భరణి, ఇన్నాసమ్మ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహం అందిస్తోందని శాప్ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.భరణి పేర్కొన్నారు. స్థానిక మారిస్ స్టెల్లా కళాశాల ఇండోర్ స్టేడియంలో మూడు రోజులు జరుగుతున్న అంతర్జాతీయ బిలో 1800 ఫిడే రేటింగ్ చెస్ పోటీలను శనివారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై తొలి రౌండ్ పోటీలను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ క్రీడాకారులందరూ శాప్ క్రీడా యాప్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల్లో చెస్ శిక్షణ తరగతులు ప్రారంభించడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదికను సమర్పించాలని రాష్ట్ర చెస్ సంఘానికి సూచించారు. మండల స్థాయి నుంచి పోటీలు నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ద్రోణాచార్య అవార్డీ కోనేరు అశోక్ మాట్లాడుతూ చిన్నారులకు ఇటువంటి పోటీలు చాలా ఉపయుక్తంగా ఉంటుందన్నారు. టోర్నీ ప్రాయోజకులు ఎకోరెన్ సంస్థ ప్రతినిధి స్నిగ్ధ మాట్లాడుతూ ఈ టోర్నీకి 15 రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ జి.ఇన్నాసమ్మ, టోర్నీ డైరెక్టర్ పి.రేణుకలు మాట్లాడుతూ దేశంలోని పలు రాష్ట్రాల నుంచి సుమారు 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, టోర్నీ మొత్తం తొమ్మిది రౌండ్ల పాటు జరుగుతుందన్నారు. విజేతలకు మొత్తం రూ.8లక్షల నగదు బహుమతులు అందజేస్తామన్నారు. ఇంటర్నేషనల్ ఆర్బిటర్ ఎన్ఎం ఫణికుమార్, చీఫ్ ఆర్బిటర్ జీవీ కుమార్, కళాశాల వ్యాయామ విద్యా విభాగాధిపతి ఎన్.సునీత, బాస్కెట్‌బాల్ కోచ్ వి.రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు శిక్షణ

పటమట, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ సెంట్రల్ వారు రామలింగేశ్వరనగర్‌లో పలువురు మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ అందించారు. శిక్షణ పూర్తయిన సందర్భంగా శనివారం క్లబ్ అధ్యక్షుడు రాఘవేంద్రరావు మహిళలకు ధ్రువపత్రాలు అందజేశారు. క్లబ్ సభ్యులు శ్రీరామ్మూర్తి, పరుచూరి అజయ్ కుమార్, నల్లూరి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహాల్లో సౌకర్యాలపై ఆరా

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాల వసతిగృహాలను ప్రిన్సిపల్ డా.ఏడుకొండలరావు శుక్ర, శనివారాల్లో రాత్రి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వారికి అందుతున్న సదుపాయాలపై ఆరా తీశారు. ఇబ్బందులుంటే తనను సంప్రదించాలని సూచించారు.

ప్రకటన
నా క్లయింట్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా RACPC విజయవాడ వారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.. శ్రీమతి చెరుకూరి రత్నకుమారి గారు పటమటలంక దాఖలా రీ సర్వే నెం. 72/2 నందున అవిభక్తపు జాయింట్ చ.గ.41.4లు ద.నెం. 1030/1992 క్రింద కొనుగోలు చేసినారని తదుపరి వారి నుండి శ్రీ కుందేరు శ్యాం గారు ద.నెం. 3377/1998 క్రింద కొనుగోలు చేసినారని, తదుపరి వారు మిగతా స్థల యజమానులతో కలిసి రామ్స్ గ్రీన్ కోర్ట్స్ అపార్ట్‌మెంట్‌ను నిర్మించుకొనినారని అందులో వారికి ఫ్లాట్ No. G-3 సంక్రమించినదని తదుపరి వారి నుండి సదరు ఫ్లాట్‌ను శ్రీమతి చిలమూరి కృష్ణవేణి గారికి ద.నెం.2881/2000 కొనుగోలు చేసే తదుపరి సదరు ఫ్లాట్‌ను శ్రీ కుందేరు తిరుమలరావు గారికి ద.నెం.2075/2010 క్రింద విక్రయించగా సదరు కుందేరు తిరుమలరావు గారు తదుపరి ఆంధ్ర బ్యాంకు గుడివాడ బ్రాంచ్ నందున సదరు ఫ్లాట్‌ను తనఖాగా ఉంచి లోన్ తీసుకొనినారని తదుపరి వారు లోన్ బాకీ తీర్చలేని దరిమిలా సదరు బ్యాంకు వారు సదరు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఫ్లాట్‌కు వేలం వేయగా శ్రీ గాది ప్రభు గారు సదరు వేలం నందు highest bidderగా నిలవగా సదరు యూనియన్ బ్యాంకు గుడివాడ బ్రాంచ్ వారు వారి పేరున sale Intimation letter కూడా జారీచేసినారని మరియు సదరు పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజులు 1032/1992 మరియు 3377/1998 వారి బ్యాంకు నందున డిపాజిట్ చేయలేదని తెలియచేసినారని మరియు సదరు ఫ్లాట్‌ను కొనుగోలు చేయుటకు నా క్లయింట్ బ్యాంకు వారిని శ్రీ గాది ప్రభు గారు ఋణము మంజూరు చేయమని కోరుచున్నారు. కావున సదరు దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి హక్కులు గాని, క్రయములు గాని చట్ట ప్రకారం చెల్లదగిన అభ్యంతరములు గాని ఉన్న యెడల నాకు 7 దినములలోగా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా తెలియజేయవలెను. లేనిచో సదరు ఆస్తి నిర్వివాదమైనదని భావించి సదరు ఆస్తిని తనఖాగా ఉంచుకొని నా క్లయింట్ బ్యాంకు వారు ఋణము మంజూరు చేయుదురు. తదుపరి వచ్చు క్రయములు గాని లేక అభ్యంతరములు గానీ లా ప్రకారం చెల్లవు మరియు నా క్లయింట్ బ్యాంకుకు వాటిని బైండ్ చేయజాలవు.
షెడ్యూలు: ఎన్.టి.ఆర్. జిల్లా ఇలాకా, పటమట సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాకా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని పటమటలంక నందున ఆర్.ఎస్.నెం. 72/2 నందున రామ్స్ గ్రీన్ కోర్ట్స్ అపార్ట్‌మెంట్ నందు గ్రౌండ్ ఫ్లోర్ నందలి G-3 ఫ్లాట్‌నకు హద్దులు. తూర్పు : కారిడార్, దక్షిణం : ఫ్లాట్ నెం. G-4, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.
ఇట్లు: పొదర్తి పూర్ణచంద్రరావు, అడ్వకేట్
F.F-1, LRK టవర్స్, రామాలయం వీధి, కృష్ణలంక, విజయవాడ-13. Ph: 98482 30004

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

పరిపూర్ణ మహావతార భగవాన్ శ్రీ సత్యసాయిబాబా గారికి
100వ జయంతి

సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ అను వెలుగుదివ్వెలను చేబూని నమ్మిన వారికి భక్తి, ముక్తి, సన్మార్గాలను అందించే మహనీయులు, ప్రశాంతతకు మానవరూపం శ్రీ భగవాన్ సత్యసాయీశునికి జయంతి స్మరిస్తూ...
నంబూరు వెంకట కృష్ణారావు, సాంబశివరావు, జనార్ధనరావు
శ్రీ కనకదుర్గా ఎలక్ట్రికల్స్, విజయవాడ-1. ఫోన్ : 2424816, 2568185

అమృతమూర్తికి అశ్రునివాళి



శ్రీమతి గుత్తికొండ వెంకట సుబ్బులమ్మ గారు
మరణం : 14-11-2025
కీ॥శే॥ గుత్తికొండ వెంకట్రామయ్య గారి ధర్మపత్ని
శ్లో ॥ జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ । తస్మా దపరిహార్యేర్థే న త్వం శోచితు మర్హసి ॥
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కుమారులు	కోడళ్ళు	కుమార్తెలు	అల్లుళ్ళు
గుత్తికొండ రవీంద్ర	- కృష్ణవేణి	వీరమాచనేని విజయ సామ్రాజ్యలక్ష్మి (లేటు)	- కృష్ణ భగవానులు
గుత్తికొండ శశిధర్ (లేటు)	- శివకుమారి	పోలవరపు నిర్మలాకుమారి	- నరసింహారావు
గుత్తికొండ మోహనరావు (పసి)	- శ్రీవిజయ	గొట్టిపాటి జ్యోతికిరణ్ (లేటు)	- జయకృష్ణ (లేటు)
గుత్తికొండ లక్ష్మణరావు (పండు)	- రజిని	దోనేపూడి లక్ష్మి (బుజ్జి)	- అర్జునరావు

మనుమలు, మనుమరాండ్రు, మునిమనుమలు, మునిమనుమరాండ్రు
పెద్దకర్మ: ది. 23-11-2025 ఆదివారం ఉదయం 11 గం॥లకు విజయవాడ, బందరు రోడ్, పప్పుల మిల్లు సెంటర్ వద్ద గల ధనేకుల కళ్యాణమండపం (విఘ్నేశ్వర)లో జరుపబడును. గాన తెలియజేయడమైనది. ✆ 98661 39375

విజయవాడ పశ్చిమ

శాంతిభద్రతలకు విఘాతమా?

కొత్తపేట సీఐ చినకొండలరావుతో ఈ నెల 24న 'ఈనాడు' ఫోన్ ఇన్

చిట్టినగర్, న్యూస్‌టుడే: కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని శాంతి భద్రతలు, నేరాలు, గంజాయి, బ్లేడు బ్యాచ్, రౌడీ షీటర్లు, ఇతర అంశాలకు సంబంధించిన సమస్యలపై సమాధానం పొందవచ్చు. స్టేషన్ పరిధిలోని ప్రజలు సీఐ చిన కొండలరావుతో ముఖాముఖీ కార్యక్రమం ద్వారా సమస్యలు తెలిపి పరిష్కారం పొందవచ్చు.

ఈనాడు మీతోడు

94406 27083 | తేదీ: సోమవారం (24-11-2025) | సమయం: ఉదయం 11 గంటల నుంచి 12 వరకు

ప్రతిభ చూపి.. బహుమతులు సాధించి..

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతబస్తీ వించిపేటలో శ్రీ విద్యాంజలి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్, ➡ కొత్తపేట కోమలవిలాస్ సెంటర్ కూడలిలో కూరపాటి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలు శనివారం నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు ఏర్పాటు చేశారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రథమ స్థానంలో బి.చందు(8వ తరగతి), ద్వితీయ స్థానంలో షేక్.యూసఫ్(7వ తరగతి), తృతీయ స్థానంలో వి.జశ్వంత్(8వ తరగతి) బహుమతులు సాధించారు. విజేతలకు పాఠశాల డైరెక్టర్ పుప్పాల శ్రీనివాసరావు బహుమతులను, ప్రశంసాపత్రాలు అందజేశారు. కూరపాటి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో ప్రథమ స్థానంలో సరస్వతీ కుమార్(7వ తరగతి), ద్వితీయ స్థానంలో వానిష్(8వ తరగతి), తృతీయ స్థానంలో జాహ్నవి మాలి(9వ తరగతి) బహుమతులు సాధించారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ డా. యుగంధరాచార్య, ఉపాధ్యాయులు బహుమతులను, ప్రశంసా పత్రాలు అందజేశారు.

విజేతలతో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాసరావు తదితరులు

విద్యార్థులతో ప్రిన్సిపల్ యుగంధరాచార్య, ఉపాధ్యాయులు తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం

➡ చిట్టినగర్ బస్టాప్ ఆవరణ అంతా చెత్త ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో బస్టాప్ ఆవరణ శుభ్రం చేయించారు. ➡ పంజాసెంటర్ మసీదు ఖానా ఎదురు డ్రైనేజీ కాల్వ వద్ద మురుగు కాలువలో పూడిక తీయడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

? బంటా రామక్రిష్ణ వీధిలో పనుగుల కొట్టు వద్ద మురుగు కాలువలో పూడిక పేరుకుంది. పది రోజులుగా చెత్త సేకరణకు సిబ్బంది రావడం లేదు. **- మహాలక్ష్మి, స్థానికురాలు.** ✔ పూడిక తీయిస్తాం. సిబ్బందిని పంపి చెత్త తీయిస్తాం. **- వేణుగోపాల్, స్థానిక శానిటరీ అధికారి.** ? భవానీపురం శివాలయం వీధిలో కుక్కల బెడద అధికంగా ఉంది. **- పార్వతి, స్థానికురాలు.** ✔ పరిశీలించి వాటిని పడతాం. **- సోమశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్.** ? కుమ్మరివీధిలోని విద్యుత్తు నియంత్రిక వద్ద మురుగు కాలువలో పూడిక పేరుకుంది. **- రాంబాబు, స్థానికుడు.** ✔ పూడిక తీయిస్తాం. **- నరసింహారావు, సానిక శానిటరీ అధికారి. - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపు

ఈనాడు స్పందన

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని పలు ప్రాంతాల్లో రహదారులను ఆక్రమించుకుని జీవిస్తున్న పేదలను గుర్తించి తొలగించడంతో పాటు, వారికి ప్రత్యామ్నాయంగా నగరపాలక సంస్థ అధికారులు జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం ఇళ్లు కేటాయించారు. ఈ మేరకు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆక్రమణదారులైన లబ్ధిదారులకు లాటరీ ద్వారా ఇళ్లు కేటాయించారు. 'ఆక్రమణలు ఇవ్వరు' శీర్షికన ఈ నెల 15న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. నగరంలోని పాత ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలోని రహదారిని ఆక్రమించుకుని కాలువ గట్టున జీవిస్తున్న పేదలను గుర్తించారు. ప్రధాన కార్యాలయంలో లాటరీ ద్వారా 16 మంది లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించారు.

క్రికెట్ పోటీలో కృష్ణా జిల్లా సత్తా

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: గుంటూరులోని మాజేటి గురవయ్య హైస్కూల్‌లో శనివారం ముగిసిన ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-14 క్రికెట్ టోర్నీ(టుడే)లో కృష్ణా జిల్లా విజేతగా నిలిచింది. కృష్ణా, గుంటూరు జట్లు చెరో రెండు మ్యాచ్‌లు విజయం సాధించడం ద్వారా ఆరేసి పాయింట్లతో సమానంగా నిలిచాయి. రన్ రేట్ ఆధారంగా కృష్ణా ప్రథమ, గుంటూరు ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. విజేతగా నిలిచిన కృష్ణా జట్టు ఈ నెల 25 నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు కడపలో జరిగే ఏసీఏ ఇంటర్ జోనల్ అండర్-14 క్రికెట్ టోర్నీలో తలపడుతుందని జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎం. రవీంద్రచౌదరి తెలిపారు.

పంచ్ కొట్టి.. పతకాలు పట్టి

కరాటేలో సత్తా చాటుతున్న చిన్నారులు

చిట్టినగర్, న్యూస్‌టుడే

విద్య వికాసాన్ని ఇస్తే.. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి. చదువుతో పాటు ఇతర అంశాల్లో ప్రావీణ్యం సాధించినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చు. ఆ కోవలోనే విద్యార్థులు కరాటేలో శిక్షణ పొందుతూ తన సత్తాను చాటుకుంటున్నారు. కటా, కుమితే విభాగాల్లో వారి కదలికలకు చప్పట్లు కొట్టాల్సిందే. పతకాలు సొంతం చేసుకుంటున్నా.. ఆ విద్యార్థుల గురించి తెలుసుకుందాం..

ఉన్నతంగా ఎదగాలి

మేము పాల ఫ్యాక్టరీ కొండ మూల ప్రాంతంలో ఉంటాం. నాన్న కాశీ సాయిబాబు వీఎంసీ ఉద్యోగి, అమ్మ దేవకి గృహిణి. కరాటేలో రెండేళ్లుగా సాధన చేస్తున్నాను. జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పలు పోటీల్లో పతకాలు సాధించాను. ఉన్నత స్థాయి ఉద్యోగంలో స్థిరపడాలని లక్ష్యం. **- జి.కావ్యశ్రీ, 8వ తరగతి**

జాతీయ స్థాయిలో రాణించాలి

మేము కబేళా సెంటర్‌లో ఉంటాం. నాన్న హరిబాబు, అమ్మ ఉషారాణి. చదువుకుంటూ 4 ఏళ్లుగా కరాటేలో శిక్షణ తీసుకుంటున్నాను. కటా, కుమితే విభాగాల్లో జాతీయ స్థాయి పోటీల్లో బహుమతులు సాధించాను. రాష్ట్ర స్థాయిలో 8 పతకాలు సాధించాను. 2023, 2024, 2025లో నిర్వహించిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ జాతీయ స్థాయి పోటీల్లో వరుసగా ద్వితీయ-1, తృతీయ-2 పతకాలు సొంతం చేసుకున్నాను. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యం. **- ఆదిత్య బాలాజీ, 9వ తరగతి**

ఆర్మీలో చేరాలని..

చిట్టినగర్‌లో ఉంటాం. మానాన్న రమేష్ ఆటో డ్రైవర్. మా అమ్మ మంగమ్మ ఫ్యాన్సీ షాపులో పని చేస్తుంది. చదువుతో పాటు నాకు ఆసక్తి ఉన్న కరాటేలో 4 ఏళ్లుగా శిక్షణ తీసుకుంటున్నాను. మానసికంగా ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. జిల్లా స్థాయిలో 5 పతకాలు సాధించాను. 2024, 2025లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో ద్వితీయ, తృతీయ బహుమతులు గెలిచాను. ఆర్మీలో ఉన్నత స్థాయి ఉద్యోగమే లక్ష్యం. **- ప్రియాంక, 8వ తరగతి**

కరాటే అంటే ఆసక్తి

కబేళా ప్రాంతంలో తల్లిదండ్రులు దుర్గాప్రసాద్, శిరీషలతో కలిసి ఉంటున్నాను. పంచ్‌లు కొట్టడం, పోరాడటం అంటే ఆసక్తి. కరాటేలో 4 ఏళ్లుగా శిక్షణ ఇప్పిస్తున్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో కటా, కుమితే విభాగాల్లో 12 పతకాలు సాధించాను. పోలీసు అధికారిణి కావడమే లక్ష్యం. **ఈషిత, 8వ తరగతి**

దుర్గగుడికి పలువురు విరాళం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి శనివారం పలువురు విరాళాలు అందజేశారు. హైదరాబాద్ తిరుమలగిరి నివాసి డి.విశాలాక్షి రూ.లక్ష, లలితానగర్‌కు చెందిన కోట రమణ రూ.లక్ష, విజయవాడ ఇబ్రహీపట్నం నివాసి ఎ.రవీంద్రనాథ్ రూ.లక్ష విరాళలను వేర్వేరుగా అందజేశారు. దాతల కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. దేవస్థానం ఏఈవో వెంకటరెడ్డి, సూపరింటెండెంట్ శ్రీనివాస్ వారికి విరాళం రసీదుదతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దాత విశాలాక్షికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఏఈవో వెంకటరెడ్డి

దాతలు రమణ, ఎ.రవీంద్రనాథ్ దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న సూపరింటెండెంట్ శ్రీనివాస్

వ్యాధులపై ప్రజలకు అవగాహన

విజయవాడ పాతాసుపత్రి, న్యూస్‌టుడే: ఫీల్డ్ వర్క్‌లో ఉన్న ఆశాలకు, ఏఎన్ఎంలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.ఎం.సుహాసిని పలు సూచనలు చేశారు. శనివారం ఔట్ రీచ్ కార్యక్రమంలో భాగంగా ఆమె వించిపేట, న్యూఆర్ఆర్ పేట ప్రాంతాలలోని పీహెచ్‌సీలను, వించిపేట, పాతరాజరాజేశ్వరీపేట ప్రాంతాల్లో జరుగుతున్న ఫీల్డ్ వర్క్‌ను పరిశీలించారు. పీహెచ్‌సీల్లో ఇమ్యూనైజేషన్, రిజిస్టర్లు, డ్యూటీ లిస్టు, వ్యాక్సీన్ మానిటరింగ్ సిస్టం, కోల్డ్‌చైన్ సిస్టం అమలు తదితర అంశాలను పరిశీలించారు. ఆశా, ఏఎన్ఎంల పని తీరును పరిశీలించి ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

సిబ్బందికి సూచనలిస్తున్న డా.సుహాసిని

ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగితే విజయాలు

చిట్టినగర్, న్యూస్‌టుడే: మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే విజయాలు సొంతం చేసుకోవచ్చని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగ ఆచార్యుడు సరస్వతీరాజు అయ్యర్ తెలిపారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల ఐసీసీ విభాగం ఆధ్వర్యంలో స్త్రీశక్తి దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారతీయ మహిళలు నాటి నుంచి నేటి వరకు సమాజంలో అద్భుతమైన పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. ప్రాచీన భారత దేశం నుంచి ఆధునిక సమాజం వరకు మహిళలు వారి ధైర్యం, నైతిక శక్తులను అద్భుతంగా ఆవిష్కరించారని వివరించారు. విద్యార్థినులు నాటి మహిళలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ఆమెను కళాశాల అధ్యాపకులు సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శరవణకుమార్, ఐసీసీ కన్వీనర్ ఎ.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆచార్యుడు సరస్వతీరాజు అయ్యర్‌కు సత్కరిస్తున్న కళాశాల అధ్యాపకులు

యువత దేశ స్థితిగతులు మార్చాలి

మాట్లాడుతున్న ఆచార్యుడు విష్ణు ప్రకాష్

చిట్టినగర్, న్యూస్‌టుడే: దేశ స్థితిగతులను మార్చే శక్తి యువతరానికి మాత్రమే ఉందని కదిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేటెడ్ ఆచార్యులు ఎం.విష్ణు ప్రకాష్ అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 'పొలిటికల్ ఇన్ ప్రజెంట్ సినారియో' అనే అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత రాజకీయాలు జీవితంలోని ప్రతి అంశంపై ప్రభావం చూపిస్తున్నాయని అన్నారు. వర్ధమాన రాజకీయాలు విలువలు, పారదర్శకత, నాయకత్వం తదితర అంశాలను పరీక్షించే విధంగా మారినట్లు పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాలు పెరిగినప్పటికీ నిజం, అబద్ధం మధ్య తేడా గుర్తించడం అవగాహనతో నిర్ణయాలు తీసుకునే బాధ్యత యువతరంపై ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, ఏవో నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

అసలే ఇరుకు.. ఆపై సరకు..

పాత శివాలయం చుట్టూ ట్రాఫిక్ సమస్యలు

వన్‌టౌన్‌లోని పాతశివాలయం చుట్టూ ఆక్రమణదారులు రోడ్డును ఆక్రమించి ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తున్నారు. శివాలయం వీధిలో నిత్యం వేలాది మంది కొనుగోలుదారులు వ్యాపార అవసరాల నిమిత్తం వస్తుంటారు. గ్యాస్ స్టౌవ్‌లు, ఇత్తడి వ్యాపారులు, తోపుడు బండ్లు శివాలయం చుట్టూ పెట్టడంతో భక్తులు ఆలయంలోకి వెళ్లడానికి సమస్యలు తలెత్తుతున్నాయి. శివయ్య దర్శనానికి వచ్చే భక్తులు తమ వాహనాలను ఎక్కడ పార్కింగ్ చేయాలో అర్థంకాక అవస్థలు పడుతున్నారు. పర్వదినాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా డ్రైవ్ చేపట్టినా రోడ్డును ఆక్రమిస్తున్న వ్యాపారుల తీరు మారడం లేదు. రోడ్డు మీద పెట్టిన సరకు పోలీసు స్టేషన్‌కు తరలిస్తే రాజకీయ నాయకుల సహకారంతో పోలీసులపై ఒత్తిడి తెచ్చి వాటిని తీసుకెళ్తున్నారు.

☛ ఈ విషయంపై వన్‌ట్రాఫిక్ సీఐ ఉమామహేశ్వరరావును సంప్రదించగా.. రోడ్డును ఆక్రమించి దుకాణదారులు సరకును ఉంచితే వారికి భారీగా జరిమానా విధిస్తామని తెలిపారు. శాంతి భద్రతల విభాగం, టౌన్ ప్లానింగ్, ట్రాఫిక్ పోలీసులతో కలిసి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఆక్రమణలను తమ పరిధిలో నియంత్రిస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. **- న్యూస్‌టుడే, విద్యాధరపురం**

మేయరమ్మా.. సమస్యలు పట్టించుకోరా..?

ఫోకస్

పశ్చిమ నియోజకవర్గంలోని 46వ డివిజన్ కొండ ప్రాంతాల్లో పలు చోట్ల పైపులైన్లు లీకై ప్రజలకు సక్రమంగా నీరు అందడం లేదు. దీనికి తోడు చిన్న చిన్న సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. పాలకులు పట్టించుకోకపోవడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. ఈ డివిజన్ వైకాపా కార్పొరేటర్, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి డివిజన్. దీని అభివృద్ధికి ఆమె పూర్తిగా వదిలేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

☛ పీర్‌సాహెబ్‌వీధిలో కాలువపై ఇనుప మెష్ లేక ప్రమాదభరితంగా ఉంది. వీరమ్మవీధి, ఎస్‌డీఏ చర్చి వీధి ప్రాంతాల్లో కాలువలు అధ్వానంగా తయారయ్యాయి. పాత హాస్టల్ నుంచి లంబాడీపేట అడ్డరోడ్డు గోతులమయంగా ఉంది. మరమ్మతులకు నోచుకోలేదు.

☛ ఏసు రత్నంవీధితోపాటు పలువీధుల్లో చెత్తా పేరుకుపోయింది. బోరు పంపులు పనిచేయడం లేదు. కల్వర్టులు దెబ్బతిన్నాయి. ఇప్పటికైనా స్పందించి చిన్న చిన్న సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చిట్టినగర్**

రోడ్డుపైకి మురుగు నీరు

చిట్టినగర్ కర్మెల్ చర్చి నుంచి రైల్వేయార్డు క్వాటర్స్‌కు వెళ్లే రహదారి మార్గం 56వ డివిజన్ పరిధిలో యూజీడీ నుంచి మురుగు పొంగి పొర్లుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం సమయాల్లో యూజీడీ నుంచి మురుగు పొంగి రహదారి అంతా వ్యాపిస్తుందని, ఫలితంగా ఈ మార్గంలో రాకపోకలు సాగించాలంటే ఇబ్బందిగా ఉందని వాహన చోదకులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

దుకాణ తాళాలు పగలగొట్టి చోరీ

దుకాణం పరిశీలిస్తున్న దుకాణదారులు, స్థానికులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పాతబస్తీలో దుకాణం షట్టర్ తాళాలు పగలగొట్టి రూ.45 వేలు విలువ చేసే సొత్తు, నగదు చోరీ చేసిన ఘటనపై వన్‌టౌన్ పోలీసులు కేసు శనివారం నమోదు చేశారు. పాతబస్తీ వైజుల్లా వీధిలో వరదారామ్ దేవాసి సుగంధ ద్రవ్యాల వ్యాపారం చేస్తున్నారు. ఆయన బ్రాహ్మణ వీధిలో నివాసం ఉంటున్నారు. ఈనెల 21న రాత్రి 10 గంటలకు దుకాణానికి తాళాలు వేసి ఇంటికి వెళ్లారు. శనివారం ఉదయం దుకాణం షట్టర్ తాళాలు పగలగొట్టి ఉన్నాయని స్థానికులు చెప్పడంతో వరాదారామ్ దుకాణం వద్దకు వచ్చి లోపల ఉన్న రూ.30 వేలు నగదుతోపాటు 30 గ్రాములు వెండి కాయిన్లు చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వన్‌టౌన్ సీఐ గురుప్రకాష్, ఎస్సై రఘునాథ్ ఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. సీసీ కెమెరాల ఫుటేజీ సేకరించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అనుమానాస్పదంగా మహిళ మృతి

భవానీపురం, న్యూస్‌టుడే: మహిళ అనుమానాస్పదంగా మృతి చెందినట్లు భవానీపురం పోలీసులు తెలిపారు. గొల్లపూడి మసీదు రోడ్డులో బోయపాటి శైలజ(35) భర్త బోయపాటి రమేష్‌తో ఉంటున్నారు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. సమోసాలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. భర్త రమేష్ ఇటీవల మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని కుటుంబాన్ని సరిగా పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై రమేష్‌ను ప్రశ్నించినా పట్టించుకోలేదు. తిరిగి భార్యపై దాడి చేస్తున్నాడు. దీంతో కలత చెంది శనివారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొంది. భర్త మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకోవడం వల్లే శైలజ చనిపోయిందని ఆమె సోదరుడు సురేష్ భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని వృద్ధుడు..

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పాతబస్తీ కెనాల్ రోడ్డు వినాయకుడి గుడి సమీపంలో గుర్తుతెలియని వృద్ధుడు(60) తీవ్ర అనారోగ్యానికి గురై ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. వృద్ధుడి ఒంటిపై తెల్లని రంగు పంచె, చొక్కా ఉన్నాయి. వారం రోజుల కిందట వినాయకుడి గుడి వద్ద అనారోగ్యానికి గురై స్పృహ కోల్పోయాడు. స్థానికులు గమనించి 108 అంబులెన్సులో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వన్‌టౌన్ సీఐ గురుప్రకాష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పుస్తకం.. మంచి స్నేహితుడు

దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: పుస్తకం ఓ మంచి స్నేహితుడని.. పుస్తక పఠనం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని హిందూ హైస్కూల్స్ కమిటీ ఏవో వి.నారాయణరావు తెలిపారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో శనివారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుస్తక పఠనంతో అనేక విషయాలు తెలుసుకోవడంతో పాటుగా వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. దేశ నాయకుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపల్ పి.ఎల్.రమేష్, గ్రంథాలయ విభాగాధిపతి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి దోహదం

విజేతలు, పాల్గొన్న వారితో ఏవో నారాయణరావు, హేమచంద్రరావు తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: క్రీడలతో సంపూర్ణమైన వ్యక్తిత్వ వికాసం పొందవచ్చని కృష్ణా విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి నవీన లావణ్య సూచించారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల వజ్రోత్సవాలను పురస్కరించుకుని జిల్లాస్థాయిలో వివిధ పాఠశాలల విద్యార్థులకు చదరంగం పోటీలు శనివారం నిర్వహించారు. పోటీలను ప్రారంభించి ఆమె మాట్లాడుతూ.. చదరంగంతో విద్యార్థుల్లో ఏకాగ్రత, సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకునే ఆలోచన పెరుగుతుందని చెప్పారు. హిందూ హైస్కూల్స్ కమిటీ ఏవో వి.నారాయణరావు, ప్రిన్సిపల్ కృష్ణవేణిలు మాట్లాడుతూ.. తమ కళాశాల విద్యార్థులు పలు క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించారని అన్నారు. క్రీడాకారులకు తగిన ఆర్థిక ప్రోత్సాహం అందించి కళాశాల యాజమాన్యం క్రీడలను ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం పోటీ విజేతలకు నగదు బహుమతులు, పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలు అందించారు. కళాశాల క్రీడా విభాగాధిపతి డి.హేమచంద్రరావు, అధ్యాపకులు శైలజ, స్వాతి తదితరులు పర్యవేక్షించారు.

రూ.కోట్ల వ్యయం.. చెత్తమయం

అధికారుల పర్యవేక్షణ లోపం

నగరపాలక సంస్థ, చిట్టినగర్, న్యూస్‌టుడే

నగరంలో ఉత్పత్తి అయ్యే చెత్త ఎక్కువగా కాలువలు, డ్రెయిన్లలోకి చేరుతోంది. తిరిగి తీసేందుకు ఏటా రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా ఫలితం ఉండడం లేదు. నగరపాలక సంస్థ పరిధిలో రోజూ 550-610 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అవుతుండగా.. అందులో 20 టన్నుల వరకు కాలువల్లోకి, మరో 20 టన్నులు డ్రెయిన్లలోకి చేరుతోంది. 5 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు కూడా కలిసిపోతూ మురుగుపారులకు ఆటంకం కలిగిస్తున్నాయి. మూడు నియోజకవర్గాల్లోని 64 డివిజన్లు ఉండగా అన్ని చోట్లా భారీగా చెత్త ఉత్పత్తి అవుతోంది. వ్యర్థాలు, ప్లాస్టిక్ ఉత్పత్తులను సేకరించి సింగ్‌నగర్, ఆటోనగర్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లకు తరలించి అక్కడ నుంచి జిందాల్ సంస్థకు చేర్చాల్సి ఉంది. కానీ పారిశుద్ధ్య సిబ్బంది మాత్రం చాలా వరకు వ్యర్థాలను డ్రెయిన్లు, కాలువల్లోకి పడేస్తున్నారు. అయినా అధికారులు, శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలు పట్టించుకోవడం లేదు. ఉదయం మస్తరు అయ్యాక 7 గంటల వరకు ప్రధాన, అంతర్గత రహదారులను ఊడ్చి చెత్తను పుష్‌కార్ట్సుతో బిన్‌పాయింట్ల వద్దకు చేర్చాలి. కొందరు కార్మికులు సమీప డ్రెయిన్లలోకి వ్యర్థాలు కలిపేస్తున్నారు.

కాలువలో భారీగా పేరుకున్న వ్యర్థాలు

అమలుకాని కమిషనర్ ఆదేశాలు

బుడమేరు వరదల సమయంలో గత ఏడాది పూడికల తొలగింపునకు రూ.2.50 కోట్లు ఖర్చు కాగా.. ఆ తర్వాత డ్రెయిన్లలో పూడిక తొలగింపునకు రూ.3.45 కోట్లు ఖర్చు చేశారు. సమస్యలు ఉత్పన్నం కాకుండా నిత్యం పూడిక తీయాలని కమిషనర్ అధికారులను ఆదేశిస్తున్నా ఫలితాలు ఆశాజనకంగా ఉండడం లేదు. ఈ సమస్యపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

ఇక్కడ సమస్య అధికం

★ ఏలూరు, బందరు, రైవెస్ కాలువల్లోకి ప్లాస్టిక్ వ్యర్థాలు అధికంగా చేరుతున్నాయి. వాటిని దిగువకు వెళ్లకుండా అడ్డుకునేందుకు ఏలూరు, బందరు లాకుల వద్ద ఫ్లోటింగ్ వలలు అమర్చారు. అయినా సమస్య తీరక పోగా రెండు, మూడు రోజులకే టన్నుల కొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాలు కాలువల్లో పేరుకుపోతున్నాయి. ★ బుడమేరు కాలువలోకి నిత్యం 10 టన్నుల చెత్త చేరి మురుగు పారుదలకు ఆటంకం కలిగిస్తోంది. సింగ్‌నగర్ రైల్వేట్రాక్, ఎనికేపాడు, ప్రసాదంపాడు ప్రాంతాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. వ్యర్థాలను డ్రోన్ల సాయంతో గుర్తించి లాంగ్ ఆర్మ్ జేసీబీలను పంపి తొలగించాల్సి వస్తోంది. ★ నైజాంగేటు, చనుమోలు వెంకట్రావు బ్రిడ్జి, గాంధీహిల్ ప్రాంతాల్లో డ్రెయిన్లలోని వ్యర్థాలను తొలగించేందుకు రూ.లక్షల వ్యయంతో కన్వేయర్ బెల్ట్‌లు అమర్చినా దాదాపు 8 టన్నుల చెత్త నిత్యం అక్కడ ఉత్పత్తి అవుతూ మురుగు పారుదలకు అవరోధంగా నిలుస్తోంది. ★ కేఎల్ రావునగర్, గుణదల పుల్లేటికట్ట, కరెన్సీనగర్, రాజరాజేశ్వరీపేట జీరో బల్స్ ఏరియా, బాంబే కాలనీ అవుట్‌ఫాల్ డ్రెయిన్లలో రోజూ 5 టన్నుల చెత్త చేరుతోంది. తొలగించేందుకు జేసీబీలు, యంత్రాలను ఉపయోగించాల్సి వస్తోంది.

పలువురికి సాయం

భవానీపురం: ఎమ్మెల్యే సుజనాచౌదరి సహకారంతో భవానీపురం 40వ డివిజన్‌కు చెందిన నాగేశ్వరరావు అనారోగ్యంతో చనిపోవడంతో కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, తెదేపా డివిజన్ అధ్యక్షుడు వెంకట సుబ్బయ్య అందజేశారు. తుపాను కారణంగా నష్టపోయిన 46వ డివిజన్ లంబాడీపేటకు చెందిన హరీష్, నందిని కుటుంబాలకు నిత్యావసర సరకులను అందించారు.

కావలెను
అనురాగ్ పిల్లల ఆసుపత్రి
విజయవాడ One Town నందు
Out Patient Wingలో
పనిచేయుటకు, కనీసం ఇంటర్మీడియట్ చదివిన, మధ్య వయస్కులైన స్త్రీలు కావలెను. సంప్రదించండి
భాస్కర్ 93911 82838

కావలెను
Nursing కాలేజీలో
కంప్యూటర్ కమ్ అడ్మినిస్ట్రేషన్ వర్క్
చేయుటకు ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన స్త్రీలు కావలెను.
ఆయుష్ హాస్పిటల్ దగ్గర, క్రాంతి హౌస్ 1, నాగార్జున నగర్, విజయవాడ.
ఇంటర్వ్యూలు : ఉ. 11 గం. నుండి సా. 5 గం.ల వరకు
FLORENCE NIGHTINGLE SCHOOL OF NURSING
9346577765
9550155709

ARTICLES/ SEMI-QUALIFIED STAFF REQUIRED
A reputed Chartered Accountants firm invites applications from Article Students and Candidates who have completed their Articleship for immediate engagement.
An attractive stipend / salary will be offered commensurate with merit.
Candidates who have completed Articleship and are willing to join the firm shall be required to provide a minimum commitment of two (2) years of service.
Interested candidates may forward their updated resume to:
Email: recruitments.hr@yahoo.com
Contact: 7382655516

పరిపూర్ణ మహావతార భగవాన్ శ్రీ సత్యసాయిబాబా గారికి
100వ జయంతి

సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ అను వెలుగుదివ్వెలను చేబూని నమ్మిన వారికి భక్తి, ముక్తి, సన్మార్గాలను అందించే మహనీయులు, ప్రశాంతతకు మానవరూపం శ్రీ భగవాన్ సత్యసాయీశునికి జయంతి స్మరిస్తూ...
నంబూరు వెంకట కృష్ణారావు, సాంబశివరావు, జనార్ధనరావు
శ్రీ కనకదుర్గా ఎలక్ట్రికల్స్, విజయవాడ-1. ఫోన్ : 2424816, 2568185

విజయవాడ మధ్య

ప్రజావ్యతిరేక విధానాలు తగదు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు విడనాడాలని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వికేంద్రీకరణ చర్చా వేదిక సభ్యుడు రామచంద్ర యాదవ్ కోరారు. శనివారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పారిశ్రామికవేత్తలకు మూడు పంటలు పండే భూములు అప్పగించడం సరికాదన్నారు. వైద్య కళాశాలలను ప్రైవేటుకు అప్పగించే ఆలోచనను విడనాడాలని కోరారు. తుపాను వల్ల నష్టపోయిన రైతులందరికీ ఆర్థిక సాయం అందించాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆలోచన విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వసుంధర తదితరులు పాల్గొన్నారు.

వంట మాస్టరు అదృశ్యంపై ఫిర్యాదు

మధురానగర్ : అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన దాసరి వెంకటేశ్వరరావు (40) అనే వంట మాస్టర్ ఈ నెల 8వ తేదీ నుంచి కనిపించడం లేదంటూ భార్య చిన్ని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. గంగానమ్మగుడి సమీపంలో ఉండే ఆయన 8న ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లారు. చరవాణిని ఇంటి వద్దే వదిలేశారు. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో వెతికారు. ఎక్కడా కనిపించకపోవడంతో శనివారం అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రూ.కోట్ల వ్యయం.. చెత్తమయం

అధికారుల పర్యవేక్షణ లోపం

నగరపాలక సంస్థ, మధురానగర్

నగరంలో ఉత్పత్తి అయ్యే చెత్త ఎక్కువగా కాలువలు, డ్రెయిన్లలోకి చేరుతోంది. తిరిగి తీసేందుకు ఏటా రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా ఫలితం ఉండడం లేదు. నగరపాలక సంస్థ పరిధిలో రోజూ 550-610 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అవుతుండగా.. అందులో 20 టన్నుల వరకు కాలువల్లోకి, మరో 20 టన్నులు డ్రెయిన్లలోకి చేరుతోంది. 5 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు కూడా కలిసిపోతూ మురుగుపారులకు ఆటంకం కలిగిస్తున్నాయి.

మూడు నియోజకవర్గాల్లోని 64 డివిజన్లు ఉండగా అన్ని చోట్లా భారీగా చెత్త ఉత్పత్తి అవుతోంది. వ్యర్థాలు, ప్లాస్టిక్ ఉత్పత్తులను సేకరించి సింగ్‌నగర్, ఆటోనగర్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లకు తరలించి అక్కడ నుంచి జిందాల్ సంస్థకు చేర్చాల్సి ఉంది. కానీ పారిశుద్ధ్య సిబ్బంది మాత్రం చాలా వరకు వ్యర్థాలను డ్రెయిన్లు, కాలువల్లోకి పడేస్తున్నారు. అయినా అధికారులు, శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలు పట్టించుకోవడం లేదు. ఉదయం మస్తరు అయ్యాక 7 గంటల వరకు ప్రధాన, అంతర్గత రహదారులను ఊడ్చి చెత్తను పుష్‌కార్టుతో బిన్‌పాయింట్ల వద్దకు చేర్చాలి. కొందరు కార్మికులు సమీప డ్రెయిన్లలోకి వ్యర్థాలు కలిపేస్తున్నారు.

కాలువలో భారీగా పేరుకున్న వ్యర్థాలు

అమలుకాని కమిషనర్ ఆదేశాలు

బుడమేరు వరదల సమయంలో గత ఏడాది పూడికల తొలగింపునకు రూ. 2.50 కోట్లు ఖర్చు కాగా.. ఆ తర్వాత డ్రెయిన్లలో పూడిక తొలగింపునకు రూ. 3.45 కోట్లు ఖర్చు చేశారు. సమస్యలు ఉత్పన్నం కాకుండా నిత్యం పూడిక తీయాలని కమిషనర్ అధికారులను ఆదేశిస్తున్నా ఫలితాలు ఆశాజనకంగా ఉండడం లేదు. ఈ సమస్యపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

ఇక్కడ సమస్య అధికం

★ ఏలూరు, బందరు, రైవెస్ కాలువల్లోకి ప్లాస్టిక్ వ్యర్థాలు అధికంగా చేరుతున్నాయి. వాటిని దిగువకు వెళ్లకుండా అడ్డుకునేందుకు ఏలూరు, బందరు లాకుల వద్ద ఫ్లోటింగ్ వలలు అమర్చారు. అయినా సమస్య తీరక పోగా రెండు, మూడు రోజులకే టన్నుల కొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాలు కాలువల్లో పేరుకుపోతున్నాయి. ★ బుడమేరు కాలువలోకి నిత్యం 10 టన్నుల చెత్త చేరి మురుగు పారుదలకు ఆటంకం కలిగిస్తోంది. సింగ్‌నగర్ రైల్వేట్రాక్, ఎనికేపాడు, ప్రసాదంపాడు ప్రాంతాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. వ్యర్థాలను డ్రోన్ల సాయంతో గుర్తించి లాంగ్ ఆర్మ్ జేసీబీలను పంపి తొలగించాల్సి వస్తోంది. ★ నైజాంగేటు, చనుమోలు వెంకట్రావు బ్రిడ్జి, గాంధీహిల్ ప్రాంతాల్లో డ్రెయిన్లలోని వ్యర్థాలను తొలగించేందుకు రూ.లక్షల వ్యయంతో కన్వేయర్ బెల్టులు అమర్చినా దాదాపు 8 టన్నుల చెత్త నిత్యం అక్కడ ఉత్పత్తి అవుతూ మురుగు పారుదలకు అవరోధంగా నిలుస్తోంది. ★ కేఎల్ రావునగర్, గుణదల పుల్లేటికట్ట, కరెన్సీనగర్, రాజరాజేశ్వరీపేట జీరో బల్స్ ఏరియా, బాంబే కాలనీ అవుట్‌ఫాల్ డ్రెయిన్లలో రోజూ 5 టన్నుల చెత్త చేరుతోంది. తొలగించేందుకు జేసీబీలు, యంత్రాలను ఉపయోగించాల్సి వస్తోంది.

చరవాణుల వినియోగంతో నష్టాలు అనేకం

గాంధీనగర్, న్యూస్‌టుడే : చరవాణులతో ఎంత నష్టం ఉంటుందని అయోధ్యనగర్‌లోని గోకరాజు రంగరాజు సూర్య ఇంగ్లిష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద ప్రకాష్‌బాబు అన్నారు. శనివారం ఈ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ వాగ్ధాటితో.. చరవాణి వినియోగంతో కలిగే నష్టాలను చక్కగా వివరించారు. ఈ పోటీల్లో పదో తరగతి విద్యార్థులు ఆర్.గాయత్రి ప్రథమ, జి.చాపెల్ ద్వితీయ, ఎస్.ఉమామహేశ్వరి తృతీయ స్థానాల్లో గెలుపొందారు. వీరికి ప్రకాష్‌బాబు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. వి.అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో ప్రకాష్‌బాబు, అరుణకుమారి

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : స్థానిక లూనా సెంటర్‌లోని ఎం.కె.బేగ్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని చక్కగా ఉపన్యసించారు. వివిధ కోణాల్లోని సమస్యలు, దుష్ప్రభావాలను వివరించారు. బ్లెస్సీ (పదో తరగతి) ప్రథమ, సమీఉన్నీసా (9వ తరగతి) ద్వితీయ, మూస (8వ తరగతి) తృతీయ స్థానాల్లో గెలుపొందారు. ప్రిన్సిపల్ ఎం.హుస్సేన్ విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

బహుమతులు, ప్రశంసాపత్రాలు అందిస్తున్న హుస్సేన్

కావలెను

Nursing కాలేజీలో
కంప్యూటర్ కమ్ అడ్మినిస్ట్రేషన్ వర్క్
చేయుటకు ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన స్త్రీలు కావలెను.
ఆయుష్ హాస్పిటల్ దగ్గర, క్రాంతి హౌస్ 1, నాగార్జున నగర్, విజయవాడ.
ఇంటర్వ్యూలు : ఉ. 11 గం. నుండి సా. 5 గం.ల వరకు
FLORENCE NIGHTINGLE SCHOOL OF NURSING
✆ 9346577765 9550155709

ARTICLES/ SEMI-QUALIFIED STAFF REQUIRED

A reputed Chartered Accountants firm invites applications from Article Students and Candidates who have completed their Articleship for immediate engagement.
An attractive stipend / salary will be offered commensurate with merit.
Candidates who have completed Articleship and are willing to join the firm shall be required to provide a minimum commitment of two (2) years of service.
Interested candidates may forward their updated resume to:
Email: recruitments.hr@yahoo.com
Contact: 7382655516

బియ్యం అక్రమ రవాణాపై చర్యలు

పాయకాపురం, న్యూస్‌టుడే : పీడీఎస్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలుంటాయని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియా శనివారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. కలెక్టరేట్‌లో పౌరసంబంధాల శాఖకు సంబంధించిన 6ఏ కేసుల కోర్టు నిర్వహించామని తెలిపారు. కేసులు నమోదు చేసిన అధికారులను విచారించి.. రూ.2,01,670లు విలువైన 164.36 క్వింటాళ్ల బియ్యాన్ని ప్రభుత్వపరం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వాహనాల యజమానులకు రూ.20వేలు జరిమానా విధించినట్లు ఆమె పేర్కొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : ఆటో కార్మికుల సమస్యలపై శాసన సభలో ప్రస్తావించి.. సమస్యల పరిష్కారానికి పోరాడతానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు హామీ ఇచ్చారు. శనివారం అజిత్‌సింగ్‌నగర్ తెదేపా కార్యాలయంలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్(ఐఎఫ్‌టీయూ) నుంచి 250 మంది ఆటో కార్మికులు తెలుగు దేశం పార్టీ అనుబంధమైన తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్(టీఎన్‌టీయూసీ)లో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనల్లో తీవ్ర ఉల్లంఘనలు తప్ప.. చిన్న తప్పులకు ఆటో చోదకులను ఇబ్బంది పెట్టవద్దని పోలీసులు, ఆర్టీవో అధికారులకు సూచించినట్లు తెలిపారు. గతంలో కార్మికులపై దోపిడీ చేసిన యూనియన్లకు టీఎన్‌టీయూసీలో స్థానం ఉండదని చెప్పారు. సభ్యులకు రూ.5 లక్షల ప్రమాద బీమా అందించే బాధ్యత తీసుకుంటానని పేర్కొన్నారు. జీవో-8ను రద్దు చేశామని, జీవో 21 రద్దు దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద రూ.15 వేలు అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు. గ్రీన్ ట్యాక్స్ తగ్గింపు, రోడ్డు ట్యాక్స్ రద్దు వంటి నిర్ణయాలతో కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న కీలక చర్యలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఉమా

కళాభివృద్ధికి విశేష సేవలు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : తెలుగు సాంస్కృతిక, సాహిత్య సంగీత, నృత్య కళలకు ఆరు దశాబ్దాల పాటు కె.ధర్మారావు విశేష సేవలు అందించారని శారద కళా సమితి కన్వీనర్ ఎం.ఆర్.ఎస్.ప్రకాశరావు కొనియాడారు. శనివారం గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో డోగిపర్తి శంకరరావు అధ్యక్షతన సంస్కృతిక రత్న కె.ధర్మారావుకు అభినందన సభ నిర్వహించారు. 63 ఏళ్లపాటు సుదీర్ఘంగా కళారంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన్ని సన్మానించారు. ప్రకాశరావు మాట్లాడుతూ.. అమెరికా, సింగపూర్, ఇంగ్లాండ్, కెనడా దేశాల్లో కార్యక్రమాలు నిర్వహించి ప్రశంసలు పొందారని చెప్పారు. ఆయా రంగాల కళాకారులతో 2,200 ప్రదర్శనలు చేయించి, వారిని గౌరవిస్తున్నారని తెలిపారు. ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యుడిగా, నంది ఫిల్మ్ అవార్డులు కమిటీ సభ్యుడిగా పని చేశారని చెప్పారు. ఇంటర్నేషనల్ తెలుగు మూవీ అసోసియేషన్ ఇట్మా సంస్థను స్థాపించి ఎనలేని సేవలు అందించారన్నారు. మాజీ మేయర్ జంధ్యాల శంకరరావు, ప్రముఖ వైద్యుడు పట్టాభిరామ్, శారద కళా సమితి కన్వీనర్ ప్రకాశరావు, సంస్థ కార్యదర్శి నరసింహారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రకాశరావు. పక్కన ధర్మారావు

దాత సంపత్‌కుమార్, విజయలక్ష్మి దంపతులకు స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న ఈవో లోకేశ్వరి

అంజన్నకు విరాళం

మాచవరం: మాచవరంలోని దాసాంజనేయస్వామి దేవస్థానంలోని స్వామివారికి గుణదలకు చెందిన కామినేని సుబ్రహ్మణ్యేశ్వరరావు, మారుతిబాయ్ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు సంపత్‌కుమార్, విజయలక్ష్మి దంపతులు రూ.లక్ష విరాళాన్ని శనివారం దేవస్థానం ఈవో పి.లోకేశ్వరికి అందజేశారు. దాతలకు స్వామి వారి దర్శనం చేయించి ప్రసాదం, స్వామివారి చిత్రపటాన్ని ఈవో లోకేశ్వరి అందజేశారు.

మహిళ కావలెను

సికింద్రాబాద్, తిరుమలగిరి, సుభాష్‌నగర్‌లో నివసిస్తున్న సదాచార బ్రాహ్మణ కుటుంబం వారి ఇంట్లో ఉండి, 65 సం॥ల మహిళకు అన్నివిధాల సహాయం చేయుటకు ఎలాంటి బాదరబందీలేని బ్రాహ్మణ యువతి కావలెను.
జీతంతో పాటు భోజనం, వసతి కల్పించబడును.
వెంటనే సంప్రదించండి:
ఫోన్: 7680912257

అద్దెకు కావలెను

Child Development Centre
నిర్వహించుటకు సూర్యారావుపేట/సీతారామపురం పరిసర ప్రాంతాలలో 1500 చదరపు అడుగుల విస్తీర్ణము కావలెను. సంప్రదించండి.
భాస్కర్ ✆ 93911 82838

వైద్య సేవలో 26 వసంతాలు
డా॥ జవ్వాజి భువనేశ్వరరావు
MBBS, DCH, PGPN (USA)
పిల్లల వైద్య నిపుణులు

శ్రీ శ్రీనివాసా పిల్లల వైద్యశాల
చిలుకు దుర్గయ్య వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2. ✆ 0866 - 2438090

మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు (సీనియర్ డివిజన్) విజయవాడ
E.P.No.81/2023 in O.S. No: 182/2011
బిట్వీన్ :
అల్లు శివ నాగ ప్రసాద్ ...డిక్రీ హోల్డర్
తండ్రి వెంకటేశ్వరరావు. వయస్సు 47 సం.లు,
నివాసము: గొల్లపూడి గ్రామం, విజయవాడ రూరల్ మండలం, కృష్ణా జిల్లా.
మరియు
వల్లభనేని అశోక్ కుమార్ ... జడ్జిమెంట్ డెటార్
తండ్రి సీతారామయ్య, వయస్సు 66 సం.లు, నివాసము D.No.74-23-63, అశోక్‌నగర్, విజయవాడ,
పై నెంబరు ఇ.పి నందు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం D.H.Rకు J.D.Rయొక్క స్థిరాస్తి ద్వారా డిక్రీ బాకీ వసూలు కొరకు ఇ.పి దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు సదరు J.D.R యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తముల గల J.D.R.కు 1/2 హక్కు గల క్రింది షెడ్యూలు ఆస్తిని వేలం వేయుటకు శ్రీ కోర్టు వారు ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు కోర్టు వారి ఆదేశము ప్రకారము ది.15-12-2025 ఉదయం గం. 10.30 ని.లకు సదరు గౌరవ కోర్టు హాలు నందు వేలం వేయబడును. ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొని పాడుకొనగలరని యావన్మందికీ తెలియజేయటమైనది.
షెడ్యూలు: కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా విజయవాడ టౌన్, పటమట ఆర్.యస్.నెం.226/2, D.No. 74-26-6 దాఖలా 155.16 చ.గ.లు ఇందులో గల ఆర్.సి.సి. డాబా ఇల్లుకి హద్దులు: తూర్పు: కార్పొరేషన్ రోడ్డు, దక్షిణం: శేఖరపల్లి భాను ప్రసాద్ యొక్క ఆస్తి, పడమర: షేక్ వలీ యొక్క ఆస్తి, ఉత్తరం: కార్పొరేషన్ రోడ్డు.
పైన పేర్కొన్న షెడ్యూలు ఆస్తి విలువ
D.H.R value Rs.18,00,000/-
Ameena value Rs.45,00,000/-
Market value Rs.79,26,460/-
(Rs.79,26,460/-లో J.D.R యొక్క 1/2 వాటా విలువ)
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఆకుల లక్ష్మీ భవాని, న్యాయవాది
కృష్ణలంక, విజయవాడ- 520013, సెల్ నెం. 94944 93121
విజయవాడ, 22-11-2025

మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు (సీనియర్ డివిజన్) విజయవాడ
E.P.No.74/2023 in O.S. NO: 217/2021
బిట్వీన్ :
విష్ణుభట్ల చిద్రూప లక్ష్మీ ...డిక్రీ హోల్డర్
భర్త విష్ణుభట్ల విద్యా సాగర్, వయస్సు 55 సం.లు,
నివాసము: ఫ్లాట్ నెం:1, JMD భవన్, లయన్స్ క్లబ్ రోడ్, BSNL భవన్ ఎదురుగా, చుట్టుగుంట, విజయవాడ, కృష్ణా జిల్లా.
మరియు
శనగల బాలాజీ రావు ...జడ్జిమెంట్ డెటార్
తండ్రి లేటు సుబ్బారావు, వయస్సు 55 సం.లు, నివాసము: D.నెం: 21-10-61, 1వ లేన్, STPM, SRWA-152, రైల్వే కాలనీ, శ్రీనగర్, విజయవాడ, కృష్ణా జిల్లా.
పై నెంబరు ఇ.పి నందు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం D.H.Rకు. J.D.R యొక్క స్థిరాస్తి ద్వారా డిక్రీ బాకీ వసూలు కొరకు ఇ.పి దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు సదరు J.D.R యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తముల గల J.D.Rకు 1/2 హక్కు గల క్రింది షెడ్యూలు ఆస్తిని వేలం వేయుటకు శ్రీ కోర్టు వారు ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు కోర్టు వారి ఆదేశము ప్రకారము ది.15-12-2025 ఉదయం గం. 10.30 ని.లకు సదరు గౌరవ కోర్టు హాలు నందు వేలం వేయబడును. ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొని పాడుకొనగలరని యావన్మందికీ తెలియజేయటమైనది.
షెడ్యూలు : కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ, శ్రీనగర్ కాలనీ NTS No.69, రెవిన్యూ వార్డు నెం. 14, బ్లాక్ నెం. 27, T.S.No.19, మునిసిపల్ వార్డు నెం.43, అసిస్మెంట్ నెం. 129047, కొత్త అసిస్మెంట్ నెం.1073053681, డోర్ నెం. 21-10/3-28/2 దాఖలా 90 చ.గ.లు ఇందులో గల ఏ.సి.సి. డాబా ఇల్లుకి హద్దులు: తూర్పు: టి.రంగనాయకమ్మ పాసేజ్ స్థలం, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, పడమర: ఇతరుల యొక్క ఆస్తి, ఉత్తరం: ఇతరుల యొక్క ఆస్తి.
పైన పేర్కొన్న షెడ్యూల్ ఆస్తిలో J.D.R యొక్క 1/2 వాటా
D.H.R Value Rs.30,00,000/-
Ameena Value Rs.35,00,000/-
Market Value Rs.17,05,000/-
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పసుమర్తి లక్ష్మీ ప్రభాకర్, ఆకుల సంధ్య,
న్యాయవాదులు, కృష్ణలంక, విజయవాడ - 520013
సెల్ నెం.94401 38181, 92938 58928.
విజయవాడ, 22-11-2025

ఆత్మవిశ్వాసమే విజయానికి మూలం

గాంధీనగర్, న్యూస్‌టుడే : పరీక్షల సమయంలో కలిగే ఆందోళన, అనిశ్చితి మొదలైన భయాలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని ప్రముఖ మనోవిజ్ఞాన శాస్త్రవేత్త, ఆచార్య టి.డి.విమల సూచించారు. శనివారం స్థానిక చిట్టూరి స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు 'పరీక్షల భయం, సమయ పాలన' అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నేను చేయగలను.. అనే నమ్మకంతో విద్యార్థులు సాధన చేయాలని సూచించారు. పరీక్షల సమయంలో కలిగే ఆందోళన సహజమేనని, అనవసరమైన భయం వల్ల అపజయం కలుగుతుందని చెప్పారు. పాఠ్యాంశాన్ని చిన్న చిన్న విభాగాలుగా విభజించి.. రోజూ కొద్ది కొద్దిగా చదవడం, రివిజన్‌కు ప్రత్యేక సమయం కేటాయించడం, నమూనా పరీక్షల ప్రశ్నావళిని చదవడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. పరీక్షల్లో విజయం సాధించడానికి సమయ నిర్వహణ కీలకమని తెలిపారు. ఇగ్నో డిప్యూటీ డైరెక్టర్ బి.ప్రసాద్‌బాబు మాట్లాడుతూ.. పరీక్షలు అనేవి ఒక ఘట్టం మాత్రమేనని, జీవితానికి అవి పరమార్థం కావన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎప్పుడూ విద్యార్థులకు తోడుగా ఉండాలని సూచించారు. వారితో చర్చించడం ద్వారా సందేహాలు, భయాలు తొలగుతాయని వివరించారు. ప్రిన్సిపల్ హారిక మాట్లాడుతూ.. ప్రతి నిముషాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాల ప్రత్యేక అధికారి కె.రామకృష్ణ, కమిటీ సభ్యులు బి.వి.బాలకోటేశ్వరరావు, యామిని, నజియా, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య విమలను సత్కరిస్తున్న యాజమాన్యం, ఉపాధ్యాయులు

ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : దేశంలో విధ్వంసకర ఆలోచనా విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలను జాగృతం చేసేందుకు 'సంఘటన్ శ్రిజన్ అభియాన్' కార్యక్రమం చేపడుతోందని ఏపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలీ పేర్కొన్నారు. శనివారం ఆయన ఆంధ్రరత్నభవన్‌లో విలేకరులతో మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చే నాటికి ఆహార ధాన్యాలు పండించుకోలేక, సరైన వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న దేశాన్ని జవహర్‌లాల్ నెహ్రూ అనేక విధానాలతో పటిష్ఠ స్థితికి తీసుకువచ్చారని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసిందని గుర్తు చేశారు. మోదీ ప్రధాని అయిన తర్వాత దేశాన్ని విధ్వంసపాలన, మతోన్మాదం వైపు తీసుకువెళుతున్నారని విమర్శించారు. ఓట్ల అవకతవకలపై కాంగ్రెస్ ప్రశ్నిస్తుంటే.. భాజపా మాత్రం రాహుల్‌గాంధీ అఫిడవిట్‌ను ప్రశ్నిస్తున్నారని దుయ్యబట్టారు. దేశ పరిస్థితులపై ప్రజలను చైతన్యం చేసేందుకు అన్ని జిల్లాలు, నియోజకవర్గాల్లో పర్యటించి.. అభిప్రాయాలు సేకరిస్తామని వివరించారు. సరికొత్త నాయకత్వాన్ని తయారు చేస్తామని పేర్కొన్నారు. నగర అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మస్తాన్‌వలీ, పక్కన నరసింహారావు

పరిపూర్ణ మహావతార భగవాన్ శ్రీ సత్యసాయిబాబా గారికి
100వ జయంతి

సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ అను వెలుగుదివ్వెలను చేబూని నమ్మిన వారికి భక్తి, ముక్తి, సన్మార్గాలను అందించే మహనీయులు, ప్రశాంతతకు మానవరూపం శ్రీ భగవాన్ సత్యసాయీశునికి జయంతి స్మరిస్తూ...
నంబూరు వెంకట కృష్ణారావు, సాంబశివరావు, జనార్దనరావు
శ్రీ కనకదుర్గ ఎలక్ట్రికల్స్, విజయవాడ-1. ఫోన్ : 2424816, 2568185

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు 50ఏళ్లు దాటిన రైతులు, వ్యవసాయ కార్మికులకు పింఛను ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము సురేష్ డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. రైతులకు 90శాతం రాయితీతో ఎరువులు ఇవ్వాలని, పురుగు మందులు, విత్తనాలు సరఫరా చేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రైవేటు కళాశాలలను పీపీపీ పద్ధతిలో కాకుండా ప్రభుత్వమే నిర్వహించాలని, బూటకపు ఎన్‌కౌంటర్లపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అనంతరం నిర్వహించిన ఎన్నికల్లో సమాఖ్య నూతన అధ్యక్షుడిగా కె.సురేష్, ప్రధాన కార్యదర్శిగా ఎం.వెంకటరెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మాట్లాడుతున్న సురేష్

ఐ.ఎం.ఎ. విజయవాడ అధ్యక్షుడికి పురస్కారం

గవర్నర్‌పేట: ఆంధ్రప్రదేశ్‌లోని ఐ.ఎం.ఎ. శాఖల్లో ఉత్తమ అధ్యక్షుడిగా విజయవాడ శాఖ అధ్యక్షుడు డాక్టర్ బోడేపూడి హనుమయ్య ఎంపికయ్యారు. అన్నమయ్య జిల్లా రాజంపేటలో శనివారం రాత్రి రాష్ట్రశాఖ 67వ వార్షిక సదస్సు నిర్వహించారు. జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దిలీప్ భానుశాలి చేతుల మీదుగా హనుమయ్య ఈ అవార్డు అందుకున్నారు. నగర అధ్యక్షుడిగా వైద్య ఆరోగ్యం, సమాజ ఆరోగ్యం, ప్రజారోగ్య కార్యక్రమాల ప్రచారంలో విశేష పురోగతి సాధించారు. ముఖ్యమైన ఆరోగ్య సమస్యల పరిష్కారానికి, వైద్యుల మధ్య ఐక్యత పెంపొందించడం, నైతిక వైద్యసేవల ప్రోత్సాహంలో ఆయన చూపిన కృషి.. అవార్డు తెచ్చిపెట్టాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సహచర వైద్యులు, కార్యవర్గ సభ్యుల సహకారంతోనే ఈ ఘనత సాధించానని.. అవార్డును వారికి అంకితమిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఐ.ఎం.ఎ. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జి.నందకిషోర్, డాక్టర్ సుభాష్‌చంద్రబోస్, డాక్టర్ శర్మ పాల్గొన్నారు.

దిలీప్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న హనుమయ్య

లేబర్ కోడ్ల రద్దుకు డిమాండ్

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : నాలుగు లేబర్ కోడ్లపై కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యను నిరసిస్తూ శనివారం లెనిన్‌కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. జీవో కాపీలను దహనం చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. 24 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్‌కోడ్లను పొందుపరచడం కార్మిక ప్రయోజనాలకు విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్మికులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. 300 మంది లోపు కార్మికులు పనిచేసే పరిశ్రమల్లో లేబర్ కోడ్స్ చట్టాలు యాజమాన్యానికి అనుకూలంగా రూపొందించారని దుయ్యబట్టారు. చట్టాలు, హక్కులు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ఉన్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు కె.పోలారి, యూటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు జూపల్లి జానకిరాములు, ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రామకృష్ణ, సంఘాల నాయకులు మరీదు ప్రసాద్‌బాబు, మూలి సాంబశివరావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

లెనిన్‌కూడలిలో వివిధ సంఘాల నాయకుల నిరసన

'కార్మిక చట్టాలు నిర్వీర్యం'

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని వైకాపా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను హరించేలా భాజపా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. 29 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. లేబర్ కోడ్‌లు రాష్ట్రంలో 85 లక్షల మంది అసంఘటిత రంగ కార్మికులకు ఇబ్బందికరంగా మారతాయని చెప్పారు. ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతన చట్టాలు హరించే పరిస్థితి నెలకొంటుందన్నారు. ఈ నెల 26న దేశ వ్యాప్తంగా తలపెట్టిన ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

శ్రద్ధాంజలి

జననం 01-Aug-1959
మరణం 08-Nov-2025
కీ॥శే॥ బొడ్డు అంబికా ఫణి భూషణ ప్రసాద్ గారు
ప్రొప్రయిటర్:
హోటల్ రవి రెసిడెన్సీ, హోటల్ అప్సర, హోటల్ సితార, హోటల్ రఘురామ్, హోటల్ చంద్ర
మీ కీర్తి అజరామరం.. మీ స్ఫూర్తి ఆచరణీయం.. మీ విలువలు మాకు మార్గదర్శకం..
మీ జీవితం మాకు ఆదర్శనీయం.. మీరు లేరన్న నిజం మాకు తీరని శోకం
భార్య: బొడ్డు పద్మావతి
కుమారుడు: బొడ్డు హరిప్రసాద్ కోడలు: రాధా అనూష
మనుమరాలు: బొడ్డు విషిక మరియు బంధుమిత్రులు

(c) eenadu

EENADU Classifieds

JOBS

శ్రీశ్రీశ్రీ హోటల్, ఖమ్మం నందు పనిచేయుటకు నార్త్ ఇండియన్, చైనీస్ మాస్టర్స్ కావలెను. సంప్ర॥ 9949911636.

ఖైగనేష్ సెక్యూరిటీ విజయవాడలో ఫీల్డ్ ఆఫీసర్స్ (Ex. సర్వీస్‌లో సివిల్) కావలెను. జీతం: 35,000+ PF+ ESI సంప్ర: 79933 22229.

దేవాన్ష్ గ్రూప్స్ కొలనుకొండలో కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టుకు 5 సం.ల అనుభవంగల మార్కెటింగ్‌స్టాఫ్ M/F కావలెను. కన్‌స్ట్రక్షన్ ఫీల్డ్ వారికి ప్రాధాన్యత. Salary 18,000/- నుండి 25,000/- వరకు సం. ✆ 87900 21648

వ్యవసాయ యంత్రాల షోరూమ్‌లో టెక్నీషియన్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతభత్యాలు ఇవ్వబడును. మాగంటి ఎంటర్‌ప్రైజెస్, పటమట, VJA ✆ 99896 62172.

హోటల్ కోసం|| అనుభవంగల క్యాషియర్, కిచెన్ సూపర్ వైజర్, స్టోర్ కీపర్, అకౌంటెంట్, వాచ్‌మెన్ కావలెను ✆ 99856 59070.

Teachers for 6 to 10th Telugu, Hindi, English & Social, Study Hours, Spoken English, Computer faculty, Art Craft & Drawing Teachers. ✆ 80745 28582.

Wanted MBA Marketing/ Business Development/ Supply chain management to work a reputed company at Guntur. Mini 2 years experience. Contact: 91333 99257.

VJA Kanuru Wanted Computer Operators, Accountants, Vice Principals, Incharges & Wardens Sri Gowtham Jr. College. ✆ 94947 42303, 96425 58058.

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

Wanted Female Telecallers for Education Consultancy at Vijayawada Fluency in Eng. Qul Degree. 15K Salary. 93478 91899

రామకృష్ణ గ్రూప్ VJA HYD. న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+మంచిజీతం. ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+ మంచి జీతం 99087 69888, 95420 47788

అలంకార్ థియేటర్ దగ్గర సైట్‌కి సె.గార్డ్స్, 12 గం. డ్యూటీ, జీతం: 15K & తుళ్ళూరులో సె. సూ.వైజర్స్-3 (ఎకామిడేషన్ ఫ్రీ) కావలెను. ✆ 93911 11702.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+ వ+ జీతం. ✆ 95025 91122.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 74186 99978 (AP), 74184 77742 (TG)

ఐశ్వర్య గోల్డ్ కంపెనీ నందు వర్కు చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ మరియు ఫ్రాంఛైజెస్ ఇవ్వబడును. Con: 99495 63945.

కంకిపాడు యందు స్థిరాస్తికి సంబంధించిన దస్తావేజులు టైప్ చేయడానికి అనుభవం కలిగిన DTP ఆపరేటర్స్ కావలెను. ✆ 92462 97979.

విజయవాడ లయోల కాలేజ్ దగ్గర హాస్పిటల్ నందు ల్యాబ్ టెక్నీషియన్స్ ★ రిసెప్షనిస్ట్ ★ PRO ★ PA ★ ఫార్మసిస్ట్ కావలెను. ✆ 81426 66222.

విజయవాడలోని ప్రముఖ విద్యాసంస్థలో Telecallers కావలెను. అర్హత: Any Degree, జీతం: 12,000 to 25,000 ✆ 94417 25617

CCTV కెమెరాలు ఫిట్టింగ్ కాన్ఫిగరేషన్ ఇన్‌స్టలేషన్ ట్రైనింగ్ కోర్స్ కేవలం 15 రో. మాత్రమే. కోర్స్ తరువాత ప్లేస్‌మెంట్. టెక్నికల్ స్టాఫ్ కావలెను. 94942 33533

Sales Exe's కావలెను Vja, తిరువూరు, గన్నవరం, Penamaluru, మైలవరం, జగ్గయ్యపేట, నందిగామ. జీతం+ ఇన్సెంటివ్. వ: 35 లోపు. ✆ 98492 77733.

ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు రూమ్‌సర్వీస్ బాయ్స్ కావలెను భోజనం+ వసతి కల్పించబడును, విజయవాడ. ✆ 90104 45678, 99666 61817.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు పర్మిచేయుటకు అకౌంటెంట్స్ (M) ★ సూపర్ వైజర్స్-2 (Age: 35 లోపు) ★ రిసెప్షనిస్ట్-1 (Qul: ఇంటర్, డిగ్రీ) కావలెను. ✆ 80965 56789.

విజయవాడలో బ్యాంకు వేల్యూర్ ఆఫీసు నందు పనిచేయుటకు Diploma Civil Engg. కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. C: 9505799599.

అమెరికా వీసా ఉన్నవారు వంటపని చేయుటకు, బాబుని చూసుకొనుటకు కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ఆసక్తిగలవారు కాల్ చేయండి. ✆ 99850 84364.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 98662 52220

గవర్నరుపేటలోని ఆయుర్వేదిక్ AC Show roomనందు పనిచేయుటకు షోరూం ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Data Entry మరియు కంప్యూటర్‌నందు అనుభవం కలిగిన అభ్యర్థులు సంప్రదించవలసిన అడ్రస్: మన్‌ఫార్ ఆయుర్వేదిక్ డ్రగ్స్ # 27-11-37, దూబగుంటవారివీధి, గవర్నరుపేట, విజయవాడ. ఇంటర్వ్యూ జరుగుతేది: 25-11-25, మంగళవారం సాయంత్రం 6 గం.లకు.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 99665 68882, 99634 89661.

Castrol ఆయిల్ డిస్ట్రిబ్యూటర్ విజయవాడకు వ్యాన్‌తో వెళ్లి స్టాక్ లోడింగ్/ అన్‌లోడింగ్ చేయుటకు చురుకైన యువకులు కావలెను. ✆ 94939 39411.

కార్పోరేట్ సంస్థలో మేనేజర్స్‌గా పనిచేయుటకు RTD & హౌస్‌వైఫ్స్ కావలెను. రోజుకు 3గం|| పనిచేస్తూ నెలకు అధిక ఆదాయం సంపాదించండి. 9963213247

ప్రముఖ యాడ్ ఏజన్సీలో పనిచేయుటకు ఫొటోషాప్, కోరల్‌డ్రాలో అనుభవం గల డిజైనర్ Part-time కావలెను. ✆ 98663 33787.

యాడ్స్ N లీడ్స్ డిజిటల్ మార్కెటింగ్ ఏజెన్సీ. క్రియేటివ్ టీమ్‌లో పనిచేయడానికి డిజైన్ & వీడియో ఎడిటింగ్‌లో నైపుణ్యం ఉన్న క్రియేటివ్ ప్రొఫెషనల్స్ కావలెను. Photoshop, Illustrator, CorelDraw, InDesign, Adobe Premiere, After Effects. అనుభవానికి తగ్గట్టుగా ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 63026 36409

ఆఫీస్‌బాయ్ కం॥ హెల్పర్ గత 40 సం|| నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలో పనిచేయుటకు వ: 45 సం||లోపు 10th P/F. ✆ 9676116243

ఫంక్షన్‌హాల్స్/ రిసార్ట్స్‌లో అనుభవం గల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ (Male), ఆఫీస్ అసిస్టెంట్ కమ్ Accountant (M) any డిగ్రీ మరియు వాచ్‌మెన్ ఫ్యామిలీ కావలెను. ✆ 80193 33377.

విజయవాడలో ఆటోమొబైల్ ఫైనాన్స్ కంపెనీలో ఫైనాన్స్ కలెక్షన్ చేయుటకు టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్సు గల మేల్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ✆ 92478 64544

గొల్లపూడిలో హోల్‌సేల్ ఆయిల్ దుకాణం నందు పనిచేయుటకు లేడిస్ కావలెను. అర్హత ఇంటర్. సంప్రదించండి. ✆ 98486 10316

ప్రముఖ సిగరెట్ కంపెనీ బ్రాండ్స్ విక్రయించుటకు కొరకు 2 వీలర్ కలిగిన సేల్స్‌మ్యాన్‌లు విజయవాడసిటీలో తిరుగుటకు కావలెను. ✆ 94935 21242/ 77801 31516

కానూరు ఆటోనగర్‌లోని ప్రముఖ గ్లాస్ ఇండస్ట్రీలో పనిచేయుటకు టెలికాలర్స్ కావలెను. ఏదైనా డిగ్రీ వారికి ప్రాధాన్యత ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆98481 62965

MARKETING/ SALES

Wanted Agents for Booking of orders on 25% Commission basis. Items Brass Locks, Key Chains, School Items. Contact: 9837181654, 8909292238. Fine Lock Company, Aligarh- 202001 (UP).

FACULTY/ TEACHERS

Wanted Teachers: Pre Primary, PET, I, II, III Classes. T.T.I.A.A. E.M. High School, Bhavanipuram, VJA. ✆ 96189 70405, 87905 91440.

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

Wanted P.S.Teacher & Computer Teachers. Cont: Kommareddy (EM) High School, Bantumilli, Krishna Dist. ✆ 98480 63355.

DRIVERS

SSC చదివి లైసెన్స్ కలిగిన అనుభవంగల Dost గూడ్స్ బండి నడుపుటకు డ్రైవర్ కావలెను. జీతం + బేటా ఇవ్వబడును. సంప్ర ✆ 94939 39411.

విజయవాడ, పటమట ఏరియాలో పనిచేయుటకు కనీసం 10 సం॥లు అనుభవం గల 40 సం॥లు దాటిన
కారు డ్రైవర్ కావలెను
టైమింగ్స్ ఉ॥ 8 గం॥ నుండి రా॥ 9 (విజయవాడ లోకల్ వారు మాత్రమే)
✆ 94911 23645

VJA అమ్మా కళ్యాణమండపం దగ్గర్లో ఇంజనీరుగారి కారు నడుపుటకు 10 సం|| అనుభవం ఉన్న డ్రైవరు కావలెను. దగ్గర్లో ఉన్నవారికి ప్రాధాన్యత. ✆98485 27537

ACCOUNTING

Accountants & Store Keepers with 5 years experience to work in Jharkhand construction sites. WhatsApp resume to: 9502393999.

ENGINEERING

CIVIL ENGINEERS with 5 yrs exp. to work in Jharkhand Thermal Power Plant. CISCONS Pvt. Ltd, . WhatsApp resume to: 9502393999.

HOSPITALITY

Pulse Cafe and bakery shops at Mangalagiri Premises Manager post, South Indian cook. North Indian cook Cleaning Sweepers staffs Food supply staff Bill counter staff Security staff Minimum 5 years experience. Contact No: 9885711313

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

Book your 5 lines Classified Colour Rs.1200/-
3Ads Package Rs.3250/-
5 lines Classified B/W Rs.1025/-
3Ads Package Rs.2575/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం
PH: 98496 97616

రైతు బజారు రోడ్డులోకి రావాలంటేనే వాహన చోదకులు భయపడిపోతున్నారు

రహదారికి ఇరువైపులా ఆక్రమించడంతో డివైడర్ మధ్యలోంచి దూసుకుపోతున్న లారీ

ఆక్రమించి.. ఆపై దాడులకు తెగించి!

రహదారిపై చిరు వ్యాపారం చేసుకుని వచ్చే డబ్బులతో బతుకుతారని ఎవ రైనా అనుకుంటారు... క్రమంగా అక్కడే... ఆపై పరదాలు, గొడుగులు ఇలా మొత్తం కిలో మీటరు పొడవునా రహదారిని ఆక్రమించేశారు. విజయవాడ పటమట రైతుబజారులో ఈ పరిస్థితి కనిపిస్తోంది. ఏకంగా రహదారినే ఆక్రమించి హోల్‌సేల్ వ్యాపారాలు చేస్తున్నారు. అటుగా ప్రయాణమంటేనే వాహన చోదకులు బెంబేలెత్తుతున్నారు. ఇరువైపులా ఆక్రమణలతో కుంచించుకుపోయిన మార్గంపై వెళ్లాలంటే విభాగిని మధ్యలోంచి వాహనాలు వెళ్లాల్సిన దుస్థితి నెల కొంది. రైతు బజారుకు వచ్చే వారి వాహనాలు నిలిపేందుకు సైతం చోటు ఉండటం లేదు. తమవ్యాపారం ముందు నిలిపారని ఆక్రమణదా రులు గొడవ పడటంతో పాటు దాడులు సైతం దిగుతున్నారు. - ఈనాడు, అమరావతి

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
దూదేకుల/ నూర్ భాషా కుల వధూవరులకు సువర్ణావకాశం
నేడు దూదేకుల/ నూర్ భాషా కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్
తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, దూదేకుల/నూర్ భాషా కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 9వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (23 నవంబరు 2025) ఉదయం 9గం. నుంచి సాయంత్రం 5.30గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ప్లేస్టోర్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరులు బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.
మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

విజయవాడ నుంచి తీసుకెళ్లి మావోయిస్టుల ఎన్‌కౌంటర్

సమగ్ర విచారణ చేపట్టాలి : బీజేపీ

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: 'విజయవాడలో చికిత్స పొందుతున్న మావోయిస్టులను ఈ నెల 15న అదుపులోకి తీసుకెళ్లి అల్లూరి జిల్లాలో ఎన్‌కౌంటర్ చేశారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. బూటకపు ఎన్‌కౌంటర్‌పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి' అని బెజవాడ బార్ అసోసియేషన్(బీబీఏ) డిమాండ్ చేసింది. ఈ హత్యలపై 302 సెక్షన్ కింద విచారణ చేపట్టాలని కోరింది. శనివారం అసోసియేషన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీబీఏ అధ్యక్షుడు ఏకే బాషా, ఏపీ రాష్ట్ర న్యాయవాదుల సంఘం మానవ హక్కుల కమిటీ ఛైర్మన్ పిచుక శ్రీనివాస్, బెంగ ళూరుకు చెందిన న్యాయవాది, నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ సభ్యుడు ఎన్.బాలన్ తదితరులు హాజరై మాట్లాడారు. పౌర హక్కుల నాయకులు టి.ఆంజనేయులు, ఎ.ఎస్.ఎస్.రాంప్రసాద్, వి. రవీంద్రనాథ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదేశాలిచ్చింది ఎవరు? హత్యలు చేసింది వారు? 'మావోయిస్టుల విషయంలో పోలీసులు సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించలేదు. అసలు వారికి చంపే హక్కు లేదు. మృతదేహాలు ఎక్కడ ఉన్నాయి, ఎవరు చంపారు, హిడ్మా శరీరంలో బుల్లెట్ ఉందో చెప్పాలి? ఎన్‌కౌంటర్‌కు ఆదేశాలు ఇచ్చింది ఎవరు? దాన్ని అమలుచేసి హత్య చేసిందెవరో వెల్లడించాలి. ఛత్తీస్‌గఢ్ ట్రిలియన్ డాలర్ల విలువైన ఖనిజాలున్నాయి. ఇక్కడి వీటిని కార్పొరేట్ శక్తుల లూటీ చేస్తాయి' అని న్యాయవాది ఎన్.బాలన్ మండిపడ్డారు. 'ఎన్‌కౌంటర్లపై ఎన్నో అనుమానాలు ఉన్నాయి. మావోయిస్టులు ఎదురుదాడి చేస్తే వారి వద్ద ఆయుధం వాడారా? ఎన్ని రౌండ్లు వాడారో చెప్పాలి. పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. పోలీసులు సమాధానం చెప్పాలి. హైకోర్టు న్యాయమూర్తితో కమిటీ వేసి న్యాయ విచారణ జరిపించాలి' అని బీబీఏ అధ్యక్షుడు బాషా డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న బీబీఏ అధ్యక్షుడు ఏకే బాషా. పక్కన ఆంజనేయులు, రాంప్రసాద్, రవీంద్రనాథ్, బాలన్, శ్రీనివాస్

కాల్చి చంపడం అనాగరిక చర్య : 'మావోయిస్టులను తీసుకెళ్లి కాల్చి చంపడం అనాగరిక చర్య. ఇది రాజ్యాంగానికి విరుద్ధం. విజయవాడలో 28 మందిని అరెస్టు చేసినా.. రిమాండ్ రిపోర్టు ఎవరికీ ఇవ్వలేదు. మావోయిస్టులను కోర్టులో హాజరుపరుచకపోవడం న్యాయవాదులను, బంధువులను బయటికి పంపించారు. ఈ విషయంపై బీబీఏ తరఫున ప్రశ్నిస్తే.. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పిటిషన్లు వేస్తాం' అని ఏపీ రాష్ట్ర న్యాయవాదుల సంఘం మానవ హక్కుల కమిటీ ఛైర్మన్ పిచుక శ్రీనివాస్ తెలిపారు.

కళాకారుల సేవలు దేశ ఔన్నత్యానికి ప్రతీకలు

ప్రత్యేక సంచిక ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్, కలెక్టర్ లక్ష్మీశ, మల్లికార్జునరావు, చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణరావు, కలిమిశ్రీ, రామసుబ్బారెడ్డి, కృష్ణకుమారి

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: కవులు, రచయితలు, కళాకారులు అందిస్తున్న సేవలు దేశ ఔన్నత్యానికి ప్రతీకలని, వారిని ప్రోత్సహించడంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. శనివారం తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి, ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కోహన్స్ సంస్థ సహకారంతో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు ప్రారంభించారు. కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఇంద్ర రామసుబ్బారెడ్డి, హజరత్తయ్యగుప్త, కవులు కలిమిశ్రీ, పుట్ల సురేంద్రబాబు, రాంపాశం చంద్రశేఖరరెడ్డి, కృష్ణకుమారి తదితరులు జ్యోతి వెలిగించారు. పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షుడు గోళ్ల నారాయణరావు అధ్యక్షత వహించారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ.. కవులు, రచయితలు, కళాకారులు, కార్టూనిస్టులు అందించిన సంస్కృతి, రచన, కళా సంపద భావితరానికి తరగని వనరులులాంటివని చెప్పారు. వీరిని ప్రోత్సహిస్తున్న మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ కన్వీనర్ కలిమిశ్రీ తదితరులను అభినందించారు. బుద్ధప్రసాద్ మాట్లాడుతూ.. గొప్ప సాంస్కృతిక కేంద్ర బిందువైన విజయవాడ నగరం కవులు, రచయితలు, కళాకారులకు పుట్టినిల్లులాంటిదని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన కూచిపూడి నృత్యం ఉమ్మడి కృష్ణా జిల్లాకు కేంద్ర బిందువు అని చెప్పారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి దివంగత ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ముఖ్యమంత్రి సాంస్కృతిక రంగానికి ప్రాధాన్యం ఇచ్చి ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఉత్సవాల ప్రత్యేక సంచిక, మనసా తుళ్లిపడకే, గాలివాటం పుస్తకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన కార్టూన్లు ఆకట్టుకున్నాయి. చిన్ని నారాయణరావు, పూర్ణచంద్రరావు, ఏపీ సృజనాత్మకత, సంస్కృతి సమితి- సీఈవో రేగుళ్ల మల్లికార్జునరావు, దుట్టా శమంతకమణి తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నేత అరాచకంపై పోరాటం

రూ.5 కోట్ల విలువైన స్థలం కబ్జా

ధర్నాచౌక్‌లో దీక్ష చేస్తున్న ఉమామహేశ్వరశాస్త్రి

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే : విజయవాడ, సత్యనారాయణపురంలో సుమారు రూ.5 కోట్ల విలువైన 325 గజాల స్థలాన్ని కబ్జా చేసిన వైకాపా నేత గౌతమ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు గండూరి ఉమామహేశ్వరశాస్త్రి కోరారు. ఈ మేరకు శనివారం విజయవాడ ధర్నా చౌక్‌లో ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సదరు ఆస్తి తమ పూర్వీకుల నుంచి సంక్రమించిందని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా.. గౌతమ్‌రెడ్డి అందులో భవనం నిర్మించారని ఆరోపించారు. దీనిపై అన్ని విభాగాల అధికారులను కలిసి వినతి పత్రం సమర్పించినా ఇప్పటి వరకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై తాను 2016 సంవత్సరం నుంచి పోరాడుతున్నానని వివరించారు. గతంలో ఒకసారి తనపై హత్యాప్రయత్నం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. స్థలం విషయమై ఫిర్యాదు చేసినా నగర సీపీ, మున్సిపల్ కమిషనర్‌లు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని తనకు న్యాయం చేయాలని బాధితుడు విజ్ఞప్తి చేశారు.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, వాటిని ఈనాడుతోపాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.
అర్హత: డిగ్రీ, వయసు: 30 సంవత్సరాల లోపు
అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక-రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.
న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు:
ఎ.కొండూరు, జగ్గయ్యపేట టౌన్, గుణదల, సత్యనారాయణపురం, విజయవాడ లీగల్, ధర్నాచౌక్, బీఆర్‌టీఎస్ రోడ్డు, సబ్ కలెక్టరేట్
సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.
ఆసక్తి గలవారు నవంబరు 25, మంగళవారం ఉదయం 10.30 గంటలకు జరిగే అర్హత పరీక్షకు ఈ క్రింది చిరునామాలో హాజరుకాగలరు.
గతంలో హాజరైన వారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.
న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్
C/o. ఈనాడు కార్యాలయం
గూడవల్లి గ్రామం, విజయవాడ రూరల్ మండలం, ఎన్టీఆర్ జిల్లా–521 104

పీడీఎస్ వ్యవస్థపై నిరంతర పర్యవేక్షణ

పాయకాపురం, న్యూస్‌టుడే : ప్రజాపంపిణీ వ్యవస్థ (పీడీఎస్) కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జేసీ ఎస్.ఇలక్కియా హెచ్చరించారు. శనివారం నగరంలోని కలెక్టరేట్‌లో పౌరసరఫరాల శాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా తనిఖీలతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలపై చర్చించారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసినా, రవాణా చేసినా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఫోర్టిఫైడ్ బియ్యాన్ని వివిధ మార్గాల్లో సేకరించి.. కోళ్ల ఫారాలు, చేపల చెరువుల్లో వినియోగించడం, రీసైక్లింగ్ చేయడం చట్టవ్యతిరేక చర్యలని వివరించారు. వీటన్నింటిపై గట్టి నిఘా ఉంచి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి ఎ. పాపారావు, సహాయ పౌరసరఫరాల అధికారులు, డిప్యూటీ తహసీల్దార్లు, తనిఖీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

పరారీలో ఉన్న ఏజెంట్ల అరెస్టుకు రంగం సిద్ధం

ఈనాడు- అమరావతి: అద్విక కేసులో కొట్టేసిన సొమ్మును తిరిగి చెల్లించకుండా, విచారణకు రాకుండా తప్పించుకు తిరుగుతున్న ఏజెంట్ల అరెస్టుకు రంగం సిద్ధమైంది. అనుచిత లబ్ధి పొందిన ఏజెంట్లు సుధాకర్, కల్యాణ్‌చక్రవర్తి, రాజేంద్రప్రసాద్‌లు నోటీసులు ఇచ్చినా పోలీసు విచారణకు డుమ్మా కొట్టారు. అజ్ఞాతంలోకి వెళ్లారు. భవానీపురం ప్రాంతానికి చెందిన సోదరులు కల్యాణచక్రవర్తి, రాజేంద్రప్రసాద్‌తో పాటు ఒంగోలుకు చెందిన సుధాకర్‌లు తమకు రావాల్సిన దాని కంటే ఎక్కువగా ప్రయోజనం పొందారు. సుధాకర్.. రూ.2.76 కోట్లు, కల్యాణచక్రవర్తి.. రూ.1.58 కోట్లు, రాజేంద్రప్రసాద్.. రూ.2.5 కోట్లు అప్పనంగా దక్కించుకున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ డబ్బు చెల్లించకుండా తప్పించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో వీరిని అరెస్టు చేయనున్నారు. మొత్తం 62 మంది ఏజెంట్లలో 32 మంది రూ.54 కోట్లు పెట్టుబడికిగాను రూ. 105 కోట్లు మేర ప్రయోజనం పొందారు. ప్రధాన నిందితుడు ఆదిత్యను రెండో విడత కస్టడీని కోరుతూ పోలీసులు ఇప్పటికే పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఇది సోమవారం కోర్టులో విచారణకు రానుంది.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -103 రిటైల్ ధర 130 చికెన్ విత్ స్కిన్ - 189, చికెన్ స్కిన్‌లెస్ - 215.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 122, 131, 142 చికెన్ విత్ స్కిన్ - 232 చికెన్ స్కిన్‌లెస్ - 242.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్ల ధర 100 గుడ్లకు రూ. 660 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.102/-.

91.9 FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌ట్యాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking | సిండికేట్ Syndicate

ఎ ఆర్ ఎమ్ (బ్రాంచ్ (13591), విశాఖపట్నం
మెలోడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాభాగ్, విశాఖపట్నం-530020,
ఫోన్: 8332956773, 7095199455, ఇ-మెయిల్: cb13591@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నం వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే బాంధనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 09.12.2025న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు శాశ్వత ఋణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 09.12.2025, మ॥ 01.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 08.12.2025, సాయంత్రం 06.00 గం॥ల లోపు

ఋణగ్రహీత / హామీదారులు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నంకు బదిలీ చేయడమైనవి)	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1. మెస్సర్స్ మౌంట్ డియాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ (ఋణగ్రహీత), 2. శ్రీమతి ముత్తంశెట్టి విజయ నిర్మల (ఛైర్‌పర్సన్), 3. శ్రీ ముత్తంశెట్టి కృష్ణారావు (జనరల్ సెక్రటరీ), 4. శ్రీ సుమేధ యాగ్ని ముత్తంశెట్టి (వైస్ ప్రెసిడెంట్), 5. శ్రీ ముత్తంశెట్టి అఖిల (జాయింట్ సెక్రటరీ), 6. శ్రీమతి ముత్తంశెట్టి నాగేశ్వరమ్మ (ట్రెజరర్), 7. మెస్సర్స్ నోవా ఎడ్యుకేషనల్ సొసైటీ, 8. ప్రియదర్శిని ఎడ్యుకేషనల్ సొసైటీ, 9. మెస్సర్స్ మౌంట్ డియాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ, అడవివరం. తేది 31.10.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 2920.92 లక్షలు + తదుపరి వడ్డీ + ఇతర ఛార్జీలు.	ఆస్తి నెం-1: i. పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, శనివారపుపేట గ్రామపంచాయతీ, నేషనల్ హైవే రోడ్డు, ఆర్‌యస్ నెం.11/1బి నందు 0.98 సెంట్లు విస్తీర్ణముగల తనఖాపుంచిన కమర్షియల్ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. ఆర్‌యస్ నెం.11/1బి యొక్క హద్దులు. హద్దులు డీడ్ ప్రకారం. ii. పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, శనివారపుపేట గ్రామపంచాయతీ, నేషనల్ హైవే రోడ్డు, ఆర్‌యస్ నెం.12/1A, 12/1B & 12/1C నందు 3 ఎకరములు 31 సెంట్లు విస్తీర్ణముగల తనఖాపుంచిన కమర్షియల్ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 678.00 లక్షలు	రూ. 67.80 లక్షలు
	ఆస్తి నెం-2: i. పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, తంగెళ్ళమూడి గ్రామపంచాయతీ, నేషనల్ హైవే వద్ద, సమీప డోర్ నెం.5-148, నోవా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీ, ఆర్.యస్. నెం.15/1 నందు 0.42 సెంట్లు విస్తీర్ణముగల తనఖాపుంచిన స్థలము మరియు అందులోని భవనమునకు సంబంధించిన యావదాస్తి. హద్దులు డీడ్ ప్రకారం. ii. పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, తంగెళ్ళమూడి గ్రామపంచాయతీ, నేషనల్ హైవే వద్ద, సమీప డోర్ నెం.5-148, నోవా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఆర్.యస్. నెం.15/6 నందు 0.85 సెంట్లు విస్తీర్ణముగల తనఖాపుంచిన స్థలము మరియు కాలేజీ భవనమునకు సంబంధించిన యావదాస్తి. హద్దులు డీడ్ ప్రకారం. iii. పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, తంగెళ్ళమూడి గ్రామపంచాయతీ, నేషనల్ హైవే వద్ద, సమీప డోర్ నెం.5-148, నోవా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఆర్.యస్. నెం.15/2 Part, 15/3 Part, 15/4 Part, 15/5Part, నందు 1 ఎకరము 31 సెంట్లు విస్తీర్ణముగల తనఖాపుంచిన స్థలము మరియు కాలేజీ భవనమునకు సంబంధించిన యావదాస్తి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 1279.00 లక్షలు	రూ. 127.90 లక్షలు
ఆస్తి నెం-3: పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, తంగెళ్ళమూడి గ్రామపంచాయతీ, నేషనల్ హైవే దగ్గర, సమీప డోర్ నెం.5-148, నోవా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీ, ఆర్.యస్. నెం.14/2 Part, 14/3 Part,14/4 Part, 14/5 Part, 14/6 Part, 15/1 Part, 15/2 Part, 15/3 Part, 15/4 Part, 15/5 Part, 15/6 Part, 16/60 Part,16/64 Part, 16/66 Part, 16/69 Part, & 16/61 Part నందు 39784.80 చ॥గ॥ విస్తీర్ణముగల ఖాళీ స్థలము. హద్దులు డీడ్ ప్రకారం.		రూ. 1394.00 లక్షలు	రూ. 139.40 లక్షలు
ఆస్తి నెం-4: కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, జూపూడి గ్రామపంచాయతీ, టి.వి. రిలే స్టేషన్ రోడ్డు, నోవా ఇంజనీరింగ్ కాలేజీ ప్రక్కన, ఆర్.యస్. నెం.66/2A నందు ఎ॥ 1.28 సెంట్లు విస్తీర్ణముగల ఖాళీ స్థలము. హద్దులు డీడ్ ప్రకారం.		రూ.178.00 లక్షలు	రూ.17.80 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 02.12.2025, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8332956773, 7095199455.

రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా https://baanknet.com లోని E-వాలెట్‌కు బిడ్డర్ లాగిన్ అయి తేది:08.12.2025, సా॥ 6:00 లోపుగా చెల్లించవలెను.
✻ బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది.
బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్(baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com. హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 18.11.2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

(c) eenadu

వరి కళ.. సిరి భళా!

ఒక 20 రోజుల వ్యవధి తేడాలో పక్క పక్క పొలాల్లో వరి నాట్లు వేయడంతో పంట రెండు రంగుల్లో దర్శనమిస్తోంది. జాతీయ రహదారి పక్కనే ఐతవరం గ్రామంలో ముందుగా వేసిన పంట కోత దశకు రావడంతో బంగారు వర్ణంలో కనిపిస్తుండగా.. తర్వాత వేసిన పంట పచ్చగా కనిపిస్తుండడంతో చూపరులు ఆసక్తిగా చూస్తున్నారు. - ఈనాడు అమరావతి

నాగరాజునూ ఆటాడిస్తా..



జగ్గయ్యపేట పట్టణంలో నివాసముంటున్న సుధాకర్(62) వృత్తిరీత్యా జేసీబీ డ్రైవర్ అయినా.. ప్రవృత్తి పాములు పట్టుకోవడం. ఎలాంటి పామునైనా అవలీలగా పట్టుకోవడం ఒక నైపుణ్యమైతే.. వాటిని చంపకుండా జాగ్రత్తగా సమీప అడవుల్లో వదిలేయడం అతని కారుణ్యానికి నిదర్శనం. జగ్గయ్యపేట సమీపంలోని కర్మాగారంలో పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. సుధాకర్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి తనకు పాములంటే భయం లేదని, తన బంధువు నుంచి మరిన్ని మెలకువలు నేర్చుకుని వాటిని పట్టివేయడాన్ని ప్రవృత్తిగా మార్చుకున్నట్టు తెలిపారు. వీటికి ఎలాంటి హానీ తలపెట్టకుండా, సమాజ హితానికి పాటుపడడమే తన ధ్యేయమని పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, జగ్గయ్యపేట

కదిలించిన స్ఫూర్తి.. కరుణించిన దీప్తి

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

ఎంత ఎత్తుకు ఎదిగినా పుట్టిన గ్రామాన్ని మరువకుండా 'ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీ రావు' చేసిన సేవలు.. పెదపారుపూడి గ్రామ యువతలో ప్రేరణ కలిగించాయి. అక్షరయోధుడి అడుగుజాడల్లో నడుస్తూ గ్రామాభివృద్ధికి 22 మందితో కూడిన యువకుల బృందం అడుగులు వేస్తోంది. హెల్పింగ్ హార్ట్స్ పేరుతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.

ప్రతి నెలా రూ.300 గ్రామం కోసం.. ఉద్యోగ, వ్యాపారరీత్యా వేరే ప్రాంతాల్లో స్థిరపడ్డాక స్వగ్రామంపై ఆసక్తి చూపని వాళ్లు కోకొల్లలు. కానీ పెదపారుపూడి యువతలో ఉద్యోగం కోసం ఇతర ప్రాంతాల్లో ఉంటున్నా గ్రామాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషిస్తున్నారు. ఉద్యోగరీత్యా విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్నం, ఇతర రాష్ట్రాల్లో ఉంటున్నవారు 2018లో హెల్పింగ్ హార్ట్స్ పేరుతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేశారు. గ్రామ సమస్యలు, అత్యవసరంగా చేపట్టాల్సిన పనులపై చర్చించుకుంటారు. తమ జీతాల్లో నుంచి ప్రతి నెలా మొదట్లో రూ.200.. ఈ ఏడాది నుంచి రూ.300 గ్రామం కోసం కేటాయిస్తున్నారు. అలా గ్రూప్ సభ్యులు కేటాయించిన డబ్బులు రూ.5లక్షలు సిద్ధమయ్యాయి.

పేదలకు ఆర్థిక సాయం చేస్తూ..

తమలా ఇబ్బంది పడకూడదని.. తమలా ఇబ్బంది పడకూడదని పెదపారుపూడి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక టీచర్‌ను నియమించి స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు నిర్వహిస్తున్నారు. ట్యూషన్ పాయింట్లు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మూడేళ్ల కిందట కృష్ణుడి ఆలయం నిర్మించాలని రూ.లక్షతో పనులు మొదలుపెట్టగా.. గ్రామ పెద్దల సహకారంతో రూ.50లక్షలు చందాలతో ఆలయం పూర్తి చేశారు. గ్రామంలో ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబానికి రూ.10వేల నుంచి రూ.20వేల వరకు ఆర్థిక సాయం చేస్తున్నారు. అనారోగ్యం, ప్రమాదాల బారినపడిన పేదలకు వైద్య ఖర్చులకు సాయం చేస్తున్నారు.

అందరూ సహకరిస్తే మరిన్ని సేవలు: శ్రీనివాసరావు

రామోజీరావు స్ఫూర్తితో మొదట 15 మంది వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి నెలనెలా డబ్బులు కూడగడుతూ వచ్చాం. గ్రామం నుంచి వెళ్లి ఇతర ప్రాంతాల్లో స్థిరపడినవారు సహకరిస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టవచ్చు.

కృష్ణమ్మ ఒడిలో జంగమయ్య..!

జగ్గయ్యపేట మండలంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన ముక్త్యేశ్వరపురం(ముక్త్యాల) మహా క్షేత్రానికి శతాబ్దాల చరిత్ర, విశిష్టత ఉంది. కృష్ణా నది ఉత్తర వాహినిలో ఆరు నెలలు జలాంతరవాసంలో ఉండడం ముక్తేశ్వరాలయం ప్రత్యేకత. అలాగే సువర్ణలింగం నది మధ్యలో మునిగి ఉంటుంది. దీనిని రెండు వేల ఏళ్ల క్రితమే నిర్మించారని స్థలపురాణం చెబుతోంది. వరద వచ్చినప్పుడల్లా మునిగిపోయే ఈ గుడికి ప్రత్యామ్నాయంగా 8వ శతాబ్దంలో గ్రామంలో ప్రస్తుతం ఉన్న భవానీ ముక్తేశ్వరాలయం నిర్మించారు. నది ఒడ్డున ఉండే పురాతన ముక్తేశ్వరుడు మాత్రం ఆరు నెలలు భక్తుల పూజలందుకుంటూ.. ఆరు నెలలు జలాంతరవాసం చేస్తుంటాడు. వరద తగ్గి ఆలయం బయటపడగానే భక్తులు అక్కడికి వెళ్లి పూజలు, అభిషేకాలు నిర్వహిస్తుంటారు. - న్యూస్‌టుడే, జగ్గయ్యపేట

ముక్త్యాల వద్ద నదిలో మునిగి ఉండే ముక్తేశ్వరాలయం

గుండె గూటిలో.. ఐర్లాండ్ దొర..

చిట్టినగర్, న్యూస్‌టుడే

జనహితమైన పనులు చేసేవారు ఎవరైనా, ఏ దేశమైన, వారి పేరు శాశ్వతంగా నిలిచిపోతుందని చెప్పడానికి నిదర్శనం టేనర్ పేట. టేనర్‌దొర ఐర్లాండ్‌కు చెందిన వ్యక్తి. ఆ రోజుల్లో ఆంగ్లేయులు ఒక వర్గంగా, ఐరిష్ వారు మరో వర్గంగా ఉండేవారు. 1937 సంవత్సరంలో కృష్ణా జిల్లా కలెక్టర్‌గా ఆయన పని చేశారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో నివాసితులను వరదల కారణంగా ఖాళీ చేయించారు. వారికి కాళేశ్వరరావు మార్కెట్ ప్రాంతంలోని గాంధీజీ మున్సిపల్ హైస్కూల్‌లో పునరావాసం కల్పించారు. అట్టడుగు వర్గాల ప్రజలు తలదాచుకోవడానికి ఇల్లు, వాకిలి లేకపోవడం చూసి చలించిపోయారు. దీంతో చిట్టినగర్ సొరంగం సమీపంలో లేఅవుట్ వేయించారు. వారి నివాసాలను చట్టబద్ధమైన యోగ్యత కల్పించి అందరికి ఉచితంగా ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు. ఆ మేలుకు కృతజ్ఞతగా ఆ ప్రాంతానికి స్థానికులు 'టేనర్‌పేట'గా మార్చుకున్నారు.

❖ అక్కడి నివాసితుల పిల్లలు చదువుకునేందుకు 10 సెంట్లు పాఠశాలకు, 10 సెంట్లు ఆట స్థలం, 10 సెంట్లు ఉపాధ్యాయులకు క్వార్టర్స్ కోసం, 19 సెంట్లు చర్చి నిమిత్తం మొత్తం 49 సెంట్లు స్థలం ఆయన కేటాయించారు. పాఠశాలను నిర్మించి దానికి టేనర్ మెమోరియల్ ఉన్నత పాఠశాలగా నామకరణం చేశారు. నాటి నుంచి నేటికీ ఆ పాఠశాల కొనసాగుతోంది. టేనర్‌దొరకు ఆకస్మికంగా బదిలీ అయినప్పుడు ప్రజలు దానిని వ్యతిరేకిస్తూ ప్రభుత్వానికి వినతిపత్రాలు పంపారు.

ప్రయోగ ఫలం.. విజ్ఞాన బలం

జువాలజీ ల్యాబ్‌లో వివరాలు నమోదు చేసుకుంటున్న విద్యార్థులు

ఎన్టీఆర్ జిల్లా నందిగామ కేవీఆర్ ఎయిడెడ్ కళాశాలలో సైన్స్ ల్యాబ్‌లు ప్రత్యేకత సంతరించుకున్నాయి. ఇంటర్ నుంచి పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు ఇవి ఎంతగానో ఉపకరిస్తున్నాయి. బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రయోగశాలల్లో పరికరాలు, రసాయనాలు విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంచుతున్నాయి. బోటనీ ల్యాబ్‌లో మైక్రోస్కోపులు, ఇరాక్యులేషన్ ఛాంబర్, దాలోఫైట్, బ్రయోఫైట్, టెరిడోఫైట్, ఆవృత, వివృతబీజ మొక్కల భాగాలు కనిపిస్తాయి. జువాలజీ ప్రయోగశాలలో కాంపౌండ్ మైక్రోస్కోప్‌లు, వివిధ రకాల చేపలు, స్పెసిమెన్స్, పాముల రకాలు, ఉప్పునీటి, మంచినీటి చేపలు, పక్షుల నమూనాలు, మానవ అస్థిపంజరం, అనేక రిఫరెన్స్ పుస్తకాలు ఉన్నాయి. ఫిజిక్స్ ల్యాబ్‌లో ఇంటర్ విద్యార్థులకు లెన్స్‌ఫోకల్ లెంగ్త్, కొలత మీటర్, బ్రిడ్జి నియమాల పరిశీలన, డిగ్రీ విద్యార్థులకు సెమీ కండక్టర్, స్పెక్ట్రోస్కోపీ ఆప్టిక్స్, ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఉన్నాయి. కెమిస్ట్రీ ల్యాబ్‌లో లవణ విశ్లేషణ, ఘన పరిమాణాత్మక పరీక్షలు, కార్బన్ పదార్థాల విశ్లేషణ, కర్బన పదార్థాల తయారీ, కండక్ట్ మెట్రిక్ పరీక్షలు, పొటెన్షియోమెట్రిక్ పరీక్షలు, క్రొమటోగ్రాఫిక్, పీహెచ్ మెట్రిక్, కలరోమెట్రిక్ పరీక్షలు చేయడానికి ల్యాబ్‌లో పరికరాలు అందుబాటులో ఉన్నాయి. 1975 నుంచి తమ కళాశాలలో ఈ ల్యాబ్‌లు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాయప్ప తెలిపారు. - న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

వల్లకాని దారిది.. వల్లకాడు వారధి..

విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా.. కృష్ణా తూర్పు ప్రధాన కాలువలో కాస్తంత నిశితంగా గమనిస్తే వంతెన దిమ్మెలు కనిపిస్తాయి. బ్రిటిష్‌కాలంలో కొండరాళ్లు, గానుగ సున్నంతో ఇక్కడ వంతెన నిర్మించారు. ఒకప్పుడు పాత బస్తీలో రాకపోకలకు ఇదే కీలకంగా ఉండేది. కృష్ణలంక శ్మశాన వాటికకు మృతదేహాలను దీని మీదుగానే తీసుకువెళ్లేవారు. దీంతో పీనుగుల వంతెనగా పిలిచేవారు. దాని పక్కనే జంట వంతెనలు నిర్మించారు. వీటిని అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి 1980, అక్టోబరు 4న జాతికి అంకితం చేశారు. తర్వాత పీనుగుల వంతెనను మూసివేశారు. కొన్నాళ్ల వరకు నడకకు మాత్రమే అనుమతించారు. క్రమక్రమంగా వంతెన శిథిలం కావడంతో దిమ్మెలు మాత్రమే ఉంచి మిగిలిన నిర్మాణాన్ని తొలగించారు. - న్యూస్‌టుడే, సూర్యారావుపేట

పతాక స్తూపం.. కూచిపూడి వైభవం

కూచిపూడి గ్రామంలో కళాక్షేత్రం నుంచి ఎంతో మంది నాట్యం నేర్చుకుని దేశవిదేశాల్లో ప్రదర్శించి దేశానికి గౌరవం తెచ్చి పెట్టారు. గతేడాది జరిగిన కూచిపూడి నృత్యోత్సవాల్లో ఏర్పాటు చేసిన కూచిపూడి పతాక స్తూపం ఇప్పుడు ప్రత్యేక ఆకర్షణగా మారింది. సుమారు వంద అడుగుల ఎత్తు ఉన్న ఈ పతాక స్తూపంపై చెక్కిన నాట్య ముద్రలు ఎంతో కళాత్మకంగా తీర్చిదిద్దారు. నృత్యంలో విలక్షణత, విశిష్టత చాటి వ్యక్తీకరించే విధంగా ప్రత్యేకంగా దీనిని రూపొందించారు. ప్రస్తుతం ఇక్కడ నాట్యం అభ్యసించడానికి వస్తున్నవారు, పర్యాటకులు మధురానుభూతి పొందుతున్నారు. - ఈనాడు, కృష్ణా

మోదుమూడి మోమున అక్షర తిలకం

అవనిగడ్డ మండలం మోదుమూడి సర్కారు యూపీ పాఠశాల వందేళ్లు పూర్తి చేసుకుని విద్యా పరిమళాలు వెదజల్లుతోంది. 1925లో ఓ పూరిపాకలో ప్రాథమిక పాఠశాలగా ఏర్పాటైంది. 1962లో యూపీ పాఠశాలగా రూపుదిద్దుకుని ఎందరికో అక్షర జ్ఞానం కల్పిస్తోంది. ఎమ్మెల్సీగా పనిచేసిన దివంగత సింగం బసవపున్నయ్య, దివిసీమలో తొలిసారిగా సినిమా టాకీసును అవనిగడ్డలో నిర్మించిన సనకా రామ్మూర్తి ఈ పాఠశాలలోనే ఓనమాలు దిద్దారు. సినిమా నటుడు, నాటక ప్రయోక్త దివంగత సనకా దామోదరరావు చదువుకున్నది ఈ పాఠశాలలోనే. 1995-2005 కాలంలో చదివిన వారిలో అనేక మంది ఇంజినీర్లు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులుగా స్థిరపడ్డారు. ❖ విద్యతో అలవడిన విజ్ఞానంతో సమీప గ్రామాల కంటే ముందే మోదుమూడి మౌలిక వసతులు సమకూర్చుకుంది. మండలంలో ప్రత్యేక గ్రామంగా గుర్తింపు పొందటానికి పాఠశాలే దోహద పడింది. ఇక్కడ చదివిన అనేక మంది పాఠశాల అభ్యున్నతికి కృషి చేశారు. - న్యూస్‌టుడే, అవనిగడ్డ గ్రామీణం

ఉరిమే ఆపద.. తరిమే యోచన

విజయవాడ, చుట్టు పక్కల ప్రాంతాల్లో కోతుల బెడద అధికంగా ఉంటుంది. నివాసాల్లోకి వచ్చి ప్రజలను భయాందోళనలకు గురి చేస్తుంటాయి. అడవుల్లో ఉండాల్సినవి నగరంలోకి రావడానికి ప్రధాన కారణం అక్కడ పండ్ల చెట్లు లేకపోవడమే. దీంతో నగర పోలీసు కమిషనర్ రాజశేఖర్ బాబు సూచనల మేరకు సురక్ష సంస్థ ఆధ్వర్యంలో కొండలపై సీడ్ బాల్స్ వేసే కార్యక్రమం చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని జగ్గయ్యపేట, తిరువూరు, కొండపల్లి, కొత్తూరు తాడేపల్లి, జక్కంపూడి గ్రామాల్లోని కొండలపై 75 వేల సీడ్ బాల్స్‌ను వేశారు. కేరళ నుంచి తెప్పించిన వీటిని డ్రోన్ల సాయంతో కొండల మీద వేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జామ, నేరేడు, సపోటా, చింత తదితర చెట్లకు సంబంధించిన విత్తనాలను కొండ ప్రాంతంలో చల్లారు. అవి చెట్లుగా మారితే కోతులు కొండ ప్రాంతంలోనే ఉండి అక్కడే ఆహారం సమకూర్చుకుంటాయి. తద్వారా కొండ ప్రాంతంలో పచ్చదనం పెంపొందడంతో పాటు కోతులు నగరంలోకి వచ్చే అవకాశం ఉండదు. - న్యూస్‌టుడే, గొల్లపూడి

క్షణాల్లో జీవన ప్రమాణ పత్రం

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులు 'జీవన ప్రమాణ పత్రం' పొందాలంటే ఏటా కార్యాలయాలు, మీసేవా, నెట్ సెంటర్ల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. చరవాణిలోనే ముఖ ఆధారిత ద్వారా సేవలు పొందేందుకు కేంద్రం 'జీవన్ ప్రమాణ్ యాప్'ను అందుబాటులోకి తెచ్చింది.

రిజిస్ట్రేషన్ ఇలా..

❖ గూగుల్ ప్లేస్టోర్, యాప్ స్టోర్‌లో జీవన్ ప్రమాణ్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. ❖ యాప్ ఓపెన్ చేసి ఆధార్ సంఖ్య, చరవాణి నంబరు, ఈమెయిల్ ఐడీ నమోదు చేసి సబ్మిట్ చేయాలి. ❖ ఫోన్‌కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేయగానే, ముఖ ఆధారిత నిర్ధారణ అడుగుతుంది. ❖ రౌండ్ సర్కిల్‌లో స్పష్టంగా ముఖం కనిపించేలా చరవాణి కెమెరా ఉంచాలి. పచ్చటి గీతతో సర్కిల్ వచ్చి సక్సెస్ సందేశంతో రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. అనంతరం యాప్ క్లోజ్ చేసి మళ్లీ తెరవాలి. తరవాత పెన్షనర్ ఆధార్, చరవాణి నంబరు, ఈ మెయిల్ ఐడీ నమోదు చేస్తే వివరాలు వస్తాయి. ❖ గతంలో జీవనపత్రం పొందని వారు తమ వివరాలను కొత్తగా నమోదు చేసుకోవాలి. పేరు, పీపీవో నంబరు, బ్యాంకు డిపార్టుమెంట్, పింఛను మంజూరు ఏజెన్సీ తదితర వివరాలను సరిచూసుకుని సబ్మిట్ కొట్టాలి. తర్వాత ముఖం స్పష్టంగా కనిపించే విధంగా ఫొటో తీసుకుంటే ప్రక్రియ పూర్తయినట్లే.

❖ కేంద్ర ప్రభుత్వ పింఛనుదారులు నవంబరు-డిసెంబరు నెలల్లో.. రాష్ట్రానికి చెందిన వారైతే జనవరి- ఫిబ్రవరిలో నమోదు చేసుకోవాలి.

❖ ఉమ్మడి కృష్ణాలో పింఛనుదారుల సంఖ్య : సుమారు 35వేలు

తపాలా కార్యాలయంలోనూ సేవలు.. దగ్గరలోని తపాల శాఖ కార్యాలయానికి వెళ్లి ఆధార్ అనుసంధాన బయోమెట్రిక్ వేసి జీవన ప్రమాణ పత్రాన్ని పొందవచ్చు. ✦ తపాలా కార్యాలయానికి వెళ్లలేని వారు పోస్ట్ ఇన్ఫో యాప్ ద్వారా అభ్యర్థన పెట్టుకుంటే సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి సేవలందిస్తారు. ✦ ఆధార్ అనుసంధానం అయి ఉండడంతో పింఛను విభాగానికి వివరాలు పంపుతారు. ఇందుకు రూ.70 నామమాత్రపు రుసుము చెల్లించాలి.

యువ: దీక్షాదక్షుడై... విజయ ధీరజుడై..!

విలువిద్య పోటీల్లో సత్తా ⟷ ఒలింపిక్స్‌లో పతకమే లక్ష్యంగా కృషి

అయిదేళ్ల ప్రాయంలో విలువిద్యలో అడుగుపెట్టి అంచెలంచెలుగా ఎదుగుతున్నాడు విజయవాడకు చెందిన అంతర్జాతీయ ఆర్చర్ బొమ్మదేవర ధీరజ్. దేశానికి ఒలింపిక్ పతకం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు. బొమ్మదేవర శ్రావణ్‌కుమార్, రేవతి దంపతుల కుమారుడు ధీరజ్. తండ్రికి క్రీడలంటే ఆసక్తి. ఈ నేపథ్యంలో ధీరజ్ ఆర్చరీని ఎంచుకున్నాడు. తొలి రోజుల్లో ఐజీఎంసీ స్టేడియంలో చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీలో కోచ్ దివంగత చెరుకూరి లెనిన్ పర్యవేక్షణలో 2010 వరకు శిక్షణ పొందాడు. అప్పటి వరకు పలు రాష్ట్ర, జాతీయ మినీ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌ల్లో పతకాలు సాధించాడు.

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే

లెనిన్ మరణానంతరం 2010 నుంచి 2017 వరకు అకాడమీ చీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ, కోచ్ శేఖర్ లాగురి పర్యవేక్షణలో సాధన చేశాడు. 2017లో ఢాకాలో జరిగిన యూత్ ఒలింపిక్ క్వాలిఫైయింగ్ పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఈ పోటీలో రికర్వ్ వ్యక్తిగత విభాగంలో రజత పతకం కైవసం చేసుకున్నాడు.

❖ 2024లో పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి మిక్స్‌డ్ (అంకిత భకత్) ఈవెంట్‌లో తలపడిన ధీరజ్ జోడీకి పాయింటు తేడాతో కాంస్య పతకం చేజారింది. దీంతో కుంగిపోకుండా సాధన మరింత తీవ్రం చేశాడు. ఫలితంగా 8 నుంచి 14 వరకు ఢాకా (బంగ్లాదేశ్)లో జరిగిన ఏషియన్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో తలపడి తొలిసారిగా దేశ చరిత్రలో రికర్వ్ వ్యక్తిగత విభాగంలో పసిడి పతకాన్ని సాధించాడు. క్వార్టర్స్, సెమీ ఫైనల్స్‌లో ప్రత్యర్థి కొరియా ఆర్చర్లను మట్టి కరిపించాడు. ఫైనల్‌లో 6- 2 తేడాతో భారత్‌కు చెందిన మరో ఆర్చర్ రాహుల్‌పై గెలుపొందాడు.

❖ 2017 యూత్ ఒలింపిక్ క్వాలిఫైయింగ్ పోటీల్లో పాల్గొనేందుకు అధునాతన పరికరాలు లేక తల్లి రేవతి తన మంగళ సూత్రాన్ని బ్యాంకులో తాకట్టు పెట్టి ధీరజ్‌కు పరికరాలు సమకూర్చారు. చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీలో శిక్షణ పొందిన ధీరజ్.. ఆర్థికంగా, శిక్షణపరంగా బాగా రాణించేందుకు 2021లో పుణే ఆర్మీ స్పోర్ట్స్ ఇనిస్టిట్యూట్‌లో ప్రవేశించాడు. వచ్చే ఏడాది జపాన్‌లో జరిగే ఏషియన్ గేమ్స్‌లో, 2027లో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారత రికర్వ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి.. ప్రతిభ చాటి 2028 లాస్ ఏంజిల్స్‌లో జరిగే ఒలింపిక్స్‌లో సత్తా చాటే దిశగా కృషి చేస్తున్నానంటున్నాడు ధీరజ్.

ప్రమాద బీమా.. ప్రాణానికి రక్ష

రూ.0.45 కు రూ.10 లక్షల బీమా

ఐఆర్‌సీటీసీ ఈ టికెట్ ప్రయాణికులకు ప్రయోజనం

విజయవాడ (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే



ఐఆర్‌సీటీసీ టికెట్ తీసుకునే ప్రయాణికులు కేవలం రూ.0.45 చెల్లించి టికెట్ బుక్ చేసుకునేటప్పుడు సంస్థ అందించే ప్రయాణ బీమా పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ పథకం ద్వారా ప్రమాదాల కారణంగా మరణం లేదా వైకల్యం సంభవించిన సందర్భాల్లో రూ.10 లక్షల వరకు బీమా అందిస్తుంది. టికెట్ తీసుకునే అన్ని తరగతుల ప్రయాణికులకు ఇది వర్తిస్తుంది.

✦ ఆన్లైన్ ద్వారా టికెట్ తీసుకునే ప్రయాణికులు అవగాహన పట్టించుకోరు. టికెట్ తీసుకునే సమయంలో ఇన్సూరెన్స్ ఆప్షన్ క్లిక్ చేస్తే సరిపోతుంది. టికెట్‌తో పాటు ఇన్సూరెన్స్ కలిపి నగదు డెబిట్ అవుతుంది. ఇన్సూరెన్స్ వివరాలతో కూడిన ధ్రువపత్రం మనం నమోదు చేసిన ఈ మెయిల్‌కు వస్తుంది.

✦ టికెట్ బుక్ చేసుకునే ప్రయాణికులు పాసింజర్, సబర్బన్ రైళ్లు మినహా అన్ని రిజర్వ్ తరగతుల రైళ్లల్లో ఏదైనా రైలు ప్రమాదం జరిగితే క్లెయిమ్ చేయడానికి అవసరమైన పత్రాలను రైల్వే శాఖ జారీ చేసింది.

★ వైకల్యం ఉన్నట్లయితే ప్రమాదానికి ముందు, తరువాత ఛాయా చిత్రాలు, ఆసుపత్రిలో చేరడానికి సంబంధించిన పత్రాలు, వైద్యుడి తుది నివేదిక, అన్ని బిల్లులపై నంబరు, సంతకం, స్టాంపు, మరణించిన ప్రయాణికుడి వివరాలతో కూడిన అధికారిక నివేదిక (రైలు ప్రమాదంలో), బ్యాంకు ఖాతా వివరాలు, రద్దు చేసిన చెక్కు సమర్పించాల్సి ఉంటుంది. విచారణ అనంతరం నామినీకి పరిహారం చెల్లిస్తారు.

అపూర్వ చరితం.. అద్భుత రూపం



పీబీ సిద్ధార్థ కళాశాల సమీపంలో కొండ వెనుక వైపు ఉన్న గుహ

మొగల్రాజపురం పరిసర ప్రాంతాల్లో గుహలు కనిపిస్తాయి. ఇవి శాతవాహనులు - విష్ణుకుండినుల కాలానికి (1-6 శతాబ్దాలు) చెందినవని చరిత్ర చెబుతోంది. పీబీ సిద్ధార్థ కళాశాల ఎదురుగా గల కొండ, బోయపాటి మాధవరావు రోడ్డులోని ధనకొండ పైన, మధుచౌక్, గిరిపురంలో బౌద్ధ, హిందూ గుహాలయాలున్నాయి. వీటిలో త్రిమూర్తి ఆలయాలు, గణేశ్, మహిషాసురమర్దిని, త్రిమూర్తి శిల్పాలు, కొమ్ములున్న ద్వారపాలకులు, నటరాజ శిల్పం.. అలనాటి వాస్తు శిల్పకళకు అద్దం పడుతూ పర్యాటకుల్ని ఆకర్షిస్తున్నాయి. - న్యూస్‌టుడే, విజయవాడ సిటీ

సంస్కృతి చిహ్నాలు.. సుందర చిత్రాలు..

గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లే మార్గం అందంగా ముస్తాబు చేశారు. పచ్చదనంతో పాటు సుమారు 60 అడుగుల వెడల్పుతో, వివిధ సంస్కృతులకు అద్దంపట్టే బొమ్మలను ఏర్పాటు చేశారు. కొత్త టెర్మినల్‌కు వెళ్లే మార్గం, వివిధ ప్రదేశాల్లో 6 బొమ్మలను ఉంచారు. తెలుగు రాష్ట్రాల్లోని విభిన్న సంస్కృతుల మేళవింపుతో సహజత్వం ఉట్టిపడేలా ఈ కళాఖండాలను కొలువుదీర్చారు.

- ఈనాడు, కృష్ణా

మోత మోగించిన ఫిరంగి ఇదే

దివిసీమలో నాటి ఆంగ్లేయుల కాలం నాటి కట్టడాలతో పాటు వారు వినియోగించిన ఫిరంగి నేటికీ పదిలంగా ఉంది. పులిగడ్డలో 1936 కాలంలో ఆంగ్లేయులు అతిథి గృహం నిర్మించారు. ఈ నేపథ్యంలో 1903లో తయారు చేసిన ఫిరంగిని అతిథి గృహం ముందు ప్రాంగణంలో ఉంచారు. స్వాతంత్ర్యం వచ్చాక ఈ భవనాన్ని జల వనరుల శాఖ అతిథి గృహంగా కేటాయించారు. ట్రాలీలో ఉన్న ఫిరంగిని ఇటీవల ఆ శాఖ ఏఈ పి.వెంకటేశ్వరరావు ఓ రాతి దిమ్మెపై పెట్టించారు. రాతి దిమ్మెకు ముందు వైపు జాతీయ జెండా రంగులు అద్దారు. దీన్ని చూసేందుకు ఇప్పటికీ పలువురు వస్తుంటారు. - న్యూస్‌టుడే, అవనిగడ్డ గ్రామీణం

(c) eenadu

ఈనాడు
అనకాపల్లి
ఆదివారం 23 నవంబరు 2025

వంతెన ఇంతే... కష్టాలు తీరవంతే!

పాయకరావుపేట మండలం రత్నాయంపేట గ్రామస్థులు తీరాన్ని చేరుకోవాలంటే గ్రామాన్ని ఆనుకుని ప్రవహిస్తున్న పంపా నది దాటాలి. గతంలో ఇక్కడ ఉన్న హేచరీలకు సముద్రం నుంచి నీటిని తీసుకొచ్చేందుకు వీలుగా రత్నాయంపేట తీరప్రాంతంలో జెట్టీ నిర్మించారు. దీనికోసం పంపాపై సిమెంట్‌తో కాలువ, చిన్నపాటి వంతెన నిర్మించారు. కొన్నేళ్లక్రితం ఇది కుప్పకూలి పోయింది. అప్పట్నించి అవస్థలు తప్పడం లేదు. కూలిన శిథిలాలపైనే రాకపోకలు సాగిస్తున్నారు.

– పాయకరావుపేట, న్యూస్‌టుడే

ముందస్తు ప్రణాళికతో శతశాతం ఉత్తీర్ణత

కశింకోట, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించడానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు ఉపాధ్యాయులకు సూచించారు. కశింకోట మండలం తాళ్లపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను శనివారం డీఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం ప్రార్థనా సమయానికి ముందే పాఠశాలకు చేరుకొని పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న అదనపు తరగతులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం గతంకంటే పెంచడానికి మరింత కృషి చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎస్.ప్రసాద్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

చిట్టి కోర్సులు.. గట్టి నైపుణ్యాలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

జిల్లాలో యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. జిల్లాలో పరిశ్రమలున్నా వాటి అవసరాలకు తగిన విధంగా యువతలో నైపుణ్యాలు ఉండటం లేదు. దీనివల్ల ఇంటర్వ్యూల్లో అర్హత సాధించలేకపోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ విషయంపై దృష్టి సారించలేదు. కూటమి ప్రభుత్వం ఈ లోటును భర్తీ చేసేలా కంపెనీల అవసరాలకు తగ్గట్టుగా యువతలో నైపుణ్యం పెంపొందించడంపై దృష్టి సారించింది. ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0కి డిమాండ్ ఉన్న కోర్సులను చేర్చి శిక్షణ ఇచ్చేలా సన్నాహాలు చేస్తున్నారు.

నైపుణ్యకేంద్రంలో శిక్షణ పొందుతున్న యువత

జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటుచేశారు. వీటిలో అభ్యర్థుల విద్యార్హతను బట్టి శిక్షణ ఇచ్చి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో రెండు, మిగతాచోట్ల ఒక్కోటి చొప్పున కేంద్రాలున్నాయి.

కోర్సులివీ: కస్టమర్ ఎగ్జిక్యూటివ్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, అసిస్టెంట్ సర్వేయర్, అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్, పేషెంట్ రిలేషన్ అసోసియేట్, హెల్పర్ ఎలక్ట్రీషియన్, అసిస్టెంట్ సర్వేయర్, అసిస్టెంట్ ప్లంబర్ జనరల్, స్వింగ్ మిషన్ ఆపరేటర్, వెబ్ డెవలపర్, అప్లికేషన్ డెవలపర్‌లో శిక్షణ ఇస్తున్నారు.

» **నర్సింగ్, ఐటీఐ చేసిన వారికి జర్మనీలో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారు. అందుకు తగిన విధంగా తర్ఫీదు ఇస్తున్నారు.**

» **వ్యవధి:** నెల నుంచి మూడు నెలల వరకు

» **సమయం :** రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు

డిమాండ్ ఉన్న కోర్సుల్లో

రాబోయే రోజుల్లో జిల్లాలో పరిశ్రమలు రానున్న నేపథ్యంలో వాటి అవసరాలకు తగ్గట్టుగా యువతకు శిక్షణ ఇచ్చేలా అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఉద్యోగాల పేరుతో యువతను మోసంచేసే దళారులు పెరుగుతున్నారు. వీరి పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్, నైపుణ్యాభివృద్ధి సంస్థను నేరుగా సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.



యువతకు మంచి అవకాశాలు

యువతకు మంచి అవకాశాలు వస్తున్నాయి. చదువుతో పాటు నైపుణ్యం ఉంటే కంపెనీల్లో మంచి ఉద్యోగాలు లభిస్తాయి. ప్రతి నియోజకవర్గంలో ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నాం. అధికసంఖ్యలో కంపెనీల ప్రతినిధులు వస్తున్నారు. పీఎంకేవీవై 4.0 కింద మరిన్ని కోర్సుల్లో యువతకు నైపుణ్యం అందించేలా చర్యలు చేపడుతున్నాం. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ఏ సందేహాలున్నా కలెక్టర్ కార్యాలయంలోని నైపుణ్య శిక్షణ కేంద్రం కార్యాలయాన్ని సంప్రదించొచ్చు.

- గోవిందరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి

అరకులో పర్యాటక సందడి

అరకులోయ, న్యూస్‌టుడే: ఆంధ్రాఊటీ అరకులోయ శనివారం సందర్శకులతో కళకళలాడింది. పర్యాటక సీజన్ కావడంతో మంచు తెరల నడుమ అరకులోయ సోయగాలను ఆస్వాదించేందుకు పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తున్నారు. పొగమంచు అందాల నడుమ ఫొటోలు దిగుతూ అమితానందాన్ని పొందుతున్నారు. గిరిజన మ్యూజియం, కాఫీ తోటలు, ఉడెన్ బ్రిడ్జి, వ్యూపాయింట్, మాడగడ సన్‌రైజ్ పాయింట్ తదితరాలు కిటకిటలాడాయి.

WALK-IN-INTERVIEW
అనుభవం గల అకౌంటెంట్స్, సైటు సూపర్‌వైజర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచిజీతం ఇవ్వబడును. ఆసక్తిగలవారు మీ బయోడేటాను ఈ క్రింది మెయిల్ ఐడికి మెయిల్ చేయగలరు.
revetys3348@gmail.com
శ్రీ వెంకటేశ్వర స్టీల్స్ & వైర్ ఇండస్ట్రీస్
తాళ్ళపాలెం, సుందరయ్యపేట, అనకాపల్లి
PH: 8985256666, 8688345655

WANTED CIVIL ENGINEERS
B Tech/DCE Having Knowledge in execution of Major Building Projects, CC Roads, Drains etc with minimum 5 years experience having knowledge in handling the project individually and knowledge in taking levels to work at Jangareddygudem, Eluru District, A.P.
RVR INFRA DEVELOPERS
2-1-59, 4th floor, Rayanam's Complex, Opp Subhadra Arcade Complex, Bhanugudi Junction, KAKINADA.
E mail : rvrinfradevelopers@yahoo.com

నిరుద్యోగ యువతకి శుభవార్త
అనుదీప్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిరుద్యోగులకు AI టూల్స్, కంప్యూటర్ స్కిల్స్, అడ్వాన్స్ ఎక్సెల్, ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ నందు శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలు లభించును.
anudip
Life. Transformed.
ADDRESS: ANUDIP FOUNDATION
Opp. MRO Office, Besides Town Police Station, Anakapalli -531001
Contact No. 8341827629, 9666748582

బాలికా.. దూరాభారం ఉండదిక!

టైప్-4 కస్తూర్బా విద్యాలయాలు సిద్ధం

నక్కపల్లి, న్యూస్‌టుడే

బాలికా విద్య మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన టైప్-4 కేజీబీవీల్లో (వసతిగృహాలు) ప్రవేశాలకు సమగ్ర శిక్ష చర్యలు చేపట్టింది. జిల్లాలో సిద్ధంగా ఉన్న పలు వసతి గృహాల్లో చేరికలకు విద్యార్థినుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలలకు చదువుకునేందుకు సమీప గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు రాకపోకలు సాగించడం దూరాభారంగా మారింది. ముఖ్యంగా విద్యార్థినులకు మరింత కష్టమవుతోంది. ఈ క్రమంలోనే కొందరు చదువుకు దూరమవుతున్నారు. ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికే టైప్-4 కేజీబీవీల పేరిట వసతి గృహాలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఇంటర్ విద్య అమలవుతున్న ప్రాంతాల్లోని ఉన్నత పాఠశాల ఆవరణలలో ఈ భవన నిర్మాణాలను చేపట్టారు. గతంలోనే ఇవి మంజూరైనా వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఇవి తుది రూపునకు నోచుకోలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టింది.

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు

అసంపూర్తి భవనాలు పూర్తి చేయడానికి వీలుగా నిధులు మంజూరు చేసింది. దీంతోపాటు అవసరమైన సిబ్బంది నియామకానికి చర్యలు చేపట్టింది. ప్రతి వసతిగృహానికి వార్డెన్, పార్ట్‌టైం టీచర్, ఇద్దరు వంట మనుషులు, చౌకీదార్ కలిపి అయిదుగురిని నియమించారు.

జిల్లాలో నాలుగు మోడల్ పాఠశాలలు సహా 13 చోట్ల ఇలాంటి వసతిగృహాలు ఉండగా, ప్రస్తుతం తొమ్మిది చోట్ల నిర్వహణకు సిద్ధమయ్యాయి. ఇటీవల మాకవరపాలెంలో కార్యకలాపాలు మొదలు కాగా, మిగిలిన వాటిని అందుబాటులోకి తెచ్చేందుకు కార్యాచరణ చేపట్టారు. స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలోనే ప్రవేశాలు చేపడతారు. వీటిలో కేవలం తొమ్మిది, పది, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులను తరగతికి 25 మంది చొప్పున వెరసి ఓ కేజీబీవీకి గరిష్ఠంగా 100 మందిని తీసుకోనున్నారు.

అందుబాటులోకి వచ్చేదిక్కడే

దార్లపూడి (ఎస్.రాయవరం మండలం), వి.మాడుగుల, డి.యర్రవరం, వడ్డాది, రాంబిల్లి, రోలుగుంట, కె.కోటపాడు, రాంబిల్లి, సబ్బవరం.

నెలాఖరులోగా మొదలు

టైప్-4 కేజీబీవీల్లో కొన్ని తుది దశలో ఉన్నాయి. ప్రస్తుతం నిర్మాణం పూర్తయి, అనుమతులు పొందిన వాటిలో ప్రవేశాలు చేపట్టాలని ఆదేశాలొచ్చాయి. స్థానిక ఉన్నత పాఠశాల పరిధిలోని ప్రధానోపాధ్యాయుల ద్వారా ఈ ప్రక్రియ సాగుతుంది. ఉన్నత పాఠశాలతో పాటు, స్థానిక ఇంటర్ కళాశాల నుంచి విద్యార్థినులు ఇందులో చేరవచ్చు. వీటిలోనూ కేజీబీవీల్లో ఇస్తున్న మెనూనే అమలు చేస్తారు. సిద్ధంగా ఉన్న భవనాల్లో నెలాఖరులోగా కార్యకలాపాలు మొదలైపోతాయి.

– డాక్టర్ ఆర్.జయప్రకాశ్, ఏపీసీ, సమగ్రశిక్ష

ఆంధ్ర కింగ్ తాలూకా.. హుషారుగా వేడుక

భాగ్యశ్రీ బోర్సే దరహాసం ▲

హీరో రామ్, నటుడు ఉపేంద్ర అభివాదం ←

'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రం ఆడియో విడుదల శనివారం రాత్రి విశాఖ నగరంలోని బీచ్ రోడ్‌లో హుషారుగా సాగింది. హీరో రామ్, ప్రముఖ నటుడు ఉపేంద్ర వేదికపై డ్యాన్స్‌తో సందడి చేశారు. హీరోయిన్ భాగ్యశ్రీబోర్సే ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. హోం మంత్రి వంగలపూడి అనిత, చిత్ర తారాగణం పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, విశాఖపట్నం

దంతెవాడ వరకే కిరండూల్ రైళ్లు

విశాఖపట్నం: భద్రతాపరమైన కారణాలతో ఈనెల 23 నుంచి 28 వరకు విశాఖ- కిరండూల్ (58501), 24 నుంచి 29 వరకు కిరండూల్- విశాఖ (58502) రైళ్లు దంతెవాడ వరకే వెళ్తాయని అధికారులు తెలిపారు.

PYDAH COLLEGE OF PHARMACY
[Approved by PCI, AICTE & Affiliated to JNTUK, Kakinada]
An ISO 9001:2000 Certified College and Accredidated by NAAC 'A'
Telephone:7382251823/26 Website: - www.pydahpharmacy.edu.in
SPOT ADMISSION NOTIFICATION
A few Left over /Dropout Seats of B.Pharmacy, Pharm.D, Pharm.D(P B), M.Pharmacy(Pharmaceutics/Pharmaceutical Analysis/Pharmaceutical Quality Assurance) available for taking Admissions through SPOT Counselling of APEAPCET/APPGECET
ATTEND WITH ALL ORIGINAL CERTICATES
Last date: B.Pharmacy & Pharm.D : 29.11.2025.
M.Pharmacy & Pharm.D (P B) : 24.11.2025.

2026 మార్చికి బీఎన్ రహదారి పూర్తిచేస్తాం

కోర్టుకు ఇంజినీరింగ్ అధికారుల హామీ

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం ప్రాంతంలో బీఎన్ రహదారి అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరయ్యాయని రహదారులు, భవనాల శాఖ ఇంజినీరింగ్ అధికారులు మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, స్థానిక తొమ్మిదో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.హరినారాయణకు తెలిపారు. ఈ మేరకు లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. సబ్బవరం - చోడవరం, వడ్డాది - మాడుగుల రహదారుల దుస్థితిపై బార్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు కాండ్రేగుల డేవిడ్, న్యాయవాదులు అన్నపంతుల భరతభూషణం, భూపతి రాజు మండల న్యాయాధికార సంస్థలో ఈ ఏడాది జులై 26న పిల్ వేసిన విషయం తెలిసిందే. వీరితోపాటు సామాజిక కార్యకర్త డీఎస్ ప్రసాద్ పిల్ దాఖలు చేశారు. ఈ క్రమంలో శనివారం కోర్టు వాయిదాకు ఆర్అండ్‌బీ ఎస్ఈ సుధాకర్, ఈఈ సాంబశిరావు, గుత్తేదారు కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. రహదారి దుస్థితిపై న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేయగా, 2026 మార్చి నాటికి రహదారి నిర్మాణం పూర్తి చేస్తామని ఇంజినీరింగ్ ఉన్నతాధికారులు చెప్పారు. అనంతరం న్యాయమూర్తి తదుపరి వాయిదాను 2026 జూన్ 29కి వేశారు. న్యాయవాదులు భరత్‌భూషణం, రాజు, బార్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు కాండ్రేగుల డేవిడ్ విలేకరుల మాట్లాడుతూ.. రహదారి అభివృద్ధితోపాటు విజయరామరాజుపేట వద్ద తాచేరుపై వంతెన నిర్మాణం చేపడతామని కోర్టుకు అధికారులు చెప్పారన్నారు.

ఆవాసభాగ్యం.. ఆనందయోగ్యం

మంజూరైన ఇళ్లు: **50,372**

పూర్తయిన ఇళ్లు: **33,320**

వివిధ దశల్లో ఉన్నవి: **17,052**

అనకాపల్లి, న్యూస్‌టుడే: పేదలందరికీ పక్కా ఇళ్లు అందివ్వాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పేదల కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో (పీఎంఏవై) భారీగా గృహాలు మంజూరు చేశారు. 24,679 మంది సొంత స్థలంలో ఇళ్లు నిర్మించుకుంటుండగా.. మిగిలిన 25,693 మందికి లేఅవుట్లలో నిర్మించుకుంటున్నారు. ఇంతవరకు 66 శాతం నిర్మాణాలు పూర్తిచేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల్లో స్థలాలు తీసుకున్న వారికి తప్పితే మిగిలిన వారికి రుణాలు ఇవ్వలేదు.

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలందరికీ ఆవాసం చూపించాలనే లక్ష్యంతో శరవేగంగా పనులు చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పీఎంఏవై 2.0 పథకాన్ని ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం అందించే రూ. 1.5 లక్షలకు రాష్ట్ర ప్రభుత్వం మరో రూ. లక్ష కలిపి మొత్తం రూ. 2.5 లక్షల సహాయం అందించాలని నిర్ణయించారు. ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలో మొత్తం 256 యూనిట్లు మంజూరు చేశారు. అనకాపల్లి పట్టణానికి 98, ఎలమంచిలి 87, నర్సీపట్నం 71 ఇళ్లు మంజూరయ్యాయి. కనిష్ఠంగా రెండు సెంట్లు.. గరిష్ఠంగా మూడు సెంట్ల స్థలం ఉన్న వారు ఈ పథకాన్ని వినియోగించుకోవచ్చు. ఇంటి పునాది, గోడలు, స్లాబ్, పూర్తి నిర్మాణం ఇలా నాలుగు దశల్లో రూ. 2.5 లక్షలు ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తుంది. ఎప్పటికప్పుడు నిర్మాణ దశలను గృహనిర్మాణ సంస్థ అధికారులు ఫొటోలు తీసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. నాయకులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనం కల్పించేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు.

గవరపాలెంలో పూర్తయిన ఇళ్లు

ఆరు నెలల్లో పూర్తి చేయాలి: ఇప్పటికే మంజూరైన లబ్ధిదారులు ఆరు నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలి. కొత్తగా ఇళ్లు కావాలనుకున్న గ్రామీణ ప్రాంతాల వారు ఈ నెలాఖరులోపు దరఖాస్తు చేసుకోవాలి. పట్టణవాసులు వీలైనంత త్వరగా దరఖాస్తు చేసుకోవాలి.

- కె.పింకీ, ఏఈ, గృహనిర్మాణ సంస్థ, అనకాపల్లి.

AVIS HOSPITALS new age surgery
విశాఖపట్నం
ఎక్కువ సమయం నిలబడి ఉండటం వలన
వెరికోస్ వెయిన్స్
వచ్చే అవకాశం ఎక్కువ
భారతదేశం లో బెస్ట్ వెరికోస్ వెయిన్స్ స్పెసలిస్ట్ అవార్డు గ్రహీత
డా. రాజా వి కొప్పాల
24 నవంబర్ 2025
సమయం: 10.00AM - 2.00PM
మెడీ హాస్పిటల్స్, హెల్త్ సిటీ, చిన్నగదిలీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ 530040.
99895 27715
www.avisvascularcentre.com

నక్కపల్లిలో హాకీ అకాడమీ ఏర్పాటుకు కృషి: అనిత

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లిలో హాకీ అకాడమీ ఏర్పాటుకు కృషి చేస్తున్నానని, ఇందుకు ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. నక్కపల్లి వేదికగా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్-19 బాల బాలికల రాష్ట్రస్థాయి హాకీ పోటీలను ఆదివారం ఆమె ప్రారంభించారు. మంత్రికి అధికారులు, క్రీడాకారులు ఘన స్వాగతం పలికారు. ఉమ్మడి 13 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులంతా పరిచయం చేసుకుంటూ, మంత్రికి గౌరవ వందనం సమర్పించారు. మంత్రి ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులు అర్పించి జాతీయ, క్రీడాజెండాలు ఎగురవేశారు. తొలుత మంత్రి హాకీ బ్యాటుతో గోల్ వేశారు. నక్కపల్లిలో హాకీ అకాడమీ ఏర్పాటుకు ఎనిమిది ఎకరాల భూమి, కోటవురట్లలో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు అయిదెకరాల భూమి అవసరమన్నారు. బీఎస్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక మంది క్రీడాకారులు ఉజ్వల భవిష్యత్తు సొంతం చేసుకుంటున్నారని ప్రశంసించారు. తెదేపా నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికారులు ఉమారాణి, వినోద్‌బాబు, మురళి, పూజారి శైలజ, పుష్పలత, హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, తెదేపా నేత వెంకటేష్‌ను మంత్రి సత్కరించారు.

హాకీ పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి అనిత

తొలిరోజు పోటీల్లో విజేతలు

బాలుర విభాగం: ప్రకాశంపై కడప, విజయనగరంపై గుంటూరు, కృష్ణాపై నెల్లూరు, శ్రీకాకుళంపై తూర్పుగోదావరి, గుంటూరుపై అనంతపురం, పశ్చిమగోదావరిపై చిత్తూరు, కృష్ణాపై విశాఖ విజయం సాధించాయి.

బాలికల విభాగం: విజయనగరంపై ప్రకాశం, నెల్లూరుపై కడప, పశ్చిమ గోదావరిపై విశాఖ, ప్రకాశంపై తూర్పు గోదావరి జట్లు విజయం సాధించాయి.

వ్యర్థాలకు కొత్తందాలు

పచ్చదనంతో నిండిన ప్లాస్టిక్ డబ్బాలు ←

టైర్లే... ఇలా బొమ్మల్లా..

పాయకరావుపేట, న్యూస్‌టుడే: సృజనాత్మకత ఉండాలే కానీ వ్యర్థాలకు అందమైన రూపాలు ఇవ్వొచ్చని రుజువు చేశారు పాయకరావుపేట విద్యార్థులు. పారేసిన టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు వినియోగించి కొత్తరూపం తీసుకువచ్చారు. వీరంతా కలిసి టైరును ముక్కలుగా కత్తిరించి వాటితో హంసలు, బాతులు, ఆకట్టుకునే బొమ్మలు రూపొందించారు. వీటికి చక్కటి రంగులు వేసి కళాశాలలో గోడలకు అమర్చారు. ప్లాస్టిక్ డబ్బాలు, టైర్లకు రంగులు అద్ది వాటిలో మొక్కల పెంపకం చేపట్టారు. ఎందుకూ పనికిరావనే వాటితో అర్థవంతమైన బొమ్మలు తీర్చిదిద్ది ఇక్కడి స్పేసెస్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసని అందరని ప్రశంసలు అందుకున్నారు. వీటిని చూసి ఔరా అనాల్సిందే.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
EENADU THE WAY CLASSIFIEDS
ఈనాడు క్లాసిఫైడ్స్
షష్టి పూర్తి శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
జయంతి, వర్ధంతి
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
అంత్యక్రియలు,
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!
నేడు కళింగ వైశ్య అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం
★ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' కళింగ వైశ్య అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం– నవంబరు 23న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
★ మరిన్ని వివరాలకు 9154918858, 8008001616 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.
–న్యూస్‌టుడే, విశాఖపట్నం

నీటిమట్టాల వివరాలు ఆర్‌టీజీకి అనుసంధానం

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు జలాశయం నీటి నిల్వలు ఆర్‌టీజీ (రియల్ టైం గవర్నెన్సు) ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసేలా అవసరమైన పరికరాలు అమర్చడానికి జలవనరులశాఖ బృందం శనివారం సీలేరు వచ్చింది. ఈ మేరకు జెన్‌కో అధికారులతో కలిసి సీలేరు జలాశయం పరిసరాల్లో పర్యటించారు. నీటిమట్టాల వివరాలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని విభాగాలు చూసేలా పరికరాల ఏర్పాటుపై జలవనరులశాఖ, ఏపీ జెన్‌కో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. జెన్‌కో పర్యవేక్షక ఇంజినీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఏఈఈ కె.అనుదీప్ పాల్గొన్నారు.

(c) eenadu

సత్యసాయి బాబా చూపిన మార్గంలో పయనిస్తూ ఎందరికో తమ సేవతో భక్తులు అండగా నిలుస్తున్నారు. ఆదివారం సత్యసాయి బాబా శతజయంతి' నేపథ్యంలో ఉక్కునగరం సెక్టార్-2లోని సత్యసాయి ఆధ్యాత్మిక సేవా కేంద్రాన్ని విద్యుద్దీపాలతో కనుల పండువగా అలంకరించారు.
– న్యూస్‌టుడే, విశాఖపట్నం

సాహస క్రీడలు.. జల విన్యాసాలు!

విశాఖలో ఏర్పాటుకు పలు సంస్థలు ఆసక్తి

పారాగ్లైడింగ్, క్రూజ్ పర్యాటకానికి పెద్దపీట

ఈనాడు, విశాఖపట్నం: వారాంతాల్లో విశాఖ తీరం సందర్శకులతో కిటకిటలాడుతుంది. దేశ నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి కుటుంబాలతో తరలివస్తారు. బీచ్‌లకు పరిమితమవుతున్న సందర్శకులకు కొత్త జోష్ అందించేందుకు, విభిన్న తరహా పర్యాటకాన్ని పరిచయం చేసేందుకు పలు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. జల విన్యాసాలు, సాహస క్రీడల సందడి ఊపందుకోనుంది.

కార్డిలియా విలాస నౌక డిసెంబరులో నగరానికి విచ్చేయనుంది. రెండు, మూడు రోజుల పాటు విశాఖ క్రూజ్ టెర్మినల్‌లో దాన్ని నిలపనున్నారు. విశాఖ-చెన్నై-అండమాన్ మధ్య తిరిగేలా రెగ్యులర్ ప్యాకేజీలకు ప్రణాళిక చేస్తున్నారు. ఇది అమల్లోకి వస్తే తరచూ రాకపోకలు సాగిస్తుంది. బీ విశాఖ తీరం జల క్రీడలకు అనుకూలంగా ఉండడంతో సర్ఫింగ్, కయాకింగ్, స్కూబా డైవింగ్ విన్యాసాలకు ఎక్కువమంది ఆసక్తి చూపుతున్నారు. వారాంతాల్లో ఆన్‌లైన్ వెబ్‌సైట్లలో విరివిగా శోధిస్తున్నారు. భీమిలి, రుషికొండ, సాగర్‌నగర్ వద్ద మరిన్ని ఏర్పాటు చేయనున్నారు.

గోకార్టింగ్

హెలీ టూరిజం: గతంలో ఓ సంస్థతో కలిసి వీఎంఆర్‌డీఏ హెలీ టూరిజం నిర్వహించేది. అప్పట్లో టికెట్ ధర రూ.2,500తో నగరం చుట్టూ తిప్పేవారు. అరకులోనూ పర్యటించేలా ఆలోచన చేశారు. విశాఖ ఉత్సవ్‌లో కొనసాగించినా... తర్వాత నిలిపేశారు. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో దీనిపై మళ్లీ కదలిక వచ్చింది. విహంగ్ అడ్వంచర్స్ సంస్థ హెలీ టూరిజానికి ఆసక్తి చూపుతున్నట్లు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది.

★ గోల్ఫ్‌కోర్సులు, స్నోపార్కులు, గోకార్టింగ్, మ్యూజియాలు, వాటర్‌పార్కులు, థీమ్ బేస్డ్ పార్కులు రానున్నాయి. హైథ్రిల్ రైడ్స్, జిప్‌లైన్, జెయింట్ స్వింగులు వస్తున్నాయి.

అడ్వెంచర్ థ్రిల్ సిటీ: 'విశాఖ నగరం సాహస క్రీడలకు ఎంతో అనుకూలం. కొత్తగా ఏ విన్యాసం ఏర్పాటు చేసినా స్పందన వస్తుంది. ఇప్పటికే అక్కయ్యపాలెం వద్ద అడ్వెంచర్ థ్రిల్ సిటీ నడుస్తోంది. విజయవాడలోని భవానీ ఐలాండ్‌లో పీపీపీ విధానంలో మరో థ్రిల్ సిటీ నిర్మిస్తున్నాం. ఇందుకు ప్రభుత్వ స్థలం కేటాయించింది. విశాఖలో వాటర్‌స్పోర్ట్స్, ప్రొఫెషనల్ గోకార్టింగ్ ఎరీనా ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక చేస్తున్నాం' అని విశ్వనాథ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్స్ డైరెక్టర్ రాహుల్ పేర్కొన్నారు.

ఉపాధ్యాయిని కుటుంబానికి అండగా ఉంటాం

హోం మంత్రి అనిత

పాయకరావుపేట, న్యూస్‌టుడే: రాజానగరం ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ఉపాధ్యాయిని కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. తునిలో శనివారం జ్యోత్స్నబాయ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇద్దరు కుమారులకు ధైర్యం చెప్పారు. మంచి ఉపాధ్యాయిని కోల్పోవడం తీవ్ర విషాదాన్ని మిగిల్చిందన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు స్పందించారని, హుటాహుటిన ఆసుపత్రికి తరలించినా ప్రాణాలు నిలవలేదన్నారు. పిల్లల చదువు బాధ్యత ప్రభుత్వానిదేనని వెల్లడించారు. ఈ ఘటనపై విద్యాశాఖామంత్రి నారా లోకేశ్ ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. కష్టసమయంలో కుటుంబానికి అందరూ అండగా నిలవాలన్నారు. ప్రమాదంపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించామన్నారు.

అధికారులపై ఆగ్రహం

పాఠశాల ఆవరణలో ఏపనులు చేస్తున్నారో అధికారుల వద్ద సమాచారం లేకపోవడంపై హోంమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో అభివృద్ధి పనులపై మండల స్థాయి అధికారులకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు. స్లాబు, ఇతర పనులను ఆదివారమే చేపట్టాలని డీఈఓ అప్పారావుకు సూచించారు. రెండేళ్ల క్రితం దుర్గానగర్‌లో విద్యార్థి దుర్మరణం చెందాడని గుర్తు చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే సహించేది లేదన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంకండి

నక్కపల్లి, న్యూస్‌టుడే: నియోజకవర్గ తెదేపా నాయకులతో హోం మంత్రి అనిత సారిపల్లిపాలెంలోని క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. తెదేపా బూత్, గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీల ప్రమాణ స్వీకారం సోమవారం క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్లు వివరించారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితమైన పెదిరెడ్డి చిట్టిబాబును సత్కరించారు. అధికారులతోనూ సమావేశమై పలు విషయాలపై సూచనలు చేశారు. పలువురు వినతులు అందించారు.

ఉపాధ్యాయిని కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న అనిత

జోనల్ కమిషనర్‌కు వ్యతిరేకంగా ఉద్యోగుల ఆందోళన

అనకాపల్లి, న్యూస్‌టుడే: జీవీఎంసీ జోనల్ కమిషనర్ కె.చక్రవర్తికి వ్యతిరేకంగా ఉద్యోగులు జోనల్ కార్యాలయం వద్ద శనివారం ఆందోళన చేపట్టారు. ఆయనను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తొమ్మిదో సచివాలయం వార్డు వెల్ఫేర్, డెవలప్‌మెంటు కార్యదర్శికి సెలవు మంజూరు చేయలేదని, విపరీతమైన పని ఒత్తిడి, అమర్యాదగా మాట్లాడటంతో ఆయన మానసిక ఒత్తిడికి గురై ఈనెల 20న చనిపోయారన్నారు. సాంకేతిక, సామాజిక కారణాల వల్ల పనులు అవకపోయినా దుర్భాషలాడుతున్నారని ఆరోపించారు. మృతుని కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, ఆ డబ్బును జోనల్ కమిషనర్ నుంచి రికవరీ చేయాలన్నారు. ఉద్యోగుల ఆందోళనపై జోనల్ కమిషనర్ చక్రవర్తి మాట్లాడుతూ నూకరాజు తనను ఎప్పుడూ సెలవు అడగలేదని తెలిపారు. అతని మరణానికి తనకు ఎటువంటి సంబంధం లేదన్నారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకే పనులు త్వరగా పూర్తి చేయాలని ఉద్యోగులకు చెబుతామన్నారు.

ఆందోళనలో కార్యాలయ ఉద్యోగులు

కల తీరేవేళ.. కాటేసిన విషాదం

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

కొండబాబు (పాతచిత్రం)

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అందరి ఇళ్లకు అందమైన రంగులువేసి వారి ముఖాల్లో ఆనందాన్ని నింపే ఆ యువకుడు సొంత కుటుంబంలో చీకట్లు నింపి వారికి దూరమయ్యాడు. నిర్మించిన ఇంటిలో ఒక్కరోజైనా నిద్రపోకుండా అర్ధాంతరంగా అందనంత లోకాలకు వెళ్లిపోయాడు. ఇన్నేళ్లు ఉపాధిని అందించే వృత్తే ఊపిరి తీసిన సంఘటన అచ్యుతాపురం మండలంలో ఖాజీపాలెంలో జరిగింది. అచ్యుతాపురం పోలీసుల కథనం ప్రకారం.. ఖాజీపాలెంకు చెందిన జామి వెంకటరమణ జగనన్న కాలనీలో సొంతంగా ఇంటిని నిర్మించుకున్నాడు. ఆ ఇంటికి రంగు వేయించడానికి ఇదే గ్రామానికి చెందిన మొరమళ్ల కొండబాబు (27)ను కూలికి పెట్టుకున్నాడు. సాయంత్రం ఇంటిబయట గోడకు రంగు వేస్తున్న సమయంలో ఇంటిని ఆనుకొని ఉన్న 11 కేవీ విద్యుత్తు తీగ తగిలి కొండబాబు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. కొండబాబు సైతం ఇటీవలే సొంతంగా ఇల్లు నిర్మించుకున్నాడు. బుధవారం తన ఇంట్లో దిగడానికి ఏర్పాట్లు చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో జరిగిన ప్రమాదం రెండు కుటుంబాల్లో విషాదాన్ని నింపిందని గ్రామస్థులు విచారం వ్యక్తం చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చంద్రశేఖరరావు తెలిపారు.

పాఠశాల బాగుకు పూర్వవిద్యార్థి చొరవ

కె.కోటపాడు, న్యూస్‌టుడే: తాను చదివిన పాఠశాలకు సొంత నిధులతో సౌకర్యాలు సమకూర్చడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. చౌడువాడ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్ఎల్‌సీ చదువుకున్న పూర్వ విద్యార్థి గణపతిరాజు లక్ష్మీనరసింహరాజు తన సొంత నిధులు రూ. 8 లక్షలతో పాఠశాలలో భోజనశాలను అభివృద్ధి చేశారు. దీన్ని శనివారం ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు రాజు, సర్పంచి దాడి ఎరుకునాయుడు, విశాఖ డెయిరీ డైరెక్టరు సుందరపు గంగాధర్, ఎంపీటీసీ సభ్యులు యోటికూరి రాజేశ్, రొంగలి సూర్యనారాయణ, విశ్రాంత ఎంఈఓ దాట్ల చంద్రశేఖరవర్మ, వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ నాని, కుంచా అంజిబాబు తదితరులు పాల్గొన్నారు. వీరంతా మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్మీనరసింహరాజును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మరో రూ. 50 వేలతో మైక్ సెట్, ఉపాధ్యాయులు కూర్చునేందుకు టేబుళ్లు, కుర్చీలు అందించారు.

చౌడువాడ భోజనశాల ప్రారంభ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థి దాట్ల లక్ష్మీనరసరాజు

విశాఖ డిపో నుంచి శబరిమలకు బస్సు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఈ ఏడాది విశాఖపట్నం డిపో నుంచి శబరిమల యాత్రకు మొదటి బస్సు శనివారం ప్రారంభమైంది. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఆర్ఎం మాట్లాడుతూ అయ్యప్పస్వాములు ఆరు బస్సులు బుక్ చేసుకున్నారని తెలిపారు. ధనుర్మాసంలో పంచవైష్ణవ క్షేత్రాల దర్శనానికి ప్రత్యేక బస్సులు నడుపుతామన్నారు.

గోతులు పూడ్చి ప్రాణాలు కాపాడండి

రావికమతం, న్యూస్‌టుడే: భీమునిపట్నం - నర్సీపట్నం (బీఎన్) రోడ్డులో గోతులు పూడ్చించి వాహన చోదకులు, ప్రయాణికుల ప్రాణాలు కాపాడాలని సీపీఎం ఆధ్వర్యంలో కొత్తకోట యువకులు శనివారం ఆందోళనకు దిగారు. రావికమతం, రోలుగుంట, బుచ్చెయ్యపేట మండలాలకు చెందిన విద్యార్థులు నర్సీపట్నం, చోడవరంలోని కళాశాలలు, జడ్పీ పాఠశాలలకు ఈ రోడ్డు మీదుగానే వెళ్తుంటారు. గోతులు ప్రమాదకరంగా ఉండటంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ రోడ్డు అభివృద్ధికి ఆర్‌అండ్‌బీ అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. రాకపోకలు సాగించేందుకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గోతులను పూడ్చించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వడ్డాది, విజయరామరాజుపేట వద్ద వంతెనలను నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోవిందరావు, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు శంకరరావు, పీవీటీజీ సంఘం అధ్యక్షుడు చంద్రయ్య తదితరులు కోరారు.

కొత్తకోటలో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

మార్కెట్ కమిటీలతో రైతులకు మంచి సేవలు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా తట్టా లోవకుమారి శనివారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి సమక్షంలో ఆమె పదవీ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కమిటీ రైతులకు మంచి సేవలు అందించాలన్నారు. మార్కెట్ యార్డు నిర్మాణానికి నిధులు రప్పించే బాధ్యత తనది అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ఇప్పటి నుంచి కృషి చేయాలని కోరారు. ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు సేవలు అందించే అవకాశం దక్కిందని లోవకుమారిని అభినందించారు. రమాకుమారి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ సేవలు విస్తరించాలన్నారు. వైస్ ఛైర్మన్ గొర్లె బాబూరావు, కూటమి నాయకులు రాజాన సన్యాసిరావు, ధూళి రంగనాయకులు, ముప్పిన కృపారావు, పిట్టా శ్రీను, ఆడారి మంజు, గొర్లె నానాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలిలో మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న లోవకుమారి

లోక్‌అదాలత్‌తో సత్వర న్యాయం

చోడవరం, న్యూస్‌టుడే: సత్వర న్యాయం కోసం లోక్‌అదాలత్‌ను ఆశ్రయించేలా పోలీసులు చొరవ చూపాలని స్థానిక తొమ్మిదో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.హరినారాయణ సూచించారు. చోడవరం కోర్టులో శనివారం పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. డిసెంబరు 13న నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ మార్గంలో పరిష్కారమయ్యేలా దృష్టి సారించాలన్నారు. స్థానిక సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వి.గోపీశంకర్, ప్రధాన సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జె.స్వర్ణ, అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కుమారి సూర్యకళ, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రమణమ్మ, ఏపీపీ హరిప్రియ పాల్గొన్నారు.

పోలీసులకు సూచనలిస్తున్న న్యాయమూర్తి హరినారాయణ

రుణాల మంజూరుపై అవగాహన

విశాఖపట్నం, న్యూస్‌టుడే: సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈలకు అందించే రుణ ప్రోత్సాహక కార్యక్రమాన్ని శనివారం వైజాగపట్నం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీలో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, అర్హత ప్రమాణాలు, ప్రయోజనాలు వివరించారు. ఉత్తరాంధ్ర, తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పార్వతీపురం జిల్లాల పరిధిలోని వినియోగదారులకు రూ.56 కోట్ల రుణాలు మంజూరు చేశారు. నిర్వాహక ప్రతినిధులు సుబ్రహ్మణ్యం, చంద్రమౌళి పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర గంజాయి ముఠా అరెస్టు

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: ఈనెల 21న చోడవరంలో గంజాయి కారు బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే.. ఈ కారులో 240 కేజీల గంజాయి పట్టుబడిందని అనకాపల్లి డీఎస్పీ శ్రావణి తెలిపారు. చోడవరం పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఈ కేసు వివరాలు వెల్లడించారు. ఏజెన్సీ నుంచి తరలిస్తున్న గంజాయిని పట్టుకునేందుకు ఎస్సై నాగకార్తీక్.. సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా.. పోలీసులను తప్పించుకోవాలనే ప్రయత్నంలో రాజస్థాన్‌కు చెందిన వ్యక్తులు కారుతో బీభత్సం సృష్టించారు. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ కేసులో రాజస్థాన్‌కు చెందిన దినేష్ చౌదరి, తులసీరామ్‌ను అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఎనిమిది గోనె సంచుల్లో తరలిస్తున్న గంజాయిని పట్టుకున్నామన్నారు. వీళ్ల కారుకు తప్పుడు నంబరు పేట్లు పెట్టి గంజాయి రవాణా చేస్తున్నారన్నారు. సీఐ అప్పలరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టుబడిన గంజాయితో డీఎస్పీ శ్రావణి, పోలీసు అధికారులు

పోలీస్ కుటుంబ సభ్యుల సంక్షేమానికి చొరవ: ఎస్పీ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పోలీస్ కుటుంబ సభ్యుల సంక్షేమానికి చొరవ తీసుకుంటున్నట్లు ఎస్పీ తుహిన్‌సిన్హా తెలిపారు. జిల్లాలో విధి నిర్వహణలో మృతిచెందిన ఆరుగురి కుటుంబ సభ్యులకు రూ. 50 వేల చొప్పున ఆర్థికసాయం నగదు చెక్కులను శనివారం ఆయన అందజేశారు. ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పోలీస్‌శాఖ కోసం జీవితాలను అర్పించిన కుటుంబాలకు తాము రుణపడి ఉంటామన్నారు. వీరికి ఏ సమస్య వచ్చినా పోలీస్‌శాఖ తరపున ఆదుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా అందించాల్సిన సదుపాయాలు వేగంగా అందించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అదనపు ఎస్పీలు దేవప్రసాద్, మోహనరావు పాల్గొన్నారు.

నగదు చెక్కు అందజేస్తున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: రీ సర్వేతో రైతుల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని సర్వే ఉప సంచాలకులు రమణమూర్తి తెలిపారు. పెనుగొల్లులో జరుగుతున్న రీ సర్వే పనులను శనివారం సాయంత్రం ఆయన తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. సర్వే జరుగుతున్న తీరును బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. తప్పులు లేకుండా భూములను సర్వే చేయాలని, రైతులకు ముందుగా సమాచారం ఇవ్వాలని సూచించారు. అక్కడున్న రైతులతో మాట్లాడారు. రైతులంతా సహకరిస్తే రీ సర్వే వేగవంతం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో అనకాపల్లి ఏడీ గోపాలరాజు, ఇన్‌స్పెక్టర్ బంగారుదేవి, సర్వేయర్ మూర్తి, వీఆర్వో సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న డీడీ రమణమూర్తి

లారీ ఢీకొని యువకుడి మృతి

నవీన్ (పాతచిత్రం)

తొండంగి, న్యూస్‌టుడే: లారీ ఢీకొట్టడంతో ఓ యువకుడు తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలివీ.. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రమణయ్యపేట గ్రామానికి చెందిన గంటేడ నవీన్ (23) తొండంగి మండలం ఎ.కొత్తపల్లిలో వరుసకు చిన్నాన్న అయిన పాలేటి అచ్చారావు ఇంట్లో అద్దెకు ఉంటూ ఏవీనగరం లైఫియస్ ఫార్మా పరిశ్రమలో ఎలక్ట్రీషియన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. విధుల్లో భాగంగా శనివారం తనకున్న ఎఫ్‌జెడ్ వాహనంపై ఎ.కొత్తపల్లి నుంచి కోదాడ మీదుగా ఏవీనగరం వెళ్తుండగా దుర్గమ్మ గుడి సమీపంలో ఎదురుగా వేగంగా వస్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో రోడ్డుపై పడ్డ నవీన్ తలకు తీవ్ర గాయం కావడంతో తుని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. నవీన్ తండ్రి అప్పారావు, తల్లి హైదరాబాద్‌లో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. నవీన్ తమ్ముడు కిషోర్ రాజమహేంద్రవరంలో బీఫార్మసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అన్న మృతితో నాకు తోడెవరు, నా చదువుకు ఫీజులు ఎవరు కడతారంటూ బోరున విలపిస్తున్న తీరు అందరినీ కంటతడి పెట్టించింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగన్‌మోహన్‌రావు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి ..

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పూడిమడక రోడ్డు వద్ద శుక్రవారం అర్ధరాత్రి సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. విశాఖపట్నం నుంచి విజయవాడ వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు వ్యక్తిని ఢీకొట్టింది. అక్కడి నుంచి వెళ్లిపోవడంతో పోలీసులు నక్కపల్లి వద్ద వాహనాన్ని గుర్తించారు. సంఘటనలో 40 ఏళ్ల వయస్సు ఉన్న గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. శనివారం కేసు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ తెలిపారు.

చెరువు గర్భంలో ఆక్రమణల తొలగింపు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం మండలం లింగరాజుపాలెం రెవెన్యూ పరిధిలోని నక్కల చెరువులో ఆక్రమణలను రెవెన్యూ, జలవనరుల శాఖ అధికారులు తొలగించారు. చెరువు గర్భంలో 0.52 ఎకరాలను ముగ్గురు వ్యక్తులు ఆక్రమించి, కొబ్బరి చెట్లు నాటినట్లు ఎస్.రాయవరానికి చెందిన సోమిరెడ్డి రాజు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ రమేష్‌బాబు, జలవనరుల శాఖ ఏఈ అమీనాభాను చెరువు గర్భం పరిశీలించి, ఆక్రమణలను గుర్తించి తొలగించాలని ఆదేశించారు. శనివారం రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది పొక్లెయిన్‌తో చెరువు గర్భంలో ఆక్రమణలు తొలగించి, చదును చేశారు.

ఆక్రమణ తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి రూ.పది లక్షల విరాళం

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాకలో నిర్మిస్తున్న వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు ఆడారి ఆదిబాబు భారీగా విరాళం ప్రకటించారు. ఆదిబాబు శనివారం ఆలయాన్ని సందర్శించారు. పనులను పరిశీలించారు. తన వంతుగా రూ. పది లక్షల విరాళం ప్రకటించి ఆ మొత్తానికి ఆలయ కమిటీ సభ్యులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రసాదు, సూర్యనారాయణ, రాము, ముసిలినాయుడు, అప్పారావు, జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణంలో ఉన్న ఆలయాన్ని పరిశీలిస్తున్న ప్రవాస భారతీయుడు ఆదిబాబు, గ్రామపెద్దలు

మహాసభల గోడ పత్రికల విడుదల

Wanted Accountants for CA's & Clients Direct Job ref for Sr. Accts. Training for freshers & Jr. Acct. in GST, Income Tax & TDS & Provide Job ref. placement fees from Salary after getting job. ✆ 9133036645.

మీరు డిగ్రీ చదువుకున్నారా? అకౌంటెంట్‌గా ఉద్యోగం చేయాలనుకుంటున్నారా? అయితే అకౌంటెంట్ ఉద్యోగంలో చేయవలసిన పనులను నేర్చుకోండి. ✆ 9292959527

HUMAN RESOURCES

Wanted Billing Boys, Gumasta, Male Helpers, Sales Girls (Surrounding People is preferable) Daliraju Super Market, Akkayyapalem main road, Visakhapatnam-16. Ph: 98482 98705, 99484 48459

SECRETARIAT- OFFICE STAFF

Data Entry With Office Work Required At Duvvada, Pydhibhimavaram And Parawada. Freshers Can Also Apply. Contact: 9885551250

SECURITY GUARDS

సెక్యూరిటి గార్డ్స్ (Male) కావలెను. అచ్యుతాపురం, APIIC ఇండస్ట్రియల్ ఏరియాలో పనిచేయడానికి డ్యూటి 12 గంటలు. Ph: 9100988771.

TOURS AND TRAVELS

95 దివ్యదేశములు గంగాసాగర్ కామాఖ్య పంచద్వారకలు, కాశీ నేపాల్ ముక్తినాథ్ సంపూర్ణ యాత్ర రామేశ్వరం కర్ణాటక సాయిచరణ్ ట్రావెల్స్, ✆ 93983 36779.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

విక్రయానికి సిద్ధం చేసిన వస్త్రాలు

ఆకట్టుకున్న మెప్మా ఉత్పత్తులు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: సబ్ కలెక్టరేట్ ఎదుట పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో పొదుపు మహిళలు తయారు చేసిన ఉత్పత్తులతో శనివారం అర్బన్ బజారు ఏర్పాటైంది. వస్త్రాలు, చీరలు, మట్టి పాత్రలు, పిండి వంటలు, లక్క బొమ్మలు తదితర ఉత్పత్తులను ప్రదర్శించారు. వీటి అమ్మకాల ద్వారా రూ.31,400 వచ్చాయని మెప్మా సిబ్బంది చెప్పారు.

నేడు చిన్నపిల్లల వైద్య శిబిరం

దేవరాపల్లి, న్యూస్‌టుడే: ఎం.అలమండలో చిన్నపిల్లల కోసం ఉచిత వైద్య శిబిరం ఆదివారం జరగనుంది. డా. రాహుల్ చిల్డ్రన్ క్లినిక్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం జరుగుతుంది. సచివాలయ ఆవరణలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు శిబిరం జరుగుతుంది. చిన్న పిల్లల వైద్య నిపుణులు వంటాకు రాహుల్ వైద్యసేవలందిస్తారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య **ఆడి1:** రాజు వెడ్స్ రాంబాయి, ప్రేమంటే, శిశు రోడ్డు టు రివైంజ్, **ఆడి 2:** ది గర్ల్ ఫ్రెండ్, **ఆడి 3:** 12ఎ రైల్వే కాలనీ, మఫ్టీ పోలీస్, **ఆడి 4:** ప్రేమంటే, రాజు వెడ్స్ రాంబాయి, **బంగారాజు:** ప్రీ వెడ్డింగ్‌షో, **రాజు:** జింగిరి
చోడవరం: శ్రీసాయిలక్ష్మి: కాంత, **సాయిలక్ష్మి:** శివ, **పూర్ణా:** 12ఎ రైల్వే

అ వీ ఇ వీ

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

రావికమతం, న్యూస్‌టుడే: కొత్తకోట ఉప కేంద్రం పరిధిలో సోమవారం ఆర్‌డీఎస్ పనులు చేపట్టనున్న దృష్ట్యా విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ అప్పారావు చెప్పారు. కల్యాణపులోవ, జె.నాయుడుపాలెం, కొత్తకోటతోపాటు దొండపూడి ఫీడర్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

నవోదయ హాల్ టికెట్లు పొందండి

చీడికాడ, న్యూస్‌టుడే: నవోదయలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని ఎంఈవో బొంజుబాబు సూచించారు. డిసెంబరు 13న ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు.

పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలవాలి

రోలుగుంట, న్యూస్‌టుడే: ప్రభుత్వ కొలువులను ఆశిస్తూ గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న వారంతా విజేతలుగా నిలవాలని బుచ్చెంపేటకు చెందిన జీవీఎంసీ వార్డు కార్యదర్శి రమణ ఆకాంక్షించారు. విశాఖ నగర పరిధిలోని ఇందిరానగర్‌లో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతీ యువకులకు శనివారం ఆర్థిక సాయం అందజేశారు.

వీఆర్వోల సంఘం అధ్యక్షురాలిగా డీవీ లక్ష్మి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ అధ్యక్షురాలిగా డీవీ లక్ష్మి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వి.భూపతిరాజ్, కార్యదర్శిగా ఎస్ ఎస్ఎస్ శివభాస్కర్, సహాయ కార్యదర్శిగా మోహనరావు, కోశాధికారిగా సన్యాసినాయుడు ఎన్నుకున్నారు. దేవాడ చిన్నంనాయుడు అధ్యక్షతన ఎన్నిక జరిగింది. అనంతరం కార్యవర్గ సభ్యులంతా తహసీల్దారు రామారావును మర్యాదపూర్వకంగా కలిశారు.

నర్సీపట్నం శాఖ అధ్యక్షుడిగా రామకృష్ణ

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఏపీ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నర్సీపట్నం శాఖ అధ్యక్షుడిగా వై.రామకృష్ణ ఎన్నికయ్యారు. మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం కార్యవర్గ ఎన్నిక జరిగింది. కార్యదర్శిగా వై. శివగణేష్, కోశాధికారిగా శ్రీరామమూర్తి, సంయుక్త కార్యదర్శిగా దేవిడ్ మ్యాథ్యూస్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా సురేష్‌కుమార్, ఆర్ ఎస్ అజయ్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జె.గంగాధర్ వ్యవహరించారు. జిల్లా అధ్యక్షుడు శీలంరెడ్డి సత్తిబాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అక్కిరెడ్డి సత్యనారాయణ తదితరులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

సర్వసభ్య సమావేశం 25న

కె.కోటపాడు, న్యూస్‌టుడే: కె.కోటపాడు మండల పరిషత్తు సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 25న ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ సాంబశివరావు తెలిపారు. సభ్యులు, అన్నిశాఖల అధికారులు హాజరుకావాలన్నారు.

'సూక్ష్మ' సేద్యానికి డిజిటల్ హంగులు

నర్సీపట్నం, న్యూస్‌టుడే

'సూక్ష్మ' సేద్యానికి సాంకేతికతను జోడించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతులు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా చర్యలు చేపడుతోంది. రాయితీలు ప్రకటించి ప్రోత్సహిస్తోంది. సూక్ష్మ సేద్యంలో ప్రతి నీటి బొట్టు వృధా కాకుండా మొక్కకు చేరుతుంది. ఆటోమేషన్‌తో సెల్‌ఫోన్ నుంచే నిర్వహించవచ్చు. ఐదు ఎకరాల్లోపు భూమి ఉన్న ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం రాయితీపై పరికరాలు అందజేస్తోంది. వైర్‌లెస్ స్టార్టర్లు, వాల్వ్ (ఆన్, ఆఫ్), సెన్సార్ల కొనుగోలుకు హెక్టారుకు రూ.40 వేల వరకు రాయితీ వర్తిస్తుంది. ఆసక్తి ఉన్న వారు రైతు సేవా కేంద్రాల్లో/ ఏపీఎంఐసీ పోర్టల్‌లో నమోదు చేసుకోవచ్చు.

▼ బ్యాంకు ఖాతా పాసు పుస్తకం, ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్, 1బీ, ఎస్‌ఎంఎస్ సెల్ నంబరు ఉండి, పొలంలో మోటారు, విద్యుత్తు సదుపాయం ఉన్న రైతులకు ఈ పథకానికి అర్హులు. పొలంలో బావి ఉండి డీజిల్ ఇంజిన్ ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చు.

పొలంతో సూక్ష్మ సేద్యాన్ని పరిశీలిస్తున్న అధికారిణి సత్యవేణి

▼ బిందు సేద్యం కింద పశుగ్రాసం, మామిడి, జీడి, కొబ్బరి, పూలతోటలు, ఉల్లి, ఆయిల్ పామ్, అరటి, బొప్పాయి తదితర పంటలకు, తుంపర సేద్యం కింద అపరాలు, ఆకుకూరలు, వేరుసెనగ, నువ్వు సాగుకు ఈ పథకం అనుకూలం. ఏటా సుమారు 300 మంది రైతులతో 2 వేల హెక్టార్లలో సూక్ష్మ సేద్యం చేయించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు నర్సీపట్నం ఏరియా అధికారిణి సత్యవేణి చెప్పారు.

ఏఐతో భవిష్యత్తు

ఉపన్యాసం పోటీల్లో పాల్గొన్న ఇంటర్ విద్యార్థులు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: భవిష్యత్తు అంతా కృత్రిమ మేధ (ఏఐ)తో ముడిపడి ఉందని విద్యార్థులు పేర్కొన్నారు. స్థానిక రిషి జూనియర్ కళాశాలలో 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల విద్యార్థులు పాల్గొన్నారు. 'కృత్రిమ మేధ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అంశంపై నిర్వహించిన ఉపన్యాసం పోటీల్లో ప్రతిభ చూపారు. ఉద్యోగుల్లో ఆందోళన ఉన్నప్పటికీ ఏఐతో ఉపాధి అవకాశాలకు ఢోకా ఉండదన్నారు. అధ్యాపకుడు ఎ. బాస్కర్ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన జశ్వంత్ సింగ్, ఎస్. కవితకుమారి, వై.శృతికి కళాశాల డైరెక్టర్ ఆర్.వై.నాయుడు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కళాశాల డైరెక్టర్ నాయుడు

ఆసుపత్రి భవనాలకు నిధులు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ఆరోగ్య కేంద్రాల భవనాలను పూర్తి చేసేందుకు కూటమి సర్కారు నిధులు విడుదల చేసింది. నర్సీపట్నం నియోజకవర్గంలో 29 భవనాలు గుమ్మాలు ఎత్తులో, స్లాబ్ దశలో ఆగిపోయాయి. వీటిలో 22 నిర్మాణాలను పూర్తి చేసేందుకు రూ.2.88 కోట్లు విడుదల చేస్తూ.. వచ్చే ఏడాది ఫిబ్రవరి లోగా పూర్తి చేయాలని ఆదేశాలొచ్చాయి.

చెట్టుపల్లిలో అసంపూర్తిగా ఆరోగ్య భవనం

▌నర్సీపట్నం మండలంలో గురందరపాలెం, ధర్మసాగరం, చెట్టుపల్లి, అమలాపురాల్లో భవనాల పూర్తికి రూ.48 లక్షలు కేటాయించారు. నాతవరం మండలంలో చెర్లోపాలెం, గుమ్మిడిగొండ, ఎంబీపట్నం, మన్యపురట్ల, పీకేగూడెం, సరుగుడులో భవనాలకు రూ.88.3 లక్షలు, మాకవరపాలెం మండలంలో జంగాలపల్లి, పైడిపాల, తూటిపాల, కొండల అగ్రహారం, గిడుతూరు గ్రామాల్లోని భవనాలకు రూ.70 లక్షలు, గొలుగొండ మండలం ఏటిగైరంపేట, గుండుపాల, జోగుంపేట, కొత్తమల్లంపేట, చోద్యం భవనాలకు రూ.81.5 లక్షలు మంజూరయ్యాయి. వీటితోపాటు 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెం, నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామాల్లోని ఆరోగ్య కేంద్ర భవనాల నిర్మాణాలకు రూ.72 లక్షలు ఖర్చు చేయనున్నారు.

నూకాంబిక ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం వాసుల ఆరాధ్య దైవం నూకాంబిక అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. సభాపతి అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు ఇటీవల రూ.10 లక్షలు అందజేయగా, ప్రభుత్వం నుంచి రూ.40 లక్షలు విడుదలయ్యాయి. ఈ నిధులతో ముఖద్వారం, ఆలయం చుట్టూ ప్రహరీ, విద్యుత్తు, రంగులు తదితర పనులు చేయనున్నారు. కొత్త అమావాస్య జాతర నూతన ఆలయంలో నిర్వహించాలని సభాపతి అయ్యన్న సూచించారని ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు చెప్పారు. కొద్ది రోజుల్లో అమ్మవారిని శాస్త్రోక్తంగా బాలాలయంలోకి మార్పు చేసి పాత ఆలయాన్ని తొలగిస్తామని పేర్కొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామికి పూజలు

కె.కోటపాడు, న్యూస్‌టుడే: చౌడువాడలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సందడి నెలకొంది. స్వామివారికి శనివారం భక్తులు పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన జరిగింది. రాత్రి ఊరేగింపు జరిపారు. కాకినాడ శేషు ప్రదర్శించిన శివతాండవం ఆకట్టుకుంది. విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

మాక్ అసెంబ్లీకి ఎంపిక

చీడికాడ, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈనెల 26న అమరావతిలో జరగనున్న విద్యార్థుల మాక్ మంచాల ఏపీ ఆదర్శ పాఠశాల పదో తరగతి విద్యార్థి రావాడ నారాయణమూర్తి ఎంపికయ్యాడు. మండల, నియోజకవర్గ స్థాయి పోటీల్లో విజయం సాధించాడని ప్రిన్సిపల్ చెరకాపు వెంకటలక్ష్మి చెప్పారు. ఈనెల 23న అమరావతి వెళ్లి.. 26న స్టూడెంట్ అసెంబ్లీలో పాల్గొంటారన్నారు. విద్యార్థిని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, డీఈఓ అప్పారావునాయుడు, తల్లిదండ్రుల కమిటీ, ఉపాధ్యాయులు అభినందించారు.



బాధితులకు అండగా సీఎం సహాయ నిధి

చోడవరం, న్యూస్‌టుడే: ఆపద సమయంలో బాధితులకు సీఎం సహాయ నిధి ఆర్థికంగా అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు అన్నారు. చోడవరంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాకర చిలుకమ్మకు రూ.30 వేలు, జోగిన వరహాలుకు రూ.25 వేలు చెక్కు రూపేణా అందజేశారు. రాజకీయాలకతీతంగా సాయం మంజూరు చేయిస్తున్నట్లు చెప్పారు. సర్పంచి, నాయకులు పాల్గొన్నారు.

రోలుగుంట, న్యూస్‌టుడే: నిండుగొండకు చెందిన దివ్యాంగుడు లాలం అప్పలనాయుడుకు సీఎం సహాయ నిధి నుంచి రూ.1.5 లక్షలు మంజూరయ్యాయి. ఆ మొత్తాన్ని చెక్కు రూపేణా అందజేశారు. రోలుగుంట పీఏసీఎస్ అధ్యక్షుడు సుర్ల బాబులునాయుడు, నీటి సంఘం అధ్యక్షుడు కాళ్ల వరహాలనాయుడు, తెదేపా గ్రామ కమిటీ కార్యదర్శి లగుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చిలుకమ్మకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు

తాగునీటి సీసాల వితరణ

దాతలిచ్చిన మంచినీటి సీసాలు, తదతర సామగ్రిని చూపిస్తున్న గిరిజన బాలబాలికలు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: వాలాబు గిరిజన పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాల బాలికలకు సత్యసాయి సాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో తాగునీటి సీసాలు, విద్యా సామగ్రి సమకూర్చారు. సత్యసాయి శత జయంతి వేడుకల్లో భాగంగా సంస్థ ప్రతినిధి శశిభూషణరావు, ఆదిరెడ్డి చినకన్నబాబు చేతులమీదుగా పిల్లలకు అందజేశారు. ఉపాధ్యాయులు దండుంనాయుడు, శ్రీను, అప్పారావు, సైలాకి, బాల వికాస్, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

చోడవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు స్థానిక సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. సమితి ప్రాంతీయ సమన్వయకర్త బొడ్డు లోవరాజు, చోడవరం శాఖ సమన్వయకర్త శరగడం నాగరాజు, దుగ్గిరాల అప్పారావు, కామేశ్వరమ్మ, విశ్రాంత ఉపాధ్యాయుడు భగవాన్, భవాని పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు..

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: సత్యసాయిబాబా జయంతిని పురస్కరించుకుని పాతకృష్ణదేవిపేట, పరదేశిపాకల, పల్లావూరు గ్రామాల్లో సేవా సమితి సభ్యులు వృద్ధులకు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. సమితి సభ్యులు రమణ మాస్టారు మాట్లాడుతూ.. ఆదివారం నారాయణ సేవ చేయనున్నట్లు చెప్పారు.

చీడికాడ, న్యూస్‌టుడే: అప్పలరాజుపురం లలితాదేవి అనాథ వృద్ధాశ్రమంలో ఆదివారం సత్యసాయిబాబా శత జయంత్యుత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకురాలు యాళ్ల వెంకటలక్ష్మి చెప్పారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భారీ అన్న సమారాధన ఉంటుందన్నారు.

ఉపాధి కార్మికులకు ఈకేవైసీ తప్పనిసరి

కంచుగుమ్మల గ్రామసభలో మాట్లాడుతున్న ఏపీవో ఈశ్వరరావు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ కార్మికులంతా విధిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ అన్నారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో ఉపాధి హామీ అధికారుల ఆధ్వర్యంలో శనివారం మెగా గ్రామ సభలు ఏర్పాటయ్యాయి. ధర్మసాగరం సభలో రమణమ్మ మాట్లాడుతూ.. నర్సీపట్నం మండలంలోని 12959 మంది కార్డుదారుల్లో 11,233 మందికి ఈ-కేవైసీ పూర్తయిందన్నారు. ఏపీఓ సత్యవతి, సిబ్బంది పాల్గొన్నారు.

చీడికాడ: జాబ్‌కార్డులు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని ఏపీవో గంగునాయుడు సూచించారు. చీడికాడ మండల వ్యాప్తంగా శనివారం ఉపాధి హామీ గ్రామసభలు నిర్వహించారు. చీడిపల్లి, అర్జునగిరి, చుక్కపల్లి, చెట్టుపల్లి గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 14,932 మంది ఉపాధి శ్రామికులు ఉన్నారన్నారు. వీరలో ఇప్పటివరకు 12,535 మంది ఈకేవైసీ పూర్తయిందని, 2,397 మంది ఈ నెలాఖరులోగా నమోదు చేయించుకోవాలన్నారు. చీడిపల్లి సర్పంచి సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

దేవరాపల్లి: ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో అందరి సహకారంతో అభివృద్ధి పనులు చేపడదామని బోయిలకింతాడ సర్పంచి బూరె బాబూరావు పేర్కొన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనులపై గ్రామసభ జరిగింది. పంటకాలువలు, తెదేపా నాయకులు కొమార బాబూరావు, కడిమి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కిల్లో అర్జున్, సిబ్బంది సత్యనారాయణ, నరసింగరావు పాల్గొన్నారు.

మాడుగుల గ్రామీణం: జాబ్‌కార్డుదారులందరికీ పనులు కల్పించాలని ఏపీవో మురళీకృష్ణ అన్నారు. మాడుగులలో శనివారం గ్రామసభలు నిర్వహించారు. మాడుగుల సర్పంచి ఎడ్ల కళావతి, ఈవో శ్రీరెడ్డి నాయుడు, వైస్ సర్పంచి వరహాలు, ఉపాధి మేట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రోలుగుంట: జాబ్ కార్డులు ఉన్న వారంతా వివరాలను నమోదు చేయించుకోవాలని ఏపీఓ ఈశ్వరరావు సూచించారు. మృతులు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి కార్డులను తొలగిస్తామన్నారు. సాంకేతిక కారణాలతో కార్డులు రద్దయిన వారు దరఖాస్తు చేసుకుంటే పునరుద్ధరిస్తామన్నారు. కంచుగుమ్మల, నిండుగొండ గ్రామసభల్లో సర్పంచి శ్రీనివాసరావు, ఎంపీడీవో నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు చీడికాడలో ఉద్యోగ మేళా

చీడికాడ, న్యూస్‌టుడే: ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆదేశాల మేరకు ఆదివారం చీడికాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ జిల్లా అధికారి గోవిందరావు తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిప్లమో, ఐటీఐ, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన 18 నుంచి 35 ఏళ్లలోపు నిరుద్యోగ యువతీ, యువకులు అర్హులన్నారు. 15 ప్రముఖ కంపెనీలు మేళాలో పాల్గొంటాయని పేర్కొన్నారు. విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు నకళ్లు తీసుకురావాలన్నారు. మరిన్ని వివరాలకు 79811 02224 నంబరులో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

మన ఆరోగ్యం మన చేతుల్లోనే

దేవరాపల్లి, న్యూస్‌టుడే: మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి పేర్కొన్నారు. గ్రామాల్లో థీమ్-5 అమలుపై వీఓఏలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు కర్రి సత్యం, ఎంపీడీఓ సువర్ణరాజు, డిప్యూటీ ఎంపీడీఓ కిరణ్ వరప్రసాదు, ఏఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ.. హరిత రాయబారులకు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలన్నారు. స్వచ్ఛభారత్ మండల సమన్వయకర్త త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ బుల్లి లక్ష్మి, చిత్రంలో జడ్పీటీసీ సభ్యుడు కర్రి సత్యం

విద్యా ప్రమాణాలకు అనుగుణంగా బోధన

రోలుగుంట, న్యూస్‌టుడే: నూతన విద్యా ప్రమాణాలకు అనుగుణంగా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ బోధన చేయాలని ఎంఈఓలు జాన్‌ప్రసాద్, జగ్గారావు సూచించారు. రోలుగుంటలో ఉపాధ్యాయులకు శనివారం స్కూలు కాంప్లెక్సు సమావేశం నిర్వహించారు. ఆంగ్లం, తెలుగు, హిందీ తోపాటు ఎన్ఎస్, పీఎస్ సబ్జెక్టుల్లో విద్యార్థులను ఎ, బి, సి, డి గ్రేడ్లుగా విభజించాలన్నారు. సి, డి గ్రేడుల్లో ఉన్న వారిని ఎ, బి గ్రేడ్లలోకి తీసుకువచ్చేందుకు అనుసరించాల్సిన విధానాలను వివరించారు. బోధనా తీరు, అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు.

సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులు

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నోటిఫై ద్వారా కేంద్ర కార్మిక శాఖ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులతో కలిసి పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నినాదాలు చేశారు. లేబర్ కోడ్‌ల వల్ల కనీస వేతన చట్టానికి నష్టం జరుగుతుందని, కార్మికులు సంఘాల ఏర్పాటు హక్కు కోల్పోతారని, 8 గంటల పని విధానం కాకుండా రోజుకు 10 నుంచి 12 గంటలు పనిచేయాల్సి ఉంటుందన్నారు.

నినాదాలు చేస్తున్న మున్సిపల్ కార్మికులు

చోడవరం, న్యూస్‌టుడే: లేబర్ కోడ్స్ గెజిట్ నోటిఫికేషన్ ప్రతులను సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు దహనం చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వి.వి.శ్రీనివాసరావు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సంత షెడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మాడుగులలో ప్రతి సోమ, గురువారాల్లో జరిగే సంతల్లో షెడ్ల నిర్మాణానికి నాబార్డు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సమంత కుమార్ శనివారం స్థల పరిశీలన చేశారు. ఈ ప్రాంతంలో షెడ్లు నిర్మిస్తే రైతులు, కొనుగోలుదారులకు ఇబ్బంది ఉండదన్నారు. గిరిజన వికాస సంస్థ ద్వారా షెడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించాలన్నారు. సర్పంచి కళావతి, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

స్థలం పరిశీలిస్తున్న అధికారులు, గ్రామపెద్దలు

విత్తన ఎంపికే కీలకం

రైతులకు సూచనలు ఇస్తున్న శాస్త్రవేత్తలు

చీడికాడ, న్యూస్‌టుడే: పంటల సాగులో విత్తన ఎంపికే కీలకమని కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త రాజకుమార్ చెప్పారు. సిరిజాంలో కృషి విజ్ఞాన కేంద్రం, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటైంది. రబీలో ఆరుతడి పంటలుగా మినుము, పెసర, నువ్వు సాగు చేయవచ్చన్నారు. వ్యవసాయ సమాచారం కోసం 1800 419 8800 నంబరులో సంప్రదివచ్చన్నారు. శాస్త్రవేత్తలు సౌజన్య, బాబు, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు తిరుమలరావు, రామచంద్రరావు పాల్గొన్నారు.

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ థియేటర్-1
ప్రేమంటే (మార్నింగ్, మ్యాట్నీ షో), 120 బహదూర్ (ఫస్ట్, సెకండ్ షో) థియేటర్-2 : రాజు వెడ్స్ రాంబాయి

ఘనంగా 'స్వర్ణాంధ్ర..స్వచ్ఛాంధ్ర'

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో శనివారం వర్సిటీలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. విద్యార్థి వ్యవహారాల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో యువత చురుగ్గా పాల్గొనాలని కోరారు. విభాగాధిపతి ఆచార్య ఎస్.హరనాథ్, తదితరులు పాల్గొన్నారు.

16, 17 తేదీల్లో జాతీయ కార్యశాల

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయ వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డిసెంబరు 16, 17 తేదీల్లో జాతీయ కార్యశాల నిర్వహించనున్నారు. సంబంధిత గోడపత్రికను ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ శనివారం విడుదల చేశారు. పర్యావరణం-అటవీ-క్లైమేట్ చేంజ్ మంత్రిత్వశాఖ, బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఈ కార్యశాలకు సహకారం అందిస్తున్నాయి. 'ప్రిజర్వింగ్ ద ప్లానెట్స్ గ్రీన్ హెరిటేజ్ - ద రోల్ ఆఫ్ ప్లాంట్ బయోడైవర్సిటీ డాక్యుమెంటేషన్' అంశంపై ఈ కార్యశాల జరగనుంది. సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు, విభాగాధిపతి ఆచార్య డి.సంధ్యా దీపిక, కార్యశాల సమన్వయకర్త ఆచార్య ఎస్.బి.పడాల్, ఆచార్య పి.కె.రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: చిన గొల్లలపాలెం వద్ద చెత్త పేరుకుపోయింది. దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నాయి. - పి.తాతారావు, చినగొల్లలపాలెం. ✓: పారిశుద్ధ్య సిబ్బందితో వ్యర్థాలను తొలగిస్తాం. - డి.ప్రసాదరావు, సబ్బవరం సర్పంచి

?: పెద గొల్లలపాలెం సచివాలయ భవనం వెనుక వంతెనపై వ్యర్థాలు పడేశారు. - డి. వెంకట్, పెదగొల్లలపాలెం. ✓: పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. - వై.రాజేశ్వరరావు, సబ్బవరం ఈవోపీఆర్డీ

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: మండలంలోని చినగొల్లలపాలెం వద్ద వ్యర్థాలు పేరుకు పోయాయి. వీటి కారణంగా దోమలు, ఈగలు పెరిగిపోయాయి. రోగాలు వచ్చే ప్రమాదం ఉంది. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని వ్యర్థాలను తొలగించాలి. - పి.తాతారావు. ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. వ్యర్థాలను తరలించే ఏర్పాటు చేస్తాం. -డి.ప్రసాదరావు, గ్రామ సర్పంచి సబ్బవరం

?: సబ్బవరం మండలం పెదగొల్లలపాలెం సచివాలయ భవనం వెనుక వంతెనమీద వ్యర్థాలు పేరుకుపోయాయి. వెంటనే తరలించాలని కోరుతున్నాం. - డి.వెంకట్. ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. వ్యర్థాలను తొలగించే ఏర్పాటు చేస్తాం. - వై.రాజేశ్వరరావు, ఈవోపీఆర్డీ సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: బంటకాలనీ సామాజిక భవనం సమీపంలో వీధి దీపం వెలగక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. -వెంకటేశ్వరరావు, బంటకాలనీ. ✓: వెలగని వీధి దీపాన్ని యుద్ధ ప్రాతిపదికన మార్పు చేయించి సమస్య పరిష్కరిస్తాం. -హరి బహదూర్, ఏఈ, జోన్-8

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండల పరిషత్తు కూడలి, గండివానిపాలెం లోని వేగ నిరోధకాలకు రంగులు లేవు. దగ్గరికి వచ్చే వరకు కనిపించకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. - నాగేశ్వరరావు, పరవాడ ✓: మీ ప్రాంతంలోని వేగ నిరోధకాలకు రంగులు వేయిస్తాం. -లలిత, ఆర్‌అండ్‌బీ, ఏఈ

పాత వస్తువులతో కళాకృతుల తయారీ

సబ్బవరం పాఠశాలలో విద్యార్థులకు శిక్షణ

సబ్బవరం, న్యూస్‌టుడే: పాత వార్తాపత్రికలు, అట్టలు, పాడైపోయిన ప్లాస్టిక్ సామాన్లు.. ఇలా ఏ పనికిరాని వస్తువు దొరికినా కొద్దిపాటి ఖర్చుతో ఆకర్షణీయమైన వస్తువులు తయారు చేయడంలో సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పట్టు సాధించారు. గులాబీ పూలు, బొకేలు, గ్రీటింగ్ కార్డులు, ఆల్బమ్స్, గడియారాలు వంటివి తయారు చేసి అందరి మెప్పు పొందుతున్నారు. ఈ విధంగా కొత్త వస్తువులు తయారు చేయడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెరుగుతుందని, ఉత్సాహంగా చదువుల్లోనూ ముందుంటారని పాఠశాల క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలు మాధవి చెబుతున్నారు.

కళాకృతులు తయారు చేస్తున్న విద్యార్థులు

ఊలుతో అందమైన వస్తువులు..: ఊలును ఉపయోగించి అందమైన డోర్ మేట్స్, దండలు, తదితర వస్తువులు రూపొందిస్తాం. వీటికి మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటుంది. నాణ్యతగా తయారు చేస్తే కలంకారీ వస్తువులు ఉన్న ఆదరణ వేటికీ ఉండదు. తక్కువ పెట్టుబడితో ఇలాంటి అందమైన వస్తువులు తయారు చేయడంపై దృష్టి పెడుతున్నాం. -కె.అక్షయ, 8వ తరగతి

విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగం: పనికిరాని వస్తువులు ఉపయోగించి విద్యార్థులకు కళాకృతులు తయారు చేయడం నేర్పిస్తున్నాం. ఇందులో బొకేలు, అద్దం ఫ్రేములు, కీచైన్లు, ఊలుతో డోర్‌మేట్లు, ఐస్‌క్రీం పుల్లలతో వాల్ హ్యాంగింగ్స్ వంటివి ఉన్నాయి. తద్వారా విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యం పెరుగుతుంది. వారి భవిష్యత్తుకు ఈ నైపుణ్యం ఎంతగానో ఉపయోగపడుతుంది. -వి.మాధవి, క్రాఫ్ట్ టీచర్, జీహెచ్ఎస్ సబ్బవరం

తక్కువ ఖర్చుతో చేయవచ్చు..: పనికి రాని గాజులు తీసుకుని దానికి పూసలు అల్లితే ఆ కళాకృతులు జత రూ.500 వరకు పలుకుతాయి. పూసల ఖర్చు కేవలం రూ.20 నుంచి రూ.50 వరకు ఉంటుంది. తక్కువ ఖర్చుతో డెకరేషన్ సమయంలో వాడే పూలను తయారు చేయవచ్చు. బొకే తయారీకి కేవలం రూ.50 అవుతుంది. వీటితో రూ.200 వరకు సంపాదించవచ్చు. పాఠశాలలో గులాబీలు, బొకేలు, గ్రీటింగ్స్, తదితర ఆకృతులు తయారుచేయడం నేర్చుకున్నా. -కె.శరణ్య, 8వ తరగతి, సబ్బవరం జీహెచ్ఎస్

అచేతన స్థితిలోకి మహిళ

స్థానికుల సాయంతో ఆసుపత్రికి తరలింపు

వేపగుంట, న్యూస్‌టుడే: కంటి శస్త్రచికిత్సకు వచ్చిన ఓ మహిళ తిరిగి ఇంటికి వెళ్లలేక బస్‌స్టాప్‌లోనే ఉండిపోయింది. దీంతో సరైన ఆహారం లేక అచేతన స్థితిలో ఉండగా స్థానికులు స్పందించి 108లో కేజీహెచ్‌కు తరలించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బోదవరం సమీపంలోని గవరవరం దాకొలిపేటకు చెందిన జజితి మహాలక్ష్మి(55) వేపగుంట సమీపంలోని ఓ కంటి ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకుంది. అది అయ్యాక ఆమెను తిరిగి 15 రోజుల తరువాత రమ్మని ఆసుపత్రివర్గాలు చెప్పాయి. అయితే ఇంటికి తిరిగి వెళ్లేందుకు ఆరోగ్యం సహకరించకపోవడంతో స్థానిక బస్‌స్టాప్‌లోనే పదిరోజులుగా ఉంటోంది. స్థానికులు ఆమె పరిస్థితి చూసి కొంత ఆహారం అందించినా ఒక్కపూట తిని.. ఒక పూట తినక నీరసించి అచేతన స్థితికి చేరింది. స్థానికులు శనివారం 108 సిబ్బందికి సమాచారం ఇవ్వగా కేజీహెచ్‌కు తరలించారు. కుటుంబీకులు ఎవరైనా ఉంటే కేజీహెచ్‌కు వెళ్లి ఆమెకు సహాయం అందించాలని స్థానికులు, పెందుర్తి పోలీసులు కోరుతున్నారు.

వృద్ధురాలిని 108 అంబులెన్స్‌లో కేజీహెచ్‌కు తరలిస్తున్న సిబ్బంది

పాలిటెక్నిక్ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

పెందుర్తి, న్యూస్‌టుడే: చెన్నైకు చెందిన రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థలో ఉద్యోగాలకు పెందుర్తిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పలువురు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ తెలిపారు. 200 మంది మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగాల విద్యార్థులు పాల్గొనగా 120 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు. కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి శేషసాయి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ చంద్రశేఖర్, నిర్వాహకులు

మురుగు సమస్య తీరేదెప్పుడో? ఫోకస్

పురుషోత్తపురం(పెందుర్తి), న్యూస్‌టుడే : జీవీఎంసీ 95వ వార్డు పురుషోత్తపురం దరి గాయత్రీనగర్‌లో గత నెల రోజులుగా మురుగుతో ఇబ్బందిపడుతున్నామని కాలనీవాసులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇక్కడి భూగర్భ మురుగునీటి వ్యవస్థ పైప్‌లైను మరమ్మతుకు వచ్చింది. ఇందులోని మురుగంతా కాలనీ చుట్టు పక్కల చేరింది. తీవ్రమైన దుర్వాసన, దోమలతో అవస్థలు పడుతున్నామని స్థానికులు వాపోయారు. ఇప్పటికే పలుమార్లు యూజీడీ సిబ్బందికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి మురుగు లీకేజీ సమస్యను అరికట్టాలని కోరారు.

బీఆర్టీఎస్ రహదారిలో రద్దీ

పెందుర్తి, న్యూస్‌టుడే : నగరంలో బీఆర్టీఎస్ రహదారిలో శనివారం వాహనాల రద్దీ కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు విశాఖ నుంచి అరకు, అనకాపల్లి, ఆనందపురం వైపు వెళ్లే వాహనాలతో పాత పీహెచ్‌సీ కూడలి నుంచి పెందుర్తి కూడలి వరకు పెద్దఎత్తున వాహనాలు వరుసకట్టాయి. పెందుర్తి ట్రాఫిక్ ఎస్ఐ నరసింగరాజు ఆధ్వర్యంలో సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకున్నారు.

చట్టబద్ధంగా దత్తత పొందడం శ్రేయస్కరం

మాధవధార, న్యూస్‌టుడే: పిల్లలు లేని దంపతులు చట్టబద్ధంగా దత్తత పొందడం శ్రేయస్కరమని శిశు గృహ మేనేజర్ ఎ.సుజాత అన్నారు. దత్తత మాసోత్సవంలో భాగంగా శనివారం ఆర్‌అండ్‌బీ వద్దనున్న శిశు గృహలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళారులు, మధ్యవర్తుల ద్వారా అక్రమంగా దత్తత తీసుకోవడం చట్టరీత్యా నేరమని, మూడేళ్ల వరకు జైలు శిక్షతో పాటు అపరాధ రుసుం విధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సోషల్‌వర్కర్ ఎస్.వి.ఎస్. రామలక్ష్మి, డీపీట శ్రీలత, సూపర్‌వైజర్ వెన్నీషా, బి.మమత, సులేఖ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న శిశు గృహ అధికారులు, సిబ్బంది

విద్యార్థులు అంతరిక్ష విజ్ఞానంపై దృష్టిసారించాలి

పెందుర్తి, న్యూస్‌టుడే : విద్యార్థులు అంతరిక్ష విజ్ఞానంపై దృష్టిసారించి శాస్త్రవేత్తలుగా ఎదిగే ప్రయత్నం చేయాలని అరిమిల్లి డీఈఈ కేఆర్‌వీసీ రాజు పేర్కొన్నారు. నాసా స్పేస్ సెటిలైట్ కాంటెస్ట్‌లో పాల్గొన్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు శనివారం కిట్లను పంపిణీ చేశారు. రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ తారకేశ్వరరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్లు అందజేసిన ప్రిన్సిపల్ తారకేశ్వరరావు, ఉపాధ్యాయులు

పారిశ్రామిక సంస్థల్లో భద్రత తప్పనిసరి

గుర్రమ్మపాలెం (పెందుర్తి), న్యూస్‌టుడే: పారిశ్రామిక సంస్థల్లో చోరీలు, ఇతర అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతా చర్యలు పాటించాలని పెందుర్తి నేర విభాగం ఎస్ఐ డి.సూరిబాబు పేర్కొన్నారు. మండల పరిధిలోని గుర్రమ్మపాలెం పంచాయతీ పరిధి ఏపీఐఐసీ పారిశ్రామిక ప్రాంతంలోని అమెజాన్ సంస్థలో నేర అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. సంస్థలో సీసీ కెమెరాలు, వీధిదీపాలు, ఇతర భద్రత పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమెజాన్ సంస్థ సిబ్బందికి సూచనలిస్తున్న నేర విభాగం ఎస్ఐ సూరిబాబు

పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలి

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే : విద్యార్థులు చిన్న వయసు నుంచే పెద్దలను గౌరవించడం అలవాటు చేసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. స్థానిక ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో శనివారం గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల అమ్మమ్మ, తాతయ్యలు పాల్గొని చిన్నారులతో ఆటపాటల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్.కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ కళాశాలలో డ్రోన్ ఎక్స్‌పో

డ్రోన్ ఎక్స్‌పోలో అధ్యాపకులు, విద్యార్థులు

అగనంపూడి, న్యూస్‌టుడే : దువ్వాడలోని విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం అక్షయ ఏరోస్పేస్ ఆధ్వర్యంలో డ్రోన్ ఎక్స్‌పో నిర్వహించారు. విద్యార్థులకు మానవ రహిత ఏరియల్ వాహనాలు, ఆకాశ మ్యాపింగ్ విధానాలు, డ్రోన్ తయారీ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ జె.సుధాకర్, రెక్టార్ మధుసూదనరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపారు.. బహుమానం పట్టారు..

పాపయ్యరాజుపాలెం(పెందుర్తి), న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా శనివారం ఉపన్యాస పోటీలు జరిగాయి. జీవీఎంసీ 95వ వార్డు పాపయ్యరాజుపాలెంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో జరిగిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై బాలబాలికలు అనర్గళంగా ఉపన్యాసమిచ్చి ఆకట్టుకున్నారు. కె.హాసిని(ప్రథమ), జి.జ్యోత్స్నసాయి(ద్వితీయ), ఎండీ ఇస్మాయిలుద్దీన్(తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఉపన్యాసమిస్తున్న విద్యార్థిని

విజేతలకు బహుమతులందించిన ఉపాధ్యాయులు

ప్రజల వద్దకు పాలన అందించడమే లక్ష్యం

సబ్బవరం, న్యూస్‌టుడే: ప్రజల వద్దకు పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. 'మన పల్లె- మన ఎమ్మెల్యే' కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని బోదువలస, ఎల్లుప్పి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. సీసీ రోడ్లు, చేతి బోర్లు వేయాలని, ఇళ్ల స్థలాలు కావాలని, ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని పలువురు అర్జీలు ఇచ్చారు. ఎల్లుప్పికి ఆర్టీసీ బస్సు నడపాలని గ్రామ మహిళలు కోరారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు బి.చిన్ని కృష్ణ, ఎంపీడీవో పి.పద్మజ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎల్లుప్పిలో అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

తప్పులు దొర్లకుండా రీసర్వే

సబ్బవరం, న్యూస్‌టుడే: భూమి ఉన్న ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రీసర్వే డిప్యూటీ డైరెక్టర్ కె.రమణమూర్తి తెలిపారు. ఆరిపాకలో జరుగుతున్న భూముల రీసర్వేను ఆయన శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులతో మాట్లాడి సర్వే జరుగుతున్న తీరుపై ఆరా తీశారు. రాష్ట్ర ప్రభుత్వం రీసర్వేను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందన్నారు. ప్రతి గ్రామానికి సరిపడ సమయం ఇచ్చినందున తప్పులు దొర్లకుండా రీసర్వేను పూర్తి చేయాలని సూచించారు. మండల, జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ల్యాండ్ సర్వే అధికారి ఎస్. గోపాలరాజు, ల్యాండ్ సర్వే ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకన్న, సబ్బవరం తహసీల్దారు బి.చిన్ని కృష్ణ, మండల సర్వేయర్ ఎల్.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆరిపాకలో భూసర్వేను పరిశీలిస్తున్న రమణమూర్తి

చట్టాలపై అవగాహన అవసరం

పరవాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పరవాడ ఎస్సై మహాలక్ష్మి అన్నారు. జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలలో శనివారం నూతన క్రిమినల్ చట్టాలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాలికలకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించారు. సైబర్ నేరస్థులతో అప్రమత్తంగా ఉండాలని.. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రిన్సిపల్ రాజశ్రీ, పీడీ శ్రీదేవి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్సై మహాలక్ష్మి

ట్రాఫిక్ నియమాలపై అవగాహన

పాపయ్యరాజుపాలెం(పెందుర్తి), న్యూస్‌టుడే : యువత రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని పెందుర్తి ట్రాఫిక్ ఎస్ఐ నరసింగరాజు పేర్కొన్నారు. ఆదర్శ్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో పాపయ్యరాజుపాలెంలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. నరసింగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. తొలుత కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి టి.థియోఫిలస్, ఎన్ఎస్ఎస్ పీవో జి.మంజుల, పాల్గొన్నారు.

పాపయ్యరాజుపాలెంలో మొక్కలు నాటుతున్న ట్రాఫిక్ ఎస్ఐ నరసింగరాజు, విద్యార్థులు

పక్కా ప్రణాళికతో బోధన సాగాలి

అల్లిపురం, న్యూస్‌టుడే : పాఠశాలల ఉపాధ్యాయులంతా బోధనాంశాలపై శ్రద్ధ వహించాలని డీఈఓ ప్రేమకుమార్ అన్నారు. శనివారం అల్లిపురం సమీప ఎంజీఎం ఉన్నత పాఠశాలలో మహారాణిపేట మండలంలోని పది ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై డీఈఓ మాట్లాడుతూ... ప్రతి సబ్జెక్టులో విద్యార్థులు ముందుండేలా పక్కా ప్రణాళికతో బోధన సాగించాలన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు పుష్పరాగం, నాగభూషణం పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈఓ ప్రేమకుమార్

25న మహిళలపై హింస వ్యతిరేక దినం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఐక్యరాజ్య సమితి ప్రతి ఏడాది నవంబరు 25న మహిళలపై హింస వ్యతిరేక దినంగా ప్రకటించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బాల వికాస ఫౌండేషన్ రూపొందించిన కరపత్రాన్ని శనివారం ఏయూ సోషల్ వర్క్ విభాగం ఆవరణలో విభాగాధిపతి ఆచార్య ఎస్.హరనాథ్, బాల వికాస ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశరావు, సామాజిక కార్యకర్త రాజగోపాల్ విడుదల చేశారు.

కరపత్రం విడుదల చేస్తున్న ఆచార్య ఎస్.హరనాథ్ తదితరులు

పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు అందజేత

వేపగుంట, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికులను ప్రతీఒక్కరూ కుటుంబ సభ్యులుగా చూసుకోవాలని కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు అన్నారు. వారికి జీవీఎంసీ మంజూరు చేసిన వస్త్రాలను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి జోనల్ కమిషనర్ శంకర్రావు, ఎస్ఎస్ రమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ప్రసాద్, సచివాలయం కార్యదర్శి భార్గవి తదితరులు పాల్గొన్నారు.

పాడి పశువులకు ఉచిత వైద్య పరీక్షలు

పాడి రైతులకు మందులు అందజేస్తున్న శేషు తదితరులు

పరవాడ, న్యూస్‌టుడే: పాడి రైతులంతా పాల దిగుబడిని పెంచుకోవాలని హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. తానాం గ్రామంలో శనివారం ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ అందిస్తున్న సేవలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం హెరిటేజ్‌కు చెందిన పశువైద్య సిబ్బంది 55 ఆవులు, గేదెలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెటర్నరీ సహాయకులు రాము, జగదీష్, రాధ, సన్యాసిరావు, అప్పలనాయుడు పాల్గొన్నారు

మార్కులు మేధస్సుకు కొలమానం కాదు

మాట్లాడుతున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: విశ్వవిద్యాలయంలో చేరిన తొలిరోజు నుంచే విద్యార్థులు కెరీర్ ప్లానింగ్ చేసుకోవాలని; ప్రతి సబ్జెక్టుపై పట్టు పెంచుకోవాలని ఏయూ ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ అన్నారు. కేవలం మార్కులు ఒక్కటే మేధస్సుకు కొలమానం కాదని, క్రీడలు సాంస్కృతి కార్యక్రమాల్లోనూ పాల్గొనాలని సూచించారు. ఏయూ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మొదటి సంవత్సరం విద్యార్థుల ఇండక్షన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎమ్.వి.ఆర్.రాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో పూర్తి సామర్థ్యాలను ప్రదర్శించి ఆలోచనలను వికసింపజేసుకోవాలని సూచించారు.

ప్రమాణాలు పాటిస్తేనే ప్రగతి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో శనివారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ మాట్లాడుతూ సంస్థ అయినా, వస్తువైనా ప్రమాణాలు పాటిస్తేనే ప్రగతి సాధ్యపడుతుందన్నారు. సాంకేతికత అనుసంధానిత సమాజంలో మనం జీవిస్తున్నామన్నారు. ప్రమాణాలు లేని వస్తువులను గుర్తించి వాటికి ప్రమాణాలను సిద్ధం చేసే విధంగా యువత కృషి చేయాలన్నారు. రెక్టార్ ఆచార్య పి.కింగ్ మాట్లాడుతూ విభిన్న వ్యవస్థలలో ప్రమాణాలను రూపొందించి అమలు చేసే వ్యవస్థగా బీఐఎస్ పనిచేస్తోందన్నారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.శశిభూషణరావు, సదస్సు సమన్వయకర్త ఆచార్య వి.శ్రీదేవి, ఆచార్య పి.వెంకటరావు, పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

కల్యాణ వేంకటేశ్వరునికి తోమాలసేవ

ఆధ్యాత్మికం

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: రవినగర్ శేషాద్రిశిఖరంపైగల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం తోమాల సేవను వైభవంగా నిర్వహించారు. మార్గశిర మాసం కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామివారికి తులసీ మాలలను సమర్పించి పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసస్వామి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

కల్యాణ వేంకటేశ్వరస్వామి

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువైన శ్రీనివాసుడికి శనివారం తోమాల సేవ ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు మహర్షి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేకువజామున శ్రీవారికి ప్రాతఃకాల పూజలు జరిపారు. మేయర్ పీలా శ్రీనివాసరావు స్వామిని దర్శించుకున్నారు. భక్తులు పెద్దసంఖ్యలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మేయర్ పీలా శ్రీనివాసరావు, అర్చకులు

పరవాడ, న్యూస్‌టుడే: ఈ.బోనంగి ఫార్మాసిటీ పునరావాస కాలనీ కొండపై కొలువైన శ్రీఅభయ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరికృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు చేసి ప్రత్యేక అలంకరణ చేశారు.

నేడు సత్యసాయి శత జయంతి వేడుకలు

సబ్బవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం సబ్బవరం మండల పరిషత్ కార్యాలయంలో సత్యసాయి శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నామని సబ్బవరం ఎంపీడీవో పి.పద్మజ తెలిపారు. కార్యక్రమానికి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరవుతారని పేర్కొన్నారు.

26న ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

సబ్బవరం, న్యూస్‌టుడే: అంతకాపల్లిలో ఈనెల 26న ఉదయం 8.15గంటలకు శ్రవణా నక్షత్రంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను తీసుకురావడం, అనంతరం ప్రత్యేక మండప పూజలు, సహస్ర భస్మార్చన, నీరాజనం, మంత్రపుష్పం, వేద ఆశీర్వచనం తదితర పూజలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. మధ్యాహ్నం అన్న సంతర్పణ, సాయంత్రం 6గంటలకు దీపాలంకరణ సేవ జరుగుతుందన్నారు.

(c) eenadu

ప్రాణాలకు నీళ్లొదలాల్సిందే!

పాతగుంతకల్లు మీదుగా వెళుతున్న గుత్తి ఉపకాలువకు ఆనుకునే ఉంటున్న కల్లగడ్డ కాలనీ, మహబూబ్‌నగర్ కాలనీ, పాతగుంతకల్లు వాసులు, విద్యార్థులు, వృద్ధులు పడుతున్న అవస్థలు అన్నీఇన్నీకావు. కాలువపైన రెండుచోట్ల విద్యుత్తు స్తంభాలు పరిచి వాటి మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. కాలువలో నీటి ప్రవాహం అధికంగా ఉంది. గతంలో కొందరు పిల్లలు కాలువలో కొట్టుకుపోయిన ఘటనలు ఉన్నాయి. ప్రాణాలపై ఆశలు వదిలేసుకొని విద్యుత్తు స్తంభాలపై సర్కస్ ఫీట్లు చేయాల్సి వస్తోందని కాలనీవాసులు వాపోతున్నారు. పురపాలిక అధికారులు స్పందించి ఇనుప వంతెన అమర్చాలని వారు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, గుంతకల్లు

ఆధ్యాత్మికం.. ఆపన్న హస్తం

- విశ్వ ప్రేమమూర్తిగా సత్యసాయి
- నేడు శత వసంతోత్సవం

ఘనస్వాగతం: సత్యసాయి శతజయంతి వేడుకల్లో పాల్గొనడానికి శనివారం పుట్టపర్తికి ప్రత్యేక విమానంలో విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఘనస్వాగతం పలికారు.

సందడిగా స్నాతకోత్సవం: సత్యసాయి విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం శనివారం సందడిగా సాగింది. పతకాలు, పట్టాలు అందుకోవడానికి వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు తరలివచ్చారు.

ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, పుట్టపర్తి

ఆధ్యాత్మిక బోధనలతో ప్రజలకు ముక్తి మార్గం చూపడమే కాకుండా ఆర్తులకు, దీనులకు సత్యసాయి బాబా అండగా నిలిచారు. మానవసేవే మాధవసేవ అంటూ చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశాయి. కుల, మతాలకు అతీతంగా విశ్వప్రేమను ప్రబోధించారు. దేశ ప్రధాని, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, సినీ ప్రముఖులు, క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలు ఆయన భక్తులుగా మారిపోయారు. సుమారు 114 దేశాలకు చెందిన భక్తులు సాయి ప్రేమకు పాత్రులయ్యారు. బాబా భౌతికంగా లేకపోయినా ఇప్పటికీ వేలాది మంది దేశ, విదేశాల నుంచి పుట్టపర్తికి వస్తున్నారంటే వారి జీవితాల్లో ఎంతటి ప్రభావం చూపారో అర్థం చేసుకోవచ్చు. అందుకే విశ్వ ప్రేమమూర్తి సత్యసాయి శత జయంతి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి.

దీనజనోద్ధరణ..

కరవు ప్రాంతం ఉమ్మడి అనంత జిల్లాలో దారిద్ర్యంతో బతుకు వెళ్లదీస్తున్న అభాగ్యులెందరినో ఆదుకున్నారు. అనాథ పిల్లలకు ఆశ్రయం కల్పించారు. ఇందుకుగాను పుట్టపర్తిలో దీనజనోద్ధరణ పథకాన్ని ప్రారంభించారు. వసతిగృహంతో పాటు పాఠశాల నిర్మించారు. ఒక్కో విద్యార్థి పేరుతో రూ.లక్ష డిపాజిట్ చేసి వారి జీవితానికి భరోసా కల్పించారు. పేదలకు ఉచిత వైద్యంతోపాటు.. ఇక్కడి ప్రజల దాహార్తి తీర్చేందుకు తాగునీటి పథకాన్ని అందుబాటులోకి తెచ్చారు.

'సత్య'మార్గం

జీవితంలో ఎంతటి కష్టమొచ్చినా సత్యాన్ని వీడవద్దని బాబా బోధించేవారు. సత్యానికి ఉన్న శక్తిని తన ప్రసంగాల్లో తరచూ పేర్కొనేవారు. తన జీవితంలో జరిగిన ఘటనలను ఉదాహరణగా చెప్పేవారు. నిజం చెప్పినప్పుడు కొన్ని సమస్యలు వచ్చినా.. అంతిమ ఫలితం ఆనందాన్నిస్తుందని పేర్కొన్నారు. శ్రీసత్యసాయి విద్యాలయాల్లో క్రమశిక్షణతో పాటు సత్యనిష్ఠను ఇప్పటికీ బోధిస్తున్నారు.

మందిరం ప్రధానవీధిలో భక్తజనం

పుట్టపర్తిలో కాంతులీనుతున్న ప్రశాంతి నిలయం

వేడుకలకు సర్వం సిద్ధం

సత్యసాయి శత జయంతి ఉత్సవాలకు పుట్టపర్తి సిద్ధమైంది. ఆదివారం జరగబోయే వేడుకల నేపథ్యంలో పురవీధుల్ని సుందరంగా తీర్చిదిద్దారు. ప్రశాంతి నిలయం, చిత్రావతి ఒడ్డు విద్యుత్తు దీపకాంతులతో కళకళలాడుతోంది. శనివారం రాత్రి నదిలో ఏర్పాటు చేసిన లేజర్‌షోలో సత్యసాయి ప్రస్థానం, ట్రస్టు సేవలపై ప్రదర్శన ఇచ్చారు.

- బాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం 9 గంటలకు మందిరం నుంచి స్వర్ణరథంపై సత్యసాయి ప్రతిమను ఊరేగింపుగా హిల్‌వ్యూ స్టేడియం వరకు తీసుకెళ్తారు. 9.45 గంటలకు వేడుకలు మొదలు కానున్నాయి. 11 గంటలకు మంగళహారతితో కార్యక్రమాన్ని ముగిస్తారు.

ఉద్యాన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పిస్తాం

ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులతో సీఎం చంద్రబాబు

ఈనాడు, అనంతపురం: ఉమ్మడి జిల్లాలో పండే పండ్లకు రుచి ఎక్కువగా ఉంటుందని.. ఇక్కడి ఉత్పత్తులను దేశ, విదేశాలకు ఎగుమతి చేసేలా మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జయంతి వేడుకల్లో భాగంగా శనివారం ఉదయం పుట్టపర్తి చేరుకున్న ఆయన ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. పర్యాటక మంత్రి కందుల దుర్గేష్‌తోపాటు ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, కందికుంట వెంకటప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, ఎంఎస్ రాజుతో సీఎం ప్రత్యేకంగా గంటపాటు జిల్లా అభివృద్ధిపై చర్చించారు. అనంతను ఉత్పత్తి హబ్‌గా తయారుచేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు సీఎం తెలిపారు. కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకోవడమే కాకుండా భూకేటాయింపులు వేగంగా చేస్తున్నామన్నారు. వచ్చే మూడేళ్లలో ఈ ప్రాంతం స్వరూపమే మారిపోతుందని.. ఇక్కడి ఉద్యాన పంటలకు మార్కెట్ సదుపాయం కల్పించే విషయంపై కసరత్తు చేస్తున్నట్లు వివరించారు. హంద్రీనీవా కాలువ పనులతో రైతుల్లో ఆశలు చిగురించాయన్నారు. మడకశిర బ్రాంచి కెనాల్, భైరవానితిప్ప, పేరూరు పథకాలను పూర్తి చేస్తామని ప్రజాప్రతినిధులకు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

పర్యాటకాభివృద్ధిపై ప్రణాళిక

రాయలసీమలో ప్రసిద్ధ ఆలయాలతో పాటు చారిత్రక కట్టడాలు ఎక్కువగా ఉన్నాయని.. వాటిని ఒక సర్క్యూట్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని మంత్రి దుర్గేష్‌కు సీఎం చంద్రబాబు సూచించారు. ప్రపంచంలోనే పెద్దదైన తిమ్మమ్మ మర్రిమాను ఇతర దేశాల్లో ఉంటే చాలా బాగా అభివృద్ధి చేసేవారని.. అది మనం చేయలేకపోతున్నామన్నారు. తిమ్మమ్మ మర్రిమానును సందర్శించి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మంత్రిని ఆదేశించారు.

ఉత్తమ నమూనా ప్రాజెక్టును ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న సమగ్ర శిక్షా ఏపీసీ శైలజ, అధికారులు

విద్యార్థులకు నైపుణ్యం తప్పనిసరి

రాష్ట్రస్థాయికి 9 నమూనాలు ఎంపిక

అనంతపురం విద్య, న్యూస్‌టుడే : పోటీ ప్రపంచంలో మనుగడ సాగించాలంటే ప్రతి విద్యార్థి 'పుస్తక జ్ఞానంతో పాటు, వ్యక్తిగత నైపుణ్యం తప్పకుండా సాధించాలని సమగ్ర శిక్షా పథకం ఏపీసీ శైలజా పేర్కొన్నారు. విద్యార్థులకు నైపుణ్య పోటీలను శనివారం బుక్కరాయసముద్రం కేజీబీవీలో నిర్వహించారు. ఏపీసీ శైలజాతో పాటు, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి వెంకటరమణనాయక్, నైపుణ్యాభివృద్ధిశాఖ అధికారి ప్రతాప్‌రెడ్డి, ఉపవిద్యాశాఖాధికారి శ్రీనివాసరావు, జీసీడీవో కవిత తదితరులు హాజరయ్యారు. వివిధ అంశాలకు సంబంధించి సుమారు 200 నమూనా ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. అందులో 9 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి.

నారసింహా.. లడ్డూ ప్రసాదం కరవే!

పట్టించుకోని దేవాదాయశాఖ అధికారులు

ఆలయంలో మూతపడిన లడ్డూ ప్రసాద విక్రయ కేంద్రం

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఏదైనా ఆలయాలకు వెళ్లినపుడు భక్తులు అక్కడి ప్రసాదం కొనుగోలుకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. ఉరవకొండ మండలం పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే భక్తులూ దానికే ప్రాముఖ్యం ఇస్తారు. కాని కొన్ని నెలలుగా ఇక్కడ లడ్డూల విక్రయ కేంద్రం తెరుచుకోవడం లేదు.! ఇక్కడికి శని, ఆదివారాల్లో ఉమ్మడి అనంత జిల్లాతోపాటు కర్ణాటక ప్రాంతాల నుంచి సుమారు 5 వేల మందికిపైగా భక్తులు వస్తుంటారు. గతంలో ఇక్కడ ఒక లడ్డు రూ.15కి విక్రయించే వారు. ఇప్పుడు వాటి తయారే లేదు. వచ్చిన భక్తులకు ప్రసాదం ఎక్కడ అమ్ముతారోనని ఆతురతగా తిరిగి.. ఆ సదుపాయం లేదని తెలుసుకుని అసహనంగా తిరిగి వెళ్తుంటారు. అడ్డూ కేంద్రం నిర్వహణలోని ఆలయ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి ఈ ఏడాది జరిగిన బ్రహ్మోత్సవాల సమయంలో లడ్డూలు విక్రయించగా వచ్చిన నగదును ఆలయ ఖాతాకు జమ చేయలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయంలో లడ్డూ ప్రసాద విక్రయాన్ని పునరుద్ధరించాలని పలువురు కోరుతున్నారు. దీనిపై దేవదాయశాఖ తిరుపతి ఆర్జేసీ చంద్రశేఖర్ ఆజాద్‌ను 'న్యూస్‌టుడే' చరవాణి ద్వారా సంప్రదించే ప్రయత్నం చేయగా ఆయన అందుబాటులోకి రాలేదు.

పప్పుసెనగ సాగు దయనీయం

- రబీలో 39 శాతమే పంటలు..
- ఇదీ జిల్లాలో పరిస్థితి

తాడిపత్రి సమీపాన పప్పుసెనగ పంట

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : రబీ సీజన్‌లో అన్ని రకాల పంటల కలిపి సాధారణ సాగు విస్తీర్ణం లక్ష్యం 2,64,935 ఎకరాలు. ఇంత వరకు 1,04,505 ఎకరాల్లోనే సాగయ్యాయి. అందులో ప్రధాన పంట పప్పుసెనగ. నల్లరేగడి నేలల్లో పంట వేస్తారు. గిట్టుబాటు ధర లేకపోవడం, పెట్టుబడి ఖర్చులు పెరగడం, ఖరీఫ్‌లో నల్లరేగడి నేలల్లో కంది వైపు మొగ్గచూపడంతో పంటల సాగు తగ్గింది. రబీ సీజన్‌కు సంబంధించి ఇప్పటికే యాభై రోజులు గడిచాయి.

9 మండలాలకే రాయితీ విత్తనం..

జిల్లాలో రబీ సీజన్ మొత్తం 22 మండలాల్లో పప్పుసెనగ సాగు చేస్తారు. తొలుత వ్యవసాయశాఖ 22 మండలాలకు 14 వేల క్వింటాళ్లు కేటాయింపులు చేయగా.. తరువాత తగ్గించింది. బెళుగుప్ప, కణేకల్లు, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు, పుట్లూరు, తాడిపత్రి, ఉరవకొండ, యాడికి, యల్లనూరు మండలాల్లో విత్తనం కేటాయించి పంపిణీ చేశారు. 1,258 మంది రైతులకు 1,328 క్వింటాళ్లు పంపిణీ చేసినట్లు వ్యవసాయశాఖ గణాంకాలు చెబుతున్నాయి. మిగిలిన 13 మండలాల్లో విత్తనం పంపిణీకి నోచుకోలేదు.

అన్నీ అంతంతే..

జిల్లా వ్యాప్తంగా 39 శాతం మాత్రమే పంటలు సాగు చేశారు. పప్పుసెనగ సాధారణ సాగు విస్తీర్ణం 1,60,592 ఎకరాలు. ఇప్పటి వరకు 89,187 ఎకరాల్లోనే వేశారు. వేరుసెనగ 44,415 ఎకరాలకుగాను 2,161 కేవలం ఎకరాల్లో, వరి 15,051 ఎకరాలకు 499, జొన్న 11,805 ఎకరాలకు 5,612, మొక్కజొన్న 19,483 ఎకరాలకు 3,337 ఎకరాల్లో సాగైంది.

లోటు వర్షపాతం..

రబీ సీజన్ అక్టోబరు నుంచి ప్రారంభమైంది. ఆ నెలలో 100.7 మి.మీ సాధారణ వర్షపాతం కాగా 106.6 మి.మీ వర్షం కురిసింది. నవంబరులో సాధారణ వర్షపాతం 28.6 మి.మీ కాగా ఇప్పటి వరకు 6.8 మి.మీ నమోదైంది. యాడికి, పెద్దపప్పూరు, ఆత్మకూరు సాధారణ వర్షపాతం.. మిగిలిన మండలాల్లో చినుకు జాడలేదు. నీటి ఆధారం ఉన్న రైతులు మాత్రమే సాగు చేసినట్లు తెలుస్తోంది.

డిసెంబరు మొదటి వారం వరకు అనుకూలం

- డాక్టర్ మల్లీశ్వరి, ప్రధాన శాస్త్రవేత్త (కేవీకే-రెడ్డిపల్లి)

కంది పంటకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. దీంతో గత ఖరీఫ్‌లో నల్లరేగడి భూముల్లో కంది వేశారు. పంట కాయ దశలో ఉంది. దీంతో పప్పుసెనగ సాగ తగ్గింది. ధరలు తగ్గడం కూడా కారణమే. పప్పుసెనగను డిసెంబరు మొదటి వారం వరకు విత్తుకోవచ్చు. వేరుసెనగ, కుసుమ, కొర్ర, ఉలవలు, పెసర, మినుము, దనియాలు, ఆవాలు, జొన్న డిసెంబరు ఆఖరు వరకు వేసుకోవచ్చు. విత్తడానికి సరైన వర్షం వస్తే చాలు.. తరువాత చలి వాతావరణానికి పంటలు చేతికొస్తాయి.

ఆగని పెన్నా దోపిడీ

- యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు
- చోద్యం చూస్తున్న అధికారులు

జూటూరు సమీపాన పెన్నా నదిలో ట్రాక్టర్‌లోకి ఎక్కిస్తున్న ఇసుక

తాడిపత్రి పట్టణం, న్యూస్‌టుడే

పెద్దపప్పూరు మండలంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఎలాంటి అనుమతులు లేకున్నా, పట్టపగలే పెన్నా నది నుంచి అక్రమార్కులు టిప్పర్లు, ట్రాక్టర్లతో తరలించేస్తున్నారు. కట్టడి చేయాల్సిన రెవెన్యూ, పోలీసు, గనుల శాఖల అధికారులు చోద్యం చూస్తున్నారు. ఆయా శాఖల అధికారులు కొందరు మామూళ్లకు కక్కుర్తిపడి అక్రమ రవాణాకు సహకరిస్తున్నారు.

రూపురేఖలు కోల్పోతున్న నది: ఇసుకాసురుల ధన దాహానికి పెన్నా నది రూపురేఖలు కోల్పోతోంది. పెన్నా పరివాహక ప్రాంతాలైన జూటూరు, నరసాపురం, కుమ్మెత, గార్లదిన్నె, పెద్దపప్పూరు, చాగల్లు తదితర గ్రామాల్లో ట్రాక్టర్లతో ఇష్టానుసారంగా ఇసుకను తరలిస్తున్నారు. పలుచోట్ల పొక్లెయిన్లను వినియోగిస్తున్నారు. కర్నూలు, నంద్యాల, డోన్ తదితర ప్రాంతాల్లో ట్రాక్టర్ ఇసుకను రూ.8వేల నుంచి రూ.10వేలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రివేళల్లో టిప్పర్లలో బళ్లారి, బెంగుళూరు ప్రాంతాలకు తరలించి రూ.30 నుంచి రూ.40 వేలకు విక్రయిస్తున్నారు. అక్రమ రవాణాతో భూగర్భ జలాలు అడుగంటి అవస్థలు పడుతున్నామని రైతులు వాపోతున్నారు.

వంతెన కింద భారీ గుంతలు

జూటూరు సమీప పెన్నా నది నుంచి రోడ్డు వంతెన పక్కనే ఇసుకను తవ్వడంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఫలితంగా వర్షాకాలంలో నీటి ప్రవాహ ఉద్ధృతికి వంతెన కూలిపోయే ప్రమాదం నెలకొంది.

అనుమతులు లేకుంటే కఠినచర్యలు

అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠినచర్యలు తప్పవు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పంపించి అక్రమ రవాణాను నియంత్రిస్తాం. పెన్నా నదిపై ప్రత్యేక నిఘా ఉంచుతాం. పోలీసుల, గనుల శాఖ అధికారులతో మాట్లాడి సంయుక్తంగా దాడులు చేస్తాం. ఇసుక వాహనాలను జప్తుచేసి అక్రమార్కులపై కేసులు నమోదు చేస్తాం.

-రాజా, ఇన్‌ఛార్జి తహసీల్దారు, పెద్దపప్పూరు

24న కలెక్టరేట్‌లో 'ప్రజావేదిక'

జిల్లా సచివాలయం : ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ఈనెల 24వ తేదీ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట దాకా అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. ఏ సమస్య అయినా సరే అర్జీ ఇవ్వడానికి ప్రజలు రావచ్చన్నారు. ఎప్పటిలాగే కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని రెవెన్యూ భవన్‌లో అర్జీల స్వీకరణ ఉంటుందన్నారు. ఆధార్, ఫోన్ నంబరు తప్పనిసరిగా ఉండాలన్నారు. గతంలో ఇచ్చిన అర్జీల పరిష్కారం అయినట్లు సంక్షిప్త సమాచారం నిర్దేశిత ఫోన్లకు వస్తుందన్నారు. సమస్య ఏ దశలో ఉందో కూడా వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చన్నారు. అదే సమస్యపై మళ్లీ అర్జీ ఇవ్వాలని అనుకుంటే తప్పనిసరిగా పాత రసీదు వెంట తీసుకుని రావాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోడానికి సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

రాయితీ చేప పిల్లల పంపిణీకి సిద్ధం

అనంతపురం (వ్యవసాయం) : జిల్లాలో మత్స్య సహకార సంఘాలు బలోపేతం కావాలని అనంతపురం డివిజన్ మత్స్య అభివృద్ధి అధికారి ఆసీఫ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీవో ఆసీఫ్ మాట్లాడుతూ.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలోని అనంతపురం, పీఏబీఆర్, భైరవానితిప్ప, ఎంపీఆర్ డ్యాం మత్స్య క్షేత్రాల్లో 58.94 లక్షలు చేప పిల్లలను పెంచామని, లైసెన్సున్న జలాశయాల్లో చేప పిల్లలు వదిలేందుకు సిద్ధంగా ఉంచామన్నారు. జిల్లాలో పీఎంఎంఎస్‌వై పథకం కింద చెరువులు, జలాశయాలకు నీరు విడుదల చేయగానే రాయితీతో చేప పిల్లలు పంపిణీ చేస్తామన్నారు. హెక్టారుకు ఎస్సీ, ఎస్టీలకు 60 శాతం, ఇతరులకు 40 శాతం చొప్పున రాయితీతో చేప పిల్లలు పంపిణీ చేస్తామన్నారు. మత్స్య సహకార సంఘాల సభ్యులంతా చేపల పెంపకంలో సంఘం అభివృద్ధితో పాటు ఆర్థికంగా ఎదగాలన్నారు.

రానున్న ఐదు రోజుల్లో తేలికపాటి వర్షాలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందని రేకులకుంట వాతావరణ కేంద్రం శాస్త్రవేత్తలు విజయ్‌శంకర్‌బాబు, నారాయణస్వామి తెలిపారు. పంటల నూర్పిడి పనులు చేపట్టిన రైతులు వర్షాలకు ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ ఐదు రోజులూ జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు 30.9 నుంచి 32.1 డిగ్రీలు, రాత్రివేళల్లో 19.5 నుంచి 23.1 డిగ్రీలుగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు. తూర్పు దిశగా గాలులు గంటకు 15 కిలోమీటర్ల వేగంతో వీస్తాయన్నారు. ఉదయం పూట గాలిలో తేమ 90, మధ్యాహ్నం 70 శాతంగా ఉంటుందని శాస్త్రవేత్తలు వివరించారు.

India's No.1
BEST FILTER COFFEE PARTNER
TRUSTED SINCE 1987
JYOTHI SUPER DELUX CHICORY
Call : 98660 12915

100వ జయంతి



తలిచిన పలికే ప్రేమమూర్తికి పాదాభివందనములు
శ్రీలక్ష్మి సప్లయర్స్
కమలానగర్, అనంతపురం
Cell:9440285229,9848189884

కావలెను
ప్రముఖ పురుగు మందులు మరియు ఫర్టిలైజర్స్ షాపు నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (No-2), మరియు గోడౌన్ ఇన్‌ఛార్జ్ (No-2), ట్యాలీ అకౌంట్స్ ERP-9 (No.2) అనుభవజ్ఞులైన యువతీ, యువకులు కావలెను.
ప్రముఖ పెస్టిసైడ్స్ కంపెనీ నందు పనిచేయుటకు సేల్స్ రెప్రజెంటేటివ్స్ (No-2), ఫీల్డ్ అసిస్టెంట్స్ (No-3) పనిచేయుటకు అనుభవముగల యువతి, యువకులు కావలెను. మరియు అనంతపురం టౌన్, సాయినగర్‌లో ఉన్న కళ్యాణమండపం నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, మేనేజర్ కావలెను. మరియు గార్లదిన్నెలోని మా చీనితోటలో పనిచేయుటకు ఫ్యామిలీ ఉన్న వాచ్‌మెన్ కావలెను. ఆసక్తిగల వారు 7 రోజుల లోపల తమ బయోడేటాను ఈ క్రింది చిరునామాకు పంపగలరు.
S.L.V. ఆగ్రో ఏజెన్సీస్
D.No.13-3-408, Opp R.T.C బస్టాండ్, అనంతపురం. సెల్: 90005 88999.

AUDISANKARA
(DEEMED-TO-BE-UNIVERSITY)
Declared under Section 3 of the UGC Act, 1956
A+ NAAC
ADMISSIONS NOTIFICATION 2025-26
Ph.D.
PROGRAMMES OPEN
Applications are invited from eligible candidates for admission into Ph.D. (Full Time / Part Time) programs for January 2026 Session (AY:2025 - 2026)
Offered Disciplines
- Computer Science and Engineering
- Electronics and Communication Engineering
- Electrical and Electronics Engineering
- Civil Engineering
- Mechanical Engineering
- Computer Applications
- Management Studies
- Mathematics
- English
- Physics
- Chemistry
Admission Procedure: Admission to Ph.D. Programme shall be based on Entrance Examination and an interview. Candidates who are qualified UGC – NET / UGC - CSIR NET / AP - SET / GATE / CEED and similar National Level tests are exempted from Entrance Examination. However, they have to attend the interview.
Eligibiity: As per UGC norms
Last Date of Submission : December 20th 2025
Date of Exam : December 27th 2025 at 10:00 A.M
Application forms are available online https://www.audisankarauniversity.edu.in
Contact Information
Dean, Research & Development (R&D)
Email: deanrnd@audisankarauniversity.edu.in
Mobile: 09965395473
REGISTRAR
99599 11688 www.audisankarauniversity.edu.in
NH-16, BY PASS ROAD, GUDUR-524101, TIRUPATI DIST., A.P

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
విదేశీయాన స్వదేశాగమన శుభాకాంక్షలు
వివాహ శుభాకాంక్షలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
పదవీ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
పూర్తి వివరములకు: 8008709784

ఏఎఫ్ ఎకాలజీ ప్రాజెక్టులు ఆదర్శనీయం

మాట్లాడుతున్న శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: వ్యవసాయ రంగాన్ని సాంకేతికంగా ప్రగతి పథంలో పట్టించడానికి ఏఎఫ్ ఎకాలజీ అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని ఐసీఏఆర్ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు, బెంగళూరు ఐఐహెచ్ఆర్ విశ్రాంత ఆచార్యులు రవీంద్రనాథ్‌లు పేర్కొన్నారు. ఎకాలజీ కేంద్రం సొంత నిధులను వెచ్చించి రైతుల భాగస్వామ్యంతో ప్రాజెక్టును అమలు చేయడం అభినందనీయమన్నారు. శనివారం ఎకాలజీ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో రైతులను సంఘటితం చేసి మొక్కలు నాటడం, సాధారణ వనరుల వినియోగించడం, వ్యవసాయంలో సహకార పద్ధతులు పాటించడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. గ్రామాల్లో ఉన్న పరిస్థితులు అధ్యయనం చేసి సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా అమలు చేస్తే వాతావరణంలో సమూల మార్పులు తేవచ్చని అభిప్రాయపడ్డారు. గ్రామాల్లో నీటి వనరులు అభివృద్ధి చేయడం, భూసారాన్ని పరిరక్షించడం, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయం చేయడం లాంటి విధానాలను అమలు చేయడం వల్ల రైతులకు ఎన్నో ప్రయోజనాలున్నాయన్నారు. అనంతరం ఎకాలజీ అమలు చేస్తున్న వ్యవసాయంలో వాతావరణ అనుకరణ స్థితిస్థాపకత ప్రాజెక్టుపై చర్చించారు. ఏఎఫ్ ఎకాలజీ డైరెక్టర్ వైవీ మల్లారెడ్డి, విశ్రాంత శాస్త్రవేత్త యల మందారెడ్డి, శాస్త్రవేత్త సుష్మ, సభ్యులు భక్తర్‌వలి, పవన్, గోపాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా క్రికెట్ సంఘం ఎన్నికలకు సర్వం సిద్ధం

పదవుల కోసం పోటాపోటీ

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా క్రికెట్ సంఘం ఎన్నికలు ఈసారి ప్రతిష్ఠాత్మకంగా మారాయి. అన్ని పదవులకు తీవ్రమైన పోటీ నెలకొన్న కారణంగా ఎవరిని అందలమెక్కించాలో అర్థం కావడం లేదు. ప్రధానంగా అధ్యక్ష, కార్యదర్శుల పదవుల కోసం ఎవరికి వారే పోటీ పడుతున్నారు. లోలోపల మంతనాలు సాగిస్తున్నారు. పదవులు ఆశిస్తున్న కొందరు ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ మాంచో ఫెర్రర్‌ను కలిసి ఆశీస్సుల కోసం ఆరాటపడుతున్నారు. మరోవైపు సీనియర్ క్రికెటర్ శ్రీనాథ్‌తో కూడా అనేకమంది చర్చలు జరుపుతున్నారు. ఈసారి ఎన్నికల్లో శ్రీనాథ్ పాత్ర కీలకంగా మారే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అధ్యక్షుడిగా ఆయనే ఉండాలన్న ప్రతిపాదనలు కూడా వచ్చాయి. ఆయన సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది.

బరిలో పలువురు..

సంఘం కార్యదర్శి పదవికి నాలుగైదు పేర్లు గట్టిగా వినిపిస్తున్నాయి. గతంలో కార్యదర్శిగా పనిచేసిన వారు ఇద్దరు మరోసారి అదే పదవి కావాలని పావులు కదుపుతున్నట్లు సమాచారం. కార్యదర్శి పదవి మాత్రం క్రికెట్ శిక్షకులుగా పనిచేస్తున్న వారిలో ఒక్కరి పేరు బలంగా వినిపిస్తోంది. అతని పేరే ఖరారు చేసే అవకాశం ఉన్నాయని మెజార్టీ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కోశాధికారి పదవి కోసం మండలంలోని ఓ సభ్యుడు అధ్యక్ష లేదా ఉపాధ్యక్ష పదవి కావాలని గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే అతను పలువురి మద్దతు కూడగట్టుకున్నారు.

రేపు నామినేషన్ల స్వీకారం

జిల్లా క్రికెట్ సంఘం ఎన్నికల షెడ్యూలు విడుదల చేశారు. ఈ నెల 24న నామినేషన్ల స్వీకరణ, 25న పరిశీలన, అదేరోజు పోటీ చేసే అభ్యర్థుల వివరాల ప్రకటన, 26న నామినేషన్ ఉపసంహరణ, 29న ఎన్నిక, ఫలితాలను ప్రకటిస్తారు. ఎన్నికల అధికారిగా విశ్రాంత ఆర్డీవో ఈశ్వర్‌ను నియమించారు. ఎన్నికైన వారు మూడేళ్ల పాటు పదవిలో కొనసాగుతారు. నామినేషన్లు దాఖలు చేసిన రోజే ఉత్కంఠకు తెరపడనుంది.

ఈసారి ఏకగ్రీవమేనా?

జిల్లా క్రికెట్ సంఘం చరిత్రలో ఇప్పటి వరకు ఎన్నికలు ఏకగ్రీవంగా ముగుస్తున్నాయి. ఈసారి కూడా ఎన్నికలు ఏకగ్రీవంగానే ముగుస్తాయని అంటున్నారు. మరోవైపు పోటీదారుల సంఖ్య పెరగడంతో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్న విషయంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఎన్నికల నామినేషన్ల పర్వం సోమవారం ప్రారంభమవుతుంది. ఆ పదవులకు ఈ ఎన్నికలు నిర్వహించడానికి రంగం సిద్ధమైంది. అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి పదవులకు ఎన్నికలు నిర్వహిస్తారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

జంగమ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు జంగమ అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', జంగమ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, నవంబరు 23న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

సమావేశమైన తాడిపత్రి మున్సిపల్ కౌన్సిలర్లు

పోలీసు అధికారులపై చర్యలకు డిమాండ్

తాడిపత్రి, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని సోమనపల్లికి చెందిన నారాయణ అనే వ్యక్తిని లాకప్‌డెత్ చేసిన డీఎస్పీ చైతన్య, ఎస్సై గౌస్ మహమ్మద్‌బాషాలపై చర్యలు తీసుకోవాలని పురపాలిక కౌన్సిలర్ మల్లికార్జున డిమాండ్ చేశారు. పట్టణంలోని జేసీ ప్రభాకర్‌రెడ్డి నివాసంలో గురువారం తెదేపా కౌన్సిలర్లు విలేకరులతో మాట్లాడారు. పొలం గట్టు వివాదంపై పోలీసులు నారాయణను స్టేషన్‌కు పిలిపించి విచక్షణారహితంగా కొట్టడంతో చనిపోయినట్లు ఆరోపించారు. దీనిపై ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి సీఎం చంద్రబాబుతోపాటు హోంమంత్రికి ఫిర్యాదు చేశారని, అసెంబ్లీలోనూ ప్రస్తావించారని గుర్తుచేశారు. అందుకే ప్రభుత్వం విచారణ చేపట్టిందన్నారు. అప్పటి డీఎస్పీ చైతన్య, ఎస్సై గౌస్‌మహమ్మద్ కొట్టడంతో చనిపోయాడని నారాయణ కుటుంబ సభ్యులు తెలపడంతో, ఎస్సై వారికి ఫోన్ చేసి బెదిరిస్తున్నారని మండిపడ్డారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆ ఎస్సైను వీఆర్‌కు పంపించి విచారణ ముమ్మరం చేయాలని, లేదంటే బాధిత కుటుంబంతో కలిసి గార్లదిన్నె పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తామన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్లు షెక్షావలి, తళారి అరుణ, కౌన్సిలర్లు విజయ్‌కుమార్, జ్యోతి, జింకా లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థితో వీడియో కాల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్

'నువ్వు నాకు పోటీ కాదు'

యాడికి, న్యూస్‌టుడే: యాడికి జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థి అనిల్‌కుమార్‌ను తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి అభినందించారు. ఆయన చరవాణి ద్వారా విద్యార్థితో వీడియో కాల్‌లో మాట్లాడుతూ 'నువ్వు నాకు పోటీ కాదంటూ' చమత్కరించారు. ఈ అవకాశం రావడం నీకు అదృష్టమని, ఇలాంటి కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా 26న అమరావతిలో 'మాక్ అసెంబ్లీ' నిర్వహించనున్న విషయం తెలిసిందే.

వైభవంగా నెట్టికంటి రథోత్సవం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి వెండి రథోత్సవం వైభవంగా జరిగింది. అర్చకులు సీతారాములు, మారుతి ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించిన వెండి రథంలో కొలువుదీర్చారు. భక్తులు వెంటరాగా ఆలయం చుట్టూ ఊరేగించారు. తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు అధిక సంఖ్యలో భక్తులు హనుమంతుడిని దర్శించుకున్నారు. ఆయనకు ఎంతో ప్రీతిపాత్రమైన తమలపాకుల పూజ చేయించి మొక్కులు తీర్చుకున్నారు.

భక్తుల నడుమ వెండి రథంలో ఊరేగుతున్న స్వామివార్లు

ANANTAPURAMU MUNICIPAL CORPORATION

e-PROCUREMENT - Tender Notice

1	Tender Notice No.	278 to 288/ NCAP/General Funds/2025-26/TO
2	Scope of Work	Providing of CC Roads and B.T.Roads, Interlocking pavements and providing Tractors with Trilors on hire basis in various places in the town.
3	No. of Works	9 Nos.
4	Estimate Cost	Rs. 2.40 to 49.00 Lakhs

Note: The details of tender may be seen on e-procurement market place available @ https://tender.apeprocurement.gov.in

Sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu

లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం

మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవా సాధికారసంస్థ అధ్యక్షుడు, ప్రధాన న్యాయమూర్తి భీమారావు, సంఘం ప్రతినిధులు

రుద్రంపేట, న్యూస్‌టుడే : అనంతపురం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు ఆదేశాలతో శనివారం పెన్షనర్ల భవన్‌లో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేసినట్లు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. పెన్షనర్లకు చట్టపరమైన సలహాలు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పెన్షనర్లు లీగల్ ఎయిడ్ క్లినిక్ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న గౌడ్, సీనియర్ సిటి.న్ అధ్యక్షుడు రమణ, గోవిందరాజులు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

బతికుండగానే మరణధ్రువీకరణ పత్రం జారీ

వన్‌టౌన్‌లో ఫోర్జరీ కేసు నమోదు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: జీవించి ఉన్న మహిళ మృతి చెందినట్లు చెప్పి మరణధ్రువీకరణ పత్రం సృష్టించి భూమి కాజేయడంతో బాధితుల ఫిర్యాదుతో వన్‌టౌన్ పోలీసులు ఫోర్జరీ కేసు నమోదు చేశారు. నగరంలోని భైరవనగర్‌కు చెందిన వసంత కొంత కాలంగా హైదరాబాద్‌లో నివాసం ఉంటోంది. ఆమెకు తండ్రి 1970లో ఐదు సెంట్ల ఇంటి స్థలం రిజిస్టర్ చేయించాడు. ఇటీవల ఆమె ఆ స్థలాన్ని విక్రయించాలని ఓ మధ్యవర్తిని సంప్రదించింది. స్థలానికి సంబంధించిన ఈసీని పరిశీలించగా, సదరు స్థలం జయలక్ష్మి అనే మహిళ పేరుమీద ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటన 2001లో జరిగినా బాధితురాలు గుర్తించలేదు. వసంత మృతి చెందినట్లు నకిలీ మరణ ధ్రువీకరణ పత్రం సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు వెల్లడైంది. బాధితురాలు తనకు జరిగిన అన్యాయంపై ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఇద్దరు పిల్లలతోసహా తల్లి ఆత్మహత్యాయత్నం!

కాపాడిన యువకులు, పోలీసులు

గుమ్మగట్ట, న్యూస్‌టుడే: తల్లి తన ఇద్దరు పిల్లలతో కలిసి శనివారం సాయంత్రం బీటీ ప్రాజెక్టులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా.. పోలీసులు, స్థానిక యువకులు కాపాడారు. రాయదుర్గం పట్టణానికి చెందిన అజ్జక్క కుమార్తె లక్ష్మిని పదేళ్ల కిందట కర్ణాటక రాష్ట్రంలోని చిత్రదుర్గానికి చెందిన వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. కొంతకాలంగా భర్త వేధిస్తుండటంతో లక్ష్మి ఇద్దరు పిల్లతోసహా పుట్టినిల్లు రాయదుర్గంకు వచ్చి ఉంటోంది. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన లక్ష్మి శనివారం పిల్లలిద్దరితో గుమ్మగట్ట మండలంలోని బీటీ ప్రాజెక్టుకు చేరుకుని అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో స్థానిక యువకులు మహేష్, సురేష్‌లు గుర్తించి పోలీసులుకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు ఘటనా స్థలానికి చేరుకుని తల్లీపిల్లలను స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చారు. సమయానికి స్పందించిన యువకులను పోలీసులు అభినందించారు.

గొర్రెల మందపై దూసుకెళ్లిన వాహనం!

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: నేమకల్లు-హిర్దేహాళ్ గ్రామాల మధ్య శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఓ వైకాపా నేతకు సంబంధించిన వాహనం గొర్రెల మందపై దూసుకెళ్లగా 10 గొర్రెలు మృతిచెందగా, 14 గొర్రెలకు తీవ్ర గాయాలైనట్లు బాధితుడు గోవిందప్ప వాపోయారు. ఆయన కథనం ప్రకారం.. 'డి.హీరేహాళ్ వైపు నుంచి గొర్రెల మంద హిర్దేహాళ్ మీదుగా నేమకల్లు వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం బొమ్మనహాళ్ పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు గ్రామానికి చేరుకుని నేమకల్లు వైపు నుంచి హిర్దేహాళ్ వైపు వెళ్లిన వాహనాల సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి వైకాపాకు చెందిన ఓ మాజీ ప్రజాప్రతినిధికి చెందిన వాహనం ప్రమాదానికి కారణమని గుర్తించారు'. దీంతో వైకాపా, తెదేపా నాయకులు కలసి ప్రైవేటు పంచాయితీ నిర్వహించి కేసు స్టేషన్‌కు చేరకుండా చూశారు. బాధిత గొర్రెల కాపరికి రూ.1.5 లక్షలు ఇచ్చేలా నిర్ణయించినట్లు సమాచారం. ఈ ఘటనపై ఎస్సై నబిరసూల్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ బాధితుల నుంచి ఎలాంటి ఫిర్యాదు రాలేదని చెప్పారు. ఈ ఘటనపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు. ప్రైవేటు పంచాయితీతో పోలీసులకు సంబంధం లేదన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ చట్టం LXIII 1951 క్రింద స్థాపించబడినది)

కర్నూలు బ్రాంచ్, బ్రాంచ్ చిరునామా: డి.నెం.50/706సి, బిర్లా గెస్ట్‌హౌస్ ఎదురుగా, బి-క్యాంప్, కర్నూలు-518002 (ఆం.ప్ర), ఫోన్: 08518-229056, ఇ-మెయిల్: kurnool@apsfc.com

ఇ- వేలం అమ్మకం ప్రకటన

SARFAESI చట్టం 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 8(6) & 9(1) తో కలిపి చదువబడే ప్రకారం స్థిరాస్తుల విక్రయం ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యముగా ఋణగ్రహీతలు, హామీదారులు & చట్టరీత్యా వారసులకు తెలియచేయడమైనది ఏమనగా ఋణగ్రహీత ఈ దిగువ చెప్పబడిన స్థిరాస్తి తనఖా/చార్జ్‌డ్ చేసియున్నారు, సదరు ఆస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకొని తేది.30.12.2025 న "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "తిరిగి పొందడానికి అవకాశం లేకుండా" ప్రాతిపదికన మరియు ఏ విధమైన ప్రతిఫలాపేక్ష లేకుండా ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీతలు, హామీదారులు & చట్టరీత్యా వారసుల నుండి తమకు రావలసిన బకాయి మొత్తములను తిరిగి వసూలు చేసుకొనుటకు విక్రయం చేయబడును.
ఆస్తి రిజర్వు ధర, ఇఎమ్‌డి, ఏమైనా ఎన్‌కంబరెన్స్‌లు ఉంటే మరియు ఇతర వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

ఋణగ్రహీత పేరు:	బకాయి మొత్తం:		
మెస్సర్స్ సుజల పైప్స్ ప్రైవేట్ లిమిటెడ్, సి-1, ఇండస్ట్రియల్ ఎస్టేట్, బొమ్మలసత్రం, నంద్యాల (మండలం), కర్నూలు జిల్లా	31.10.2025 నాటికి: రూ.91,92,19,429/- ; డిమాండ్ నోటీసు తేదీ: 08.05.2017 ; స్వాధీనత తేదీ: 03.11.2018		
స్థిరాస్తుల వివరములు	రిజర్వు ధర (రూ.లక్షలలో)	ధరావతు (రూ. లక్షలలో)	బిడ్ పెంపుదల మొత్తం (రూ)
అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం రోడ్, భాగ్యనగర్ ఎక్స్‌టెన్షన్, మోనార్క్ పైప్స్ కాలనీ, నారాయణపురం (గ్రా.ప), పాపంపేట (గ్రా) నందు గల సర్వే నెం.5/2 పరిధిలో సమీప డి.నెం.4/1774-15 వద్ద ఎ.0.4581 సెంట్లు భూమి శ్రీ ఎస్.శ్రీధర్ రెడ్డి గారికి చెందినది.	రూ. 293.18 లక్షలు	రూ. 36.65 లక్షలు	రూ. 1.00 లక్షలు

ఇ-వేలం తేది & సమయం: ఇ-వేలం పోర్టల్ https://www.bankauctions.in ద్వారా తేది.30.12.2025న ఉ.11.00 నుండి మ.1.00 గంటల వరకు 5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో జరుగుతుంది.
కావున ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం నందు పాల్గొనుటకు మరియు వారి బిడ్లు సమర్పించుటకు ముందుగానే ఇ-వేలం యొక్క నియమములు & నిబంధనలు కొరకు మా వెబ్‌సైట్ పోర్టల్స్ https://esfc.ap.gov.in మరియు https://bankauctions.in దర్శించవలసినదిగా సలహా ఇవ్వడమైనది. ప్రతి టెండరుదారుడు ఈ అమ్మకం యొక్క నియమాలు మరియు నిబంధనలు పరిశీలించి మరియు ఆమోదించినట్లుగా భావించడమైనది.
ధరావతు(EMD)ను NEFT / RTGS ద్వారా ఈ క్రింది ఖాతాలో చెల్లించవలెను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బుధవారపేట, కర్నూలు, ఖాతా నెంబర్: 005311011000353 (IFSC Code: UBIN0800538).
ధరావత్తుతో కూడిన టెండరు ఫారములు సమర్పించుటకు చివరి తేదీ: 29.12.2025, సాయంత్రం గం.5.00 వరకు.
విక్రయం ఆన్‌లైన్ వేలం యొక్క ఇ-వేలం టెండరు దరఖాస్తు, డిక్లరేషన్, సాధారణ నియమాలు మరియు నిబంధనలతో ఉన్న ఇ-వేలం బిడ్ డాక్యుమెంట్ https://esfc.ap.gov.in మరియు https://bankauctions.in నందు లభించును.
తదుపరి ఏదేని వివరములు/సందేహాలు ఉన్నచో అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 8886667101, 08518-229056 నందు బిడ్డర్లు సంప్రదించవచ్చును.

తేది: 23.11.2025, ప్రదేశం: కర్నూలు — సం/- అధీకృత అధికారి, APSFC

ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కారు.. తోడళ్లుల్లు మృత్యువాత

సురేష్, సాలప్ప

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గోళ్ల గ్రామం వద్ద ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు తోడళ్లుల్లు శనివారం రాత్రి దుర్మరణం చెందారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు.. బోరంపల్లికి చెందిన సురేష్(34), మానిరేవుకు చెందిన సాల్లప్ప(33) తోడళ్లుల్లు. సాయంత్రం కళ్యాణదుర్గంలో భవన నిర్మాణ కూలీ పనులు ముగించుకుని ద్విచక్రవాహనంపై మానిరేవుకు బయల్దేదారు. అనంతపురం నుంచి కళ్యాణదుర్గం వైపు వేగంగా వస్తున్న ఓ కారు వీరి ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన తోడళ్లుల్లు దుర్మరణం చెందారు. మృతివిషయం తెలుసుకొన్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామీణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మృత్యువులోనూ తోడై: ఇద్దరు తోడళ్లుల్లు బేల్దారి పనులు చేసుకుని కుటుంబాలను పోషించుకొనే వారు. ఎక్కడికైనా ఇద్దరు కలిసి వెళ్లేవారు. ఒకే ఇంటికి అల్లుళ్లు కావడంతో మృత్యువులోనూ తోడయ్యారని కుటుంబ సభ్యులు విలపించారు. పెద్దదిక్కుగా ఉన్న వీరి మృతితో కుటుంబ సభ్యులు గుండెలు బాదుకొంటూ రోదిస్తున్నారు.

అరటి రైతులను ఆదుకుంటాం : జేసీ

అరటి పండ్లు పరిశీలిస్తున్న జేసీ శివనారాయణశర్మ, డీడీహెచ్ ఉమాదేవి, తదితరులు

అనంతపురం(వ్యవసాయం): జిల్లాలో అరటి ధరలు పడిపోయాయి. రైతులు నష్టపోతున్నారు. నివేదికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపి, రైతును ఆదుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని సంయుక్త కలెక్టర్ శివ నారాయణశర్మ భరోసా ఇచ్చారు. శనివారం రాప్తాడు మండలం గొందిరెడ్డిపల్లిలో ఉద్యానశాఖ అధికారులతో కలిసి రైతు శీనప్ప సాగు చేసిన అరటి తోటను జేసీ పరిశీలించారు. ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు.. పెట్టుబడి ఖర్చు ఎంత పెట్టారు.. ఎందుకు పంట అమ్ముకోలేదని రైతు శీనప్పను జేసీ అడిగి తెలుసుకున్నారు. రవాణా ఖర్చులు ఎక్కువ కావడంతో వ్యాపారులు రావడంలేదని కొందరు జేసీ దృష్టికి తీసుకెళ్లారు. రైల్వే శాఖ సహకారం తీసుకుని అరటి పంటను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేందుకు ప్రత్యామ్నాయ మార్గం చూపుతామని ఆయన హామీ ఇచ్చారు. అరటి పొలంలో ఎక్కువ రోజులుంటే ఫ్రూట్‌ఫ్లై డ్యామేజ్ అవుతోందని, ప్రధాన పంటకు నష్టం వాటిల్లే ప్రమాదంతో ఉండటంతో పంటను తొలగిస్తున్నారని ఉద్యానశాఖ డీడీ ఉమాదేవి వివరించారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter). 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

2022 September Model 12 Nos Bolero Neos, 01 No. Scorpi, 02 Nos Tata Electric Cars for Sale M: 92931 07575, 7386109141.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech Pvt Ltd. Franchise Offer: @5L/Dist & Investors/ Partners Welcome, Grow with Us: 9908981464

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్, ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ళ స్థలాలు. వెంచర్లు, పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్. కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

ముదిగుబ్బ మం॥ రాళ్ళ అనంతపురంలో హైవేకు అనుకొని ఉన్న 75 సెంట్ల స్థలం, ATP టౌన్ అనంతటౌన్ షిప్ నందు కల డబుల్ బెడ్‌రూమ్‌ఇల్లు, ఈనాడు ఆఫీసు దగ్గరకల 4 సెంట్ల స్థలము వెంటనే అమ్మబడును. Cont: 9912733883.

HOUSE FOR SALE

Independent House For Sale At (2.5 Cents ₹55 Lakhs Fixed) Venugopala Nagar, Near Vidyanikethan School In Anantapur Town ✆9989624557.

ఇల్లు అమ్మబడును సర్వేనెం. 212/2, డోర్ నెంబర్: 3-444, స్టార్‌స్టీల్స్ ప్రక్కన, సోమనాథ్‌నగర్, తపోవనం సర్కిల్ ATPలో పడమర ఫేస్ 5 సెంట్లలో గల ఇల్లు సెల్: 9441228059

KLD రోడ్డుకు Ahuda, RERA అనుమతి కలిగి, అన్ని సౌకర్యాల Venture నందు Double, Duplex హౌస్‌లు 90% లోన్‌తో కలవు. ✆ 9866011539, 9963484888.

PLOT FOR SALE

అనంతపురం టౌన్, సూర్యనగర్ నందు LNS గార్మెంట్స్ వెనుక LP No: 149/90, ప్లాట్‌నంబర్ 10 తూర్పు ఫేస్ 2.92 సెంట్లు (15x85) ప్లాట్ అమ్మబడును. సెల్: 9440285259

ఏటీపీ To చెన్నైరోడ్, అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కాలేజీ ఎదురుగా ఇటుకలపల్లి దగ్గర కమర్షియల్‌కు అనుకూలంగా ఉన్న 12 సెంట్లు ప్రైవేట్ అమ్మబడును. (డైరెక్ట్) సెల్: 9440285259.

ATP బైపాస్-హార్మోన్ సిటీ ఆనుకొని రెసిడెన్షియల్ ప్లాట్లు & సాక్షిప్రెస్ బ్యాక్‌సైడ్ రోడ్డుకి, కమర్షియల్‌సైట్ 21 సెంట్లు అమ్మబడును. వాట్సాప్‌కాల్ మాత్రమే. +91 6300772262.

ATP-కదిరి రోడ్‌కి విన్సెంట్‌డిపాల్ స్కూల్ ఎదురుగా రోడ్ నుంచి 3వ బిట్ AHUDA అప్రూవ్డ్ ఉ: 40 అ||ల రోడ్, ద: 30 అ||లరోడ్‌కార్నర్ 10 సెంట్లప్లాటు అమ్మబడును. ✆ 9581196786.

CONSULTANCY

ప్రముఖ కార్పోరేట్ స్కూల్ కొరకు అనంతపురము పట్టణము నందు గుత్తి, బళ్ళారి, కళ్యాణదుర్గం రోడ్ మరియు శ్రీనగర్ కాలనీ ప్రాంతములో స్కూల్ బిల్డింగ్ కట్టించగలవారు సంప్రదించండి. 9000088631, 9492740139.

JOBS

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+మంచి జీతం 82475 00574, 92814 52838

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95736 91122.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

కావలెను: మా సంస్థ యందు పని చేయుటకు 150 మంది (10th to డిగ్రీ) యువకులు అర్జెంటుగా కావలెను. జీతం రూ.18 వేలు సంప్రదించండి. 8500242049.

తెలుగు మ్యారేజ్ బ్యూరో అనంతపూర్ బ్రాంచి నందు పనిచేయుటకు డిగ్రీ చదివి కంప్యూటర్ పరిజ్ఞానం గల మహిళ అభ్యర్థులు కావలెను. సంప్ర: Cell: 9885141567, 9885141199.

హాస్టల్ ఫుడ్ మేనేజర్ కావలెను. అనంతపురంలోని ఒక ప్రముఖ కళాశాలలో హాస్టల్స్ కోసం ఫుడ్ క్వాలిటీ వంటశాల హైజీన్ రోజువారి భోజన తయారి మరియు సరఫరా పర్యవేక్షణ కోసం అనుభవం ఉన్న హాస్టల్‌ఫుడ్ మేనేజర్ కావాలి. హోటల్ మేనేజ్‌మెంట్ చేసినవారు లేదా ఫుడ్‌సూపర్ వైజింగ్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. వసతి కల్పించబడును. సంప్ర: 9133399861.

ఫామ్‌మేనేజర్ కావలెను. అనంతపురం రుద్రంపేట సమీపంలో ఉన్న మా గొర్రెల ఫామ్ కోసం గొర్రెల సంరక్షణ వాటి ఆహార నిర్వహణ డీ-వార్మింగ్/ వ్యాక్సినేషన్ మొదలైన వాటిపై మంచి అనుభవం కలిగి ఉన్నవారు కావలెను. వసతి కల్పించబడును. ఆసక్తిగలవారు సంప్ర: 9133399861

అనంతపురం టౌన్‌లోని ఆఫీస్ నందు పనిచేయడానికి ఆసక్తికల్గిన మహిళలు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. జీతం 15K to 25K 7981086239

అనంతపురం టౌన్లో పనిచేయడానికి ఇడ్లీ-వడ, పూరి, దోసెలు రుచికరముగా చేయడంలో అనుభవం కలిగిన వంటమాస్టర్స్ కావలెను. ✆ 83097 18300.

టీ మాస్టర్ కావలెను: మనం తాటిబెల్లం కాఫీ కేఫ్, తపోవనం, ATPలో పనిచేయుటకు. డ్యూటీ 5.30 AM - 2 PM జీతం: 15,000 సెల్: 8886868095.

ప్రముఖ కంపెనీ నందు మార్కెటింగ్ మేనేజర్స్‌గా (జిల్లా హెడ్ క్వాటర్స్‌లో) పనిచేయుటకు 10-15Yrs అనుభవం కలిగిన వారు కావలెను. ✆ 98491 22077.

ప్రముఖ ఫ్యాక్టరీలో పనిచేయుటకు 4సం॥ అనుభవం కల్గిన సేల్స్ రెప్రజెంటేటివ్స్ కావలెను. అర్హత ఎనీ డిగ్రీ&ఇంగ్లీష్ కంప్యూటర్ పరిజ్ఞానం ✆ 63024 32657.

తిరుపతిలోని ప్రముఖ హోంస్టే నందు పనిచేయుటకు డ్రైవర్, సూపర్‌వైజర్ కావలెను. Sal: 15000. భోజన వసతి సౌకర్యం కలదు. ✆ 96763 16441.

అనంతపురం నగరంలో ప్రముఖ విద్యా సంస్థ నందు పనిచేయుటకు ఆఫీస్‌బాయ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 9849397279, 08554 241007.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

Airtel Wifi ATPలో Work చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. జీతం 16.5k + ఇతరం. ✆ 9000029003, 9966623131 ఉమామహేశ్వర రెడ్డి.

ఆఫీస్‌బాయ్ కం॥ హెల్పర్ గత 40సం|| నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛంధ సంస్థలో పనిచేయుటకు వ: 45 సం||లోపు 10th P/F. ✆ 9676116243

FACULTY/ TEACHERS

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

DRIVERS

Exp. Heavy Vehicle Drivers with Accommodation for International Couriers @ Bangalore. Cont: 9014530584, 9291901305.

SECURITY GUARDS

క్రింది ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ మరియు సెక్యూరిటీ గార్డులు కావలెను. అనంతపూర్, హిందూపూర్, కదిరి, పామిడి, తాడిపత్రి, పుట్టపర్తి, గుత్తి, ధర్మవరం. ✆ 8008800542, 9000492993.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ నిరసన

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం గతంలో ఉన్న చట్టాలను నాలుగుకు కుదించి కార్మికులకు ఉత్తర్వులు జారీ చేసిందని, దీనివల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, తాలూకా అధ్యక్షులు రంగనాథ్ వాపోయారు. శ్రీరామిరెడ్డి నీటి పథకం కార్మికులు చేపడుతున్న దీక్షలకు నీటి పథకం కార్మిక సంఘం జిల్లా కోశాధికారి వన్నూరుస్వామి, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక సంఘం తాలూకా అధ్యక్షుడు వన్నూరుస్వామి, గోపాల్, జేఏసీ ఎస్సీ, ఎస్టీ తాలూకా అధ్యక్షుడు చన్నమల్ల మద్దతు తెలిపిన సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ సందర్భంగా కార్మికులంతా కలిసి అంబేడ్కర్ విగ్రహం ఎదుట కార్మిక చట్టాల ఉత్తర్వుల ప్రతులను దహనం చేశారు.

బిందు పరికరాలు తనిఖీ

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరు మండలం వెంకటంపల్లి, జె.రాంపురం గ్రామాల్లో ఏపీఎంఐపీ పీడీ రఘునాథ్‌రెడ్డి శనివారం బిందుసేద్యం పరికరాలు తనిఖీ చేశారు. డ్రిప్ పరికరాల పనితీరును పరిశీలించి రైతులతో మాట్లాడారు.

బహుమతులు అందుకున్న విజేతలతో హెచ్‌ఎం, సిబ్బంది

భయం వీడితే విజయం తథ్యం

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్న వయసు నుంచే స్టేజి భయాన్ని పోగొట్టుకోవాలని కరెస్పాండెంట్ మీనా కుమారి అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీవినయ శ్రీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించగా పలువురు విద్యార్థులు తమ ప్రసంగాలతో అందరినీ ఆకట్టుకున్నారు. 7, 8, 9, 10 తరగతులకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా ప్రథమ స్థానంలో జి.పావని (9వ తరగతి), ద్వితీయ స్థానంలో జి.పాయల్ (10 తరగతి), తృతీయ స్థానంలో సి.జాహ్నవి (9వ తరగతి)లు నిలవగా విజేతలకు ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, ఉపాధ్యాయులు జనార్దన్, నాజీమా, లీలా, ఫర్హానా, తేజశ్రీ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సీలక్ష్మీబాయి జయంతి

కళ్యాణదుర్గం గ్రామీణం: ఝాన్సీలక్ష్మీబాయిధైర్యాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని దొడగట్ట హెచ్‌ఎం వేణుగోపాల్ పేర్కొన్నారు. ఆమె జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: రాయదుర్గం పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌లో శనిమహాత్ముడి దేవాలయం ఎదురుగా మురుగు నిలిచి దుర్వాసన వస్తోంది. ఈ సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి. - **నాగరాజు, స్థానికుడు**

సమాధానం: పారిశుద్ధ్య కార్మికులను పంపి మురుగు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. -**రవీంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

సమస్య: గాంధీ పాఠశాల సమీపంలో మదర్సా ఎదురుగా వీధిదీపం వెలగకపోవడంతో రాత్రిపూట ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. - **నాగేంద్ర, స్థానికుడు**

సమాధానం: సిబ్బందిని పంపి దీపానికి మరమ్మతులు చేయిస్తాం. -**జగన్నాథ్, ఫిట్టర్**

సమస్య: రాయదుర్గం ఎన్టీఆర్ కాలనీలో సీసీ రోడ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. -**జగదీశ్, స్థానికుడు**

సమాధానం: మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటాం. - **దివాకర్‌రెడ్డి, కమిషనర్** - **న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం**

పాతబస్టాండులో సమస్యలదే రాజ్యం

న్యూస్‌టుడే, రాయదుర్గం

రాయదుర్గం పట్టణ నడిబొడ్డున ఉన్న వెంకటేశ్వర, జంబుకేశ్వర స్వామి ఆలయాల పరిధిలోని పాత బస్టాండు(రాణిఛత్రం)లో సమస్యలు రాజ్యమేలుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఇక్కడ దేవాదాయశాఖ ఆధ్వర్యంలో 123 వ్యాపార దుకాణాల నుంచి ఏటా రూ. 45 లక్షల ఆదాయం వస్తున్నా బస్టాండ్‌లో మౌలిక వసతులు కల్పించటంలో అధికారులు విఫలం అవుతున్నారు. ఈ ప్రాంగణం నుంచి వివిధ ప్రాంతాలకు నిత్యం వేలాది ప్రయాణికుల రాకపోకలు సాగిస్తుంటారు. దుర్గంమీదుగా వెళ్లే ప్రతీ బస్సు, ప్రైవేట్ వాహనాలు ఇక్కడి నుంచి వెళ్లాల్సిందే.

అభివృద్ధికి తగు చర్యలు

రాణిఛత్రం(పాత బస్టాండు) ఆలయాల కమిటీకి కొత్త పాలకవర్గం ఏర్పాటైంది. సభ్యులతో చర్చించి ప్రాంగణం అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం. వాటితో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటాం. బల్లల, తాగునీటి సదుపాయం కల్పించడంతోపాటు శౌచాలయాల మెరుగునకు చర్యలు తీసుకుంటాం. - **నరసింహారెడ్డి, కార్యనిర్వహణాధికారి, రాయదుర్గం**

బల్లలు లేక కింద కూర్చున్న ప్రయాణికులు

ప్రాంగణంలో మౌలిక వసతులు కరవు

పాత బస్టాండును రెండు విభాగాలుగా నిర్మించినా.. కూర్చోవడానికి సరైన బల్లలు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక షెల్టర్‌లో ఆర్టీసీ ఎంక్వైరీ కేంద్రాన్ని అడ్డుగా పెట్టారు. మరోకటి నిరుపయోగంగా మారింది. దీంతో రాకపోకలు సాగించే వారు దిమ్మెలపైన కూర్చోవాల్సిన పరిస్థితి. ఎక్కువ మంది బస్సుల కోసం గంటల తరబడి నిల్చోవాల్సి వస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నారు. సమీప హోటళ్లు, వ్యాపార దుకాణాల ఎదుట కూర్చోవాల్సి వస్తోంది. కనీసం తాగునీటి సదుపాయం లేదు. రాత్రిళ్లు వీధి దీపాలు సరిగా వెలగకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. శిథిలావస్థకు చేరిన శౌచాలయాల నుంచి నిత్యం దుర్వాసన వస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

బస్టాండులోనే తిరుగుతున్న ప్రైవేట్ వాహనాలు

పాఠశాలలో పుస్తకావిష్కరణ

కంబదూరు, న్యూస్‌టుడే: మండలంలోని తిమ్మాపురం గ్రామం విశ్రాంతి ఉపాధ్యాయుడు హనుమంతయ్య రచించిన వివిధ విజ్ఞాన విషయాలు అనే పుస్తకాన్ని హెచ్‌ఎం భారతి ఆవిష్కరించారు. సేవామందిరం చరిత్ర పుస్తకాన్ని పీవీ గోవిందచౌదరి, జోక్స్ పుస్తకాన్ని మోరేపల్లి మల్లికార్జున ఆవిష్కరించి మాట్లాడారు.

అంగన్‌వాడీ టీచర్‌కు అవార్డు ప్రదానం

కుందుర్పి, న్యూస్‌టుడే: 'ఎర్లీ ఛైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్' పద్ధతిలో బోధిస్తున్న అపిలేపల్లి అంగన్‌వాడీ ప్రీస్కూల్‌లో టీచరు జ్యోతిని ప్రాజెక్టు పరిధిలోనే 'ఉత్తమ అంగన్‌వాడీ టీచరు'గా ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమెకు అవార్డు అందజేసినట్లు కంబదూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో పద్మావతి పేర్కొన్నారు. సర్పంచి హసీనాఅతావుల్లా, సూపర్‌వైజర్లు సుశీల, పద్మజ, కూటమి నాయకులు ఈరన్న, చలపతి, రామాంజినేయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సీడీపీవో నుంచి అవార్డు స్వీకరిస్తున్న అంగన్‌వాడీ టీచరు జ్యోతి, సిబ్బంది

ఉపాధి కల్పనే ధ్యేయం: పీడీ

ఉరవకొండ, న్యూస్‌టుడే: స్థానికంగా గ్రామాల్లోని ప్రతి శ్రామికుడికి ఉపాధి పథకం ద్వారా పనులను పూర్తిస్థాయిలో పని కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని డ్వామా పీడీ సలీంబాషా, ఎంపీడీవో రవిప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఉరవకొండ మండలం చిన్న ముష్టూరు, బూదగవి గ్రామాల్లో జరిగిన ఉపాధి గ్రామసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ-కేవైసీ వేయించడం, లేని పక్షంలో అలాంటి వాటిని తొలగించే దిశగా చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శంకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ ఐజయ్య, ఉపాధి ఏపీవో సుజాత, టీఏ రవికుమార్ పాల్గొన్నారు.

దివ్యాంగులంటే చులకనెందుకు?

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: దివ్యాంగులు ఆర్టీసీ బస్టాండ్‌లోని ఓ అధికారి వద్దకు వెళ్లి ఉచిత బస్సు పాసుల గురించి అడిగితే హేళనగా మాట్లాడడం ఏమిటని దివ్యాంగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని నిరసిస్తూ శనివారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వసంత్ కుమార్, పట్టణ, రూరల్ అధ్యక్షుడు ఉద్దీప్‌సింహ, దొణస్వామి ఆధ్వర్యంలో దివ్యాంగులు ఆర్టీసీ బస్టాండ్ ఎదుట కళ్యాణదుర్గం-హిందూపురం దారిపై మూడుచక్రాల వాహనాలు అడ్డుగా పెట్టి బైఠాయించారు. ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మాదన్న, పోలీసులు అక్కడికి చేరుకుని వారిని సముదాయించేందుకు ప్రయత్నించారు. డీఎం రామచంద్ర, సీఐ హరినాథ్‌తో చరవాణిలో మాట్లాడించడంతో వారు శాంతించారు.

ఆర్టీసీ సిబ్బంది, పోలీసులతో చర్చిస్తున్న దివ్యాంగులు

గుంత చిన్నదే... ప్రమాదాలే పెద్దవి

ఉరవకొండ శివారు అనంతపురం జాతీయ రహదారిపై ఈ గుంత చిన్నగా ఉన్నా.. అక్కడ చోటు చేసుకుంటున్న ప్రమాదాలు మాత్రం ఎక్కువగా ఉన్నాయి. వాహనదారులు దగ్గరకు వెళ్లేంతవరకు గుంత కనిపించదు. ఆకస్మాత్తుగా వేగం నియంత్రించుకోలేక అలాగే వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారు. ఈనెల మొదటి వారంలో అక్కడ ఓ ద్విచక్ర వాహనం కుదుపునకు గురవడంతో మహిళ మృతిచెందారు. అయినా ఆ గుంతకు మరమ్మతులు చేయించే దిశగా అధికారులు చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు.

- **న్యూస్‌టుడే, ఉరవకొండ**

స్తంభానికి అల్లుకున్న తీగలు

విడపనకల్లు జాతీయ రహదారి పక్కన ఉన్న విద్యుత్తు వైర్లకు పిచ్చి మొక్కల తీగలు అల్లుకున్నాయి. విడపనకల్లు నుంచి చెక్‌పోస్ట్ వరకు నాలుగు విద్యుత్తు స్తంభాలు పొలాల్లోకి, దారి పైకి ఒరిగిపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరగనుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

- **న్యూస్‌టుడే, విడపనకల్లు**



సీసీ దారి నిర్మించండి

వజ్రకరూరు మండలం గడేహోతూరులోని 2వ వార్డు బీసీ కాలనీలో సమస్యలు తిష్టవేశాయి. పక్కా దారులు, సైడ్ కాలువల నిర్మాణం లేదు. వీధుల్లో దారి పొడవున మురుగు పారుతుండటంతో వృద్ధులు, చిన్నపిల్లలు జారి పడిపోతున్నారు. తీవ్ర అపరిశుభ్రత నెలకొని దోమల ఉద్ధృతి పెరుగుతోంది. కార్యదర్శి సుభాంజి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ అధికారులకు నివేదిక పంపి సీసీ రోడ్డు, కాలువలు నిర్మించేలా చూస్తామన్నారు. - **న్యూస్‌టుడే, వజ్రకరూరు**

నేడు సిరి ధాన్యాలపై అవగాహన

కుందుర్పి, న్యూస్‌టుడే: ఎనుములదొడ్డిలో 'సిరి ధాన్యాలు.. సంపూర్ణ ఆరోగ్యం' అనే అంశంపై.. ప్రముఖ ఆహార ఆరోగ్య నిపుణులు, పద్మశ్రీ ఖాదర్‌వలీతో ఆదివారం సాయంత్రం 'సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్టు' ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ ట్రస్టు అధ్యక్షుడు లెనిన్ బాబు శనివారం తెలిపారు.

పాఠశాలకు ఆర్వో ప్లాంటు వితరణ

కంబదూరు, న్యూస్‌టుడే: 'సాహితీ గగన్ మహల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో ముత్తూట్ ఫైనాన్స్ సీఎస్‌ఆర్ నిధులు రూ.1.70 లక్షలతో వెయ్యి లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్వో వాటర్ ప్లాంటును నూతిమడుగు ఏపీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలకు వితరణ చేశారు. శనివారం ఆ ట్రస్ట్ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి ఈ ప్లాంటును ప్రారంభించారు. కార్యక్రమంలో ముత్తూట్ ఫైనాన్స్ సీఎస్ మేనేజర్ లక్ష్మీనారాయణ, ప్రిన్సిపల్ జయప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఒకరి మృతి.. పలువురికి గాయాలు

కళ్యాణదుర్గం గ్రామీణం, ఉరవకొండ, న్యూస్‌టుడే: పట్టణ సమీపంలోని దొడగట్ట రోడ్డులోని జ్ఞానభారతి పాఠశాల ఎదుట పాఠశాలకు చెందిన ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో తిమ్మారెడ్డి(38) మృతిచెందారు. శనివారం ఓ వివాహానికి వెళ్లి వారు కొంటూ వస్తున్న తిమ్మారెడ్డి, అశ్వర్థ, రామాంజనేయులను దొడగట్ట నుంచి వస్తున్న భాస్కర్‌రెడ్డి ద్విచక్రవాహనంతో ఢీకొన్నాడు. ప్రమాదంలో నలుగురికీ తీవ్ర గాయాలయ్యాయి. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ తిమ్మారెడ్డి మృతిచెందారు. పట్టణ పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

తిమ్మారెడ్డి

ద్విచక్ర వాహనం అదుపుతప్పి..: పట్టణ సమీపంలోని మల్లాపురం బైపాస్‌లో వేగ నియంత్రణ లేక ద్విచక్రవాహనం అదుపు తప్పిన ప్రమాదంలో పాలవాయికి చెందిన ప్రశాంత్, జయమ్మలు తీవ్రంగా గాయపడ్డారు. వారిని కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తీసుకెళ్లారు.

వై.రాంపురం వద్ద ఆటో బోల్తా పడి..: నింబగల్లుకు చెందిన పది మంది కూలీలు వై.రాంపురంలో రహదారి నిర్మాణ పనుల నిమిత్తం శనివారం ఆటోలో వెళ్తుండగా ఉరవకొండలో జరిగిన ప్రమాదంలో పలువురు గాయపడ్డారు. ఎస్.యల్లప్ప, సురేశ్, చిన్న యల్లప్ప, వెంకటేశ్‌కు తీవ్ర గాయాలవడంతో వారిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిలో ఎస్.యల్లప్ప పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతపురానికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు వివరాలు సేకరించారు.

సామరస్యంగా ముందుకెళ్లాలి

ఇరు వర్గాలతో చర్చిస్తున్న ఎస్సై నబిరసూల్

డి.హీరేహాళ్: గొడవలు సృష్టించకుండా ఇరువర్గాల కుల పెద్దలు, అందరూ కలిసి సామరస్యంగా ముందుకెళ్లాలని బొమ్మనహాళ్ ఎస్సై నబిరసూల్ పేర్కొన్నారు. పులకుర్తిలో కురుబ, రజక సామాజిక వర్గాల మధ్య ఆలయ నిర్మాణ సమస్యపై వివాదం నెలకొన్న విషయం విధితమే. శనివారం కలశ ప్రతిష్ఠ చేయాలని నిర్ణయించగా వివాదం చోటుచేసుకుంది. పోలీసులు గ్రామానికి చేరుకుని గొడవలు లేకుండా గ్రామపెద్దలు చర్చించుకుని సామరస్యంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఎస్సై సూచించారు.

ఘనంగా కనకదాస జయంతి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మల్లాపురంలో కనకదాస జయంతి వేడుకలను శనివారం కుల పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. యువతులు, మహిళలు కలశాలు తలపై మోస్తూ పుర వీధులగుండా విగ్రహం వద్దకు చేరుకున్నారు. దీంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

జిల్లాస్థాయిలో విద్యార్థుల ప్రతిభ

కుందుర్పి, న్యూస్‌టుడే: ఎనుములదొడ్డి ఉన్నత పాఠశాలలో చదువుతున్న మనోజ్, హరీష్, చందు, శిరీష అనే విద్యార్థులు జిల్లాస్థాయిలో నిర్వహించిన సైన్సు పోటీల ప్రదర్శనలో ప్రతిభ కనబరచి జిల్లా స్థాయి అవార్డులు పొందినట్లు హెచ్‌ఎం నాయుడు, వెంకటేశులు తెలిపారు. విద్యార్థులను అభినందించారు.

నేటి నుంచి ఉరుసు ప్రారంభం

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలం ఉండబండలో నేటి నుంచి హజరత్ సయ్యద్ మహమ్మద్ నాగూరు దాదా ఉరుసు ప్రారంభం కానుంది. ఆదివారం గంధం, సోమవారం ప్రత్యేక ప్రార్థనలు ఉంటాయని, భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్నారు.

విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందించండి

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: పాఠశాల సముదాయ సమావేశాల్లో చర్చించిన అంశాల ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించాలని అకడమిక్ పర్యవేక్షణ అధికారి వేణుగోపాల్ పేర్కొన్నారు. శనివారం కూడేరు పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, ఆంజనేయులు, గాయిత్రి, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

కళ్యాణదుర్గం, కంబదూరు, న్యూస్‌టుడే: జ్ఞానేంద్రియాల్లో కళ్లు ఎంతో ముఖ్యమైనవి వాటిని కాపాడుకోవాలని కంటి వైద్యులు రమణ సూచించారు. శనివారం కళ్యాణదుర్గం, కంబదూరులోని సాంఘిక సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహంలో కంటి వైద్య శిబిరాలు నిర్వహించినట్లు సంక్షేమ అధికారి నాగరాజు పేర్కొన్నారు. ● కంబదూరు బాలుర వసతి గృహ కళాశాల విద్యార్థుల్లో దృష్టిలోపాలు గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు.

అవీ.. ఇవీ.. అన్నీ..

ఎన్‌సీసీ క్యాడెట్లకు ఉజ్వల భవిష్యత్తు

రాయదుర్గం పట్టణం: ఎన్‌సీసీ క్యాడెట్లకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కమాండింగ్ అధికారి మానిక్ శుభ తెలిపారు. శనివారం కేటీఎస్ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ బృందాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఎన్‌సీసీ ఆఫీసర్ గోవర్ధన్, బాబు, వినోద్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండలోని ఎరువుల దుకాణాల్లో శనివారం వ్యవసాయ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. కళ్యాణదుర్గం ఏడీ ఎల్లప్ప, ఉరవకొండ, విడపనకల్లు ఏవోలు రామకృష్ణుడు, పెన్నయ్యలు పలు దుకాణాల్లోని దస్త్రాల్లో ఉన్న వివరాలకు, నిల్వను సరి పోల్చారు.

సమస్యల పరిష్కారానికి వీఆర్‌ఏల వినతి

శెట్టూరు: వీఆర్‌ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ శెట్టూరు మండల వీఆర్‌ఏలు తహసీల్దారు ఈశ్వరమ్మకు శనివారం వినతిపత్రం అందజేశారు.

పశువైద్యానికి ఎక్కడికెళ్లేది?

బెళుగుప్ప, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా పశువుల వైద్యుడు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బెళుగుప్ప, వెంకటాద్రిపల్లి, గంగవరం గ్రామాల్లోని ఆసుపత్రులకు ఏడాదిగా వైద్యులు లేరు. సిబ్బంది ఉన్నప్పటికీ వారు అంతంతమాత్రంగానే సేవలు అందిస్తున్నారు. దీంతో చేసేదేంలేక రైతులు క్షేత్రస్థాయిలో ప్రైవేటు పశు వైద్య నిపుణులను ఆశ్రయిస్తున్నారు. దీనికితోడు ఆస్పత్రుల్లో మందులు కొరత ఉండటంతో కళ్యాణదుర్గం, అనంతపురం నుంచి తెచ్చుకుని పశువులకు చికిత్సలు చేయిస్తున్నట్లు రైతులు వాపోతున్నారు. కళ్యాణదుర్గంకు చెందిన వైద్యుడు మంజునాథ్‌ను బెళుగుప్ప పశు వైద్యశాలకు ఇన్‌ఛార్జిగా నియమించడంతో వారంలో ఒకరోజు మాత్రమే విధులకు వస్తున్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు ఎక్కువ ఉండటంతో పశువులకు రోగాలు వస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పశువైద్యులను నియమించాలని పలువురు కోరుతున్నారు.

వైద్యాధికారి లేని బళుగుప్ప పశువైద్యశాల

ఆలయాల్లో పూజలు

రాయదుర్గం, రాయదుర్గం పట్టణం, కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం పట్టణంలోని కోటలో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామికి శనివారం ప్రత్యేక పూజల నిర్వహించారు. స్వామికి పంచామృతాభిషేకం, అష్టోత్తర, పల్లకీ మహోత్సవం, ఖండ దీపార్చన నిర్వహించారు.

అభయాంజనేయస్వామికి...: పట్టణంలోని మొలకాల్మూరు రోడ్డులోని అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు కొనసాగాయి. ● మాల ధరించిన భక్తులు శనివారం కోట వీధిలోని ఆంజినేయస్వామి దేవాలయంలో మండల పూజను ఘనంగా నిర్వహించినట్లు గురుస్వామి ఓబుళేసు తెలిపారు. 41 రోజులు భక్తితో ఉండి, తరువాత కసాపురం ఆంజనేయస్వామికి ఇరుముడితో బయలుదేరి వెళ్తారని ఆయన పేర్కొన్నారు.

ఉరవకొండ: ఉరవకొండ మండలం పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం వేకువజాము నుంచి స్వామి మూల విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీవారి ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించి పల్లకీలో ఉంచి ఆలయం చుట్టూ ఊరేగించారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

బొమ్మనహాళ్: ప్రసిద్ధి చెందిన నేమకల్లు ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్ పేర్కొన్నారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై మొక్కులు తీర్చుకున్నారు.

నేటి నుంచి సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవాలు

ఉరవకొండ: ఉరవకొండలోని పురాతన సుబ్రహ్మణ్యస్వామి ఆలయ షష్ఠి ఉత్సవాలు ఆదివారం నుంచి ఈనెల 27 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో విజయ్‌కుమార్, అర్చకులు దివాకర్‌శర్మ, నాగరాజు శర్మ శనివారం పేర్కొన్నారు. భక్తుల సదుపాయార్థం తగు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: URAVAKONDA
O.S. No: 85/2024

Between:
Canara Bank, Branch Manager, Canara Bank, Uravakonda Branch, Uravakonda. **...Plaintiff**
And
Angadi Bhagya Lakshmi and another.. **...Defendants**

NOTICE TO DEFENDANT NO: 1 AND 2

D1. Angadi Bhagya Lakshmi W/o Angadi Chennakesavulu,
D2. Angadi Chennakesavulu S/o Angadi Hanumappa Both are R/at D.No. 1-88, Chinna Hothur (V), Vajrakarur (M), Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 19-12-2025వ తేది ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

K.RAMESH BABU, Advocate, Ananthapuram. Cell: 9398549442

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: URAVAKONDA
O.S. No: 307/2024

Between:
Canara Bank, Branch Manager, Canara Bank, Uravakonda Branch, Uravakonda. **...Plaintiff**
And
Sri Venkateswara Milk Agencies, Rep. by its Prop.Vaikuntam Ramakrishna **... Defendant**

NOTICE TO DEFENDANT

To,
Sri Venkateswara Milk Agencies, Rep. by its Prop. Vaikuntam Ramakrishna S/o V.Parandhama Chowdary, D.No. 10-2-177, Ranga Street, Uravakonda, Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 11-12-2025వ తేది ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

K.RAMESH BABU, Advocate, Ananthapuram. Cell: 9398549442

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: URAVAKONDA
O.S. No: 281/2024

Between:
Canara Bank, Branch Manager, Canara Bank, Uravakonda Branch, Uravakonda. **...Plaintiff**
And
Angadi Mohan Babu. **... Defendant**

NOTICE TO DEFENDANT

To,
Angadi Mohan Babu S/o Angadi Chennakesavulu, Residing at D.No. 1-88, Chinna Hothur, Vajrakarur (M), Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 11-12-2025వ తేది ఉదయం 10.30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)

K.RAMESH BABU, Advocate, Ananthapuram. Cell: 9398549442

ప్రకటన

Dudekula Babaiah S/o Dudekula Laleppa, D.No. 9-4-597, Rajeev Colony, Rayaduragam, Anantapuram. Doc No: 2483/2020, Survey No: 234-2, Open Site: Uravakonda.
Boundaries: తూర్పు: 30 feets Road, **పడమర:** Plot No. 108, **ఉత్తరం:** 30 feets Road, Plot No. 93, **దక్షిణం:** Plot No. 94.
పై తెలిపిన వివరాలు గల ప్లాటును కళ్యాణదుర్గం, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, కళ్యాణదుర్గం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరార్లు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన రోజు నుండి 7 రోజుల లోపల కళ్యాణదుర్గం బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించండి.

కె.మల్లికార్జున, అడ్వకేట్, కళ్యాణదుర్గం.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: URAVAKONDA
O.S. No: 274/2024

Between:
Canara Bank, Branch Manager, Canara Bank, Uravakonda Branch, Uravakonda. **...Plaintiff**
And
M/s Sri Sai Marketing Enterprises, Rep. by its Prop. Desai Suseelamma **... Defendant**

NOTICE TO DEFENDANT

To,
M/s Sri Sai Marketing Enterprises, Rep. by its Prop. Desai Suseelamma W/o Desai Sudhakar, D.No. 9-2-225-10, Bellary Road, Uravakonda, Ananthapuramu Dist.

పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 16-12-2025వ తేది ఉదయం 10.30 గంIIలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)

K.RAMESH BABU, Advocate, Ananthapuram. Cell: 9398549442

In the Court of the Hon'ble Prl Senior Civil Judge: Ananthapuramu
I.A.No: 300/2024 in I.A.No: 87/2021 in O.S.No: 272/2004

Between:
Dr. J.Abdul Sattar (died), Ayesha Sattar Basha and others. **...Petitioners/Plaintiffs**
And
J.Mohiddin Basha and others. **....Respondents/ Defendants**

Notice to Respondent No:7 and 11

R7: Nazma Banu wife of Abdul Razak, Muslim, Major, Bhom Bhom Street, Rayadurg.
R11. Rizwan Banu wife of Jaffer Sadiq, Muslim, Major, Bhom Bhom Street, Rayadurg.

పై నెంబరు కేసులో Respondents అయిన మీ హాజరు నిమిత్తము 12-12-2025వ తేది ఉదయం 10.30 గంIIలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(By order of the court)

N.R.K.Mohan, Advocate Ananthapuramu, Cell: 9440787100

In the Court of the Hon'ble Prl Senior Civil Judge: Ananthapuramu
I.A.No: 301/2024 in I.A.No: 88/2021 in O.S.No: 272/2004

Between:
Dr. J.Abdul Sattar (died), Ayesha Sattar Basha and others. **...Petitioners/Plaintiffs**
And
J.Mohiddin Basha and others. **....Respondents/ Defendants**

Notice to Respondent No:7 and 11

R7: Nazma Banu wife of Abdul Razak, Muslim, Major, Bhom Bhom Street, Rayadurg.
R11. Rizwan Banu wife of Jaffer Sadiq, Muslim, Major, Bhom Bhom Street, Rayadurg.

పై నెంబరు కేసులో Respondents అయిన మీ హాజరు నిమిత్తము 12-12-2025వ తేది ఉదయం 10.30 గంIIలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(By order of the court)

N.R.K.Mohan, Advocate Ananthapuramu, Cell: 9440787100

(c) eenadu

గుంతకల్లు

●గుంతకల్లు ●శింగనమల ●తాడిపత్రి

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలోని ఏపీ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చిల్డ్రన్స్ కల్చరల్ ఈవెంట్ సందర్భంగా పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు పోటాపోటీగా నృత్య ప్రదర్శనలతో అబ్బురపరిచారు. భరతనాట్యం, కూచిపూడి నృత్యాల్లో ప్రావీణ్యం చూపారు. అతిథిగా హాజరైన ఎక్సైజ్ సీఐ ఉమాదేవి మాట్లాడుతూ ఇలాంటి సాంస్కృతిక పోటీలు విద్యార్థినుల్లో దాగిన కళానైపుణ్యాలను వెలికితీస్తాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమాలను ప్రిన్సిపల్ స్వాతి, ఉపాధ్యాయినులు పర్యవేక్షించారు.

ఉపన్యసించారు.. సత్తా చాటారు

తాడిపత్రి, న్యూస్‌టుడే: పట్టణంలోని విజయనగర్ కాలనీలో ఉన్న పద్మవాణి పాఠశాలలో ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ఇందులో భాగంగా 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన అఫ్రా అయాన్, షహనాజ్, దీక్షితకు ప్రధానోపాధ్యాయుడు మహబూబ్‌షా, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: పాతగుంతకల్లులోని అంకాలమ్మ గుడి ప్రాంతంలో సీసీ రోడ్డు దెబ్బతింది.
-నాగరాజు, స్థానికుడు

సమస: టీబీ బంగ్లా కూడలిలో బెంచికొట్టాలకు వెళ్లే క్రాస్‌లో రోడ్డు గుంతలుపడింది.
-మంజు, వాహనచోదకుడు

సమాధానం: బీరప్ప కూడలి నుంచి డీపీ ఈపీ స్కూల్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.కోటిపైగా అంచనా వ్యయంతో ప్రతిపాదనలు పంపించాం. నిధులొచ్చిన వెంటనే పనులు చేపడతాం. బెంచికొట్టాల క్రాస్‌లో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం.
-హరికృష్ణ, ఏఈ, గుంతకల్లు పురపాలిక
-న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

మురుగు కాలువ శుభ్రం

పామిడి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డులో కృష్ణవేణి పాఠశాలకు వెళ్లే మలుపు వద్దనున్న మురుగు కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తోందంటూ ఈనాడులో ప్రచురితమైన కథనంపై పంచాయతీ శానిటరీ మేస్త్రీ సురేశ్ స్పందించారు. శనివారం జేసీబీతో కాలువలోని వ్యర్థాలను తీయించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

పురపాలికల్లో పడకేసిన ప్రగతి

నిధులున్నా సాగని పనులు

గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి, న్యూస్‌టుడే: జిల్లాలోని పలు పురపాలికల్లో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు సమకూర్చినా అధికారులు, పాలకులు వినియోగించడం లేదు. గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి పురపాలికల పరిధిలో పనులు పడకేశాయి. ఉదాహరణకు రూ.కోట్లతో గుత్తి పురపాలికకు సొంత భవనం నిర్మించాలని 2011లో నిర్ణయిస్తే, 2019లో శంకుస్థాపన చేశారు. ఇప్పటికీ భవనం రూపుదాల్చలేదు. దీనివల్ల నిర్మాణ వ్యయం పెరుగుతోంది. గుత్తేదారుకు ఆరు నెలల కిందటే వర్క్ ఆర్డర్ ఇచ్చినా పనులు మొదలు కాలేదు. ప్రస్తుతం కార్యాలయం పాత వసతిగృహంలోనే నడుస్తోంది. 15వ ఆర్థిక సంఘం నిధులు మురుగుతున్నాయి.

● గాంధీచౌక్ నుంచి కోటకు రూ.15లక్షల అంచనా వ్యయంతో నిర్మించాల్సిన తారు రోడ్డు ఆగింది. వీరారెడ్డి కాలనీలో మురుగు కాలువలు, సీసీ రోడ్లు వేయడం లేదు. బీసీ కాలనీ, చెర్లోపల్లి కాలనీ, గాంధీనగర్, దాసరి వీధి, కోట, చెట్నేపల్లి, సూరశింగనపల్లి, గుత్తి ఆర్ఎస్‌లలో పలు పనులు మంజూరైనా అతీగతీ లేదు.

● తాడిపత్రి పట్టణంలో రూ.కోటితో చేపట్టిన వాన నీటి డ్రెయిన్ నిర్మాణ పనులు కొనసాగుతూనే ఉన్నాయి. దీనివల్ల వర్షపు నీరు ఇళ్లల్లోకి వస్తోంది.

● గుంతకల్లులో అమృత్ పథకం పనులు నిలిచిపోయాయి. సాధారణ నిధులతో పనులు చేపట్టాలని కౌన్సిల్ ఆమోద ముద్ర వేసినా మొదలు కావడం లేదు.

పురపాలికల్లో పనులు, నిధుల గణాంకాలు		
పురపాలిక	నిధులు (రూ.కోట్లలో)	మంజూరైన పనులు
గుత్తి	4.50	34
గుంతకల్లు	4	0
తాడిపత్రి	1.80	04

గుత్తిలో రూ.15 లక్షలతో పునర్నిర్మించాల్సిన రోడ్డు

బిల్లులు రావన్న భయంతో...

గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి పట్టణాల్లో పనులు చేస్తే బిల్లులు సకాలంలో రావని గుత్తేదారులు ముందుకు రావడం లేదు. గుత్తిలో రూ.2.50 కోట్ల విలువైన పనులకు ఆరు నెలల క్రితం టెండర్లు పిలవగా, గుత్తేదారులు ఎవరూ రాకపోవడంతో రద్దు చేశారు. మళ్లీ టెండర్లు పిలవగా, పనులు దక్కించుకున్నా, చేయడం లేదు. ఇదే పరిస్థితి తాడిపత్రిలో నెలకొంది. గుత్తిలో చేసిన పలు పనులకు ఏడాదిగా బిల్లులు ఇవ్వడం లేదని, అందుకే దూరంగా ఉంటున్నామని పలువురు గుత్తేదారులు న్యూస్‌టుడేతో ఆవేదన వ్యక్తం చేశారు. గుత్తేదారులు నమ్మడం లేదు చేసిన పనులకు బిల్లులు సకాలంలో రావన్న భావన గుత్తేదారుల్లో నెలకొంది. నెలల పాటు ఎందుకు ఎదురుచూడాలని ప్రశ్నిస్తున్నారు. పనులు చేయండి బిల్లులు ఇస్తామన్నా నమ్మడంలేదు. ఇదివరకు చేసిన పనులకు బిల్లులు మంజూరు కాలేదు. కొత్త పనులపై ఆసక్తి చూపడం లేదు. త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం. **-జబ్బార్‌మియా, పురపాలిక కమిషనర్, గుత్తి**

శబరిమలైలో భక్తులకు సౌకర్యాలేవీ?

మాలధారులతో కలిసి ధర్నా చేస్తున్న భాజపా నాయకులు

గుంతకల్లు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి శబరిమలైకు వెళుతున్న అయ్యప్ప భక్తులకు కేరళ ప్రభుత్వం కనీస వసతులు కల్పించకపోవడం దారుణమని స్థానిక భాజపా నాయకులు మండిపడ్డారు. వారు శనివారం అయ్యప్ప మాలధారులతో కలిసి కేరళ ప్రభుత్వ తీరును నిరసిస్తూ డీఆర్ఎం కార్యాలయం రోడ్డులో నిరసన ప్రదర్శన జరిపి, ఇనిస్టిట్యూట్ కూడలిలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేరళ ప్రభుత్వం, పోలీసులు భక్తులతో అమర్యాదగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే తాగునీరు, భోజన సౌకర్యాలతో పాటు వసతి గదులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో భాజపా పట్టణాధ్యక్షుడు రమేశ్, కార్యదర్శి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారానికి ఆదేశం

సీఐతో కేసుల వివరాలు తెలుసుకుంటున్న ఏఎస్పీ రోహిత్‌కుమార్‌చౌదరి

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతంగా చేపట్టి ముగించాలని సీఐ, ఎస్సైలను తాడిపత్రి ఏఎస్పీ రోహిత్‌కుమార్‌చౌదరి ఆదేశించారు. ఆయన శనివారం పెద్దవడుగూరులోని పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా పెండింగ్ కేసులు, రౌడీషీటర్ల వివరాలపై ఆరా తీశారు. కేసులన్నీ పరిష్కరించాలని, మిస్సింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టం చేశారు. పోలీసు సిబ్బంది సంఖ్య, ఏయే గ్రామాలకు ఎవరిని కేటాయించారు తదితరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సీఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు, ఏఎస్సై మధుసూదనరావు తదితరులున్నారు.

మిషన్ శక్తి సంబల్‌పై అవగాహన

మానవహారం నిర్మించిన విద్యార్థినులు

తాడిపత్రి, న్యూస్‌టుడే: కేంద్రం బాలికల సంరక్షణకు ప్రవేశపెట్టిన మిషన్ శక్తి సంబల్ పథకం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని సీడీపీఓ సాజిదాబేగం అన్నారు. మండలంలోని సజ్జలదిన్నె ఉన్నత పాఠశాలలో జరిగిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళల భద్రత, సాధికారతకు కేంద్రం పెద్దపీట వేస్తోందని చెప్పారు. ఈ పథకం కింద బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేస్తారన్నారు. బాలల హక్కులు, విద్యార్థుల డ్రాపవుట్, మహిళల భద్రతకు సంబంధించిన హెల్ప్‌లైన్ల నంబర్లు ఉంటాయని తెలిపారు. బేటీ బచావో..బేటీ పడావో పథకం గురించి వివరించారు. అనంతరం గ్రామంలో విద్యార్థినులు అవగాహన ర్యాలీ చేపట్టి మానవహారం నిర్మించారు. కార్యక్రమాలను పర్యవేక్షకులు ఉమాదేవి, లక్ష్మీదేవి, రామలక్ష్మీ తదితరులు పర్యవేక్షించారు.

నేరాలకు దూరంగా ఉండండి

మాట్లాడుతున్న న్యాయమూర్తి రాజశేఖర్

గుత్తి, న్యూస్‌టుడే: రిమాండు ఖైదీలు సత్ప్రవర్తన అలవర్చుకోవాలని, నేరాలకు దూరంగా ఉండాలని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి రాజశేఖర్ సూచించారు. ఆయన శనివారం గుత్తిలోని ప్రత్యేక జైలును సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలకు పలు సూచనలు చేశారు. చిన్న చిన్న సమస్యలతో నేరాలకు పాల్పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోరాదన్నారు. తప్పులు చేసి జైలుపాలైతే కుటుంబాలు అల్లకల్లోలమవుతాయన్నారు. జైల్లోనే పరివర్తన పొంది బయటకు వచ్చిన తర్వాత మంచిగా జీవించాలని కోరారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ మహేశ్వరుడు, కోర్టు ఉద్యోగి సాదిక్‌వలి, న్యాయవాది సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి జాబ్‌కార్డులపై గ్రామసభ

పామిడి, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో ఎన్ఆర్ఈజీఎస్ జాబ్‌కార్డు, ఈకేవైసీ, కొత్త జాబ్‌కార్డులపై అవగాహన కల్పించినట్లు శనివారం ఏపీవో ఆదినారాయణమ్మ తెలిపారు. జాబ్‌కార్డులకు సంబంధించి ఈకేవైసీ తదితరాల వివరాలు సక్రమంగా ఉంటే పది రోజుల్లో జారీ చేసేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. సభల్లో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఉపాధి పథకం సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తుల ఆహ్వానం

యాడికి, న్యూస్‌టుడే: కొత్త ఇళ్లకు అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు సూచించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో శనివారం రెవెన్యూ, పంచాయతీ, గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో పీఎం ఆవాస్ యోజన పథకం పురోగతిపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దారు కె.ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు ఉన్నవారు ఈ నెల 30 తేదీలోపు దరఖాస్తులు అందించాలన్నారు. వాటిని పరిశీలించిన తర్వాత పట్టా మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో శశికళ, గృహ నిర్మాణ శాఖ ఏఈ లోకేశ్, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్ అమలు తగదు

పొట్టిశ్రీరాములు కూడలి వద్ద నినాదాలు చేస్తున్న నిరసనకారులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: లేబర్ కోడ్స్ అమలు ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలంటూ సీఐటీయూ, ఏఐటీయూసి, ఐఎఫ్‌టీయూ సంఘాలు శనివారం పొట్టి శ్రీరాములు కూడలి వద్ద ధర్నా చేపట్టాయి. ఈ సందర్భంగా సంఘాల నాయకులు నాగరాజు, ఈశ్వరయ్య, సురేశ్, రామదాసు తదితరులు మాట్లాడారు. కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్స్‌ను అమలు చేయాలని కేంద్రం చూడటం దారుణమన్నారు. ఈ చట్టాలు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉన్నాయని ఆరోపించారు. వీటిని రద్దుచేసి 29 కార్మికుల చట్టాలను అమలు చేయాలని కోరారు.

డ్రైనేజీ లేక అవస్థలు

మండలంలోని క్రిష్టిపాడులో ప్రధాన రోడ్డుపై మురుగు నీరు పారుతుండడంతో భరించలేని దుర్వాసన వస్తోంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీటిని రోడ్డుపైకి వదిలేస్తున్నారు. పాదచారులు, వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. పాలకులు, అధికారుల దృష్టికి సమస్య తెచ్చినా స్పందించడం లేదు. ఇప్పటికైనా మురుగునీటిని డ్రైనేజీ కాలువలకు మళ్లించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, పెద్దవడుగూరు

లోక్‌అదాలత్ విజయవంతం చేద్దాం

పోలీసు అధికారులతో చర్చిస్తున్న న్యాయమూర్తి మంజుల

గుంతకల్లు, న్యూస్‌టుడే: వచ్చే నెల 13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడానికి పోలీసు అధికారులు, న్యాయవాదులు సహకరించాలని గుంతకల్లు జ్యుడీషియల్ మొదటి తరగతి న్యాయమూర్తి ఎం.మంజుల కోరారు. ఆమె శనివారం అదాలత్ నిర్వహణపై జరిగిన సమావేశంలో పాల్గొని పలు సూచనలు చేశారు. కక్షిదారులు రాజీపడదగ్గ కేసులను గుర్తించి అదాలత్‌లో పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. ఇందుకు సంబంధించి రికార్డులు, కక్షిదారులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈసారి ఎక్కువ సంఖ్యలో కేసులు పూర్తయ్యేలా చూడాలన్నారు. సమావేశంలో న్యాయవాదులు, సివిల్, జీఆర్పీ, ఆర్‌పీఎఫ్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

స్వదేశీ వస్తువులే ముద్దు

గుంతకల్లు, న్యూస్‌టుడే: ప్రజలు స్వదేశీ వస్తువులనే వాడాలని, కొనాలని భాజపా నాయకులు కోరారు. వారు శనివారం స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీ, పాత గుంతకల్లులో 'ఇంటింటా స్వదేశీ' నినాదంతో ప్రచారం చేపట్టారు. విదేశీ వస్తువుల కొనుగోలుతో దేశంపై ఆర్థిక భారం పడుతుందని మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి అన్నారు. స్వదేశీ వస్తువులను కొనుగోలు చేస్తే స్థానికులకు ఉపాధి లభిస్తుందని, దీనివల్ల నిరుద్యోగ సమస్య కొంత పరిష్కారమవుతుందని వివరించారు. దేశ ఉత్పత్తులనే కొనుగోలు చేస్తామంటూ ప్రజలతో ప్రమాణాలు చేయించారు. కార్యక్రమంలో భాజపా నాయకులు సూర్యనారాయణ, లక్ష్మీదేవి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణాలకు అనుమతి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: శింగనమల నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో రూ.4 కోట్లతో సీసీ రహదారుల నిర్మాణ పనులకు కలెక్టర్ నుంచి పరిపాలన అనుమతులు మంజూరైనట్లు పంచాయతీరాజ్ ఇంజినీరు మద్దిలేటి తెలిపారు. ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో 79 పనులకుగానూ 7.5 కిలోమీటర్ల మేర సీసీ రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. త్వరలోనే ఉపాధి హామీ పథకం నిధులతో పనులు మొదలు పెడతామన్నారు.

'కేంద్రీకృత వంటశాలలు వద్దు'

గుత్తి, న్యూస్‌టుడే: కేంద్రీకృత వంటశాలల ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమణి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రమేశ్ కోరారు. వారు శనివారం గుత్తిలో మధ్యాహ్న భోజన నిర్వాహకులతో సమావేశమై మాట్లాడారు. ఎక్కడో ఆహార పదార్థాలు వండి పాఠశాలలకు తరలించడం తగదన్నారు. ప్రభుత్వ నిర్ణయం విద్యార్థులకు తాజా భోజనాన్ని దూరం చేస్తుందన్నారు.

వృత్తివిద్య నైపుణ్యాల పోటీల్లో ప్రతిభ

యల్లనూరు (పుట్లూరు), న్యూస్‌టుడే: జిల్లాస్థాయిలో జరిగిన వృత్తివిద్య నైపుణ్యాల పోటీల్లో యల్లనూరు మండలం తిమ్మంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభచాటారు. బుక్కరాయసముద్రంలోని కేజీబీవీ పాఠశాలలో పోటీలు జరిగాయి. రీటైల్ ట్రేడ్ విభాగంలో తిమ్మంపల్లి విద్యార్థులు నందకిశోర్ ప్రథమ స్థానాన్ని, కాంతమ్మ జట్టు విజేతగా నిలిచిందని ప్రధానోపాధ్యాయుడు గోపాల్‌రెడ్డి తెలిపారు. వీరు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. విజేతలను వృత్తివిద్య శిక్షకుడు వెంకటేష్, ఎంఈఓ పరమేశ్వరరెడ్డి తదితరులు అభినందించి జ్ఞాపికలు అందజేశారు.

విజేతలకు జ్ఞాపికలు ఇస్తున్న ఉపాధ్యాయులు

క్రైం కార్నర్

ప్రమాదంలో కూలీ మృత్యువాత

గుంతకల్లుపట్టణం: గుంతకల్లు గ్రామీణ మండలం పులగుట్టపల్లి చిన్నతండాకు చెందిన రైలు కూలీ శీనానాయక్(39) అనంతపురంలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. గ్రామీణ ఎస్సై రాఘవేంద్రప్ప తెలిపిన వివరాల మేరకు.. శీనానాయక్ శుక్రవారం ఓ కర్షకుడి పొలంలో టమాటా కూలీ పనులకు వెళ్లాడు. ఇంటికి వచ్చి భోజనం ముగించి సాయంత్రం 4గంటల సమయంలో తిరిగి పొలానికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా అదుపుతప్పి కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం గుంతకల్లు ప్రాంతీ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రిలో చేర్పించారు. మృతుడి భార్య లక్ష్మీబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

రెచ్చిపోతున్న తీగల దొంగలు

నార్పల, న్యూస్‌టుడే: మండలంలో కొన్ని రోజులుగా విద్యుత్తు తీగల దొంగలు రెచ్చిపోతున్నారు. రైతుల వ్యవసాయ మోటార్లకు అమర్చుకున్న తీగలను రాత్రికి రాత్రే కత్తిరించి చోరీ చేస్తున్నారు. ఒక్క శనివారం రాత్రే నార్పల శివారులో ఎల్లప్ప, రామాంజనేయులు అనే కర్షకుల పొలాల్లో అయిదు మోటార్లకు ఏర్పాటు చేసుకున్న తీగలను దొంగలు కత్తిరించి ఎత్తుకెళ్లారు. తిరిగి తీగలను కొనాలంటే ఆర్థిక భారం పడుతుందని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. పోలీసులు స్పందించి దొంగలను పట్టుకోవాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు.

త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

గార్లదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని గుడ్డాలపల్లి సమీప జాతీయ రహదారిపై శనివారం త్రుటిలో పెనుప్రమాదం తప్పింది. కల్లూరు నుంచి అనంతపురం వెళ్తున్న కారు, అదేవైపు నుంచి వస్తున్న లారీ ఢీకొన్నాయి. కారులో ఉన్న ఐదుగురు ప్రయాణికులు ప్రాణాలతో బయటపడడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఆ సమయంలో ఇతర వాహనాలు రాకపోవడంతో భారీ ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

చోరీ కేసు నమోదు

యాడికి: మండలంలోని దైవాల మడుగు సమీపంలోని ఓ గనిలో బ్యాటరీల చోరీపై శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు. మూడు రోజుల క్రితం కిష్టిపాడు గ్రామానికి చెందిన రజాక్‌వలి తన హిటాచి వాహనాలు నిలిపి ఉంచగా, ఇద్దరు దొంగలు బ్యాటరీలు ఎత్తుకెళ్తూ గ్రామస్థులకు దొరికారు. దీనిపై రజాక్‌వలి ఫిర్యాదు మేరకు కేసు పోలీసులు కేసు నమోదు చేశారు.

వీఆర్వోపై దాడి: ఒకరి అరెస్టు

తాడిపత్రి, న్యూస్‌టుడే: మండలంలోని అయ్యవారిపల్లి గ్రామం వద్ద 14న వీఆర్వో రామాంజనేయులుపై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. దీనికి సంబంధించి ప్రవీణ్‌కుమార్ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు సీఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. వీఆర్వో రామాంజనేయులు ద్విచక్రవాహనంపై వస్తూ తమ ఇన్నోవా కారును ఢీకొన్నాడన్న కారణంతో ఐదుగురు దాడి చేశారని సీఐ చెప్పారు. మిగిలిన నలుగురు పరారీలో ఉన్నారని, నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

మట్టి తరలింపు వాహనాలకు జరిమానా

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: పెద్దవడుగూరు సమీపంలోని కొండ, నెలగొండ రాయుడి ఆలయ భూముల నుంచి ఎర్రమట్టిని తరలించే వాహనాలకు జరిమానా విధించినట్లు తహసీల్దారు ఉషారాణి శనివారం తెలిపారు. పలు పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా రెవెన్యూ, భూగర్భ గనుల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మట్టిని తరలిస్తున్న ప్రాంతాలను గుర్తించారు. రెండు చోట్ల అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లకు ఒక్కోదానికి రూ.2వేలు చొప్పున, జేసీబీకి రూ.10వేలు జరిమానా విధించినట్లు ఆమె తెలిపారు. మళ్లీ మట్టి తరలిస్తున్నట్లు తెలిస్తే వాహనాలను జప్తు చేస్తామని ఆమె హెచ్చరించారు.

కల్లూరు-1 ఎంపీటీసీ సభ్యురాలి మృతి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎగువపల్లి గ్రామానికి చెందిన కల్లూరు-1 ఎంపీటీసీ సభ్యురాలు జయలక్ష్మి(45) అనారోగ్య కారణాలతో శనివారం మృతి చెందారు. ఆమె మృతిపట్ల వైకాపా మండల కన్వీనర్ ఎల్లారెడ్డి, ఉప ఎంపీపీ రామ్మోహన్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసులు, బాలిరెడ్డి తదితరులు సంతాపం తెలిపారు.

బాలల సంరక్షణే ఆర్డీటీ ధ్యేయం

మాట్లాడుతున్న విశాల ఫెర్రర్

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: జిల్లాలో బాలల సంరక్షణకు ఆర్డీటీ ఏళ్లుగా కృషి చేస్తోందని ఆ సంస్థ మహిళా సాధికారత విభాగం డైరెక్టర్ విశాల ఫెర్రర్ అన్నారు. అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బధిరుల పాఠశాలలో నిర్వహించిన వేడుకలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆర్డీటీ 50 ఏళ్లుగా బాలల హక్కుల కోసం పనిచేస్తోందని గుర్తుచేశారు. బధిరులు, బుద్ధిమాంద్య విద్యార్థులకు ప్రత్యేక పాఠశాలలు నడుపుతోందన్నారు. అనంతరం బాలలు ప్రదర్శించిన నాటికలు, నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో సంస్థ అధికారులు మంజునాథ్, హేమలత, అరుణ, గీత, ఆదినారాయణ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నాసా ప్రాజెక్టు కిట్ల అందజేత

తాడిపత్రిలోని కాలువగడ్డ వీధిలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులకు నాసా ప్రాజెక్టులు చేపట్టేందుకు అవసరమైన కిట్లను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మధుకుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పిల్లలకు నాసా ప్రాజెక్టులపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని వల్ల వారిలో దాగిన సృజనాత్మకత బయటకొస్తుందన్నారు. కార్యక్రమంలో ఏజీఎం సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు రాధాకృష్ణ, అక్బర్, నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, తాడిపత్రి

రంగుమారిన తాగునీరు

పట్టణంలోని అంబేడ్కర్‌నగర్‌లో కలుషిత తాగునీరు సరఫరా అవుతోందని కాలనీవాసులు వాపోయారు. పురపాలిక రెండు రోజులకోసారి నీరు వదలుతోందని, ఉదయం సమయంలో కుళాయిల నుంచి వచ్చే నీరు రంగు మారడంతో పాటు దుర్వాసన వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నీటిని తాగితే రోగాల బారిన పడే ప్రమాదం ఉందని, పురపాలిక అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై మున్సిపల్ ఏఈ తేజ మాట్లాడుతూ కాలనీలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. -న్యూస్‌టుడే, తాడిపత్రి

వైకుంఠ సమారాధన

కీ॥శే॥ శ్రీమతి మంచికంటి రామతులశమ్మ గారు
జననం: 1952 మరణం: 2025

చక్కని పలకరింపుతో అందరినీ ఆదరిస్తూ..
బాధ్యతాయుతమైన కుటుంబ నడవడిక, ఉన్నతమైన
భావాలు, నిబద్ధతగల మీ జీవనశైలి మాకు మార్గదర్శకం.
మీ ఆకస్మిక మరణం మాకు తీరనిలోటు. దైవ సన్నిధికి చేరిన
మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ..

భర్త: మంచికంటి క్రిష్ణరంగయ్య
సాయిరంగా మెటల్స్ స్టోర్, గుంతకల్లు

కుమారులు - కోడళ్లు
మంచికంటి సత్యరంగ ప్రసాద్ - లక్ష్మీరాధిక
మంచికంటి సాయిరంగ ప్రసాద్ - అన్నపూర్ణ
అల్లుడు: పి.సతీష్ - కూతురు: పి.శ్రీవాణి
మరియు మనుమళ్లు, మనుమరాళ్లు
బంధుమిత్రులు, కుటుంబసభ్యులు

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

శబరిమల యాత్రికులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: శబరిమలకు వెళ్లే యాత్రికులు కచ్చితంగా కొన్ని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి ప్రకటనలో తెలిపారు. స్వాములు నదుల్లో స్నానాలు చేసే సమయంలో ముక్కులోకి నీరు చేరకుండా చూసుకోవాలన్నారు. ముక్కులోకి నీరు వెళ్లకపోతే ఇన్ఫెక్షన్లు వ్యాప్తి చెందవని వెల్లడించారు. యాత్రకు వెళ్లే కొద్దిరోజుల ముందే నడకతో పాటు కొన్ని వ్యాయామాలు చేయటం అలవాటు చేసుకోవటం ఉత్తమమని తెలిపారు. తీర్థయాత్ర సమయంలో గోరువెచ్చని నీరు మాత్రమే తాగాలని, ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, అలాగే తాజాగా వండిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకుండా టాయిలెట్లను ఉపయోగించుకోవాలన్నారు.

పారా మిలిటరీ మాజీ సైనికుల సమస్యలు పరిష్కరించాలి

తపోవనం: ఉమ్మడి జిల్లా పారా మిలిటరీ మాజీ సైనికుల సంఘం సర్వసభ్య సమావేశాన్ని శనివారం ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించారు. వార్షిక నివేదిక, జమా ఖర్చులను ఆమోదించి సమస్యలపై చర్చించారు. సంఘం అధ్యక్షుడు రాముడు, కార్యదర్శి ఎస్సీ బోస్‌లు మాట్లాడుతూ పారా మిలిటరీ మాజీ సైనికుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యోగ విరమణ తర్వాత మాజీ సైనికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని వాపోయారు. అర్హులైన వారికి ఇంటిపట్టాలు, గన్ లైసెన్సులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సంయుక్త కార్యదర్శి జి.వేణుగోపాల్, కోశాధికారి కృష్ణారెడ్డి, సభ్యులు ఇమాముద్దీన్, గోపాల్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

లక్ష్మీనగర్: 9849771687
అరవింద్‌నగర్: 8008573004
రాప్తాడు: 6304766286

సమస్య: రాంనగర్ సిద్ధార్థ ఉద్యానం సమీపంలో రోడ్డు మీద చెత్త వేస్తున్నారు. - **మహేష్**
సమాధానం: చెత్తను తొలగిస్తాం. అక్కడ వేయకుండా చర్యలు తీసుకుంటాం.

సమస్య: అశోక్‌నగర్ రెండో క్రాస్‌లో చెత్త కుప్పగా పోసి నిప్పు పెడుతున్నారు. - **ప్రసాద్**
సమాధానం: చెత్తకు నిప్పు పెడితే చర్యలు తీసుకుంటాం.

సమస్య: ప్రకాష్‌రోడ్డులోని మొదటి క్రాస్‌లో కాలువ శుభ్రం చేయడం లేదు. - **రవీంద్ర**
సమాధానం: శుభ్రం చేయిస్తాం.

(పై ప్రశ్నలకు నగరపాలక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి నరసింహ సమాధానాలు ఇచ్చారు.)

– న్యూస్‌టుడే, అశోక్‌నగర్, కమలానగర్

కేసులు పెడుతున్నా.. తగ్గేదేలా!

కుళ్లిన పండ్లతో రసాలు, నాసిరకం మిఠాయిలు

అరవిందనగర్, కమలానగర్, న్యూస్‌టుడే: సాయంకాలం చల్లగా పండ్ల రసాలు తాగాలనిపిస్తుంది. వీటిని తయారు చేసే తీరు చూస్తే కంగారు పడాల్సిందే. కొందరు శీతలపెట్టెల్లో రోజుల తరబడి నిల్వ చేసి, కుళ్లిపోయి దుర్వాసన వస్తున్నా నగరంలో కొన్నిచోట్ల బొప్పాయి పండ్లతో జ్యూస్ తయారు చేసి అమ్ముతున్నారు. ఎండిన చీనీ పండ్లతో జ్యూస్ తయారు చేసి అమ్ముతున్నారు. నాసిరకం ఆహార పదార్థాలు, పానీయాలు తయారు చేసి విక్రయిస్తున్న తీరు తనిఖీల్లో బయటపడింది.

శీతల పెట్టెలో కుళ్లిపోయిన బొప్పాయి పండ్ల ముక్కలు

అనుమతులు లేనివే ఎక్కువ

అక్టోబరు 22న సాయినగర్ ఆరో క్రాస్‌లో లస్సీడే దుకాణంలో శీతల పెట్టెలో కాలం చెల్లిన ఆహార పదార్థాలు, కుళ్లిన పండ్ల ముక్కలు నిల్వ చేసిన వ్యాపారిపై కేసు నమోదు నమోదైంది. అక్టోబరు 11న అబు ఓక్‌నగర్లో భరత్ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నిర్వాహకుడు అనుమతి తీసుకోకుండా వ్యాపారం చేయడమే కాకుండా, వంటల్లో వాడుతున్న నాసిరకం అల్లం వెల్లుల్లి పేస్ట్ నమూనా తీసి నాణ్యత పరీక్షకు పంపారు. నాణ్యత లేని నీటిని విక్రయిస్తున్న ఓం శ్రీ సాయి ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ నిర్వాహకుడిపై కేసు నమోదు అయింది. సెప్టెంబరు 19న మనపల్లె నాటుకోడి, ఉమేశ్, మున్నీర్, మోహన్, షఫీ, ఇర్ఫాన్ చికెన్, మటన్ సెంటర్లలో అధికారులు తనిఖీ చేసి, అనుమతి తీసుకోకుండా విక్రయాలు సాగిస్తున్న నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. ఇన్ని విధాలుగా కేసులు నమోదవుతున్నా నగరంలో ఆహార భద్రత విషయంలో ఇంకా చేయాల్సింది ఎంతో ఉందని అర్థం అవుతోంది.

నగరంలో మిఠాయి తయారీ దుకాణంలో పరిశీలిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు

ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు తనిఖీలు :	70
జిల్లా జేసీ కోర్టులో నాసిరకం ఆహార పదార్థాలు అమ్మిన కేసులు	25
నాసిరకం మాంసం, పండ్ల రసాలు విక్రయించిన వారిపై కేసులు	10

నూతన సంఘం సభ్యులను సన్మానిస్తున్న ఏజెంట్లు

సంఘం బలోపేతానికి కృషి

అరవిందనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : జీవిత బీమా శాఖ ఏజెంట్ల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడానికి సంఘం అండగా ఉంటుందని ఆ సంఘం నూతన అధ్యక్షుడు ఆదిశేషయ్య, ప్రధాన కార్యదర్శి సి.జగదీశ్ పేర్కొన్నారు. నగరంలోని ఎల్ఐసీ-2 కార్యాలయంలో 11వ సర్వసభ్య సమావేశం ముగిసిన అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏజెంట్ల సంఘం బలమైందని, పాలసీలపై జీఎస్టీ పన్ను భారం తొలగించడానికి సంఘం కేంద్ర ప్రభుత్వంతో పోరాడి, విజయం సాధించిందని గుర్తు చేశారు. జాతీయ సంఘం నాయకులు నారాయణరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, క్రిష్టారెడ్డి, జై భారత్‌రెడ్డి, మారెన్న, నారాయణస్వామి, జనార్దన, బాలరాజు తదితరులు నూతన కార్యవర్గ సభ్యులను సత్కరించారు.

12 మండలాల్లో జల్లులు

అనంతపురం(వ్యవసాయం): తుపాన్ ప్రభావంతో రెండు రోజులుగా ఆకాశం మేఘావృతమై మబ్బులు కమ్ముకుంది. శుక్రవారం రాత్రి జిల్లాలోని 12 మండలాల్లో జల్లులు పడ్డాయి. జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో వాతావరణ మార్పులతో జల్లులు పడటంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ప్రధానంగా తాడిపత్రి మండలంలో 8.4 మి.మీ.లు, వజ్రకరూరులో 7.2, యాడికిలో 6.0, రాప్తాడు, కళ్యాణదుర్గం, కుందుర్పి, యల్లనూరు, బ్రహ్మసముద్రం, పెద్దవడుగూరు, గుత్తి, పెద్దపప్పూరు, పామిడి తదితర మండలాల్లో జల్లులుపడ్డాయి. శనివారం జిల్లాలో పగటిపూట పలు మండలాల్లో చిరుజల్లు కురిసినట్లు జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి అశోక్‌కుమార్ తెలిపారు. ఆయా ప్రాంతాల్లోని పంటలకు కొంత వరకు ఊరట కలిగిందని రైతులు చెబుతున్నారు. రానున్న రోజుల్లోనూ వాతావరణ పరిస్థితుల్లో మార్పులు వచ్చే అవకాశం ఉంటుంది.

మాంటిస్సోరి పాఠశాలలో విజేతలకు బహుమతులు అందించిన కార్యదర్శి మాధవి, ప్రిన్సిపల్ పద్మావతి

రాజేంద్ర నగరపాలకొన్నత పాఠశాలలో విజేతలతో ఉపాధ్యాయులు

ప్రతిభా పోటీలతో విజ్ఞాన వికాసం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే : ప్రతిభా పాటవ పోటీలతో విద్యార్థుల్లో విజ్ఞానవికాసం పెంపొందుతుందని పలువురు ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం నగరంలోని మాంటిస్సోరి పాఠశాల, బుద్ధపునగరలోని రాజేంద్ర నగరపాలకొన్నత పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు.

విజేతలు వీరే: మాంటిస్సోరి పాఠశాలలో జరిగిన పోటీల్లో 9వ తరగతి విద్యార్థి తన్విక ప్రథమ, 8వ తరగతి విద్యార్థిని ఆదితా సుల్తానా ద్వితీయ, 10వ తరగతి విద్యార్థిని పల్లవి తృతీయ బహుమతులు దక్కించుకున్నారు. విజేతలకు పాఠశాల కార్యదర్శి మాధవి, ప్రిన్సిపల్ పద్మావతి బహుమతులు అందజేశారు. ● రాజేంద్రనగరపాలకొన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో 10వ తరగతి విద్యార్థిని మేఘన ప్రథమ, 9వ తరగతి విద్యార్థిని గణన దీపిక ద్వితీయ, 10వ తరగతి విద్యార్థిని ఉమామహేశ్వరి తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు ఉపాధ్యాయులు సురేష్, వేణాంగిణి, జ్యోతి బహుమతులు అందజేశారు.

నేడు ఏడువేల మందికి నారాయణ సేవ

అనంత సాంస్కృతికం: సత్యసాయి శత జయంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నగరంలోని నాలుగు ప్రధాన సెంటర్లలో భారీస్థాయిలో 7 వేల మందికి నారాయణ సేవ (అన్నదానం) నిర్వహిస్తున్నట్లు సత్య జ్యోతి ట్రస్టు సభ్యులు తెలిపారు. సమితి జిల్లా అధ్యక్షుడు రామచంద్రమూర్తి, కన్వీనర్ నరసింహా, సమితి సభ్యులు మాట్లాడుతూ సత్యసాయి శత వసంతాల వేడుకల్లో జిల్లా కేంద్రంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఆదివారం తెల్లవారుజామున 5.15కు ఓంకార సుప్రభాతంతో మొదలు పెట్టి భారీస్థాయిలో నగర సంకీర్తన నిర్వహిస్తారు. 11గంటల నుంచి 2.30వరకు సుభాష్‌రోడ్డులోని ఆఫీసర్స్ క్లబ్ ఎదురుగా 3500 మందికి, తపోవనం కూడలిలో 1500 మందికి, రుద్రంపేట బైపాస్ సమీపాన, పాతూరు కస్తూర్బా పాఠశాలలో వెయ్యిమందికి చొప్పున నారాయణసేవ జరుగుతుందన్నారు.

పేద విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల అందజేత

అనంతపురం(శ్రీనివాసనగర్): అనంత నగరంలో నివసిస్తున్న లక్ష్మీనారాయణ కుమారులు నరేష్, అనిల్ అనే ఇంజినీరింగు విద్యార్థులకు శనివారం 'అమ్మ' సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తరిమెల రమణారెడ్డి ల్యాప్‌టాప్‌లు అందజేశారు. ఇంజినీరింగ్ మొదటి సంవత్సరానికి చెందిన స్టడీ మెటీరియల్ కూడా పంపిణీ చేశారు. ముమ్ముందు విద్యార్థులకు తగిన సహకారం అందిస్తామని రమణారెడ్డి వారికి భరోసా కల్పించారు.

తెదేపా బూత్ కన్వీనర్ బహిష్కరణ

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : అనంతపురం నగరంలోని గుల్జార్‌పేటకు చెందిన అబ్దుల్‌గఫూర్ తెదేపాలో బూత్ కన్వీనర్‌గా ఉంటూ పార్టీ నిర్ణయాలను ఉల్లంఘించినట్లు ఫిర్యాదులు అందాయి. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి, వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు రుజువు కావడంతో పార్టీ నుంచి అబ్దుల్ గఫూర్‌ను బహిష్కరించామని తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

రాప్తాడు, న్యూస్‌టుడే : రాప్తాడు మండలం మాంటిస్సోరి ఎల్జెట్ విద్యార్థి ఫుట్‌బాల్ క్రీడలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ సమీర్,ఎండీ కృష్ణ భరత్ తెలిపారు. 9వ తరగతి చదువుతున్న మునిముతుమ్ సింగ్ అండర్-14 కేటగిరీలో మదనపల్లెలో జరిగిన రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన చూపారన్నారు. మునిముతుమ్ సింగ్, కోచ్ శేఖర్‌ను ప్రిన్సిపల్ ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

మునిముతుమ్ సింగ్

నగరంలో ఈనాడు

కమలానగర్, న్యూస్‌టుడే : నగరంలోని ఆఫీసర్స్ క్లబ్‌లో సాయంత్రం 5.30కు అతిలోక సుందరి శ్రీదేవి మ్యూజికల్ నైట్ జరగనుంది.

కొలువులకు విద్యార్థుల ఎంపిక

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. రెనాల్ట్ నిస్సాన్, టాటా మోటార్స్ చెన్నై వారు నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో పలువురు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. బీటెక్ మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ చదువుతున్న విద్యార్థులు హాజరయ్యారు. రెనాల్ట్ నిస్సాన్ సంస్థ 68 మందిని, టాటా మోటార్స్ సంస్థ 37 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశాయి. వీరిని కళాశాల ఛైర్మన్ అనంతరాముడు, వైస్‌ఛైర్మన్ రమేష్‌నాయుడు, ప్రిన్సిపల్ కె.శ్రీనివాసులు, నైపుణ్యాభివృద్ధి సంస్థ డైరెక్టర్ ఎం.సురేంద్రనాయుడు, పలువురు అధ్యాపకులు అభినందించారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డులో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు గాయపడ్డారు. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. చంద్రబాబుకొట్టాలకు చెందిన ఈశ్వరయ్య, రామాంజనేయులు ద్విచక్ర వాహనంపై రుద్రంపేట వైపు వెళ్తుండగా, వెనుక వైపు నుంచి లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరికీ రక్తగాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

రాజస్థాన్ వాసి అదృశ్యంపై ఫిర్యాదు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే : రైలులో బెంగళూరుకు వెళ్తున్న రాజస్థాన్ వాసి అనంతపురం రైల్వే స్టేషన్‌లో దిగి అదృశ్యమయ్యాడు. త్రీటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రాజస్థాన్ రాష్ట్రం జుంజున్ జిల్లా చూడేళ్ల గ్రామానికి చెందిన మహేంద్రసింగ్ ఈ నెల 17న ముగ్గురు మిత్రులతో కలిసి స్వగ్రామం నుంచి రైల్లో బెంగళూరుకు బయలుదేరారు. 19వ తేదీన రైల్వే స్టేషన్‌లో దిగి మళ్లీ రైలు ఎక్కలేదు. ఆ తర్వాత కూడా ఇటు బెంగళూరుకు కానీ, అటు సొంతూరికి కానీ వెళ్లలేదు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బంధువులు, తెలిసినవారి వద్ద ఆరా తీశారు. ఆచూకీ లభించకపోవడంతో అతని భార్య చిత్తాదేవి శనివారం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

లేబర్ కోడ్ ఉత్తర్వులపై నిరసన

ఆజాద్‌నగర్ (అనంతపురం),న్యూస్‌టుడే: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెస్తూ గత శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చిందని, వాటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఉత్తర్వులను నిరసిస్తూ శనివారం నగరంలోని గడియార స్తంభం వద్ద నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాలుగు లేబర్‌కోడ్‌లకు సంబంధించిన ప్రతులను దహనం చేశారు. సీఐటీయూ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగేంద్రకుమార్, రాజారెడ్డిలు మాట్లాడారు. నాయకులు రాజేశ్, వెంకటనారాయణ, కృష్ణుడు, నాగభూషణం, రమాదేవి, చిరంజీవి, నాయుడు, మనోహర్, విశ్వనాథ్, రాజమోహన్ తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్ ప్రతులను దహనం చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

'ఆపరేషన్ కగార్ తక్షణమే ఆపాలి'

ఆర్కేనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : 'ఆపరేషన్ కగార్' పేరుతో మావోయిస్టులను బూటకపు ఎన్‌కౌంటర్లతో చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, తక్షణమే ఆపరేషన్ కగార్ ఆపేయాలని వామపక్షాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని గడియార స్తంభం వద్ద నిరసన తెలిపారు. మోదీ, అమిత్‌షాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి, రాఘవేంద్ర, తదితరులు మాట్లాడారు. మావోయిస్టులతో చర్చలు జరపకుండా పట్టుకుని కాల్చి చంపడం దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. ఇటీవల లొంగిపోయిన మావోయిస్టులను కోర్టులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. వామపక్ష నాయకులు వేమన, మల్లికార్జున, రాజారెడ్డి, శ్రీరాములు, రామకృష్ణ, లింగమయ్య, సంతోశ్, రాజేశ్, కుళ్లాయిస్వామి, చిరు, కృష్ణుడు పరశురాముడు, నాగరాజు, తబ్రేశ్, సురేశ్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న వామపక్ష శ్రేణులు

రూ.1.66 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం

ధవళేశ్వరం: అక్రమంగా తరలిస్తున్న 332.91 కిలోల గంజాయిని తూర్పుగోదావరి జిల్లా బొమ్మూరు పోలీసులు శనివారం రాత్రి దివాన్‌చెరువు జాతీయ రహదారిపై స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 1.66 కోట్లు ఉంటుందని ఎస్సై మురళీమోహన్ తెలిపారు. ఒడిశాలో కొనుగోలు చేసి కర్ణాటకకు అక్రమంగా రవాణా చేస్తున్నారన్న సమాచారంతో దివాన్‌చెరువులో వాహనాల తనిఖీ చేస్తుండగా కారు, వ్యానులో గంజాయిని గుర్తించామన్నారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇస్మాయిల్ షరీఫ్, మన్సూర్, సలీమ్‌తోపాటు అనంతపురానికి చెందిన మస్తాన్ అలీఖాన్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి నుంచి గంజాయి, కారు, వ్యాన్‌ని స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ1.66 కోట్లు ఉంటుందని ఎస్సై తెలిపారు.

సీపీఐ ఉత్సవాలు జయప్రదం చేయాలి

రాప్తాడు, న్యూస్‌టుడే : సీపీఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి పిలుపునిచ్చారు. శనివారం రాప్తాడు మండల కేంద్రంలోని బ్రహ్మంగారి గుడి దగ్గర రాప్తాడు నియోజకవర్గ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర మాట్లాడుతూ భాజపా ప్రభుత్వం అవలంబిస్తున్న బూటకపు ఎన్‌కౌంటర్లను తప్పుబట్టారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే శతజయంతి ఉత్సవాలకు అనంతపురం జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అధ్యాపకులతో విద్యార్థుల బృందం

రాజ్యాంగంపై అవగాహన అవసరం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే : న్యాయశాస్త్ర విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన ఎంతో అవసరమని విజయనగర న్యాయకళాశాల ప్రిన్సిపల్ రాఘవేంద్రచార్ పేర్కొన్నారు. రాజ్యాంగం దినోత్సవం పురస్కరించుకొని ఆ కళాశాలలో శనివారం క్విజ్ పోటీలు నిర్వహించారు. 9 బృందాలు పోటీల్లో పాల్గొన్నాయి. ఒక్కో బృందంలో ఆరుగురు విద్యార్థులున్నారు.

వైకాపా నేతల జోక్యం ఉపేక్షించం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే : నగరంలోని సచివాలయాల్లో ఉద్యోగులను వైకాపా నేతలు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పలువురు తెదేపా నాయకులు ఆరోపించారు. శనివారం నగరంలోని 50వ డివిజన్‌లో ఉన్న 72వ సచివాలయంలో వైకాపా కార్పొరేటర్ గురుశేఖర్‌బాబు అనుచరులు ఉద్యోగుల కుర్చీల్లో దర్జాగా కూర్చుని అక్కడ ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. సర్టిఫికెట్లు, ఇళ్ల పట్టాలు, రేషన్ కార్డులు ఇప్పిస్తామంటూ వైకాపా నాయకులు పేద ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సర్టిఫికెట్లకు డబ్బులు వసూలు చేస్తుంటే నగరపాలక అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో తెదేపా క్లస్టర్ బాధ్యుడు వన్నూరప్ప, రజక కార్పొరేషన్ డైరెక్టరు పరమేశ్వర్, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, తెదేపా నాయకులు అమిలినేని నరేంద్ర చౌదరి పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

అరవిందనగర్(అనంతపురం)న్యూస్‌టుడే: (అనంతపురం నగరం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లలో) టమాటాలు 40, రెండోరకం 20, ఉల్లిగడ్డలు 25, రెండోరకం 15, బంగాళాదుంపలు 40, మిరపకాయలు 25, బెండకాయలు 25, వంకాయలు 40, ముల్లంగి 35, బీట్‌రూట్ 40, బీరకాయలు 40, కాకరకాయలు 40, చౌళేకాయలు 40, క్యాప్సికం40, చిక్కుడుకాయలు 40, క్యారెట్60, బీన్స్ 50, క్యాబేజీ 35, అల్లం70.

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే : గంగ : **ప్రేమంటే,**. గౌరి : **కాంత,** గాయత్రి : **శిసు2023,** త్రివేణి : **కొదమసింహం,** నీలిమ : **ఆవారా,** తరంగిణి : **హ్యాపీ జర్నీ, మఫ్టీ పోలీస్,** తేజశ్విని : **పాంచ్ మినార్,** ఎస్వీ సినిమా : **రాజు వెడ్స్ రాంబాయి,** శాంతి : **12ఏ రైల్వేకాలనీ,** సుధా : **ది గర్ల్‌ఫ్రెండ్.**

చెట్టు కొమ్మలు తాకి.. ప్రమాదాలు రాజేసి



అనంతపురం (కమలానగర్), న్యూస్‌టుడే: నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు తీగలను చెట్టు కొమ్మలు అల్లుకొని ప్రమాదంగా ఉన్నాయి. వీటివల్ల కాలనీల్లో నిత్యం విద్యుత్తు అంతరాయాలు ఏర్పడుతున్నాయి. గాలులు వీచిన సమయంలో చెట్టు కొమ్మలు విద్యుత్తు తీగలకు తగిలి నిప్పురవ్వలు వస్తున్నాయి. ప్రజలు ఏ క్షణం ఏం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. అధికారులు ఇలాంటి ప్రమాదకర కొమ్మలను, తీగలను చొరవ తీసుకొని తొలగించాలని కోరుతున్నారు.

అరవిందనగర్‌లోని ప్రభుత్వ బాలికల వసతి గృహం ముందు ఉన్న విద్యుత్తు స్తంభం. నిత్యం వందల మంది విద్యార్థులు ఈ దారిలో వసతి గృహంలోకి రాకపోకలు సాగిస్తుంటారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా నిప్పురవ్వలు రేగి మీద పడే ఆస్కారం ఉంది.

రెండో రోడ్డులో విద్యుత్తు తీగలకు చెట్టు కొమ్మలు ప్రమాదకరంగా తాకుతున్నాయి. ఇదే చెట్టు కింద తాగునీటి శుద్ధజల యంత్రం ఉంది. ప్రజలు నిత్యం తాగునీటి కోసం వస్తుంటారు. గాలి వీచిన సమయాల్లో చెట్టు కొమ్మలు విద్యుత్తు తీగలకు తగులుతున్నాయి. జీసస్‌నగర్ చర్చి సమీపంలో ఇలా విద్యుత్తు స్తంభానికి చెట్టు తీగలు ప్రమాదంగా అల్లుకున్నాయి. రాత్రిళ్లు తరచు విద్యుత్తు అంతరాయం ఏర్పడుతోందని స్థానిక ప్రజలు వాపోతున్నారు.





(c) eenadu

బాల్యం.. వర్ణరంజితం

పసుపు రంగు దుస్తులు ధరించి.. పసుపు రంగులో ఉన్న పూలు, పండ్లు, ఇతర చిత్రాలతో కనిపిస్తున్న ఈ బాలలు మదనపల్లెలోని ఓ ప్రైవేట్ పాఠశాల చిన్నారులు. పసుపు దినోత్సవం(ఎల్లో డే)ను పురస్కరించుకుని వీరంతా శనివారం ఇలా కనిపించి సందడి చేశారు. ఈ సందర్భంగా రంగుల ప్రాధాన్యాన్ని బాలలకు ఉపాధ్యాయులు వివరించారు. **- న్యూస్‌టుడే, మదనపల్లె విద్య**

అధికారులం.. ఆదర్శంగా నిలుద్దాం

రాయచోటి, న్యూస్‌టుడే: మై స్కూల్.. మై ప్రైడ్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు జిల్లాలోని అధికారులు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ సూచించారు. రాయచోటి కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలలను దత్తత తీసుకున్న అధికారులు పర్యవేక్షణ సమయంలో గుర్తించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో గ్రహించి విద్యార్థులకు అవసరమైన సలహాలు, సూచనలు చేయాలన్నారు. సమావేశంలో డీఈవో సుబ్రహ్మణ్యం, కె.శ్రీనివాసరాజు, ఎంఈవోలు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు. ● ఆరోగ్య ప్రమాణాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కలెక్టర్ తెలిపారు. ప్రసూతి మరణాలకు తావివ్వరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. మలేరియా, డెంగీ కేసులు ఎక్కువ నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. సమావేశంలో డీఎంహెచ్‌వో లక్ష్మీ నరసయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఈనాడు అన్నమయ్య

పాలనంతా కపట జగన్నాటకం

గత ప్రభుత్వంలో ఇష్టారీతిన వ్యవహారం

అక్రమాలపై కడిగేసిన శాసన సభా పక్షం

నిధుల వినియోగం పైనా అభ్యంతరాలు

ఈనాడు, కడప: వైకాపా హయాంలో ప్రభుత్వ శాఖలను కొందరు వ్యక్తులు తమ స్వప్రయోజనాలకు వినియోగించుకున్నారు. ఈ అక్రమ వ్యవహారాలు మరిన్ని వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా జిల్లా పర్యటనకు వచ్చిన ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ నేతృత్వంలోని శాసన సభా పబ్లిక్ అండర్‌టేకింగ్ కమిటీ మరిన్ని గుర్తించింది. పలు శాఖల లోపాలను ఎత్తిచూపింది.

పులివెందులలో పర్యాటక శాఖ కొనుగోలు చేసిన ప్రైవేట్ భవనం

పర్యాటకులే లేరు.. కొనేశారు

గత ప్రభుత్వంలో పులివెందులలో విజయ హోమ్స్‌కు చెందిన క్లబ్ హౌస్‌ని పర్యాటక శాఖ రూ. 12.87 కోట్లతో కొనుగోలు చేసింది. పర్యాటక ప్రాంతమే కాని.. సందర్శకులు రాని చోట స్టార్ హోటళ్ల కొనుగోలు చేయడంపై అండర్‌టేకింగ్ కమిటీ పర్యాటక శాఖ అధికారుల్ని ప్రశ్నించగా సమాధానం లేదంటూ దాటవేశారు. పార్నపల్లె వద్ద పర్యాటక శాఖ హోటల్ ఏళ్లుగా పాడై కింద నిర్మించిన భవనం గురించి అధికారులకు సమాధానం లేకపోయింది.

ఆ ప్రశ్నలకు లేదు బదులు

యోగి వేమన విశ్వవిద్యాలయంలో రాజకీయ నేతల విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు న్యాయం అనే కమిటీ ప్రశ్నకు వీసీ సమాధానం చెప్పలేకపోయారు. విద్యార్థులకు కేటాయించిన సీట్లలో 42 శాతమే భర్తీ అవుతున్నాయి. విద్యార్థులు- అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది నిష్పత్తిలో భారీ వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఇష్టారాజ్యంగా అవసరానికి మించి పోస్టులు భర్తీ చేయడం పైనా నిలదీశారు. జిల్లాలోని రిజర్వేషన్లు పాటించకపోవడం, వైకాపా సానుభూతిపరులతో నింపేయడంపై కమిటీ మండి పడింది. ● ఆర్జీయూకేటీ వర్సిటీలో 60 మందికి గాను ఇద్దరు విద్యార్థులే ప్రవేశం పొందారు. వైవీయూ కింద ఉన్న ప్రొద్దుటూరు ఇంజినీరింగ్ కళాశాలలో 42 శాతం మందే చేరారు. మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఈ దుస్థితి తలెత్తినట్లు ప్రశ్నించగా వర్సిటీ ఉన్నతాధికారులు సమాధానం ఇవ్వలేకపోయారు.

పులివెందులలో ఏపీ కార్ల్‌కు చెందిన రూ. 12.65 కోట్ల నిధుల్ని పద్దెక్ కింద ఏపీఐఐసీ ఖాతాకు బదిలీ చేశారు. ఈ విభాగం తరపున నిర్మాణాలు, మౌలిక వసతుల కోసం నిధులు వెచ్చించక పోగా గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. ఈ విషయంపై ప్రశ్నించగా సమాధానం రాలేదు. పాడా, కుడా, టూరిజం, యోగి వేమన, ఆర్జీయూకేటీ వర్సిటీల ఆడిటింగ్ సక్రమంగా చేయకపోవడం, ప్రజాధనానికి జవాబుదారీగా లేకపోవడంపై కమిటీ ఆక్షేపించింది.

ముగ్గు మనోహరం.. అమ్మవారి రూపం

వాసవీ మహిళా మండలికి చెందిన ఎం.తులసి, ఎం.శ్రీవిద్య, బి.భాగ్యలక్ష్మి, టి.జ్యోతిలు చిన్నమండెం అమ్మవారిశాలలో వాసవీ మాత చిత్రాన్ని ముగ్గుతో శనివారం చూడచక్కగా తీర్చిదిద్దారు. అనంతరం మూల విరాట్‌కు పూజలు చేశారు. **- న్యూస్‌టుడే, చిన్నమండెం**

వాయుగుండం.. కూలిన వృక్షం

మదనపల్లె ఆసుపత్రిలోని శవాగారం వద్ద కూలిపోయిన చింత చెట్టు

రాయచోటి, మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే: వాయుగుండం ప్రభావంతో జిల్లాలో శనివారం ఓ మోస్తరు వర్షం కురిసింది. రైల్వేకోడూరులో అత్యధికంగా 94.2.. అత్యల్పంగా గాలివీడులో 2.0 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షంతో పాటు స్వల్పంగా ఈదురు గాలులు వీచడంతో చలి తీవ్రత పెరిగింది. కొన్నిచోట్ల రహదారులు జలమయమయ్యాయి. అక్కడక్కడ చెట్లు విరిగిపడ్డాయి. మదనపల్లె ప్రభుత్వాసుపత్రి ఆవరణలోని శవాగారం సమీపంలో ఉన్న పెద్ద చింతచెట్టు ఒక్కసారిగా కూలి ప్రహరీపై పడింది. ఈ సమయంలో బలవన్మరణానికి పాల్పడిన వివాహిత శవపరీక్ష చేస్తున్నారు. ఆమె బంధువులు దూరంగా ఉన్న డీఈఐసీ కేంద్రం వద్దకు వెళ్లడంతో ప్రమాదం తప్పినట్లైంది.

శబరిమల వెళ్తారా! ఇదిగో ఆర్టీసీ బస్సు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: అయ్యప్ప స్వాముల సౌకర్యార్థం కడప జిల్లాలోని ఆరు డిపోల నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆ సంస్థ ఆర్ఎం గోపాల్‌రెడ్డి తెలిపారు. 'న్యూస్‌టుడే'తో కడపలోని తన కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. అయిదు, ఆరు, ఏడు రోజుల ప్యాకేజీలుగా విభజించి అద్దె ప్రాతిపదికన బస్సులు ఇవ్వనున్నట్లు చెప్పారు. కిలో మీటరు ప్రాతిపదికన అద్దె వసూలు చేయనున్నట్లు తెలిపారు. మార్గమధ్యంలోని ఆలయాలు, పుణ్యక్షేత్రాలనూ దర్శించుకోవచ్చని సూచించారు. బుక్ చేసిన ఏజెంట్లు, ఇతరులకు కమీషన్ ఉంటుందని, కన్యస్వాములు, వంట మనుషులు ఏడుగురు అదనంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు వివరించారు.



గోపాల్‌రెడ్డి, ఆర్ఎం, ఆర్టీసీ

సర్వీసు	అద్దె (కి.మీ.కు రూ.)
అమరావతి ఏసీ	120
ఇంద్ర ఏసీ	79
స్టార్ లైనర్	66
సూపర్ లగ్జరీ	57
ఎక్స్‌ప్రెస్	62
సప్తగిరి ఎక్స్‌ప్రెస్	62
అల్ట్రా పల్లె వెలుగు	62
అల్ట్రా డీలక్స్	61
పల్లె వెలుగు	52

కేంద్ర కారాగారం.. భద్రత ప్రశ్నార్థకం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: రాయలసీమలోని జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల రిమాండ్, శిక్ష ఖైదీలను కడప కేంద్ర కారాగారానికి పంపిస్తుంటారు. ఐఎస్ఐ తీవ్రవాదులు, డీ గ్యాంగ్ నిందితులు, కరుడుగట్టిన రౌడీషీటర్లు కూడా ఇక్కడే ఉన్నారు. శిక్ష అనుభవిస్తున్నారు. ఇలాంటి చోట భద్రత ఎంతో ముఖ్యం. క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తే ఈ విషయమై అనుమానాలు రేకెత్తుతున్నాయి. సిబ్బంది కొరత వేధిస్తోంది. ఉన్న వారితోనే అధికారులు నెట్టుకొస్తున్నారు.

● కేంద్ర కారాగారంలో ఖైదీల సామర్థ్యం వెయ్యి. ప్రస్తుతం 470 మంది శిక్ష పడినవారు, 153 మంది రిమాండ్ ఖైదీలు ఇక్కడ ఉన్నారు.

● అనునిత్యం ఖైదీల మధ్య ఉండి విధులు నిర్వహించేది వార్డర్లు, హెడ్ వార్డర్లు. నిబంధనల ప్రకారం ఇక్కడ 172 మంది ఉండాల్సి ఉండగా.. 108 మందే ఉన్నారు. వీరిలో 15 మంది పెట్రోల్ బంకు, కేఫే, పాడిపరిశ్రమ, గ్యాస్ తదితర విభాగాల్లో పని చేస్తున్నారు. మరో 93లో సగం మంది రాత్రి, మిగిలిన సగం మంది పగటి వేళల్లో విధులు నిర్వహించాల్సిన దుస్థితి.

● ఏదేని ఘటన చోటుచేసుకుంటే 623 మంది ఖైదీలకు 93 మంది సిబ్బంది పరిరక్షించగలరా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్న సిబ్బందిపై అదనపు భారం పడడంతో పలువురు మానసికంగా కుంగిపోతున్నారు.

● కేంద్ర కారాగారం వద్ద అయిదుగురు ఏఆర్ సిబ్బంది అనునిత్యం ఉండాలి. ఖైదీల్లో ఎవరైనా అనారోగ్యానికి గురైనా.. ఇతర సమస్యల బారిన పడినా ఆసుపత్రికి తీసుకెళ్లాలంటే ఏఆర్ సిబ్బంది బందోబస్తు అవసరం. ఇక్కడ అటువంటి వారు లేకపోవడంతో జైలు సిబ్బందే పంపాల్సి వస్తోంది.

● ఈ విషయాలపై కడప జైలు అధికారి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ఉన్న సిబ్బందితో క్షేత్రస్థాయిలో విధులు చేయించుకుంటున్నట్లు చెప్పారు. సిబ్బంది కొరత విషయమై ఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలిపారు.

ఊరికో తపాలా బ్యాంకు

కలికిరి, న్యూస్‌టుడే: బ్యాంకుల తరహాలో సేవలందించేలా తపాలా శాఖ చర్యలు చేపట్టింది. అందుకు ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు(ఐపీపీబీ)లు స్థాపించింది. వీటి ద్వారా పట్టణ, గ్రామీణులకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి తెచ్చింది. పట్టణాల్లోని ప్రధాన తపాలా కార్యాలయాలు, గ్రామాల్లోని సబ్, బ్రాంచి పోస్టాఫీసులు సేవలు అందిస్తున్నాయి.

● **అందిస్తున్న సేవలు:** ● ఐపీపీబీ అనేది తపాలా శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వ యాజమాన్య పేమెంట్ బ్యాంకు. దీని ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలను ఖాతాదారులు పొందొచ్చు. ● తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, వాహన మిత్ర వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, డిజిటల్ ఆర్థిక సేవలను సులభంగా వినియోగించుకోవచ్చు. డబ్బు జమ లేదా ఉపసంహరించుకోవచ్చు. ● హెడ్ పోస్టాఫీసులు, సబ్ పోస్టాఫీసుల్లో రోజుకు రూ. 2 లక్షలు, తపాలా కార్యాలయాల్లో రూ. 25 వేల వరకు లావాదేవీలు చేసుకోవచ్చు. ● ఐపీపీబీ అకౌంట్‌ను పోస్టాఫీస్ సేవింగ్స్ అకౌంట్‌కు అనుసంధానం చేసుకుంటే అన్ని సేవలు ఇంటి వద్ద నుంచే పొందొచ్చు. విత్ డ్రాకు సమీపంలోని తపాలా కార్యాలయానికి వెళ్లాలి. ● విద్యుత్తు, నీరు, గ్యాస్, మొబైల్ రీఛార్జి, ఇన్స్యూరెన్స్ ప్రీమియంలు, డీటీహెచ్ వంటి బిల్లులు చెల్లించవచ్చు. ● పింఛనర్లు సమీపంలోని పోస్టాఫీసుకు వెళ్లి డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌తో వెంటనే ఆన్‌లైన్ ద్వారా బ్యాంకులకు పంపే వెసులుబాటూ ఉంది. ● ఇతర బ్యాంకుల్లోని నగదును కూడా రోజుకు రూ. 10 వేల వరకు తీసుకోవచ్చు.

● **ఇలా పొందొచ్చు:** సమీపంలోని తపాలా కార్యాలయానికి ఆధార్ కార్డు, చరవాణి తీసుకెళ్లి రూ. 250 చెల్లిస్తే ఖాతా తెరిచి కార్డు ఇస్తారు. ● తపాలా కార్యాలయాల్లో కార్డు వినియోగించి నగదు లావాదేవీలు చేసుకోవచ్చు. ● చరవాణిలో ఖాతా నంబరు, కస్టమర్ ఐడీ, ఫోన్ నంబరు, 4 అంకెల పిన్‌ను నమోదు చేసి మొబైల్ బ్యాంకింగ్ సేవలూ పొందొచ్చు.

వసతి గృహాలకు ఇక సుజలం

చిన్నమండెం, న్యూస్‌టుడే: సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు కూటమి ప్రభుత్వం పలు సౌకర్యాలను సమకూరుస్తోంది. ఇప్పటికే జిల్లాలోని 43 వసతి గృహాల బాగుకు రూ. 13.19 కోట్ల నిధులు కేటాయించగా.. 15 వాటిలో పనులు పూర్తయ్యాయి. మిగిలినచోట్ల వివిధ దశల్లో ఉన్నాయి. తాజాగా ఇక్కడి విద్యార్థులకు శుద్ధి జలం అందించాలని నిర్ణయించింది. ● 2014- 19 మధ్య తెదేపా హయాంలో చిన్న ఆర్వో ప్లాంట్లను వసతి గృహాల్లో ఏర్పాటు చేశారు. కొన్నేళ్లు పనిచేసిన తర్వాత మొరాయించాయి. నాటి నుంచి సంక్షేమ అధికారులే శుద్ధి జలం కొనుగోలు చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచుతున్నారు. ఒక్కోసారి బోరు నీటినే విద్యార్థులు తాగాల్సి వచ్చిన దాఖలాలున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో శుద్ధి జలం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయంపై జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిక అధికారి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటికే 21 చోట్ల ఆర్వో ప్లాంట్లు ఉన్నాయన్నారు. లేని చోట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు.

చిన్నమండెం వసతి గృహంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్

జిల్లాలోని వసతి గృహాలు	ప్రీమెట్రిక్ వసతి గృహాలు	పోస్టు మెట్రిక్ వసతి గృహాలు	మొత్తం విద్యార్థులు	ఆర్వో ప్లాంట్లు ఉన్నవి
55	49	06	4,544	21

పాలపుంతలు కానున్న పల్లెలు

పెయ్య దూడల ఉత్పత్తికి కార్యాచరణ

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే: పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా పాల ఉత్పత్తి పెంపునకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే పాడి రైతులను ఆర్థికంగా అభివృద్ధి వైపు నడిపించేందుకు అనేక రాయితీలు అందిస్తోంది. తాజాగా పెయ్య దూడల సంతతి పెంపునకు ప్రణాళిక రూపొందించింది. జిల్లాలో సుమారు 1,40,000 పాడి పశువులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అవసరాలకు అనుగుణంగా వీటి సంఖ్య మరింత పెరగాల్సి ఉంది. ఇందుకుగాను మేలు జాతి పశువుల వీర్యాన్ని అధునిక పద్ధతుల ద్వారా సేకరించి పెయ్య(ఆడ) దూడలే పుట్టేలా ప్రత్యేకంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.

● **2,20,000 ఇంజెక్షన్లు లక్ష్యం:** పెయ్య దూడల ఉత్పత్తి లక్ష్యంగా ఈ ఏడాది జిల్లాలో 2,20,000 ఇంజెక్షన్లు పాడి పశువులకు వేయాలని నిర్ణయించింది. ఆ దిశగా పశుసంవర్ధక శాఖ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే 1,75,000 వేల ఇంజెక్షన్లు పాడి ఆవులకు వేశారు. ఈ ఏడాది మార్చి లోపు లక్ష్యం పూర్తినున్నారు. ఈ పద్ధతిలో 50 శాతానికి పైగా పెయ్య దూడలు జన్మించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో పెయ్య దూడల ఉత్పత్తిపై పోషకులకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. మేలు జాతి పశువులతో పాల దిగుబడి పెంపును వివరిస్తున్నారు. మేలు జాతి పశువుల వీర్యాన్ని రూ. 150కే అందిస్తున్నారు.

● **మార్చి నాటికి లక్ష్యం పూర్తి చేస్తాం:** అధిక శాతం పెయ్య దూడలు ఉత్పత్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ ఏడాది ఇప్పటికే లక్ష్యానికి మించి ఇంజెక్షన్లు వేశాం. మార్చి నాటికి లక్ష్యాన్ని సాధిస్తాం. మేలు జాతి పశువులు ఉంటేనే పాల దిగుబడి ఎక్కువగా ఉంటుంది. **- గుణశేఖర్ పిళ్లై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి**

26 నుంచి జాక్‌పాట్ తీసుకోం

మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్ శివరాం, చిత్రంలో కార్యవర్గ సభ్యులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: జాక్‌పాట్‌తో రైతులు నష్టపోతున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని నిబంధనలకు విరుద్ధంగా తీసుకునే జాక్‌పాట్(రైతుల నుంచి ఉచితంగా టమాట క్రేట్‌ల సరకు తీసుకోవడం) ఉండదు. ఈ నెల 26 నుంచి ఈ విషయాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకుంటాం' అని మదనపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జంగాల శివరాం, కార్యదర్శి జగదీష్ తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం మదనపల్లె శనివారం నిర్వహించారు. ఛైర్మన్ మాట్లాడుతూ.. టమాట మార్కెట్‌లో రైతుల నుంచి వ్యాపారులెవరూ జాక్‌పాట్ తీసుకోకూడదని కమిటీ తుది నిర్ణయంగా తీర్మానం చేసినట్లు చెప్పారు. ఈ మేరకు మండీ వ్యాపారులకు మార్కెట్ అధికారులు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. మదనపల్లె టమాట మార్కెట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో కమిటీ వైస్ ఛైర్మన్ ఆంజనేయులు, మార్కెట్ యార్డు సహాయ కార్యదర్శి అభిలాష్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు పాల్గొన్నారు.

భళా గండికోట అనేలా చేద్దాం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రపంచం గండికోట వైపు తొంగి చూసేలా అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామని.. ఆ దిశగా పనులు చేపట్టినట్లు కడప కలెక్టర్ శ్రీధర్ తెలిపారు. గండికోట పర్యాటక అభివృద్ధిపై సంబంధిత అధికారులతో కడప కలెక్టరేట్‌లో ఆయన శనివారం సమీక్షించారు. లో జనవరిలో నిర్వహించే ఉత్సవాలకు ముందుగానే సాస్కి పథకం పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గండికోట వ్యూ పాయింట్‌తో పాటు చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించేలా శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని, బోటింగ్, లైటింగ్, ఎకో ఫ్రెండ్లీ టెంట్ సిటీ వంటి వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. హెలి రైడ్స్ కూడా ఉంటుందని వివరించారు.

కొండలకు గుండ్లు.. అక్రమార్కులకు ఆస్తులు

ఎర్ర మట్టి దొంగల బరితెగింపు

అక్రమ తవ్వకాలకు ఆనవాళ్లుగా మిగిలిన గుట్ట

● కందుల్ని ఎర్రమట్టిలో నానబెట్టి ఆ తర్వాత కంది బేడలు తయారు చేసుకునేవారు గ్రామీణులు. ఇందుకు గుర్రాలమిట్టలోని మట్టినే వినియోగించేవారు. అలాంటి సహజ వనరును కొందరు కొల్లగొట్టి జేబులు నింపుకొంటున్నారు. ఇప్పటికే 30 శాతం కొండలు, గుట్టలకు బోడి గుండ్లు కొట్టారు. అదే సమయంలో అక్రమార్కులు తమ ఆస్తులు.. అంతస్తులు పెంచుకుంటున్నారు. ఓ ట్రాక్టర్ యజమాని ఇప్పుడు జేసీబీ స్థాయికి ఎదగడం ఇందుకు నిదర్శనం.

● వెలిగల్లు జలాశయం సమీపంలోని మంగళిగుట్ట, గుర్రాలమిట్ట, గండిమడుగు కొండలు వందల ఎకరాల్లో విస్తరించి ఉన్నాయి. వీటిని కొందరు ఆక్రమించి తవ్వేస్తున్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పక్కనే ఉన్న గుట్ట తవ్వి మట్టిని ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. తవ్వకాలు అడ్డుకోకుంటే పాఠశాల భవనాలకు ప్రమాదం పొంచి ఉంది.

● వెలిగల్లు కుడి కాలువ హెడ్ రెగ్యులేటర్ సమీపంలోని గుట్టను ఇష్టారీతిన తవ్వేస్తున్నారు.

● కుషావతి నది వరకు ఉన్న వంక పోరంబోకు స్థలాన్ని ఆక్రమించి అందులోనూ తవ్వకాలు సాగిస్తున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు అందడంతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అయినా తవ్వకాలు అక్రమాలు కొనసాగుతున్నాయి. రెవెన్యూ అధికారులు మట్టి రవాణాను అడ్డుకుంటామని చెబుతున్నా.. క్షేత్రంలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఇప్పటికైనా స్పందించి పటిష్ఠ చర్యలు చేపట్టకుంటే సహజ వనరులు కనుమరుగవ్వడం తథ్యం.

లోపాయికారీ ఒప్పందాలు

సహజ వనరులైన గుట్టలు, కొండలపై అక్రమార్కుల కన్నుపడింది. డీకేటీ పట్టాలున్న రైతుల వద్దకు వస్తున్నారు. లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. భారీ యంత్రాలతో గుట్టలను తవ్వేస్తూ గుల్ల చేస్తున్నారు. ఎర్రమట్టిని లే అవుట్లు, ప్లాట్లు, భవన నిర్మాణాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. వాణిజ్య కేంద్రమైన గాలివీడు సమీపంలో ఈ అక్రమం యథేచ్ఛగా సాగుతోంది.

ఆలయాల పనులు త్వరగా పూర్తిచేద్దాం

చిన్నమండెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని దేవగుడిపల్లెలోని మండెం లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ, రెవెన్యూ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.హరిజవహర్‌లాల్ అధికారులకు సూచించారు. కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా దేవాదాయ శాఖాధికారి విశ్వనాథ్‌తో కలిసి రూ. 1.25 కోట్ల సీజీఎఫ్ నిధులతో చేపట్టిన పనులను ఆయన శనివారం పరిశీలించారు. అనంతరం బాలాలయంలో ఉన్న నరసింహ స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. కొత్తపల్లెలోని మల్లారమ్మ ఆలయంలో పనులను తనిఖీ చేశారు.

ఆలయంలో హారతి తీసుకుంటున్న ప్రిన్సిపల్ సెక్రటరీ హరిజవహర్, కలెక్టర్ నిశాంత్ కుమార్



(c) eenadu

దివ్యాంగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు 25న

రాయచోటి, న్యూస్‌టుడే: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 25వ తేదీ జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా క్రీడల అధికారి చంద్రశేఖర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర క్రీడా సాధికార సంస్థ ఇచ్చిన సూచనతో జిల్లా స్థాయి క్రీడా పోటీలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతోందన్నారు. ఈ నెల 27వ తేదీ లోపు పారా క్రీడా విభాగాల్లో పోటీలు పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. బ్యాడ్మింటన్, చెస్, అథ్లెటిక్స్, 100, 200 మీటర్ల లాంగ్ జంప్, షాట్ పుట్, వీల్ చైర్ వంటి పోటీలు ఉంటాయన్నారు. డిసెంబరు 3న దివ్యాంగుల సంక్షేమ శాఖ, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ సమన్వయంతో అవగాహన ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. అన్ని మండలాల పారా క్రీడాకారుల పోటీలు, అవగాహన ర్యాలీలో పాల్గొనేందుకు స్థానిక క్రీడా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. వివరాలకు 91547 31106ను సంప్రదించాలన్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం, రాజంపేట
రీ- టెండరు ప్రకటన

శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, రాజంపేటకు ఒక సంవత్సర కాలం 2025- 2026నకు గాను పూలమాలల సరఫరా కొరకు సీలు వేసిన ఆఫ్‌లైన్ రీ- టెండరు ఆహ్వానించడమైనది. తదుపరి వివరాల కొరకు టెంపుల్ ఇన్‌స్పెక్టర్, శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం, రాజంపేట వారికి ఫోన్ నెం: 9398503608 పై సంప్రదించవలెను

TTD-40021/10/2025-PRO SEC(Adv no:300), Dt: 22-11-2025 కార్యనిర్వహణాధికారి

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.me. బ్రాంచ్ కార్యాలయము పి.ఎం.ఆర్. కాంప్లెక్స్, మెయిన్‌రోడ్డు, రైల్వే కోడూరు, అన్నమయ్య జిల్లా

స్వాధీనతా ప్రకటన (రూల్8(3) ప్రకారం)

గమనిక: ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీ ఎన్.సి.ఎల్.టి. చెన్నై వారి ఆదేశాల మేరకు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైనది. అనంతరం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" తేది: 30.11.2022 నాటి సర్టిఫికేట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్‌కు అనుగుణంగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా తేది:30.11.2022 నుండి మార్చబడినది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్(యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించ వలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 14తో ప్రకారం సంక్రమించిన అధికారములను దిగువ సంతకం దారు అయిన ఎస్‌ఎఫ్‌ఎల్ అధీకృత అధికారి వారు వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి, కడప వారి ఆదేశాల మేరకు ది.22.11.2025న భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా
1) శ్రీ సిద్దేశ్వర వైష్ణవి ఫిలిమ్స్ రెప్రజెంటెడ్ బై ఇట్స్ ప్రొప్రయిటర్ శ్రీ పూల మధు బాబు, తండ్రి సిద్దయ్య, డి.నెం. 6/425, మెయిన్‌రోడ్డు, రైల్వే కోడూరు కడప జిల్లా - 516101
2) పూల మధు బాబు, తండ్రి పూల సిద్దయ్య, డి.నెం.3/127, కొత్త బజారు, రైల్వే కోడూరు, కడప జిల్లా - 516101
3) పూల సునందా దేవి భర్త పూల మధుబాబు డి.నెం.3/127, కొత్త బజారు, రైల్వే కోడూరు, కడప జిల్లా - 516101
4) కుప్పం సూర్యప్రకాష్‌రావు, తండ్రి కుప్పం వెంకటసుబ్బయ్య డి.నెం.24/8 రెసిడెన్షియల్ కాలనీ, తిరుపతి - 517501

డిమాండ్‌నోటీసు ప్రకారం బకాయి మొత్తం రూ.1,47,30,566/- (ఒక కోటి నలభై ఏడు లక్షల ముప్పై వేల ఐదు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే),తదుపరి వడ్డీ మరియు ఇతర కాంట్రాక్టువల్ ఛార్జీలు, ప్రస్తుత తేదీ నాటికి వడ్డీతో సహా పెనాల్టీలు, వ్యయాలు, ఖర్చులు రుణ ఖాతా నెం. KODR2TF2302020001 డిమాండ్‌నోటీసు తేది: 25.01.2025

స్థిరాస్తి వివరములు
అన్నమయ్య జిల్లా, మునుపటి వైయస్‌ఆర్ కడప జిల్లా, పుల్లంపేట సబ్ జిల్లా, కోడూరు మండలం, కోడూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామ లెక్కదాఖలా, సర్వేనెంబర్లు 641 & 642, వార్డునెం.6, వసంత నగర్ దగ్గరకు కడప-తిరుపతి హైవేరోడ్డుకు తూర్పు వైపు, డి.నెం.6/392కు సమీపంలోని ఖాళీ స్థలం హద్దులు: తూర్పు: విక్రయదారు స్థలం, పి.సుబ్బలక్ష్మమ్మ, పడమర: పి.మధుబాబు స్థలం, ఉత్తరం: పి.శ్రీధర్ స్థలం, దక్షిణం: 20అ. వెడల్పు గల రోడ్డు, ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 130అ. లేదా 39.63మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 40అ. లేదా 12.19 మీ. వెరశి మొత్తం 577.77 చ.గ. ఖాళీ స్థలం మాత్రమే.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి భౌతికంగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ SFL వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం : రైల్వే కోడూరు
తేది : 22.11.2025
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై- 600032. వెబ్‌సైట్: www.shriramfinance.me బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.4/95, 1వ అంతస్తు, చలపతి కాంప్లెక్స్, పాత బస్టాండ్, రాజంపేట, అన్నమయ్య జిల్లా

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు బ్రాంచ్ కార్యాలయం : రాజంపేట (ఇకపై కంపెనీ / లెండర్‌గ వ్యవహరించబడుతుంది) నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (SCUF) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించ వలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది.22.11.2025 న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) తంబెల్ల వేణుగోపాల్‌రెడ్డి, తండ్రి టి.రామిరెడ్డి, డి.నెం.13/56, కొత్త ఇండ్లు, మందారం, రాజంపేట, అన్నమయ్య జిల్లా
2) తంబెల్ల మారుతి కుమారి భర్త వేణుగోపాల్‌రెడ్డి టి., డి.నెం.13/56, కొత్త ఇండ్లు, మందారం, రాజంపేట, అన్నమయ్య జిల్లా
3) తంబెల్ల సుధాకర్‌రెడ్డి, తండ్రి టి.రామిరెడ్డి, డి.నెం.13/56, కొత్త ఇండ్లు, మందారం, రాజంపేట, అన్నమయ్య జిల్లా
4) మల్లు వెంకటరమణారెడ్డి, తండ్రి ఎం.వెంకటరెడ్డి , డి.నెం.10/14-ఎ, సీతారామాపురం, రాజంపేట, అన్నమయ్య జిల్లా

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.1,55,31,209/- (ఒక కోటి యాభై ఐదు లక్షల ముప్పై ఒక్క వేల రెండు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే)
రుణ ఖాతా నెంబరు : RJMPTTF2103250002
డిమాండ్ నోటీసు తేది: 25.08.2025

స్థిరాస్తుల వివరములు
వైయస్.అర్.జిల్లా, రాజంపేట సబ్ జిల్లా,రాజంపేట మున్సిపల్ పరిధిలోని వార్డునెం.2, బోయపాళెం -1, రాజంపేట గ్రామలెక్కదాఖలా సర్కారు మెట్ట సర్వేనెం.974/2, డి.నెం.2/20 యొక్క విస్తీర్ణం 0.05761 చ.లింకులు లేదా 0.023 హెక్టార్ల స్థలం,హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: సంపతి వెంకటసుబ్బమ్మ ఇల్లు, ఉత్తరం: సూత్రపు నీరసారెడ్డి ఇల్లు మరియు గౌసియా బేగం ఇల్లు, దక్షిణం: వెంకటస్వామి ఇల్లు, ఈ హద్దుల మధ్య స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమరం ఉత్తరం వైపు 125 1/2 లింకులు లేదా 27.61 గజాలు లేదా 25.27 మీ. దక్షిణం: వైపుం 125 లింకులు లేదా 27.50 గజాలు లేదా 25.17 మీ. ఉత్తరం నుండి దక్షిణం: తూర్పు వైపు: 46 1/4 లింకులు లేదా 10.17 గజాలు లేదా 9.30 మీటర్లు మరియు పడమర వైపు: 45 3/4 లింకులు లేదా 10.06 గజాలు లేదా 9.25 మీటర్లు వెరశి మొత్తం విస్తీర్ణం 278.83 చ.గజాలు లేదా 233.96 చ.మీ. స్థలం మరియు ఇందున నూతనంగా నిర్మిస్తున్న ఆర్‌సిసి అంతస్తుల బిల్డింగ్ అన్ని ఫిక్చర్లు మరియు అనుబంధ స్థలంతో సహా.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ SFL వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: కడప /జోనల్ కార్యాలయం
తేది: 22.11.2025
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఛైర్మన్‌గా బాలరాజు

డాక్టర్ బాలరాజును సత్కరిస్తున్న ఐఎంఏ నాయకులు

రాజంపేట (గ్రామీణ), న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన ప్రముఖ వైద్యుడు బాలరాజు రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఛైర్మన్‌గా ఎంపికయ్యారు. స్థానిక హరివిలాస్‌లోని ఓ కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుంచి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాజంపేట ప్రాంతం నుంచి ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడిగా బాలరాజు ఎంపికవ్వడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు దిలీప్ భానుశాలి, మాజీ ఐఎంఏ అధ్యక్షుడు విజయ్ అగర్వాల్, శ్రీహరిరావు, నంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ముక్తియార్‌కు అభినందనల వెల్లువ

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: రాష్ట్ర షేక్ సంక్షేమ, అభివృద్ధి సొసైటీ ఛైర్మన్‌గా నియమితులైన తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్‌కు పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ముక్తియార్ మూడు సార్లు తెదేపా నుంచి కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గ పార్టీ పరిశీలకుడిగా పనిచేశారు. ప్రస్తుతం తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ పదవి రావడంపై సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారాలోకేష్, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర షేక్ సంక్షేమ, అభివృద్ధి సొసైటీ ఛైర్మన్‌గా నియమితులైన ముక్తియార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..
విశ్వబ్రాహ్మణ అవివాహితులకు సువర్ణావకాశం
నేడు విశ్వబ్రాహ్మణ వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' విశ్వబ్రాహ్మణ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, నవంబర్ 23న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

నిధులు పుష్కలం
అభివృద్ధికి అవకాశం

పీలేరు, న్యూస్‌టుడే: రైతులు పండించిన పంటలను గిట్టుబాటు ధరలకు విక్రయించుకునేందుకు ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో (ఏఎంసీలు) నిధులు పుష్కలంగా ఉండడంతో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. రాయలసీమలోని ఎనిమిది జిల్లాలకు కడపలో ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేశారు. ఈ జిల్లాల్లోని యార్డుల్లో రుసుముల వసూళ్లు, అభివృద్ధి పనులను మార్కెట్ కమిటీల సంయుక్త సంచాలకులు రామాంజినేయులు (జేడీ), డిప్యూటీ మార్కెట్ కమిటీ డైరెక్టరు లావణ్య పర్యవేక్షిస్తున్నారు.

పీలేరులో రైతుబజారు ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలం వద్ద ఛైర్మన్ రామ్మూర్తితో మాట్లాడుతున్న లావణ్య

జిల్లాలు	నియోజకవర్గాలు	నిధుల నిల్వ :	కడప : రూ.
8	55	రూ.207.57 కోట్లు	17.09 కోట్లు

అన్నమయ్య : రూ.13.81

ఏఎంసీల్లో రూ.207 కోట్లతో
35 నియోజకవర్గాల్లో రైతుబజార్లు

ఎనిమిది జిల్లాల పరిధిలో..

● ఎనిమిది జిల్లాల పరిధిలో ఉన్న ఏఎంసీల్లో వసూలయ్యే రుసుములు రోజూ బ్యాంకులో జమ చేస్తారు. వీటికి ప్రభుత్వ పరంగా అధ్యక్షులు, సభ్యులను నియమించినా వీరు నేరుగా కమిటీ నిధులు డ్రా చేసి పనులు చేసే అధికారం లేదు.

● పాలకమండలి సమావేశం నిర్వహించి అందులో సభ్యులు తీర్మానించిన పనులు చేపట్టేందుకు ప్రతిపాదించిన పనులను జిల్లా మార్కెట్ కమిటీల సహాయ సంచాలకుల ద్వారా కడప ప్రాంతీయ కార్యాలయానికి పంపుతారు. అక్కడి నుంచి రాష్ట్ర మార్కెట్ కమిటీలకు ఐఏఎస్ అధికారి ప్రద్యుమ్న ప్రతిపాదనలు పరిశీలించి నిధులు మంజూరు చేసిన తర్వాత కమిటీల పరిధిలో పనులు చేపడతారు.

● ప్రస్తుతం అత్యవసరంగా ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక రైతుబజారు ఏర్పాటుకు తీర్మానించింది. ఈ మేరకు కడప రీజియన్ పరిధిలోని ఎనిమిది జిల్లాల్లో 55 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా 35 కమిటీల్లో రైతుబజార్లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు.

● ప్రస్తుతం కమిటీల్లో ఉన్న స్థలాలను పరిశీలించే పనుల్లో అధికారులు ఉన్నారు. ఎనిమిది జిల్లాల్లో 2025-26 ఏడాదికి రూ. 145.35 కోట్ల రుసుములు వసూలు చేయాలన్న లక్ష్యానికి గాను ఇప్పటి వరకు రూ. 68.96 కోట్లు వసూలు చేసి 47.45 శాతం లక్ష్యాలను సాధించారు. వచ్చే ఏడాది మార్చి చివరకు లక్ష్యాలను సాధించాలని కమిటీల సిబ్బంది కసరత్తు చేస్తున్నారు.

ఫ్లాష్.. ఫ్లాష్.. రోడ్డు ప్రమాదం.. ఇద్దరి దుర్మరణం

లారీ క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్

నుజ్జునుజ్జు అయిన బస్సు ముందు భాగం

ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణ, న్యూస్‌టుడే: కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై శనివారం అర్ధరాత్రి తర్వాత 1.30 గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆళ్లగడ్డ సమీపంలోని పేరాయపల్లెమెట్ట వద్ద మైత్రి ప్రైవేటు ట్రావెల్స్‌కు చెందిన బస్సు హైదరాబాదు నుంచి పుదుచ్చేరికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మొదట బస్సు డ్రైవరు ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టాడు. వెంటనే వెనుకాల వస్తున్న మరో లారీ ఆగిన బస్సును వెనుకవైపు నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు వెనుకాల కూర్చొన్న ఇద్దరు మృతి చెందినట్లు సమాచారం. ప్రమాదంలో మరో పది మంది గాయపడ్డారు. మూడు 108 వాహనాల్లో క్షతగాత్రులను ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో నలుగురి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. బస్సులో వెనుకవైపు కూర్చొన్న ఇద్దరు అందులోని ఇరుక్కుని మృతి చెందగా వారి మృతదేహాలను బయటకు తీసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదంలో ఇరుక్కున్న లారీ డ్రైవరును అతి కష్టం మీద బయటకు తీసి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన ఖాదర్‌వలి, అతని భార్య ఆసిఫా, వైఎస్సార్ కడప జిల్లా ఖాజీపేట మండలం మిద్దూరుకు చెందిన దొరస్వామి ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

ములకలచెరువు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని బొలెరో వాహనం ఢీ కొనడంతో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తంబళ్లపల్లె మండలం, ఈదలచెరువుపల్లికి చెందిన మణి(25) వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై లక్కసముద్రానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితుడిని స్థానికులు గమనించి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాలో నేర ప్రవృత్తిని అరికట్టే చర్యల్లో భాగంగా శనివారం పోలీసులు రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని సర్కిల్, పోలీసు కార్యాలయాల పరిధిలో నేరాలకు పాల్పడుతున్న వారిని గుర్తించారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో వారిని స్టేషన్లకు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. చట్టాన్ని గౌరవించి సత్ప్రవర్తనతో జీవించాలని పోలీసు అధికారులు సూచించారు. శాంతి భద్రతలను బలోపేతం చేసేందుకు కఠిన చర్యలు తీసుకోక తప్పదని వారు హెచ్చరించారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

చిట్వేలి (పుల్లంపేట), న్యూస్‌టుడే: చిట్వేలికి సమీపంలో ప్రవహించే గుంజనేరులో గుర్తు తెలియని మహిళ (40) మృతదేహం లభించినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ.. చిట్వేలి పంచాయతీ కార్యదర్శి సుశీల్ అందించిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించామన్నారు. నాలుగు రోజుల కిందటే మృతి చెందినట్లు భావిస్తున్నామన్నారు. మృతురాలు ఆకుపచ్చ రంగు నైటీ ధరించి ఉన్నారని సీఐ వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు.

గ్లోబల్ ఆసుపత్రి సీసీ ఫుటేజీ స్వాధీనం

మదనపల్లె నేర వార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలో సంచలనం సృష్టించిన కిడ్నీ రాకెట్ వ్యవహారంలో గ్లోబల్ ఆసుపత్రిలోని సీసీ కెమెరాల డీవీఆర్‌ను విజయవాడ ఫోరెన్సిక్ విభాగానికి పంపినట్లు డీఎస్పీ మహేంద్ర శనివారం తెలిపారు. విశాఖపట్నం జిల్లా బొడ్డపాళ్యానికి చెందిన యమునకు మదనపల్లె గ్లోబల్ ఆసుపత్రిలో కిడ్నీ తీస్తుండగా మృతి చెందిన విషయం విదితమే. ఈ కేసులో ఇప్పటికే ఆరుగురిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈ కేసులో బెంగళూరుకు చెందిన వైద్యుడితో పాటు పలువురి కోసం గాలిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. విచారణలో భాగంగా గ్లోబల్ ఆసుపత్రిలో ఉన్న కెమెరా డీవీఆర్‌ను పరిశీలించామన్నారు. అందులో ఏమైనా ఆధారాలు తొలగించారా అన్న వివరాలు తెలుసుకునేందుకు ల్యాబ్‌కు పంపామన్నారు. అలాగే నిందితుల నుంచి సేకరించిన చరవాణులను కూడా ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపామని ఆయన పేర్కొన్నారు. నిందితులకు సంబంధించిన బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేయించడంతో పాటు ఆస్తుల అటాచ్‌మెంట్‌కు ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామన్నారు. గ్లోబల్ ఆసుపత్రి డాక్టర్ ఆంజనేయులు సతీమణి సరళమ్మ పేరుతో ఉండటంతో వైద్యశాఖ అధికారుల నుంచి నివేదిక తీసుకుని ఆమె పాత్రపై కూడా విచారణ చేస్తామన్నారు. కిడ్నీ దాతతో పాటు తీసుకున్నవారిపై, శస్త్రచికిత్స చేసిన సమయంలో విధుల్లో ఉన్న టెక్నీషియన్లు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు.

వివాహేతర సంబంధమే ఉసురు తీసింది

మదనపల్లె నేరవార్తలు న్యూస్‌టుడే: వివాహేతర సంబంధమే మహిళ హత్యకు కారణమైందని మదనపల్లె డీఎస్పీ మహేంద్ర తెలిపారు. డీఎస్పీ కథనం మేరకు.. మదనపల్లె మండలం సీటీఎం క్రాస్ రోడ్డు సమీపంలో ఈనెల 16వ తేదీన పాకాలమంద వీధిలో ఉండే సావిత్రమ్మ (45) హత్యకు గురైంది. మరుసటి రోజు ఉదయాన్నే స్థానికులు గుర్తించి సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించామన్నారు. మొదట మృతురాలి కుమారుడిపై అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అయితే హత్య జరిగిన రోజు అతను గుంటూరులో ఉన్నట్లు గుర్తించాం. అనంతరం సాంకేతికత ఆధారంగా విచారణ చేయడంతో నిందితుడు చిన్నాయనచెరువు గ్రామానికి చెందిన మంజునాథ్(42)గా నిర్ధారించుకున్నాం. సావిత్రమ్మ భర్త చనిపోవడంతో తన సోదరులతో కలిసి వీధి నాటకాలు వేస్తూ జీవనం సాగించేవారు. నాటకాలు లేని రోజు భవన నిర్మాణ మేస్త్రి అయిన మంజునాథ్ వద్ద పనికి వెళ్తూ ఉండేవారు. ఈ క్రమంలో అతనితో సంబంధం పెట్టుకున్నారు. కొంతకాలంగా సావిత్రమ్మ మేస్త్రి మంజునాథ్‌తో మాట్లాడకుండా వేరే వారి వద్దకు కూలీపనులకు వెళ్లడటంతో ఆమెపై కక్ష పెంచుకొని ఎలాగైనా చంపాలని నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగా పథకం ప్రకారం ఆమెను ఒంటరిగా రమ్మని పిలిచి చంపేసి పరారైనట్లు తెలిపారు. నిందితుడిని ఎర్రగా నిమిట్ట సమీపంలో అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ మహేంద్ర, సీఐ కళా వెంకటరమణ

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

2022 September Model 12 Nos Bolero Neos, 01 No. Scorpi, 02 Nos Tata Electric Cars for Sale M: 92931 07575, 7386109141.

Sundaram Finance Ltd. ESCORTS KUBOTA POWERTRAC 439 Plus Model 2025, AP-39-WD-9220 ఎక్కడ ఎలా ఉన్నా కండీషన్లో ట్రాక్టర్ అమ్మకం కలదు. Cell : 8500667209.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech Pvt Ltd. Franchise Offer: @5L/ Dist & Investors/ Partners Welcome, Grow with Us: 9908981464

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్, ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

TENDER

KSRM కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (A) కడప నందు గల 215 ఎయిర్ కండీషనర్ యూనిట్లకు ఒక (1) సంవత్సరం పాటు సర్వీస్ చేయుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు కళాశాలకు విచ్చేసి కొటేషన్ అప్లికేషన్ నింపి ఇవ్వగలరని ఆశిస్తున్నాము. చివరి తేదీ: 01-12-2025. 9666670005

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

కడపలో రెసిడెన్షియల్, కమర్షియల్ నిర్మాణాలకు ఆసక్తి ఉన్నవారు నిర్మాణ రంగంలో 30 సం॥ అనుభవం Er. M.శ్రీనివాసులు AMIE, BSc, LCE Sr. సివిల్ ఇంజనీర్. 8297757827.

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్ 548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి, 0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు? ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్లు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్ స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్
డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606 7337556382

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st లైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్

CARDIOLOGY

డా॥సి.వెంకటరమణ, M.D., D.M., (కార్డియాలజీ) ప్రముఖ గుండె వైద్యనిపుణులు, సంపూర్ణ గుండె చికిత్స ఇ.సి.జి. 2D& కలర్ డాప్లర్, పీడియాట్రిక్, చిన్నపిల్లలు గుండె స్కానింగ్, పేస్‌మేకర్, ఇంప్లాంటేషన్, 24 గం.లు ఇంటెన్సివ్‌కేర్ సదుపాయం. ప్రముఖ స్త్రీ వైద్యనిపుణులు డా॥ ఆర్.నిరుపమ MBBS, D.G.O. (24గం.లు ఎమర్జెన్సీ, ICU, Cathalab CTOT Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు.) Dr. ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ, EHS, WJHS, All Types of Insurance Available. APSPDCL, ప్రభుత్వ ఉద్యోగులకు రీ ఎంబర్స్‌మెంట్స్ సౌకర్యం కలదు. వెంకటరమణ హార్ట్ & మెటర్నిటి హాస్పిటల్, రెడ్డి& రెడ్డికాలనీ, తిరుపతి. ✆ 0877-2258183, 94901 09100.

RHEUMATOLOGY

డా॥ దామోదరం, MD, DM (NIMS), సీనియర్ రుమటాలజిస్ట్, కీలవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజీ హాస్పిటల్, Opp: Raj Tyres, రామానుజ సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. సంప్ర॥ ✆ 77023 22499.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
* పక్షవాతం, మూర్ఛ వ్యాధి
* తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
* నరములు, కండరముల జబ్బులు
* మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్
* తల, కాళ్లు చేతులు వణుకుట
* మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు

డా॥ యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600 9246770603

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ళ స్థలాలు, వెంచర్లు, పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్. కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

LAND FOR SALE

Land For Sale: 20.4 ఎకరాల పొలం అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి 10Km, చెన్నై రోడ్. 9444174822, 9840037133, 7904825478

PLOT FOR SALE

కడప కలెక్టర్ ఆఫీసు ఎదురుగా గల ARP కాలనీలో 33x66 కొలతలు గల 5 సెంట్లు ఉత్తర ముఖం స్థలం అమ్మబడును. సం॥ 9963288480.

తిరుపతి -A రంగంపేట మోహన్‌బాబు స్కూల్ వెనుక 30x44 అం॥ ఈస్ట్/ వెస్ట్ ఫేసింగ్ ప్లాట్స్ అమ్మబడును. ✆ 73828 81119, 90147 27359.

CONSULTANCY

తిరుపతి మరియు తిరుపతి పరిసర ప్రాంతాలలో స్థలం కొనాలన్నా అమ్మాలన్నా మమ్మల్ని సంప్రదించగలరు. Ph: 99890 76007, 90320 76007.

JOBS

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

NIT కేరళలో EEE B.Tech చదువుతున్న నడవలేని విద్యార్థినిని (PWD) చూసుకొనుటకు B.Tech చదువుకొని 35 సం॥లోపు వయస్సు ఉన్న ఒంటరి మహిళలు కావలెను. భోజనం, వసతి కల్పించి జీతం ఇవ్వబడును. Cell: 9866432259.

రాయచోటిలో వర్క్ చేయుటకు డిప్లమా ITI సర్టిఫికెట్ అనుభవము గల ఎలెక్ట్రీషియన్స్ కావలెను. వెంటనే సంప్ర॥ Cell : 9989997361, 9989987462

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబికేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+మంచి జీతం 82475 00574, 92814 52838

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95736 91122.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

ప్రముఖ కంపెనీ నందు మార్కెటింగ్ మేనేజర్స్‌గా (జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో) పనిచేయుటకు 10-15Yrs అనుభవం కలిగిన వారు కావలెను. ✆: 98491 22077.

ప్రముఖ ఫ్యాక్టరీలో పనిచేయుటకు 4సం॥ అనుభవం కల్గిన సేల్స్ రెప్రజెంటేటివ్స్ కావలెను. అర్హత ఎనీ డిగ్రీ & ఇంగ్లీష్ కంప్యూటర్ పరిజ్ఞానం ✆ 63024 32657.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

ఆఫీస్‌బాయ్ కం॥ హెల్పర్ గత 40 సం॥ నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛంధసంస్థలో పనిచేయుటకు వ: 45 సం॥లోపు 10th P/F. ✆ 9676116243

FACULTY/ TEACHERS

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

కడప పట్టణంలో ప్రముఖ స్కూల్ నందు నర్సరీ నుండి UKG వరకు బోధించుటకు 5 & 10 సం॥ అనుభవం కల్గిన టీచర్స్ కావలెను. Cell : 6281155858, 9966149515.

గమనిక క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే

Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

SAVE TIME AND MONEY BY BOOKING EENADU CLASSIFIED

(c) eenadu

మదనపల్లె

•మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

తినుబండారాల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కేవీకే శాస్త్రవేత్త మాధురి

చిరు ధాన్యాలతో ఆరోగ్యం మెరుగు

చింతపర్తి (వాల్మీకిపురం), న్యూస్‌టుడే: చిరుధాన్యాల ఆహారం మనకు ఎన్నో ప్రయోజనాలున్నాయని కేవీకే శాస్త్రవేత్త మాధురి అన్నారు. శనివారం మండలంలోని చింతపర్తిలో వాసన్ సంస్థ సహకారంతో స్వయం సహాయక మహిళా సంఘాల ఆధ్వర్యంలో చిరుధాన్యాల తినుబండారాల కేంద్రాన్ని తెదేపా మండల పార్టీ అధ్యక్షుడితో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహారంతో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ ఉత్తప్ప, ప్రకృతి బీవోడీ సభ్యులు స్వాతి, ప్రభాకర్‌రెడ్డి, ఏపీఎం నరోత్తమరెడ్డి, వాసన్ సంస్థ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌తో కేసుల పరిష్కారం

మాట్లాడుతున్న న్యాయమూర్తులు మహేష్, జియావుద్దీన్

పీలేరు, న్యూస్‌టుడే: డిసెంబరు 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేటట్లు చూడాలని పీలేరు 11వ జిల్లా అదనపు న్యాయమూర్తి ఏ. మహేష్, ప్రధాన జూనియర్ సివిల్ న్యాయమూర్తి జియావుద్దీన్ అన్నారు. శనివారం పీలేరు న్యాయస్థానంలో పోలీసు అధికారులతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అదాలత్‌లో క్రిమినల్ జరిమానాలు, మ్యాట్రిమోనియల్, కుటుంబ తగాదాలు వంటివి పరిష్కరించుకోవచ్చన్నారు. కక్షిదారులు అదాలత్‌కు వచ్చేటప్పుడు ఆధార్‌కార్డులు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తీసుకురావాలని తెలిపారు.

వ్యాపార పద్ధతులపై అవగాహన అవసరం

ప్రదర్శన పరిశీలిస్తున్న మిట్స్ అధ్యాపకులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: నూతన వ్యాపార పద్ధతులపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయం అడ్మినిస్ట్రేషన్ డీన్ డాక్టర్ శ్రీమంతబసు అన్నారు. శనివారం విశ్వవిద్యాలయంలో మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆధ్వర్యంలో వ్యాల్యూ చైన్ ఆక్టివిటీస్ ఎగ్జిబిషన్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒక వస్తువును మార్కెట్‌లోకి తీసుకురావడంలో నాణ్యత, ధర, వినియోగదారుడికి చేరే వేగం వంటి అంశాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ భానుశ్రీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

24 నుంచి రాష్ట్రస్థాయి అండర్- 14 బాస్కెట్‌బాల్ పోటీలు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: సీటీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 24 నుంచి 26 వరకు ఎస్‌జీఎఫ్ అండర్- 14 బాలబాలికల రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి నాగరాజు శనివారం తెలిపారు. ఈ పోటీలను ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ప్రారంభిస్తారని వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, నరేష్ పాల్గొన్నారు.

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే: ఎన్నో ఏళ్లుగా రక్తదాన శిబిరాలకు వాడే బస్సును నిర్వహణ లోపంతో మరుగున పడేశారు. ప్రభుత్వ వాహనం ఉన్నా ప్రైవేటు వాహనాన్ని వినియోగిస్తూ నిర్వాహకులు నిధులు దుర్వినియోగం చేస్తున్నారు. మదనపల్లె ప్రభుత్వాసుపత్రి రక్తనిధి కేంద్రంలో రక్తసేకరణకు నేషనల్ హెల్త్ మిషన్ వారు 2016లో బస్సును మంజూరు చేశారు. నాటి నుంచి జిల్లాలో ఎక్కడైనా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలంటే సిబ్బంది ఆ బస్సులో వెళ్లి రక్తసేకరణ చేస్తారు.

ఇప్పటి వరకు ఎన్నో వందల రక్తదాన శిబిరాలతో రక్తాన్ని సేకరించారు. ఈ బస్సులో రక్తసేకరణకు అవసరమైన రెండు బెడ్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. మదనపల్లె రక్తనిధి కేంద్రానికి వచ్చినప్పుడు ఏర్పాటు చేసిన బస్సు టైర్లు ఇప్పటి వరకు మార్చలేదు. దీంతో బస్సు టైర్లు బుడ్డలు వచ్చి పగిలిపోయేలా ఉండటంతో పంచర్లు వేసి అలాగే నడుపుతున్నారు. ఇటీవల ఒక టైరు పగిలిపోయింది. దీంతో బస్సు మిగిలిన టైర్లు కూడా పగిలిపోయే దశకు చేరుకోవడంతో బస్సును తిప్పకుండా వదిలేశారు. రెండు నెలలుగా ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి రక్తసేకరణకు వెళ్తున్నారు. ఒక్కోసారి రక్తసేకరణకు వెళ్లాలంటే రూ.2వేల నుంచి రూ.4 వేల వరకు ఖర్చుచేయాల్సి వస్తోంది. గత రెండు నెలలుగా రూ.60 వేల వరకు ప్రైవేటు వాహనాలకు ఖర్చుచేశారు. బస్సు టైరు ఒక్కొక్కటి రూ.12 వేలు అవుతుంది. వాహనానికి అవసరమైన నాలుగు టైర్లు రూ. 48 వేలు అవుతాయి. ప్రైవేటు వాహనాలకు పెట్టిన డబ్బు బస్సు టైర్లకు వినియోగించి ఉంటే రక్తసేకరణ శిబిరాలు ఏర్పాటు చేసుకున్న చోటుకు ఎప్పుడైనా వెళ్లే వెసులుబాటు ఉండేది. మదనపల్లె రక్తనిధి కేంద్రం బ్యాంకులో సుమారు రూ. 48 లక్షల వరకు నిధులు ఉన్నాయి. ఈ సొమ్మును వినియోగించుకుని టైర్లు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పిస్తే ఉపయోగంగా ఉంటుందని సిబ్బంది అంటున్నారు.

● ఈ విషయమై రక్తనిధి కేంద్రం ఇన్‌ఛార్జి వైద్యుడు నవీన్‌ను వివరణ కోరగా బస్సు టైర్లు ఏర్పాటు చేయాలని ఇప్పటికే ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు చెప్పడంతో పాటు వినతి పత్రం కూడా ఇచ్చామన్నారు. నిధులు మంజూరై టైర్లు ఏర్పాటు చేస్తే మరిన్ని రక్తసేకరణ శిబిరాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందన్నారు.

ప్రైవేటు వాహనంలో రక్తసేకరణకు వెళ్తున్న ఆసుపత్రి వైద్య సిబ్బంది

నైపుణ్యాలు పెంచుకుంటే ఎంతో లాభం

జ్ఞాపికను అందజేస్తున్న ప్రిన్సిపల్ రఘునాథ్‌రెడ్డి, అధ్యాపకులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంచుకోవాలని తూర్పుగోదావరి జిల్లా ప్రగతి ఇంజినీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డా. దేముడునాయుడు అన్నారు. శనివారం కురబలకోట మండలం అంగళ్లులోని విశ్వం డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కమ్యూనికేషన్, సాఫ్ట్‌స్కిల్స్‌పై ఒక రోజు వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. వివిధ రంగాల్లో కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్‌స్కిల్స్ అవశ్యకతను వివరించారు. ఎమోషనల్ ఇంటెలిజెన్స్‌తో పాటు సాంకేతిక రంగాల్లో వచ్చిన వివిధ మార్పులను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం వర్క్‌షాపులో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు పురస్కారం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: మదనపల్లె పట్టణంలోని రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమి ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో 'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 'విద్యార్థుల జీవితంపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస (స్పీచ్) పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో 9వ తరగతి విద్యార్థినిలు వి.దీపిక, డి.నవీన్, పి.హిమబిందు విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ సాబ్‌జాన్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

★ మదనపల్లెలోని పీపల్ ట్రీ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో శనివారం 'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 'విద్యార్థుల జీవితంపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాసం (స్పీచ్) పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. ఇందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎం.అఫియా అంజూమ్ (7వ తరగతి), ఎం.మిస్బా అంజూమ్ (9వ తరగతి), ఎం.రుతిక (9వ తరగతి) విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ మాధవి, పద్మజ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

విజేతలతో రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీ పాఠశాల ప్రిన్సిపల్ సాబ్‌జాన్, ఉపాధ్యాయులు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో పీపల్ ట్రీ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ ప్రిన్సిపల్స్ మాధవి, పద్మజ

రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని వినతి

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ, యూటీఎఫ్ నాయకులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు సుదర్శనాయుడు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహ అన్నారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర మహాసభల పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబరు 12, 13 తేదీల్లో తిరుపతిలోని ఇందిరా మైదానంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఉపకారవేతనాలు వెంటనే విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలన్న చర్చ ఉంటుందన్నారు. వీటితో పాటు వివిధ సమస్యలపై సమావేశం ఉంటుందన్నారు. ఈ మహాసభలకు విద్యార్థులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఏఎస్‌డబ్ల్యూవో గంగిరెడ్డి, యూటీఎఫ్ నాయకులు నాగరాజు, రామచంద్ర, చలపతి, రవికుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు అఫ్రీద్, సుల్తాన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యం

మొక్క నాటుతున్న ఎంఈవో పద్మావతి

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: మొక్కలు నాటి... భూగోళాన్ని రక్షించుకుందాం అనే భావన విద్యార్థులు ఉపాధ్యాయుల్లో కలగాలని ఎంఈవో పద్మావతి అన్నారు. శనివారం స్థానిక మోడల్ ప్రైమరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బాస్కరన్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ... నా మొక్క నా జీవిత ఆశయం అన్న లక్ష్యంతో విద్యార్థులు మొక్కలను రక్షించాలన్నారు. మొక్కలు పెరిగి చెట్లుగా ఎదిగితే పర్యావరణ పరిరక్షణతో పాటు వర్షాలు కురవడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బి.కొత్తకోట: ఆసుపత్రుల్లోని వైద్య వ్యర్థాలను బయటకు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని బి.కొత్తకోట ఎంపీడీవో అబ్దుల్ షుకూర్ తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపుపై స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో రెండ్రోజులుగా కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రమాదకరమైన మెడికల్ వ్యర్థాలను నిబంధనల మేరకు బయటకు తరలించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిలిపివేయడం, గ్రామాల్లోని కుటుంబాల వందశాతం మరుగుదొడ్ల వినియోగం, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనాథ్‌రెడ్డి, రిసోర్సు పర్సన్‌లు జీవీఎన్ మూర్తి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కలకడ: గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో భానుప్రసాద్ అన్నారు. శనివారం కలకడలో చెత్త సంపద కేంద్రాన్ని తనిఖీ చేశారు. **గుర్రంకొండ:** ప్రతి ఒక్కరూ గ్రామాల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని ఎంపీడీవో పరమేశ్వరరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు శిక్షణ ఇచ్చారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

పట్టుపరిశ్రమశాఖ ఏడీ రామ్మోహన్

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: మల్బరీ సాగు చేసుకునే రైతులకు ప్రభుత్వం రాయితీ అందించనుందని, ప్రభుత్వం ద్వారా రూ. 14.13 లక్షల ప్రయోజనాలను పంపిణీ చేస్తున్నట్లు మదనపల్లె పట్టు పరిశ్రమ శాఖ ఏడీ రామ్మోహన్ తెలిపారు. శనివారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ మదనపల్లె పట్టుపరిశ్రమశాఖ పరిధిలో సంవత్సరానికి 275 ఎకరాల్లో రైతులతో మల్బరీసాగును చేయించాలని లక్ష్యం పెట్టుకోగా ఇప్పటి వరకు 62.20 ఎకరాల్లో సాగు చేయించామన్నారు. 2026 మార్చి నెలకు లక్ష్యాన్ని చేరుకోవాల్సి ఉంటుందన్నారు. మల్బరీ సాగు చేసే రైతులకు ప్రభుత్వం రాయితీని అందజేస్తుందన్నారు. సాధారణంగా ఎకరాకు రూ. 22 వేలు ప్రభుత్వం అందిస్తుందని, ఎస్సీ, ఎస్టీలకు రూ. 25వేలు ఇస్తుందన్నారు. యాంత్రీకరణ పథకం కింద రూ. 6 లక్షలు మంజూరు కావాల్సి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని సాగు విస్తీర్ణం పెంచడానికి రైతులు ముందుకు రావాలని ఏడీ రామ్మోహన్ కోరారు.

ఆలయాన్ని సందర్శించిన హరిజవహర్‌లాల్

గుర్రంకొండ, న్యూస్‌టుడే: ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరిజవహర్‌లాల్ శనివారం అన్నారు. ఆయన మండలంలోని చెర్లోపల్లెలో వెలిసిన శ్రీరెడ్డెమ్మదేవతను దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ ఛైర్మన్ లంకిపల్లె రాజన్ననాయుడు, ఈవో మంజుల పూర్ణకుంభ స్వాగతం పలికి ఆయన్ను అమ్మవారి శేషవస్త్రంతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. పూజా కార్యక్రమాల్లో జిల్లా దేవాదాయ శాఖాధికారి విశ్వనాథ్, ఏఈఈలు శ్రీనివాసులు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని డీఈఓ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ రవి అన్నారు. శనివారం ఆయన మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని తిని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

గుర్రంకొండ, న్యూస్‌టుడే: నేరాలకు స్వస్తి పలకాలని ఎస్సై బాలక్రిష్ణ హితవు పలికారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్లు విధిగా ప్రతి నెల పోలీస్‌స్టేషన్‌కు రావాలన్నారు. కౌన్సెలింగ్‌కు 5మంది మాత్రమే హాజరయ్యారని, మిగిలిన 9 మందిపై చర్యలు తీసుకుంటామన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

కలకడ (న్యూస్‌టుడే): సరైన పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్న ఇసుక టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రమేష్ బాబు అన్నారు. శనివారం సుండుపల్లె నుంచి మదనపల్లెకు ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను తనిఖీ చేశామన్నారు. ఈ తనిఖీలో ధ్రువపత్రాలు సక్రమంగా లేకపోవడంతో కేసు నమోదు చేసి స్వాధీనం చేసుకున్నామన్నారు.

ప్రియుడు మోసగించాడంటూ ఆత్మహత్యాయత్నం

ములకలచెరువు, న్యూస్‌టుడే: ప్రియుడు వివాహం చేసుకుంటాడని మోసం చేయడంతో ఓ వివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన శనివారం మండలంలో చోటుచేసుకుంది. మండలానికి చెందిన అమ్మాజాన్ ఆరిపుల్లాను వివాహం చేసుకుని విడిపోయారు. ఆ తర్వాత అదే గ్రామానికి చెందిన సునీల్‌తో పరిచయం ఏర్పడి సహజీవనం చేస్తున్నారు. అయితే అతను వివాహం చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని ఆమె విషద్రావణం తాగారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసునమోదు చేశామని పోలీసులు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

సంబేపల్లె, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయపడ్డారు. పీలేరు మండలం రెడ్డివారిపల్లె ముడుపులవేములకు చెందిన హేమంత్ ఓ ప్రైవేటు పాలకేంద్రం వాహనానికి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. విధుల్లో భాగంగా హేమంత్ వాహనంలో సంబేపల్లె మండల సరిహద్దు వద్ద పీలేరు వెళ్తుండగా గుర్తు తెలియని మరో వాహనం ఢీకొంది. ప్రమాదంలో పాల వ్యాన్‌లో హేమంత్ ఇరుక్కుపోయాడు. అతన్ని వెలికితీసి చికిత్స కోసం పీలేరు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం

మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తదితరులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే భాజపా ప్రభుత్వం పని చేస్తోందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ అన్నారు. శనివారం ఏఐటీయూసీ కార్యాలయంలో కార్మిక సంఘం నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రధాని మోదీ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని ఆరోపించారు. ఈ లేబర్ కోడ్‌కు వ్యతిరేకంగ పోరాటాలకు కార్మిక సంఘాలు సిద్ధమవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నియోజకవర్గ కార్యదర్శి ముబారక్, పట్టణ కార్యదర్శి తిరుమల, జిల్లా సమితి సభ్యుడు దేవా, తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె పట్టణం : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కార్మికులు పురపాలకసంఘం కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కేంద్ర ప్రభుత్వం వలస పాలనకు మించి బానిసత్వాన్ని కార్మికవర్గం మీద రుద్దేందుకు కుట్రపన్నుతోందని కార్మికులు ధ్వజమెత్తారు. కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడే లేబర్‌కోడ్‌ను రద్దు చేసి కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పురపాలకసంఘం కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

పీలేరు పంచాయతీ కార్మికుల నిరసన

పీలేరు: కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను తొలగించాలని ప్రయత్నించడం సబబు కాదని రాష్ట్ర పంచాయతీ కార్మికుల సంఘ అధ్యక్షుడు వెంకట్రామయ్య ఆరోపించారు. శనివారం భాజపా చర్యలకు నిరసనగా పీలేరు పంచాయతీ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు రక్షణగా ఉన్న చట్టాలను తొలగించి వాటి ఫలాలను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందన్నారు. కార్యక్రమంలో కార్మికల సంఘ పీలేరు అధ్యక్షుడు బీవీ రమణ, కార్యదర్శి ఓబులయ్య, కోశాధికారి నాగార్జున, పులి రెడ్డెప్ప, రాజేశ్వరి, సరోజ, శాంత కుమారి పాల్గొన్నారు.

బస్టాండ్‌లో మురుగు గుంత ఏర్పాటు

ఏర్పాటు చేసిన మురుగు గుంత

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్టాండులో మురుగు గుంటను ఏర్పాటు చేశారు. మరుగుదొడ్లకు చెందిన మురుగు నీరు బయటకొస్తున్న సంగతి గమనించిన రెండో డిపో పర్యవేక్షకులు సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా నిధులను మంజూరు చేశారు. ఇందులో భాగంగా ఆవరణలో మరుగుదొడ్ల వద్ద సుమారు రూ. 4.50లక్షల ఖర్చుతో గుంటను ఏర్పాటు చేశారు. మురుగుకు సరైన గుంత లేని అంశాన్ని ఈ ఏడాది మే14న 'ఆర్టీసీ బస్టాండులో సమకూరని సౌకర్యాల పేరిట' 'ఈనాడు'లో కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన ఆర్టీసీ రెండో డిపో మేనేజరు అమరనాథ్ చర్యలు తీసుకున్నారు.

స్పందించారు... పరిష్కరించారు

కలికిరి: మదనపల్లె- తిరుపతి జాతీయ రహదారి మధ్యలో ఉన్న బడబళ్లవంకకు ఇరువైపుల ఉన్న చెత్తను, కోళ్లవ్యర్థాలు తొలగించారు. ఈ సమస్యపై ఈ నెల 17న ఈనాడులో 'పారిశుద్ధ్య లోపం.. నీరు కలుషితం' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన పంచాయతీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు యోగేష్‌రెడ్డి, ఈవో అశోక్‌లు జేసీబీ సాయంతో చెత్తను తొలగించారు.

స్పందనకు వందనం

అక్రమ కేసు బనాయించారంటూ నిరసన

రామసముద్రం, న్యూస్‌టుడే: నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్‌బాబు శనివారం తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు... రామసముద్రం దిగువదళితవాడకు చెందిన భాస్కర్ నాలుగు రోజుల క్రితం షాన్సీపారంలోని శివమ్మ గ్రానైట్ ఫ్యాక్టరీలోని వ్యర్థపు మట్టిని పొలానికి ట్రాక్టర్‌లో తరలిస్తున్నారు. ఈ క్రమంలో దర్శన్‌రెడ్డి తన ద్విచక్రవాహనాన్ని వాహనాలకు అడ్డుపెట్టి బాధితుడిపై దాడికి యత్నించి అసభ్య పదజాలంతో దూషించాడని బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని ఎస్ఐ వివరించారు.

★ కులాన్ని అడ్డుపెట్టుకుని తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారని మండలంలోని ఆయా కులాలకు చెందిన రాజకీయ నాయకులు, స్థానికులు ధ్వజమెత్తారు. రామసముద్రంలోని తితిదే కల్యాణమండపం నుంచి నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీగా పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. బాధితుడు దర్శన్‌రెడ్డిపై అన్యాయంగా కేసు నమోదు చేశారని విచారించి న్యాయం చేయాలని ఎస్ఐ రమేష్‌బాబును కోరారు. అలాగే శివమ్మ గ్రానైట్ ఫ్యాక్టరీలో దళిత నాయకుడినంటూ బెదిరింపులకు పాల్పడిన భాస్కర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఆదాయం మెరుగు.... బస్సులు కరవు

సీట్ల కోసం ప్రయాణికుల కుస్తీ

పీలేరు-తిరుపతి బస్సుల్లో సీటు కోసం పోటీ పడుతున్న ప్రయాణికులు

పీలేరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన తరువాత బస్సుల్లో సీట్ల కోసం ప్రయాణికుల మధ్య పోటీ పెరగడంతో పాటు ఆదాయం పెరిగింది. కాని అందుకు తగ్గట్టుగా బస్సుల సంఖ్య పెరగకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పీలేరు డిపోలో గతంలో బస్సుల్లో వెళ్లే ప్రయాణికుల శాతం 67 ఉండగా ప్రస్తుతం 97కు పెరిగింది. మహిళా ప్రయాణికుల శాతం 43 నుంచి 54కు పెరిగింది. దీంతో బస్సుల్లో సీట్లు దొరక్క ప్రయాణికుల మధ్య వాగ్వావాదాలు చోటుచేసుకుంటున్నాయి. డిపోలో 90 సర్వీసులకు గాను అద్దె బస్సులు 31 ఉన్నాయి.

ఉన్నతాధికారులకు నివేదించాం

మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేసిన తరువాత ప్రయాణికుల సంఖ్య పెరిగింది. ప్రతి బస్సు నిర్ణయించిన ఓఆర్ కన్నా ఎక్కువ రద్దీగా వెళ్తున్నాయి. రద్దీ ఎక్కువగా ఉన్నా బస్సులను నిర్ణీత సమయాల్లో నడుపుతున్నాం. అదనపు బస్సులు కావాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాము. ఇది రాష్ట్రస్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయం కాబట్టి అదనపు బస్సులు వచ్చిన తర్వాత ప్రయాణికులకు సౌకర్యంగా బస్సులు నడుపుతాం.

- ఎస్ ఎం డి రోషన్, పీలేరు డిపో మేనేజరు

ఎక్కువ ఆదాయం పట్టణ ప్రాంతాల్లోనే..

పీలేరు డిపోలో మొత్తం 101 బస్సులుండగా 90 సర్వీసులు నడుపుతున్నారు. ఇక్కడ ఎక్స్‌ప్రెస్‌లు 12 సర్వీసులు, మిగిలినవి పల్లెవెలుగు సర్వీసులుగా నడుస్తున్నాయి. ఎక్స్‌ప్రెస్‌లు పీలేరు నుంచి తిరుపతి, నెల్లూరు, బెంగళూరు తదితర పట్టణాలకు రాకపోకలు సాగిస్తున్నాయి. పల్లెవెలుగులు మదనపల్లె, రాయచోటి, చిత్తూరు, తిరుపతి ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాలకు వెళ్తున్నాయి. డిపోలోని అన్ని బస్సులు రోజుకు 35వేల కి.మీ ప్రయాణించి రోజుకు రూ.16 లక్షల ఆదాయం తెస్తున్నాయి. కి.మీ.కు రూ.44 రావాల్సి ఉండగా 95 శాతం బస్సులకు రూ.45 నుంచి రూ.50 వరకు వస్తున్నాయి. బస్సుల సర్వీసుల వారిగా పరిశీలిస్తే తిరుపతికి రూ.49.67, మదనపల్లెకు రూ.54.95, కలకడ-సోమల రూ.49.57, సుండుపల్లె రూ. 44.26, రాయచోటి రూ.47.37, చిత్తూరు రూ.48.11 ఆదాయం వస్తోంది. బెంగళూరు, హోస్‌పేట సర్వీసులు అంతర్రాష్ట్ర సర్వీసులు కావడంతో గతంలో ఉన్నట్లే రూ.43 వస్తోంది. ఉదయం ఏడు గంటల నుంచి తొమ్మిది, సాయంత్రం నాలుగు నుంచి ఏడు గంటల మధ్య ప్రతి బస్సు పీలేరు బస్టాండులో ప్రయాణికులతో నిండిపోతోంది. దీనిపై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

చెరుముందరపల్లె(కలికిరి), న్యూస్‌టుడే: మండలంలోని ఆలయాలాభివృద్ధికి తన వంతు సహాయంగా నగదు పురస్కారం అందిస్తున్నట్లు అండేకురవపల్లెకు చెందిన దినకర్ తెలిపారు. శనివారం ఉదయం కలికిరి పంచాయతీ చెరువుముందరపల్లెలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి గుడి నిర్మాణానికి కమిటీ సభ్యులు, గ్రామస్థులకు రూ.20 వేలు నగదు అందించారు.

పాస్‌పోర్టు దారిపోయినది

బి.దేవదానమ్మ, D/o బి.ఆనంద, D.No. 3-147-2-249-9, చంద్రాకాలనీ, మదనపల్లి (మం), అన్నమయ్య జిల్లా, A.P. నాకు సంబంధించిన పాస్‌పోర్ట్ నెం. P7513429 20-11-2025వ తేదీన మా స్వగృహం నుండి APSRTC బస్టాండ్‌కు వెళుతున్న సమయంలో దారిపోయినది. ఎవ్వరికైనా దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయగలరు.

Cell: 7569476879

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80080 01768

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 91771 11468

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజినల్ ఆఫీసు, 5వ అంతస్తు, స్టాండర్డ్ బిల్డింగ్, బొమ్మిడాల కాంప్లెక్స్, కలెక్టరేట్ దగ్గర, గుంటూరు-522004. మొబైల్: 9502391097, 6304906601

మదనపల్లి (అన్నమయ్య జిల్లా) - అర్బన్ లో నూతన శాఖను ప్రారంభించుటకు ఆవరణ కావలెను

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు మదనపల్లి (అన్నమయ్య జిల్లా) - అర్బన్‌లో నూతన శాఖను ప్రారంభించుటకు మెయిన్‌రోడ్ నందు 1000 - 1500 చ.అ.ల కార్పెట్టు ఏరియాతో సకల సదుపాయాలు, సౌకర్యాలతో సమృద్ధికరమైన విద్యుత్తు, పార్కింగ్ సౌకర్యాలతో గ్రౌండ్ ఫ్లోర్ కలిగియున్న యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్స్ నుండి ఆఫర్లు ఆహ్వానించుచున్నది. ఈ వసతి వెంటనే ఇచ్చుటకు సిద్ధముగా ఉండవలెను. ఆసక్తి కలిగిన ఆఫరుదారులు ది.08.12.2025 తేదీ సాయంత్రం 5.00 గం॥ల లోగా పైన పేర్కొన్న చిరునామాకు రెండు వేర్వేరు కవర్లపైన "టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్ బిడ్" అని వ్రాసి మరియు టెక్నికల్ బిడ్‌తోపాటు రూ.3,000/- బయానాను సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీస్, గుంటూరు పేరుమీద గుంటూరులో జమయ్యేలాగా డిమాండ్ డ్రాఫ్ట్‌ను తీసి వారి ఆఫర్లను సమర్పించవలెను. పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ / గవర్నమెంటు డిపార్ట్‌మెంట్స్‌కు చెందిన ఆవరణ కలిగియున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరములకు దయవేసి www.centralbankofindia.co.in కు లాగిన్ కాగలరు. బ్యాంక్ వారు ఎలాంటి కారణములు చూపకుండానే ఆఫర్‌ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు పూర్తి హక్కు కలిగియున్నారు.

ది రీజినల్ హెడ్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీస్, కడప

(c) eenadu

ఎంఈవోలకు వినతిపత్రం అందజేస్తున్న సమగ్ర శిక్ష సిబ్బంది

సామూహిక సెలవు మంజూరుకు వినతి

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలో విద్యా శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న సమగ్ర శిక్ష సిబ్బంది తమ హక్కుల సాధనకు ఈ నెల 24వ తేదీ సామూహిక సెలవు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ మేరకు శనివారం విద్యా శాఖ కార్యాలయంలో ఎంఈవో సురేష్ కుమార్, ఎంఈవో-2 సుందర్‌బాబుకు శనివారం వినతి పత్రం అందజేశారు. సమగ్ర శిక్షలో పని చేస్తున్న అన్ని కేటగిరీల వారికి హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఆర్ఎంటీలు సుబ్రహ్మణ్యం, అరుణమ్మ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

బాలికలకు కరాటే శిక్షణ

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్న విద్యార్థులకు స్వీయ సంరక్షణ ముఖ్యమని బోయనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కె.భారతి తెలిపారు. బోయనపల్లి పాఠశాల బాలికలకు కరాటేపై శనివారం శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులు

మాట్లాడారు.. ఆకట్టుకున్నారు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని సిల్వర్‌బెల్స్ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు ఏర్పాటు చేశామని ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదో తరగతుల నుంచి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో 31 మంది విద్యార్థులు ఉపన్యాసం చెప్పారు. అందులో తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎల్.తేజశ్విని, టి.షన్ముఖ సాయి, ఎనిమిదో తరగతి చదువుతున్న టి.శశిధర్ విజేతలుగా నిలిచారు. కరస్పాండెంట్ ఎంవీ కుమార్ వారికి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ విజయలక్ష్మి, హెచ్‌ఎం రాహుల్, ఇన్‌ఛార్జ్ రవిచంద్రప్రకాష్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న సిల్వర్‌బెల్స్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఎంవీ కుమార్, ఉపాధ్యాయులు

రాయచోటి గ్రామీణ: రాయచోటి పట్టణంలోని రాజు హైస్కూల్‌లో 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై శనివారం ప్రతిభా పాటవ పోటీలు (ఉపన్యాసం) నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో తొమ్మిదో తరగతికి చెందిన విద్యార్థులు ప్రవీణ్, యోగేష్, జగన్ మోహన్‌రెడ్డిలు విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ఇన్‌ఛార్జి పాతిమ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సదాశివ రెడ్డి, రామాంజులరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తున్న పాఠశాల ఇన్‌ఛార్జి పాతిమ

శివారు కాలనీలు.. సమస్యలకు నిలయాలు

❖ జిల్లా కేంద్రంలో మౌలిక వసతుల కొరత

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం రాయచోటి శివారు ప్రాంతాల్లో మౌలిక వసతులలేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రహదారులు, మురుగు కాలువల వ్యవస్థ సక్రమంగా లేక స్థానికులకు అవస్థలు తప్పడం లేదు.

● రాయచోటి పురపాలక పరిధిలో సుమారు 34 వేల నివాసాలున్నాయి. 1.30 లక్షల జనాభా ఉంది. కొన్నేళ్లుగా పట్టణం విస్తరిస్తున్నా అందుకు తగ్గట్టు మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. పాతరాయచోటి, మాసాపేట, గొల్లపల్లె, కొత్తపల్లి, ఆర్టీసీ డిపో దిగువ ప్రాంతం, పూలతోట మాదిగపల్లె, రాయుడు కాలనీ, గాలివీడు రోడ్డు, మదనపల్లె రోడ్డు, చిత్తూరు రోడ్డు, ఏజీ గార్డెన్స్ తదితర ప్రాంతాల్లో సదుపాయాలు లేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు.

● శివారు కాలనీల్లో సీసీ రోడ్లు లేవు. మట్టి రహదారులే దిక్కు. వర్షాకాలంలో గుంతల్లో నీరు నిలిచి దోమలకు నిలయంగా మారుతోంది. పురపాలక పరిధిలో 146 కి.మీ. మేర సీసీ రోడ్లు నిర్మించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 102 కి.మీ. మేర నిర్మాణం చేపట్టారు.

● పట్టణంలో కాలువల వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో నివాసాల మధ్య మురుగు నిలుస్తోంది. శివారు కాలనీల్లో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి నెలకొంది. చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదు. సుమారు 197 కి.మీ. కాలువల నిర్మాణం చేపట్టగా 26 కి.మీ. మేర కాలువల నిర్మాణం చేపట్టాల్సి ఉంది.

● కాలనీల్లో తాగునీరు పది రోజులకోసారి కూడా రావడం లేదు. కొన్నిచోట్ల ఇంకా పైపులైన్ ఏర్పాటు చేయలేదు. దీంతో రూ.1000 వెచ్చించి నీటిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పురపాలక పరిధిలో ఇప్పటివరకు నీటి సరఫరా కోసం 120 కి.మీ. మేర పైపులైన్లు ఏర్పాటు చేశారు. 30 కి.మీ. మేర వేయాల్సి ఉంది. పట్టణంలో 18 వేల ఇళ్లకు మాత్రమే నీటి కనెక్షన్లు మాత్రమే ఉన్నాయి. 17 వేల నివాసాలకు ఇవ్వాల్సి ఉంది.

అలీమాబాద్ శివారు ప్రాంతంలో పేరుకుపోయిన చెత్త

పాతరాయచోటిలో మట్టిదారి

సదుపాయాలు కల్పిస్తాం

రాయచోటి పురపాలక శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నాం. సీసీ రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. కాలనీల్లో డ్రైనేజీ, తాగునీటి పైపులైన్ల నిర్మాణం చేపట్టాం. దశల వారీగా అన్ని రకాల వసతులు కల్పిస్తాం. **- రవి, పురపాలక కమిషనర్, రాయచోటి**

పోలీసుల శ్రమదానం

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రజల రక్షణ కోసం లాఠీ చేత పట్టి విధులు నిర్వహించే పోలీసులు నాలుగో శనివారం చేయిచేయి కలిపారు. ఎస్పీ ధీరజ్ ఆదేశాలతో జిల్లాలోని ఠాణాల పరిసరాల్లోని చెత్త చెదారం, ముళ్లపొదలు తొలగించారు. గుసుం, పారలు చేత పట్టి మొక్కలకు పాదులు తవ్వారు. మొక్కలకు నీరు పట్టి పరిసరాలు శుభ్రం చేశారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు, సర్కిల్, డివిజన్ కార్యాలయాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టారు. ఠాణాల సమీపంలోని ప్రజలలో పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు.

పోలీసు స్టేషన్ పరిసరాలను శుభ్రం చేస్తున్న పోలీసులు

కంటి వైద్య శిబిరం నేడు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని హెచ్‌ఎంఎం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెదేపా నాయకుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఘనంగా దత్తత మాసోత్సవాలు

వీరబల్లి, న్యూస్‌టుడే: మాతృత్వం ఒక వరమని, దత్తత మరో మార్గమని జిల్లా ఐసీడీఎస్ బాలల పరిరక్షణ అధికారిణి పి.రామలక్ష్మి అన్నారు. వీరబల్లి మండలం సానిపాయి జడ్పీ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ దత్తత మాసోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం చేపట్టారు. సామాజిక కార్యకర్త టి.గాయత్రి, జడ్పీ పాఠశాల హెచ్‌ఎం వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పిల్లలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సానిపాయిలో ర్యాలీ చేస్తున్న అధికారులు, విద్యార్థులు

ఎస్టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

సుండుపల్లి, న్యూస్‌టుడే: ఎస్టీయూ మండల కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైందని ఉపాధ్యాయ సంఘం నాయకులు తెలిపారు. అధ్యక్షుడిగా భీమ్లానాయక్, ప్రధాన కార్యదర్శిగా పి.ఆంజనేయులు, కోశాధికారిగా అంజాద్ బాషా, ఉపాధ్యక్షులుగా వెంకటరమణ నాయక్, కృష్ణా నాయక్, రాంప్రసాద్, నాగముని నాయక్, తదితరులు ఎంపికయ్యారు.

అసైన్డ్ చట్ట సవరణ ఆర్డినెన్స్ రద్దుకు వినతి

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: దళితులు, గిరిజనులు, బలహీన వర్గాల భూములకు రక్షణ కవచంలాగా ఉండే అసైన్డ్ చట్టాన్ని ప్రభుత్వం సవరించాలనుకోవడం దుర్మార్గమని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు విమర్శించారు. పట్టణంలోని స్థానిక ఎన్జీవో హోంలో శనివారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అసైన్డ్ చట్ట సవరణ ఆర్డినెన్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 27న విజయవాడలోని సీసీఎల్ఏ కార్యాలయాన్ని సంఘం ఆధ్వర్యంలో ముట్టడించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాసులు, రెడ్డెయ్య, పల్లం తాతయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

వైకాపా దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలి

రాజంపేట, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని సమర్థవంతంగా నడిపిస్తూ అభివృద్ధి, సంక్షేమ రంగాలను పరుగులు పెట్టిస్తున్న కూటమి ప్రభుత్వంపై వైకాపా దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వైకాపా పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడ్డారని, కూటమి పాలనలో సంక్షేమాన్ని చూస్తూ ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేయాలని, సమస్యలను సృష్టించాలని వైకాపా చేస్తున్న కుట్రను ప్రజలకు వివరించాలని చెప్పారు.

మాట్లాడుతున్న తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు

ప్రజలను కార్యాలయాలకు తిప్పుకోవద్దు

సమస్యల పరిష్కారానికి వచ్చే ప్రజలను తిప్పుకోవద్దని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. స్థానిక తెదేపా కార్యాలయంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. తెదేపా పట్టణ, మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంనాయుడు, రవినాయుడు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై నోరు మెదపని కూటమి ప్రభుత్వం

రాజంపేట, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అపరిష్కృత సమస్యల పరిష్కార విషయంలో కూటమి ప్రభుత్వం నోరు మెదపలేదని ఎస్టీయూ రాష్ట్ర సహాయ అధ్యక్షుడు వై.సుబ్రహ్మణ్యంరాజు తెలిపారు. రాజంపేటలో శనివారం ఎస్టీయూ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సంపాదిత సెలవులు, పింఛను ప్రయోజనాలు, మెడికల్ రీఎంబర్స్‌మెంట్ వంటి సమస్యలన్నీ తిష్టవేసి కూర్చున్నాయన్నారు. వీటిని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సంఘ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్టీయూ రాష్ట్ర సహాయ అధ్యక్షుడు వై.సుబ్రహ్మణ్యంరాజు

త్వరితగతిన ఆలయాల నిర్మాణాలు పూర్తి చేయండి

సంబేపల్లె, న్యూస్‌టుడే: దేవాదాయ శాఖ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఆలయాలను వచ్చే ఫిబ్రవరి 22వ తేదీలోపు పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్‌లాల్ తెలిపారు. సంబేపల్లె మండల పరిధిలో నిర్మాణంలో ఉన్న ఆలయాలను రాష్ట్ర పాల ఏకిరి అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ నాగేశ్వర్‌నాయుడితో కలిసి పరిశీలించారు. జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథ్, ఏఈ శ్రీనివాసులు, ఈవో రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అరవీడు ఆంజనేయస్వామి ఆలయంలో భూమిపూజ చేస్తున్న హరి జవహర్‌లాల్

గాలివీడు : అరవీడు ఆంజనేయస్వామి ఆలయ పునరుద్ధరణ పనులను రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్‌లాల్ ప్రారంభించారు. రూ.98 లక్షల నిధులతో నిర్మాణ పనులు చేపట్టారు. కార్యక్రమంలో తెదేపా నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి. భక్తులు పాల్గొన్నారు.

రాయచోటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: రాయచోటి నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించి, చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో సీపీఐ నియోజకవర్గ స్థాయి కార్యవర్గ సమావేశం శనివారం జరిగింది. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు పాలకవర్గం నాయకులు చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు సిద్దిగాళ్ల శ్రీనివాసులు, వెంకటేష్, కోటేశ్వర్ రావు, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

చిన్నమండెం, న్యూస్‌టుడే: పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదర్శ పాఠశాల ప్రత్యేకాధికారి డీఆర్‌డీఏ పీడీ నాగేశ్వర రావు ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం తరగతి గదిలో విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలంటే ఇప్పటి నుంచే చదవాలన్నారు. పాఠ్యాంశాల్లో ఎలాంటి అనుమానాలున్నా ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల దగ్గర నివృత్తి చేసుకోవాలన్నారు.

విద్యా సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి నాగేశ్వరరావు

వంద శాతం సర్వే పూర్తి చేయాలి

రాజంపేట, న్యూస్‌టుడే: కుష్ఠు సర్వేని వంద శాతం త్వరితగతిని పూర్తి చేయాలని జిల్లా అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ రాధిక వైద్య సిబ్బందిని ఆదేశించారు. రాజంపేట పట్టణం రాంనగర్‌లో జరుగుతున్న కుష్ఠు సర్వేని శనివారం ఆమె తనిఖీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని క్షయ కార్యాలయం, కుష్ఠు వార్డు, బ్లడ్ స్టోరేజ్ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ వైద్యులు డాక్టర్ వికాస్, సౌజన్య, టీబీ యూనిట్ సూపర్‌వైజర్ జయప్రకాష్ పాల్గొన్నారు.

కుష్ఠు సర్వే వివరాలను అడిగి తెలుసుకుంటున్న జిల్లా అదనపు డీఎంహెచ్‌వో రాధిక

సుండుపల్లి, న్యూస్‌టుడే: కుష్ఠు వ్యాధి లక్షణాలు, ఉచిత వైద్య సౌకర్యాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిర్ధారణ సర్వే చేయాలని జిల్లా పారామెడికల్ అధికారి రవికుమార్ పేర్కొన్నారు. బి.జి.రాచపల్లి ఆసుపత్రి పరిధిలోని పొలిమేరపల్లిలో జరుగుతున్న కుష్ఠు నిర్ధారణ జాతీయ సర్వే కార్యక్రమాన్ని శనివారం పరిశీలించారు. అనుమానితులను నిర్ధారణకు ప్రభుత్వ ఆసుపత్రికి పంపాలన్నారు. సర్వే రికార్డులు పరిశీలించారు. ఆసుపత్రి పర్యవేక్షకులు డి.వి.శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలపై ఆరా

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: 2002 ఓటరు జాబితాను సవరించాలని రాయచోటి ఆర్డీవో శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. రెవెన్యూ సమస్యలపై ఆరా తీశారు. వృద్ధులు, దివ్యాంగుల ఇంటి వద్దకే నిత్యావసర వస్తువులు సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దారు వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దారు కృపావతి, ఆర్ఐ సమద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాసరెడ్డి

అందరి సహకారంతోనే మండలాభివృద్ధి

గాలివీడు, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామాలాభివృద్ధి అందరి సహకారంతోనే సాధ్యమని ఎంపీడీవో చంద్రమౌళీశ్వర్ కోరారు. స్థానిక మండల పరిషత్తు సభా భవనంలో శనివారం సర్వ సభ్య సమావేశం ఎంపీపీ పద్మావతమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి పథకం పనులను కూలీలు, రైతులు ఉపయోగించుకోవాలన్నారు. ఆయా శాఖల అధికారులు నివేదికలతో రావాలన్నారు. గ్రామ పంచాయతీల్లో జరిగిన పనుల బిల్లులు చెల్లింపుల్లో అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్య, వ్యవసాయం, మంచినీటి సరఫరా, ఉపాధి, హౌసింగ్ శాఖల పనితీరుపై చర్చించారు. కార్యక్రమంలో ఉప తహసీల్దారు వెంకటనారాయణరావు, ఉప ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంఈవోలు పి.నాగరాజు, వి.శ్రీనివాసలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

పక్కాగా వంద రోజుల ప్రణాళిక అమలు

పుల్లంపేట, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని ఎంఈవోలు చక్రధర్‌రాజు, నాగతిరుమలరావు అన్నారు. ఈ మేరకు శనివారం పుల్లంపేట మండలంలోని అనంతంపల్లె, కొత్తపేట, వత్తలూరు క్లస్టర్ సమావేశాలను నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు ఆలీఅక్బర్, శ్రీనివాసమూర్తి, ఫణీంద్ర, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు సత్యసాయి జయంతి వేడుకలు

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఈ నెల 23న ఆదివారం సత్యసాయిబాబా శత జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ నిశాంత్‌కుమార్ శనివారం తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలతో మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో నిర్వహించే వేడుకల్లో ఆయా ప్రజా ప్రతినిధుల నేతృత్వంలో ఎన్జీవోల సమన్వయంతో ఈ వేడుకలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

CHANGE OF NAME

I, MADITHATI BINDU MADHAVI (OLD NAME), R/o D.NO:7/629-6, BALAJI NAGAR, R.S. ROAD, KODUR, KODUR MANDAL, ANNAMAYYA DIST., A.P. - 516101. I CHANGED MY NAME TO MADITATI BINDU MADHAVI. HENCEFORTH, I WILL BE KNOWN AS **MADITATI BINDU MADHAVI (NEW NAME)**, W/o MANASAMUDRAM MALLIKARJUNA REDDY.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

చిన్నమండెం, న్యూస్‌టుడే: క్లీన్ అండ్ గ్రీన్‌పై ప్రజల్లో చైతన్యం తేవాలని ఎంపీడీవో ఆదినారాయణ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సభా భవనంలో శనివారం స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, చెత్తాచెదారం సమస్యలు లేకుండా ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రెడ్డెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లె: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని ఎంపీడీవో వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. పచ్చదనం పరిశుభ్రతపై శనివారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గ్రామాభివృద్ధి జరగాలంటే అందరి పాత్ర ఎంతో అవసరమన్నారు. ఈవోపీఆర్డీ సునీల్, ఏపీవో రెడ్డిజవహర్, పాల్గొన్నారు.

పింఛ నుంచి నీటి విడుదల

పింఛ(సుండుపల్లి), న్యూస్‌టుడే: వై.ఆదినారాయణ రెడ్డి పింఛ జలాశయం నుంచి గేటు ద్వారా 965 క్యూసెక్కుల నీటిని నదిలోకి విడుదల చేస్తున్నట్లు జలాశయ ఏఈఈ నాగేంద్రనాయక్ తెలిపారు. పై నుంచి ప్రవాహం జలాశయంలోకి వస్తోందన్నారు. నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

కొత్త కార్మిక చట్టాల అమలుతో అన్యాయం

రాజంపేట, న్యూస్‌టుడే: కొత్త లేబర్ కోడ్‌లను అమలుల్లోకి తెస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దారుణమని, కొత్త కార్మిక చట్టాల కారణంగా కార్మిక భవిష్యత్తు అంధకారంలోకి పోయే ప్రమాదం ఉందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సి.రవికుమార్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సికిందర్, పురపాలక కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వి.రమణ తెలిపారు. కొత్త లేబర్ కోడ్‌ల అమలుకు వ్యతిరేకంగా శనివారం స్థానిక పురపాలక కార్యాలయం ఎదుట సీఐటీయూ, ఏఐటీయూసీ, పుర కార్మిక సంఘ నాయకులు ఆందోళనకు దిగారు. పుర కార్మిక సంఘ నాయకులు సాయికుమార్, లక్ష్మిదేవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పురపాలక కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు

రాయచోటి గ్రామీణ: కార్మికుల హక్కులు కాలరాసే నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం దుర్మార్గమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామాంజులు విమర్శించారు. స్థానిక పురపాలక కార్యాలయ ఎదుట శనివారం లేబర్ కోడ్‌ల ప్రతులను సీఐటీయూ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ప్రజా సంక్షేమాన్ని మరిచి, కార్పొరేట్లకు మేలు చేసే విధంగా చట్టాలు తెస్తున్నాయని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రమణ, శ్రీనివాసులు, రాంబాబు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌ల ప్రతులను దహనం చేస్తున్న సీఐటీయూ నాయకులు

మేడపై ఓడ.. ఎంత బాగుందో చూడ

బాపట్ల పట్టణంలో పలువురు ఇంటిపై నీటి ట్యాంకులను వివిధ ఆకృతుల్లో నిర్మించుకుంటున్నారు. పట్టణంలోని కొబ్బరితోటలో పి కొండలు అనే వ్యక్తి తన ఇంటిపై నీటి ట్యాంకును ఓడ ఆకారంలో నిర్మించారు. దూరం నుంచి చూసే వారికి ఓడ భవనంపై ఉన్నట్లు కనిపిస్తుండటంతో ఆసక్తిగా తిలకిస్తున్నారు.

- న్యూస్‌టుడే, బాపట్ల, బాపట్ల వెస్ట్

ఇంటిపై ఓడ ఆకారంలో నిర్మించిన నీటి ట్యాంకు

మినీ అంగన్‌వాడీలు సాధారణ కేంద్రాలుగా మార్పు

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో 16 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను సాధారణ కేంద్రాలుగా మార్పుతున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ప్రీస్కూల్ విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. ప్రస్తుతం మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలకు గౌరవ వేతనం కింద నెలకు రూ.ఏడు వేలు ఇస్తున్నామన్నారు. వీటిని సాధారణ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నతీకరించి నెలకు వేతనం రూ.11,500లు చెల్లించటానికి జిల్లా కమిటీ ఆమోదం తెలిపి ప్రభుత్వానికి నివేదిక పంపుతున్నట్లు పేర్కొన్నారు. ఐసీడీఎస్ పీడీ రాధా మాధవి, డీఎంహెచ్‌వో మరియమ్మ, డీఈవో పురుషోత్తం, ఆర్డీవో గ్లోరియా పాల్గొన్నారు.

బోగస్ జాబ్‌కార్డుల ఏరివేత

ఈకేవైసీతో నరేగాలో అక్రమాలకు చెక్

యాప్‌లో కూలీ చిత్రాన్ని తీస్తున్న డ్వామా సిబ్బంది

న్యూస్‌టుడే, బాపట్ల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలతో ఉపాధి హామీ పథకంలో బోగస్ జాబ్ కార్డులు వెలుగులోకి వస్తున్నాయి. ప్రతి కార్డు కూలీ ఈకేవైసీ (ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్) తప్పనిసరి చేశారు. గత సెప్టెంబరు, అక్టోబరులో డ్వామా సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి కూలీల చిత్రాలను యాప్‌లో నమోదు చేశారు. జాబ్ కార్డులు కలిగిన వేల మంది ఈకేవైసీ చేయించుకోవటానికి రాలేదు. గ్రామాల్లో వారు స్థానికంగా అందుబాటులో లేరు. వీటిని తొలగించటానికి అధికారులు చర్యలు చేపట్టారు.

- జిల్లాలో జాబ్‌కార్డుల సంఖ్య: **2,45,161**
- ఈకేవైసీ చేయని జాబ్‌కార్డుల సంఖ్య: **31,051**

● జిల్లాలో 459 పంచాయతీలు ఉన్నాయి. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(నరేగా) ద్వారా ఏటా రూ.250 కోట్లకు పైగా పనులు చేపడుతున్నారు. మెటీరియల్ కాంపోనెంట్ కింద గతేడాది రూ.110 కోట్ల రోడ్లు, కాలువలు, ప్రహరీల పనులు గ్రామాల్లో చేశారు. ఉపాధి సిబ్బంది క్షేత్రస్థాయిలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు. చినగంజాం, బల్లికురవ, మార్టూరు, నగరం మండలాల్లో రూ.లక్షల్లో అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయి. అధికారులు సమగ్ర విచారణ చేసిన అనంతరం బాధ్యులపై చర్యలు చేపట్టారు. బోగస్ మస్టర్లు, బినామీ కూలీల ద్వారా పనులు చేయకుండానే చేసినట్లు చూపించి రూ.లక్షలు దోచేస్తున్నారు.

● నరేగాలో అక్రమాలు అరికట్టడానికి ఈకేవైసీని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. సిబ్బంది గ్రామాలకు వెళ్లిన జాబ్‌కార్డు కలిగిన కొందరు కూలీల ఆచూకీ లభించలేదు. ఈకేవైసీ జరగని జాబ్‌కార్డులను వేరుచేశారు. గ్రామాల వారీగా పేర్ల జాబితాను పంచాయతీ కార్యాలయాలు, సచివాలయాల్లో ప్రదర్శనగా ఉంచారు. జిల్లా వ్యాప్తంగా శనివారం గ్రామసభలు నిర్వహించి యాప్‌లో నమోదు కాని కూలీల జాబ్‌కార్డులు రద్దు చేయనున్నారు. డ్వామా పీడీ విజయలక్ష్మీ మాట్లాడుతూ కొందరు కూలీలు గ్రామాలు వదిలి శాశ్వతంగా వలస పోవటంతో వారి ఈకేవైసీ జరగలేదన్నారు. గ్రామసభల ఆమోదంతో ఆ జాబ్‌కార్డులు తొలగిస్తామన్నారు. కొత్తగా కార్డులు కావాల్సిన వారు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నామని తెలిపారు.

పనులు జరిగేనా.. హార్బర్ పూర్తయ్యేనా!

న్యూస్‌టుడే, బాపట్ల, కూచినపూడి(నిజాంపట్నం)

నిజాంపట్నం హార్బర్ విస్తరణ పనులు ముందుకు కదలటం లేదు. భూ సమస్య కారణంగా జెట్టీ నిర్మాణం అసంపూర్తిగా ఉంది. మత్స్యకారుల భవనాల నిర్మాణం ప్రారంభమే కాలేదు. గుత్తేదారు సంస్థకు రూ.కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. అటవీ భూముల సేకరణ క్లిష్టతరంగా మారింది. బకాయిలు విడుదల చేసి కేంద్రం నుంచి అనుమతి సాధించి అటవీ భూమి కేటాయిస్తేనే హార్బర్ విస్తరణ పూర్తవుతుంది. ● నిజాంపట్నం జిల్లాలో అతి పెద్ద చేపల రేవు. నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన పాత జెట్టీలో కేవలం 80 వేట పడవలు మాత్రమే నిలపటానికి అవకాశం ఉంది. తుంగభద్ర కాలువ నుంచి సముద్రంలోకి వేట పడవలు ప్రవేశించే మొగ వద్ద బాగా పూడిక పేరుకుంది. పెద్ద పడవలు బురదలో కూరుకుపోయి కదలటం లేదు. హార్బర్ నుంచి ఏటా రూ.120 కోట్లకు పైగా విలువైన చేపలు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి. చేపల వ్యాపారానికి ఈశాన్య రాష్ట్రాలు ప్రధాన మార్కెట్. ● సాగరమాల ప్రాజెక్టు కింద హార్బర్ విస్తరణ పనులు చేపట్టారు. సముద్రంలోకి 1.50 కి.మీ. పొడవునా రిటైనింగ్ గోడలు నిర్మించారు. కొత్త జెట్టీ నిర్మించటం వల్ల 250 వేట పడవలు ఆగడానికి అవకాశం ఉంటుంది. తుపానులు, విపత్తుల సమయంలో ఇతర ప్రాంతాల మత్స్యకారులకు చెందిన పడవలు హార్బర్‌లో నిలపొచ్చు.

అసంపూర్తిగా కొత్త జెట్టీ

- హార్బర్ విస్తరణకు కేటాయించిన నిధులు: రూ.**451** కోట్లు
- పనులు ప్రారంభమైంది: **2022**
- పూర్తయిన పనుల శాతం: **81**
- పనులు పూర్తి చేయాల్సింది: **2026** మార్చి

● వేట పడవల తయారీ, మరమ్మతులకు డాక్‌యార్డు, వలల మరమ్మతులకు షెడ్డు, మత్స్యకారుల విశ్రాంతి భవనం, మరుగుదొడ్లు, డ్రై ప్లాట్‌ఫామ్స్ నిర్మించాల్సి ఉంది. 90 ఎకరాల అటవీ భూమి కావాలని ప్రతిపాదనలు రూపొందించి అనుమతి కోసం కేంద్రానికి పంపించారు. ప్రస్తుతం రెండెకరాల్లో కొత్త జెట్టీని అసంపూర్తిగా నిర్మించారు. జెట్టీ కోసం ఇంకా 70 మీటర్ల పొడవున స్థలం కావాల్సి ఉంది. భూ సమస్య పరిష్కారం అయితేనే భవనాల నిర్మాణం పూర్తవుతుంది. హార్బర్‌కు సమీపంలో సేకరించిన ఐదెకరాల భూమిలో డాక్‌యార్డు, ఇతర భవనాల నిర్మాణం ప్రారంభించాలని మత్స్యశాఖ అధికారులు సూచిస్తున్నారు. పెద్ద పడవలు మొగ నుంచి సముద్రంలోకి రాకపోకలు సాగించటానికి జెట్టీ ప్రాంతం నుంచి తీరం వరకు మూడు మీటర్ల లోతున డ్రెడ్జింగ్ చేసి బురద, ఇసుక మేటలు తొలగించాలని మత్స్యకారులు కోరుతున్నారు. నిర్మాణ పనులు చేస్తున్న గుత్తేదారు సంస్థకు రూ.13 కోట్ల మేర బిల్లులు చెల్లించాల్సి ఉంది. మారీటైం బోర్డు ఉన్నతాధికారులతో మాట్లాడానని పెండింగ్ బిల్లులు త్వరలో చెల్లించి మిగిలిన 19 శాతం పనులు త్వరగా పూర్తి చేయిస్తామని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. భూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు.

ధాన్యం రైతు గుండెల్లో దడ

వర్షాల హెచ్చరికతో టార్పాలిన్ పట్టలు ఉంటేనే పంటకు రక్ష

న్యూస్‌టుడే, బాపట్ల

ఆరబెట్టిన ధాన్యం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపానుగా మారి ఈ నెల 24 నుంచి వర్షాలు కురుస్తాయన్న విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలతో కృష్ణా పశ్చిమ డెల్టా రైతుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. యంత్రాల ద్వారా నూర్పిడి చేస్తున్న ధాన్యంలో తేమ శాతం 22కు పైగా ఉంటోంది. రైతుసేవా కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలంటే తేమ శాతం 17 లోపు ఉండాలి. వర్షాలు కురిసి ధాన్యం తడిస్తే రంగు మారి మొలకలు వచ్చి పూర్తిగా నష్టపోతామని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. ● జిల్లాలో 2.92 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఖరీఫ్ ధాన్యం మార్కెట్లోకి వస్తోంది. ప్రస్తుతం వేమూరు, రేపల్లె నియోజకవర్గాల్లో ధాన్యం నూర్పిడి చేస్తున్నారు. నెలాఖరుకు బాపట్ల నియోజకవర్గంలోనూ ప్రారంభమవుతాయి. మూడేళ్లుగా పంట చేతికి అందివచ్చే సమయంలో భారీవర్షాలు కురిసి ధాన్యం తడిసి దెబ్బతిన్నారు. రంగు మారిన 75 కిలోల బస్తా ధాన్యాన్ని రూ.వెయ్యి నుంచి రూ.1200కు విక్రయించి సాగుదారులు ఎకరాకు రూ.15 నుంచి 20 వేల వరకు ఆదాయం కోల్పోయి అప్పుల పాలయ్యారు. గత నెలలో వచ్చిన మొంథా తుపానుతో 32 వేల ఎకరాల్లో వరి పంట దెబ్బతింది. 2.5 లక్షల ఎకరాల్లో పంట తుపాను ముప్పు నుంచి తప్పించుకోవడంతో కొంతమంది రైతులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఆ ఆనందం ఎక్కువ రోజులు నిలవలేదు.

● ఈ నెల 27 నుంచి డిసెంబరు 2 వరకు వర్షాల ముప్పు ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. టార్పాలిన్ పట్టలు కప్పితే ధాన్యం వర్షానికి తడిసి పాడైపోకుండా కాపాడుకోవటానికి అవకాశం ఉంటుంది. ప్రస్తుతం జిల్లాలో రైతులకు అవసరమైన టార్పాలిన్ పట్టలు అందుబాటులో లేవు. వీటిని తక్షణమే తెప్పించి ఆర్‌ఎస్‌కేల్లో అందుబాటులో ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. జేసీ భావన మాట్లాడుతూ గతేడాది కొనుగోలు చేసిన 500 టార్పాలిన్ పట్టలు రైతు సేవా కేంద్రాలకు తెప్పిస్తామన్నారు. మూడ్రోజుల్లో 1100 పట్టలు కొనుగోలు చేస్తున్నామన్నారు. నెలాఖరుకు మరో వెయ్యి సేకరించి మొత్తం 2500 పట్టలు అందుబాటులోకి తెచ్చి సాగుదారులకు అందజేస్తామని చెప్పారు.

సాగర్ నీటిమట్టం 584.20 అడుగులు

విజయపురిసౌత్: సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం రాత్రి 8 గంటలకు 584.20 అడుగులకు చేరింది. ఇది 295.1270 టీఎంసీలకు సమానం. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 36,765 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. సాగర్ ప్రధాన జలవిద్యుత్తు కేంద్రానికి 21193, సాగర్ కుడి కాలువకు 9,500, ఎడమ కాలువకు 3972 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

WALK-IN INTERVIEW 25TH NOVEMBER
Join Dr.Reddy's Foundation as a Community Outreach Executive. Be part of our skilling program and grow in your career.
Eligibility & Requirements:
Age 25-35, 12th pass and above, experience in community mobilization, willingness for field work and tele-calling
Job Locations:
MG Road, Vijayawada, Arundalpet, Guntur
Walk-in Venue:
GROW Centre, Arundalpet 14/1, Opp Federal Bank, Guntur.
Contact @ 9000714836
reena.r@drreddysfoundation.org

‘ఉపాధి’ కూలీలకు ఈకేవైసీ తప్పనిసరి

కోనేరు పనులు పరిశీలిస్తున్న డ్వామా పీడీ విజయలక్ష్మి, ఎంపీడీవో నేతాజీ

కారంచేడు, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకం కింద కూలీలకు ఈకేవైసీ తప్పనిసరి చేసినట్లు డ్వామా పీడీ ఎ.విజయలక్ష్మి తెలిపారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్‌నకు సంబంధించి ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈకేవైసీ చేసే సమయంలో గ్రామంలో లేని, మరణించిన వారి జాబ్‌కార్డులు రద్దు చేశామని, కొత్త జాబ్‌కార్డులు కోరిన వారికి మంజూరు చేసేందుకు ఈ సభ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉపాధి హామీ కింద చేపట్టిన కోనేరు పనులను ఆమె పరిశీలించారు. ఎంపీడీవో కె.నేతాజీ, ఏపీవో జె.లక్ష్మి, సర్పంచి బి.శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఒకరికి ఒకరై... మృత్యువులోనూ తోడై

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఉపాధ్యాయుల దుర్మరణం

ఇద్దరూ ఉపాధ్యాయులే..
ఎందరికో అక్షరజ్ఞానం పంచారు
వృత్తి జీవిత చరమాంకంలో
ఒకరు స్వచ్ఛంద బాధ్యతలు విరమణ పొందగా
మరొకరు విధులు నిర్వహిస్తున్నారు
కష్టసుఖాల్లోనూ ఒకరికొకరై నిలిచారు
ప్రాణస్నేహితులుగా మెలిగారు
ఒకటే మాట, ఒకటే బాటగా నడుచుకున్నారు
చివరకు మృత్యువులోనూ తోడయ్యారు
అనంతలోకాలకు కలిసే పయనమయ్యారు

శాంతినగర్ వద్ద ప్రమాదం

దాసరి నరసయ్య
శ్రీనివాసరావు (పాత చిత్రాలు)

న్యూస్‌టుడే, శాంతినగర్(అద్దంకి): రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఉపాధ్యాయులు దుర్మరణం చెందారు. ఈ ఘటన అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై అద్దంకి మండలం శాంతినగర్ వద్ద శనివారం జరిగింది. సీఐ ఎ.సుబ్బరాజు కథనం ప్రకారం.. అద్దంకి మండలం మోదేపల్లికి చెందిన దాసరి నరసయ్య(58) ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం తురకపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఇదే మండలంలో వెంపరాల గ్రామానికి చెందిన గోసాల శ్రీనివాసరావు(58) ఇంకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందారు. ప్రస్తుతం అద్దంకిలో నివసిస్తున్నారు. వీరిద్దరూ మంచి స్నేహితులు. శనివారం ఉదయం అద్దంకి నుంచి వెంపరాలకు ద్విచక్ర వాహనంపై వెళ్లారు. భోజనం అనంతరం తిరిగి అద్దంకి వస్తున్నారు. శాంతినగర్ వద్ద నామ్ రహదారిపై మలుపు తిరిగే క్రమంలో హైదరాబాద్ నుంచి చెన్నై వెళుతున్న కారు వీరి వాహనాన్ని ఢీకొట్టింది. ఇద్దరూ ఎగిరి కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. నరసయ్య తలకు తీవ్రగాయాలవడంతో సంఘటన స్థలంలోనే మృతిచెందారు. గాయపడిన శ్రీనివాసరావును స్థానికులు ఆటోలో అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్సకు ఒంగోలు తరలిస్తుండగా మద్దిపాడు సమీపంలోకి వెళ్లగానే మృతిచెందాడు. రెండు మృతదేహాలను అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రి శవాగారానికి చేర్చారు. మిత్రులిద్దరూ ప్రమాదంలో ప్రాణాలు పోగొట్టుకోవడం బాధాకరమని పలువురు ఉపాధ్యాయ సంఘాల నేతలు చెబుతున్నారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

సివిల్స్ శిక్షణకు అర్హత పరీక్ష 5న

గుంటూరు: యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు విజయవాడ నగర శివారు గొల్లపూడిలోని బీసీ భవన్‌లో ఉచిత శిక్షణకు డిసెంబరు 5న అర్హత పరీక్ష జరగనుందని జిల్లా బీసీ స్టడీ సర్కిల్ ఇన్‌ఛార్జి డైరెక్టరు కె.మయూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ 0863-2358071.

పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ

బాపట్ల, న్యూస్‌టుడే: రైతులు పండించిన ధాన్యాన్ని పారదర్శకంగా కొనుగోలు చేస్తామని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్లో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కనీస మద్దతు ధర కింద గ్రేడ్-ఏ రకం క్వింటా ధాన్యానికి రూ.2,389, సాధారణ రకానికి రూ.2,369 చెల్లిస్తున్నట్లు తెలిపారు. రైతులు వాట్సాప్ నంబరు 7337359375కు హాయ్ అని మెసేజ్ పంపి ధాన్యం అమ్మటానికి స్లాట్ బుక్ చేసుకోవచ్చని తెలిపారు. తేమ శాతం 17 లోపు ఉండేలా అన్నదాతలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జేసీ భావన మాట్లాడుతూ ధాన్యం రవాణా ఛార్జీలు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. దీనికి 1200 వాహనాలు అవసరం కాగా ఇప్పటి వరకు 450 వాహనాలు పోర్టల్‌లో నమోదైనట్లు చెప్పారు. ధాన్యం విక్రయించిన 24 నుంచి 48 గంటల్లోగా రైతు బ్యాంకు ఖాతాలో నగదు జమ చేస్తామని తెలిపారు. రైతుల సమస్య పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబరు 1967, కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నంబరు 7702806804కు ఫోన్ చేయాలని సూచించారు.

మద్దతు ధరకు అమ్ముకోండి

ధాన్యం తేమ శాతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

గూడవల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: రైతుల కోసమే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని కలెక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని నడింపల్లి, గూడవల్లిలో ఆయన పర్యటించారు. జాతీయ రహదారిపై ఆరోబోసిన ధాన్యం కల్లాలను ఆయన పరిశీలించారు. గూడవల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. తీరంలో రైతులు వ్యాపారులకు విక్రయిస్తున్నారని, రైతులు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి రోషన్ జమీర్ బాషా, డీఎం కె.శివపార్వతి, తహసీల్దారు పద్మావతి, ఏవో ఫరూక్, పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ ఆలపాటి నరేంద్ర, మార్కెట్ యార్డు డైరెక్టర్ గోగినేని సురేష్, రైతులు, సిబ్బంది ఉన్నారు.

WALK - IN INTERVIEWS
MAHAVEER FINANCE INDIA LTD., is looking for the Following Positions:
▸SALES MANAGERS ▸Sr.SALES EXECUTIVES
▸SALES EXECUTIVES ▸COLLECTION MANAGERS
▸COLLECTION EXECUTIVES
For Used Commercial Vehicles, Construction Equipment & Cars.
LOCATIONS: Vijayawada, Bhavanipuram, Gudivada, Guntur, Bapatla, Narasaraopeta
Qalification & Exp: 10th & Inter for Sr.Sales Executives & Sales Executives, Minimum Degree For Managers.Min 2 years experience in NBFC for Sales Managers and collection manager positions Min.1 Year Experience in relevant field for Sales Executive and Sr.Sales Execurive,collection executive positions. Freshers also can apply as sales executive.
Interview: 24/11/2025, Monday, 9.30AM onwards
MAHAVEER FINANCE INDIA LTD.,
Above Bakers Inn,# 52-1/1-2A,Arka Plaza,Veternary Colony, Vijayawada-8.
WhatsApp: 8522082223, tvrsarama@mahaveerfinance.com

పర్యాటకులను ఆకట్టుకునేలా ప్రత్యేక ప్యాకేజీలు

బీచ్ రిసార్ట్‌ను సందర్శించిన బాలాజీ

బాపట్ల, : సూర్యలంక బీచ్ రిసార్ట్స్‌ను పర్యాటకుల స్వర్గధామంగా తీర్చిదిద్దాలని ఏపీ పర్యాటకాభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ అన్నారు. శనివారం సూర్యలంక బీచ్‌లోని పర్యాటక శాఖ రిసార్ట్స్‌ను ఆయన సందర్శించారు. బాలాజీ మాట్లాడుతూ బీచ్‌లో రూ.97.52 కోట్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. పర్యాటకులను ఆకట్టుకునేలా ప్రత్యేక ప్యాకేజీలు రూపొందించాలని అధికారులకు సూచించారు. రిసార్ట్స్‌ను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. వారాంతంలో పర్యాటకుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. బీచ్‌కు వస్తున్న ఛైర్మన్ వాహనాన్ని రోడ్డుపై పార్కింగ్ ఫీజు వసూలు చేసే సిబ్బంది ఆపడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన స్పందిస్తూ పార్కింగ్ చేసిన వాహనాలకు ఫీజు వసూలు చేయాలని కానీ బీచ్‌కు వచ్చే వాహనాలకు టోల్ వసూలు చేయటం ఏమిటని ప్రశ్నించారు. ఇది సరికాదని కలెక్టర్‌తో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు.

EENADU PROPERTY SHOW 2025
Expert Advice
Exclusive Properties
29th - 30th November-2025 Saturday - Sunday
Timing: 10am - 8pm
ప్రముఖ బిల్డర్లు, రియల్టర్లు, ఫర్నిచర్, ఇంటీరియర్స్ డెకొరేటర్స్, బిల్డింగ్ మెటీరియల్, సోలార్ మరియు రుణ సౌకర్యం కల్పించే బ్యాంకర్లు మరియు ఫైనాన్స్ సంస్థలు ఒకే వేదికపై..
ఈనాడు ప్రాపర్టీ ఎక్స్‌పోకి విచ్చేయండి.
Title Sponsor
SUNSIRI PROJECTS PVT. LTD.
VIJAYAWADA ❖ AMARAVATI ❖ GUNTUR
Powered by Sponsor: Harivillu Promoters & Developers Pvt. Ltd.
Diamond Sponsor: HOMELAND YOUR OWN SPACE Home Land Avenus (P).Ltd
Gold Sponsor: VRR constructions
Silver Sponsor: CHATURBHUJA PROPERTIES & INFRA
ప్రవేశం ఉచితం
స్థలం: A. కన్వెన్షన్ సెంటర్, బందర్‌రోడ్, విజయవాడ
సమయం: ఉ. 10 గంటల నుండి సా. 8 గంటల వరకు
స్టాల్స్ బుకింగ్ కొరకు సంప్రదించండి
80080 03297, 74168 34488
TV Pratner | Digital Pratner | Radio Pratner
91.9 FM Vijayawada

చిట్టిమల్లు.. సివంగిడేగ

❖ పల్నాటి పౌరుషాన్ని కళ్లకు కట్టిన కోడి పుంజుల పోరు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: పల్నాటి యుద్ధానికి దారితీసిన చిట్టుమల్లు-సివంగిడేగల (కోళ్ల) పోరు శనివారం రసవత్తరంగా సాగింది. పల్నాటి పౌరసాన్ని చాటేలా ఆచారవంతులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. వీర్లదేవాలయ ప్రాంగణంలో గరిడి ఏర్పాటు చేసి కోడిపోరు ఘట్టాన్ని భక్తుల మధ్య నిర్వహించారు. బ్రహ్మన్నగా పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ పోరుకు సిద్ధపడగా ఆయనకు తోడుగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, సినీనిర్మాత బండ్ల గణేష్, ప్రముఖ వ్యాపారవేత్త కర్నాటి వెంకటేశ్వర్లు మాచర్ల రాజ్యం యతరపున పాల్గొన్నారు. నాగమ్మగా ఆచారవంతుడు వేషధారణలో కోడిపోరుకు రాగా వున్నం నాగమల్లేశ్వరరావు, కేశవరెడ్డిలు గురజాల రాజ్యం తరపున కోడిపోరులో పాల్గొన్నారు. ఈనేపథ్యంలో మూడు దఫాలుగా నిర్వహించిన

కోడిపోరులో పాల్గొన్న పీఠాధిపతి, ఎంపీ, ఎమ్మెల్యే, శ్రీధర్

కోడిపోరులో రెండు పర్యాయాలు బ్రహ్మన్న కోడి చిట్టిమల్లు గెలవగా, మూడో పందెంలో నాగమ్మ కోడి గెలిచినట్లు చూపారు. నాడు జరిగిన ఘటనను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు.

అలరించిన కత్తి సేవలు

గోవిందా.. గోవిందా అంటూ ఆచారవంతులు వీరావేశంతో కొణతాల ముందు చేసిన కత్తి సేవ భక్తులను గగుర్పాటుకు గురి చేసింది. కత్తులను తమ ఒంటిపై మోదుకుంటూ వీరావేశంతో సేవ చేసి వీరులకు నివాళులర్పించారు. కొణతాలకు నాగులేరు గంగదారి మడుగులో పవిత్రస్నానాలు చేయించి వీరగంధం పూసి ప్రత్యేకంగా అలంకరించారు. చెన్నకేశవస్వామి, అంకాళమ్మ దేవాలయాల్లో శంఖుతీర్థాలు తీసుకొని బ్రహ్మన్న విగ్రహం వద్ద ఆచారం నిర్వహించి తోటబజారులో నామతీర్థమండపం చేరారు. మహిళలు హారతులు పట్టారు. గ్రామోత్సవం పీఠాధిపతి ఇల్లు చేరగా అక్కడ రహదారిపై ఆచారవంతులు చేసిన కత్తిసేవ భక్తులను అలరించింది.

ఎంపీ, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

వీరుల తిరుణాళ్లకు వచ్చిన నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, తెదేపా పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ వీర్లదేవాలయం, చెన్నకేశవస్వామి, అంకాళమ్మ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోడి పోరును తిలకించారు. అతిథులకు పీఠం నిర్వాహకుడు విజయ్ దుశ్శాలువలు కప్పి సన్మానించారు. వారు మాట్లాడుతూ ఆరాధనలు పల్నాడు చరిత్ర పరాక్రమాన్ని చాటాయన్నారు. ఈమట్టి రుణం తీర్చుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తామని చెప్పారు.

(c) eenadu

రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఛైర్మన్‌గా బాలరాజు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన ప్రముఖ వైద్యుడు బాలరాజు రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోషియేషన్ ఛైర్మన్‌గా ఎంపికయ్యారు. స్థానిక కూచివారి పల్లిలోని ఓ కల్యాణ మండపంలో శనివారం నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుంచి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాజంపేట ప్రాంతం నుంచి ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడిగా బాలరాజు ఎంపికవ్వడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం బాలరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయి పదవి రావడం ఆనందంగా ఉందన్నారు.. తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దిలీప్ భానుశాలి, మాజీ ఐఎంఏ అధ్యక్షుడు విజయ్ అగర్వాల్, ఐఎంఏ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీహరిరావు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు నంద కిషోర్ పాల్గొన్నారు.

జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఆరు నుంచి పదేళ్ల వయసున్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 28 వేల మందికి చిన్నారులకు ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరులో కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 3050 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. దీన్ని బట్టి డిజిటల్ స్క్రీన్ ప్రభావం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

కంటిపాపల దృష్టి మళ్లిద్దాం..

కథలు, ఆటలు, పెయింటింగ్ అలవాటు చేద్దాం

చిన్నారులపై డిజిటల్ స్క్రీన్ ప్రభావం తగ్గిద్దాం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: అల్లరి చేస్తున్నారని... సరిగా తినడంలేదని... పనుల్లో బిజీగా ఉన్నప్పుడు అడ్డం వస్తున్నారని నూటికి 95 శాతం తల్లిదండ్రులు పిల్లల చేతికి సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు ఇచ్చేస్తున్నారు. దీన్ని వారు అలవాటుగా చేసుకుంటున్నారు. ఫలితంగా కంటి సమస్యలకు కారణమవుతోందనే అభిప్రాయాన్ని నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల తక్కువ వయసులోనే కంటి అద్దాలు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని చెబుతున్నారు.

తల్లిదండ్రులు ఇలా చేయాలి

- అవకాశం ఉన్నంత వరకు పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇవ్వకపోవడమే మంచిది
- ప్రతి 20 నిమిషాలకు 20 అడుగుల దూరంలోని వస్తువులను 20 సెకండ్లు చూపించేలా పెద్దలు శ్రద్ధ చూపాలి. దీనివల్ల కంటి ఆరోగ్యం దెబ్బతినదు.
- కథలు చెప్పడం, క్రీడలు, పజిల్స్, డ్రాయింగ్ అలవాటు చేయాలి

లోపాలకు అవకాశం

ఫోను ఎక్కువగా చూడటంతో దృష్టి లోపం ఏర్పడుతోంది. తదేకంగా డిజిటల్ స్క్రీన్ చూడటంతో కంట్లో తడి ఆరిపోవడంతో పాటు మంట, తలనొప్పి వస్తోంది. మయోపియాతో దూరంలో ఉన్న వస్తువులు స్పష్టంగా కనపడని స్థితి నెలకొంటోంది. ప్రతి ఇద్దరి పిల్లలో ఒకరికి అద్దాలు పెట్టుకోవాల్సి వస్తోంది. దీని నివారణకు 20.20.20 సూత్రాన్ని పాటించాలి. దీంతో పాటు ఐ డ్రాప్స్ వాడుకోవాలి. - విక్టర్‌పాల్, కంటి వైద్య నిపుణులు, ఏరియా వైద్యశాల, చీరాల

పెరుగుతున్న వినియోగం

- రోజురోజుకూ చిన్నారుల్లో డిజిటల్ స్క్రీన్ వినియోగం పెరుగుతోందని సర్వేలు చెబుతున్నాయి. ఇటీవల ఓ సంస్థ నిర్వహించిన సర్వేలో 5 సంవత్సరాల లోపు పిల్లలు రోజుకు స్క్రీన్ ముందు గడుపుతున్న సమయం 2 గంటలు.
- 9-17 ఏళ్ల వయసున్న వారిలో 60 శాతం మొబైల్ గేమ్స్‌తో గడుపుతున్న సమయం 3 గంటలు.
- రోజుకు గంటకన్నా ఎక్కువ సేపు ఫోన్లు, టీవీ చూడటం ద్వారా మానసిక ఒత్తిడి, ఆందోళన, నిరాశ, నిద్రపట్టకపోవడం వంటి సమస్యలు ఏర్పడతాయి.
- చదువు... ఆటలపై ఆసక్తి తగ్గిపోతుంది.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా

కాపు/ నాయుడు/ తెలగ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు కాపు/ నాయుడు/ తెలగ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి కాపు/ నాయుడు/ తెలగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (23 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు

95501 28306 & 83744 45190

ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

వరకట్న వేధింపులపై కఠినచర్యలు

అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: వరకట్నం కోసం వేధించినా. . నేరాలకు పాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్లో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. వరకట్న వేధింపుల బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. 2023లో జిల్లాలో 240 వేధింపుల కేసులు నమోదైనట్లు తెలిపారు. ముగ్గురు మహిళలు మృతి చెందగా, ఐదుగురు హత్యకు గురైనట్లు పేర్కొన్నారు. గతేడాది 214 కేసులు నమోదు చేశారన్నారు. వేధింపులకు ఇద్దరు మరణించారని, ఒకరు హత్య గురయ్యారన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 201 కేసులు కట్టారని, ఇద్దరు హత్యకు గురైనట్లు తెలిపారు. కేసుల దర్యాప్తు వేగంగా పూర్తి చేసి నిందితులకు చట్టప్రకారం శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు.

పాఠశాలల తనిఖీ తప్పనిసరి

ఎంఈవోలు వారానికి రెండ్రోజులు తప్పనిసరిగా పాఠశాలలు తనిఖీ చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తల్లికి వందనం పథకం అందని విద్యార్థుల వివరాలు మరోసారి సమగ్రంగా పరిశీలించి సమస్యలు పరిష్కరించి సాయం అందేలా చూడాలన్నారు. జేసీ భావన, డీఈవో పురుషోత్తం, డీపీవో ప్రభాకర్, డీడీ అన్నపూర్ణమ్మ, డీఎల్‌డీవో విజయలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థుల చెంతకు కార్పొరేట్ కంపెనీలు: ఎమ్మెల్యే ఏలూరి

జ్యోతి వెలిగించి మేళాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి తదితరులు

హాజరైన విద్యార్థులు

మార్టూరు, న్యూస్‌టుడే: నవ్యాంధ్రలో యువతకు అద్భుత భవిష్యత్తుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం బంగారు బాటలు వేస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. కార్పొరేట్ కంపెనీలను విద్యార్థుల చెంతకు తీసుకొచ్చి 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమని చెప్పారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఏలూరి ఛారిటబుల్ ట్రస్ట్, శ్రీహర్షిణీ విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీహర్షిణీ డిగ్రీ కళాశాలలో శనివారం మెగాజాబ్ మేళా నిర్వహించారు. పర్చూరు నియోజకవర్గం రాజధానికి సమీపంలో ఉండటంతో భవిష్యత్తులో పరిశ్రమలు, ఐటీ విభాగాలు ఈ ప్రాంతానికి వచ్చే అవకాశం ఉందన్నారు. యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ఉద్యోగాల కోసం సిద్ధంగా ఉండాలన్నారు. మేళాలో 16 జాతీయ కంపెనీల ప్రతినిధులు పాల్గొని నియామక ప్రక్రియను నిర్వహించారు. ఐటీ, మార్కెటింగ్, హెల్త్‌కేర్, సేల్స్ మేనేజ్‌మెంట్, ప్రొడక్షన్ సర్వీసెస్ వంటి విభాగాల్లో విద్యార్థులను ఎంపిక చేసి, ఉద్యోగ పత్రాలు అందజేశారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎస్.లవన్న, శ్రీహర్షిణీ విద్యాసంస్థల ఛైర్మన్ గోరంట్ల రవికుమార్, ఏఎంసీ ఛైర్మన్ జి.వెంకట్రావు, రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ మేనేజర్ మాధవి, కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పాత నేరస్థులకు కౌన్సెలింగ్

బాపట్ల, న్యూస్‌టుడే: రౌడీషీటర్లు నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలని ఎస్పీ ఉమామహేశ్వర్ హెచ్చరించారు. ఆయన శనివారం మాట్లాడుతూ నేర నియంత్రణ చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాత నేరస్థులు, రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్లకు పిలిపించి ప్రత్యేక కౌన్సెలింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అల్లర్లకు పాల్పడినా, నేరాలు చేసినా కఠినచర్యలు చేపడతామన్నారు. అవసరమైతే పీడీ చట్టాన్ని ప్రయోగించి జిల్లా నుంచి బహిష్కరిస్తామని హెచ్చరికలు జారీ చేశారు.

రాంభొట్లపాలెంలో వెయ్యేళ్ల నాటి రాతి శాసనం

రాంభొట్లపాలెం (చెరుకుపల్లి (గ్రామీణ), న్యూస్‌టుడే: తీరంలో వందల ఏళ్ల నాటి శాసనాలు వెలుగు చూస్తున్నాయి. ఇటీవల పొన్నపల్లి అగ్రహారంలో రాగి శాసనాలు వెలుగులోకి రాగా, శనివారం చెరుకుపల్లి మండలం రాంభొట్లపాలెంలో వెయ్యేళ్ల నాటి రాతి శాసనం బయటపడింది. గ్రామానికి చెందిన సీతారామశర్మ గ్రామంలోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనులు చేసే ప్రాంతంలో పిచ్చి మొక్కల మధ్యలో ఈ శాసనం పడి ఉండటాన్ని గమనించి పురావస్తు, సర్వేక్షణ శాఖ వారికి పంపడంతో వెలుగులో వచ్చింది. సంస్కృతం, తెలుగు లిపిలో ఉన్న ఈ రాతి శాసనం ప్రకారం శివాలయంలో దీపం వెలిగించేందుకు ఆవు నెయ్యి అందించినందుకు గాను శక సంవత్సర 1083 (1161 సీ.ఈ)లో అప్పటి ఆలయ అర్చకులకు భూములను అందించినట్లుగా ఉందన్నారు. దీనిపై అధ్యయనం చేస్తే పూర్తి వివరాలు తెలుస్తాయని, ప్రస్తుతం ఈ రాతి శిలాశాసనం విరిగిపోయి ఉందన్నారు. అధికారులకు సమాచారం అందించామన్నారు.

జాతీయస్థాయి పోటీలకు వ్యాయామోపాధ్యాయిని ఎంపిక

పీఈటీ శ్రావణిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వేటపాలెం, న్యూస్‌టుడే: జాతీయస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలకు బాలికోన్నత పాఠశాలలో వ్యాయామోపాధ్యాయినిగా పనిచేస్తున్న జరుబుల శ్రావణి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని దేవరకొండ సరోజిని తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఇటీవల విజయవాడలో రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసెస్ గేమ్స్ నిర్వహించగా శ్రావణి కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి అర్హత సాధించినట్లు చెప్పారు. పీఈటీని ఉపాధ్యాయులు అభినందించారు.

క్రీడలో పట్టు సాధించాలి.. ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నూజివీడు రూరల్: బాస్కెట్ బాల్ క్రీడాకారులు క్రీడలో పట్టు సాధించడంతో పాటు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్సీ బి.గోపీ మూర్తి తెలిపారు. శనివారం ఏలూరు జిల్లా నూజివీడులో జరుగుతున్న రాష్ట్ర స్థాయి జట్టు బాస్కెట్ బాల్ క్రీడాకారుల ఎంపిక కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. క్రీడాకారులు, కోచ్‌లు, నిర్వాహకులతో మాట్లాడారు. నెల్లూరు, గుంటూరు క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. శనివారం జరిగిన బాలికల పోటీల్లో చిత్తూరు - విజయనగరం మధ్య జరిగిన పోటీలో 26-02 స్కోరుతో చిత్తూరు విజయం సాధించింది. గుంటూరు - పశ్చిమ గోదావరి 36-24, కర్నూలు- శ్రీకాకుళం 20-02, విశాఖపట్నం- ప్రకాశం 13-0, కృష్ణా, నెల్లూరు 19-0, బాలురు పోటీల్లో చిత్తూరు- తూర్పుగోదావరి 31-20, విశాఖపట్నం- శ్రీకాకుళం 23-16, గుంటూరు - నెల్లూరు 29- 12, అనంతపురం - విజయనగరం 29-0, కర్నూలు - ప్రకాశం 17-2తో విజయం సాధించారని కోచ్ వాకా నాగరాజు తెలిపారు.

బండ పరిస్తేనే బడి లోపలికి వెళ్లేది!

కాలువపై బండ ఏర్పాటు చేస్తున్న విద్యార్థి

మేదరమెట్ల, న్యూస్‌టుడే: కొరిశపాడు మండలం మేదరమెట్లలోని అద్దంకి రోడ్డు పక్కన ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(వైసీ)లోకి విద్యార్థులు వెళ్లాలంటే బురద నీటిని దాటాల్సిందే. పాఠశాల పక్కనే శుద్ధజల కేంద్రం ఉంది. అందులో నుంచి నీరు నిరంతరాయంగా బడి గేటు ముందు నుంచి ప్రవహిస్తోంది. పిల్లలు ఆ నీటిలో నుంచే లోపలికి వెళ్లాల్సి వస్తోంది. శనివారం ఓ విద్యార్థి ఆ నీటిపై నడిచేందుకు బండరాళ్లు పరిచాడు. అధికారులు స్పందించి విద్యాలయం ముందు కాలువ ఏర్పాటు చేయించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

కార్మికుల హక్కులు హరించే చట్టాలు అంగీకరించం

ప్రదర్శన నిర్వహిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

చీరాల, న్యూస్‌టుడే: పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాసే చట్టాలను ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించేదిలేదని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకట సుబ్బయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు చలసాని వెంకట రామారావు స్పష్టం చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలను వ్యతిరేకిస్తూ ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం బస్టాండ్ వద్ద జీవో ప్రతులను దహనం చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన లేబర్‌కోడ్‌లతో కార్మికులకు ఎటువంటి హక్కులు ఉండవన్నారు. యాజమాన్యాలు ఎపుడంటే అపుడే కార్మికులను తొలగించవచ్చని చెప్పారు. ఎం.బాలకాశి, కరీముల్లా, బి.శామ్యూల్, అంజిరెడ్డి, పైడయ్య, గోసాల సుధాకర్, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎడ్ల బలప్రదర్శన

కారంపూడి: పల్నాటి వీరుల తిరునాళ్లను పురస్కరించుకొని రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఎడ్లపోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. శనివారం 2 పళ్ల విభాగంలో పోటీలు జరగ్గా దాచేపల్లి మండలం, కేసానుపల్లెకు చెందిన నెల్లూరి రామకోటయ్య ఎడ్లు విజేతగా నిలిచాయి. ముప్పాళ్ల మండలం, మాదల గ్రామానికి చెందిన పొన్నబోయిన విష్ణుభరత్‌యాదవ్ ఎడ్లు ద్వితీయ, సంత మాగులూరు, యర్రబాలెం గ్రామాలకు చెందిన వజ్రాల తేజస్వీ రెడ్డి, వెంకటగిరి హేమలతల ఎడ్లు తృతీయ స్థానం సాధించాయి.

శ'నగ'లా.. మెరవాలని

ముమ్మరంగా వెద సాగులో రైతన్నలు

మార్టూరు, అద్దంకి, పర్చూరు, ఇంకొల్లు, న్యూస్‌టుడే:

స్వల్ప పెట్టుబడితో అధిక రాబడి, దిగుబడులు సాధించాలనే లక్ష్యంతో రైతులు శనగ సాగుకు మరలారు. ఈక్రమంలో విత్తనాల వెదలు గ్రామాల్లో ముమ్మరంగా సాగుతున్నాయి. పర్చూరు, యద్దనపూడి, ఇంకొల్లు, మార్టూరుతో పాటుగా అద్దంకి నియోజకవర్గంలోని జేపంగులూరు, బల్లికురవ, కొరిశపాడు, సంతమాగులూరు మండలాల రైతులు దీని వైపు దృష్టి పెట్టారు. 2024- 2025 రబీలో 32 వేల ఎకరాల్లో ఈ పంట సాగైంది. ఈ ఏడాది విస్తీర్ణం పెరగనుందని అంచనా వేస్తున్నారు.

ఆదిలోనే హంసపాదులా శనగ రైతులు ఆందోళనలో మునిగారు. ఇప్పటికే వేలాది ఎకరాల్లో శనగ సాగైంది. పది రోజులు దాటడంతో కొన్ని పొలాల్లో మొలకలు వచ్చాయి. ఈ పరిస్థితుల్లో అల్పపీడన ప్రభావంతో ఆకాశం మేఘావృతంగా ఉండటంతో వెదలు పెట్టిన రైతులు, వెద పెడుతున్న సాగుదారులు ఆందోళన చెందుతున్నారు. జల్లులు కురిస్తే గింజ నాని పాడైపోతుందని, మొలిచిన మొక్క కుళ్లిపోతుందనే బెంగ వారిలో అలుముకుంది.

విజనంపాడు పొలంలో ట్రాక్టర్‌తో వెద

బర్లీ నిషేధంతో..:

ప్రభుత్వం నల్ల బర్లీ పొగాకు సాగును నిషేధించింది. లాభదాయకమైన పంట లేకపోవడంతో గత ఏడాది నష్టాల నుంచి కోలుకునేందుకు స్వల్ప పెట్టుబడితో కూడుకున్న శనగకు మరలాను. ఎకరాకు కౌలు రూ.20 వేలు, విత్తనాలు రూ.5 వేలు, ట్రాక్టర్ బాడుగ, వ్యవసాయం, కూలీలు మరో రూ.10 వేలు పెట్టుబడి వెచ్చిస్తున్నాను. ప్రస్తుతం ఆకాశంలో మబ్బులు కమ్ముకోవడంతో వెదలకు ఆటంకం ఏర్పడింది. ఎక్కువ విస్తీర్ణంలో శనగ సాగు పెరిగితే ధరలు దిగజారకుండా ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తే రైతులు అప్పుల నుంచి బయటపడతారు. -కోడూరి నాగరాజు, విజనంపాడు

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

చినగంజాం, న్యూస్‌టుడే: కడవకుదురులోని ప్రభుత్వ భూముల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను శనివారం పట్టుకున్నట్లు ఎస్సై శీలం రమేష్ తెలిపారు. 216 జాతీయ రహదారిలోని టి-జంక్షన్ వద్ద వీటిని పట్టుకుని, పోలీస్‌స్టేషన్ వద్ద ఉంచినట్లు చెప్పారు. కేసులు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో \కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 108, రిటైల్ ధర - 135, చికెన్ విత్‌స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్ - 223.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -103 రిటైల్ ధర 130 చికెన్ విత్ స్కిన్ - 189, చికెన్ స్కిన్‌లెస్ - 215.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 117, 124, 136 చికెన్ విత్ స్కిన్ - 222 చికెన్ స్కిన్‌లెస్ - 232.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 660 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.102/-.

విధులకు హాజరుకాని ఔట్ సోర్సింగ్ ఉద్యోగి

పర్చూరు, న్యూస్‌టుడే: మండల విద్యావనరుల కేంద్రంలో గత 14 ఏళ్లుగా ఔట్‌సోర్సింగ్ విధానంలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న ఓ ఉద్యోగి రెండునెలలుగా విధులకు హాజరుకావడం లేదని విశ్వసనీయ సమాచారం. ఆ ఉద్యోగి మండలంలోని పలు పాఠశాలలకు, ఎమ్మార్సీకి సంబంధించి అంతర్జాల ఐడీల వివరాలు తెలపకుండా ఒక్కసారిగా రాకపోవడంతో ఉపాధ్యాయ వర్గాలు తీవ్ర ఇబ్బందులు పడినట్లు తెలిసింది. కొన్నేళ్లుగా ఈ ఉద్యోగి పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాలల నుంచి నగదు వసూళ్లకు పాల్పడ్డాడనే ఆరోపణలు ఉన్నాయి. రెండునెలల క్రితం ప్రభుత్వం పాఠశాలలకు క్రీడా పరికరాలు అందజేస్తుందని ప్రకటించటంతో ఎమ్మార్సీ నుంచే ఆ పరికరాలు అందుతాయని నమ్మించి, తన ఖాతాకు నగదు జమచేయాలని ఆ ఉద్యోగి తమ వద్ద నుంచి వసూళ్లకు పాల్పడ్డాడని కొందరు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మండల విద్యాశాఖాధికారులకు మౌఖికంగా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ విషయాన్ని మండల విద్యాశాఖాధికారులు జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది.

విద్యుదాఘాతంతో యువకుడికి తీవ్ర గాయాలు

అద్దంకి: పట్టణంలోని ముజావారిపాలెంలో శనివారం విద్యుత్తు తీగలపై గాలిపటం పడగా యువకుడు షాహిద్ ఇనుప రాడ్‌తో తీసేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో విద్యుత్తు సరఫరా కావడంతో గాయపడ్డాడు. యువకుడ్ని స్థానికులు అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు వైద్యశాలకు తీసుకెళ్లారు.

చిరుధాన్యాల ప్రాసెసింగ్‌తో అతివలకు ఉపాధి

శిక్షణకు హాజరైన మహిళలు

బాపట్ల, న్యూస్‌టుడే: చిరుధాన్యాలను శుద్ధి చేసి అదనపు పోషక విలువలు కలిపి ఉత్పత్తులు విక్రయించటం ద్వారా అతివలకు ఉపాధి, ఆదాయం లభిస్తాయని ఎన్టీఆర్ ఏజీ ఇంజినీరింగ్ కళాశాల ఏడీ డీడీ స్మిత్ అన్నారు. చిరుధాన్యాల ఉత్పత్తుల తయారీపై రెండురోజులుగా కళాశాలలో మహిళలకు జరుగుతున్న శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. ఏడీ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెడుతూ అధిక పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో మహిళలు చిన్న యంత్రాలు ఏర్పాటు చేసి ఉత్పత్తులు తయారు చేసి విక్రయించి కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలన్నారు. ఎంఎస్ఎంఈ, పీఎంఈజీపై పథకాల ద్వారా యూనిట్ల ఏర్పాటు చేసే వారికి రాయితీపై రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. నిపుణులు విష్ణువర్ధన్, ఆచార్యులు రవిబాబు, శ్రీనివాసులరెడ్డి, రామిరెడ్డి, లావణ్య, సెర్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుతో వ్యక్తి మృతి

సురభిశృతి (పాతచిత్రం)

కొత్తపాలెం (పర్చూరు), న్యూస్‌టుడే: మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామానికి చెందిన సురభిశృతి(35) పాముకాటుకు గురై మృతి చెందినట్లు పర్చూరు ఎస్సై జీవీ చౌదరి శనివారం తెలిపారు. రెండ్రోజుల క్రితం గేదెలకు మేత వేసే క్రమంలో గడ్డిమోపులు తీసుకొస్తుండగా పాముకాటుకు గురై, గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు అక్కడి వైద్యులు సమాచారం ఇచ్చారన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, శవపరీక్షలు నిర్వహించి మృతదేహాన్ని అప్పగించామని ఎస్సై వివరించారు. సురభిశృతి మృతికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం వ్యక్తం చేశారు. పార్టీ మంచి నాయకుడ్ని కోల్పోయిందన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

కేసు నమోదు

కారంచేడు: పాత గొడవల నేపథ్యంలో వివాదం తలెత్తి జరిగిన ఘర్షణలో స్వర్ణ గ్రామానికి చెందిన ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై శనివారం తెలిపారు. స్వర్ణ గ్రామం కాలువ కట్ట ప్రాంతానికి చెందిన ఎన్.మల్లేశ్వరి, పొట్లూరి కుటుంబాలకు గతంలో ఉన్న పాత గొడవలు ఉండటంతో శుక్రవారం రాత్రి ఒకరిపై మరొకరు దాడికి పాల్పడి గాయపరిచారంటూ ఫిర్యాదులు చేశారన్నారు. వీరిలో వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఇచ్చిన ఫిర్యాదుతో కేసులు నమోదు చేసినట్లు వివరించారు.

ముగిసిన రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలు

జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలతో విజేతలు, న్యాయ నిర్ణేతలు

మందస, న్యూస్‌టుడే: శ్రీకాకుళం జిల్లా మందస మండలం సొండిపూడి ఉన్నత పాఠశాల క్రీడా మైదానం వేదికగా జరిగిన రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ క్రీడా పోటీలు శనివారం ముగిశాయి. అండర్-14 బాలుర విభాగంలో కోనసీమ జిల్లాకు చెందిన ఎస్.గౌతమ్ సంజయ్, బాలికల విభాగంలో అనంతపురం జిల్లాకు చెందిన కె.జోషిత ప్రథమ స్థానంలో నిలిచారు. బాలుర విభాగంలో జి.మహిధర్(అనంతపురం జిల్లా), కె.జయంత్(శ్రీకాకుళం), జి.పురుషోత్తం(అనంతపురం), ఓ.రవికిరణ్(అనకాపల్లి), జె.సంపత్ వినోద్‌కుమార్(అనకాపల్లి), బాలికల విభాగంలో అనం ఇందు(విజయనగరం), ఎన్.దివ్య(శ్రీకాకుళం), పి.లావణ్య(డీఆర్ అంబేడ్కర్ కోనసీమ), ఎం.ప్రియదర్శిని(తూర్పు గోదావరి), కె.కావ్య(విజయనగరం) బహుమతులు గెలుచుకున్నారు. బాలుర విభాగంలో వై.ఈశ్వర్(తూర్పుగోదావరి), ఎంఆర్‌వీవీ సత్యవర్మ (కోనసీమ), బాలికల విభాగంలో నుంచి షేక్ లతీఫా(తూర్పుగోదావరి), జి.భారతి(విజయనగరం) స్టాండ్‌బైగా బహుమతులు పొందారు. పీఈటీ రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షుడు పి.తవిటయ్య, ప్రధానోపాధ్యాయుడు బి.సుందర్‌సోలమన్ పర్యవేక్షణలో ఈ పోటీలు జరిగాయి. ఎంఈవో లక్ష్మణరావు పాల్గొన్నారు.

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

జిల్లా అంధత్వ నివారణ సంస్థ – బాపట్ల మరియు వైద్య ఆరోగ్యశాఖ – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

టెండరు నోటీసు

RC No:5/DPM/DBCS/BPTC Dt: 22.11.2025

జిల్లా అంధత్వ నివారణ సంస్థ, బాపట్ల జిల్లా బడి పిల్లల కంటి అద్దములు సరఫరా చేయుటకు టెండర్లు ఆహ్వానించడమైనది. టెండరు దరఖాస్తులు తేది: 24-11-2025 నుండి 29.11.2025 తేది వరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ నందు తీసుకొని టెండరు దరఖాస్తులు సమర్పించుటకు ఆఖరు తేది 01.12.2025 మరియు ఆఫీసు పనిదినములలో సమయం ఉ॥ 10 గంటల నుండి సా॥ 4 గం॥ సమర్పించవలెను (సీల్డ్ టెండర్లు) మరింత సమాచారం కొరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ కార్యాలయం, బాపట్ల వారిని సంప్రదించవలెను. ఫోన్ నెం: 94941 42741.

డి.యం.హెచ్.ఓ కోఛైర్మన్, డిబిసియస్, బాపట్ల	జాయింట్ కలెక్టర్ మరియు ఛైర్మన్ డి.పి.సి, బాపట్ల	కలెక్టర్ మరియు ఛైర్మన్ డిబిసియస్, బాపట్ల	సం/- జిల్లా ప్రోగ్రాం మేనేజరు జిల్లా అంధత్వ నివారణ సంస్థ, బాపట్ల

బాపట్ల పురపాలక సంఘం

"ఇ–ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన"

ఆర్.ఓ.సి.నెం.994/2025/ఇ1 తేది.22.11.2025

బాపట్ల పురపాలక సంఘమునకు సంబంధించిన అభివృద్ధి పనులను చేయుటకుగాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు విధానము ద్వారా అర్హతగల రిజిష్టరు కాంట్రాక్టరు దారుల నుండి టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.tender.apeprocurement.gov.in (procurement place) వద్ద చూడగలరు మరియు ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో సంబంధిత విభాగము నందు అడిగి తెలుసుకొనగలరు.

పనుల సంఖ్య:-4

అంచనా విలువ : రూ॥16,64,874/-

1) టెండరు బిడ్‌లు ప్రారంభపు తేది - 23.11.2025 ఉదయం 10.00 గం॥లకు
2) టెండరు బిడ్‌లు వేయుటకు ఆఖరు తేది - 26.11.2025 సాయంత్రం 3.00 గం॥లకు
3) టెండరు బిడ్‌లు స్వీకరించు చివరి తేది - 26.11.2025 సాయంత్రం 5.00 గం॥లకు

సం/- కమీషనరు, బాపట్ల పురపాలక సంఘం

(c) eenadu

బాపట్ల

•బాపట్ల • రేపల్లె • వేమూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల: 80085 73141, రేపల్లె: 80085 73136, వేమూరు: 91107 83738

? స్థానిక బాలుర కూడలి నుంచి ఈపూరు వెళ్లే చిన్నకట్ట పక్కన ఉన్న నివాసాల వారి కోసం ఏర్పాటు చేసిన విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. **- జంపాని రాంబర్రయ్య, స్థానికుడు**

✔ సిబ్బందిని పంపి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుని సమస్య పరిష్కరిస్తాం **- శంకర్రావు, పంచాయతీ కార్యదర్శి, కొల్లూరు – న్యూస్‌టుడే, కొల్లూరు**

ఉప కారాగారం సందర్శన

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె ఉపకారాగారాన్ని శనివారం రేపల్లె మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల సందర్శించారు. ఈ సందర్భంగా కారాగార పరిసరాలు, విచారణ ఖైదీల బ్యారెక్స్, భోజనం సదుపాయాలు, ఆహారపదార్థాలు పరిశీలించారు. న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి విచారణ ఖైదీలకు ఉన్న చట్టాలపై అవగాహన కల్పించారు. సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం ప్రారంభం

బేతపూడి(రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే: రేపల్లె మండలం బేతపూడిలో శనివారం రేపల్లె అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సేవా శిబిరం ప్రారంభమైంది. గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో పెరిగిన పిచ్చిమొక్కలు, ముళ్లచెట్లు తొలగించి విద్యార్థులు శుభ్రం చేశారు. ఎన్ఎస్ఎస్ అధికారి దాస్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, చెత్త నిర్వహణ, మొక్కల పెంపకంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న అనగాని శివప్రసాద్

నగరం, రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: నగరంలో సుమారు రూ.1.8 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు తెదేపా నాయకుడు అనగాని శివప్రసాద్ శనివారం శంకుస్థాపనలు చేశారు. రూ.60 లక్షలతో రేపల్లె ఆర్ అండ్‌బీ రోడ్డు నుంచి ఎస్సీ కాలనీ వరకు సీసీ రోడ్డు నిర్మాణం, నగరం శివారు కాలనీ కాపులపాలెంలో సుమారు రూ.55 లక్షలతో అంతర్గత రహదారి, నగరంలో రూ.70 లక్షల ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అంతకుముందు రేపల్లె మండలం మోర్లవారిపాలెంలో శనివారం జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.45 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వాటర్ ట్యాంకు నిర్మాణానికి మూడు సెంట్ల స్థలం ఇచ్చిన యర్రంగడ్ల సోమయ్యను అభినందించారు. సర్పంచి యార్లగడ్డ లక్ష్మీ తిరుపతమ్మ, తహసీల్దారు శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ రామ్‌కుమార్, ఏఈ గోపాలకృష్ణ, శ్యామ్‌కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

వెలగపూడిలో ఎన్‌సీసీ దినోత్సవం

ప్రదర్శన నిర్వహిస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

నగరం, న్యూస్‌టుడే: నగరం వెలగపూడి రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చియ్య చౌదరి, ప్రిన్సిపల్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతో పాటు క్రమశిక్షణకు ఎన్‌సీసీ విద్యార్థులు మారుపేరుగా ఉంటారన్నారు. ఎన్‌సీసీలో నైపుణ్యాలు చూపిన విద్యార్థులను ఈసందర్భంగా గౌరవించారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థులు పలు విన్యాసాలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఎన్‌సీసీ అధికారి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు వింటూ.. పరిష్కారానికి భరోసా ఇస్తూ

రేపల్లె 25వ వార్డులో మున్సిపల్ కమిషనర్ పర్యటన

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే:

రేపల్లె 25వ వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి శనివారం ఉదయం 8.30 నుంచి 10 గంటల వరకు ఈనాడు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు శనివారం పర్యటించారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని సమస్యలు అప్పటికప్పుడే పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. ఆర్థిక పరమైన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. కమిషనర్ వెంట డీఈ మధుసూదనరావు, ఏఈ శామ్యూల్, శానిటరీ కార్యదర్శులు సురేంద్ర, నవ్యకాంత్ తదితరులు ఉన్నారు.

కమిషనర్ సాంబశివరావుకు సమస్య వివరిస్తున్న స్థానికురాలు

ఈనాడు మీతోడు

❖ 25వ వార్డు సుభాష్‌చంద్ర బోస్ రోడ్డులో పలుచోట్ల వీధిదీపాలు వెలగడం లేదని స్థానికుడు జానీబాషా కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే వెలగని దీపాలు గుర్తించి ఏర్పాటు చేయించాలని ఏఈకి సూచించారు.

❖ మురుగునీటి కాలువ సదుపాయం లేక ఇబ్బంది పడుతున్నాం. మురుగు నిలిచి దోమలకు నిలయంగా మారుతోందని షేక్ రహమతున్నీసా, శ్రీనివాసరావు కమిషనర్‌కు తెలిపారు. వెంటనే సిబ్బందిని పిలిచి ఎప్పటికప్పుడు మురుగునీరు పారుదల జరిగేలా దృష్టి సారించాలని ఆదేశించారు.

❖ 25వ వార్డు రామకోటిపేటలో మురుగు కాలువలను నిత్యం శుభ్రం చేయడంలేదని రామ్మోహనరావు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. నిత్యం వార్డులో పర్యటిస్తూ ఎక్కడా మురుగు సమస్య ఉత్పన్నం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని పారిశుద్ధ్య కార్యదర్శికి సూచించారు.

❖ సుభాష్‌చంద్ర బోస్ రోడ్డు శివారుకు పూర్తిస్థాయిలో తాగునీరు అందడం లేదు. సిమెంటు రోడ్డు, మురుగుకాలువ సదుపాయం కల్పించాలని విజయభారతి, పూర్ణ అధికారులను కోరారు. శివారు ప్రాంతాలకు సమృద్ధిగా తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు చేపడతాం. ఎమ్మెల్యే, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచనల మేరకు ఇప్పటికే రూ. 4 కోట్లకుపైగా నిధులు వెచ్చించి పట్టణంలో సీసీ రోడ్లు, మురుగుకాలువ నిర్మించాం. ప్రణాళిక ప్రకారం సిమెంటు రోడ్లు, మురుగుకాలువల సదుపాయం కల్పించేలా దృష్టి సారించామని కమిషనర్ తెలిపారు.

❖ రామకోటిపేటలో శిథిలమైన గ్రామ రెవెన్యూ గ్రామ కచేరీ భవనం వద్ద చెత్తాచెదారం పేరుకుంటోందని స్థానికుడు వెంకటేశ్వరరావు కమిషనర్‌కుతెలిపారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలని పారిశుద్ధ్య కార్మికులను ఆదేశించారు.

24 నుంచి శిక్షణ తరగతులు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సు శిక్షణ తరగతులు జరుగుతాయని ప్రిన్సిపల్ రవిచంద్రకుమార్ తెలిపారు. అడ్మిషన్ల ప్రక్రియ జరుగుతుందని 18 నుంచి 35 ఏళ్ల వయసున్న ఇంటర్ ఆపై చదివిన వారు అర్హులు. శిక్షణలో చేరాలనుకునే వారు 9032884374 నంబరును సంప్రదించాలని కోరారు.

ముఠా వర్కర్ల కూలి రేట్లు పెంచాలి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: పెరిగిన ధరలకు అనుగుణంగా రైస్ మిల్లు ముఠా వర్కర్ల కూలి రేట్లు పెంచాలని సీఐటీయూ బాపట్ల జిల్లా కోశాధికారి సీహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు. రేపల్లె సీఐటీయూ కార్యాలయంలో శనివారం రైస్ మిల్లు ముఠా వర్కర్స్, డ్రైవర్ల సమావేశం నిర్వహించారు. కార్మికులందరికీ పీఎఫ్, ఇతర అలవెన్సులు అందజేయాలన్నారు. వర్కర్స్ యూనియన్ నేతలు సుబ్బారావు, రామకృష్ణప్రసాద్, నాగమల్లేశ్వరరావు, శ్రీను పాల్గొన్నారు.

ఎస్టీయూ నూతన కార్యవర్గం

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే : రాష్ట్ర ఎస్టీయూ మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం పిట్టలవానిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించారు. మండల శాఖ నూతన అధ్యక్షుడిగా బి.అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా డి.నానిబాబు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన గురునాథరావు తెలిపారు. కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు.

పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రత విద్యార్థుల సామాజిక బాధ్యత అని అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇ.గౌతమి అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం బాపట్ల ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మొదటి సంవత్సరం విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సూర్యలంక బీచ్‌లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. విద్యార్థులు పర్యాటకులకు ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలు, శుభ్రత గురించి అవగాహన కల్పించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ లావణ్య పాల్గొన్నారు.

అద్దేపల్లిలో ధార్మిక సమావేశం

భట్టిప్రోలు: రేపల్లె సబ్ డివిజన్‌కు సంబంధించిన ధార్మిక సమావేశం శనివారం అద్దేపల్లి శ్రీరామనామ క్షేత్రంలో నిర్వహించారు. దేవాలయాల ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే ధార్మిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. హిందువులంతా ఐక్యంగా ఉండి దేవాలయాలను పరిరక్షించుకోవాలని తెలిపారు.

బండ్లమ్మ సన్నిధిలో నరేంద్రవర్మ

ఈవోతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే : మండలంలోని చందోలు బండ్లమ్మ ఆలయంలో ఎమ్మెల్యే నరేంద్రవర్మ శనివారం పూజలు నిర్వహించారు. అమ్మవారికి విరాళంగా ఇవ్వనున్న గ్రానైట్ పద్మపీఠం, పంచలోహ సింహాల విగ్రహాల గురించి ఈవో నరసింహమూర్తిని అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి విరాళం ఇచ్చే అవకాశం రావటం అదృష్టంగా భావిస్తున్నన్నారు. ముందుగా అగ్ని ప్రమాద బాధితుడు షేక్ బాజీని పరామర్శించి ఆర్థిక సహకారం అందజేశారు.

మత్తు అనర్థాలపై అవగాహన

నగరం, న్యూస్‌టుడే: అద్దంకివారిపాలెం గ్రామ సచివాలయంలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ శ్రీరామ్‌ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేర్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. యువతను పెడదారి పట్టిస్తున్న డ్రగ్స్, ఆల్కహాల్ వినియోగాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలను అక్రమ మార్గాల్లో విక్రయాలు, సరఫరా చేస్తున్న వారి వివరాలను తమ దృష్టికి తేవాలని కోరారు. ఎస్సై విజయలక్ష్మి గ్రామస్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ శ్రీరామ్‌ప్రసాద్

తాగునీటి పైపుల్లో వ్యర్థాలు లేవు

పరిశీలిస్తున్న బాబూరావు

అప్పికట్ల (బాపట్ల టౌన్), న్యూస్‌టుడే : మండల పరిధిలోని అప్పికట్ల పంచాయతీ వడ్డెపాలెంలో తాగునీటి పైపుల్లో సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలు కలుస్తున్నాయని గ్రామానికి చెందిన హనుమంతరావు, సురేంద్ర ఫిర్యాదు చేశారు. ఈమేరకు శనివారం ఎంపీడీవో బాబూరావు, తాగునీటి సరఫరా ఏఈ యేషయ్య ఆధ్వర్యంలో జేసీబీతో తవ్వించి చూశారు. తాగునీటి గొట్టానికి, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికి మూడు అడుగుల దూరం ఉన్నట్లు ఎంపీడీవో తెలిపారు. పంచాయతీ తాగునీటిలో వ్యర్థాలు కలవటం లేదని ఆయన తెలిపారు. గతంలో కూడా ఇదే సమస్యపై తాగునీటిని ల్యాబ్‌లో పరీక్షిస్తే వ్యర్థాలు కలువలేదని నివేదిక వచ్చినట్లు ఆయన చెప్పారు. మళ్లీ పరీక్ష నిమిత్తం తాగునీటిని ఆయన నీటిని తీసుకెళ్లారు.

ఆహార రంగంలో ఉపాధి అవకాశాలు మెండు

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే : ఆహార రంగంలో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆహార విశ్లేషకుడు డా. శశికాంత్ సారంగం అన్నారు. ఆహార రంగంలో ఉన్న ఉపాధి అవకాశాలపై ఆన్లైన్ ద్వారా మొదటి ఏడాది విద్యార్థులకు శనివారం ఎన్టీఆర్ ఫుడ్ అండ్ సైన్స్ టెక్నాలజీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆహార రంగంలో భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. కార్యక్రమంలో డా.ఎం. సర్దార్ బేగ్, అసోసియేట్ డీన్ డా. సి. సీహెచ్ సోమేశ్వరరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. దిలీప్ సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్లైన్ క్లాస్‌లో పాల్గొన్న కళాశాల బృందం, విద్యార్థులు

రథం వేలం పాటకు నిబంధనలు వర్తించవా?

బాపట్ల, న్యూస్‌టుడే: భావనారాయణ స్వామి పాత రథం విక్రయ వేలంపాట విషయంలో దేవాదాయ శాఖాధికారులు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించటం లేదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది మేలో నిర్వహించిన బ్రహ్మోత్సవాలకు రూ.కోటిన్నరతో నిర్మించిన నూతన రథాన్ని ప్రారంభించారు. రథోత్సవం అనంతరం రథశాలలో ఉంచారు. పాత రథం గత ఆరు నెలలుగా ఆరు బయట రోడ్డుపై ఉంటోంది. దీనిని ప్రారంభ ధర రూ.రెండు లక్షలతో విక్రయించటానికి దేవాదాయ శాఖ అధికారులు శనివారం వేలంపాట నిర్వహించారు. 150 ఏళ్ల నాటి పాత రథాన్ని అమ్మకానికి పెట్టే ముందు నిబంధనలు పాటించాల్సి ఉంది. రథం కలప తిరిగి వినియోగ విషయంలో వైష్ణవ సంప్రదాయాల ప్రకారం వ్యవహరించాల్సి ఉంది. ఈ విషయాన్ని అధికారులు పట్టించుకోలేదు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ గోపి, ఈవో రజనీకుమారి, ధర్మకర్త వెంకటరమణబాబు ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో శనివారం నిర్వహించిన వేలం పాటలో ఎవరూ పాల్గొనకపోవడంతో వాయిదా వేశారు.

ఆరు బయట ఉంచిన పాత రథం

మరమ్మతులకు గురైతే మూలకే

రేపల్లె మండలం పేటేరులో పారిశుద్ధ్య నిర్వహణకు వినియోగించాల్సిన ఆటోలు అలంకార ప్రాయంగా నిలిచాయి. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గత ప్రభుత్వం పంచాయతీకి రెండు ఆటోలను సమకూర్చింది. మొదట్లో గ్రామంలోని వీధి వీధికి వెళ్లి చెత్త సేకరణకు వినియోగించారు. చిన్నపాటి మరమ్మతులకు గురవడంతో వాటిని పక్కన పడేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎండకు ఎండి వానకు తడిసి పనికిరాకుండా పోతున్నాయి. రూ.లక్షల ప్రజాధనంతో కొనుగోలు చేసిన ఆటోలకు మరమ్మతులు చేయించేలా అధికారులు దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, పేటేరు(రేపల్లె అర్బన్)**

పొంచి ఉన్న ప్రమాదం

భట్టిప్రోలు నుంచి బ్రాహ్మణకోడూరు వెళ్లే మార్గంలో చుండూరు మండలం అంబేడ్కర్ నగర్ వద్ద రహదారి పక్కన ఉన్న విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. నియంత్రిక తీగలను ఓ ఫ్యూజ్ బాక్సులో అమర్చారు. కాని దానికి మూత ఏర్పాటు చేయలేదు. ఆ రోడ్డున వెళ్లే వారు పొరపాటున దానికి తగిలితే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. అధికారులు చొరవతీసుకుని విద్యుత్తు నియంత్రిక వద్ద రక్షణ కంచె వేయాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఏఈ అర్జునరావును వివరణ కోరగా సంఘటన స్థలానికి వెళ్లి, పరిశీలించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, వేమూరు, చుండూరు**

రైతు నెత్తిన ప్రాణగండం

పిట్టలవానిపాలెం రైతు సేవా కేంద్ర భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. కొత్త భవనం లేకపోవడంతో శిథిలావస్థకు చేరిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనంలో రైతు సేవా కేంద్రం నిర్వహిస్తున్నారు. భవనం గోడలు బీటలు వారి పైకప్పు పెచ్చులూడి, ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తున్నాయి. శ్లాబు పెచ్చులు ఎప్పుడు మీద పడతాయోనని సేవా కేంద్రానికి వచ్చే రైతులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి భవనానికి మరమ్మతులు చేపట్టాలని, లేకపోతే భవనంలోకి మార్చాలని రైతులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం**

విఠలేశ్వర నగర్‌ను వీడని నీరు

విఠలేశ్వర నగర్‌ను నీరు వీడటంలేదు. కాలువలో నీరు విడుదల చేసినప్పుడల్లా తూము ద్వారా చెరువులోకి నీరొచ్చి చెరువు పొంగుతోంది. పక్కనే ఉన్న కాలనీలోకి రహదారులపై నీరు చేరుతోంది. నేటికీ పల్లపు ప్రాంతాల్లోని గృహాల చుట్టూ నీరు ఉన్నాయి. ప్రధానంగా చెరువు పూడటంతోనే కష్టాలు ఎదువరతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అధికారులు మోటార్ల ద్వారా కొంతమేర నీటిని బయటకు తరలించారు. నిల్వ ఉన్న నీరు రంగుమారి దోమలకు నిలయంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలోని నీటిని పూర్తి స్థాయిలో తొలగించాలని కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి నాయక్ మాట్లాడుతూ కాలువలో తూముకు నీరు రాకుండా అడ్డం వేస్తామని అన్నారు. **- న్యూస్‌టుడే, భట్టిప్రోలు**

ములాయం సింగ్ యాదవ్‌కు నివాళి

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే : సామాజిక న్యాయం కోసం ములాయం సింగ్ యాదవ్ నిరంతరం పోరాటం చేశారని సమాజ్‌వాద్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో శనివారం ములాయం సింగ్ జయంతి నిర్వహించారు. తొలుత పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో విలియం బూత్ కళాశాల ప్రిన్సిపల్ డి.శ్యామ్ లివింగ్‌స్టన్ కేక్ కోసి మిఠాయిలు పంచారు. దేశంలో కులగణ వెంటనే అమలు జరపాలని, బ్యాలెట్‌లపై ఎన్నికలు నిర్వహించాలని నినాదాలు చేశారు. సీపీఐ, సమాజ్‌వాద్ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ క్రీడలో ప్రతిభ

రాష్ట్ర పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 24 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎస్ ఫెన్సింగ్ పోటీలకు బాపట్లకు చెందిన క్రీడాకారులు తేజ మణికంఠ, విషిత, కిరణేశ్వరరెడ్డి ఎంపికయ్యారు. శిక్షకుడు నాగ చిరంజీవి మాట్లాడుతూ జిల్లా పోటీల్లో విజేతలుగా నిలిచిన వీరిని రాష్ట్ర పోటీలకు పంపిస్తున్నామన్నారు. రాష్ట్ర పోటీల్లో విజయం సాధించి పతకాలు గెలిస్తే రాష్ట్ర జట్టుకు ఎంపికై జాతీయ పోటీల్లో ఆడతారని పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులను డీఎస్‌డీవో శ్రీనివాసరావు అభినందించారు.

నిఘా నీడలో భావపురి

జిల్లా కేంద్రం ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు

చీలురోడ్డు కూడలిలో అమర్చిన సీసీ కెమెరాలు

న్యూస్‌టుడే, ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల, రైలుపేట (బాపట్ల): నేర నియంత్రణకు పోలీసు శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా పటిష్ఠం చేస్తున్నారు. నేరాలు జరిగిన సమయంలో నిఘా నేత్రం ద్వారా కేసు దర్యాప్తునకు ముఖ్యమైన ఆధారాలు సేకరిస్తున్నారు.

◆ జిల్లా కేంద్రం బాపట్లలో ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ, జేసీ తదితర ప్రముఖుల నివాసం ఉండే ప్రాంతం. సమీపంలో సూర్యలంక బీచ్ ఉండటంతో తెలుగు రాష్ట్రాల నుంచి వేల మంది పర్యాటకులు వాహనాల్లో వస్తున్నారు. కత్తిపూడి-ఒంగోలు 216 ఏ కోస్తా జాతీయ రహదారి బైపాస్, ప్రధాన రోడ్డులో వాహనాల రాకపోకలు బాగా పెరిగాయి. పట్టణంలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటోంది. ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరిగాయి. పట్టణానికి ప్రవేశ ద్వారాలైన ఏఎంసీ, ఎంఆర్ నగర్, జమ్ములపాలెం రోడ్డు, మహాత్మాజీపురం, సూర్యలంక రోడ్డు, చీలు రోడ్డుతో పాటు వాణిజ్య ప్రాంతమైన పాత బస్టాండ్, గడియార స్తంభం, భావనారాయణస్వామి ఆలయం రథం బజారు, అంబేడ్కర్ విగ్రహ కూడలి, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో నిఘా చాలా అవసరం. పోలీసు శాఖ ఈ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తోంది. మొత్తం నిఘా పర్యవేక్షణలోకి వెళ్లాయి. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వారు, రౌడీషీటర్ల కదలికలను పోలీసు అధికారులు గమనించి కట్టడికి ముందస్తు చర్యలు చేపడుతున్నారు. జమ్ములపాలెం ఆర్వోబీ వద్ద ఏర్పాటు చేసిన కెమెరాల వల్ల అసాంఘిక కార్యకలాపాలకు చాలా వరకు అడ్డుకట్ట పడింది.

◆ వాహనాల రద్దీని సీసీ కెమెరాల ద్వారా పరిశీలించి పీక్ అవర్స్‌లో అదనపు పోలీసు సిబ్బందిని నియమించి క్రమబద్ధీకరించటానికి దోహదపడుతోంది. బీచ్‌లో పర్యాటకుల భద్రత, నిర్మానుష్య ప్రాంతాల్లో బహిరంగ మద్యపానం చేస్తున్న మందుబాబులు, జూదం ఆడుతున్న వారిని డ్రోన్లు ఎగరవేసి గుర్తించి అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేస్తున్నారు. బ్యాంకులు, బంగారు దుకాణాలు, వాణిజ్య సంస్థలు, ఆసుపత్రుల వద్ద నిర్వాహకుల ద్వారా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తున్నారు. చోరీలు, నేరాల కట్టడికి కాలనీ సంఘాలు ద్వారా అమర్చేలా ప్రోత్సహిస్తున్నారు. పట్టణ సీఐ రాంబాబు మాట్లాడుతూ నిఘా పక్కాగా నిర్వహించి కీలకమైన ప్రాంతాల్లో భద్రత పెంచటానికి, నేరాలు జరిగిన సమయంలో కేసు దర్యాప్తులకు ఉపయోగపడే ముఖ్యమైన సాక్ష్యాల సేకరణకు సీసీ కెమెరాలు ఉపయోగపడుతున్నాయని చెప్పారు.

లేబర్ కోడ్లు కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధం

బాపట్ల : కేంద్రం కొత్తగా అమలు చేస్తున్న లేబర్ కోడ్‌లతో కార్మికుల హక్కులు ప్రమాదంలో పడ్డాయని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందార్ అన్నారు. లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ శనివారం పాత బస్టాండ్ వద్ద సీఐటీయూ నేతలు ప్రతులు దహనం చేసి నిరసన తెలిపారు.

అంగన్‌వాడీల్లో పూర్వ ప్రాథమిక విద్య బోధన

వేమూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఇకపై పూర్వ ప్రాథమిక విద్య బోధించడం జరుగుతుందని సూపర్‌వైజర్ అమృతవాణి తెలిపారు. మండలంలోని చావలిలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

కిట్లు అందజేత

తుమ్మలపాలెం (చెరుకుపల్లి గ్రామీణ): మండలంలోని తుమ్మలపాలెం పంచాయతీ పరిధి పిట్టు సీతారామిరెడ్డిపాలెం అంగన్‌వాడీ కేంద్రం వద్ద సూపర్‌వైజర్ డి.ధనలక్ష్మి ఈసీసీఈ డే సందర్భంగా శనివారం ప్రీ స్కూల్ కిట్‌లను అందించారు.

ముగ్గురిపై కేసు

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే : స్టూవర్టుపురం, వెదుళ్లపల్లి పరిసరాల్లో అక్రమంగా ట్రాక్టర్లపై ఇసుక తరలిస్తుండగా ఎస్సై భాగ్యరాజు శనివారం దాడి చేసి పట్టుకున్నారు. ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లు బాలాజీ, మాధవరావు, భవానీ శంకర్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

కారు ఢీకొని యువకుడికి తీవ్రగాయాలు

బాపట్ల, న్యూస్‌టుడే: పడమర బాపట్ల పరిధిలో బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల వెనుక 216ఏ బైపాస్ రోడ్డులో యువకుడు బడుగు చైతన్య నడుస్తూ వెళ్తుండగా చీరాల నుంచి రేపల్లె వైపు వెళ్తున్న కారు వేగంగా వచ్చి శనివారం ఢీకొట్టింది. ఘటనలో తీవ్రంగా గాయపడ్డ యువకుడిని చికిత్స నిమిత్తం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడి ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై బాపట్ల గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేశారు.



(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

'విద్యార్థి అసెంబ్లీకి' ఎంపిక

పూసపాడు (ఇంకొల్లు), న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26న అమరావతిలో నిర్వహించనున్న విద్యార్థి అసెంబ్లీకి పూసపాడు ఎస్ఈపీఏపీఎస్ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థి అలూరి రాజశేఖర్ ఎంపికయ్యారు. పాఠశాల, మండల, నియోజకవర్గ స్థాయిలో వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీల్లో ప్రతిభ చూపడంతో పాటు 9వ తరగతిలో సాధించిన మార్కులు ఆధారంగా రాజశేఖర్‌ను ఎంపిక చేశారు. పాఠశాల కరస్పాండెంట్ జీవీకే ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

రాజశేఖర్

ఓటరు నమోదు నవీకరణ నిరంతర ప్రక్రియ

అద్దంకి, న్యూస్‌టుడే: ఓటరు నమోదు నవీకరణ నిరంతర ప్రక్రియ అని, ఇందులో సిబ్బంది పారదర్శకంగా పని చేయాలని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి సీహెచ్.విజయజ్యోతి కుమారి అన్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో శనివారం రాజకీయపార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. అద్దంకి, జె.పంగులూరు తహసీల్దార్లు జి.శ్రీచరణ్, సింగారావు, బల్లికురవ, సంతమాగులూరు, కొరిశపాడు ఉప తహసీల్దార్లు, ఎన్నికల ఉప తహసీల్దార్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఓటరు నమోదు అధికారిణి

మానుగా మారకముందే తొలగిద్దాం

మార్టూరు, న్యూస్‌టుడే: నెలల తరబడి పట్టించుకోక పోవడంతో ప్రభుత్వ కార్యాలయ భవనాలపై పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి, కట్టడాలను నష్టపరుస్తున్నాయి. మార్టూరు తహసీల్దార్ కార్యాలయ భవనంపై ముందు భాగంలో మర్రి మొక్క వేళ్లతో అల్లుకుపోయింది. భవనం పై భాగంలోని శ్లాబు, కింద ఉన్న గోడకి మధ్యనున్న ఖాళీలో జొరబడి కట్టడం నిర్వీర్యానికి ముప్పు వాటిల్లేలా మారిందని స్థానికులు అంటున్నారు. వాటిని తొలగించాలని కోరుతున్నారు.

కార్యాలయ భవనంపై ఇలా..

తీరంలో గండ్లు.. ఎప్పుడు మరమ్మతులు

చీరాల అర్బన్, వేటపాలెం, న్యూస్‌టుడే: వేటపాలెం మండలం పొట్టిసుబ్బయ్యపాలెం నుంచి చీరాల మండలం వాడరేవు వరకు తీరం వెంట రహదారి నిర్మించారు. దీన్ని మరింత విస్తరించేందుకు గత ఏడాది మరో రూ.8 కోట్లతో పనులు ప్రారంభించారు. ఆ పనులు జరుగుతున్నాయి. సుమారు నెలరోజుల క్రితం వచ్చిన మొంథా తుపాను ప్రభావంతో తీరం వెంట ఉన్న రోడ్డుకు రామాపురం, కఠారిపాలెం, వాడరేవు, పొట్టిసుబ్బయ్యపాలెం తదితర ప్రాంతాల్లో ఎనిమిది చోట్ల గండ్లు పడ్డాయి. ఫలితంగా ఆవైపు వాహనాల రాకపోకలను పూర్తిగా నిషేధించారు. దీనివల్ల హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, చిలకలూరిపేట, పల్నాడు ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకుల సంఖ్య తగ్గిపోయింది. అంతే కాకుండా మత్స్యకారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా మారింది. వీటికి తాత్కాలికంగా మరమ్మతులు చేసేందుకు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు రూ.39.80 లక్షలతో ప్రతిపాదనలు తయారు చేసి జిల్లా అధికారులకు నివేదించారు. ఈనెల 11న కేంద్ర బృందం దెబ్బతిన్న రహదారిని స్వయంగా పరిశీలించి వెళ్లింది. అయినా నిధులు విడుదల కాకపోవడంతో దెబ్బతిన్న రోడ్డు అలాగే ఉంది. దీని వల్ల రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. అధికారులు స్పందించి రహదారిని బాగుచేసేందుకు నిధులు మంజూరు చేయాలని మత్స్యకారులతో పాటు పర్యాటకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రామాపురం వద్ద రహదారికి పడిన గండి

విహార, విజ్ఞాన యాత్రకు డిగ్రీ విద్యార్థులు

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే: శింగరకొండ కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వి.మోహనరావు ఆధ్వర్యంలో విద్యార్థులు పల్నాడు జిల్లా కొండవీడు ప్రాంతానికి విజ్ఞాన, విహార యాత్రకు వెళ్లారు. కళాశాల సాంస్కృతిక విభాగం, ఎన్.ఎస్.ఎస్. యూనిట్ విద్యార్థులు ప్రత్యేక వాహనాల్లో వెళ్లారు. కొండవీడు ప్రాంత వైభవాన్ని, చారిత్రక ఆధారాలను, అటవీ సంపద ప్రాధాన్యతను అధ్యాపకురాలు షర్మిలారాణి వివరించారు.

కొండవీడు ప్రాంతంలో విద్యార్థులు

అభయహస్తం పించన్ల పునరుద్ధరణకు చర్యలు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: అభయహస్తం పించన్ల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నట్లు డీపీఎం కె.రవికుమార్ అన్నారు. వెలుగు కార్యాలయంలో శనివారం ఏపీఎం సీహెచ్.కోటేశ్వరరావు అధ్యక్షతన వీవోఏలకు సమావేశం నిర్వహించారు. బీమా ఏపీఎం టి.థామస్, సీసీలు సల్మాన్, చంద్ర, సురేష్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

? ఇంకొల్లులో రక్షితనీటి పథకం ద్వారా శుద్ధిచేయని నీటిని సరఫరా చేస్తున్నారు. ఫిల్టరు బావులకు మరమ్మతులు చేపట్టి, స్వచ్ఛమైన నీరు సరఫరా చేయాలి. **– ఎం.రామకృష్ణ, ఇంకొల్లు** ✔ జల్‌జీవన్ మిషన్ ద్వారా రక్షిత చెరువు మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయి. నిధులు విడుదలైన వెంటనే మరమ్మతులు చేపట్టి, సమస్య పరిష్కరిస్తాం. **– జ్యోతి, గ్రామీణ నీటి సరఫరా అధికారిణి, ఇంకొల్లు.** – న్యూస్‌టుడే, ఇంకొల్లు

? బోడవాడలోని వాటర్‌ప్లాంట్ సమీపంలో వీధి దీపాలకు సంబంధించిన కనెక్షన్లను గృహాల విద్యుత్తు తీగలకు అనుసంధానించడంతో రేయింబవళ్లు వెలుగుతున్నాయి. **– స్థానికుడు, బోడవాడ** ✔ వీధి లైట్లకు ఏర్పాటు చేసిన విద్యుత్తు కనెక్షన్లను మార్చాలని ఆ శాఖాధికారులకు గతంలోనూ ఫిర్యాదు చేశాం. మరోసారి ఫిర్యాదు చేసి, సమస్యను పరిష్కరిస్తాం. **– పి.వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి, బోడవాడ** – న్యూస్‌టుడే, పర్చూరు

దాతల సహకారం... దీక్షాపరులకు సద్ది

వేటపాలెం, న్యూస్‌టుడే: స్వాములకు సద్ది కార్యక్రమాన్ని దాతల సహకారంతో ఆనుమల్లిపేటలోని హరి హర పుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో శ్రీకారం చుట్టారు. ఈనెల 15వ తేదీ నుంచి ఇది ప్రారంభంకాగా డిసెంబరు 26 వరకు కొనసాగుతోందని ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల ప్రసాదరావు, ప్రత్తి చంద్రశేఖర్ తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు పడిపూజ నిర్వహించి, స్వాములకు సద్దిని ఏర్పాటు చేస్తారు. దీనికి ప్రధాన దాతలుగా ప్రవాస భారతీయుడు కోడూరి కిరణ్‌కుమార్ రాధామాధవి, గట్టుపల్లి తిరుమలరావు నాగలక్ష్మి దంపతులతో పాటు పువ్వాడ బదరీనారాయణ కుమారుడు కృష్ణమూర్తి భానుప్రియ దంపతులు ఉన్నారు. వీరే కాకుండా ఏరోజుకారోజు ముందుకు వచ్చే దాతలు దీనికి సహకరిస్తున్నారు. దాతలు లేని రోజు ప్రధాన దాతల సహకారంతో దీన్ని నిర్వహిస్తారు. కార్యక్రమాన్ని మణికంఠ సేవా సంఘం అధ్యక్షుడు కొలిశెట్టి కిరణ్‌కుమార్, తరుణ్ కుమార్‌లు పర్యవేక్షిస్తున్నారు.

ఆలయంలో సద్దిలో స్వాములు

ప్రతిభా పోటీల్లో బాలికల సత్తా

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. శనివారం పేరాలలోని శ్రీ సరస్వతి హైస్కూల్‌లో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. వీటిలో బాలికలు ప్రతిభ చూపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కె.డుడు సాయి, డి.హాసిని, జె.హేమలతలు కైవసం చేసుకున్నారు. వీరికి 'ఈనాడు' తరఫున బహుమతులను ప్రిన్సిపల్ ఎస్.శ్రీరామమూర్తి అందజేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేతలతో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీరామమూర్తి

ఫోన్‌కు బానిసలు కావొద్దు

బొమ్మనంపాడు (అద్దంకి), న్యూస్‌టుడే: ఫోన్‌కి బానిసలు కావొద్దని.. జీవితాలను బుగ్గిపాలు జేసుకోవద్దని బొమ్మనంపాడు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.వి.శ్రీనివాసమూర్తి అన్నారు. పాఠశాల ఆవరణలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో చరవాణి వలన లాభమా, నష్టమా అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గోరంట్ల ప్రహర్షిత, ఈమని లోకపావని, అద్దంకి కార్తీక్‌లు నిలిచారు. సమన్వయకర్త పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, ఉపాధ్యాయులు జ్యోతి శ్రీమన్నారాయణ, కె.చక్రపాణి, దామా నాగేశ్వరరావు, టి.శ్రీను, ఎస్‌కె.ఎన్.హజరత్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో నిర్వాహకులు

ఏపీటీఎఫ్ మండల శాఖ ఏకగ్రీవం

సంతమాగులూరు, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ సంతమాగులూరు మండల శాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు ఎ.శేఖర్‌బాబు శనివారం తెలిపారు. గౌరవాధ్యక్షుడిగా ఎం.శ్రీనివాసరెడ్డి, అధ్యక్షుడిగా షేక్ మహ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శిగా జె.రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా డి.కోటేశ్వరరావు, పి.వీరాంజనేయులు, కార్యదర్శులుగా ఎం.వీరకుమారి, కె.కోటయ్య, జిల్లా కౌన్సిలర్లుగా సీహెచ్.లక్ష్మీరాజ్యం, శ్రీనివాసరావు, రామకృష్ణ, పి.రామాంజనేయులు, ఆడిట్ కన్వీనర్‌గా వి.వెలుగొండారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు చెప్పారు.

నూతన కార్యవర్గ సభ్యులు

వంద కుర్చీలు బహూకరణ

వేటపాలెం, న్యూస్‌టుడే: స్థానిక బాలికోన్నత పాఠశాలకు పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో శనివారం వంద కుర్చీలు బహూకరించారు. సంఘం అధ్యక్షుడు ప్రత్తి వెంకటసుబ్బారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అభ్యర్థన మేరకు వీటిని అందజేసినట్లు చెప్పారు. ప్రధానోపాధ్యాయిని దేవరకొండ సరోజిని, సభ్యులు నున్నా శివప్రసాదరావు, చుండూరి మురళీకృష్ణ, గుడిమోటి శేఖర్‌బాబు, శ్రీమన్నారాయణ, శరత్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగం తగ్గించుకోవాలి

కొరిశపాడు (మేదరమెట్ల), న్యూస్‌టుడే: మండలంలో ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని క్రమంగా తగ్గించుకోవాలని ఎంపీపీ సాదినేని ప్రసన్నకుమారి అన్నారు. కొరిశపాడు ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగంతో కలిగే నష్టాలను వివరించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. జడ్పీటీసీ సభ్యురాలు తుళ్లూరి వెంకట రమణ, డిప్యూటీ ఎంపీడీవో చంద్రసేన్ పాల్గొన్నారు.

మొక్కుబడిగా మండల సమావేశం

సంతమాగులూరు, న్యూస్‌టుడే: మండల పరిషత్తు సమావేశ మందిరంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా ముగిసింది. ఎంపీపీ వై.యలమంద అధ్యక్షతన ఇది జరిగింది. ఉదయం 11 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా ఎంపీటీసీ సభ్యులు హాజరు కాకపోవడంతో మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రారంభం కాలేదు. 17 మంది సభ్యులున్న మండలంలో కనీసం అయిదుగురు హాజరు కాలేదు. చివరకు కోరం సరిపోయేలా ఎంపీటీసీ సభ్యుల్ని పిలిపించుకుని, సంతకాలు చేయించుకుని సమావేశాన్ని అధికారులు మొక్కుబడిగా ముగించారు. ఎంపీడీవో జ్యోతిర్మయి, తహసీల్దారు రవిబాబు పాల్గొన్నారు.

విద్య సామర్థ్యాలు పెరిగేలా కృషి చేయండి

పర్చూరు, కారంచేడు, మార్టూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో విద్య సామర్థ్యాలు పెరిగేలా కృషి చేయాలని ఎంఈవోలు ఎ.శివకోటేశ్వరరావు, పి.వెంకట్రామయ్య, ఎంవీ సత్యనారాయణ, ఎం.వెంకటేశ్వరరావు, వస్రామ్‌నాయక్, ప్రేమలతలు ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం కారంచేడు మండలంలోని కుంకలమర్రు, స్వర్ణ, మార్టూరు మండలంలోని ద్రోణాదుల, వలపర్ల, కోలలపూడి, మార్టూరు, పర్చూరు మండలంలోని చెరుకూరు, ఉప్పుటూరు, అన్నంబొట్లవారిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో స్కూల్‌కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

స్వాములు శబరిమల పయనం

బల్లికురవ, న్యూస్‌టుడే: మండలంలోని కొణిదెనలో 30మంది అయ్యప్ప దీక్షాపరులు దీక్షను పూర్తి చేసుకుని, ఇరుముళ్లు కట్టుకుని శబరిమల పయనమయ్యారు. ఈ కార్యక్రమం శనివారం గ్రామంలో వైభవంగా కొనసాగింది. ఈ వేడుక గ్రామస్థులకు కనువిందు చేసింది.

నేడు వెంకన్న వర్ధంతి

తిమ్మసముద్రం (ఇంకొల్లు), న్యూస్‌టుడే: సంస్కృత కళాశాల వ్యవస్థాపకుడు, మహాదాత గోరంట్ల వెంకన్న 78వ వర్ధంతిని ఆదివారం తిమ్మసముద్రం వెంకన్న ట్రస్టు కార్యాలయంలో నిర్వహిస్తున్నామని ట్రస్ట్ ఛైర్మన్ గోరంట్ల పెద వీరయ్య తెలిపారు. పూర్వవిద్యార్థుల సమ్మేళనం, అష్టావధానం, పండిత సదస్సు, ఉత్తమ శ్రేణి విద్యార్థులకు బహుమతి ప్రదానం, కూచిపూడి నృత్య ప్రదర్శన ఉంటాయని చెప్పారు.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

చీరాల, న్యూస్‌టుడే: పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి తాము అండగా ఉంటామని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్త కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్యే కలిసి రూ.10 లక్షల చెక్కును అందజేశారు. ఈసందర్భంగా కొండయ్య మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలమన్నారు. ఏఎంసీ ఛైర్మన్ కె.జనార్దన్, నాయకులు పాల్గొన్నారు.

◆ దిగుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నూతన శాఖను శనివారం ఎమ్మెల్యే కొండయ్య, నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, బ్యాంకు ఛైర్మన్ శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, బ్యాంకు వైస్‌ఛైర్మన్ బసవిరెడ్డి, అలా అనిల్‌కుమార్, మామిడాల రాములు పాల్గొన్నారు.

మరణించిన కార్యకర్త కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వ రాయితీలు

ఇసుకదర్శి(మార్టూరు), న్యూస్‌టుడే: ఆయిల్‌పామ్ సాగు ప్రతి రైతు ఇంట సిరుల పంట పండిస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఈ సాగు చేపట్టే రైతులకు ప్రభుత్వం రాయితీలు కల్పిస్తుందని చెప్పారు. శనివారం మండలంలోని ఇసుకదర్శి-కోనంకి గ్రామాల మధ్య పామాయిల్ మొక్కలు నాటారు. దీర్ఘకాలికంగా లాభం చేకూర్చే పామాయిల్ సాగుపై రైతులు దృష్టి సారించాలన్నారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి ఖలీల్ మాట్లాడుతూ ప్రతి రైతుకు ఉచితంగా నాణ్యమైన మొక్కలు అందిస్తున్నట్లు చెప్పారు. ఏఎంసీ ఛైర్మన్ గుంజి వెంకట్రావు, నేత ఉప్పలపాటి చక్రపాణి, నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎస్.లవన్న పాల్గొన్నారు.

ఇసుకదర్శిలో పామాయిల్ మొక్క నాటుతున్న ఎమ్మెల్యే ఏలూరి

శిథిల భవనం తొలగింపునకు చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

అద్దంకి, న్యూస్‌టుడే: శిథిలావస్థకు చేరిన భవనం తొలగింపునకు చర్యలు చేపట్టారు. సుమారు 90 ఏళ్ల క్రితం అద్దంకి గాంధీ బొమ్మకూడలిలో దుకాణ సముదాయం నిర్మించారు. పై అంతస్తులో వ్యాపార లావాదేవీలు జరగడం లేదు. దిగువ మాత్రం నిర్వహిస్తున్నారు. ఈవిషయమై గతనెల 28న 'శిథిల భవనంలో వ్యాపారాలు ఎలా' అనే కథనం ప్రచురితమైంది. దీనికి పురపాలక అధికారులు స్పందించి తాకీదులు ఇచ్చారు. తదనుగుణంగా శనివారం భవనంలోని దుకాణాలు ఖాళీ చేసి, భవనం తొలగింపు పనులు చేపట్టారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కోడిగుడ్లు సరఫరా

తిమ్మాయపాలెం(అద్దంకి), న్యూస్‌టుడే: తిమ్మాయపాలెం అంగన్‌వాడీ కేంద్రానికి శనివారం కోడిగుడ్లు సరఫరా అయ్యాయి. 'ఈనాడు'లో ప్రచురితమైన 'కోడిగుడ్లు, మరుగుదొడ్లు లేవు' అన్న వార్తకు ఐసీడీఎస్ అధికారులు స్పందించారు. యుద్ధప్రాతిపదికన సంబంధిత కోడిగుడ్లు సరఫరా చేసే గుత్తేదారుతో మాట్లాడి, వాటిని అందించారు. ఆ మేరకు శనివారం కేంద్రానికి వచ్చిన చిన్నారులకు కోడిగుడ్లు అందించారు. సూపర్‌వైజర్ ఇందిర తదితరులు ఉన్నారు.

వీరాంజనేయుడికి విశేష పూజలు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మండలంలోని రామకూరులోని రావిచెట్టు వీరాంజనేయ స్వామి ఆలయంలో శనివారం వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు అర్చకుడు నరసింహారావు తెలిపారు. గుడి సన్నిధిలో రాత్రికి పెద్ద ఎత్తున గ్రామస్థుల సహకారంతో అన్నసంతర్పణ నిర్వహించినట్లు తెలిపారు.

ప్రత్యేకాలంకరణలో రావిచెట్టు వీరాంజనేయ స్వామి

నేడు అభయాంజనేయుడి విగ్రహ ప్రతిష్ఠ

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మండలంలోని బైటమంజులూరులో ఆదివారం ఉదయం 9గంటల 34 నిమిషాలకు అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం జరుగుతుందని ప్రతిష్ఠాచార్యులు దీవి తిరుమల సత్యనారాయణ ప్రసాద్ తెలిపారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరుగుతుందని, పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహక కమిటీ సభ్యుడు చక్రవరం చినఅంజంరాజు కోరారు.

ధేనువకొండలో స్వామిత్వ గ్రామసభ

ధేనువకొండ(అద్దంకి), న్యూస్‌టుడే: గుండ్లకమ్మ జలాశయం ముంపు గ్రామం ధేనువకొండలో శనివారం స్వామిత్వ గ్రామసభ నిర్వహించారు. సర్పంచి తుపాకుల పద్మ, వ్యవసాయ మిషన్ సంచాలకుడు నాగినేని రామకృష్ణ, ఉప ఎంపీడీవో మస్తాన్‌శ్రీధర్, కార్యదర్శి రాజశేఖరరెడ్డి, ధేనువకొండ, ఉమ్మినేనివారిపాలెం గ్రామస్థులు పాల్గొన్నారు. పంచాయతీ పరిధిలో మొత్తం 26 ఇళ్లు మాత్రమే ఇంటి పన్ను చెల్లిస్తున్నట్లు కార్యదర్శి తెలిపారు.

ఆస్తి లెక్క ఇక పక్కా

జె.పంగులూరు, న్యూస్‌టుడే: స్వామిత్వ సర్వే పూర్తయిన తరువాత గ్రామంలో ఆస్తి లెక్కలు పక్కగా ఉంటాయని ఎంపీడీవో కె.స్వరూపరాణి అన్నారు. మండలంలోని కశ్యాపురంలో ఎంపీడీవో అధ్యక్షతన స్వామిత్వ సర్వే గ్రామసభ శనివారం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో కె.సుమంత్, గ్రామ సర్పంచి ధూళిపాళ్ల వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శి చెంచులక్ష్మి పాల్గొన్నారు.

బోధన అంశాలపై సమావేశం

బల్లికురవ, న్యూస్‌టుడే: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల బోధన అంశాలపై శనివారం కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. దీనికి బల్లికురవ, కొణిదెన, వైదన, కొప్పెరపాడు పరిధిలోని ఉపాధ్యాయులు హాజరయ్యారు. అధికారులు శ్రీనివాసరావు, రమేష్‌బాబు పాల్గొన్నారు.

అఖండ పడిపూజ మహోత్సవం

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మండలంలోని కొండమూరులో రావిపాటి హనుమంతరావు స్వామి 18వ పడి మహోత్సవం సందర్భంగా గురుస్వామి కొండా కావూరి శివయ్య శర్మ ఆధ్వర్యంలో అఖండ పడిపూజ శనివారం రాత్రి వైభవోపేతంగా జరిగింది. అనంతరం పడిపాటతో 18 మెట్లను వెలిగించారు. అయ్యప్ప, శివ, గోవింద, ఆంజనేయ, దుర్గమ్మ మాలధారులకు భిక్ష ఏర్పాటు చేశారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మండలంలోని బూదవాడలో శనివారం గొట్టిపాటి యువసేన ఆధ్వర్యంలో ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కారంచేడు వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. దీనిలో సతీష్, సామ్రాజ్యం బృందం 61 మందికి కంటి పరీక్షలు నిర్వహించింది. వీరిలో 20 మందికి కారంచేడు వైద్యశాలలో కంటి శస్త్ర చికిత్సకు సిఫార్సు చేశారు. కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

అవీ ఇవీ

ద్విచక్ర వాహనం చోరీపై ఫిర్యాదు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం చోరీపై రెండో పట్టణ పోలీసు స్టేషనులో శనివారం కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం... గవినివారిపాలేనికి చెందిన మల్లారపు బాలాజీ ఈనెల 3న తన ద్విచక్ర వాహనాన్ని కొత్తపేట పంచాయతీ సంపత్ నగర్‌లో ఉన్న తన సోదరుడు ఇంటి వద్ద ఉంచి, ఒంగోలు పనిమీద వెళ్లారు. తిరిగి రాత్రి తొమ్మిదిన్నర గంటల సమయంలో వచ్చి చూడగా అది లేదు. దీంతో బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

తుమ్మచెట్లు తొలగించరు.. బోర్డు కనిపించదు

సంతరావూరు (చినగంజాం), న్యూస్‌టుడే: సంతరావూరు గ్రామానికి పడమరగా ఇంకొల్లు రోడ్డు పక్కన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉంది. రోజుకు సుమారు 50 మంది రోగులు ఇక్కడికి వస్తుంటారు. ఆసుపత్రి లోపలకి ప్రవేశించే గేటు పక్కన ఆరోగ్య కేంద్రం బోర్డు ఉంది. ఇది తుమ్మచెట్ల మధ్య కనపడటంలేదు. కొత్తవారెవరైనా దగ్గరకు వచ్చే వరకు అక్కడ ప్రభుత్వ ఆసుపత్రి ఉందని తెలియడం లేదు. దీంతో పాటు అక్కడ తుమ్మచెట్లు ఉండటంతో పాములు సంచరిస్తున్నాయి. అందువల్ల ప్రవేశ గేటు పక్కన తుమ్మచెట్లను తొలగించి, ఆరోగ్య కేంద్రం బోర్డు కన్పించేలా చేయాలని రోగులు, ప్రజలు కోరుతున్నారు.

(c) eenadu

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

విద్యార్థి మహేష్

చెరుకూరు(పర్చూరు), న్యూస్‌టుడే: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఒంగోలు నవోదయ పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో చెరుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పి.మహేష్ ఉత్తమ ప్రతిభ చూపి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల పీడీ డాక్టర్ ఉదయ్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. అండర్-17 విభాగంలో మహేష్ 100మీటర్ల విభాగంలో ద్వితీయస్థానం, లాంగ్‌జంప్‌లో ప్రథమస్థానాన్ని కైవసం చేసుకున్నట్లు చెప్పారు. పర్చూరులోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో చదివే ఎస్.భవ్యశ్రీ షాట్‌ఫుట్ విభాగంలో జిల్లాస్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి సాధించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు.

అత్యవసర రన్‌వేపై మట్టితో ఇబ్బందులు

మేదరమెట్ల, న్యూస్‌టుడే: మండల కేంద్రం కొరిశపాడు నుంచి జె.పంగులూరు మండలం రేణింగవరం వరకు అత్యవసర రన్‌వే నిర్మించారు. ఈ మార్గంలో పి.గుడిపాడు సమీపంలో ఓ దాబా హోటల్ ఉంది. అక్కడికి వచ్చే లారీలు తిరిగి వెళ్లేటప్పుడు చక్రాలకు ఉన్న బురద రోడ్డుపైకి వస్తుంది. ఆ బురద ఎండిపోవడంతో ఆ ప్రదేశంలో మట్టి ఏర్పడి, బ్రేక్ వేసిన సమయంలో వాహనాలు అదుపు తప్పుతున్నాయి. జాతీయ రహదారి అధికారులు చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు కోరుతున్నారు.

ఈత పోటీలు ప్రారంభం

విజేతలకు బహుమతులు అందిస్తున్న అతిథులు, నిర్వాహకులు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : రాష్ట్రస్థాయి వింటర్ సబ్‌జూనియర్, జూనియర్ ఆక్వాటిక్ ఈత పోటీలు శనివారం బీచ్‌రోడ్డులోని ఆక్వా స్విమ్మింగ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ప్రారంభమయ్యాయి. ఏపీ స్విమ్మింగ్ సంఘం ఛైర్మన్ డాక్టర్ కె.రవికాంత్ ముఖ్యఅతిథిగా హాజరై, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు వివిధ విభాగాల్లో తలపడ్డారు. ✦ 1500 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో బి.హర్షవర్ధన్ రాజు (బాపట్ల జిల్లా) స్వర్ణం, టి.షణ్ముఖరాఘవ (ఎన్టీఆర్ జిల్లా) రజతం, జి.యశ్వంత్ (విశాఖ జిల్లా) కాంస్య పతకాలు గెలుపొందారు. ✦ 100 మీటర్ల బెస్ట్‌స్ట్రోక్ బాలుర విభాగంలో షణ్ముఖ శ్రీవెంకటసాయి (కడప) స్వర్ణం, కె.దర్శిల్ (కాకినాడ) రజతం, వీజే.అఖిలేష్ (కడప) కాంస్యం సాధించారు. బాలికల విభాగంలో కె.సింధూర (ఎన్టీఆర్) స్వర్ణం, వై.పార్థవి(కృష్ణా) రజతం, టి.నర్మద (కృష్ణా) కాంస్యం సొంతం చేసుకున్నారు. ✦ బాలుర 800 మీటర్ల ఫ్రీస్టయిల్‌లో బి.పృథ్వీరాజ్ (ఎన్టీఆర్) స్వర్ణం, గురుచరణ్ (కృష్ణా) రజతం, సాయిసూర్యతేజ (కృష్ణా) కాంస్యం గెలుపొందారు. బాలికల విభాగంలో వై.జెయిన్(ఎన్టీఆర్) స్వర్ణం, ఎన్.కేతనరెడ్డి(చిత్తూరు) రజతం, ఫీజా(విశాఖ) కాంస్యం సాధించారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్‌క్యాష్). ✆ 87907 41166.

WANTED DEALERS/AGENTS

మండలాల వారీగా డీలర్లు కావలెను. 0% పెట్టుబడి, ఆకర్షణీయమైన రాబడి పల్నాడు జిల్లాలో సోలార్ పవర్ బిజినెస్. Ph: 79970 18666.

మండలాల వారీగా డీలర్లు కావలెను. 0% పెట్టుబడి, ఆకర్షణీయమైన రాబడి గుంటూరు జిల్లాలో సోలార్ పవర్ బిజినెస్. Ph: 79970 18444.

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech Pvt Ltd. Franchise Offer: @5L/Dist & Investors/ Partners Welcome, Grow with Us: 9908981464.

మునగాకుపొడి, ఉసిరిపొడి, హిమాలయన్ సాల్ట్, బెల్లంపొడి, స్వచ్ఛమైన తేనె బల్క్‌లో లభించును. సంప్ర: 9059290938.

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్, ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

SOLAR PRODUCTS

PM సూర్యఘర్ 3KW సోలార్ 1.98 వేలు బ్యాంక్‌లోన్ 90%-100% Govt. సబ్సిడీ 78 వేలు మిగిలిన 1.20వేలుకి 120 నెలలు EMI 97004 29623.

BUILDING CONSTRUCTION

అనధికారముగా/ ప్లానుకు విరుద్ధముగా నిర్మించిన భవనముల క్రమబద్ధీకరణ స్కీమ్ (BPS) అమలులో ఉన్నది. గుడ్‌విల్ ఇంజినీర్స్, గుంటూరు. 9642385140.

WATER PROOFING

Sri Balaji Waterproofing. Water Tanks Terrace Walls Cupboards Bath room Grting any Lekgs 15Y Gty. 9703908567.

శ్రీదుర్గాభవాని వాటర్‌ప్రూఫింగ్ వాటర్ లీకేజీలు, బాత్‌రూమ్, కబోర్డ్ లీకేజీలు, టెర్రస్, వాటర్‌ట్యాంక్ లీకేజీలు, సైడ్‌వాల్‌క్రాక్స్, 8Y గ్యారంటీతో చేయబడును. 9515790732.

బాత్‌రూమ్‌లీకేజి గోడలపైతేమ్మ, శ్లాబ్‌లీక్, సంప్‌లీక్, శ్లాబ్ క్రాక్స్, వాల్‌క్రాక్స్, ఎటువంటి లీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. 8096113137, 9642458892.

BOREWELLS

విజయ బోర్‌వెల్స్: 4-1/2, 6-1/2,7''&8'' అంగుళం బోర్లు & ఫ్లషింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర|| 9866222717, 9848183887.

COMPUTER EDUCATION

Fundamentals, M.S.Office, C, C++, Java, Python, PHP, Web Designing, Spoken English etc., near boring pump center, GNT. 9639367939.

HEALTH & CARE

ACUPUNCTURE

ఆక్యుపంక్చర్/ ప్రెషర్ ద్వారా నడుం, మెడ, మోకాళ్ళ నొప్పులు, ... 9912892096.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, ఇన్విజబుల్ గ్రిల్స్, UPVC ... Anti Bird ... 98495 69111.

PEST CONTROL

చెద పురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటీ ISO సంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITCదగ్గర, గుంటూరు. ✆: 9030509880, 7702127789.

PEOPLE CARE

OLD AGE HOME

విజయలక్ష్మీ హోమ్‌కేర్ VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి, వంట, బేబీకేర్‌కు దేశమంతటా 20Kకి పంపబడును. ✆ 78424 74996, 83318 21899.

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122.

REAL ESTATE

GENERAL

ఇల్లు, ఇళ్ళ స్థలాలు, పొలాలు, రాజధానిలో ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా సంప్రదించగలరు. పవన్ చంద్ కన్సల్టెన్సీ, గుంటూరు. 89780 56257.

గుంటూరు సిటీలో హాస్పిటల్‌కు అనువైన బిల్డింగ్స్, స్థలములు, బిల్డింగ్స్, అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర: పాలబూత్ మస్తాన్‌వలి ✆: 98666 68822.

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ళ స్థలాలు. వెంచర్లు పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్. కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

గుంటూరుసిటి ఇన్నర్‌రింగ్‌రోడ్డు నందు అపార్ట్మెంట్ ఫ్లాట్స్, ఓపెన్ ప్లాట్లు అ||/కొ|| & కృష్ణనగర్‌లో 2BHK ఫ్లాట్ అమ్మబడును. సంప్ర: 96521 94014.

గుంటూరుసిటీ, గోరంట్ల రెడ్డిపాలెం లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అ/కొ. సం|| 8919562183.

FLAT FOR SALE

BRODIPET

గుంటూరు, 6/18, బ్రాడీపేట, భవ్య ఓరియన్ అపార్ట్‌మెంట్ N/F 100% వాస్తు, ప్రతి ఫ్లోర్ 2000 S.Ft. ఫుల్లీ ఫర్నిషర్డ్, 1st & 5th ఫ్లోర్స్ అమ్మబడును. Ph: 9396272999, 9248713999.

NAGARAM PALEM

గుంటూరు, కన్నావారితోట 4వ లైన్, Bethel House, 1st ఫ్లోర్, 2bhk 775 sft, ఈస్ట్‌ఫేస్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. 53 చ||గ||. 9849371504.

NALLAPADU ROAD

గుంటూరు నల్లపాడు ఏరియాలో టెంపుల్ ట్రీ పార్కు అపార్ట్‌మెంట్ నందు అన్ని వసతులతో 1485 sft 3 BHK ఫ్లాట్ అమ్మకానికి కలదు. ఫోన్ 9492955078.

INNER RING ROAD

ఇన్నర్ రింగ్ రోడ్డు - 1, మెడ్ ప్లస్ దగ్గర, షణ్ముఖ టవర్స్, 2 ఫ్లోర్, 2 B/R, 1070, E/F, ఫర్నిష్డ్ 37 చ||గ|| ఫ్లాట్ అమ్మకం. 9866479056.

VIDYANAGAR

వికాస్ నగర్ మెయిన్ ప్రాంతంలో 5వ ఫ్లోర్ 729 చ.అ., 25 చ.గ. గ్రౌండ్ ఫేసింగ్ ఇల్లు ... 1 BR/R ఫ్లాట్ అమ్మకానికి కలదు. 9849351256.

విద్యానగర్ 1/7 లో విష్ణునగర్ 3వ లైన్ శ్రీనివాసమ్స్ 3 BHK 2300 Sft. శ్రీరామనగర్ E -1250 W -1225 Sft. 97041 39333, 98857 00115.

GENERAL

గుంటూరు మల్లికార్జునపురం హరివార ఎల్లోస్ నందు 3BHK (2900Sft) ఫస్ట్ ఫేస్, ఫుల్ ఫినిష్ 5 ఫ్లోర్స్ ... ✆: 93915 11135.

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్ ... 3BHK (2300Sft) ... ✆ 94909 60449.

గుంటూరు సిటీ, పట్టాభిపురం, SBI కాలనీ, పద్మావతి రెసిడెన్సీ, 3వ ఫ్లోర్లో 3BHK(EF), లిఫ్ట్ కారు పార్కింగ్ గల ఫ్లాటు అమ్మబడును. సం.89859 70681.

గుంటూరు పొన్నూరు రోడ్డులో Majestic టవర్స్ నందు 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 89854 09775, 96429 62619.

బ్రాడీపేట 2/17బాలకుటీర్ వద్ద R.V.టవర్స్ నందు 503 Flat, Fully Finished, పడమర ఫేస్, Car పార్కింగ్‌తో అమ్మబడును. 99516 51629.

JKC కాలేజి రోడ్ (Opp) Orion హోటల్ లైన్ రాగా ఇన్‌ఫ్రా అపార్ట్‌మెంట్ 3BHK (E&W) 1732sft గ్రౌండ్, 1,2,4 ఫ్లోర్‌లో అమ్మకమునకు కలవు. ✆: 9849082369, 9441902683.

అమరావతి రోడ్డు BVR కన్వెన్షన్ ఎదురు ప్రశాంతి నగర్ 2వ లైనులో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 3BHK లగ్జరీ ఫ్లాట్ అమ్మబడును. ✆ 9493445666.

గుంటూరు, NGO's కాలనీ, 1 లైన్, న్యూ కన్స్ట్రక్షన్ కావ్య ఆర్చిడ్ 2BHK, 1105 S.Ft., ఈస్ట్‌ఫేస్ గృహప్రవేశానికి కలవు. 9985000673, 9676019172.

5Floors, 5Flats, 5Family's W/F 3bhk (2387Sft) ఫ్లాట్స్ అమ్మబడును. మల్లారెడ్డినగర్, ఇస్కాన్ ఆలయం దగ్గర GNT. 9701162258.

గుంటూరు స్తంభాలగరువు Lic కాలనీ 2లైన్ శ్రీరాధాకృష్ణటవర్స్ 2BHK Sft 1250 ఈస్ట్‌ఫేసింగ్ ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి. 9491942233.

విజయవాడ తాడేపల్లిలో 300 గ||లలో 4ఫ్లోర్స్ బిల్డింగ్‌లో రెడీటు ఆక్యుపై ఫుల్లీ ఫర్నిష్డ్ 3BHK ఫ్లాట్ అమ్మబడును. Rs.1.62 Cr. ✆ 98480 82879.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు సిటీ గోరంట్ల సాయిపాదా అపార్ట్మెంట్ రోడ్డు 1400 Sft, 2bhk 215 చ||గ|| 2కార్ల పార్కింగ్ బ్యాంక్ లోన్ గృహప్రవేశానికి సిద్ధం. 98495 10021.

గుంటూరు, అమరావతిరోడ్, పోస్టల్ కాలని (పార్కుదగ్గర) 114చ||గ|| (18x57) తూర్పు ఫేస్ కరెంట్ గల రేకుల ఇల్లు అమ్మకం. ✆ 7032500800, 9849082369.

ARUNDELPETA

గుంటూరు, అరండల్‌పేట, 17 లైన్, మెయిన్‌రోడ్ దగ్గర, GF FF & షాప్ 166 చ||గ|| (25x60) N/F ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకం. 8639822627, 9704848587.

A.T.AGRAHARAM

AT అగ్రహారం, బోరింగ్ పంపు సెంటర్, రైతు బజార్ ఎదురు, సౌత్‌రోడ్డు, 275 to 280 చ||గ|| స్థలం పాత బిల్డింగ్ అమ్మకం. నోబ్రోకర్స్. 9848364240.

DONKA ROAD

గుంటూరు, డొంకరోడ్డు, ఓంకారం గుడి ప్రక్కన 230 చ||గ||, నెలకు 50,000/- అద్దెలు వచ్చే కమర్షియల్ బిల్డింగ్ (G+1 మెయిన్‌రోడ్ ఫేసింగ్) అమ్మబడును. బ్యాంకు లోన్ సౌకర్యం. నోబ్రోకర్స్. 83743 09436.

KORITEPADU

ఇండిపెండెంట్ హౌస్ 109 చ.గ. ... 9182105255.

NALLAPADU ROAD

గుంటూరు నల్లపాడు సిటీ ... హౌసింగ్ బోర్డ్ కాలనీలోని MIG లో ... 202 Sq Yd. ... 9949398786.

PATNAM BAZAR

గుంటూరు పట్నంబజారు ... 500 గ||గ|| ... 9959019201.

SATTENAPALLI

బిల్డింగ్ అమ్మకము

సత్తెనపల్లి నడిబొడ్డున NGO హోమ్ సెంటర్‌లో రన్నింగ్ హాస్పిటల్ వున్న బిల్డింగ్ అన్ని వసతులు గల కమర్షియల్ బిల్డింగ్ (360 చ||గ 74.6 పొడవు, 43.9 వెడల్పు) అమ్మబడును.

Ph: 93971 66333, 94402 01051, 99660 78933

GENERAL

Guntur Svn colony 8th lane, House no.D-64 North face, Indipendent house for sale Cont: 9989300250, 9347536222.

గుంటూరు 2/22, బ్రాడీపేటలో 270 చ||గ||, RCC G+Fబిల్డింగ్ అమ్మబడును. బ్యాంకు లోన్ వచ్చును. అద్దెలు రూ: 25,000/-. 63018 95461, 89787 51714.

న్యూ 2BHK ఇండిపెండెంట్ హౌస్. G+1 అప్రూవ్డ్ ప్లాన్, కో|| 20X45, 30అ||రోడ్డు, N/F, 100చ||గ||, ఫుల్ ఫర్నిష్డ్ 2A.C's, 2గీజర్స్, 5 ఫ్యాన్లు, చిమ్నితో 65 లక్షలు. Ph: 98480 18386.

చెరుకుపల్లి (పొన్నపల్లి) వద్ద NH 216 ఫేసింగ్ 90 చ||గ||లో గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ డాబా ఇల్లు (గృహ మరియు వాణిజ్యానికి అనుకూలం) అమ్మకమునకు కలదు. సంప్ర|| 94915 41758, 81060 45276.

అమరావతి రోడ్డు నెక్స్ట్ జనరేషన్ స్కూల్ రోడ్డులో 200 చ||గ|| రెండంతస్తులు బిల్డింగు ఈస్ట్ ఫేసింగ్ అమ్మకానికి కలదు నో బ్రోకర్స్. 98481 48728.

గుంటూరు లక్ష్మీపురం 3వ లైన్ UBI దగ్గర 236 చ.గ. 5 ఫ్లోర్‌ల కమర్షియల్/రెసిడెన్షియల్ బిల్డింగ్ (ఫ్లోర్ 1856చ.అ. 3BHK) ఫ్లోర్‌వైజ్/ పూర్తి బిల్డింగ్ అమ్మకము. ✆ 90256 99999.

LAND FOR SALE

GENERAL

బాపట్ల జిల్లా అమర్తలూరు గ్రామం/ మండలంలో 7.5 ఎకరాల మాగాణి పొలం అమ్మబడును. ✆: 82473 35468.

ల్యాండ్ ఫర్ సేల్ 17.14 సెంట్స్ 44X175 North ఫేస్, రోడ్ బిట్ ఉప్పలపాడు, నరసరావుపేట. Call: 9246597642.

పొలం అమ్మకము

ఏలూరు జిల్లా పెదపాడు మండలం వసంతవాడ గ్రామములో య.28.50 సెంట్లు ఏకప్రతి పంట భూమి మొత్తంగా గాని/ విడిగా గాని అమ్మకము కలదు. కృష్ణా- ఏలూరు కాలువ క్రింద సాగు ఇతర రైతులతో సంబంధంలేని ప్రత్యేక నీటి వనరు, పొలంలోకి కారు వెళ్ళే సౌకర్యం కలదు.

98493 45590, 79013 81590

PLOT FOR SALE

AMARAVATHI ROAD

OPEN PLOTS

318 Sq.yds West facing Plot (40X71.5) @Oldage Home, Near to Titanic Bhashyam School

118 Sq.yds East Facing Plot (26x41) Near to Nextgen School

98855 70666

ARUNDELPETA

గుంటూరు, అరండల్‌పేటలోని 500 గజముల ఇల్లు అమ్మకమునకు కలదు సంప్ర: 63095 33476.

BRUNDAVAN GARDENS

బృందావన్ గార్డెన్స్ 270 గజాలు ప్రధాన రోడ్డు వెనక వైపు ప్లాట్ N/F, స్టేడియంకు & చౌదరి మెడికల్స్ చాలా దగ్గరగా. సరసమైన ధర ph: 9391032238.

GORANTLA

2 Plots of 198 Sq.Yd and 183 Sq.yd, West Face 40 Feet Roads, CRDA Approved at LAM-Guntur. Contact: 9652210479.

MANGALAGIRI

గుంటూరు-విజయవాడ నేషనల్ హైవే ప్రక్కన కాజా టోల్గేట్ దగ్గర APCRDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ స్పాట్ రిజి|| & 70% లోన్ 97014 86924.

GENERAL

East Facing Plot, 266 Sq.Yds 40X60, Rs 39000 sq.yd 3rd Plot Behind Indian Oil Petrol Pump, Mahatmagandhi Inner Ring Road Guntur. No Brokers Contact: 9491877465.

ఫ్లాష్! ఫ్లాష్! చిలకలూరిపేట హైవే ఫేసింగ్ CRDA అప్రూవల్ వెంచర్. బ్యాంకు లోన్ సౌకర్యం. గజం 7500/- మాత్రమే. Phone: 9133574455.

పొన్నూరు-బాపట్లరోడ్, చింతలపూడి గ్రామం ఇంటి నెం3-117లో తూర్పుఫేస్ 23 సెంట్ల స్థలం, ఇంటితోకలిపి అమ్మబడును. ✆ 96182 99979, 94405 59309.

100Acr Fome, Land, Resorts, గజం కేవలం 1333/- మాత్రమే, ఒక్కసారి పెట్టుబడి చేస్తే మకాడమీయ మొక్కల ద్వారా KG 2500 to 6000 రూపాయల ఆదాయం, క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్. 86886 55551.

Gnt - Hyd హైవే దగ్గర విశదల గ్రామంలో 37సెంట్లు ఖాళీ స్థలము అమ్మకం. (కొత్త ORRకి దగ్గరలో) చుట్టూ ప్లాంట్స్. 77029 95676, 96424 54133.

గుంటూరు-కంకరగుంట గేటు వద్ద గాజుల వారి వీధి, సిమెంట్ వరల ప్రక్కన 100గజాల స్థలం(60x17) తూర్పు ఫేస్ అమ్మకమునకు కలదు. 99489 99895.

133.33 Sq.Yds కేవలం 1,00,000/- మాత్రమే వినుకొండ, పల్నాడు డిస్ట్రిక్ట్‌లో లిమిటెడ్ ఆఫర్. ఫోన్: 9133445755.

గుంటూరు- అమరావతి హైవే ఆనుకొని నరుకుళ్లపాడు సమీపంలో CRDA ప్లాట్లు కలవు. గజం 19999/-, 80% బ్యాంకులోన్. ✆ 9030746514, 8333046526.

నిడుముక్కల వైష్ణవి టౌన్‌షిప్ నందు CRDA అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. 73069 60568, 93940 75447.

1) రెడ్డిపాలెం, YVS రెసిడెన్సి 2 BHK, 2) గోరంట్ల శివ గ్రీన్ వ్యాలీ 3 BHK 3) రత్నగిరి కాలనీలో 200 గ|| అమ్మకానికి కలవు. 94926 62195.

హైదరాబాద్, ఔటర్ రింగ్ రోడ్డుకి సిటీకి దగ్గరలో hmda & TS Rera అప్రూవ్డ్‌తో బాష్యం డెవలపర్స్ వారి 58వ ప్రాజెక్ట్ ఆదిభట్లలో ప్లాట్స్ అమ్మకానికి కలవు. 90102 16677.

గుంటూరు, మిర్చి యార్డ్ దగ్గర, సుబ్బారెడ్డి నగర్‌లో ఈస్ట్‌ఫేస్, 74 చ||గ|| ప్లాట్ ఇళ్ళ మధ్యలో తక్కువ ధరకే అమ్మకం. అల్లా రఖ సరాయి. 99080 54955.

216 చ||గ|| (కొ||వె|| 36 లో 54) ఈస్ట్ ఫేస్ స్థలము శ్యామలానగర్ 14 వ లైన్ నందు అమ్మకానికి కలదు. 98489 95914.

తెనాలి, రామలింగేశ్వరపేట తోటావారి వీధి చివర 263 గ|| పడమర & ఉత్తరం బజారులు గల స్థలం అమ్మకం. నో బ్రోకర్స్. 93988 94041.

LEASE/ RENT

GENERAL

Sankarvilas Centre 2500 Sqft. Ground floor & 1st & 2nd Floor for Lease or Sale. Call Dr. Ranga 94402 64541 & Sivaprasad 93465 73583.

PROPERTY FOR SALE

GENERAL

సత్తెనపల్లి మెయిన్‌రోడ్డ్ బస్‌స్టాండ్ దగ్గరలో 291 చ||గ||లు (60'X44') 2640 చ||అ||లు S/E Face RCC బిల్డింగ్ అమ్మకానికి కలదు. బోర్ సౌకర్యము. No Brokers. ✆ 9603202764, 9948297379.

TO LET

గుంటూరు, రాజేంద్రనగర్, 5వ లైను, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్-101, 3BHK-2600S.Ft. ఫుల్ ఫర్నిష్డ్ అన్ని సౌకర్యాలతో అద్దెకు. ✆: 99495 96999.

గుంటూరు, నవభారత్‌నగర్ 3/A లైన్, సమృద్ధి హెవెన్ అపార్ట్‌మెంట్, 2nd ఫ్లోర్, 4B/R లగ్జరీ ఫ్లాట్, అద్దెకు కలదు. 9948617309.

తెనాలి చెంచుపేట డొంకరోడ్‌లో పెద్ద ఫ్యామిలీకి అనువైన 2BHK ఇండిపెండెంట్ ఇల్లు అద్దెకు (10 వేలు) కలదు. హిందువులకు ప్రాధాన్యత. ✆ 94410 41658.

గుంటూరు, బ్రాడీపేట 1వ లైన్ 12-13 మధ్యరోడ్, న్యూహాస్, 2nd ఫ్లోర్, 2BHK, అద్దెకు కలదు. కార్ పార్కింగ్ కలదు. 70133 00332, 98668 02988.

చెరుకుపల్లి కోరి (గుళ్ళపల్లి) సెంటర్లో మెయిన్ రోడ్ (గంగరాజు సెంటర్)లో వున్న ఆంజనేయస్వామి గుడి ఎదుట 2500 S.Ft. గల షాపు అద్దెకు ఇవ్వబడును. సంప్ర|| 97042 62662.

గుంటూరు, నగరాలు, హిమనీ నగర్ 5/2 వ లైన్ ఇండిపెండెంట్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ 2 రూమ్స్ (ఫ్యామిలీ) & పెంట్ హౌస్ 1 రూమ్ అద్దెకు కలదు. 9701917849.

గుంటూరు సిద్ధార్థ నగర్ 2 లైన్ నందు ఉత్తరం ఫేసింగ్ డూప్లెక్స్ 4BHK ఫుల్లీ ఫర్నిచర్, 3 కార్ పార్కింగ్ ఇల్లు అద్దెకు కలదు. అద్దె రూ.60,000/-.✆ 9849719999.

గుంటూరు అరండల్‌పేట 3/2, మార్వాడి గుడి ఎదురు, తులసిమాన్షన్ అపార్ట్‌మెంట్ నందు 2BHK ఫ్లాట్ అద్దెకు కలదు. సం|| 98484 76679.

గుంటూరులో 2/1 గుంటూరు వారి తోట, మెయిన్‌రోడ్డు, రాధికరాయుడు హాస్పిటల్ ప్రక్కన, డ్రీమ్ డెంటల్ మేడపైన 660 Sft. 3 Phase కరెంట్, బాత్‌రూమ్ కలిగిన ఫ్లాట్ అద్దెకు కలదు. ఫోన్ : 9505759093.

COMMERCIAL

TOLET: Ground Floor (1800 Sq.ft) in 2 stairs building for offices & godown at main road, 12th line, Syamalanagar, Guntur. Cell: 9848112366.

ఇన్నర్ రింగ్ రోడ్ ఫేస్-1, డెకత్లాన్ షోరూమ్ దగ్గర మెయిన్ రోడ్ ఫేసింగ్, క్లినిక్స్, ఫార్మసీ, లాబ్స్, ఐస్‌క్రీమ్ పార్లర్స్‌కు అనుకూలమైన 4 షాప్స్ అద్దెకు కలవు. 94403 08961, 91776 02322.

గుంటూరు పొన్నూరు రోడ్డులో Majestic Towers నందు Commercial Space అద్దెకు/ లీజుకు ఇవ్వబడును. ✆ 8985409775, 9642962619.

గుంటూరు, గుంటూరు వారి తోట 1వ లైన్, డి.నెం: 13-2-17, గ్రౌండ్ ఫ్లోర్, 1500 S.Ft., హాస్పిటల్స్, క్లినిక్స్, ల్యాబ్స్, ఫార్మసీ అనుకూలం. 97032 22607.

గుంటూరు, గుంటూరు వారి తోట 2వ లైన్, డి.నెం.: 13-2-79, గ్రౌండ్ ఫ్లోర్, 6 పెద్ద గదులు ఫ్యామిలీస్/ మెడికల్ గోడౌన్స్ అద్దెకు కలదు. 91339 56766.

గుంటూరు, బ్రాడీపేట 4/1 మెయిన్‌రోడ్ నందు 2వ ఫ్లోర్, ఆఫీసులకు, గోల్డ్ వర్క్ షాపునకు గోడౌన్‌ను అద్దెకు ఇవ్వబడును. Ph : 98845 84181.

తుళ్ళూరు నందు, అమరావతి వెళ్ళు రహదారిని ఆనుకొని ఒక్కొక్క ఫ్లోర్ 5,600 అడుగులు కలిగిన 5అంతస్తుల భవనం, సెల్లార్ పార్కింగ్/ అన్ని వసతులతో, విద్య/ వాణిజ్య సంస్థలకు అద్దెకు ఇవ్వబడును. ✆ 9848133344.

సంగడిగుంట, కనకదుర్గ గుడి దగ్గర, G+2 బిల్డింగ్, 1 & 2nd ఫ్లోర్ (ఒక్కొక్క ఫ్లోర్ 1600 చ||అ||) అద్దెకు కలవు. లిఫ్ట్, పార్కింగ్ కలదు. 9441128868.

TO.LET

విద్యా సంస్థలకు, ఆఫీసులకు 12000 వేలు చ||అ కమర్షియల్ స్పేసు అద్దెకు ఇవ్వబడును. దాసరి కమర్షియల్ కాంప్లెక్సు జె.పి.రోడ్,భీమవరం-2

94408 70986, 94403 56099

8000 Sft 6th ఫ్లోర్

మంగళగిరి రతన్‌టాటా హబ్, మయూరి టెక్ పార్క్ నందు 8000 Sft గల 6th ఫ్లోరు కార్పోరేట్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును.

✆ 90004 41211

JOBS

Wanted Civil Engineer or architect, 1-3 years experience, walk in interview between time: 11am 1pm contact: 80089 96555, kskarch17yahoo.in

Wanted Export Company Staff 1.Accountant 2. Supervisor (10th Pass) 3. Security Guard Contact : 7386482800, 99082 14472.

Req. Marketing Managers for a reputed Company. Exp. is Must. Attractive Salary + Incentives + TA & DA. 99663 84666.

Opportunity for everyone Marketing Teams/ Managers/ Team Leaders, Calling Operators, Promotors F/P/T Salary (or) Commission work at Narsaraopet, Chil.pet/ Guntur/ Sattenapalli, Pid ✆ 9398621767.

Wanted MBA Marketing/ Business Development/ Supply chain management to work a reputed company at Guntur. Mini 2 years experience. Contact: ✆ 91333 99257.

Paparao High School K.Uppalapadu, Prakasam (Dt). Wanted High School Telugu Teacher & Primary Hindi Teacher & PET (Male & Female) Female Wardens. Free Boarding & Lodging. Salary Negotiable. ✆ 70193 26579, 93921 82210.

KSP Mall; Guntur Requires Manager, House Keeping Staff; Electricians, Security Guards & Office Staff. ✆ 98493 03869.

Wanted Part Time Teacher for 7th to 10th English Subject at Darahaas School, Gorantla, Guntur. 93928 94999.

Wanted MathsTeacher for 3rdto5th Classes and DTP Operator. St.Patrick's E.M. School, IPD Colony extention, Guntur. 9246480803.

Wanted 8 to 10th English Teachers (Afternoon Session only) & 3rd to 5th E.V.S. (Lady Teachers Only) Katuri Public School, lalpuram Con: 94901 14496, 94908 48753.

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

జై గణేష్ గ్రూప్ గుంటూరులో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (ఆడ/మగ) 34 మెంబర్స్ కావలెను. జీతం: 15000+ PF+ ESI. ✆ 96525 42277.

గుంటూరు, AT అగ్రహారం, రామిరెడ్డినగర్, 8వ తరగతి చదువుతున్న బాబుకి CBSE ఇంటి దగ్గర ట్యూషన్ చెప్పుటకు టీచర్ కావలెను. 73866 42817.

భారతదేశ అగ్రగామి సంస్థలో పార్ట్/ఫుల్ టైం బిజినెస్ పార్ట్నర్‌గా చేరండి అధిక కమిషన్ పొందండి. అ|| 10th, వ: 30-65 సం||. 7989246788.

WANTED

విజయశ్రీ వారాహి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అరండల్‌పేట, 13/2, గుంటూరు నందు పార్ట్‌టైమ్ మరియు ఫుల్ టైం పనిచేయుటకు అనుభవం ఉన్న, ఉత్సాహవంతులైన యువతీ యువకులు మార్కెటింగ్ స్టాఫ్, చిట్ ప్రమోటర్స్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ మరియు లేడీ స్టాఫ్ (కంప్యూటర్ నాలెడ్జి, డిగ్రీ) కావలెను.

98493 96765

జైగణేష్ సెక్యూరిటీ విజయవాడలో ఫీల్డ్ ఆఫీసర్స్ (Ex. సర్వీస్‌లో సివిల్) కావలెను. జీతం: 35,000+ PF+ ESI సంప్ర: 79933 22229.

దేవాన్ష్ గ్రూప్స్ కొలనుకొండలో కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్ట్‌కు 5 సం.ల అనుభవంగల మార్కెటింగ్‌స్టాఫ్ M/F కావలెను. కన్‌స్ట్రక్షన్ ఫీల్డ్ వారికి ప్రాధాన్యత. Salary 18,000/- నుండి 25,000/-వరకు సం. ✆ 87900 21648.

రామకృష్ణ గ్రూప్ VJA HYD. న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. బో+వ+ మంచిజీతం. ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

గుంటూరు కొత్తపేటలోని యర్రాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ANM, GNM నర్సులు & వాచ్‌మెన్, ఆయా కావలెను. భర్త వాచ్‌మెన్‌గా, భార్య ఆయాగా పనిచేయుటకు భార్యభర్తలు కావలెను. ఉచిత వసతి కలదు. ✆: 80195 59657, 99491 25425, 91334 30333.

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. బో+వ+ మంచి జీతం 99087 69888, 95420 47788.

గుంటూరు, లాడ్జి సెంటర్‌లో గల శ్రీనివాస ఫాన్సీ & జనరల్ స్టోర్స్ షాప్‌లో పనిచేయుటకు అనుభవమున్న యువతీ/ యువకులు కావలెను. 92468 46815.

రాధాకృష్ణ హోమియో హాస్పిటల్, గుంటూరు, కొత్తపేట నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ 25yrs, ఇంటర్ చదివిన యువతి కావలెను. 94933 19791.

మల్టీమీడియా, యూట్యూబ్ వర్క్ చేయుటకు వీడియో ఎడిటింగ్ &MS Office తెలిసిన వ్యక్తి కావలెను. యర్రాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. సం: 8019559657, 9949125425, 9133430333.

శ్రీ మౌర్య క్యాటరర్స్ నందు పనిచేయుటకు అనుభవం గల సూపర్‌వైజర్స్ (M/F) కావలెను. ✆ 90009 97781.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95025 91122.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG).

పూర్ణ ఎంటర్ప్రైజెస్, గోరంట్ల, గుంటూరులో 1-3 సం|| అనుభవమున్న కంప్యూటర్ ఆపరేటర్ (ఫీమేల్) కావలెను. జీ: 10,000/-. 93908 96165.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్, క్లాసు ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14,000/- నుండి 21,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: ఇంటర్ నుండి పి.జి. వరకు. వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్ర: ఫోన్: 8978480429.

ఫ్లెక్స్ వర్కర్స్ (అనుభవం ఉన్నవారు) మహిళలకు ప్రాధాన్యం నయన గ్రాఫిక్స్, 5/4, అరండల్‌పేట, గుంటూరు. 98852 11112.

గుంటూరు సిటీలో పనిచేయుటకు తెలుగు & ఇంగ్లీషు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ టైపింగ్ చేయగలిగిన వారు కావలెను. 90003 46060, 98850 90699.

కొటక్ లైఫ్ ఇన్సూరెన్స్ నందు రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్ మరియు గృహిణులకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. సంప్ర: 93987 36597.

గుంటూరులోని ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు 5 సం.ల అనుభవం కలిగిన అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్స్ (Female) కావలెను. సంప్ర: 9966526666.

గుంటూరు పట్టణంలోని ప్రముఖ హాస్పిటల్‌లో ఈ క్రింది స్టాఫ్ కావలెను. 1.ల్యాబ్ టెక్నీషియన్ 2. రిసెప్షనిస్ట్ 3.డ్యూటీ డాక్టర్ సంప్రదించగలరు. 9142229777.

గుంటూరు పట్టణంలోని ప్రముఖ డయాగ్నోస్టిక్ సెంటర్కు అనుభవంకల PRO కావలెను. సంప్రదించగలరు. 8186899102.

విరూపాక్ష హస్తకళలు అరండల్‌పేట 12వ లైనులో Coreldraw & Photoshop నందు అనుభవం కల్గిన Designer కావలెను. 9346335097.

ప్రముఖ export కంపెనీలో పనిచేయుటకు అనుభవం కలిగిన స్త్రీ/పురుష ఫుల్‌టైం అకౌంటెంట్ కావలెను. Ph: 9642340054.

తెనాలి ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ లోని ప్లాస్టిక్ కంపెనీ నందు పని చేయుటకు వర్కర్లు కావలెను. జీతం : 10 వేలు ✆ 95535 09768.

గుంటూరు, హౌసింగ్ బోర్డు మామిడి కళ్యాణ మండపం నందు గుమస్తా కావలెను. వయస్సు: 30 సం|| - 40 సం||లోపు. ఉ|| 9 గం|| తరువాత సంప్ర|| 9441435555.

గుంటూరు అమ్మప్రాణదానం గ్యాస్ట్రో అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో పనిచేయుటకు ఆయాలు, ANM, GNM నర్సులు, కాంపౌండర్లు, B.ఫార్మసీ, D.ఫార్మసీ, ఫార్మ్-డి, న్యూట్రిషన్ చదివిన వారు కావలెను. 95733 99265.

PARUL University, GNT ఆఫీసులో పనిచేయుటకు టెలీకాలర్స్ & టెక్నీషియన్ కావలెను. జీ|| 10-20K ✆ 83743 25002 & 88858 79076.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌ఛార్జీస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతము: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్ర. ✆ : 91000 24059.

AP వ్యాప్తంగా విస్తరిస్తున్న ప్రముఖ సంస్థలో పనిచేయుటకు సేల్స్/ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అ|| డిగ్రీ ✆ 83741 76134 మెయిల్: royaltuft@mail.com.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు Senior Accountantగా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 30000/- నుండి 35000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: B.Com/M.Com, MS Office, వయస్సు:30 to 45 సంవత్సరముల పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్రదించగలరు. ✆ : 89784 80429.

గుంటూరులోని ప్రముఖ కన్స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు MS Office, Tally లో అనుభవము కలిగిన క్లర్క్ (Male) కావలెను. 7382902349.

పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి దగ్గర (నైట్‌డ్యూటీ) & తుళ్ళూరు దగ్గర కన్‌స్ట్రక్షన్ సైట్‌లో సె||గార్డ్స్ 10 మంది. 12గం|| డ్యూటీ, భోజనం + వసతి. ✆ 93911 11702.

చైతన్య సాయి పేపర్‌మిల్స్, యడవల్లి నందు పనిచేయుటకు 1) సీనియర్ అకౌంటెంట్ 2) మెయింటెన్స్ సూపర్‌వైజర్స్ (మేనేజర్) 3) లోడింగ్ సూపర్‌వైజర్స్ (10th క్లాస్) 4) Eicher డ్రైవర్స్ (10th క్లాస్) 5) అటెండర్స్ (గుంటూరు ఆఫీస్). 9059514555.

ప్రముఖ ఓపెన్ ప్లాట్ వెంచర్ నందు టీమ్ లీడర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్ కలవు. 9701122555.

Sales Exe's కావలెను నరసరావుపేట, వినుకొండ, గురజాల, మాచర్ల, సత్తెనపల్లి, పెద్దకూరపాడు, CPT, మంచిజీతం+ ఇన్సెంటివ్ వయస్సు 35లోపు. Ph:7997018666.

Sales Executives కావలెను గుంటూరు, మంగళగిరి, తెనాలి, పొన్నూరు, ప్రత్తిపాడు, తాడికొండ. మంచిజీతం+ఇన్సెంటివ్ వయస్సు 35లోపు. Ph:7997018444.

చీరాల పాపరాజుతోట శ్రీ రాధాకృష్ణ మందిరంకు అర్చకులు కావలెను ఉచిత వసతి + ఆకర్షణీయమైన జీతం సంప్ర: 9441269908.

చందన పిల్లల హాస్పిటల్ నందు పనిచేయుటకు PROలు కావలెను. గుంటూరు, అరండల్‌పేట 18/1, శివా థియేటర్ పక్కన. ✆ 91607 48586.

రేపల్లె - సజ్జావారిపాలెం భారత్ పెట్రోల్ బంకులో పనిచేయుటకు 50 సంవత్సరాల వారు కావలెను. మంచి జీతం+ పని నేర్పించబడును. సెల్: 92461 64672.

గుంటూరు, నరసరావుపేటలో బ్యాంకు వేల్యూయర్ ఆఫీసులో పని చేయుటకు డిప్లొమా సివిల్ ఇంజినీర్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. C: 9505799599.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 98662 52220.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి Rs. 25,000/- వరకు ఇవ్వబడును. Hydలో. ✆ 9966568882, 9963489661.

గుంటూరులోని ప్రముఖ ఆర్థోపెడిక్ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన నర్సింగ్ స్టాఫ్, OT టెక్నీషియన్, రిసెప్షనిస్ట్ మరియు ఆయాలు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 98486 50807 / 92475 62921.

మంగళగిరిలో క్రొత్తగా (ప్రారంభం కాబోతున్న) భారత్ పెట్రోలియం బంకులో పనిచేయుటకు పంపు బాయిస్ & గర్ల్స్ మరియు మేనేజరు కావలెను. Ph 9849582369.

ఆఫీస్‌బాయ్ కం|| హెల్పర్ గత 40సం|| నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛందసంస్థలో పనిచేయుటకు వ: 45 సం||లోపు 10th P/F. ✆ 9676116243.

FACULTY/ TEACHERS

Faculty: Bio Chemistry - B.Sc., MSc&Nursing: B.Sc., M.Sc.&Employ: Inter, Degree, Computer. Age: 19-25, Con: Victoria Paramedical Institute, Gnt. ✆: 0863-2222683, 98481 34028, 8332004478.

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary-SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724.

Wanted Primary Lady Principal / ao / Incharge and lady English, Maths, EVs and Mother & Helping Teachers.. apple techno School, Krishna babu Nagar, Gujjan gundla, Guntur. 6301036083.

HOSPITALITY

Pulse Cafe and bakery shops at Mangalagiri Premises Manager post, South Indian cook. North Indian cook Cleaning Sweepers staffs Food supply staff Bill counter staff Security staff Minimum 5 years experience. Contact No: 9885711313.

TOURS AND TRAVELS

డిసెంబర్ 5 - Feb 10 నేపాల్, కాశి, అయోధ్య, గయ, బుద్ధగయ, కాట్మాండు, లుంబిని, కలకత్తా, గంగాసాగర్, పుష్కరయాత్ర స్లీపర్ 19500. ✆ 9848782131.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

ఈనాడు చిత్తూరు

ఆదివారం నవంబరు 23, 2025 5

స్వర్ణభూపాలం.. తరించెను ఆబాలగోపాలం

తిరుచానూరు, న్యూస్‌టుడే: పద్మావతి అమ్మవారు శనివారం ఉదయం సర్వభూపాల వాహనంపై దర్బార్ శ్రీకృష్ణుడి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం స్వర్ణరథంపై శ్రీమహాలక్ష్మి రూపంలో అమ్మవారు కొలువుదీరారు. రాత్రి గరుడ వాహనసేవ వైభవంగా సాగింది. శ్రీవారి పాదాలు, లక్ష్మీకాసుల హారాన్ని ధరించిన అమ్మవారు భక్తులను అనుగ్రహించారు.

నేటి వాహన సేవలు
ఉదయం 8.00: సూర్యప్రభ
రాత్రి 7.00: చంద్రప్రభ

ఊరుకో నంబరు..!

170 గొల్లపల్లె, 29ఏ చింతమాకులపల్లె, గుడిపాల-197 రామాపురం, శాంతిపురం-30 సొన్నిగాని పల్లె, 64 పెద్దూరు, సదుం-79 చింతమాకులపల్లె, యాదమరి-12 కమ్మపల్లె, 14 కండిగ, 155 కమ్మపల్లె, 184 గొల్లపల్లె, పులిచెర్ల-102ఇ రామిరెడ్డిగారిపల్లె, 106 రామిరెడ్డిగారిపల్లె, సోమల-81 చిన్న ఉప్పరపల్లె.. ఏంటీ నంబర్లు అనుకుంటున్నారా.. జిల్లాలో 700 పంచాయతీల్లో 13 గ్రామ పంచాయతీల పేర్ల ముందు అంకెలు కనిపిస్తాయి. బ్రిటీష్ పాలనలో భూముల లెక్కలకు పైమాషీ నంబర్లు ఉండేవి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తాలూకాలు ఏర్పాటు చేసి వాటి పరిధిలో పెద్దపెద్ద గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా ఏర్పాటు చేశారు. వాటి పరిధిలోని భూముల రికార్డుల కోసం ఆ రెవెన్యూ గ్రామానికి ఓ నంబరు కేటాయించారు. అలా నంబర్లతోనే ఊరి పేర్లు మిగిలిపోయాయి. **- న్యూస్‌టుడే, పుంగనూరు**

అలలు కావు.. రాతి శిలలు

తరచి చూస్తే ప్రకృతిలో కనిపించే అందాలు కోకొల్లలు. ఓ కొండపై సుద్దరాయి తొలగించగా మిగిలిన ఆనవాళ్లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం బోయకొండ సమీపంలో ఓ కొండపై గ్రానైట్ క్వారీ నిర్వహిస్తున్నారు. కూలీలు ఉలితో చెక్కుతూ బండలను తొలగించారు. చివరగా మిగిలిన రాళ్లు సముద్రపు అలలను తలపిస్తున్నాయి. ఈ మార్గంలో వెళ్లే ప్రయాణికులను ఆకర్షిస్తున్నాయి. **- ఈనాడు, చిత్తూరు, న్యూస్‌టుడే, చౌడేపల్లి**

నేతల మన్నుగడ..!

ఆరు నియోజకవర్గాల్లో ప్రకృతి సంపద ధ్వంసం

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: వైకాపా హయాంలో యథేచ్ఛగా సాగిన గ్రావెల్, మట్టి దందాకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెక్ పడింది. నాలుగైదు నెలల పాటు అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడగా ఆ తర్వాత అధికార పార్టీ నేతలు గేట్లు తెరిచి తమ 'మన్ను'గడ సాగిస్తున్నారు. దాంతో ప్రకృతి సంపద కనుమరుగవుతోంది. తిరుపతి, చిత్తూరు జిల్లాల పరిధిలో ప్రస్తుతం జాతీయ రహదారుల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. స్థిరాస్తి వ్యాపారులు విచ్చలవిడిగా వెంచర్లు వేస్తున్నారు. వీటికి గ్రావెల్, మట్టి అవసరం ఎక్కువగా ఉంది. దీన్ని అక్రమార్కులు అవకాశంగా తీసుకున్నారు. తిరుపతి నగరానికి సమీపంలో ఉన్న శ్రీకాళహస్తి, చంద్రగిరి నియోజకవర్గాల్లో వైకాపా పాలనలో ఇష్టారాజ్యంగా కొండల నుంచి మట్టి తరలించారు.

- సత్యవేడు నియోజకవర్గంలో కడప నుంచి వచ్చిన ముఠా తిష్ట వేసి గత ఐదేళ్లలో వందల కోట్ల విలువైన గ్రావెల్‌ను పోగుచేసి తమిళనాడుకు రవాణా చేసింది.

రామచంద్రాపురం మండలం కొత్తనెన్నూరులో మట్టి తవ్వకాలు

చక్రం తిప్పుతూ..

తిరుపతి జిల్లాలో కొందరు నేతలు ఇప్పుడు వైకాపా నేతల బాటలో పయనిస్తున్నారు. ఆ పార్టీ నుంచి తెలుగుదేశంలో చేరిన నాయకులు చక్రం తిప్పుతున్నారు. రామచంద్రాపురం, చంద్రగిరి, రేణిగుంట, తొట్టంబేడు, వరదయ్యపాళెం, సత్యవేడు మండలాల్లో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. రేణిగుంట మండలంలో మల్లెమడుగు రిజర్వాయర్ వెనుక ఉన్న రెండు కొండలను అక్రమార్కులు మింగేశారు.

- రామచంద్రాపురం మండలం పిల్లకోనేరి, ఎర్రావారిపురం, బొప్పరాజుపల్లి, సి.రామాపురం, నెత్తకుప్పం, కొత్త నెన్నూరులో తవ్వకాలు జరిగాయి. సత్యవేడు, వరదయ్యపాళెం లోనూ ఇదే పరిస్థితి.

నగరిలో జాతీయ రహదారి సాకుతో..

నగరి నియోజకవర్గం విజయపురం మండలంలో జాతీయ రహదారి నిర్మాణం ముసుగులో పలుచోట్ల మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్నారు. అనుమతించిన దాని కన్నా అధికంగా తరలిస్తున్నారు. గంగాధరనెల్లూరులో కార్వేటినగరం మండలంలో ఇటీవల వరకు తవ్వకాలు జరగా తాజాగా నిలిపేశారు. పుంగనూరు నియోజకవర్గంలో పుంగనూరు, చౌడేపల్లె మండలాల్లో చెరువులను కేంద్రంగా చేసుకున్నారు. ఇటీవల కొండల పైనా కొందరి కన్ను పడింది.

ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ

చిత్తూరు విద్య: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు నెలవారీ వృత్యంతర శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమైంది. స్కూల్ అసిస్టెంట్లకు మండల కేంద్రాల్లోని ఉన్నత పాఠశాలల్లో, ఎస్జీటీలకు గతంలో నిర్వహించే 148 క్లస్టర్ పాఠశాలల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయా పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేశాక సెలవు ఇచ్చారు.

సాంబారు భళా.. అప్పడం కరకర

శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం శనివారం ఇటలీ, రష్యాకు చెందిన 19 మంది భక్తులు వచ్చారు. వాయులింగేశ్వరుని దర్శనానంతరం ఆలయానికి సమీపంలో ఉన్న హోటల్లో తెలుగింటి భోజనం ఆరగించారు. గోంగూర, నిమ్మకాయ ఊరగాయ, అప్పడంతో ఇక్కడి సాంబారు, తాళింపులను లొట్టలేసుకుంటూ ఆరగించారు. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

శిరస్త్రాణం.. శిరోజాలకు కాదు భారం

> ఇటీవల ఓ యువకుడు రయ్‌మంటూ ద్విచక్రవాహనంపై దూసుకెళ్తూ కనిపించగా.. పోలీసులు ఆపారు. శిరస్త్రాణం ఎందుకు పెట్టుకోలేదని అడగ్గా.. సార్.. వెంట్రుకలు ఊడిపోతున్నాయని చెప్పడంతో వారు అవాక్కయ్యారు.

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసులు అడపాదడపా కేసులు నమోదు చేస్తున్నా.. ప్రజల్లో మార్పు రావట్లేదు. ప్రమాదాలు జరిగిన సమయాల్లో ప్రాణాలు పోతాయని తెలిసినా హెయిర్‌స్టైల్ చెదురుతుందని.. వెంట్రుకలు ఊడుతాయని కొందరు.. వాహనం నడుపుతున్నాననే గుర్తింపు కోసం మరి కొందరు శిరస్త్రాణం ధరించడం లేదు. వెంట్రుకలు ఊడిపోతాయనేది అపోహ మాత్రమేనని వైద్య నిపుణులు చెబుతున్నారు.

- సాధారణంగా తలకు గాయమైనప్పుడు కొన్ని క్షణాల పాటు స్పృహ కోల్పోవడం, తలనొప్పి, అయోమయం, తల తేలికగా అనిపించడం, దృష్టి మసకబారటం, చెవిలో హోరున శబ్దం, రుచి తెలియకపోవడం, బాగా అలసటగా ఉన్నట్లు అనిపించడం, నిద్రవేళల్లో, ప్రవర్తనలో మార్పులు, జ్ఞాపకశక్తి, దృష్టి కేంద్రీకరణలో మార్పులు కనిపిస్తాయి.
- బయటకు గాయం లేకున్నా సరే రోడ్డు ప్రమాదంలో తల తీవ్రంగా అదిరినప్పుడు లోపల తీవ్ర గాయమవుతుంది. పుర్రె గోడలకు మెదడు కొట్టుకుంటుంది. దీనివల్ల మెదడులోని రక్తనాళాలు దెబ్బతిని తీవ్రమైన రక్తస్రావానికి దారితీస్తుంది. హెల్మెట్ ధరించడం వల్ల తలకు ఇలాంటి తీవ్రమైన గాయాల తీవ్రత తగ్గుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.
- శిరస్త్రాణం ధరించినప్పటికీ మెడ కింద బెల్టు సక్రమంగా లేకపోయినా ముప్పే. ప్రమాదం సమయంలో హెల్మెట్ పక్కకు ఎగిరిపోయి తలకు గాయాలయ్యే అవకాశం ఉంది. ఐఎస్ఐ మార్కున్న హెల్మెట్లు ధరించడం ఉత్తమం.
- తీవ్రమైన గాయాలైనప్పుడు తలనొప్పి తగ్గకుండా వేధించడం, వాంతులు, వికారం, ఫిట్స్, ముద్దగా మాట్లాడటం, చేతులు, కాళ్లలో బలహీనత లేదా తిమ్మిర్లు, సమన్వయం లోపించడం, తీవ్రమైన అయోమయం తదితర లక్షణాలు బయటపడతాయి.

హెల్మెట్ ధరించని వారిపై కేసులు, జరిమానాలు

సంవత్సరం	కేసులు	జరిమానా (రూ.లక్షల్లో..)
2024	32,483	47.35
2025	14,184	40.70

ప్రాణాపాయం తప్పుతుంది

ఏదైనా ప్రమాదానికి గురైతే తలకు గాయం కాకుండా నిలువరించగలిగితే ప్రాణాపాయం తప్పుతుంది. తలకు రక్షణ హెల్మెట్ మాత్రమే. గాలి ఆడదని.. చెమట పట్టి క్రాఫ్ చెడిపోతుందనుకోవద్దు. దాని కన్నా తల సంరక్షణ ముఖ్యంగా భావించాలి. ప్రమాదంలో తలకు గాయాలయితే రక్తస్రావం ఎక్కువ కావడం వల్ల ప్రాణాలకు ప్రమాదం ఉంటుంది.

– డాక్టర్ పి.శ్రీనివాసులు, డెర్మటాలజి వైద్య విభాగాధిపతి, రుయా ఆస్పత్రి

ఎంపిక ఎలా?

- నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదు. ప్రభుత్వ ప్రమాణాలకు తగినవి ఎంచుకోవాలి.
- కూల్ ఫైబర్ ఉన్న హెల్మెట్లు, గాలి లోపలకు వెళ్లే వాటిని ఎంపిక చేసుకోవాలి. ఫలితంగా ఎలాంటి చెమటపట్టదు.
- తల సైజుకు తగ్గట్లు హెల్మెట్ ఎంపిక చేసుకోవడం అవసరం.
- చుండ్రు, చర్మ వ్యాధులు ఏవైనా ఉంటే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలి.
- జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ప్రోటీన్లు, సూక్ష్మ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి.

రోడ్డు ప్రమాదాలు

సంవత్సరం	ప్రమాదాలు	మరణాలు	క్షతగాత్రులు
2024	413	147	266
2025	197	88	109

ఛాయ్ రాస్తాలో విక్రయాలు చేస్తున్న నారా భువనేశ్వరి

మహిళలు ఆర్థిక శక్తిలా ఎదగాలి

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: మహిళలు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక శక్తిలా ఎదగాలని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. కుప్పం పట్టణం బైపాస్‌లోని ప్రైవేటు బస్టాండు వద్ద ఛాయ్ రాస్తా దుకాణాన్ని శనివారం ప్రారంభించారు. రాష్ట్రంలో డ్వామా ద్వారా 200 వరకు ఛాయ్ రాస్తా దుకాణాలు ప్రారంభించనున్నామని. . మహిళా సంఘాలకు 90 శాతం బ్యాంకు రుణాలు వచ్చేలా ప్రభుత్వం, ఛాయ్ రాస్తా సహకరించనున్నట్లు సీఈవో మైకేల్ జోషి ఆమెకు వివరించారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న స్త్రీశక్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. శివపురంలోని సొంతింట్లో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల వినతులు స్వీకరించారు. యువగళం యువత ఆధ్వర్యంలో కేకు కోశారు.

అవుతారా ఐఏఎస్, ఐపీఎస్

పేద విద్యార్థులకు ఉచిత శిక్షణ | దరఖాస్తుకు రెండ్రోజులే గడువు

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: మీ కల ఐఏఎస్, ఐపీఎస్సా.. ఇందుకు అవసరమైన శిక్షణ తీసుకోవడానికి మీ ఆర్థిక పరిస్థితులు సహకరించడం లేదా. . నిపుణుల, సలహాలు ఎలా పొందాలో అర్థం కావడం లేదా.. అయితే మీలాంటి వారికి కూటమి ప్రభుత్వం ఓ అవకాశం కల్పిస్తోంది. పేద విద్యార్థులకు ఉచితంగా సివిల్స్ పరీక్షలకు వసతితో కూడిన శిక్షణ ఇవ్వనున్నారు. అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమాధికారి రబ్బానీ బాషా కోరారు.

25 వరకు అవకాశం

- జిల్లా బీసీ సంక్షేమశాఖ కార్యాలయంలో ఈ నెల 25వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు.
- ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాలను డిసెంబరు 10న విజయవాడలోని డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ స్టడీ సర్కిల్‌లో పరిశీలిస్తారు.
- విద్యార్హత, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ నకలు, రెండు ఫొటోలు అందజేయాలి.
- దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 30న హాల్ టిక్కెట్లు జారీ చేస్తారు.
- విశాఖపట్నంలో వచ్చే నెల 5న స్క్రీనింగ్ పరీక్ష ఉంటుంది. 8న ఫలితాల విడుదల, 9న అర్హుల జాబితాను ప్రకటిస్తారు.
- వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు శిక్షణ ఇస్తారు. ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తారు.

అర్హతలు..

- బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల్లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించాలి.
- తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్ష లోపు ఉండాలి.
- ఎంపికైన వారికి విజయవాడ శివారు గొల్లపూడిలోని బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ఇస్తారు.
- బీసీలకు 66, ఎస్సీలకు 20, ఎస్టీలకు 14 శాతం మేర రిజర్వేషన్ను కేటాయించారు.

సందేహాలకు సంప్రదించాల్సిన నంబర్లు
9177429494
8520004646

సెమిస్టర్ ఫలితాలు విడుదల

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో ఎల్ఎల్ఎం నాలుగో సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల చేసినట్లు పరీక్షల కార్యాలయం అధికారులు శనివారం తెలిపారు.

తహసీల్దార్ కార్యాలయాల మరమ్మతులకు నిధులు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని 16 తహసీల్దార్ కార్యాలయాల్లో మరమ్మతులకు రూ.60 లక్షలు మంజూరు చేశామని కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. ఎస్ఆర్ పురం, యాదమరి, గుడిపాల, చిత్తూరు అర్బన్, సోమల, పూతలపట్టు, పుంగనూరు, వి.కోట, సదుం, బైరెడ్డిపల్లె, చౌడేపల్లె, గంగవరం, నింద్ర, విజయపురం, ఐరాల, బంగారుపాళ్యం కార్యాలయాల్లో మరమ్మతులు చేయనున్నట్లు పేర్కొన్నారు.

SRI BALAJI COLLEGE OF NURSING
Email: info.sbcnursing@gmail.com, Website: www.sbmch.org
New Airport Road, Renigunta, Tirupati - 517520
A UNIT OF SRI BALAJI MEDICAL COLLEGE, HOSPITAL & RESEARCH INSTITUTE
ADMISSION 2025 - 2026 OPEN
ENROLL NOW
College Code: SBNT
CONTACT US 9491836900 8121289054

AUDISANKARA (DEEMED-TO-BE-UNIVERSITY)
Declared under Section 3 of the UGC Act, 1956
ADMISSIONS NOTIFICATION 2025-26
Ph.D. PROGRAMMES OPEN
Applications are invited from eligible candidates for admission into Ph.D. (Full Time / Part Time) programs for January 2026 Session (AY:2025 - 2026)
Offered Disciplines
Computer Science and Engineering; Electronics and Communication Engineering; Electrical and Electronics Engineering; Civil Engineering; Mechanical Engineering; Computer Applications; Management Studies; Mathematics; English; Physics; Chemistry
Eligibility: As per UGC norms
Last Date of Submission: December 20th 2025
Date of Exam: December 27th 2025 at 10:00 A.M
Application forms are available online https://www.audisankarauniversity.edu.in
REGISTRAR
99599 11668 | www.audisankarauniversity.edu.in
NH-16, BY PASS ROAD, GUDUR-524101, TIRUPATI DIST., A.P

మన వద్దా ఉప్పు తయారీ!

మీకు తెలుసా..! మన జిల్లాలోనే, మన వద్దే ఉప్పు సాగవుతుందని. సాగు అనగానే ఇదేదో చెట్లకు, మొక్కలకు కాసేది కాదు. వ్యవసాయం లాగా పొలాల్లో పండుతుంది. అదేలాగంటే.. పులికాట్ ఉప్పు నీటి సరస్సు. ఉప్పు నీరు ఎందుకూ పనికి రాదు అనుకుంటాం కదా! కానీ.. ఆ నీటితోనే ఉప్పు తయారయ్యేది.

ఎక్కడ.. ఎలా..?

తడ మండలంలోని రామాపురం, పన్నంగాడు, పెరియవట్టు ప్రాంతాల్లో పులికాట్ సరస్సు ఒడ్డున ఉన్న పొలాల్లో పాదులుగా చేసి పండిస్తున్నారు. అక్కడే సిద్ధం చేసిన బోర్ల ద్వారా వచ్చే ఉప్పు నీటిని అందులో నింపుతారు. ఎండకు పాదుల్లోని నీరు ఇంకి ఉప్పు మాత్రమే మిగులుతుంది. దాన్ని పోగు చేసి ఒక చోట భద్రపరుస్తారు. ఎండ ఎంత బాగా కాస్తే అంత త్వరగా ఉప్పు తయారవుతుందన్నమాట. ఒకసారి పాదుల్లో నీరు నింపాక నాలుగైదు రోజుల్లో ఉప్పు తయారవుతుంది.

- బ్రిటిష్ హయాంలోనే సాల్ట్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన కార్యాలయం తడలో ఉండేది. భవనం శిథిలం అయినా ఆనవాళ్లు మాత్రం ఇంకా ఉన్నాయి. రెండున్నర ఎకరాల స్థలం కూడా ఇప్పటికీ ఉంది. **-న్యూస్‌టుడే, తడ**

పంట కాలం: మార్చి–జూన్

ప్రస్తుతం సాగులోని ఎకరాలు: 70

ఎకరాకు ఉత్పత్తి: 700 బస్తాలు

పులికాట్ తీరంలో సాగైన ఉప్పు

వేరుసెనగ విత్తన ధర ఖరారు

30 కిలోల బస్తా ధర రూ.1,656

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: రబీ సాగు రైతులకు రాయితీ వేరుసెనగ విత్తన కాయల ధరలు ఖరారు చేస్తూ వ్యవసాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వేరుసెనగ విత్తనం క్వింటా పూర్తి ధర 9,200 కాగా.. అందులో ప్రభుత్వ రాయితీ రూ.3,680(40 శాతం) పోను రైతు వాటా రూ.5,520 చెల్లించాలని నిర్ణయించింది. ఈ లెక్కన రాయితీపై 30 కిలోల బస్తా ధర రూ.1,656 కానుంది. రబీలో నగరి, నింద్ర, విజయపురం మండలాల్లోనే ఈ విత్తు పంపిణీ చేయనున్నామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ తెలిపారు.

ఈ రైలు బండి.. బతుకు బండి

ఉపాధి నిమిత్తం బెంగళూరుకు నిత్యం వేలాది మంది ప్రయాణం

వీరందరికీ పుష్–పుల్ రైలే ఆధారం

ఉదయం ఆరు గంటలు.. గంట ముందే ఇళ్ల నుంచి ఒక్కొక్కరుగా.. చేతుల్లో క్యారేజీలు పట్టుకొని కదులుతారు. అందరిదీ ఒకే బాట.. అదే కుప్పం రైల్వేస్టేషన్.

వీరంతా ఎదురుచూసేది పుష్ పుల్ రైలు కోసం. ఎందుకంటే ఇదే వారికి జీవన మార్గాన్ని చూపేది. మూడు పూటలా కడుపునింపేది. అదేలా అనుకుంటున్నారా.. నిత్యం వేలాది మంది కార్మికులు, కూలీలు ఉపాధి నిమిత్తం బెంగళూరు వెళ్లడానికి ఇదే రైలును ఆశ్రయిస్తుంటారు. రెండు ట్రిప్పులు కలిపి సుమారు 7 వేల నుంచి 8 వేల మంది ప్రయాణిస్తుంటారు. రాత్రికి స్వస్థలాలకు చేరుకుంటారు.

గుడుపల్లె రైల్వేస్టేషన్‌లో పుష్‌పుల్ రైలు కోసం వేచిఉన్న వలస కార్మికులు

మొదలైన పరిశ్రమల రాక

గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పినట్లుగానే తన మాటలు నిజం చేస్తున్నారు. కుప్పంలో రూ.2,203 కోట్లతో ఏడు పరిశ్రమలకు ఈ నెల 8న వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఇవి పూర్తయితే సుమారు 7 వేల మందికి స్థానికంగానే ఉపాధి దొరుకుతుంది. మరో 11 వేల మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు రూ.6,338 కోట్ల పెట్టుబడులతో ఎనిమిది పరిశ్రమలను నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. **- న్యూస్‌టుడే, కుప్పం**

అక్కడి నుంచే ఇక్కడికి రావాలి..



కుప్పం నియోజకవర్గంలో వలసల నివారణే లక్ష్యంగా పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తాం. బెంగళూరుకు వలసలను తగ్గించడంతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి పుష్ పుల్ రైలులో కార్మికులు, ఉద్యోగులు ఉపాధి కోసం కుప్పం బాట పట్టేలా పరిశ్రమలను నెలకొల్పుతాం. – ప్రతిపక్ష నేతగా గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్న మాటలు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
పెళ్లి పరిణయ శుభాకాంక్షలు
పుట్టినరోజు శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి: 80085 13290

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశి వాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - రా॥ 7
# హాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

సనత్.. సైకతంతో చమక్

చిల్లకూరు, న్యూస్‌టుడే: చిల్లకూరు మండలం ఏరూరుకు చెందిన మంచాల సనత్‌కుమార్ సైకత శిల్పాలు రూపొందించడంలో సిద్ధహస్తుడు. సొంతూరు చిల్లకూరు మండలం ఏరూరు. బీఎస్సీ బయోటెక్నాలజీ చదివారు. తొలుత రొయ్యల సాగుపై దృష్టి సారించి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండేవారు. ప్రముఖ సైకతశిల్పి సుదర్శన్ పట్నాయక్ సైకత శిల్పాలు చూసి స్ఫూర్తి పొంది సనత్ కూడా ఆ కళలో రాటుదేలారు. సామాజిక సందేశం కూడిన సైకత శిల్పాలు తయారు చేస్తున్నారు. అలా మొదలైన ప్రస్థానంతో దాదాపు 300 వరకు ఎన్నో సందేశాత్మక చిత్రాలను తీర్చిదిద్దారు. ఈ క్రమంలో అవార్డులు, రివార్డులను అందుకున్నారు. విద్యార్థులకు ఉచితంగా నేర్పిస్తున్నట్లు తెలిపారు.

(c) eenadu

బడిలో వాగు.. చర్యలకు జాగు..!

బ్రాహ్మణపల్లె ప్రాథమిక పాఠశాల ప్రహరీ పక్కనే ఉన్న మంచినీటి కుంట పూర్తిగా నిండి పాఠశాల మీదుగా ప్రవహిస్తూ తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గతంలో నీటి కుంట నిండకుండా నీరు బయటకు వెళ్లే మార్గం (మొరవ కాలువ పూడ్చివేశారు) లేకపోవడంతో పాఠశాల ప్రహరీ కూలగొట్టి తాత్కాలిక చర్యలతో నీటిని వెలుపలికి పంపేలా చర్యలు చేపట్టారు. ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి మరోమారు నీటి కుంట నిండి వరద పాఠశాల ప్రాంగణంలోకి రావడంతో విద్యార్థులు అవస్థ పడ్డారు. - న్యూస్‌టుడే, వెదురుకుప్పం



ఫొటో.. పడితే అటోఇటో!

తిరుమలలోని అఖిలాండం వద్ద కొందరు యువత సెల్ఫీలు, రీల్స్ కోసం ప్రమాదకర విన్యాసాలు చేస్తున్నారు. గోడ పైకి ఎక్కి దండాలు పెడుతూ ఫొటోలు తీసుకుంటున్నారు. జరగరానిది ఏదైనా జరిగితే తితిదే ఆక్షేపిస్తే తిరిగి భద్రతా సిబ్బంది వారిని నియంత్రించాలని భక్తులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తిరుమల

పడిపోయిన పీజీ ప్రవేశాలు

- ఎస్వీయూలో ఇదీ పరిస్థితి

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్లు ఉంది.. వివిధ సమస్యలు, వివాదాలతో సతమతమవుతున్న ఎస్వీ యూనివర్సిటీలో పీజీ ప్రవేశాల పరిస్థితి. గత విద్యా సంవత్సరంలో 978 మంది ప్రవేశాలు పొందారు. ఈసారి కాస్త తగ్గి ఆ సంఖ్య మొదట, రెండో విడత కౌన్సెలింగ్‌లో 939కి చేరింది. దీనిపై వర్సిటీ ఉన్నతాధికారులు, ఆచార్యులు ఆశ్చర్యపోతున్నారు. ఏటా ప్రవేశాల సంఖ్య తగ్గిపోవడంపై వర్సిటీకి ఆర్థిక నష్టం కూడా వాటిల్లే అవకాశం ఉందని వాపోతున్నారు.

ఎన్ని సీట్లు భర్తీ అయ్యాయంటే..

తాజా సమాచారం ప్రకారం ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాలలో 982 సీట్లకు 239, సైన్స్ కళాశాలలో 1,098 సీట్లకు 583, కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో 234 సీట్లకు 117 అడ్మిషన్లు పూర్తయ్యాయి. వర్సిటీ మొత్తానికి 2,314 సీట్లకు 939 మాత్రమే ప్రవేశాలు జరిగాయి.

ర్యాగింగ్‌లు, ఆందోళనలు

వర్సిటీలో ర్యాగింగ్ కలకలం, వర్గ వైషమ్యాలు, పలు అంశాలపై విద్యార్థి సంఘాల ఆందోళనలు మెడకు ఉచ్చులా బిగుసుకుంటున్నాయి. తాజాగా ర్యాగింగ్ ఎదుర్కొన్న నలుగురు విద్యార్థినులు టీసీలు తీసుకొని వెళ్లిపోయారు. వీటితో పాటు అసాంఘిక కార్యకలాపాలతో ముగ్గురు ఆచార్యుల తొలగింపు, మరి కొంతమందిపై ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు చిరుతపులుల సంచారంతో విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. డీడీఈలో కూడా గతంలో 32 వేల మంది విద్యార్థులు ఉండగా, ఈసారి ఆ సంఖ్య 1,200(ఎస్వీయూ పరిధి వరకే) పరిమితమైంది. దీంతో దూర విద్యా విభాగం ఆర్థిక నష్టాన్ని కొనితెచ్చుకున్నట్లయ్యింది.

ఇవీ కారణాలు

ఎస్వీయూలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి 50 శాతం సీట్లు కూడా భర్తీ కాలేదు. ముఖ్యంగా ఆర్ట్స్ కళాశాలలో 24 శాతం మాత్రమే ప్రవేశాలు జరిగాయి. అడల్ట్ ఎడ్యుకేషన్, హిస్టరీ- సౌత్ ఈస్ట్ స్టడీస్, తమిళ్, రూరల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో ప్రవేశాలు శూన్యం. సంప్రదాయ కోర్సుల్లో ఏటా ప్రవేశాలు తగ్గుతున్నాయి. ఆయా కోర్సుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. డిగ్రీ కళాశాలల్లో సంప్రదాయ బీఎస్సీ, బీఏ వంటి అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు కనుమరుగు కావడంతో వాటి కొనసాగింపుగా మాస్టర్ డిగ్రీల్లో ప్రవేశాలు ఉండటం లేదు. అదేవిధంగా వర్సిటీ స్థాయిలో అడ్మిషన్ల ప్రక్రియ కాకుండా రాష్ట్రస్థాయిలో అడ్మిషన్ల ప్రక్రియ(పీజీ సెట్) జరగడం కూడా మరో కారణం.

రాష్ట్ర స్థాయి మాక్ అసెంబ్లీకి ఎనిమిది మంది విద్యార్థులు

చిత్తూరు విద్య: రాష్ట్ర రాజధానిలో ఈ నెల 26న నిర్వహించనున్న మాక్ అసెంబ్లీకి జిల్లా నుంచి ఎన్.ప్రియదర్శిని(చిత్తూరు), ఎ.గౌతమ్(గాండ్లపల్లె), బి.నేత్రావతి(గుడుపల్లె), ఎన్.విష్ణువర్ధన్(కొలమాసనపల్లె), ఎస్.సింధు(అరగొండ), పి.నిఖిల్ (రొంపిచెర్ల), టి.లిఖిత్(కాళేపల్లె), ఎన్.విజయ్‌కుమార్(తడుకు ఆర్ఎస్) ఎంపికయ్యారని డీఈవో వరలక్ష్మి తెలిపారు.

24 నుంచి రైతన్నా-మీకోసం కార్యక్రమం

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ నెల 24 నుంచి 29 వరకు 'రైతన్నా-మీకోసం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులను కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు.

ఎస్వీయూ బోధనా సిబ్బందికి క్రీడా పోటీలు

తిరుపతి(క్రీడలు): ఎస్వీయూ అంతర కళాశాలల మహిళా, పురుషుల బోధన సిబ్బంది క్రీడా పోటీలు శనివారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఎస్వీయూ వ్యాయామ విద్యావిభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలకు ఎస్వీయూకు అనుబంధంగా ఉన్న 15 డిగ్రీ కళాశాలల క్రీడాకారులు తరలివచ్చారని వ్యాయామ విభాగాధిపతి శివశంకర్‌రెడ్డి తెలిపారు. పలు క్రీడల్లో విజేతలైన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

టెన్నిస్ డబుల్స్ విన్నర్ ఎస్వీయూ కళాశాల జట్టు

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

నాడార్ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు నాడార్ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', నాడార్ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (23 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

శ్రీవారి అన్నప్రసాదంపై అనుచిత వ్యాఖ్యలు

- యాంకర్ శివజ్యోతిపై భక్తుల ఆగ్రహం

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి అన్నప్రసాదంపై యాంకర్ శివజ్యోతి చేసిన అనుచిత వ్యాఖ్యలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. ఇటీవల భర్త, స్నేహితులతో కలిసి ఆమె శ్రీవారి దర్శనానికి వచ్చారు. ఆ సమయంలో వారు టోకెన్లు జారీ చేసే క్యూలైన్‌లో భక్తులకు తితిదే అన్నప్రసాదాలు పంపిణీ చేస్తుండగా.. అదే క్యూలైన్‌లో ఉన్న వీరు ప్రసాదాలు తీసుకున్నారు. ప్రసాదం తీసుకుంటున్న తన స్నేహితుడిని ఉద్దేశించి 'తిరుమలలో కాస్ట్లీ ప్రసాదం అడుక్కుంటున్నాం.. రిచెస్ట్ బిచ్చగాళ్లం మేము..' అంటూ శివజ్యోతి కామెంట్ చేశారు. ఇది ఆమె వీడియో తీసి తన సోషల్ మీడియా ఖాతాలో పెట్టుకున్నారు. ఈ వీడియో ప్రస్తుతం వైరల్ కావడంతో ఆమె వ్యాఖ్యలపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుమలలో భక్తులు రీల్స్ చేయవద్దని ఇప్పటికే తితిదే వెల్లడించింది. అయినా కొందరు తమ వెకిలిచేష్టలు, మాటలతో తిరుమలలో రీల్స్ చేయడం మానడం లేదు.

గ్యాస్ ఏజెన్సీకి జరిమానా

చిత్తూరు(మిట్టూరు): గ్యాస్ సిలిండర్ల సరఫరాలో అదనపు మొత్తం వసూలు చేస్తున్న ఏజెన్సీపై అధికారులు చర్యలు చేపట్టారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాల మేరకు పుంగనూరులోని వీరభద్ర ఇండేన్ గ్యాస్ సరఫరా ఏజెన్సీపై రూ.10 వేల జరిమానా విధించామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శంకరన్ తెలిపారు. ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాలు సేకరించగా.. పుంగనూరులో డెలివరీ సిబ్బంది ఎక్కువ మొత్తం వసూలు చేస్తున్నారని ఫిర్యాదు అందడంతో గ్యాస్ ఏజెన్సీపై చర్యలకు ఉపక్రమించామన్నారు.

ఈత పోటీల్లో కేతనరెడ్డికి రజతం

విశాఖ (క్రీడలు): రాష్ట్రస్థాయి వింటర్ సబ్‌జూనియర్, జూనియర్ ఆక్వాటిక్ ఈత పోటీలు శనివారం విశాఖపట్నం బీచ్ రోడ్డులోని ఆక్వా స్విమ్మింగ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ప్రారంభమయ్యాయి. బాలికల 800 మీటర్ల ఫ్రీస్టైల్‌లో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన ఎస్.కేతనరెడ్డి రజతం సాధించారు.

ఉద్యాన రైతులకు రాయితీపై క్రేట్లు

చిత్తూరు (వ్యవసాయం): ఉద్యాన రైతులకు రాయితీపై క్రేట్లు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల నిధులతో జిల్లాకు 20 వేల క్రేట్ల పంపిణీ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒక క్రేట్ ధర రూ. 240 కాగా.. అందులో రూ.120 రాయితీ పోను.. మిగిలిన రూ. 120 రైతు వాటా కింద చెల్లించాలని ఉద్యానశాఖ డీడీ మధుసూదనరెడ్డి తెలిపారు. గరిష్ఠంగా రైతుకు 50 క్రేట్లు చొప్పున అందజేస్తామని, కావాల్సిన వారు రైతుసేవా కేంద్రాల సహాయకులు, ఉద్యానశాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు.

టేకుమంద అటవీ ప్రాంతంలో ఏనుగుల మకాం

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: టేకుమంద అటవీ ప్రాంతంలో 14 ఏనుగుల గుంపు మకాం వేసిందని అటవీశాఖ సెక్షన్ అధికారి మురళీమోహన్ శనివారం తెలిపారు. గజరాజుల గుంపు.. పంటలపైకి రాకుండా ఎఫ్‌బీవో పద్మావతి, ట్రాకర్లు టేకుమంద, మొగిలివారిపల్లె అటవీ ప్రాంత సరిహద్దులో కాపు కాస్తున్నారని చెప్పారు. బాణసంచా కాల్చి మంటలు వేసి కట్టడి చేస్తున్నామన్నారు. అటవీ ప్రాంత సరిహద్దులోని వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

అన్నదాత సుఖీభవ నగదు తీసుకునేందుకు వెళ్లి..

- ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు రైతుల దుర్మరణం
- మరొకరికి తీవ్రగాయాలు

కుమార్, అరుణాచలం (పాత చిత్రాలు)

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: చిత్తూరు-పుత్తూరు ప్రధాన మార్గంలో జీడీనెల్లూరు మండలంలోని మోతరంగనపల్లె సమీపంలో శనివారం సాయంత్రం ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొని రైతులు అరుణాచలం(66), కుమార్(52) మృతి చెందారు. మరో రైతు దేసయ్య(63) తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని ఈఆర్‌కండ్రిగ ఎస్సీ కాలనీకి చెందిన కుమార్ ద్విచక్ర వాహనంపై.. కోటాగారం ఎస్సీ కాలనీకి చెందిన అరుణాచలం, దేసయ్య కలిసి జీడీనెల్లూరు వెళ్లారు. వీరు రైతులు కావడంతో బ్యాంకు ఖాతాల్లో జమైన అన్నదాత సుఖీభవ పథకం నగదు తీసుకోవడానికి జీడీనెల్లూరు బస్టాపునకు వచ్చారు. వర్షం ప్రారంభం కావడంతో సదరు నగదు తీసుకోకుండానే.. బస్టాపులో టీ తాగి ఒకే ద్విచక్ర వాహనంపై మళ్లీ ఇంటికి బయల్దేరారు. మార్గమధ్యలో మోతరంగనపల్లె సమీపంలో పుత్తూరు నుంచి బెంగళూరులోని కత్తిరిగుప్పకు వెళ్తున్న చిత్తూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో కుమార్, అరుణాచలం అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన దేసయ్యను చికిత్స నిమిత్తం 108 వాహనంలో చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సీఐ శ్రీనివాసంతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

పుత్తూరు, న్యూస్‌టుడే: హత్య కేసులో నిందితుడు రవిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. తన కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమిళనాడు రాష్ట్రం తిరువళ్లూరు జిల్లా పళ్లిపట్టు తాలూకా కేశవరాజుకుప్పం గ్రామానికి చెందిన రవి (40) తన ఇంటి నుంచి బయటకు వచ్చేసి జులాయిగా తిరుగుతున్నాడు. చెన్నై, తిరుత్తణి, అరక్కోణం, రేణిగుంట, వడమాలపేట, పుత్తూరు ప్రాంతాల్లో ప్లాస్టిక్ సీసాలు, కాగితాలు ఏరుకుని వాటిని విక్రయించగా వచ్చిన నగదుతో జీవిస్తున్నాడు. ఈ నెల 19న తడుకు రైల్వేస్టేషన్ నుంచి చెత్త కాగితాలు ఏరుకుంటూ పుత్తూరు వస్తుండగా రంజిత్ డాబా సమీపంలో ఉన్న చెత్తకుప్పలో కాగితాలు ఏరుకునే క్రమంలో ఓ చాకు దొరకగా దాన్ని తన ప్యాంటు వెనుక జేబులో పెట్టుకుని వస్తున్నాడు. గొల్లపల్లి క్రాస్ వద్ద మిట్ట పల్లూరుకు చెందిన రామ్మూర్తిరెడ్డి తన ద్విచక్రవాహనంపై వస్తుండగా పుత్తూరు వచ్చేందుకు రవి అతడిని లిఫ్ట్ అడిగాడు. ఇరువురి మధ్య మాటామాటా పెరిగి కోపంతో రామ్మూర్తిరెడ్డి గొంతు, మెడ మధ్యలో చాకుతో బలంగా పొడిచి పారిపోయాడు. హతుడి భార్య మదన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి రవిని శనివారం వేపగుంట క్రాస్‌రోడ్డు వద్ద అరెస్టు చేశారు. కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారని సీఐ పేర్కొన్నారు.

EENADU eClassifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

2022 September Model 12 Nos Bolero Neos, 01 No. Scorpi, 02 Nos Tata Electric Cars for Sale M: 92931 07575, 7386109141.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-Ed Tech Pvt Ltd. Franchise Offer: @ 5L/ Dist & Investors/ Partners Welcome, Grow with Us: 9908981464

ఆరోగ్యము వ్యాపారము సంపాదన ఈ మూడింటిని అధికముగా గల మా సంస్థ నందు ఏలాంటి పెట్టుబడి లేకుండా పనిచేయుటకు వ్యాపార భాగస్వాములు కావలెను. Ph;7989636905

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్, ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

BUILDING CONSTRUCTION

Hotel Building Plans Statutory Approvals Consultant Required for a high raise in 50 cents. Cont: 92824 05555

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

PROFESSIONAL SERVICES

సొసైటీలు - NGOs ఎడ్యుకేషనల్ సొసైటీలు సేవా సంస్థలు గుడి, చర్చి, మసీదు కమిటీలు మహిళామండలి గ్రామసంఘాలు యూత్ అసోసియేషన్స్ అపార్ట్‌మెంట్ అసోసియేషన్స్ వెల్ఫేర్‌సొసైటీలు సేవా ఫౌండేషన్స్ ట్రస్టులు కొత్తగా డాక్యుమెంటేషన్ రిజిస్ట్రేషన్స్ కొరకు పాతవి రెన్యువల్స్ మిని ట్స్ వ్రాయుటకు ఆడిట్‌ల IT రిటర్న్స్ FCRA ఆన్‌లైన్ సర్వీసులు చేయుటకు సలహా సూచనల కొరకు సంప్ర: శ్రీభాస్కర్ ఏజెన్సీస్ 9100037369

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

GENERAL

తిరుపతి పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో ఇంటి స్థలాలు, అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ మరియు ఖాళీసైట్లు అమ్మాలన్నా కొనాలన్నా సంప్ర:9703050098,7893233230.

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ల స్థలాలు. వెంచర్లు, పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్. కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

FLAT FOR SALE

GENERAL

తిరుపతి సదరన్ స్పైస్ రెస్టారెంట్ దగ్గర నూతనముగా నిర్మించిన Serenity 7 అపార్ట్‌మెంట్‌లో 3BHK ఈస్ట్‌ఫేసింగ్ Flats అమ్మబడును. ✆ 90590 90909.

FLAT No:101,1165Sq.ft Saptazaila Evenue, North Facing 3rd Cross, Railway Colony, Tirupati. Cont: ✆ 94900 13022, 89852 75338.

RELIANCE MART Backside Near RTC Busstand, TPT. 1500 sft, East Face, 3 BHK 3rd Floor, Narayana Krupa Enclave. 83093 74171.

One time offer 2 bhk flat 1099 sft Rs 13 Lakhs fully approved High rental income SRICITY TADA. Ph: 9963029295

HOUSE FOR SALE

GENERAL

కూర్పు చంద్రపేట, రాయలు చెరువు రోడ్డు, తిరుపతి నందు 25 అంకణముల తూర్పు ముఖం గల రెండంతస్తుల ఇల్లు అమ్మకమునకు కలదు. ✆ 8790029759

తిరుపతి - తుమ్మలగుంట పంచాయతీఆఫీసు సమీపంలో 17అంకణముల రెండు అంతస్తుల ఇల్లు అమ్మకానికి కలదు. ✆ 97056 88405, 91823 22151.

LAND FOR SALE

SRIKALAHASTHI

Land For Sale: 20.4 ఎకరాల పొలం వెంటనే అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి 10 కిలోమీటర్లు, చెన్నై రోడ్. సంప్ర: 94441 74822, 98400 37133 79-048 25478.

GENERAL

Land For Sale: 20.4 ఎకరాల పొలం అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి 10 Km, చెన్నై రోడ్. 94441 74822, 98400 37133, 79048 25478.

తిరుపతి, తుమ్మలగుంట, ఉప్పరపల్లి గ్రామం ఆనుకొని 50 సెంట్లు భూమి అపార్ట్‌మెంట్ నిర్మాణానికి అనుకూలమైనది అమ్మబడును. ✆ 72078 78246.

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి 4KM దూరంలో NH హైవే సర్వీస్ రోడ్డుకు 193 సెంట్లు ఇందులో కన్వర్షన్ సెంటర్ కాలేజ్, ఫ్లాట్ సముదాయము అనువైనది అమ్మబడును. ✆ 98483 15763.

PLOT FOR SALE

GENERAL

తిరుపతి, మంగళం శేషాచల హిల్ వ్యూ లేఅవుట్ ఫేస్1లో 40 అ.రోడ్డుకు E/F ప్లాట్ అమ్మకమునకు కలదు. direct parties. 91006 78186.

శ్రీకాళహస్తి, తొండమనాడు దగ్గర తుడ అప్రూవల్ ప్లాట్లు పూర్తి డెవలప్‌మెంట్‌తో అన్ని డాక్యుమెంట్లతో అమ్మబడును. Con: 95027 76981.

తిరుపతి- కరకంబాడి- కడప NH సమీపం, తుడా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్ సేల్. శ్రీకర గార్డెన్స్, ప్లాట్ నెం. 54 (55x31 అ) తూర్పు ముఖం, 40 Ft రోడ్. 97014 63029.

తిరుపతి గ్రాండ్ వరల్డ్ రోడ్డులో ఉపాధ్యాయనగర్ 100' రోడ్డుకు తూర్పు ముఖము 52'x29'3'' సైజు ప్లాట్ (నేరుగా కొనుగోలు చేయువారు మాత్రమే). ✆ 94406 30789.

టయోటా షోరూం (చెన్నైహైవేకి) ప్రక్కన 40 అ|| రోడ్డుకు వైకుంఠపురి రియల్‌ఎస్టేట్‌నందు ప్లాట్ నెంబర్ 545 వెస్ట్ ఫేసు 56.5x30 (47 అం.లు) TUDA అప్రూవల్ ప్లాట్ అమ్మబడును.✆ 78400 02131, 94907 73654.

తిరుపతి -A రంగంపేట మోహన్‌బాబు స్కూల్ వెనుక 30x44 అం|| ఈస్ట్/ వెస్ట్ ఫేసింగ్ ప్లాట్స్ అమ్మబడును. ✆ 73828 81119, 90147 27359.

LEASE/ RENT

GENERAL

తిరుపతి, చెర్లోపల్లి వద్ద HP పెట్రోల్ బంక్ ఎదురుగా 45x55 కొలతలు గల గోడౌన్ అద్దెకి ఇవ్వబడును. సంప్ర: 94400 78441, 97097 97972.

తిరుపతి నందు 2BHK/ 3BHK ఫ్లాట్/ హౌస్ Leaseకి & అడుమానమునకు కావలెను. ✆ 79955 85722, 76808 72085.

CONSULTANCY

GENERAL

తిరుపతి మరియు తిరుపతి పరిసర ప్రాంతాలలో స్థలం కొనాలన్నా అమ్మాలన్నా మమ్మల్ని సంప్రదించగలరు. Ph: 99890 76007, 90320 76007.

TO LET

తిరుపతి- జైనగర్‌లో బ్లిస్ హోటల్ వెనుక 60 అంకణముల 36x60 వేణి విశ్వవిహార్ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్ రెండు 2 BHK బెడ్‌రూమ్స్ మిగిలిన 3 ఫ్లోర్‌లో విశాలమైన 23 అటాచ్ బాత్రూమ్స్‌తో రూమ్స్, పార్కింగ్‌తో హోమ్ స్టే, ఉమెన్స్ హాస్టల్‌కు తదితర వాటికి అద్దెకు కలదు. Cont: 99895 68666.

TIRUPATHI - Hare Krishna Road, Opp: SBI Bank, 1st Floor- 800 sqft. N/F Lift, Parking. Rent For Clinics, Office, Commercial. ✆ 63040 94712.

GROUNDFLOOR Old Tiruchanur Road,Opp: Ele. DE Office, D.No.19-9-61, B1, Tirupati also 1 Bachelor Room, onthe upstairs. ✆ 80742 82118.

Penthouse for rent at posh area. Girl PG students are preferred. Contact: 8019318712.

LEASE / IN KT Road, Tirupati. Adjacent to HDFC Bank with East Facing 2400 sft Ground Floor is Ready for Lease for Banks, Corporate Office, Showrooms. ✆ 94904 95998.

2 BED ROOM Flats Available B-Block Manohari Residency Opp: to Chillies Air Bypass Road, Tirupati. ✆ 94410 43476.

శ్రీకాళహస్తిలోని పానగల్ మెయిన్‌రోడ్లో కమర్షియల్‌బిల్డింగ్ 1st&IInd ఫ్లోర్స్ 2400sftను బాడుగకుఇవ్వబడును.75060 28136, 93983 09355.

తిరుపతిలో వివాహ భోజనంబు హోటల్ దగ్గర చిన్న & మంచి కుటుంబాలకు మరియు ఎంప్లాయిస్‌కు 8000/- లకే బాడుగకు ఇవ్వబడును. సం|| 9177282549.

JOBS

MEDICAL REPRESENTATIVES & ASM in Chittoor/ Tirupati/ Madanapalli. B.Sc.,/ B.Pharm/ B.Com/ BA/ BCA, Freshers also. ✆ 99497 57303, 80741 65820.

PRE-PRIMARY Teachers and Watchmen Fluency in English is must Salary up to 20K. Watchmen up to 15K RTS Olympiad School, Mangalam, TPT. ✆ 93923 22270, 78931 13557.

WANTED Faculty for Coaching Centre @ Tirupati 1. SSC Arithmetic, 2. English High & Grammar 3. General Studies. Ph: 83329 12328.

SLN MARKETING Pvt. Ltd. Nagari Branch. Require Marketing Managers (6) (M/F) 15,000/- to 20,000/-. Cont: ✆ 95152 02700.

WANTED : IT Support, Dip/ B.Sc./ B.Tech, Experience Minimum 3 Years in Hard ware & Networking, Application Trouble Shooting, SQL and Cloud Basics. S.V. Arvind Eye Hospital, Tirupati. ✆89395 67371.

WANTED CHEMIST (Male) B.Sc., Chemistry/ B.Pharmacy M/s. Coastal Laboratories, Akkampeta, TADA. 70133 32427, info@coastal-labs.com.

WANTED ACCOUNTANT Qual: B.Com or M.Com with Tally Software Freshers & Experience (Tally ERP or Tally Prime). Ph: 90005 50495, 98663 68925, (10am-5pm).

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

Required Industrial Electrican with Certificate & Plant Operaters in Oil & Gas industry Contact: 6309448139

LIC ఏజెంట్లు నియామకాలు: 10పాస్ మగ/ ఆడవారు అర్హులు. నెలవారి కమిషన్ & స్టైఫండ్ ఉంటుంది. Ph: 93986 66137, 94907 87807.

ప్రముఖ షేర్ మార్కెట్ కంపెనీ తిరుపతి & గూడూరు బ్రాంచిలలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (Male) కావలెను. అర్హత: ఫ్రెష్ డిగ్రీ ✆ 9848192066

తిరుపతి - శివజ్యోతి నగర్ ఇంటిలోనే ఉంటూ పనిచేయడానికి మహిళా పనిమనిషి కావలెను. జీతం, భోజనం, వసతి ఉంటుంది. Ph: 77098 91965.

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబికేర్ వర్కర్లు కావలెను. భో+వ+మంచి జీతం 82475 00574, 92814 52838

గ్యాస్ స్టౌవ్ మరియు చిమ్నిల షోరూం నందు పనిచేయుటకు అనుభవము కలిగిన సేల్స్‌మెన్ లేడీ/ జెంట్ కావలెను. అన్నమయ్య సర్కిల్, తిరుపతి. ✆ 99494 17341

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+ జీతం. ✆ 95736 91122.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 74186 99978 (AP), 74184 77742 (TG)

Gkey IT సొల్యూషన్ PVT Ltdలో పనిచేయుటకు Tele callers: 2No's కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ బేసిక్ కంప్యూటర్‌నాలెడ్జ్. లీలామహల్ సర్కిల్, తిరుపతి ✆9963830776

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ F/M కావలెను. ఇంటర్నేషనల్ మ్యాట్రిమోనియల్ కన్సల్టెన్సీ, తిరుపతి బ్రాంచ్ కొరకు. ✆ 98666 33988.

MGB బజాజ్ షోరూం తిరుపతి నందు టీంలీడర్స్ (M), వరదాయపాళెం, పుత్తూరు, నగరినందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M)-6, టెలికాలర్ (F)-3 కావలెను జీతం: 12K-15K. ✆ 91549 93869, 92467 77877.

తిరుపతిలోని ఆర్యవైశ్య ఓల్డేజ్ హోమ్ నందు పనిచేయుటకు మేనేజర్, లేడీ వంటమనిషి, పేషెంట్ కేర్ కావలెను. Cont: ✆ 94915 23201.

రిటైర్డు రెడ్డిగారి ఇంట్లో వంట, ఇంటి పనులు, హోంకేర్ సర్వీసెస్‌ను పూర్తిబాధ్యతతో నడుపుటకు 2సం||పైన అక్కడేవుండు స్త్రీ కావలెను.తిరుపతి.91823 07077.

2nd Class Kidsకి Home Tution Teacher (Female) కావలెను. తుమ్మలగుంట, తిరుపతి. ✆ 94909 90673, 77804 48079.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

తిరుపతిలో డెంటల్ ల్యాబ్‌లో పనిచేయుటకు Executives కావలెను అర్హత. ఏదైనా డిగ్రీ & బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్ Local Only Contact. 79810 20040, 98667 70040.

తిరుపతిలో కంప్యూటర్ హార్డ్‌వేర్ ఇంజనీర్లు కావలెను. Exp. 1-3 years. Salary: 12k-15k. Bank Filed Work. Con:97004 00062.

రేణిగుంట IFB వాషింగ్ మిషన్ సర్వీస్ సెంటర్ నందు పని చేయుటకు ఇంటర్/ ఐటిఐ చదివిన టెక్నీషియన్స్ (M) & రిసెప్షనిస్ట్ (F) కావలెను.✆79936 69233.

ఆఫీస్‌బాయ్ కం|| హెల్పర్ గత 40సం|| నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛందసంస్థలో పనిచేయుటకు వ: 45 సం||లోపు 10th P/F. ✆ 9676116243

FACULTY/ TEACHERS

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

ACCOUNTING

Wanted Showroom incharge/ Accounts incharge, Retired Person for store Incharge for Harsha Car Accessories Tirupati, more than 4 years Exp in managing team. send resume to harshaaccessorieshr@gmail.com WhatsApp7330775454

HEALTH & CARE ఆరోగ్యమే మహాభాగ్యం

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజీ & ఐవీఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు? ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్టు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

సూర్య మల్టీ స్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్
చెస్ట్, అలెర్జీ & గైనకాలజీ
★ఊపిరితిత్తులు, ★ఆస్తమా ★నెమ్ము ★ఇ.ఎన్.టి.,
24 గంటల అత్యవసర కేసులు చూడబడును
డా|| ఎస్.సూర్యప్రకాష్ MBBS, DNB(Pulmonology), DTCD, FCCP
డా|| బి. మాధవి MBBS, DGO, DNB (OBG & GYN.)
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు క్యాష్‌లెస్ సౌకర్యం కలదు.
10-13-516, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2280567, 2229444, 9247779341

డా|| నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర|| సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర|| పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

CARDIOLOGY

వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్
డి.నెం. 10-3-206/ఎ3/ఎ, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి,
0877-2258183, 9490109100
ప్రముఖ గుండె వైద్య నిపుణులు
డా|| సి.వెంకటరమణ ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ)
- సంపూర్ణ గుండె చికిత్స
- ఇసిజి, 2డి ఇకో & కలర్ డాప్లర్
- పిడియాట్రిక్ (చిన్నపిల్లలు) గుండె స్కానింగు ❖ టీయం.టి, హోల్టర్
- ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టి
- పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్
- వెంటిలేటర్ సదుపాయం
- 24 గం|| ఐసియు

ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు
డా|| ఆర్.నిరుపమ ఎం.బి.బి.ఎస్., డిజిఓ
- స్త్రీలకు & అడోలెసెంట్ కేర్ క్లినిక్
- పిల్లలు లేనివారికి చికిత్స
- నార్మల్ డెలివరీ & సిజేరియన్ ఆపరేషన్లు ❖ అల్ట్రాసౌండ్ స్కానింగ్
- ల్యాపరోస్కోపి & క్రయోథెరపి

EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL ప్రభుత్వ ఉద్యోగస్తులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు
24 గంటలు ఎమర్జెన్సీ, ICU
Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు

డా|| గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్
24 గం|| స్ట్రోక్ కేర్ సెంటర్
పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి.
డా|| రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో)
576, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి.
✆ 0877-2226668, 9394831151

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం||లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా|| యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్
డా|| యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606
7337556382

PSYCHIATRIST

Dr. కె. కవిత, MD (Psy). మానసిక వైద్య నిపుణులు, శ్రీ వేంకటేశ్వర న్యూరో సైకియాట్రీ క్లినిక్ మరియు కౌన్సిలింగ్ సెంటర్, (1st Floor, శ్రీ వేంకటేశ్వర ENT హాస్పిటల్) రష్ హాస్పిటల్ వీధి, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 95025 29719.

HAIR CARE

సూర్య స్కిన్ & హేర్ హాస్పిటల్, 208, కోటకొమ్మల వీధి, Opp: వినాయక స్వామి గుడి, తిరుపతి. ✆ 96666 30626, లేజర్ ట్రీట్‌మెంట్స్, Hair Loss, PRP, Skin Whitening, Pimple, Scar, Nail & Allergy Treatments.

RHEUMATOLOGY

డా|| దామోదరం, MD, DM (NIMS), సీనియర్ రుమటాలజిస్ట్, కీలవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజీ హాస్పిటల్, Opp: Raj Tyres, రామానుజ సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. సంప్ర|| ✆ 77023 22499.

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా|| ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
- పక్షవాతం, మూర్ఛ వ్యాధి
- తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
- నరములు, కండరముల జబ్బులు
- మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్
- తల, కాళ్లు చేతులు వణుకుట
- మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు

డా|| యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నిటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600
9246770603

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

చిత్తూరు

•చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

షాదీమహల్ అందుబాటులోకి తీసుకురావాలి

చిత్తూరు, న్యూస్‌టుడే: పట్టణంలో రూ.2.41 కోట్లతో నిర్మించిన షాదీమహల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చి ముస్లిం, మైనార్టీ వర్గాలు వినియోగించుకునేలా చూడాలని సీపీఐ పట్టణ కార్యదర్శి మహేష్ కోరారు. శనివారం తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతి అందజేసి మాట్లాడారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. నాయకులు సెల్వరాజ్ ఆచారి, కృష్ణారెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

నేడు సత్యసాయి జయంతి వేడుకలు

సంతపేట, న్యూస్‌టుడే: సత్యసాయి శత జయంతి వేడుకలు నగరంలో ఆదివారం నిర్వహించనున్నారు. ఉదయం 5.20 నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని సత్యసాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు మధుసూదనం తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

న్యూస్‌టుడే, నింద్ర

సమస్య: కొప్పేడు సచివాలయం ప్రహరీ ఆవరణలో ఉన్న తాగునీటి ట్యాంకులో నీరు నిత్యం నిలిచిపోతోంది. -స్థానికులు

సమాధానం: మోటారు ఆన్ చేశాక ఉపకరణ స్థానికులు నిర్లక్ష్యం చేస్తున్నారు. దాన్ని సమయానికి ఆపేలా చర్యలు తీసుకుంటాం. -సంపూర్ణమ్మ, సర్పంచి, కొప్పేడు

సంతపేట: బాలలతో ఎమ్మెల్యే జగన్మోహన్

పిల్లలకు మన సంస్కృతి తెలియజేయాలి

చిత్తూరు (సంతపేట, నగరం), న్యూస్‌టుడే: పిల్లలకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్ని తెలియజేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పిలుపునిచ్చారు. సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా గిరింపేటలోని సత్యసాయి మందిరాన్ని ఆయన సందర్శించారు. బాలవికాస్ కేంద్రం ద్వారా పిల్లలకు నైతిక విలువల్ని బోధించడం ప్రశంసనీయమన్నారు. సత్యసాయి సమితి సభ్యులు పాల్గొన్నారు. ●నగరంలో అభివృద్ధి పనుల్ని వేగవంతం చేయాలని ఎమ్మెల్యే జగన్మోహన్ అన్నారు. 50వ డివిజన్ పరిధిలో రూ.19.95 లక్షలతో రెండు ప్రాంతాల్లో నిర్మించిన సీసీరోడ్లను ఆయన ప్రారంభించారు. మేయర్ అముద, డుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ నరసింహ ప్రసాద్, ఉప మేయర్ రాజేష్ కుమార్, ఎంపీపీ లోకేష్, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, తెదేపా నాయకులు బాలాజీ, నవీన్, వెంకటేష్ యాదవ్, నళిని, ఈశ్వర్ పాల్గొన్నారు. **చిత్తూరు(జిల్లా పంచాయతీ):** మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఎమ్మెల్యే జగన్మోహన్ సందర్శించి అక్కడి సౌకర్యాలపై హెచ్ఎం శోభతో మాట్లాడారు. అద్దె భవనంలో ఉన్న పాఠశాలను ఖాజా పాశాలలోని భవనాల్లోకి మార్చేందుకు మంత్రి లోకేష్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. బాలికల కోసం రెండు గిజర్లను సొంత నిధులతో అందించారు. మేయర్ అముద, డుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజన్, నాయకులు బాలాజీ, వెంకటేష్‌యాదవ్, లీలావతి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి

- దోమల నివారణకు చర్యలు
- స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంకే లక్ష్యం
- 'న్యూస్‌టుడే'తో కమిషనర్ నరసింహ ప్రసాద్

ప్రస్తుత వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ వెల్లడించారు.. ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగి నగర ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. అంటువ్యాధుల నివారణ, జ్వరాలపై ప్రజలకు అవగాహన, చేపట్టిన చర్యలపై ఆయన శనివారం 'న్యూస్‌టుడే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు.

-న్యూస్‌టుడే, చిత్తూరు నగరం

అవగాహన కల్పిస్తున్నాం..

దోమకాటుతో వచ్చే జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి కరపత్రాలు ముద్రించి ఇంటింటా పంపిణీ చేస్తున్నాం. జ్వర బాధిత కేసులు నమోదైన ప్రాంతాల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేపడుతున్నాం. మురుగునీటి గుంతలు గుర్తించి ఆయిల్ బాల్స్ వేస్తున్నాం. మలాథియాన్ పిచికారీ చేస్తున్నాం. 5 స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పేరుతో డివిజన్ ఆరోగ్య, అమినిటీ, పారిశుద్ధ్య కార్యదర్శులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశాం. వీరు ఆయా ప్రాంతాల్లో మురుగు నీటి నిల్వ, నీటి లీకేజీలు గుర్తించి నివేదిక ఇస్తే తక్షణం పరిష్కార పనులతో పాటు.. పైప్‌లైన్ల మరమ్మతులు చేపడుతున్నాం. గ్యాంగ్ వర్క్ ద్వారా కాలువల్లో పూడిక తొలగింపజేస్తున్నాం. వర్షాల నేపథ్యంలో నీవా నది పరివాహక ప్రాంతాల్లో అప్రమత్తంగా వార్డు సచివాలయ కార్యదర్శులకు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చాం.

ప్రత్యేక బృందాల నియామకం

దోమల నివారణ చర్యల్లో భాగంగా కాలువలు, గుంతల్లో అబేట్ మందు పిచికారీ చేస్తున్నాం. ప్రతి ఇంటికి వెళ్లి దోమలు పెరిగే ప్రాంతాలు, నివాసాల ప్రాంగణాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నాం. ఇందుకు ప్రత్యేక బృందాలు నియమించాం. ప్రజలు వారి నిరోషన డ్రైడే విధిగా పాటించాలి. దోమలు వృద్ధి చెందకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఈ ఏడాది అత్యుత్తమ ర్యాంకు సాధించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. ప్రజలు సైతం సహకరించాలి. చెత్త, వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ వేయరాదు. ఇళ్లకు వచ్చే పారిశుద్ధ్య కార్మికులకు తడి, పొడి చెత్త వేరుచేసి ఇవ్వాలి. ప్రజల భాగస్వామ్యంతో నగరాన్ని ఫ్రీ జోన్‌గా ప్రకటించడానికి కృషి చేస్తున్నాం.

పారిశుద్ధ్యం మెరుగుపై దృష్టి..

నగరంలో పారిశుద్ధ్యం మెరుగునకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నాం. నిత్యం ఉదయం 5.30గంటల నుంచి 10.30, మధ్యాహ్నం 2.30 నుంచి 5 వరకు పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నాం. ఇంటింటా చెత్త సేకరణ, ప్రధాన వీధుల్ని శుభ్రం చేయడం, మధ్యాహ్నం పారిశుద్ధ్య పిర్యాదులు ఉన్న ప్రాంతాల్లో గ్యాంగ్ వర్కులు చేపడుతున్నాం. కార్మికులకు రక్షణ పరికరాలు అందజేశాం. 50 డివిజన్లలో 2.20 లక్షల మంది జనాభా ఉన్నారు. శాశ్వత పద్ధతిపై 96, పొరుగు సేవలపై 346 మంది పారిశుద్ధ్య కార్మికులతో పాటు.. పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, ప్రజారోగ్య మేస్త్రీలు విధులు నిర్వర్తిస్తున్నారు. చెత్త సేకరణకు కంపాక్టర్లు, ఆటోలు, ట్రాక్టర్లు, టిప్పర్లు, ఒక డోజర్, ఒక డంపర్ ప్లేసర్, రోడ్లు ఊడ్చే యంత్రాలు, పొక్లెయిన్లు ఇలా 27 వాహనాలు వినియోగిస్తున్నాం. నిత్యం 65 టన్నుల చెత్త, వ్యర్థాలు ఇంటింటా సేకరించి కంపోస్టు యార్డుకు తరలిస్తున్నాం.

భువనేశ్వరిని కలిసిన నగరి నాయకులు

భువనేశ్వరికి పసుపు, కుంకుమ అందజేస్తున్న తెదేపా నాయకులు చలపతి

నగరి, న్యూస్‌టుడే: కుప్పం పర్యటనకు విచ్చేసిన సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని శనివారం నగరి తెదేపా నాయకులు రామానుజం చలపతి, లత మర్యాద పూర్వకంగా కలిసి పసుపు, కుంకుమ అందజేశారు. ఆమెకు నగరి తెలుగు మహిళలు వినూత్నంగా పసుపు వస్త్రాలు ధరించి పసుపు గొడుగులతో స్వాగతం పలికారు.

హైందవ ధర్మ పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి

పాలసముద్రం, న్యూస్‌టుడే: హైందవ ధర్మ పరిరక్షణతో పాటు పర్యావరణానికి ప్రతిఒక్కరూ ప్రథమ ప్రాధాన్యం కల్పించేందుకు కృషి చేయాలని ఉడిపి పీఠాధిపతి ఈషాప్రియ తీర్థ స్వామీజీ పేర్కొన్నారు. ధర్మపరిరక్షణ యాత్రలో భాగంగా శనివారం స్థానిక తితిదే కళ్యాణ మండపానికి విచ్చేసిన ఆయన భక్తులనుద్దేశించి మాట్లాడారు. అనంతరం స్వామీజీని గురుకుల్ మురళీకృష్ణ, తితిదే కళ్యాణ మండప నిర్వాహకులు సుగుణరావు దంపతులు ఆహ్వానించి సత్కరించారు.

పోటీ పరీక్షలతో మేధస్సుకు పదును

▸విజేతలతో కస్తూర్బా నగరపాలకోన్నత పాఠశాల హెచ్ఎం రమాదేవి, ఉపాధ్యాయులు ▸వరదప్పనాయుడు నగరపాలకోన్నత పాఠశాల హెచ్ఎం భానుప్రభ, ఉపాధ్యాయులతో విజేతలు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ప్రతిభా పాటవ పోటీలు మేధస్సును పెంపొందించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని కస్తూర్బా నగరపాలకోన్నత పాఠశాల హెచ్ఎం రమాదేవి తెలిపారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా ఈ పాఠశాలలో శనివారం 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అంశంపై ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. నవ్యశ్రీసాయి, రితిక, జాస్లిన్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. * వరదప్పనాయుడు నగరపాలకోన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో హేమకేష్, మహేంద్ర, వెంకట్ కార్తికేయన్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి హెచ్ఎం భానుప్రభ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి వారిని అభినందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ మార్గం.. గోతులమయం

గంగాధరనెల్లూరు మండల కేంద్రం నుంచి వెంకటాపురం, ఆవులకొండ తదితర ప్రాంతాలకు వెళ్లే మార్గం ప్రస్తుతం అధ్వానంగా మారింది. మూడేళ్లుగా ఇక్కడ ఎక్కడ చూసినా గోతులే దర్శనమిస్తున్నాయి. ఇటీవలి వర్షాలకు ఈ రోడ్డుపై ఉన్న చిన్నపాటి గోతులు.. పెద్దవిగా మారిపోయాయి. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించేందుకు వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గోతులను తప్పించబోయి ప్రమాదాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

-ఈనాడు, చిత్తూరు

ప్రమాదం జరిగితేనే పట్టించుకుంటారా..!

తిరుపతి-చెన్నై హైవే విస్తరణ పనుల్లో భాగంగా వేపగుంట క్రాస్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణ పనులు సాగుతున్నాయి. దీంతో పక్కనున్న పెట్రోల్ బంకు మార్గంలో వాహనాలు నడుస్తున్నాయి. దీనికితోడు ఆ దారిలో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇటీవలి వర్షాలకు పెట్రోల్‌బంకు వద్ద ఏర్పాటు చేసిన రివిట్‌మెంట్ దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. కనీసం రోడ్డు పనులు చేస్తున్న గుత్తేదారులు దీన్ని పట్టించుకోలేదు. ఏదైనా ప్రమాదం జరిగితే భారీగా ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉంది. -న్యూస్‌టుడే, పుత్తూరు

ఘనంగా ఆలయ కుంభాభిషేకం

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు, నాయకులు

పెనుమూరు, న్యూస్‌టుడే: ఓబయ్యగారిపల్లెలో జరిగిన నూతన ఆలయ మహా కుంభాభిషేకం పూజలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా చేపట్టిన విజయ గణపతి, నాగదేవతల విగ్రహ ప్రతిష్ఠలో చిత్తూరు, పూతలపట్టు, చంద్రగిరి ఎమ్మెల్యేలు జగన్మోహన్, మురళీమోహన్, పులివర్తి నాని పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న వారికి గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఆపై వారు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తెదేపా చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు సీఆర్‌రాజన్, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, మాజీ ఎంపీపీ వి.హరిబాబునాయుడు పాల్గొన్నారు.

కార్యకర్తలకు బీమా వర్తింపజేసేది తెదేపానే

నింద్ర: సీఎం సహాయ నిధి చెక్కు రాజేశ్వరికి అందజేస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

పుత్తూరు, న్యూస్‌టుడే: రూ.100 చెల్లించి తెదేపా సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షల ప్రమాద బీమా చెల్లించే ఏకైక పార్టీ దేశంలో తెదేపా ఒక్కటేనని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. కనకంపాళెం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త సుబ్రహ్మణ్యం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన భార్య గీతకు రూ.5 లక్షల చెక్కు అందజేశారు. పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య, తెదేపా మండల అధ్యక్షుడు బాలాజీ, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, నాయకులు రాజేంద్రనాయుడు, వాజ్‌పేయ్‌నాయుడు పాల్గొన్నారు. **నింద్ర:** మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన బాధితులకు వివిధ వైద్యసేవల నిమిత్తం సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ నగరి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశంలో అందజేశారు. బాలకృష్ణ(శ్రీరామాపురం, రూ.90,919), ఓబుళ్‌రాజు(ఎంఎస్‌వీపురం, రూ.1.62 లక్షలు), సి.రాజన్(నెట్టేరి, రూ.90,458), డేవిడ్(నింద్ర దళితవాడ, రూ.10వేలు), రాజేశ్వరి(నింద్ర, రూ.19 వేలు), భూషణం(ఇరుగువాయి, రూ.30,227), భవాని(నింద్ర, రూ. 20,656), నిరోషా(అగరం, రూ.15 వేలు), అలిమేలు(ఎలకాటూరు, రూ.41,084), ప్రియాన్సిక(అగరంపేట, రూ. 30,786) చొప్పున చెక్కులు అందుకున్నారు.

పారిశుద్ధ్యం విషయంలో రాజీలేదు

పుత్తూరు, న్యూస్‌టుడే: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు దరిచేరవని మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని 19వ వార్డులో శనివారం ఆయన పర్యటించి పరిసరాలు పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్యం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. అన్ని వార్డుల్లో పర్యటించి సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేయిస్తామన్నారు. ఆయన వెంట పట్టణ తెదేపా అధ్యక్షుడు గాలి జీవరత్నం, నాయకులు ఉమామహేశ్వర్‌రెడ్డి, కృష్ణకుమార్ ఉన్నారు.

వార్డులో పర్యటిస్తున్న కమిషనర్ నాగేశ్వరరావు

జిల్లా ప్రగతిపై ప్రత్యేక దృష్టిసారించాలి

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర నాయకులు సుబ్బారావు

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు.. కుప్పంపైనే దృష్టి పెట్టకుండా జిల్లా అభ్యున్నతికి ప్రత్యేక దృష్టి సారించాలని సీపీఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు కోరారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముఖ్యనేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా భూ సమస్యలు అధికంగా ఉన్నాయని, కూటమి ప్రభుత్వం వస్తే సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు ఆశపడ్డారని, అయితే ప్రభుత్వం ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. పరిశ్రమల స్థాపన, ఉపాధి కల్పన, రహదారులు, మౌలిక వసతుల కల్పనకు జిల్లా వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం పెద్దపీట వేయాలని కోరారు. జిల్లా నాయకులు గంగరాజు, గిరిధర్‌గుప్తా, ఓబుల్‌రాజు, షకీలా, భువనేశ్వరి పాల్గొన్నారు.

దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

శిబిరంలో పరిశీలిస్తున్న ఆర్డీవో అనుపమ, అధికారులు

నగరి, న్యూస్‌టుడే: దివ్యాంగులు, వృద్ధులకు అవసరమైన కృత్రిమ అవయవాలు, పరికరాలు తదితరాలు అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసిందని ఆర్డీవో అనుపమ పేర్కొన్నారు. పీసీఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన ప్రత్యేక శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. 207 మంది దివ్యాంగులను పరీక్షించి వారికి 403 పరికరాలు, 305 మంది వృద్ధులను పరీక్షించి వారికి 1,456 పరికరాలు అవసరమని నిపుణులు గుర్తించారన్నారు. ఇందుకు ప్రభుత్వం రూ.62.33 లక్షలు మంజూరు చేసిందన్నారు. కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, తహసీల్దార్ రవికుమార్, తెదేపా పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, కార్యదర్శి శ్రీనివాసన్, టీఎన్‌టీయూసీ జిల్లా అధికార ప్రతినిధి జ్యోతినాయుడు, మెప్మా మేనేజర్ ప్రసాద్, దివ్యాంగుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమర్థంగా వ్యర్థాల నిర్వహణ

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: ఘన వ్యర్థాల నిర్వహణ సమర్థంగా చేపట్టాలని నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి లోకేష్ సూచించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, ఏఐఐఎల్ఎస్‌జీ ఆధ్వర్యంలో స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన కల్పించారు. ప్రజారోగ్య విభాగ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి

పాలసముద్రం, న్యూస్‌టుడే: మహిళలు అన్ని రంగాల్లో స్వశక్తితో ఎదగాలని కాయర్ బోర్డు రీజినల్ అధికారి సబులాల్ పేర్కొన్నారు. శనివారం వనదుర్గాపురం, ఆముదాల పంచాయతీ గ్రామాల్లో కాయర్ బోర్డు(రాజమహేంద్రవరం) ప్రాంతీయ కార్యాలయ సహకారంతో రూరల్ యాక్షన్ ఫర్ సోషల్ సర్వీసు ఆర్గనైజేషన్ సౌజన్యంతో మహిళలకు స్పిన్నింగ్, డోర్‌మ్యాట్స్ తయారీపై అవగాహన కల్పించారు. మహిళలు ఆర్థికంగా, సాంఘికంగా ఎదిగేందుకు వీటి తయారీపై ఆరు నెలలు ఉచిత శిక్షణ ఇస్తున్నామని, ఎస్సీ, ఎస్టీ మహిళలకు తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు. విశ్వకర్మ యోజన ద్వారా సొంతంగా యూనిట్ ఏర్పాటుకు రుణాలు అందజేస్తామని చెప్పారు. రాస్ సంస్థ కార్యదర్శి చిట్టిబాబు, రమేష్, పద్మావతి, సత్యవతి, సర్పంచులు అనురేఖ, నరసింహరాజు పాల్గొన్నారు.

క్రీడల్లో మెరికలు..

నెట్‌బాల్‌లో రాష్ట్రస్థాయిలో రాణింపు

న్యూస్‌టుడే, పుత్తూరు

నేడు విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నారు.. అటు పాఠశాలకు, ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు తెస్తున్నారు.. పాఠశాల స్థాయిలోనే రాష్ట్ర స్థాయి ప్రతిభ చూపుతున్నారు పుత్తూరు తమిళ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు.. తద్వారా అందరి ప్రశంసలు అందుకుని దిగ్విజయంగా ముందుకు సాగుతున్నారు.

ఆసక్తితో ముందుకు..

పుత్తూరు పట్టణం గేటుపుత్తూరులోని కొత్త వీవర్స్ కాలనీకి చెందిన కవిత కూతురు దీపిక పదో తరగతి విద్యార్థిని. తల్లి చేనేత కార్మికురాలు. బాల్యం నుంచి క్రీడలపై ఆసక్తి. దీంతో తల్లి ప్రోత్సాహంతో చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తోంది. మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో జరిగిన నెట్‌బాల్ పోటీల్లో తన ప్రతిభ ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతగా నిలిచింది. ఇటీవల విజయవాడ పటమట క్రీడా మైదానంలో జరిగిన పోటీల్లో తన ఆటతో అందరినీ ఎంతో ఆకట్టుకుంది. భవిష్యత్తులో నెట్‌బాల్ పోటీల్లో జాతీయ స్థాయిలో రాణించాలనేది తన లక్ష్యమని చెబుతోంది.

చదువుతో పాటు..

సత్యవేడు మండలం ఆరూరుకు చెందిన సంతోష్ పదో తరగతి చదువుతున్నాడు. తండ్రి ప్రభు జేసీబీ డ్రైవర్. తల్లి సురేఖ గృహిణి. ఈ విద్యార్థికి క్రీడలంటే మక్కువ. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి నియోజకవర్గ, జిల్లా స్థాయిలో జరిగిన నెట్‌బాల్ పోటీల్లో విజేతగా నిలిచాడు. విజయవాడ పటమటలో జరిగిన అండర్-17 నెట్‌బాల్ పోటీల్లో మెరుగైన ఆటతీరుతో ఔరా అనిపించుకున్నాడు. జాతీయ స్థాయిలో పతకం సాధించి తల్లిదండ్రులకు బహుమతిగా ఇవ్వాలనేది తన ధ్యేయమంటున్నాడీ విద్యార్థి.

పతకంపైనే గురి..

గేటు పుత్తూరులోని శీలకారివీధికి చెందిన నేత్ర 9వ తరగతి విద్యార్థిని. తండ్రి కోదండం మరమగ్గ కార్మికుడు, తల్లి ఎల్లమ్మ గృహిణి. నేత్ర చిన్ననాటి నుంచి క్రీడలపై పట్టు సాధించి నెట్‌బాల్‌లో రాణించి ఇటీవల రాష్ట్రస్థాయికి ఎంపికైంది. రాష్ట్ర స్థాయిలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో జరిగే పోటీల్లో తన ప్రతిభ నిరూపించుకుంటానని చెబుతోంది.

నిర్మలంగా ఆడుతూ..

రెడ్డిగుంట వీధికి చెందిన తారాచంద్, విజయలక్ష్మి దంపతుల కుమారుడు నిర్మల్ 9వ తరగతి చదువుతున్నాడు. క్రీడలంటే ఇష్టం. నెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో జరిగే పోటీల్లో జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ పోటీల్లో తన ప్రతిభ చూపి జిల్లాకు పేరు తెస్తానని చెబుతున్నాడు.

వైకాపా సంతకాల సేకరణ.. చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: వైద్య కళాశాలల పీపీపీ విధాన అమలు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరుతూ కోటి సంతకాల సేకరణలో భాగంగా శనివారం వైకాపా లీగల్‌సెల్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఎదుట సంతకాల సేకరణ చేపట్టారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి విజయానందరెడ్డి, డిప్యూటీ మేయరు చంద్రశేఖర్, లీగల్‌సెల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వలసలు నివారించాలి.. శ్రీరంగరాజపురం, న్యూస్‌టుడే: ఉపాధి పనులు పెంచి కూలీల వలసలు పూర్తిగా నివారించాలని డ్వామా పీడీ రవికుమార్ ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. కొత్తపల్లెమిట్ట గ్రామ సచివాలయంలో శనివారం జరిగిన ఉపాధి గ్రామసభలో మాట్లాడారు. ఏపీవో లలితకుమారి, సర్పంచి ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి జ్యోత్స్న పాల్గొన్నారు.

విత్తనాలు ఇవ్వాలి.. పుత్తూరు: రైతులకు రాయితీపై వేరుసెనగ విత్తనాలు వెంటనే ఇవ్వాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి హేమలత డిమాండ్ చేశారు. తడుకు, తొరూరు, పైడిపల్లి గ్రామాల్లో రైతులను కలిసి మాట్లాడారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

రక్తదానం మిన్న.. పుత్తూరు, న్యూస్‌టుడే: అన్ని దానాల్లో రక్తదానం మిన్న అని రక్షణ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శిల్ప పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీవిద్య డిగ్రీ కళాశాలలో శనివారం ఫౌండేషన్ బ్లడ్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్ బ్యాంక్, కళాశాల ఎన్ఎస్ఎస్ టీమ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానం చేసిన విద్యార్థులకు ధ్రువపత్రాలు ఇచ్చారు. కళాశాల ఛైర్మన్ ఉమామహేశ్వర్, ప్రిన్సిపల్ మాణిక్యం, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ గోపీ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మురగవేల్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ.. పెనుమూరు: గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీపీ హేమలత కోరారు. ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం జరిగిన మండల సమావేశంలో ఆమె మాట్లాడారు. చింతపెంట ఎంపీటీసీ సభ్యుడు సుబ్రహ్మణ్యంరెడ్డి మాట్లాడుతూ కత్తిరెడ్డిపల్లె పంచాయతీ కార్యదర్శి.. పంచాయతీ రికార్డులు సంబంధం లేని వ్యక్తులకు చూపుతున్నాడని, తాము అడిగితే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడన్నారు. దీనిపై ఇరువురి మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. పెనుమూరు-నేంద్రగుంట రోడ్డుకు ఇరువైపులా కోతకు గురై ప్రమాదకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వీటి మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాలని కోరారు. సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీనివాసులు, జడ్పీటీసీ సభ్యుడు దొరస్వామి, ఎంపీడీవో నీలకంఠేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కోదండన్ పాల్గొన్నారు.

కార్మికుల హక్కులు కాలరాయొద్దు.. పుత్తూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులు కాలరాస్తోందని వామపక్ష నాయకులు వెంకటేష్, మహేష్ పేర్కొన్నారు. కార్వేటినగరం రోడ్డు కూడలిలో ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు శనివారం నిరసన తెలియజేశారు. వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులు హరిస్తూ వారి కోసం నాలుగు లేబర్ కోడ్‌లు అమలు చేస్తున్నట్లు కేంద్రం చెప్పడం దారుణమన్నారు. నాయకులు చంద్రబాబు, విజయ్, చంద్రశేఖర్, రమేష్, రమణ, శివ, బాషా తదితరులు పాల్గొన్నారు.

భర్త కనిపించడం లేదని ఫిర్యాదు.. నింద్ర: కావనూరుకు చెందిన తేజ(25)కు రెండేళ్ల క్రితం వివాహమైంది. అతడు కుటుంబీకులతో గొడవపడి ఇంటి నుంచి నెలరోజుల క్రితం వెళ్లి మళ్లీ తిరిగిరాలేదు. దీంతో అతడి భార్య లిఖిత శనివారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామని ఎస్సై మల్లికార్జున తెలిపారు.

రిగ్గు యంత్రం స్వాధీనం.. బంగారుపాళ్యం: గుంతూరు అటవీ ప్రాంతంలో అక్రమంగా కట్టడపు రాయి(గునాతం) కొట్టేందుకు వినియోగించే రిగ్గు యంత్రం, ఓ ట్రాక్టరును స్వాధీనం చేసుకున్నామని మండల అటవీ సెక్షన్ అధికారి మోహన్‌మురళీ శనివారం తెలిపారు. సమాచారాన్ని రేంజర్ పట్టాభికి చెప్పామని, విచారణ చేపట్టారన్నారు.

మద్యం.. పాలసముద్రం, న్యూస్‌టుడే: శ్రీబొమ్మరాజుపురానికి చెందిన గోపాల్ అక్రమంగా గ్రామ కూడలి వద్ద మద్యం విక్రయిస్తుండగా దాడి చేసి అతడి నుంచి 20 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

మాట్లాడుతున్న మునీశ్వర్‌రెడ్డి, బంగారు మురళి

బకాయిలు చెల్లించకుంటే ఆందోళన తీవ్రతరం

గంగాధర నెల్లూరు, న్యూస్‌టుడే: గుజ్జు పరిశ్రమలు మామిడి రైతులకు బకాయిలు ఈ నెలాఖరు లోగా చెల్లించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని జిల్లా మామిడి రైతుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మునీశ్వర్‌రెడ్డి, బంగారు మురళి హెచ్చరించారు. శనివారం వారు జీడీనెల్లూరులో సమన్వయ కర్తలు త్యాగరాజారెడ్డి, సందీప్ అధ్యక్షతన మామిడి రైతులతో కలిసి మాట్లాడారు. టన్నుకు రూ.4 వేలు ఇస్తామన్న హామీని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకున్నా, గుజ్జు పరిశ్రమలు టన్నుకు ఇస్తామన్న రూ.8 వేలు ఇప్పటివరకు ఇవ్వకపోవడం దారుణమన్నారు. నెలాఖరు లోగా ప్రభుత్వం గుజ్జు పరిశ్రమలతో చర్చలు జరిపి బకాయిలు విడుదల చేయకపోతే కలెక్టరేట్, గుజ్జు పరిశ్రమలను ముట్టడిస్తామన్నారు.

ప్రత్యేక ఆహ్వానితుడిగా మొహిద్దీన్ అలీ



చిత్తూరు (క్రీడలు): జనతాదళ్(ఎస్) జాతీయ కార్యవర్గ సమావేశానికి ఏపీ నుంచి ప్రత్యేక ఆహ్వానితుడిగా మొహిద్దీన్ అలీ ఎంపికయ్యారు. రాష్ట్ర యువ జనతాదళ్ అధ్యక్షుడైన మొహిద్దీన్ అలీ జాతీయ సమావేశంలో ఏపీలో పార్టీ అభివృద్ధిపై ప్రసంగించనున్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Limited, Chittoor Branch issued the following notice to the general public. My client intends to grant loan K.Nagaraju S/o K.Arjunan residing at D.No.28-471, Guruswamy Naidu Colony, Ganganapalle, Chittoor Town, Chittoor Mandal, Chittoor District mortgaging the below schedule mentioned property as security by way of equitable mortgage. As such if any one has any claims. Objections, Charges or mortgages. Sale agreements, Counter attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 days from the date of this notice, otherwise matter objections will not bind on my client in this regard.

SCHEDULE OF THE PROPERTIES

Chittoor District, Chittoor Sub District, Chittoor Mandal, Chittoor Municipal Corporation, No.72 Chittoor village accounts S.No. 147-2 total extent Ac.0.11 cents of land located in Guruswamy Naidu colony/Ganganapalli D.No.28-473 on the western side vacant house site, Bounded on **East:** Road **West:** Site of T.Ammakannamma @ G.Kannamma and others **North:** Site of D.Mary **South:** Site of Kanchana In this East to west 25 feet or 7.600 meters North to South 14 feet or 4.256 meters of 350 Sq. feet or 38.88 Sq. Yards of vacant site.

K.PRAVEEN, ADVOCATE, CHITTOOR 9550134756

(c) eenadu

పలమనేరు
•పలమనేరు •కుప్పం •పుంగనూరు

శిక్షణ సద్వినియోగం చేసుకోండి

సోమల, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంపై ఇస్తున్న శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ శివకుమార్, డీసీఎం వాసు, ఏవో సుధాకర్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. నంజంపేట పంచాయతీ సరస్వతీపురంలో యువ రైతు మహేష్ ప్రకృతి వ్యవసాయంతో సాగు చేసిన పంటలను పరిశీలించారు.

పంటలు పరిశీలిస్తున్న అధికారులు

జిల్లా అంతటా వర్షం

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: అల్పపీడన ప్రభావంతో శుక్రవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా వర్షం కురిసింది. సదుం 21.2, రొంపిచెర్ల 20.2, సోమల 16.8, గంగవరం 16.6, శాంతిపురం 12.4 మి.మీటర్లు కురవగా.. మిగిలిన మండలాల్లో చిరుజల్లుల వర్షపాతం నమోదైంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని తహసీల్దారు వీధిలో కాలువలను అపరిశుభ్రంగా ఉన్నాయి. దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. **- శేఖర్**

సమాధానం: సిబ్బంది పంపి కాలువలు శుభ్రం చేయిస్తాం. **- ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్**

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పురపాలిక పరిధిలోని అమరావతి కాలనీ సమీపంలో నిర్మించిన జగనన్న కాలనీలో మురుగు కాలువలు లేకపోవడంతో రోడ్డుపైనే మురుగు నిల్వ ఉంటోంది. **- కుమార్, కుప్పం**

సమాధానం: మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసరావు, కమిషనర్**

బహుమతులు సాధించారు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని బ్రహ్మర్షి ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం 'ప్రతిభా పాటవ పోటీలు' నిర్వహించారు. విద్యార్థులపై చరవాణి ప్రభావం అంశంపై వక్తృత్వ పోటీలు చేపట్టారు. దీప్తి రాయల్(8వ తరగతి), శశికుమార్(9వ తరగతి), రాకేష్ (10వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. ప్రధానోపాధ్యాయిని తేజ బహుమతులు పంపిణీ చేశారు.

ప్రసంగిస్తున్న విద్యార్థి, బహుమతులు అందుకున్న విద్యార్థులు

స్వచ్ఛ పురపాలికకు.. మేం సిద్ధం..!

పుంగనూరు, న్యూస్‌టుడే: పుంగనూరులో పారిశుద్ధ్యం మెరుగునకు పురపాలకశాఖ చర్యలు ముమ్మరం చేసింది. ఈ ఏడాది ఉత్తమ ర్యాంకు లక్ష్యంగా సిబ్బంది కృషి చేస్తున్నారు. గత అనుభవాల దృష్ట్యా పాఠాలు నేర్చుకుని తప్పిదాలకు తావులేకుండా వందశాతం పారిశుద్ధ్యం కోసం కార్యాచరణ రూపొందించుకుని ముందుకెళ్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఏటా నగరాలు, పట్టణాల్లో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై సర్వే నిర్వహిస్తూ ర్యాంకులు ఇస్తోంది. పట్టణంలో అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహిస్తున్నారు. రోడ్లు, కాలువల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రజలను భాగస్వాములు చేయడంతో అన్నివర్గాల వారిలో మార్పు వస్తోంది.

ఏడేళ్లలో పురపాలికకు వచ్చిన రాష్ట్రస్థాయి ర్యాంకులు ఇలా..

సంవత్సరం	ర్యాంకు
2018	14
2019	11
2020	3
2021	3
2022	3
2023	7
2024	7

మేలుపట్ల చెరువు కాలువలో చేపట్టిన పారిశుద్ధ్య పనులు

చెత్తసేకరణలో మార్పులు..

పట్టణంలో పారిశుద్ధ్యం నిర్వహణలో మార్పు తెచ్చారు. పట్టణంలోని 31 వార్డులను ఐదు జోన్లుగా విభజించి జోన్‌కు ఒక మేస్త్రీని ఏర్పాటు చేశారు. పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాల కోసం ఏడు ట్రాక్టర్లు, రెండు టిప్పర్లు, 36 తోపుడు బండ్లు అందుబాటులో ఉంచారు. 34 డంపర్లు, చెత్త సేకరణ కేంద్రాల ద్వారా రోజూ 23.5టన్నుల చెత్త సేకరణ జరుగుతోంది. పారిశుద్ధ్య కార్మికుల పనితీరు పర్యవేక్షణకు కార్యదర్శులతో పాటు పర్యవేక్షకులను ఏర్పాటు చేశారు. నిత్యం వార్డు విజిట్‌లో కమిషనరు మధుసూదనరెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలనతో పాటు స్థానికుల అభిప్రాయాలు సేకరించి అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేస్తున్నారు.

మెరుగైన ర్యాంకు సాధనే లక్ష్యం

పట్టణ ప్రజలు, పారిశుద్ధ్య విభాగం సిబ్బంది సమష్టి సహకారంతో ఈ ఏడాది మెరుగైన ర్యాంకు సాధించడమే లక్ష్యం. నిత్యం పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రధాన కాలువల్లో సైతం మురుగు నిల్వకుండా పనులు చేస్తున్నాం. ప్లాస్టిక్ విక్రయాలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టి కేసులు రాస్తున్నాం.
- మధుసూదనరెడ్డి, కమిషనరు, పుంగనూరు

కాలనీల్లో శుభ్రత పనులు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో పరిసరాలను మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేశారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని 'మేమున్నాం మీకు తోడుగా' లో వార్త రావడంతో అధికారులు స్పందించారు. **గుడుపల్లె:** మిట్టూరులో శుద్ధజలం కేంద్రం వద్ద అధికారులు పరిసరాలను శుభ్రం చేయించారు. **పుంగనూరు గ్రామీణ:** మండలంలోని నాయకరాళ్లపల్లెలో మురుగు కాలువలు, రోడ్లపై ఉన్న వ్యర్థాలను తొలగించారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు రాజుపల్లె విద్యార్థి

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు రాజుపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి చరణ్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు జనార్ధన్ రెడ్డి, పీడీ అన్నాదొరై తెలిపారు. దుర్గసముద్ర జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో అండర్-14 బాలబాలికల వాలీబాల్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు జరిగాయి. చరణ్ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

చరణ్

పెట్రోలు బంకు ఎదుట వాహనదారుల ఆందోళన

సోమల, న్యూస్‌టుడే: నంజంపేట మార్గంలో ఓ పెట్రోల్ బంకు ఎదుట వాహనదారులు శనివారం ఆందోళన చేశారు. దుకాణంలో పెట్రోలు పట్టించుకుని కొద్ది దూరం వెళ్లాక వాహనాలు మొరాయించడంతో... పెట్రోలు తీసి చూశారు. నీళ్లు కలిసి ఉండటంతో వాపోయారు. నిర్వాహకులను ప్రశ్నించడంతో కొంత మందికి డబ్బులు చెల్లించారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

మాక్ అసెంబ్లీకి ఎంపిక

పలమనేరు: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో చేపట్టే మాక్ అసెంబ్లీకి కొలమాసనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదివే విష్ణువర్ధన్ ఎంపికయ్యాడు. విద్యార్థిని ఉపాధ్యాయులు శనివారం అభినందించారు.

నాయనూరులో.. ✦ పెద్దవంక చెక్‌డ్యాంలో బోటులో ప్రయాణిస్తున్న నారా భువనేశ్వరి

వలసల నిర్మూలనే ముఖ్యమంత్రి ధ్యేయం

కుప్పం గ్రామీణ, కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పంలో వలసల నిర్మూలనే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. కుప్పం మండల పరిధి పెద్దవంక, నాయనూరు, దాసేగానూరు గ్రామాల్లో శనివారం జరిగిన సమావేశాల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు. కుప్పానికి 3 వేల కోట్ల పెట్టుబడితో పరిశ్రమలు వస్తున్నాయని, తద్వారా బయటి ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా ఇక్కడే 30 వేల ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ✦ పెద్దవంకలోని కనకనాచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, పీఎంకే ఉడా చైర్మన్ సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ✦ వన్నెకుల క్షత్రియ నియోజకవర్గ యువత అధ్యక్షుడు సతీష్ కుమార్, సత్య దంపతుల ద్వితీయ కుమార్తెకు నారా భువనేశ్వరి నామకరణం చేశారు.

అర్హులను గుర్తించాలి

రామకుప్పం: పీఎం ఆవాస్ యోజన పథకం కింద లబ్ధిదారులను గుర్తించి ఈ నెల 30 లోగా దరఖాస్తులు పూర్తి చేయాలని ఎంపీడీవో లక్ష్మీకాంత్ తెలిపారు. శనివారం కూటమి నాయకులతో కలిసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు వెంకటరమణ, మండల మాజీ అధ్యక్షుడు ఆనందరెడ్డి, నాయకులు సత్యేంద్ర శేఖర్, రఘు పాల్గొన్నారు.

లక్ష్యసాధనలో కఠోర శ్రమ

పలమనేరు, న్యూస్‌టుడే: విద్యార్థులు తమ లక్ష్యసాధనలో ఎంతో కఠోరంగా శ్రమిస్తున్నారని కమిషనర్ ఎన్వీరమణారెడ్డి అన్నారు. పట్టణంలోని మదర్‌థెరిసా కళాశాలలో శనివారం జాబ్‌మేళా నిర్వహించారు. ఈ మేళాకు 21 కంపెనీలు వచ్చాయని కళాశాల అకడమిక్ డైరెక్టర్ రాజేంద్రరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్ సునీల్ పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారు పేరు ఎన్‌సీసీ

పుంగనూరు గ్రామీణ, పలమనేరు, న్యూస్‌టుడే: యువతలో దేశభక్తి, క్రమశిక్షణను పెంపొందించడం ఎన్‌సీసీ లక్ష్యమని వైస్ ప్రిన్సిపల్ రాజశేఖర్ తెలిపారు. స్థానిక శుభారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ముందస్తు ఎన్‌సీసీ డేను నిర్వహించారు. విశ్రాంత డీఎస్పీ సుకుమార్‌బాబు మాట్లాడుతూ.. ఎన్‌సీసీ విద్యార్థులు సామాజిక సేవ అయిన రక్తదాన శిబిరాలు, విపత్తు నిర్వహణ తదితర కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. ఎస్సై రమణ, అధ్యాపకులు శ్రీనివాస్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపల్ రాజశేఖర్

బకాయిలు చెల్లించకుంటే ఆందోళన తీవ్రతరం

గంగాధర నెల్లూరు, న్యూస్‌టుడే: గుజ్జు పరిశ్రమలు మామిడి రైతులకు బకాయిలు ఈ నెలాఖరు లోగా చెల్లించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని జిల్లా మామిడి రైతుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మునీశ్వర్‌రెడ్డి, బంగారు మురళి హెచ్చరించారు. శనివారం వారు జీడీనెల్లూరులో సమన్వయకర్తలు త్యాగరాజారెడ్డి, సందీప్ అధ్యక్షతన మామిడి రైతులతో కలిసి మాట్లాడారు. ఒక్కొక్క రూ.4 వేల హామీని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకున్నా, గుజ్జు పరిశ్రమలు టన్నుకు ఇస్తామన్న రూ.8 వేలు ఇప్పటివరకు ఇవ్వకపోవడం దారుణమన్నారు. నెలాఖరు లోగా ప్రభుత్వం గుజ్జు పరిశ్రమలతో చర్చలు జరిపి బకాయిలు విడుదల చేయకపోతే కలెక్టరేట్, గుజ్జు పరిశ్రమలను ముట్టడిస్తామన్నారు.

మాట్లాడుతున్న మునీశ్వర్‌రెడ్డి, బంగారు మురళి

75 మందికి నేత్ర పరీక్షలు

పుంగనూరు, న్యూస్‌టుడే: పుంగనూరులో విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 75 మందికి నిపుణుడు మురళీకృష్ణ పరీక్షలు చేశారు. 30 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేసినట్లు చెప్పారు. వీరిని చెన్నై శంకర నేత్రాలయానికి తీసుకెళ్తామన్నారు. సంఘ నాయకులు చెంగారెడ్డి, మునస్వామి మొదలియార్, వెంకటపతి, దిలీప్ ఉన్నారు.

పరీక్షలు చేస్తున్న వైద్య నిపుణుడు మురళీకృష్ణ

పంటలపై ఏనుగుల దాడులు

రామకుప్పం: ఒక్కడి చేసిన దాన్యాన్ని ఏనుగులు తొక్కి నాశనం చేసిన ఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. 15 రోజులుగా నుంచి మండలంలోని ననియాల, ననియాల తండా, పీఎంకే తండా, జీడిమకులపల్లి, పాలరేవు గడ్డ, లక్ష్మీపురం తదితర గ్రామాల్లో పంటలపై జంట ఏనుగులు వరుస దాడులు చేస్తున్నాయి. శుక్రవారం రాత్రి కూడా పలువురి రైతులకు చెందిన పంటను నాశనం చేశాయి.

పరికరాలకు లబ్ధిదారుల ఎంపిక

చౌడేపల్లె, న్యూస్‌టుడే: దివ్యాంగులకు సహాయ పరికరాలు ఇచ్చేందుకు ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లీలామాధవి తెలిపారు. సదుంలో శిబిరం ఉంటుందన్నారు. పుదిపట్ల నుంచి తిరుమణపల్లె, ఎ.కొత్తకోట, దాదేపల్లె, చారాల మీదుగా ఒక బస్సు, 29ఏ చింతమాకులపల్లె, చౌడేపల్లె మార్గంలో, దిగువపల్లె, కొండామర్రి గ్రామాల మీదుగా 3 బస్సులు సదుం వరకు అందుబాటులో ఉంచామన్నారు.

రూ.50 కిలో టమాటా

❖ **క్రమేణా పెరుగుతున్న ధరలు**

టమాటా ధరలు 15 రోజులుగా పెరుగుతున్నాయి. శనివారం 15 కిలోల టమాటా పెట్టె రూ.600 నుంచి రూ.750వరకు ధర పలికింది. పుంగనూరు మార్కెట్‌కు 58, పలమనేరుకు 15, వి.కోటకు 4.5టన్నుల టమాటాలు వచ్చాయి. అనకాపల్లె, వైజాగ్, చెన్నై, తిరుచ్చి, మధురై తదితర పట్టణాల నుంచి వ్యాపారులు రావడంతో ధరలకు రెక్కలొచ్చాయి. వర్షాలతో ఎక్కువ విస్తీర్ణంలో తోటలు సాగుకు నోచుకోలేదు. సాగు చేసిన తోటల్లో సైతం పూత, పిందెలు రాలిపోయాయి. దీంతో పంటలు దెబ్బతినడం, దిగుబడులు పడిపోవడంతోనే ధరలు పెరుగుతున్నట్లు వ్యాపారులు పేర్కొంటున్నారు.
- న్యూస్‌టుడే, పుంగనూరు

పుంగనూరు మార్కెట్‌లో టమాటాలను ఎగుమతికి సిద్ధం చేస్తున్న కూలీలు

అసలే మలుపు.. అక్కడే గోతులు

ముంబయి- చెన్నై జాతీయ రహదారి నుంచి పిచ్చిగుండ్లపల్లెకు వెళ్లే మలుపులో గోతులు ఏర్పడ్డాయి. నిత్యం వాహనాల రాకపోకలతో ఈ ప్రాంతం రద్దీగా ఉంటుంది. దీంతో పలువురు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటోల దారుణంగా మారింది. **- న్యూస్‌టుడే, పుంగనూరు**

పొంచి ఉన్న ప్రమాదం

పుంగనూరు- రామసముద్రం మార్గంలో పుంగమ్మ చెరువు కట్టపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. ఈ వంతెన రక్షణ గోడ ఓ వైపు పడిపోగా, మరో వైపు దెబ్బతింది. వాహనాల తాకిడి ఎక్కువగా ఉండటంతో ఈ మార్గంలో పాదచారులు పక్కకు రావాలంటే భయపడుతున్నారు. వాహనదారులు ఏమరుపాటుగా ఉంటే ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయి.
- న్యూస్‌టుడే, పుంగనూరు

పాలిటెక్నిక్ విద్యార్థులకు శిక్షణ

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పంలోని డాక్టర్ వై.సి.జేమ్స్ యెన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు శనివారం నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపల్ రామకృష్ణరావు తెలిపారు. గ్లోబర్ స్కాలర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణలో వివిధ వృత్తి నైపుణ్యాలను వివరించారు. అధ్యాపకులు మహేంద్ర, కిషోర్‌కుమార్, అమరనాథ్, లక్ష్మణ్, జాఫర్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), భీమవరం
O.S.No. 157/2025

Between:
నాగిడి శేషగిరిరావు, S/o. నరసింహస్వామి, aged 58 years, Business, కుముదవల్లి, పాలకోడేరు మండలం, W.G.Dt., A.P. ... వాది
A.దామోదర్, S/o. కృష్ణయ్య, age 42 years, గొడ్లవారిపల్లి శివారు యర్రటివారి పల్లి, సొడం మండలం, చిత్తూరు జిల్లా, A.P. ... ప్రతివాది

పై నెంబరు దావాలో (A.దామోదర్ గారు) ప్రతివాది అయివున్నారు. ఈ వాది ప్రోనోట్ బాకీ వసూలు నిమిత్తము మీపై దావా వేసియున్నారు. సదరు దావాలో ప్రతివాది అయిన మీరు కోర్టులో హాజరు నిమిత్తము ది. 28-11-2025 సం॥ము తేదీన ఉదయం 10.30 గంటలకు కోర్టులో మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరుకావలెను. లేనియెడల మిమ్ములను పరోక్షమందు సదరు దావా తీర్మానించబడును.
భీమవరం సం/- **బొక్కా దామోదరరావు,** అడ్వకేట్,
18-11-2025 భీమవరం, సెల్: 94408 36045

తెదేపాలో చేరిన నాయకులు

మైనార్టీలకు అధిక ప్రాధాన్యం

వి.కోట, న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన వైకాపా ఉప సర్పంచి అక్మల్, ఎంపీటీసీ సెగ్మెంట్-2 రిజ్వాన, వైకాపా నాయకుడు ఏకే ఖలీల్‌తోపాటు ఆయన అనుచరులు ఎమ్మెల్యే సమక్షంలో తెదేపాలో చేరారు. * 33-11కేవీ లింగాపురం సబ్‌స్టేషన్, పేర్నంబట్టు జాతీయ రహదారి నుంచి సుద్దులకుప్పం, గొల్లపల్లె మీదుగా ఎస్.బండపల్లె వరకు రూ.1.10కోట్ల వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్డుకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు రంగనాథ్, రామచంద్రనాయుడు, రాంబాబు, ప్రధాప్,విశ్వనాథ్, విద్యుత్తుశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆక్రమణకు యత్నం

చౌడేపల్లె, న్యూస్‌టుడే: పొలానికి కంచెగా నాటిన రాతికూసాలను తొలగించి ఆమినిగుంట పంచాయతీ నూనెముద్దనపల్లెకు చెందిన కొందరు ఆక్రమించడానికి యత్నించారని పరికిదొన పంచాయతీకి చెందిన ప్రకాష్ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు.

వార్డు కమిటీల ఎన్నిక ఏకగ్రీవం

పుంగనూరు, న్యూస్‌టుడే: పుంగనూరు పట్టణంలో నాలుగు రోజులుగా తెదేపా సంస్థాగత ఎన్నికలు నిర్వహించి 28 వార్డు కమిటీలను ఎంపిక చేసినట్లు పరిశీలకులు మహేష్‌యాదవ్, అశోక్ తెలిపారు. శనివారం 30వ వార్డులో జరిగిన సమావేశంలో మాట్లాడారు. పార్టీ బలోపేతానికి కృషి చేసే వారికి గుర్తింపు లభిస్తుందన్నారు. మిగిలిన వార్డుల్లో కమిటీలను మూడు రోజుల్లో నియమిస్తామన్నారు. నాయకులు ప్రకాశ్, మధుసూదన రాయల్, చక్రపాణి, రమణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు మహేష్‌యాదవ్

రెండో రోజు సంస్థాగత ఎన్నికలు

కల్లూరు, న్యూస్‌టుడే: పులిచెర్ల మండలంలో తెదేపా సంస్థాగత ఎన్నికలు రెండో రోజు శనివారం జరిగాయి. ఎన్నికల పరిశీలకులు రామకృష్ణమాచారి, రామనాథంనాయుడు, ధనంజయనాయుడు ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. గడ్డంవారిపల్లె, రేణుమాకులపల్లె, కావేటిగారిపల్లె, రాయవారిపల్లె, నన్నూరివారిపల్లె, మంగళంపేట, పాళెం, వెంకటదాసరిపల్లె, కల్లూరు పంచాయతీల్లో కమిటీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, అనుబంధ సంఘాల కమిటీలను ఏర్పాటు చేశారు. నాయకులు ముల్లంగి వెంకటరమణ, కుమార్‌రెడ్డి, రమేష్, రమేష్, అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు.

కమిషనరుకు వినతిపత్రం అందజేత

పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని మేలుపట్లలోని ప్రభుత్వ గిరిజన బాలికల సంక్షేమ పాఠశాల చుట్టూ పారిశుద్ధ్య పనులు చేపట్టాలని బంజార సంఘం నాయకులు కమిషనరు మధుసూదనరెడ్డికి శనివారం వినతిపత్రం అందించారు. భవనం చుట్టూ మురుగు ఉండటంతో దోమలు వృద్ధి చెందుతున్నాయన్నారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మునీంద్ర నాయక్, నాయకులు శంకర్‌నాయక్, నాగరాజనాయక్, రవీంద్రనాయక్ పాల్గొన్నారు.

కమిషనరు మధుసూదనరెడ్డికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి పూజలు

సదుం, న్యూస్‌టుడే: గొంగివారిపల్లె పంచాయతీ రాజీవ్‌నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శనివారం పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

సోలార్ కంచె ఏర్పాటుకు ప్రతిపాదనలు

పలమనేరు, న్యూస్‌టుడే: ఏనుగులను నిలువరించడానికి అదనంగా మరో 9 కి.మీ దూరం సోలార్ కంచె ఏర్పాటు చేయనున్నట్లు చిత్తూరు డీఎఫ్‌వో శ్రీనివాసులు తెలిపారు. శిబిరంలో ఏనుగులకు ఇస్తున్న వసతులతో పాటు ఆహార విషయాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే 9 కి.మీ దూరం అడవిలో సోలార్ కంచె నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు చెప్పారు. మరో 9 కి.మీ దూరానికి టెండర్లు పిలిచామని వివరించారు. ఇంకా రామకుప్పం ప్రాంతంలో 5 కి.మీ కంచె ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేస్తున్నామన్నారు. సబ్‌డీఎఫ్‌వో వేణుగోపాల్, పలమనేరు ఎఫ్ఆర్వో నారాయణ పాల్గొన్నారు.

మ్యాప్‌ను పరిశీలిస్తున్న శ్రీనివాసులు

ఈ మురుగు తొలగదా..?

✦ **వాయిదా పడుతున్న సీవేజ్‌ప్లాంటు**

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చే మురుగు నీరు పెద్ద చెరువులో చేరుతుండటంతో పురవాసులు తీవ్ర సమస్య ఎదుర్కొంటున్నారు. ఆ నీరు ఎప్పుడూ చెరువులో నిల్వ ఉండటంతో దుర్వాసన భరించలేకున్నామని వాపోతున్నారు. దీని పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అయితే దానికి స్థలం ఎక్కడ ఏర్పాటు చేయాలనే విషయమై ఇంకా అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. ప్రభుత్వ స్థలమా, ప్రైవేటు స్థలమా అనే విషయమై నిర్ణయానికి రాలేదు.

చెరువు విస్తీర్ణం: 70 ఎకరాలు
ఆయకట్టు: వంద ఎకరాలు
మున్సిపల్ జనాభా : 53 వేలు
నివాసాలు : 22 వేలు
సీవేజ్ ప్లాంటుకు స్థలం: 1.5 ఎకరాలు
అంచనా వ్యయం: రూ. 9.5 కోట్లు
స్థలం అంచనా: రూ.4 కోట్లు

ఇదీ పరిస్థితి..

ప్రస్తుతం పలమనేరు మున్సిపల్ పరిధిలో స్థల సేకరణ కోసం అధికారులు యత్నిస్తున్నారు. ఇటీవల గుడియాత్తం రహదారిలో అగ్నిమాపక కేంద్రం సమీపంలోని మున్సిపల్ స్థలంలో ఈ ప్లాంటు పెట్టాలనుకున్నారు. అయితే పెద్ద చెరువు నుంచి మురుగును దాదాపు 2 కి.మీ దూరం తీసుకొస్తే తప్పా ఇక్కడకు చేరదు. దానికి పెట్టే ఖర్చుతో అక్కడ చెరువు సమీపంలోని ప్రైవేటు భూమిని కొనుగోలు చేయవచ్చని యోచిస్తున్నారు. ప్లాంటు ఏర్పాటు కోసం స్థలం ఎక్కడ అనే విషయాన్ని ఇంకా నిర్ణయించలేదని.. జిల్లా అధికారుల నిర్ణయం ప్రకారం స్థల సేకరణ చేస్తామని కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి తెలిపారు.

మురుగుతో నిండిన పెద్దచెరువు

శుభస్వీకరణ

శ్రీ పూతలపట్టు బాలగురుస్వామి పిళ్లై గారు
రిటైర్డ్ హెడ్‌మాస్టర్
మా హృదయ ఫలకాలపై చెక్కిన సజీవ శిల్పం మీ రూపం...
అనురాగానికి చిరునామా... మీ హృదయం మీరు వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శం...
నడిచిన ప్రతిదారి సదాశయం... చేరిన ప్రతి గమ్యం స్ఫూర్తి శిఖరం... మీరే మాకు మార్గదర్శి...
ప్రేమానురాగాలతో మా అందరికీ వెలుగునిచ్చి.. జీవనజ్యోతిగా ఆఖరి వరకుదారి చూపావు...
అలసి సొలసిపోయి.. విశ్రమించిన... మీ పాదాలకు మా హృదయనివాళులు అర్పిస్తూ...
తదుపరి శుభస్వీకరణ 23.11.2025 ఆదివారం
ఉ॥ 9.00 గంటలకు పైగా మా స్వగ్రామం పులిచెర్ల మండలం, బలిజపల్లి గ్రామం (మంగళంపేట)లో మా స్వగృహం నందు జరుగునని తెలియజేయడమైనది.
మీ జ్ఞాపకాలతో ముందుకు సాగుతూ... మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ...
భార్య: శ్రీమతి పి.పద్మావతి మరియు కుటుంబ సభ్యులు

(c) eenadu

పుష్పాలంకరణలో వెంకటేశ్వరుడు

కలియుగ దైవం.. కనువిందైన రూపం

వాడపల్లి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి క్షేత్రం ఏడు శనివారాల నోము ఆచరించే భక్తజనంతో కిటకిటలాడింది. తెల్లవారు జాము 3.30 గంటలకు సుప్రభాత సేవ, తొలి హారతితో ప్రారంభమైన దర్శనాలు రాత్రి 9 గంటల వరకు కొనసాగాయి. 50 వేల మంది స్వామివారిని దర్శించుకున్నట్లు అంచనా. వివిధ రుసుముల ద్వారా రూ.50 లక్షల ఆదాయం వచ్చింది. ఈవో(డీసీ) సూర్యచక్రధరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అందెల రవళి.. ఆనంద పరవశం అమలాపురం జడ్పీ హైస్కూల్ 150 ఏళ్ల ఉత్సవాలు, పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులు యుద్ధ విద్యలను ప్రదర్శించారు. కూచిపూడి నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. -న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

వీరనారి.. విజయ సూచిక

స్వాతంత్య్ర సమరయోధురాలు రాణి చెన్నమ్మ.. 1824 అక్టోబరు 23న బ్రిటిష్ సైన్యాన్ని ఓడించిన సందర్భంగా హైదరాబాద్ టంకశాల రూ.200 స్మారక నాణేన్ని విడుదల చేసింది. అమలాపురంలోని బూషయ్య అగ్రహారానికి చెందిన పుత్సా కామేశ్వరరావు ఈ నాణేన్ని రూ.5,550కు కొనుగోలు చేశారు. 35 గ్రాముల బరువు, 44 మిల్లీమీటర్ల వ్యాసం ఉన్న ఈ నాణెం 50 శాతం వెండి, 40 శాతం రాగి, నికెల్, జింక్ చెరో అయిదు శాతం ఉన్నాయి. -న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

సినిమా సొగసు.. కోనసీమ సొత్తు

దర్శకులు, నిర్మాతలను ఆకర్షిస్తున్న అందాలు

న్యూస్‌టుడే, అల్లవరం

కోనసీమలోని ఊళ్లు.. అందులోని ఇళ్లు.. గుడి.. బడి.. పంటచేలు.. పిల్ల కాలువలు.. వాగులు.. వంతెనలు ఇలా.. ఏ దృశ్యం చూసినా కనువిందే. అందుకే దశాబ్దాలుగా తరగని సినీ దర్శకులను ఆకర్షిస్తున్నాయి. హీరో ఎవరైనా.. సన్నివేశం ఏదైనా.. ఇక్కడ చిత్రీకరణ జరిగితే విజయం సాధిస్తుందని నమ్మకం చాలా మంది దర్శకులు, నిర్మాతల్లో ఉండటం విశేషం. అందుకే తమ సినిమాలో కనీసం ఒక పాటనైనా ఇక్కడ చిత్రీకరించాలని కోరుకుంటుంటారు.

అనుకూల అంశాలు..

● అల్లవరం మండలం గూడాలలో పురాతన మండువా లోగిళ్లు, కోడూరుపాడులో పాతకాలం నాటి పెంకుటిళ్లు, పచ్చని పంట పొలాలు సినిమా చిత్రీకరణకు అనుకూలంగా ఉంటున్నాయి. ● లొల్ల లాకుల వంటి ప్రధాన పంట కాలువ పక్కన ఉన్న ఖాళీ ప్రదేశాలు పాటల చిత్రీకరణకు ఎంతో రమణీయంగా ఉంటున్నాయి. ● అంతర్వేది నది సంగమం, దిండి, కేశనపల్లి సముద్ర తీరంలో అనేక అందమైన ప్రాంతాలు ఉన్నాయి.

పెదపట్నంలంకలో రాజీ సినిమా చిత్రీకరణలో భాగంగా ఆలయంలో పూజలు చేస్తున్న దర్శకుడు ప్రసాద్, కథానాయిక జయశ్రీ తదితరులు

అక్కినేని నుంచి అమీర్ ఖాన్ వరకు..

కోనసీమ ప్రాంతంలో అక్కినేని నాగేశ్వరరావు నుంచి బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ వరకు కథానాయకులుగా నటించిన సినిమా చిత్రీకరణలు జరిగాయి. ● గూడాలలో మండువాలోగిలి ఇంట్లో నాని మొదటి సినిమా అష్టా-చమ్మా, నితిన్ నటించిన శ్రీనివాస కళ్యాణం చిత్రీకరించారు. ● కోమరగిరిపట్నంలో బాలీవుడ్ నటుడు అమీర్‌ఖాన్- నాగచైతన్య కలిసి నటించిన లాల్ సింగ్ చద్దా చిత్రీకరణ పురాతన పెంకుటింట్లో జరిగింది. ● ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి, కూనవరం గ్రామాల్లో రాజ్‌తరుణ్ హీరోగా మొదటి సినిమా ఉయ్యాలా జంపాలా తీశారు. ● వరుణ్‌తేజ్ మొదటి సినిమాలో అమలాపురం, బోడసకుర్రు వైనతేయ వారధి కనిపిస్తుంది. ● ఆత్రేయపురం మండలం లొల్ల లాకుల వద్ద అనేక సినిమాలు చిత్రీకరించారు.

పర్యాటకాభివృద్ధి..

స్థానికంగా సినిమా చిత్రీకరణలు జరిగితే పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది. స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. వ్యాపారాలకు పునాది పడుతుంది. యువతకు సినీ అవకాశాలు పెరుగుతాయి.

రాష్ట్ర పండగగా సాయి శతజయంతి వేడుకలు

అమలాపురం కలెక్టరేట్: పుట్టపర్తి సత్యసాయిబాబా శతజయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. దీనిలో భాగంగా ఈనెల 23న అన్ని నియోజకవర్గాల కేంద్రాల్లోనూ, కలెక్టరేట్‌లో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో సత్యసాయి జీవిత బోధనలు, భక్తులకు చూపిన మార్గదర్శకాలను ప్రస్తావించడం జరుగుతుందన్నారు.

కొత్తగా 108 పోలింగ్ కేంద్రాలు

అమలాపురం కలెక్టరేట్: జిల్లాలో కొత్తగా 108 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు జేసీ నిశాంతి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో పోలింగ్‌కేంద్రాల సర్దుబాటుపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం జిల్లాలో 1644 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. కొత్తగా రామచంద్రపురం నియోజకవర్గంలో 8, ముమ్మిడివరంలో 39, అమలాపురంలో 29, రాజోలులో 5, పి.గన్నవరంలో 2, కొత్తపేటలో 15, మండపేటలో 16 కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించినట్లు చెప్పారు.

అమ్మ లేదని.. ఇక రాదని..

చిట్టితల్లి నీకు ఎలా చెప్పాలి..

తాళ్లరేవు, న్యూస్‌టుడే: అమ్మ ఆసుపత్రికి వెళ్లింది.. తమ్ముడితో తిరిగి వస్తుంది.. బుజ్జి బాబుతూ రోజూ ఆడుకుంటానని బంధువులతో చెబుతూ.. అయిదేళ్ల చిన్నారి గోవలక్ష్మి ఆశగా ఎదురుచూస్తోంది. అమ్మా కావాలంటూ ఇంటి బయట నిలబడి తల్లి కోసం ఎదురుచూస్తోంది. ఇంటి వద్ద సందడిగా ఉండటంతో ఏం జరిగిందో తెలియని ఆ పసిబిడ్డ నాన్నా.. అమ్మ ఎప్పుడు వస్తుందని తండ్రిని అడుగుతుంటే.. నీళ్లు నిండిన కళ్లతో ఆమెను హత్తుకుని రోదించడం తప్ప ఏం చెప్పాలో అతడికి తెలియడం లేదు. అమ్మ లేదని.. ఇక రాదని..

పెసింగి మల్లేశ్వరి

ఎలా చెప్పాలని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం గాడిమొగ పంచాయతీ చినవలసలకు చెందిన 8 నెలల గర్భిణి పెసింగి మల్లేశ్వరి (31) కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ గురువారం రాత్రి 11.30 మృతి చెందారు. ఆమెను ఈ నెల 14న వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు తీసుకెళ్లారు. అక్కడ ఇంజక్షన్ చేసిన కొద్దిసేపటి తర్వాత ఆమె మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. భర్త మల్లేశ్వరరావు సముద్రంపై చేపల వేట చేస్తారు. ఆమెకు తొలి కాన్పులో ఆడపిల్ల జన్మించింది. ఆమె ప్రస్తుతం ఒకటో తరగతి చదువుతోంది. మృతి చెందిన మల్లేశ్వరికి, భర్త మల్లేశ్వరరావుకు తల్లిదండ్రులు లేరు. తల్లిని కోల్పోయిన ఆ చిన్నారికి తండ్రే ఆధారం.

చినవలసలలో ఐదేళ్ల కుమార్తె గోవలక్ష్మితో తండ్రి మల్లేశ్వరరావు

డీజిల్.. అక్రమ డీల్

యానాం నుంచి భారీ ఎత్తున పక్కదారి

న్యూస్‌టుడే, ముమ్మిడివరం, అమలాపురం పట్టణం

కేంద్రపాలిత ప్రాంతం యానాం నుంచి సరిహద్దు జిల్లాలకు పెద్దఎత్తున డీజిల్, పెట్రోలు అక్రమ రవాణా యథేచ్ఛగా సాగిపోతోంది. ప్రధానంగా కోనసీమ మీదుగా.. పశ్చిమ గోదావరి జిల్లా వరకు ఇక్కడ పెట్రోలియం ఉత్పత్తులు తరలిస్తున్నారు. దీంతో రాష్ట్ర ఖజానాకు గండిపడుతుండగా.. అక్రమార్కులు రూ.కోట్లు సంపాదిస్తున్నారు.

అన్నంపల్లి టోల్‌ప్లాజా వద్ద డీజిల్ టిన్నులతో పట్టుబడ్డ ఆటో

సుంకం తక్కువ కావడంతో

కేంద్రపాలిత ప్రాంతమైన యానాంలో పెట్రోలు, డీజిల్‌పై సుంకం తక్కువగా ఉండడంతో అక్కడ ఆంధ్రప్రదేశ్ కంటే తక్కువకు పెట్రోలు, డీజిల్ లభిస్తోంది. లీటరుకు రూ.10-13 వరకు తేడా ఉండటంతో లక్షల లీటర్ల పెట్రోలు, డీజిల్ సరిహద్దులోని కోనసీమతో పాటు పశ్చిమగోదావరి, విజయవాడ సైతం తరలించి అక్రమాలకు పాల్పడుతున్నారు.

బంకుల నుంచి..

యానాంలోని పెట్రోలు బంకుల నుంచి భారీ టిన్నుల్లో డీజిల్, పెట్రోలను నింపి గోదావరిలో పడవలపై అక్రమ రవాణా సాగిస్తున్నారు. వీటిని గోదావరి, సముద్ర పరివాహక ప్రాంతాల్లో దిగుమతి చేసి అక్కడ నుంచి బయటకు తరలిస్తున్న పరిస్థితులు ఉన్నాయి.

ధరలు ఇలా.. (రూ.లలో)

ఇంధనం	కోనసీమ	యానాం	వ్యత్యాసం
డీజిల్	97.37	86.70	10.67
పెట్రోలు	109.54	96.87	12.67

కఠిన చర్యలు తీసుకుంటాం..

ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి డీజిల్, పెట్రోలు తరలిస్తున్న వాహనాలను పట్టుకుని సీజ్ చేస్తున్నాం. పడవలపై అక్రమ రవాణా జరిగినా ఉపేక్షించేది లేదు. అక్కడా నిఘా ఉంచాం.

- టీఎస్ఆర్‌కే ప్రసాద్, డీఎస్పీ, అమలాపురం

గత రెండేళ్లలో కేసుల వివరాలు(పరిమాణం: లీటర్లలో.. విలువ: రూ.లలో)

సంవత్సరం	కేసులు	డీజిల్	విలువ	పెట్రోలు	విలువ	వాహనాలు
2024	15	19,368	16,8,0174	120	11,629	13
2025	24	14,611	15,01,473	2138	2,07,220	24

సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తుగడ

పి.గన్నవరం, న్యూస్‌టుడే: సైబర్ నేరగాళ్లు జనాలను మోసం చేయడానికి కొత్తకొత్త పద్ధతులు అవలంబిస్తున్నారు. అపరిచిత వ్యక్తుల చరవాణులకు లింక్‌లు పంపి వారు ఓపెన్ చేయగానే హ్యాక్ అయ్యేలా చేస్తున్నారు. తద్వారా అందులో ఉన్న కాంటాక్ట్ నంబర్లను తమ అధీనంలోకి తెచ్చుకుంటున్నారు. ఇలాంటి ఘటనే పి.గన్నవరం మండలం బెల్లంపూడిలో చోటుచేసుకుంది. బాధితులు అప్రమత్తమై మోసం బారినుంచి బయటపడ్డారు. ఇందుకు సంబంధించి వివరాలిలా.. గ్రామానికి చెందిన చీకరమెల్లి దుర్గాప్రసాద్ చరవాణికి ఈ నెల 21న ఆర్టీవో చలాన్ పేరుతో ఒక లింక్ వచ్చింది. రవాణా శాఖకు సంబంధించినది అనుకుని ఓపెన్ చేశారు. అవతలి వ్యక్తి ఆధార్, ఇతర వివరాలు అడుగుతుండటంతో అనుమానంతో వెంటనే క్లోజ్ చేసేశారు. ఇంతలో ఆయన చరవాణిలో ఉన్న కాంటాక్ట్ నంబర్లకు ఆ లింక్ వెళ్లిపోయింది. సుమారు 800 మందికి వెళ్లిపోగా అందులో ఎంపీ హరీష్‌మాధుర్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు ఉన్నారు. పి.గన్నవరం హౌసింగ్ ఏఇ. బొంతు ఏడుకొండలు చరవాణికి కూడా వెళ్లిపోవడంతో ఆయన సైతం దానిని ఓపెన్ చేశారు. అవతల వ్యక్తి వివరాలు అడగుతుండటంతో వెంటనే తేరుకుని క్లోజ్ చేసినట్లు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేయడంతో శుక్రవారం సాయంత్రం 4 నుంచి శనివారం సాయంత్రం 6 గంటల వరకు చరవాణి తన అధీనంలో లేకుండా పోయిందన్నారు. చివరకు లింక్‌ను ఫార్మెట్ చేయాల్సి వచ్చిందన్నారు.

అధ్యక్షా.. మా మాటా వినండి

విద్యార్థులకు మాక్ అసెంబ్లీలో పాల్గొనే అరుదైన అవకాశం

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

జిల్లా నుంచి ఎనిమిది మంది విద్యార్థులకు అరుదైన అవకాశం దక్కింది. ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో నిర్వహించే మాక్ అసెంబ్లీలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గానికి ఒక విద్యార్థి చొప్పున ఎంపిక చేశారు. రాజ్యాంగానికి సంబంధించి వివిధ దశల్లో నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ చూపి సత్తాచాటారు. ఒక్కో నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే తరహాలో పాల్గొని మాట్లాడేందుకు సన్నద్ధమవుతున్నారు. జిల్లా నుంచి ఎన్.జెసికా(జడ్పీ హెచ్ఎస్- గొల్లవిల్లి), పి.కల్యాణి (జడ్పీ హెచ్ఎస్- నల్లూరు), వై.జోషిత(జడ్పీ హెచ్ఎస్-లక్ష్మీవాడ), ఎ.లోకేష్ కుమార్(జీహెచ్ఎస్-ఆలమూరు), పి.పుష్కర విఘ్నేష్ (జడ్పీ హెచ్ఎస్- సిరిపల్లి), వై.సహస్ర(జడ్పీ హెచ్ఎస్-కాజులూరు), ఎం.సన్నీ (జడ్పీ హెచ్ఎస్-కడలి), డి.మోహన్‌శ్రీ సత్యనారాయణ- (ఎస్ఐజీ ఎంపీఎల్ హెచ్ఎస్-రామచంద్రపురం) ఎంపికయ్యారు.

కల నెరవేరనుంది..

ప్రజా ప్రతినిధులు చట్టాలు చేసే చోటనే కూర్చొని మాట్లాడే అవకాశం వస్తుందని కలలో సైతం అనుకోలేదు. అసెంబ్లీలో కూర్చొని మాట్లాడే అవకాశం కల్పిస్తామని మంత్రి లోకేశ్ చెప్పిన నుంచి ఎలాగైనా నేను ఉండాలని భావించా. ఆ దిశగా ప్రయత్నించి విజయం సాధించా.

-ఎన్.జెసికా, 9వ తరగతి, జడ్పీహెచ్ఎస్, గొల్లవిల్లి

ఉత్కంఠగా ఉంది

ఈ పోటీల్లో విజయం సాధించడం ఎంతో సంతోషంగా ఉంది. అసెంబ్లీలో మాట్లాడే రోజు కోసం ఎదురు చూస్తున్నాం. ఉపాధ్యాయుల సూచనలతో పోటీల్లో విజయం సాధించా.

- పి.కల్యాణి, 8వ తరగతి, జడ్పీహెచ్ఎస్, నల్లూరు(మండపేట)

'పది'లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి: డీఈవో

మామిడికుదురు, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లాలోని అన్ని పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులతో నిలిచేలా ప్రణాళికాయుతంగా తీర్చిదిద్దాలని డీఈవో షేక్ సలీంబాషా ఆదేశించారు. మామిడికుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిరోజూ ప్రత్యేక అధ్యయన తరగతులను మరింత సమర్థంగా నిర్వహించాలన్నారు. ఈ నెలాఖరు నాటికి సిలబస్ పూర్తి చేసి అన్ని పాఠ్యాంశాలపై సమీక్ష చేయాలని సూచించారు. ఎంఈవో మోకా వెంకన్నబాబు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్యాణ వైభోగం

వివాహ వేడుకల్లో సరికొత్త పంథా

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

ఇటీవల అమలాపురం మండలంలోని ఓ కల్యాణ మండపంలో నిర్వహించిన పెళ్లి వేడుక చూపరులను కట్టిపడేసింది. ఎటు చూసినా ఆకట్టుకునే షామియానాలు.. విద్యుత్తు వెలుగులు.. ఇంద్రలోకంలో ఉన్నామా.. అనే తీరుగా ఏర్పాట్లు చేశారు. కడుపునిండా తినేందుకు వివిధ రకాల వంటకాలు.. ఆహా అనిపించే.. ఆతిథ్యం ఇవన్నీ ఒకే వేదిక వద్ద దర్శనమిచ్చాయి. ఈ పెళ్లి వేడుకకు రూ.50 లక్షల వరకు ఖర్చు చేశారని సమాచారం.

మన ప్రాంతంలోనే..

అమలాపురం పట్టణంలో సుమారు పదిహేను వరకు కల్యాణ మండపాలున్నాయి. ప్రధానంగా భోజనాల్లో 30 నుంచి 50 రకాల వంటకాలు, స్వీట్లు, పానీపూరీ, టిఫిన్లు, అప్పటికప్పుడు తయారయ్యే చాక్లెట్లు, వివిధ రకాల పాన్‌లు, అతిథులకు నచ్చే జ్యూస్‌లు.. ఇలా ఒకటేమిటి చాలానే ఉంటున్నాయి. వీటికితోడు అతిథులు కూర్చునేందుకు రకరకాల టేబుళ్లు, బంగారు రంగు కుర్చీలు, భోజనం తినేందుకు బంగారు రంగు పళ్లేలు, వెండి రంగు తరహా గ్లాసులు, ఇతర పాత్రలు ఆకట్టుకుంటున్నాయి.

స్వీట్లు, వివిధ ఆహార పదార్థాలు

ఇందుపల్లిలో జరిగిన ఓ పెళ్లి వేడుకలో ఏర్పాట్లు

సంగీత విభావరిలు..

పెళ్లి వేడుకల్లో ఒకప్పుడు బ్యాండు ఉండేది. ఆ తర్వాత ఆర్కెస్ట్రాలు ఏర్పాటు చేశారు. ఇప్పుడు సంగీత విభావరిలను (లైవ్ మ్యూజిక్) ఏర్పాటు చేస్తున్నారు. పాటలు పాడేందుకు, సంగీత కోసం ఇతర ప్రాంతాల నుంచి కళాకారులను రప్పిస్తున్నారు. పెళ్లి వేడుకలను వీక్షించేందుకు లైవ్ స్క్రీన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. అమలాపురంలోని ఓ కల్యాణ మండపంతోపాటు ఎ.వేమవరం, ఇందుపల్లిలో ఈ తరహా వివాహ సంబరాలను ఇటీవల భారీగా చేశారు.

నీటికి నిధుల అండ

స్లూయిస్‌ల నిర్మాణానికి రూ.13.40 కోట్లు

న్యూస్‌టుడే, పి.గన్నవరం, మామిడికుదురు

రాజోలు దీవిలో శిథిలావస్థకు చేరిన నాలుగు అవుట్‌ఫాల్ స్లూయిస్‌ల స్థానే కొత్తవి నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆయా పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ మొదలైంది. డిసెంబరు 4న వీటిని తెరిచి నిబంధనల మేరకు గుత్తేదారును ఖరారు చేసి పనులు అప్పగిస్తారు. మామిడికుదురు, సఖినేటిపల్లి మండలాల్లో సుమారు 75 ఏళ్ల క్రితం నిర్మించిన స్లూయిస్‌లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రధానంగా వరదల సమయంలో వీటి నిర్వహణ అత్యంత కష్టదాయకంగా మారింది. కొత్తగా నిర్మాణానికి ప్రభుత్వం రూ.13.40 కోట్ల నిధులు మంజూరు చేసింది. వీటితో రోడ్డు(బ్రిడ్జి-కం-అవుట్‌ఫాల్‌గా నిర్మిస్తారు. రాళ్లకాలువ బ్రిడ్జిని రెండు వరుసలుగాను, కడలి, వాడబోది, బచ్చలబంద బ్రిడ్జిలను ఒక వరుసలోను నిర్మిస్తారు. టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి పనులు మొదలు పెడతామని ధవళేశ్వరం గోదావరి హెడ్‌వర్క్స్ డివిజన్ ఈఈ గంగుమళ్ల శ్రీనివాస్ తెలిపారు.

వివరాలు ఇలా..

స్లూయిస్	నిధులు (రూ.కోట్లలో)	ప్రస్తుతం ఉన్న తలుపులు	కొత్తగా ఏర్పాటు చేసేవి
కడలి	3.70	4	9
రాళ్లకాలువ	2.85	2	4
వాడబోది	4.54	4	9
బచ్చలబంద	2.31	2	3

స్వగ్రామానికి గల్ఫ్ బాధితురాలు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉప్పలగుప్తం మండలం పెదగాడవిల్లికి చెందిన ఎం.మంగాదేవి ఉపాధి నిమిత్తం ఈ ఏడాది మే నెలలో గల్ఫ్ వెళ్లారు. ఆమెను తీసుకువెళ్లిన ఏజెంట్ సరైన ఉపాధి కల్పించక పోవడంతో అయిదు నెలలుగా అక్కడ తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆ విషయం తెలిసి కుటుంబ సభ్యులు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ కార్యాలయాన్ని సంప్రదించారు. అధికారులు ఏజెంట్‌తో మాట్లాడి బాధిత మహిళను సురక్షితంగా స్వగ్రామానికి తీసుకు వచ్చారు.

అరటి రైతుల ధరహాసం

న్యూస్‌టుడే, రావులపాలెం గ్రామీణం, పట్టణం

అరటి పంటను సాగు చేస్తున్న రైతులను ఇటీవల ప్రకృతి కన్నెర్రజేసినా ధరలు మాత్రం కనికరించి ఆదుకున్నాయి. మొంథా తుపాను కారణంగా కొంతమేర అరటి పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉన్న పంటకు ప్రస్తుతం ధరలు పెరగడంతో రైతులు కొంత మేర ఊపిరి పీల్చుకుంటున్నారు. రావులపాలెం మండలం రావులపాడులోని అరటి మార్కెట్ యార్డుకు ప్రస్తుతం రోజుకు 8 వేల వరకు వివిధ రకాల గెలలను రైతులు విక్రయాలకు తీసుకువస్తున్నారు. వీటిలో చక్రకేళీ, కర్పూర, అమృతపాణి ధరలు రైతులకు లాభాలు అందిస్తున్నాయి. కార్తికమాసం ముగిసినప్పటికీ ఇతర ప్రాంతాల్లో డిమాండ్ కారణంగా ధరలు నిలకడగా ఉండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి నుంచి రోజూ ఒడిశా, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలతోపాటు మన రాష్ట్రంలోని ముఖ్యపట్టణాలకు లారీలపై ఎగుమతులు చేస్తున్నారు.

రావులపాలెం మార్కెట్‌కు గెలలు తీసుకొచ్చిన రైతులు

ధరలు చూస్తే..

- చక్రకేళీ గెల ధర కనిష్ఠంగా రూ.200 ఉండగా గరిష్ఠంగా రూ.600 వరకు పలుకుతోంది.
- కర్పూర రకం గెల రూ.200 నుంచి రూ.450
- అమృతపాణి గెల రూ.200 నుంచి రూ.400 వరకూ ధర ఉంది.
- కూర అరటి ధరలు సామాన్యంగా ఉండగా, ఎర్రచక్రకేళీ ధరలు తగ్గాయి.

ధర్మకర్తల నియామకం ఎప్పటికో...!

అంతర్వేది, న్యూస్‌టుడే : ప్రముఖ పుణ్యక్షేత్రం అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి ధర్మకర్తల నియామకంపై ఆశావహులు నిరీక్షిస్తున్నారు. కూటమి ప్రభుత్వం దేవస్థానాల అభివృద్ధికి, వాటికి వచ్చే ఆదాయాన్ని బట్టి పాలకమండలి ఏర్పాటు చేయాలని భావించింది. దీనిలో భాగంగా తెదేపా, జనసేన, భాజపాలలో కష్టపడి పని చేసిన వారికి నామినేటడ్ పదవులు ఇవ్వాలని యోచించింది. లక్ష్మీనరసింహుని ఆలయానికి రూ.5 కోట్ల వరకు వార్షిక ఆదాయం వస్తోంది. మూడు నెలల కిందటే 14మందిని (వంశపారంపర్యంతో సహా) నియమించాలని నోటిఫికేషన్ జారీ చేసి దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు కదలిక లేకపోవడం గమనార్హం. దీనిపై ఆలయ ఏసీ నాగవరప్రసాద్ స్పందిస్తూ.. దరఖాస్తులను కమిషన్ కార్యాలయం, ప్రభుత్వానికి పంపించామన్నారు. త్వరలోనే నియమక ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు.

PYDAH COLLEGE OF PHARMACY
[Approved by PCI, AICTE & Affiliated to JNTUK, Kakinada]
An ISO 9001:2000 Certified College and Accredidated by NAAC 'A'
Telephone:7382251823/26 Website: - www.pydahpharmacy.edu.in
SPOT ADMISSION NOTIFICATION
A few Left over /Dropout Seats of B.Pharmacy, Pharm.D, Pharm.D(P B), M.Pharmacy(Pharmaceutics/Pharmaceutical Analysis/Pharmaceutical Quality Assurance) available for taking Admissions through SPOT Counselling of APEAPCET/APPGECET
ATTEND WITH ALL ORIGINAL CERTICATES
Last date: B.Pharmacy & Pharm.D : 29.11.2025.
M.Pharmacy & Pharm.D (P B) : 24.11.2025.

WANTED
I.R.A INTERNATIONAL SCHOOL (AC)
(Day and Residential - Nursery to X) (3rd to 10th AC Hostel)
- RECEPTION, FRONT OFFICE INCHARGE, TELE CALLERS
- A.O'S, PRO'S AND BUSINESS MANAGERS
- P.E.T'S (ALL GAMES), ACTIVITY TEACHERS
- EX ARMY, NAVY, AIR FORCE STAFF TUTORS / WARDEN / COUNSELLOR
- VICE PRINCIPAL/COORDINATOR COMPUTER OPERATOR/ACCOUNTANT

INTERVIEW DATE :24th, 25th and 26th Nov. 2025 (10 A.M to 4 P.M)
VENUE: IRA International School (AC), Savithri Nagar, Hukumpeta, Rajahmundry
Contact: 77 99 11 3 555, irainternationalschoolrjy@gmail.com

APEX HOSPITALS
అధునాతనమైన రోబోటిక్ సర్జరీలు
హెర్నియా గాల్‌బ్లాడర్ గర్భాశయం బేరియాట్రిక్
ప్రయోజనాలు: తక్కువ నొప్పి | తక్కువ రక్తస్రావం | త్వరితంగా కోలుకోవడం
సంప్రదించండి
Dr. Nitin Rimmalapudi, M.S
Robotic & Advanced Laparoscopic Surgeon
ప్రకాష్ నగర్, రాజమండ్రి. 93922 92200

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

(c) eenadu

EENADU eClassifieds

AGRI BUSINESS

FOR SALE

ప్రత్తిపాడు మండలం, ధర్మవరం గ్రామంనకు చేరువలో హైవేకి 2km దూరంలో వ్యవసాయ క్షేత్రంనందు 50 టేకు చెట్లు అమ్మకమునకు కలవు. ✆ 95536 61464

AUTO

VEHICLES FOR SALE

10 టైర్ టిప్పర్లు
విజయవాడలో అశోక్ లేలాండ్ U ట్రక్కు 10 టైర్ టిప్పర్లు 2012 మోడల్-2 డాక్యుమెంట్స్ రెడీగా అమ్మకమునకు కలవు
✆ 94911 23645

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

CAR FOR SALE
2014 Model
Good Condition
Single Hand Drive
'SWIFT DESIEL'(VDI)
White Colour Car for Sale for Rs. 4,50,000/-
Contact: 99088 53553
KAKINADA

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో, ముత్తూట్, మనప్పురం ఏ ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 98491 38626

BUSINESS OFFER

IndiaStudent.Com AI-Ed Tech Pvt Ltd. Franchise Offer: @5L / Dist & Investors /Partners Welcome, Grow with Us: 9908981464

తుని పరిసర ప్రాంతాలలో గల H.P. పెట్రోల్ బంక్, షేరింగ్ / లీజ్‌కి ఇవ్వబడును. ఆసక్తిగలవారు సంప్ర: 82478 09574.

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్, ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 76599 77788, 99664 57579.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

మీ బడ్జెట్‌లో వాస్తు ప్రకారం, ఇంజినీర్ పర్యవేక్షణలో ఇళ్లు కట్టబడును. Earth వర్క్, ప్రహరీ, Painting, Cupboards, interior works చేయబడును. ✆ 95534 05238.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. ఆయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి. ✆ 73862 01191.

బిజినెస్ O.D, MSME, PME GP, అగ్రికల్చర్, చేపల, రొయ్యల చెరువులు, కోళ్లఫారం, హేచరీస్, హౌసింగ్, మార్టిగేజ్ లోన్స్. సంప్ర: ✆ 98488 99362.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

GENERAL

సిటీ ప్రాపర్టీస్ ఇంజనీర్స్ పర్యవేక్షణలో జంగారెడ్డిగూడెం రాజమండ్రిలో స్థలంతో కలిపి 2BHK హౌస్ 40 Lks, 3BHK డూప్లెక్స్ 60 Lks నుండి ప్రారంభం. ✆ 89886 78222.

వైజాగ్ City, రూరల్ మరియు రాజమండ్రి సిటీ, రూరల్‌లో ఎక్కడైన స్థలములు, పొలములు కొనబడును / అమ్మబడును. Cont: శ్రీనివాస్, 9000339911

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ళ స్థలాలు. వెంచర్లు, పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్. కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

FLAT FOR SALE

AMALAPURAM

3 BHK East & West SV Residency, Near Red bridge RDO Office, NTR Marg, Amalapuram Contact: ✆ 9849530316.

KAKINADA CITY

కాకినాడ భానుగుడి దగ్గర కొండయ్య పాలెంలో 3BHK ఇండివిడ్యువల్, రెడీ టు ఆక్యుపై గ్రౌండ్ & 1st ఫ్లోర్ 2 ఫ్లాట్స్, సెమీ కమర్షియల్ అమ్మకమునకు కలవు. ✆ 99899 41785

కాకినాడ, గంగరాజునగర్ రోడ్ నెం.6లో 3 BHK ఫ్లాట్స్ మరియు సిద్ధార్థనగర్ రోడ్ నెం.9లో 3 BHK ఫ్లాట్స్ అమ్మకం. (రెడీ టు ఆక్యుపై), ✆ 89853 22233, 93973 22233.

రెడీటు ఆక్యుపై KKD, మధురా నగర్, గోకులం దగ్గరలో న్యూ 3BHK లగ్జరీ E/F ఫ్లాట్స్ 1430Sft (రెరా), 65L లోన్ సౌకర్యం. 99890 95505, 86886 50420

KKD, APSP 2nd గేట్ ఎదురుగా బాలాజీనగర్‌లో 3BHK & 2BHK N&S ఫేసింగ్ ఫ్లాట్స్ కార్ పార్కింగ్, లిఫ్ట్ మొ|| సౌకర్యాలతో అమ్మకం. ✆ 9848266054.

KAKINADA RURAL

కాకినాడ, నడకుదురు IOC పెట్రోల్ బంక్ దగ్గర, వరలక్ష్మి రెసిడెన్సీలో 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ అన్నిసౌకర్యాలతో, అందుబాటు ధరల్లో, RERA అప్రూవ్, రెడీ టు ఆక్యుపై. ✆ 77320 09999.

RAJAMAHENDRAVARAM CITY

Spacious 2340 Sft 2BHK W/F New Flat Sale in Sangeetha Venkatar eddy Street Jn., Road Rajah mundry. Ph: 9848291111.

★★★రాజమండ్రిలో 65 గజాల 2 BHK హౌస్ 36 లక్షలకే మరియు GSL, బొమ్మూరులో గజం 12,499/, ఎయిర్‌పోర్ట్ దగ్గర 9499/- మాత్రమే. ✆ 97044 25384

RJY, గాంధీపురం మేడూరి సత్యనారాయణ వీధిలో ఐశ్వర్య అపార్ట్మెంట్స్‌లో 2nd ఫ్లోర్‌లో 2 bhk N/F ఫ్లాట్ అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్ Ct. 8885019329

Rjy, కంబాలచెరువు, మెగా కాలేజ్ ప్రక్కన 2BHK, E/F&W/F ఫ్లాట్స్ కప్‌బోర్డ్స్‌తో అమ్మకం. 2వీలర్ పార్కింగ్ మాత్రమే. ✆ 97055 05914, 99892 42133

FLAT FOR SALE
READY TO MOVE
New 4 BHK 5220 Sft
EAST FACING
5th FLOOR
Model Colony, Vl Puram
Rajahmundry
95509 96143, 90302 47775

3BHK ఫ్లాట్స్ అమ్మబడును. గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి. East Facing, సెంట్రల్ జైల్ రోడ్, RTO ఆఫీస్ దగ్గర, వృద్ధి టయోటా షోరూం వెనుక, రాజమండ్రి Cell: 81432 22277.

రాజమండ్రి AVA రోడ్‌లో 13 సం||ల 3 BHK ఫ్లాట్, పూజ రూమ్ ఫుల్ కప్‌బోర్డ్స్, లిఫ్ట్, జనరేటర్, కార్ పార్కింగ్ అమ్మకానికి కలదు. నో మీడియేటర్స్ ప్లీజ్ ✆ 94903 70011

రాజమండ్రి, కోరుకొండ రోడ్ విద్యానగర్‌లో E/F, 3 B/R, 1st ఫ్లోర్, లిఫ్ట్, కారు పార్కింగ్, జనరేటర్ సౌకర్యాలతో అమ్మకం. నో|| బ్రోకర్స్. ✆ 83338 79455 & 95817 08659.

RJY, AVAరోడ్‌లో E/F 950 Sft. (46 చ||గ|| Sharing) కారు పార్కింగ్, లిఫ్ట్ గల 3rd ఫ్లోర్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 63032 01009 & 91826 65146.

GENERAL

AVR Vihar, Flat 304, WF, 3rd Flr. Beside Harshavardhana School, Sambhunagar, RJY, Cont: 93470 77721, 81430 55661.

HOUSE FOR SALE

ANAKAPALLI

ఉచిత నిర్మాణం
అతి సుందరంగా రూపుదిద్దుకుంటున్న NH-16 మెగా గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ఉచితంగా 2BHK వ్యక్తిగత ఇల్లు అనకాపల్లి, కశింకోట నందు విశాఖ
Cont.: 9912201199

KAKINADA CITY

కాకినాడ, వలసపాకల సుశ్రుత హాస్పిటల్ వీధిలో ఈస్ట్‌ఫేసింగ్ 311 చ||గ||లు గల 2BHK ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. ✆ 94401 27998.

KAKINADA RURAL

400 చ||గ|| సామర్లకోట డబుల్ రోడ్డుకు అనుకొని ఐడల్ కాలేజ్ ఇంద్రంపాలెం లాగుల వద్ద * ఇల్లు కూడా అమ్మకంనకు కలదు. 9490952819.

కాకినాడ రూరల్, గంగనాపల్లి, సత్యదేవ గార్డెన్స్, సత్తెమ్మతాడి దగ్గర 243 చ||గ||ల స్థలంలో గల గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్ నార్త్ ఫేసింగ్ ఇల్లు అమ్మకము. ✆ 98494 20475.

ప్రపోజ్డ్ ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ కారు పార్కింగ్‌తో
ఈస్ట్ ఫేసింగ్ 2 BHK 180 గజములలో,
నార్త్ ఫేసింగ్ 2 BHK 140 గజములలో.
శుభానికేతన్ స్కూల్ దగ్గరలో సర్పవరం, కాకినాడ
90108 87333

కాకినాడ, APSP వెనుక, టీచర్స్ కాలనీలో వెస్ట్ ఫేసింగ్ 150 గ|| (2500 అ||) 4 బెడ్‌రూమ్ కొత్త డూప్లెక్స్ హౌస్, కార్ పార్కింగ్ & 145 గ|| (2200 అ||)లలో 4 బెడ్ రూమ్ జి+1 కొత్త బిల్డింగ్ అమ్మకం. Cont: Cell: 94407 27999.

కాకినాడ, రమణయ్యపేట, మున్సిపల్ హైస్కూల్ దగ్గర చాకో గార్డెన్ నందు E/F 166 గ||లో ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మకం. ✆ 98664 40298, 7702700730

కాకినాడ(R), కొవ్వాడ Z.P.హైస్కూల్ వద్ద 135 చ||గ|| E/F ఇల్లు కారు పార్కింగ్‌తో & 60 చ||గ|| S/F ఇల్లు రామేశ్వరంలో అమ్మకానికి కలవు. ✆ 98490 15134, 90594 71096.

ఇల్లు అమ్మకం
కాకినాడ రూరల్, కొవ్వాడ గ్రామం, ఆర్. వి.ఆర్. కళ్యాణమండపం వెనుక, 2-45/1 డోరు నెంబర్ గల 3 అంతస్తుల ఇల్లు అమ్మబడును. సర్వే నెంబర్ 34/17 విస్తీర్ణం 266.5 చదరపు గజాలు. ప్లీన్త్ ఏరియా 50౹ చదరపు అడుగులు.
9908263005, 8897871779

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి, మోరంపూడి జంక్షన్, ఎయిర్‌పోర్ట్‌రోడ్ కోలమూరు, గాడాలలో రుడా అప్రూవ్డ్, బ్యాంక్ లోన్‌తో ఓపెన్ ప్లాట్స్ & ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకం. ✆ 73969 44459.

రాజమండ్రి కొంతమూరు రాజరాజేశ్వరి లేఅవుట్-3, మనీష్ ఫంక్షన్ హాల్ దగ్గర 159 చ||గ||లో గల వెస్ట్ ఫేసింగ్ ఇల్లు అమ్మకమునకు కలదు. Contact Cell: 996622 4777.

RAJAMAHENDRAVARAM RURAL

Rjy, హుకుంపేట శివాలయం వీధిలో 380 చ||గ||ల్లో 3 BHK డూప్లెక్స్ విల్లా N/F అమ్మకమునకు కలవు. ✆ 98492 45886.

GENERAL

Independent 2 BHK house of 267 sq.yards for sale in Bank Colony, APSP, Kakinada. Contact: Cell No: 9618112379.

కాకినాడ, రామేశ్వరం టపాకాయల లేఅవుట్‌నందు దక్షిణ ఫేసింగ్ 104 చ||గ||లో డూప్లెక్స్ హౌస్ అమ్మకానికి కలదు. ✆ 98484 84843, 77807 45490.

రాజమహేంద్రవరం, దివాన్‌చెరువు ఫ్రూట్స్ మార్కెట్ దగ్గర గేటెడ్ కమ్యూనిటీ, ప్లాట్ 61, స్మార్ట్‌సిటీ, E/F ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 98486 33433.

LAND FOR SALE

AMALAPURAM

3 Cents East Facing land in Housing Board Colony, Near Red Bridge, Amalapuram. Contact: 7993833919.

GENERAL

స్థలం అమ్మకం
కాకినాడ జిల్లా, అన్నవరం బైపాస్ రోడ్, శ్రీ సత్యనారాయణస్వామి నమూనా ఆలయం దగ్గరలో 4 ఎకరముల భూమి అమ్మబడును.
Cont: 98491 22371, 96031 10500

రాజమండ్రికి 30 కి.మీ. దూరంలోగల మురారి - గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100 అ||ల రోడ్ ఫేసింగ్‌తో 60 సెంట్లు భూమి అమ్మబడును. (నో బ్రోకర్స్), ✆ 90329 88265.

పొలం అమ్మకము
ఏలూరు జిల్లా పెదపాడు మండలం వసంతవాడ గ్రామములో య.28.50 సెంట్లు ఏకప్రతి పంట భూమి మొత్తంగా గాని/ విడిగా గాని అమ్మకము కలదు. కృష్ణా- ఏలూరు కాలువ క్రింద సాగు ఇతర రైతులతో సంబంధంలేని ప్రత్యేక నీటి వనరు, పొలంలోకి కారు వెళ్ళే సౌకర్యం కలదు.
98493 45590, 79013 81590

పొలం అమ్మకం
నిడదవోలు మండలం, పురుషోత్తపల్లి నుండి పందలపర్రు వెళ్ళే రోడ్డులో తారు రోడ్డుకు అనుకొని నార్త్, ఈస్ట్ 4 ఎకరాల 20 సెంట్ల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు.
70757 13345

PLOT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, శ్యామ్ ఇనిస్టిట్యూట్ దగ్గర S/F 200, E/F 360, తూరంగి కొవ్వూరు రోడ్ E/F 180, నడకుదురు పెట్రోల్ బంక్ Opp. వీధిలో DTCP W/F 205, E/F 245, N/F 245. ✆ 92466 93388.

కాకినాడ, పళ్ళంరాజునగర్ N/F, 267 చ||గ|| అచ్చంపేట జంక్షన్ దగ్గరలో E/F 267 చ||గ|| APSP ఇందిరాగాంధీ బొమ్మ రోపల N/F 253 చ||గ|| స్థలాలు అమ్మకానికి కలవు. ✆ 9848454100, 9652603623.

KAKINADA RURAL

560 Sq.Yds plot for sale in Chollangi; Besides Yanam KKD road; Contact: 9391711101

Shubham County Premium Layout 259 Sq.Yds West Facing Turangi Village. Price @ 26K Per Sq.Yd Singa Infra. 9100951269.

కాకినాడ, తిమ్మాపురం పోలీస్‌స్టేషన్ దగ్గర్లో సతీష్‌చంద్ర మార్గ్ 4వ లైన్‌నందు 333 చ||గ|| W/F కాంపౌండ్ వాల్‌తో గల స్థలం అమ్మకం. ✆ 88977 67822

కాకినాడ - సర్పవరం భావనారాయణస్వామి టెంపుల్ దగ్గర, పోస్టల్ కాలనీ 200 చ||గ|| స్థలం అమ్మకంనకు కలదు. సంప్ర|| 98665 16633.

కాకినాడ, గంగరాజునగర్ రోడ్ నెం.4లో నార్త్ ఫేసింగ్ 360 గ|| (55x59) (1 స్థలం) మరియు 327 గ|| (50x59) (2 స్థలాలు) అమ్మకం. Cont. Cell: 99486 64161.

నడకుదురు దగ్గర 70 గజాలు తూర్పు ఫేసింగ్ 2 ఫ్లోర్లు, 115 గజాలు వెస్ట్ ఫేసింగ్, బిల్డింగులు, స్థలాలు అమ్మబడును. సెల్: 93811 71019, 83091 87875

కాకినాడ తిమ్మాపురం సాయిబాబా గుడి వెనుక మౌనా ఎస్టేట్ నందు Hyd DTCP లేఅవుట్‌లో E/F 203గజాలు స్థలం అమ్మకం. ✆ 98664 40298, 09677139086

కాకినాడ, జ్యూయల్ మెడోస్ వద్ద శుభానికేతన్ స్కూల్ బ్యాక్ చైతన్య స్కూల్ ఎదురుగా 263 చ||గ|| మరియు తిమ్మాపురం చాగంటి కోటేశ్వరరావు గారి ఇంటి దగ్గర 300 చ||గ|| స్థలం అమ్మబడును. ✆ 99498 11979, నో బ్రోకర్స్.

RAJAMAHENDRAVARAM CITY

Rjy, భాస్కర్‌నగర్ దగ్గరలో ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే రోడ్‌కు 100మీ|| దూరంలో 836 చ||గ|| S/F ఫేసింగ్ స్థలం అమ్మకం. LRS అప్రూవ్డ్ ✆ 94914 45967

రాజమండ్రి నగరం నారాయణపురంలో (బాబానగర్ చివరి హద్దు) 209 గజాలు, మరియు 142 గజాలు ఉత్తరం దిక్కు స్థలాలు అమ్మబడును. ✆ 78423 91556, 98853 72239

రాజమండ్రి సుందర్‌నగర్ ప్రక్కన పల్లవెర్ల రోడ్ రాధాస్వామి సత్సంగ్/ BIASపక్కనే, మహేంద్రవనంగేటెడ్ కమ్యూనిటీలో 255చ. గ.ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ ఫర్ సేల్. గజం రేటు: 35,000/- (నెగోషియబుల్): 9866636296.

RAJAMAHENDRAVARAM RURAL

దివాన్‌చెరువు హైవేకి దగ్గరలో 40x62 కొలతలతో 275 గజాలు నార్త్ ఫేసింగ్ DTCP అప్రూవల్‌తో అపార్ట్మెంట్స్ ప్రక్కన ప్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 96035 97358

రాజమండ్రి దివాన్‌చెరువు హైవేకి దగ్గరలో DBV.రాజు టౌన్‌షిప్‌లో ఈశాన్యం ఎంట్రన్స్ 20x7, E/W 40, S/N 53 = 250 గజాల స్థలం అమ్మకం. గజం: 18,000. ✆ 88974 05165.

Rjy, నన్నయ్య యూనివర్శిటీకి ఎదురుగా 253 చ||గ|| W/S కార్నర్, కోలమూరు రోడ్‌కు దగ్గరగా 97 గ|| స్థలం అమ్మకం. ✆ 89776 17777.

RJY ఆటోనగర్ ఎంట్రన్స్ 80 అ రోడ్డుకి 2 ప్లాట్ హైవే నుండి 6 ప్లాట్ విజయనగర్ కాలనీ W/F 468 చగ 33 అ రోడ్డు చగ 18000 క్లియర్ సేల్ డీడ్ 86396 71046

రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ రోడ్, స్థానిక కోలమూరు గ్రామం, మెయిన్‌రోడ్ చేరువలో 300 గజాల ఇండ్ల స్థలాలు అమ్మకమునకు కలవు. కాంటాక్ట్ సెల్: 63057 04648.

GENERAL

Rajahmundry Prakashnagar Nr. Mugdha Mall 940 Sq.Yds. E/S Corner Comml., 2)2.50 Acr Land Opp. GIET College. Ct.: 8106588099.

VJA హరివిల్లు క్వాలిటి డెవలప్‌మెంట్స్ గల అప్రూవ్డ్ ప్లాట్స్ మచిలీపట్నం, గన్నవరం, అంబాపురం, పరిటాలలో ప్లాట్స్ కంపెనీసేల్ ✆ 95427 56666.

భోగాపురం ఎయిర్‌పోర్టు దగ్గరలో 200 చ||గ|| మరియు తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ దగ్గరలో 300, 200 చ||గ|| స్థలములు రీసేల్‌కు కలవు. Contact: 98668 20859.

266 చ||గ|| స్థలం అమ్మకమునకు కలదు. 'ఆదిత్య గ్రీన్‌సిటీ' పెద్దాపురం, పాత పెద్దాపురం రోడ్, ప్లాట్‌నెం.159, E/F, 60 అడుగుల రోడ్ ఫ్రంట్, ఆసక్తి ఉన్నవారు సంప్ర: 99666 98999.

కాకినాడ, చిత్రాడ S.B.వెంచర్స్ నందు 300 చ||గ|| W/S కార్నర్ బిట్ పండూరు లక్ష్మీ వెంచర్స్‌లో డిటిసిపి లేఔట్‌లో 153 చ||గజాల W/N కార్నర్ స్థలాలు అమ్మకానికి కలవు. సంప్ర: 9866516633.

PLOT FOR SALE
లక్కీఛాన్స్. ప్రముఖ కంపెనీ మెగా ప్రాజెక్ట్‌నందు 6 నుండి 8 లక్షలకే ఇండ్ల స్థలం. "రెడీ టు కన్‌స్ట్రక్షన్ హౌస్ ప్రాజెక్ట్" GSL మెడికల్ కాలేజ్‌కి, రీజినల్ రింగ్ రోడ్‌కి అతి దగ్గరగా గవర్నమెంట్ అప్రూవల్‌తో ఇళ్ల స్థలంలు కలవు.
✆7330811149

శ్రీకృష్ణపట్నంలో ఇళ్ల మధ్య North Facing 160 చదరపు గజాల (35x41) స్థలం అమ్మబడును. Contact Cell: 99 890 32620, 80 966 10999.

దివాన్‌చెరువు హైవేకి దగ్గరలో ఈస్ట్ ఫేసింగ్ 500 గజాలు, వెస్ట్ ఫేసింగ్ 300 గజాల స్థలాలు అమ్మకమునకు కలవు. Contact Cell: 99121 67759.

తూ||గో|| జిల్లా, కొవ్వూరు మండలం, ఐ.పంగిడి గ్రామం, బాబాగుడి దగ్గర, మెయిన్‌రోడ్‌కి ఆనుకుని సైట్స్ అమ్మబడును. Contact Cell: 91601 97676.

RJY, 5 లక్షలకే సెంటు, మోరంపూడి హైవేకి 4 Km, RTC డిపోకి 6 Km, 11 సెంట్లు, 22 సెంట్లు, స్పాట్ పేమెంట్ చేస్తే 1 BHK, 2 BHK ఫామ్‌హౌస్ కట్టి ఇవ్వబడును. ✆ 7674833422.

ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ మొత్తం 450 చ. గ లేదా 250 చ.గ పోలీస్ క్వార్టర్స్ వెనుక బాలాజీ నగర్ 5th లైన్ రాజమండ్రి. ✆ 9441144475

స్థలం అమ్మకం
రాజానగరం మండలం, కానవరం గ్రామపంచాయతీ పరిధిలో గాయత్రి స్కూలు దగ్గరలో శుభగృహ లేఅవుట్‌లో ఉన్న తూర్పు - ఉత్తరం ఫేసింగ్ కలిగిన 176 చ||గ||లు స్థలము అమ్మబడును.
సంప్రదించండి: 88864 23488

LEASE/ RENT

GENERAL

అమలాపురం, భూపయ్య అగ్రహారంలో 30x100 కొలతలలో గల 9 సెంట్లు ఖాళీస్థలం లీజుకు గానీ, రెంట్‌గానీ ఇవ్వబడును. ✆ 99514 37796, 9948370689.

TO LET

COMMERCIAL

Rjy, లాలాచెరువు, భారత్ పెట్రోల్‌బంక్ ఎదుటవీధిలో ఇండివిడ్యువల్ హౌస్ గ్రౌండ్‌ఫ్లోర్, 1st ఫ్లోర్ 3.5BHK రెసిడెన్షియల్/ ఆఫీస్‌లకు అద్దెకు. ✆ 79896 43529.

కాకినాడ, విద్యుత్‌నగర్ వినాయకుని గుడి ఎదురుగా IVR Magnam నందు 1830x2=3660 Sft., 1st ఫ్లోర్ అద్దెకు కలదు. ఆఫీస్, ఎగ్జిక్యూటివ్స్ కొరకు, బ్యాంకులకు. Cont: I.సురేష్, 98495 32758

రాజమండ్రికి 7Km దూరంలో పుణ్యక్షేత్రం నుండి సంపతనగరం వెళ్ళే రోడ్‌లో E/T (86x65) 5600 చ||అ|| ఇండస్ట్రియల్ షెడ్ అద్దెకు కలదు. ✆ 93944 08899.

అమలాపురం, B.V.R's ఎస్టేట్స్, ఎర్రవంతెన నుండి చల్లపల్లి రోడ్‌కి 500 మీటర్లు దగ్గరలో కమర్షియల్ ఖాళీస్థలములు, గొడౌన్స్, షాపులు రెడీ టు ఆక్యుపై కలవు. ✆ 98495 30316, 98491 35558.

కాకినాడ, దేవాలయం వీధిలో 2 డబుల్ బెడ్‌రూమ్ పోర్షన్స్ రెసిడెన్షియల్/ కమర్షియల్‌కు అద్దెకు కలవు. Cont. Cell: 99631 37447, 94415 63789

కాకినాడ, శాంతినగర్, పోస్టల్‌కాలనీ దగ్గర 1st ఫ్లోర్ 4500 Sft., 2వ ఫ్లోర్, 4500 Sft.తో కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు కలదు. ✆ 98484 84843.

కాకినాడ, పళ్లంరాజునగర్ రోడ్ నెం.1లో గల గ్రౌండ్‌ఫ్లోర్ 2 పోర్షన్లు అద్దెకు కలదు. (ఆఫీసులకు, బ్యాంకులకు అనుకూలం). 4 కార్ల పార్కింగ్. ✆ 98486 33433.

కమర్షియల్‌గా అద్దెకు
ఇన్సూరెన్స్, బ్యాంక్స్, డెంటల్, ఆఫీసులకు రాజమండ్రి, దానవాయిపేటలో
1600 Sft Ist Floor
పార్కింగ్‌తో అద్దెకు కలదు.
Ph: 83673 36739

పెద్దాపురం పట్టణంలో పాతబస్టాండ్ కృష్ణుడు గుడివద్ద 5500 Sft. 3 అంతస్తుల భవనం స్కూల్స్, కాలేజీలకు, కమర్షియల్ ఆఫీసులకు, హాస్టల్‌కు అద్దెకు కలదు. సెల్: 9866222700.

JOBS

WANTED TEACHERS to teach 1st to 10th all Subjects (E.M). Attractive Salary & PF. Attend the Interview on 24-11-2025 to 27-11-2025. Cont: Bala Manikanta EM School, Cell: 94946 56142.

WANTED COMPUTER Operator female (MS Office, MS Excel) with speed Typing in English at Amalapuram. Salary upto 18K. ✆ 96184 66665.

WANTED STAFF: Ravindra High School, Exp. High School Teachers for English, Social, Science & Telugu, B.Tech. Graduates eligible. Sal: 20K to 22K, Location: Madiki, Vemagiri. ✆ 95334 31103, 91105 67164.

Wanted Female Telecallers and male counselors qualification any degree, age limit: 25 to 45 Years (Must be Married) Salary upto: 16000/-, working location: Master Minds College, Rajahmundry. Contact: 92487 33370.

కావలెను
రాజమండ్రిలో సోలార్ సిటీ నందు పనిచేయుటకు సోలార్ సేల్స్‌లో అనుభవం, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ & ఫీల్డ్ వర్క్ ఆసక్తి ఉన్న సేల్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను.
SOLAR CITI
D.No.18-25-5 కృష్ణనగర్, రాజమండ్రి.
70130 74167

Wanted Experienced Candidates in FMCG sector across AP for the following positions Area Sales Manager, Sales Officers (M/F) C: 70757 67926.

Wanted - Sales officer, Qfn: Any Degree / ITI. Contact Cell: 91543 93851.

A Reputed Food Industry at Rajahmundry. Required Marketing: Asst. Manager/ Executive and Accounts: Manager/ Accounts Officer, Qua: M.Com/ MBA, Min experience 5 years ✆ 98661 33222, email: swamy.veera68@gmail.com

WANTED Male Nursing Assistant for Reputed Hospital in Kakinada. Freshers can also apply. Contact: 98868 84225.

WANTED Managers Salary upto 50k/ Targets/ Team motivation/ age above 40yr/ Insurance Exp. Prefer/ Male/ Female. Whatsapp cv to 98494 21277.

Wanted Hindi Pandit, Security Guards and Attenders. Kakinada, Contact Cell: 95428 61713.

Siris Electrik Corporation Vizag Requires: Marketing Executives - for Rajamundry/ Kakinada to Market Electrical Products. Freshers (or) Experience in B2B Segment are welcome. Contact: 9553392229.

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

VACANCY for full time Gynaecologist with minimum 1 Year Experience in Sri Bikkina Nursing Home. Well Reputed multi Speciality. Dr. Gopal Krishna M.S., Mandapeta. Cont: 93927 23555, 93902 39866.

ఉద్యోగ అవకాశము
రెండు దశాబ్దాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలో వందకు పైబడి వెంచర్లు పూర్తిచేసినటువంటి కంపెనీ, నూతనంగా ప్రకటించిన రింగ్‌రోడ్‌నకు అతి చేరువలో ఉన్న గేటెడ్ కమ్యూనిటీ మెగా ప్రాజెక్ట్‌నందు పనిచేయుటకు క్రింది సిబ్బంది కావలెను.
ప్రాజెక్ట్ మేనేజర్స్ : M/F-2
టీం మేనేజర్స్ : M/F - 3
టెలికాలర్స్ : M/F
డిగ్రీ చదివి 30 సం౹౹పైబడినవారు రిటైర్డ్ ఉద్యోగులు, నిరుద్యోగులు, చిరుద్యోగులు, గృహిణులు, మార్కెటింగ్ రంగంలో ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
శాలరీ మరియు ఇన్సెంటివ్ కంపెనీ నిబంధనల ప్రకారంగా ఇంటర్వ్యూ టైంలో నిర్ణయించబడును.
ఇంటర్వ్యూ తేదీలు: 23, 24, Nov-25
Con: Dr. P.S.S. RAMAM
Chief Manager (Retd.) Union Bank
RAJAMAHENDRAVARAM
✆ 8790717546, 9346349359

సేల్స్ మేనేజర్‌గా రాజమండ్రి మరియు కాకినాడ Livspace ఫ్రాంఛైజ్‌లో పనిచేయుటకు కావలెను. 2-5 సంవత్సరాల సేల్స్ (ఇంటీరియర్) అనుభవం కలిగి ఉండాలి. మీ రెజ్యూమ్ పంపండి: vyshnosrigroup@gmail.com Cell: 96146 56789.

రామకృష్ణ గ్రూప్ VJA HYD. న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+మంచిజీతం. ఇంటర్వ్యూ VJA, ✆ 95736 91122.

రామకృష్ణ గ్రూప్, VJA ఇండ్లలో వృద్ధులు పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను భో+ వ+ మంచి జీతం. ✆ 90631 72246, 82475 00792.

Walk in interview
ORA MOTORS PVT LTD
2 Wheeler Sales Front Office (F) and Sales Executives (M) Mechanics and Water wash Boy
Qly: 10th Above, Exp: 1yr, Age: 18 to 45.
Location: OPPSITE MAYURI THEATRE, Suryanarayana Puram
KAKINADA
Ph:9281043702

KKD: Reputed Banksలో Managersగా. Salary, Incentives, రిటైర్డ్ ఆఫీసర్స్, సీనియర్ సిటిజన్స్, హౌస్‌వైఫ్స్ కావలెను. ✆ 98487 90024.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+ వ+ జీ. ఇంటర్వ్యూ VJA. 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+ వ+ జీతం. ✆ 96769 01122.

లక్ష్మి మోటార్స్ (YAMAHA షోరూమ్) తణుకు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, ఏలూరు నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 96667 14613.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 74186 99978 (AP), 74184 77742 (TG).

లైఫ్ మెడికల్ స్టోర్స్, రాజమండ్రి నందు పనిచేయుటకు క్యాషియర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫార్మాసిస్టులు, ఫార్మసీ అసిస్టెంట్లు, పార్ట్‌టైమ్ స్టాఫ్, డెలివరీ బాయ్స్ కావలెను. మా బ్రాంచులు: ప్రకాష్‌నగర్, మెయిన్‌రోడ్, దేవీచౌక్. ✆ 99667 44450.

అప్పనపల్లిలో భక్తుల రద్దీ

మామిడికుదురు, న్యూస్‌టుడే: బాల తిరుపతి అప్పనపల్లి బాలబాలాజీ స్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. అనేక మంది వైనతేయనదిలో స్నానాలు చేసి కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. ప్రధాన ఆలయం చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ టికెట్లు విక్రయాల ద్వారా రూ.3.47 లక్షల ఆదాయం వచ్చినట్లు ఏసీ ఎం.సత్యనారాయణరాజు తెలిపారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మొల్లేటి లక్ష్మీనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

విశేషాలంకరణలో బాలబాలాజీస్వామి

బ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు బ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (23 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

- మరిన్ని వివరాలకు 8008621414 & 9154918858 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయడానికి బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

మలికిపురం, రాజోలు, న్యూస్‌టుడే: కేశనపల్లి తీర ప్రాంతంలో ఉప్పునీటి ప్రభావంతో దెబ్బతిన్న కొబ్బరి చెట్లను ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పరిశీలించనున్న నేపథ్యంలో కలెక్టర్ మహేశ్‌కుమార్, ఎస్పీ రాహుల్ మీనా ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌తో కలిసి శనివారం ఆయా గ్రామాల్లో పర్యటించారు. జేసీ టి. నిశాంతి, ఆర్డీవో శ్రీకర్, అడిషనల్ ఎస్పీ ప్రసాద్, డీఎస్పీలు మురళీమోహన్, ప్రసాద్ వీరి వెంట ఉన్నారు. గూడపల్లిపాలెంలో ఏర్పాటు చేయనున్న హెలిప్యాడ్ నిర్మాణ స్థలం, కేశనపల్లి-గూడపల్లి వంతెన మీదుగా శంకరగుప్తం డ్రెయిన్, కొబ్బరి తోటలను పరిశీలించారు. అంతకుముందు వివిధ శాఖల ఉన్నతాధికారులతో తెలగా కల్యాణ మండపంలో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. శివకోటిలో నిర్వహించనున్న పల్లె పండగ-2 కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. వీర మహిళలు, పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారని ఎమ్మెల్యే తెలిపారు.

కేశనపల్లిలో కొబ్బరి తోటల పరిశీలన చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

శతాబ్దన్నర చదువుల చెట్టునీడలో..

పూర్వ విద్యార్థుల సందడి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం జడ్పీ బాలుర పాఠశాల 150 ఏళ్ల ఉత్సవాలు, పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంతో శనివారం సందడి వాతావరణం ఏర్పడింది. అమెరికా, పుణె, ముంబయి, హైదరాబాద్, విశాఖపట్నం తదితర ప్రాంతాల నుంచి 1965-2000 మధ్య చదివిన పూర్వవిద్యార్థులు సమావేశమయ్యారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. స్నేహితులతో సెల్ఫీలు, చిత్రాలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కుడుపూడి సూర్యనారాయణరావు, వాసంశెట్టి సత్యం, జడ్పీ వైస్ ఛైర్మన్ విప్పర్తి వేణు, చైతన్యరాజు, నల్లా పవన్‌కుమార్, మున్సిపల్ మాజీ ఛైర్మన్లు నల్లా విష్ణు, చిక్కాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో బోణం కనకయ్య, ఎమ్మెల్యే కుడుపూడి సూర్యనారాయణరావు, జిల్లా పరిషత్తు వైస్ ఛైర్మన్ విప్పర్తి వేణు తదితరులు

సిద్ధివినాయకుని సేవలో కేరళ డీజీపీ

అయినవిల్లి, కొత్తపేట: అయినవిల్లి సిద్ధివినాయకుని, మందపల్లి మందేశ్వరస్వామిని శనివారం కేరళ డీజీపీ రావడ చంద్రశేఖర్ ఆజాద్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకులు వేదాశీర్వచనం, తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటం అందజేశారు.

స్వామివారిని దర్శించుకుంటున్న కేరళ డీజీపీ చంద్రశేఖర్

30న సాంస్కృతిక ఉత్సవాలు

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: ఈ నెల 30న సఖినేటిపల్లి మండలం టేకిశెట్టిపాలెం విజేత పబ్లిక్ పాఠశాలలో సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించనున్నట్లు శ్రీ కూచిదేవి ఛైర్మన్ కత్తి మండ ప్రతాప్ తెలిపారు. పీటీమార్ కలో గోదావరి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కవులు, కళాకారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటికలు, ఏకపాత్రాభినయం, ట్రాక్ సింగింగ్, కూచిపూడి, మ్యాజిక్ తదితర ప్రదర్శనలు ఉంటాయని వెల్లడించారు. చొప్పల రామారావు, కడలి కృష్ణారావు, అల్లూరి జానకిరామరాజు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాలు)	ధర (రూపాయల్లో)
కొత్తకొబ్బరి (వెయ్యి కాయలు)	19,000
పాతకాయ గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (పెద్దవి)	17,000-18,000
(చిన్నవి)	15,000-16,000
కొబ్బరి నూనె 15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెంకాబ్ చికెన్ ధర కిలోకు రూ.లో

ఫారంరేటు	103-00
రిటైల్ లైవ్	130-00
డ్రెస్డ్	189-00
స్కిన్‌లెస్	215-00

సేల్స్‌గర్ల్స్ కావలెను. అనుభవం ఉన్నవారు మాత్రమే సంప్రదించండి. భవాని సిల్క్స్, శశికాంత్ నగర్, కాకినాడ. Contact: 91339 59999.

క్యాబ్ డ్రైవర్స్ - కాకినాడ శ్రీ సాయి (SS) ట్రావెల్స్ లో పనిచేయుటకు బ్యాడ్జి గల క్యాబ్ డ్రైవర్స్ కావలెను. సంప్రదించండి: శివకుమార్, Cell: 86884 00945.

రాజమండ్రి హెయిర్ క్లినిక్ నందు పనిచేయుటకు నర్సులు ("ఫ్రెషర్స్") కావలెను. (నో నైట్ డ్యూటీస్) Contact Cell: 76749 99906

టెలికాలర్స్ మరియు కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీతం: 10,000/- to 25,000/- రాజమండ్రి. ✆ 85006 44978, 93461 45948.

కాకినాడలో జ్యూయలర్స్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & గరల్స్ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం. ✆ 88855 92495.

SV సెక్యూరిటీ సర్వీస్‌లో Rjyలో సెక్యూరిటీ సూపర్‌వైజర్ కావలెను, వయస్సు 25y - 40y వరకు, డిగ్రీ పాస్ జీతం 16500+PF+ESI 8 గం డ్యూటీ 26 రోజులు. సెల్: 95054 35054.

WANTED
We are Looking to Hire Qualified Professionals for the Following Positions with a Minimum of 2 years Experience.
1. Architect - B.Arch.,
2. Quantity Assessor - B.Tech(Civil)
3. Manager - MBA or MCA
Interested candidates may apply with their updated resumes at anooassociates@gmail.com
SRI ANOO ASSOCIATES
Flat No.101, D.No.2-27-23, Srinagar, Kakinada

RJY మా సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన యువతీయువకులు కావలెను. (పార్ట్/ఫుల్ టైం) శ్రీవెన్ గ్రూప్, rajuasapu888@gmail.com ✆ 93934 48888.

రాజమండ్రి మార్కెట్‌యార్డ్ దగ్గరలో నివసిస్తున్నవారికి పార్ట్యానర్ కారు నడుపుటకు డ్రైవర్ కావలెను. మార్కెట్ యార్డ్ దగ్గరలో ఉన్న డ్రైవర్స్ సంప్ర. ✆ 95335 92194

రాజధాని అమరావతిలోని క్వారీలో పనిచేయుటకు సూపర్‌వైజర్లు 10 మంది కావలెను. Qual: ఇంటర్, ఉచిత వసతి+ భోజనం, మంచి జీతం ✆ 9492568685

రాజమండ్రి: లేడీ డాక్టర్‌కు తెలివైన, చురుకైన లేడీ సెక్రటరీ కావలెను. అ: డిగ్రీ, ఇంగ్లీష్, కంప్యూటర్, సోషల్‌మీడియా నాలెడ్జ్, స్కూటర్ ఉండవలెను. ✆ 97002 73767

SIVA MEDICAL SYSTEMS
75-7-21, Beside Kamalakar Hospital, Prakashnagar, RAJAHMUNDRY.
WANTED
OFFICE INCHARGE: with a minimum of 2 years of experience in office administration to manage and oversee daily office operations.
SALES EXECUTIVE: with a minimum of 2 years of experience in selling Pharma / Medical / OT equipment.
SERVICE EXECUTIVE: with a minimum of 2 years of experience in servicing Electrical / Medical / OT equipment.
Please send your CV to hr@sivamedicalsystems.in
For further information contact : 7077776560

NCC క్యాంటీన్‌లో అకౌంట్ క్లర్క్-1 (కాంట్రాక్ట్ బేసిస్, 11 నెలల తర్వాత రెన్యూవల్ చేయబడును) కావలెను. Q: డిగ్రీ, బి.కామ్, వయస్సు దరఖాస్తు సమర్పించే చివరి తేదీనాటికి గరిష్ఠం 45 సం||లు, జీతం: కాకినాడ జిల్లా NMR వేతన ప్రకారం 16,350/-, ESMకి ప్రాధాన్యం. URC ఖాతాలను నిర్వహించడంలో అనుభవం అదనపు ప్రయోజనం. బయోడేటా ఫారం 27 నవంబర్ 2025 లేదా అంతకుముందు అందుకోవాలి. ఇంటర్వ్యూ 3 Dec 2025న. యూనిట్ రన్ క్యాంటీన్, C/o NCC గ్రూప్ HQ. D.No. 1-19/1, మెయిన్‌రోడ్ SBI పక్కన, వలసపాకల, Kkd-533 005, ✆ 0884-2365537, Email: urckkd@gmail.com

రామకృష్ణ ఎలక్ట్రికల్ వర్క్స్ ప్రై. లి. నందు పనిచేయుటకు ఏదైనా డిగ్రీ, 1 సం|| అనుభవం, ఇంగ్లీష్ మాట్లాడ గలిగే మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 18,000/-. హెల్పర్స్ కావలెను. విద్యార్హత: 10th పాస్/ ఫెయిల్, వ: 18 నుండి 25 సం|| లోపు, జీతం: 14,500/-, అభ్యర్థులు ఫోటో జతపరిచిన దరఖాస్తులతో సంప్ర. బోట్ క్లబ్ ఎదురుగా, పిఠాపురం రోడ్, కాకినాడ. ✆ 96767 55505. Email: rkelecworks2003@yahoo.co.in

కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలలో సర్వే చేయుటకు ఫీల్డ్ ఏజెంట్స్ (స్త్రీ/పు) కావలెను. అర్హత: ఇంటర్, స్మార్ట్ ఫోన్, బైక్. Cont: 97032 57045.

కాకినాడ అశోక్‌నగర్‌లో గల ఫంక్షన్ హాల్ నందలి పని చేయుటకు వాచ్‌మెన్ మరియు సూపర్‌వైజర్ కావలెను. Cell: 96429 20999, 99088 35100

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను
కేబుల్ టీవి మరియు ఇంటర్‌నెట్ మార్కెటింగ్ చేయుటకు
ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్
మరియు
MOBILE & TV లో NELEN AAP DOWNLODE చేయుటకు
భీమవరం, రాజమండ్రి, కాకినాడ, విజయవాడ, వైజాగ్ లో
ఫీల్డ్ మార్కెటింగ్ చేయవలెను.
మరియు ఈ ఏరియాలో యాడ్‌రిప్రజెంటేటివ్స్ కావలెను.
Mail:jobs@bcndigitaltv.com
బి.భీమవరం కమ్యూనిటి నెట్ వర్క్
94 93 93 26 99
884 885 886 8

వాక్‌చాతుర్యం గల 30 సం||లు పైబడిన హిందూస్ మాత్రమే మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ స్త్రీ/పు||లు కావలెను. ఫిక్స్‌డ్ జీ|| 20,000 + TA + DA, అలవెన్స్. సం|| ✆ 81439 15776.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hydలో. ✆ 9966568882, 9963489661.

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: రూ.15,000/-. 40 సంవత్సరాల లోపు వారు మాత్రమే, Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్‌స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. సెల్: 94909 98888.

ఆఫీస్‌బాయ్ కం|| హెల్పర్ గత 40సం|| నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛందసంస్థలో పనిచేయుటకు వ: 45 సం||లోపు 10th P/F. ✆ 967611624

FACULTY/ TEACHERS

Wanted 6th, 7th Maths/ English Teacher, Attractive Salary. Cont: Prakasham E.M. High School, Madhuranagar, Kkd. ✆63023 05325, 99488 81449.

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRI VIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-45 పై||
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

బదిలీ ఆదేశాలు నిలిపివేయాలంటూ వినతి

మామిడికుదురు, న్యూస్‌టుడే: సమగ్రశిక్షాలో పని చేస్తున్న సీఆర్‌ఎంటీల్లో జిల్లాలో అధికంగా ఉన్న 29 మందిని ఇతర జిల్లాలకు బదిలీ చేయాలన్న ఆదేశాలను నిలుపుదల చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరానికి ఆ సంఘ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. మామిడికుదురులోని నగరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఛైర్మన్ ఈలి శ్రీనివాస్ స్వగృహానికి శనివారం విచ్చేసిన ఎమ్మెల్సీకి వారంతా తమ సమస్యలను ఏకరవుపెట్టారు. తక్కువ వేతనాలతో ఉన్న తమకు దూరాభారంతో తీవ్ర ఇబ్బందిగా మారుతుందన్నారు. సొంత మండలాల్లోనే కొనసాగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

రేపటి నుంచి ఫెన్సింగ్ పోటీలు

సఖినేటిపల్లి: సఖినేటిపల్లి మండలం మోరి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 24 నుంచి 26 వరకు అంతర్ జిల్లా(రాష్ట్ర స్థాయి) ఫెన్సింగ్ పోటీలు జరగనున్నాయని హెచ్‌ఎం శ్రీధర్‌కృష్ణ వెల్లడించారు. ఏపీ విద్యాశాఖ నిర్వహించే ఈ ఎస్.జి.ఎఫ్. అండర్-17 విభాగంలో అర్హత సాధించిన క్రీడాకారులను జాతీయ స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

‘ఉపాధి’ సామాజిక తనిఖీపై సమీక్ష

అంబాజీపేట: అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో జరుగుతున్న పనుల సామాజిక తనిఖీపై శనివారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రిసోర్స్‌పర్సన్ పి.వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధిహామీ పనులు పారదర్శకంగా జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.మమత, డిప్యూటీ ఎంపీడీవో కె.శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారి సీహెచ్ రవి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
ఉ॥ 10 - మ॥ 1 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

వీధి దీపాలు వెలిగాయ్

స్పందనకు వందనం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెం మండలం ఊబలంకలోని వీధి దీపాలు వెలగకపోవడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి రాజు దృష్టికి తీసుకుని వెళ్లడంతో సిబ్బందిని పంపి మరమ్మతు చేయించారు.

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కట్టుంగలో వీధి దీపాలు వెలగకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్ వద్ద ప్రస్తావించగా సిబ్బందితో మరమ్మతులు చేయించారు.

నో బ్యాగ్ డే

మేడిచర్లపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే నిర్వహించారు. పిల్లలు పుస్తకాలు తెచ్చుకోకుండా పాఠశాలలో బొమ్మలు తయారు చేయడం తదితర కార్యక్రమాలతో ఉల్లాసంగా గడిపారు. ఉపాధ్యాయినులు కూర్మా సత్యవిజయలక్ష్మి, బండారు వెంకటలక్ష్మిలు పిల్లలకు పేపరు గ్లాసులు, కొబ్బరి ఆకులతో వివిధ బొమ్మలు తయారు చేయడం నేర్పారు. ప్రధానోపాధ్యాయుడు ఆరేటి త్రిమూర్తులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, మలికిపురం

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

ప్రతిఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని ఎన్.ఎస్.ఎస్. అధికారి ఎస్.అరుణ్‌కుమార్ అన్నారు. రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రావులపాడులో శనివారం ప్రత్యేక సేవాశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి, సర్పంచి మట్టా సత్యాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, రావులపాలెం గ్రామీణం

పవన్‌కల్యాణ్ పర్యటన విజయవంతానికి పిలుపు

మలికిపురం, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రాజోలు పర్యటనను విజయవంతం చేయాలని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ.వేమా విజ్ఞప్తి చేశారు. కేశనపల్లిలో పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అడబాల రాంబాబు అధ్యక్షతన శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంత సమస్యలను పవన్‌కల్యాణ్ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవడానికి కృషి చేద్దామన్నారు. శ్రీనివాసనగేశ్, శ్రీనాథ్, శివరామకృష్ణంరాజు, చాణక్య తదితరులు పాల్గొన్నారు.

● ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రాజోలు నియోజకవర్గ పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పిలుపునిచ్చారు. విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో అన్ని గ్రామాలకు చెందిన కూటమి పార్టీల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. పర్యటన విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలులో గ్రంథాలయ వారోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్, ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది వాడ్రేవు పాపయ్యపంతులు, విన్నకోట సుబ్బరాయశర్మ, పట్నాల శ్రీనివాస్, గ్రంథాలయాధికారిణి కుడుపూడి పద్మజ పాల్గొన్నారు.

వైభవంగా ఊంజల్ సేవ

ఆలమూరు, న్యూస్‌టుడే: చింతలూరులోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో మార్గశిర శుద్ధ విదియ సందర్భంగా శనివారం సహస్ర దీపోత్సవం, ఊంజల్ సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

గిర్ జాతి ఆవుకు పుట్టిన కవల దూడలతో రైతు రామేశ్వర్

గిర్ ఆవుకు కవల దూడలు

ఈదరాడలో రైతు కుడుపూడి రామేశ్వర్, ప్రకృతి వ్యవసాయ శిక్షకురాలు జానకి దంపతులకు చెందిన గిర్‌జాతి ఆవుకు రెండో ఈతలో శనివారం పెయ్య, గిత్త కవల దూడలు జన్మించాయి. పూర్తి ఆరోగ్యంగా ఉన్నాయి. గత ఏడాది జనవరి తొలి ఈతలో పెయ్య దూడ పుట్టింది. ఆవు రోజుకు 12 లీటర్ల పాలు ఇస్తుంది. గిర్ ఆవుకు కవల దూడలు పుట్టడం అరుదుగా జరుగుతుందని మండల పశువైద్యాధికారి చేగొండి శ్రీరామ్ అన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

సకాలంలో కోతలు పూర్తయితే మేలు

ఈనాడు మీ తోడు

మామిడికుదురు, న్యూస్‌టుడే: రైతులు సకాలంలో దాళ్వావరి నారుమళ్లు వేసుకుని నాట్లు పూర్తి చేసుకుంటే మంచి దిగుబడులు పొందడంతోపాటు మూడో పంట అపరాల సాగుకు కూడా అవకాశం ఉంటుందని మామిడికుదురు వ్యవసాయాధికారి ఎన్‌వీవీ సత్యనారాయణ అన్నారు. ‘ఈనాడు’ ఆధ్వర్యంలో శనివారం జరిగిన ‘ఫోన్ ఇన్’ కార్యక్రమానికి రైతుల నుంచి స్పందన వచ్చింది. పలు సమస్యలకు ఏవో సమాధానాలు చెప్పడంతో పాటు సూచనలు చేశారు.

? కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ సాయం అందుతుందా.
- కె.ఎన్.మహేశ్వరరావు, మొగలికుదురు

✅ ప్రభుత్వం నుంచి విధివిధానాలు వస్తే అర్హులైన వారికి ఆర్థిక సాయం అందుతుంది. ఈ-పంటలో కచ్చితంగా నమోదై ఉండాలి.

? దాళ్వా సాగులో వరి నారుమళ్లు, నాట్లు ఎప్పటిలోగా పూర్తి చేసుకోవాలి.
- బి.చంద్రశేఖర్, పాశర్లపూడి

✅ డిసెంబరు 15లోగా నారుమళ్లు వేసుకుని జనవరి మొదటి వారానికల్లా నాట్లు పూర్తి చేసుకుంటే మంచిది. దీని వల్ల సకాలంలో కోతలు పూర్తయి మూడో పంటగా అపరాలు సాగు చేసుకునేందుకు ఆస్కారం ఉంటుంది.

? దాళ్వా వరి సాగుకు మేలైన విత్తనాలు ఏమున్నాయి. వాటికి రాయితీలు ఏమైనా ఇస్తారా
- టి.ఉదయభాస్కర్, నగరం

✅ ఎంటీయూ-1121(శ్రీధృతి), 1156(తరంగిణి) అనుకూలం. తెగుళ్లను తట్టుకునే శక్తితో పాటు గింజలు రాలిపోకుండా ఉంటాయి. అధిక దిగుబడులు వస్తాయి. వీటికి కిలోకి రూ.5 చొప్పున రాయితీ ఉంది.

? నా పేరున వ్యవసాయ భూమి ఉన్నా అన్నదాత సుఖీభవ ఆర్థిక సాయం అందలేదు. పథకం వర్తించేలా చూడాలి.
- సీహెచ్ సీతారత్నం, యర్రంశెట్టివారిపాలెం, కె.జానకి, ఈదరాడ

✅ గ్రామ కుటుంబ సర్వేలో ఇంట్లోని ఇద్దరు పేర్లు నమోదైనందున ఒకరికే సాయం వర్తిస్తుంది. వేరే కుటుంబంగా దరఖాస్తు చేసుకుంటే పథకం అందుతుంది.

? యాంత్రీకరణలో కావాల్సిన పరికరాలు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. వాటిని రాయితీపై ఎప్పుడు అందజేస్తారు.
- గాలిదేవర రాంబాబు, కైకాలపేట

✅ దీనికి సంబంధించి ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉంది.

? యూరియా అధిక వాడకాన్ని తగ్గించేందుకు అవసరమైన సూచనలు ఏమున్నాయి.
- జి.వి.కృష్ణమూర్తి, కొమరాడ, ఆర్.ఎస్.నాగేశ్వరరావు, ఆదుర్రు

✅ నానో యూరియా, నానో డీఏపీ వాడాలి. సార్వా కోతలు పూర్తవ్వగానే మోళ్లు త్వరితగతిన కుళ్లిపోయేలా బ్యాక్టీరియాతో రూపొందించిన డీకంపోజర్‌ను వాడితే పంటకు అవసరమైన నత్రజని అందుతుంది.

? ధాన్యం కొనుగోళ్ల విషయంలో తేమశాతం ఎలా ఉంటే మద్దతు ధర వస్తుంది.
- కదలి ఈశ్వరరావు, లూటుకుర్రు, భాస్కరరావు, గెద్దాడ

✅ శుభ్రం చేసిన కల్లాల్లో ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టుకుని 17 శాతం లోపు తేమ ఉండేలా చూసుకోవాలి.

? సార్వా వరిపంట మాసూళ్లకు బరకాలు రాయితీపై అందజేసే అవకాశాలు ఏమి ఉన్నాయి.
- బీవీ ప్రకాశరావు, పాశర్లపూడి, ఎస్.సత్యనారాయణ, ఆదుర్రు

✅ వరిపంట మాసూళ్లు, ధాన్యం సంరక్షణకు సంబంధించి అవసరమైన బరకాలను ప్రభుత్వం రాయితీపై కేటాయిస్తే వెంటనే తెలియజేస్తాం.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వేదిక నాయకులు

రాజ్యాంగ విలువలను కాపాడదాం

రాజోలు: రాజ్యాంగ విలువలను రక్షించుకోకపోతే ప్రజాస్వామ్యానికే ప్రమాదమని దళిత చైతన్య వేదిక నాయకులు అభిప్రాయపడ్డారు. రాజోలులో శనివారం పీడీఎం రాష్ట్ర నాయకుడు దీపాటి శివప్రసాద్ ఆధ్వర్యంలో చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలకపాటి శ్రీధర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అమలాపురంలో ఈ నెల 26న జరిగే భారత రాజ్యాంగ దినోత్సవానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. బత్తుల మురళీకృష్ణ, శ్రీదేవి, మందపాటి మధు, మట్టా సురేష్, విప్పర్తి సాయిబాబు, మట్టా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు దాతల వితరణ

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆంగ్లంలో పట్టుసాధిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని చిన్నం తేజారెడ్డి అన్నారు. రావులపాలెం మండలం రావులపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయుడు మధుసూదనరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన పాఠశాలలో సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా వేదిక నిర్మించడానికి ముందుకొచ్చారు. రావులపాలేనికి చెందిన పవన్ రెడీమేడ్ దుస్తుల దుకాణ యజమాని మూర్తి కంప్యూటర్, జనసేన కార్యకర్తలు ప్రసాద్, శ్రీనివాస్‌లు మంచినీటి ఫిల్టర్, వెంకటరమణ హోమ్‌నీడ్స్ యజమాని రమణ ఇనుప బీరువాను పాఠశాలకు బహూకరించారు. కార్యక్రమంలో సర్పంచి మట్టా సత్యాదేవి, బాబ్జి, నెక్కంటి వెంకన్న, పెచ్చేటి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

మలికిపురం: మలికిపురం డిగ్రీ కళాశాలలో ఏఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవంపై విద్యార్థులకు శనివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ఈ నెల 25న ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, అడిషనల్ ఐజీ మోకా సత్తిబాబు చేతుల మీదుగా బహుమతులు అందించనున్నట్లు నిర్వాహకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.ఆనందమహాని, దళిత హక్కులపోరాట సమితి కన్వీనరు రాజేంద్రప్రసాద్, నల్లి శివకుమార్, నక్కా రమేశ్‌బాబు, పి.సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.

కాలువ ఇలా.. నీరు పారేదెలా..?

బెళ్ళకొత్తపాలెం నుంచి కేశవదాసుపాలెం-అంతర్వేది వచ్చే పంట కాలువ(ఎల్‌ఎమ్ చానల్)లో చెత్త, తూడు, తీగజాతి మొక్కలు పెరిగిపోవడంతో సాగునీరు అందక రైతులు గగ్గోలు పెడుతున్నారు. దీనికింద సుమారు 600 ఎకరాల ఆయకట్టు ఉంది. స్థానిక చెరువులకు, మూగజీవాలకు ఈ నీరే ఆధారం. దీనిపై ఇరిగేషన్ జేఈ కిషోర్‌బాబును వివరణ కోరగా కాలువలను శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. – న్యూస్‌టుడే, సఖినేటిపల్లి

కొబ్బరికి ఉప్పుతో ముప్పు

కేశనపల్లి శివాలయం సమీపంలో శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ పక్కన ఉన్న కొబ్బరి మొక్కలను ఉప్పునీరు చుట్టుముట్టింది. దీంతో ఇవి చనిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై డ్రెయినేజీ డీఈఈ ఆర్.నాగార్జునను వివరణ కోరగా డ్రెయినులోని నీరు గట్లపైకి రాకుండా చర్యలు తీసుకోవడంలో భాగంగా ప్రతిపాదనలు రూపొందించామని, త్వరలో మంజూరు ఉత్తర్వులు రానున్నాయని చెప్పారు. – న్యూస్‌టుడే, మలికిపురం

రహదారి నిర్మించరూ..

ర్యాలి శివారు వెంకటేశ్వర నగర్ మురుకకోడు సమీపంలోని రహదారి ధ్వంసమైంది. వాహనాల రాకపోకల సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వర్షం వస్తే మోకాలి లోతు బురదలో నడిచి వెళ్లాల్సి వస్తోంది. మెటల్ రోడ్డు నిర్మించి వెతలు తీర్చాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీరాజ్ ఏఈ వీరభద్రరావు వద్ద ప్రస్తావించగా ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

తీగలను అల్లుకున్న పొదలు

లక్ష్మీపోలవరం రోడ్డులో గొరింకల డ్రెయిన్ చెంతన ఉన్న విద్యుత్తు స్తంభం, తీగలకు దట్టంగా పొదలు అల్లుకోవడంతో స్థానిక రైతులు ఆందోళన చెందుతున్నారు. పశువులు విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వీటిని తొలగించాలని కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి సబిత దృష్టికి తీసుకుని వెళ్లగా సిబ్బందితో తొలగిస్తామన్నారు. – న్యూస్‌టుడే, రావులపాలెం గ్రామీణం

రక్షిత ట్యాంకు శుభ్రం

ఈనాడు కథనానికి స్పందన

శౌనపల్లిలంక గ్రామ ప్రధాన రహదారి కూడలిలో తాగునీటి ట్యాంకు పరిసరాలు, మెట్ల చుట్టూ పొదలు, దొంకలు అల్లుకుని అధ్వానంగా మారింది. దీనిపై ఈ నెల 22న ‘తాగునీటి ట్యాంకు చుట్టూ అపరిశుభ్రం’ శీర్షికన చిత్రవార్త ప్రచురితమైంది. స్పందించిన ఎంపీడీవో సర్వేశ్వరరావు శనివారం ఆయా పరిసరాలను శుభ్రం చేయించారు. దీనికి విద్యుత్తు సరఫరా అందించి త్వరలో వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. – న్యూస్‌టుడే, అయినవిల్లి

ప్రైవేటు బస్సులపై కేసుల నమోదు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న 20 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై కేసు నమోదు చేసినట్లు జిల్లా రవాణాశాఖాధికారి దేవిశెట్టి శ్రీనివాస్ అన్నారు. రావులపాలెం వద్ద జాతీయ రహదారిపై శనివారం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఓలేటి శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, శ్రీదేవి, షణ్ముఖశ్రీనివాస్‌లు ప్రైవేట్ ట్రావెల్స్‌ను తనిఖీ చేశారన్నారు. 20 బస్సులకు పత్రాలు సక్రమంగా లేకపోవడంతో కేసు నమోదు చేసి రూ.43,500 జరిమానా విధించామన్నారు. నిబంధనలు పాటించకపోతే లైసెన్స్ రద్దు చేస్తామన్నారు.

పశుపోషణపై అవగాహన

మామిడికుదురు, న్యూస్‌టుడే: రైతులు మేలైన పశుపోషణ పద్ధతులను పాటించడం ద్వారా అధిక పాల దిగుబడులు పొందాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి కొమ్ము వెంకటరావు అన్నారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో మండలంలోని పెదపట్నంలో శనివారం జరిగిన పాడి రైతుల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. దాణాలో కలుపుకునే పోషకాహార పొట్లాలను ఉచితంగా పంపిణీ చేశారు. సర్పంచి గుబ్బల దుర్గ, ఏడీ రవికుమార్, మండల పశువైద్యాధికారులు చేగొండి శ్రీరామ్, కల్యాణి, నితిన్ పాల్గొన్నారు.

పీఈటీకి అభినందన

మలికిపురం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన పడమటిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల పీఈటీ మల్లాడి సురేశ్‌బాబును శనివారం ఉపాధ్యాయులు అభినందించారు. అఖిల భారత సివిల్ సర్వీస్ ఆధ్వర్యంలో గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో సురేశ్‌బాబు 200 మీటర్ల పరుగులో ప్రథమం, వంద మీటర్ల పరుగులో ద్వితీయ స్థానాలు సాధించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీపాద శివసుందరశర్మ, ఎస్ఎంసీ ఛైర్మన్ పి.మురళి పాల్గొన్నారు.

భాష, సాహిత్య సంపదను భావితరాలకు అందించాలి

కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు, అధికారులు

అంబాజీపేట, న్యూస్‌టుడే: భాష, సాహిత్య సంపద, కళా సంస్కృతిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. అంబాజీపేటలో శనివారం జరిగిన అరిగెల బలరామ్మూర్తి సాహితీ కళాపీఠం తృతీయ వార్షికోత్సవంలో ఆయన పాల్గొన్నారు. సాహిత్యం, కళలు, కళాకారులను ప్రోత్సహిస్తున్న బలరామ్మూర్తిని ప్రశంసించారు. ఆయన జన్మదినోత్సవం సందర్భంగా కేకు కోశారు. కవి నాగారపు సత్యనారాయణ రచించిన బతుకు చిత్రం కవితా సంకలనం, అంజనీ గాయత్రి రచించిన మయూరి పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి డి.శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ.ఉదయభాస్కర్, శ్రీశ్రీ కళావేదిక ఛైర్మన్ కత్తిమండ ప్రతాప్, రవణం రాము, నల్లా పెద్దకాపు తదితరులు పాల్గొన్నారు.

పెదపట్నంలంకలో రాజి

ఓ సన్నివేశంలో కథానాయిక జయశ్రీతో రాజీవ్ కనకాల

మామిడికుదురు, న్యూస్‌టుడే: మామిడికుదురు మండలం పెదపట్నంలంకలోని ఉమాసమేత సత్యలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం సినీ చిత్రీకరణ జరిగింది. రాంకీ కథానాయకుడిగా కుటుంబ నేపథ్యంలో చిత్రీకరిస్తున్న ఈ సినిమాకు ‘రాజి’ అని పేరు పెట్టి ‘నో కాంప్రమైజ్’ ఉపశీర్షికగా తగిలించినట్లు దర్శకుడు గెద్దాడ ప్రసాద్ చెప్పారు. కథానాయికగా జయశ్రీ నటిస్తుందన్నారు. తొలి సన్నివేశాన్ని ఆలయంలో చిత్రీకరించామన్నారు. మూడు రోజుల పాటు పరిసర ప్రాంతాల్లో షూటింగ్ చేస్తామన్నారు. తొలుత ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నటుడు రాజీవ్ కనకాల మాట్లాడుతూ ఇప్పటివరకు 225 చిత్రాల్లో నటించిన తనకు స్టూడెంట్ నంబరు 1 చిత్రంతో మంచి గుర్తింపు వచ్చిందన్నారు.

చరవాణి అధిక వినియోగంతో అనర్థం

ప్రసంగిస్తున్న పద్మాకమలాకర్

రాజోలు, న్యూస్‌టుడే: చరవాణి అధిక వినియోగంతో యువత భవిష్యత్తు నిర్వీర్యం అవుతోందని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మాకమలాకర్ అన్నారు. రాజోలు మండలం పొదలాడలో నెక్స్‌జెన్ పాఠశాల, వెలాసిటీ కళాశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ‘పరివర్తన్ కౌన్సెలింగ్’ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యువత సామాజిక మాధ్యమాల్లో ఎక్కువ సమయం కేటాయించడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. సాధ్యమైనంత మేరకు ఫోన్ వాడకాన్ని తగ్గించి చదువుపై దృష్టి పెట్టాలన్నారు. డైరెక్టర్లు ఎ.ఎస్.రాయుడు, ఎన్.శశి తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం: ఎమ్మెల్యే బండారు

కొత్తపేట, న్యూస్‌టుడే: పేదల సొంతింటి కల నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం వాడపాలెంలోని క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద అర్హులకు పక్కా గృహాలు మంజూరవుతున్నాయని, అర్హత ఉన్నవారు గ్రామ సచివాలయాల్లో ఈ నెల 30 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ నరసింహారావు, ధరణాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ● ఏపీఎన్జీవోల నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు వినతిపత్రం అందజేశారు. ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు శనివారం ఆయన్ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కార్యక్రమంలో ఏపుగంటి సురేష్, ఎం.వెంకటరత్నం, జి.మొహిద్దీఖాన్, పి.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. ● కేరళ రాష్ట్ర డీజీపీ రావడ చంద్రశేఖర్ కొత్తపేట మండలం బొరుసువారంలోని దుర్గమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన్ను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందించారు.

ఆక్రమణలో మార్గం.. తప్పని అగచాట్లు

ఇరుకు దారిలోనే భక్తుల రాకపోకలు

న్యూస్‌టుడే, ఆత్రేయపురం: కోనసీమ తిరుమల వాడపల్లి ఆలయ ప్రవేశమార్గం ఆక్రమణలతో కుచించుకుపోయింది. వ్యాపారులు అడ్డదిడ్డంగా దుకాణాలు ఏర్పాటు చేయడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఇదేమని అడిగితే భక్తులపై తిరగబడుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వాహనాల పార్కింగ్ ప్రాంతం నుంచి దక్షిణం వైపు మాడవీధి గుండా ఆలయంలోకి ప్రవేశించాలంటే సాహసం చేయాల్సిన పరిస్థితి దాపురించింది. దీంతో భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. శనివారం మొబైల్ వ్యాన్ డ్రింక్ వ్యాపారిని ఇలా రహదారిలో అడ్డుగా ఉంచడం ఏమిటని ప్రశ్నించినందుకు దురుసుగా ప్రవర్తించడంతో అంతా అవాక్కయ్యారు. గూడూరు నుంచి వచ్చిన కొంతమంది మహిళలపై చిందులు తొక్కుతూ వీరంగం సృష్టించాడు. ఆ వ్యాపారి తీరు అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఈ సంఘటన చిత్రీకరిస్తున్న ఒక వ్యక్తి చరవాణిని లాక్కునే ప్రయత్నం కూడా చేశాడు. బస్సులు దిగి ఆలయానికి వచ్చే వారితోను, పార్కింగ్‌లో ఉన్న అన్నదాన సత్రానికి వెళ్లే వారితోను ఆ మార్గం ఎప్పుడూ కిటకిటలాడుతుంది. అసలే ఇరుగ్గా ఉన్న మార్గాన్ని పలువురు వ్యాపారులు ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేయడంతో రాకపోకల సమయంలో నానా ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

అధికారులు పట్టించుకోవాలి

ఇప్పటికైనా అధికారులు అక్రమ దుకాణాలు తొలగించి భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయాన్ని దేవస్థానం కార్యనిర్వహణాధికారి నల్లం సూర్యచక్రధరరావు వద్ద ‘న్యూస్‌టుడే’ ప్రస్తావించగా ఇక నుంచి ఎటువంటి ఇబ్బంది లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

డిప్యూటీ డైరెక్టర్ సురేష్‌కు స్వామి వారి చిత్రపటం అందిస్తున్న ఈవో

జగన్మోహనుడి సన్నిధిలో ప్రముఖులు

ర్యాలి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: ర్యాలి జగన్మోహినీ కేశవస్వామిని శనివారం అమరావతిలోని ఆర్కియాలజీ డిప్యూటీ డైరెక్టర్ సురేష్, ఏపీఎస్సీ కమిషన్ సెక్రటరీ చిన్నరాముడు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి దేవస్థానం అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈవో బీవీ రమణమూర్తి స్వామివారి జ్ఞాపికలు అందజేశారు.

ఆక్వాలో రసాయన మందులు వాడొద్దు

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: ఆక్వా సాగులో రసాయన మందులు వాడొద్దని మత్స్యశాఖ ఏడీ సిద్ధార్థవర్ధన్, ఎంపడా ఆర్‌సీవో చంద్రశేఖర్ అన్నారు. సఖినేటిపల్లి మండలం అంతర్వేదికర సామాజిక భవనంలో శనివారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీపీ మల్లిబాబు జ్యోతి వెలిగించారు. ఏడీ, ఆర్‌సీవో మాట్లాడుతూ ఆక్వా సాగులో వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. బీమా చేయించుకోవాలని, చెరువులు రిజిస్ట్రేషన్ ఉంటే రొయ్య పిల్లలకు రాయితీ వస్తోందని వెల్లడించారు. ఎంపీటీసీ సభ్యుడు బాబూరావు, ఎంపడా ఎస్‌సీవో బాలాజీ పాల్గొన్నారు.

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

నేడు పట్టణ ఆరోగ్య కేంద్రం ప్రారంభం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరంలో పట్టణ ఆరోగ్య కేంద్రానికి సొంత భవనం సమకూరింది. ఆయుష్మాన్ భారత్, నగర పంచాయతీ నిధులతో రూ.98.50 లక్షలతో ముమ్మిడివరంలోని బాలయోగినగరువులో రోడ్డు అంబేడ్కర్ నగర్ ప్రాంతంలో భవనాన్ని నిర్మించారు. గతంలో నత్తనడకన సాగిన ఈ భవన నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు చొరవతో పనులు వేగవంతం చేశారు. ఇంతకాలం అరకొర వసతుల మధ్య అద్దె భవనంలో కొనసాగిన ఆరోగ్య కేంద్రానికి సొంతగూడు ఏర్పాటైంది. భవనాన్ని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ ఆదివారం ప్రారంభించనున్నారు.

300 మందికి ఉచిత కంటి పరీక్షలు

అమలాపురం గ్రామీణం: బండారులంక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి పెనుమాల సునీత ఆధ్వర్యంలో ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యుల సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు వెల్లడించారు. పిచ్చుక శ్యామ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948
అల్లవరం: 91548 46718, ముమ్మిడివరం: 80085 74166
కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

పూడిక తీశారు..

సమస్య: ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని మండుటయలు ప్రాంతంలోని డ్రెయిన్లలో పూడిక పేరుకుపోవడంతో నీరు దిగక ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.
- ఎ.సుబ్రహ్మణ్యం, స్థానికుడు

సమస్య: నగర పంచాయతీ పరిధిలోని సినిమా రోడ్‌లో డ్రెయిన్ పూడిపోవడంతో నీరు ముందుకు సాగక, రోడ్డుపైకి వస్తోంది.
- పి.సూర్యనారాయణ, స్థానికుడు

పరిష్కారం: నగర పంచాయతీ పరిధిలోని మండుటయలు, సినిమా రోడ్‌లో పారిశుద్ధ్య సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా.. సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరించారు.
- న్యూస్‌టుడే, ముమ్మిడివరం

సమస్య: కాట్రేనికోనలోని ఉప్పూడి నుంచి చెయ్యేరుకి వెళ్లే విద్యుత్తు తీగలు పాత ఆయినాపురం కాలువపై కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. విద్యుత్తుశాఖ అధికారులు స్పందించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలి. - స్థానికులు

పరిష్కారం: సమస్యను ఏఈ శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. తమ సిబ్బందితో స్తంభం ఏర్పాటుచేసి వేలాడుతున్న తీగలను పైకి లాగి బిగించారు.

సమస్య: కాట్రేనికోన హైస్కూల్ రోడ్డులో అస్తవ్యస్తంగా చెత్త పేరుకుపోయింది. పంచాయతీ అధికారులు స్పందించి చెత్తను తొలగించే పనులు చేయించాలి. - గ్రామస్థులు

పరిష్కారం: సమస్యను సర్పంచి సుధాకర్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించారు. సిబ్బందితో చెత్త తొలగించారు.
- న్యూస్‌టుడే, కాట్రేనికోన

స్నేహితుల చెంత.. మది పులకింత

అమలాపురం జడ్పీ ఉన్నత పాఠశాల 150 ఏళ్ల వేడుకల్లో పూర్వవిద్యార్థుల సందడి



అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురంలోని జడ్పీ హైస్కూల్‌లో శనివారం పండగ వాతావరణం నెలకొంది. పాఠశాల 150 ఏళ్ల ఉత్సవం, పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సందడిగా సాగాయి. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము చదివిన ఈ బడిలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు.

చెడీతాలింఖానా విద్య ప్రదర్శన

కత్తి విన్యాసం చేస్తున్న జ్యోత్స్న

55 ఏళ్ల తర్వాత ఇలా..

మేం పాఠశాలలో 1965-70 మధ్య కాలంలో చదువుకున్నాం. 55 ఏళ్ల తర్వాత కలుసుకున్నాం. స్నేహితులను కలుసుకున్నాక చాలా ఆనందంగా ఉంది. మేం పుణె, హైదరాబాద్, విశాఖ తదితర ప్రాంతాల నుంచి వచ్చాం. చిన్ననాటి జ్ఞాపకాలు ఇప్పుడు మెదులుతున్నాయి. అప్పటి నిక్‌నేమ్‌లు ఇంకా గుర్తున్నాయి.
-1965-70 పూర్వ విద్యార్థులు

ఆనందంగా ఉంది

1970-75 మధ్య విద్యార్థులం. పూర్వ మిత్రులను కలవడం ఆనందంగా ఉంది. జిల్లాలో మూడు బోణం వెంకటరమణయ్య ఇంజినీరింగ్ కళాశాలలను నడుపుతున్నాం. పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ అందజేశాం.
-బోణం కనకయ్య

అమెరికా నుంచి వచ్చా

1968-73 వరకు చదువుకున్నా. 1980 ప్రాంతంలో రచనలు చేశా. తర్వాత సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వచ్చింది. అమెరికా న్యూజెర్సీలో ఉంటున్నా. పూర్వ విద్యార్థుల సమ్మేళనం అంటే అప్పటి మిత్రులను కలవడానికి ఇక్కడికి వచ్చా.
-చిల్లి పావని సుధాకర్

ఆ రోజు ఇంకా గుర్తుంది..

1947- 51 మధ్య ఇక్కడ చదివా. ఈ ఉత్సవానికి అమెరికా నుంచి వచ్చా. స్వాతంత్య్రం వచ్చినరోజు ఊరంతా జెండాలు పట్టుకుని స్వీట్లు పంచాం. ఇన్నాళ్ల తర్వాత కలవడం ఆనందంగా ఉంది. నేను ఎస్‌కేబీఆర్ కళాశాల ప్రిన్సిపల్‌గా చేశా. అనంతరం అమెరికాలో అధ్యాపకుడిగా పనిచేశా. ఉద్యోగ విరమణ పొంది అమెరికాలో ఉంటున్నా.
-మంథా సాంబశివశాస్త్రి

అమ్మ చేతి అన్నమే గొప్ప

బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

అమలాపురం పట్టణం: విద్యార్థులు శారీరక శ్రమను పాటిస్తూ.. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు సూచించారు. అమలాపురం జడ్పీ బాలుర పాఠశాలలో శనివారం ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అఖండ గోదావరి ఉన్న కోనసీమలో తాజాగా ఉన్న కూరగాయలు తినాలన్నారు. అమ్మ పెట్టిన అన్నం అన్నింటికన్నా గొప్పదన్నారు. ఇంట్లో వస్తువులు, పుస్తకాలు అందంగా సర్దుకోవాలని, నిజాయతీగా కూర్చొని చదువుకోవాలన్నారు. ఇంటి పనుల్లో అమ్మకు సహాయం చేయాలని సూచించారు. చదువుకుంటున్న పిల్లలు అనారోగ్యానికి గురైతే పాఠశాలకు వెళ్లలేరని, వారి తల్లిదండ్రులు కనిపెట్టి చూసుకోవాలన్నారు. ఎన్ని తెలివితేటలు ఉన్నా ఆరోగ్యం లేకపోతే ఏమీ సాధించలేరన్నారు. శరీరానికి వ్యాయామం అవసరమన్నారు.

మూడు పొక్లెయిన్లు సీజ్

అల్లవరం, న్యూస్‌టుడే: సముద్ర తీరంలో ఇసుక అక్రమ తవ్వకాలపై 'ఈనాడు'లో ఈ నెల 22న ప్రచురితమైన 'గద్దలా వాలారు...గుల్ల చేశారు' కథనానికి అధికారులు స్పందించారు. బోగగ్గు గరువు, రెవెన్యూ అధికారులు తీర ప్రాంతంలో అనధికారికంగా తవ్వకాలు చేపడుతున్న ప్రాంతాలను పరిశీలించారు. మూడు పొక్లెయిన్లను సీజ్ చేశారు. ఆ ప్రాంతంలో ఎంత మేర ఇసుక తవ్వి తరలించారో దానిని సోమవారం లెక్కిస్తామన్నారు. ప్రస్తుతం తరలించేందుకు సిద్ధంగా ఉన్న ఇసుక ఎక్కడికీ తరలించకుండా చూడాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. అక్రమ తవ్వకాలు చేపడుతున్న భూములు ఎవరికి చెందినవో గుర్తించామని, వాటి యజమానులకు నోటీసులు ఇస్తామన్నారు. అనుమతులు లేకుండా తవ్వకాలు చేస్తున్నట్లు రుజువైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మైన్స్ టెక్నికల్ అసిస్టెంట్ రెహమాన్, వీఆర్వో సతీష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాన్ని సీజ్ చేస్తున్న అధికారులు

జోషితకు ఎమ్మెల్యే అభినందన

బాలికను అభినందిస్తున్న ఎమ్మెల్యే దాట్ల

కాట్రేనికోన, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని ఈ నెల 26న రాజధాని అమరావతి అసెంబ్లీలో జరగబోయే స్టూడెంట్ మాక్ అసెంబ్లీకి ముమ్మిడివరం నియోజకవర్గం నుంచి ఎన్నికైన కాట్రేనికోనలోని పి.లక్ష్మీపతి జడ్పీపాఠశాలకు చెందిన యెలమర్తి జోషితను ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు అభినందించారు. రాష్ట్ర అసెంబ్లీ నిర్వహణ, పాలన అంశాలు విద్యార్థులకు తెలియజేసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. జోషితను శాలువతో సన్మానించారు. హెచ్‌ఎం రాజశేఖర్, సత్తిరాజు, చక్రధర్, కె.చినబాబు, సత్యనారాయణ, రాజారావు, ప్రసాదరావు పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ కాకినాడ పీఆర్ కళాశాలలో జరిగిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ముమ్మిడివరం హెల్త్ లైఫ్ జిమ్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు పతకాలను సాధించినట్లు కోచ్ వాసంశెట్టి నరేష్ తెలిపారు. అమలాపురం ఎస్‌కేబీఆర్ కళాశాలలో ఎంబీఏ చదువుతున్న బొమ్మిడి వేణు మణికంఠ 110 ప్లస్ కిలోల విభాగంలో స్నాచ్ 55, క్లీన్ అండ్ జర్క్‌లో 65 కలిపి 120 కిలోలు బరువు ఎత్తి వెండి పతకం సాధించారు. కాకినాడ పీఆర్ కళాశాలలో డిగ్రీ చదువుతున్న అప్పాడి సత్యనారాయణ స్నాచ్ 65 కిలోలు, క్లీన్ అండ్ జర్క్ 75 కలిపి 140 కిలోల బరువు ఎత్తి రజత పతకం సాధించారు. వీరిని సైతం వంశీ, సాయసం నందు, బి.ఆనందసాగర్, జాఫర్, సూర్య తదితరులు అభినందించారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

రాజ్యాంగ దినోత్సవ పోటీలు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ వజ్రోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని సంస్కారభారతి అధ్యక్షురాలు పద్మావతి తెలిపారు. అమలాపురం ఏఎస్ఎన్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ పోటీలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాజ్యాంగంపై పోటీ పరీక్షలు పెట్టి, బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ లక్ష్మి, పద్మిని, ఆకొండి ధన్వంతరి, గిరి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: అమలాపురం గడియార స్తంభం కూడలిలో ఈ నెల 26న నిర్వహించే రాజ్యాంగ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షుడు డీబీ లోక్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన ఉప్పలగుప్తంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

తాళ్లరేవు, న్యూస్‌టుడే: తాళ్లరేవు మండలం కొత్త కోరంగి జడ్పీ ఉన్నత పాఠశాలలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ సీడీపీవో శ్రీదేవి ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ యూనిట్ అధికారి చినబాబు బాలల హక్కులు, చట్టాలు, బాల్య వివాహాలపై శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా కోఆర్డినేటర్ బి.కుమారి వివాహ వయసులను వివరించారు. పాఠశాల హెచ్‌ఎం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

తుప్పుపట్టి పాడవుతున్నాయి..!

గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులు పూర్తికాకపోవడంతో కొన్నిచోట్ల లక్షలాది రూపాయల విలువ చేసే ఇనుప ఊచలు పాడవుతున్న పరిస్థితి నెలకొంది. సాపేవారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సుమారు రెండున్నరేళ్ల క్రితం చేపట్టిన అదనపు తరగతుల భవన నిర్మాణం పునాది దశ దాటకుండానే నిలిచింది. నాటి నుంచి నేటికి అదే దశలో ఉంది. పునాదికి ఉపయోగించిన లక్షలాది రూపాయల విలువచేసే ఇనుప ఊచలు వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ తుప్పుపట్టి పాడవుతున్నాయి. - న్యూస్‌టుడే, కాట్రేనికోన

పాదులతో ప్రమాదం

చల్లపల్లి- అమలాపురం రహదారిలో సరిపల్లి సమీపంలో విద్యుత్తు స్తంభాన్ని పిచ్చిమొక్కల పాదులు, తీగలు అల్లుకున్నాయి. దీంతో అటుగా వెళ్లే మనుషులు, పశువులకు ప్రమాదం పొంచి ఉంది. పాదులను తొలగించి రక్షణచర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

శిథిల భవనం.. భయం.. భయం.

ఎన్.కొత్తపల్లిలోని పెదరాఘవులపేటలో ప్రాథమిక పాఠశాల భవనం చెంతనే ఉన్న శిథిల తుపాను భవనం భయం గొల్పుతుంది. భవనంపై మొక్కలు పెరిగి గోడలు బీటలు తీశాయి. పక్కనే త్రాగునీటి సంపు, పంపుహౌస్, నివాసగృహాలు ఉన్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి శిథిల భవనాన్ని తొలగించాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

రక్షణగోడ లేక ఇబ్బందులు

కాట్రేనికోన మండలంలో గచ్చుకాయలపోర నుంచి చిర్రయానం వెళ్లే రోడ్డు సముద్రపు పర్ర వద్ద కొన్నిచోట్ల రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా ఉంది. ఈ రోడ్డుకు రెండువైపులా నీరు ఉంటుంది. మురుగుకాలువ పర్రలో కలిసేచోట రోడ్డు కోతకు గురయ్యింది. ఇక్కడ రక్షణగోడను ఏర్పాటు చేస్తే కోతకు గురవ్వడం తగ్గుతుంది. లేదంటే వర్షాలు, వరదలు, తుపానులు వేళ ఈ రోడ్డు మరింత కోతకు గురయ్యే ప్రమాదం ఉంది. అధికారులు దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కాట్రేనికోన

భవనం ప్రారంభించేదెన్నడో..!

అమలాపురం మండలం సవరప్పాలెంలోని ఆయుష్మాన్‌భారత్ హెల్త్, వెల్‌నెస్ సెంటర్ భవన నిర్మాణం పూర్తయి ఏడాదిన్నర కావొస్తున్న ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో వైద్య సిబ్బంది సచివాలయంలో అరకొర వసతుల మధ్య విధులు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ భవనాన్ని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

పిల్లలు హక్కుల కోసం తెలుసుకోవాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: పిల్లలు తమ హక్కుల కోసం తెలుసుకోవాలని, ప్రతి విషయాన్ని తల్లిదండ్రులతో పంచుకోవాలని మహిళా సంక్షేమ శాఖ సీడీపీఓ ఎం.నిహారిక అన్నారు. ఐసీడీఎస్, అలర్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని ముమ్మిడివరం మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం నిర్వహించారు. అలర్ట్ సంస్థ రాష్ట్ర కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సీడీపీఓ మాట్లాడుతూ రాజ్యాంగం బాలలకు ప్రత్యేక హక్కులు, చట్టాలతో రక్షణ కల్పించిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణాపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ముమ్మిడివరం ఎస్సై జ్వాలాసాగర్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల ద్వారా పరిచయమైన వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంపీడీవో జేఎల్ఎన్ దీక్షితులు, అలర్ట్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ కె.వెంకటేశ్వరరావు, అంగన్‌వాడీలు

బహుమతులు అందజేస్తున్న సీడీపీవో నిహారిక, ఎస్సై జ్వాలాసాగర్

సమస్యల పరిష్కారానికి మల్లాడి హామీ

యానాం, న్యూస్‌టుడే: యానాంలోని ఫెర్రీ రోడ్డులో ప్రజలకు రహదార్లు, మురుగుకాలువలు లేక పడుతున్న ఇబ్బందులను మల్లాడి కృష్ణారావు దృష్టికి తీసుకురావడంతో శనివారం ఆయన అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి.. త్వరలోనే రహదార్లు, డ్రెయిన్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటానన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న మల్లాడి కృష్ణారావు, అధికారులు

శ్రీవాగ్దేవి పాఠశాలలో ఉపన్యాసం ఇస్తున్న విద్యార్థి, విజేతలతో డైరెక్టర్ భరత్, ప్రిన్సిపల్ శ్రీరామచంద్రమూర్తి



విట్స్ పాఠశాలలో.. విజేతలతో ఛైర్మన్ బాపన్ననాయుడు, కరస్పాండెంట్ శ్యామల, ప్రిన్సిపల్ మాధవి

ప్రసంగం.. ప్రతిభకు పురస్కారం

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

అమలాపురం పట్టణం: అమలాపురం వడ్డిగూడెంలోని శ్రీవాగ్దేవి పాఠశాలలో శనివారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీ జరిగింది. పి.భాగ్య, ఆర్.అశ్విన్, ఎ.ప్రసీద మొదటి మూడు స్థానాల్లో నిలించారు. అనంతరం విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను, ప్రశంసాపత్రాలను డైరెక్టర్ పరసా భరత్, ప్రిన్సిపల్ శ్రీరామచంద్రమూర్తి అందజేశారు.

అమలాపురం పట్టణం: ఉపన్యాస పోటీలతో విద్యార్థుల్లో భావవ్యక్తీకరణ పెంపొందుతుందని విద్యానిధి పాఠశాల ఛైర్మన్ ఆకుల బాపన్న నాయుడు పేర్కొన్నారు. అమలాపురం విట్స్ పాఠశాలలో విద్యార్థులకు 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు శనివారం నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై 8, 9, 10 తరగతుల విద్యార్థులు ప్రసంగించారు. మారిశెట్టి రూపశ్రీ, డేగల శివాణి, నేరేడిమిల్లి కేతన్ గణేష్ తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను, ప్రశంసా పత్రాలను ఛైర్మన్ ఆకుల బాపన్న నాయుడు, కరస్పాండెంట్ శ్యామల మహాలక్ష్మి, ప్రిన్సిపల్ మాధవి అందజేశారు.

ఉపాధి కల్పనకు తోడ్పాటు

అల్లవరం, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులు స్వయం ఉపాధి పొందేలా వారికి గోడిలంక భవిత కేంద్రంలో 10 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా అల్లవరం మండలం పరిధిలో పలు గ్రామాలకు చెందిన విభిన్న ప్రతిభావంతులకు పలురకాల ఉత్పత్తులను ఇంటి వద్దనే తయారు చేయడం, వాటిని ఏవిధంగా మార్కెటింగ్ చేయాలనే అంశాలపై శిక్షణ కల్పించారు. యూనిట్ల స్థాపనకు వారికి బ్యాంకు రుణాలు సైతం ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం వారికి ధ్రువీకరణ పత్రాలను అందించారు. సురేష్‌కుమార్, జయ, శ్రీనురాజు, నవీన్, సత్యవేణి, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణలో విభిన్న ప్రతిభావంతులు

SITE FOR SALE
EAST FACING RESIDENTIAL LAYOUT IN
"VELAGA NARAYANA RAO RESIDENCY"
National Highway, YANAM
327 Sq. Meters
Contact Nos:
88858 40008
98566 69888

మహిళలకు ఆటల పోటీలు

యానాం, న్యూస్‌టుడే: యానాంలోని ఎంజీజీ బాలుర ఉన్నత పాఠశాలలోని చిల్డ్రన్స్ ఆడిటోరియంలో ఈనెల 24న నిర్వహించే జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, మిషన్ శక్తి ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. యానాంలోని ఇందిరా గాంధీ మార్కెట్ కాంప్లెక్స్ ప్రాంగణంలో నిర్వహించిన పోటీల్లో ముగ్గులు, లెమన్ స్పూన్, పరుగు పందెం, త్రోబాల్, వంటల పోటీల్లో 200 మంది మహిళలు పాల్గొని తమ ప్రతిభను కనబర్చారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా బులుసు జానకి, మేడా ధనలక్ష్మి, నల్లం భారతి వ్యవహరించారు.

లెమన్‌స్పూన్ ఆడుతున్న మహిళలు

విజేతలు వీరే.. లెమన్ అండ్ స్పూన్ పోటీల్లో ఎం.సూర్యకుమారి, కె.లోహిత, ఎంమాధవి, పరుగు పందెంలో ఎస్.వీరవేణి, కె.శ్యామల, జి.నీరమ్మ, ఎం.అనూష, ఆనియన్ రేస్‌లో పి.భవాని, పి.సాయిదుర్గ, ఎన్.సత్య దివ్య, ఎ.నూకరత్నం, త్రోబాల్‌లో జె.మంగాదేవి, సీహెచ్.దివ్యదేవి, కె.దీవెన, ఎ.మాధవి, పాటల పోటీల్లో ఎస్.జయలక్ష్మి, ఎం.అరుణ, ఎస్.వీరలక్ష్మి, వంటల పోటీల్లో కోలా ఈశ్వరి, మల్లాడి నాగలక్ష్మి, ఎం.అరుణ, కె.కొండమ్మ, తాడి పద్మావతి, ఎస్.లక్ష్మి, ఎం.నాగవేణి, బి.దుర్గ, ముగ్గుల పోటీల్లో డి.మహాలక్ష్మి, ఆర్.వెంకటలక్ష్మి, టి.వీరలక్ష్మి, ఎం.రాధ, పి.లలితదేవి, ఆర్.మణి, కె.కాసువేణి, ఎం.వీరలక్ష్మి విజేతలుగా నిలిచారు.

గోడిలో హీరో శ్రీవిష్ణు సందడి

అల్లవరం, న్యూస్‌టుడే: సినీ హీరో శ్రీవిష్ణు స్వగ్రామం గోడిలోని ఓ శుభ కార్యానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను తెదేపా మండలం అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబు రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీవిష్ణు తల్లిదండ్రులు రుద్రరాజు కృష్ణంరాజు, రేణుక ఇక్కడే ఉంటారు. స్వగ్రామానికి వచ్చిన హీరో శ్రీవిష్ణుకు గ్రామస్థులు స్వాగతం పలికారు.

(c) eenadu

మండపేట

• మండపేట • రామచంద్రపురం

తరగతుల వారీగా సామర్థ్యాలు సాధించాలి

మాట్లాడుతున్న ఏఎంవో రాంబాబు

మండపేట: తరగతుల వారీగా విద్యార్థులు సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు బోధించాలని సమగ్ర శిక్షా ఏఎంవో పి.రాంబాబు పేర్కొన్నారు. శనివారం మండపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఏడిద జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రాథమిక పాఠశాలల కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన సందర్శించారు. 1, 2 తరగతుల విద్యార్థులకు టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించి రెండు, మూడు నిమిషాల వ్యవధిలో వీడియోలు తయారు చేయాలన్నారు. సమావేశంలో ఎంఈవో సీహెచ్ సోమిరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సక్రమంగా ధాన్యం కొనుగోలు

అంగర, న్యూస్‌టుడే: రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా పూర్తిచేయాలని తహసీల్దార్ జి.శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు. కపిలేశ్వరపురం మండలం అంగర రైతు సేవా కేంద్రాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. తేమను కొలిచే మీటర్ పనితీరు, దస్త్రాల నిర్వహణ, ట్రక్ షీట్ తదితర అంశాలను పరిశీలించి వ్యవసాయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. రైతులు అవసరం కోసం టార్పాలిన్లు ఉపయోగించుకుని తిరిగి ఇచ్చేలా పీఏసీఎస్‌లో అందుబాటులో ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జానకీరామయ్య, వీఆర్వో సీతామహాలక్ష్మి, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

మండపేట: **80085 74183** రామచంద్రపురం: **80085 74191**
కపిలేశ్వరపురం: **97044 16418** పామర్రు: **80085 74228**
ద్రాక్షారామ : **80085 74192** ద్వారపూడి : **91543 96553**

వ్యర్థాలు తొలగించారు..

సమస్య: మండపేట మండలం వెలగతోడు రామాలయంవీధిలో రహదారి పక్కన వ్యర్థాలు పోస్తున్నారు. దీంతో దుర్వాసన వ్యాపిస్తోంది. **- టి.సూరిబాబు, వెలగతోడు**

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి వీవీరామకృష్ణంరాజు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి వ్యర్థాలను తొలగించే పనులు చేయించారు. **- న్యూస్‌టుడే, ద్వారపూడి**

సమస్య: పట్టణంలో తాగునీటి సరఫరా సక్రమంగా లేదు. **- నాగరాజు, వైఎస్సార్‌నగర్**

సమాధానం: సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూస్తాం. **- కె.వి.ఆర్.ఆర్.రాజు, మున్సిపల్ కమిషనర్**

- న్యూస్‌టుడే, రామచంద్రపురం

కొలిక్కిరానున్న అభివృద్ధి పనులు

● అసంపూర్తి, ప్రారంభించని ప్రాజెక్టులకు పచ్చజెండా

న్యూస్‌టుడే, రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ నివాసిత ప్రాంతాల్లో 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి అసంపూర్తిగా వదిలేసిన పనులకు ఎట్టకేలకు మోక్షం లభించనుంది. వైకాపా పాలనలో అయిదేళ్ల పాటు పూర్తిగా విస్మరించిన అభివృద్ధి పనులు పట్టాలెక్కనున్నాయి. నిధులు లేక ముందుకు కదలని పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించి నిధులు కేటాయించింది. త్వరలోనే ఆయా పనులు ప్రారంభం కానున్నాయి.

నిరుపయోగంగా వదిలేశారు..

వైఎస్ఆర్‌నగర్‌లో నిరుపేదల వివాహ వేడుకలకు ఆసరాగా నిలిచేందుకు బహిరంగ ఆడిటోరియాన్ని నిర్మిస్తామని రూ.22 లక్షలతో ప్రతిపాదనలు పంపారు. అయితే 11 కేవీ విద్యుత్ తీగలు అడ్డుగా రావడంతో కొన్నిరోజుల పాటు తర్జనభర్జనలు పడ్డారు. పురపాలక శాఖ నిధులు కేటాయించడంతో విద్యుత్ అధికారులు వాటిని తొలగించినా ఆడిటోరియం పనులు అయిదేళ్లుగా ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్లుగా ఉన్నాయి. నిధులు విడుదల కాకపోవడంతో పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ఈ విషయాన్ని గుర్తించిన అధికారులు తాజాగా రూ.5 లక్షలు విడుదల చేయడంతో పనుల్లో కదలిక వచ్చింది. మెరక చేసేందుకు రంగం సిద్ధమైంది. త్వరలోనే సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.30 లక్షలు కేటాయించేందుకు మంత్రి వాసంశెట్టి సుభాష్ అంగీకరించారు.

పునాదుల్లోనే..

రామచంద్రపురం రెండో వార్డు స్టీల్‌విల్‌పేటలో సబ్ ప్లాన్ నిధులు రూ.30 లక్షలు కేటాయించి సామాజిక భవనాన్ని నిర్మించేందుకు వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించారు. రెండేళ్ల క్రితమే సంబంధిత గుత్తేదారు నిధులొస్తాయనే ధీమాతో ~~రూ~~.10 లక్షల ముందస్తు పెట్టుబడితో పునాదితో పాటు పిల్లర్ల వరకు నిర్మించారు. ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడంతో పనులు పడకేశాయి. ఈ భవన నిర్మాణానికి ఏ ఖాతా నుంచి నిధులు కేటాయించాలో తెలియడం లేదని పురపాలక అధికారులు చెబుతున్నారని సంబంధిత గుత్తేదారు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ హరీష్‌మాథుర్ నిధులు కేటాయించేలా కూటమి నాయకులు చర్యలు తీసుకుంటున్నారు. త్వరలోనే రూ.30 లక్షలు మంజూరవుతాయని వస్తాయనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులపై మున్సిపల్ డీఈ శ్రీకాంత్‌ను వివరణ కోరగా నిధుల విడుదలకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వివరించారు.

స్టీల్‌విల్‌పేటలో స్తంభాల వరకు నిర్మించి వదిలేసిన సామాజిక భవనం

25న సుబ్రహ్మణ్యేశ్వరుని కల్యాణం

రాయవరం, న్యూస్‌టుడే: వెదురుపాక విజయదుర్గా పీఠంలో ఈనెల 25న వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి కల్యాణం నిర్వహిస్తామని పీఠం పర్యవేక్షకుడు వీవీ బాపిరాజు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పీఠాధిపతి వాడ్రేవు వెంకట సుబ్రహ్మణ్యం (గాడ్) సమక్షంలో ఆరోజు ఉదయం పది గంటలకు తిరుత్తణి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ అర్చకులతో కుమారస్వామి కల్యాణం నిర్వహిస్తామని వివరించారు. అనంతరం విజయదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో అన్న సమారాధన నిర్వహిస్తామన్నారు.

సఫాయి కర్మచారీ యువతకు రుణాలు

ద్రాక్షారామ: సఫాయి కర్మచారీ వృత్తిలోని నిరుద్యోగ యువతకు ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ పథకం ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలను రాయితీపై అందించేందుకు ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్, ఎండీ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయని రామచంద్రపురం ఎంపీడీవో కె.పద్మజ్యోతి తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు అయిదుగురు బృందంగా ఏర్పడి సఫాయి కర్మచారీ ధ్రువీకరణ పొందాలని, వీరిలో ఒకరికి భారీ వాహనాల లైసెన్స్ ఉండాలని సూచించారు. సెప్టిక్ ట్యాంకు వాహనం విలువలో రాయితీ పోగా మిగలిన సొమ్మును 6 శాతం వడ్డీతో 72 నెలల్లో చెల్లించాలని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి ఎదురు ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో ఈనెల 30వ తేదీలోగా సంప్రదించాలని లేదా పోస్టు ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పట్టణ సుందరీకరణ పనుల పరిశీలన

పనులపై అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట, న్యూస్‌టుడే: మండపేట ప్రవేశ ద్వారం పరిసరాల్లో చేపట్టిన సుందరీకరణ పనులను రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు శనివారం రాత్రి పరిశీలించారు. ఐ లవ్ మండపేట అక్షరాలతో పాటు వాటర్ ఫౌంటెన్ పనితీరు, స్థానికంగా అభివృద్ధి చేస్తున్న ఉద్యానంలో పచ్చదనం పెంపు పనులు పరిశీలించారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాశ్, కమిషనర్ టి.వి.రంగారావు తదితరులు ఆయతో ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

రాయవరం: మండలంలో ఇటీవల మృతిచెందిన తెదేపా నాయకుల కుటుంబాలను మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు శనివారం పరామర్శించారు. మాచవరంలో మల్లిడి వీరరాఘవరెడ్డి, చెల్లూరులో దేవు యశోదమ్మ, కూర్మాపురంలో మేకా లక్ష్మణ చౌదరి కుటుంబాలతో ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీ నాయకులు మేడపాటి రవీంద్రారెడ్డి, సబ్బెళ్ల వెంకన్నబాబు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రొంగల శ్రీనివాస్, చుండ్రు రాజు పాల్గొన్నారు.

100 రోజుల ఉపాధి కల్పనే లక్ష్యం

కాజులూరు: గ్రామస్థాయిలో ఉపాధి అవకాశాల విస్తరణకు ప్రభుత్వం అమలుచేస్తున్న 100 రోజుల ఉపాధి కార్యక్రమంలో పనులు కల్పించడమే లక్ష్యమని ఎంపీడీవో జె.రాంబాబు తెలిపారు. శనివారం పనులపై నిర్వహించిన గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు కనీసం ఏడాదికి 100 రోజులు పని కల్పించాలనే లక్ష్యంతో గ్రామసభలు నిర్వహిస్తున్నామని వివరించారు. డిప్యూటీ ఎంపీడీవో చక్రపాణి రావు, ఏపీవో వెంకటలక్ష్మి, ఏపీఎం రాము, పంచాయతీ రాజ్ ఏఈ శంకర్, ఎంఈవో పి.జాన్, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

పోలీసులు స్నేహపూర్వకంగా మెలగాలి

మండపేట, న్యూస్‌టుడే: ఎంతో నమ్మకంతో పోలీసులను ఆశ్రయించిన బాధితులతో స్నేహపూర్వకంగా మెలగాలని, మెరుగైన సేవలు అందించాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా సూచించారు. పట్టణ పోలీసు స్టేషన్‌లో పలు అభివృద్ధి పనులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన 46 సీసీ కెమెరాల దృశ్యాలను తిలకించేందుకు కమాండ్ కంట్రోల్ సెల్ ఎస్పీ ప్రారంభించి పరికరాలను పరిశీలించారు. రామచంద్రపురం డీఎస్పీ రఘువీర్, పట్టణ సీఐ డి.సురేష్ మాట్లాడుతూ సిబ్బందికి మెరుగైన వసతులు కల్పించామన్నారు. ఫిర్యాదులతో వచ్చిన బాధితులకు ఊరట కలిగేలా వారి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. అనంతరం అభివృద్ధి పనులకు విరాళాలు సమకూర్చిన లయన్స్ క్లబ్, రైస్‌మిల్లర్ల సంఘం, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులను ఎస్పీ అభినందించారు.

సీసీ కెమెరా దృశ్యాలు పరిశీలిస్తున్న ఎస్పీ రాహుల్ మీనా, అధికారులు

ప్రయోగంలో ఏరువాక జిల్లా సమన్వయకర్త డా.నందకిషోర్ తదితరులు

వరి క్షేత్రంలో పంట ప్రయోగాలు

పామర్రు, న్యూస్‌టుడే: వ్యవసాయ శాఖ కొత్తగా రూపొందించిన ఎంటీయూ 1444 వరి వంగడం సంతృప్తికరమైన దిగుబడినిచ్చిందని ఏరువాక జిల్లా సమన్వయకర్త డా.ఎం.నందకిషోర్ అన్నారు. ఈ విత్తనాలతో సాగుచేసిన శివలకు చెందిన అభ్యుదయ రైతు గరిమెళ్ల భాస్కరరామశాస్త్రి పొలంలో శనివారం పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ఏడీ నాగకుమార్, ఏవో సద్గురుమూర్తి తదితరులతో కలిసి ఆయన క్షేత్రాన్ని సందర్శించారు. ఎకరాకు 23 బస్తాల దిగుబడి వచ్చిందని, అధిక వర్షాలు, తుపాను ప్రతికూలతలు లేకపోతే 30 బస్తాలు వచ్చేదని అంచనా వేశారు. రైతులు కొత్త వంగడాలను సాగు చేయాలన్నారు. స్వర్ణ రకంతో పోల్చుకుంటే తుపాను, ఈదురుగాలులను తట్టుకుని పడిపోకుండా ఉందని, తెగుళ్లను ఎదుర్కొంటుందని చెప్పారు. నీటి సంఘం అధ్యక్షుడు నిడదవోలు సుబ్రహ్మణ్యేశ్వరరావు, రైతు సంఘం అధ్యక్షుడు బలుసు శివప్రసాద్, జిల్లా వనరుల కేంద్రం ఏవో మనోహర్, పలువురు రైతులు పాల్గొన్నారు.

పెదపట్నంలంకలో సినిమా చిత్రీకరణ

మామిడికుదురు: మామిడికుదురు మండలం పెదపట్నంలంకలోని ఉమా సమేత సత్యలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం సినీ చిత్రీకరణ జరిగింది. రాంకీ కథానాయకుడిగా కుటుంబ నేపథ్యంలో చిత్రీకరిస్తున్న ఈ సినిమాకు 'రాజా' అని పేరు పెట్టి 'నో కాంప్రమైజ్' ఉప శీర్షికగా తగిలించినట్లు దర్శకుడు గెద్దాడ ప్రసాద్ చెప్పారు. కథానాయికగా జయశ్రీ నటిస్తుందన్నారు. తొలి సన్నివేశాన్ని ఆలయంలో చిత్రీకరించామన్నారు. మూడు రోజుల పాటు పరిసర ప్రాంతాల్లో షూటింగ్ చేస్తామన్నారు. తొలుత ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నటుడు రాజీవ్ కనకాల మాట్లాడుతూ ఇప్పటివరకు 225 చిత్రాల్లో నటించిన తనకు స్టూడెంట్ నంబరు 1 చిత్రంతో మంచి గుర్తింపు వచ్చిందన్నారు.

మండపేటలో సమైక్య పరుగు

మండపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేరా యువభారత్, మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఉక్కుమనిషి వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం సమైక్య పరుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.కె.వి.శ్రీనివాసరావు, టి గోపి, డాక్టర్ ఎస్.ఆర్.కిరణ్‌కుమార్, కోన సత్యనారాయణ, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న కమిషనర్, ప్రిన్సిపల్, విద్యార్థులు

స్తంభాన్ని పెనవేసుకున్న బంధం

రామచంద్రపురం పట్టణంలోని ముచ్చుమిల్లి కవలవారి సావరం రోడ్డులో విద్యుత్తు స్తంభాన్ని పిచ్చిమొక్కలు, తీగలు అల్లుకున్నాయి. ఇంకాస్త ఎగబాకితే విద్యుదాఘాతం పరమైన సమస్యలు ఎదురవుతాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పలుమార్లు ఆ ప్రాంతంలో స్తంభంపై నుంచి నిప్పురవ్వలు వస్తున్నాయని చెబుతున్నారు. ఈ విషయమై విద్యుత్ శాఖ ఏఈ ఎం.వి.రమణను వివరణ కోరగా స్తంభాన్ని పరిశీలించి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు.

– న్యూస్‌టుడే, రామచంద్రపురం

చరవాణి అధిక వినియోగంతో అనర్థం

ప్రసంగిస్తున్న పద్మాకమలాకర్

రాజోలు, న్యూస్‌టుడే: చరవాణి అధిక వినియోగంతో యువత భవిష్యత్తు నిర్వీర్యం అవుతోందని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మాకమలాకర్ అన్నారు. రాజోలు మండలం పొదలాడలో నెక్స్‌జెన్ పాఠశాల, వెలిసెట్టి కళాశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'పరివర్తన్ కౌన్సెలింగ్' కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యువత సామాజిక మాధ్యమాల్లో ఎక్కువ సమయం కేటాయించడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. సాధ్యమైనంత మేరకు ఫోన్ వాడకాన్ని తగ్గించి చదువుపై దృష్టి పెట్టాలన్నారు. డైరెక్టర్లు ఎ.ఎస్.రాయుడు, ఎన్.శశి తదితరులు పాల్గొన్నారు.

కేశవరంలో పైవంతెన నిర్మించాలి

మండపేట, న్యూస్‌టుడే: అనపర్తి, రాజమహేంద్రవరం మధ్య కేశవరం రైల్వే గేటు వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో పైవంతెన నిర్మించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు దూలి జయరాజు కోరారు. శుక్రవారం ఉదయం దాదాపు అరగంట సేపు గేటు వద్ద వాహనాలు నిలిచిపోవడం, కొందరు రైలుపట్టాలపై వాహనాలతో వెళ్లడంతో ఇబ్బందులు ఎదురైన నేపథ్యంలో శనివారం ఆయన మాట్లాడారు. రాజమహేంద్రవరం వెళ్లేందుకు దగ్గర దారి కావడంతో ఎక్కువ మంది ఈ మార్గంలోనే వెళతారని, రైల్వే గేటు దాటే సమయంలో కొన్నిసార్లు గంటల పాటు నిరీక్షించాల్సి వస్తోందన్నారు. ఇటు ధవళేశ్వరం వెళ్లే వాహనాలు సైతం ఎక్కువ సమయం నిలిచిపోతున్నాయన్నారు. శుక్రవారం గేటు వద్ద జరిగిన సంఘటన పునరావృతం కాకుండా పైవంతెన నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

చిన్నారుల ఎదుగుదలకు అంగన్‌వాడీ కేంద్రాలు

ద్రాక్షారామ: చిన్నారులను మూడేళ్ల వయసులోనే అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని సీడీపీవో వి.వి.వరహాలక్ష్మి సూచించారు. ఆయా కేంద్రాల్లోనే వారి మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని చెప్పారు. రామచంద్రపురం ప్రాజెక్టు వెంకటాయపాలెం సెక్టారు పరిధిలోని ఉట్రుమిల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన పూర్వ ప్రాథమిక విద్యా దినోత్సవంలో ఆమె పాల్గొన్నారు. విద్యార్థుల ఆటలు, పాటలు, అభివృద్ధి తదితర అంశాలను తల్లిదండ్రుల ఎదుట పరిశీలించారు. కార్యక్రమంలో సూపర్‌వైజరు ఐ.కల్యాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారుల ఎదుగుదలను పరిశీలిస్తున్న సీడీపీవో వరహాలక్ష్మి

శిశువుల అభివృద్ధిని గమనించాలి

పామర్రు: అప్పుడే పుట్టిన నవజాత శిశువులు నెలవారీ నిర్దేశిత మైలురాళ్లను అధిగమిస్తూ అభివృద్ధి సాధిస్తారని, వాటిని గమనిస్తూ తల్లిదండ్రులు పోషకాహారాన్ని అందించాలని సర్పంచి వాసంశెట్టి వెంకటదుర్గ చెప్పారు. శనివారం పామర్రులో అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు ఈసీసీఈ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిశువుల పెరుగుదలలో ముఖ్య దశలు, కాలక్రమేణా వారు ఎలా ఎదుగుతారో చిత్రాల ద్వారా వివరించారు. పలువురు బాలింతలు, గర్భిణులు, మహిళలు పాల్గొన్నారు.

ఉపాధి మేళాలో 31 మందికి అవకాశం

రామచంద్రపురం: రామచంద్రపురం నియోజకవర్గంలోని నిరుద్యోగ అభ్యర్థుల సౌకర్యార్థం మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో వారం వారం జాబ్ మేళా కార్యక్రమంలో భాగంగా శనివారం ఉపాధి కార్యాలయంలో నిర్వహించిన ఉద్యోగ మేళాలో వివిధ కంపెనీలు నిర్వహించిన ఎంపికల్లో 31 మంది ప్రతిభచాటారు. లక్స్లీన్స్ బేబి వరల్డ్‌లో 13 మంది, ఎస్బీఐ కార్డ్స్‌లో 13, జెప్టోలో నలుగురు, జస్ట్ డయల్‌లో ఒకరు ఎంపికయ్యారు. వీరంతా హైదరాబాద్‌లో విధులు నిర్వహిస్తారని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఉపాధి ప్రాజెక్టు డైరెక్టర్ రామ్‌కుమార్ తెలిపారు.

ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు

గృహ నిర్మాణాలు అడ్డుకోవడం తగదు

కాజులూరు, న్యూస్‌టుడే: గృహ నిర్మాణాలను అడ్డుకోవడం తగదని ఎమ్మార్పీఎస్ నాయకుడు మాతా సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గొల్లపాలెం శివాలయ స్థలంలో గతంలో 16 మందికి పట్టాలివ్వగా లబ్ధిదారులు గృహ నిర్మాణాలకు ఏర్పాట్లు చేసుకోగా తెదేపాకు చెందిన ఓ వ్యక్తి అడ్డుకుంటున్నారని శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇళ్ల నిర్మాణాలకు అడ్డుతగులుతున్న అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేస్తున్న లబ్ధిదారులు

రాష్ట్రస్థాయి పోటీలకు లక్ష్మీప్రియ

పామర్రు, న్యూస్‌టుడే: కుందూరు ఉన్నత పాఠశాలకు చెందిన కుందన లక్ష్మీప్రియ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైంది. లాంగ్, హైజంప్ పోటీల్లో ఆమె పాల్గొంటుందని పీడీ దుర్గాదేవి చెప్పారు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాస్థాయిలో జరిగిన పోటీల్లో విద్యార్థిని ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిందని వివరించారు. ఈనెల 24 నుంచి 26 వరకు గుంటూరు జిల్లా వినుకొండలో జరిగే పోటీల్లో లక్ష్మీప్రియ పాల్గొంటుందని హెచ్ఎం ఆదినారాయణమూర్తి తెలిపారు. ఎంపీపీ పంపన నాగమణి, సర్పంచి సత్యానందం, ఎస్ఎంసీ ఛైర్మన్ పి.వి.సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు జగతా వెంకటరమణ, పీడీ దుర్గాదేవి ఆమెను అభినందించారు.

ప్రైవేటు బస్సులపై కేసుల నమోదు

రావులపాలెం పట్టణం: నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న 20 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై కేసు నమోదు చేసినట్లు జిల్లా రవాణాశాఖాధికారి దేవిశెట్టి శ్రీనివాస్ అన్నారు. రావులపాలెం వద్ద జాతీయ రహదారిపై శనివారం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఓలేటి శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, శ్రీదేవి, షణ్ముఖశ్రీనివాస్‌లు ప్రైవేట్ ట్రావెల్స్‌ను తనిఖీ చేశారన్నారు. 20 బస్సులకు పత్రాలు సక్రమంగా లేకపోవడంతో కేసు నమోదు చేసి రూ.43,500 జరిమానా విధించామన్నారు. నిబంధనలు పాటించకపోతే లైసెన్స్ రద్దు చేస్తామన్నారు.

కారు ఢీకొని వృద్ధురాలు దుర్మరణం

మండపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని రథం సెంటరులో కారు ఢీకొని వృద్ధురాలు పొలిపాటి కాంతమ్మ (70) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కడియం మండలం మురమండకు చెందిన ఆమె ఏడాది కాలంగా మండపేటలోని పలు ప్రాంతాల్లో బిచ్చమెత్తుకుంటూ జీవిస్తోంది. నడవలేని స్థితిలోకి చేరిన వృద్ధురాలు రోడ్డుపై కాళ్లీడ్చుకుంటూ వెళుతుండగా శనివారం ఉదయం మారేడుబాక నుంచి వాడపల్లి వెడుతున్న కారు ఢీకొనడంతో దుర్మరణం చెందింది. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కారు డ్రైవరును అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై రాము తెలిపారు.

క్రీడా మైదానాన్ని ప్రారంభిస్తున్న రాంబాబు

వాలీబాల్ కోర్టు ప్రారంభం

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురంలోని సర్వారాయ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆట స్థలంలో ఏర్పాటుచేసిన వాలీబాల్ కోర్టును మాజీ ఎంపీపీ కాదా రాంబాబు, ఏపీ ఎన్జీవో మండపేట యూనిట్ అధ్యక్షుడు జె.మల్లికార్జునుడు శనివారం ప్రారంభించారు. దాత గన్నమని మురళీకృష్ణ రూ.27 వేలతో ఫ్లడ్ లైట్లు ఏర్పాటుచేయగా మిగిలిన సామగ్రిని మరికొంత మంది దాతల సహకారంతో సమకూర్చినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు వాసంశెట్టి రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో విద్యా కమిటీ ఛైర్మన్ కొప్పిశెట్టి సతీష్, స్థానిక క్రీడాకారులు పాల్గొన్నారు.

అర్థవంతంగా సాగిన క్లస్టర్ సమావేశాలు

పామర్రు, న్యూస్‌టుడే: రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల్లోని అన్ని పాఠశాలల క్లస్టర్ సముదాయ సమావేశాలు శనివారం నిర్వహించారు. గతంలో కంటే భిన్నంగా సాగిన సమావేశాలు అర్థవంతంగా ముగిశాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఇప్పటివరకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, క్లస్టర్ పరిధిలోని స్కూల్ అసిస్టెంట్లుకు ఒకే చోట వేర్వేరుగా జరిగేవి. స్కూల్ అసిస్టెంట్లు సబ్జెక్టుకు ఇద్దరు, ముగ్గురు చొప్పునే ఉండడంతో లక్ష్యం నెరవేరేది కాదు. కాలక్షేపానికే అన్నట్లుగా సమావేశాలు సాగేవి. ఈసారి మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు కూడా ఆయా మండల కేంద్రాల్లోని ఉన్నత పాఠశాలల్లో పాల్గొన్నారు. దాదాపు 15 ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ఒకేచోట చేరి సబ్జెక్టుల వారీగా విడిపోయి ఆయా పాఠశాలల్లో అనుసరిస్తున్న బోధనా పద్ధతులు, ప్రయోగ కృత్యాలు, సమీక్షలపై చర్చించారు. సబ్జెక్టు బోధన, పరీక్షలు, ప్రశ్నపత్రాలకు సంబంధించి అంశాలపై కూలంకషంగా చర్చించారు. కె.గంగవరం, రామచంద్రపురం, రాయవరం, అంగర, మండపేట, కాజులూరుల్లో సమావేశాలు నిర్వహించారు. కె.గంగవరంలో సమగ్ర శిక్షా సహిత విద్య సమన్వయకర్త ఎం.వి.వి.సత్యనారాయణ ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడారు. పీడీల సమావేశంలో భాగంగా షాట్‌పుట్ విసిరి ఉత్తేజపరిచారు. జిల్లా సైన్సు అధికారి జి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం, పలువురు ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. రాయవరంలో సమగ్ర శిక్ష ఏఎంవో పిల్లి రాంబాబు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

షాట్‌పుట్ విసురుతున్న సమగ్రశిక్షా జిల్లా సహిత విద్య సమన్వయకర్త సత్యనారాయణ

NOTICE

Under the instructions of our client, Sri Nulu Krishna Rao S/o Veerraju, R/o Pasalapudi Village, Rayavaram Mandal, Dr. B.R. Ambedkar Konaseema District, this general public notice is issued as follows:

Our client states that he has blessed with three children. His second son, **Sri Nulu Chiranjeevi,** has become addicted to various vices, fallen into multiple debts, and has been leading an irresponsible life. He has been frequently harassing our client and his other two sons both physically and mentally without any cause.

It is further stated that the said Chiranjeevi has also been involved in certain criminal case in heinous crime. Due to his behaviour, he was separated from the family long ago. **He does not possess any property and has absolutely no right, title, interest, or claim over the properties and businesses belonging to our client and his other two sons.** All such properties belong exclusively to our client and his two sons only.

Recently, our client came to know that the said Chiranjeevi has been falsely representing to others that he owns properties and has been borrowing money for his vices. Our client categorically states that **any loans or liabilities incurred by the said Chiranjeevi are strictly personal to him and are not binding on our client or his other two sons.**

Hence, the general public is hereby **cautioned not to lend any money to the said Chiranjeevi or enter into any transactions with him.** Anyone dealing with him shall do so at their own risk and responsibility, and our client shall not be liable for any loss or consequence arising therefrom.

Our client further warns the said Chiranjeevi not to visit his house or create any nuisance in future.

Hence, this notice is issued in the interest of the general public.

TANTRAVAHI SUBBA RAO, B.Sc., B.L.
RVG.SUBBA RAO (Mani Babu), B.Sc., B.L.
Advocate for Banks, Chit Funds & NBFCS
Ramachandrapuram, Cell: 99480 19388

Ramachandrapuram
Dated.22-11-2025

నోటీసు

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

E.A.No. 152/2022 E.P.No. 127/2019 O.S.No. 80/2002

BETWEEN:

యరపోతిన వీరబాల ... పిటీషనర్/DHR

అండ్

సంక సుబ్బలక్ష్మి @ నాగమణి ...రెస్పాండెంట్ /JDR-1
సంక శ్రీనివాసరావు (DIED) అండ్ అదర్స్ ...రెస్పాండెంట్ /JDR-2

To

R1. సంక సుబ్బలక్ష్మి @ నాగమణి భర్త సత్యనారాయణ మూర్తి హిందూ, వయస్సు 70 సం.లు, డోర్ నంబర్. 8-2-11 మండపేట టౌన్, మండపేట మండలం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా (తూ.గో.జిల్లా) ఆలమూరు JCIC.

R3. సంక భాగ్యలక్ష్మి, భర్త శ్రీనివాసరావు (లేటు), వయస్సు 53 సం.లు. డోర్ నెంబర్. 8-2-11, మండపేట (టౌన్), మండపేట (మండలం) డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా (తూ.గో.జిల్లా) ఆలమూరు JCIC

R5. సంక నానాజీ, తండ్రి శ్రీనివాసరావు (లేటు), వయస్సు 24, డోర్ నెం.8-2-11 మండపేట (టౌన్), మండపేట (మండలం), డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా (తూ.గో.జిల్లా) ఆలమూరు JCIC.

పై నెంబర్ గల E.A. పిటీషన్‌లో 1వ రెస్పాండెంట్, 3వ రెస్పాండెంట్, 5వ రెస్పాండెంట్ అయిన మీరు ఎన్ని మార్లు శ్రీ కోర్టు ద్వారా నోటీసులు పంపించినను మీరు అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కాబట్టి శ్రీ కోర్టు వారు దివి.27-11-2025 సం.రం. తేదీనాటికి మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా వేసిఉన్నారు. సదరు తేదీన మీరు శ్రీ పై కోర్టు వారి ఎదుట ఉదయం. 10-30 ని.లకు స్వయముగా గాని ప్లీడరు వారి ద్వారాగాని హాజరై మీ వాదన దాఖలు చేసుకొనవలెను. అటుల హాజరు కాని పక్షంలో పై నంబర్ గల పిటీషన్ లో మీ పరోక్షమున తీర్మానించెదరు.

వాయిదా తేది: **27-11-2025** "శ్రీ కోర్టు వారి అనుమతితో"

రామచంద్రపురం,
ది. 22-11-2025

బొడ్డపాటి సురేష్ కుమార్, అడ్వకేట్,
రామచంద్రపురం, సెల్: 99088 51159

(c) eenadu

జ్యోతి స్వరూపం.. దివ్య ప్రకాశం

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: వేలివెన్నులో అయ్యప్ప మందిరంలో శనివారం స్వామివారి 18 మెట్లు ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భజనలు చేశారు. అయ్యప్ప మాలధారులతో పాటు భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు.

విశేష పుష్పాలంకరణలో వేంకటేశ్వరుడు

కలియుగ దైవం.. కనువిందైన రూపం

వాడపల్లి(ఆత్రేయపురం): వాడపల్లి వేంకటేశ్వరస్వామి క్షేత్రం శనివారం భక్తజనంతో కిటకిటలాడింది. తెల్లవారుజాము 3.30 గంటలకు సుప్రభాత సేవ, తొలి హారతితో ప్రారంభమైన దర్శనాలు రాత్రి 9 గంటల వరకు కొనసాగాయి. 50 వేల మంది స్వామివారిని దర్శించుకున్నట్లు అంచనా.

క్రీడా కేంద్రాలకు కాసుల కళ

న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్: క్రీడా వికాస కేంద్రాలకు కదలిక వచ్చింది. 2018లో తెదేపా హయాంలో ఈ ప్రాజెక్టులను ప్రారంభించగా, 50 శాతం పనులు పూర్తయ్యాయి. ఆ తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటిని వదిలేసింది. కనీసం నిధులు కూడా కేటాయించలేదు. కూటమి సర్కారు వీటిని పూర్తి చేయాలని సంకల్పించింది.

రాజమహేంద్రవరంలో అసంపూర్తిగా నిలిచిన క్రీడావికాస కేంద్రం

రూ.4 కోట్ల కేటాయింపు..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రాజమహేంద్రవరం నాగులచెరువు మున్సిపల్ స్టేడియం, ఏలేశ్వరం మండలంలోని లింగంపర్తి జడ్పీ స్కూలు క్రీడా వికాస కేంద్రానికి చెరో రూ.2కోట్లు చొప్పున మొత్తం రూ.4.కోట్ల కేటాయించింది. ఈ నిధులతో 200 మీటర్ల రన్నింగ్ ట్రాక్, జిమ్, బ్యాడ్మింటన్ కోర్టు, యోగా హాలు, జూడో, రెజ్లింగ్ హాలు వంటివి నిర్మించనున్నారు.

కొత్త ఉత్సాహం..

ప్రస్తుతం వీటికి నిధులు కేటాయించడంతో క్రీడాసంఘాల్లో ఉత్సాహం నెలకొంది. ఇటీవల వీటికి సంబంధించిన పనులకు టెండర్లను ఆహ్వానించింది. మూడు నెలల్లో పూర్తిచేయాలని ఆదేశించింది. ఇకపై వీటి రూపు మారుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఇక్కడ కూడా అవకాశం..

సీతానగరం క్రీడా వికాస కేంద్రం, కొవ్వూరు, నిడదవోలు, దేవరపల్లి, తునిలోని అసంపూర్తిగా నిలిచిన కేంద్రాల్లో పాడైన ఉడెన్ కోర్టు నిర్మాణాలు, మరమ్మతులకు పంచాయతీరాజ్ శాఖ అధికారులతో జిల్లా క్రీడాభివృద్ధి అధికారులు సంప్రదిస్తున్నారు. మరమ్మతులకు ఎంత ఖర్చు, ఎప్పటిలోగా పనులు చేస్తారు, విద్యుత్తు సరఫరాపై అధ్యయనం చేయనున్నారు. సమగ్ర నివేదికను శాప్‌కు అందించనున్నట్లు చెబుతున్నారు. టెండర్లు ఖరారైతే మరో మూడు నెలల్లో కేంద్రాలు అందుబాటులోకి వస్తాయని డీఎస్‌డీవో శేషగిరి తెలిపారు.

గోదావరి ఒడి.. విదేశీయుల బడి

ఆదివారం ప్రత్యేకం

ఐటీలో భారతీయులు దిట్ట..

అన్ని బహుళ జాతీయ సంస్థల్లోనూ భారతీయులదే ఆధిపత్యం. కంప్యూటర్ సైన్సు, ఐటీ కోర్సుల్లో మెరుగైన నైపుణ్యాలపై తర్ఫీదు ఇస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో పర్యావరణ అనుకూలత మా దేశానికి కొంచెం ఒకేలా ఉంటుంది కాబట్టి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలను ఎంచుకున్నాం. కంప్యూటర్ సైన్సులో డిగ్రీ చేస్తున్నా. కళాశాలలో సౌకర్యాలు, వసతులు బాగున్నాయి.

- డానియేల్, జాంబియా

సంస్కృతి సంప్రదాయాలకు ఫిదా..

దక్షిణ భారతంలో సంప్రదాయాలు బాగుంటాయని తెలుసుకుని ఆర్ట్స్ కళాశాలలో ఏఐ కోర్సులో చేరా. ఇక్కడి సమన్వయకర్త దీపావళికి మమ్మల్ని వారింటికి తీసుకెళ్లారు. అక్కడ బొట్టుపెట్టి గాజులు ఇచ్చారు. సంస్కృతి, సంప్రదాయాలకు మేము ఫిదా అయ్యాం.

- బ్లెస్సింగ్స్, లైబీరియా

రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో విదేశీ విద్యార్థుల సందడి

ఉభయగోదావరి జిల్లాల్లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలకు 173 ఏళ్ల ఘన చరిత్ర ఉంది. ప్రస్తుతం విదేశీ విద్యార్థులను సైతం అక్కున చేర్చుకుంటోంది. ఆయా దేశాల్లో ఉద్యోగావకాశాలకు అనుకూలమైన కోర్సులు ఇక్కడ ఉండటంతో లైబీరియా, జింబాబ్వే, తదితర ఆఫ్రికా దేశాల నుంచి విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారు. ఇక్కడి పర్యావరణం, రుచులు తమకెంతో అనుభూతినిస్తున్నాయని వారు చెబుతున్నారు. **న్యూస్‌టుడే, కంబాలచెరువు, దేవీచౌక్(రాజమహేంద్రవరం)**

ఆప్యాయంగా పలకరిస్తారు

రాజమహేంద్రవరంలో ప్రజలు మమ్మల్ని ఎంతో ఆదరిస్తారు. బయటికి వెళ్తే నవ్వుతూ పలకరించి ఫొటోలు తీసుకుంటారు. మసాలా, కారం ఎక్కువగా ఉన్నా ఇక్కడి స్ట్రీట్ ఫుడ్, బిర్యానీ అంటే చాలా ఇష్టం. కుదిరినప్పుడల్లా వెళ్లి తింటా. మా దేశంలో వ్యాపార లావాదేవీలకు సంబంధించి మంచి ఉద్యోగావకాశాలు ఉన్నాయి. నైపుణ్యాల కోసం ఇక్కడ కోర్సులో చేరాను.

- ఇమ్మానుయేల్, ఐవరికోస్ట్

మహిళలకు ఇచ్చే గౌరవం ఎనలేనిది

మా దేశంలో మహిళలపై లైంగిక దాడులు, గృహ హింస, అత్యాచారం వంటివి ఎక్కువగా జరుగుతాయి. ఇక్కడ మహిళలకు ఇచ్చే గౌరవం, వారిని చూసే విధానం బాగున్నాయి. 2022 నుంచి భారత్‌లో చదవుకోవాలని ప్రయత్నిస్తున్నా. చివరికి 2024లో ప్రభుత్వ కళాశాలలో కంప్యూటర్ సైన్సు కోర్సు చదువుకునే అవకాశం వచ్చింది.

- లటేశా, జింబాబ్వే

ఒక్క కార్డు.. ఎన్నో ప్రయోజనాలు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

వయోవృద్ధులకు సంక్షేమ పథకాలతో పాటు వివిధ ప్రయోజనాలు అందించేందుకు ప్రభుత్వం సీనియర్ సిటిజన్ కార్డులు తీసుకొచ్చింది. అవగాహన లేక చాలామంది వీటిని కోల్పోతున్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశమున్నా చాలామందికి తెలియక ముందుకు రావట్లేదు. అత్యధికంగా రాజమహేంద్రవరం అర్బన్‌లో 7,100 మంది కార్డు తీసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ సీనియర్ సిటిజన్ కార్డులు జారీ చేస్తున్నామని జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకుడు ఎ.వై.శ్రీనివాస్ పేర్కొన్నారు.

జిల్లాలో ఇలా..

- వృద్ధాప్య పింఛన్లు 1,09,874
- 60 ఏళ్లు దాటిన వారు - సుమారు లక్ష (పింఛను తీసుకోకుండా)
- కార్డులు తీసుకున్న వారు - 20,896

ఇవీ ఉపయోగాలు..

- సీనియర్ సిటిజన్ కార్డు ఉంటే ఆర్టీసీ బస్సుల్లో 25 శాతం టికెట్ రాయితీ ఉంటుంది.
- రైళ్లలో బెర్తులు కేటాయిస్తారు.
- బ్యాంకులు, తపాలాశాఖ కార్యాలయాల్లో డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ పొందే అవకాశం ఉంది.
- పాస్‌పోర్టు పొందాలంటే దానికయ్యే రుసుంలో 10శాతం రాయితీతో పాటు ప్రత్యేకంగా టోకెన్లు జారీ చేస్తారు.

దరఖాస్తు ఇలా..

60 ఏళ్లు దాటిన వారంతా అర్హులు. పాస్‌పోర్టు సైజు ఫొటో, ఆధార్‌కార్డు నకలు, ఆధార్‌తో అనుసంధానమైన ఫోన్‌తో సచివాలయాల్లో సంప్రదించాలి.

అలా వచ్చి.. ఇలా స్నానం చేసేలా

పుష్కరాలకు ఏర్పాట్లు

రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ, న్యూస్‌టుడే: మరో రెండేళ్లలో పుష్కరాలు రానున్నాయి. కార్యాచరణ ప్రణాళిక, అమలులో యంత్రాంగం తలమునకలై ఉంది. భక్తులు కోట్లలో వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. అప్పుడు యాత్రికుల రద్దీ నియంత్రించాలంటే ఘాట్‌లను విస్తరించాల్సిన అవసరం ఉంది. ప్రయోగరాజ్ కుంభమేళా బృందం ఇటీవల నగరంలో పర్యటించింది. పుష్కర ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేసింది. తాజాగా మంత్రి నారాయణ సమీక్షించి, ఘాట్‌ల విస్తరణపై ఆదేశించారు.

పుష్కర ఘాట్ వద్ద ప్రస్తుత నిర్మాణం

కాతేరు వద్ద రెండు ఘాట్‌లు..

గత పుష్కరాల అనుభవాల దృష్ట్యా ఈసారి నగరానికి శివారున కాతేరును ఆనుకొని రెండు వీఐపీ ఘాట్‌లను నిర్మించనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. గామన్ ఇండియా బ్రిడ్జి వద్ద వీటిని నిర్మిస్తారు. ఒక్కొక్కటి 250 మీటర్లకు పైగా నిర్మించేలా సన్నాహాలు చేస్తున్నారు. గామన్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్లకు అనుసంధానం చేస్తూ నిర్మిస్తారు. పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని కాతేరు గట్టు మీదుగా రాజానగరం నియోజకవర్గం పరిధిలో గట్టు ప్రాంతాన్ని వెడల్పు చేసేందుకు కూడా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. దీంతో ప్రముఖులు నగరంలో ప్రవేశించకుండా నేరుగా గామన్ బ్రిడ్జి మీదుగా ఇక్కడకు చేరుకోవచ్చు. ట్రాఫిక్ సమస్య తలెత్తదు.

విస్తరణ ఇలా..

- సరస్వతీ (180 మీటర్లు), గౌతమీ (200 మీ.) ఘాట్‌లను 600 మీటర్ల వెడల్పుతో అనుసంధానం చేయనున్నారు.
- టీటీడీ (45 మీ.), మార్కండేయ (50 మీ.), శ్రద్ధానంద (60 మీ.), పద్మావతీ (50 మీ.) ఘాట్‌లను అనుసంధానం చేయనున్నారు.
- ధవళేశ్వరం దాటి బండ్ రోడ్డును సుమారు రూ.37కోట్లతో విస్తరించనున్నారు.
- దోబీ (32 మీ.), కుమారి థియేటర్ ఘాట్ (60 మీ.) వద్ద ప్రస్తుతం ఉన్నవి విస్తరించి, కొత్తవి నిర్మించనున్నారు.
- సుబ్బయ్యమ్మ (43 మీ.), ఆల్కట్ గార్డెన్స్ (8 మీ.) ఘాట్‌లను ధవళేశ్వరం రోడ్డులో విస్తరిస్తారు.

రోజుకు 75 లక్షలు..

రోజుకు 75 లక్షల మంది యాత్రికులు పుష్కర స్నానం చేస్తారని అంచనా. ప్రస్తుతం ధవళేశ్వరం నుంచి కాతేరు వరకూ 17 ఘాట్‌లు అందుబాటులో ఉన్నాయి. అవసరాలకు అనుగుణంగా వీటిని విస్తరించాలని భావిస్తున్నారు. అందుకోసం సాధారణ, మధ్యస్థ, భారీ ఘాట్‌లుగా విభజించారు.

ధర్మకర్తల నియామకం ఎప్పటికో...!

అంతర్వేది, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి ధర్మకర్తల నియామకంపై ఆశావహులు నిరీక్షిస్తున్నారు. కూటమి ప్రభుత్వం దేవస్థానాల అభివృద్ధికి, వాటికి వచ్చే ఆదాయాన్ని బట్టి పాలకమండలి ఏర్పాటు చేయాలని భావించింది. దీనిలో భాగంగా తెదేపా, జనసేన, భాజపాలలో కష్టపడి పని చేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని యోచించింది. లక్ష్మీనరసింహుని ఆలయానికి రూ.5 కోట్ల వరకు వార్షిక ఆదాయం వస్తోంది. మూడు నెలల కిందటే 14మందిని (వంశపారంపర్యంతో సహా) నియమించాలని నోటిఫికేషన్ జారీ చేసి దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు కదలిక లేకపోవడం గమనార్హం. దీనిపై ఆలయ ఏసీ నాగవరప్రసాద్ స్పందిస్తూ.. దరఖాస్తులను కమిషన్ కార్యాలయం, ప్రభుత్వానికి పంపించామన్నారు. త్వరలోనే నియమక ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు.

వీరనారీ.. విజయ సూచిక

స్వాతంత్ర్య సమర యోధురాలు రాణి చెన్నమ్మ.. 1824 అక్టోబరు 23న బ్రిటీష్ సైన్యాన్ని ఓడించిన సందర్భంగా హైదరాబాద్ టంకశాల రూ.200 స్మారక నాణేన్ని విడుదల చేసింది. అమలాపురం లోని భూపయ్య అగ్రహారానికి చెందిన పుత్సా కామేశ్వరరావు ఈ నాణేన్ని రూ.5,550కు కొనుగోలు చేశారు. 35 గ్రాముల బరువు, 44 మిల్లీమీటర్ల వ్యాసం ఉన్న ఈ నాణెం 50 శాతం వెండి, 40 శాతం రాగి, నికెల్, జింక్ చెరో అయిదు శాతం ఉన్నాయి. **-న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం**

అంగన్‌వాడీల్లో ఆరోగ్య పరీక్షలు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతి చిన్నారికి తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని డీఎంహెచ్‌వో కె.వెంకటేశ్వరరావు, జిల్లా స్త్రీశిశు సంక్షేమ శాఖ పీడీ టి.శ్రీదేవి తెలిపారు. శనివారం సమావేశంలో డీఎంహెచ్‌వో మాట్లాడుతూ పీహెచ్‌సీ, ఐసీడీఎస్ సిబ్బంది మధ్య సమన్వయం కీలకమన్నారు. మండలాల వారీగా వైద్యాధికారులు అంగన్‌వాడీలను సందర్శించి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేయాలన్నారు.

అరటి రైతుల ధరహాసం

న్యూస్‌టుడే, రావులపాలెం గ్రామీణం, పట్టణం

రావులపాలెం మార్కెట్‌కు అరటి తీసుకొచ్చిన రైతులు

అరటి పంటను సాగు చేస్తున్న రైతులను ఇటీవల ప్రకృతి కన్నెర్రజేసినా ధరలు మాత్రం కనికరించి ఆదుకున్నాయి. మొంథా తుపాను కారణంగా కొంతమేర అరటి పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉన్న పంటకు ప్రస్తుతం ధరలు పెరగడంతో రైతులు కొంత మేర ఊపిరి పీల్చుకుంటున్నారు. రావులపాలెం మండలం రావులపాడులోని అరటి మార్కెట్ యార్డుకు ప్రస్తుతం రోజుకు 8 వేల వరకు వివిధ రకాల గెలలను రైతులు విక్రయాలకు తీసుకువస్తున్నారు. వీటిలో చక్రకేళీ, కర్పూర, అమృతపాణి ధరలు రైతులకు లాభాలు అందిస్తున్నాయి. కార్తికమాసం ముగిసినప్పటికీ ఇతర ప్రాంతాల్లో డిమాండ్ కారణంగా ధరలు నిలకడగా ఉండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి నుంచి రోజూ ఒడిశా, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలతోపాటు మన రాష్ట్రంలోని ముఖ్యపట్టణాలకు లారీలపై ఎగుమతులు చేస్తున్నారు.

ధరలు చూస్తే..

- చక్రకేళీ గెల ధర కనిష్ఠంగా రూ.200 ఉండగా గరిష్ఠంగా రూ.600 వరకు పలుకుతోంది.
- కర్పూర రకం గెల రూ.200 నుంచి రూ.450
- అమృతపాణి గెల రూ.200 నుంచి రూ.400 వరకూ ధర ఉంది.
- కూర అరటి ధరలు సామాన్యంగా ఉండగా, ఎర్రచక్రకేళీ ధరలు తగ్గాయి.

ఆరోగ్య ర్యాంకుల్లో జిల్లాకు ప్రథమస్థానం

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): రాష్ట్ర ప్రభుత్వం అక్టోబరు వరకు విడుదల చేసిన జిల్లాల వారీ పనితీరు గణాంకాలను అనుసరించి జిల్లా 75.54 శాతం మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం సాధించినట్లు శనివారం కలెక్టర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వైద్యఆరోగ్య శాఖ ద్వారా అందించిన సేవల నాణ్యత, క్షేత్రస్థాయి పనితీరు, ఆరోగ్య ప్రచార కార్యక్రమాల అమలులో చూపిన క్రమశిక్షణ ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈ ర్యాంక్ జిల్లా బృందం కృషికి ప్రతిఫలమని, రాబోయే నెలల్లో మరింత మెరుగైన పనితీరుతో ముందడుగులు వేయాలని సూచించారు.

MANAGEMENT SEATS AVAILABLE
LLB 3 years | BA . LLB 5 years | LLM 2 years
Cont : 8332041479, 9491606933

PYDAH COLLEGE OF PHARMACY
[Approved by PCI, AICTE & Affiliated to JNTUK, Kakinada]
An ISO 9001:2000 Certified College and Accredidated by NAAC 'A'
Telephone:7382251823/26 Website: - www.pydahpharmacy.edu.in
SPOT ADMISSION NOTIFICATION
A few Left over /Dropout Seats of B.Pharmacy, Pharm.D, Pharm.D(P B), M.Pharmacy(Pharmaceutics/Pharmaceutical Analysis/Pharmaceutical Quality Assurance) available for taking Admissions through SPOT Counselling of APEAPCET/APPGECET
ATTEND WITH ALL ORIGINAL CERTICATES
Last date: B.Pharmacy & Pharm.D : 29.11.2025.
M.Pharmacy & Pharm.D (P B) : 24.11.2025.

అమ్మ లేదని.. ఇక రాదని..

చిట్టితల్లి నీకు ఎలా చెప్పాలి..

పెసింగి మల్లేశ్వరి (31)

తాళ్లరేవు, న్యూస్‌టుడే: అమ్మ ఆసుపత్రికి వెళ్లింది.. తమ్ముడితో తిరిగి వస్తుంది.. బుజ్జి బాబుతూ రోజూ ఆడుకుంటానని బంధువులతో చెబుతూ.. అయిదేళ్ల చిన్నారి గోవలక్ష్మి ఆశగా ఎదురుచూస్తోంది. అమ్మా కావాలంటూ ఇంటి బయట నిలబడి తల్లి కోసం ఎదురుచూస్తోంది. ఇంటి వద్ద సందడిగా ఉండటంతో ఏం జరిగిందో తెలియని ఆ పసిబిడ్డ నాన్నా. . అమ్మ ఎప్పుడు వస్తుందని తండ్రిని అడుగుతుంటే.. నీళ్లు నిండిన కళ్లతో ఆమెను హత్తుకుని రోదించడం తప్ప ఏం చెప్పాలో అతడికి తెలియడం లేదు. అమ్మ లేదని.. ఇక రాదని.. ఎలా చెప్పాలని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం గాడిమొగ పంచాయతీ చినవలసలకు చెందిన 8 నెలల గర్భిణి పెసింగి మల్లేశ్వరి (31) కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ గురువారం రాత్రి 11.30 మృతి చెందారు. ఆమెను ఈ నెల 14న వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు తీసుకెళ్లారు. అక్కడ ఇంజక్షన్ చేసిన కొద్ది సేపటి తర్వాత ఆమె మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. భర్త మల్లేశ్వరరావు సముద్రంపై చేపల వేట చేస్తారు. ఆమెకు తొలి కాన్పులో ఆడపిల్ల జన్మించింది. ఆమె ప్రస్తుతం ఒకటో తరగతి చదువుతోంది. మృతి చెందిన మల్లేశ్వరికి, భర్త మల్లేశ్వరరావుకు తల్లిదండ్రులు లేరు. తల్లిని కోల్పోయిన ఆ చిన్నారికి తండ్రే ఆధారం.

చినవలసలలో ఐదేళ్ల కుమార్తె గోవలక్ష్మితో తండ్రి మల్లేశ్వరరావు

పట్టు 'ఖో'

ఎస్‌జీఎఫ్ అంతర జిల్లాల ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీలు శనివారం కాకినాడలో ప్రారంభమయ్యాయి. వివిధ జిల్లాల క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రత్యర్థులను 'ఖో' కొట్టడానికి తమ విన్యాసాలతో ఆకట్టుకున్నారు.

- న్యూస్‌టుడే, మసీదు సెంటర్(కాకినాడ)

WANTED
IRA INTERNATIONAL SCHOOL (AC)
(Day and Residential - Nursery to X) (3rd to 10th AC Hostel)
RECEPTION, FRONT OFFICE INCHARGE, TELE CALLERS
A.O'S, PRO'S AND BUSINESS MANAGERS
P.E.T'S (ALL GAMES), ACTIVITY TEACHERS
EX ARMY, NAVY, AIR FORCE STAFF TUTORS / WARDEN / COUNSELLOR
VICE PRINCIPAL/COORDINATOR
COMPUTER OPERATOR/ACCOUNTANT
INTERVIEW DATE :24th, 25th and 26th Nov. 2025 (10 A.M to 4 P.M)
VENUE: IRA International School (AC), Savithri Nagar, Hukumpeta, Rajahmundry
Contact: 77 99 11 3 555, irainternationalschoolrjy@gmail.com

నేడు సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు

వి.ఎల్.పురం: పుట్టపర్తి సత్యసాయిబాబా శతజయంతిని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఆదివారం జిల్లాస్థాయి నుంచి సచివాలయం వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, విద్య, సమాచార శాఖలు, సత్యసాయి గురుకుల పాఠశాల, సంగీత కళాశాల అధికారులతో సమీక్షించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

అన్నదాత ఇంట.. లాభాలు పండాలని

రేపటి నుంచి 'రైతన్న-మీకోసం' వారోత్సవాలు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఈనెల 24 నుంచి జిల్లావ్యాప్తంగా 'రైతన్న-మీకోసం' వారోత్సవాలు నిర్వహించనున్నారు. అందులో భాగంగా వారంపాటు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది బృందాలుగా ఇంటింటికీ వెళ్లి రైతులను కలుసుకుంటారు. జిల్లాలోని అన్ని రైతుసేవా కేంద్రాల(ఆర్ఎస్‌కే)ల పరిధిలో నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇదీ లక్ష్యం..

నీటి భద్రత, డిమాండ్ ఆధారిత వ్యవసాయం, వ్యవసాయ పద్ధతుల్లో సాంకేతికత, ఆహార ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తారు. ఆర్ఎస్‌కే సహాయకులు, పశుసంవర్ధక, మత్స్య సహాయకులు, గ్రామరెవెన్యూ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎనర్జీ అసిస్టెంట్లు, ప్రగతిశీల రైతుల, ప్రాథమిక వ్యవసాయ కమిటీలు, నీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యుల భాగస్వామ్యంతో చేస్తారు.

మూడు కుటుంబాలు ఓ క్లస్టర్‌గా..

ప్రతి మూడు కుటుంబాలను ఒక క్లస్టర్‌గా విభజించి, ఒక్కొక్క బృందం రోజుకు 30 క్లస్టర్లు (90గృహాలు) సందర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిశానిర్దేశాల ప్రకారం రైతుల జీవనోపాధి, ఆర్థికస్థితి, నైపుణ్యాభివృద్ధి అంశాల్లో శాశ్వత మార్పు తీసుకురావడమే లక్ష్యంగా వీటిని నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. శనివారం రాజమహేంద్రవరంలోని క్యాంపు కార్యాలయం నుంచి టెలీకాన్ఫరెన్స్ ద్వారా వారోత్సవాల నిర్వహణపై వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యాన, మత్స్య ఇతర అనుబంధ శాఖల క్షేత్రస్థాయి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

కార్యాచరణ ఇలా..

- ఈనెల 24 నుంచి 29 వరకు అధికారుల బృందాలు రైతుల గృహాలను సందర్శిస్తారు. ఇంటింటి సందర్శనలో సీఎం సందేశ లేఖ, కరపత్రం అందజేశారు.
- ఏపీఏఐఎంఎస్ యాప్ వినియోగంపై అవగాహన కలిస్తారు. రైతుల నుంచి సూచనలు, ఫిర్యాదులు స్వీకరిస్తారు.
- 30న సమావేశాలు నిర్వహిస్తారు. సందర్శనల ద్వారా సేకరించిన ఫిర్యాదులు, సూచనలకు సంబంధించిన డేటాను సమీకరించి దానిపై డిసెంబరు 2 వరకు విశ్లేషిస్తారు.
- 3న 2026-27 సంవత్సరానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేయడానికి ప్రతి రైతుసేవా కేంద్రంలో కార్యశాల నిర్వహిస్తారు.

APEX HOSPITALS
అధునాతనమైన రోబోటిక్ సర్జరీలు
హెర్నియా
గాల్‌బ్లాడర్
గర్భాశయం
బేరియాట్రిక్
ప్రయోజనాలు: తక్కువ నొప్పి | తక్కువ రక్తస్రావం | త్వరితంగా కోలుకోవడం
సంప్రదించండి
Dr. Nitin Rimmalapudi, M.S
Robotic & Advanced Laparoscopic Surgeon
ప్రకాష్ నగర్, రాజమండ్రి. 93922 92200

(c) eenadu

AGRI BUSINESS

FOR SALE

ప్రత్తిపాడు మండలం, ధర్మవరం గ్రామంనకు చేరువలో హైవేకి 2km దూరంలో వ్యవసాయ క్షేత్రంనందు 50 టేకు చెట్లు అమ్మకమునకు కలవు. ✆ 95536 61464

AUTO

VEHICLES FOR SALE

10 టైర్ టిప్పర్లు
విజయవాడలో అశోక్ లేలాండ్ U ట్రక్కు 10 టైర్ టిప్పర్లు 2012 మోడల్-2 డాక్యుమెంట్స్ రెడీగా అమ్మకమునకు కలవు
✆ 94911 23645

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

CAR FOR SALE
2014 Model
Good Condition
Single Hand Drive
'SWIFT DESIEL'(VDI)
White Colour Car for Sale for Rs. 4,50,000/-
Contact: 99088 53553
KAKINADA

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో, ముత్తూట్, మనప్పురం ఏ ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. ✆ 98491 38626

BUSINESS OFFER

IndiaStudent.Com AI-Ed Tech Pvt Ltd. Franchise Offer: @5L / Dist & Investors /Partners Welcome, Grow with Us: 9908981464

తుని పరిసర ప్రాంతాలలో గల H.P. పెట్రోల్ బంక్, షేరింగ్ / లీజ్‌కి ఇవ్వబడును. ఆసక్తిగలవారు సంప్ర: 82478 09574.

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్ ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 76599 77788, 99664 57579.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

మీ బడ్జెట్‌లో వాస్తు ప్రకారం, ఇంజినీర్ పర్యవేక్షణలో ఇళ్లు కట్టబడును. Earth వర్క్, ప్రహరీ, Painting, Cupboards, interior works చేయబడును. ✆ 95534 05238.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి. ✆ 73862 01191.

బిజినెస్ O.D, MSME, PME GP, అగ్రికల్చర్, చేపల, రొయ్యల చెరువులు, కోళ్లఫారం, హేచరీస్, హౌసింగ్, మార్టిగేజ్ లోన్స్. సంప్ర: ✆ 98488 99362.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు పర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

GENERAL

సిటీ ప్రాపర్టీస్ ఇంజినీర్స్ పర్యవేక్షణలో జంగారెడ్డిగూడెం రాజమండ్రిలో స్థలంతో కలిపి 2BHK హౌస్ 40 Lks, 3BHK డూప్లెక్స్ 60 Lks నుండి ప్రారంభం. ✆ 89886 78222.

వైజాగ్ City, రూరల్ మరియు రాజమండ్రి సిటీ, రూరల్‌లో ఎక్కువైన స్థలములు, పొలములు కొనబడును / అమ్మబడును. Cont: శ్రీనివాస్, 9000339911

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ల స్థలాలు, వెంచర్లు, పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్. కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

FLAT FOR SALE

AMALAPURAM

3 BHK East & West SV Residency, Near Red bridge RDO Office, NTR Marg, Amalapuram Contact: ✆ 9849530316.

KAKINADA CITY

కాకినాడ భానుగుడి దగ్గర కొండయ్య పాలెంలో 3BHK ఇండివిడ్యువల్, రెడీ టు ఆక్యుపై గ్రౌండ్ & 1st ఫ్లోర్ 2 ఫ్లాట్స్, సెమీ కమర్షియల్ అమ్మకమునకు కలవు. ✆ 99899 41785

కాకినాడ, గంగరాజునగర్ రోడ్ నెం.6లో 3 BHK ఫ్లాట్స్ మరియు సిద్ధార్థనగర్ రోడ్ నెం.9లో 3 BHK ఫ్లాట్స్ అమ్మకం. (రెడీ టు ఆక్యుపై). ✆ 89853 22233, 93973 22233.

రెడీటు ఆక్యుపై KKD, మధురా నగర్, గోకులం దగ్గరలో న్యూ 3BHK లగ్జరీ E/F ఫ్లాట్స్ 1430Sft (రెరా), 65L లోన్ సౌకర్యం. 99890 95505, 86886 50420

KKD, APSP 2nd గేట్ ఎదురుగా బాలాజీనగర్‌లో 3BHK & 2BHK N&S ఫేసింగ్ ఫ్లాట్స్ కార్ పార్కింగ్, లిఫ్ట్ ఇ|| సౌకర్యాలతో అమ్మకం. ✆ 9848266054.

KAKINADA RURAL

కాకినాడ, నడకుదురు IOC పెట్రోల్ బంక్ దగ్గర, వరలక్ష్మి రెసిడెన్సీలో 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ అన్నిసౌకర్యాలతో, అందుబాటు ధరల్లో, RERA అప్రూవ్డ్, రెడీ టు ఆక్యుపై. ✆ 77320 09999.

RAJAMAHENDRAVARAM CITY

Spacious 2340 Sft 2BHK W/F New Flat Sale in Sangeetha Venkatar eddy Street Jn., Road Rajah mundry. Ph: 9848291111.

★★★రాజమండ్రిలో 65 గజాల 2 BHK హౌస్ 36 లక్షలకే మరియు GSL, బొమ్మూరులో గజం 12,499/, ఎయిర్‌పోర్ట్ దగ్గర 9499/- మాత్రమే. ✆ 97044 25384

RJY, గాంధీపురం మేడూరి సత్యనారాయణ వీధిలో ఐశ్వర్య అపార్ట్మెంట్స్‌లో 2nd ఫ్లోర్‌లో 2 bhk N/F ఫ్లాట్ అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్ Ct. 8885019329

Rjy, కంబాలచెరువు, మెగా కాలేజ్ ప్రక్కన 2BHK, E/F&W/F ఫ్లాట్స్ కప్‌బోర్డ్స్‌తో అమ్మకం. 2వీలర్ పార్కింగ్ మాత్రమే. ✆ 97055 05914, 99892 42133

FLAT FOR SALE
READY TO MOVE
New 4 BHK 5220 Sft
EAST FACING
5th FLOOR
Model Colony, VI Puram
Rajahmundry
95509 96143,90302 47775

3BHK ఫ్లాట్స్ అమ్మబడును. గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి, East Facing, సెంట్రల్ జైల్ రోడ్, RTO ఆఫీస్ దగ్గర, పృథ్వీ టయోటా షోరూం వెనుక. రాజమండ్రి Cell: 81432 22277.

రాజమండ్రి AVA రోడ్‌లో 13 సం||ల 3 BHK ఫ్లాట్, పూజ రూమ్ ఫుల్ కప్‌బోర్డ్స్, లిఫ్ట్, జనరేటర్, కార్ పార్కింగ్ అమ్మకానికి కలదు. నో మీడియేటర్స్ ప్లీజ్ ✆ 94903 70011

రాజమండ్రి కోరుకొండ రోడ్ విద్యా నగర్‌లో E/F, 3 B/R, 1st ఫ్లోర్, లిఫ్ట్, కారు పార్కింగ్, జనరేటర్ సౌకర్యాలతో అమ్మకం. నో|| బ్రోకర్స్. ✆ 83338 79455 & 95817 08659.

RJY, AVAరోడ్‌లో E/F 950 Sft. (46 చ||గ|| Sharing) కారు పార్కింగ్, లిఫ్ట్ గల 3rd ఫ్లోర్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 63032 01009 & 91826 65146.

GENERAL

AVR Vihar, Flat 304, WF, 3rd Flr. Beside Harshavardhana School, Sambhunagar, RJY, Cont: 93470 77721, 81430 55661.

HOUSE FOR SALE

ANAKAPALLI

ఉచిత నిర్మాణం
అతి సుందరంగా రూపుదిద్దుకుంటున్న NH-16 మెగా గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో ఉచితంగా 2BHK వ్యక్తిగత ఇల్లు అనకాపల్లి, కశింకోట నందు విశాఖ
Cont.: 9912201199

KAKINADA CITY

కాకినాడ, వలసపాకల శుశ్రుత హాస్పిటల్ వీధిలో ఈస్ట్‌ఫేసింగ్ 311 చ||గ||లు గల 2BHK ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. ✆ 94401 27998.

KAKINADA RURAL

400 చ||గ|| సామర్లకోట డబుల్ రోడ్డుకు ఆనుకొని ఐడల్ కాలేజ్ ఇంద్రంపాలెం లాగుల వద్ద * ఇల్లు కూడా అమ్మకంనకు కలదు. 9490952819.

కాకినాడ రూరల్, గంగనాపల్లి, సత్యదేవ గార్డెన్స్, సత్తెమ్మతాడి దగ్గర 243 చ||గ||ల స్థలంలో గల గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్ నార్త్ ఫేసింగ్ ఇల్లు అమ్మకము. ✆ 98494 20475.

ప్రపోజ్డ్ ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ కారు పార్కింగ్‌తో
ఈస్ట్ ఫేసింగ్ 2 BHK 180 గజములలో,
నార్త్ ఫేసింగ్ 2 BHK 140 గజములలో.
శుభానికేతన్ స్కూల్ దగ్గరలో సర్పవరం, కాకినాడ
90108 87333

కాకినాడ, APSP వెనుక, టీచర్స్ కాలనీలో వెస్ట్ ఫేసింగ్ 150 గ|| (2500 అ||) 4 బెడ్‌రూమ్ కొత్త డూప్లెక్స్ హౌస్, కార్ పార్కింగ్ & 145 గ|| (2200 అ||)లలో 4 బెడ్ రూమ్ జీ+1 కొత్త బిల్డింగ్ అమ్మకం. Cont: Cell: 94407 27999.

EENADU eClassifieds

కాకినాడ, రమణయ్యపేట, మున్సిపల్ హైస్కూల్ దగ్గర చాకో గార్డెన్ నందు E/F 166 గ||లో ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మకం. ✆ 98664 40298, 7702700730

కాకినాడ(R), కొవ్వాడ Z.P.హైస్కూల్ వద్ద 135 చ||గ|| E/F ఇల్లు కారు పార్కింగ్‌తో & 60 చ||గ|| S/F ఇల్లు రామేశ్వరంలో అమ్మకానికి కలవు. ✆ 98490 15134, 90594 71096.

ఇల్లు అమ్మకం
కాకినాడ రూరల్, కొవ్వాడ గ్రామం, ఆర్. వి.ఆర్. కళ్యాణమండపం వెనుక, 2-45/1 దోరు నెంబర్ గల 3 అంతస్తుల ఇల్లు అమ్మబడును. సర్వే నెంబర్ 34/17 విస్తీర్ణం 266.5 చదరపు గజాలు. ప్లింత్ ఏరియా 50। చదరపు అడుగులు.
9908263005, 8897871779

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి మోరంపూడి జంక్షన్, ఎయిర్‌పోర్ట్‌రోడ్ కోలమూరు, గాడాలలో రుడా అప్రూవ్డ్, బ్యాంక్ లోన్‌తో ఓపెన్ ప్లాట్స్ & ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకం. ✆ 73969 44459.

రాజమండ్రి కొంతమూరు రాజరాజేశ్వరి లేఅవుట్-3, మనీష్ ఫంక్షన్ హాల్ దగ్గర 159 చ||గ||లో గల వెస్ట్ ఫేసింగ్ ఇల్లు అమ్మకమునకు కలదు. Contact Cell: 996622 4777.

RAJAMAHENDRAVARAM RURAL

Rjy, హుకుంపేట శివాలయం వీధిలో 380 చ||గ||ల్లో 3 BHK డూప్లెక్స్ విల్లా N/F అమ్మకమునకు కలవు. ✆ 98492 45886.

GENERAL

Independent 2 BHK house of 267 sq.yards for sale in Bank Colony, APSP, Kakinada. Contact: Cell No: 9618112379.

కాకినాడ, రామేశ్వరం టపాకాయల లేఅవుట్‌నందు దక్షిణ ఫేసింగ్ 104 చ||గ||లో డూప్లెక్స్ హౌస్ అమ్మకానికి కలదు. ✆ 98484 84843, 77807 45490.

రాజమహేంద్రవరం, దివాన్‌చెరువు ఫ్రూట్స్ మార్కెట్ దగ్గర గేటెడ్ కమ్యూనిటీ, ప్లాట్ 61, స్మార్ట్‌సిటీ, E/F ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 98486 33433.

LAND FOR SALE

AMALAPURAM

3 Cents East Facing land in Housing Board Colony, Near Red Bridge, Amalapuram. Contact: 7993833919.

GENERAL

స్థలం అమ్మకం
కాకినాడ జిల్లా, అన్నవరం బైపాస్ రోడ్, శ్రీ సత్యనారాయణస్వామి నమూనా ఆలయం దగ్గరలో 4 ఎకరముల భూమి అమ్మబడును.
Cont: 98491 22371 96031 10500

రాజమండ్రికి 30 కి.మీ. దూరంలోగల మురారి - గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100 అ||ల రోడ్ ఫేసింగ్‌తో 60 సెంట్లు భూమి అమ్మబడును. (నో బ్రోకర్స్), ✆ 90329 88265.

పొలం అమ్మకము
ఏలూరు జిల్లా పెదపాడు మండలం వసంతవాడ గ్రామములో య.28.50 సెంట్లు ఏకప్రతి పంట భూమి మొత్తంగా గాని/ విడిగా గాని అమ్మకము కలదు. కృష్ణా- ఏలూరు కాలువ క్రింద సాగు ఇతర రైతులతో సంబంధంలేని ప్రత్యేక నీటి వనరు, పొలంలోకి కారు వెళ్ళే సౌకర్యం కలదు.
98493 45590
79013 81590

పొలం అమ్మకం
నిడదవోలు మండలం, పురుషోత్తపల్లి నుండి పందలపర్రు వెళ్ళే రోడ్డులో తారు రోడ్డుకు ఆనుకొని నార్త్, ఈస్ట్ 4 ఎకరాల 20 సెంట్ల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు.
70757 13345

PLOT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ దగ్గర S/F 200, E/F 360, తూరంగి కొవ్వూరు రోడ్ E/F 180, నడకుదురు పెట్రోల్ బంక్ Opp. వీటిలో DTCP W/F 205, E/F 245, N/F 245. ✆ 92466 93388.

కాకినాడ, పళ్లంరాజునగర్ N/F, 267 చ||గ|| అచ్చంపేట జంక్షన్ దగ్గరలో E/F 267 చ||గ|| APSP ఇందిరాగాంధీ బొమ్మ లోపల N/F 253 చ||గ|| స్థలాలు అమ్మకానికి కలవు. ✆ 9848454100, 9652603623.

KAKINADA RURAL

560 Sq.Yds plot for sale in Chollangi; Besides Yanam KKD road; Contact: 9391711101

Shubham County Premium Layout 259 Sq.Yds West Facing Turangi Village. Price @ 26K Per Sq.Yd Singa Infra. 9100951269.

కాకినాడ, తిమ్మాపురం పోలీస్‌స్టేషన్ దగ్గర్లో సతీష్‌చంద్ర మార్గ్ 4వ లైన్‌నందు 333 చ||గ|| W/F కాంపౌండ్ వాల్‌తో గల స్థలం అమ్మకం. ✆ 88977 67822

కాకినాడ - సర్పవరం భావనారాయణస్వామి టెంపుల్ దగ్గర, పోస్టల్ కాలనీ 200 చ||గ|| స్థలం అమ్మకంనకు కలదు. సంప్ర|| 98665 16633.

కాకినాడ, గంగరాజునగర్ రోడ్ నెం.4లో నార్త్ ఫేసింగ్ 360 గ|| (55x59) (1 స్థలం) మరియు 327 గ|| (50x59) (2 స్థలాలు) అమ్మకం. Cont. Cell: 99486 64161.

నడకుదురు దగ్గర 70 గజాలు తూర్పు ఫేసింగ్ 2 ఫ్లోర్లు, 115 గజాలు వెస్ట్ ఫేసింగ్, బిల్డింగులు, స్థలాలు అమ్మబడును. సెల్: 93811 71019, 83091 87875

కాకినాడ తిమ్మాపురం సాయిబాబా గుడి వెనుక మౌనా ఎస్టేట్ నందు Hyd DTCP లేఅవుట్‌లో E/F 203గజాలు స్థలం అమ్మకం. ✆ 98664 40298, 09677139086

కాకినాడ, జ్యూయల్ మెడోస్ పద్ద శుభానికేతన్ స్కూల్ బ్యాక్ చైతన్య స్కూల్ ఎదురుగా 263 చ||గ|| మరియు తిమ్మాపురం చాగంటి కోటేశ్వరరావు గారి ఇంటి దగ్గర 300 చ||గ|| స్థలం అమ్మబడును. ✆ 99498 11979, నో బ్రోకర్స్.

RAJAMAHENDRAVARAM CITY

Rjy, భాస్కర్‌నగర్ దగ్గరలో ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే రోడ్‌కు 100మీ|| దూరంలో 836 చ||గ|| S/F ఫేసింగ్ స్థలం అమ్మకం. LRS అప్రూవ్డ్ ✆ 94914 45967

రాజమండ్రి నగరం నారాయణపురంలో (బాబానగర్ చివరి హద్దు) 209 గజాలు, మరియు 142 గజాలు ఉత్తరం దిక్కు స్థలాలు అమ్మబడును. ✆ 78423 91556, 98853 72239

రాజమండ్రి సుందర్‌నగర్ ప్రక్కన పల్లచెర్ల రోడ్ రాధాస్వామి సత్సంగ్/BIASపక్కనే, మహేంద్రవనంగేటెడ్ కమ్యూనిటీలో 255చ. గ.ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ ఫర్ సేల్. గజం రేటు: 35,000/- (నెగోషియబుల్): 9866636296.

RAJAMAHENDRAVARAM RURAL

దివాన్‌చెరువు హైవేకి దగ్గరలో 40x62 కొలతలతో 275 గజాలు నార్త్ ఫేసింగ్ DTCP అప్రూవల్‌తో అపార్ట్మెంట్స్ ప్రక్కన ప్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 96035 97358

రాజమండ్రి దివాన్‌చెరువు హైవేకి దగ్గరలో DBV.రాజు టౌన్‌షిప్‌లో ఈశాన్యం ఎంట్రన్స్ 20x7, E/W 40, S/N 53 = 250 గజాల స్థలం అమ్మకం. గజం: 18,000. ✆ 88974 05165.

Rjy, నన్నయ్య యూనివర్సిటీకి ఎదురుగా 253 చ||గ|| W/S కార్నర్, కోలమూరు రోడ్‌కు దగ్గరగా 97 గ|| స్థలం అమ్మకం. ✆ 89776 17777.

RJY ఆటోనగర్ ఎంట్రన్స్ 80 అ రోడ్డుకి 2 ప్లాట్ హైవే నుండి 6 ప్లాట్ విజయనగర్ కాలనీ W/F 468 చగ 33 అ రోడ్డు చగ 18000 క్లియర్ సేల్ డీడ్ 86396 71046

రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ రోడ్, స్థానిక కోలమూరు గ్రామం, మెయిన్‌రోడ్ చేరువలో 300 గజాల ఇండ్ల స్థలాలు అమ్మకమునకు కలవు. కాంటాక్ట్ సెల్: 63057 04648.

GENERAL

Rajahmundry Prakashnagar Nr. Mugdha Mall 940 Sq.Yds. E/S Corner Comml., 2)2.50 Acr Land Opp. GIET College. Ct.: 8106588099.

VJA హరివిల్లు క్వాలిటి డెవలప్‌మెంట్స్ గల అప్రూవ్డ్ ప్లాట్స్ మచిలీపట్నం, గన్నవరం, అంబాపురం, పరిటాలలో ప్లాట్స్ కంపెనీసేల్ ✆ 95427 56666.

భోగాపురం ఎయిర్‌పోర్టు దగ్గరలో 200 చ||గ|| మరియు తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ దగ్గరలో 300, 200 చ||గ|| స్థలములు రీసేల్‌కు కలవు. Contact: 98668 20859.

266 చ||గ|| స్థలం అమ్మకమునకు కలదు. 'ఆదిత్య గ్రీన్‌సిటీ' పెద్దాపురం, పాత పెద్దాపురం రోడ్, ప్లాట్‌నెం.159, E/F, 60 అడుగుల రోడ్ ఫ్రంట్, ఆసక్తి ఉన్నవారు సంప్ర: 99666 98899.

కాకినాడ, చీడీడ S.B.వెంచర్స్ నందు 300 చ||గ|| W/S కార్నర్ బిట్ పండూరు లక్ష్మీ వెంచర్స్‌లో డిటిసిపి లేఅవుట్‌లో 153 చ||గజాల W/N కార్నర్ స్థలాలు అమ్మకానికి కలవు. సంప్ర: 9866516633.

PLOT FOR SALE
లక్కీఛాన్స్. ప్రముఖ కంపెనీ మెగా ప్రాజెక్ట్‌నందు 6 నుండి 8 లక్షలకే ఇండ్ల స్థలం. "రెడీ టు కన్‌స్ట్రక్షన్ హౌస్ ప్రాజెక్ట్" GSL మెడికల్ కాలేజ్‌కి, రీజినల్ రింగ్ రోడ్‌కి అతి దగ్గరగా గవర్నమెంట్ అప్రూవల్‌తో ఇళ్ల స్థలాలు కలవు.
✆7330811149

శ్రీకృష్ణపట్నంలో ఇళ్ల మధ్య North Facing 160 చదరపు గజాల (35x41) స్థలం అమ్మబడును. Contact Cell: 99 890 32620, 80 966 10999.

దివాన్‌చెరువు హైవేకి దగ్గరలో ఈస్ట్ ఫేసింగ్ 500 గజాలు, వెస్ట్ ఫేసింగ్ 300 గజాల స్థలాలు అమ్మకమునకు కలవు. Contact Cell: 99121 67759.

తూ||గో|| జిల్లా, కొవ్వూరు మండలం, ఐ.పంగిడి గ్రామం, బాబాగుడి దగ్గర, మెయిన్‌రోడ్‌కి ఆనుకుని సైట్స్ అమ్మబడును. Contact Cell: 91601 97676.

RJY, 5 లక్షలకే సెంటు, మోరంపూడి హైవేకి 4 Km, RTC డిపోకి 6 Km, 11 సెంట్లు, 22 సెంట్లు, స్పాట్ పేమెంట్ చేస్తే 1 BHK, 2 BHK ఫామ్‌హౌస్ కట్టి ఇవ్వబడును. ✆ 7674833422.

ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ మొత్తం 450 చ. గ లేదా 250 చ.గ పోలీస్ క్వార్టర్స్ వెనుక బాలాజీ నగర్ 5th లైన్ రాజమండ్రి. ✆ 9441144475

స్థలం అమ్మకం
రాజానగరం మండలం, కానవరం గ్రామపంచాయితీ పరిధిలో గాయత్రి స్కూలు దగ్గరలో శుభగృహ లేఅవుట్‌లో ఉన్న తూర్పు - ఉత్తరం ఫేసింగ్ కలిగిన 176 చ॥గ॥లు స్థలము అమ్మబడును.
సంప్రదించండి: 88864 23488

LEASE/ RENT

GENERAL

అమలాపురం, భూపయ్య అగ్రహారంలో 30x100 కొలతలతో గల 9 సెంట్లు ఖాళీస్థలం లీజుకు గానీ, రెంట్‌గానీ ఇవ్వబడును. ✆ 99514 37796, 9948370689.

TO LET

COMMERCIAL

Rjy, లాలాచెరువు, భారత్ పెట్రోల్‌బంక్ ఎదురువీధిలో ఇండివిడ్యువల్ హౌస్ గ్రౌండ్‌ఫ్లోర్, 1st ఫ్లోర్ 3.5BHK రెసిడెన్షియల్/ ఆఫీస్‌లకు అద్దెకు. ✆ 79896 43529.

కాకినాడ, విద్యుత్‌నగర్ వినాయకుని గుడి ఎదురుగా IVR Magnam నందు 1830x2=3660 Sft., 1st ఫ్లోర్ అద్దెకు కలదు. ఆఫీస్, ఎగ్జిక్యూటివ్స్ కొరకు, బ్యాంకులకు. Cont: I.సురేష్, 98495 32758

రాజమండ్రికి 7Km దూరంలో పుణ్యక్షేత్రం నుండి సంపతనగరం వెళ్ళే రోడ్‌లో E/F (86x65) 5600 చ||అ|| ఇండస్ట్రియల్ షెడ్ అద్దెకు కలదు. ✆ 93944 08899.

అమలాపురం, B.V.R's ఎస్టేట్స్, ఎర్రవంతెన నుండి చల్లపల్లి రోడ్‌కి 500 మీటర్లు దగ్గరలో కమర్షియల్ ఖాళీస్థలములు, గోడౌన్స్, షాపులు రెడీ టు ఆక్యుపై కలవు. ✆ 98495 30316, 98491 35558.

కాకినాడ, దేవాలయం వీధిలో 2 డబుల్ బెడ్‌రూమ్ పోర్షన్స్ రెసిడెన్షియల్/ కమర్షియల్‌కు అద్దెకు కలవు. Cont. Cell: 99631 37447, 94415 63789

కాకినాడ, శాంతినగర్, పోస్టల్‌కాలనీ దగ్గర 1st ఫ్లోర్ 4500 Sft., 2వ ఫ్లోర్, 4500 sft.తో కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు కలదు. ✆ 98484 84843.

కాకినాడ, పళ్లంరాజునగర్ రోడ్ నెం.1లో గల గ్రౌండ్‌ఫ్లోర్ 2 పోర్షన్లు అద్దెకు కలదు. (ఆఫీసులకు, బ్యాంకులకు అనుకూలం). 4 కార్ల పార్కింగ్. ✆ 98486 33433.

కమర్షియల్‌గా అద్దెకు
ఇన్సూరెన్స్, బ్యాంక్స్, డెంటల్, ఆఫీసులకు రాజమండ్రి, దానవాయిపేటలో 1600 Sft Ist Floor పార్కింగ్‌తో అద్దెకు కలదు.
Ph: 83673 36739

పెద్దాపురం పట్టణంలో పాతబస్టాండ్ కృష్ణుడు గుడివద్ద 5500 Sft. 3 అంతస్తుల భవనం స్కూల్స్, కాలేజీలకు, కమర్షియల్ ఆఫీసులకు, హాస్టల్‌కు అద్దెకు కలదు. సెల్: 9866222700.

JOBS

WANTED TEACHERS to teach 1st to 10th all Subjects (E.M), Attractive Salary & PF. Attend the Interview on 24-11-2025 to 27-11-2025. Cont: Bala Manikanta EM School, Cell: 94946 56142.

WANTED COMPUTER Operator female (MS Office, MS Excel) with speed Typing in English at Amalapuram. Salary upto 18K. ✆ 96184 66665.

WANTED STAFF: Ravindra High School, Exp. High School Teachers for English, Social, Science & Telugu, B.Tech. Graduates eligible. Sal: 20K to 22K, Location: Madiki, Vemagiri. ✆ 95334 31103, 91105 67164.

Wanted Female Telecallers and male counselors qualification any degree, age limit: 25 to 45 Years (Must be Married) Salary upto: 16000/-, working location: Master Minds College, Rajahmundry. Contact: 92487 33370.

కావలెను
రాజమండ్రిలో సోలార్ సిటీ నందు పనిచేయుటకు సోలార్ సేల్స్‌లో అనుభవం, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ & ఫీల్డ్ వర్క్ ఆసక్తి ఉన్న సేల్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను.
SOLAR CITI
D.No.18-25-5 కృష్ణనగర్, రాజమండ్రి.
70130 74167

Wanted Experienced Candidates in FMCG sector across AP for the following positions Area Sales Manager, Sales Officers (M/F) C: 70757 67926.

Wanted - Sales officer, Qfn: Any Degree / ITI. Contact Cell: 91543 93851.

A Reputed Food Industry at Rajahmundry. Required Marketing: Asst. Manager/ Executive and Accounts: Manager/ Accounts Officer, Qua: M.Com/ MBA, Min experience 5 years ✆ 98661 33222, email: swamy.veera68@gmail.com

WANTED Male Nursing Assistant for Reputed Hospital in Kakinada. Freshers can also apply. Contact: 98868 84225.

WANTED Managers Salary upto 50k/ Targets/ Team motivation/ age above 40yr/ Insurance Exp. Prefer/ Male/ Female. Whatsapp cv to 98494 21277.

Wanted Hindi Pandit, Security Guards and Attenders. Kakinada, Contact Cell: 95428 61713.

Siris Electrik Corporation Vizag Requires: Marketing Executives - for Rajamundry/ Kakinada to Market Electrical Products. Freshers (or) Experience in B2B Segment are welcome. Contact: 9553392229.

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

VACANCY for full time Gynaecologist with minimum 1 Year Experience in Sri Bikkina Nursing Home. Well Reputed multi Speciality. Dr. Gopal Krishna M.S., Mandapeta. Cont: 93927 23555, 93902 39866.

ఉద్యోగ అవకాశము
రెండు దశాబ్దాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలో వందకు పైబడి వెంచర్లు పూర్తిచేసినటువంటి కంపెనీ, నూతనంగా ప్రకటించిన రింగ్‌రోడ్‌నకు అతి చేరువలో ఉన్న గేటెడ్ కమ్యూనిటి మెగా ప్రాజెక్టునందు పనిచేయుటకు క్రింది సిబ్బంది కావలెను.
ప్రాజెక్ట్ మేనేజర్స్ : M/F-2
టీం మేనేజర్స్ : M/F - 3
టెలికాలర్స్ : M/F
డిగ్రీ చదివి 30 సం॥పైబడినవారు రిటైర్డ్ ఉద్యోగులు, నిరుద్యోగులు, చిరుద్యోగులు, గృహిణులు, మార్కెటింగ్ రంగంలో ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
శాలరీ మరియు ఇన్సెంటివ్ కంపెనీ నిబంధనల ప్రకారంగా ఇంటర్వ్యూ టైంలో నిర్ణయించబడును.
ఇంటర్వ్యూ తేదీలు: 23, 24, Nov-25
Con: Dr. P.S.S. RAMAM
Chief Manager (Retd.) Union Bank
RAJAMAHENDRAVARAM
✆8790717546
9346349359

సేల్స్ మేనేజర్‌గా రాజమండ్రి మరియు కాకినాడ Livspace ఫ్రాంఛైజ్‌లో పనిచేయుటకు కావలెను. 2-5 సంవత్సరాల సేల్స్ (ఇంటీరియర్) అనుభవం కలిగి ఉండాలి. మీ రెజ్యూమ్ పంపండి: vyshnosrigroup@gmail.com Cell: 96146 56789.

రామకృష్ణ గ్రూప్ VJA HYD. న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+మంచిజీతం. ఇంటర్వ్యూ VJA, ✆ 95736 91122.

రామకృష్ణ గ్రూప్, VJA ఇండ్లలో వృద్ధులు పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు పర్కర్లు కావలెను భో+ వ+ మంచి జీతం. ✆ 90631 72246, 82475 00792.

Walk in interview
ORA MOTORS PVT LTD
2 Wheeler Sales Front Office (F) and Sales Executives (M) Mechanics and Water wash Boy
Qly: 10th Above, Exp: 1yr, Age: 18 to 45.
Location: OPPSITE MAYURI THEATRE, Suryanarayana Puram
KAKINADA
Ph:9281043702

KKD: Reputed Banksలో Managersగా. Salary, Incentives, రిటైర్డ్ ఆఫీసర్స్, సీనియర్ సిటిజన్స్, హౌస్‌వైఫ్స్ కావలెను. ✆ 98487 90024.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+ వ+ జీ. ఇంటర్వ్యూ VJA. 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+ వ+ జీతం. ✆ 96769 01122.

లక్ష్మి మోటార్స్ (YAMAHA షోరూమ్) తణుకు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, ఏలూరు నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 96667 14613.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 74186 99978 (AP), 74184 77742 (TG).

లైఫ్ మెడికల్ స్టోర్స్, రాజమండ్రి నందు పనిచేయుటకు క్యాషియర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫార్మాసిస్టులు, ఫార్మసీ అసిస్టెంట్లు, పార్ట్‌టైమ్ స్టాఫ్, డెలివరీ బాయ్స్ కావలెను. మా బ్రాంచ్‌లు: ప్రకాష్‌నగర్, మెయిన్‌రోడ్, దేవీచౌక్, ✆ 99667 44450.

ధార్ గ్యాంగ్ అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ, చిత్రంలో ముసుగుతో ఉన్న నిందితులు

నల్లజర్ల, న్యూస్‌టుడే: రాష్ట్రంలో దొంగతనాలకు పాల్పడుతున్న మధ్యప్రదేశ్‌కు చెందిన ధార్ గ్యాంగ్ సభ్యులను పోలీసులు నల్లజర్ల నుంచి ప్రకాశరావుపాలెంకు వెళ్లే బీటీ రహదారిలో అరెస్టు చేశారు. పోలవరం కాలువ గట్టు వద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న నెల్లూరు జిల్లాకు చెందిన షేక్ ఫక్రుద్దీన్‌తో పాటు మధ్యప్రదేశ్‌కు చెందిన ఉమ్రో మెహదా, రాగన్ మాధవ్ హటిలా, బారిక్‌సింగ్ అజీనార్, మొహరు కల్లు మెహదా, హీరు హరియా అజీనార్‌లను శనివారం అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ తెలిపారు. వీరి నుంచి రూ.3 లక్షల నగదుతో పాటు రెండు ద్విచక్రవాహనాలు, ఒక కారు, బంగారం గొలుసు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 'ఫక్రుద్దీన్ ఒంగోలు జైలులో ఉన్నప్పుడు ధార్ గ్యాంగ్‌తో పరిచయం పెంచుకున్నాడు. వీరందరూ జైలు నుంచి బయటకు వచ్చాక గతంలో తాడేపల్లిగూడెంలో రెండు బైక్‌లు చోరీ చేశారు. తర్వాత కాకినాడ జిల్లా ప్రత్తిపాడులోని ఓ దుకాణంలో బంగారం దోచేశారు. తర్వాత ఖమ్మం మీదుగా మధ్యప్రదేశ్‌కు రైలులో పారిపోయారు. ఈ ముఠా కోసం ప్రత్యేక బృందాలతో గాలించాం. వీరు సెప్టెంబరు 24న నల్లజర్ల కూడలి సమీపంలో ఉన్న ఒంటరి మహిళ పాకలపాటి సుభద్ర ఇంట్లోకి చొరబడి, ఆమెను కట్టేసి, రాయితో కొట్టి నగలు, నగదు, ఇంటి ముందున్న రెండు బైక్‌లు ఎత్తుకెళ్లారు. నల్లజర్ల శివారులో తాజాగా వీరు పట్టుబడగా, మరో ఇద్దరు పరారయ్యారు. వీరిపై పలు స్టేషన్లలో పదుల సంఖ్యలో కేసులు ఉన్నాయి' అని డీఎస్పీ వివరించారు. కేసులో ప్రతిభ కనబరిచిన నల్లజర్ల, దేవరపల్లి సీఐలు వై.రాంబాబు, నాయక్‌తో పాటు నల్లజర్ల ఎస్సై దుర్గాప్రసాద్, క్రైం ఎస్సై రవీంద్రలను డీఎస్పీ అభినందించారు.

గుర్తుతెలియని యువకుడి దారుణ హత్య

మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ వెంకటేశ్వరరావు

కడియం, న్యూస్‌టుడే: గుర్తుతెలియని వ్యక్తి దారుణహత్యకు గురైన ఘటన కడియం పోలీసు స్టేషన్ పరిధిలో శనివారం వెలుగుచూసింది. వేమగిరి చేపల మార్కెట్ వద్ద జలవనరుల శాఖకు చెందిన శిథిల భవనాల క్వార్టర్స్‌లో 25 నుంచి 30 ఏళ్ల మధ్య వయసుగల యువకుడి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. వేమగిరి పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరుకుని జీవనం సాగించేవాడని ధ్రువీకరించారు. ఘటనాస్థలిలో మృతదేహంపై కనిపించిన బలమైన రక్తపు గాయాలనుబట్టి బండరాళ్లతో కొట్టి దారుణంగా హతమార్చినట్లు పోలీసులు నిర్ధారించారు. క్లూస్ టీం వచ్చి ఆధారాలు సేకరించింది. మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానిక వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కడియం సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు కడియం పోలీసు స్టేషన్‌లో తెలియజేయాలని కోరారు.

భార్యతో వివాదం.. అడ్డొచ్చిన మామ హత్య

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: భార్యతో వివాదంలో అడ్డుకున్న మామ బూకా అప్పలరాజు (58)ను హత్య చేసిన ఘటన ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. సీఐ గణేష్ తెలిపిన వివరాల ప్రకారం ధవళేశ్వరం ఎర్రకొండ ప్రాంతానికి చెందిన చప్పిడి ధనగమణికి, అదే గ్రామానికి చెందిన చప్పిడి నివాస్‌తో ఐదేళ్ల క్రితం వివాహమైంది. నివాస్ హైదరాబాద్‌లో ఓ అపార్ట్‌మెంట్ వద్ద వాచ్‌మేన్‌గా పనిచేస్తూ భార్యతో కలిసి ఉండేవాడు. కొంతకాలం గడిచాక అనుమానంతో భార్యను చిత్రహింసలకు గురిచేస్తుండటంతో ఐదు నెలల క్రితం ఆమె స్వగ్రామానికి తిరిగి వచ్చేశారు. భర్త రమ్మని కోరడంతో ఈ నెల 19న హైదరాబాద్ వెళ్లారు. మళ్లీ వారి మధ్య వివాదం రేగడంతో శుక్రవారం తిరిగి వచ్చారు. శనివారం నివాస్ భార్య పుట్టింటికి వెళ్లి కొడుతుండగా అతడి మామ అప్పలరాజు అడ్డు రావడంతో గెంటేశాడు. సీసీ రహదారిపై పడటంతో తలకు గాయమైంది. కొద్దిసేపటికి అప్పలరాజుకు వెక్కిళ్లు రావడంతో కుమార్తె నాగమణి తాగునీరు అందించే క్రమంలో మృతి చెందారు. తండ్రి మృతికి తన భర్తే కారణమని నాగమణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి నివాస్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ గణేష్ తెలిపారు. శవ పంచనామా నిమిత్తం అప్పలరాజు మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రూ.1.66 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: అక్రమంగా తరలిస్తున్న 332.91 కిలోల గంజాయిని బొమ్మూరు పోలీసులు శనివారం రాత్రి దివాన్‌చెరువు జాతీయ రహదారిపై స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 1.66 కోట్లు ఉంటుందని ఎస్సై మురళీమోహన్ తెలిపారు. ఒడిశాలో కొనుగోలు చేసి కర్ణాటకకు అక్రమంగా రవాణా చేస్తున్నారన్న సమాచారంతో దివాన్‌చెరువులో వాహనాల తనిఖీ చేస్తుండగా కారు, వ్యానులో గంజాయిని గుర్తించామన్నారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇస్మాయిల్ షరీఫ్, మన్సూర్, సలీమ్‌తోపాటు అనంతపురానికి చెందిన మస్తాన్ అలీఖాన్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి నుంచి గంజాయి, కారు, వ్యాన్‌ని స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ1.66 కోట్లు ఉంటుందని ఎస్సై తెలిపారు.

92.7 FM Rajamahendravaram (92.7 Mee FM)
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	19,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	17,000-18,000
కొత్త (పచ్చి) కాయ	15,000-16,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	103-00
రిటైల్ లైవ్	130-00
డ్రెస్డ్	189-00
స్కిన్‌లెస్	215-00

PUBLIC NOTICE CUM DISCLAIMER
TO ALL CONCERNED
This notice confirms that CA Cherukuri Trilok Chand (ICAI M. No. 232464) and his firm, M/s. KPTC & Company (FRN: 014268S, currently RSNL & Associates), have NO AFFILIATION neither with M/s. Chakradhar Hospitals nor M/s Siddhartha Nursing Home and Poly Clinic in Andhra Pradesh.
A Fixed Assets Certification or any other document without valid UDIN, illegally bearing the name, forged signature, and details of CA Cherukuri Trilok Chand and M/s. KPTC & Company is FORGED, UNAUTHORIZED, and VOID AB INITIO.
We have NEVER issued this certificate nor provided services to Chakradhar Hospitals or Siddhartha Nursing Home & Poly Clinic without valid UDIN. The fraudulent use of our credentials constitutes a grave Cyber Offense of Identity Theft; which attracts appropriate legal action. As such CA Cherukuri Trilok Chand and his firm will not be held liable for any claim, loss, or consequence arising from reliance on like this forged document without valid UDIN.
Sd/- Uppala Swathi Priyanka,Advocate
For CA Cherukuri Trilok Chand
O/o. M/s LAWGCAL ASSOCIATES,
Flat 80/7 LIG 4 Phase KPHB Colony
Kukatpally Hyderabad Telangana 500072
Mobile: 7569069920

సేల్స్‌గర్ల్స్ కావలెను. అనుభవం ఉన్నవారు మాత్రమే సంప్రదించండి. భవాని సిల్క్స్, శశికాంత్ నగర్, కాకినాడ. Contact: 91339 59999.

క్యాబ్ డ్రైవర్స్ - కాకినాడ శ్రీ సాయి (SS) ట్రావెల్స్ లో పనిచేయుటకు బ్యాడ్జి గల క్యాబ్ డ్రైవర్స్ కావలెను. సంప్రదించండి: శివకుమార్, Cell: 86884 00945.

రాజమండ్రి హెయిర్ క్లినిక్ నందు పనిచేయుటకు నర్సులు ("ఫ్రెషర్స్") కావలెను. (నో నైట్ డ్యూటీస్) Contact Cell: 76749 99906

టెలీకాలర్స్ మరియు కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీతం: 10,000/- to 25,000/- రాజమండ్రి. ✆ 85006 44978, 93461 45948.

కాకినాడలో జ్యూయలర్స్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & గరల్స్ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం. ✆ 88855 92495.

SV సెక్యూరిటీ సర్వీస్‌లో Rjyలో సెక్యూరిటీ సూపర్‌వైజర్ కావలెను, వయస్సు 25y - 40y వరకు, డిగ్రీ పాస్ జీతం 16500+PF+ESI 8 గం డ్యూటీ 26 రోజులు. సెల్: 95054 35054.

WANTED
We are Looking to Hire Qualified Professionals for the Following Positions with a Minimum of 2 years Experience.
1. Architect - B.Arch.,
2. Quantity Assessor - B. Tech(Civil)
3. Manager - MBA or MCA
Interested candidates may apply with their updated resumes at anooassociates@gmail.com
SRI ANOO ASSOCIATES
Flat No.101, D.No.2-27-23, Srinagar, Kakinada

RJY మా సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన యువతీయువకులు కావలెను. (పార్ట్/ ఫుల్ టైం) శ్రీవెన్ గ్రూప్, rajuasapu888@gmail.com ✆ 93934 48888.

రాజమండ్రి మార్కెట్‌యార్డ్ దగ్గరలో నివసిస్తున్నవారికి పార్ట్యూనర్ కారు నడుపుటకు డ్రైవర్ కావలెను. మార్కెట్ యార్డ్ దగ్గరలో ఉన్న డ్రైవర్స్ సంప్ర. ✆ 95335 92194

రాజధాని అమరావతిలోని క్వారీలో పనిచేయుటకు సూపర్‌వైజర్లు 10 మంది కావలెను. Qual: ఇంటర్, ఉచిత వసతి+ భోజనం, మంచి జీతం ✆ 9492568685

రాజమండ్రి: లేడీ డాక్టర్‌కు తెలివైన, చురుకైన లేడీ సెక్రటరీ కావలెను. అ: డిగ్రీ, ఇంగ్లీష్, కంప్యూటర్, సోషల్‌మీడియా నాలెడ్జ్, స్కూటర్ ఉండవలెను. ✆ 97002 73767

SIVA MEDICAL SYSTEMS
#75-7-21, Beside Kamalakar Hospital, Prakashnagar, RAJAHMUNDRY.
WANTED
OFFICE INCHARGE: with a minimum of 2 years of experience in office administration to manage and oversee daily office operations.
SALES EXECUTIVE: with a minimum of 2 years of experience in selling Pharma / Medical / OT equipment.
SERVICE EXECUTIVE: with a minimum of 2 years of experience in servicing Electrical / Medical / OT equipment.
Please send your CV to hr@sivamedicalsystems.in
For further information contact : 7077776560

NCC క్యాంటీన్‌లో అకౌంట్ క్లర్క్-1 (కాంట్రాక్ట్ బేసిస్, 11 నెలల తర్వాత రెన్యూవల్ చేయబడును) కావలెను. Q: డిగ్రీ, బి.కామ్, వయస్సు దరఖాస్తు సమర్పించే చివరి తేదీనాటికి గరిష్ఠం 45 సం||లు, జీతం: కాకినాడ జిల్లా NMR వేతన ప్రకారం 16,350/-, ESMకి ప్రాధాన్యం. URC ఖాతాలను నిర్వహించడంలో అనుభవం అదనపు ప్రయోజనం. బయోడేటా ఫారం 27 నవంబర్ 2025 లేదా అంతకుముందు అందుకోవాలి. ఇంటర్వ్యూ 3 Dec 2025న. యూనిట్ రన్ క్యాంటీన్, C/o NCC గ్రూప్ HQ, D.No. 1-19/1, మెయిన్‌రోడ్ SBI పక్కన, వలసపాకల, Kkd-533 005, ✆ 0884-2365537, Email: urckkd@gmail.com

రామకృష్ణ ఎలక్ట్రికల్ వర్క్స్ ప్రై. లి. నందు పనిచేయుటకు ఏదైనా డిగ్రీ, 1 సం|| అనుభవం, ఇంగ్లీష్ మాట్లాడ గలిగే మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 18,000/-. హెల్పర్స్ కావలెను. విద్యార్హత: 10th పాస్/ ఫెయిల్, వ: 18 నుండి 25 సం|| లోపు, జీతం: 14,500/-. అభ్యర్థులు ఫొటో జతపరిచిన దరఖాస్తులతో సంప్ర. బోట్ క్లబ్ ఎదురుగా, పిఠాపురం రోడ్, కాకినాడ, ✆ 96767 55505. Email: rkelecworks2003@yahoo.co.in

కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలలో సర్వే చేయుటకు ఫీల్డ్ ఏజెంట్స్ (స్త్రీ/పు) కావలెను. అర్హత: ఇంటర్, స్మార్ట్ ఫోన్, బైక్. Cont: 97032 57045.

కాకినాడ అశోక్‌నగర్‌లో గల ఫంక్షన్ హాల్ నందలి పని చేయుటకు వాచ్‌మెన్ మరియు సూపర్‌వైజర్ కావలెను. Cell: 96429 20999, 99088 35100

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను
కేబుల్ టివి మరియు ఇంటర్‌నెట్ మార్కెటింగ్ చేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ మరియు MOBILE & TV లో NELEN AAP DOWNLODE చేయుటకు
భీమవరం, రాజమండ్రి, కాకినాడ, విజయవాడ, వైజాగ్ లో ఫీల్డ్ మార్కెటింగ్ చేయవలెను.
మరియు ఈ ఏరియాలో యాడ్‌రిప్రజెంటీవ్స్ కావలెను.
Mail:jobs@bcndigitaltv.com
డి.భీమవరం కమ్యూనిటి నెట్ వర్క్
94 93 93 26 99
884 885 886 8

వాక్‌చాతుర్యం గల 30 సం||లు పైబడిన హిందూస్ మాత్రమే మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ స్త్రీ/పు||లు కావలెను. ఫిక్స్‌డ్ జీ|| 20,000 + TA + DA, అలవెన్స్. సం|| ✆ 81439 15776.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hydలో. ✆ 9966568882, 9963489661.

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: రూ.15,000/-. 40 సంవత్సరాల లోపు వారు మాత్రమే. Cont: శ్రీదేవి హోండా, అథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్‌స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. సెల్: 94909 98888.

ఆఫీస్‌బాయ్ కం|| హెల్పర్ గత 40సం|| నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛందసంస్థలో పనిచేయుటకు వ: 45 సం||లోపు 10th P/F. ✆ 967611624

FACULTY/ TEACHERS

Wanted 6th, 7th Maths/ English Teacher, Attractive Salary. Cont: Prakasham E.M. High School, Madhuranagar, Kkd. ✆63023 05325, 99488 81449.

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRI VIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-45 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU
for Advertisement Contact:
8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజమహేంద్రవరం

కేంద్ర కార్మిక సంఘాల ఆందోళన

వి.ఎల్.పురం: నాలుగు లేబర్ కోడ్‌లను అమలులోకి తెస్తూ జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని కేంద్ర కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శ్యామలాసెంటర్ వద్ద నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లేబర్‌కోడ్ ప్రతులను దహనం చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కొండలరావు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు టి.అరుణ్, ఏపీ గ్రామీణ బ్యాంక్ ఆఫీసర్స్ యూనియన్ (ఏఐబీఓఏ) రాష్ట్ర నాయకుడు వెంకట్, ఐఎఫ్‌టీయూ నాయకుడు టి.కె.విశ్వేశ్వరరెడ్డి తదితరులు మాట్లాడారు.

విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు

దేవీచౌక్: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల జంతుశాస్త్ర విభాగం తృతీయ సంవత్సరం ఆక్వాకల్చర్ విభాగం విద్యార్థులకు శనివారం లాంగ్‌టర్మ్ ఇంటర్న్‌షిప్ పూర్తి చేసినందుకు 47 మంది విద్యార్థులకు ప్రమాణపత్రాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామ్మూర్తి, జంతుశాస్త్ర విభాగాధిపతి కె. దుర్గారావు, అధ్యాపకులు జి.రవితేజ, డాక్టర్ కె.బాబు, ఎం.విజయశాంతి, ఎస్.వరకుమారి, ఆక్సిజన్ రీసెర్చ్ సీఈవో డాక్టర్ అనంత నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

తెలుగింటి వివాహ పరిచయాలు వేదిక ఆత్మీయ ఆయన ఈనాడు పెళ్లిపందిరి, బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (23 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉచితంగా ప్రొఫైలను రిజిస్టర్ చేసుకోవచ్చు.

నేడు బ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

● మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

అడ్డగోలు నిర్మాణాలు.. అదుపులేని ఆక్రమణలు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. రోడ్లు, కాలువలపై అడ్డగోలు నిర్మాణాలు ట్రాఫిక్‌కు అంతరాయంగా మారుతున్నాయి. నగర పాలక యంత్రాంగం కూడా వీటి విషయంలో ఉదాసీనంగా ఉంటోంది. ప్రధాన ప్రాంతాలు, కూడళ్లు ఇష్టానుసారంగా నిర్మాణాలు జరగడంతో ఇబ్బందులు తప్పడం లేదు. రానున్న పుష్కరాల నేపథ్యంలో ఆక్రమణలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. గత పుష్కరాలకు కోటిన్నరకు మించి భక్తులు వచ్చినట్లు నిర్ధారించగా, ఈ సారి దానికి మూడు రెట్లు పైగానే వస్తారని అంచనా.

కనిపించని మార్గాలు

ఆక్రమణలతో రోడ్లన్నీ ఇరుగ్గా మారిపోతున్నాయి. 40 అడుగుల రోడ్డు కూడా 20 అడుగులకు కుచించుకుపోతోంది. నడక మార్గాలపై వ్యాపార సముదాయాలు యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. రానున్న పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని ఆక్రమణలు తొలగించాల్సి ఉంది. ఇప్పటికే నగరంలో పుష్కర రోడ్లను గుర్తించి వాటిని విస్తరించాలని నిర్ణయించారు. అర్బన్ పరిధిలో 27 రోడ్లు గుర్తించారు. చుట్టుపక్కల ప్రధాన రోడ్లకు అనుసంధానం చేస్తూ వెడల్పు చేయనున్నారు. ముఖ్యంగా ఆక్రమణలు తొలగిస్తేనే విస్తరణ సాధ్యమవుతుంది.

ఎక్కడెక్కడ అంటే

మెయిన్ రోడ్డు, కోటగుమ్మం, నల్లమందు సందు, గుండువారి వీధి, తాడితోట, కంబాలచెరువు, దేవీచౌక్, కోటిపల్లి బస్టాండ్, దానవాయిపేట, ప్రకాశంనగర్

తాడితోట రోడ్డులో కాలువపై జేబీవీల ఆక్రమణల తొలగింపు

ఆదేశాలు అమలు అయ్యేనా..?

గోదావరి బ్యాంక్ బండ్ రోడ్డు ఆనుకొని ఉన్న హోటళ్లు, వాటికి అనుసంధానంగా ఉన్న మార్గాలను పరిగణనలోకి తీసుకున్నారు. గత ఏడాది ప్రధాన రోడ్లను ఆక్రమణ చేసుకొని ఆక్రమణల తొలగింపు ప్రక్రియ చేపట్టారు. అయితే మధ్యలో నిలిపివేశారు. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. తాజాగా పురపాలక శాఖ మంత్రి నారాయణ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించి పుష్కరాల నేపథ్యంలో ముందుగా రోడ్ల విస్తరణ కొలిక్కి తీసుకురావాలని ఆదేశించారు. ఆక్రమణలు తొలగిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

27 నుంచి మహాభారత ప్రవచనాలు

దేవీచౌక్: రుషి పీఠం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 27 నుంచి వేదవ్యాస ప్రణీత మహాభారత ప్రవచన నిర్వహించనున్నట్లు డాక్టర్ బి.వి.నారాయణరావు వెల్లడించారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. హిందూ సమాజం ప్రాంగణంలో సాయంత్రం 6.30 నుంచి 8.30 వరకు ప్రవచనం జరుగుతుందన్నారు. బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ శ్రీమహాభారతం ప్రవచన యజ్ఞాన్ని నిర్వహిస్తారన్నారు.

ప్రకటన

నా క్లయింట్ అయిన State Bank of India, Jampeta Branch వారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా!

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, విద్యనగర్ కాపురస్తులు సుంకర అప్పారావు గారి కుమారుడు సుంకర సత్తిబాబు గారు వారి తాలూకు ఆస్తిని నా క్లయింట్ అయిన State Bank of India, Jampeta Branch, Rajamahendravaram వారి వద్ద వారి తాలూకు ఆస్తి అనగా తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, విద్యనగర్‌నందు గల రి.స.నెం. 80/5 రులోని చ.గ. 135.6లు స్థలముపై ఋణం పొందుటకు వచ్చియున్నారు. అయితే సదరు ఆస్తికి సంబంధించిన (1) సుంకర తాత మరియు (2) సుంకర అప్పారావు గార్ల పేరున గల ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 3805/1996 ది.10-10-1996 సంII. గల ఒరిజినల్ లింకు దస్తావేజు వారు విద్యనగర్ నుండి గోకవరం బస్టాండ్ జిరాక్స్ నిమిత్తం వచ్చుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి అని వారు ది.17-11-2025 సంII తేదీన రాజమహేంద్రవరం 3వ పట్టణ పోలీస్‌స్టేషన్ నందు మీ సేవా ద్వారా కంప్లైంట్ నమోదు చేయగా సదరు దస్తావేజు దొరకలేదు అని తెలియజేయుచూ రాజమహేంద్రవరం 3వ పట్టణ పోలీస్‌స్టేషన్ వారు ది. 22-11-2025 తేదీన MLD012500595743 రుగా సదరు దస్తావేజు దొరకలేదు అని సర్టిఫికేట్ జారీ చేసియున్నారు.

అయితే సదరు పైన తెలియజేసిన ఒరిజినల్ లింకు దస్తావేజుల గురించి గానీ, పైన తెలిపిన ఆస్తి గురించి గానీ ఎవ్వరికైనా ఎట్టి తనఖాలు, ఛార్జులు గానీ ఏవిధమైన అభ్యంతరములు, హక్కులు, ఆక్షేపణలు గానీ ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి పది (10) రోజులలోగా నాకు గానీ, నా క్లయింట్‌కు గానీ లిఖితపూర్వకముగా తెలియజేయవలెను. తదుపరి వచ్చు Claims మమ్మల్ని బైండ్ చేయవు అని ఇందు మూలముగా తెలియజేయుచున్నాము.

పుట్రేవు ఉపేంద్ర కుమార్, అడ్వకేట్
ది. 22-11-2025 రాజమహేంద్రవరం
రాజమహేంద్రవరం సెల్: 83309 83308

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

దేవీచౌక్: మరమ్మతుల నిమిత్తం ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు. సమయం: ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు. ప్రాంతాలు: సుబ్బారావుపేట, టీటీడీ రోడ్డు, గాంధీపురం-1, రాజేంద్రనగర్, ప్రకాశంనగర్. సమయం: ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు. ప్రాంతాలు: గాంధీపురం-2, గానుగవీధి, గోరక్షణపేట, కేకే ఆసుపత్రి ప్రాంతం.

ఉద్యోగ సంఘాల బలోపేతం కావాలి

వి.ఎల్.పురం: ఉద్యోగ సంఘాలు బలోపేతమైతే సమస్యలు వాటికవే పరిష్కారం అవుతాయని ఏపీ ఎన్జీవో సంఘ జిల్లా కమిటీ ఛైర్మన్ పీసాల మాధవరావు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని ఆయా విభాగాలు, వివిధ శాఖల కార్యాలయాలకు వెళ్లి ఉద్యోగుల నుంచి సభ్యత్వాలు స్వీకరించారు. ఎన్జీవో సంఘం జిల్లా ఛైర్మన్ మాట్లాడుతూ సంఘం ఉద్యోగుల తరఫున పోరాడి ఎన్నో సౌకర్యాలు కల్పించిందన్నారు. ఇటీవల డీఏ మంజూరైందన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలు, పీఆర్సీ కమిషన్ ఏర్పాటుకు ఏపీ ఎన్జీవో సంఘ నేత విద్యాసాగర్ నేతృత్వంలో చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర జేఏసీ కార్యదర్శి డి.వేణుమాధవరావు, జిల్లా కమిటీ కన్వీనర్ అనిల్‌కుమార్, కోచైర్మన్ ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ సత్యమూర్తి, నగర కమిటీ ఉపాధ్యక్షులు ఆనంద్, వెంకట్రావు, కోరుకొండ మాజీ అధ్యక్షుడు కుమార్, దివ్య, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

శ్యామలాసెంటర్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు శనివారం జరిగింది. రాజమహేంద్రి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక కార్యదర్శి మతల రమేష్ మాట్లాడారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ట్రస్టు తరపున సహాయ సహకారాలు అందిస్తామన్నారు. వ్యాసరచన, వక్తృత్వం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ ఎన్ఎస్‌వీఎల్ నరసింహం, బోను రామకృష్ణ, ఎం.సత్యవాణి, ఎ.శివకుమార్, ఎ.కిరణ్‌కుమార్, విద్యాసాగర్, పి.చార్లెస్‌వెస్లీ, కల్యాణ్‌కుమార్ పాల్గొన్నారు.

నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే

రాజమహేంద్రవరం సాంస్కృతికం, టీనగర్: కోటిలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి నూతన పాలక మండలి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. దక్షిణ కాశీగా పేరొందిన కోటిలింగేశ్వరస్వామి ఆలయ పాలక మండలి అభినందన సభ శనివారం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ గోదావరి పుష్కరాల రానున్న తరుణంలో భక్తులు అన్ని సౌకర్యాలు ఉండేలా అభివృద్ధి చేయాలన్నారు. నగరాన్ని సుందరంగా పర్యాటక హితంగా, పర్యాటక ప్రాంతంగా రూపుదిద్దేందుకు పనులు జరుగుతున్నాయన్నారు. దేవాలయ కమిటీలో సభ్యులు మిత్రపక్షాలైన జనసేన, భాజపా పార్టీల సభ్యులకు దేవాలయ పాలకమండలి కమిటీల్లో స్థానం కల్పిస్తున్నామని చెప్పారు. పాలకమండలి ఛైర్మన్ కొయ్యల రమణ మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి అప్పారావు, మాజీ మేయర్ వీరరాఘవమ్మ, కాశీ నవీన్ కుమార్, వర్రే శ్రీనివాసరావు, అత్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ఛైర్మన్ కొయ్యల రమణను సత్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ తదితరులు

చదువుతోనే ఉన్నత భవిత

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): విద్యార్థులు చదువుపై ఆసక్తి పెంచుకోవాలని, హద్దులు దాటి ప్రవర్తించకూడదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత అన్నారు. రాజమహేంద్రవరంలోని జిల్లా కోర్టు ఆవరణలో శనివారం డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మితో కలిసి ఆమె విద్యార్థులకు మంచిచెడు స్పర్శలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పిల్లల ఆసక్తి ఆసక్తులు మంచిగా కావాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, జాగ్రత్తగా ఉండాలన్నారు. డీఎల్ఎస్ఏ అందిస్తున్న న్యాయ సేవలను వివరించారు.

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

పాఠశాలలకు 100 రోజుల ప్రణాళిక

శ్యామలాసెంటర్: క్లస్టర్ స్కూలు కాంప్లెక్స్ సమావేశాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్ స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ ఎస్.రవికుమార్ పేర్కొన్నారు. డీఎంహెచ్ స్కూల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలకు 100 రోజుల ప్రణాళిక అమలు చేస్తారని, దీనికి సంబంధించి ప్రభుత్వం షెడ్యూలును విడుదల చేసిందన్నారు. డిసెంబరు 5న జరిగే మెగా పేరెంట్స్ సమావేశంలో విద్యార్థుల ప్రగతి వివరించాలన్నారు. జగన్నాధరావు, శాస్త్రి, కె.రాజు, ఐ.ఇందిర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏకాత్మకత సాధించడానికి కృషి చేయాలి

● భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

రాజమహేంద్రవరం సాంస్కృతికం: దేశంలో అందరూ విభిన్నమైనా, ఏకాత్మకత సాధించడానికి కృషి చేయాలని రాష్ట్ర భాజపా అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ పేర్కొన్నారు. జేఎన్‌రోడ్డులోని ఆంధ్రకేసరి సెంటినరీ రోటరీ హాలులో రాజ్యాంగ సమగ్రత దినోత్సవం నిర్వహించారు. ప్రకాశం అభివృద్ధి, అధ్యయన సంస్థ, ఆంధ్రకేసరి యువజన సమితి సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో మాధవ్ మాట్లాడుతూ ప్రజలు, రాజకీయ పక్షాలు భాగం కావాలన్నారు. తెలంగాణ భాజపా అధ్యక్షుడు నారపరాజు రామచందర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రాల మధ్య అన్ని అంశాల్లోను సమన్వయం అవసరమన్నారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ రాజ్యాంగంలోని అనేక అంశాలను నేటికీ సాధించుకోలేకపోతున్నామన్నారు. ప్రకాశం అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు ప్రొఫెసర్ పి.మోహన్ రావు మాట్లాడుతూ ప్రకాశం ఆశయ సాధనకు సంస్థ ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు. విజయవాడ లయోలా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడి, టంగుటూరి శ్రీరామ్, ఆంధ్రకేసరి యువజన సమితి అధ్యక్షుడు వి.భాస్కరరామ్, సి.పి.రెడ్డి, పి.నాగేంద్ర, రామారావు తదితరులు పాల్గొన్నారు.

జీవవైవిధ్య చట్టాన్ని సమర్థంగా అమలు చేయాలి

వి.ఎల్.పురం: జీవవైవిధ్య చట్టం-2002ను సమర్థంగా అమలు చేయాలని వక్తలు పేర్కొన్నారు. రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఆధ్వర్యంలో జీవవైవిధ్య నిర్వహణ కమిటీ సభ్యులు, ఇతర భాగస్వాములకు శిక్షణ కార్యక్రమం శనివారం రాజమహేంద్రవరంలోని వెంకటేశ్వర ఆనంకళా కేంద్రంలో నిర్వహించారు. రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఛైర్మన్ నీలాయపాలెం విజయకుమార్, సభ్య కార్యదర్శి పి.రామకృష్ణ పర్యవేక్షించారు. నిర్వహణ అంశాలు, విధులు, బాధ్యతలు, కార్యాచరణ ప్రణాళిక, గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు అమలు, ఔషధమొక్కలు, జీవవనరులు, పరిరక్షణ చర్యలపై చర్చించారు. రాజమహేంద్రవరం అటవీ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ వి.శ్రీహరిగోపాల్, అన్యాధా ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ పద్మ గుండే, పర్యావరణ నిపుణుడు ఎల్.భీమయ్య, ప్రాంతీయ జీవవైవిధ్య సమన్వయకర్తలు బి.జానకిరావు, వి.సత్యప్రసాద్ తదితరులు శిక్షణ ఇచ్చారు.

ప్రకటన

మా క్లయింటు తూ॥గో॥ జిల్లా, రాజమహేంద్రవరం రూరల్ మండలం, హుకుంపేట గ్రామ పంచాయితీ, హుకుంపేట, టంగుటూరి ప్రకాశం వీధి డోరు నెం.104-7-68రు కా॥లు (లేటు) బయ్యే దేవదాస్ గారి కుమారుడు సంపత్ కుమార్ మాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది మనగా. ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి నా సోదరి అయిన బయ్యే స్వర్ణలత గారు ఆమె స్వార్జిత సొమ్ముతో లోగడ ది.19-07-2000వ తేదీని బొహన హనుమంత రాజు గారి వల్ల క్రయం పొంది. శ్రీ కడియం స.ఋ.డిలో 1వ పుస్తకం, దస్తావేజు నెం. 1409/2000రుగా నమోదు అయినది. సదరు బయ్యే స్వర్ణలత గారు మరియు ఆమె సోదరుడు అయిన బయ్యే సంపత్ కుమార్ ఇరువురు ఒకే ఇంట్లో జీవించుచున్నారు. వార్ల ఇరువురికి వివాహాది వగైరాలు జరిగియుండలేదు. ఆమె తదంతరం అమలు జరుగులాగున ది.09-02-2017వ తేదీన వీలునామా వ్రాసినారు. సదరు వీలునామా ఆమె ఒక్క ఏకైక వీలునామా అయియున్నది. ఆమె దర్మిలా ది.10-02-2017వ తేదీన కాలం చేసినారు. సదరు వీలునామాలోని ఉదహరించిన ఆస్తిని తన తమ్ముడు అయిన మా క్లయింటుకి దఖలు పడినది. నాటి నుండి నేటి వరకు మా క్లయింటు బయ్యే సంపత్ కుమార్ పూరా హక్కుదారుడైయున్నాడు. ఇట్లుండగా ది.08-08-2025వ తేదీన మోరంపూడి నుండి రాజమండ్రికి వచ్చు దారి మార్గంలో పైన ఉదహరించిన ఒరిజినల్ దస్తావేజు నెం.1409/2000రు పడిపోయినది.

సదరు విషయమై బొమ్మూరు పోలీసు స్టేషన్ వారికి ఫిర్యాదు చేసియున్నారు. సదరు పోలీసు వారి దర్యాప్తు పిమ్మట ది.15-11-2025 తేదీన Non-Traceable Certificate కూడా మంజూరు చేయడమైనది. సదరు దస్తావేజు జాడ ఇప్పటి వరకు కానరాలేదు. కావున సదరు ఆస్తిపై యెవ్వరికైన ఎటువంటి ఆక్షేపణలు గాని, భాగపరణములు గాని, తనఖాలుగాని, ఇతర ప్రతిబంధకములు ఏమైనా వున్నయెడల మా క్లయింట్లకు గాని మాకు గాని ఈ రోజు నుండి వారం రోజులలో లిఖిత పూర్వకముగా తెలియజేయవలెను. అటుపై వచ్చు ఆక్షేపణలు మా క్లయింట్లను బైండు చేయవు.

ఆస్తి వివరం/షెడ్యూలు

RCC roof building with Ground and First floors bearing Door No.3-984 in an area of 140 Sq. yards = 117-05 Sq. meters in layout Plot No.1A covered by RS No.81-3 Situated in Hukkumpeta Village, within Hukkumpeta Gram Panchayati, within Rajamahendravaram Rural Mandal, within Sub Registrar of Kadiyam, E.G.Dist., within the following boundaries: **EAST:** Layout Road 20-0"; **SOUTH:** Remaining site in this Plot 63'-0"; **WEST:** LIC Colony 20-0"; **NORTH:** Land belongs to Kollepalli Rama Rao 63'-0"

Together with electrical connection and with all other easement rights.

PLN PRASAD, P DAKSHINA MURTHY,
RAJAMAHENDRAVARAM, ADVOCATES,
22-11-2025 Seshaimetta, Rajamahendravaram

విద్యార్థిగా చేరి.. ఉత్తమ పౌరులుగా ఎదిగి

దేవీచౌక్, న్యూస్‌టుడే: విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు ఎన్‌సీసీని మార్గంగా ఎంచుకుంటున్నారు. క్రమశిక్షణ, సమయపాలన, దేశభక్తితో ఉత్తమ పౌరులుగా ఎదుగుతున్నారు. కఠిన శిబిరాలను దాటుకుని జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ చాటుతున్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ఎన్‌సీసీ విభాగంలో 108 మంది బాలికలు, 108 మంది బాలురు ఉన్నారు. నేడు ఎన్‌సీసీ డే సందర్భంగా..

ఎంపిక.. ప్రయోజనాలు..

ప్రతీ సంవత్సరం డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలు అయిపోగానే విద్యార్థులను ఎంపిక చేస్తారు. దేహదారుఢ్యం, రాత, మౌఖిక పరీక్షలు నిర్వహించి తీసుకుంటారు. ఏటా వీరిలో సుమారు 15 నుంచి 20 మంది ఆర్డీసీ, టీఎస్‌సీ వంటి జాతీయ స్థాయి క్యాంపులకు ఎంపికవుతున్నారు. ఎన్‌సీసీలో సి సర్టిఫికెట్ సాధిస్తే ఉన్నత విద్య, పోలీసు, ఆర్మీ, వంటి ఉద్యోగాల్లో రిజర్వేషన్ కోటా అమలవుతుంది. ఇటీవల జరిగిన కానిస్టేబుల్ ఉద్యోగాల్లో ఇక్కడి పూర్వ విద్యార్థులు 15 మంది ఎంపికైనట్లు కళాశాల ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఈసూబ్ బాషా షేక్ తెలిపారు.

ఎన్‌సీసీ డే సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

మూడు శిబిరాల్లో పాల్గొన్నా..

ప్రభుత్వ ఉద్యోగం సాధించేందుకు ఎన్‌సీసీలో చేరా. ఇప్పటివరకు మూడు జాతీయ శిబిరాలు.. థలసైనిక్, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్, జేడీఎఫ్‌సీ(జడ్జింగ్ డిస్టెన్స్ అండ్ ఫీల్డ్ సిగ్నల్స్)లో పాల్గొన్నా. వాటిలో రెండు గోల్డ్, ఒక సిల్వర్ మెడల్ సాధించాను.

- సీహెచ్ వీర సూర్యాదేవి, బీకాం తృతీయ సంవత్సరం

రక్షణ రంగంలోకి వెళ్లాలని..

రక్షణ రంగంలోకి వెళ్లాలనే ఆలోచనతో ఇందులో చేరాను. మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో జరిగిన ఇంటర్ డైరెక్టరేట్ స్పోర్ట్స్ షూటింగ్ ఛాంపియన్ షిప్ శిబిరానికి వెళ్లాను. సి-సర్టిఫికెట్‌తో పాటు శిబిరం ద్వారా లభించిన సర్టిఫికెట్లతో ఉద్యోగ అవకాశాలు మెరుగు అవుతాయి.

- ఏవీ హేమలత, బీఎస్సీ తృతీయ సంవత్సరం

నైపుణ్యాలు మెరుగవుతాయి..

జాతీయ శిబిరాల్లో వివిధ రాష్ట్రాలవారితో కలిసి ఉండే అవకాశం వస్తుంది. దీంతో భావవ్యక్తీకరణ నైపుణ్యాలు పెరుగుతాయి. 2024లో ఆలిండియా థలసైనిక్ క్యాంపు, 2025లో ఆర్మీ అటాచ్‌మెంట్ క్యాంపునకు ఎంపికయ్యాను. డిఫెన్స్‌లోకి వెళ్లాలనే ఆలోచనతోనే ఇందులోకి చేరాను.

- ఎం.ప్రవీణ్‌కుమార్ దొర, బీఎస్సీ తృతీయ సంవత్సరం

ఎన్‌సీసీ కోసమే..

ఎన్‌సీసీ కోసమే ఇక్కడ చేరాను. ఇంటర్ డైరెక్టరేట్ స్పోర్ట్స్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ క్యాంపులో పాల్గొన్నా. అక్కడకు వెళ్లాకే షూటింగ్ కూడా స్పోర్ట్స్‌లో భాగమని తెలుసుకున్నా. దాని ద్వారా స్పోర్ట్స్ సర్టిఫికెట్ లభించింది. డిగ్రీ తర్వాత ఆర్మీలోకి వెళ్తా.

- ఎం.రవిశంకర్, బీఎస్సీ ద్వితీయ సంవత్సరం

ప్రారంభ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు

ఉత్సాహంగా కంటిపూడి క్రీడాపోటీలు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): కంటిపూడి గ్రూపు ప్రాతినిధ్యం వహిస్తున్న కంటిపూడి స్టీల్స్, కంటిపూడి సుజుకి, కంటిపూడి నిస్సాన్, కంటిపూడి కియా సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ శనివారం 'కంటిపూడి ఫన్‌ఫెస్ట్-2025' పేరిట క్రీడా పోటీలు నిర్వహించారు. ఖోఖో, టగ్ ఆఫ్ వార్, స్లో సైక్లింగ్, లెమన్ అండ్ స్పూన్, తొక్కుడుబిళ్ల, ఏడు పెంకులాట వంటి 20 రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కంటిపూడి గ్రూపు ఛైర్మన్ కంటిపూడి సర్వారాయుడు ముందుగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాట్లాడుతూ ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఎండీ కె.వినయ్‌బాబు, ఎం.జగన్, సీహెచ్ సత్యనారాయణమూర్తి(చినబాబు), కె.మన్మోహన్‌రామ్ పాల్గొన్నారు.

ముగిసిన అంతర్జాతీయ సదస్సు

దేవీచౌక్: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జీవనాధార పర్యావరణం కోసం ప్రతిఘటనాత్మక ఆవిష్కరణలు అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు శనివారంతో ముగిసింది. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో పాల్గొన్న ప్రముఖ శాస్త్రవేత్తలు తమ పరిశోధన అనుభవాలను విద్యార్థులకు వివరించారు. పోస్టర్, ఓరల్ ప్రజెంటేషన్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. డాక్టర్ ఎం.ఎల్.ఎన్.ఆచార్యులు, డాక్టర్ ప్రతాప్.కె, డాక్టర్ ఎం.వి.రామకృష్ణారావు, డాక్టర్ దాడి రామకృష్ణ, డాక్టర్ కలిదిండి శ్రీనివాస్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి.శ్రీరామ్మూర్తి, సదస్సు కన్వీనర్ వి.శ్రీధర్, కార్యదర్శి డాక్టర్ జి.తేజస్విని పాల్గొన్నారు.

బహుమతులు పొందిన విద్యార్థులతో శాస్త్రవేత్తలు, అధ్యాపకులు

అందరి సమన్వయంతోనే డీసీసీబీ అభివృద్ధి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): ప్రతిఒక్కరి సమష్టి కృషితోనే జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ) అభివృద్ధి సాధ్యమవుతుందని ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబు పేర్కొన్నారు. శనివారం రాజమహేంద్రవరంలోని ఓ హోటల్‌లో జిల్లాలోని సహకార పరపతి సంఘాల అధ్యక్షులతో సమావేశమయ్యారు. సహకార సంఘాల్లో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి, వాటిపై అవగాహనతో పాటు రైతులకు ఎలాంటి మేలు చేయాలనే దానిపై శిక్షణ ఇచ్చారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో రైతులకు అందుబాటులో ఉంటూ సంఘాల నుంచి రుణాలు ఇచ్చేలా సహకరించాలన్నారు. కార్యక్రమంలో కాకినాడ డీసీసీబీ సీఈవో ప్రవీణ్‌కుమార్, ఆప్కాబ్ సీటీఐ సత్యనారాయణరాజు, డీపీడీఎం బాపూజీ, డీజీఎం శ్రీధర్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల బాబు

టెండరు-కం-బహిరంగ వేలం ప్రకటన

తూ.గో.జిల్లా, రాజమహేంద్రవరం అర్బన్, ఆర్యాపురంలో వేంచేసియున్న శ్రీ సత్యనారాయణస్వామి వారి దేవస్థానమునకు చెందిన 7 షాపులకుగాను 3 సం॥ల లీజు కాలమునకు ది.03-12-2025 ఉదయం గం॥ 10.00లకు సదరు దేవస్థానం కార్యాలయం వద్ద టెండరు-కం-బహిరంగ వేలం పాట నిర్వహించబడును. కావున ఆసక్తి గలవారు పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. పాట షరతులకు ఆఫీసు కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవలెను.

కార్యనిర్వహణాధికారిణి

సరదా మిగిల్చిన విషాదం

సముద్రంలో ఇద్దరు విద్యార్థుల గల్లంతు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: సరదాగా బీచ్‌కు వచ్చిన ఇద్దరు విద్యార్థులు సముద్రంలో మునిగి గల్లంతయ్యారు. బుల్లయ్య కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న ఎనిమిది మంది విద్యార్థులు శనివారం సాయంత్రం వుడాపార్కు లైట్‌హౌస్ వద్ద ఉన్న తీరానికి వెళ్లారు. వీరిలో నలుగురు స్నానానికి దిగారు. నరేంద్రపు ఆదిత్య (20), మానేపల్లి తేజేష్ (20)లను అలలు సముద్రం లోపలకు లాక్కెళ్లిపోయాయి. మరో ఇద్దరు విద్యార్థులు బయటపడ్డారు. సమాచారం అందుకున్న మూడో పట్టణ పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. సీఐ పైడయ్య మాట్లాడుతూ 8 మంది విద్యార్థులు పర్యటనకు వచ్చారని, అందులో నలుగురు విద్యార్థినులు ఉన్నారని తెలిపారు. గల్లంతయిన ఇద్దరు విద్యార్థుల కోసం గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. తేజేష్‌ది పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు కాగా, ఆదిత్యది తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం.

ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణకు డిమాండ్

వి.ఎల్.పురం: మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం గోకవరం బస్టాండ్ చెంతనున్న అంబేడ్కర్ విగ్రహం వద్ద సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, బీఎస్పీ, సీఎల్పీ, రైతు, కార్మిక, మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు వెంకటనాయుడు, సీఎల్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమన్నారాయణ, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సత్తిబాబు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యేసు, పీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మస్తాన్, పీవోడబ్ల్యూ నాయకురాలు మల్లిక, కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాజర్ తదితరులు మాట్లాడారు.

కటకట.. కిటకిట..

వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయ దర్శనానికి వెళ్లి వచ్చే ప్రయాణికులతో శనివారం రాజమహేంద్రవరం ఆర్టీసీ ప్రధాన బస్టాండ్ కిటకిటలాడింది. ప్రతివారం వాడపల్లికి వెళ్లే భక్తుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు ఇక్కడి ప్రధాన బస్టాండ్‌లో బస్సులు మారి వాడపల్లికి వెళ్లివస్తుండటంతో ప్రతివారం ఇక్కడ రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఇక్కడి నుంచి వాడపల్లి వెళ్లే బస్సుల రద్దీతోపాటు ముఖ్యంగా తిరుగు ప్రయాణంలో ఇక్కడి నుంచి వెళ్లే ప్రయాణికులతో ఇటు తుని, కాకినాడ వైపు వెళ్లే బస్సులు కిక్కిరిసి నడుస్తున్నాయి. ఒక్కరోజే ఇక్కడ ప్రధాన బస్టాండ్ నుంచి 25వేల మందికి పైగా ప్రయాణికులు రాకపోకలు సాగించినట్లు ఆర్టీసీ డిపో అధికారులు చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, వి.ఎల్.పురం



దివ్యాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ

టి.నగర్: తెదేపా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ పుట్టిన రోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం ఆయన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. వినికిడి లోపంతో బాధపడుతున్న వారికి యంత్రాలు అందజేశారు. ఏపీ స్టేట్ పెన్షనర్స్ అసోసియేషన్ భవన నిర్మాణానికి రూ.25వేలు ఆర్థిక సాయం అందించారు. దివ్యాంగులకు ట్రైసైకిల్ అందించారు. జనసేన ఇన్‌ఛార్జి అత్తి సత్యనారాయణ, నగర అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు కాశీ నవీన్‌కుమార్, మజ్జి రాంబాబు, అన్నె రామకృష్ణ, స్మిత, రాచపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి, గోరంట్ల, చిత్రంలో గన్ని

మహిళ కావలెను

సికింద్రాబాద్, తిరుమలగిరి, సుభాష్‌నగర్‌లో నివసిస్తున్న సదాచార బ్రాహ్మణ కుటుంబం వారి ఇంట్లో ఉండి, 65 సం॥ల మహిళకు అన్నివిధాల సహాయం చేయుటకు ఎలాంటి బాదరబందీలేని బ్రాహ్మణ యువతి కావలెను.

జీతంతో పాటు భోజనం, వసతి కల్పించబడును.

వెంటనే సంప్రదించండి:
ఫోన్: **7680912257**

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

నర్సరీ సంఘం చొరవతో రహదారులకు మరమ్మతులు

కడియం, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాలకు పలుచోట్ల దెబ్బతిన్న రహదారులకు కడియపులంక సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ సంఘం ఆధ్వర్యంలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. కడియం నుంచి వీరవరం రహదారిపై గుంతలను నర్సరీ సంఘం కార్యవర్గ సభ్యులు తాడాల నాగేశ్వరరావు, గాజుల అయ్యప్పలు పరిశీలించి శనివారం పూడ్చించారు. రైతులకు, వాహన చోదకులకు ఉపయుక్తంగా రహదారి మరమ్మతులు చేపట్టిన సంఘం అధ్యక్షుడు రత్నం అయ్యప్పను అభినందించారు.

గ్రామసభలో కొత్త పనుల గుర్తింపు

బొమ్మూరు: ఉపాధి హామీ పథకానికి సంబంధించిన గ్రామసభ శనివారం బొమ్మూరు పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో కొత్త జాబ్‌కార్డులు 16, కొత్త పనులు 2 గుర్తించామన్నారు. ఇటీవల ఈకేవైసీ సమస్యల కారణంగా జాబ్‌కార్డులు రద్దయిన వారిని పరిశీలించి పునరుద్ధరిస్తామన్నారు. మండలాధ్యక్షుడు మస్తాన్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో పథకం ద్వారా గుర్తించిన పనులు త్వరలో పూర్తిచేయడానికి అధికారులు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఉపాధి కూలీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

విద్యుత్తు స్తంభాన్ని తొలగించారు

ఈనాడు స్పందన

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ధవళేశ్వరం సచివాలయం 5కు వెళ్లే దారి మధ్యలో విద్యుత్తు స్తంభాన్ని ఉంచి సీసీ రహదారి నిర్మించారు. వివిధ పనుల మీద సచివాలయం, ఇతర కార్యాలయాలకు రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై 'రోడ్డు మధ్యలో విద్యుత్తు స్తంభం' శీర్షికన ఈనెల 9న 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్రకథనానికి అధికారులు స్పందించి స్తంభాన్ని తొలగించారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

జీజీయూలో ముగిసిన ఎఫ్‌డీపీ

రాజానగరం, న్యూస్‌టుడే: గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జీజీయూ)లో మొబిలిటీ ఎలక్ట్రిక్, హైడ్రోజన్ పవర్ వెహికల్స్ అనే అంశంపై ఆరు రోజులుగా నిర్వహిస్తున్న ఏఐసీటీఈ అటల్ ఆన్‌లైన్ ఎఫ్‌డీపీ (ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం) శనివారంతో ముగిసింది. ఎలక్ట్రానిక్ వెహికల్ ఆర్కిటెక్చర్, ఫ్యూయల్‌సెల్, హైడ్రోజన్ జనరేషన్, పవర్ ఎలక్ట్రానిక్స్, ఇతర సంబంధిత అంశాలపై మొత్తం 13 సెషన్లు నిర్వహించారు. యూనివర్సిటీ ఆఫ్ హ్యూస్టన్ నుంచి డా.కౌశిక్ రాజశేఖర, న్యూ వరల్డ్ గ్రాఫైట్ నుంచి డా.ఎం.వి.రెడ్డి, సెంటర్ ఫర్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీ నుంచి డా.బాలాజీరంగరాజన్, కొరియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ నుంచి డా.అమర్నాధ్‌వర్మ తదితర ముఖ్యులు ప్రసంగించారు. పలు రాష్ట్రాల ఇంజినీరింగ్ విద్యాసంస్థల అధ్యాపకులు, వివిధ పరిశ్రమల ప్రముఖులు హాజరయ్యారు. జీజీయూ ప్రొ ఛాన్సలర్ యు.చంద్రశేఖర్, ప్రొ వైస్ ఛాన్సలర్ కె.వి.బి.రాజు, రిజిస్ట్రార్ పి.ఎం.ఎం.ఎస్.శర్మ, డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, కో ఆర్డినేటర్ టి.జయానందకుమార్, కన్వీనర్ వి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్షా అంటారు.. వాణి వినిపిస్తారు

● 26న రాష్ట్రస్థాయి స్టూడెంట్ అసెంబ్లీ ● జిల్లా నుంచి ఏడుగురి ఎంపిక

న్యూస్‌టుడే – రాజానగరం, కడియం

విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పించింది. అసెంబ్లీలో అడుగుపెట్టి ఎమ్మెల్యేలుగా తమ ప్రాంత సమస్యలు ప్రస్తావించి ప్రజల వాణిని వినిపించేందుకు స్టూడెంట్ మాక్ అసెంబ్లీ నిర్వహించనుంది. ఈ నెల 26న తేదీ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహణకు విద్యాశాఖ శ్రీకారం చుట్టింది.

సాయి సత్య గణేష్

వీరవెంకట సతీష్

ఐజక్ కుమార్

జిల్లా నుంచి ఎంపికైన విద్యార్థులు వీరే..

పేరు	ఊరు	నియోజకవర్గం
తోటసాయి సత్య గణేష్	రఘుదేవపురం	రాజానగరం
జి.వీరవెంకట సతీష్	అనపర్తి	అనపర్తి
కె.ఐజక్ కుమార్	రాజమహేంద్రవరం	రాజమహేంద్రవరం
కందుకూరి సంధ్య	వీరవరం	రా.గ్రామీణం
ఎం.కౌశిక్ మునీంద్ర	చిక్కాల	కొవ్వూరు
పి.దీపిక	ఖండవల్లి	నిడదవోలు
కె.నాగబాలాజీ	జి.కొత్తపల్లి	నిడదవోలు

నియోజకవర్గానికి ఒకరు చొప్పున ఎంపిక

ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో 8, 9, 10 తరగతులు చదివే విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని ఒకరు చొప్పున ఎంపిక చేసి అసెంబ్లీలో మాట్లాడే అవకాశం కల్పించారు. తూర్పుగోదావరి జిల్లా నుంచి ఏడుగురు విద్యార్థులకు అసెంబ్లీలో అధ్యక్షా అనే అవకాశం లభించింది.

కొత్త సంస్కరణలపై మాట్లాడతా..

ఈ నెల 26న నిర్వహించే మాక్ అసెంబ్లీలో మాట్లాడేందుకు అవకాశం రావడం నా అదృష్టం. మంత్రి లోకేశ్ చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమానికి విద్యార్థులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నూతన సంస్కరణలపై అసెంబ్లీలో నా గళాన్ని వినిపిస్తా. - కందుకూరి సంధ్య, పదో తరగతి, జడ్పీ ఉన్నత పాఠశాల, వీరవరం

స్వదేశీ జీవన విధానం కావాలి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి ఇంటా స్వదేశీ నినాదంగా కాకుండా జీవన విధానంగా మారాలనే ఆలోచనతో ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి ఎస్‌ఎస్‌ఆర్ కల్యాణ మండపంలో శనివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కూటమి నాయకులతో కలిసి ఆత్మనిర్భర్ భారత్ ప్రతిజ్ఞ చేసారు స్వదేశీ నినాదం స్టిక్కర్లను ఆవిష్కరించారు. దేశాన్ని ఆర్థికంగా, సాంకేతికంగా అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలిపేందుకు మోదీ కృషి చేస్తున్నారని తెలిపారు. భాజపా నియోజకవర్గ కన్వీనర్ శివరామకృష్ణంరాజు, నాయకులు అడబాల రామకృష్ణ, కాశీ, శ్రీవిద్య, నాగరాజు, చక్రవర్తి, నాయకులు పాల్గొన్నారు.

స్టిక్కర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, నాయకులు

జీవవైవిధ్య చట్టాన్ని సమర్థంగా అమలు చేయాలి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: జీవవైవిధ్య చట్టం-2002ను సమర్థంగా అమలు చేయాలని వక్తలు పేర్కొన్నారు. రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఆధ్వర్యంలో జీవవైవిధ్య నిర్వహణ కమిటీ సభ్యులు, ఇతర భాగస్వాములకు శిక్షణ కార్యక్రమం శనివారం రాజమహేంద్రవరంలోని వేంకటేశ్వర ఆనంకళా కేంద్రంలో నిర్వహించారు. రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఛైర్మన్ నీలయపాలెపు విజయకుమార్, సభ్య కార్యదర్శి పి.రామకృష్ణ పర్యవేక్షించారు. ఔషధమొక్కలు, జీవవనరులు, పరిరక్షణ చర్యలపై చర్చించారు.

జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

రాజానగరం, న్యూస్‌టుడే: భారతీయ ఫార్మసిస్ట్ అసోసియేషన్ (ఐపీఏ) రాజమహేంద్రవరం శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఫార్మసీ వారోత్సవాల ముగింపు వేడుకను దివాన్‌చెరువులోని వీజేఎస్ ఫార్మసీ కళాశాలలో శనివారం నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ ఎన్.వి.వి.జగన్మోహన్ రెడ్డి, వైస్‌ఛైర్మన్ తులసి అపూర్వ, వికాస్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డా.ఎస్.మురళీధర్, ఫార్మసీ బ్లాక్ వైస్ ప్రిన్సిపల్ డా.రామచంద్రన్ తదితరులు మాట్లాడారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ బి.నరేంద్ర, డీన్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అతిథులతో బహుమతులు అందుకున్న విద్యార్థులు

నేడు సప్పా ఎక్స్‌లెన్స్ పురస్కారాలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నాట్యరంగంలో విశేష సేవలందించిన ప్రముఖ నాట్యాచార్యుడు సప్పా దుర్గాప్రసాద్ ఏటా అందించే సప్పా ఎక్స్‌లెన్స్ అవార్డ్సు - 2025 కార్యక్రమం ఈనెల 23న జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఉదయం నుంచి తాడితోటలోని సంహిత కన్వెన్షన్ హాలులో 43 వసంతాల నృత్య మహోత్సవం ఉంటుందన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపుతున్న ప్రముఖులకు పురస్కారాలు అందిస్తున్నట్లు చెప్పారు.

స్కూల్ కాంప్లెక్స్‌లకు కంప్యూటర్లు

న్యూస్‌టుడే–బిక్కవోలు

స్కూల్ కాంప్లెక్స్ వ్యవస్థను బలోపేతం చేస్తూ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రతి క్లస్టర్‌కు సమగ్రశిక్షా ఆధ్వర్యంలో ఒక కంప్యూటర్ చొప్పున అందజేసింది. జిల్లాలో ప్రాథమిక పాఠశాలలకు మొత్తం 75 క్లస్టర్లు ఉన్నాయి. ప్రాథమిక పాఠశాల నుంచి జిల్లాకు, రాష్ట్రస్థాయికి ఏవైనా ప్రతిపాదనలు, ఇతర దస్త్రాలు పంపాలన్నా ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. క్లస్టర్‌లో కంప్యూటర్ల ఏర్పాటుతో మండల కేంద్రాలకు వెళ్లనవసరం లేకుండా ఇక్కడే పనులు వేగవంతంగా పూర్తవుతాయని అధికారులు భావిస్తున్నారు. రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనులోని అనపర్తి, రాజానగరం, రాజమహేంద్రవరం గ్రామీణ నియోజకవర్గాల్లో 9 మండలాలు ఉండగా మొత్తం 34 స్కూలు కాంప్లెక్సులు ఏర్పాటు చేశారు. దాదాపు 345 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. వీటన్నింటికీ కంప్యూటర్లు అందించారు. వీటిని పాఠశాలల అవసరాలకు కూడా వినియోగించుకోవచ్చు. మండలాలవారీగా అనపర్తి, బిక్కవోలు, రంగంపేటలో 3, రాజానగరం, కోరుకొండ, సీతానగరం, కడియం, గోకవరంలో 4, రాజమహేంద్రవరం.గ్రామీణంలో 5 క్లస్టర్లు చొప్పున మొత్తం 34 ఉన్నాయి.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

బిక్కవోలు, న్యూస్‌టుడే: వార్షిక మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బిక్కవోలు గ్రామంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ జేపీబీ నటరాజన్ తెలిపారు.

వ్యాన్ డ్రైవర్ కావలెను
హెవీ లైసెన్సు కలిగిన డ్రైవర్ కావలెను
సంప్రదించండి:
97031 25136

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు హాజరయ్యారు. తొలుత అమరావతి నుంచి ఆన్‌లైన్‌లో అధికారులు మాట్లాడిన ప్రసంగం విన్నారు. అనంతరం ఎంపిక చేసిన రిసోర్సు పర్సన్లు మోడల్ పాఠం చెప్పారు. ప్రతి సబ్జెక్టుకు ఈ మోడల్ పాఠాలు చెప్పించారు. విద్యార్థికి అర్థమయ్యే రీతిలో బోధన జరగాలని ఎంఈవో సత్యనారాయణ ఉపాధ్యాయులకు సూచించారు.

సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులు

శాస్త్రీయ పురోగతికి భౌతికశాస్త్రం పునాది

రాజానగరం, న్యూస్‌టుడే: శాస్త్రీయ పురోగతికి భౌతికశాస్త్రం ఎల్లప్పుడూ పునాదిగా ఉంటుందని వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. శనివారం నన్నయ విశ్వవిద్యాలయంలో స్కిల్ డెవలప్‌మెంట్, ఫిజిక్స్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో రీసెంట్ డెవలప్‌మెంట్స్ ఇన్ ఫిజిక్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. వీసీ మాట్లాడుతూ క్వాంటమ్ కంప్యూటింగ్, నానోటెక్నాలజీ, మెటీరియల్ సైన్స్, ఫోటోనిక్స్, అంతరిక్షశాస్త్రం, పునరుత్పాదకశక్తి సాంకేతికతల్లో పురోగతి పరిశ్రమల ఉన్నతీకరణ, జీవన నాణ్యత మెరుగు, ఆరోగ్య వ్యవస్థలు, స్థిరమైన అభివృద్ధికి దోహదం చేసిందన్నారు. బయోకాన్ బ్రిస్టల్-మైనర్స్ స్క్విబ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ లీడ్ ఇన్వెస్టిగేట్ డా.శ్రీనివాస్ కలిదిండి, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ స్టడీస్ ఇన్ ఎలక్ట్రానిక్స్ డా.ప్రతాప్ కొల్లు మాట్లాడుతూ ఇటీవల భౌతికశాస్త్రాలు, ఉద్భవిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాల్లో అభివృద్ధికి సంబంధించిన విషయాలను ప్రస్తావించారు. ప్రోగ్రాం కన్వీనర్ బి.జగన్మోహన్‌రెడ్డి, కో కన్వీనర్ ఎస్.రాజ్యలక్ష్మి, ప్రిన్సిపల్ పి.విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వీసీ ప్రసన్నశ్రీ

మహిళ కావలెను
సికింద్రాబాద్, తిరుమలగిరి, సుభాష్‌నగర్‌లో నివసిస్తున్న సదాచార బ్రాహ్మణ కుటుంబం వారి ఇంట్లో ఉండి, 65 సం॥ల మహిళకు అన్నివిధాల సహాయం చేయుటకు ఎలాంటి బాదరబందీలేని బ్రాహ్మణ యువతి కావలెను.
జీతంతో పాటు భోజనం, వసతి కల్పించబడును.
వెంటనే సంప్రదించండి:
ఫోన్: 7680912257

ఇరుముడులతో స్వామి దర్శనానికి..

ఆలయంలో మాలధారులు

బిక్కవోలు: బలభద్రపురం అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం రాత్రి మాలధారులు ఇరుముడులు కార్యక్రమం చేపట్టారు. పదేళ్లలోపు బాలికలు కూడా మాలధారణ చేసి శనివారం రాత్రి ఇరుముడులు ధరించారు. అయ్యప్ప శరణుఘోష మధ్య గురుస్వామి ఇరుముడులు కట్టారు. దాదాపు 150 మంది మాలాధారులు ఆలయంలో ఆశ్రమం ఏర్పాటు చేసుకున్నారు. దీక్ష పూర్తయిన స్వాములు ఇరుముడి ధరించి స్వామి దర్శనానికి వెళ్తున్నారు.

మురుగు.. రహదారిపై పరుగు

రాజవోలు పంచాయతీ పరిధిలో రమాదేవి గార్డెన్స్ వెళ్లే ప్రధాన రహదారిపై మురుగు నిలిచిపోతోంది. నిత్యం మురుగులో నుంచే రాకపోకలు సాగించాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి నీరు నిలిచి ఉండటంతో నాచు పట్టి జారిపోతుండటంతో పాదచారులు పడిపోతున్నారు. ఏళ్ల తరబడి సమస్య వేధిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, ధవళేశ్వరం

భయపెడుతున్న గుంతలు

కొంతమూరు అఫిషియల్ కాలనీలో మురుగు రోడ్లపైకి చేరి రోడ్డు గుంతలుగా ఏర్పడింది. ఇక్కడ సరైన మురుగునీటి పారుదల వ్యవస్థ లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో గుంతలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కొంతమూరు

మోదీ కృషితో నీలి విప్లవ పురోగతి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రధాని మోదీ దేశంలో నీలి విప్లవాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తున్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని రామవరంలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ద్వారా మంజూరైన రూ.2.54 లక్షలను సీతారామ ఫిషర్‌మెన్ సొసైటీ మత్స్యకారులకు చెక్కు రూపంలో శనివారం ఆయన అందజేశారు. మత్స్యకారులకు సాంఘిక, భౌతిక, ఆర్థిక భద్రత కల్పించడంతోపాటు చేపల ఎగుమతులను ప్రోత్సహించడం, విలువ ఆధారిత పద్ధతులను ఆధునికీకరించి బలోపేతం చేయడమే లక్ష్యంగా పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు

శ్రీ దాసరి సతీష్‌బాబు గారు
ప్రొ: DK కాంప్లెక్స్, గోకవరం

మాకు అత్యంత ఆప్తులు, యువనాయకులు, అందరి శ్రేయోభిలాషి శ్రీ దాసరి సతీష్ బాబు గార్కి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

రాయవరపు శ్రీనివాసరావు గోకవరం గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్
చింతల రవికాంత్ TDP యువనాయకులు, గోకవరం
పోసిన ప్రసాద్ గోకవరం మండల TDP సెక్రటరీ
తామర్ల రాంబాబు, గోకవరం
ఇనకోటి సత్తిరాజు (పెద్దులు) Ex.MPTC సీనియర్ నాయకులు, గోకవరం
గండి శ్రీనివాసరావు గోకవరం లైబ్రరీ డెవలప్‌మెంట్ కమిటీ మెంబర్
ఇనకోటి రాజారావు (రాజీ), గోకవరం
ఇనకోటి గుర్రయ్య (బాబూరావు), గోకవరం

ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రోగి మృతి

అనపర్తి గ్రామీణం: అనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అనపర్తి సావారానికి చెందిన టెంకాని స్వామిఅయ్యప్ప (44) శనివారం తెల్లవారుజామున ఆసుపత్రి ప్రాంగణంలో విగతజీవిగా కనిపించాడు. మద్యానికి బానిసై అనారోగ్యం పాలైప అతడిని నాలుగు రోజుల క్రితం అనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేర్చారు. శుక్రవారం రాత్రి 9 గంటల నుంచి పరాకుగా మాట్లాడుతూ ఆసుపత్రిలో తిరిగాడు. తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో తన లోతాను మాట్లాడుకుంటూ పైఅంతస్తు నుంచి కిందకి దిగి వెళ్లిపోయాడు. తల్లి ఆపినప్పటికీ ఆగలేదు. ఆసుపత్రిలో నిర్మాణం జరుగుతున్న భవనం గోడపక్కన అతడి మృతదేహాన్ని శనివారం ఉదయం గుర్తించారు. ఎలా చనిపోయాడనేది తెలియలేదు. అతడి తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఆసుపత్రి భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడని స్థానికులు అనుకుంటున్నారు.

ముగిసిన అంతర్జాతీయ సదస్సు

దేవీచౌక్: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జీవనాధార పర్యావరణం కోసం ప్రతిఘటనాత్మక ఆవిష్కరణలు అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు శనివారంతో ముగిసింది. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో పాల్గొన్న ప్రముఖ శాస్త్రవేత్తలు తమ పరిశోధన అనుభవాలను విద్యార్థులకు వివరించారు. పోస్టర్, ఓరల్ ప్రజెంటేషన్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. డాక్టర్ ఎం.ఎల్.ఎన్.ఆచార్యులు, డాక్టర్ ప్రతాప్.కె, డాక్టర్ ఎం.వి.రామకృష్ణారావు, డాక్టర్ దాడి రామకృష్ణ, డాక్టర్ కలిదిండి శ్రీనివాస్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి.శ్రీరామ్మూర్తి, సదస్సు కన్వీనర్ వి.శ్రీధర్, కార్యదర్శి డాక్టర్ జి.తేజస్విని పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ అయిన State Bank of India, Jampeta Branch వారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా!

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, విద్యనగర్ కాపురస్తులు సుంకర అప్పారావు గారి కుమారుడు సుంకర సత్తిబాబు గారు వారి తాలూకు ఆస్తిని నా క్లయింట్ అయిన State Bank of India, Jampeta Branch, Rajamahendravaram వారి వద్ద వారి తాలూకు ఆస్తి అనగా తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, విద్యనగర్‌నందు గల రి.స.నెం. 80/5 రులోని చ.గ. 135.6లు స్థలముపై ఋణం పొందుటకు వచ్చియున్నారు. అయితే సదరు ఆస్తికి సంబంధించిన (1) సుంకర తాత మరియు (2) సుంకర అప్పారావు గార్ల పేరున గల ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 3805/1996 ది.10-10-1996 సంరం. గల ఒరిజినల్ లింకు దస్తావేజు వారు విద్యనగర్ నుండి గోకవరం బస్టాండ్ జిరాక్స్ నిమిత్తం వచ్చుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి అని వారు ది.17-11-2025 సంరం తేదీన రాజమహేంద్రవరం 3వ పట్టణ పోలీస్‌స్టేషన్ నందు మీ సేవా ద్వారా కంప్లైంట్ నమోదు చేయగా సదరు దస్తావేజు దొరకలేదు అని తెలియజేయుచూ రాజమహేంద్రవరం 3వ పట్టణ పోలీస్‌స్టేషన్ వారు ది. 22-11-2025 తేదీన MLD012500595743 రుగా సదరు దస్తావేజు దొరకలేదు అని సర్టిఫికేట్ జారీ చేసియున్నారు.

అయితే సదరు పైన తెలియజేసిన ఒరిజినల్ లింకు దస్తావేజుల గురించి గానీ, పైన తెలిపిన ఆస్తి గురించి గానీ ఎవ్వరికైనా ఎట్టి తనఖాలు, చార్జులు గానీ ఏవిధమైన అభ్యంతరములు, హక్కులు, ఆక్షేపణలు గానీ ఉన్న యడల ఈ ప్రకటన తేదీ నుండి పది (10) రోజులలోగా నాకు గానీ, నా క్లయింట్‌కు గానీ లిఖితపూర్వకముగా తెలియజేయవలెను. తదుపరి వచ్చు Claims మమ్మల్ని బైండ్ చేయవు అని ఇందుమూలముగా తెలియజేయుచున్నాము.

పుట్రేవు ఉపేంద్ర కుమార్, అడ్వకేట్
ది. 22-11-2025 రాజమహేంద్రవరం
రాజమహేంద్రవరం సెల్: 83309 83308

టీవీ వేడెక్కి అగ్నిప్రమాదం

కడియం, న్యూస్‌టుడే: టీవీ వేడెక్కి మంటలు చెలరేగి అగ్నిప్రమాదం చోటుచేసుకున్న ఘటనలో వ్యవసాయ కార్మికుడు గుర్రపు వెంకట్రావు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలో దుళ్ల ఎస్సీ కాలనీకి చెందిన వెంకట్రావు శుక్రవారం రాత్రి టీవీ చూస్తూ నిద్రలోకి జారుకున్నారు. రాత్రంతా టీవీ నిరాటంకంగా పనిచేయడంతో వేడెక్కి విద్యుత్తు షార్ట్‌సర్క్యూటై మంటలు వ్యాపించాయి. దట్టమైన పొగ కమ్మేసి అకస్మాత్తుగా మెలకువ రావడంతో త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. బంధువులు, సమీపంలోని యువకులు సకాలంలో స్పందించి మంటల్ని అదుపులోకి తెచ్చారు. ఇంట్లోని సామగ్రి కాలి బూడిదైందని బాధితుడు వాపోయారు.

సారా బట్టీపై దాడి

గోకవరం, న్యూస్‌టుడే: తిరుమలాయపాలెం గ్రామ శివారు తోటల్లో నిర్వహిస్తున్న సారా బట్టీపై శనివారం పోలీసులు దాడులు నిర్వహించారు. 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. 50 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. బట్టీ నిర్వాహకుడు బోయిడి వీరబాబును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

కారు ఢీకొని వృద్ధురాలి దుర్మరణం

మండపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని రథం సెంటరులో కారు ఢీకొని వృద్ధురాలు పొలిపాటి కాంతమ్మ (70) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కడియం మండలం మురమండకు చెందిన ఆమె ఏడాది కాలంగా మండపేటలోని పలు ప్రాంతాల్లో బిచ్చమెత్తుకుంటూ జీవిస్తోంది. నడవలేని స్థితిలోకి చేరిన వృద్ధురాలు రోడ్డుపై కాళ్లీడ్చుకుంటూ వెళుతుండగా శనివారం ఉదయం మారేడుబాక నుంచి వాడపల్లి వెడుతున్న కారు ఢీకొనడంతో దుర్మరణం చెందింది. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కారు డ్రైవరును అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై రాము తెలిపారు.

తెగుళ్ల ప్రభావం.. నష్టాల భయం..

అన్నదాతల్లో ఆందోళన

న్యూస్‌టుడే – అనపర్తి గ్రామీణం, పెదపూడి

ఖరీఫ్ చివర్లో భారీ వర్షాలు, తుపాను ప్రభావంతో పలు ప్రాంతాల్లో చేలు దెబ్బతిన్నాయి. చివరి దశలో ఎండాకు తెగులు సోకడంతో ఎకరాకు సుమారు 3 నుంచి 5 బస్తాలు దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

పెదపూడిలో ఎండాకు తెగులు సోకిన చేను

సాగు విస్తీర్ణం ఇలా..

మండలం	ఎకరాల్లో
అనపర్తి	8,950
పెదపూడి	19,640
బిక్కవోలు	15,041
రంగంపేట	7,508

51 వేల ఎకరాల్లో..

అనపర్తి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో సుమారు 51 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. వర్షాలకు ఎంటీయూ 1318, సుభద్ర, కనకప్లస్, బీపీటీ రకాల్లో ఎండాకు తెగులు విపరీతమైంది. 1318 రకం పొట్ట, ఈనిక దశలో ఉండగా మొంథా కారణంగా పొట్టలో నీరు చేరి, తాలు గింజలుగా మారి దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపిస్తోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. స్వర్ణరకం గాలివానకు నేల వాలితే, మిగిలిన రకాలపై దిగుబడి పరంగా ప్రభావం చూపిందని వాపోతున్నారు.

పెట్టుబడి వచ్చేలా లేదు..

ఆరు ఎకరాల్లో సాగు చేస్తున్నా. ఎకరాకు సుమారు రూ.25 వేల వరకు పెట్టుబడి పెట్టాను. గింజ తోడుకునే పరిస్థితి లేదు. 20 బస్తాలు వస్తాయనుకుంటున్నా. పెట్టుబడి సొమ్ము కూడా వచ్చేలా లేదు.

- ఎస్.శ్రీను, పెదపూడి, కౌలురైతు

చేతికందే సమయంలో..

ఆరు ఎకరాల్లో సాగు చేస్తున్నా. పంట చేతికందే సమయంలో తుపాను వర్షాలకు నేలవాలింది. ఎండాకు తెగులు వచ్చింది. ఖర్చులు పెరగడంతో పాటు దిగుబడి తగ్గింది. కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

- బి.సత్తిబాబు, పుట్టకొండ

ప్రకటన

మా క్లయింటు తూ॥గో॥ జిల్లా, రాజమహేంద్రవరం రూరల్ మండలం, హుకుంపేట గ్రామ పంచాయితీ, హుకుంపేట, టంగుటూరి ప్రకాశం వీధి డోరు నెం.104-7-68రు కా॥లు (లేటు) బయ్యే దేవదాస్ గారి కుమారుడు సంపత్ కుమార్ మాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది మనగా. ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి నా సోదరి అయిన బయ్యే స్వర్ణలత గారు ఆమె స్వార్జిత సొమ్ముతో లోగడ ది.19-07-2000వ తేదీని బొప్పన హనుమంత రాజు గారి వల్ల క్రయం పొంది, శ్రీ కడియం స.బు.డిలో 1వ పుస్తకం, దస్తావేజు నెం. 1409/2000రుగా నమోదు అయినది. సదరు బయ్యే స్వర్ణలత గారు మరియు ఆమె సోదరుడు అయిన బయ్యే సంపత్ కుమార్ ఇరువురు ఒకే ఇంట్లో జీవించుచున్నారు. వార్ల ఇరువురికి వివాహాది వగైరాలు జరిగియుండలేదు. ఆమె తదంతరం అమలు జరుగులాగున ది.09-02-2017వ తేదీన వీలునామా వ్రాసినారు. సదరు వీలునామా ఆమె ఒక్క ఏకైక వీలునామా అయివున్నది. ఆమె దుర్మిలా ది.10-02-2017వ తేదీన కాలం చేసినారు. సదరు వీలునామాలోని ఉదహరించిన ఆస్తిని తన తమ్ముడు అయిన మా క్లయింటుకి దఖలు పడినది. నాటి నుండి నేటి వరకు మా క్లయింటు బయ్యే సంపత్ కుమార్ పూరా హక్కుదారుడైయున్నాడు. ఇట్లుండగా ది.08-08-2025వ తేదీన మొలంపూడి నుండి రాజమండ్రికి వచ్చు దారి మార్గంలో పైన ఉదహరించిన ఒరిజినల్ దస్తావేజు నెం.1409/2000రు పడిపోయినది.

సదరు విషయమై బొమ్మూరు పోలీసు స్టేషన్ వారికి పిర్యాదు చేసియున్నారు. సదరు పోలీసు వారి దర్యాప్తు పిమ్మట ది.15-11-2025 తేదీన Non-Traceable Certificate కూడా మంజూరు చేయడమైనది. సదరు దస్తావేజు జాడ ఇప్పటి వరకు కానరాలేదు. కావున సదరు ఆస్తిపై యెవ్వరికైన ఎటువంటి ఆక్షేపణలు గాని, భాగభరణములు గాని, తనఖాలుగాని, ఇతర ప్రతిబంధకములు ఏమైనా వున్నయెడల మా క్లయింట్లకు గాని మాకు గాని ఈ రోజు నుండి వారం రోజులలో లిఖిత పూర్వకముగా తెలియజేయవలెను. అటుపై వచ్చు ఆక్షేపణలు మా క్లయింట్లను బైండు చేయవు.

ఆస్తి వివరం/షెడ్యూలు

RCC roof building with Ground and First floors bearing Door No.3-984 in an area of 140 Sq. yards = 117-05 Sq. meters in layout Plot No.1A covered by RS No.81-3 Situated in Hukkumpeta Village, within Hukkumpeta Gram Panchayati, within Rajamahendravaram Rural Mandal, within Sub Registrar of Kadiyam, E.G.Dist., within the following boundaries: EAST: Layout Road 20-0"; SOUTH: Remaining site in this Plot 63'-0"; WEST: LIC Colony 20-0"; NORTH: Land belongs to Kollepalli Rama Rao 63'-0"

Together with electrical connection and with all other easement rights.

PLN PRASAD, P DAKSHINA MURTHY,
RAJAMAHENDRAVARAM, ADVOCATES,
22-11-2025 Seshaimetta, Rajamahendravaram

బ్యాంక్ ఆఫ్ బరోడా
बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
నరేంద్రపురం బ్రాంచ్, డి.నెం.4-13, మెయిన్ రోడ్, నరేంద్రపురం గ్రామం, రాజానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా, నరేంద్రపురం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 సందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: శ్రీ ప్రగడ వీర్రాజు, తండ్రి. క్రిష్ణ, డి.నెం. 2-22, మార్కెట్ రోడ్, నరేంద్రపురం, రాజానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా మరియు హామీదారు: శ్రీమతి ప్రగడ పార్వతి, భర్త: ప్రగడ వీర్రాజు, డి.నెం. 2-22, మార్కెట్ రోడ్, నరేంద్రపురం, రాజానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా వారు చెల్లించవలిసిన బకాయిమొత్తం రూ.18,04,266.34 (అక్షరాల పద్దెనిమిది లక్షల నాలుగు వేల రెండు వందల అరవై ఆరు రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే) పునరుద్దరించబడని వడ్డీ లీగల్ మరియు ఇతర చార్జీలు సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.26.06.2025 న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు సదరు బకాయిసొమ్మును తిరిగి చెల్లించడంలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూలు 8 ప్రకారము తేది.18.11.2025 న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ముఖ్యంగా ఋణగ్రహీత/హామీదారును మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ లావాదేవీలైనా బకాయిమొత్తం రూ.18,04,266.34 (అక్షరాల పద్దెనిమిది లక్షల నాలుగు వేల రెండు వందల అరవై ఆరు రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే) తేది.26.06.2025 నుండి పునరుద్దరించబడని వడ్డీ లీగల్ మరియు ఇతర చార్జీలు మొ॥ బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

తనఖాపుంచిన ఆస్తి వివరములు

తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం మండలం, రాజానగరం ఎస్.ఆర్.ఓ, నరేంద్రపురం గ్రామపంచాయితీ, నరేంద్రపురం గ్రామం, ఎస్.నెం 426/1బి లో 150 చ॥గ॥ స్థలములో నిర్మితమైన ఆర్.సి.సి రూఫ్ క్రింది మరియు మెదటి అంతస్థు గల భవనమునకు హద్దులు: తూర్పు : ప్రగడ క్రిష్ణ గారికి చెందిన మిగిలిన భూమి, పడమర : మెయిన్ రోడ్, ఉత్తరం : గోడ్డు ముత్యాలు గారి స్థలం, దక్షిణం : యర్రా వీరాస్వామి గారి ఇంటిగోడ
పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య మొత్తం విస్తీర్ణము 150చ॥గ॥ లలో ఇల్లు మరియు దాని అన్నీ హక్కులతో కలిసి

ప్రదేశం : నరేంద్రపురం
తేది : 18.11.2025
సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

(c) eenadu

కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

ఘనంగా పడిపూజ మహోత్సవం

తాళ్లపూడి: తాళ్లపూడిలోని సాయి సత్యనారాయణ, దమయంతి కల్యాణమండపం ప్రాంగణంలో శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి అయ్యప్పస్వాముల పడిపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అరటిబోదెలతో ఏర్పాటు చేసిన మండపాన్ని అందంగా అలంకరించారు. గురుస్వామి లక్ష సాని వరప్రసాద్ ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహానికి అభిషేకాలు నిర్వహించారు.

పూజలో అయ్యప్ప భక్తులు

మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం

దేవరపల్లి: మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని యర్నగూడెంలోని వేణుగోపాల సొసైటీ అధ్యక్షుడు పెన్మెత్స సుబ్బరాజు పేర్కొన్నారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద వర్షిని రూ.85 వేల విలువైన చెక్కును ఫిషర్ మెన్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యులకు శనివారం అందజేశారు. పలువురు కూటమి నేతలు మాట్లాడారు. ఆ శాఖ సహాయ తనిఖీ అధికారిణి పి.కృష్ణవేణి, నాయకులు విజయభాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యర్నగూడెంలో మత్స్యకారులకు చెక్కు అందిస్తున్న సొసైటీ అధ్యక్షుడు సుబ్బరాజు

పోటీలో ఉపన్యసిస్తున్న విద్యార్థి

ప్రసంగం అదిరింది.. బహుమతి దక్కింది

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో కొవ్వూరు పట్టణంలోని నారాయణ పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలను శనివారం నిర్వహించారు. 'విద్యార్థుల జీవితంలో సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు ఉత్సాహ వాతావరణంలో జరిగాయి. 7, 8, 9, 10 తరగతి విద్యార్థులు పాల్గొని తమ ఉపన్యాసంతో ప్రతిభ చాటారు. కె.శరణ్య అభిరామి (10వ తరగతి), కె.ప్రజ్ఞకుమార్ (10వ తరగతి), ఎన్.భానుప్రకాష్ (9వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎం.రాంబాబు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలతో నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ రాంబాబు

లోగ్రేడ్ పొగాకు అమ్మేదెలా..?

అప్పుడు రూ.150.. ఇప్పుడు రూ.30లోపే

గోపాలపురం, దేవరపల్లి, న్యూస్‌టుడే: వర్జీనియా పొగాకు ధరలు ఈ ఏడాది ఆశాజనకంగా ఉన్నాయి. తమకు మంచి రోజులు వచ్చాయని రైతులు ఎంతో సంతోషపడ్డారు. నాణ్యమైన పొగాకుకు మంచి ధర ఇచ్చిన కంపెనీలు, ఏటా లోగ్రేడ్ పొగాకును కొనుగోలు చేయడంతో తరువాత రైతులను ఉసూరుమనిపిస్తున్నాయి. వేలం కేంద్రాలకు తీసుకొచ్చిన లోగ్రేడ్ పొగాకు వైపు ఎవరూ కన్నెత్తి చూడడం లేదు.

ముందుకురాని కంపెనీలు..

గోపాలపురం, దేవరపల్లి వేలం కేంద్రాల పరిధిలో 2024-25 సీజన్‌లో సుమారు రెండు మిలియన్ల కిలోల లోగ్రేడ్ పొగాకు పండించిన బోర్డు అధికారులు అంచనా వేశారు. దీనిలో మీడియంగా ఉన్న పొగాకును కొన్ని కంపెనీలు మొదట్లో కిలో రూ.150కు పైబడి కొనుగోలు చేశాయి. అమ్మకాలు చివరి దశకు వచ్చే సరికి ధర తగ్గుతూ వచ్చి.. చివరికి కిలో రూ.49 కనిష్ఠ ధర పలికింది. వర్జీనియాకు అమ్మకాలు చేయడం మేలని కొందరు రైతులు లోగ్రేడ్‌ను అమ్మేశారు. అమ్మకాలు పూర్తిగా అయిపోయినా ఇంకా రెండు వేలం కేంద్రాల పరిధిలో అధిక కాగు మిగులు ఉందని రైతులు చెబుతున్నారు. మిగిలిన దానిని కొనుగోలు చేయడానికి కంపెనీలు ముందుకు రాకపోవడంతో కొందరు దళారులు రైతుల ఇళ్లకు వెళ్లి కిలో రూ.20 నుంచి రూ.30కు అడుగుతున్నారు. దాన్ని అమ్మాలో, వద్దో తెలియక రైతులు అయోమయంలో పడుతున్నారు.

రెండు కేంద్రాల పరిధిలో..

రెండు వేలం కేంద్రాల పరిధిలో 2024-25 ఏడాది గాను పొగాకు బోర్డు 9,693 హెక్టార్ల పంట సాగుకు అనుమతి ఇవ్వగా, 10,203 హెక్టార్లలో రైతులు వర్జీనియా పొగాకు పంట సాగు చేశారు. 22.33 మిలియన్ల కిలోలకు మాత్రమే అనుమతి ఇవ్వగా 28.24 మిలియన్ల కిలోల పొగాకు అమ్మకాలు జరగ్గా సుమారు రూ.856.52 కోట్ల రూపాయల వ్యాపారం సాగింది. సుమారు 6 మిలియన్ల కిలోల పొగాకును రైతులు అదనంగా పండించారు. ఇది కాకుండా రైతుల వద్ద లోగ్రేడ్ సుమారు 60 నుంచి 80 వేల కిలోలు ఉండవచ్చని జీవీఎల్ ఆర్ఎం జీవీకే ప్రసాద్ తెలిపారు. మొదటి నుంచి నాణ్యమైన పంటకు మాత్రమే ధర ఉంటుందని చెప్పినా రైతులు పట్టించుకోలేదని వివరించారు.

వేలం కేంద్రంలో లోగ్రేడ్ పొగాకు బేళ్లు

గాయపడిన విద్యార్థులకు సాయం

తాళ్లపూడి, న్యూస్‌టుడే: మండలంలోని వేగేశ్వరపురంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులను బస్సు ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ఘటనలో గాయపడిన విద్యార్థులకు మానవత సంస్థ శనివారం ఆర్థిక సాయం అందించింది. వారికి వైద్యం, మందుల ఖర్చుల నిమిత్తం రూ.12వేలు సాయం చేశామని సంస్థ అధ్యక్షుడు వెలుగుబంటి శ్రీనివాస్ తెలిపారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నల్లజర్ల: అనంతపల్లి విద్యుత్తు ఉపకేంద్రంలో 11కేవీ ఇండస్ట్రియల్ ఫీడర్, పోతవరంలో ఆర్‌ఈఎస్ మరమ్మతుల కారణంగా సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు. సోమవారం నుంచి గురువారం వరకు పోతవరంలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గృహ, వాణిజ్య వినియోగదారులకు సరఫరా ఉండదన్నారు.

రహదారులకు మరమ్మతులు

ఈనాడు కథనానికి స్పందన

నల్లజర్ల, న్యూస్‌టుడే: నల్లజర్ల నుంచి ప్రకాశరావుపాలెంకు వచ్చే బీటీ రహదారి మార్గమధ్యలో పోతవరం వంతెనపై గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. దీంతో ప్రమాదాలకు గురవుతున్నారని పలుమార్లు ఈనాడులో కథనాలు ప్రచురితమయ్యాయి. దీనిపై స్పందించిన ర.భ.శాఖ డీఈ వెంకటరమణ తమ సిబ్బందితో శనివారం గుంతలు పూడ్చిం సమస్యను పరిష్కరింపజేశారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

నిడదవోలు: తిమ్మరాజుపాలెం కోటసత్తెమ్మ ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి మార్కొండపాడుకు చెందిన గంగాభవాని జ్ఞాపకార్థం ఆమె భర్త ఈదర రామకోటేశ్వరరావు, మనుమలు నిఖిల్‌సాయి, సాయి దీక్షితులు రూ.5 లక్షల విరాళాన్ని శనివారం అందించారు. దీంతో పాటు మరో రూ.28,500 విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్ వి.హరిసూర్యప్రకాష్, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త దేవులపల్లి రవికుంకటేశ్వరరావు కు అందించారు. ఆలయ ప్రధానార్చకులు ఎవ్వేటి శర్మ తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందిస్తున్న కోటేశ్వరరావు

రాజీయే రాజమార్గం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: రాజీ మార్గమే రాజ మార్గమని, ఇరుపక్షాల ఒప్పందంతో కేసుల పరిష్కారం సత్వరం కానున్నాయని కొవ్వూరు 9వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి ఎం.అనురాధ అన్నారు. డిసెంబరు 13న నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్ నేపథ్యంలో పోలీసు అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. స్టేషన్ల వారీగా పెండింగ్‌లో ఉన్న కేసులు, రాజీ చేయదగ్గ ఎన్ని, వాటి ప్రగతిని తెలుసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జరిగే లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించేలా పోలీసులు సహకరించాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి జీవీఎల్ సరస్వతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.సాయిశ్రుతి, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కె.నాగలక్ష్మి, డీఎస్పీ జి.దేవకుమార్, సీఐలు, ఎస్ఐలు, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న 9వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి అనురాధ

పరుగు పందెంలో ప్రతిభ

ఉండ్రాజవరం: అస్మిత భేలో ఇండియా సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో తమ పాఠశాలకు చెందిన అండర్-16 విద్యార్థినులు 600 మీటర్ల పరుగు పందెంలో ఎస్.నాగసత్యతేజశ్విని బంగారు పతకం, జి.పవిత్ర కాంస్య పతకం సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు పొట్ల చెరువు రామకృష్ణ శనివారం తెలిపారు. అండర్-16 షాట్‌పుట్‌లో కడలి తేజశ్రీ కాంస్య పతకం కైవసం చేసుకున్నారన్నారని విద్యార్థులను అభినందించారు.

ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

క్రికెట్ పోటీలు ప్రారంభం

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు పురపాలక సంఘ వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం నిడదవోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో కౌన్సిలర్లు, పురపాలక సంఘ సిబ్బందికి క్రికెట్ పోటీలు నిర్వహించారు. పురపాలక సంఘ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ పోటీలను ప్రారంభించారు. విజేతలుగా నిలిచిన వారికి ఈనెల 26 నుంచి 28 వరకు జరిగే వజ్రోత్సవాల వేడుకలో బహుమతులు అందిస్తామని కమిషనర్ కృష్ణవేణి తెలిపారు.

నూతన పనులు గుర్తించాలి

చాగల్లు: గ్రామాల్లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో భాగంగా నూతన పనులను గుర్తించాలని చాగల్లు ఎంపీడీవో శ్రీదేవి పేర్కొన్నారు. చంద్రవరం, నందిగంపాడు తదితర గ్రామాల్లో శనివారం నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. తొలగించిన జాబ్ కార్డులను పరిశీలించి, అర్హతను బట్టి తిరిగి జాబితాలో చేర్చే ప్రక్రియను పరిశీలించాలన్నారు. కొత్త జాబ్‌కార్డుల స్వీకరణ, తదితర అంశాలలో సిబ్బంది చురుకైన పాత్రను పోషించి, పథకాన్ని విస్తృత పరచాలన్నారు. ఆయా గ్రామాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

శక్తి యాప్‌తో మహిళలకు తక్షణ సహాయం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు శక్తి యాప్ తోడ్పడుతుందని శక్తి బృంద సభ్యులు అన్నారు. కొవ్వూరు డీఎస్పీ జి.దేవకుమార్ పర్యవేక్షణలో కుమారదేవం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. శక్తి బృంద సభ్యులు భవానీ, పద్మ, వరలక్ష్మి మాట్లాడుతూ తక్షణ సహాయానికి ఎస్ఓఎస్ నొక్కడం, గుడ్, బ్యాడ్ టచ్, 100, 112 అత్యవసర నంబర్లకు కాల్ చేయడం, చట్టాలు, భద్రత కల్పించే తీరును వివరించారు. చరవాణిలో యాప్‌ను నిక్షిప్తం చేసే ప్రక్రియను ప్రదర్శించారు. ఏఎస్ఐ గంగాధరరావు, ప్రధానోపాధ్యాయుడు ఎ.చంద్రశేఖర్, వ్యాయామోపాధ్యాయుడు ఆర్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శక్తి టీం సభ్యులు

PUBLIC NOTICE

On Instructions by my Client M/s Shriram Finance Ltd., NIDADAVOLU Branch, E.G.Dt. issue this Notice to General Public. My Client Intends to Sanction loan to **Kollati Rambabu, S/o Kollati Veerraju, Raghudevapuram, E.G.Dt.,** on the Security of the below mentioned property belongs to them by way of registered equitable mortgage.

SCHEDULE OF THE PROPERTY/TIES

East Godavari District, Sithanagaram Mandal, Seethanagaram sub registrar, Raghudevapuram Grama Panchayat, Raghudevapuram Village, Survey No. 412/18, 5th Ward, 244sq. yards, 203.984 sq.meters, old D.No.3-53, D.No.6-170, New D.No.5-212 tiled house, with vacant house site within the following boundaries: EAST : Wall of Reddy Pani Battayya 36'-8", SOUTH : House of Olleti Venkanna 56', WEST: Panchayathi Road 39', NORTH : Wall of Kadiyam Chittiyya 56', together with all easement rights (As per Regd. Settlement Deed dated 16-10-2004 (Vide Doc. No.2078/2004))

PURAMSETTI SATYA RAMESH

K.VENKATA LAKSHMI, ADVOCATES, 79-21-08-6, Sri Lakshmi APt.,-1 Law College Road Rajahmundry, 99666 18871 Dt.22-11-2025, RAJAMAHENDRAVARAM.

PUBLIC NOTICE

On Instructions by my Client M/s Shriram Finance Ltd., NIDADAVOLU Branch, E.G.Dt. issue this Notice to General Public. My Client Intends to Sanction loan to **NANDYALA RAMA LAKSHMI, W/o NANDYALA VENKATESWARA RAO,** LN Puram, Kalla mandalam, West Godavari on the Security of the below mentioned property belongs to them by way of registered equitable mortgage.

SCHEDULE OF THE PROPERTY/TIES

West Godavari District, Bhimavaram, area, Attili sub- Registrar, Attili Mandal, Eeduru Gram Panchayathi, Eeduru Village, Register Survey No. 185/9, Total an extent of 0.23 cts., out of 0.05 cts., or 242 sq. meters nearest D.No.4-61, vacant house site within the following boundaries:
EAST: Land of Nandyala Ramudu, SOUTH: Site belonging to Gandikota Keerthana, WEST: Land of Nandyala Lakshmi, NORTH: Cannel together with all easement rights
(As per Regd. Settlement Deed dated 01-02-2016 (Vide Doc. No.279/2016))

PURAMSETTI SATYA RAMESH

K.VENKATA LAKSHMI, ADVOCATES, 79-21-08-6, Sri Lakshmi APt.,-1 Law College Road Rajahmundry, 99666 18871 Dt.22-11-2025, RAJAMAHENDRAVARAM.

ప్రజలకు పారదర్శక సేవలందించడమే లక్ష్యం

గోపాలపురం, దేవరపల్లి, నిడదవోలు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజలకు పారదర్శక సేవలందించడమే లక్ష్యంగా పని చేయడం కోసం ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎమ్.నాగమల్లేశ్వరరావు పేర్కొన్నారు. గోపాలపురం పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం ఎంపీడీవో రాజ్ మనోహర్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక గ్రామ సభలో పీడీ పాల్గొన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన సేవలను ప్రజల ముందుకు తీసుకొస్తున్నామన్నారు. కొత్త జాబ్ కార్డుకు దరఖాస్తులను స్వీకరించి మంజూరు చేయడం, ఈకేవైసీ సమస్యల కారణంగా రద్దు అయిన కార్డుల పునరుద్ధరణ చేస్తామన్నారు. ● ఉపాధి హామీ పథకం సంబంధించి నిర్వహించాల్సిన గ్రామ సభ దేవరపల్లిలో రద్దు అయింది. ముందస్తుగా ప్రజలకు సమాచారం ఇవ్వకపోవడంతో వచ్చిన అభ్యంతరాల వల్ల సభ వాయిదా పడింది. ● పారదర్శక సేవలే లక్ష్యమని తాళ్లపాలెంలో నిడదవోలు ఎంపీడీవో సత్యనారాయణ అన్నారు.

గోపాలపురం సభలో మాట్లాడుతున్న పీడీ నాగమల్లేశ్వరరావు

అధ్వాన రోడ్డుతో అవస్థలు

చాగల్లు నుంచి కుంకుడుమిల్లి వెళ్లే రహదారి ఇది. కిలో మీటరు దూరం ఉన్న ఈ రహదారి మార్కొండపాడు, చంద్రవరం, మల్లవరం, గౌరిపల్లి వెళ్లేందుకు దగ్గర మార్గం. కోతకు గురై, గుంతలమయంగా మారింది. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పట్టించుకునే నాథుడే లేకపోవడంతో గ్రామస్థులు శ్రమదానం చేసి, సొంత ఖర్చుతో గుంతలు పూడ్చే ప్రయత్నం చేశారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు. రోడ్డు దుస్థితిని ఎంపీడీవో ఆర్.శ్రీదేవి దృష్టికి తీసుకువెళ్లగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, చాగల్లు

ఇప్పుడు తొలగిస్తేనే మేలు

నిడదవోలు, పెరవలి, ఉండ్రాజవరం మండలాల పరిధిలో 2,700 ఎకరాలకు సాగునీరు అందించే కానూరు కాలువ ఇది. ఏటా రబీ సీజన్‌లో ఈ కాలువ పరిధిలోని ఆయకట్టు రైతులకు సాగునీటి ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుతం గుర్రపుడెక్క పెరుగుతోంది. ఇది చిన్నస్థాయిలో ఉండగానే తొలగిస్తే రైతులకు కష్టాలు తప్పుతాయి. రానున్న రబీ పంటను దృష్టిలో పెట్టుకుని అధికారులు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నిడదవోలు

PUBLIC NOTICE

On Instructions by my Client M/s Shriram Finance Ltd., **NIDADAVOLE Branch,** E.G.Dt. issue this Notice to General Public. My Client Intends to Sanction loan to **JAVVADI DURGA VARAPRASAD, S/o NAGU JAVVADI,** Mahadevapatnam, West Godavari, on the Security of the below mentioned property belongs to them by way of registered equitable mortgage.

SCHEDULE OF THE PROPERTY/TIES-1

West Godavari District, Undi Mandal, Bimavaram District sub registrar, Undi Sub division, Mahadevapatnam Grama Panchayat, Mahadevapatnam Village, Survey No. 343/4B out of full extent 0.71 cts., out of 0.68 cts., in an extent of 0.3 cts., vacant site bounded within the following boundaries:
EAST : Land of Mohammad Khareemkhan 48-7'
SOUTH : This sale property 7.00 feet and opposite 7.00 with total 14.00 feet of joint pathway 26'6"
WEST : Land of Juttiga Nagaraju 48-7'
NORTH : 2nd schedule of this sale deed 27-11' together with all easement rights
(As per Regd. Settlement Deed dated 27-05-2025 (Vide Doc. No.1943/2025))

PURAMSETTI SATYA RAMESH

K.VENKATA LAKSHMI, ADVOCATES, 79-21-08-6, Sri Lakshmi APt.,-1 Law College Road Rajahmundry, 99666 18871 Dt.22-11-2025, RAJAMAHENDRAVARAM.

బాలయేసు ఆలయం ప్రారంభం

గోపాలపురం, న్యూస్‌టుడే: యేసు క్రీస్తు దేవాలయం సమస్త ప్రజలకు రక్షణాలయం అని ఏలూరు పీఠాధిపతులు జయరావు పొలిమేర అన్నారు. గోపాలపురం మండలం వాదాలకుంటలో ఆర్‌సీఎం సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన దివ్య బాలయేసు దేవాలయ ప్రారంభ కార్యక్రమం శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా వచ్చిన బిషప్ జయరావు బాలయేసు విగ్రహాన్ని, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆయనను దైవసేవకులు, విశ్వాసులు, ప్రజలు బాణ సంచా కాల్పులు, తీన్‌మార్ డప్పులతో భారీ ఊరేగింపుగా నూతన దేవాలయం వద్దకు తీసుకొచ్చారు. దేవాలయ ఆవరణలో అన్నసమారాధన జరిగింది. విచారణ గురువు ఫాదర్ బాల్తజారు, ఫాదర్ మోజేష్, ఫాదర్ కాకి చాల్స్, సంఘ పెద్దలు మొగలపు కృష్ణారావు, విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ● ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు నూతన ఆలయాన్ని సందర్శించి ప్రార్థనలో పాల్గొన్నారు.

నూతన ఆలయంలో వాక్యోపదేశం చేస్తున్న జయరావు పొలిమేర

సేవా కార్యక్రమాలు అభినందనీయం

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు లయన్స్‌క్లబ్ పూర్వాధ్యక్షుడు, తెదేపా సీనియర్ నాయకుడు సూర్యదేవర రంజిత్ పుట్టినరోజును పురస్కరించుకుని పలు సేవకార్యక్రమాలు ఆయన అభిమానులు చేపట్టారు. పార్టీ నాయకులు, అభిమానుల ఆధ్వర్యంలో కేకు కోసి పంచిపెట్టారు. అనంతరం క్లబ్ ఆధ్వర్యంలో సత్యసాయి నిత్యాన్నపూర్ణ పథకం ద్వారా ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, వారి సహాయకులకు భోజన వసతి కల్పించారు. రామాలయం వద్ద స్వాములకు ప్రసాదాన్ని అందించారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ శ్రీరామ్‌చౌదరి, ద్విసభ్య కమిటీ సభ్యులు సుబ్బరాయచౌదరి, రామకృష్ణ, చిన్ని, మాజీ ఎమ్మెల్యే రామారావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

చాగల్లు, నిడదవోలు: కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నంబూరి శ్రీమన్నారాయణ పేర్కొన్నారు. పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో లేబర్ కోడ్ రద్దు చేయాలని కోరుతూ కొవ్వూరు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కార్యాలయంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సిబ్బందికి శనివారం అందించారు. ● కేంద్రంలోని భాజపా ప్రభుత్వం లేబర్ కోడ్‌ల అమలుకు చేసిన నోటిఫై ప్రతులను నిడదవోలు బిల్డింగ్ పెయింటర్స్, ఆర్టిస్టుల సంఘం(సీఐటీయూ) ఆధ్వర్యంలో శనివారం దహనం చేశారు. సంఘ నాయకుడు రాంబాబు, శ్రీనివాసరావు, పెండెం చినబాబు, గుమ్మడి రమేష్, ఎం.రాజేష్ పాల్గొన్నారు.

వినతిపత్రాన్ని అందిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ

నల్లజర్ల: జాతీయ సేవా శిబిరంలో భాగంగా వైజ్ కళాశాల విద్యార్థులు పచ్చదనం, పరిశుభ్రతపై శనివారం ఆవపాడులో ర్యాలీ నిర్వహించారు. వాలంటీర్లు వ్యక్తిగత పరిశుభ్రత, స్వచ్ఛ భారత్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సర్పంచి అచ్యుత సత్యనారాయణ శిబిరం ముగింపు సందర్భంగా వాలంటీర్లకు ధ్రువపత్రాలు అందించారు. కళాశాల కార్యదర్శి ఆకుల త్రిమూర్తి, ప్రిన్సిపల్ అరవింద్‌కుమార్, జాతీయ సేవా శిబిరం జిల్లా అధ్యక్షుడు మురళీధర్, అచ్యుత బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న విద్యార్థులు, సత్యనారాయణ

PUBLIC NOTICE

On Instructions by my Client M/s Shriram Finance Ltd., **NIDADAVOLU Branch,** E.G.Dt. issue this Notice to General Public. My Client Intends to Sanction loan to **Jetty Suryanarayana, S/o Gangarao, Seethampeta, Kovvuru** on the Security of the below mentioned property belongs to them by way of registered equitable mortgage.

SCHEDULE OF THE PROPERTY/TIES

Vacant site in an area of Ac.1.91 cts. covered by sub divided RS No.258/3A2, 258/4A2 situated Near D.No.1-74, Plot No.4, East side half vacant site and Plot No.5 vacant site total 242 sq. yds in Madduru Village, Sitampeta Gram Panchayati, Madduru sivaru, Kovvuru Mandal, Nidadavole Sub Registrar, West Godavari Dist., within the following boundaries: **EAST:** Plot Nos.6 & 7 of Donkina Srinivas, Surya Satya Prasad, Naresh vacant site 63'; **SOUTH:** 18' width Road, 34'.6"; **WEST:** Plot No. 4 part Jetty Prasanna Durga site 63'; **NORTH:** Plot No.11 Part, Plot No. 10 Koyi Ganga Bhavani site 34'.6" together with all easement rights.
(As per Regd. Sale Deed dated 23-11-2015 (Vide Doc. No.5935/2015))

PURAMSETTI SATYA RAMESH

K.VENKATA LAKSHMI, ADVOCATES, 79-21-08-5, Sri Lakshmi APt.,-1 Law College Road Rajahmundry, 99666 18871 Dt.22-11-2025, RAJAMAHENDRAVARAM.

కృష్ణబాబు దంపతులకు సత్కారం

నిడదవోలు, న్యూస్‌టుడే: కార్తికమాసం సందర్భంగా నెలరోజుల పాటు నిడదవోలు సోమేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు పురాణ ప్రవచనాలు నిర్వహించిన విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు పొన్నా కృష్ణబాబు శర్మ దంపతులను శనివారం సత్కరించారు. పలువురు వక్తలు మాట్లాడారు.

మాజీ సర్పంచి మృతికి సంతాపం

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: మండలంలోని తాడిపర్రు మాజీ సర్పంచి, దాత మట్టా సత్యనారాయణ(76) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. డీఎస్పీలు చిటికన మురళీకృష్ణ(గుంటూరు), మోతుకూరి కృష్ణ(ఎక్సైజ్), స్థానిక తదితరులు విచ్చేసి నివాళులు అర్పించారు. సత్యనారాయణ గ్రామాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని పలువురు గుర్తు చేసుకున్నారు.

కారు ఢీకొని రైతు దుర్మరణం

మరొకరికి తీవ్ర గాయాలు

పెరవలి: పొలం పనుల నిమిత్తం ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు రైతుల్ని కారు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని ఖండవల్లి శివారు బొక్కావారిపాలెంకు చెందిన కౌరు సత్యనారాయణ(42), బి.గోవిందులు ద్విచక్రవాహనంపై పొలం పనుల నిమిత్తం జాతీయ రహదారి మీదుగా తణుకు వైపు వెళ్తున్నారు. రవళి స్పిన్నింగ్ మిల్లు సమీపంలో మలుపు వద్ద వెనుక నుంచి వచ్చిన కారు వీరిని ఢీకొనడంతో ప్రమాదం వాటిల్లింది. సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందగా గోవిందులుకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయనను తణుకులో ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు.

'ఎన్‌కౌంటర్లు ప్రభుత్వ హత్యలే'

నిడదవోలు: మావోయిస్టుల ఎన్‌కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలేనని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఈమని గ్రీష్మకుమార్ ఆరోపించారు. ఆయన ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మృతి చెందిన మావోయిస్టులకు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఎన్‌కౌంటర్లపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు ఎస్కే మస్తాన్, చెట్టే రామకృష్ణ, మల్లిడి రామిరెడ్డి, తీపర్తి వీర్రాజు, దిడ్ల నరేష్ పాల్గొన్నారు. ● నాలుగు లేబర్ కోడ్‌ల అమలు ఉపసంహరించుకోవాలని కోరుతూ నిడదవోలులో జరిగిన ఐఎఫ్‌టీయూ సమావేశంలో తీర్మానం చేసి సీఎం చంద్రబాబుకు పంపించారు. సత్యనారాయణ, సురేష్‌కుమార్, నాగేంద్ర, రవీంద్రబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గ్రీష్మకుమార్

కల్లాలు లేక.. రహదారులే వేదిక

● మాసూళ్లకు తప్పని అవస్థలు

నిడదవోలు, న్యూస్‌టుడే: పంట చేతికొస్తున్నా మాసూళ్లు చేసుకునేందుకు కల్లాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డెల్టా ప్రాంతంలో ప్రతి ఆయకట్టులో రైతులు ధాన్యం మాసూళ్లు చేసుకునేందుకు కల్లాలు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఏళ్ల తరబడి ఉంది. అది నేటికీ కార్యరూపం దాల్చకపోవడంతో అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. ఖరీఫ్ సమయంలో ఏటా అక్టోబరు, నవంబరు నెలలో కురిసే వర్షాలతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు.

మళ్లీ తుపాను భయం..

ప్రస్తుతం బంగాళాఖాతంలో అండమాన్ సమీపంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉండటంతో రైతులు ఉరుకులు, పరుగులపై పనులు చేస్తున్నారు. నిడదవోలు-నరసాపురం, నిడదవోలు-తాడేపల్లిగూడెం రహదారులపై ధాన్యం ఆరబెట్టిన దృశ్యాలే కనిపిస్తున్నాయి. ఈమండలంలో 38వేల టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా, ఇంతవరకు 18వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. ఇంకా 20వేల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేయాల్సి ఉంది. 70 శాతం వరకు కోతలు పూర్తి చేశారు.

నిడదవోలులో రహదారిపై ఆరబెట్టిన ధాన్యం

నేడు శ్రీచైతన్య కళాభారతి వార్షికోత్సవం

నిడదవోలు: నిడదవోలులో శ్రీ చైతన్య కళాభారతి సామాజిక, సాంస్కృతిక సేవా సంఘం 25వ వార్షికోత్సవాన్ని ఈనెల 23న నిర్వహించనున్నట్లు సంఘ గౌరవాధ్యక్షుడు ప్రక్కి వీరభద్రరావు, అధ్యక్షుడు గోనబోయిన శ్రీరామకృష్ణ పరమహంస శనివారం తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి కోడూరి అచ్చయ్య కళాకేంద్రంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొంటారన్నారు. కురుక్షేత్ర నాటకం నుంచి దుర్యోధన మయసభ, పొన్నా సుబ్రహ్మణ్యశర్మకు సత్కారం, కళాకారులకు ఆర్థిక సత్కారం, మాయల పకీర్, సత్యహరిశ్చంద్ర, నాటికలో కొన్ని భాగాల ప్రదర్శన ఉంటుందన్నారు.

ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

తాళ్లపూడి: ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారానికి ఏపీటీఎఫ్ కృషి చేస్తోందని ఆ శాఖ జిల్లా అధ్యక్షుడు దుర్గారావు అన్నారు. మండలంలోని పైడిమెట్టలో ఏపీటీఎఫ్ మండల శాఖ కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ప్రసాదరావు, గౌరవాధ్యక్షుడిగా శంకరం, ప్రధాన కార్యదర్శి శోభన్‌బాబు, ఉపాధ్యక్షులు రాజారత్నం, రమాదేవి, మంజు, భాస్కర్ తదితర సభ్యులు ఎన్నికయ్యారు. వారితో దుర్గారావు ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రమాణం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

మహారాజశ్రీ కొత్తపేట సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

IA NO.181/2025, OS NO.102/2025

Between

సత్తి కళ, W/o సుబ్బారెడ్డి, వయస్సు: 42 సం॥లు, D.No.12-264, NH-5 రోడ్, గోపాలపురం విలేజ్, రావులపాలెం మండలం, డా. బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా ... పిటీషనర్/ప్లెయిన్‌టిఫ్

మరియు

వెంపల లక్ష్మి @ శ్రీలక్ష్మి, W/o రామకృష్ణ, వయస్సు: 44 సం॥లు, D.No: 1-160, సంజీవపురం, పురుషోత్తపల్లి, నిడదవోలు మండలం - 534 302, తూర్పుగోదావరి జిల్లా ...రెస్పాండెంట్/డిఫెండెంట్

పై నెంబరు దావా మరియు పై నెంబరు అటాచ్‌మెంట్ పిటిషన్‌లో మీకు ఎన్నిసార్లు దావా సమను మరియు పై నెంబరు IAలో నోటీసులను పంపించిననూ త్రిప్పి వేయుచున్నారు. పై నెంబరు దావా మరియు పై నెంబరు అటాచ్‌మెంట్ పిటిషన్ ది.03-12-2025 తేదీన వాయిదా అయి ఉన్నవి. కావున మీరు పై కోర్టునందు పై తేదీన ఉదయం గం.10.30 ని॥లకు స్వయంగా గానీ, ప్లీడరు ద్వారా గానీ హాజరై మీ వాదన తెలియజేసుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానము తెలియజేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కొత్తపేట, ది. 23-11-2025.

పి.వెంకటరెడ్డి
అడ్వకేట్, కొత్తపేట
సెల్: 9949912345

(c) eenadu

కన్నడ సంఘాల ఆందోళనబాట

ధర్నా చేస్తున్న కన్నడ సంఘాల కార్యకర్తలు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : వచ్చే ఏడాది నుంచి రాష్ట్రంలో ద్విభాషా విధానాన్ని అమలు చేయాలని డిమాండు చేస్తూ బెంగళూరు స్వాతంత్ర్య ఉద్యానవనంలో వివిధ కన్నడ సంఘాల కార్యకర్తలు శనివారం నిరసన స్వరం వినిపించుకున్నారు. పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. కన్నడ భాషను పూర్తిస్థాయిలో అమలు చేయాలని వివిధ సంఘాల అధ్యక్షుడు రవిక్రష్ణారెడ్డి డిమాండు చేశారు. హిందీకి ప్రాధాన్యమివ్వకూడదని, ద్విభాషా విధానాన్ని అమలు చేయకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. అన్ని స్థాయిల్లో కన్నడభాష పూర్తి స్థాయిలో అమలులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని ఒత్తిడి తెచ్చారు. సంబంధిత అంశాలకు ప్రత్యేక చట్టాన్ని శాసనసభ సమావేశాల్లో తీసుకురావాలని డిమాండు చేశారు.

పేదలకు ఇందిరా కిట్లు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాష్ట్రంలోని బీపీఎల్ కార్డుదారులకు ఫిబ్రవరి నుంచి ఇందిరా కిట్లను సమకూర్చనున్నామని ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి కె.హెచ్.మునియప్ప వెల్లడించారు. ఆయన శనివారం ఇక్కడ విలేకర్లతో మాట్లాడుతూ ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ పథకంలో భాగంగా ఇందిరాగాంధీ పేరుతో రేషన్‌కిట్ అందిస్తామన్నారు. రేషన్‌కార్డులను మూడు భాగాలుగా చేసి- అర్హులకు అందించే కిట్‌లో ఆహార ధాన్యాలను సమకూర్చనున్నామని వెల్లడించారు. ఇంట్లో ఒక ఇద్దరు ఉంటే 750 గ్రాముల కందిపప్పు, అర లీటరు నూనె, అరకిలో చక్కెర, ఉప్పు పొట్లం అందిస్తారు. ఇంట్లో నలుగురుంటే ఒకటిన్నర కిలో కందిపప్పు, లీటరు నూనె, కిలో చక్కెర, ఉప్పు సమకూర్చుతారు. ఐదుగురికన్నా ఎక్కువైతే మోతాదు పెంచుతామని వివరించారు.

అంతా నాటకం.. రాజకీయ కోలాటం

ఈనాడు, బెంగళూరు : కన్నడనాట వారం రోజులుగా అధికార పక్షంలో పెల్లుబుకిన రాజకీయ ముసలం.. చివరికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బెంగళూరుకు కదలి వచ్చినా తొలగిపోలేదు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రుల మధ్య సాగుతున్న 'కుర్చీలాట'కు ఇప్పుడిప్పుడే తెరపడకున్నా కనీసం అధిష్ఠానం నుంచి ఏదైనా ప్రకటన వెలువడుతుందేమోనని ఎదురు చూశారు. శనివారం బెంగళూరులోని మల్లికార్జున ఖర్గే నివాసం రాష్ట్ర రాజకీయ శక్తి కేంద్రంగా మారింది. మంత్రులు, ఎమ్మెల్యేలు వస్తూ పోతున్నా ఎవరితోనూ ఎక్కువ సేపు మాట్లాడని ఖర్గే రాత్రి 8 గంటల నుంచి ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో సుదీర్ఘంగా చర్చించారు. దాదాపు గంటన్నర పాటు వీరిద్దరూ తాజా రాజకీయ పరిణామాలపై మాట్లాడారు. అందరూ అంచనా వేసిన, ఊహించిన సమాధానం వీరిద్దరి నుంచి రాలేదు.

ఎప్పటికీ కుంగిపోను..

ఖర్గేతో భేటీ తర్వాత ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ ఇది మర్యాదపూర్వక సమావేశం మాత్రమేనన్నారు. పార్టీ సమైక్యత, రానున్న తాలూకా, పట్టణ పంచాయతీ ఎన్నికలతో పాటు గ్రేటర్ బెంగళూరు ఎన్నికల గురించి మాత్రమే మాట్లాడామన్నారు. ఎలాంటి రాజకీయ చర్చలు మా మధ్య జరగలేదని ఓ ప్రశ్నకు బదులిచ్చారు. ఇదే సమయంలో ఐదేళ్లు మీరే ముఖ్యమంత్రిగా ఉంటారా? అన్ని అడగ్గా అది అధిష్ఠానం చేతుల్లో మాత్రమే ఉందన్నారు. వారు ఏం చెబితే నేను, ఉపముఖ్యమంత్రి ఇతరులెవరైనా వినాల్సిందేనని చెప్పారు. తాను ఎలాంటి సమస్యలొచ్చినా కుంగే వ్యక్తిని కానని తేల్చిచెప్పారు. అలాగని సంతోషించే వ్యక్తిని అసలే కానంటూ తన భవిష్యత్తు కార్యాచరణపై వ్యాఖ్యానించారు. దిల్లీకి వెళ్లి ఖర్గేతో మాట్లాడిన ఎమ్మెల్యేల గురించి తాను ఇంటెలిజెన్స్ నుంచి మాత్రమే సమాచారం తెప్పించుకున్నాను.. ఖర్గేతో వారి గురించి మాట్లాడలేదని ముఖ్యమంత్రి అన్నారు. అవసరమైతే మరోసారి దిల్లీకి వెళ్లి పార్టీ గురించి మాట్లాడతానని స్పష్టం చేశారు.

ఎటూ తేల్చని ఖర్గే



ఎప్పుడూ ఇంతే: ఓ వేదికపై ఖర్గేతో సిద్ధు, డీకే (పాతచిత్రం)

ఖర్గే ఏం చెప్పారు?

మల్లికార్జున ఖర్గే మొదటి నుంచి రాష్ట్ర రాజకీయాలపై అధికారిక ప్రకటన, సర్దిపుచ్చే ప్రయత్నాలేమీ చేయలేదు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులు.. రాహుల్‌గాంధీతో నేరుగా మాట్లాడగలిగే సత్తా ఉన్నవారు. ముఖ్యంగా కర్ణాటక రాజకీయాలపై గాంధీ కుటుంబ సభ్యులు వ్యక్తిగతంగా శ్రద్ధ చూపుతుంటారు. 2023 ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి ఎంపిక సమయంలోనూ వీరే నిర్ణయాత్మక పాత్ర పోషించారు. తాజా పరిణామాల్లోనూ రాహుల్‌గాంధీ నిర్ణయమే కీలకంగా మారనుంది. గతవారం తనను కలిసిన సిద్ధరామయ్యతోనూ విదేశీ పర్యటన తర్వాత చర్చించుకుందామని, ఆలోగా ఖర్గేతో మాట్లాడాలని సూచించారు. ఆలోగా పార్టీలో అలజడి చెలరేగడం, డీకే బృందం దూకుడు ప్రదర్శించడంతో రాహుల్‌గాంధీ సూచన మేరకు ఖర్గే బెంగళూరుకు వచ్చారు. బిహార్ ఎన్నికల ఫలితాల తర్వాత పార్టీ అసంతృప్తితో ఉంది. ఇంత వేగంగా రాష్ట్రంలో మార్పులు శ్రేయస్కరం కాదన్న సూచన చేసినట్లు సమాచారం. ఆలోగా రాష్ట్ర నేతల నుంచి ఒత్తిడి పెరిగితే మరోసారి దిల్లీలో మాట్లాడుకుందామని ముఖ్యమంత్రితో చెప్పారు. నేడు(ఆదివారం) ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా ఖర్గే నివాసానికి వెళ్లి చర్చించే అవకాశం ఉంది. లేదంటే శనివారం అర్ధరాత్రి కూడా వీరిద్దరూ సమావేశం కాగలరని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

డీకేపై జోషి వాగ్బాణాలు

బెంగళూరు : కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై జోరుగా ఊహాగానాలు కొనసాగుతున్న వేళ.. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి శనివారం స్పందించారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. డీకే- సీఎం సిద్ధరామయ్య అధికార బలాలను నిరూపించుకునేందుకు ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంలో మునిగిపోయారని ఆరోపించారు. అందులో భాగంగానే డీకే శుక్రవారం బెంగళూరు సెంట్రల్ జైలుకు వెళ్లి.. అక్కడున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వినయ్ కులకర్ణి, వీరేంద్ర పప్పిని కలిశారన్నారు. 'ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను రాజీనామా చేయాలని అడిగినప్పుడల్లా.. ఆయన (డీకే) ఎమ్మెల్యేల మద్దతు ఎంత ఉందని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యేలను కూడగట్టుకునే ప్రయత్నాల్లో బిజీగా ఉన్నారు' అని ప్రహ్లాద్ జోషి ఎద్దేవా చేశారు. ఆయన మాటలపై శివకుమార్ మద్దతుదారు, కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్.సి.బాలకృష్ణ స్పందిస్తూ.. డీకేకు సొంత బలం, సామర్థ్యాలు ఉన్నాయన్నారు. తనకున్న మద్దతును దిల్లీలో ప్రదర్శించడం లేదా గొడవలు సృష్టించడం వంటి అవసరం శివకుమార్‌కు లేదన్నారు. ముఖ్యమంత్రి విషయంలో పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని ఎమ్మెల్యే బాలకృష్ణ పేర్కొన్నారు. సీఎం పదవి కోసం ఆయన ఏ ఎమ్మెల్యేనూ మద్దతు అడగలేదన్నారు.

రాజకీయాల్లో మార్పు తథ్యం: కుమార

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రానున్న రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో ఎవరు ఊహించలేని విధంగా మార్పులు వస్తాయని కేంద్ర మంత్రి కుమారస్వామి జోస్యం చెప్పారు. ఆయన శనివారం ఇక్కడ విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలను గమనిస్తుంటే రానున్న రోజుల్లో ఎవరూ ఊహించలేని పరిణామాలు ఎదురవుతాయన్నారు. ఎవరు.. ఏ నిర్ణయం తీసుకుంటారో చెప్పలేని పరిస్థితులున్నాయని తెలిపారు. ప్రస్తుతం లోటుకే మార్పు చోటుచేసుకుంటోందని, పరిస్థితి గమనిస్తే రాష్ట్రంలో రాజకీయ విప్లవం తప్పదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో జనతాదళ్ కార్యకర్తలు ప్రజా సమస్యలకు స్పందించి పరిష్కరించేందుకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా క్షీణించిందని, అప్పులు రూ.7.50 లక్షల కోట్లు దాటాయన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధికారంలోకి వచ్చిన తరువాత రూ.5 లక్షల కోట్లు అప్పు చేశారని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత ఏర్పడిందన్నారు.

భలేగా ఉందిగా : రాజకీయ వైరుధ్యాలు ఎన్నున్నా.. మత్స్యమేళాలో సొరంగ మార్గంలో వెళుతూ.. ఆస్వాదిస్తున్న సిద్ధు, డీకే శివకుమార్

సహనంతోనే లక్ష్య సాధన!

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై పెను సంచలన విషయాలు చక్కర్లు కొడుతున్న వేళ.. బెంగళూరులో శనివారం ప్రారంభమైన మత్స్య మేళాలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సందడిగా తిరుగుతూ అందరినీ ఇట్టే ఆకట్టుకున్నారు. వేదికపై పరస్పరం ఆత్మీయంగా మాట్లాడుకుంటూ.. నవ్వుకుంటూ సందడి సృష్టించారు. 'హెబ్బాళ పశు వైద్య విద్యాలయం ఆవరణలో శనివారం ప్రపంచ మత్స్యదినోత్సవం, మత్స్యమేళాను ఆ ఇద్దరూ ప్రారంభించారు. వేదికపై గుసగుసలాడుతూ కార్యక్రమాన్ని రక్తికట్టించారు. వివిధ ప్రదర్శనాశాలలు తిలకించే సమయంలో పరస్పరం నవ్వులు రువ్వుకున్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి డీకేశివకుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పదవీకాల పైగా చేరువులకు నీరు సరఫరా చేసి మత్స్య సంపద వృద్ధికి శ్రమించినట్లు ప్రకటించారు. ఈ పథకానికి అవసరమైన రూ.3 వేల కోట్ల విద్యుత్తు బిల్లులు ప్రభుత్వమే భరించిందన్నారు. చెరువుల్లో నీరుంటే చేపల సాగు సులువవుతుందన్నారు. అది మత్స్యకారులకు ఉపకరిస్తుందని చెప్పారు. 'నేను కోస్తా తీరంలో పర్యటించే సమయంలో మంత్రి మంకాళ వైద్య సముద్రంలో ఈత కొట్టడం ఆశ్చర్యం కలిగించింది. మత్స్యకారుల సంక్షేమానికి ఆయన ఎంతో శ్రమిస్తున్నారు. రైతులు భూమిపై వ్యవసాయం చేస్తే.. మత్స్యకారులు నీటినే నమ్ముకున్నారు. నాకూ చేపలు పట్టిన అనుభవం ఉంది. దానికి ఎంతో ఓపిక.. ఓర్పు.. సహనం కావాలి. దేనికైనా సహనం కావాలి.' అంటూ ముగించారు.

దళంలోనే సిద్ధు ఎదుగుదల

తేల్చిచెప్పిన దేవేగౌడ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పనితీరుపై దళపతి హెచ్.డి.దేవేగౌడ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి పదవి దక్కించుకోవాలని 2004లోనే ఆయన సిద్ధపడ్డారని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి పదవి మాకిచ్చి, ఉపముఖ్యమంత్రి పదవి మీరు తీసుకోవాలని సోనియాగాంధీకి సూచిస్తే అప్పట్లో అంగీకరించలేదని గుర్తు చేశారు. బెంగళూరు జేపీభవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన జనతాదళ్ (లౌకికవాద) రజతోత్సవాల్లో గౌడ మాట్లాడుతూ 'అప్పట్లో నేను మూడుసార్లు సోనియాగాంధీ ఇంటికి వెళ్లి చర్చించా. ఆయనకు మేలు చేయాలనే ప్రయత్నించా. ఇక్కడ సిద్ధు మాత్రం లేని అంశాలపై వివాదం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు' అని మండిపడ్డారు. దళ్‌లోనే ఉంటే ముఖ్యమంత్రి అయ్యేవాడిని కాదని సిద్ధరామయ్య ఇటీవల చామరాజనగరలో చేసిన వ్యాఖ్యలను గౌడ ప్రస్తావించారు. 'నిజానికి 2004లోనే సిద్ధుకు పదవి కోసం నేనే ప్రయత్నించా. హస్తినలో సోనియాగాంధీ ఇంటికి వెళ్లి పదవి ఇవ్వాలని ఒత్తిడి పెంచాం. ఆనాడు దళ్‌కు 58 మంది సభ్యుల మద్దతు ఉండేది. ఆనాడు సిద్ధును ఆర్థిక శాఖమంత్రిని ఎవరు చేశారు? ఆయన ఎదుగుదలకు ఊతమిచ్చిందే దళం. రాజకీయ వేదిక చూపిందే మనం' అని వివరించారు. ఆలమట్టి జలాశయం నిర్మాణానికి ఎక్కువ ప్రాధాన్యమిచ్చింది దళ్ మాత్రమేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, ఆ పార్టీలో అంతర్గత అభిప్రాయభేదాలపై నేనెలాంటి వ్యాఖ్యలూ చేయబోనని స్పష్టం చేశారు.

జనతాదళ్ వేడుకల నేపథ్యంలో భారీ కేక్ కట్ చేస్తున్న దళపతి దేవేగౌడ. చిత్రంలో కేంద్ర మంత్రి కుమారస్వామి తదితరులు..

మళ్లీ అధ్యక్షుడిగా గౌడ..

జనతాదళ్ జాతీయ అధ్యక్షుడిగా మాజీ ప్రధానమంత్రి హెచ్.డి.దేవేగౌడ మరోసారి ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి హెచ్.డి.కుమారస్వామిని ఎన్నుకున్నారు. జేడీఎస్ ఏర్పడి 25 సంవత్సరాల సందర్భంగా వెండి నాణెం విడుదల చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు, శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు పాల్గొన్నారు.

భూగర్భ మెట్రోతో రద్దీకి పాతర

నగర సంచార రద్దీ నియంత్రించే మెట్రో వ్యవస్థ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాజధాని నగర సంచార రద్దీ నియంత్రణ కోసం ఇన్నర్ రింగ్ మెట్రో రైలు పథకాన్ని భారతీయ విజ్ఞాన సంస్థ (ఐఐఎస్‌సీ) సిద్ధం చేసింది. పథకం అమలులోకి వస్తే నగరం మధ్యలో సంచార రద్దీ అదుపులోకి వస్తుందని అంచనా వేశారు. మొత్తం 34కిలోమీటర్ల భూగర్భ సొరంగ మార్గాన్ని నిర్మించాలని ప్రతిపాదించారు. దీని వల్ల రద్దీ సమస్య తలెత్తదు. భూస్వాధీన ప్రక్రియ అవసరం లేదు.

- ఐఐఎస్‌సీ ప్రతిపాదిత మార్గం పూర్తిగా రద్దీ ప్రదేశంలో ఉంది.
- ఈ సొరంగమార్గంలో ఆరు ఇంటర్ఛేంజి స్టేషన్లతో పాటు 23 మెట్రోస్టేషన్ల నెలకొననున్నాయి.
- ఉన్నతాధికారులు పథకంపై ఇంకా తర్జన భర్జన పడుతున్నారు.
- రాష్ట్ర ప్రభుత్వం.. ఐఐఎస్‌సీ ప్రతిపాదనలను కేంద్రానికి పంపించాల్సి ఉంది.
- నగరాభివృద్ధి శాఖ దానిపై కార్యాచరణ పథకాన్ని సిద్ధం చేయాలి.

ప్రయాణానికి అండగా నిలిచే ప్రస్తుత నాజూకు రైలు

ఎక్కడ నుంచి ఎక్కడికి..

మహాలక్ష్మీ లేఔట్ నుంచి మెట్రో సొరంగ మార్గం ప్రారంభమవుతుంది. ఐఐఎస్‌సీ, మేక్రికూడలి, కంటోన్మెంట్, హలసూరు, ఇందిరానగర, దూపనహళ్లి, దొమ్మలూరు, ఈజిపుర, డైయిరి కూడలి, నిమ్హాన్స్, సౌత్‌అండ్ సర్కిల్, లాల్‌బాగ్, కె.ఆర్.మార్కెట్, అత్తిగుబ్బె, విజయనగర, కువెంపు రహదారి వరకు సాగుతోంది. మార్గానికి ఎంత వ్యయం అవుతుందో అంచనా వేయడంలో అధికారులు నిమగ్నమయ్యారు.

సాంకేతిక ప్రగతికి దర్పణం.. ఈ సొరంగ మార్గం

ఆటపాటలతో బాలలకు బలం!

స్కేటింగ్ పోటీల ప్రారంభవేళ.. బాలల సందడి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : బాలలు చదువుతో పాటు ఆటలపైనా ఆసక్తి పెంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ఐదు గ్యారంటీ పథకాల అమలు సమితి అధ్యక్షుడు ఎన్.నాగరాజు పిలుపునిచ్చారు. బెంగళూరు జయనగరలోని కిత్తూరురాణి చెన్నమ్మ ఆటల మైదానంలో రాష్ట్ర స్థాయి పాఠశాల బాలల రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్-2025 పోటీలను ఆయన శనివారం ప్రారంభించారు. క్రీడల్లో గెలుపు- ఓటమి సహజమని, వాటిని పట్టించుకోకుండా క్రీడలపై అభిమానం పెంచుకోవాలని సూచించారు. నిత్యం పుస్తకాలు, కంప్యూటర్, సెల్‌ఫోన్లలో మునిగిపోకుండా ఓ గంట మైదానానికి వచ్చి ఆటలాడుకోవాలని సూచించారు. పోటీల్లో ప్రతిభ కనబరచిన వారికి బహుమతులు అందించారు.

మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్‌ను సత్కరిస్తున్న మహిళ సంఘాల ప్రతినిధులు

వారంలో 'గృహలక్ష్మి' కటాక్షం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అమలులోకి తెచ్చిన 'గృహలక్ష్మి' పథకం సాయంతో వారి ఖాతాల్లో నెలనెలా వేస్తున్న రూ.2 వేలను వారంలోగా జమ చేస్తామని రాష్ట్ర స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్ భరోసా ఇచ్చారు. బెంగళూరు శివార్లలోని దేవనహళ్లిలో గ్రామీణ జిల్లా పంచాయతీ, స్త్రీశిశు సంక్షేమ శాఖ శనివారం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బెంగళూరు గ్రామీణ జిల్లాలో 130 అంగన్‌వాడీ కేంద్ర భవనాలు నిర్మించేందుకు రూ.5 కోట్లు విడుదల చేస్తామన్నారు. సమగ్ర శిశు అభివృద్ధి పథకాలు అమలులోకి వచ్చి అర్ధ శతాబ్దం పూర్తయిన సందర్భంగా బెంగళూరులో ఈనెల 28న ప్రత్యేక సంబరాలు నిర్వహిస్తామని వివరించారు. ఆ కార్యక్రమంలో అక్కపడె, గృహలక్ష్మి బ్యాంకు పథకాలను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి కె.హెచ్.మునియప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రధానికి సిద్ధు లేఖ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : మొక్కజొన్న, పెసలు సాగుదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శనివారం ఓ లేఖ రాశారు. మొక్కజొన్న దిగుమతులను నిలిపివేయాలని ప్రతిపాదించారు. ఈ పంటలకు సరైన మద్దతు ధర లేక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని వివరించారు. కర్ణాటకలో ఖరీఫ్‌లో 17.94 లక్షల హెక్టార్లలో మొక్కజొన్న, 4.16 లక్షల హెక్టార్లలో పెసలు సాగు చేశారని వెల్లడించారు. 54.74 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న, 19.83 లక్షల మెట్రిక్ టన్నుల పెసలు రైతుల ఇళ్లకు చేరాయన్నారు. వాటికి మద్దతు ధర కల్పించాలని లేఖలో కోరారు.

చలిపులి భయంతో వణుకు

తుమకూరు జిల్లా కొరటగెరె సమీపాన ముసురుకున్న మంచుదుప్పటి

బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే : రాష్ట్రాన్ని చలిపులి వెంటాడుతోంది. కల్యాణ కర్ణాటకలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రత్తలు బాగా పడిపోగా. . బెంగళూరు చుట్టుపక్కల జనం నిత్యం ఉదయం- సాయంత్ర వేళల్లో వణుకుడే వణుకుడు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో ఇది మరింత ఎక్కువైంది. శనివారం ఉదయం బెంగళూరు వాతావరణంలో విపరీతమైన మార్పు వచ్చింది. మబ్బులతో కూడిన వాతావరణం ఏర్పడి.. కొద్దిసేపు వర్షం కురిసింది. చల్లి తీవ్రతకు ఎక్కువమంది ఇళ్లకే పరిమితమయ్యారు. నగరంలో పగటి ఉష్ణోగ్రత 28 డిగ్రీలు, రాత్రి 19 డిగ్రీలుగా నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది కొన్ని చోట్ల 17 డిగ్రీల కనిష్ఠానికీ పడిపోయినట్లు సమాచారం. రానున్న 24 గంటల్లో ఉడుపి, దక్షిణ కన్నడ, కోలారు, చిక్కబళ్లాపుర, చామరాజనగర, బెంగళూరు గ్రామీణ, బెంగళూరు నగర, రామనగర, మండ్య, మైసూరు, కొడగు, తుమకూరు జిల్లాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశాలు ఉన్నట్లు అధికారులు వివరించారు.

బెంగళూరు గాంధీనగర్లో చలి నుంచి కాపాడేందుకు ఉపకరించే దుస్తుల వ్యాపారం జోరు

నూతన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న శ్రమజీవులు

ఉద్యమించిన కార్మికలోకం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన నాలుగు కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తూ బెంగళూరు స్వాతంత్ర్య ఉద్యానవనంలో ఏఐయూటీయూసీ నేతృత్వంలో కార్మికులు శనివారం ధర్నాకు దిగారు. ఆ చట్టాలు కార్మికులకు ఉరి వేసినట్లుగా మారాయని కార్మిక నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. బడుగు కార్మికులకున్న కనీస హక్కులనూ ఈ చట్టాలు కాలరాస్తాయని, సంక్షేమ పథకాలు హరించుకుపోతాయని, పోరాడే హక్కు లేకుండా కుట్ర పన్నారని మండిపడ్డారు. ఆ చట్టాలను తక్షణం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్ దంపతుల అరెస్ట్

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : హైదరబాద్‌లో రూ.23 కోట్లు మోసగించి పరారవుతున్న నిందితులు సతీశ్ ఉప్పలపతి- శిల్పా బండా అనే నిందితులను కర్ణాటక రాష్ట్రం ధార్వాడలో పోలీసులు అరెస్టు చేసి హైదరాబాద్ క్రైం బ్రాంచ్ పోలీసులకు అప్పగించారు. నిందితులు హైదరాబాద్‌లో వివిధ వర్గాల ప్రజల నుంచి రూ.23 కోట్లు వసూలు చేసి మోసగించారని కేసు నమోదైంది. అక్కడ పోలీసుల చేతికి చిక్కకుండా వివిధ రాష్ట్రాల్లో తిరుగుతూ ధార్వాడలో తలదాచుకున్నారని జిల్లా ఎస్పీ గుంజన్ ఆర్య శనివారం ఇక్కడ విలేకరులకు వివరించారు. ఆ ఇద్దరూ జాతీయ రహదారి మీదుగా కారులో బెళగావి జిల్లా రాయదుర్గ వైపు వెళుతున్న సమాచారం రావడంతో దాడిచేసి, అదుపులోకి తీసుకున్నాక హైదరాబాద్ పోలీసులకు అప్పగించామన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

బన్నేరుఘట్ట.. వన్యజీవుల పుట్ట!

ఉద్యానవనంలో ఏనుగుల సంతతి అంతకంతకూ వృద్ధి

అరుదైన ముచ్చుకోతి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : అటు చూస్తే పచ్చని కోనలు.. ఇటు చూస్తే గలగలపారే సెలయేళ్లు.. వాటి మధ్య పరుగులు తీసే వన్యజీవులు.. ఈ సుందర దృశ్యాలకు పెట్టింది పేరు.. బెంగళూరు సమీప బన్నేరుఘట్ట జైవిక ఉద్యానవనం! ఇక్కడ అరుదైన వన్యజీవుల సంతానోత్పత్తి దినదినాభివృద్ధి చెందడానికి అటవీ, పశుసంవర్ధక శాఖాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ వనసీమంలో పులి, సింహాలు, పక్షుల సంతానోత్పత్తి విస్తరించినట్లు నిపుణులు గుర్తించారు. 'అరణ్య' అనే పులి రెండు ఆరోగ్యకరమైన పులి పిల్లలకు ఇటీవలే జన్మనిచ్చింది. అవి ఆరోగ్యంగా ఉన్నాయని అధికారులు వివరించారు. 'సావిత్రి' అనే సింహం మూడు పిల్లలు, సానియా అనే తెల్లపులి ఓ బిడ్డకు జన్మనిచ్చింది. వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. రెండునెలల కిందటే ఇక్కడి అడవి దున్నలు ఆరు దూడలు ఈనాయి. ఇక్కడి రామచిలుకలు దేశంలోనే అరుదని చెబుతారు. ఇక్కడ వీటి సంఖ్య 17కు చేరుకుంది. 'బెళగావి' వన్యధామంలో కృష్ణజింకలు మృత్యువాత పడుతున్న నేపథ్యంలో ఇక్కడ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వన్యజీవులకు అంటువ్యాధులు సోకకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఇటీవల పులి సఫారీకి వెళ్లిన ఓ మహిళ చేతిని బోనులోని పులి కొరికింది. దీంతో అధికారులు మరింత సురక్షితమైన చర్యలు చేపట్టారు. వాటిని చూసే సమయంలో సందర్శకులు అప్రమత్తంగా మసలేలా హెచ్చరిక పలకాలు అమర్చారు. బెంగళూరు సందర్శించే పర్యాటకులు ఒకరోజు వీక్షణకు బన్నేరుఘట్ట చక్కని విడిది!

ప్రత్యేక వలయంలో సింహం పిల్లల సందడే సందడి

వారాంతాల్లో.. రారమ్మని పిలిచే బన్నేరుఘట్ట ఉద్యానవనం

తెల్లసింహం సంతానం.. చూడాలంటే బన్నేరుఘట్ట వెళ్లాల్సిందే

విమానాశ్రయ ప్రగతి.. ఆకాశమంత!

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : బెంగళూరు కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం మరోసారి అంతర్జాతీయ విమానాశ్రయ మండలి (ఈసీఐ) పురస్కారాన్ని దక్కించుకుంది. విమానాశ్రయ అనుబంధ రెండో టెర్మినల్ పరిధిలో ప్రయాణికుల భద్రత, సౌకర్యాల కల్పనకు మెచ్చిన మండలి అధికారులు ఈ పురస్కారాన్ని ప్రకటించారు. విమానం దిగిన ప్రయాణికులు ఇళ్లకు చేరేందుకు రవాణా వ్యవస్థ కల్పించడం మన్ననలకు పాత్రమైంది. పర్యావరణ రక్షణకు ఉపకరించేలా వెదురు సాయంతో ఆ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే గాక.. నిర్వహణలోనూ ప్రత్యేకతలు కనబరచడం ప్రస్తావనార్హం. విదేశీయులూ అత్యధికంగా రెండో టెర్మినల్‌ను సందర్శిస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. శుద్ధీకరించిన మురుగునీటి సద్వినియోగం, వాన నీటి సంరక్షణ చర్యలు, ఆ జలాలతోనే రన్‌వే, విమానాల శుభ్రతకు ఏర్పాటు చేయడం గమనార్హం. ఇటు పర్యాటక సేవలు.. అటు విమానాశ్రయ నిర్వహణ అంతర్జాతీయంగా గుర్తింపునకు నోచుకోవడం మా బాధ్యతలను పెంచేవేనని బీకేఐఏ అధికారులు వివరించారు.

అంతర్జాతీయ విమానాశ్రయం

వెదురుతో అలంకరించిన రెండో టెర్మినల్

నోరుజారిన ఫలితం.. ఆ భర్తకు కటకటాలే

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : పథకం ప్రకారం.. ఏడేళ్ల కింట చోటుచేసుకున్న ఓ హత్య రహస్యాన్ని కలబురగి పోలీసులు ఛేదించారు. భార్య శాంతాబాయిని హత్య చేసిన ఆరోపణలపై ఆమె భర్త బీరప్పను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. తన భార్య శాంతాబాయి అనారోగ్యంతో మృతి చెందినట్లు పోలీసులు, ప్రజలను అప్పట్లో నమ్మించి అంత్యక్రియాలు నిర్వహించారు. ఇటీవల బీరప్ప ఓ వ్యక్తితో ఫోన్లో మాట్లాడుతూ శాంతాబాయిని నేనే చంపా'నంటూ వాగాడట. ఆ వివరాలను అవతలివ్యక్తి రికార్డు చేసుకుని పోలీసులకు సమాచారం అందించడంతో వ్యవహారం బెడిసి కొట్టి.. నిందితుడు కటకటాల వెనక్కి చేరాడు.

మొక్కజొన్న రైతులకు బొమ్మై మద్దతు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా రైతులు శనివారం ఆందోళనలకు దిగారు. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, దళిత, కన్నడసంఘాలు సభ్యులు పోరాటానికి మద్దతు ప్రకటించారు. ముండగెరి- లక్ష్మేశ్వర, శిరహట్టి రైతులు చేస్తున్న ధర్నా ప్రదేశాన్ని మాజీ ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మై సందర్శించారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పండించిన మొక్కజొన్న మద్దతు ధర లేక పోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు వచ్చినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకోవాలని పట్టుబట్టారు. ఈ విషయంపైనే ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఓ లేఖ రాసినట్లు బొమ్మై తెలిపారు. అవసరమైతే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రినీ కలిసి చర్చిస్తానని హామీనిచ్చారు.

ధర్నా చేస్తున్న రైతులకు మద్దతు ప్రకటించిన బసవరాజ బొమ్మై తదితరులు

హళె దరోజిలో కోతుల బెడద

కంప్లి, న్యూస్‌టుడే: సమీప హళె దరోజిలో ఇటీవల కోతుల బెడద అధికమైంది. పదుల సంఖ్యలో కోతుల దండు గ్రామంలో తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఇళ్ల ఆవరణలో ఉన్న ధాన్యం గింజలను తినడమే గాక చెల్లాచెదరు చేస్తున్నాయి. ఇళ్లలోకి సైతం చొరబడి వస్తువలను పాడు చేస్తున్నాయి. పిల్లలు, పెద్దలు సైతం భయపడుతున్నారు. గ్రామంలోని కోతుల దండును అటవీ ప్రాంతానికి తరలించాలని గ్రామ పంచాయతీ, అటవీ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా వాటిని తరలించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

గ్రామంలో ఇళ్ల వద్ద కోతులు

రాజధానికి కదిలొచ్చిన మత్స్య వైభవం

ఎన్నెన్నో రంగుల చేపలు.. చూడబోతే బోలెడు సరదాలు

ఎంత పెద్ద మేలుజాతి చేపలో కదా..

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : అనేకానేక రంగుల చేపలు, ఎన్నెన్నో జలచరాలు ఆ మత్స్యమేళాలో యువతను మురిపించాయి. బెంగళూరు నగరంలోని హెబ్బాళలో విస్తరించిన పశు వైద్యవిద్యాలయం ఆవరణలో ఈ మేళా శనివారం ప్రారంభమైంది. ప్రదర్శన తిలకించేందుకు యువతరం ప్రతినిధులే ఎక్కువగా తరలివచ్చారు. చేపల పెంపకానికి ఆసక్తి చూపే వారు ఎక్కువగా విచ్చేసి.. వివరాలు తెలుసుకున్నారు. ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇళ్లలో గాజు కుండీల్లో పెంచుకునే రకం చేపలు చూడటానికి ఆసక్తి చూపారు. జల సొరంగంలో విహరిస్తూ వాటిని చూడటం ఓ మధురానుభూతే. సముద్రం, చెరువులు, నదులు, బావుల్లో పెరిగే వివిధ జాతుల జలచరాలనూ చూసి ఆనందించడం సందర్శకుల వంతు. చేపలతో పాటు నత్తలు, రొయ్యలు.. ఇంకా ఎన్నెన్నో చూడొచ్చు. ఈ ప్రదర్శన ఆదివారం ఉదయం పదిగంటల నుంచి సాయంత్రం ఐదుగంటల దాకా.. కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

చేపల సొరంగం.. ప్రవేశ మార్గం ఇదిగో..

వివిధ రకాల చేపలను తిలకిస్తున్న యువతులు

నైపుణ్యాలే భవిష్యత్తుకు బాటలు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: విద్యార్థులు నైపుణ్యాలను అందిపుచ్చుకుంటేనే భవిష్యత్‌కు బాటలు వేసుకునేందుకు సాధ్య పడుతుందని ధర్మస్థల గ్రామీణ అభివృద్ధి సంస్థ తాలూకా యోజనాధికారి సుధీర్ హంగళూరు పేర్కొన్నారు. ముద్దటనూరు ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన స్వాస్థ, సంకల్పం కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాల నుంచి కళాశాల స్థాయి వరకు ఆధునిక విషయాలు, మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యంతో ముందుకు సాగడం వల్ల ఉద్యోగ, వ్యాపార రంగాల్లో రాణించేందుకు దోహద పడుతుందన్నారు. ఇప్పటి నుంచి చరవాణులు, టీవీలు తదితరాల నుంచి అవసరమైన విషయాలను మాత్రమే తెలుసుకోవాలి. నిత్యం వాటితో సమయం వృథా చేసుకోకూడదని సూచించారు. సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న సుధీర్ హంగళూరు

ఉద్యోగాల పేరుతో నిలువునా మోసం

బెంగళూరు (ఆడుగోడి): ఇంట్లో కూర్చుని ఆన్‌లైన్ ద్వారా పార్ట్ టైమ్ ఉద్యోగం పేరుతో నిరుద్యోగులను మోసగిస్తున్న రోహన్‌తాండేల, తేజస్ అనే నిందితులపై కార్వార పోలీసులు శనివారం కేసు నమోదు చేసుకున్నారు. ఉద్యోగం ఇప్పిస్తానని ఓమహిళ వద్ద రూ. 10.98 లక్షల నగదు తీసుకుని నిందితులు మోసగించారని గుర్తించారు. ఎన్ని నెలలు గడిచినా ఉద్యోగం ఇప్పించక పోవడంతో బాధితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసుదర్యాప్తులో ఉంది.

నేటి నుంచి పోలీస్ క్రీడాకూట

రాయచూరు: జిల్లా పోలీస్ క్రీడాకూట పోటీలు ఈ నెల 23న ప్రారంభమై.. 25వ తేది వరకు కొనసాగుతాయి. పోలీస్ కవాతు మైదానంలో ఉదయం 8 గంటలకు జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్ కాందూ పోటీలను ప్రారంభిస్తారు. ఎస్పీ పుట్టమాదయ్య అధ్యక్షత వహిస్తారు. చివరి రోజు సాయంత్రం ముగింపు కార్యక్రమానికి బళ్లారి వలయ ఐజీపీ వర్తికా కటియార్ హాజరవుతారని ఒక ప్రకటనలో వెల్లడించారు.

సేవా కార్యక్రమాల్లో మంత్రి అభిమానులు

కారటగి, న్యూస్‌టుడే: రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే పుట్టినరోజును పురస్కరించుకుని కారటగి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన అభిమానులు శనివారం రక్త దానం చేశారు. నాయకుడు మల్లికార్జున తొండిహాళ నేతృత్వంలో 101 మంది రక్తదానం చేశారు. అంతకుముందు ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ప్రియాంక్ ఖర్గే మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. నాయకులు శివారెడ్డి నాయక్, కె.సిద్దన గౌడ, శరణే గౌడ మాలిపాటిల్, మహ్మద్ రఫీ, గంగాధర గౌడ, అయ్యప్ప ఉప్పార, మరిస్వామి బరగూరు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న అభిమానులు

మండుతున్న కోడిగుడ్ల ధరలు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : కార్తికం ముగిసిన వెంటనే కోడిగుడ్ల ధరలకు రెక్కలు వచ్చాయి. టోకు ధర రూ.7.20కు చేరుకోగా, చిల్లర ధర రూ.8కి పెరిగింది. మంగళవారం టోకు ధర రూ.7 ఉండగా, శుక్రవారానికి 20 పైసలు పెంచేశారు. నూతన సంవత్సరం, క్రిస్మస్ సమయానికి ఆశించిన స్థాయిలో గుడ్ల సరఫరా లేకపోతే ధర మరింత పెరిగే అవకాశం ఉంది. అంగన్‌వాడీలు, పాఠశాలలకు ఎక్కువ మొత్తంలో గుడ్ల సరఫరా కొనసాగుతున్న క్రమంలో మార్కెట్‌లో డిమాండ్ పెరిగింది. గత 40 ఏళ్లలో మొదటిసారి గుడ్లకు ఈ స్థాయిలో డిమాండ్ వచ్చిందని సరఫరాదారులు, వ్యాపారులు హర్షాన్ని వ్యక్తం చేశారు.



'వ్యవసాయంపై పట్టు సాధించాలి'

రాయచూరు, న్యూస్‌టుడే : వ్యవసాయానికి సంబంధించిన జ్ఞానాన్ని వృద్ధి చేసుకోవాలని, నైపుణ్యంతో పట్టు సాధించాలని రాష్ట్ర పర్యావరణ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. రాయచూరు వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయం 17వ సంస్థాపన దినోత్సవాన్ని శనివారం ప్రేక్షక సభా భవనంలో శ్రీనివాసులు ప్రారంభించి మాట్లాడారు. కీలకమైన సేద్య రంగంలో సేవలందించేందుకు వ్యవసాయ కోర్సులను ఎంచుకోవడం అభినందనీయమన్నారు. పాఠ్య పుస్తకాలు, ప్రయోగశాలలకే పరిమితం కాకుండా.. పొలాల్లోకి వెళ్లి క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేస్తే ఎన్నో విషయాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు.

కబ్బన్ ఉద్యానంలో పూలపండగ!

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : లాల్‌బాగ్ తరహాలో కబ్బన్ ఉద్యానవనంలోనూ ఈ నెల 27 నుంచి ఫల, పుష్ప ప్రదర్శన నిర్వహిస్తామని ఉద్యానవన శాఖ అధికారులు వెల్లడించారు. కర్ణాటక రాజ్యోత్సవ వేడుకలు, ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వస్తున్న పర్యాటకులను దృష్టిలో ఉంచుకుని మొదటిసారిగా 11 రోజుల పాటు ఫల పుష్ప ప్రదర్శనను నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రదర్శనలో 25 వేల పూల కుండీలను బాలభవన్, జయచామరాజేంద్ర ప్రతిమ, బ్యాండ్ స్టాండ్ల వద్ద అమర్చుతామని చెప్పారు. డిసెంబరు 8 వరకు ఉదయం 6 నుంచి సాయంత్రం 7 గంటల వరకు కొనసాగే ప్రదర్శన వీక్షించేందుకు పెద్దలకు రూ.50, బాలలకు రూ.10 టికెట్టు ధరగా నిర్ణయించారు. దేశ, విదేశాల నుంచి వివిధ రకాల పుష్పాలను ఈ ప్రదర్శన కోసం తీసుకువచ్చారు. గత ఏడాది కబ్బన్ ఉద్యానవనం ఆవరణలోని బాలభవన్‌లో మూడు రోజుల పాటు పుష్ప ప్రదర్శన నిర్వహించారు. దానికి వచ్చిన స్పందనను దృష్టిలో ఉంచుకుని, ఈ ఏడాది భారీ స్థాయిలో ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నామని ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు.

బంగారు వ్యాపారి దోపిడీ

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : చామరాజనగర జిల్లా గుండ్లపేట సమీపంలో దోపిడీ ముఠా మోతిలాల్ అనే బంగారు వ్యాపారిని అడ్డగించి, కొన్ని బంగారు నగలు, నగదు దోచుకుని పరారైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుందని అధికారులు ధ్రువీకరించారు. బండిపుర అటవీ ప్రాంతంలో వెళుతున్న వాహనాన్ని నిలిపి, అందులోని వ్యాపారిని బెదిరించి నగదు, నగలు దోచుకుని పరారైనట్లు గుండ్లుపేట పోలీసులకు ఫిర్యాదు అందింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

భాజపా నాయకుడి అరెస్టు

కలబురగి, న్యూస్‌టుడే : భాజపా నాయకుడు మణికంఠ రాఠోడ్‌ను నెలోగి ఠాణా పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. నాటు ఔషధాలను ఇస్తున్న రషీద్ మత్యా అనే వ్యక్తిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నారాయణపుర గ్రామంలో రాఠోడ్ ఆందోళనకు దిగి రషీద్, అతని అనుచరులపై దాడికి యత్నించాడు. తనపై హత్యాయత్నం జరిగిందని రషీద్ ఇచ్చిన ఫిర్యాదుతో మశాళ గ్రామంలో ఉన్న మణికంఠ రాఠోడ్‌ను గురువారం అర్ధరాత్రి దాటిన అనంతరం అరెస్టు చేశారు.

హోంగార్డు క్రీడల విజేత బళ్లారి

బళ్లారి, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి హోంగార్డు క్రీడా పోటీల్లో బళ్లారి జిల్లా జట్టు ఛాంపియన్ షిప్ సాధించింది. ఈ నెల 21న బెంగళూరు ముండ్కూర్ శిక్షణ అకాడమీ క్రీడామైదానంలో జరిగిన పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల నుంచి జట్లు పాల్గొన్నాయి. ఈశాన్య విభాగం నుంచి 65 మంది హోంగార్డులు పోటీల్లో పాల్గొన్నారు. 100, 400, 800 మీటర్ల పరుగు పందెంతో పాటు లాంగ్‌జంప్, హైజంప్, ప్రథమచికిత్స విభాగం, అగ్నిప్రమాదాలు నియంత్రణ, రైఫిల్‌డ్రిల్, రక్షణ రైఫిల్, షూటింగ్ పోటీల్లో ప్రతిభ చూపారు. పురుషులు, మహిళల విభాగాల నుంచి రైఫిల్‌డ్రిల్, రక్షణ, ప్రథమ చికిత్స పోటీల్లో పాల్గొని అత్యధిక పాయింట్లు సాధించిన ఈశాన్య విభాగానికి చెందిన బళ్లారి హోంగార్డుల జట్టు ఛాంపియన్‌గా నిలిచి కప్ కైవసం చేసుకుంది. కమాండర్ ఎమ్మిగనూరు శేఖర్ బాబు ఛాంపియన్‌షిప్ కప్‌ను అందుకున్నారు.

కప్ అందుకుంటున్న బళ్లారి హోంగార్డ్ కమాండర్ ఎమ్మిగనూరు శేఖర్‌బాబు

ట్రాక్టర్ ఢీకొని యువకుల దుర్మరణం

చెళ్లకెర(చిత్రదుర్గం) : చిత్రదుర్గం-చెళ్లకెర రహదారిలో హొస కల్లహళ్లి వద్ద రహదారి పక్కన నిలబడిన ట్రాక్టర్‌ను వెనుక వైపు నుంచి వేగంగా దూసుకొచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొనడంతో దానిపై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఈ దుర్ఘటన శుక్రవారం రాత్రి జరిగిందని పోలీసు అధికారులు తెలిపారు. శనివారం వారు తెలిపిన వివరాల మేరకు మృతులను చెళ్లకెర తాలూకా జోడిచిక్కేనహళ్లి గ్రామానికి చెందిన హరీశ్ (28), మనోజ్(26)లుగా గుర్తించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారు.

వేర్వేరు ప్రమాదాలో ఇద్దరి మృతి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో చోటుచేసుకున్న రోడ్డుప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం చెందారు. మడివాళ సంచార పోలీసు ఠాణా పరిధిలో శనివారం తెల్లవారుజామున ఓ ద్విచక్రవాహనం ముందు వెళుతున్న సరకు రవాణా వాహనాన్ని ఢీకొనటంతో ఎలక్ట్రానిక్‌సిటీ నివాసి- సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అక్షయ్ (27) మృతి చెందారు. తెల్లవారు జామున 3.30 గంటలకు ఈ సంఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

★ పీణ్యా దాసరహళ్లి మెట్రోస్టేషన్ సమీపాన రహదారి దాటుతున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనటంతో ఫణికర్ మోసెస్(83) అనే వృద్ధుడు అక్కడికక్కడే మరణించారు. శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం అనంతరం ఆ వాహనం ఆపకుండా వెళ్లిపోవడంతో పోలీసులు గాలింపు చేపట్టారు.

భక్తదండు

కన్నడనాట ఆ చివర ఉన్న బీదర్ నుంచి శబరిమల యాత్రకు భక్తదండు కదిలింది. వీరంతా కాలినడకన కొండకు పయనం కావడం ప్రస్తావనార్హం. ఆ బృంద సభ్యులు కొందరు చిక్కమగళూరు సమీప కడూరు వద్ద శనివారం ఇలా ముందుకు సాగుతూ కనిపించారు.

-న్యూస్‌టుడే, చిక్కమగళూరు

ప్రగతి చక్రాలకు పురస్కారాల దండ

బెంగళూరు (యశ్వంతపుర): కర్ణాటక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (కేఎస్ ఆర్టీసీ) వివిధాంశాల్లో ప్రగతి సాధించి చక్కని గుర్తింపునకు నోచుకుంది. అపెక్స్ ఇండియా భద్రత, నాణ్యత ఎక్సలెన్స్-2025 పురస్కారాలను అందుకుంది. రాజస్థాన్ ఉదయపురలో ఇటీవల నిర్వహించిన ఓ జాతీయ స్థాయి వేదికపై పురస్కారాలను సంస్థ ప్రధాన భద్రతాధికారి జి.ఎస్.లింగరాజు అందుకున్నారు. ఆర్టీసీలో 2600 ఉద్యోగాల నియామకాల్లో పారదర్శకత అమలు చేసినందుకు రెండు పురస్కారాలు దక్కినట్లు ఆ అధికారి శనివారం ఇక్కడ వివరించారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఎవరైనా ప్రలోభాలు పెడితే నిరుద్యోగులు విశ్వసించరాదని సూచించారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 9440172901.

2022 September Model 12 Nos Bolero Neos, 01 No. Scorpi, 02 Nos Tata Electric Cars for Sale M: 92931 07575, 7386109141.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech Pvt Ltd. Franchise Offer: ✆ 5L/ Dist & Investors/ Partners Welcome, Grow with Us: 9908981464

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతినెల అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్ ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లకు, ఇంటి వంట, బెడ్‌సైడ్ వర్కర్లు కలరు. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

కొనుటకు, అమ్ముటకు: వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలు, ఇండ్లు, ఫ్లాట్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌హౌస్‌లు. కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

JOBS

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

TVS మోటార్స్ ఆఫ్ AP & TG వారికి అనుభవం కలిగిన సేల్స్ & సర్వీస్‌లో వివిధ పోస్ట్‌లకు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి ఆహ్వానం. మీ సమీప TVS షోరూమ్‌లో జాయిన్ అవ్వండి: 7418699978 (AP), 7418477742 (TG)

తిరుపతిలోని ప్రముఖ హోంస్టే నందు పనిచేయుటకు డ్రైవర్, సూపర్‌వైజర్ కావలెను. Sal: 15000. భోజన వసతి సౌకర్యం కలదు. ✆ 96763 16441.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయుటకు ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, వేదపండితులు కావలెను. బిల్డింగ్ సూపర్‌వైజర్‌కు జీతం, భోజన వసతి కలదు. ✆ 9866252220

ఆఫీసులో కం హెల్పర్ గత 40ఏళ్లు నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛందసంస్థలో పనిచేయుటకు 45 సం॥లోపు 10th P/F. ✆ 9676116243

FACULTY/ TEACHERS

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ప్రచురించేముందు తగిన రీతిలో స్క్రూటినీ చేసి ప్రచురిస్తున్నాం. అయినప్పటికీ ప్రకటనకర్తల విషయాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు. వాణిజ్య ప్రకటనల నిజానిజాలు తెలుసుకొని పాఠకులు తగిన జాగ్రత్తలు తీసుకోవలసిందిగా మనవి.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగళూరు : 9121167527

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

దేవాలయాల్లో దీపాల శోభ

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: పట్టణంలోని దేవాలయాలు కార్తీక దీపోత్సవాలతో కళకళ్లాడాయి. చివరి రోజు శుక్రవారం మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వచ్చి పూజల్లో పాల్గొన్నారు. రాత్రి స్థానిక మలేనాడు చౌడేశ్వరి, బరేగేరమ్మ, తిప్పనఘట్టమ్మ, ఉత్సవాంబ తదితర దేవాలయాలలో వందల దీపాలను వెలిగించి ఘనంగా దీపారాధన చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తడంతో దేవాలయాలన్నీ కిటకిటలాడాయి.

← మలేనాడు చౌడేశ్వరి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

రహదారుల అభివృద్ధికి రూ.1.80 కోట్ల మంజూరు

చెళ్లకెర (చిత్రదుర్గం): మొలకాల్మూరు తాలూకాలో వెనుకబడిన ప్రాంతాలయిన హీరేహళ్లి, ఆమకుంది తదితర గ్రామాల రహదారి అభివృద్ధికి రూ.1.80 కోట్లు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే గోపాలకృష్ణ పేర్కొన్నారు. శనివారం ఆయన హీరేహళ్లి వద్ద రోడ్డు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి మాట్లాడారు. తాలూకాలో చెరువుల అభివృద్ధి, రహదారుల ఉన్నతీకరణ, పాఠశాలల గదుల నిర్మాణానికి ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు.

హీరేహళ్లి వద్ద భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే గోపాలకృష్ణ

ఆంజనేయ ఆలయానికి ప్రభావళి

కారటగి, న్యూస్‌టుడే: శరణ బసవేశ్వర కల్యాణ మండప ఆవరణలోని ఆంజనేయ స్వామి ఆలయానికి ఏకదంత యువ సేన సభ్యులు శనివారం ఇత్తడి ప్రభావళిని సమర్పించారు. నవలి మార్గంలోని కరియప్ప ఆలయంలో పూజలు నిర్వహించి మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా ఆంజనేయ స్వామి ఆలయానికి చేర్చారు. ఆలయ అర్చకుడు ముత్తయ్య స్వామి హిరేమఠ పూజలు నిర్వహించి ప్రభావళిని స్వీకరించారు.

ఊరేగింపులో పాల్గొన్న ఏకదంత యువ సేన సభ్యులు

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

సిరివార, (మాన్వి) : గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే పుట్టిన రోజు, రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాన్వి తాలూకా జానేకల్ గ్రామానికి చెందిన శివరాజ్ జానేకల్ సోదరుల ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేశారు. తాలూకాలోని పాఠశాలలకు వెళ్లి రాత పుస్తకాలు, పెన్నులు ఇతర సామగ్రి అందించారు. పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రముఖులు బసవరాజప్పగౌడ, నీలప్పగౌడ, చన్నప్ప, జలాలుద్దీన్, రంగనాథ్, మహేష్, ఉమాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేస్తున్న జానేకల్ సోదరులు

పురస్కార గ్రహీతకు సన్మానం

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా సహకార పురస్కారం అందుకున్న జనతా బజార్ మాజీ అధ్యక్షుడు నీలకంఠప్పను రైల్వే క్రియా సమితి అధ్యక్షుడు కె.ఎం. మహేశ్వరస్వామి నేతృత్వంలో సన్మానించి, అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గౌరి శంకరస్వామి, కొట్రేశ్‌స్వామి, యర్రిస్వామి, గంగావతి వీరేశ్, హొన్ననగౌడ, చంద్రశేఖర్ గౌడ, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

నీలకంఠప్పను సత్కరిస్తున్న రైల్వే క్రియా సమితి సభ్యులు

రవాణాశాఖ జరిమానాల తగ్గింపు

హొసపేటె, న్యూస్‌టుడే: రవాణాశాఖ(ఆర్టీవో)కు చెల్లించాల్సిన జరిమానాల్లో 50శాతం తగ్గింపు ఇస్తున్నట్లు హొసపేటె విభాగం ప్రాంతీయ రవాణా అధికారి కె.దామోదర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1991-92 నుంచి 2019-20 వరకు దాఖలైన కేసులు, వాటికి విధించిన జరిమానాలను సగం తగ్గించామని తెలిపారు. వచ్చే నెల 12 వరకు మాత్రమే ఈ మినహాయింపు వర్తించనుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కిద్వాయి తరహాలో.. చికిత్సలే తరువాయి

● ఆధునిక క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం ● రూ.300 కోట్లతో 200 పడకలు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి వైద్య కళాశాల పరిశోధన కేంద్రం మరో మైలురాయి చేరింది. కర్ణాటక గని పర్యావరణ పునరుద్ధరణ సంస్థ(కె.ఎం.ఇ.ఆర్.సి) నిధుల్లో రూ.300 కోట్లతో 200 పడకల క్యాన్సర్ ఆసుపత్రిని నిర్మించనున్నారు. ఈ ఆసుపత్రి కేవలం బళ్లారి జిల్లా ప్రజలకే పరిమితం కాకుండా ఉత్తర కర్ణాటక క్యాన్సర్ రోగుల పాలిట వరంగా మారనుంది.

బీఎంసీఆర్‌సీకి రూ.711.02 కోట్ల కేటాయింపు

కర్ణాటక గని పర్యావరణ పునరుద్ధరణ సంస్థ బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రం (బీఎంసీఆర్‌సీ)లో మౌలిక సౌకర్యాలు, కొత్త యూనిట్ల నిర్మాణానికి రూ.711.02 కోట్లు కేటాయించింది. ఈ నిధుల్లో రూ.185 కోట్లతో 560 పడకల ఆసుపత్రి పనులు జరుగుతున్నాయి. కొత్తగా టి.బి.శ్యానిటోరియం ఆసుపత్రి ఆవరణలో విశాలమైన ప్రదేశంలో రూ.300 కోట్లతో 200 పడకల క్యాన్సర్ ఆసుపత్రి నిర్మించాలని బీఎంసీఆర్‌సీ నిర్దేశకులు డా.గంగాధరగౌడ నేతృత్వంలో నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నెల 24న బళ్లారిలో జరిగే కె.ఎం.ఇ.ఆర్.సి.నిధులపై సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం చర్చకు రానుంది.

ధార్వాడ కిమ్స్‌కు జోడీగా..: ఉత్తర కర్ణాటకలోని ధార్వాడలో మాత్రమే కిమ్స్ క్యాన్సర్ ఆసుపత్రి ఉంది. నగరంలోని బీఎంసీఆర్‌సీలో క్యాన్సర్ ఆసుపత్రి ఉన్నా రోగులకు మెరుగైన చికిత్స లభించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. బళ్లారి, విజయనగర, చిత్రదుర్గం, తుమకూరు నాలుగు జిల్లాల్లో గనులు ఉండటంతో

ప్రభుత్వానికి నివేదిక సమర్పించాం

కిద్వాయి తరహాలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మించాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించాం. ప్రస్తుతం బీఎంసీఆర్‌సీ కేటాయింపులకు అదనంగా మరో రూ.300 కోట్లు కేటాయించాలని కోరాం. దీనిపై డీసీతో పాటు కె.ఎం.ఇ.ఆర్.సి ఎం.డి. కూడా సానుకూలంగా ఉన్నారు. ప్రత్యేక నిధులు విడుదల చేయడం ఆలస్యమైనా ఇప్పటికే కేయించిన నిధులతోనే క్యాన్సర్ ఆసుపత్రిని నిర్మిస్తున్నాం. - **డా.గంగాధరగౌడ, బీఎంసీఆర్‌సీ, నిర్దేశకులు, బళ్లారి.**

బీఎంసీఆర్‌సీ ఆసుపత్రి

కర్ణాటక గని పర్యావరణ పునరుద్ధరణ సంస్థ నిధులు సుమారు రూ.31వేల కోట్లకు పైగా నిధులు ఉన్నాయి. ఈ నిధులు గని ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధికి ఖర్చు చేయాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. దీనిలో బళ్లారి, సండూరు తాలూకాల్లో నిధులు ఖర్చు చేయనున్నారు. బళ్లారిలో నూతనంగా నిర్మించే క్యాన్సర్ ఆసుపత్రి బెంగళూరు కిద్వాయి తరహాలో ఉంటుంది. ఉత్తర కర్ణాటక పరిధిలోకి వచ్చే బళ్లారి, విజయనగర, కొప్పళ, రాయచూరు, యాదగిరి, బీదర్, కలబురిగి, విజయపుర, ధార్వాడ తదితర జిల్లాల్లోని క్యాన్సర్ రోగులకు బళ్లారిలో నిర్మించే క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స లభించనుంది.

సమస్యల పరిష్కారంలో సర్కారు విఫలం

మాన్వి, న్యూస్‌టుడే : సరిహద్దు జిల్లాలో కన్నడిగుల సమస్యల్ని పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమయిందని చికల్‌పర్వి రుద్రమునీశ్వర మఠం సదాశివస్వామీజీ పేర్కొన్నారు. విజయ కర్ణాటక రక్షణ వేదిక ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఏపీఎంసీలో నిర్వహించిన కన్నడ రాజ్యోత్సవాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచ ప్రాచీన భాషల్లో కన్నడ ఒకటని, భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. రాష్ట్రంలో రాజ్యోత్సవాలు జరుగుతుండగా బెళగావిలో బ్లాక్ డే ఆచరించటం దురదృష్టకరమన్నారు. దీనికి కారణంగా ప్రభుత్వ నిర్లక్ష్యమేనన్నారు. వేదిక అధ్యక్షుడు ఎం.బి.మహేశ్‌కుమార్, సినీ నటుడు డింగ్రి నరేశ్, జిశాన్ సిద్ధిఖీ, ఆనంద స్వామి తదితరులు మాట్లాడారు. పట్టణంలో కన్నడమాత చిత్ర పటాన్ని ఊరేగించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రముఖులు హరిహరపాటిల్, శరణప్పగౌడ నక్కుంది, హేమరాజేంద్ర, సుబ్రమణ్య, భీమణ్ణ, ఆనందస్వామి, నాగరాజ్‌నాయక్, గిరినాయక్, శేఖరగౌడ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యోత్సవాన్ని ప్రారంభిస్తున్న సదాశివ స్వామీజీ

ఉద్యోగుల మొర ఆలకించరూ!

కారటగి, న్యూస్‌టుడే: వివిధ సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతి ఉద్యోగులు కోరుతున్నారు. ఈ విషయమై కారటగిలో స్థానిక ఎమ్మెల్యే, జిల్లా బాధ్య మంత్రి శివరాజ్ తంగడగి కార్యాలయంలో శనివారం ఆయన ఆప్త కార్యదర్శి ఇనాయత్‌కు వినతిపత్రం సమర్పించారు. పలువురు సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పన్ను వసూలు, నీటి విడుదల, గ్రామ స్వచ్ఛత, కంప్యూటర్ ఆపరేటర్లు తదితర విధులు నిర్వహిస్తున్నాం. కనీస వేతనం లేక కుటుంబ పోషణ భారమవుతోంది. మమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలంటూ వివిధ సమస్యలను విన్నవించారు. డిసెంబరులో జరగనున్న విధాన సభ శీతాకాల సమావేశాల్లో తమ సమస్యలపై చర్చించాలని కోరారు.

మంత్రి కార్యదర్శికి వినతిపత్రం సమర్పిస్తున్న గ్రామ పంచాయతీ ఉద్యోగులు

దిగ్విజయంగా చిగురు సాంస్కృతికోత్సవం

కారటగి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యతో పాటు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని కన్నడ, సంస్కృతి శాఖ జిల్లా సహాయ నిర్దేశకుడు కరుణాకర్ సూచించారు. కారటగి శరణ బసవేశ్వర పాఠశాలలో శనివారం జరిగిన 'చిగురు' బాల ప్రతిభా సాంస్కృతిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు క్రీడలు, సంగీతం, సాహిత్యం తదితర కళల్లో రాణించాలన్నారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కన్నడ రాజ్యోత్సవ పురస్కార గ్రహీత అమర గుండప్ప, జాతీయ యువ పురస్కార గ్రహీత సనా ఇబ్రహీంలను సత్కరించారు. పురసభ అధ్యక్షురాలు ప్రారంభించిన ఈ కార్యక్రమంలో విద్యా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.బి.శెట్టర్, హనుమంతప్ప నాయక్ తొండిహాళ, కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు శరణప్ప కొట్యాళ తదితరులు పాల్గొన్నారు.



మొక్కకు నీరు పోసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పురసభ అధ్యక్షురాలు

తిమ్మక్క సేవలను స్ఫూర్తిగా తీసుకుందాం

రాయచూరు, న్యూస్‌టుడే : వృక్షమాత దివంగత సాలుమరద తిమ్మక్కకు గ్రీన్ రాయచూరు సంస్థ శ్రద్ధాంజలి ఘటించింది. శనివారం ఇక్కడి మాణిక్ ప్రభు అంధ బాలల పాఠశాల ఆవరణలో కార్యదర్శి రాజేంద్రకుమార్ ఆమె చిత్రపటం ముందు మొక్క నాటి నివాళులర్పించారు. చిన్నారులతో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా రాజేంద్ర మాట్లాడుతూ వేలాది మొక్కలు నాటి, పోషించిడం ద్వారా ప్రకృతిని ఎలా సంరక్షించుకోవాలో తిమ్మక్క అందరికీ నేర్పిందని తెలిపారు.

కార్యాలయానికి లుంగీతో రాకూడదు

● రైతును బెదిరించిన విచారణాధికారి

హొసపేటె, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో అక్రమాలు జరిగాయంటూ ఫిర్యాదు ఇవ్వటానికి వెళ్లిన రైతును విచారణాధికారి (అంబుడ్స్‌మన్) తీవ్రంగా అవమానించిన ఘటన తాలూకు వీడియో ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరలయింది. విజయనగర జిల్లా హగరిబొమ్మనహళ్లి తాలూకా వల్లభాపురలో ఈ ఘటన గురువారం చోటుచేసుకుంది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన స్థానికులు అధికారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నేమరాజ్ నాయక్‌కు ఫిర్యాదు చేశారు. వల్లభాపుర పంచాయతీ పరిధిలో చేపట్టిన ఉపాధిహామీ పథకం పనుల్లో అక్రమాలు జరిగాయని షణ్ముకప్ప అనే రైతు పంచాయతీలో ఉన్న అంబుడ్స్‌మన్ మొహ్మద్ యూసుఫ్‌కు ఫిర్యాదు ఇవ్వడానికి లుంగీతో వెళ్లారు. 'కార్యాలయాలకు వచ్చే సమయంలో లుంగీతో రాకూడదని అధికారి బెదిరించాడని ఫిర్యాదుదారు వాపోయారు. 'వేసుకోవటానికి నా వద్ద ట్రౌజర్లు లేవు సార్, మేము రైతులం..మా దుస్తులు ఇలానే ఉంటాయని' రైతు చెప్పినప్పటికీ ఆయన వినిపించుకోలేదు. ఈ ఘటనను కొందరు వీడియోతీసి సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. హగరిబొమ్మనహళ్లి ఎమ్మెల్యే నేమరాజ్‌నాయక్ స్పందింది, ఈ ఘటనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని స్థానికులకు హామీ ఇచ్చారు.

కేంద్ర నిర్ణయంపై నిరసన

బళ్లారి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు కార్మిక చట్టాలు అమలు చేయడాన్ని ఖండిస్తూ సంయుక్త కార్మిక సంఘం ఏఐయూటీయూసీ నేతృత్వంలో శనివారం నగరంలో ఆందోళన నిర్వహించారు. సంఘటన ఉపాధ్యక్షుడు సోమశేఖర్‌గౌడ నేతృత్వంలో సభ్యులు శాంత, సురేశ్, గీత, చేతన్, ఉమాదేవి తదితరులు స్థానిక గడిగి చెన్నప్ప కూడలికి చేరుకుని కేంద్రం తీసుకుని వచ్చిన చట్టాల పత్రాలను దగ్ధం చేసిన నిరసన తెలిపారు. కార్మిక సంఘాలు దేశ వ్యాప్తంగా మొదటి నుంచి ఈ చట్టాలను వ్యతిరేకిస్తున్నా పట్టించుకోకుండా అమలు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు సామాజిక భద్రత, రక్షణ, కనీస వేతనం పేరుతో కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తున్నారు. ఆందోళన నిర్వహించడానికీ అవకాశం లేకుండా చేస్తున్నారని విమర్శించారు.

గడిగి చెన్నప్ప కూడలిలో నిరసన తెలుపుతున్న కార్మిక నేతలు

సీఐటీయూ ఆందోళన

తాజాగా కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు చట్టాలపై కర్ణాటక ప్రాంత రైతు సంఘం తీవ్రంగా నిరసన వ్యక్తం చేసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యు.బసవరాజ, జనవాది మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు చంద్రకుమారి, సి.ఐ.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్యబాబు, సి.ఐ.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లమ్మ, సభ్యులు తిప్పేస్వామి, కిరణకుమారి, ఈరమ్మ, మహంతమ్మ, యర్రిస్వామి తదితర కార్మికులు స్థానిక గడిగి చెన్నప్ప కూడలికి చేరుకొని ఆందోళన చేపట్టారు.

బి.టి.పి.ఎస్ ప్రధాన ద్వారం ముందు నినాదాలిస్తున్న సభ్యులు

బీటీపీఎస్ ఆధ్వర్యంలో..

కుడతిని(బళ్లారి): బి.టి.పి.ఎస్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సభ్యులు శనివారం విద్యుదుత్పత్తి కేంద్రం ప్రధాన ద్వారం ముందు ఆందోళన నిర్వహించి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్మిక సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, సభ్యులు జగదీశ్, అంజినప్ప, ఆనంద్‌కుమార్, సయ్యద్, రుద్రమ్మ, మల్లమ్మ, హుచ్చమ్మ, భాగ్యమ్మ, మల్లమ్మ, పార్వతి, గాదిలింగప్ప తదితరులు పాల్గొని పాల్గొన్నారు. ఈ చట్టాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 26న చలో దిల్లీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బండిని ఢీకొన్న లారీ

● యువకుడి దుర్మరణం.. రెండు ఎద్దులు మృత్యువాత

బళ్లారి: పొలం పనులకు ఎడ్లబండిపై వెళ్తున్న సమయంలో లారీ ఢీకొనడంతో యువకుడు దుర్మరణం చెందగా రెండు ఎడ్లు మృత్యువాత పడ్డాయి. మరో వ్యక్తితో పాటు ఇంకో రెండు ఎద్దులు గాయపడిన ఘటన శుక్రవారం తెల్లవారు జామున బళ్లారి తాలూకాలో జరిగింది. తాలూకా చెరకుంటె గ్రామానికి చెందిన దాదా(25),హొన్నూర సాబ్(41)లు ఎడ్ల బండ్లపై తెల్లవారు జామున 3.30గంటల సమయంలో బొబ్బుకుంట సమీపంలోని నూతన బైపాస్‌పై వెళ్తుండగా లారీ దూసుకువచ్చింది. హొసపేటె నుంచి గుత్తి వైపు వెళ్తున్న లారీ బలంగా ఎడ్లబళ్లను ఢీకొనడంతో ఈ దుర్ఘటన సంభవించింది. ప్రమాదంలో దాదా(25)తో పాటు అతనికి చెందిన రెండు ఎడ్ల ప్రాణాలు పోయాయి. స్థానికులు గాయపడిన హొన్నూసాబ్‌ను బళ్లారి ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

26న రాజ్యాంగ దినోత్సవం

హొసపేటె, న్యూస్‌టుడే: జిల్లా, తాలూకా యంత్రాంగాల ఆధ్వర్యంలో 26న జిల్లా వ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో ఉదయం అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ ప్రతిమలకు మాలార్పణ చేసిన తర్వాత, జిల్లా క్రీడామైదానం వరకు జాగృతి ర్యాలీ నిర్వహిస్తారు. అనంతరం వేదిక కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

క్యాంపులో చోరీ: నిందితుడి పట్టివేత

సింధనూరు, న్యూస్‌టుడే : సింధనూరు తాలూకా కె.హంచినాళ క్యాంపులో గత నెలలో జరిగిన చోరీ కేసులో పోలీసులు నిందితుడిని బంధించారు. ఎస్పీ పుట్టమాదయ్య వెల్లడించిన వివరాలు.. సింధనూరు గ్రామీణ ఠాణా పరిధిలోని సదరు క్యాంపు నివాసి ఎ.నాగేశ్వర రావు అక్టోబరు 29వ తేది ఇంటికి తాళం వేసి, కుటుంబ సభ్యులతో కనకగిరి తాలూకా వడకి గ్రామానికి వెళ్లారు. 31వ తేదీ ఉదయం తిరిగి వచ్చిన వారు తలుపు తెరిచి ఉండడం చూసి దిగ్భ్రాంతికి లోనయ్యారు. బీరువాలోని 52 గ్రాముల బంగారు ఆభరణాలు, వెండి సామగ్రి, రూ.2.55 లక్షలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి ఠాణాలో ఫిర్యాదు చేశారు. పీఎస్సై మౌనేశ్ రాఠోడ్, కానిస్టేబుళ్లు శరణప్ప, గోపాల్, అనిల్‌కుమార్, అమరేగౌడ, హఫిజుల్లా, అశోక్, అజీం పాషా దర్యాప్తు చేపట్టి ఫారూక్ (మెకానిక్, గంగావతి)ను అదుపులోకి తీసుకుని విచారించారు. చోరీ చేసినట్లు ఫారూక్ అంగీకరించాడని ఎస్పీ చెప్పారు. నిందితుడి నుంచి 52 గ్రాముల బంగారు, 360 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

స్వాధీనం చేసుకున్న ఆభరణాలు

పాఠశాల అభివృద్ధికి కృషి

కారటగి, న్యూస్‌టుడే: అందరి సహకారంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని కారటగి తాలూకా తొండిహాళ క్యాంపు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి సమితి నూతన అధ్యక్షుడు బి.రాఘవేంద్ర తెలిపారు. 18 మంది సభ్యుల పాఠశాల అభివృద్ధి సమితి నూతనంగా శనివారం ఏర్పడింది. ఉపాధ్యక్షురాలిగా వీణ బసవరాజ్ గోమర్సి ఎన్నికయ్యారు. క్యాంపు పెద్దలు, యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సన్మానం అందుకుంటున్న నూతన అధ్యక్షుడు రాఘవేంద్ర

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

22-11-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1,623.84	1630.59
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	2,760	3,223
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	6,905	6,461
నీటి నిల్వ (టి.ఎం.సి)	72.763	96.305

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

హరపనహళ్లికి నగరసభ హోదా

హొసపేటె, న్యూస్‌టుడే: విజయనగర జిల్లాలో హొసపేటె తప్పితే రెండో పెద్ద పట్టణం హరపనహళ్లికి నగరసభ హోదా లభించింది. పురసభ నుంచి నగరసభకు వర్గోన్నతి కల్పించినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చాలా ఏళ్ల నుంచి హరపనహళ్లికి నగరసభ హోదా కల్పించాలన్న డిమాండ్ ఉండేది. కాని ప్రస్తుత ఎమ్మెల్యే లతామల్లికార్జున ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చి పని సాధించారు. హరపనహళ్లి పట్టణ పరిధి ప్రస్తుతం 25.36చదరపు కిలోమీటర్లు ఉంది. సుమారు 56వేల జనాభా కలిగిన హరపనహళ్లి ఇంతకు ముందు దావణగెరె జిల్లాలో, తర్వాత బళ్లారి, ప్రస్తుతం విజయనగరలో ఉంది. పట్టణ సరిహద్దుల్లో ఉన్న సమీప గ్రామాలైన దేవర తిమ్మలాపుర, అనంతనహళ్లి, శృంగారతోటలను కలుపుకుని నగరసభ ఏర్పాటు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం పురసభ పరిధిలో 27వార్డులుండగా, పూర్తిస్థాయి నగరసభ ఏర్పాటైన తర్వాత వార్డుల సంఖ్య 35కు చేరుకునే అవకాశం ఉంది. ప్రస్తుత పురసభ పాలక మండలి అధికార వ్యవధి ముగిసింది. రాబోయే ఎన్నికలను నగరసభ హోదాలో నిర్వహిస్తారు. ఈ నెల 24న వర్గోన్నతికి సంబంధించిన సంబరాలు జరుపుకుని, కార్యాలయం నామఫలకాన్ని కూడా నగరసభగా మారుస్తారు. హోదా దక్కడంతో ప్రజలు అభివృద్ధిపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.

హరపనహళ్లి పురసభ కార్యాలయం

గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మాన్వి, న్యూస్‌టుడే : నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సీఐటీయూసీ సంచాలకుడు హెచ్.షర్ఫుద్దీన్ పేర్కొన్నారు. శనివారం తాలూకాలోని పోత్నాళ గ్రామంలో కట్టడ కార్మికుల సంఘాన్ని ప్రారంభించి మాట్లాడారు. యువ కాంగ్రెస్ ప్రముఖుడు ఖాలిద్ ఖాద్రి మాట్లాడుతూ కార్మికులు పంచ గ్యారంటీ పథకాలను వినియోగించుకోవాలన్నారు. కార్మికులు పిల్లలకు ఉత్తమ శిక్షణ ఇప్పించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రముఖులు సతీష్ ఫెర్నాండెజ్, రాజా సుభాష్‌చంద్రనాయక్, చంద్రనాయక్, సత్తార్, షబ్బీర్, చెన్నప్ప, మాంతేశ్‌నాయక్, ఈరణ్ణ, బాషా తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాన్ని ప్రారంభిస్తున్న షర్ఫుద్దీన్, తదితరులు

ఛాంపియన్‌గా నిలిచిన బళ్లారి సిటీ విభాగానికి షీల్డ్ అందజేస్తున్న ఐజీపీ, ఎస్పీ

100 మీటర్ల పరుగులో మహిళా పోలీసులు

పోటాపోటీగా పోలీసు క్రీడలు

బళ్లారి, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ఒత్తిడిని జయించడానికి, మరింత క్రమశిక్షణతో మెలగడానికి క్రీడలు దోహదం చేస్తాయని బళ్లారి పోలీసు విభాగం ఐజీపీ వర్తికా కటియార అన్నారు. పోలీసు వృత్తిలో క్రమశిక్షణ సమయపాలన చాలా ముఖ్యమని క్రీడల ద్వారా అవి పెంపొందుతాయని చెప్పారు. బళ్లారి పోలీస్ విభాగం ఆధ్వర్యంలో జిల్లా క్రీడామైదానంలో నిర్వహించిన పోలీస్ వార్షిక క్రీడల ముగింపు కార్యక్రమం శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐజీపీ క్రీడలు నాయకత్వ ప్రాముఖ్యాన్ని నేర్పుతాయని తెలిపారు. ఈసారి వార్షిక క్రీడలు చాలా చక్కగా జరిగాయన్నారు. గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లా పోలీస్ అధికారి డాక్టర్ శోభారాణి మాట్లాడారు. గత మూడు రోజులుగా నిర్వహించిన పోటీల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరూ ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలని కోరారు.

ఫలితాలు: ఈ క్రీడాపోటీల్లో ఆరు విభాగాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడలు పోటాపోటీగా సాగాయి. చివరి రోజు టగ్గాఫ్‌వార్ (తాడాట) పోటీలు జరిగాయి. ఫైనల్స్‌కు బళ్లారి సిటీ- తోరణగల్లు విభాగం పోటీ పడ్డాయి. ఈ పోటీల్లో బళ్లారి సిటీ విభాగం విన్నర్‌గా నిలిచింది. తోరణగల్లు విభాగం రన్నర్‌గా సరిపెట్టుకుంది. బళ్లారి నగర విభాగం అత్యధిక పాయింట్లు సాధించి ఛాంపియన్‌షిప్ గెలిచింది. రెండో స్థానంలో బళ్లారి గ్రామీణ విభాగం నిలిచింది. వ్యక్తిగత ఛాంపియన్‌గా డి.ఎ.ఆర్.పోలీసు కానిస్టేబుల్ కృష్ణనాయక్ వరుసగా రెండో ఏడాది నిలిచి ఐజీపీ చేతుల మీదుగా కప్ అందుకున్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ నవీన్‌కుమార్, రవికుమార్, డీఎస్పీ చంద్రకాంత్ నందారెడ్డి, ప్రసాద్ గోఖలే, తిప్పేస్వామి, మహంతేష్, సి.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

పురుష, మహిళ, పోలీసుఅధికారుల విభాగాల నుంచి విజేతలకు ఛాంపియన్‌షిప్ కప్ ప్రశంసాపత్రాలను అందజేస్తున్న ఐజీపీ, ఎస్పీ

(c) eenadu

బన్నేరుఘట్ట.. వన్యజీవుల పుట్ట!

ఉద్యానవనంలో ఏనుగుల సంతతి అంతకంతకూ వృద్ధి

అరుదైన ముచ్చుకోతి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : అటు చూస్తే పచ్చని కొండలు.. ఇటు చూస్తే గలగలపారే సెలయేళ్లు.. వాటి మధ్య పరుగులు తీసే వన్యజీవులు.. ఈ సుందర దృశ్యాలకు పెట్టింది పేరు.. బెంగళూరు సమీప బన్నేరుఘట్ట జైవిక ఉద్యానవనం! ఇక్కడ అరుదైన వన్య జీవుల సంతానోత్పత్తి దినదినాభివృద్ధి చెందడానికి అటవీ, పశుసంవర్ధక శాఖాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ వనసీమంలో పులి, సింహాలు, పక్షుల సంతానోత్పత్తి విస్తరించినట్లు నిపుణులు గుర్తించారు. 'అరణ్య' అనే పులి రెండు ఆరోగ్యకరమైన పులి పిల్లలకు ఇటీవలే జన్మనిచ్చింది. అవి ఆరోగ్యంగా ఉన్నాయని అధికారులు వివరించారు. 'సావిత్రి' అనే సింహం మూడు పిల్లలు, సానియా అనే తెల్లపులి ఓ బిడ్డకు జన్మనిచ్చింది. వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. రెండునెలల కిందటే ఇక్కడి అడవి దున్నలు ఆరు దూడలు ఈనాయి. ఇక్కడి రామచిలుకలు దేశంలోనే అరుదని చెబుతారు. ఇక్కడ వీటి సంఖ్య 17కు చేరుకుంది. 'బెళగావి' వన్యధామంలో కృష్ణజింకలు మృత్యువాత పడుతున్న నేపథ్యంలో ఇక్కడ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వన్యజీవులకు అంటువ్యాధులు సోకకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఇటీవల పులి సఫారీకి వెళ్లిన ఓ మహిళ చేతిని బోనులోని పులి కొరికింది. దీంతో అధికారులు మరింత సురక్షితమైన చర్యలు చేపట్టారు. వాటిని చూసే సమయంలో సందర్శకులు అప్రమత్తంగా మసలేలా హెచ్చరిక పలకాలు అమర్చారు. బెంగళూరు సందర్శించే పర్యాటకులు ఒకరోజు వీక్షణకు బన్నేరుఘట్ట చక్కని విడిది!

ప్రత్యేక వలయంలో సింహం పిల్లల సందడే సందడి



వారాంతాల్లో.. రారమ్మని పిలిచే బన్నేరుఘట్ట ఉద్యానవనం

తెల్లసింహం సంతానం.. చూడాలంటే బన్నేరుఘట్ట వెళ్లాల్సిందే

విమానాశ్రయ ప్రగతి.. ఆకాశమంతే!

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : బెంగళూరు కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం మరోసారి అంతర్జాతీయ విమానాశ్రయ మండలి (ఈసీఐ) పురస్కారాన్ని దక్కించుకుంది. విమానాశ్రయ అనుబంధ రెండో టెర్మినల్ పరిధిలో ప్రయాణికుల భద్రత, సౌకర్యాల కల్పనకు మెచ్చిన మండలి అధికారులు ఈ పురస్కారాన్ని ప్రకటించారు. విమానం దిగిన ప్రయాణికులు ఇళ్లకు చేరేందుకు రవాణా వ్యవస్థ కల్పించడం మన్ననలకు పాత్రమైంది. పర్యావరణ రక్షణకు ఉపకరించేలా వెదురు సాయంతో ఆ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే గాక.. నిర్వహణలోనూ ప్రత్యేకతలు కనబరచడం ప్రస్తావనార్హం. విదేశీయులూ అత్యధికంగా రెండో టెర్మినల్‌ను సందర్శిస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. శుద్ధీకరించిన మురుగునీటి సద్వినియోగం, వాన నీటి సంరక్షణ చర్యలు, ఆ జలాలతోనే రన్‌వే, విమానాల శుభ్రతకు ఏర్పాటు చేయడం గమనార్హం. ఇటు పర్యాటక సేవలు.. అటు విమానాశ్రయ నిర్వహణ అంతర్జాతీయంగా గుర్తింపునకు నోచుకోవడం మా బాధ్యతలను పెంచేవేనని బీకేఐఏ అధికారులు వివరించారు.

అంతర్జాతీయ విమానాశ్రయం

వెదురుతో అలంకరించిన రెండో టెర్మినల్

నోరుజారిన ఫలితం.. ఆ భర్తకు కటకటాలే

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : పథకం ప్రకారం.. ఏడేళ్ల కింట చోటుచేసుకున్న ఓ హత్య రహస్యాన్ని కలబురగి పోలీసులు ఛేదించారు. భార్య శాంతాబాయిని హత్య చేసిన ఆరోపణలపై ఆమె భర్త బీరప్పను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. తన భార్య శాంతాబాయి అనారోగ్యంతో మృతి చెందినట్లు పోలీసులు, ప్రజలను అప్పట్లో నమ్మించి అంత్యక్రియాలు నిర్వహించారు. ఇటీవల బీరప్ప ఓ వ్యక్తితో ఫోన్లో మాట్లాడుతూ శాంతాబాయిని నేనే చంపా'నంటూ వాగాడట. ఆ వివరాలను అవతలివ్యక్తి రికార్డు చేసుకుని పోలీసులకు సమాచారం అందించడంతో వ్యవహారం బెడిసి కొట్టి.. నిందితుడు కటకటాల వెనక్కి చేరాడు.

మొక్కజొన్న రైతులకు బొమ్మై మద్దతు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా రైతులు శనివారం ఆందోళనలకు దిగారు. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, దళిత, కన్నడసంఘాలు సభ్యులు పోరాటానికి మద్దతు ప్రకటించారు. ముండగెరి- లక్ష్మేశ్వర, శిరహట్టి రైతులు చేస్తున్న ధర్నా ప్రదేశాన్ని మాజీ ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మై సందర్శించారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పండించిన మొక్కజొన్న మద్దతు ధర లేక పోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు వచ్చినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకోవాలని పట్టుబట్టారు. ఈ విషయంపైనే ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఓ లేఖ రాసినట్లు బొమ్మై తెలిపారు. అవసరమైతే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రినీ కలిసి చర్చిస్తానని హామీనిచ్చారు.

ధర్నా చేస్తున్న రైతులకు మద్దతు ప్రకటించిన బసవరాజ బొమ్మై తదితరులు

బంగారు వ్యాపారి దోపిడీ

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : చామరాజనగర జిల్లా గుండ్లపేట సమీపంలో దోపిడీ ముఠా మోతిలాల్ అనే బంగారు వ్యాపారిని అడ్డగించి, కొన్ని బంగారు నగలు, నగదు దోచుకుని పరారైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుందని అధికారులు ప్రకటించారు. బెంగళూరు అటవీ ప్రాంతంలో వెళుతున్న వాహనాన్ని నిలిపి, అందులోని వ్యాపారిని బెదిరించి, నగలు దోచుకుని పరారైనట్లు గుండ్లుపేట పోలీసులకు ఫిర్యాదు అందింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

ఉద్యోగాల పేరుతో నిలువునా మోసం

బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే : ఇంట్లో కూర్చుని ఆన్‌లైన్ ద్వారా పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరుతో నిరుద్యోగులను మోసగిస్తున్న రోహన్‌తాండేల, తేజస్ అనే నిందితులపై కార్వార పోలీసులు శనివారం కేసు నమోదు చేసుకున్నారు. ఉద్యోగం ఇప్పిస్తానని ఓమహిళ వద్ద రూ.10.98 లక్షల నగదు తీసుకుని నిందితులు మోసగించారని గుర్తించారు. ఎన్ని నెలలు గడిచినా ఉద్యోగం ఇప్పించక పోవడంతో బాధితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసుదర్యాప్తులో ఉంది.

రాజధానికి కదిలొచ్చిన మత్స్య వైభవం

ఎన్నెన్నో రంగుల చేపలు.. చూడబోతే బోలెడు సరదాలు

ఎంత పెద్ద మేలుజాతి చేపలో కదా..

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : అనేకానేక రంగుల చేపలు, ఎన్నెన్నో జలచరాలు ఆ మత్స్యమేళాలో యువతను మురిపించాయి. బెంగళూరు నగరంలోని హెబ్బాళలో విస్తరించిన పశు వైద్యవిద్యాలయం ఆవరణలో ఈ మేళా శనివారం ప్రారంభమైంది. ప్రదర్శన తిలకించేందుకు యువతరం ప్రతినిధులే ఎక్కువగా కదలివచ్చారు. చేపల పెంపకానికి ఆసక్తి చూపే వారూ ఎక్కువగా విచ్చేసి.. వివరాలు తెలుసుకున్నారు. ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇళ్లలో గాజు కుండీల్లో పెంచుకునే రకం చేపలు చూడటానికి ఆసక్తి చూపారు. జల సొరంగంలో విహరిస్తూ వాటిని చూడటం ఓ మధురానుభూతే. సముద్రం, చెరువులు, నదులు, బావుల్లో పెరిగే వివిధ జాతుల జలచరాలనూ చూసి ఆనందించడం సందర్శకుల వంతు. చేపలతో పాటు నత్తలు, రొయ్యలు.. ఇంకా ఎన్నెన్నో చూడొచ్చు. ఈ ప్రదర్శన ఆదివారం ఉదయం పదిగంటల నుంచి సాయంత్రం ఐదుగంటల దాకా.. కొనసాగిస్తామని నిర్వహకులు తెలిపారు.

చేపల సొరంగం.. ప్రవేశ మార్గం ఇదిగో..

వివిధ రకాల చేపలను తిలకిస్తున్న యువతులు

నైపుణ్యాలే భవిష్యత్తుకు బాటలు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: విద్యార్థులు నైపుణ్యాలను అందిపుచ్చుకుంటేనే భవిష్యత్‌కు బాటలు వేసుకునేందుకు సాధ్య పడుతుందని ధర్మస్థల గ్రామీణ అభివృద్ధి సంస్థ తాలూకా యోజనాధికారి సుధీర్ హంగళూరు పేర్కొన్నారు. ముద్దటనూరు ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన స్వాస్థ, సంకల్పం కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాల నుంచి కళాశాల స్థాయి వరకు ఆధునిక విషయాలు, మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యంతో ముందుకు సాగడం వల్ల ఉద్యోగ, వ్యాపార రంగాల్లో రాణించేందుకు దోహద పడుతుందన్నారు. ఇప్పటి నుంచి చరవాణులు, టీవీలు తదితరాల నుంచి అవసరమైన విషయాలను మాత్రమే తెలుసుకోవాలి. నిత్యం వాటితో సమయం వృథా చేసుకోకూడదని సూచించారు. సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న సుధీర్ హంగళూరు

దిగ్విజయంగా చిగురు సాంస్కృతికోత్సవం

కారటగి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యతో పాటు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని కన్నడ, సంస్కృతి శాఖ జిల్లా సహాయ నిర్దేశకుడు కరుణాకర్ సూచించారు. కారటగి శరణ బసవేశ్వర పాఠశాలలో శనివారం జరిగిన 'చిగురు' బాల ప్రతిభా సాంస్కృతిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు క్రీడలు, సంగీతం, సాహిత్యం తదితర కళల్లో రాణించాలన్నారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కన్నడ రాజ్యోత్సవ పురస్కార గ్రహీత అమర గుండప్ప, జాతీయ యువ పురస్కార గ్రహీత సనా ఇబ్రహీంలను సత్కరించారు. పురసభ అధ్యక్షురాలు ప్రారంభించిన ఈ కార్యక్రమంలో విద్యాసంస్థ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.బి.శెట్టర్, ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షుడు హనుమంతప్ప నాయక్ తొండిహాళ, కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు శరణప్ప కొట్యాళ, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి చక్రాలకు పురస్కారాల దండ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కర్ణాటక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (కేఎస్ ఆర్టీసీ) వివిధాంశాల్లో ప్రగతి సాధించి చక్కని గుర్తింపునకు నోచుకుంది. అపెక్స్ ఇండియా భద్రత, నాణ్యత ఎక్సలెన్స్-2025 పురస్కారాలను అందుకుంది. రాజస్థాన్ ఉదయపురలో ఇటీవల నిర్వహించిన ఓ జాతీయ స్థాయి వేదికపై పురస్కారాలను సంస్థ ప్రధాన భద్రతాధికారి జి.ఎన్.లింగరాజు అందుకున్నారు. ఆర్టీసీలో 2600 ఉద్యోగాల నియామకాల్లో పారదర్శకత అమలు చేసినందుకు రెండు పురస్కారాలు దక్కినట్లు ఆ అధికారి శనివారం ఇక్కడ వివరించారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఎవరైనా ప్రలోభాలు పెడితే నిరుద్యోగులు విశ్వసించరాదని సూచించారు.

పురస్కారాలను అందుకుంటున్న ఆర్టీసీ ప్రధాన భద్రతాధికారి లింగరాజు తదితరులు

మండుతున్న కోడిగుడ్ల ధరలు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : కార్తికం ముగిసిన వెంటనే కోడిగుడ్ల ధరలకు రెక్కలు వచ్చాయి. టోకు ధర రూ.7.20కు చేరుకోగా, చిల్లర ధర రూ.8కి పెరిగింది. మంగళవారం టోకు ధర రూ.7 ఉండగా, శుక్రవారానికి 20 పైసలు పెంచేశారు. నూతన సంవత్సరం, క్రిస్మస్ సమయానికి ఆశించిన స్థాయిలో గుడ్ల సరఫరా లేకపోతే ధర మరింత పెరిగే అవకాశం ఉంది. అంగన్‌వాడీలు, పాఠశాలలకు ఎక్కువ మొత్తంలో గుడ్ల సరఫరా కొనసాగుతున్న క్రమంలో మార్కెట్‌లో డిమాండ్ పెరిగింది. గత 40 ఏళ్లలో మొదటిసారి గుడ్లకు ఈ స్థాయిలో డిమాండ్ వచ్చిందని సరఫరాదారులు, వ్యాపారులు హర్షాన్ని వ్యక్తం చేశారు.



హరపనహళ్లికి నగరసభ హోదా

హొసపేటె, న్యూస్‌టుడే: విజయనగర జిల్లాలో హొసపేటె తప్పితే రెండో పెద్ద పట్టణం హరపనహళ్లికి నగరసభ హోదా లభించింది. పురసభ నుంచి నగరసభకు వర్గోన్నతి కల్పించినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చాలా ఏళ్ల నుంచి హరపనహళ్లికి నగరసభ హోదా కల్పించాలన్న డిమాండ్ ఉండేది. కాని ప్రస్తుత ఎమ్మెల్యే లతామల్లికార్జున ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చి పని సాధించారు. హరపనహళ్లి పట్టణ పరిధి ప్రస్తుతం 25.36చదరపు కిలోమీటర్లు ఉంది. సుమారు 56వేల జనాభా కలిగిన హరపనహళ్లి ఇంతకు ముందు దావణగెరె జిల్లాలో, తర్వాత బళ్లారి, ప్రస్తుతం విజయనగరలో ఉంది.

కబ్బన్ ఉద్యానంలో పూలపండగ!

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : లాల్‌బాగ్ తరహాలో కబ్బన్ ఉద్యానవనంలోనూ ఈ నెల 27 నుంచి ఫల, పుష్ప ప్రదర్శన నిర్వహిస్తామని ఉద్యానవన శాఖ అధికారులు వెల్లడించారు. కర్ణాటక రాజ్యోత్సవ వేడుకలు, ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వస్తున్న పర్యాటకులను దృష్టిలో ఉంచుకుని మొదటిసారిగా 11 రోజుల పాటు ఫల పుష్ప ప్రదర్శనను నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రదర్శనలో 25 వేల పూల కుండీలను బాలభవన్, జయచామరాజేంద్ర ప్రతిమ, బ్యాండ్ స్టాండ్ల వద్ద అమర్చుతామని చెప్పారు. డిసెంబరు 8 వరకు ఉదయం 6 నుంచి సాయంత్రం 7 గంటల వరకు కొనసాగే ప్రదర్శన వీక్షించేందుకు పెద్దలకు రూ.50, బాలలకు రూ.10 టికెట్టు ధరగా నిర్ణయించారు. దేశ, విదేశాల నుంచి వివిధ రకాల పుష్పాలను ఈ ప్రదర్శన కోసం తీసుకువచ్చారు. గత ఏడాది కబ్బన్ ఉద్యానవనం ఆవరణలోని బాలభవన్‌లో మూడు రోజుల పాటు పుష్ప ప్రదర్శన నిర్వహించారు. దానికి వచ్చిన స్పందనను దృష్టిలో ఉంచుకుని, ఈ ఏడాది భారీ స్థాయిలో ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నామని ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు.



భాజపా నాయకుడి అరెస్టు

కలబురగి, న్యూస్‌టుడే : భాజపా నాయకుడు మణికంఠ రాఠోడ్‌ను నెలోగి ఠాణా పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. నాటు ఔషధాలను ఇస్తున్న రషీద్ మత్యా అనే వ్యక్తిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నారాయణపుర గ్రామంలో రాఠోడ్ ఆందోళనకు దిగి రషీద్, అతని అనుచరులపై దాడికి యత్నించాడు. తనపై హత్యాయత్నం జరిగిందని రషీద్ ఇచ్చిన ఫిర్యాదుతో మశాళ గ్రామంలో ఉన్న మణికంఠ రాఠోడ్‌ను గురువారం అర్ధరాత్రి దాటిన అనంతరం అరెస్టు చేశారు.

హోంగార్డు క్రీడల విజేత బళ్లారి

బళ్లారి, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి హోంగార్డు క్రీడా పోటీల్లో బళ్లారి జిల్లా జట్టు ఛాంపియన్ షిప్ సాధించింది. ఈ నెల 21న బెంగళూరు ముండ్కూర్ శిక్షణ అకాడమీ క్రీడామైదానంలో జరిగిన పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల నుంచి జట్లు పాల్గొన్నాయి. ఈశాన్య విభాగం నుంచి 65 మంది హోంగార్డులు పోటీల్లో పాల్గొన్నారు. 100, 400, 800 మీటర్ల పరుగు పందెంతో పాటు లాంగ్‌జంప్, హైజంప్, ప్రథమచికిత్స విభాగం, అగ్నిప్రమాదాలు నియంత్రణ, రైఫిల్‌డ్రిల్, రక్షణ రైఫిల్, షూటింగ్ పోటీల్లో ప్రతిభ చూపారు. పురుషులు, మహిళల విభాగాల నుంచి రైఫిల్‌డ్రిల్, రక్షణ, ప్రథమ చికిత్స పోటీల్లో పాల్గొని అత్యధిక పాయింట్లు సాధించిన ఈశాన్య విభాగానికి చెందిన బళ్లారి హోంగార్డుల జట్టు ఛాంపియన్‌గా నిలిచి కప్ కైవసం చేసుకుంది. కమాండర్ ఎమ్మిగనూరు శేఖర్ బాబు ఛాంపియన్‌షిప్ కప్‌ను అందుకున్నారు.

కప్ అందుకుంటున్న బళ్లారి హోంగార్డ్ కమాండర్ ఎమ్మిగనూరు శేఖర్‌బాబు

వేర్వేరు ప్రమాదాలో ఇద్దరి మృతి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో చోటుచేసుకున్న రోడ్డుప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం చెందారు. మడివాళ సంచార పోలీసు ఠాణా పరిధిలో శనివారం తెల్లవారుజామున ఓ ద్విచక్రవాహనం ముందు వెళుతున్న సరకు రవాణా వాహనాన్ని ఢీకొనటంతో ఎలక్ట్రానిక్‌సిటీ నివాసి- సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అక్షయ్ (27) మృతి చెందారు. తెల్లవారు జామున 3.30 గంటలకు ఈ సంఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

★ పీణ్యా దాసరహళ్లి మెట్రోస్టేషన్ సమీపాన రహదారి దాటుతున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనటంతో పణికర్ మోసెస్(83) అనే వృద్ధుడు అక్కడికక్కడే మరణించారు. శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం అనంతరం ఆ వాహనం ఆపకుండా వెళ్లిపోవడంతో పోలీసులు గాలింపు చేపట్టారు.

భక్తదండు

కన్నడనాట ఆ చివర ఉన్న బీదర్ నుంచి శబరిమల యాత్రకు భక్తదండు కదిలింది. వీరంతా కాలినడకన కొండకు పయనం కావడం ప్రస్తావనార్హం. ఆ బృంద సభ్యులు కొందరు చిక్కమగళూరు సమీప కడూరు వద్ద శనివారం ఇలా ముందుకు సాగుతూ కనిపించారు.

-న్యూస్‌టుడే, చిక్కమగళూరు

సేవా కార్యక్రమాల్లో మంత్రి అభిమానులు

కారటగి, న్యూస్‌టుడే: రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే పుట్టినరోజును పురస్కరించుకుని కారటగి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన అభిమానులు శనివారం రక్త దానం చేశారు. నాయకుడు మల్లికార్జున తొండిహాళ నేతృత్వంలో 101 మంది రక్తదానం చేశారు. అంతకు ముందు ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ప్రియాంక్ ఖర్గే మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. నాయకులు శివారెడ్డి నాయక్, కె.సిద్ధన గౌడ, శరణేగౌడ మాలిపాటిల్, మహ్మద్ రఫీ, గంగాధర గౌడ, అయ్యప్ప ఉప్పార, మరిస్వామి బరగూరు తదితరులు పాల్గొన్నారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	75
క్యారెట్-	70
బీరకాయలు-	60
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కొటి)-	30
సొరకాయ-	50
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	95
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	25
టమాటా(సాధారణ)-	60
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(సాధారణ)-	20
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	65
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	140

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	155
గ్రీన్ ఆపిల్-	295
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	30
ఆరంజి-	70
బత్తాయి-	65

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 9440172901.

2022 September Model 12 Nos Bolero Neos, 01 No. Scorpi, 02 Nos Tata Electric Cars for Sale M: 92931 07575, 7386109141.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech Pvt Ltd. Franchise Offer: ₹ 5L/ Dist & Investors/ Partners Welcome, Grow with Us: 9908981464

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతినెలా అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్ ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లకు, సేవ. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

కొనుటకు, అమ్ముటకు: వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలు, ఇండ్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫ్లాట్స్ కొరకు సంప్రదించండి. ✆ 93926 02024.

JOBS

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9666500432.

TVS మోటార్స్ ఆఫ్ AP & TG వారికి ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో సేల్స్ ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి అవకాశం. ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆఫ్ షోరూమ్‌లో జరుగుతున్నవి. సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

తిరుపతిలోని ప్రముఖ హోంస్టే నందు పనిచేయుటకు డ్రైవర్, సూపర్‌వైజర్ కావలెను. Sal: 15000. భోజన వసతి సౌకర్యం కలదు. ✆ 96763 16441.

హైదరాబాద్ సిటీలో భావ్యాలు కుటుంబానికి వంట చేయుటకు ఇద్దరు భార్యాభర్తలు కావలెను. ✆ 9866252220

ఆఫీసులో కు హెల్పర్ గత 40ఏళ్ళు నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న వారికి 10th P/F. ✆ 9676116243

FACULTY/ TEACHERS

Wanted: English, Maths, Physics, Pcr. Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATRI WORLD SCHOOL ✆ 8019676724

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలు ... ప్రచురించే ముందు ప్రకటనదారులు సంబంధిత అంశాలను పరిశీలించుకోవాల్సిందిగా కోరుతున్నాం. ప్రకటనల్లోని వివరాలకు 'ఈనాడు' బాధ్యత వహించదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగళూరు : 9121167527

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

భళిరా..భువన్

తుమకూరు తాలూకా పండితనహళ్లి సమీపంలోని మందగిరికొండపై గురుమందిర దేవాలయానికి ఉన్న 450 మెట్లను రెండేళ్ల చిన్నారి భువన్‌రెడ్డి 23 నిమిషాల 8 సెకెండ్లలో ఎక్కి, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సు దక్కించుకున్నాడు. అనుష, జగదీష్ దంపతుల కుమారుడైన ఈ బాలుడు గత అక్టోబరు 31న కాళ్లకు చెప్పులు లేకుండా 1.5 కిలోమీటర్ల దూరం మెట్ల దారిలో గమ్యాన్ని చేరాడు. – న్యూస్‌టుడే, తుమకూరు

ఇంజినీరింగ్‌లో గానవికి బంగారు పతకం

పావగడ, న్యూస్‌టుడే : పట్టణంలోని రెడ్డికాలనీకి చెందిన విశ్రాంత ఎస్సై సిద్ధయ్య, సువర్ణ దంపతుల ద్వితీయ కుమార్తె ఎం.ఎస్.గానవి ఇంజినీరింగ్ డిగ్రీలో బంగారు పతకం సాధించింది. తుమకూరులోని హెచ్.ఎం.గంగాధరయ్య స్మారక భవనంలో శనివారం సిద్ధార్థ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో గానవి బంగారు పతకం, ప్రశంసా ప్రతం అందుకొంది. ఈమె ప్రాథమిక, ఉన్నత విద్యను పట్టణంలోని వి.ఎస్.విద్యాసంస్థలో చదివింది. గానవిని తల్లిదండ్రులు, వి.ఎస్. విద్యాసంస్థ కార్యదర్శి కె.అశ్వత్థనారాయణ, సిబ్బంది అభినందించారు.

తల్లి సువర్ణతో గానవి

హోసూరు కబుర్లు

డీఎంకే అభ్యర్థుల విజయానికి శ్రమించాలి

హోసూరు, న్యూస్‌టుడే : రానున్న ఎన్నికల్లో డీఎంకే అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమష్టిగా కృషి చేయాలని డీఎంకే జిల్లా కార్యదర్శి, హోసూరు ఎమ్మెల్యే వై.ప్రకాష్ పిలుపునిచ్చారు. కార్పొరేషన్ పరిధి శని రోడ్డులోని క్రీడా మైదానంలో శనివారం డీఎంకే కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డీఎంకే జిల్లా అధ్యక్షుడు యువరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హోసూరు మేయర్, డీఎంకే నగర కార్యదర్శి ఎస్.ఎ.సత్య, ఉప మేయర్ సి.ఆనందయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ ఓటరు జాబితాను సంబంధిత బూత్ కమిటీ నిర్వాహకులు పరిశీలించి ఓటర్లను జాగ్రత్త చేయాలన్నారు. ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ జన్మదిన సందర్భంగా ఈ నెల 27న నిర్వహించనున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. మూడు రోజుల పాటు జరిగే కబడ్డీ పోటీల నిర్వహణపై చర్చించారు. టోర్నమెంట్ సమన్వయకర్త డాక్టర్ లోకేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను బృందావన విద్యా సంస్థల అధిపతి డాక్టర్ ఎల్.శేఖర్ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. హోసూరు, తళి, వేపనహళ్లి అసెంబ్లీ స్థానాలకు చెందిన డీఎంకే పదాధికారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. నాయకులు పాతకోట శ్రీనివాస్, సుకుమార్, వీరారెడ్డి, సుమన్, గోపాలకృష్ణన్, వీరారెడ్డి, మంజునాథప్ప కె.జి.ప్రకాష్, గజేంద్రప్ప, తొరపల్లి రామమూర్తి, మురుగన్, ఎన్.ఎస్.మాదేశ్వరన్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్, తదితరులు

గుంతలో మునిగి విద్యార్థి మృతి

హోసూరు, న్యూస్‌టుడే : అలసనత్తంలో నివసిస్తున్న రాజేంద్రన్ కుమారుడు శ్రీరాం(21) సమీపంలోని కర్ణాటక ఆనేకల్‌లో ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో చదివేవాడు. రెండు రోజుల క్రితం శ్రీరాం తన మిత్రులతో కలిసి హోసూరు శివారులోని కారుపల్లి క్రషర్‌లో ఉన్న గుంతలో ఈతకోసం దిగి మునిగి ఊపిరాడక చనిపోయాడు. హోసూరు పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి హోసూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

గ్రామాల్లో సంచరిస్తున్న ఏనుగులు

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే : కర్ణాటక రాష్ట్రం బన్నేరుగట్ట అడవుల నుంచి శానమావు, ఊడేదుర్గం, సినిగిరిపల్లి గ్రామాల వైపు వచ్చిన 40 ఏనుగుల మంద శనివారం శానమావు అడవుల నుంచి సినిగిరిపల్లి మార్గంగా బోడిచిపల్లి వద్ద గల పాలిటెక్నిక్ కళాశాల వద్దకు వచ్చాయి. ఇవి పగలు అడవిలో ఉంటూ రాత్రివేళల్లో పొలాల్లోకి వచ్చి తిని, తొక్కి నాశనం చేస్తున్నాయి. ఏనుగులు గ్రామాల వైపు రాకుండా చూడాలని, పంట నష్టానికి పరిహారం చెల్లించాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు దాటుతున్న ఏనుగుల మంద

పథకాలపై అవగాహన కల్పించాలి

కురుబరపల్లి, (బేరికె), న్యూస్‌టుడే : కృష్ణగిరి జిల్లా వేపనపల్లి దక్షిణ మండలం సమీపంలోని కురుబరపల్లి పాఠశాల ఆవరణలో శనివారం భాజపా మండల యూనియన్ కార్య నిర్వాహకుల సమావేశం జరిగింది. పార్టీ మండల అధ్యక్షుడు గోవిందరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కృష్ణగిరి పశ్చిమ జిల్లా కార్యదర్శి కె.సుందరమూర్తి మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం, దేశాభివృద్ధి ఒక్క భాజపాతోనే సాధ్యమని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.ఎస్.నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు ఎన్నో ఉచిత పథకాలు అమలు చేసిన ఘనత నరేంద్రమోదీకే దక్కుతుందన్నారు. సమావేశంలో నాయకులు అన్బరసన్, డి.మల్లప్పన్, మండల నాయకులు, కార్య నిర్వాహకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

గణపతి ఆలయం హుండీ లెక్కింపు

ముళబాగిలు, న్యూస్‌టుడే : కురుడుమలె గ్రామంలో శనివారం గణపతి, సోమేశ్వర ఆలయాల హుండీలను తాలూకా దేవాదాయశాఖ అధికారులు లెక్కించారు. రూ.11 లక్షలు వసూలయ్యాయని, వెండి, బంగారం ఏవీ లేవని అధికారి కె.వి.సుబ్రహ్మణ్యం తెలిపారు. నగరంలోని ఆంజనేయస్వామి ఆలయంలోని నాలుగు హుండీలను లెక్కించారు. భక్తులు సమర్పించిన కానుకలు రూ 17.12 లక్షల ఆదాయం లభించింది.

రైతులకు విరివిగా రుణాలివ్వాలి

ముళబాగిలు, న్యూస్‌టుడే : డీసీసీ బ్యాంక్ రుణాలు సక్రమంగా వసూలు చేసి బ్యాంక్ పురోభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే కొత్తూరు మంజునాథ్ అధికారులకు సూచించారు. ఆయన శనివారం కోలారు నగర డీసీసీ బ్యాంక్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. బ్యాంక్ రైతుల పాలిట జీవనాడి అనే విషయాన్ని మరువవద్దన్నారు. పెద్ద మొత్తంలో డిపాజిట్లు ఉన్నా రైతులకు రుణాలు ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. సకాలంలో అర్హులకు రుణాలివ్వాలన్నారు. సమావేశంలో బ్యాంక్ ఎండీ వెంకటేశప్ప, డైరెక్టర్ ఖాజీ కల్లహళ్లి, మునిరాజు, సొసైటీల అధ్యక్షులు పాల్గొన్నారు.

రూ.106 కోట్ల జరిమానా వసూలు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : సంచార నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులు తమకు విధించిన జరిమానాలో 50శాతం చెల్లించే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం వాహనదారులకు కల్పించింది. శుక్రవారం నుంచి 50 శాతం జరిమానా చెల్లింపు అమలుల్లోకి వచ్చింది. డిసెంబరు 12వ తేదీ వరకు కొనసాగుతోంది.

విజ్ఞానం, ఆధ్యాత్మికతను ప్రోత్సహించాలి

తుమకూరు, న్యూస్‌టుడే : అసమానత మన దేశం అభివృద్ధికి గొడ్డలిపెట్టని, విద్య, ఆరోగ్యం, ఆర్థిక రంగాల్లో మార్పులు రావాలని మాజీ కేంద్ర మంత్రి జైరాం రమేశ్ పేర్కొన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విజ్ఞానం, ఆధ్యాత్మికతను ప్రోత్సహించాలని సూచించారు. తుమకూరు శివారులోని అగళకోటేలో గంగాధరయ్య స్మారక భవనంలో శనివారం జరిగిన సాహె విశ్వవిద్యాలయం 14వ స్నాతకోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విశ్వవిద్యాలయంలో ఎక్కువగా అమ్మాయిలు విద్యాభ్యాసం చేయడం అభినందనీయమన్నారు. సామాజిక వ్యవస్థలో మార్పులు తెచ్చేందుకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. సుస్థిరమైన అభివృద్ధికి ప్రకృతిని సంరక్షించాలని, భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. జైరాం రమేశ్, విద్యాసంస్థ వ్యవస్థాపకుడు, హోంమంత్రి పరమేశ్వర్ తదితరులు విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. 1086 మంది డిగ్రీలు, 14 మంది పీహెచ్‌డీ, 15 మంది విద్యార్థులు బంగారు పతకాలను అందుకున్నారు. ఇద్దరికి ఫెలోషిప్ అందించారు. పావగడ రామకృష్ణ వివేకానంద ఆశ్రమ అధిపతి జపానంద, డాక్టర్ కె.పి.జె.రెడ్డిలకు డాక్టరేట్లు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా జైరాం రమేశ్‌ను విద్యాసంస్థ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విద్యాసంస్థ పాలక మండలి ప్రతినిధులు కన్నికాపరమేశ్వరి, ఆనంద్, లింగేగౌడ, అశోక్, ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



జైరాంరమేశ్‌ను సత్కరిస్తున్న మంత్రి పరమేశ్వర్, ప్రతినిధులు

పట్టాలు అందుకున్న విద్యార్థులు

ఆ నలుగురికీ పట్టని నాన్న..

పావగడ, న్యూస్‌టుడే : కొడుకులు, కూతుర్లు పుట్టారని మురిసిపోయే తల్లిదండ్రులకు ఈ కథ ఓ గుణపాఠం కావాలి. ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుర్లు ఉన్న తండ్రి వారిలో ఏ ఒక్కరూ పట్టించుకోకపోవడంతో అనాథగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం కన్నుమూశాడు. పట్టణానికి సమీపంలోని రొప్ప గ్రామానికి చెందిన తాలూకా అంగనవాడీ కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు సుశీలమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీసత్యసాయి జిల్లా మడకశిర బస్టాండ్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న కుమ్మరి రామాంజినేయను సుశీలమ్మ పలుకరించి వివరాలు అడిగింది. మాది పావగడ తాలూకాలోని వడ్రేవు గ్రామమని, నాకు నలుగురు సంతానమని, ఎవరూ పట్టించుకోలేదని, ఎక్కడైనా ఆసుపత్రిలో చేర్పించు తల్లీ అని వృద్ధుడు ప్రాధేయపడ్డాడు. చలించిన సుశీలమ్మ పావగడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించేది. సైనికుడిగా పనిచేస్తున్న ఒక కుమారుడికి సుశీలమ్మ చరవాణి ద్వారా విషయం తెలియచేయగా.. నాకు ఆ విషయాలు చెప్పకండన్నాడు. మరో కుమారుడికి ఫోన్ చేయగా అతడు లిఫ్ట్ చేయలేదని తెలిపింది. రొప్పంలో ఉన్న కూతురు భర్తను పిలిపించగా.. వైద్యం చేయించేటప్పుడు చనిపోతే మా బావగారు ఆగ్రహిస్తారని, ఎవరు బాధ్యత తీసుకుంటారని వెళ్లిపోయాడు. రామాంజినేయ ఆసుపత్రిలో అనాథగానే మృతి చెందాడని సుశీలమ్మ ఆవేదన వ్యక్తం చేసింది.

ఆసుపత్రిలో రామాంజినేయతో సుశీలమ్మ

ముగదాళబెట్టలో ఘనంగా వాల్మీకి జయంతి

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలోని ముగదాళబెట్ట గ్రామంలో శనివారం నిడిగల్లు ఆశ్రమ పీఠాధ్యక్షుడు సంజయ్‌కుమార్ స్వామీజీ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతిని వాల్మీకి సముదాయ నాయకులు, ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. వాల్మీకి విగ్రహాన్ని సుందరంగా అలంకరించి పూజలు చేశారు. మహిళలు జ్యోతులతో వచ్చి విగ్రహం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ముగదాళబెట్ట, కరియమ్మనపాళ్య మధ్య 'రాజవీర మదకరి నాయక వృత్తం, నిడిగల్లు దుర్గ ఊరివాకిలి' అనే నామఫలకాన్ని స్వామీజీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు పాలేగార్ లోకేశ్, భాస్కర్ నాయక, శ్రీనివాస్ నాయక, మహేశ్, ఈరణ్ణ, పవిత్ర ఆనందనాయక, ప్రమీళమ్మ తదితరులు పాల్గొన్నారు.

నామఫలకాన్ని ఆవిష్కరిస్తున్న స్వామీజీ, ప్రముఖులు

విశ్వవిద్యాలయంలో కన్నడహబ్బ వేడుకలు

కన్నడ రాజ్యోత్సవాల సందర్భంగా ప్రెసిడెన్సీ విశ్వవిద్యాలయంలో శనివారం వేడుకలను ఘనంగా ఆచరించారు. కన్నడహబ్బ పేరిట జరిగిన వేడుకల్లో కర్ణాటక జానపద సంస్కృతి, నృత్య కార్యక్రమాలు కొత్త అనుభూతినిచ్చాయి. గాయకుడు సంజిత్‌హెగ్డె ఆలపించి సుమధుర పాటలతో వేదిక దద్దరిల్లింది. హాస్యనటి నితిన్‌కామత్ హాస్య ప్రదర్శన విద్యార్థులను రంజింపచేసింది. కార్యక్రమంలో ఉపకులపతి విద్యాశంకర్‌శెట్టి, విద్యార్థి వ్యవహారాల డీన్ అనుసుఖదేవ్, ప్రీతాసన్మాల్ తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, బెంగళూరు క్రీడలు

ఆసక్తికరంగా క్రికెట్ సంఘం ఎన్నికలు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : కర్ణాటక క్రికెట్ సంఘ-కేఎస్‌సీఏ ఎన్నికల వాతావరణం వేడిక్కెంది. బరిలో నిలిచే ప్రత్యర్థుల మధ్య వాద ప్రతివాదనలు తీవ్రమయ్యాయి. అధ్యక్ష స్థానానికి పోటీ చేస్తున్న మాజీ క్రికెటర్ వెంకటేశ్‌ప్రసాద్ ఇటీవల చేసిన ఆరోపణలకు సీనియర్ పాలనాధికారి బ్రిజేష్‌పటేల్ కౌంటరిచ్చారు. ఆయన ఈ ఎన్నికల్లో వెనుక ఉండి కథ నడిపిస్తున్నారు. ఆయన చెప్పినట్టే రాష్ట్ర క్రికెట్ సంఘంలో అన్ని జరుగుతున్నాయి. రాష్ట్రంలో క్రికెట్ వాతావరణం నశించిందని వెంకటేష్‌ప్రసాద్ ఆరోపించారు. ఈ ఆరోపణపై స్పందించిన బ్రిజేష్‌పటేల్.. దేశంలో రాష్ట్ర క్రికెట్ సంస్థ ఆదర్శంగా ఉందని, చక్రం తిప్పాల్సిన అవసరం లేదన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్నికల బరిలో దిగుతున్న తమ బృందం సభ్యులను బ్రిజేష్‌పటేల్ పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన హయాంలో చేసిన అభివృద్ధి పనులను భారత క్రికెట్ నియంత్రణ మండలి అభినందించినట్లు పేర్కొన్నారు. కర్ణాటక జట్టు జాతీయ స్థాయిలో సాధిస్తున్న ప్రశస్తులు, అంతర్జాతీయ, ఐపీఎల్‌లో కర్ణాటక క్రికెటర్లు చేస్తున్న ప్రదర్శనలు ఇందుకు ఉదాహరణ అన్నారు. తనతో ఉన్న ఎన్నికల బృందానికి మద్దతు ఇస్తున్నానని, తాను చేయడం తప్పయితే.. వెంకటేష్‌ప్రసాద్ బృందంలో అనిల్‌కుంబ్లే, జావగల్ శ్రీనాథ్‌లు ఉండడం కూడ తప్పేకదా అంటూ... వీరు కూడా వెనుక ఉండి చక్రం తిప్పుతున్నారా అని ప్రశ్నించారు. డిసెంబరు 30న జరిగే ఎన్నికల్లో పాల్గొనే తమ బృందంలో అనుభవం ఉన్నవారు ఉన్నట్లు పేర్కొన్నారు. అధ్యక్ష స్థానానికి పోటీ చేస్తున్న కె.ఎన్.శాంతకుమార్ మాట్లాడుతూ తనకు క్రీడలతో అనుబంధం ఉందన్నారు. క్రికెట్ సంఘం బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

బ్రిజేష్‌పటేల్‌తో శాంతకుమార్ బృందం

ఏక్‌తా పాదయాత్ర ప్రారంభం

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : యువజన సేవా క్రీడాశాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా శనివారం మహాలక్ష్మీ లేఅవుట్ విధానసభా క్షేత్రంలో ఏక్‌తా పాదయాత్రను కేంద్రమంత్రి శోభా కరంద్లాజే, ఎమ్మెల్యే కె.గోపాలయ్య తదితర ప్రముఖులు ప్రారంభించారు. కురుబరహళ్లి రాజ్‌కుమార్ విగ్రహం నుంచి ప్రారంభమైన పాదయాత్రలో కేంద్ర యువజన సేవాశాఖ, మై భారత్ యువక కేంద్రం రాష్ట్ర డైరెక్టర్ అశోక్‌కుమార్, సహాయక డైరెక్టర్ నాగలక్ష్మీ, స్థానిక నాయకులు శివానందమూర్తి, మాజీ ఉపమేయర్ హరీశ్, మాజీ ఎమ్మెల్సీ ఎం.డి.లక్ష్మీనారాయణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

యాత్రను ప్రారంభిస్తున్న శోభా కరంద్లాజే, గోపాలయ్య తదితరులు

క్రికెట్ జట్టు సారథిగా మాయాంక్ అగర్వాల్

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : అహమ్మదాబాద్‌లో ఈనెల 26 నుంచి ప్రారంభం కానున్న సయ్యద్‌ముస్తక్ అలీ ట్రోఫీ క్రికెట్ పోటీలో పాల్గొనే కర్ణాటక జట్టుకు మాయంక్ అగర్వాల్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. శనివారం జట్టు జాబితాను కర్ణాటక క్రికెట్ సంఘం ప్రకటించింది. ఎం.హల్దీనూర్హా, ఎల్.శ్రీజిత్-వికెట్‌కీపర్, కరుణ్‌నాయర్, ఆర్.స్మరణ్, అభినవ్‌మనోహర్, శ్రేయస్‌గోపాల్, శిఖర్‌శెట్టి, వైశాఖ్‌విజయ్‌కుమార్, విద్వత్‌కావేరప్ప, విద్యాధర్‌పాటీల్, శ్రీవత్స ఆర్.ఆచార్య, శుభంగ్‌హెగ్డె, ప్రవీణ్‌దుబే, బి.ఆర్.శరత్, దేవదత్‌పడికల్ ప్రాతినిధ్యం వహిస్తారు.

మాయాంక్ అగర్వాల్

దేహధారుడ్య పోటీ విజేతలుగా కిశాన్‌శెట్టి, ప్రథమ్

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : మంగళూరు విశ్వవిద్యాలయం, ఉడుపి పూర్ణప్రజ్ఞా కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అంతర కళాశాల బెస్ట్ బాడీ బిల్డింగ్ పోటీల్లో ఆళ్వాస్ కళాశాలకు చెందిన కిశాన్‌శెట్టి మిస్టర్ యూనివర్శిటీగా, మోస్ట్ మస్క్యూలర్ ప్రశస్తిని ప్రథమ్ ప్రశస్తులు అందుకున్నారు. విజేతలను ఆళ్వాస్ విద్యా సంస్థ అధ్యక్షుడు ఎం.మోహన్‌ఆళ్వా అభినందించారు.

ప్రశస్తులందుకున్న కిశాన్‌శెట్టి, ప్రథమ్

గురుకుల విద్యాకేంద్రంలో నాడునుడి ఉత్సవం

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : మన ఆచారాలు, నాడు, నుడి, సంస్కృతిని మరవకూడదని ఎమ్మెల్యే ఎస్.మునిరాజు తెలిపారు. బాగలగుంటే ఆచార్య గురుకుల విద్యాకేంద్రంలో శనివారం ఆచార్య కన్నడ నాడునుడి మహోత్సవాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. అడవులు, నదులు, వాగులు, కొండలు సమృద్ధిగా ఉంటూ కన్నడనాడు అందానికి ప్రతీకగా నిలిచాయన్నారు. పాఠశాల సంస్థాపకుడు ఆచార్య వెంకటేశ్ మాట్లాడుతూ బాలల్లో సంస్కారం, సంస్కృతిని తెలిపి సమాజానికి చక్కని వ్యక్తులుగా చేసేందుకు శ్రమిస్తున్న ఉపాధ్యాయుల పాత్ర అభినందనీయమన్నారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు సతీశ్ ఎం.బెజ్జిహళ్లి, శ్రీకళ, సుష్మా, ఉదయ్‌కుమార్, రంగనాథ్, రత్నకుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సత్కరిస్తున్న నిర్వాహకులు

మద్యం దుకాణంలో విద్యుదాఘాతం

పరిగి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండల పరిధిలోని పెద్దరెడ్డిపల్లిలోని మద్యం దుకాణంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన విద్యుత్తు ప్రమాదంలో అందులో పనిచేస్తున్న మేనేజర్ నితిన్(38) దుర్మరణం చెందారు. పరిగి పోలీస్‌స్టేషన్ ఏఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలిలా.. పెద్దరెడ్డిపల్లిలోని ఏపీఎస్ మద్యం దుకాణంలో మేనేజర్‌గా పనిచేస్తున్న కర్ణాటక రాష్ట్రం పావగడ తాలూకా పలవల్లికి చెందిన నితిన్ రాత్రి అక్కడే నిద్రించారు. అర్ధరాత్రి షార్ట్‌సర్క్యూట్ అయ్యింది. దుకాణం ఐరన్‌తో కూడిన కంటైనర్ కావడంతో అతను అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదంలో రూ.13లక్షల విలువ చేసే మద్యం కాలిబూడిదైందని ఏఎస్సై తెలిపారు. మృతుడి భార్య సౌందర్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

నితిన్

యువకుడి మృతి

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : జర్మనీలో ఎంఎస్ చదివే తేజస్‌గౌడ (27) స్నేహితుడి పెళ్లికి వచ్చి ద్విచక్రవాహనంలో వెళుతూ ఫ్లెక్సీ తగిలి తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నెలమంగల బెస్కాం కార్యాలయం ముందు ఈనెల 18న రాత్రి ఘటన జరిగింది. గాయపడిన యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతు శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

వంచకుడి బలవన్మరణం

చింతామణి, న్యూస్‌టుడే : సామాజిక మధ్యమాల్లో మహిళలను మోసగించిన దుండుగుడు సి.ఎం.గిరీశ్ అలియాస్ సాయిసుదీప్.. కన్నంపల్లిలో తన ఇంటిలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. విడాకులు తీసుకున్నవారు, ఒంటరి మహిళలకు మాయమాటలు చెప్పి మోసం చేసేవాడు. బెంగళూరుకు చెందిన మహిళ నుంచి రూ.25 లక్షలు, చిక్కబళ్లాపురకు చెందిన ప్రభుత్వ ఉద్యోగి నుంచి రూ.5 లక్షలు, కె.ఆర్.పుర మహిళ నుంచి 40 గ్రాముల బంగారు ఆభరణాలు, బంగారుపేట, నందగుడి యువతులను వంచించి బెదిరించాడు. ఇటీవల ముగ్గురు మహిళలు సామాజిక కార్యకర్త కృష్ణమూర్తి సహకారంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం మరో మహిళ ఫిర్యాదు చేయడంతో ఆత్మహత్య చేసుకున్నాడు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గిరీశ్

ల్యాప్‌టాప్‌ల దొంగ అరెస్టు

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : పీజీ వసతి గృహాల్లో ల్యాప్‌టాప్‌లను దొంగిలించి పరారవుతున్న నిందితుడు రామాంజనేయ(27)అనే యువకుడిని బన్నేరుఘట్ట పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి రూ.12.20 లక్షల విలువైన 20 ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. మైక్రో లేఅవుట్, తిలక్‌నగర, హుళిమావు, ఎస్.జి.పాళ్య పోలీసుఠాణా పరిధిలోని పీజీ గృహాల్లో నిందితుడు దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించారు.

కన్నడభవన్ నిర్మాణానికి నిధులు

ముళబాగిలు, న్యూస్‌టుడే : శ్రీనివాసపుర తాలూకా యల్దూర్ కన్నడ భవన నిర్మాణనికి ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.5 లక్షల విడుదల చేస్తామని శ్రీనివాసపుర ఎమ్మెల్యే జి.కె.వెంకటశివారెడ్డి తెలిపారు. యల్దూర్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన కన్నడ రాజ్యోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జెండాను ఎగురవేసి మాట్లాడారు. కన్నడ, తెలుగు సంబంధాలకు తాలూకా ఒక నమూనా అన్నారు. కన్నడ హృదయ భాషగా ఉంటే సరిపోదని వ్యాపార భాషగా ఉండాలన్నారు. కోలారు జిల్లా జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఎస్కే చంద్రశేఖర్, జిల్లా పంచాయతీ మాజీ అధ్యక్షుడు తూపల్లి నారాయణస్వామి, కోముల్ డైరెక్టర్ మంజునాథరెడ్డి, కన్నడ సాహిత్య పరిషత్ తాలూకా అధ్యక్షురాలు మంజుల, ఉద్యోగుల సంఘ తాలూకా అధ్యక్షుడు బైరేగౌడ, అమరేశ్ తదితరులు పాల్గొన్నారు.

కన్నడ రాజ్యోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే, ప్రతినిధులు

అంబేడ్కర్ కప్ ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

పోటీలను ప్రారంభిస్తున్న మోహన్, సప్తగిరిగౌడ

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : ప్రధాన మంత్రి నరేంద్రమోదీ క్రీడలను ప్రోత్సహిస్తున్నారని, తద్వారా భారత క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని లోక్‌సభ సభ్యుడు పి.సి.మోహన్ తెలిపారు. శనివారం రాజాజీనగర విధానసభా క్షేత్రం దయానందసాగర వార్డులో భాజపా యువ మోర్చా, అంబేడ్కర్ ఫుట్‌బాల్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి అంబేడ్కర్ కప్-2025 ఫుట్‌బాల్ పోటీలను పి.సి.మోహన్, భాజపా నగర జిల్లా అధ్యక్షుడు సప్తగిరిగౌడ ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో భాజపా నాయకులు ఎం.మునిరాజు, రాజణ్ణ, రంగణ్ణ, ఎస్.సంజయ్‌కుమార్, రాఘవేంద్రరావు, సుదర్శన్, కామధేను సురేష్ పాల్గొన్నారు.

డిసెంబరు 17 నుంచి టెన్నిస్ పోటీలు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : ఉద్యాననగరంలో డిసెంబరు 17 నుంచి 20 దాక జరగనున్న ప్రపంచ టెన్నిస్ పోటీలో అంతర్జాతీయ క్రీడాకారులు వెద్వేవ్, కిర్గియోస్, రోహన్‌బోపన్న, రైబాకినా, బడోసాటు పాల్గొంటున్నారు. భారత క్రీడాకారిణిలు యుకీ భాంబ్రీ, అంకితరైనా, శ్రీవల్లి భమిడిపాటి, మాయరేవతి, దక్షిణేశ్వర్‌సురేష్, శివికబర్మన్ తదితరులు బరిలో నిలుస్తారు. ఈ సందర్భంగా ప్రపంచ నెం.5 ర్యాంక్ క్రీడాకారిణి ఎలెనారైబాకినా మాట్లాడుతూ భారతదేశంలో టెన్నిస్ సంస్కృతి గురించి విన్నామని, డబ్ల్యూటీఎల్‌లో తాను అరంగేట్రం చేయడం ఆనందంగా ఉందన్నారు. గ్రాండ్‌స్లామ్ ఛాంపియన్ మహేష్‌భూపతి మాట్లాడుతూ భారతదేశం టెన్నిస్‌తో శాశ్వత బంధాన్ని పంచుకొందని, డబ్ల్యూటీఎల్ ఇక్కడికి రావడం మరింత బలోపేతానికి చక్కని అవకాశమన్నారు. ఐకానలిక్ స్పోర్ట్స్ అండ్ ఈవెంట్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణన్‌కన్నన్ మాట్లాడుతూ అభిమానులను ఉత్తేజపరిచే పోటీల్లో అంతర్జాతీయ ఐకాన్‌లతో కలిసి మన క్రీడాకారులు పాల్గొనడం ప్రత్యేకత సంతరించుకొందన్నారు.

పోటీలో పాల్గొనే ఆటగాళ్ల పోస్టర్

In The Court of the Senior Civil Judge, Kadiri
S.O.P. No. 02/2025

Between:-
K.Shahanaz Khatoon
... **Petitioner** (పిటీషనర్)
And
Nil ... **Respondent** (రెస్పాండెంట్)

పై దావాలో అర్జీదారు అయిన **K.Shahanaz Khatoon** D/o Late K.Khasim Khan, D.No. 8-281, Iqbal Road, Kadiri నివాసి అయిన అను ఆమె పై నెంబరు కేసును పై కోర్టులో వారసత్వ సర్టిఫికెట్ కొరకు దాఖలు చేసి ఉన్నారు. ఇందులో K.Fazululla Khan S/o Late K.Khasim Khan పేరున ఉన్న చర ఆస్తులు గురించి ఎవరికి అయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టులో తమరి అభ్యంతరాలు తేది: **18-12-2025 ఉదయం 10.30** నిమిషములకు స్వతహాగా హాజరు అయిన లేదా న్యాయవాది ద్వారా కానీ వారి అభ్యంతరములను తెలుపవలసినదిగా కోరడమైనది. లేనియెడల పై కేసును పరోక్షముగా తీర్మానించడము జరుగునని కోర్టువారి ఆదేశాల మేరకు తెలియజేయడము జరిగినది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది: 18-12-2025, స్థలం: కదిరి

గజ్జల గంగిరెడ్డి, అర్జీదారుల తరపు న్యాయవాది, కదిరి - 515591, శ్రీ సత్యసాయి జిల్లా. సెల్: **7013467710**

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

నూతన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న శ్రామికులు

ఉద్యమించిన కార్మికలోకం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన నాలుగు కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తూ బెంగళూరు స్వాతంత్ర్య ఉద్యానవనంలో ఏఐయూటీయూసీ నేతృత్వంలో కార్మికులు శనివారం ధర్నాకు దిగారు. ఆ చట్టాలు కార్మికుల ఉరి వేసినట్లుగా మారాయని కార్మిక నేతలు ఆందోళన వ్యక్తంచేశారు. బడుగు కార్మికులకున్న కనీస హక్కులనూ ఈ చట్టాలు కాలరాస్తాయని, సంక్షేమ పథకాలు హరించుకుపోతాయని, పోరాడే హక్కు లేకుండా కుట్రపన్నారని మండిపడ్డారు. ఆ చట్టాలను తక్షణం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పేదలకు ఇందిరా కిట్లు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాష్ట్రంలోని బీపీఎల్ కార్డుదారులకు డిసెంబరు నుంచి ఇందిరా కిట్లను సమకూరుస్తామని ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి కె.హెచ్.మునియప్ప వెల్లడించారు. ఆయన శనివారం ఇక్కడ విలేకర్లతో మాట్లాడుతూ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ పథకంలో భాగంగా ఇందిరాగాంధీ పేరుతో రేషన్‌కిట్ అందిస్తామన్నారు. రేషన్‌కార్డులను మూడు భాగాలుగా చేసి- అర్హులకు అందించే కిట్‌లో ఆహార ధాన్యాలను సమకూరుస్తామని వెల్లడించారు. ఇంట్లో ఒకరిద్దరు ఉంటే 750 గ్రాముల కందిపప్పు, అర లీటరు నూనె, అరకిలో చక్కెర, ఉప్పు పొట్లం అందిస్తారు. ఇంట్లో నలుగురుంటే ఒకటిన్నర కిలో కందిపప్పు, లీటరు నూనె, కిలో చక్కెర, ఉప్పు సమకూరుస్తారు. ఐదుగురికన్నా ఎక్కువైతే మోతాదు పెంచుతామని వివరించారు.

రాజధానికి కదిలొచ్చిన మత్స్య వైభవం

వివిధ రకాల చేపలను తిలకిస్తున్న యువతులు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : అనేకానేక రంగుల చేపలు, ఎన్నెన్నో జాతుల జలచరాలు ఆ మత్స్యమేళాలో యువతను మురిపించాయి. బెంగళూరు నగరంలోని హెబ్బాళలోని విస్తరించిన పశు వైద్యవిద్యాలయం ఆవరణలో ఈ మేళా శనివారం ప్రారంభమైంది. ప్రదర్శన తిలకించేందుకు యువతరం ప్రతినిధులే ఎక్కువగా కదలివచ్చారు. చేపల పెంపకానికి ఆసక్తి చూపే వారూ ఎక్కువగా విచ్చేసి.. వివరాలు తెలుసుకున్నారు. ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇళ్లలో గాజు కుండీల్లో పెంచుకునే రకం చేపల చూడటానికి ఆసక్తి చూపారు. జల సౌరంగంలో విహరిస్తూ వాటిని చూడటం ఓ మధురానుభూతి. సముద్రం, చెరువులు, నదులు, బావుల్లో పెరిగే వివిధ జాతుల జలచరాలను చూసి ఆనందించడం సందర్శకుల వంతు. చేపలతో పాటు నత్తలు, రొయ్యలు.. ఇలా ఎన్నెన్నో చూడొచ్చు ఈ ప్రదర్శన ఆదివారం ఉదయం పదిగంటల నుంచి సాయంత్రం ఐదుగంటలదాకా.. కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

గుంభనంగా.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు



రాయచూరు, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రిగా మరో 30 మాసాలు కొనసాగేందుకు సిద్ధరామయ్య, సీఎం పీఠాన్ని అధిరోహించేందుకు డి.కె.శివకుమార్ వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో కన్నడ రాజకీయాలు వేడెక్కాయి. ముఖ్యమంత్రి కాంగ్రెస్ అధిష్ఠానం లీగ్నాంం అంతిమ మంటున్నారు. ఎమ్మెల్యేల మద్దతు అవసరమని చెప్పడం ద్వారా తనకు సంఖ్యాబలం ఉన్నట్టు హస్తిన అగ్రనాయకులకు పరోక్షంగా స్పష్టీకరించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలకు డిమాండ్ ఏర్పడింది. రాయచూరు జిల్లాలో నలుగురు కాంగ్రెస్ శాసన సభ్యులు ఉన్నారు. వీరు ఎవరు వైపు మొగ్గు చూపుతున్నారన్న అంశంపై చర్చ జరుగుతోంది. బసనగౌడ దద్దల్ (రాయచూరు గ్రామీణ), హంపయ్యనాయక్ (మాన్వి), బాదర్లి హంపనగౌడ (సింధనూరు), బసనగౌడ తుర్విహాళ్ (మస్కి) ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఏ పక్షం ఉన్నారో బహిరంగంగా ఒక్కరూ బయటపెట్టడం లేదు. రాజకీయ లాభనష్టాలను బేరీజు వేసుకుంటూ గుంభనంగా వ్యవహరిస్తున్నారు. రాజకీయ మార్పులకు అనుగుణంగానే వైఖరిని వెల్లడించనున్నారు. సిద్ధరామయ్య రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడే దద్దల్‌కు రెండోసారి ఎమ్మెల్యేగా పోటీకి అవకాశం లభించింది. విధానసభ నాయకుడిగా ఎన్నుకునే సమయంలో మద్దతు ప్రకటించారు. పక్కా మద్దతుదారుడైనందునే దద్దల్‌కు ఎస్టీ అభివృద్ధి నిగమ అధ్యక్షుడిగా సీఎం నియమించారు. ముఖ్యమంత్రికి ఎంతో ఆప్తుడైనా ఇంతవరకూ బహిరంగంగా తన మద్దతు ఎవరికో చెప్పలేదు. హంపయ్యనాయక్ సొంత నిర్ణయం తీసుకోవాలని, మంత్రి బోసురాజు సూచనల మేరకు నడుచుకుంటారని అంచనా ఉంది. బోసురాజు తటస్థంగానే ఉంటున్నారు. సిద్ధరామయ్య మంత్రివర్గంలో చేరేందుకు హంపనగౌడ ప్రయత్నం చేసి విఫలమయ్యారు. ఎవరు మంత్రి పదవి ఇస్తారో వారి వైపు వాలే అవకాశం కన్పిస్తోంది. ఆ ఎన్నికల్లో హంపనగౌడకు టిక్కెట్ రాకుండా శివకుమార్ యత్నించారన్న ప్రచారం అప్పట్లో జరిగింది. ముఖ్యమంత్రి ఆసక్తితోనే బసనగౌడ తుర్విహాళ్ సోదరుడికి తాజాగా మస్కి నగరాభివృద్ధి ప్రాధికార అధ్యక్ష పదవి దక్కింది. ఈ కారణంతో ఇతడు సిద్ధు వైపు మొగ్గుతారని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

'నైపుణ్యంతో పట్టు సాధించాలి'

సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు

రాయచూరు, న్యూస్‌టుడే : వ్యవసాయానికి సంబంధించిన జ్ఞానాన్ని వృద్ధి చేసుకోవాలని, నైపుణ్యంతో పట్టు సాధించాలని రాష్ట్ర పర్యావరణ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. రాయచూరు వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయం 17వ సంస్థాపన దినోత్సవాన్ని శనివారం ప్రేక్షక సభా భవనంలో శ్రీనివాసులు ప్రారంభించి మాట్లాడారు. కీటకనాశిని సేద్య రంగంలో సేవలందించేందుకు వ్యవసాయ కోర్సులను ఎంచుకోవడం అభినందనీయమన్నారు. పాఠ్య పుస్తకాలు, ప్రయోగశాలలకే పరిమితం కాకుండా.. పొలాల్లోకి వెళ్లి క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేస్తే ఎన్నో విషయాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు. గ్రంథాలయానికి నిత్యం వెళ్లాలని, భగవద్గీతను పారాయణ భావించి ఆసక్తితో చదవాలని సలహా ఇచ్చారు. ఉప కులపతి ఎం.హనుమంతప్ప ప్రసంగిస్తూ 16 ఏళ్లలో ఇక్కడ 55 నూతన వంగడాలు, 500కు పైగా సాంకేతిక పరిజ్ఞాన విషయాలను ఆవిష్కరించారని, నాలుగు పేటెంట్లు లభించాయని వివరించారు. ఇ-స్టార్ట్ సాంకేతికతను ఇతర జిల్లాలు, కొన్ని రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. పాలక మండలి సభ్యుడు మల్లికార్జున మాట్లాడుతూ నూతన పరిశోధనల్లో కేవలం 20 శాతం రైతులకు అందుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. మిగిలిన 80 శాతం చేరవేసేందుకు కృషి చేయాలని కోరారు. విశ్రాంత ఉప కులపతి బి.ఎ.పాటిల్, విశ్రాంత డీన్ సి.వి.పాటిల్ ప్రసంగించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, వ్యవసాయేతర రంగాల్లో సాధనలు చేస్తున్న రైతు శివకుమార్ పాటిల్ (గుడిహాళ, మస్కి తాలూకా)కు వ్యవసాయ రత్న పురస్కారం, బంగారు పతకాన్ని ప్రదానం చేశారు.

సమాచార హక్కును వినియోగించుకోండి

రాయచూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వ పథకాల వివరాలను ప్రజలకు చేరవేసేందుకు సమాచార హక్కును సద్వినియోగం చేసుకోవాలని కలబురగి విభాగం సమాచార హక్కు కమిషనర్ బి.వెంకటసింగ్ పాత్రికేయులకు సలహా ఇచ్చారు. రాయచూరులో పాత్రికేయులు పనిచేసిన సింగ్ కమిషనర్ హోదాలో శనివారం తొలిసారిగా విలేకర్లతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వెంకటసింగ్ మాట్లాడుతూ చట్టం అమల్లోకి వచ్చిన 20 ఏళ్లలో ప్రజలకు ఎంతో ఉపయుక్తమైందని తెలిపారు. దేశంలో దరఖాస్తుల పరిష్కారంలో కర్ణాటక మూడో స్థానంలో ఉందని, కలబురగి విభాగంలో ఏడు వేలు పెండింగ్‌లో ఉన్నట్లు వివరించారు. కొందరు అధికారుల నిర్లక్ష్య వైఖరి, భయం, ఉద్దేశపూర్వకంగా సకాలంలో సమాచారం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ నెల 29న బీదర్‌లో సదస్సును ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కార్యాలయాల్లో అందే సేవలను నామ ఫలకాల్లో ఉంచేలా అధికారులకు సూచించినట్లు తెలిపారు. జిల్లా విలేకర్ల సంఘం అధ్యక్షుడు ఆర్.గురునాథ్ మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టిన సింగ్ కష్టపడి ఈ స్థాయికి చేరుకున్నట్లు ప్రశంసించారు. ఈ సందర్భంగా వెంకటసింగ్‌ను మనంగా సత్కరించారు. సంఘం ప్రధాన కార్యదర్శి సిద్దయ్యస్వామి, రాష్ట్ర సభ్యుడు బసవరాజు నాగడదిన్ని, రిపోర్టర్స్ గిల్డ్ అధ్యక్షుడు విజయకుమార్ జాగటకల్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ హూగార్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటసింగ్‌ను సత్కరిస్తున్న పాత్రికేయులు

సంతోష్‌తో విజయేంద్ర చర్చలు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బి.వై.విజయేంద్రను మార్చేస్తారనే వదంతులు చక్కర్లు కొడుతున్న సమయంలో.. ఆయన శనివారం దిల్లీలో పార్టీ జాతీయ సంఘటన కార్యదర్శి బి.ఎల్.సంతోష్‌తో చాలాసేపు చర్చలు జరిపారు. బిహార్ ఎన్నికల ఫలితాల తరువాత భాజపా అధిష్ఠానంవర్గం నూతన జాతీయ అధ్యక్షుడిని నియమించనుంది. అంతకన్నా ముందే కర్ణాటకతో పాటు మరికొన్ని రాష్ట్రాల అధ్యక్షులను మార్చాలని యోచిస్తున్నట్లు ఓ వర్గం విశ్లేషిస్తోంది. ఈ క్రమంలోనే హస్తినలో ఇద్దరు నేతల చర్చలకు ప్రాధాన్యం సంతరించుకుంది. విజయేంద్రను ఆ పదవి నుంచి దించకపోతే నేనొక పార్టీనే ఏర్పాటు చేస్తానని భాజపా బహిష్కృత నేత- విజయపుర ఎమ్మెల్యే బసవనగౌడ పాటిల్ యత్నాళ్ తెల్చి చెప్పడం గమనార్హం.

సమస్యల పరిష్కారంలో విఫలం

మాన్వి, న్యూస్‌టుడే : సరిహద్దు జిల్లాలో కన్నడిగుల సమస్యలను పరిష్కరించటంలో ప్రభుత్వం విఫలం చెందిందని చిలకర్పర్తి రుద్రమునీశ్వర మఠం సదాశివస్వామీజీ పేర్కొన్నారు. విజయ కర్ణాటక రక్షణ వేదిక ఆధ్వర్యంలో శనివారం స్వామిని సన్నిధిలో నిర్వహించిన కన్నడ రాజ్యోత్సవాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచ ప్రాచీన భాషల్లో కన్నడ ఒకటని, భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. రాష్ట్రంలో రాజ్యోత్సవాలు జరుగుతుండగా బెళగావిలో బ్లాక్ డే ఆచరించటం దురదృష్టకరమన్నారు. దీనికి కారణంగా ప్రభుత్వ నిర్లక్ష్యమేనని చెప్పారు. వేదిక అధ్యక్షుడు ఎం.బి.మహేశ్‌కుమార్, సినీ నటుడు డింగ్రి నరేష్, జిశాన్ సిద్ధిఖీ, ఆనందస్వామి తదితరులు మాట్లాడారు. పట్టణంలో కన్నడమాత చిత్రపటాన్ని ఊరేగించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రముఖులు హరిహరపాటిల్, శరణప్పగౌడ నక్కుంది, హేమరాజేంద్ర, సుబ్రమణ్య, భీమణ్ణ, ఆనందస్వామి, నాగరాజ్‌నాయక్, గిరినాయక్, శేఖరగౌడ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యోత్సవాన్ని ప్రారంభిస్తున్న సదాశివ స్వామీజీ, తదితరులు

నీటిలోకి చేపలు వదులుతున్న సిద్ధు, డీకే తదితరులు

సహనంతోనే లక్ష్య సాధన!

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై పెను సంచలన విషయాలు చక్కర్లు కొడుతున్న వేళ.. బెంగళూరులో శనివారం ప్రారంభమైన మత్స్య మేళాలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సందడిగా తిరుగుతూ అందరినీ ఇట్టే ఆకట్టుకున్నారు. వేదికపై పరస్పరం ఆత్మీయంగా మాట్లాడుకుంటూ.. నవ్వుకుంటూ సందడి సృష్టించారు. హెబ్బాళ పశు వైద్య విద్యాలయం ఆవరణలో శనివారం ప్రపంచ మత్స్యదినోత్సవం, మత్స్యమేళాను ఆ ఇద్దరూ ప్రారంభించారు. వేదికపై గుసగుసలాడుతూ కార్యక్రమాన్ని రక్తికట్టించారు. వివిధ ప్రదర్శనాంశాలు తిలకించే సమయంలో పరస్పరం నవ్వులు రువ్వుకున్నారు. ఈసందర్భంగా ఉపముఖ్యమంత్రి డీకేశివకుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పదివేలకు పైగా చెరువులకు నీరు సరఫరాచేసి మత్స్య సంపద వృద్ధికి శ్రమించినట్లు ప్రకటించారు. ఈ పథకానికి అవసరమైన రూ.3 వేల కోట్ల విద్యుత్తు బిల్లులు ప్రభుత్వమే భరించిందన్నారు. చెరువుల్లో నీరుంటే చేపల సాగు సులవవుతుందన్నారు.

తిమ్మక్క సేవలను స్ఫూర్తిగా తీసుకుందాం

రాయచూరు, న్యూస్‌టుడే : వృక్షమాత దివంగత సాలుమరద తిమ్మక్కకు గ్రీన్ రాయచూరు సంస్థ శ్రద్ధాంజలి ఘటించింది. శనివారం ఇక్కడి మాణిక్ ప్రభు అంధ బాలల పాఠశాల ఆవరణలో కార్యదర్శి రాజేంద్రకుమార్ ఆమె చిత్రపటం ముందు మొక్క నాటి నివాళులర్పించారు. చిన్నారులతో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా రాజేంద్ర మాట్లాడుతూ వేలాది మొక్కలు నాటి, పోషించడం ద్వారా ప్రకృతిని ఎలా సంరక్షించుకోవాలో తిమ్మక్క అందరికీ నేర్పిందని తెలిపారు. ఆమె భౌతికంగా లేకున్నా ఆశయాన్ని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. అధ్యక్షురాలు సరస్వతి మాట్లాడుతూ తిమ్మక్క నిస్వార్థ సేవలను స్ఫూర్తిగా తీసుకుని పర్యావరణాన్ని కాపాడుకుందామన్నారు. ప్రిన్సిపల్ యత్నట్టి, ముఖ్యులు సునీల్ దేశపాండే, అనితా పాటిల్, ముకుందా ఇనాని, శ్యామ్, నరసింహమూర్తి, వినాయక్, వరుణ్ పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి ఘటిస్తున్న ప్రముఖులు

నేటి నుంచి పోలీస్ క్రీడాకూట

రాయచూరు, న్యూస్‌టుడే : జిల్లా పోలీస్ క్రీడాకూట పోటీలు ఈ నెల 23న ప్రారంభమై.. 25వ తేది వరకు కొనసాగుతాయి. పోలీస్ కవాతు మైదానంలో ఉదయం 8 గంటలకు జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్ కాందూ పోటీలను ప్రారంభిస్తారు. ఎస్పీ పుట్టమాదయ్య అధ్యక్షత వహిస్తారు. చివరి రోజు సాయంత్రం ముగింపు కార్యక్రమానికి బళ్లారి వలయ ఐజీపీ వర్తికా కటియార్ హాజరవుతారని ఒక ప్రకటనలో వెల్లడించారు.

కన్నడ సంఘాల ఆందోళన బాట

బెంగళూరు (బాణసవాడి) : రాష్ట్రంలో ద్విభాషా విధానాన్ని అమలు చేయాలని డిమాండు చేస్తూ బెంగళూరు స్వాతంత్ర్య ఉద్యానవనంలో కన్నడ సంఘాల కార్యకర్తలు శనివారం నిరసన స్వరం సవరించుకున్నారు. పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. కన్నడ భాషను అమలు చేయాలని వివిధ సంఘాల అధ్యక్షుడు రవి కృష్ణారెడ్డి డిమాండు చేశారు.

క్యాంపులో జరిగిన చోరీలో నిందితుడి పట్టివేత

స్వాధీనం చేసుకున్న ఆభరణాలు

రాయచూరు, న్యూస్‌టుడే : సింధనూరు తాలూకా కె.హంచినాళ క్యాంపులో గత నెలలో జరిగిన చోరీ కేసులో పోలీసులు నిందితుడిని బంధించారు. ఎస్పీ పుట్టమాదయ్య వెల్లడించిన వివరాలు.. సింధనూరు గ్రామీణ ఠాణా పరిధిలోని సదరు క్యాంపు నివాసి ఎ.నాగేశ్వరరావు అక్టోబరు 29న ఇంటికి తాళం వేసి, కుటుంబ సభ్యులతో కనకగిరి తాలూకా వడకి గ్రామానికి వెళ్లారు. 31న ఉదయం తిరిగి వచ్చిన వారు తలుపు తరిచి ఉండటాన్ని చూసి దిగ్భ్రాంతికి లోనయ్యారు. బీరువాలోని 52 గ్రాముల బంగారు ఆభరణాలు, వెండి సామగ్రి, రూ.2.55 లక్షలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి ఠాణాలో ఫిర్యాదు చేశారు. పీఎస్సై మౌనేశ్ రాఠోడ్, కానిస్టేబుళ్లు శరణప్ప, గోపాల్, అనిల్‌కుమార్, అమరేగౌడ, హఫిజుల్లా, అశోక్, అజీం పాషా దర్యాప్తు చేపట్టి ఫారూక్ (మెకానిక్, గంగావతి)ని అదుపులోకి తీసుకుని విచారించారు. చోరీ చేసినట్లు ఫారూక్ అంగీకరించారని ఎస్పీ చెప్పారు. నిందితుడి నుంచి 52 గ్రాముల బంగారు, 360 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో చోటుచేసుకున్న రోడ్డుప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం చెందారు. మడివాళ సంచార పోలీసురాణా పరిధిలో శనివారం తెల్లవారుజామున ఓ ద్విచక్రవాహనం ముందు వెళుతున్న సరకు రవాణా వాహనాన్ని ఢీకొనటంతో ఎలక్ట్రానిక్‌సిటీ నివాసి- సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అక్షయ్ (27) మృతి చెందారు. తెల్లవారు జామున 3.30 గంటలకు ఈ సంఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

● పీణ్యా దాసరహళ్లి మెట్రోస్టేషన్ సమీపాన రహదారి దాటుతున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనటంతో ఫణికర్ మోసెస్(83) అనే వృద్ధుడు అక్కడికక్కడే మరణించారు. శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం అనంతరం ఆ వాహనం ఆపకుండా వెళ్లిపోవడంతో పోలీసులు గాలింపు చేపట్టారు.

నోరుజారిన ఫలితం.. కటకటాలే

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : పథకం ప్రకారం.. ఏడేళ్ల కింట చోటుచేసుకున్న ఓ హత్య రహస్యాన్ని కలబురగి పోలీసులు ఛేదించారు. భార్య శాంతాబాయిని హత్య చేసిన ఆరోపణలపై ఆమె భర్త బీరప్పను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. తన భార్య శాంతాబాయి అనారోగ్యంతో మృతి చెందినట్లు పోలీసులు, ప్రజలను అప్పట్లో నమ్మించి అంత్యక్రియాలు నిర్వహించారు. ఇటీవల బీరప్ప ఓ వ్యక్తితో ఫోన్లో మాట్లాడుతూ శాంతాబాయిని నేనే చంపా'నంటూ వాగాడట. ఆ వివరాలను అవతలివ్యక్తి రికార్డు చేసుకుని పోలీసులకు సమాచారం అందించడంతో వ్యవహారం బెడిసికొట్టి.. నిందితుడు కటకటాలవెనక్కి చేరాడు.

బంగారు వ్యాపారి దోపిడీ

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : చామరాజనగర జిల్లా గుండ్లపేట సమీపంలో దోపిడీ ముఠా మోతిలాల్ అనే బంగారు వ్యాపారిని అడ్డగించి, కొన్ని బంగారు నగలు, నగదు దోచుకుని పరారైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుందని అధికారులు ధ్రువీకరించారు. బండిపుర అటవీ ప్రాంతంలో వెళుతున్న వాహనాన్ని నిలిపి, అందులోని వ్యాపారిని బెదిరించి నగదు, నగలు దోచుకుని పరారైనట్లు గుండ్లపేట పోలీసులకు ఫిర్యాదు అందింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

పుస్తకాలు అందజేస్తున్న జానేకల్ సోదరులు

సిరివార, (మాన్వి) : గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే పుట్టిన రోజు, రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాన్వి తాలూకా జానేకల్ గ్రామానికి చెందిన శివరాజ్ జానేకల్ సోదరుల ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేశారు. తాలూకాలోని పాఠశాలలకు వెళ్లి రాత పుస్తకాలు, పెన్నులు ఇతర సామగ్రి అందించారు. పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రముఖులు బసవరాజ్‌ప్పగౌడ, నీలప్పగౌడ, చన్నప్ప, జలాలుద్దీన్, రంగనాథ్, మహేష్, ఉమాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

జొన్న సేకరణ కేంద్రాల కోసం పోరుబాట


విలేకర్లతో మాట్లాడుతున్న అబ్దుల్, ప్రతినిధులు

రాయచూరు, న్యూస్‌టుడే : కంది, జొన్న, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరుతూ ఈ నెల 24న పాత జిల్లా పాలనాధికారి కార్యాలయం వద్ద ఆందోళన చేపడుతామని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ మజీద్ వెల్లడించారు. శనివారం పత్రికాభవన్‌లో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏటా పంటలో మూడో వంతు విక్రయించుకున్న తర్వాతా సేకరణ కేంద్రాలు ప్రారంభిస్తున్నందున రైతులకు ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది వ్యాపారులు తక్కువ ధరకు కొన్న ధాన్యాన్ని సేకరణ కేంద్రాల్లో అమ్ముకుని సొమ్ము చేసుకున్నారని వివరించారు. ఎన్నికలప్పుడు అన్నదాతలను వెన్నుముకగా ప్రచారం చేసే పార్టీలు అధికారం చేపట్టాక కర్షకుల వెన్ను విరుస్తున్నారని ధ్వజమెత్తారు. పంటను ఖరీదు చేసే వర్తకులు అంతస్తుల్లో నివసిస్తున్నారని, రైతులు బాడుగ ఇళ్లలో నివసించే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు లక్ష్మణగౌడ, ప్రతినిధులు చందాసాబ్, వీరేశ్‌గౌడ, రమేష్, బాపూరు తిమ్మప్ప, నరసప్ప, హులిగప్ప పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

22-11-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1,623.84	1630.59
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	2,760	3,223
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	6,905	6,461
నీటి నిల్వ (టి.ఎం.సి)	72.763	96.305

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

గ్యారంటీ పథకాలను వినియోగించుకోవాలి

మాన్వి, న్యూస్‌టుడే : కట్టడ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సీఐటీయూసీ సంచాలకుడు హెచ్.శర్ఫుద్దీన్ పేర్కొన్నారు. శనివారం తాలూకాలోని పోత్నాళ గ్రామంలో కట్టడ కార్మికుల సంఘాన్ని ప్రారంభించి మాట్లాడారు. యువ కాంగ్రెస్ ప్రముఖుడు ఖాలిద్ ఖాద్రి మాట్లాడుతూ కార్మికులు పంచ గ్యారంటీ పథకాలను వినియోగించుకోవాలన్నారు. కార్మికులు పిల్లలకు ఉత్తమ శిక్షణ ఇప్పించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రముఖులు సతీష్ ఫెర్నాండీస్, రాజా సుభాశ్చంద్రనాయక్, చంద్రనాయక్, సత్తార్, శబ్బీర్, చెన్నప్ప, మాంతేశ్‌నాయక్, ఈరణ్ణ, బాషా తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాన్ని ప్రారంభిస్తున్న శర్ఫుద్దీన్, తదితరులు

వారంలో 'గృహలక్ష్మి' కటాక్షం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అమలులోకి తెచ్చిన 'గృహలక్ష్మి' పథకం సాయంతో వారి ఖాతాల్లో నెలనెలా వేస్తున్న రూ.2 వేలను వారంలోగా జమా చేస్తామని రాష్ట్ర స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్ భరోసా ఇచ్చారు. బెంగళూరు శివార్లలోని దేవనహళ్లిలో గ్రామీణ జిల్లా పంచాయతీ, స్త్రీశిశు సంక్షేమ శాఖ శనివారం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బెంగళూరు గ్రామీణ జిల్లాలో 130 అంగన్‌వాడీ కేంద్ర భవనాలు నిర్మించేందుకు రూ.5 కోట్లు విడుదల చేస్తామన్నారు. సమగ్ర శిశు అభివృద్ధి పథకాలు అమలులోకి వచ్చి అర్ధ శతాబ్దం పూర్తయిన సందర్భంగా బెంగళూరులో ఈనెల 28న ప్రత్యేక సంబరాలు నిర్వహిస్తామని వివరించారు. ఆ కార్యక్రమంలో అక్కపడె, గృహలక్ష్మి బ్యాంకు పథకాలను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రారంభిస్తారని తెలిపారు. దేవనహళ్లి కార్యక్రమంలో ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి కె.హెచ్.మునియప్ప తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్‌ను సత్కారిస్తున్న మహిళ సంఘాల ప్రతినిధులు

కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించాలి

రాయచూరు, న్యూస్‌టుడే : కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని 'ఏఐసీసీటీయూ' ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా అధ్యక్షుడు అజీజ్ జాగీర్దార్ నాయకత్వంలో నాయకులు జిలానీ పాషా, జగదీష్, నిసార్ అహ్మద్, భీమణ్ణ, మారణ్ణ స్థానిక టిప్పు సుల్తాన్ ఉద్యానవనం ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. నాలుగు చట్టాలకు సంబంధించిన కాగితాలను తగులబెట్టారు. ఈ సందర్భంగా అజీజ్ ప్రసంగిస్తూ ఈ చట్టాల వల్ల శ్రామిక వర్గాలు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. హక్కులు, సౌలభ్యాలను కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదముందన్నారు. కార్మిక సంఘాలు అమలు చేయవద్దని ఎన్నో పోరాటాలు చేసినా..మోదీ ప్రభుత్వం లెక్క చేయక బలవంతంగా చట్టానికి ఆమోదం తెలిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా కార్మికులు తీవ్రంగా విరోధిస్తున్నందున ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

నిరసన ప్రదర్శనలో నాయకులు

(c) eenadu

బంగాళాఖాతంలో అల్పపీడనం

● తుపానుగా మారినా ప్రభావం స్వల్పమే

గోపాలపూర్, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో దక్షిణ అండమాన్ వద్ద శనివారం అల్పపీడనం ఏర్పడిందని, 48 గంటల తర్వాత 24న (సోమవారం) వాయుగుండంగా మారే సూచనలున్నాయని గోపాల్‌పూర్ వాతావరణ అధ్యయన కేంద్రం (ఐఎండీ) అధికారి ఉమాశంకర్ దాస్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ఇది తుపానుగా మారుతుందా? ఎక్కడ తీరం దాటుతుందన్నదానిపై 24న స్పష్టత వస్తుందన్నారు. ప్రముఖ వాతావరణ అధ్యయన నిపుణుడు డాక్టర్ శరత్‌చంద్రసాహు మాట్లాడుతూ... ఇది వెంటనే ప్రభావం చూపదని, తుపానుగా మారుతుందన్న అంచనా ఉన్నా తీరం దాటే అవకాశం లేదన్నారు. సముద్రంలో బలహీనపడే సూచనలున్నాయన్నారు. 26 తర్వాత ఇది పాక్షిక ప్రభావం చూపుతుందని, ఏ తీరానికి చేరువవుతుందన్నదానిపై ఎలాంటి స్పష్టత లేదన్నారు. ఒడిశాపై పెద్దగా ప్రభావం ఉండదన్నారు. యూరప్, జీఎఫ్ఎస్ తదితర మెట్ సంస్థలు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపానుగా మారి ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరానికి చేరుతుందని అంచనా వేశాయి.

మెహతాబ్ సేవలు చిరస్మరణీయం: సీఎం

మెహతాబ్ చిత్రపటం వద్ద దీపం వెలిగిస్తున్న సీఎం మోహన్. చిత్రంలో మంత్రి సూర్యవంశీ తదితరులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఉత్కళ కేసరి హరేకృష్ణ మెహతాబ్ ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి ఎంతో చేశారని, ప్రజలతో మమేకమై పాలన సాగించిన ఆయన అభివృద్ధే అజెండాగా చేసుకున్నారని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. శుక్రవారం రాత్రి కటక్‌లోని సంస్కృతి భవనంలో మోహతాబ్ జయంతి వేడుకలు జరిగాయి. ఫొటో చిత్ర ప్రదర్శన ఏర్పాటైంది. ఇందులో పాల్గొన్న సీఎం మాట్లాడుతూ... తొలినాళ్లలో స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న ఆయన తర్వాత 'ప్రజాతంత్ర' వార్తా పత్రిక ప్రారంభించి జర్నలిస్టుగా రాణించారన్నారు. కార్యక్రమంలో సాంస్కృతిక, ఉన్నత విద్యాశాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటయ్యాయి.

సికిందర్ అలెం అరెస్టు

భువనేశ్వర్, రాయగడ పటణం, న్యూస్‌టుడే: బంగ్లాదేశ్ చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్న **సికిందర్ అలెం**ను శనివారం మధ్యాహ్నం పోలీసులు జాజ్‌పూర్‌లో అరెస్టు చేశారు. జగత్సింగ్‌పూర్ జిల్లాలో చొరబాటుదారులకు అండగా ఉంటున్న సికిందర్ పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరుగుతుండేవాడు.

ఇసుక మాఫియాపై ఉక్కుపాదం: మంత్రి జెనా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపడానికి ప్రభుత్వం చట్ట సవరణ చేసిందని, ఇక రాష్ట్రవ్యాప్తంగా ఇసుక ధర ఒకేలా ఉంటుందని, సామాన్యులకు ఊరట కలుగుతుందని ఉక్కు, గనులు, రవాణా, వాణిజ్యశాఖల మంత్రి బిభూతి భూషణ్ జెనా చెప్పారు. శనివారం ఆయన భువనేశ్వర్‌లో విలేకరులతో మాట్లాడుతూ... ఇది వరకు ఈ-ఆక్షన్ ద్వారా ఇసుక లీజులు పొందిన వారు ఇష్టారీతిన ధరలు పెంచేవారని, ప్రస్తుతం ఈ లాటరీ విధానం అమల్లోకి వచ్చిందని, అనుభవం ఉన్నవారికే అవకాశమిస్తామన్నారు. ధర ప్రభుత్వం నిర్ణయిస్తుందని, ఇది అన్నిచోట్ల ఒకేలా ఉంటుందని వివరించారు. ఇసుక మాఫియా అన్న పదం వినిపించకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిపై బిజద ఎమ్మెల్యే, అధికార ప్రతినిధి అరుణ్‌కుమార్ సాహు శనివారం భువనేశ్వర్‌లో విలేకరులతో మాట్లాడుతూ... ఇసుక లీజులు ఈ-లాటరీ ద్వారా కేటాయించాలన్నది చేతకాని నిర్ణయమని, ఇది ఫలితమివ్వదని పేర్కొన్నారు.

జనవరి 9 నుంచి 'మహానగర్ మహోత్సవాలు'

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా కళలు, సంస్కృతి, సాహిత్యం అభివృద్ధికి పుష్కరకాలంగా బ్రహ్మపుర 'మహానగర మహోత్సవాలు' నిర్వహిస్తున్నారని, ఈ మహోత్సవాలు లక్ష్యాన్ని సాధించేందుకు అంతా ఉద్యమించాలని బ్రహ్మపుర ఎమ్మెల్యే కె. అనిల్ కుమార్ అన్నారు. బ్రహ్మపుర మహానగర్ మహోత్సవాల సన్నాహక సమావేశం, లోగో ఆవిష్కరణ శనివారం చేపట్టారు. ఉదయం స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని ప్రభుత్వ ప్రత్యేక సర్క్యూట్ భవనం సమావేశ మందిరంలో నిర్వహించిన ఇందులో ఎమ్మెల్యే అనిల్ లోగో ఆవిష్కరించారు. 2026 జనవరి 9 నుంచి 18వ తేదీ వరకూ పది రోజులపాటు '13వ బ్రహ్మపుర మహానగర్ మహోత్సవాలు-2026' స్థానిక పీవీఎన్ రావు పెట్రోలు బంకు కూడలి సమీపాన సెయింట్ స్టీఫెన్స్ చర్చి మైదానంలో జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాజపా సీనియరు నేత కన్హుచరణ పతి, యూనియన్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వి.సంతోష్ కుమార్, పార్థ పాఢి, బ్రహ్మపుర ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అశోక్ కుమార్ బ్రహ్మ, మహోత్సవాల కమిటీ ప్రతినిధులు గోపాల్ పట్నాయక్, నారాయణ మహంకుడొ పాల్గొన్నారు.

మహోత్సవాల లోగో ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్. చిత్రంలో ఇతర అతిథులు, నిర్వాహకులు

నిబంధనలు ఉల్లంఘిస్తే.. జేబు ఖాళీ అవ్వాల్సిందే

వాహన చోదకునికి పరీక్ష నిర్వహిస్తున్న పోలీసులు

నాలుగు రోజుల్లో రూ.2 కోట్లకుపైగా జరిమానా

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై సర్కారు ఉక్కుపాదం మోపుతోంది. తూర్పు మరణాల ... పేరిట నిర్వహిస్తోన్న ప్రత్యేక డ్రైవ్‌లో గడిచిన నాలుగు రోజుల్లోనే రూ.2 కోట్లకు పైగా జరిమానా విధించారు. రవాణాశాఖ వర్గాల సమాచారం మేరకు ఉల్లంఘన దారులపై భారీ జరిమానాతో కొరడా ఝుళిపించారు. మితిమీరిన వేగానికి సంబంధించి 3,858, శిరస్త్రాణంలేని కారణంగా 3,213, సీటు బెల్టు ధరించని చోదకులకు 2,921, అక్రమంగా వాహనాల నిలుపుదలకు 666, ద్విచక్ర వాహనంపై ఇద్దరు కంటే ఎక్కువ మంది ప్రయాణం 628, చరవాణి వినియోగిస్తూ నడపడం 498, తప్పుడు మార్గ ప్రయాణం-236, తదిర కారణాలు 135 ఈ-చలాన్లు జారీ చేశారు. కేవలం తనిఖీలు, చలాన్ల జారీ చేయడమే కాకుండా అన్ని ఆర్టీవో పరిధిలో సమగ్ర అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు రవాణాశాఖ వెల్లడించింది. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను తప్పకుండా పాటించాలని ఆ శాఖ సూచించింది.

సుందర్‌గఢ్‌లో అధిక చలాన్లు జారీ: రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఉల్లంఘనలకు సంబంధించి అత్యధిక చలాన్లు సుందర్‌గఢ్ జిల్లాలో జారీ చేశారు. ఆ తరువాత భువనేశ్వర్-1, కటక్ ఆర్టీవో పరిధిలో జారీ కాగా, రాయగడ ఏడో స్థానంలో ఉంది.

వివిధ ఆర్టీవోల పరిధిలో జారీ అయిన చలాన్ల వివరాలను ఓసారి పరిశీలిస్తే....

ఆర్టీవో	చలాన్లు
సుందర్‌గఢ్	1,180
భువనేశ్వర్ -1	840
కటక్	791
తాల్చేరు	741
భద్రక్	719
జగత్సింగ్‌పూర్	632
రాయగడ	555
అనుగుల్	520
కలహండి	462
జాజ్‌పూర్	397
గంజాం	339

కంపెనీలు సామాజిక సేవకు ప్రాధాన్యమివ్వాలి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కంపెనీలు తమ నిర్మాణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు, సామాజిక సేవలకు ప్రాధాన్యమివ్వాలని, వికసిత్ ఒడిశా ధ్యేయంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు సహకరించాలని ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్ కోరారు. భువనేశ్వర్‌లోని కన్వెన్షన్ కేంద్రంలో సీఎస్ఆర్ సేవలకు సంబంధించి రెండు రోజుల సదస్సును శుక్రవారం రాత్రి సింగ్‌దేవ్ ప్రారంభించారు. రాష్ట్రాల అభివృద్ధిలో కంపెనీల పాత్ర కీలకమని, అవి తమ బాధ్యతలు నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో మిజోరం ఆరోగ్యశాఖ మంత్రి, పి. లాలన్ పుయి, మహారాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి మేఘనా, రాజ్యసభ ఎంపీ సుజీత్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ అహుజా, వివిధ కంపెనీల సీఈవోలు, అధికారులు పాల్గొన్నారు. శనివారం ముగింపు కార్యక్రమంలో అతిథులు సంచిక ఆవిష్కరించారు.

సంచిక ఆవిష్కరిస్తున్న సింగ్‌దేవ్, మిజోరం, మహారాష్ట్ర మంత్రులు, ఎంపీ తదితరులు

మద్యం మత్తులో ప్రధానోపాధ్యాయుడు

ప్రహ్లాద్

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా కల్యాణ సింగుపూర్ సమితి బుడగూడ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రహ్లాద్ మాఝి మద్యం తాగి విధులు నిర్వర్తిస్తున్నట్లు పాఠశాల సిబ్బంది ఆరోపించారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి 11 నెలలుగా బిల్లులు చెల్లించలేదని, అడిగితే మద్యం తాగి దురుసుగా మాట్లాడుతున్నారని సిబ్బంది అంటున్నారు. దీనిపై గ్రామస్థులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం కె.సింగుపూర్ పోలీసులు తనిఖీ చేయగా మద్యం తాగి ఉన్నట్లు రుజువైంది. సమితి సంక్షేమ అధికారి బంగారి మాట్లాడుతూ... పోలీసులు ఇచ్చిన నివేదిక ఆధారంగా కలెక్టర్‌కు నివేదిస్తానని తెలిపారు. సెప్టెంబరులో ప్రహ్లాద్ మద్యం తాగి మహిళా సిబ్బందిపై అనుచితంగా ప్రవర్తించారు. సిబ్బంది ఫిర్యాదు మేరకు ఆయనను బుడగూడ ఆశ్రమ పాఠశాల నుంచి బదిలీ చేశారు. హైకోర్టు నుంచి స్టే తీసుకొని వచ్చి అదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నట్లు సంక్షేమ అధికారి బంగారి తెలిపారు.

కలశయాత్రతో ప్రతిష్ఠోత్సవాలు ప్రారంభం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: పాత బ్రహ్మపురలో శాలియా చెరువు ఒడ్డున గల పురాతన శ్రీ శాలేశ్వర స్వామి మందిరం ఆవరణలో కొత్తగా నిర్మాణమైన ప్రధాన ద్వారం, బాల్య ఉత్థ దొండకాళీ అమ్మవారి విగ్రహం ప్రతిష్ఠోత్సవాలు శనివారం కలశయాత్రతో ప్రారంభమయ్యాయి. చెరువులోని పవిత్ర జలాల్ని కలశాల్లో సేకరించిన మహిళలు మందిరం వరకూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఉత్సవాలు మొదలయ్యాయి. ఈ నెల 26న ఇవి ముగుస్తాయి.

కలశయాత్రలో పాల్గొన్న మహిళలు

స్వామి ప్రసాదాల పంపిణీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పూరీ శ్రీక్షేత్రంలో మూడు రోజుల దేవ దీపావళి వేడుకలు శుక్రవారం రాత్రి ముగిశాయి. ఈ సందర్భంగా జగన్నాథుని తరఫున పితృదేవతలకు 'సేవాయత్‌'లు 56 రకాల పిండి వంటకాలు (ప్రసాదాలు) నైవేద్యంగా అర్పించారు. ఇవి ప్రత్యేక సంచుల్లో ఉంచి ప్రముఖులకు పంపిణీ చేశారు. శ్రీక్షేత్ర పాలనాధికారి అరవింద పాఢి శనివారం ఉపముఖ్యమంత్రి కనక వర్ధన్ సింగ్‌దేవ్‌కు ప్రసాదాల సంచి అందజేశారు.

సింగ్‌దేవ్‌కు ప్రసాదం అందజేస్తున్న పాలనాధికారి

జగన్నాథునికి, చండీకి ధర్మేంద్ర పూజలు

జగన్నాథుని సన్నిధిలో ధర్మేంద్ర ప్రార్థన

చండీతల్లికి దీపారాధన

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పర్యటిస్తున్న కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం కటక్ చండీ ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారి సన్నిధిలో పూజలు చేశారు. దీనికి ముందుగా పూరీ వెళ్లిన ఆయన జగన్నాథుడ్ని ఆరాధించారు. కటక్‌లో ధర్మేంద్ర విలేకరులతో మాట్లాడుతూ.... డబుల్ ఇంజిన్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు పుంజుకున్నాయన్నారు. పరిశ్రమలు పెద్ద ఎత్తున ఏర్పాటవుతున్నందున యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

ఉత్సాహంగా 'వాణిజ్య మేళా.. 'గంజాం ఉత్సవాలు'

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: 'ఒడిశా రూరల్, అర్బన్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ (ఓఆర్‌యూపీఏ) భువనేశ్వర్ ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ స్టీఫెన్స్ చర్చి మైదానంలో 'బ్రహ్మపుర వాణిజ్య మేళా-2025, 'గంజాం ఉత్సవాలు-2025' కోలాహలంగా సాగుతున్నాయి. శుక్రవారం రాత్రి ఉత్సవాల్లో వివిధ జిల్లాలకు చెందిన కళా బృందాలు శాస్త్రీయ, జానపద నృత్యాలతో అలరించాయి. ఉత్సవాల కన్వీనరు కన్హు రౌత్, కార్యదర్శి సుదీప్ కుమార్ సాహు కళాకారులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలతో సత్కరించారు. వాణిజ్య మేళాలో వివిధ రకాల సామగ్రి కొనుగోళ్లకు తరలి వస్తున్న నగరవాసులతో మైదానం ఆవరణ కిటకిటలాడుతోంది. ఈ నెల 26వ తేదీ వరకూ ఉత్సవాలు కొనసాగుతాయి.

శాస్త్రీయ నృత్య ప్రదర్శన

చిలికా అభివృద్ధికి చర్యలు

సోయగాల చిలికా సరస్సు

గోపాలపూర్, న్యూస్‌టుడే: ఆసియా ఖండంలో అతిపెద్ద ఉప్పునీటి సరస్సు పునరుద్ధరణ, అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయి. దీంతో పర్యాటక రంగం మరింత అభివృద్ధి సాధిస్తుంది. సందర్శకుల రాక పెరగనుంది. శనివారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో దీనిపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రులు గణేశ్‌రామ్ సింగ్ ఖుంటియా (అటవీ, పర్యావరణం) పృథ్వీరాజ్ హరిచందన్ (ప్రజాపనులు, న్యాయ) ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రపంచస్థాయి సౌకర్యాలు

జీవవైవిధ్యానికి ప్రతీక చిలికా సరస్సు. అరుదైన జల చరాలు, డాల్ఫిన్లు, మత్స్య సంపదకిది నిలయం. శీతాకాలంలో విదేశీ విహంగాలు (పక్షులు) లక్షల సంఖ్యలో వస్తున్న సంగతి తెలిసిందే. చిలికా సంరక్షణ బాధ్యత అటవీ శాఖ పరిధిలోనిది. పర్యాటక శాఖ, చిలికా అభివృద్ధి సంస్థ (సీడీఏ) సందర్శకుల సౌకర్యార్థం అభివృద్ధి పనులు చేస్తోంది. పర్యాటకరంగం కాసుల పంట పండిస్తున్న నేపథ్యంలో ప్రపంచ స్థాయి సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించిన ప్రభుత్వం సమగ్ర నివేదిక (డీపీఆర్) రూపకల్పన చేయించింది.

పరిశీలించిన మంత్రులు

సమీక్షా సమావేశంలో అధికారులు చూపించిన నివేదికకు మంత్రులు సమ్మతించినట్లు చెబుతున్నారు. అనంతరం మంత్రి హరిచందన్ విలేకరులతో మాట్లాడుతూ... బల్లుగాం, ఖుర్దా, పూరీల నుంచి చిలికా వరకు నాలుగు వరుసల రోడ్లు నిర్మాణమవుతాయన్నారు. కొన్ని కంపెనీలు నక్షత్రాల హోటళ్లు, పవర్ బోట్ల ఏర్పాటుకు ముందుకొస్తున్నాయన్నారు. ఆయా సంస్థలకు స్థలాలు, ఇతర సౌకర్యాలు కల్పిస్తామన్నారు. చిలికా, సతపడ ప్రాంతాల్లో లైట్ సౌండ్ షోలు, మధ్యతరగతి వారికి సాధారణ కాటేజీలు ఒడిశా వంటకాలతో ఆతిథ్యమిచ్చేలా ఏర్పాట్లు జరుగుతాయన్నారు. 2027 మార్చినాటికి పనులు పూర్తి చేయాలని ధ్యేయంగా పెట్టుకున్నామన్నారు.

మంత్రులకు నివేదిక చూపుతున్న అధికారులు

నిర్మించారు.. నిరుపయోగంగా వదిలేశారు

అబడా ఎడ్యుకేషన్ కాంప్లెక్సు

సిబ్బందిని నియమించకపోవడంతో ప్రారంభానికి నోచుకోని కేంద్రం

– న్యూస్‌టుడే, గుణుపురం

రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో అందరికీ ఉచిత చదువులు అనే సంకల్పంతో పలు ప్రణాళికలు అమలు చేస్తోంది. కొన్ని లోపాలు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రణాళికలు అమలు కావడంలేదు. రూ.కోట్లు విలువ చేసే భవనాలు నిరుపయోగంగా ఉంటున్నాయి. పరికరాలు చోరీకి గురవుతున్నాయి. రాయగడ జిల్లా గుణుపురం సమితిలో లంజియా సవరలు వెనకబడినవారిగా గుర్తింపు పొందారు. ఈ ప్రాంతంలో గిరిజన బాలలు వేరే పంచాయతీ వసతిగృహంలో ఉండి చదువుకుంటున్నారు. వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత చదువులు అందించాలని గిరిజన ప్రాంతాల్లో రూ.కోట్లు ఖర్చుతో ఎడ్యుకేషన్ కాంప్లెక్సు నిర్మాణం చేపట్టారు. ఆరు సంవత్సరాలు గడిచినా తరగతులు మొదలు కాలేదు. అధికారికంగా ఆరు సంవత్సరాల కిందట ఈ కాంప్లెక్స్ ప్రారంభమైంది.

పాడవుతున్న ఇనుప స్టాండ్‌లు

ఇదీ పరిస్థితి..

నిర్మించిన భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. కానీ ఆ కేంద్రానికి కావాల్సిన సిబ్బందిని ప్రభుత్వం ఏర్పాటుచేయలేదు. ప్రారంభించి ఆరేళ్లు గడవడంతో విద్యుత్తు, సోలార్ పరికరాలు, కుర్చీలు, బెంచ్‌లు విరిగిపోతున్నాయి. తరచూ ఉన్నతాధికారులు పర్యటించి వెళ్తున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం విద్యాలయం స్థలం ఆక్రమించి కొందరు పత్తి సాగు చేస్తున్నారు.

ప్రారంభానికి చర్యలు

ఈ కేంద్రం సమస్య కలెక్టర్ అశుతోష్ కులకర్ణి, సబ్ కలెక్టర్ దిలీప్ అభిషేక్ దుదాల్ దృష్టికి వెళ్లిన తరువాత ఈ ఎడ్యుకేషనల్ కాంప్లెక్స్ ప్రారంభం అయ్యేలా చూడాలని జిల్లా సంక్షేమ అధికారికి ఆదేశించారు.



భవనం లోపల గబ్బిలాలు

కోణార్క్ నృత్యోత్సవాలపై సమీక్ష

● ఆధునిక తరహా లైట్, సౌండ్‌షో ప్రారంభం

గోపాల్‌పూర్, న్యూస్‌టుడే: పూరీ జిల్లాలోని కోణార్క్ ప్రభుత్వ సర్క్యూట్ అతిథి భవనంలో కోణార్క్ నృత్యోత్సవాలకు సంబంధించి ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. డిసెంబరు 1 నుంచి 5 వరకు కోణార్క్ శిల్ప కళారామంలో శాస్త్రీయ నృత్యాలు అలరించనున్నాయి. అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన కళాకారులు ఒడిస్సీ, కథాకళి, భరతనాట్యం, కూచిపూడి, కథక్ నృత్యాలు సందర్శకుల సమ్మోహనం చేస్తాయి. మరోవైపు చంద్రభాగ (కోణార్క్) తీరంలో అంతర్జాతీయ సైకత శిల్ప పోటీలు జరుగుతాయి. విదేశాల నుంచి 60 మంది శిల్పులు చేరుకోనున్నారు. ఈ నేపథ్యంలో పర్యాటక శాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉపముఖ్యమంత్రి ప్రభాతి అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు.

లైట్ సౌండ్ షో ప్రారంభిస్తున్న ప్రభాతి

ప్రత్యేక ఆకర్షణ

దీనికి ముందుగా (శుక్రవారం రాత్రి) ఉపముఖ్యమంత్రి ప్రభాతి కోణార్క్‌లో అత్యాధునిక తరహా లైట్‌షో సిస్టం ప్రారంభించారు. ఇది సందర్శకులను ఆకట్టుకుంటుందని ఆమె చెప్పారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి బల్వంత సింగ్, సంచాలకుడు దీపాంకర్ మహాపాత్ర, పూరీ జిల్లా పాలనాధికారి దివ్యజ్యోతి పరిడ, ఎస్పీ ప్రతీక్ సింగ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

మాజీ గుమస్తా అరెస్టు

మనోరంజన్ సాహు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ నిధులు రూ.68 లక్షలకుపైగా స్వాహా చేసిన అభియోగంపై సీనియర్ మాజీ గుమస్తాను విజిలెన్స్ అధికారులు శనివారం అరెస్టు చేశారు. విజిలెన్స్ వర్గాల సమాచారం మేరకు.. ఢెంకనాల్ జిల్లా హిందోల్ ఉపఖజానా కార్యాలయంలో మనోరంజన్ సాహు సీనియర్ గుమస్తాగా విధులు నిర్వహించేవారు. పింఛను లబ్ధిదారులకు చెల్లించాల్సిన నగదును సాహు తన ఖాతా, బంధువుల ఖాతాల్లోకి జమచేసి నిధులు కాజేశారు. ఈ విధంగా రూ.68.85 లక్షలు దారి మళ్లించిన సాహు గత రెండేళ్లుగా పరారీలో ఉన్నారు. ఈ మేరకు సాహుపై కటక్ విజిలెన్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, ఢెంకనాల్ విజిలెన్స్ ప్రత్యేక జడ్జి ముందు హాజరు పరచనున్నట్లు అధికారులు వెల్లడించారు.

ఆదివాసీల్లో స్వాతంత్ర్య ఉద్యమస్ఫూర్తి రగిల్చిన లక్ష్మణ్ నాయక్

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ ఆదర్శాలతో అహింసా సందేశంతో ఊరూరా తిరుగుతూ, ఆదివాసీల్లో స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి రగిల్చిన యోధుడు సహీదు లక్ష్మణ్ నాయక్ అని వక్తలన్నారు. ఆయన 126వ జయంత్యుత్సవం సందర్భంగా గంజాం జిల్లా సమాచార, ప్రజా సంబంధాల అధికారి (డీపీఆర్వో) కార్యాలయం ఆధ్వర్యంలో శనివారం బ్రహ్మపుర మండల కారాగారంలో వేడుకలు నిర్వహించింది. బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్‌కుమార్, బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) మేయరు సంఘమిత్ర దొళాయి, కమిషనర్ ప్రథమేష్ అరవింద్ రాజేషిర్కె, మండల కారాగారం సీనియరు సూపరింటెండెంటు ధీరేంద్రనాథ్ బారిక్ తదితరులు పాల్గొన్నారు. వారంతా కారాగారం ఆవరణలో లక్ష్మణ్ నాయక్‌ను బ్రిటీషు పాలకులు ఉరి తీసిన ప్రాంతాన్ని సందర్శించారు. ఆవరణలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

లక్ష్మణ్ నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్, మేయరు సంఘమిత్ర దొళాయి తదితరులు

స్వచ్ఛంద రక్తదాన శిబిరం

స్థానిక 'ది పీపుల్స్ ట్రస్ట్' ఆధ్వర్యంలో హిల్‌పట్నాలోని లక్ష్మణ్ నాయక్ సామాజిక భవనం ఆవరణలో జయంత్యుత్సవాలు నిర్వహించారు. ఉదయం ఆవరణలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సామాజిక భవనంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటైంది. లోక్ సేవక్ మండల్ కార్యదర్శి రాజేంద్ర కుమార్ జెనా అతిథిగా పాల్గొని రక్తదాతల్ని అభినందించారు. ట్రస్ట్ ముఖ్యుడు ఒళి కిశోర్ పట్నాయక్ ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. రాత్రి అదే ఆవరణలో స్మారక సమావేశం, నాటక ప్రదర్శన ఏర్పాటైంది.

(c) eenadu

ఆ మూడు ఉన్నత పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించండి

డీఈవో పాత్రకు వినతిపత్రం అందజేస్తున్న వివిధ సంస్థల ప్రతినిధులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురలోని పురాతన కె.సి. ఉన్నత బాలుర, బాలికల పాఠశాలలు, కె.సి.టౌన్ హైస్కూల్లో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని వివిధ సంస్థల ప్రతినిధులు డిమాండు చేశాయి. 'సంస్కారభూమి' స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు త్రినాథ్ మహారణా నేతృత్వంలో ఒడిశా మాధ్యమిక పాఠశాల ఉపాధ్యాయుల సంఘం గంజాం జిల్లా శాఖ, కె.సి. ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం, గంజాం జిల్లా వికాస్ మంచ్ ప్రతినిధులు స్థానిక గిరి రోడ్డులోని గంజాం జిల్లా విద్యాధికారి (డీఈవో) అజయ కుమార్ పాత్రను కలిశారు. ఆ మూడు పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను ఆయనకు వివరించి, పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆయా డిమాండ్లతో వినతిపత్రాన్ని వారు డీఈవో పాత్రకు అందజేసినట్లు త్రినాథ్ మహారణా ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా సంస్థల ప్రతినిధులు బిజయ కుమార్ బెహెరా, హిమాంశు కుమార్ పట్నాయక్, రాజేంద్ర కుమార్ పండా, పూర్ణచంద్ర సాహు తదితరులు పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు.

వేర్వేరు ఘటనల్లో రెండు ఏనుగుల మృతి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: వేర్వేరు ఘటనల్లో రెండు ఏనుగులు మృతి చెందాయి. ఖుర్దా జిల్లాలో ఓ ఆడ ఏనుగు, మయూర్‌భంజ్ జిల్లాలో మగ గజరాజు మృతి చెందాయి. అటవీ వర్గాల సమాచారం మేరకు ఖుర్దా జిల్లా అటవీ ప్రాంతంలో శుక్రవారం ఉదయం ఓ ఆడ ఏనుగు అస్వస్థతకు గురైనట్లు గుర్తించిన స్థానికులు అటవీ అధికారులకు సమాచారమిచ్చారు. నందన్‌కానన్ నుంచి పశువైద్య సిబ్బంది వచ్చి చికిత్స చేశారు. దీంతో సాయంత్రం కోలుకొని, కొంత దూరం నడిచిన ఏనుగు శనివారం మృతి చెందినట్లు గుర్తించారు.

మయూర్‌భంజ్‌లో మరొకటి.. మయూర్‌భంజ్ జిల్లా రాస్‌గోవింద్‌పూర్ రేంజ్ పరిధి సారిమూలా అటవీ ప్రాంతంలో మరో మగ ఏనుగు మృతి చెందింది. దీని వయసు సుమారు 8 నుంచి 10 ఏళ్లు ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. జెటనసియా గ్రామ సమీపాన మృతి చెందిన ఏనుగు ఇటీవల ఈ ప్రాంతంలో సంచరించిన కరిరాజుల గుంపులోనిది కావచ్చునని అనుమానిస్తున్నారు.



ఏనుగు కళేబరాన్ని పరిశీలిస్తున్న అటవీ అధికారులు

హత్యకు దారి తీసిన భూ వివాదం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: రెండు వర్గాల మధ్య నెలకొన్న భూ వివాదంతో ఒక వృద్ధురాలు హత్యకు గురైన ఘటన శుక్రవారం రాత్రి నందపూర్ సమితి తుబా గ్రామపంచాయతీ పరిధిలో పారిగా గ్రామంలో చోటుచేసుకుంది. నందపూర్ ఎస్‌డీపీఓ దేవేంద్ర మల్లిక్ తెలిపిన వివరాల ప్రకారం.. పారిగా గ్రామంలో ప్రధాని, గల్లారి కుటుంబాల మధ్య చాలా కాలంగా భూ వివాదాలు నడుస్తున్నాయి. శుక్రవారం సాయంత్రం వరి కోతల విషయంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. ఒక వర్గం మారణాయుధాలతో దాడి చేయడంతో ప్రధాని గోపాల్ భార్య జెమా(63) అక్కడికక్కడే మృతి చెందింది. గ్రామస్థుల ద్వారా పోలీసులకు సమాచారం అందడంతో మల్కాన్‌గిరి ఠాణా అధికారి అశోక్ కుమార్ బిసోయి, ఎస్ఐలు దీపక్ బరిక్, దేబరాజ్ సాహు తదితరులు గ్రామానికి చేరుకుని మృతదేహాన్ని పరీక్షకు నందపూర్ ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ మేరకు పోలీసులు ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

బాధిత గ్రామంలో దర్యాప్తు చేస్తున్న పోలీసులు

లక్ష్మణ్ నాయక్ చిరస్మరణీయుడు

రాయగడలో హాజరైన అతిథులు, విద్యార్థులు

స్వాతంత్ర్య పోరాటంలో అలుపెరుగని సేవలు అందించిన సహీద్ లక్ష్మణ్ నాయక్ సేవలు మరువలేనివని వక్తలు అన్నారు. శనివారం ఆయన జయంతి సందర్భంగా పలు ప్రాంతాల్లో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. - న్యూస్‌టుడే బృందం

మల్కాన్‌గిరి: లక్ష్మణ్ నాయక్ జయంతిలో పాల్గొన్న అతిథులు

సిమిలిగుడ: విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

కొరాపుట్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రఘురాం మచ్చో, జడ్పీ చైర్మన్ సుస్మితా మెలక

రాష్ట్ర కబడ్డీ విజేత గంజాం

విన్నర్, రన్నర్ బహుమతులతో గంజాం బాలబాలికలు. చిత్రంలో అధికారులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: సుందర్‌గఢ్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పాఠశాలల అండర్-17 బాలబాలికల కబడ్డీ పోటీల్లో గంజాం బాలుర జట్టు విజేతగా నిలవగా, బాలికల జట్టు ద్వితీయ స్థానం సాధించింది. శుక్రవారం సాయంత్రం జిల్లాకు చేరుకున్న గంజాం జట్టు బాలలకు బ్రహ్మపురలోని జిల్లా విద్యా కార్యాలయం వద్ద అధికారులు శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛాలందజేశారు. పోటీల్లో బాలుర విభాగంలో గంజాం క్రీడాకారులు 46-43 పాయింట్లతో సుందర్‌గఢ్ జట్టుపై గెలుపొంది జ్ఞాపిక అందుకోగా, బాలికల విభాగంలో గంజాం క్రీడాకారిణులు రన్నర్ బహుమతిని అందుకున్నట్లు జిల్లా వ్యాయామ విద్యాధికారి భగీరథ స్వాయిన్ శనివారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

ప్రపంచ ఎబిలిటీ క్రీడల్లో రాష్ట్ర క్రీడాకారులకు పతకాలు

పతకాలతో రాష్ట్ర క్రీడాకారులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: థాయిలాండ్‌లో ఈ నెల 17 నుంచి 24వ తేదీ వరకు జరుగుతున్న ప్రపంచ ఎబిలిటీ క్రీడల్లో రాష్ట్ర పారా క్రీడాకారులు పతకాలు గెలుచుకున్నారు. పోటీల్లో పురుషుల విభాగంలో నిర్వహించిన వివిధ కేటగిరీలలో 200 మీటర్ల పరుగులో గోవింగ్ దుబె, జావెలిన్‌త్రోలో రంజిత్ చండా పసిడి పతకాలు సాధించారు. ఇదే పోటీలో ప్రఫుల్ల కుమార్ ఖండత్రాయ్ ద్వితీయస్థానంలో నిలిచి రజత పతకం కైవసం చేసుకున్నారు. మహిళా విభాగం షాట్‌పుట్‌లో సుచిత్ర పరిడా, రంజన నాహక్ రజత పతకాలు సాధించారు. ఒడిశా పారా క్రీడల సంఘం కార్యదర్శి సునీల్ ప్రధాన్ ఆయా వివరాలను శనివారం 'న్యూస్‌టుడే'కు తెలిపారు. రాష్ట్ర క్రీడా శాఖ కూడా 'ఎక్స్' వేదికగా పోస్టు చేసి విజేతలకు అభినందనలు తెలిపింది.

ఉత్సాహంగా ఎంపీ క్రీడలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ) ఆధ్వర్యంలో వివిధ మైదానాల్లో ఎంపీ క్రీడోత్సవాలు పోటాపోటీగా కొనసాగుతున్నాయి. స్థానిక స్పోర్ట్స్ ఎరీనా ప్రాంగణంలో జూనియర్, సీనియర్ బాలబాలికలు, యువతకు కబడ్డీ, ఖోఖో, ఇండోర్ హాల్లో బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నారు. కల్లికోట, ఎమ్కేసీజీ, మహాత్మాగాంధీ మైదానాల్లో క్రికెట్, ఫుట్‌బాల్ మ్యాచులు చేపట్టారు. స్పోర్ట్స్ ఎరీనాలో శనివారం మధ్యాహ్నం జరిగిన దేబదత్త, యుగంధర్, గణేష్, సాగర్ జట్ల మధ్య సెమీఫైనల్ మ్యాచులు ఉత్కంఠగా జరిగాయి. బీఈఎంసీ ఉపకమిషనర్ ఆశీర్వాద్ పరిడా, కల్యాణి సంఘమిత్ర, కమ్యూనిటీ ఆర్గనైజర్లు పీఈటీలు పర్యవేక్షిస్తున్నారు.

బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు సన్నాహాలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ బెంగాల్‌లో 2026 అసెంబ్లీ ఎన్నికలకు వేగంగా సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఓటర్ లిస్ట్ సంస్కరణ కార్యక్రమం ఎన్నికల కమిషన్ వేగవంతం చేసింది. దీనికోసం 80,681 బీఎల్‌ఓలను నియమించినట్లు ప్రకటించింది.

పనులు నిలిచిపోకూడదు

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో స్థానిక శబరి శ్రీక్షేత్రంలో ప్రారంభం కానున్న వేద పాఠశాలల పనులను జయపురం ఎమ్మెల్యే తారాప్రసాద్ వాహినిపతి సమీక్షించి అవసరమైన సంతకాలు చేసి పనుల పురోగతి కొనసాగించాలని సూచించారు. స్వల్ప అస్వస్థతకు గురైనా వేద పాఠశాల పనుల నిలిచిపోకూడదని ఎమ్మెల్యే నిర్వాహకులు సూచించారు.

పైవంతెన నిర్మాణానికి భూసార పరీక్షలు

బ్రహ్మపుర నగరం: బ్రహ్మపురలోని అత్యంత రద్దీ కూడళ్లలో ఒకటైన గేటుబజారులో పైవంతెన నిర్మాణం పనులకు భూసార పరీక్షలు ముమ్మరంగా చేస్తున్నారు. స్థానిక సిటీ ఆసుపత్రి రోడ్డులో 59వ నెంబరు జాతీయ రహదారిపై ఆయా పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ఇంతకుముందు అస్కా రోడ్డు ప్రాంతంలో ఈ పరీక్షలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఒడిశా వంతెన, నిర్మాణ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గేటు బజారు కూడలిలో పైవంతెన పనులు చేపట్టిన సంగతి తెలిసిందే. సుమారు రూ.116 కోట్ల వ్యయంతో నిర్మాణమవుతున్న ఈ వంతెన పనులకు ఇటీవల ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి వర్చువల్ విధానంలో భూమిపూజ చేసిన సంగతి విదితమే.

గ్రహణం మొర్రి సర్జరీ విభాగం ప్రారంభం

ప్రారంభ కార్యక్రమంలో అతిథులు, వైద్యులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని హైటెక్ డెంటర్ ఆసుపత్రి పరిధిలో గ్రహణం మొర్రి సర్జరీ విభాగం శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా హైటెక్ వైద్య సంస్థల అధినేత డాక్టర్ తిరుపతి పాణిగ్రాహి మాట్లాడుతూ.... ఇదివరకు గ్రహణం మొర్రి బాధితుల శస్త్ర చికిత్సకు కొన్ని ఇబ్బందులు ఉండేవని, ప్రస్తుతం అత్యాధునిక యంత్ర పరికరాలు ఏర్పాటు చేసి అన్నివేళలా ఉచిత సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రారంభ కార్యక్రమంలో శిశు సంక్షేమ కమిషన్ సభ్యురాలు మనస్విత ఖుంటియా, మహిళా కమిషన్ సభ్యురాలు ప్రతిమా శత్పథి, హైటెక్ సంస్థల మేనేజింగ్ ట్రస్టీ సురేష్‌కుమార్ పాణిగ్రాహి, వివిధ రంగాల ప్రముఖులు, వైద్యులు పాల్గొన్నారు.

ఔషధ మొక్కల పెంపకానికి ఒప్పందం

జయపురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఔషధ మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ అభివృద్ధికి ఒక పథకం అమలు చేయనున్నారు. ఈ మేరకు ఒడిశా అటవీ అభివృద్ధి సంస్థ, రాష్ట్ర ఔషధ మొక్కల బోర్డు సమన్వయంగా ఎం.ఎస్. స్వామినాథన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ మధ్య ఒప్పందం కుదిరింది. భువనేశ్వర్‌లో అటవీశాఖ మంత్రి గణేష్ రామ్ సింగ్ ఖుంటియా ఫౌండేషన్ డైరెక్టర్ డా.ప్రశాంత్ పరిడా, సమక్షంలో ఒప్పందంపై శుక్రవారం సాయంత్రం సంతకాలు చేశారు. మొదటి దశలో రాష్ట్రంలో ఐదు జిల్లాలు, కొరాపుట్, కొంధమాల్, బరగఢ్, కేంఝర్, మయూర్‌భంజ్‌లలో మొక్కలు పెంపకం ప్రారంభించనున్నట్లు నిర్ణయించారు.

ఒప్పంద పత్రాన్ని అందుకున్న ఫౌండేషన్ డైరెక్టర్ ప్రశాంత్‌పరిడా

పూరీలో క్రీడా కాంప్లెక్స్ పరిశీలన

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: పూరీలోని క్రీడా కాంప్లెక్స్‌ను రాష్ట్ర క్రీడా శాఖ సంచాలకుడు విజయ్ ఎద్దుల సందర్శించారు. శుక్రవారం ఆయన, ఇతర అధికారులు జగన్నాథ క్రీడామైదానం, జిమ్నాస్టిక్స్ శిక్షణ కేంద్రం, ఖోఖో అకాడమీ తదితరాలను సందర్శించి ఆయాచోట్ల సౌకర్యాలు, శిక్షణ పరిశీలించారు. పూరీని క్రీడా హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి సాగిస్తోందని సూచించారు.

క్రికెట్ మైదానంలో కోచ్‌లతో మాట్లాడుతున్న సంచాలకుడు విజయ్ ఎద్దుల

చేపల పెంపకంతో లాభాలు

మహిళా రైతులను సన్మానిస్తున్న అతిథులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: చేపల పెంపకానికి కొన్ని అధునాతన పద్ధతులు జోడిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని జిల్లా మత్స్యశాఖ అధికారి సుశాంత్‌కుమార్ గౌడ అన్నారు. వాటర్‌షెడ్ సమావేశ భవనంలో శుక్రవారం ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు మహిళా రైతులను వేదికపై సన్మానించి ప్రశంసాపత్రాలను అందజేశారు. జిల్లా పశువైద్య ముఖ్య అధికారి మృణ్మయ్ పండా, శంకర్ చలాన్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

గుణుపురం, న్యూస్‌టుడే: గుణుపురం పట్టణంలో గ్రామ దేవత పాలపోలమ్మ ఆలయ పునర్నిర్మాణం పనులు జోరుగా జరుగుతున్నాయి. ఇందుకోసం సుమారు యాభై లక్షలకు పైగా ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఈ మేరకు పట్టణంలో భక్తులు కూడా విరాళాలు ఇస్తున్నారు. పట్టణానికి చెందిన ఐ.యుగంధర్ రూ.లక్ష విరాళం ప్రకటించారు. ఆలయం నిర్మాణం కమిటీ అధ్యక్షులు ఎస్.బాబా ప్రసాద్, పుర సంస్థ ఉపాధ్యక్షుడు శివ ప్రసాద్ గౌడా సమక్షంలో అందజేశారు.

మత్స్య, పశు సంపద మేళాతో రైతులకు మేలు

రిబ్బన్ కట్ చేసి మేళాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రూపేష్, తిరుపతిరావు, బల్ల సాయమ్మ

కాశీనగర్, న్యూస్‌టుడే: కాశీనగర్ సమితిలోని వారణాసి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం సమితి స్థాయి మత్స్య, పశు సంపద మేళా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రాహి, అతిథులుగా సమితి అధ్యక్షురాలు బల్ల సాయమ్మ, జడ్పీ అధ్యక్షుడు గవర తిరుపతిరావు, సమితి అభివృద్ధి అధికారి డంబురధర్ మల్లిక్ తదితరులు పాల్గొన్నారు. పలువురు రైతులను సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఎన్ఐటీలో అశుతోష్‌కు రజతం

ప్రశంసా పత్రం అందుకుంటున్న అశుతోష్

నవరంగపూర్, న్యూస్‌టుడే: రవుర్కెలా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో చదువుతున్న నవరంగపూర్ జిల్లా టెంటులిఖుంటి సమితి ఇంద్రావతికి చెందిన అశుతోష్ ప్రహరాజ్ స్నాతకోత్సవంలో ఎలక్ట్రానిక్స్ కోర్సులో రజతం సాధించారు. గంజాం జిల్లా బెగునియాపడ సమితి మధుసూదన్‌పూర్‌కు చెందిన అశుతోష్ రాష్ట్ర జలవిద్యుత్ శాఖ తరపున ఇంద్రావతి జలవిద్యుత్తు ఉత్పత్తి ప్రాజెక్టు విభాగంలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech Pvt Ltd. Franchise Offer: @5L/Dist & Investors/Partners Welcome, Grow with Us: 9908981464

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్, ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

PEOPLE CARE

OLD AGE HOME

SVS Old age Home VZM. AC, Non AC రూమ్స్ డే&నైట్ ఆయా, నర్సింగ్ ఇంటి పద్ధతే ఫిజియోథెరపీ సేవలు, రుచికరమైన భోజనం. ✆ 9440435006, 9347978375.

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ళ స్థలాలు. వెంచర్లు, పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్, కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

JOBS

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నది సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

విశాఖలో MVP కాలనీలో ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు చైనీస్ మాస్టర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + వసతి సదుపాయం. ✆ 9492261847.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

ఆఫీస్‌బాయ్ కం హెల్పర్ గత 40సం॥ నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛందసంస్థలో పనిచేయుటకు వ: 45 సం॥లోపు 10th P/F. ✆ 9676116243

FACULTY/ TEACHERS

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

PART TIME

వర్క్ ఫ్రమ్ హోమ్ భోగాపురం విశాఖ, విజయనగరం రియల్ ఎస్టేట్‌లో స్టాఫ్ కావలెను. జీతం 25000/ (రిటైర్డ్ ఉద్యోగులు లేదా గృహిణులు కూడా అర్హులు). ✆ 7799334841

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

మండేయి -2025కి భూమి పూజ

పూజల్లో పాల్గొన్న పాలనాధికారి తదితరులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: జిల్లాలో నూతన మండేయి మైదానంలో జరగనున్న మండేయి-2025 కోసం శనివారం భూమిపూజ జరిగింది. పాలనాధికారి డా. మహేశ్వర్ స్వయిన్ పూజలో పాల్గొన్నారు. అదనపు పాలనాధికారి తపన్‌కుమార్ ఖుంటియా సబ్ కలెక్టర్ ప్రకాష్ కుమార్ మిశ్ర తదితరులు పాల్గొన్నారు. ● జిల్లా సంక్షేమ అధికారి రబీంద్ర పలక నేతృత్వంలో పపదహండి ఉన్నత బాలికల పాఠశాలలో జిల్లాస్థాయి సర్గిఫుల్ కార్యక్రమం జరిగింది. డా.మహేశ్వర్ స్వయి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లాలో అన్ని సమితుల్లో నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శనల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జోనల్ స్థాయికి, అనంతరం రాష్ట్ర స్థాయి విజ్ఞాన ప్రదర్శనకు ఎంపిక కావడంపై పురపాలక చైర్మన్ లలాట రంజన్ సేథీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించండి

రాయగడ, న్యూస్‌టుడే: ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజ కొనుగోలు చేసి రైతు ఖాతాలో సకాలంలో నగదు జమయ్యేలా చూడాలని రాయగడ ఎమ్మెల్యే అప్పలస్వామి కద్రక అన్నారు. శనివారం ధాన్యం సేకరణ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ నవీన్ చంద్ర నాయక్ అన్నారు. బిసంకటక్ ఎమ్మెల్యే నీలా మాధవ్ హికాక పాల్గొన్నారు.

పాడువాలో రక్తదాన శిబిరం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: పాడువాకు చెందిన రాధా కృష్ణ డిగ్రీ కళాశాల, సత్య సాయి భజన మండలి, సంబాద్ సంస్థలు సంయుక్తంగా శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించాయి. సంబాద్ జయపురం యూనిట్ చీఫ్ నవీన్ సాహు శిబిరాన్ని ప్రారంభించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

ప్రమాదంలో ఇద్దరు కార్మికుల మృతి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ గ్రామీణ సహచౌక్ ప్రాంతంలో ఉన్న ఐరన్ అండ్ స్టీల్ కంపెనీలో శుక్రవారం రాత్రి ప్రమాదం జరిగింది. ఎత్తులో పనిచేస్తున్న ఇద్దరు కార్మికులు అదుపు తప్పి కింద పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డారు. వారిని మిడ్నాపూర్ వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

స్వగ్రామానికి చేరుకున్న మృతదేహం

లింగ్‌రాజ్ మహాపాత్ర్ జె.శ్రీకాంత్

జయపురం, న్యూస్‌టుడే: సరదాగా బయటకు వెళ్లిన నలుగురు స్నేహితుల్లో ఇద్దరిని మృత్యువు కబలించింది. మూడు రోజుల పాటు గాలించగా ఒకరి మృతదేహం అగ్నిమాపక సిబ్బందికి చిక్కింది. మల్కాన్‌గిరి జిల్లా ఖైరపుట్ సమితి గుమ్మాజరన్ జలపాతం దగ్గరికి మంగళవారం నలుగురు యువకులు వెళ్లారు. ప్రమాదవశాత్తు కాళ్లుజారి నలుగురు గల్లంతవ్వగా స్థానికులు సహాయంతో ఇద్దరిని కాపాడారు. మరో ఇద్దరు మృతి చెందారు. మృతులు జయపురానికి చెందిన జె.శ్రీకాంత్, లింగ్‌రాజ్ మహాపాత్ర్‌లుగా గుర్తించారు. శుక్రవారం రాత్రి లింగ్‌రాజ్ మృతదేహం పట్టణంలో ఉన్న న్యూ స్టీల్ లేన్-3లో ఉన్న నివాసం వద్దకు చేరుకుంది. శ్రీకాంత్ మృతదేహం ఆచూకీ లేదు.

తల్లిని హత్య చేసిన నేరంపై ఒకరి అరెస్టు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: తల్లిని కత్తితో పొడిచి హత్య చేసిన నేరంపై సిమిలిగుడ పోలీసులు శనివారం ఒకరిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ఠాణా అధికారిని అనితా కుజుర్ అందించిన వివరాల ప్రకారం.. స్థానిక అంబేడ్కర్ కాలనీకి చెందిన బలరాం కోరా శనివారం ఉదయం తల్లి భాను(45)తో ఘర్షణకు దిగాడు. ఆవేశంతో చేతిలో ఉన్న కత్తితో ఆమె మెడపై కొట్టడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందింది. భాను బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితుడు బలరాంను అరెస్టు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

రెండు వర్గాల మధ్య కొట్లాట

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో శుక్రవారం రాత్రి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గోపబంధునగర్, బాపూజీనగర్‌కు చెందిన రెండు వర్గాల మధ్య కొట్లాట జరిగింది. పరస్పరంగా ఇటుకలు, రాళ్లు, కర్రలు విసురుకొన్నారు. ఈ దాడిలో గోపబంధునగర్ ప్రాంతానికి చెందిన కృష్ణనాగ్(40), కార్తీక్‌నాగ్(35), లక్కీనాగ్(32), ఒక మహిళ గాయపడగా వారికి స్థానిక జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కొరాపుట్ సహీద్ లక్ష్మణ్ నాయక్ ఆసుపత్రికి తరలించారు. వారితో పాటు ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న ఎస్‌డీపీవో పార్థ జగదీష్ ఘటనా స్థలానికి చేరుకొని రాత్రంతా గస్తీ కాశారు. గొడవకు కారణాలు తెలియరాలేదు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ఖరగ్‌పూర్: ఖరగ్‌పూర్ - బాలేశ్వర్ 16వ నెంబర్ జాతీయ రహదారి బేల్దా వద్ద ఒక కారు ట్రాక్టర్ను ఢీకొనడంతో ముగ్గురు గాయపడ్డారు. గాయపడిన వారిలో ఇద్దరిని పోలీసులు మిడ్నాపూర్ వైద్య కళాశాల ఆసుపత్రిలో చేర్చారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బిహారు యువకుడ్ని కాపాడిన లైఫ్‌గార్డులు

గోపాలపూర్, న్యూస్‌టుడే: సముద్ర కెరటాల ఉద్ధృతి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో సముద్రంలో స్నానం చేయొద్దని లైఫ్‌గార్డులు చెబుతున్నా వినకుండా గోపాల్‌పూర్ స్వర్గద్వార తీర ఘాట్‌లో శనివారం మధ్నాహ్నం స్నానానికి వెళ్లిన ఒక యువకుడు సముద్రం లోపలికి కొట్టుకుపోయాడు. అప్రమత్తమైన లైఫ్‌గార్డులు జగన్నాథ్, లింగరాజ్ ఆయనను కాపాడి ఒడ్డుకు చేర్చి ప్రాథమిక చికిత్స చేయించారు. అనంతరం బ్రహ్మపుర ఎమ్కేసీజీ ఆసుపత్రికి తరలించారు. ఈ యువకుడు బిహారు రాష్ట్రం గోపాల్‌గంజ్ జిల్లా టెక్నావస్ గ్రామవాసిగా తెలిసింది.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయండి: కార్యదర్శి

సమావేశంలో మాట్లాడుతున్న కార్యదర్శి, తదితర అధికారులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: పాఠశాల, మాస్ ఎడ్యుకేషన్ కార్యదర్శి, నవరంగపూర్ జిల్లా నోడల్ అధికారి డా.తిరుమల నాయక్ శనివారం జిల్లా అభివృద్ధి పనులపై సమీక్షించారు. జిల్లా కౌన్సిల్ హాల్‌లో జరిగిన సమావేశంలో బాలకార్మికులను పాఠశాలలకు తీసుకురావాలని డీఈవోను ఆదేశించారు. అలాంటివారికి పునరావాసం కల్పించాలని సూచించారు. రైతులు దళార్ల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ శ్రీకాంత్ జెన్నా



డాక్టర్ శ్రీకాంత్ జెన్నా

గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుణుపురం సబ్ డివిజనల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ పదవి దీర్ఘ కాలంగా ఖాళీగా ఉంది. ఇప్పటివరకు సీనియర్ డాక్టర్ పొండా విధులు నిర్వహించారు. ప్రస్తుతం ప్రభుత్వ సీనియర్ వైద్యులు శ్రీకాంత్ జెన్నా ఈ బాధ్యతలు తీసుకున్నారు.

ఏఎఫ్ఐ ఎడిటర్‌గా శ్రీనివాస్

జయపురం, న్యూస్‌టుడే: అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఏఎఫ్ఐ) ఎడిటర్‌గా జయపురానికి చెందిన డా.జి.శ్రీనివాస్ పట్నాయక్ ఎంపికయ్యారు. రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పట్నాయక్ క్రీడాకారులను ఉత్సాహపరుస్తూ విధులు నిర్వర్తిస్తున్న ఆయనకు ఈ ఉన్నత స్థానం దక్కింనందుకు స్థానిక క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

రహదారి నిర్మాణానికి భూమి పూజ

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: కాశీనగర్ సమితి కే సీతాపురం పంచాయతీ పరిధిలోని సింగిపురం-పరశురామపురం గ్రామ రహదారి నిర్మాణం పనులకు ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి శనివారం భూమి పూజ చేశారు. నిధులు మంజూరు చేస్తానని, పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. సర్పంచి తేజేశ్వరరావు పాల్గొన్నారు.

33 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం

సిమిలిగుడ, న్యూస్‌టుడే: పట్టణంలో ఉన్న హోటళ్లలో గృహావసర గ్యాస్ సిలిండర్లు వాడకం జోరుగా పెరిగింది. ఈ నేపథ్యంలో శనివారం అధికారుల బృందం దాడులు జరిపి 33 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. సౌభాగ్య రంజన్ నాయక్, హృషి కేస్ నాయక్, అశోక్ కుమార్ సాహు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాన్ని తొలగించిన అధికారులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓంశాంతి కాలనీ ప్రాంతంలో క్రైస్తవ మత ప్రార్థన స్థలం ప్రాంగణంలో ఓ మహిళ కొంత కాలంగా ఇల్లు నిర్మించుకొని ఉంది. దీంతో ప్రార్థన సభ్యులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు శనివారం తహసీల్దారు, డీఎస్పీ అమితాబ్ పండా ఆధ్వర్యంలో ఇంటిని తొలగించారు.

(c) eenadu

ఈవీలు రయ్ రయ్..!

● మరిన్ని ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఈపీడీసీఎల్ కార్యాచరణ

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

పెట్రో ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా విద్యుత్తు వాహనాల (ఈవీ) వినియోగాన్ని కేంద్రం ప్రోత్సహిస్తోంది. జిల్లాలో తక్కువ దూరం ప్రయాణించడానికి వీటిపై ఆధారపడే వారి సంఖ్య పెరుగుతోంది. చాలా మంది వాహనాలకు ఛార్జింగ్ ఇళ్ల వద్దే పెడుతున్నారు. కార్లు, బస్సులకు సంబంధించి మరిన్ని ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు అందుబాటులోకి తీసుకురావడానికి తూర్పు విద్యుత్తు పంపిణీ సంస్థ (ఈపీడీసీఎల్) కార్యాచరణ ప్రారంభించింది.

అందుబాటులో 8 కేంద్రాలు..

● శ్రీకాకుళం నగర పరిధిలో 3, పెద్దపాడు సమీపంలో, గార మండలం అంపోలు వద్ద, టెక్కలి దగ్గర ఒక్కొక్కటి, పలాస-కాశీబుగ్గలో 2 ఛార్జింగ్ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలకు ఇక్కడ ఛార్జింగ్ చేస్తున్నారు.

● జిల్లాలో పైడిభీమవరం నుంచి ఇచ్ఛాపురం శివారు ఒడిశా సరిహద్దు వరకు 163 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి విస్తరించి ఉంది. రోజూ పెద్దఎత్తున ఈవీలు రాకపోకలు సాగిస్తున్నాయి.

● తొలుత జాతీయ, రాష్ట్ర, మండల, గ్రామ స్థాయి రహదారులకు దగ్గర్లో విద్యుత్తు వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు విద్యుత్తు శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. జిల్లాలో 60 స్టేషన్లు నెలకొల్పాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

నూతన ప్రణాళికలు

● ప్రభుత్వ స్థలాల్లో ప్రారంభిస్తే 100 శాతం, ప్రైవేటు వ్యక్తులు ముందుకొస్తే 80 శాతం కేంద్ర ప్రభుత్వ రాయితీ పొందడానికి వీలుంది.

● ద్విచక్ర వాహనాలకు 3 సెంట్లు, పెద్ద ఈవీలకు ఐదు సెంట్లకు పైగా భూమి అవసరం.

ఎంపిక చేసిన ప్రాంతాలు

రణస్థలం, లావేరు, ఎచ్చెర్ల, నరసన్నపేట, కొటబొమ్మాళి, టెక్కలి, నందిగాం, పలాస, మందస, కంచిలి, ఇచ్ఛాపురం మండలాల్లో జాతీయ రహదారి పక్కన కేంద్రాల ఏర్పాటుకు స్థలాలు ఎంపిక చేస్తున్నారు. జలుమూరు, ఆమదాలవలస, సరుబుజ్జిలి, కొత్తూరు, పాతపట్నం, అక్కుపల్లి, వజ్రపుకొత్తూరు, మూలపేట, పోలాకి, పొందూరు ప్రాంతాల్లో ఇప్పటికే గుర్తించారు.

ప్రతిపాదనలు తీసుకుంటున్నాం..

జిల్లాలో ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఔత్సాహికులు ఆసక్తి చూపుతున్నారు. రోడ్డు పక్కన సొంత స్థలం ఉన్న వారికి ఆసక్తి ఉంటే ప్రతిపాదనలు తీసుకుంటున్నాం. పట్టణ ప్రాంతాల్లో అందుబాటులోకి తీసుకురావడానికి థియేటర్ల యజమానులను సంప్రదిస్తున్నాం. వాహనాలు నిలపడానికి అవసరమైన స్థలం ఉంటే కేంద్రం ఏర్పాటు చేయొచ్చు. ఆసక్తి గల వారు శ్రీకాకుళం నగరం జి.టి.రోడ్డులోని ఈపీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో సంప్రదించాలి.

– ఎన్.కృష్ణమూర్తి, ఎస్ఈ, ఈపీడీసీఎల్

జాతీయస్థాయి పోటీలకు పయనం

బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట మండలం చిలకలపల్లి గ్రామానికి చెందిన జి.సౌమ్య స్కూల్ గేమ్స్ అండర్-19 విభాగంలో జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో తలపడేందుకు శనివారం హరియాణా పయనమైంది. గత నెల జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 400 మీటర్ల పరుగు పందెంలో సౌమ్య ప్రతిభ కనబర్చి జాతీయస్థాయికి ఎంపికైంది. ఈనెల 26 నుంచి 30 వరకు జరిగే పోటీల్లో పాల్గొననున్నట్లు కోచ్ లక్ష్మణ్ తెలిపారు.

పొద్దుగుంకగానే.. పొందిగ్గా సేవలు

– న్యూస్‌టుడే, విజయనగరం వైద్యవిభాగం

అమ్మో ఆస్పత్రికా అని మంగమ్మ గాబరా గాబరాగా బయలుదేరిపోయింది. పాత రిపోర్టులు, మందులు, ఓ నీళ్ల సీసాతో సిద్ధమైపోయింది. గంట నుంచి పక్కింటి తాయారు కోసం ఎదురు చూస్తోంది. కానీ ఆమె ఎంతకీ రాలేదు. ఏం ఎంతకీ ఇల్లు కదలవని నిలదీసేందుకు వెళ్లింది మంగమ్మ. అప్పటికి గానీ ఆమెకు విషయం అర్థం కాలేదు. మనం వెళ్లేది రాత్రి వైద్యానికని చెప్పగానే అవాక్కైంది. ఇంతకీ ఈ ఆసుపత్రి ఎక్కడనుకుంటున్నారా.. అదేనండీ విజయనగరంలోని ఘోషాసుపత్రి ప్రాంగణంలో బోద వ్యాధిగ్రస్థుల కోసం ప్రారంభించారు. ఇక్కడ పొద్దుగుంకితేనే సేవలు అందిస్తారు.

బోద వ్యాధిగ్రస్థులకు రాత్రి క్లినిక్

ఆసుపత్రిలో రోగులకు అవగాహన కల్పిస్తున్న అధికారి

ఎందుకంటే..

ఉమ్మడి జిల్లాలో బోద వ్యాధి తీవ్రత ఎక్కువ. ప్రస్తుతం 1000 మందికిపైగా బాధితులున్నారు. ఒక్క విజయనగరంలోనే 500కు పైగా కేసులున్నాయి. బలిజిపేట మండలంలో 307 మంది బాధితులు ఉన్నారు. 50 ఏళ్ల నుంచి ఈ వ్యాధి ముప్పు పొంచి ఉంది. దీంతో గతంలో విజయనగరానికి అర్బన్ ప్రాజెక్టు మంజూరైంది. తొలుత మూడులాంతర్ల సమీపంలో ఏర్పాటు చేశారు. కొన్నేళ్ల తరువాత ఘోషాసుపత్రికి మార్చారు.

ఏం చేస్తారంటే..

- ఎప్పటికప్పుడు డీఈసీ మాత్రలు మింగిస్తారు. క్రమం తప్పకుండా తగిన వ్యాయామం చేయిస్తారు.
- శరీర భాగాలను శుభ్రం చేసుకోవడం, పాదాలను ఎత్తిపెంచడం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు
- రక్త నమూనాలు సేకరించి, గంటల వ్యవధిలోనే వ్యాధిని నిర్ధారిస్తారు
- ప్రస్తుతం ముగ్గురు హెల్త్ అసిస్టెంట్లు, మరో ముగ్గురు సూపర్‌వైజర్లు, ఒక ఫీల్డ్ వర్కర్ ఉన్నారని ఫైలేరియా నియంత్రణాధికారిణి మణి తెలిపారు.

వ్యాప్తి ఇలా..

- మురుగులో గుడ్లు పెట్టి వృద్ధి చెందే ఆడ క్యులెక్స్ దోమ ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాధి సోకుతుంది. ● 12 రోజుల్లోపు ఎంత మందిని కుడితే వారందరికీ వ్యాప్తి చెందుతుంది.
- ఇవి ఎక్కువగా రాత్రి వేళల్లో తిరుగుతుంటాయి. దీంతో సర్వేలు జరిగినా, చికిత్స అందించాల్సిన వచ్చినా.. ఈ సమయంలోనే నిర్వహిస్తారు.
- నగరంలోని ఆసుపత్రిని వారానికి రెండుసార్లు(మంగళవారం, శుక్రవారం) తెరుస్తారు. 30 నుంచి 50 వరకు ఓపీ నమోదవుతోంది. రెండు జిల్లాలతో పాటు విశాఖ, శ్రీకాకుళం నుంచి బాధితులు వస్తుంటారు.

ఆటపాటలతో బోధించాలి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులకు ఆటపాటలతో బోధన చేపట్టాలని ఎంఈవో-2, కాంప్లెక్స్ ఛైర్మన్ ఎస్.రామకృష్ణ అన్నారు. శనివారం బొరివంక పాఠశాల వద్ద స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల హాజరు, ఎస్ఏ-1 మార్కులు ఆన్‌లైన్‌లో నమోదు, మోడల్ పాఠాల బోధనపై చర్చించారు. డీఆర్పీ జానకిరావు, సీఆర్పీ తులసీదాసు, కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో-2 రామకృష్ణ

గంజాయితో ఇద్దరి అరెస్టు

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: పలాస రైలు నిలయంలో గంజాయితో ఇద్దరిని శనివారం అరెస్టు చేసినట్లు జీఆర్పీ ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు. గంజాం జిల్లాకు చెందిన గిరిధర్ జానికి, రవి నాయక్ బ్రహ్మపుర నుంచి ముంబయి వెళ్తుండగా సంచుల్లో 14 కిలోల గంజాయితో రైలు నిలయానికి రాగా ఆర్‌పీఎఫ్ సిబ్బందితో కలిసి జీఆర్పీ పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్సై వివరించారు.

వాహనాల వేగానికి కళ్లెం వేయండి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా భంజనగర్ పట్టణంలో రద్దీగా ఉండే రెడ్‌క్రాస్ రోడ్డులో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని ఓ వ్యక్తి వేగంగా ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ రహదారి పక్కనున్న ఓ వ్యాపారిని ఢీకొని ముందుకు దూసుకుపోయాడు. రోడ్డుపై పడి గాయపడ్డ వ్యాపారిని స్థానికులు చికిత్స కోసం భంజనగర్ ఆసుపత్రిలో చేర్పించారు. ఈ ఘటనతో ఆగ్రహించిన స్థానికులు రెడ్‌క్రాస్ రోడ్డులోని పార్కు వద్ద రాస్తారోకో చేపట్టారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డులో చోదకులు వేగంగా వాహనాలు నడుపుతున్నారని, ఫలితంగా తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని వారు పేర్కొన్నారు. వాహనాల వేగానికి కళ్లెం వేసేందుకు పోలీసులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండు చేశారు. సమాచారం అందుకున్న భంజనగర్ ఠాణా అధికారులు అక్కడికి చేరుకుని ఆందోళన జరుపుతున్న వారికి నచ్చజెప్పారు.

ముత్యాలపేటలో కిడ్నీ రోగులతో మాట్లాడుతున్న వైద్యులు

కిడ్నీ వ్యాధిపై అప్రమత్తత అవసరం

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉద్దానంలో వ్యాప్తి చెందుతున్న కిడ్నీ వ్యాధి పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని జార్జ్ ఇన్‌స్టిట్యూట్ కేంద్రీయ రీసెర్చ్ సెంటర్ పలాస వైద్యులు కవిత, దిలీప్ సూచించారు. శనివారం ముత్యాలపేటలో కిడ్నీ రోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రోగులతో ముఖాముఖి ఏర్పాటు చేసి కిడ్నీ వ్యాధి ఎలా, ఎప్పుడు వచ్చింది, ఆహారపు అలవాట్లు, స్థితిగతులు, వాడుతున్న మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుడు డిల్లీ, సూపర్‌వైజర్ మురళీమోహన్, వెంకటేశ్వరరావు, కె.గోపాలరావు పాల్గొన్నారు.

పల్లెల్లో ప్రజా శౌచాలయాలు

గొయిపాకలో నిర్మిస్తున్న మరుగుదొడ్లు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: వివిధ అవసరాల నిమిత్తం సచివాలయాలు, వారపు సంతలు, వసతి గృహాలకు ఇంటి నుంచి బయటికొస్తున్న మహిళలు, బాలికలు ప్రజా మరుగుదొడ్లు లేకపోవడంతో అత్యవసర సమయాల్లో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య పరిష్కారానికి ఇప్పుడు కూటమి ప్రభుత్వం పల్లెల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. కొన్నాళ్లుగా పనులు చురుగ్గా సాగుతున్నాయి.

కొండలెక్కి.. ప్రజల వద్దకు అధికారులు

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా బొరిగుమ్మ సమితి అధికారి సుకాంత్ పట్నాయక్ శనివారం రనష్‌పుట్ పంచాయతీ నుంచి నడుచుకొని రాణిగూడ గ్రామానికి వెళ్లారు. అక్కడ ప్రజల సమస్యలు తెలుసుకుని వివరాలవారీగా వాటిని పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. బీడీవో సుకాంత్ పాఠశాలలను వెళ్లి తనిఖీ చేశారు.

కొండెక్కుతున్న బీడీవో, ఇతర అధికారులు

మండీల ప్రారంభానికి ముందే రైతుల అసంతృప్తి

జయపురం, న్యూస్‌టుడే: మండీ ప్రారంభానికి ముందే జయపురం సబ్ డివిజన్‌లో చెందిన రైతుల్లో అసంతృప్తి నెలకొంది. చాలామంది భూమిని కౌలుకు తీసుకున్న రైతులకు సంబంధించి రిజిస్ట్రేషన్లు రద్దు చేయటంతో శనివారం రైతు సంఘం అధ్యక్షుడు నరేంద్ర ప్రధాన్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు రాధవినోద్ సామంత్రాయ్, బిజద నేత ప్రసాద్ బిడికా డీఆర్‌సీఎస్ మెనికారామ్‌ను కలిశారు. దీనిపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకోకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

అధికారులతో మాట్లాడుతున్న రైతులు, బిజద నేతలు

★ సిమిలిగుడ, న్యూస్‌టుడే: నియోజకవర్గం పరిధిలో అన్ని గ్రామాలకు రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తానని లక్ష్మీపూర్ ఎమ్మెల్యే పవిత్ర శాంత అన్నారు. దశమంత్‌పూర్ సమితి ముజంగ్ గ్రామపంచాయతీకి చెందిన బలిగుడ నదిపై రూ. 4 కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణానికి పవిత్ర శనివారం శంకుస్థాపన చేశారు. ★ కొరాపుట్, న్యూస్‌టుడే: కేంద్రీయ విశ్వవిద్యాలయం ఒడిశా, యూనియన్ సీఐఎఫ్, ఒడిశాలు కలిసి ఒప్పందం కుదుర్చుకున్నాయి. ★ కొరాపుట్, సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొరాపుట్‌లో గల అనాథ పిల్లల వికాస కేంద్రానికి చెందిన ముస్కాన్ రాష్ట్ర స్థాయి కళ ఉత్సవం మోహన్‌లో మెరిసి రాష్ట్రస్థాయిలో పురస్కారాన్ని సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది. ★ కొరాపుట్ జిల్లా లోకోత్సవం పరబ్ ముఖ్య ఉత్సవాల వేదిక ప్రాంగణాన్ని కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్, ఎస్పీ రోహిత్ వర్మ, పురపాలిక ఛైర్మన్ లలాట రంజన్ సేథీలు జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ★ ప్రతిభావంతులు తమ ప్రతిభతో జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని పాలనాధికారి మనోజ్ సత్యవాన్ మహాజన్ పిలుపునిచ్చారు. జిల్లా విద్యా, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన జిల్లా స్థాయి సర్గిఫుల్ కార్యక్రమం శనివారంతో ముగిసింది.

అచ్చం.. అమ్మ చెప్పినట్లే

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

కొందరు ఒక్కసారి వింటే ఇట్టే పట్టేస్తారు.. మరికొందరు బొమ్మను తాకితే దాని పేరేంటో చెప్పేస్తారు.. ఇంకొందరు సైగలతోనే చదివేస్తారు.. వాయిస్తూ శబ్దాలను గ్రహిస్తారు.. పరుగెడుతూ దూరాన్ని లెక్కగడతారు.. ఆటలాడుతూ.. పాటలు పాడుతూ.. రోజంతా ఒకటే సందడి.. కేవలం చదువే కాదండోయ్.. నచ్చిన భోజనం.. కావాల్సినన్ని సౌకర్యాలు.. ఇవన్నీ ఎక్కడనుకుంటున్నారా.. విజయనగరంలోని ఫూల్‌బాగ్ కాలనీలో ఉన్న అంధులు, బధిరుల పాఠశాలల్లో కనిపిస్తున్న దృశ్యాలివి. ఏడాది పొడవునా వీటిల్లో ప్రవేశాలకు అవకాశం ఉంది.

బధిరులకు అత్యాధునిక బోధన

ఏడాది పొడవునా ప్రవేశాలకు అవకాశం

బొమ్మలతో పిల్లల సాధన

ఇవీ ప్రత్యేకం

● సువిశాల ఆట మైదానం ● ఉచిత వసతి సదుపాయం, భోజనం, దుస్తులు ● బ్రెయిలీ విధానంలో కంప్యూటర్ల వినియోగం ● ఐఎఫ్‌పీ ప్యానెల్స్, వివిధ రకాల థెరపీ విద్య ● భద్రతకు సీసీ కెమెరాలు ఏర్పాటు ● అన్నిచోట్లా రెయిలింగ్‌లు ● ప్రత్యేక మెనూ ● పోటీ పరీక్షలకు తర్ఫీదు ● పింఛను సదుపాయం ● తల్లికి వందనం ● ఇతర పథకాల అమలు ● సంగీతం, డ్యాన్స్ పోటీల నిర్వహణ

చేరాలంటే..

● ఆరు నుంచి 14 ఏళ్ల లోపు వయసు ● సదరం ధ్రువపత్రం తప్పనిసరి ● లోపం 40 శాతం దాటి ఉండాలి ● ఏ పాఠశాల నుంచైనా రావొచ్చు ● ఆధార్, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం ● బ్యాంకు పాస్ పుస్తకం ● పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు అవసరం

పాతికేళ్లుగా..

గజపతులు అయిదెకరాల స్థలాన్ని కేటాయించారు. 2000 సంవత్సరం నుంచి ఇక్కడ రెండు పాఠశాలలు కొనసాగుతున్నాయి. ప్రాంతంతో సంబంధం లేకుండా ఎవరైనా చదువుకునేందుకు అవకాశం కల్పించారు. ప్రస్తుతం ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు పిల్లలున్నారు. అప్‌గ్రేడేషన్ కోసం ఇటీవల ప్రతిపాదించారు. ఈ రెండు విద్యాలయాలతో పాటు సమీపంలోని పాఠశాల అభివృద్ధికి ఇప్పటికే రూ.85.30 లక్షల నిధులు మంజూరయ్యాయి. అదనపు తరగతి గదులు, చిన్నపాటి మరమ్మతులు, మరుగుదొడ్ల నిర్మాణాలు, నడకదారులు, వంటగది బాగు.. తదితర పనులు జరగనున్నాయి.

ఉల్లాసంగా..

'అంధులు, బధిరుల పాఠశాలల్లో 65 మంది చొప్పున చేరేందుకు అవకాశం ఉంది. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉల్లాసంగా, ఉత్సాహంగా బోధన సాగుతుంది. ఎప్పుడైనా చేరేందుకు వీలుంటుంది. అంధులు, మూగ, చెవిటి విద్యార్థులు సులువుగా నేర్చుకునేందుకు పరికరాలు, బొమ్మలున్నాయి. ప్రస్తుతం 75 మంది ఉన్నారని' ప్రిన్సిపాళ్లు ఎం.మహేశ్వర రెడ్డి, ఆర్.భారతి తెలిపారు.

మొక్కలు కప్పేశాయి..

సూదికొండకు వెళ్లే రోటరీనగర్ ప్రాంతంలో కాలువలు మొక్కలు కప్పేయడంతో మురుగునీరు ముందుకు వెళ్లడం లేదు. రాత్రివేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వినాయక గుడి నుంచి ఆర్డీవో ఇంటి వరకు కాలువలు శుభ్రం చేయాలని కోరుతున్నారు. సిబ్బందితో కాలువలపై మొక్కలు తొలగించి మురుగునీరు వెళ్లేలా చర్యలు చేపడతామని ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ శేఖర్ తెలిపారు. – న్యూస్‌టుడే, పలాస

కలప మాటున ప్రమాదం

బెండిగేటు నుంచి పూండి వైపు వెళ్లే రహదారి పక్కన భారీగా కలప నిల్వలున్నాయి. వీటి సమీపంలో కొందరు ఇటుకలు బట్టీలు నిర్వహిస్తుండటంతో పెను ప్రమాదం పొంచి ఉంది. ఇటుకలు కాల్చేందుకు బట్టీ నిర్వాహకులు పరిసర గ్రామాల తోటల నుంచి కలపంతా సేకరించి పోగు చేస్తుండటంతో ఈ పరిస్థితి నెలకొంది. పరిశీలించి కలపను అక్కడి నుంచి తరలించే విధంగా చొరవ తీసుకుంటామని తహసీల్దార్ సీతారామయ్య తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

దారిలా.. నడిచేదెలా?

ఇచ్ఛాపురం పుర పరిధి 4వ వార్డు కంద్ర కాలనీ ప్రజలు అసౌకర్యాల నడుమ జీవనం సాగిస్తున్నారు. ఇక్కడ కొన్ని వీధులకు మాత్రమే రోడ్లు వేశారు. మరికొన్ని చోట్ల మట్టి రోడ్డు కూడా లేకపోవడంతో, విషకీటకాలతో కూడిన పొదల నడుమ రాకపోకలు సాగిస్తున్నారు. కాలువలు లేవు. దీంతో స్థానికులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. సమస్యను పరిశీలించి, ప్రతిపాదనలు చేస్తామని కమిషనర్ నల్లి రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

శిథిలావస్థలో సామాజిక భవనం

బొరివంకలో సామాజిక భవనం శిథిలావస్థకు చేరింది. అక్కడే అంగన్‌వాడీ భవనం కూడా ఉంది. చిన్నారులు నిత్యం ఆ భవనం చుట్టూ తిరుగుతూ ఆడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే శిథిల భవనాన్ని తొలగించాలని కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో త్రినాథ్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

తల్లిదండ్రులను హతమార్చిన కొడుకు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కటక్ నగరంలో ఆస్తి గొడవతో తండ్రిని, సవతి తల్లిని చంపిన ఘటన శుక్రవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. కటక్ నగరంలోని పాత జైలు కాలనీ గర్గా బజార్ పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి 9 గంటలకు జరిగిన ఈ ఘటనకు సంబంధించి తండ్రి దీపక్ కుమార్‌దాస్ (58), తల్లి లితరాణి దాస్ (45) లను ఆస్తి విషయంలో వచ్చిన గొడవ కారణంగా దీపక్ కొడుకు అలోక్ దాస్ చాక్‌తో పొడిచి చంపేశాడని తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని నేరానికి ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అలోక్ దాస్‌కు స్వల్పం గాయం అయినట్లు డీసీపీ రిషికేస్ కిలారి పేర్కొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి దుర్మరణం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం చెందగా, మరో ఐదుగురికి తీవ్ర గాయాలైన ఘటనలు సంబల్‌పూర్, భద్రక్‌లో శనివారం చోటుచేసుకున్నాయి. పోలీసుల కథనం మేరకు.. బౌద్ధ్ జిల్లా నుంచి రోగి, కుటుంబీకులతో కలిసి బుర్లా ఆసుపత్రికి అంబులెన్స్ బయలు దేరింది. జుజుమురా పోలీస్‌స్టేషన్ పరిధి ఫూల్‌జరన్ సమీపాన ఎన్‌హెచ్-55పై ముందు వెళుతున్న ఓ ఇసుక లోడు ట్రక్కును అంబులెన్స్ వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అంబులెన్స్ సహాయకుడు మన భంజన్ సాహు మృతి చెందగా, మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో చనిపోయిన సాహుకు ఆరు నెలల కిందట వివాహం జరగడం గమనార్హం. క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు. భద్రక్‌లో చోటుచేసుకున్న మరో ఘటనలో ఇద్దరు మృతి చెందారు. బాలిచొతురి గ్రామానికి చెందిన గోలక్‌దాస్, దైతారి పుహాన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా, ప్రమాదం జరిగింది. పిర్హట్ పోలీస్ స్టేషన్ పరిధి భద్రక్ - చాంద్‌బలి రహదారిలో కమారియా కూడలి సమీపాన వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని బస్సు ఢీకొట్టడంతో ఘటనా స్థలంలోనే ఇద్దరూ మృతి చెందారు. దీంతో ఆగ్రహం చెందిన స్థానికులు బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకోకు దిగారు. పరిస్థితి అదుపులోకి తెచ్చేందుకు ఒక ప్లటూన్ పోలీసులను మోహరింపజేశారు.

ప్రమాదంలో నుజ్జయిన అంబులెన్స్

మడ అడవిలా.. మనసు దోచేలా

చుట్టూ విశాలమైన నగరం.. మధ్యలో దాదాపు 100 ఎకరాల మేర చెరువు.. మధ్యలో మడ అడవులను తలపించేలా పెరిగిన చెట్లు.. విజయనగరం జిల్లా కేంద్రంలోని పెద్దచెరువు అందాలివి. 17వ శతాబ్దంలో కోట నిర్మాణంలో భాగంగా దీన్ని తవ్వారు. కాలక్రమేనా తాగునీటికి ఉపయోగపడింది. గతంలో మురుగు శుద్ధి ప్లాంటు నిర్మాణంలో భాగంగా భారీ గుంతలు తీశారు. పనులు మధ్యలో ఆగిపోవడంతో గట్లపై ఇలా భారీగా చెట్లు పెరిగాయి. పైనుంచి చూస్తే ఇలా కనువిందు చేస్తోంది.

– ఈనాడు, విజయనగరం, న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

స్వచ్ఛంద కార్యక్రమాల్లో సత్యసాయి సేవకులు

రుషికుద్దలో ఉచిత వైద్యశిబిరం

సోంపేట, పలాస, న్యూస్‌టుడే: సత్యసాయి శత జయంత్యుత్సవాల సందర్భంగా రుషికుద్ద సేవాసమితి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. కుత్తుమ, ఇసకలపాలెం, రుషికుద్ద గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుషికుద్దలో కిమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరంలో జెమ్స్ ఆసుపత్రి వైద్యులు రోగులకు పరీక్షలు చేసి మందులు అందజేశారు. ★ పలాసలో సత్యసాయి సేవకులంతా స్వచ్ఛభారత్ నిర్వహించారు. పలాస ఉమాచంద్రశేఖర ఆలయప్రాంగణంలో చెత్తను తొలగించారు. కన్వీనర్ ఐ.తిరుమలరావు, సేవాసమితి సభ్యులు ఎం.రామేశ్వరరావు, జె.సిహెచ్.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, జగదీష్, కొండలరావు, కామేశ్వరరావు పాల్గొన్నారు.

సింహ వాహనంపై ఊరేగుతున్న పిడారి అమ్మన్

సింహ వాహనంపై సిరుల తల్లి కటాక్షం

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో కార్తిక దీపోత్సవాలు 24వ తేదీ ప్రారంభం కానున్నాయి. ముందుగా ఆలయంలో మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా తొలి రోజు శుక్రవారం రాత్రి దుర్గమ్మను కామధేను వాహనంపై ఊరేగించారు. రెండో రోజు శనివారం పిడారి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి సింహ వాహనంపై మాడ వీధుల్లో ఊరేగించారు.

పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చెన్నై ఎగ్మూర్‌లో శనివారం ఆందోళన చేపట్టిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు - న్యూస్‌టుడే, ఆర్కేనగర్

రోడ్డు భద్రత - మన బాధ్యత

- నినాదంతో ముందుకు సాగుతున్న 'ఉయిర్' ట్రస్టు
- కోవైని సురక్షిత రోడ్లున్న నగరంగా మార్చేందుకు కృషి
- జీరో ప్రమాదాలే లక్ష్యంగా సేవలు

భారతదేశంలోనే అత్యంత సురక్షితమైన రోడ్లు కలిగిన, జీరో ప్రమాదాల నగరంగా కోయంబత్తూరును మార్చేందుకు 'ఉయిర్' ట్రస్టు ఏడేళ్లుగా విశేష కృషి చేస్తోంది. రోడ్డు భద్రత, సురక్షిత ప్రయాణం, శిరస్త్రాణధారణ వంటి అంశాలపై చోదకులకు, పాదచారులకు అవగాహన కలిగిస్తోంది. విద్యార్థులు, వాలంటీర్ల సంయుక్త సహకారంతో రెండేళ్లలోనే సత్ఫలితాలను సాధించి మరింత ముందుకు కొనసాగుతోంది. - న్యూస్‌టుడే, చెన్నై



లక్ష్య సాధనకు సమష్టి కృషి

రోడ్డు భద్రత - మన బాధ్యత అన్నదే 'ఉయిర్' నినాదం. రోడ్డుపై ప్రయాణించే అందరి జీవితాలకు, భద్రతకు పౌరులే బాధ్యత వహించడం, రోడ్డు భద్రతకు ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించడం, మద్దతు ఇవ్వడం, దేశంలోనే అత్యంత సురక్షితమైన రోడ్లు కలిగిన నగరంగా కోయంబత్తూరును మార్చడానికి ప్రభుత్వానికి, ఇతర స్వచ్ఛంద సంస్థలకు సహకరించడం, ప్రాణాంతక క్షేత్రాలుగా రోడ్లు మారకుండా చోదకులు, పాదచారుల్లో అవగాహన కల్పించడం వంటివి 'ఉయిర్' లక్ష్యాలు. వీటి సాధన ఏ కొద్ది మందితో అయ్యే పనికాదని, దీనికి ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు అవసరమని 'ఉయిర్' నిర్వాహకులు భావించి భారీ పరిశ్రమలు, సేవా సంస్థలు, భావసారూప్యత కలిగిన ప్రజలను తమ లక్ష్యసాధనలో భాగస్వామ్యం చేసుకున్నారు.

ఆవేదన నుంచి పుట్టిన ఆలోచన

ఓ అధ్యయనం ప్రకారం... భారతదేశంలో ఏటా రోడ్డు ప్రమాదాల్లో లక్ష మందికిపైగా మరణిస్తున్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లోని మృతుల్లో 10శాతం కన్నా ఎక్కువ. ఈ ప్రమాదాల కారణంగా స్థూల జాతీయోత్పత్తిలో 3-4శాతం నష్టం వాటిల్లుతోంది. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల వార్షిక మరణాల సంఖ్య 17,234. ఇది 2004లో సునామీలోని రాష్ట్ర మృతుల సంఖ్య కన్నా దాదాపు రెండింతలు. 2018లో భారతదేశంలో రెండో అత్యధిక మరణాల రేటు కలిగిన రాష్ట్రంగా తమిళనాడు నిలిచింది. రాష్ట్రంలోని ప్రమాదాలకు గురయ్యే నగరాల్లో కోయంబత్తూర్ 2వ స్థానంలో ఉంది. ఈ గణాంకాలే కోయంబత్తూర్‌లోని కొందరు పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలకు ఆవేదన కలిగించింది. ఈ పరిస్థితిని రూపుమాపాలన్న వారి సంకల్పం నుంచి 2018 మార్చి 7న 'ఉయిర్' ట్రస్టు పుట్టుకొచ్చింది. 'ఉయిర్' అంటే తెలుగులో ప్రాణం అని అర్థం. రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించి అమూల్యమైన ప్రాణనష్టం, వైకల్యాన్ని అడ్డుకోవడమే ఈ ట్రస్టు ఉన్నతోద్దేశం.

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కుట్టి కాప్

విద్యార్థులే రాయబారులు

రోడ్డు భద్రత గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి నగరంలోని అన్ని విద్యా సంస్థల విద్యార్థులను రాయబారుల్లా తీర్చిదిద్దుతున్నారు. ఇందుకోసం పాఠశాల విద్యార్థులతో 'కుట్టి కాప్స్', కళాశాల విద్యార్థులు, పౌరులతో 'ఉయిర్ క్లబ్'లు ఏర్పాటు చేసి వారికి శిక్షణ అందించి ధ్రువపత్రాలను ప్రదానం చేస్తున్నారు. రోడ్డు భద్రతపై చిత్రలేఖన పోటీలు నిర్వహించడంతో పాటు శిక్షణ పొందిన వాలంటీర్లతో దీపావళి సమయంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, శిరస్త్రాణధారణపై అవగాహన వంటి కార్యక్రమాలనూ నిర్వహిస్తున్నారు. నగరంలో ఎక్కువ సంఖ్యలో పరిశ్రమలు ఉండటంతో కార్మికులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నారు. 2022 అక్టోబరు 12న 'కుట్టి కాప్స్'ను ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 5వేలకు మందికిపైగా విద్యార్థులు రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేసిన కార్యక్రమం 'ది వరల్డ్ రికార్డ్స్ యూనియన్'లో చోటు దక్కించుకుంది.

మౌలిక వసతుల అభివృద్ధి

రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా నగరంలో అవసరమైన చోట్ల జీబ్రా క్రాసింగ్, స్టాప్ లైన్, కౌంట్ డౌన్ టైమర్, సిగ్నల్ లైట్స్, సిగ్నల్ కంట్రోలర్, రబ్బర్ స్పీడ్ బ్రేకర్లు, ప్లాస్టిక్ బారికేడ్లు, షెల్టర్ బారికేడ్లు, రిఫ్లెక్టివ్ ప్లాస్టిక్ కోన్, సైన్ బోర్డులు, పోలీస్ బూత్‌లు, నిఘా కెమెరాలు వంటివాటిని ఏర్పాటు చేశారు. 'ఉయిర్' ఏర్పాటు చేసిన నిఘా కెమెరాల ఫలితంగా ట్రాఫిక్ అతిక్రమణలకు సంబంధించి 2019 మే నుంచి 2020 ఆగస్టు వరకు 3,51,750 కేసులు నమోదు కాగా సుమారు రూ.5.30 కోట్ల జరిమానాలను పోలీసులు వసూలు చేయడం గమనార్హం. 2018తో పోల్చితే 2019లో రోడ్డు ప్రమాద మరణాలు 53శాతం, రోడ్డు ప్రమాదాలు 45శాతం తగ్గడం గమనార్హం.

ట్రస్టు సభ్యులు వీరే..

లక్ష్మీ మెకానిక్స్ వర్క్స్ ఛైర్మన్, ఎండీ సంజయ్ జయవర్ధనవేలు, గంగా ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ ఎస్.రాజశేఖరన్, ప్రికాల్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు విజయమోహన్, రూట్స్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ కె.రామసామి, కృష్ణ స్వీట్స్ ఛైర్మన్ ఎం.కృష్ణన్, జీఆర్‌జీ ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్‌పర్సన్ డాక్టర్ నందిని రంగసామి, అద్వైత్ లక్ష్మీ ఇండస్ట్రీస్ ఎండీ రవి శ్యామ్, శక్తి షుగర్స్ ఛైర్మన్, ఎండీ మాణిక్యం, శ్రీకృష్ణ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఛైర్మన్ మలర్‌విళి.

సభ్యులు, నిర్వాహకులు

అండమాన్ సముద్ర తీరంలో అల్పపీడనం

16 జిల్లాలకు భారీ వర్ష సూచన

తిరుత్తణిలో వర్షంలో తడుస్తూ వెళ్తున్న పాదచారులు

ప్యారిస్, న్యూస్‌టుడే: అండమాన్ సముద్ర తీరంలో అల్పపీడనం ఏర్పడిందని, డెల్టా మొదలైన 16 జిల్లాల్లో ఆదివారం భారీవర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ పరిశోధన కేంద్రం తెలిపింది. మలాక్కా జలసంధి, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ అండమాన్ సముద్ర తీరంలో శనివారం అల్పపీడనం ఏర్పడిందని, ఇది పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ 24వ తేదీ ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని, ఆ తర్వాత 48 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా పయనించి నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడే అవకాశం ఉందని పేర్కొంది. దీని ప్రభావంతో తమిళనాడులో ఆది, సోమవారాల్లో కొన్ని చోట్ల, 25 నుంచి 28వ తేదీ వరకు ఒకటి రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వివరించింది. చెన్నైలో ఆదివారం ఆకాశం మేఘావృతమై కొన్నిచోట్ల తేలికపాటి లేదా మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. గడచిన 24 గంటల్లో రాష్ట్రంలో నమోదైన వర్షపాత వివరాలు పరిశీలిస్తే.. తిరునెల్వేలి జిల్లా ఊత్తులో 12 సెం.మీ, నాలుముక్కు 11 సెం.మీ, కాక్కాచ్చి, మాంజోలై 9, కన్నియాకుమరి జిల్లా మైలాడి 7, సిత్రారు, కన్నియాకుమరి, శివగంగైలో 6 సెం.మీ వర్షపాతం నమోదైంది. దక్షిణ తమిళనాడు, మన్నార్ గల్ఫ్, కన్నియాకుమరి సముద్రతీరాల్లో ఆది, సోమవారాల్లో గంటకు 35 నుంచి 45 కి.మీ వేగంతో మధ్యలో 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, కావున ఆ ప్రాంతాలకు జాలర్లు వేటకు వెళ్లొద్దని, నడి సముద్రంలో చేపలు పడుతున్న జాలర్లు 24వ తేదీలోగా తీరానికి చేరుకోవాలని సూచించింది.

తిరుత్తణిలో ఎడతెరిపిలేని వాన

తిరుత్తణి: తిరువళ్లూరు జిల్లా తిరుత్తణి ప్రాంతంలో శనివారం ఉదయం ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. కొన్ని గంటలపాటు జనజీవనం స్తంభించింది. భారీ వర్షం కారణంగా రోడ్లపై వర్షపు నీరు భారీగా చేరింది.

మెట్రో రైలు ప్రాజెక్టుల అమలుకు చర్యలు చేపట్టండి

☛ ప్రధానికి స్టాలిన్ లేఖ

స్టాలిన్‌తో అన్బిల్ మహేశ్ పొయ్యామొళి, విల్సన్

చెన్నై, న్యూస్‌టుడే: కోయంబత్తూర్, మదురై నగరాలకు మెట్రో రైలు ప్రాజెక్టులను అమలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని ప్రధాని మోదీని ముఖ్యమంత్రి స్టాలిన్ కోరారు. శనివారం ఆయనకు రాసిన లేఖలో... దేశంలోనే అత్యంత పట్టణీకరణ చెందిన రాష్ట్రమైన తమిళనాడులోని మహానగరాల్లో అత్యధిక సామర్థ్యం కలిగిన ప్రజారవాణా సౌకర్యాలు అవసరమన్నారు. ఇందుకోసమే కోయంబత్తూర్, మదురై మెట్రో రైళ్ల కోసం సమగ్ర ప్రాజెక్టు ప్రతిపాదనలను సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం పంపినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాలశాఖ నిరాకరించడం తమను దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఆ రెండు నగరాల ప్రజలకు అసంతృప్తిని కలిగించిందని పేర్కొన్నారు. నిరాకరణకు సూచించిన కారణాల్లో ఒకటైన 20లక్షల జనాభా కొలమానాన్ని పరిగణలోకి తీసుకుంటే ఆగ్రా, ఇండోర్, పట్నా వంటి ద్వితీయశ్రేణి నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులకు అవకాశం లేదన్నారు. కోయంబత్తూర్, మదురై నగరాల్లో అమలు చేసేందుకు అనువుగా కొలమానాన్ని తొలగించాలని కోరారు. ఈ ప్రాజెక్టులకు భూసమీకరణ అవరోధం కాబోదని ప్రభుత్వం భరోసా ఇస్తుందన్నారు. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ లేవనెత్తిన అనుమానాలకు తగిన వివరణ సమర్పించాలని ప్రత్యేక ప్రయత్నాలశాఖకు సూచించినట్లు తెలిపారు. నిర్ణయాన్ని పునఃపరిశీలించేలా సంబంధిత శాఖను ఆదేశించాలని, ఈ ప్రాజెక్టుల అమలుకు చర్యలు చేపట్టాలని కోరారు. దీని గురించి సమగ్ర వివరణ ఇవ్వడానికి తన బృందంతో దిల్లీలో కలిసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

నిర్బంధ టెట్ ఉత్తీర్ణత వ్యవహారంపై అన్బిల్ మహేశ్‌తో చర్చ

చెన్నై, న్యూస్‌టుడే: ఉద్యోగ నియామక ఉత్తర్వులు 2011 ముందు పొంది ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అందరూ కచ్చితంగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించాలన్న సుప్రీంకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది. ఉపాధ్యాయుల్లో నెలకొన్న భయాందోళనలను పోగొట్టేలా పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో పాఠశాల విద్యాశాఖ మంత్రి అన్బిల్ మహేశ్ సమాలోచన నిర్వహించారు. ఈ నేపథ్యంలో అన్నా అరివాలయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను శనివారం కలిసి నిర్బంధ టెట్ ఉత్తీర్ణత వ్యవహారంలో చేపట్టిన చర్యల గురించి వివరించారు. ఉపాధ్యాయుల సంక్షేమం దృష్ట్యా తగిన చర్యలు చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. వెంట ఎంపీ, సీనియర్ న్యాయవాది విల్సన్ ఉన్నారు.

ఇంగ్లిష్ అభ్యాస నైపుణ్యాల మెరుగుకు ప్రత్యేక ప్రాజెక్ట్

ధ్రువపత్రాలు చూపుతున్న శిక్షణ పొందిన ఉపాధ్యాయులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆంగ్ల అభ్యాస నైపుణ్యాలను పెంపొందించడానికి పాఠశాల విద్యాశాఖ వినోదభరితమైన 'జాలీ ఫోనిక్స్' ప్రాజెక్టుని ప్రారంభించింది. ఈ ప్రాజెక్ట్ కింద నీలగిరి జిల్లా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ తరఫున కున్నూర్, ఊటీ, గూడలూర్, కోటగిరి బ్లాక్‌లకు చెందిన 20 మంది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఊటీలో శనివారం ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. 'జాలీ ఫోనిక్స్ ఇండియా' ట్రైనర్ గోమతి శిక్షణ ఇచ్చారు. పాల్గొన్న ఉపాధ్యాయులకు పుస్తకాలు, అభ్యాస, బోధనా పరికరాలు, ధ్రువపత్రాలు అందజేశారు.

కార్యకర్తలతో ముఖాముఖి నిర్వహిస్తున్న వైగో

జనవరి 2న 'సమత్తువ నడై పయనం': వైగో

విల్లివాక్కం, న్యూస్‌టుడే: మత్తు పదార్థాల వాడకానికి వ్యతిరేకంగా ఎండీఎంకే తరఫున వచ్చే ఏడాది జనవరి 2న 'సమత్తువ నడై పయనం' నిర్వహిస్తున్నట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి వైగో పేర్కొన్నారు. శనివారం వైగో నేతృత్వంలో 'సమత్తువ నడై పయనం' గురించి సమావేశం చెన్నైలోని పార్టీ ప్రధాన కార్యాలయం తాయగంలో నిర్వహించారు. అనంతరం వైగో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వచ్చే ఏడాది జనవరి 2న తిరుచ్చిలో ఎండీఎంకే సమత్తువ నడక ప్రయాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 2వ తేదీ ప్రారంభమవుతున్న సమత్తువ ప్రయాణం 12వ తేదీ పూర్తవుతుందని చెప్పారు. గంజాయి, మత్తు పదార్థాల వాడకంతో పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల జీవితాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కలిగించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రయాణాన్ని తిరుచ్చిలో ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇందులో పాల్గొనే కార్యకర్తలను వైగో ఇంటర్వ్యూ చేశారు.

డీఎంకేతో కూటమి చర్చలకు కాంగ్రెస్ బృందం ఏర్పాటు

చెన్నై, న్యూస్‌టుడే: రానున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా డీఎంకేతో కూటమి చర్చలు జరిపేందుకు ఐదుగురు సభ్యులతో కూడిన బృందాన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేసింది. టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై విడుదల చేసిన ప్రకటనలో... 2026 శాసనసభ ఎన్నికలకు కూటమి పార్టీలతో సీట్ల సర్దుబాటు చర్చలు జరిపేందుకు ఐదుగురు సభ్యులతో సమన్వయ బృందాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల బాధ్యులు గిరీశ్ చోడంకర్ నేతృత్వంలోని బృందంలో తాను, ఏఐసీసీ కార్యదర్శులు సూరజ్ ఎం.ఎన్.హెగ్డే, నివేదిత్ అల్వా, శాసనసభ కాంగ్రెస్ పక్షనేత రాజేశ్ కుమార్ ఉన్నారని వెల్లడించారు.

స్వాగతించిన పి.చిదంబరం

చెన్నై: కూటమి చర్చలు జరిపేందుకు ఐదుగురు సభ్యుల బృందాన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేయడాన్ని ఆ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం స్వాగతించారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో... తమిళనాడు శాసనసభ ఎన్నికల దృష్ట్యా డీఎంకేతో చర్చలు జరిపేందుకు ఐదుగురు సభ్యుల బృందాన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నానని తెలిపారు. 'ఇండియా' కూటమి ఐక్యతను ఈ ప్రకటన నొక్కి చెబుతోందన్నారు. తరచూ బయటకు వస్తున్న కొన్ని ప్రచారాలకు ఈ ప్రకటన అడ్డుకట్ట వేస్తుందని నమ్ముతున్నట్లు తెలిపారు.

కాంచీపురం 'పబ్లిక్ మీట్'కు టీవీకే ఆంక్షలు

చెన్నై, న్యూస్‌టుడే: కాంచీపురం జిల్లాలో ఆదివారం జరుగనున్న పబ్లిక్ మీట్‌కు టీవీకే ఆంక్షలు విధించింది. ఆ పార్టీ ప్రధానకార్యదర్శి బుస్సి ఆనంద్ తన ప్రకటనలో. . పార్టీ అధ్యక్షుడు విజయ్ పాల్గొనే ఇండోర్ పబ్లిక్ మీట్ కాంచీపురం జిల్లా జేప్పియార్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ ప్రాంగణంలో ఆదివారం ఉదయం 11 గంటలకు జరగనుందని తెలిపారు. ఈ సమావేశానికి కాంచీపురం జిల్లాకు చెందిన, క్యూఆర్ కోడ్‌తో కూడిన ఎంట్రీ పాస్‌లు అందించిన 2వేల మందిని మాత్రమే అనుమతించనున్నట్లు పేర్కొన్నారు. ఇతరులకు కచ్చితంగా అనుమతి లేదన్నారు.

హోటల్ సిబ్బందికి ఎంటెరిక్ ఫీవర్ టీకా తప్పనిసరి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: హోటళ్లలో పనిచేసే సిబ్బందికి ఫ్లూ, అంటువ్యాధులు వ్యాప్తి చెందుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో హోటల్ సిబ్బంది తప్పనిసరిగా ఎంటరిక్ ఫీవర్ వ్యాక్సిన్ వేయించుకోవాలని ఆహార భద్రతాశాఖ ఆదేశించింది. ఇందుకు సంబంధించి శాఖ పలు మార్గదర్శకాలను విడుదల చేసింది. రాష్ట్రంలో హోటళ్లు నడుపుతున్నవారు శాఖ లైసెన్సులు పొంది ఉండాలని, వాటిని సరిగా పునరుద్ధరించుకోవాలని సూచించింది. ఆహార పదార్థాలకు కృత్రిమ రంగులు కలపకూడదని, వండేవారు అంటువ్యాధులు, ఫ్లూ బారినపడకుండా ఉండాలని తెలిపింది. వండేటప్పుడు, వడ్డించేటప్పుడు తలకు ముసుగు, చేతులకు తొడుగులు ధరించాలని, అలానే హోటల్‌లోని అన్ని చోట్ల శుభ్రంగా ఉంచాలని పేర్కొంది. అదేవిధంగా హోటళ్లలో పనిచేసే ఉద్యోగులంతా ఎంటరిక్ ఫీవర్ వ్యాక్సిన్ వేయించుకోవాలని ఆదేశించింది. టీకా వేయించుకున్న తర్వాత వైద్య ధ్రువీకరణపత్రం అందుకోవాలన్నారు. ఇలా రెండేళ్లకోసారి వేయించుకోవాలని చెప్పింది.

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత

ఈరోడు తమిళన్బన్ కన్నుమూత



ఈరోడ్ తమిళన్బన్ (పాతచిత్రం)

విల్లివాక్కం, న్యూస్‌టుడే: సాంప్రదాయ, ఆధునిక కవిత్వంలో రాణించి తమిళ భాషకు వన్నె తీసుకొచ్చిన ఈరోడు తమిళన్బన్ అలియాస్ జగదీశన్(92) వయోధిక ఆరోగ్య సమస్యలతో శనివారం కన్నుమూశారు. ఆయన రచించిన 'వణక్కం వల్లువా' కవితా సంకలనానికి 2004లో సాహిత్య అకాడమీ పురస్కారం దక్కింది. ఈయన చిన్న కథలు, నవలలు, నాటకాలు, బాలసాహిత్యం లాంటి పలు రచనలు చేశారు. వానంపాడి కవిత్వ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారిలో ఒకరు.

ప్రముఖుల సంతాపం

చెన్నై: ముఖ్యమంత్రి స్టాలిన్ తన ప్రకటనలో... పావేందర్ భారతిదాసన్‌తో పదేళ్లు సన్నిహితంగా మెలిగిన తమిళన్బన్ చెన్నై దూరదర్శన్ కేంద్రంలో న్యూస్ రీడర్‌గా, తమిళనాడు మ్యూజిక్, డ్రామా కౌన్సిల్ పరిపాలనా కమిటీ సభ్యుడిగా, సైంటిఫిక్ తమిళ కౌన్సిల్ సభ్యుడిగా, 'అరిమా నోక్కు' పత్రిక సంపాదకుడిగా బహుముఖ ప్రజ్ఞ పోషించారని కొనియాడారు. ఆయన నిర్విరామ తమిళ సేవలకు గుర్తింపుగా కలైమామణి, సాహిత్య అకాడమీ, భారతిదాసన్, కురళ్‌పీఠం, కలైజ్ఞర్ ట్రస్టు, కవికో తదితర పురస్కారాలు వరించాయని తెలిపారు. 2022లో ఆయనకు కనవు ఇల్లం పథకం కింద బహుళంతస్తుల భవనంలో గృహాన్ని ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు. ఆయన్ను కోల్పోయి బాధపడుతున్న కుటుంబ సభ్యులు, తమిళ సాహితీవేత్తలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

- **తమిళ అభివృద్ధి, సమాచారశాఖ మంత్రి సామినాథన్...** తమిళన్బన్ మృతి తమిళ సాహిత్య ప్రపంచానికి, తమిళ భాషకు తీరని లోటన్నారు.
- **టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై...** తమిళన్బన్ రచనలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్రను వేశాయన్నారు. తమిళ సాహిత్యానికి, సంఘ సంస్కరణలకు ఆయన చేసిన భాగస్వామ్యం అసమానమని తెలిపారు.
- **సీపీఎం రాష్ట్ర కార్యదర్శి షణ్ముగం...** తమిళన్బన్ తన కవితల ద్వారా కమ్యూనిస్టు భావజాలాన్ని వ్యాపింపచేశారని, నిరంకుశత్వానికి వ్యతిరేకిగా, కుల, మత విద్వేషాలు, మూఢనమ్మకాల విమర్శకులుగా ప్రసిద్ధి చెందారని తెలిపారు. ఆయన మృతి ప్రగతిశీల కళలు, సాహిత్య ప్రపంచానికి భారీ నష్టమని పేర్కొన్నారు.

25, 26 తేదీల్లో కోవై, ఈరోడు జిల్లాల్లో సీఎం పర్యటన

చెన్నై, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయి పరిశీలన కోసం కోయంబత్తూర్, ఈరోడు జిల్లాల్లో 25, 26 తేదీల్లో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. కోయంబత్తూర్‌లో 45 ఎకరాల్లో రూ.208.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 'సెమ్మొళి' పార్కును మంగళవారం ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించనున్నారు. పరిశ్రమలశాఖ తరఫున 'టీఎన్ రైజ్' కార్యక్రమంలో ముఖ్యమంత్రి సమక్షంలో పలు పరిశ్రమలతో అవగాహన ఒప్పందాలు జరుగనున్నాయి. ఈరోడు జిల్లా మొడకురిచ్చిలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు పొల్లాన్ విగ్రహాన్ని బుధవారం ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు. ఓడానిలైలోని స్వాతంత్ర్య సమరయోధుడు ధీరన్ చిన్నమలై స్మారక మండపం ప్రాంగణంలో ఉన్న ఆయన విగ్రహానికి నివాళులర్పించనున్నారు. ఈరోడులో పూర్తయిన ప్రాజెక్టు పనులను అందుబాటులోకి తీసుకువచ్చి కొత్త పనులకు శంకుస్థాపన చేయనున్నారు. చిత్తోడులోని ఆవిన్ పాల పరిశ్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాడిపరిశ్రమల పితామహుడు పరమశివన్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.

కోయంబత్తూర్‌లోని సెమ్మొళి పార్కు

సహస్ర శివలింగం.. అద్భుత కళాఖండం

- మహాబలిపురంలో మూడేళ్లపాటు రూపకల్పన
- భారీ ట్రక్కులో పట్నాకు తరలింపు

మహాబలిపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా మహాబలిపురానికి చెందిన లోకనాథన్(65) స్తపతి. ఆయన మహాబలిపురంలో గత 45ఏళ్లుగా రాళ్లపై శిల్పాలు చెక్కుతున్నారు. ఇక్కడి ప్రభుత్వ శిల్ప కళాశాలలో డిగ్రీ పొందారు. ఇదిలా ఉండగా బిహార్ రాష్ట్ర రాజధాని పట్నా నగరానికి సమీపంలో ఉన్న తూర్పు సంపర్ణ అనే స్థలంలో ప్రతిష్ఠించడానికి 1008 లింగాలతో కూడిన 33 అడుగుల పొడవుతో సహస్ర శివలింగాన్ని నల్లరాతితో చెక్కాలని ఆ ప్రాంతానికి చెందిన ఓ భక్తుడు ఆర్డరు ఇచ్చారు. ఆ మేరకు తిరునెల్వేలిలోని రాతి క్వారీ నుంచి 210 టన్నుల బరువున్న నల్లరాయిని ఇక్కడకు తీసుకొచ్చారు. 2022లో సహస్ర లింగం చెక్కే పనులు ప్రారంభమయ్యాయి. లోకనాథన్ నేతృత్వంలో సుమారు 30 మంది శిల్పులు పనుల్లో నిమగ్నమయ్యారు. లింగం పైభాగం నుంచి ఒక చుట్టుకు 72 చిన్న లింగాల చొప్పున 14 వరుసల్లో 1008 లింగాలను చెక్కారు. ఈ సహస్ర లింగానికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి 130 టైర్లున్న భారీ ట్రక్కుపైకి క్రేన్ సాయంతో ఎక్కించి పట్నాకు తరలించారు. ఈ శివలింగం బరువు 120 టన్నులు కావడంతో కేంద్ర ప్రభుత్వ అనుమతితో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల మీదుగా రాత్రి సమయాల్లో మాత్రమే తీసుకెళ్తారు. నెల రోజుల తరువాత డిసెంబరు చివరన బిహార్ చేరుకుంటుంది.

శివలింగాన్ని ట్రక్కులోకి ఎక్కిస్తున్న దృశ్యం

కావేరి డెల్టా ప్రాంతంగా ప్రకటిస్తూ జీవో

చెన్నై, న్యూస్‌టుడే: కడలూర్ జిల్లా కాట్టుమన్నార్‌కోయిల్ తాలూకాలోని 38 గ్రామాల సాగు విస్తీర్ణాన్ని కావేరి డెల్టా ప్రాంతంగా ప్రకటిస్తూ జీవో విడుదలైంది. ఏళ్లుగా రైతులు చేస్తున్న డిమాండ్ మేరకు ఈ ప్రాంతాన్ని కావేరి డెల్టా ప్రాంతంగా ప్రకటించనున్నట్లు జులైలో ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జీవో విడుదలైంది.

(c) eenadu

'కొత్త కార్మిక చట్టాలు అనవసరం'

లబ్ధిదారులకు ఇళ్ల పత్రాలు అందజేస్తున్న కనిమొళి

ప్యారిస్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త కార్మికుల కోడ్‌లు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని ఎంపీ కనిమొళి ఆరోపించారు. తూత్తుకుడి జిల్లా అయ్యనడైప్పులో తమిళనాడు అర్బన్ హాబిటాట్ డెవలప్‌మెంట్ బోర్డు తరఫున సుమారు రూ.20 కోట్ల వ్యయంతో నిర్మించిన బహుళ అంతస్తుల భవనాల్లోని గృహాలను ఎంపీ కనిమొళి శనివారం ప్రారంభించారు. లబ్ధిదారులకి ఇళ్ల పత్రాలను అందజేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... కార్మికులకు వ్యతిరేకమైన బిల్లులను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తుందని తెలిపారు. కార్మిక సంఘాలకు ఎటువంటి హక్కులు ఉండకూడని, పెట్టుబడిదారి పాలనగా ఈ దేశాన్ని మార్చాలనేదే కేంద్ర ప్రభుత్వ వైఖరి అని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మంత్రి గీతాజీవన్ తదితరులు పాల్గొన్నారు.

తుపాకీ సంస్కృతి పెరిగిపోయింది: అన్బుమణి

సైదాపేట, న్యూస్‌టుడే: డీఎంకే పాలనలో తుపాకీ సంస్కృతి విపరీతంగా పెరిగిందని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ ఆరోపించారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... సేలం జిల్లా క్రాంకాడు గ్రామానికి చెందిన డీఎంకే శాఖ కార్యదర్శి రాజేంద్రన్‌ను అదే ప్రాంతానికి చెందిన కొందరు తుపాకులతో కాల్చి చంపారని తెలిపారు. భూ వివాదానికే తుపాకీతో కాల్చి చంపేంతగా రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, అధికార పార్టీ ప్రోద్బలంతో పీఎంకే నిర్వాహకులను పోలీసులు అరెస్టు చేస్తున్నారని ఆరోపించారు. డీఎంకే ప్రభుత్వంలో రాష్ట్రంలో తుపాకీ సంస్కృతి పెరిగిందని పేర్కొన్నారు.

టీనగర్‌లో యూపీహెచ్‌సీ నిర్మాణం

✦ వచ్చే నెలలో ప్రారంభం

- న్యూస్‌టుడే, వడపళని

చెన్నై టీనగర్ నటేశన్ పార్కు సమీపంలోని రాధాకృష్ణన్ వీధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయి పెంచి పునరుద్ధరణ పనులు చేపట్టారు. పనులు దాదాపు పూర్తయిన నేపథ్యంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(యూపీహెచ్‌సీ)ని వచ్చే నెలలో ప్రారంభించనున్నారు. శిథిలావస్థలో ఉన్న ఆరోగ్య కేంద్రంలో గతేడాది ఆగస్టులో చెన్నై మహానగర కార్పొరేషన్ రూ.2.4 కోట్లతో పునరుద్ధరణ పనులు చేపట్టింది. పునర్నిర్మాణానికి నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్(ఎన్‌యూహెచ్‌ఎం) నుంచి రూ.1.2 కోట్లు, దక్షిణ చెన్నై ఎంపీ తమిళచ్చి తంగపాండియన్ నిధుల నుంచి మరో రూ.1.2 కోట్లు నిధులు సమకూరాయి. 2,700 చదరపు మీటర్ల విస్తీర్ణంలో రెండు అంతస్తులలో నిర్మాణం జరిగింది.

50వేల మందికి ప్రయోజనం

చిన్న తరహా ఆసుపత్రిలాగా తీర్చిదిద్దామని కార్పొరేషన్ అధికారులు పేర్కొన్నారు. వైద్యాధికారి, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ కోసం ప్రత్యేకంగా గదులు, అత్యవసర బెడ్‌తో కూడిన చికిత్స గదిని ఏర్పాటు చేశామని, ప్రత్యేకించి టీబీ రోగుల కోసం ఓ గది, హెడ్ నర్సుకు గది, లిఫ్టు తదితర కనీస సౌకర్యాలతో నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ఇప్పటివరకు శివజ్ఞానంవీధి, బర్కిట్ రోడ్డు, జీఎన్ చెట్టి రోడ్డు, వెంకటనారాయణ రోడ్డు పరిసర ప్రాంతాల్లోనివారు రక్త పరీక్షలు, ప్రాథమిక చికిత్సల కోసం వడపళనిలోని అర్బన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లేదా వెస్ట్ మాంబలంలోని యూపీహెచ్‌సీకి 4.4 కి.మీ వరకు వెళ్తున్నారు. ఇకపై టీనగర్‌లో కనీసం 50వేల మందికి ప్రయోజనం చేకూరనుంది.

రాధాకృష్ణన్ వీధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

సమస్యలు లేకుండా చూడాలి

పలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరిశుభ్రత లేకుండా, రక్త పరీక్షలకు పరిమిత సమయం, వైద్యులు అందుబాటులో లేకుండా ఉండటం వంటి సమస్యలు కనిపిస్తున్నాయని, ఇటీవల మాంబలంలోని యూపీహెచ్‌సీ కేంద్రానికి వెళ్లగా రక్త పరీక్షలు మంగళవారం మాత్రమే జరుగుతాయని పేర్కొన్నారని టీనగర్‌వాసులు పలువురు పేర్కొంటున్నారు. ఇలాంటి సమస్యలు టీనగర్ కేంద్రంలో లేకుండా చూసుకోవాలని అధికారులకు విన్నవించారు. టీనగర్ ప్రాంతంలో పలు ప్రయివేటు ఆసుపత్రులున్నా అందరికీ ఉపయోగకరంగా ఉండే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చాలా అవసరమని టీనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.కన్నన్ పేర్కొన్నారు. కొత్తగా ప్రారంభం కానున్న ఆరోగ్య కేంద్రంలో అవసరమైన అన్ని వసతులున్నాయని, పనులు దాదాపు ముగింపు దశకు చేరుకున్నాయని, డిసెంబరులో ప్రారంభిస్తామని, నగర ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం.జగదీశన్ పేర్కొన్నారు.

వలవనూర్‌లో చిరుత సంచారం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: విళుపురం జిల్లా వలవనూర్ సమీపం సహదేవన్‌పేట మురుగన్ ఆలయ వీధికి చెందిన శివరాజ్(71) తమిళనాడు పేపర్స్ అండ్ ఎస్టేట్ కార్పొరేషన్‌లో 37ఏళ్లుగా డ్రైవర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందారు. శుక్రవారం ఆయన ఇంట్లో ఉండగా బయట ఖాళీ స్థలంలో చిరుత సంచరించడాన్ని చూసి భయాందోళనకు గురయ్యారు. సమాచారం మేరకు అటవీ శాఖ సిబ్బంది అక్కడకు చేరుకుని పరిశీలించారు. మూడేళ్ల వయసున్న చిరుత సంచరిస్తున్నట్లు గుర్తించారు.

అధికార దుర్వినియోగానికి పాల్పడిన మహిళా ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్

ఇన్‌స్పెక్టర్ లక్ష్మి

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కడలూర్ జిల్లా భువనగిరి పోలీస్ స్టేషన్‌లో లక్ష్మి ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈమెపై భూమి పత్రాలను చట్టవిరుద్ధంగా సీఎస్ఆర్ (కమ్యూనిటీ సర్వీస్ రిజిస్టర్) చేయడం, నిరభ్యంతర ధ్రువీకరణపత్రాలు జారీ చేయడం వంటివి చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ముఖ్యంగా చెన్నై, తిరుప్పూర్, కడలూర్ జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో భూమి పత్రాలు డీడ్‌లు కనిపించకుండా పోయినప్పుడు వాటిని సీఎస్ఆర్ చేసి ఎన్‌ఓసీ ఇస్తున్నట్లు ఫిర్యాదులు తలెత్తాయి. దీంతో విళుపురం రేంజ్ డీఐజీ విచారించి లక్ష్మిని కడలూర్ సాయుధ దళ విభాగానికి బదిలీ చేశారు. తరువాత ఆమెపై వచ్చిన ఆరోపణలపై రహస్యంగా దర్యాప్తు జరిపారు. నిజమని తేలడంతో లక్ష్మిపై చర్యలు తీసుకోవాలని డీఐజీ ఉమకు సిఫారసు చేశారు. ఈ నేపథ్యంలో లక్ష్మిని సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

మీనాక్షి అమ్మన్‌ను దర్శించుకున్న శ్రీలంక మాజీ అధ్యక్షుడు

ప్యారిస్, న్యూస్‌టుడే: శివగంగై జిల్లా తిరుప్పత్తూర్‌లో జరుగనున్న శ్రీలంక మాజీ మంత్రి ఆరుముగం తొండైమాన్ ఇంటి శుభకార్యంలో పాల్గొనేందుకు శ్రీలంక మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే విమానం ద్వారా శనివారం మదురై చేరుకున్నారు. అనంతరం పోలీసు భద్రత నడుమ సమీపంలోని మీనాక్షి సుందరేశ్వర ఆలయానికి వెళ్లారు. అక్కడ ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్న తర్వాత ఆలయ తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆలయంలో రణిల్ విక్రమసింఘే

మెట్రో రైలు ప్రాజెక్టుల సాధనపై సీఎం దృష్టి పెట్టలేదు

అన్నామలై

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోవై, మదురై మెట్రో రైలు ప్రాజెక్టుల వ్యవహారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టి సారించలేదని భాజపా మాజీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై ఆరోపించారు. కోయంబత్తూరులో విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... ప్రధాని మోదీ రాష్ట్ర పర్యటనలో ఉన్నప్పుడే ముఖ్యమంత్రి కలిసి ఉండొచ్చని పేర్కొన్నారు. కోయంబత్తూరు, మదురైలకు మెట్రో ప్రాజెక్టులు రాకూడదనే అభిప్రాయం ముఖ్యమంత్రికి ఉందన్నారు. తమిళనాడుకు నిధుల కేటాయింపును 32 నుంచి 42 శాతానికి పెంచారని, ఏ రాష్ట్ర మెట్రోకు అందించని విధంగా చెన్నై మెట్రో రైలు ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం అందించిందని తెలిపారు. తమిళనాడుకు నిధులు అందలేదని డీఎంకే ఎంపీ కనిమొళి ఏ ఆధారంతో చెప్తున్నారో తెలియదని చెప్పారు. వరి ధాన్యం సేకరణ విషయంలో భద్రపరచడానికి రూ.360 కోట్లను దుర్వినియోగం చేసినట్లు ఆరోపించారు. బిహార్‌లో 6.4 శాతం నకిలీ ఓటర్లను తొలగించారని, తమిళనాడులో కూడా అత్యధిక సంఖ్యలో నకిలీ ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు.

చిలుకను గుర్తించినవారికి రూ.5 వేల బహుమతి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: తాను ముద్దుగా పెంచుకున్న చిలుక కనిపించలేదని నామక్కల్ జిల్లాకు చెందిన వైమానిక దళ మాజీ ఉద్యోగి ఒకరు నగరమంతటా గోడ పత్రికలు అంటించారు. చిలుకను గుర్తించిన వారికి రూ.5 వేల బహుమతి ప్రకటించారు. అంతేకాకుండా సంప్రదించాల్సిన సెల్‌ఫోన్ నెంబరు కూడా ఉంచారు. ఈ పోస్టర్లను ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు.

గోడ పత్రికలు అంటిస్తున్న యజమాని

వైద్య కోర్సుల్లో సీట్ల భర్తీకి మళ్లీ కౌన్సెలింగ్

వడపళని, న్యూస్‌టుడే: వైద్య కోర్సుల్లో చేరేందుకు 'స్టేట్ సెలక్షన్ కమిటీ' నాలుగు విడతల కౌన్సెలింగ్ ప్రక్రియ ముగించింది. ఎంబీబీఎస్‌లో 25, బీడీఎస్‌లో 23 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఖాళీ సీట్లను భర్తీ చేయడానికి మరోసారి కౌన్సెలింగ్ నిర్వహించేందుకు అనుమతించాలని కమిటీ నేషనల్ మెడికల్ కమిషన్‌ను అభ్యర్థించింది. ఎంబీబీఎస్‌కు ఎక్కువ సీట్లు ప్రయివేటు కళాశాలలు, మూడు సీట్లు ప్రభుత్వ దంత కళాశాల, ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారికి 7.5 శాతం కోటా కింద ఒక సీటు ఖాళీగా ఉన్నాయి. స్ట్రే రౌండ్ కౌన్సెలింగ్‌లో సీట్లు కేటాయించినా పలువురు చేరలేదని సెలక్షన్ కమిటీ కార్యదర్శి డాక్టర్ వి.లోకనాయకి పేర్కొన్నారు. వీరంతా 'సెక్యూరిటీ' కింద చెల్లించిన డిపాజిట్ కూడా కోల్పోయే వీలుందని, 2026లో జరిగే కౌన్సెలింగ్‌కు అనర్హులని ఆమె తెలిపారు.

పంటలను నాశనం చేసిన ఏనుగులు

ఏనుగులు తినగా మిగిలిన ధాన్యాన్ని చూపుతున్న బాధితులు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: వేలూరు జిల్లా గుడియాత్తం సమీపం సైనగుంటకు చెందిన యువరాజ్ లారీ డ్రైవర్. ఈయన భార్య సుజాత. వీరు పొలంలో పండిన ధాన్యాన్ని కల్లంలోనే ఉంచారు. శనివారం తెల్లవారుజామున గున్నతో పాటు వచ్చిన ఓ ఏనుగు ధాన్యాన్ని తిన్నాయి. తర్వాత పక్కనే ఉన్న అరటి తోటలోకి చొరబడి చెట్లను ధ్వంసం చేశాయి. సుజాత, ఆమె కుమారుడు, అత్త ఏనుగులను తరమడానికి యత్నించగా తరముకున్నాయి. సమాచారం మేరకు గుడియాత్తం అటవీశాఖ సిబ్బంది అక్కడకు చేరుకుని ఏనుగు, గున్నను అడవిలోకి తరిమారు.

పెరంబూరు నాలుగో టెర్మినల్‌కు సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం

వడపళని, న్యూస్‌టుడే: పెరంబూరులో రూ.342 కోట్లతో నిర్మాణం కానున్న నాలుగో టెర్మినల్‌కు సమగ్ర ప్రాజెక్టు నివేదిక రైల్వే బోర్డుకు సమర్పించినట్లు దక్షిణ రైల్వే సీనియర్ అధికారి ఒకరున్నారు. పెరంబూరు స్టేషనులో ఏడు ప్లాట్‌ఫారాలు ఏర్పాటు చేసేందుకు దక్షిణ రైల్వే ప్రణాళికలు రచిస్తోంది. ప్రస్తుతం ఆ స్టేషనులో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు రెండు, సబర్బన్ రైళ్లకు రెండు ప్లాట్‌ఫారాలున్నాయి. అమృత్ భారత్ పథకంలో భాగంగా పెరంబూరుకు బడ్జెట్‌లో కేటాయించిన రూ.14.50 కోట్లతో పునరాభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. నాలుగో టెర్మినల్‌గా రూపాంతరం చెందిన తర్వాత ఎస్కలేటర్లు, ఎలివేటర్లు కూడా అందుబాటులోకి రానున్నాయి. మొదట్లో విల్లివాక్కం స్టేషనులో నాలుగో టెర్మినల్‌కు ప్రతిపాదనలు జరిగినా తర్వాత పెరంబూరులో నిర్మాణానికి ఆలోచనలు జరిగాయి.

వెన్న కొనుగోలు వ్యవహారమై ఐఏఎస్ అధికారి వద్ద విచారణ

ప్యారిస్, న్యూస్‌టుడే: ఉత్తరాది రాష్ట్రాల నుంచి వెన్న కొనుగోలు చేసిన వ్యవహారమై ఐఏఎస్ అధికారిని విచారిస్తున్నట్లు మంత్రి మనోతంగరాజ్ తెలిపారు. మదురై జిల్లా కలెక్టరు కార్యాలయంలో మంత్రి మనోతంగరాజ్ అధ్యక్షతన సహకార పాల ఉత్పత్తిదారుల సమావేశం శనివారం జరిగింది. ఇందులో మంత్రి మూర్తి, జిల్లా కలెక్టరు ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి మనోతంగరాజ్ విలేకరులతో మాట్లాడుతూ... మదురై, తేని ఆవిన్ పాల సహకార సంఘాలు మంచి లాభాల్లో నడుస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని పాల సహకార సంఘాలు లాభాల్లో నడిచే స్థితికి వచ్చాయన్నారు. పాల నాణ్యతను తెలుసుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 10,450 యంత్రాలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. పాల పితికే యంత్రాలను రైతులు ఉపయోగించాలని, నాణ్యత లేని యంత్రాలు ఉపయోగిస్తే ఆవులకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. ఆవిన్‌కు అవసరమైన వస్తువులను ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన అన్ని వస్తువుల నాణ్యతను పరిశీలిస్తున్నామని, కొనుగోలు వెన్నలో స్వల్పంగా దుర్వాసన రావడంతో వెంటనే సంబంధిత సంస్థకు వెనక్కి పంపినట్లు తెలిపారు. తిరిగి పంపిన వెన్నకు ఎలాంటి నగదు చెల్లించకపోవడంతో ఆవిన్‌కు నష్టం ఏర్పడలేదని చెప్పారు. ఉత్తరాది రాష్ట్రం నుంచి వెన్న కొనుగోలు చేసిన వ్యవహారమై ఐఏఎస్ అధికారిని విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్కో రోజు ఒక్కో ధరకు ప్రైవేటు సంస్థలు రైతుల నుంచి పాలు కొనుగోలు చేస్తున్నాయని, కానీ ఆవిన్ నిర్ణీత ధరకు కొనుగోలు చేస్తుందన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి మనో తంగరాజ్

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నుంగంబాక్కంలోని పలు వీధుల్లో సరఫరాకు అంతరాయం కలగనుందని అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

రైళ్ల సమాచారం

వడపళని, న్యూస్‌టుడే: తిరువనంతపురం డివిజన్‌లో జరుగుతున్న ఇంజినీరింగు పనుల కారణంగా పలు రైళ్లను తాత్కాలికంగా రద్దు చేసినట్టు దక్షిణ రైల్వే ఓ ప్రకటనలో పేర్కొంది. ● **22207** డాక్టర్ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్-తిరువనంతపురం సెంట్రల్ ఏసీ దురంతో ఎక్స్‌ప్రెస్ 25న 16.00కు బయలుదేరే రైలు ఎర్నాకులం జంక్షన్ వరకు వెళ్తుంది. ● **22208** తిరువనంతపురం సెంట్రల్-చెన్నై సెంట్రల్ 26న 19.15కు బయలుదేరాల్సిన రైలు ఎర్నాకులం జంక్షన్‌లో 22.35కు బయలుదేరుతుంది.

చెన్నై డివిజన్‌లో జరుగుతున్న పనుల కారణంగా పలు రైళ్లు ఆలస్యంగా నడవనున్నాయి.

● **12657** చెన్నై సెంట్రల్-కేఎస్సార్ బెంగళూరు 26. 22.50కు బయలుదేరాల్సిన రైలు అర్ధరాత్రి 01.30కి (27న) బయలుదేరుతుంది. ● **22649** చెన్నై సెంట్రల్-ఈరోడ్ ఏర్కాడ్ ఎక్స్‌ప్రెస్ 26న 23.00కు బయలుదేరాల్సిన రైలు 01.40 (27న)కు ఆలస్యంగా నడుస్తుంది. ● **12635** ఎగ్మూరు-మదురై వైగై 26, 27, 29, డిసెంబరు 1 తేదీల్లో 13.45కు బయలుదేరే రైలు మార్గంలో 20 నిమిషాల పాటు ఆలస్యంగా నడవనుంది.

మాజీ ఎమ్మెల్యే వినతిని పరిశీలించాలి

ప్యారిస్, న్యూస్‌టుడే: పింఛను, ఇతర ప్రయోజనాలు అందించాలన్న డీఎంకే మాజీ ఎమ్మెల్యే విన్నపాన్ని ఆరు వారాల్లోగా పరిశీలించాలని మద్రాసు హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2009లో జరిగిన ఇళైయాంకుడి నియోజకవర్గం ఉప ఎన్నికలో డీఎంకే తరఫున పోటీ చేసిన మదియరసన్ గెలుపొంది 2011 వరకు ఎమ్మెల్యేగా కొనసాగారు. ఈ నేపథ్యంలో 2009 నుంచి 2011 వరకు ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వర్తించిన తనకు పింఛను, ఇతర నగదు ప్రయోజనాలు అందించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నానని, కాని దానిపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని తెలుపుతూ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ జస్టిస్ దండపాణి ముందు శనివారం విచారణకు వచ్చింది. విచారించిన న్యాయమూర్తి... పింఛను, ఇతర ప్రయోజనాలు అందించాలన్న మాజీ ఎమ్మెల్యే విన్నపాన్ని ఆరు వారాల్లోగా పరిశీలించి, ఉత్తర్వులు ఇవ్వాలని రాష్ట్ర శాసనసభ కార్యదర్శికి ఉత్తర్వులు ఇచ్చారు.

ఆలయ భూముల్లో ఇళ్లను తొలగించడం దారుణం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ వెన్నైయ్‌మలై బాలసుబ్రహ్మణ్యస్వామి రాయితీ స్థల వ్యవహారంగా కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పగానే ప్రజలు మోసపోరని అన్నాడీఎంకే మాజీ మంత్రి ఎంఆర్ విజయభాస్కర్ పేర్కొన్నారు. కరూర్ జిల్లా అన్నాడీఎంకే కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వెన్నైయ్‌మలై ఆలయ రాయితీ స్థలంలో ఏడుసార్లు గృహాలు, దుకాణాలకు సీలు వేయడానికి చర్యలు తీసుకున్నట్టు గుర్తు చేశారు. ఇక్కడ ఏళ్ల తరబడి గృహాలు నిర్మించుకొని నివాసముంటున్నారని పేర్కొన్నారు. వారిని అక్కడి నుంచి పంపేయడం దారుణమని, రాష్ట్ర వ్యాప్తంగా ఆలయ భూముల్లో సమస్యలుండగా కరూర్‌లో మాత్రం చర్యలు తీసుకోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

TUDA APPROVED Plots available with all Modern Amenities & Ready to Construction Suitable for Commercial Building for more Rental Purpose at Sri City TADA, Tirupati (Dist). 99592 21918.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-Ed Tech Pvt Ltd. Franchise Offer: @ 5L/ Dist & Investors/ Partners Welcome, Grow with Us: 9908981464

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్, ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

JOBS

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8 Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

ఆఫీస్‌బాయ్ కం॥ హెల్పర్ గత 40సం॥ నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛంధసంస్థలో పనిచేయుటకు వ: 45 సం॥లోపు 10th P/F. ✆ 9676116243

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

FACULTY/ TEACHERS

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

REAL ESTATE

GENERAL

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ళ స్థలాలు. వెంచర్స్, పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్. కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

PLOT FOR SALE

GENERAL

22 సెంట్లు వ్యవసాయ భూమి 92 మొక్కలతో 8 లక్షల 50 వేలు మాత్రమే. 5 సం. నుండి సుమారు 40 సం. వరకు ఆదాయం. ✆ 89781 62222.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఊటీలో విజ్ఞాన పార్కు నిర్మాణం

వివిధ వస్తువులతో రూపుదిద్దుకుంటున్న పార్కు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లా ఊటీ సెంట్రల్ బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ పార్కుని రూ.2.17 కోట్ల వ్యయంతో విజ్ఞాన పార్కుగా మార్చే పనులను నగరపాలక సంస్థ వేగంగా చేపడుతోంది. పార్కులో భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, అంతరిక్ష రంగానికి సంబంధించిన శాస్త్రీయ నమూనా పరికరాలను అమరుస్తున్నారు. దీని గురించి మున్సిపల్ కమిషనర్ గణేశన్ మాట్లాడుతూ.. పార్కులో క్రీడా, వ్యాయామ పరికరాలతో పాటు నడక బాటను ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు మాత్రమే కాకుండా స్థానికులు కూడా పార్కుని సందర్శించవచ్చన్నారు. త్వరలో పార్కు అందుబాటులోకి వస్తుందని వివరించారు.

'సుప్రీంకోర్టు తీర్పు గవర్నర్‌కు చెంపపెట్టు'

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: సుప్రీంకోర్టు తీర్పు గవర్నర్‌కు చెంపపెట్టు లాంటిదని ఉన్నత విద్యాశాఖ మంత్రి కోవి చెళియన్ తెలిపారు. తంజావూర్‌లో డీఎంకే యువజన విభాగం తరఫున జరిగిన ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఉదయనిధి స్టాలిన్ 48వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈనెల 6వ తేదీ నుంచి వచ్చే ఏడాది జనవరి 1వ తేదీ వరకు 48 ప్రజా సంక్షేమ కార్యక్రమాలను యువజన విభాగం తరఫున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గవర్నర్ పదవీకాలం, అధికార దుర్వినియోగం తదితర వాటికి సంబంధించి వివిధ కేసులు కోర్టులో దాఖలయ్యాయని, ఒక రాష్ట్రంలో రెండు అధికార కేంద్రాలు ఉండకూడదని సుప్రీంకోర్టు తీర్పు పేర్కొందన్నారు. శాసనసభలు తీసుకునే, ప్రకటించే నిర్ణయాలను గవర్నర్ ఆమోదించాలని తెలిపిందన్నారు. ఈ తీర్పు గవర్నర్‌కు చెంపదెబ్బ లాంటిదన్నారు.

25న విద్యుత్తు వినియోగదారుల సమావేశం

వడపళని, న్యూస్‌టుడే: షోలింగనల్లూరు, మేడవాక్కం, నన్మంగళం, జల్లాడియన్‌పేట్, గౌరివాక్కం, పల్లికరనై, కోవిలంబాక్కం, ఎస్.కొలత్తూరు, నారాయణపురం, సీతలపాక్కం, అరసన్ కాలనీ, పెరుంబాక్కం ప్రాంతాల్లోని విద్యుత్తు వినియోగదారుల సమావేశం 25వ తేదీ జరుగనుంది. ఉదయం 10.30 గంటలకు చెన్నై పెరుంబాక్కం చేరన్ నగర్‌లో ఉన్న ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఆపరేషన్స్, నిర్వహణ) కార్యాలయంలో ఉంటుంది. వినియోగదారులు తమ సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కరించుకోవచ్చని సంబంధిత అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

అన్నాడీఎంకే పాలనలోనే ఇన్‌ఛార్జ్ డీజీపీల పోస్టులు

మంత్రి రఘుపతి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఇన్‌ఛార్జ్ డీజీపీ గురించి మాట్లాడే అర్హత ఈపీఎస్‌కు లేదని మంత్రి రఘుపతి పేర్కొన్నారు. ఆయన పుదుకోట్టైలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ... ఇన్‌ఛార్జ్ డీజీపీ వ్యవహారంలో ప్రతిపక్షనేత ఎడప్పాడి పళనిసామి వివరాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. యూట్యూబ్‌లో వచ్చే వార్తలన్నీ మీడియాలో వచ్చే వార్తలను కొని మాట్లాడుతున్నారని ఆరోపించారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రమాదంలో పడినప్పుడల్లా రాష్ట్ర ప్రభుత్వంపై అనవసరమైన ఆరోపణలు చేసి భాజపా ప్రభుత్వాన్ని కాపాడుతూ వస్తున్నారని ఎద్దేవా చేశారు. అదే డీజీపీ వ్యవహారంలో జరిగిందన్నారు. రాష్ట్రానికి ఇన్‌ఛార్జ్ డీజీపీ పోస్టు పరిచయం చేసిందే అన్నాడీఎంకే అని, 2011లో రామానుజం, రాజేంద్రన్‌లను ఇన్‌ఛార్జ్ డీజీపీలుగా నియమించినట్లు గుర్తుచేశారు. ఇన్‌ఛార్జ్ డీజీపీల గురించి మాట్లాడే అర్హత ఈపీఎస్‌కు లేదన్నారు.

జీతమివ్వలేదని భిక్షాటనకు యత్నించిన కానిస్టేబుల్

ప్రభాకరన్‌ను హెచ్చరిస్తున్న పోలీసులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: సస్పెన్షన్‌కు గురైన పోలీసు కానిస్టేబుల్ ఆలయం ముందు భిక్షాటనకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ప్రభాకరన్ అనే వ్యక్తి కరూర్ పశుపతిపాళయం పోలీసు స్టేషన్‌లో గ్రేడ్-2 కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. కొన్ని నెలల క్రితం లైంగిక వేధింపుల ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు ఆయనను సస్పెండ్ చేశారు. సస్పెన్షన్ కాలంలో చెల్లించాల్సిన సగం వేతనం ఇవ్వనట్లు తెలుస్తోంది. ఇందుకు నిరసనగా ప్రభాకరన్ కరూర్‌లోని బాలసుబ్రహ్మణ్యస్వామి ఆలయ ప్రాంగణంలో కుమారుడితో కలిసి భిక్షాటనకు యత్నించారు. దీంతో అక్కడ భద్రతా విధులలో ఉన్న పోలీసులు అడ్డుకుని అక్కడి నుంచి వెళ్లిపొమ్మని సూచించారు.

రూఫ్‌టాప్ సోలార్‌పై అవగాహన కార్యక్రమం

కార్యక్రమంలో సురేష్ బాబూజీ తదితరులు

టీనగర్, న్యూస్‌టుడే: సూక్ష్మ, లఘు, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) అభివృద్ధికి పునరుత్పాదక శక్తి కీలక పాత్ర పోషిస్తోందని ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్, ఫెసిలిటేషన్ విభాగ జాయింట్ డైరెక్టర్ సురేష్ బాబూజీ పేర్కొన్నారు. పునరుత్పాదక ఇంధనానికి పెరుగుతున్న ప్రాముఖ్యతపై ఆంధ్రా చాంబర్ ఆఫ్ కామర్స్ (ఏసీసీ), ఎస్ఐడీబీఐ సహకారంతో చెన్నైలోని ఓ ప్రముఖ హోటల్‌లో శనివారం 'వాట్ ఈజ్ రూఫ్‌టాప్ సోలార్' అనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఏసీసీ అధ్యక్షులు వీఎల్ ఇందిరాదత్ ప్రోత్సాహంతో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సురేష్ బాబూజీ హాజరయ్యారు. ఏసీసీ ఉపాధ్యక్షుడు నరసింహన్, సిడ్బీ డిప్యూటీ జనరల్ మేనేజర్ కేఎస్ చంద్రశేఖర్, ఏసీసీ కార్య నిర్వాహక కమిటీ సభ్యుడు గౌతమ్ తదితరులు ప్రసంగించారు. 'రూఫ్‌టాప్ సోలార్' ప్రాముఖ్యతపై ప్రముఖ నిపుణులు సాంకేతిక సెషన్లు నిర్వహించారు.

సుంగువారిసత్రంలో నేడు ప్రజలను కలవనున్న విజయ్

కాంచీపురం, న్యూస్‌టుడే: కరూర్ దుర్ఘటన అనంతరం టీవీకే అధ్యక్షుడు విజయ్ ఆదివారం ఉదయం 10 గంటలకు కాంచీపురం జిల్లా సుంగువారిసత్రం సమీపంలోని జేపీఆర్ కళాశాలలో 2 వేల మంది ప్రజలను, పార్టీ నిర్వాహకులను కలవనున్నట్లు పార్టీ నిర్వాహకులు తెలిపారు. ఇందుకుగాను ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వల్లకోట మురుగన్ ఆలయంలో పూజలు

శ్రీపెరుంబుదూర్: విజయ్ ప్రజలను, పార్టీ నిర్వాహకులను కలవనున్న నేపథ్యంలో పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సి ఆనంద్ శనివారం ఒరగడం సమీపంలోని వల్లకోట మురుగన్‌ను దర్శించుకున్నారు. విజయ్ నిర్వహించే సమావేశం విజయవంతం కావాలని పూజలు చేశారు.

రైల్లో అనాథగా కనిపించిన శిశువు

'చైల్డ్ హెల్ప్ డెస్క్'కి అప్పగించిన ఆర్పీఎఫ్

వడపళని, న్యూస్‌టుడే: అళప్పుళా-చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ రైలులో అనాథగా ఉన్న తొమ్మిది నెలల ఆడ శిశువును ఆర్పీఎఫ్ పోలీసులు రక్షించారు. ఎస్-7 బోగీలో అనాథగా 9 నెలల ఆడశిశువు ఉన్నట్టు డివిజినల్ సెక్యూరిటీ కంట్రోల్ రూంకు శనివారం తెల్లవారు జామున 5.20 గంటలకు సమాచారం అందింది. ఆర్పీఎఫ్ మహిళా ఇన్‌స్పెక్టరు ఆధ్వర్యంలోని బృందం 5.30కి గంటలకు బోగీ వద్దకు వెళ్లి శిశువును స్వాధీనం చేసుకున్నారు. తల్లిదండ్రుల ఆచూకీ కోసం అన్ని బోగీల్లో వెతికారు. అనంతరం శిశువును వైద్య పరీక్షల కోసం చెన్నై సెంట్రల్‌లోని 'చైల్డ్ హెల్ప్ డెస్క్'కు అప్పగించారు. శిశువు తల్లిదండ్రుల కోసం ఆరా తీస్తున్నామని ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టరు మధుసూదన్ రెడ్డి తెలిపారు.

రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదు

నయినార్

సైదాపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఎక్కడా మహిళలకు భద్రత లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ ఆరోపించారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... విరుదునగర్ జిల్లా నరిక్కుడి యూనియన్‌లోని దర్గాలో అస్రత్‌గా అబ్దుల్ అజీజ్ అనే వ్యక్తి ఉన్నారని తెలిపారు. గురువారం పవిత్ర జలం చల్లించుకునేందుకు చంటిబిడ్డతో దర్గాకు వచ్చిన మహిళపై అజీజ్ లైంగిక దాడికి యత్నించాడని, ప్రతిఘటించిన మహిళపై కత్తితో దాడికి పాల్పడినట్లు వార్తలు వచ్చాయని పేర్కొన్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళ త్వరగా కోలుకోవాలని దేవుని కోరుతున్నట్లు చెప్పారు. అసమర్థ డీఎంకే పాలనలో పాఠశాల నుంచి పవిత్ర మసీదు వరకు మహిళలకు ఎక్కడా భద్రత లేదని ఆరోపించారు. బాధిత మహిళకు తగిన న్యాయం దక్కేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

నాడార్ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు నాడార్ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', నాడార్ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (23 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

మగాసేన డిసెంబరు 12న విడుదల



చెన్నై, న్యూస్‌టుడే: దినేశ్ కలైసెల్వన్ దర్శకత్వంలో విమల్, యోగిబాబు, సృష్టి డంగే తదితరులు ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం 'మగాసేన'. చిత్ర కథానేపథ్యం గురించి ఇప్పటివరకు ఎలాంటి సమాచారం వెలువడలేదు. ఫస్ట్‌లుక్ పోస్టరు, కొన్ని బీటీఎస్ సన్నివేశాలను చూస్తే వేర్వేరు కాలాలకు చెందిన కథగా ఉండొచ్చనే అభిప్రాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో చిత్రాన్ని డిసెంబరు 12న విడుదల చేయనున్నట్లు పోస్టరు ద్వారా చిత్రబృందం ప్రకటించింది.

హరీశ్ కల్యాణ్ చిత్రానికి దాషమక్కాన్ టైటిల్

చెన్నై: వినీత్ వరప్రసాద్ దర్శకత్వంలో హరీశ్ కల్యాణ్ ప్రధానపాత్రలో తన 15వ చిత్రంలో నటిస్తున్నారు. తాత్కాలికంగా 'హెచ్‌కే15'గా పిలుస్తున్న ఈ చిత్రంలో ప్రీతి ముకుందన్ నాయిక. థింక్ స్టూడియోస్, ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం చిత్రీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో చిత్రం టైటిల్ ప్రోమో, ఫస్ట్‌లుక్ పోస్టర్లను శనివారం సాయంత్రం చిత్రబృందం విడుదల చేసింది. చిత్రానికి 'దాషమక్కాన్' టైటిల్‌ను ఖరారు చేసింది.

రజనీ, రంజిత్ భేటీపై ఊహాగానాలు

వైరలైన ఫొటో

చెన్నై: చెన్నై విమానాశ్రయంలో నటుడు రజనీకాంత్, ప్రముఖ దర్శకుడు పా.రంజిత్ పరస్పరం ఎదురుపడి మట్లాడుకున్న ఫొటో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దీంతో వారిద్దరి కాంబినేషన్‌లో మరో చిత్రం రానుందని, ఆ విషయమై వారిద్దరూ చర్చించుకున్నట్లు నెటిజన్లు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పా.రంజిత్ దర్శకత్వంలో రజనీకాంత్ 'కబాలి', 'కాలా' వంటి చిత్రాలను తెరకెక్కించడం గమనార్హం.

శుభ్రతా కార్మికుల పోరాటం కొనసాగుతుంది

విలేకర్లతో మాట్లాడుతున్న భారతి

చెన్నై, న్యూస్‌టుడే: శుభ్రతా కార్మికుల పోరాటం కొనసాగుతుందని 'ఉళైప్పోర్ ఉరిమై ఇయక్కం' అధ్యక్షుడు భారతి తెలిపారు. చెన్నై ప్రెస్ క్లబ్‌లో విలేకర్లతో ఆయన శనివారం మాట్లాడుతూ... విధులను పర్మినెంట్ చేయాలన్న డిమాండ్‌తో శుభ్రతా కార్మికులు చేపట్టిన నిరాహారదీక్ష 6వ రోజుకు చేరిందన్నారు. ప్రభుత్వం ఎలాంటి చర్చలు జరపలేదని తెలిపారు. శుభ్రతా కార్మికుల ఒప్పందంలో కార్పొరేషన్ కమిషనరు కుమరగురుభరన్ అవినీతికి పాల్పడుతున్నారని, ఆయన వచ్చిన తర్వాతే శుభ్రతా పనులు ప్రైవేటీకరణ జరిగిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వ అవినీతి గురించి ప్రచారం చేస్తామన్నారు. సోమవారం శుభ్రతా కార్మికులు, కుటుంబ సభ్యుల ఓటరు గుర్తింపు కార్డులను వెనక్కి ఇచ్చే పోరాటం చేయనున్నామని తెలిపారు. శుభ్రతా కార్మికులకు అన్ని పార్టీలు మద్దతు ప్రకటిస్తుండగా డీఎంకే మాత్రం దానికి భిన్నంగా ఉందని ఆరోపించారు.

కార్మిక చట్టాలను వెనక్కు తీసుకోండి

'ఇండియా' కూటమి నేతల డిమాండ్

చెన్నై, న్యూస్‌టుడే: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రకటించిన 4 కార్మిక చట్టాలను వెంటనే వెనక్కు తీసుకోవాలని 'ఇండియా' కూటమికి చెందిన రాజకీయ నేతలు డిమాండ్ చేశారు. టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వ పెరుంతగై తన ప్రకటనలో... కార్మికుల హక్కులను రక్షించే 44 చట్టాల్లో 15 చట్టాలను పూర్తిగా రద్దు చేసి, 29 చట్టాలను సవరించి, కుదించి 4 చట్టాలుగా కేంద్ర ప్రభుత్వం ఐదేళ్ల కిందట తీసుకొచ్చిందన్నారు. కార్మికుల నుంచి తీవ్రమైన వ్యతిరేకత రావడంతో వాటిని అమలు చేయకుండా నిలిపివేశారని తెలిపారు. ఈ చట్టాలను ప్రస్తుతం అమలు చేస్తున్నట్లు ప్రకటించడం కార్మికులకు భారీ నష్టాన్ని కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కార్మికులు ఏళ్ల తరబడి పోరాడి పొందిన హక్కులను హరించడమేనని ఆరోపించారు. నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ చట్టాలు కార్మికుల సంక్షేమానికి వ్యతిరేకమని, వాటిని వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వీరపాండియన్ తన ప్రకటనలో... కార్మికులను పని నుంచి తొలగించడానికి ఈ చట్టం మార్గం సుగమం చేస్తుందన్నారు. కార్మికులు సంఘంగా చేరే, యాజమాన్యాన్ని డిమాండ్ చేసే హక్కులను చట్టపరంగా కోల్పోతారని తెలిపారు. ఉద్యోగ, వేతన, సామాజిక భద్రతలను ఈ చట్టాలు నిరాకరిస్తున్నాయని పేర్కొన్నారు. కార్మికుల చట్టపరమైన హక్కులను నిరాకరించే ఈ ప్రకటనను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

దివ్యాంగ విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ తరఫున ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం దివ్యాంగ విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఇందులో జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల నుంచి 200మందికి పైగా పిల్లలు పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. పోటీలు మూడు విభాగాల్లో జరిగాయి. పాల్గొన్న వారందరికీ ధ్రువపత్రాలు, మొదటి మూడు స్థానాల్లో నిలిచినవారికి బహుమతులు అందజేశారు.

చెరువుల నీటి విడుదల నిలిపివేత

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: పూండి, పుళల్, చోళవరం, చెంబరంబాక్కం, కన్నన్‌కోట్టై చెరువుల్లో నిల్వ జేసే నీటిని చెన్నై నగర తాగునీటి అవసరాలకు వినియోగిస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పూండి, పుళల్, చెంబరంబాక్కం చెరువులు పూర్తిగా నిండాయి. దీంతో అదనపు నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టడంతో చెరువులకు నీటిరాక తగ్గింది. ఈ నేపథ్యంలో దిగువకు నీటి విడుదలను శనివారం నిలిపేశారు. పూండిలో 32.82 అడుగులు, పుళల్‌లో 18.57 అడుగులు, చెంబరంబాక్కం చెరువులో 20.90 అడుగుల నీరుంది.

ప్రాణాలను హరిస్తున్న 'ఎస్ఐఆర్'ను రద్దు చేయాలి: ఎస్‌డీపీఐ

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రవేశపెట్టిన ఓటర్ల జాబితాల్లో ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) పనులతో ప్రభుత్వ ఉద్యోగులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఎస్‌డీపీఐ రాష్ట్ర కార్యదర్శి నజ్మాబేగం శనివారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. పనిభారంతో కళ్లకురిచ్చి జిల్లా చిన్ననంజార్ వీఏవో జహిదా బేగం ఆత్మహత్య చేసుకున్నారని, 'సర్' ప్రకియ ప్రారంభమైనప్పటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులు మనశ్శాంతి లేకుండా గడుపుతున్నారని, దీనికి నిరసనగా వారు రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపట్టడం బాధాకరమని తెలిపారు. ఓ పక్క ఓటర్లను, మరో పక్క ప్రభుత్వ ఉద్యోగులను అయోమయంలో పడేసిన 'సర్' అవసరమా? అని ప్రశ్నించారు. కావున దీని రద్దుకు కేంద్ర ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు.

డీఎంకే వారి నుంచే మహిళలను కాపాడాల్సిన దుస్థితి నెలకొంది

ఈపీఎస్

సైదాపేట, న్యూస్‌టుడే: డీఎంకే పాలనలో డీఎంకేకు చెందిన వారి నుంచే మహిళలను కాపాడాల్సిన దుస్థితి రాష్ట్రంలో నెలకొందని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, ప్రతిపక్ష నేత ఎడప్పాడి పళనిసామి ఆరోపించారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... విళుప్పురం సమీపంలో డీఎంకే యూనియన్ కార్యదర్శి ఓ మహిళను బెదిరించి 6 నెలలుగా అత్యాచారానికి పాల్పడినట్లు వచ్చిన వార్త దిగ్భ్రాంతి కలిగించిందని తెలిపారు. డీఎంకేలో తన పదవి పేరు చెప్పుకుని ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలిసిందన్నారు. అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోళ్లపై ప్రతిపక్షాల రాజకీయం తగదు

టీనగర్, న్యూస్‌టుడే: వరి ధాన్యం కొనుగోళ్లపై ప్రతిపక్షాల రాజకీయం తగదని వ్యవసాయశాఖ మంత్రి ఎంఆర్‌కే పన్నీర్‌సెల్వం తెలిపారు. శనివారం చెన్నైలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు, వర్షాల నష్టం విషయంలో ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. డీఎంకే పాలనలో రైతులకు సాయంగా రూ.214 కోట్ల కురువై ప్యాకేజీ ప్రకటించామన్నారు. గత 53 నెలల్లో ప్రభుత్వం 1.93 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని, ఇది గత 10 ఏళ్ల పాలన కంటే చాలా ఎక్కువ అని వెల్లడించారు.

మల్లెలు కిలో రూ.1500

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: తెన్కాశి జిల్లాలోని శంకరన్‌కోవిల్, చుట్టుపక్కల ప్రాంతాల్లో పువ్వుల తోటలు పెద్ద ఎత్తున సాగు చేస్తారు. కొన్ని రోజులుగా మల్లెపువ్వుల ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శంకరన్‌కోవిల్ పూల సంతలో శనివారం మల్లెలు కిలో ధర రూ.1500కు చేరింది. ఆది, సోమవారాల్లో శుభ ముహూర్తాలు ఉండటంతో ధరలు పెరిగినట్లు వ్యాపారులు తెలిపారు.

పోలింగ్ కేంద్రాలకు పోటెత్తిన ఓటర్లు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: 'ఎస్ఐఆర్'కు సంబంధించి బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి అందించిన ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి చేయడం తెలియక ఓటర్లు తికమకపడుతున్నారు. వారికి సహకరించేందుకు పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతాప్ ప్రకటించారు. ఓటర్ కార్డు, ఆధార్ కార్డులతో హాజరుకావాలని సూచించారు. ఆ మేరకు ప్రత్యేక శిబిరాలు శనివారం నిర్వహించగా ఫారాలతో ఓటర్లు పోటెత్తారు.

ఏకాంబరనాథర్ ఆలయంలో శుభ్రతా పనులు

స్తంభాలను శుభ్రం చేస్తున్న వాలంటీర్లు

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురంలోని ప్రసిద్ధ ఏకాంబరనాథర్ ఆలయంలో 17ఏళ్ల తరువాత రూ.27 కోట్ల వ్యయంతో పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. పనులు తుది దశకు చేరుకోవడంతో వచ్చే నెల 8వ తేదీ మహాకుంభాభిషేకం నిర్వహించనున్నారు. ఇదిలా ఉండగా చెన్నై పోరూర్ నందీశ్వర శుభ్రతా పనుల కమిటీకి చెందిన వాలంటీర్లు ఆలయంలో శుభ్రతా పనులు చేపట్టారు.

అహదీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పొన్నేరి సమీపం పంజట్టిలోని పురాతన ఆనందవల్లి సమేత అహదీశ్వరుని ఆలయం ఉంది. కార్తిక మాసం సందర్భంగా ఆలయంలో శనివారం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ఆలయం తరఫున అన్నదానం చేశారు.

బుద్ధుడిని అడ్డం పెట్టుకుని శ్రీలంక ప్రభుత్వం అరాచకం

రామదాస్

సైదాపేట, న్యూస్‌టుడే: బుద్ధుడి పేరు ఉపయోగించి తమిళ ప్రాంతాల్లో సింహళ ఆధిపత్యాన్ని చెలాయించేందుకు శ్రీలంక ప్రభుత్వం యత్నిస్తోందని పీఎంకే వ్యవస్థాపకులు రామదాస్ ఆరోపించారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... శ్రీలంకలో ఈశాన్య తమిళులు ఎక్కువగా నివసించే తూర్పు ప్రావిన్స్‌లోని తిరుకోణమలైలో ఈనెల 16వ తేదీ అక్కడి సముద్ర తీరంలో అకస్మాత్తుగా బౌద్ధ సన్యాసులు గుమిగూడారని, అక్కడ బౌద్ధ ఆలయాన్ని నిర్మించేందుకు శంకుస్థాపన చేసి, బుద్ధ విగ్రహాన్ని నెలకొల్పారని పేర్కొన్నారు. ఇందుకు తమిళులు వ్యతిరేకించడంతో బుద్ధుడి విగ్రహాన్ని అక్కడి నుంచి తొలగించారన్నారు. అయితే శ్రీలంక పార్లమెంట్లో సింహళ బౌద్ధ సన్యాసులు బుద్ధుడి విగ్రహాన్ని అక్కడే ఏర్పాటు చేయాలని చెప్పటంతో తర్వాత రోజే పోలీసు భద్రత నడుమ మళ్లీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఇవన్నీ చూస్తుంటే బుద్ధుడిని ఉపయోగించి తమిళులు నివసించే ప్రాంతాల్లో సింహళ ఆధిపత్యాన్ని చెలాయించేందుకు శ్రీలంక ప్రభుత్వం యత్నిస్తున్నట్లు అర్థమవుతుందని చెప్పారు. దీన్ని భారత ప్రభుత్వం అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.

సిరువాపురి ఆలయంలో అభివృద్ధి పనుల పరిశీలన

పెరియపాళ్యం, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పెరియపాళ్యం సమీపం సిరువాపురిలోని ప్రసిద్ధ బాలసుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఈ క్షేత్రంలో రూ.16 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రాష్ట్ర దేవాదాయశాఖ అదనపు కమిషనర్ రవిచంద్రన్ నేతృత్వంలో అధికారుల బృందం శనివారం పనులను పరిశీలించింది. త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారుకి సూచించింది. ఆలయానికి చేరువన 4.6 కి.మీ ఆగిరి రోడ్డును 4 వరుసలుగా మార్చేందుకు రూ.65 కోట్లను కేటాయించినట్లు రవిచంద్రన్ వెల్లడించారు. ఆలయంలో ప్రతి మంగళవారం జరిగే ప్రత్యేక పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటున్న దృష్ట్యా వంద మంది పోలీసులు భద్రతా విధుల్లో వినియోగించుకోనున్నట్లు తెలిపారు.

వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పళ్లిపట్టు పట్టణ పంచాయతీలోని కొందరు గత ఐదు రోజులుగా వాంతులు, విరేచనాలతో బాధపడ్డారు. ఆ సమయంలో ఆరోగ్య శాఖకు చెందిన డాక్టర్లు, సిబ్బంది కలిసి గ్రామంలో శిబిరం ఏర్పాటు చేసి చికిత్స అందించారు. అదేవిధంగా పళ్లిపట్టు పట్టణ పరిధిలో అశుభ్రంగా ఉన్న మురుగుకాలువలను శుభ్రం చేశారు. ఈ క్రమంలో శనివారం పట్టణ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆరోగ్య సిబ్బందికి వైద్యులు ధనంజయన్, కార్తిక్, కుమరగురు కృతజ్ఞతలు తెలిపారు.

నౌకాశ్రయ కార్మికుడి హత్య కేసులో నలుగురి అరెస్టు

పొన్నేరి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా మీంజూరు సమీపం తోట్టక్కాడుకు చెందిన రంజిత్ (24) చెన్నై నౌకాశ్రయంలో ఒప్పంద కార్మికుడిగా పనిచేస్తున్నాడు. వివిధ కేసుల్లో నిందితుడైన ఇతను గురువారం సాయంత్రం హత్యకు గురైన విషయం తెలిసిందే. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు. రంజిత్ అదే ప్రాంతానికి చెందిన యువతిని ప్రేమించి శారీరకంగా దగ్గరవడంతో గర్భం దాల్చిందని, వివాహానికి నిరాకరించడంతో యువతి ఆత్మహత్య చేసుకుందని, దీంతో యువతి బంధువులైన దేవదానం గ్రామానికి చెందిన విశాల్, నవీన్‌రాజ్, దినేష్, 18 ఏళ్ల యువకుడు కలిసి రంజిత్‌పై కత్తులతో దాడి చేసి హత్య చేశారని తేలింది. ఈ నేపథ్యంలో నిందితులను పోలీసులు శనివారం అరెస్టు చేశారు.

యువతిని లైంగికంగా వేధించిన 15ఏళ్ల బాలుడు...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా రెడ్‌హిల్స్ సమీపం పుళల్ ప్రాంతానికి చెందిన 23 ఏళ్ల యువతి చెన్నైలోని ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. ఈమెను అదే ప్రాంతానికి చెందిన పదో తరగతి చదువుతున్న 15 ఏళ్ల బాలుడు లైంగికంగా వేధించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పుళల్ పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడిని శనివారం అరెస్టు చేశారు.

ఆంధ్రా కూలీలపై దాడి చేసిన నలుగురు...

దీనదయాళన్, సుజిత్‌కుమార్, కవిరాజ్, ఢిల్లీరాజ్

పళ్లిపట్టు: తిరువళ్లూరు జిల్లా పళ్లిపట్టు తాలూకా మేలపూడి గ్రామానికి చెందిన రైతు రమణి అమ్మాళ్ చెరకు తోటలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, విశాఖపట్నంకు చెందిన లవరాజు, అర్జున అనే కూలీలు పనిచేస్తున్నారు. శుక్రవారం రాత్రి ఇద్దరూ బయటకు వెళ్లి తిరిగి వస్తుండగా నలుగురు యువకులు మద్యం మత్తులో అసభ్యపదజాలంతో దూషించి కర్రలతో దాడిచేశారు. గాయపడిన వారిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. లవరాజు ఫిర్యాదు మేరకు పొదటూరుపేట పోలీసులు కేసు నమోదు చేసి మేలపూడి గ్రామానికి చెందిన ఢిల్లీరాజ్ (25), కవిరాజ్(25), బెంగళూరుకు చెందిన సుజిత్‌కుమార్(26), దీనదయాళన్(32)ను అరెస్టు చేశారు.

కాంట్రాక్టర్‌పై దాడికి పాల్పడిన ఇద్దరు...

అరెస్టయిన విష్ణు, సంపత్

వేలూరు: తిరుపత్తూరు జిల్లా జోలార్‌పేట సమీపం రెడ్డియూర్‌కి చెందిన రవిచంద్రన్ ఏడేళ్ల క్రితం కుడియానకుప్పంకి చెందిన కొందరి వద్ద 6.5 ఎకరాల భూమి విక్రయించి ఇస్తానని తన భార్య పేరిట పవర్ ఆఫ్ అటార్నీ చేసుకున్నాడు. ఇదిలా ఉండగా నాట్రంపల్లి సమీపం మల్లకుండాకి చెందిన కుమార్ విద్యుత్తు టవర్ల నిర్మాణ కాంట్రాక్టర్. ఇతనికి భూమిని విక్రయించాడు. అయితే కుమార్ సగం డబ్బులే ఇచ్చి మిగతావి తర్వాత ఇస్తానని చెప్పాడు. ఇంతలో భూమి అమ్మిపెట్టమని చెప్పిన వ్యక్తులు మిగతా డబ్బుల కోసం రవిచంద్రన్‌పై ఒత్తిడి తెచ్చారు. అతను కుమార్‌ను నిలదీయడంతో కుటుంబాన్ని తీసుకొని కుడియా కుప్పం వెళ్లాడు. అక్కడకు చేరుకున్న రవిచంద్రన్, భూమి యజమానులు కుమార్‌తో గొడవ పడ్డారు. ఈ క్రమంలో ఆగ్రహించిన రవిచంద్రన్ కుమారుడు విష్ణు.. కుమార్‌పై తీవ్రంగా దాడిచేసి జోలార్‌పేట రిజిస్ట్రార్ కార్యాలయానికి కారులో బలవంతంగా తీసుకెళ్లాడు. దీంతో కుమార్ కుటుంబీకులు రవిచంద్రన్‌పై తిరుపత్తూరు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు జరిపి కుమార్‌పై దాడికి పాల్పడి కిడ్నాప్ చేసిన విష్ణు, సంపత్‌లను అరెస్టు చేశారు.

ఉద్యోగం పేరిట నగదు మోసానికి పాల్పడిన దంపతులు...

గోపినాథ్, శివగామి

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా ఆవడి సమీపం తిరుముల్లైవాయల్ సరస్వతీ నగర్‌లోని ఓ ఇంట్లో అజిత్‌కుమార్ అనే వ్యక్తి అద్దెకు ఉంటున్నారు. ఈయన గతంలో శ్రీపెరంబుదూరులోని ఓ కంపెనీలో పనిచేసేవారు. అక్కడ ఉద్యోగం మానేయడంతో కంపెనీ నుంచి రూ.28 లక్షలు అందింది. ఆ విషయం ఇంటి యజమాని గోపినాథ్, ఆయన భార్య శివగామికి తెలిసింది. వారిద్దరు అజిత్‌కుమార్‌కు రైల్వేశాఖలో ఉద్యోగం ఇప్పిస్తామని ఆశ చూపారు. ఈ-మెయిల్‌కు నకిలీ ఉద్యోగ నియామకపత్రాన్ని పంపించారు. నిజమని నమ్మిన అజిత్‌కుమార్.. ఇంటి యజమాని బ్యాంకు ఖాతాకు రూ.28 లక్షలు పంపించారు. ఉద్యోగ నియామక పత్రంతో చెన్నైలోని దక్షిణ రైల్వే కార్యాలయానికి వెళ్లగా అది నకిలీదని తేలింది. దీంతో బాధితుడు ఆవడి పోలీసు కమిషనరేట్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేపట్టి దంపతులను శనివారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి పుళల్ కేంద్ర కారాగారానికి తరలించారు.

నొప్పి నివారణ మాత్రల విక్రేత...

ప్యారిస్: చెన్నై రామాపురం పోలీసులు శుక్రవారం స్థానికంగా గస్తీ చేపట్టారు. అప్పుడు ఓ వ్యక్తిపై అనుమానంతో అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. అతని వద్ద నొప్పి నివారణ మాత్రలు, సిరంజ్‌లు, కత్తి గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అగస్టీన్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు.

లంచం తీసుకున్న సబ్ రిజిస్ట్రార్ సహా ఇద్దరు...

మహాబలిపురం: చెంగల్పట్టు జిల్లా మధురాంతకం సమీపం ఈసూర్ గ్రామానికి చెందిన శివరామన్ తన భార్య పేరిట ఉన్న 15 సెంట్ల భూమిలో 3 సెంట్లు శివం స్వచ్ఛంద సేవా సంస్థకు దానంగా ఇవ్వాలని నిర్ణయించారు. ఆ మేరకు రెండు రోజుల క్రితం మధురాతకం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ సబ్ రిజిస్ట్రార్ కార్తికేయన్ రూ.25 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో శివరామన్ జిల్లా అవినీతి నిరోధకశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారి సూచన మేరకు రసాయనం పూసిన కరెన్సీ నోట్లను శుక్రవారం సాయంత్రం సబ్ రిజిస్ట్రార్‌కు ఇస్తుండగా అక్కడే పొంచి ఉన్న అనిశా అధికారులు కార్తికేయన్, మధ్యవర్తిగా వ్యవహరించిన డాక్యుమెంట్ రైటర్ శివను అరెస్టు చేశారు. అనంతరం చెంగల్పట్టు కోర్టులో రాత్రి హాజరుపరచి రిమాండ్‌కు తరలించారు.

చోరీ కేసులో మహిళ...

వేలూరు: వేలూరు కాట్పాడి ఎంజీఆర్ నగర్‌కి చెందిన పూవేందన్ విశ్రాంత బ్యాంకు అధికారి. ఈయన భార్యతో కలిసి బెంగళూరులో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లడానికి గత సెప్టెంబర్ 26న కాట్పాడి రైల్వేస్టేషన్‌కి చేరుకున్నారు. రైలు ఎక్కుతుండగా వారి బ్యాగులో ఉన్న 13 సవర్ల బంగారు నగలు చోరీ అయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కాట్పాడి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మహారాష్ట్ర జల్‌కాన్ ప్రాంతానికి చెందిన దుర్గ(45) చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. మహారాష్ట్రలో ఉన్న ఆమెను అరెస్టు చేసిన పోలీసులు శుక్రవారం రాత్రి కాట్పాడికి తీసుకొచ్చారు. ఆమె నుంచి 13సవర్ల బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు.

వ్యాను బోల్తా.. 8 మంది మహిళలకు గాయాలు

ప్యారిస్, న్యూస్‌టుడే: శివగంగై జిల్లా అరసనూర్‌లోని ప్రైవేటు వస్త్ర కర్మాగారంలో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మహిళలు పనిచేస్తున్నారు. వారిని పరిశ్రమ యాజమాన్యం వ్యానులో తీసుకెళ్లి, తిరిగి ఇంటి వద్ద వదులుతుంది. ఈ క్రమంలో శనివారం ఉదయం తిరుపువనం సమత్తువపురం చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మహిళలు వ్యానులో పరిశ్రమకు బయలుదేరారు. సమత్తువపురం వద్ద వెళ్తుండగా వ్యాను అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తాపడింది. ప్రమాదంలో అందులో ఉన్న ఇంద్రాణి, జయలలిత, మహేశ్వరి మొదలైన ఎనిమిది మంది మహిళలు గాయపడ్డారు. వారిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో ఐదుగురికి జీవిత ఖైదు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కళ్లకురిచ్చి జిల్లా వరంజిపురం సమీపం పుదుఉచ్చిమేడు గ్రామానికి చెందిన నారాయణసామి కొంగరాయపాళ్యం రోడ్డులో హైరర్స్ దుకాణం నిర్వహిస్తున్నారు. 2021లో నారాయణసామిని అదే గ్రామానికి చెందిన రాము, అతని భార్య పరమేశ్వరి, కుమారుడు రాజేంద్రన్, బంధువులు అజిత్‌కుమార్, అలెక్స్ పాండియన్ పాతకక్షల కారణంగా హత్య చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేశారు. కళ్లకురిచ్చి సెషన్స్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం విచారణ ముగిసింది. నేరం రుజువు కావడంతో రాము, పరమేశ్వరి, రాజేంద్రన్, అజిత్‌కుమార్, అలెక్స్ పాండియన్‌కు జీవిత కారాగార శిక్ష, రూ.1.67లక్షల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

డీఎంకే నేత దారుణహత్య

రాజేంద్రన్ (పాతచిత్రం)

సేలం, న్యూస్‌టుడే: సేలం జిల్లా ఆత్తూర్ సమీపం కరుమందురై వద్ద ఉన్న కిరంగాడు ప్రాంతానికి చెందిన రాజేంద్రన్(45) డీఎంకే శాఖ కార్యదర్శి. ఆయన శుక్రవారం రాత్రి భార్యతో కలిసి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా దుండగులు అడ్డుకొని తుపాకులతో కాల్పులు జరిపారు. తీవ్రంగా గాయపడిన రాజేంద్రన్ అక్కడికక్కడే మరణించాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రాజేంద్రన్ అటవీ సంరక్షణ కమిటీ అధ్యక్షుడి వ్యవహరిస్తూ స్థానికంగా అక్రమ తుపాకులు కలిగి ఉన్నవారి గురించి పోలీసులకు సమాచారం ఇచ్చేవారని, దీంతో దుండగులు హత్య చేసి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

క్రైం కార్నర్

పాముకాటుతో ప్రాణాపాయ స్థితిలో మహిళ

దుఃఖంతో భర్త బలవన్మరణం

ఆర్కేనగర్: తిరువారూర్ జిల్లా నన్నిలం సమీపం కొల్లాపురానికి చెందిన నాగరాజన్(60), లలిత (54) దంపతులు. శుక్రవారం లలిత పొలం పనికి వెళ్లగా పాము కాటేసింది. ఆమెను వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. లలిత ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు వైద్యులు చెప్పారు. దీంతో తీవ్ర ఆవేదనకు గురైన నాగరాజన్ ఇంటికి వచ్చి పురుగుల మందు తాగాడు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు.

బహుళ అంతస్తుల భవనంలో అగ్నిప్రమాదం

మహాబలిపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా కేళంబాక్కం ఓఎంఆర్ రోడ్డులోని ఓ బహుళ అంతస్తుల భవనంలో సుమారు 1000 మందికి పైగా నివసిస్తున్నారు. ఇదిలా ఉండగా శనివారం సాయంత్రం 8వ అంతస్తులోని ఓ నివాసం నుంచి దట్టమైన పొగరావడాన్ని చూసిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు అక్కడకు చేరుకునేలోగా ఇల్లంతా మంటలు వ్యాపించాయి. భవనంలోని వారంతా కిందకు దిగేయడంతో ప్రాణ నష్టం జరగలేదు. పోలీసులు ప్రమాదానికి కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీలంకకు తరలిస్తున్న ఔషధాలు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న ఔషధాలు

ప్యారిస్, న్యూస్‌టుడే: తూత్తుకుడి జిల్లా తిరుచ్చెందూర్ సమీపం వీరపాండియపట్టినం సముద్రతీరం నుంచి శ్రీలంకకు వస్తువులు అక్రమంగా తరలిస్తున్నట్లు క్యూ బ్రాంచ్ పోలీసులకి సమాచారం అందింది. ఆ మేరకు శనివారం తెల్లవారుజామున పోలీసులు గస్తీ చేపట్టారు. అప్పుడు శ్రీలంకకు తరలించేందుకు సముద్రతీరానికి తీసుకొచ్చిన ఔషధాలను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.1.25 కోట్లు ఉంటుందని పోలీసులు తెలిపారు. పారిపోయిన నిందితుల కోసం గాలిస్తున్నారు.

భవనం పైకప్పు కూలి ఇద్దరు కార్మికుల మృతి

కూలిన భవనం పైకప్పు

ప్యారిస్, న్యూస్‌టుడే: భవనం కూల్చివేత పనుల్లో నిమగ్నమైన ఇద్దరు కూలీలు పైకప్పు విరిగిపడటంతో మృతిచెందారు. పోలీసుల వివరాల మేరకు... చెన్నై జిల్లా వెట్టువాంగెణిలో పాత భవనం కూల్చివేత పనులు శనివారం జరిగాయి. కార్మికులు పనిలో ఉండగా ఒక్కసారిగా పైకప్పు కూలి పడింది. ప్రమాదంలో ఉత్తరాది రాష్ట్రానికి చెందిన కార్మికులు బాబు మాలిక్, శశికాంత్ మాలిక్ మృతిచెందారు. పోలీసులు మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో జోడెద్దులు...

ఎద్దుల కళేబరాలు

తిరుత్తణి: తిరువళ్లూరు జిల్లా తిరుత్తణి సమీపం వీరగనల్లూరు ప్రాంతంలోని సమత్వపురానికి చెందిన కణ్ణన్ (55) వ్యవసాయ కూలీ. శనివారం తన రెండు ఎద్దులతో పొలంలో దుక్కి దున్నుతుండగా పొలంలోని విద్యుత్తు స్తంభం సపోర్ట్ తీగలో విద్యుత్తు ప్రసరించింది. దానిని తాకిన ఎద్దులు విద్యుదాఘాతానికి గురై మరణించాయి.

రైలు కిందపడి ప్లస్‌టూ విద్యార్థి ఆత్మహత్య

తరుణ్‌రాజ్ (పాతచిత్రం)

ప్యారిస్, న్యూస్‌టుడే: తూత్తుకుడి జిల్లా కోవిల్పట్టికి చెందిన పళనివేల్, ముత్తుసెల్వి దంపతులు. వీరి కుమారుడు కుతరుణ్ రాజ్(17) ప్రైవేటు పాఠశాలలో ప్లస్‌టూ చదువుతున్నాడు. బాలుడు శుక్రవారం రాత్రి చాలాసేపు సెల్‌ఫోన్ చూస్తుండటంతో తల్లిదండ్రులు మందలించారు. శనివారం ఉదయం ఇంట్లో తరుణ్‌రాజ్ లేకపోవడంతో పలుచోట్ల గాలించారు. ఈ క్రమంలో రైలు పట్టాల వద్ద మృతదేహం పడి ఉన్నట్లు పోలీసులకి సమాచారం అందింది. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేయగా తరుణ్‌రాజ్‌గా తెలిసింది. రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తేలింది. ఘటనపై కేసు నమోదు చేసుకొన్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

చిన్నా.. నీ భవిత కోసమే..!

జిల్లాలో నాలుగు ఆటిజం కేంద్రాల ఏర్పాటు

నూజివీడు, న్యూస్‌టుడే: ఆటిజంతో బాధపడుతున్న పిల్లలకు అండగా నిలుస్తూ.. వారిలో భావ వ్యక్తీకరణ, సామాజిక నైపుణ్యాలు పెంపొందించడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. చిన్నారులకు తగిన చికిత్స, తర్ఫీదు అందించేందుకు జిల్లాలోని ఏలూరు, చింతలపూడి, జంగారెడ్డిగూడెం, నూజివీడు ప్రాంతాల్లోని పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు.

ఒక్కోదానికి రూ.28 లక్షలు

ఒక్కో కేంద్రం నిర్వహణ, భవన నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ.28 లక్షలు మంజూరు చేసింది. భవనాలు లేని చోట కొత్తవి నిర్మిస్తారు. ప్రస్తుతం ఉన్న భవిత కేంద్రాల్లోనే ఆటిజం కేంద్రాలను ఏర్పాటు చేస్తారు.

జిల్లా సమాచారం ఇలా..	
భవిత కేంద్రాలు	28
విభిన్న ప్రతిభావంతులు:	542

ప్రత్యేక బోధన ఇలా..

కేంద్రానికి వచ్చే ఆటిజం విద్యార్థులకు స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, సైకాలజీ నిపుణులతో ప్రత్యేక బోధన ద్వారా వారిని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటారు. ఇందుకు ఇద్దరు ప్రత్యేక ఉపాధ్యాయులతో(ఐఈఆర్టీ)పాటు సైకాలజిస్టు, ఫిజియో, స్పీచ్ థెరపిస్టులను నియమిస్తారని, ఇవి ఆటిజం పిల్లలకు ఎంతో ఉపయుక్తమని జిల్లా సహిత విద్య సమన్వయకర్త బి.భాస్కరరాజు తెలిపారు.

పరదా నీడన.. రేపటి పౌరుల యాతన

వేలేరుపాడు మండలం మారుమూల గిరిజన గ్రామం టేకుపల్లి ప్రాథమిక పాఠశాల భవనం 2022 గోదావరి వరదలకు శిథిలమైంది. ముంపు గ్రామం కావడంతో నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో స్థానికంగా ఉన్న ఓ పాకలో తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఆ పాక కూడా పాడవడంతో.. పైకప్పుపై పరదాలు వేసి.. ఉపాధ్యాయులు పాఠాలు చెబుతున్నారు. ఇటీవల వచ్చిన గాలులకు అవీ చిరిగి వర్షం పడినా. ఎండ పెరిగినా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గోతులు పడిన నేలపై కూర్చోలేక నిత్యం నరకం అనుభవిస్తున్నారు. 'పోలవరం ముంపు గ్రామం కావడంతో పాఠశాల భవనం నిర్మించడం లేదు. దానినే బాగు చేయిస్తాం.' అని ఇన్‌ఛార్జి ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు. – న్యూస్‌టుడే, వేలేరుపాడు గ్రామీణ

శ్రీనివాస.. శ్రీవేంకటేశా..

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామిని దర్శించారు. దర్శన, అన్నదానం క్యూలు, ప్రసాదాల కౌంటర్లు, కేశఖండనశాల, ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. సామాన్య భక్తులు స్వామిని దర్శించుకునేందుకు సుమారు 3 గంటల సమయం పట్టింది.

పవన్ ఆదేశాలనే.. మట్టిలో కలిపేశారు

☛ ఐఎస్ జగన్నాథపురంలో అక్రమ తవ్వకాలపై అధికారుల తీరు

ఈనాడు-ఏలూరు: ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురంలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన మట్టి అక్రమ తవ్వకాలపై అధికారుల చర్యలు కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉన్నాయి. బాధ్యుల నుంచి ఒక్క రూపాయి కూడా అపరాధ రుసుము వసూలు చేయలేకపోయారు. వివరాల్లోకి వెళ్తే..

సరిగ్గా ఏడాది కిందట ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఐఎస్ జగన్నాథపురం లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వెళ్లారు. ఆ సమయంలో పవన్‌ను కలిసిన జనసైనికులతోపాటు గ్రామస్థులు అక్కడి కొండపోరంబోకు భూములను అడ్డగోలుగా తవ్వేసిన వైనంపై ఫిర్యాదు చేశారు. దీనిపై తీవ్రంగా స్పందించిన ఆయన విచారణకు ఆదేశించారు. కొండలు, గుట్టలను పిండి చేసి ప్రకృతి వనరులను ధ్వంసం చేసిన వారిని విడిచిపెట్టరాదని హెచ్చరించారు. సోమవారం ఆయన మళ్లీ ఆ గ్రామానికి రానుండటంతో మట్టి అక్రమ తవ్వకాలపై నాటి ఆదేశాలను అనుసరించి ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నిస్తే యంత్రాంగం ఏం చెబుతుందో చూడాల్సి ఉంది.

ఒక్క రూపాయి వసూలు కాలేదు..

'ఉపముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంయుక్త సర్వే నిర్వహించి అక్రమాలను నిర్ధారించాం. తీసుకున్న తాత్కాలిక అనుమతులకు మించి ఎక్కువ విస్తీర్ణంలో తవ్వినట్లు గుర్తించి గుత్తేదారుడికి అపరాధ రుసుము విధించాం. దీనిపై గుత్తేదారు అప్పీల్ చేసుకున్నారు. ప్రభుత్వ నిర్ణయం ఏమిటన్నది ఇంకా రాలేదు. విధించిన అపరాధ రుసుముల్లో ఇప్పటి దాకా ఒక్క రూపాయి వసూలు కాలేదు' అని జిల్లా గనులశాఖ అధికారులు వెల్లడించారు.

అపరాధ రుసుము విధింపుతో..

ఐఎస్ జగన్నాథపురంలో సర్వే నంబరు 425లో 8.48 హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో మట్టి అక్రమ తవ్వకాలు జరిగినట్లు రెవెన్యూ, గనులశాఖ అధికారుల సంయుక్త సర్వేలో నిగ్గు తేల్చారు. అనధికారికంగా 6.15 లక్షలకు పైగా క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వేసి సొమ్ము చేసుకున్నారని గుర్తించారు. 2.50 హెక్టార్లలో తాత్కాలిక అనుమతులు తీసుకుని దాని చుట్టు పక్కల భూముల్లో అక్రమ తవ్వకాలు చేశారు. ఇదంతా కొండపోరంబోకు భూమి అని సర్వేలో తేల్చారు. అక్రమ తవ్వకాలతోపాటు రవాణా పర్మిట్లు, వేబిల్లుల దుర్వినియోగానికి పాల్పడినట్లు గుర్తించారు. నిబంధనలను అనుసరించి పది రెట్లు అపరాధ రుసుము విధించారు. ఒక్క అనధికార తవ్వకాలకే రూ.34.13 కోట్లు జరిమానా లెక్కగట్టి ప్రభుత్వానికి నివేదించారు. తర్వాత బాధ్యులకు షోకాజు నోటీసు ఇచ్చి వివరణ తీసుకున్నారు. గుత్తేదారు ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేకపోతే రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉన్నా నిర్లక్ష్యంగా వదిలేశారు.

బ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు బ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **బ్రాహ్మణ కుల** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (23 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **80086 21414 & 91549 18858** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా **చేసుకోవచ్చు**. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

పది ఫలితాల్లో ప్రథమం సాధిద్దాం: ఘంటా

విజయకేతనం పుస్తకం ప్రదర్శిస్తున్న పద్మశ్రీ, చంటి, అధికారులు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలుపుదామని జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో పది అభ్యసన సామగ్రి 'విజయకేతనం 3.0' పుస్తకాలను శనివారం ఆవిష్కరించి విద్యార్థులకు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. జిల్లాలో వెనుకబడిన పదో తరగతి విద్యార్థులకు విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ఆధారంగా 'విజయకేతనం 3.0' పుస్తకాలు రూపొందించామన్నారు. గతేడాది ఈ పుస్తకాల కారణంగా పదో తరగతి ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగిందన్నారు. జడ్పీ నిధులతో 30,327 పుస్తకాలు ముద్రించి విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. జడ్పీ వైస్ ఛైర్మన్ శివప్రసాద్, ఎంపీపీ శ్రీనివాసరావు, సీఈవో ఎం.శ్రీహరి, డిప్యూటీ సీఈవో కె.భీమేశ్వర్, డీఈవో వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

25న జడ్పీ సర్వసభ్య సమావేశం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్తు కార్యాలయంలో ఈ నెల 25న ఉదయం 10 గంటలకు ఉమ్మడి జడ్పీ 1 నుంచి 7 వరకు స్థాయీ సంఘ సమావేశాలు.. మధ్యాహ్నం 2 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు సీఈవో ఎం.శ్రీహరి తెలిపారు. జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షత వహించనున్నట్లు చెప్పారు. సమావేశాలకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కో-ఆప్షన్ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, అధికారులు విధిగా హాజరు కావాలని ఆయన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చూడరు.. పట్టించుకోరు..!

గురుకులాల్లో కొరవడిన పర్యవేక్షణ

ఈనాడు-ఏలూరు: గురుకులాలు, వసతి గృహాల్లో ఉండి చదువుకునే పిల్లలకు అక్కడ ఉండే ఉపాధ్యాయులే పెద్ద దిక్కు. వారి మంచి చెడులు తెలుసుకుంటూ ప్రేమ, ఆప్యాయతలు పంచితే పిల్లలు ఇంటి బెంగతోపాటు కుటుంబ సమస్యలను మరిచిపోతారు. ఇది లోపిస్తేనే పిల్లలు కఠిన నిర్ణయాలకు వెనకాడరు. తాజాగా జంగారెడ్డిగూడెం అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి కావ్య ఆత్మహత్య ఉదంతమే ఇందుకు నిదర్శనం. తల్లి అనారోగ్యంతో ఉందని బాధపడుతున్న ఆమెకు ఉపాధ్యాయులు కాస్త ధైర్యం చెప్పి ఉంటే ఈ దుర్ఘటన జరిగేది కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

● చింతలపూడిలో ముగ్గురు విద్యార్థులు కలిసి ఒక విద్యార్థిని పెన్సిళ్లు చెక్కే బ్లేడుతో తీవ్రంగా గాయపరిచారు. అనైతిక కార్యకలాపాలకు పాల్పడితే బాలనేరస్థులుగా మారతారని అవగాహన కల్పించలేదా.. అని విచారణాధికారులు ప్రశ్నిస్తే మాకు చెప్పలేదని వారు బదులిచ్చినట్లు తెలిసింది.

ఉపాధ్యాయులు ఏమైనట్లు..

మధ్యాహ్నం పిల్లలంతా భోజనానికి వచ్చి తిరిగి వారు తరగతి గదిలోకి వెళ్లే వరకూ ప్రతి క్లాస్ టీచర్ పిల్లలతో ఉండాలి. ప్రిన్సిపల్ తన ఛాంబర్‌లో ఉండి సీసీ కెమెరాల్లో ఏం జరుగుతుందో పర్యవేక్షించాలి. జంగారెడ్డిగూడెంలో విద్యార్థిని భోజనానికి రాకుండా చున్నీతో ఆత్మహత్య చేసుకునే వరకు ఎవరికీ పట్టలేదు. చింతలపూడిలో అర్ధరాత్రి పూట ముగ్గురు విద్యార్థులు కలిసి ఓ విద్యార్థిపై దాడికి పాల్పడినా మరుసటి రోజు దాకా తెలియదంటే పర్యవేక్షణ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

మానసిక నిపుణుల జాడ లేదు..

పిల్లలకు మంచి, చెడులు వివరించటంతోపాటు మానసిక ఒత్తిడి అధిగమించేలా దిశానిర్దేశం చేసే మానసిక నిపుణులు లేరు. గతేడాది పరీక్షల సమయంలో ఒక నెల వారిని నియమించారు. ఆ తర్వాత వారి ఆచూకీ లేదు. పిల్లలకు ఆటవిడుపుగా వారానికి ఒకసారి ఆటపాటలు ఏర్పాటు చేయాలి. ఆ ఊసే ఉండటం లేదు.

ఎలా జరిగిందో తెలుసుకుంటున్నాం..

'భోజనానికి పిల్లలను ఉపాధ్యాయులు వెంట ఉండి తీసుకెళ్తారు. కావ్య ప్లేట్ మరచిపోయానని చెప్పి వెనక్కు వెళ్లి ఇలా చేసుకుంది.. అసలు ఏం జరిగిందో తెలుసుకుంటున్నాం. సీసీ కెమెరాలు, మానసిక నిపుణుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.' అని జిల్లా సమన్వయకర్త ఉమాకుమారి తెలిపారు.

పనిచేయని నిఘా నేత్రాలు..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 11 గురుకులాల్లో 7 వేల మంది బాల, బాలికలు చదువుతున్నారు. ఇలాంటి చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని పర్యవేక్షించాలి. చింతలపూడిలో అయితే వాటి ఊసే లేదు. మిగిలిన చోట్ల ఉన్నా అవి సరిగా పనిచేయటం లేదు. దీంతో ఎక్కడ ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి.

ఏలూరును స్వచ్ఛ జిల్లాగా మారుద్దాం

మాట్లాడుతున్న వెట్రిసెల్వి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఏలూరును స్వచ్ఛ జిల్లాగా మార్చేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ కె.వెట్రి సెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి పారిశుద్ధ్యం, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ తదితరాలపై జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో శనివారం దూర దృశ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎక్కడా బహిరంగ మల, మూత్ర విసర్జన చేయకుండా చూడాలన్నారు. ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్డిని వినియోగించుకోవాలని సూచించారు. అన్ని మండలాల్లో సామాజిక మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. రోడ్లపై ఎక్కడా చెత్త లేకుండా ఏరోజుకారోజు సేకరించాలన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరు చేసి.. సంపద కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. ఆదివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సత్యసాయిబాబా జయంత్యుత్సవాలు నిర్వహించాలని ఆమె సూచించారు. జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి, డీపీవో కె.అనురాధ, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

అన్నీ అక్రమాలు.. పట్టని నిబంధనలు

- చైత్ర ఆసుపత్రిలో వెలుగు చూసిన నిజాలు
- విజిలెన్స్ నేతృత్వంలో దాడులు

ల్యాబ్‌లోని వస్తువులను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలోని చైత్ర ఆసుపత్రిలో శనివారం వివిధ శాఖల అధికారులు మూకుమ్మడి దాడులు చేశారు. అన్ని విభాగాలను క్షుణ్నంగా తనిఖీ చేశారు. విజిలెన్స్ ఎస్పీ కె.నాగేశ్వరరావు, డీఎస్పీ సింగులూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆరోగ్య, అగ్నిమాపక, పట్టణ ప్రణాళిక, ఔషధ నియంత్రణ మండలి అధికారులు దాడుల్లో పాల్గొన్నారు. ఆసుపత్రిలోని మందుల విభాగం, ల్యాబ్‌లో కాలం చెల్లిన ఔషధాలు, కిట్లను గుర్తించారు. ఎక్స్‌రే, అల్ట్రా సౌండ్ పరీక్షలకు అనుమతులు లేకున్నా.. కొనసాగిస్తున్నారని తేల్చారు. పార్కింగ్ స్థలంలో వైద్యుల గదులు, మందుల దుకాణాన్ని ఏర్పాటు చేసినట్లు తేల్చారు. ఆసుపత్రి బయట ప్రభుత్వ స్థలంలో జనరేటర్ ఉన్నట్లు నిర్ధారించుకున్నారు. పాత జీఎస్టీ ప్రకారం అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. ముఖ్యంగా అగ్నిప్రమాద నిరోధక వ్యవస్థ ఏర్పాటు చేయలేదని, ఏదైనా ప్రమాదం సంభవిస్తే రోగులు, సిబ్బంది తప్పించుకునే అవకాశం లేదని తేల్చారు. ఈ మేరకు నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు విజిలెన్స్ ఎస్పీ తెలిపారు. ఔషధ నియంత్రణాధికారి విక్రమ్, విజిలెన్స్ సీఐ గంగాభవానీ, డీఈ శ్రీనివాస్, జీఎస్టీ అధికారి కృష్ణ తాతాజీ, డాక్టర్ కావ్య, విజిలెన్స్ ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు: ఐజీ

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఏలూరు రేంజ్‌లో రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని ఏలూరు రేంజి ఐజీ జీవీజీ అశోక్ కుమార్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం తాడేపల్లిగూడెం డీఎస్పీ కార్యాలయం, గ్రామీణ పోలీస్ స్టేషన్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. శాంతి భద్రతల విషయంలో పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉందన్నారు. ఇటీవల ఏలూరులో ముందస్తు సమాచారం మేరకు నక్సలైట్లను అరెస్టు చేశామని చెప్పారు.

వారెవరు.. ఎందుకొచ్చారు!

☛ తాజాగా మావోయిస్టుల ఘటనతో కలకలం

☛ ఇల్లు అద్దెకిచ్చేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఇళ్లు.. లాడ్జీలు.. నివాస స్థలాలు.. అద్దెకిచ్చే విషయంలో కొంత ఆలోచించాలి. లేదంటే అనర్థాలు కొనితెచ్చుకున్నట్లే. మనింట్లో అద్దెకున్నవారు అసాంఘిక కార్యకలాపాలు, సంఘ విద్రోహ చర్యలకు పాల్పడితే ఆ నేరం మనకూ చుట్టుకుంటుంది. తాజాగా ఏలూరు గ్రీను సిటీలో కొత్తగా నిర్మించిన ఓ ఇంటిని ఏకంగా మావోయిస్టులే అద్దెకు తీసుకున్నారు. ఆ యజమాని విదేశాల్లో ఉంటుండగా.. ఇంటి బాధ్యతలు చూసేవారు వీరికి అద్దెకిచ్చి ఇరుక్కుపోయారు. ప్రస్తుతం మావోయిస్టులకు ఇల్లు ఇవ్వడానికి మధ్యవర్తిత్వం నడిపింది ఎవరన్న అంశంపై పోలీసులు లోతుగా విచారణ చేస్తున్నారు.

● కొన్నేళ్ల కిందట ఏలూరు నగర శివారు బీడీ కాలనీలో స్టూవర్టుపురానికి చెందిన గజదొంగ పాల నారాయణ తన అనుచరులతో కలిసి కూలీలమని చెప్పి.. ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నారు. ఆ తర్వాత చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీ దొంగతనాలు చేసి.. చివరకు పోలీసులకు చిక్కారు.

● కొన్నాళ్ల కిందట నగరంలోని ఓ లాడ్జిలో హంతకముఠా గది అద్దెకు తీసుకుని కార్యకలాపాలు సాగించారు. పగలు రెక్కీలు చేపట్టి.. రాత్రి నేరాలకు పాల్పడి పరారయ్యారు.

పక్కాగా పాటించాల్సిందే..

ఇల్లు అద్దెకివ్వాలంటే వచ్చిన వారెవరు? ఏం చేస్తారు? ఎక్కడ్నుంచి వచ్చారు? తదితర విషయాలు పక్కాగా తెలుసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. తొలుత ఆధార్ కార్డు పరిశీలించాలి. మన ప్రాంతానికి చెందిన వారేనా అని నిర్ధారించుకోవాలి. దూర ప్రాంతాల నుంచి వస్తే ఎందుకొచ్చారన్న వివరాలు సేకరించాలి. ఉద్యోగులైతే సంస్థ ఐడీ కార్డు చూపమనాలి. చదువు కోసమైతే కళాశాల వివరాలు అడగాలి. అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలి. ఓ కంట గమనించాలి. అనుమానం అనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వలసదారులతో అప్రమత్తం

ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో వలసొచ్చిన వారితో మరింత అప్రమత్తంగా ఉండాలి. ఇల్లు అద్దెకిచ్చినా.. వారి కార్యకలాపాలపై ఓ కన్నేసి ఉంచాలి. రోజువారీ దినచర్య.. ఎవరెవరు వస్తున్నారు? తదితరాలు కనిపెట్టాలి. 'ఇంటి యజమానులు అద్దెలకు ఇచ్చేటప్పుడు పూర్తి వివరాలు సేకరించాలి. లాడ్జిల్లో గదులకిచ్చేందుకూ ఆధార్ తీసుకోవాలి. నేరగాళ్లు తప్పించుకోవడానికి, నేరాలు చేసేందుకు ఇతర ప్రాంతాలకు వస్తుంటారు. వారికి అవకాశం ఇవ్వకుండా అప్రమత్తంగా ఉండాలి' అని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ పేర్కొన్నారు.

పరిఢవిల్లే!

15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం పల్లె పాలనను నిర్వీర్యం చేసింది. ఆర్థిక సంఘం నిధులనూ దారి మళ్లించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. పల్లె ప్రగతి పట్టాలెక్కింది. గ్రామ పంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తోంది. తాజాగా రెండు నెలల వ్యవధిలో మరోమారు ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసింది. ఈ నగదు త్వరలోనే పంచాయతీ ఖాతాలకు జమ కానున్నాయి.



కేటాయింపులిలా..	
పంచాయతీలు:	70%
మండల పరిషత్తు:	20%
జిల్లా పరిషత్తు:	10%

జిల్లా వివరాలిలా..	
మండలాలు:	27
పంచాయతీలు:	546
ఆర్థిక సంఘం నిధులు:	రూ.36 కోట్లు

70 శాతం పంచాయతీలకే.. గతేడాది డిసెంబరులో 15వ ఆర్థిక సంఘం నుంచి భారీగా నిధులు విడుదలయ్యాయి. ఈ ఏడాది సెప్టెంబరులో మంజూరయ్యాయి. తాజాగా రాష్ట్రానికి రూ.548.28 కోట్లు విడుదల కాగా, జిల్లాకు సుమారు రూ.36 కోట్లు రానున్నాయి. అందులో గ్రామ పంచాయతీలకు 70 శాతం కేటాయించనున్నారు.

గడువు ముగిసేలోపు.. జనాభా ప్రాతిపదికన నేరుగా గ్రామ పంచాయతీల ఖాతాలకే నిధులు జమకానున్నాయి. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి నిర్వహణ, సిబ్బందికి గౌరవ వేతనాలు, విద్యుద్దీపాలు తదితరాలకు వాటిని వినియోగించనున్నారు. మరో నాలుగు నెలల్లో ఆర్థిక సంవత్సరం ముగియనుండటంతో.. నిధులు త్వరితంగా విడుదల చేశారు. 'ఆర్థిక సంఘం నిధులు ఏయే పనులకు వినియోగించాలన్న అంశంపై త్వరలోనే స్పష్టమైన ఆదేశాలొస్తాయి. ప్రస్తుతం నిధుల విడుదలకు సంబంధించి ఉత్తర్వులు వచ్చాయి.' అని జిల్లా పంచాయతీ అధికారిణి కె.అనురాధ తెలిపారు.

నీవే నేనని.. నీతో లేనని!

- నాన్న నడిపే ట్రాక్టర్ వెనుక పరుగెత్తిన బాలుడు
- ప్రమాదవశాత్తు చక్రాల కిందపడి దుర్మరణం

నాన్న.. నేను పుట్టగానే పొంగిపోయావు..
నా వెచ్చని స్పర్శతో పులకించావు..
గుండెలపై తన్నుతుంటే సంబరపడ్డావు..
బుడిబుడి అడుగులేస్తోంటే మురిసిపోయావు..

నాన్న.. నీ ప్రేమకు విధికి కన్నుకుట్టిందేమో..
మృత్యువుకు అసూయ కలిగిందేమో..
నీ ట్రాక్టర్ చక్రం కిందే పడేశాయి..
నన్ను నీ నుంచి దూరం చేశాయి..
మృత్యు ఒడికి తీసుకెళ్లిపోయాయి..

నాన్న.. నన్ను క్షమించు..
నా తొందరపాటును మన్నించు..

పుట్టిన రోజు దుస్తులతో శౌర్య మృతదేహం

తండ్రి నడుపుతున్న ట్రాక్టరు కింద పడి రెండేళ్ల బాలుడు మృతి చెందిన హృదయ విదారక ఘటన ఇది. కొయ్యలగూడెం మండలం దిప్పకాయలపాడుకు చెందిన ఉగ్గం విష్ణు, జ్యోతి దంపతులు. వీరికి కుమార్తె, కుమారుడు శౌర్య(2) ఉన్నారు. విష్ణు వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. శనివారం ఉదయం 8 గంటల సమయంలో కుమారుడికి బిస్కెట్లు కొనిచ్చి ఇంట్లో వదిలి ట్రాక్టరులో పొలానికి కదిలాడు. తండ్రి వెనుకే పరుగు పెట్టిన కుమారుడు.. ప్రమాదవశాత్తు ర్యాంపు తగిలి కిందపడిపోయాడు. దీన్ని గమనించని విష్ణు ట్రాక్టరును ముందుకు పోనివ్వడంతో టైర్ల కింద పడి శౌర్య అక్కడికక్కడే మృతి చెందారు.

పుట్టిన రోజు చేయకుండానే..

శౌర్య మొదటి పుట్టిన రోజును పలు కారణాలతో చేయలేకపోయారు. రెండో జన్మదినాన్నైనా ఘనంగా చేసుకోవాలనుకున్నారు. ఈ క్రమంలో జ్యోతి తండ్రి తాత చనిపోవడంతో.. మరోమారు ఆటంకం ఏర్పడింది. పెదకార్యం పూర్తవగానే.. రెండ్రోజుల్లో పుట్టిన రోజు చేయాలని భావించారు. కొత్త దుస్తులు కొనుగోలు చేశారు. ఇదిలా ఉండగానే ట్రాక్టర్ చక్రాల కిందపడి బాలుడు దుర్మరణం చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామంలోనూ విషాదం నెలకొంది. బాలుడికి పుట్టిన రోజు కోసం కొన్న దుస్తులు వేసి అంత్యక్రియలు నిర్వహించడం చూపరులను శోకసంద్రంలో ముంచింది.

భర్త లేక.. బతకలేక..!

- తమ్మిలేరులోకి దూకిన వృద్ధురాలు
- కాపాడిన స్థానికులు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: అన్యోన్యతకు మారుపేరు ఆ దంపతులు. దశాబ్దాల వారి ప్రేమానురాగాన్ని, సఖ్యతను విధి విడదీసింది. భర్త మరణాన్ని ఆ వృద్ధురాలు జీర్ణించుకోలేక పోయారు. తమ్మిలేరులో దూకి ఆత్మహత్యకు యత్నించారు. ఈ ఘటన నగరంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. స్థానిక పవరుపేట కంకణాలవారి వీధికి చెందిన పూడి యర్రయ్య, నారాయణమ్మ దంపతులు. పిల్లలకు పెళ్లిళ్లు చేసి.. జీవిత చరమాంకంలో ఒకరికొకరు తోడుగా ఉంటున్నారు. ఇటీవల యర్రయ్య అనారోగ్యానికి గురయ్యారు. తీవ్ర అస్వస్థతతో శనివారం ఇంటి వద్దే మృతి చెందారు. భర్త మరణంతో నారాయణమ్మ కుంగిపోయారు. తీవ్ర మనస్తాపంతో.. ఒక్కసారిగా ఇంటి వద్ద నుంచి బయటకొచ్చి సమీప తంగెళ్లమూడి తమ్మిలేరు వంతెన పైకి వెళ్లి ఏటిలోకి దూకేశారు. స్థానికులు గమనించి ఆమెను రక్షించారు. అనంతరం సర్వజన ఆసుపత్రికి తరలించారు. వృద్ధురాలికి వైద్యులు చికిత్సనందిస్తున్నారు.

రూ.530 కోట్ల పొగాకు విక్రయం

కొయ్యలగూడెంలో ముగిసిన వేలం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం వేలం కేంద్రంలో రూ.530 కోట్ల విలువైన పొగాకును ఈ ఏడాది రైతులు విక్రయించారు. గతంలో ఎప్పుడూ లేనట్టుగా 192 రోజుల పాటు సుదీర్ఘంగా సాగిన వేలం ఎట్టకేలకు శనివారంతో ముగిసింది. 17.88 మిలియన్ కిలోల పొగాకును వేలంలో కంపెనీల బయ్యర్లు కొనుగోలు చేశారు. వేలం కేంద్రంలో విక్రయించిన కిలో పొగాకుకు సరాసరి ధర రూ.296.60 లభించింది. కిలో అత్యధిక ధర రూ.456కాగా అత్యల్ప ధర రూ.48గా నమోదైంది. నాణ్యత గల పొగాకు కిలోకు రూ.344.70, మధ్యస్థ రకానికి రూ.276, తక్కువ నాణ్యత గల పొగాకుకు రూ.136 చొప్పున సరాసరి ధర పలికింది. ముగిసిన ఏడాదికి సంబంధించి అధికారిక సాగు 15 మిలియన్ కిలోలు కాగా.. 2.88 మిలియన్ కిలోల పొగాకు అదనంగా ఉత్పత్తి అయ్యింది. మొత్తం కొనుగోళ్లలో 52.85శాతం ఐటీసీ, 16 శాతం జీపీఐ కంపెనీలు కొనుగోలు చేశాయి. 36 కంపెనీల ప్రతినిధులు ఈ ఏడాది వేలంలో పాల్గొన్నారు. వేలం సక్రమంగా జరగడానికి సహకరించిన కంపెనీల ప్రతినిధులు, రైతులకు వేలం నిర్వహణాధికారిణి గ్రేస్ మార్గరెట్, రైతు సంఘం అధ్యక్షుడు కాకర్ల నంది కృతజ్ఞతలు తెలిపారు.

వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: కలెక్టర్ 6లో అమెరికాలో జంగారెడ్డిగూడెం వాసి మృతి

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీస్‌లో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు. ఆకాంక్షించండి... వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు... తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు.

80080 12494

WANTED CIVIL ENGINEERS

B Tech/DCE Having Knowledge in execution of Major Building Projects, CC Roads, Drains etc with minimum 5 years experience having knowledge in handling the project individually and knowledge in taking levels to work at Jangareddygudem, Eluru District, A.P.

RVR INFRA DEVELOPERS
2-1-59, 4th floor, Rayanam's Complex,
Opp Subhadra Arcade Complex,
Bhanugudi Junction, KAKINADA.
E mail : rvrinfradevelopers@yahoo.com

PYDAH COLLEGE OF PHARMACY

[Approved by PCI, AICTE & Affiliated to JNTUK, Kakinada]
An ISO 9001:2000 Certified College and Accredidated by NAAC 'A'
Telephone:7382251823/26 Website: - www.pydahpharmacy.edu.in

SPOT ADMISSION NOTIFICATION

A few Left over /Dropout Seats of B.Pharmacy, Pharm.D, Pharm.D(P B), M.Pharmacy(Pharmaceutics/Pharmaceutical Analysis/Pharmaceutical Quality Assurance) available for taking Admissions through SPOT Counselling of APEAPCET/APPGECET

ATTEND WITH ALL ORIGINAL CERTICATES

Last date: B.Pharmacy & Pharm.D : 29.11.2025.
M.Pharmacy & Pharm.D (P B) : 24.11.2025.

(c) eenadu

EENADU e Classifieds

AGRI BUSINESS

ప.గో. జిల్లా భీమవరానికి 12 కి.మీ. దూరంలో 10 1/2 చెరువు, 6 ఎకరములు వరిభూమి విడివిడిగా అమ్మకం. Cont: 92477 76006.

FOR SALE

దాళ్వా వరి విత్తనములు MTU 1293 PR126 మంచి వరి విత్తనములు అమ్మకమునకు కలవు. M. రాంబాబు, గోపన్నపాలెం. ✆ 94405 80759.

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

2006 మోడల్ Santro Xing పెట్రోల్ గ్రే కలర్ కార్ మంచి రన్నింగ్ కండీషన్‌లో వున్న రూ॥ 90000 కే అమ్మబడును. ✆ 77802 23137.

2022 సొనాలికా ట్రాక్టర్ Di740 మోడల్ 700 గంటలు పనిచేసిన ట్రాక్టర్, సొనాలికా కంపెనీ రోటోవీటర్ కొత్తది, హేవీ ట్రక్‌తో అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ఏలూరు ✆ 94407 66789.

10 టైర్ టిప్పర్లు
విజయవాడలో అశోక్ లేలాండ్ U ట్రక్కు 10 టైర్ టిప్పర్లు 2012 మోడల్-2 డాక్యుమెంట్స్ రెడీగా అమ్మకమునకు కలవు
✆ 94911 23645

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

0-పెట్టుబడి ఆకర్షణీయ రాబడి పశ్చిమ గోదావరి జిల్లాలో మండలాల వారీగా డీలర్లు కావలెను. సోలార్ పవర్ 70137 19943.

మండలాల వారీగా డీలర్లు కావలెను. 0% పెట్టుబడి, ఆకర్షణీయమైన రాబడి ఏలూరు జిల్లాలో సోలార్ పవర్ బిజినెస్. Ph: 99088 39608.

నూతన వ్యాపారం కొరకు హెరిటేజ్ సంస్థ నందు డిస్ట్రిబ్యూషన్ చేయుటకు కావలెను. Cont: 91009 36531, 89190 24666, 91004 44721.

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech Pvt Ltd. Franchise Offer: @5L/Dist & Investors/Partners Welcome, Grow with Us: 9908981464

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్, ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

SOLAR PRODUCTS

PM సూర్యఘర్ 3KW సోలార్ 1.98 వేలు బ్యాంక్‌లోన్ 90%-100% Govt. సబ్సిడీ 78 వేలు మిగిలిన 1.20వేలుకి 120 నెలలు EMI 97004 29623

BUILDING CONSTRUCTION

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజీ వర్క్స్ ★25 సం॥ల అనుభవం ★5 సం॥ల గ్యారంటీతో వర్క్స్ చేయబడును. ★బాత్‌రూమ్ లీకేజీకి గ్రౌటింగ్ ఎపాక్స్ పెట్టబడును. ✆ 94940 02285, 99516 07504.

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్‌కంట్రోల్ ★25సం॥ అనుభవం, 5 సం॥లు గ్యారంటీతో ★వాసనలేని ★ మరకలు పడని బేయర్ కెమికల్స్‌తో ★ చెదలు, బొద్దింకలు నివారణ. ✆ 94940 02285, 99516 07504.

PEOPLE CARE

OLD AGE HOME

ఏలూరు విజయ వృద్ధుల ఆశ్రమం. వృద్ధులు, పేషెంట్స్, మంచంపై ఉన్నవారిని ఆశ్రమంలో చేర్చుకోబడును. వైద్య సదుపాయం కలదు. సంప్ర॥ 96033 38054.

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

సిటీ ప్రాపర్టీస్ ఇంజనీర్స్ పర్యవేక్షణలో జంగారెడ్డిగూడెం రాజమండ్రిలో స్థలంతో కలిపి 2BHK హౌస్ 40Lks, 3BHK డూప్లెక్స్ 60Lks నుండి ప్రారంభం. ✆ 89886 78222.

స్థలం, పొలం, ఇల్లు అపార్ట్‌మెంట్ కొనుగోలు/ అమ్మకం. ఇంటి నిర్మాణం అవసరం ఏదైనా సంప్రదించు వన్‌స్టెప్ కన్సల్టెన్సీ టి.పి. గూడెం. ✆ 79898 93080.

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ళ స్థలాలు. వెంచర్లు, పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్. కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

FLAT FOR SALE

Flat for Sale 3BHK Apt with Car Parking. East facing, Sri Nivas Apt, Sanjana Estate, Bhimavaram. ✆ 94901 10868.

ఏలూరు కట్టా సుబ్బారావుతోటలో 103-3BHK, 301-2BHK ఈస్ట్‌ఫేస్ డీలక్స్ ఫ్లాట్స్ 3 సైడ్ రోడ్స్, డికాలమ్ కబోర్డ్సుతో గృహప్రవేశానికి సిద్ధం. ✆ 84979 33999

ఏలూరుఆశ్రమం దగ్గర పిచ్చుకల నాగేశ్వరరావు వెంచర్ మహీమేన్షన్‌లో 2BHK 1300SFT అపార్ట్‌మెంట్స్ అమ్మకం. ✆ 94401 88188. 95539 66666

ఏలూరు ఆశ్రంహాస్పటల్ దగ్గర పిచ్చుకలనాగేశ్వరరావు వెంచర్‌లో సూర్యరెసిడెన్సీ 3BHK 2040 SFT అపార్ట్‌మెంట్స్ అమ్మకం. 9440188188, 9553966666.

భీమవరం చినఅమిరంలో సూర్య ఎన్‌క్లేవ్‌లో ఫుల్లీ ఫర్నిష్డ్ 2 B/R ఫ్లాట్ అన్ని వసతులతో అమ్మకం. ✆ 87628 98438, 98867 99125.

HOUSE FOR SALE

ఏలూరు- తూర్పు వీధి యూసఫ్ డాక్టర్ గారి సందులో 812 చ॥గ॥లలోని బిల్డింగ్ ఖాళీ స్థలము అమ్మబడును. ✆ 80748 55616, 94929 16634.

తణుకు- T.వేమవరంలో 150 గ॥లలో G+2 డబుల్ బెడ్‌రూమ్ బిల్డింగ్ పడమర ఫేసింగ్ అమ్మకము. 50 గ॥ పార్కింగ్ కలదు. Cont: 88854 63838.

ఏలూరు శనివారపుపేట దుగ్గిరాల మెయిన్ రోడ్డుకి అతి సమీపంలో నూతనంగా నిర్మించిన డీలక్స్ 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ ఈస్ట్, వెస్ట్ ఫేస్‌వి అమ్మకము. ✆ 73824 36722.

భీమవరం, మెంటే వారి తోట బైపాస్ రోడ్డు ప్రక్కన 9 సెంట్లు స్థలంలో, 2 ఫ్లోర్స్‌లో 12 పోర్షన్స్, నెలకు 72 వేలు అద్దె వచ్చే బిల్డింగ్ అమ్మకము. ✆ 9849787233

ఖండవల్లి గ్రామంలో కాముట్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం పైన షాపు గలది అమ్మకమునకు కలదు. సంప్ర సెల్: 93921 22526.

బిల్డింగ్ అమ్మకం
తణుకు- టీచర్స్ కాలనీలో (K.సావరం) 273 చ॥గ॥ల్లో 3 అంతస్తులు ప్రతి ఫ్లోర్ 1250 చ॥అ॥లు విస్తీర్ణంతో 100% వాస్తు, మే 2025 ప్లాన్‌తో విశాలమైన 7 బెడ్‌రూమ్స్, 3 హాల్స్, 3 కిచెన్లు, హోమ్‌థియేటర్, అన్ని గదులు సీలింగ్, కబోర్డ్స్, 5 కార్లకు పార్కింగ్ సదుపాయాలతో ప్రతి ఫ్లోర్ విడివిడిగా గానీ లేదా బిల్డింగ్ మొత్తంగా అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు.
సెల్: 81061 70365

LAND FOR SALE

పాలకొల్లు నర్సాపురం రోడ్డులో 3.16 ఎకరములు రొయ్యల చెరువు అమ్మకము. ఎకరం 80 లక్షలు కాంటాక్ట్: 98481 25992.

ఏలూరు జిల్లా, ఉంగుటూరు మ॥, ఉంగుటూరు గ్రామం జాతీయ రహదారికి దగ్గర్లో సర్వే నెం. 1218లో 55 లక్షల విలువగల ఎ. 3.81 సెంట్ల వ్యవసాయ భూమి (వరి) అమ్మకం. Cont: 6304291951, 9666441616

పొలం అమ్మకము
ఏలూరు జిల్లా పెదపాడు మండలం వసంతవాడ గ్రామములో య.28.50 సెంట్లు ఏకప్రతి పంట భూమి మొత్తంగా గాని/ విడిగా గాని అమ్మకము కలదు. కృష్ణా- ఏలూరు కాలువ క్రింద సాగు ఇతర రైతులతో సంబంధంలేని ప్రత్యేక నీటి వనరు, పొలంలోకి కారు వెళ్ళే సౌకర్యం కలదు.
98493 45590
79013 81590

PLOT FOR SALE

ఏలూరు RR పేట గుబ్బల వారి వీధిలో మోడరన్ బేకరీ ప్రక్కన తూర్పుఫేస్ 156 గ॥ స్థలము అమ్మకమునకు కలదు. సెల్: 94917 17063.

ఏలూరు కొత్తపేట పవరుపేట దాసరి వారి వీధిలో 158 గ॥ ఈస్ట్‌ఫేస్ స్థలం అమ్మకమునకు కలదు. ✆ 63093 70495, 77939 74822.

తాడేపల్లిగూడెం & పరిసర ప్రాంతములోని పెంటపాడు MPDO ఆఫీస్ దగ్గరలో DTCP అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకము. బ్యాంకు లోన్ సౌకర్యం ✆ 85559 22234.

ఏలూరు చాటపర్రు రోడ్ చైతన్య స్కూల్ ప్రక్కన 500 గ॥ స్థలం వెస్ట్, సౌత్ రోడ్ ఫేస్ గలది అమ్మకమునకు కలదు. ✆ 98662 04106, 94410 70630

VJA హరివిల్లు క్వాలిటి డెవలప్‌మెంట్స్ గల అప్రూవ్డ్ ప్లాట్స్ మచిలీపట్నం, గన్నవరం, అంబాపురం, పరిటాలలో ప్లాట్స్ కంపెనీసేల్ ✆ 95427 56666.

ప.గో.జిల్లా వీరవాసరం మండలం రాయకుదురులో సర్వేనెం: 587/1, 587/2B, 587/6 లో 2.30 సెంట్లు అమ్మకం. ✆ 98480 34679, 85200 54506.

133.33 Sq.Yds కేవలం 1,00,000/- మాత్రమే వినుకొండ, పల్నాడు డిస్ట్రిక్ట్‌లో లిమిటెడ్ ఆఫర్. ఫోన్: 9133445755.

ఏలూరు వెంకటాపురం బ్లాక్ II LP 83/86 ప్లాట్ No 17, 257 గ, తంగెళ్ళమూడి నోవా కాలేజ్ వెనుక తూర్పు 562 గ, పంపులచెరువుకి వెనుక ఉత్తరం 167 గ, కొత్తూరు జూట్‌మిల్ స్కూల్ దగ్గర తూర్పు 222 గ, కండ్రికగూడెం గ్యాస్ గొడౌన్ లైన్లో 269 గ DTCP లేఅవుట్‌లోవి అమ్మకము. ✆ 94404 02257.

రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ రోడ్, స్థానిక కోలమూరు గ్రామం, మెయిన్‌రోడ్ చేరువలో 300 గజాల ఇండ్ల స్థలాలు అమ్మకమునకు కలవు. కాంటాక్ట్ సెల్: 63057 04648.

తణుకు, వేమవరం 10వ వార్డులో, చిట్టూరి బాపినీడు గారి ఇంటి వెనుక లేఅవుట్‌లో తూర్పున పంటకాలువ ఉన్న N/E కార్నర్ ఈశాన్య ప్లాట్ (నెం.42) 253 చ॥గజాలు అమ్మకానికి కలదు. మున్సిపాలిటీ వారిచే క్రమబద్ధీకరణ చేయించబడినది. ✆ 8639 779 569.

ఏలూరు జిల్లా, ఉంగుటూరు మండలం, చేబ్రోలు గ్రామంలో సర్వే నెంబర్ 246-2లో Cent 2.5 లక్షల విలువగల 0-20 సెంట్లు కన్వర్షన్ చేసిన భూమి అమ్మకం. Cont: 63042 91951, 96664 41616.

ప॥గో॥జిల్లా, పాలకోడేరు మ॥, వేండ్ర గ్రామంలో సర్వే నెంబర్ 121/1లో మెయిన్‌రోడ్ ఆనుకొని చ॥గ॥ 12,000/- విలువగల 277.77 చ॥గ॥ల భూమి అమ్మకం. Cont: 6304291951, 9666441616.

తాడేపల్లిగూడెం, విద్యుత్‌నగర్ కాలనీ, కొండయ్య చెరువు రోడ్, పడమర 280 చ.గ 36x70 స్థలం అమ్మబడును. వివరాలకు: 9848191345

తాడేపల్లిగూడెం RTC బస్‌స్టాండ్ వెనుక FCI కాలనీ 6 రోడ్‌లో 300 గ॥ DTCP E/w ప్లాట్ (ఫుల్లీ డవలప్డ్ ఏరియా) అమ్మకము. ✆ 81797 27899.

ఏలూరు నూజివీడు రోడ్‌లో దుగ్గిరాల వద్ద రోడ్‌కి సమీపంలో G.K. కన్వెన్షన్ హాలు తరువాత రాజా దాబా ఎదురుగా 600 చ॥గ॥ స్థలం అమ్మబడును. నో బ్రోకర్స్ ✆ 9393011900/ 9490014810.

T.P.Gudem సంతమార్కెట్ పెట్రోల్ బంక్ ప్రక్కన 100 అ॥ మెయిన్ రోడ్ ఫేసింగ్ 90x135' మొత్తం 1350 గ॥ స్థలం అమ్మకం. Cont: 99895 89595, 99852 76777.

ఏలూరు దుగ్గిరాలలో M.G. బ్రదర్స్ DTCP లేఅవుట్ అప్రూవల్ గల 220 గ॥లు స్థలం అమ్మకమునకు సంప్రదించండి. సెల్: ✆ 98856 61999.

భీమవరం భారతి విద్యాభవన్ స్కూల్ దగ్గరలో 200 చ॥గ॥ స్థలం ఫెన్సింగ్‌తో ఉన్నది అమ్మకమునకు కలదు. సంప్ర: సెల్: 93921 22526.

ఏలూరు సత్రంపాడు సీతారామపురం రోడ్, తారురోడ్డుకు ఆనుకొని దక్షిణ ఫేస్ 1000 గ॥ స్థలం (80X113) డెవలప్‌మెంట్/అమ్మకము. ✆ 97033 45533.

TO LET

ఏలూరు పవర్‌పేట రైల్వే స్టేషన్స్, ఓల్డ్ బస్టాండ్, కాలేజీలకు దగ్గరలో కొత్తపేట, సబ్బుపరపువారి వీధిలో 3BHK ఫ్లాట్స్ అద్దె 15 వేలు. ✆ 7386936789.

COMMERCIAL

BANK PREMISES For RENT/LEASE IN BHIMAVARAM- 534202 A.P.
(Kranthi Residency, Juvvalapalem road, near old bus stand)
Carpet Area: Ground/ 1st: 1500Sft + 1000 Sft Extn.
AMENITIES: Power 25KVW. Strong room (9'X 22.5') 24/7 Water & Common Generator
Contact 98491 33003
(5th floor: 1850 sft. Ideal for Offices Etc..)

TO.LET
విద్యా సంస్థలకు, ఆఫీసులకు
12000 వేలు చ॥అ కమర్షియల్ స్పేసు అద్దెకు ఇవ్వబడును.
దాసరి కమర్షియల్ కాంప్లెక్సు
జె.పి.రోడ్,భీమవరం-2
94408 70986
94403 56099

SECOND SALE

T.P.గూడెం కొబ్బరితోట తులసీ నర్సింగ్‌హోమ్ చౌదరిగారి హాస్పటల్‌లో ఎగ్జిక్యూటివ్ కుర్చీలు: 2, ఇనుపమంచాలు: 4, ల్యాప్రోస్కోపిక్ పరికరాలు అమ్మకం. 94410 62166.

JOBS

Wanted Marketing Executive: Male 15-20K, Store Manager: M/F 10-15K, Sales Persons M/F 8-10K. Resume Send Whatsapp: 95050 66887.

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

VACANCY for full time Gynecologist with minimum 1 Year Experience in Sri Bikkina Nursing Home. Well Reputed multi Speciality. Dr. Gopal Krishna M.S., Mandapeta. Cont: 93927 23555, 93902 39866.

ఏలూరు సాయిసుధా ఏజన్సీస్ నందు కోల్గేట్, Zydus కంపెనీలకు పని చేయుటకు సేల్స్‌మేన్ కావలెను. ✆ 94403 21333, 94401 85556.

ఏలూరు జ్ఞాపికా TVS షోరూమ్‌లో వర్క్ చేయుటకు షోరూమ్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సర్వీస్ ఎగ్జిక్యూటివ్స్, సీనియర్ టెక్నీషియన్స్, హెల్పర్స్ కావలెను. సంప్రదించండి ✆ 94922 25959.

రామకృష్ణ గ్రూప్ VJA HYD. న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+మంచిజీతం . ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

PRo's మార్కెటింగ్ డెవలప్‌మెంట్ టీచర్స్ క్యాంపేయన్ మేనేజర్స్ PET లు M/F కావలెను. అర్హత అనుభవం గల వార్కి ప్రాధాన్యత. సోమవారం- శనివారం వరకు స్వయంగా సంప్రదించండి. శ్రీశ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ, శ్రీరామ్‌నగర్ 10 వ రోడ్, ఏలూరు, సెల్: 73968 36142, 80743 46345.

రామకృష్ణగ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు పేషంట్లసేవకు ఇంటి/వంట బేబికేర్‌కు వర్కర్లు కావలెను భో+వ+మంచి జీతం ✆ 90631 72246, 82475 00792

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96769 01122.

లక్ష్మి మోటార్స్ (YAMAHA షోరూమ్) తణుకు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, ఏలూరు నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 96667 14613.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

రాజమండ్రి హెయిర్ క్లినిక్ నందు పనిచేయుటకు నర్సులు ("ఫ్రెషర్స్") కావలెను. (నో నైట్ డ్యూటీస్) Contact Cell: 76749 99906

భారత్ ఇంజినీరింగ్ ఎంటర్‌ప్రైజెస్ ఏలూరు పవరుపేట నందు క్లర్క్‌గా పనిచేయుటకు కంప్యూటర్ అనుభవం కలిగి డిగ్రీ చేసిన లేడీ అభ్యర్థులు కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 93983 12369.

భీమడోలు జంక్షన్ శ్రీ అమృత హోటల్ నందు టిఫిన్ మాస్టర్స్, ఫ్రైడ్‌రైస్ మాస్టర్ కావలెను. Cont: 99632 98773.

Sales executives కావలెను భీమవరం, ఉండి, నర్సాపురం, పాలకొల్లు, ఆచంట,తణుకు, తాడేపల్లిగూడెం. జీతం+ఇన్సెంటివ్ వయస్సు 35లోపు. 70137 19943.

Sales executives కావలెను ఏలూరు, ఉంగుటూరు, భీమడోలు, పోలవరం, చింతలపూడి, నూజివీడు, కైకలూరు. మంచిజీతం+ఇన్సెంటివ్ వయస్సు 35లోపు.Ph: 9908839608.

రాజధాని అమరావతిలోని క్వారీలో పనిచేయుటకు సూపర్‌వైజర్లు 10 మంది కావలెను. Qual: ఇంటర్, ఉచిత వసతి+ భోజనం. మంచి జీతం ✆ 9492568685

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

ఆఫీస్‌బాయ్ కం॥ హెల్పర్ గత 40సం॥ నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛందసంస్థలో పనిచేయుటకు వ: 45 సం॥లోపు 10th P/F. ✆ 9676116243

ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను
కేబుల్ టివి మరియు ఇంటర్‌నెట్ మార్కెటింగ్ చేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ మరియు MOBILE & TV లో NELEN AAP DOWNLODE చేయుటకు
భీమవరం, రాజమండ్రి, కాకినాడ, విజయవాడ, వైజాగ్ లో ఫీల్డ్ మార్కెటింగ్ చేయవలెను.
మరియు ఈ ఏరియాలో యాడ్‌రిప్రజెంటేటివ్స్ కావలెను.
Mail:jobs@bcndigitaltv.com
ది.భీమవరం కమ్యూనిటి నెట్ వర్క్
94 93 93 26 99
884 885 886 8

SIVA MEDICAL SYSTEMS
75-7-21, Beside Kamalakar Hospital, Prakashnagar, RAJAHMUNDRY.
WANTED
OFFICE INCHARGE: with a minimum of 2 years of experience in office administration to manage and oversee daily office operations.
SALES EXECUTIVE: with a minimum of 2 years of experience in selling Pharma / Medical / OT equipment.
SERVICE EXECUTIVE: with a minimum of 2 years of experience in servicing Electrical / Medical / OT equipment.
Please send your CV to hr@sivamedicalsystems.in
For further information contact : 7077776560

FACULTY/ TEACHERS

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

TOURS AND TRAVELS

డిసెంబర్ 5 - Feb 10 నేపాల్, కాశి, అయోధ్య, గయ, బుద్ధగయ, కాట్మాండు, లుంబిని, కలకత్తా, గంగాసాగర్, పుష్కరయాత్ర స్లీపర్ 19500. ✆ 9848782131.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.45 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

నెల్లూరు జిల్లా టీమ్ సభ్యులతో ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి తెలిపారు. ఏలూరు జిల్లా నూజివీడులో శనివారం జరిగిన రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ జట్టు ఎంపిక పోటీలను ఆయన వీక్షించారు. క్రీడాకారులు, కోచ్‌లు, నిర్వాహకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నెల్లూరు, గుంటూరు క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. బాలికల విభాగంలో చిత్తూరు - విజయనగరం జట్ల మధ్య జరిగిన పోటీలో 26-02 స్కోరుతో చిత్తూరు బృందం విజయం సాధించింది. గుంటూరు - పశ్చిమ గోదావరి 36-24, కర్నూలు- శ్రీకాకుళం 20-02, విశాఖపట్నం- ప్రకాశం 13-0, కృష్ణా, నెల్లూరు 19-0, బాలురు పోటీల్లో చిత్తూరు- తూర్పుగోదావరి 31-20, విశాఖపట్నం- శ్రీకాకుళం 23-16, గుంటూరు - నెల్లూరు 29- 12, అనంతపురం - విజయనగరం 29-0, కర్నూలు - ప్రకాశం 17-2తో విజయం సాధించారని కోచ్ వాకా నాగరాజు తెలిపారు.

ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఈ నెల 24న ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురం శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రానుండటంతో అక్కడి ఏర్పాట్లను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు శనివారం పరిశీలించారు.

స్థానిక నాయకులతో ఎమ్మెల్యే వెంకటరాజు

హెలిప్యాడ్ నిర్మాణం, భద్రతా చర్యలు, గ్రామంలో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణ పనులను స్వయంగా పర్యవేక్షించారు. త్వరితగతిన డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేయాలని, పవన్‌కల్యాణ్ వాటిని ప్రారంభించనున్నారని చెప్పారు. మండల వివిధ శాఖల అధికారులు, దేవస్థానం అధికారులతో సమీక్షించారు.

వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: కలెక్టర్

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్‌లో శనివారం వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలందించాలన్నారు. ఆసుపత్రుల్లో సీసీ కెమెరాల నిఘాను పటిష్ఠం చేయాలన్నారు. ఎప్పటికప్పుడు ఫుటేజీలు పరిశీలిస్తూ ఉండాలని దిశానిర్దేశం చేశారు. వైద్య కళాశాల విద్యార్థులు, రోగులు, పౌరులు ఏదైనా ఫిర్యాదులు చేస్తే వెంటనే స్పందించి విచారణ చేపట్టాలన్నారు. ఇటీవల సర్వజన ఆసుపత్రి, వైద్య కళాశాలపై వచ్చిన ఫిర్యాదులను పూర్తి స్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. డీసీహెచ్ఎస్ పాల్ సతీశ్‌కుమార్, డీఎంహెచ్‌వో పీజే అమృతం, వైద్య కళాశాల ప్రధానాచార్యురాలు సావిత్రి, సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకులు ఎంఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా స్వదేశీ నినాదం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆత్మ నిర్భర్ భారత్‌లో భాగంగా ప్రతి ఇంటా స్వదేశీ నినాదం మార్మోగాలని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. లక్ష్మీప్రసన్న పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆమె పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లక్ష్మీప్రసన్న, పాల్గొన్న నాయకులు

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు, కార్యకర్తలు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఇకపై ప్రతి పార్టీ కార్యక్రమంలో వందేమాతరం గీతం ఆలపించాలని తీర్మానించారు. ప్రతినెలా చివరి ఆదివారం ప్రధాని నరేంద్రమోదీ నిర్వహించే 'మన్‌కీ బాత్'ను ప్రజలకు చేరువ చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

15 రోజుల పాటు రైల్వే గేటు మూసివేత

ఆటపాక(కైకలూరు), న్యూస్‌టుడే: కైకలూరు మండలం ఆటపాకలోని ఎల్‌సీ నంబరు 83 రైల్వే గేటును 15 రోజుల పాటు మూసివేస్తున్నట్లు కైకలూరు రైల్వే సెక్షన్ ఇంజినీరు అబ్దుల్ రహమాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే ట్రాక్‌కు అత్యవసర మరమ్మతులు నిర్వహించాల్సిన నేపథ్యంలో ఈ నెల 24న ఉదయం 7 గంటల నుంచి డిసెంబరు 8 సాయంత్రం 7 గంటల వరకు ఈ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిపేస్తున్నట్లు చెప్పారు. సమీప గ్రామాల ప్రజలు, ఇతర వాహనదారులు గమనించి ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలని సూచించారు.

25 నుంచి వీరవాసరం – నవుడూరు మధ్య.. భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: వీరవాసరం - నవుడూరు రోడ్డులోని రైల్వే గేటును ఈ నెల 25 ఉదయం 7 గంటల నుంచి 29వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు మరమ్మతుల నిమిత్తం మూసి వేస్తున్నట్లు భీమవరం రైల్వే ఇంజినీరింగ్ విభాగం సీనియర్ అధికారి కె.శ్రీనివాస్ తెలిపారు. ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాల్లో రాకపోకలు సాగించాలని సూచించారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న ద్విచక్ర వాహనం

ఘటనా స్థలిలోనే యువకుడి దుర్మరణం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రోడ్డుపై ఆగి ఉన్న లారీని ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ఘటనలో యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. పోలీసుల కథనం ప్రకారం.. విశాఖపట్నానికి చెందిన కె.సూర్య గాంధీ (28) తాడేపల్లిగూడెంలో కంప్యూటర్ కోర్సు నేర్చుకుంటున్నారు. వ్యక్తిగత పనులపై ఆయన శుక్రవారం విజయవాడ వెళ్లారు. తిరిగి శనివారం తెల్లవారుజామున ద్విచక్రవాహనంపై తాడేపల్లిగూడెం వస్తూ.. మార్గ మధ్యలో దుగ్గిరాల సమీపాన మరమ్మతుల కోసం గుర్రె ఆగి ఉన్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొన్నారు. ఈ ఘటనలో సూర్య గాంధీ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న మూడో పట్టణ పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని సర్వజన ఆసుపత్రి శవాగారానికి తరలించారు. మూడో పట్టణ సీఐ కోటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మరో ఘటనలో మహిళ..

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: బయ్యనగూడెంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొట్టుకున్న ఘటనలో గాయపడిన స్థానిక మహిళ చంద్రమ్మ శనివారం మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆమెను స్థానికులు పీహెచ్‌సీకి తీసుకెళ్లారు. అనంతరం జంగారెడ్డిగూడెంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

అమెరికాలో జంగారెడ్డిగూడెం వాసి మృతి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: అమెరికాలో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం యువకుడు మృతి చెందారు. జీవితంలో అనుకున్న లక్ష్యాలు చేరుకుని.. అన్నీ సజావుగా జరగాలని తోటి మిత్రులతో పాటు అయ్యప్ప మాల ధరించిన ఆ యువకుడ్ని దేశంకాని దేశంలో మృత్యువు కబళించింది. బంధువుల కథనం ప్రకారం.. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన పట్నాల అభయ్ (32) అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. అమెరికాలోని బెంటన్‌విల్ పట్టణంలో ఉంటున్న అభయ్ కొద్ది రోజుల కిందట తన సహోద్యోగులతో కలిసి అయ్యప్ప మాల ధరించారు. తన స్నేహితుడి ఇంట్లో పూజలు చేసుకునేందుకు వీరంతా ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం (21వ తేదీ) అదే ఇంట్లో తోటి స్నేహితులతో మాట్లాడుతుండగా గుండెపోటు రావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. వెంటనే పక్కనే ఉన్న స్నేహితులు సీపీఆర్ చేసి దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్లినా.. ఫలితం లేకుండా పోయింది. కాకినాడకు చెందిన యువతితో వివాహం నిశ్చయం అయిందని, వచ్చే ఏడాది వివాహం చేయాలని అనుకుంటున్నామని తెలిపారు. తన కుమారుడు అనంత లోకాలకు చేరాడని తల్లిదండ్రులు సోమశేఖర్, శివాని కన్నీటి పర్యంతమయ్యారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూపాయల్లో)
ఏలూరు: బ్రాయిలర్ ఫాం లైవ్ ధర -108 లైవ్ ధర 130 ... స్కిన్ - 189, స్కిన్ లెస్ - 215.
అమలాపురం: బ్రాయిలర్ ఫాం ... & ...
వెస్ట్ గోదావరి: బ్రాయిలర్ ఫాం లైవ్ ధర - 122, 131, 142 ... స్కిన్ - 232 స్కిన్ లెస్ - 242.

టేబుల్ టెన్నిస్ జట్టు ఎంపిక

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఆశ్రం వైద్య కళాశాలలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య కళాశాల టేబుల్ టెన్నిస్ జట్టు ఎంపికలు శనివారం ఉత్సాహంగా సాగాయి. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ వైద్య కళాశాలల విద్యార్థినులు తరలి వచ్చారు. డాక్టర్ ఈ.తిరుమూర్తి, బి.శ్రీనివాస్, వీవీ ఎస్ఎం శ్రీనివాసరావు ఎంపిక కమిటీ సభ్యులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను విశాఖపట్నంలోని గీతం విశ్వవిద్యాలయంలో డిసెంబరు 9 నుంచి 11 వరకు నిర్వహించనున్న దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఆశ్రం కళాశాల ప్రధానాచార్యుడు చేబ్రోలు శ్రీనివాస్, సీఈవో డాక్టర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. **జట్టు సభ్యులు:** ఎ.సుష్మ, సుభాషిణి, ఎన్. యామిని, టి.సాత్విక, ఎ.ఖ్యాతి, జి.కల్యాణి **స్టాండ్ బై:** ఎ.సుమన్ రాయ్, జి.సిరి, ఎన్.ఎన్.శ్రీస్వపంతి.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎం కార్యక్రమాలు ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా దోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

MUNICIPAL CORPORATION, ELURU

e-PROCUREMENT TENDER NOTICE No: 186-206/General & SCC/2025-26, DATED. 22.11.2025.

The Commissioner, Municipal Corporation, Eluru invites tenders from interested, eligible bidders for **"Providing BT Pot Holes, Construction of Compound Wall, Supply and Delivery of RCC NP3 Pipes, Providing Culverts, Providing 160 & 110mm dia HDPE Distribution Pipe Line, Supply and Delivery of Ferric Alum & Chlorine Gas Cylinders, Construction of Dog Legged Stair Case, Supply of 400 Ltrs. Two-Wheeler and Construction of CC Roads at various places in Municipal Corporation, Eluru"** Total No of works is 21 with an amount of Rs.277.37 Lakhs.

Tender schedules are available on e-procurement market place from 25.11.2025 Last date of receipt of tenders is 01.12.2025. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner, Municipal Corporation, Eluru, Eluru District (Phone / Fax: 08812-245990).

Sd/- **Commissioner, Municipal Corporation, Eluru**

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking | సిండికేట్ Syndicate

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ (13591), విశాఖపట్నం
మెలోడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాబాగ్, విశాఖపట్నం-530020,
ఫోన్: 8332956773, 7095199455, ఇ-మెయిల్: cb13591@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నం వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 09.12.2025న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 09.12.2025, మ॥ 01.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 08.12.2025, సాయంత్రం 06.00 గం॥ల లోపు

ఋణగ్రహీత / హామీదారులు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నంకు బదిలీ చేయడమైనవి)	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1. మెస్సర్స్ మౌంట్ డియాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ (ఋణగ్రహీత), 2. శ్రీమతి ముత్తంశెట్టి విజయ నిర్మల (ఛైర్‌పర్సన్), 3. శ్రీ ముత్తంశెట్టి కృష్ణారావు (జనరల్ సెక్రటరీ), 4. శ్రీ సుమేధ యాగ్ని ముత్తంశెట్టి (వైస్ ప్రెసిడెంట్), 5. శ్రీ ముత్తంశెట్టి అఖిల (జాయింట్ సెక్రటరీ), 6. శ్రీమతి ముత్తంశెట్టి నాగేశ్వరమ్మ (ట్రెజరర్), 7. మెస్సర్స్ నోవా ఎడ్యుకేషనల్ సొసైటీ, 8. ప్రియదర్శిని ఎడ్యుకేషనల్ సొసైటీ, 9. మెస్సర్స్ మౌంట్ డియాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ, అడవిపరం. తేది 31.10.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 2920.92 లక్షలు + తదుపరి వడ్డీ + ఇతర ఛార్జీలు.	**ఆస్తి నెం-1:** i. పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, శనివారపుపేట గ్రామపంచాయతీ, నేషనల్ హైవే రోడ్డు, ఆర్‌యస్ నెం.11/1బి నందు 0.98 సెంట్లు విస్తీర్ణముగల తనఖాపుంచిన కమర్షియల్ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **ఆర్‌యస్ నెం.11/1బి యొక్క హద్దులు. హద్దులు డీడ్ ప్రకారం.** ii. పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, శనివారపుపేట గ్రామపంచాయతీ, నేషనల్ హైవే రోడ్డు, ఆర్‌యస్ నెం.12/1A, 12/1B & 12/1C నందు 3 ఎకరములు 31 సెంట్లు విస్తీర్ణముగల తనఖాపుంచిన కమర్షియల్ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 678.00 లక్షలు	రూ. 67.80 లక్షలు
	ఆస్తి నెం-2: i. పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, తంగెళ్ళమూడి గ్రామపంచాయతీ, నేషనల్ హైవే వద్ద, సమీప డోర్ నెం.5-148, నోవా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీ, ఆర్.యస్. నెం.15/1 నందు 0.42 సెంట్లు విస్తీర్ణముగల తనఖాపుంచిన స్థలము మరియు అందులోని భవనమునకు సంబంధించిన యావదాస్తి. హద్దులు డీడ్ ప్రకారం. ii. పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, తంగెళ్ళమూడి గ్రామపంచాయతీ, నేషనల్ హైవే వద్ద, సమీప డోర్ నెం.5-148, నోవా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఆర్.యస్. నెం.15/6 నందు 0.85 సెంట్లు విస్తీర్ణముగల తనఖాపుంచిన స్థలము మరియు కాలేజీ భవనమునకు సంబంధించిన యావదాస్తి. హద్దులు డీడ్ ప్రకారం. iii. పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, తంగెళ్ళమూడి గ్రామపంచాయతీ, నేషనల్ హైవే వద్ద, సమీప డోర్ నెం.5-148, నోవా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఆర్.యస్. నెం.15/2 Part, 15/3 Part, 15/4 Part, 15/5Part, నందు 1 ఎకరము 31 సెంట్లు విస్తీర్ణముగల తనఖాపుంచిన స్థలము మరియు కాలేజీ భవనమునకు సంబంధించిన యావదాస్తి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 1279.00 లక్షలు	రూ. 127.90 లక్షలు
ఆస్తి నెం-3: పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, తంగెళ్ళమూడి గ్రామపంచాయతీ, నేషనల్ హైవే దగ్గర, సమీప డోర్ నెం.5-148, నోవా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీ, ఆర్.యస్. నెం.14/2 Part, 14/3 Part,14/4 Part, 14/5 Part, 14/6 Part, 15/1 Part, 15/2 Part, 15/3 Part, 15/4 Part, 15/5 Part, 15/6 Part, 16/60 Part,16/64 Part, 16/66 Part, 16/69 Part, & 16/61 Part నందు 39784.80 చ॥గ॥ విస్తీర్ణముగల ఖాళీ స్థలము. హద్దులు డీడ్ ప్రకారం.		రూ. 1394.00 లక్షలు	రూ. 139.40 లక్షలు
ఆస్తి నెం-4: కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, జూపూడి గ్రామపంచాయతీ, టి.వి. రిలే స్టేషన్ రోడ్డు, నోవా ఇంజనీరింగ్ కాలేజీ ప్రక్కన, ఆర్.యస్. నెం.66/2A నందు ఎ॥ 1.28 సెంట్లు విస్తీర్ణముగల ఖాళీ స్థలము. హద్దులు డీడ్ ప్రకారం.		రూ.178.00 లక్షలు	రూ.17.80 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 02.12.2025, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8332956773, 7095199455.

రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా https://baanknet.com లోని E-వాలెట్‌కు బిడ్డర్ లాగిన్ అయి తేది: 08.12.2025, సా॥ 6:00 లోపుగా చెల్లించవలెను.
✽ బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది.
బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్(baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com.
హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 18.11.2025, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

(c) eenadu

ఏలూరు

• ఏలూరు • దెందులూరు • ఉంగుటూరు

వృత్తి విద్యతో స్వయం ఉపాధి

శిక్షకులకు సూచనలిస్తున్న పంకజ్ కుమార్

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: వృత్తి విద్యతో స్వయం ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని సమగ్ర శిక్షా ఏపీసీ పంకజ్ కుమార్ అన్నారు. నగరంలో వృత్తి విద్య శిక్షకులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఏపీసీ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 6 నుంచి 9 తరగతుల విద్యార్థులకు పూర్వ వృత్తి విద్యను మరింత సమర్థంగా బోధించాలని సూచించారు. జీసీడీవో నవీన, శిక్షకులు పాల్గొన్నారు.

బాలోత్సవం విజేతల జాబితా విడుదల

జాబితా చూపుతున్న నిర్వాహకులు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: హేలాపురి బాలోత్సవంలో భాగంగా ఈ నెల 9న వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల విజేతల జాబితాను శనివారం స్థానిక ఏవీఆర్ విజ్ఞాన కేంద్రంలో విడుదల చేశారు. బాలోత్సవం ఆహ్వాన సంఘ కార్యనిర్వాహక అధ్యక్షుడు కుమార్ మాట్లాడుతూ.. డిసెంబరు 12, 13 తేదీల్లో ఏలూరు సమీప సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ పాఠశాలలో బాలోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సంఘ సభ్యులు పి.ఆంజనేయులు, పి.సూర్యప్రకాశ్, వై.నిర్మల, జి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? తంగెళ్లమూడి శివారు జంగారెడ్డిగూడెం రోడ్డులో చెరువు సమీపాన వీధి దీపం వెలగడం లేదు. రాత్రివేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. **- కిశోర్**

✔ సిబ్బందిని పంపి బాగు చేయిస్తాం. **- పవన్, విద్యుత్తు ఏఈ**

దెందులూరు, న్యూస్‌టుడే: ? గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ కళాశాల సమీపాన చెత్తాచెదారం పడేస్తున్నారు. దుర్వాసన వస్తుండటంతో పాటు దోమల బెడద అధికంగా ఉంటోంది. **- రాధాకృష్ణ**

✔ చెత్తను దూరంగా తరలిస్తాం. దోమల నివారణకు మందులు పిచికారీ చేయిస్తాం. **- స్టానిష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి**

పెదపాడు, న్యూస్‌టుడే: ? వసంతవాడ-పెదపాడు మార్గం మధ్యలోని ఏలూరు- కృష్ణా కాలువ నుంచి రాజుపేటకెళ్లే సప్లై ఛానల్ రక్షణ గోడ దెబ్బతింది. ఇక్కడ ఎలాంటి సూచికలు ఏర్పాటు చేయలేదు. రాత్రివేళ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. **- రామ్‌కుమార్, వసంతవాడ**

✔ సప్లై ఛానల్‌ను పరిశీలిస్తాం. తక్షణమే హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తాం. **- శేషుకుమార్, ర.భ.శా. ఏఈ**

వందేళ్ల వంతెన.. నిలిచేనా.. కూలేనా!

శిథిలావస్థకు చేరిన పూళ్ల వారధి — బిక్కుబిక్కుమంటున్న వాహనదారులు

భీమడోలు, న్యూస్‌టుడే: భీమడోలు మండలం పూళ్ల వద్ద ఏలూరు కాలువపై 1919లో నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. నాటి ప్రజావసరాలు, రవాణాకు అనుగుణంగా నిర్మించారు. అప్పట్నుంచి వారధి సేవలందిస్తూనే ఉంది. శత వసంతాలు దాటడంతో.. క్రమంగా జవసత్వాలు కోల్పోతోంది. ప్రమాదకర సేతువు పైనుంచే వాహనదారులు, ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు.

గొయ్యి పడినా.. దశాబ్దంగా పూళ్ల వంతెనపై వాహనాల రద్దీ పెరిగింది. టన్నుల కొద్దీల బరువుతో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఆ బరువును వారధి తట్టుకోలేకపోతోంది. 15 క్రితం పూళ్ల వంతెన మధ్య భాగంలో గొయ్యి పడగా- దాన్ని స్థానికులే పూడ్చారు. శిథిలావస్థకు చేరిన వంతెన స్థానంలో.. ప్రస్తుత అవసరాలకు సరిపోయేలా కొత్త వంతెన నిర్మించాల్సి ఉంది. ఈ ప్రక్రియ ఏళ్లుగా కొలిక్కి రావడం లేదు.

ఏలూరు కాలువపై ప్రమాదంగా సేతువు

ఇదే ఆధారం.. పూళ్ల, ఎం.ఎం.పురం, సాయిన్నపాలెం గ్రామాల మీదుగా నిడమర్రు మండలంలోని పలు గ్రామాలకు ఈ సేతువే ఆధారం. దీని పైనుంచి రాకపోకలు సాగించేవారు ఎప్పుడు ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ పయనిస్తున్నారు. అధికారులు స్పందించి నూతన వారధి నిర్మించాలని చోదకులు, ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు. 'పూళ్ల వంతెన శిథిలావస్థకు చేరుకోవడం వాస్తవమే. దాని స్థానంలో కొత్త వారధి నిర్మాణానికి రూ.8 కోట్లతో ప్రతిపాదనలు పంపాం. ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉంది' అని పంచాయతీరాజ్ ఏఈ చైతన్య తెలిపారు.

పల్లెల ప్రగతికి ప్రాధాన్యం: పత్సమట్ల

గణపవరం: అధికారులకు సూచనలిస్తున్న ధర్మరాజు

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: పల్లెల ప్రగతికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. క్రొవ్విడిలో ఉపాధిహామీ నిధులు రూ.42 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.

గణపవరం: గణపవరంలో శిథిలావస్థకు చేరిన పంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ధర్మరాజు శనివారం పరిశీలించారు. కార్యాలయ నూతన భవన నిర్మాణానికి రూ.65 లక్షలు, ఇందిరమ్మ కాలనీ, ఎస్సీ కాలనీలో నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటుకు రూ.40 లక్షలు అందించేందుకు తెదేపా సీనియర్ నాయకుడు, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ దెందుకూరి ప్రసాదరాజు ముందుకొచ్చారు. గణపవరం మండలాన్ని పశ్చిమలోనే కొనసాగించాలని నాయకులు వినతిపత్రం అందజేశారు.

ఉంగుటూరు: బాదంపూడిలో ఆర్వోబీ నిర్మాణ ప్రాంతాన్ని ఎమ్మెల్యే ధర్మరాజు శనివారం పరిశీలించారు. స్థానికుల ఇళ్లకు నష్టం వాటిల్లకుండా ఆర్వోబీ ఏర్పాటుపై రైల్వే శాఖ డీవైఈఈ(కన్‌స్ట్రక్షన్) ఎస్వీవీ సత్య ప్రసాద్‌తో చర్చించారు. ప్రజలందరికీ ఆమోదయోగ్య ప్రాంతంలోనే ఆర్వోబీ నిర్మించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

అటల్ టింకరింగ్‌పై రేపట్నుంచి కార్యశాల

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: పెదపాడు మండలం వట్లూరు అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఈ నెల 24 నుంచి 26 వరకు అటల్ టింకరింగ్‌పై కార్యశాల నిర్వహిస్తున్నట్లు డీఈవో వెంకట లక్ష్మమ్మ తెలిపారు. ప్రభుత్వ బడుల్లోని అటల్ ల్యాబ్‌ల ఇన్‌ఛార్జి ఉపాధ్యాయులు హాజరు కావాలన్నారు. వివిధ నమూనాల తయారీపై సమగ్ర శిక్షా రాష్ట్ర ప్రాజెక్టు కార్యాలయ సాంకేతిక సభ్యులు శిక్షణ ఇస్తారన్నారు. కార్యశాలకు హాజరయ్యే ఉపాధ్యాయులు ల్యాప్‌టాప్‌తోపాటు గ్లూగన్, షోల్డరింగ్ కిట్ తదితర ప్రాథమిక సామగ్రి వెంట తెచ్చుకోవాలని ఆమె శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చట్టసభలపై అవగాహన అవసరం

మణికంఠకు మిఠాయి తినిపిస్తున్న ప్రభాకర్

దెందులూరు, న్యూస్‌టుడే: విద్యార్థులకు చట్టసభలు, ప్రభుత్వ వ్యవస్థల పనితీరుపై అవగాహన అవసరమని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బాలల నమూనా శాసనసభకు దెందులూరు ఎమ్మెల్యేగా ఎంపికైన స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి సలాది నాగ వెంకట సాయి మణికంఠను శనివారం విడిది కార్యాలయంలో ఎమ్మెల్యే అభినందించారు. చింతమనేని మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు రాజకీయాలు, సామాజిక అంశాలపై పట్టు సాధించాలన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా నమూనా శాసనసభలో మణికంఠ అడుగు పెడుతుండటం అభినందనీయమని కొనియాడారు.

పెదవేగి(పెదపాడు): పెదవేగి మండలం దుగ్గిరాలలోని విడిది కార్యాలయంలో.. అప్పనవీడు అభయాంజనేయస్వామి ఆలయ నూతన సంవత్సరాది కాలమానిని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శనివారం ఆవిష్కరించారు.

బాల్య వివాహాలను అరికడదాం

ఫ్లెక్సీని ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే చంటి తదితరులు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక విడిది కార్యాలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యాన ముద్రించిన బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ముద్రించిన ఫ్లెక్సీని శనివారం ఆయన ఆవిష్కరించారు. జిల్లా సమన్వయకర్త ఆర్.వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. బాల్య వివాహాల నిరోధంపై వంద రోజులపాటు ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. జిల్లా అంతటా కార్యక్రమం కొనసాగుతుందని. . ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. తెదేపా నాయకుడు ఏ.తిరుపతి, సీఎస్‌డబ్ల్యూ ప్రతినిధి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శక్తితో భద్రత.. భరోసా: డీఎస్పీ

పాల్గొన్న పోలీసులు, విద్యార్థులు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: బాలికలు, యువతులు, మహిళల భద్రతకు శక్తి యాప్ భరోసానిస్తోందని మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ రవిచంద్ర అన్నారు. స్థానిక ఆదిత్య కళాశాల విద్యార్థులకు శనివారం శక్తి యాప్‌పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అతివలకు అన్నివిధాలా రక్షణ కల్పించేందుకు పోలీసు శాఖ శక్తి యాప్‌ను తీసుకొచ్చిందని చెప్పారు. దీన్ని ఆపద వేళ వినియోగించి, రక్షణ పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. ఎస్సైలు నాగమణి, దుర్గాప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు సౌజన్య ఎంపిక

నిడమర్రు, న్యూస్‌టుడే: చానమిల్లి ఉన్నత పాఠశాల వ్యాయామోపాధ్యాయిని వలపుల సౌజన్య జాతీయ సివిల్ సర్వీసెస్ బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. విజయవాడ వేదికగా నిర్వహించిన రాష్ట్ర పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి అర్హత సాధించారు. ఆమెను ఎంఈవోలు అనురాధ, శేషగిరిరావు అభినందించారు.

తమ్మిలేరు.. పట్టించుకోరూ!

తమ్మిలేరు వరద తీవ్రతకు ఏలూరు శనివారపుపేట కాజ్‌వేపై రక్షణ గోడలు కొట్టుకుపోయాయి. నెలలు గడుస్తున్నా.. పునర్నిర్మించలేదు. తాత్కాలికంగా కర్రలు కట్టి, బారికేడ్లు పెట్టి ఉంచేశారు. నిత్యం రద్దీగా ఉండే కాజ్‌వేపై వాహనదారులు ఏమాత్రం అదుపు తప్పినా తమ్మిలేరులో పడిపోయే ప్రమాదముంది. **- ఈనాడు, ఏలూరు**

సంత.. వసతుల్లేక చింత

మండల కేంద్రం నిడమర్రులోని వారపు సంతల్లో సౌకర్యాలు మృగ్యమయ్యాయి. స్థానిక బాల వెంకటేశ్వరస్వామి ఆలయానికి దారిలోనే కూరగాయలు, నిత్యావసర సరకులు, మాంసం, చేపలు విక్రయిస్తున్నారు. దాంతో రాకపోకలకు వాహనదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. **- న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం**

చెత్త ఇలా.. సంపద ఎలా!

పెదవేగి మండలం కూచింపూడిలోని సంపద కేంద్రం నిరుపయోగంగా మారింది. ఇక్కడ చెత్తాచెదారం పేరుకుపోయి, పిచ్చిమొక్కలు పెరిగిపోయి పరిసరాలు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. రాత్రివేళ కొందరు మద్యం తాగుతూ.. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, పెదవేగి**

నిర్లక్ష్యంగా.. ప్రమాదకరంగా..

దెందులూరు మండలం కొవ్వలి ప్రధాన రహదారిలోని పంట కాలువ ప్రమాదకరంగా మారింది. ప్రధాన మార్గం నుంచి గ్రామంలోని ఓవర్‌హెడ్ ట్యాంకు కెళ్లే దారిలో.. పంట కాలువ చుట్టూ రక్షణ గోడ, కంచె లేకపోవడంతో రాత్రివేళ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. **- న్యూస్‌టుడే, దెందులూరు**



వేంకన్నకు ప్రత్యేకాభిషేకం

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక బాల వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేకాభిషేకాలు, పూజలు చేశారు. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి గోపూజ, అష్టోత్తర శత నామావళి నిర్వహించారు. సర్వాంగ సుందరంగా అలంకరించి కల్యాణం, నివేదన తదితరాలు చేపట్టారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

జాతరలో ప్రధాన ఘట్టం నేడు

ఏలూరు ఆర్ఆర్‌పేట: తూర్పువీధి గంగానమ్మ జాతరలో ప్రధాన ఘట్టమైన అమ్మవారిని మేడల్లోకి స్వాగతం పలికే క్రతువును ఆదివారం ఉదయం వైభవంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా అమ్మవారిని భూమిపైకి తీసుకొచ్చి పాదం మోపనున్నారు. మూడు రాత్రుళ్లు, నాలుగు పగళ్లు నగర సంచారం చేయించనున్నట్లు జాతర కన్వీనర్ వంకినేని భానుప్రకాశ్ తెలిపారు.

అవార్డు రావడం అభినందనీయం

గుప్తాను సత్కరిస్తున్న వైఎంహెచ్ఏ సభ్యులు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక వైఎంహెచ్ఏ మేనేజ్‌మెంటు ఉపాధ్యక్షుడు కె.కె.గుప్తాకు జాతీయ స్థాయిలో అవార్డు రావడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఇటీవల దిల్లీలో కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ నుంచి టాప్ ఎక్స్‌పోర్ట్ అవార్డు ఫ్లెక్స్ కౌన్సిల్ అవార్డు అందుకున్న గుప్తాను స్థానిక వైఎంహెచ్ఏ హాలులో హిందూ యువజన సంఘ సభ్యులు శనివారం సత్కరించింది. వైఎంహెచ్ఏ మేనేజ్‌మెంటు, కార్యనిర్వాహక కమిటీ గౌరవాధ్యక్షుడు వేణుగోపాల్ లునాని, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యర్రా సోమలింగేశ్వరరావు, కె.వి.సత్యనారాయణ, ముద్దు కృష్ణ, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులు హరించొద్దు

పాత బస్టాండ్ కూడలిలో నిరసన తెలుపుతున్న నాయకులు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం హరిస్తోందని ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు కె.కృష్ణమాచార్యులు, కార్యదర్శి శ్రీనివాస్ డాంగే, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వరరావు విమర్శించారు. నాలుగు కార్మిక కోడ్‌లను వ్యతిరేకిస్తూ.. స్థానిక పాత బస్టాండ్ కూడలిలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఏఐటీయూసీ అనుబంధ ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ.. ఎన్నో పోరాటాలు, ఉద్యమాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలు రద్దు చేసి నాలుగు కార్మిక కోడ్‌లను తీసుకొచ్చారని దుర్మార్గమని ధ్వజమెత్తారు. నాయకులు ఎ.అప్పలరాజు, కన్నబాబు, భజంత్రీ శ్రీనివాసరావు, డి.లక్ష్మణమూర్తి, జగన్నాథం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ● శనివారపుపేట గాలిగోపురం వద్ద సీఐటీయూ నాయకులు నిరసన నిర్వహించారు. నాయకులు ప్రసాద్, రాంబాబు, ఇస్సాక్, సాంబశివరావు పాల్గొన్నారు.

భీమడోలు: పాతూరులో సీఐటీయూ ఆధ్వర్యాన హమాలీలు నిరసన తెలిపారు. కేంద్రం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలంటూ నినాదాలు చేశారు.

సమర్థంగా షష్ఠి ఉత్సవాలు

కైకరం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: కైకరంలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి(నాగమ్మ తల్లి) షష్ఠి ఉత్సవాలను సమర్థంగా నిర్వహించాలని ఇన్‌ఛార్జి తహసీల్దారు వై.పూర్ణచంద్రప్రసాద్ సూచించారు. స్థానిక ఆలయ ప్రాంగణంలో షష్ఠి ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, వైద్య, విద్యుత్తు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ, ర.భ.శా. అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. శాఖలవారీగా చేపట్టాల్సిన పనులపై చర్చించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

దివ్యాంగులకు నిత్యావసరాల వితరణ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: నగరానికి చెందిన అఖిలాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో పలువురు దివ్యాంగులకు శనివారం నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. మానవ సేవే.. మాధవ సేవలో భాగంగా దివ్యాంగులకు తమవంతు సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు సమితి అధ్యక్ష, కార్యదర్శులు మామిడిపల్లి నాగభూషణం, నక్క రాము తెలిపారు. ఏడీ రామ్ కుమార్, కోశాధికారి దుర్గాప్రసాద్, సభ్యులు థెరిసా సుధా, అబ్రహం, జానీ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

పెదపాడు, న్యూస్‌టుడే: కలపర్రు టోల్‌ప్లాజా వద్ద శనివారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న ముగ్గురు వాహనదారులకు ఈ-చలానా విధించినట్లు ఏఎస్సై గజపతిరావు తెలిపారు.

పెదవేగి(పెదపాడు): పెదవేగి మండలంలోని పలుచోట్ల శనివారం పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించిన ముండూరులో ఇద్దరు, వేగివాడలో ఇద్దరు, పెదవేగి, లక్ష్మీపురం గ్రామాల్లో ఒక్కొక్కరిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై కె.రామకృష్ణ తెలిపారు.

కుష్ఠు బాధితుల గుర్తింపునకు సర్వే

గుండుగొలను(భీమడోలు), న్యూస్‌టుడే: కుష్ఠు బాధితుల గుర్తింపునకు ఇంటింటి సర్వే చేస్తున్నట్లు జిల్లా కుష్ఠు, టీబీ నివారణాధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. గుండుగొలను పీహెచ్‌సీని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు, నొప్పిలేని బుడిపెలు, నరాలు ఉబ్బి నొప్పిగా ఉండటం తదితర లక్షణాలుంటే తప్పనిసరిగా పరీక్ష చేయించుకోవాలని సూచించారు. వైద్యాధికారిణి జాహ్నవిరెడ్డి, వైద్యురాలు శరణ్య, సీహెచ్‌వో ఇందిర, సూపర్‌వైజర్ రామకృష్ణ పాల్గొన్నారు.

పాఠశాలకు విరాళం

భీమడోలు, న్యూస్‌టుడే: పోలసానిపల్లిలోని ప్రాథమిక పాఠశాల-1కు డాక్టర్ సత్యం ఫౌండేషన్ బీరువా వితరణ చేసింది. ఫౌండేషన్ నిర్వాహకులు బాలనాగు విజయసారథి, శైలజను ప్రధానోపాధ్యాయిని కె.తులసి అభినందించారు.



పాము కాట్లతో ఇద్దరి మృతి

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: వేర్వేరు ప్రాంతాల్లో పాముకాట్లకు గురై ఇద్దరు మృతి చెందారు. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా మేడేపల్లికి చెందిన నరసింహారావు(42) భార్య రాధ, కుమార్తెతో కలిసి పెదవేగి మండలం చక్రాయిగూడెంలోని కోళ్ల ఫారంలో పని చేస్తున్నారు. శనివారం కోళ్లకు మేత వేస్తుండగా.. పాము కాటుకు గురయ్యారు. అతడిని ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

పెదపాడు: కలపర్రుకు చెందిన నంబూరి సుబ్బయ్య(48) శనివారం ఉదయం పొలం పనికెళ్లారు. కుటుంబ సభ్యులు ఎన్నిసార్లు ఫోన్ చేసినా.. తీయకపోవడంతో మధ్యాహ్నం పొలం వద్దకెళ్లారు. అక్కడ సుబ్బయ్య మృతి చెంది ఉండటాన్ని గమనించారు. కాలుపై పాము కాటు గుర్తులు కనిపించడంతో కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధుడు.. ఏలూరు నేరవార్తలు: చాటపర్రుకు చెందిన వెంకటేశ్వరరావు(70) అనారోగ్యంతో బాధపడుతున్నారు. జీవితంపై విరక్తితో ఈ నెల 15న పురుగు మందు తాగారు. ఆయన్ను కుటుంబ సభ్యులు సర్వజన ఆసుపత్రిలో చేర్పగా.. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కాలువలో మృతదేహం

భీమడోలు: కురెళ్లగూడెం సమీప ఏలూరు కాలువలో గుర్తుతెలియని యువకుడి మృతదేహాన్ని శనివారం స్థానికులు గుర్తించారు. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది కాలువ గుర్రపు డెక్క, తూడులో చిక్కుకుపోయిన మృతదేహాన్ని వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	కొదమసింహం
అంబిక మినీ	రాజు వెడ్స్ రాంబాయి
సాయిబాలాజీ	12ఏ రైల్వేకాలనీ
బాలాజీ	ఇట్లు మీ ఎదవ
సత్యనారాయణ స్క్రీన్ 1	కాంత
సత్యనారాయణ స్క్రీన్ 2	ప్రేమంటే
సత్యనారాయణ స్క్రీన్ 3	మాస్ జాతర
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	మఫ్టీ పోలీస్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	సంతాన ప్రాప్తిరస్తు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	పాంచ్‌మినార్
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	కాంత
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	ప్రేమంటే
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	12ఏ రైల్వేకాలనీ
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 4	కాంత

ద్విచక్ర వాహనాల ఢీ.. భీమడోలు: కైకరానికి చెందిన బి.ప్రసాద్ పూళ్ల నుంచి ద్విచక్ర వాహనం స్వగ్రామానికి వెళ్తున్నారు. మార్గం మధ్యలోని కోడూరుపాడు రైల్వే గేటు వద్ద మరో ద్విచక్ర వాహనంపై వస్తున్న ప్రవీణ్ ఢీకొన్నారు. ప్రమాదంలో ఇద్దరికీ గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జూదరుల అరెస్టు.. ఉంగుటూరు, న్యూస్‌టుడే: నారాయణపురంలో కోడి పందేలు, గోపాలపురంలో జూద శిబిరంపై అనివారం పోలీసులు దాడి చేశారు. 12 మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.20,050 స్వాధీనం చేసుకున్నారు.

దేవదాయ ధర్మదాయ శాఖ-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

లైసెన్సు లీజు బహిరంగ వేలం ప్రకటన

ఏలూరు జిల్లా పెదవేగి మండలం, రాట్నాలకుంట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రాట్నాలమ్మ అమ్మవారి దేవస్థానమునకు చెందిన క్రింది షెడ్యూల్లో తెలిపిన వరుస నం.1 నందు గల షాపుల లైసెన్సు లీజు హక్కునకు బహిరంగ వేలం మరియు వరుస నం. 2, 3, 4, 5, 6 నందు గల వివిధ లైసెన్సు లీజు హక్కునకు స్వాధీన పరిచిన తేదీ నుండి రెండు సంవత్సరముల కాలపరిమితికి దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో మరియు ధర్మకర్తల మండలి వారి సమక్షంలో దేవాలయ ప్రాంగణము నందు ది. 04-12-2025వ తేదిన ఉ॥ 10.30 ని॥మి. కార్యనిర్వహణ అధికారి వారిచే టెండర్ కం. బహిరంగ వేలము పాట నిర్వహించబడుతున్నది. ఆసక్తి గలవారు పై టెండరు కం. బహిరంగ వేలం పాట నందు పాల్గొనవలసిందిగా తెలియజేయడమైనది.

వ.నం.	లైసెన్సు లీజు వివరం	విస్తీర్ణం	ధరవత్తు	కాలపరిమితి
1	దేవాలయ షాపింగ్ కాంప్లెక్స్ నందు గల షాపు నంబరు 1,2,3,4,5,6 నందు పూజ ద్రవ్యములు, ఫ్యాన్సీ బొమ్మలు వగైరా వ్యాపారము చేసుకొను హక్కు	10 x 12 అడుగులు	రూ. 10,000 షాపు ఒకటికి	స్వాధీనపరిచిన తేదీ నుండి రెండు సంవత్సరముల కాలము వరకు
2	శ్రీ అమ్మవారికి భక్తులచే సమర్పించబడిన చీరలు, రవికలు, జాకెటు ముక్కలు ప్రోగు చేసుకొను హక్కు	----	రూ.50,000/-	ది.01-02-2026 నుండి 31-01-2028 వరకు
3.	శ్రీ అమ్మవారికి భక్తులచే సమర్పించబడిన కొబ్బరి చెక్కలు ప్రోగు చేసుకొను హక్కు	---	రూ.50,000/-	ది.01-03-2026 నుండి 28-02-2028 వరకు
4.	శ్రీ అమ్మవారికి భక్తులచే సమర్పించబడిన తలనీలాలు ప్రోగు చేసుకొను హక్కు	---	రూ. 10,000/-	ది.01-03-2026 నుండి 28-02-2028 వరకు
5.	శ్రీ అమ్మవారి దేవస్థానంలో రక్షకద్రాక్షు వ్యాపారము చేసుకొను హక్కు	---	రూ. 10,000/-	ది.01-01-2026 నుండి 31-12-2027 వరకు

(1) ఈ వేలము G.O.Ms.No.866 Revenue Endowments Department dt: 08-08-2003 మరియు G.O.Ms.No. 426 Revenue Endowments Department dt. 09-11-2015 ననుసరించి హిందూ దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల ఆమోదపు ఉత్తర్వులకు లోబడి కార్యనిర్వహణాధికారి వారిచే నిర్వహింపబడుచున్నది. దేవదాయ ధర్మదాయ శాఖ హిందూ సంస్థ అయినందున హిందువులు మాత్రమే పాటలో పాల్గొనుటకు అర్హులు (2) టెండర్ షెడ్యూల్ జారీ చేయు తేదీ 29-11-2025 నుండి 03-12-2025 వరకు (3) టెండర్ షెడ్యూల్ బాక్స్ నందు వేయు తేది: 04-12-2025 ఉదయం 9.00 గంటల వరకు మాత్రమే. (4) టెండర్ బాక్స్ తెరచు సమయము 04-12-2025వ తేదీ బహిరంగ వేలము పాట జరిపిన పిదప. ఇతర వివరములకు కార్యాలయము పనిచేయు వేళలలో సంప్రదించగలరు. అమ్మవారి సేవలో..

తేది: 21-11-2025 — శ్రీ మన్నే శ్రీనివాసరావు, ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి — నల్లూరి సతీశ్ కుమార్, కార్యనిర్వహణాధికారి

(c) eenadu

పోలవరం

•పోలవరం • చింతలపూడి

చిరు ధాన్యాల సాగుతోనే లాభాలు

టి.నరసాపురం, న్యూస్‌టుడే: చిరు ధాన్యాల సాగులో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించవచ్చని మార్గదర్శి పరిశోధన సంస్థ సహ సంచాలకుడు టి. శ్రీనివాస్ అన్నారు. ఏలూరులోని ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల ఉపప్రణాళిక కింద శనివారం నిర్వహించిన చిరుధాన్యాల సాగుపై రైతులకు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వరి, మొక్కజొన్న పంటలకు ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాల సాగు చేపట్టాలని సూచించారు. ఆరోగ్యకరంగా రోజువారీ ఆహారంలో వీటిని భాగం చేసుకోవాలన్నారు. మండల వ్యవసాయాధికారిణి పి.ప్రియాంక, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ జయవరపు శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పవన్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఈ నెల 24న ఐఎస్‌జగన్నాథపురం లక్ష్మీనరసింహస్వామి ఆలయ సందర్శనకు రానున్నట్లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. ఈ మేరకు రాజవరం శివారున చేపట్టిన హెలిప్యాడ్ పనులు, ఆలయం వద్ద ఏర్పాట్లను శనివారం పరిశీలించినట్లు ఆయన చెప్పారు. అనంతరం కొయ్యలగూడెంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఆలయం వద్ద 24న ఉదయం 10 గంటలకు ప్రత్యేక పూజల్లో పాల్గొంటారని, అనంతరం పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని చెప్పారు. అధినేతను చూసేందుకు తరలివచ్చే జన సైనికులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

పంట పడలేదంట.. పరిహారం రాదంట

నిబంధనల పేరుతో పట్టించుకోని యంత్రాంగం

కొత్తపట్టిసీమ ముసలగొమ్మ గట్టుకు పడిన గండి

పోలవరం, న్యూస్‌టుడే: మొంథా తుపానులో భారీ వర్షాలకు కొండ వాగులు విరుచుకుపడి పోలవరం మండలం కొత్తపట్టిసీమ సమీపంలోని ముసలగొమ్మ గట్టుకు మూడు చోట్ల గండ్లు పడ్డాయి. ఆ వర్షానికి సుమారు 300 ఎకరాలను వరద ముంచెత్తింది. పొట్ట, పూత దశలో ఉన్న వరి చేలు పీకల్లోతు నీటిలో చిక్కుకున్నాయి. రోజుల తరబడి నీరు నిలిచి అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.

వరి చేలో తెల్ల కంకులు

నీట మునిగి నష్టం.. ప్రభుత్వం పంట నష్టపరిహారం కోసం సర్వే చేయించింది. నష్టపోయిన రైతుల వివరాలు సేకరించింది. చేలు పడిపోతేనే పరిహారం రాస్తామని అధికారులు చెబుతున్నారని, నీటిలో నానుతూ నష్టం వాటిల్లినా, చేలు నిలబడి ఉంటే పరిహారం రాదంటున్నారని, మాకెవరు దిక్కని రైతులు శివన్నారాయణ, శివరామకృష్ణ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేలన్నీ తెల్ల కంకులు వేశాయని, తాలు గింజలు మిగిలాయని వాపోయారు.

ఈ విషయమై మండల వ్యవసాయాధికారి రాంబాబు మాట్లాడుతూ.. పంట నష్ట పరిహారం కోసం వివరాల నమోదులో నిబంధనల ప్రకారమే వ్యవహరించామని తెలిపారు.

పనులు.. పరుగులు

అల్లి కాలువ వద్ద మరుగున వంతెన నిర్మాణం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: జీలుగుమిల్లి నుంచి బుట్టాయగూడెం, ఎల్ఎన్‌డీపేట మీదుగా పట్టిసీమ వరకు 365బీ నంబరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా బుట్టాయగూడెం మండలం పద్మవారిగూడెం సమీపాన అల్లి కాలువ వద్ద చేపట్టిన వంతెన నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ర.భ. శాఖ జాతీయ రహదారుల విభాగం పర్యవేక్షణలో రూ. 368 కోట్ల అంచనాతో 40.4 కిలోమీటర్ల మేర రహదారిని విస్తరిస్తున్నారు. విప్పలపాడు నుంచి బుట్టాయగూడెం వెలుపల అల్లి కాలువ వరకు బైపాస్ రహదారి వస్తుంది. బైపాస్ ముగిసే అల్లి కాలువ ప్రదేశంలో వంతెన నిర్మిస్తున్నారు. ఈ పనులు శ్లాబ్ దశకు చేరుకున్నాయి.

మరో నాలుగు చోట్ల.. రెడ్డిగణపవరం- కొర్లగూడెం, దొండపూడి- సాగిపాడు మధ్య, బర్రింకలపాడులో అశ్వారావుపేట కాలువ, వీరన్నపాలెం జల్లేరు వాగులపై వంతెనలు నిర్మించనున్నారు. ఆ పనులు చేపట్టేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో మరో పది చోట్ల పైప్ కల్వర్టులు నిర్మిస్తున్నారు. 'అల్లి కాలువ వద్ద వంతెన నిర్మాణాన్ని సత్వరమే పూర్తి చేసి, అప్రోచ్ రోడ్డు పనులు చేపడతాం. మిగిలిన చోట్ల కూడా వంతెనల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టి పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాం' అని ర.భ శాఖ ఏఈ ఖాజామొయిద్దీన్ తెలిపారు.

పడుతూ లేస్తూ.. పడరాని పాట్లు

రోడ్డుకు మోక్షం లేక.. ఏడేళ్లుగా అవస్థలు

ఇటుకలకోట వెళ్లే మార్గంలో గుంతలు

పోలవరం, న్యూస్‌టుడే: రేపల్లెవాడ నుంచి వింజరం మీదుగా పోలవరం వచ్చే రహదారి పెద్ద పెద్ద గోతులు పడి అధ్వానంగా మారింది. ఇటుగా ప్రయాణానికి ఏడేళ్లుగా ఇబ్బంది పడుతున్నామని అయిదు పంచాయతీల పరిధిలోని 22 గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ర.భ.శాఖ పరిధిలోని రహదారి గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరైనా.. వేరు వేరు కారణాలతో పుణ్య కాలం గడిచిపోయిందని ఏజెన్సీ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదాలు జరుగుతున్నా.. ఏమాత్రం చినుకు పడినా.. గుంతలు చెరువులను తలపిస్తున్నాయి. ద్విచక్రవాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. తక్షణం అధికారులు రోడ్డు పనులకు చర్యలు తీసుకోవాలని ఇటుకలకోట, వింజరం, చేగొండపల్లి, ప్రగడపల్లి, జిల్లెళ్లగూడెం పంచాయతీల ప్రజలు కోరుతున్నారు.

ఈ విషయమై ర.భ.శాఖ డీఈ హరికృష్ణ మాట్లాడుతూ.. రేపల్లెవాడ నుంచి ఇటుకలకోట సమీపంలో ప్రాజెక్టు కుడి కాలువపై నిర్మించిన డెలివరీ సిస్టమ్ వరకు 8.50 కిలోమీటర్ల పొడవునా రోడ్డు నిర్మాణానికి రూ.3.60 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. అతి త్వరలో మంజూరు చేస్తారని, వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. మిగిలిన 1.50 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు పంపుతామన్నారు.

మాట్లాడి.. ప్రతిభ చాటి

'ఈనాడు' ఆధ్వర్యంలో పోటీలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శనివారం 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్ ఫోన్ ప్రభావం' అనే అంశంపై విద్యార్థులు అనర్గళంగా మాట్లాడారు. పి.ఐశ్వర్య, పి.అక్షయ, ఎన్.నితీశ్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ దొడ్డపనేని శ్రీనివాసరావు, ఏవో కోన శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయుడు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

టి.నరసాపురం, న్యూస్‌టుడే: మక్కినవారిగూడెం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ ఛైర్మన్ ఆచంట సూర్యనారాయణ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం సీఈవో సత్యనారాయణ, వీఆర్వో రమణప్రసాద్, పలువురు రైతులు పాల్గొన్నారు.

నీ సన్నిధికి రావాలంటే ఎలా స్వామీ..

ద్వారకాతిరుమల- భీమడోలు రోడ్డులో నిత్యకృత్యంగా ప్రమాదాలు

- గతంలో విజయవాడకు చెందిన నూతన దంపతులు ద్విచక్ర వాహనంపై ద్వారకాతిరుమల శ్రీవారి దర్శనానికి వస్తూ.. గొల్లగూడెం వద్ద గొయ్యి కారణంగా ప్రమాదానికి గురయ్యారు. భార్య అక్కడికక్కడే మృతి చెందగా.. భర్తకు తీవ్ర గాయాలయ్యాయి.
- ఇటీవల ద్వారకాతిరుమల మండలం గుణ్ణంపల్లికి చెందిన ఓ వ్యక్తి ద్విచక్రవాహనంపై ద్వారకాతిరుమల వస్తూ స్థానిక మార్కెట్ వద్ద గొయ్యిలో పడి ప్రమాదానికి గురయ్యాడు. తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి క్షేత్రానికి నిత్యం వేలాది మంది భక్తులు, ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. 80 శాతం మంది ద్వారకాతిరుమల- భీమడోలు రోడ్డులో వస్తుంటారు. అయితే ఆ రోడ్డు నిర్వహణ సరిగా లేక.. పెద్ద పెద్ద గోతులు పడి ప్రమాదాలకు స్వాగతం పలుకుతోంది. గోతుల్లో వాహనాలు అదుపు తప్పి వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. శనివారం విజయవాడ నుంచి ద్వారకాతిరుమల వస్తున్న ఆర్టీసీ బస్సు కూడా ఇదే తరహాలో గొయ్యి కారణంగా ప్రమాదానికి గురైంది. ప్రయాణికులు ఎవరికీ ఏమీ కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

సూర్యచంద్రరావుపేట వద్ద గోతులకు అడ్డంగా పెట్టిన పరువు

సుప్రీంకోర్టు న్యాయమూర్తి వస్తున్నారని.. ఇటీవల ద్వారకాతిరుమల శ్రీవారి దర్శనానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తి వస్తున్నారని ఆర్ అండ్‌బీ అధికారులు హడావుడి చేశారు. యుద్ధ ప్రాతిపదికన గోతుల్లో మెటల్ వేసి చేతులు దులుపేసుకున్నారు. ప్రస్తుతం ఆ గోతుల్లో వేసిన రాళ్లు పైకి లేచి మళ్లీ ప్రమాదకరంగా మారాయి. పట్టపగలే ప్రయాణికులు ఈ గోతుల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారంటే రాత్రి సమయంలో పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

ద్వారకాతిరుమల వద్ద ఇలా..

ప్రతిపాదనలు పంపాం.. 'రోడ్డు మరమ్మతుల నిమిత్తం రూ.90 లక్షలకు ప్రతిపాదనలు పంపాం. రోడ్డు పరిస్థితిని బట్టి రెండు, మూడు రకాలుగా అంచనాలు తయారు చేశాం. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తాం.' అని ఆర్అండ్‌బీ ఏఈ భాస్కరరావు తెలిపారు.

వైద్య శిబిరానికి స్పందన

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: దివ్యాంగులైన విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను పంపిణీ చేసేందుకు నిర్ధారణ వైద్య శిబిరాన్ని సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్ ఆవరణలో శనివారం నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 200 మంది విద్యార్థులకు పరీక్షలు చేసినట్లు రిసోర్స్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు. ఎముకల వైద్య నిపుణులు రోహిత్‌వర్మ, సంతోశ్, ఫిజియోథెరపిస్టులు నీలిమ, ప్రీతి, జేమ్స్ వైద్య సేవలందించారు. సమగ్ర శిక్షా పథకం సహిత విద్య సమన్వయకర్త భాస్కర్, ఎంఈవో-2 నరేంద్రరాయ్, ప్రధానోపాధ్యాయిని కె.సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

నా క్లయింట్ ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం/పట్టణానికి చెందిన పరిమి వెంకటరత్నం S/o గంగరాజు (లేటు) గారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది ఏమనగా

నా క్లయింట్‌కు రాజమండ్రి రూరల్ పాలచర్ల గ్రామంలో R.S. No. 401లో 300 చ॥గ॥ స్థలము రాజమండ్రి తాలూకా కోలమూరు గ్రామస్తులు పిన్నమరెడ్డి భాస్కరరావు వగైరాల వద్ద కొనుగోలు చేసి రాజమండ్రి SROలో నమోదు కాబడిన ఒరిజినల్ దస్తావేజు 8166/85 తేదీ 4-10-1985. ఈ దస్తావేజు జిరాక్స్ నిమిత్తం జంగారెడ్డిగూడెం బస్టాండ్ సెంటర్‌లో జిరాక్స్ నిమిత్తం ది. 10-11-2025వ తేదీన వెళ్ళి వస్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. తదుపరి ఎంత వెదికిననూ కనిపించియుండలేదు. కావున ఎవరికైన దొరికిన యెడల క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

Sd/- NUNNA SITARAMAYYA BSc., B.L.
Advocate & Notary
Jangareddygudem

లేబర్ కోడ్‌ల రద్దుకు డిమాండ్

జంగారెడ్డిగూడెం పట్టణం, చింతలపూడి పట్టణం, కామవరపుకోట, ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌ల అమలుకు ఇచ్చిన నోటిఫికేషన్‌ను నిలిపివేయాలని చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లో వామపక్ష నాయకులు శనివారం ఆందోళన చేశారు. జంగారెడ్డిగూడెం సీఐటీయూ మండల కన్వీనర్ పి.సూర్యారావు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. చింతలపూడిలో చేపట్టిన ఆందోళనలో సీపీఎం నాయకుడు ఆర్వీఎస్ నారాయణ మాట్లాడారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కామవరపుకోట సెంటర్లో టీవీఎస్.రాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సీహెచ్ పోతేపల్లి ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ వద్ద కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. యూనియన్ అధ్యక్షుడు పి.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యోగాపై అవగాహన అవసరం

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే విద్యార్థులు యోగాపై అవగాహన పెంచుకోవాలని సీడీపీవో పి.బ్యూలా అన్నారు. తాడువాయి జడ్పీ ఉన్నత పాఠశాలలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'కిశోరి వికాసం-2.0' కార్యక్రమంలో భాగంగా శనివారం యోగాపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ.. యోగా నేర్చుకోవడంతో మానసిక ఒత్తిడి తగ్గడంతో పాటు ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ప్రధానోపాధ్యాయురాలు నరసమాంబ, సూపర్‌వైజర్ కె.పద్మజ్యోతి, ఎస్.కీరవాణి, జి.మానస, సీహెచ్.చిట్టితల్లి, కె.గంగారత్నం, టి.సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణం రాజీవ్‌నగర్‌కు చెందిన యాళ్ల ప్రవీణ్‌కు బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ కావడంతో రాజమహేంద్రవరంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మూడు రోజులుగా చికిత్స పొందుతున్నారు. కాగా విషయం తెలుసుకున్న పట్టణ తెదేపా నాయకుడు బూరుగుపల్లి సూరిబాబు బాధితుడికి రూ.30 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఈర్ని సూరిబాబు, యడ్లపల్లి ఏడుకొండలు, దాసరోజు సక్కు, రాణి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి కన్నుమూత

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతి చెందినట్లు ఎస్సై వీరప్రసాద్ తెలిపారు. ఆయన కథనం మేరకు.. జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెం గ్రామానికి చెందిన నిమ్మకూరి కొండయ్య(27) ఈనెల 16న పేరుబోయిన శ్రీనివాసరావుతో కలిసి ద్విచక్రవాహనంపై జంగారెడ్డిగూడెం వస్తున్నారు. మార్గం మధ్యలో వేగవరం బీసీ కాలనీ వద్దకు వచ్చేసరికి రహదారిపై గల గొయ్యిలో పడి ద్విచక్రవాహనం అదుపు తప్పింది. ఈ ప్రమాదంలో వెనుక కూర్చున్న కొండయ్య కింద పడి గాయాలపాలయ్యారు. స్థానికులు ఆయన్ను జంగారెడ్డిగూడెం ప్రాంతీయాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. దీనిపై మృతుడి మేనమామ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

కూలిన గ్రంథాలయం పైకప్పు

కామవరపుకోట, న్యూస్‌టుడే: స్థానిక గ్రంథాలయంలో పాత పేపర్లు ఉండే గదిలో పైకప్పు కూలింది. పగటి సమయం కాకపోవడంతో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. కాగా శనివారం 'ఈనాడు'లో గ్రంథాలయం భవనం శిథిలావస్థకు చేరడం, ఇతర సమస్యలపై ప్రచురితమైన కథనంపై ఉన్నతాధికారులు స్పందించారు. సదరు గ్రంథాలయాన్ని మరో సురక్షితమైన చోటకు తరలించాలని అధికారులు గ్రంథపాలకుడిని ఆదేశించారు. తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయాల ఆవరణల్లో ప్రారంభానికి నోచుకోని ప్రభుత్వ భవనాల్లో ఏదో ఒకదానిలోకి దీనిని తరలించేందుకు ఉన్నతాధికారుల అనుమతి కోసం నివేదించినట్లు గ్రంథపాలకుడు తెలిపారు.

మాక్ అసెంబ్లీకి ఎంపిక

బాలాజీని అభినందిస్తున్న ఎమ్మెల్యే వెంకటరాజు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మాక్ అసెంబ్లీకి ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లి జిల్లా పరిషత్తు ఓరియంటల్ ఉన్నత పాఠశాల విద్యార్థి బాలాజీ ఎంపికయ్యారు. మండల, నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచినందుకు ఈ విద్యార్థిని ప్రభుత్వం ఎంపిక చేసింది. సదరు విద్యార్థి ఐఎస్ జగన్నాథపురంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజును మర్యాద పూర్వకంగా కలిశాడు. ఎమ్మెల్యే అభినందించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

తెదేపా కమిటీల నియామకం

చింతలపూడి, న్యూస్‌టుడే: తెదేపా చింతలపూడి మండలాధ్యక్షుడిగా చింతం విష్ణుమూర్తి యాదవ్‌ను నియమిస్తూ.. పార్టీ అధిష్ఠానం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించిన తర్వాత విష్ణుమూర్తిని నియమించారు. తెదేపా పట్టణ అధ్యక్షుడిగా తాటి అప్పారావును నియమించారు.

చింతలపూడి, న్యూస్‌టుడే: తెదేపా లింగపాలెం మండలాధ్యక్షుడిగా గరిమెళ్ల చలపతిని నియమిస్తూ పార్టీ అధిష్ఠానం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆయనే మండల అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని తిరిగి చలపతిని నియమించారు. ఈయన మఠంగూడెం పీఏసీఎస్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు.

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణం, మండల తెదేపా అధ్యక్షులుగా కొండ్రెడ్డి కిశోర్, కుక్కల మాధవరావు నియమితులయ్యారు. పార్టీ ఆదేశాలతో తెదేపా జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు వీరి పేర్లను ఖరారు చేస్తూ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు.

సెల్ ఫోన్లు అనుమతించకుండా చర్యలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలోకి సెల్ ఫోన్లను అనుమతించకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. కామవరపుకోటకు చెందిన ఓ భక్తుడు శుక్రవారం శ్రీవారి దర్శన క్యూలైన్‌లో నుంచి స్వామివారి మూలవిరాట్ ఫొటో తీసి వాట్సాప్ స్టేటస్‌లో పెట్టిన విషయం తెలిసిందే. ఈ విషయంపై స్పందించిన అధికారులు సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఎట్టి పరిస్థితిల్లోనూ సెల్ ఫోన్లు అనుమతించకూడదని ఆదేశించారు. దీంతో ఆలయ సిబ్బంది భక్తులను తనిఖీలు చేసి దర్శనానికి అనుమతించారు.

విద్యార్థినికి ఎమ్మెల్యే అభినందన

చింతలపూడి, న్యూస్‌టుడే: నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్(ఎన్టీపీసీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీలకు ఎంపికైన లక్కవరం గ్రామానికి చెందిన కాసరపు జాహ్నవిని స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ శనివారం అభినందించారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానం సాధించిన జాహ్నవి వచ్చే నెల 11న దిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననుంది. ఎమ్మెల్యే విద్యార్థినిని అభినందించి జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు.

చిత్ర లేఖనంలో సత్తా

కామవరపుకోట, న్యూస్‌టుడే: సృష్టి ఆర్ట్స్ అకాడమీ ఒంగోలు వారు నిర్వహించిన నేషనల్ చిల్డ్రన్స్-యూత్ డ్రాయింగ్ పోటీల్లో స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని పలు బహుమతులు సాధించారని ప్రధానోపాధ్యాయుడు గవర్రాజు తెలిపారు. విద్యార్థులు ఎం.మీనాక్షి, కె.లాస్య బాల చిత్ర కళా అవార్డులతో పాటు బంగారు పతకాలు సాధించారు. ఎం.యశ్వంత్ రామిరెడ్డి, జి.అర్చన, బి.ధనరాజేశ్వరి, బి.శాంతకుమారి చిత్ర గురు అవార్డులు పొందారని తెలిపారు. విజేతలైన విద్యార్థులతో పాటు వీరికి శిక్షణ ఇచ్చిన గురువు ఇర్షాద్ అహ్మద్‌ను పాఠశాలలో శనివారం అందరూ అభినందించారు.

కావ్య మృతిపై అనుమానాలు

సత్వరం న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల ఆందోళన

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలోని గురుకుల పాఠశాల తరగతి గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన పొడపాటి కావ్య కేసులో సత్వర న్యాయం చేయాలని బాలిక కుటుంబ సభ్యులు, పలు ప్రజాసంఘాల నాయకులు స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి వద్ద ఆందోళన నిర్వహించారు. శనివారం ఉదయం కావ్య మృతికి కారణాలు తెలిసే వరకూ శవ పంచనామా చేసేందుకు వీలు లేదని అడ్డుకున్నారు. జొన్నవారిగూడెం గ్రామస్థులు, ప్రజా సంఘాల వారు పెద్ద ఎత్తున ఆసుపత్రి వద్దకు చేరుకుని బాధిత కుటుంబానికి మద్దతుగా నిలిచారు.

ఆసుపత్రి ఎదుట బైఠాయింపు.. తమ కుమార్తె చనిపోవడానికి పాఠశాల ఉపాధ్యాయులే కారణమని బాలిక తల్లి గంగాధరరావు, మేనత్త లక్ష్మి ఆరోపించారు. ఉపాధ్యాయులు ఆసుపత్రికి వచ్చి జరిగిన విషయాన్ని చెబితే తప్ప.. తాము

మృతురాలి బంధువులతో మాట్లాడుతున్న డీసీవో, పోలీసులు

ఇక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదని ఆసుపత్రి బయట శ్రీనివాసపురం వెళ్లే రోడ్డుపై బైఠాయించారు. అనంతరం అధికారులు, గ్రామపెద్దలు సర్ది చెప్పినా.. వినకుండా ఆసుపత్రి గేటు వద్దకు వచ్చి అక్కడ బైఠాయించి నినాదాలు చేశారు.

ఆర్డీవో హామీతో.. ఈక్రమంలో పోలీసులు, ఆందోళనకారులకు పలుమార్లు వాగ్వాదం జరిగింది. కాగా తహసీల్దార్ స్లీవజోజి, సీఐ సుభాష్, ఎస్సై వీరప్రసాద్, గురుకుల పాఠశాలల సమన్వయాధికారిణి బి.ఉమాకుమారి బాధిత కుటుంబంతో మాట్లాడారు. ఉపాధ్యాయులు వస్తే గాని ఆందోళన విరమించమని చెప్పడంతో స్థానిక ఆర్డీవో కార్యాలయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగాభవాని, ఉపాధ్యాయులతో పాటు మృతురాలి కుటుంబసభ్యులు, ఇతర పెద్దలతో చర్చలకు ఏర్పాటు చేశారు. సమగ్ర విచారణ జరిపించి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని ఆర్డీవో ఎంవీ రమణ హామీ ఇవ్వడంతో గొడవ సద్దుమణిగింది. తహసీల్దార్ ఆధ్వర్యంలో కావ్య మృతదేహానికి శవపంచనామా నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు.

కారును తప్పించబోయి అదుపు తప్పిన బస్సు

ముగ్గురికి స్వల్ప గాయాలు

సంఘటనా స్థలిలో ఆర్టీసీ బస్సు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం సూర్యచంద్రరావుపేట వద్ద శనివారం పెను ప్రమాదం తప్పింది. గొయ్యి కారణంగా ఓ ఆర్టీసీ బస్సు అదుపు తప్పి పక్కనే ఉన్న కోకో, కొబ్బరి తోటలోకి దూసుకెళ్లింది. స్థానికుల కథనం ప్రకారం.. విజయవాడ నుంచి ఆర్టీసీ బస్సు ద్వారకాతిరుమల వస్తోంది. సూర్యచంద్రరావుపేట సమీపంలోకి వచ్చేసరికి బస్సు వెనుక నుంచి ఓ కారు.. దానిని తప్పించుకుని ముందుకు వచ్చింది. అయితే అక్కడ పెద్ద పెద్ద ప్రమాదకర గోతులు ఉండటంతో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు సూచికగా మూడ్రోజుల కిందట కర్రలు అడ్డం పెట్టి చిరిగిపోయిన బొంతను స్థానికులు అడ్డం పెట్టారు. అది గ్రహించిన కారు డ్రైవర్ గొయ్యిని తప్పించబోయి బస్సు ముందుకు వచ్చేశాడు. వెంటనే అప్రమత్తమైన బస్సు డ్రైవర్ కారును తప్పించబోయి పక్కనే ఉన్న కోకో, కొబ్బరి తోటలోకి మళ్లించడంతో కొబ్బరి చెట్టును ఢీకొని ఆగిపోయింది. దీంతో బస్సులో ఉన్న 56 మంది ప్రయాణికులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురై కేకలు వేశారు. ముగ్గురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. అందరూ సురక్షితంగా బయట పడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు బస్సు దగ్గరకు చేరుకుని అత్యవసర ద్వారాలను తెరచి ప్రయాణికులను బయటకు దింపారు. వేరే బస్సు ఎక్కించి పంపించారు.

'సత్యసాయిబాబా' చిత్రం పాటల ఆవిష్కరణ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: డీసీసీబీ మాజీ ఛైర్మన్ కరాటం రాంబాబు నిర్మాతగా తెరకెక్కుతున్న శ్రీసత్యసాయిబాబా చిత్రం పాటలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం సాయంత్రం ఆవిష్కరించారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా చంద్రబాబుతో పాటలను విడుదల చేయించినట్లు కరాటం రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

మహిళకు జరిమానా

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: గొలుసు దుకాణాలు, సారా స్థావరాలపై దాడులు చేసినట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ శనివారం తెలిపారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడేనికి చెందిన నాగమణి అనే మహిళ మద్యం విక్రయిస్తుండటంతో ఆమెను తహసీల్దార్ ఎదుట హాజరుపరచగా.. రూ.10వేల జరిమానా విధించినట్లు తెలిపారు. అదే మండలం వెస్ట్ యడవల్లికి చెందిన జనార్దనరావు అనే వ్యక్తి తరచూ సారా తరలిస్తూ పట్టుబడటంతో తహసీల్దార్ ఎదుట హాజరుపరచగా.. అతడిపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.



WANTED
IRA INTERNATIONAL SCHOOL (AC)
(Day and Residential - Nursery to X) (3rd to 10th AC Hostel)
- RECEPTION, FRONT OFFICE INCHARGE, TELE CALLERS
- A.O'S, PRO'S AND BUSINESS MANAGERS
- P.E.T'S (ALL GAMES), ACTIVITY TEACHERS
- EX ARMY, NAVY, AIR FORCE STAFF TUTORS / WARDEN / COUNSELLOR
- VICE PRINCIPAL/COORDINATOR COMPUTER OPERATOR/ACCOUNTANT

INTERVIEW DATE :24th, 25th and 26th Nov. 2025 (10 A.M to 4 P.M)
VENUE: IRA International School (AC), Savithri Nagar, Hukumpeta, Rajahmundry
Contact: 77 99 11 3 555, irainternationalschoolrjy@gmail.com

(c) eenadu

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

విద్యార్థులకు బహుమతులు అందించిన ఎస్.ఐ. రామచంద్రరావు

మండవల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు మత్తు పదార్థాలు, మద్యం, ధూమపానానికి దూరంగా ఉండాలని మండవల్లి ఎస్.ఐ. రామచంద్రరావు పేర్కొన్నారు. మండవల్లి మండలం చింతపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 'మద్య పానంతో ఆరోగ్యంపై ప్రభావం' అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఇందులో 'నీ తోడు' మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ లీలావతి, హెచ్ఎం భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు

ముసునూరు, న్యూస్‌టుడే: వలసపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తుల తాకిడి పెరిగింది. అర్చకులు సాయిబాబు, అనంత సాయి స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, అర్చనలు చేసి.. తులసి మాలలతో గోత్ర నామార్చనలు, పుష్పార్చన నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	80085 74698	ఆగిరిపల్లి:	9121229090
ముసునూరు	93983 81268	చాట్రాయి:	8008574700
కైకలూరు	73060 88555	మండవల్లి:	8106099008
కలిదిండి	90594 84862	ముదినేపల్లి:	8008574693

ముసునూరు, న్యూస్‌టుడే: ? ముసునూరు మండలం కాట్రేనిపాడులో అంగన్‌వాడీ కేంద్రం ఎదుట మురుగు నీరు నిల్వ ఉంటోంది. చిన్నారులు కేంద్రంలోకి వెళ్లాలంటే మురుగు నీటిని దాటాల్సిందే. నీరు రోజుల తరబడి నిల్వ ఉండడంతో చిన్నారులు అనారోగ్యానికి గురవుతున్నారు. **- సాంబయ్య, కాట్రేనిపాడు**

✔ నీరు పోయేలా చర్యలు తీసుకుంటాం. **- రామచంద్రం, కార్యదర్శి**

చాట్రాయి, న్యూస్‌టుడే: ? చాట్రాయిలోని విస్సన్నపేట రోడ్డులో సెల్ టవర్ ఎదురుగా రోడ్డులో వీధి దీపం వెలగక ఇబ్బంది పడుతున్నారు. **- సత్యనారాయణరెడ్డి, చాట్రాయి**

✔ కార్యదర్శితో పరిశీలన చేయించి సమస్య పరిష్కరిస్తాం. **- బీపీ సత్యనారాయణ, ఎంపీడీవో**

స్పందనకు వందనం

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఆటపాక ఎంపీపీ పాఠశాల సమీపంలో డ్రెయినేజీ మురుగు నీరు ముందుకు కదలక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థుడు రామలింగం 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా..' ద్వారా పంచాయతీ ఈవో ఎం.రవికిరణ్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన పూడిక తీయించి సమస్య పరిష్కరించారు.

దళారి చెప్పిందే ధర.. రైతు బజారు వ్యధ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు రైతు బజారులో రైతుల కంటే వ్యాపారులు, దళారులే ఎక్కువగా ఉన్నారు. ఏళ్ల తరబడి ఇక్కడే వ్యాపారం నిర్వహిస్తున్నారు. దళారి చెప్పిన ధరకే వినియోగదారులు కొనుగోలు చేయాల్సిన దుస్థితి. బయట మార్కెట్టుకు ఏమాత్రం తీసిపోని విధంగా ఇక్కడ ధరలున్నాయి. మొంథా తుపానుకు తోటలన్నీ పాడైపోయాయని చెబుతూ ధరలను అమాంతం పెంచేసి విక్రయిస్తున్నారు. వాస్తవానికి కూరగాయల తోటలకు జరిగిన నష్టం అంతంత మాత్రమే. నిత్యం పొలాల్లో పడిగాపులు పడే రైతులకు మాత్రం ధర దక్కడం లేదు. వ్యాపారులు, దళారులు మార్కెట్టును నియంత్రిస్తున్నారు.

◆ **విజయవాడ నుంచి..**

ఇక్కడకు విజయవాడ నుంచే అధికంగా కూరగాయలు తీసుకుని వచ్చి రైతుల పేరుతో వ్యాపారులు దుకాణాలు నిర్వహిస్తున్నారు. చుట్టుపక్కల దోస, కాకర, వంగ, సొర, బీర, చిక్కుడు, మిర్చిలను మాత్రమే పండిస్తున్నారు. వ్యవసాయ, ఉద్యాన, మార్కెటింగ్, రెవెన్యూ శాఖల అధికారులు తూతూ మంత్ర పర్యవేక్షణతో ఇక్కడ అంతా కలగూర గంపలా సాగుతోంది. శనివారం రైతు బజారులో అరకేజీ చొప్పున ఐదు రకాల కూరగాయలను కొనుగోలు చేస్తే రూ.140కు పైగా వెచ్చించాల్సిన దుస్థితి. కనీసం రైతు బజారు బోర్డు ఏర్పాటు చేసుకోలేని దుస్థితి ఇక్కడి మార్కెటింగ్ శాఖ అధికారులది. వారు వారానికోసారి కూడా ఇక్కడకు రావడంలేదనే విమర్శలున్నాయి.

◆ **నిరంతర పర్యవేక్షణ**

మంత్రి ఆదేశాలతో నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని ఇన్‌ఛార్జి ఎస్టేట్ అధికారి, ఏఎంసీ సూపర్‌వైజర్ దుర్గాభవాని తెలిపారు. అధిక ధరలకు విక్రయించినట్లు ఎవరైనా రాతపూర్వక ఫిర్యాదు చేస్తే తక్షణమే ఆ దుకాణాన్ని తీసేయిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే దుకాణదారులకు హెచ్చరికలు జారీ చేశామన్నారు.

పవన్ పర్యటన విజయవంతం చేయాలి

కైకలూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఈ నెల 24న ద్వారకా తిరుమల మండలం ఐ.ఎస్.జగన్నాథపురంలో పర్యటించనున్నారు. ఈ తరుణంలో ఆయన పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో కోరారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కూటమి నేతలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

జాబ్ కార్డుకు దరఖాస్తు చేసుకోండి

చాట్రాయి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డుల్లేని వ్యక్తులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు కోరారు. చనుబండ, కృష్ణారావుపాలెం గ్రామాల్లో శనివారం గ్రామసభలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మృతులు, రెండేళ్లుగా పనికి రాని వ్యక్తుల పేర్లను తొలగిస్తారని తెలిపారు. కొత్తగా గృహ నిర్మాణాలు చేపట్టే వ్యక్తులు కూడా నమోదు చేసుకోవాలన్నారు. ఎంపీటీసీ సభ్యుడు సీహెచ్ వెంకటేశ్వరరావు, ఊట్ల ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సులభ రీతి బోధనతోనే ఉత్తమ ఫలితాలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించినప్పుడే చక్కటి ఫలితాలు వస్తాయని ఎంఈవో-2 నరేష్ కుమార్ అన్నారు. మండలంలోని పాఠశాల సముదాయాల్లో శనివారం మధ్యాహ్నం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పెదగొన్నూరు శిక్షణ లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పిల్లల అభ్యసన సామర్థ్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేయాలని, అలాగే తల్లిదండ్రులకు వారి ప్రగతిని తెలియజేయాలని సూచించారు.

ఏ ఆధార్ం లేక..
సామాజిక పింఛను అందక అవస్థలు

పక్షవాతంతో బాధపడుతున్న కనకరావు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఆధార్ కార్డు లేకపోవడంతో ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పింఛను సైతం అందక, పూట గడవక ఇబ్బంది పడుతున్నారు [illegible] చెందిన పక్షవాతం బాధితుడు చెన్నపాటి కనకరావు. గతంలో లారీపై పని చేస్తూ ఇతర రాష్ట్రాల్లో తిరిగేవాడు. ఆ తర్వాత పక్షవాతం రావడంతో ఇంటి వద్దే ఉంటున్నారు. సుమారు 20 ఏళ్ల క్రితమే ఇద్దరు కుమార్తెలు వివాహమై వెళ్లిపోయారు. భార్య లేకపోవడంతో పూట గడిచే పరిస్థితి లేదు. సుమారు ఆరేళ్లుగా పింఛను కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఆధార్ కార్డు, రేషన్‌కార్డు లేకపోవడంతో పింఛను రాదని అధికారులు తెలిపారు. దీంతో చేసేది లేక ఒంటరిగా షెడ్డులో నివసిస్తున్నారు. ఎవరైనా ఏమైనా పెడితే తినడం.. లేకుంటే పస్తులు ఉండటం.. ఇదీ పరిపాటిగా అయింది. గతంలో పంచాయతీ, రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని బాధితుడు వాపోయాడు. దీనిపై వీఆర్వో హనుమంతరావును సంప్రదించగా ఆ విషయం తన దృష్టికి రాలేదన్నారు.

1200 ఓట్లు దాటిన పోలింగ్ బూత్‌ల పరిశీలన

నాయకులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ వినూత్న

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు నియోజకవర్గ పరిధిలో 1200 ఓట్లు దాటిన పోలింగ్ బూత్‌లను పరిశీలించి మార్పులు చేయాల్సిన అవసరం ఉందని నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న తెలిపారు. శనివారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పక్షాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ బూత్‌లలో వసతులు అన్నీ ఉన్నాయా అని ఆరా తీశారు. మర్లపాలెం, సోమవరం, విక్టోరియా టౌన్ హాల్, ఉర్దూ పాఠశాల, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, బాపునగర్ తదితర పోలింగ్ కేంద్రాలు చర్చకు వచ్చాయి. వీటన్నింటిని పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామని సబ్ కలెక్టర్ తెలిపారు. తహసీల్దారు భద్రు, భాజపా నుంచి బి.అప్పారావు, జనసేన నుంచి బి.శ్రీకాంత్, వైకాపా నుంచి ఎస్.రాము, తెదేపా నుంచి సీహెచ్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం
అధికారుల ఆదేశాలు బేఖాతరు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం యథేచ్ఛగా సాగుతోంది. అధికారులు పరిశీలించి నోటీసులు జారీ చేసినా ప్రయోజనం శూన్యంగా ఉంది. ఈ పరిస్థితి మండలంలోని గొల్లపల్లిలో చోటుచేసుకుంది. ఇటీవల ప్రభుత్వ స్థలం ఆక్రమణపై 'ఈనాడు'లో కథనం ప్రచురితమవడం విదితమే. సబ్ కలెక్టర్ ఆదేశంతో ఎంపీడీవో, తహసీల్దారు, డీఎల్పీవో, డిప్యూటీ ఎంపీడీవో, వీఆర్వో, కార్యదర్శి తదితరులు ఈ స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ స్థలం ఆక్రమిస్తే చర్యలు ఉంటాయని డీఎల్పీవో హెచ్చరికలు జారీ చేశారు. ఆక్రమణదారులు మాత్రం యథేచ్ఛగా పునాదులు తీసి.. నిర్మాణ పనులు చేపడుతున్నారు. సబ్ కలెక్టరు నుంచి మండల స్థాయి అధికారుల వరకు స్థానికులు ఫొటోలు సహా ఫిర్యాదు చేశారు. ఇప్పుడు కేవలం అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడటం లేదు. ఇందుకు ప్రధాన కారణం అధికార పార్టీ నాయకులతో పాటు ఓ మంత్రి సైతం ఆక్రమణదారులకు అండగా నిలిచినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై మాజీ సర్పంచి ఒకరు కలెక్టరు, సబ్‌కలెక్టరు, ఇతర అధికారులకు వాట్సాప్ మెసేజ్‌లు, ఫొటోలు పెట్టినప్పటికీ వారి నుంచి స్పందన లేకుండా పోయింది. తహసీల్దారు భద్రు దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లగా ఆయన ఈ వ్యవహారంలో తనను ఇన్వాల్వ్ చేయవద్దంటూ తప్పుకొన్నారు. ఎంపీడీవో రాఘవేంద్రనాథ్‌ది ఇదే సమాధానం. డీఎల్పీవో సుందరి మాట్లాడుతూ కార్యదర్శి ద్వారా నోటీసులు జారీ చేశామన్నారు. సబ్ కలెక్టరుకు తెలిపానని, తహసీల్దారుకు సూచనలిస్తామని చెప్పారన్నారు.

కిశోర బాలికల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

మాట్లాడుతున్న సీడీపీవో దీప్తి

మండవల్లి, కైకలూరు, న్యూస్‌టుడే: కిశోర బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని సీడీపీవో దీప్తి పేర్కొన్నారు. మండవల్లి మండలం కానుకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం అవగాహన కల్పించారు. మాతా శిశు సంరక్షణతో పాటు యుక్త వయసులో చిన్నారుల్లో వచ్చే ఆరోగ్య మార్పులపై అవగాహన ఎంతో అవసరమని తెలిపారు. బాల్యవివాహాలు చేయరాదని, చేసిన వారికి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. లైంగిక వేధింపులకు గురైన చిన్నారులు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని, ఆ వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. సూపర్‌వైజరు నాగలక్ష్మి, కార్యకర్తలు, ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్ ఫిర్యాదుపై ఆరా

యనమదలలో విచారిస్తున్న తహసీల్దారు, ఎంపీడీవో

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని యనమదలలో ఇంటి స్థలం వ్యవహారంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొందరు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కలెక్టరు ఆదేశాలతో పరిశీలించాలని సబ్ కలెక్టరుకు సూచించారు. దీంతో ఆమె ఎంపీడీవో, తహసీల్దారులను విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. శనివారం తహసీల్దారు భద్రు, ఎంపీడీవో రాఘవేంద్రనాథ్, సర్వేయరు, వీఆర్వో, కార్యదర్శులు సదరు ప్రదేశాన్ని పరిశీలించారు. సదరు స్థలంలో నివాసం ఉంటున్న వ్యక్తి ఒన్‌టైమ్ సెటిల్‌మెంట్ పట్టా పొందినట్లు గుర్తించారు. ఫిర్యాదుదారులకు విషయం వివరించినప్పటికి వారు పంచాయతీ స్థలం ఉందంటూ అధికారుల వద్ద ప్రస్తావించారు. కుటుంబ సమస్య నేపథ్యంలో ఈ ఫిర్యాదు అందినట్లు గుర్తించారు. పరిశీలించిన విషయాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పి వెనుతిరిగారు.

రోడ్డు బీటలు వారి ఇక్కట్లు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: [illegible] ఎస్సీకాలనీకి వెళ్లే సీసీ రహదారి బీటలు వారింది. నిర్మించి దశాబ్ద కాలం పూర్తికాకుండానే బీటలు వారడంతో పాటు పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. రహదారికి ఇరువైపులా మార్జిన్ బలహీనంగా ఉండటంతో రహదారి బీటలు వారిపోయిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రోడ్డు మరమ్మతులు పట్టించుకునే నాథుడే లేరని స్థానికులు వాపోతున్నారు.

సినిమా

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	రాజు వెడ్స్ రాంబాయి
సత్యనారాయణ మినీ	జిగ్రీస్
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	[illegible]
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	12ఏ రైల్వే కాలని
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3	మఫ్టీ పోలీస్
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	తెలుసు కదా
కైకలూరు: విజయలక్ష్మి జీ3	రాజు వెడ్స్ రాంబాయి
మాగంటి సినిమాస్	కాంత
శ్రీవెంకటరమణ సినిమాస్	12ఏ రైల్వే కాలనీ
ముదినేపల్లి: పూర్ణిమ	రాజు వెడ్స్ రాంబాయి

ఆర్నెళ్లకే గుంతలు

కలిదిండి, న్యూస్‌టుడే: ముదినేపల్లి - కలిదిండి మార్గంలోని ప్రధాన రహదారి రూ.4.30కోట్లతో మరమ్మతులు చేశారు. 7.4 కిలోమీటర్లు కొత్త రోడ్డు నిర్మించారు. 5 కిలోమీటర్ల మేర గుంతలు పూడ్చారు. రోడ్డు బాగా వేశారన్న ముచ్చట తీరనే లేదు. పట్టుమని ఆర్నెళ్లు నిండకుండానే గుంతలు పడిపోతున్నాయి. సానారుద్రవరం వద్ద రోడ్డుపై పడ్డ గుంతల్లో స్థానికులు హెచ్చరికగా డబ్బాలు పెట్టుకునే పరిస్థితి ఏర్పడింది. గుత్తేదార్ల నాణ్యత పాటించకపోవడం, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఈ రోడ్డు పరిస్థితి ఇలా తయారైందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

గుంతలోకి చేరిన హెచ్చరిక డబ్బా

దారి.. దుమ్ము రేగి

ముసునూరు-గోపవరం దారిలో వాహనాలు వెళ్తున్న సమయంలో లేస్తున్న దుమ్ము

ముసునూరు, న్యూస్‌టుడే: పొగమంచు కమ్ముకుందా అనిపించేలా దుమ్ము.. కళ్లు పొడుచుకున్నా కనిపించని దారి. రోడ్డు బాగుంది కదా.. అని వేగం పెంచారో అంతే సంగతి. అకస్మాత్తుగా కన్పించే గుంతలో పడతారంతే. ఈ చిత్రంలో కనిపిస్తున్న మార్గం నూజివీడు నుంచి పోతురెడ్డిపల్లి, సింహాద్రిపురం, ముసునూరు, గోపవరం మీదుగా ఏలూరు వైపు వెళ్లే ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి. ఎన్నో ఏళ్లుగా రహదారి అభివృద్ధికి నోచుకోక దారంతా రాళ్లు తేలి ఎక్కడికక్కడ గుంతలు పడి అధ్వానంగా మారింది. ఈ దారిలో రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితి నెలకొంది. ముందు వెళ్లే వాహనాల వేగానికి తీవ్రంగా దుమ్ము లేచి వెనుక వచ్చేవారు దారి కనపడక కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై ఆర్ అండ్ బీ డీఈ బాబూరావును వివరణ కోరగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

తాగు నీరు.. వృథా తీరు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పెదగొన్నూరు పంచాయతీ పరిధిలో ఉప్పరగూడెంలో పెదలంక డ్రెయిన్ వద్ద భారీగా తాగునీరు వృథా అవుతోంది. పెదగొన్నూరు నుంచి కర్షక మాలపల్లికి వెళ్లే ఈ పైపు పగలడంతో సమస్య తలెత్తింది. తాగు నీటిని విడుదల చేసే సమయంలో సుమారు గంట పాటు వందల లీటర్లు డ్రెయినేజీ పాలవుతోంది. దాదాపు నెల రోజులుగా తాగునీరు వృథా అవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి గిరిజను సంప్రదించగా సమస్య తన దృష్టికి వచ్చిందన్నారు. ప్లంబర్‌తో సమస్య పరిష్కారం కాదని, వెల్డర్ కావాలన్నారు. అందువల్లే జాప్యం జరిగిందన్నారు. త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

పునాదుల్లో మొక్కలు.. నిర్మాణానికి చిక్కులు

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం కొవ్వాడలంకలో వైకాపా హయాంలో సగం నిర్మించి వదిలేసిన గ్రామ సచివాలయ భవనాల్లో పిచ్చి మొక్కలు మొలిచి దారుణంగా తయారవుతున్నాయి. అనాలోచిత నిర్ణయాలతో రూ.లక్షల నిధులు వృథాగా పోతున్నాయి. 2022లో రూ.76 లక్షలతో సచివాలయం, మిల్ యూనిట్, రైతు సేవా కేంద్రం నిర్మాణాలు ప్రారంభించారు. కానీ అప్పట్లో నిధుల కొరతతో నిర్మాణాలు సాగలేదు. పిల్లర్ చువ్వలు తుప్పుతో పాడైపోతున్నాయి. ఒక్కో పిల్లర్‌కు ఒక్కో మొక్క అన్న చందంగా నిర్మాణాలు చిట్టడవిని తలపిస్తున్నాయి. దీనిపై పంచాయతీరాజ్ ఏఈ కమల్‌ను వివరణ కోరగా నిధుల సమస్యతో నిర్మాణాలు నిలిచిపోయాయని తెలిపారు.

ఎస్టీయూ మండల అధ్యక్షుడిగా వెంకటేశ్వరరావు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఎస్టీయూ (రాష్ట్రోపాధ్యాయ సంఘం) మండల కార్యవర్గ ఎన్నిక శనివారం ఆగిరిపల్లిలో నిర్వహించారు. పర్యవేక్షణ అధికారులుగా తాడి నరసింహారావు, రాజేంద్రప్రసాద్ వ్యవహరించారు. మండల అధ్యక్షుడిగా అంకం వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా రామెళ్ల సాంబశివరావు, ఆర్థిక కార్యదర్శిగా రామిశెట్టి వెంకటేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయ సమస్యలపై పోరాటమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సీహెచ్ సురేశ్ కుమార్, ఎన్.ఎ.విఠల్, రజియా బేగం, కిశోర్, వేణుగోపాల్, బాలస్వామి, తాడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అతివేగంగా వాహనం నడిపిన ఇద్దరిపై కేసు

కలిదిండి, న్యూస్‌టుడే : అతివేగం, మైనర్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటేశ్వరరావు హెచ్చరించారు. కలిదిండిలో శనివారం నిర్వహించిన వాహన తనిఖీల్లో భాగంగా అతి వేగంగా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పోలీసులు తీసుకుంటున్న చర్యలకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు.

చికిత్స పొందుతూ మృతి

కలిదిండి, న్యూస్‌టుడే : అనారోగ్యం తాళలేక పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు. కోట కలిదిండికి చెందిన గండికోట వెంకటేశ్వరరావు(70) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఎన్ని రకాల మందులు వాడినా నయం కావడం లేదు. దీంతో ఆయన జీవితంపై విరక్తి పెంచుకుని.. ఈ నెల 17న సాయంత్రం పురుగుల మందు తాగడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినట్లు చెప్పారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న వెంకటేశ్వరరావు శనివారం మృతి చెందినట్లు ఎస్సై వివరించారు.

సైబర్ వలలో చిక్కితే చిత్తే..!

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ రామకృష్ణ

అడవినెక్కలం(ఆగిరిపల్లి), న్యూస్‌టుడే: అత్యాశకు పోయి సైబర్ దొంగల వలకు చిక్కితే జీవితం నాశనమవుతుందని నూజివీడు రూరల్ సీఐ కె.రామకృష్ణ, ఆగిరిపల్లి ఎస్సై కె.శుభశేఖర్ తెలిపారు. ఆగిరిపల్లి మండలం అడవి నెక్కలంలోని చుక్కపల్లి ఉన్నత పాఠశాలలో శనివారం యాంటీ ర్యాగింగ్, సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల వల్ల కలిగే అనర్థాలు, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, లోన్ యాప్స్, శక్తి యాప్‌లపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత సమాచారం సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయవద్దని సూచించారు. స్మార్ట్ ఫోన్లలో శక్తి యాప్‌ను తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేసుకోవాలని, అత్యవసర సేవలకు-112, సైబర్ నేరాల నివారణకు -1930, బాల్య వివాహాల నివారణకు -1098, ఏలూరు జిల్లా పోలీసు వాట్సాప్ నెంబర్-9550351100ను సంప్రదించాలని సూచించారు. మహిళల భద్రత, ఆత్మరక్షణ పద్ధతుల గురించి వివరించారు. ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌ల రద్దుకు డిమాండ్

నినాదాలు చేస్తున్న నాయకులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు తెలిపారు. శనివారం ఆయన నూజివీడులో మాట్లాడుతూ కార్మికులకు తీవ్ర నష్టం కల్పించేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన కొత్త లేబర్ కోడ్‌లు అమలులోకి తీసుకొచ్చారన్నారు. కోడ్ ఆన్ వేజెస్(2019), ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్(2020) కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ(2020)లు ఇందులో ఉన్నాయన్నారు. గతంలో ఉన్న 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం వీటిని తీసుకువచ్చి కార్మికులకు ఇబ్బందులు పెడుతోందన్నారు. బి.బలరాం, రామకృష్ణ, కామేశ్వరరావు, నరసింహమూర్తి, రవి, సీతారాముడు, వెంకటేశ్వరరావు, శ్రీను, రాహుల్, అచ్యుత్, చంటి, శ్రీనివాసరావు, నారాయణ పాల్గొన్నారు.

సంపద తయారీకి శ్రీకారం

చాట్రాయి, న్యూస్‌టుడే: బూరుగుగూడెం గ్రామంలో చెత్త నుంచి సంపద తయారు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నవంబరు 15న 'ఈనాడు'లో 'సంపద సృష్టి వట్టి మాటేనా..?' శీర్షికతో వెలువడిన కథనంతో అధికారులు స్పందించారు. ఎంపీడీవో బీపీ సత్యనారాయణ, ఇవోఆర్డీ విజయలక్ష్మి చెత్త సంపద కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రం చుట్టూ ఉన్న చెట్లు, తుప్పలను తక్షణం తొలగించేలా చేశారు. చెత్త సేకరణ చేపట్టారు. తడి, పొడి చెత్తను విడదీసి సేంద్రియ ఎరువు తయారు చేసేలా పనులు చేపట్టారు. ఇకపై క్రమం తప్పకుండా సంపద సృష్టించేలా నిరంతర పర్యవేక్షణ చేస్తామని ఎంపీడీవో తెలిపారు. గ్రామంలో చెత్త సేకరణపై పరిశీలన చేయాలని సర్పంచి దేశిరెడ్డి హైమావతి, కార్యదర్శి రాజగోపాల్‌లకు సూచించారు.

కదిలిన అధికార యంత్రాంగం

ఈనాడు కథనాలకు స్పందన

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరులో తాగునీటికి ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. శ్యామలాంబ అమ్మవారి గుడి వీధి, గాంధీ బొమ్మ, సంత మార్కెట్ సమీప ప్రాంతాల్లో కొన్ని రోజులుగా పంచాయతీ కుళాయిల నుంచి మట్టి నీరు సరఫరా అవుతోంది. దీనిపై ఈ నెల 22న 'ఈనాడు'లో 'ఇంట్లోకి మురుగు నీరు.. కుళాయిల్లోనూ అదే తీరు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ వి.శ్రీనివాసరావు, మండల పరిషత్తు కార్యాలయ ఏవో శంకరరావు, డిప్యూటీ ఎంపీడీవో అప్పారావు స్పందించారు. శనివారం స్థానిక రక్షిత తాగునీటి పథకాల వద్ద కుళాయి నీటిని పరిశీలించారు. దీంతో పాటు శ్యామలాంబ గుడి వీధి, ఇతర ప్రాంతాల్లో పైపు లీకులు ఏమైనా ఉన్నాయా అని పరిశీలించడంతో పాటు కొందరి నివాసాలకు వెళ్లి కుళాయిల్లో వచ్చిన నీటిని చూశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లోరినేషన్ చేసిన నీటినే సరఫరా చేస్తున్నారని, పైపు లీకేజీలు ఉన్నచోట ఇలా జరుగుతోందన్నారు. సమస్య పరిష్కరించేలా తక్షణ చర్యలు చేపడతామని తెలిపారు.

అంబరాన్నంటిన స్వాగత వేడుకలు

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకుని నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని ఎన్ఆర్ఐ కళాశాల ఛైర్మన్ డా.రావి వెంకటరావు తెలిపారు. ఆగిరిపల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుక శనివారం సందడిగా జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ.. తొలి ఏడాదిలోనే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకుని ఉపాధి అవకాశాలు మెరుగు పరచుకోవాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల సీఈవో తేజ సాయి, ప్రిన్సిపల్ డా.సి.నాగభాస్కర్, ప్రాంగణ ఎంపికల విభాగాధిపతి డా.ఎన్.వి.సురేంద్రబాబు, పలు విభాగ అధిపతులు, డీన్‌లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మెరుగైన బోధన అందించాలి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో నైపుణ్యాలు మెరుగుపరిచే విధంగా ఉపాధ్యాయుల బోధన ఉండాలని ఎంఈవో కె.ఆనంద్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు పి.పుష్పలత తెలిపారు. ఆగిరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో క్లస్టర్ పాఠశాల కాంప్లెక్స్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేలా, అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడేలా, నాణ్యమైన విద్యను అంకిత భావంతో అందించాలని సూచించారు. 214 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేపల లోడు లారీ బోల్తా
చోదకుడికి గాయాలు

సింగాపురంలో తిరగబడిన వాహనం

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు మండలం సింగాపురం జాతీయ రహదారి-165పై చేపల లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో లారీ చోదకుడు రమేశ్‌కు స్వల్పంగా గాయాలయ్యాయి. లారీ చోదకుడు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గుంటూరుకు చెందిన ఏపీ07 టీహెచ్ 7999 నంబరు లారీ పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు నుంచి ఉత్తరాఖండ్‌కు చేపల లోడుతో వెళ్తోంది. ఈ క్రమంలో సింగాపురం వద్దకు వచ్చే సమయానికి ఎదురుగా వస్తున్న వాహనానికి దారి ఇవ్వబోయి చోదకుడు రోడ్డు మార్జిన్ దిగాడు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా డ్రెయినేజీ నిర్మాణం కోసం తవ్విన భారీ గుంతను గమనించక పోవడంతో లారీ గుంతలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. భారీ శబ్దం రావడంతో నివాసాల నుంచి బయటకు వచ్చిన స్థానికులు హుటాహుటిన చోదకుడిని బయటకు తీసి సపర్యలు చేసి ఆశ్రయం కల్పించారు. గడిచిన 9 నెలల్లో ద్విచక్ర వాహన ప్రమాదాలు అటుంచితే ఈ ప్రమాదంతో నాలుగు లారీలు ఇదే ప్రాంతంలో బోల్తా పడటం గమనార్హం.

దస్తావేజులు పోయినవి

మల్లివాడ వీర వసంతరావు S/o నర్సయ్య మర్లపాలెం గ్రామము చాట్రాయి మండలం అను నాకు గల చాట్రాయి మండలం సోమవరం గ్రామ రెవిన్యూ పరిధిలోని గల స్థిరాస్తికి సంబంధించిన దస్తావేజు నెం: 3084/1993ను ది. 05-10-2025న మా గ్రామంలో జిరాక్స్ నిమిత్తం తీసుకుని వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి. కావున దొరికిన వారు పై అడ్రస్‌లో గాని ఈ సెల్ నెంబరుకు గాని తెలియపరచగలరని మనవిచేస్తూ..

సెల్: 99896 11104

(c) eenadu

పట్టు ఖో

ఎస్‌జీఎఫ్ అంతర జిల్లాల ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీలు శనివారం కాకినాడలో ప్రారంభమయ్యాయి. వివిధ జిల్లాల క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రత్యర్థులను ‘ఖో’ కొట్టడానికి తమ విన్యాసాలతో ఆకట్టుకున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్(కాకినాడ)

విశేష పుష్పాలంకరణలో వేంకటేశ్వరుడు

కలియుగ దైవం.. కనువిందైన రూపం

కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి క్షేత్రం ఏడు శనివారాల నోము ఆచరించే భక్తజనంతో కిటకిటలాడింది. తెల్లవారు జాము 3.30 గంటలకు సుప్రభాత సేవ, తొలి హారతితో ప్రారంభమైన దర్శనాలు రాత్రి 9 గంటల వరకు కొనసాగాయి. 50 వేల మంది స్వామివారిని దర్శించుకున్నట్లు అంచనా. వివిధ రుసుముల ద్వారా రూ.50 లక్షల ఆదాయం వచ్చింది. ఈవో(డీసీ) సూర్యచక్రధరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

– న్యూస్‌టుడే, వాడపల్లి(ఆత్రేయపురం)

ఆ క్షణం.. ఆనంద వీక్షణం

దివికేగిన వారు భువికి వచ్చేలా ఏఐతో వీడియోలు

ఆదివారం ప్రత్యేకం

ఓ చిన్నారి పుట్టిన రోజు వేడుకలో అందరూ పాల్గొన్నారు. తన తండ్రి ఉంటే మనవడిని చూసి ఎంతో సంతోషించే వారని ఆ బిడ్డ తల్లి ఆవేదన చెందారు. అకస్మాత్తుగా ఆ తండ్రి.. తన కుమారుడిగా జన్మించినట్లు అక్కడి తెరపై వీడియో ప్రదర్శితమైంది. అది చూసి ఆ మహిళ కంట ఆనందభాష్పాలు రాలాయి. వేడుకకు వచ్చినవారంతా భావోద్వేగానికి గురయ్యారు.

చనిపోయిన వ్యక్తి నేరుగా వచ్చి, తన గొంతుతోనే మాట్లాడుతూ ఆశీర్వదిస్తున్నట్లు చేసిన వీడియో ఓ యువతి.. తన తమ్ముడి వివాహం సందర్భంగా ప్రదర్శించింది. కుటుంబ సభ్యులు, బంధువులు అందరి కళ్లల్లో నీళ్లు నిండాయి.

– న్యూస్‌టుడే, గాంధీనగర్

ఏఐతో రూపొందించిన వీడియోను తిలకిస్తున్న బంధువులు

వివాహం, ఇతర వేడుకల్లో కుటుంబసభ్యులు, బంధువులు సంతోషంగా పాల్గొంటారు. సందడి చేస్తారు. అదే సమయంలో చనిపోయిన తమ కుటుంబసభ్యులను చాలామంది గుర్తుచేసుకుంటారు. సాధ్యం కాదని తెలిసినా.. వారు ఉంటే ఎంతో బావుంటుందని ఆలోచిస్తారు. వారి కలను ఇప్పుడు కృత్రిమ మేధ(ఏఐ). నెరవేరుస్తోంది. కొందరు ఔత్సాహికులు.. అనుబంధాలను పెంచుతూ, భావోద్వేగాలు పంచే వీడియోలు రూపొందిస్తున్నారు. దీంతో సామాన్యుల నుంచి ఉన్నత వర్గాల వారి వరకూ తమ వారి జ్ఞాపకాలను ఆనంద వీక్షణాలుగా మార్చుకుంటున్నారు.

ఫొటోలు.. మాటల క్లిప్పింగులుంటే చాలు...

గతంలో ఏఐ వీడియో చేయించుకోవాలంటే సుమారు రూ.20 వేల నుంచి రూ. 30 వేలు ఖర్చయ్యేవి. ఇటీవల ఇంటర్‌నెట్‌లో లభిస్తున్న ఏఐ టూల్స్‌తో మరింత తక్కువ ఖర్చుతోనే నాణ్యమైన వీడియోలు లభిస్తున్నాయి. ఏఐ వీడియో తయారు చేసేందుకు చనిపోయిన వ్యక్తికి చెందిన వివిధ ఫొటోలు, అలాగే మాట్లాడలంటే సంబంధిత వ్యక్తుల వాయిస్ క్లిప్‌లు ఉంటే చాలని కాకినాడకు చెందిన యూట్యూబ్ ఛానల్ నిర్వాహకుడు గణేష్ చెబుతున్నారు. ఇటీవల ఓ వీడియో చేసేందుకు మూడు రోజుల సమయం పట్టగా, ఇందు కోసం రూ.3,500 నుంచి రూ.6 వేలు ఖర్చయ్యిందని చెప్పారు. 45 నుంచి 90 సెకన్ల వీడియోలకు ఏఐ టూల్స్‌లో లభిస్తున్న క్రెడిట్ల ఆధారంగా వీడియోలు చేస్తూ నామమాత్రంగానే వసూలు చేస్తున్నవారి సంఖ్య ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెరిగింది. దీనికి తోడు ఏఐను ఉపయోగించుకుని తయారు చేసిన యాప్‌లతోనూ విద్యార్థులు, సామాన్యులు సైతం వీడియోలు రూపొందిస్తూ తమ వారికి ఆనందం పంచుతున్నారు.

ఉత్తమ వైద్య విద్యార్థులకు బంగారు పతకాలు

తొమ్మిది బంగారు పతకాలు సాధించిన కావ్యకు ధ్రువపత్రం అందజేస్తున్న విశ్రాంత డీఎంఈ డాక్టర్ నరసింహం తదితరులు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ రంగరాయ వైద్య కళాశాల 67వ వార్షికోత్సవం సందర్భంగా కళాశాల ఆడిటోరియంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన పలువురు వైద్య విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. గత ఏడాది అండర్ గ్రాడ్యుయేట్ విభాగంలో మానస కావ్య 9 బంగారు పతకాలతో సత్తా చాటారు. విశ్రాంత డీఎంఈ డాక్టర్ నరసింహం, ప్రిన్సిపల్ విష్ణువర్ధన్, జీజీహెచ్ సూపరింటెండెంట్ లావణ్యకుమారి, వైస్ ప్రిన్సిపల్స్ విజయశేఖర్, శశి తదితరులు పాల్గొన్నారు.

29న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జిల్లా పర్యటన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఈనెల 29న జిల్లాలో పర్యటించనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా కాకినాడ నగరం, పిఠాపురం నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. రంగరాయ వైద్య కళాశాలలో రాంకోసా ఆధ్వర్యంలో చేపట్టే భవన నిర్మాణానికి ఆయన భూమిపూజ చేస్తారని తెలిసింది. దీనిపై కలెక్టరేట్ వర్గాలను సంప్రదించగా. . పవన్‌కల్యాణ్ జిల్లా పర్యటనకు సంబంధించి తాత్కాలిక షెడ్యూల్ వచ్చినట్లు ధ్రువీకరించారు. రెండు, మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో ఖరారు చేస్తారని చెప్పారు.

వైద్యుల నిర్లక్ష్యం.. రోగులకు ప్రాణసంకటం

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఇటీవల జరిగిన వరుస సంఘటనలు రోగులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఆసుపత్రిలో కొంతమంది వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం.. సామాన్యుల ప్రాణాల మీదకు తెస్తోంది. దీంతో జీజీహెచ్‌కు రావాలంటేనే రోగులు భయాందోళనకు గురవుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్(కాకినాడ)

కాకినాడ జీజీహెచ్

ఆసుపత్రిలో జరిగిన కొన్ని సంఘటనలు బయటకు వస్తున్నాయి... ఇలాంటివి చాలా జరుగుతున్నా వెలుగులోకి రావడం లేదని పలువురు పేర్కొంటున్నారు. ఆసుపత్రిలో సరైన పర్యవేక్షణ లేకపోవడం, సిబ్బంది నిర్లక్ష్యం, రోగులకు అర్థమయ్యే రీతిలో చెప్పకపోవడం, వారితో మర్యాదగా నడుచుకోకపోవడం తదితర కారణాలతోనే ఈ ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఉన్నతస్థాయి అధికారులు... క్షేత్రస్థాయిలో సరైన దృష్టి పెట్టడం లేదనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా ఆసుపత్రిపై నమ్మకం, భరోసా, కల్పించాల్సిన అవసరముంది. దీనిపై ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

వెలుగులోకి రానివెన్నో..

ఇవీ జరిగిన ఘటనలు...

- గత సెప్టెంబర్ నెలలో ఓ గర్భిణి కడుపునొప్పి వస్తుందని ఆసుపత్రి రాగా ఆమెకు పరీక్షలు చేసి పిండం ట్యూబ్‌లో ఉందని చెప్పి ఆపరేషన్ చేయాలని చెప్పారు. తరువాత శస్త్రచికిత్సచేసి గర్భవతి కాదని తేల్చి డిశ్చార్జి చేశారు. మరలా అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చేరగా, పరీక్షలు చేసి గర్భవతి అని చెప్పారు. అనవసరంగా శస్త్రచికిత్స చేశామని వారితో వైద్యులు, సిబ్బంది చెప్పడంతో తనకు అన్యాయం జరిగిందని బాధిత మహిళ ఫిర్యాదు చేసింది.
- గతవారంలో జీజీహెచ్‌లో హెర్నియాకు శస్త్రచికిత్స చేసిన కొద్దిసేపటికే పిఠాపురం రథాలపేటకు చెందిన మహిళ(20) మృతిచెందింది. సినిమా తరహాలో కొన్ని గంటల పాటు శస్త్రచికిత్స చేసి మృతదేహాన్ని తమకు అప్పగించారని మృతురాలి బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే కవిత మృతిచెందిందని ఆమె బంధువులు ఆరోపించారు.
- రెండు రోజుల కిందట తాళ్లరేవు మండలం, చినవలసలకి చెందిన గర్భిణికి తనకు పడదని చెప్పినా వినకుండా పాంటాప్రాజోల్ ఇంజక్షన్‌ను వైద్యులు చేయడంతో ఆమె మృతి చెందింది. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు.

రోజుకు ఓపీ: 2500

ఐపీ: 1500

ఇలా అమ్ము.. అలా సొమ్ము

ధాన్యం సేకరణలో జోరు పెంచిన సర్కారు

కొనుగోలు చేసిన ధాన్యానికి సకాలంలో సొమ్ములు చేతికి అందించి అన్నదాతలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. పంట అమ్మకానికి సిద్ధంగా ఉన్నామని రైతు వాట్సాప్‌లో సమాచారం ఇస్తే చాలు రైతు సేవా కేంద్రం సిబ్బంది వెళ్లి నమూనాలు తీసుకువెళుతున్నారు. రైతు ఎదుటనే తేమశాతం పరిశీలిస్తున్నారు. 17 శాతం కంటే తక్కువ ఉన్న పంటను వెంటనే మిల్లులకు తరలిస్తున్నారు. అంతకంటే ఎక్కువ ఉంటే ఒకటి, రెండు రోజులు ఆరబెట్టి ఇవ్వండి సరిపోతుందని సలహాలిస్తున్నారు.

ఈనాడు, కాకినాడ, న్యూస్‌టుడే, ఏలేశ్వరం

కనీస మద్దతు ధర (క్వింటాకు)

సాధారణ రకం రూ.2,369

ఏ గ్రేడ్ రకం రూ.2,389

వాట్సాప్ నంబర్: 7337359375

జిల్లా కంట్రోల్ రూం నంబర్: 03611 - 88869

సిరిపురం కేంద్రం సమీపంలో తెచ్చిన ధాన్యం ఆరబెడుతున్నారిలా

శుక్రవారం నాటికి జిల్లాలో పరిస్థితి..

కొనుగోలు చేసిన ధాన్యం	33,195 టన్నులు
ఎంతమంది రైతుల నుంచి	6,055 మంది
కొన్న ధాన్యం విలువ	రూ.78 కోట్లు
చెల్లింపులు	రూ.74 కోట్లు

మొత్తం కొనుగోలు కేంద్రాలు : 269

కొనుగోలు మొదలు పెట్టినవి: 153

పచ్చి ధాన్యం కొనుగోలు చేయాలి..

‘ప్రభుత్వం మంచి ధరతో ధాన్యం కొంటుంది సంతోషమే. పంట కోత తర్వాత తేమశాతం 17 లోపు వచ్చే వరకు ఆరబెట్టడం పెద్ద సమస్యగా మారుతుంది. బరకాలు ఉండడం లేదు. ఆరబెట్టేంత స్థలాలు లేవు. ఈలోపు వర్షాలు వస్తే పంటంతా నీటమునిగిపోద్ది. తేమ శాతం చూడకుండా పచ్చి ధాన్యం కొనుగోలు చేయాలి. తరుగు కింద బస్తాకు అయిదు నుంచి పది కిలోలు తీసుకున్నా ఫరవాలేదు.’ అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిబంధనల మేరకు కొనుగోలు..

రైతుల దగ్గర చివరి ధాన్యం గింజ వరకూ కొనుగోలు చేస్తాం. చెల్లింపుల విషయంలో అన్నదాతల నుంచి చాలా సంతృప్తి వ్యక్తమవుతోంది. తేమశాతం విషయంలో ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకుంటాం.

- దేవుళ్లనాయక్, పౌరసరఫరాల మేనేజర్

12 గంటల్లోనే జమ..

నేను ఉదయం ధాన్యాన్ని మిల్లుకు పంపిచాను. 12 గంటలు గడిచేసరికి నా ఖాతాలో రూ.96 వేలు పడ్డాయి. ఇంత త్వరగా డబ్బులు వస్తాయని ఊహించలేదు. గతంలో ధాన్యం ఇచ్చిన నెల రోజులకు గాని డబ్బులు పడలేదు. అప్పటికీ.. ఇప్పటికీ చాలా తేడా కనిపిస్తుంది.

-దుర్గాప్రసాద్, ఏలేశ్వరం మండలం

24 నుంచి రైతన్న-మీ కోసం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఈ నెల 24 నుంచి డిసెంబరు 3 వరకు రైతన్న-మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ షాన్‌మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని రైతు సేవా కేంద్రం(ఆర్ఎస్‌కే) స్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి, రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు, దిగుబడులు, వారి అవసరాల సమాచారాన్ని కల్టివేటర్ యాప్‌లో నమోదు చేస్తారని పేర్కొన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, రైతులకు ప్రభుత్వం అందించే రాయితీలు, ఇతర అంశాలను అధికారులు వివరించి, సాగులో ప్రయోజనాలు చేకూరే పంచసూత్రాలను తెలియజేయాలన్నారు. ప్రతి ఆర్ఎస్‌కే పరిధిలో ప్రత్యేక బృందాన్ని నియమించినట్లు చెప్పారు. ఈ నెల 24 నుంచి 29 వరకు ఇంటింటా సందర్శన, ఈ నెల 30 నుంచి డిసెంబరు 3 వరకు సేకరించిన వివరాల విశ్లేషణ చేస్తారని తెలిపారు. డిసెంబరు 3న ఆర్ఎస్‌కేల వద్ద స్థానిక రైతులతో సమావేశం నిర్వహించి, రానున్న రబీ, ఖరీఫ్ సీజన్లకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశుసంవర్ధక, మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

విద్యుత్తు సౌకర్యం.. ఇక సులభం

ఇప్పటివరకు..

విద్యుత్తు లైన్‌కు, కొత్తగా కనెక్షన్ తీసుకునే ఇంటికి 30 మీటర్ల దూరం దాటితే స్తంభాల ఖర్చు ఇప్పటివరకు వినియోగదారే భరించాల్సివచ్చేది. దరఖాస్తు చేశాక.. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అధికారులు రుసుము నిర్ణయించేవారు. దానికి అదనంగా సర్వీస్ లైన్, డెవలప్‌మెంట్ ఛార్జీలు అధికారికంగా, సిబ్బందీ అనధికారికంగా వసూలు చేసేవారు.

ఇక నుంచి..

వినియోగదారులకు సత్వర సేవలందించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో ఏపీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్(ఏపీఈఆర్‌సీ) కొత్త విద్యుత్తు కనెక్షన్‌ల జారీలో సంస్కరణలు తీసుకొచ్చింది. కొత్త కనెక్షన్, అదనపు లోడ్‌కు కేటగిరీ ఆధారంగా స్థిర ఛార్జీలు నిర్ణయించింది. అదనపు ఛార్జీలు ఎత్తేసింది. సత్వరం కనెక్షన్ అందిస్తామని ఏపీఈపీడీసీఎల్ కాకినాడ సర్కిల్ ఎస్ఈ జి.ప్రసాద్ తెలిపారు.

కొత్త ఛార్జీలు ఇలా

గృహ అవసరాల కనెక్షన్‌లు (ఎల్‌టీ): ఒక కిలోవాట్‌కు రూ.1,500, 1 నుంచి 20 కిలోవాట్‌ల వరకు అదనంగా ప్రతి కిలోవాట్‌కు రూ.2 వేల చొప్పున చెల్లించాలి. 20 నుంచి 150 వరకు ప్రతి కిలోవాట్‌కు రూ.12,600 చొప్పున చెల్లించాలి.

వాణిజ్య కనెక్షన్‌లు: ఒక కిలోవాట్‌కు రూ.1,800, 20 కిలోవాట్‌ల వరకు రూ.1,800తోపాటు అదనంగా ప్రతి కిలోవాట్‌కు రూ.2 వేల చొప్పున చెల్లించాలి. 20 నుంచి 150 వరకు ప్రతి కిలోవాట్‌కు రూ.12,600 చొప్పున చెల్లించాలి.

హెచ్‌టీ కనెక్షన్‌లు: 75 నుంచి 150 వరకు ప్రతి కిలోవాట్‌కు రూ.4,400 చొప్పున చెల్లించాలి. నియంత్రికను వినియోగదారే ఏర్పాటు చేసుకోవాలి.

– ఈనాడు, కాకినాడ కలెక్టరేట్

PYDAH COLLEGE OF PHARMACY
[Approved by PCI, AICTE & Affiliated to JNTUK, Kakinada]
An ISO 9001:2000 Certified College and Accredidated by NAAC 'A'
Telephone:7382251823/26 Website: - www.pydahpharmacy.edu.in
SPOT ADMISSION NOTIFICATION
A few Left over /Dropout Seats of B.Pharmacy, Pharm.D, Pharm.D(P B), M.Pharmacy(Pharmaceutics/Pharmaceutical Analysis/Pharmaceutical Quality Assurance) available for taking Admissions through SPOT Counselling of APEAPCET/APPGECET
ATTEND WITH ALL ORIGINAL CERTICATES
Last date: B.Pharmacy & Pharm.D : 29.11.2025.
M.Pharmacy & Pharm.D (P B) : 24.11.2025.

WANTED
IRA INTERNATIONAL SCHOOL (AC)
(Day and Residential - Nursery to X) (3rd to 10th AC Hostel)
RECEPTION, FRONT OFFICE INCHARGE, TELE CALLERS
A.O'S, PRO'S AND BUSINESS MANAGERS
P.E.T'S (ALL GAMES), ACTIVITY TEACHERS
EX ARMY, NAVY, AIR FORCE STAFF TUTORS / WARDEN / COUNSELLOR
VICE PRINCIPAL/COORDINATOR
COMPUTER OPERATOR/ACCOUNTANT
INTERVIEW DATE :24th, 25th and 26th Nov. 2025 (10 A.M to 4 P.M)
VENUE: IRA International School (AC), Savithri Nagar, Hukumpeta, Rajahmundry
Contact: 77 99 11 3 555, irainternationalschoolrjy@gmail.com

APEX HOSPITALS
అధునాతనమైన రోబోటిక్ సర్జరీలు
హెర్నియా
గాల్‌బ్లాడర్
గర్భాశయం
బేరియాట్రిక్
ప్రయోజనాలు: తక్కువ నొప్పి | తక్కువ రక్తస్రావం | త్వరితంగా కోలుకోవడం
సంప్రదించండి
Dr. Nitin Rimmalapudi, M.S
6.	ఋణగ్రహీతలు: శ్రీ కిల్లిం మోహన్ మరియు శ్రీమతి కిల్లిం ఏసురత్నం. బకాయిసొమ్ము: ది.18.11.2025 నాటికి చెల్లించవలసిన బకాయిసొమ్ము రూ.4,04,888.64 (అక్షరాల నాలుగు లక్షల నాలుగు వేల ఎనిమిది వందల ఎనభై ఎనిమిది రూపాయలు మరియు అరవై నాలుగు పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఖర్చులు మొ॥. డిమాండ్ నోటీసు తేదీ: 04-09-2025. స్వాధీనత తేదీ : 18-11-2025. ఋణగ్రహీత / హామీదారుచే తనఖావుంచిన ఆస్తి: కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్, PMAY(U)-వైయస్ఆర్ పర్లోపేట, బ్లాక్ నెం.12, సమీప డి.నెం.17-1-75/2, టౌన్ సర్వే నెం.375/1A, 387/1 నందు 704 చ॥గ॥ మొత్తం బ్లాక్ ఏరియాలో అవిభాజ్యపు భాగమైన 22 చ॥గ॥ల స్థలము మరియు బ్లాక్ నెం. C20 లోని ఫేజ్-1 లో రెండవ అంతస్తులో 430 చ॥అ॥ (సాధారణ ప్రాంతాలలో సమాన వాటాతో సహా) విస్తీర్ణములోని ఫ్లాట్ నెం.SF7 ఒక ఫ్లాట్. బ్లాక్ హద్దులు (సి20 బ్లాక్): ఉత్తరం: C19; దక్షిణం: రోడ్డు; తూర్పు: రోడ్డు; పడమర: C-17. రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం.SF7 కు హద్దులు: ఉత్తరం: SF4 శూన్యాకాశము (లిఫ్ట్ ఏరియా); దక్షిణం: శూన్యాకాశము; తూర్పు: SF8; పడమర: ఉమ్మడి వరండా (1.8 మీ). పైన పేర్కొన్న సరిహద్దులలో 22 చదరపు గజాలు లేదా 18.4 చదరపు మీటర్ల స్థలంలో సాధారణ మార్గాలతో కూడిన RCC టెర్రస్ ఇల్లు మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా.

ప్రదేశం: రాజమండ్రి, తేదీ: 18-11-2025 — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

ఉపాధ్యాయిని కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం: మంత్రి

తుని: ఉపాధ్యాయిని జోత్స్నబాయి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం రాజానగరం ఉన్నత పాఠశాలలో శుక్రవారం క్రేన్ బకెట్ మీదపడి ఉపాధ్యాయిని జోత్స్న మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని తుని బ్యాంకు కాలనీలో శనివారం ఆమె పరామర్శించారు. తొలుత జ్యోత్స్న మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి, కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. ఓ మంచి ఉపాధ్యాయురాలిని కోల్పోయామన్నారు. మంత్రి లోకేశ్ కూడా తీవ్ర సంతాపం వ్యక్తం చేశారన్నారు. పిల్లలిద్దరూ ఎంతవరకు చదువుకుంటే అంత తోడ్పాటు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తుని పురపాలక ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి, రాజా అశోక్‌బాబు, యనమల రాజేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయిని జ్యోత్స్నబాయి పిల్లలను ఓదారుస్తున్న మంత్రి అనిత

పెరిక కార్పొరేషన్ ఛైర్మన్‌గా వనపర్తి

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: రాష్ట్ర పెరిక సంక్షేమ, అభివృద్ధి సొసైటీ ఛైర్మన్‌గా ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి వనపర్తి వీరభద్రరావు నియమితులయ్యారు. ఈయన 2010 నుంచి తెదేపాలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. పెరిక సామాజిక వర్గ సంఘం ద్వారా సేవలందిస్తున్నారు. కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇవ్వడంతో పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

52 ఏళ్ల వయసులో మహిళకు సంతానం

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఓ మహిళ 52 ఏళ్ల వయసులో బిడ్డకు జన్మనిచ్చిన ఘటన కాకినాడలో జరిగింది. పెద్దాపురానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ అధికారి రాఘవరావు, సూర్యావతి దంపతులకు వివాహమై 30 ఏళ్లు దాటింది. వారికి సంతానం లేదు. సూర్యావతి 52 ఏళ్ల వయసులో గర్భం ధరించారు. ఆమె పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతుండడంతో కాకినాడ బ్లూరైన్ ఆసుపత్రి అధినేత డా. శుభశేఖర్‌రెడ్డి, డాక్టర్ సౌజన్యలను సంప్రదించారు. వారు ఆ దంపతులకు ప్రత్యేక చికిత్స అందించారు. ఆరు రోజుల కిందట సూర్యావతి ఆడశిశువుకు జన్మనిచ్చారు. వైద్యులు తమ చిరకాల వాంఛను నెరవేర్చారని దంపతులు తెలిపారు. వివరాలను ఆసుపత్రి యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో వెల్లడించింది.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking | సిండికేట్ Syndicate

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ (13591), విశాఖపట్నం
మెలొడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాభాగ్, విశాఖపట్నం-530020,
ఫోన్: 8332956773, 7095199455, ఇ-మెయిల్: cb13591@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నం వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 09.12.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 09.12.2025, మ॥ 01.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 08.12.2025, సాయంత్రం 6.00 గం॥ల లోపు

వ.నెం	ఋణగ్రహీత / హామీదారులు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నంకు బదిలీ చేయడమైనవి)	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	మెస్సర్స్ ఇంటెగ్రిటీ మైనింగ్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్లు: 1. శ్రీమతి గరికపాటి శ్వేత, భర్త: కోయ ప్రవీణ్ మరియు 2. ఉదయ్ భాస్కర్ కొండవీటి, తండ్రి: కొండవీటి VLNP చౌదరి మరియు హామీదారులు: 1. శ్రీమతి గరికపాటి శ్వేత, భర్త: కోయ ప్రవీణ్, 2. శ్రీ ఉదయ్ భాస్కర్ కొండవీటి, తండ్రి: కొండవీటి VLNP చౌదరి, 3. శ్రీమతి. కొండవీటి సుశీల, భర్త: కొండవీటి VLNP చౌదరి, 4. శ్రీమతి. అల్లూరి ఇందిర, భర్త: లేటు ఎ. గంగ రాజు, 5. శ్రీ. అల్లూరి సతీష్, తండ్రి: అల్లూరి గంగరాజు, 6. శ్రీమతి. పి వి పద్మ కుమారి, భర్త: పి. శేషగిరిరావు, 7. శ్రీ. పి రాజ గణేష్ రాయుడు, తండ్రి: పి. శేషగిరి రావు, 8. శ్రీమతి. పి లక్ష్మి ప్రియాంక, తండ్రి: పి. శేషగిరిరావు. తేది 31.10.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 1413.21 లక్షలు + తదుపరి వడ్డీ + ఇతర ఛార్జీలు (ఏవైనా ఉంటే).	ఆస్తి నెం.1: విశాఖపట్నం, గాజువాక సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, షీలానగర్ దగ్గర, శ్రీ సాయిబాలాజీ నగర్, నరవ గ్రామము, సర్వే నెం. 7/4ఎమ్ 4 పార్ట్, వుడా యల్‌పి నెం.1/2008, టిడి నెం.3072 నందు 800 చ॥గ॥ లేదా 668.90 చ॥మీ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం.72, 73, 74 & 75 భూమి యావత్తు. హద్దులు డీడ్ ప్రకారం. ఒక్కో ప్లాట్ విస్తీర్ణం 200 చ॥గ॥, మొత్తం 800 చ॥గ॥లు.	రూ. 84.50 లక్షలు	రూ. 8.45 లక్షలు
		ఆస్తి నెం.2: ఐటెం నెం.1: తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ సబ్-రిజిస్ట్రీ, కాకినాడ మండలం, తూరంగి గ్రామపంచాయితీ మరియు గ్రామం, ఎస్ నెం. 97/3 నందు ఎ. 0.99 సెంట్లు మరియు ఎస్ నెం. 98/1 సందు ఎ. 0.74 మరియు ఎస్ నెం. 97/7 సందు ఎ. 0.06 సెంట్లు కలిపి మొత్తం ఎ. 1.79 సెంట్లు, కొలతల ప్రకారం ఎ. 1.87 సెంట్లును ఇంటి స్థలాలుగా వేసిన దానిలో ప్లాట్ నెం. 4 నందు 337 ½ చ॥గ॥లు దారి, నీరు, వినియోగం మొదలగు అనుషంగిక హక్కులతో. హద్దులు డీడ్ ప్రకారం. ఐటెం నెం.2: తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ సబ్-రిజిస్ట్రీ, కాకినాడ మండలం, తూరంగి గ్రామపంచాయితీ మరియు గ్రామం, ఎస్ నెం. 97/3 నందు ఎ. 0.99 సెంట్లు మరియు ఎస్ నెం. 98/1 సందు ఎ. 0.74 మరియు ఎస్ నెం. 97/7 సందు ఎ. 0.06 సెంట్లు కలిపి మొత్తం ఎ. 1.79 సెంట్లు, కొలతల ప్రకారం ఎ. 1.87 సెంట్లును ఇంటి స్థలాలుగా వేసిన దానిలో ప్లాట్ నెం. 3 నందు 337 ½ చ॥గ॥లు దారి, నీరు, వినియోగం మొదలగు అనుషంగిక హక్కులతో. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 106.25 లక్షలు	రూ. 10.63 లక్షలు
		ఆస్తి నెం.3: గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, విశాఖపట్నం జిల్లా, వాల్తేర్ వార్డు, టి.యస్.నెం.1035, టిపి నెం.200/59, ప్లాట్ నెం.17, డి.నెం.9-1-252/11 నందు బాలాజీ టవర్స్, 5వ అంతస్తులో (బాల్కనీలు మరియు కామన్ ఏరియాలు కలుపుకొని 1190 చ॥అ॥లు మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని కార్ పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లు కలిగిన) తూర్పువైపున ఫ్లాట్ మరియు 610 చ॥గ॥ మొత్తం విస్తీర్ణములోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 22 చ॥గ॥ లేదా 18.39 చ॥మీ॥ విస్తీర్ణము గల స్థలముతో సహా యావత్తు. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 49.75 లక్షలు	రూ. 4.98 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 02.12.2025, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8332956773, 7095199455.

రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా https://baanknet.com లోని E-వాలెట్‌కు బిడ్డర్ లాగిన్ అయి తేది: 08.12.2025, సా॥ 6:00 గం.ల లోపుగా చెల్లించవలెను.

* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు. ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్(baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com, హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 18.11.2025, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

(c) eenadu

కాకినాడ

నగరంలో సినిమాలు

గాంధీనగర్: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- 12ఏ రైల్వేకాలనీ, శిశు, ప్రేమంటే, కాంత, హ్యాపీ జర్నీ, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- ప్రేమంటే, ఇట్లు మీ ఎదవ, కలివి వనం, కాంత, లక్ష్మీ- ది గర్ల్‌ఫ్రెండ్, సత్యగౌరి - 12ఏ రైల్వే కాలనీ, తిరుమల - ఆవారా, సీఅండ్‌సీ 1- 12ఏ రైల్వేకాలనీ, సీఅండ్‌సీ 2- పాంచ్ మినార్ (ఉ,సా), మఫ్టీ పోలీస్(మ,రా), శ్రీప్రియ - కొదమసింహం(ఉ,రా), ది గర్ల్ ఫ్రెండ్(మ,సా), పద్మప్రియ- రాజు వెడ్స్ రాంబాయి, సూర్య1(వాకలపూడి) - 12ఏ రైల్వే కాలనీ, , సూర్య 2 - ఆవారా(ఉ,మ), శిశు

ముగిసిన ఫార్మా సదస్సు

గాంధీనగర్, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూకే ప్రాంగణంలో రెండురోజుల పాటు నిర్వహించిన ఫార్మాఫ్యూజన్- 2కె25 శనివారం ముగిసింది. లైఫ్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఎడ్యుకేషన్ ఎక్స్‌పోర్ట్ ఛైర్మన్ వై.మోహనరావు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసానికి సత్య శోధన-శక్తి సాధనపై వివరించారు. సత్య స్కానింగ్స్ ఎండీ డాక్టర్ కాదా వెంకటరమణ ఆరోగ్య ప్రాముఖ్యం, ఫార్మా రంగంలో జరుగుతున్న కృషిని తెలియజేశారు. లైఫిస్ ఫార్మాస్యూటికల్ ప్లాంట్ హెడ్ ఎస్.లక్ష్మీనారాయణన్, ఎ.కృష్ణమోహన్, బి.భవానీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు.

బ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం



నేడు బ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (23 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

- మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

క్రీడాకారులతో ఆడుకుంటున్నారు!

మూతపడిన మున్సిపల్ టెన్నిస్ కోర్టు

కాకినాడ కలెక్టరేట్: నగరంలోని 4వ డివిజన్, డీమార్ట్ సమీపంలోని శ్రీవిద్యాకాలనీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన సింథటిక్ టెన్నిస్ కోర్టు ప్రస్తుతం మూతపడింది. నగరపాలక సంస్థ రూ.50 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన ఈ క్రీడా ప్రాంగణానికి తాళాలు పడడం చర్చనీయాంశంగా మారింది. గత కొంత కాలంగా దీనిలో కార్యకలాపాలు నిలిచిపోవడంతో కీడాకారులు, క్రీడాభిమానులు నిరాశ చెందుతున్నారు. ఇది ఏర్పాటు చేసిన అనంతరం నిర్వహణ బాధ్యతలను కాకినాడ టెన్నిస్ అసోసియేషన్‌కు అప్పగించారు. మూడేళ్ల తర్వాత ఇక్కడ విద్యుత్తు బిల్లులు అసోసియేషన్ చెల్లించేలా షరతు విధించి, మరో మూడేళ్లు నిర్వహణ బాధ్యతను అప్పగిస్తూ ఒప్పందం చేశారు. ఈ గడువు తీరి రెండేళ్లు పూర్తయినా అధికారులు పట్టించుకోలేదు. ఒప్పందానికి విరుద్ధంగా విద్యుత్తు బిల్లులు నగరపాలక సంస్థ చెల్లించింది. క్రీడా ప్రాంగణం నిర్వహణ ద్వారా వచ్చే ఆదాయం ఏమైపోయిందో తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలో నగరపాలక అధికారులు రెండు నెలల కిందట విద్యుత్తు సరఫరా నిలిపివేశారు.

ప్రధాన ద్వారానికి తాళాలు వేసిన దృశ్యం

దెబ్బతింటున్న ప్రాంగణం

ప్రస్తుతం సింథటిక్ కోర్టు పాడైపోయే పరిస్థితి ఏర్పడింది. దీని నిర్వహణ చేయలేమని టెన్నిస్ అసోసియేషన్ లిఖిత పూర్వకంగా మున్సిపల్ కమిషనర్‌కు లేఖ ఇచ్చింది. విద్యుత్తు బిల్లు రూ.లక్షల్లో పేరుకుపోయినట్లు తెలుస్తోంది. ఇన్ని ప్రతిబంధకాల టెన్నిస్ నేర్చుకునే చిన్నారులు, క్రీడాకారులు నిరుత్సాహానికి గురవుతున్నారు. ఇదిలా ఉంటే కొన్ని రోజుల కిందట ఈ కోర్టు ప్రాంగణానికి కొందరు వ్యక్తులు తాళాలు వేశారు. విషయం తెలుసుకున్న నగరపాలక అధికారులు కోర్టు గేటుకు మరో తాళం వేశారు. టెండరు ప్రక్రియ ద్వారా నిర్వహణను అప్పగించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. నగరంలోని స్కేటింగ్, షటిల్ కోర్టుల నిర్వహణ వ్యవహారం ఇప్పటికే అపవాదు ఎదుర్కొంటోంది. ఇప్పటికైనా పూర్తి పారదర్శకంగా, టెండరు ప్రకారం అనుభవం, అర్హత ఉన్నవారికి అప్పగిస్తే క్రీడాకారులు, చిన్నారులకు మేలు జరుగుతుంది. పైరవీలకు తావులేకుండా ప్రాంగణాన్ని వినియోగంలోకి తేవాలని క్రీడాకారులు కోరుతున్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

వీరభద్రారెడ్డిని సత్కరిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

గాంధీనగర్: పర్యావరణ పరిరక్షణపై మనం చూపే అశ్రద్ధ, లోపమే శాపంగా మారి జల, భూ, వాయు కాలుష్యానికి కారణంగా మారుతుందని రోటరీ డిస్ట్రిక్ట్ పాస్ట్ గవర్నర్ ఎం.వీరభద్రారెడ్డి అన్నారు. శనివారం రోటరీ హాల్లో రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశాన్ని అధ్యక్షుడు డాక్టర్ టివి.గోపీనాథ్ అధ్యక్షతన నిర్వహించారు. వీరభద్రారెడ్డి మాట్లాడుతూ నేడు సాగుకు ఉపయోగిస్తున్న రసాయనాలతో భూసారం తగ్గిపోవడంతోపాటు, ఆహారం కూడా కలుషితంగా మారి కొత్త సమస్యలకు దారి తీస్తుందన్నారు. క్లబ్ కార్యదర్శి డాక్టర్ సానా ప్రవీణ్, కోశాధికారి ఉదయచక్రవర్తి, మాచారెడ్డి, సూర్యారావు, చిరంజీవి రెడ్డి, సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల ధర్నా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ శనివారం కలెక్టరేట్ వద్ద కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్మికులకు తీవ్ర నష్టదాయకమైన వీటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వాటి ప్రతులను దహనం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో కోట్ల మంది కార్మికుల హక్కులు పాలిట ఉరితాడుగా మారతా యని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు ఆగ్రహం కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై రాజకీయ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఏఐఎంటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టూరి చెంగల రావు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, ఎఐటీయూసీ ఏపీ, తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ తాట్లారి రాజు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఏఐసీటీయూ రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యనారాయణ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కార్మికులు

విద్యుత్తు సమస్యల పరిష్కారానికి చర్యలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్యుత్తు సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు. శనివారం స్థానిక కొవ్వాడ ఏపీఈపీడీసీఎల్ డివిజన్ కార్యాలయంలో ఆయన విద్యుత్తుశాఖ అధికారులు, కూటమి నాయకులతో కలిసి కాకినాడ గ్రామీణ నియోజకవర్గంలోని విద్యుత్తు సమస్యలపై సమీక్షించారు. ఈ ఏడాది ఏప్రిల్ 11న నిర్వహించిన సమావేశంలో చర్చించిన వాటి పరిష్కారంపై ఏపీ ఈపీడీసీఎల్ ఈఈ ఎన్.ఉదయ్‌భాస్కర్ నివేదిక ఇచ్చారు. ప్రస్తుత సమావేశంలో 35 సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో విద్యుత్తు శాఖ ఏడీఈలు వీరభద్రరావు, రాజగోపాల్‌చౌదరి, మురళీమోహన్, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, క్రీడలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. జిల్లా పాఠశాల సమాఖ్య(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో అంతర జిల్లాల అండర్-17 ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు క్రీడా మైదానం ఉండేలా సీఎం, డిప్యూటీ సీఎంతో మాట్లాడతానన్నారు. ఖోఖో, కబడ్డీ కోర్టులకు పంతం ఫౌండేషన్ నుంచి ఫ్లడ్‌లైట్లు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ పోటీలు ఈనెల 24వ తేదీ వరకు జరగనున్నాయి. ఖోఖో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు జానకిరామయ్య, జిల్లా అధ్యక్షుడు పట్టాభి, సానా సతీష్‌బాబు ఫౌండేషన్ ఛైర్మన్ తలాటం హరీష్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, పి.సుధారాణి, డీఎస్‌డీవో సతీష్‌కుమార్, బి.వెంకటలక్ష్మి మోహన్, ఎన్.గోవిందు, పీడీలు లంకా జార్జి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే పంతం నానాజీ

సీనియర్ జూడో పోటీల సందడి

మసీదు సెంటర్(కాకినాడ): జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సీనియర్ జూడో పోటీలు శనివారం కాకినాడ డీఎస్ఏలోని ఇండోర్ హాల్‌లో ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథులుగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, జూడో సంఘ ఛైర్మన్ వెంకట కృష్ణారావు, రాష్ట్ర ఖోఖో సంఘ సీఈవో వెంకట్, రాష్ట్ర కార్యదర్శి పవన్‌సందీప్, డీఎస్‌డీవో సతీష్‌కుమార్ పాల్గొని పోటీలను ప్రారంభించారు. జిల్లా సంఘ కార్యదర్శి టీవీవీ రమణ తదితరులున్నారు.

ఈత ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ

విశాఖ క్రీడలు: రాష్ట్రస్థాయి ఈత పోటీలు శనివారం విశాఖపట్నంలో ప్రారంభమయ్యాయి. 100 మీటర్ల బెస్ట్‌స్ట్రోక్ బాలుర విభాగంలో కె.దర్శిల్ (కాకినాడ) రజతం సాధించాడు.

క్రీడా వారోత్సవాలు..

మసీదు సెంటర్: చదువుతోపాటు క్రీడలు అవసరమని నారాయణ పాఠశాలల ఏజీఎం రాఘవేంద్రరావు అన్నారు. శనివారం కాకినాడ డీఎస్ఏలో నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం నిర్వహించిన క్రీడా వారోత్సవాల్లో భాగంగా వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఏజీఎం, జోనల్ కోఆర్డినేటర్ సుంకర మూర్తి, సపూర, ప్రిన్సిపల్ పద్మల, రవి, రవికిషోర్, వీరభద్రారెడ్డి, విశాల్ పాల్గొని క్రీడలను ప్రారంభించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

నియామకపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కొండబాబు, అధికారులు

యువతకు కొలువులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: మెప్మా-నిరుద్యోగ సంస్థల ఆధ్వర్యంలో శనివారం స్థానిక స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ భవనంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళా నిర్వహించారు. కాకినాడ, సామర్లకోట, పెద్దాపురం, పిఠాపురం, గొల్లప్రోలు, ఏలేశ్వరం పట్టణ స్థానిక సంస్థల్లోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల కుటుంబాలకు చెందిన యువత హాజరయ్యారు. 19 కంపెనీలు వివిధ పోస్టులకు ముఖాముఖి నిర్వహించగా, 1,732 మంది హాజరయ్యారు. వీరిలో కొంత మంది అభ్యర్థులకు ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సందర్శించి, యువతతో మాట్లాడారు. ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేశారు. మెప్మా పీడీ బి.ప్రియంవద, కార్పొరేషన్ కార్యదర్శి జి.లక్ష్మి, టీపీఆర్వో కె.శైలజ, జిల్లా జీవనోపాధుల అధికారి పి.రవిశంకర్, సిటీ మిషన్ మేనేజరు దేగల వెంకటరాజు పాల్గొన్నారు.

ప్రకృతిని కాపాడే వృత్తులు ఎంచుకోవాలి

మసీదు సెంటర్ (కాకినాడ): విద్యార్థులు కలలు కనాలని, బాగా చదవాలని, ప్రకృతిని కాపాడే వృత్తులను ఎంచుకోవాలని డీఎఫ్‌వో రామచంద్రరావు కోరారు. శనివారం లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన 40 మంది విద్యార్థులు, ముగ్గురు ఉపాధ్యాయులు విద్యా విహారంలో భాగంగా కాకినాడ అటవీ శాఖాధికారి కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో వారిని ఆహ్వానించి స్నేహపూర్వకంగా మాట్లాడారు. అడవుల ప్రాముఖ్యత, వన్యప్రాణుల సంరక్షణను వివరించారు. అటవీ శాఖలో ఉద్యోగావకాశాలను విద్యార్థులకు పరిచయం చేశారు.

అడ్డంకులు ఎదురైనా.. లక్ష్యాన్ని వీడకండి

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: మనం నడిచే మార్గంలో అడ్డంకులు ఎదురవుతూనే ఉంటాయని, లక్ష్యాన్ని వీడకుండా ముందుకు సాగాలని రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.డీఎస్‌వీఎల్ నరసింహం అన్నారు. కాకినాడ రంగరాయ వైద్య కళాశాల వార్షిక సాంస్కృతిక మహోత్సవం 'అద్వయ-25' కళాశాల ఆడిటోరియంలో శనివారం ఘనంగా జరిగింది. ప్రిన్సిపల్ డా.ఎ.విష్ణువర్ధన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్యకుమారి, డా.బి.విష్ణు మహేష్‌బాబు, డా.ఎంవీ విజయశేఖర్, డా.డీఏవీఎస్ శశి, డా.పి.శ్రీనివాసన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సినీ, జానపద, సాంస్కృతిక నృత్యాలతో అదరగొట్టారు.

విద్యార్థినుల నృత్యాలు

జ్యోతి వెలిగిస్తున్న డా.నరసింహం తదితరులు

చెత్తను తొలగించరూ..!

స్థానిక 41వ డివిజన్ గాంధీనగర్‌లోని పూల్లవారి వీధిలో రోజుల తరబడి వ్యర్థాలు పేరుకుపోయాయి. విద్యుత్తు శాఖ వార్షిక మరమ్మతుల పేరుతో తీగలు అడ్డొచ్చిన చెట్టు కొమ్మలను తొలగించి ఇక్కడ పడేశారు. కొంత మంది ఇళ్లలో వ్యర్థాలను ఇక్కడ డంప్ చేస్తున్నారు. దీంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. -న్యూస్‌టుడే, బాలాజీచెరువు

ట్రాఫిక్ వెతలు.. తప్పేదెన్నడు?

కాకినాడ రామారావుపేటలోని హోటల్ రోడ్డులో ట్రాఫిక్‌కు తరచూ అంతరాయం ఏర్పడుతోంది. మధ్యాహ్నం వేళ రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిపివేయడంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది. సంబంధిత అధికారులు స్పందించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

కళాశాలలో 'స్వాగత' సందడి

భవిష్యత్తు లక్ష్యాన్ని ఏర్పాటుచేసుకుని సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి ఈ.వసంతలక్ష్మి సూచించారు. అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ వి.అనంతలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సువర్చల, స్టూడెంట్ కన్వీనర్ వై.సీతామహాలక్ష్మి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎం.వసంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. - న్యూస్‌టుడే సాంబమూర్తినగర్ (కాకినాడ)

పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దుదాం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: పరిశుభ్ర నగరంగా కాకినాడను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఇన్‌ఛార్జి కమిషనర్ కేటీ సుధాకర్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక సంజయ్ నగర్‌లోని డంపింగ్‌యార్డును పరిశీలించారు. అక్కడ చెత్త నిల్వ, తడి చెత్తతో తయారైన సేంద్రియ ఎరువును చూశారు. తయారైన ఎరువును సకాలంలో తరలించాలని ఆదేశించారు. సంజయ్‌నగర్ నుంచి పోర్టు రైల్వేస్టేషన్ వరకు అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్డు నిర్మాణం త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం డెయిరీఫారంలోని అన్న క్యాంటీన్‌ను సందర్శించారు.

ఘనంగా ఎన్‌సీసీ డే

మసీదు సెంటర్(కాకినాడ): కాకినాడ అశోక్‌నగర్‌లోని కార్యాలయంలో శనివారం ఎన్‌సీసీ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ గ్రూప్ కమాండెంట్ కల్నల్ రితిన్‌మోహన్ అగర్వాల్ మాట్లాడుతూ దేశ యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవా భావాన్ని ప్రేరేపించేందుకు ఎన్‌సీసీ దోహదపడుతుందన్నారు. కాకినాడ గ్రూప్‌లోని కేడెట్లు అన్నిరంగాల్లో జాతీయ, సామాజిక కార్యక్రమాలు, కమ్యూనిటీ ఔట్‌రీచ్‌లో అసాధారణ అంకితభావం, ప్రతిభ ప్రదర్శిస్తున్నారన్నారు.

నేడు సత్యసాయి శత జయంతి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఆదివారం కలెక్టరేట్‌లో సత్యసాయిబాబా శతజయంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి వివేకానంద మందిరంలో నిర్వహించే వేడుకకు జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాధిపతులు, ప్రజలు హాజరుకావాలని సూచించారు.

24న సమగ్ర శిక్షా ఉద్యోగుల పోరాట దీక్ష

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమ్మెకాలం ఒప్పందాలు అమలు చేయాలని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 24న కలెక్టరేట్ వద్ద పోరాట దీక్ష నిర్వహించనున్నట్లు సమగ్ర శిక్షా ఒప్పంద, పొరుగుసేవల ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ మాతా చంటిబాబు తెలిపారు. ఈ మేరకు శనివారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీరామ్, సమగ్ర శిక్షా సూపరింటెండెంట్ శ్రీనివాస్‌కు వినతి పత్రాలు అందజేశారు. సంఘ ప్రతినిధులు డేనియల్, మీరా సాహెబ్, కామాడి వెంకటరావు, స్వర్ణసుధ, ఎంపీ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

బస్సు ఢీకొని మహిళ దుర్మరణం

నాచారం, కాప్రా, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో బస్సు ఢీకొని మహిళ మృతి చెందగా.. భర్త, ఇద్దరు చిన్నారులకు గాయాలయ్యాయి. ఈ సంఘటన హైదరాబాద్ నగరం నాచారం ఠాణా పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... చర్లపల్లికి చెందిన అశోక్, భార్య సీహెచ్ అనిత (32), ఇద్దరు పిల్లలతో కలిసి ద్విచక్రవాహనంపై శనివారం రాత్రి ఉప్పల్‌లోని బంధువుల ఇంటికి బయలుదేరారు. రాత్రి 10 గంటల సమయంలో నాచారంలోని హెచ్ఎంటీ కమాన్ వద్దకు చేరుకున్నారు. వెనుక నుంచి వేగంగా వచ్చిన కాకినాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ బస్సు జీడిమెట్ల నుంచి కాకినాడ వెళ్తుంది. రోడ్డుపై పడిపోయిన అనిత తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. గాయాలైన భర్త అశోక్, ఇద్దరు పిల్లలను పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో ప్రిన్సిపల్ దివాకర్

ప్రసంగం అదిరింది.. బహుమతి దక్కింది

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ విద్యుత్తునగర్‌లోని భాష్యం పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాసం(స్పీచ్) పోటీలో వి.నాగపూజిత ప్రథమ, ఎస్.ప్రత్యూష ద్వితీయ, ఎస్.ధనుష్ తృతీయ బహుమతులు సాధించారు. జోనల్ ఇన్‌ఛార్జి గోవిందరాజు, ప్రిన్సిపల్ టి.దివాకర్, సిబ్బంది యు.షీలాబాబు పాల్గొన్నారు.

సాంబమూర్తినగర్(కాకినాడ): కాకినాడ డెయిరీ ఫారం సెంటర్ సమీపంలోని ఏఎంజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. ఉపన్యాసం పోటీల్లో కె.కొండబాబు ప్రథమ, బి.కల్యాణ్‌కుమార్ ద్వితీయ, ఎం.దుర్గాప్రసాద్ తృతీయ బహుమతులు సాధించారు. డైరెక్టర్ డా.అరుణ్‌కుమార్, కె.మహంతి, కరస్పాండెంట్ డా.ఆర్‌వీ కాంతి, ప్రిన్సిపల్ సబ్బవరపు చందన, ఉపాధ్యాయుడు సాయిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో ప్రిన్సిపల్ చందన

కారుణ్య నియామక పత్రాల అందజేత

మసీదు సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: విధి నిర్వహణలో మృతిచెందిన ముగ్గురు హోంగార్డుల కుటుంబ సభ్యులకు కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ బిందుమాధవ్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా కుటుంబాలను ఆదుకోవడం పోలీసు శాఖ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. వి.గోవిందరాజు కుమారుడు వి.లక్ష్మీనారాయణ, మణిరాజు భార్య హేమలత, దుర్గాప్రసాద్ భార్య నందినిలకు హోంగార్డు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. హోంగార్డు ఒకరోజు డ్యూటీ అలవెన్సులు అందజేశారు. ప్రభుత్వం నుంచి ఇవ్వాల్సిన రాయితీలు అందించారు. ప్రమాదంలో మృతిచెందిన హోంగార్డు దుర్గాప్రసాద్ కుటుంబానికి యాక్సిస్ బ్యాంక్ నుంచి రూ.34 లక్షల చెక్కును అందజేశారు.

భోగి గణపతి పీఠంలో ప్రత్యేక పూజలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: నగరంలో స్వయంభూ భోగి గణపతి పీఠంలో మార్గశిర మాసోత్సవంలో భాగంగా శనివారం కనక మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

బీపీఎస్‌పై విస్తృత ప్రచారం

మసీదుసెంటర్, కాకినాడ నగరం: రాష్ట్ర వ్యాప్తంగా బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్(బీపీఎస్)పై విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్ సూచించారు. శనివారం తాడేపల్లి నుంచి సీడీఎంఏ కార్యదర్శి సంపత్‌కుమార్‌తో కలిసి ఆయన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కాకినాడ మున్సిపల్ కమిషనర్ కేటీ సుధాకర్ పాల్గొన్నారు. సమీక్ష అనంతరం ఆయన మాట్లాడుతూ బీపీఎస్ పథకాన్ని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాస్, ఎస్ఈ వెంకటరావు, ఏసీపీ శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

WANTED

Wanted Lecturers for Physics, Chemistry and Maths

MS Narayana Jr. College
Karnamgari Junction, Ashok Nagar, Kakinada
Cont: 98858 72666

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE at KAKINADA
S.O.P. No.10 / 2025

Between:
1) Tatapudi Satyavathi
2) Paramati Nagamani Suseela
3) Pachipala Mani
4) Tantadi Sanjeeva Rani
5) Thatikonda Vijayakumar
6) Gabu Ammaji
7) Thatikonda Ananda Babu
8) Tangirala Bharathi ...Petitioners

and

Union Bank of India, Srinagar Branch, Bhanugudi Junction, Kakinada, rep. by its Branch Manager ...Respondent

పై నెంబరు SOPలో తాటికొండ సరోజిని గారు ది.13-02-2023వ తేదీన Intestateగా మరణించినారు. ఆమె యొక్క యూనియన్ బ్యాంక్ ఖాతా నెం.053113030000373లో ఫిక్స్‌డ్ డిపాజిట్ రూ.89,772/-లు మరియు సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ నెం.053110013000010లో రూ.17,063.36లు వెరశి మొత్తం రూ.1,06,835.36ను తన యొక్క వారసులైన పిటీషనర్స్ పేరున Succession Certificate ఇప్పించమని కోరుతూ పై శ్రీ కోర్టువారి ఎదుట పిటీషన్ దాఖలు చేసియున్నారు.

కావున సదరు SOP పిటీషన్‌లో ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరము ఉన్న యెడల ది.28-11-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి అభ్యంతరములు తెలియపర్చుకోవలెను.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

పసుపులేటి S.V.S. భూషణం
అడ్వకేట్, కాకినాడ, సెల్: 9948271983

మోసపోయి.. మోసాలు నేర్చి..

ఉద్యోగాల పేరిట డబ్బులు స్వాహా.. అంతర్రాష్ట్ర నిందితుడి అరెస్టు

న్యూస్‌టుడే, జగిత్యాల గ్రామీణం: తాను ఒకరి చేతిలో మోసపోయి రూ.లక్షల్లో పోగొట్టుకున్నాడు. వాటిని తిరిగి మోసంతోనే సంపాదించాలని నేరాల బాట పట్టాడు. ఇదే క్రమంలో పోలీసులకు చిక్కాడు. తెలంగాణలోని జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ శనివారం జిల్లాకేంద్రంలో విలేకరులకు కేసు వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు చెందిన డానియల్ కెవిన్ ఎడ్విన్(27) ఉపాధి కోసం దుబాయి వెళ్లేవాడు. అక్కడ ఉద్యోగం చేస్తూనే మరో కొలువు కోసం యత్నించాడు. ఈ క్రమంలో యూపీఐ ద్వారా దాదాపు రూ.24 లక్షలు చెల్లించి మోసపోయాడు. తాను పోగొట్టుకున్న డబ్బును ఇతరులను మోసగించడం ద్వారా సంపాదించాలని పథకం పన్నాడు. ఇన్‌స్టాలో 'దుబాయి తెలుగు జాబ్' పేజీలో చాలా మంది ఉద్యోగాల కోసం వెతుకుతారని తెలుసుకున్నాడు. అలాంటి వారి ఫోన్ నంబర్లు తీసుకొని ఎడ్విన్ వారిని సంప్రదించి, మంచి ఉద్యోగం ఉందని నమ్మించేవాడు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన అనుమాండ్ల నవీన్‌కు గత అక్టోబర్ 17న ఎడ్విన్ ఫోన్ చేశాడు. 'నేను కాకినాడ నుంచి మాట్లాడుతున్నా.. దుబాయిలో మంచి ఉద్యోగం ఉంది.. వీసా కోసం డబ్బు పంపించండి.. కంపెనీ నుంచి నటాషా అనే అమ్మాయి మీతో చాట్ చేస్తుంది..' అని నమ్మించాడు. అనంతరం తాను దుబాయిలో ఉపయోగించిన ఫోన్ నంబరుతో నటాషా పేరుతో నవీన్‌తో వాట్సాప్‌లో చాట్ చేశాడు. విడతల వారీగా యూపీఐ ద్వారా రూ.8.40 లక్షలు కాజేశాడు. ఉద్యోగం ఇప్పించకపోవడంతో బాధితుడు సారంగాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై గీత, జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ నిందితుడిని పట్టుకునేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. 'ఇంకా డబ్బులిస్తాను.. మా గ్రామానికి రండి' అంటూ నవీన్‌తో ఎడ్విన్‌కు ఫోన్ చేయించారు. నిజమేనని నమ్మిన నిందితుడు పెంబట్ల గ్రామానికి రాగా పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఈ మేరకు శనివారం ఎడ్విన్‌ను శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుడి నుంచి క్రెడిట్, డెబిట్ కార్డులు, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకొని, మూడు బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేసినట్లు చెప్పారు. ఏపీ, కేరళ, కర్ణాటక, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాలకు చెందిన అయిదుగురిని ఉద్యోగాల పేరిట ఎడ్విన్ మోసగించినట్లు పేర్కొన్నారు. నిందితుడిని పట్టుకునేందుకు కృషి చేసిన సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ, సారంగాపూర్, బీర్‌పూర్, సైబర్‌క్రైమ్ ఎస్సైలు గీత, రాజు, కృష్ణ, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

(c) eenadu

కూటమి ప్రభుత్వంలో పేదలకు సొంతిళ్లు: ఎమ్మెల్యే చినరాజప్ప

సామర్లకోట, న్యూస్‌టుడే: పేదల సొంతింటి కల నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చినరాజప్ప, డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి అన్నారు. శనివారం సామర్లకోటలోని రైతుభవన్‌లో పట్టణవాసులకు గృహ నిర్మాణ అనుమతి పత్రాలు పంపిణీ చేశారు. గృహ నిర్మాణ, పురపాలిక అధికారుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ పట్టణంలో 154 మంది లబ్ధిదారులకు ప్రభుత్వాలు ఒక్కొక్కరికి రూ. 2.50 లక్షల చొప్పున ఇస్తున్నాయన్నారు. మణికుమారి, శ్రీకాంత్, జగదీష్‌మోహన్, కుమారస్వామి, శ్రీనివాసు, జార్జిచక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

పంచాయతీ భూములు అన్యాక్రాంతం కానివ్వొద్దని వినతి

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఉపాధి హామీ పథకం పనులపై అధికారులు గ్రామసభలు నిర్వహించారు. వలసపాకలలో పంచాయతీ కార్యదర్శి వెంకటరత్నం ఆధ్వర్యంలో జరిగిన సభలో వివిధ పార్టీల నాయకులు గ్రామంలోని పంచాయతీకి చెందిన ఎనిమిది ఎకరాల భూములను కొందరు కార్పొరేట్ సంస్థకు స్వాధీనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అధికారులు ఆ భూములు అన్యాక్రాంతం కానివ్వొద్దని కోరారు. డంపింగ్‌యార్డు, ఉద్యానాలకు వినియోగించాలన్నారు. నాయకులు శ్రీనివాస్, రామకృష్ణ, శ్రీనివాసబాబు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలు గీశాం.. బాగున్నాయా..

సామర్లకోట: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు నో బ్యాగ్ డే దోహదపడుతోందని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోట కూర సాయిరామకృష్ణ పేర్కొన్నారు. శనివారం బచ్చు ఫౌండేషన్ పురపాలిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పద్మావతి, హరనాథ్, శివకుమార్, సుబ్రహ్మణ్యేశ్వరి పాల్గొన్నారు.

నేత్రాలు సంరక్షించుకోండి

కరప: దాతలు ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ప్రతిఒక్కరూ నేత్రాలను సంరక్షించుకోవాలని కరప మండల జనసేన పార్టీ అధ్యక్షుడు బండారు మురళి కోరారు. పెనుగుదురులో ఆయన ఆధ్వర్యంలో శనివారం వాసన్ కంటి ఆసుపత్రి వారు 130 మందికి కంటి పరీక్షలు చేశారు. గోవిందరాజులు, మాచరరావు, నానిబాబు పాల్గొన్నారు.

సైబర్ నేరస్థులకు చిక్కొద్దు..

పెద్దాపురం: దివిలిలోని బీఎస్ఆర్ కళాశాల ఆవరణలో శనివారం సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, రహదారి భద్రతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ విజయశంకర్ విద్యార్థులకు పైఅంశాలు వివరించి జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎస్సై వి.మౌనిక, కళాశాల సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యారు.

మహారాణి పేరిట.. పేదలకు సాయం

పెద్దాపురం: పెద్దాపురం మహారాణి 190వ వర్ధంతి కార్యక్రమం శనివారం పట్టణంలోని సత్రం ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప చేతుల మీదుగా పేదలకు వస్త్రదానం చేశారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. నాయకులు రాజాసూరిబాబురాజు, సత్యనారాయణ, ఈవో జగన్మోహన్‌శ్రీనివాస్, మట్టే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో కొలువు.. ఆటతో సులువు

– న్యూస్‌టుడే, రమణయ్యపేట

ప్రస్తుత పోటీ ప్రపంచంలో లక్ష్య సాధనకు చదువుతోపాటు క్రీడల్లో రాణించడమూ ముఖ్యమేనని నిపుణులు పేర్కొంటున్నారు. ఆ దిశగానే నిత్య సాధనతో కాకినాడ గ్రామీణ నియోజకవర్గానికి చెందిన పలువురు క్రీడాకారిణిలు రాణిస్తున్నారు. రైఫిల్ షూటింగ్, చదరంగం, వాలీబాల్, జూడో తదితరాల్లో సత్తా చాటుతూ జాతీయ స్థాయికి చేరారు.

గురిపెడితే గుర్తింపే..

పేరు : దాయం అక్షయ
ఊరు: కాకినాడ గ్రామీణం రమణయ్యపేట
చదువు: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం
ఎంచుకున్న క్రీడాంశం: రైఫిల్ షూటింగ్
ప్రతిభ: రాష్ట్ర స్థాయి పోటీల్లో మూడు రజత, ఒక కాంస్యం. నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో నాలుగు సార్లు మిక్స్‌డ్ డబుల్స్‌లో బంగారు పతకాలు.
ప్రస్తుతం: డిసెంబరు, జనవరి నెలల్లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు సాధన చేస్తోంది. రాష్ట్ర స్థాయి ర్యాంకింగ్ సీనియర్స్‌లో మొదటి స్థానంలో కొనసాగుతోంది.

పావు కదిపితే పతకమే..

పేరు: దేవిదేదీప్యశ్రీ
ఊరు: కాకినాడ
చదువు: 9వ తరగతి
అంశం : చదరంగం
ప్రతిభ: వరుసగా మూడుసార్లు ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి, 5 సార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంది. ఇటీవల గయలో జరిగిన జాతీయ ఎమెచ్యూర్ టోర్నమెంట్‌లో ఆరో స్థానంలో నిలిచింది. ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి పోటీలకు సాధన చేస్తోంది.
ప్రస్తుతం : తాతయ్య పరశురాం స్ఫూర్తితో మెలకువలు నేర్చుకుంటోంది. అంతర్జాతీయ గుర్తింపే లక్ష్యమంటోంది.

పట్టుపడితే.. ప్రత్యర్థి పడిపోవాల్సిందే..

పేరు: జి. పరమేశ్వరి
ఊరు: వాకలపూడి
చదువు: 9వ తరగతి
అంశం : జూడో
ప్రతిభ: అయిదు సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ఒక బంగారు, రెండు రజత, ఒక కాంస్య పతకం సాధించింది. ఇటీవల గుంటూరులో జరిగిన అసోసియేషన్ రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించింది. హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో జాతీయ పోటీల్లో పాల్గొంది.
ప్రస్తుతం: పీడీ శ్రీనివాసరావు, మాలినిల ప్రోత్సాహంతో నాలుగేళ్లుగా పాఠశాలలోనే జూడోలో శిక్షణ పొందుతోంది. భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధిస్తానని చెబుతోంది.

ఫలితం.. 'పది'లం కావాలని..

పిఠాపురం: పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ గ్రామీణ నియోజకవర్గాల్లో ఈ ఏడాది పదో తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించేందుకు విద్యాశాఖ అధికారులు కృషి చేస్తున్నారు. ఇప్పటికే వెనకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వచ్చే నెల నుంచి 100 రోజుల ప్రణాళిక అమలుకు చర్యలు చేపట్టారు. శుక్రవారం పరీక్షల షెడ్యూల్ విడుదల కావడంతో ఈ నెలాఖరుకు సిలబస్ పూర్తి చేసి, విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల్లో సందేహాల నివృత్తికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నారు.

మూడు నియోజకవర్గాల్లో ఇలా..

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
పిఠాపురం	29	1978
కొత్తపల్లి	12	915
గొల్లప్రోలు	12	942
పెద్దాపురం	33	1734
సామర్లకోట	31	1583
కాకినాడగ్రామీణం	54	2809

ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం..

పదో తరగతి విద్యార్థులకు కొన్ని పాఠశాలల్లో ఆగస్టు నెలాఖరు, మరికొన్ని చోట్ల అక్టోబరు నుంచే ప్రత్యేక తరగతులు ప్రారంభించాం. నిత్యం ఉదయం 8 నుంచి 9, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేస్తున్నాం. డిసెంబరు నుంచి 100 రోజుల ప్రణాళిక అమలు చేస్తాం. ఒత్తిడికి గురికాకుండా, ఆరోగ్యంగా ఉండేలా అవగాహన కల్పిస్తున్నాం. - శ్యాంబాబు, ఎంఈవో

రహదారి బాగవుతోంది..

ఈనాడు కథనానికి స్పందన

సర్పవరం: కాకినాడ-కత్తిపూడి జాతీయ రహదారికి సర్పవరం జంక్షన్ నుంచి తిమ్మాపురం అచ్చంపేట కూడలి వరకు శనివారం ర.భ.శాఖ అధికారులు మరమ్మతులు చేపట్టారు. భారీ గుంతల్లోంచి రాకపోకలు సాగించేందుకు వాహన చోదకులు నరకం చవిచూసేవారు. పడిపోయి గాయాలపాలయ్యేవారు. సమస్యపై పలు కథనాలు 'ఈనాడు'లో ప్రచురితమయ్యాయి. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం

అధికారులతో సమీక్షలో ఎమ్మెల్యే నానాజీ

సర్పవరం: కాకినాడ అర్బన్ డివిజన్లు, కాకినాడ గ్రామీణ, కరప మండలాల్లోని గ్రామాల్లో విద్యుత్తుపరంగా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే నానాజీ తెలిపారు. కాకినాడలోని విద్యుత్తుశాఖ కార్యాలయంలో శనివారం డీఈ ఉదయ్‌భాస్కర్ అధ్యక్షతన ఆయన విద్యుత్తు సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కూటమి నాయకులు గతంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యల్లో 50 పరిష్కరించడంపై హర్షం వ్యక్తం చేశారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

పెదపూడి సత్యసాయి సేవా కేంద్రంలో హోమం

గొల్లప్రోలు: గొల్లప్రోలు పట్టణంలోని సీతారామస్వామి దేవస్థానం(విష్ణాలయం)లో ఆదివారం ఉదయం జరగనున్న ధ్వజస్తంభ ప్రతిష్ఠకు సంబంధించిన పూజలు వైభవంగా ప్రారంభమయ్యాయి. శనివారం దంగేటివారి కుటుంబీకులు పాల్గొన్నారు.

సత్యసాయి శతజయంతి ఉత్సవాలు

పిఠాపురం: పిఠాపురం బొజ్జవారితోటలోని భగవాన్ శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు నిర్వహించారు. శనివారం వ్రతాలు వైభవంగా జరిగాయి. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. మాజీ ఎమ్మెల్యే వర్మ, తెదేపా నేతలు పాల్గొన్నారు.

ఘనంగా భగవద్గీత పారాయణ హోమం

పెదపూడి: పెదపూడి సత్యసాయి సేవా కేంద్రంలో శనివారం సత్యగాయత్రి, భగవద్గీత పారాయణ హోమం శనివారం ఘనంగా నిర్వహించారు. భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా బాబావారికి పూజలు చేశారు. బొడ్డు హరికృష్ణ పర్యవేక్షణలో భగవద్గీత పారాయణం చేశారు. సేవా కేంద్రం అధ్యక్షుడు యార్లగడ్డ గోవిందరాజులు, సాయి సేవకులు ఏర్పాట్లను పరిశీలించారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

వ్రతం ఆచరిస్తున్న మహిళలు

లోక్‌అదాలత్ ప్రాధాన్యం వివరించండి

పిఠాపురం: పిఠాపురం కోర్టులో డిసెంబరు 13న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌పై కక్షిదారులకు అవగాహన కల్పించాలని 12వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీహరి సూచించారు. శనివారం స్థానిక కోర్టులో పోలీసులు, ఎక్సైజ్‌శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. సివిల్, క్రిమినల్ కేసులతో కోర్టులచుట్టూ తిరిగేవారు రాజీ చేసుకునేలా న్యాయవాదులు, పోలీసులు కృషి చేయాలన్నారు. జడ్జిలు ఎం.బాబు, విజయరామేశ్వరి, వీవీ అపర్ణ, ఏపీపీ జగదీష్, సీఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు సూచనలిస్తున్న జడ్జి శ్రీహరి

గృహ నిర్మాణాలు అడ్డుకోవడం తగదు

కాజులూరు: గృహ నిర్మాణాలను అడ్డుకోవడం తగదని ఎమ్మార్పీఎస్ నాయకుడు మాతా సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గొల్లపాలెం శివాలయ స్థలంలో గతంలో 16 మందికి పట్టాలివ్వగా లబ్ధిదారులు గృహ నిర్మాణాలు ఏర్పాటు చేసుకోగా ఓ వ్యక్తి అడ్డుకుంటున్నారని శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇళ్ల నిర్మాణాలకు అడ్డుతగులుతున్న అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మాలధారులకు భిక్ష

సర్పవరం: సర్పవరం భావనారాయణస్వామి ఆలయంలో పుల జగన్నాయకులు ఆధ్వర్యంలో కమిటీ ప్రతినిధులు 60 రోజులపాటు ఆధ్యాత్మిక దీక్ష చేసిన అయ్యప్ప, భవానీ మాలధారులకు శనివారం భిక్ష ఏర్పాటు చేశారు. 13 ఏళ్లుగా భక్తులు, దాతల సహకారంతో శ్రీనివాసరావు, శ్రీరామచంద్రమూర్తి బృందం సేవలు అందిస్తోందని పేర్కొన్నారు.

శబరిమలకు స్వాముల పయనం

తాళ్లరేవు: మండలం నుంచి 200 మంది అయ్యప్పస్వాములు శనివారం శబరిమలకు పయనమయ్యారు. శేషసాయి ఆలయంలో గురుస్వామి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇరుముడులు ధరించారు.

భయ్యా.. భద్రంగా వెళ్లేదిలాగేనా..?

వాహన చోదకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని పలువురు పేర్కొంటున్నారు. ఈ చిత్రం చూడండి. శరప్రాణం బండికి తగిలింది.. మలుపులో ఎదుటి వాహనాలను పట్టించుకోకుండా చరవాణిలో మాట్లాడుతూ వెళ్తున్న తీరు విస్తుగొలుపుతోంది. ఇలా చేయడం తనతోపాటు ఇతరులకూ ప్రమాదమేనని చూసినవారంతా అనుకున్నారు. – సామర్లకోట, న్యూస్‌టుడే

విద్యుత్తు వృథా.. ఆపేది కదా..

కరప మండలం గురజనాపల్లిలోని పలు వీధుల్లో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతుండటంతో విలువైన విద్యుత్తు వృథా అవుతోందని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. నిర్వహణ సరిగా లేక పంచాయతీకి రూ. వేలల్లో బిల్లులు వస్తున్నాయని, అధికారులు స్పందించి నివారించాలని పలువురు కోరుతున్నారు. ఏఈ ఈశ్వర్‌ప్రసాద్ చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కరప

మైదానమా.. అలా లేదే..?

పురపాలిక కార్యాలయం వెనక ఉన్న ప్రాథమిక పాఠశాల తూర్పువైపు పిల్లలు ఆడుకోవడానికి స్థలం ఉంది. ఎవరూ పట్టించుకోకపోవడంతో పిచ్చి మొక్కలు గుబురుగా పెరిగి పాములు తిరుగుతున్నాయి. శుభ్రం చేయాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు. సిబ్బందిని కేటాయించి చర్యలు తీసుకుంటామని కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

అవీ ఇవీ అన్నీ

కట్టమూరులో గ్రామసభ

పెద్దాపురం: కట్టమూరు గ్రామ సచివాలయంలో శనివారం ఉపాధి హామీ పథకం గ్రామసభ సర్పంచి పుష్పరత్నం అధ్యక్షతన జరిగింది. కొత్త జాబ్‌కార్డుదారులకు పని కల్పించడానికి పనులు సిఫారసు చేశారు. సిబ్బంది శ్రీనివాస్, రామకృష్ణ, నాయకులు రాజేష్, దుర్గారావు, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ బోధన అందించాలి

పెదపూడి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉత్తమ బోధన అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో సత్యనారాయణ అన్నారు. శనివారం పెదపూడిలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు సులభ పద్ధతిలో బోధించాలని ఆయన సూచించారు.

నిర్లక్ష్యం సహించం

గొల్లప్రోలు: ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం సహించేది లేదని డీఆర్‌వో వెంకట్రావు సిబ్బందిని హెచ్చరించారు. శనివారం ఏకే మల్లవరంలో ధాన్యం కొనుగోళ్ల తీరుపై ఆరా తీశారు. సంబంధిత దస్త్రాలు పరిశీలించారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

తాళ్లరేవు: కొత్తకోరంగి జడ్పీ ఉన్నత పాఠశాలలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం జరిగింది. ఐసీడీఎస్ సీడీపీవో శ్రీదేవి ఆధ్వర్యంలో జిల్లాబాలల హక్కులు, బాల్య వివాహాలతో అనర్థాలపై ఆ విభాగం అధికారి చినబాబు శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా కోఆర్డినేటర్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ హాస్యాస్పదం: వర్మ

పిఠాపురం: పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్వహణను వ్యతిరేకిస్తూ వైకాపా నాయకులు సంతకాల సేకరణ చేపట్టడం హాస్యాస్పదంగా ఉందని మాజీ ఎమ్మెల్యే వర్మ అన్నారు. శనివారం పిఠాపురంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించడం తగదన్నారు. పిఠాపురంలో వెయ్యి మంది కూడా సంతకాలు చేయలేదని ఎద్దేవా చేశారు. నాయకులు సతీష్, సత్తిబాబు, ప్రకాష్, శ్రీను, రామకృష్ణ, ప్రసాద్ వెంట ఉన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి

గొల్లప్రోలు: మండలంలో ప్రజలంతా పంచాయతీలకు పన్నులు సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించాలని ఎంపీడీవో సలాట్ రాజు కోరారు. శనివారం తాటిపర్తి పంచాయతీ పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఉప ఎంపీడీవో కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వీధుల శుభ్రతపై దృష్టి

గొల్లప్రోలు: గొల్లప్రోలు నగర పంచాయతీలో వీధుల శుభ్రతపై దృష్టి సారించామని కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. శనివారం అన్నక్యాంటీన్ ప్రాంతం నుంచి బస్టాండు వరకు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేయించారు. తడి, పొడి, హానికర చెత్త గురించి వివరించారు. గృహస్థులు చెత్తను విభజించి సిబ్బందికి అందించాలని కోరారు.

చదువుతోనే బంగారు భవిష్యత్తు

విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

పిఠాపురం: చదువుకుంటేనే ప్రతి ఒక్కరికీ బంగారు భవిష్యత్తు ఉంటుందని కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ అన్నారు. శనివారం పిఠాపురం బీఎఆర్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చల్లా లక్ష్మి సమకూర్చిన విద్యాఅభ్యసన సామగ్రిని ఎంపీ విద్యార్థులకు అందించారు. ఎంపీ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. రామస్వామి, శ్యాంబాబు పాల్గొన్నారు.

టార్పాలిన్‌లు లేక యాతన

– న్యూస్‌టుడే, కరప

ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఉత్పత్తులకు రక్షణగా పనికొచ్చే టార్పాలిన్ల సరఫరా లేక రైతన్నలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోసిన వరి పంటను, ధాన్యాన్ని అకాల వర్షాల నుంచి కాపాడుకోవాలన్నా, పంట ఉత్పత్తుల్లో తేమ లేకుండా ఆరబెట్టుకోవాలన్నా.. రైతులకు టార్పాలిన్లు అవసరం. యాంత్రీకరణ పథకం కింద రైతులకు 50 శాతం రాయితీపై వాటిని ఇది వరకు అందించేవారు. గత వైకాపా పాలనలో ఈ పథకాన్ని నిలిపివేయడంతో వర్షాలు కురిసినప్పుడల్లా రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. తమ వద్దనున్న యూరియా, డీఏపీ తదితర పిండి సంచులను బరకాలుగా కుట్టుకుని వాటినే ధాన్యం రాశులపై పరుచుకుంటున్నారు. దీంతో అధిక వర్షాలకు భూమిపై పరిచిన ఈ బరకాలు, ప్లాస్టిక్ కవర్ల నాణ్యత లేకపోవడంతో ధాన్యం తడుస్తోంది. వ్యవసాయశాఖ నుంచి టార్పాలిన్ల సరఫరా లేకపోవడంతో చేతికి అందివచ్చిన పంట అకాల వర్షాలకు తడిసిపోతుండటంతో కర్షకులు ఆర్థికంగా నష్టపోవాల్సివస్తోంది.

కరపలో ధాన్యం రాశులపై బరకాలతో సరిపెట్టిన చిత్రం

ప్రైవేటుగా కొనాలంటే భారం..

ఒక్కో టార్పాలిన్ రూ.2500 వరకు ఉంటుంది. గతంలో 50 శాతం ప్రభుత్వం రాయితీ ఇవ్వగా.. మిగతాది అన్నదాతలు చెల్లించేవారు. కానీ ప్రస్తుతం ఆ అవకాశం లేకపోవడంతో అధిక ధర వెచ్చించి ప్రైవేటు వ్యాపారుల వద్ద కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో ఒక్కో టార్పాలిన్ ధర రూ.5 వేల వరకు ఉండటంతో రైతులపై అదనపు భారం పడుతోంది. కూటమి ప్రభుత్వం సన్న, చిన్నకారు రైతులకు ఎంతో ఉపయోగపడే టార్పాలిన్ల పంపిణీ పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని అన్నదాతలు కోరుతున్నారు. దీనిపై ఏవో సత్య మాట్లాడుతూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

WANTED
BOYS WARDENS
MOHAN HIGH SCHOOL
(Day & Residential)
Eswarnagar, KAKINADA - 5, A.P.
Cell: 99892 96555, 90002 50800
E-mail: mei.edu.in@gmail.com

WANTED
Wanted Lecturers for Physics, Chemistry and Maths
MS Narayana Jr. College
Karnamgari Junction, Ashok Nagar, Kakinada
Cont: 98858 72666

దేవాదాయ ధర్మదాయశాఖ
శ్రీ పైండా వెంకన్న రామకృష్ణయ్య ద్వాదశి ధర్మమ్స్
కాకినాడ నగరం, కాకినాడ మండలం
లీజుకు టెండరు మరియు బహిరంగ వేలం పాట
కాకినాడ జిల్లా, కాకినాడ నగరంలో గల శ్రీ పైండా వెంకన్న రామకృష్ణయ్య ద్వాదశి ధర్మమ్స్ [illegible] గాను, ది.6-12-25వ తేదిన శనివారం ఉదయం 11.00 గం॥లకు శ్రీ తనిఖీదారు, దేవాదాయ ధర్మదాయశాఖ, కాకినాడ వారి సమక్షములో సర్పవరం గ్రామంలో గల కళ్యాణ మండపముగా పిలువబడే రేకుల షెడ్డులో లీజుకి టెండరు మరియు బహిరంగ వేలం పాట నిర్వహించబడును.

గ్రామం	మండలం	డోర్ నెం.	ధరావత్తు
సర్పవరం	కాకినాడ రూరల్	1-41	50,000/-

పాట షరతులు: శ్రీ పైండా అండాళ్లమ్మ కాలేజీలో గల సదరు సంస్థ కార్యాలయమునకు వచ్చి తెలుసుకొనవలెను.
కాకినాడ 22-11-25 — శ్రీ పైండా సుబ్రహ్మణ్య జగన్నాథ సత్యప్రసాద్, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం
దేవదాయ ధర్మదాయ శాఖ, చొల్లంగి
టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రకటన
కాకినాడ జిల్లా, తాళ్లరేవు మండలం చొల్లంగి గ్రామములో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము తాలూకు తాళ్లరేవు మండలం చొల్లంగి గ్రామములో గల ఈ దిగువ పట్టికలో తెలియపర్చిన పల్లం భూమికి 2025 - 26 సం॥లో దాళ్వా పంట వరకూ మాత్రమే అనగా ది.30-04-2026 వరకూ వ్యవసాయ భూములను సాగుచేసే కౌలు హక్కునకు టెండర్ కమ్ బహిరంగ వేలం పాట దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షమున ది.06-12-2025 ఉదయం 10 గం॥లకు నిర్వహించబడును. కావున ఆసక్తి గల వారు వేలం పాట షరతుల వివరములు తెలుసుకొనదలచినవారు దేవస్థానం యొక్క కార్యాలయం పని చేయు వేళలలో సంప్రదించవలెను.

క్రమ. సంఖ్య	భూమి ఉన్న గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం	ధరావత్తు	లీజు కాలము	బహిరంగ వేలం జరుగు ప్రదేశం
1.	చొల్లంగి గ్రామం తాళ్లరేవు మండలం	28/2	య-సెంట్లు 11 -24	25,000/-	2025-26 సం॥లో దాళ్వా పంట వరకూ మాత్రమే అనగా 30-04-2026 వరకూ మాత్రమే	చొల్లంగి గ్రామములో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద

చొల్లంగి తేది : 22-11-2025 — సం/- జి.శివబాబు సింగిల్ ట్రస్టీ, సెల్: 8639615148, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం,చొల్లంగి

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME బ్రాంచ్ - కాకినాడ, 1వ ఫ్లోర్, [illegible] కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533001.
చర / స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన
[illegible] నమూనా: 09-12-2025, సా.04.00 వరకు
[illegible] ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002లోని చట్టం 54) క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారు దిగువ షెడ్యూల్‌లో తెలిపిన చర/స్థిర ఆస్తులు, "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అనే ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించినారు. ఆసక్తి గల కొనుగోలు దారులు వెబ్ పోర్టల్ https://baanknet.com/eauction-psb లో తెలిపిన సదరు ఆస్తులు ఇ-వేలం నియమ, నిబంధనలను అనుసరించవలెను. ఆసక్తి గల కొనుగోలుదారులు సంబంధిత అధికృత అధికారి గారి ముందస్తు అనుమతితో ఆస్తిని బ్యాంకు పని దినములలో పరీక్షించుకోవచ్చు.
ఋణగ్రహీతలు: మెస్సర్స్ శివ ట్రేడింగ్ కంపెనీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : కోరకుప్పు సత్య శివ కోటి, డి.నెం.3-2, కాపుల వీధి, గోర్స గ్రామం, యు. కొత్తపల్లి మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533450. శ్రీ కోరకుప్పు సత్య శివ కోటి, డి.నెం.3-2, కాపుల వీధి, గోర్స గ్రామం, యు. కొత్తపల్లి మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533450. హామీదారులు: శ్రీ బొజ్జా వెంకటేశ్వరరావు, తండ్రి : కృష్ణమూర్తి, డి.నెం.4-3-40, బొజ్జావారి తోట, పిఠాపురం టౌన్, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533450. శ్రీమతి కోరకుప్పు దుర్గా దేవి, భర్త : సత్య శివ కోటి, డి.నెం.3-2, కాపుల వీధి, గోర్స గ్రామం, యు. కొత్తపల్లి మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533450.
బకాయి మొత్తం: తేదీ.22-02-2025 నాటికి రూ.84,57,563/- (అక్షరాల ఎనభై నాలుగు లక్షల యాభై ఏడు వేల ఐదు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు వ్యయాలు, కాస్ట్స్, ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు:
ఐటమ్ నెం.1: తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం మరియు పిఠాపురం సబ్ రిజిస్ట్రీ, పిఠాపురం మున్సిపాలిటీ, జమ్ములపల్లి గ్రామ పంచాయితీ, వీర రాఘవపురం గ్రామం, ఖాతా నెం.406 మరియు ఆర్.ఎస్.నెం.319 లోని ఎ.0.50 సెంట్లు లేదా 0.200 హెక్టార్లు లేదా 2420 చ॥గ॥లు విస్తీర్ణం గల కమర్షియల్ ప్లాటు యావత్తు ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3884, తేది.30.12.1995 ప్రకారం శ్రీ బొజ్జా వెంకటేశ్వరరావు, తండ్రి : కృష్ణమూర్తి గారి పేరున కలదు. 2420 చ॥గ॥లు లేదా 50 సెంట్లు విస్తీర్ణంకు హద్దులు (సేల్ డీడ్స్ ప్రకారం): తూర్పు : రోడ్డు (పిఠాపురం నుండి రాపర్తికి పోవు షార్ట్‌కట్ రోడ్డు), పడమర: కొల్లెజి రాజు గారి భూమి, దక్షిణం : జెట్టి సీతాయమ్మ గారి భూమి, ఉత్తరం : బొజ్జా కృష్ణమూర్తి గారు అమ్మిన ఇదే నెంబర్‌లోని అన్నీ ఈజిమెంట్స్ హక్కులతో గల భూమి.
ఐటమ్ నెం.2: తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం మరియు పిఠాపురం సబ్ రిజిస్ట్రీ, పిఠాపురం మున్సిపాలిటీ, జమ్ములపల్లి గ్రామ పంచాయితీ, వీర రాఘవపురం గ్రామం, ఖాతా నెం.246 మరియు ఆర్.ఎస్.నెం.319 లోని ఎ.0.50 సెంట్లు లేదా 0.200 హెక్టార్లు లేదా 2420 చ॥గ॥లు విస్తీర్ణం గల కమర్షియల్ ప్లాటు యావత్తు ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.12387, తేది.21.12.2022 ప్రకారం శ్రీమతి కోరకుప్పు దుర్గా దేవి, భర్త : సత్య శివ కోటి గారి పేరున కలదు. 2420 చ॥గ॥లు లేదా 50 సెంట్లు విస్తీర్ణంకు హద్దులు (సేల్ డీడ్స్ ప్రకారం): తూర్పు : రోడ్డు (పిఠాపురం నుండి రాపర్తికి పోవు షార్ట్‌కట్ రోడ్డు), పడమర: కొల్లెజి రాజు గారి భూమి, దక్షిణం : బొజ్జా వెంకటేశ్వరరావు గారి భూమి, ఉత్తరం : బొజ్జా కృష్ణమూర్తి గారు అమ్మిన అన్నీ ఈజిమెంట్స్ హక్కులతో గల భూమి.
పైన తెలిపిన రెండు ఐటమ్‌ల మొత్తం విస్తీర్ణం 4840 చ॥గ॥ల ఓపెన్ కమర్షియల్ భూమి.
రిజర్వు ధర: రూ.99,10,350/- ధరావత్తు: రూ.9,91,035/-
బిడ్డు పెంపుదల మొత్తం రూ: 50,000/-
ఇ-వేలం తేదీ & సమయం: 10-12-2025 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు
అత్యధిక బిడ్డరునకు ఆస్తి అమ్మకం గురించి అధికృత అధికారి వారు నిర్ధారణచేయుదురు. విజేత అయిన బిడ్డరు యొక్క ధరావత్తు (ఇఎమ్‌డి) సొమ్మును అమ్మకం విలువలో భాగంగా ఉంచెదరు. విజేత కాని బిడ్డరు ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లించదెరు. సదరు ధరావత్తు పై ఏ విధమైన వడ్డీ చెల్లించబడదు. అధీకృత అధికారిచే బిడ్డుధర అంగీకరించబడిన 24 గంటల లోపుగా ముందుగా చెల్లించిన బయానా సర్దుబాటుతో విజయము పొందిన బిడ్డరు అమ్మకపు ధరలో 25% ను వెంటనే జమ చేయవలెను. మరియు మిగిలిన 75% అమ్మకము ధరను అమ్మకపు తేదీ నుండి 15వ దినమున లేక ముందుగా లేదా అధీకృత అధికారి నిర్ణయం మేరకు వ్రాతపూర్వకముగా విస్తరించబడిన అట్టి కాలములోపుగా చెల్లించవలెను. విజయము పొందిన బిడ్డరు చెల్లింపులో విఫలమైనచో ఆఫరుద్వారా ఇంతకు ముందుగా ధరావత్తు చేసిన మొత్తము స్వాధీనము చేసుకొనబడును మరియు ఆస్తి తిరిగి వేలము వేయబడును ఆస్తి/మొత్తమునకు సంబంధించి విఫలుడైన ఋణగ్రహీతకు ఎట్టి క్లెయిము/హక్కు ఉండబోదు.
హెచ్చు ఆఫర్‌ను అంగీకరించుటకు బ్యాంక్ వారు కట్టుబడి ఉండరు మరియు ఎలాంటి కారణములు చూపకుండా ఏ ఒక్క లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు లేదా రద్దుచేయుటకు బ్యాంక్ వారికి హక్కు కలిగి ఉన్నది.
బిడ్డర్లు అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు ఇ-వేలం పోర్టల్ https://baanknet.com/eauction-psb మరియు రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి https://baanknet.com/eauction-psb/bidder-registration మరియు టోల్ ఫ్రీ ఫోన్ నెం.: + 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి మరియు ఈ ఆస్తికి చెందిన విచారణకు అధీకృత అధికారి (ఎజిఎమ్) : శ్రీ పి. రాజశేఖర్, ఫోన్ నెం.89858 47785, ఇ-మెయిల్ ఐడి : sbi.04248@sbi.co.in (లేదా) బ్యాంక్ అప్రూవ్డ్ రిజల్యూషన్ ఏజెన్సీ: మెస్సర్స్ రత్నం సర్వీసెస్ : 9885885881 & 9397867899 వారిని బ్యాంకు పనిదినములలో సంప్రదించవచ్చును.
గమనిక : ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు ఐదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టాటుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.
తేది : 21-11-2025, ప్రదేశం : కాకినాడ — సం/-అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ద్వితీయ వార్షికోత్సవ శుభాకాంక్షలు ఆకుల శివరాజు
శివ ట్రేడర్స్
న్యూ కార్ స్పేర్ పార్ట్స్, డిస్పోజిబుల్ (ఉపయోగించిన కారు యొక్క విడి భాగాలు) అందుబాటులో ధరలలో అమ్మబడును
TOYOTA MARUTI SUZUKI HYUNDAI HONDA
3-16బి-1, పోస్టల్ కాలనీ, రెవెన్యూ వార్డ్ నెం-6, కాకినాడ 96663 27444, 94941 96125

10 వ వర్ధంతి

నీవు లేని లోటు తీరనిది. నీవు భౌతికంగా మా మధ్య లేకపోయినా, మా అందరి హృదయాలలో ఎల్లప్పుడూ మెదులుతూనే ఉంటావు. శోకతప్త హృదయపూర్వక ఘన నివాళులు అర్పిస్తూ... నీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ.శే. మంగం వరలక్ష్మి (చిట్టిపాప)
మంజేరు, కాజులూరు మండలం, కాకినాడ జిల్లా
జననం: 02-08-1967 మరణం: 23-11-2015
భర్త: మంగం సుబ్బారావు
కుమారులు: మంగం వెంకటరమణ ప్రసాద్, మంగం సూర్యప్రకాష్‌రావు
కోడళ్లు: మంగం తేజాకుమారి, మంగం క్రాంతిసూర్య
మనుమడు: మంగం శ్రీయన్ (కన్న) మరియు కుటుంబసభ్యులు
సెల్: 93508 04023, 98711 14023, 99535 30897

ఈ-కేవైసీ పై అవగాహన

తొండంగి, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఈ-కేవైసీ తప్పనిసరని డిప్యూటీ ఎంపీడీవో మూర్తి అన్నారు. శనివారం గ్రామాల్లో ఉపాధి హామీ గ్రామసభలు నిర్వహించారు. అధికారులు ఈ-కేవైసీ గురించి కూలీలకు అవగాహన కల్పించారు.

లింగంపర్తి పాఠశాలకు పీఎంశ్రీ నిధులు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: మండలంలోని లింగంపర్తిలో జడ్పీ ఉన్నత పాఠశాలకు పీఎంశ్రీ పథకంలో రూ.60 లక్షలు విడుదలయ్యాయి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. నిధులతో గ్రంథాలయం, రసాయన ప్రయోగశాలలు తదితర సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. ప్రభుత్వ ఆధీనంలోని పాఠశాలలకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలోనే ఈ సొమ్ము మంజూరైంది.

తుని

• తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

కేపీపురంలో కంటి వైద్య శిబిరం

తొండంగి, న్యూస్‌టుడే: కేపీపురంలో శనివారం తెదేపా ఆధ్వర్యంలో ఉచిత నేత్ర శిబిరాన్ని నిర్వహించారు. 65 మందికి కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యులు పరీక్షలు చేసి మందులు అందజేశారు. పలువురికి శస్త్ర చికిత్సలు అవసరమని సూచించారు. నాయకులు కాలిబోయిన చంద్రరావు, చొక్కా అప్పారావు, మని మెల నాగేశ్వరరావు, చొక్కా అప్పారావు పాల్గొన్నారు.

నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఇప్పటికీ అసంపూర్ణమే..!

న్యూస్‌టుడే-ప్రత్తిపాడు, ఏలేశ్వరం

ఒమ్మంగిలో పాఠశాలలో ప్లాస్టరింగ్ చేయని భవనం

నాడు-నేడు పనులు ఇప్పటికీ బడి వాకిట్లో అసంపూర్ణంగానే ఉన్నాయి. గత ప్రభుత్వం గొప్పగా చెప్పుకున్న ఈ పనులను సకాలంలో పూర్తి చేయకపోవడంతో అవస్థలు తప్పడం లేదు. నియోజకవర్గంలోని 60 పాఠశాలల్లో ఈ పరిస్థితి ఉంది. స్లాబ్ వేసి వదిలేసినవి, ప్లాస్టరింగ్ చేయని గోడలు, నిర్మాణ సామగ్రి ఆవరణలో ఉన్నవి గత నాలుగేళ్లుగా విద్యార్థులకు ఇబ్బందిగా ఉన్నాయి. పనులు జరిగిన పాఠశాలల్లో ప్రహరీలు పూర్తికాకపోవడంతో భద్రత కరవైంది. ప్రత్తిపాడు మండలంలోని పెదశంకర్లపూడిలో ఈ పరిస్థితి కనిపిస్తుంది. ఒమ్మంగితో సహా పలుచోట్ల ప్లాస్టరింగ్ చేయని గోడలు నాచు కడుతున్నాయి. తరగతి గదికి రూ.12 లక్షల చొప్పున కేటాయించారు. పనులు కీలక దశల్లో బిల్లులు మంజూరు కాకపోవడంతో సమస్యలు ఎదురయ్యాయి. అసంపూర్తి పనుల వల్ల మైదానాలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. అరకొర నిర్మాణాలను పూర్తి చేయించడానికి ఎస్ఎస్ఏ ఇటీవలే ప్రతిపాదనలు సేకరించింది. మండలానికి రూ.1.5 కోట్లు నుంచి రూ.3 కోట్లు వరకు అవసరం అవుతాయని విద్యాశాఖాధికారులు పేర్కొన్నారు.

మరమ్మతులు.. కొత్త రహదారులు

ఏడాదిన్నరలో రూ.4 కోట్ల పనులు పూర్తి

ముఖాముఖి

గండేపల్లి, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ పాలనలోని లోపాలతో పనుల్లో భాగంగా అత్యవసరమైన చోట్ల మరమ్మతులను చక్కదిద్దుతూ వాహనదారులు, ప్రయాణికులకు ప్రజల సురక్షిత ప్రయాణాన్ని అందించేందుకు ర.భ.శాఖ అధికారులు కృషి చేస్తున్నారు. ప్రయోజనాల దృష్ట్యా నూతన రోడ్లను నిర్మిస్తున్నారు. ప్రస్తుత జగ్గంపేట నియోజకవర్గంలోని జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి మండలాల్లో ర.భ. పనులపై 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో జేఈ సాయికిరణ్ తెలిపిన వివరాలివీ..

ర.భ.శాఖ జేఈ సాయికిరణ్

? ప్రస్తుత జనాభా అవసరాలకు అనుగుణంగా రోడ్ల విస్తరణ..

✓: నియోజకవర్గంలో ఎప్పుడూ కళాశాల విద్యార్థులు, పర్యాటకులు ఉన్న రోడ్డు కాట్రావులపల్లి నుంచి రామేశ్వరం పేట వెళ్లే సింగిల్ రోడ్డు. దీన్ని డబుల్ రోడ్డు చేసేందుకు రూ.8 కోట్లు అంచనాలు ఉన్నతాధికారులకు పంపించాం.

? వైకాపా హయాంలో ర.భ. రోడ్లకు నియోజకవర్గంలో ఎంత ఖర్చు చేశారు?

✓: గత పాలనలో నియోజకవర్గంలో రోడ్లు, మరమ్మతులకు రూ.5 కోట్లు పనులు మాత్రమే జరిగాయి.

ప్రశ్న: ఏడాదిన్నర వ్యవధిలో వేసిన ముఖ్యమైన రోడ్లు..?

సమాధానం: జగ్గంపేట మండలం రామవరం నుంచి ఇర్రిపాక వెళ్లే రోడ్డు ఏళ్లుగా అధ్వానంగా ఉంది. రూ.80లక్షల నిధులతో ఈ రోడ్డును ఎత్తుచేసి శాశ్వత పరిష్కారంగా 300 మీటర్లు సీసీ రోడ్డును వేశాం. ప్రస్తుతం కాలువలు నిర్మించనున్నాం.

ప్రశ్న: కూటమి ప్రభుత్వం వచ్చాక జరిగిన పనులు..

సమాధానం: కూటమి ప్రభుత్వం రాగానే రూ.2 కోట్లతో సామర్లకోట నుంచి గోకవరం రోడ్డు, తాళ్లూరు నుంచి యల్లమిల్లి, జడ్.రాగంపేట నుంచి నాయకంపల్లి, గండేపల్లి నుంచి సింగరంపాలెం వెళ్లే రోడ్ల మరమ్మతులు చేపట్టాం. ● గండేపల్లి మండలం సూరంపాలెం పీహెచ్‌సీని రూ.40 లక్షలతో ప్రారంభించాం.

నియోజకవర్గంలో ఇలా..	పూర్తయిన పనులు:30 కి.మీ.	విలువ: రూ.4 కోట్లు	పూర్తిచేయాల్సినవి : 37 కి.మీ.	కావల్సిన నిధులు: రూ.15 కోట్లు

ఏలేశ్వరంలో నేడు భగవద్గీత పోటీలు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : ఏలేశ్వరంలో ఆదివారం భగవద్గీత పోటీలు నిర్వహిస్తున్నామని వీహెచ్‌పీ ప్రధాన కార్యదర్శి కటకం కిరిటీ చెప్పారు. పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఉదయం 9 నుంచి ఏలేశ్వరం ప్రఖండ స్థాయిలో ఈ పోటీలు ఏర్పాటుచేశామన్నారు. ఇక్కడి విజేతలు రాజమహేంద్రవరంలో త్వరలో జరిగే జిల్లాస్థాయి విభాగానికి ఎంపికవుతారన్నారు. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం ప్రతిభావంతులకు ప్రశంసాపత్రాలు, విలువైన బహుమతులు అందిస్తామన్నారు. ఇప్పటికే గ్రామగ్రామాన విస్తృత ప్రచారం చేశామన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా అందరూ పాల్గొనవచ్చునని ప్రతినిధులు పేర్కొన్నారు.

బుచ్చిసీతాయమ్మ సేవలు మరువలేనివి: ఎమ్మెల్యే

శంఖవరం, న్యూస్‌టుడే: రాజా వత్సవాయి బుచ్చిసీతాయమ్మ రాణి బహద్దర్ సేవలు మరువలేనివని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. కత్తిపూడిలో మహారాణి వర్ధంతి సభను సత్రం ఛైర్మన్ సోమరౌతు చంద్రమౌళి అధ్యక్షతన కార్యనిర్వహణాధికారి యర్రా వెంకటేశ్వరరావు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. బాటసారులకు వసతి, భోజన సౌకర్యాలు కల్పించేందుకు సత్రం ఏర్పాటు చేసి ఆమె ఈ ప్రాంత అన్నపూర్ణగా పేరుగాంచిందని ఎమ్మెల్యే అన్నారు. రౌతులపూడి, శంఖవరం, పెదమల్లాపురం ప్రభుత్వ ఆసుపత్రిల్లో ప్రతి నెల పరీక్షలకు వచ్చే గర్భిణులకు పోషకాహారం, భోజనం సత్రం ద్వారా అందించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. మహారాణి సేవలు స్మరిస్తూ ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వస్త్రదానం, అన్నదానాన్ని కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కూటమి నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్, వెన్నా శివ, బద్ది రామారావు, పర్వత సురేష్, ఇటంశెట్టి భాస్కరబాబు, కీర్తి సుభాష్ సత్రం పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిసీతాయమ్మ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

మహారాణి పేరిట.. పేదలకు సాయం

పెద్దాపురం: పెద్దాపురం మహారాణి 190వ వర్ధంతి కార్యక్రమం శనివారం పట్టణంలోని సత్రం ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప చేతుల మీదుగా పేదలకు వస్త్రదానం చేశారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. నాయకులు రాజాసూరిబాబురాజు, సత్యనారాయణ, ఈవో జగన్మోహన్‌శ్రీనివాస్, మట్టే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా జాబితా సరిచేయాలి

శంఖవరం, న్యూస్‌టుడే: తప్పులు లేని సమగ్ర ఓటరు జాబితా సరిచేయాలని తహసీల్దార్ తాతారావు సిబ్బందికి సూచించారు. శంఖవరం తహసీల్దారు కార్యాలయంలో ఎన్నికల పర్యవేక్షకులు, బూత్‌స్థాయి అధికారులకు ఆయన శనివారం సమావేశం నిర్వహించారు. ఇంటింటి తనిఖీ, ఓటర్ల చేర్పులు, మృతుల పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

కొత్త జాబ్‌కార్డుల కోసం వినతి

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకంలోని బోగస్‌జాబ్‌కార్డుల తొలగింపునకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు తుని మండల పరిధిలోని 23 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి తొలగించనున్న జాబ్‌కార్డుదారుల పేర్లను వినిపించి అభ్యంతరాలు స్వీకరించారు. అయితే ఈ సభలో కొత్తగా మరో 200 మంది తమకు జాబ్‌కార్డులు మంజూరు చేయాలని వినతులు అందించారు. మండల పరిధిలోని సుమారు 5 వేలమంది కూలీల పేర్లను తొలగించనున్నామని ఎంపీడీవో సాయినవీన్ తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో మరిడయ్య, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదాతలకు అందుబాటులో ఉండాలి: ఎమ్మెల్యే

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులు సాగులో అవలంబించాల్సిన విధానాలపై సూచనలు చేస్తూ అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. రావులమ్మనగర్‌లో క్యాంపు కార్యాలయంలో 'రైతన్న నీకోసం'లో భాగంగా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 24నుంచి 29 వరకు అన్ని గ్రామాల్లో పర్యటించి రైతులు అవలంబిస్తున్న విధానాలను తెలుసుకుని ఉన్నతాధికారికి నివేదించే ప్రణాళిక తయారుచేయాలన్నారు. వ్యవసాయ సహాయ సంచాలకులు దైవకుమార్, శ్రీనివాస్, శశిబిందు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా గౌరమ్మ సంబరాలు

తుని పట్టణం, న్యూస్‌టుడే: పల్లపువీధిలో ఉన్న శ్రీగౌరీశంకర సమేత వీరభద్రస్వామి వారి ఆలయం నుంచి పురవీధుల్లో గౌరమ్మ సంబరాలు శనివారం జరిగాయి. దేవాంగుల ఆధ్వర్యంలో వందేళ్ల నుంచి ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని కమిటీ అధ్యక్షుడు జాన గౌరీశంకర్ తెలిపారు. విచిత్ర వేషధారణ, నృత్యాలు ఇతర అంశాలు ఆకట్టుకున్నాయి. భక్తులు అమ్మవారికి సారె సమర్పించారు.

తుని: గౌరీశంకరులను ఊరేగిస్తున్న భక్తులు

కిర్లంపూడి: జగపతినగరంలో గౌరీదేవి ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. అమ్మవారిని ఎమ్మెల్యే నెహ్రూ దర్శించుకుని పూజలు చేశారు. రామచంద్రపురంలో వల్లీదేవిసేన సమేత షణ్ముఖసుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి షష్ఠివేడుకలు శనివారం ప్రారంభించారు. పూజా కార్యక్రమాల్లో జనసేన ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ సర్పంచి సాయి గుణశేఖర్ పాల్గొన్నారు.

సాయినాథుని విగ్రహ ప్రతిష్ఠ

ఏలేశ్వరం: షిర్డీ నగర్‌లో విశ్రాంత రెవెన్యూ అధికారి కోరాడ అప్పలస్వామి ఆర్థిక సహకారంతో ఏర్పాటైన సాయినాథుని విగ్రహ ప్రతిష్ఠ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

అన్నవరం: సత్యదేవుని ప్రాకారసేవ శనివారం ఘనంగా జరిగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను తిరుచ్చీపై ఆశీనులను చేసి ఆలయ ప్రాకారం చుట్టూ ఊరేగించారు.

ఏలేశ్వరంలో సాయి విగ్రహం

జగపతినగరం గౌరీదేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే నెహ్రూ

యర్రవరంలో వాహనాల తనిఖీ

ఏలేశ్వరం: యర్రవరంలో శనివారం రాత్రి సీఐ బి.సూర్యఅప్పారావు వాహన తనిఖీలు చేపట్టారు. రికార్డులు పరిశీలించి, నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారికి అపరాధరుసుం విధించారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇచ్చే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ విధిగా శిరస్త్రాణం ధరించాల్సిందేనన్నారు. వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ఏలేశ్వరం: సిరిపురంలో జనసేన నాయకురాలు బార్లపూడి క్రాంతి శనివారం పర్యటించారు. వజ్రంగి సింగరాజు, బూరా సత్తిబాబు ఇటీవల జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో గాయపడ్డారు. రెండు కుటుంబాలను క్రాంతి పరామర్శించి రూ.5 వేల వంతున ఆర్థిక సాయాన్ని అందించారు. స్థానిక నాయకులు దొడ్డి శ్రీనివాస్, దుర్గాప్రకాష్, వజ్రంగి శ్రీను ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

ఉ॥ 10 - మ॥ 1

పూడిక తీయించరూ..!

సమస్య: కృష్ణాపురంలో పంచాయతీ కార్యాలయం పక్కనే ఉన్న మురుగు కాలువలు పూడికతో నిండి ఉన్నాయి. - **లచ్చారావు, గ్రామస్థుడు**

సమాధానం: పంచాయతీ సిబ్బందికి తెలియజేసి కాలువల్లో పూడిక తీయించి సమస్య పరిష్కరిస్తాం.
- **సురేష్, పంచాయతీ కార్యదర్శి**
– న్యూస్‌టుడే, తొండంగి

రోడ్డుపైన మురుగు..

తుని గ్రామీణ మండలంలోని హెచ్.కొత్తూరు బీసీ కాలనీలో రోడ్డుపై మురుగు నీరు పేరుకుపోవడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. కాలనీలోని కొన్ని వీధుల్లో మురుగుకాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో మురుగునీరు నిల్వఉండి దోమలు వ్యాప్తి చెందడంతో తరచు అనారోగ్యానికి గురవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి కనీసం తాత్కాలికంగా కచ్చాకాలువలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తుని గ్రామీణం

పట్టు జారితే ప్రమాదమే ?

బెండపూడి-అన్నవరం హైవేపై శనివారం ఓ ఆటోలో ప్రయాణికులు ప్రమాదకరంగా ప్రయాణిస్తూ కనిపించారు. వాహనాలపై వేలాడి ప్రయాణిస్తూ ప్రమాదాల బారిన పడిన ఘటనలు రోజూ ఏదో ఒకచోట జరుగుతున్నా వాహనచోదకులు, ప్రయాణికుల్లో మార్పు రావడం లేదు. ఆటో వెనుక ఇలా కిక్కిరిసి కూర్చుని ముందుకు సాగుతున్నారు. ఏ మాత్రం పట్టు జారినా ప్రమాదమే. – న్యూస్‌టుడే, తొండంగి

సంచుల శబ్దం.. పంటకు మేలు

వరి పంట రైతు చేతికందొచ్చే సమయం వచ్చింది. ప్రస్తుతం మండల వ్యాప్తంగా వరి పంట గింజ దశకు చేరుకుని మరో నెల రోజుల్లో కోతలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ సమయంలో పక్షులు పంట పై వాలి గింజలను ఆరగిస్తున్నాయి. దీంతో పంటకు స్వల్పంగా నష్టం వాటిలే ఆస్కారం ఉంది. పక్షుల నుంచి రక్షణగా కృష్ణాపురం సమీప పొలాల్లో రైతులు కర్రలు పాతి ప్లాస్టిక్ సంచులను కట్టారు. గాలికి ఆసంచులనుంచి శబ్దం రావడంతో పక్షులు పంటపై వాలడం లేదని రైతులు చెబుతున్నారు. –న్యూస్‌టుడే, తొండంగి

గుంతలు పూడ్చారు..

ఈనాడు కథనానికి స్పందన

జె.కొత్తూరు శివారు శ్మశానవాటిక సమీపంలో ర.భ. రహదారిపై ఏర్పడిన భారీ గుంతలను పూడ్చే పనులు చేపట్టారు. కాకినాడ- భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారిపై రోజూ వేల వాహనాలు తిరుగుతున్నాయి. పలుమార్లు ఈనాడులో కథనాలు ప్రచురితమయ్యాయి. దీనిపై స్పందించిన ర.భ.అధికారులు గుంతలను పూడ్చే చర్యలు చేపట్టారు. దీంతో వాహనచోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

ఫ్రెషర్స్‌డే.. రోజంతా సందడే

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శనివారం రోజంతా ఉత్సాహంగా గడిపారు. ప్రిన్సిపల్ సునీత ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు, మరోవైపు సాంప్రదాయబద్ధంగా కార్తిక వన సమారాధన జరిగాయి. ప్రకృతి నీడలో నేలపై కూర్చుని అరటి ఆకుల్లో భోజనాలు చేశారు. ప్లాస్టిక్‌కి దూరంగా ఉండాలనే లక్ష్యంతో ఏర్పాట్లుచేశామని ఎన్ఎస్ఎస్ పీవో ప్రగడ ప్రయోగమూర్తి అన్నారు. కొత్తగా ప్రవేశాలు పొందిన విద్యార్థులను ఆహ్వానించే కార్యక్రమం వేడుకగా జరిగింది. యువతీయువకులు కేరింతలు, ఆటపాటలతో సందడి చేశారు. పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఎన్ఎస్ఎస్ పీవో ప్రగడ ప్రయోగమూర్తి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

విజేతకు బహుమతి అందిస్తున్న ఏలేశ్వరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్

కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ధర్నా

తుని, రౌతులపూడి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ (కార్మిక చట్టాలు)లను వ్యతిరేకిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. పట్టణంలోని జీఎన్‌టీరోడ్డులో తహసీల్దార్ కార్యాలయం వద్ద శనివారం ఆయా చట్టాల ప్రతులను నాయకులు దహనం చేసి నిరసన తెలిపారు. నాయకులు నక్కెళ్ల శ్రీనివాస్, వై.ధనలక్ష్మి మాట్లాడుతూ.. ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వీడాలన్నారు. నాయకులు ఉమామహేశ్వరి, షకీలా బాను, సుజాత తదితరులు పాల్గొన్నారు.

● లేబర్‌కోడ్‌ను వ్యతిరేకిస్తూ రౌతులపూడిలో పలువురు శనివారం నిరసన వ్యక్తం చేశారు. కార్మికులకు నష్టం చేసే లేబర్‌కోడ్‌ను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని తదితరులు డిమాండ్ చేశారు. శేషబాబ్జి, చంద్రావతి, రత్నకుమారి, రాజేశ్వరి, సత్యవేణి తదితరులు ప్రతులను దగ్ధం చేశారు.

రిజర్వేషన్ కోసం ఏకతాటిపైకి రావాలి

ఏలేశ్వరం, న్యూస్‌టుడే : సమస్యల పరిష్కారానికి తూర్పు కాపులంతా ఏకతాటిపై రావాలని సంఘ రాష్ట్ర కమిటీ సహ అధ్యక్షుడు బడ్డు కొండ వెంకటరమణ, జిల్లా అధ్యక్షుడు బంక కోదండ రాంబాబు సూచించారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న తూర్పుకాపులకు ఓబీసీ రిజర్వేషన్ సాధనకు చేపట్టాల్సిన కార్యాచరణ రూపకల్పనకు చేస్తున్న రాష్ట్ర వ్యాప్త పర్యటనల్లో భాగంగా శనివారం ఏలేశ్వరం వచ్చిన వారు పలువురు ప్రముఖులను కలిసి అభిప్రాయాలను సేకరించారు. ఇటీవల సంఘ జాతీయ అధ్యక్షుడు చంద్రమోహన్‌తో జరిగిన చర్చల సారాంశాన్ని వారు వివరించారు. రాజకీయాలకతీతంగా ప్రతీ ఒక్కరూ సంఘానికి సహకరించాలన్నారు. పాలకులు స్పందించకుంటే సంఘపరంగా శాంతియుత పద్ధతితో పోరాటాలు చేద్దామన్నారు. కౌన్సిలర్ అలమండ చలమయ్య, భాజపా నాయకుడు పైల సుభాష్ చంద్రబోస్, నాయకులు బోద చిరంజీవి, బూర్లె సత్తిబాబు, పైల శ్రీధర్ తదితరులను కలిశామన్నారు. నాయకుల నుంచి సానుకూల స్పందన వచ్చిందని సంఘ జిల్లా అధ్యక్షుడు బంక కోదండ రాంబాబు చెప్పారు.

నాయకులతో తూర్పు కాపు సంఘ సహ అధ్యక్షుడు

అదుపు తప్పి.. లారీ బోల్తా

గండేపల్లి: హైవేపై జరిగిన ప్రమాదంలో అల్లం లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తా పడింది. వివరాలివీ.. రాజమహేంద్రవరం వైపు నుంచి విశాఖపట్నం వైపుగా అల్లం లోడుతో వెళ్తున్న లారీ నీలాద్రిరావుపేట శివారు వీరమ్మపేరంటాలమ్మ ఆలయం వద్దకు వచ్చేసరికి అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా బయటపడ్డారు.

నీలాద్రిరావుపేటలో బోల్తాపడిన లారీ

రౌడీషీటర్లపై బైండోవర్ కేసులు

కిర్లంపూడి, న్యూస్‌టుడే: కిర్లంపూడి పోలీసుస్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఉన్న రౌడీషీటర్లు తొమ్మిది మందిపై బైండోవరు కేసులు నమోదుచేసి స్టేషన్‌కు తీసుకువచ్చి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు జగ్గంపేట సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ తెలిపారు. సత్ప్రవర్తన కలిగి ఉండేందుకుగాను వారిని తహసీల్దార్ కార్యాలయంలో మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వద్ద హాజరుపరిచామన్నారు. ఎస్సై జి.సతీష్, ట్రైనీ ఎస్ఐ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

అవీ ఇవీ అన్నీ

బాలుడి నిజాయతీ..

గండేపల్లి, న్యూస్‌టుడే: దొరికిన పర్సులో నగదు ఉందని తెలిసి పోగొట్టుకున్న వ్యక్తి సమాచారం తెలుసుకుని, ఆ వ్యక్తికి పర్సును అందజేశాడో బాలుడు. వివరాలివీ...తాళ్లూరు గ్రామానికి చెందిన కిలాడి పండు ఐదోతరగతి చదువుతున్నాడు. శనివారం మఠంలో జరిగే అన్నసమారాధనకు తండ్రితో వెళ్తుండగా దారిలో పర్సు దొరికింది. పర్సులో రూ.7200 ఉన్నాయని తండ్రికి, ఇతర పెద్దలకు తెలిపాడు. అందులో రంగంపేట గ్రామానికి చెందిన బొడెం అనంతలక్ష్మి ఆధార్‌కార్డు చూశారు. వెంటనే వారికి సమాచారం అందించగా అనంతలక్ష్మి కుమారుడు రావడంతో పర్సును అందజేశారు. పలువురు గ్రామ పెద్దలు పండును అభినందించారు.

విద్యార్థులు సేవాభావం అలవరచుకోవాలి

శంఖవరం, న్యూస్‌టుడే: విద్యార్థులు సేవాభావాన్ని అలవరచుకోవాలని ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త తేలు వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తూరు గ్రామంలో కత్తిపూడి సీతారామా కళాశాల విద్యార్థులు శనివారం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ చింతలపూడి వీరబాబు, అధ్యాపకులు ఇంటి శివాజీ, నెల్లిపూడికృష్ణ తదితరులు మాట్లాడుతూ వారం రోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు.

వైద్యకళాశాలల ప్రైవేటీకరణ వద్దు..

జగ్గంపేట, జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిరసిస్తూ వైకాపా కోటి సంతకాల సేకరణలో భాగంగా శనివారం జూనియర్ కళాశాలలో విద్యార్థినులతో సంతకాలు సేకరించారు. వైకాపా నాయకులు ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

తుని: తుని జీఆర్పీ పరిధిలో రేగుపాలెం- యలమంచిలి స్టేషన్ల మధ్య గుర్తుతెలియని వ్యక్తి (30) రైలు నుంచి జారిపడి మృతిచెందాడని ఎస్సై జి.శ్రీనివాసరావు తెలిపారు. వివరాలివీ.. మృతుడు ఎవరనేది తెలియరాలేదని ఆకుపచ్చ రంగు టీ షర్టు, నలుపురంగు షార్టు ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని తుని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో భద్రపరిచారు. మరిన్ని వివరాలకు తుని జీఆర్పీలో సంప్రదించాలని సూచించారు.

మాజీ ఎంపీపీ సావిత్రి..

కిర్లంపూడి: మాజీ ఎంపీపీ కొడెల సావిత్రి(55) జగపతినగరంలోని తన నివాసంలో మృతి చెందారు. ఈమె 2005 నుంచి 2010 వరకు కిర్లంపూడి ఎంపీపీగా చేశారు. నాయకులు చదరం చంటిబాబు, గుడాల రాంబాబు తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

చాపకింద నీరులా వ్యాప్తి.. వీడని మహమ్మారి

● జాగ్రత్తలు పాటిస్తే మెరుగు

న్యూస్‌టుడే - తుని

హెచ్ఐవీ మహమ్మారిని తరిమికొట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏళ్లుగా కృషిచేస్తున్నా ఇప్పటికీ పలు ప్రాంతాల్లో కేసులు నమోదు అవుతున్నాయి. గతంలో అవగాహనా లేమి, సరైన చికిత్స అందుబాటులో లేక వ్యాధి చాపకింద నీరులా వ్యాపించేది. ప్రస్తుత ప్రపంచంలోనూ యువత, గర్భిణులు ఈ వైరస్ బారిన పడుతున్నారు.

తుని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలోని ఏఆర్‌టీ సెంటర్

ఏఆర్‌టీ సెంటర్‌లో 2,758 మంది..

తుని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో 2014లో ఏఆర్‌టీ (యాంటీ-రెట్రోవైరల్ థెరపి) సెంటర్‌ను ఏర్పాటు చేశారు. వైరస్ సోకిన తర్వాత పరీక్షలు చేయించుకోకుండా, మందులు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తే అది కొన్నేళ్లకు ఎయిడ్స్‌గా మారుతుందని వైద్యులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం 2,758 మంది (వైరస్ సోకిన వ్యాధిగ్రస్థులు మాత్రమే) నమోదు చేసుకుని ప్రతి నెల మందులు తీసుకుంటున్నారు. వీరిలో గర్భిణులు, పిల్లలు కూడా ఉండటం విచారకరం. సుమారు 300 మందికి ప్రతి నెల ప్రభుత్వం రూ.4 వేలు చొప్పున అందిస్తోంది.

హెచ్ఐవీ సోకిన వారికి టీబీ రావొచ్చు

హెచ్ఐవీ వ్యాధిగ్రస్థులకు టీబీ వచ్చే అవకాశాలు ఎక్కువని వైద్యులు చెబుతున్నారు. జ్వరం, దగ్గు, రాత్రి వేళ చెమటలు పట్టడం, నోటి నుంచి రక్తం పడటం వంటి పది లక్షణాలు కనిపిస్తే తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలి. తుని ఏఆర్‌టీ పరిధిలో 15 మంది వరకూ హెచ్ఐవీ వ్యాధిగ్రస్థులకు టీబీ కూడా ఉండటంతో చికిత్స అందిస్తున్నారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా ఆసుపత్రిలోని ఐసీటీసీ, డీఎస్ఆర్‌సీ, ఏఆర్‌టీ కేంద్రాలు వ్యాధుల వ్యాప్తి నిరోధించేందుకు పలు రకాల పరీక్షలు చేసి, రోగికి కౌన్సెలింగ్, మందులు అందిస్తున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై రోజూ ప్రజల్లో అవగాహన కలిగిస్తున్నాం. గర్భిణులు పరీక్షలకు వచ్చినప్పుడు, రక్తదాన శిబిరాలు నిర్వహించినపుడు కొన్ని కేసులు బయటపడుతున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చిన వ్యాధిగ్రస్థులకు ఉచితంగా మందులు అందిస్తున్నాం. వ్యాధిగ్రస్థులు పౌష్టికాహారం, మందులు తీసుకుంటూ జాగ్రత్తలు పాటించాలి.

- శిరీష, వైద్యురాలు, ఏఆర్‌టీ సెంటర్, తుని

WANTED
BOYS WARDENS
MOHAN HIGH SCHOOL
(Day & Residential)
Eswarnagar, KAKINADA - 5, A.P.
Cell: 99892 96555, 90002 50800
E-mail: mei.edu.in@gmail.com

PUBLIC NOTICE
On Instructions by my Client M/s Shriram Finance Ltd., Rajamahendravaram-1 Branch, E.G.Dt. issue this Notice to General Public. My Client Intends to Sanction loan to Pidigu Ammaji, W/o Venkateswarlu, Yerravaram Village, Yeleswaram Mandal on the Security of the below mentioned property belongs to them by way of registered equitable mortgage.
SCHEDULE OF THE PROPERTY
East Godavari District, Prathipadu Sub-Registry, Yeleswaram Mandal, belongs to Yarravaram Gram Panchoyathi, Yarravaram village, Zerolty Dry land In R.S.No.112/3 sub-divisioned as R.S.N0.112/3A and 112/2, consisting of 2685 square yards of site within the following boundaries **EAST:** Land of T. Ratna Kumari - 160.00 ft; **SOUTH:** Land of Satyaveni and others - 128.00 ft; **WEST:** 30.0 ft width B T Road - 178.00 ft; **NORTH:** Land of others - 158.00 ft
Within the above boundaries site consisting of 2685 square yards of vacant site and along with all usual and easumentary rights etc..
K.S.Laxmi Narayana, B.Com., B.L., Advocate
D.No: 68-13-1, State Bank Colony, Lalacheruvu
Rajahmundry, RAJAMAHENDRAVARAM-533105,
Dt. 22-11-2025. Cell. 98480 33710

(c) eenadu

హక్కులు తొలగించి.. చిక్కులు మిగిల్చి

- యజమానులకు తెలియకనే మార్పులు
- బాధితులకు తప్పని ఇబ్బందులు

భూ సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. భూ అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారు. భూ హక్కుదారులను కాదని.. అనధికారిక వ్యక్తుల పేరుతో వెబ్‌ల్యాండ్‌లో ఇష్టానుసారంగా దస్త్రాలు తారుమారు చేసేస్తున్నారు. అర్హులైనవారికి ద్రోహం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

నాడు పారదర్శకంగా..

భూ రికార్డులు అందరికీ అందుబాటులో ఉండేలా 2014లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వెబ్‌ల్యాండ్, మీ భూమి పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. భూ దస్త్రాలన్నింటినీ డిజిటలైజేషన్ చేసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. ఈ వివరాలనే బ్యాంకులు, రిజిస్ట్రార్ కార్యాలయాలు ప్రామాణికంగా తీసుకుంటున్నాయి. భూ యజమానులకు సంబంధించిన ఆర్వోఆర్ 1బీ, అడంగల్‌తోపాటు గ్రామ అడంగల్‌ను సైతం అందుబాటులో ఉంచింది.

గత ప్రభుత్వంలో అక్రమాలు

గత వైకాపా ప్రభుత్వం 2020 డిసెంబరులో భూముల రీసర్వే చేపట్టింది. ప్రజలకు హక్కులిచ్చే పేరిట చట్టబద్ధమైన, కఠినమైన నిబంధనలను సరళీకరించింది. అసలు భూమిపై పొజిషన్ ఉంటే చాలన్నట్లుగా నాటి రెవెన్యూ అధికారులు ఉత్తర్వులిచ్చారు. గ్రామ భూముల రికార్డులకు సంబంధించిన అడంగల్‌ను అందుబాటులో లేకుండా చేశారు. 'మీ భూమి' పోర్టల్‌లో గ్రామ అడంగల్‌ను బ్లాక్ చేశారు. ఫలితంగా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. గ్రామ పరిధిలో ప్రభుత్వ, ఎసైన్డ్, చుక్కల భూములు, ఇనాం, దేవాదాయ, గ్రామ కంఠాల భూములు ఏం చేశారో.. ఎవరికి కట్టబెడుతున్నారో ఎవరికీ తెలిసే అవకాశం లేకుండా పోయింది.

జిల్లా	రెవెన్యూ గ్రామాలు	ల్యాండ్ పార్సిళ్లు	వెబ్‌ల్యాండ్‌లో పట్టాదారులు	మొత్తం భూములు (ఎకరాల్లో..)
కర్నూలు	472	10,05069	4,46,589	13,62,668 ఎకరాలు
నంద్యాల	447	8,93,786	3,58,197	9,38,176 ,,

భూమితోపాటు డబ్బు పోయింది

– వీరభద్రుడు, సోమయాజులపల్లె

ఓర్వకల్లు మండలం సోమయాజులపల్లెలో 104 సర్వే నంబరులో 55 సెంట్లు, 120 సర్వే నంబరులో 1.46 ఎకరాలు కలిపి 2.01 ఎకరాల భూమి సెప్టెంబరు వరకు నా పేరుతో ఉండేది. ప్రస్తుతం చూస్తే బేతంచెర్ల మండలం శంకలాపురానికి చెందిన తిరుపాలు పేరిట ఆన్‌లైన్ అడంగల్‌లో మార్చేశారు. 2007లో 2.01 ఎకరాలను తిరుపాల్‌కు అమ్మేశా. ఆ తర్వాత 2019లో రూ.20 లక్షలు వెచ్చించి తిరిగి కొనుగోలు చేశా. రెవెన్యూ అధికారులు ముడుపులు తీసుకొని అడంగల్‌లో మార్పులు చేశారు. భూమితోపాటు డబ్బు పోయింది.

తలపడుతున్న కర్నూలు–వైజాగ్ జట్ల క్రీడాకారిణులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : కర్నూలు జొహరాపురం వద్దనున్న దర్గా మైదానంలో గత రెండు రోజులుగా జరుగుతున్న ఎస్‌జీఎఫ్ఐ అండర్-17 బాల బాలికల కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. అతిథ్య కర్నూలు బాలుర జట్టు సెమీస్‌లోకి ప్రవేశించింది. కర్నూలు, కృష్ణా జట్ల మధ్య జరిగిన పోటీని అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు, అనంతపురం ఇంటెలిజెన్స్ విభాగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్ చౌదరి ప్రారంభించారు. శనివారం జరిగిన క్వార్టర్ ఫైనల్స్ బాలికల విభాగంలో చిత్తూరు అనంతపురంపై, శ్రీకాకుళం, పశ్చిమగోదావరిపై, నెల్లూరు, విజయనగరంపై, కృష్ణా.. కర్నూలు జట్టుపై గెలుపొందాయి.

బాలుర విభాగంలో.. తూర్పుగోదావరి జట్టు కృష్ణాపై, కర్నూలు జట్టు కడపపై విజయం సాధించి సెమీస్‌లోకి ప్రవేశించాయి. చిత్తూరు అనంతపురంపై, శ్రీకాకుళం, ప్రకాశంపై గెలుపొందాయి.

వసతి అధ్వానం.. నిర్వహణ దయనీయం

- విద్యార్థులకు తప్పని ఇబ్బందులు

పరిశీలన

అపరిశుభ్రంగా ఆర్‌యూలోని తుంగభద్ర వంట గది

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : జిల్లా కేంద్రంలోని రాయలసీమ విశ్వవిద్యాలయం, క్లస్టర్ వర్సిటీ వసతిగృహాల నిర్వహణను అధికారులు గాలికొదిలేశారు. ఫలితంగా వెయ్యి మంది విద్యార్థులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిర్వహణతో పాటు మెస్ బిల్లును చెల్లిస్తున్నా.. మెనూ ప్రకారం భోజనం వడ్డించడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. నాసిరకం సరకులు వాడుతున్నారని.. వంట గదులు అపరిశుభ్రంగా ఉన్నాయని. గదుల్లో కనీస సౌకర్యాలు కరవయ్యాయని పేర్కొంటున్నారు.

రాయలసీమ విశ్వవిద్యాలయంలో బీటెక్, పీజీలో సుమారు వెయ్యి మంది చదువుకుంటున్నారు. వీరిలో సుమారు 750 మంది వసతిగృహంలో ఉంటున్నారు. వీరి కోసం తుంగభద్ర భోజనశాల ఏర్పాటు చేశారు. ఇక్కడ భోజనం చేసే ప్రతి విద్యార్థి నెలకు రూ.2 వేల నుంచి రూ.2,500 మెస్ బిల్లు చెల్లిస్తున్నారు.

ఇక్కడ ఏరోజు ఏ వంట చేయాలన్న మెనూను విద్యార్థులే నిర్ణయిస్తారు. కానీ వారంలో రెండు రోజులు మాత్రమే మెనూ ప్రకారం వడ్డిస్తున్నారని విద్యార్థులు చెబుతున్నారు.

ఆర్‌యూలో అడుగు పెట్టలేం..

భోజనం నాణ్యంగా ఉండటం లేదని.. నాసిరకం కూరగాయలు వాడుతున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. గుత్తేదారు సరఫరా చేస్తున్న కూరగాయల్లో చాలావరకు కుళ్లిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

వంటగది అపరిశుభ్రంగా ఉంది. తాగునీటి యంత్రం ఒకటే ఉండటంతో భోజన సమయంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థినులకు చెందిన వంటగది మరీ దారుణంగా ఉంటోంది. దీనిపై ఫిర్యాదు చేసినా తీసుకున్న చర్యలు శూన్యమే.

సిల్వర్‌జూబ్లీలో అధ్వానంగా వంట పాత్రలు

సిల్వర్ జూబ్లీని పట్టించుకునేదెవరు?

క్లస్టర్ వర్సిటీ పరిధిలోని సిల్వర్‌జూబ్లీ కళాశాలకు చెందిన విద్యార్థుల వసతిగృహంలో సుమారు 400 మంది ఉంటున్నారు. ఎనిమిది నెలలుగా గుత్తేదారుకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో అరకొరగా సరకులు సరఫరా చేస్తున్నట్లు విద్యార్థులు చెబుతున్నారు. కొత్త మెనూ అమలు చేయాలని విద్యార్థి కమిటీ సభ్యులు నిర్ణయించినప్పటికీ అమలుకు నోచుకోవడం లేదు. భోజనశాల, వసతిగృహ పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

బాలుర వసతిగృహం కిటికీ అద్దాలు పగిలిపోయి మూడేళ్లవుతున్నా పట్టించుకునేవారే కరవయ్యారు. వసతిగృహ నిర్వహణ నిమిత్తం ప్రతి విద్యార్థి నుంచి నెలకు రూ.150 వరకు వసూలు చేస్తున్నారు. ఈ సొమ్ముతో మరుగుదొడ్ల శుభ్రత, దీపాలు ఏర్పాటు చేయడం, పారిశుద్ధ్య పనులు చేపట్టాల్సి ఉన్నా సరిగా చేయడం లేదు.

మాట్లాడుతున్న కలెక్టర్ డా.సిరి. చిత్రంలో జేసీ నూరుల్ ఖమర్ తదితరులు

మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు చర్యలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రైతులు పండించే పంటలకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని కలెక్టర్ డా.ఎ.సిరి పేర్కొన్నారు. కర్నూలు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం ట్రేడర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులు పండించే పంటలకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించడంతో పాటు సరైన ధరలు లభించేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తూనికల్లో మోసాలకు తావులేకుండా చూసుకోవాలన్నారు. జిల్లాలో రైతులు పండించే ప్రధాన పంటలకు మార్కెట్ లింకేజీలు బలపరచాలన్నారు. మార్కెట్ యార్డులో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరిగేలా చూసుకోవాలని మార్కెటింగ్ శాఖ ఏడీని ఆదేశించారు. సమావేశంలో జేసీ నూరుల్ ఖమర్, జిల్లా వ్యవసాయాధికారిణి పీఎల్ వరలక్ష్మి, మార్కెటింగ్ శాఖ ఏడీ నారాయణమూర్తి, ఉద్యానశాఖ అధికారి రాజ కృష్ణారెడ్డి, మార్క్‌ఫెడ్ డీఎం రాజు, కర్నూలు మార్కెట్ కమిటీ కార్యదర్శి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పతకాల పంచ్

- బాక్సింగ్‌లో రాణిస్తున్న విద్యార్థినులు

పలువురు విద్యార్థినులు బాక్సింగ్‌పై మక్కువ పెంచుకుని అందులో రాణిస్తున్నారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో వివిధ పోటీల్లో ప్రతిభ చాటుతున్నారు. నిత్యం కఠోర సాధన చేస్తూ పతకాలు అందుకుంటున్నారు. ఒకవైపు చదువుకొంటూనే మరోవైపు ఎక్కడ పోటీలు జరిగినా హాజరై విజయాలు నమోదు చేసుకుంటున్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై అందరి మన్ననలు అందుకుంటున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల పాత పట్టణం

జాహ్నవి.. విజయాలతో మెరిసి

అవుకు మండల కేంద్రానికి చెందిన జాహ్నవి పదో తరగతి చదువుతోంది. బాలిక గత రెండేళ్లుగా బాక్సింగ్‌లో శిక్షణ తీసుకుంటోంది. రోజుకు రెండు గంటలపాటు శ్రమిస్తోంది. అవసరమైన మెలకువలు నేర్చుకుంటూ ముందుకు సాగుతోంది. గతేడాది నంద్యాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో బంగారు పతకం అందుకుంది. కృష్ణలంకలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పసిడి పతకంతో మెరిసింది. ఈ ఏడాది మార్చిలో మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో కాంస్య పతకం వరించింది. మేలో దిల్లీలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో సెమీఫైనల్ వరకు వెళ్లి అందరి ప్రశంసలు అందుకుంది.

అర్చన.. వారెవ్వా

ప్యాపిలికి చెందిన అర్చన తొమ్మిదో తరగతి చదువుతోంది. గత కొన్నేళ్లుగా బాక్సింగ్‌లో సాధన చేస్తోంది. స్విమ్మింగ్‌పైనా దృష్టి పెట్టింది. గతేడాది అక్టోబరులో తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించింది. అదే ఏడాది అక్టోబరు చివర్లో విజయనగరంలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రత్యర్థులతో పోటీ పడి బంగారు పతకం అందుకోవడం విశేషం. ఈనెల 9, 10, 11 తేదీల్లో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో బంగారు పతకం అందుకుని జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించింది.

సుప్రియ.. గెలుపు పరంపర

నంద్యాల మండలం పొన్నాపురం గ్రామానికి చెందిన సుప్రియ పదో తరగతి చదువుతోంది. పాఠశాల పీడీ విశ్వనాథ్ వద్ద గతేడాది నుంచి బాక్సింగ్‌లో శిక్షణ తీసుకుంటోంది. తొలి ప్రయత్నంలోనే పలు విజయాలు అందుకుంది. ఈ ఏడాది నంద్యాలలో నిర్వహించిన సబ్ జూనియర్ పోటీల్లో పాల్గొని వెండి పతకం అందుకోవడం విశేషం. ఈ ఏడాది జులైలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం అందుకుంది. జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ చూపడమే తన లక్ష్యమని సుప్రియ పేర్కొంది.

సమస్యలు పరిష్కరించండి

సీఎంకు విన్నవిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : పాణ్యం నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి తెలిపారు. ఆమె శనివారం అమరావతిలో సీఎంను కలిశారు. అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు చెప్పారు.

బస్సులో గొడవ.. కండక్టర్‌పై దాడి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : అనంతపురం ఆర్టీసీ డిపో బస్సు కండక్టర్, ప్రయాణికురాలి మధ్య గొడవతో నగర శివారులో శనివారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతపురం నుంచి కర్నూలుకు వస్తున్న బస్సులో దాదాపు 90 మంది ప్రయాణికులు ఎక్కారు. డోన్‌లో పనిచేస్తున్న ఓ ప్రభుత్వ ఉద్యోగిని అదే బస్సు ఎక్కారు. విధుల్లో ఉన్న కండక్టర్ తనను చేతితో తోసి అనుచితంగా ప్రవర్తించారని ఆరోపిస్తూ ఆమె అతనిపై మండిపడటంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. డోన్ శివారులో బస్సు ఆపి స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసుకోగా పోలీసులు నచ్చజెప్పి పంపారు. తర్వాత కూడా ఇరువురి మధ్య వాగ్వాదం కొనసాగింది. ఆమె ఈ విషయాన్ని తన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి చెప్పారు. కర్నూలు నగర శివారులోని గుత్తి పెట్రోలు బంకు ఉపరితల వంతెన వద్దకు బస్సు చేరుకోగానే సదరు ఉద్యోగిని కుమారుడు తన స్నేహితులతో కలిసి కారులో వచ్చి బస్సును ఆపాడు. కండక్టర్‌పై చేయి చేసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అడ్డుకున్న డ్రైవర్‌పైనా దాడి చేశారు. ఈ క్రమంలో బస్సు అద్దాలు పగిలిపోయాయి. ఈ ఘటనతో ట్రాఫిక్ స్తంభించిపోవడంతో పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. ఇరువురి వ్యవహారం కర్నూలు నాలుగో పట్టణ పోలీసుస్టేషన్‌కు చేరింది. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు.

మంత్రాలయం.. భక్తజనసంద్రం

రాఘవేంద్రుని మూల బృందావనం దర్శనార్థం దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు శనివారం అధిక సంఖ్యలో మంత్రాలయానికి తరలొచ్చారు. దీంతో రాఘవేంద్ర కూడలి, ప్రధాన రహదారులు, శ్రీమఠం మధ్వ కారిడార్ తదితర ప్రాంతాల్లో రద్దీ నెలకొంది. ఆదివారం సెలవు రోజు కావడంతో భక్తులు ఒకరోజు ముందుగానే చేరుకొన్నారు. ఈ నేపథ్యంలో మఠం పరిసరాలు కిటకిటలాడాయి. – న్యూస్‌టుడే, మంత్రాలయం

అక్రమాలపై విజిలెన్స్

- ప్రధాని సభలో ఆహారం అందించడంలో గుత్తేదారుల విఫలం
- సమగ్ర వివరాలు సేకరిస్తున్న అధికారులు



ఈనాడు, కర్నూలు, కర్నూలు నగరం, న్యూస్‌టుడే : కర్నూలు నగర శివారులోని నన్నూరు టోల్ ప్లాజా వద్ద గత నెల 16వ తేదీన నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' సభకు హాజరైన ప్రజలకు ఆహారం అందించడంలో గుత్తేదారులు విఫలమవడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఆహార ప్యాకెట్లను తగిన సంఖ్యలో ఎందుకు సరఫరా చేయలేకపోయారన్న అంశంపై సమగ్ర విచారణ నిర్వహించాలని విజిలెన్స్ విభాగం ఉన్నతాధికారులను మంత్రి టీజీ భరత్ కోరారు. వెంటనే స్పందించిన రాష్ట్రస్థాయి విజిలెన్స్ అధికారులు విచారణ ప్రారంభించాలని జిల్లా అధికారులను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విజిలెన్స్ అధికారులు వివరాలు సేకరిస్తుండటంతో గుత్తేదారులు ఆందోళన చెందుతున్నట్లు సమాచారం.

★ పలు ప్రాంతాల్లో ఆహార పదార్థాలను గుత్తేదారులు ప్రజలకు సరిగా అందించలేదు. దీనికితోడు వంటల వినియోగంలో నాసిరకం సామగ్రి వినియోగించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో అధికారుల పర్యవేక్షణ కరవైంది. ఉన్నతాధికారులు పట్టించుకోలేదు.

నాసిరకంగా తయారుచేసి..

గుత్తేదారులు సరఫరా చేసిన ప్యాకెట్లలోని ఆహారం నాసిరకంగా ఉందని పలువురు ఆరోపించారు. వెజిటబుల్ రైస్‌లో అసలు కూరగాయల ముక్కలే లేవని, రుచి బాగాలేదని పలువురు విమర్శించారు. కొందరికి నీళ్ల సీసాలు కూడా అందలేదు. ఈ నేపథ్యంలో ఏ గుత్తేదారు ఎన్ని ఆహార ప్యాకెట్లు సరఫరా చేసేందుకు అంగీకరించారు? ఎన్ని పంపిణీ చేశారు? ఏఏ బస్సుల్లో వారికి సరఫరా చేసినట్లు చెబుతున్నారు? నిజంగా ఆయా బస్సుల్లో వచ్చిన వారికి ఆహార ప్యాకెట్లు అందాయా? లేదా? తదితర వివరాలపై కూపీలాగుతున్నారు. ఆహార ప్యాకెట్ల సరఫరా పాయింట్ల వద్ద విధులు నిర్వర్తించిన అధికారుల అభిప్రాయాలు, నాడు ఏమి జరిగిందన్న వివరాలను సైతం విజిలెన్స్ అధికారులు సేకరిస్తున్నారు.

నిరీక్షించినా ప్రయోజనం లేక..

ప్రధాని సభకు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వేలాది బస్సుల్లో ప్రజలను కర్నూలుకు తీసుకొచ్చారు. వారికి అవసరమైన ఆహారాన్ని కిసాన్‌ఘాట్, కోడుమూరు రోడ్, కాల్వబుగ్గ, గార్గేయపురం తదితర ప్రాంతాల్లో తయారు చేయించారు. ప్రజలు బస్సుల్లో వస్తున్నప్పుడే వారికి ఆహార ప్యాకెట్లు అందించాలని గుత్తేదారులను ఆదేశించారు. దీంతోపాటు సాయంత్రానికి అవసరమైన స్నాక్స్, రెండు వాటర్ బాటిళ్లు కూడా ఇవ్వాల్సి ఉంది. ఆయా ఆహార ప్యాకెట్లను గుత్తేదారులు సకాలంలో అందించలేకపోయారు. దీంతో వాటి కోసం పలు పాయింట్ల వద్ద బస్సులు బారులుతీరాయి. జనం చాలాసేపు నిరీక్షించాల్సి వచ్చింది. సభకు ఆలస్యమవుతుందన్న ఉద్దేశంతో కొందరు ప్యాకెట్లు తీసుకోకుండా వెళ్లిపోయారు. దీంతో వేలాది మందికి ఆహార ప్యాకెట్లు అందలేదు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our KURNOOL BRANCH

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT VV	50	2,00,000	1,00,00,000
LT X	50	20,000	10,00,000
FT VZ	40	1,25,000	50,00,000
FT D	40	50,000	20,00,000
FT N	40	12,500	5,00,000
FT B	40	5,000	2,00,000

Please Contact Branch Manager Mr. P. VENKATESULU, for further details.
Mobile No. 98662-13475, Landline: 08518-220939

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ చట్టం LXIII 1951 క్రింద స్థాపించబడినది)
కర్నూలు బ్రాంచ్, బ్రాంచ్ చిరునామా: డి.నెం.50/706సి, బిర్లా గెస్ట్‌హౌస్ ఎదురుగా, బి-క్యాంప్, కర్నూలు-518002 (ఆం.ప్ర), ఫోన్: 08518-229056, ఇ-మెయిల్: kurnool@apsfc.com

ఇ- వేలం అమ్మకం ప్రకటన

SARFAESI చట్టం 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 8(6) & 9(1) తో కలిపి చదవబడే ప్రకారం స్థిరాస్తుల విక్రయం ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యముగా ఋణగ్రహీతలు, హామీదారులు & చట్టరీత్యా వారసులకు తెలియచేయడమైనది ఏమనగా ఋణగ్రహీత ఈ దిగువ చెప్పబడిన స్థిరాస్తి తనఖా/చార్జ్‌డ్ చేసియున్నారు, సదరు ఆస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకొని తేది.30.12.2025 న "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "తిరిగి పొందడానికి అవకాశం లేకుండా" ప్రాతిపదికన మరియు ఏ విధమైన ప్రతిఫలాపేక్ష లేకుండా ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీతలు, హామీదారులు & చట్టరీత్యా వారసుల నుండి తమకు రావలసిన బకాయి మొత్తములను తిరిగి వసూలు చేసుకొనుటకు విక్రయం చేయబడును. ఆస్తి రిజర్వు ధర, ఇఎమ్‌డి, ఏమైనా ఎన్‌కంబరెన్స్‌లు ఉంటే మరియు ఇతర వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

ఋణగ్రహీత పేరు:	
మెస్సర్స్ ఇంటిగ్రేటెడ్ థెర్మో ప్లాస్టిక్స్ లిమిటెడ్, సర్వే నెం.37గ, ఎన్‌హెచ్-44, మనోహరబాద్ (గ్రామం), తూప్రాన్ (మండలం), మెదక్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం	బకాయి మొత్తం: 31.10.2025 నాటికి: రూ.69,42,16,643/-
	డిమాండ్ నోటీసు తేదీ: 10.11.2016
	స్వాధీనత తేదీ: 04.07.2017 & 06.11.2018

స్థిరాస్తుల వివరములు	రిజర్వు ధర (రూ.లక్షలలో)	ధరావత్తు (రూ.లక్షలలో)	బిడ్ పెంపుదల మొత్తం (రూ)
1) నంద్యాల జిల్లా, నంద్యాల మండలం, నంది ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర, నూనెపల్లి మజారా, రైతునగర్ (గ్రామం & గ్రామపంచాయతీ), సర్వే నెం.303 లోని ఎ.1.31 సెంట్లు అనగా 6340.40 చదరపు గజాలు విస్తీర్ణంలో గల భూమి, దానిపై నిర్మించిన భవనాలతో (GF+FF+SF ఒక్కొక్కటి 4 బ్లాక్‌లు: మొత్తం 62936.39 చదరపు అడుగులు) శ్రీ ఎస్.శ్రీధర్ రెడ్డి, తండ్రి: శ్రీ ఎస్.లక్ష్మీ రెడ్డి గారికి చెందినది.	రూ. 778.40 లక్షలు	రూ. 97.30 లక్షలు	రూ. 2.00 లక్షలు
2) నంద్యాల జిల్లా, నంద్యాల మునిసిపాలిటీ, మూలసాగరం (గ్రామం), SRBC రోడ్, సమీప డి.నెం.25/467ఎ, రాజీ మహారాజీ థియేటర్, సర్వే నెం.419/1ఎ లోని ఎ.52.862 సెంట్లు అనగా 2558.52 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమిలో నిర్మించిన భవనాలతో (క్రింది అంతస్తు 5235 చదరపు అడుగులు & 1251 చ॥అ॥లు, మొదటి అంతస్తు 1250 చదరపు అడుగులు) శ్రీ సి.సాయి నాగిరెడ్డి, తండ్రి: శ్రీ సి.రామ్మోహన్ రెడ్డికి చెందినది (సినిమా థియేటర్)	రూ. 327.20 లక్షలు	రూ. 40.90 లక్షలు	రూ. 1.00 లక్షలు

ఇ-వేలం తేది & సమయం: ఇ-వేలం పోర్టల్ https://www.bankauctions.in ద్వారా తేది.30.12.2025న ఉ.11.00 నుండి మ.1.00 గంటల వరకు 5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో జరుగుతుంది.
కావున ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం నందు పాల్గొనుటకు మరియు వారి బిడ్లు సమర్పించుటకు ముందుగానే ఇ-వేలం యొక్క నియమములు & నిబంధనలు కొరకు మా వెబ్‌సైట్ పోర్టల్స్ https://esfc.ap.gov.in మరియు https://bankauctions.in దర్శించవలసినదిగా సలహా ఇవ్వడమైనది. ప్రతి టెండరుదారుడు ఈ అమ్మకం యొక్క నియమాలు మరియు నిబంధనలు పరిశీలించి మరియు ఆమోదించినట్లుగా భావించడమైనది.
ధరావత్తు(EMD)ను NEFT / RTGS ద్వారా ఈ క్రింది ఖాతాలో చెల్లించవలెను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బుధవారపేట, కర్నూలు, ఖాతా నెంబర్: 005311011000353 (IFSC Code: UBIN0800538).
ధరావత్తుతో కూడిన టెండరు ఫారములు సమర్పించుటకు చివరి తేది: 29.12.2025, సాయంత్రం గం.5.00 వరకు.
విక్రయం ఆన్‌లైన్ వేలం యొక్క ఇ-వేలం టెండరు దరఖాస్తు, డిక్లరేషన్, సాధారణ నియమాలు మరియు నిబంధనలతో ఉన్న ఇ-వేలం బిడ్ డాక్యుమెంట్ https://esfc.ap.gov.in మరియు https://bankauctions.in నందు లభించును.
తదుపరి ఏదేని వివరములు/సందేహాలు ఉన్నచో అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 8886667101, 08518-229056 నందు బిడ్డర్లు సంప్రదించవచ్చును.

తేది: 23.11.2025, ప్రదేశం: కర్నూలు — సం/- అధీకృత అధికారి, APSFC

ఆక్రమించేసి.. అమ్మకానికి పెట్టేసి

- మఠం భూములపై వాలిన గద్దలు

మఠం స్వామీజీ, అధికారిణితో మాట్లాడుతున్న పోలీసు అధికారులు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోనిలో భూ బకాసురులు రెచ్చిపోతున్నారు. పట్టణం నడిబొడ్డున టీజీకే నగర్‌కు వెళ్లే రహదారిలోని పూర్వ వైఎంకే ఉన్నత పాఠశాల ప్రాంతంలోని సర్వే నం. 24లో ఉన్న గవి మఠం సంస్థానానికి చెందిన రూ.కోట్ల విలువైన భూమిని ఆక్రమించారు. 3.50 ఎకరాలను కొందరు అక్రమార్కులు కబ్జా చేసి దొంగ పత్రాలతో రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు.

ప్లాట్లుగా వేసి..

అక్రమార్కులు మఠం భూమిలో ప్లాట్లు వేసి సెంటు రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షల చొప్పున విక్రయానికి ఉంచారు. హద్దు రాళ్లు వేసి వెంచర్‌లో మురుగు కాలువల నిర్మాణానికి సామగ్రి తెచ్చి నిల్వ చేశారు. మఠాధిపతి మఠ్రిరాచోటి మహాస్వామికి విషయం తెలియడంతో ఆయన ఉరవకొండ నుంచి దేవాదాయ, ధర్మాదాయ శాఖ సహాయ అధికారిణి రాణిని వెంటబెట్టుకుని స్థలం వద్దకు శనివారం చేరుకుని పరిశీలించారు. హద్దు రాళ్లను తొలగించారు. భూమి మఠానికి చెందిందని, ఆక్రమిస్తే చర్యలు ఉంటాయని తెలిపేలా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

❑ దేవాదాయ, ధర్మాదాయ శాఖ సహాయ అధికారిణి రాణి మాట్లాడుతూ గతంలోనూ ఇలానే కొందరు భూ ఆక్రమణలకు యత్నించారని చెప్పారు. ప్రస్తుతం ఏకంగా వెంచరు వేసి నిర్మాణాలకు చర్యలు చేపట్టారని.. ఇది చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. స్థలాల కొనుగోలు విషయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

❑ ఆక్రమణల విషయం తెలుసుకున్న ఒకటో పోలీసుస్టేషన్ పోలీసు అధికారులు, సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. రక్షణ చర్యలు చేపడుతామని పేర్కొన్నారు. కాగా పట్టణం నడిబొడ్డున ఉన్న మఠం భూమి కబ్జాకు పాల్పడటం వెనుక కొందరు వ్యక్తుల పాత్ర ఉన్నట్లు సమాచారం.

రోడ్డు ప్రమాదాల కట్టడికి చర్యలు
పనులపై నివేదిక పంపండి
6లో

AUDISANKARA (DEEMED-TO-BE-UNIVERSITY)
Declared under Section 3 of the UGC Act, 1956
A+ NAAC

ADMISSIONS NOTIFICATION 2025-26

Ph.D. PROGRAMMES OPEN

Applications are invited from eligible candidates for admission into Ph.D. (Full Time / Part Time) programs for January 2026 Session (AY:2025 - 2026)

Offered Disciplines
- Computer Science and Engineering
- Electronics and Communication Engineering
- Electrical and Electronics Engineering
- Civil Engineering
- Mechanical Engineering
- Computer Applications
- Management Studies
- Mathematics
- English
- Physics
- Chemistry

Eligibility: As per UGC norms
Last Date of Submission: December 20th 2025
Date of Exam: December 27th 2025 at 10:00 A.M
Contact Information: Dean, Research & Development (R&D)

REGISTRAR

99599 11668 www.audisankarauniversity.edu.in

NH-16, BY PASS ROAD, GUDUR-524101, TIRUPATI DIST., A.P

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...



జంగమ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు జంగమ అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' జంగమ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, నవంబరు 23న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

రోడ్డు ప్రమాదాల కట్టడికి చర్యలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో రహదారి ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆదేశించారు. కర్నూలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఆయన నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎక్కువ రోడ్డు ప్రమాదాల రాత్రి వేళల్లో జరిగి విలువైన ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న గుంతలు, మలుపులను గుర్తించాలన్నారు. ఎప్పటికప్పుడు రహదారులకు మరమ్మతులు చేయించాలని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు చేపట్టాలని చెప్పారు. కర్నూలు మూడో, నాలుగో పట్టణ పోలీసుస్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న చోరీ కేసులను త్వరగా ఛేదించాలని కర్నూలు సీసీఎస్ పోలీసులను ఆదేశించారు. వివిధ కేసుల ఛేదనలో ప్రతిభ చూపిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. సమావేశంలో అదనపు ఎస్పీలు హుసేన్‌పీరా, కృష్ణమోహన్, న్యాయ సలహాదారులు మల్లికార్జున, డీఎస్పీలు బాబూప్రసాద్, వెంకట్రామయ్య, హేమలత, భార్గవి, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్‌పాటిల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ చట్టం LXIII 1951 క్రింద స్థాపించబడినది)
కర్నూలు బ్రాంచ్, బ్రాంచ్ చిరునామా: డి.నెం.50/706సి, బిర్లా గెస్ట్‌హౌస్ ఎదురుగా, బి-క్యాంప్, కర్నూలు-518002 (ఆం.ప్ర), ఫోన్: 08518-229056, ఇ-మెయిల్: kurnool@apsfc.com

ఇ- వేలం అమ్మకం ప్రకటన

SARFAESI చట్టం 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 8(6) & 9(1) తో కలిపి చదవబడే ప్రకారం స్థిరాస్తుల విక్రయం ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యముగా ఋణగ్రహీతలు, హామీదారులు & చట్టరీత్యా వారసులకు తెలియచేయడమైనది ఏమనగా ఋణగ్రహీత ఈ దిగువ చెప్పబడిన స్థిరాస్తి తనఖా/చార్జ్‌డ్ చేసియున్నారు, సదరు ఆస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకొని తేది.30.12.2025 న "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "తిరిగి పొందడానికి అవకాశం లేకుండా" ప్రాతిపదికన మరియు ఏ విధమైన ప్రతిఫలాపేక్ష లేకుండా ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీతలు, హామీదారులు & చట్టరీత్యా వారసుల నుండి తమకు రావలసిన బకాయి మొత్తములను తిరిగి వసూలు చేసుకొనుటకు విక్రయం చేయబడును.
ఆస్తి రిజర్వు ధర, ఇఎమ్‌డి, ఏమైనా ఎన్‌కంబరెన్స్‌లు ఉంటే మరియు ఇతర వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

ఋణగ్రహీత పేరు:	బకాయి మొత్తం:
మెస్సర్స్ నంది టీఎంటీ బార్స్ ప్రైవేట్ లిమిటెడ్, సర్వే నెం.434, 435/1 & 429/1 నందు 3, పాణ్యం (గ్రామం & మండలం), కర్నూలు జిల్లా.	31.10.2025 నాటికి: రూ.24,05,65,862/-
	డిమాండ్ నోటీసు తేదీ: 10.11.2016
	స్వాధీనత తేదీ: 13.11.2017

స్థిరాస్తుల వివరములు	రిజర్వు ధర (రూ.లక్షలలో)	ధరావత్తు (రూ.లక్షలలో)	బిడ్ పెంపుదల మొత్తం (రూ)
1) కర్నూలు జిల్లా, పాణ్యం (మండలం), బలపనూరు (గ్రామం), ఎన్‌హెచ్-18 రోడ్డు పక్కన, సర్వే నెం.3, 4/1, 4/2, 4/3 & 5/1లో 2.65 సెంట్లు భూమి శ్రీమతి వి.అరుణ రాణి, శ్రీ వి.సురేష్ కుమార్ శాస్త్రి నంద్యాల వారికి చెందినది.	రూ. 176.16 లక్షలు	రూ. 22.02 లక్షలు	రూ. 0.50 లక్షలు
2) కర్నూలు జిల్లా, నంద్యాల (మండలం), ఉత్తమనగర్ (గ్రామ పంచాయతీ), సెంట్రల్ మజారా, నంద్యాల సబ్బు గుడి దగ్గర, సర్వే నెంబర్లు 307, 308/2 పరిధిలో ప్లాట్ నెం.లు 152 & 153 లలో గల 522.72 చదరపు గజాలు విస్తీర్ణంలో ఉన్న భూమి శ్రీ నల్లల శ్రీధర్ రెడ్డి, తండ్రి: శ్రీ వి.వెంకట లక్ష్మి రెడ్డి, నంద్యాల వారికి చెందినది.	రూ. 43.84 లక్షలు	రూ. 5.48 లక్షలు	రూ. 0.20 లక్షలు
3) కర్నూలు జిల్లా, పాణ్యం (మండలం), పాలూరు (గ్రామం), గడివేముల రోడ్డు పక్కన, సర్వే నెం.241/1లో ఎ.1.50 సెంట్లు భూమి శ్రీ నల్లల శ్రీధర్ రెడ్డి, తండ్రి: ఎన్.వెంకట లక్ష్మి రెడ్డి, నంద్యాల వారికి చెందినది.	రూ. 120.00 లక్షలు	రూ. 15.00 లక్షలు	రూ. 0.30 లక్షలు
4) కర్నూలు జిల్లా, నంద్యాల (మండలం), నూనెపల్లి (గ్రామం), ఉత్తమ నగర్ గ్రామ పంచాయతీ, క్రాంతి నగర్, నంద్యాల టౌన్‌షిప్ మిషన్ ఉత్తరం వైపు, సర్వే నెం.4-129, సర్వే నెం.305 లోని 2420 చదరపు గజాల విస్తీర్ణంలో గల భూమి శ్రీమతి నల్లల సుజల, శ్రీ నల్లల శ్రీధర్ రెడ్డి, నంద్యాల వారికి చెందినవి.	రూ. 220.00 లక్షలు	రూ. 27.50 లక్షలు	రూ. 0.50 లక్షలు

ఇ-వేలం తేది & సమయం: ఇ-వేలం పోర్టల్ https://www.bankauctions.in ద్వారా తేది.30.12.2025న ఉ.11.00 నుండి మ.1.00 గంటల వరకు 5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో జరుగుతుంది.
కావున ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం నందు పాల్గొనుటకు మరియు వారి బిడ్లు సమర్పించుటకు ముందుగానే ఇ-వేలం యొక్క నియమములు & నిబంధనలు కొరకు మా వెబ్‌సైట్ పోర్టల్స్ https://esfc.ap.gov.in మరియు https://bankauctions.in దర్శించవలసినదిగా సలహా ఇవ్వడమైనది. ప్రతి టెండరుదారుడు ఈ అమ్మకం యొక్క నియమాలు మరియు నిబంధనలు పరిశీలించి మరియు ఆమోదించినట్లుగా భావించడమైనది.
ధరావతు(EMD)ను NEFT / RTGS ద్వారా ఈ క్రింది ఖాతాలో చెల్లించవలెను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బుధవారపేట, కర్నూలు, ఖాతా నెంబర్: 005311011000353 (IFSC Code: UBIN0800538).
ధరావత్తుతో కూడిన టెండరు ఫారములు సమర్పించుటకు చివరి తేదీ: 29.12.2025, సాయంత్రం గం.5.00 వరకు.
విక్రయం ఆన్‌లైన్ వేలం యొక్క ఇ-వేలం టెండరు దరఖాస్తు, డిక్లరేషన్, సాధారణ నియమాలు మరియు నిబంధనలతో ఉన్న ఇ-వేలం బిడ్ డాక్యుమెంట్ https://esfc.ap.gov.in మరియు https://bankauctions.in నందు లభించును.
తదుపరి ఏదేని వివరములు/సందేహాలు ఉన్నచో అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 8886667101, 08518-229056 నందు బిడ్డర్లు సంప్రదించవచ్చును.

తేది: 23.11.2025, ప్రదేశం: కర్నూలు సం/- అధీకృత అధికారి, APSFC

కుర్ని కార్పొరేషన్ ఛైర్మన్‌కు సన్మానం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో సోమప్పనగర్ కాలనీకి చెందిన మిన్నప్పను రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఎంపిక చేస్తున్నట్లు ప్రభుత్వం శనివారం ప్రకటించింది. ఆయన 17 ఏళ్లుగా కార్యకర్తగా పని చేస్తూ.. పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి కీలక పాత్ర వహించి పార్టీ కార్యకర్తలకు న్యాయం చేశారని ఛైర్మన్ అన్నారు. ఆయన్ను తెదేపా పట్టణ అధ్యక్షులు మహేష్, టౌన్ బ్యాంకు ఉపాధ్యక్షులు నరసప్పలు సన్మానించారు. అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ.. చేనేత కార్మికుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

మిన్నప్పను సన్మానించిన తెదేపా నేతలు

పూర్తయిన పనులపై నివేదిక పంపండి

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : నాబార్డు, పీఎంజీఎస్‌వై పథకాలకు సంబంధించి పూర్తయిన పనుల నివేదికలు పంపడంతో పాటు ఆన్‌లైన్‌లో బిల్లులు అప్‌లోడ్ చేయాలని పంచాయతీరాజ్ శాఖ ఈఎన్‌సీ బాలునాయక్ ఆదేశించారు. అమరావతి నుంచి శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కర్నూలు సర్కిల్ కార్యాలయం ఎస్‌ఈ వేణుగోపాల్, డీఈఈ శ్రీనివాసులు (ఎస్‌ఈ పీఏ)తో మాట్లాడారు. నాబార్డు ద్వారా మంజూరైన పనులను పూర్తి చేయాలన్నారు. పీఎంజీఎస్‌వై, ఇతర పథకాల పురోగతిపై నివేదికలు పంపాలన్నారు. కర్నూలు జిల్లాలో నాబార్డు పథకం ద్వారా 13 పనులకు అనుమతి లభించిందని, రూ.40 లక్షల విలువైన ఒక రోడ్డు పని పూర్తయిందని ఎస్‌ఈ వివరించారు. మిగిలిన పనులను జనవరి నాటికి పూర్తి చేస్తామని చెప్పారు.

జాతీయస్థాయి డ్రాగన్ బోట్ పోటీలకు ఎంపిక

పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : మహారాష్ట్రలోని నాందేడ్‌లో ఈనెల 24 నుంచి 27వ తేదీ వరకు జరగబోయే జాతీయస్థాయి సీనియర్ డ్రాగన్ బోట్ పోటీలకు రాష్ట్రం నుంచి ధోని, రాయలిఖిత చౌదరి, మోహిత్‌రావు, ఆసిఫానాజ్ (అనంపురం), కుమ్మరి శేఖర్, చెంచు వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ (కర్నూలు), హరిజన రామచంద్రుడు (నంద్యాల), ఎన్.శివాజీ, మోహనలక్ష్మి, ప్రియాంక (ప్రకాశం) ఎంపికైనట్లు ఏపీ డ్రాగన్ బోట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గంగాధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అవినాష్‌శెట్టి తెలిపారు. వీరు మిక్స్‌డ్ విభాగంలో పాల్గొంటారని వెల్లడించారు. కర్నూలు రైల్వేస్టేషన్ నుంచి శనివారం వారు నాందేడ్‌కు బయలుదేరి వెళ్లారు.

గ్రీన్‌కోకు 27 హెక్టార్ల భూ కేటాయింపు

ఈనాడు, కర్నూలు : గ్రీన్‌కో సంస్థకు కర్నూలు, పాణ్యం రేంజిల పరిధిలో ఉన్న గని అటవీ ప్రాంతంలో 27 హెక్టార్ల భూమి కేటాయిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్వర్వులు జారీ చేసింది. ఆ సంస్థ 400 కేవీ డీసీ ట్రాన్స్‌మిషన్ లైన్ నిర్మాణానికి వీలుగా ఆ భూమిని కేటాయిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

అన్ని కోర్టుల్లో ప్రీ లోక్‌అదాలత్

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : డిసెంబరు 13న జాతీయ లోక్ అదాలత్ జరుగనున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలోని అన్ని కోర్టుల్లో ప్రతిరోజు ప్రీ లోక్‌అదాలత్ నిర్వహిస్తూ ముందుగానే కేసులు పరిష్కరిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రేపటి నుంచి రైతన్నా మీకోసం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో ఈనెల 24 నుంచి 29వ తేదీ వరకు రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బందితో శనివారం ఆమె వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతన్నా మీకోసం కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి రైతులకు పంచ సూత్రాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. వీడియో కాన్ఫరెన్సులో జిల్లా వ్యవసాయాధికారిణి పీఎల్ వరలక్ష్మి, జిల్లా ఉద్యానశాఖ అధికారి రాజ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు నగర పాలక సంస్థ
మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపుల వేలము ప్రకటన

కర్నూలు నగర పాలక సంస్థ సర్వ సభ్య సమావేశము తీర్మాణము నెం. 74, తేది: 30.09.2021, స్థాయి సంఘం తీర్మాణము నెం. 84, తేది: 05.11.2022, తీర్మాణము నెం.259, తేది: 03.06.2023, స్థాయి సంఘం తీర్మాణము నెం. 162, తేది: 10.08.2023, తీర్మాణము నెం. 331, తేది: 25.11.2023 మరియు స్థాయి సంఘం తీర్మాణము నెం. 174, తేది: 23.01.2024 మేరకు మరియు G.O.Ms.No.56 of MA&UD Dept., dt:05.02.2011 మేరకు కర్నూలు నగర పాలక సంస్థకు చెందిన ఈ క్రింది తెలుపబడిన షాపులను తేది: 28.11.2025 ఉదయం 11.00 గం॥లకు బహిరంగ వేలం ద్వారా కేటాయించుటకు కర్నూలు నగర పాలక సంస్థకు చెందిన న్యూ కౌన్సిల్ హాల్ (SBI COLONY) నందు కమిషనర్ గారిచే లేక వారి అనుమతి పొందిన ఇతర అధికారిచే నిర్వహించబడును.

వేలము వేయు షాపుల కాల పరిమితి 3 సంవత్సరములు మాత్రమే. మరియు షాపుల యొక్క కొలతలు మరియు గుడ్‌విల్, ధరావత్తు మొత్తము, నెలసరి అద్దెలు మొత్తము ఈ క్రింద తెలుపబడినది- గుడ్‌విల్ మొత్తముపై వేలం నిర్వహించబడును. గుడ్‌విల్ మరియు సెక్యూరిటీ డిపాజిట్ మొత్తం డి.డి.రూపంలో గాని నగదు రూపంలో గాని చెల్లించవలెయును. చెక్కులు స్వీకరించబడవు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రిజర్వేషన్ అమలు చేయబడును.

S. No.	Name of the Mpl Shoping Complex	Reservation Category	Shop No.	Measurement (In Sq.Mtrs) Length (Mts)	Breadth (Mts)	Area (in Sq.Mtrs)	Proposed Rent per Month (Rs)	GST Present (18%) (Rs)	Total Payable (Rs)	Security Deposite Amount (Rs)	Good will Amount (Rs)
1	Park Road	Gen	40/393-18-A	9.2	2.8	25.8	22795	4103	26898	136770	273540
2	Park Road	Gen	40/393-25 & 26 (FF)	8.5	10.8	91.8	41400	7452	48852	248400	496800
3	Maddur Nagar	Gen	15	6.3	3.55	22.37	23500	4230	27730	141000	282000
4	Kotha Peta	Gen	5	6.3	4.5	28.4	5650	1017	6667	33900	67800
5	Open Air Theatre	TLF/SLF	11	3.5	4.8	16.8	12500	2250	14750	75000	150000
6	IDSMT (King Market)	TLF/SLF	3	4.9	3.7	18.13	10000	1800	11800	60000	120000
7	Bangi Anantaiah	Gen	11(FF)	6.1	3.6	22	9915	1785	11700	59490	118980
8		Gen	21(FF)	6.1	3.6	21.96	9900	1782	11682	59400	118800
9		Gen	20 (FF)	6.1	3.6	21.96	9900	1782	11682	59400	118800
10		Gen	15 (FF)	6.1	3.6	21.96	9900	1782	11682	59400	118800
11	King Market	ST	52/78-A	5.34	3.96	21.15	6000	1080	7080	36000	72000
12		Gen	52/78-D	6.25	4.27	26.69	15000	2700	17700	90000	180000
13		TLF/SLF	52/150-G	5.05	4.15	20.96	12000	2160	14160	72000	144000
14		Gen	52/150-I	5.05	4.15	20.96	12000	2160	14160	72000	144000
15		Gen	52/150-L	4.88	5.79	28.26	15600	2808	18408	93600	187200
16		ST	52/150-M	4.88	5.79	28.26	7800	1404	9204	46800	93600
17		TLF/SLF	52/150-N	4.88	5.79	28.26	15600	2808	18408	93600	187200
18		Gen	52/150-O	5.05	4.15	20.96	12000	2160	14160	72000	144000
19		Gen	52/150-P	5.05	4.15	20.96	12000	2160	14160	72000	144000
20		Gen	52/150-A	4.9	4.05	19.85	11000	1980	12980	66000	132000
21		BC Nayi Bramhan/ Washermen	52/150-K	3.3	4.6	15.18	8400	1512	9912	50400	100800
22	Vinayak Ghat (Cellar, GF,FF)	Gen	1(FF)	6.5	4.1	26.65	18600	3348	21948	111600	223200
23		Gen	2(FF)	6.5	4.1	26.65	18600	3348	21948	111600	223200
24		Gen	3(FF)	6.5	4.1	26.65	18600	3348	21948	111600	223200
25		Gen	4(FF)	6.5	4.1	26.65	18600	3348	21948	111600	223200
26		Gen	5(FF)	6.5	4.1	26.65	18600	3348	21948	111600	223200
27		Gen	6(FF)	6.5	4.1	26.65	18600	3348	21948	111600	223200
28		ST	7(FF)	6.5	4.1	26.65	9300	1674	10974	55800	111600
29		Gen	8(FF)	6.5	4.1	26.65	18600	3348	21948	111600	223200
30		TLF/SLF	9(FF)	6.5	4.1	26.65	18600	3348	21948	111600	223200
31		Gen	1(GF)	6.5	4.1	26.65	18600	3348	21948	111600	223200
32		Gen	4(CELLAR)	6	3.65	21.9	15300	2754	18054	91800	183600
33		Gen	5(CELLAR)	6.5	4.1	26.65	18600	3348	21948	111600	223200

వేలములో పాల్గొను పాటదారులు ఈ క్రింది నియమనిబంధనలు తప్పక పాటించవలెను:

1) వేలము నందు పాల్గొను పాటదారుడు తమ యొక్క గుర్తింపు కార్డులైన ఆధార్ కార్డ్, పాన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ కాపీ, ప్రాపర్టీ డాక్యుమెంట్స్, సాల్వెన్సీ సర్టిఫికేట్‌తో పాటు సొంత చిరునామాతో అఫిడవిట్ తప్పక సమర్పించవలెను.
2) డాక్యుమెంట్ సమర్పించి గుడ్‌విల్ మొత్తం/ సెక్యూరిటీ డిపాజిట్/ రెంట్ అడ్వాన్సు చెల్లించిన తర్వాత మాత్రమే వేలము నందు పాల్గొనుటకు అర్హులు.
3)BC (Nayee Bramhan/ Washermen) SC మరియు ST రిజర్వుడు కేటగిరి షాప్‌లు వేలం నందు పాల్గొనదలచిన వారు సంబంధిత తహసీల్దార్ వారు ప్రస్తుతం జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రం మరియు ఆధార్ కార్డ్, పాన్ కార్డు తప్పనిసరిగా సమర్పించవలెను.
4) TLF/SLF కేటగిరి షాప్‌లు వేలం నందు పాల్గొనదలచినవారు సంబంధిత గ్రూప్ సంఘముల యొక్క ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరిగా సమర్పించవలెను.
5) జనరల్ కేటగిరి షాప్‌లు వేలం నందు పాల్గొనదలచినవారు సంబంధిత ఆధార్ కార్డ్, పాన్ కార్డు తప్పనిసరిగా సమర్పించవలెను.
6) దివ్యాంగులు కేటగిరి షాప్‌లు వేలం నందు పాల్గొనదలచినవారు సంబంధిత మెడికల్ ఆఫీసర్ జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రం మరియు ఆధార్ కార్డ్, పాన్ కార్డు తప్పనిసరిగా సమర్పించవలెను.
7) దరావత్తు మొత్తము డిమాండ్ డ్రాఫ్ట్ లేక నగదు రూపంలో మాత్రమే తీసుకోబడును.
8) ప్రతి నెల షాపు అద్దె 10 వ తారీఖు లోపల జి.యస్.టి.తో కలిపి చెల్లించవలెను. అట్లు చెల్లించని యెడల ఆపై చెల్లించే వారికి రూ.100/- కి రూ.3/- వడ్డీతో వసూలు చేయబడును.
9) షాపు రూములు మొదట 3 సంవత్సరములకు కేటాయించబడును. 3 సంవత్సరముల పూర్తి అవుతున్నప్పుడు తదుపరి 3 సంవత్సరముల లీజు కాలము పొడిగించవలెనన్న లీజుదారుల అభ్యర్థన మేరకు స్థాయి సంఘం అనుమతితో 33.1/3 శాతము అద్దె పెంచుతూ తిరిగి 3 సంవత్సరములకు లీజు కాలము పొడిగించబడును. మీ యొక్క అభ్యర్థన మేరకు ప్రతి 3 సంవత్సరములకు ఒకసారి పాత బాడుగపై 33.1/3 శాతము పెంచుతూ బాడుగ నిర్ణయించబడును (లేక) చుట్టు ప్రక్కల షాపుల యొక్క ప్రివ్యాలింగ్ రెంట్‌ను పరిగణ లోనికి తీసుకొని బాడుగ నిర్ణయించబడును.
10) తేదీ కనబరచకుండా ఖాళీ చెక్ లు 8 No's ధ్రువీకరించి (సంతకం చేసి ఇవ్వవలెను)

గమనిక: వేలము యొక్క షరతులు మరియు వేలము యొక్క వివరణల కొరకు ఆఫీస్ పనివేళల యందు సంబంధిత రెవెన్యూ అధికారి లేక సంబంధిత అధికారులను రెవెన్యూ విభాగము కర్నూలు నగర పాలక సంస్థ నందు సంప్రదించవలెను.

సం/- కమిషనర్
కర్నూలు నగర పాలక సంస్థ, కర్నూలు.

విద్యార్థి బస్సుకు సుస్తీ

ఆదోని డిపోనకు చెందిన విద్యార్థి ఆర్టీసీ బస్సు మొరాయించి గ్రామ శివారులో నిలబడింది. శనివారం సాయంత్రం హొళగుంద నుంచి విద్యార్థులతో మార్లమడికి గ్రామం బయలుదేరింది. తిరుగు ప్రయాణంలో హొళగుంద దిగువ కాల్వ ముందు ఎయిర్ లాక్ పడడంతో ముందుకు కదలక మార్గంలోనే నిలబడినట్లు ఆర్టీసీ డ్రైవర్ తెలిపారు. ధణాపురం రహదారి పూర్తిగా అధ్వానంగా ఉండడంతో ఆర్టీసీ సర్వీసులు సమయానికి మండల కేంద్రానికి రాలేక అవస్థలు పడుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు.

– న్యూస్‌టుడే, హొళగుంద

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ చట్టం LXIII 1951 క్రింద స్థాపించబడినది)
కర్నూలు బ్రాంచ్, బ్రాంచ్ చిరునామా: డి.నెం.50/706సి, బిర్లా గెస్ట్‌హౌస్ ఎదురుగా, బి-క్యాంప్, కర్నూలు-518002 (ఆం.ప్ర), ఫోన్: 08518-229056, ఇ-మెయిల్: kurnool@apsfc.com

ఇ- వేలం అమ్మకం ప్రకటన

SARFAESI చట్టం 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 8(6) & 9(1) తో కలిపి చదవబడే ప్రకారం స్థిరాస్తుల విక్రయం ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యముగా ఋణగ్రహీతలు, హామీదారులు & చట్టరీత్యా వారసులకు తెలియచేయడమైనది ఏమనగా ఋణగ్రహీత ఈ దిగువ చెప్పబడిన స్థిరాస్తి తనఖా/చార్జ్‌డ్ చేసియున్నారు, సదరు ఆస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకొని తేది.30.12.2025 న "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "తిరిగి పొందడానికి అవకాశం లేకుండా" ప్రాతిపదికన మరియు ఏ విధమైన ప్రతిఫలాపేక్ష లేకుండా ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీతలు, హామీదారులు & చట్టరీత్యా వారసుల నుండి తమకు రావలసిన బకాయి మొత్తములను తిరిగి వసూలు చేసుకొనుటకు విక్రయం చేయబడును.
ఆస్తి రిజర్వు ధర, ఇఎమ్‌డి, ఏమైనా ఎన్‌కంబరెన్స్‌లు ఉంటే మరియు ఇతర వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

ఋణగ్రహీత పేరు:	బకాయి మొత్తం:
మెస్సర్స్ సుజల పైప్స్ ప్రైవేట్ లిమిటెడ్, సి-1, ఇండస్ట్రియల్ ఎస్టేట్, బొమ్మలసత్రం, నంద్యాల (మండలం), కర్నూలు జిల్లా	31.10.2025 నాటికి: రూ.91,92,19,429/-
	డిమాండ్ నోటీసు తేదీ: 08.05.2017
	స్వాధీనత తేదీ: 03.11.2018

స్థిరాస్తుల వివరములు	రిజర్వు ధర (రూ.లక్షలలో)	ధరావత్తు (రూ.లక్షలలో)	బిడ్ పెంపుదల మొత్తం (రూ)
1) కర్నూలు జిల్లా, నంద్యాల (మండలం), నంది ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర, నూనెపల్లి మజారా, రైతునగర్ (గ్రా & గ్రా.ప)లో ఉన్న సర్వే నం.303 పరిధిలో ప్లాట్ నం.43లో 184.40 చదరపు గజాల విస్తీర్ణంలో గల భూమి నందు నిర్మించిన నివాస భవనం (జి+1) శ్రీమతి నల్లల సుజల గారికి చెందినది.	రూ. 53.44 లక్షలు	రూ. 6.68 లక్షలు	రూ. 0.20 లక్షలు
2) కర్నూలు జిల్లా, నంద్యాల (మండలం), నంది ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర, నూనెపల్లి మజారా, రైతునగర్ (గ్రా & గ్రా.ప)లో ఉన్న సర్వే నం.303 పరిధిలో ప్లాట్ నం.41లో 185.37 చదరపు గజాల విస్తీర్ణంలో గల భూమి నందు నిర్మించిన నివాస భవనం శ్రీమతి నల్లల సుజల గారికి చెందినది.	రూ. 53.36 లక్షలు	రూ. 6.67 లక్షలు	రూ. 0.20 లక్షలు
3) కర్నూలు జిల్లా, నంద్యాల (మండలం), నంది ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర, నూనెపల్లి మజారా, రైతునగర్ (గ్రా & గ్రా.ప)లో ఉన్న సర్వే నం.303 పరిధిలో ప్లాట్ నం.6 & 7లో 441.24 చదరపు గజాల విస్తీర్ణంలో గల భూమి నందు అసంపూర్తిగా నిర్మించిన (జి+2) భవనము శ్రీ వి.సురేష్ కుమార్ శాస్త్రి గారికి చెందినది.	రూ. 68.80 లక్షలు	రూ. 8.60 లక్షలు	రూ. 0.20 లక్షలు
4) అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం రోడ్, భాగ్యనగర్ ఎక్స్‌టెన్షన్, మోనార్క్ పైప్స్ కాలనీ, నారాయణపురం (గ్రా.ప), పాపంపేట (గ్రా) నందు గల సర్వే నెం.5/2 పరిధిలో సమీప డి.నెం.4/1774-15 వద్ద ఎ.0.4581 సెంట్లు భూమి శ్రీ ఎస్.శ్రీధర్ రెడ్డి గారికి చెందినది.	రూ. 293.18 లక్షలు	రూ. 36.65 లక్షలు	రూ. 1.00 లక్షలు
5) కర్నూలు జిల్లా, నంద్యాల (మండలం), బొమ్మలసత్రం దగ్గర, నంద్యాల మజారా, నంద్యాల మున్సిపాలిటీ, మూలసాగరం (గ్రా), భాస్కర్ రెడ్డి కాలనీ, సర్వే నెం.539/2 పరిధిలో ప్లాట్ నం.58 & 59, డి.నెం. 30/726ఎ9 లోని 1348.51 చదరపు గజాల విస్తీర్ణంలో గల భూమి నందు నిర్మించిన నివాస భవనం శ్రీమతి సి.అంకాలమ్మ గారికి చెందినది.	రూ. 388.80 లక్షలు	రూ. 43.20 లక్షలు	రూ. 1.00 లక్షలు
6) కర్నూలు జిల్లా, నంద్యాల (మం), నంద్యాల మున్సిపాలిటీ, మూలసాగరం (గ్రా), నంద్యాల మజారా, SRBC రోడ్, రాణి మహారాణి థియేటర్స్ పక్కన, సర్వే నెం. 419/1ఎ పరిధిలో డి.నెం. 25/467ఎ లోని 2343 చ॥గ॥లు విస్తీర్ణంలో గల వాణిజ్య భూమి (డాక్యుమెంట్ ప్రకారం 2420 చదరపు గజాలు) సి.రామమోహన్ రెడ్డి గారికి చెందినది.	రూ. 372.60 లక్షలు	రూ. 41.40 లక్షలు	రూ. 1.00 లక్షలు

ఇ-వేలం తేది & సమయం: ఇ-వేలం పోర్టల్ https://www.bankauctions.in ద్వారా తేది.30.12.2025న ఉ.11.00 నుండి మ.1.00 గంటల వరకు 5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో జరుగుతుంది.
కావున ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం నందు పాల్గొనుటకు మరియు వారి బిడ్లు సమర్పించుటకు ముందుగానే ఇ-వేలం యొక్క నియమములు & నిబంధనలు కొరకు మా వెబ్‌సైట్ పోర్టల్స్ https://esfc.ap.gov.in మరియు https://bankauctions.in దర్శించవలసినదిగా సలహా ఇవ్వడమైనది. ప్రతి టెండరుదారుడు ఈ అమ్మకం యొక్క నియమాలు మరియు నిబంధనలు పరిశీలించి మరియు ఆమోదించినట్లుగా భావించడమైనది.
ధరావతు(EMD)ను NEFT / RTGS ద్వారా ఈ క్రింది ఖాతాలో చెల్లించవలెను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బుధవారపేట, కర్నూలు, ఖాతా నెంబర్: 005311011000353 (IFSC Code: UBIN0800538).
ధరావత్తుతో కూడిన టెండరు ఫారములు సమర్పించుటకు చివరి తేదీ: 29.12.2025, సాయంత్రం గం.5.00 వరకు.
విక్రయం ఆన్‌లైన్ వేలం యొక్క ఇ-వేలం టెండరు దరఖాస్తు, డిక్లరేషన్, సాధారణ నియమాలు మరియు నిబంధనలతో ఉన్న ఇ-వేలం బిడ్ డాక్యుమెంట్ https://esfc.ap.gov.in మరియు https://bankauctions.in నందు లభించును.
తదుపరి ఏదేని వివరములు/సందేహాలు ఉన్నచో అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 8886667101, 08518-229056 నందు బిడ్డర్లు సంప్రదించవచ్చును.

తేది: 23.11.2025, ప్రదేశం: కర్నూలు సం/- అధీకృత అధికారి, APSFC

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72301.

2022 September Model 12 Nos Bolero Neos, 01 No. Scorpi, 02 Nos Tata Electric Cars for Sale M: 92931 07575, 7386109141.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-Ed Tech Pvt Ltd. Franchise Offer: @5L/Dist & Investors/ Partners Welcome, Grow with Us: 9908981464

నెట్వర్క్ లీడర్లకు మంచి అవకాశం నూతనంగా స్టార్టైన HYD కంపెనీలో మల్టిపుల్ ప్రొడక్ట్ బేస్డ్ ద్వారా డబ్బులు సంపాదించుకునే అవకాశం. 9959974159

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్ ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీరామవేంద్ర జ్యోతిష్యాలయం బ్రాటనవేలి ముద్ర. రెండు హస్తరేఖలను పరీక్షించి సంపూర్ణ జ్యోతిష్యం తెలపగలరు. బళ్ళారి చౌరస్తా, కర్నూలు. ✆ 97031 67293.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

కోడుమూరు రోడ్డులో జాయ్‌హోమ్స్ పక్కన వెంకటేశ్వర వెంచర్ నందు ఓపెన్ ప్లాట్స్ అమ్మబడును. ఇల్లు నిర్మించి ఇవ్వబడును. కర్నూలు. Cont: నగేష్ ✆9490769111

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ళ స్థలాలు. వెంచర్లు, పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్. కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

FLAT FOR SALE

2BHK 1150 Sft, 3BHK 1600 Sft, 5th floor, 1Sq.ft. 4,400/- only. 60 feet road Sri Indu Castle, Opp: Muncipal park, near Nandyal Checkpost, Sai Vaibav Nagar, Knl. 81420 27447.

SKANDANSHI Cloud-9 Knl. East &West Face Flats Sale in 2nd &9th flr. 3BHK (1750 Sft) Wood work, 2 Car Parking. ✆ 93914 61566.

HOUSE FOR SALE

కర్నూలు N.R.పేట 2వ లైన్‌లో సరస్వతి నర్సింగ్ హోమ్ ప్రక్కన జీవన్ హాస్పిటల్ ఎదురుగా 4 సెంట్ల ఇల్లు అమ్మకానికి కలదు. సంప్ర: 92469 20346.

LAND FOR SALE

పొలం అమ్మబడును
ఎమ్మిగనూరు తాలూకా ఎర్రకోట గ్రామం దగ్గరలో 16 ఎకరాల అగ్రికల్చర్ పొలం అమ్మకమునకు కలదు.
సంప్రదించండి **96631 21848 91089 46529**

PLOT FOR SALE

DHONE Venkatampally Road East Face Plot No.294, Size:350 Sq.Yd. For Sale. Contact: 88976 66933, 80084 89369.

నన్నూరు టోల్‌గేట్ దగ్గర రాగమయూరి ఎదురుగా మారుతి విల్లాస్ E-బ్లాక్ నందు సగం ధరకే ప్లాట్లు అమ్మబడును. సెంటు 1 లక్ష. కొద్ది ప్లాట్లు మాత్రమే త్వరపడండి. 63002 65849.

SHOP FOR SALE

కల్లూరు మెయిన్ రోడ్డులో కమర్షియల్ షాపు అమ్మకమునకు కలదు. 1646 Sft. అద్దె 50,000/- వరకు వచ్చును. ✆ 99080 71153, 63024 32657.

LEASE/ RENT

Ground Floor - 700 Sft, 1st Floor - 1200 Sft, 2nd Floor - 1200 Sft, 3rd Floor - 2400 Sft at Opp: Govt General Hospital (Exit Gate) Kurnool. ✆ 88857 33571, Suitable for Banks, Office's, Hospital's, Coaching Centre etc.

మహబూబ్‌నగర్ టౌన్, స్టేషన్ రోడ్, పులివీర్ల ఇంటి ప్రక్కన, 400 చ.గ.లలో హాస్పిటల్/ కమర్షియల్ మాల్స్‌కు అణుగుణంగా భవనము నిర్మించి, లీజు/రెంట్‌కు ఇవ్వబడును. ఆసక్తి గల వారు సంప్రదించగలరు. సెల్: 9908097165.

TO LET

TOLET
For Rent to Hospital
◆ **Poly Clinics**
◆ **Diagnostic Centres**
◆ **Area 5200 Sft, G+1, 43/194-2, Line No-7, N.R.Peta, Kurnool.**
8985132552

For Rent to Hospital, Poly Clinics, Diagnostic Centres 5200 Sft, G+1, 43/194-2, Line No-7, N.R.Peta, Kurnool. Cont: ✆ 89851 32552.

కర్నూలు నగరంలోని SV మోహన్ రెడ్డి ఇంటి దగ్గర గిప్సన్ కాలనీలో గ్రౌండ్‌ఫ్లోర్ 2 BHK అన్ని వసతులతో బాడుగకు కలదు. సంప్ర: 91779 51648.

VR కాలనీ జెండా పార్కు దగ్గర & ఇందిరమ్మ పంక్షన్ హాల్ దగ్గర పెద్దరూమ్ అన్ని వసతులతో బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 94406 01114.

కర్నూలు - కల్లూరు ఎస్టేట్ నందు 3200 Sft. గోడౌన్, ఆటో నగర్ నందు 800 Sft గల గోడౌన్ బాడుగకు కలదు. సంప్ర ✆ 99855 50011.

House for rent. Individual House Ground Floor Double Bedroom 1200 s.ft. with CC Cameras, Car Parking 200 ft. near to Highway, Opp: Hotel S

JOBS

వంట మనిషి కావలెను. ఇంట్లో వంట చేయడానికి ఆడ మనిషి కావలెను. వెజ్/ నాన్ వెజ్, అన్ని రకాల వంటలు వచ్చి ఉండాలి. సెల్: 79955 32221.

3S Solutions: Required Marketing Executives for Solar Company. Contact: 80740 91107.

Wanted Male Academic Principals qualification any Degree/ PG, Salary: 25000/- to 30,000/- having experience in Educational Sector will be preferable, Age limit: 30 to 45 years. Working location: Kurnool, Contact: 92487 33342.

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+మంచి జీతం 82475 00574, 92814 52838

రాయలసీమ స్కూల్, కర్నూలు నందు 3rd to 7th వరకు ఇంగ్లీష్, సైన్స్, మ్యాథ్స్, సోషల్ బోధించుటకు టీచర్స్ కావలెను. ✆ 9949804648, 9398252467.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూ ఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ బ్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95736 91122.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 74186 99978 (AP), 74184 77742 (TG)

కర్నూలులోని మెడికల్ ఏజెన్సీ మరియు పాల షాపులో పనిచేయుటకు ఆఫీసు బాయ్స్ మరియు డెలవరీ బాయ్స్ కావలెను. సంప్రదించండి. Cell: 83286 75684.

నంద్యాల జిల్లా బనగానపల్లె నెహ్రూ హై స్కూల్ హాస్టల్ నందు ఇంగ్లీష్, మ్యాథ్స్, బయాలజి సబ్జెక్టులు బోధించుటకు ప్రైమరీ హైస్కూల్ రెసిడెన్సియల్ టీచరు కావలెను. సంప్ర: 63020 26495, 95501 31444, 94410 56875.

బృందావన్ ఇంజినీరింగ్ కాలేజి, పెద్దటేకూరు కర్నూలు (జోన్ రోడ్డు) వారికి బాలికల హాస్టల్స్ కొరకు ఫుల్ టైం వార్డెన్లు (వయస్సు 35 సం॥ పైబడిన) కావలెను. సంప్ర ✆ 81422 33352.

కర్నూలు నందు ల్యాబ్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ కావలెను. 1 PM to 9 PM జీతం: 7000/- రూ. సంప్ర ✆ 98852 74001.

ప్రముఖ కంపెనీ నందు మార్కెటింగ్ మేనేజర్లుగా (జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో) పనిచేయుటకు 10-15 Yrs అనుభవం కలిగిన వారు కావలెను. ✆: 98491 22077.

ప్రముఖ ఫ్యాక్టరీలో పనిచేయుటకు 4సం॥ అనుభవం కల్గిన సేల్స్ రెప్రజెంటేటివ్స్ కావలెను. అర్హత ఏనీ డిగ్రీ & ఇంగ్లీష్ కంప్యూటర్ పరిజ్ఞానం ✆63024 32657.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

ఆఫీస్‌బాయ్ కం॥ హెల్పర్ గత 40సం॥ నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలో పనిచేయుటకు వ: 45 సం॥లోపు 10th P/F. ✆ 9676116243

FACULTY/ TEACHERS

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: **99899 97628**

ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

PHYSICIAN

డా॥కె.చంద్రమౌళిరెడ్డి. Gen.Med, IDCCM, జనరల్ ఫిజీషియన్, ఫెలో ఇన్ క్రిటికల్‌కేర్ యూనిట్, శ్రీసాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్‌లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆88970 87874

డా॥G.కుశల్‌ప్రసాద్, M.D., Gen., ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్ సత్యనారాయణ స్వామి గుడి వెనుక, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆99669 25324.

DIABETES

డా॥ బి.శ్రీదివ్య రెడ్డి, MD, DM., ఎండోక్రైనాలజిస్ట్, షుగర్, థైరాయిడ్, హార్మోన్ స్పెషలిస్ట్. Add: విజయా డయాగ్నోస్టిక్ సెంటర్ లైన్, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆83046 88799, 97049 15534.

GYNAECOLOGY

డా॥ కె.అరవింద, MBBS, DNB, OBG గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు, 2PM to 5PM & 5PM-9PM, శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు ✆ 88970 87874.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటువంటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆదోని
• ఆదోని • ఆలూరు • పత్తికొండ

వాక్చాతుర్యంతో మెరిపించి.. బహుమతులు పట్టి

- 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

పోటీల్లో పాల్గొన్న ఆదర్శ విద్యార్థులు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల మెదడుకు పదును పెట్టడానికి అవకాశం ఉంటుందని ఏపీ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ విక్టర్ శామ్యూల్ అన్నారు. 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో పత్తికొండ ఏపీ ఆదర్శ పాఠశాలలో శనివారం నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన జ్యోత్స్న, మోహన్, దివ్యలకు ఆయన బహుమతులు అందజేశారు. కో ఆర్డినేటర్ నారాయణ, ఉపాధ్యాయులు రాజశేఖర నాయక్, కాశినాథ్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు ప్రతిభా పాటవ పోటీల్లో రాణిస్తే భవిష్యత్తులో ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని పాఠశాల డైరెక్టర్ ఎ.పల్లవి, ప్రిన్సిపల్ రామచంద్ర అన్నారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా ఆదోనిలోని అక్షరశ్రీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. ప్రథమ స్థానంలో జి.చంద్రికాప్రతి, ద్వితీయ స్థానంలో చైతన్యశ్రీ, తృతీయ స్థానంలో పి. కార్తీక్‌లు నిలిచారు. వారికి నిర్వాహకులు బహుమతులు, ధ్రువపత్రాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫారూక్, అనిల్, వన్నూవలి పాల్గొన్నారు.

అక్షరశ్రీ ఉన్నత పాఠశాలలో ఉపన్యసిస్తున్న విద్యార్థి

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న పాఠశాల నిర్వాహకులు

వ్యవసాయ మార్కెట్ యార్డులో ధరలు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం పలికిన వివిధ పంట దిగుబడుల ధరలు. పత్తి క్వింటాలు కనిష్ఠంగా రూ.3960, గరిష్ఠంగా రూ.7431, మధ్య ధర రూ.7209గా నమోదైంది. వేరుసెనగ రూ.4499-6889-6654, ఆముదాలు రూ.5293-5868-5839గా పలికాయి.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: చిప్పగిరిలోని ఉన్నత పాఠశాల వద్ద వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రిళ్లు అంధకారం నెలకొనడంతో విష ప్రాణులు సంచరిస్తున్నాయి. – నారాయణస్వామి, చిప్పగిరి

✔: విద్యుత్తు సిబ్బందిని పంపించి రెండు రోజుల్లో వీధి దీపాలు వెలిగేలా చూస్తాం. – దాసరి గోవిందరాజులు, సర్పంచి

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెరలోని వడ్డే వీధిలో నిర్మించిన సిమెంటు రహదారిపై మురుగు నిలిచింది. – సురేశ్, మద్దికెర

✔: పరిశీలించి మురుగునీరు నిలవకుండా చర్యలు తీసుకుంటాం. – శివకుమార్, పంచాయతీ కార్యదర్శి

హొళగుంద, న్యూస్‌టుడే: ?: హొళగుందలో చాలా చోట్ల మురుగునీరు నిలబడి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. – రాజేష్, స్థానికుడు

✔: మురుగు తొలగించి, దోమల మందును పిచికారీ చేయిస్తాం. – రాజశేఖర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని జీజీహెచ్ రహదారిలో జైన్ మందిరం మలుపు వద్ద రోడ్డు దెబ్బతిని రాళ్లు తేలింది. రాకపోకల సమయంలో జనం ప్రమాదాల బారిన పడుతున్నారు. – ఈరన్న, ఆదోని

✔: ఆ ప్రాంతంలో సమస్యను పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. – నాసీర్‌హుస్సేన్, ఇన్‌ఛార్జి కమిషనర్

ఆస్పరి, న్యూస్‌టుడే: ?: కారుమంచి నుంచి కైరుప్పలకు వెళ్లే రహదారి గుంతలు ఏర్పడి అధ్వానంగా మారింది. రహదారికి మరమ్మతులు చేయాలి. – సుంకన్న, మహేష్, కారుమంచి

✔: రహదారిని పరిశీలించి మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపుతాం. నిధులు మంజూరు కాగానే బాగు చేయిస్తాం. – వెంకటేశ్వర్లు, పీఆర్ ఏఈ, ఆస్పరి

నియంత్రించలేని నిర్లక్ష్యం

☛ నెలల తరబడి కట్టలపైనే ఉంచుతున్న వైనం
☛ అందేంత ఎత్తులో ప్రమాద ఘంటికలు

ఇది మద్దికెర- గుంతకల్లు ప్రధాన రహదారిలో ఉన్న పెట్రోలు బంకు వద్ద విద్యుత్తు నియంత్రిక. 2 అడుగుల ఎత్తులోనే ఉంచారు. ఇప్పటికే నియంత్రికపై ఉన్న గడ్డిని తినేందుకు వెళ్లి 2 పశువులు మృత్యువాత పడ్డాయి. అయినా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఇది దారి పక్కనే ఉండడంతో రైతులకు సైతం ప్రమాదకరంగా మారింది. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

తుగ్గలి మండలం రామాపురం గ్రామంలో నీటి పథకం పక్కన ఏడాదిగా ఈ నియంత్రిక ఉంది. గ్రామంలో విద్యుత్తు సరఫరాలో తలెత్తుతున్న ఇబ్బందులను అధిగమించేందుకు తెచ్చి ఇక్కడ వదిలేశారు. ఇది నిత్యం నీటిలో తడుస్తూ ఎందుకు పనికిరాకుండా పోతోందని స్థానికులు అంటున్నారు. ఇలా పలు చోట్ల సిబ్బంది, అధికారుల నిర్లక్ష్యం కారణంగా విలువైన పరికరాలు నిరుపయోగంగా ఉన్నాయంటున్నారు.

పత్తికొండ, మద్దికెర, న్యూస్‌టుడే: గృహ అవసరాలతో పాటు, వ్యవసాయానికి ఇచ్చే విద్యుత్తులో అంతరాయం తలెత్తకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన నియంత్రికల విషయంలో నిర్లక్ష్యం వెంటాడుతోంది. నియోజకవర్గంలోని పత్తికొండ, తుగ్గలి, వెల్దుర్తి, కృష్ణగిరి, మద్దికెర మండలాల్లో ఏర్పాటు చేసిన పలు నియంత్రికలకు ఎలాంటి రక్షణ లేదు. దీంతో పశువులు, ప్రాణాలు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి. గ్రామాల్లో అవసరాల కోసం తెచ్చిన నియంత్రికలను నెలల తరబడి నిర్లక్ష్యంగా వదిలేశారు. పలు చోట్ల కట్టలపై ఉంచి అలాగే వదిలేశారు. పలు రకాలుగా వీటి వల్ల ఇబ్బందులు తప్పడం లేదు.

పరిశీలన

అవసరమైన చోట పెట్టకుండా..

నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో వ్యవసాయ అవసరాల కోసం అధికారులు 3,500కు పైగా నియంత్రికలు ఏర్పాటు చేశారు. వీటితో పాటు గ్రామాల్లో గృహావసరాలకు 820 నియంత్రికలు అందుబాటులో ఉన్నాయి. కొన్ని చోట్ల మరమ్మతులకు గురైన వాటి స్థానంలో ఏర్పాటు చేసేందుకు తీసుకొచ్చిన నియంత్రికలను సైతం అవసరమైన చోట పెట్టకుండా కట్టలపై ఉంచి వదిలేశారు.

కంకర తేలి.. ప్రమాదకరంగా మారి

చిప్పగిరి మండలంలో గ్రామీణ రహదారులు అధ్వానంగా మారాయి. నంచెర్ల, దౌల్తాపురం, తిమ్మాపురం, కుందనగుర్తి, సంగాల, ఏరూరు, దేగలహాల్ గ్రామాలకు వెళ్లే మార్గంలోని రహదారులు అడుగడుగునా గుంతలు పడి వాహనదారులకు నరకం చూపెడుతున్నాయి. రెండేళ్ల క్రితం నిర్మించిన చిప్పగిరి- గుమ్మనూరు రహదారి పలుచోట్ల కంకర తేలింది. ముఖ్యంగా బంటనహాల్ ఆర్ఎస్ సమీపంలో మరింత తీసికట్టుగా మారింది. గుంతలు పడిన రహదారిని మరమ్మతు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చిప్పగిరి

మురుగు కాల్వ కాదు.. రహదారే

బిల్లేకల్లు నుంచి ఎమ్మిగనూరుకు వెళ్లే ప్రధాన దారిలో కారుమంచి గ్రామంలో రహదారిలోకి నీరుచేరి చిన్నపాటి కుంటలను తలపిస్తున్నాయి. గ్రామంలోని మురుగునీరు అంతా రహదారిపై ఉన్న గుంతల్లో నిలుస్తోంది. ఈ రహదారిలో నిత్యం వందలాది వాహనాలు తిరుగుతున్నాయి. రాత్రి సమయంలో వేగంగా వచ్చి ప్రమాదాలకు గురవుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి దెబ్బతిన్న రహదారికి మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది. అలాగే గ్రామంలో మురుగుకాల్వ ఏర్పాటు చేయాలి. – న్యూస్‌టుడే, కారుమంచి, ఆస్పరి

కొత్త ఇళ్లకు వెల్లువలా దరఖాస్తులు

చిప్పగిరి, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా కొత్త ఇళ్ల నిర్మాణానికి మంచి స్పందన వస్తోందని హౌసింగ్ పీడీ చిరంజీవి తెలిపారు. చిప్పగిరిలో ఆయన శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ.. కొత్త ఇంటి కోసం గ్రామ సచివాలయాల్లో వేలాది మంది లబ్ధిదారులు దరఖాస్తు చేస్తున్నారన్నారు. అర్హులందరికీ పక్కా గృహాలు మంజూరు చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణం 2026 మార్చి 31వ తేదీలోగా పూర్తి చేయాలని కోరారు. చిప్పగిరి మండలంలో నిర్మాణంలో ఉన్న ఇళ్లపై సమీక్షించారు. చిప్పగిరిలోని గృహ నిర్మాణ కార్యాలయానికి విద్యుత్తు సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. రెండు మండలాలకు ఇన్‌ఛార్జిగా పని చేస్తున్న ఏఈ విజయకుమార్ మంగళ, బుధవారాల్లో చిప్పగిరిలో అందుబాటులో ఉంటారని తెలిపారు. చిప్పగిరిలోని జగనన్న కాలనీని పరిశీలించారు. అనంతరం చిప్పగిరి పీహెచ్‌సీని పరిశీలించారు. అక్కడి సమస్యలను వైద్యాధికారిణి అఫ్రోజ్ జహన్ ఆయనకు వివరించగా.. జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళ్తామన్నారు.

చిప్పగిరి పీహెచ్‌సీలో వైద్యులకు సూచనలు ఇస్తున్న పీడీ చిరంజీవి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

ఆలూరు గ్రామీణం: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. ఆలూరులో నిర్వహించిన మాలమల్లేశ్వర ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు పుట్టిన రోజు వేడుకల్లో శనివారం ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోనే 90 శాతం పథకాలు అమలు చేశారన్నారు. నాయకులు నారాయణస్వామి, గోవిందు పాల్గొన్నారు.

గుమ్మనూరు శ్రీనివాసులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, తెదేపా నాయకులు

జిల్లా సాధనకు అందరూ కదలిరావాలి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధన కోసం పార్టీలకు అతీతంగా అందరూ కలిసిరావాలని ఆదోని జిల్లా పోరాట సమితి కన్వీనరు ఆదినారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, నాయకులు లత, రఘురామయ్య, పురపాలక ఛైర్‌పర్సన్ లోకేశ్వరి అన్నారు. పట్టణంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో శనివారం సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రజా సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయల సంఘాలు, రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, పెన్షనర్లు, వ్యాపార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆదోని కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని కోరారు.

నిరసన దీక్షకు మద్దతు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు తదితరులు

పెద్దహరివాణం మండల ఏర్పాటుకు మద్దతు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా, పెద్దహరివాణం మండల ఏర్పాటుకు తమ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షినాయుడు అన్నారు. పట్టణంలోని కోట్ల కూడలి వద్ద పెద్దహరివాణం మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షలను ఆయన సందర్శించి తన మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు కలిసికట్టుగా ముందుకు వచ్చి తమ వాణి వినిపించాలన్నారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు, శివప్ప, రంగస్వామినాయుడు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● అలాగే రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి సందర్శించి తన మద్దతు తెలిపారు. ఆదోని జిల్లా ఏర్పాటుకు తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు.

చెక్కులు అందుకున్న వారితో ఎమ్మెల్యే డా.పార్థసారథి

సీఎం సహాయనిధి పేదలకు వరం

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని, ఈ పథకం రాష్ట్రంలో లక్షలాది మంది ఆర్థిక సమస్యలను తీరుస్తోందని ఎమ్మెల్యే డా.పార్థసారథి అన్నారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో 32 మందికి రూ.13.58 లక్షలు విలువ చేసే చెక్కులను బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే అందించి మాట్లాడారు. ఆరోగ్యశ్రీ ద్వారా అందని వైద్య సేవలతో పాటు ఆర్థిక ఇబ్బందుల మధ్య కుటుంబాలున్న వారిని సీఎంఆర్ఎఫ్ ఆదుకుంటోందన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని పేదలు సద్వినియోగం చేసుకుని, కుటుంబాలకు ఆసరాగా చేసుకోవాలన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆదోని క్రీడాకారిణి ఎంపిక

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని జయశాలి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ మురళీమోహన్ తెలిపారు. కర్నూలు నగరంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో భాగంగా అండర్-17 విభాగంలో ఆమె ప్రథమ స్థానంలో నిలిచి.. వినుకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరచిన క్రీడాకారిణిని, పీడీని ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఆలూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించినట్లు తెదేపా నియోజకవర్గ బాధ్యుడు ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి తెలిపారు. అమరావతిలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను విన్నవించినట్లు చెప్పారు. త్వరలో చేపట్టనున్న ఇంటింటికి వైకుంఠం జ్యోతి కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను విడుదల చేయించినట్లు తెలిపారు. మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని.. ముఖ్యమంత్రి అభినందించినట్లు ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట తెదేపా యువ నాయకుడు వైకుంఠం దినేష్ ఉన్నారు.

ముఖ్యమంత్రితో మాట్లాడుతున్న వైకుంఠం జ్యోతి

ఎర్ర పండు.. మద్దతు మెండు

ఆస్పరిలోని కూరగాయల మార్కెట్‌లో శనివారం టమాటాకు అధిక ధర లభించింది. వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు పెద్దఎత్తున సరకును విపణికి తీసుకొచ్చారు. టమాటాను కొనుగోలు చేసేందుకు వ్యాపారులు సైతం ఉత్సాహం చూపారు. ఆస్పరి కూరగాయల మార్కెట్‌కు తీసుకొచ్చిన జత బాక్సులు (ఒక్కొక్కటి 30 కిలోలు) రూ.1,500 నుంచి సరకు నాణ్యతను బట్టి రూ.2,400 వరకు పలికింది. – న్యూస్‌టుడే, ఆస్పరి

కనులపండువగా ఆంజనేయస్వామి రథోత్సవం

ఆదోని సాంస్కృతికం: ఆదోని పట్టణం క్రాంతినగర్‌లో వెలసిన ఆంజనేయస్వామి రథోత్సవం శనివారం సాయంత్రం కనులపండువగా జరిగింది. కార్తికమాసం ముగింపు సందర్భంగా స్వామి వారికి ఉదయం ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం స్వామి వారిని రథంపై కొలువుదీర్చి పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జక్కా వీరేశ్, వెంకటేశ్వరులు శెట్టి, లక్ష్మన్న, చంద్రశేఖర్, కార్తీక్, రామాంజనేయులు, సోమనాథ్, దేవరాజు, రాఘవేంద్ర పాల్గొన్నారు. ● కుప్పగల్లులో తిమ్మప్పస్వామి సన్నిధిలో కార్తికమాస ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు, కృష్ణమ్మ పాల్గొన్నారు.

హోమం నిర్వహిస్తున్న భక్తులు

బిల్లేకల్లులో..

బల్లేకల్లు(ఆదోని సాంస్కృతికం): మండలంలోని బల్లేకల్లులో వెలసియున్న తిమ్మప్పస్వామి రథోత్సవం నయనానందకరంగా సాగింది. ఆలయంలో స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం స్వామి రథోత్సవాన్ని గ్రామ ప్రధానవీధుల్లో వైభవంగా నిర్వహించారు.

గ్రామంలో భక్తజన సందోహం మధ్య ముందుకు సాగుతున్న రథోత్సవం

సంక్షిప్త సమాచారం

పత్తికొండ గ్రామీణం: ల్యాండ్ సీలింగ్ భూములు సాగు చేస్తున్న రైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని వర్తింపజేయాలంటూ సీపీఐ నాయకులు, పెద్దహుల్తి గ్రామ రైతులతో కలిసి తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు.

దేవనకొండ: 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సోమవారం నుంచి గ్రామాల్లో సామాజిక తనిఖీ చేపడుతున్నట్లు ఎంపీడీవో జ్యోతి, ఏపీవో రాజునాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉపాధి సిబ్బంది, వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు.

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు ఏజెన్సీలతో కాకుండా విద్యాశాఖ అధికారులతో సామాజిక తనిఖీ జరపాలని ఎస్టీయూ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి సుంకన్న, మండల అధ్యక్షుడు లక్ష్మన్న డిమాండ్ చేశారు. ఆదోనిలో శనివారం ఆదోని, కౌతాళం మండలాల ఎస్టీయూ నాయకుల సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.

ఆదోని ఎస్కేడీ కాలనీ: కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఆదోనిలో ఆందోళన చేపట్టారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు.

ఆదోని విద్య: సామాజిక సేవ చేయడంలో మేము సైతం అంటూ ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు రక్తదానం చేశారు. ఎన్‌సీసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం విద్యార్థులు ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదానం చేశారు.

ఇస్వీ.. సమస్యలతో కుస్తీ

■ తీసికట్టుగా పారిశుద్ధ్యం.. దెబ్బతిన్న దారులు
■ కలుషితమైన తాగునీరే దిక్కు

ఇస్వీ(ఆదోని ఎస్కేడీ కాలనీ), న్యూస్‌టుడే: మండలంలోని ఇస్వీ గ్రామం సమస్యలతో కొట్టుమిట్టాడుతుంది. పట్టణానికి 5 కి.మీ. దూరంలో ఉన్న ఈ గ్రామంలో ప్రజలు రోడ్లు, పారిశుద్ధ్యం, తాగునీరు వంటి సమస్యలతో సతమతమవుతున్నారు. గ్రామానికి వెళ్లేందుకు సరైన రహదారులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

● గ్రామంలో 3 వేల మంది వరకు జనాభా నివాసముంటున్నారు. దాదాపు 500 నివాస గృహాలు ఉన్నాయి. పట్టణం నుంచి ఇక్కడకు వెళ్లే మూడు రహదారులు అధ్వానంగా ఉన్నాయి. రెండు రహదారులు గుంతలు పడి కంకర తేలి ఉన్నాయి. మరొకటి ఇప్పటికీ మట్టి దారే. దీంతో వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు.

గ్రామానికి వెళ్లేందుకు మట్టి రహదారే ప్రధాన మార్గం

సరైన కాల్వలు లేక..

గ్రామంలో పారిశుద్ధ్యం లోపించింది. ఎక్కడ చూసినా చెత్తాచెదారం రహదారులపైనే దర్శనమిస్తోంది. చాలా కాలనీల్లో పక్కా మురుగుకాల్వలు లేవు. వాటిని సైతం పంచాయతీ సిబ్బంది సరిగా శుభ్రం చేయడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామంలో పందుల స్వైర విహారం చేస్తున్నాయి.

శిథిలమైన ప్రభుత్వ భవనాలు

గ్రామంలోని సచివాలయ భవనం శిథిలావస్థకు చేరడంతో సిబ్బంది పక్కనే ఉన్న ఆరోగ్య ఉప కేంద్రంలో విధులు నిర్వహించాల్సిన పరిస్థితి. దీంతో సిబ్బందితోపాటు సేవల కోసం వచ్చేవారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని పశువుల ఆస్పత్రి భవనం సైతం కూలే స్థితికి చేరింది.

వ్యాధుల భయం

గ్రామానికి సరఫరా చేస్తున్న తాగునీరు సరిగా శుద్ధి చేయడం లేదని స్థానికులు వాపోతున్నారు. దీంతో వ్యాధుల బారిన పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని జోడు బసవేశ్వర ఆలయం సమీపంలో కొత్తగా ఏర్పడిన కాలనీలో దాదాపు 50 కుటుంబాల వరకు నివాసముంటున్నాయి. తమ ప్రాంతానికి తాగునీరు సరఫరా కావడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఇంజినీరింగ్ సహాయకుడికి సంజాయిషీ నోటీసులు

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : ఆదోని మండలం కపటి గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ వీరేష్‌పై ఎంపీడీవో, పీఆర్ ఏఈఈ, డీఈఈలతో కూడిన బృందం విచారణ చేపట్టింది. వీరేష్ విధులకు సక్రమంగా హాజరవడం లేదని, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రజలతో అనుచితంగా వ్యవహరిస్తున్నారంటూ అందిన ఫిర్యాదులు వాస్తవమేనని విచారణలో వెల్లడైనట్లు అధికారులు తెలిపారు. నాలుగు రోజుల్లో సమాధానం ఇవ్వకపోతే చర్యలు తీసుకోవాల్సి వస్తుందంటూ పీఆర్ ఎస్ఈ వేణుగోపాల్ శనివారం వీరేష్‌కు సంజాయిషీ నోటీసు జారీ చేశారు.

మూనానుగుందిలో పశుగ్రాసం దగ్ధం

హొళగుంద, న్యూస్‌టుడే: రైతులు ఏర్పాటు చేసుకున్న మూడు గడ్డివాములు శనివారం కాలి బూడిదయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. హొళగుంద మండల పరిధి మూనానుగుంది గ్రామంలోని గడ్డివాములకు అనుకోకుండా మంటలు వ్యాపించాయి. స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారమివ్వడంతో సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశారు. అంగడి రామలింగ, గోపాల్, కురువ శేషప్పలకు చెందిన గడ్డివాములు దగ్ధమైనట్లు వీఆర్వో నాగరాజు తెలిపారు.

పొలం తగాదాపై కేసు నమోదు

దేవనకొండ, న్యూస్‌టుడే: మండలంలోని పి.కోటకొండ గ్రామంలో సమీప బంధువులు పొలం విషయంలో ఘర్షణకు పాల్పడ్డారు. ఇరు వర్గాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ అనంతరం ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

"స్కంధాన్షి" ఆదోని వారి ద్వారా బ్యాంకులు, NBFCల లోన్లకై సంప్రదించండి.
బ్యాంకులు, NBFCల TIE UPలతో IFLS ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో హౌసింగ్ లోన్లు, అపార్ట్‌మెంట్‌లలో ఫ్లాట్‌ల కొనుగోలు, మార్ట్‌గేజ్ లోన్లు, క్రొత్తకారు/ సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు మరియు తదితర లోన్లు పొందుటకై గైడెన్స్ మరియు సహకారానికై, సరైన పత్రాలతో ప్రక్క అడ్రస్‌లో సంప్రదించండి. ▶
★ పై లోన్‌లకు ఆయా సంస్థల షరతులు వర్తిస్తాయి.


D.Sunil Kumar
Rtd. LIC Development Officer

ధరణి సునీల్ కుమార్
స్కంధాన్షి ఫైనాన్షియల్ & ఇన్సూరెన్స్ కన్సల్టెంట్స్
పిరమిడ్ ఎదురుగా, అశ్రిత్ అపార్ట్‌మెంట్స్, 4 వ రోడ్డు, యస్.కె.డి. కాలనీ
ఆదోని - 518 301. కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
Cell No: 89 85 00 00 00

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

సి. బెళగల్ పోలీసులకు అభినందన

ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

కోడుమూరు, న్యూస్‌టుడే: కోడుమూరు సర్కిల్ పరిధిలోని సి. బెళగల్ పోలీసుస్టేషన్ పోలీసులను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం ప్రశంసాపత్రాలతో అభినందించారు. ఇటీవల సి.బెళగల్ మండలంలోని తిమ్మందొడ్డిలో ఓ చోరీ కేసుకు సంబంధించి బెళగల్ పోలీసులు నిందితున్ని పట్టుకొని బంగారం, నగదు మొత్తం విలువ రూ.9,25,000 రికవరీ చేసిన విషయం తెలిసిందే. జిల్లా ఎస్పీ సి.బెళగల్ ఎస్సై వేణుగోపాల్‌రాజ్, కానిస్టేబుళ్లు సుధాకర్, మల్లికార్జున, భాస్కర్‌లను ప్రత్యేకంగా అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు.

చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

పులకుర్తి(కోడుమూరు గ్రామీణం): చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో రాముడు పేర్కొన్నారు. పులకుర్తి గ్రామంలో శనివారం పారిశుధ్య నిర్వహణను తనిఖీ చేశారు. రహదారులపై చెత్త కనిపించకుండా చెత్తసేకరణపై హరితరాయబారులకు అవగాహన కల్పించారు. వీధులు, ఇళ్ల పరిసరాలల్లో చెత్త లేకుండా చూసుకోవాలన్నారు. ఏఎన్ఎం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు గ్రామీణం 80085 73794
కోసిగి 9550434095

నందవరం, న్యూస్‌టుడే: ?: నందవరంలో గత సంవత్సరం క్రితం ఇంటింటికీ తాగునీరు అందించాలని పైపులు వేసి, కనెక్షన్ ఇవ్వలేదు. **- మధు, గ్రామస్థుడు**

✔: సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి నీరు సరఫరా అయ్యే విధంగా చూస్తాం.
- ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాలకృష్ణ, నందవరం మండలం

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: నగర పంచాయతీలోని ఎస్సీ కాలనీలో తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదు. చర్యలు తీసుకోవాలి. **- స్థానికుడు, శివ**

✔: చర్యలు తీసుకుంటాం. **- కృపాకర్, ఏఈ**

?: నగర పంచాయతీలోని పడమర బీసీ కాలనీలో కాల్వల్లో మురుగు తొలగక పోవడంతో దోమల బెడద అధికమైంది. పరిష్కరించాలి. **- స్థానికుడు, అలీ**

✔: పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయిస్తాం.-రాఘవేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: సమస్య: ఎస్ఎంటీ కాలనీలో అయిదో లైన్‌లో కుళాయిలకి తాగునీరు సరఫరా కావడం లేదు. **- సోమేష్, కాలనీవాసి**

✔: సమస్యను పరిష్కరిస్తాం
- గంగిరెడ్డి, పురపాలక కమిషనర్

?: గాంధీనగర్ కాలనీలో చెత్తకుండీ నిండిపోవడంతో రహదారులపైకి చేరుతోంది. **- లక్ష్మన్న, కాలనీవాసి**

✔: చెత్తను తొలగిస్తాం. **- శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

?: రామలక్ష్మమ్మ కాలనీలో మురుగు కాల్వను శుభ్రం చేయాలి. **- సోమేశ్వర్**

✔: సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తాం.
- శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పోటీ పరీక్షలతో ఉజ్వల భవిష్యత్తు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పోటీ పరీక్షల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కరస్పాండెంట్ మోహన్ పేర్కొన్నారు. విజ్ఞాన్ స్కూల్‌లో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కార్యక్రమంలో మోహన్ మాట్లాడుతూ.. పోటీ పరీక్షలతో సృజనాత్మక పెంపొందుతుందన్నారు. పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో ఆఫీఫా, షణ్ముఖసాయి, ధనుష్ నిలిచారు. వారికి ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు అబ్దుల్ హజీజ్, మహబూబ్‌బాషా, రఫీ, శివశంకర్ పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న విజేతలు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆటలకు చోటేదీ

◆ పాఠశాలల్లో కనిపించని మైదానాలు

ఎమ్మిగనూరులో శ్రీనీలకంఠేశ్వర ఉన్నత పాఠశాలలో ఇరుకైన మైదానం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల వికాసానికి విద్యతోపాటు క్రీడలూ దోహదం చేస్తాయి. ఉల్లాసాన్ని కలుగజేస్తాయి. కానీ, మైదానాలు లేక విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల పరిధిలో 185 ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ 52 పాఠశాలలు ఉన్నాయి. వ్యాయామ ఉపాధ్యాయుల ఉన్నా.. పాఠశాలల్లో క్రీడా వసతులు కానరావడం లేదు.

విద్యకే పరిమితమైన విద్యార్థులు

రెండు నియోజకవర్గాలలో 52 పాఠశాలల్లో దాదాపు 15వేల మంది విద్యార్థులు ఉన్నారు. ఎమ్మిగనూరు, పెద్దకడబూరు, గోనెగండ్ల, కోసిగి, కౌతాళం, మంత్రాలయం, నందవరం, తదితర మండలాల పరిధిలో కొన్ని హైస్కూల్‌లో మైదానాల కొరత నెలకొంది. కొన్ని చోట్ల ఆట స్థలాలు ఉన్నా కోర్టులు, పరికరాలు లేవు. విద్యార్థులు చదువులకే పరిమితమైయ్యారు.

◆ ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీ నీలకంఠేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెయ్యి మందికిపైగా విద్యార్థులు ఉన్నారు. ముగ్గురు వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారు. తరగతి గదుల కొరతతో పాటు ఆట స్థలం లేదు.

వీవర్స్‌కాలనీ మైదానమే దిక్కు

ఎమ్మిగనూరు పట్టణంలో వీవర్స్‌కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెయ్యి మందికి పైగానే విద్యార్థులు చదువుతున్నారు. అక్కడ ముగ్గురు వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారు. పాఠశాల ఆవరణలో వాలీబాల్ కోర్టు ఉంది. మిగతా ఆటలకు స్థలం కొరత ఉంది. దాంతో ఆటల కోసం పాఠశాలకు 500 మీటర్ల ఉన్న వీవర్స్‌కాలనీ మైదానంలోకి వెళ్తారు. కొందరు విద్యార్థులు, బాలికలు ఆటలపై ఆసక్తి చూపడం లేదు.

ఎక్కడెక్కడంటే..

◆ పార్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 500 మందికిపైగానే విద్యార్థులు ఉన్నారు. పాఠశాల చుట్టూ దిబ్బలు, గుంతలు ఉన్నాయి. ఆడేందుకు పరికరాలు లేవు.

◆ ఎమ్మిగనూరు పట్టణంలో మాచాని సోమప్ప బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3,500 మంది బాలికలు ఉన్నారు. 9 మంది వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారు. అక్కడ మైదానం ఉన్నా... అక్కడి నుంచి ఇతర పాఠశాలలకు వెళ్లేందుకు ఒకే గేటు కావడంతో ఆటల సమయంలో ఇబ్బందులు పడుతున్నారు.

◆ సోమప్పనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 500 మందికిపైగానే విద్యార్థులు ఉన్నారు. కేవలం 20 సెంట్లు పైగానే ఉన్న స్థలంలో ఆటలు ఆడేందుకు పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు.

◆ గుడేకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1,200 మంది విద్యార్థులు ఉన్నారు. మైదానం లేక ఇబ్బందులు పడుతున్నారు.

◆ ఎస్, నాగలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాదాపు 600 మంది విద్యార్థులు ఉన్నారు. ఇళ్ల మధ్యనే పాఠశాల ఏర్పాటు చేయడంతో పిల్లలకు కనీస వసతులు లేవు.

◆ మండలంలోని సోగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరైన గదులు లేవు. మైదానం కొరత ఉంది.

నాణ్యమైన విద్యను అందించాలి

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని డైట్ కళాశాల లెక్చరర్ వనంరాజు అన్నారు. గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం కస్టర్ కాంప్లెక్స్ సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాలలోని విద్యార్థులకు వారి చేతిరాతలో నైపుణ్యానికి దోహదపడిన ఉపాధ్యాయులు శేఖరప్పను ఆయన అభినందించారు. కార్యక్రమంలో నాసీర్ హుస్సేన్, కృష్ణన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక ఎన్నికల్లో వైకాపాను ఓడిస్తాం'

మంత్రాలయం, న్యూస్‌టుడే: రానున్న ఎన్నికల్లో వైకాపాను ఓడించే బాధ్యత భాజపా తీసుకుంటుందని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పేర్కొన్నారు. మంత్రాలయం శివారులో ఉన్న బాప్‌రే అతిథి గృహంలో శనివారం భాజపా రాష్ట్ర నేత పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మంత్రాలయం నియోజకవర్గంలో వైకాపాను భూస్థాపితం చేసే సత్తా భాజపాకే ఉందన్నారు. ఆదోని ప్రజలు బీసీలకు పట్టం కట్టారన్నారు. వచ్చే ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీల స్థానాల్లో భాజపా పోటీ చేసి గెలుస్తుందన్నారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి లక్ష్మన్న, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీ నాయుడు, భాజపా రాష్ట్ర కార్యదర్శి గీతామాధురి, భాజపా సీనియర్ నాయకులు విట్టా రమేశ్, సోమశేఖర్‌రెడ్డి, దయాసాగర్, నందవరం దేశాయ్ గురురాజరావు, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాల్వలు లేక.. మురుగు కదలక

మండలంలోని చిన్నమర్రివీడు గ్రామపంచాయతీలోని బీసీ కాలనీలో ప్రతి వార్డులో రహదారులు అధ్వానంగా మారాయి. చిన్నపాటి వర్షాలకు రోడ్లు బురదమయంగా మారుతున్నాయి. పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. అక్కడే కాలం గడుపుతున్నారు. దుర్గంధం, దోమల బెడద అధికమైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు కాల్వలు నిర్మించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. అధికారులు సమస్యను పరిష్కరించాల్సి ఉంది. – న్యూస్‌టుడే, గోనెగండ్ల

రూ.కోట్లు వెచ్చించారు.. నిర్వహణ మరిచారు

కోడుమూరు పట్టణంలో రూ.కోట్లు వెచ్చించి మార్కెట్ యార్డులో ఉల్లి గోదాములు ఏర్పాటు చేశారు. ఆ ప్రదేశం మందుబాబులకు అడ్డాగా మారింది. సమీపంలో మద్యం దుకాణం ఉండడంతో కొందరు అక్కడే వచ్చి మందు తాగుతున్నారు. జిల్లా నేతలు దానిని రైతుల సౌకర్యార్థం అనుగుణంగా వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. ఆ మాటలు గాలిలో కలిశాయి. గోదాములు మాత్రం నిరుపయోగంగా మారాయి. వాటి నిర్వహణ సైతం గాలికి వదిలేశారు. అధికారులు ఆ గోదాములను వినియోగంలోకి తీసుకురావాల్సి ఉంది. – న్యూస్‌టుడే, కోడుమూరు

శిథిల కల్వర్టు.. మరమ్మతులు చేపట్టు

ఎమ్మిగనూరు-కర్నూలు రహదారిలో రాళ్లదొడ్డి వద్ద కల్వర్టు శిథిలమైంది. ప్రమాద సూచికగా కర్ర, రాళ్లను ఉంచారు. ఆ దారి మీదుగా నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వాహనచోదకులు ఏమాత్రం ఆదమరిచినా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

గుంతలతో చింత

మండల కేంద్రం గూడూరు నుంచి సుంకేసులకు వెళ్లే రహదారి గుంతలమయంగా మారింది. ఆ మార్గంలో ప్రజలు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. ఆదే దారిలో మునుగాల, మల్లాపురం, కొత్తకోట గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఆ దారి గుండా రాత్రి సమయాల్లో వెళ్తే గుంతలు కానరాక ద్విచక్రవాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి గుంతలు పూడ్చి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

ర్యాలీలో పాల్గొన్న భాజపా, జనసేన నేతలు

దేశ ఐక్యతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

మంత్రాలయం, న్యూస్‌టుడే: దేశ ఐక్యతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని హైకోర్టు న్యాయవాది, భాజపా రాష్ట్ర నేత పురుషోత్తంరెడ్డి కోరారు. మంత్రాలయంలో శనివారం పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ కూడలి నుంచి రాఘవేంద్ర కూడలి వరకు నాయకులు ర్యాలీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ..దేశ ఐక్యతకు ప్రతీకగా యూనిటీ మార్చ్ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, మంత్రాలయం నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి లక్ష్మన్న, జిల్లా భాజపా అధ్యక్షుడు రామకృష్ణ, తదితరులు హాజరయ్యారు.

అమ్మవారికి కుంకుమార్చన

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని గాయత్రీదేవికి ఆదివారం మూలనక్షత్రం కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి అమ్మవారికి కుంకుమార్చన చేశారు.

ప్రత్యేక అలంకరణలో గాయత్రీదేవి

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

కోసిగి, న్యూస్‌టుడే: మండలంలోని ఆగసనూరులో ఆంజనేయ స్వామి రథోత్సవం నిర్వహించారు. గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని మునుగాల రహదారిలో వెలసిన అంజనేయస్వామి, మండలంలోని ఆర్.ఖానాపురం బాల ఆంజనేయస్వామికి ఆంజనేయ స్వామి దీక్షాపరులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు.

కృష్ణదొడ్డి (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని కృష్ణదొడ్డిలో కొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం పురోహితుడు ఎర్రన్న ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామాల నుంచి భక్తులు స్వామిని సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. గుండ్లే వులలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో అభిషేక పూజలు చేశారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప నగర్‌లో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి కల్యాణోత్సవాన్ని ఈనెల 26వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు.

మెరుగైన బోధనా పద్ధతులపై చర్చ

సి.బెళగల్, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తకోట, పోలకల్, కంబదహల్, మారందొడ్డి, సి. బెళగల్ ఉన్నత పాఠశాలల్లో శనివారం ఆయా ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో పాఠశాలల సముదాయం సమావేశాలు నిర్వహించారు. మెరుగైన బోధనా పద్ధతులపై చర్చించారు. కార్యక్రమంలో ఎంఈవో-1 జ్యోతి, ఎంఈవో -2 ఆదమ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ బృందం

కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తూ.. కరోనా సమయంలో మృతి చెందిన కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న డిమాండు చేశారు. మృతి చెందిన కార్మిక కుటుంబ సభ్యులతో కలసి శనివారం పోస్ట్‌కార్డుల ద్వారా మంత్రికి వినతులు పంపించారు. ఆయన మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వం హామీ ఇచ్చి విస్మరించింది. కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తామని పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో సీపీఐ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాజు, ఏఐటీయూసీ తిమ్మగురుడు, ఐఎఫ్‌టీయూ ప్రసాద్, పట్టణ కార్యదర్శి విజేంద్ర, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న కార్మిక సంఘాలు

సమస్యలపై పోరాటం చేద్దాం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేద్దామని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఎమ్మిగనూరు పట్టణంలో శనివారం ఎస్టీయూ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.

మాట్లాడుతున్న ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు

వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలపై నిర్లక్ష్యం చేస్తోందన్నారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. పీఆర్సీ, పీఎఫ్, ఇతర బకాయిలు చెల్లించాలన్నారు. ఎస్టీయూ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని ఈనెల 23వ తేదీన కర్నూలులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు నాగరాజు, బసవరాజు, బాబయ్య, ప్రసన్నరాజు, ఎల్లప్ప, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యం పెంపొందించుకోవాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఫార్మసీ రంగంలో నైపుణ్యం పెంపొందించుకోవాలని ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఫార్మసీ వారోత్సవాల్లో భాగంగా ఎర్రకోట సెయింట్ జాన్స్ ఫార్మసీ కళాశాలలో శనివారం 'న్యూట్రీషియన్ ఫెస్ట్' నిర్వహించారు. విద్యార్థులు పలు రకాల న్యూట్రీషియన్ పదార్థాలు ప్రదర్శించారు. శ్రీనివాసులు మాట్లాడుతూ.. రోగులకు మెరుగైన వైద్యం అందించాలంటే పరిశోధనలు చేసి సరైన మందులు కనిపెట్టాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వాగేష్, రాధ, రాజశేఖర్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

వివిధ దేశాల నాణేల ప్రదర్శన

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరులోని సోగనూరు రోడ్డు పాఠశాలలో కాంప్లెక్స్ కార్యక్రమంలో శనివారం వివిధ దేశాల నాణేలు ప్రదర్శించారు. ఉపాధ్యాయుడు నాగేష్‌బాబు ఆ నాణేలు సేకరించారు. ఆయన్ను ఎంఈవో-2 మధుసూదన్‌రాజు సన్మానించారు. మధుసూదన్ రాజు మాట్లాడుతూ.. 120 దేశాలకు చెందిన కరెన్సీ, రాజుల కాలంలో వినియోగించిన నాణేల సేకరణలో ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనకు ఉంచిన నాణేలు



పేదింటి బిడ్డలు.. క్రీడల్లో విజేతలు

◆ వాలీబాల్, కబడ్డీ ఆటల్లో ప్రతిభ

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వీరిది నిరుపేద కుటుంబమే.. గ్రామీణ జీవితమే.. సర్కారు బడుల్లో విద్యనభ్యసిస్తున్నారు. చదువులోనూ ఇటు క్రీడల్లో ప్రతిభ చాటుతున్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటూ.. పతకాలు సాధించి పలువురితో ప్రశంసలు పొందుతున్నారు. వారే కోడుమూరు జీవీఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులు.

అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తా..

జగన్ పదో తరగతి చదువుతున్నాడు. వాలీబాల్ అంటే ఇష్టం. ఆటలపై ఆసక్తితో ఉన్నత పాఠశాల చేరినప్పటి నుంచి సాధన చేస్తున్నాడు. వసతి గృహంలో ఉంటూ.. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నాడు. ఈ ఏడాది నిర్వహించిన పాఠశాల క్రీడల సమాఖ్యలో నియోజకవర్గ, జిల్లా స్థాయి అండర్-17 వాలీబాల్ పోటీల్లో సత్తా చాటాడు. తూర్పు గోదావరిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి ప్రశంస పత్రం అందుకున్నాడు. గతేడాది నవంబరులో విజయనగరం జిల్లా భోగపురంలో ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రశంస పత్రం సొంతం చేసుకున్నాడు. అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే ఈ నేస్తం లక్ష్యమట.

క్రీడా కోటాలో ఉద్యోగం సాధిస్తా



ఈ నేస్తానికి చదువుతో పాటు క్రీడలంటే ఎంతో ఇష్టం. ఈ ఏడాది పాఠశాల క్రీడల సమాఖ్య నిర్వహించిన అండర్-14 వాలీబాల్ పోటీల్లో నియోజకవర్గ, జిల్లా స్థాయి పోటీల్లో జట్టుకు గెలుపు అందించాడు. ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్-14 భాగాంగలో ఎంపిక చేశారు. ఆ నేస్తం పేరు **రసూల్‌బి** ఏడో తరగతి చదువుతున్నాడు. ఈ నేస్తం భవిష్యత్తులో కలెక్టర్ ఉద్యోగం సాధించి ప్రజలకు సేవలందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు.

సైన్యంలో చేరి దేశ సేవ చేస్తా

రాజశేఖర్ పదో తరగతి చదువుతున్నాడు. క్రీడల్లో పట్టుంటే ఆర్మీలో సులువుగా ఉద్యోగం సాధించొచ్చనే సకల్పంతో ముందుకు సాగుతున్నాడు. దాంతో పాఠశాల స్థాయి నుంచే క్రీడలపై ఆసక్తి చూపాడు. పాఠశాల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ, జిల్లా స్థాయి కబడ్డీ అండర్-17 పోటీల్లో ప్రతిభ కనబరిచాడు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. గతేడాది ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో సత్తా చాటాడు. బాపట్లలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-14 పోటీల్లో తన జట్టు 4వ స్థానంలో నిలిచింది. అక్కడ ప్రశంసా పత్రం అందుకున్నాడు. భవిష్యత్తులో ప్రోకబడ్డీలో ఆడాలని కోరిక ఉంది. సైన్యంలో చేరి దేశ సేవ చేయడమే ఆ నేస్తం లక్ష్యమట.

నిందితుడికి సాధారణ జైలు శిక్ష

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితుడైన ఉరుకుంద అనే యువకుడికి ఎమ్మిగనూరు జేఎఫ్‌సీఎం కోర్టు న్యాయమూర్తి పి. హేమ 15 రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు పట్టణ సీఐ శ్రీనివాసులు శనివారం తెలిపారు.

సంక్షిప్త సమాచారం

సి.బెళగల్: స్థానిక ఎస్సీ వసతి గృహానికి చెందిన విద్యార్థి లోకేశ్వర రెడ్డి బాలల అసెంబ్లీకి ఎంపికైనట్లు వసతిగృహం సంక్షేమాధికారి భాస్కర్ తెలిపారు.

పోలకల్ (సి.బెళగల్): పోలకల్ వ్యవసాయ సహకార సంఘం ఎన్నికలు డిసెంబరు 3న గ్రామ పంచాయతీ కమిటీ హాల్ పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలకల్ ఉమ్మడి వ్యవసాయ సహకార సంఘంలో 667 మంది సభ్యులు ఉన్నట్లు ఎన్నికల అధికారి నాగరమణయ్య తెలిపారు.

కోడుమూరు గ్రామీణం: వెంకటగిరి గ్రామంలో వెలసిన శ్రీగిడ్డాంజనేయస్వామికి అర్చకులు అభిషేకాలు, పూజలు చేశారు. భక్తులు స్వామికి ఆకు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

కోడుమూరు గ్రామీణం: శ్రీలక్ష్మీ మాధవస్వామి క్షేత్రంలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అన్నదానం చేశారు.

సి.బెళగల్: సి. బెళగల్ మండల విద్యావనరుల కేంద్రానికి శనివారం 42 జాదు పీఠార పెట్టెలు అందినట్లు ఎంఈవో జ్యోతి తెలిపారు.

కోడుమూరు పట్టణం: గ్రామాలకు వెళ్లే 104 వైద్య సంచార వాహనాల్లో మందుల కొరత ఉందని సీపీఎం నాయకులు గఫూర్‌మియా, జీపీ వీరన్న ఆరోపించారు. కోడుమూరు మండలంలోని అనుగోండ గ్రామంలో శనివారం వారు పర్యటించారు. గ్రామీణ ప్రాంతాల్లో మందులు ఉండటం లేదని దీనిపై కూటమి ప్రభుత్వం స్పందించాలని డిమాండు చేశారు.

కర్నూలు

•కర్నూలు •పాణ్యం

ప్రజల సహకారంతోనే ఆదర్శ నగరం

మాట్లాడుతున్న నగరపాలక కమిషనర్ విశ్వనాథ్

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కర్నూలును ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అవసరమని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. స్థానిక నగరపాలక కార్యాలయంలో శనివారం ఆయన వివిధ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. రహదారులపైకి వదిలిన పశువులను గోశాలకు తరలిస్తామన్నారు. వారంలోపు జరిమానా చెల్లించి వాటిని విడిపించుకోకపోతే యాజమాన్య హక్కులు రద్దవుతాయని స్పష్టం చేశారు. అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : తుంగభద్ర నది నుంచి ఇసుకను అక్రమ తరలించే వారిపై కఠిన చర్యలు తప్పవని తాలూకా సీఐ తేజోమూర్తి శనివారం హెచ్చరించారు. ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆదేశాల మేరకు నది నుంచి ఇసుక అక్రమ రవాణా జరగకుండా పోలీసు గస్తీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇసుక అక్రమ రవాణా, నిల్వ నేరమని స్పష్టం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408 ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ?: నగరంలోని టీచర్స్‌కాలనీలోని ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు, కంపచెట్లు ఏపుగా పెరిగాయి. **- స్థానికులు**

?: గణేశ్‌నగర్ వీధుల్లో మురుగు కాలువలను సక్రమంగా శుభ్రం చేయడం లేదు. **- రమేష్, స్థానికుడు**

✔: కాలువలు శుభ్రం చేయిస్తాం. ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు తొలగిస్తాం. **– నగరపాలక అధికారులు**

సేంద్రియ ఎరువుల వినియోగం పెంచండి

అవగాహన కల్పిస్తున్న జిల్లా వ్యవసాయాధికారిణి వరలక్ష్మి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : పంటల సాగులో సేంద్రియ ఎరువుల వినియోగం పెంచేందుకు కృషి చేయాలని జనవాణి కేవీకే శాస్త్రవేత్త డా.రామేంద్ర చౌదరి, డాట్ సెంటర్ శాస్త్రవేత్త డా.వై.సతీష్, వ్యవసాయశాఖ సిబ్బందికి సూచించారు. స్థానిక ఏ.క్యాంపులోని ఉద్యాన భవన్‌లో శనివారం ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. మొక్కజొన్న, శనగ, కంది పంటల్లో పురుగు, తెగుళ్ల నియంత్రణ, నేల ఆరోగ్య సంరక్షణపై వివరించారు. ఈనెల 24 నుంచి 29వ తేదీ వరకు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా వ్యవసాయాధికారిణి పీఎల్ వరలక్ష్మి ఆదేశించారు. కర్నూలు ఏడీఏ సాలురెడ్డి, డీఆర్సీ ఏడీఏ అరుణకుమారి, జిల్లా ఉద్యానశాఖ అధికారి రాజ కృష్ణారెడ్డి, ఆత్మ బీటీఎం చక్రవర్తి మాట్లాడారు. కర్నూలు డివిజన్‌లోని వివిధ మండలాల రైతులు, వ్యవసాయాధికారులు, ఏఈవోలు, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

పేరుకే విలీనం.. వీడని దారిద్ర్యం

■ సీసీరోడ్లకు నోచుకోని కల్లూరు కాలనీలు ■ రాకపోకలకు అష్టకష్టాలు పడుతున్న ప్రజలు

ఇది కల్లూరు చెన్నమ్మ కూడలి సమీపంలోని పందిపాడు కాలనీలోని ప్రధాన రోడ్డు. అడుగడుగునా గుంతలు.. వర్షం కురిస్తే బురదమయంగా మారుతుంది. ఈ దారిలో రాకపోకలు సాగించలేని పరిస్థితి.

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కల్లూరు కాలనీలు నగరపాలక సంస్థలో విలీనమై దశాబ్దం గడిచినా అభివృద్ధికి నోచుకోవడం లేదు. చాలా ప్రాంతాల్లో మౌలిక వసతుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. సీసీ రోడ్లు, మురుగు కాలువల ఏర్పాటుపై నగరపాలక సంస్థ దృష్టిపెట్టడం లేదు. ఏటా రూ.కోట్లలో పన్నులు చెల్లిస్తున్నా సౌకర్యాలు మాత్రం కానరావడం లేదు. నేటికీ ఈ ప్రాంతంలో అధికశాతం మట్టిరోడ్లే దిక్కు. ప్రధాన రహదారులతో పాటు వీధుల్లో మట్టిరోడ్లు గుంతలమయమై.. రాత్రివేళ ప్రమాదకరంగా మారాయి. వీటిపై రాకపోకలు సాగించేందుకు ప్రజలు అష్టకష్టాలు ఎదుర్కొంటున్నారు.

చెన్నమ్మ కూడలి నుంచి బళ్లారి చౌరస్తా మీదుగా శ్రీనివాసనగర్‌కు వెళ్లే ఈ దారి గుంతలమయం కావడంతో గతంలో ఎర్రమట్టి వేశారు. వాహనాల రాకపోకల సమయంలో దుమ్ము లేస్తుండటంతో ఇబ్బందులు తప్పడం లేదు.

అన్నిచోట్లా అవస్థలే..

కల్లూరు పట్టణ పరిధిలోని ఎస్‌ఏ కాలనీ, ధనలక్ష్మినగర్, మహాలక్ష్మినగర్, గణేశ్‌నగర్, చంద్రశేఖర్‌నగర్, సోమిశెట్టినగర్, సప్తగిరికాలనీ, ముజఫర్‌నగర్ సమీపంలోని కాలనీలు, కల్లూరు ఎస్టేట్, టీచర్స్‌కాలనీ తదితర కాలనీల్లో మట్టి రోడ్లే ఉన్నాయి. 19, 20, 21, 28, 29, 36, 41 తదితర వార్డులు, లక్ష్మీపురం, పందిపాడు, పెద్దపాడులో సైతం చాలావరకు మట్టి రోడ్లే దర్శనమిస్తున్నాయి. చిన్నపాటి వర్షానికి ఇవి బురదమయంగా మారుతున్నాయి. మురుగు కాలువలు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో నిత్యం రోడ్లపై మురుగునీరు పారుతోంది.

పన్ను చెల్లిస్తున్నా పట్టించుకోరు

కల్లూరు పట్టణ పరిధిలోని 16 వార్డుల్లో 2.5 లక్షల మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. విలీన గ్రామాలైన లక్ష్మీపురం, పందిపాడు, పెద్దపాడులో ఎటువంటి సమస్యలు తిష్టవేశాయి. నగరపాలక సంస్థలోకి విలీనమైతే తమ గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆశించిన ప్రజలకు నిరాశే మిగులుతోంది. కల్లూరు వార్డుల నుంచి ఏటా నగరపాలకకు వివిధ రకాల పన్నుల రూపంలో రూ.45 కోట్ల వరకు చెల్లిస్తున్నా మౌలిక వసతులు కల్పించకపోవడం దారుణమని ప్రజలు విమర్శిస్తున్నారు.

ఉపన్యాసం.. వ్యక్తిత్వ వికాస సోపానం

ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో అధ్యాపకులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని ప్రిన్సిపల్ భానుప్రసాద్ పేర్కొన్నారు. నగరంలోని సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం 'డ్రోన్ టెక్నాలజీ' అన్న అంశంపై విద్యార్థులకు ఉపన్యాస పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఆలోచనలను స్పష్టంగా వివరించారు. అమృత హర్షిణి, సుమయ, మేఘనాథ్‌రెడ్డి మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి ప్రిన్సిపల్, అధ్యాపకులు బహుమతులు అందజేశారు.

ప్రజల జీవన ప్రమాణాల మెరుగుకు కృషి

అఖిల భారత సర్వీసుల అధికారులతో కలెక్టర్ డా.సిరి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ డా.ఎ.సిరి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న 16 మంది అఖిల భారత సర్వీసుల అధికారులు జిల్లాలోని ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలు, మండలాల్లో అభివృద్ధి పనుల పరిశీలన కోసం జిల్లాకు వచ్చారు. స్థానిక కలెక్టరేట్‌లో శనివారం వారు కలెక్టర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రాముఖ్యత, పారిశ్రామికాభివృద్ధి, అక్షరాస్యత, ఇతర వివరాలను వారికి వివరించారు. పరిపాలనలో మానవీయ కోణాన్ని స్పృశిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈవో నాసరరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి నడవడిక అలవర్చుకోవాలి

గోడపత్రాలు విడుదల చేస్తున్న సీఐ తదితరులు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : విద్యార్థి దశ నుంచే మంచి నడవడిక అవర్చుకుంటే భవిష్యత్తులో ఎటువంటి వ్యసనాలకు బానిసలు కారని మూడో పట్టణ సీఐ డా.పి.శేషయ్య పేర్కొన్నారు. బి.క్యాంపు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. డ్రగ్స్‌కు బానిసలు కావద్దంటూ ముద్రించిన గోడపత్రాలను విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ నాయకులు, విద్యార్థులతో కలిసి ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.శంకర్, బజరంగ్‌దళ్ నాయకుడు శివసాయినాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మిక సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : మండలంలోని గని కార్మికులకు సంబంధించిన కేతవరం లేబర్ కాంట్రాక్ట్ సొసైటీకి శనివారం నిర్వహించిన ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి రామకృష్ణయ్య తెలిపారు. ఐదుగురు సభ్యులకు గాను ఐదుగురు మాత్రమే నామినేషన్లు వేశారన్నారు. దీంతో పాలక మండలి సభ్యులుగా మేకల రంగస్వామి, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, నాగరాజు, శ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించి ధ్రువపత్రాలు అందజేశారు.

క్రమశిక్షణతో ఉజ్వల భవిష్యత్తు

సైన్సు ప్రదర్శనను తిలకిస్తున్న న్యాయమూర్తి తదితరులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకుంటే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని అడిషనల్ సివిల్ జడ్జి పి.దివాకర్ పేర్కొన్నారు. నగరంలోని హైదరాబాద్ పాఠశాలలో 'ఎడ్యు-ఎక్స్‌పో' కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుతో పాటు సాంకేతిక అంశాలపై దృష్టి సారించాలన్నారు. పరిశోధనలవైపు అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఫయాజ్ అహ్మద్, ప్రిన్సిపల్ రాఘవలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెయిట్‌లిఫ్టర్లకు అభినందనలు

వెయిట్ లిఫ్టర్లను అభినందిస్తున్న కలెక్టర్ డా.సిరి

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : విజయనగరం జిల్లాలో ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో కర్నూలు జిల్లా వెయిట్‌లిఫ్టర్లు డీజీ వీరేష్ 60 కిలోల విభాగంలో, బి.వీరేష్ 65 కిలోల విభాగంలో స్వర్ణాలు, జూనియర్ విభాగంలో బి.శివ రజతం, షేక్ అఫ్రీద్ కాంస్య పతకాలు సాధించారు. షేక్ ఫర్వేజ్ +110 కిలోల విభాగంలో రజత పతకాలు గెలుపొందాడు. అక్టోబరులో విజయవాడలో జరిగిన ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-17 వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో చాంద్‌బాషా, హజరత్‌వలి కాంస్య పతకాలు సాధించారు. నగరంలోని కలెక్టరేట్‌లో శనివారం వారు కలెక్టర్ డా.ఎ.సిరిను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆమె వారిని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, డీఎస్‌ఏ వెయిట్‌లిఫ్టింగ్ శిక్షకుడు యూసుఫ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి జయంతిని ఘనంగా నిర్వహించండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను ఈనెల 23న జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నుంచి శనివారం ఆమె జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలతో టెలీ కాన్ఫరెన్సులో సమీక్షించారు. సత్యసాయి బాబా శత జయంతిని రాష్ట్రస్థాయి కార్యక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చినందున అన్ని మండలాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. డీఆర్వో వెంకటనారాయణమ్మ పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలకు డిమాండు

నిరసన తెలుపుతున్న మెప్మా ఆర్పీలు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : నగరంలోని మహిళా మార్ట్ మూసివేతకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని మెప్మా ఆర్పీల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.రుద్రమ్మ, ఉమాదేవి డిమాండ్ చేశారు. ఈమేరకు కర్నూలు కలెక్టరేట్ గేట్ వద్ద శనివారం వారు ఆందోళన చేపట్టారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండి. అంజిబాబు మాట్లాడుతూ మాహిళా మార్ట్ ఏర్పాటు కోసం పొదుపు మహిళల నుంచి రూ.66 లక్షలు వసూలు చేసిన అధికారులు సక్రమంగా నిర్వహించలేక చేతులెత్తేశారని విమర్శించారు. ఇందుకు మెప్మా పీడీ, ఐబిలే బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో మెప్మా ఆర్పీల సంఘం కోశాధికారి సుజాతప్రసాద్, నగర అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీబాయ్, షబానా తదితరులు పాల్గొన్నారు.

ఎండుమిర్చి గరిష్ఠ ధర రూ.16,501

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో శనివారం క్వింటా ఎండుమిర్చి గరిష్ఠ ధర రూ.16,501 పలికింది. మార్కెట్‌కు 30 క్వింటాళ్ల ఎండుమిర్చి అమ్మకానికి వచ్చింది. వేరుసెనగ కాయలు రూ.6,269, పొద్దు తిరుగుడు విత్తనాలు రూ.2,509, ఆముదాలు రూ.5,769, మొక్కజొన్న రూ.1,730, కందులు రూ.6,297, కందుల వడకలు రూ.2,529, శనగలు రూ.4,709, ఉల్లి రూ.వెయ్యి, మినుములు రూ.6,869, సజ్జలను రూ.2,012తో వ్యాపారులు కొనుగోలు చేశారు.

గుండ్రేవుల ప్రాజెక్టును సాధించుకుందాం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : గుండ్రేవుల ప్రాజెక్టు సాధన కోసం ఈనెల 24న జరగనున్న 'జల సమర దీక్ష'కు రైతులు, యువత, మేధావులు కదలిరావాలని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీహర్ష పిలుపునిచ్చారు. స్థానిక సమితి కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధర్నాచౌక్ వద్ద 48 గంటల పాటు జల సమర దీక్ష చేపడుతున్నట్లు వెల్లడించారు. మన ప్రాంత అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా అందరూ ముందుకురావాలన్నారు. సమావేశంలో సమితి సభ్యులు మన్సూర్ రహిమాన్, నౌషద్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్లను తక్షణం రద్దు చేయాలి

నిరసన తెలుపుతున్న ఏఐటీయూసీ నాయకులు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్రంలోని భాజపా ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణం రద్దు చేయాలని ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు బి.వెంకటేష్, సీఐటీయూ సిటీ కార్యదర్శి విజయ్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా స్థానిక కలెక్టరేట్ వద్ద శనివారం ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. లేబర్ కోడ్ ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్పొరేట్ సంస్థలకు వరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, రామాంజనేయులు, కృష్ణారెడ్డి, సాయిబాబా, గోపాల్, నరసింహులు, శర్మ, రాము, నాగరాజు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

శ్రీరాంనగర్‌లో ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న తెదేపా నాయకులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అధికారంలో కొనసాగితేనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని తెదేపా 23, 24 వార్డుల శ్రీరామ్‌నగర్ క్లస్టర్ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. నగరంలోని 23వ వార్డులో తెదేపా నాయకులు శనివారం ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. నాయకులు షేక్ మొహమ్మద్ గౌస్, నాగరాజు, వీరేష్‌గౌడ్ పాల్గొన్నారు.

నేడు నగరంలో విద్యుత్తు అంతరాయం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : నగరంలో ఆదివారం ఉదయం 7 నుంచి 11 గంటల మధ్యలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు కర్నూలు డివిజన్ ఈఈ శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా కొత్త బస్టాండు, ఈద్గా, మహావీర్‌నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని ఆయన వెల్లడించారు.

బొల్లవరం ఈశ్వరమ్మవ్వ ఆరాధనోత్సవం రేపు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కల్లూరు మండలం బొల్లవరం గ్రామంలో ఈనెల 24న ఈశ్వరమ్మ అవ్వ ఆరాధన మహోత్సవం నిర్వహించనున్నట్లు ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. 24న ఉదయం గణపతి పూజ, విశేష అభిషేకాలు, బిందెసేవ, ఆరాధన కార్యక్రమం, అర్చన, మంగళహారతి ఉంటాయన్నారు. మధ్యాహ్నం అన్న ప్రసాదం పంపిణీ, సాయంత్రం 6 గంటలకు ప్రభోత్సవం, నందికోల సేవ జరుగుతాయన్నారు. రాత్రి 9 గంటలకు పంచమాంకం నాటకాన్ని ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆరాధనోత్సవాలను విజయవంతం చేయాలని ఈశ్వరమ్మ అవ్వ ట్రస్టు నిర్వాహకులు కోరారు.

అనాథలకు అన్నదానం

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : కర్నూలు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో బాబా శత జయంతి వేడుకల్లో భాగంగా శనివారం కర్నూలులోని అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాల్లో అన్నదానం నిర్వహించారు. అమ్మ అంధుల పాఠశాల కేంద్రంలో విద్యార్థినులకు వస్తువులు అందచేశారు. సమితి కన్వీనర్ అశోక్‌కుమార్, భజన మండలి కన్వీనర్ సందీప్, సీనియర్ సేవాదళ్ సభ్యులు పట్టాభిరామయ్య, సాయిబాబా, సూర్యనారాయణరెడ్డి, వీరభద్రప్ప, చిదంబరయ్య, మహిళా సేవాదళ్ సభ్యులు పద్మ, సంధ్య, శారద తదితరులు పాల్గొన్నారు.

ఆటల్లో మేటి.. విజయాల్లో పోటీ

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ఉన్నత చదువులతో పాటు ఉద్యోగ సాధనకు ఆటలు బాటలు వేస్తాయని గుర్తించిన విద్యార్థులు మైదానాల బాట పడుతున్నారు. తమకు ఇష్టమైన క్రీడల్లో శిక్షణ తీసుకుని నైపుణ్యాలు పెంపొందించుకుంటున్నారు. పోటీల్లో ప్రతిభ చూపుతున్నారు. కర్నూలు నగరానికి చెందిన రామ్‌జిగ్నేష్ రైఫిల్ షూటింగ్‌లో, పర్ల గ్రామానికి చెందిన శ్రావణి కబడ్డీలో సత్తా చాటుతున్నారు. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటి పలు పతకాలు సాధించి ప్రశంసలు అందుకుంటున్నారు.

కబడ్డీలో తిరుగులేని.. శ్రావణి

పర్ల గ్రామానికి చెందిన మహేశ్వరి, రాజు దంపతుల కుమార్తె శ్రావణి. అదే గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. గ్రామంలో జరిగే కబడ్డీ పోటీలను చూసి ఆ క్రీడపై ఆసక్తి పెంచుకుంది. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఆట నేర్చుకుని పోటీల్లో ప్రతిభ చూపుతోంది. ★ 2023లో కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి జూనియర్ కబడ్డీ ఎంపిక పోటీల్లో రాణించి జట్టుకు ఎంపికైంది. ★ 2023లో పాణ్యంలో జరిగిన రాష్ట్రస్థాయి అసోసియేషన్ పోటీల్లో రాణించి జిల్లా జట్టును మొదటి స్థానంలో నిలిపింది. ★ 2024 జులైలో కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి జూనియర్ కబడ్డీ జట్టు ఎంపిక పోటీల్లో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ★ 2024లో తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటి జట్టుకు రన్నర్స్ ట్రోఫీ అందించింది. ★ 2025 అక్టోబరులో కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-17 కబడ్డీ పోటీల్లో రాణించింది. ★ ఆంధ్రప్రదేశ్ మహిళా కబడ్డీ జట్టులో స్థానమే లక్ష్యంగా సాధన చేస్తున్నట్లు శ్రావణి చెబుతోంది.

గురితప్పని రామ్‌జిగ్నేష్

నగరంలోని నెహ్రూనగర్‌కు చెందిన నాగమణి, రవికాంత్ దంపతుల కుమారుడు రామ్‌జిగ్నేష్. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. రైఫిల్ షూటింగ్‌పై ఆసక్తితో నేర్చుకుని పోటీల్లో రాణిస్తున్నాడు. ★ 2023 ఆగస్టులో కర్నూలు ఆర్‌కే అకాడమీలో జరిగిన జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ రైఫిల్‌షూటింగ్ పోటీల్లో అండర్-14 ఓపెన్ సైట్ విభాగంలో స్వర్ణ పతకం అందుకున్నాడు. ★ 2023 అక్టోబరులో రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ పోటీల్లో అండర్-14 ఓపెన్ సైట్ విభాగంలో కాంస్యం అందుకున్నాడు. ★ 2024 అక్టోబరులో కర్నూలులో జరిగిన జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-17 రైఫిల్ షూటింగ్ పోటీల్లో స్వర్ణం గెలుపొందాడు. ★ 2024 అక్టోబరులో రాజమహేంద్రవరంలో జరిగిన ఎస్‌జీఎఫ్‌ఐ రాష్ట్రస్థాయి పోటీల్లో కాంస్య పతకం సాధించాడు. ★ 2023, 2024 డిసెంబరులో మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి రైఫిల్ షూటింగ్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ★ 2025 అక్టోబరులో కర్నూలు ఆర్.కె.అకాడమీలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ఓపెన్ సైట్ విభాగంలో స్వర్ణం సాధించాడు. ★ ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు ఒంగోలులో జరిగిన ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-19 రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణం గెలుపొందాడు. ★ 2026 జనవరి 5 నుంచి 9వ తేదీ వరకు మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరుగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.

పోలీసు నివాస గృహాలు నిర్మించాలి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు మార్కెట్ యార్డు, కొత్తపేట వద్ద ఉన్న పోలీసు నివాసగృహ సముదాయాలను పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, నాగరాజు, మహ్మద్ యూనుస్, మద్దిలేటి, విశ్రాంత డీఎస్పీ పాపారావు శనివారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన వీటి స్థానంలో కొత్త నివాసగృహాలను నిర్మించి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని వారు డిమాండ్ చేశారు.

మేజర్ సీఆర్ఆర్ రెడ్డికి ఘన నివాళి

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే : కర్నూలులోని ఏపీఎస్పీ రెండోపటాలానికి చెందిన సాయుధ పోలీసు విద్యా నికేతన్ పాఠశాలలో శనివారం ఎన్‌సీసీ డే నిర్వహించారు. పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు, ఏఎస్‌వో, ఎన్‌సీసీ ఉద్యోగులు కలిసి ర్యాలీగా వెళ్లి రెండోపటాలం ఎదురుగా ఉన్న మేజర్ సీఆర్ఆర్ రెడ్డి విగ్రహాన్ని శుభ్రపరిచి పూలమాల వేసి నివాళి అర్పించారు.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులోని కోట్ల రైల్వేస్టేషన్ వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. రైల్వేశాఖ సిబ్బంది శనివారం ఉదయం మృతదేహాన్ని గుర్తించారు. సమాచారం అందుకున్న కర్నూలు రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. రాత్రి సమయంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు నిర్ధారణకు వచ్చారు. మృతదేహం గుర్తుపట్టలేని విధంగా మారింది.



ఈనాడు నంద్యాల

ఆదివారం నవంబరు 23, 2025

బాధిత రైతులను ఆదుకోండి

ముఖ్యమంత్రికి సమస్యలు విన్నవిస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: మొంథా తుపానుతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కోరారు. ఆమె శనివారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిశారు. ఆళ్లగడ్డ పురపాలక సంఘం పరిధిలోని ఈద్గా, షాదీఖానాల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని విన్నవించారు. పార్టీ కార్యకర్తలుగా ఉంటూ మృతి చెందినవారికి బీమా మొత్తం మంజూరు చేయాలని కోరగా సీఎం స్పందించి నిధులు విడుదల చేశారు.

వంతెన శిథిలం.. ముప్పు తథ్యం

మహానంది పుణ్యక్షేత్రం-మహానంది ఫారం మధ్య పాలేరు వాగుపై నిర్మించిన లోలెవల్ వంతెన ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు కోసుకుపోయింది. 3 కి.మీ. మేర బీటీ రహదారితోపాటు ఉపరితల వంతెన నిర్మించేందుకు రూ.7.68 కోట్లు మంజూరయ్యాయి. పనులకు భూమి పూజ జరిగింది. ఆ తర్వాత ఇప్పటివరకు ప్రారంభం కాలేదు. ఇకనైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

– న్యూస్‌టుడే, మహానంది

గుడితిప్పను మింగేస్తున్నారు

పోలీసులు స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు

డోన్, న్యూస్‌టుడే : డోన్ పట్టణ సమీపంలోని గుడితిప్ప గుట్ట వద్ద గత కొన్నేళ్లుగా పెద్దఎత్తున మట్టి తవ్వకాలు సాగుతున్నాయి. ప్రతిరోజూ 30 నుంచి 40 ట్రాక్టర్లలో మట్టి తరలిపోతోంది. ఒక్కో ట్రాక్టరు మట్టిని రూ.1,000 చొప్పున అమ్ముకుంటున్నారు. గుడితిప్పను యథేచ్ఛగా తవ్వేస్తుండటంతో గుట్ట ఆనవాళ్లు కోల్పోయే ప్రమాదం నెలకొంది. ఇప్పటికే సగం గుట్ట కరిగిపోయింది. ఇక్కడ తవ్విన మట్టిని డోన్ పట్టణంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలకు తరలిస్తుంటారు. దీనిపై ఫిర్యాదులు వచ్చినా పెద్దగా తనిఖీలు కానరాలేదు. ఏళ్లుగా తవ్వకాలు జరుగుతుండటంతో గుట్ట ఆనవాళ్లు కోల్పోయే పరిస్థితి నెలకొంది.

దాడుల నేపథ్యంలో..

ఎట్టకేలకు అధికారులు స్పందించి అక్రమ తవ్వకాలపై దృష్టి పెట్టారు. మైనింగ్ శాఖ అధికారులు ఒక్కసారిగా దాడులు జరిపారు. మైనింగ్ ఆర్ఐ చిన్నరెడ్డప్ప, డోన్ ఆర్ఐ నవీన్‌చంద్ర తదితరులు దాడుల్లో పాల్గొని ఒక పొక్లెయిన్‌తోపాటు నాలుగు ట్రాక్టర్లను గుర్తించి పట్టుకున్నారు. అనంతరం వాటిని డోన్ గ్రామీణ పోలీసుస్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి వాహనాలకు జరిమానా విధించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

పనులు దారితప్పాయ్

- అస్తవ్యస్తంగా ఎన్‌హెచ్ 340సీ నిర్మాణం
- రైతులకు తప్పని ఇబ్బందులు

కర్నూలు-గుంటూరు రహదారి.. ఎన్‌హెచ్ 340సీగా మారిన తర్వాత చేపట్టిన పనులు రైతుల పాలిట శాపంగా మారాయి. ఇష్టారాజ్యంగా చేపట్టిన పనులతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఫిర్యాదు వస్తున్నా అధికారులు తీసుకుంటున్న చర్యలు శూన్యమే.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

జాతీయ రహదారి 340సీ వివరాలు

- కర్నూలు-ఆత్మకూరు వరకు 66.116 కి.మీ. నిర్మాణం
- ఫేజ్-2 కింద (30.60 కి.మీ.): రూ.591 కోట్లు
- ఫేజ్-1 కింద నిధులు (35.515 కి.మీ.): రూ.587 కోట్లు

బ్రాహ్మణకొట్కూరు ప్రాంతంలో అండర్ పాస్ కింద నిలిచిన నీరు

దిగుబడులు తెచ్చుకోలేక..

దుప్పట్ల వాగు మీదుగానే పైపాలేనికి వెళ్లే రస్తా, బస్తా దుక్కుల రస్తా, మసీదు మాన్యానికి వెళ్లే రస్తాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో సుమారు 2,500 ఎకరాల పొలం ఉంది. రైతులు తమ పొలాలకు వెళ్లాలంటే ఈ మార్గం మినహా మరొకటి లేదు. పంట దిగుబడులను ట్రాక్టర్లు, బండ్ల మీద తెచ్చుకోవాల్సిందే. వంతెన కింద నీరు నిలిచిపోవడంతో రాకపోకలు సాగించలేకున్నారు.

నీరు ముంచెత్తుతూ..

బ్రాహ్మణకొట్కూరు సమీపంలో దుప్పట్ల వాగుకు అడ్డంగా అండర్‌పాస్ (16+690 ఎంఎన్‌బీ) నిర్మించారు. ఈ వాగులోకి హంద్రీ నీవా కాలువ నీరు, గార్గేయపురం, దిగువపాడు, పైపాలెం వాగుల నుంచి నీళ్లు వస్తాయి. రోడ్డు పనుల సమయంలో వ్యర్థాలను వాగులో పడేశారు. ఇటీవల భారీ వర్షాలు పడగా నీరు సరిగా వెళ్లలేక వెనక్కి వచ్చి బ్రాహ్మణకొట్కూరులోని ఎస్సీ కాలనీని ముంచెత్తింది.

ర్యాంపులు నిర్మించక..

జాతీయ రహదారి 340సీలో భాగంగా 15+300 ఎంయూవీపీ సమీపంలో బ్రాహ్మణకొట్కూరు-దిగువపాడు రస్తా వద్ద ప్రయాణం ప్రమాదకరంగా మారింది. రెండు గ్రామాలకు సంబంధించి అనుసంధాన రహదారి ప్రాంతంలో పెద్దఎత్తున నీళ్లు నిలిచిపోయాయి. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఏర్పాటు చేయాల్సిన ర్యాంపులు, ఇతర పనులు చేపట్టలేదు. ఈ ప్రాంతంలో రహదారి ఎత్తులో నిర్మించారు. ఫలితంగా ప్రజలు అవస్థలు పడుతున్నారు.

బ్రాహ్మణకొట్కూరు, దిగువపాడు గ్రామాలకు చెందిన వందలాది మంది రైతులకు పొలాలు ఉన్నాయి. సుమారు 2,500 ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతుంటాయి. ఈ నేపథ్యంలో రైతులు తమ దిగుబడులు తరలించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇదే మార్గంలో గార్గేయపురం, బ్రాహ్మణకొట్కూరు, మల్యాల వద్ద ర్యాంపుల నిర్మాణాలు జరిగాయి. బ్రాహ్మణకొట్కూరు ప్రాంతంలో మాత్రం నిర్మించకపోవడం గమనార్హం.

పరిమిత వేగం.. ప్రమాదాలు దూరం

రహదారిపై ప్రమాదకర ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

మహానంది క్షేత్రం నుంచి బోయిలకుంట్లమెట్ట, నల్లమల అడవిలోని మోదుగమానిసెల, సర్వలక్ష్మి నరసింహస్వామి ఆలయం, చింతమాని మలుపు, పచ్చర్ల, సీతారామాపురం, తమడపల్లె, మహానందిఫారంలోని పాలేరు వాగు తదితర ప్రాంతాలను అధికారులు శనివారం పరిశీలించారు. ప్రమాదాలకు నెలవుగా మారిన ప్రదేశాలను తనిఖీ చేశారు. రహదారులపై ప్రయాణించేవారు అనుసరించాల్సిన విధివిధానాలపై చైతన్యం తీసుకురావాలని నిర్ణయించారు. సూచికల ఏర్పాటు తదితర అంశాలపై రహదారులు, భవనాలశాఖ డీఈఈ సురేష్‌బాబు నేషనల్ హైవే డీఈఈ రవిచంద్ర, జేఈఈ మునిస్వామి, మహానంది ఎస్సై ఎన్.రామమోహన్‌రెడ్డి తదితరులు చర్చించారు. – న్యూస్‌టుడే, మహానంది

హక్కులు తొలగించి.. చిక్కులు మిగిల్చి

- యజమానులకు తెలియకనే మార్పులు
- బాధితులకు నరకయాతన

భూ సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారు. భూ హక్కుదారులను కాదని.. అనధికారిక వ్యక్తుల పేరుతో వెబ్‌ల్యాండ్‌లో ఇష్టానుసారంగా దస్త్రాలు తారుమారు చేసేస్తున్నారు. అర్హులైనవారికి ద్రోహం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

నాడు పారదర్శకంగా..

భూ రికార్డులు అందరికీ అందుబాటులో ఉండేలా 2014లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వెబ్‌ల్యాండ్, మీ భూమి పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. భూ దస్త్రాలన్నింటినీ డిజిటలైజేషన్ చేసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. భూ యజమానులకు సంబంధించిన ఆర్వోఆర్ 1బీ, అడంగల్‌తోపాటు గ్రామ అడంగల్‌ను సైతం అందుబాటులో ఉంచింది.

గత ప్రభుత్వంలో అక్రమాలు

గత వైకాపా ప్రభుత్వం 2020 డిసెంబరులో భూముల రీసర్వే చేపట్టింది. చట్టబద్ధమైన, కఠినమైన నిబంధనలను సరళీకరించింది. అసలు భూమిపై పొజిషన్ ఉంటే చాలన్నట్లుగా నాటి రెవెన్యూ అధికారులు ఉత్తర్వులిచ్చారు. గ్రామ భూముల రికార్డులకు సంబంధించిన అడంగల్‌ను అందుబాటులో లేకుండా చేశారు. 'మీ భూమి' పోర్టల్‌లో గ్రామ అడంగల్‌ను బ్లాక్ చేశారు. గ్రామ పరిధిలో ప్రభుత్వ, ఎసైన్డ్, ఇనాం, దేవాదాయ, గ్రామ కంఠాల భూములు ఎవరికి కట్టబెడుతున్నారో ఎవరికీ తెలిసే అవకాశం లేకుండా పోయింది.

జిల్లా	రెవెన్యూ గ్రామాలు	ల్యాండ్ పార్సిళ్లు	వెబ్‌ల్యాండ్‌లో పట్టాదారులు	మొత్తం భూములు (ఎకరాల్లో..)
కర్నూలు	472	10,05069	4,46,589	13,62,668
నంద్యాల	447	8,93,786	3,58,197	9,38,176

భూమితోపాటు డబ్బు పోయింది

– వీరభద్రుడు, సోమయాజులపల్లె

2.01 ఎకరాలు నా పేరుతో ఉండేది. ప్రస్తుతం చూస్తే బేతంచెర్ల మండలం శంకలాపురానికి చెందిన తిరుపాలు పేరిట ఆన్‌లైన్‌లో ఉంది. 2007లో 2.01 ఎకరాలను తిరుపాల్‌కు అమ్మేశా. 2019లో రూ.20 లక్షలకు మళ్లీ తీసుకున్నా అధికారులు ముడుపులు తీసుకొని మార్పులు చేశారు. భూమితోపాటు డబ్బు పోయింది.

పతకాల పంచ్

- బాక్సింగ్‌లో రాణిస్తున్న విద్యార్థినులు

పలువురు విద్యార్థినులు బాక్సింగ్‌పై మక్కువ పెంచుకుని అందులో రాణిస్తున్నారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో వివిధ పోటీల్లో ప్రతిభ చాటుతున్నారు. నిత్యం కఠోర సాధన చేస్తూ పతకాలు అందుకుంటున్నారు. ఒకవైపు చదువుకొంటూనే మరోవైపు ఎక్కడ పోటీలు జరిగినా హాజరై విజయాలు నమోదు చేసుకుంటున్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై అందరి మన్ననలు అందుకుంటున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల పాత పట్టణం

జాహ్నవి.. విజయాలతో మెరిసి

అవుకు మండల కేంద్రానికి చెందిన జాహ్నవి పదో తరగతి చదువుతోంది. బాలిక గత రెండేళ్లుగా బాక్సింగ్‌లో శిక్షణ తీసుకుంటోంది. రోజుకు రెండు గంటలపాటు శ్రమిస్తోంది. అవసరమైన మెలకువలు నేర్చుకుంటూ ముందుకు సాగుతోంది. గతేడాది నంద్యాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో బంగారు పతకం అందుకుంది. కృష్ణలంకలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పసిడి పతకంతో మెరిసింది. ఈ ఏడాది మార్చిలో మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో కాంస్య పతకం వరించింది. మేలో దిల్లీలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో సెమీఫైనల్ వరకు వెళ్లి అందరి ప్రశంసలు అందుకుంది.

అర్చన.. వారెవ్వా

ప్యాపిలికి చెందిన అర్చన తొమ్మిదో తరగతి చదువుతోంది. గత కొన్నేళ్లుగా బాక్సింగ్‌లో సాధన చేస్తోంది. స్విమ్మింగ్‌పైనా దృష్టి పెట్టింది. గతేడాది అక్టోబరులో తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించింది. అదే ఏడాది అక్టోబరు చివర్లో విజయనగరంలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రత్యర్థులతో పోటీ పడి బంగారు పతకం అందుకోవడం విశేషం. ఈనెల 9, 10, 11 తేదీల్లో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో బంగారు పతకం అందుకుని జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించింది.

సుప్రియ.. గెలుపు పరంపర

నంద్యాల మండలం పొన్నాపురం గ్రామానికి చెందిన సుప్రియ పదో తరగతి చదువుతోంది. పాఠశాల పీడీ విశ్వనాథ్ వద్ద గతేడాది నుంచి బాక్సింగ్‌లో శిక్షణ తీసుకుంటోంది. తొలి ప్రయత్నంలోనే పలు విజయాలు అందుకుంది. ఈ ఏడాది నంద్యాలలో నిర్వహించిన సబ్ జూనియర్ పోటీల్లో పాల్గొని వెండి పతకం అందుకోవడం విశేషం. ఈ ఏడాది జులైలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం అందుకుంది. జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ చూపడమే తన లక్ష్యమని సుప్రియ పేర్కొంది.

ధర లేక.. గెలవలేక

- నష్టాల ఊబిలో అరటి రైతులు

అరటి రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోయారు. ధర అమాంతం పడిపోవడంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది. జిల్లాలో సుగంధాలు, పచ్చ అరటి, చక్కెరకేళి అరటి రకాలు సాగవుతున్నాయి. జిల్లా నుంచి దిల్లీ, కోల్‌కతా తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తుంటారు. ప్రస్తుతం మహారాష్ట్రలో ఈ పంట అధికంగా రావడంతో ఉత్తరాది మార్కెట్‌ను వారు హస్తగతం చేసుకున్నారు. దీనికితోడు మన ప్రాంతంలో పండే అరటికి వైరస్ సోకడంతో రెండు మూడు రోజుల్లోనే పండు దెబ్బతింటోంది. రవాణా చేసేందుకు అనుగుణంగా లేకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయి.

– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, చాగలమర్రి, రుద్రవరం

సాగయ్యే మండలాలు	23
మొత్తం ఎకరాలు	12,671
ఎకరాకు పెట్టుబడి	రూ.లక్ష
దిగుబడి	15 టన్నులు

ఒక్కసారిగా పతనమై..

గతంలో టన్ను ధర రూ.15 వేలు పలకగా.. నేడు రూ.3 వేల నుంచి రూ.4 వేలకే పరిమితమైంది. పెట్టుబడి భారీగా పెట్టాల్సి వస్తోంది. కౌలు రైతుల పరిస్థితి దయనీయమే. ఎకరాకు రూ.40 వేల వరకు కౌలు చెల్లిస్తున్నారు. దీనికితోడు జిల్లాలో అధికంగా సాగయ్యే పచ్చ అరటి ధర దారుణంగా పడిపోయింది. కిలో రూ.3 నుంచి రూ.4కే పరిమితమవడం గమనార్హం. సుగంధం రకం ధర కిలో రూ.5 నుంచి రూ.6గా ఉంది. ఈ నేపథ్యంలో పలువురు రైతులు తోటను దున్నేస్తున్నారు.

వ్యాపారుల మాయాజాలం

- ఒకసారి అరటి వేస్తే మూడేళ్ల వరకు కాపునకు వస్తుంది. ఏటా ఎకరాకు 15 టన్నుల దిగుబడి వస్తుంది. టన్ను రూ.4 వేలకు చొప్పున రైతుకు రూ.60 వేలు మాత్రమే వస్తోంది.
- బయట మార్కెట్లో రెండు కిలోల బరువైన అరటి పండ్లు (డజను) రూ.50 వరకు అమ్ముతున్నారు. రైతు నుంచి వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి ఐదు రెట్ల ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారు.
- స్థానిక వ్యాపారులు నేరుగా రైతుల వద్దకెళ్లి టన్ను పచ్చ అరటిని రూ.3,500 నుంచి రూ.4 వేలకు కొనుగోలు చేస్తున్నారు. టన్నుకు 400 డజన్ల పండ్లు వస్తాయి. ఈ లెక్కన దాదాపు రూ.20 వేల వరకు సొమ్ము చేసుకుంటున్నారు. ఖర్చులన్నీపోగా వ్యాపారులు టన్నుపై రూ.5 వేల వరకు ఆదాయం పొందుతున్నారు.

స్థానికంగానే అమ్ముకుంటున్నాం

–సింగారయ్య, ఆర్.నాగులవరం (రుద్రవరం)

ఈ ఏడాది అరటి రైతుకు అన్నీ కష్టాలే. గతంలో టన్ను రూ.13 వేల నుంచి రూ.15 వేలకు అమ్మగా ఈసారి రూ.4 వేలకు మించి ధర పలకడం లేదు. ఎగుమతులు కూడా జరగడం లేదు. స్థానిక వ్యాపారులకే అమ్ముకుంటున్నాం. సరకు నిల్వ ఉంచేందుకు గోదాములు కూడా లేవు. ఎకరాకు 13 టన్నుల అరటి వచ్చినా రైతుకు కేవలం రూ.60 వేలకు మించి రావడం లేదు.



వెనుకవైపు దెబ్బతిన్న బస్సు

నుజ్జునుజ్జు అయిన బస్సు ముందు భాగం

ఫ్లాష్.. ఫ్లాష్.. రోడ్డు ప్రమాదం.. ఇద్దరి దుర్మరణం

ఇరుక్కున్న లారీ డ్రైవర్

ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణ, న్యూస్‌టుడే: కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై శనివారం అర్ధరాత్రి తర్వాత 1.30 గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆళ్లగడ్డ సమీపంలోని పేరాయపల్లెమెట్ట వద్ద మైత్రి ప్రైవేటు ట్రావెల్స్‌కు చెందిన బస్సు హైదరాబాదు నుంచి పుదుచ్చేరికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మొదట బస్సు డ్రైవరు ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టాడు. వెంటనే వెనుకాల వస్తున్న మరో లారీ ఆగిన బస్సును వెనుకవైపు నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు వెనుకాల కూర్చొన్న ఇద్దరు మృతి చెందినట్లు సమాచారం. ప్రమాదంలో మరో పది మంది గాయపడ్డారు. మూడు 108 వాహనాల్లో క్షతగాత్రులను ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో నలుగురి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. బస్సులో వెనుకవైపు కూర్చొన్న ఇద్దరు అందులోని ఇరుక్కుని మృతి చెందగా వారి మృతదేహాలను బయటకు తీసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదంలో ఇరుక్కున్న లారీ డ్రైవరును అతి కష్టం మీద బయటకు తీసి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన ఖాదర్‌వలి, అతని భార్య ఆసిఫా, వైఎస్సార్ కడప జిల్లా ఖాజీపేట మండలం మిడ్తూరుకు చెందిన దొరస్వామి ఉన్నారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our KURNOOL BRANCH

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT VV	50	2,00,000	1,00,00,000
LT X	50	20,000	10,00,000
FT VZ	40	1,25,000	50,00,000
FT D	40	50,000	20,00,000
FT N	40	12,500	5,00,000
FT B	40	5,000	2,00,000

Please Contact Branch Manager Mr. P. VENKATESULU, for further details.
Mobile No. 98662-13475, Landline: 08518-220939

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

మొదటి దశ.. ఆరోగ్య దిశ

- బాధితుల గుర్తింపునకు ఇంటింటి సర్వే

జిల్లాలో కుష్ఠు బాధితుల వివరాలు తెలుసుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈనెల 17 నుంచి అధికారులు సర్వే చేపట్టారు. 30వ తేదీ వరకు ఇది కొనసాగనుంది. బాధితులను గుర్తించి వైద్యం అందించడంలో భాగంగా ఒక ఆశా కార్యకర్త, ఒక వాలంటీరును బృందంగా ఏర్పాటుచేసి శిక్షణ ఇచ్చారు. ఇలా 53కుపైగా బృందాలను ఏర్పాటు చేశారు. వీరు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేయనున్నారు. అనుమానిత కేసులను గుర్తించి వైద్యాధికారి ఆధ్వర్యంలో నిర్ధారించి ఉత్తమ వైద్యసేవలు అందిస్తారు.

– న్యూస్‌టుడే, నంద్యాల పాత పట్టణం

జిల్లాలో కేసుల వివరాలు

2023-24	2024-25	2025-26 (ఇప్పటివరకు)
136	105	37

వివరాలు సేకరిస్తున్న వైద్యాధికారిణి, సిబ్బంది

మందులన్నీ ఉచితమే..

- జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో బాధితులకు ఉచితంగా మందులు అందజేస్తారు. సాధారణంగా చికిత్స కాలం 6 నెలల నుంచి ఏడాది వరకు ఉంటుంది. నిత్యం వైద్య సేవలు అందుకోవడం ద్వారా వ్యాధి దూరమవుతుంది. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా సమస్యలు తప్పవని వైద్యులు పేర్కొంటున్నారు.
- జిల్లా లెప్రసీ నియంత్రణాధికారిణి డా.శారదాబాయి మాట్లాడుతూ 2027 సంవత్సరం నాటికి దేశంలో కుష్ఠు వ్యాధి లేకుండా చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి ఏడాది సర్వేను పకడ్బందీగా చేపట్టామని.. సిబ్బంది ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్నారని పేర్కొన్నారు. వ్యాధిని మొదటి దశలోనే గుర్తిస్తే త్వరగా నయమయ్యే అవకాశముందని వివరించారు.

(c) eenadu

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ చట్టం LXIII 1951 క్రింద స్థాపించబడినది)
కర్నూలు బ్రాంచ్, బ్రాంచ్ చిరునామా: డి.నెం.50/706సి, బిర్లా గెస్ట్‌హౌస్ ఎదురుగా,
బి-క్యాంప్, కర్నూలు-518002 (ఆం.ప్ర). ఫోన్: 08518-229056, ఇ-మెయిల్: kurnool@apsfc.com

ఇ- వేలం అమ్మకం ప్రకటన

SARFAESI చట్టం 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 8(6) & 9(1) తో కలిపి చదవబడే ప్రకారం స్థిరాస్తుల విక్రయం ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యముగా ఋణగ్రహీతలు, హామీదారులు & చట్టరీత్యా వారసులకు తెలియచేయడమైనది ఏమనగా ఋణగ్రహీత ఈ దిగువ చెప్పబడిన స్థిరాస్తి తనఖా/చార్జ్‌డ్ చేసియున్నారు, సదరు ఆస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకొని తేది.30.12.2025 న "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "తిరిగి పొందడానికి అవకాశం లేకుండా" ప్రాతిపదికన మరియు ఏ విధమైన ప్రతిఫలాపేక్ష లేకుండా ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీతలు, హామీదారులు & చట్టరీత్యా వారసుల నుండి తమకు రావలసిన బకాయి మొత్తములను తిరిగి వసూలు చేసుకొనుటకు విక్రయం చేయబడును.
ఆస్తి రిజర్వు ధర, ఇఎమ్‌డి, ఏమైనా ఎన్‌కంబరెన్స్‌లు ఉంటే మరియు ఇతర వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

ఋణగ్రహీత పేరు:	బకాయి మొత్తం:		
మెస్సర్స్ నంది టీఎంటి బార్స్ ప్రైవేట్ లిమిటెడ్, సర్వే నెం.434, 435/1 & 429/1 నుండి 3, పాణ్యం (గ్రామం & మండలం), కర్నూలు జిల్లా.	31.10.2025 నాటికి: రూ.24,05,65,862/- ; డిమాండ్ నోటీసు తేదీ: 10.11.2016 ; స్వాధీనత తేదీ: 13.11.2017		
స్థిరాస్తుల వివరములు	రిజర్వు ధర (రూ.లక్షలలో)	ధరావత్తు (రూ.లక్షలలో)	బిడ్ పెంపుదల మొత్తం (రూ)
1) కర్నూలు జిల్లా, పాణ్యం (మండలం), బలపనూరు (గ్రామం), ఎన్‌హెచ్-18 రోడ్డు పక్కన, సర్వే నెం.3, 4/1, 4/2, 4/3 & 5/1లో ఎ.2.65 సెంట్లు భూమి శ్రీమతి వి.అరవింద రాణి, భర్త: శ్రీ వి.సురేష్ కుమార్ శాస్త్రి, నంద్యాల వారికి చెందినది.	రూ. 176.16 లక్షలు	రూ. 22.02 లక్షలు	రూ. 0.50 లక్షలు
2) కర్నూలు జిల్లా, నంద్యాల (మండలం), రైతునగర్ (గ్రామ పంచాయతి), నూనెపల్లి మజారా, విద్యా నగర్, కృష్ణ గుడి దగ్గర, సర్వే నెంబర్లు 307, 308/2 పరిధిలో ప్లాట్ నెం.లు 152 & 153 లలో గల 522.72 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమి శ్రీ సజ్జల శ్రీధర్ రెడ్డి, తండ్రి: శ్రీ వి.వెంకట లక్ష్మి రెడ్డి, నంద్యాల వారికి చెందినది.	రూ. 43.84 లక్షలు	రూ. 5.48 లక్షలు	రూ. 0.20 లక్షలు
3) కర్నూలు జిల్లా, పాణ్యం (మండలం), పోలూరు (గ్రామం), గడివేముల రోడ్డు పక్కన, సర్వే నెం.241/1ఎలో ఎ.1.50 సెంట్లు భూమి శ్రీ సజ్జల శ్రీధర్ రెడ్డి, తండ్రి: ఎస్.వెంకట లక్ష్మి రెడ్డి, నంద్యాల వారికి చెందినది.	రూ. 120.00 లక్షలు	రూ. 15.00 లక్షలు	రూ. 0.30 లక్షలు
4) కర్నూలు జిల్లా, నంద్యాల (మండలం), నూనెపల్లి (మజరా), రైతు నగర్ గ్రామ పంచాయతీ, క్రాంతి నగర్, రామచంద్ర మిషన్ ఆశ్రమం దగ్గర, సమీప డి.నెం.4-129, సర్వే నెం.305 లోని 2420 చదరపు గజాల విస్తీర్ణంలో భూమి శ్రీమతి సజ్జల సుజల, భార్య: శ్రీ సజ్జల శ్రీధర్ రెడ్డి, నంద్యాల వారికి చెందినది.	రూ. 220.00 లక్షలు	రూ. 27.50 లక్షలు	రూ. 0.50 లక్షలు

ఇ-వేలం తేది & సమయం: ఇ-వేలం పోర్టల్ https://www.bankauctions.in ద్వారా తేది.30.12.2025న ఉ.11.00 నుండి మ.1.00 గంటల వరకు 5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో జరుగుతుంది.
కావున ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం నందు పాల్గొనుటకు మరియు వారి బిడ్లు సమర్పించుటకు ముందుగానే ఇ-వేలం యొక్క నియమములు & నిబంధనలు కొరకు మా వెబ్‌సైట్ పోర్టల్స్ https://esfc.ap.gov.in మరియు https://bankauctions.in దర్శించవలసినదిగా సలహా ఇవ్వడమైనది. ప్రతి టెండరుదారుడు ఈ అమ్మకం యొక్క నియమాలు మరియు నిబంధనలు పరిశీలించి మరియు ఆమోదించినట్లుగా భావించడమైనది.
ధరావతు(EMD)ను NEFT / RTGS ద్వారా ఈ క్రింది ఖాతాలో చెల్లించవలెను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బుధవారపేట, కర్నూలు, ఖాతా నెంబర్: 005311011000353 (IFSC Code: UBIN0800538).
ధరావత్తుతో కూడిన టెండరు ఫారములు సమర్పించుటకు చివరి తేదీ: 29.12.2025, సాయంత్రం గం.5.00 వరకు.
విక్రయం ఆన్‌లైన్ వేలం యొక్క ఇ-వేలం టెండరు దరఖాస్తు, డిక్లరేషన్, సాధారణ నియమాలు మరియు నిబంధనలతో ఉన్న ఇ-వేలం బిడ్ డాక్యుమెంట్ https://esfc.ap.gov.in మరియు https://bankauctions.in నందు లభించును.
తదుపరి ఏదేని వివరములు/సందేహాలు ఉన్నచో అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 8886667101, 08518-229056 నందు బిడ్డర్లు సంప్రదించవచ్చును.

తేది: 23.11.2025, ప్రదేశం: కర్నూలు — సం/- అధీకృత అధికారి, APSFC

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ చట్టం LXIII 1951 క్రింద స్థాపించబడినది)
కర్నూలు బ్రాంచ్, బ్రాంచ్ చిరునామా: డి.నెం.50/706సి, బిర్లా గెస్ట్‌హౌస్ ఎదురుగా,
బి-క్యాంప్, కర్నూలు-518002 (ఆం.ప్ర). ఫోన్: 08518-229056, ఇ-మెయిల్: kurnool@apsfc.com

ఇ- వేలం అమ్మకం ప్రకటన

SARFAESI చట్టం 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 8(6) & 9(1) తో కలిపి చదవబడే ప్రకారం స్థిరాస్తుల విక్రయం ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యముగా ఋణగ్రహీతలు, హామీదారులు & చట్టరీత్యా వారసులకు తెలియచేయడమైనది ఏమనగా ఋణగ్రహీత ఈ దిగువ చెప్పబడిన స్థిరాస్తి తనఖా/చార్జ్‌డ్ చేసియున్నారు, సదరు ఆస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకొని తేది.30.12.2025 న "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "తిరిగి పొందడానికి అవకాశం లేకుండా" ప్రాతిపదికన మరియు ఏ విధమైన ప్రతిఫలాపేక్ష లేకుండా ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీతలు, హామీదారులు & చట్టరీత్యా వారసుల నుండి తమకు రావలసిన బకాయి మొత్తములను తిరిగి వసూలు చేసుకొనుటకు విక్రయం చేయబడును.
ఆస్తి రిజర్వు ధర, ఇఎమ్‌డి, ఏమైనా ఎన్‌కంబరెన్స్‌లు ఉంటే మరియు ఇతర వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

ఋణగ్రహీత పేరు:	బకాయి మొత్తం:		
మెస్సర్స్ సుజల పైప్స్ ప్రైవేట్ లిమిటెడ్, సి-1, ఇండస్ట్రియల్ ఎస్టేట్, బొమ్మలసత్రం, నంద్యాల (మండలం), కర్నూలు జిల్లా	31.10.2025 నాటికి: రూ.91,92,19,429/- ; డిమాండ్ నోటీసు తేదీ: 08.05.2017 ; స్వాధీనత తేదీ: 03.11.2018		
స్థిరాస్తుల వివరములు	రిజర్వు ధర (రూ.లక్షలలో)	ధరావతు (రూ.లక్షలలో)	బిడ్ పెంపుదల మొత్తం (రూ)
1) కర్నూలు జిల్లా, నంద్యాల (మండలం), నంది ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర, నూనెపల్లి మజారా, రైతునగర్ (గ్రా & గ్రా.ప)లో ఉన్న సర్వే నం.303 పరిధిలో ప్లాట్ నం.43లో 184.40 చదరపు గజాల విస్తీర్ణంలో గల భూమి నందు నిర్మించిన నివాస భవనం (జి+1) శ్రీమతి సజ్జల సుజల గారికి చెందినది.	రూ. 53.44 లక్షలు	రూ. 6.68 లక్షలు	రూ. 0.20 లక్షలు
2) కర్నూలు జిల్లా, నంద్యాల (మండలం), నంది ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర, నూనెపల్లి మజారా, రైతునగర్ (గ్రా & గ్రా.ప)లో ఉన్న సర్వే నం.303 పరిధిలో ప్లాట్ నం.41లో 185.37 చదరపు గజాల విస్తీర్ణంలో గల భూమి నందు నిర్మించిన నివాస భవనం శ్రీమతి సజ్జల సుజల గారికి చెందినది.	రూ. 53.36 లక్షలు	రూ. 6.67 లక్షలు	రూ. 0.20 లక్షలు
3) కర్నూలు జిల్లా, నంద్యాల (మండలం), నంది ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర, నూనెపల్లి మజారా, రైతునగర్ (గ్రా & గ్రా.ప)లో ఉన్న సర్వే నం.303 పరిధిలో ప్లాట్ నం.6 & 7లో 441.24 చదరపు గజాల విస్తీర్ణంలో గల భూమి నందు అసంపూర్తిగా నిర్మించిన (జి+2) భవనము శ్రీ వి.సురేష్ కుమార్ శాస్త్రి గారికి చెందినది.	రూ. 68.80 లక్షలు	రూ. 8.60 లక్షలు	రూ. 0.20 లక్షలు
4) అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం రోడ్, భాగ్యనగర్ ఎక్స్‌టెన్షన్, మోనార్క్ పైప్స్ కాలనీ, నారాయణపురం (గ్రా.ప), పాపంపేట (గ్రా) నందు గల సర్వే నెం.5/2 పరిధిలో సమీప డి.నెం.4/1774-15 వద్ద ఎ.0.4581 సెంట్లు భూమి శ్రీ ఎస్.శ్రీధర్ రెడ్డి గారికి చెందినది.	రూ. 293.18 లక్షలు	రూ. 36.65 లక్షలు	రూ. 1.00 లక్షలు
5) కర్నూలు జిల్లా, నంద్యాల (మండలం), బొమ్మలసత్రం దగ్గర, నంద్యాల మజారా, నంద్యాల మున్సిపాలిటీ, మూలసాగరం (గ్రా), భాస్కర్ రెడ్డి కాలనీ, సర్వే నెం.539/2 పరిధిలో ప్లాట్ నం.58 & 59, డి.నెం. 30/726ఎ9 లోని 1348.51 చదరపు గజాల విస్తీర్ణంలో గల భూమి నందు నిర్మించిన నివాస భవనం శ్రీమతి సి.అంకాలమ్మ గారికి చెందినది.	రూ. 388.80 లక్షలు	రూ. 43.20 లక్షలు	రూ. 1.00 లక్షలు
6) కర్నూలు జిల్లా, నంద్యాల (మం), నంద్యాల మున్సిపాలిటీ, మూలసాగరం (గ్రా), నంద్యాల మజరా, SRBC రోడ్, రాణి మహారాణి థియేటర్స్ పక్కన, సర్వే నెం. 419/1ఎ పరిధిలో డి.నెం.25/467ఎ లోని 2343 చ॥గ॥లు విస్తీర్ణంలో గల వాణిజ్య భూమి (డాక్యుమెంట్ ప్రకారం 2420 చదరపు గజాలు) సి.రామమోహన్ రెడ్డి గారికి చెందినది.	రూ. 372.60 లక్షలు	రూ. 41.40 లక్షలు	రూ. 1.00 లక్షలు

ఇ-వేలం తేది & సమయం: ఇ-వేలం పోర్టల్ https://www.bankauctions.in ద్వారా తేది.30.12.2025న ఉ.11.00 నుండి మ.1.00 గంటల వరకు 5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో జరుగుతుంది.
కావున ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం నందు పాల్గొనుటకు మరియు వారి బిడ్లు సమర్పించుటకు ముందుగానే ఇ-వేలం యొక్క నియమములు & నిబంధనలు కొరకు మా వెబ్‌సైట్ పోర్టల్స్ https://esfc.ap.gov.in మరియు https://bankauctions.in దర్శించవలసినదిగా సలహా ఇవ్వడమైనది. ప్రతి టెండరుదారుడు ఈ అమ్మకం యొక్క నియమాలు మరియు నిబంధనలు పరిశీలించి మరియు ఆమోదించినట్లుగా భావించడమైనది.
ధరావతు(EMD)ను NEFT / RTGS ద్వారా ఈ క్రింది ఖాతాలో చెల్లించవలెను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బుధవారపేట, కర్నూలు, ఖాతా నెంబర్: 005311011000353 (IFSC Code: UBIN0800538).
ధరావత్తుతో కూడిన టెండరు ఫారములు సమర్పించుటకు చివరి తేదీ: 29.12.2025, సాయంత్రం గం.5.00 వరకు.
విక్రయం ఆన్‌లైన్ వేలం యొక్క ఇ-వేలం టెండరు దరఖాస్తు, డిక్లరేషన్, సాధారణ నియమాలు మరియు నిబంధనలతో ఉన్న ఇ-వేలం బిడ్ డాక్యుమెంట్ https://esfc.ap.gov.in మరియు https://bankauctions.in నందు లభించును.
తదుపరి ఏదేని వివరములు/సందేహాలు ఉన్నచో అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 8886667101, 08518-229056 నందు బిడ్డర్లు సంప్రదించవచ్చును.

తేది: 23.11.2025, ప్రదేశం: కర్నూలు — సం/- అధీకృత అధికారి, APSFC

పంజాబ్ నేషనల్ బ్యాంక్

...విశ్వాసానికి మరో పేరు (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

CO- SAM(Stressed Asset Management) డి.నెం.9-35, కావూరి టవర్స్, 1వ అంతస్తు, కాయిత్ల తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్. ఫోన్: 6362844637, E Mail: cs8332@pnb.co.in

చరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

[illegible]

ఇ-వేలం తేది మరియు సమయం: 22-12-2025 ఉ. 11.00 గంటల నుండి సా. 4.00 గంటల వరకు
ధరావత్తు చెల్లింపుకు ఆఖరు తేది: 22-12-2025, సాయంత్రం 4 గంటల లోపు — బిడ్ పెంపుదల మొత్తం: 10,000/-

[illegible]

క్ర. సం.	వస్తువు	వస్తువు నాణ్యత / గ్రేడ్	పాక్కెట్లు / బ్యాగుల సంఖ్య	నికర పరిమాణం MTs/క్వింటాలు/Kg	ప్రస్తుత మార్కెట్ ధర	గోడౌన్ / స్టాక్ / లాట్ నెంబర్
1.	విసరవములు / ఎల్ల విసరవములు (996)	విసరవములు / ఎల్ల విసరవములు (996) - క్వింటాలు - స్టాండర్డ్	356	142.4 క్వింటాలు	రూ. 15,66,400/-	117 / ED118/ FE122FE

రిజర్వు ధర: రూ.15,66,400/- ధరావత్తు: రూ. 1,56,640/-

[illegible]

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది: 20-11-2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

జంగమ అవివాహితులకు సువర్ణావకాశం
నేడు జంగమ అవివాహిత వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' జంగమ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, నవంబరు 23న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్స్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099 & 91547 72006

జాబితాకు సహకరించాలి

నంద్యాల పట్టణం: సర్వస్సమైన ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామ నాయక్ పేర్కొన్నారు. కలెక్టరేట్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించి మాట్లాడారు.

చిన్నారుల వివరాలు అందజేయండి

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజకుమారి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు తల్లి లాంటి ప్రేమను అందజేయాలని కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అపార్ ఐడీ, ఫ్రీ స్కూల్ హాజరు తదితర అంశాలపై సీడీపీవోలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లతో ఆమె సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు రూ.వేల కోట్లతో పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఆరు నెలల నుంచి ఆరేళ్ల వయసు వరకు పిల్లలు ఎంత మంది ఉన్నారో వివరాలు సోమవారంలోగా అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు జరిగినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం సఖి వన్ స్టాప్ సెంటర్, మిషన్ వాత్సల్యపై చర్చించారు. దత్తత ప్రక్రియ సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. ఐసీడీఎస్ పీడీ లీలావతి, జిల్లా సమన్వయకర్త అశోక్ తదితరులు పాల్గొన్నారు.

శత శాతం ఉత్తీర్ణతకు కృషి

చాగలమర్రి, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేస్తున్నామని కస్తూర్బా పాఠశాలల ఏపీసీ ప్రేమంతకుమార్, జీసీడీవో సువర్చల తెలియజేశారు. పట్టణంలోని కస్తూర్బా పాఠశాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లో ఈ ఏడాది 1500 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారన్నారు. వీరిపై ప్రత్యేక దృష్టి ఉంచామన్నారు. కార్యక్రమంలో ఎంఈవో మాధవీలత, కోఆర్డినేటర్ జగన్మోహన్‌రెడ్డి, ఎంఈవో అనురాధ, నయాముతుల్లా, ఎస్‌వో స్వప్న పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేస్తున్న ప్రేమంతకుమార్

ఆక్రమణలు జరగకుండా చర్యలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని చామకాల్వ రక్షణగోడ కోసం సేకరించిన భూమిని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ పరిశీలించారు. 'ఈనాడు'లో శనివారం 'గజ్జున మేసిన భూతాలు' శీర్షికతో వచ్చిన వార్తకు స్పందించిన ఆయన రెవెన్యూ సిబ్బందితో కలిసి చామకాల్వ కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. భూసేకరణ చేసిన భూమిలో ఎలాంటి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. మున్సిపల్ కార్యాలయం వెనుక సర్వే నంబరు 415లో 50 సెంట్ల స్థలాన్ని ఇస్కాన్ టెంపుల్ నిర్మించేందుకు కోరారన్నారు. ఈ స్థలాన్ని కూడా పరిశీలించి సమాచారం అందజేయాలని వివరించారు.

చామకాల్వ స్థలాన్ని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్

వివాహిత అదృశ్యం.. కేసు నమోదు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ పరిధి పి.చింతకుంటలో భార్యభర్తల మధ్య గొడవ జరిగింది. ఈనెల 20న భార్య తన ఫోన్‌లో డీపీ(డిస్‌ప్లే పిక్చర్)లో పెట్టిన ఫొటోపై భర్త ప్రశ్నించాడు. సమాధానం ఇవ్వలేక భార్య ఇంటి నుంచి వెళ్లిపోయింది. భర్త ఆమె కోసం వెతకగా ఆచూకీ లభించకపోవడంతో పట్టణ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

కేసీ కాల్వలో పడి వ్యక్తి మృతి

కానాలపల్లె(గోస్పాడు), న్యూస్‌టుడే: మండలంలోని కానాలపల్లెకు చెందిన భూపనపాడు సంజీవరాయుడు(60) కేసీ కాల్వలో పడి మృతి చెందాడు. కేసీ కాల్వ కట్టపై ఆరబోసిన మొక్కజొన్నలపై పట్ట గాలికి లేచి కాల్వలో పడింది. దాన్ని తీసుకునేందుకు వెళ్లి కాల్వలో పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కేసు నమోదు చేశామని ఎస్సై సుధాకర్‌రెడ్డి తెలిపారు.

బావిలో జారిపడి..

పెద్దవంగలి(చాగలమర్రి), న్యూస్‌టుడే: మండలంలోని పెద్దవంగలి గ్రామానికి చెందిన సంతోష్‌కుమార్(36) అనే యువకుడు ప్రమాదవశాత్తు బావిలో జారిపడి మృతి చెందాడని ఎస్సై సురేష్ శనివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన సంతోష్‌కుమార్‌కు రెండేళ్ల క్రితం వివాహమైంది. యువకుడు పనికి వెళ్లకుండా, మద్యానికి బానిసగా మారాడన్నారు. గ్రామ సమీపంలోని బావిలో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడన్నారు. మృతుడి భార్య మానస ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

సంతోష్‌కుమార్ (పాత చిత్రం)

భ్రమరాంబాదేవికి ప్రత్యేక పూజలు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో కొలువుదీరిన శ్రీభ్రమరాంబాదేవికి శనివారం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు జరిగాయి. రాత్రి 7 గంటలకు ఆలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో ఆశీనం చేసి, ముస్తాబు చేశారు. అర్చకులు షోడశోపచార పూజలు నిర్వహించారు. అమ్మవారికి అష్టోత్తరం, త్రిశతి, ఖడ్గమాల, సహస్ర నామపూజలు, స్వామివారికి సహస్ర నామార్చనలు జరిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ చట్టం LXIII 1951 క్రింద స్థాపించబడినది)
కర్నూలు బ్రాంచ్, బ్రాంచ్ చిరునామా: డి.నెం.50/706సి, బిర్లా గెస్ట్‌హౌస్ ఎదురుగా,
బి-క్యాంప్, కర్నూలు-518002 (ఆం.ప్ర). ఫోన్: 08518-229056, ఇ-మెయిల్: kurnool@apsfc.com

ఇ- వేలం అమ్మకం ప్రకటన

SARFAESI చట్టం 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 8(6) & 9(1) తో కలిపి చదవబడే ప్రకారం స్థిరాస్తుల విక్రయం ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యముగా ఋణగ్రహీతలు, హామీదారులు & చట్టరీత్యా వారసులకు తెలియచేయడమైనది ఏమనగా ఋణగ్రహీత ఈ దిగువ చెప్పబడిన స్థిరాస్తి తనఖా/చార్జ్‌డ్ చేసియున్నారు, సదరు ఆస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకొని తేది.30.12.2025 న "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "తిరిగి పొందడానికి అవకాశం లేకుండా" ప్రాతిపదికన మరియు ఏ విధమైన ప్రతిఫలాపేక్ష లేకుండా ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీతలు, హామీదారులు & చట్టరీత్యా వారసుల నుండి తమకు రావలసిన బకాయి మొత్తములను తిరిగి వసూలు చేసుకొనుటకు విక్రయం చేయబడును.
ఆస్తి రిజర్వు ధర, ఇఎమ్‌డి, ఏమైనా ఎన్‌కంబరెన్స్‌లు ఉంటే మరియు ఇతర వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

ఋణగ్రహీత పేరు:	బకాయి మొత్తం:		
మెస్సర్స్ ఇంటిగ్రేటెడ్ థెర్మో ప్లాస్టిక్స్ లిమిటెడ్, సర్వే నెం.375, ఎన్‌హెచ్-44, మనోహరబాద్ (గ్రామం), తూప్రాన్ (మండలం), మెదక్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం	31.10.2025 నాటికి: రూ.69,42,16,643/- ; డిమాండ్ నోటీసు తేదీ: 10.11.2016 ; స్వాధీనత తేదీ: 04.07.2017 & 06.11.2018		
స్థిరాస్తుల వివరములు	రిజర్వు ధర (రూ.లక్షలలో)	ధరావతు (రూ.లక్షలలో)	బిడ్ పెంపుదల మొత్తం (రూ)
1) నంద్యాల జిల్లా, నంద్యాల మండలం, నంది ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర, నూనెపల్లి మజారా, రైతునగర్ (గ్రామం & గ్రామపంచాయతీ), సర్వే నెం.303 లోని ఎ.1.31 సెంట్లు అనగా 6340.40 చదరపు గజాలు విస్తీర్ణంలో గల భూమి, దానిపై నిర్మించిన భవనాలతో (GF+FF+SF ఒక్కొక్కటి 4 బ్లాక్‌లు: మొత్తం 62936.39 చదరపు అడుగులు) శ్రీ ఎస్.శ్రీధర్ రెడ్డి, తండ్రి: శ్రీ ఎస్.లక్ష్మి రెడ్డి గారికి చెందినది.	రూ. 778.40 లక్షలు	రూ. 97.30 లక్షలు	రూ. 2.00 లక్షలు
2) నంద్యాల జిల్లా, నంద్యాల మునిసిపాలిటీ, మూలసాగరం (గ్రామం), SRBC రోడ్, సమీప డి.నెం.25/467ఎ, రాణి మహారాణి థియేటర్, సర్వే నెం.419/1ఎ లోని ఎ.52.862 సెంట్లు అనగా 2558.52 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమిలో నిర్మించిన భవనాలతో (క్రింది అంతస్తు 5235 చదరపు అడుగులు & 1251 చ॥అ॥లు, మొదటి అంతస్తు 1250 చదరపు అడుగులు) శ్రీ సి.సాయి నాగి రెడ్డి, తండ్రి: శ్రీ సి.రామ్మోహన్ రెడ్డికి చెందినది (సినిమా థియేటర్)	రూ. 327.20 లక్షలు	రూ. 40.90 లక్షలు	రూ. 1.00 లక్షలు

ఇ-వేలం తేది & సమయం: ఇ-వేలం పోర్టల్ https://www.bankauctions.in ద్వారా తేది.30.12.2025న ఉ.11.00 నుండి మ.1.00 గంటల వరకు 5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో జరుగుతుంది.
కావున ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం నందు పాల్గొనుటకు మరియు వారి బిడ్లు సమర్పించుటకు ముందుగానే ఇ-వేలం యొక్క నియమములు & నిబంధనలు కొరకు మా వెబ్‌సైట్ పోర్టల్స్ https://esfc.ap.gov.in మరియు https://bankauctions.in దర్శించవలసినదిగా సలహా ఇవ్వడమైనది. ప్రతి టెండరుదారుడు ఈ అమ్మకం యొక్క నియమాలు మరియు నిబంధనలు పరిశీలించి మరియు ఆమోదించినట్లుగా భావించడమైనది.
ధరావతు(EMD)ను NEFT / RTGS ద్వారా ఈ క్రింది ఖాతాలో చెల్లించవలెను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బుధవారపేట, కర్నూలు, ఖాతా నెంబర్: 005311011000353 (IFSC Code: UBIN0800538).
ధరావత్తుతో కూడిన టెండరు ఫారములు సమర్పించుటకు చివరి తేదీ: 29.12.2025, సాయంత్రం గం.5.00 వరకు.
విక్రయం ఆన్‌లైన్ వేలం యొక్క ఇ-వేలం టెండరు దరఖాస్తు, డిక్లరేషన్, సాధారణ నియమాలు మరియు నిబంధనలతో ఉన్న ఇ-వేలం బిడ్ డాక్యుమెంట్ https://esfc.ap.gov.in మరియు https://bankauctions.in నందు లభించును.
తదుపరి ఏదేని వివరములు/సందేహాలు ఉన్నచో అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 8886667101, 08518-229056 నందు బిడ్డర్లు సంప్రదించవచ్చును.

తేది: 23.11.2025, ప్రదేశం: కర్నూలు — సం/- అధీకృత అధికారి, APSFC

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

2022 September Model 12 Nos Bolero Neos, 01 No. Scorpi, 02 Nos Tata Electric Cars for Sale M: 92931 07575, 7386109141.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-Ed Tech Pvt Ltd. Franchise Offer: @5L/Dist & Investors/ Partners Welcome, Grow with Us: 9908981464

నెట్వర్క్ లీడర్స్‌కు మంచి అవకాశం నూతనంగా స్టార్టైన HYD కంపెనీలో మల్టిపుల్ ప్రొడక్ట్ బేస్డ్ ద్వారా డబ్బులు సంపాదించుకునే అవకాశం. 9959974159

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్, ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీరాఘవేంద్ర జ్యోతిష్యాలయం బొటనవేలి ముద్ర, రెండు హస్తరేఖలను పరీక్షించి సంపూర్ణ జ్యోతిష్యం తెలపగలరు. బళ్ళారి చౌరస్తా, కర్నూలు. ✆ 97031 67293.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

కోడుమూరు రోడ్డులో జాయ్‌హోమ్స్ పక్కన వెంకటేశ్వర వెంచర్ నందు ఓపెన్ ప్లాట్స్ అమ్మబడును. ఇల్లు నిర్మించి ఇవ్వబడును. కర్నూలు. Cont: నగేష్ ✆9490769111

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ళ స్థలాలు, వెంచర్లు, పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్. కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

FLAT FOR SALE

2BHK 1150 Sft, 3BHK 1600 Sft, 5th floor, 1Sq.ft. 4,400/- only. 60 feet road Sri Indu Castle, Opp: Muncipal park, near Nandyal Checkpost, Sai Vaibav Nagar, Knl. 81420 27447.

SKANDANSHI Cloud-9 Knl. East &West Face Flats Sale in 2nd &9th flr. 3BHK (1750 Sft) Wood work, 2 Car Parking. ✆ 93914 61566.

HOUSE FOR SALE

కర్నూలు N.R.పేట 2వ లైన్‌లో సరస్వతి నర్సింగ్ హోమ్ ప్రక్కన జీవన్ హాస్పిటల్ ఎదురుగా 4 సెంట్ల ఇల్లు అమ్మకానికి కలదు. సంప్ర: 92469 20346.

LAND FOR SALE

పొలం అమ్మబడును
ఎమ్మిగనూరు తాలూకా ఎర్రకోట గ్రామం దగ్గరలో 16 ఎకరాల అగ్రికల్చర్ పొలం అమ్మకమునకు కలదు.
సంప్రదించండి 96631 21848 91089 46529

PLOT FOR SALE

DHONE Venkatampally Road East Face Plot No.294, Size:350 Sq.Yd. For Sale. Contact: 88976 66933, 80084 89369.

నన్నూరు టోల్‌గేట్ దగ్గర రాగమయూరి ఎదురుగా మారుతి విల్లాస్ E-బ్లాక్ నందు సగం ధరకే ప్లాట్లు అమ్మబడును. సెంటు 1 లక్ష. కొద్ది ప్లాట్లు మాత్రమే త్వరపడండి. 63002 65849.

SHOP FOR SALE

కల్లూరు మెయిన్ రోడ్డులో కమర్షియల్ షాపు అమ్మకమునకు కలదు. 1646 Sft. అద్దె 50,000/- వరకు వచ్చును. ✆ 99080 71153, 63024 32657.

LEASE/ RENT

Ground Floor - 700 Sft, 1st Floor - 1200 Sft, 2nd Floor - 1200 Sft, 3rd Floor - 2400 Sft at Opp: Govt General Hospital (Exit Gate) Kurnool. ✆ 88857 33571, Suitable for Banks, Office's, Hospital's, Coaching Centre etc.

మహబూబ్‌నగర్ టౌన్, స్టేషన్ రోడ్, పులివీర్న ఇంటి ప్రక్కన, 400 చ.గ.లలో హాస్పిటల్/ కమర్షియల్ మాల్స్‌కు అనుగుణంగా భవనము నిర్మించి, లీజు/రెంట్‌కు ఇవ్వబడును. ఆసక్తి గల వారు సంప్రదించగలరు. సెల్: 9908097165.

TO LET

TOLET
For Rent to Hospital
◆ Poly Clinics
◆ Diagnostic Centres
◆ Area 5200 Sft, G+1, 43/194-2, Line No-7, N.R.Peta, Kurnool.
8985132552

For Rent to Hospital, Poly Clinics, Diagnostic Centres 5200 Sft, G+1, 43/194-2, Line No-7, N.R.Peta, Kurnool. Cont: ✆ 89851 32552.

కర్నూలు నగరంలోని SV మోహన్ రెడ్డి ఇంటి దగ్గర గిప్సన్ కాలనీలో గ్రౌండ్‌ఫ్లోర్ 2 BHK అన్ని వసతులతో బాడుగకు కలదు. సంప్ర: 91779 51648.

VR కాలనీ జెండా పార్కు దగ్గర & ఇందిరమ్మ ఫంక్షన్ హాల్ దగ్గర పెద్దరూమ్ అన్ని వసతులతో బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 94406 01114.

కర్నూలు - కల్లూరు ఎస్టేట్ నందు 3200 Sft. గోడౌన్, ఆటో నగర్ నందు 800 Sft గల గోడౌన్ బాడుగకు కలదు. సంప్ర ✆ 99855 50011.

House for rent. Individual House Ground Floor Double Bedroom 1200 s.ft. with CC Cameras, Car Parking 200 ft. near to Highway, Opp: Hotel S

JOBS

వంట మనిషి కావలెను. ఇంట్లో వంట చేయడానికి ఆడ మనిషి కావలెను. వెజ్/ నాన్ వెజ్, అన్ని రకాల వంటలు వచ్చి ఉండాలి. సెల్: 79955 32221.

3S Solutions: Required Marketing Executives for Solar Company. Contact: 80740 91107.

Wanted Male Academic Principals qualification any Degree/ PG, Salary: 25000/- to 30,000/- having experience in Educational Sector will be preferable, Age limit: 30 to 45 years. Working location: Kurnool, Contact: 92487 33342.

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+మంచి జీతం 82475 00574, 92814 52838

రాయలసీమ స్కూల్, కర్నూలు నందు 3rd to 7th వరకు ఇంగ్లీష్, సైన్స్, మ్యాథ్స్, సోషల్ బోధించుటకు టీచర్స్ కావలెను. ✆ 9949804648, 9398252467.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూ ఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95736 91122.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 74186 99978 (AP), 74184 77742 (TG)

కర్నూలులోని మెడికల్ ఏజెన్సీ మరియు పాల షాపులో పనిచేయుటకు ఆఫీసు బాయ్స్ మరియు డెలవరీ బాయ్స్ కావలెను. సంప్రదించండి. Cell: 83286 75684.

నంద్యాల జిల్లా బనగానపల్లె నెహ్రూ హై స్కూల్ హాస్టల్ నందు ఇంగ్లీష్, మ్యాథ్స్, బయాలజీ సబ్జెక్టులు బోధించుటకు ప్రైమరీ హైస్కూల్ రెసిడెన్షియల్ టీచరు కావలెను. సంప్ర: 63020 26495, 95501 31444, 94410 56875.

బృందావన్ ఇంజినీరింగ్ కాలేజి, పెద్దటేకూరు కర్నూలు (డోన్ రోడ్డు) వారికి బాలికల హాస్టల్స్ కొరకు ఫుల్ టైం వార్డెన్లు (వయస్సు 35 సం॥ పైబడిన) కావలెను. సంప్ర ✆ 81422 33352.

కర్నూలు నందు లాడ్జిలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ కావలెను. 1 PM to 9 PM జీతం: 7000/- రూ. సంప్ర ✆ 98852 74001.

ప్రముఖ కంపెనీ నందు మార్కెటింగ్ మేనేజర్స్‌గా (జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో) పనిచేయుటకు 10-15 Yrs అనుభవం కలిగిన వారు కావలెను. ✆: 98491 22077.

ప్రముఖ ఫ్యాక్టరీలో పనిచేయుటకు 4సం॥ అనుభవం కల్గిన సేల్స్ రెప్రజెంటేటివ్స్ కావలెను. అర్హత ఏదీ డిగ్రీ & ఇంగ్లీష్ కంప్యూటర్ పరిజ్ఞానం ✆63024 32657.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్ బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

ఆఫీస్‌బాయ్ కం॥ హెల్పర్ గత 40సం॥ నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలో పనిచేయుటకు వ: 45 సం॥లోపు 10th P/F. ✆ 9676116243

FACULTY/ TEACHERS

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

PHYSICIAN

డా॥కె.చంద్రమౌళిరెడ్డి, Gen.Med, IDCCM, జనరల్ ఫిజిషియన్, ఫెలో ఇన్ క్రిటికల్‌కేర్ యూనిట్, శ్రీసాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్‌లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆88970 87874

డా॥G.కుషల్‌ప్రసాద్, M.D., Gen., ఫిజిషియన్ & డయాబెటాలజిస్ట్ సత్యనారాయణ స్వామి గుడి వెనుక, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆99669 25324.

DIABETES

డా॥ బి.శ్రీదివ్య రెడ్డి, MD, DM., ఎండోక్రైనాలజిస్ట్, షుగర్, థైరాయిడ్, హార్మోన్ స్పెషలిస్ట్. Add: విజయా డయగ్నోస్టిక్ సెంటర్ లైన్, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆83046 88799, 97049 15534.

GYNAECOLOGY

డా॥ కె.అరవింద, MBBS, DNB, OBG గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు, 2PM to 5PM & 5PM-9PM, శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు ✆ 88970 87874.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నంద్యాల

•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

సత్యసాయిబాబా శత జయంత్యుత్సవాలు నిర్వహించండి

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాజకుమారి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాలను వైభవంగా, ప్రభుత్వ అధికారిక కార్యక్రమంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. ఆమె శనివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా, మండల అధికారులతో మాట్లాడారు. జిల్లా స్థాయి నుంచి నియోజకవర్గ, మండల స్థాయిల్లో సత్యసాయి సేవా సంఘాల సహకారంతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

పూజారికి జరిమానా

మహానంది, న్యూస్‌టుడే: మహానంది దేవస్థానంలో ఒక పూజారికి ఈవో రూ.10 వేల జరిమానా విధించారు. దాన్ని కానుక పేరుతో దేవాలయం ఖాతాకు జమచేయాలని ఆదేశించినట్లుగా సమాచారం. పూజారికి, కొందరు భక్తుల మధ్య శనివారం కానుక వేయడంలో వాగ్వాదం జరిగింది. ఈవో ఆగ్రహం వ్యక్తం చేసి జరిమానా విధించినట్లు దేవస్థానం వర్గాలు స్పష్టం చేశాయి.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని లలితానగర్‌లో, శ్యాంనగర్‌లో కాల్వలు శుభ్రం చేయడం లేదు. - **కిశోర్, రాములమ్మ, స్థానికురాలు**

?: చాంద్‌బాడలో వీధికుక్కలతో చాలా ఇబ్బందులు పడుతున్నాం - **నూర్**

✔: సిబ్బందిని పంపి కాల్వలు శుభ్రం చేయిస్తాం. త్వరలోనే కుక్కల సమస్యలను పరిష్కరిస్తాం.
- **లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ?: మండలంలోని గోరుకల్లు గ్రామంలో దోమల బెడద ఎక్కువైంది. - **రఘు**

?: పాణ్యం పరిసరాల్లోని గోరుకల్లు రహదారిలో చెత్తను పడవేస్తున్నారు. - **ప్రకాశ్**

✔: దోమల నివారణకు చర్యలు చేపడుతాం. చెత్తను తొలగించి ఎప్పటికప్పుడు సేకరించేలా చర్యలు చేపడుతాం. - **వెంకటేశ్వర్లు, ఈవోఆర్డీ, పాణ్యం**

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే:

?: అగ్నిమాపక కార్యాలయం పక్కన ఉన్న మినీ ట్యాంకు కుళాయిలకు బిరడాలు లేవు. నీళ్లు వృథాగా పోతున్నాయి. – **గౌస్, స్థానికుడు.**

✔: కుళాయిలకు బిరడాలు అమర్చుతాం. – **షాహీర్ బాషా, పురపాలక ఏఈ.**

?: గరీబ్‌నగర్‌లో గుండ్లకమ్మవాగునకు వెళ్లే మురుగు కాల్వలో పూడిక పేరుకుపోయింది. మురుగు నీరు నిల్వ ఉంది. –**సాయి, స్థానికుడు.**

✔: కాల్వలో పూడిక తొలగిస్తాం. – **జీవన్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టరు**

నందికొట్కూరు: ?: సాయిబాబా ఆలయం దుకాణ సముదాయం సమీపాన చెత్తాచెదారం పేరుకుపోయింది. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. - **రమేశ్‌స్థానికుడు.**

?: సాయిబాబాపేటలోని ఖాళీ స్థలాల్లో వర్షం నీటి నిల్వలు పేరుకున్నాయి. నీరు పాచి పట్టి దోమలకు నిలయాలుగా మారింది. - **వెంకట్రావు, స్థానికుడు.**

✔: కార్మికులను పంపించి శుభ్రం చేయిస్తాం. నిల్వలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. యజమానులకు నోటీసులిస్తాం. నీటి నిల్వలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - **బేబి, కమిషనర్.**

మాట్లాడుతున్న డీపాల్ పాఠశాల విద్యార్థిని

విజేతలకు బహుమతులు అందజేసిన ప్రిన్సిపల్ ఫాదర్ షిన్స్

ఉపన్యాస పోటీలతో ఉత్తమ భవిష్యత్తు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాల విద్యార్థులు ఉపన్యాసంపై పట్టు సాధించడంతో ఉత్తమ భవిష్యత్తు పొందవచ్చని కరివేన డీపాల్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ షిన్స్, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ శాంటోలు స్పష్టం చేశారు. మండలంలోని కరివేన డీపాల్ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అంశంపై శనివారం ఉపన్యాస పోటీలు జరిగాయి. పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన షేక్ ఆసిన్, సింధు, సుదీప్తికలకు ప్రశంసా పత్రం, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో న్యాయనిర్ణేతలు షెబాస్టియన్, సురేష్, నాగేంద్ర పాల్గొన్నారు.

ఉపన్యాస పోటీలో మాట్లాడుతున్న విద్యార్థిని

గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేస్తున్న ప్రధానాచార్యులు, అధ్యాపకులు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: పోటీ పరీక్షల్లో పాల్గొంటేనే విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని శ్రీ నంది జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు శ్రీకాంత్ అన్నారు. కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో 'కృత్రిమ మేధతో భవిష్యత్తులో వచ్చే మార్పులు' అంశంపై ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. బి. గంగాధరయ్య, జి. రోహిని, యామిని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానాచార్యులు శ్రీకాంత్, అధ్యాపకులు శంకరరావు, శంకర్‌లు బహుమతులు అందజేశారు.

వెలుగోడు.. తీరనున్న ప్రజలగోడు

◆ జల్‌జీవన్ మిషన్ ద్వారా రూ.7.25 కోట్లు మంజూరు

వెలుగోడు, న్యూస్‌టుడే: వెలుగోడు పట్టణంలో స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు అందించేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఇందులో భాగంగా జల్ జీవన్ మిషన్ ద్వారా ఇటీవల 7.25 కోట్ల నిధులు మంజూరయ్యాయి. దీంతో ఏడాదిలోపు పనులు పూర్తి చేసి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

☛ వెలుగోడు పట్టణంలో సుమారు 30వేల మంది ప్రజలు నివసిస్తున్నారు. పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతుంది. ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి నడుం బిగించారు. సీపీడబ్ల్యూ స్కీం ఉన్నతాధికారులతో చర్చించి రూ. 7.25 కోట్లు మంజూరయ్యేలా కృషి చేశారు. నిధులు మంజూరు కావడంతో సీపీడబ్ల్యూ స్కీం సిబ్బంది వేగంగా అభివృద్ధి పనులు చేపట్టారు. పట్టణానికి సమీపంలో ఉన్న పంప్ హౌస్ వద్ద నీటిని శుద్ధి చేసి ప్రజలకు శుద్ధి జలం అందించడానికి ప్రత్యేక యంత్రాలు ఏర్పాటు చేస్తున్నారు. అదనంగా ఎనిమిది విద్యుత్తు మోటార్లను కొనుగోలు చేసి నీటిని పంపింగ్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

జమ్మినగర్‌లో జరుగుతున్న ట్యాంకు నిర్మాణ పనులు

అదనంగా 1800 కుళాయి కనెక్షన్లు

ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఆయా కాలనీల్లో 30 కిలోమీటర్ల మేరకు పైపులైను నిర్మాణ పనులు చేస్తున్నారు. తద్వారా అదనంగా 1800 ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇచ్చి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నారు. జమ్మినగర్, గండిపేట కాలనీల్లో రెండున్నర లక్షల లీటర్ల సామర్థ్యంతో రెండు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఇందులో గండిపేటలో 60శాతం ట్యాంకు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. లక్ష్మీనగర్‌లో కూడా మరో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ పనులు సాగుతున్నాయి. వీటన్నింటినీ ఏడాదిలోపు పూర్తి చేసి పట్టణంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించనున్నారు.

ఏడాదిలోపు పూర్తి చేస్తాం : జైపాల్‌రెడ్డి, సీసీడబ్ల్యూస్కీం ఏఈ, వెలుగోడు

ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ అందజేయడానికి పనులు చేపట్టాం. పనులు నాణ్యంగా జరిగే విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. మొత్తం మీద ఏడాదిలోపు ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణ, పైపులైను పనులు పూర్తి చేస్తాం. ఎవరికైనా కుళాయి కనెక్షన్లు కావాల్సిన వారు తమను సంప్రదించాలని కోరారు.

ఈ రహదారిపై పోలేం

నంద్యాల పట్టణంలోని శ్యామ్‌నగర్ రహదారిలో నెట్ కేబుల్‌కు సంబంధించిన ఇనుప పోల్ ప్రమాదకరంగా మారింది. దీనికి తోడు ఈ రహదారిలో ఓ పక్కకు కార్లు ఉంచారు. దీంతో దారి ఇరుకుగా మారింది. నిత్యం వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి ఇనుప పోల్‌ను పక్కకు మార్చాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. – **న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం**

దారి మధ్యలో చెట్టు.. ప్రయాణికుల ఇక్కట్లు

నంద్యాల పట్టణం నూనెపల్లె నుంచి ఎంపీడీవో కార్యాలయం వెళ్లే ప్రధాన రహదారి పక్కన పెద్ద చెట్టు ఉంది. రహదారిపైకి దాని కొమ్మలు విస్తరించడంతో కొట్టేశారు. కానీ, చెట్టు మొద్దు రహదారిపైకి ఒరిగి రోడ్డుపై అడ్డంగా ఉంది. నిత్యం రద్దీగా ఉండే ఈ దారిలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

మట్టి కుప్పలు.. రాకపోకలకు తిప్పలు

మహానంది, బండిఆత్మకూరు మండలాల పరిధుల్లోని కొందరు వాహనదారుల నిర్లక్ష్యంతో రహదారులు ప్రమాదకరంగా మారుతున్నాయి. రబీ పంటలు సాగు నేపథ్యంలో దమ్ము చేయడానికి, వరి పంట కోతల కోసం పొలాల్లో దిగిన వాహనాల చక్రాలకు అతుక్కుపోయిన మట్టి పెద్ద పెద్ద కుప్పలుగా దారులపై రాలిపోతుంది. ఈ దారులు బురదమయంగా ఉండడంతో వాహనదారులు జారి పడిపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు రైతులకు అవగాహన పెంచి, ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు. – **న్యూస్‌టుడే, మహానంది**

ఒరిగిన స్తంభం.. స్థానికుల్లో భయం

నంద్యాల పట్టణం బొగ్గులైన్‌లో ఓ ఇంటి ముందు విద్యుత్తు స్తంభం ఒరిగి ప్రమాదకరంగా ఉంది. స్థానికులు స్తంభాన్ని ఆనుకొని ఇంటిని నిర్మించుకున్నారు. స్తంభం ప్రమాదకరంగా ఒరగడంతో ఎప్పుడేం ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నారు. ఒరిగిన స్తంభాన్ని తొలగించి, ఇంటికి దూరంగా నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

వెండి వస్తువుల విరాళం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లకు స్థానిక కొత్తపేట కాలనీకి చెందిన సుద్దాల మహేష్ కుటుంబ సభ్యులతో కలిసి వెండి వస్తువులను శనివారం విరాళంగా అందజేశారు. 727 గ్రాముల బరువు కలిగిన వెండి పళ్లెం, వెండి గిన్నెను అమ్మవారి ఆలయ ప్రాంగణంలో పర్యవేక్షకులు గంజి రవి, ఆలయ ఇన్‌స్పెక్టర్ కె.మల్లికార్జునకు అందజేశారు. దాతలకు అర్చకులు వేదాశీర్వచనం చేసి స్వామిఅమ్మవార్ల శేష వస్త్రాలు, ప్రసాదాలు బహూకరించి సత్కరించారు.

ఆలయ అధికారులకు వెండి వస్తువులు అందజేస్తున్న దాత సుద్దాల మహేష్

సంక్షిప్త సమాచారం

రామాపురం(బండిఆత్మకూరు): రామాపురం మాజీ సర్పంచి వడ్డె నాగన్న శనివారం మృతిచెందారు. తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్‌రెడ్డి, చిన్నదేవళాపురం మాజీ సర్పంచి సునీత ఆయన మృతికి సంతాపం తెలిపారు. లింగాపురంలో మృతిచెందిన తెదేపాకు చెందిన రామతులశమ్మ మృతదేహానికి సంతాపం తెలిపారు.

బండిఆత్మకూరు: ఓంకార పుణ్యక్షేత్రంలో నంద్యాల పట్టణానికి చెందిన రామకృష్ణా విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి పూజలు నిర్వహించారు. తన సొంత నిధులతో ఆలయంలోని క్యూలైన్లపై రేకుల షెడ్డును ఏర్పాటు చేశారు. షెడ్డు నిర్మాణం పూర్తి కావడంతో పరిశీలించారు.

తిమ్మాపురం(మహానంది): ఎం. తిమ్మాపురంలో గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన పలురకాల పోటీల్లో ఆదర్శ, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లోని విజేత విద్యార్థులకు శనివారం బహుమతి ప్రదానం చేశారు.

ఆత్మకూరు పట్టణం: కరివేన గ్రామంలో ఉన్న డీపాల్ ఉన్నత పాఠశాలలో పిల్లల దినోత్సవం నిర్వహించారు. గతేడాది పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మండల విద్యాధికారిణి మేరీ మార్గరెట్ పాల్గొన్నారు.

నంద్యాల నేరవిభాగం: ఎన్జీవో కాలనీలోని నలంద జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులు రోడ్డు ప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు నంద్యాల ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా వివరించారు.

పాణ్యం గ్రామీణం: పాణ్యం డొంగు వద్ద జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో ఒకరికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. కర్నూలు నుంచి శనివారం నంద్యాలకు వెళ్తున్న లారీ ట్రాక్టర్‌ను ఢీకొట్టి మరో లారీని ఢీ కొట్టింది. రెండు లారీలు, ట్రాక్టర్ దెబ్బతిన్నాయి. లారీ డ్రైవర్‌ను నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మహానంది: మహానంది మండల కేంద్రం ఎం. తిమ్మాపురంలోని సచివాలయంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఎంజీఎన్ఆర్‌జీఎస్ మండల ఏపీవో మల్లికార్జున మాట్లాడుతూ.. ఉపాధి హామీ పనులతో ప్రయోజనాలు పొందాలని సూచించారు.

వెలుగోడు: వెలుగోడు మండలంలో నిర్వహిస్తున్న రైతన్న వారోత్సవాలను జయప్రదం చేద్దామని తహసీల్దారు శ్రీనివాసగౌడు, ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి, ఏవో స్వాతి పేర్కొన్నారు. తహసీల్దారు కార్యాలయంలో శనివారం సమావేశమయ్యారు.

నంద్యాల పాతపట్టణం: ప్రపంచ దివ్యాంగుల వారోత్సవాలను పురస్కరించుకొని డిసెంబరు 14న రాయలసీమ వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే సభ విజయవంతం చేయాలని ఆ సమితి వ్యవస్థాపకుడు న్యాయవాది బాలసుబ్బయ్య అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో దివ్యాంగులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు.

వెలుగోడు: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సురేష్ అన్నారు. వెలుగోడు పట్టణంలోని పాత బస్టాండులో శనివారం పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు. పట్టణ ప్రజలతో సమావేశమై మాట్లాడారు.

నంద్యాల గ్రామీణం: చాబోలు, మిట్నాల గ్రామాల్లో శనివారం డీఆర్పీలు గ్రామసభలు నిర్వహించారు. 2024- 25వ ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి పనులను రెండు రోజుల నుంచి ఆడిటర్లు తనిఖీ చేశారు.

టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఏపీటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు శంకర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. ఆత్మకూరులో జిల్లా సహాధ్యక్షులు ఉమ్మర్ అధ్యక్షతన డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించి జిల్లా కార్యదర్శి తులసీశ్వరరెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించగా ఆత్మకూరు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంబయ్య, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, సుధాకర్, కేశవ ప్రసాద్, విజయలక్ష్మి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గ సభ్యులు

శ్రీదుర్గాభోగేశ్వర ఆలయ ఈవోగా చంద్రశేఖర్‌రెడ్డి

బాధ్యతలు తీసుకున్న చంద్రశేఖర్‌రెడ్డి

గడివేముల, న్యూస్‌టుడే: శ్రీదుర్గాభోగేశ్వర ఆలయ ఈవో నియామకంలో దోబూచులాటకు తెర పడింది. ఆలయ ఈవో రామానుజన్ పదవీవిరమణ కావడంతో ఆయన స్థానంలో కోవెలకుంట్ల గ్రూపు ఆలయాల ఈవో చంద్రుడును నియమించారు. గతంలో ఇదే ఆలయంలో పనిచేసిన చంద్రశేఖర్‌రెడ్డికి ఈనెల 5న భోగేశ్వర ఆలయ ఈవోగా బాధ్యతలు అప్పగించారు. ఐదు రోజుల వ్యవధిలోనే ఈవో నియామకంలో మార్పులు జరగడంతో వివాదం నెలకొంది. చంద్రశేఖర్‌రెడ్డిని నియమించినా బాధ్యతలు అప్పగించలేదనే విమర్శలు వచ్చాయి. ప్రథమనంది ఆలయాన్ని భోగేశ్వర ఆలయాన్ని ప్రత్యేక గ్రూపులుగా విభజించడంతో వివాదానికి తెరపడింది. దీంతో ఈవోగా చంద్రశేఖర్‌రెడ్డి శనివారం బాధ్యతలు తీసుకున్నారు.

పది పరీక్షా కేంద్రాల పరిశీలన

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు పట్టణంలో పది పరీక్షా కేంద్రాలను డీవైఈఓ శంకర్‌ప్రసాద్ శనివారం పరిశీలించారు. 7 కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. బాలికోన్నత పాఠశాల కేంద్రంలో పది విద్యార్థులతో మాట్లాడారు. ఎంఈఓ 1, 2 మేరీ మార్గరేట్, అయూబ్‌అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న ఒప్పంద, పొరుగు సేవల సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని సమగ్ర శిక్ష ఒప్పంద, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ మండల అధ్యక్షురాలు అనురాధ, గౌరవాధ్యక్షుడు అజ్మతుల్లా డిమాండ్ చేశారు. ఎంఈవో కార్యాలయంలో శనివారం ఎంఈవోలు యశోధ, మోహన్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఎంఈవో మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక

పగిడ్యాల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని నెహ్రూనగర్ జడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి రగ్బీ, హ్యాండ్‌బాల్, పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం పెద్ద నాగన్న తెలిపారు. ఇటీవల కర్నూలులో జరిగిన అండర్ 14, 17 రగ్బీ, హ్యాండ్‌బాల్ జిల్లా స్థాయి పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు కె. పవిత్ర, పి. జ్యోతి ప్రియ, ఎస్.సబిత, టి.కార్తీక్, ఎస్. షెహనాజ్, ఎస్.వాసంతి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను పీడీ చంద్రమోహన్, ఉపాధ్యాయులు క్రిష్ణకిషోర్, వెంకట నాగులు శనివారం అభినందించారు.

నెహ్రూనగర్ పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు

నంద్యాల పాతపట్టణం: కోనసీమ జిల్లాలో ఈనెల 24 నుంచి 26వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వైఆర్పీ జడ్పీ చాబోలు పాఠశాల విద్యార్థులు మన్సూర్, వరుణ్‌కుమార్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ తెలిపారు. శనివారం విద్యార్థులను ఆయన అభినందించారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

మాట్లాడుతున్న న్యాయమూర్తి అమ్మన్నరాజు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాలలో డిసెంబరు 13న నిర్వహించే మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల లీగల్ సెల్ అధ్యక్షుడు అమ్మన్నరాజు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి తంగమణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక న్యాయస్థానాల సముదాయంలో శనివారం లోక్ అదాలత్‌పై వారు న్యాయవాదులు, బ్యాంకు, ఇన్సూరెన్స్ సంస్థల అధికారులతో సమీక్షించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హుస్సేన్‌బాషా, సుబ్బరాయుడు, ఏజీపీ బాల గురెడ్డి, వెంకటేశ్వర్లు ద్వారకనాథ్, లోక్ అదాలత్ సిబ్బంది రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు: నందికొట్కూరు కోర్టు ఆవరణలో డిసెంబర్ 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి ఎ.శోభారాణి పేర్కొన్నారు. నందికొట్కూరు కోర్టు ఆవరణలో పోలీసు అధికారులు, న్యాయవాదులతో శనివారం సమావేశం నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి వి.దివ్య, పోలీస్ అధికారులు, ఏపీపీ సుస్మిత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శరభయ్య, న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా విద్యాధికారి జనార్దన్‌రెడ్డి, వెంకటాపురం సర్పంచి మహానంది గంగాదేవి అన్నారు. వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'మనబడి-మన భవిష్యత్తు' పథకం ద్వారా నిర్మించిన 3 అదనపు తరగతి గదులను శనివారం ప్రారంభించారు. మాక్ అసెంబ్లీ ప్రమాణ స్వీకారాన్ని తిలకించి విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు. దాతల సహకారంతో నిర్మించిన షెడ్డును విద్యా కమిటీ కో ఆప్షన్ సభ్యులు, స్థలదాత రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించారు. విద్యాశాఖాధికారి-1, 2 మేరీ మార్గరేట్, అయూబ్‌అహమ్మద్, విద్యా కమిటీ ఛైర్మన్ రమణారెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న జనార్దన్‌రెడ్డి

చెంచులకు ఉచిత స్పర్శదర్శనం కల్పించడం అభినందనీయం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో స్థానిక చెంచులకు నెలలో ఒకసారి శ్రీమల్లికార్జునస్వామి స్పర్శదర్శనాన్ని ఉచితంగా కల్పించడానికి తీసుకున్న నిర్ణయం అభినందనీయమని సినీ నటుడు సుమన్ చెప్పారు. ఆయన శనివారం సెల్ఫీ వీడియో ద్వారా స్పందించారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ రమేష్‌నాయుడు, సభ్యులు మంచి నిర్ణయం తీసుకున్నారని అభిప్రాయపడ్డారు. ఛైర్మన్‌కు ధన్యవాదాలు చెబుతున్నట్లు వెల్లడించారు. అన్ని ఆలయాల్లో ఇలాంటి మార్పులు తీసుకురావాలని, హిందూ ధర్మాన్ని పరిరక్షించాలని సూచించారు.

'తమ్ముడిని ఛైర్మన్‌ను చేసేందుకే మాపై ఆరోపణలు'

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తన తమ్ముడు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డిని కర్నూలు జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘం(విజయ డెయిరీ) ఛైర్మన్‌ను చేయాలన్న ప్రయత్నాల్లో భాగంగానే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని డెయిరీ ఛైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు. తనపై చేసిన ఆరోపణలను నిరూపిస్తే తన ఆస్తి మొత్తం రాసిస్తానని సవాల్ విసిరారు. కర్నూలు కలెక్టరేట్ సమీపంలోని విజయ డెయిరీలో శనివారం ఆయన మాట్లాడారు. విజయ డెయిరీకి ఉన్న ఆస్తుల్లో 35 ఎకరాలను తాను తన కుటుంబ సభ్యుల పేరున బదిలీ చేయించుకున్నానని మంత్రి లోకేశ్‌కు ఫిర్యాదు చేయడంపై ఆయన స్పందించారు. ఆమె శాసనసభలో తనపై చేసిన ఆరోపణల్లో ఒక్కటి రుజువు చేసినా తాను ఏ శిక్షకైనా సిద్ధమేనన్నారు. విజయ డెయిరీకి భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి 2020నుంచి రూ.1.30 కోట్లు బకాయి ఉన్నారని తెలిపారు. వాటిని అసలు, వడ్డీతో సహా చెల్లించాలన్నారు. ప్రభుత్వ అనుమతితోనే కర్ణాటక నుంచి డీజిల్ తెచ్చుకుంటున్నామని.. అందులో ఏటా రూ.5 కోట్లు స్వాహా చేస్తున్నారని ఆరోపించడం సరికాదన్నారు. తనపై, డెయిరీ ఎండీ, ఆడిటర్లపై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమని పేర్కొన్నారు. పోలీసులు కేసులు నమోదు చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని కోరారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

గాంధీచౌక్‌లో ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: కేంద్రం అమలులోకి తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, కార్యదర్శి లక్ష్మణ్ డిమాండు చేశారు. పట్టణంలోని గాంధీచౌక్‌లో శనివారం సీఐటీయూ నాయకులు నోటిఫికేషన్ పత్రాలను దగ్ధం చేసి ధర్నా చేపట్టారు. మహమ్మద్ గౌస్, వెంకటలింగం, సుబ్బారావు, జైలాన్ తదితరులు పాల్గొన్నారు.

● పట్టణంలోని అబుల్ కలాం ఆజాద్ కూడలిలో శనివారం ఏఐటీయూసీ నాయకులు ధర్నా చేపట్టారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, డి.శ్రీనివాసులు, ఓబులేసు, ప్రతాప్, సుశీలమ్మ, ఏలియా, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు: సీఐటీయూ నాయకుడు గోపాలకృష్ణ శనివారం పురపాలక కార్మికులతో కలిసి పటేల్ కూడలిలో ధర్నా చేశారు. ఉత్తర్వు కాపీలకు నిప్పు పెట్టి కాల్చారు.

శివారు.. సమస్యలతో బేజారు

నందమూరినగర్ దర్గా ఎదురుగా దెబ్బతిన్న రోడ్డును చూపుతున్న స్థానికురాలు

◆ మౌలిక వసతులు కరవై ప్రజల ఇక్కట్లు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణ శివారులో ఉన్న నందమూరినగర్, వైఎస్సార్‌నగర్ కాలనీలు ఏర్పడి దశాబ్దాలైనా అభివృద్ధికి నోచుకోలేదు. ఈ కాలనీల్లోని మౌలిక వసతులు కరవయ్యాయి. రోడ్లు ధ్వంసమయ్యాయి. కాల్వలు లేక మురుగు రహదారులు, ఖాళీ స్థలాల్లో పారుతోంది. రహదారుల పక్కన చెత్తాచెదారం, విద్యుత్తు సమస్యలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా తమ కాలనీలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

పరిశీలన

నందమూరినగర్	కాలనీ	వైఎస్సార్‌నగర్
37	వార్డు	38
దాదాపు 6వేలు	జనాభా	దాదాపు 8వేలు

ఇబ్బందులు

- అంతర్గత రహదారులు దెబ్బతిని పగుళ్లు ఏర్పడ్డాయి. రాకపోకలకు ఇబ్బందిగా మారింది.
- రహదారుల పక్కనే చెత్తాచెదారం దర్శనమిస్తోంది. దుర్వాసన అపరిశుభ్ర వాతావరణం మధ్య ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు.
- వీధి కుక్కల బెడద అధికంగా ఉంది. స్థానికులు కాలు బయట పెట్టాలంటే భయపడుతున్నారు.
- విద్యుత్తు స్తంభాలు ఒరిగి ప్రమాదకరంగా మారాయి.
- కాల్వల్లో పూడికతీత తీయకపోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన, దోమలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.
- వీధి దీపాలు వెలగక రాత్రిళ్లు అంధకారం అలుముకుంటోంది.
- దర్గా ఎదురుగా సందులోని కాల్వలో చెత్తాచెదారం పేరుకపోయింది. రహదారి దెబ్బతింది.

పరిస్థితి ఇలా..

- చేతి పంపులు పాడైనా మరమ్మతులు చేయించడం లేదు. ప్రధాన రహదారి పక్కనున్న చేతి పంపు వద్ద సిమెంటు వ్యర్థాలు వేయడంతో నీరు పట్టుకోవడానికి ఇబ్బందిగా ఉందని స్థానికులు చెబుతున్నారు.
- అంతర్గత రహదారులన్నీ మట్టి రోడ్లు కావడంతో వర్షం కురిసినప్పుడు చిత్తడిగా మారుతోంది.
- కాల్వలు లేక ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, మురుగుతో దోమలు, విషపురుగుల సంచారం అధికంగా ఉంది.
- విద్యుత్తు స్తంభాలు ఒరిగి, నియంత్రికలు తక్కువ ఎత్తులో ఉన్నాయి. కొన్ని నియంత్రికల దిమ్మెలకు పగుళ్లు ఏర్పడ్డాయి.
- దొంగతనాలు అధికంగా జరుగుతున్నాయని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

వైఎస్సార్‌నగర్ రహదారి పక్కనే మురుగు

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

వక్తృత్వ పోటీలతో భావ వ్యక్తీకరణ వికాసం

ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందిస్తున్న విజయనాగరాజు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: వక్తృత్వ పోటీలతో విద్యార్థుల్లో భావ వ్యక్తీకరణ వికాసం చెందుతుందని సుమేధా ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ విజయనాగరాజు, కోఆర్డినేటర్ మహేశ్వరి పేర్కొన్నారు. స్థానిక సుమేధా ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలు జరిగాయి. పోటీల్లో ఎస్.ఫరీద (పదో తరగతి), జి.అక్షయ (తొమ్మిదో తరగతి), టీఈ ధరహాస్‌గౌడ్ (తొమ్మిదో తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ విజయనాగరాజు, కోఆర్డినేటర్ మహేశ్వరి విజేతలకు బహుమతులు అందజేశారు.

ప్యాపిలి, న్యూస్‌టుడే: ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకుని ముందుకు వెళ్లాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. స్థానిక కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ద్వితీయ సంవత్సరం విద్యార్థిని జి.రమ్య ప్రథమ, మొదటి సంవత్సరం విద్యార్థి హర్షవర్ధన్‌రంగా ద్వితీయ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న శ్రీధర్ తృతీయ స్థానాల్లో నిలిచారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నవీనపాటి, వెంకటరమణ, మంజునాథ్, మురళి, వన్నూర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపన్యసిస్తున్న విద్యార్థిని

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కళాశాల యాజమాన్యం

పంట మార్పిడితో తెగుళ్ల నివారణ

శ్రీరంగాపురం(రుద్రవరం), న్యూస్‌టుడే: రైతులు ఒకే పంట సాగు చేయకుండా పంటమార్పిడి విధానాన్ని అనుసరిస్తే తెగుళ్లు నివారించి అధిక దిగుబడులు సాధించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.సుధాకర్ అన్నారు. శనివారం శ్రీరంగాపురం గ్రామంలో కేవీకే శాస్త్రవేత్తలు రైతులకు రబీ సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబీ సీజన్‌లో మొక్కజొన్న పంటకు ప్రత్యామ్నాయంగా మినుము, ఆముదాలు సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో సుమతి, శాస్త్రవేత్తలు బాలరాజు, రైతులు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికి కృషి

★ ఈనాడు ఫోన్-ఇన్‌లో డోన్ ఆర్డీవో నరసింహులు

డోన్, న్యూస్‌టుడే: రెవెన్యూలో భూసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, రీసర్వేలో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బందికి సూచనలు అందించామని, ఎవరికైనా అన్యాయం జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని డోన్ ఆర్డీవో నరసింహులు అన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఫోన్-ఇన్‌లో ఆయనకు డోన్, బనగానపల్లి నియోజకవర్గాల నుంచి పలువురు సమస్యలను తెలియజేయగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఫోన్‌లో సమస్యను తెలుసుకుంటున్న ఆర్డీవో నరసింహులు

?: వలసల గ్రామంలో నాతో పాటు పలువురు రైతులకు అప్పట్లోనే భూములు సాగుచేసుకోవటంతో పాటు, పట్టా పాసుపుస్తకాలు ఇచ్చారు. రీసర్వేలో సమస్యల కారణంగా రుణాలు, సంక్షేమ పథకాలు అందటం లేదు. **- సుధాకర్, వలసల.**

✔: మీ వద్ద ఉన్న దస్త్రాలు, పాసుపుస్తకాలను తహసీల్దారు కార్యాలయంలో అందిస్తే పరిశీలించి న్యాయం జరిగేలా చూస్తాం.

?: రైల్వే విద్యుత్తు లైన్ ఏర్పాటు సమయంలో మా పొలంలో కొంత భాగం కోల్పోయాం. దీనికి సంబంధించి నష్ట పరిహారం ఇంత వరకు అందలేదు. **- సుబ్రహ్మణ్యం, చిన్నమల్కాపురం.**

✔: సిబ్బందితో మాట్లాడి సమస్య ఎక్కడుందో కనుక్కుని సమస్యను పరిష్కరించేలా చూస్తాం.

?: మాకు రేషన్‌కార్డు ఉన్నా కొత్త స్మార్ట్ కార్డు ఇవ్వలేదు. అధికారులను అడిగినా పట్టించుకోవడం లేదు. **- వెంకటరాముడు, బనగానపల్లి.**

✔: స్మార్టు కార్డు పెండింగ్‌లో చూపితే కొంత ఆలస్యమైనా వస్తాయి. అర్హులకు కార్డు ఉన్నవారందరికీ కార్డులు అందిస్తారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

?: మాకు కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లులో స్థలం ఉంది. మాది బేతంచెర్ల కావటంతో అక్కడి స్థలాన్ని ఓ వ్యక్తికి అద్దెకు ఇచ్చాం. అద్దె ఇవ్వకుండా స్థలాన్ని ఆక్రమించాలని చూస్తున్నారు. **- షబ్బీర్‌బాషా, బేతంచెర్ల.**

✔: మీ స్థలం ఉన్న ప్రాంతం కర్నూలు జిల్లాలోకి వస్తుంది. మీరు అక్కడి ఆర్డీవో కార్యాలయంలో కానీ, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కానీ సమస్యను తెలియజేయండి.

?: కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా. స్మార్ట్ రేషన్ కార్డు మంజూరు కాలేదు. **- శ్రీనివాసులు, బనగానపల్లి.**

✔: స్థానిక సచివాలయంలోని సిబ్బందిని లేదా రేషన్ డీలర్‌ను సంప్రదించండి.

?: మేము పొలం కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాం. ఆటోమ్యుటేషన్ అయిందన్నారు. మూడు నెలలవుతున్నా పట్టాదారు పాసుపుస్తకం అందలేదు. **- పద్మావతి, వెంకటాపురం.**

✔: ఆటోమ్యుటేషన్ ద్వారా రిజిస్ట్రేషన్ అయిన వారికి పట్టాదారు పాసుపుస్తకాలు నేరుగా ఇంటికే వస్తాయి. మీ విషయంలో పుస్తకాల ముద్రణలో కొంత ఆలస్యమై ఉండవచ్చు. రెవెన్యూ సిబ్బందితో మాట్లాడి పట్టాదారు పాసుపుస్తకం అందించేలా చూస్తాం. ఆందోళన చెందవద్దు.

ఆధార్ కేంద్రాల తనిఖీ

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: సచివాలయాల్లో పెండింగ్‌లో ఉన్న సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆళ్లగడ్డ మండల ప్రత్యేక అధికారి శ్రీహరి గోపాల్ పేర్కొన్నారు. ఆర్.కృష్ణాపురం, మర్రిపల్లె, బాచేపల్లె, కోటకందుకూరు గ్రామాల్లో ఆధార్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆవాస్ యోజన, హౌసింగ్ సర్వేలను ఈ నెల 30వ తేదీ లోపు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లను ఆదేశించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: గోవిందపల్లె, యర్రగుంట్ల గ్రామాల్లోని మినీ నీటితొట్టెల వద్ద అపరిశుభ్రత నెలకొంది. **- సుజాత, గోవిందపల్లె గ్రామస్థురాలు.**
✔: అపరిశుభ్రత సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- శివమల్లేశ్వరప్ప, ఎంపీడీవో.**

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: కోటకందుకూరు గ్రామంలో ఏనుగు బావి పరిసరాల్లో చెత్త రోడ్డుపై చేరింది. **- షరీఫ్, కోటకందుకూరు.**
✔: పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. **- అశ్విన్, ఈవోపీఆర్డీ.**

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ?:కొత్తపేటలో రాజా థియేటర్ సమీపంలో ప్రధాన రహదారి పక్కనున్న మురుగు కాల్వ దెబ్బతింది. **- నాగార్జున, కొత్తపేట.**
✔: త్వరలో మరమ్మతులు చేయిస్తాం. **- సునీల్, ఇన్‌ఛార్జి శానిటరీ అధికారి.**
?: కొత్త ఎల్ఐసీ కార్యాలయం సమీపంలో రహదారి పక్కన కాల్వలో వ్యర్థాలు చేరి మురుగు నిలిచింది. **- రమేష్, కేఈ మాదన్ననగర్.**
✔: సిబ్బందితో పరిశుభ్రం చేయిస్తాం. **- సునీల్, ఇన్‌ఛార్జి శానిటరీ అధికారి.**

అవుకు, న్యూస్‌టుడే: ?:అవుకులోని రైస్ మిల్లు నుంచి కేబియన్ పాఠశాల వరకు కాల్వలో వ్యర్థాలు చేరి మురుగు నిలిచిపోయింది. **- సుంకన్న, అవుకు.**
✔:పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- హరిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, అవుకు.**

అవుకు, న్యూస్‌టుడే: ?:సుంకేసులలో ప్రధాన వీధిలో మురుగు నిల్వ ఉండి ప్రమాదకరంగా మారింది. **- సౌందర్య, సుంకేసుల.**
✔:పారిశుద్ధ్య పనులు చేపడతాం. **- వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి.**

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈవో శోభావివేకవతి, ఉపాధ్యాయులు

బోధనా పద్ధతులపై అవగాహన

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ వైపీపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం స్కూల్ కాంప్లెక్సు సమావేశం జరిగింది. ఎంఈవో శోభావివేకవతి మాట్లాడుతూ.. ఏడు సబ్జెక్టులకు సంబంధించి నిపుణులతో ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు వంద రోజుల ప్రణాళికను విజయవంతం చేసేలా ఉపాధ్యాయులను కార్యోన్ముఖులను చేస్తున్నామన్నారు. సులభ బోధనా పద్ధతులను ఉపాధ్యాయులకు తెలియజేస్తున్నామన్నారు. భాషా, వ్యాయామ ఉపాధ్యాయులకు సైతం శిక్షణ ఇచ్చారు.

కాకతీయుల కోనేరు.. పుష్కలంగా నీరు

ఆళ్లగడ్డ మండలం చింతకొమ్మదిన్నె శివారులోని పురాతన కోనేరు ముళ్లపొదలతో నిండి శిథిలమవుతుండటంతో 'ఈనాడు'లో జులై 18వ తేదీ 'కాకతీయుల కోనేరు.. అభివృద్ధి చేస్తే అలరారు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన ఉపాధిహామీ పథకం అధికారులు, స్వచ్ఛంద సేవకులు కోనేరును శుభ్రం చేసి సుందరంగా తీర్చిదిద్దారు. ఇటీవల వరుసగా కురిసిన వర్షాలకు కోనేరు నీటితో నిండుకుంది. నీటితో కళకళలాడుతూ కోనేరు కనిపిస్తుండటంతో చూపరులను ఆకట్టుకుంటోంది. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

కార్యాలయంలో నిఘా కరవు

డోన్ తహసీల్దార్ కార్యాలయంలో ఏ ఘటన జరిగిన దృశ్యాలు నిక్షిప్తం చేసేందుకు ఏర్పాటైన నిఘా కెమెరాలు పనిచేయక కిందకు వేలాడుతున్నాయి. కార్యాలయానికి ఏ సమయంలో ఎవరు వస్తున్నారనే విషయాలతోపాటు కార్యాలయ దస్త్రాలకు భద్రత దృష్ట్యా ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు నిరుపయోగంగా మారాయి. ఇటీవల డోన్‌లో అనిశా దాడుల అనంతరం కెమెరాలు ఇలా వేలాడుతుండటంపై పలు అనుమానాలకు తావిస్తోంది. - న్యూస్‌టుడే, డోన్

పెరిగిన కంపచెట్లతో అవస్థలు

డోన్ పురపాలక సంఘం పరిధిలో శ్రీనివాసనగర్‌లోని ఒకటో వార్డులోని ప్రధాన రహదారికి ఇరువైపులా కంపచెట్లు పెరిగి రోడ్డుపైకి వచ్చాయి. దీంతో రాకపోకల సమయంలో వాహనదారులకు, పాదచారులకు కంపచెట్ల కొమ్మలు తగిలి అవస్థలు పడుతున్నారు. దారిపక్కనే పాములు, విషపురుగుల సంచారంతో జనం భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి కంప చెట్లను తొలగించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, డోన్‌పట్టణం

చీకట్లో సంత.. వ్యాపారుల చింత

ఆళ్లగడ్డ పట్టణంలోని సంత మార్కెట్‌లో వీధి దీపాలు లేక రాత్రి వేళ చీకట్లు కమ్ముకుంటున్నాయి. ప్రతి గురువారం జరిగే సంతలో వీధి దీపాల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో దీపాలు వెలగడం లేదు. గత్యంతరం లేక చరవాణుల వెలుగులోనే వీరు వ్యాపారాలు నిర్వహించాల్సి వస్తోంది. ప్రజలు కూడా చీకటిగా ఉండడంతో ఇబ్బందులు పడ్డారు. మున్సిపల్ యంత్రాంగం వీధి దీపాలు అమర్చాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

పి.సుసన్న

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవాన్ని సందర్భంగా గత నెల 30న నియోజకవర్గ స్థాయిలో జరిగిన పోటీల్లో డా.బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని పి.సుసన్న ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి మాక్ అసెంబ్లీకి ఎంపికైనట్లు ఎంఈవోలు ఎ.ప్రభాకర్, రమానాయక్‌లు శనివారం తెలిపారు. ఈ నెల 26వ తేదీన అమరావతిలో నిర్వహించనున్న మాక్ అసెంబ్లీలో పాల్గొననున్నట్లు తెలిపారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం గోవిందరాజు పేర్కొన్నారు. నంద్యాలలో జరిగిన జిల్లా స్థాయి 14వ విభాగం బేస్‌బాల్ పోటీల్లో రిషిక్, అక్షర, 14వ విభాగం జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో సీమా అనే విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారు. వీరు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

పంట నష్ట పరిహారం చెల్లించాలి

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా అధిక వర్షాల తాకిడికి దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎంపీపీ బుడ్డ భాగ్యమ్మ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఏర్పాటైన మండల సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. కుందూ తీరం వెంట 228 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నట్లు గుర్తించి ప్రభుత్వానికి నివేదికలు పంపామన్నారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంపీపీ కోరారు.

సమావేశంలో పాల్గొన్న ఎంపీటీసీలు, సర్పంచులు

ప్రజా భద్రతకు చర్యలు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ డీఎస్పీ ఆదేశాల మేరకు సీఐ యుగంధర్ ప్రైవేటు బస్సుల డ్రైవర్లకు డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ప్రజా భద్రతకు తాము ఈ చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్సై జయప్ప పాల్గొన్నారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని కుందూ వంతెన దగ్గర శనివారం మోటారు వెహికల్ అధికారి తిమ్మరుసునాయుడు వాహనాలను తనిఖీ చేశారు. సరైన దస్త్రాలు లేని 11 వాహనాలను గుర్తించి రూ.76 వేల జరిమానా విధించారు.

సంక్షిప్త సమాచారం

డోన్, న్యూస్‌టుడే: సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి ఉంటుందని ప్రార్థన సమయం నిర్వాహకులు జానప్రభాకర్‌లు అన్నారు. శనివారం డోన్‌లో దాత ఎలిజిబెత్‌రాణి పుట్టినరోజు సందర్భంగా పేదలకు దుప్పట్లు అందజేశారు.

డోన్, న్యూస్‌టుడే: పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం జనరల్ బాడీ సమావేశం ఉంటుందని అయ్యప్ప భక్తులు తెలిపారు.

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: రైతు సంక్షేమం కోసం ఉద్దేశించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ప్రసాదుబాబు అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం వ్యవసాయ, రెవెన్యూ సిబ్బందితో ఏర్పాటైన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

డోన్, న్యూస్‌టుడే: నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయకపోతే పోరాటం ఉద్ధృతం చేస్తామని సీఐటీయూ అధ్యక్షుడు మాణిక్యంశెట్టి అన్నారు.

సంజామల, న్యూస్‌టుడే: ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని తెదేపా బనగానపల్లి నియోజకవర్గం కన్వీనర్ వీఆర్ లక్ష్మీరెడ్డి అన్నారు. కనకాద్రిపల్లెలో శనివారం పంచాయతీ కార్యదర్శి సుబ్బయ్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి ప్రైవేటు పాఠశాలల సంఘ సభ్యుల సమావేశం ఆదివారం ముత్యాలపాడులో జరుగుతుందని ఆళ్లగడ్డ ప్రైవేటు పాఠశాల సంఘం అధ్యక్షుడు టి.అమీర్‌బాషా అన్నారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: పత్రికా పఠనంతో విద్యార్థుల్లో జ్ఞానం పెరుగుతుందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వర్‌రావు తెలిపారు. పాఠశాలలో ప్రతి రోజూ దిన పత్రికలను చదివిస్తున్నామన్నారు.

సంజామల, న్యూస్‌టుడే: ఈ ఏడాది అక్టోబరు 26న ఆల్వకొండలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. కేసు విచారణ నిమిత్తం డీఎస్పీ ప్రమోద్‌కుమార్ శనివారం గ్రామానికి చేరుకుని సాక్షులను విచారించారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: డోన్ ఆర్టీసీ డిపో మేనేజర్ శశిభూషణ్ గుంతకల్లు డిపోనకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కర్నూలు రీజినల్ కార్యాలయంలో అసిస్టెంట్ మేనేజర్ ఎం.వి.చలపతి ఇన్‌ఛార్జి డీఎంగా శనివారం బాధ్యతలు చేపట్టారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రిన్సిపల్ డాక్టర్ లలిత, అధ్యాపకులు జె.వసుంధర పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాదచారులకు, ప్రజల సౌకర్యార్థం బెంచీల వితరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పోలేపల్లి సత్యనారాయణ, దేవిశెట్టి చంద్రుడు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: రైతు సంక్షేమం కోసం ఉద్దేశించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ప్రసాదుబాబు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వ్యవసాయ, రెవెన్యూ సిబ్బందితో ఏర్పాటైన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

కలశాలతో ఊరేగింపుగా వస్తున్న అయ్యప్ప భక్తులు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని అయ్యప్పస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం అయ్యప్ప భక్తులు కుందూనది జలాలను 108 కలశాల్లో నింపి ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఈ జలాలతో స్వామికి అభిషేకం నిర్వహించారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: సీతారామస్వామి దేవాలయ ఆవరణలో ఇస్కాన్ ఆధ్వర్యంలో శనివారం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దిగువ అహోబిలం అటవీ ప్రాంతంలోని ఛత్రవట నృసింహస్వామి ఆలయం వద్ద హైదరాబాద్‌కు చెందిన రాధమ్మ అన్నదానం చేశారు.

అవుకు, న్యూస్‌టుడే: ఎర్రమల కొండల్లో వెలసిన శ్రీలక్ష్మీకంబ గిరిస్వామి ఆలయంలో శనివారం భక్తుల సందడి కొనసాగింది.

వైభవంగా వార్షికోత్సవ వేడుకలు

మూడురాళ్లపల్లె(చాగలమర్రి), న్యూస్‌టుడే: మూడురాళ్లపల్లె గ్రామ సమీపంలో అంబాపురం అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. వేదపండితులు మారుతిప్రసాదు ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి వృషభరాజాల బండలాగుడు పోటీలు నిర్వహించారు. పోటీల్లో 10 జతల వృషభాలు పాల్గొన్నాయి.

పూజల్లో పాల్గొన్న భక్తులు

గర్భగుడి నిర్మాణ పనులు ప్రారంభం

బుగ్గానిపల్లె(బేతంచెర్ల),న్యూస్‌టుడే: మండలంలోని బుగ్గానిపల్లె గ్రామంలో శనివారం రూ.40 లక్షల దేవాదాయ శాఖ నిధులతో బ్రహ్మసూత్ర నాగలింగేశ్వర స్వామి గర్భగుడి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఆలయ ధర్మకర్త శేషఫణి, అర్చకులు పవన్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో గుడి రాయికి పూజలు చేశారు.

నిర్మాణ పనుల పూజలో పాల్గొన్న గ్రామస్థులు

కార్యక్రమంలో చిన్న ఎల్లరామయ్య, పిండి నాగిరెడ్డి, మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన గది నిర్మాణానికి విరాళం

టంగుటూరు (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం టంగుటూరు గ్రామశివారులోని పెద్దమ్మ ఆలయ ప్రాంగణంలో ఉన్న నిత్యాన్నదాన సత్రభవనంలో ఓ గది నిర్మాణానికి వైద్యులు నెమలి రవికుమార్‌రెడ్డి, రాధిక దంపతులు విరాళం అందించినట్లు సత్రం నిర్వాహకులు రామగంగిరెడ్డి శనివారం తెలిపారు. గది నిర్మాణానికి అయ్యే మొత్తం ఖర్చు ఇవ్వనున్నట్లు చెప్పారు. ప్రస్తుతానికి కొంత నగదు ఇచ్చినట్లు చెప్పారు.

నిర్వాహకునికి నగదు అందజేస్తున్న దాతలు

కూటమి ప్రభుత్వంలో సకాలంలో వేతనాలు

చాగలమర్రి, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో ఉద్యోగులకు ఎప్పుడు జీతాలు పడతాయో తెలియని అయోమయం ఉండేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో సకాలంలో వేతనాలు అందుతున్నాయని మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య తెలియజేశారు. పట్టణంలోని పీఆర్‌టీయూ కార్యాలయంలో శనివారం నాయకులతో సమావేశమై ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకున్నారు. నాయకులు రవీంద్రారెడ్డి, మౌలాలి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బచ్చల పుల్లయ్య

లారీని ఢీకొన్న బస్సు.. తప్పిన ప్రమాదం

చాగలమర్రి, న్యూస్‌టుడే: మద్దూరుమెట్ట సమీపంలో జాతీయ రహదారిపై ప్రైవేటు ట్రావెల్స్ బస్సు, లారీని ఢీకొన్న ఘటన శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. కడప వైపు నుంచి నంద్యాల వైపు వెళ్తున్న పీఆర్‌ఎల్ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అదే మార్గంలో వెళ్తున్న లారీని ఢీకొంది. దీంతో బస్సు డ్రైవరు ప్రకాష్‌రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. బస్సు ముందుభాగం దెబ్బతినడంతో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. పోలీసులు విచారణ చేపట్టారు.

పదవీ విరమణ.. మహిళ ఆందోళన

హెచ్.వెంకటలక్ష్మి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: డోన్ పురపాలక పరిధిలో అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న హెచ్.వెంకటలక్ష్మి ప్రస్తుతం 40 వయస్సు కాగా.. 60 ఏళ్లు ఉన్నాయని, పదవీ విరమణ పొందినట్లు మున్సిపల్ అధికారులు శుక్రవారం చెప్పడంతో విస్తుపోయారు. రేషన్ కార్డులో పుట్టిన తేదీ 1965-05-10 నమోదై ఉండటంతో, పాత ఆధార్‌కార్డులోనూ అదే కొనసాగడంతో ఆన్‌లైన్‌లో 60 ఏళ్లు ఉన్నట్లు తెలియజేస్తోందని అధికారులు తెలిపారు. మధ్యలో ఆమె ఆధార్‌కార్డులో వయస్సును 27.12.1986కి మార్చుకున్నప్పటికీ అప్పట్లో పాతవి సమర్పించడంతో ఆమె వయస్సు పూర్తైనట్లు అధికారులు చెబుతున్నారని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు.

క్యాన్సర్‌పై అవగాహన అవసరం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: గర్భాశయ క్యాన్సర్‌పై అవగాహన పొందాల్సిన అవసరం ఉందని గైనకాలజిస్టు డా.సుంకన్న ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డా.సుంకన్న మాట్లాడుతూ.. ప్రాథమిక దశలోనే క్యాన్సర్ గుర్తించాలన్నారు.

విద్యుత్తు సరఫరాలో నేడు అంతరాయం

ప్యాపిలి, న్యూస్‌టుడే: విద్యుత్తు మరమ్మతుల కారణంగా పెద్దపూదెళ్ల, చిన్నపూదెళ్ల, కొత్తబురుజు ఫీడర్‌ల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వినయ్‌కుమార్ తెలిపారు.

గ్రామాభివృద్ధికి కృషి చేస్తాం: ఎమ్మెల్యే కోట్ల

సిమెంట్‌నగర్ (బేతంచెర్ల), డోన్, న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం సిమెంట్‌నగర్ గ్రామంలోని ల్యాండ్రీ కొట్టాల కాలనీలో కొత్తగా బిగించిన కుళాయిలకు పూజలు నిర్వహించి ఎమ్మెల్యే కోట్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ సమీపంలో కార్మికుల కుటుంబాలు గతంలో తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొనేవారన్నారు. ప్రస్తుతం సమస్య లేకుండా పరిష్కారం చేశామన్నారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ ఉన్నం ఎల్లనాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, పోలూరు రాఘవరెడ్డి పాల్గొన్నారు. డోన్ కొండపేటలో హజరత్ హసన్‌వలి, హజరత్‌మౌలాలి స్వాముల దర్గా ఉరుసు ఉత్సవాల్లో ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

కుళాయిల ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల

బాలబడి.. నిర్వహణ కొరవడి

● సమస్యలున్న కేంద్రాలివే..

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో అసౌకర్యాలే రాజ్యమేలుతున్నాయి. నంద్యాల జిల్లాలో దాదాపు సగానికి సగం కేంద్రాలు అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి. చాలా చోట్ల అసౌకర్యాలున్న చిన్నచిన్న గదుల్లోనే కేంద్రాలను నిర్వహిస్తున్నారు. సొంత భవనాలున్న చోట్ల కూడా సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. కొన్ని చోట్ల చాలా పాత ఇళ్లలో కేంద్రాలను నిర్వహిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలు, తల్లులు, బాలింతలు వస్తుంటారు. వారికి కనీసం మూత్రశాలలు కూడా లేని కేంద్రాలు చాలా ఉన్నాయి. పిల్లలను సైతం అవసరానికి బయటకు తీసుకుని వెళ్లాల్సిన దుస్థితి కేంద్రాల్లో నెలకొంది. ప్రభుత్వం పౌష్టికాహారంపై దృష్టి పెడుతోంది తప్ప కేంద్రాల్లోని మౌలిక సదుపాయాల నిర్వహణపై దృష్టి సారించడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి.

పాతింట్లో కొనసాగింపు

ఆళ్లగడ్డ మండలం బాచేపల్లె గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు, బాలింతలు, గర్భిణులు కలిపి 35 మందికిపైగా ఉన్నారు. ఇలాంటి కీలకమైన కేంద్రం పాత ఇంట్లో నిర్వహిస్తున్నారు. సౌకర్యాలు లేమితో అందరూ ఇబ్బందులు పడుతున్నారు. అద్దె ఎక్కువ ఇస్తామన్నా ఇళ్లు అందుబాటులో లేకపోవడంతో గత్యంతరంలేక ఇలాంటి చోట్ల కేంద్రాలను నిర్వహించాల్సి వస్తోందని అంగన్‌వాడీ కార్యకర్తలు వాపోతున్నారు.

● కోటకందుకూరులో నాలుగు కేంద్రాలు ఉండగా ఒకటి తప్ప అన్నీ అద్దె ఇళ్లలోనే నిర్వహిస్తున్నారు.

● ఆళ్లగడ్డ పట్టణంలో కూడా వేలకు వేల బాడుగల రూపంలో అద్దెలు ప్రభుత్వం ఇస్తున్నా అసౌకర్యాలున్న ఇళ్లలోనే కేంద్రాలను నిర్వహిస్తున్నారు.

● పురపాలిక పరిధిలోని పి.చింతకుంట, పడకండ్లలోని కేంద్రాలు కూడా ఇరుగైన ఇళ్లలోనే నిర్వహిస్తున్నారు.

● రుద్రవరం మండలం ముత్తులూరు, నరసాపురం గ్రామాల్లోనూ సౌకర్యాలు లేని అద్దె ఇళ్లలోనే కేంద్రాల నిర్వహణ జరుగుతోంది.

జిల్లా వివరాలు
మొత్తం కేంద్రాలు: 1663
అద్దె ఇళ్లలో: 793
సొంత భవనాలు: 636
అద్దెరహిత కేంద్రాలు: 234

● గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో 46 చోట్ల రూ.15లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన అంగన్‌వాడీ కేంద్రాలు అసంపూర్తిగా ఆగిపోయాయి. బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులను గుత్తేదార్లు మధ్యలోనే ఆపేశారు.

ఇలా ఉండాలి..

నిబంధనల ప్రకారం అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు ఆడుకునేందుకు మైదానం ఉండాలి. మరుగుదొడ్ల సౌకర్యం ఉండాలి. గాలి, వెలుతురు అందేలా వెంటిలేషన్ ఉండాలి. పెరటి తోటకు అనువైన స్థలం ఉండాలి. ఆట వస్తువులు, ఆహార వస్తువులు ఉంచేందుకు ప్రత్యేక గది ఉండాలి.

(c) eenadu

చిలకలేరు.. వాహనం నడపలేరు!

చిలకలేరు వాగుపై లోలెవల్ చప్టా దుస్థితి

నూజెండ్ల మండలంలో వాగులపై దశాబ్దాల క్రితం నిర్మించిన లోలెవల్ చప్టాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా చప్టాపై ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోతున్నాయి. వినుకొండ- నూజెండ్ల మీదుగా దర్శి వెళ్లే ప్రధాన ఆర్అండ్‌బీ రహదారిలో రాముడుపాలెం వద్ద చిలకలేరు, ఉప్పలపాడు వద్ద చెరువు అలుగు వద్ద ఉన్న చప్టాలు దెబ్బతిని రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. చిలకలేరు వద్ద తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. సమస్యపై ఆర్అండ్‌బీ ఏఈ నవ్య మాట్లాడుతూ మండలంలోని అన్ని వాగులపై కొత్త చప్టాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, నిధులు వస్తే ప్రాధాన్య క్రమంలో నిర్మాణాలు చేపడతామన్నారు. –న్యూస్‌టుడే, నూజెండ్ల

ధాన్యం కొనుగోలుకు 100 క్లస్టర్లు

నరసరావుపేట వ్యవసాయం: జిల్లాలో ధాన్యం కొనుగోలుకు 100 క్లస్టర్లు ఏర్పాటు చేశామని జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ నారదముని అన్నారు. పట్టణంలో ధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేసిన 100 క్లస్టర్లలో విధులు నిర్వహించే సిబ్బంది ఏవిధంగా ధాన్యం కొనుగోలు చేయాలి అనే అంశంపై శనివారం శిక్షణ ఇచ్చారు. శిక్షణలో ఈ-పంటలో వివరాలు నమోదు చేసిన రైతుల పేరు మీద కూపన్ రూపొందించడం, కొనుగోలు తేదీని పోర్టల్‌లో నమోదు చేయటం, రైతులకు అవసరమైన గోనె సంచులు, కూలీలు, ధాన్యం రవాణా చేయటానికి వాహనాలు ఏర్పాటు చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. రైతు సేవా కేంద్రాల వద్ద ప్రదర్శించే బ్యానర్లు, కరపత్రాలు, రికార్డు పుస్తకాలు ఈ సందర్భంగా అందజేశారు. కార్యక్రమంలో డీఏవో జగ్గారావు, వెలుగు పీడీ ఝాన్సీరాణి, జీడీసీ ఎంఎస్ మేనేజర్ హరిగోపాల్, ఏవోలు, వీఏఏలు పాల్గొన్నారు.

బైపాస్ వెళ్లే పట్టణాలకు మహర్దశ

రహదారులు, డ్రెయిన్ల అభివృద్ధికి ప్రణాళిక

ఈనాడు, నరసరావుపేట

జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా పట్టణాల్లో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు బైపాస్‌లు నిర్మిస్తున్నారు. దాచేపల్లి-మాచర్ల జాతీయ రహదారి 167 ఏడీ మార్గంలో గురజాల, రెంటచింతల, మాచర్ల పట్టణాల్లో ప్రస్తుతం ఉన్న రహదారులు అభివృద్ధి చేయనున్నారు. ఇందులో

దాచేపల్లి-మాచర్ల రహదారి

భాగంగా మూడు పట్టణాల్లో రహదారులు, డ్రెయిన్ల అభివృద్ధికి జాతీయ రహదారుల సంస్థ రూ.50 కోట్ల నిధులు మంజూరు చేసింది. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. తొమ్మిది నెలల వ్యవధిలో అభివృద్ధి పనులు పూర్తిచేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఆయా పట్టణాల నుంచి బైపాస్‌లోకి ప్రవేశించే మార్గాలను కూడా విస్తరించి అభివృద్ధి చేస్తున్నందున వాహన చోదకులకు మరింత సౌకర్యంగా ఉంటుంది. పల్నాడు జిల్లాలో అద్దంకి-నార్కట్‌పల్లి, నకిరేకల్-ఏర్పేడు మార్గాలను అనుసంధానం చేసే 167ఏడీ జాతీయ రహదారి (దాచేపల్లి-మాచర్ల) అభివృద్ధి చేయడంతో రవాణా అవకాశాలు మెరుగవుతాయి.

రూ.50 కోట్లతో విస్తరణ పనులు

దాచేపల్లి-మాచర్ల మార్గంలో గురజాల, రెంటచింతల, మాచర్ల ఉన్నాయి. వీటి గుండా ప్రస్తుతం ఉన్న మార్గం వెళుతుండగా ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా మూడింటికి బైపాస్‌లు నిర్మించారు. అయితే పట్టణాల్లో రోడ్ల విస్తరించడంతోపాటు మార్గానికి రెండువైపులా డ్రెయిన్లు నిర్మించి భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా చూడటానికి రూ.50 కోట్లు వెచ్చిస్తున్నారు. మాచర్లలో 4.9 కిలోమీటర్ల దూరం ప్రస్తుతం ఉన్న మార్గాన్ని రెండువైపులా 10 అడుగుల మేర విస్తరించడంతోపాటు రెండువైపులా డ్రెయిన్లు నిర్మిస్తారు. రెంటచింతలలో నాలుగు కిలోమీటర్ల మార్గాన్ని రెండువైపులా 15 అడుగుల మేర విస్తరించి అవసరమైనచోట 500 మీటర్లు దూరం డ్రెయిన్ నిర్మిస్తారు. గురజాలలో ప్రస్తుతం నాలుగు వరుసల రహదారి ఉంది. 4.2 కిలోమీటర్ల మేర మార్గాన్ని ఇరువైపులా 10 అడుగుల మేర విస్తరించి అవసరమైన ప్రాంతాల్లో డ్రెయిన్ నిర్మిస్తారు. దీంతో పట్టణాల్లో ప్రస్తుతం ఉన్న మార్గాల రూపురేఖలు మారనున్నాయి.

తొమ్మిది నెలల్లో పూర్తిచేసేలా..

ఆయా పట్టణాల్లోకి బైపాస్ నుంచి రావడానికి పట్టణం నుంచి తిరిగి బైపాస్‌లోకి ప్రవేశించడానికి వీలుగా ప్రస్తుతం ఉన్న మార్గాలను ఇరువైపులా 10 అడుగుల వెడల్పుతో విస్తరిస్తారు. దాచేపల్లి-మాచర్ల మధ్య జాతీయ రహదారి రెండుచోట్ల మినహా మిగతా భాగం పూర్తయింది. గుంటూరు నుంచి నాగార్జునసాగర్ వెళ్లే వారికి, గురజాల, మాచర్ల నియోజకవర్గాలకు వెళ్లే వారికి ఈ మార్గం అత్యంత అనుకూలంగా ఉంటుంది. గుత్తేదారు ఎంపిక ప్రక్రియ పూర్తయినందున నెలరోజుల్లో పనులు ప్రారంభించి తొమ్మిది నెలల్లో పూర్తి చేస్తామని జాతీయ రహదారుల ఇంజినీరు ఒకరు తెలిపారు.

ఎడాపెడా చెల్లింపులకు ఇక చెల్లు

"జిల్లాలో 527 పంచాయతీలున్నాయి. వీటిల్లో ఇష్టానుసారం చెల్లింపులకు ప్రభుత్వం బ్రేక్ వేసింది. పంచాయతీల్లో పనిచేసే సిబ్బంది వేతనాలతో పాటు అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపుల వివరాలు నవంబరు నుంచి 'స్వర్ణ పంచాయతీ' యాప్‌లో నమోదు చేయడం తప్పనిసరి చేసింది. మండల పరిషత్తు అభివృద్ధి ఉప అధికారి ఆమోదం తర్వాతనే చెక్కులు జారీ చేయాలని నిర్దేశించింది. తద్వారా నిధుల వినియోగంలో పారదర్శకత పెరుగుతుందని భావిస్తున్నారు."

వినుకొండ, న్యూస్‌టుడే : అక్రమాలు వెలుగుచూడటంతో.. ఇప్పటివరకు పంచాయతీ బిల్లుల చెల్లింపుల్లో సర్పంచి, కార్యదర్శి ఇద్దరే కీలకం. 15వ ఆర్థిక సంఘం నిధులకు వీరిద్దరి డిజిటల్ కీ ద్వారా అనుమతిస్తారు. సాధారణ నిధులను మాత్రం సర్పంచి డిజిటల్ థంబ్‌తో చెల్లిస్తున్నారు. చాలాచోట్ల నిబంధనలు పాటించకుండానే పంచాయతీ నిధులు ఎడాపెడా చెల్లిస్తున్నారు. జిల్లాలో ఇటీవల వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఉన్నతాధికారుల తనిఖీల్లో అక్రమాలు వెలుగు చూడటంతో పలువురు సర్పంచులకు చెక్ పవర్ రద్దు చేయడంతో పాటు పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

పలుకూరు గ్రామ సచివాలయ భవనం

డిప్యూటీ ఎంపీడీవో ఆమోదం తప్పనిసరి

పంచాయతీల్లో పనిచేసే సిబ్బంది పూర్తి వివరాలు యాప్‌లో నమోదు చేయాలి. వేతనాలతో పాటు ఇతర చెల్లింపులకు బిల్లుల సంపూర్ణ సమాచారం అప్‌లోడ్ చేయాలి. అభివృద్ధి పనులకు సంబంధించిన సీనరేజీ ఇతర పన్నులను బిల్లులో తగ్గించాలి. గతంలో ఇవేమీ పట్టించుకోకుండా మొత్తం చెల్లించేవారు. ఆన్‌లైన్లో పొందుపరిచిన బిల్లుల వివరాలను డిప్యూటీ ఎంపీడీవో పరిశీలన తర్వాతనే చెల్లించాల్సి ఉంటుంది. ఈ నెల నుంచి కొత్త విధానం అమల్లోకి వచ్చిందని నరసరావుపేట డివిజనల్ పంచాయతీ అధికారి లక్ష్మణరావు తెలిపారు.

వాడకం వారిది.. భారం ప్రభుత్వానిది!

రూ.33 కోట్లకు చేరిన విద్యుత్తు బకాయిలు

ఈనాడు, అమరావతి

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అప్పటి అవసరాలకు హెచ్‌టీ విద్యుత్తు కనెక్షన్ తీసుకుని వాడుకున్నారు. డ్యామ్ నిర్మాణంలో పనిచేస్తూ అక్కడే నివాసం ఉన్న ఇంజినీర్లు, ఉద్యోగులు, సిబ్బంది విద్యుత్తు వాడుకున్నారు. ఇందుకు సంబంధించిన బిల్లును అప్పటి నుంచి ప్రభుత్వమే చెల్లిస్తూ వస్తోంది. డ్యామ్ నిర్మాణం పూర్తయి ఐదు దశాబ్దాలు దాటింది. తర్వాత క్రమంగా ఉద్యోగుల సంఖ్య తగ్గించారు. ఖాళీ అయిన క్వార్టర్లలో వివిధ వర్గాల వారు ఉంటున్నారు. మాచర్ల డివిజన్ పరిధిలో నాగార్జునసాగర్ డ్యామ్‌తో పాటు మాచర్ల, కారంపూడిలో క్వార్టర్లు ఉన్నాయి. ఇక్కడ వందల కుటుంబాలు ఉంటున్నాయి. వీరందరూ విద్యుత్తు వాడుకుంటుండగా ప్రభుత్వమే బిల్లు చెల్లిస్తోంది. క్వార్టర్లతోపాటు ఎన్నెస్పీ కార్యాలయాలు, సాగర్‌లో జలవనరులశాఖ అతిథిగృహానికి విద్యుత్తు వాడుకుంటున్నారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించకపోవడంతో బకాయిలు రూ.33 కోట్లకు చేరాయి. దీంతో విద్యుత్తుశాఖ అధికారులు రెండుసార్లు నోటీసులు ఇచ్చి ఇటీవల ఒకరోజు సరఫరా నిలిపేయడం చర్చనీయాంశమైంది. జలవనరులశాఖతో సంబంధం లేనివారు, వివిధ వ్యక్తులు, వివిధ వర్గాల వారు నివాసం ఉన్న క్వార్టర్లకు ప్రభుత్వం బిల్లులు చెల్లించడమేంటన్న ప్రశ్న తలెత్తింది. విద్యుత్తుశాఖ డిమాండ్ చేసినప్పుడల్లా జలవనరుల శాఖ కొంత బకాయిలు చెల్లించి సరఫరా కొనసాగించడం వల్ల బకాయిలు రూ.కోట్లకు చేరాయి.

వేర్వేరుగా మీటర్లు ఏర్పాటు చేస్తే..

నాగార్జునసాగర్ డ్యామ్‌లో ఉన్న హెచ్‌టీ సర్వీసు స్థానంలో జలవనరులశాఖ కార్యాలయం, అతిథిగృహానికి ప్రత్యేకంగా సర్వీసులు తీసుకుని అంతవరకు ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తే సరిపోతుంది. క్వార్టర్లలో ఎవరైతే నివాసం ఉన్నారో వారికి ప్రత్యేకంగా మీటర్లు అమర్చి ప్రతినెలా వారి నుంచి బిల్లులు రాబట్టేలా చర్యలు తీసుకోవాలి. క్వార్టర్లు జలవనరులశాఖకు చెందినందున నివాసాలు ఉన్నవారికి ఏ ప్రాతిపదికన మీటర్లు ఏర్పాటు చేయాలన్న విషయమై విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటివరకు ఉన్న బకాయిలు రూ.33కోట్లు ప్రభుత్వం చెల్లించడంతోపాటు ఇకనుంచి క్వార్టర్లు వాడుకుంటున్న వారు బిల్లు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జలవనరులశాఖ అధికారి ఒకరు తెలిపారు. ఇందులోనూ కొందరు గృహ అవసరాలకు ఉపయోగించుకుంటుండగా కొందరు వాణిజ్య అవసరాలకు వాడుకుంటున్నారు. ఇందుకు అనుగుణంగా గృహ, వాణిజ్య కనెక్షన్లు ఇచ్చేలా విద్యుత్తుశాఖ చర్యలు తీసుకోవాల్సి ఉంది. డ్యామ్ నిర్మాణ సమయంలో ఉద్యోగుల అవసరం ఎక్కువగా ఉన్నందున అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వమే బిల్లులు చెల్లించింది. ఇప్పుడు డ్యామ్ నిర్వహణ మాత్రమే ఉండటంతో పరిమితంగానే ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే బిల్లుల భారం తగ్గుతుంది. ఎప్పటినుంచో ఉన్న సమస్యకు కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపాల్సి ఉంది.

గణకుల గ్రామం... గోపాళంవారిపాలెం

చిలకలూరిపేట మండలం గోపాళంవారిపాలెం గణకుల గ్రామంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ 1970 - 80 ప్రాంతంలోనే చార్టర్డ్ అకౌంటెంట్స్ ఉండేవారు. గ్రామ జనాభా 2500. ఓటర్లు 1500 మంది. గృహాలు 400. అక్షరాస్యత 90 శాతంపైనే ఉంటుంది. చిటిపోతు మస్తానయ్య, చిటిపోతు వీరబాబు, చిటిపోతు సాంబశివరావు, గొట్టిపాటి కొండలరావు, తేలప్రోలు బ్రహ్మయ్య తదితరులు 25 మందికి పైగా సీఏలు రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారు.
– న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణ

స్పర్శ లేని మచ్చలు ఉంటే తెలియజేయండి

యడ్లపాడు: సర్వేలో ఇళ్ల వద్దకు వెళ్లి మాట్లాడుతున్న లెప్రసీ రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ ఉషారాణి

యడ్లపాడు, న్యూస్‌టుడే: చర్మంపై స్పర్శ లేని మచ్చలు ఉంటే సర్వేలో భాగంగా ఇళ్లకు వచ్చిన ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని లెప్రసీ రాష్ట్ర నోడల్ అధికారి, సీనియర్ మెడికల్ అధికారి డాక్టర్ ఉషారాణి అన్నారు. యడ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆమె సందర్శించారు. జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 17 నుంచి ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహిస్తున్నారు. సర్వే సాగుతున్న తీరుపై లెప్రసీ నోడల్ అధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు భరద్వాజ, ప్రభాకరరావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే ద్వారా గుర్తించిన అనుమానితులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేసి నిర్ధారించాలని, ఆన్‌లైన్ ప్రక్రియను ఈనెల 30 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే అమలులో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. సర్వే తనిఖీల్లో భాగంగా గ్రామంలో కొన్ని ఇళ్లకు వెళ్లి వివరాలు అడిగారు. కార్యక్రమంలో లెప్రసీ అధికారి జయరామకృష్ణ, సీహెచ్‌వో పున్నారావు, హెల్త్ సూపర్‌వైజర్ రాజశేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

WALK-IN INTERVIEW 25TH NOVEMBER

Join Dr.Reddy's Foundation as a Community Outreach Executive. Be part of our skilling program and grow in your career.

Eligibility & Requirements:

Age 25-35, 12th pass and above, experience in community mobilization, willingness for field work and tele-calling

Job Locations:
MG Road, Vijayawada,
Arundalpet, Guntur

Walk-in Venue:
GROW Centre, Arundalpet 14/1,
Opp Federal Bank, Guntur.
Contact @ 9000714836
reena.r@drreddysfoundation.org

ఒకరికి ఒకరై... మృత్యువులోనూ తోడై

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఉపాధ్యాయుల దుర్మరణం

ఇద్దరూ ఉపాధ్యాయులే..
ఎందరికో అక్షరజ్ఞానం పంచారు
వృత్తి జీవిత చరమాంకంలో
ఒకరు స్వచ్ఛంద బాధ్యతలు విరమణ పొందగా
మరొకరు విధులు నిర్వహిస్తున్నారు
కష్టసుఖాల్లోనూ ఒకరికొకరై నిలిచారు
ప్రాణస్నేహితులుగా మెలిగారు
ఒకటే మాట, ఒకటే బాటగా నడుచుకున్నారు
చివరకు మృత్యువులోనూ తోడయ్యారు
అనంతలోకాలకు కలిసే పయనమయ్యారు

శాంతినగర్ వద్ద ప్రమాదం

దాసరి నరసయ్య
శ్రీనివాసరావు
(పాత చిత్రాలు)

న్యూస్‌టుడే, శాంతినగర్(అద్దంకి): రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఉపాధ్యాయులు దుర్మరణం చెందారు. ఈ ఘటన అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై అద్దంకి మండలం శాంతినగర్ వద్ద శనివారం జరిగింది. సీఐ ఎ.సుబ్బరాజు కథనం ప్రకారం.. అద్దంకి మండలం మోదేపల్లికి చెందిన దాసరి నరసయ్య(58) ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం తురకపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఇదే మండలంలో వెంపరాల గ్రామానికి చెందిన గోసాల శ్రీనివాసరావు(58) ఇంకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందారు. ప్రస్తుతం అద్దంకిలో నివసిస్తున్నారు. వీరిద్దరూ మంచి స్నేహితులు. శనివారం ఉదయం అద్దంకి నుంచి వెంపరాలకు ద్విచక్ర వాహనంపై వెళ్లారు. భోజనం అనంతరం తిరిగి అద్దంకి వస్తున్నారు. శాంతినగర్ వద్ద నామ్ రహదారిపై మలుపు తిరిగే క్రమంలో హైదరాబాద్ నుంచి చెన్నై వెళుతున్న కారు వీరి వాహనాన్ని ఢీకొట్టింది. ఇద్దరూ ఎగిరి కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. నరసయ్య తలకు తీవ్రగాయాలవడంతో సంఘటన స్థలంలోనే మృతిచెందారు. గాయపడిన శ్రీనివాసరావును స్థానికులు ఆటోలో అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్సకు ఒంగోలు తరలిస్తుండగా మద్దిపాడు సమీపంలోకి వెళ్లగానే మృతిచెందాడు. రెండు మృతదేహాలను అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రి శవాగారానికి చేర్చారు. మిత్రులిద్దరూ ప్రమాదంలో ప్రాణాలు పోగొట్టుకోవడం బాధాకరమని పలువురు ఉపాధ్యాయ సంఘాల నేతలు చెబుతున్నారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

స్త్రీశక్తి ఉపాధినిస్తోంది

ఆర్టీసీలో ఆన్‌కాల్ డ్రైవర్లు

న్యూస్‌టుడే, సత్తెనపల్లి, మల్లమ్మసెంటర్ (నరసరావుపేట) : స్త్రీశక్తి పథకం అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలు గణనీయంగా పెరిగారు. యాభై మంది ప్రయాణించాల్సిన బస్సులో 80 మంది వరకు వెళ్తున్నారు. పెరిగిన పని భారంతో శాశ్వత డ్రైవర్లు, కండక్టర్లు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీలో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న డ్రైవర్ల పోస్టులు భర్తీ కావట్లేదు. ఉద్యోగ విరమణ చేసినవారి స్థానంలో కొత్తవారు రావడంలేదు. స్త్రీశక్తి పథకం అమలు చేశాక డ్రైవర్లపై పని భారం తగ్గించేందుకు ఆన్‌కాల్ డ్రైవర్లను నియమించారు. తద్వారా డ్రైవర్లకు ఉపాధి దొరుకుతోంది. ❖ జిల్లాలోని ఆరు డిపోల పరిధిలో 850 మందికి పైబడి డ్రైవర్లు పనిచేయాల్సి ఉండగా ప్రస్తుతం 709 మంది సేవలందిస్తున్నారు. ఆన్‌కాల్ డ్రైవర్ పేరుతో హెవీ వెహికల్ లైసెన్సులు ఉన్నవారిని తీసుకుని వెహికల్ టెస్టు నిర్వహించి శిక్షణ తర్వాత తాత్కాలిక డ్రైవర్లుగా నియమించారు. డ్యూటీ దిగిన వెంటనే వీరికి రూ.వెయ్యి చెల్లించాలన్నది ఒప్పందం. స్త్రీశక్తి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత ఆన్‌కాల్ డ్రైవర్లుగా జిల్లాలో 144 మంది ఉపాధి పొందుతున్నారు. ❖ ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా అన్ని డిపోల పరిధిలో ఆన్‌కాల్ డ్రైవర్ల సేవలు సద్వినియోగం చేసుకుంటున్నట్లు డీపీటీవో అజితకుమారి తెలిపారు.

సత్తెనపల్లి డిపోలో సిబ్బంది

సివిల్స్ శిక్షణకు అర్హత పరీక్ష 5న

గుంటూరు, న్యూస్‌టుడే: యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు విజయవాడ నగర శివారు గొల్లపూడిలోని బీసీ భవన్‌లో ఉచిత శిక్షణకు డిసెంబరు 5న అర్హత పరీక్ష జరగనుందని జిల్లా బీసీ స్టడీ సర్కిల్ ఇన్‌ఛార్జి డైరెక్టరు కె.మయూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను గుంటూరు రాజాగారి తోటలోని జిల్లా బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో నవంబరు 25 లోపు అందజేయాలన్నారు. ప్రాథమిక పరీక్షలో అభ్యర్థులు సాధించిన మార్కులు, రిజర్వేషన్ ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా 100 మందిని ఎంపిక చేసి ఉచిత శిక్షణతోపాటు స్టడీ మెటీరియల్, భోజనం, వసతి సౌకర్యాలను ఏర్పాటు చేస్తారన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ 0863-2358071 నంబరులో సంప్రదించాలని సూచించారు.

WALK - IN INTERVIEWS

MAHAVEER FINANCE INDIA LTD., is looking for the Following Positions:

- SALES MANAGERS
- Sr.SALES EXECUTIVES
- SALES EXECUTIVES
- COLLECTION MANAGERS
- COLLECTION EXECUTIVES

For Used Commercial Vehicles, Construction Equipment & Cars.

LOCATIONS: Vijayawada, Bhavanipuram, Gudivada, Guntur, Bapatla, Narasaraopeta

Qalification & Exp: 10th & Inter for Sr.Sales Executives & Sales Executives, Minimum Degree For Managers.Min 2 years experience in NBFC for Sales Managers and collection manager positions Min.1 Year Experience in relevant field for Sales Executive and Sr.Sales Execurive,collection executive positions. Freshers also can apply as sales executive.

Interview: 24/11/2025, Monday, 9.30AM onwards

MAHAVEER FINANCE INDIA LTD.,
Above Bakers Inn,# 52-1/1-2A,Arka Plaza,Veternary Colony, Vijayawada-8.
WhatsApp: 8522082223, tvrsarama@mahaveerfinance.com

రైతులు క్లస్టర్ విధానం అవలంబించాలి: కలెక్టర్

నరసరావుపేట వ్యవసాయం: జిల్లాలో రైతులు ప్రాంతాలను బట్టి క్లస్టర్ విధానంలో పంటలు సాగు చేయడం ద్వారా లాభాలు ఆర్జించవచ్చని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో ఎఫ్‌పీవో రైతులకు మునగ విత్తనాలు పంపిణీ చేశారు. అనంతరం వారిని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఒక పంట ఉత్పత్తి నుంచి ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ వరకు అన్నీ ఒకే ప్రాంతంలో అందుబాటులో ఉండటంతో రైతులు, వ్యాపారులకు అనుకూలంగా ఉంటుందన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులు లేకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తే దీర్ఘకాలంలో మెరుగైన లాభాలు దక్కుతాయన్నారు. ఎఫ్‌పీవో రైతులకు మునగ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకునేందుకు భూమి, రాయితీతో రుణాలు అందిస్తామన్నారు. విత్తనాల పంపిణీతో సరిపెట్టకూడదని, పది కాలాల పాటు రైతులకు ఆదాయాన్నిచ్చే వనరుగా మునగ సాగును అభివృద్ధి చేసేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జేసీ సూరజ్ ధనుంజయ్, జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు, డీఆర్వో మురళి, వెలుగు పీడీ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

మునగ విత్తనాలు అందజేస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, జేసీ, డీఏవో, పీడీ తదితరులు

సాగర్ నీటిమట్టం 584.20 అడుగులు

విజయపురిసౌత్: సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం రాత్రి 8 గంటలకు 584.20 అడుగులకు చేరింది. ఇది 295.1270 టీఎంసీలకు సమానం. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 36,765 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. సాగర్ ప్రధాన జలవిద్యుత్తు కేంద్రానికి 21193, సాగర్ కుడి కాలువకు 9,500, ఎడమ కాలువకు 3972 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

EENADU PROPERTY SHOW 2025

Expert Advice
Exclusive Properties

29th - 30th November-2025 Saturday - Sunday
Timing: 10am - 8pm

ప్రముఖ బిల్డర్లు, రియల్టర్లు, ఫర్నిచర్, ఇంటీరియర్ డెకొరేటర్స్, బిల్డింగ్ మెటీరియల్, సోలార్ మరియు రుణ సౌకర్యం కల్పించే బ్యాంకర్లు మరియు ఫైనాన్స్ సంస్థలు ఒకే వేదికపై.. ఈనాడు ప్రాపర్టీ ఎక్స్‌పోకి విచ్చేయండి.

Title Sponsor: SUNSIRI PROJECTS PVT. LTD. • VIJAYAWADA • AMARAVATI • GUNTUR

Powered by Sponsor: Harivillu Promoters & Developers Pvt. Ltd.
Diamond Sponsor: HOMELAND Home Land Avenue (P).Ltd
Gold Sponsor: VRR constructions
Silver Sponsor: CHATURBHUJA PROPERTIES & INFRA

ప్రవేశం ఉచితం
స్థలం: A. కన్వెన్షన్ సెంటర్, బందర్‌రోడ్, విజయవాడ
సమయం: ఉ. 10 గంటల నుండి సా. 8 గంటల వరకు

స్టాల్స్ బుకింగ్ కొరకు సంప్రదించండి
80080 03297, 74168 34488

TV Pratner: ETV | Digital Pratner: ETV | ఈనాడు.net | Radio Pratner: 91.9 FM Vijayawada

చిట్టిమల్లు.. సివంగిడేగ

❖ పల్నాటి పౌరుషాన్ని కళ్లకు కట్టిన కోడి పుంజుల పోరు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: పల్నాటి యుద్ధానికి దారితీసిన చిట్టుమల్లు-సివంగిడేగల (కోళ్ల) పోరు శనివారం రసవత్తరంగా సాగింది. పల్నాటి పౌరసాన్ని చాటేలా ఆచారవంతులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. వీర్లదేవాలయ ప్రాంగణంలో గరిడి ఏర్పాటు చేసి కోడిపోరు ఘట్టాన్ని భక్తుల మధ్య నిర్వహించారు. బ్రహ్మన్నగా పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ పోరుకు సిద్ధపడగా ఆయనకు తోడుగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, సినీనిర్మాత బండ్ల గణేష్, ప్రముఖ వ్యాపారవేత్త కర్నాటి వెంకటేశ్వర్లు మాచర్ల రాజ్యం యతరపున పాల్గొన్నారు. నాగమ్మగా ఆచారవంతుడు వేషధారణలో కోడిపోరుకు రాగా వున్నం నాగమల్లేశ్వరరావు, కేశవరెడ్డిలు గురజాల రాజ్యం తరపున కోడిపోరులో పాల్గొన్నారు. ఈనేపథ్యంలో మూడు దఫాలుగా నిర్వహించిన కోడిపోరులో రెండు పర్యాయాలు బ్రహ్మన్న కోడి చిట్టిమల్లు గెలవగా, మూడో పందెంలో నాగమ్మ కోడి గెలిచినట్లు చూపారు. నాడు జరిగిన ఘటనను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు.

కోడిపోరులో పాల్గొన్న పీఠాధిపతి, ఎంపీ, ఎమ్మెల్యే, శ్రీధర్

అలరించిన కత్తి సేవలు

గోవిందా.. గోవిందా అంటూ ఆచారవంతులు వీరావేశంతో కొణతాల ముందు చేసిన కత్తి సేవ భక్తులను గగుర్పాటుకు గురి చేసింది. కత్తులను తమ ఒంటిపై మోదుకుంటూ వీరావేశంతో సేవ చేసి వీరులకు నివాళులర్పించారు. కొణతాలకు నాగులేరు గంగధారి మడుగులో పవిత్రస్నానాలు చేయించి వీరగంధం పూసి ప్రత్యేకంగా అలంకరించారు. చెన్నకేశవస్వామి, అంకాళమ్మ దేవాలయాల్లో శంఖుతీర్థాలు తీసుకొని బ్రహ్మన్న విగ్రహం వద్ద ఆచారం నిర్వహించి తోటబజారులో నామతీర్థమండపం చేరారు. మహిళలు హారతులు పట్టారు. గ్రామోత్సవం పీఠాధిపతి ఇల్లు చేరగా అక్కడ రహదారిపై ఆచారవంతులు చేసిన కత్తిసేవ భక్తులను అలరించింది.

ఎంపీ, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

వీరుల తిరుణాళ్లకు వచ్చిన నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, తెదేపా పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ వీర్లదేవాలయం, చెన్నకేశవస్వామి, అంకాళమ్మ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోడిపోరును తిలకించారు. అతిథులకు పీఠం నిర్వాహకుడు విజయ్ దుశ్శాలువలు కప్పి సన్మానించారు. వారు మాట్లాడుతూ ఆరాధనలు పల్నాడు చరిత్ర పరాక్రమాన్ని చాటాయన్నారు. ఈమట్టి రుణం తీర్చుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తామని చెప్పారు.

(c) eenadu

ప్రతి ఊరికో బ్యాంకు

ఐపీపీబీతో సేవలు చేరువ

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే

తపాలా శాఖ ఊరికో బ్యాంకు ఏర్పాటుకు రంగం సిద్ధం చేసింది. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు (ఐపీపీబీ) ద్వారా పట్టణ, గ్రామీణ ప్రజలకు తపాలా బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. పట్టణంలోని ప్రధాన తపాలా కార్యాలయాలు, గ్రామాల్లోని సబ్, బ్రాంచి పోస్టాఫీసుల్లో బ్యాంకు తరహా సేవలను అందిస్తున్నాయి.

ఖాతా నుంచి నగదు తీసుకునేందుకు వేచి ఉన్న వినియోగదారులు

అందరికీ ఖాతా ఉండేలా...

❖ ప్రతి ఒక్కరూ తమ సమీపంలోని తపాలా కార్యాలయానికి ఆధార్ కార్డు, సెల్‌ఫోన్ తీసుకెళ్లి రూ.250 చెల్లిస్తే ఖాతా తెరిచి క్యూఆర్ కోడ్‌తో కార్డు ఇస్తారు.
❖ అవసరమైనప్పుడు తపాలా కార్యాలయాల్లో ఈ కార్డును వినియోగించి నగదు లావాదేవీలు చేసుకోవచ్చు.
❖ సెల్‌ఫోన్‌లో ఐపీపీబీ యాప్‌లో ఖాతా నంబరు, కస్టమర్ ఐడీ, ఫోన్ నంబరు, 4 అంకెల పిన్ నమోదు చేసి మొబైల్ బ్యాంకింగ్ సేవలను పొందవచ్చు.

సేవలు ఇలా... ❖ ఐపీపీబీ అనేది తపాలా శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వ యాజమాన్య పేమెంట్ బ్యాంకు. ఈ ఖాతాలో ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం యొక్క నగదు జమ అయ్యే అవకాశం ఉంది. ❖ తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, వాహనమిత్ర వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, డిజిటల్ ఆర్థిక సేవలను సులభంగా వినియోగించుకోవచ్చు. ఖాతాలో నగదు జమ, విత్‌డ్రా చేసుకోవచ్చు. ❖ హెడ్ పోస్టాఫీసు, సబ్ పోస్టాఫీసుల్లో రోజుకు రూ.2 లక్షలు, తపాలా కార్యాలయాల్లో రూ.25 వేలు వరకు లావాదేవీలు చేసుకోవచ్చు. ❖ ఐపీపీబీ ఖాతాను పోస్టాఫీస్ సేవింగ్స్ ఖాతాకు అనుసంధానం చేసుకుంటే ఆర్‌డీ, సుకన్య సమృద్ధి యోజన వంటి ఖాతాల చెల్లింపులు ఇంటి వద్ద నుంచే చేయవచ్చు. నగదు లావాదేవీలకు మాత్రమే సమీపంలోని తపాలా కార్యాలయానికి వెళ్లాలి. ❖ విద్యుత్తు, గ్యాస్, మొబైల్ రీఛార్జి, ఇన్సూరెన్స్ ప్రీమియం, డీటీహెచ్ వంటి బిల్లులు చెల్లించుకోవచ్చు.

నరసరావుపేట డివిజన్ పరిధిలో..

ప్రధాన తపాలా కార్యాలయాలు	02
బ్రాంచి కార్యాలయాలు	449
ఐపీపీబీ ఖాతాలు	4.20 లక్షలకు పైగా..

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

ఆధార్ కార్డు, వేలిముద్రతో ఐపీపీబీ ఖాతా పొందవచ్చు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల నగదు తీసుకోవడానికి ఈ ఖాతా ఉపయోగపడుతుంది. వినియోగదారులంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నరసరావుపేట డివిజన్ తపాలా కార్యాలయం ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ యలమందయ్య తెలిపారు.

అమరేశ్వర ఆలయ ఆదాయం రూ.1.57 కోట్లు

కానుకలు లెక్కిస్తున్న భక్తులు, సిబ్బంది

అమరావతి, న్యూస్‌టుడే : పంచారామ క్షేత్రమైన అమరావతి అమరేశ్వరాలయానికి కార్తికమాసం సందర్భంగా రూ. 1,57,82,956 ఆదాయం చేకూరింది. శనివారం ఆలయంలో హుండీలను తెరిచి లెక్కించారు. అనంతరం ఆదాయ వివరాలను ఈవో రేఖ తెలియజేశారు. ప్రత్యేక దర్శనం ద్వారా రూ. 46,86,050, అభిషేకాలు రూ. 14,91,900 కార్తికమాస పరోక్ష నిత్యాభిషేకాలు రూ. 13,95,000, లడ్డూ ప్రసాదం రూ. 20,40,495, అన్నదాన విరాళాలు రూ. 6,37,384, లక్షబిల్వార్చన ద్వారా రూ. 3,02,900, విరాళాలు, ఇతర సేవల ద్వారా రూ. 1,95,425, హుండీల ద్వారా రూ. 50,33,802 ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. హుండీల లెక్కింపులో ధర్మకర్తల మండలి సభ్యులు వీరబాబు, శివశంకర్, వెంకట్రావు, నాగేశ్వరశర్మ, జ్వాలా, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
కాపు/ నాయుడు/ తెలగ కుల వధూవరులకు సువర్ణావకాశం
నేడు కాపు/ నాయుడు/ తెలగ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి కాపు/ నాయుడు/ తెలగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (23 నవంబరు 2025) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.
మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

జిల్లా వ్యాప్తంగా సత్యసాయి జయంత్యుత్సవాలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో భగవాన్ సత్యసాయి శత జయంత్యుత్సవాలు నిర్వహించాలని కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. రాష్ట్ర పండగగా కార్యక్రమాన్ని జరపాలన్నారు. జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సచివాలయ కార్యదర్శులు తమ పరిధిలోని కార్యాలయాల్లో చేపట్టే కార్యక్రమాల్లో పాల్గొనాలని పేర్కొన్నారు.

పీజీఆర్ఎస్‌కు 11 అర్జీలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక పీజీఆర్ఎస్ శనివారం నిర్వహించారు. కలెక్టర్ కృతికా శుక్లా, అధికారులు అర్జీలను స్వీకరించారు. 11 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వాటిని సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కల్యాణం

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన జనసేన పార్టీ నాయకుడు కల్యాణం శివ శ్రీనివాసరావును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన జనసేన స్థాపించిన నాటి నుంచి పార్టీకి సేవలు అందిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రోగ్రామ్స్ కమిటీ ఛైర్మన్‌గా ప్రస్తుతం ఆయన పనిచేస్తున్నారు. పార్టీ అధినేతకు అత్యంత సన్నిహితుడిగా పేరుంది.

వీరుల ఆరాధన ఆదర్శనీయం

చెన్నకేశవస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న జడ్జిలు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: పల్నాటి వీరుల తిరునాళ్ల వేడుకలను పురస్కరించుకొని గురజాల కోర్టు 10వ అదనపు జిల్లా జడ్జి ప్రియదర్శిని దంపతులు, సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు కారంపూడిలోని చెన్నకేశవస్వామి, అంకాళమ్మ దేవాలయాల్లో శనివారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్జి ప్రియదర్శిని మాట్లాడుతూ పల్నాటి చరిత్ర తననెంతో ఆకర్షించిందని, 12వ శతాబ్దంలోనే సమాజంలోని కులమత వైషమ్యాలను రూపు మాపుతూ చాపకూడు సహపంక్తి భోజనాల పేరుతో అన్ని వర్గాలను ఏకం చేయటం, దాన్ని ఇప్పటికీ కొనసాగించటం అభినందనీయమన్నారు. జడ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ 50 ఏళ్ల కాల వ్యవధిలో కరిగిపోయిన పల్నాడు చరిత్రను తెలిపే వీరుల ఆరాధనలు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఆలయాలకు వచ్చిన జడ్జీలకు అర్చకులు తీర్థప్రసాదాలు అందించి దుశ్శాలువలతో సత్కరించారు.

ఉత్సాహంగా ఎడ్ల బలప్రదర్శన

పోటీల్లో బండ లాగుతున్న ఎడ్లు

మాచర్ల (కారంపూడి): పల్నాటి వీరుల తిరునాళ్లను పురస్కరించుకొని రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఎడ్లపోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. శనివారం 2 పళ్ల విభాగంలో పోటీలు జరగ్గా దాచేపల్లి మండలం, కేసానుపల్లెకు చెందిన నెల్లూరి రామకోటయ్య ఎడ్లు విజేతగా నిలిచాయి. ముప్పాళ్ల మండలం, మాదల గ్రామానికి చెందిన పొన్నబోయిన విష్ణుభరత్‌యాదవ్ ఎడ్లు ద్వితీయ, సంతమాగులూరు, యర్రబాలెం గ్రామాలకు చెందిన వజ్రాల తేజశ్వీరెడ్డి, వెంకటగిరి హేమలతల ఎడ్లు తృతీయ స్థానం సాధించాయి.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

★ నేటి నుంచి ఎమ్మెల్యే ప్రవీణ్ గ్రామాల పర్యటన

బ్రోచర్‌ను ఆవిష్కరిసున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తదితరులు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: ప్రజాసేవే లక్ష్యంగా ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకుని తక్షణమే పరిష్కరించేందుకు పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్ అడుగులు వేయనున్నారు. 'ప్రజల వద్దకే ప్రవీణ్' పేరుతో 100రోజులపాటు వంద గ్రామాల్లో పర్యటనకు ఆదివారం శ్రీకారం చుట్టనున్నారు. ఈపర్యటనలో నియోజకవర్గంలోని పులిచింతల, తండా గ్రామాల నిర్వాసితుల సమస్యల పరిష్కారం, అమరావతి-బెల్లంకొండ రెండు వరుసల రోడ్డు నిర్మాణ పనుల వేగవంతం, అధిక వర్షాలకు పొంగుతున్న వాగులు, వంకలకు శాశ్వత పరిష్కారం, మండల కేంద్రాలను అనుసంధానం చేస్తూ రహదారుల రూపకల్పన, రవాణా సౌకర్యం, ఆధునిక వ్యవసాయం వైపు రైతును మరల్చేలా అడుగులు, యువతకు ఉద్యోగ అవకాశాలకు పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయనున్నారు.

ఎర్రబాలెంలో శ్రీకారం..

క్రోసూరు మండలం ఎర్రబాలెంలో తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు పర్యటించి గ్రామంలోని పారిశుద్ధ్యం, తాగు, సాగు నీరు, మురుగు పారుదల వ్యవస్థ, విద్యుత్తు, ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు, ప్రభుత్వ కార్యాలయాల సందర్శన, ప్రజలకు అందుతున్న సేవలు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్న తీరు, అధికారుల పనితీరు, యువత, రైతు, కూలీలు ఉపాధి అవకాశాలపై క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి సమస్యలకు పరిష్కార మార్గాలు చూపనున్నారు. పలు అభివృద్ధి పనలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సావాలు చేయనున్నారు. పార్టీ కార్యకర్తలతో సమావేశమై కార్యకర్తల మధ్య ఉన్న సమస్యలు పరిష్కరించటం, వారిని సమన్వయం చేయటం, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు గ్రామాభివృద్ధికి ప్రణాళికను రూపొందించనున్నారు.

రాష్ట్రంలో తొలిసారిగా కార్యక్రమం..

పట్టాభిపురం: రాష్ట్రంలో ఇప్పటివరకు ఎవరూ నిర్వహించని విధంగా ప్రప్రథమంగా 100 రోజులపాటు వంద గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుని తక్షణమే పరిష్కరించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వెల్లడించారు. గుంటూరులోని క్యాంప్ కార్యాలయంలో ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లను ఆయన తెదేపా నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ తనకు వచ్చిన ఈ ఆలోచనను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకువెళ్లానన్నారు. వారి సూచనలకు అనుగుణంగా ఈ కార్యక్రమానికి ఆదివారం మధ్యాహ్నం క్రోసూరు మండలం ఎర్రబాలెం నుంచి శ్రీకారం చుడుతున్నామన్నారు.

28 నుంచి అంతర కళాశాలల మహిళల క్రీడా పోటీలు

ఈపూరు, న్యూస్‌టుడే: మండలంలో ముప్పాళ్ల ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ఆధ్వర్యంలో అంతర కళాశాలల స్థాయిలో మహిళలకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు తెలిపారు. ఈ మేరకు కళాశాలలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన క్రీడల షెడ్యూల్ వివరించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈనెల 28, 29 తేదీల్లో అంతర కళాశాల మహిళల బాస్కెట్‌బాల్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ పోటీల్లో సుమారు 20 కళాశాలల నుంచి జట్లు వస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జట్టుకు ఎంపిక చేసి డిసెంబరు 29 నుంచి వచ్చే ఏడాది జనవరి 2వరకు బెంగళూరులో జరిగే దక్షిణ మండలం అంతర విశ్వవిద్యాలయాల పోటీలకు పంపనున్నట్లు శేషగిరిరావు తెలిపారు. ఇంతేకాక ఈనెల 29న అంతర కళాశాలల మహిళల నెట్‌బాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని, ఇందులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జట్టుకు ఎంపిక చేసి, 2026 ఫిబ్రవరి 26న మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాలయంలో జరిగే ఆలిండియా మహిళల నెట్‌బాల్ పోటీలకు పంపనున్నట్లు వివరించారు. 2014లో ముప్పాళ్లలో ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు 175మంది కళాశాల విద్యార్థులు ఆలిండియా విశ్వవిద్యాలయాల క్రీడా పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో తమ కళాశాల విద్యార్థులు 75మంది వ్యాయామోపాధ్యాయులుగా ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. సమావేశంలో కళాశాల డైరెక్టరు దరువూరి శ్రావ్య, ప్రిన్సిపల్ చుండు వెంకటరావు పాల్గొన్నారు.

పశువైద్యశాలలో సీఈవో తనిఖీ

హారతి అందుకుంటున్న సీఈవో శ్రీనివాసరావు

దుర్గి, న్యూస్‌టుడే: అడిగొప్పల శ్రీనిదానంపాటి అమ్మవారిని శనివారం ఏపీ పశుగణన శాఖ కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. అమ్మవారి చరిత్రను ఆలయ అర్చకులను అడిగి తెలుసుకున్నారు. అర్చకులు వేద మంత్రాల నడుమ ఆయనను శాలువాలతో సత్కరించి ఆశీర్వదించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న గోశాలలో ఆవుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని పలు సూచనలు ఇచ్చారు. అంతకు ముందు ఆయన దుర్గి పశువైద్యశాలలో రికార్డులు తనిఖీ చేశారు. మండలంలోని పశువుల వివరాలను వైద్యులు దైద దిలీప్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది అందిస్తున్న సేవలపై పశు యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు, పశువైద్యులు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.2 లక్షల సాయం

ఆర్థికసాయం అందుకున్న కమిటీ సభ్యులు

విజయపురి సౌత్: మాచర్ల మండలం చింతలతండాలోని జమ్మిగడ్డ తండా వద్ద వేంచేసిన మహాలక్ష్మమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి రూ.2 లక్షల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట ప్రకారం ఆలయ అభివృద్ధికి రూ.2 లక్షలు సాయం చేయడంతో ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 24 నుంచి 26 వరకు మహాలక్ష్మమ్మ అమ్మవారి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి పాల్గొననున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

బాలల విద్యపై శ్రద్ధ తీసుకోవాలి

తల్లులకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు పద్మ

అచ్చంపేట, న్యూస్‌టుడే: బాల దశలో పిల్లల విద్యపై తల్లులు శ్రద్ధ తీసుకోవాలని, తమ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు పద్మ అన్నారు. శనివారం ఆమె మండలంలోని చిగురుపాడు అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులకు అవగాహన కల్పించారు. పూర్వప్రాథమిక విద్య గురించి వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్త, తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

కంప్యూటర్ల అందజేత

జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతిగృహాలకు ఇన్ఫోసిస్ సంస్థ అందజేసిన కంప్యూటర్లను కలెక్టర్ కృతికా శుక్లా శనివారం పంపిణీ చేశారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు. జేసీ సూరజ్ గనోరే, సంక్షేమశాఖ అధికారులు ఉన్నారు.

- న్యూస్‌టుడే, నరసరావుపేట అర్బన్

బాధ్యులపై చర్యలకు సిద్ధం

ఈనాడు కథనానికి స్పందన

అమరావతి, న్యూస్‌టుడే : డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనం పథకానికి కోడిగుడ్ల సరఫరాలో నిబంధనలకు పాతరేయడంపై ఈనాడులో వచ్చిన వరుస కథనాలకు జిల్లా ఉన్నతాధికారులు స్పందించారు. బాధ్యులపై చర్యలు తీసుకునేలా రంగంలోకి దిగారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిపై మండల విద్యాశాఖాధికారుల నుంచి వివరాలు తెప్పించుకున్నారు. గుడ్లు సరఫరా చేస్తున్న బాధ్యులకు నోటీసులు జారీ చేశామని, వారి నుంచి వివరణ తీసుకుంటామని డీఈవో చంద్రకళ తెలిపారు. మరోసారి ఇటువంటి సంఘటనలు జరగకుండా బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

మానవత్వం పరిమళించి.. కన్నపేగును అక్కునచేర్చి

మంజునాథ్‌తో కుటుంబ సభ్యులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: మానవత్వం పరిమళించి కన్నపేగును తల్లిదండ్రుల అక్కున చేర్చింది. కర్ణాటక రాష్ట్రానికి చెందిన యువకుడు మంజునాథ్‌కు మతిస్థిమితం లేదు. ఐదు నెలల క్రితం అతడు ఇంటి నుంచి వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ రెండ్రోజుల క్రితం సత్తెనపల్లి రైల్వేస్టేషన్‌కు చేరుకున్నాడు. ఆటోడ్రైవర్లు గమనించి జ్యోతి ఫౌండేషన్ నిర్వాహకురాలు వలేటి కుమారికి సమాచారం అందజేశారు. ఆమె మంజునాథ్‌ను ఆశ్రమానికి తీసుకెళ్లి సపర్యలు చేశారు. అతని చేతిపై ఉన్న ఫోన్ నంబరుకు వీడియో కాల్‌చేసి మాట్లాడటంతో మంజునాథ్‌ను అతడి తల్లి అన్నపూర్ణ గుర్తు పట్టారు. అతడు తన కుమారుడని, ఆచూకీ కోసం తిరుగుతున్నామని చెప్పారు. శనివారం పట్టణానికి అన్నపూర్ణ కుటుంబీకులు చేరుకుని మంజునాథ్‌ను తమవెంట తీసుకెళ్లారు. ఈసందర్భంగా సేవాసంస్థ నిర్వాహకురాలికి కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు డైరెక్టర్ పోతుగంటి రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

వినుకొండ సీహెచ్‌సీ సూపరింటెండెంట్‌గా డాక్టర్ దయానిధి

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వినుకొండ సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్‌గా డాక్టర్ దయానిధిని నియమించినట్లు పల్నాడు జిల్లా డీసీహెచ్‌ఎస్ ప్రసూన తెలిపారు. ఈపూరు వైద్యశాలలో సేవలందిస్తున్న డా.దయానిధిని డిప్యుటేషన్‌పై వినుకొండకు బదిలీ చేశారు. ఆయన శనివారం బాధ్యతలు స్వీకరించారు. వైద్యశాలలో పని చేసే నలుగురు మహిళా వైద్యులు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో వారి స్థానంలో ఈనెల 6న ఈపూరు నుంచి అబ్దుల్ రజాక్, నరసరావుపేట నుండి రాజశేఖర్, సౌజన్య, సత్తెనపల్లి నుంచి నవ్యను తాత్కాలికంగా సేవలందించేందుకు కేటాయించారు. 15 రోజులు పూర్తి కావడంతో తిరిగి వారి స్థానాలకు వెళ్లాలని ఆదేశాలు ఇచ్చారు. వారి స్థానంలో శ్రీరమ్య, కల్యాణి (నరసరావుపేట), భార్గవి, సౌజన్య, అంజని (చిలకలూరిపేట), శ్రీనివాస్ (సత్తెనపల్లి)ని వినుకొండ వైద్యశాలకు కేటాయించారు. వీరు సోమవారం బాధ్యతలు స్వీకరిస్తారని వివరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

రెంటచింతల: గోలి సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రంలోని హాలియాకు చెందిన కాటోజి పరిపూర్ణాచారి(35) మృతి చెందాడు. గురజాల మండలం గొట్టిముక్కలలో అనారోగ్యంతో బాధపడుతున్న బావ గోవిందాచారిని పరామర్శించి తిరుగు ప్రయాణమయ్యాడు. సోదరుడు శ్రీనివాసాచారితో కలిసి ద్విచక్రవాహనంపై సత్రశాల టెయిల్‌పాండ్ మీదుగా వెళుతుండగా ఎదురుగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీ కొంది. పరిపూర్ణాచారి కింద పడ్డాడు. తలకు గాయం కావటంతో అక్కడికక్కడే చనిపోయాడు. ముగ్గురికి గాయాలయ్యాయి. గాయపడ్డవారిని జెన్‌కో అంబులెన్స్‌లో మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట పంపారు. ఎస్సై నాగార్జున కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణ పత్తి.. పిడుగురాళ్లలో విక్రయం

చెక్‌పోస్టులో నిఘా కొరవడిందని రైతుల ఆవేదన

తెలంగాణ నుంచి వచ్చిన పత్తిలోడు లారీ

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: తెలంగాణ రైతుల నుంచి పత్తి తీసుకొచ్చి ఆంధ్రప్రదేశ్‌లో విక్రయిస్తున్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాల్లో తెలంగాణ నుంచి వాహనాల్లో పత్తి తీసుకొచ్చి విక్రయాలు చేస్తున్నారు. పిడుగురాళ్ల పట్టణంలోని అమరలింగేశ్వర ఎంటర్ ప్రైజస్ జిన్నింగ్ మిల్లు, బ్రాహ్మణపల్లిలో శ్రీలక్ష్మీ గణపతి జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాలను ఈనెల 10న జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రారంభించారు. స్థానికంగా పండించిన పత్తిని కొనుగోలు కేంద్రాల్లో రైతులు అమ్ముకోవాలి. అయితే వ్యాపారులు తెలంగాణ రాష్ట్రంలోని సూర్యాపేట, ఖమ్మం ప్రాంతాల్లో తక్కువ ధరకు కొనుగోలు చేసి లారీ, మిని వ్యానుల్లో వేసుకొని పిడుగురాళ్లలో కేంద్రాలకు తరలిస్తున్నారు. నియోజకవర్గంలోని రైతుల పాసుపుస్తకాలు, బ్యాంకు ఖాతాలు తీసుకొని వారి పేరున విక్రయాలు చేస్తున్నారు. దీనివల్ల తాము నష్టపోతామని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర సరిహద్దులో చెక్‌పోస్టులు లేకపోవటంతోనే అక్కడి పత్తిని వ్యాపారులు తెచ్చి ఇక్కడ విక్రయిస్తున్నారని రైతులు వాపోతున్నారు.

హత్య కేసులో నలుగురి అరెస్టు

నిందితుల్లో ఇద్దరు బాలురు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట): వినుకొండలో యువకుడి హత్య చేసిన కేసులో నలుగురిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ హనుమంతరావు తెలిపారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈపూరు మండలం అంగలూరుకు చెందిన అచ్చుకట్ల రాంబాబు (22)కు చిన్నతనంలోనే తల్లిదండ్రులు మృతి చెందారు. ఏడాదిగా వినుకొండ ఓబయ్య కాలనీ మొదటి లైన్‌లో ధనలక్ష్మి అనే మహిళ వద్ద ఉంటూ చిన్న పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 10న పల్లె మరియబాబు అనే వ్యక్తి మద్యం తాగి ఓబయ్య కాలనీలో ఓ చోట నిలుచున్నాడు. అటుగా వెళ్తున్న రాంబాబు తనను చూసి ఉమ్మి వేశాడని ఆరోపిస్తూ అతనిపై దాడి చేశాడు. దీంతో రాంబాబు తిరగబడ్డాడు. ఈ విషయాన్ని భవాని అనే మహిళ మరియబాబు కుమారులు వినయ్, ఇద్దరు బాలురు, అతని బంధువులు మరో ఇద్దరు బాలురకు సమాచారం ఇచ్చింది. వెంటనే అక్కడకు చేరుకున్న వాళ్లు రాంబాబుపై కాళ్లు, చేతులు, రాళ్లతో విచక్షణ రహితంగా దాడి చేశారు. వినయ్ తన చేతికున్న కడియంతో పొట్టలో బలంగా కొట్టడంతో స్పృహ కోల్పోయిన రాంబాబు చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు నమోదు చేసిన వినుకొండ పోలీసులు శనివారం మరియబాబు, వినయ్, ఇద్దరు బాలురను అరెస్టు చేశారు. బాలురను జువెనైల్ హోంకు తరలించారు. మరో ముగ్గురు (మహిళ, మరో ఇద్దరు బాలురు) పరారీలో ఉన్నారని త్వరలోనే వారిని అరెస్టు చేస్తామని డీఎస్పీ తెలిపారు. ఆయన వెంట వినుకొండ సీఐ ప్రభాకర్ ఉన్నారు.

పోలీసు స్టేషన్‌లో దొంగలుపడ్డారు..!

జంట హత్యల కేసులో నిందితుల వాహనం టైర్లు మాయం

పోలీస్‌స్టేషన్‌లో స్కార్పియో వాహనం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మండలంలో సంచలనం సృష్టించిన జంటహత్యల కేసులో నిందితులు ఉపయోగించిన స్కార్పియో వాహనం టైర్లు పోలీసుస్టేషన్‌లో మాయమయ్యాయి. ఐదునెలల క్రితం మండలంలోని గుండ్లపాడుకి చెందిన ఇద్దరు తెదేపా కార్యకర్తలు మాచర్లనుంచి గుండ్లపాడు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా, అదే గ్రామానికి చెందిన మరికొంత మంది స్కార్పియో వాహనంతో ఢీకొట్టి హత్యచేశారు. ఆ హత్యకేసులో నిందితులు వాడిన కీలకమైన స్కార్పియో వాహనాన్ని పోలీసులు వెల్దుర్తి స్టేషన్‌కి తరలించారు. ఇటీవల ఆవాహనం టైర్లు మాయమవడం చర్చనీయాంశమైంది. ఈ పనిచేసింది ఇంటి దొంగల పనేనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు విచారిస్తే స్టేషన్‌లో ఇంటిదొంగల వ్యవహారం బయటపడుతుంది.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
# హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

బ్రాయిలర్ ధరలు

(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 108, రిటైల్ ధర - 135, చికెన్ విత్‌స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్ - 223.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -103 రిటైల్ ధర 130 చికెన్ విత్ స్కిన్ - 189, చికెన్ స్కిన్‌లెస్ - 215.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 117, 124, 136 చికెన్ విత్ స్కిన్ - 222 చికెన్ స్కిన్‌లెస్ - 232.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 660 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.102/-.

ఒక వారంలో డెంటల్ ఇంప్లాంట్స్ తో మీ చిరు నవ్వును మెరుగు పరుచుకోండి

Elegance Restored. Confidence Redefined.
A Confydentz Smile - Timeless and True.

డా॥ రంజిత్ కుమార్ పెరవలి
MDS; ORAL & Maxillofacial surgeon
Fellow of International Congress of oral Implantology
Masters & Teacher in International Implant foundation
కాన్ఫిడెంట్జ్ డెంటల్ & ఇంప్లాంట్స్ సెంటర్
విద్యానగర్ మెయిన్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు.
095422 76777

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

కాలువ కాదిది.. రోడ్డే

వినుకొండ వెన్నపూస కాలనీలోకి వెళ్లే రోడ్డులో గీతమ్స్ పాఠశాల ప్రహరీ పక్కన రోడ్డులో మురుగునీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. పాఠశాలకు వచ్చే విద్యార్థులతో పాటు వాహనచోదకులకు అవస్థలు తప్పడం లేదు. వర్షం వస్తే ఇది వాగును తలపిస్తోందని స్థానికులు వాపోతున్నారు. దీనిపై పురపాలక కమిషనర్ సుభాష్‌చంద్రబోస్‌ను సంప్రదించగా పరిశీలించి బాగు చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, వినుకొండ రూరల్

నిరుద్యోగులకు న్యాయం చేయండి

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్నా నిరుద్యోగుల సమస్యలు పట్టించుకోవడం లేదని ఏఐవైఎఫ్ చిలకలూరిపేట నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున్ విమర్శించారు. ఈ మేరకు సీపీఐ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ కొలువులు కనుమరుగయ్యే అవకాశం ఉందన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేశ్ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు లక్ష్మీపతి, నవీన్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలో బాబాపేట రెండోలైనులో డ్రెయినేజీలు శుభ్రం చేయడం లేదు. దోమల స్వైరవిహారం చేస్తున్నాయి. వ్యాధులు ప్రబలి ఇబ్బంది పడుతున్నాం. - **జరీనా** ✔ సిబ్బందిని పంపి డ్రెయినేజీలు శుభ్రం చేయిస్తాం. - **రమాదేవి, పారిశుద్ధ్య అధికారిణి** – న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట)

? పట్టణంలోని తూర్పుమాలపల్లిలో ప్రధాన రోడ్డులో పైపుల కోసం తవ్విన గుంతలకు మరమ్మతులు చేయలేదు. దీంతో వాహన రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - **రామకృష్ణ** ✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి రోడ్డు మరమ్మతులు చేయించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. - **మణికుమార్, అన్సర్, పురపాలక సంఘ ఏఈ** – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

? గ్రామంలోని ప్రధాన రోడ్డులో మురుగు కాలువ పూడికతో నిండింది. నీరు రోడ్డును ముంచెత్తుతోంది. - **గ్రామస్థులు, కొప్పుకొండ** ✔ఆ ప్రాంతాన్ని పరిశీలించి వెంటనే పూడిక తొలగించి మురుగునీరు పారేలా చూస్తాం. - **వెంకటకృష్ణ, పంచాయతీ కార్యదర్శి, కొప్పుకొండ** – న్యూస్‌టుడే, వినుకొండ రూరల్

కంకర రాళ్ల తొలగింపు

ఈనాడు కథనాలకు స్పందన

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: పట్టణంలో కొందరు భవన నిర్మాణదారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. కంకర, ఇసుక వంటి భవన నిర్మాణ సామగ్రిని రద్దీ రహదారుల్లో వదిలేస్తున్నారు. దీంతో పలువురు ద్విచక్రవాహన చోదకులు జారిపడి గాయాలపాలవుతున్నారు. దీనిపై ఈ నెల 15న 'ఈనాడు'లో 'జారిపడతారు.. జర భద్రం' శీర్షికన ప్రచురితమైన వార్తకు మున్సిపల్ ఏఈ జ్యోతి స్పందించారు. నరసరావుపేట శివుడి బొమ్మ సెంటర్ నుంచి బరంపేట వెళ్లే ప్రధాన మార్గంలో కంకర తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

గుంత పూడ్చారు.. నరసరావుపేట పట్టణం ప్రకాష్‌నగర్ నుండి ఆర్‌యూబీకి వెళ్లే దారిలో మంచినీటి పైపులైన్ మరమ్మతుల్లో భాగంగా గుంత తీసి సరిగా పూడ్చకుండా వదిలేశారు. దీంతో రాత్రి పూట తెలియక వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. 'వదిలేసి.. ప్రమాదాలకు దారిస్తే' శీర్షికన ప్రచురితం కాగా మున్సిపల్ ఏఈ జ్యోతి స్పందించారు. రాళ్లు సరిచేయించారు.

నీటి శుద్ధి కేంద్రం వద్ద తప్పిన ఇబ్బంది.. చిలకలూరిపేట పట్టణం: చిలకలూరిపేట 100 పడకల ఏరియా ఆసుపత్రి ఆవరణలో రోగులు, వారికి సహాయకులుగా వచ్చే వారికి అనువుగా నీటి శుద్ధికేంద్రం ఏర్పాటు చేశారు. అక్కడ నీరు పోయే మార్గం లేక గుంతల్లో చేరింది. దీంతో అక్కడకు వెళ్లే రోగులు నీరు తాగేందుకు అసౌకర్యంగా మారింది. ఈ సమస్యపై ఈనెల 17న 'నీటి నిలువ లేకుండా చూడరూ' శీర్షికన ప్రచురించిన వార్తకు సూపరింటెండెంట్ శ్రీనివాసరావు స్పందించి గుంతలు పూడ్చించారు. దీంతో రోగులు నీరు తాగేందుకు ఇబ్బందులు తొలగాయి.

హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్టు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట పట్టణం సత్తెనపల్లి రోడ్డులో నెల్లూరి ఆసుపత్రి పక్కన టీ దుకాణం నిర్వహిస్తున్న బరంపేటకు చెందిన మణికంఠ అనే వ్యక్తిపై అతనికి పరిచయం ఉన్న దుడ్డు సుబ్బారావు ఈనెల 20న కత్తితో దాడికి పాల్పడిన సంగతి విదితమే. ఈ కేసులో నిందితుడిని రెండో పట్టణ ఎస్సై ప్రియాంక శనివారం అరెస్టు చేశారు. అతన్ని కోర్టులో హాజరుపరిచామన్నారు.

నీళ్లు అమ్మి.. నిధులు మింగేసి..

❖ ఏడాదిన్నరగా ఆర్వోప్లాంటు మూత
❖ ఇస్సపాలెం ప్రజలకు నీటి కష్టాలు

ఇస్సపాలెం(నరసరావుపేట సెంట్రల్), న్యూస్‌టుడే

గత వైకాపా పాలనలో ఆ పార్టీ నేతల ధన దాహానికి మండలంలో ఇస్సపాలెం ప్రజలు కొన్ని నెలలుగా తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకెళితే.. 2014-19 మధ్య తెదేపా హయాంలో మండలంలోని ఇస్సపాలెంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేశారు. ఆ తరువాత వైకాపా అధికారంలోకి రావడంతో ఆ పార్టీ నేతలు ప్లాంటు నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. ప్లాంటు మరమ్మతుల పేరిట రూ.10 లక్షలు పంచాయతీ నిధులు ఖర్చు చేశారు. ఆర్వోప్లాంటు నీటిని ప్రజలకు విక్రయించగా నెలకు రూ.20వేలు పంచాయతీకి ఆదాయం వచ్చేది. మూడేళ్ల పాటు ఆ నగదును పంచాయతీకి జమ చేయకుండా నేతలు జేబుల్లో వేసుకున్నారని, కనీసం విద్యుత్తు బిల్లులు కూడా చెల్లించలేదని గ్రామస్థులు, పంచాయతీ కార్యాలయ సిబ్బంది బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఆ సమయంలో అప్పటి ఎంపీడీవో గ్రామ ప్రత్యేక అధికారిగా వ్యవహరించడం గమనార్హం.

రూ.3.50 లక్షల బిల్లు బకాయి..

పవర్ కట్ చేయడంతో మూత పడి నిరుపయోగంగా ఆర్వోప్లాంటు

ఆర్వోప్లాంటు నిర్వహణలో వచ్చిన నగదు పంచాయతీకి జమ చేయకపోవడం, విద్యుత్తు బిల్లు చెల్లించకపోవడంతో రూ.3.50లక్షల విద్యుత్తు బిల్లు బకాయి ఉంది. దీంతో విద్యుత్తు అధికారులు దాదాపు ఏడాదిన్నర క్రితం ప్లాంటుకు విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. దీంతో తమకు సంబంధం లేదని వైకాపా నేతలు చేతులెత్తేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1.60లక్షల బకాయి చెల్లించింది. మిగిలిన రూ.1.90లక్షల బకాయి చెల్లిస్తేనే విద్యుత్తు సరఫరా చేస్తామని అధికారులు చెబుతున్నారు.

చేతిపంపు నీరే ఆధారం..

గ్రామంలో 3975 మంది జనాభా నివసిస్తున్నారు. వీరికి పైప్ ట్యాంకు నుంచి తాగునీరు సరఫరా అయ్యేది. జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఏర్పాటు నిమిత్తం ట్యాంక్ నుంచి నీటి సరఫరా నిలిపివేశారు. విద్యుత్తు బిల్లు చెల్లించక ఆర్వోప్లాంటు మూతపడటంతో ప్రజలకు చేతిపంపుల నీరే ఆధారమైంది. వాడుకకు, తాగేందుకు నీరు లేక నెలల తరబడి అల్లాడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు.

త్వరలో చెల్లిస్తాం..

విద్యుత్తు బిల్లు బకాయి ఎంత ఉందో విచారించి వీలైనంత త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో కృష్ణకుమారి తెలిపారు. గతంలో ప్లాంటు నిర్వహణ చేపట్టిన వారు ఆ నగదును పంచాయతీకి చెల్లించారా? అని అడగ్గా ఆ విషయం అప్పటి అధికారులకే తెలియాలని, దానిపై విచారణ చేపడతానని చెప్పారు.

వినుకొండ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

వినుకొండ, న్యూస్‌టుడే: అయిదేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోకుండా అప్పుల ఊబిలోకి నెట్టిన వైకాపా నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో పట్టణంలో సుమారు రూ.60లక్షలతో చేపడుతున్న రోడ్ల మరమ్మతులను శనివారం ఆయన పట్టణంలోని కారంపూడి రోడ్డులో గుంతలకు కంకర పోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతల రహిత రహదారులుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, రానున్న రోజుల్లో అన్ని ప్రధాన రహదారులను పూర్తిగా నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

వంతెన ప్రారంభం.. పెరుమాళ్లపల్లె మేజర్ కాలువపై కొత్తపేటలో రూ.20లక్షలతో నిర్మించిన వంతెనను చీఫ్ విప్ జీవీ ప్రారంభించారు. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థతో పాటు రహదారులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో జీడీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్, ఆర్‌అండ్‌బీ ఏఈఈ నవ్య, ఐడీసీ డైరెక్టర్ పి.నాగేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్ షకీల, మాజీ కౌన్సిలర్లు పీవీ సురేష్, గంధం కోటేశ్వరరావు తెదేపా పట్టణ అధ్యక్షుడు బొంకూరి రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువ ఆక్రమణల పరిశీలన

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : పంట కాలువలను ఆక్రమించి గోడ నిర్మాణం చేశారని జలవనరుల శాఖకు ఫిర్యాదు అందడంతో ఆ మేరకు ఎన్నెస్పీ డీఈ ఉమాశంకర్, ఏఈ శ్రీనివాసరావు శనివారం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. 10-ఆర్ చిలకలూరిపేట మేజర్ కాలువ నుంచి వచ్చే క్యామైనర్ పరిధిలోని 5-ఏఆర్ బోదె కాలువను కొత్త బైపాస్ రహదారి, నరసరావుపేట రహదారి క్రాస్ వద్ద ఓ వ్యక్తి ఆక్రమించి గోడ నిర్మాణం చేపట్టారని ఫిర్యాదు అందిన నేపథ్యంలో అధికారులు పరిశీలించారు. కాలువను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గోడ నిర్మించిన సారంగ సతీష్‌తో మాట్లాడారు. దీనిపై సర్వే నిర్వహించి చర్య తీసుకోవాలని చిలకలూరిపేట రెవెన్యూ అధికారులకు డీఈ సూచించారు.

అర్ధంతరంగా వదిలేశారు!

గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించేందుకు గత వైకాపా ప్రభుత్వం ప్రతి సచివాలయం పరిధిలో హెల్త్ క్లినిక్ ఏర్పాటుకు నిర్ణయించింది. ఆర్భాటంగా ఈ నిర్మాణాలు ప్రారంభించినా, సకాలంలో బిల్లులు రాకపోవడంతో అర్ధంతరంగా నిలిచిపోయాయి. ఒక్కో భవనానికి రూ.24 లక్షలు చొప్పున 11 సచివాలయాలకు 11 కేంద్రాలు మంజూరయ్యాయి. కొత్తలూరు, పిచికలపాలెం, వేల్పూరు-1లో అసలు పనులు ప్రారంభించలేదు. శానంపూడిలో మాత్రం శ్లాబ్ వరకు పూర్తయింది. కొన్ని చోట్ల ఆ పార్టీ కార్యకర్తలే గుత్తేదారు అవతారమెత్తారు. కొన్నింటిని ప్రారంభించి బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులు నిలిపివేశారు. ప్రస్తుతం ఈ భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. ఈ విషయమై పంచాయతీరాజ్ ఎ.ఇ. మర్రి వెంకటేశ్వర్లును సంప్రదించగా కొత్తలూరు, పిచికలపాలెంలో ఆగిపోయిన హెల్త్ క్లినిక్ భవనాల పనులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. రైతు సేవా కేంద్రాల ప్రస్తుత పరిస్థితిపై నివేదిక అందచేశామని, నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. - **న్యూస్‌టుడే, శానంపూడి (శావల్యాపురం)**

మురుగు ముంచెత్తుతోంది

నరసరావుపేట ఎన్జీవో కాలనీలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. కాలువలు సక్రమంగా లేక మురుగు రోడ్లను ముంచెత్తుతోంది. దీంతో వాహన చోదకుల రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు. దోమలు వృద్ధి చెంది రోగాలు ప్రబలుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. దీనిపై పారిశుద్ధ్య అధికారి రామకోటయ్యను అడగ్గా ఉన్నతాధికారులకు నివేదించి కాలువల నిర్మాణాలకు చర్యలు చేపడతామన్నారు. - **న్యూస్‌టుడే, ఎన్జీవో కాలనీ (మల్లమ్మ సెంటర్, నరసరావుపేట)**

దేశసేవలో భాగస్వాములు కావాలి

గౌరవ వందనం స్వీకరిస్తున్న లెఫ్టినెంట్ కల్నల్ పరమార్

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: యువత, విద్యార్థులు ఎన్‌సీసీలో చేరి దేశసేవలో భాగస్వాములు కావాలని 23వ ఆంధ్రా బెటాలియన్ పరిపాలన అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఎన్ఎస్.పరమార్ అన్నారు. ఎస్ఎస్ఎన్ కళాశాలలో శనివారం ఎన్‌సీసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎన్‌సీసీ క్యాడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. యువతలో క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించేందుకు ఎన్‌సీసీ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సైనిక బలగాల్లో చేరాలన్నారు. కళాశాల కార్యదర్శి నాగసరపు సుబ్బరాయగుప్తా, ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సుధీర్, ఎన్‌సీసీ అధికారి బీఎస్ ఆర్కేరాజు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

చిలకలూరిపేట పట్టణానికి చెందిన భీమా శ్రీలక్ష్మి W/o శ్రీనివాసరావు గారికి సంబంధించిన ఒరిజినల్ పొలం దస్తావేజు నెం: 1307/2014. చిలకలూరిపేట నుండి యడవల్లి గ్రామంలో టూవీలర్ మీద వెళుతుండగా దారిలో పోయినవి. దొరికినవారు ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియపరచగలరు.

83098 46664

కనుల పండువగా అయ్యప్ప నగరోత్సవం

చిలకలూరిపేట గ్రామీణ: చినపసుమర్రు పరిధిలో జాతీయ రహదారి పక్కన ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో మండల మహోత్సవంలో భాగంగా శనివారం నగరోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఆలయం వద్ద ప్రారంభమైన నగరోత్సవం పండరీపురం, గాంధీపేట, మెయిన్‌బజారు మీదుగా సాగింది. కార్యక్రమంలో పురపాలక ఛైర్మన్ రఫాని, యార్డు ఛైర్మన్ కరీముల్లా, జనసేన ఇన్‌ఛార్జి తోట రాజారమేష్, నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం, ఆలయ కమిటీ అధ్యక్షుడు వెలంపల్లి రవిశంకర్, సభ్యులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనకు పడిపూజ ప్రతీక

వినుకొండ: పట్టణంలోని ఏబీఎం కాంపౌండ్‌లో డీఎల్‌డీఏ మాజీ ఛైర్మన్ లగడపాటి వెంకట్రావు నివాసంలో శనివారం నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిభావం, ఆధ్యాత్మిక చింతనకు పడిపూజ ప్రతీక అన్నారు. కార్యక్రమంలో దీక్షాధారులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

సత్యసాయి చిత్రపటం ఊరేగింపు

వినుకొండ, న్యూస్‌టుడే: సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో ఆయన చిత్రపటాన్ని పట్టణంలో శనివారం ఊరేగించారు. కొత్తపేటలోని సత్యసాయి మందిరం నుంచి బయలు దేరి పురవీధుల్లో తిరిగారు. అనంతరం జాషువా కళా ప్రాంగణంలో మున్సిపల్ కార్మికులను అన్నసంతర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ సాయిప్రసాద్, చరణ్‌తేజ, శివకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు కంటి వైద్య శిబిరం నేడు

చిలకలూరిపేట పట్టణం: జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర కంటి ఆసుపత్రి (గుంటూరు) సౌజన్యంతో ఆర్టీసీ కార్మికులకు ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసరావు, కార్మిక పరిషత్ అధ్యక్షుడు ఎ.వరప్రసాద్ తెలిపారు. చిలకలూరిపేట ఆర్టీసీ ప్రాంగణంలో ఉదయం 9 నుంచి ఒంటిగంట వరకు జరుగుతుందన్నారు. కంటి శుక్లాలు ఉన్న వారికి శంకర కంటి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తారన్నారు. ఈ శిబిరాన్ని కార్మికులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

30న నవోదయ మోడల్ పరీక్ష

వినుకొండ, న్యూస్‌టుడే: నవోదయ మోడల్ పరీక్ష ఈనెల 30న నిర్వహిస్తున్నట్లు విజేత కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ కావూరి సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్షకు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన పనిలేదని ఇందులో ప్రతిభ చాటిన వారికి రూ.70వేలు నగదు బహుమతులు అందజేస్తామన్నారు. మూడు నుంచి ఎనిమిదో తరగతి వరకు విద్యార్థులకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకుని హాల్‌టిక్కెట్లు పొందాలని ఆయన సూచించారు.

మద్యం అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : మద్యం దుకాణాల్లో గరిష్ఠ చిల్లర కంటే ఎక్కువకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ వినయ్‌కుమార్ హెచ్చరించారు. పట్టణంలోని ఎన్ఆర్‌టీ, కళామందిర్, అడ్డరోడ్డు కూడళ్లలోని మద్యం దుకాణాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిబంధనలు పాటించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

కార్మిక కోడ్‌లు ఉపసంహరించుకోవాలి

వినుకొండ, న్యూస్‌టుడే: కేంద్రం అమలులోకి తెచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లు కార్మికుల హక్కులను హరించేవిగా ఉన్నాయని వెంటనే వాటిని వెనక్కి తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ.మారుతీవరప్రసాద్ డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను పాలకులు నిర్వీర్యం చేశారని, కార్మికుల పోరాటాలతోనే వాటిని తిరిగి సాధించుకోగలరన్నారు. నిరసనలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు సంపెంగుల అబ్రహంరాజు, రాచపూడి ఏసుపాదం, ఏఐటీయూసీ నాయకులు పి.వెంకటేశ్వర్లు, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

స్వామిత్వ సర్వే త్వరగా పూర్తి చేయండి

నరసరావుపేట సెంట్రల్: స్వామిత్వ సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో కృష్ణకుమారి అన్నారు. మండలంలోని కాకానిలో స్వామిత్వకు సంబంధించి శనివారం గ్రామసభ నిర్వహించారు. సర్వేలో ఏమైనా ఇబ్బందులుంటే తెలియజేయాలని ప్రజలకు సూచించారు. గ్రామంలో మొత్తం 776 గృహాలున్నాయని, వీటికి సంబంధించి సర్వే చేశామన్నారు. గ్రామ సభలో డిప్యూటీ ఎంపీడీవో నాగానంద్, తెదేపా నాయకుడు వసంత్ తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత ఎన్‌సీసీ శిబిరానికి గణపవరం విద్యార్థులు

గణపవరం(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్‌లో జరుగుతున్న అఖిల భారత ఎన్‌సీసీ శిబిరానికి నాదెండ్ల మండలం గణపవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు కల్వకుంట ప్రసన్న, వావిలపల్లి జశ్వంత్ (9వ తరగతి) ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం కృష్ణానాయక్, ఎన్‌సీసీ అధికారి మహ్మద్ రసూల్ తెలిపారు. రాక్ క్లైంబింగ్ శిక్షణలో ఈ విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

మాటలతో ఆలోచింపజేశారు

ఉత్సాహంగా 'ఈనాడు' ప్రతిభాపాటవ పోటీలు

విజేతలతో పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో శ్రీచైతన్య ప్రిన్సిపల్ దుర్గాభవాని, డీన్ సృజన

నరసరావుపేట అర్బన్, చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: సెల్‌ఫోన్‌ను పరిమితికి లోబడి వినియోగించాలని లేకుంటే దృష్టి లోపాలతో పాటు మెదడుపై ప్రభావం చూపుతుందని విద్యార్థులు తెలిపారు. నరసరావుపేట, చిలకలూరిపేటలో 'ఈనాడు' ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రతిభాపాటవ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగుతున్నాయి. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు చక్కని ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. వారి మాటలు శ్రోతలను ఆలోచింపజేశాయి. నరసరావుపేట జూపల్లి సెంటర్‌లోని సన్‌షైన్ ఉన్నత పాఠశాలలో పోటీలో రాణించిన విద్యార్థులు ఎం.విష్ణుసాయి హనుమ, ఎ.రిత్విక్ (8వ తరగతి), వైష్ణవి ప్రియ (7వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు పాఠశాల డైరెక్టర్లు ఎస్.లక్ష్మీ, డి.లక్ష్మీ జీ.రాధిక బహమతులు అందజేసి అభినందించారు. ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు ఉన్నారు

✦ చిలకలూరిపేట సుబ్బయ్యతోటలోని శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులు డి.లాలిత్య (9వ తరగతి), కె.సాయితేజస్విని (10వ తరగతి), జి.నిశాంత్ (8వ తరగతి) ప్రతిభ చాటి తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి ప్రిన్సిపల్ ఎల్.దుర్గాభవాని, డీన్ ఆర్.సృజన బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రదర్శన చేస్తున్న సీడీపీవో కాంతకుమారి తదితరులు

మల్లమ్మసెంటర్ (నరసరావుపేట): పౌరులు ప్రభుత్వం నుండి సమాచారం పొందే హక్కును కల్పించిన చట్టమే 'సమాచార హక్కు' చట్టమని సీడీపీవో కాంతకుమారి అన్నారు. ఈ చట్టం అమల్లోకి వచ్చి 20 ఏళ్లు నిండిన సందర్భంగా ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సిబ్బందితో కలిసి శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సున్నితమైన అంశాలను కాకుండా అవసరమైన సమాచారాన్ని మాత్రమే ఈ చట్టం ద్వారా అందించాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది జ్యోత్స్న మేరీగోల్డ్, వాణి, పార్వతి, జోజమ్మ, మరియ కుమారి, గౌసియా పాల్గొన్నారు.

వినుకొండ ఎంపీడీవో పెళ్లికి ప్రజాప్రతినిధుల హాజరు

నూతన వధూవరులతో చీఫ్ విప్ జీవీ, మక్కెన

రొంపిచర్ల, న్యూస్‌టుడే: వినుకొండ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న పల్లెల పుట్టారెడ్డి వివాహ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వైకాపా జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైకాపా రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధారెడ్డి, మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి తదితరులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

వ్యర్థాలు తెండి.. సరకులు తీసుకోండి

రోజుకో గ్రామానికి స్వచ్ఛ రథం

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే

పర్యావరణానికి ప్రమాదకరంగా మారిన ప్లాస్టిక్ భూతం నియంత్రణకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు చర్యలు చేపట్టినా ఆశించిన మేరకు ఫలితాలు రావడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం స్వచ్ఛ రథాలను తీసుకొచ్చింది. అయిదు నెలల క్రితం ప్రకాశం జిల్లాలో ప్రయోగాత్మకంగా స్వచ్ఛ రథం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మంచి ఫలితాలు రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్. గ్రామీణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో ముందుగా జిల్లాలో 9 మండలాలను ఎంపిక చేసి స్వచ్ఛ రథాలిచ్చారు. వినుకొండ, యడ్లపాడు, చిలకలూరిపేట, సత్తెనపల్లి, మాచర్ల, దాచేపల్లి, పిడుగురాళ్ల, నరసరావుపేట, అమరావతి మండలాలను దీనికి ఎంపిక చేశారు.

రోజుకో గ్రామంలో సేకరణ.. ఇళ్లలో పాడైన ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇనుప సామాన్లను ప్రజలు చెత్తతో కలిపి రోడ్ల వెంట ఖాళీ స్థలాల్లో పడేయడం తెలిసిందే. ఆ ప్రాంతాలు వ్యర్థాలతో నిండి డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. దీనికి పరిష్కారంగా సిబ్బందే ఇళ్ల వద్దకు వెళ్లి ఇనుము, ప్లాస్టిక్, గాజు, అట్టపెట్టెలు, పుస్తకాలు తదితర సామగ్రిని సేకరిస్తున్నారు. అలా సేకరించిన వాటికి ధర నిర్ణయించి వాటి ధరకు అనుగుణంగా నిత్యావసర సరకులు అందిస్తున్నారు. మండలంలో రోజుకో గ్రామంలో ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ వాహనం తిరుగుతుంది. వ్యర్థాల సేకరణకు ప్రత్యేకంగా ఒక వ్యక్తిని నియమించగా వారికి మండల ప్రజా పరిషత్తు నుండి నెలకు రూ.21 వేలు చొప్పున పారితోషికం ఇస్తున్నారు.

సేకరించే వస్తువులు..	కిలోకు ఇచ్చే ధర(రూ.లలో)
ఇనుము	20
అట్టపెట్టెలు	10
ప్లాస్టిక్ సీసాలు	20
గాజు సీసాలు	02
పేపర్లు	15
పుస్తకాలు	10
స్టీల్ వస్తువులు	40
అల్యూమినియం	120

అందించే సరకులు.. సబ్బులు, డిటర్జెంట్లు, షాంపూలు, టూత్‌పేస్టు, కొబ్బరినూనె, టీ, కాఫీ పొడి, గోధుమపిండి, వేరుసెనగ, కంది పప్పు, మినపగుళ్ళు, ఉల్లిపాయలు, పెన్నులు, పెన్సిళ్ళు, తినుబండారాలు



నూతన ప్రారంభోత్సవ ఆహ్వానము 23-11-2025 ఆదివారం ఉ॥ 10-35 ని॥లకు

సురేష్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

కిడ్నీ - మెటర్నిటి - లేపరోస్కోపి - ఇన్ఫెర్టిలిటీ - జనరల్ సర్జరీ

కరెంట్ ఆఫీస్ దగ్గరలో, కళ్యాణపురి కాలనీ ఎదురు, కారంపూడిరోడ్, వినుకొండ

డా॥ అన్నా మణికంఠ సురేష్ గోల్డ్ మెడలిస్ట్ MBBS, DNB (General Surgery) Mch (Urology) (Gandhi Hospital) కిడ్నీ మరియు మూత్ర సమస్యల శస్త్రచికిత్స నిపుణులు, ఆండ్రాలజీ మరియు సెక్స్ వ్యాధుల ప్రత్యేక వైద్య నిపుణులు

డా॥ అన్నామృదుల తేజస్వి (గ్రంధి) M.B.B.S., M.S.,OBGYN(Manipal),D.N.B, OBGYN FRM (Infertility) (Hyderabad) Advanced diploma in ART (Germany) స్త్రీల మరియు ప్రసూతి వైద్య నిపుణులు ఇన్ఫెర్టిలిటి & IVF స్పెషలిస్ట్

అభినందనలతో.. అన్నా రామకోటయ్య గారు | అయ్యప్ప ఫ్యాన్సీ స్టోర్ అయ్యప్ప ప్లాస్టిక్స్, వినుకొండ

ప్రకటన

నా క్లయింటు, పల్నాడు జిల్లా, నరసరావుపేట పట్టణం, నంబూరు బజారు, పొట్టి వెంకట మల్లికార్జునరావు గారి కుమారుడు అరుణ్‌కుమార్ గారు ఇచ్చిన సమాచారమునుసరించి యావన్మందికి తెలియచేయునది.

నా క్లయింటు పల్నాడు జిల్లా, నరసరావుపేట పట్టణం, ప్రకాష్‌నగర్, ఇంటి నెంబరు 12-18-18/1, నివాసి కీర్తిశేషులు వెలది రామకృష్ణశర్మ గారి ఏకైక కుమారుడు వెలది వెంకట నరసింహ హనుమత్ వరప్రసాద్ గారి నుండి షెడ్యూలు దాఖలాస్థిని [illegible]

జి. శ్రీ గిరిరాజు నాగేశ్వరరావు గారు, న్యాయవాది, ప్రకాష్‌నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. Cell: 94410 81262.

ప్రకటన

[illegible]

జి. శ్రీ గిరిరాజు నాగేశ్వరరావు గారు, న్యాయవాది, ప్రకాష్‌నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా, Cell: 94410 81262

(c) eenadu

సత్తెనపల్లి

•సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

బీసీ వసతి గృహానికి స్థల పరిశీలన

మాచవరం, న్యూస్‌టుడే: మోర్జంపాడులోని బీసీ బాలుర సంక్షేమ వసతి గృహం అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. అరకొర వసతులతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేయాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, తహసీల్దారు నాగమల్లేశ్వరరావును ఆదేశించారు. ఆ మేరకు తహసీల్దారు శనివారం గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. బీసీ కాలనీ దగ్గరున్న ప్రభుత్వభూమి 0.35 సెంట్లు స్థలాన్ని బీసీ వసతిగృహానికి కేటాయిస్తామని, ప్రతిపాదనలు జిల్లా అధికారులకు పంపుతానని తహసీల్దార్ తెలిపారు.

నేడు సాయి మందిరంలో ప్రత్యేక పూజలు

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయిబాబా శతజయంతి సందర్భంగా విజయపురిసౌత్‌లోని శ్రీసాయి ప్రేమమందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ శనివారం తెలిపింది. ఆదివారం ఉదయం 5.15 నుంచి రాత్రి 8 వరకు పల్లకీసేవ, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈసందర్భంగా పలు సేవాకార్యక్రమాలు చేపట్టనున్నారు. భక్తులు, గ్రామస్థులు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

మార్కెట్ రాజుకు కీలక పదవి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : భట్రాజు కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్‌గా పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని 12వ వార్డుకు చెందిన సరికొండ వెంకటేశ్వర రాజు అలియాస్ మార్కెట్ రాజు నియమితులయ్యారు. శనివారం కూటమి ప్రభుత్వం అధికారిక ప్రకటన చేసింది. కూరగాయల వ్యాపారి అయిన వెంకటేశ్వరరాజు 2009 నుంచి తెదేపాలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో పార్టీకోసం శ్రమించారు. సహకరించిన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలకు వెంకటేశ్వరరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. భట్రాజుల అభ్యున్నతికి, తెదేపా బలోపేతానికి మరింత బాధ్యతగా పనిచేస్తానని ఆయన చెప్పారు. తెదేపాకు బీసీలే వెన్నుముక అని, బీసీలకు సరైన గుర్తింపు, ప్రాధాన్యత చంద్రబాబు, లోకేశ్‌తోనే సాధ్యమని తెలిపారు.

జిల్లా అభివృద్ధికి కృషి

మాచర్ల: దుర్గి మండలం ఓబులేసునిపల్లెకు చెందిన చిరుమామిళ్ల మధుబాబు సేవలను గుర్తించిన పార్టీ పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా నియమించింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి నుంచి ఉత్తర్వులు మధుబాబుకు అందాయి. జిల్లా అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని, ప్రజాప్రతినిధులతో కలిసి పనిచేస్తానని మధుబాబు తెలిపారు.

వీర్లదేవాలయం.. సత్రాలు శిథిలం

చలికి వణుకుతూ వీరుల వంశీయుల అవస్థలు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే

పల్నాటి వీరుల వంశీయులు తెలుగు రాష్ట్రాల్లో 20 జిల్లాల్లో ఉన్నారు. ఏటా జరిగే ఆరాధనలకు వచ్చి వారం రోజులపాటు స్థానికంగా ఉంటారు. కారంపూడిలోని వీర్ల దేవాలయం వద్ద పూర్వీకులను మననం చేసుకుంటారు. వారికి వీర్లదేవావాలం వద్ద తలదాచుకునేందుకు సత్రాలు నిర్మించారు. ఏటా వందలాదిగా కుటుంబాలతో వచ్చే వీరుల వంశీయులు సత్రాల్లో తలదాచుకుని తిరునాళ్ల పూర్తి అయ్యాక వెళుతారు. దేవాలయ ప్రాంగణంలోని దశాబ్దాల క్రితం నిర్మించిన సత్రాలు శిథిలం కావడంతో ఆరాధనలకు వచ్చినవారు రాత్రి వేళ చలికి వణుకుతున్నారు. పగలు ఎండకు ఎండుతున్నారు.

వసతులు పట్టడంలేదు : ఏటా పల్నాడు ఉత్సవాలను ఘనంగా జరుపుతున్నామని ప్రభుత్వాలు చెబుతున్నా.. ఆరాధనలకు వందల కిలోమీటర్ల నుంచి వచ్చే ఆచారవంతులను మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. వీరుల ఉత్సవాల్లో ఏర్పాటు చేసే దుకాణాల ఆదాయం, ఎగ్జిబిషన్ ఆదాయాన్ని తీసుకుంటున్న పీఠం, పంచాయతీ అధికారులు వసతులు కల్పించడంపై దృష్టి పెట్టడంలేదు. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే తమ అవస్థలను పట్టించుకోవడంలేదని వీరుల వంశీయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఏడాదికైనా పాత సత్రాలు కూల్చివేసి కొత్తగా నిర్మించాలని కోరుతున్నారు.

టెంటుల కింద సేదతీరుతున్న ఆచారవంతులు

ప్రతిభతో మెరిసి.. బహుమతులు పట్టి

సత్తెనపల్లి: అమరావతి పబ్లిక్ స్కూల్‌లో..

సత్తెనపల్లి, పిడుగురాళ్ల : సత్తెనపల్లి పట్టణంలోని అమరావతి పబ్లిక్ స్కూల్‌లో 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై స్పీచ్ పోటీలు నిర్వహించారు. ఎ.కౌశిత(తొమ్మిదో తరగతి), జె.లిఖిత, కె.పార్థవ్‌రెడ్డి(ఎనిమిదో తరగతి) మొదటి మూడుస్థానాల్లో నిలిచారు. పాఠశాల బాధ్యుడు సూర్యదేవర శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. ★ నారాయణ పాఠశాలలో నిర్వహించిన ప్రతిభా పోటీలో కె.వింధుప్రియ, సి.ఆరాధ్య, కె.హర్షిత(ఆరో తరగతి) విజేతలుగా నిలిచారు. వారికి ప్రోత్సాహక బహుమతులను పాఠశాల ప్రిన్సిపల్ ఎం.నరసింహారావు అందజేశారు. ★ పిడుగురాళ్లలోని ఏబీసీ పాఠశాలలో టి.భవ్యంతి, ఎం.శ్రీవల్లి, ఎన్.యషిత వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు ప్రిన్సిపల్ వి.రమాదేవి, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

సత్తెనపల్లి: నారాయణ పాఠశాలలో..

పిడుగురాళ్ల: ఏబీసీ పాఠశాలలో..

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

పెదకూరపాడు: పేదప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయనిధి ఆసరాగా ఉంటోందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. శనివారం రాత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం 109 మంది బాధితులకు రూ.60.26 లక్షలు విలువ చేసే చెక్కులు, ఎల్ వోసీ పత్రాలు స్థానిక నేతలతో కలసి అందించారు.

నిర్వాసితులకు పరిహారం పెంచాలి

పెదకూరపాడు, అచ్చంపేట, అమరావతి, న్యూస్‌టుడే: అమరావతి ఔటర్ రింగురోడ్డు ప్రాజెక్టు కింద భూసేకరణలో పంట పొలాలు కోల్పోనున్న అన్నదాతల విషయంలో ప్రభుత్వం పెద్దమనసు చేసుకుని పరిహారం పెంచి ఇవ్వాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సీఎంను కోరారు. అమరావతి, పెదకూరపాడు మండల్లాలోని 12 గ్రామాల పరిధిలో ఆరువరసలుగా నిర్మించనున్న ఓఆర్ఆర్‌కు భూసేకరణకు రెవెన్యూ సిద్ధమవుతున్న వేళ రైతాంగం తన దృష్టికి తీసుకొచ్చిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబును కలసి వివరించారు. పరిశీలించి రైతన్నలకు మేలైన పరిహారం అందించేలా కృషిచేస్తానని సీఎం హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే శనివారం ప్రతికా సమావేశంలో తెలిపారు. ★ క్రోసూరు మండలం పీసపాడుకు చెందిన ముగ్గురు రోగులకు రూ.2.95లక్షల విలువగల సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ★ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సోదరుడు తెదేపా నేత భాష్యం నవీన్ జన్మదిన వేడుకలు తెలుగు యువత ఆధ్వర్యంలో అమరావతిలో ఘనంగా నిర్వహించారు.


సీఎం చంద్రబాబుకు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్

క్రీడలతో విద్యార్థుల్లో స్నేహభావం

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు స్నేహస్వభావం, సమయపాలన వంటివి అలవడుతాయని రోటరీక్లబ్ జిల్లా అవార్డు కమిటీ ఛైర్మన్ పంగులూరి విష్ణుబాబు అన్నారు. శనివారం మాచర్లలోని నరిశెట్టి కల్యాణ మండపంలో యువజనోత్సవాల్లో భాగంగా రోటరీక్లబ్ ఆఫ్ మాచర్ల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో 350 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి రోటరీ క్లబ్ సభ్యులు, కేసీపీ మేనేజర్ వెంకటరమణ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, శంకర్, సత్యప్రసాద్, కోటేశ్వరరావు, వెంకట్రామయ్య, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

కార్మిక చట్టాల రద్దు దుర్మార్గం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తెచ్చిన నాలుగు నూతన లేబర్ కోడ్ ప్రతులను సీఐటీయూ నాయకులు శనివారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయం ఎదుట దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ కన్వీనర్ జడ రాజ్‌కుమార్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు చట్టాలను అమలు చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఈ నెల 26న జరిగే దేశ వ్యాప్త ఆందోళనలో కార్మికులంతా పాల్గొనాలని కోరారు. * అమరావతి: అమరావతిలో సీపీఎం నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. సీపీఎం నేతలు బి సూరిబాబు, రాజు, మొహిద్దీన్‌వలీ, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

పెదకూరపాడు, న్యూస్‌టుడే: బాలల హక్కులు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తహసీల్దారు నీలి ధనలక్ష్మి, ఎంపీడీవో సాయిలీల అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో గుడ్‌షెపర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాలల హక్కులు, పిల్లలు, యువతులపై జరుగుతున్న అఘాయిత్యాలపై సేవా సంస్థలతో కలిసి సెమినార్ నిర్వహించారు. బాల్య వివాహాలు, బాలల వేధింపులు, బాల కార్మికులు, బాలల అక్రమ రవాణా నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై సంస్థ డెవలప్‌మెంట్ అధికారి సంజయ్, కో-ఆర్డినేటర్ తిరుపతిరావు, చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారి వెంకటరమణ వివరించారు. జనచైతన్య సమితి ప్రతినిధి దాసరి బెన్నిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏపీపీటీడీ కార్యవర్గం ఎన్నిక

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: ఏపీపీటీడీ ఎస్సీ ఎస్టీ పల్నాడు జిల్లా నూతన కార్యవర్గాన్ని శనివారం మాచర్లలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాచర్ల డిపోకు చెందిన శ్రీనివాసరావు, కార్యదర్శిగా ప్రభావతి, ఉపాధ్యక్షులుగా మహేశ్వరరావు, కాంతారావు, సహాయ కార్యదర్శులుగా కిరణ్, రాజారాం, అరుణజ్యోతీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

బెల్లంకొండ: వెంకటాయపాలెం ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతోందని గుంటూరు మిర్చియార్డు మాజీ ఛైర్మన్, రాష్ట్ర తెదేపా సీనియర్ నాయకుడి వెన్నా సాంబశివారెడ్డి అన్నారు. శనివారం బెల్లంకొండ మండంలోని మన్నేసుల్తాన్‌పాలెం - వెంకటాయపాలెం బీటీ రోడ్డు పనులను ఆయన స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చొరవతో రోడ్డు పనులను ప్రారంభించడం హర్షనీయమన్నారు. ★ రెంటచింతల: ఉపాధి నిధుల ద్వారా స్థానిక అంబేడ్కర్ కాలనీలో సిమెంటు రహదారి నిర్మిస్తున్నట్లు మాజీ మండల ఉపాధ్యక్షుడు సుమంత్‌రెడ్డి తెలిపారు. రూ.15లక్షలతో నిర్మిస్తున్న రహదారికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో రామకృష్ణ, ఇన్నారెడ్డి, జోసఫ్‌రెడ్డి, దానయ్య, జానయ్య, సామేలు, మల్లయ్య థామస్, శిల్వారాజు పాల్గొన్నారు.

విత్తనశుద్ధిపై అవగాహన

ముప్పాళ్ల, న్యూస్‌టుడే : మొక్కజొన్నలో విత్తనశుద్ధితో కత్తెర పురుగు పరార్ అవుతుందని ఏరువాక కేంద్రం జిల్లా సమన్వయకర్త డాక్టర్ నగేష్ అన్నారు. మండలంలోని నార్నెపాడు గ్రామంలో శనివారం కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు విత్తనశుద్ధిపై రైతులకు అవగాహన కల్పించారు. విత్తనశుద్ధి ఎలా చేపట్టాలో రైతులకు వివరించారు.

జాబ్‌కార్డుల జాబితా పరిశీలన

అచ్చంపేట, న్యూస్‌టుడే: మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో శనివారం ఉపాధిహామీ గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవో ఆర్‌డీ మురళీకృష్ణ, ఉపాధిహామీ ఏపీవో వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు. తొలగించిన జాబ్‌కార్డులపై గ్రామసభలో పరిశీలించారు. కొత్తగా జాబ్‌కార్డు కావాల్సిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. తొలగించిన జాబ్‌కార్డుల జాబితా వివరాలన్నీ చదివి వినిపించారు. అర్హతగల వారికి తిరిగి పునరుద్ధరించనున్నట్లు ఏపీవో వెంకటేశ్వరరావు తెలిపారు.

ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: మండల పరిషత్తు కార్యాలయ పరిపాలన అధికారిణి ఎం.నాగచంద్రకుమారి ఎఫ్ఏసీ ఎంపీడీవోగా శనివారం బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్తు అధికారి వాణి అనారోగ్య కారణాలతో దీర్ఘకాలం సెలవు పెట్టడంతో జడ్పీ సీఈవో జ్యోతిబస్ నాగచంద్రకుమారిని, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరెడ్డిని ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా నియమించారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు కోరారు. ముప్పాళ్లలో శనివారం పార్టీ శ్రేణులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసుకోవడంలో బూత్ ఇన్‌ఛార్జ్‌లను నియమించుకోవాలన్నారు. మండలంలో ఎక్కువ స్థానాల్లో పోటీచేసి విజయం సాధించేలా పనిచేద్దామన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

మాచర్ల : మాచర్ల పట్టణంలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయాధికారిణి పాపకుమారి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దస్త్రాలు పరిశీలించటంతో పాటు గిడ్డంగుల్లో ఉన్న నిల్వలను పరిశీలించారు. ఎరువులను నిర్దేశిత ధరలకన్నా ఎక్కువకు అమ్మవద్దని వ్యాపారులకు సూచించారు.

లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

మాచర్ల : మాచర్ల న్యాయసేవా విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, భరణం, గృహహింస, బ్యాంకు, చరవాణి, విద్యుత్తు కేసులు పరిష్కరించుకునేందుకు కక్షిదారులు వినియోగించుకోవాలని జడ్జి ప్రశాంత్ తెలిపారు.

అవీ ఇవీ

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మాచర్ల : తెలుగుదేశం పార్టీ కార్యకర్త రంగయ్య అనారోగ్యంతో మృతి చెందగా మట్టి ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి రూ.10 వేలను కుటుంబ సభ్యులకు అందించారు. ఈమేరకు పార్టీ నాయకులు చంటి, రఘునాథరెడ్డి, నాగిరెడ్డి, కోటిరెడ్డిలు ఆర్థిక సాయాన్ని అందించారు.

అన్నసంతర్పణ దాతలకు సత్కారం

దొడ్లేరు(క్రోసూరు): క్రోసూరు మండలం దొడ్లేరులో అయ్యప్పదీక్ష తీసుకున్న స్వాములకు 43 రోజలపాటు అన్నసంతర్పణకు సహకరించిన దాతలకు శనివారం స్థానిక షిర్డీ సాయి దేవాలయం కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

మాజీ ఎంపీపీ కోటేశ్వరరావుకు నివాళి

క్రోసూరు(అచ్చంపేట): క్రోసూరు మండల పరిషత్తు అధ్యక్షుడిగా గతంలో పనిచేసిన దొడ్లేరుకు చెందిన మాజీ ఎంపీపీ నందిగం కోటేశ్వరరావు(69) మృతిపట్ల వివిధ పార్టీల మండల నాయకులు శనివారం నివాళులర్పించారు. అంతిమయాత్రలో పలువురు నాయకులు పాల్గొన్నారు. ★ క్రోసూరుకు చెందిన తెదేపా కార్యకర్త బి.బాబూరావు(64) మృతిపట్ల ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సంతాపం వ్యక్తం చేశారు. ఫోన్లో కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల తెదేపా నేతలు కాశయ్య, మన్నెం శ్రీనివాసరావు, నలజాల కోటేశ్వరరావు, వెంకట్రామిరెడ్డి, దుద్దుల యోహాను నివాళులర్పించారు.

(c) eenadu

రాష్ట్రస్థాయి ఈత పోటీలు ప్రారంభం

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి వింటర్ సబ్‌జూనియర్, జూనియర్ ఆక్వాటిక్ ఈత పోటీలు బీచ్‌రోడ్డులోని ఆక్వా స్విమ్మింగ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శనివారం ప్రారంభమయ్యాయి. ఏపీ స్విమ్మింగ్ సంఘం ఛైర్మన్ డాక్టర్ కె.రవికాంత్ ముఖ్య అతిథిగా హాజరై, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు వివిధ విభాగాల్లో తలపడ్డారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఓబుల్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు పి.గోవిందరాజు, కార్యదర్శి మోహన్‌వెంకట్రామ్, జిల్లా సంఘం అధ్యక్షుడు సంతోష్‌కుమార్, ఉపాధ్యక్షులు ఈశ్వరరావు, రామారావు పాల్గొన్నారు.

✦ 1500 మీటర్ల ఫ్రీస్టైల్ విభాగంలో బి.హర్షవర్ధన్‌రాజు (బాపట్ల జిల్లా) స్వర్ణం, టి.షణ్ముఖ రామవ (ఎన్టీఆర్ జిల్లా) రజతం, జి.యశ్వంత్ (విశాఖ జిల్లా) కాంస్య పతకాలు గెలుపొందారు.

✦ 100 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్ బాలుర విభాగంలో షణ్ముఖశ్రీ వెంకటసాయి (కడప) స్వర్ణం, కె.దర్శిల్ (కాకినాడ) రజతం, వీజే.అభిలేష్ (కడప) కాంస్యం సాధించారు. బాలికల విభాగంలో కె.సింధూర (ఎన్టీఆర్) స్వర్ణం, జి.పావని (కృష్ణా) రజతం, టి.నర్మద (కృష్ణా) కాంస్యం సొంతం చేసుకున్నారు.

✦ బాలుర 800 మీటర్ల ఫ్రీస్టైల్‌లో బి.పృథ్వీరాజ్ (ఎన్టీఆర్) స్వర్ణం, గురుచరణ్ (కృష్ణా) రజతం, సాయిసూర్యతేజ (కృష్ణా) కాంస్యం గెలుపొందారు. బాలికల విభాగంలో వై.జెయిన్ (ఎన్టీఆర్) స్వర్ణం, ఎన్.కేతనరెడ్డి (చిత్తూరు) రజతం, పీజా (విశాఖ) కాంస్యం సాధించారు.

ప్రకృతి వ్యవసాయ ప్రాధాన్యంపై అవగాహన

రొంపిచర్ల, న్యూస్‌టుడే: రబీ డ్రై సోయింగ్ (ఆర్‌డీఎస్), నీడ్ టు నీడ్ వద్ద తుల రైతుల వ్యవసాయ ఖర్చులను తగ్గించడంలో, విత్తన స్వావలంబన పెంపొందించడంలో కీలకమైనవని అదనపు డీపీఎం ప్రేమ్‌రాజ్ అన్నారు. మండలంలోని తుంగపాలెంలో శనివారం రబీ డ్రై సోయింగ్, నీడ్ టు నీడ్ విత్తన కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం రసాయన ఎరువులు, నేల ఆరోగ్యం తగ్గిపోవడం, పంటలలో పోషక విలువల తగ్గుదల నేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం రైతులకు ఎలా లాభదాయకమో రైతులకు వివరించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో, రసాయన రహిత పంట పండించడంలో ఈ విధానాలు ఎంతో ఉపయోగపడతాయని అదనపు డీపీఎం వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏలు నందకుమార్, నిర్మల, సౌజన్య, బేబీరాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విత్తన కిట్లను సిద్ధం చేస్తున్న అధికారులు

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

WANTED DEALERS/AGENTS

మండలాల వారీగా డీలర్లు కావలెను. 0% పెట్టుబడి, ఆకర్షణీయమైన రాబడి గుంటూరు జిల్లాలో సోలార్ పవర్ బిజినెస్. Ph: 79970 18666.

మండలాల వారీగా డీలర్లు కావలెను. 0% పెట్టుబడి, ఆకర్షణీయమైన రాబడి గుంటూరు జిల్లాలో సోలార్ పవర్ బిజినెస్. Ph: 79970 18444.

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech Pvt Ltd. Franchise Offer: @5L/Dist & Investors/ Partners Welcome, Grow with Us: 9908981464.

మునగాలపాడు, ఉరిపాడి, హిమాలయ సాల్ట్ డిస్ట్రిబ్యూటర్‌షిప్ స్వర్ణపురం దీనికి అల్లుకొని బిజినెస్. సంప్ర: 9059290938.

పెట్టుబడికి పూర్తి భద్రత, ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్ ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457576.

SOLAR PRODUCTS

PM సూర్యఘర్ 3KW సోలార్ 1.98 వేల బ్యాంకులోన్ 90%-100% Govt. సబ్సిడీ 78 వేలు మినహా 1.20వేలు 120 నెలలు EMI 97004 29623.

BUILDING CONSTRUCTION

అనధికారమున్నా/ ప్లానుకు విరుద్ధమున్నా నిర్మించిన భవనములు క్రమబద్ధీకరణ స్కీమ్ (BPS) అమలులో వున్నది. గుడివాడ ఇంజనీర్స్, గుంటూరు. 9642385140.

WATER PROOFING

Sri Balaji Waterproofing Water Tanks Terrace Walls Cupboards Bath room Grting any Lekgs 15Y Gty. 9703908567.

శ్రీలక్ష్మీనారాయణ వాటర్‌ప్రూఫింగ్ వాటర్ లీకేజీలు, బాత్‌రూమ్, కబోర్డ్ లీకేజీలు, టెర్రస్ వాటర్‌ట్యాంక్ లీకేజీలు, హైడ్రాలిక్స్, 8Y గ్యారంటీతో చేయబడును. 9515790732.

బాత్‌రూమ్‌లీక్ గోడలపెచ్చులు, లీకేజీలు, సంపులీక్, ట్యాంక్ లీక్, వాల్‌క్రాక్స్, ఎటువంటి లీకేజీనైనా గ్యారంటీతో కెమికల్‌తో చేయగలము. 8096113317, 9642458892.

BOREWELLS

విజయ బోర్‌వెల్స్: 4-1/2, 6-1/2, 7", 8" అంగుళం బోర్లు & ఫ్లషింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర|| 9866222717, 9848183887.

COMPUTER EDUCATION

Fundamentals, M.S.Office, C, C++, Java, Python, PHP, Web Designing, Spoken English etc., near boring pump center, GNT. 8639357939.

HEALTH & CARE

ACUPUNCTURE

ఆక్యుపంక్చర్/ ప్రెషర్ ద్వారా నడుము, మెడ, కీళ్ళనొప్పులు, షుగర్, బిపి, ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స. లోకల్ హోమ్ విజిట్ చేయబడును. డోర్‌నెం కొరియర్ సర్వీసు. ఆక్యుపంక్చరిస్టు ఆర్.శ్రీనివాస్, గుంటూరు. 9912892096.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, ఇన్విజబుల్ గ్రిల్స్, డక్ట్స్, UPVC విండోస్, బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్, ఇన్విజబుల్ గ్రిల్స్, దుర్గా ప్రసాద్. 98495 69111.

PEST CONTROL

చెద పురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటీ 150 సంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITCదగ్గర, గుంటూరు. ✆ 9030509880, 7702127789.

PEOPLE CARE

OLD AGE HOME

విజయలక్ష్మీ హోమ్‌కేర్ VJA. వృద్ధులకు, పేషెంట్లకు సేవకు ఇంటి, వంట, బేబీకేర్ దేశమంతటా 20గం పంపబడును. ✆ 78424 74996, 83318 21899.

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లకు, ఇంటి/ వంట, బేబీకేర్ వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. 96038 53355, 9704741122.

REAL ESTATE

GENERAL

ఇల్లు, ఖాళీ స్థలాలు, పొలాలు, రాజధానిలో ప్లాట్స్ ఉపాధినిమిత్తం ఫ్లాట్స్ అమ్ముటన్న కొనాలన్నా సంప్రదించగలరు. పవన్ రియల్ ఎస్టేట్స్. సంప్ర: 89780 56257.

గుంటూరు సిటీలో హాస్పిటల్‌కు అనువైన బిల్డింగ్స్, స్థలములు, బిల్డింగ్స్ అమ్మాలన్నా కొనాలన్నా సంప్ర: పొలంభూమి మస్తాన్‌వలీ ✆ 98666 68822.

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలు, పెద్దమెట్టు, సోలార్ లైన్స్ ఫిలిమ్స్, ఓపెన్ ప్లాట్స్ & పార్మ్‌ల్యాండ్స్. కావలసిన వారు సంప్రదించగలరు. ✆ 93926 02024.

గుంటూరుసిటీ ఇన్నర్‌రింగ్‌రోడ్డు నందు అపార్ట్‌మెంట్ ప్లాట్స్, ఓపెన్ ప్లాట్లు అన్ని & ఫ్లాట్స్‌యొక్క 2BHK ఫ్లాట్ అమ్మబడును. సంప్ర: 96521 94014.

గుంటూరుసిటీ, గోరంట్ల రెడ్డిపాలెం లాం, ఆగతవరప్పాడు, వెంగళాయపాలెం, నందివెలుగు, నల్లపాడు, కొప్పూరు పూడి, ఉంటేర, కాకాణిలో ప్లాట్లు ఉన్నాయి. సం|| 8919562183.

FLAT FOR SALE

BRODIPET

గుంటూరు, 6/18, బ్రాడీపేట, ఐప్పు ఓనర్ అపార్ట్‌మెంట్ N/F 100% వాస్తు, ప్రతి ఫ్లోర్ 2000 S.Ft. ఫుల్లీ ఫర్నిష్డ్, 1st & 5th ఫ్లోర్స్ అమ్మబడును. Ph: 9396272999, 9248713999.

NAGARAM PALEM

గుంటూరు, కస్తూరిబాయి 4వ లైన్, Bethel House, 1st ఫ్లోర్, 2bhk 775 sft, ఈస్ట్‌ఫేస్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. 53 గు||గు||. 9849371504.

A.T.AGRAHARAM

AT అగ్రహారం, బోరింగ్ పంపు సెంటర్, క్రైస్ట్ బజార్ ఎదురు, సౌత్‌రోడ్డు, 275 to 280 చ||గ|| ప్లాట్లు నామ సారధి భవనం అమ్మకము. నోబ్రోకర్స్. 9848364240.

NALLAPADU ROAD

గుంటూరు నల్లపాడు ఏరియాలో టెంపుల్ బ్రో పాఠశాల అపార్ట్‌మెంట్ నందు ఈస్ట్‌ఫేసింగ్ 1485 sft 3 BHK ప్లాట్ అమ్మకమునకు కలదు. ఫోన్ 9492955078.

INNER RING ROAD

ఇన్నర్ రింగ్ రోడ్డు - 1, మెడ్ ఫర్ ఎదురు లైన్, షణ్ముఖ టవర్స్, 2 ఫ్లోర్, 2 B/R, 1070, E/F, ఫుల్లీఫర్నిష్డ్ 37 చ||గ|| ప్లాట్ అమ్మకం. 9866479056.

VIDYANAGAR

విజన్ నగర్ 9వ లైను ప్రాంతంలో 5వ ఫ్లోర్ 729 చ.అ., 25 చ.గ. గ్రౌండ్ ఫేస్‌తో అన్ని వసతులతో 1 B/R డీలక్స్ ఫ్లాట్ అమ్మకమునకు కలదు. 9849351256.

విద్యానగర్ 1/7 లో విష్ణునగర్ 3 లైన్ శ్రీనివాసమ్ 3 BHK 2300 Sft. శ్రీవారివాసమ్ E -1250 W -1225 Sft. రెడీ టు ఆక్యుపై. 97041 39333, 98857 00115.

GENERAL

గుంటూరు మల్లికార్జునపురం హరివారి ఎలెవేట్ నందు 3BHK (2900Sft) వార్డ్ ఫేస్, ఫుల్ ఫర్నిష్డ్ 5 ఫ్లోర్స్, 5 ప్లాట్స్, అమ్మకానికి కలవు. ✆ 93915 11135.

గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్‌ భగత్‌సింగ్ బొమ్మ దగ్గరలో కెడి బా అపార్ట్‌మెంట్ 3BHK (2300Sft) వెస్ట్ ఫేసింగ్ ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ 94909 60449.

గుంటూరు సిటీ, పట్టాభిపురం, SBI కాలనీ, పద్మావతి రెసిడెన్సీ 3వ ఫ్లోర్ 3BHK(EF), లిఫ్ట్ కారు పార్కింగ్ గల ఫ్లాటు అమ్మబడును. సం.88858 70681.

గుంటూరు పొన్నూరు రోడ్డులో Majestic టవర్స్ నందు 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 89854 09775, 96429 62619.

బ్రాడీపేట 2/17బాంబ్రిట్ వద్ద R.V.టవర్స్ నందు 503 Flat, Fully Finished, పడమర ఫేస్, Car పార్కింగ్‌తో అమ్మబడును. 99516 51629.

JKC కాలేజ్ రోడ్ (Opp) Orion హోటల్ లైన్ దగ్గర ఇన్‌ఫ్రా అపార్ట్‌మెంట్ 3BHK (E&W) 1732sft గ్రౌండ్, 1,2,4 ఫ్లోర్‌లలో అమ్మకమునకు కలవు. ✆: 9849082369, 9441902683.

అమరావతి రోడ్డు 5Flats, 5Family's W/F 3bhk (2387Sft) ఫ్లాట్స్ అమ్మబడును. మల్లారెడ్డినగర్, అప్స్టెర్ ఆఫీసు దగ్గర GNT. 9701162258.

గుంటూరు స్వర్ణభారతినగర్ Lic కాలనీ 2వ లైన్ శ్రీరామాంజనేయస్వామి టవర్స్ 2BHK Sft 1250 ఈస్ట్‌ఫేసింగ్ ఫ్లాట్ గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నది. 9491942233.

విజయవాడ తాడేపల్లిలో 300 గజాలలో 4ఫ్లోర్ల బిల్డింగ్‌లో రెడీ టు ఆక్యుపై ఫుల్ ఫర్నిష్డ్ 3BHK ఫ్లాట్ అమ్మబడును. Rs.1.62 Cr. ✆ 98480 82879.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు సిటీ గోరంట్ల ప్రసాదా అపార్ట్‌మెంట్ దగ్గర 1400 Sft, 2bhk 215 చ||గ|| కార్ పార్కింగ్ ఇంటి గృహప్రవేశానికి సిద్ధం. 98495 10021.

గుంటూరు, అమరావతిరోడ్, పోస్టల్ కాలని (ఫర్నిష్డ్) 114చ||గ|| (18x57) ఉత్తరం ఫేస్ డబల్ ఇల్లు అమ్మబడును. ✆ 7032500800, 9849082369.

ARUNDELPETA

గుంటూరు, అరండల్‌పేట, 17 లైన్, మెయిన్‌రోడ్ దగ్గర, GF FF & SF, ప్లాట్ 166 చ||గ|| (25x60) N/F కమర్షియల్ బిల్డింగ్ అమ్మకం. 8639822627, 9704848587.

DONKA ROAD

గుంటూరు, డొంకరోడ్డు, ఓంకార గుడి ప్రక్కన 230 చ||గ||, 50,000/- గజం, కమర్షియల్ బిల్డింగ్ (G+1 కమర్షియల్ ఫేసింగ్) అమ్మబడును. బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. నోబ్రోకర్స్. 83743 09436.

KORITEPADU

గుంటూరు, కొరిటెపాడు హౌస్ 109 చ.గ. దక్షిణం, 30 yrs old, [illegible] ఇల్లు అమ్మకం. బ్యాంకు లోన్ సౌకర్యం. 9182105255.

NALLAPADU ROAD

గుంటూరు సిటీ - నల్లపాడు హౌసింగ్ బోర్డ్ కాలనీలోని MIG బి5నెం. 202 Sq Yd. విస్తీర్ణంలో కొత్తగా నిర్మించిన గ్రౌండ్ + 2 ఫ్లోర్ల ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. ✆: 9949398786.

PATNAM BAZAR

గుంటూరు పట్నంబజార్ 1సెంటర్ సందులో 2వ సందు నందు 150 చ||గ|| రోడ్డుకు 8 గదుల ఇల్లు ఫేసింగ్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. 9959019201.

SATTENAPALLI

బిల్డింగ్ అమ్మకము

సత్తెనపల్లి నడిబొడ్డున NGO హోమ్ సెంటర్‌లో రన్నింగ్ హాస్పిటల్ వున్న బిల్డింగ్ అన్ని వసతులు గల కమర్షియల్ బిల్డింగ్ (360 చ॥గ 74.6 పొడవు, 43.9 వెడల్పు) అమ్మబడును.

93971 66333
Ph: 94402 01051
99660 78933

GENERAL

Guntur Svn colony 8th lane, House no.D-64 North face, Indipendent house for sale Cont: 9989300250, 9347536222.

గుంటూరు 2/22, బ్రాడీపేటలో 270 చ||గ||, RCC G+Fబిల్డింగ్ అమ్మబడును. బ్యాంకు లోన్ వచ్చును. అద్దెలు రూ: 25,000/-. 63018 95461, 89787 51714.

న్యూ 2BHK ఇండిపెండెంట్ హౌస్. G+1 అప్రూవ్డ్ ప్లాన్, కో|| 20X45, 30అ||రోడ్డు, N/F, 100చ||గ||, ఫుల్ ఫర్నిష్డ్ 2A.C's, 2గీజర్స్, 5 ఫ్యాన్లు, చిమ్నీతో 65 లక్షలు. Ph: 98480 18386.

చెరుకుపల్లి (పొన్నపల్లి) వద్ద NH 216 ఫేసింగ్ 90 చ||గ||లో గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ డాబా ఇల్లు (గృహ మరియు వాణిజ్యానికి అనుకూలం) అమ్మకమునకు కలదు. సంప్ర|| 94915 41758, 81060 45276.

అమరావతి రోడ్డు నెక్స్ట్ జనరేషన్ స్కూల్ రోడ్డులో 200 చ||గ|| రెండంతస్తులు బిల్డింగు ఈస్ట్ ఫేసింగ్ అమ్మకానికి కలదు నో బ్రోకర్స్. 98481 48728.

గుంటూరు లక్ష్మీపురం 3వ లైన్ UBI దగ్గర 236 చ.గ. 5 ఫ్లోర్‌ల కమర్షియల్/రెసిడెన్షియల్ బిల్డింగ్ (ఫ్లోర్ 1856చ.అ. 3BHK) ఫ్లోర్‌వైజ్/ పూర్తి బిల్డింగ్ అమ్మకము. ✆ 90256 99999.

LAND FOR SALE

GENERAL

బాపట్ల జిల్లా అమర్తలూరు గ్రామం/ మండలంలో 7.5 ఎకరాల మాగాణి పొలం అమ్మబడును. ✆: 82473 35468.

ల్యాండ్ ఫర్ సేల్ 17.14 సెంట్స్ 44X175 North ఫేస్, రోడ్ బిట్ ఉప్పలపాడు, నరసరావుపేట. Call: 9246597642.

పొలం అమ్మకము

ఏలూరు జిల్లా పెదపాడు మండలం వసంతవాడ గ్రామములో య.28.50 సెంట్లు ఏకప్రతి పంట భూమి మొత్తంగా గాని/ విడిగా గాని అమ్మకము కలదు. కృష్ణా- ఏలూరు కాలువ క్రింద సాగు ఇతర రైతులతో సంబంధంలేని ప్రత్యేక నీటి వనరు, పొలంలోకి కారు వెళ్ళే సౌకర్యం కలదు.

98493 45590
79013 81590

PLOT FOR SALE

AMARAVATHI ROAD

OPEN PLOTS

318 Sq.yds West facing Plot (40X71.5) @Oldage Home, Near to Titanic Bhashyam School

118 Sq.yds East Facing Plot (26x41) Near to Nextgen School

98855 70666

ARUNDELPETA

గుంటూరు, అరండల్‌పేటలోని 500 గజముల ఇల్లు అమ్మకమునకు కలదు సంప్ర: 63095 33476.

BRUNDAVAN GARDENS

బృందావన్ గార్డెన్స్ 270 గజాలు ప్రధాన రోడ్డు వెనుక వైపు ప్లాట్ N/F, స్టేడియంకు & చౌదరి మెడికల్స్ చాలా దగ్గరగా. సరసమైన ధర ph: 9391032238.

GORANTLA

2 Plots of 198 Sq.Yd and 183 Sq.yd, West Face 40 Feet Roads, CRDA Approved at LAM-Guntur. Contact: 9652210479.

MANGALAGIRI

గుంటూరు-విజయవాడ నేషనల్ హైవే ప్రక్కన కాజా టోల్‌గేట్ దగ్గర APCRDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ స్పాట్ రిజి|| & 70% లోన్ 97014 86924.

GENERAL

East Facing Plot, 266 Sq.Yds 40X60, Rs 39000 sq.yd 3rd Plot Behind Indian Oil Petrol Pump, Mahatmagandhi Inner Ring Road Guntur. No Brokers Contact: 9491877465.

ఫ్లాష్! ఫ్లాష్! చిలకలూరిపేట హైవే ఫేసింగ్ CRDA అప్రూవల్ వెంచర్. బ్యాంకు లోన్ సౌకర్యం. గజం 7500/- మాత్రమే. Phone: 9133574455.

పొన్నూరు-బాపట్లరోడ్, చింతలపూడి గ్రామం ఇంటి నెం3-117లో తూర్పుఫేస్ 23 సెంట్ల స్థలం, ఇంటితోకలిపి అమ్మబడును. ✆ 96182 99979, 94405 59309.

100Acr Fome, Land, Resorts, గజం కేవలం 1333/- మాత్రమే, ఒక్కసారి పెట్టుబడి చేస్తే మకాడమీయ మొక్కల ద్వారా KG 2500 to 6000 రూపాయల ఆదాయం, క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్. 86886 55551.

Gnt - Hyd హైవే దగ్గర విశదల గ్రామంలో 37సెంట్లు ఖాళీ స్థలము అమ్మకం. (కొత్త ORRకి దగ్గరలో) చుట్టూ ప్లాంట్స్. 77029 95676, 96424 54133.

గుంటూరు-కంకరగుంట గేటు వద్ద గాజుల వారి వీధి, సిమెంట్ వరల ప్రక్కన 100గజాల స్థలం(60x17) తూర్పు ఫేస్ అమ్మకమునకు కలదు. 99489 99895.

133.33 Sq.Yds కేవలం 1,00,000/- మాత్రమే వినుకొండ, పల్నాడు డిస్ట్రిక్ట్‌లో లిమిటెడ్ ఆఫర్. ఫోన్: 9133445755.

గుంటూరు- అమరావతి హైవే ఆనుకొని నరుకుళ్లపాడు సమీపంలో CRDA ప్లాట్లు కలవు. గజం 19999/-, 80% బ్యాంకులోన్. ✆ 9030746514, 8333046526.

నిడుముక్కల వైష్ణవి టౌన్‌షిప్ నందు CRDA అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. 73069 60568, 93940 75447.

1) రెడ్డిపాలెం, YVS రెసిడెన్సి 2 BHK, 2) గోరంట్ల శివ గ్రీన్ వ్యాలీ 3 BHK 3) రత్నగిరి కాలనీలో 200 గ|| అమ్మకానికి కలవు. 94926 62195.

హైదరాబాద్, ఔటర్ రింగ్ రోడ్డుకి సిటీకి దగ్గరలో hmda & TS Rera అప్రూవ్డ్‌తో భాష్యం డెవలపర్స్ వారి 58వ ప్రాజెక్ట్ ఆదిభట్లలో ప్లాట్స్ అమ్మకానికి కలవు. 90102 16677.

గుంటూరు, మిర్చి యార్డ్ దగ్గర, సుబ్బారెడ్డి నగర్‌లో ఈస్ట్‌ఫేస్, 74 చ||గ|| ప్లాట్ ఇళ్ళ మధ్యలో తక్కువ ధరకే అమ్మకం. అల్లా రఖ సరాయి. 99080 54955.

216 చ||గ|| (కొ||వె|| 36 లో 54) ఈస్ట్ ఫేస్ స్థలము శ్యామలానగర్ 14 వ లైన్ నందు అమ్మకానికి కలదు. 98489 95914.

తెనాలి, రామలింగేశ్వరపేట తోటావారి వీధి చివర 263 గ|| పడమర & ఉత్తరం బజారులు గల స్థలం అమ్మకం. నో బ్రోకర్స్. 93988 94041.

LEASE/ RENT

GENERAL

Sankarvilas Centre 2500 Sqft. Ground floor & 1st & 2nd Floor for Lease or Sale. Call Dr. Ranga 94402 64541 & Sivaprasad 93465 73583.

PROPERTY FOR SALE

GENERAL

సత్తెనపల్లి మెయిన్‌రోడ్డు బస్‌స్టాండ్ దగ్గరలో 291 చ||గ||లు (60'X44') 2640 చ||అ||లు S/E Face RCC బిల్డింగ్ అమ్మకానికి కలదు. బోర్ సౌకర్యము. No Brokers. ✆ 9603202764, 9948297379.

TO LET

గుంటూరు, రాజేంద్రనగర్, 5వ లైను, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్-101, 3BHK-2600S.Ft. ఫుల్ ఫర్నిష్డ్ అన్ని సౌకర్యాలతో అద్దెకు. ✆: 99495 96999.

గుంటూరు, నవభారత్‌నగర్ 3/A లైన్, సమృద్ధి హెవెన్ అపార్ట్‌మెంట్, 2nd ఫ్లోర్, 4B/R లగ్జరీ ఫ్లాట్, అద్దెకు కలదు. 9948617309.

తెనాలి చెంచుపేట డొంకరోడ్‌లో పెద్ద ఫ్యామిలీకి అనువైన 2BHK ఇండిపెండెంట్ ఇల్లు అద్దెకు (10 వేలు) కలదు. హిందువులకు ప్రాధాన్యత. ✆ 94410 41658.

గుంటూరు, బ్రాడీపేట 1వ లైన్ 12-13 మధ్యరోడ్, న్యూహౌస్, 2nd ఫ్లోర్, 2BHK, అద్దెకు కలదు. కార్ పార్కింగ్ కలదు. 70133 00332, 98668 02988.

చెరుకుపల్లి కోతి (గుళ్ళపల్లి) సెంటర్లో మెయిన్ రోడ్ (గంగరాజు సెంటర్)లో వున్న ఆంజనేయస్వామి గుడి ఎదుట 2500 S.Ft. గల షాపు అద్దెకు ఇవ్వబడును. సంప్ర|| 97042 62662.

గుంటూరు, నగరాలు, హిమనీ నగర్ 5/2 వ లైన్ ఇండిపెండెంట్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ 2 రూమ్స్ (ఫ్యామిలీ) & పెంట్ హౌస్ 1 రూమ్ అద్దెకు కలదు. 9701917849.

గుంటూరు సిద్ధార్థ నగర్ 2 లైన్ నందు ఉత్తరం ఫేసింగ్ డూప్లెక్స్ 4BHK ఫుల్లీ ఫర్నీచర్, 3 కార్ పార్కింగ్ ఇల్లు అద్దెకు కలదు. అద్దె రూ.60,000/-. ✆ 9849719999.

గుంటూరు అరండల్‌పేట 3/2, మార్వాడి గుడి ఎదురు, తులసిమాన్షన్ అపార్ట్‌మెంట్ నందు 2BHK ఫ్లాట్ అద్దెకు కలదు. సం|| 98484 76679.

గుంటూరులో 2/1 గుంటూరు వారి తోట, మెయిన్‌రోడ్డు, రాధికరాయుడు హాస్పిటల్ ప్రక్కన, డ్రీమ్ డెంటల్ మేడపైన 660 Sft. 3 Phase కరెంట్, బాత్‌రూమ్ కలిగిన ప్లాట్ అద్దెకు కలదు. ఫోన్ : 9505759093.

COMMERCIAL

TOLET: Ground Floor (1800 Sq.ft) in 2 stairs building for offices & godown at main road, 12th line, Syamalanagar, Guntur. Cell: 9848112366.

ఇన్నర్ రింగ్ రోడ్ ఫేస్-1, డెకత్లాన్ షోరూమ్ దగ్గర మెయిన్ రోడ్ ఫేసింగ్, క్లినిక్స్, ఫార్మసీ, లాబ్స్, ఐస్‌క్రీమ్ పార్లర్స్‌కు అనుకూలమైన 4 షాప్స్ అద్దెకు కలవు. 94403 08961, 91776 02322.

గుంటూరు పొన్నూరు రోడ్డులో Majestic Towers నందు Commercial Space అద్దెకు/ లీజుకు ఇవ్వబడును. ✆ 8985409775, 9642962619.

గుంటూరు, గుంటూరు వారి తోట 1వ లైన్, డి.నెం: 13-2-17, గ్రౌండ్ ఫ్లోర్, 1500 S.Ft., హాస్పిటల్స్, క్లినిక్స్, ల్యాబ్స్, ఫార్మసీ అనుకూలం. 97032 22607.

గుంటూరు, గుంటూరు వారి తోట 2వ లైన్, డి.నెం.: 13-2-79, గ్రౌండ్ ఫ్లోర్, 6 పెద్ద గదులు ఫ్యామిలీస్/ మెడికల్ గోడౌన్స్ అద్దెకు కలదు. 91339 56766.

గుంటూరు, బ్రాడీపేట 4/1 మెయిన్‌రోడ్ నందు 2వ ఫ్లోర్, ఆఫీసులకు, గోల్డ్ వర్క్ షాపునకు గోడౌన్‌కు అద్దెకు ఇవ్వబడును. Ph : 98845 84181.

తుళ్ళూరు నందు, అమరావతి వెళ్ళు రహదారిని ఆనుకొని ఒక్కొక్క ఫ్లోర్ 5,600 అడుగులు కలిగిన 5అంతస్తుల భవనం, సెల్లార్ పార్కింగ్/ అన్ని వసతులతో, విద్య/ వాణిజ్య సంస్థలకు అద్దెకు ఇవ్వబడును. ✆ 9848133344.

సంగడిగుంట, కనకదుర్గ గుడి దగ్గర, G+2 బిల్డింగ్, 1 & 2nd ఫ్లోర్ (ఒక్కొక్క ఫ్లోర్ 1600 చ||అ||) అద్దెకు కలవు. లిఫ్ట్, పార్కింగ్ కలదు. 9441128868.

TO.LET

విద్యా సంస్థలకు, ఆఫీసులకు 12000 వేలు చ॥అ కమర్షియల్ స్పేసు అద్దెకు ఇవ్వబడును. దాసరి కమర్షియల్ కాంప్లెక్స్ జె.పి.రోడ్,భీమవరం-2

94408 70986
94403 56099

8000 Sft 6th ఫ్లోర్

మంగళగిరి రతన్‌టాటా హబ్, మయూరి టెక్ పార్క్ నందు 8000 Sft గల 6th ఫ్లోరు కార్పోరేట్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును.

✆ 90004 41211

JOBS

Wanted Civil Engineer or architect, 1-3 years experience, walk in interview between time: 11am 1pm contact: 80089 96555, kskarch17yahoo.in

Wanted Export Company Staff 1.Accountant 2. Supervisor (10th Pass) 3. Security Guard Contact : 7386482800, 99082 14472.

Req. Marketing Managers for a reputed Company. Exp. is Must. Attractive Salary + Incentives + TA & DA. 99663 84666.

Opportunity for everyone Marketing Teams/ Managers/ Team Leaders, Calling Operators, Promotors F/P/T Salary (or) Commission work at Narsaraopet, Chil.pet/ Guntur/ Sattenapalli, Pid ✆ 9398621767.

Wanted MBA Marketing/ Business Development/ Supply chain management to work a reputed company at Guntur. Mini 2 years experience. Contact: ✆ 91333 99257.

Paparao High School K.Uppalapadu, Prakasam (Dt). Wanted High School Telugu Teacher & Primary Hindi Teacher & PET (Male & Female) Female Wardens. Free Boarding & Lodging. Salary Negotiable. ✆ 70193 26579, 93921 82210.

KSP Mall; Guntur Requires Manager, House Keeping Staff; Electricians, Security Guards & Office Staff. ✆ 98493 03869.

Wanted Part Time Teacher for 7th to 10th English Subject at Darahaas School, Gorantla, Guntur. 93928 94999.

Wanted MathsTeacher for 3rdto5th Classes and DTP Operator. St.Patrick's E.M. School, IPD Colony extention, Guntur. 9246480803.

Wanted 8 to 10th English Teachers (Afternoon Session only) & 3rd to 5th E.V.S. (Lady Teachers Only) Katuri Public School, lalpuram Con: 94901 14496, 94908 48753.

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

జై గణేష్ గ్రూప్ గుంటూరులో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (ఆడ/మగ) 34 మెంబర్స్ కావలెను. జీతం: 15000+ PF+ ESI. ✆ 96525 42277.

గుంటూరు, AT అగ్రహారం, రామిరెడ్డినగర్, 8వ తరగతి చదువుతున్న బాబుకి CBSE ఇంటి దగ్గర ట్యూషన్ చెప్పుటకు టీచర్ కావలెను. 73866 42817.

భారతదేశ అగ్రగామి సంస్థలో పార్ట్/ ఫుల్ టైం బిజినెస్ పార్ట్‌నర్‌గా చేరండి అధిక కమిషన్ పొందండి. అ: 10th, వ: 30-65 సం||. 7989246788.

WANTED

విజయశ్రీ వారాహి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అరండల్‌పేట, 13/2, గుంటూరు నందు పార్ట్‌టైమ్ మరియు ఫుల్ టైం పనిచేయుటకు అనుభవం ఉన్న, ఉత్సాహవంతులైన యువతీ యువకులు మార్కెటింగ్ స్టాఫ్, చిట్ ప్రమోటర్స్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ మరియు లేడీ స్టాఫ్ (కంప్యూటర్ నాలెడ్జి, డిగ్రీ) కావలెను.

98493 96765

జైగణేష్ సెక్యూరిటీ విజయవాడలో ఫీల్డ్ ఆఫీసర్స్ (Ex. సర్వీస్‌లో సివిల్) కావలెను. జీతం: 35,000+ PF+ ESI సంప్ర: 79933 22229.

దేవాన్ష్ గ్రూప్స్ కొలనుకొండలో కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టుకు 5 సం.ల అనుభవంగల మార్కెటింగ్‌స్టాఫ్ M/F కావలెను. కన్‌స్ట్రక్షన్ ఫీల్డ్ వారికి ప్రాధాన్యత. Salary 18,000/- నుండి 25,000/-వరకు సం. ✆ 87900 21648.

రామకృష్ణ గ్రూప్ VJA HYD. న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+ మంచిజీతం. ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

గుంటూరు కొత్తపేటలోని యర్రాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ANM, GNM నర్సులు & వాచ్‌మెన్, ఆయా కావలెను. భర్త వాచ్‌మెన్‌గా, భార్య ఆయాగా పనిచేయుటకు భార్యభర్తలు కావలెను. ఉచిత వసతి కలదు. ✆: 80195 59657, 99491 25425, 91334 30333.

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+ మంచి జీతం 99087 69888, 95420 47788.

గుంటూరు, లాడ్జి సెంటర్‌లో గల శ్రీనివాస ఫాన్సీ & జనరల్ స్టోర్స్ షాప్‌లో పనిచేయుటకు అనుభవమున్న యువతీ/ యువకులు కావలెను. 92468 46815.

రాధాకృష్ణ హోమియో హాస్పిటల్, గుంటూరు, కొత్తపేట నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ 25yrs, ఇంటర్ చదివిన యువతి కావలెను. 94933 19791.

మల్టీమీడియా, యూట్యూబ్ వర్క్ చేయుటకు వీడియో ఎడిటింగ్ &MS Office తెలిసిన వ్యక్తి కావలెను. యర్రాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. సం: 8019559657, 9949125425, 9133430333.

శ్రీ మౌర్య క్యాటరర్స్ నందు పనిచేయుటకు అనుభవం గల సూపర్‌వైజర్స్ (M/F) కావలెను. ✆ 90009 97781.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95025 91122.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG).

పూర్ణ ఎంటర్‌ప్రైజెస్, గోరంట్ల, గుంటూరులో 1-3 సం|| అనుభవమున్న కంప్యూటర్ ఆపరేటర్ (ఫీమేల్) కావలెను. జీ: 10,000/-. 93908 96165.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్యాంపస్ ఇన్‌చార్జిస్, క్లాసు ఇన్‌చార్జిస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14,000/- నుండి 21,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: ఇంటర్ నుండి పి.జి. వరకు. వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్ర: ఫోన్: 8978480429.

ఫ్లెక్స్ వర్కర్స్ (అనుభవం ఉన్నవారు) మహిళలకు ప్రాధాన్యం నయన గ్రాఫిక్స్, 5/4, అరండల్‌పేట, గుంటూరు. 98852 11112.

గుంటూరు సిటీలో పనిచేయుటకు తెలుగు & ఇంగ్లీషు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ టైపింగ్ చేయ గలిగిన వారు కావలెను. 90003 46060, 98850 90699.

కొటక్ లైఫ్ ఇన్సూరెన్స్ నందు రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్ మరియు గృహిణులుకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. సంప్ర: 93987 36597.

గుంటూరులోని ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు 5 సం.ల అనుభవం కలిగిన అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్స్ (Female) కావలెను. సంప్ర: 9966526666.

గుంటూరు పట్టణంలోని ప్రముఖ హాస్పిటల్‌లో ఈ క్రింది స్టాఫ్ కావలెను. 1.ల్యాబ్ టెక్నీషియన్ 2. రిసెప్షనిస్ట్ 3.డ్యూటీ డాక్టర్ సంప్రదించగలరు. 9142229777.

గుంటూరు పట్టణంలోని ప్రముఖ డయాగ్నోస్టిక్ సెంటర్కు అనుభవంకల PRO కావలెను. సంప్రదించగలరు. 8186899102.

విరూపాక్ష హస్తకళలు అరండల్‌పేట 12వ లైనులో Coreldraw & Photoshop నందు అనుభవం కల్గిన Designer కావలెను. 9346335097.

ప్రముఖ export కంపెనిలో పనిచేయుటకు అనుభవం కలిగిన స్త్రీ/పురుష ఫుల్‌టైం అకౌంటెంట్ కావలెను. Ph: 9642340054.

తెనాలి ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ లోని ప్లాస్టిక్ కంపెనీ నందు పని చేయుటకు వర్కర్లు కావలెను. జీతం : 10 వేలు ✆ 95535 09768.

గుంటూరు, హౌసింగ్ బోర్డు మామిడి కళ్యాణ మండపం నందు గుమస్తా కావలెను. వయస్సు: 30 సం|| - 40 సం||లోపు. ఉ|| 9 గం|| తరువాత సంప్ర|| 9441435555.

గుంటూరు అమ్మప్రాణదానం గ్యాస్ట్రో అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో పనిచేయుటకు ఆయాలు, ANM, GNM నర్సులు, కాంపౌండర్లు, B.ఫార్మసీ, D.ఫార్మసీ, ఫార్మ్-డి, న్యూట్రిషన్ చదివిన వారు కావలెను. 95733 99265.

PARUL University, GNT ఆఫీసులో పనిచేయుటకు టెలీకాలర్స్ & టెక్నీషియన్ కావలెను. జీ|| 10-20K ✆ 83743 25002 & 88858 79076.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌చార్జిస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతము: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్ర. ✆ : 91000 24059.

AP వ్యాప్తంగా విస్తరిస్తున్న ప్రముఖ సంస్థలో పనిచేయుటకు సేల్స్/ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అ|| డిగ్రీ ✆ 83741 76134 మెయిల్: royaltuft@mail.com.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు Senior Accountantగా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 30000/- నుండి 35000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: B.Com/M.Com, MS Office, వయస్సు:30 to 45 సంవత్సరముల పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్రదించగలరు. ✆ : 89784 80429.

గుంటూరులోని ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు MS Office, Tally లో అనుభవము కలిగిన క్లర్క్ (Male) కావలెను. 7382902349.

పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి దగ్గర (నైట్‌డ్యూటీ) & తుళ్ళూరు దగ్గర కన్‌స్ట్రక్షన్ సైట్‌లో సె||గార్డ్స్ 10 మంది. 12గం|| డ్యూటీ, భోజనం + వసతి. ✆ 93911 11702.

చైతన్య సాయి పేపర్‌మిల్స్, యడవల్లి నందు పనిచేయుటకు 1) సీనియర్ అకౌంటెంట్ 2) మెయింటెన్స్ సూపర్‌వైజర్స్ (మేనేజర్) 3) లోడింగ్ సూపర్‌వైజర్స్ (10th క్లాస్) 4) Eicher డ్రైవర్స్ (10th క్లాస్) 5) అటెండర్స్ (గుంటూరు ఆఫీస్). 9059514555.

ప్రముఖ ఓపెన్ ప్లాట్ వెంచర్ నందు టీమ్ లీడర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్ కలవు. 9701122555.

Sales Exe's కావలెను నరసరావుపేట, వినుకొండ, గురజాల, మాచర్ల, సత్తెనపల్లి, పెద్దకూరపాడు, CPT, మంచిజీతం+ ఇన్సెంటివ్ వయస్సు 35లోపు. Ph:7997018666.

Sales Executives కావలెను గుంటూరు, మంగళగిరి, తెనాలి, పొన్నూరు, ప్రత్తిపాడు, తాడికొండ. మంచిజీతం+ఇన్సెంటివ్ వయస్సు 35లోపు. Ph:7997018444.

చీరాల పాపరాజుతోట శ్రీ రాధాకృష్ణ మందిరంకు అర్చకులు కావలెను ఉచిత వసతి + ఆకర్షణీయమైన జీతం సంప్ర: 9441269908.

చందన పిల్లల హాస్పిటల్ నందు పనిచేయుటకు PROలు కావలెను. గుంటూరు, అరండల్‌పేట 18/1, శివా థియేటర్ పక్కన. ✆ 91607 48586.

రేపల్లె - సజ్జావారిపాలెం భారత్ పెట్రోల్ బంకులో పనిచేయుటకు 50 సంవత్సరాల వారు కావలెను. మంచి జీతం+ పని నేర్పించబడును. సెల్: 92461 64672.

గుంటూరు, నరసరావుపేటలో బ్యాంకు వేల్యూర్ ఆఫీసులో పని చేయుటకు డిప్లొమా సివిల్ ఇంజినీర్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. C: 9505799599.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 98662 52220.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి Rs. 25,000/- వరకు ఇవ్వబడును. Hydలో. ✆ 9966568882, 9963489661.

గుంటూరులోని ప్రముఖ ఆర్థోపెడిక్ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన నర్సింగ్ స్టాఫ్, OT టెక్నీషియన్, రిసెప్షనిస్ట్ మరియు ఆయాలు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 98486 50807 / 92475 62921.

మంగళగిరిలో క్రొత్తగా (ప్రారంభం కాబోతున్న) భారత్ పెట్రోలియం బంకులో పనిచేయుటకు పంపు బాయిన్ & గర్ల్స్ మరియు మేనేజరు కావలెను. Ph 9849582369.

ఆఫీస్‌బాయ్ కం|| హెల్పర్ గత 40సం|| నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛందసంస్థలో పనిచేయుటకు వ: 45 సం||లోపు 10th P/F. ✆ 9676116243.

FACULTY/ TEACHERS

Faculty: Bio Chemistry - B.Sc., MSc&Nursing: B.Sc., M.Sc.&Employ: Inter, Degree, Computer. Age: 19-25, Con: Victoria Paramedical Institute, Gnt. ✆: 0863-2222683, 98481 34028, 8332004478.

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724.

Wanted Primary Lady Principal / ao / Incharge and lady English, Maths, EVs and Mother & Helping Teachers.. apple techno School, Krishna babu Nagar, Gujjan gundla, Guntur. 6301036083.

HOSPITALITY

Pulse Cafe and bakery shops at Mangalagiri Premises Manager post, South Indian cook. North Indian cook Cleaning Sweepers staffs Food supply staff Bill counter staff Security staff Minimum 5 years experience. Contact No: 9885711313.

TOURS AND TRAVELS

డిసెంబర్ 5 - Feb 10 నేపాల్, కాశి, అయోధ్య, గయ, బుద్ధగయ, కాట్మాండు, లుంబిని, కలకత్తా, గంగాసాగర్, పుష్కరయాత్ర స్లీపర్ 19500. ✆ 9848782131.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

ఈనాడు
పార్వతీపురం మన్యం
ఆదివారం నవంబరు 23, 2025
5

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

మాదిగ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, మాదిగ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (23 నవంబరు. 2025 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

ఇదిగో పత్రం.. కళ్లలో ఆనందం

ధ్రువపత్రం ఇస్తున్న మంత్రి సంధ్యారాణి

రోగులకు వైద్య సేవల విషయంలో వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సూచించారు. సాలూరు పట్టణంలోని ప్రాంతీయ సుపత్రిలో జరుగుతున్న భవన నిర్మాణ పనులను శనివారం పరిశీలించారు. గుత్తేదారు, అధికారులతో సమీక్షించారు. వైకాపా హయాంలో ఆగిపోయిన పనులను తమ ప్రభుత్వం వేగవంతం చేస్తోందన్నారు. నాణ్యత ఉండాలని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో శిక్షణ పూర్తి చేసుకున్న ఏఎన్‌ఎంలు, ల్యాబ్‌టెక్నీషియన్లకు ధ్రువపత్రాలను అందించారు. – న్యూస్‌టుడే, సాలూరు

డబ్బులాద్దు గురూ.. ఓ టీవీ కొనేయ్!!

లేకపోతే ఓ మంచం చేయించేయ్

రెవెన్యూ శాఖలో లంచాల పర్వం

“వీఆర్వో సారూ నా భూమికి సంబంధించి మ్యుటేషన్‌కు దరఖాస్తు చేసుకున్నా. మీరు ఆర్‌ఐతో మాట్లాడితే నా పని జరుగుతుంది. మీ సార్‌కి కూడా చెప్పా.. కొద్దిగా చూడండి.’ అని దరఖాస్తుదారు ప్రాధేయపడ్డారు. డబ్బులన్నీ వాళ్లకేనా.. మాకూ ఏదో ఒకటి చేస్తే బాగుంటుందని సదరు ఉద్యోగి డిమాండు చేశారు. విజయనగరం జిల్లాలోని ఓ మండలానికి చెందిన వీఆర్వో అన్న మాటలివి.

“అబ్బే డబ్బులా.. వద్దే వద్దు గురు. ఓ టీవీ కొనేసి మా డ్రైవర్‌కి ఇచ్చేయ్. ఓ మంచం చేయించేస్తావా పోనీ. టేకు కర్రదే ఉండాలి మరి’. మరో దరఖాస్తుదారుతో రెవెన్యూ ఉద్యోగి ఇలా అన్నారట.

ఉమ్మడి జిల్లాలో కొందరు రెవెన్యూ ఉద్యోగుల తీరు విమర్శలకు తావిస్తోంది. దాదాపు అన్ని రకాల పనులకూ లంచాలు డిమాండు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఎక్కువ ఫిర్యాదులు వారిపైనే వస్తున్నాయి. దీంతో ఉన్నతాధికారులు సైతం చర్యలకు వెనకాడడం లేదు. – ఈనాడు, పార్వతీపురం మన్యం,న్యూస్‌టుడే,పార్వతీపురం

మ్యుటేషన్లు, పాస్ పుస్తకాల జారీ, ఆన్‌లైన్ చేయడం, బదిలీ, పేర్ల మార్పు, వారసులకు అనుసంధానించడం తదితర పనులకు దోచేస్తున్నారు. ఇలాంటి వ్యవహారంలోనే మూడు రోజుల కిందట కొత్తవలస తహసీల్దారు సస్పెండ్ అయ్యారు. గతంలో విజయనగరం

విజయనగరంలోనే ఎక్కువ..

మండల ఉప తహసీల్దారు, ఈ ఏడాది ముగ్గురు వీఆర్వోలు అనిశాకు చిక్కారు. ఎస్.కోట నియోజకవర్గంలోని ఓ మండల తహసీల్దారు కీలక ప్రజాప్రతినిధి అండదండలున్నాయని అక్రమాలకు పాల్పడుతున్నారు. మాటేసినా అనిశా అధికారులకు చిక్కకుండా తప్పించుకున్నారు. ● గతంలో జియ్యమ్మవలస తహసీల్దారు, పార్వతీపురం ఆర్‌ఐ అనిశాకు చిక్కారు. సాలూరు తహసీల్దారు సస్పెన్షన్‌కు గురయ్యారు.

విలువ కట్టి.. కాసులు పట్టి

● భూముల ధరలకు అనుగుణంగా డిమాండు చేస్తున్నారని రైతులు చెబుతున్నారు. ● ఎకరానికి కనిష్ఠంగా రూ.5 లక్షల వరకు వసూలు చేస్తున్నారు ● బొబ్బిలిలో పనిచేసిన ఓ ఉద్యోగి గతంలో జగనన్న కాలనీలకు భూముల కొనుగోళ్ల విషయంలో చక్రం తిప్పారు. ఈ అక్రమాలపై విజిలెన్స్, సీఐడీ విచారణ జరిగింది. ● కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి సంబంధించి భూసేకరణలో భాగంగా పరిహారం చెల్లింపుల్లో వారిదే కీలక పాత్ర ● బాడంగి మండలంలో మహావీర్ కంపెనీకి చెందిన భూములు కబ్జా చేసేందుకు కన్నేసిన అక్రమార్కులకు అధికారులు సహకరిస్తున్నారని తెలుసుకున్న ఓ ప్రజాప్రతినిధి తీవ్రంగా హెచ్చరించారు. ● గతంలో జామి మండలంలో పనిచేసిన తహసీల్దారు అలమండ సంత సమీపంలో అయిదెకరాల గ్రామకంఠాన్ని వైకాపాకు చెందిన నాయకుడికి అప్పనంగా రాసిచ్చేశారని ఉన్నతాధికారులకు ఇప్పటికే ఫిర్యాదు అందింది.

ఉద్యోగులకు ఆరోగ్య రక్ష

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఉద్యోగులంతా ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, ప్రభుత్వ ప్రత్యేక వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టరు ప్రభాకరరెడ్డి కోరారు. కలెక్టరేట్, ఐటీడీఏ, సబ్ కలెక్టరు కార్యాలయాల అధికారులు, సిబ్బందికి శనివారం కలెక్టరేట్‌లో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంలో అశ్రద్ధ వద్దన్నారు. హెల్పింగ్ హ్యాండ్ పేరుతో అన్ని ప్రధాన ఆసుపత్రుల్లో వాలంటీర్లను నియమించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. రోగులు వాలంటీర్ల పర్యవేక్షణలో ఉంటారని, నిరక్షరాస్యులైన గిరిజనులు వెళితే ఇబ్బందులు లేకుండా చూడటమే దీని ప్రధాన ఉద్దేశమన్నారు. జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డి, డీఆర్వో హేమలత, డీఎంహెచ్‌వో భాస్కరరావు పాల్గొన్నారు.

వైద్య పరీక్షల నిర్వహణను పరిశీలిస్తున్న కలెక్టర్, జేసీ

POLYCAB LT/HT Power & Control Cables
Stockist:
SPARK ENTERPRISES
DABAGARDENS, VISAKHAPATNAM.
CELL: 9963223454, 9849022345
e-mail: spa_ark2004@yahoo.com

దుమ్ము రేపొచ్చు.. దమ్ము చూపొచ్చు!

సమకూరిన క్రీడా సామగ్రి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి నింపితే భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు అవకాశం ఉంటుంది. అందుకే చిన్నారుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రతి పాఠశాలకూ క్రీడా పరికరాలు సమకూర్చనుంది. ఇక దుమ్ము రేపొచ్చని పీడీలు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నాళ్లకెన్నాళ్లకు..

గత వైకాపా ప్రభుత్వ హయాంలో ‘ఆడుదాం-ఆంధ్రా’ అంటూ రూ.కోట్లు ఖర్చు చేసినా ఒక్క విద్యాలయానికి కూడా క్రీడా పరికరాలను అందించలేదు. దీంతో పీడీలున్నా.. పరికరాలు లేక ఆటలకు దూరమయ్యారు. ఇప్పుడు కూటమి వాటిని అందిస్తోంది. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు 1,447 ఉన్నాయి. ఇందులో 98 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. అన్నిచోట్లా ఆటలు ఆడేందుకు అంతో ఇంతో మైదానం ఉంది. ఇటీవల నిర్వహించిన డీఎస్సీలో కొత్తగా 18-20 పీడీ పోస్టులను భర్తీ చేశారు. పాఠశాలలకు 67 రకాల క్రీడా పరికరాలను సమకూర్చారు.

పాఠశాలలకు క్రీడా పరికరాలు

ఏమేం ఇస్తారంటే.. క్రికెట్, వాలీబాల్, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, చదరంగం, బేస్ బాల్, టెన్నికాయిట్, క్యారమ్స్, ఫుట్‌బాల్, హాకీ, సాఫ్ట్‌బాల్, బాస్కెట్‌బాల్, నెట్ బాల్, ఫెన్సింగ్, స్కిప్పింగ్ రోప్స్ తదితర క్రీడలకు సంబంధించిన పరికరాలను పంపించారు. జిల్లాలో 75 క్లస్టర్ పాఠశాలలుండగా.. ఒక్కో దాని పరిధిలో 10 నుంచి 18 వరకు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలున్నాయి. అక్కడి నుంచి క్షేత్రస్థాయికి అవి చేరుతాయి. విద్యార్థుల అభిరుచి ప్రకారం క్రీడలను చేసుకోవచ్చు.

క్రీడాకారులుగా ఎదగాలి

జిల్లాలోని క్లస్టర్లకు వచ్చిన పరికరాలను ఆయా పాఠశాలలకు పంపించాలని ఆదేశించాం. అన్నిచోట్లా సాధన జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి క్రీడాకారులుగా ఎదగాలి.

- రాజ్‌కుమార్, డీఈవో, మన్యం

తిన్నది వంటబట్టేలా..!

ఛార్జీలు పెంచిన ప్రభుత్వం

పార్వతీపురం పట్టణం, రాజాం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత పక్కాగా అమలు చేయనున్నారు. ఇప్పటికే సన్న బియ్యం, కొత్త మెనూతో బలవర్ధక ఆహారం అందుతోంది. పిల్లలు ఇష్టపడి తినేలా మార్పులు చేశారు. తాజాగా నిత్యావసరాల ధరలు పెరగడంతో వంట నిర్వాహకులకు భారంగా మారుతుందని భావించిన ప్రభుత్వం ఆమేరకు ఛార్జీలను పెంచింది. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఈ పెంపు వర్తిస్తుంది.

● ఈ ఏడాది జూన్ నుంచి 3,166 పాఠశాలల్లోని విద్యార్థులకు భోజనం అందిస్తున్నారు. నెలకు రూ.2.96 కోట్ల వరకు ఖర్చవుతోంది. మరో రూ.20 కోట్లను వంట నిర్వాహకుల వేతనాలకు వెచ్చిస్తున్నారు.

ఒక్కో విద్యార్థికి ఇలా..(రూ.లలో)

తరగతి	పాత ధర	కొత్తది
1-5	5.45	6.19
6 నుంచి ఇంటర్	8.17	9.29

వర్తింపు అప్పటి నుంచే..

● ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు ఫిబ్రవరి 19 నుంచి వర్తింపజేశారు ● 9 నుంచి ఇంటర్ వరకు ఆగస్టు 8 నుంచి పరిగణిస్తారు ● ఇంత వరకు అదనపు మెనూ ఛార్జీల కింద 1- 5 తరగతులు చదివే ఒక్కో విద్యార్థికీ రోజుకు 43 పైసలు, ఆరు నుంచి ఇంటర్ వరకు 40 పైసలు ఇచ్చేవారు. ఈ అదనపు ఛార్జీలను మినహాయించారు ● అయిదో తరగతి వరకు ఒక్కొక్కరికీ రోజుకు రూ.0.74, ఆరు నుంచి ఇంటర్ వరకు రూ.1.12 మేర ప్రభుత్వం పెంచిందని డీఈవో మాణిక్యం నాయుడు తెలిపారు.

ఆహారం ఇలా..

సోమవారం: అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు, చిక్కీ

మంగళ: అన్నం, రసం, గుడ్డు కూర, రాగిజావ

బుధ: వెజ్ పలావ్, బంగాళదుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, చిక్కీ

గురు: అన్నం, సాంబారు, గుడ్డు కూర, రాగిజావ

శుక్ర: పులిహోరా, చట్నీ (గోంగూర, కూరగాయలు), ఉడికించిన గుడ్డు, చిక్కీ

శని: అన్నం, కూరగాయల కూర, రసం, రాగి జావ, తీపి పొంగల్

మరో బాలికకు పచ్చకామెర్లు

కలెక్టరు చొరవతో మెరుగైన వైద్యం

పాచిపెంట, పార్వతీపురం, న్యూస్‌టుడే: పాచిపెంట మండలం కూనంబందవలసకు చెందిన గిరిజన బాలికల కోట హాసిని(8) పచ్చకామెర్ల బారిన పడి విశాఖలోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ బాలిక స్థానికంగా ఉన్న మండల పరిషత్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతోంది. తల్లిదండ్రులు సోములు, కనకదుర్గ. ఇటీవల జ్వరం రావడంతో సాలూరులోని ప్రాంతీయాసుపత్రిలో చేర్పించారు. రెండు రోజుల పాటు చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు బుధవారం విజయనగరంలోని ఘోషాసుపత్రికి తరలించారు. గురువారం అక్కడి నుంచి విశాఖ కేజీహెచ్‌కు తీసుకెళ్లారు. పచ్చకామెర్ల వ్యాధి బారినపడినట్లు వైద్యులు నిర్ధారించారని కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న కలెక్టరు ప్రభాకరరెడ్డి ఎన్టీఆర్ వైద్యసేవ విభాగం డైరెక్టరుతో మాట్లాడారు. దీంతో మెరుగైన వైద్యం కోసం కిమ్స్‌లో చేర్పించినట్లు కనకదుర్గ ‘న్యూస్‌టుడే’కు తెలిపారు. మన్యంలో వరుసగా బాలికలు వ్యాధిబారిన పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది.

చికిత్స పొందుతున్న హాసిని

WANTED CIVIL ENGINEERS
B Tech/DCE Having Knowledge in execution of Major Building Projects, CC Roads, Drains etc with minimum 5 years experience having knowledge in handling the project individually and knowledge in taking levels to work at Jangareddygudem, Eluru District, A.P.
RVR INFRA DEVELOPERS
2-1-59. 4th floor, Rayanam's Complex,
Opp Subhadra Arcade Complex,
Bhanugudi Junction, KAKINADA.
E mail : rvrinfradevelopers@yahoo.com

విజయనగరం జిల్లాలో మొట్ట మొదటిసారిగా ఫుల్‌టైం కన్సల్టెంట్ Rheumatologist ఇప్పుడు విజయనగరం సూర్య హాస్పిటల్స్ నందు పూర్తి సేవలు అందించబడును.
Dr.V.Akshay
Consultant Rheumatologist
M.D. (INT MED), PDF
Rheumatology and Clinical
Immunology CMC VELLORE
అపాయింట్‌మెంట్ కోసం సంప్రదించండి:
8977057719
Timing: 9 AM to 5 PM
7.PM to 9 PM

సూర్య హాస్పిటల్స్
100ft రింగ్‌రోడ్, షిరిడి సాయిబాబా గుడిదరి, విజయనగరం
Cell: 7989965667, 8977057719

ప్రణాళికతో ముందుకెళ్లాలి

వీరఘట్టం, న్యూస్‌టుడే: ఇంటర్ పరీక్షలు సమీపిస్తుండడంతో మంచి మార్కులు సాధించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని జిల్లా వృత్తి విద్య శాఖాధికారి వై.నాగేశ్వరరావు అన్నారు. వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం ఆయన సందర్శించారు. కళాశాల ఆవరణలో రూ.5 లక్షల వ్యయంతో జరుగుతున్న తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రిన్సిపాళ్లు డీజీఎస్‌వీ త్రినాథ్, సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి కోసం ఇల్లు అమ్మొద్దు నాన్నా

మనో వేదనతో యువతి ఆత్మహత్య

అనూష (పాతచిత్రం)

బిడ్డ పెళ్లి ఖర్చులకు ఇల్లు, పొలం అమ్మేందుకు సిద్ధపడ్డారా తల్లిదండ్రులు.. అదే జరిగితే నీడ, ఆధారం కోల్పోతారని కుంగిపోయిందా కుమార్తె.. వద్దని వారించింది.. పెళ్లి కుమారుడు తనను చూసేందుకు వస్తున్నాడని తెలిసి ఆవేదనతో తనువు చాలించింది..

ఈ విషాద ఘటన సీతానగరం మండలంలో చోటుచేసుకుంది. చినభోగిల గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు చుక్క శ్రీను, లక్ష్మి దంపతులకు ఇద్దరు అమ్మాయిలు. పెద్ద కుమార్తెకు రెండేళ్ల క్రితం వివాహం చేశారు. రెండో అమ్మాయి అనూష(19) సీతానగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీహెచ్‌డబ్ల్యూ(మహిళా ఏఎన్‌ఎం) పూర్తి చేసి శిక్షణకు సిద్ధమవుతోంది. కొన్ని రోజులుగా తల్లిదండ్రులు పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. దాని కోసం ఇల్లు, కొద్దిపాటి భూమి అమ్ముతున్నారు. దీనికి ఆమె ఒప్పుకోలేదు. అయినప్పటికీ పెళ్లిచూపులకు ఏర్పాట్లు చేయడంతో శుక్రవారం గడ్డి మందు తాగింది. కుటుంబ సభ్యులు జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతిచెందింది. దీంతో కన్నవారు విలపిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, సీతానగరం

పర్యాటకం.. అందనంత దూరం

సీతంపేట మన్యంలో పర్యాటక ప్రాంతాలకు కొదవ లేదు. నిత్యం వందలాది మంది వస్తుంటారు. ఈ నేపథ్యంలో గతంలో తెదేపా హయాంలో పలు ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టింది. వైకాపా ఆ ప్రాజెక్టులకు మోకాలడ్డింది. నిధులు విడుదల చేయక ఎక్కడివక్కడే ఆగిపోయాయి. కూటమి రావడం, కలెక్టర్ ప్రభాకర రెడ్డి పర్యాటకాభివృద్ధిపై దృష్టిసారించడంతో పూర్తవుతాయనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, సీతంపేట

ఊటీ మాటేంటి?

● జగతిపల్లి హిల్ వ్యూ రిసార్ట్స్ నిర్మించి ఊటీ మాదిరిగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. కాటేజీలు, అప్రోచ్ రోడ్డు, రిటైనింగ్ వాల్, విద్యుత్తు సౌకర్యం, అంతర్గత నడకదారులు, తాగునీటి సరఫరా పథకం, రెస్టారెంట్, సినిమా థియేటర్, ఈతకొలను, ల్యాండ్ కటింగ్, మినీ కన్వెన్షన్ హాల్, పిల్లల ఆట స్థలం, క్యాంప్ ఫైర్ తదితర సౌకర్యాలు కల్పించాలని భావించారు. 2017-18లో అప్పటి తెదేపా ప్రభుత్వం రూ.27 కోట్లు మంజూరు చేసింది. తొలి విడతగా రూ.7 కోట్లు విడుదల కావడంతో పనులు ప్రారంభించారు. సుమారు రూ.49 లక్షలతో ఫౌండేషన్, బేస్‌మెంట్, కాటేజీల పనులు చేపట్టారు. వైకాపా రాకతో ఆగిపోయాయి. వాటన్నింటినీ పీపీపీ విధానంలో పూర్తి చేయనున్నట్లు పర్యాటకశాఖ జిల్లా అధికారి నారాయణరావు తెలిపారు.

గిరిజన మ్యూజియంలో నిరుపయోగంగా వస్తువులు

గిరిజన మ్యూజియం ఎప్పటికో?

సీతంపేట పీఎమ్మార్సీలో గిరిజన మ్యూజియం ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ఇది కూడా మధ్యలోనే ఆగిపోయింది. ఆదివాసీలు ఉపయోగించిన బొమ్మలు, ఆయుధాలు, వస్తువులు, వాయిద్య పరికరాలు తదితరాలను సేకరించారు. పీఎమ్మార్సీ భవనం లోపల సివిల్ పనులు చేశారు. గోడలపై కళాకృతులు తీర్చిదిద్దారు. పలు కారణాలతో వదిలేశారు. దీంతో సేకరించిన వస్తువులు పాడై మూలకు చేరుతున్నాయి. ప్రభుత్వం రూ.కోటి మంజూరు చేయడంతో ఐటీడీఏ అధికారులు డీపీఆర్ తయారు చేసి ప్రభుత్వానికి నివేదించారు.

దయనీయంగా జలపాతం..

సీతంపేట మన్యంలో చెప్పుకోదగ్గ ప్రాంతం దోనుబాయి దరి సున్నపుగెడ్డ జలపాతం. అభివృద్ధి లేక దయనీయంగా మారింది. కనీసం రహదారి సౌకర్యం కూడా లేదు. ఇక్కడ పగోడాలు, మెట్లు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, విద్యుత్తు సౌకర్యం, ర్యాంపు తదితరాలు సమకూరిస్తే పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

మధురమే..మధురమే..మధురమే..
ఈ క్షణములు ఇంకా మధురమే..
పదవీ విరమణ శుభాకాంక్షలు
మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు,
మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా!
అయితే వారికి అందించండి, అభినందన చందనాలు.
వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ,
ఈనాడు ద్వారా వారికి అందించండి,
పదవీ విరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు :
9000866020
8008597609

పల్లెల్లో ప్రజా శౌచాలయాలు

వివిధ అవసరాల నిమిత్తం సచివాలయాలు, వారపు సంతలు, వసతి గృహాలకు ఇంటి నుంచి బయటికొస్తున్న మహిళలు, బాలికలు ప్రజా మరుగుదొడ్లు లేకపోవడంతో అత్యవసర సమయాల్లో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం పల్లెల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. కొన్నాళ్లుగా మన్యం జిల్లాలో ఈ పనులు చురుగ్గా సాగుతున్నాయి. దీంతో ఆనందం వ్యక్తమవుతోంది.

– న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

గుమ్మలక్ష్మీపురం మండలం గొయిపాకలో జరుగుతున్న మరుగుదొడ్ల పనులను పరిశీలిస్తున్న అధికారులు

250 మంజూరు

జిల్లాలోని 15 మండలాల్లో స్వచ్ఛభారత్ పథకంలో భాగంగా ఒక్కో శౌచాలయ నిర్మాణానికి రూ.3 లక్షల చొప్పున మొత్తం 250 మరుగుదొడ్లు మంజూరయ్యాయి. ఇప్పటికే సుమారు 50 వరకు పనులు పూర్తవగా.. 100 నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. మరో 100 వరకు ప్రారంభం కావాల్సి ఉంది. వీటి నిర్మాణ బాధ్యత ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు అప్పగించారు. ఇందులో మహిళలు, పురుషులకు వేర్వేరుగా రెండు బ్లాకులు కడుతున్నారు. సమీపంలో ఉన్న పంచాయతీ బోర్ల నుంచి నీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు.

పూర్తికి చర్యలు..

జిల్లాలో మంజూరైన పనుల్లో ఇప్పటికే 50 పూర్తయ్యాయి. మిగిలిన నిర్మాణాలను మరో రెండు నెలల్లో పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. మహిళలు, పురుషులకు వేర్వేరుగా రెండు బ్లాకులు నిర్మిస్తున్నాం. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

- అబ్దుల్ రజాక్, ఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్



(c) eenadu

ప్రైవేటీకరణను ప్రోత్సహించింది వైకాపానే!

● విశాఖ ఉక్కు కర్మాగారంపై రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొండపల్లి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు కర్మాగారానికి గత అయిదేళ్లలో ఇబ్బందులున్నప్పుడు ఏం చేశారని రాష్ట్ర ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వైకాపాను ప్రశ్నించారు. ప్రైవేటీకరణను ప్రోత్సహించి, స్థిరాస్తి వ్యాపారంతో దందా చేయాలని ఆలోచించారని విమర్శించారు. ఉద్యోగుల భవిష్యత్తును కూడా ఆలోచించకుండా దుర్మార్గంగా వ్యవహరించారన్న విషయం అందరికీ తెలుసన్నారు. క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానమంత్రిని ఒప్పించి కర్మాగారానికి రూ. 11,500 కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. కేంద్ర మంత్రి కూడా ప్రైవేటీకరణ ఆలోచన లేదని ప్రకటించిన విషయాన్ని ఉదహరించారు. 1994, 2000, 2024లో మూడుసార్లు కర్మాగారానికి కేంద్ర నిధులు తీసుకొచ్చిందన్నారు. గతంలో స్టీల్‌ప్లాంట్ 25 శాతం ఆపరేషన్‌లో ఉంటే, ఇప్పుడు 80 శాతం ఆపరేషన్‌లోకి వచ్చిందన్నారు. విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు తర్వాత ప్రపంచమంతా ఏపీవైపే చూస్తోందన్నారు. జిల్లాకు ఐటీ పరిశ్రమలు వస్తాయన్నారు. ఇందుకు సీఎం సుముఖంగా ఉన్నారన్నారు. రైతులు పండించే ప్రతి గింజ కొంటామని భరోసా ఇచ్చారు.

అందరికీ గృహయోగం

● 'ఈనాడు' ఫోన్‌ఇన్‌లో గృహ నిర్మాణశాఖాధికారి మురళీమోహన్

– న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్, ఉడాకాలనీ

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

సొంతిల్లు లేనివారు.. ఇల్లు మంజూరైనా నిర్మించని వారు.. స్థలం ఉండీ ఇల్లు లేని వారు.. నిర్మాణం సగంలో ఉన్నవారు నిరాశ చెందనవసరం లేదని, సంబంధిత కార్యాలయాలు, అధికారులను కలిసి దరఖాస్తు చేస్తే లబ్ధి చేకూరుతుందని, గృహయోగం కలుగుతుందని జిల్లా గృహనిర్మాణశాఖాధికారి జి. మురళీమోహన్ చెబుతున్నారు. 'ఈనాడు ఫోన్‌ఇన్' కార్యక్రమం ద్వారా పలువురు సమస్యలను తీసుకురాగా, వారి సందేహాలను ఆయన నివృత్తి చేశారు.

● రెండు నెలల కింద స్థలం కోసం దరఖాస్తు చేశాం. సచివాలయానికి వెళ్తే.. నా భర్త పేరున విద్యుత్తు మీటరు ఉందని అవ్వదన్నారు? మీటరు ఎలా వచ్చిందో మాకు తెలియదు?

- హేమ గణపతిరాజు, బొబ్బిలి

తహసీల్దారు, విద్యుత్తు సంస్థకు దరఖాస్తులు పెట్టండి? కాకుంటే పీజీఆర్ఎస్‌కు రండి.

స్థలం కావాలి

సొంత స్థలమున్న వారికే ఇల్లు ఇస్తామంటున్నారు? స్థలం, ఇల్లు కావాలని దరఖాస్తు పెట్టుకుంటే తిరస్కరిస్తోంది. గతంలో వీఎన్ఆర్ నంబరు ఉంది. నగరపాలక సంస్థకెళితే బ్లాక్‌లిస్ట్‌లో పెట్టామన్నారు. గతంలో స్థలం మంజూరై ఆగిపోయింది? ఏమి చేయాలి?

- ఈశ్వరరావు, ఎస్.కోట, - మదనాన శ్రీనివాసరావు, పురిటిపెంట, - డి.రుషికుమార్, ఎం.బూర్జివలస, -జగ్గారావు, అయ్యన్నపేట, గంటా స్వప్న, కామేశ్వరరావు, బూడి గోవింద, విజయనగరం

అధికారి: మొదట స్థలానికి ఆప్షను లేదు. కొన్నాళ్ల కిందటే ఇచ్చారు. ఇప్పుడు సచివాలయాల్లో ఆవాస్‌లో పేరు నమోదు చేసుకోవచ్చు. వీఎన్ఆర్ నంబరుంటే తహసీల్దారు వద్దకు వెళ్లండి.

● ఇంటి నిర్మాణం శ్లాబు వరకూ పూర్తయింది. బిల్లు రాలేదు.

- ప్రకాష్, చీపురుపల్లి, - కర్రి సింహాచలం, బొబ్బిలి, - రామానాయుడు, చింతలవలస, - భాస్కరరావు, దెందేరు.

బిల్లు రావడానికి సమయం పడుతుంది. జియో ట్యాగింగ్ చేయడం లేదు.

● లేఅవుట్‌లో పట్టాలిచ్చారు. జియోట్యాగింగ్‌కు ఏఈలు చేయడం లేదు.

- ఎం.రాంబాబు, సర్పంచి, మిర్తివలస,

గతంలో ప్రకటించినట్లు కాకుండా పాత లేఅవుట్‌లో సెంటున్నర మాత్రమే స్థలం ఉంటుంది. లబ్ధిదారులు అంగీకరిస్తే ఇచ్చేందుకు అనుమతి వచ్చింది. ఏఈలకు తెలియజేస్తాం.

● మేం వేరే ప్రాంతం నుంచి వచ్చాం. ఇంటి స్థలం, ఇల్లు కోసం పెడితే నమోదు చేయడం లేదు. స్థలం మంజూరైనా పట్టా రాలేదంటున్నారు. **- షేక్ మదీనమ్మ, కొత్తవలస, - ఏకల రూప, మిర్తివలస**

ముందుగా హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ చేసుకుని, సచివాలయంలో దరఖాస్తు చేయండి. మ్యాపింగ్ మార్చాల్సి ఉంటుంది.

28 మందికి డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతి

కొత్తవలస, న్యూస్‌టుడే: జిల్లాలో గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులు, జిల్లా ప్రజాపరిషత్తు, మండల ప్రజా పరిషత్తుల్లో పనిచేస్తున్న సీనియర్ సహాయకులు 28 మందికి గెజిటెడ్ హోదా కల్పిస్తూ డిప్యూటీ ఎంపీడీవోలుగా ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. ఇందులో 15 మంది జిల్లాలోనే పని చేసేందుకు ఆప్షన్ ఎంచుకున్నారు. ఏడుగురు పార్వతీపురానికి, ఆరుగురు శ్రీకాకుళానికి బదిలీ కానున్నారు. వీరిని డిప్యుటేషన్‌పై గ్రామ, వార్డు సచివాలయాల్లో నియమించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కట్టమనేని భాస్కర్ 19న ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 660 మందికి పదోన్నతులు కల్పించారు. మూడంచెల విధానం అమలులో భాగంగా సచివాలయాల పర్యవేక్షణ, సమన్వయం, పనితీరుకు అవసరమయ్యేలా ఈ పోస్టులు మంజూరు చేశారు. జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి సొంత మండలంలోనే పని చేసుకునేందుకు అవకాశం కల్పించారు.

ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌పై ఫిర్యాదు

పార్వతీపురం గ్రామీణం: పార్వతీపురం మండలం పెదబొండపల్లికి చెందిన సీహెచ్.శ్రీదేవి రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్‌పై గ్రామీణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై సంతోషి శనివారం తెలిపారు. ఆయన తనకు వారసత్వంగా వచ్చిన పొలంలోకి అనుమతి లేకుండా కొంతమంది నాయకులు, ఎస్సీలతో కలిసి వెళ్లారని, పంట నష్టం కలిగించారని, తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు.

పారాది కాజ్‌వేకు మరమ్మతులు

బొబ్బిలి గ్రామీణం: ఇటీవల తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు వేగావతి నదిలో ప్రవాహం పెరిగి.. పారాది కాజ్‌వే పాడైపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీ వాహనాలు రామభద్రపురం, బాడంగి, బొబ్బిలి, తెర్లాం మీదుగా మళ్లించారు. రహదారులు బాగోలేక ఎక్కడికక్కడ వాహనాలు కూరుకుపోయాయి. కాజ్‌వే మరమ్మతులకు నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే బేబీనాయన కలెక్టర్ రాంసుందర్‌రెడ్డిని కోరారు. రూ.15 లక్షలు మంజూరు చేయడంతో రెండు రోజులుగా మరమ్మతులు చేస్తున్నారు.

ప్రేమ జంట ఆత్మహత్యాయత్నం

● యువకుడి పరిస్థితి విషమం

రాజాం, న్యూస్‌టుడే: గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ప్రేమ జంట ఆసుపత్రి పాలైన ఘటన రాజాం ప్రాంతంలో చోటుచేసుకుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. రాజాం పట్టణానికి చెందిన ఓ యువకుడు.. గరివిడి మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. యువతి ఇంట్లో చెప్పగా ససేమిరా అన్నారు. దీంతో ఇద్దరూ శుక్రవారం ద్విచక్రవాహనంపై రాజాం వచ్చారు. ఓ హోటల్‌లో గది అద్దెకు తీసుకున్నారు. అక్కడే యువతి మెడలో తాళి కట్టాడు. యువకుడు ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగి కావడంతో ఎలాగైనా బతికేస్తామనుకున్నారు. ఇంతలోనే ఆలోచనలో పడ్డారు. ఇంట్లో తెలిస్తే పరువు పోతుందని భయపడ్డారు. తలెత్తుకోలేమని సంశయించారు. ద్విచక్రవాహనంపై గరివిడి వైపు వెళ్లేందుకు బయలుదేరారు. బొద్దాం సమీపంలోని మైదానంలో వెంట తెచ్చుకున్న గడ్డిమందు తాగేశారు. తొలుత యువతి కొంచెం నోట్లో వేసుకుని వెంటనే బయటకు ఉమ్మేసింది. తాగేసిందనే ఆందోళనలో యువకుడు తాగేశాడు. ఇంతలోనే ఎలాగైనా బతకాలని పరితపించారు. ద్విచక్రవాహనంపై రాజాం ప్రభుత్వాసుపత్రికి వెళ్లారు. యువతి కాస్త తేరుకున్నా.. యువకుడి పరిస్థితి కాస్త విషమంగా ఉన్నట్లు గుర్తించి శ్రీకాకుళం పంపించారు.

విద్యుత్తు తీగలు తగిలి పెయింటర్ మృతి

విజయనగరం పట్టణం: నగరంలోని పద్మావతినగర్-6లో విద్యుత్తు తీగలు తగిలి పెయింటర్ శామ్యూల్ రాజు మృతి చెందిన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. పెయింటింగ్ పనులు చేస్తుండగా విద్యుత్తు సర్వీస్ వైర్లు తగలడంతో మరణించినట్లు మృతుడి భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్‌కుమార్ తెలిపారు.

'ఏఐ టెక్నాలజీ ఇన్ లా' సర్టిఫికేషన్ కోర్సు

ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ఉప కులపతులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఏఐ ఇన్ లా (పీజీఈపీఏఐటీఎల్) ఏడాది పీజీ సర్టిఫికేషన్ కోర్సు అందించేందుకు జేఎన్టీయూ గురజాడ విద్యాలయం, విశాఖపట్నం దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం మధ్య పరస్పర అవగాహన ఒప్పందం జరిగింది. ఏఐ టెక్నాలజీతో న్యాయపరమైన సేవ లందించడం కోర్సు ఉద్దేశం. జేఎన్టీయూలో శనివారం రెండు విశ్వవిద్యాలయాల ఉప కులపతులు డా.వి.వి.సుబ్బారావు, డి.సూర్యప్రకాశరావు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ ఏడాది డిసెంబర్‌లో నోటిఫికేషన్ విడుదల చేస్తామని సుబ్బారావు తెలిపారు. అభ్యర్థులు మరిన్ని వివరాలకు వెబ్‌సైట్లను సంప్రదించవచ్చన్నారు.

30లోగా పదోతరగతి పరీక్ష ఫీజు చెల్లించాలి

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థుల రుసుములను ప్రధానోపాధ్యాయులు ఈ నెల 30లోగా చెల్లించాలని జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యంనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. రూ.50 అపరాధ రుసుముతో డిసెంబరు 5లోగా, రూ.200 రుసుముతో డిసెంబరు 10లోగా, రూ.500 అపరాధ రుసుముతో డిసెంబరు 15 లోగా చెల్లించాలన్నారు. రెగ్యులర్ విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు కలిపి రూ.125 చెల్లించాలని తెలిపారు. www.bse.ap.gov.in వెబ్‌సైట్‌లో పాఠశాల లాగిన్‌లో మాత్రమే చెల్లించాలని సూచించారు. మార్చి 16 నుంచి ఏప్రిల్ ఒకటి వరకు నిర్వహించనున్న ఈ పరీక్షల షెడ్యూల్ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు చెప్పారు.

రూ.100 కోట్లతో సాలూరు పురపాలికలకు తాగునీరు

పైలెట్ ప్రాజెక్టు శుద్ధిప్లాంటును పరిశీలిస్తున్న ప్రభాకర్, ఇంజినీరింగ్ అధికారులు

పాచిపెంట, న్యూస్‌టుడే: అమృత్ తాగునీటి పథకంలో భాగంగా సాలూరు మున్సిపాలిటీకి రూ.100 కోట్లతో తాగునీరు సరఫరాకు మున్సిపాలిటీ, ప్రజా ఆరోగ్యశాఖ ఈఎన్సీ ప్రభాకర్(అమరావతి), ఇంజినీరింగు అధికారుల బృందంతో పాచిపెంట పెద్దగెడ్డ జలాశయాన్ని, అక్కడ నిర్వహిస్తున్న పైలెట్ ప్రాజెక్టు ప్లాంటు (తాగునీటిశుద్ధి పథకం)ను శనివారం పరిశీలించారు. జలాశయానికి ఆనుకుని ఉన్న కొండపై ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మిత ప్రదేశం, ఊటబావుల నిర్మాణం, నీటి నిల్వ సామర్థ్యం తదితర అంశాలపై సమీక్షించారు. జలాశయం నుంచి భూగర్భ పైపుల అమరిక ద్వారా సాలూరు మున్సిపాలిటీకి తాగునీటి సరఫరాపై చర్చించారు. సాలూరులో శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పథకం వివరాలు తెలియజేశారు. పనులు వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఎస్ఈ కామేశ్వరరావు, ఈఈ జ్యోతి, డీఈ ప్రసాద్, పెద్దగెడ్డ జేఈ మోహనరావు పాల్గొన్నారు.

మాక్ అసెంబ్లీకి విద్యార్థుల పయనం

విద్యార్థులతో డీఈవో, ఇతర అధికారులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పోటీల్లో విజేతలైన 9, 10వ తరగతికి చెందిన 8 మంది విద్యార్థులు విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమానికి శనివారం పయనమయ్యారు. ఈ నెల 24న పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మాక్ అసెంబ్లీలో పాల్గొంటారు. ఎమ్మెల్యే, మంత్రి మండలి సభ్యులుగా వ్యవహరిస్తూ శాసనసభ నిర్వహణ, చర్చలు, ప్రశ్నోత్తరాలు వంటి ప్రజాస్వామ్య ప్రక్రియలపై ప్రత్యక్ష అనుభవం పొందుతారని డీఈవో మాణిక్యంనాయుడు తెలిపారు. తన ఛాంబర్లో విద్యార్థులకు సూచనలు చేశారు.

నియోజకవర్గం	విద్యార్థి పేరు	పాఠశాల
బొబ్బిలి	ఎల్.షణ్ముఖరావు	జడ్పీహెచ్ఎస్, పాల్తేరు
చీపురుపల్లి	జి.యశ్వంత్	జడ్పీహెచ్ఎస్, పాలవలస
గజపతినగరం	జె.పవన్‌కుమార్	ఎంజేపీ, కె.కొత్తవలస
నెల్లిమర్ల	జి.వర్షిత, కె.లోహిత్	ఏపీఎంఎస్, భోగాపురం, జడ్పీహెచ్ఎస్ జరజాపుపేట
రాజాం	వి.వెంకటేష్	ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్, ఉంగరాడ మెట్ట
ఎస్.కోట	వి.మనోజ్	జడ్పీహెచ్ఎస్, గంగుబూడి
విజయనగరం	కె.ధనుష్	జడ్పీహెచ్ఎస్, మలిచర్ల

విషాదాన్ని మిగిల్చిన సరదా

సముద్రంలో ఇద్దరు విద్యార్థుల గల్లంతు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: సరదాగా బీచ్‌కు వచ్చిన ఇద్దరు విద్యార్థులు సముద్రంలో మునిగి గల్లంతయ్యారు. వివరాలిలా ఉన్నాయి. బుల్లయ్య కళాశాలలో డిగ్రీ మూడో ఏడాది చదువుతున్న 8 మంది విద్యార్థులు శనివారం వుడాపార్కు లైట్ హౌస్ వద్ద తీరానికి చేరుకున్నారు. ఇందులో నలుగురు స్నానానికి దిగారు. వారిలో నరేంద్రపు ఆదిత్య (20), మానేపల్లి తేజేష్ (20)లను రాకాసి అలలు సముద్రం లోపలికి లాక్కెళ్లిపోయాయి. మరో ఇద్దరు బయటపడ్డారు. సమాచారం అందుకున్న మూడో పట్టణ పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. సీఐ పైడయ్య మాట్లాడుతూ 8మంది విద్యార్థులు పర్యటనకు వచ్చారని, అందులో నలుగురు విద్యార్థినులు ఉన్నారని తెలిపారు. గల్లంతయిన ఇద్దరు విద్యార్థుల కోసం గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. రాత్రయినా ఇద్దరి ఆచూకీ తెలియకపోవడంతో వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఈ ఘటనతో సహచర విద్యార్థులు విషాదంలో మునిగిపోయారు. తేజేస్‌ది పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు కాగా, ఆదిత్యది రాజమహేంద్రవరం.

అడ్వాన్స్‌మెంట్ పరీక్ష

విద్యావిభాగం: అర్హత గల ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులు, జేఐఎస్, ఇతర కేటగిరి వారికి ప్రొఫెషనల్ అడ్వాన్స్‌మెంట్ టెస్ట్-2026 జనవరిలో జరుగుతుందని డీఈవో యు.మాణిక్యం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. అపరాద రుసుము లేకుండా రూ.200 ఫీజు ఈ నెల 26, 27 తేదీల్లోగా చెల్లించాలన్నారు.

చికెన్ ధరలు

రకం	బ్యాగ్(లైవ్)	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	118	206	216

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Precast compound walls now at best installation at any property Anakapalli to Srikakulam ✆ 8688031420.

IndiaStudent.Com AI-EdTech Pvt Ltd. Franchise Offer: @5L/Dist & Investors/Partners Welcome, Grow with Us: 9908981464

ఫెన్సింగ్ వేయబడును. మీ రియల్ ఎస్టేట్‌లో, మీ పొలంలో గానీ వేయబడును. అన్ని రకాల మొక్కలు 3 Years warrantyతో వేయబడును. C: 8074323184.

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్, ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

BUILDING CONSTRUCTION

RCC Precast Compound Wall
73820 13413
82002 36184
GAJANAND CEMENT PRODUCTS Visakhapatnam

HEALTH & CARE

షుగర్ ఉన్నవారికి షుగర్ కంట్రోల్ రైస్ ఇచ్చట అమ్మబడును. 1కేజి, 5కేజి, 10కేజి, 26కేజి ప్యాకింగ్ లభించును. సంప్రదించవలసిన నెం: 9666687161, 8639985849

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్ Dr.Nirmala Vangapandu FOR APPOINTMENT : 63054 71147

PEOPLE CARE

OLD AGE HOME

SVS Old age Home VZM. AC, Non AC రూమ్స్ డే&నైట్ ఆయా, నర్సింగ్ ఇంటి వద్దకే ఫిజియోథెరపీ సేవలు, రుచికరమైన భోజనం. ✆ 9440435006, 9347978375.

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు పర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ల స్థలాలు, వెంచర్లు, పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్. కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

FLAT FOR SALE

FLATS FOR SALE 2 BHK 1125 SFT. 3 BHK 1750 SFT. Deluxe Flats Near Kommadi jn., Highway facing, Paradesipalem, Opp. Audi Car Service Centre. Club House & Swimming pool. FEW FLATS AVAILABLE No GST ✆ 9848948292 9908512090

Tallavalasa Near Tirumala School Close to Highway 950 Sft South Facing New Flats for sale. ✆ 7569397533.

విజయనగరం శ్రీనివాసనగర్ రింగ్ రోడ్డు దగ్గర్లో 2BHK 1160 Sft. కార్ పార్కింగ్‌తో 52 లక్షలు మాత్రమే. అర్జెంట్ సేల్. Ct.: 8249601154.

3BHK G2 1st ఫ్లోర్ E/F 1380 Sft భాగ్యలక్ష్మి ఎన్‌క్లేవ్, ఈజీబై వెనుక రింగ్ రోడ్, విజయనగరం. for Sale. ✆ 9182650432.

HOUSE FOR SALE

House for sale located at Gundalavari street, D.No:18/3/24, Extent. 874 sq.y. (Negotiable) Direct Party. C:9441650941.

Villas at the cost of apartment, at most happening location of Vizag. Near INS Kalinga Chepalappda. ✆ 9989831259

House Sale/Rent 2bh NW Face 222sy vuda Appr plots sale 267sy SW&NW face VT Agraharam. ✆ 8897096792

2/3 BHK Duplex Villas/ Houses & Residential Villa Plots for Sale in KVR Estates. Sarvannivas, VZM ✆ 9493707594.

శ్రీకాకుళం ఎచ్చెర్ల రాజీవ్ స్వగృహ కార్పొరేషన్-అనమిత్ర టౌన్‌షిప్‌లో 5.50సెం॥లో 3BHK డూప్లెక్స్ కంప్లీటెడ్ ఇల్లు కాంపౌండ్‌వాల్‌తో అమ్మకము. ✆ 9849373008

విజయనగరం RTC బస్టాండ్ ఎదురురోడ్డు బాలాజీనగర్ OPP ముత్యాలమ్మగుడి (తోటపాళెం) నందు స్కూల్స్ కాలేజీలు దగ్గర ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును(నో బ్రోకర్స్). ✆ 99854 14306.

LAND FOR SALE

ప్రైమ్ కమర్షియల్ ల్యాండ్ ఆరికతోట జంక్షన్, రామభద్రాపురం (బొబ్బిలి సమీపంలో) పద్ద జాతీయ రహదారికి ఆనుకొని 10 ఎకరాల (N/F) కమర్షియల్ భూమి అమ్మకం. 9704298889, 7731955599

PLOT FOR SALE

33 ft X 66 ft Plot (Total: 242 Sq.Yards) Located at Bobbili Centre, behind 7th Day School. Bank Approved Property Price: Rs.35,000 per Sq.Yard Contact: 9052616313

Global IT Economy Future City Bhogapuram. VMRDA & RERA Approved Open Plots for sale. Cont: 8639765271.

Bhogapuram 1200 Sq. Yards Vizianagaram 1066 Sq. Yards for sale. Contact : 9398478060, 8688031420.

VMRDA with Swimming pool, Resort, Rain Dance, Box Cricket Nr to Collector Office, VZM. 80% Bank Loan C: 9154920207.

200 చ॥గ॥ S/F "శ్రీకృష్ణ నగర్ లే-అవుట్" JNTU జంక్షన్, VZM. 267 చ.గ. N/F "భాస్కర్ నగర్" తాటిగూడ గ్రామం, గరివిడి అమ్మబడును. ✆ 8802889988, 9542031332.

Chipurapalli From Main Road 3KM Nr. Manasadevi Temple 30 Acers VUDA Layout Nr. by R.S. & Bus Stop. Govt Offices. 9912474621

స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

High Way facing 261Sq.Y site (VMRDA approved) Akshaya Nagar in Nelivada Vill., Bondapalli Mdl, VZM for sale ✆ 9676743732.

15 Cents Plot for sale (1,75,000/- pet Cent) at Pandrangi, Anandapuram. Near Google Data Centre 8639045966.

HOUSE PLOTS FOR SALE Sq.Yard. Rs. 7000/- 10 KM to BHOGAPURAM AIRPORT, 2 KM to JONNADA RING ROAD, GVMC LIMITS, BHEEMILI REGISTRATION. VIZAG DISTRICT. ✆ 9151318111 8919189884

SITE FOR SALE Running A+ Car wash Business on highway opposite Cricket Stadium with Site Madhurawada Visakhapatnam ✆95816 58074

PLOT FOR SALE 415 sq.yards SALE / Development, Bhondulagudem, Vizianagram, Very Near to Bypass Road. Cont.: 9848197197 9346377999 9701388799

ఇళ్ల స్థలాలు అమ్మకం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో 3జిల్లాల నడుమ ఇళ్ళ స్థలాలు కేవలం గజం 3999/- మాత్రమే (ఈ నెల వరకు మాత్రమే) 7095005999

భోగాపురం ఎయిర్‌పోర్టుకు దగ్గరలో 200 చ॥గ॥ మరియు తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ దగ్గరలో 300, 200 చ॥గ॥ స్థలములు రీసేల్‌కు కలవు. Contact: 98668 20859.

విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్టు& ఆనందపురం Google చుట్టుప్రక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్‌లోన్‌తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.

Bogapuram Airportకి 3 Km డిస్టెన్స్ లో (గేటెడ్ కమ్యూనిటీ, Airport Residence) Open ప్లాట్స్ అందుబాటులో ఉన్నవి. 15,499 మాత్రమే. ✆ 98486 73474.

VZM సిగ్నల్‌ట్యాంక్ & MIMS ఊటగెడ్డ దగ్గర 200 గజముల Bits '2' కలవు. Contact: 7416816888.

నెల్లిమర్ల రైల్వేస్టేషన్ ఎదురుగా రాజ్ ఐలాండ్ వెంచర్ LP No: 28లో ఉత్తరం రోడ్డుగల 300 చు॥గ॥ స్థలం అమ్మకొనకు కలదు. ఫోన్: 9505759093.

VZM టౌన్‌లో సైట్స్, ఇల్లులు అమ్మకం. ఉడా VMRDA లే-అవుట్ వెంటనే రిజిస్ట్రేషన్. రెసిడెన్సీ & ఇన్వెస్ట్‌మెంట్‌కు మంచిది. ✆ 7799551096.

KVR Estates శక్తిధార్ ఫేజ్-1 రోడ్ పోటు ప్లాటు అమ్మకం. 33x65=238 గజాలు తక్కువ రేటుకే అమ్మకము. విజయనగరం. ✆ 9493707594.

LEASE/ RENT

ఖాళీ స్థలం ప్రహరీ గోడతో పార్వతీపురం హైవేకి ఆనుకొని వేర్‌హౌస్ గోడౌనులకు అనుకూలం. నీరు మరియు వాష్ రూం కలదు. C: 9398576625.

LEASE/ SALE

INDUSTRIAL LAND FOR SALE / LEASE KOTHAVALASA - APIIC INDUSTRIAL PARK, KANTAKAPALLI TOTAL AREA: 9.27 ACRES ROAD ACCESS: 40 FT ROADS ON BOTH SIDES BEST SUITABLE FOR: FACTORIES, WAREHOUSES, MANUFACTURING UNITS, LOGISTICS. CLEAR TITLE - HASSLE FREE REGISTRATION. ✆9553955144

CONSULTANCY

విజయనగరం జిల్లాలో ఇండ్ల స్థలాలు డెవలప్‌మెంట్‌కు మరియు కమర్షియల్ సైట్లు అవుట్రేట్లకు ఇవ్వబడును. ✆ 7095641475, 9700280286.

AGRICULTURE LANDS

Agriculture lands for sale in kumili as well as Chollangipeta. 10 Km distance from Vizayanagaram and 15 Km from Bhogapuram international airport. Contact details Chandrasekhar: 7575969618

TO LET

Rent for House 2BHK in Bhavaninagar, K.L.Puram. Close to JNTU, RTO Office, Tribal University, VZM. ✆ 9014216552, 7382054630.

COMMERCIAL

Commercial Space for Rent/ Lease Ground floor (1200 Sft) & 1st Floor (1700 Sft) at Pradeep Nagar, VZM. C: 8332991662.

Ground floor 3600 Sft building near MR College suitable for clinics, Hospitals and Office spaces Ph:9000773333.

JOBS

బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, బ్రాంచి మేనేజర్స్, కలెక్షన్ మేనేజర్స్, టీమ్‌లీడర్స్, టెలికాలర్స్ M/F వ॥ 25 సం॥లోపు. Qlf.: 10th to డిగ్రీ జీ॥ 15K to 45K. 9133309074

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అవుట్‌సోర్సింగ్/ కాంట్రాక్ట్ పద్ధతిలో వైజాగ్ VZM శ్రీకాకుళం జిల్లాల్లో ఉన్న సంస్థలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, కమర్షియల్ క్లర్క్స్, బుకింగ్ క్లర్క్స్, Jr./ రికార్డ్ అసిస్టెంట్స్, DFO's, స్టాఫ్ నర్స్, MNO, FNO, PO's క్లర్క్స్ ట్రైనీ ఇంజనీర్స్, అటెండర్స్. 10th, ఇంటర్, ఏనీ ITI, బి.టెక్, ఏనీ డిగ్రీ, MBA, MCA జీ: 20K to 50K Age: 18to42 ఇంటర్వ్యూ 24, 25, 26 10 to 5PM C: 7799992384, 7036613555

WANTED A MULTI CRORE ORGANISATION REQUIRES - DYNAMIC, HIGH AMBITIOUS AREA MANAGERS M/F : 40 Years+ Prefer : Retired, VRS, Public/Private Sector, Educated House Wives Also Boarding & Lodging + Salary + Incentives - As per Norms C.V.SATYANARAYANA District Forest Office, Rtd.,/DGM Seethammadhara, Visakhapatnam 9441123957, 70936 59282

Wanted Telecallers & Managers for Reputed Company, M/F, Work at Kottavalasa & Chipurupalli, Sal: 10 to 15K. ✆ 7893465656.

Wanted - Sales officer, Qfn: Any Degree / ITI. Contact: 91543 93851.

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

రామకృష్ణగ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు పేషంట్లసేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను భో+వ+మంచి జీతం ✆ 90631 72246, 82475 00792

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96769 01122.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

Vision buzz కంపెనీలో డోర్ టూ డోర్ మార్కెటింగ్ చేయడానికి యువతి యువకులు స్టాఫ్ కావలెను. డైలీ Payment ఇవ్వబడును. ✆ 9550109729.

లలిత హోండా 2 వీలర్ షోరూమ్స్‌లో పనిచేయుటకు సిబ్బంది కావలెను. * బ్రాంచ్ మేనేజర్స్ - కొత్తూరు, పాలకొండ * కంప్యూటర్ ఆపరేటర్(M) - శ్రీకాకుళం బ్రాంచ్‌ల కొరకు ✆9492770556. 8498884111.

గెస్ట్‌హౌస్ నందు పనిచేయుటకు రూమ్ బాయ్స్ కావలెను. ఉచిత వసతి కలదు. జీతం: 8000+2000(భోజనం) వైజాగ్. Ph: 8374463155

విశాఖలో MVP కాలనీలో ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు చైనీస్ మాస్టర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + వసతి సదుపాయం. ✆ 9492261847.

ఇంటివద్దనే ఉండి మేడం దగ్గర ఇంటి పనులు & పర్సనల్ వర్క్ చేయుటకు అమ్మాయి కావలెను. జీతం+వసతి+భోజన సదుపాయం కలదు. ✆ 8790192999.

విజయనగరంలో టిఫిన్స్ మాస్టర్ కావలెను. సమయం ఉదయం 5 నుండి 11 గంటల వరకు చేయవలెను. ✆ 9849909628.

విజయనగరం బ్యాంకు వెల్యూర్ ఆఫీసు నందు పనిచేయుటకు Diploma Civil Engg. కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. C: 9505799599.

ICICI, Axis, IDFC, Kotak, సిటీ యూనియన్, HDFC బ్యాంక్‌లో మేనేజర్, Asst. మేనేజర్, క్యాషియర్స్ కావలెను. (ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్) Q: డిగ్రీ, బి.టెక్, MBA Age: 30లోపు ✆ 8179805919.

VZM 90రోజులు ఉచితంగా కంప్యూటర్ కోర్సు & ఎలక్ట్రానిక్స్ & హార్డ్‌వేర్ సెక్టార్‌లో ట్రైనింగ్‌తోపాటు, ఉద్యోగం కల్పించబడును. SSC (Pass), Inter, డిగ్రీ, ITI (పాస్/ఫెయిల్) Age: 18to35 ✆ 8919050156, 9493359472.

ప్రముఖ సంస్థలో పనిచేయుటకు Drivers (15000-18000), హెల్పర్స్ (12000-15000) విజయనగరం, బొబ్బిలి, సాలూరువారికి మాత్రమే. ✆ 6305450460.

భోగాపురం, తర్లువాడ, అయినాడ New Layouts మార్కెటింగ్ చేయుటకు Persons కావలెను. మంచి కమీషన్+ఇన్సెంటివ్స్+ Dubai Trip. Cont: 9440123604.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయుటకి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

ఆఫీస్‌బాయ్ కం హెల్పర్ గత 40సం॥ నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛందసంస్థలో పనిచేయుటకు వ: 45 సం॥లోపు 10th P/F. ✆ 9676116243

FACULTY/ TEACHERS

A Private School is seeking applications from Qual., & Exp., candidates for the positions of Teacher and H.M ✆ 9391446385

Wanted Lecturers to teach B.com, M.Com Students on part-time basis: 9640054074. Experience compulsory.

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

SECRETARIAT- OFFICE STAFF

Data Entry With Office Work Required At Duvvada, Pydhibhimavaram And Parawada. Freshers Can Also Apply. Contact: 9885551250

SECURITY GUARDS

Security Guards Required- Must Pass 10th Class. Contact: 7036636670.

కాకినాడ ఏరియాలో ఒంటిమామిడి ప్రాంతం ప్రముఖ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం భోజనం+ వసతి కలదు. డ్యూటీ: 8 గం॥ జీతం: 18,500/- 26 రో॥ ✆ 8374164245, 7893197794.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315/- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ఆగండి.. గొయ్యి చూసి వెళ్లండి

పాలకొండ గాయత్రీ నగర్ ప్రధాన రహదారిలో కల్వర్టు శిథిలమైంది. ఈ వీధిలోనే ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలలు ఉన్నాయి. దీంతో స్థానికులు, విద్యార్థులు రాకపోకలు సాగించడానికి అవస్థలు పడుతున్నారు. కల్వర్టు మధ్యలో విరిగిపోవడంతో రాత్రి సమయాల్లో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. మరమ్మతులు చేపడతామని నగర పంచాయతీ కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

రెండేళ్లుగా పునాదుల్లోనే..

లక్ష్మీపురం గ్రామ సచివాలయ, వెల్‌నెస్ కేంద్రాల భవనాలు రెండేళ్లుగా పునాదులకే పరిమితమయ్యాయి. స్థానిక ప్రాథమిక పాఠశాల ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలంలో వీటి నిర్మాణ పనులు 2023లో ప్రారంభించారు. బిల్లులు రాక గుత్తేదారు పనులు నిలిపేశారు. దీంతో సచివాలయ, ఆరోగ్య, ఆర్‌ఎస్‌కే ఉద్యోగులు అద్దె భవనాల్లో విధులు నిర్వహిస్తున్నారు. భవనాల పూర్తికి చర్యలు తీసుకుంటామని ఇంజినీరింగు అధికారి చంద్రమౌళి తెలిపారు. - న్యూస్‌టుడే, సీతానగరం

కూలిన కల్వర్టుతో భయం

అంతర్రాష్ట్ర రహదారి.. పట్టణానికి కీలక కూడలిలోని వరహాల గెడ్డపై ఉన్న కల్వర్టు పూర్తిగా పాడైపోయింది. ఆరు నెలల క్రితం గోడలు కూలిపోయి ప్రమాదకరంగా మారాయి. అయినా ఇక్కడ ఎటువంటి హెచ్చరికలు ఏర్పాటు చేయలేదు. రాత్రి సమయంలో వాహనాలు తప్పించే క్రమంలో ఏమాత్రం పక్కకు వెళ్లినా గెడ్డలో పడే ప్రమాదం ఉంది. కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని ర.భ శాఖ ఏఈ రాజేంద్ర చెప్పారు. - న్యూస్‌టుడే, పార్వతీపురం పురపాలక

శిథిల భవనం.. పట్టించుకోని వైనం

గుమ్మలక్ష్మీపురం మండల పరిషత్తు కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకుంది. దశాబ్దాల కిందట రేకులతో నిర్మించిన భవనం మరమ్మతులకు గురవ్వడంతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే శిథిలమైన పైకప్పు రేకుల నుంచి వర్షం నీరు కారుతోంది. సీలింగ్ సైతం పూర్తిగా పాడైంది. రూ.1.70 కోట్లతో అంచనాలు తయారు చేశామని, ప్రతిపాదనలు పంపిస్తామని జూనియర్ సహాయకుడు గౌరీశంకరరావు తెలిపారు.

- న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

భామినిలో కరిరాజులు

భామిని, న్యూస్‌టుడే: భామిని మండలం నుంచి ఒడిశాలోకి వెళ్లిపోయిన గజరాజులు మళ్లీ ఒక్కసారిగా లివిరి సమీపంలో ప్రత్యక్షమయ్యాయి. రెండు నెలల క్రితం తువ్వకొండ సమీపంలోని గిరిజనులను భయభ్రాంతులకు గురిచేసి వంశధార నది దాటుకుంటూ ఒడిశా గ్రామాల వైపు వెళ్లిపోయాయి. అప్పటి నుంచి నేటి వరకు వాటి జాడే లేదు. శనివారం ఉదయం లివిరి వద్దనున్న పత్తి పంటలో కనిపించడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ వరి పంట కోత, నూర్పుల దశలో ఉందని, పనుల కోసం పొలాల్లో ఉంటున్న రైతులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందంటున్నారు.

లివిరి సమీప పత్తి పంటలో ఏనుగులు

సమస్య చెప్పండి... పరిష్కారం పొందండి!

పాలకొండ పట్టణంలోని సమస్యలను కమిషనర్ రత్నరాజ్ దృష్టికి తీసుకువెళ్లేందుకు 'ఈనాడు' అవకాశం కల్పిస్తోంది. తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిదీపాలు, పందులు, కుక్కల సంచారంతో అవస్థలు ఇలా సమస్య ఏదైనా కమిషనర్ దృష్టికి తీసుకురావచ్చు. మీరు చేయాల్సిందల్లా కింది నంబర్‌కు నిర్ణీత సమయంలో ఫోన్ చేయడమే.

- న్యూస్‌టుడే, పాలకొండ

★ తేదీ: 24.11.25 (సోమవారం)
★ సమయం : ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల మధ్య
★ చేయాల్సిన ఫోన్ నెంబరు : 98499 44722

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? సీతానగరం మండల కేంద్రంలోని కమలా తోటలో కాలువల నిర్మాణానికి తవ్విన మట్టిని అలాగే వదిలేశారు. - **ఉమామహేశ్వరరావు, స్థానికుడు** ★ మట్టిని చదును చేయిస్తాం. - **ప్రసాద్, ఎంపీడీవో** - న్యూస్‌టుడే, సీతానగరం

? మిర్తివలస దేశతల్లి రాయి వద్ద ఆర్టీసీ బస్సులు నిలపకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. - **వై.తిరుపతి, మిర్తివలస** ★ ఆర్టీసీ డిపో మేనేజరుకు తెలియజేస్తాను. - **వాణిశ్రీ, ఎంపీడీవో** - న్యూస్‌టుడే, బలిజిపేట

? గుమ్మలక్ష్మీపురం ఆర్టీసీ కాంప్లెక్సు వీధి నుంచి పాత బస్టాండుకు వెళ్లే రహదారి పక్కన కాలువలు సక్రమంగా లేక మురుగు పారడం లేదు. - **శివకుమార్, స్థానికుడు** ★ కాలువల నిర్మాణానికి చర్యలు చేపడతాం. - **లక్ష్మి, ఎంపీడీవో** - న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

? పట్టణ 29వ వార్డు పరిధిలోని రామాపురం కాలనీ కాలువల్లో పూడిక తీయడం లేదు. - **ఎస్. శ్రీకాంత్, స్థానికుడు** ★ కాలువలు శుభ్రం చేసి, దోమల నివారణ చర్యలు చేపడతాం. - **కె.కిషోర్‌కుమార్, కమిషనరు** - న్యూస్‌టుడే, పార్వతీపురం పురపాలక

? మొండెంఖల్లు- నీలకంఠాపురం మార్గంలో కైలాసపురం సమీపంలో రహదారి అంచున గుంత ఏర్పడింది. - **రామకృష్ణ, స్థానికుడు** ★ గుంతను పూడ్చుతాం. - **ర.భ.శాఖ అధికారులు** - న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

? పాలకొండ టీచర్సు కాలనీలో కొద్దిరోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. - **లక్ష్మి, గృహిణి** ★ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - **దేవీవరప్రసాద్, ఏఈ** - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

? కొత్తూరు- పాలకొండ ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. -**వెంకటేష్, ఇప్పగూడ** ★ ఇప్పటికే మరమ్మతుల కోసం ప్రతిపాదనలు చేశాం. - **కిరణ్‌కుమార్, ఏఈ, ర.భ.శాఖ** -న్యూస్‌టుడే, సీతంపేట

కాలనీ స్థలాలు.. దోచేందుకు పావులు

- న్యూస్‌టుడే, పాలకొండ, పాలకొండ గ్రామీణం

అక్రమార్కుల కన్ను పాలకొండలోని ఓ కాలనీపై పడింది. అక్కడి ఖాళీ స్థలాలు కాజేసేందుకు పావులు కదుపుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల అండదండలతో విలువైన స్థలాలు కబ్జా చేసి రూ.కోట్లు కొల్లగొట్టేందుకు రెండేళ్ల క్రితం నుంచే ప్రణాళికలు చేస్తున్నారు. అప్పట్లో సాధ్యం కాలేదు. మళ్లీ ఆ ప్రయత్నాలు మొదలెట్టారు.

ఖాళీ స్థలంలో పెరిగిన పనికిరాని మొక్కలు

చేతులు మారుతున్నాయ్

రెండు దశాబ్దాల క్రితం పాలకొండ శివారున జగన్నాథ స్వామి ఆలయ సమీపంలో పేదలకు స్థలాలు అందజేశారు. పట్టణానికి దూరంగా ఉండడంతో అక్కడ ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారులు ఆసక్తి చూపలేదు. కొంతమంది తమకు ఇచ్చిన పట్టాలను వ్యక్తిగత అవసరాల నిమిత్తం విక్రయించుకున్నారు. వందల సంఖ్యలోనే చేతులు మారాయి. కొన్నింటికి పునాదులు వేయగా, మరికొన్ని ఖాళీగా ఉన్నాయి. ఏళ్లుగా నిర్మాణాలు చేయక పనికిరాని మొక్కలతో అధ్వానంగా తయారయ్యాయి.

డిమాండు పెరగడంతో..

సింగన్నవలస కూడలి నుంచి జగన్నాథస్వామి ఆలయానికి సిమెంటు రహదారి నిర్మించడంతో ఈ ప్రాంతం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతోంది. నేరుగా సీతంపేట ప్రధాన రహదారికి చేరుకునే అవకాశం ఉండడంతో ప్రస్తుతం ఇళ్ల స్థలాలకు డిమాండ్ పెరుగుతోంది. ప్రైవేటు లేఅవుట్లు సైతం వెలుస్తున్నాయి. దీంతో ఇక్కడి ఖాళీ స్థలాలపై కొందరి కన్ను పడింది.

విలువ రూ.కోట్లలోనే..: జగన్నాథస్వామి ఆలయం పరిసర ప్రాంతాల్లో 30 సెంట్లు వరకు ఖాళీ స్థలాలు ఉన్నాయి. వీటిపై కన్నేసిన అక్రమార్కులు కొత్త పట్టాలు పుట్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు రెవెన్యూ అధికారుల సహకారంతో వీటిని కాజేసేందుకు యత్నిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక్కడ ఆక్రమిత స్థలాల విలువ రూ.కోటి వరకు ఉంటుందని అంచనా. భారీ స్థాయిలోనే నగదు చేతులు మారుతున్నట్లు సమాచారం.

గోడప్రతుల ఆవిష్కరణ

కలెక్టరేట్ ప్రాంగణం, పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతో విజ్ఞానం మరింత పెరుగుతుందని కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పార్వతీపురం మన్యం పుస్తక మహోత్సవం-2025కు సంబంధించిన గోడప్రతులను శనివారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఈ నెల 25 నుంచి డిసెంబరు 5 వరకు జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సాంస్కృతిక, సాహిత్య, సైన్స్ ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఉపాధ్యాయుల నాటక ప్రదర్శన, వెయ్యి మంది విద్యార్థులతో గీతాలాపన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, డీఎంహెచ్‌వో భాస్కరరావు, నాగభూషణరావు, రచయిత గుంటేడ గౌరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం పరిశీలన

పాచిపెంట: అమ్మవలస, కేసలి రైతుల ప్రకృతి వ్యవసాయాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలంలోని 15 గ్రామాలకు చెందిన 25 మంది రైతులు పరిశీలించారు. ఏకలవ్య ఫౌండేషన్ గన్నేరు పుట్టు వాటర్ షెడ్డు పథకంలో భాగంగా జిల్లా ఇన్‌ఛార్జి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఏవో తిరుపతిరావు, సీఆర్పీలు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం

బెలగాం, పార్వతీపురం గ్రామీణం: పరిశుభ్రత, ఆరోగ్యకర జీవనశైలితో వ్యాధులు దరిచేరవని ఎన్‌సీడీవో జగన్మోహన్ అన్నారు. వెంకంపేటలో వైద్య బృందంతో కలిసి పర్యటించారు. ఆరోగ్య సమాచారం, అందుతున్న సేవల గురించి గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. వెలగవేడు కేంద్రంలో సిబ్బందితో సమావేశమయ్యారు. జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులూ.. వాటి జోలికి వెళ్లొద్దు

కురుపాం గ్రామీణం, సీతానగరం, న్యూస్‌టుడే: విద్యార్థులు మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు బానిస కావద్దని కురుపాం ఎక్సైజ్ సీఐ పి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం కురుపాం ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. లక్ష్యం నిర్దేశించుకుని, శ్రమిస్తే ఉన్నతంగా స్థిరపడొచ్చని సూచించారు. ఎస్సై జె.రాజశేఖర్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సుందరరావు, సిబ్బంది పాల్గొన్నారు. సీతానగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆబ్కారీ శాఖ సీఐ పద్మావతి, ఎస్సై మురళీ అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ దాలినాయుడు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాసరావు

కార్మిక చట్టం రద్దుకు డిమాండు

భామిని, సాలూరు గ్రామీణం, కలెక్టరేట్ ప్రాంగణం, పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: కార్మికులకు నష్టం కలిగించే కొత్త కార్మిక చట్టాన్ని రద్దు చేయాలని సిటు జిల్లా అధ్యక్షుడు డి.రమణారావు డిమాండ్ చేశారు. శనివారం భామిని అంబేడ్కర్ కూడలి, పాలకొండలో.. దీనికి సంబంధించిన ఉత్తర్వుల ప్రతులను దహనం చేశారు. ఎం.అప్పలస్వామి తదితరులు ఉన్నారు. నూతన కార్మిక చట్ట విధానాన్ని ఉపసంహరించుకోవాలని జిల్లా కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించాయి. సిటు జిల్లా కార్యదర్శి వై.మన్మథరావు, నాయకులు పాల్గొన్నారు. సాలూరులో సీఐటీయూ నాయకులు శంకరరావు, రాముడు తదితరులు ఆందోళన చేపట్టారు.

ఏళ్లనాటి కల.. నెరవేరిన వేళ

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో కొఠియా వివాదాస్పద గ్రామాల్లో ఒకటైన నేరేళ్లవలసకు సారిక పంచాయతీ దండిగాం కూడలినుంచి రహదారి నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. దాదాపు 30 గ్రామాల వారు రాకపోకలు చేసే ఈ రోడ్డును నిర్మించాలని గిరిజనులు నాయకులను ఏళ్లుగా వేడుకుంటున్నారు. ఇప్పుడు రూ.2 కోట్లతో సర్పంచి గొర్లెసత్యవతి, తెదేపా నాయకులు భాస్కర్, వెంకటేశ్ తదితరులు పనులు ప్రారంభించారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు

పార్వతీపురం, న్యూస్‌టుడే: రైసుమిల్లు యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫరాల ప్రబంధకుడు కె.శ్రీనివాస్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. జిల్లాలో 104 రైస్ మిల్లులు ఉండగా 11 చోట్ల తనిఖీలు చేపట్టామన్నారు. ఈనెల 24లోగా బ్యాంకు గ్యారెంటీ ప్రభుత్వానికి ఇవ్వాలని చెప్పారు.

జీవనోపాధుల కల్పనకు చర్యలు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: మహిళలు స్వయం ఉపాధికి వీలుగా జీవనోపాధుల కల్పనకు చర్యలు చేపడుతున్నామని వెలుగు డీపీఎం శ్రీనివాసరావు తెలిపారు. గుమ్మలక్ష్మీపురం వెలుగు కార్యాలయంలో శనివారం సిబ్బందితో సమావేశమై సూచనలు చేశారు. మహిళల కోసం కల్పిస్తున్న రాయితీ రుణాల గురించి వివరించారు. ఏపీఎం సతీష్, సీసీలు ఉన్నారు.

వ్యక్తి మృతదేహం లభ్యం

కొమరాడ, న్యూస్‌టుడే: కళ్లికోట వద్ద రెండు రోజుల కిందట నాగావళి నదిలో గల్లంతైన అన్నపురాయుడు మృతదేహం శనివారం లభ్యమైంది. నిమ్మలపాడు తీరంలోని రెల్లి గెడ్డి పొదల్లో కనిపించిందని ఎస్సై నీలకంఠం చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

636 లీటర్ల నాటుసారా ధ్వంసం

పాలకొండ: పాలకొండ ఎక్సైజ్ స్టేషన్‌పరిధిలో జూన్, జులై, ఆగస్టు, సెప్టెంబరులో పట్టుబడిన 636 లీటర్ల నాటుసారా, 232 మద్యం సీసాలను అసిస్టెంటు ఎక్సైజ్ సూపరింటెండెంటు ఎ.సంతోష్, సీఐ కె.సూర్యకుమారి పర్యవేక్షణలో ధ్వంసం చేశారు.

వ్యక్తి అరెస్టు: కురుపాం గ్రామీణం, గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం మండలం పుట్టజమ్ము కూడలి వద్ద అక్రమంగా నాటుసారా విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి, 10 లీటర్లు పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ పి.శ్రీనివాసరావు తెలిపారు.

నాణ్యమైన విద్యుత్తు సరఫరా

పాలకొండ గ్రామీణం: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తున్నామని ట్రాన్సుకో ఎస్ఈ కె.మల్లికార్జునరావు అన్నారు. పాలకొండలో సిబ్బందితో సమావేశమై, మాట్లాడారు. స్మార్ట్ మీటర్లపై అపోహలు తొలగించాలన్నారు. సూర్యఘర్ అధిక శాతం వినియోగించేలా చూడాలని చెప్పారు.

పిల్లలకు ప్రత్యేక ఆధార్

కొమరాడ, న్యూస్‌టుడే: విద్యార్థులకు ఆధార్‌లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు పాఠశాలలో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో రమేష్, ఎంఈవో నారాయణస్వామి అన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలుర గురుకులంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని పరిశీలించారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

గుమ్మలక్ష్మీపురం, బెలగాం, పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి సమస్యలకు సంబంధించి వినతులు అందించారు. తాగునీరు, రహదారులు, భూ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కొన్నింటిని ఆమె తక్షణమే పరిష్కరించారు. ★ పార్వతీపురంలోని తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే విజయచంద్ర ప్రజాదర్బార్ నిర్వహించి వినతులు స్వీకరించారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వినతి స్వీకరిస్తున్న జగదీశ్వరి

అరసాడలో తెదేపా కార్యాలయం ప్రారంభం

బలిజిపేట, గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తెదేపా జెండా రెపరెపలాడించాలని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర నాయకులతో అన్నారు. శనివారం సాయంత్రం అరసాడ గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, మాట్లాడారు. అనంతరం గ్రామంలోని సీనియర్ కార్యకర్తలను ఎమ్మెల్యే సత్కరించారు. తెదేపా మండలాధ్యక్షుడు పి.వేణుగోపాలనాయుడు, అరకు పార్లమెంట్ బీసీసెల్ అధ్యక్షుడు బి.రామ్మోహనరావు, నాయకులు వెంకటినాయుడు, పాపినాయుడు తదితరులు పాల్గొన్నారు.

రిబ్బను కత్తిరిస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర తదితరులు

జాతీయస్థాయి పోటీలకు పయనం

బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట మండలం చిలకలపల్లి గ్రామానికి చెందిన జి.సౌమ్య స్కూల్ గేమ్స్ అండర్-19 విభాగంలో జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో తలపడేందుకు శనివారం హరియాణా పయనమైంది. గత నెల జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 400 మీటర్ల పరుగు పందెంలో సౌమ్య ప్రతిభ కనబర్చి జాతీయస్థాయికి ఎంపికైంది. ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు జరిగే పోటీల్లో పాల్గొననున్నట్లు కోచ్ లక్ష్మణ్ తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Parvathipuram Branch, Parvathipuram Manyam District**, I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. BALAGA NAVEEN KUMAR** S/o B Nageswara Rao by keeping the below mentioned schedule property of **Mr. BALAGA NAGESWARA RAO** S/o B Appala Naidu as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Erstwhile Vizianagaram District, Presently Parvathipuram Manyam District, Parvathipuram Mandalam, Tallaburidi Gram panchayat and village accounts covered by S. No.52-7 an extent of Ac.0.17 cents or 822.8 Sq. yards of vacant land is bounded by:

EAST : Road ; **SOUTH** : Land of Perumalla Madhav ; **WEST** : Land of Chappa Gowri Naidu ; **NORTH** : Land of Perumalla Madhav

Visakhapatnam Dt.22.11.2025

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Seethammadhara, Visakhapatnam-13. **Mobile No.9885166648**
Mail: sreenivaskoduri@gmail.com

రాష్ట్రస్థాయి క్రీడలకు క్రాంతి

బలిజిపేట గ్రామీణం, న్యూస్‌టుడే: అరసాడ జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి దత్తి అనీల్ క్రాంతి రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు టి.ఈశ్వరరావు, పీడీ పి.బాలకృష్ణ తెలిపారు. శుక్రవారం కోటిపాంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన అతను చిత్తూరులో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి విజయనగరం జిల్లా జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట సత్యసాయి సేవా సమితి మందిరంలో శనివారం 300 మంది నిరుపేదలకు తహసీల్దారు బాలమురళీకృష్ణ, సమితి కన్వీనరు వి.సుబ్బారావు చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. 20 మంది అనాథలకు నెలకు సరిపోయేలా బియ్యం, పప్పు తదితర సరకులు అందించారు.

గోతుల పూడ్చివేత

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీ భగవాన్ సత్యసాయి సేవా సమితి సభ్యులు సాలూరు పట్టణ రోడ్లపై ఉన్న గోతులను సిమెంటు, కాంక్రీటుతో పూడ్చారు. దీంతో పలువురు అభినందనలు తెలిపారు.

బ్రీత్ ఎన్‌లైజర్‌తో అవస్థలు

మాట్లాడుతున్న కోటి

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగులు విధులకు వెళ్లే ముందు సెక్యూరిటీ సిబ్బంది బ్రీత్ ఎన్‌లైజర్ పరీక్షలు చేస్తున్నారు. ఆ యంత్రంలో సాంకేతికత సక్రమంగా లేక పోవడంతో ఉద్యోగులు బలి కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎన్ఎంయూ జిల్లా అధ్యక్షుడు కోటి అన్నారు. శనివారం స్థానిక ఎన్జీవో హోంలో సమావేశమై, మాట్లాడారు. పరికరంలో చూపించిన అంకెలను పరిగణనలోకి తీసుకుని జిల్లాలో ఇప్పటికే ముగ్గుర్ని విధుల నుంచి తొలగించారన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈనెల 26, 27న జిల్లావ్యాప్తంగా అన్ని డిపోల వద్ద ధర్నా చేపడుతున్నట్లు హెచ్చరించారు. కేవీఎస్‌రావు, ఎస్వీ రావు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులందరికీ ఎటువంటి ప్రయాస లేకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయనుందని మామిడిపల్లి పీఏసీఎస్ ఛైర్మన్ డొంక వెంకటరమణ అన్నారు. శనివారం ఆయన స్థానిక నాయకులు, పెద్దలతో కలిసి పీఏసీఎస్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. డైరెక్టర్ రొంపల్లి వెంకటేష్, మాజీ అధ్యక్షుడు పెద్దింటి మాధవ, బూసతవుడు, భరత్ శ్రీను, రామకృష్ణ, టి.తిరుపతిరావు, చినబాబు, మానిటరింగ్ అధికారి పి.జ్యోతి, సీఈవో నాని తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తూస్తున్న నాయకులు





పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ముస్లిమ్స్ (మహమ్మద్), (సయ్యద్), (షేక్), (పఠాన్) కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ముస్లిమ్స్ (మహమ్మద్), (సయ్యద్), (షేక్), (పఠాన్) కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' ముస్లిమ్స్ (మహమ్మద్), (సయ్యద్), (షేక్), (పఠాన్) కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (23 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌లను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006,
9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సాప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

వైభవం... చెన్నకేశవుని కల్యాణం

మార్కాపురం పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో శనివారం స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి మూలవిరాట్టును ప్రత్యేకంగా అలంకరించి కల్యాణ క్రతువు జరిపించారు. కల్యాణోత్సవంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వీరికి ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. -న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం

ఈనాడు ప్రకాశం

ఆదివారం 23 నవంబరు 2025 5

సైనికుల ఊరు... గిద్దలూరు

సైనికులంటే జిల్లాలో గిద్దలూరు ప్రాంతం గుర్తుకొస్తుంది. జిల్లావ్యాప్తంగా మాజీ సైనికులతోపాటు ప్రస్తుతం సేవలందిస్తున్నవారు సుమారు 28 వేల మంది ఉండగా, వీరిలో ఒక్క గిద్దలూరు నియోజకవర్గంలోనే 18 వేల మందికిపైగా ఉండడం గమనార్హం. వీరందరూ 1962లో చైనా యుద్ధం నుంచి ఇప్పటివరకు జరిగిన యుద్ధాల్లో పాల్గొన్నారు. అర్ధవీడు, వీరభద్రాపురం, నాగులవరం, రామాపురం, అనుమలవీడు, రాచర్ల, కృష్ణంశెట్టిపల్లె, ముండ్లపాడు, బురుజుపల్లె, తురిమెళ్ల, మల్లారెడ్డిపల్లె తదితర గ్రామాల్లోని ఇంటికి ఇద్దరు, ముగ్గురు, నలుగురు చొప్పున కూడా సైనికులుండడం విశేషం.

-న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

అతివలను ముంచేసి.. అడ్డగోలుగా మేసేసి..!

▶ మహిళా కార్మికులతో బోగస్ సంఘాల ఏర్పాటు
▶ రూ.కోట్ల రుణాలు మంజూరులో మెప్మా అవినీతి

వారికి మెప్మా అంటే ఏమిటో తెలియదు. పొదుపు సంఘాలపై అసలు అవగాహనే లేదు. వారి ఆధార్ కార్డులు కొందరు తీసుకుని పొదుపు సంఘాల్లో సభ్యులుగా చేర్చి రూ.కోట్లలో రుణాలు కొట్టేశారు. మెప్మాలో బోగస్ సంఘాల పేరిట రుణాలు కాజేసిన ఉదంతాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. పూర్తి స్థాయిలో విచారణ జరిపితే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయి. -ఈనాడు, ఒంగోలు

ఒంగోలు డీఎస్పీ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న అర్జీలు

గ్రానైట్ పరిశ్రమలు విస్తరించిన చీమకుర్తి ప్రాంతానికి ఇతర రాష్ట్రాల నుంచి వలస కార్మికులు కుటుంబంతో సహా వచ్చారు. మహిళా కార్మికులను కొంతమంది తెలివిగా మెప్మాలోని పొదుపు సభ్యులుగా చేర్చారు. ఒకటి కాదు.. రెండు కాదు.. దాదాపు 14 సంఘాల్లో సభ్యులుగా చేర్చారు. దాదాపు రూ.2.50 కోట్ల మేర రుణాలు కొల్లగొట్టారు. తాజాగా జిల్లాలో బోగస్ సంఘాల వ్యవహారం చర్చనీయాంశమవ్వడంతో వలస కార్మికులను చేర్చిన విషయం బయటకొచ్చింది. ఇదే మాదిరిగా ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ఉన్న యానాది కుటుంబాలకు చెందిన వారికి బకాయిలు ఉన్నాయంటూ బ్యాంకు నుంచి నోటీసులొచ్చాయి. నిరక్షరాస్యులైన తాము రూ.లక్షల నగదు ఎలా చెల్లించాలని, అక్రమార్కుల నుంచి డబ్బులు వసూలు చేసి న్యాయం చేయాలని కోరుతున్నారు.

రూ.కోట్లు కొల్లగొట్టినా..

ఒంగోలు నగరంలో ఏడు బోగస్ సంఘాలు ఏర్పాటు చేసి రూ.1.40 కోట్లు కొల్లగొట్టిన వైనంపై ఫిర్యాదులొచ్చాయి. దీనికి బాధ్యులైన ఆర్‌పీని సస్పెండ్ చేశారు. నెలల వ్యవధిలో ఆమె తిరిగి పొరుగు జిల్లాలో మంచి పోస్టింగ్ దక్కించుకున్నారు. నాలుగు నెలల కిందటే రికవరీ చేయాలని ఆదేశాలు ఉన్నా ఎంతవరకు వసూలు చేశారనేది ఆ దేవుడికే ఎరుక. బోగస్ రుణాలు జారీచేయడంలో ఆరితేరిన అధికారి ఒకరు రూ.3 కోట్ల విలువైన విల్లా కొనుగోలు చేశారంటే ఏస్థాయిలో అక్రమాలకు పాల్పడ్డారో అర్థం చేసుకోవచ్చు. తప్పు చేసినా, ఏం కాదనే భావనతో బోగస్ రుణాల వ్యవహారం రూ.పదుల కోట్ల నుంచి రూ.వంద కోట్లకు చేరుకుంది.

అక్రమాలకు పాల్పడిన అధికారులు, సిబ్బందిని వదిలేసి తమపై బురద జల్లడం తగదని మెప్మా రిసోర్స్ పర్సన్లు (ఆర్పీలు) శనివారం ఆందోళన చేపట్టారు.

మాపై బురద జల్లడం తగదు

సామాజిక మాధ్యమాల్లో కొందరు తమపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని డీఎస్పీ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, అందరిని ఒకేగాటన కట్టడం తగదన్నారు.

విచారించి చర్యలు తీసుకుంటాం

ఎవరైనా రుణం తీసుకోకున్నా బ్యాంకు నుంచి నోటీసులు వచ్చినట్లయితే మెప్మా కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే విచారించి చర్యలు తీసుకుంటాం. బోగస్ సంఘాల పేరుతో రుణాలు తీసుకున్న వ్యవహారంపై విజిలెన్స్ విచారణ జరిపించాలని ఎమ్మెల్యే జనార్దన్ ఇప్పటికే కోరారు. బోగస్ రుణాలపై మెప్మా ఉన్నతాధికారులకు నివేదించాం. -శ్రీహరి, మెప్మా పీడీ

కోర్టు సముదాయంలో మొక్క నాటుతున్న హైకోర్టు న్యాయమూర్తులు

అందరి కృషితోనే సత్వర న్యాయం

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: అందరి కృషితోనే బాధితులకు సత్వర న్యాయం అందుతుందని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాగూర్ అభిప్రాయపడ్డారు. మార్కాపురం పట్టణంలోని కోర్టు సముదాయంలో రూ.2 కోట్లతో నూతనంగా నిర్మించిన జిల్లా ఆరో అదనపు జిల్లా కోర్టు, సీనియర్ జడ్జి (సివిల్ డివిజన్) కోర్టు భవనాలను శనివారం ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్, జస్టిస్ వై.లక్ష్మణరావు, జిల్లా న్యాయమూర్తి ఎ.భారతి, కలెక్టర్ రాజాబాబు హాజరయ్యారు. వీరు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించే కార్యక్రమాన్ని ఎల్ఈడీ తెరపై వీక్షించారు. ఈ సందర్భంగా భవనాల్లోని గదులను హైకోర్టు న్యాయమూర్తులు ప్రారంభించారు. అనంతరం హాలులో సర్వమత ప్రార్థనలు చేశారు. కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తి రాజా వెంకటాద్రి, న్యాయాధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

చెక్కు చెదరని చట్టు బావి

చిత్రంలో కనిపిస్తోంది కనిగిరి పట్టణంలోని లోదుర్గానికి వెళ్లే మార్గంలోని చట్టు బావి. ఈ ప్రాంతాన్ని కాటమరాజు పరిపాలించిన కాలంలో కొండల నడుమ రాతి పొరల నుంచి వచ్చే ఊట నీరు ఆధారంగా 30 అడుగుల లోతున బావిని నిర్మించారు. నిత్యం నిండు కుండలా స్వచ్ఛమైన నీరందిస్తోంది. ఈ బావి నీరు తాగితే ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని, ఫ్లోరైడ్‌ను దరి చేరనివ్వదని ఇక్కడ ప్రజల నమ్మకం. ఈ బావి సర్వ రోగ నివారిణి అని, ఇప్పటివరకు ఎండిపోయిన దాఖలాల్లేవని ఇక్కడ పెద్దలు చెబుతున్నారు.

-న్యూస్‌టుడే, కనిగిరి

ఇంటర్ పరీక్షలకు సన్నద్ధత

ఇంటర్మీడియట్ పరీక్షలు సమీపిస్తుండడంతో ఉత్తీర్ణత మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం నిపుణులైన అధ్యాపకులు తయారు చేసిన నమూనా ప్రశ్నపత్రాలు (క్వశ్చన్ బ్యాంకు) అందజేసింది. ఇటీవల జరిగిన అర్ధ సంవత్సరం పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చినవారికి ఉపయోగపడే విధంగా రూపొందించారు. సబ్జెక్టుల్లో ఉత్తీర్ణులు కావాలంటే 35 మార్కులు సాధించాలి. యూనిట్, అర్ధ సంవత్సర పరీక్షల్లో ఆ మేరకు మార్కులు సాధించలేనివారిని సి గ్రేడ్‌గా గుర్తించారు. వీరికి క్వశ్చన్ బ్యాంకుతో పరీక్షలు నిర్వహించి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేవిధంగా శిక్షణ ఇవ్వనున్నారు.

-న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

జిల్లాలో విద్యాసంస్థలు 183
ప్రభుత్వ కళాశాలలు 24
జూనియర్లు 22 వేలు సీనియర్లు 21 వేలు
సి గ్రేడ్ విద్యార్థుల అంచనా 20 శాతం

పరీక్షల మధ్య వ్యవధి ఎక్కువ: గతంలో ఒక రోజు జూనియర్ ఇంటర్, రెండో రోజు సీనియర్ ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించేవారు. ఈసారి టైంటేబుల్‌లో మార్పులు చేశారు. మొదటి సంవత్సరం సిలబస్ మారడంతోపాటు గణితంలో ఏ, బి పేపర్లను కలిపి ఒకే పరీక్షగా నిర్వహించనున్నారు. దీని కోసం 32 పేజీల ఆన్సర్ బుక్‌లెట్ అందజేయనున్నారు. ఈ మార్పుల దృష్ట్యా విద్యార్థులు చదువుకోవడానికి తగిన సమయం ఇస్తూ షెడ్యూలు ప్రకటించారు. వచ్చే ఏడాది జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఒకేషనల్ విద్యార్థులకు, ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు జనరల్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు జరగనున్నాయి. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు నెలరోజులపాటు థియరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఒక్కో పరీక్ష మధ్య 4 నుంచి 5 రోజులు వ్యవధి ఉంది.

ఈనెలాఖరుకు సిలబస్ పూర్తి

ఈ నెలాఖరుకు సిలబస్ పూర్తి చేసి, వచ్చే నెల మొత్తం రివిజన్ జరుగుతుంది. మొత్తం 67 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నాం. మొదటి సంవత్సరం సిలబస్ మారినందున విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కళాశాల యాజమాన్యాలను ఆదేశించాం. -ఆంజనేయులు, ఆర్ఐవో

మెగా ఉద్యోగ మేళాలో 329 మంది ఎంపిక

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలు నగరంలోని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం విద్యాకేంద్రంలో శనివారం మెగా ఉద్యోగ మేళా నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో చేపట్టిన మేళాలో 34 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. మొత్తం 515 మంది డిగ్రీ విద్యార్థులు హాజరు కాగా, 329 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. నిరుద్యోగ యువత ఉద్యోగ మేళాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి రమాదేవి సూచించారు. మేళాలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి జె.రవితేజ, కళాశాల ప్రతి నిధి నాగేశ్వరరావు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

మీ నగదు వేరే ఖాతాకు వెళ్లిపోయిందా?

ప్రస్తుతం నగదు బదలాయింపులన్నీ చరవాణి ద్వారానే చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పొరపాటున చరవాణి నుంచి యూపీఐలో పంపిన నగదు వేరే వారి ఖాతాలకు వెళ్తుంటాయి. అటాంటప్పుడు నిబంధనల మేరకు సంస్థలను సంప్రదిస్తే డబ్బులు తిరిగి పొందవచ్చు. అదెలాగో తెలుసుకుందాం.. నగదు వేరే ఖాతాకు పొరపాటున బదిలీ జరిగితే ఎంత త్వరగా చర్యలు తీసుకుంటే డబ్బు తిరిగి పొందే అవకాశం అంత ఎక్కువగా ఉంటుంది. డబ్బు పంపిన యూపీఐ ఐడీ, తేదీ, మొత్తం వంటి వివరాలు సేకరించాలి.

ముందుగా ఏ నంబరుకు డబ్బులు పంపారో చూసుకోవాలి. తర్వాత యూపీఐ యాప్ కస్టమర్ సర్వీస్ సెంటర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి. పంపిన యూపీఐ ఐడీ వివరాలు అందజేయాలి. తర్వాత మీ బ్యాంకును సంప్రదిస్తే డబ్బులు తిరిగి పొందే విధంగా సాయం చేస్తారు. సంబంధిత బ్యాంకు కస్టమర్ సర్వీస్ నంబరుకు ఫోన్ చేసి వివరాలు ఇవ్వాలి. వాళ్లకు మీరు డబ్బులు పంపిన యూపీఐ ఐడీ, వివరాలు తెలపాలి. యూపీఐ సేవలు అందించే నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేయవచ్చు. పంపిన డబ్బు పెద్ద మొత్తంలో ఉంటే సైబర్ పోలీసు స్టేషన్‌లో సమాచారమివ్వాలి. -న్యూస్‌టుడే, సీఎస్‌పురం

గృహాలకు కూటమి కాంతులు

ప్రధానమంత్రి ఆవాస్ యోజన లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు తెలిపింది. గృహవినియోగ విద్యుత్తును ఆదా చేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 4 ఎల్ఈడీ దీపాలు, 6 ఎల్ఈడీ ట్యూబ్‌లైట్లు, 2 ఫ్యాన్లు ఉచితంగా అందించనుంది. ఈఈఎస్ఎల్, గృహనిర్మాణ శాఖ సహకారంతో బీఈఈ స్టార్‌రేటెడ్, ఎనర్జీ ఎఫిషియల్ గల పరికరాలు సమకూర్చనుంది. 2026 నాటికి జిల్లాలోని 59 వేల మంది పీఎంఏవై లబ్ధిదారులకు పంపిణీ చేయనుంది. కర్బన ఉద్గారాలను తగ్గించి ఎక్కువ కాంతివంతంగా ఈ దీపాలు పనిచేయనుండగా, ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో బీఎస్‌డీసీ ఫ్యాన్లు చల్లదనం పంచనున్నాయి. దీంతో లబ్ధిదారులకు విద్యుత్తు ఖర్చులు తగ్గడంతోపాటు జిల్లావ్యాప్తంగా విద్యుత్తు ఆదా కానుంది. ఈ మేరకు ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన గృహనిర్మాణ సదస్సులో వివరాలు వెల్లడించారు. -న్యూస్‌టుడే, అర్ధవీడు

కంది.. కనిగిరికో పేరుంది

కనిగిరి అంటే కంది సాగుకు పెట్టింది పేరు. జిల్లాలో సగం దిగుబడులు ఇక్కడ నుంచే ఉత్పత్తి అవుతుండడం విశేషం. జిల్లా వ్యాప్తంగా 1.09 లక్షల ఎకరాల్లో పంట సాగవుతుండగా, ఒక్క కనిగిరి నియోజకవర్గంలోనే 50 వేల ఎకరాలకు పైగా సాగవుతోంది. కరవుతో అల్లాడిపోయే ఈ ప్రాంతంలో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటూ అధిక సాగుతోపాటు అధిక దిగుబడులు సాధిస్తూ రైతులతోపాటు ప్రజలు వలస బాట పట్టకుండా ఆపద్బాంధవుడిలా ఆదుకుంటోంది.

-న్యూస్‌టుడే, వెలిగండ్ల

ఒంటరి మహిళలే లక్ష్యం!

▶ వారం వ్యవధిలో మూడు చోరీలు ▶ పోలీసులకు చైన్‌స్నాచర్ల సవాల్

ఒంటరి మహిళలే లక్ష్యంగా చైన్‌స్నాచర్లు చెలరేగిపోతున్నారు. వరుస చోరీలతో జిల్లా పోలీసులకు సవాలు విసురుతున్నారు. వారం రోజుల వ్యవధిలోనే ఒంగోలు, మద్దిపాడు, పొదిలి పోలీసుస్టేషన్ల పరిధిలో వరుసగా మూడు చోరీలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. పట్టపగలు మెడలో బంగారం వేసుకుని బయటకు రావాలంటేనే మహిళలు భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. -న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

ఇటీవల ఒంగోలు నగరంలోని రాజీవ్‌నగర్‌లో చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన యువకులు (సీసీ కెమెరా ఫొటో)

అనుభవం లేక పట్టుబడ్డాడు

నాలుగు రోజుల కిందట మద్దిపాడు మండలం బూరేపల్లి కాలనీలో చెన్‌స్నాచింగ్ జరిగింది. ఉదయం ఓ వృద్ధురాలు తన ఇంటి ముందు శుభ్రం చేస్తుండగా ఓ యువకుడు ఆమె మెడలోని మూడు సవర్ల బంగారు గొలుసును లాక్కెళ్లాడు. పారిపోయే క్రమంలో స్థానికులకు పట్టుబడ్డారు. జె.పంగులూరు మండలానికి చెందిన ఇతడు గుళ్లాపల్లి గ్రోత్‌సెంటర్‌లో పని చేస్తూ నాగులుప్పలపాడు మండలం కొత్తకోటలో నివాసముంటున్నాడు. ఆన్‌లైన్ రమ్మీకి అలవాటు పడి రూ.3 లక్షల వరకు అప్పులపాలై వాటిని తీర్చే దారిలేక నేరానికి పాల్పడినట్లు పోలీసు విచారణలో వెల్లడైంది. నిందితుడు తొలిసారిగా చోరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.

దురలవాట్లకు బానిసలై..

మద్యం, గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగులు, ఆన్‌లైన్ రమ్మీ వ్యసనాలకు గురైన యువతే ఈ తరహా నేరాలకు ఎక్కువగా పాల్పడుతున్నారు. వ్యసనాలతో అప్పులపాలై వాటిని తీర్చే మార్గం లేక దొంగలుగా అవతారమెత్తుతున్నారు. తాము ఉండే హాస్టళ్లలో సహచరుల మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను కొట్టేసి జల్సా చేస్తున్నారు. మరింతగా అప్పుల ఊబిలో కూరుకుపోయి ద్విచక్ర వాహనాల చోరీలు, చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. జిల్లాలో చైన్‌స్నాచర్లు రెచ్చిపోతున్న నేపథ్యంలో పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరించి వీరికి ముకుతాడు వేయాల్సి ఉంది.

లైనింగ్ పూర్తయిన అనంతరం గ్యాంటరీని ముందుకు జరుపుతున్న పనులను పరిశీలిస్తున్న ఇంజనీర్లు

శరవేగంగా రెండో సొరంగం లైనింగ్ పనులు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలతో చేరిన వరద నీటితో నిలిచిపోయిన వెలిగొండ ప్రాజెక్టు రెండో సొరంగం పనులు పునఃప్రారంభమయ్యాయి. లైనింగ్ పనులు వేగవంతమయ్యాయని ఈఈ కృష్ణారెడ్డి తెలిపారు. గత నెల 29, 30వ తేదీల్లో కురిసిన భారీ వర్షాలతో సొరంగాల్లో వరద నీరు చేరడంతో రెండో సొరంగం లైనింగ్ పనులు నిలిచిపోయాయి. రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి వారం రోజుల్లో రెండు సార్లు వచ్చి సొరంగాల్లో నుంచి డీ వాటరింగ్ పనులను పర్యవేక్షించారు. త్వరితగతిన డీ వాటరింగ్ పనులు పూర్తి చేసే విధంగా దిశానిర్దేశం చేశారు. దీంతో 19 రోజుల్లో సొరంగాల్లో నీటిని బయటకు పంపారు. రెండో సొరంగంలోని 16 కిలోమీటరు నుంచి 17 కిలో మీటరు వరకు లైనింగ్ పనులు చేపట్టినట్లు ఈఈ తెలిపారు.

25వ వర్ధంతి

స్వర్గీయ నీరుకట్టు మాల్యాద్రి నాయుడు గారు
మాజీ మున్సిపల్ చైర్మన్, ఒంగోలు.
జననం: 18.06.1945 మరణం: 23.11.2000

మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి మా అందరి మనస్సులలో చెరగని ముద్రవేసుకున్న మీరు మానుండి దూరమై 25 సం॥లు గడిచినను మీ జ్ఞాపకాలు మరువలేము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చమని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: నీరుకట్టు రాములమ్మ మరియు కుటుంబ సభ్యులు

నేడు విద్యుత్తు బిల్లులు చెల్లించొచ్చు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు బిల్లులు చెల్లించడానికి వీలుగా సెలవు దినమైనా ఆదివారం జిల్లాలోని అన్ని కేంద్రాలు తెరిచే ఉంటాయని విద్యుత్తుశాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు. అవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఎల్ఎల్ఆర్ మేళాను పరిశీలిస్తున్న డీటీసీ సుశీల

దివ్యాంగులకు ఎల్ఎల్ఆర్ మేళా

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో రెండో రోజైన శనివారం జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ, జిల్లా రవాణాశాఖల ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఎల్ఎల్ఆర్ మేళా నిర్వహించారు. 'ఈనాడు'లో ఈనెల 19వ తేదీన 'దివ్యాంగులైనా మామూలే...ధ్రువపత్రాలకు మామూళ్లే' శీర్షికన ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. ఇందులో భాగంగా తొలిరోజు శుక్రవారం 57 మంది పూర్తి వివరాలతో నమోదు చేసుకున్నారు. ఈ మేరకు దరఖాస్తుదారులు ఎల్ఎల్ఆర్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. మేళాను డీటీసీ సుశీల, జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ఏడీ సువార్త, రవాణాశాఖ అధికారులు పర్యవేక్షించారు.

మెరిపిస్తారో... మురిపిస్తారో?

▶ నేడు ఒంగోలుకు భూగర్భ గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర రాక
▶ సమస్యల పరిష్కారంపై గ్రానైట్ పరిశ్రమల యజమానుల ఆశలు

జిల్లాలో గ్రానైట్ రంగం కొంతకాలంగా స్తబ్దుగా ఉంది. అసలే ఎగుమతుల్లేక నష్టాల్లో ఉన్న పరిశ్రమపై శ్లాబు మొత్తం పెంచడాన్ని నిరసిస్తూ పరిశ్రమల యజమానులు నెల రోజులకు పైగా ఆందోళన కొనసాగించారు. ఎట్టకేలకు చర్చలు జరిపి పరిశ్రమలు తెరిపించేవిధంగా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ప్రత్యేక కమిటీ ఏర్పాటుతో వివాదం తాత్కాలికంగా సద్దుమణిగినా పరిశ్రమ మనుగడ సాగించాలంటే ప్రభుత్వం స్పష్టమైన చర్యలు చేపట్టాల్సి ఉందని యజమానులు కోరుతున్నారు. ఒంగోలు నగరంలో గనులశాఖ భవనానికి శంకుస్థాపన నిమిత్తం ఒంగోలుకు ఆదివారం మంత్రి కొల్లు రవీంద్ర వస్తున్న నేపథ్యంలో తమ సమస్యల పరిష్కారంపై దృష్టిసారించాలని వారంతా కోరుతున్నారు. -ఈనాడు, ఒంగోలు

గ్రానైట్ క్వారీల్లో లభించే ముడిరాయికి రాయల్టీ వసూలు చేసే బాధ్యత ఓ ప్రైవేటు సంస్థకు అప్పగించారు. అప్పటి వరకు గ్రానైట్ పాలిషింగ్ యూనిట్లలో సింగిల్ బ్లేడ్‌తో నడిపే నిర్వాహకులు రూ.27 వేలు చెల్లించేవారు. దీనిని రూ.35 వేలకు పెంచడంతోపాటు అదనంగా మరో రూ.35 వేలు చెల్లించాలని ప్రైవేటు సంస్థ ప్రతినిధులు డిమాండు చేశారు. దీంతో ఆందోళన చెందిన పరిశ్రమల నిర్వాహకులు నిరసన చేపట్టారు. ఎట్టకేలకు చర్చల ద్వారా రూ.10 వేలు అదనంగా చెల్లించేవిధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. సమస్యపై గనుల శాఖ జేడీ స్థాయిలో ప్రత్యేక కమిటీని నియమించారు. సమస్యలపై అధ్యయనం చేసేందుకు నియమించిన కమిటీ గ్రానైట్ పరిశ్రమల యజమానులతో ఒంగోలులో గత వారం సమావేశమైంది. పెంచిన మొత్తాన్ని తగ్గించాలని, పాత విధానంలోనే శ్లాబు మొత్తాన్ని వసూలు చేయాలని డిమాండు చేస్తున్నారు.

ఉత్పత్తి ఆధారంగానే వసూళ్లకు డిమాండు

ప్రస్తుతం ఒక క్యూబిక్ మీటరు ముడిరాయికి రూ.350 అడుగుల మేర అనుమతులు ఇస్తుండగా, ఇప్పుడు అధునాతన పరిజ్ఞానం వినియోగిస్తున్న నేపథ్యంలో 450 అడుగులకు అనుమతించాలని కోరుతున్నారు. ఒక నెల చెల్లించిన శ్లాబు మొత్తం ఏ నెలకు ఆ నెల కాకుండా మూడు నెలలు కాలవ్యవధి పెంచాలన్నారు. ముడి రాయికి రాయల్టీ వసూలు విషయమై, తాము ఉత్పత్తి ఎంత వరకు చేశామో దాని ఆధారంగానే వసూలు చేసే విధానం ఉండాలని యజమానులు కోరుతున్నారు. కమిటీలోని అధికారులు అధ్యయనం పేరుతో కాలయాపన చేయకుండా గ్రానైట్ రంగం నిలదొక్కుకొనేలా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు. గనుల శాఖ మంత్రి రవీంద్ర తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతారని గ్రానైట్ పరిశ్రమల యజమానులు ఆశిస్తున్నారు.

శ్రద్ధాంజలి

25-11-1948 13-11-2025

కీ॥శే॥ నాదెళ్ళ సుబ్రమణ్యం గారు
చైర్మన్ : N.S. గ్రూప్స్, మార్కాపురం

సాధారణ జీవితంలో అసాధారణంగా ఎదిగిన మీ కీర్తి అజరామరం...మీ స్ఫూర్తి ఆచరణీయం..
మీ విలువలు మాకు మార్గదర్శకం... మీ జీవితం మాకుఆదర్శనీయం...
మీరు లేరన్న నిజం మాకు తీరనిశోకం... మా అందరి హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచిన
మీ పవిత్ర ఆత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తూ...

వైకుంఠ సమారాధన: తేది: 23-11-2025 ఆదివారం రోజు N.S కళ్యాణ మండపము రాజాజీ స్ట్రీట్ మార్కాపురం నందు జరుగును.
సంతాప సభ: 12.00 To 1.00 PM

కుమారుడు : నాదెళ్ళ చంద్రమౌళి
కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

(c) eenadu

పాఠశాలలకు వసతి.. విద్యార్థులకు ఉన్నతి

● వెన్నంటి నిలిచే పీఎంశ్రీ పథకం

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, సాంకేతిక నైపుణ్యం పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎంశ్రీ పథకాన్ని తీసుకువచ్చింది. అందులో భాగంగా ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో పలు రకాల వసతులు ఏర్పాటు చేయనుంది. అలాగే విద్యార్థులు ఉన్నతంగా రాణించేందుక సాంకేతిక పరిజ్ఞానం, క్రీడా మైదానాలు, గ్రంథాలయాలు, కిచెన్ గార్డెన్లు, వాటర్ హార్వెస్టింగ్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారు. - న్యూస్‌టుడే, కంభం

రూ.6 కోట్లతో అభివృద్ధి పనులు

జిల్లాలో 48 పాఠశాలల్లో రూ.6 కోట్లతో చేస్తున్న 181 పనులు దాదాపుగా పూర్తయ్యాయి. వాటిల్లో కెమిస్ట్రీ ల్యాబ్‌లు, ఆటస్థలాలు, నీటిని భూమిలోకి ఇంకింపజేసే ప్రాజెక్టులు తదితరాలున్నాయి. ఆయా పాఠశాలల వద్ద ర్యాంపులు, తదితర పనులు పూర్తి చేయాల్సి ఉంది. ల్యాబ్‌లకు సంబంధించి తదితర సామగ్రి రావాల్సి ఉంది. ● కంభం బాలికల గురుకుల పాఠశాల కెమిస్ట్రీ ల్యాబ్ నిర్మించారు. పలు రకాల ఆటలకు సంబంధించిన కోర్టు నిర్మాణాలు పూర్తి చేశారు. ● బేస్తవారపేట బాలుర ఉన్నత పాఠశాలలోనూ గ్రంథాలయ భవనాన్ని నిర్మించారు. పనులు దాదాపుగా పూర్తి కావచ్చాయి. ● అర్థవీడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కెమిస్ట్రీ ల్యాబ్ భవనం, స్కౌంట్, గైడ్స్‌లో భాగంగా విద్యార్థులకు యూనిఫాం, శిక్షణ ఇచ్చారు. లాంగ్ జంప్, ఖోఖో, వాలీబాల్ కోర్టులు, ర్యాంపులు ఏర్పాటు చేశారు.

ఆదివారం వస్తే క్షేత్ర పర్యటనలు

కొమరోలు మండలంలోని ఇడమకల్లు ప్రాథమికోన్నత పాఠశాలను ఎంపిక చేశారు. స్కౌంట్, గైడ్స్ శిక్షణ, యూనిఫాం అందజేశారు. కబడ్డీ, ఖోఖో కోర్టులు తీర్చిదిద్దారు. క్షేత్ర పర్యటనలో భాగంగా విద్యార్థులను ఆదివారాల్లో కర్నూలు జిల్లాలోని బెలూం గుహలకు తీసుకెళ్తున్నారు. రాచర్ల మండలంలోని ఏపీ మోడల్ స్కూల్‌ను ఎంపిక చేశారు. ఆట స్థలం బాగు చేయించారు. గిద్దలూరు మండలం ముండ్లపాడులోనూ పనులు చేశారు. ఈ పథకంలో భాగంగా పాఠశాలల్లో వసతులు సమకూరుతున్నాయి. ల్యాబ్‌ల్లో పరికరాలు, గ్రంథాలయాల్లో పుస్తకాలు తదితర వాటిని ఏర్పాటు చేయించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మహిళలకు అండగా కూటమి ప్రభుత్వం

కొండపి (గ్రామీణం), న్యూస్‌టుడే: రాష్ట్రంలో మహిళలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శనివారం కొండపిలోని సీతారామ కల్యాణ మండపంలో డీఆర్‌డీఏ, వెలుగు శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని కొండపి, మర్రిపూడి, జరుగుమల్లి మండలాల స్వయం సహాయక సంఘ సభ్యులకు మెగా రుణ మేళా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంత్రి స్వామి, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ.. మూడు మండలాల్లోని 578 గ్రూపులకు రూ.25.15 కోట్ల రుణాలు అందజేసినట్లు తెలిపారు. సత్య మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో అధికారంలో ఉన్న కొంత మంది అప్పుడు ఏమీ చేయలేక, ప్రస్తుతం నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ టి.నారాయణ, ఏఎంసీ నీలకంఠ, ఏపీఎం గోపీనాథ్, తెదేపా ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి రామయ్య చౌదరి, కొండపి ఏఎంసీ ఛైర్‌పర్సన్ తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాల సభ్యులకు నమూనా చెక్కు అందజేస్తున్న మంత్రి స్వామి, దామచర్ల సత్య తదితరులు

వెలిగొండ ప్రాజెక్టుపై నిర్లక్ష్యం తగదు: సీపీఐ

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: కరవు..కాటకాలకు నిలయమైన పశ్చిమ ప్రకాశంలోని వెలిగొండ ప్రాజెక్టుపై కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని, ఇది తగదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య అన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరో రూ.4వేల కోట్లు కేటాయిస్తే వెలిగొండ ప్రాజెక్టు పూర్తవుతుందని, కానీ బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టు నిధులు కేటాయించే విషయంలో మొండి చెయ్యి చూపుతూ ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్టును ఇంత దారుణంగా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. అదే విధంగా కనిగిరి దగ్గర అట్టహాసంగా శంకుస్థాపన చేసిన నిమ్జ్ పరిశ్రమకు ఇంత వరకు అతీగతీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేవీ.కృష్ణగౌడ్, సీనియర్ నాయకులు అందె నాసరయ్య, ఎస్‌కె.కాశీం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

729 పంచాయతీల్లో ఉపాధి గ్రామసభలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకం కూలీల సమస్యలపై జిల్లాలోని 729 గ్రామ పంచాయతీల్లో శనివారం గ్రామ సభలు నిర్వహించారు. కొత్తగా ఉపాధి కార్డుల మంజూరుతోపాటు ఈ-కేవైసీ, కూలీలకు పనుల గుర్తింపుపై అర్జీలు స్వీకరించారు. మొత్తం 9,534 కుటుంబాలు ఉపాధి కార్డుల మంజూరు నిమిత్తం దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

‘ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుకుందాం’

ఒంగోలు గ్రామీణం: సమష్టిగా పశు సంవర్ధక ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుకుందామని ఏపీఎన్‌జీవీఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బి.సేవా నాయక్ సూచించారు. స్థానిక సంతపేటలోని జిల్లా పశు వైద్య కార్యాలయంలో శనివారం ఆంధ్రప్రదేశ్ నాన్-గ్రాడ్యుయేట్ వెటర్నరీయన్స్ ఫెడరేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పశు వైద్య విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయాలని కోరారు. అనంతరం ఫెడరేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా టీవీ.రమేష్‌బాబు, ఉపాధ్యక్షుడిగా పి.శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శిగా వి.ప్రసన్నలక్ష్మి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా విజయసారథితోపాటు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం ఉద్యోగుల సమస్యలపై అర్జీ అందజేశారు.

రాష్ట్ర అధ్యక్షుడు బి.సేవా నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగుల సంఘం నాయకులు

నాణ్యమైన విద్య అందించేలా బోధన సాగాలి

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా ఉపాధ్యాయులు బోధించాలని డీఈవో ఎ.కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక జడ్పీహెచ్‌ఎస్‌లో జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రణాళికలు పక్కాగా అమలు చేయాలన్నారు. నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని వివరించారు. డిసెంబర్ 5న జరిగే మెగా పేరెంట్స్ సమావేశానికి ప్రతి విద్యార్థి తల్లి లేదా తండ్రి హాజరయ్యేలా చూడాలన్నారు. ప్రతి అంశాన్ని నిశితంగా చర్చించినప్పుడే శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం పలు అంశాలపై అవగాహన కల్పించారు. శిక్షణలో మండలంలో మొత్తం 130 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు టి.కిషోర్‌బాబు, డి.వెంకటరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.ప్రమోదలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈవో కిరణ్‌కుమార్

● సమావేశాలకు హ్యాండ్ బుక్‌తో రండి : ఒంగోలు నగరం : క్లస్టర్ సముదాయ సమావేశాలకు వచ్చే ప్రతి టీచర్ హ్యాండ్ బుక్‌తో రావాలని డీఈవో ఎ.కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం జిల్లాలోని అన్ని మండలాల్లో క్లస్టర్ సముదాయ సమావేశాలు నిర్వహించారు. నగరంలోని పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఒంగోలు మండల సమావేశంలో డీఈవో పాల్గొని మాట్లాడారు. విద్యాశాఖ ఈ సమావేశాలకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. బోధనలో మెలకువలు తెలుసుకునేందుకు సమావేశం దోహద పడుతుందన్నారు. ఎస్‌ఏ-1 పరీక్షలకు సంబంధించిన ఏబీసీడీ గ్రేడ్స్‌తో సమావేశానికి రావాలన్నారు. సమావేశంలో ఎంఈవో టి.కిషోర్‌బాబు, హెచ్ఎం ఎం.రాధిక పాల్గొన్నారు.

తితిదే క్యాలెండర్లు, డైరీల విక్రయ కేంద్రం ప్రారంభం

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురించిన 2026 నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్ల విక్రయ కేంద్రాన్ని శనివారం శ్రీగిరిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీగిరి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి మాట్లాడుతూ తితిదే డైరీలు, క్యాలెండర్లు తక్కువ సంఖ్యలో వచ్చినందున ఒక్కొక్కరికి ఒక్కొక్కటి మాత్రమే ఇవ్వటం జరుగుతుందన్నారు. భక్తులు ఈ విషయంలో శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులతో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

మనువాద భావజాలాన్ని వ్యతిరేకిద్దాం: సీఐటీయూ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మనువాద భావ జాలానికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జీవీ.కొండారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఎల్‌బీజీ భవన్‌లో శనివారం ఐద్వా జిల్లా కార్యకర్తల శిక్షణ తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చాక రాజ్యాంగం మహిళలకు కల్పించిన హక్కులను కాలరాస్తోందన్నారు. సమాజం, మహిళల అభివృద్ధికి ఆటంకంగా ఉన్న మనువాద భావజాలాన్ని ప్రజలపైన ప్రయోగిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కె.రమాదేవి, జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షర్మిల, నాయకురాలు ఆదిలక్ష్మి, లక్ష్మీప్రసన్న, ధనలక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కొండారెడ్డి

నెక్ సూచించిన కోడి(గుడ్డు) ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ఫ్లాక్స్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 660 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.102/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 108, రిటైల్ లైవ్ - 135, చికెన్ విత్ స్కిన్ - 196, చికెన్ స్కిన్‌లెస్- 223

రోడ్డు ప్రమాదంలో మిత్రుల దుర్మరణం

శాంతినగర్(అద్దంకి), న్యూస్‌టుడే: వారిద్దరూ మంచి స్నేహితులు.. ఒకరు ప్రధానోపాధ్యాయుడు.. మరొకరు విశ్రాంత హెచ్‌ఎం.. ఎక్కడికైనా ఇద్దరూ కలిసే వెళుతుంటారు.. రోడ్డు ప్రమాదంలో గంటల వ్యవధిలోనే మృత్యువాతకు గురయ్యారు. సీఐ ఎ.సుబ్బరాజు అందించిన సమాచారం మేరకు.. అద్దంకి మండలం మోదేపల్లికి చెందిన **దాసరి నరసయ్య**(58) తాళ్లూరు మండలం తురకపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఇదే మండలంలో వెంపరాల గ్రామానికి చెందిన గోసాల శ్రీనివాసరావు(58) ఇంకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందారు. ప్రస్తుతం అద్దంకిలో నివసిస్తున్నారు. వీరిద్దరూ మంచి స్నేహితులు. శనివారం ఉదయం అద్దంకి నుంచి వెంపరాలకు ద్విచక్ర వాహనంపై వెళ్లారు. భోజనం అనంతరం తిరిగి అద్దంకి వస్తున్నారు. శాంతినగర్ వద్ద నామ్ రహదారిపై మలుపు తిరిగే క్రమంలో హైదరాబాద్ నుంచి చెన్నై వెళుతున్న కారు వీరి బండిని ఢీకొంది. దీంతో ఇద్దరూ ఎగిరి కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. నరసయ్య తలకు తీవ్రగాయాలు కావడంతో సంఘటనా స్థలంలోనే మృతిచెందారు. స్థానికులు గాయపడిన శ్రీనివాసరావును ఆటోలో అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు తరలిస్తుండగా మద్దిపాడు సమీపంలోకి వెళ్లగానే మరణించారు. ఆ మేరకు రెండు మృతదేహాలను అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రి శవాగారానికి చేర్చారు. మిత్రులిద్దరూ ప్రమాదంలో కన్నుమూయడం బాధాకరమని ఉపాధ్యాయ సంఘాల నేతలు చెబుతున్నారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి..

దర్శి, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన దర్శి-కురిచేడు రహదారిలో ఏఎంసీ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. 108 సిబ్బంది బాలజ్యోతి, నరేష్ తెలిపిన వివరాల మేరకు.. దర్శి మండలం అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన **రత్నారెడ్డి** (42), చిన్న బంగారయ్య, వెంకటేశ్వర్లు తమ పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై దర్శి పట్టణానికి వస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీకొంది. ప్రమాదంలో రత్నారెడ్డి తలకు గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. చిన్న బంగారయ్య, వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది అంబులెన్స్‌లో మృతుడిని, క్షతగాత్రులను దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రత్నారెడ్డి వ్యవసాయం చేసుకుని జీవిస్తున్నాడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మురళి తెలిపారు.

ఫలితాలు విడుదల చేస్తున్న ఏకేయూ ఉప కులపతి మూర్తి

బీఎడ్ రెండో సెమిస్టర్ ఫలితాలు విడుదల

ఒంగోలు నగరం: ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన 2024-25 బీఎడ్ రెండో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను శనివారం ఉప కులపతి డీవీఆర్ మూర్తి విడుదల చేశారు. మొత్తం 11,340 మంది పరీక్షలు రాయగా వారిలో 10,646 మంది (93.88శాతం) ఉత్తీర్ణులయ్యారు. యూనివర్సిటీ, కళాశాల స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉప కులపతి అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ హరిబాబు, పరీక్షల విభాగం అధికారి జి.సోమశేఖర, రాజమోహన్‌రావు, ఆర్.శ్రీనివాసులు పాల్గొన్నారు.

దుష్ప్రచారంపై ఫిర్యాదు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా)లో ఆర్థిక లోపాలు ఇటీవల వెలుగుచూశాయి. ఈ నేపథ్యంలో ఓ వ్యక్తి సామాజిక మాధ్యమాల్లో ఆర్పీలను కించపరిచే విధంగా పోస్టింగులు పెడుతున్నారనీ, అతనిపై చర్యలు తీసుకోవాలంటూ ఆర్పీలు ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, మెప్మా పీడీ శ్రీహరికి ఫిర్యాదులు చేశారు. పోస్టింగు తాలూకు జిరాక్స్ కాపీలు వారికి అందజేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఉదంతంపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని డీఎస్పీ శ్రీనివాసరావు వారికి హామీ ఇచ్చారు.

‘ఆపరేషన్ కగార్’ను విరమించండి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: దండకారణ్యంలో ఆపరేషన్ కగార్‌ను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అడవుల్లోని గిరిజనులు, ఆదివాసుల కోసం తమ జీవితాన్ని త్యాగం చేస్తూ వారి హక్కుల కోసం కృషి చేస్తున్న మావోయిస్టు పార్టీ నాయకులను ‘ఆపరేషన్ కగార్’ పేరిట అత్యంత దుర్మార్గంగా చంపుతున్నారన్నారు. దేశంలో ఆకలి, పేదరికం, నిరుద్యోగం.. ఉన్నంత కాలం ప్రశ్నించేతత్వం ఉంటుందన్నారు. పోలీసుల బలగాల చేతిలో ఉన్న మావోయిస్టులను కోర్టుకు హాజరు పరచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు, పలు సంఘాల నాయకులు సాగర్, శ్రీరామ శ్రీనివాసరావు, చావలి సుధాకర్, భీమవరపు సుబ్బారావు, డి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యూడెమోక్రసీ నేత వెంకటేశ్వర్లు

14.79 మి.కిలోల పొగాకు అమ్మకాల పూర్తి

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి వేలం కేంద్రంలో ఈ సీజన్‌లో 14.79 మి.కిలోల పొగాకు అమ్మకాలు పూర్తయ్యాయి. ఈ నెల 27 నాటికి ఈ ప్రక్రియ పూర్తిచేసేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ ఏడాది రైతులు పరిమితికి మించి పొగాకు పండించడం వల్ల అమ్మకాల ప్రక్రియ సుదీర్ఘంగా సాగింది. వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలు సైతం పెంచకుండా చేశారని రైతులు వాపోయారు. దానికి తోడు లోగ్రేడ్ దిగుబడి అధికంగా రావడం వారికి శాపంగా మారింది. ఇప్పటి వరకు పొదిలి వేలం కేంద్రంలో కిలో సరాసరి ధర రూ.203 దక్కింది. గరిష్ఠ ధర కిలో రూ.366, కనిష్ఠ ధర రూ.50 పలికింది. అమ్మకాల చివరి దశలో లో గ్రేడ్ బేళ్లను వ్యాపారులు మరింత తగ్గించి కొనుగోలు చేస్తుండటంతో సరాసరి ధర మరింత తగ్గే అవకాశముంది. 25 కంపెనీలున్నా.. ప్రస్తుతం ఏడు మాత్రమే కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నాయి. కర్ణాటకలో వేలం ప్రారంభమైనందున అక్కడ కొనుగోళ్ల కోసం ఆయా కంపెనీలు ప్రయత్నాలు చేస్తున్నాయి.

ముటుకులలో నిధుల దుర్వినియోగంపై విచారణ

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ముటుకుల గ్రామ పంచాయతీకి మంజూరైన ఆర్థిక సంఘం నిధుల్లో రూ.16 లక్షలను కార్యదర్శి ఉదయ్‌కిరణ్ దుర్వినియోగం చేశారని సర్పంచి గాడికొయ్య కోటమ్మ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో అధికారులు విచారణ చేపట్టారు. తప్పుడు ఎంబుక్‌లు, ఫోర్జరీ సంతకాలతో పనులు చేసినట్లు చూపించారని ఫిర్యాదు అందడంతో శుక్రవారం డీఎల్‌పీవో సుబ్బారావు ముటుకులకు వెళ్లి విచారణ చేపట్టి దస్త్రాలు నిశితంగా పరిశీలించారు. దీనిపై ‘న్యూస్‌టుడే’ డీఎల్‌పీవో సుబ్బారావును శనివారం వివరణ కోరగా, విచారణ చేపట్టినట్లు చెప్పారు. నివేదికను జిల్లా అధికారులకు సమర్పిస్తానన్నారు.

మామపై కత్తితో అల్లుడి దాడి

ఒంగోలు నేర విభాగం, న్యూస్‌టుడే: మామపై కత్తితో దాడిచేసిన అల్లుడిపై ఒంగోలు ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఒంగోలు అంబేడ్కర్ భవన్ సమీపంలోని ఇందిరా కాలనీకి చెందిన మల్లి యల్లయ్య కుమార్తెను బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామానికి చెందిన వల్లెపు చిరంజీవికి ఇచ్చి గతంలో వివాహం చేశారు. వీరికి ఇద్దరు పిల్లలు. చిరంజీవి నిత్యం తన భార్యను అనుమానించి శారీరకంగా, మానసికంగా హింసిస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో ఆమె పుట్టింటికి వచ్చి అక్కడే ఉంటోంది. ఈ క్రమంలో చిరంజీవి శుక్రవారం రాత్రి తన అత్తగారింటికి వచ్చాడు. తలుపులు తంతూ హడావిడి చేశాడు. తలుపుతీసిన అత్తతో పాటు మామ యల్లయ్యపైనా కత్తితో దాడిచేశాడు. ఈ దాడిలో అతనికి చేతివేళ్లు తెగిపోయాయి. అడ్డుకున్న కుటుంబీకులపైనా దాడిచేసిన చిరంజీవి అక్కడినుంచి ఉడాయించాడు. బాధితుడు వైద్యశాలలో చికిత్స పొందుతూ ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



● **టిప్పర్ ఢీకొని వృద్ధుడి మృతి** : సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: టిప్పర్ ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన పాతసింగరాయకొండ జాతీయ రహదారిపై శనివారం జరిగింది. ఎస్సై మహేంద్ర తెలిపిన వివరాల మేరకు... టంగుటూరు పోతుల చెంచయ్య కాలనీలో నివాసముంటున్న **సానికొమ్ము మాణిక్యాలరావు** (70) సమీప ప్రాంతాల్లో ఆయుర్వేద వైద్యం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. సైకిల్‌పై ఉలవపాడు వైపు వెళ్తున్న క్రమంలో ఒంగోలు నుంచి నెల్లూరు వైపు కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ ఢీకొంది. దీంతో వృద్ధుడు సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. పోలీసులు టిప్పర్ చోదకుడిని అదుపులోకి తీసుకున్నారు. మృతుని కుమారుడు సాంబశివారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-Ed-Tech Pvt Ltd. Franchise Offer: @5L/Dist & Investors/Partners Welcome, Grow with Us: 9908981464

BUSINESS OFFER
DSR EV MOBILITY
ఎలక్ట్రికల్ ఆటోల షోరూంల కొరకు జిల్లా మొత్తం డీలర్స్ కావలెను
GREEN PARIWAR Enterprises
Beside Delta Hospital, NH-16, Rajahmundry.
Cell: 99480 01567 99480 09567

మునగాకుపొడి, ఉసిరిపొడి, హిమాలయన్ సాల్ట్, బెల్లంపొడి, స్వచ్ఛమైన తేనె బల్క్‌లో లభించును. సంప్ర: 9059290938.

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్ ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

BUILDING CONSTRUCTION

WATER PROOFING

బాత్‌రూమ్‌లీకేజి గోడలపైనెమ్ము, శ్లాబ్‌లీక్,సంప్‌లీక్, శ్లాబ్ క్రాక్స్, వాల్‌క్రాక్స్,ఎటువంటి లీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్‌చేయగలము. 8096113137, 9642458892.

EENADU THE e WAY CLASSIFIEDS
అధిక స్పందనలు పొందండి.
వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు 80087 09902
మార్కాపురం 80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

EDUCATION

బి.ఫార్మసీ, Bachelor of Physiotherapy (BPT), B.Sc నర్సింగ్, GNM నర్సింగ్, మేనేజ్‌మెంట్ సీట్లకై: 9866939320,7013448102

DISTANCE EDUCATION

వన్ సిట్టింగ్ డిగ్రీ, B.Tech, MBA, MCA, M.Sc, నర్సింగ్ కోర్సులకు గుజరాత్, సిక్కిం, అరుణాచల ప్రదేశ్‌లో ప్రముఖ యూనివర్సిటీల నుండి ఇప్పించబడును. ఒంగోలు 7093621555

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్. ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గా ప్రసాద్. 98495 69111.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ళ స్థలాలు. వెంచర్లు, పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్. కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

ఒంగోలు టౌన్ పరిధి & చుట్టు ప్రక్కల ప్రాంతాలలో మా వెంచర్ నందు ఓపెన్ ప్లాట్లు కలవు. DTCP వుడా కన్వర్షన్, రోడ్లు, కరెంటు, డ్రైనేజి, చెట్లు 8095087431

గుంటూరుసిటీ, గోరంట్ల రెడ్డిపాలెం లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అ/కొ. సం|| 8919562183.

FLAT FOR SALE

ఒంగోలు నడిబొడ్డున భాగ్యనగర్ 2వ వీధిలో ఇందిర హోమ్ నందు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK ఫ్లాట్ (FlatNo.302) అమ్మబడును.9000890966

ఒంగోలు కర్నూల్ రోడ్డు, మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ దగ్గర గుప్తాస్ అపార్ట్మెంట్ 2BHK 5వ అంతస్తు పడమర ఫేస్ 1250Sft అమ్మబడును. కార్‌పార్కింగ్ కలదు. నో బ్రోకర్స్. సెల్: 9247131337.

HOUSE FOR SALE

గుంటూరు లక్ష్మీపురం 3వ లైన్ UBI దగ్గర 236 చ.గ. 5ఫ్లోర్‌ల కమర్షియల్/రెసిడెన్షియల్ బిల్డింగ్ (ఫ్లోర్ 1856చ.అ. 3BHK) ఫ్లోర్‌వైజ్/ పూర్తి బిల్డింగ్ అమ్మకము. ✆ 90256 99999

LAND FOR SALE

ఒంగోలు దగ్గరలోని వల్లూరు గ్రామంలో బెస్ట్ రెసిడెన్షియల్ ల్యాండ్ & అగ్రికల్చరల్ ల్యాండ్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 8074692009.

ల్యాండ్ ఫర్ సేల్ 17.14 సెంట్స్ 44X175 North ఫేస్, రోడ్ బిట్ ఉప్పలపాడు, నరసరావుపేట. Call: 9246597642

PLOT FOR SALE

ఒంగోలు, గుంటూరురోడ్డు A1 ఫంక్షన్‌హాల్ ఎదురురోడ్డులో వ్యాపారములకు అనుకూలమైన 18గదులు, 9గదులు స్థలం అమ్మబడును. నారాయణరావు. సెల్: 9440563799.

133.33 Sq.Yds కేవలం 1,00,000/- మాత్రమే వినుకొండ, పల్నాడు డిస్ట్రిక్ట్‌లో లిమిటెడ్ ఆఫర్. ఫోన్: 9133445755.

గుంటూరు-విజయవాడ నేషనల్ హైవే ప్రక్కన కాజా టోల్గేట్ దగ్గర APCRDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ స్పాట్ రిజి|| & 70% లోన్ 97014 86924.

TO LET

COMMERCIAL

ఒంగోలు, గుంటూరురోడ్ రిజిస్టర్ ఆఫీసు ప్రక్కన గల KB బిల్డింగ్‌లో 1st ఫ్లోర్ (1300Sft) కమర్షియల్‌కు అద్దెకు ఇవ్వబడును. 9100290022.

ఒంగోలు, ట్రంకురోడ్డులో 25వెడల్పుx30లోతు గల డూప్లెక్స్ A/c షోరూం (ఫర్నీచర్ కలదు) అద్దెకు ఇవ్వబడును. సెల్: 9247199009.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

JOBS

Wanted Lady Computer Operators Lady Telecallers for Educational Consultancy Ongole. Sal: 10-15K. Cont: 90529 75353.

Wanted B.Com/ M.Com/ MBA Finance/ CA IPCC Dropouts to be work as Field Executive in Ongole in a Reputed Audit Firm. Interested Persons (Male Only) Contact ✆ 70135 11502 or Mail to kowthahr@gmail.com

Paparao High School K.Uppalapadu, Prakasam (Dt). Wanted High School Telugu Teacher & Primary Hindi Teacher & PET (Male & Female) Female Wardens. Free Boarding & Lodging. Salary Negotiable. ✆ 7019326579, 9392182210.

Wanted Graduate male/ female with computer knowledge as audit assistant for bank audit in Ongole. Resume may be sent to: kpa98ca@gmail.com. Contact: 9848118270 ; 9848842338 & 9959142346.

Wanted Graphic Designer for Flex Shop Ongole 78936 27544, 95509 76649

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

రామకృష్ణ గ్రూప్ VJA HYD. న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+మంచిజీతం . ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట బేబికేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+ మంచి జీతం 99087 69888, 95420 47788

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95025 91122.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నది సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

శ్రీ బాలాజీ సర్వీసెస్ ప్రకాశం జిల్లా నందు పనిచేయుటకు అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Cont: ✆ 92814 44697, 92814 44698.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌ఛార్జెస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతము: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్ర. ✆:91000 24059.

ప్రముఖ కంపెనీ నందు మార్కెటింగ్ మేనేజర్స్‌గా (జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో) పనిచేయుటకు 10-15Yrs అనుభవం కలిగిన వారు కావలెను. ✆: 98491 22077.

మార్కాపురంలో స్టాక్ మేనేజర్ కావలెను. సొంత లాప్‌టాప్, కంప్యూటర్ ఆపరేటింగ్ పరిజ్ఞానం ఉండవలెను. జీతం 15,000-25,000/- Send your resume to hr@myzubar.com 9441366549

ఒంగోలు కర్నూల్‌రోడ్డులో Cheap & Best హెయిర్ సెలూన్ షాపు నందు పనిచేయుటకు Supervisors కావలెను. ✆: 99495 59898

గుంటూరు, నరసరావుపేటలో బ్యాంకు వేల్యూయర్ ఆఫీసులో పనిచేయుటకు డిప్లొమా సివిల్ ఇంజినీర్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. C: 9505799599.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

ఆఫీస్‌బాయ్ కం|| హెల్పర్ గత 40సం|| నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛందసంస్థలో పనిచేయుటకు వ: 45 సం||లోపు 10th P/F. ✆ 9676116243

కపిల్ గ్రూప్ మార్కెటింగ్ ఒంగోలు నందు పనిచేయుటకు మార్కెటింగ్ స్టాఫ్, రియల్ ఎస్టేట్ స్టాఫ్ కావలెను. మంచి జీతం ✆: 9505022019, 9848799788

రాజేష్ ఎంటర్‌ప్రైజెస్ నందు ప్రకాశం జిల్లాలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీ:రూ.15 to 20 వేలు సెల్: 90000 10810

FACULTY/ TEACHERS

Social Teacher-8th to 10th Classes. Science, English Teachers - 6th, 7th, 8th Classes in a historical School, Chimakurthi. Salary: Based on your Talent. Contact: 8309231003, 9849856656.

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

DRIVERS

డ్రైవర్స్ కావలెను. ఒంగోలుటౌను ఫ్రూట్స్ షాపుకు TATA ACE, INDRA V-30 వ్యాన్‌కు బ్యాడ్జ్ లైసెన్స్‌కల నేషనల్ డ్రైవర్స్ కావలెను. ✆ 6304388821.

ENGINEERING

Need experienced candidate with diploma in civil engineer. Good Salary. Contact: 9176664377, 9392217339

మార్కాపురం
•మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

నెమలిగుండ్ల రంగనాయకస్వామికి ప్రత్యేక పూజలు

రాచర్ల, కంభం, న్యూస్‌టుడే : జేపీ చెరువు సమీపంలో కొలువైన నెమలిగుండ్ల రంగనాయకస్వామి వారికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి అభిషేకాలు, కైంకర్యాలు నిర్వహించారు. దూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో క్యూలైన్లు కిక్కిరిశాయి. భక్తులు స్వామివారికి అగ్నిసేవ చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కాయకర్పూరాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. లక్ష్మమ్మవనం సమీపంలోని అమ్మ వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. నెమలిగుండ్ల జలపాతం అందాలు కనువిందు చేస్తున్నాయి. కంభం పట్టణంలోని కాప వీధిలో కొలువైన వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

అధికారులకు సన్మానం

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇటీవల ఉద్యోగోన్నతి పొంది డిప్యూటీ ఎంపీడీవోలుగా నియమితులైన అధికారులకు ఎంపీడీవో బాలచెన్నయ్య ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో సన్మానించారు. వి.శ్రీనివాసులు, మోహనరావు, జి.స్వర్ణలతలను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

సివిల్స్‌లో ఉచిత శిక్షణ

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు సివిల్ సర్వీసెస్ లో ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని మార్కాపురం ఏబీసీడబ్ల్యూవో మహమ్మద్ కాశిం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిచేసిన దరఖాస్తులను ఈ నెల 25 లోపు ఒంగోలులోని జిల్లా బీసీ స్టడీ సర్కిల్‌లో గానీ, మార్కాపురంలోని బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో గానీ సమర్పించాలని కోరారు.

మార్కాపురం గ్రామీణం: బహుమతులు అందజేస్తున్న హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు

ఉపన్యాసాలతో అదరగొట్టారు !

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పెద్దనాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై జరిగిన ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఉపన్యాసాలతో అదరగొట్టారు. బి.శ్రీలత ప్రథమ, ఆర్.లక్ష్మీదేవి ద్వితీయ, అంజలి తృతీయ బహుమతులు సాధించారు. వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాలని వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ప్రసాద్, బాదుల్లా, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, సుధాకర్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

పొదిలి: పట్టణంలోని సన్‌షైన్ ఉన్నత పాఠశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతి కె.హిమమౌళి, ద్వితీయ బహుమతి ఎ.హర్ష, తృతీయ బహుమతి బి.భవ్యశ్రీ గెలుచుకున్నారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ ఎస్.వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్ ఎస్.పద్మ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ రాజు, ఉపాధ్యాయ బృందం పాల్గొంది.

పొదిలి : బహుమతులు అందుకుంటున్న విజేతలు

వెంకయ్య ఆలయంలో పేదలకు అన్నదానం

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలోని వెంకయ్యస్వామి దేవాలయంలో శనివారం మధ్యాహ్నం పేదలకు అన్నదానం నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు జరిగాయి. భక్తులు స్వామివారిని, అన్నప్రాధాన్యదిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

'స్వామిత్వ' గ్రామసభ

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మాల్యవంతునిపాడు సచివాలయ పరిధిలో శనివారం ఎంపీడీవో బాలచెన్నయ్య అధ్యక్షతన 'స్వామిత్వ' ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. సర్పంచి వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

గుంతల దారితో అవస్థలు

దేవనగరం నుంచి గోవిందాపురం వెళ్లే రహదారి గుంతలమయంగా మారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా చిల్లచెట్లు ఏపుగా పెరిగిపోయాయి. ఎదురుగా వాహనం వస్తే పక్కకు తప్పుకునేందుకు సైతం అవకాశం ఉండటంలేదని వాహనదారులు వాపోతున్నారు. రోడ్డును బాగు చేయించేందుకు ప్రతిపాదనలు పంపించనున్నట్లు పంచాయతీరాజ్ జేఈ సుబ్బారావు తెలిపారు.

– న్యూస్‌టుడే, కంభం

శిథిల భవనం.. నిత్యం భయం భయం

గిద్దలూరు పట్టణంలోని రాచర్ల రహదారిలో అద్దె భవనంలో నిర్వహిస్తున్న సచివాలయం శిథిలావస్థకు చేరింది. ప్రధాన తలుపు వద్ద పైకప్పు పెచ్చులు ఊడిపడుతుండటంతో ఎప్పుడు ఎవరి తలపై పడుతుందోనని సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. సచివాలయంలో ఉన్న మరుగుదొడ్డి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో మహిళా ఉద్యోగులు అవస్థలు పడుతున్నారు. – న్యూస్‌టుడే గిద్దలూరు పట్టణం

కట్టలు తెగి..కలలు చెదిరి..

న్యూస్‌టుడే, కంభం :

మొంథా తుపాను ధాటికి పశ్చిమ ప్రాంతంలో చెరువులన్నీ ఛిద్రమయ్యాయి. గిద్దలూరు పరిధిలో చాలాచోట్ల చెరువులు, కుంటలు తెగిపోయాయి. మరికొన్ని దెబ్బతినడంతో నీరు నిలవక రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. బేస్తవారపేట మండలం గలిజేరుగుళ్లలోని యర్రచెరువు, రాచర్లలోని సోమిదేవుపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో..జేపీ చెరువులోని కుంటల కట్టలు ఇటీవల కొట్టుకుపోయి నీరంతా వృథా అయ్యింది. జేపీ చెరువు కుంట తెగడంతో నీరంతా చేరి పొలాలు దెబ్బతిన్నాయి. అదే గ్రామంలోని అంబచెరువు తెగిపోయి ఏళ్లు గడుస్తున్నా బాగు చేయించలేదు. తురిమెళ్ల సమీపంలోని సురభేశ్వరకోన వద్ద గుండ్లకమ్మ వాగుపై కతువ కోతకు గురైంది. యర్రబాలెం, నర్సిరెడ్డిపల్లి కతువలు దెబ్బతిన్నాయి. బేస్తవారపేట మండలంలోని పాత, కొత్త చెరువులు పాడైపోయి ఉన్నాయి. అధికారులు స్పందించి వాటిని బాగు చేయించాలని రైతులు కోరుతున్నారు.

సోమదేవుపల్లి వద్ద తెగిపోయిన కుంట (పాత చిత్రం)

ప్రభుత్వానికి నివేదించాం

కంభం సబ్ డివిజన్ పరిధిలోని కంభం, బేస్తవారపేట, అర్ధవీడు మండలాల్లో 35 తటాకాల మరమ్మతుల నిమిత్తం రూ. 3.37 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. బేస్తవారపేట మండలంలోని గలిజేరుగుళ్లలో తెగిపోయిన యర్రచెరువు కట్టకు గ్రామస్థుల సహకారంతో తాత్కాలికంగా రింగ్‌బండ్ వేయిస్తున్నాం. దెబ్బతిన్న తటాకాలను శాశ్వత ప్రాతిపదికగా బాగు చేసేందుకు రూ.8.62 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేయిస్తాం.

– శ్రీనునాయక్, జేఈ, కంభం

బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

గిద్దలూరు పట్టణం: బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం గిద్దలూరు మండలం కృష్ణంశెట్టిపల్లె గ్రామం ఎగువ భీమలింగేశ్వరస్వామి ఆలయంలో యాదవ సోదరులు నిర్వహించిన కార్తీక వనభోజన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నామినేటెడ్ పోస్టులన్నీ బీసీలకి ఇచ్చి సముచితస్థానం కల్పించారన్నారు. అందులో భాగంగా గిద్దలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, శ్రీశైలం ట్రస్టు బోర్డు నియామకంలో ఆ సామాజిక వర్గానికి చెందిన వారిని నియమించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల అధినేత బుడతా తిమ్మయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బైలడుగు బాలయ్య, శ్రీశైలం ట్రస్టుబోర్డు సభ్యురాలు బోనేని రమణమ్మ, విశ్రాంత ఎంఈవో జింకా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అశోక్‌రెడ్డిని సన్మానిస్తున్న నియోజకవర్గ యాదవ సోదరులు

నేడు సత్యసాయి శత జయంతి

పొదిలి, న్యూస్‌టుడే : సత్యసాయి శత జయంతి సందర్భంగా కొత్తూరులోని శ్రీసత్యసాయి ధ్యానమందిరంలో ఆదివారం సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పేదలకు వస్త్రదానం, నారాయణసేవ శాంతానంద స్వామిజీతో ప్రవచనాలు, ఉపన్యాసం ఉంటుందన్నారు. భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వైద్యుడిపై స్టాఫ్‌నర్సు ఫిర్యాదు

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక సర్వజన వైద్యశాలలో చిన్నపిల్లల ప్రత్యేక వార్డులో విధులు నిర్వహిస్తున్న తనను ఓ వైద్యుడు అసభ్య పదజాలంతో దూషించారని స్టాఫ్‌నర్సు ఎనిబెర జెమీమా శనివారం రాత్రి గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఈ నెల 20న వైద్యశాలలో రాత్రి వేళ విధుల్లో ఉండగా, వైద్యుడు గౌతమ్‌రెడ్డి అసభ్య పదజాలం, కులం పేరుతో దూషించారని ఆమె వాపోయారు. ఈ ఘటనపై తనతో పాటు కొందరు కలిసి ఉన్నతాధికారులకు రాత పూర్వకంగా ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు కాలేదు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: దోర్నాల మండలానికి చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో బి.మస్తాన్‌నాయక్ తెలిపారు. జిల్లాస్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎస్.దావణ్య పరుగు పందెంలో ప్రథమ స్థానం, 100 మీటర్ల హర్డిల్స్‌లో ద్వితీయ స్థానం, యు.మౌర్యచంద్ర సిద్ధార్థ హైజంప్‌లో ద్వితీయ స్థానం సాధించారు. గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో చదువుతున్న జె.ధన్‌రాజ్ నాయక్ షాట్‌పుట్‌లో ప్రథమ స్థానం సాధించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రసన్నతాంజలి, పెంటన్న, పీడీలు విద్యార్థులను అభినందించారు.

కంభం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో నిర్వహించిన ఆటల పోటీల్లో ప్రతిభ చూపారు. ఈనెల 21న ఒంగోలులోని జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన పోటీల్లో అండర్ -17 విభాగంలో దూదేకుల ఖాదర్‌బాషా పరుగు పందెంలో మొదటి స్థానం, కంచి శివ నగేష్ హ్యామర్ త్రోలో ద్వితీయ, ఎం. మనోజ్‌కుమార్ లాంగ్ జంప్‌లో తృతీయ స్థానంలో నిలిచినట్లు ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ సత్తార్ తెలిపారు. విద్యార్థులు ఈ నెల 24, 25 తేదీల్లో వినుకొండలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని చెప్పారు. వ్యాయామ ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యంను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.

కబడ్డీ పోటీల్లో ప్రతిభ

యర్రగొండపాలెం పట్టణం: యర్రగొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అనిల్, మహమ్మద్ నోమాన్‌ఖాన్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో విజేతలై రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. హెచ్ఎం ఖాసీం, ఎంఈవో ఆంజనేయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

కంభం : విజేతలతో ఉపాధ్యాయులు

కార్మిక కోడ్‌లు రద్దు చేయాలి

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పారిశ్రామికవేత్తల లబ్ధి కోసమే కార్మిక కోడ్‌లను అమలులోకి తెచ్చారని సీఐటీయూ నాయకులు మండిపడ్డారు. పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం వద్ద శనివారం నాలుగు లేబర్ కోడ్‌లకు నిరసనగా సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డీకేఎం.రఫీ మాట్లాడుతూ కార్మికులు ప్రాణత్యాగం చేసి సాధించుకున్న చట్టాలకు కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం దారుణమన్నారు. సీఐటీయూ నాయకులు కె.సుబ్బరాయుడు, హరి, సలాంఖాన్, శ్రీను, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు పట్టణం: లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీటూ మండల కన్వీనర్ బి.నరసింహులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కార్మికులతో కలిసి ఆయన ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పురపాలక కార్మిక సంఘం నాయకులు మురళి, రంగయ్య, చంటయ్య, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిదలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

పెద్దారవీడు, న్యూస్‌టుడే:

?: నివాసాల మధ్య మురుగు నిల్వ చేరి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. బ్లీచింగ్ పౌడర్ చల్లించి సమస్యను పరిష్కరించగలరు.
– పి.కాటమయ్య, గుండంచర్ల.

✓: పంచాయతీ సిబ్బందికి చెప్పి బ్లీచింగ్ పౌడర్ చల్లించి, సమస్యను పరిష్కరిస్తాం. దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం.
– హర్షవర్ధన్, పంచాయతీ కార్యదర్శి.

పొదిలి పట్టణం, న్యూస్‌టుడే:

?:పొదిలి పట్టణంలో సాగర్‌నీరు వారానికొకసారి కూడా సరఫరా కావడం లేదు. రోజు మార్చి రోజు అయినా తాగునీటిని సరఫరా చేయాలి. – సుబ్బారావు, పొదిలి.

✓: దర్శి నుంచి వచ్చే నీటి లభ్యతను బట్టి ఆయా డివిజన్లలో సరఫరా చేస్తున్నాం. సాధ్యమైనంత త్వరగా తక్కువ సమయంలో ఇచ్చేందుకు కృషిచేస్తాం
– నారాయణరెడ్డి, కమిషనర్, పొదిలి.

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే:

?:రాయవరం ఎస్సీ కాలనీలో వీధి కుక్కల బెడద ఎక్కువైంది. పందుల సమస్య తీవ్రంగా ఉంది. – సురేష్, కాలనీవాసి

✓:సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.
– బాలచెన్నయ్య, ఎంపీడీవో, మార్కాపురం

నిద్రమత్తులో వాహనాలు నడిపితే ప్రమాదం

పొదిలి, న్యూస్‌టుడే: రహదారులపై రాత్రిపూట జరిగే భారీ ప్రమాదాలకు నిద్రమత్తే కారణమని పొదిలి ఎస్సై వి. వేమన చెప్పారు. నిద్రమత్తు అనిపిస్తే వాహనం పక్కకు ఆపి అరగంట విశ్రాంతి తీసుకోవాలన్నారు. సుదీర్ఘ ప్రయాణాల్లో . . ప్రతి రెండు గంటలకు ఒకసారి సేదతీరాలన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

కంభం, న్యూస్‌టుడే : ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గాయపడిన వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలలో శనివారం చోటుచేసుకుంది. ఏఎస్సై నారాయణ కథనం మేరకు..మండలంలోని జంగంగుంట్ల గ్రామానికి చెందిన సబ్బసాని అంకాలమ్మ (82) ఈ నెల 18న ఇంట్లో వంట చేస్తుండగా గ్యాస్ లీకై గాయపడ్డారు. ఆమెను మార్కాపురం వైద్యశాలలో చేర్పించగా, శనివారం ఉదయం మృతి చెందారు.

సచివాలయ ఉద్యోగి గల్లంతు

త్రిపురాంతకం: ఉదయాన్నే కాలకృత్యాలు తీర్చుకునేందుకు సాగర్ కాలువ వద్దకు వెళ్లిన సచివాలయ ఉద్యోగి ఆచూకీ గల్లంతైంది. ఈ సంఘటన దూపాడులో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు..గ్రామానికి చెందిన ముక్తిపూడి అనిల్ దొనకొండ మండలంలోని పోలేపల్లి సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఎప్పటిలానే కాలకృత్యాలు తీర్చుకునేందుకు సాగర్ కాలువ వద్దకు వెళ్లిన అనిల్ ఆచూకీ గల్లంతైంది. సాయంత్రం వరకూ కుమారుడి వివరాలు తెలియకపోవడంతో తల్లి మరియమ్మ కుటుంబ సభ్యులతో కలసి సాగర్ కాలువ కట్టపై పరిశీలించగా, అనిల్ ద్విచక్ర వాహనం, చెప్పులు కన్పించాయి. దీంతో వారు స్థానిక పోలీసులకు సమాచారమందించారు.

అశ్రునివాళి

సమాజ నిర్మాణంలో విద్యనే కీలకమని నిరూపించిన విద్యావేత్త, అద్భుత విద్యాబోధనతో యువత భవితకు బంగారు బాటలు వేసి... అంకితభావం, క్రమశిక్షణలో నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన మా విద్యాసంస్థల సెక్రటరీ & కరస్పాండెంట్ శ్రీ నాదెళ్ళ సుబ్రమణ్యం గారి అకాల మరణం మాకు తీరని లోటు... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ...

కీ॥శే॥ నాదెళ్ళ సుబ్రమణ్యం గారు
సెక్రటరీ & కరస్పాండెంట్
N.S. Educational Society, మార్కాపురం

STAFF & STUDENTS
N.S. AGRICULTURAL COLLEGE
N.S. COLLEGE OF HORTICULTURAL SCIENCES
N.S. COLLEGE OF PHARMACY
N.S.LAW COLLEGE

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచి : అద్దంకి, డి.నెం.9-333, 1వ అంతస్తు, పెంట్యాల ప్లాజా, గీతామందిర్ ఎదురు, గోపాలరావు వీధి, అద్దంకి-523201. వెబ్‌సైట్ : www.shriramfinance.in

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడినది...) [illegible]

రుణగ్రహీతలు: 1) గుమ్మా గంగరాజు, తండ్రి : లింగయ్య, నివాసము: డి.నెం.1-105, దేవరాజుగట్టు (గ్రామము), పెద్దారవీడు మండలం, ప్రకాశం జిల్లా.
2) గుమ్మా ఇందిరా ప్రియదర్శిని, భర్త : గంగరాజు, నివాసము: డి.నెం.1-105, దేవరాజుగట్టు (గ్రామము), పెద్దారవీడు మండలం, ప్రకాశం జిల్లా.
3) తల్ల రాజశేఖర్, తండ్రి : ఆదెయ్య, నివాసము: డి.నెం.9-73, నాగులవరం (గ్రామము), కుకట్ల (పోస్ట్), అర్ధవీడు మండలం, ప్రకాశం జిల్లా.
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ. 1,17,02,832/- [illegible]
లోన్ అకౌంట్ నెంబరు : ADDAKTF2303030014
డిమాండ్ నోటీసు తేది : 30-07-2025
స్థిరాస్తుల వివరములు [illegible]
తేది : 19-11-2025, ప్రదేశం: అద్దంకి
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచ్: [illegible] గిద్దలూరు-523357 www.shriramfinance.in

భౌతికంగా స్వాధీనత ప్రకటన

[illegible]
GDLRUTF2002270001
GDLRUTF2103180005
తేది : 19-11-2025, ప్రదేశం : మార్కాపురం
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.9-333, పెంట్యాల ప్లాజా, బ్యాంక్ ఆఫ్ ఇండియా పైన, గీతా మందిరం ఎదురుగా, అద్దంకి, ప్రకాశం జిల్లా - 523201.

లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన

మేము, మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడినది, ఇది శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనం చేయబడి, ఎన్.సి.ఎల్.టి బెంచ్-II చెన్నై వారి డి. 09.11.2022 నాటి ఉత్తర్వుల ప్రకారం ... [illegible] ... 19 నవంబర్ 2025న లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్నారు.

ఋణగ్రహీత మరియు హామీదారుల యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయిపడ్డ మొత్తం:
1. షేక్ జలీల బేగం, భర్త: కరీం, డి.నెం: 20-3-257, మసూద్ కాలనీ, లాల్ దర్గా దగ్గర, నెల్లూరు, నెల్లూరు జిల్లా, పిన్‌కోడ్-524001. 2. షేక్ కరీం, తండ్రి: షేక్ మహబూబ్ ఆలీ, ... నెల్లూరు జిల్లా, పిన్‌కోడ్-524001. 3. షేక్ రహంతుల్, తండ్రి: నన్నే సాహెబ్, డి.నెం: 1-203, ... ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523316.	లోన్ ఖాతా నెం. ADDAKTF2211290006 ద్వారా రూ. 24,37,299/- ... డిమాండ్ నోటీసు తేదీ: 27-06-2025

ఆస్తి వివరములు [illegible]

తేది: 19.11.2025 ప్రదేశం: మార్కాపురం
అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

PUBLIC NOTICE

Under the instructions of my client, The Branch Manager, Shriram Finance Limited **Porumamilla** Branch of Kadapa District, I issued the following **PUBLIC NOTICE** to the General Public.

One, **GURRAM MARIYAMMA W/o David** Chetredeeypalle Village, Giddalur Post and Mandal, Prakasam District **intended to borrow loan** and create Equitable Mortgage of her Schedule Property in favour of my Client for the loan to be borrowed by her. As such if anyone has any claims, Charges, Mortgages, Sale Agreements, Court attachments, Court disputes etc., should be informed by them to me within Seven days from the date of this Public Notice, Otherwise later objections will not bind my Client in this regard.

SCHEDULE: Prakasam District, Giddalur Sub - Registrar Registration, Giddalur Mandal, In Chetreddypalle Giddalur Nagara Panchayat Lands Limits, in Sy.No.447/1, vacant site an extent of 121 Sq.yards, Bounded by **East:** Rastha, **South:** Site of Derangula Balaswamy, **West:** Land of Nallabothula Sanjeevulu, **North:** Site sold by Thammisetty Peddamadduleti ie., Admeasuring that East to West: 40 feet, North to South 27.1 feet, in total 1089 Sq.feet or 121 Sq.Yrds or 101.3 Sq.mts.

Sd/- **BODDU PRAKASH**, M.Sc., M.Ed., L.L.B., Advocate, Giddalur - 523 357 Cell: 93934 66730.
GIDDALUR, 22.11.2025

PUBLIC NOTICE

Under the instructions of my client Shriram Finance Ltd., represented by its Branch Manager, Markrapur Branch I issue the following Public Notice to General Public.

One, **Madaraboine Shaine W/o Naga Srinivasulu,** 5-181, Teluguveddhi, Cumbum Post & Mandal intends to create Equitable mortgage over the following schedule property of her. As such if anyone has any claims, charges, mortgages, Sale Agreements, Court attachments, Court disputes etc., should be informed by them to me within Five days from the date of this Public Notice, Otherwise later objections will not bind my Client in this regard.

SCHEDULE: Prakasam District, Ongole Regd. District, Cumbum Sub - District & mandal, Hajarathgudem Grama Panchayat, & Village Vacant site 111.11 Sq.yards or 93.33 Sq.meters, bearing plot No.68 measuring East to West 50 feet, North to South 20 feet to the total extent of 111.11 sq.yards in survey No. 364 out of Ac. 0.32 3/4 cents out of Ac.2-16 cents.

Sd/- **SHAIK YUSUF ALI,** B.Com., LL.B., Advocate, 10th Ward, MARKAPUR 523 316. Cell: 94405 65787
Markapur, 22.11.2025

PUBLIC NOTICE

Under the instructions of my client, The Branch Manager, Shriram Finance Limited **Giddalur** Branch of Prakasam District, I issued the following **PUBLIC NOTICE** to the General Public.

One, **ANIMISETTY MOHAN RAO s/o Venkateswarlu, Cumbum** in **Prakasam District** Prakasam District **intended to borrow loan** and create Equitable Mortgage of her Schedule Property in favour of my Client for the loan to be borrowed by her. As such if anyone has any claims, Charges, Mortgages, Sale Agreements, Court attachments, Court disputes etc., should be informed by them to me within Five days from the date of this Public Notice, Otherwise later objections will not bind my Client in this regard.

SCHEDULE-I: Prakasam District, Cumbum Sub-Registrar Registration, Bestavari Peta Mandal, Bestavari Peta Grama Panchayat, Bestavari Peta Village, Sy.No.44, Vacant site of Plot No.48 to an extent of 83.33 Sq.yrds or 69.99 Sq.mts. Bounded by **East:** Plot No.25, **South:** Plot No.47 (near D.No.9/112), **West:** 20 feet Road, **North:** Sites of Banaganapalle Babu Saheb and others ie., Admeasuring the East to West : 50 feet, North to South: 15 feet in total 83.33 Sq.yrds or 69.99 Sq.mts vacant Site.(Doc.No.1982/2015,SRO-Cumbum)

SCHEDULE-II: Prakasam District, Markapur Regd.Dist., Markapur Mandal, Markapur Municipality, Markapur Village lands limits, Ekalavya Colony Nagar Colony, near D.No.4/515-Z-65 Sy. No.s 1165B/1A and 40-2A1, Vacant site an extent of 160 Sq.yrds or 134.40 Sq.mts. Bounded by **East:** Site of Orpu Srinivasulu, **South:** Site of Kumbhagiri Papi Reddy, **West:** 24 feet width road, **North:** Site of Joshi Bharath Raj ie., Admeasuring that East to West : 80 feet, North to South: 18 feet in total 160 Sq.yrds or 134.40 Sq.mts vacant site.(Doc.No.1459/2019,SRO Cumbum)

SCHEDULE -III: Prakasam District, Cumbum Sub-Registrar Registration, Cumbum Mandal, Cumbum Grama Panchayat, Cumbum Village, Sy.No.78-2, Near D.No.25-39 Vacant site of Plot No.s 98,99,100 & 101 to an extent of 288.88 Sq.yrds or 242.66 Sq.mts. Bounded by **East:** Plots of Awari Venkateswarlu and others, **South:** Plot No.102, **West:** 20 feet width Road, **North:** Plot No.97 ie., Admeasuring East to West : 50 feet, North to South: 52 feet in total 288.88 Sq.yrds or 242.66 Sq.mts vacant Site.(Doc.No.2303/2022,SRO-Cumbum)

Sd/- **BODDU PRAKASH**, M.Sc., M.Ed., L.L.B., Advocate, Giddalur - 523 357 Cell: 93934 66730.
GIDDALUR, 22.11.2025

(c) eenadu

కనిగిరి

●కనిగిరి ● దర్శి ● కొండపి

ప్రసంగించి.. బహుమతి సాధించి

దర్శి, న్యూస్‌టుడే: పట్టణంలోని కిజిజి ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు శనివారం జరిగాయి. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు తమ అభిప్రాయాలను చక్కగా వివరించారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన యు.కీర్తన, జీవీ.జయశ్రీ, కె.హర్షితలకు ప్రిన్సిపల్ రమణారెడ్డి చేతులమీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జేమ్స్ ఆంటోని, ఉపాధ్యాయులు కమలాదేవి, శాంతి కుమార్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

● సింగరాయకొండ గ్రామీణం: సింగరాయకొండ సెయింట్ జోన్స్ పాఠశాలలో ఈనాడు ఆధ్వర్యంలో జరిగిన ఉపన్యాస పోటీల్లో ఎన్‌వీఎస్ ఆశ్రిత, ఎం.జీవని, ఆర్. ప్రదీపాస్వరూప్‌లు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ తాజుద్దీన్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, బేగంషాజా చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

బహుమతులు అందుకున్న దర్శి కిజిజి ఉన్నత పాఠశాల విద్యార్థులతో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

● కనిగిరి: పట్టణంలోని మాచవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈనాడు ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. సీహెచ్. స్నేహశ్రీ, కె.జాస్మిని, వి.సుసన్నలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు షేక్ సంధానిబాషా బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. భాస్కరనారాయణ, ఎ.శ్రీనివాసులు, ఎస్.రామకృష్ణ, బి.రుష్యేంద్ర, సిద్ధారెడ్డి, విజయలక్ష్మి, రమ, కృష్ణవేణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సింగరాయకొండ సెయింట్ జోన్స్ పాఠశాలలో బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

బహుమతులు అందజేస్తున్న మాచవరం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంధానిబాషా, ఉపాధ్యాయులు

దరఖాస్తు చేసిన వెంటనే జాబ్‌కార్డు

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: ఉపాధి పనులకు జాబ్‌కార్డు కావాల్సిన వారు దరఖాస్తు చేసుకుంటే వెంటనే మంజూరు చేస్తామని ఆ కార్యాలయ టీఏ ఆదినారాయణ తెలిపారు. శనివారం మండలంలోని వీరంపాలెంలో సర్పంచి శాంతికుమారి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఉపాధి క్షేత్ర సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

● తాళ్లూరు: తూర్పుగంగవరం సచివాలయంలో శనివారం జాబ్ కార్డుల మంజూరుకు గ్రామసభ ఏర్పాటు చేశారు. సర్పంచి, పంచాయతీ కార్యదర్శులు హాజరు కాలేదు. ఈ విషయం గ్రామంలో చర్చనీయాంశమైంది. పదిహేడుమంది అర్హులు ఉండగా జాబ్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈసీ ఎస్.శ్రీనివాసరెడ్డి, ఎపీఏ దానీ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో భూముల రీసర్వేలో తలెత్తిన వివాదాల సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్వామి తెలిపారు. మండలంలోని మూలగుంటపాడులో శనివారం టీడీపీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్వామిత్వ ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. మంత్రి స్వామి, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యలు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్తులను గుర్తించి రక్షించడమే కాకుండా ఆదాయ మార్గాలను పెంపొందిస్తున్నామని వివరించారు. మండలంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శివరామిరెడ్డి, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో జయయాని, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ విజయ్‌కుమార్, డీఎల్పీవో పద్మ, ఈవోపీఆర్డీ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మూలగుంటపాడులో మాట్లాడుతున్న మంత్రి స్వామి

పాడి పరిశ్రమ అభివృద్ధికి తోడ్పాటు

కొండపి గ్రామీణం: రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు యాభై శాతం రాయితీపై పశుగ్రాస విత్తనాలు అందజేస్తుందని మంత్రి స్వామి తెలిపారు. శనివారం మండలంలోని ముప్పవరంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా పశు పోషకులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథులుగా మంత్రి స్వామి, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు వివరించారు. సర్పంచి సులోచన, పశు సంవర్ధక శాఖ జేడీ వెంకటేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు కిలో కనిష్ఠ ధర రూ.50

టంగుటూరు: టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో శనివారం కిలో గరిష్ఠ ధర రూ.311 పలికింది. కారుమంచి, టంగుటూరు, పాలేటిపాడు, పొందూరు, కాకుటూరిపాలెం, ఆలకూరపాడు, తూర్పు నాయుడుపాలెం గ్రామాల రైతులు 797 పొగాకు బేళ్లను తీసుకురాగా.. 546 బేళ్లను కొనుగోలు జరిగాయి. 251 బేళ్ల వివిధ కారణాలతో తిరస్కరించారు. కనిష్ఠ ధర రూ.50, సరాసరి ధర రూ.172 పలికినట్లు వేలం కేంద్ర నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. ● కొండపి గ్రామీణం: కొండపి వేలం కేంద్రంలో శనివారం 371 పొగాకు బేళ్లను తిరస్కరించినట్లు నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. బోర్డు పరిధిలోని పీరాపురం, జాళ్లపాలెం, అయ్యవారిపాలెం, తంగెళ్ల గ్రామాలకు చెందిన రైతులు 1,276 పొగాకు బేళ్లను అమ్మకానికి తీసుకురాగా, అందులో 905 కొనుగోలు చేశారు. మిగిలిన వాటిని వివిధ కారణాలతో తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.310, కనిష్ఠ ధర రూ.50 పలికిందన్నారు.

ఆట ఏదైనా.. విజేతలు వీరే!

న్యూస్‌టుడే, కనిగిరి

క్రీడలకు కేరాఫ్ అడ్రస్‌గా కనిగిరి మండలం కంచర్లవారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల మారింది. ఇక్కడ నుంచి ఇప్పటి వరకు వందలాది మంది క్రీడాకారులు వివిధ స్థాయిల్లో రాణించారు. క్రీడా కోటాలో ఉద్యోగం పొందినవారూ ఉన్నారు. ఖోఖో, కబడ్డీ, బాల్‌బ్యాడ్మింటన్, వాలీబాల్, హైజంప్, లాంగ్‌జంప్, షాట్‌పుట్, జావెలిన్‌త్రో తదితర ఆటల్లో సత్తా చాటుతున్నారు ఇక్కడి విద్యార్థులు. ఓ పక్క చదువుకుంటూనే మరోపక్క తమకు ఇష్టమైన ఆటల్లో ప్రతిభ చూపి పతకాలు సాధిస్తున్నారు.

పాఠశాల ఆవరణలో వాలీబాల్ శిక్షణ పొందుతున్న విద్యార్థులు

13 కి.మీ దూరమైనా..

కనిగిరి మున్సిపాలిటీలోని కొత్తూరుకు చెందిన మనిత. 9వ తరగతి చదువుతుంది. అండర్ -14 విభాగంలో ఖోఖో, కబడ్డీ, బాల్‌బ్యాడ్మింటన్లలో రాణిస్తుంది. కేవలం క్రీడల కోసమే తమ ఊరు నుంచి 13 కిలోమీటర్ల దూరంలో ఉన్న కంచర్లవారిపల్లి ఉన్నత పాఠశాలలో చేరింది. క్రీడా కోటాలో పోలీసు ఉద్యోగం సాధించడమే తన ధ్యేయమని చెబుతోంది.

అండర్-14 విభాగంలో..

కనిగిరి మండలం చినఇలవలపాడుకు చెందిన ఎం.మోజెస్ 9వ తరగతి చదువుతున్నాడు. అండర్-14 విభాగం వాలీబాల్ పోటీల్లో నెల్లూరు, విజయవాడ, కర్నూల్ తదితర ప్రాంతాల్లో రాష్ట్ర జట్టు తరపున పాల్గొని ప్రతిభ చూపాడు. తమ బృందం విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. మరింత సాధన చేసి దేశం తరపున క్రీడాకారుడిగా రాణించాలన్నదే తన లక్ష్యమంటున్నాడు.

బాల్‌బ్యాడ్మింటన్‌లో..

కంచర్లవారిపల్లి బీసీ కాలనీకి చెందిన శ్రీలక్ష్మి 8వ తరగతి చదువుతుంది. సబ్ జూనియర్స్ బాలికల విభాగంలో నెల్లూరు, గుంటూరు, విజయవాడ తదితర ప్రాంతాల్లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చింది. వ్యాయామ ఉపాధ్యాయులు బసవయ్య, హజరత్‌రెడ్డిల పర్యవేక్షణలో శిక్షణ పొంది మరింత సత్తా చాటడమే తన లక్ష్యమంటుంది.

కురిచేడు తహసీల్దారుగా శ్రావణ్‌కుమార్

కురిచేడు, న్యూస్‌టుడే: దర్శి తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఎం.శ్రావణ్‌కుమార్ శనివారం కురిచేడు ఎఫ్‌ఏసీ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ..కురిచేడులో పని చేస్తున్న రజనీకుమారి అనారోగ్య కారణాలతో సెలవుపై వెళ్లారన్నారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

రాయితీపై పశువుల దాణా

తాళ్లూరు, న్యూస్‌టుడే: ఇటీవల మొంథా తుపాను కారణంగా పాడిరైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారు. దీంతో వారికి చేయూతనిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం యాభైశాతం రాయితీపై పశువుల దాణాను సరఫరా చేసింది. తూర్పుగంగవరం పశు వైద్యశాలకు అయిదు టన్నుల మేరకు దాణా రావడంతో శనివారం ఆసుపత్రి ఆవరణలో పాడి రైతులకు పశువైద్యుడు వంశీ, సిబ్బంది కలిసి రైతులకు పంపిణీ చేశారు. యాభై కిలోల బస్తా ధర రూ.1,110లు ఉండగా యాభైశాతం రాయితీతో రూ.555ల చొప్పున ఒక్కొక్కరికి రెండు బస్తాలు అందజేశారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

టంగుటూరు: రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు టంగుటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. ఒంగోలులో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ ఎంపిక పోటీలను నిర్వహించారు. జావెలిన్‌త్రో, హై జంప్, 400మీ.రిలే పరుగుపందెంలో రిషిత ప్రియ, ప్రవల్లిక, నందినిలు ప్రథమ స్థానంలో నిలిచారు. 400 మీటర్ల హార్డిల్స్‌లో రక్షణకీర్తి ద్వితీయ స్థానం సాధించింది. వీరిని ప్రధానోపాధ్యాయురాలు తులసీ ప్రభ, పీడీ అరుణ, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయినులు

చందలూరులో క్రీడా సందడి

దర్శి, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు మండలంలోని చందలూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. 14 సంవత్సరాల లోపు బాలుర పోటీలను ఎంఈవో-2 రమాదేవి ప్రారంభించారు. కాసేపు ఆమె సరదాగా ఆటఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు. హెచ్‌ఎం గురుప్రసాద్, పీడీ ఆంజనేయులు పాల్గొన్నారు.

డిమాండు ఉంటేనే ధరలు

తాళ్లూరు, న్యూస్‌టుడే: ఖరీఫ్‌కు సంబంధించిన పంట ఉత్పత్తులకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా మద్దతు ధరలను ప్రకటించిందని, రైతులు వాటిపై అవగాహన కలిగి విక్రయించుకోవాలని ఏవో బి.ప్రసాదరావు సూచించారు. మండల కార్యాలయం వద్ద శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. మార్కెట్‌లో పోటీ పెరిగితే పంటలకు ధరలు వస్తాయన్నారు. ప్రభుత్వం ఆర్‌ఎస్‌కేల ద్వారా పంట ఉత్పత్తులు కొనుగోలుకు అవకాశం కల్పించిందన్నారు. ఈ-పంట ప్రామాణికం అవుతున్నందువల్ల రైతులు తప్పకుండా ఈ-క్రాప్ చేయించాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలు కూడా ఉండేలా చూసుకోవాలన్నారు.

లేబర్ కోడ్‌ల అమలుపై నిరసన

టంగుటూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. టంగుటూరు బొమ్మల కూడలిలో సీఐటీయూ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిరసన చేపట్టారు. లేబర్ కోడ్‌లు కార్మికులకు ఏమాత్రం అనుకూలంగా లేవన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాము, వ్యకాస ఉపాధ్యక్షుడు మోజెస్ పాల్గొన్నారు. ● పామూరు: కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ నాయకుడు మాల్యాద్రి డిమాండ్ చేశారు. పామూరులో వీనిపై నిరసన చేపట్టారు. ● సి.ఎస్.పురం: సీఐటీయూ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో నిరసన చేపట్టారు. లేబర్ కోడ్‌ల అమలు జీవో ప్రతులను దహనం చేశారు. ఎస్.తిరుపతిరెడ్డి, రాజ్యలక్ష్మి నాయకులు పాల్గొన్నారు. ● కనిగిరి: పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన ర్యాలీ నిర్వహించారు. నాయకులు కేశవరావు, లక్ష్మయ్య, నరేంద్ర, ఏడుకొండలు, గురవయ్య, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ● హనుమంతునిపాడు: హెచ్‌ఎంపాడులో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

టంగుటూరులో ఆందోళన చేస్తున్న సీఐటీయూ నాయకులు

గుర్తింపు కార్డుల పంపిణీ

దర్శి, న్యూస్‌టుడే: పట్టణంలోని హమాలీలకు శనివారం గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఎస్సై మురళి చేతుల మీదుగా 120 మందికి వీటిని అందజేశారు. ఎస్సై మాట్లాడుతూ.. వారు పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు ఈ కార్డులు ఉపయోగపడతాయన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?:మర్రిపూడి మండలం కెల్లంపల్లి బీసీకాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి పూట చీకట్లో తిరగాల్సి వస్తోంది.
-రామయ్య, స్థానికుడు

✓:పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి వెంటనే వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. -నాగూర్‌వలీ, డిప్యూటీ ఎంపీడీవో

?:మండల కేంద్రం హెచ్‌ఎంపాడులో కోతులు, వీధికుక్కల బెడద ఎక్కువగా ఉంది. దీంతో వీటికోసం ఇంటికి ఒకరు కాపలా కాయాల్సి వస్తుంది. వెంటనే తగు చర్యలు తీసుకోగలరు. -ఎం.నారాయణ, స్థానికుడు

✓:ఆర్థిక సంఘం నిధులు వెచ్చించి వాటిని పట్టించేందుకు చర్యలు తీసుకుంటాం. -రాజారావు, సర్పంచి

-న్యూస్‌టుడే, మర్రిపూడి, హనుమంతునిపాడి

బురద దారి.. ఎలా వెళ్లేది!

ఈ చిత్రంలోనిది తాళ్లూరు మండలం బొద్దికూరపాడు పంచాయతీ పరిధి చింతలపాలెం ప్రధాన వీధి రహదారి. దీంతో పాటు ఏ వీధికెళ్లినా అధ్వాన రోడ్లే దర్శన మిస్తున్నాయి. ఇరు వైపులా మురుగు కాలువలు లేవు. దీంతో ఆ నీరంతా రహదారిపైనే నిలిచిపోయి పెద్ద మడుగులా కనిపిస్తోంది. గ్రామంలో వీధి దీపాల నిర్వహణ సైతం అంతంత మాత్రంగానే ఉంది. రెండు నెలల నుంచి సక్రమంగా వెలగడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో పి.అజితను సంప్రదించగా వెంటనే సమస్యలపై పరిశీలించి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. -న్యూస్‌టుడే, తాళ్లూరు

తెగుళ్ల నివారణపై విద్యార్థులకు వివరిస్తున్న అధ్యాపకుడు చైతన్య

చీడపీడల నివారణపై అవగాహన అవసరం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: పంటలకు వ్యాపించే చీడపీడల నివారణ చర్యల పట్ల రైతులు అవగాహన కలిగి ఉండాలని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల కీటక శాస్త్ర విభాగ అధ్యాపకుడు డాక్టర్ పి.చైతన్య అన్నారు. కళాశాలలో వ్యవసాయ బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు శనివారం పామూరు మండలం దొడ్డవెంకటపల్లి గ్రామాన్ని సందర్శించారు. అక్కడ సాగులో ఉన్న వరి, మినుము, కంది, ఆముదం తదితర పంటలను పరిశీలించి వాటిలో చీడపీడలు గుర్తించి, వివరాలు సేకరించారు.

సస్యరక్షణ చర్యలను తెలపండి

దర్శి, న్యూస్‌టుడే: మొంథా తుపాను అనంతరం పంటల్లో చీడపీడల ఉద్ధృతి అధికంగా ఉన్నందున సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించాలని జేడీఏ శ్రీనివాసరావు తెలిపారు. దర్శి వ్యవసాయ పరిశోధనాస్థానంలో శనివారం ప్రధాన శాస్త్రవేత్త సంధ్యారాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పంటల్లో బెట్ట పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. రైతులు సాగు చేసిన పంటలు, ఇతర వివరాల గురించి సంధ్యారాణి, కేవీకే కోఆర్డినేటర్ రమేష్ వివరించారు. సీనియర్ శాస్త్రవేత్త వరప్రసాదరావు, ఆత్మ పీడి రత్న మంజుల, మార్కాపురం, కనిగిరి, ఒంగోలు, దర్శి, గిద్దలూరు, ఎర్రగొండపాలెం ఏడీఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేడీఏ శ్రీనివాసరావు

గుంటిగంగలో అన్నదానానికి ఏర్పాట్లు

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని సోమవరప్పాడు పరిధి గుంటిగంగలో కొలువుదీరిన గంగాభవాని అమ్మవారి ఆలయం తరపున ఆదివారం నుంచి భక్తులకు అన్నదానం చేసేందుకు ఆలయ అధికారులు రంగం సిద్ధం చేశారు. ఇక్కడ భక్తులు, ప్రముఖులు, పెద్దల సహకారంతో నిర్మించిన అన్నదాన సత్రం విషయమై నెలకొన్న వివాదం పరిష్కారమైంది. ఈ భవనాన్ని దేవాలయానికి అప్పగించారు. ఈవో జి.వాసుబాబు అన్నదానం సత్ర భవనంపైనా పేర్లను మార్పులు చేయించారు. ప్రతి ఆదివారం ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తారు. మిగిలిన రోజుల్లో ఉన్నతాధికారుల అనుమతులతో పరిస్థితుల ఆధారంగా అన్నదానం ఏర్పాటుకు కృషి చేస్తామని ఈవో తెలిపారు.

ఆలయం తరఫున సిద్ధం చేసిన అన్నదాన భవనం

నీటి వృథాకు అడ్డుకట్ట

తాళ్లూరు, న్యూస్‌టుడే: తూర్పుగంగవరంలోని సచివాలయానికి సమీపాన మంచినీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన ఎయిర్ వాల్వుల వద్ద లీకులు ఏర్పడ్డాయి. ఈ విషయమై 'ఈనాడు'లో ఈనెల 19న 'లీకులు...సరిగా అందని నీళ్లు' శీర్షికన చిత్ర వార్త ప్రచురితమైంది. ఎంపీడీవో పి.అజిత స్పందించి మరమ్మతులు చేయించాలని పంచాయతీ కార్యదర్శి మల్లీశ్వరిని ఆదేశించారు. దీంతో ఆమె సిబ్బంది సాయంతో శనివారం ఎయిర్ వాల్వులకు మరమ్మతులు చేయించారు.

కూలిన చెట్టు తొలగింపు

స్పందనకు వందనం

దర్శి, న్యూస్‌టుడే: మొంథా తుపాను ధాటికి దర్శి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో చెట్టు కూలి సమావేశ మందిరంపై పడింది. దీనిని తొలగించే ప్రక్రియను అధికారులు చేపట్టలేదు. దీనిపై ఈ నెల 19న 'చెట్టు.. తొలగిస్తే ఒట్టు' శీర్షికన 'ఈనాడు'లో చిత్ర కథనం ప్రచురితమైంది. దీనిపై అధికారులు స్పందించి చెట్టును తొలగింపజేయించారు.

యువకుడిపై పోక్సో కేసు నమోదు

కొండపి గ్రామీణం: కొండపి పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రేమ్‌కుమార్ శనివారం తెలిపారు. మండలంలోని పెద్దకండ్లగుంటకు చెందిన ఓ యువకుడు, అదే పంచాయతీలోని ఓ గ్రామానికి చెందిన బాలికను కొద్ది రోజుల క్రితం బలవంతంగా తీసుకెళ్లిపోయాడు. బాలిక కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. గంటల వ్యవధిలోనే వారిని గుర్తించి, అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. బాధితురాలు తెలిపిన వివరాలు మేరకు యువకుడిపై పోక్సో కేసు నమోదు చేశామన్నారు.

తేమ శాతం తేల్చేస్తాయి!

తాళ్లూరు: మండల పరిధిలోని రైతు సేవా కేంద్రాలకు తేమ శాతం నిర్ధారిత యంత్రాలను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేసినట్లు ఏవో బి.ప్రసాదరావు తెలిపారు. రైతులు తీసుకొచ్చే పంట ఉత్పత్తుల్లో తేమశాతం ఎంతమేరకు ఉందో నిర్ధారించి ధరలు నిర్ణయించి కొనుగోలు చేసేందుకు ఇవి ఉపయోగపడతాయన్నారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో సిబ్బందితో కలిసి వీటి పనితీరును పరిశీలించి పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

యంత్రాలను పరిశీలిస్తున్న ఏవో ప్రసాదరావు

రోడ్డు ప్రమాదంలో లారీ చోదకుడికి తీవ్ర గాయాలు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ముందు వెళ్తున్న గుర్తు తెలియని వాహనాన్ని లారీ ఢీకొన్న సంఘటనలో చోదకుడికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం వేకువజామున సింగరాయకొండ వద్ద జరిగింది. ఎస్సై మహేంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. సింగరాయకొండ నుంచి కందుకూరు మార్గంలో జాతీయ రహదారి పైవంతెన వద్ద నెల్లూరు నుంచి ఒంగోలు మార్గంలో లారీ చోదకుడు కొమ్మినేని వేణు నిద్రమత్తులో వేగంగా వస్తూ ముందు వెళ్తున్న వాహనాన్ని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. హైవే సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని 108 అంబులెన్సు ద్వారా ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న లారీని తొలగించారు. గాయపడిన వ్యక్తి తెలంగాణలోని ఖమ్మం జిల్లా వాసిగా గుర్తించారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ద్విచక్ర వాహనం అదుపు తప్పి...

కురిచేడు, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం అదుపుతప్పి తల్లీకుమారుడు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని గంగదొనకొండ సమీపంలో శనివారం చోటుచేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. నమశ్శివాయపుర అగ్రహారం గ్రామానికి చెందిన రుద్రవరపు మణికంఠ తన తల్లి సుజాతను ద్విచక్రవాహనంపై తీసుకొని మార్కాపురం వెళుతుండగా గంగదొనకొండ సమీపంలో ఎదురుగా వచ్చే వాహనాన్ని తప్పించే క్రమంలో వాహనం అదుపుతప్పింది. 108 సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులిద్దరినీ కురిచేడు పీహెచ్‌సీకి తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

కాలువలో వ్యక్తి మృతదేహం

దర్శి: పట్టణంలోని కురిచేడు రోడ్డులో సాగర్ ప్రధాన కాలువ వంతెన వద్ద శనివారం ఒక వ్యక్తి, ఆవు మృతదేహాలు నీటిపై తేలాయి. కుళ్లిపోయిన స్థితిలో కనిపిస్తున్నాయి. కాలువ ఎగువ ప్రాంతం నుంచి కొట్టుకొచ్చినట్లు స్థానికులు భావిస్తున్నారు. వంతెన వద్ద సుడులు తిరుగుతున్న నీటి ప్రవాహంలో రెండు మృతదేహాలు అక్కడే ఉన్నాయి.

బయటకు వెళ్లిన కేజీబీవీ విద్యార్థిని

● తిరిగి పాఠశాలకు అప్పగించిన పోలీసులు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: సి.ఎస్.పురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో తొమ్మిదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని పాఠశాల నుంచి బయటకు వెళ్లిన సంఘటన శనివారం జరిగింది. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఆమె బయటకు వచ్చి ఓ వ్యక్తి వద్ద ఫోన్ తీసుకుని తల్లిదండ్రులతో మాట్లాడింది. ఆ తర్వాత అక్కడ నుంచి పరుగులు తీయడంతో అనుమానం వచ్చి.. ఫోన్ ఇచ్చిన వ్యక్తి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పామూరు రహదారిలో ఉన్న ఆ బాలికను గుర్తించి ఎస్సై ఎం.వెంకటేశ్వర నాయక్, పోలీసు సిబ్బంది కేజీబీవీ ప్రిన్సిపల్ షేక్ రేష్మ, సిబ్బందికి అప్పగించారు.

అడ్డంగా ఉన్న స్తంభాలు తొలగించండి

కనిగిరి, న్యూస్‌టుడే: విద్యుత్తు సమస్యలను కాలయాపన చేయకుండా పరిష్కరించాలని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సూచించారు. శనివారం స్థానిక అమరావతి మైదానంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో రూ.95 కోట్లతో జరుగుతున్న ఆర్డీఎస్ఎస్ పనులపై ఆరా తీశారు. గ్రామీణ ప్రాంతాల్లో పాడైన స్తంభాలు, తీగల మార్పిడికి అధిక ప్రాధాన్యం ఇచ్చి ప్రమాదాలు జరగకుండా విద్యుత్తు సరఫరా చేయాలన్నారు. రోడ్లకు అడ్డంగా ఉన్న స్తంభాలు, విరిగి పోయిన వాటిని గుర్తించి తొలగించాలన్నారు. ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈలు, ఉమాకాంత్, నాగేశ్వరరావు, ఏడీఈలు, ఏఈఈలు పాల్గొన్నారు.

విద్యుత్తు అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

కృత్రిమ మేధ ఫలాలేమిటో చెప్పారు

• 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉమామహేశ్వర కళాశాల డైరెక్టర్ సి.మల్లేశ్వరరావు

గెలిచిన వారితో క్విస్ పాఠశాల పీవో శ్రీనివాసరావు, సిబ్బంది

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు చేపట్టిన ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా శనివారం స్థానిక ఉమామహేశ్వర జూనియర్ కళాశాలలో ఉపన్యాస పోటీలు నిర్వహించారు. 'ఏఐ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై నిర్వహించిన పోటీలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. జూనియర్ ఇంటర్ విద్యార్థి ఎం.శ్రుతి ప్రథమ, సీనియర్ ఇంటర్ విద్యార్థి ఎస్.రాజ్యలక్ష్మి ద్వితీయ, అదే తరగతికి చెందిన సీహెచ్ రమణయ్య తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు కళాశాల డైరెక్టర్ సి.మల్లేశ్వరరావు, కరస్పాండెంట్ సి.జయలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

● క్విస్ పాఠశాలలో...: 'ఈనాడు' ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు చేపట్టిన ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా స్థానిక కర్నూలు రోడ్డులోని క్విస్ పాఠశాలలో ప్రసంగ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థులపై సెల్‌ఫోన్ వాడకం ప్రభావం' అంశంలో నిర్వహించిన పోటీలో 7,8,9,10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. 9వ తరగతి విద్యార్థి వై.నిషిత ప్రథమ, పదో తరగతి విద్యార్థి విష్ణువర్ధన్‌రెడ్డి ద్వితీయ, 8వ తరగతి విద్యార్థి జ్ఞానశ్రీ తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.కమలేశ్వరి, పీవో శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏవో సుబ్బారావు పాల్గొన్నారు.

లెక్క తప్పదు.. చేతి వాటం కుదరదు

• మన డబ్బులు.. మరింత భద్రం • స్వయం సహాయక సంఘాలు బలోపేతం

స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన ఆర్థిక కార్యకలాపాలన్నీ ఇకపై పక్కాగా ఉండనున్నాయి. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం 'మన డబ్బులు-మన లెక్కలు' అనే ప్రత్యేక యాప్‌ను ఇటీవలే అందుబాటులోకి తెచ్చింది.

- న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

మండువ వారిపాలెంలో యాప్‌పై అవగాహనలో పాల్గొన్న మహిళలు

సభ్యులకు తెలియకుండానే అక్రమాలు

ఇప్పటివరకు నెలవారీగా బ్యాంక్ లింకేజీ రుణాలు లేదా పొదుపు సొమ్మును బ్యాంకులకు చెల్లింపులు చేస్తున్నా సిబ్బంది చేతివాటం, సభ్యులకు తెలియకుండానే వారి పేరిట రుణాలు పొందడం తదితర అవకతవకలు జరుగుతున్నాయి. ఇకపై అలాంటి మోసాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం యాప్‌ను అమల్లోకి తీసుకొచ్చింది. దీనిపై ఇప్పటికే క్షేత్రస్థాయిలో అవగాహన నిమిత్తం పైలట్ ప్రాజెక్ట్ కింద తొలివిడతగా ఎంపిక చేసిన అయిదు గ్రామ సమాఖ్య సంఘాల (వీవోఏ)కు శిక్షణ పూర్తి చేశారు. రెండో విడతగా మరో రెండు వీవోఏలను ఎంపిక చేశారు. ప్రతి వీవోఏ పరిధిలో సరాసరి 12 సంఘాలు ఉన్నాయి.

మండలాల వారీగా వివరాలు	స్వయం సహాయక సంఘాలు
ఒంగోలు	688
కొత్తపట్నం	1479
సంతనూతలపాడు	1253
మద్దిపాడు	1372
చీమకుర్తి	1257
నాగులుప్పలపాడు	1763

మహిళ సంఘాలకు శిక్షణ

'మన డబ్బులు-మన లెక్కలు' యాప్‌పై స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన నిమిత్తం పైలట్ ప్రాజెక్ట్ కింద తొలివిడతగా మద్దిపాడు మండలంలోనే అయిదు సంఘాలను ఎంపిక చేశారు. అందులో మద్దిపాడు-3, బూరేపల్లి, ఏడుగుండ్లపాడు-2, మల్లవరం-జ్యోతి, గుండ్లాపల్లి-2 గ్రామ సమాఖ్య సంఘాలను ఎంపిక చేసి, అందులోని మహిళలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. అలాగే 10 స్వయం సహాయక సంఘాలకు 'ఈ-నారీ' అని ఒక సభ్యురాలిని నియమించారు. రెండో విడత కింద నందిపాడు (మద్దిపాడు), మండువవారిపాలెం (ఒంగోలు) చైతన్య గ్రామ సమాఖ్య సంఘాన్ని ఎంపిక చేశారు. ఆయా సంఘాల పరిధిలోని మహిళలకు కూడా శిక్షణ ఇచ్చారు.

సముదాయ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి

చీమకుర్తి, న్యూస్‌టుడే: బోధనకు సంబంధించిన పలు మెలకువలు ఆకళింపు చేసుకొనే దిశగా ప్రతి నెలా జరిగే పాఠశాల సముదాయ సమావేశాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని చీమకుర్తి ఎంఈవోలు డి.వి.నరసింహారావు, కె.శివాజీలు కోరారు. చీమకుర్తిలోని పలు ఉన్నత పాఠశాలల్లో శనివారం నిర్వహించిన సమావేశాల్లో వారు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ, ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలకు చెందిన స్కూల్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించారు. ఆయా సముదాయాల ఛైర్మన్లు, కార్యదర్శులు సీఆర్పీలు, ఆర్పీలు పాల్గొన్నారు.

నిర్వహిస్తున్న హోమాలు

విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు ప్రారంభం

పేర్నమిట్ట(సంతనూతలపాడు), న్యూస్‌టుడే: పేర్నమిట్టలో శ్రీ శీతలాంబ బొడ్డురాయి, పోలేరమ్మ, నాంచారమ్మ, నాగదేవతా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 22 నుంచి 26 వరకు జరిగే ప్రతిష్ఠా మహోత్సవంలో భాగంగా శనివారం వేద పండితులు డి.సుబ్రహ్మణం ఆచార్యులు ఆధ్వర్యంలో 15 మంది రుత్వికుల పూజల నడుమ ప్రతిష్ఠా మహోత్సవం ప్రారంభించారు.

బాలల చట్టాలపై అవగాహన

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్త్రీ సంక్షేమ శాఖ అధికారిణి సువర్ణ ఆధ్వర్యంలో ఉప్పుగుండూరు ఉన్నత పాఠశాలలో బాలల చట్టాలు చరవాణి వినియోగంతో వచ్చే నష్టాలపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. న్యాయ పరిరక్షణ అధికారి రత్నప్రసాద్ విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాలల చట్టాలు, చైల్డ్ హెల్ప్‌లైన్ నంబరు 1098, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్.ఎం. కృష్ణవేణి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

జలాశయంలో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

మద్దిపాడు, న్యూస్‌టుడే: సహజ వనరులతో మత్స్య సంపదను పెంపొందించి మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్.విజయ్‌కుమార్ అన్నారు. శనివారం సాయంత్రం మత్స్య శాఖ ఆధ్వర్యంలో గుండ్లకమ్మ జలాశయం వద్ద జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మత్స్యకారుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. వారి జీవనోపాధి 6 లక్షల బొచ్చ, రాగండి చేప పిల్లలను జలాశయంలో వదిలారు. ఇవి అభివృద్ధి చెంది మత్స్యకారులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని మత్స్యశాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ. సీహెచ్. శ్రీనివాసరావు, ఏడీ ఎస్. మోహన్‌రావు, ఆశా, తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఏపీ పొగాకు బోర్డు మెంబర్ కందారం సమాఖ్య ఛైర్మన్ మండవ జయంత్‌బాబు, మండల పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరావు, మల్లవరం శ్రీవారి ఆలయం ఛైర్మన్ రాఘవ, మల్లవరం, అన్నంగి సర్పంచ్‌లు సుబ్బారెడ్డి, పల్లపాటి లోకేశ్వర పాల్గొన్నారు.

ఆస్తిహక్కు కల్పనే స్వామిత్వ ఉద్దేశం

మద్దిపాడు, న్యూస్‌టుడే: గ్రామాల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటూ హక్కు పత్రాలు లేని వారికి ఆస్తి హక్కు కల్పించడమే స్వామిత్వ పథకం ముఖ్య ఉద్దేశమని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు శనివారం అన్నారు. రెండో దశ స్వామిత్వ గ్రామసభ శనివారం మద్దిపాడు డిప్యూటీ ఎంపీడీవో కొండ రఘుబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. డ్రోన్ సర్వే తరువాత గ్రామ కంఠాల్లో ఆస్తులకు సంబంధించిన హక్కు పత్రాలు సిద్ధం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏడుకొండలు, ఎంటీపీఎస్ వాకా కోటిరెడ్డి, తెదేపా నాయకులు మండవల్లి శ్రీను, ప్రభాకర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరావు

ఫెన్సింగ్ పోటీల్లో విద్యార్థుల సత్తా

ఒంగోలు క్రీడావిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో ఒంగోలు మంగమూరు రోడ్డులోని నారాయణ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. కాంస్య పతకాలు సాధించారు. రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో నారాయణ కళాశాల ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు తులిబిలి అక్షయ్, శ్రీనాధ్ బాలుర విభాగంలో, వై.భూమిక రత్న బాలికల విభాగంలో కాంస్య పతకాలతో మెరిశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటిన వీరిద్దరినీ కళాశాల డీన్ మధుసూదన్‌రెడ్డి, ఏజీఎం మురళి, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ నారాయణ యాజమాన్యం విద్యార్థులను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు.

వేడుకగా తెదేపా ప్రమాణ స్వీకారాలు

ప్రమాణ స్వీకారం చేస్తున్న అనుబంధ సంఘాల ప్రతినిధులు

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్ష కార్యదర్శుల ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం రాత్రి వేడుకగా జరిగింది. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పట్టణ పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలుగు యువత, రైతు, మహిళ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సాంస్కృతిక తదితర విభాగాల అధ్యక్ష కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర పార్టీ కార్యదర్శి అడకా స్వాములు తదితరులు ప్రమాణ స్వీకారం చేయించారు. సీనియర్ నాయకులను ఘనంగా సత్కరించారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాదు, క్లస్టర్ బాధ్యులు కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం, కార్యదర్శి అవనిగడ్డ శేషయ్య, కందిమళ్ల గంగాధరరావు, శిద్దా సుధాకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రజా దర్బార్‌కు 30 అర్జీలు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ తన కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. శనివారం జరిగిన దర్బార్‌లో 30 అర్జీలు ఎమ్మెల్యే బీఎన్ స్వీకరించారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, గృహనిర్మాణ అనుమతులు, ఇలా పలు వాటికి సంబంధించి వినతులు స్వీకరించారు. అర్జీలను సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.

ఏపీఎన్జీవో అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఒంగోలులోని ఎన్జీవో హోమ్‌లో శనివారం ఏపీఎన్జీవో అసోసియేషన్ తాలూకా యూనిట్‌తోపాటు, మహిళా విభాగం నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఒంగోలు తాలూకా యూనిట్ అధ్యక్షుడిగా కొత్తపల్లి మంజేష్, కార్యదర్శిగా షేక్ మగ్దూం షరీఫ్, కోశాధికారిగా పాతూరి శ్రీనివాసులు, సహాధ్యక్షులుగా పి.వీరయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కె. వెంకటేశ్వరరావు, కె.ప్రభాకర వర్మ, డి.అంకబాబు, బి.రామకృష్ణారెడ్డితోపాటు, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు కె.శరత్‌బాబు, కార్యదర్శిగా ఆర్‌సీహెచ్.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. తొలుత ఉద్యోగులతో ర్యాలీ నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే

?: నెహ్రూనగర్ మూడోలైన్‌లో వినియోగంలో లేని ఓ ఇంట్లో పిచ్చిచెట్లు పెరిగిపోయి, పాములు, ఇతర విష కీటకాలు తిరుగుతున్నాయి. చుట్టుపక్కల ఇళ్లవారు భయం భయంగా జీవించాల్సి వస్తోంది. వెంటనే చర్యలు తీసుకోగలరు. **- సుబ్బారావు, అనన్య, ఒంగోలు.**

✓: మీ వద్దకు శానిటరీ సిబ్బందిని పంపిస్తాం. ఆ ఇంటివారి చిరునామా, ఫోన్ నంబర్ ఇస్తే నోటీసు జారీ చేస్తాం. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజర్, ఒంగోలు**

?: భాగ్యనగర్ పాత రిజిస్ట్రార్ ఆఫీసు రోడ్డులో విద్యుత్తు స్తంభాలకు వేసిన డిష్‌వైర్లు రాకపోకలకు అడ్డుగా వేలాడుతున్నాయి. దీంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందాల్సి వస్తోంది. వెంటనే చర్యలు తీసుకోగలరు. **- అమరేంద్ర, కృష్ణ, ఒంగోలు.**

✓: సిబ్బందిని పంపించి పూర్తిగా పరిశీలిస్తాం. అవసరమైన చర్యలు తీసుకుంటాం. ప్రమాదాలు జరగకుండా చూస్తాం.

- ఎన్.పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజర్

ఒంగోలు అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే

?: నగరంలోని వివిపి రోడ్డు అడప వారి వీధిలో పిచ్చికుక్కలు వెంటపడి కరుస్తున్నాయి. ఒంటరిగా బయటకి రావాలంటే చిన్నపిల్లలు, మహిళలు భయపడుతున్నారు. కుక్కలను పట్టుకుని ఇక్కడ నుంచి తరలించాలి.

- రామకృష్ణ, ఒంగోలు

✓: కుక్కలను పట్టించి సమస్య లేకుండా చేస్తాం. **- యన్.పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజర్.**

మద్దిపాడు, న్యూస్‌టుడే

?: మద్దిపాడు మండలం గుండ్లకమ్మ జలాశయం వద్ద విద్యుత్ వీధి దీపాలు లేక సాయంత్రం ఆరు దాటితే అంధకారం నెలకొంటోంది. దీనివలన పర్యాటకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ వీధి దీపాలు వెలిగించి సమస్యలు తొలగించండి. **- గడ్డమడుగు శ్రీనివాసరావు, మద్దిపాడు**

✓: జలాశయ పరిధిలో విద్యుత్ వీధి దీపాలు అమర్చేందుకు టెండర్లు పిలిచాం. సాధ్యమైనంత త్వరగా లైట్లు ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులు తొలగిస్తాం. **- రామాంజనేయులు, జేఈ, గుండ్లాపల్లి జలాశయం**

స్కూల్‌గేమ్స్ కరాటే జట్లకు శ్రీ ప్రతిభ విద్యార్థులు

ఒంగోలు క్రీడా విభాగం, న్యూస్‌టుడే: ఒంగోలులోని శ్రీప్రతిభ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు జిల్లా స్కూల్‌గేమ్స్ కరాటే జట్లకు ఎంపికయ్యారు. ఈ నెల 23 నుంచి 27వరకు రాజమహేంద్రవరంలో జరిగే 69వ రాష్ట్రస్థాయి అంతర జిల్లాల కరాటే పోటీల్లో అండర్-17, 19 జట్లకు పలువురు క్రీడాకారులు ఎంపికయ్యారు. అండర్-17 విభాగంలో కె.కార్తీక్, పి.ఆనంద్, అండర్-19 విభాగంలో మణికంఠ, ఎస్.కె. కబీర్, ఎస్.సతీష్‌లు వివిధ బరువు గ్రూపుల్లో ఎంపికయ్యారు. ఈ టోర్నీలో వీరు జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. రాష్ట్ర పోటీలకు ఎంపికైన క్రీడాకారులను శ్రీప్రతిభ విద్యాసంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ రామాంజనేయులు, సీఈఓ జయ ప్రకాష్ నారాయణ, జిల్లా కరాటే అసోసియేషన్ సీనియర్ కోచ్ నల్లూరి మోహన్‌రావు తదితరులు అభినందించారు.

ముగిసిన రాష్ట్రస్థాయి క్రీడా శిక్షణ శిబిరం

మద్దిపాడు,న్యూస్‌టుడే: మండల పరిధిలో గుండ్లాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడా శిక్షణ శిబిరం శనివారంతో ముగిసింది. మూడు రోజుల నుంచి గుండ్లాపల్లి ఉన్నత పాఠశాలలో హ్యాండ్‌బాల్ అండర్-14, అండర్-19 బాలికల విభాగానికి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు శిక్షణ ఇచ్చారు. అండర్-19 విభాగంలో శిక్షణ పొందిన క్రీడాకారులు సింగరాయ కొండలో ఈ నెల 23వ తేదీ నుంచి జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రకాశం జిల్లా తరపున పాల్గొంటారు. హ్యాండ్‌బాల్ అండర్-14 బాలికల విభాగానికి ఎంపికైన క్రీడాకారులు చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రకాశం జిల్లా తరపున పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. శిక్షణ ముగింపు సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మండవ ప్రభాకర్ మాట్లాడుతూ ఉన్నతంగా శిక్షణ పొందిన రెండు విభాగాల జట్లు మంచి ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి అర్హత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీడీలు మాధవీలత, విజయ్ కుమార్, పాఠశాల కమిటీ ఛైర్మన్ రవి పాల్గొన్నారు

దాడి కారకులను అరెస్టు చేయండి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: చీమకుర్తి మండలం బండ్లమూడి దళితులపై అరాచక దాడి చేసిన అగ్రకుల సామాజిక వర్గీయులను 25వ తేదీలోపు అరెస్టు చేయాలి. లేదంటే రాజ్యాంగ దినోత్సవం రోజున ప్రజాస్వామ్య ఉద్యమాలతో ఆందోళన చేస్తామని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు హెచ్చరించారు. స్థానిక అంబేడ్కర్ భవన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సంఘం నాయకులు ఎస్.నరేంద్ర, రుద్రపోగు సురేష్, టి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారులకు అందాలి

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండల పరిధిలో ఉన్న ప్రతి రేషన్ కార్డుదారుడికి స్మార్ట్ రేషన్ కార్డు అందించే బాధ్యత డీలర్లదే నని తహసీల్దార్ ఆదిలక్ష్మి శనివారం అన్నారు. శనివారం మండల పరిధిలోని రేషన్ దుకాణాల డీలర్లతో సమావేశమై ఆమె సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం మండల పరిధిలో 15,655 స్మార్ట్ కార్డులకు గాను అన్నింటిని పంపిణీ చేయగా 732 కార్డులు పలు సాంకేతిక కారణాలతో నిలిచిపోయాయని డీలర్ల ద్వారా తెలుసుకున్నారు. త్వరగా పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ అజయ్‌కుమార్, ఆర్ఐ రమణయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



కర్నూలు రోడ్డులో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన

మద్దిపాడు: నిరసన వ్యక్తం చేస్తున్న మండల సీఐటీయూ నాయకులు

కార్మిక కోడ్‌లను వెంటనే ఉపసంహరించాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం నోటిపై చేసిన లేబర్ కోడ్ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కర్నూలు రోడ్డులోని ఫ్లైఓవర్ వద్ద శనివారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కేంద్ర ప్రభుత్వం ఆందోళనలను పరిగణనలోకి తీసుకోకుండా నోటిపై ఉత్తర్వులు ఇవ్వడాన్ని ఖండించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎస్డీ హుస్సేన్, తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

● పేర్నమిట్ట(సంతనూతలపాడు), న్యూస్‌టుడే: పేర్నమిట్టలో జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ బంకా సుబ్బారావు, సిబ్బంది ఎన్.వెంకటేశ్వర్లు, ఎం.ప్రతాప్, పి.జాన్ తదితరులు పాల్గొన్నారు.

● చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా సిటు ఉపాధ్యక్షులు పల్లాపల్లి ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు నగరపాలక సంస్థ యులు, ఆయా సంఘాల నాయకులు ఇట్టా నాగయ్య, పాటిబండ్ల పద్మ, పాలేటి ఏడుకొండలు, జి.అప్పలనాయుడు పాల్గొన్నారు

చీమకుర్తిలో నినాదాలు చేస్తున్న మున్సిపల్ కార్మికులు

కార్మిక ప్రదర్శన విజయవంతానికి పిలుపు

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: రైతాంగ, కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 26న ఒంగోలులో సంయుక్త కిసాన్ మోర్చా ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరగబోతోంది. దీన్ని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు చుండూరి రంగారావు కోరారు. ఇందులో భాగంగా ఉదయం 10 గంటలకు కర్నూల్ రోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జి నుంచి ప్రకాశం భవనం వరకు బైక్ ర్యాలీ నిరసన సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శ్రీకాంత్, బసవపున్నయ్య, మాదాసు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గొలుసు చోరీ నిందితుడి అరెస్టు

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని బూరేపల్లి పునరావాస కాలనీలో గొలుసు దొంగతనానికి పాల్పడిన నిందితుడిని శనివారం ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై కథనం ప్రకారం గురువారం ఉదయం బూరేపల్లి గ్రామంలో రావిపాటి వెంకటరత్నం మెడలో గొలుసును నాగులుప్పపాడు మండలం కొత్తకోట గ్రామానికి చెందిన అచ్చి వినోద్ లాక్కొని పరారయ్యాడు. బాధితుల ఫిర్యాదు మేరకు మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో గురువారం కేసు నమోదు చేశారు. ఎస్సై తమ సిబ్బందితో సీసీ కెమెరాల సాంకేతికతను ఉపయోగించి గాలించి శనివారం ఉదయం గం.11లకు అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ సమయంలో అతని వద్ద ఉన్న మూడు సవర్ల గొలుసుతో పాటు అతని ద్వి చక్రవాహనాన్ని సీజ్ చేశారు.

(c) eenadu

ఆర్తుల అక్షయ పాత్ర
ఫుడ్ ఫ్రిడ్జ్

ఫ్రిడ్జ్‌లో ఆహార పొట్లం తీసుకుంటున్న వృద్ధుడు

నెల్లూరు(స్టోన్‌హౌస్ పేట), న్యూస్‌టుడే: అన్నం పరబ్రహ్మ స్వరూపం. అది లేక అలమటించే వారు కొందరైతే. . మరోవైపు వృథా చేస్తున్న వారూ అధికమే. . వీరిరువురికి వారధిగా ఓ వేదిక ఉంటే అన్న ఆలోచనే.. అన్నార్థుల కడుపు నింపుతోంది. ఆ ఫలితమే అమృతాహారం పేరుతో నెల్లూరు ప్రియదర్శిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రీ ఫుడ్ ఫ్రిడ్జ్. ఈ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించే మహిళలు 2023 మార్చి నెలలో నగరంలోని గాంధీబొమ్మ కూడలిలోని స్వతంత్ర పార్కు వద్ద రూ. 2 లక్షలకుపైగా వ్యయంతో ఫ్రిడ్జ్ ప్రారంభించారు. ఉదయం 6 నుంచి రాత్రి పది గంటల వరకు ఎక్కడైనా మిగిలినా.. దానం చేయాలనుకునే వారైనా.. ఇందులో ఆహారం పెట్టొచ్చు. కావాల్సిన వారు దాన్ని తీసుకుంటారు. ఇక్కడ సేవలు సక్రమంగా అందేందుకు నెలవారీ జీతం ఇస్తూ.. ఓ వ్యక్తిని కూడా నియమించారు. తద్వారా నిత్యం పదుల సంఖ్యలో అభాగ్యులకు అన్నం అందుతోంది. జల ప్రసాదం పేరుతో పక్కనే తాగునీటి యంత్రాన్ని.. మరోవైపు వాల్ ఆఫ్ కైండ్‌నెస్ పేరుతో ఓ బీరువానూ ఏర్పాటు చేశారు. ఇందులో ఎవరైనా పాత దుస్తులు తెచ్చి పెట్టవచ్చు. అన్నార్థులకు ఆహారం అందించే లక్ష్యంతో ఫుడ్ ఫ్రిడ్జ్ ఏర్పాటు చేశాం. నిత్యం 100 మందికిపైగా ఆహారం అందుతుండటం ఎంతో సంతృప్తి నిస్తోంది. వీటితో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని క్లబ్ అధ్యక్షురాలు దేసు శ్రీకల్పన తెలిపారు.

వంతెన.. యాతన

గంగపట్నం పల్లిపాలెంలో నాలుగేళ్ల కిందట కొట్టుకుపోయిన వంతెన ఇది. దీన్ని చక్కదిద్దడంపై అధికారులు, పాలకులు దృష్టి పెట్టకపోవడంతో కడలి పుత్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎవరైన చనిపోతే శ్మశానానికి తీసుకెళ్లడానికి కష్టంగా ఉంటోందని, సముద్రంలో వేటకు వెళ్లలేక పోతున్నామని రాపూరు, సుజాత నగర్ తదతర గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. – ఈనాడు, నెల్లూరు

ఆహార శుద్ధి.. అవకాశాల సృష్టి
'పీఎంఎఫ్ఎంఈ' ద్వారా ౨౦ శాతం రుణ సదుపాయం

వింజమూరు బీసీ కాలనీకి చెందిన పి. రమణమ్మ పీఎంఎఫ్ ఎంఈ పథకం ద్వారా బొబ్బట్ల తయారీ యూనిట్‌ను నెలకొల్పారు. ప్రాజెక్టు వ్యయం రూ. 3 లక్షలు కాగా.. కేవలం పది శాతం పెట్టుబడిగా పెట్టారు. మిగిలిన మొత్తం బ్యాంకు రుణంగా ఇవ్వగా.. అందులో 35 శాతం ప్రభుత్వం రాయితీగా ఇవ్వనుంది. ప్రస్తుతం రమణమ్మ తాను నిలదొక్కుకోవడంతో పాటు పలువురికి ఉపాధి కల్పిస్తున్నారు.

ఈనాడు, నెల్లూరు: వ్యవసాయ ఆధారిత ఆహార శుద్ధి రంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయి. సంబంధిత వస్తువులకు రాయితీలు ఇస్తూ.. రైతులకు చేదోడువాదోడుగా నిలుస్తూ.. అపార అవకాశాలు ఉన్న ఈ రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపే ప్రయత్నం జరుగుతున్నాయి. పెట్టుబడులు పెట్టే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాయి. ఇందుకు పీఎంఎఫ్ఎంఈ (ప్రధానమంత్రి సూక్ష్మ ఆహారశుద్ధి పరిశ్రమ క్రమబద్ధీకరణ పథకం) అండగా నిలుస్తోంది.

డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో 22 యూనిట్లు

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ పథకంపై ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటి వరకు 94 మంది నమోదు చేసుకోగా- 22 యూనిట్లు ప్రారంభమయ్యాయి. మరో 30 ప్రాసెస్‌లో ఉన్నాయి.

ఇలా సంప్రదించొచ్చు..

పథకం: పీఎంఎఫ్ఎంఈ
అర్హులు: 18 నుంచి 55 ఏళ్లలోపు
లబ్ధి: రూ.లక్ష నుంచి రూ.10 లక్షలు
రుణం: 90 శాతం
రాయితీ: 35 శాతం
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో చేయాలి. యూనిట్ ఏర్పాటుకు సంబంధించి ఉద్యానశాఖ ఉప సంచాలకులే ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఏడీగా ఉంటున్నారు. ఆసక్తి ఉన్నవారు స్థానిక గ్రామ, సచివాలయాల్లోని ఉద్యాన సహాయకుడినీ కలవొచ్చు.

● దీనిపై డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి మాట్లాడుతూ.. పీఎంఎఫ్ఎంఈ పథకాన్ని నిరుద్యోగ యువతీ యువకులు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సందేహాల నివృత్తికి స్థానికంగా ఉండే అధికారులను సంప్రదించాలని సూచించారు.

రోడ్డుపై మడుగు.. వేసేదెలా అడుగు

సంగం బస్టాండు కూడలి సమీపంలో నెల్లూరు-ముంబయి జాతీయ రహదారి ధ్వంసమై.. రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. చిన్న వర్షానికే నీరు నిలిచి మడుగును తలపిస్తోంది. దువ్వూరు కాలువపై కల్వర్టు పూడిపోవడం పరిస్థితికి కారణమని స్థానికులు చెబుతున్నారు. ర.భ శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సంగం

ఫిబ్రవరి 26 నుంచి
ప్రసన్నుడి బ్రహ్మోత్సవాలు

బిట్రగుంట, న్యూస్‌టుడే: బోగోలు మండలంలోని కొండబిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వరస్వామికి తిరుమలలో మాదిరిగా జరిగే నవాహ్నిక బ్రహ్మోత్సవాలు చేయనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ శనివారం వెల్లడించారు. ఫిబ్రవరి 26వ తేదీ ఉదయం గిరిప్రదక్షిణ, రాత్రి అంకురార్పణతో ప్రారంభమవుతాయి. 27 ఉదయం తిరుమంజనం, రాత్రి ధ్వజారోహణ, శేష వాహనోత్సవం, 28 ఉదయం చందనాలంకరణ, రాత్రి హనుమంతుడి వాహన సేవ, మార్చి ఒకటిన ఉదయం మోహినీ ఉత్సవం, రాత్రి గరుడసేవ, రెండో తేదీ ఉదయం మొక్కుబడులు, రాత్రి గజవాహనసేవ, 3వ తేదీ ఉదయం కల్యాణం, రాత్రి వసంతోత్సవం, నాలుగు ఉదయం రథోత్సవం, రాత్రి తెప్పోత్సవం, అయిదు ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, ఆరో తేదీ ఉదయం కల్ప వృక్ష వాహనం, రాత్రి అశ్వవాహనం, ఏడు ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజాఅవరోహణం, ఎనిమిది ఉదయం పుష్ప యాగం, రాత్రి ఏకాంత సేవతో ఉత్సవాలు ముగుస్తాయి.

యువతా.. అందుకో భవిత

'స్వర్ణభారత్- సోమా'లో ఉచిత సాంకేతిక శిక్షణ

వెంకటాచలం, న్యూస్‌టుడే: యువతకు గిరాకీ ఉన్న రంగాల్లో నిపుణులతో ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది వెంకటాచలంలోని 'స్వర్ణ భారత్- సోమా' సాంకేతిక శిక్షణా సంస్థ. అక్షర విద్యాలయం ప్రాంగణంలో 14 ఏళ్లుగా దీన్ని నిర్వహిస్తుండగా- ఇప్పటి వరకు 5,420 మంది శిక్షణ పూర్తి చేసుకున్నారు. వీరిలో 80 శాతం మందికి పైగా వివిధ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందినట్లు చెబుతున్నారు. శిక్షణార్థులకు ఉచిత, భోజన సౌకర్యాలు ఉచితమే.. ఆసక్తి ఉన్నవాళ్లు 9866502742, 9441444784 నంబర్లలో సంప్రదించవచ్చు.

ఏసీ మెకానిజం

డైకిన్ సంస్థ సహకారంతో ఈ శిక్షణ ఇస్తున్నారు. యువతను రెండు నెలల పాటు ఆ సంస్థకే తీసుకువెళతారు. 76 మంది వరకు పూర్తి చేసుకోగా.. పలు ఏసీ సర్వీసింగ్ సంస్థల్లో కొలువులు లభించాయి. బ్యాచ్‌కు 20 మందికి అవకాశం ఉంది.

సోలార్ ఇన్‌స్టాలర్...

మార్కెట్‌లో ఎలక్ట్రీషియన్, సోలార్ ఇన్‌స్టాలర్లకు మంచి గిరాకీ ఉంది. దాంతో ఎలక్ట్రీషియన్‌తో పాటు ఈ విభాగంలోనూ శిక్షణ ఇస్తున్నారు. ఇటీవలే 20 మందితో మొదటి బ్యాచ్ ప్రారంభించారు. నాలుగు నెలలు తర్ఫీదు పొందితే.. సౌర విద్యుత్తు సంస్థల్లో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు. సొంతంగానూ ఉపాధి పొందొచ్చు.

లైట్ మోటారు వాహనాలపై..

లైట్ మోటారు వాహనాల మెకానిజం(ఎల్ఎంవీ)లో బ్యాచ్‌కు 20 సీట్లు అందుబాటులో ఉండగా.. ఇప్పటి వరకు 1440 మంది శిక్షణ తీసుకున్నారు. ఇక్కడ శిక్షణ పూర్తి చేసుకున్న వారిలో చాలా మందికి విష్ణు మోటార్స్, హర్ష టయోటాతో పాటు పలు కార్ల కంపెనీల్లో అవకాశాలు లభించాయి. మెకానిక్‌గా స్వయం ఉపాధిని ఎంచుకోవచ్చు.

పెయింటింగ్.. కోటింగ్...

ఎస్‌ఈఐఎల్ సహకారంతో సీఐఐ సంస్థ పెయింటింగ్, కోటింగ్ విభాగాల్లో ట్రైనింగ్ ఇస్తోంది. పోర్టులతో పాటు విద్యుత్తు ప్లాంట్‌లు, వాటి అనుబంధ పరిశ్రమల్లో అవకాశాలు లభిస్తాయి. ఇప్పటికే 70 మంది శిక్షణ పొందగా.. ఎంఆర్ఎఫ్‌తో పాటు పలు చోట్ల ఉపాధి అవకాశాలు లభించాయి. దీంతో పాటు హీరో మోటారు సంస్థ సౌజన్యంతో ద్విచక్ర వాహనాల మెకానిజం, నిర్మాణ రంగంలో భాగంగా సివిల్, జనరల్ వర్క్స్ సూపర్‌వైజర్, ఫిట్టర్ ఫ్యాబ్రికేషన్ వెల్డింగ్ కోర్సులు వేర్వేరుగా నిర్వహిస్తుండటం గమనార్హం.

బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీధర్‌రెడ్డి

జడ్పీ సీఈవో బాధ్యతల స్వీకరణ

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: జడ్పీ సీఈవోగా ఎల్.శ్రీధర్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇప్పటివరకు డీపీవోగా ఉన్నారు. ఆయనకు జడ్పీ పాలనాధికారులు సుబ్రహ్మణ్యం, రవి, రాజశేఖర్ తోపాటు ఉద్యోగ సంఘాల నాయకులు పెంచలయ్య, భీమిరెడ్డి తదితరులు స్వాగతం పలికారు. ముందుగా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఇన్‌ఛార్జి డీపీవోగా వసుమతి

ఇన్‌ఛార్జి జిల్లా పంచాయతీ అధికారిగా డి.వసుమతిని నియమించారు. ఇందుకు సంబంధించిన ఆదేశాలను కలెక్టర్ శనివారం ఇచ్చారు. ఈమె ప్రస్తుతం నెల్లూరు డీఎల్‌డీవోగా ఉన్నారు. గతంలో ఇన్‌ఛార్జి జడ్పీ సీఈవోగా, డీపీవోగా పనిచేశారు.

ఖాదరి దర్గా.. రైలుపట్టాల మధ్య

ఇదేమిటి? రైలు పట్టాల మధ్య దర్గా ఉందేమిటి అనుకుంటున్నారా! నెల్లూరు నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్ సమీపంలో ఈ హజరత్ సయ్యద్ మొహిద్దీన్ షా వలి ఖాదరి దర్గా కనిపిస్తుంది. 18వ శతాబ్దంలోనే ఇక్కడ విజయవాడ-చెన్నై రైలు మార్గం నిర్మించారు. పనులు చేసే సమయంలో ఇక్కడ వేసిన పట్టాలు మరుసటి రోజుకు వంగిపోయేవని, దాంతో నాటి బ్రిటీషర్లు అక్కడ తవ్వి చూడగా.. సయ్యద్ మొహిద్దీన్ షా వలి ఖాదరి సమాధులు కనిపించాయని చెబుతారు. దాంతో వాటిని తొలగించకుండానే రైలు మార్గాన్ని పక్క నుంచి పోనిచ్చారట! అలా పట్టాల మధ్య భూగర్భంలోనే దర్గా ఉండిపోయింది. – ఈనాడు, నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే

జాతీయ లోక్ అదాలత్‌లో.. కేసుల పరిష్కారంపై జిల్లా జడ్జి చర్చ

మాట్లాడుతున్న జిల్లా జడ్జి శ్రీనివాస్

నెల్లూరు(లీగల్), న్యూస్‌టుడే: జిల్లాలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలతోపాటు వివిధ శాఖల్లో నెలకొన్న సమస్యలపై జిల్లా అధికారులతో కోర్టు ఆవరణలో జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ శనివారం చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని తెలిపారు. త్వరలో జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు ఎలా పరిష్కరించాలో, వివిధ శాఖల సహకారం ఏవిధంగా అవసరమో చర్చించారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరావు, ఎస్పీ సుబ్బరాయుడు, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, జేసీ వెంకటేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ సౌజన్య, కార్పొరేషన్ కమిషనర్ నందన్ తదితరులు పాల్గొన్నారు.

కావలెను
శ్రీరామదూత స్వామి ఆశ్రమం, కావలి నందు పనిచేయుటకు మ్యాథ్స్ టీచర్, P.E.T ప్లంబర్, ఎలక్ట్రీషియన్, వంటి మనిషి మరియు హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును
శ్రీ రామదూత స్వామి ఆశ్రమం
వేణుగోపాల్ నగర్, చేవూరు గ్రామం, గుండ్లూరు మండలం, నెల్లూరు జిల్లా,
ఫోన్: 90303 11177, 8050342595

అధికారమే అండ.. కబ్జా కాండ

యంత్రాలతో చదును చేసిన భూమి

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఉదయగిరి పంచాయతీ.. ఆర్లపడియ పరిధిలోని పప్పులవారిపల్లిలో ఓ స్థానిక అధికార పార్టీ నాయకుడు ప్రభుత్వ భూముల కబ్జాకు దిగారు. కొండ కింద ఉండే ఈ శివారు గ్రామంలో ప్రభుత్వ భూములు అధికం. వాటిలో కొన్ని గతంలో పేదలకు ఇచ్చారు. అలా ఇచ్చిన వాటినీ తానే సాగు చేస్తున్న ఆ నాయకుడు.. ఆ పక్కనే ఉన్న ప్రభుత్వ భూములపైనే కన్నేశారు. సర్వే నంబరు 47, 49, 53 ల్లోని సుమారు 40 ఎకరాల ఆక్రమణకు దిగారు. రెండు రోజులుగా యంత్రాలతో చదును చేయిస్తున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులకు తెలిపామని చెబుతున్నారే గానీ.. అడ్డుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

40 ఎకరాలకు ఎసరు.. యంత్రాలతో చదును

చర్యలు తీసుకుంటాం

గ్రామంలోని ప్రభుత్వ భూముల ఆక్రమణకు యత్నిస్తున్నారని స్థానికులు సమాచారమందించారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. వీఆర్‌ఏను కాపలా పెట్టాం. సోమవారం విచారణ చేయించి చర్యలు తీసుకుంటాం.
– షాజియా, ఇన్‌ఛార్జి తహసీల్దారు

మాయా పెట్టె.. మమతల విద్య!

బొమ్మలతో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయుడు

న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా చిన్నారులు సరదాగా విద్యను అభ్యసించేందుకు.. తద్వారా వారిలో విద్యా నైపుణ్యాలు, సామాజిక, భావోద్వేగ, అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ 'జాదూయి పిటారా'(మాయా పెట్టె) కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఎన్‌సీఈఆర్టీ, రాష్ట్ర ప్రభుత్వ చొరవతో ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు బొమ్మలతో బోధన జరగనుంది. జిల్లాలో 1850 ప్రాథమిక పాఠశాలలు ఉండగా. . కార్యక్రమ అమలు కోసం 658 కిట్లు వచ్చాయి. ఇప్పటికే నెల్లూరు గ్రామీణం, బుచ్చిరెడ్డిపాళెం, మనుబోలు, కొడవలూరు, అల్లూరు మండలాల్లోని పాఠశాలలకు అందించారు.

ఏమున్నాయంటే...

కిట్‌లో రంగు రంగుల బొమ్మలు, బోధనోపకరణాలు, ఆట వస్తువులు, తోలు బొమ్మలు, పోస్టర్లు, ఫ్లాష్ కార్డులు, కథల పుస్తకాలు, అంకెలు, అక్షరాలు, రంగుల పెన్సిళ్లు, తెలుగు, ఆంగ్ల అక్షరాలు, గణిత సంబంధ వస్తువులను సులువుగా గుర్తించేలా 62 రకాల వస్తువులు ఉంటాయి. ప్రాథమిక పాఠశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు అనుబంధంగా ఒకటి, రెండు తరగతులున్న ప్రాథమిక బడులకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా వీటిని అందజేస్తారు.

ప్రయోజనం ఇలా..

ఆసక్తికర అభ్యసనానికి బొమ్మలు ఉపయోగపడతాయని, కథల పుస్తకాలు, తోలు బొమ్మలు పిల్లల ఊహాశక్తి, భాషా నైపుణ్యాల పెంపునకు దోహదపడతాయని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. ఫ్లాష్ కార్డులు గుర్తింపునకు, నామకరణం వంటి ప్రాథమిక భావనలు నేర్పించడానికి, పోస్టర్లు, వర్క్‌షీట్లు వివిధ అభ్యసన కార్యకలాపాలకు ఉపయోగపడతాయన్నారు. కుటుంబ వ్యవస్థ, పండగలు, సంప్రదాయాలు తెలుసుకునేందుకు కిట్లు ఉపయుక్తంగా ఉన్నాయని సమగ్రశిక్షా అభియాన్ ప్రాజెక్టు ఏపీసీ డాక్టర్ డి. వెంకట సుబ్బయ్య తెలిపారు.

AUDISANKARA
(DEEMED-TO-BE-UNIVERSITY)
Declared under Section 3 of the UGC Act, 1956
A+ NAAC
ADMISSIONS NOTIFICATION 2025-26
Ph.D.
PROGRAMMES OPEN
Applications are invited from eligible candidates for admission into Ph.D. (Full Time / Part Time) programs for January 2026 Session (AY:2025 - 2026)
Offered Disciplines
- Computer Science and Engineering
- Electronics and Communication Engineering
- Electrical and Electronics Engineering
- Civil Engineering
- Mechanical Engineering
- Computer Applications
- Management Studies
- Mathematics
- English
- Physics
- Chemistry

Admission Procedure: Admission to Ph.D. Programme shall be based on Entrance Examination and an interview. Candidates who are qualified UGC – NET / UGC - CSIR NET / AP - SET / GATE / CEED and similar National Level tests are exempted from Entrance Examination. However, they have to attend the interview.
Eligibiity: As per UGC norms
Last Date of Submission : December 20th 2025
Date of Exam : December 27th 2025 at 10:00 A.M
Application forms are available online https://www.audisankarauniversity.edu.in
Contact Information
Dean, Research & Development (R&D)
Email: deanrnd@audisankarauniversity.edu.in
Mobile: 09965395473
REGISTRAR
99599 11688 www.audisankarauniversity.edu.in
NH-16, BY PASS ROAD, GUDUR-524101, TIRUPATI DIST., A.P

ఒడ్డుకు వచ్చిన పశువుల కాపరులతో పోలీసులు

అమ్మో.. ఆ తిప్పే లేకుంటే..

ఆత్మకూరు, న్యూస్‌టుడే

నదీ ప్రాంతమంతా వారికి సుపరిచితమే. ఇంటికి వెళ్లొచ్చని నీటిలో దిగారు. లోతు ఎక్కువగా ఉండడంతో ముందు కెళ్లలేకపోయారు. ఏంచేయాలో తెలియలేదు. గండం నుంచి ఎలా బయటపడాలో అర్థం కాలేదు. సమీపంలో తిప్ప కనిపించింది. ధైర్యం తెచ్చుకున్నారు. ఒకరి చేయి ఒకరు పట్టుకొని దానిపైకి వెళ్లారు. చీకటి పడింది. అంధకారం.. గుండెల్లో భయం.. ఎట్టకేలకు ఈ విషయం అధికారులకు తెలియడంతో వెళ్లి రక్షించారు. సినిమా సన్నివేశాన్ని తలపించిన ఈ ఘటన మండలంలోని అప్పారావుపాలెం సమీపంలో పెన్నా నది ప్రాంతంలో తీరంలో చోటు చేసుకుంది. బాధితులు నాలుగు గంటల పాటు ప్రాణాలు ఉగ్గబట్టుకొని బతుకుజీవుడా అంటూ గడిపారు. అప్పారావుపాలేనికి చెందిన అనిక శీనయ్య, అనిక వెంకటరమణయ్య, నడివీధి పెంచలమ్మ, గంటా కవిత, ప్రభాకర్, గంటా చిన్నయ్య, షేక్ కాలేషా శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పశువులు మేపుకొనేందుకు పెన్నా నది ప్రవాహన్ని దాటి దక్షిణం వైపు ఉన్న పెరుమాళ్లపాడు గట్టుకు వెళ్లారు. సాయంత్రం 5 గంటలకు ప్రభాకర్ ప్రవాహాన్ని ముందే దాటి ఇవతలికి వచ్చారు. మిగిలిన వారు తూర్పు వైపు వెళ్లి నదిలోకి దిగారు. కానీ 12,650 క్యూసెక్కుల ప్రవాహం ఉండటంతో ముందుకు సాగలేక.. వెనక్కు రాలేక అచేతనంగా ఉండిపోయారు. ఎట్టకేలకు ధైర్యం తెచ్చుకొని.. సమీపంలోని తిప్ప పైకి చేరుకొని తమ వద్ద ఉన్న సెల్‌ఫోన్‌తో డయల్ 100కు సమాచారం ఇచ్చారు. దాంతో ఎస్పీ కార్యాలయం ఆత్మకూరు సీఐ గంగాధర్‌రావు, ఎస్ఐ సాయిప్రసాద్‌ను అప్రమత్తం చేసింది. ఫైర్ సిబ్బంది వచ్చి పరిస్థితిని పరిశీలించారు ప్రవాహంలో చిక్కుకొన్న వారిని రక్షించేందుకు సంగం ఎస్ఐ రాజేష్ గజ ఈతగాళ్లను తీసుకెళ్లారు. అంతా కలిసి రాత్రి 8.30గంటల సమయంలో ప్రవాహంలో చిక్కుకున్న వారిని సురక్షితంగా ఒడ్డుకు తీసుకురావడంతో అంతా ఊపిరిపీల్చుకొన్నారు. తిప్పే లేకుంటే ప్రాణాలు పోయేవని బాధితులు తెలిపారు.

మహిళా ప్రాంగణంలో ఉచిత శిక్షణ

నెల్లూరు(విద్య) : నెల్లూరు నగరం గాంధీనగర్‌లోని నందమూరి తారక రామారావు నైపుణ్యాభివృద్ధి, సాధికారత కేంద్రం(మహిళా ప్రాంగణం)లో మహిళలకు బ్యూటీషియన్, జూట్ బ్యాగ్‌ల తయారీలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ ప్రాంగణ మేనేజర్ కె.మాధవి ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 40 సంవత్సరాల మధ్య వయసు కలిగి 10వ తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. ఆసక్తి కలిగిన వారు 10వ తరగతి మార్కుల లిస్టు, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఆధార్‌కార్డు జెరాక్స్ కాపీలతో మహిళా ప్రాంగణంలో పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 29 నుంచి శిక్షణ ప్రారంభం అవుతుందన్నారు.

హార్థిక స్వాగతం
KIMS HOSPITALS
ప్రముఖ ఊపిరితిత్తుల వైద్యనిపుణులు
డా॥ M. అవినాష్ రావు, MBBS., DNB. FIP.,
ఇప్పుడు... మన నెల్లూరు కిమ్స్ హాస్పిటల్‌లో

Dr. M. AVINASH RAO
MBBS., DNB., FIP.,
Consultant clinical and Interventional Pulmonologist
Thoracoscopy, EBUS, PFT, IOS, Sleep Study, CXR, 6 MWT, CT Scan
దర్గామిట్ట, నెల్లూరు. ఫోన్: 0861-2315835,36,37,38 2312777, సెల్: 9666777335

(c) eenadu

ధార్ గ్యాంగ్ అరెస్ట్: నిందితుల్లో నెల్లూరు జిల్లా వాసి

నల్లజర్ల: రాష్ట్రంలో వరుస చోరీలకు పాల్పడుతున్న మధ్యప్రదేశ్‌కు చెందిన ధార్ ముఠాను పోలీసులు శనివారం తూర్పుగోదావరి జిల్లాలోని నల్లజర్ల వద్ద అరెస్టు చేశారు. వారిలో ఉమ్రామెహదా, రాగన్‌మాధవ్ హటిలా, బారిక్‌సింగ్ అజీనార్,మొహరుకల్లుమెహదా, హీరుహరియాఅజీనార్‌తోపాటు నెల్లూరుకు చెందిన షేక్ ఫక్రుద్దీన్ ఉన్నారు. ఒంగోలు జైలులో ఉన్నప్పుడు ధార్ గ్యాంగ్‌తో ఫక్రుద్దీన్‌కి పరిచయం ఏర్పడిందని డీఎస్పీ దేవకుమార్ తెలిపారు. వీరి నుంచి రూ.3 లక్షలనగదుతోపాటు రెండు బైకులు, ఒక కారు, బంగారం గొలుసు స్వాధీనం చేసుకుని వారిని కోర్టుకు తరలించినట్లు వెల్లడించారు.

మార్చిలోపు టిడ్కో ఇళ్లు సిద్ధం చేస్తాం

మంత్రి నారాయణ

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన టిడ్కో ఇళ్ల పనులు తిరిగి ప్రారంభించామని, 162 ప్రాంతాల్లో శరవేగంగా సాగుతున్నాయని మంత్రి నారాయణ తెలిపారు. శనివారం నగరపాలకసంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో కార్పొరేషన్, నుడా అధికారులతో సమావేశం నిర్వహించారు. 43వేల టిడ్కో ఇళ్లను మార్చిలోపు సిద్ధం చేస్తామన్నారు. అమృత్, యూఐడీ కింద రాష్ట్రంలో రూ.13వేల కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో రూ.800 కోట్లతో పనులు జరుగుతున్నట్లు వివరించారు. నగరాన్ని ముంపు నుంచి తప్పించాలంటే కాలువలపై ఆక్రమణలు తొలగించాలన్నారు. ఆక్రమణదారులు సహకరించాలని, పేదలు ఇళ్లు కోల్పోతే ప్రత్యామ్నాయం చూపుతామని తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యేలు సోమిరెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్‌యాదవ్, కమిషనర్ వైవో నందన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి నారాయణ

కుమార్తె కల్యాణం చూడకుండానే తండ్రి మృతి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: అల్లారుముద్దుగా పెంచుకున్న కుమార్తెకు అంగరంగ వైభవంగా పెళ్లి చేయాలని కలలు కన్న ఆ తండ్రి మృత్యువుతో పోరాడి చివరకు కన్నుమూశారు. వివరాల మేరకు అనంతసాగరం మండలం సంజీవనగరానికి చెందిన **విజయ్**(45) ఆత్మకూరు మండల పరిధిలో లైన్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆమెకు పెళ్లి సంబంధం కుదరగా.. ఈ నెల 23వతేదీ ఆదివారం నిశ్చితార్థం చేయాలని నిర్ణయించుకున్నారు. కాగా ఈనెల 11న నాగులపాడు ఫీడర్ పరిధిలో 11వతేదీ విద్యుత్తులైన్‌కు మరమ్మతులు చేసేందుకు స్తంభం ఎక్కారు. విద్యుదాఘాతానికి గురయ్యారు. అప్పటి నుంచి నెల్లూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

CO- SAM (ఫ్లోక్సుడ్ అస్సెట్ మేనేజ్‌మెంట్) డి.నెం.9-35, కావూరి టవర్స్, కామయ్య తోపు, కానూరు, విజయవాడ, ఆం.ప్ర.-520007. ఫోన్ నెం. : 6362844637 ఈ-మెయిల్ : cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) r/w 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన/ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంచనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు/సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ-వేలం తేది, సమయం : 17-12-2025
ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 17.12.2025, సాయంత్రం 4 గం॥ల లోపు
బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-

1) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : సోమినేని శ్రీహరి బాబు, తండ్రి : శ్రీ వెంకట సుబ్బయ్య, (ఖాతా నెం. 281700NC0000564, 281700990000088)
ఇంటి నెం. 1-134, పలుకూరు, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523101 & కె. మాలకొండయ్య, తండ్రి : నరసింహం, డి.నెం.3-79, పలుకూరు గ్రామం, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523101

బ్రాంచ్ ఆఫీస్ : పలుకూరు - 281700
డిమాండ్ నోటీసు తేది : 21-01-2016 స్వాధీనతా తేది : 11.05.2016
బకాయి మొత్తం : తేది.30-09-2025 నాటికి బకాయి రూ.21,98,155.07 పై. మరియు తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు. స్వాధీనతా స్వభావం : లాంఛనాత్మక
సెక్యూరిటీ / ఆస్తి వివరాలు : తనఖా చేసిన / యజమాని పేరు (తనఖాదారుల ఆస్తి(లు)) : డాక్యుమెంట్ నెం. 10320/11, తేది. 24-10-2011 ప్రకారం శ్రీ సోమినేని శ్రీహరి బాబు గారి పేరున గల ఆస్తి. : ఆం.ప్ర., ప్రకాశం జిల్లా, కందుకూరు మండలం, పాలకూరు గ్రామం, వార్డు నెం. 2, ఆర్.యస్.నెం. 522/2 లోని 166 2/9 చ.గ.లు విస్తీర్ణం గల భూమి అందలి నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్ ఆర్‌సిసి భవనము యావదాస్తి.
ఐటమ్ నెం.1 : 250 చ.అ.లు లేదా 27 7/9 చ.గ.లు లేదా 23.333 మీటర్లు విస్తీర్ణం హద్దులు : తూర్పు : 12 అడుగులు 3 అంగుళాలు వెడల్పు ఉమ్మడి బజారు రాక పోకల కొరకు. ఈ వైపు కొలతలు 14 అడుగులు 6 అంగుళాలు, దక్షిణం: సోమినేని మాలకొండయ్య గారి ప్రహరీ గోడ-ఈ వైపు కొలతలు 17 అడుగులు 3 అంగుళాలు, పడమర : ఐటమ్ నెం. 2, ఈ వైపు కొలతలు 14 అడుగులు 6 అంగుళాలు, ఉత్తరం : మద్దినేని రాఘవులు గారి ప్రహరీ గోడ-ఈ వైపు కొలతలు 17 అడుగులు 3 అంగుళాలు.
ఐటమ్ నెం.2 : 1022 చ.అ.లు లేదా 113 5/9 చ.గ.లు లేదా 95.386 చ.మీటర్లు విస్తీర్ణం హద్దులు : తూర్పు : ఐటమ్ నెం.1 కొంతమేర మరియు సోమినేని మాలకొండయ్య గారి కిచెన్ రూమ్ గోడ కొంతమేర. ఈ వైపు కొలతలు 38 అడుగులు, దక్షిణం : సోమినేని వెంకట నరసింహం గారి స్థలము కొంతమేర మరియు ఐటమ్ నెం.3 స్థలము కొంతమేర-ఈ వైపు కొలతలు 28 అడుగులు, పడమర : సోమినేని రాజేంద్రప్రసాద్ గారి స్థలము, ఈ వైపు కొలతలు 35 అడుగులు, ఉత్తరం : మద్దినేని రాఘవులు గారి ప్రహరీ గోడ-ఈ వైపు కొలతలు 28 అడుగులు.
ఐటమ్ నెం.3 : 224 చ.అ.లు లేదా 24 8/9 చ.గ.లు లేదా 20.906 చ.మీటర్లు విస్తీర్ణం హద్దులు : తూర్పు : సోమినేని వెంకట నరసింహం గారి స్థలము. ఈ వైపు కొలతలు 12 అడుగులు, దక్షిణం : 9 అడుగులు వెడల్పు బజారు-ఈ వైపు కొలతలు 20 అడుగులు, పడమర : సోమినేని రాజేంద్రప్రసాద్ గారి స్థలము, ఈ వైపు కొలతలు 8 అడుగులు, ఉత్తరం : ఐటమ్ నెం.2 స్థలము-ఈ వైపు కొలతలు 28 అడుగులు.
సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు తెలిసిన మేరకు ఋణభారముల వివరాలు : ఋణ భారములు ఏమి లేవు.
రిజర్వు ధర: రూ. 14,25,000/- ధరావత్తు : రూ. 1,42,500/-

ఇ-వేలం నియమ నిబంధనలు : 1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును. 2) ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై' విక్రయించబడతాయి. 3) అధీకృత అధికారి గారి పద్దగల షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారు సమాధానం తెలుపవలసిన అవసరం లేదు. 4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://baanknet.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.17-12-2025, ఉదయం గం.11-00 ల నుండి సాయంత్రం గం.4-00 ల వరకు నిర్వహించెదరు. 5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://baanknet.com & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన
ప్రదేశం: విజయవాడ, తేది : 20-11-2025 సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానము
(బిలకూట క్షేత్రము)
కొండబిట్రగుంట గ్రామము, బోగోలు మండలము.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

జరుగు తేది: 01.12.2025 సమయం: ఉదయం 11.00 గం॥ నుండి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బోగోలు మండలము- కొండబిట్రగుంట గ్రామము నందు వేంచేసియున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవములు సందర్భముగా **తేది: 26.02.2026 నుండి తేది: 08.03.2026 వరకు (11 రోజులు)** కాల పరిమితి మరియు బ్రహ్మోత్సవముల తదుపరి సంవత్సర కాలమునకు ఈ క్రింద తెలియపరచిన వివిధ ఐటములకు **తేది: 01.12.2025న సోమవారం ఉదయం 11.00 గంటల** నుండి కొండబిట్రగుంట గ్రామములో దేవస్థాన కార్యాలయము వద్ద దేవదాయ శాఖ అధికారుల సమక్షములో విడివిడిగా బహిరంగ వేలము/ సీల్డ్ టెండరు జరుపబడును. వేలంపాటలో పాల్గొనదలచిన వారు ఈ క్రింది షరతులకు లోబడి పాటలో పాల్గొనవచ్చును.

ఐటం నెం. 1. బ్రహ్మోత్సవముల సందర్భముగా వేలం పాట వివరములు

వ.నెం.	పాట వివరములు	ధరావత్తు	సమయం	కాలపరిమితి
1.	కొబ్బరికాయలు, పూజాద్రవ్యములు అమ్ముకొను హక్కు మరియు కొబ్బరిచిప్పలు పోగుచేసుకొను హక్కు	రూ. 8,00,000/-	01.12.2025 న సోమవారం ఉదయం 11.00 గంటలకు	తేది: 26.02.2026 నుండి 08.03.2026 వరకు (11 రోజులు)
2.	తలనీలాలు సేకరించుకొను హక్కు	రూ. 8,00,000/-		
3.	చెరకు అమ్ముకొనుహక్కు (తేది: 26.02.2026 నుండి 08.03.2026 మధ్యాహ్నం 12.00 గంటల వరకు)	రూ. 5,00,000/-		
4.	రంగులరాట్నం తిప్పుకొను హక్కు	రూ. 12,00,000/-		
5.	తాత్కాలిక షాపులు నుండి రుసుము వసూలు హక్కు	రూ. 1,00,000/-		
6.	పాదరక్షలు భద్రపరచుకొను హక్కు	రూ. 30,000/-		

ఐటం నెం. 2. బ్రహ్మోత్సవములు తదుపరి కాలమునకు వేలం పాట వివరములు

వ.నెం.	పాట వివరములు	ధరావత్తు	సమయం	కాలపరిమితి
1.	తలనీలాలు సేకరించుకొను హక్కు	రూ. 10,00,000/-	01.12.2025 న సోమవారం ఉదయం 11.00 గంటలకు	తేది: 09.03.2026 నుండి 2027 బ్రహ్మోత్సవముల ముందు రోజు వరకు
2.	కొబ్బరికాయలు, పూజాద్రవ్యములు అమ్ముకొను హక్కు మరియు కొబ్బరిచిప్పలు పోగుచేసుకొను హక్కు	రూ. 8,00,000/-		
3.	పాదరక్షలు భద్రపరచుకొను హక్కు	రూ. 10,000/-		
4.	దేవస్థానము ఉత్తర మెట్ల మార్గం నందు నాలుగుకాళ్ళ మండపం వద్ద తాత్కాలిక వ్యాపారము చేసుకొనుటకు హక్కు/ రుసుము వసూలు హక్కు	రూ. 1,00,000/-		తేది: 01.04.2026 నుండి 31.03.2027 వరకు
5.	ఆవుపేడ సేకరించుకొను హక్కు	రూ. 10,000/-		తేది: 01.04.2026 నుండి 31.03.2027 వరకు

ఐటం నెం. 3. బ్రహ్మోత్సవముల కాలమునకు సీల్డ్ టెండర్ల వివరములు

వ.నెం.	టెండర్ వివరములు	ధరావత్తు	సమయం	కాలపరిమితి
1. చలువ	పందిళ్ళు వేయుటకు, క్యూలైన్లు ఏర్పాటు తిరిగి తీసుకొను పోవుట	రూ. 10,000/-	01.12.2025 న సోమవారం ఉదయం 11.00 గంటలకు	తేది: 26.02.2026 నుండి 08.03.2026 వరకు (11 రోజులు)
2.	ఎలక్ట్రికల్ డెకరేషన్ చేయుట			
3.	సున్నం మరియు రంగులు వేయుటకు లేబర్ ఛార్జీలు			
4.	బ్రహ్మోత్సవములలో పూల అలంకరణ టెండరు			
5.	రంగులు మరియు సున్నము కొనుగోలు చేయుటకు			
6.	బ్రహ్మోత్సవములలో శ్రీ స్వామివారి ఉత్సవ ఊరేగింపునకు స్వామివారిని మోయుటకు మోతకాపుల కొరకు టెండరు			
7	బ్రహ్మోత్సవముల ఏడు రోజులు వరకు యాగశాల వద్ద శ్రీ స్వామివారి పూజ కార్యక్రమం కొరకు ఋత్విక స్వాముల కొరకు టెండరు			
8.	బ్రహ్మోత్సవములలో శ్రీ స్వామివారి ఉత్సవములు మరియు దేవస్థానం అన్ని కార్యక్రమాలు కొరకు భజంత్రీలు ఏర్పాటు కొరకు టెండరు			
9.	బ్రహ్మోత్సవములలో తాత్కాలిక టాయిలెట్‌లు ఏర్పాటు చేయుటకు టెండరు			
10.	బ్రహ్మోత్సవములలో నాలుగు దిక్కుల షామియానాలు, పోలీసు అవుట్‌పోస్టులకు దేవస్థానమునందు వైట్‌క్లాత్ పందిరి ఏర్పాటు చేయుటకు టెండరు			

ఐటం నెం. 4. బ్రహ్మోత్సవములు తదుపరి కాలం సీల్డ్ టెండర్ల వివరములు

వ.నెం.	టెండర్ వివరములు	ధరావత్తు	సమయం	కాలపరిమితి
1.	ఫలసరకులు సరఫరా చేయుటకు	రూ. 10,000/-	01.12.2025 న సోమవారం ఉదయం11.00 గంటలకు	తేది: 01.04.2026 నుండి 31.03.2027 వరకు
2.	ఎలక్ట్రికల్ సామాన్లు కొనుగోలు			
3.	వస్త్రములు కొనుగోలు చేయుటకు			

ఐటం నెం. 5. స్వామివారికి భక్తులు సమర్పించిన బియ్యం స్టాక్:

వ.నెం.	టెండర్ వివరములు	ధరావత్తు	తూకం
1.	బియ్యం స్టాక్	రూ. 50,000/-	సుమారు 5 టన్నులు

వేలం పాట షరతులు, వివరములు కార్యాలయం పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవలెను.
కొండబిట్రగుంట భవదీయులు
తేది: 22.11.2025 కార్యనిర్వహణాధికారి

గతం కన్నా భిన్నం.. ఉత్తమ ఫలితాలే లక్ష్యం

పది పరీక్షలకు మోగిన నగారా
విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణ

సంగం, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు నగారా మోగింది. 2026 మార్చి 16 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు కొనసాగనున్నాయి. గతేడాదికన్నా మంచి ఫలితాలు సాధించాలనే లక్ష్యంగా వందరోజుల ప్రణాళికని గతంకన్నా భిన్నంగా నిర్వహించేందుకు విద్యాశాఖ సమాయత్తమవుతోంది.

సామర్థ్యాలకు అనుగుణంగా

డిసెంబరు ఆరు నుంచి మార్చి నెల 15వతేదీ వరకు కార్యాచరణను విద్యాశాఖ రూపొందించింది. విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా అమలు చేయనున్నారు. వెనకబడిన వారు ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేకంగా సన్నద్ధం చేయడం, ఏ, బి శ్రేణుల వారు అత్యుత్తమ ఫలితాలు పొందేలా తీర్చిదిద్దనున్నారు. నిత్యం ఉదయం ఎనిమిది నుంచి తొమ్మిది గంటల వరకు రోజుకో సబ్జెక్టుకు సంబంధించి రెమిడియల్ తరగతులు(అర్థం కాని పాఠ్యాంశాలపై తిరిగి బోధన చేయడం), 9:15 నుంచి నాలుగు గంటల వరకు నాలుగు సబ్జెక్టులపై బోధన జరుగుతుంది. నాలుగు నుంచి అయిదు గంటల మధ్య రోజుకో పాఠ్యాంశంపై పరీక్షలు నిర్వహించి విద్యార్థులు ఏ మేర నేర్చుకున్నారో అసెస్‌మెంట్ చేస్తారు. జనవరి అయిదు నుంచి ఫార్మేటివ్ అసెస్‌మెంట్-3 పరీక్షలుంటాయి. సంక్రాంతి సెలవుల్లో వారు రోజుకు నాలుగు సబ్జెక్టులు చదవాల్సి ఉంది. ఫిబ్రవరి 26 నుంచి ప్రీఫైనల్, మార్చి రెండు నుంచి గ్రాండ్ టెస్టులు నిర్వహించనున్నారు.

పరీక్ష రాయనున్న 29,830 మంది విద్యార్థులు

ఈసారి హాల్‌టికెట్‌పై పరీక్ష కేంద్రాల చిరునామాను క్యూఆర్‌కోడ్‌గానూ ముద్రించనున్నారు. దాంతో విద్యార్థులు సులువుగా వాటిని గుర్తించి, జాప్యం లేకుండా సకాలంలో చేరుకునే అవకాశం ఉంది. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు జరగనున్నాయి. కాగా గత విద్యాసంవత్సరంలో 28,275 పరీక్షకు హాజరుకాగా 83.58శాతంతో 23,633 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 29,830 మంది హాజరుకానుండగా, బాలురు 15,058, బాలికలు 14,772 మంది ఉన్నారు. ఈ సారి పరీక్షల నిర్వహణ విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని, నూరుశాతం ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో కార్యాచరణ రూపొందించామని పరీక్షల విభాగం జిల్లా అధికారి జానకీరాం తెలిపారు.

పేదలకు అండగా సేవా కార్యక్రమాలు విస్తృతం

జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి
హైదరాబాద్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో వస్త్రదానం..

క్యాన్సర్ ఆసుపత్రిలో వస్త్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

కోవూరు, విడవలూరు, ఇందుకూరుపేట, బుచ్చి, కొడవలూరు, న్యూస్‌టుడే: పేదలకు అండగా వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోవూరుతో పాటు జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఆమె జన్మదినం సందర్భంగా హైదరాబాద్‌లోని క్యాన్సర్ ఆసుపత్రిని శనివారం సందర్శించి అక్కడ సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి వస్త్రదానం చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ● కోవూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో తెదేపా నాయకులు, అభిమానులు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి జన్మదినం సందర్భంగా.. ఆమె పిలుపు మేరకు మొక్కలు నాటి సేవా కార్యక్రమాలు చేపట్టారు. కోవూరు, ఇనమడుగు, జగదేవిపేట, బుచ్చి, నార్తురాజుపాళెంలో రక్తదానం శిబిరాలు ఏర్పాటు చేసి నాయకులు, కార్యకర్తలు, యువత రక్తదానం చేశారు. సీనియర్ నాయకులు కల్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో మైపాడు బీచ్‌లో భారీ కేకును కోసి సంబరాలు చేసుకున్నారు. జొన్నవాడ ఆలయంలో ఛైర్‌పర్సన్ సుప్రజ ప్రత్యేకపూజలు, అర్చనలు చేయించారు. గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి పలు కార్యక్రమాలను పర్యవేక్షించారు.


బుచ్చిలో రక్తదానం చేస్తున్న కమలాకర్ రెడ్డి, తెదేపా నాయకులు

స్వర్ణభారత్ ట్రస్టులో వైద్య శిబిరం

వెంకటాచలం: స్వర్ణభారత్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్ జన్మదినం సందర్భంగా వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్టులో ఆదివారం నుంచి మంగళవారం వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ట్రస్టు సమన్వయకర్త జనార్దన్ రాజు తెలిపారు. అక్షర విద్యాలయ, స్వర్ణభారత్ విద్యామందిర్ విద్యార్థులు, సిబ్బంది, సోమా, సైరడ్‌లో శిక్షణ పొందుతున్న వారికి, ఆశ్రమంలో ఉన్న పెద్దలకు గుండె, క్యాన్సర్, దంత, చర్మ, సాధారణ వ్యాధులకు వైద్య పరీక్షలతో పాటు మందులు పంపిణీ చేసి, ఆరోగ్య కార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

బంగారం ధరలు

గ్రాముధర: (3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	రూ. 11,881
సవర ధర:	రూ. 95,048
వెండి గ్రాము :	రూ. 163. 40

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	124
లేయర్	130
బ్రాయిలర్స్	224
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	250
లేయర్ మాంసం	221

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..
ముస్లిమ్స్ (మహమ్మద్, సయ్యద్, షేక్, పటాన్)కుల అవివాహితులకు సువర్ణావకాశం
నేడు, ముస్లిమ్స్ (మహమ్మద్, సయ్యద్, షేక్, పటాన్)కుల అవివాహిత వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', ముస్లిమ్స్ (మహమ్మద్, సయ్యద్, షేక్, పటాన్) కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహంకోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేటి (నవంబరు 23, ఆదివారం) ఉ. 9 గం. నుంచి సా. 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91547 72006 91543 66099 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు లేదా క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech Pvt Ltd. Franchise Offer: @ 5L / Dist & Investors / Partners Welcome, Grow with Us: 9908981464

BUSINESS OFFER DSR EV MOBILITY ఎలక్ట్రికల్ ఆటోల షోరూంల కొరకు జిల్లా మొత్తం డీలర్స్ కావలెను GREEN PARIWAR Enterprises Beside Delta Hospital, NH-16, Rajahmundry. Cell: 99480 01567 99480 09567

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్, ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

BUILDING CONSTRUCTION

Hotel Building Plans Statutory Approvals Consultant Required for a high raise in 50 cents. Cont: 92824 05555

BEAUTY & PERSONAL CARE

BEAUTY PARLOUR

బుజ్జీస్ బ్యూటీపార్లర్ Opp: సండే మార్కెట్, పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత ✆ 2347011

EDUCATION

DISTANCE EDUCATION

10th/Inter, BA, B.Com, B.Sc, BBA, BCA, BLIS, MA, M.Com, MSC, MCA, MBA, MLIS Dip, B.Tech, M.Tech, M.Phil, Ph.D, BNYS, BPT : 9030030125

FINANCIAL SERVICES

Live Trading in your Demat account. Join us & Grow Together. Minimum account Balance 5 lakhs for details DSR money growth ✆ 9059521999

HEALTH & CARE

RHEUMATOLOGY

డా॥ దామోదరం, MD, DM (NIMS), సీనియర్ రుమటాలజిస్ట్, కీలవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజీ హాస్పిటల్, Opp: Raj Tyres, రామానుజ సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. సంప్ర॥ ✆ 77023 22499.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు పర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

100% Clear Title Commercial Property for Sale 200% growth Potential. Best for Hotels, Hospitals, Corporates. ✆ 7892146069

100 అం||ల కమర్షియల్ రోడ్డు బిట్స్, ద్వారకామాయి, ధనలక్ష్మీపురం, కాకుపల్లి దగ్గర అం|| 60వేలు నుండి1 లక్ష ప్లాట్స్, ఫార్మ్‌హౌస్‌లు, అపార్ట్‌మెంట్స్ అమ్మ. 7702023359

NUDA అప్రూవ్డ్ ప్లాట్స్ నెల్లూరుకు అతి దగ్గరలో కలవు. కేవలం 7,49,000/- సంప్రదించండి. ✆99630 01803

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ళ స్థలాలు, వెంచర్లు, పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్. కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

నెల్లూరు చిల్డ్రన్స్ పార్క్, సాక్షి, విపిఆర్ విల్లాస్ వరకు & మాగుంటలేఅవుట్, లెక్చరర్స్ కాలనీ, ఇస్కాన్, కమర్షియల్ రెసిడెన్షియల్ ప్లాట్‌ల కొరకు ✆97038 26786

FLAT FOR SALE

Fully Furnished ready to Occupy, Vastu, Best Location. New Flat GFloor for Sale @ A.C. Vegetable Market, NLR. ✆ 7892146069

One time offer 2 bhk flat 1099 sft Rs 13 Lakhs fully approved High rental income SRICITY TADA. Ph: 9963029295

B.V.నగర్, DRK Jewel Rocks Apt.లో 3/2BHK Flats for sale. Ready to Occupy. ✆ 9030044271, 9866017066

B.V.నగర్, Sanghamitra Homes Apt.లో 2 BHK Flats for Sale. రెడీ టు ఆకుపై ✆90527 57107, 92472 56585

అల్లీపురం పెద్దచెరుకూరు, సిరిగార్డెన్స్ A బ్లాక్‌లోని 2 BHK అపార్ట్‌మెంట్ అమ్మబడును. ✆ 80740 98354, 63046 06678

Ready to Occupy FLATS FOR SALE నెల్లూరు చిల్డ్రన్స్‌పార్క్ రోడ్ సాయిబాబా గుడి ఎదురు వీధిలో 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. 91777 51401 99892 92211

FLAT FOR SALE నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట లక్ష్మీపురంలో రత్నం స్కూల్ దగ్గర కబోర్డ్స్, False Ceiling, Car Parking, Lift కలిగిన 1450 Sft గల 3BHK ఫ్లాట్ అమ్మబడును. 99633 22272

HOUSE FOR SALE

నెల్లూరు VRC సెంటర్ టౌన్‌హాలు ఎదురు రోడ్డుకు 2వ ఇల్లు తూర్పు 16 అం|| 8 స్టూడెంట్ రూములు, షాపు, నెలకు 28 వేలు అద్దె 1.1Cr సేల్. 9849144470

నెల్లూరు కృష్ణపట్నం రోడ్డు కాకుపల్లి సన్‌ఫార్మసీ కాలేజ్ ప్రక్కన 28 అం. స్థలంలో 40 అం. కట్టుబడి G+2 ఇండ్లు కార్ పార్కింగ్‌తో అమ్మబడును. 9885556475

LAND FOR SALE

పొలం అమ్మకం నెల్లూరు రైల్వేస్టేషన్‌కు 7 కి.మీ. దూరంలో ఉన్న ఇనమడుగు దగ్గరలో 5 బోర్లు, నీటి వసతి, కొబ్బరి, సపోటా, మామిడిచెట్లు, ఫామ్‌హౌస్ గల 20 ఎకరముల పొలం అమ్మకం. ధర ఎ॥ 65 లక్షలు. Cont: 9494300911

నెల్లూరు స్టోన్‌హౌస్ పేట, పప్పుల వీధి, వాటర్‌ట్యాంక్ ఎదురుగా శివాజీనగర్ వెళ్ళు రోడ్డులో 15 అం||ల దక్షిణముఖం ఖాళీ స్థలం అమ్మబడును. ✆ 94404 02307.

ప్లాటు అమ్మబడును నెల్లూరు రామ్మూర్తినగర్ 1వ వీధి, కళ్యాణ్ జ్యూయలరి వెనుక వెస్ట్ ఫేసింగ్ గల 70 అం॥లు (42X120) ప్లాటు అమ్మబడును. ఇస్కాన్‌సిటీ 4వ వీధిలో వెస్ట్ ఫేసింగ్ గల 50 అం॥లు (60x60) 2 ప్లాట్లు (100 అం॥లు) అమ్మబడును. 99895 94569

నెల్లూరు సిటి లీలామహల్ థియేటర్ వెనుక చాకలివీధిలో 10 1/2 అం|| కమర్షియల్ బిట్ అమ్మబడును. 1 అం|| 12L. ✆ 7674087399, 9000839723

నెల్లూరు టౌన్‌కి దగ్గరగా గూడూరు, మనుబోలు, చెన్నూరు హైవేలోకి నుడా ఓపెన్ ప్లాట్స్ తక్కువ ధరకే, స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకు లోన్. ✆ 91214 59131

నెల్లూరు మైపాడు రోడ్డుకి కిసాన్ నగర్‌కు అతి దగ్గరలో 30 అంకణముల కమర్షియల్ ప్లాట్ అమ్మకమునకు కలదు. అంకణం: 3,50,000/-. ✆ 89191 88010

మీనాక్షినగర్ లేఅవుట్, వెముడుగుంట పంచాయితీ కల్గిన ప్లాట్ నెం. 57&90 (66.66 అం||లు) ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్స్ అమ్మబడును. ✆85009 82421

నెల్లూరు నవాబుపేట సెంటర్‌లో 75 అంకణముల కమర్షియల్ ప్లాట్ మొత్తంగాని 46, 29 అం||లు విడివిడిగా గాని అమ్మబడును. సంప్ర. 97038 26786

PLOT FOR SALE వరిగొండ గ్రామములోని శ్రీ జ్వాలాముఖి అమ్మవారి దేవాలయానికి దక్షిణం మరియు నెల్లూరు నుండి వరిగొండ, టి.పి.గూడూరు పోవు రోడ్డునకు అనుకొని ఉత్తరంవైపు రోడ్డు ఫేసింగ్ నందు 157.5 అంకణముల కమర్షియల్ ప్లాటు అమ్మబడును. 83744 20793

WANTED

Wanted House/Vacant Site in Nellore City Old/New Military Colony Area. Early Registration. ✆ 94414 69379, 8309172197

LEASE/ SALE

వనంతోపు సెంటర్‌లో ఉన్న మా రాయల్ సూపర్‌మార్కెట్‌ను ఫ్రాంచైజ్‌గా కానీ మీరుకోరిన విధంగా మీకు సేల్‌గా కానీ ఇవ్వబడును. కాంటాక్ట్ ✆98480 13463

TO LET

నెల్లూరు టౌన్, RTC వెనుక, శోదన్‌నగర్, గ్రౌండ్‌ఫ్లోర్ & 2ndఫ్లోర్‌లో 2BHK Houses అద్దెకు కలవు. రెసిడెన్సీ/ ఆఫీసులకు. ✆ 93473 38769.

మైపాడు రోడ్డు 3వ మైలు రోడ్డుకి పక్కసందులో గ్రౌండ్ / 1st ఫ్లోర్ ఇల్లు, 4 బెడ్‌రూమ్స్, 6 బాత్‌రూమ్స్‌తో అద్దెకు కలదు. ✆ 9396280051, 9949073052

నెల్లూరులో, పొదలకూరు రోడ్డు నిప్పోసెంటర్ దగ్గర ATMకి గానీ లేదా షాపునకు గానీ బాడుగకు ఇవ్వబడును. ✆ 87544 84102, 83283 69996

నవాబుపేట మెయిన్‌రోడ్డు KAC ఎస్టేట్ ప్రక్కన సింగిల్ రూమ్ కొత్త ఇల్లు ఫ్యామిలీలకు / బ్యాచ్‌లర్స్‌లకు అద్దెకు ఇవ్వబడును. అద్దె 4,800 ✆ 99510 18333

2BHK Flat for Rent హరనాథపురం 5వ వీధి HP పెట్రోల్‌బంకు ఆనుకుని ఉన్న Vensa Hanu Residency, 4వ ఫ్లోర్, flat No.402 ✆9100277551

కావలి పాతవూరు పోలేరమ్మ అరుగు వద్ద ఈతముక్కల వారి వీధి 4-2-18B మిద్దెపైన 3 బెడ్‌రూంలు గల ఇల్లు కారు పార్కింగ్‌తో బాడుగకు ఇవ్వబడును. 9848169626

COMMERCIAL

TO-LET నెల్లూరు బాలాజీనగర్ మెయిన్ రోడ్డులో గ్రౌండు ఫ్లోర్ 750 Sft, 1st ఫ్లోర్ 750 Sft, 2nd ఫ్లోర్ 750 Sft గల కమర్షియల్ బిల్డింగ్ పార్కింగ్‌తో అద్దెకు ఇవ్వబడును. 83096 73242

గోడౌన్ లీజుకు : హరనాథపురం గోమతినగర్ మధ్యలో NH16 కి దగ్గర 3600 Sft. ఏ వస్తువులైన భద్రపర్చుటకు. ✆ 98489 20567, 94909 59859

హరనాథపురం 2వ వీధి (మినిబైపాస్ దగ్గరలో) మరియు అల్లీపురం సిరిగార్డెన్స్ దగ్గర మీకు కావాల్సిన విధంగా 2000 s.ftలో గోడౌన్ కట్టి అద్దెకు ఇవ్వబడును. ✆ 87905 58330

Industrial Shed for Lease. నెల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో 30x105 సైజుగల షెడ్ బాడుగకు ఇవ్వబడును. ✆ 94406 58256

APARTMENTS

నెల్లూరు సప్తగిరికాలని గోల్డన్ మెడోస్ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ No. G4 ఫస్ట్‌ఫ్లోర్ అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. ✆ 77022 77045

JOBS

Vacancies at Naj Jewellery Pvt.Ltd., A unit of New Andhra Jewellery, require M/F for showroom Sales Executive, Office Executive, Accounts Executive, Senior Accounts Executive & Cashier, Salary (All Category 20-40k+ performace incentive), PF & ESI Apply, Walk-In-Interview at 11 AM to 1 PM on 28th November (Friday), Workplace -Nellore. Cont: 88850 81323

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. - 5Yrs exp. @ Vizag. 9866500432.

JAPPS INFRA URGENTLY Requires 1) Comp Operator Female-1. 2) Business Exe. Male-1. Mobile: 81427 67357/ 97011 25600.

WANTED ENGLISH & EVS. HANDWRITING, TUTION TEACHERS AND WARDENS (F / M) for SRI NETAJI MSR PILOT HIGH SCHOOL Interested Candidates can call or apply through WhatsApp or Mail Cont: 85005 52203 E-mail: snphs@yahoo.com

వింజమూరు జి-డిజిటల్ షోరూంలో పనిచేయుటకు Sales స్టాఫ్ కావలెను Male, Age 19-35 Yrs. Qly-Inter/డిగ్రీ, వింజమూరు, Ph-97058 26033

నవాబుపేటలోని ఆఫీసు నందు పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ గల లేడీ రిసెప్షనిస్ట్ మరియు హౌస్‌కీపింగ్ (లేడీ) కావలెను. ✆ 62817 35370

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+ మంచి జీతం 99087 69888, 95420 47788

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు Female Telecaller / Receptionist కావలెను. నెల్లూరు. Cont: Hari Mob: 91217 99547

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95025 91122.

రెడిమేడ్, శారీస్ నందు పనిచేయుటకు అనుభవం ఉన్న సేల్స్‌గర్ల్స్, సేల్స్‌మెన్స్ హెల్పర్స్ కావలెను. ✆ 97040 23331, 90006 69510

అనుభవం ఉన్న సేల్స్‌గర్ల్స్, సూపర్‌వైజర్స్, సేల్స్‌మెన్స్, టైలర్స్ కావలెను. ✆ 93986 44232, 93926 95940

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

నెల్లూరు మా సోలార్ సిస్టమ్ కంపెనీ నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన (M/F) కావలెను. అకౌంటెంట్, ఎలక్ట్రీషియన్, సోలార్ టెక్నికల్ పర్సన్స్. ✆ 91107 12220

శ్రీ బాలాజీ సర్వీసెస్ నెల్లూరు నందు పని చేయుటకు అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Cont: ✆ 92814 44697, 92814 44698.

చెన్నైలో ఇంట్లో ఉండి వంట పని చేయుటకు Chef (Male / Female) కావలెను. జీతం: 20,000/- సంప్ర|| ✆ 98403 76075

నెల్లూరు టౌన్ ప్రముఖ MNCలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, గోడౌన్ ఇన్‌ఛార్జ్, ఆటో డ్రైవర్లు, డెలివరి బాయ్స్ కావలెను. ✆ 97012 22267

Zerox Shopలో కంప్యూటర్, Zerox తీయు అనుభవం కలిగిన అమ్మాయిలు కావలెను. టైం: 9AM to 8 PM. జీతం: 12 వేలు. ✆ 8309729819

డ్రైవర్స్ & హెల్పర్స్ : నెల్లూరు, BVనగర్‌లోని హోల్‌సేల్ స్పేర్‌పార్ట్స్ షాపుకు డ్రైవర్స్, హెల్పర్స్‌గా యువతీ, యువకులు కావలెను. Cont:99851 57449, 8520968709

వృద్ధాశ్రమములో పనిచేయుటకు వంటవారు, కేర్‌టేకెర్స్ కావలెను. నారాయణరెడ్డిపేట ✆ 63002 88170

CAFE & హోటల్‌లో పనిచేయుటకు టీ మాస్టర్, టిఫిన్స్ మాస్టర్, హెల్పర్ & సర్వీస్ చేయడానికి అనుభవం ఉన్న లేడీ కావలెను. నెల్లూరు. ✆ 76598 82407.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

ఆఫీస్‌బాయ్ కం॥ హెల్పర్ గత 40సం|| నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛందసంస్థలో పనిచేయుటకు వ: 45 సం||లోపు 10th P/F. ✆ 9676116243

నెల్లూరు వనంతోపు సెంటర్ సెంట్రల్ బ్యాంక్ ప్రక్కన TEAD-OT CAFE నందు పని చేయుటకు క్యాషియర్స్ కావలెను. ✆ 72076 52175

అల్లూరు- ముదివర్తి సమీపంలో ఉన్న మా షెడ్‌లో పనిచేయుటకు Supervisors కావలెను. అల్లూరు, ముదివర్తి లోకల్ వారికి ప్రాధాన్యత. ✆ 72072 03393

MARKETING/ SALES

Wanted Agents for Booking of orders on 25% Commission basis. Items Brass Locks, Key Chains, School Items. Contact: 9837181654, 8909292238. Fine Lock Company, Aligarh- 202001 (UP).

ముత్తుకూరు రోడ్ నందు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు బాయ్స్ కావలెను. contact : 7013059017

FACULTY/ TEACHERS

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary-SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఫార్మసీ విద్యతో ఉన్నత స్థానం

విద్యార్థులతో ఉన్నత విద్యామండలి వైస్‌ఛైర్మన్, వీఎస్‌యూ ఉపకులపతి తదితరులు

కావలి: కరోనా అనంతర పరిస్థితులతో దేశంలో ఫార్మసీకి ప్రాధాన్యం పెరిగిందని ఉన్నత విద్యామండలి వైస్‌ఛైర్మన్ విజయభాస్కరరావు, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి అల్లం శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పీజీ కేంద్రంలో ఫార్మసీ విభాగాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆ రంగంలో నైపుణ్యం సాధిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ సునీత, ప్రిన్సిపల్ నిత్యానంద్ పాల్గొన్నారు.

కావలి

• కావలి • ఉదయగిరి • కందుకూరు

లారీని ఢీకొట్టిన ట్రక్కు ఆటో

కావలి, న్యూస్‌టుడే: పట్టణ శివారు మద్దూరుపాడులో జాతీయ రహదారిపై ముందు వెళుతున్న లారీ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుకగా వస్తున్న ట్రక్కు ఆటో ఢీకొట్టింది. దీంతో ఆటోడ్రైవర్ బెల్లంకొండ గోపీకి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడ్ని చికిత్స నిమిత్తం కావలి ప్రాంతీయాసుపత్రికి తరలించారు. శనివారం రాత్రి 11 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మంగళగిరి నుంచి మదనపల్లెకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు: 70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: మా గ్రామంలోని రామాలయం ఎదుట స్తంభం కూలే స్థితిలో ఉంది. ఇక్కడ నిత్యం జనసంచారం ఉంటుంది. ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. – చంద్రమౌళి, పోలంపాడు

సమాధానం: వెంటనే స్తంభం మార్చేందుకు చర్యలు తీసుకుంటాం. – దినేష్‌కుమార్, ఏఈ, ట్రాన్స్‌కో –న్యూస్‌టుడే, కలిగిరి

? మా గ్రామంలోని అరుంధతీయవాడలో వర్షాలు కురిస్తే మురుగునీరు ఇళ్ల మధ్య చేరడంతో ఇబ్బంది పడుతున్నాం. కాలువలు ఏర్పాటు చేయాలి. –సురేష్, సాయిపేట

✓ సమస్య మా దృష్టికి రాలేదు. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపుతాం. – శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో. – న్యూస్‌టుడే, కొండాపురం

? చిరుజల్లులు కురిసినా పట్టణంలోని ట్రంకు రోడ్డు నుంచి విష్ణాలయం మీదుగా రాకపోకలు కష్టంగా మారుతోంది. – శివకుమార్ రెడ్డి, పాతూరు, కావలి పట్టణం

✓ మురుగునీరు కాలువల్లోనే వెళ్లేలా చర్యలు తీసుకుంటాం. – వినోద్, ఏఈ, కావలి పురపాలకం. – న్యూస్‌టుడే, కావలి

? లింగసముద్రంలోని కెనరా బ్యాంక్ వద్ద రోడ్డుపై నీరు నిల్వ ఉంటోంది.
– ఆదినారాయణ, గ్రామస్థుడు.

✓ నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకుంటాం. –కె.శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ, లింగసముద్రం. –న్యూస్‌టుడే, లింగసముద్రం

ప్రతిభా పాటవ పోటీలు

విజేతలకు బహుమతులిస్తున్న ఉపాధ్యాయులు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని కోటారెడ్డి నగర్‌లో ఉన్న శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాసం పోటీల్లో.. కె.ఆశ్రిత, ఎన్.కార్తికేయ, ఎ.హర్షిత్ విజేతలుగా నిలవగా, వారికి పాఠశాల ప్రిన్సిపల్ సురేష్, డీన్ బ్రహ్మయ్య, ఇన్‌ఛార్జి శివయ్య, గణిత ఉపాధ్యాయుడు షెహనాజ్ బహుమతులు అందజేశారు.

● కందుకూరు పట్టణంలోని జడ్పీ బాలురోన్నత పాఠశాలలో పోటీలు జరగగా.. జి.వినయ్, ఎస్.కె.రిహాన్‌ఆషిక్, ఎం.రిషిత్ విజేతలుగా నిలిచారు. వారికి పాఠశాల హెచ్‌ఎం నరసింహమూర్తి, ఇన్‌ఛార్జి రమణయ్య బహుమతులు అందజేశారు.

విద్యార్థులకు బహుమతులిస్తున్న ఉపాధ్యాయులు

కావలి: పట్టణంలోని జయ ఉష పాఠశాలలో 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు శనివారం జరిగాయి. వీటిలో భాగంగా 'విద్యార్థులపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు జరగ్గా.. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సీహెచ్ జశ్వంత్, పి.తేజస్విని, షేక్ నహీరా విజేతలుగా నిలిచారు. వారికి పాఠశాల వ్యవస్థాపకులు సూర్యప్రకాశరావు బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు

సర్కారు స్థలం.. మాదేగా!

రూ.కోట్ల భూమి పరాధీనం

న్యూస్‌టుడే, వింజమూరు

జాతీయరహదారిపై ఉన్న పట్టణం. ఇటీవల దీన్ని విస్తరించారు. దీంతో స్థలాలకు విలువ పెరగడంతో సర్కారు భూముల్లో ఆక్రమణదారులు పాగా వేస్తున్నారు. అంగుళం జాగా కనిపిస్తే చాలు ఆక్రమించేస్తున్నారు. భవనాలు నిర్మిస్తున్నారు. నియంత్రించడంలో అధికారులు విఫలమవుతున్నారు. ఇదీ వింజమూరులో జరుగుతున్న తంతు.

పట్టణంలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. తొలగింపునకు ముందు అధికారులు మాటలు కార్యరూపం దాల్చడం లేదు. పాతూరు చెరువు ఆయకట్టులో అత్యధిక భాగం వ్యవసాయేతర భూమిగా మారిపోయింది. దీంతో పంట కాలువలు నిరుపయోగంగా మారాయి. ఈ కాలువలతో పాటు ఆర్‌అండ్‌బీ, పంచాయతీ స్థలాలు పరాధీనమవుతున్నాయి. చెరువు లోతట్టులోనూ ఆక్రమణలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి

ప్రధాన రహదారిలో ఆర్టీసీ రోడ్డు వద్ద ఆక్రమణలు

రాశారు. దీంతో గతంలో సర్వేయర్ సర్వేకు ప్రయత్నించగా పాత హద్దు రాళ్లు కనిపించకపోవడంతో చేయలేకపోయారు. రికార్డుల ప్రకారం సర్వే చేస్తే ఆక్రమణలు తేలతాయి. అలా చేయకపోవడం ఆక్రమణదారులకు వరంగా మారింది.

అడుగుపడని వాణిజ్య సముదాయం

ప్రధాన రహదారిలో ఆర్టీసీ రోడ్డు పక్కన ఉన్న స్థలం తమకు ఇస్తే వాణిజ్య సముదాయం నిర్మిస్తామని పంచాయతీ వారు గతంలో నీటిపారుదల శాఖకు లేఖ

ఆక్రమణలున్న ప్రాంతాలేవంటే..

● ప్రధాన మార్గంలో ఆర్టీసీ రోడ్డును ఆనుకుని రోడ్డు పొడవునా సర్వే నంబరు 576/1 లో 83 అడుగుల పొడవు, 126 అడుగులతో సుమారు 43 అంకణాల స్థలం ఉంది. రెవెన్యూ ప్రాజెక్టులో నీటి కాలువగా నమోదైంది. ఈ స్థలం ఆక్రమించి కొందరు దుకాణాలు ఏర్పాటుచేసి యథేచ్ఛగా వ్యాపారాలు చేస్తున్నారు. ఇక్కడ అంకణం (72 చదరపు అడుగులు) రూ. 10 లక్షలకు పైగా పలుకుతోంది. ఆక్రమిత ప్రాంతం విలువ నాలుగు రూ. కోట్లు ఉంటుందని అంచనా.

● దేవతామహల్ సెంటర్‌లో చెరువు కాలువల స్థలం పొడవునా దుకాణాలు వెలిశాయి. కాలువపై రాళ్లు పరిచి ఉపయోగించుకుంటున్నారు.

● పాతూరు చెరువు లోతట్టులో సుమారు 50 ఇళ్లు ఆక్రమంగా నిర్మించినట్లు గతంలో అధికారులు గుర్తించారు. వారికి నోటీసులు ఇవ్వగా.. జిల్లా అధికారులకు ఆక్రమణదారులు వినతిపత్రం అందజేయగా విచారణలో ఉంది.

● చెరువు పంట కాలువలు ఆక్రమణలకు గురికావడంతో మురుగునీరు పారే సౌకర్యం లేక సమస్యలు ఏర్పడుతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో భారీ ఆక్రమణలున్నాయి.

తొలగింపునకు చర్యలు తీసుకుంటాం

– ఓ. మహేంద్ర, ఏఈ, జలవనరుల శాఖ

గ్రామంలోని కీలక ప్రాంతాల్లో విలువైన స్థలాలు ఆక్రమణకు గురయ్యాయి. చెరువులో ఉన్న వాటిపై గతంలో సర్వే చేశాం. లోతట్టుతోపాటు ప్రధాన రహదారిలో రూ.కోట్ల విలువైన స్థలాల ఆక్రమణలపై రెవెన్యూ అధికారులకు లేఖ రాశాం. సర్వే చేసి హద్దులు చూపితే ఆక్రమణలు తొలగించి స్వాధీనం చేసుకుంటాం.

అడిగితే సర్వే చేయిస్తాం

– హమీద్, తహసీల్దారు

ఆక్రమణలపై సంబంధిత శాఖల వారు అడిగితే సర్వేకు చర్యలు తీసుకుంటాం. జలవనరులు, ఆర్‌అండ్‌బీ, పంచాయతీ శాఖల వారు ముందుకొస్తే సర్వేయర్‌తో అన్ని చోట్లా చేయిస్తాం. ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు చేపడతాం.

ఎన్జీజీవో నాయకుడికి సన్మానం

ఉదయగిరి, న్యూస్‌టుడే : ఉదయగిరి తాలుకా ఎన్జీజీవో అధ్యక్షుడిగా ఎంపికైన షేక్ రియాజ్‌ను శనివారం పట్టణంలో పలువురు ఉద్యోగులు, నాయకులు, సహచరులు అభినందించారు. రాష్ట్ర భాజపా కార్యవర్గ సభ్యుడు రోశయ్య, టీబీ ట్రీట్‌మెంట్ ఆర్గనైజర్ వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నీషియన్ నవాజ్ సన్మానించారు. కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు మన్సూర్, సుబ్బరత్నం తదితరులు పాల్గొన్నారు.

మండల భాజపా అధ్యక్షుడిగా కాశీరావు

సీతారామపురం, న్యూస్‌టుడే : మండల భాజపా అధ్యక్షుడిగా యెలిశెట్టి కాశీరావు నియమితులయ్యారు. నెల్లూరులోని ఆ పార్టీ కార్యాలయంలో జిల్లా భాజపా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి చేతుల మీదుగా శనివారం నియామకపత్రాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యదర్శి యశ్వంత్‌సింగ్, నాయకులు రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీలో విద్యార్థుల ప్రతిభ

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఒంగోలు 34 బెటాలియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని జడ్పీ బాలురోన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ఎన్‌సీసీ క్యాంపులో పాఠశాలకు చెందిన 37 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి ఎన్‌సీసీ 'ఎ' ధ్రువీకరణ పత్రాలు పొందారని పాఠశాల ఎన్‌సీసీ ప్రతినిధి డి.సుధాకర్‌రావు తెలిపారు. ఎన్‌సీసీ హవాల్దార్ జైస్వాల్‌సింగ్ పాల్గొని విద్యార్థులకు ధ్రువ పత్రాలు అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం నరసింహమూర్తి పాల్గొన్నారు.

సమర్థంగా 100 రోజుల ప్రణాళిక అమలు

సూచనలిస్తున్న ఉప విద్యాశాఖాధికారి జానకిరామ్

ఉదయగిరి, న్యూస్‌టుడే : ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల బోధనలో 100 రోజుల ప్రణాళికను సమర్థంగా అమలు చేసి వచ్చే నెల 5వ తేదీలోపు పూర్తి చేయాలని ఆత్మకూరు డివిజన్ ఉప విద్యాశాఖాధికారి జానకిరామ్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి సెకండ్ గ్రేడ్ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలను శనివారం ప్రారంభించి ఉపాధ్యాయులకు సూచనలిచ్చారు. అనంతరం మండలంలోని దాసరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అన్ని తరగతుల విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవోలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, క్లస్టర్ కాంప్లెక్స్ ఛైర్మన్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు మొగల్ ఖాదర్‌బాషా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరుల సంక్షేమానికి కృషి: ఎమ్మెల్యే

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో తెదేపా గెలవడంలో కీలకపాత్ర పోషించిన ముస్లిం సోదరుల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనం విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం పలువురు ముస్లింలు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు అహ్మద్‌బాషా, రూబీ, మున్నా, సలాం, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు గ్రామీణం: బలిజపాలేనికి చెందిన తెదేపా ఎస్సీసెల్ నాయకుడు దార శ్రీనివాసులు గుండెపోటుతో శనివారం మృతి చెందటంతో ఎమ్మెల్యే ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పోక్సో కేసులో ఉపాధ్యాయుడి అరెస్టు

వరికుంటపాడు: బాలికపట్ల అసభ్యంగా ప్రవర్తించి పరారీలో ఉన్న ఉపాధ్యాయుడ్ని పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఎస్సైరఘునాథ్ వివరాల మేరకు.. తూర్పుబోయమడుగుల పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడు లోకసాని వెంగయ్య జులైలో బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారు. గ్రామస్థులు అతనికి దేహశుద్ధి చేయగా పరారయ్యారు. బాలిక ఫిర్యాదుతో పోక్సో కేసు నమోదు చేశారు. వరికుంటపాడులో అరెస్టు చేశామని.. ఉదయగిరి కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్సై తెలిపారు.

శిథిల భవనం.. విద్యార్థులకు భయం



ఈ చిత్రం చూశారా.. ఇది సీతారామపురం జడ్పీ ఉన్నత పాఠశాల భవనం పరిస్థితి. తొమ్మిది, పదో తరగతి గదుల భవనం శిథిలమైంది. స్లాబు పెచ్చులూడి పడుతుండడంతో విద్యార్థులు భయపడుతున్నారు.
– న్యూస్‌టుడే, సీతారామపురం

నిబంధనలు హుళక్కే

జాతీయ రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో వాహనాలు వెళుతున్నాయి. ఇసుక, డస్ట్, గ్రావెల్, కంకర, తెల్లరాయి, మైకా, పెల్సిపర్ తదితర వాటితో వెళ్లే వాహనాలపై పట్టా కప్పాల్సి ఉంది. పట్టా లేకుండా పోవడంతో వెనుక వెళ్లే వాహనాల వారు వీటి నుంచి వచ్చే దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నారు. అందుకు నిదర్శనమే ఈచిత్రం.
–న్యూస్‌టుడే, వరికుంటపాడు

ఇది రహదారా.. మురుగు కాలువా!

వర్షపు నీటితోపాటు సమీప గృహాల నుంచి వచ్చే మురుగునీరు రోడ్డు మధ్యలో నిలిచిపోయింది. కాలువలు లేకుండా రోడ్డు అస్తవ్యస్తంగా నిర్మించడంతో ఈ సమస్య ఏర్పడిందని స్థానికులు అంటున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి రామారావు మాట్లాడుతూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, వింజమూరు

బస్సులు లేక.. నిరీక్షణ

వీరు పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు. స్త్రీశక్తి పథకంతో ప్రయాణికుల సంఖ్య పెరిగింది. ఇందుకు తగినట్లుగా బస్సులు లేకపోవడంతో గంటల కొద్దీ నిరీక్షిస్తున్నారు. అందుకు నిదర్శనమే ఈచిత్రం. దీనిపై డిపో మేనేజర్ ఆదినారాయణ మాట్లాడుతూ తమ పరిధిలో ఉన్న అన్ని బస్సులను నడుపుతున్నట్లు చెప్పారు. కొత్తవి మంజూరైతే నడపగలమన్నారు. – న్యూస్‌టుడే, కావలి

నూతన స్తంభాల ఏర్పాటు

వరికుంటపాడు, న్యూస్‌టుడే: గ్రామాల్లో కాలం చెల్లిన విద్యుత్తు స్తంభాల స్థానంలో కొత్త వాటి ఏర్పాటుకు అధికారులు శ్రీకారం చుట్టారు. కనియంపాడు, వరికుంటపాడు, జంగంరెడ్డిపల్లెలో శిథిలావస్థకు చేరుకున్న స్తంభాలను గుర్తించి శనివారం నూతనంగా ఏర్పాటు చేశారు. సర్పంచి దిలీప్‌కుమార్ విద్యుత్తు శాఖ ఏఈ ఖుద్దూస్‌బాషా దృష్టికి తీసుకెళ్లగా మార్చారు.

1100 మంది జాబ్ కార్డుల తొలగింపు

వింజమూరు, న్యూస్‌టుడే : ఉపాధి హామీ పథకంలో దొంగ మస్టర్లను నిరోధించేందుకు వింజమూరు పంచాయతీ పరిధిలో 1100 మంది జాబ్ కార్డులు తొలగిస్తున్నట్లు ఎంపీడీవో కె.శ్రీనివాసులురెడ్డి ప్రకటించారు. పంచాయతీ కార్యాలయంలో శనివారం జరిగిన ప్రత్యేక గ్రామసభలో పనులకు రాని పేర్లు మస్టర్లలో చేర్చినందున నిధులు దుర్వినియోగంతో పాటు పని చేసిన కూలీలకు తక్కువ కూలీ వస్తుందన్నారు. అయిదు వేలకు పైగా ఉన్న జాబ్ కార్డుల్లో సుమారు రెండు వేల కార్డులకు ఈకేవైసీ చేయాల్సి ఉందన్నారు. పంచాయతీ పరిధిలో రానున్న రోజుల్లో చేసేందుకు 85 రకాల పనులు గుర్తించామన్నారు. వీటిని వచ్చే గ్రామసభలో ఆమోదించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచి ఎన్.సుజన, డిప్యూటీ ఎంపీడీవో కె.రామారావు, తెదేపా మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో కె. శ్రీనివాసులురెడ్డి

అంకమ్మ ఆలయ ఆవరణలో నిర్మాణాలపై ఉద్రిక్తత

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: అంకమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న వ్యాపార సముదాయాల నిర్మాణం వివాదానికి దారితీసింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి పనులు కొనసాగుతున్నాయంటూ శనివారం మాజీ ఎమ్మెల్యే దివి శివరామ్, పలువురు ఆలయ ఆచారమంతులు నిర్మాణాలను అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న పోలీసు సిబ్బంది భారీస్థాయిలో అక్కడికి చేరుకున్నారు. ఆలయ ప్రాంగణంలో 1.52 ఎకరాలు ఆలయానికి కేటాయిస్తూ గతంలోనే తీర్మానాలున్నాయని, వాటిని పట్టించుకోకుండా ప్రస్తుతం నిర్మాణాలు చేయడం తగదని మాజీ ఎమ్మెల్యే శివరామ్ అన్నారు. ఈ క్రమంలో ఆలయ అధికారులకు, ఆచారమంతులకు వాగ్వాదం జరిగింది. సాయంత్రం వరకు అక్కడే ఉండి పనులు అడ్డుకున్నారు. విషయం జాయింట్ కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో, మూడురోజుల్లోస్థలం సర్వే చేయాలని ఆయన మున్సిపల్ అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. దీంతో వివాదం సద్దుమణిగింది.

పోలీసులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దివి శివరామ్

పురుగుల మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య

ఉదయగిరి, న్యూస్‌టుడే : పట్టణంలోని ఏబీఎం చర్చి కాంపౌండ్ ఆవరణలో పురుగుల మందు తాగి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. దగదర్తి మండలంలోని చవటపుత్తేడుకు చెందిన పులి యర్రయ్య (65) అనారోగ్యంతో బాధపడుతూ తరచూ ఇంటి నుంచి వెళ్లిపోయేవాడు. ఇలాగే రెండు రోజుల క్రితం వెళ్లిపోగా.. ఉదయగిరి ఏబీఎం కాంపౌండ్ ఆవరణలో వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు పోలీసులకు సమాచారమందింది. ఎస్సై కె.ఇంద్రసేనారెడ్డి సిబ్బందితో వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. పక్కనే పురుగుమందుల డబ్బా ఉండడంతో ఆత్మహత్య చేసుకొని ఉండొచ్చని నిర్ధారించారు. గుర్తుతెలియని వ్యక్తి మృతిగా భావించి సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేశారు. కుటుంబ సభ్యులు గుర్తించి పోలీసుస్టేషన్‌కు రాగా మృతదేహాన్ని అప్పగించారు.

చెరువులో పడి ఆటోడ్రైవర్ మృతి

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ముసునూరుకు చెందిన ఆటోడ్రైవర్ జి.రమేశ్ (37) మందాడి చెరువులో పడి మృతి చెందారు. శనివారం మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం తెలిపారు. ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్న ఇతనికి మతిస్థిమితం ఉండదని కుటుంబసభ్యులు తెలిపారు. రెండు రోజుల క్రితం బహిర్భూమికి వెళ్లి తిరిగి రాలేదని వారు చెబుతున్నారు. కావలి గ్రామీణస్టేషన్ ఎస్సై బాజీబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

వింజమూరు, న్యూస్‌టుడే : మండలంలోని చాకలకొండలో మహిళ మెడలో 20 గ్రాముల బంగారు గొలుసును దుండగులు అపహరించిన వైనమిది. కాటం రెడ్డి రమణమ్మ శుక్రవారం బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా తాళం వేసి ఉన్న తన ఇంటి వద్దకు రాగా.. అప్పటికే అక్కడ ఉన్న ఇద్దరు ఆమె మెడలోని గొలుసును లాక్కొని పారిపోయారు. దీనిపై బాధితురాలు ఫిర్యాదు చేయగా.. ఎస్సై వీరప్రతాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాలను పరిశీలించి వారిని గుర్తించామన్నారు. త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

బస్సు ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడికి గాయాలు

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: ప్రైవేటు బస్సు అదుపు తప్పి ముందు వెళుతున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో చోదకుడుకి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన శనివారం మండల పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని జమీన్ ఉప్పలపాడు గ్రామానికి చెందిన సోమినేని సింహాద్రి వలేటివారిపాలేనికి ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. ఆ సమయంలో వెనుక నుంచి వచ్చిన ప్రైవేటు బస్సు ఢీకొట్టడంతో సింహాద్రి తలకు బలమైన గాయాలు తగిలాయి. 108వాహనంలో కందుకూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. బంధువులు వైద్యుల సూచన మేరకు ఒంగోలులోని ప్రైవేటు వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై మరిదినాయుడు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఉలవపాడు, న్యూస్‌టుడే: ఒంగోలులో ఈ నెల 21న జరిగిన అండర్ 17 అథ్లెటిక్స్ విభాగంలో కరేడు జడ్పీ పాఠశాల విద్యార్థి అప్పడి దిలీప్ ఎంపికైనట్టు పీడీ శ్రీనివాసులు తెలిపారు. ఈ నెల 24,25లలో వినుకొండలో జరగనున్న పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. **కందుకూరు పట్టణం:** వాలీబాల్ అండర్-14 ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్టుకు పట్టణంలోని జడ్పీ బాలురోన్నత పాఠశాలకు చెందిన డొక్కా మహి, జి.నవసందీప్, పి.శ్రీనాథ్, టి.వెంకటదత్తలోకేష్, జడ మున్నా, పి.దీపక్‌చంద్, ఉప్పు చక్రి, బి.విష్ణువర్ధన్ ఎంపికయ్యారు. ఈనెల 25, 26 తేదీల్లో మదనపల్లిలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పాఠశాల హెచ్‌ఎం నరసింహమూర్తి తెలిపారు. **లింగసముద్రం:** జిల్లా అథ్లెటిక్స్ అండర్-17 బాలుర జట్టుకు వి.ఆర్.కోట ఉన్నత పాఠశాల విద్యార్థి హైకిన్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఇందిరమ్మ తెలిపారు. జావెలిన్‌త్రోలో మంచి ఆటతీరు కనబరచడంతో జిల్లాకు జట్టుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు.

యోగా పోటీలకు ఉపాధ్యాయుడి..

ఉలవపాడు, న్యూస్‌టుడే: జాతీయస్థాయి యోగా పోటీలకు రామాయపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయుడు ఎంపికయ్యారు. ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో ప్రతిభ కనబరిచారు. జనవరిలో చండీగఢ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్టు తెలిపారు.

మాలేపాటి కుటుంబానికి తెదేపా నాయకుల పరామర్శ

పరామర్శిస్తున్న తెదేపా లీగల్ సెల్ కోఆర్డినేటర్ రేవతి

దగదర్తి, న్యూస్‌టుడే: ఏపీ ఇరిగేషన్ బోర్డు మాజీ డైరెక్టరు రవీంద్రనాయుడును దగదర్తిలోని ఆయన స్వగృహంలో శనివారం తెదేపా పలువురు నాయకులు పరామర్శించారు. ఐటీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ కోఆర్డినేటర్ శాఖమూరి రేవతి రవీంద్రనాయుడు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కావలి తెదేపా నాయకుడు శ్రీహరినాయుడు కలిశారు. ఉదయం మాలేపాటి కుటుంబ సభ్యులు స్థానిక దుర్గాభవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

వింజమూరు: గ్రామంలోని పోస్టాఫీసు వీధిలో ఉన్న హరిహరప్రుత అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములకు పలువురు భిక్ష ఏర్పాటు చేసి పూజలు చేయించారు. ఉభయదాతలుగా కంభం మౌలాలి, హరీష, సూరం ప్రమీల వ్యవహరించారు.

దేవుడా.. నీ చెంతకు చేరేదెలా?

దారి మూతతో భక్తుల అగచాట్లు

న్యూస్‌టుడే, బిట్రగుంట

ప్రసన్న వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులకు పెద్ద కష్టమొచ్చింది. దగ్గరలో ఉన్న దారి మూసివేయడంతో కిలోమీటర్ల కొద్దీ దూరం వెళ్లి తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. మూసివేసిన చోట అండర్ పాస్ ఏర్పాటు చేస్తే భక్తులు కష్టాలు తొలగిపోతాయి. ప్రమాదాలకు అవకాశం ఉండదు.

బోగోలు మండలంలోని కొండబిట్రగుంటలోని ప్రసన్నుడి క్షేత్రానికి జాతీయరహదారిపై ముంగమూరుతోటలు కూడలి నుంచి వెళ్లేందుకు భక్తులు నానాఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటివరకు ఇక్కడి నేరుగా వెళ్లేవారు. ఈ కూడలిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎందరో ప్రాణాలు పోగొట్టుకున్నారు. మరెందరో అంగవైకల్యానికి గురైన పరిస్థితులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కావలి గ్రామీణ సీఐ పాపారావు, బిట్రగుంట ఎస్సై నక్కా ప్రభాకర్ ప్రమాదాల కట్టడికి రహదారి మధ్యలో ఉన్న దారిని ఇటీవల మూసివేయించారు. దీంతో ఈకూడలిలో ప్రమాదాలు తగ్గినా.. మరో రూపంలో పొంచి ఉన్నాయి.

ముంగమూరు తోటలు జాతీయ రహదారి మధ్యలో మూత వేసిన దృశ్యం

ప్రమాదకరంగానే..

దారి మూసివేసి ప్రమాదాలు నియంత్రించామని అధికారులు భావిస్తున్నారు. మరో రూపంలో ప్రమాదకర పరిస్థితులు ఎదురవుతున్నాయి. కొండబిట్రగుంట నుంచి నెల్లూరుకు వెళ్లే వారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న గౌరవరం వెళ్లి తిరిగి రావాల్సి వస్తోంది. అత్యవసరంగా వెళ్లాల్సి వస్తే ఒక్కోసారి ముంగమూరుతోటలు నుంచి రాంగ్ రూట్‌లో కడనూతల అండర్‌పాస్‌లో నుంచి వెళుతున్నారు. దీంతో ఎదురుగా వచ్చే వాహనాలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కావలి నుంచి వచ్చే భక్తులు కిలోమీటరు దూరంలో ఉన్న కడనూతల అండర్‌పాస్ నుంచి తిరిగి రావాల్సి వస్తోంది. లేదా ఈ కూడలిలో దిగి జాతీయరహదారిని దాటుతున్నారు. ఇది కూడా సాహసమే. ఈనేపథ్యంలో ముంగమూరుతోటలు కూడలిలో రహదారి మూసిన ప్రాంతంలో అండర్‌పాస్ ఏర్పాటుచేయాలని భక్తులు, ఈప్రాంత గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని ప్రసన్నుడి ఆలయ ఈవో రాధాకృష్ణను అడగ్గా.. అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళతామని వివరించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వింజమూరు ACB శాఖ,
SPSR నెల్లూరు జిల్లా. ఫోన్: 99085 23049

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుట ఏమనగా ఒక్క ఖాతాదారునికి ఏదైన ఒక్క ఖాతా NPA అయితే RBI రూల్స్ ప్రకారం అన్ని ఖాతాలను NPA గా పరిగణించబడును. ఈ దిగువ కనబరచిన వ్యక్తులు మా బ్యాంకునందు వ్యవసాయమునకు బంగారు నగలు తాకట్టుపెట్టి తీసుకొన్న రుణములు గడువు మీరిన తరువాత కూడా పలు నోటీసులు పంపినా అప్పు చెల్లించియుండలేదు. సదరు నోటీసులు పంపినప్పటికి ఖాతరు చేయనందున/ నోటీసు వారికి చేరక వాపసు వచ్చినందున వారి బకాయిలు రాబట్టు కొనుటకు బ్యాంకు నిబంధనలననుసరించి మా వద్ద తాకట్టు పెట్టిన బంగారు నగలను వేలము వేయుటకు నిర్ణయించడమైనది. తేది: 10-12-2025 బుధవారం సాయంత్రం 4.00 గంటలకు బ్యాంకు ఆవరణములో బహిరంగ వేలం ద్వారా సదరు నగలను విక్రయించి అప్పునకు జమచేయబడును.

గమనిక/ షరతులు: 1) ఇదివరకు నోటీసు చేరినవారు ఇదే ఆఖరి నోటీసుగా భావించవలెను. 2) ఈ ప్రకటన ఖర్చు అప్పుదారులే భరించవలెను. 3) వేలములో పాల్గొనదలచిన వారు రూ. 10,000/- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వింజమూరు ACB శాఖ పేరు మీద డి.డి. తీసి పాల్గొనవలెను. 4) ఈ వేలము పొందిన వారు మిగిలిన సొమ్ము వెంటనే చెల్లించి నగలు స్వాధీనము చేసుకోవలెను. లేనిచో ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. 5) ఎటువంటి కారణము తెలుపకనే వేలము వాయిదా వేయుటకు గాని పూర్తిగా/ పాక్షికంగా రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు.

వ. నెం	లోన్ ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు & చిరునామా	బంగారం గ్రా॥లలో
1.	41308178729	బత్తల శ్రీవాణి W/o. యామల శ్రీహరి, సినిమా హాల్ సెంటర్ దగ్గర, సంగం, SPSR నెల్లూరు జిల్లా - 524308	25.10

గమనిక: ఈ ప్రకటనలో బకాయిదారులు బకాయి చెల్లించని యెడల వారికి సంబంధించిన మిగతా బంగారం కూడా వేలం వేయబడును.

తేది: 22-11-2025
సం/- చీఫ్ మేనేజర్,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వింజమూరు ACB శాఖ,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

(c) eenadu

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య- సంగంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో మురుగు కాలువ నుంచి నీరు రహదారి మీదకు వస్తోంది. - మహేశ్, స్థానికుడు
సమాధానం- సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. - నరసయ్య, పంచాయతీ కార్యదర్శి

? అనంతసాగరం గుంత బజారు వీధిలో రోడ్డుపక్కనే వ్యర్థాలు వేస్తున్నారు. - అస్లామ్
✓ సిబ్బందిని పంపి వ్యర్థాల తొలగింపునకు కృషి చేస్తాం. - ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి

? మర్రిపాడు మండలం పెగళ్లపాడు ఎస్సీ కాలనీలోమురుగు నిలుస్తోంది.. - సుబ్బయ్య
✓ పరిశీలించి పారిశుద్ధ్య పనులు చేపడతాం. - వెంగళ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి

?మనుబోలు కోదండరామపురంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా కాలువల్లో చెత్త పేరుకుపోయింది. -శ్రీనివాసులు, స్థానికుడు
✓ పరిశీలించి కాలువలను శుభ్రం చేయిస్తాం. -గరుడయ్య, పంచాయతీ కార్యదర్శి

? అనంతసాగరం మండలం సోమశిలలోని హిల్ కాలనీలో మురుగు కాలువలను శుభ్రం చేయడం లేదు. -పెంచలయ్య, స్థానికుడు
✓ శుభ్రం చేయిస్తాం. -తిరుపతయ్య, ఈవో

? విడవలూరు డిగ్రీ కళాశాలకు వెళ్లే మార్గం సినిమాహాలు సమీపంలో చెత్త, వ్యర్థాలు రోడ్డుపై పడేస్తున్నారు. - రాజా, విద్యార్థి
✓ శుభ్రపరుస్తాం. - జగదీశ్, ఈవో

? కోవూరులోని రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో చెత్త పేరుకుపోయింది. - స్థానికులు
✓ తొలగిస్తాం. -శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ

? పొదలకూరు మండలం చిట్టేపల్లి నుంచి నరసింహకండ్రిక గ్రామాల మధ్య పొదలకూరు-సోమశిల ప్రధాన రహదారికి ఇరువైపులా ముళ్లచెట్లు పెరిగాయి. వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. - రమణారెడ్డి
✓ పరిశీలించి కూలీల చేత చెట్లు తొలగించేలా చూస్తాం. - శ్రీనివాసులు, ర.భ ఏఈ

విద్యార్థిని మృతిపై ఎస్పీ విచారణ

మర్రిపాడు, న్యూస్‌టుడే: నవోదయ విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని(14) ఈనెల 19న వసతి గృహంలో ఆత్మహత్య చేసుకుని మృతి చెందడంతో శనివారం రాత్రి ఎస్పీ డా.అజిత వేజెండ్ల విద్యాలయాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. వసతి గృహాన్ని పరిశీలించి తోటి విద్యార్థినులతో మాట్లాడారు. ప్రిన్సిపల్‌ను, వసతి గృహ కేర్‌టేకర్, బోధనా సిబ్బందిని కూడా విచారించారు. విద్యార్థిని మానసిక స్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఆర్టీసీ బస్సులో మంటలు

పరుగులు తీసిన ప్రయాణికులు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), కోవూరు న్యూస్‌టుడే: కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం సమీపంలో శనివారం రాత్రి ఆర్టీసీ బస్సులో మంటలు చెలరేగాయి. ఇంజిన్‌లో పొగలు రావడంతో ప్రయాణికులు భయాందోళనకు గురై బయటకు పరుగులు తీశారు. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ బస్సును నిలిపి నీళ్లు పోసి మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. నెల్లూరు నుంచి ఊటుకూరు పెద్దపాలెం వెళుతున్న బస్సు నార్తురాజుపాలెంలో ప్రయాణికులను ఎక్కించుకొని బయల్దేరిన రెండు నిమిషాలకు ఇంజిన్‌లో పొగలు వ్యాపించి మంటలు చెలరేగాయి. డ్రైవర్ మంటలు అదుపు చేసినా ప్రయాణికులు మాత్రం ఆటోలను ఆశ్రయించి గమ్యస్థానాలకు వెళ్లారు.

వసతి గృహాల్లో సౌకర్యాలు భేష్..!

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, కోవూరు

గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకెళ్లి చదువుకునే ఆర్థిక స్తోమత లేని విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నామని **నెల్లూరు డివిజన్ బీసీ సంక్షేమాధికారిణి శ్రీదేవి అన్నారు.** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిధులు మంజూరు చేయడంతో దాదాపు అన్ని చోట్ల పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. 'న్యూస్‌టుడే -ముఖాముఖి'లో పలు విషయాలపై మాట్లాడారు.

❖ కేవలం పొదలకూరు, కోవూరు, నెల్లూరులోని వసతి గృహాల్లో మాత్రమే శుద్ధి నీటి ప్లాంట్లు ఉన్నాయి. మిగిలిన చోట్ల మినరల్ వాటర్‌ను క్యాన్ల రూపంలో కొనుగోలు చేసి అక్కడి సంక్షేమాధికారులు విద్యార్థులకు అందిస్తున్నారు. మిగిలిన చోట త్వరలో ఏర్పాటు చేస్తాం.

❖ ప్రభుత్వం వసతి గృహాల్లో విద్యార్థులకు త్వరలో ముఖ హాజరును ప్రవేశపెట్టనుంది. కచ్చితమైన హాజరు నమోదవుతుంది. జిల్లా వ్యాప్తంగా సిబ్బంది, విద్యార్థులు దీనిని వినియోగిస్తే ఎలాంటి అక్రమాలు జరగవు.

❖ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థుల తల్లిదండ్రుల సూచనలు, సలహాలు తీసుకుంటాం. వారు పరిశీలించి వసతులు, సదుపాయాలు ఎలా ఉన్నాయో వారి అభిప్రాయాలు తెలుసుకొని సమకూరుస్తున్నాం.

❖ నెల్లూరు డివిజన్ పరిధిలో మొత్తం 17 ఉండగా 11 ప్రీమెట్రిక్ మరియు 6 పోస్టు మెట్రిక్ వసతి గృహాలున్నాయి. 1228 మంది విద్యార్థులు ఉన్నారు. 2024-25 సంవత్సరంలో కొత్తగా 537 మంది చేరారు. ❖ ప్రతి నెలా రెండో శనివారం పీహెచ్‌సీ వైద్యులతో అన్ని రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నాం. రక్తహీనత ఉన్నవారిని గుర్తించి వారికి ప్రత్యేక చికిత్సతో పాటు పోషకాహారాన్ని అందిస్తున్నాం. ఎప్పటికప్పుడు నివేదికలను ఉన్నతాధికారులకు పంపుతున్నాం.

❖ పదో తరగతి విద్యార్థులకు నిత్యం ఉదయం, సాయంత్రం రెండు పూటలా సంక్షేమాధికారులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. గతేడాది 79 శాతం ఉత్తీర్ణులు కాగా.. ఈ ఏడాది వంద శాతం సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం.

❖ జిల్లా సంక్షేమాధికారి ఆదేశాల మేరకు ప్రతి నెలా అన్ని వసతి గృహాలను తనిఖీ చేస్తున్నాం. సిబ్బంది పనితీరుపై విద్యార్థులు, వారి తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకుంటున్నాం. అనంతరం నివేదికలను ఉన్నతాధికారులకు అందజేస్తాం. వీటిని ఆన్‌లైన్‌లో సైతం పొందుపరుస్తాం.

విద్యార్థులకు చేయూత అభినందనీయం

ఇస్కపాలెంలో విద్యాసామగ్రి అందజేస్తున్న ఎంఈవో

తోటపల్లిగూడూరు, సైదాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయమని ఎంఈవో-2 జయరామానాయుడు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఇస్కపాలెం ప్రాథమిక పాఠశాలలో ధర్మాసింధు సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం ఎంఈవో-2 విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ❖ సైదాపురం మండల పరిధిలో గిద్దలూరు ఉన్నతపాఠశాలకు శనివారం దాతల సహకారంతో రూ.50 వేల రూపాయల విలువచేసే వస్తువులను వితరణగా అందించారు. రాజవర్ధన్ తన తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు అవసరమైన క్రీడా పరికరాలు, విశ్వేశ్వర యూత్ ఆధ్వర్యంలో రూ.35వేల రూపాయల విలువ చేసే ఆర్వోప్లాంట్‌ను అందించినట్లు హెచ్‌ఎం భక్తవత్సల బాబు తెలిపారు.

కోనలో వేడుకలు

రాపూరు, న్యూస్‌టుడే: మండలంలోని పెంచలకోనలో శనివారం స్వామి, అమ్మవార్ల కల్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి తిరుచ్చి ఉత్సవంతో పాటు సహస్రదీపాలంకార సేవ నిర్వహించారు.

తహసీల్దారు బాధ్యతల స్వీకరణ

చేజర్ల, న్యూస్‌టుడే : చేజర్ల తహసీల్దారుగా ఆర్ మస్తానయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న బి.మురళి దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో రెండు నెలలుగా సంగం తహసీల్దారు ఇన్‌ఛార్జిగా కొనసాగారు. తాజా బదిలీల్లో భాగంగా మస్తానయ్య బాధ్యతలు చేపట్టారు.

పండించిన రైతులే నేరుగా విక్రయించాలి

పొదలకూరు, న్యూస్‌టుడే: కూరగాయలు పండించిన రైతులే నేరుగా మార్కెట్‌కు తెచ్చి విక్రయించుకోవాలని ఉద్యానాధికారి ఆనంద్ అన్నారు. శనివారం పొదలకూరు రైతుబజార్‌లో ఉద్యాన, మార్కెట్ శాఖలు సంయుక్తంగా రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూరగాయలు సాగు చేసే హెక్టారు రూ. 25000 వంతున నగదు అందజేస్తామన్నారు. పండించిన కూరగాయలు దళారులకు వేయకుండా నేరుగా రైతు బజారు, బస్టాండు ప్రాంతాల్లో రైతులే అమ్ముకోవాలన్నారు. ఉద్యానశాఖ ఏడీఏ అనూరాధ, సొసైటీ అధ్యక్షులు మస్తాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై చోదకుల అవగాహన

మర్రిపాడు, న్యూస్‌టుడే: పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లిన అయిదుగురు ఆటో చోదకులకు ఉదయగిరి కోర్టు జడ్జి భారతి రూ. 500 జరిమానాతో పాటు మూడు రోజులు సమాజ సేవ చేయాలని తీర్పునిచ్చారు. దాంతో శనివారం ఎస్సై శ్రీనివాసరావు వారితో డీసీపల్లి టోల్‌ప్లాజా వద్ద రోడ్డు భద్రతా నియమాలపై ప్లకార్డుల ప్రదర్శన చేయించారు. నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చెత్త తొలగించరూ..

కోవూరు పట్టణ పరిధిలో బజారువీధి, ప్రభుత్వ కార్యాలయాల సముదాయం వద్ద, లక్ష్మీనగర్, రైల్వే ఫీడర్స్ రోడ్డు తదితర ప్రాంతాల్లో రోజుల తరబడి చెత్త పేరుకు పోతోంది. కాపు వీధిలో వారం రోజులుగా పేరుకు పోయి దుర్వాసన వస్తోంది. పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. సచివాలయ, పంచాయతీ సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదని తొలగించి శుభ్రం చేయాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కోవూరు

బడి చెంత బురద

కోవూరు పట్టణంలోని బీసీ ఎస్ఎల్ కార్యాలయం సమీపంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ఎదుట చిన్నపాటి వర్షం పడినా నీరు నిలిచి బురదమయంగా మారుతోంది. పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పరిశీలించి నీరు నిలవకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కోవూరు

పట్టించుకునేదెవరు

కోవూరు పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయం వెనుక ఖాళీ ప్రదేశంలో పనికిరాని పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగిపోయి అపరిశుభ్రంగా ఉంది. విష సర్పాలు సంచరిస్తున్నాయని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పరిశీలించి పరిసరాలు శుభ్రం చేయాలని స్థానికులు విన్నవిస్తున్నారు. - న్యూస్‌టుడే, కోవూరు

డిస్కం అధికారుల నిర్లక్ష్యం

కొడవలూరు మండలం రామన్నపాలెంలో విద్యుత్తు స్తంభాలకు రెండు విద్యుత్తు ఉపకేంద్రాలకు చెందిన తీగలున్నాయి. మరమ్మతులు చేయాలంటే సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. ఒక ఎల్సీ తీసుకున్నా.. మరొక తీగలో విద్యుత్తు ప్రవాహం ఉంటుందని, పనులు చేయాలంటే తీగ తగులుతుందేమోనని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి సరిచేయాలని రైతులు, స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కోవూరు

ఇరుక్కున్న లారీ.. అక్కడే యూరియా పంపిణీ

పడమటిపాళెం (సంగం), న్యూస్‌టుడే: సంగం మండలం మర్రిపాడులోని రైతు సేవా కేంద్రం పరిధిలో రైతులకు పంపిణీ చేసేందుకు 360 యూరియా బస్తాలతో వెళుతున్న లారీ శనివారం శంకరవీరరాఘవపురం వద్ద రహదారి మార్జిన్‌లో ఇరుక్కుపోయింది. ముందుకు కదల్లేక ఆగిపోయింది. గత్యంతరం లేక మర్రిపాడు రైతులు అక్కడికే వచ్చి ఆటోల్లో తరలించుకుని వెళ్లారు.

ప్రతిభ చూపారు.. బహుమతులు సాధించారు

మనుబోలు, పొదలకూరు, ఆత్మకూరు, బుచ్చి: మనుబోలు, పొదలకూరు, ఆత్మకూరు, బుచ్చి మండలాల్లో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలు జరిగాయి. కళాశాలల్లో 'కృత్రిమ మేధ(ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు', పాఠశాలల్లో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశాలపై వ్యాస పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

విజేతలతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

➡ మనుబోలు మండలం మడమనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో కుసుమ సుధా(ప్రథమ), కుష్మ(ద్వితీయ), అమూల్య(తృతీయ) స్థానాల్లో నిలిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటారామయ్య చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ

➡ పొదలకూరు విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో జరిగిన పోటీల్లో బిహాన్(ప్రథమ), మౌనిక(ద్వితీయ), దివ్య కృష్ణ(తృతీయ) స్థానాలు సాధించారు. వీరికి కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్‌లు బహుమతులు అందజేశారు.

విజేతలతో ప్రిన్సిపల్ గంగాధర్, డీన్

➡ ఆత్మకూరు పట్టణంలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో కీర్తి(ప్రథమ), శోభ(ద్వితీయ), ప్రణతిసాయి(తృతీయ) విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ గంగాధర్‌రావు, డీన్ వెంకటరమణ, ఇన్‌ఛార్జి కల్యాణి, ఉపాధ్యాయులు మహమ్మద్ రఫీ విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

➡ బుచ్చిరెడ్డిపాళెం పురపాలక పరిధిలోని రత్నం ప్రైవేట్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో బి.చేతన(ప్రథమ), సాయిహేమ(ద్వితీయ), దక్ష(తృతీయ) రాణించారు. విజేతలకు హెచ్‌ఎం వినితేజ, హమీద, కరస్పాండెంటుమల్లికార్జునరావు బహుమతులిచ్చారు.

సేవా భావం అలవరచుకోండి

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ లక్ష్మీప్రసూన

కోవూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవరచుకోవాలని వైకేఆర్ అండ్ కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీప్రసూన సూచించారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం సచివాలయంలో కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం శనివారం ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రామాంజనేయులు, సర్పంచి వాణి, జడ్పీ హెచ్‌ఎం మురళీధర్‌రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వామపక్ష పార్టీలతో ప్రత్యేక అనుబంధం

రాఘవులుతో మాట్లాడుతున్న సోమిరెడ్డి

వెంకటాచలం, న్యూస్‌టుడే: నెల్లూరు పర్యటనకు వచ్చిన సీపీఎం జాతీయ నాయకులు బీవీ రాఘవులును సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మొదటి నుంచి వామపక్ష పార్టీలతో ప్రత్యేక అనుబంధం ఉన్న సోమిరెడ్డి... బాలాజీ నగర్‌లోని సీపీఎం కార్యాలయంలో రాఘవులును సన్మానించి... ఆయనతో కలిసి చేసిన ఉద్యమాలు, ప్రజా పోరాటాలకు సంబంధించిన పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు.

Change of Name

I, RAGI ESWARAMMA, W/o. INDLA RAMAIAH (Old Name) my husband name changed to RAGI RAMAIAH (New Name) resident of Minagaluru village, Anantha Sagaram Mandal, SPSR Nellore, Andhra Pradesh.

CHANGE OF NAME

I, SK. PYARIJOHN (Old Name) W/o SK. RAFI, R/o. Cherlovangallu village, Sangam mandal, SPSR Nellore District, AP-524306, Mobile : 9963829892 hereby declare that I have changed my name as GURRAM PARIJAN (New Name) W/o SK. RAFI. Henceforth I will be known as GURRAM PARIJAN vide affidavit dt. 22.11.2025 before Notary M.Ravindra, Kovur, SPSR Nellore District.

ఇద్దరికి డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతి

మనుబోలు, న్యూస్‌టుడే: మనుబోలు మండల పరిషత్తు కార్యాలయంలో సీనియర్ సహాయకుడిగా పనిచేస్తున్న నిరంజన్‌కుమార్‌కు, స్థానిక పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న గరుడయ్యలకు డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతి కల్పిస్తూ ఉన్నతాధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు స్థానిక అధికారులు తెలిపారు. వీరిని ఎంపీడీవో జలజాక్షి తదితరులు అభినందించారు.

రూ.మూడు కోట్లతో అభివృద్ధి పనులు

కలువాయి, న్యూస్‌టుడే: మండలంలో నూతనంగా రూ.3 కోట్ల రూపాయలతో రోడ్డు పనులు మంజూరయ్యాయని పంచాయతీ రాజ్ ఏఈ శివారెడ్డి తెలిపారు. కలువాయిలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీపీ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పీఆర్ ఏఈ మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ కింద కలువాయి, దాచూరు, వెంకటరెడ్డిపల్లి, పెన్నబద్దెవోలు గ్రామాల్లో రూ.36 లక్షలతో నాలుగు భవనాలు మంజూరయ్యాయన్నారు. చీపినాపి, కేశమనేనిపల్లి, ఉయ్యాలపల్లి మాదన్నగారిపల్లి గ్రామంలో అసంపూర్తిగా ఉన్న హెల్త్ కేర్ భవనాలను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేశారన్నారు.

దీపావళి ఆఫర్ పేరుతో టోకరా

రూ.73 లక్షలు కాజేశారని లబోదిబోమంటున్న బాధితులు

మనుబోలు, న్యూస్‌టుడే: దీపావళి ఆఫర్ పేరుతో నగదు కట్టించుకొని మహిళలను బురిడీ కొట్టించిన ఘటన మనుబోలులో జరిగింది. తక్కువ నగదు చెల్లిస్తే ఎక్కువ వస్తువులతో పాటు బంగారం ఇస్తామని మోసగాడి మాటలునమ్మారు. వివిధ స్కీములు పేరిట సుమారు రూ.73 లక్షలు దండుకొని మోసం చేయడంతో మహిళలు లబోదిబోమంటూ శనివారం పోలీసులను ఆశ్రయించారు. బాధితుల కథనం మేరకు..

.. గూడూరుకు చెందిన ప్రసాద్, పద్మావతి దంపతులు నెల్లూరులో నివాసముంటూ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. శ్రీకనకదుర్గ అమ్మ దీపావళి ఫండ్స్ పేరుతో మూడు రకాల స్కీములు ప్రారంభించారు. 13 నెలల పాటు రూ.350 కడితే కంచు బిందెతో పాటు 20 రకాల నిత్యావసరాలు ఇస్తామని, 13 నెలల పాటు రూ.400 చెల్లిస్తే 17 రకాల వస్తువులతో పాటు రాగి బిందె ఇస్తామని, రూ.1200 చెల్లిస్తే గ్రాము బంగారంతో పాటు ఇతర వస్తువులు ఇస్తామని నమ్మించారు. అరుంధతీవాడకు చెందిన దేవి అనే మహిళ మూడు రకాల స్కీముల్లో బుచ్చి, రేబాల,మోపూరు, చవటపాలెం, వెంకటాచలం, సంగం తదితర ప్రాంతాల్లో 380 మంది వద్ద నగదు కట్టించగా, రేణుక అనే మరో మహిళ నాయుడుపేట, గూడూరు, సూళ్లూరుపేట తదితర గ్రామాల్లో 408 మంది వద్ద కట్టించారని తెలిపారు. దీంతో రూ.60 లక్షల వరకు చెల్లించడమే కాకుండా మరో రూ.13 లక్షలు అదనంగా చెల్లించినట్లు వాపోయారు. తమకు న్యాయం చేయాలని ఇద్దరు మహిళలతో పాటు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

చివరి ఆయకట్టుకు నీరందిస్తాం

కలువాయి, చేజర్ల : దక్షిణ కాలువ ద్వారా 50 వేల ఎకరాలకు నీరందించనున్నామని సోమశిల ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కేశవచౌదరి అన్నారు. కలువాయి చెరువు నుంచి దక్షిణ కాలువకు శనివారం సాగు నీటి విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈఈ మహేష్, నీటి సంఘం అధ్యక్షుడు విజయ్ భాస్కర్‌రెడ్డి, కూటమి నాయకులు కిషర్‌రెడ్డి, మనోహర్, డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

● సోమశిల దక్షిణ కాలువ దిగువ ప్రాంతానికి వెదనపర్తి జలాశయం నుంచి శనివారం డీసీ అధ్యక్షులు ప్రసాద్‌రెడ్డి, హజరత్తయ్యలు నీటిని విడుదల చేశారు.

శత జయంతి శుభాకాంక్షలు

శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా గారి శత జయంతి సందర్భంగా చేజర్ల మండల ప్రజలకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సత్యసాయి శత జయంతి శుభాకాంక్షలు.



చేజర్ల మండల ప్రజలు

శత జయంతి శుభాకాంక్షలు

సకల జనుల ఆరాధ్య దైవం, కలియుగ ప్రత్యక్ష దైవ సమానులు, పుట్టపర్తి భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా గారి శత జయంతి శుభవేళ స్వామివారి ఆశీస్సులు మనందరిపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థిస్తూ.. జయంతి నీరాజనాలతో..



బుచ్చిరెడ్డిపాళెం మండల ప్రజలు

వేర్వేరు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

మనుబోలు, రాపూరు, న్యూస్‌టుడే: వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పలువురికి గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి... తమిళనాడులోని మాదవరం నుంచి ప్రయాణికులను ఎక్కించుకున్న బస్సు నెల్లూరుకు ంఎళుతోంది. కొండూరు సత్రం వద్ద రోడ్డు పక్కన ఆగిన ట్రాలీ ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో అదుపుతప్పి బస్సును ఢీకొంది. డ్రైవర్ అప్రమత్తమై పక్కకు తిప్పడంతో పెనుప్రమాదం తప్పింది. రాపూరు వైపు వస్తున్న కారు, చిట్వేలి వైపు వెళ్లే ట్రక్కు ఆటోను ఢీకొనడంతో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు రాపూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

క్షేత్ర పర్యటనలతో విజ్ఞానం..

చంద్రగిరి కోట వద్ద విద్యార్థులు

న్యూస్‌టుడే, విడవలూరు, కోవూరు

పుస్తకాలు చూసి చదువుకోవడం వాటిని అర్థం చేసుకొని పరీక్షలు బాగా రాయడం విద్యార్థులకు నిత్యకృత్యం.. అయితే కొందరు గుర్తుపెట్టుకొని రాయడం అందరికీ రాదు... పుస్తకాల్లో ఉండేది క్షేత్రస్థాయిలో పర్యటించి తెలుసుకుంటే అది ఇంకా అందరికి సులభంగా, బలంగా గుర్తుండిపోతోంది... అందుకోసం ప్రభుత్వ కళాశాలలు ఏడాదికోసారైనా అధ్యాపకులు.. .. విద్యార్థులను క్షేత్ర పర్యటనలకు తీసుకెళుతున్నారు. అవి ఎంతో ఉపయోగంతో పాటు విజ్ఞానం పెరుగుతుందని విద్యార్థులు చెబుతున్నారు. విడవలూరులోని పీఆర్ఆర్ అండ్ వీఎస్ ప్రభుత్వ డిగ్రీ విద్యార్థులు ఇటీవల వెళ్లిన విజ్ఞాన, క్షేత్ర పర్యటనల గురించి ఏమన్నారో వారి మాటల్లో విందాం.

ఏడాదికోసారి నిర్వహించాలి

ఏడాదికోసారి విద్యార్థులను క్షేత్ర పర్యటనలకు తీసుకెళితే మానసిక వికాసంతో పాటు విజ్ఞానం పెంపొందించుకోవచ్చు. క్షేత్ర స్థాయిలో పరిశీలించడం ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చు. ప్రిన్సిపల్ సుజాత, అధ్యాపకులు విద్యార్థులతో కలిసి ఊటుకూరు, పల్లిపాలెంలో పెన్నా నది తీరంలో కలిసే ప్రదేశానికి వెళ్లాం. అక్కడ మత్స్యకారుల జీవన విధానం, మడ అడవులు, వలస పక్షుల విడిది, టైడల్ విద్యుదుత్పత్తి తదితర అంశాల గురించి తెలుసుకున్నాం. అందరితో కలిసి వెళ్లడం సంతోషంగా ఉంది. ఇలాంటి విజ్ఞాన యాత్రలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయి. – హేమశ్రీ, విద్యార్థిని

కొత్త విషయాలు తెలుసుకున్నా..

క్షేత్ర పర్యటనల ద్వారా కొత్త విషయాలు తెలుస్తాయి. క్షేత్రస్థాయిలో పరిశీలించడం ద్వారా పాఠాలు గుర్తుండిపోతాయి. తిరుపతి జిల్లాలోని చంద్రగిరి కోట, సైన్స్ సెంటర్‌కు వెళ్లాం. అక్కడ పర్యటించి అనేక విషయాలు తెలుసుకున్నాం. విజ్ఞానం పెంచుకోవడానికి ఇలాంటి ఎడ్యుకేషనల్ టూర్స్ ఎంతో దోహదపడతాయి. విద్యార్థులు ఇలాంటి క్షేత్ర పర్యటనలు తప్పకుండా వినియోగించుకోవాలి. – లక్ష్మీచరిత, విద్యార్థిని

మద్యం మత్తులో యువకుల వీరంగం

కారు డోరు వేయమన్నందుకు డ్రైవర్‌పై మూకుమ్మడి దాడి

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: కారు దారికి అడ్డంగా ఉందని, ఆర్టీసీ బస్సు డ్రైవర్ హారన్ కొట్టగా కోపోద్రిక్తులైన యువకులు మద్యం మత్తులో వీరంగం చేసి దాడికి పాల్పడిన ఘటన బుచ్చిరెడ్డిపాళెం పరిధిలోని ముంబయి రోడ్డుపై శనివారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం మేరకు.. నెల్లూరు నుంచి ఆత్మకూరుకు వెళుతున్న ఆర్టీసీ బస్సు బుచ్చిలోని పెట్రోలు బంకు వద్ద రోడ్డుపై కారు ఉండడంతో డ్రైవర్ మధు హారన్ కొట్టారు. డోర్ వేసుకోవాలని చెప్పారు. కోపోద్రిక్తులైన ఆరుగురు యువకులు మద్యం మత్తులో ఆర్టీసీ డ్రైవర్ మధుపై దాడికి పాల్పడ్డారు. స్థానికులు అక్కడికి చేరుకునేలోగా కారు వదిలేసి పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

28వేల కొత్త జాబ్‌కార్డుల మంజూరుకు చర్యలు

గ్రామసభలో మాట్లాడుతున్న పీడీ గంగాభవాని

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికీ జాబ్‌కార్డులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, 28వేల కొత్తవి మంజూరు చేయనున్నట్లు డ్వామా పీడీ గంగాభవాని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా డ్వామా అధికారుల ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకంలో సమస్యలపై శనివారం గ్రామసభలు నిర్వహించారు. ముందుగా పీడీ ఇందుకూరుపేటలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని గ్రామాల్లో 80 సంవత్సరాలున్న వృద్ధులు కూడా తమకు పని కల్పించాలని ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఏ సమస్య ఉన్నా.. పరిష్కారం చడానికి తమ యంత్రాంగం సిద్ధంగా ఉంటుందని ఉపాధి కూలీలకు హామీ ఇచ్చారు.

బీటీపీ నగర నూతన కమిటీ ఎంపిక

ప్రమాణం చేస్తున్న కమిటీ సభ్యులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని స్పిన్నింగ్ మిల్లు ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం బీటీపీ జనరల్ కౌన్సిల్ సమావేశం చేపట్టారు. అనంతరం నగర నూతన కమిటీని ఎంపిక చేసి వారితో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్, వ్యవస్థాపకులు సూరకపాటి రమణయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పల్లం వేణుగోపాల్, కోశాధికారి ఆదినారాయణ, మాల్యాద్రి, మనోజ్‌కుమార్, భాస్కర్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఉపన్యాసం ఇచ్చి.. బహుమతి సాధించి

బహుమతులు సాధించిన డీఎల్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని డీఎల్ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో శనివారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు 'ప్రతిభాపాటవ పోటీలు' నిర్వహించారు. విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై ఉపన్యాస(స్పీచ్) పోటీలు జరిగాయి. ఎస్కే అఫ్రాన్ ప్రథమ, హేమంత్ క్రిష్ణ ద్వితీయ, ఎ.విష్ణుప్రియ తృతీయ బహుమతులు సాధించారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ రమణయ్య నాయుడు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబు, ఇన్‌ఛార్జి ఎస్కే రహమతున్నీసా, ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు.

40 ఏళ్లు నిండిన వారికి.. ప్రోస్టేట్ గ్రంధి పరీక్షలు అవసరం

మాట్లాడుతున్న డాక్టర్ గోకుల్ నచికేత్

నెల్లూరు (స్టోన్‌హౌస్ పేట), న్యూస్‌టుడే: పురుషుల్లో 40 సంవత్సరాల తర్వాత ప్రోస్టేట్ గ్రంధి క్రమంగా పెద్దదవుతూ, తరచూ మూత్రం రావడం, నిద్రలో ఇబ్బంది తలెత్తడం వంటి లక్షణాలు కనబడతాయని మెడికవర్ హాస్పిటల్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ గోకుల్ నచికేత్ పేర్కొన్నారు. నగరంలోని మెడికవర్ హాస్పిటల్లో 'ప్రోస్టేట్ విస్తరణ(బీపీహెచ్)'పై అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. ఆయన మాట్లాడుతూ..40 ఏళ్లు నిండిన పురుషులు తప్పనిసరిగా బీపీహెచ్ పరీక్ష చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో హాస్పిటల్ సెంటర్ హెడ్ లావణ్య, సూపరింటెండెంట్ డాక్టర్ అభిషేక్ పాల్గొన్నారు.

ఆక్రమించుకో.. అద్దెకిచ్చుకో..!

రోడ్డు మార్జిన్లలో పోటా నేతల దుకాణాల ఏర్పాటు

● నగరంలోని పొదలకూరురోడ్డులో రెండు నెలల క్రితం మార్జిన్లలో ఆక్రమణలు తొలగించి వెడల్పు పనులు చేపట్టారు. యథాప్రకారం ఆక్రమిస్తున్నారు. ఈ మార్గంలోని పైభాగంలో ఆక్రమణలు తొలగిస్తుంటే.. కింది ప్రాంతంలో పాగా వేస్తున్నారు.

● నెల్లూరు నగరపాలకసంస్థలో పని చేసే పలువురు ఉద్యోగులు నగరంలోని కరెంటాఫీసు సెంటర్లో రోడ్డు మార్జిన్లను ఆక్రమించారు. బంకులు, దుకాణాలు ఏర్పాటు చేసి అద్దెకు ఇచ్చేశారు. ఒక్కో దుకాణం నుంచి ప్రతినెలా రూ.5వేల నుంచి రూ.10వేల వరకు అద్దె వసూలు చేసుకుంటున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(పొదలకూరురోడ్డు)

పొదలకూరురోడ్డు వెంట ఆక్రమణలు

నెల్లూరునగరంలో అయిదేళ్ల క్రితం 5 లక్షలు ఉన్న జనాభా.. ప్రస్తుతం దాదాపు 10 లక్షలకు చేరుకుంది. ఇతర రాష్ట్రాల నుంచి కుటుంబాలు తరలివచ్చి వివిధ వ్యాపారాలు చేస్తూ స్థిరపడుతున్నారు. భవన యజమానులు దుకాణాల అద్దెలు భారీగా పెంచేశారు. రూ.లక్షల్లో అడ్వాన్సులు.. రూ.వేలల్లో అద్దెలు వసూలు చేస్తున్నారు. చిన్న కొట్టుకు కూడా రూ.10వేల వరకు అద్దె తీసుకుంటున్నారు. ప్రధాన రహదారుల్లో రూ.30వేల నుంచి రూ.లక్ష వరకు కూడా అద్దెలు నిర్ణయిస్తున్నారు. దీన్ని ఆసరాగా తీసుకుని కొందరు చోటా నాయకులు, కబ్జాదారులు రోడ్ల మార్జిన్ స్థలాలను ఆక్రమించి బంకులు, రేకులతో దుకాణాలు ఏర్పాటు చేసుకుని అద్దెకు ఇస్తున్నారు. ఆక్రమణదారుల్లో నగరపాలకసంస్థ ఉద్యోగులు, సిబ్బంది ఉండటం గమనార్హం. ఒక్కో దుకాణం నుంచి ప్రతినెలా రూ.5వేల నుంచి రూ.10వేల వరకు అద్దె రూపంలో వసూలు చేస్తున్నారు. రోడ్డు మార్జిన్లను ఆక్రమించడంతో పాటు దుకాణాలకు విద్యుత్తు మీటర్లు కూడా బిగిస్తున్నారు.

● ఆక్రమణలపై నగరపాలకసంస్థ కమిషనర్ నందన్ మాట్లాడుతూ రోడ్డు మార్జిన్లు ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే పలు మార్గాల్లో ఆక్రమణలు తొలగించినట్లు వివరించారు.

విస్తరించినా ఉపయోగమేదీ?: పొదలకూరురోడ్డును వెడల్పు చేసి మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేశారు. పనుల ప్రారంభానికి ముందుకు రోడ్డు వెంట ఆక్రమణలు పూర్తిగా తొలగించారు. దుకాణాల ముందు కాలువలు నిర్మించారు. ప్రస్తుతం గదుల యజమానులు వాటిపై స్లాబులు ఏర్పాటు చేసి ముందుకు జరిగారు. కొందరు రోడ్డు వెంబడి బడ్డీబంకులు, తోపుడు బండ్లు ఏర్పాటు చేసి వ్యాపారాలు చేస్తున్నారు. ఫలితంగా ఎదురెదురుగా వాహనాలు వస్తే పక్కకు వెళ్లలేని పరిస్థితి. నగరపాలక సంస్థ అధికారులు స్పందించి ఆక్రమణలు అడ్డుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.

ప్రణాళికతో సాగితేనే ప్రగతి

మాట్లాడుతున్న బీసీ వెల్ఫేర్ అధికారిణి వెంకటలక్ష్మమ్మ

నెల్లూరు(విద్య): ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థి దశ నుంచే ప్రణాళికతో ముందుకు సాగాలని బీసీ వెల్ఫేర్ అధికారిణి వెంకటలక్ష్మమ్మ తెలిపారు. నగరంలోని రావూస్ కళాశాలలో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో బీసీ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై శనివారం అవగాహన కార్యక్రమం చేపట్టారు.



ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేయాలి

మాట్లాడుతున్న అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన అన్ని సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఎస్సీ, ఎస్టీ, బీసీ-సీ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కె.చంద్రశేఖర్ తెలిపారు. నగరంలోని డీసీసీబీ ఆవరణలోని సమావేశ మందిరంలో ఆ సంఘ సమావేశం శనివారం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. మూడంచెల విధానంలో నడుస్తున్న సహకార వ్యవస్థలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు పాలకవర్గాల్లో ఎస్సీ, ఎస్టీలకు తగిన ప్రాతినిధ్యం ఉండడం లేదని తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి కె.రమేష్, కృష్ణా జిల్లా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ ప్రధాన కార్యదర్శి బి.గౌతమ్‌నాయక్, రాష్ట్ర కోఆర్డినేటర్ భూపతి అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ● జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల అసోసియేషన్‌కి నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా సిహెచ్. చెంగయ్య, ప్రధాన కార్యదర్శిగా టి.బాబు, కోశాధికారి జె.వంశీకృష్ణ ఎన్నికయ్యారు.

లంకా దినకర్ రాక 24న

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఇరవై అంశాల కార్యక్రమ అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ జిల్లాకు రానున్నటు కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రకటనలో తెలిపారు. ఈనెల 24న నెల్లూరుకు చేరుకుని.. 25న ఉదయం 10.30 నుంచి ఒంటి గంట వరకు కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న ఆరోగ్య, విద్యా రంగాలకు సంబంధించిన ప్రత్యేక పథకాల అమలు, అమృత్, జలజీవన్ మిషన్, ప్రధానమంత్రి సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహిస్తారన్నారు..

బాలికలకు రక్షణగా పోక్సో చట్టం

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: మహిళలకు అన్యాయం జరిగినా వారికి బాసటగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకొచ్చాయని సఖీ వన్‌స్టాప్ సెంటర్ అడ్మిన్ అధికారి షేక్ షహనాజ్ వివరించారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ పీడీ హేనాసుజన్ ఆదేశాల మేరకు శనివారం నగరంలోని కుక్కలగుంట ప్రాంతంలో అవగాహన సదస్సు నిర్వహించారు. లీగల్ కౌన్సెలర్ ఎన్.ప్రశాంతి తోపాటు మహిళా పోలీసు వరలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ పి.రామకృష్ణ, సచివాలయ అడ్మిన్లు పాల్గొని పలు అంశాలు వివరించారు. పోక్సో చట్టం బాలికలకు రక్షణగా నిలుస్తుందని తెలిపారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.26-2-7, 2వ అంతస్థు, పద్మావతి ప్లాజా, కెనరా బ్యాంక్ ప్రక్కన, ఏ.కె.నగర్, నెల్లూరు(జిల్లా)

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

మేము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తర్వాత NCLT బెంచ్-II చెన్నై తేది.09.11.2022) వారి ఆదేశాలతో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా రూపాంతరం చెందిన తర్వాత (కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది.30.11.2022) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది. కంపెనీస్ యాక్ట్, 2013 క్రింద రిజిష్టర్ కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడినది. రిజిష్టరు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ పట్టికలోని వివరాలు గల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని తేది.19.11.2025 న లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీతల పేరు మరియు చిరునామా : 1. దక్కా జీవన్ కుమార్ తండ్రి : దక్కా రమణయ్య,
డి.నెం.: 26-1-2066, కొండాయపాలెం రోడ్, వనంతోపు, నెల్లూరు, యస్‌పియస్‌ఆర్ నెల్లూరు (జిల్లా).-524004
2. ఈవని శ్రీవాణి, భర్త : దక్కా జీవన్ కుమార్,
డి.నెం.: 26-1-2066, కొండాయపాలెం రోడ్, వనంతోపు, నెల్లూరు, యస్‌పియస్‌ఆర్ నెల్లూరు (జిల్లా).-524004
3. సంద్ర రాజేష్, తండ్రి : సంద్ర సీనయ్య,
డి.నెం.: 26-13-569, ఉప్పుకట్ల వీధి, బీవి నగర్, నెల్లూరు, యస్‌పియస్‌ఆర్ నెల్లూరు (జిల్లా)-524004

డిమాండ్ నోటీసు తేదీ.03.03.2025 ప్రకారం బకాయి మొత్తం: రూ.1,11,90,113/- (అక్షరాల ఒక కోటి పదకొండు లక్షల తొంభై వేల నూట పదమూడు రూపాయలు మాత్రమే) లోన్ ఖాతా నెం: NELL2TF2206230002

స్థిరాస్తి వివరములు: యస్‌పియస్‌ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు సబ్ జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, కొండాయపాలెం గ్రామం, పట్టా నెం.408, సర్వే నెం.405లో ఎ.19.25 సెంట్లు మరియు సర్వే నెం.406లో ఎ.21.25 సెంట్లు మొత్తం ఎ.40.50 సెంట్లులోని అనంతోపు ఏరియాలో ప్లాట్ నెం.54 గా గల 65 అంకణములు మరియు 32 చదరపు అడుగులు లేదా 523.555 చదరపు గజాలు లేదా 438.129 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం, అందలి డి.నెం.26/1/1739, అసెస్‌మెంట్ నెం.1031067515 తో గల ఇల్లు అన్ని తలుపులు, తలుపు ఫ్రేములు, కిటికీలు, స్థలముపై ఉన్నవి, షీట్ రూఫ్డ్ రూఫ్‌టాప్, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెం.3311309211713 మరియు 3311309211712తో అన్ని సెక్యూరిటీ డిపాజిట్స్, వైరింగ్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, లెట్రిన్, బాత్రూమ్, అన్ని వస్తువులతో, అన్ని యాజిమెంటరీ హక్కులతో కలదు. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.58 మన్నెపల్లి విజయలక్ష్మి గారి ఇల్లు, పడమర : రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.55 స్థలము, దక్షిణం: ప్లాట్ నెం.53 మన్నెపల్లి హుస్సేన్ ఇల్లు మరియు ఇతరుల స్థలం.

పైన పేర్కొన్న షెడ్యూల్ ఆస్తులన్నీ ఈవని శ్రీవాణి, భర్త : దక్కా జీవన్ కుమార్ గారి పేరున కలవు.

సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా హెచ్చరిక చేయునది ఏమనగా ఇందులో పైన తెలిపిన స్థిరాస్తిపై SFL యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీనతను కలిగియున్నారు మరియు ఈ నోటీసు అందిన తర్వాత ఋణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి SFL యొక్క ముందస్తు లిఖిత పూర్వక అనుమతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డు ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానూ బదిలీ చేయరాదు, లావాదేవి జరపరాదు / అన్యాకాంతం చేయరాదు.

ప్రదేశం: నెల్లూరు, తేది: 19.11.2025 సం/-అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: నగరంలోని చిన్నబజారులో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. ప్రధాన వీధి కావడంతో నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. వాటితో ఆందోళన చెందుతున్నారు. – ఖాలిద్, స్థానికులు

సమాధానం: కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, నగరపాలక సంస్థ వెటర్నరీ అధికారి

? మూలాపేట రామయ్యబడి పక్కవీధిలో కాలువ పూడికతో నిండిపోయింది. మురుగు నీరు నిలిచి దుర్వాసన వస్తోంది. – శాంతి

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం. – డాక్టర్ కనకాద్రి, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి

? మనుమసిద్ధినగర్ ప్రాంతం చంద్రారెడ్డి పార్కు సమీపంలో పీఆర్‌కే/సి7 స్తంభానికి వీధి దీపం వెలగడం లేదు.– పద్మ, స్థానికురాలు

✓ దీపం ఏర్పాటు చేయిస్తాం.
– ముజాహిద్దీన్, డీఈ, నగరపాలక సంస్థ
–న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ, నవాబుపేట)

ఆక్రమణల తొలగింపు

నెల్లూరు నగరపాలక సంస్థ అధికారులు ఆక్రమణలపై దృష్టి సారించారు. శనివారం కమిషనర్ వైవో నందన్ ఆదేశాల మేరకు కొత్తూరు హెచ్‌ఆర్ కల్యాణ మండపం నుంచి తెలుగుగంగ కార్యాలయం వరకు ఉన్న రోడ్డు ఆక్రమణలను తొలగించారు. గతంలో మార్కింగ్ చేసిన వరకు పొక్లెయిన్‌తో పూర్తిస్థాయిలో తీసివేశారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

రహదారిలో నడిచేదెట్టా..?

నగరంలోని అయ్యప్పగుడి నుంచి ఉడ్ కాంప్లెక్స్‌కు వెళ్లే దారి చిన్నపాటి వర్షానికి రొచ్చుగా మారింది. దారిలో పాదచారులు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(వేదాయపాలెం)

ప్రమాదకరంగా కాలువ

నెల్లూరులోని వైఎస్సార్‌నగర్‌లో ప్రధాన రహదారి పక్కనే కాలువ ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు యంత్రాల సహాయంతో కాలువను తవ్వి వదిలేశారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. చిన్నారులు, వృద్ధులు అందులో పడిపోయే ప్రమాదం ఉంది.
– న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

కళారంగానికి బడ్జెట్ కేటాయించాలని వినతి

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: రానున్న రాష్ట్ర బడ్జెట్‌లో కళారంగానికి రూ.1000 కోట్లు కేటాయించి కళాకారులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పెంచలయ్య కోరారు. శనివారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో జిల్లా ప్రజానాట్యమండలి మహాసభలు జరిగాయి. అనంతరం జిల్లా కమిటీని ఎంపిక చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు చంద్రనాయక్, జిల్లా అధ్యక్షుడు విజయకుమార్, కార్యదర్శి శీనయ్య, కోశాధికారి షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

నెల్లూరు (నేర విభాగం): నగరంలోని జెండావీధి పీఎస్‌ఎం స్కూలు ప్రాంతాల్లో చిన్నబజారు పోలీసులు అయిదు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి.. కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు. స్థానిక ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వరరావు మాట్లాడుతూ నేర నియంత్రణ, కేసుల ఛేదనలో ఉపయోగపడతాయన్నారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.9-333, పెంట్యాల ప్లాజా, బ్యాంక్ ఆఫ్ ఇండియా పైన, గీతా మందిరం ఎదురుగా, అద్దంకి, ప్రకాశం జిల్లా - 523201.

లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన

మేము, మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడినది, ఇది శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనం చేయబడి, ఎన్.సి.ఎల్.టి బెంచ్-II చెన్నై వారి ది. 09.11.2022 నాటి ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది. ఆ తర్వాత (ది. 30.11.2022 నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు మార్చుకోవడానికి ఆమోదం పొందినది), కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ చేయబడిన సంస్థ. అంతేకాకుండా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపారం చేయడానికి రిజిస్టర్ చేయబడింది. రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032 నందు కలదు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 19 నవంబర్ 2025న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారుల యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. షేక్ జరీనా బేగం, భర్త: కరీం, డి.నెం: 20-3-257, మన్సూర్ నగర్, లాల్ దర్గా దగ్గర, నెల్లూరు, నెల్లూరు జిల్లా, పిన్‌కోడ్-524001. 2. షేక్ కరీం, తండ్రి: షేక్ మహబూబ్ అలీ, ధూమ్ రెడిమేడ్ షోరూమ్, టౌన్ హాల్ ఎదురుగా, నెల్లూరు, నెల్లూరు జిల్లా, పిన్‌కోడ్-524001. 3. షేక్ రియాజ్, తండ్రి: నన్నే సాహెబ్, డి.నెం: 1-203, పూల సుబ్బయ్య కాలనీ, మార్కాపూర్ (పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523316.	ఋణ ఖాతా నెం. ADDAKTF2211290006 ద్వారా రూ. 24,37,299/- (అక్షరాలా ఇరవై నాలుగు లక్షల ముప్పై ఏడు వేల రెండు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది: 27-06-2025

ఆస్తి వివరములు

ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, మార్కాపురం సబ్-జిల్లా, మార్కాపురం మున్సిపాలిటీ [illegible]

తేది: 19.11.2025 అధీకృత అధికారి
ప్రదేశం: మార్కాపూర్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఘనంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి జన్మదిన వేడుకలు

తెదేపా జిల్లా కార్యాలయంలో కేకు కోస్తున్న పార్టీ నాయకులు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరులోని తెదేపా జిల్లా కార్యాలయంలో శనివారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. పార్టీ నాయకులు కేకు కోసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, నాయకులు పనబాక భూలక్ష్మి, రమణారెడ్డి, శ్రీదేవి, పోలిశెట్టి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు. ● నెల్లూరులోని వీపీఆర్ నివాసం వద్ద కోవూరు జనసేన నాయకులు హరిరెడ్డి, డేవిడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు జరిగాయి. కేకు కోశారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీ ఉపాధ్యాయులకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(విద్య) : జిల్లాలోని కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న పలు ఉపాధ్యాయ పోస్టులకు గెస్ట్ ఫ్యాకల్టీలు, హెడ్‌కుక్, అసిస్టెంట్ కుక్, చౌకిదార్ తదితర పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సమగ్రశిక్షా అభియాన్ ప్రాజెక్టు ఏపీసీ డాక్టర్ డి.వెంకటసుబ్బయ్య ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 25వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని.. వివరాలకు నగరంలోని ఎస్‌ఎస్‌ఏ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నెల్లూరు(నగరపాలకసంస్థ): భవన యజమానుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం బీపీఎస్, ఎల్ఆర్ఎస్ పథకాల మార్గదర్శకాలు విడుదల చేసిందని మంత్రి నారాయణ తెలిపారు. శనివారం నగరపాలకసంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాల గోడప్రతులను ఆవిష్కరించారు.

నూతన భవనాల అనుమతుల తనిఖీ

నెల్లూరు(టౌన్): నెల్లూరు నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ శనివారం 28వ డివిజన్ పోస్టల్‌కాలనీ పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. స్థానికంగా నిర్మిస్తున్న నూతన భవనాల అనుమతులను తనిఖీ చేశారు. ఆరోగ్యాధికారి డాక్టర్ కనకాద్రి పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

నెల్లూరు(విద్య): కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్‌ను అమల్లోకి తెస్తూ ఉత్తర్వులు ఇవ్వడాన్ని సీఐటీయూ వ్యతిరేకిస్తోందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల శ్రీనివాసులు అన్నారు. శనివారం నగరంలోని గాంధీబొమ్మ సెంటర్‌లో నిరసన చేపట్టి లేబర్ కోడ్స్ ప్రతులను దహనం చేశారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నెల్లూరు(మార్కెట్ సెంటర్): హరనాథపురం కేవీఆర్ డొంకలో రూ.14.25లక్షలతో నిర్మించనున్న రోడ్డు, కాలువ పనులకు శనివారం తెదేపా నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.

డివైడరును ఢీకొన్న కారు

నెల్లూరు(నేర విభాగం): ముత్తుకూరు నుంచి నెల్లూరు వస్తున్న కారు ధనలక్ష్మీపురం వద్ద డివైడరును ఢీకొంది. ప్రమాదంలో కారు ముందు భాగం దెబ్బతింది.

ఆర్థిక వ్యవహారంలో వ్యక్తిపై దాడి

నెల్లూరు(నేర విభాగం): నగరంలోని బాలాజీనగర్‌కు చెందిన సి.మహేష్ బాబు అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ నడుపుతూ ఉద్యోగాలు ఇప్పిస్తుంటారు. కొడవలూరుకు చెందిన వికీష్ నెల్లూరు కార్పొరేషన్‌లో సూపర్‌వైజరు ఉద్యోగం కావాలని కోరడంతో రూ.2లక్షలు ఖర్చవుతుందని చెప్పాడు. నగదు మహేష్ బాబుకు ఇవ్వగా, అతను నాగరాజు అనే వ్యక్తికి అందజేశారు. వికీష్ నుంచి నాగరాజు మరో రూ.లక్ష తీసుకున్నాడు. ఈ విషయంపై వికీష్ బాలాజీనగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో మహేష్ బాబు రూ.2 లక్షలు తిరిగి ఇచ్చాడు. మిగిలిన రూ.లక్షను నాగరాజు ఇవ్వాల్సి ఉంది. వికీష్.. తన స్నేహితులైన వంశీ, మోహన్‌లతో కలిసి శనివారం ఉదయం మహేష్ బాబును ఆటోలో బలవంతంగా ఎక్కించుకుని రూ.లక్ష ఇవ్వాలంటూ బెదిరించారు. బాధితుడు గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు
శ్రీ సత్యసాయి
ఆదివారం నవంబరు 23, 2025

సంగీత విభావరి నిర్వహిస్తున్న విద్యార్థులు

సాయి చూపిన మార్గంలో..

పుట్టపర్తి: సాయికుల్వంత్ మందిరంలో సత్యసాయి విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం పురస్కరించుకుని విద్యార్థులు బ్యాండు మేళాలు, మంగళ వాయిద్యాల నడుమ సంగీత కచేరీ నిర్వహించారు. భక్తిగీతాలను శ్రావ్యంగా ఆలపించారు.



కాంతులీనుతున్న ప్రశాంతి నిలయం

ఆధ్యాత్మికం.. ఆపన్న హస్తం

➡ విశ్వ ప్రేమమూర్తిగా సత్యసాయి ➡ నేడు శత వసంతోత్సవం

ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, పుట్టపర్తి: ఆధ్యాత్మిక బోధనలతో ప్రజలకు ముక్తిమార్గం చూపడమే కాకుండా ఆర్తులకు, దీనులకు సత్యసాయి బాబా అండగా నిలిచారు. మానవసేవే మాధవసేవ అంటూ చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశాయి. కుల, మతాలకు అతీతంగా విశ్వ ప్రేమను ప్రబోధించారు. దేశ ప్రధాని, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, సినీ ప్రముఖులు, క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలు ఆయన భక్తులుగా మారిపోయారు. సుమారు 114 దేశాలకు చెందిన భక్తులు సాయి ప్రేమకు పాత్రులయ్యారు. బాబా భౌతికంగా లేకపోయినా ఇప్పటికీ వేలాది మంది దేశ, విదేశాల నుంచి పుట్టపర్తికి వస్తున్నారంటే వారి జీవితాల్లో ఎంతటి ప్రభావం చూపారో అర్థం చేసుకోవచ్చు. అందుకే విశ్వ ప్రేమమూర్తి సత్యసాయి శత జయంతి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి.

మందిరం ప్రధానవీధిలో భక్తజనం

వేడుకలకు సర్వం సిద్ధం

సత్యసాయి శత జయంతి ఉత్సవాలకు పుట్టపర్తి సిద్ధమైంది. ఆదివారం జరగబోయే వేడుకల నేపథ్యంలో పురవీధుల్ని సుందరంగా తీర్చిదిద్దారు. ప్రశాంతి నిలయం, చిత్రావతి ఒడ్డు విద్యుత్తు దీపకాంతులతో కళకళలాడుతోంది. శనివారం రాత్రి నదిలో ఏర్పాటు చేసిన లేజర్‌షోలో సత్యసాయి ప్రస్థానం, ట్రస్టు సేవలపై ప్రదర్శన ఇచ్చారు.

● ఆదివారం ఉదయం 9 గంటలకు మందిరం నుంచి స్వర్ణరథంపై సత్యసాయి ప్రతిమను ఊరేగింపుగా హిల్‌వ్యూ స్టేడియం వరకు తీసుకెళ్తారు. 9.45 గంటలకు వేడుకలు మొదలు కానున్నాయి. 11 గంటలకు మంగళహారతితో కార్యక్రమాన్ని ముగిస్తారు.

దీనజనోద్ధరణ..

కరవు ప్రాంతం ఉమ్మడి అనంత జిల్లాలో దారిద్ర్యంతో బతుకు వెళ్లదీస్తున్న అభాగ్యులెందరినో ఆదుకున్నారు. అనాథ పిల్లలకు ఆశ్రయం కల్పించారు. ఇందుకుగాను పుట్టపర్తిలో దీనజనోద్ధరణ పథకాన్ని ప్రారంభించారు. వసతిగృహంతో పాటు పాఠశాల నిర్మించారు. ఒక్కో విద్యార్థి పేరుతో రూ.లక్ష డిపాజిట్ చేసి వారి జీవితానికి భరోసా కల్పించారు. పేదలకు ఉచిత వైద్యంతోపాటు.. ఇక్కడి ప్రజల దాహార్తి తీర్చేందుకు తాగునీటి పథకాన్ని అందుబాటులోకి తెచ్చారు.

'సత్య'మార్గం

జీవితంలో ఎంతటి కష్టమొచ్చినా సత్యాన్ని వీడవద్దని బాబా బోధించేవారు. సత్యానికి ఉన్న శక్తిని తన ప్రసంగాల్లో తరచూ పేర్కొనేవారు. తన జీవితంలో జరిగిన ఘటనలను ఉదాహరణగా చెప్పేవారు. నిజం చెప్పినప్పుడు కొన్ని సమస్యలు వచ్చినా.. అంతిమ ఫలితం ఆనందాన్నిస్తుందని పేర్కొన్నారు. శ్రీసత్యసాయి విద్యాలయాల్లో క్రమశిక్షణతో పాటు సత్యనిష్ఠను ఇప్పటికీ బోధిస్తున్నారు.

రానున్న ఐదు రోజుల్లో తేలికపాటి వర్షాలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందని రేకులకుంట వాతావరణ కేంద్రం శాస్త్రవేత్తలు విజయ్‌శంకర్‌బాబు, నారాయణస్వామి తెలిపారు. పంటల నూర్పిడి పనులు చేపట్టిన రైతులు వర్షాలకు ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ ఐదు రోజులూ జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు 30.9 నుంచి 32.1 డిగ్రీలు, రాత్రివేళల్లో 19.5 నుంచి 23.1 డిగ్రీలుగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు. తూర్పు దిశగా గాలులు గంటకు 15 కిలోమీటర్ల వేగంతో వీస్తాయన్నారు. ఉదయం పూట గాలిలో తేమ 90, మధ్యాహ్నం 70 శాతంగా ఉంటుందని శాస్త్రవేత్తలు వివరించారు.

ఉద్యాన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పిస్తాం: సీఎం

ఈనాడు, అనంతపురం: ఉమ్మడి జిల్లాలో పండే పండ్లకు రుచి ఎక్కువగా ఉంటుందని.. ఇక్కడి ఉత్పత్తులను దేశ, విదేశాలకు ఎగుమతి చేసేలా మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జయంతి వేడుకల్లో భాగంగా శనివారం ఉదయం పుట్టపర్తి చేరుకున్న ఆయన ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. పర్యాటక మంత్రి కందుల దుర్గేష్‌తోపాటు ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, కందికుంట వెంకటప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, ఎంఎస్ రాజుతో సీఎం ప్రత్యేకంగా గంటపాటు జిల్లా అభివృద్ధిపై చర్చించారు. అనంతను ఉత్పత్తి హబ్‌గా తయారుచేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు సీఎం తెలిపారు. హంద్రీనీవా కాలువ పనులతో రైతుల్లో ఆశలు చిగురించాయన్నారు. మడకశిర బ్రాంచి కెనాల్, భైరవానితిప్ప, పేరూరు పథకాలను పూర్తి చేస్తామని ప్రజాప్రతినిధులకు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

● ప్రపంచంలోనే పెద్దదైన తిమ్మమ్మ మర్రిమాను ఇతర దేశాల్లో ఉంటే బాగా అభివృద్ధి చేసేవారని.. అది మనం చేయలేకపోతున్నాం. మర్రిమానును సందర్శించి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మంత్రి దుర్గేష్‌ను ఆదేశించారు.

(c) eenadu

సెరికల్చర్ ఏడీకి వినతిపత్రం అందిస్తున్న పట్టు రైతుల సంఘం నాయకులు

పట్టు రైతులను ఆదుకోవాలని వినతి

హిందూపురం, న్యూస్‌టుడే: బైవోల్టిన్ పట్టు రైతులకు 2019 నుంచి బకాయి ఉన్న ప్రోత్సాహ మొత్తాన్ని వెంటనే అందించి రైతులను ఆదుకోవాలని పట్టు రైతుల సంఘం నాయకులు శనివారం స్థానిక పట్టుపరిశ్రమ శాఖ సహాయ సంచాలకులు రామ్‌నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పట్టు రైతు సంఘం అధ్యక్షుడు సోమ్‌కుమార్, జిల్లా కార్యదర్శి సిద్దారెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు హరి, శ్రీనివాసులు, రంగనాథ్, రామ కృష్ణారెడ్డి తదితరులు మాట్లాడుతూ దాదాపు ఏడేళ్ల నుంచి రైతులకు బైవోల్టిన్ గూళ్లపై అందించే ప్రోత్సాహ మొత్తాన్ని అందించకుండా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతున్నట్లు ఏడీ సంఘం నాయకులకు వివరించారు.

సత్యసాయి సేవామార్గం.. అనాథలకు అభయం

16 ఏళ్లుగా ప్రేమసదన్ నిర్వహణ

హిందూపురం అర్బన్, గ్రామీణం, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు లేని వారికి, అనాథ పిల్లలకు విద్య నేర్పాలి, ఆశ్రయం కల్పించాలనే ఉద్దేశంతో పుట్టపర్తిలో శ్రీసత్యసాయి దీనజనోద్ధరణ పథకం ప్రవేశ పెట్టారు. హిందూపురం పట్టణంలోని లేపాక్షి రోడ్డులో ప్రముఖ వ్యాపారవేత్త బళ్ల శ్రీనివాసులు కుటుంబ సభ్యులు నూతనంగా నిర్మించిన భవన్‌లో కులమతాలకు అతీతంగా సత్యసాయి ప్రేమసదన్ 2009లో ప్రారంభించారు. స్థానికులతో పాటు సుదూర ప్రాంతాలకు చెందిన 29మంది ఆశ్రయం పొందుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఇక్కడ మాత్రమే ఉండడం ప్రత్యేకం. ప్రతి రోజు యోగా, వేదపారాయణం, కరాటే, శాస్త్రీయ నృత్యం, కీబోర్డు సంగీతం తదితర వాటిల్లో శిక్షణ ఇస్తున్నారు. సంస్కృతి సంప్రదాయాలు, సనాతనధర్మం పట్ల చిన్నారులకు వివరిస్తూ సమాజంలో ఏవిధంగా నడుచుకోవాలో, ఎదుటి వారి పట్ల ఏవిధంగా మాట్లాడాలో నేర్పుతున్నారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన పిల్లలకు బహుమతులు అందజేసి చదువు పట్ల ప్రేరణ కలిగిస్తున్నారు. ప్రతి నిత్యం ఉదయం అల్పాహారం, రెండు పూటల భోజనంతో పాటు కాఫీ ఇస్తున్నారు.

ప్రేమసదన్ మందిరంలో ఆశ్రయం పొందుతున్న విద్యార్థులు

ఉద్యోగం వచ్చాక నేనూ సాయం చేస్తా

నాది పెనుకొండ మండలం మరవపల్లి గ్రామం. చిన్నప్పుడే తల్లిదండ్రులు చనిపోయారు. హిందూపురం అనాథలకు ఆశ్రయం ఇస్తున్నారని మా గ్రామంలో సాయి భజన మండలి వారు తెలుసుకుని నన్ను 2010లో ఇక్కడ వదిలారు. నిర్వాహకులు చెప్పిన విషయాలను అర్థం చేసుకుని క్రమం తప్పకుండా పాటిస్తూ పదోతరగతి, ఇంటర్‌లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాను. ప్రస్తుతం ఫిజియోథెరపీ కోర్సు చదువుతున్నాను. భవిష్యత్తులో నాకు ఉద్యోగం వస్తే నాలాంటి అనాథలకు సాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటా. - సాయి ఓబులేసు

చాలా సంతోషంగా ఉంది

నాది గోరంట్ల మండలం పుట్టగూర్లపల్లి గ్రామం. కుటుంబంలో ఇబ్బందులు ఉన్నందున 2010లో ప్రేమసదన్‌లో మా అవ్వాతాతలు నన్ను చేర్పించారు. సంస్కృతి, సంప్రదాయాలు పద్ధతులు నేర్చుకున్నాను. పదోతరగతి ఉత్తీర్ణత సాధించాను. స్థానిక ఎస్‌బీటీ కళాశాలలో డిగ్రీ చదువుతున్నాను. మాలాంటి వారికి ఆశ్రయం ఇస్తున్న సత్యసాయి సిబ్బందికి ఎప్పుడూ రుణపడి ఉంటాను. - గణేశ్‌కుమార్

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...
జంగమ అవివాహితులకు సువర్ణావకాశం
నేడు జంగమ అవివాహిత వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్
తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', జంగమ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, నవంబరు 23న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.
మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.
వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ప్లేస్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

ఉపాధికి వెళుతూ నేపాల్ కార్మికుడి మృతి

గోబిలాల్‌బహార్

పెనుకొండ, న్యూస్‌టుడే: పొట్టకూటి కోసం దేశం విడిచి కేరళకు వెళ్తున్న ఓ కార్మికుడు మార్గమధ్యలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో మృతి చెందిన ఘటన శుక్రవారం అర్ధరాత్రి పెనుకొండలో చోటుచేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల మేరకు.. నేపాల్‌కు చెందిన గోబిలాల్‌బహార్(57) అనే కార్మికుడు బస్సులో బెంగళూరుకు వెళుతున్నాడు. బస్సు పెనుకొండ శివారులోని ఈశ్వర్‌రబ్బర్ పరిశ్రమ సమీపంలోకి రాగానే మరమ్మతుకు గురైంది. బస్సు దిగిన బాధితుడు రోడ్డు మీదకు రాగానే గుర్తుతెలియని వాహనం ఢీకొంది. తీవ్రంగా గాయపడిన బాధితుడిని పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. శవపరీక్షల కోసం మృతదేహాన్ని పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలలోమార్చురికీ తరలించారు. మృతదేహాన్నిస్వగ్రామానికి తీసుకెళ్లేంత ఆర్థిక స్తోమత లేకపోవడంతో స్థానికంగానే అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మృతుడికి భార్య అయితాబొహరా, ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు సంతానం. మృతుడి సోదరుడు మోహన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతంతో ఒకరి దుర్మరణం

పరిగి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండల పరిధిలోని పెద్దరెడ్డిపల్లిలోని మద్యం దుకాణంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన విద్యుత్తు ప్రమాదంలో అందులో పనిచేస్తున్న మేనేజర్ నితిన్(38) దుర్మరణం చెందారు. పరిగి పోలీస్‌స్టేషన్ ఏఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలిలా.. పెద్దరెడ్డిపల్లిలోని ఏపీఎస్ మద్యం దుకాణంలో మేనేజర్‌గా పనిచేస్తున్న కర్ణాటక రాష్ట్రం పావగడ తాలూకా పలవల్లికి చెందిన నితిన్ రాత్రి అక్కడే నిద్రించారు. అర్ధరాత్రి షార్ట్‌సర్క్యూట్ అయ్యింది. దుకాణం ఐరన్‌తో కూడిన కంటైనర్ కావడంతో అతను అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదంలో రూ.13లక్షల విలువ చేసే మద్యం కాలిబూడిదైందని ఏఎస్సై తెలిపారు. మృతుడి భార్య సౌందర్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

రైలు కిందపడి వృద్ధుడి..

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే : రైలు కిందపడి గుర్తు తెలియని వృద్ధుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన చెన్నేకొత్తపల్లి మండల కేంద్రం సమీపంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు 65 నుంచి 70 సంవత్సరాల వయసు ఉన్న వృద్ధుడు రైలు కింద పడి మృతి చెందాడన్నారు. మృతుడు నీలం రంగు నిక్కర్, ఆకుపచ్చ బనియన్, తెల్లచొక్కా ధరించి ఉన్నాడన్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన రైల్వే పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ధర్మవరం బాలికల క్రికెట్ జట్టు ఘన విజయం

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్డీటీ క్రీడా మైదానంలో బాలికల రూరల్ క్రికెట్ లీగ్ (ఆర్‌సీఎల్) ప్రారంభమైంది. శనివారం జరిగిన మొదటి మ్యాచ్‌లో ధర్మవరం, బత్తలపల్లి జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన బత్తలపల్లి జట్టు 16.2 ఓవర్లలో 41 పరుగులకే కుప్పకూలింది. ధర్మవరం జట్టులోని సాయిజ్యోతి, తనూజ ఐదు వికెట్లతో ప్రత్యర్థి జట్టు బ్యాటర్లను చిత్తు చేశారు. అనంతరం ఛేజింగ్‌కు దిగిన ధర్మవరం బాలికల జట్టు 4.2 ఓవర్లలోనే ఒక వికెట్ నష్టానికి 42 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. ఆర్డీటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు ఎస్టీఎల్ కుమార్, కోచ్‌లు పృథ్వీ, రాజశేఖర్, పీఈటీ నాగరాజు తదితరులు హాజరయ్యారు.

చెరో ఐదు వికెట్లతో రాణించిన తనూజ, సాయిజ్యోతి

చిత్రకళలకు పూర్వవైభవం తీసుకొస్తాం

లేపాక్షి, న్యూస్‌టుడే: లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్ర స్వామి ఆలయంలోని పురాతన చిత్రకళలకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో పూర్వ వైభవం తీసుకొస్తామని ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్ తెలిపారు. శనివారం ఆలయ ఆలయం పైకప్పునకు 500 సంవత్సరాల క్రితం ఆకు రసాలతో వేసిన రంగులను పరిశీలించారు. నాటి కాలానికి తగినట్లుగా రంగులు అద్దేలా పురావస్తుశాఖాధికారులతో కలిసి నివేదిక తయారు చేస్తామని తెలిపారు.

పైకప్పుపై నాటి రంగులను పరిశీలిస్తున్న ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్, అర్చకులు

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కొత్తచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో పాడిపశువుల గర్భకోశ వ్యాధుల నివారణకు శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణాధికారి వెంకటేశులు, ఏడీ మల్లేష్ పాటిల్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రీయ గోకుల్ మిషన్ సహకారంతో పెయ్యదూడలు పుట్టే వీర్యాన్ని ఉచితంగా అందిస్తుందన్నారు. గర్భకోశ వ్యాధుల నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమతుల్య ఆహారం, పచ్చిమేత, సమీకృత దాణా అవసరాన్ని వివరించారు. శిబిరంలో 48 పశువులను పరీక్షించి రూ.20 వేల విలువైన మందులను పాడి పోషకులకు అందించారు. దూడలకు నట్టల నివారణ మందులను అందించారు. కార్యక్రమంలో ఎల్ఎస్ఏ జాఫర్‌వలి, ఏహెచ్‌ఏలు జానకీరామ్, శృతి, శ్రీనివాసులు, సృజన, పవన్, నాగేంద్ర, ల్యాబ్‌టెక్నీషియన్ నసీమా బేగం తదితరులు పాల్గొన్నారు.

EENADU e Classifieds

AUTO
VEHICLES FOR SALE
FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.
2022 September Model 12 Nos Bolero Neos, 01 No. Scorpi, 02 Nos Tata Electric Cars for Sale M: 92931 07575, 7386109141.

BUSINESS SERVICES
BUSINESS OFFER
IndiaStudent.Com AI-EdTech Pvt Ltd. Franchise Offer: @5L/Dist & Investors/ Partners Welcome, Grow with Us: 9908981464
పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్ ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

BUILDING CONSTRUCTION
TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

PEOPLE CARE
OLD AGE HOME
బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE
కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ళ స్థలాలు, వెంచర్లు, పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్. కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.
ముదిగుబ్బ మం|| రాళ్ళ అనంతపురంలో హైవేకు ఆనుకొని ఉన్న 75 సెంట్ల స్థలం, ATP టౌన్ అనంతటౌన్ షిప్ నందు కల డబుల్ బెడ్‌రూమ్ఇల్లు, ఈనాడు ఆఫీసు దగ్గరకల 4 సెంట్ల స్థలము వెంటనే అమ్మబడును. Cont: 9912733883.

HOUSE FOR SALE
Independent House For Sale At (2.5 Cents ₹55 Lakhs Fixed) Venugopala Nagar, Near Vidyanikethan School In Anantapur Town ✆9989624557.
ఇల్లు అమ్మబడును సర్వేనెం. 212/2, డోర్ నెంబర్: 3-444, స్టార్‌స్టీల్స్ ప్రక్కన, సోమనాథ్‌నగర్, తపోవనం సర్కిల్ ATPలో పడమర ఫేస్ 5 సెంట్లలో గల ఇల్లు సెల్: 9441228059
KLD రోడ్డుకు Ahuda, RERA అనుమతి కలిగి, అన్ని సౌకర్యాల Venture నందు Double, Duplex హౌస్‌లు 90% లోన్‌తో కలవు. ✆ 9866011539, 9963484888.

PLOT FOR SALE
అనంతపురం టౌన్, సూర్యనగర్ నందు LNS గార్మెంట్స్ వెనుక LP No: 149/90, ప్లాట్‌నంబర్ 10 తూర్పు ఫేస్ 2.92 సెంట్లు (15x85) ప్లాట్ అమ్మబడును. సెల్: 9440285259
ఏటీపీ To చెన్నైరోడ్, అనంతలక్ష్మీ ఇంజనీరింగ్ కాలేజీ ఎదురుగా ఇటుకలపల్లి దగ్గర కమర్షియల్‌కు అనుకూలంగా ఉన్న 12 సెంట్లు ప్రైవేట్ అమ్మబడును. (డైరెక్ట్) సెల్: 9440285259.
ATP బైపాస్-హార్మోన్ సిటీ ఆనుకొని రెసిడెన్సియల్ ప్లాట్లు & సాక్షిప్రెస్ బ్యాక్‌సైడ్ రోడ్డుకి, కమర్షియల్‌సైట్ 21 సెంట్లు అమ్మబడును. వాట్సాప్‌కాల్ మాత్రమే. +91 6300772262.
ATP-కదిరి రోడ్‌కి విన్సెంట్‌డిపాల్ స్కూల్ ఎదురుగా రోడ్ నుంచి 3వ బిట్ AHUDA అప్రూవ్డ్ ఉ: 40 అ||ల రోడ్, ద: 30 అ||లరోడ్‌కార్నర్ 10 సెంట్లప్లాట్లు అమ్మబడును. ✆ 9581196786.

CONSULTANCY
ప్రముఖ కార్పోరేట్ స్కూల్ కొరకు అనంతపురము పట్టణము నందు గుత్తి, బళ్ళారి, కళ్యాణదుర్గం రోడ్ మరియు శ్రీనగర్ కాలనీ ప్రాంతములో స్కూల్ బిల్డింగ్ కట్టించగలవారు సంప్రదించండి. 9000088631, 9492740139.

JOBS
Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.
రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+మంచి జీతం 82475 00574, 92814 52838
రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122
విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95736 91122.
TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)
కావలెను: మా సంస్థ యందు పని చేయుటకు 150 మంది (10th to డిగ్రీ) యువకులు అర్జెంటుగా కావలెను. జీతం రూ.18 వేలు సంప్రదించండి. 8500242049.
తెలుగు మ్యారేజ్ బ్యూరో అనంతపూర్ బ్రాంచి నందు పనిచేయుటకు డిగ్రీ చదివి కంప్యూటర్ పరిజ్ఞానం గల మహిళ అభ్యర్థులు కావలెను. సంప్ర: Cell: 9885141567, 9885141199.
హాస్టల్ ఫుడ్ మేనేజర్ కావలెను. అనంతపురంలోని ఒక ప్రముఖ కళాశాలలో హాస్టల్స్ కోసం ఫుడ్ క్వాలిటీ వంటశాల హైజిన్ రోజువారి భోజన తయారీ మరియు సరఫరా పర్యవేక్షణ కోసం అనుభవం ఉన్న హాస్టల్‌ఫుడ్ మేనేజర్ కావాలి. హోటల్ మేనేజ్‌మెంట్ చేసినవారు లేదా ఫుడ్‌సూపర్ వైజింగ్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. వసతి కల్పించబడును. సంప్ర: 9133399861.
ఫామ్‌మేనేజర్ కావలెను. అనంతపురం రుద్రంపేట సమీపంలో ఉన్న మా గొర్రెల ఫామ్ కోసం గొర్రెల సంరక్షణ వాటి ఆహార నిర్వహణ డీ-వార్మింగ్/ వ్యాక్సినేషన్ మొదలైన వాటిపై మంచి అనుభవం కలిగి ఉన్నవారు కావలెను. వసతి కల్పించబడును. ఆసక్తిగలవారు సంప్ర: 9133399861
అనంతపురం టౌన్‌లోని ఆఫీస్ నందు పనిచేయడానికి ఆసక్తికల్గిన మహిళలు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. జీతం 15K to 25K 7981086239
అనంతపురం టౌన్లో పనిచేయడానికి ఇడ్లీ-వడ, పూరి, దోసెలు రుచికరముగా చేయడంలో అనుభవం కలిగిన వంటమాస్టర్స్ కావలెను. ✆ 83097 18300.
టీ మాస్టర్ కావలెను: మనం తాటిబెల్లం కాఫీ కేఫ్, తపోవనం, ATPలో పనిచేయుటకు. డ్యూటీ 5.30 AM - 2 PM జీతం: 15,000 సెల్: 8886868095.
ప్రముఖ కంపెనీ నందు మార్కెటింగ్ మేనేజర్స్‌గా (జిల్లా హెడ్ క్వాటర్స్‌లో) పనిచేయుటకు 10-15Yrs అనుభవం కలిగిన వారు కావలెను. ✆ 98491 22077.
ప్రముఖ ఫ్యాక్టరీలో పనిచేయుటకు 4సం|| అనుభవం కల్గిన సేల్స్ రెప్రజెంటేటివ్స్ కావలెను.అర్హత ఎనీ డిగ్రీ&ఇంగ్లీష్ కంప్యూటర్ పరిజ్ఞానం ✆ 63024 32657.
తిరుపతిలోని ప్రముఖ హోంస్టే నందు పనిచేయుటకు డ్రైవర్, సూపర్‌వైజర్ కావలెను. Sal: 15000. భోజన వసతి సౌకర్యం కలదు. ✆ 96763 16441.
అనంతపురం నగరంలో ప్రముఖ విద్యా సంస్థ నందు పనిచేయుటకు ఆఫీస్‌బాయ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 9849397279, 08554 241007.
హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220
EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.
Airtel Wifi ATPలో Work చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం 16.5k + ఇతరం. ✆ 9000029003, 9966623131 ఉమామహేశ్వర రెడ్డి.
ఆఫీస్‌బాయ్ కం|| హెల్పర్ గత 40సం|| నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలో పనిచేయుటకు వ: 45 సం||లోపు 10th P/F. ✆ 9676116243

FACULTY/ TEACHERS
Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

DRIVERS
Exp. Heavy Vehicle Drivers with Accommodation for International Couriers @ Bangalore. Cont: 9014530584, 9291901305.

SECURITY GUARDS
క్రింది ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ మరియు సెక్యూరిటీ గార్డులు కావలెను. అనంతపూర్, హిందూపూర్, కదిరి, పామడి, తాడిపత్రి, పుట్టపర్తి, గుత్తి, ధర్మవరం. ✆ 8008800542, 9000492993.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

భగవాన్ సత్యసాయి శత జయంతి
పూజారి నాగన్న

శత జయంతి మహోత్సవ శుభాకాంక్షలు
SRI SAI VIDYANIKETHAN E.M HIGH SCHOOL (SAI GEETHA SCHOOL) PUTTAPARTHI

శత జయంతి శుభాకాంక్షలు

శత జయంతి మహోత్సవ శుభాకాంక్షలు
VINAY SAI FOREX & TOURS & TRAVELS
Bharadwaj Earth Movers
Ganesh Gate, Opp: 1st floor, Puttaparthi

వినాయక మోటార్స్
16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వినాయక మోటార్స్ సెల్: 9603347448

కావలెను
S.L.V. ఆగ్రో ఏజెన్సీస్ D.No.13-3-408, Opp R.T.C బస్టాండ్, అనంతపురం. సెల్: 90005 88999.

సత్యసాయి శత జయంతి
ఉదయ్ కిరణ్ స్కూల్ Estd: 2006 Mobile: 8500869122/8008572209

శత జయంతి మహోత్సవ శుభాకాంక్షలు
పర్యావరణ - పరిరక్షణ శ్రీ సత్యసాయి బాబా ఆకాంక్ష విద్య, వైద్య అనంత దహార్తిని తీర్చి తన జీవితము సమస్త మానవాళికి సందేశం పంపిన భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవ సందర్భంగా వారి దివ్య ఆశీస్సులు ప్రజల పై ఉండాలని ప్రార్థిస్తూ...
D.గురప్ప FRO | S.యామినిసరస్వతి FRO | R.శ్రీనివాస రెడ్డి FRO

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ
(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ చట్టం LXIII 1951 క్రింద స్థాపించబడినది)
కర్నూలు బ్రాంచ్, బ్రాంచ్ చిరునామా: డి.నెం.50/706సి, బిర్లా గెస్ట్‌హౌస్ ఎదురుగా, బి-క్యాంప్, కర్నూలు-518002 (ఆం.ప్ర), ఫోన్: 08518-229056, ఇ-మెయిల్: kurnool@apsfc.com

ఇ- వేలం అమ్మకం ప్రకటన

SARFAESI చట్టం 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 8(6) & 9(1) తో కలిపి చదవబడే ప్రకారం స్థిరాస్తుల విక్రయం ఇందుమూలముగా సాధారణ ప్రజానికానికి మరియు ముఖ్యముగా ఋణగ్రహీతలు, హామీదారులు & చట్టరీత్యా వారసులకు తెలియచేయడమైనది ఏమనగా ఋణగ్రహీత ఈ దిగువ చెప్పబడిన స్థిరాస్తి తనఖా/చార్జ్‌డ్ చేసియున్నారు, సదరు ఆస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకొని తేది.30.12.2025 న "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "తిరిగి పొందడానికి అవకాశం లేకుండా" ప్రాతిపదికన మరియు ఏ విధమైన ప్రతిఫలాపేక్ష లేకుండా ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీతలు, హామీదారులు & చట్టరీత్యా వారసుల నుండి తమకు రావలసిన బకాయి మొత్తములను తిరిగి వసూలు చేసుకొనుటకు విక్రయం చేయబడును.
ఆస్తి రిజర్వు ధర, ఇఎమ్‌డి, ఏమైనా ఎన్‌కంబరెన్స్‌లు ఉంటే మరియు ఇతర వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

ఋణగ్రహీత పేరు: మెస్సర్స్ సుజల పైప్స్ ప్రైవేట్ లిమిటెడ్, సి-1, ఇండస్ట్రియల్ ఎస్టేట్, బొమ్మలసత్రం, నంద్యాల (మండలం), కర్నూలు జిల్లా	బకాయి మొత్తం: 31.10.2025 నాటికి: రూ.91,92,19,429/- డిమాండ్ నోటీసు తేదీ: 08.05.2017 స్వాధీనత తేదీ: 03.11.2018		
స్థిరాస్తుల వివరములు	రిజర్వు ధర (రూ.లక్షలలో)	ధరావతు (రూ. లక్షలలో)	బిడ్ పెంపుదల మొత్తం (రూ)
అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం రోడ్, భాగ్యనగర్ ఎక్స్‌టెన్షన్, మోనార్క్ పైప్స్ కాలనీ, నారాయణపురం (గ్రా.ప), పాపంపేట (గ్రా) నందు గల సర్వే నెం.5/2 పరిధిలో సమీప డి.నెం.4/1774-15 వద్ద ఎ.0.4581 సెంట్లు భూమి శ్రీ ఎస్.శ్రీధర్ రెడ్డి గారికి చెందినది.	రూ. 293.18 లక్షలు	రూ. 36.65 లక్షలు	రూ. 1.00 లక్షలు

ఇ-వేలం తేది & సమయం: ఇ-వేలం పోర్టల్ https://www.bankauctions.in ద్వారా తేది.30.12.2025న ఉ.11.00 నుండి మ.1.00 గంటల వరకు 5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో జరుగుతుంది.
కావున ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం నందు పాల్గొనుటకు మరియు వారి బిడ్లు సమర్పించుటకు ముందుగానే ఇ-వేలం యొక్క నియమములు & నిబంధనలు కొరకు మా వెబ్‌సైట్ పోర్టల్స్ https://esfc.ap.gov.in మరియు https://bankauctions.in దర్శించవలసినదిగా సలహా ఇవ్వడమైనది. ప్రతి టెండరుదారుడు ఈ అమ్మకం యొక్క నియమాలు మరియు నిబంధనలు పరిశీలించి మరియు ఆమోదించినట్లుగా భావించడమైనది.
ధరావతు(EMD)ను NEFT / RTGS ద్వారా ఈ క్రింది ఖాతాలో చెల్లించవలెను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బుధవారపేట, కర్నూలు, ఖాతా నెంబర్: 005311011000353 (IFSC Code: UBIN0800538).
ధరావత్తుతో కూడిన టెండరు ఫారములు సమర్పించుటకు చివరి తేది: 29.12.2025, సాయంత్రం గం.5.00 వరకు.
విక్రయం ఆన్‌లైన్ వేలం యొక్క ఇ-వేలం టెండరు దరఖాస్తు, డిక్లరేషన్, సాధారణ నియమాలు మరియు నిబంధనలతో ఉన్న ఇ-వేలం బిడ్ డాక్యుమెంట్ https://esfc.ap.gov.in మరియు https://bankauctions.in నందు లభించును.
తదుపరి ఏదేని వివరములు/సందేహాలు ఉన్నచో అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం.8886667101, 08518-229056 నందు బిడ్డర్లు సంప్రదించవచ్చును.
తేది: 23.11.2025, ప్రదేశం: కర్నూలు సం/- అధీకృత అధికారి, APSFC

హిందూపురం
• హిందూపురం • పెనుకొండ • మడకశిర

కాశీ యాత్రకు రామ భజన బృందం

హిందూపురం అర్బన్(లక్ష్మీపురం), న్యూస్‌టుడే: పట్టణంలోని లక్ష్మీపురంలో ఉన్న రామ భజన మందిరంలో 40ఏళ్లుగా భజన చేస్తున్న 40మంది భక్తులను శనివారం రాత్రి కేపీ శ్రీనివాసమూర్తి ఫౌండేషన్, రామభజన మందిరం ఆధ్వర్యంలో బస్సులో కాశీయాత్రకు తీసుకెళ్లారు. పది రోజుల పాటు యాత్ర ఉంటుందని తెలిపారు. ఇందుకోసం మందిరం అధ్యక్షుడు అమర్ రూ.లక్ష, అమెరికాలో స్థిరపడిన పెద్దన్న రూ.లక్ష, ఆలయ కమిటీ సభ్యులు ప్రసన్నకుమార్, వెంకటేశ్‌బాబు, ఎన్‌ఏ శివకుమార్‌లు రూ.4లక్షలు విరాళంగా అందించారు. ఈ యాత్ర విజయవాడ, అన్నవరం సింహాచలం, పూరీ, అరసవెల్లి మీదుగా సాగుతుందన్నారు.

ఆరోగ్యానికి క్రీడలు దోహదం

సోమందేపల్లి, న్యూస్‌టుడే: క్రీడలు ఆరోగ్యానికి దోహదం చేస్తాయని, యువతలో వాటి పట్ల ఆసక్తిని పెంపొందించాలనే స్నేహపూర్వక క్రికెట్ పోటీలను నిర్వహించినట్లు చేనేత తొగటవీర క్షత్రియ సంఘం అధ్యక్షుడు, తెదేపా నాయకుడు సీసీ హరిదాస్ తెలిపారు. శనివారం స్థానిక స్నేహలతా నగర్ సమీపంలోని మైదానంలో కొంటీ క్రికెట్ పోటీలు శంకర్, ప్రకాశ్ క్రికెట్ జట్ల మధ్య నిర్వహించారు. ప్రకాశ్ జట్టు విజేతగా నిలవగా, శంకర్ జట్టు రన్నర్స్‌గా నిలిచింది. ఆయా జట్ల క్రీడాకారులకు జ్ఞాపికలను సీసీ హరిదాస్ అందజేశారు.

జ్ఞాపికలతో క్రీడాకారులు, నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా
హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: పీఎన్‌పాళ్యం కుళాయిల వద్ద అపరిశుభ్రత నెలకొంది. -శివకుమార్
సమాధానం: రెండు రోజుల్లో శుభ్రపరుస్తాం. -సతీశ్‌బాబు, సర్పంచి, దేవరహట్టి
సమస్య: కేశాతి ఎస్సీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. -లింగరాజు
సమాధానం: వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. -నరసమ్మ, సర్పంచి, జమ్మలబండ
సమస్య: కల్లురొప్పం గ్రామంలో వీధి దీపాలు వెలగడం లేదు. -ఈరన్న
సమాధానం: కొత్తవాటిని అమర్చి సమస్య పరిష్కరిస్తాం. -ప్రకాష్, సర్పంచి, హొట్టెబెట్ట.
సమస్య: రత్నగిరి ఇందిరమ్మ కాలనీలో మట్టి దారిపై గుంతలు పడ్డాయి. -నాగరాజు
సమాధానం: ఉపాధి అధికారులతో మాట్లాడి పూడ్చిస్తాం. -రచన, పంచాయతీ కార్యదర్శి, రత్నగిరి.
-న్యూస్‌టుడే, గుడిబండ, రొళ్ల

స్పందించారు... పరిష్కరించారు.

స్పందనకు వందనం

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని వివిధ కాలనీల్లో నెలకొన్న సమస్యలను 'ఈనాడు' లో ప్రచురితం కావడంతో సంబంధిత అధికారులు స్పందించారు. పట్టణంలోని దండురోడ్డులో ఉన్న వెంకటేశ్వరనగర్ కాలనీకి వెళ్లే రహదారిలోని మోరీ వద్ద పడిన గుంతను శానిటరీ ఇన్‌స్పెక్టర్ పూడ్చించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.

మడకశిర గ్రామీణం : ఉక్కుడం రంగాపురంలో నీటి ట్యాంకు పక్కనే పేరుకుపోయిన చెత్తదిబ్బను పంచాయతీ కార్యదర్శి జయంత్‌రెడ్డి హరితరాయబారుల ద్వారా తొలగింపజేశారు.

అద్దె భవనం.. అరకొర వైద్యం

☛ ఇన్‌ఛార్జి వైద్యుడితో నెట్టుకొస్తున్న వైనం ☛ వసతులు లేక రోగులకు తప్పని ఇబ్బందులు

పెనుకొండ, న్యూస్‌టుడే: పెనుకొండ పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలన్న లక్ష్యంతో ఐదేళ్ల క్రితం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అద్దె భవనంలో ప్రారంభించారు. సేవలందించడానికి ఓ వైద్యుడు, ఇద్దరు స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్, డేటాఎంట్రీ ఆపరేటర్, లాస్ట్‌గ్రేడ్ ఉద్యోగిని ఒకొక్కరు చొప్పున నియమించారు. ప్రస్తుతం వైద్యుడు, లాస్ట్‌గ్రేడ్ ఉద్యోగి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కో లోకేటెడ్ పీహెచ్‌సీ వైద్యురాలు ఇక్కడ ఇన్‌ఛార్జిగా విధులు నిర్వహిస్తున్నారు.

గుత్తేదారులకు బిల్లులు చెల్లించక

పట్టణంలోని అర్బన్‌కాలనీలో యూపీహెచ్‌సీ(అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్) నిర్మాణం కోసం 2021జూన్ 23వ తేదీన రూ.80లక్షల అంచనాలతో పక్కాభవనం నిర్మాణం ప్రారంభించారు. గత వైకాపా పాలనలో గుత్తేదారుకు బిల్లు చెల్లించకపోవడంతో అర్ధాంతరంగా నిలిచిపోయింది. పక్కాభవనం లేకపోవడంతో రోగులకు మెరుగైన వైద్య సేవలందించలేకపోతున్నారు. ప్రస్తుతం జీపీసీ కాలనీలోని ఓ అద్దె భవనంలో యూపీహెచ్‌సీ నిర్వహిస్తున్నారు.

పూర్తి చేయాలని నోటీసులిచ్చాం

యూపీహెచ్‌సీ భవనం 70 శాతం మేర పూర్తయింది. మిగిలిన పనులు పూర్తి చేయాలని ఇప్పటికే గుత్తేదారుకు రెండు నోటీసులిచ్చినా స్పందించడం లేదు. ఫైనల్‌నోటీసులిచ్చి మరో గుత్తేదారుడి ద్వారా పనులు పూర్తి చేయించే విధంగా చర్యలు చేపడతాం. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా కృషి చేస్తాం.
-సతీశ్‌కుమార్, కమిషనర్ నగరపంచాయతీ, పెనుకొండ

పెనుకొండలో పూర్తికాని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

సామగ్రికే స్థలం సరిపోక

ప్రతిరోజు 10 నుంచి 15మంది రోగులు ఓపీలో సేవలు పొందుతున్నారు. కేంద్రానికి అవసరమైన పది పడకలు, చక్రాల కుర్చీలు, ల్యాబ్ పరికరాలు, ఇతర సామగ్రి మంజూరు చేశారు. వాటిని నిల్వచేయాడికి అనువైన గదులు లేకపోవడంతో ఒక గదిలో ఒకదానిపై ఒకటి నిల్వ చేశారు.

భక్త కనకదాస విగ్రహావిష్కరణ

రొద్దం, న్యూస్‌టుడే : కలిపి గ్రామంలో కురుబల ఆరాధ్య దైవం భక్త కనకదాస విగ్రహాన్ని రాష్ట్ర బీసీసంక్షేమ శాఖ మంత్రి సవిత శనివారం ప్రారంభించారు. ఉదయం పలువురు మహిళలతో కలిసి మంత్రి భక్తి శ్రద్ధలతో కలశాలు మోస్తూ ఉత్సవ కార్యక్రమానికి హాజరై కనకదాస విగ్రహం వద్దకు చేరుకుని పూజలు చేశారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. తన తండ్రి మాజీ మంత్రి రామచంద్రారెడ్డి హయాంలో ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి పనులు గుర్తు చేశారు. తెదేపా ప్రభుత్వం బీసీలు, కురుబల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కురుబలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కలశం మోస్తూ మహిళలతో వస్తున్న మంత్రి సవిత

ఉపకారాగారం తనిఖీ

హిందూపురం, న్యూస్‌టుడే: ఉపకారాగారంలో ఉన్న నిందితులు, ఖైదీలు సమస్యలతో ఇబ్బంది పడుతుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సీనియర్ సివిల్ న్యాయమూర్తి వెంకటేశ్వర్లునాయక్ సూచించారు. శనివారం స్థానిక ఉప కారాగారాన్ని న్యాయమూర్తి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ క్షణికావేశంలో తప్పులు చేసి కోర్టుకు రావటం వల్ల కుటుంబ సభ్యులు అగౌరవానికి గురవుతారన్నారు. న్యాయవాదులను ఏర్పాటు చేసుకొనేందుకు ఆర్థిక స్తోమత లేని వారు దరఖాస్తు చేసుకుంటే ఉచితంగా ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం న్యాయమూర్తి కారాగారం అధికారి హనుమన్నతో నిందితుల వివరాలు తెలుసుకున్నారు. న్యాయవాదులు రాజశేఖర్, నవేరా, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఖైదీలకు సూచనలు చేస్తున్న సీనియర్ సివిల్ న్యాయమూర్తి వెంకటేశ్వర్లునాయక్

కాలినడకన తిరుమలకు బయలుదేరుతున్న భక్తులు

తిరుమలకు పాదయాత్ర

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతి భక్తుడు శ్రీనివాస నామస్మరణతో ముందుకెళితే గమ్యాన్ని సునాయాసంగా చేరుకోగలుగుతారని పాదయాత్ర నిర్వాహకుడు గిరిబాబు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని శ్రీవారి గరుడ సేవ తిరుమల పాదయాత్ర బృందం ఆధ్వర్యంలో 80మంది భక్తులు స్థానిక మున్సిపల్‌కార్యాలయం సమీపంలో ఉన్న శ్రీనివాసమందిరంలో ప్రత్యేక పూజలు చేసి తిరుమలకు పాదయాత్రగా బయలుదేరారు.

భక్తరపల్లి.. భక్తులకు సౌకర్యాలు

రూ.24 లక్షలతో శరవేగంగా మరుగుదొడ్ల నిర్మాణాలు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రసిద్ధి గాంచిన భక్తరపల్లి లక్ష్మీనరసింహస్వామి, జిల్లడ గుంట ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తుల సౌకర్యం కోసం మరుగుదొడ్లు, స్నానపు గదుల నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయి. ఈ సముదాయ ఆలయాల్లో ఎన్నో ఏళ్లుగా మరుగుదొడ్ల సమస్య వేధిస్తుండేది. ఆలయానికి వచ్చిన భక్తులు కాలకృత్యాలకు ఆరుబయటకు వెళ్లాల్సి వచ్చేది. మహిళలకు ఇబ్బంది కరంగా ఉండేది. ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరుగుదొడ్ల నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ప్రత్యేక చొరవ తీసుకుని రెండు దేవాలయాల్లో 24 మరుగుదొడ్ల నిర్మాణం కోసం రూ.24 లక్షలు మంజూరు చేయించారు.


జిల్లడగుంటలో తయారవుతున్న మరుగుదొడ్లు

భక్తులకు కనీస సౌకర్యాలు: స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఆంధ్రా నుంచే కాక కర్ణాటకలోని బెంగుళూరు, తుమకూరు, మధుగిరి, పావగడ తదితర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలిరానున్నారు. వీరి సౌకర్యం కోసం కొత్తగా మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించి విడిది గదులకు మరమ్మతులు చేపడుతున్నారు. రెండు దేవాలయాల్లో తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న సముదాయ దేవాలయాల్లో సౌకర్యాలు మెరుగు పడడం పట్ల భక్తులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

గోరంట్ల, న్యూస్‌టుడే: స్థానిక గురుకుల పాఠశాలలో చదువుతున్న ఓ విద్యార్థిని శనివారం విషద్రావణం తాగింది. గుర్తించిన కుటుంబసభ్యులు స్థానిక గోరంట్ల ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లగా వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ఆసుపత్రికి తరలించారు.

తెదేపా కార్యకర్త కుటుంబాన్ని ఆదుకుంటాం

లేపాక్షి, న్యూస్‌టుడే: లేపాక్షి ఆలయం వద్దనున్న తెదేపా కార్యకర్త మహేష్(25) కుటుంబాన్ని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నివిధాలా ఆదుకుంటారని ఆ పార్టీ మండల కన్వీనర్ అభిలాష్ పేర్కొన్నారు. నాలుగు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరు ఆస్పత్రిలో మృతి చెందిన మహేష్ కుటుంబ సభ్యులను శనివారం కన్వీనర్‌తో పాటు నాయకులు పరామర్శించారు. మృతుడి తల్లికి ఎమ్మెల్యే పంపిన రూ.50వేలు ఆర్థికసాయాన్ని అందించారు. మాజీ ఎంపీపీ ఆనందకుమార్, నాయకులు సూర్యప్రకాష్, బూత్ కన్వీనర్లు చంద్రశేఖర్, మంజునాథ్, నరసింహమూర్తి, శివశంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానిస్తున్న ప్రిన్సిపల్

అమ్మానాన్నలకు సత్కారం

గోరంట్ల: పాలసముద్రం సమీపంలోని కేంద్రీయ విద్యాలయంలో గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, అవ్వాతాతలను ఆహ్వానించి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా చిన్నారులు నిర్వహించిన వివిధ రకాల నృత్య ప్రదర్శనలు అలరించాయి. ప్రిన్సిపల్ కృష్ణారావు ఆధ్వర్యంలో చిన్నారుల తల్లిదండ్రులను సన్మానించారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

హిందూపురం అర్బన్ : పట్టణంలోని 11కేవీ విద్యుత్తు లైన్ మరమ్మతుల కారణంగా ఆదివారం రహమత్‌పూర్, సిల్క్‌కాలనీ, సీపీఐ కాలనీ, అబ్దుల్‌కలాంనగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉన్నట్లు విద్యుత్తు ఏఈ విష్ణు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని నిరసన

తహసీల్దార్ మారుతీప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, ఆశా కార్యకర్తలు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: కార్మికులకు తీవ్ర నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీపీఎం, సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. కార్మికులకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని నాయకులు వెంకటేశ్, నాగభూషణ, పెద్దన్న, [illegible], మాబు, గాయత్రి, గంగరత్న, త్రివేణి, రామకృష్ణ ఆరోపించారు. పాత చట్టాలను పునరుద్ధరించాలని కోరుతూ ఇన్‌ఛార్జి తహసీల్దార్ మారుతీ ప్రసాద్‌కు వారు వినతిపత్రం అందజేశారు.

పెనుకొండ : కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను సవరించి 4లేబర్‌కోడ్స్ అమలుకు ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. శనివారం పెనుకొండ పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో లేబర్‌కోడ్ పత్రాలను దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బాబావలీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అడిగిన వెంటనే ఉపాధి హామీ పనులు కల్పిస్తాం

అగళి, న్యూస్‌టుడే: గ్రామాల్లో జాబ్‌కార్డులున్న కూలీలు పనులు అడిగిన వెంటనే కల్పిస్తామని ఏపీవో మంజునాథ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అగళిలో ఏపీవో మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహం నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు, జాబ్‌కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇప్పటివరకు మండలంలో 300 మంది కొత్తగా జాబ్ కార్డులకు దరఖాస్తు చేశారని అందరికీ త్వరలోనే మంజూరు చేస్తామన్నారు. పెండింగ్ ఉన్నవారు వెంటనే క్షేత్ర సహాయకులను కలిసి ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. ఈసీ ఈరన్న, సాంకేతిక సహాయకులు దేవగిరి, గిరీష్, క్షేత్ర సహాయకులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

భగవాన్ సత్యసాయి శత జయంతి
సకలజనుల ఆరాధ్యదైవం, కలియుగ ప్రత్యక్ష దైవ సమానులు పుట్టపర్తి భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా గారి శత జయంతి శుభవేళ స్వామివారి ఆశీస్సులు మనందరిపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థిస్తూ... జయంతి నీరాజనాలతో...
డా॥ పి.ఎన్.సత్యనారాయణరావు
MBBS, FCGP, PGCC (Paediatrics), CCEBDM (diabetes)
విశ్వజ్యోతి క్లినిక్
గోరంట్ల. 9949552174

ప్రారంభోత్సవ శుభాకాంక్షలు
డా॥ వెంకటరమణ నాయక్ గారు
M.D., Gen. Medicine
నేడు హిందూపురం పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన "జతిన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్" ప్రారంభిస్తున్న శుభసందర్భంగా డా॥ వెంకటరమణ నాయక్ గారికి మా హృదయపూర్వక అభినందనలు.
ఎన్.హనుమంతప్ప
బిల్డింగ్ కాంట్రాక్టర్, కగ్గల్లు
9494931809

పబ్లిక్ నోటీసు
నా క్లయింట్ దీపక్ .డి.ఆర్. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి రీజియన్ జిల్లా పరిధిలోని పెనుకొండ సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలోని రొద్దం మండలం, చిన్నమంతూరు గ్రామంలో ఉన్న సర్వే నంబర్ 2-2 వ్యవసాయ భూమి/ ఆస్తిని కొనుగోలు చేయాలనుకుంటున్నారు.
షెడ్యూల్
సర్వే నంబర్ 2-2 కోసం భూమి మొత్తం వైశాల్యం 3 ఎకరాల 9 సెంట్లు మాత్రమే (మూడు ఎకరాల తొమ్మిది సెంట్లు మాత్రమే) లేదా 1.251 హెక్టార్లు మాత్రమే. అందులో నా క్లయింట్ దీపక్ .డి.ఆర్. 1 ఎకరం లేదా 100 సెంట్లు మాత్రమే (ఒక ఎకరం లేదా వంద సెంట్లు మాత్రమే) లేదా 0.404 హెక్టార్లు కొనుగోలు చేస్తున్నారు. ఈ 1 ఎకరం లేదా 100 సెంట్ల వ్యవసాయ భూమి యొక్క యూనిట్ సంఖ్య 170 మరియు దీని సరిహద్దుల్లో ఉంది. **తూర్పు:-** శ్రీమతి గాయత్రి ఎన్ & శ్రీ భరత్.ఆర్. ల వ్యవసాయ యూనిట్ నం. 178 లోని భూమి, **పశ్చిమ :-** నిసర్గా వుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వ్యవసాయ యూనిట్ నం. 168 లోని భూమి, **ఉత్తరం:-** నిసర్గా వుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క రోడ్డు, **దక్షిణం:-** నిసర్గా వుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క మిగిలిన భూమి పైన పేర్కొన్న షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఏదైనా క్లెయిమ్ లేదా హక్కు ఉన్న ఏ వ్యక్తి/సంస్థ/సంస్థ ఇందుమూలంగా దిగువ సంతకం చేసిన వ్యక్తికి అతని/ఆమె/వారి వాటా లేదా క్లెయిమ్ ఏదైనా ఉంటే ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి పదిహేను (15) రోజులలోపు అన్ని సహాయక పత్రాలతో విఫలమైతే, అటువంటి క్లెయిమ్‌ను ప్రస్తావించకుండా లావాదేవీ పూర్తి చేయబడుతుంది మరియు అటువంటి వ్యక్తి యొక్క క్లెయిమ్‌లు ఏవైనా ఉంటే వాటిని రద్దు చేసినట్లుగా మరియు నా క్లయింట్ పై కట్టుబడి ఉండనట్లుగా పరిగణించబడతాయి. అటువంటి అభ్యంతరాలు దాఖలు చేయకపోతే, ఆ ఆస్తి దానిని కొనుగోలు చేయడానికి మరియు సేల్ డీడ్‌ను నమోదు చేసుకోవడానికి స్పష్టమైన చట్టబద్ధమైన హక్కును కలిగి ఉందని భావించబడుతుంది.
ఎం.కె.రమేష్ గౌడ, న్యాయవాది 117, రెండవ అంతస్తు, 22వ క్రాస్, కబ్బన్ పేట ప్రధాన రోడ్డు, బెంగళూరు - 560002, మొబైల్ నెం.- 9886019789. దీపక్ డి.ఆర్ 270, 1వ బ్లాక్, 2వ బి మెయిన్, 11వ క్రాస్ బిఇఎల్ లేఅవుట్, విద్యారణ్యపుర, బెంగళూరు - 560097. మొబైల్ -9739576739. ఇమెయిల్ : deepak_dr@yahoo.com

తెదేపా నాయకుల ఆర్థిక సాయం

గోరంట్ల, న్యూస్‌టుడే: స్థానిక నాలుగో వార్డులో నివాసముంటున్న నేత కార్మికుడు మహబూబ్‌బాషా భార్య ముఖీమా అనారోగ్యంతో బాధ పడుతున్న విషయం స్థానిక తెదేపా నాయకులకు విన్నవించారు. స్పందించిన నాయకులు శ్రీధర్, నీలకంఠారెడ్డి, నబీర్‌రసూల్, ఖలీంఖాన్, మరికొందరు రూ.52వేలు వైద్య ఖర్చుల కోసం కుటుంబానికి అందజేశారు.

కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

హిందూపురం అర్బన్ : సత్యసాయిబాబా శత జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ఆర్పీజీటీ రోడ్డులో ఉన్న సాయికృష్ణ నేత్రాలయంలో డా.జింకా కృష్ణమోహన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. వివిధ రకాల కంటి సమస్యలతో బాధపడుతున్న 150మంది రోగులకు కంటిపరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు, అద్దాలు పంపిణీ చేశారు.

మలుపులో చెట్లు.. చోదకులకు ఇక్కట్లు

ఎస్.రాయాపురం గౌడసంద్రమారెమ్మ ఆలయం రోడ్డులో మలుపు వద్ద చెట్లు పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. ఈ విషయమై డిప్యూటీ ఎంపీడీవో నాగరాజునాయక్ మాట్లాడుతూ చెట్లను తొలగించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. -న్యూస్‌టుడే, గుడిబండ

కుళాయిలు లేవు.. నీళ్లు రావు

ఎం.ఎం.పాళ్యం గ్రామం సమీపంలోని శ్మశానవాటిక వద్ద ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకు నిరుపయోగంగా మారింది. పైప్‌లైన్ ఏర్పాటు చేసి, కుళాయిల కనెక్షన్ ఇవ్వకపోవడంతో ట్యాంకుకు నీరు సరఫరాను నిలిపివేశారు. ప్రజలు, గొర్రెల కాపరులు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ కార్యదర్శి రంగనాథ్‌ను వివరణ కోరగా పరిశీలించి ట్యాంకులో నీటిని నింపుతామని తెలిపారు.
-న్యూస్‌టుడే, అగళి

పందుల సమస్య పట్టించుకోరా?

పట్టణంలోని శ్రీకంఠపురంలో పందుల సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని ఆప్రాంతం వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో కొంతమంది నివాసం ఉన్న ఇళ్ల వద్ద పందులు పెంచుతున్నారని ఇవి ఉదయం, సాయంత్రం వేళల్లో ఇళ్ల వద్దకు వచ్చి అపరిశుభ్రత చేస్తున్నాయని పేర్కొన్నారు. విషయాన్ని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున దృష్టికి తీసుకెళ్లగా నివాసప్రాంతాల్లో పందులు పెంచకుండా చర్యలు తీసుకొంటామన్నారు. -న్యూస్‌టుడే, హిందూపురం

ప్రారంభోత్సవ శుభాకాంక్షలు
డా॥ వెంకటరమణ నాయక్ గారు
MD (Physician)
మా మిత్రుడు డా॥ వెంకటరమణ నాయక్ గారు మన హిందూపురం పట్టణంలోని బైపాస్ రోడ్డు నందు అధునాతన వైద్య సదుపాయాలతో కూడిన "జతిన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్"ను నేడు ప్రారంభించుచున్న శుభ సందర్భంగా వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
డా॥ అంజన్‌కుమార్
M.P.T. (Ortho) PG Diploma in Emergency of Trauma Care (Chennai)
Diploma in Ultrasono Graphy (Dubai)
అంజన్‌కుమార్ ఆర్థో & న్యూరోకేర్ క్లినిక్
RPGT రోడ్, హిందూపురం. 9032775259

దశమ వర్ధంతి
అనురాగ ఆప్యాయతలకు మారుపేరుగా నిలిచి, నిరంతరం మా శ్రేయస్సుకై శ్రమించిన మీరు మా నుండి దూరమై 10 సం॥ల కాలం గడిచినా మీ జ్ఞాపకాలు మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థిస్తూ.. సదా మీ జ్ఞాపకాలతో..
కీ॥శే॥ డి.ఎ.ఓబులేసు గారు
రోజా సిల్క్స్, ముద్దిరెడ్డిపల్లి, హిందూపురం.
జననం: 16-07-1945 మరణం: 23-11-2015
భార్య: శ్రీమతి డి.నారాయణమ్మ
కుమారుడు: డి.శ్రీనివాసులు
కోడలు: డి.లీలావతి
తమ్ముళ్లు - మరదళ్లు
డా॥ ఎల్.నారాయణ దాసరి, USA - శ్రీమతి భాగ్యలక్ష్మి
డి.వెంకటేశులు - శ్రీమతి సత్యవతి
డి.నాగరాజు - శ్రీమతి మంజుళ
మనుమళ్లు: డా॥ జి.భానుతేజ, ఎస్.సూరజ్, ఎస్.సుప్రజ్, డి.ఎస్.సాయిభువన్
మనుమరాళ్లు: జి.రమ్య, డా॥ నిఖిల, ఎస్.ఇందు, డి.ఎస్.ప్రీతి
మరియు బంధుమిత్రులు, ముద్దిరెడ్డిపల్లి, హిందూపురం.
కుమార్తెలు అల్లుళ్లు
శ్రీమతి అరుణ - జి.రమేష్, ధర్మవరం
శ్రీమతి సునీత - సి.సూర్యనారాయణ, యలహంక
మనుమరాలు: నిమ్మల దివ్య - నిమ్మల శిరీష్,
మునిమనుమరాలు: నిమ్మల యశస్వి, గోరంట్ల
తమ్ముళ్ళ కుమారులు, కోడళ్లు: డి.వి.ప్రదీప్ - డి.పుష్ప, డి.ఎన్.మనోజ్ - డి.ఎన్.లావణ్య, డి.వి.నితిన్ - గౌతమి
తమ్ముని కుమార్తె: డి.ఎన్.నవ్య

జాతీయ సాహస శిబిరానికి విద్యార్థి ఎంపిక

లిఖిత్ కుమార్‌కు చెక్కు అందజేస్తున్న ప్రిన్సిపల్ జయప్ప తదితరులు

పెనుకొండ, న్యూస్‌టుడే: హిమాచల్ ప్రదేశ్‌లోని అటల్ బిహారీ వాజ్‌పేయి మౌంటెనీరింగ్ అల్లైడ్ స్పోర్ట్స్‌లో ఈనెల 27 నుంచి డిసెంబరు 6 వరకు జరగనున్న నేషనల్ అడ్వెంచర్ క్యాంపునకు పెనుకొండలోని పరిటాల రవీంద్ర డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్, విద్యార్థి లిఖిత్‌కుమార్ ఎంపికయ్యారు. తమ విద్యార్థి జాతీయ స్థాయికి ఎంపికై కళాశాలకు గౌరవాన్ని తెచ్చిపెట్టారని ప్రిన్సిపల్ డా.జయప్ప, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ యశోదారాణి, ఎన్‌ఎస్‌ఎస్ పీవో డా.ప్రతాప్, ఎస్‌ఏ రామాంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం విద్యార్థిని అభినందిస్తూ అవసరమైన ఖర్చుల కోసం రూ.2వేల చెక్కును వారు అందజేశారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో రాణించాలి

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన హిందూపురానికి చెందిన 13మంది విద్యార్థులు అక్కడ రాణించాలని తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ పేర్కొన్నారు శిక్షకుడు ఫైరోజ్ నేతృత్వంలో వివిధ పాఠశాలల విద్యార్థులు ఇటీవల అనంతపురంలో జరిగిన ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొని కరాటే పోటీల్లో ప్రతిభ చూపారు. ఈనెల 24నుంచి రాజమండ్రిలో జరిగే పోటీల్లో రాణించాలని అభినందించారు.

ఎంపికైన విద్యార్థులతో తెదేపా సమన్వయకర్త శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ, కరాటే మాస్టర్లు

ప్రారంభోత్సవ ఆహ్వానము
హిందూపురం మరియు పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే సత్ సంకల్పంతో అత్యాధునిక వైద్య పరికరాలతో కూడిన "జతిన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్"ను నేడు ప్రారంభించుచున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము. బంధుమిత్ర, శ్రేయోభిలాషులందరికీ మా హృదయపూర్వక ఆహ్వానం.
జతిన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
SBI ADB Road, హిందూపురం
ప్రారంభ తేది, సమయం
23.11.2025వ తేది ఉదయం 4.30ని॥ లకు
ముఖ్య అతిథులు
గౌ॥ కంపెల్లి శైలజ గారు, అదనపు జిల్లా న్యాయాధీశురాలు, హిందూపురం
గౌ॥ డి.వెంకటేశులు నాయక్ గారు, సీనియర్ సివిల్ జడ్జి, హిందూపురం
డా॥ వెంకటరమణనాయక్, MBBS
GEN MEFICINE PHYSICIAN

ఘనంగా సత్యసాయి విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రి లోకేశ్

పట్టా ప్రదానం చేస్తున్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

పుట్టపర్తి: ప్రశాంతినిలయంలో ఉన్న పూర్ణచంద్ర ఆడిటోరియంలో సత్యసాయి విశ్వవిద్యాలయం 44వ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, ట్రస్టీ రత్నాకర్ ప్రసంగించారు. వైస్ ఛాన్స్‌లర్ రాఘవేంద్రప్రసాద్ విశ్వవిద్యాలయం వార్షిక నివేదిక, విశిష్ట పరిశోధనలు తదితర అంశాలపై వివరించారు. సాయి ఆధ్యాత్మిక బోధనలు ఆచరణలో పాటిస్తూ సాంకేతికత ఆవిష్కరణలను ఉపయోగించడం ద్వారా సంక్షేమానికి కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిన 20 మంది విద్యార్థులకు బంగారు పతకాలను అందజేశారు. పతకాలు పొందిన వారిలో నవ్యసాయి, శ్రీసాయిరామ్, రవ్వల శ్రేయ, చెరుకూరి సాయి కార్తీక్, కేయూఎం సాన్య, అనిరుద్, బండారు ప్రయాన్షుచెత్రి, సాయిశరణ్య, సాయి సమిత్రదోర, నటరాజ్, మునిలింబు, ప్రశాంత్, నరసింహమూర్తి, హరిశ్రీనారాయణ, ఆరాధ్యసాయి గణేష్, ఆశీష్‌దీప్‌చెత్రి, రాజ్‌కుమార్ ఠాకూర్, విక్రమకృష్ణ, రితిరాజ్ ప్రధాన్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

కనగానపల్లి: రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం లక్ష్మీప్రసన్న, వ్యాయామ ఉపాధ్యాయుడు రమేశ్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఎంపికైన విద్యార్థులను అభినందించారు. అండర్-14,17 విభాగంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన సాఫ్ట్ బాల్ పోటీలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారన్నారు. అండర్-14 విభాగంలో నాని, రజినీ అండర్-17 విభాగంలో శ్రీనాథ్, ఆమని రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులతో పాటు తోటి విద్యార్థులు అభినందించినట్లు తెలిపారు.

ధర్మవరం బాలికల క్రికెట్ జట్టు ఘన విజయం

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్డీటీ క్రీడా మైదానంలో బాలికల రూరల్ క్రికెట్ లీగ్ (ఆర్‌సీఎల్) ప్రారంభమైంది. శనివారం జరిగిన మొదటి మ్యాచ్‌లో ధర్మవరం, బత్తలపల్లి జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన బత్తలపల్లి జట్టు 16.2 ఓవర్లలో 41 పరుగులకే కుప్పకూలింది. ధర్మవరం జట్టులోని సాయిజ్యోతి, తనూజ ఐదు వికెట్లతో ప్రత్యర్థి జట్టు బ్యాటర్లను చిత్తు చేశారు. అనంతరం ఛేజింగ్‌కు దిగిన ధర్మవరం బాలికల జట్టు 4.2 ఓవర్లలోనే ఒక వికెట్ నష్టానికి 42 పరుగులు చేసి ఘన విజయం సాధించింది. ఆర్డీటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు ఎస్టీఎల్ కుమార్, కోచ్‌లు పృథ్వీ, రాజశేఖర్, పీఈటీ నాగరాజు తదితరులు హాజరయ్యారు.

చెరో ఐదు వికెట్లతో రాణించిన తనూజ, సాయిజ్యోతి

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

జంగమ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు జంగమ అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', జంగమ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, నవంబరు 23న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

ముదిగుబ్బ: లేబర్ కోడ్ పత్రాలను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

ధర్మవరం పట్టణం: నిరసన తెలుపుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు తదితరులు

కదిరి పట్టణంలో..

లేబర్ కోడ్‌లు ఉపసంహరించుకోవాలి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ అమలు ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ధర్మవరం, ముదిగుబ్బ, కదిరి, గాండ్లపెంట, బత్తలపల్లి, కొత్తచెరువుల్లో సీపీఎం, సీఐటీయూ, సీపీఐ సంఘాల నాయకులు నిరసనలు వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. అనంతరం లేబర్ కోడ్ ప్రతులను దహనం చేశారు. - న్యూస్‌టుడే బృందం

బత్తలపల్లి కూడలిలో సీఐటీయూ, సీపీఐ, సీపీఎం నాయకుల నిరసన

ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన బొలెరో

స్వల్ప గాయాలతో బయటపడిన ప్రయాణికులు

ఢీకొన్న వాహనాలు

తాడిమర్రి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిల్లకొండాయపల్లి గ్రామ సమీపంలో ఆర్టీసీ బస్సు, బొలెరో వాహనం ఢీకొన్నాయి. ఈ ఘటనలో బస్సులోని ప్రయాణికులు గాయపడ్డారు. క్షతగాత్రులు తెలిపిన వివరాల మేరకు.. శనివారం పులివెందుల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అనంతపురం నుంచి కడప వెళ్తోంది. పార్నపల్లె నుంచి బొలెరో అరటికాయల లోడుతో బెంగళూరు వెళ్తోంది. చిల్లకొండాయపల్లి గ్రామ సమీపంలో బొలెరో వాహనం గుంతలను తప్పించబోయి ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొంది. ఈ ఘటనలో బస్సులోని సుమారు తొమ్మిది మంది ప్రయాణికులకు స్వల్పగాయాలయ్యాయి. గాయపడిన వారిని చిల్లకొండాయపల్లి గ్రామస్థులు దగ్గర్లో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లారు. పోలీసులు వివరాలు సేకరించారు.

ఎక్కువ కేసుల పరిష్కారంపై దృష్టి

మాట్లాడుతున్న సీనియర్ సివిల్‌జడ్జి జయలక్ష్మి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: డిసెంబరు 13న కదిరి న్యాయస్థానాల ఆవరణలో నిర్వహించనున్న జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో రాజీకాదగిన ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా దృష్టిపెట్టాలని సీనియర్ సివిల్‌జడ్జి జయలక్ష్మి అన్నారు. శనివారం కదిరికోర్టు ఆవరణలో న్యాయవాదులతో సమావేశం జరిగింది. కక్షిదారులు వ్యయప్రయాసలకు గురికాకుండా, పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న లోక్ అదాలత్‌ను ఎక్కువమంది సద్వినియోగం చేసుకునేలా న్యాయవాదులు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో న్యాయమూర్తి లోక్‌నాథం, న్యాయవాదులు నరసింహులు, దశరథ, సురేంద్ర, సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠ

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని తిమ్మమ్మమర్రిమాను సమీపంలోని ఓబుళదేవరగుట్టలో నూతనంగా నిర్మించిన ఆలయంలో లక్ష్మీవెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామిని ప్రత్యేకంగా అలంకరించి ప్రాణప్రతిష్ఠ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. అన్నదానం నిర్వహించారు.

ఓబుళదేవరచెరువు: మండలంలోని ఎం.కొత్తపల్లి సమీపంలోని అయ్యప్పస్వామి ఆలయ ఆవరణలో శివాలయం ముఖద్వారం వద్ద శనివారం దాత మహ్మమద్‌రఫీ సహకారంతో నంది విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు పూజారి ఆంజనేయులునాయుడు తెలిపారు. ఏడో రోజు అయ్యప్పస్వామి మాలధారులకు అమడగూరు మాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు అరుణజ్యోతి అన్నదానం ఏర్పాటు చేశారు. 400 మంది అయ్యప్ప భక్తులకు భిక్ష అందించినట్లు పూజారి పేర్కొన్నారు.

నంది విగ్రహానికి పూజలు చేస్తున్న భక్తులు

గుర్తుతెలియని వృద్ధుడి మృతి

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని గాంధీనగర్ శ్మశాన వాటిక మలుపు వద్ద గుర్తు తెలియని వృద్ధుడు (65) మృతిచెందాడు. పోలీసుల వివరాల మేరకు.. గాంధీనగర్‌లో నాలుగురోజుల కిందట గుర్తు తెలియని వృద్ధుడు వచ్చి రహదారి పక్కనే ఉండేవాడు. శనివారం ఎంత సేపటికీ లేవకపోవడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. అతడికి సంబంధించిన వివరాలు లేకపోవడంతో మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని పోస్టుమార్టం గదిలో భద్రపరిచినట్లు పోలీసులు తెలిపారు.

ధర్మవరంలో భారీ వర్షం

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలో శనివారం భారీ వర్షం కురిసింది. దీంతో వీధులు జలమయం అయ్యాయి. వరద నీటిలో రాకపోకలకు వాహనదారులు, పాదచారులు ఇబ్బంది పడ్డారు. పాఠశాలలు, కళాశాలలకు విద్యార్థులు వర్షంలోనే వెళ్లారు.

పీఆర్‌టీ కాలనీలో ప్రవహిస్తున్న వర్షపునీరు

వైద్యశిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

కొత్తచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో పాడిపశువుల గర్భకోశ వ్యాధుల నివారణకు శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణాధికారి వెంకటేశులు, ఏడీ మల్లేష్ పాటిల్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రీయ గోకుల్ మిషన్ సహకారంతో పెయ్యదూడలు పుట్టే వీర్యాన్ని ఉచితంగా అందస్తుందన్నారు. గర్భకోశ వ్యాధుల నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమతుల్య ఆహారం, పచ్చిమేత, సమీకృత దాణా అవసరాన్ని వివరించారు. శిబిరంలో 48 పశువులను పరీక్షించి రూ.20 వేల విలువైన మందులను పాడి పోషకులకు అందించారు. దూడలకు నట్టల నివారణ మందులను అందించారు. కార్యక్రమంలో ఎల్ఎస్ఏ జాఫర్‌వలి, ఏహెచ్‌ఏలు జానకీరామ్, శృతి, శ్రీనివాసులు, సృజన, పవన్, నాగేంద్ర, ల్యాబ్‌టెక్నీషియన్ నసీమా బేగం తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

2022 September Model 12 Nos Bolero Neos, 01 No. Scorpi, 02 Nos Tata Electric Cars for Sale M: 92931 07575, 7386109141.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech Pvt Ltd. Franchise Offer: @5L/Dist & Investors/ Partners Welcome, Grow with Us: 9908981464

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్ ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ళ స్థలాలు, వెంచర్లు, పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్. కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

ముదిగుబ్బ మం॥ రాళ్ళ అనంతపురంలో హైవేకు ఆనుకొని ఉన్న 75 సెంట్ల స్థలం, ATP టౌన్ అనంతటౌన్ షిప్ నందు కల డబుల్ బెడ్‌రూమ్ఇల్లు, ఈనాడు ఆఫీసు దగ్గరకల 4 సెంట్ల స్థలము వెంటనే అమ్మబడును. Cont: 9912733883.

HOUSE FOR SALE

Independent House For Sale At (2.5 Cents ₹55 Lakhs Fixed) Venugopala Nagar, Near Vidyanikethan School In Anantapur Town ✆9989624557.

ఇల్లు అమ్మబడును సర్వేనెం. 212/2, డోర్ నెంబర్: 3-444, స్టార్‌స్టీల్స్ ప్రక్కన, సోమనాథ్‌నగర్, తపోవనం సర్కిల్ ATPలో పడమర ఫేస్ 5 సెంట్లలో గల ఇల్లు సెల్: 9441228059

KLD రోడ్డుకు Ahuda, RERA అనుమతి కలిగి, అన్ని సౌకర్యాల Venture నందు Double, Duplex హౌస్‌లు 90% లోన్‌తో కలవు. ✆ 9866011539, 9963484888.

PLOT FOR SALE

అనంతపురం టౌన్, సూర్యనగర్ నందు LNS గార్మెంట్స్ వెనుక LP No: 149/90, ప్లాట్‌నంబర్ 10 తూర్పు ఫేస్ 2.92 సెంట్లు (15x85) ప్లాట్ అమ్మబడును. సెల్: 9440285259

ఏటీపీ To చెన్నైరోడ్, అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కాలేజి ఎదురుగా ఇటుకలపల్లి దగ్గర కమర్షియల్‌కు అనుకూలంగా ఉన్న 12 సెంట్లు ప్రైవేటిట్ అమ్మబడును. (డైరెక్ట్) సెల్: 9440285259.

ATP బైపాస్-హౌర్మోన్ సిటీ ఆనుకొని రెసిడెన్సియల్ ప్లాట్లు & సాక్షిప్రెస్ బ్యాక్‌సైడ్ రోడ్డుకి, కమర్షియల్‌సైట్ 21 సెంట్లు అమ్మబడును. వాట్సాప్‌కాల్ మాత్రమే. +91 6300772262.

ATP-కదిరి రోడ్‌కి విన్సెంట్‌డిపాల్ స్కూల్ ఎదురుగా రోడ్ నుంచి 3వ బిట్ AHUDA అప్రూవ్ ఉ: 40 అ॥ల రోడ్, ద: 30 అ॥లరోడ్‌కార్నర్ 10 సెంట్లప్లాటు అమ్మబడును. ✆ 9581196786.

CONSULTANCY

ప్రముఖ కార్పోరేట్ స్కూల్ కొరకు అనంతపురము పట్టణము నందు గుత్తి, బళ్ళారి, కళ్యాణదుర్గం రోడ్ మరియు శ్రీనగర్ కాలనీ ప్రాంతములో స్కూల్ బిల్డింగ్ కట్టించగలవారు సంప్రదించండి. 9000088631, 9492740139.

JOBS

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+మంచి జీతం 82475 00574, 92814 52838

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95736 91122.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

కావలెను: మా సంస్థ యందు పని చేయుటకు 150 మంది (10th to డిగ్రీ) యువకులు అర్జెంటుగా కావలెను. జీతం రూ.18 వేలు సంప్రదించండి. 8500242049.

తెలుగు మ్యారేజ్ బ్యూరో అనంతపూర్ బ్రాంచి నందు పనిచేయుటకు డిగ్రీ చదివి కంప్యూటర్ పరిజ్ఞానం గల మహిళ అభ్యర్థులు కావలెను. సంప్ర: Cell: 9885141567, 9885141199.

హాస్టల్ ఫుడ్ మేనేజర్ కావలెను. అనంతపురంలోని ఒక ప్రముఖ కళాశాలలో హాస్టల్స్ కోసం ఫుడ్ క్వాలిటీ వంటశాల హైజిన్ రోజువారి భోజన తయారీ మరియు సరఫరా పర్యవేక్షణ కోసం అనుభవం ఉన్న హాస్టల్‌ఫుడ్ మేననేజర్ కావాలి. హోటల్ మేనేజ్‌మెంట్ చేసినవారు లేదా ఫుడ్‌సూపర్ వైజింగ్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. వసతి కల్పించబడును. సంప్ర: 9133399861.

ఫామ్‌మేనేజర్ కావలెను. అనంతపురం రుద్రంపేట సమీపంలో ఉన్న మా గొర్రెల ఫామ్ కోసం గొర్రెల సంరక్షణ వాటి ఆహార నిర్వహణ డీ-వార్మింగ్/ వ్యాక్సినేషన్ మొదలైన వాటిపై మంచి అనుభవం కలిగి ఉన్నవారు కావలెను. వసతి కల్పించబడును. ఆసక్తిగలవారు సంప్ర: 9133399861

అనంతపురం టౌన్‌లోని ఆఫీస్ నందు పనిచేయడానికి ఆసక్తికల్గిన మహిళలు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. జీతం 15K to 25K 7981086239

అనంతపురం టౌన్లో పనిచేయడానికి ఇడ్లీ-వడ, పూరి, దోసెలు రుచికరముగా చేయడంలో అనుభవం కలిగిన వంటమాస్టర్స్ కావలెను. ✆ 83097 18300.

టీ మాస్టర్ కావలెను: మనం తాటిబెల్లం కాఫీ కేఫ్, తపోవనం, ATPలో పనిచేయుటకు. డ్యూటీ 5.30 AM - 2 PM జీతం: 15,000 సెల్: 8886868095.

ప్రముఖ కంపెనీ నందు మార్కెటింగ్ మేనేజర్స్‌గా (జిల్లా హెడ్ క్వాటర్స్‌లో) పనిచేయుటకు 10-15Yrs అనుభవం కలిగిన వారు కావలెను. ✆ 98491 22077.

ప్రముఖ ఫ్యాక్టరీలో పనిచేయుటకు 4సం॥ అనుభవం కల్గిన సేల్స్ రెప్రజెంటేటివ్స్ కావలెను. అర్హత ఏనీ డిగ్రీ&ఇంగ్లీష్ కంప్యూటర్ పరిజ్ఞానం ✆ 63024 32657.

తిరుపతిలోని ప్రముఖ హోంస్టే నందు పనిచేయుటకు డ్రైవర్, సూపర్‌వైజర్ కావలెను. Sal: 15000. భోజన వసతి సౌకర్యం కలదు. ✆ 96763 16441.

అనంతపురం నగరంలో ప్రముఖ విద్యా సంస్థ నందు పనిచేయుటకు ఆఫీస్‌బాయ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 9849397279, 08554 241007.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

Airtel Wifi ATPలో Work చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం 16.5k + ఇతరం. ✆ 9000029003, 9966623131 ఉమామహేశ్వర రెడ్డి.

ఆఫీస్‌బాయ్ కం॥ హెల్పర్ గత 40సం॥ నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలో పనిచేయుటకు వ: 45 సం॥లోపు 10th P/F. ✆ 9676116243

FACULTY/ TEACHERS

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

DRIVERS

Exp. Heavy Vehicle Drivers with Accommodation for International Couriers @ Bangalore. Cont: 9014530584, 9291901305.

SECURITY GUARDS

క్రింది ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ మరియు సెక్యూరిటీ గార్డులు కావలెను. అనంతపూర్, హిందూపూర్, కదిరి, పామిడి, తాడిపత్రి, పుట్టపర్తి, గుత్తి, ధర్మవరం. ✆ 8008800542, 9000492993.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును









ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ

(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ చట్టం LXIII 1951 క్రింద స్థాపించబడినది)

కర్నూలు బ్రాంచ్, బ్రాంచ్ చిరునామా: డి.నెం.50/706బి, బి-క్యాంప్, కర్నూలు-518002 (ఆం.ప్ర), ఫోన్: 08518-229056, ఇ-మెయిల్: kurnool@apsfc.com

ఇ- వేలం అమ్మకం ప్రకటన

SARFAESI చట్టం 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 ... 31.12.2025 ... "ఏలా ఉన్నది అక్కడ" ...

మెస్సర్స్ ... ప్రైవేట్ లిమిటెడ్	31.10.2025 నాటికి రూ.91,92,19,429/-
	డిమాండ్ నోటీసు తేది: 08.05.2017
	స్వాధీనత తేది: 03.11.2018

స్థిరాస్తుల వివరములు	రిజర్వు ధర (రూ.లక్షలలో)	ధరావత్తు (రూ.లక్షలలో)	బిడ్ పెంపుదల మొత్తం (రూ)
అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం రోడ్ ...	రూ. 293.18 లక్షలు	రూ. 36.65 లక్షలు	రూ. 1.00 లక్షలు

ఇ-వేలం తేది & సమయం: ఇ-వేలం పోర్టల్ https://www.bankauctions.in ద్వారా తేది.30.12.2025న ఉ.11.00 నుండి మ.1.00 గంటల వరకు ... https://esfc.ap.gov.in ... https://bankauctions.in ... ధరావత్తు (EMD)ను NEFT / RTGS ద్వారా ... ఖాతా నెంబరు: 005311011000353 (IFSC Code: UBIN0800538). ... తేది: 29.12.2025, సాయంత్రం గం.5.00 వరకు. ... 8886667101, 08518-229056 నందు ...

తేది: 23.11.2025, ప్రదేశం: కర్నూలు సం/- అధీకృత అధికారి, APSFC

పుట్టపర్తి
•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

రాష్ట్రపతికి ధర్మవరం పట్టుచీర బహూకరణ

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో పాల్గొనేందుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శనివారం పుట్టపర్తికి వచ్చారు. ఆమెకు విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు లోకేష్, సవిత ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సవిత ధర్మవరం పట్టుచీరను రాష్ట్రపతికి బహూకరించారు.

'అన్నదాత సుఖీభవ' నగదు జమపై హర్షం

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని యర్రదొడ్డి రైతు సేవా కేంద్రం వద్ద కూటమి నాయకులు, రైతులు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధులు రూ.7 వేలు రైతుల ఖాతాల్లో జమ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. నాయకులు రమేష్‌బాబు, అంజి, ఓంకార్ నాయక్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు, రైతులు

రేగాటిపల్లి చెరువుకు గంగపూజ

ధర్మవరం: మండలంలోని రేగాటిపల్లి చెరువు నిండి మరువ పారుతోంది. శనివారం జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, సతీమణి ఛాయాదేవి గ్రామస్థులతో కలిసి చెరువువద్ద గంగపూజ నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సురక్షిత తాగునీటి కేంద్రాన్ని మధుసూదన్‌రెడ్డి దంపతులు ప్రారంభించారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

మట్టిపాత్రలను కొనుగోలు చేస్తున్న భక్తులు

కదిరి, బుక్కపట్నం, పెనుకొండ, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి శతజయంతి వేడుకల్లో సందర్శకులకు ఏర్పాటు చేసిన ప్రదర్శనలు మైమరిపించాయి. అఖిల భారత డ్వాక్రా బజార్ ఆధ్వర్యంలో వస్తు, తినుబండారాలతో స్టాళ్లను ఏర్పాటు చేశారు. పుట్టపర్తికి సమీపంలోని ఎనుములపల్లి వద్ద రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి నిర్వాహకులు వచ్చారు. ఇందులో వివిధ రకాల దుస్తులు, సౌందర్య సాధనలు, అలంకరణ వస్తువులు, సాంప్రదాయ, చిరు ధాన్యాలతో తయారు చేసిన వంటకాలు, సహజ వనరులతో తయారు చేసిన మట్టి పాత్రలు, గృహాలంకరణ వస్తువులను ప్రదర్శించారు. విదేశీయులతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ఆసక్తిగా వస్తువులను తిలకించి, కొనుగోలు చేశారు. ప్రదర్శనలోని ఆహార పదార్థాల్లో చిరుధాన్య వంటకాల రుచులు చూశారు. ఇందులో రాయలసీమ చిరుధాన్య వంటలు, కోస్తా పూతరేకులు, పచ్చళ్లు ఆహార ప్రియులకు నోరూరించాయి. చిత్రావతినదిలో భక్తులు పడవల్లో విహరించారు.

సాయికి నృత్యనీరాజనం

నృత్యం చేస్తున్న బాలికలు

పుట్టపర్తి పట్టణం: సత్యసాయి శతజయంత్యుత్సవాల్లో భాగంగా నృత్య కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి, భరతనాట్యం వీక్షకులను అలరించాయి. శనివారం సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకూ పుట్టపర్తి శిల్పారామంలో ధర్మవరం శ్రీలలిత నాట్యకళానికేతన్, బాబూ బాలాజీ, శ్రీరమా లాలిత్య శిష్య బృందం గజముఖ వందన, పుట్టపర్తి పురాణం, కట్టెదురా వైకుంతం, పుట్టపర్తి సాయిదేవా.. వంటి 17 పాటలకు అభినయించిన భరతనాట్యం, కూచిపూడి నృత్యాలు ఆహుతులను అలరించాయి. అనంతరం నృత్య కళాకారులను నిర్వాహకులు ప్రశంసాపత్రాలు అందించి సత్కరించారు.

పుట్టపర్తి.. భక్తజన సంద్రం

సత్యసాయి శతజయంత్యుత్సవాలను పురస్కరించుకొని దేశ, విదేశాల నుంచి భారీగా వస్తున్న భక్తులతో పుట్టపర్తి కిటకిటలాడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం, ట్రస్టు వర్గాలు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం భక్తుల రద్దీ మరింత పెరగనుంది. **- ఈనాడు, పుట్టపర్తి**

పుట్టపర్తి రైల్వేస్టేషన్ వద్ద అన్నప్రసాదం తింటున్న భక్తులు

లోక్‌అదాలత్ సద్వినియోగం చేసుకోండి

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం కోర్టు ఆవరణలో డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీపడే క్రిమినల్, సివిల్ కేసులను పరిష్కరించు కోవచ్చన్నారు.

ఘనంగా సత్యసాయి జయంతి

మాట్లాడుతున్న సర్పంచి చలపతినాయక్, పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కదిరి మండలం పట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం సత్యసాయి శత జయంతి వేడుకలను పూర్వ విద్యార్థుల కమిటీ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. 1958వ సంవత్సరం నవంబర్ 19వ తేదీన పట్నం జడ్పీ ఉన్నత పాఠశాల సత్యసాయి బాబా చేతుల మీదుగా ప్రారంభించారు. బాబా చూపిన బాటలో సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, వైద్య, సేవా, సామాజిక రంగాల్లో చేపడుతున్న కార్యక్రమాల గురించి వక్తలు విద్యార్థులకు వివరించారు. పాఠశాలలో కొన్ని గదులు శిథిలావస్థకు చేరుకోవడంతో వాటిని పునర్నిర్మించాలని పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు తీర్మానం చేశారు. పోరెడ్డి గంగిరెడ్డి, మేక బయపురెడ్డి గదుల నిర్మాణానికి చెరో రూ.లక్ష విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో తిరుపతి మాజీ కలెక్టర్ వెంకటరమణారెడ్డి, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు శ్రీకాకుల సత్యనారాయణ, సభ్యులు విల్సన్, హనుమంతరెడ్డి, రామ్మూర్తిశర్మ, సుధీర్‌రెడ్డి, సర్పంచి చలపతినాయక్, సురేష్‌బాబు, పవన్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గుంతల పూడ్చివేత

'ఈనాడు' కథనానికి స్పందన

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని హిందూపురం రోడ్డులో ఏర్పడిన గుంతలను హైవే అధికారులు పూడ్చివేయించారు. గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన అడుగుకో గుంత.. ప్రయాణికుల చింత వార్తకు స్పందించిన అధికారులు ఈమార్గంలోని గుంతలను డస్ట్, కంకరతో పూడ్చి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించారు.









(c) eenadu

జీసీసీలే రీట్స్‌కు ఇంధనం!

- హైదరాబాద్, బెంగళూరుల్లో జోరుగా విస్తరణ
- ఆఫీసు స్థలం పెంచుకోవడంపై దృష్టి
- ఆదాయాల్లో ఆకర్షణీయ వృద్ధి



ఆఫీసు స్థలం, షాపింగ్ మాల్స్, ఇతర రకాల వాణిజ్య భవనాలను నిర్వహిస్తూ అద్దె రూపంలో ఆదాయాలు ఆర్జించే రీట్స్ (రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్) తమ కార్యకలాపాలు, ఆదాయాలను వేగంగా పెంచుకుంటున్నాయి. మన దేశంలోని ప్రధాన నగరాల్లో ఆఫీసు స్థలానికి గిరాకీ పెరగడమే కానీ, తగ్గుతున్న దాఖలాలు లేవు. దీంతో అదనంగా కొత్త భవనాలను తమ అజమాయిషీలోకి తెచ్చుకుని, ఆదాయాలు పెంచుకునే అవకాశం ఇక్కడి రీట్స్‌కు లభిస్తోంది. ఈ సానుకూలతను సొమ్ము చేసుకోవడానికి నెమ్మదిగా ఒక్కో మెట్టూ ఎక్కడానికి బదులు.. అందుబాటులో ఉన్న భవనాలు, ఆఫీసు స్థలం ఉన్న సంస్థలను కొనుగోలు చేయడానికి రీట్స్ ప్రాధాన్యం ఇస్తున్నాయి. తద్వారా తమ అజమాయిషీలో ఉన్న ఆఫీసు భవనాల సంఖ్యను వేగంగా పెంచుకుంటున్నాయి. దీనికి ప్రధాన ఇంధనం జీసీసీ (గ్లోబల్ కేపబులిటీ సెంటర్)ల నుంచి లభిస్తున్నట్లు తెలుస్తోంది.

స్టాక్‌మార్కెట్‌లో 4 సంస్థలు

రీట్స్‌ను నిర్వహిస్తున్న సంస్థలు ఎన్నో ఉన్నా, స్టాక్‌మార్కెట్లో నమోదైనవి 4 సంస్థలే. ఎంబసీ ఆఫీస్ పార్క్స్ రీట్, మైండ్‌స్పేస్ బిజినెస్ పార్క్స్ రీట్, బ్రూక్‌ఫీల్డ్ ఇండియా రియల్ ఎస్టేట్ ట్రస్ట్, నాలెడ్జ్ రియాల్టీ ట్రస్ట్ ఇందులో ఉన్నాయి. ఈ సంస్థల ఆదాయాల్లో ఇటీవల ఆకర్షణీయ వృద్ధి కనిపిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో జీసీసీల నుంచి ఆఫీసు స్థలానికి అధిక గిరాకీ లభించడంతో, రీట్స్ ఆదాయాలు పెరగడానికి అవకాశం కలిగిందని సంబంధిత వర్గాలు వివరిస్తున్నాయి. హైదరాబాద్, బెంగళూరు నగరాల్లో ఎంతో అధికంగా జీసీసీలు కొత్తగా ఏర్పాటవుతున్నాయి. దీంతో ఈ రెండు నగరాల్లో రీట్స్ కార్యకలాపాలు విస్తరిస్తున్నాయి.

- మైండ్‌స్పేస్ రీట్ ఏడాది కాలంలోనే అదనంగా దాదాపు 40 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థలాన్ని సమకూర్చుకుంది. సొంతంగా సమకూర్చుకున్న భవనాలతో పాటు ఇతర సంస్థలను కొనుగోలు చేయడం వల్ల ఇది సాధ్యమైంది.
- బెంగళూరులో 77 లక్షల చ.అ. విస్తీర్ణం ఉన్న గ్రేడ్-ఏ ఆఫీసు పార్క్ స్థలం కలిగిన సంస్థను బ్రూక్‌ఫీల్డ్ రీట్ కొనుగోలు చేయబోతోంది. దీంతో బ్రూక్‌ఫీల్డ్ రీట్ అజమాయిషీలో ఉన్న నిర్మాణ స్థలం ఏకంగా 31% పెరుగుతుంది.
- ఎంబసీ రీట్ ఈ ఆర్థిక సంవత్సరం మొదటి 6 నెలల్లో 35 లక్షల చ.అ. నిర్మాణ స్థలాన్ని అద్దెకు ఇచ్చింది. రీట్స్‌లో ఇదొక రికార్డు. ఈ సంస్థ అజమాయిషీలో దాదాపు 5 కోట్ల చ.అ. నిర్మాణ స్థలం ఉంది. చెన్నైలో కొత్త ప్రాజెక్టులను ఈ సంస్థ చేపట్టింది.
- సెబీ నిబంధనల ప్రకారం రీట్స్ నిర్వహిస్తున్న ఆస్తుల్లో కనీసం 80% ఆదాయాన్ని ఆర్జిస్తున్న ఆస్తులై ఉండాలి. అందుకే నిర్మాణం పూర్తై, సిద్ధంగా ఉన్న భవనాలను రీట్స్ సొంతం చేసుకుంటున్నాయి.

ఈ ఏడాది 8 కోట్ల చ.అ. స్థలం

అందుబాటులో ఉన్న ఆఫీసు స్థలాన్ని సొంతం చేసుకోవటానికి రీట్స్ ఆసక్తి చూపటానికి ప్రధాన కారణం జీసీసీల నుంచి లభిస్తున్న గిరాకీ. ఈ ఏడాది జనవరి - సెప్టెంబరు మధ్య 6 కోట్ల చ.అ. స్థలాన్ని రీట్స్ అద్దెకు ఇవ్వగా, అందులో 35% వాటా జీసీసీలదే. వివిధ సంస్థలు ఈ ఏడాది మొత్తం మీద 8 కోట్ల చ.అ. ఆఫీసు స్థలాన్ని అద్దెకు తీసుకునే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కొత్త జీసీసీలను ఆకర్షించడంలో హైదరాబాద్ ఇటీవల బెంగళూరును మించుతోంది. ఫార్మా, బయోటెక్నాలజీ, బీఎఫ్ఎస్ఐ (బ్యాంకింగ్ -ఆర్థిక సేవలు- బీమా)విభాగాలకు చెందిన బహుళజాతి సంస్థల జీసీసీలు హైదరాబాద్‌లో అధికంగా ఏర్పాటవుతున్నాయి. ఈ ఏడాదిలో కొత్తగా 40కి పైగా జీసీసీలు హైదరాబాద్‌లో ప్రారంభం అయ్యాయి. దీనివల్ల ఆఫీసు భవనాలకు గిరాకీ పెరుగుతోంది.

అద్దెలు ఆకర్షణీయం

ఆఫీసు స్థలం అద్దెలు హైదరాబాద్, బెంగళూరు, ముంబయి నగరాల్లో ఆకర్షణీయంగా ఉన్నట్లు సమాచారం. మార్కెట్ ధరల కంటే అధిక రేటుకు ఆఫీసు స్థలాన్ని అద్దెకు తీసుకోవడానికి జీసీసీలు ముందుకు రావటం దీనికి కారణంగా చెబుతున్నారు. అందుకే రీట్స్ ఉదారంగా తమ వాటాదార్లకు ఆదాయాన్ని పంచుతున్నాయి. సత్వ గ్రూపు, బ్లాక్‌స్టోన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న నాలెడ్జి రియాల్టీ ట్రస్ట్ ఈ మధ్యకాలంలోనే స్టాక్ఎక్స్ఛేంజీల్లో నమోదైంది. ఈ సంస్థ ఒక్కో యూనిట్‌కు రూ.1.55 చొప్పున రూ.690 కోట్లు వాటాదార్లకు పంచింది. ఇతర రీట్స్ కూడా ఉదారంగా ఆదాయాన్ని పంపిణీ చేస్తున్నాయి. వ్యాపార విస్తరణ అవకాశాలు అధికంగా కనిపిస్తూ ఉండటం, ఆదాయాల్లో వృద్ధి దీనికి కారణాలు.

- ఈనాడు, హైదరాబాద్

ఈనాడు బిజినెస్ వారాంతం

నెల్లూరు జిల్లాలో బిర్లాను కొత్త ఫైబర్ సిమెంట్ ప్లాంట్

మొదటి దశలో 600 కొత్త ఉద్యోగాలు

ఈనాడు, హైదరాబాద్: సీకే బిర్లా గ్రూపు సంస్థ బిర్లాను, ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో నూతన ఫైబర్ సిమెంట్ ప్లాంట్ నెలకొల్పనుంది. పైకప్పులు, గోడలు, పైపులు, నిర్మాణ రంగ రసాయనాలు, పుట్టీలు, ఫ్లోరింగ్ విభాగాల్లో అగ్రగామి బ్రాండుగా బిర్లాను ఉన్న విషయం విదితమే. తమ దీర్ఘకాలిక విస్తరణ వ్యూహాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు బిర్లాను ఎండీ, సీఈఓ అక్షత్ సేథ్ వెల్లడించారు. పారిశ్రామిక వసతులు, మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్నందున తమ కొత్త ప్లాంటు ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ ఉత్పత్తులకు గిరాకీ ఎంతో పెరుగుతోందని వివరించారు.

తొలిదశలో రూ.127 కోట్లు: బిర్లాను నెల్లూరు ఫైబర్ సిమెంట్ ప్లాంట్‌పై తొలి దశలో రూ.127 కోట్ల పెట్టుబడి పెడుతోంది. దీనివల్ల 600 కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ఈ ప్లాంట్ నుంచి ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌తో పాటు దక్షిణాది రాష్ట్రాలకు భవన నిర్మాణ ఉత్పత్తులను సరఫరా చేసేందుకు వీలవుతుందని అక్షత్ సేథ్ వెల్లడించారు. ఈ ఫైబర్ సిమెంట్ ప్లాంట్, ఫ్లైయాష్‌ను ఉపయోగించి ఫైబర్ సిమెంట్ ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్లాంట్‌తో పాటు మరి కొన్ని చిన్న, మధ్యతరహా అనుబంధ యూనిట్లు ఏర్పాటవుతాయి. రెండో దశలో పీవీసీ పైపులు, ఫిట్టింగ్‌లు, నిర్మాణ రసాయనాలు ఉత్పత్తి చేసే యూనిట్లు ఏర్పాటు చేస్తారు.

హైదరాబాద్‌లో సోల్-మిలీనియమ్ జీసీసీ

ఈనాడు, హైదరాబాద్: బహుళజాతి ఆరోగ్య సేవల సంస్థ సోల్-మిలీనియమ్ హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ సమీపంలో గ్లోబల్ కేపబులిటీ సెంటర్ (జీసీసీ)ని ఏర్పాటు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా తన కార్యకలాపాలను బలోపేతం చేయడానికి ఈ కేంద్రం ఉపకరిస్తుందని సోల్-మిలీనియమ్ విశ్వసిస్తోంది. హైదరాబాద్‌లో జీసీసీని సంస్థ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ పైటోర్ మ్లాడెక్, చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ మైఖేల్ బెకిన్స్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అర్వింద్ రాయ్ లాంఛనంగా ప్రారంభించారు. భారతదేశంలో దీర్ఘకాలిక వ్యూహంతో ముందుకు సాగుతున్నట్లు సోల్-మిలీనియమ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సంస్థ ప్రధానంగా వైద్య పరికరాల ఉత్పత్తిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తోంది. సోల్-కేర్, సోల్-గార్డ్ బ్రాండ్ల పేరుతో ఈ సంస్థ ఉత్పత్తులను అందిస్తోంది.

కొత్త 'లేబర్ కోడ్'ల ప్రభావం ఎంత?

- కార్మికులకు అదనపు భద్రత, సంక్షేమం
- కొన్ని రంగాల సంస్థలకు ఖర్చులు పెరిగే అవకాశం

దేశంలో ఇప్పటివరకు అమల్లో ఉన్న కార్మిక చట్టాలను సమీక్షించిన కేంద్ర ప్రభుత్వం.. తాజాగా 4 కొత్త లేబర్ కోడ్‌లను ప్రకటించింది. వేతనాల కోడ్- 2019, సామాజిక భద్రతా కోడ్- 2020, పారిశ్రామిక సంబంధాల కోడ్- 2020, వృత్తి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్- 2020 ఇందులో ఉన్నాయి. ఈ నెల 21 నుంచి ఇవి అమల్లోకి వచ్చాయి. దీంతో ఇప్పటివరకు అమల్లో ఉన్న 29 కార్మిక చట్టాలను హేతుబద్ధం చేసినట్లు అవుతోంది. కొత్త కోడ్‌ల వల్ల కార్మికులకు భద్రత, అదనపు ప్రయోజనాలు లభిస్తాయి. పని పరిస్థితులు మెరుగుపడతాయి. మెరుగైన కార్మిక-ఉద్యోగ విధానాలు అమల్లోకి వస్తాయి.

ఇదీ నేపథ్యం: మనదేశంలో 1930- 50 మధ్య రూపొందించిన కార్మిక చట్టాలే అధికంగా అమల్లో ఉన్నాయి. ఎంతో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చి, డిజిటల్/ గిగ్ ఆర్థిక వ్యవస్థలు విస్తరిస్తున్న ప్రస్తుత కాలానికి ఆ చట్టాలు సరిపోవనే ఆందోళన ఎంతో కాలంగా ఉంది. దశాబ్దాల నాటి పరిస్థితులకు అనుగుణంగా ఉన్న ఆ చట్టాలను పాటించటం ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాపార సంస్థలు, ఫ్యాక్టరీలకు ఎంతో కష్టంగా మారింది. అదే సమయంలో కార్మికులకు సరైన భద్రత, సంక్షేమం అందని పరిస్థితి ఏర్పడింది. దీనికి కొత్తగా రూపొందించిన లేబర్ కోడ్‌లు కొంత వరకూ పరిష్కారం చూపుతాయని కేంద్ర ప్రభుత్వం ఆశిస్తోంది.

కార్మిక ఆధారిత రంగాల్లో ప్రభావం ఇలా: కొన్ని రంగాల కంపెనీలకు కార్మిక వ్యయాలు పెరిగే అవకాశం ఉందని స్టాక్‌మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. కార్మిక శక్తిని అధికంగా వినియోగించే రసాయనాలు, రంగులు, చమురు, వాహన - వాహన విడిభాగాలు, ఔషధ రంగాల్లోని కంపెనీలకు వ్యయాలు పెరిగే అవకాశం ఉందని అంచనా. అదే సమయంలో కార్మికుల ఉత్పాదకత పెరుగుతుందని, అధికోత్పత్తి సాధ్యమవుతుందనే అభిప్రాయమూ వ్యక్తం అవుతోంది. పని పరిస్థితులు మెరుగుపడిన ఫలితంగా కార్మికులు తక్కువ సమయంలో ఎక్కువ ఉత్పత్తి నమోదు చేయగలుగుతారని భావిస్తున్నారు.

షేర్లపై ప్రభావం చూడాలి: కొత్త లేబర్ కోడ్‌ల వల్ల కార్మిక శక్తిని అధికంగా వినియోగించే కంపెనీల షేర్ల ధరలపై ఒత్తిడి పెరిగే అవకాశం లేకపోలేదని కొందరు స్టాక్ మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 'సోమవారం ఈ షేర్లు ఎలా స్పందిస్తాయనేది చూడాల'ని పేర్కొంటున్నారు. ఏషియన్ పెయింట్స్, హీరో మోటోకార్ప్, బజాజ్ ఆటో, ఎల్అండ్‌టీ, సిప్లా, డాక్టర్ రెడ్డీస్, అరబిందో ఫార్మా, టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్.. తదితర షేర్లపై ఆ వర్గాలు దృష్టి పెడుతున్నాయి.

ఎంతో మేలు: సీఐఐ-తెలంగాణ ఛైర్మన్

ఈనాడు, హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఆవిష్కరించిన నాలుగు 'లేబర్ కోడ్'లు అధికోత్పత్తికి, పోటీతత్వానికి, ఉద్యోగాల కల్పనకు వీలుకల్పిస్తాయని సీఐఐ-తెలంగాణ ఛైర్మన్ ఆర్.శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. దీన్నొక చరిత్రాత్మక మలుపుగా ఆయన అభివర్ణించారు. 29 వేర్వేరు చట్టాలను క్రోడీకరించి, సంక్షిప్తం చేసి ప్రభుత్వం తీసుకువచ్చిన 4 కోడ్‌ల వల్ల కార్మికులకు జీతభత్యాలు పెరుగుతాయని, సాంఘిక భద్రత లభిస్తుందని, పని ప్రదేశాల్లో భద్రత పటిష్ఠం అవుతుందని ఆయన తెలిపారు. మనదేశంలో కార్మిక, పారిశ్రామిక పరిస్థితులు ఎంతో మెరుగుపడతాయన్నారు.

సెన్సెక్స్‌లోకి ఇండిగో

డిసెంబరు 22 నుంచి

ఇండిగో బ్రాండ్‌పై విమానయాన సేవలు అందించే ఇంటర్‌గ్లోబల్ ఏవియేషన్ షేరు, బీఎస్ఈ సెన్సెక్స్‌లోకి డిసెంబరు 22 నుంచి జతకానుందని బీఎస్ఈ ఇండెక్స్ సర్వీసెస్ తెలిపింది. ఇదే సమయంలో టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్ షేరు, సెన్సెక్స్ నుంచి వైదొలగనుంది. బీఎస్ఈ 100 సూచీలోకి అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ స్థానంలో ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ షేరు రానుంది. బీఎస్ఈ 50లోకి ఇండస్ఇండ్ బ్యాంక్ షేరు స్థానంలో మ్యాక్స్ హెల్త్‌కేర్ ఇన్‌స్టిట్యూట్ షేరు వస్తుంది. బీఎస్ఈ నెక్స్ట్ 50 సూచీలో మ్యాక్స్ హెల్త్‌కేర్ ఇన్‌స్టిట్యూట్, అదానీ గ్రీన్ ఎనర్జీ షేర్లను ఇండస్ఇండ్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ భర్తీ చేయనున్నట్లు తెలిపింది.

ఐడీబీఐ బ్యాంక్ రేసులో కోటక్ మహీంద్రా బ్యాంక్!

ఐడీబీఐ బ్యాంకును వచ్చే మార్చి కల్లా ప్రైవేటీకరించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుండగా.. ఈ రేసులో కోటక్ మహీంద్రా బ్యాంక్ కూడా ఉందని వార్తలొస్తున్నాయి. ఆసక్తిగా ఉన్న సంస్థల్లో ఫెయిర్‌ఫాక్స్, ఓక్‌ట్రీ క్యాపిటల్‌తో పాటు కోటక్ మహీంద్రా బ్యాంక్ కూడా ఉందని ఎన్‌డీటీవీ ప్రాఫిట్ పేర్కొంది. రూ.లక్ష కోట్ల మార్కెట్ విలువ కలిగిన ఐడీబీఐ బ్యాంకులో 60% వాటా కొనాలంటే, ఏ సంస్థకైనా కష్టమే. అందుకే కొంత వాటాను ఈక్విటీ రూపంలో, మరికొంత వాటాను నగదు రూపేణ కొనుగోలు చేయాలన్నది కోటక్ బ్యాంక్ ఆలోచనగా చెబుతున్నారు.

కోడి గుడ్డు

23న ఫారం వద్ద రైతు అమ్మకం ధరలు (నెక్)
(100కు రూపాయలలో)

హైదరాబాద్	645
వరంగల్	647
విజయవాడ	660
తూ/ప గోదావరి	645
విశాఖపట్నం	635
చిత్తూరు	673

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: అనంతపురంలోని ఆర్డీటీ క్రీడా మైదానంలో ఈ నెల 21న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి



రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపిక

జూడో పోటీలు జరిగాయి. ఈ పోటీలకు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల (కళాజ్యోతి సర్కిల్)కు చెందిన యువసంధ్య, సింధు, దాక్షాయని పాల్గొన్నారు. అండర్-14, 19 విభాగాల్లో 32, 36 కేజీల కేటగిరిల్లో సింధు, యువ సంధ్య, దాక్షాయని జూడోలో ఉత్తమ ఆటతీరును కనబర్చి బంగారు పతకాలు సాధించారు. దీంతో త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు వీరిని ఎంపిక చేశారు. శనివారం విజేతలను హెచ్‌ఎం సుమన, పీడీలు స్వరూప, సరళ, కోచ్ ఇనాయత్ బాషా అభినందించారు.

విద్యార్థినులను అభినందిస్తున్న పీడీలు

రాష్ట్రపతికి స్వాగతం పలుకుతున్న ఐజీ రవిప్రకాష్, చిత్రంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ద్రౌపదీ ముర్ముకు సత్యసాయి చిత్రపటాన్ని అందజేస్తున్న శ్రీసత్యసాయి ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్.. చిత్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్

ఉపరాష్ట్రపతికి స్వాగతం పలుకుతున్న డీఐజీ షిమోషి, ఎస్పీ సతీష్‌కుమార్

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతులకు ఘన స్వాగతం

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో పాల్గొనేందుకు శనివారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధకృష్ణన్ పుట్టపర్తికి వచ్చారు. విమానాశ్రయంలో వారికి ఐజీ రవిప్రకాష్, డీఐజీ షిమోషి, ఎస్పీ సతీష్‌కుమార్ ఘనస్వాగతం పలికారు.

విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించండి

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: పదోతరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఏజీసీడీవో అనిత ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో దస్త్రాలను తనిఖీ చేశారు.

ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి: ఎస్టీయూ

గాండ్లపెంట: సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి రామమోహన్ డిమాండ్ చేశారు. మండలంలోని ప్రైమరీ, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో శనివారం సభ్యత్వ నమోదు చేశారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పునకు ప్రభుత్వం ప్రతిగా రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. ఎస్జీటీలకు తెలుగు, హిందీ పాఠశాల సహాయకులుగా పదోన్నతులు కల్పించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఆసీఫ్, మండల నాయకులు చక్రపాణి, కరుణాకర్, వేణు, అంజాద్, సాయిరాం, హుసేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిర్ణయించిన ధరలు వసూలు చేయాలి

ధర్మవరం పట్టణం, : వ్యాధి నిర్ధారిత రక్త పరీక్షలకు ల్యాబ్ టెక్నీషియన్ల సంఘం సూచించిన ధరలనే వసూలు చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కాడిశెట్టి రామ్మోహన్ స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని ల్యాబ్ టెక్నీషియన్ల కార్యాలయంలో రక్త పరీక్షల ధరలను తెలిపే పట్టికను ఆ సంఘం ప్రతినిధులు విడుదల చేశారు. డివిజన్ అధ్యక్షుడు అంజన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు అశోక్ నాయక్, సెక్రటరీ మనోహర్ పాల్గొన్నారు.



(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

మాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, మాల అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (23 నవంబరు, 2025 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయో డేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

మట్టి కోటలు మైమరిపిస్తున్నాయి..!

చిత్రం చూడగానే విశాఖలోని భీమిలి ఎర్రమట్టి దిబ్బలు అనుకుంటున్నారా.. అయితే పొరబడినట్లే. వజ్రపుకొత్తూరు మండలం ఒంకులూరు-మెట్టూరు మధ్య శతాబ్దాల కిందట పుట్టిన రాకాసి గెడ్డలివి దిబ్బలివి. కన్నెళ్ల కిందట మహేంద్రతనయ నది నుంచి ఉద్ధృతంగా ప్రవాహం రావడంతో గెడ్డ కోతకు గురై భూమట్టం నుంచి దాదాపు వంద అడుగుల లోతు వరకు కొట్టుకుపోయింది. అప్పటి నుంచే ఇవి ఏర్పడ్డాయి. ప్రస్తుతం నీరు లేని ఈ గెడ్డలో అడుగు పెడితే ఎత్తయిన కొండలు, పచ్చని తోటలు మధ్యలో ఎర్ర మట్టి దిబ్బలతో సుందరంగా కనిపిస్తోంది. - న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

ఈ నేలలో ఉప్పుంది..!

బోరు ద్వారా మడిలోకి నీరు తరలింపు

సాధారణంగా ఉప్పు తయారు చేయాలంటే సముద్రపు నీటిని తీర ప్రాంత భూముల్లో నింపుతారు. అది ఎండ తీవ్రతకు ఎండి ఉప్పుగా మారుతుంది. కాని సంతబొమ్మాళి మండలం నౌపడ ప్రాంతంలో బోరు నీటి నుంచి ఉప్పు తయారు చేస్తున్నారు. -న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

● సంతబొమ్మాళి మండలం నౌపడ, మర్రిపాడు, తెలగపేట, యామలపేట తదితర ప్రాంతాల్లో బోర్ల నుంచి వచ్చే నీటితో ఉప్పు పండిస్తున్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పలు కంపెనీలకు ఉప్పు భూములు లీజు పద్ధతిలో అప్పగించారు. వారు సముద్రపు నీటిని తీసుకొచ్చి మడుల్లో నింపి ఉప్పు సాగు చేసేవారు. గడువు ముగిసిపోవడంతో, కేంద్రం తిరిగి లీజులు పునరుద్ధరించకపోవడంతో పలువురు రైతులు ఇక్కడ భిన్నమైన పద్ధతిని అనుసరించక తప్పలేదు. ఈ ప్రాంతాల్లో కుంతాల విస్తీర్ణం చాల తక్కువ. సముద్ర నీటిని తీసుకొచ్చి మడుల్లో నింపి ఉప్పు సాగు చేసే అవకాశం లేదు. దీంతో మోటారు ద్వారా భూగర్భ జలాలను తోడి ఆ నీటితో ఉప్పు తయారు చేస్తున్నారు.

తయారీ ఇలా..

★ ఉప్పు తయారీకి లవణ శాతం ఎక్కువ ఉన్న నీరు కావాలి. తీర ప్రాంత భూగర్భంలో 40-50 అడుగుల్లోపే ఇలాంటి నీరు పుష్కలంగా దొరుకుతుంది. బోర్ల నుంచి తోడిన నీటిలో లవణ శాతం 5-7 వరకు ఉంటుంది.

★ సన్నటి కాలువల ద్వారా చిన్న మడుల్లోకి ఆ నీటిని పంపుతారు. ఎండ తీవ్రత ఆధారంగా ఐదారు రోజులు ఉంచుతారు. ఉప్పు సాంద్రత 10-18 శాతానికి చేరుకుంటుంది. అక్కడ నుంచి మరో మడికి తరలిస్తే 24 శాతం. ఉప్పు పండించే ప్రధాన మడిలోకి వెళితే 28 శాతంగా మారుతుంది. అనంతరం ఆరేడు రోజుల్లోనే ఉప్పు సేకరిస్తారు.

★ నౌపడ ప్రాంతాల్లో ఉప్పు సాగు శ్రమ, తెలివితేటలపై ఆధారపడి ఉంటుంది. పెద్దసంఖ్యలో ఇక్కడ ఉపాధి పొందుతున్నారు. ఏటా డిసెంబరులో ఉప్పు పనులు ప్రారంభిస్తారు. ఉప్పు సాంద్రతను హైడ్రో మీటరు ద్వారా రైతులు ఎప్పటికప్పుడు పరీక్షిస్తుంటారు. జనవరి నుంచి ఉప్పుతీత ఉంటుంది.

6.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణే లక్ష్యం

ఈ ఏడాది 6.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా చర్యలు తీసుకున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కోటబొమ్మాళి సహకార సొసైటీలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించి మాట్లాడారు. - న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

బెల్జియం వధువు.. సిక్కోలు వరుడు

విదేశీ యువతిని సిక్కోలు యువకుడు శనివారం పరిణయమాడాడు. నగరంలోని కొత్త రోడ్డులోని కల్యాణ మండపం ఇందుకు వేదిక నిలిచింది. హయతినగరానికి చెందిన శ్రీరంగనాథ్ సాహిత్ లండన్‌లోని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం చేస్తున్నారు. అక్కడ పని చేస్తున్న బెల్జియం దేశానికి చెందిన కెమిలీ మస్కర్‌తో పరిచయం ప్రేమగా మారింది. ఇరు కుటుంబాలు అంగీకారంతో పెళ్లి భాజాలు మోగాయి. పెళ్లికి హాజరైన వధువు తల్లిదండ్రులు, బంధువులు భారతీయ సంప్రదాయ దుస్తులు ధరించి సందడి చేశారు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

ఆన్‌లైన్‌లో చెల్లించేయ్ బాస్..!

-న్యూస్‌టుడే, సోంపేట హిరమండలం, పాతపట్నం

పంచాయతీల్లో వసూలు చేస్తున్న ఇంటి పన్నులో అవకతవకలు జరగకుండా ఆన్‌లైన్‌లోనే కట్టేలా ప్రభుత్వం నిర్ణయించింది. పాతపద్ధతికి ముగింపు పలకాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఇకపై పన్ను బకాయిల నోటీసులు వాట్సప్, ఎస్సెమ్మెస్ రూపంలో యజమానులకు సమాచారం రానుంది.

● పన్ను మొత్తాన్ని క్యూఆర్‌కోడ్, యూపీఐ ద్వారా చెల్లించేలా ఏర్పాటు చేశారు. దీంతో పన్ను మొత్తాలు పంచాయతీ ఖాతాలకు చేరే అవకాశం ఉంటుంది.

● ప్రస్తుతం ఉన్న విధానంలో పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది నాలుగైదు పన్ను చెల్లింపులకు సంబంధించిన రసీదు పుస్తకాలు అందుబాటులో ఉంచుకొని కొన్నింటిని మాత్రమే ఖాతాల్లో జమ చేస్తున్నారు. దీంతో ఆస్తిపన్ను సొమ్ము పక్కదారి పడుతోంది.

ఆస్తిపన్ను పాత పద్ధతికి ముగింపు..!

● వాట్సప్ ద్వారా వచ్చిన సమాచారం మేరకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం, యూపీఐ ద్వారా పన్ను చెల్లింపు జరిగితే రసీదు చరవాణికే వస్తుంది.

● ఆస్తిపన్ను చెల్లించేందుకు మార్చి వరకు గడువు ఉన్నప్పటికీ డిసెంబర్‌లోగా చెల్లింపులు పూర్తి చేయాలని పంచాయతీలకు ఆదేశాలు జారీ అయ్యాయి.

● ఇంటి యజమానులకు అవగాహన లేకపోతే సచివాలయం వద్దకు వెళ్లి వివరాలు అందజేస్తే క్యూఆర్‌కోడ్ ద్వారా చెల్లింపులు జరపొచ్చు. ఎక్కడైనా ఆన్‌లైన్‌లో కాకుండా రసీదులు అందజేసి ఆస్తిపన్ను వసూలు చేసేందుకు ప్రయత్నిస్తే చెల్లించొద్దని డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ ఈవోలు అవగాహన కలిగిస్తున్నారు.

● స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా సంబంధిత గ్రామాలకు చెందిన ఆస్తి పన్ను వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి వాట్సప్, ఇతర సందేశాల ద్వారా డిమాండ్ నోటీసులు ఇంటియజమానులకు పంపిస్తారు.

● జిల్లాలో 912 పంచాయతీలుండగా 12 మేజర్ పంచాయతీలున్నాయి. వీటి పరంగానే ఎక్కువగా ఆస్తిపన్ను వసూలు జరగాల్సి ఉంది. జిల్లాలో ఆస్తి పన్ను రూ. 30 కోట్లు చెల్లించాల్సి ఉండగా ప్రస్తుతానికి కేవలం 9 శాతం మాత్రమే వసూలైంది.

● ఆన్‌లైన్ ద్వారానే పన్నులు చెల్లించాలి. రసీదులు ఇచ్చి వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు. సంబంధిత యజమానులకు అవగాహన కలిగించాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు, ఈవోలపై చర్యలు తీసుకుంటాం.' అని జిల్లా పంచాయతీ కార్యదర్శి భారతీ సౌజన్య తెలిపారు.

మరో నాలుగు నెలలు..!

● నూతన కలెక్టరేట్ భవనం అందుబాటులోకి
● 84 శాఖలకు గదుల కేటాయింపు

–న్యూస్‌టుడే, కలెక్టరేట్ (శ్రీకాకుళం)

కలెక్టర్ కార్యాలయ భవన సముదాయ నిర్మాణ పనులు నత్తనడకన 9 ఏళ్ల పాటు సాగాయి. ప్రస్తుతం తుది దశకు చేరుకున్న పనులు నాలుగు నెలల్లో పూర్తవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. 2016లో అప్పటి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయడంతోపాటు 23 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించేందుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది.

★ నూతన కలెక్టర్ కార్యాలయ సముదాయంలో సీలింగ్, ఎలక్ట్రికల్, బాత్‌రూమ్ ఇతర పనులతోపాటు అన్ని శాఖలకు సంబంధించి ఫర్నీచర్ తీసుకోవాలి. ఈ సౌకర్యాల ఏర్పాటుకు సమయం పడుతుందని అధికారులు చెబుతుండగా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అనుకున్న దాని కంటే ముందే పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు.

★ ఇప్పటికే నాలుగు అంతస్తుల్లో 84 ప్రభుత్వ శాఖలకు గదులు కేటాయించారు. ఆయా శాఖలకు అనుగుణంగా ఏర్పాట్లకు రహదారులు, భవనాల శాఖ అధికారులతో కలిసి ముందుకెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు.

★ కార్యాలయ నిర్మాణానికి రూ.116 కోట్లు ఖర్చు కాగా, మరిన్ని మెరుగైన వసతుల కల్పనకు మరో రూ.31 కోట్లు కావాలని ప్రభుత్వానికి లేఖ రాశారు. కలెక్టర్ ప్రత్యేక నిధులు రూ.5 కోట్లు విడుదల చేయడంతో ఎలక్ట్రికల్, సీలింగ్‌తో పాటు ఇతర వసతుల కల్పనకు నిధులు వినియోగిస్తున్నారు.

నిర్మాణంలో ఉన్న కలెక్టర్ కార్యాలయ సముదాయం

జీవితాలతో ఆటలు..!

– న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

రాష్ట్ర క్రీడా సంఘాల గుర్తింపు క్రమబద్ధీకరించకపోవడంతో వందలాదిమంది సీనియర్ జాతీయస్థాయి క్రీడాకారులు ఆటలో శ్రమించి సాధించిన ధ్రువపత్రాలు పనికి రావడం లేదు. ఒకవైపు అసోసియేషన్ ప్రతినిధుల నిర్లక్ష్యం, మరోవైపు ఆధిపత్య పోరుతో క్రీడాకారుల జీవితాలు అంధకారమయమవుతోంది.

ప్రయోజనాలు ఇలా..

★ గుర్తింపు ఉన్న క్రీడా సంఘాల్లో ఉంటే ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం, క్రీడాసామగ్రి అందుతుంది.
★ గ్రూప్-1, గ్రూప్-2, డీఎస్సీ ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు క్రీడాకోటాలో రిజర్వేషన్ లభిస్తుంది.
★ శాప్ గుర్తింపు లేకుండా, రెన్యువల్ చేయకుండా పోటీలు నిర్వహించకూడదు. ఇలాంటివి ఉంటే శాప్‌కు ఫిర్యాదు చేయొచ్చు.

శాప్ గుర్తింపు ఉన్న క్రీడా సంఘాలివి

బాల్ బ్యాడ్మింటన్, బ్యాడ్మింటన్, సాఫ్ట్ టెన్నిస్, అమెచ్యూర్ అక్వాటిక్స్, జూడో, చదరంగం, జిమ్నాస్టిక్స్, కుడో, యోగా

★ రాష్ట్ర, జిల్లాస్థాయిలో కొన్ని క్రీడా సంఘాలకు గుర్తింపు లేకపోవడంతో క్రీడాకారులు ఎన్ని ఘనతలు సాధించినా.. ప్రయోజనం ఉండట్లేదు. రాష్ట్రంలో కబడ్డీ సంఘానికి గుర్తింపు లేకపోగా పదవులపై యావతో కొంతమంది స్వార్థపరులు సంఘాన్ని భ్రష్టు పట్టించడంతో క్రీడా స్ఫూర్తి కనుమరుగైపోతోంది. న్యాయం చేయాల్సిన పాలకులే అన్యాయం చేస్తుండటంతో ఆటగాళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ క్రీడలు, క్రీడాకారులకు అండగా ఉండాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం క్రీడాకోటాను రెండు శాతం నుంచి మూడు శాతానికి పెంచింది. ఇటీవల విడుదల చేసిన ఉపాధ్యాయుల భర్తీలో పలువురు క్రీడాకారులకు పరీక్షలతో సంబంధం లేకుండా ప్రత్యేక క్రీడాకోటా డీఎస్సీని విడుదల చేసింది.

గుర్తింపు లేని సంఘాలతో క్రీడాకారులకు అన్యాయం

● జిల్లాలో కబడ్డీ సంఘానికి గతంలో తెదేపా నుంచి యార్లగడ్డ వెంకన్నచౌదరి అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. అందులో నుంచి బయటకొచ్చిన వైకాపాకు చెందిన వ్యక్తి మరో సంఘాన్ని ఏర్పాటు చేసి కృష్ణదాస్ కొడుకు ధర్మాన లింగన్నాయుడును నియమించారు. ప్రభుత్వం మారిపోవడంతో ప్రస్తుతం శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అధ్యక్షుడిగా ఉన్నారు.

క్రీడాకారులు ఇవి తెలుసుకోవాలి

● పోటీల్లో పాల్గొనే ముందే సంబంధిత సంఘానికి గుర్తింపు ఉందా లేదా అనేది తెలుసుకునేందుకు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి(డీఎస్‌డీవో)ను సంప్రదించాలి. ● క్రీడా యాప్‌లో వ్యక్తిగతంగా నమోదు అయితే తెలుసుకోవచ్చు. ● వీటి నిర్వహణ తీరు సంతృప్తికరంగా లేకపోతే విజయవాడలోని శాప్ కార్యాలయానికి ఫిర్యాదు చేయొచ్చు.

రెన్యువల్ చేసుకోని సంఘాలు

సాఫ్ట్‌బాల్, రోలర్ స్కేటింగ్, ఫెన్సింగ్, పెన్‌కాక్‌సిలాట్, టెన్నీకాయిట్, డెఫ్ స్పోర్ట్స్, ఆట్యా పాట్యా, ఖో-ఖో, బాస్కెట్ బాల్, సెపక్‌తక్రా, రగ్బీ, హ్యాండ్‌బాల్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, పారాస్పోర్ట్స్, ఆర్చరీ, జుజిస్టు, స్కూలింగ్ అండ్ రోయింగ్, ఫుట్‌బాల్, హాకీ, కబడ్డీ, రైఫిల్‌షూటింగ్, కనోయింగ్ అండ్ కయాంగ్, తైక్వాండో, లాన్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్

272 జీవో ప్రకారం.. ప్రతి క్రీడా సంఘం గుర్తింపు తీసుకోవాల్సిందే. కొన్ని సంఘాలు దరఖాస్తు చేసుకున్నాయి. తీసుకోని వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.' అని శాప్ ఛైర్మన్ రవినాయుడు తెలిపారు.

రెడ్‌క్రాస్ సేవలు విస్తరించండి

అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: రెడ్‌క్రాస్ సేవలు మరింత విస్తరించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని రెడ్‌క్రాస్ కార్యాలయంలో కలెక్టర్ నిధులు రూ. 19.54 లక్షలతో సమకూర్చిన అంబులెన్స్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు పి. జగన్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

POLYCAB LT/HT Power & Control Cables
Stockist:
SPARK ENTERPRISES
DABAGARDENS, VISAKHAPATNAM.
CELL: 9963223454, 9849022345
e-mail: spa_ark2004@yahoo.com

WANTED CIVIL ENGINEERS
B Tech/DCE Having Knowledge in execution of Major Building Projects, CC Roads, Drains etc with minimum 5 years experience having knowledge in handling the project individually and knowledge in taking levels to work at Jangareddygudem, Eluru District, A.P.
RVR INFRA DEVELOPERS
2-1-59, 4th floor, Rayanam's Complex,
Opp Subhadra Arcade Complex,
Bhanugudi Junction, KAKINADA.
E mail : rvrinfradevelopers@yahoo.com

మూగజీవాల మృత్యుఘోష

చనిపోయిన పుంగనూరు దూడ

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయంలో పశుసంరక్షణను ఆలయ అధికారులు విస్మరించడంతో మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. ఆలయానికి భక్తులు అందించిన 13 ఆవులు, దూడలుండగా పుంగనూరు దూడ శుక్రవారం రాత్రి మృతి చెందడంపై భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోశాల నిర్వహణను ఆలయ అధికారులు కొద్ది నెలల క్రితం రైతులకు ఇచ్చేందుకు సిద్ధపడ్డారు. అప్పగిస్తే ధర్నాలు చేస్తామని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు హెచ్చరించడంతో నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. గోవులు, దూడలు అనారోగ్యంతో తరచూ మృత్యువాత పడుతుండటంతో భక్తుల్లో ఆందోళన నెలకొంది. భక్తులు అరటిపళ్లు పెట్టడం వల్లే దూడలు చనిపోతున్నాయని ఈవో కెఎన్‌వీడీ ప్రసాద్ తెలిపారు.

సత్యసాయికి నృత్యాంజలి..!

–న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

జిల్లా వ్యాప్తంగా పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం ఆలయాల్లో బాలవికాస్ పేరిట నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, నగర సంకీర్తన, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రఘుపాత్రుని శిష్యబృందం శాస్త్రీయ నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

WANTED
DISTRIBUTOR / WHOLESALER
Poomline®
INNER WEAR
Vests | Trunks | Babywear
Contact : 86670 30656
A Product of
Poomex®
aims

ఇష్టారాజ్యం.. ఇదిగో సాక్ష్యం..!

ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం

ఇసుక దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోతోంది. వంశధార, నాగావళి నదిలో ఇష్టారాజ్యంగా తవ్వేస్తూ ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్నారు. నదీ గర్భాల్లో పొక్లెయిన్లు దించేసి అగాధాలు సృష్టిస్తున్నారు. నిత్యం వందల సంఖ్యలో లారీలు జిల్లాను దాటుకుంటూ వెళ్తున్నా.. రేవుల్లో ట్రాక్టర్ల జాతర తలపిస్తున్నా.. అధికారుల్లో చలనం కలగడం లేదు.

శ్రీకాకుళం గ్రామీణ మండలం కిల్లిపాలెం వద్ద ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలింపు

పెచ్చుమీరిన అక్రమ ఇసుక తవ్వకాలు

జిల్లాలో అనుమతులు ఉన్నవి డీసిల్టేషన్ 14, సెమీ మెకనైజ్డ్ ఎనిమిది రేవులు ఉన్నాయి. అనధికారికంగా 30కిపైగా నడుస్తున్నాయి. చాలా వరకు రేవుల్లో యంత్రాలతో తవ్వకాలు జరుపుతూ ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్నారు. వాహనాలు వెళ్లేలా నదుల్లో రోడ్లు నిర్మించి దోపిడీ చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా.. అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. వాహనాలు పట్టుకున్నా లేదా రేవుల్లో పరిశీలనకు వెళితే రాజకీయ నేతల నుంచి ఒత్తిళ్లు ఉంటున్నాయని కొందరు అధికారులు బహిరంగంగానే చెబుతున్నారు.

అనధికారికంగా నడుస్తున్న రేవుల్లో ట్రాక్టరు ఇసుకకు రూ.500 వసూలు చేస్తున్నారు. సమీపంలో లోడు వేస్తే ట్రాక్టరు యజమానులు రూ.1500 నుంచి రూ.2 వేలు తీసుకుంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో లారీకి నేరుగా ఎత్తకుండా ట్రాక్టరు ద్వారా లోడింగ్ చేసి ఖాళీ ప్రదేశాలు, తోటల్లో నిల్వ చేసి రాత్రి సమయాల్లో విశాఖపట్నానికి తరలిస్తున్నారు. ఒక్కో లారీ రూ.6వేల నుంచి రూ.8 వేల వరకు తీసుకుంటున్నారు. ఇలా జిల్లా మీదుగా కనీసం రోజుకు 200 లారీలు వెళతాయని సమాచారం.

★ అనుమతుల మేరకు మాత్రమే ఇసుక తవ్వకాలు చేపట్టాలి. నదుల్లో భారీ యంత్రాలు దించి అనధికారికంగా తవ్వకాలు చేపట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే కొన్ని వాహనాలు సీజ్ చేశాం. ఎవరినీ ఉపేక్షించేది లేదు.
– ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, సంయుక్త కలెక్టర్

శ్రీకాకుళం గ్రామీణ మండలంలో భైరి, కరజాడ గ్రామాల పరిధిలో ఎన్‌హెచ్-16 వంతెన కింద ఇరువైపులా తవ్వకాలు చేస్తున్నారు. నరసన్నపేట మండలం, కొత్తూరు మండలంలో కడుము, బంకి, నివగం, కుంటిభద్ర, హిరమండలం లోని కోరాడ, పిండ్రువాడ, అక్కరాపల్లి. ఆమదాలవలస మండలం చవ్వాకులపేట, ముద్దాడపేట, దూసి, ఎస్టీవాడ, బూర్జ, సరుబుజ్జిలి, నరసన్నపేట మండలాల్లో నదీతీర గ్రామాల్లో ఎక్కడికక్కడ రేవులు ఏర్పాటు చేసి ఇసుక దోచేస్తున్నారు.

మావో భావాలకు ఆకర్షితులు కావొద్దు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: యువత మావో భావాలకు ఆకర్షితులు కావొద్దని, ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. శనివారం విలేకరులతో జిల్లాలో మావోయిస్టులు తలదాచుకునే అవకాశముందని భావించి నిఘా పెంచామన్నారు. మావోయిస్టు సిద్ధాంతాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు గతేడాది కంటే తగ్గాయన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

మాసాంతపు నేర సమీక్ష నిర్వహించి విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తప్పవన్నారు. జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. రాజీకి అనుకూలంగా ఉండే కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలన్నారు.

(c) eenadu

ఒక ఉపాధ్యాయుడు.. ఇద్దరు విద్యార్థులు

సారవకోట మండలం కోదడ్డ పనస ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు మాత్రమే చదువుతున్నారు. గత విద్యా సంవత్సరంలో 10 మందికి అయిదు గురు 6వ తరగతికి వెళ్లారని, కొందరు ప్రైవేటు పాఠశాలలో చేరడంతో చివరికి ఇద్దరు విద్యార్థులు మాత్రమే మిగిలారని ఉపాధ్యాయుడు జి.పాపారావు తెలిపారు. ఒకరు 4వ తరగతి, మరో విద్యార్థి 5వ తరగతి చదువుతున్నట్లు పేర్కొన్నారు. దీనిపై మండల విద్యాశాఖాధికారి ఎం.వెంకటరమణ మాట్లాడుతూ.. విద్యార్థుల సంఖ్య పెంచేందుకు గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. – న్యూస్‌టుడే, సారవకోట

లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలి

నిరసన తెలుపుతున్న కార్మిక, ఉద్యోగ సంఘాల నాయకులు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: దేశంలో కార్పొరేట్ శక్తులకు మేలు కలిగించి, కార్మికులకు నష్టాన్ని చేకూర్చే లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని లేకుంటే ఐక్య పోరాటాలకు దిగుతామని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పి.తేజేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకుడు సీహెచ్.గోవిందరావు, ఇఫ్టూ నాయకుడు ఎం.క్రాంతి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లేబర్ కోడ్స్ నోటిఫై చేయడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయం గాంధీ విగ్రహం వద్ద కార్మిక, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచనను విరమించుకోవాలని కోరారు. నాయకులు సీహెచ్.అమ్మన్నాయుడు, డి.గణేష్, టి.తిరుపతిరావు, ఆర్.ప్రకాశ్‌రావు, గోవర్ధనరావు, డి.వాసుదేవరావు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలు

విజేతలతో నిర్వాహకులు, వ్యాయామోపాధ్యాయులు

మందస, న్యూస్‌టుడే: మందస మండలం సొండిపూడి ఉన్నత పాఠశాల క్రీడా మైదానం వేదికగా జరిగిన రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ క్రీడా పోటీలు శనివారంతో ముగిశాయి. అండర్-14 బాలుర విభాగంలో కాకినాడ జిల్లాకు చెందిన ఎన్.గౌతమ్ సంజయ్, బాలికల విభాగంలో అనంతపురం జిల్లాకు చెందిన కె.జ్యోతిక విజేతలుగా నిలిచారు. బాలుర విభాగంలో జి.మహిధర్(అనంతపురం), కె.జయంత్(శ్రీకాకుళం), జి.పురుషోత్తం(అనంతపురం) తరువాత స్థానాల్లో నిలిచారు. బాలికల విభాగంలో కె.ఇందు(విజయనగరం), ఎన్.దివ్య(శ్రీకాకుళం), పి.లావణ్య(బీఆర్ అంబేడ్కర్ కోనసీమ) వరుస స్థానాలు సాధించారు. పీఈటీల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.తవిటయ్య, ప్రధానోపాధ్యాయుడు బి.సుందర్‌సోలమన్ పర్యవేక్షణలో ఈ పోటీలు జరిగాయి. ఎంఈవో లక్ష్మణరావు పాల్గొన్నారు.

చిన్నారులకు పరుపుల పంపిణీ

గార(శ్రీకూర్మం), కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకూర్మంలోని నవజీవన్ నిరాశ్రిత చిల్డ్రన్ హోమ్‌లో 35 మంది చిన్నారులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పరుపులు అందజేసింది. కార్యదర్శి కె.హరిబాబు ఇటీవల చిల్డ్రన్ హోమ్‌ను సందర్శించారు. చిన్నారులు నేలపైనే నిద్రిస్తున్నట్లు గుర్తించి సమస్యను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా దృష్టికి తీసుకువెళ్లారు. ఇండియన్, స్టేట్ బ్యాంకుల సహకారంతో సమకూర్చిన పరుపులను జిల్లా కేంద్రంలోని న్యాయస్థానం ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీటిని శనివారం అందజేశారు.

పరుపులు అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా

బ్యాంకు గ్యారెంటీలపై పదేపదే చెప్పాలా?

● 8 శాతమే పూర్తవడంపై మంత్రి అసహనం

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: ఏటా నవంబరు నుంచి మార్చి వరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఉంటుందని తెలిసినా, కలెక్టర్, సంయుక్త కలెక్టర్ నెలరోజుల నుంచి చెబుతున్నా మిల్లర్లలో కేవలం 8 శాతం బ్యాంకు గ్యారెంటీలివ్వడంపై రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అసహనం వ్యక్తంచేశారు. కోటబొమ్మాళి సహకార సొసైటీలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. బియ్యం పరిశ్రమపై చాలా మంది ఆధారపడుతుంటారని 264 మిల్లులకు కేవలం 33 మంది మాత్రమే బ్యాంకు గ్యారెంటీలు ఇవ్వడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. మూడు రోజుల్లో అంతా సమర్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, సీఎస్ జిల్లా మేనేజర్ వేణుగోపాలరావు, ఆర్డీవో కృష్ణమూర్తి, కూటమి నాయకులు పాల్గొన్నారు. అనంతరం వేరుశనగ విత్తనాలను రైతులకు అందజేశారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

నిరసన తెలుపుతున్న పోరాట కమిటీ ప్రతినిధులు, రైతులు

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: ఒంకులూరులో కార్గో విమానాశ్రయం ఏర్పాటు వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో శనివారం రైతులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పచ్చని ఉద్దాన ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు చేసి పర్యావరణాన్ని నాశనం చేయొద్దన్నారు. విమానాశ్రయం ప్రతిపాదనలు విరమించుకోవాలని కోరారు. ఈనెల 26 వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కమిటీ అధ్యక్షుడు కొమర వాసు, కార్యదర్శి జోగి అప్పారావు, రామస్వామి, శ్రీదేవి, రాజు, జోగారావు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఏపీసీగా బాధ్యతల స్వీకరణ

సమగ్ర శిక్షా జిల్లా అదనపు సమన్వయ పథకాధికారిగా వేణుగోపాలరావు శనివారం బాధ్యతలను స్వీకరించారు. ముందుగా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. కాకినాడ ఏపీసీగా పనిచేసిన వేణుగోపాలరావు బదిలీపై జిల్లాకు వచ్చారు.

– న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

సత్యసాయి స్ఫూర్తి.. సేవా దీప్తి



– న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం, ఇచ్ఛాపురం

ఆధ్యాత్మిక వికాసమే ధ్యేయంగా, సమాజ సేవే లక్ష్యంగా సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు ముందడుగు వేస్తున్నారు. సత్య సాయిబాబా పేరిట జిల్లావ్యాప్తంగా మందిరాల ఏర్పాటు చేస్తున్నారు. వీటి ద్వారా ప్రజల్లో భక్తి, సేవా భావాలను పెంపొందిస్తున్నారు. అభాగ్యులు, అనాథలు, అన్నార్తుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బాబా శత జయంతి వేడుకల్లో భాగంగా సేవా కార్యక్రమాలు చేపట్టారు.

ఆపన్నహస్తం అందిస్తూ..

జిల్లాలో 122 భజన మండళ్లు, 31 సత్యసాయి సేవా సమితుల ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహిళలు, యువత, పిల్లలను ఆధ్యాత్మిక మహిళ, సేవాదళ్, యువ, బాలవికాస్ విభాగాలుగా వర్గీకరించి శిక్షణ ఇస్తున్నారు. నిత్య నారాయణ సేవ, దీన జనోద్ధరణ, విద్యాజ్యోతి వంటి పథకాలు అమలు చేస్తున్నారు. శిథిలావస్థలో ఉన్న దేవాలయాలను పునరుద్ధరిస్తున్నట్లు నిర్వాహక ప్రతినిధులు తెలిపారు. వివిధ ప్రాంతాల్లో లక్షలాది మొక్కలు నాటారు.

జిల్లావ్యాప్తంగా సేవలు

జిల్లాలో జాతీయ నిత్య నారాయణ సేవలో భాగంగా పెద్దమందిరం, న్యూకాలనీ మందిరాల్లోనే కాకుండా 50 చోట్ల రోజూ 650 మందికి భోజనాలు అందిస్తున్నారు. వృద్ధులు, అభాగ్యులను గుర్తించి వారి వద్దకే వెళ్లి ఆహారం ఇస్తున్నారు. శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో రెండు పూటలా సుమారు 500 మంది కడుపు నింపుతున్నారు. ❖ ప్రతి నెల సుమారు 200 మంది గర్భిణులకు ఉచితంగా పౌష్టికాహారం ఇస్తున్నారు. శ్రీకాకుళం, నరసన్నపేట, రాజాం, పాలకొండ మందిరాల ఆధ్వర్యంలో 38 మంది బాలురకు ఉచిత వసతి, విద్య అందిస్తున్నారు. 16 చోట్ల మంచి నీటి పథకాలు ఏర్పాటు చేశారు.

మరింత విస్తరిస్తాం

సత్యసాయి మందిరాల ద్వారా సేవలను మరింత విస్తరిస్తామని సత్యసాయి సేవా సమితుల రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షుడు సూర రామచంద్రరావు పేర్కొన్నారు. మహిళల స్వయం ఉపాధికి కుట్టు శిక్షణ కేంద్రాలు, యువతకు కంప్యూటర్, టైలరింగ్, మెకానిక్, ఇతర వృత్తి నైపుణ్య శిక్షణలు ఇస్తున్నట్లు వివరించారు. ఉచిత పశు, కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రిలో రోగులు, సహాయకులకు ఉచితంగా భోజనం అందిస్తున్న సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు

❖ 180 బాలవికాస్ కేంద్రాలలో 5 వేల మంది పిల్లలకు 215 మంది గురువులు బోధన చేస్తున్నారు. హిరమండలంలో ప్రేమ సాయి వృద్ధాశ్రమం స్థాపించారు. 75 మందికి పుట్టపర్తి సత్యసాయి ఆసుపత్రిలో గుండె ఆపరేషన్లు ఉచితంగా చేయించారు. 12 ఏళ్లుగా సీతంపేట, ఓబి ప్రాంతాల్లో వైద్య సేవలందిస్తున్నారు. మంగళవారంపేట, దోమాం గ్రామాలను దత్తత తీసుకుని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. శ్రీకాకుళం, పాలకొండ, ఆమదాలవలస, నరసన్నపేట, పలాస ప్రాంతాల్లో కైవల్య రథాల ద్వారా అనాథ శవాలకు దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారు. పలాస, పాలకొండలో ఫ్రీజర్ బాక్సులున్నాయి. కొవిడ్ సమయంలో ఆక్సిజన్ యంత్రాలను ఉచితంగా సరఫరా చేశారు.

రేపు రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికలు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి సీనియర్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఈనెల 24 తేదీన పెద్దపాడు రామాంజనేయ వ్యాయామశాలలో ఎంపికలు జరుగుతాయని జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్.కోదండరామన్న శనివారం తెలిపారు. ఆసక్తి, అర్హత గల క్రీడాకారులు ఆధార్ కార్డు, జనన ధ్రువపత్రంతో హాజరు కావాలని పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల 4, 5 తేదీల్లో చిత్తూరులో జరిగే పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. వివరాలకు 91820 18180 నంబరును సంప్రదించాలని సూచించారు.

ఏపీ రెడ్డిక కార్పొరేషన్ అధ్యక్షుడిగా కొండ శంకర్‌రెడ్డి

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డిక సంక్షేమ, అభివృద్ధి సొసైటీ అధ్యక్షుడిగా బెల్లుపడకు చెందిన కొండ శంకర్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు విడుదలయ్యాయి. శంకర్‌రెడ్డికి ఇప్పటికే రాష్ట్ర రెడ్డిక సాధికార సమితి కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పార్టీ పెద్దలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని శంకర్‌రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

రిమ్స్‌లో రోగి బంధువుపై దాడి!

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: రోగులపై ప్రభుత్వ సర్వజన సిబ్బంది నిర్లక్ష్య ధోరణి మరోసారి వెలుగులోకి వచ్చింది. డయాలసిస్ అనంతరం రోగులను వార్డులకు తీసుకురావాల్సిన ఎంఎన్‌వోలు శనివారం సాయంత్రం అందుబాటులో లేరు. దీంతో ఆసుపత్రిలో స్వీపర్‌గా పని చేస్తున్న మన్మథకు రోగులను తీసుకెళ్లాల్సిన బాధ్యత సిబ్బంది అప్పగించారు. ఆయన జర్జంగి సమీపంలోని కొబ్బరిచెట్లపాడుకు చెందిన కె.రామారావు అనే రోగిని మంచంపై ఒక్కసారిగా ఎత్తిపడేశారు. దీనిపై మన్మథను తన తండ్రికి డయాలసిస్ చేయించేందుకు ఆసుపత్రికి వచ్చిన నరసన్నపేట మండలం జమ్ము గ్రామానికి చెందిన గౌరీశంకర్ ప్రశ్నించారు. దీంతో స్వీపర్ దుర్భాషలాడుతూ, మద్యం మత్తులో భౌతిక దాడికి పాల్పడ్డారని గౌరీశంకర్ ఆరోపించారు. రోగుల బంధువుల వద్ద సైతం డబ్బులు డిమాండ్ చేస్తూ వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆసుపత్రి దాటితే అంతుచూస్తానని హెచ్చరించాడని చెప్పారు. ఘటనపై ఆసుపత్రి వర్గాలను 'న్యూస్‌టుడే' ఫోన్‌లో వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	145	245	265

కెనరా బ్యాంక్ Canara Bank A Government of India Undertaking | సిండికేట్ Syndicate
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ (13591), మెలోడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాభాగ్, విశాఖపట్నం-530020, ఫోన్: 8332956773, 7095199455, ఇ-మెయిల్ ఐడి: cb13591@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

కెనరా బ్యాంక్, ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ విశాఖపట్నం వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 09.12.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 09.12.2025, మ॥ 01.00 గం.ల నుండి 02.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) | ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 08.12.2025, సా॥ 6.00 గం॥ లోపు

ఋణగ్రహీత / హామీదారులు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నంకు బదిలీ చేయడమైనవి)	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
M/s. షారన్ మోడ్రన్ రైస్ మిల్, ప్రొప్రయిటర్: కొక్కిరి ప్రకాష్ బాబు. తేది 31.10.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 125.11 లక్షలు + తదుపరి వడ్డీ + ఇతర ఛార్జీలు	శ్రీకాకుళం జిల్లా, కంచిలి మండలం, పెద్దకొజ్జిరియా గ్రామం, సాయిబాబా గుడి దగ్గర, సర్వే నెం.343-1Aలో మొత్తం ఎ. 1.00 సెంట్లు లేదా 4840 చ॥గ॥ విస్తీర్ణంలోని రైస్ మిల్లు (భూమి & బిల్డింగ్). హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 94.18 లక్షలు	రూ. 9.42 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 02.12.2025, ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 4.00 గం॥ల వరకు. అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7095199455, 8332956773

రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా https://baanknet.com లోని E-వాలెట్‌కు బిడ్డర్ లాగిన్ అయి తేది: 08.12.2025, సా॥ 6:00 గం.ల లోపుగా చెల్లించవలెను.
* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్సులు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది.
బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 50 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను రిజర్వు ధర 50 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 50,000/-గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 1,00,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com, హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com.
తేది: 18.11.2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

జాతీయ రహదారిపై లారీ దగ్ధం

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై గట్లపాడు సమీపంలో శనివారం తెల్లవారుజామున పేపర్ల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడటంతో మంటలు వ్యాపించి దగ్ధమైంది. హైవే పెట్రోలింగు సిబ్బంది, ప్రత్యక్ష సాక్షులు తెలియజేసిన వివరాల మేరకు.. బ్రహ్మపుర నుంచి ఇచ్ఛాపురం మీదుగా విశాఖపట్నం వెళ్తున్న లారీ గట్లపాడు వద్దకు వచ్చేసరికి బోల్తాపడి మంటలతో దట్టమైన పొగలు వ్యాపించాయి. వెంటనే అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఘటనలో ఎవరికీ ప్రమాదం జరగలేదు. దీనిపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. నరసన్నపేట నుంచి కోటబొమ్మాళి వస్తున్న క్రమంలో ఎస్సై సత్యనారాయణ లారీని పరిశీలించారు.

గంజాయితో ఇద్దరి ఒడిశా వాసుల అరెస్టు

కాశీబుగ్గ: పలాస రైలు నిలయంలో గంజాయితో శనివారం ఇద్దరిని అరెస్టు చేసినట్లు జీఆర్పీ ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని గంజాం జిల్లాకు చెందిన గిరిధర్ జానకి, రవి నాహక్ బ్రహ్మపుర నుంచి ముంబయి వెళ్లేందుకు సంచుల్లో 14 కిలోల గంజాయితో రైలు నిలయానికి రాగా ఆర్పీఎఫ్ సిబ్బందితో కలిసి జీఆర్పీ పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్సై వివరించారు.

క్షురకునిపై వేటు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ కేశఖండన శాలలో ఓ క్షురకుడు శనివారం మద్యం తాగి విధులకు హాజరయ్యాడు. శ్రీకాకుళం నగరానికి చెందిన ఒక భక్తుడు ఆయన వద్ద తలనీలాలు తీయించుకోగా మద్యం మత్తులో గాయం చేశాడు. దీంతో బాధితుడు ఈవోకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఈవో సదరు క్షురకుడిని విధుల నుంచి తప్పించారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

హరిపురం (మందస), న్యూస్‌టుడే: మందస మండలం బాలిగాం సమీపంలో జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం లారీ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందారు. ఇచ్ఛాపురం మండలం లొద్దపుట్టి దరి కొత్తశాసనాం గ్రామానికి చెందిన గుజ్జు ధర్మరాజురెడ్డి (42) ద్విచక్ర వాహనంపై రాంగ్‌రూట్‌లో మందస వెళ్తున్నారు. మార్గమధ్యంలో పైవంతెన వద్ద సర్వీసు రోడ్డు వైపు తిరుగుతుండగా ఎదురుగా వస్తున్న లారీ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజుకు తీవ్ర గాయాలయ్యాయి. కుడికాలు పూర్తిగా నుజ్జు అయ్యింది. క్షతగాత్రుడిని హరిపురం సామాజిక ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందస ఎస్సై కృష్ణప్రసాద్ తెలిపారు.

EENADU Classifieds

HOUSE PLOTS FOR SALE
Sq.Yard. Rs. 7000/-
10 KM to BHOGAPURAM AIRPORT, 2 KM to JONNADA RING ROAD, GVMC LIMITS, BHEEMILI REGISTRATION. VIZAG DISTRICT.
9151318111
8919189884

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. © 94401 72901.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech Pvt Ltd. Franchise Offer: @5L/Dist & Investors/Partners Welcome, Grow with Us: 9908981464

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్ ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

BUILDING CONSTRUCTION

RCC Precast Compound Wall
73820 13413
82002 36184
GAJANAND CEMENT PRODUCTS Visakhapatnam

PEOPLE CARE

BABY CARE CENTER

శ్రీకాకుళం పట్టణంలో చిన్న పిల్లలను డే టైంలో చూసుకొనుటకు కేర్‌టేకర్/ ఆయా కావలసినవారు సంప్రదించండి. C: 7799492167.

OLD AGE HOME

SVS Old age Home VZM. AC, Non AC రూమ్స్ డే&నైట్ ఆయా, నర్సింగ్ ఇంటి వద్దకే ఫిజియోథెరపీ సేవలు, రుచికరమైన భోజనం. © 9440435006, 9347978375.

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. © 96038 53355, 9704741122

REAL ESTATE

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ల స్థలాలు, వెంచర్లు, పాత వెంచర్లు ఓపెన్ ప్లాట్స్ & పార్మ్‌ల్యాండ్స్. కొనుగోలు మరియు అమ్మకానికి. © 93926 02024.

FLAT FOR SALE

FLATS FOR SALE
2 BHK 1125 SFT.
3 BHK 1750 SFT.
Deluxe Flats Near Kommadi jn., Highway facing, Paradesipalem, Opp. Audi Car Service Centre.
Club House & Swimming pool
FEW FLATS AVAILABLE No GST
9848948292
9908512090

Tallavalasa Near Tirumala School Close to Highway 950 Sft South Facing New Flats for sale. © 7569397533.

HOUSE FOR SALE

Villas at the cost of apartment, at most happening location of Vizag. Near INS Kalinga Chepalappda. © 9989831259

100 చదరపు గజాల ఇల్లు (15x60 కొలతలు) నరసన్నపేట, శ్రీరామ్‌నగర్ 3వ వీధినందు హైవేకు దగ్గరలో ఇల్లు అమ్మకమునకు కలదు. © 9393006614.

Independent House (E/F) for Sale. 273 SqYds. DCCBE Colony, Konnaveedhi Backside of Madhav Motors, Srikakulam. © 9849490707

శ్రీకాకుళం ఎచ్చెర్ల రాజీవ్ స్వగృహ కార్పొరేషన్-అనమిత్ర టౌన్‌షిప్‌లో 5.50సెం॥లో 3BHK డూప్లెక్స్ కంప్లీటెడ్ ఇల్లు కాంపౌండ్‌వాల్‌తో అమ్మకము. © 9849373008

శ్రీకాకుళం టౌన్ అరసవిల్లి దగ్గర ఆదిత్యనగర్ కాలనీ గజలక్ష్మి టవర్స్ 1500 Sft 2వ ఫ్లోర్ కారుపార్కింగ్‌తో 100% వాస్తు ఫ్లాట్ అమ్మబడును. © 9959966969, 8985484911.

LAND FOR SALE

భైరిసింగుపురం NH-5 రోడ్‌కి అనుకొని ఉన్న గొట్టాల ఫ్యాక్టరీ నుండి అర కిలోమీటర్ దూరంలో భైరినాగులపేటకి వెళ్లే త్రోవలో 20 అడుగుల సిమెంట్ రోడ్‌కి అనుకొని గెడ్డకు అనుకొని ఒక ఎకరా భూమి అమ్మకం కలదు. © 9704514707.

PLOT FOR SALE

Global IT Economy Future City Bhogapuram. VMRDA & RERA Approved Open Plots for sale. Cont: 8639765271.

Special offer: VUDA Plots Sq.Yd 11999/- Only. Near Savaravilli, Bhogapuram. Ph: 8309227118, 9291656288.

15 Cents Plot for sale (1,75,000/- per Cent) at Pandrangi, Anandapuram. Near Google Data Centre 8639045966.

SITE FOR SALE
Running A+ Car wash Business on highway opposite Cricket Stadium with Site
Madhurawada Visakhapatnam
95816 58074

ఇళ్ల స్థలాలు అమ్మకం
భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో 3జిల్లాల నడుమ ఇళ్ల స్థలాలు కేవలం గజం 3999/- మాత్రమే (ఈ నెల వరకు మాత్రమే)
7095005999

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

భోగాపురం మరియు పరిసర ప్రాంతంలో కమర్షియల్ VMRDA అప్రూవల్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. 9666745855.

భోగాపురం ఎయిర్‌పోర్ట్కు దగ్గరలో 200 చ॥గ॥ మరియు తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ దగ్గరలో 300, 200 చ॥గ॥ స్థలములు రీసేల్‌కు కలవు. Contact: 98668 20859.

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు దగ్గరలో VMRDA ప్లాట్స్ అమ్మకానికి కలవు. Bank Loan Available. ఫోన్ : 9348738659.

విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్ట్& ఆనందపురం Google చుట్టుప్రక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్‌లోన్‌తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.

LEASE/ RENT

పెదపాడు ఈనాడు ఆఫీసు ప్రక్కన శ్రీకాకుళం హైవేకి అనుకొని ఎకరా20సెంట్లు ప్లాట్ లీజుకు ఇవ్వబడును. న్యూకాలనీ డైమండ్ పార్క్ దగ్గర 10సెంట్లులో ఉన్న ఇల్లు కమర్షియల్ పర్పస్ కొరకు అద్దెకు ఇవ్వబడును © 9848132187, 7989939576

CONSULTANCY

శ్రీకాకుళం జిల్లాలో స్థలాలు, ఇళ్ళు, అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్, పొలాలు అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర: RK రియల్ ఎస్టేట్స్ © 9963413944.

JOBS

బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, బ్రాంచి మేనేజర్స్, కలెక్షన్ మేనేజర్స్, టీమ్‌లీడర్స్, టెలికాలర్స్ M/F వ॥ 25 సం॥లోపు. Qlf.: 10th to డిగ్రీ జీ॥ 15K to 45K. 9133309074

అవుట్‌సోర్సింగ్/ కాంట్రాక్ట్ పద్ధతిలో వైజాగ్ VZM శ్రీకాకుళం జిల్లాల్లో ఉన్న సంస్థలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, కమర్షియల్ క్లర్క్స్, బుకింగ్ క్లర్క్స్, Jr./ రికార్డ్ అసిస్టెంట్స్, DFO's, స్టాఫ్ నర్స్, MNO, FNO, PO's క్లర్క్స్ ట్రైనీ ఇంజినీర్స్, అటెండర్స్. 10th, ఇంటర్, ఏనీ ITI, బి.టెక్, ఏనీ డిగ్రీ, MBA, MCA జీ: 20K to 50K Age: 18to42 ఇంటర్వ్యూ 24, 25, 26 10 to 5PM C: 7799992384, 7036613555

Wanted Marketing executive (Male) Qua: Any Degree, Exp. Preferable, Location: Srikakulam, Cont: V.Dental Hospital, Srikakulam © 9848185831.

Wanted - Sales officer, Qfn: Any Degree / ITI. Contact: 91543 93851.

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

రామకృష్ణగ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు పేషంట్లసేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను భో+వ+మంచి జీతం © 90631 72246, 82475 00792

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. © 96769 01122.

విజయ్ కన్‌స్ట్రక్షన్స్ & కన్సల్టెంట్స్ ఆఫీస్ శ్రీకాకుళంలో పనిచేయుటకు B.Scకంప్యూటర్స్ వారు మరియు Autocad పురుష అభ్యర్థులు కావలెను. © 9849216416

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

డెస్టినేషన్ హాలిడే ఇన్ న్యూబ్రిడ్జ్ రోడ్, శ్రీకాకుళంలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F), రిసెప్షనిస్ట్ (F) కావలెను. సంప్ర॥ © 8977211596.

Vision buzz కంపెనీలో డోర్ టూ డోర్ మార్కెటింగ్ చేయడానికి యువతి యువకులు స్టాఫ్ కావలెను. డైలీ Payment ఇవ్వబడును. © 9550109729.

లలిత హోండా 2 వీలర్ షోరూమ్స్‌లో పనిచేయుటకు సిబ్బంది కావలెను. * బ్రాంచ్ మేనేజర్స్ - కొత్తూరు, పాలకొండ * కంప్యూటర్ ఆపరేటర్(M) - శ్రీకాకుళం బ్రాంచ్‌ల కొరకు ©9492770556. 8498884111.

గెస్ట్‌హౌస్ నందు పనిచేయుటకు రూమ్ బాయ్స్ కావలెను. ఉచిత వసతి కలదు. జీతం: 8000+2000(భోజనం) వైజాగ్. Ph: 8374463155

ఇలిసిపురం నందు ప్రముఖ దంతవైద్యశాలలో పనిచేయుటకు టెలికాలర్స్ (F)-2, అర్హత:ఇంటర్/డిగ్రీ, ఛైర్ అసిస్టెంట్స్ / హెల్పర్స్ (F)-2, అర్హత: 10th / ఇంటర్, ఆకర్షణీయమైన జీతం ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో హాజరు కాగలరు Ph:8106665516, 6300417378, WhatsApp: 7997209989.

విశాఖలో MVP కాలనీలో ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు చైనీస్ మాస్టర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + వసతి సదుపాయం. © 9492261847.

ఇంటివద్దనే ఉండి మేడం దగ్గర ఇంటి పనులు & పర్సనల్ వర్క్ చేయుటకు అమ్మాయి కావలెను. జీతం+వసతి+భోజన సదుపాయం కలదు. © 8790192999.

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను శ్రీకాకుళంలో వుంటూ శ్రీకాకుళం జిల్లా అంతటా పనిచేయుటకు జీతం+ఇన్సెంటివ్ ఇవ్వబడును. సెల్: 8500358002.

చరణ్ గ్రూప్‌లో మార్కెటింగ్ అవకాశాలు! మీ నైపుణ్యానికి విలువ, మీ భవిష్యత్‌కు స్థిరత్వం! ఆసక్తిగలవారు సంప్ర॥. మెడికవర్ లైన్, యూనియన్ బ్యాంక్ ఎదురుగా, శ్రీకాకుళం. © 7893582285.

శ్రీకాకుళం టౌన్ పెద్దపాడులో JJ దుర్గ ఇండస్ట్రీస్ నందు పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. సంప్రదించండి. C: 9440625411, 9490355789.

ICICI, Axis, IDFC, Kotak, సిటీ యూనియన్, HDFC బ్యాంక్‌లో మేనేజర్, Asst. మేనేజర్, క్యాషియర్స్ కావలెను. (ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్) Q: డిగ్రీ, బి.టెక్, MBA Age: 30లోపు © 8179805919.

భోగాపురం, తర్లువాడ, ఆయినాడ New Layouts మార్కెటింగ్ చేయుటకు Persons కావలెను. మంచి కమీషన్+ఇన్సెంటివ్స్+ Dubai Trip. Cont: 9440123604.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. © 9866252220

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. © 9966568882, 9963489661.

ఆఫీస్‌బాయ్ కం॥ హెల్పర్ గత 40సం॥ నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛందసంస్థలో పనిచేయుటకు వ: 45 సం॥లోపు 10th P/F. © 9676116243

FACULTY/ TEACHERS

Wanted Lecturers to teach B.com, M.Com Students on part-time basis: 9640054074. Experience compulsory.

Reputed English Medium School in Srikakulam Requires Experienced Teachers with fluency in English for higher classes to teach English, Mathematics and Social Studies. Contact: 8500944175.

Wanted English Faculty for Higher Class. Contact : 9440609803, 9700636803.

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary. SRIVIDHATHRI WORLD SCHOOL. © 8019676724

SECRETARIAT- OFFICE STAFF

Data Entry With Office Work Required At Duvvada, Pydhibhimavaram And Parawada. Freshers Can Also Apply. Contact: 9885551250

SECURITY GUARDS

Security Guards Required- Must Pass 10th Class. Contact: 7036636670.

కాకినాడ ఏరియాలో ఒంటిమామిడి ప్రాంతం ప్రముఖ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం భోజనం+ వసతి కలదు. డ్యూటీ: 8 గం॥ జీతం: 18,500/- 26 రో॥ © 8374164245, 7893197794.

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

అధ్వానంగా సోంపేట ప్రధాన రహదారి

దుమ్మెత్తిపోస్తున్నా... నిర్లక్ష్యం వీడరా..

న్యూస్‌టుడే, సోంపేట

సోంపేట ప్రధాన రోడ్డు గోతులు కప్పేందుకు గాను పలుచోట్ల తవ్వకాలు జరిపి వదిలేశారు. కంచిలి రైల్వే ఫైవంతెన నుంచి జింకిభద్ర వరకు ఇదే పరిస్థితి నెలకొంది. కొన్నేళ్లుగా నిర్వహణ లేకపోవడంతో రూర్బన్ పథకంలో భాగంగా నిర్మించిన రహదారిపై గోతులు ఏర్పడ్డాయి. గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నానాటికీ రోడ్డు పరిస్థితి ఇబ్బందికరంగా తయారైంది. నెలరోజుల కిందట కలెక్టర్ రహదారి దుస్థితిని చూసి ఆర్‌అండ్‌బీ అధికారులు, ఎంపీడీవోపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో మరమ్మతులకు చర్యలు చేపట్టి నాలుగు చోట్ల తవ్వకాలు జరిపి వదిలేశారు. దీంతో ఇబ్బందులు ఎక్కువయ్యాయి.

★ బిరుసవాడ కాలనీ, తిరుమల థియేటర్, సావిత్రి నర్సింగ్‌హోం, పెద్దపల్లి వీధి తదితర ప్రాంతాల్లో రోడ్డు తవ్వకాలు జరపడంతో పెద్ద ఎత్తున దుమ్ము, ధూళి ఎగిసి పడుతోంది. రాళ్లు తేలియాడటంతో వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. పాదచారులకూ అవస్థలు తప్పడం లేదు. అధికారులు అదిగో.. ఇదిగో అంటూ కాలయాపన చేయడంపై నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

★ దుమ్ము చెలరేగడంతో నాలుగైదు రోజుల పాటు ట్యాంకర్లతో నీళ్లు పోసి తాత్కాలిక చర్యలు చేపట్టి వదిలేశారు. ప్రధాన రోడ్డు పరిధిలో రెండు కి.మీ పైగా విస్తీర్ణంలో ఇబ్బందులు తలెత్తడంతో రోడ్డుపైకి రావాలంటే స్థానికులు భయపడుతున్నారు. సమస్యను ఆర్‌అండ్‌బీ జేఈ విక్రమ్ దృష్టికి తీసుకెళ్లగా గుత్తేదారుతో మాట్లాడుతున్నామని, కొన్ని ఇబ్బందుల కారణంగా పనులు ఆలస్యమవుతున్నాయని తెలిపారు.

ఏడాదిగా ఇదే తీరు..

మొగిలికొత్తూరు పాఠశాల వద్ద ఏడాది కాలంగా పైపులైన్ లీకవ్వడంతో శుద్ధ జలం వృథాగా పోతోంది. బీఎస్‌కాలనీ, కొత్తపేట, గాంధీనగర్ వీధులకు వెళ్లే లైన్ కావడంతో ఆయా ప్రాంతాల ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. పైపులైన్‌పై ప్రహరీ ఉండటంతో మరమ్మతులకు వీలు కావడం లేదని గతంలో అధికారులు తప్పించుకున్నారు. పంచాయతీ ఈవో ఎం.శాంతికుమారిని వివరణ కోరగా గ్రామీణ మంచినీటి సరఫరా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. – న్యూస్‌టుడే, సోంపేట

కనులపండువగా అయ్యప్ప పడిపూజ

యూజీపురం తోటల్లో శనివారం అయ్యప్పస్వామి అంబలం, పడిపూజ స్థానిక ఎంఎన్‌జీ కంపెనీ ప్రతినిధులు కర్ని డొంబురు, నారాయణరావు స్వాముల నేతృత్వంలో కనులపండువగా జరిగాయి. ఈ సందర్భంగా అలంకరించిన సెట్ చూపరులను ఆకట్టుకుంది. 30 సన్నిధానాల నుంచి మాలధారులు హాజరై పూజలు నిర్వహించారు. మహిళలు అభిషేకాల్లో పాల్గొన్నారు. రాత్రి 18 మెట్లకు పడి వెలిగించి, భజనలు చేశారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

రక్షణ గోడు

అధ్వానంగా విద్యాలయాల పరిసరాలు

– న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం, మందస, సోంపేట

విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో వివిధ కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం తోపాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తోంది. గత ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులు చేపట్టింది. అయినా విద్యాలయాలను పలు సమస్యలు వేధిస్తున్నాయి. ముఖ్యంగా రక్షణ గోడలు లేకపోవడంతో రాత్రి సమయాల్లో పాఠశాలలు అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా మారుతున్నాయి. పశువులు విచ్చలవిడిగా తిరుగుతుండటంతో పరిసరాలు అధ్వానంగా తయారవుతున్నాయి.

ఇదీ పరిస్థితి

ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో మొత్తం 693 పాఠశాలలున్నాయి. అందులో 211 పాఠశాలలకు ప్రహరీలు లేవు. ఈ క్రమంలో కొన్ని పాఠశాలలకు ఉపాధ్యాయులు గ్రామస్థుల సహకారంతో కట్టెలు, ఇనుప కంచెలతో రక్షణ ఏర్పాట్లు చేసుకున్నారు. నాడు-నేడు పాఠశాలల్లో మంజూరైన వాటిల్లో బిల్లులు సక్రమంగా రాకపోవడంతో గుత్తేదారులు పనులు మధ్యలోనే ఆపేశారు.

★ కంచిలి మండలం పెద్ద శ్రీరాంపురం, గుండం, ఇచ్ఛాపురం మండలం డొంకూరు, సోంపేట మండలంలో ఇసకపాలెం, గొల్లగండి, కవిటి మండలం సీమూరు, మద్యపుట్టుగ, సన్యాసిపుట్టుగ, బొగిడియ పుట్టుగ పాఠశాలలో ప్రహరీలు లేకపోవడంతో పరిసర ప్రాంతాలు అధ్వానంగా తయారవుతున్నాయి.

కంచిలి మండలం గుండం ప్రాథమిక పాఠశాల ఆవరణలో కట్టెలతో నిర్మించిన ప్రహరీ...

● మందస మండలం పొత్తంగి సిరిపురం, వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లి, మెట్టూరు ఉన్నత పాఠశాలల్లో ప్రహరీ సగమే నిర్మించారు. మువ్వలరేవు(లక్ష్మీదేవిపేట) ఒరియా పాఠశాల, గోవిందపురం ఉన్నత పాఠశాలలో ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభించకపోవడంతో పాఠశాలకు రక్షణ లేకుండా పోయింది.

నియోజకవర్గాల వివరాలిలా...

మండలం	పాఠశాలలు	ప్రహరీలు లేనివి
కంచిలి	101	40
సోంపేట	94	17
కవిటి	112	36
ఇచ్ఛాపురం	88	12
పలాస	82	36
మందస	120	42
వజ్రపుకొత్తూరు	96	28

పాఠశాలల ప్రహరీల సమస్యను ప్రభుత్వానికి నివేదిస్తాం. నిధులు మంజూరైన వెంటనే విడతల వారీగా ఏటా కొన్ని పాఠశాలలకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రహరీల నిర్మాణ పనులు చేపడతాం. – విలియమ్, డిప్యూటీ డీఈవో, టెక్కలి

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

?: వసంతంవీధి ముఖద్వారం కల్వర్టు శిథిలమై ప్రమాదకరంగా మారింది. - ఎస్.రవికుమార్, ఇచ్ఛాపురం

● గతంలో సరిచేశాం. మళ్లీ అదే పరిస్థితి నెలకొంది. కొత్త పలకలు వచ్చాక అమరుస్తాం. - ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

?: కొత్తవూరులోని ప్రధాన వీధికి ఆనుకుని ఉన్న వీధిలో విద్యుత్తు స్తంభాలు రోడ్డుకు అడ్డంగా ఉన్నాయి. – దిలీప్, కొత్తవూరు ● పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. - సుధాకర్, పంచాయతీ కార్యదర్శి, తర్లాకోట – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

సేవలు ప్రారంభం

స్పందనకు వందనం

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: వజ్రపుకొత్తూరులో రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించి వినియోగంలోకి తీసుకురాకపోవడంతో నిరుపయోగంగా మారింది. దీనిపై ఈ నెల 17న 'ప్రారంభించారు.. వదిలేశారు' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి వ్యవసాయాధికారులు స్పందించారు. ఎట్టకేలకు రైతు సేవా కేంద్రం వద్ద ఏవో ధనంజయ ఆధ్వర్యంలో శనివారం ఆ శాఖ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ధాన్యం కొనుగోలుపై తహసీల్దార్ సీతారామయ్య అవగాహన కల్పించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు కణితి సురేష్‌చౌదరి పాల్గొన్నారు.

మట్టి దారి అనుకునేరు...

బెండిగేటు నుంచి బెండి మీదుగా నువ్వలరేవు వరకు రెండు వరుసల విస్తరణ రోడ్డు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అందులో భాగంగా బెండి సమీపంలో ఒక వైపు కొత్తగా సీసీ రోడ్డు నిర్మించారు. వీటిని తడిపేందుకని మట్టిని గుట్టలుగా వేశారు. దీంతో రహదారి అధ్వానంగా మారింది. సీసీ రోడ్డు గట్టి పడేందుకు వేశాం, పూర్తిగా తొలగించి శుభ్రం చేసేలా చొరవ తీసుకుంటున్నట్లు రోడ్లు, భవనాల శాఖ జేఈ విక్రమ్ తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

రాకపోకలకు అవస్థలు

కత్తివరం నుంచి బెలగాం వెళ్లే రహదారికి ఇరువైపులా పొదలు, పనికిరాని మొక్కలు ఏపుగా పెరిగాయి. దీంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మలుపుల వద్ద ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు ప్రమాదాలకు గురవుతున్నామని ఆందోళన చెందుతున్నారు. దీనిపై పంచాయతీరాజ్ శాఖ ఏఈ ధనుంజయను వివరణ కోరగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

అమ్మో మలుపు.. ప్రమాదాలకు పిలుపు

జగన్నాథపురం సమీప మలుపు ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో లొద్దపుట్టి, జగన్నాథపురం, టి.బరంపురం, అరకభద్ర, శాసనాం తదితర గ్రామాలతోపాటు ఒడిశాలో మరో 25 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తారు. తారు రోడ్డుకు ఇరువైపులా అంచులు మరమ్మతులకు గురయ్యాయి. దీనిపై ఆర్‌అండ్‌బీ శాఖ జేఈ విక్రమ్‌ను వివరణ కోరగా ఆ ప్రాంతాన్ని పరిశీలించి సమస్య తీవ్రమైతే తాత్కాలిక చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

కాలువలు నిర్మించరూ..!

రెంటికోటలోని పొందర వీధిలో రోడ్డుకు ఓ పక్క కాలువ లేకపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. చిన్నపాటి వర్షం పడినా నీరు రోడ్డుపై నిల్వ ఉండిపోతోందని, బురదమయమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి సద్గుణ దృష్టికి తీసుకెళ్లగా ప్రతిపాదనలు పంపించామని, నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

నిత్యం ఇదే సమస్య

కాశీబుగ్గలో ఎంపీడీవో కార్యాలయం నుంచి పాత జాతీయ రహదారి వరకు ఉన్న తాగునీటి పైపులైన్ తరచూ మరమ్మతులకు గురవుతోంది. దీంతో దారి పొడవునా గోతులు దర్శనమిస్తున్నాయి. తాజాగా రెండు రోజులుగా పైపులైన్ లీకవుతుండంతో నీరంతా వృథాగా పోతోంది. దీనిపై మున్సిపల్ డీఈ కనకరాజును వివరణ కోరగా కొత్త పైపులైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. – న్యూస్‌టుడే, కాశీబుగ్గ

జాతీయ స్థాయి చెస్ పోటీలకు ఎంపిక

డొంకూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు విశాఖలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో సత్తా చాటి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని హేమ కుమారి తెలిపారు. ఎంపికైన డి.చరణ్, డి.గోకుల్, డి.పృథ్వీ విజయవాడలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు పయనమవుతున్న నేపథ్యంలో శనివారం పాఠశాలలో వారిని అభినందించారు. స్కూల్ కమిటీ ఛైర్మన్ జాని పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు..

బాపట్లలో ఈనెల 24, 25 తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు బారువ విద్యార్థి జి.నీరజ్ ఎంపికయ్యాడు. బారువ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న నీరజ్ అండర్-17 రేస్‌వాక్‌తోపాటు ఇతర క్రీడల్లో రాణిస్తున్నాడు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు శనివారం విద్యార్థిని అభినందించారు. – న్యూస్‌టుడే, సోంపేట

ఖోఖోలో..

ఇచ్ఛాపురం కాదా లక్ష్మీకాంతమ్మ పుర బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు ఐదుగురు రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు. విజయనగరంలో ఆదివారం నుంచి జరిగే పోటీలకు జిల్లా జట్టు తరపున రెయ్యి సరస్వతి, గొర్రెల భవానీ, సాడి తేజశ్రీ, మట్టా హారిక, చాట్ల లావణ్య పాల్గొననున్నారు. వీరిని శనివారం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు అభినందించారు. ఎస్ఎంసీ అధ్యక్షుడు వెంకటరమణ, కోఆప్షన్ సభ్యులు కృష్ణయ్య, పీఈటీ లత పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

క్విజ్ పోటీ విజేత బొరివంక

బహుమతులు అందజేస్తున్న విప్ అశోక్

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: పోటీతత్వంతోనే ఉన్నత శిఖరాలు చేరుకోగలరని ప్రభుత్వ విప్ అశోక్ అన్నారు. అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ఇద్దివానిపాలెంలో కళింగసీమ కళాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్‌పోటీలో బొరివంక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతగా నిలిచారు. హరిపురం గీతం హైస్కూల్, హరిపురం, ముత్యాలపేట జడ్పీ ఉన్నత పాఠశాలలు తర్వాత స్థానాల్లో నిలిచాయి. అశోక్ విజేతలకు నగదు బహుమతులు అందజేశారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

సోంపేట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మాకన్నపురానికి చెందిన చిత్రాడ రమేష్‌కు మెరుగైన వైద్యం అందించేందుకు వీలుగా సీఎం సహాయనిధి నగదు మంజూరైంది. ఈ మేరకు శనివారం బాధితుడి తండ్రి బాబూరావుకు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ రూ.1.19 లక్షల చెక్కు అందజేశారు.

తపాలాలో పొదుపు చేశాం.. దోపిడీకి గురయ్యాం

ఇచ్ఛాపురం: తపాలాశాఖ పొదుపు ఖాతాలో సొమ్ములు దాచుకుంటే కార్యాలయ సిబ్బంది సహకారంతో సైబర్ నేరగాళ్లు దోచుకున్నారని, తమకు న్యాయం చేయాలంటూ బాధితులు ప్రభుత్వ విప్ అశోక్‌ను కోరారు. ఈ మేరకు శనివారం వినతిపత్రం అందించారు. రూ.2.86 కోట్లు గల్లంతైనా అధికారులెవరూ సరైన రీతిలో స్పందించడం లేదని వాపోయారు. దేవేంద్ర, ప్రశాంత్‌కుమార్, శ్రీను పాల్గొన్నారు.

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి మహోత్సవం



కలియుగం దైవం భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి సందర్భంగా శుభాకాంక్షలు

స్వచ్ఛంద కార్యక్రమాల్లో సత్యసాయి సేవకులు

రుషికుద్దలో వైద్య శిబిరం

సోంపేట, పలాస/గ్రామీణం: సత్యసాయి శత జయంత్యుత్సవాల సందర్భంగా రుషికుద్ద సేవాసమితి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. కుత్తుమ, ఇసకలపాలెం, రుషికుద్ద గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుషికుద్దలో కిమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. జెమ్స్ ఆసుపత్రి వైద్యులు పరీక్షలు చేసి మందులు పంచారు. ● పలాస ఉమాచంద్రశేఖర ఆలయ ప్రాంగణంలో సత్యసాయి సేవకులంతా స్వచ్ఛభారత్ నిర్వహించారు. కన్వీనర్ తిరుమలరావు, సేవా సమితి సభ్యులు రామేశ్వరరావు, శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, జగదీష్, కొండలరావు, కామేశ్వరరావు పాల్గొన్నారు. ● రామకృష్ణాపురం సత్యసాయి విద్యావిహార్‌లో విద్యార్థులు వంద సంఖ్య ఆకృతిలో కూర్చున్నారు.

చెరువుల ఆక్రమణలపై ఆందోళన

బిరుసువాడ చెరువు వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

సోంపేట, న్యూస్‌టుడే: వందలాది ఎకరాల పంటపొలాలకు సాగునీటిని అందించే బిరుసువాడ చెరువుల ఆక్రమణలు వెంటనే తొలగించకపోతే ఆందోళన ఉద్ధృతం చేస్తామని సోంపేట రైతు సంఘం ప్రతినిధులు, తెదేపా నాయకులు హెచ్చరించారు. పట్టణ శివారులో 5.38 ఎకరాల్లోని జెన్నాగాయి కొత్తబంద చెరువుతోపాటు మరికొన్ని కాలువలకు సబ్‌డివిజన్ చేయించుకొని ఆక్రమణలు చేపట్టారని ఆరోపించారు. దీంతో 800 ఎకరాల ఆయకట్టు భూములకు సాగునీటి సమస్యలు ఏర్పడుతున్నాయని కోదండరామస్వామి ఆలయం ఛైర్మన్ ఆనంద్, రైతు ప్రతినిధులు రాజు, ఈశ్వరరావు, కామేష్, బాలయ్య, చిరంజీవి పేర్కొన్నారు. శనివారం చెరువు ఆక్రమణ ప్రాంతంలో ఆందోళన చేపట్టారు. తహసీల్దార్, ఇతర అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

మాట్లాడుతున్న పౌర హక్కుల సంఘ నేత దానేష్

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి జరపాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కమిటీ ప్రతినిధులు డిమాండు చేశారు. మర్రిపాడు అమరుల స్తూపం వద్ద శనివారం ఆ పార్టీ కార్యదర్శి తాండ్ర ప్రకాశ్ అధ్యక్షతన సాయుధ రైతాంగ పోరాట అమర వీరుల స్మారక సంతాప సభ నిర్వహించి నివాళులర్పించారు. స్తూపంపై అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. విప్లవ నినాదాలతో జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మావోయిస్టులపై జరుగుతున్న బూటకపు ఎన్‌కౌంటర్లను తక్షణమే ఆపాలన్నారు. 11 నెలల వ్యవధిలో 800 మందిని కాల్చి చంపారన్నారు. సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నాయకులు మాధవరావు, దానేష్, కోదండరావు, నీలకంఠం, అప్పయ్య, బాలకృష్ణ, వీరాస్వామి, కృష్ణవేణి, కుసుమ, జగన్ పాల్గొన్నారు.

పుర ప్రజలందరికీ ఈకేవైసీ తప్పనిసరి

ఇచ్ఛాపురం: ప్రభుత్వ పథకాలు, సచివాలయం ద్వారా సేవలు పొందేందుకు ఈకేవైసీ అవసరమని పుర కమిషనర్ నల్లి రమేష్ తెలిపారు. ఈకేవైసీ చేసుకున్న లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సేవలందుతాయని తెలిపారు.

'రైతన్న మీకోసం' సమావేశాలకు సిద్ధం కావాలి.. కవిటి గ్రామీణం: అధికారులు ఈ నెల 24 నుంచి జరగనున్న 'రైతన్న మీకోసం' సమావేశాలకు సిద్ధం కావాలని తహసీల్దార్ బి.మురళీమోహనరావు, ఎంపీడీవో ఎల్.త్రినాథ్ పేర్కొన్నారు. శనివారం జగతి సచివాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఏవో శ్రీదేవి, డిప్యూటీ ఎంపీడీవో వరప్రసాద్ పాల్గొన్నారు.

పాఠశాలల సందర్శన.. కంచిలి గ్రామీణం: ఎంఎస్‌పల్లి జడ్పీ ఉన్నత, ఆదర్శ పాఠశాలలను పీఎంశ్రీ పాఠశాలల సీనియర్ అధ్యాపకుడు రమేశ్‌బాబు శనివారం సందర్శించారు. పీఎంశ్రీ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. ఎంఈవో2 చిట్టిబాబు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి తులసీ దళార్చన

మద్యపుట్టుగలో వేంకటేశ్వరస్వామికి గ్రామస్థులు శనివారం తులసీ దళార్చన నిర్వహించారు. యోగానందస్వామి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ల రాజేష్ పాల్గొని పూజలు చేశారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

నమూనా ప్రశ్నపత్రాలతో మేలు

కంచిలి, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన ముందస్తు నమూనా ప్రశ్న పత్రాలతో మేలు చేకూరుతుందని ఎంఈవో-1 ఎస్.శివరాంప్రసాద్ అన్నారు. శనివారం కంచిలి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో రణస్థలం, కోస్టా మండలాలకు చెందిన బీవీఆర్ సంస్థ సహకారంతో సైన్స్ ఫోరం ఉపాధ్యాయులు లక్ష్మణరావు, వాణి పదో తరగతి తెలుగు, ఆంగ్ల మాధ్యమాల విద్యార్థుల కోసం జనరల్, ఫిజికల్ సైన్స్ విభాగాలకు రూపొందించిన నమూనా ప్రశ్న పత్రాలు విడుదల చేశారు. వీటిని మండలంలోని పలు పాఠశాలలకు అందజేశారు.

వంద రోజుల ప్రణాళికపై సమావేశం

ఇచ్ఛాపురం, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: పాఠశాల సముదాయ సమావేశంలో పదో తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వం నిర్దేశించిన వంద రోజుల ప్రణాళికపై ఎంఈవోలు కె.అప్పారావు, ఎస్.విశ్వనాథం, ఎస్.రామకృష్ణ చర్చించారు. ఇచ్ఛాపురం ప్రభుత్వ, రత్తకన్న, పురుషోత్తపురం పుర ఉన్నత పాఠశాలలతో పాటు ఈదుపురం, డొంకూరు, కొలిగాం, లొద్దపుట్టి, కవిటి మండలం బొరివంక కాంప్లెక్స్‌ల్లో ఆయా అధ్యక్షుల ఆధ్వర్యంలో సమావేశాలు జరిపారు. ఎస్ఏ పరీక్ష ప్రశ్నపత్రంపై విశ్లేషించి, మంచి ప్రగతి సాధించాలని కోరారు.

నీటి సమస్యలకు పరిష్కారం చూపాలి

పలాస, న్యూస్‌టుడే: పలాస-కాశీబుగ్గ పుర పాలక సంఘంలో తాగునీటి సమస్యలుంటే తక్షణమే పరిష్కారం చూపాలని పుర కమిషనర్ ఇ.శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం నాలుగో వార్డు శాంతినగర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు పవర్‌బోరు, కాలువ నిర్మాణం, నీటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. జగన్నాథసాగరం వద్ద మోటార్ల పంపింగ్‌ను పరిశీలించారు. డీఈఈ కనకరాజు, ఏఈ కిరణ్, శానిటరీ హెల్త్‌అసిస్టెంట్ శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

కిరాణా దుకాణంలో చోరీ

కవిటి: కవిటిలో అశోక్ థియేటర్ సమీపంలోని మహాలక్ష్మి కిరాణా దుకాణంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. దుకాణంలో రూ.40 వేలు, ల్యాప్‌టాప్ చోరీకి గురైనట్లు షాపు యజమాని వెంకటరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రవివర్మ శనివారం ఘటనాస్థలాన్ని పరిశీలించారు.

ఆర్థిక చేయూత.. కవిటి గ్రామీణం, వజ్రపుకొత్తూరు, మందస: బి.గొనపపుట్టుగలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు చరణ్, అనన్యలకు నరసన్నపేటకు చెందిన ఈశ్వర్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు విజయ్‌కుమార్ రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ● లింబుగాంకు చెందిన బి.జానకిరావు అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులకు పలాస ఆర్ఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రూ.10వేలు అందజేశారు. ● మందసలో పేదలకు భాజపా నాయకులు చలి దుప్పట్లు పంపిణీ చేశారు.

మత్స్యకారులందరికీ సాయం అందించండి

సోంపేట: మత్స్యకారులందరికీ తుపాను సాయమందేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని బారువ-కొత్తూరు మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు లోకనాథం కోరారు. ప్రభుత్వం అందజేస్తున్న బియ్యం, పప్పు, దుంపలు, ఉల్లిపాయలు ఇతర సరకులు కొత్తూరులో 72 మందికి అందజేయలేదన్నారు. ఈ మేరకు కలెక్టర్, తహసీల్దార్, ఎంపీడీవోలకు ఫిర్యాదు చేశారు.

కిడ్నీ వ్యాధిపై అప్రమత్తత అవసరం

కవిటి గ్రామీణం: ఉద్దానంలో వ్యాప్తి చెందుతున్న కిడ్నీ వ్యాధి పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని జార్జ్ ఇన్‌స్టిట్యూట్ కేంద్రీయ రీసెర్చ్ సెంటర్ పలాస వైద్యులు కవిత, దిలీప్ సూచించారు. శనివారం ముత్యాలపేటలో కిడ్నీ రోగులకు అవగాహన సదస్సు నిర్వహించి రోగులతో మాట్లాడారు. వైద్యుడు డిల్లీ, సూపర్‌వైజర్ మురళీమోహన్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకు సోంపేటలో జాబ్ వచ్చే వరకు కోచింగ్ & ఫ్రీ హాస్టల్

రైల్వే NTPC

SSC CGL, CHSL, MTS

BANKING (PO & CLERK)

కేవలం పదవ తరగతి అర్హతతో SSC- GD కానిస్టేబుల్

AP POLICE SI & కానిస్టేబుల్

KVS & NVS

నవోదయ, కేంద్రియ విద్యాలయాలలో 15000 టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగాలు

• సబ్జెక్టులో నిష్ణాతులైన అధ్యాపకులచే కోచింగ్ • డైలీ టెస్టులు • స్టడీ మెటీరియల్ • మోడల్ ఎగ్జామ్స్ • గ్రౌండ్ ప్రాక్టీస్ • సిలబస్ పూర్తి అయ్యే వరకు ఉచిత హాస్టల్ వసతి, భోజన సదుపాయాలు

ఈ బ్యాచ్‌లకు అడ్మిషన్లు ఈరోజు, రేపు ఇవ్వబడును.

NARGITA COMPETITIVE CLASSES

Behind RTC COMPLEX- SOMPETA

9938583230

(c) eenadu

టెక్కలి

●టెక్కలి ●నరసన్నపేట ●పాతపట్నం

ప్రతిభ చూపారు..

టెక్కలి ఆదర్శ ఉన్నతపాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాల్లో సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. సాధనతోనే లక్ష్యసాధనకు మార్గం సుగమం అవుతుందని పాఠశాల కరస్పాండెంట్ ఎన్.సింహాచలం తెలిపారు. పోటీల్లో ఎన్.నిఖిల్ వినాయక్ (10వ తరగతి), ఎం.చేతన (7వ తరగతి), ఎస్.చైతన్య (10వ తరగతి) వరుస మూడుస్థానాల్లో నిలిచారు. విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

గళం విప్పి.. బహుమతులు పట్టి

పాతపట్నం విజ్ఞాన ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో' శనివారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చదువుతో పాటు ఇతర అంశాల్లోనూ విద్యార్థులు పట్టు సాధించాలని పాఠశాల కరస్పాండెంట్ గంగాధర్ అన్నారు. ఇందులో జె.జానెశ్వర(9వ తరగతి), కె.శైలజ(10వ తరగతి), హర్షవర్ధన్(8వ తరగతి) వరుస మూడు స్థానాలు కైవసం చేసుకున్నారు. విజేతలకు కరస్పాండెంట్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేసి అభినందించారు. – న్యూస్‌టుడే, పాతపట్నం

సిక్కోలు హరిత మహోత్సవానికి ఆహ్వానం

కోటబొమ్మాళి,న్యూస్‌టుడే: అగ్రికల్చర్ ట్రస్ట్ బెంగళూరు ప్రోత్సాహంతో శ్రీకాకుళంలో వచ్చే నెల 9 నుంచి మూడురోజుల పాటు జరుగనున్న సిక్కోలు హరిత మహోత్సవానికి నిర్వాహకులు మంత్రి అచ్చెన్నాయుడిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు అవసరమైన సహకారం అందించాలని జిల్లా డీపీఎం పూజారి సత్యనారాయణకు మంత్రి సూచించారు.

ఉచిత న్యాయ సహాయం వినియోగించుకోండి

నరసన్నపేట: స్తోమత లేని ఖైదీలు ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వాణి అన్నారు. స్థానిక సబ్‌జైలును ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమెతో పాటు సబ్‌జైలు సూపరింటెండెంట్ విజయకుమార్, స్థానిక బార్ అధ్యక్షుడు రావాడ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

భావితరాల్లో దేశభక్తి పెరగాలి

భావితరాల్లో దేశభక్తి ఉప్పొంగాలని రామరాజు చారిటబుల్ ట్రస్ట్ పారిశెల్లి రామరాజు అన్నారు. పాతపట్నం మండలం లాబర గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు ఆధ్వర్యంలో వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా జాతీయ జెండాలతో ర్యాలీ తీశారు. – న్యూస్‌టుడే, పాతపట్నం

సమయానికి రారు.. వచ్చినా ఉండరు..

గ్రామ సచివాలయాల సిబ్బంది తీరు ఇది..

– న్యూస్‌టుడే, సారవకోట, టెక్కలి పట్టణం, కోటబొమ్మాళి

మండల కేంద్రాలకు వెళ్లకుండా గ్రామాల్లోనే అన్ని ప్రభుత్వ సేవలందించాలని గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. దానికనుగుణంగానే ఉద్యోగులనూ నియమించింది. అంతవరకు బాగానే ఉన్నా కొన్ని చోట్ల ఉన్నతాధికారుల పర్యవేక్షణా లోపంతో సకాలంలో ప్రజలకు సేవలు అందని పరిస్థితి నెలకొంది. కొందరు ఉద్యోగులు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో తెలియకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు ఉద్యోగుల రాకకోసం గంటల కొద్దీ వేచి ఉండాల్సిన దుస్థితి తలెత్తింది.

❖ సమయపాలన పాటించాలని, బయటకు వెళ్లేటప్పుడు మూమెంట్ దస్త్రంలో నమోదు చేయాలని అధికారులు సూచిస్తున్నా సచివాలయ సిబ్బంది పాటించడం లేదు. సర్వేల పేరుతో కొందరు ఉద్యోగులు బయట తిరుగుతున్నారన్న విమర్శలూ వినిపిస్తున్నాయి. ఇటీవల ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులను బదిలీలు చేయడంతో గతంలో కంటే సేవలు కొంత మెరుగుపడ్డాయి.

❖ సారవకోట మండలం కుమ్మరిగుంట సచివాలయంలో 9 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం 3 నుంచి 3.30 గంటల వరకు 'న్యూస్‌టుడే' పరిశీలించగా పశువైద్య, డిజిటల్ సహాయకుడు, సర్వేయర్‌లు మాత్రమే ఉన్నారు. కొందరు విధులకు హాజరైనప్పటికీ హాజరు పట్టికలో సంతకాలు చేయలేదు. కార్యదర్శి క్లాప్ శిక్షణకు వెళ్లగా, మిగతా వారు సర్వే కోసం వెళ్లినట్లు అందుబాటులో ఉన్న ఉద్యోగులు తెలిపారు.

❖ కోటబొమ్మాళి మండలం కొత్తపేట సచివాలయంలో 10 మంది ఉద్యోగులు ఉండగా వీరిని మధ్యాహ్నం 12.45కు 'న్యూస్‌టుడే' పరిశీలించగా నలుగురు మాత్రమే ఉన్నారు. డిజిటల్ సహాయకుడు లేకపోవడంతో 1బీ పనులపై వచ్చేవారు నిరాశతో వెనుదిరిగారు.

కొత్తపేట సచివాలయంలో ఖాళీగా ఉన్న కుర్చీలు

న్యూస్‌టుడే పరిశీలన

❖ టెక్కలి మండల పరిధిలో సచివాలయం-2 సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో గృహ నిర్మాణ శాఖలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లారు. సచివాలయం-4కు సంబంధించి సిబ్బంది ఎప్పుడు వస్తారో, వెళ్తారో అర్థంకాక లబ్ధిదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా స్థానికులు ఫిర్యాదు చేయడంతో కార్యదర్శి వెంకట శ్రీనివాసరావు సిబ్బందితో సమావేశమై సూచనలు చేశారు. ఇదే పరిస్థితి చాలా సచివాలయాల పరిధిలో కొనసాగుతోంది.

మండలాల వారీగా వివరాలు

	సచివాలయాలు	సిబ్బంది
సారవకోట	20	189
కోటబొమ్మాళి	27	179
టెక్కలి	20	168
నరసన్నపేట	24	223
జలుమూరు	24	228
సంతబొమ్మాళి	25	144
పోలాకి	23	223

చర్యలు తీసుకుంటాం..

సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలి. హాజరు పట్టికలో రోజూ సంతకం చేయాలి. సచివాలయ పరిధిలో సర్వేలు, మండల కేంద్రాల్లో జరిగే సమావేశాలకు హాజరయ్యే వారు విధిగా మూమెంట్ దస్త్రంలో సంతకం చేయాలి. పాటించని వారిపై చర్యలు తప్పవు. – ఐ.వీ.రమణ, డీఎల్‌పీవో, టెక్కలి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

సమస్య: సారవకోటలో కొన్ని వీధుల్లోనే నిత్యం చెత్త సేకరణ చేస్తున్నారు. మిగతా చోట్ల ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తోంది. – జి.రామారావు, స్థానికుడు

సమాధానం: అన్ని వీధుల్లో నిత్యం చెత్త సేకరణ జరిగేలా కార్యదర్శిని ఆదేశిస్తాం. – మోహన్‌కుమార్, ఎంపీడీవో – న్యూస్‌టుడే, సారవకోట

పుష్పాలంకరణలో శ్రీనివాసుడు

మార్గశిర మాస శనివారం పురస్కరించుకుని సారవకోట వేంకటేశ్వరాలయంలో స్వామిని వివిధ పుష్పాలతో అలంకరించారు. శ్రీవారిని దర్శించుకునేందుకు స్థానిక గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు చేపట్టారు. – న్యూస్‌టుడే, సారవకోట

ఫలితాలపై దృష్టి సారించండి

పాతపట్నం: పదో తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారిణి యశోదలక్ష్మి అన్నారు. పాతపట్నంలో అంబేడ్కర్ గురుకుల పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

సగం.. సగం.. పనులు

ఎల్ఎన్‌పేట మండలం నుంచి సరుబుజ్జిలి, జలుమూరు మండలాల్లో గ్రామీణ ప్రాంతాలను కలిపేందుకు వేసిన రహదారి పనులు అసంపూర్తిగా వదిలేశారు. ఎల్ఎన్‌పేట మండల కేంద్రం నుంచి దబ్బపాడు వరకు బీటీ రోడ్డు వేసి అటు సరుబుజ్జిలి మండలం వైపు సుమారు కిలోమీటరు వరకు పనులు చేపట్టకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంపై ర.భ.శాఖ డీఈ సాగర్ వద్ద ప్రస్తావించగా తారుమాత్రమే వేయాల్సి ఉందని, పనులు పూర్తి చేస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

దుర్వాసన వ్యాపిస్తోంది..

కొత్తూరు మండలం మెట్టూరు జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో వ్యర్థాలు పేరుకుపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. పాఠశాల పక్కనే మాంసం వ్యర్థాలు పడేయడంతో కుక్కలు వాటిని చిందరవందర చేస్తుండడంతో దర్వాసన వ్యాపిస్తోందని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని మెట్టూరు పంచాయతీ కార్యదర్శి శంకరరావు వద్ద ప్రస్తావించగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

నమ్మండి ఇది చెరువే..

కరవంజ పెద్ద చెరువులో గుర్రపుడెక్క పేరుకుపోయి నిండుగా దర్శనమిస్తుంది. దీంతో నీరు కలుషితమై పాడి పశువులు, గొర్రెలు, మేకలు సైతం తాగేందుకు ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి గుర్రపుడెక్కను తొలగించాలని కోరుతున్నారు. దీనిపై ఏపీవో శేఖర్ వద్ద ప్రస్తావించగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, జలుమూరు

స్తంభాన్ని కప్పేశాయ్..



సారవకోట మండలంలోని అన్నుపురం గ్రామ సమీపంలో విద్యుత్తు స్తంభాన్ని తీగజాతి మొక్కలు పూర్తిగా కప్పేశాయి. దీంతో రైతులు తమ పశువులు మేతకు వచ్చే సమయంలో ఇక్కడి పచ్చని తీగలు తిన డానికి లాగే క్రమంలో ప్రమాదం జరుగుతుందేమోనని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఏఈ రమేష్ వద్ద ప్రస్తావించగా సమస్యను పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, సారవకోట

టెక్కలి సమగ్రాభివృద్ధికి మాస్టర్ ప్లాన్: మంత్రి

టెక్కలి పాతజాతీయ రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

టెక్కలి పట్టణం, కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: టెక్కలి సమగ్రాభివృద్ధికి స్పష్టమైన మాస్టర్ ప్లాన్‌తో ముందుకెళ్తున్నామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం టెక్కలి పాతజాతీయ రహదారి అభివృద్ధి పనులకు రూ. 3.50 కోట్లతో శంకుస్థాపన చేశారు. రూ. 2.20 కోట్లతో విస్తరించిన భవానీనగర్- అయ్యప్పనగర్ రహదారిని ప్రారంభించారు. టెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, కింజరాపు హరివరప్రసాద్, ఏఎంసీ అధ్యక్షుడు బగాది శేషగిరిరావు పాల్గొన్నారు. కోటబొమ్మాళి మండలం నిమ్మాడలో మంత్రి ప్రజల నుంచి పలు వినతులు స్వీకరించారు. ❖ కాశీబుగ్గ వేంకటేశ్వరాలయంలో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన తెదేపా కార్యకర్త కుటుంబాలకు పార్టీ తరపున మంత్రి అచ్చెన్నాయుడు చెరో రూ.5 లక్షల చొప్పున ప్రమాద బీమా అందజేశారు. టెక్కలి మండలం బూరగాం గ్రామానికి చెందిన ఏదూరి చిన్నమ్మి, నందిగాం మండలం శివరాంపురం గ్రామానికి చెందిన చిన్ని యశోదమ్మ కుటుంబాలు గతంలో తెదేపా సభ్యత్వం తీసుకోవడంతో కోటబొమ్మాళి పార్టీ కార్యాలయంలో వారికి బీమా చెల్లింపు పత్రాలను మంత్రి అందజేశారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

పోలాకి, మెళియాపుట్టి, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి తోడ్పాటునిస్తోందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. శనివారం కత్తిరివానిపేట క్యాంపు కార్యాలయం వద్ద పూడివానిపేట గ్రామానికి చెందిన పూడి నీలకంఠానికి రూ. 52,522, గుల్లవానిపేటకు చెందిన సింగిపల్లి ప్రాచీనకు వైద్య ఖర్చుల కోసం రూ. 87,983 చెక్కులను అందజేశారు. ❖ పాతపట్నం తెదేపా కార్యాలయం ఆవరణలో అనారోగ్యంతో బాధపడుతున్న చిన్న పద్మాపురం గ్రామానికి చెందిన పి.రాజేశ్వరి, తామరకు చెందిన కొమనాపల్లి విజయలకు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు రూ. 3 లక్షల చెక్కులు పంపిణీ చేశారు.

పాతపట్నంలో బాధితులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

పోలాకి: కత్తిరివానిపేటలో చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

అందరికీ ఉపాధి కల్పిస్తాం

నరసన్నపేట, ఎల్ఎన్‌పేట: జాబ్ కార్డులు ఉన్న అందరికీ ఉపాధి పనులు కల్పిస్తామని డ్వామా పీడీ సుధాకరరావు అన్నారు. బొరిగివలస, చిన్న బొరిగివలస గ్రామాల్లో శనివారం జరిగిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. గతంలో జాబ్‌కార్డులు పొంది పనుల్లో చేరని వారికి మళ్లీ అవకాశం కల్పిస్తామన్నారు. ప్రతి వేతనదారుడికీ తక్షణమే జాబ్‌కార్డు మంజూరు చేస్తామని ఏపీవో శ్రీదేవి పేర్కొన్నారు. ఎల్ఎన్‌పేటలో జరిగిన గ్రామ సభలో ఆమె మాట్లాడారు.

దళారులను నమ్మొద్దు.. మెళియాపుట్టి : రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పీఏసీఎస్ అధ్యక్షుడు సలాన మోహనరావు, తహసీల్దార్ పాపారావు అన్నారు. శనివారం జోడురు రైతు సేవా కేంద్రం ఆవరణలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. వ్యవసాయాధికారి దానకర్ణుడు పాల్గొన్నారు.

ఉత్తమ బోధనకే కాంప్లెక్స్ సమావేశాలు

మాట్లాడుతున్న డీఈవో రవిబాబు

ఎల్ఎన్‌పేట: ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ బోధన కోసమే పాఠశాల సముదాయ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రవిబాబు పేర్కొన్నారు. ఎల్ఎన్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కూల్‌కాంప్లెక్స్ సమావేశాలను తనిఖీ చేసి ఉపాధ్యాయులతో మాట్లాడారు.

కృష్ణమూర్తి ఆశయ సాధనకు కృషి

టెక్కలి పట్టణం(నందిగాం): సీపీఎం పార్టీ నాయకుడు పినకాన కృష్ణమూర్తి ఆశయ సాధనకు కృషిచేయాలని పార్టీ జిల్లా నాయకుడు భవిరి కృష్ణమూర్తి అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా రాంపురం కూడలిలోని స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు.

రక్తదాన శిబిరానికి స్పందన

స్థానిక ఇందిరానగర్‌లో పద్మావతి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించింది. ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో యువత పాల్గొని రక్తదానం చేశారు. కళాశాల డైరెక్టర్ సీహెచ్ దుర్గా ప్రసాద్, ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరావు, పీవో కె.రాము పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, నరసన్నపేట

స్క్రబ్ టైఫస్ బాధితుల ఆరోగ్యంపై ఆరా

అక్కరాపల్లిలో పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న పంచాయతీ అధికారులు, సిబ్బంది

హిరమండలం, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ లక్షణాలతో బాధపడుతున్న వారి ఆరోగ్యం మెరుగవుతోందని హిరమండలం పీహెచ్‌సీ వైద్యాధికారి సాయికుమార్ అన్నారు. కలెక్టర్, డీఎంహెచ్‌వో సూచనల మేరకు వైద్యాధికారితోపాటు ఎంపీడీవో కాళీ ప్రసాదరావు, తహసీల్దారు జోగారావు, మేజరు పంచాయతీ ఈవో భాస్కరరావు సుభలయ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. అక్కడ అందుతున్న వైద్య సేవలపై చిన్నపిల్లలు, నవజాతా శిశు వైద్య నిపుణులు ఎస్.రాకేష్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అక్కరాపల్లి, హిరమండలం మెండవీధిలో పారిశుద్ధ్య పనులను ఈవో ఎం.భాస్కరరావు పర్యవేక్షించారు.

ద్విచక్ర వాహనం దగ్ధం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే : పెద్దసాన గ్రామంలో శుక్రవారం రాత్రి పి.తమ్మయ్యకు చెందిన ద్విచక్రవాహనం దగ్ధమైంది. అర్ధరాత్రి వేళ మంటలు రావడంతో స్థానికులు గుర్తించి అదుపుచేశారు. ఉద్దేశపూర్వకంగానే ద్విచక్రవాహనానికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారంటూ బాధితుడు పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విధులకు ఆటంకంపై ఫిర్యాదు

కొత్తూరు: శోభనాపురం క్వారీలో పని చేస్తున్న తమపై కొందరు వ్యక్తులు శనివారం దాడి చేశారని క్వారీలో పనిచేస్తున్న పొక్లెయిన్ డ్రైవర్ పి.ధర్మారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్వారీలో ఉపాధి పొందుతున్న తమకు నిత్యం ఏదో ఒక నెపంతో కొందరు వేధిస్తూ, దాడులకు తెగబడుతున్నారని పేర్కొన్నారు.

నౌపడ బజారువీధిలో మురుగు కాలువ లేకపోవడంతో రోడ్లపై ప్రవహిస్తున్న వరద

– న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

నౌపడలో అభివృద్ధికి గ్రహణం

★ నిధులున్నా జరగని పనులు ★ ప్రజలకు తప్పని పాట్లు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రతి పల్లెలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారు. అన్ని గ్రామాల్లో రోడ్డు, కాలువలు తదితర అభివృద్ధి పనులు ఉపాధి నిధులతో జోరుగా సాగుతున్నా నౌపడ పంచాయతీలో మాత్రం ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందనా ఉన్నాయి. ఉపాధి నిధులు రూ. 2.26 కోట్లపైగా ఉన్నా ఆశించిన స్థాయిలో పనులు జరగకపోవడంతో పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

❖ గతేడాదిలో ఎర్రన్నాయుడు విగ్రహం నుంచి బజారువీధి మీదుగా వైయస్ఆర్ విగ్రహం వరకు బీటి రహదారి, మురుగునీటి కాలువల నిర్మాణానికి రూ. 65 లక్షలతో పనులు మంజూరైనా చేపట్టలేదు. సీతానగరం గ్రామంలో శ్మశాన వాటిక, పొట్టేమ్మ చెరువు రహదారితోపాటు పలు వీధుల్లో రహదారి పనులు చేపట్టినా అవీ మధ్యలోనే ఆపేయడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

❖ ఎనిమిదేళ్ల కిందట రూ. 20 లక్షలతో మంజూరైన చెత్త నుంచి సంపద తయారీ కేంద్ర నిర్మాణ పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడంతో ప్రజాప్రతినిధులు పనితీరుకు అద్దం పడుతోంది. మరోవైపు పాలవానిపేట కాలనీ, జగన్నాథపురంలో పలుచోట్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేయాల్సి ఉన్నా ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి.

❖ నౌపడ సంతబొమ్మాళి మండల కేంద్రం తర్వాత అత్యంత కీలకమైనది పంచాయతీ. ఇక్కడ రూ. 20 లక్షలతో మార్కెట్ సముదాయం ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచించారు. పనుల విషయంలో స్థానిక అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల మధ్య వివాదాలతో ఆ ప్రణాళికలు మధ్యలో ఆగిపోయాయి. మిగతా ప్రాంతాల్లో చిన్నపాటి రహదారులు, తాగునీటి బోరు ఏర్పాటు చేయాలని స్థానికులు నుంచి వినతులు వచ్చినా పట్టించుకోవడం లేదు.

పనులు ప్రారంభిస్తాం..

నౌపడ పంచాయతీలో పనులు చేపట్టడానికి ప్రణాళికలు రూపొందించాం. ఇక్కడ శాశ్వత పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో కొన్ని ఇబ్బందులు తలెత్తున్నాయి. పనులు వేగవంతంగా పూర్తిచేయడానికి కృషి చేస్తాం. – జయంత్ ప్రసాద్, ఎంపీడీవో, సంతబొమ్మాళి మండలం

పంచాయతీ: నౌపడ గ్రామాలు: పాలవానిపేట, కూర్మనాథపురం, జగన్నాథపురం, సీతానగరం జనాభా: సుమారు 8వేల మంది

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

సత్యసాయి భక్తుల గ్రామసేవ

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఎచ్చెర్ల, పొందూరు: సత్యసాయిబాబా శత జయంతి సందర్భంగా కొయ్యవానిపేటలో సత్యసాయి సేవ కేంద్రం, పీఎన్.కాలనీ, పీఎంపీ అసోసియేషన్ సహకారంతో గ్రామసేవ, వైద్య శిబిరం జరిగింది. పేదలకు దుప్పట్లు పంచారు. సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు రామచంద్రరరావు, పీఎంపీ జిల్లా అధ్యక్షుడు సిమ్మన్న పాల్గొన్నారు. బాబా చిత్రపటాన్ని పొందూరు యువ చిత్రకారుడు కె.శ్రీను రూపొందించి స్థానిక సత్యసాయి సేవా సమితి కన్వీనర్ రామకృష్ణకు అందజేశారు.

రేపు మెగా జాబ్‌మేళా

పొందూరు, న్యూస్‌టుడే: పొందూరు పట్టణంలోని సిస్టమ్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 24న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ మోహనరావు తెలిపారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాల మేరకు 16 కంపెనీల ప్రతినిధులు హాజరవుతారన్నారు. అర్హులైన నిరుద్యోగులు మేళాను వినియోగించుకోవాలన్నారు.

తెరపై ఈనాడు

• మారుతి: మఫ్టీ పోలీస్ • కిన్నెర : పాంచ్ మినార్ • కీర్తన: కాంత • కీర్తిక: ది గర్ల్‌ఫ్రెండ్ • ఎస్‌వీసీ(రామలక్ష్మణ): ప్రేమంటే • సూర్య మహల్: రాజు వెడ్స్ రాంబాయి • సన్‌మ్యాక్స్ : 12ఏ రైల్వే కాలనీ • సరస్వతి : శివ

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

ప్రతిభ చూపారు.. బహుమతులు గెలిచారు

ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో శనివారం శ్రీకాకుళం నగరంలోని గీతాంజలి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్ ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పి.దీపిక (ఎనిమిదో తరగతి), సీహెచ్.కనిష్క(తొమ్మిదో తరగతి), వి.శ్రీలాస్య (ఏడో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నారు. విద్యార్థులకు ప్రిన్సిపల్ రాజు, ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి, ఇతర ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.– న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

ఉత్సాహంగా ఉపన్యాస పోటీలు

ఆమదాలవలస పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ గేటు పాఠశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' పై ఉపన్యాస పోటీలు జరిగాయి. ఇందులో ఎం.రామలక్ష్మి (9వ తరగతి), సీహెచ్.హర్షవర్ధన్ (10వ తరగతి), ఎస్.జ్యోత్స్న (9వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.లత, ఉపాధ్యాయులు కె.రమణయ్య, పి.ఇందిరాక్షిణి, బి.బాలకృష్ణ, హైమావతి, జనార్దనరావు, సూర్యనారాయణ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

మూడు నెలలుగా ఖాతా ఖాళీ..!

ఉపాధి బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం

– న్యూస్‌టుడే, జి.సిగడాం

ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న వేతనదారులకు సకాలంలో వేతనాలందక ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గత మూడు నెలల నుంచి బిల్లులు అందక అప్పులు చేసి కుటుంబ పోషణ చేయాల్సి వస్తుందని వారంతా వాపోతున్నారు. వారం లోపు అందాల్సిన బిల్లులు నెలల తరబడి జాప్యం జరుగుతోంది.

జి.సిగడాంలో ఉపాధి పనులు చేస్తున్న వేతనదారులు

కనిపించని సౌకర్యాలు..

ఉపాధి పనులకు సంబంధించి వేతనాలు ఆగస్టు నుంచి ఇప్పటి వరకు అందలేదు. పొలం పనులు మానుకుని ఉపాధి పనులకు వెళ్లిన వారు అవస్థలు పడుతున్నారు. దీనికితోడు ఉపాధి పనుల వద్ద ప్రథమ చికిత్స కిట్లు, నీడ, తాగునీరు వంటి సౌకర్యాలు ఉండటం లేదు. ఇబ్బందులు పడుతున్నామని వేతనదారులు చెబుతున్నారు.

నియోజకవర్గంలో వివరాలు..

మండలం	జాబ్‌కార్డులు	వేతనదారులు
జి.సిగడాం	12,892	22,555
లావేరు	15,129	25,540
రణస్థలం	21,835	37,616
ఎచ్చెర్ల	18,460	28,407

త్వరలో ఖాతాలో జమ..

వేతనదారులకు మూడు నెలలకు సంబంధించి వేతనాలు త్వరలో ఆయా ఖాతాలో జమవుతాయి. వీటికి సంబంధించి ఉన్నతాధికారులకు నివేదించాం. పనుల వద్ద సౌకర్యాలు ఉండేలా చూసుకుంటున్నాం. పరిశీలించి చర్యలు తీసుకుంటాం.– కె.లోకేష్, ఉపాధి ఏపీడీ, ఎచ్చెర్ల

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

సమస్య: జగ్గుశాస్త్రులుపేటలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగడం లేదు. దోమలు బెడద ఎక్కువగా ఉంది.- **లక్ష్మి, స్థానికురాలు**

సమాధానం: ప్రతి రోజూ చెత్త తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

- జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస

సమస్య: ప్రశాంతినగర్‌లో నేటికీ మట్టి రహదారులు ఉండటంతో ఇబ్బందులు పడుతున్నాం.

- నాగభూషనరావు, స్థానికుడు

సమాధానం: త్వరలోనే అన్ని వార్డుల్లో సీసీ రహదారులు నిర్మిస్తాం.

- టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

?: శ్రీకాకుళం నగరంలోని దండి వీధిలో పలుచోట్ల వీధి దీపాలు పని చేయడం లేదు. దీంతో రాత్రి వేళల్లో రాకపోకలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నాం. సంబంధిత అధికారులు స్పందించాలి. **- ఆర్.రమణమూర్తి, స్థానికుడు** ● తక్షణమే వీధి దీపాలకు మరమ్మతులు చేపట్టి, సమస్యను పరిష్కరిస్తాం. **- పీవీవీడీ ప్రసాదరావు, కమిషనర్, శ్రీకాకుళం నగరపాలక సంస్థ**

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

లావేరు ఎస్సైగా అప్పలసూరి

లావేరు, న్యూస్‌టుడే: లావేరు ఎస్సైగా కొండపల్లి అప్పలసూరి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన ఎస్సై లక్ష్మణరావు బదిలీపై ఎచ్చెర్ల వెళ్లారు. అప్పలసూరి మన్యం జిల్లా నుంచి బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన ఎస్సైకు సిబ్బంది అభినందనలు తెలిపారు.

విద్యుత్తు స్తంభాల ఏర్పాటు

బూర్జ, న్యూస్‌టుడే: లచ్చయ్యపేటలో సుమారు రూ.3 లక్షల ఎంపీ నిధులతో విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేసినట్లు తెదేపా నాయకులు గిరడ హరిబాబు, నాగరాజు తెలిపారు. మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు దృష్టికి సమస్యను తీసుకెళ్లగా ఆయన నిధులు సమకూర్చి సంబంధిత అధికారులతో పనులు పూర్తి చేయించారన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

లావేరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెదేపా రాష్ట్ర మహిళా కార్యదర్శి ముప్పిడి సుజాత అన్నారు. శనివారం లావేరు మండలం తాళ్లవలసలో ప్రభుత్వం రాయితీపై సరఫరా చేసిన పెసర, మినుము విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మాజీ సర్పంచి మురళీ మోహన్, కూటమి నాయకులు కూర్మారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా శోభాయాత్ర

గారలో శనివారం ఉదయం అయ్యప్పస్వామి దీక్షాపరులు ఇరుముడులతో శోభాయాత్ర నిర్వహించారు. దీక్ష అనంతరం శబరిమలకు బయలుదేరే ముందు గ్రామంలో మంగళవాయిద్యాలతో శోభాయాత్ర నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. దుర్గగుడి వరకు దీక్షాపరులు నడిచి రాగా, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, గార

వాహనాల తనిఖీ.. రణస్థలం, న్యూస్‌టుడే: మండలంలోని పైడిభీమవరంలో జాతీయ రహదారిపై గంజాయి, డ్రగ్స్ వంటివి రవాణా చేయకుండా శనివారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. పోలీసు జాగిలాలతో దుకాణాలు పరిశీలించారు. ఏఎస్ఐ ఉమామహేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉండీ ఏం లాభం!

గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు గతంలో నిర్మించిన చెత్త నుంచి సంపద కేంద్రాలు పలు గ్రామాల్లో నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. జి.సిగడాం మండలం పెనసాం సమీపంలో కొండమీద చెత్త నుంచి సంపద కేంద్రం నిర్మాణం అధికారులు పట్టించుకోకుండా వదిలేశారు. దీంతో గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండటంతో పాటు చెత్త నుంచి సంపద ఏర్పాటు మూలకు చేరింది. అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో రామకృష్ణ వద్ద ప్రస్తావించగా కార్యదర్శితో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, జి.సిగడాం

దుర్వాసన భరించలేకున్నాం..

పొందూరు మండలం రాపాక గ్రామంలో కోదండరామస్వామి ఆలయం పక్క నుంచి వెళ్తున్న మురుగు కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త వేయడంతో మురుగు నిలిచిపోయింది. దుర్వాసనతోపాటు దోమల బెడద తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి కాలువ శుభ్రం చేయిస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

పూర్తి చేస్తారా..!

పొందూరు మండలం అచ్చిపోలవలసలో వైకాపా హయాంలో నిర్మించిన సచివాలయం భవనం అసంపూర్తిగా దర్శనమిస్తోంది. ప్రస్తుతం చిన్నగదిలో కార్యకలాపాలు నిర్వహించడంతో సచివాలయ సిబ్బందితోపాటు గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు. కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుని భవనాన్ని పూర్తి చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు.

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

ముమ్మరంగా వరి కోతలు

పొందూరు మండలంలో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. మొంథా తుపాన్‌తో అక్కడక్కడ వరిపంట దెబ్బతిన్న విషయం తెలిసిందే. తాజాగా మరో తుపాను ప్రభావం ఉంటుందనే ప్రకటనతో రైతులు కోతలు ప్రారంభించారు. వరి పనలు కుప్పలుగా వేస్తున్నారు. మండలంలో 9,100 ఎకరాల్లో వరి సాగు చేసినట్లు ప్రాథమిక అంచనా. ఈనెల ప్రారంభమైన నూర్పుళ్లు డిసెంబరు చివరి నాటికి పూర్తవుతాయని రైతులు పేర్కొంటున్నారు.

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: వాహనదారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ ఎస్సై ఎం.సుదర్శనరావు అన్నారు. శనివారం శ్రీకాకుళం నగరంలోని పాత బస్టాండ్ వద్ద వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. శిరస్త్రాణం ధరించాలని సూచించారు. పాత చలానాలు వసూలు చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణ మండల పరిధిలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. కళ్లేపల్లి పంచాయతీ సాధుపేట గ్రామ సమీపంలో ఎదురెదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం పరస్పరం ఢీ కొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ద్విచక్రవాహనంపై శ్రీకాకుళం వెళ్తున్న సాధుపేట గ్రామానికి చెందిన సాధు కృష్ణారావు తీవ్రంగా గాయపడ్డాడు.

అవీ..ఇవీ..అన్నీ

క్షతగాత్రుడిని స్థానికులు శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.రాము అన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: గ్రామాల్లో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలని ఎంపీడీవో ఎం.పావని అన్నారు. బూర్జ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో 'బేటీ బచావో-బేటీ పఢావో' కార్యక్రమంలో భాగంగా పీహెచ్‌సీ, వెలుగు కార్యాలయాల్లో బాల్య వివాహాల నిర్మూలన, పిల్లలను చట్టపరంగా దత్తత తీసుకోవడంపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్ సమీపంలోని తాండ్రాసి మెట్ట వద్ద రైలు నుంచి జారిపడి ఓ వ్యక్తి మృతి చెందినట్లు జీఆర్‌పీ ఎస్సై ఎం.మధుసూదనరావు శనివారం తెలిపారు. మృతుడి వయసు 40 సంవత్సరాలు ఉంటుందని, నల్లటి దుస్తులు ధరించి ఉన్నాడన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించామన్నారు.

మాతృత్వం ఓ వరం

జి.సిగడాం, న్యూస్‌టుడే: మాతృత్వం వరం లాంటిదని జిల్లా బాలల రక్షణ విభాగ అధికారి ఐ.లక్ష్మణరావు అన్నారు. శనివారం మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ దత్తత మాసోత్సవాల్లో భాగంగా పిల్లల దత్తత ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతానం లేక బాధపడుతున్న వారు చట్టపరమైన దత్తత మిషన్ వెబ్‌సైట్ ద్వారా నిబంధనలు అనుసరించి సులభంగా పొందొచ్చన్నారు. ఎంపీడీవో రామకృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ టి.లక్ష్మి, జిల్లా బాలల రక్షణ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక సేవ విద్యలో భాగం కావాలి

సామాజిక సేవ విద్యలో భాగం కావాలని గురజాడ విద్యాసంస్థల సంచాలకులు జి.సంయుక్త అన్నారు. మునసబుపేట గాయత్రి కాలేజీ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో తండేవలస, బెండివానిపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో ఆమె మాట్లాడారు. విద్యార్థులు ప్రజలతో మమేకమవ్వాలని తెలిపారు. విద్యాసంస్థల కరెస్పాండెంట్ రంగారావు, ప్రిన్సిపల్ సత్యనారాయణ పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం

దుర్గమ్మకు ప్రత్యేక పూజలు..

లావేరు మండల కేంద్రంలోని కనకదుర్గాదేవి ఆలయంలో శనివారం అమ్మవారిని పట్టువస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంలో అర్చకులు రిషికుమార్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, లావేరు

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక

దుర్గాప్రసాద్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పొందూరు, పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్.దుర్గాప్రసాద్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో వాగ్దేవి తెలిపారు. విద్యార్థి ఈనెల 22 నుంచి మచిలీపట్నంలో నిర్వహించే అండర్-14 విభాగంలో కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటయిన M/s Niwas Housing Finance Ltd., శ్రీకాకుళం బ్రాంచ్ వారు ఇచ్చిన భోగట్టా ప్రకారం యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా! శ్రీకాకుళం జిల్లా మరియు పట్టణ కాపురస్తులైన గుడ్ల లక్ష్మి W/o శ్రీను ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్థి హామీపై గృహ నిర్మాణం కొరకు గృహ ఋణం మంజూరునకు నా క్లయింటు వారికి దరఖాస్తు చేసియున్నారు. దరఖాస్తుదారు దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్థిని శ్రీకాకుళం టౌన్ మరియు జిల్లా ముచ్చిగల్లివీధి నివాసి అయిన పేర్ల లేటు రామక్రిష్ణ అర్జునరావు, S/o కామేశ్వరరావు గారి యొక్క చట్టపరమైన వారసులైన (1) పేర్ల సత్యన్నారాయణ మూర్తి లేటు S/o కామేశ్వరరావు (2) పేర్ల వెంకట కామేశ్వరరావు, S/o లేటు కామేశ్వరరావు (3) పేర్ల వెంకట నాగ పద్మావతి, W/o లేటు మాధవరావు (4) పేర్ల నారాయణరావు S/o లేటు కామేశ్వరరావు (5) పేర్ల గోవిందరావు, S/o లేటు కామేశ్వరరావు (6) పూసర్ల విశాలాక్షి W/o లక్ష్మణరావు, D/o లేటు పేర్ల కామేశ్వరరావు గార్ల వద్ద నుండి క్రయ దస్తావేజు నం. 998/2025, తేది: 05-02-2025, ద్వారా కొనుగోలు చేసి యున్నారనిన్నీ, సదరు పైనుదహరించిన పేర్ల రామక్రిష్ణ అర్జునరావు మరియు అతని భార్య అయిన వరలక్ష్మి గార్లకు ఎట్టి సంతానం లేదనియు, అందువలన పైనుదహరించిన ఆరుగురు అసామీలు వారికి వారి మరణానంతరం చట్టపరమైన వారసులైనందువలన వారి వద్ద నుండి సదరు గుడ్ల లక్ష్మి గారు దిగువ షెడ్యూల్ ఆస్థిని కొనుగోలు చేసి యున్నారనిన్నీ, గతంలో సదరు పేర్ల రామక్రిష్ణ అర్జునరావు గారు షెడ్యూల్ దాఖలా ఆస్థిని క్రయ దస్తావేజు నం. 623/1984, తేది 22-03-1984, ద్వారా వెంపలి కనకదుర్గా మల్లేశ్వరి గారి వద్ద నుండి కొనుగోలు చేసి ఉన్నారని, ఈ దరిమిలా పైన తెలిపిన వారసుల్లో 2వ అసామి అయిన పేర్ల వెంకట కామేశ్వరరావు, తేది 27-01-2025న పైన ఉదహరించిన లింకు దస్తావేజు అనగా క్రయ దస్తావేజు నం. 623/1984, తేది 22-03-1984 గలది జిరాక్స్ తీయు నిమిత్తం వెలుతుండగా ఎక్కడో మార్గ మధ్యలో జారిపడిపోయిందని గ్రహించి తను ప్రయాణించిన రోడ్డులో వాకబు చేసిననూ ప్రయోజనం లేక అదే రోజు తగు చర్య నిమిత్తం శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్ వారికి ఫిర్యాదు చేసి ఉన్నారనిన్నీ, సదరు పోలీసు వారు తగు విచారణ జరిపి తేది. 30-01-2025న NOT TRACING CERTIFICATE జారీ చేసి యున్నారనిన్నీ, కావున సదరు పేర్ల రామక్రిష్ణ అర్జునరావు గారికి పైన తెలిపిన ఆరుగురు అసామీలు తప్ప వేరెవ్వరు వారసులూ లేరనిన్నీ, మరియు పోయినదని చెబుతున్న క్రయ దస్తావేజునకు సంబంధించి ఎవ్వరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్ననూ అట్టి అభ్యంతరములు 7 దినములలోగా తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

షెడ్యూల్ ఆస్థి వివరములు: శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం సబ్ డివిజన్, శ్రీకాకుళం టౌన్, చౌక్ వార్డు, ప్రకాష్‌నగర్ కాలనీ, ఏనుగుల మహల్ వీధినుండి ప్రకాష్‌నగర్ కాలనీకి వెళ్లే ప్రథమ రోడ్‌కు తూర్పుశ్రేణిలో ఉన్నట్టిన్నీ, గొంటి వీధి ఏరియా దరిలో ఉన్నటువంటిన్నీ, T.S.NO. 354/1 భాగంలో చేరియున్న, గతంలో రెండంతస్థుల డాబాయిల్లు, ప్రస్తుతం సదరు డాబా యింటిని తొలగించి ఖాళీ స్థలం గావించి, అందు నిర్మింపబడుతున్న రెండంతస్థుల డాబా ఇంటికి కొలతలు: తూర్పు- పడమరలకు 43 అడుగులు/ 13.104 మీటర్లు, ఉత్తర దక్షిణలకు 19 అడుగులు/ 5.791 మీటర్లు గల 91 చ॥ గజాలు లేదా 76.092 చ॥మీ॥ ఖాళీ స్థలంకు **హద్దులు:** తూర్పు: పగడాల మధురత్నం గారి RCC బిల్డింగ్, దక్షిణ: బంగ చిట్టి గారి డాబా ఇల్లు అవరణ స్థలం కొంత మేర, కొండవీటి సురేష్ గారి బిల్డింగ్ కొంతమేర, పడమర: లే-అవుట్ రోడ్ (తారు రోడ్), ఉత్తర: మాటూరు లేటు సూర్యారావు గారి కుటుంబపు ఖాళీ స్థలం.

అల్లంశెట్టి కిషోర్‌కుమార్ MBA.,LL.B, ADVOCATE
అరసవల్లి, శ్రీకాకుళం. Cell: 92466 58601, 93466 58601.

ఇంటింటికీ సురక్షిత నీరు

బోరు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కూటమి నాయకులు

జి.సిగడాం, న్యూస్‌టుడే: గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ పథకం కింద కూటమి ప్రభుత్వం ఇంటింటికీ సురక్షిత నీరు అందిస్తున్నట్లు తెదేపా మండల అధ్యక్షులు కుమరాపు రవికుమార్, భాజపా మండల అధ్యక్షుడు పైల విష్ణుమూర్తి అన్నారు. జి.సిగడాంలో శనివారం ఇంటింటి కుళాయిల ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఎన్ఈఆర్ చొరవతో అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికి తాగునీరు, ప్రతి సెంటు భూమికి సాగు నీరందించేలా చర్యలు చేపడుతున్నారన్నారు.

కూర్మనాథుని సేవలో మాజీ సభాపతి

గార మండలంలోని కూర్మనాథ క్షేత్రాన్ని మాజీ సభాపతి తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యులతో కలిసి శనివారం సందర్శించారు. వత్సవలస రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం కూర్మనాథుని సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. బేడా మండపంలో ప్రధాన అర్చకుడు చామర్ల సీతారామనృసింహాచార్యులు, చామర్ల మురళీకృష్ణ తీర్థ ప్రసాదాలు అందించారు. ఈవో నరసింహానాయుడు స్వామి వారి చిత్రపటం ఇచ్చారు. **- న్యూస్‌టుడే, గార (శ్రీకూర్మం)**

భగవాన్ శ్రీసత్యసాయి బాబావారి శతజయంతి శుభాకాంక్షలు
కిలారి తిరుమలరావు — కిలారి రామకృష్ణ
ఆనందసాయి జ్యువెలర్స్ పెట్రోమాక్స్ వీధి, శ్రీకాకుళం — రామలక్ష్మి జ్యువెలర్స్ SR ఫంక్షన్ హాల్, పొందూరు

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి
ఆంధవరపు బాలకృష్ణమూర్తి- రూపావతి
Rtd. HM., సత్యసాయి కన్వీనర్, శ్రీకాకుళం మరియు కుటుంబ సభ్యులు

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి
"Love All - Serve All. Help Ever - Hurt Never"
గేదెల ఇందిరాప్రసాదరావు

శత జయంతి శుభాకాంక్షలు
శ్రీ సత్యసాయి భజన మండలి

భగవాన్ సత్యసాయిబాబా వారి శత జయంతి శుభాకాంక్షలు
శ్రీమతి కర్నేనా దీప గారు
లక్కుపురం MPP బూర్జ

భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి శత జయంతి శుభాకాంక్షలు
SS Jewellery Mart
జి.టి.రోడ్, శ్రీకాకుళం 9897892789 www.ss.jewellerymart.com

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవం
బొంబే డయింగ్ పిల్లో కవర్స్ 3 పీసులు 100/- రూ॥లు
MAANASA Opp.SBI, G.T.Road, SRIKAKULAM. PH:223530

శ్రీ భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శత జయంతోత్సవం
మోణంగి కేశవరావు — సింహాద్రి నాగేశ్వరరావు — శ్రీ సత్యసాయి టెక్స్‌టైల్స్ POOMEX DEALER MDK INVERTORS

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శతజయంతి మహోత్సవం
చిన్నాడ లోకేష్ కన్వీనర్ & సభ్యులు
భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి సేవా సమితి, జి.సిగడాం

భగవాన్ సత్యసాయిబాబా వారి శత జయంతి మహోత్సవ శుభాకాంక్షలు
కన్వీనర్ మరియు సభ్యులు
శ్రీ సత్యసాయి గీతాసుధ భజన మండలి
లక్కుపురం గ్రామం - బూర్జ (మం)

(c) eenadu

చలికి వణుకు.. లేదు కునుకు

రుయా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు ప్రత్యేకంగా విశ్రాంతి గదులు లేకపోవడంతో రాత్రిళ్లు చలికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర విభాగం బయట.. రోగుల వార్డుల ముందు హాలులో.. ఓపీ విభాగం ముందు ఆరుబయట.. ఫుట్‌పాత్‌లపై గజగజ వణుకుతూ పడకేస్తున్నారు. దోమల రొదతో జాగారం చేస్తున్నారు. - ఈనాడు, తిరుపతి

ఊరుకో నంబరు..!

170 గొల్లపల్లె, 29ఏ చింతమాకులపల్లె, గుడిపాల-197 రామాపురం, శాంతిపురం-30 సొన్నిగానిపల్లె, 64 పెద్దూరు, సదుం-79 చింతమాకులపల్లె, యాదమరి-12 కమ్మపల్లె, 14 కండిగ, 155 కమ్మపల్లె, 184 గొల్లపల్లె, పులిచెర్ల-102ఇ రామిరెడ్డిగారిపల్లె, 106 రామిరెడ్డిగారిపల్లె, సోమల-81 చిన్న ఉప్పరపల్లె. ఏంటీ నంబర్లు అనుకుంటున్నారా.. జిల్లాలో 700 పంచాయతీల్లో 13 గ్రామ పంచాయతీల పేర్ల ముందు అంకెలు కనిపిస్తాయి. బ్రిటీష్ పాలనలో భూముల లెక్కలకు పైమాషీ నంబర్లు ఉండేవి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తాలూకాలు ఏర్పాటు చేసి వాటి పరిధిలో పెద్దపెద్ద గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా ఏర్పాటు చేశారు. వాటి పరిధిలోని భూముల రికార్డుల కోసం ఆ రెవెన్యూ గ్రామానికి ఓ నంబరు కేటాయించారు. అలా నంబర్లతోనే ఊరి పేర్లు మిగిలిపోయాయి. - న్యూస్‌టుడే, పుంగనూరు

శిరస్త్రాణం.. శిరోజాలకు కాదు భారం

"ఇటీవల ఓ యువకుడు రయ్‌మంటూ ద్విచక్రవాహనంపై దూసుకెళ్తూ కనిపించగా.. పోలీసులు ఆపారు. శిరస్త్రాణం ఎందుకు పెట్టుకోలేదని అడగ్గా.. సార్.. వెంట్రుకలు ఊడిపోతున్నాయని చెప్పడంతో వారు అవాక్కయ్యారు."

తిరుపతి (నేరవార్తలు), న్యూస్‌టుడే: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసులు అవగాహన కల్పిస్తున్నా.. ప్రజల్లో మార్పు రావట్లేదు. ప్రమాదాలు జరిగిన సమయాల్లో ప్రాణాలు పోతాయని తెలిసినా హెయిర్‌స్టైల్ చెదురుతుందని.. వెంట్రుకలు ఊడుతాయని కొందరు.. వాహనం నడుపుతున్నాననే గుర్తింపు కోసం మరి కొందరు శిరస్త్రాణం ధరించడం లేదు. వెంట్రుకలు ఊడిపోతాయనేది అపోహ మాత్రమేనని వైద్య నిపుణులు చెబుతున్నారు.

- సాధారణంగా తలకు గాయమైనప్పుడు కొన్ని క్షణాల పాటు స్పృహ కోల్పోవడం, తలనొప్పి, అయోమయం, తల తిరిగే అనిపించడం, దృష్టి మసకబారడం, చెవిలో హోరుగా శబ్దం, రుచి తెలియకపోవడం, బాగా అలసటగా ఉన్నట్లు అనిపించడం, నిద్రలో, ప్రవర్తనలో మార్పులు, జ్ఞాపకశక్తి, దృష్టి కేంద్రీకరణలో మార్పులు కనిపిస్తాయి.
- బయటకు గాయం లేకున్నా సరే రోడ్డు ప్రమాదంలో తల తీవ్రంగా అదిరినప్పుడు లోపల తీవ్ర గాయమవుతుంది. పుర్రె గోడలకు మెదడు కొట్టుకుంటుంది. దీనివల్ల మెదడులోని రక్తనాళాలు దెబ్బతిని తీవ్రమైన రక్తస్రావానికి దారితీస్తుంది. హెల్మెట్ ధరించడం వల్ల తలకు ఇలాంటి తీవ్రమైన గాయాల తీవ్రత తగ్గుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.
- శిరస్త్రాణం ధరించినప్పటికీ మెడ కింద బెల్టు సక్రమంగా లేపోయినా ముప్పే. ప్రమాద సమయంలో హెల్మెట్ పక్కకు ఎగిరిపోయి తలకు గాయాలయ్యే అవకాశం ఉంది. ఐఎస్ఐ మార్కున్న హెల్మెట్లు ధరించడం ఉత్తమం.
- తీవ్రమైన గాయాలైనప్పుడు తలనొప్పి తగ్గకుండా వేధించడం, వాంతులు, వికారం, ఫిట్స్, ముద్దగా మాట్లాడటం, చేతులు, కాళ్లలో బలహీనత లేదా తిమ్మిర్లు, సమన్వయం లోపించడం, తీవ్రమైన ఆయాసం తదితర లక్షణాలు బయటపడతాయి.

రహదారి ప్రమాదాలు	
ప్రమాదాలు:	783
మరణాలు:	496
క్షతగాత్రులు:	1405

ప్రాణాపాయం తప్పుతుంది

ఏదైనా ప్రమాదానికి గురైతే తలకు గాయం కాకుండా నిలువరించగలిగేది హెల్మెట్ మాత్రమే. గాలి ఆడదని.. చెమట పట్టి [illegible] చెడిపోతుందనుకోవద్దు. దాని కన్నా తల సంరక్షణ ముఖ్యంగా భావించాలి. ప్రమాదంలో తలకు గాయాలయితే రక్త స్రావం ఎక్కువ కావడం వల్ల ప్రాణాలకు ప్రమాదం ఉంటుంది.
- డాక్టర్ పి.శ్రీనివాసులు, డెర్మటాలజీ వైద్య విభాగాధిపతి, రుయా ఆస్పత్రి

తిరుపతి జిల్లాలో హెల్మెట్ ధరించని వాహనదారులపై నమోదైన కేసులు	
జూన్	2755
జులై	2363
ఆగస్టు	1778
సెప్టెంబరు	1086
అక్టోబరు	1206

జూన్ నుంచి అక్టోబరు వరకు విధించిన జరిమానాలు: రూ.91.87 లక్షలు

ఎంపిక ఎలా?

- నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదు. ప్రభుత్వ ప్రమాణాలకు తగినవి ఎంచుకోవాలి.
- ఫుల్ ఫేస్ ఉన్న హెల్మెట్లు, గాలి లోపలకు వెళ్లే వాటిని ఎంపిక చేసుకోవాలి. పలుచగా ఎలాంటి చెమటపట్టదు.
- తల సైజుకు తగ్గట్టు హెల్మెట్ ఎంపిక చేసుకోవడం అవసరం.
- చుండ్రు, చర్మ వ్యాధులు ఏవైనా ఉంటే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలి.
- జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ప్రోటీన్స్, సూక్ష్మ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి.

సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులకు శిక్షణ

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: ఈనెల 24 నుంచి సబ్జెక్టుల వారీగా జిల్లాలోని ఐదు కేంద్రాల్లో (తిరుపతి, పుత్తూరు, శ్రీకాళహస్తి, నాయుడుపేట, గూడూరు) ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. డిసెంబర్ 6వ తేదీ నుంచి 100 రోజుల ప్రణాళికతో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖ యంత్రాంగం ప్రణాళిక తయారు చేసింది. డిసెంబర్ 5న మెగా పేటీఎం కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో నిర్వహించనున్నారు.

సాంబారు భళా.. అప్పడం కరకర

శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం శనివారం ఇటలీ, రష్యాకు చెందిన 19 మంది భక్తులు వచ్చారు. వాయులింగేశ్వరుని దర్శనానంతరం ఆలయానికి సమీపంలో ఉన్న హోటల్లో తెలుగింటి భోజనం ఆరగించారు. గోంగూర, నిమ్మకాయ ఊరగాయ, అప్పడంతో ఇక్కడి సాంబారు, తాళింపులను లొట్టలేసుకుంటూ ఆరగించారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

నేతల మన్నుగడ..!

ఆరు నియోజకవర్గాల్లో ప్రకృతి సంపద ధ్వంసం

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: వైకాపా హయాంలో యథేచ్ఛగా సాగిన గ్రావెల్, మట్టి దందాకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెక్ పడింది. నాలుగైదు నెలల పాటు అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడగా ఆ తర్వాత అధికార పార్టీ నేతలు గేట్లు తెరిచి తమ 'మన్ను'గడ సాగిస్తున్నారు. దాంతో ప్రకృతి సంపద కనుమరుగవుతోంది.

తిరుపతి, చిత్తూరు జిల్లాల పరిధిలో ప్రస్తుతం జాతీయ రహదారుల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. స్థిరాస్తి వ్యాపారులు విచ్చలవిడిగా వెంచర్లు వేస్తున్నారు. వీటికి గ్రావెల్, మట్టి అవసరం ఎక్కువగా ఉంది. దీన్ని అక్రమార్కులు అవకాశంగా తీసుకున్నారు. తిరుపతి నగరానికి సమీపంలో ఉన్న శ్రీకాళహస్తి, చంద్రగిరి నియోజకవర్గాల్లో వైకాపా పాలనలో ఇష్టారాజ్యంగా కొండల నుంచి మట్టి తరలించారు.

- సత్యవేడు నియోజకవర్గంలో కడప నుంచి వచ్చిన ముఠా తిష్ఠ వేసి గత ఐదేళ్లలో వందల కోట్ల విలువైన గ్రావెల్‌ను పొరుగునే ఉన్న తమిళనాడుకు రవాణా చేసింది.

రేణిగుంట: మల్లెమడుగులో మట్టి కోసం వెళ్తున్న టిప్పర్

చక్రం తిప్పుతూ..

తిరుపతి జిల్లాలో కొందరు నేతలు ఇప్పుడు వైకాపా నేతల బాటలో పయనిస్తున్నారు. ఆ పార్టీ నుంచి తెలుగుదేశంలో చేరిన నాయకులు చక్రం తిప్పుతున్నారు. రామచంద్రాపురం, చంద్రగిరి, రేణిగుంట, తొట్టంబేడు, వరదయ్యపాళెం, సత్యవేడు మండలాల్లో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. రేణిగుంట మండలంలో మల్లెమడుగు రిజర్వాయర్ వెనుక ఉన్న రెండు కొండలను అక్రమార్కులు మింగేశారు.

- రామచంద్రాపురం మండలం పిల్లారికోన, ఎల్వీపురం, బొప్పరాజుపల్లి, సి.రామాపురం, నెత్తకుప్పం, కొత్త నెన్నూరులో తవ్వకాలు జరిగాయి. సత్యవేడు, వరదయ్యపాళెం లోనూ ఇదే పరిస్థితి.

నగరిలో జాతీయ రహదారి సాకుతో..

నగరి నియోజకవర్గం విజయపురం మండలంలో జాతీయ రహదారి నిర్మాణం ముసుగులో పలువురు మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్నారు. అనుమతించిన దాని కన్నా అధికంగా తరలిస్తున్నారు. గంగాధరనెల్లూరులో కార్వేటినగరం మండలంలో ఇటీవల వరకు తవ్వకాలు జరగ్గా తాజాగా నిలిపేశారు. పుంగనూరు నియోజకవర్గంలో పుంగనూరు, చౌడేపల్లె మండలాల్లో చెరువులను కేంద్రంగా చేసుకున్నారు. ఇటీవల కొండలపైనా కొందరి కన్ను పడింది.

స్వర్ణభూపాలం.. తరించెను ఆబాలగోపాలం

తిరుచానూరు, న్యూస్‌టుడే: పద్మావతి అమ్మవారు శనివారం ఉదయం సర్వభూపాల వాహనంపై దర్బార్ శ్రీకృష్ణుడి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం స్వర్ణరథంపై శ్రీమహాలక్ష్మి రూపంలో అమ్మవారు కొలువుదీరారు. రాత్రి గరుడ వాహనసేవ వైభవంగా సాగింది. శ్రీవారి పాదాలు, లక్ష్మీకాసుల హారాన్ని ధరించిన అమ్మవారు భక్తులను అనుగ్రహించారు.

నేటి వాహన సేవలు
ఉదయం 8.00: సూర్యప్రభ
రాత్రి 7.00: చంద్రప్రభ

ఈ రైలు బండి.. బతుకు బండి

ఉపాధి నిమిత్తం బెంగళూరుకు నిత్యం వేలాది మంది ప్రయాణం

వీరందరికీ పుష్-పుల్ రైలే ఆధారం

ఉదయం ఆరు గంటలు.. గంట ముందే ఇళ్ల నుంచి ఒక్కొక్కరుగా.. చేతుల్లో క్యారేజీలు పట్టుకొని కదులుతారు. అందరిదీ ఒకే బాట.. అదే కుప్పం రైల్వేస్టేషన్.

వీరంతా ఎదురుచూసేది పుష్ పుల్ రైలు కోసం. ఎందుకంటే ఇదే వారికి జీవన మార్గాన్ని చూపేది. మూడు పూటలా కడుపునింపేది. అదేలా అనుకుంటున్నారా.. నిత్యం వేలాది మంది కార్మికులు, కూలీలు ఉపాధి నిమిత్తం బెంగళూరు వెళ్లడానికి ఇదే రైలును ఆశ్రయిస్తుంటారు. రెండు ట్రిప్పులు కలిపి సుమారు 7 వేల నుంచి 8 వేల మంది ప్రయాణిస్తుంటారు. రాత్రికి స్వస్థలాలకు చేరుకుంటారు.

గుడుపల్లె రైల్వేస్టేషన్‌లో పుష్‌పుల్ రైలు కోసం నిలబడిన వలస కార్మికులు

మొదలైన పరిశ్రమల రాక

గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పినట్లుగానే తన మాటలు నిజం చేస్తున్నారు. కుప్పంలో రూ.2,203 కోట్లతో ఏడు పరిశ్రమలకు ఈ నెల 8న వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఇవి పూర్తయితే సుమారు 7 వేల మందికి స్థానికంగానే ఉపాధి దొరుకుతుంది. మరో 11 వేల మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు రూ.6,338 కోట్ల పెట్టుబడులతో ఎనిమిది పరిశ్రమలను నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు.

అక్కడి నుంచే ఇక్కడికి రావాలి..

కుప్పం నియోజకవర్గంలో వలసల నివారణే లక్ష్యంగా పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తాం. బెంగళూరుకు వలసలను తగ్గించడంతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి పుష్ పుల్ రైలులో కార్మికులు, ఉద్యోగులు ఉపాధి కోసం కుప్పం బాట పట్టేలా పరిశ్రమలను నెలకొల్పుతాం. - ప్రతిపక్ష నేతగా గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్న మాటలు.

- న్యూస్‌టుడే, కుప్పం

రేపటి నుంచి 'రైతన్నా మీ కోసం'

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లా వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో సోమవారం నుంచి వచ్చే నెల 3 వరకు రైతన్నా- మీ కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. ప్రతి రైతు ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలను ప్రజాప్రతినిధులు, అధికారులు వివరిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి పంచసూత్రాలు, నీటి భద్రత, డిమాండ్ ఆధారిత, వ్యవసాయ ఆధారిత పంటలు, పరిశ్రమలు, ప్రపంచ మార్కెట్‌పై అవగాహన కల్పిస్తారన్నారు. 2024-25 రబీ సాగు పంటలపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణ, ప్రకృతి వ్యవసాయం వైపు నడిచేలా రైతులను చైతన్యపరుస్తారన్నారు.

మన వద్దా ఉప్పు తయారీ!

మీకు తెలుసా..! మన జిల్లాలోనే, మన వద్దే ఉప్పు సాగవుతుందని. సాగు అనగానే ఇదేదో చెట్లకు, మొక్కలకు కాసేది కాదు. వ్యవసాయం లాగా పొలాల్లో పండుతుంది. అదేలాగంటే.. పులికాట్ ఉప్పు నీటి సరస్సు. ఉప్పు నీరు ఎందుకూ పనికి రాదు అనుకుంటాం కదా! కానీ.. ఆ నీటితోనే ఉప్పు తయారయ్యేది.

ఎక్కడ.. ఎలా..?

తడ మండలంలోని రామాపురం, పన్నంగాడు, పెరియవట్టు ప్రాంతాల్లో పులికాట్ సరస్సు ఒడ్డున ఉన్న పొలాల్లో పాదులుగా చేసి పండిస్తున్నారు. అక్కడే సిద్ధం చేసిన బోర్ల ద్వారా వచ్చే ఉప్పు నీటిని అందులో నింపుతారు. ఎండకు పాదుల్లోని నీరు ఇంకి ఉప్పు మాత్రమే మిగులుతుంది. దాన్ని పోగు చేసి ఒక చోట భద్రపరుస్తారు. ఎండ ఎంత బాగా కాస్తే అంత త్వరగా ఉప్పు తయారవుతుందన్నమాట. ఒకసారి పాదుల్లో నీరు నింపాక నాలుగైదు రోజుల్లో ఉప్పు తయారవుతుంది.

- బ్రిటిష్ హయాంలోనే సాల్ట్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన కార్యాలయం తడలో ఉండేది. భవనం శిథిలం అయినా ఆనవాళ్లు మాత్రం ఇంకా ఉన్నాయి. రెండున్నర ఎకరాల స్థలం కూడా ఇప్పటికీ ఉంది.

పంట కాలం: మార్చి-జూన్
ప్రస్తుతం సాగులోని ఎకరాలు: 70
ఎకరాకు ఉత్పత్తి: 700 బస్తాలు

పులికాట్ తీరంలో సాగైన ఉప్పు

- న్యూస్‌టుడే, తడ

సనత్.. సైకతంతో చమక్

చిల్లకూరు, న్యూస్‌టుడే: చిల్లకూరు మండలం ఏరూరుకు చెందిన మంచాల సనత్‌కుమార్ సైకత శిల్పాలు రూపొందించడంలో సిద్ధహస్తుడు. సొంతూరు చిల్లకూరు మండలం ఏరూరు. బీఎస్సీ బయోటెక్నాలజీ చదివారు. తొలుత రొయ్యల సాగుపై దృష్టి సారించి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండేవారు. ప్రముఖ సైకతశిల్పి సుదర్శన్ పట్నాయక్ సైకత శిల్పాలు చూసి స్ఫూర్తి పొంది సనత్ కూడా ఆ కళలో రాటుదేలారు. సామాజిక సందేశం కూడిన సైకత శిల్పాలు తయారు చేస్తున్నారు. అలా మొదలైన ప్రస్థానంతో దాదాపు 300 వరకు ఎన్నో సందేశాత్మక చిత్రాలను తీర్చిదిద్దారు. ఈ క్రమంలో అవార్డులు, రివార్డులను అందుకున్నారు. విద్యార్థులకు ఉచితంగా నేర్పిస్తున్నట్లు తెలిపారు.

సెమిస్టర్ ఫలితాలు విడుదల

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో ఈ నెల మొదటి వారంలో నిర్వహించిన ఎల్ఎల్ఎం నాలుగో సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల చేసినట్లు పరీక్షల కార్యాలయం అధికారులు శనివారం తెలిపారు. విద్యార్థినులు ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో పరిశీలించాలని సూచించారు.

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. శుక్రవారం శ్రీవారిని 60,098 మంది దర్శించుకున్నారు. రూ.3.75 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

104FM Tirupati
104 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశి వాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - రా॥ 7
# హాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

అవుతారా ఐఏఎస్, ఐపీఎస్

పేద విద్యార్థులకు ఉచిత శిక్షణ

దరఖాస్తుకు రెండ్రోజులే గడువు



చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: మీ కల ఐఏఎస్, ఐపీఎస్సా.. ఇందుకు అవసరమైన శిక్షణ తీసుకోవడానికి మీ ఆర్థిక పరిస్థితులు సహకరించడం లేదా. నిపుణుల, సలహాలు ఎలా పొందాలో అర్థం కావడం లేదా.. అయితే మీలాంటి వారికి కూటమి ప్రభుత్వం ఓ అవకాశం కల్పిస్తోంది. పేద విద్యార్థులకు ఉచితంగా సివిల్స్ పరీక్షలకు వసతితో కూడిన శిక్షణ ఇవ్వనున్నారు. అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమాధికారి రబ్బానీ బాషా కోరారు.

25 వరకు అవకాశం

- జిల్లా బీసీ సంక్షేమశాఖ కార్యాలయంలో ఈ నెల 25వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు.
- ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాలను డిసెంబరు 10న విజయవాడలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ స్టడీ సర్కిల్‌లో పరిశీలిస్తారు.
- విద్యార్హత, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ నకలు, రెండు ఫొటోలు అందజేయాలి.
- దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 30న హాల్ టిక్కెట్లు జారీ చేస్తారు.
- విశాఖపట్నంలో వచ్చే నెల 5న స్క్రీనింగ్ పరీక్ష ఉంటుంది. 8న ఫలితాల విడుదల, 9న అర్హుల జాబితాను ప్రకటిస్తారు.
- వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు శిక్షణ ఇస్తారు. ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తారు.

అర్హతలు..

- బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల్లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించాలి.
- తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్ష లోపు ఉండాలి.
- ఎంపికైన వారికి విజయవాడ శివారు గొల్లపూడిలోని బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ఇస్తారు.
- బీసీలకు 66, ఎస్సీలకు 20, ఎస్టీలకు 14 శాతం మేర రిజర్వేషన్‌ను కేటాయించారు.

సందేహాలకు సంప్రదించాల్సిన నంబర్లు
9441456039
9346221553
9490733351

కొనలేం.. తినలేం

కూరగాయల ధరలతో ప్రజలు విలవిల

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మార్కెట్‌లో కూరగాయల ధరలు మండుతున్నాయి. సామాన్యులు అధిక ధర పెట్టి కొనలేక అవస్థలు పడుతున్నారు.. రూ.500 వెచ్చించినా వారానికి సరిపడా కూరగాయలు రావడం లేదని వాపోతున్నారు. కిలోకు అమాంతంగా రూ.30 నుంచి రూ.40 మేర పెరగడంతో భారంగా మారింది. జిల్లాలో కూరగాయలు అధికంగా పండించే వి.కోట, శాంతిపురం, బైరెడ్డిపల్లె, గంగవరం, పుంగనూరు, సదుం, సోమల, చౌడేపల్లె మండలాల్లోని వేలాది ఎకరాల్లో బెండ, వంగ, బీర, పచ్చిమిరప, కాకర, బీన్స్, చిక్కుడు, టమాట తదితర పంటలు ఇటీవలి మోంథా తుపాను ప్రభావంతో దెబ్బతిన్నాయి. పూత రాలి పిందెలు కుళ్లి పాడయ్యాయి. పంట దిగుబడి తగ్గి మార్కెట్‌లో డిమాండ్ పెరగడంతో ధరలు విపరీతంగా పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు.

కిలో ధర (రూ.లలో)..	
పచ్చిమిరప:	80
ఆనప:	80
అలసందలు:	80
బీన్స్:	60
బెండకాయలు:	50
టమాట:	50
బీర:	60
సొర:	50
వంకాయలు:	80

SRI BALAJI COLLEGE OF NURSING
Email: info.sbcnursing@gmail.com, Website: www.sbmch.org
New Airport Road, Renigunta, Tirupati - 517520
A UNIT OF
SRI BALAJI MEDICAL COLLEGE, HOSPITAL & RESEARCH INSTITUTE
ADMISSION 2025 - 2026 OPEN
ENROLL NOW
CONTACT US 9491836900 8121289054
College Code: SBNT

AUDISANKARA (DEEMED-TO-BE-UNIVERSITY)
Declared under Section 3 of the UGC Act, 1956
ADMISSIONS NOTIFICATION 2025-26
Ph.D. PROGRAMMES OPEN
Applications are invited from eligible candidates for admission into Ph.D. (Full Time / Part Time) programs for January 2026 Session (AY:2025 - 2026)
Offered Disciplines
Computer Science and Engineering; Electronics and Communication Engineering; Electrical and Electronics Engineering; Civil Engineering; Mechanical Engineering; Computer Applications; Management Studies; Mathematics; English; Physics; Chemistry
Eligibility: As per UGC norms
Contact Information
REGISTRAR
99599 11668 | www.audisankarauniversity.edu.in
NH-16, BY PASS ROAD, GUDUR-524101, TIRUPATI DIST., A.P

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

పడిపోయిన పీజీ ప్రవేశాలు

■ ఎస్వీయూలో ఇదీ పరిస్థితి

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్లు ఉంది.. వివిధ సమస్యలు, వివాదాలతో సతమతమవుతున్న ఎస్వీ యూనివర్సిటీలో పీజీ ప్రవేశాల పరిస్థితి. గత విద్యా సంవత్సరంలో 978 మంది ప్రవేశాలు పొందారు. ఈసారి కాస్త తగ్గి ఆ సంఖ్య మొదట, రెండో విడత కౌన్సెలింగ్‌లో 939కి చేరింది. దీనిపై వర్సిటీ ఉన్నతాధికారులు, ఆచార్యులు ఆశ్చర్యపోతున్నారు. ఏటా ప్రవేశాల సంఖ్య తగ్గిపోవడంపై వర్సిటీకి ఆర్థిక నష్టం కూడా వాటిల్లే అవకాశం ఉందని వాపోతున్నారు.

ఎన్ని సీట్లు భర్తీ అయ్యాయంటే..

తాజా సమాచారం ప్రకారం ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాలలో 982 సీట్లకు 239, సైన్స్ కళాశాలలో 1,098 సీట్లకు 583, కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో 234 సీట్లకు 117 అడ్మిషన్లు పూర్తయ్యాయి. వర్సిటీ మొత్తానికి 2,314 సీట్లకు 939 మాత్రమే ప్రవేశాలు జరిగాయి.

ర్యాగింగ్‌లు, ఆందోళనలు

వర్సిటీలో ర్యాగింగ్ కలకలం, వర్గ వైషమ్యాలు, పలు అంశాలపై విద్యార్థి సంఘాల ఆందోళనలు మెడకు ఉచ్చులా బిగుసుకుంటున్నాయి. తాజాగా ర్యాగింగ్ ఎదుర్కొన్న నలుగురు విద్యార్థినులు టీసీలు తీసుకొని వెళ్లిపోయారు. వీటితో పాటు అసాంఘిక కార్యకలాపాలతో ముగ్గురు ఆచార్యుల తొలగింపు, మరి కొంతమందిపై ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు చిరుతపులుల సంచారంతో విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. డీడీఈలో కూడా గతంలో 32 వేల మంది విద్యార్థులు ఉండగా, ఈసారి ఆ సంఖ్య 1,200(ఎస్వీయూ పరిధి వరకే) పరిమితమైంది. దీంతో దూర విద్యా విభాగం ఆర్థిక నష్టాన్ని కొనితెచ్చుకున్నట్లయ్యింది.

ఇవీ కారణాలు

ఎస్వీయూలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి 50 శాతం సీట్లు కూడా భర్తీ కాలేదు. ముఖ్యంగా ఆర్ట్స్ కళాశాలలో 24 శాతం మాత్రమే ప్రవేశాలు జరిగాయి. అడల్ట్ ఎడ్యుకేషన్, హిస్టరీ- సౌత్ ఈస్ట్ స్టడీస్, తమిళ్, రూరల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో ప్రవేశాలు శూన్యం. సంప్రదాయ కోర్సుల్లో ఏటా ప్రవేశాలు తగ్గుతున్నాయి. ఆయా కోర్సుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. డిగ్రీ కళాశాలల్లో సంప్రదాయ బీఎస్సీ, బీఏ వంటి అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు కనుమరుగు కావడంతో వాటి కొనసాగింపుగా మాస్టర్ డిగ్రీల్లో ప్రవేశాలు ఉండటం లేదు. అదేవిధంగా వర్సిటీ స్థాయిలో అడ్మిషన్ల ప్రక్రియ కాకుండా రాష్ట్రస్థాయిలో అడ్మిషన్ల ప్రక్రియ(పీజీ సెట్) జరగడం కూడా మరో కారణం.

బ్రాహ్మణ పల్లి ప్రాథమిక పాఠశాల ప్రహరీ పక్కన ఉన్న మంచినీటి కుంట పూర్తిగా నిండి పాఠశాల మీదుగా ప్రవహిస్తూ తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గతంలో నీటి కుంట నిండటంతో నీరు బయటకు వెళ్లే మార్గం (మొరవ కాలువ పూడ్చివేశారు) లేకపోవడంతో పాఠశాల ప్రహరీ కూలిపోక తాత్కాలిక చర్యలతో నీటిని వెలుపలికి పంపేలా చర్యలు చేపట్టారు. ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి మరోమారు నీటి కుంట నిండి వరద పాఠశాల ప్రాంగణంలోకి రావడంతో విద్యార్థులు అవస్థ పడ్డారు. - న్యూస్‌టుడే, వెదురుకుప్పం

తిరుమలలోని అఖిలాండం వద్ద కొందరు యువత సెల్ఫీలు, రీల్స్ కోసం ప్రమాదకర విన్యాసాలు చేస్తున్నారు. గోడ పైకి ఎక్కి దుముకుతూ ఫొటోలు తీసుకుంటున్నారు. జరగరానిది ఏదైనా జరిగితే ఆపద తప్పదు. భద్రతా సిబ్బంది వారిని నియంత్రించాలని భక్తులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తిరుమల

అర్హులందరికీ పథకాలు అందించాలి

తిరుపతి(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ పథకాలను అందించాలని కలెక్టర్ డా.వెంకటేశ్వర్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా సమన్వయ అభివృద్ధి పర్యవేక్షణ కమిటీ(దిశా) ఛైర్మన్, ఎంపీ ఎం.గురుమూర్తి ఆధ్వర్యంలో జరిగింది. జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడు, నెల్లూరు జడ్పీ సీఈవో మోహన్‌కుమార్, డీపీవో సుశీలా దేవి, ఉప మేయర్ ఆర్సీ మునికృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

ఛాయ్ రాస్తాలో విక్రయాలు చేస్తున్న నారా భువనేశ్వరి

మహిళలు ఆర్థిక శక్తిలా ఎదగాలి

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: మహిళలు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక శక్తిలా ఎదగాలని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. కుప్పం పట్టణం బైపాస్‌లోని ప్రైవేటు బస్టాండు వద్ద ఛాయ్ రాస్తా దుకాణాన్ని శనివారం ప్రారంభించారు. రాష్ట్రంలో డ్వామా ద్వారా 200 వరకు ఛాయ్ రాస్తా దుకాణాలు ప్రారంభించనున్నామని.. మహిళా సంఘాలకు 90 శాతం బ్యాంకు రుణాలు వచ్చేలా ప్రభుత్వం, ఛాయ్ రాస్తా సహకరించనున్నట్లు సీఈవో మైకేల్ జోషి ఆమెకు వివరించారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న స్త్రీశక్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, పీకేఎం ఉడా ఛైర్మన్ సురేష్‌బాబు, రెస్కో ఛైర్మన్ వీజీ ప్రతాప్ కుమార్ పాల్గొన్నారు.

☛ స్థానిక శివపురంలోని సొంతింట్లో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్యలు తెలుసుకున్నారు. యువగళం యువత ఆధ్వర్యంలో కేకు కోశారు.

చిన్నారికి భువనేశ్వరిగా నామకరణం..

వన్నెకుల క్షత్రియ నియోజకవర్గ యువత అధ్యక్షుడు సతీష్ కుమార్, సత్య దంపతుల ద్వితీయ కుమార్తెకు భువనేశ్వరిగా నారా భువనేశ్వరి నామకరణం చేశారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

మాల కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు మాల కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', మాల కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (23 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

ఈత పోటీల్లో కేతనరెడ్డికి రజతం

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి వింటర్ సబ్‌జూనియర్, జూనియర్ ఆక్వాటిక్ ఈత పోటీలు శనివారం విశాఖపట్నం బీచ్‌రోడ్డులోని ఆక్వా స్విమ్మింగ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ప్రారంభమయ్యాయి. బాలికల 800 మీటర్ల ఫ్రీస్టయిల్‌లో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన ఎన్.కేతనరెడ్డి రజతం సాధించింది.

ఎస్వీయూ బోధనా సిబ్బందికి క్రీడా పోటీలు

తిరుపతి(క్రీడలు): ఎస్వీయూ అంతర కళాశాలల మహిళా, పురుషుల బోధన సిబ్బంది క్రీడా పోటీలు శనివారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఎస్వీయూ వ్యాయామ విద్యావిభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలకు ఎస్వీయూకు అనుబంధంగా ఉన్న 15 డిగ్రీ కళాశాలల క్రీడాకారులు తరలివచ్చినట్లు వ్యాయామ విభాగాధిపతి శివశంకర్‌రెడ్డి తెలిపారు. పలు క్రీడల్లో విజేతలైన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

టెన్నిస్ డబుల్స్ విన్నర్ ఎస్వీయూ కళాశాల జట్టు

24న జిల్లా రెజ్లింగ్ జట్టు ఎంపిక

నాయుడుపేట పట్టణం: పెళ్లకూరు మండలం రోసనూరు ఉన్నత పాఠశాల వద్ద సోమవారం జిల్లా రెజ్లింగ్ జట్టు ఎంపిక జరుగుతుందని అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ పేర్కొన్నారు. క్రీడాకారులు ఆధార్‌కార్డుతో రావాలన్నారు. వివరాలకు 90000 24837కు సంప్రదించాలని సూచించారు.

శ్రీవారి అన్నప్రసాదంపై అనుచిత వ్యాఖ్యలు

■ యాంకర్ శివజ్యోతిపై భక్తుల ఆగ్రహం

క్యూలైన్‌లో స్నేహితుడితో శివజ్యోతి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి అన్నప్రసాదంపై యాంకర్ శివజ్యోతి చేసిన అనుచిత వ్యాఖ్యలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. గతంలో భర్త, స్నేహితులతో కలిసి ఆమె శ్రీవారి దర్శనానికి వచ్చారు. శ్రీవాణి టోకెన్లు జారీ చేసే క్యూలైన్‌లోని భక్తులకు తితిదే అన్నప్రసాదాలు పంపిణీ చేస్తుండగా.. అదే క్యూలైన్‌లో ఉన్న వీరు ప్రసాదాలు తీసుకున్నారు. ప్రసాదం తీసుకుంటున్న తన స్నేహితుడిని ఉద్దేశించి 'తిరుమలలో కాస్ట్లీ ప్రసాదం అడుక్కుంటున్నాం.. రిచ్చెస్ట్ బిచ్చగాళ్లం మేమే..' అంటూ శివజ్యోతి కామెంట్ చేశారు. ఇది ఆమె వీడియో తీసి తన సోషల్ మీడియా ఖాతాలో పెట్టుకున్నారు. ఈ వీడియో ప్రస్తుతం వైరల్ కావడంతో ఆమె వ్యాఖ్యలపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుమలలో భక్తులు రీల్స్ చేయవద్దని ఇప్పటికే తితిదే వెల్లడించింది. అయినా కొందరు తమ వెకిలిచేష్టలు, మాటలతో తిరుమలలో రీల్స్ చేయడం మానడం లేదు.

కరకంబాడిలో దొంగల హల్‌చల్

■ ఒకే రోజు ఏడు గృహాల్లో చోరీ

చోరీ జరిగిన ఇంటిలో పరిశీలిస్తున్న పోలీసులు

రేణిగుంట, న్యూస్‌టుడే: రేణిగుంట పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో దొంగలు హల్‌చల్ చేశారు. ఒకే రోజు ఏడు ఇళ్లను దోచుకున్నారు. పోలీసుల వివరాల మేరకు.. కరకంబాడి పంచాయతీలో అమరరాజ పరిశ్రమలకు చెందిన నివాస సముదాయాలు ఉన్నాయి. వీటిలో మూడు ఇళ్లకు సంబంధించిన వారు శుభకార్యక్రమాలకు, మరో మూడు ఇళ్లలోని వారు పలు ప్రాంతాలకు, మరో వ్యక్తి విధులకు వెళ్లారు. ఈ సమయంలో దొంగలు చోరీలకు పాల్పడ్డారు. 450 గ్రాముల బంగారం, మూడు కిలోల వెండి అపహరించారు. బాధితుల ఫిర్యాదుతో ఏఎస్పీ నాగభూషణరావు, డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ జయచంద్ర ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. వేలిముద్రలు, డాగ్ స్క్వాడ్ చేరుకొని ఆధారాలు సేకరించారు. రేణిగుంట పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పిడుగుపాటుకు యువకుడి మృతి

రెడ్డిపల్లి మహేష్ (పాత చిత్రం)

వెంకటగిరి, న్యూస్‌టుడే: మండలంలోని యాతలూరులో పొలం పనులు చేస్తుండగా పిడుగు పడటంతో రెడ్డిపల్లి మహేష్ (23) అనే యువకుడు మృతి చెందాడు. శనివారం ఉదయం రెడ్డిపల్లి మహేష్, కలవగుంట సురేష్ పొలంలో పనులు చేస్తుండగా పిడుగు పడింది. దీంతో మహేష్, సురేష్ షాక్‌కు గురై పడిపోయారు. సమీపంలోని కూలీలు వీరిని స్థానిక సీహెచ్‌సీకి తరలించారు. ఆసుపత్రికి చేరుకునేలోపే మహేష్ మృతి చెందాడు. సురేష్ చేతికి తీవ్రగాయమైంది. ఏడాది కిందట మహేష్‌కు వివాహమైంది. ప్రస్తుతం అతని భార్య గర్భిణి. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ బాధిత కుటుంబాన్ని చరవాణిలో పరామర్శించారు. తెదేపా నేతలు రాజేశ్వరరావు, ఆనంద్, వెంకటాచలం, మురళీ, చలపతి అంత్యక్రియల కోసం నగదు అందించారు.

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

2022 September Model 12 Nos Bolero Neos, 01 No. Scorpi, 02 Nos Tata Electric Cars for Sale M: 92931 07575, 7386109141.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-Ed Tech Pvt Ltd. Franchise Offer: @ 5L/ Dist & Investors/ Partners Welcome, Grow with Us: 9908981464

ఆరోగ్యము వ్యాపారము సంపాదన ఈ మూడింటిని అధికముగా గల మా సంస్థ నందు ఏలాంటి పెట్టుబడి లేకుండా పనిచేయుటకు వ్యాపార భాగస్వాములు కావలెను. Ph;7989636905

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్, ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

BUILDING CONSTRUCTION

Hotel Building Plans Statutory Approvals Consultant Required for a high raise in 50 cents. Cont: 92824 05555

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

PROFESSIONAL SERVICES

సొసైటీలు - NGOs ఎడ్యుకేషనల్ సొసైటీలు సేవా సంస్థలు గుడి, చర్చి, మసీదు కమిటీలు మహిళామండలి గ్రామసంఘాలు యూత్ అసోసియేషన్స్ అపార్ట్‌మెంట్ అసోసియేషన్స్ వెల్ఫేర్‌సొసైటీలు సేవా ఫౌండేషన్స్ ట్రస్టులు కొత్తగా డాక్యుమెంటేషన్ రిజిస్ట్రేషన్స్ కొరకు పాతవి రెన్యువల్స్ మిని ట్స్ వ్రాయుటకు ఆడిటేల IT రిటర్న్స్ FCRA ఆన్‌లైన్ సర్వీసులు చేయుటకు సలహా సూచనల కొరకు సంప్ర: శ్రీభాస్కర్ ఏజెన్సీస్ 9100037369

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

GENERAL

తిరుపతి పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో ఇంటి స్థలాలు, అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ మరియు ఖాళీసైట్లు అమ్మాలన్నా కొనాలన్నా సంప్ర:9703050098,7893233230.

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ళ స్థలాలు. వెంచర్లు, పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్. కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

FLAT FOR SALE

GENERAL

తిరుపతి సదరన్ స్పైస్ రెస్టారెంట్ దగ్గర నూతనముగా నిర్మించిన Serenity 7 అపార్ట్‌మెంట్‌లో 3BHK ఈస్ట్‌ఫేసింగ్ Flats అమ్మబడును. ✆ 90590 90909.

FLAT No:101,1165Sq.ft Saptazaila Evenue, North Facing 3rd Cross, Railway Colony, Tirupati. Cont: ✆ 94900 13022, 89852 75338.

RELIANCE MART Backside Near RTC Busstand, TPT. 1500 sft, East Face, 3 BHK 3rd Floor, Narayana Krupa Enclave. 83093 74171.

One time offer 2 bhk flat 1099 sft Rs 13 Lakhs fully approved High rental income SRICITY TADA. Ph: 9963029295

HOUSE FOR SALE

GENERAL

కూర్చు చంద్రపేట, రాయలు చెరువు రోడ్డు, తిరుపతి నందు 25 అంకణముల తూర్పు ముఖం గల రెండంతస్తుల ఇల్లు అమ్మకమునకు కలదు. ✆ 8790029759

తిరుపతి - తుమ్మలగుంట పంచాయతీఆఫీసు సమీపంలో 17అంకణముల రెండు అంతస్తుల ఇల్లు అమ్మకానికి కలదు. ✆ 97056 88405, 91823 22151.

LAND FOR SALE

SRIKALAHASTHI

Land For Sale: 20.4 ఎకరాల పొలం వెంటనే అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి 10 కిలోమీటర్లు, చెన్నై రోడ్. సంప్ర: 94441 74822, 98400 37133 79-048 25478.

GENERAL

Land For Sale: 20.4 ఎకరాల పొలం అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి 10 Km, చెన్నై రోడ్. 94441 74822, 98400 37133, 79048 25478.

తిరుపతి, తుమ్మలగుంట, ఉప్పరపల్లి గ్రామం ఆనుకొని 50 సెంట్లు భూమి అపార్ట్‌మెంట్ నిర్మాణానికి అనుకూలమైనది అమ్మబడును. ✆ 72078 78246.

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి 4KM దూరంలో NH హైవే సర్వీస్ రోడ్డుకు 193 సెంట్లు ఇందులో కన్వర్షన్ సెంటర్ కాలేజ్, ఫ్లాట్ సముదాయము అనువైనది అమ్మబడును. ✆ 98483 15763.

PLOT FOR SALE

GENERAL

తిరుపతి, మంగళం శేషాచల హిల్ వ్యూ లేఅవుట్ ఫేస్1లో 40 అ.రోడ్డుకు E/F ప్లాట్ అమ్మకమునకు కలదు. direct parties. 91006 78186.

శ్రీకాళహస్తి, తొండమనాడు దగ్గర తుడ అప్రూవల్ ప్లాట్లు పూర్తి డెవలప్‌మెంట్‌తో అన్ని డాక్యుమెంట్లతో అమ్మబడును. Con: 95027 76981.

తిరుపతి- కరకంబాడి- కడప NH సమీపం, తుడా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్ సేల్. శ్రీకర గార్డెన్స్, ప్లాట్ నెం. 54 (55x31 అ) తూర్పు ముఖం, 40 Ft రోడ్. 97014 63029.

తిరుపతి గ్రాండ్ వరల్డ్ రోడ్డులో ఉపాధ్యాయనగర్ 100' రోడ్డుకు తూర్పు ముఖము 52'x29'3'' సైజు ప్లాట్ (నేరుగా కొనుగోలు చేయువారు మాత్రమే). ✆ 94406 30789.

టయోటా షోరూం (చెన్నైహైవేకి) ప్రక్కన 40 అ|| రోడ్డుకు వైకుంఠపురి రియల్‌ఎస్టేట్‌నందు ప్లాట్ నెంబర్ 545 వెస్ట్ ఫేసు 56.5x30 (47 అం.లు) TUDA అప్రూవల్ ప్లాట్ అమ్మబడును. ✆ 78400 02131, 94907 73654.

తిరుపతి -A రంగంపేట మోహన్‌బాబు స్కూల్ వెనుక 30x44 అం|| ఈస్ట్/ వెస్ట్ ఫేసింగ్ ప్లాట్స్ అమ్మబడును. ✆ 73828 81119, 90147 27359.

LEASE/ RENT

GENERAL

తిరుపతి, చెర్లోపల్లి వద్ద HP పెట్రోల్ బంక్ ఎదురుగా 45x55 కొలతలు గల గోడౌన్ అద్దెకి ఇవ్వబడును. సంప్ర: 94400 78441, 97097 97972.

తిరుపతి నందు 2BHK/ 3BHK ఫ్లాట్/ హౌస్ Leaseకి & అడుమానమునకు కావలెను. ✆ 79955 85722, 76808 72085.

CONSULTANCY

GENERAL

తిరుపతి మరియు తిరుపతి పరిసర ప్రాంతాలలో స్థలం కొనాలన్నా అమ్మాలన్నా మమ్మల్ని సంప్రదించగలరు. Ph: 99890 76007, 90320 76007.

TO LET

తిరుపతి- జైనగర్‌లో బ్లిస్ హోటల్ వెనుక 60 అంకణముల 36x60 వేణి విశ్వవిహార్ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్ రెండు 2 BHK బెడ్‌రూమ్స్ మిగిలిన 3 ఫ్లోర్‌లో విశాలమైన 23 అటాచ్ బాత్రూమ్స్‌తో రూమ్స్, పార్కింగ్ తో హోమ్ స్టే, ఉమెన్స్ హాస్టల్‌కు తదితర వాటికి అద్దెకు కలదు. Cont: 99895 68666.

TIRUPATHI - Hare Krishna Road, Opp: SBI Bank, 1st Floor- 800 sqft. N/F Lift, Parking. Rent For Clinics, Office, Commercial. ✆ 63040 94712.

GROUNDFLOOR Old Tiruchanur Road,Opp: Ele. DE Office, D.No.19-9-61, B1, Tirupati also 1 Bachelor Room, onthe upstairs. ✆ 80742 82118.

Penthouse for rent at posh area. Girl PG students are preferred. Contact: 8019318712.

LEASE / IN KT Road, Tirupati. Adjacent to HDFC Bank with East Facing 2400 sft Ground Floor is Ready for Lease for Banks, Corporate Office, Showrooms. ✆ 94904 95998.

2 BED ROOM Flats Available B-Block Manohari Residency Opp: to Chillies Air Bypass Road, Tirupati. ✆ 94410 43476.

శ్రీకాళహస్తిలోని పానగల్ మెయిన్‌రోడ్లో కమర్షియల్‌బిల్డింగ్ 1st&IInd ఫ్లోర్స్ 2400sftను బాడుగకుఇవ్వబడును.75060 28136, 93983 09355.

తిరుపతిలో వివాహ భోజనంబు హోటల్ దగ్గర చిన్న & మంచి కుటుంబాలకు మరియు ఎంప్లాయిస్‌కు 8000/- లకే బాడుగకు ఇవ్వబడును. సం|| 9177282549.

JOBS

MEDICAL REPRESENTATIVES & ASM in Chittoor/ Tirupati/ Madanapalli. B.Sc.,/ B.Pharm/ B.Com/ BA/ BCA, Freshers also. ✆ 99497 57303, 80741 65820.

PRE-PRIMARY Teachers and Watchmen Fluency in English is must Salary up to 20K. Watchmen up to 15K RTS Olympiad School, Mangalam, TPT. ✆ 93923 22270, 78931 13557.

WANTED Faculty for Coaching Centre @ Tirupati 1. SSC Arithmetic, 2. English High & Grammar 3. General Studies. Ph: 83329 12328.

SLN MARKETING Pvt. Ltd. Nagari Branch. Require Marketing Managers (6) (M/F) 15,000/- to 20,000/-. Cont: ✆ 95152 02700.

WANTED : IT Support, Dip/ B.Sc./ B.Tech, Experience Minimum 3 Years in Hard ware & Networking, Application Trouble Shooting, SQL and Cloud Basics. S.V. Arvind Eye Hospital, Tirupati. ✆89395 67371.

WANTED CHEMIST (Male) B.Sc., Chemistry/ B.Pharmacy M/s. Coastal Laboratories, Akkampeta, TADA. 70133 32427, info@coastal-labs.com.

WANTED ACCOUNTANT Qual: B.Com or M.Com with Tally Software Freshers & Experience (Tally ERP or Tally Prime). Ph: 90005 50495, 98663 68925, (10am-5pm).

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

Required Industrial Electrican with Certificate & Plant Operaters in Oil & Gas industry Contact: 6309448139

LIC ఏజెంట్ల నియామకాలు: 10పాస్ మగ/ ఆడవారు అర్హులు. నెలవారి కమిషన్ & స్టైఫండ్ ఉంటుంది. Ph: 93986 66137, 94907 87807.

ప్రముఖ షేర్ మార్కెట్ కంపెనీ తిరుపతి & గూడూరు బ్రాంచిలలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (Male) కావలెను. అర్హత: ఫ్రెష్ డిగ్రీ ✆ 9848192066

తిరుపతి - శివజ్యోతి నగర్ ఇంటిలోనే ఉంటూ పనిచేయడానికి మహిళా పనిమనిషి కావలెను. జీతం, భోజనం, వసతి ఉంటుంది. Ph: 77098 91965.

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+మంచి జీతం 82475 00574, 92814 52838

గ్యాస్ స్టౌవ్ మరియు చిమ్నీల షోరూం నందు పనిచేయుటకు అనుభవము కలిగిన సేల్స్‌మెన్ లేడీ/జెంట్ కావలెను. అన్నమయ్య సర్కిల్, తిరుపతి. ✆ 99494 17341

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూడిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+ జీతం. ✆ 95736 91122.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 74186 99978 (AP), 74184 77742 (TG)

Gkey IT సొల్యూషన్ PVT Ltdలో పనిచేయుటకు Tele callers: 2No's కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ బేసిక్ కంప్యూటర్‌నాలెడ్జ్. లీలామహల్ సర్కిల్, తిరుపతి ✆9963830776

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ F/M కావలెను. ఇంటర్నేషనల్ మ్యాట్రిమోనియల్ కన్సల్టెన్సీ, తిరుపతి బ్రాంచ్ కొరకు. ✆ 98666 33988.

MGB బజాజ్ షోరూం తిరుపతి నందు టీంలీడర్స్ (M), వరదాయపాళెం, పుత్తూరు, నగరినందు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M)-6, టెలికాలర్ (F)-3 కావలెను జీతం: 12K-15K. ✆ 91549 93869, 92467 77877.

తిరుపతిలోని ఆర్యవైశ్య ఓల్డేజ్ హోమ్ నందు పనిచేయుటకు మేనేజర్, లేడీ వంటమనిషి, పేషెంట్ కేర్ కావలెను. Cont: ✆ 94915 23201.

రిటైర్డు రెడ్డిగారి ఇంట్లో వంట, ఇంటి పనులు, హోంకేర్ సర్వీసెస్‌ను పూర్తిబాధ్యతతో నడుపుటకు 2సం||పైన అక్కడేవుండు స్త్రీ కావలెను.తిరుపతి.91823 07077.

2nd Class Kidsకి Home Tution Teacher (Female) కావలెను. తుమ్మలగుంట, తిరుపతి. ✆ 94909 90673, 77804 48079.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

తిరుపతిలో డెంటల్ ల్యాబ్‌లో పనిచేయుటకు Executives కావలెను అర్హత. ఏదైనా డిగ్రీ & బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్ Local Only Contact. 79810 20040, 98667 70040.

తిరుపతిలో కంప్యూటర్ హార్డ్‌వేర్ ఇంజనీర్లు కావలెను. Exp. 1-3 years. Salary: 12k-15k. Bank Filed Work. Con:97004 00062.

రేణిగుంట IFB వాషింగ్ మిషన్ సర్వీస్ సెంటర్ నందు పని చేయుటకు ఇంటర్/ ఐటిఐ చదివిన టెక్నీషియన్స్ (M) & రిసెప్షనిస్ట్ (F) కావలెను. ✆79936 69233.

ఆఫీస్‌బాయ్ కం హెల్పర్ గత 40సం|| నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛందసంస్థలో పనిచేయుటకు వ: 45 సం||లోపు 10th P/F. ✆ 9676116243

FACULTY/ TEACHERS

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

ACCOUNTING

Wanted Showroom incharge/ Accounts incharge, Retired Person for store Incharge for Harsha Car Accessories Tirupati, more than 4 years Exp in managing team. send resume to harshaaccessorieshr@gmail.com WhatsApp7330775454

HEALTH & CARE ఆరోగ్యమే మహాభాగ్యం

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు?
ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్లు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

సూర్య మల్టీ స్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్
చెస్ట్, అలెర్జీ & గైనకాలజీ
★ఊపిరితిత్తులు, ★ఆస్తమా ★నెమ్ము ★ఇ.ఎన్.టి.,
24 గంటల అత్యవసర కేసులు చూడబడును
డా|| ఎస్.సూర్యప్రకాష్ MBBS, DNB(Pulmonology), DTCD, FCCP
డా|| బి. మాధవి MBBS, DGO, DNB (OBG & GYN.)
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు క్యాష్‌లెస్ సౌకర్యం కలదు.
10-13-516, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2280567, 2229444, 9247779341

డా|| నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కుడరాల నొప్పులు. సంప్ర|| సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర|| పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

CARDIOLOGY

వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్
డో.నెం. 10-3-206/ఎ3/ఎ, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2258183, 9490109100
ప్రముఖ గుండె వైద్య నిపుణులు
డా|| సి.వెంకటరమణ ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ)
✿ సంపూర్ణ గుండె చికిత్స ✿ ఇసిజి, 2డి ఇకో & కలర్ డాప్లర్ ✿ పీడియాట్రిక్ (చిన్నపిల్లలు) గుండె స్కానింగు ✿ టియం.టి, హోల్టర్ ✿ ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టి ✿ పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్ ✿ వెంటిలేటర్ సదుపాయం ✿ 24 గం|| ఐసియు
ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు
డా|| ఆర్.నిరుపమ ఎం.బి.బి.ఎస్., డిజిఓ
✿ స్త్రీలకు & అడోలెసెంట్ కేర్ క్లినిక్ ✿ పిల్లలు లేనివారికి చికిత్స ✿ నార్మల్ డెలివరీ & సిజేరియన్ ఆపరేషన్లు ✿ అల్ట్రాసౌండ్ స్కానింగ్ ✿ ల్యాపరోస్కోపి & క్రయోథెరపి
EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL ప్రభుత్వ ఉద్యోగస్తులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు
24 గంటలు ఎమర్జెన్సీ, ICU Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు

డా|| గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్
24 గం|| స్ట్రోక్ కేర్ సెంటర్
పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి.
డా|| రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో)
576, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి.
✆ 0877-2226668, 9394831151

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం||లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా|| యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్
డా|| యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606
7337556382

PSYCHIATRIST

Dr. కె. కవిత, MD (Psy). మానసిక వైద్య నిపుణులు, శ్రీ వేంకటేశ్వర న్యూరో సైకియాట్రి క్లినిక్ మరియు కౌన్సిలింగ్ సెంటర్, (1st Floor, శ్రీ వేంకటేశ్వర ENT హాస్పిటల్) రష్ హాస్పిటల్ వీధి, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 95025 29719.

HAIR CARE

సూర్య స్కిన్ & హేర్ హాస్పిటల్, 208, కోటకొమ్మల వీధి, Opp: వినాయక స్వామి గుడి, తిరుపతి. ✆ 96666 30626, లేజర్ ట్రీట్‌మెంట్స్, Hair Loss, PRP, Skin Whitening, Pimple, Scar, Nail & Allergy Treatments.

RHEUMATOLOGY

డా|| దామోదరం, MD, DM (NIMS), సీనియర్ రుమటాలజిస్ట్, కీలవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజీ హాస్పిటల్, Opp: Raj Tyres, రామానుజ సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. సంప్ర|| ✆ 77023 22499.

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా|| ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
★ పక్షవాతం, మూర్ఛ వ్యాధి ★ తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి ★ నరములు, కండరముల జబ్బులు ★ మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్ ★ తల, కాళ్లు చేతులు వణుకుట ★ మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా|| యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST
మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నిటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600
9246770603

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS THE Ec WAY
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

బ్రిడ్జ్‌తో వ్యూహాత్మక ఆలోచనలు

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: బ్రిడ్జ్ వంటి క్రీడలు వ్యక్తిలో మానసిక చురుకుదనం, వ్యూహాత్మక ఆలోచనలు, సమయోచిత నిర్ణయ సామర్థ్యం వంటి లక్షణాలను పెంచుతాయని శాప్ ఛైర్మన్ రవి నాయుడు పేర్కొన్నారు. తిరుపతి ఆఫీసర్స్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన 22వ ఓపెన్ బ్రిడ్జ్ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు.

రైతులు భూసార పరీక్షలు చేయించాలి

తిరుపతి(గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకుని వాటి ఫలితాల ఆధారంగా పంటలు సాగు చేయాలని జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త రామకృష్ణ పేర్కొన్నారు. ఎన్జీ రంగా వ్యవసాయ వర్సిటీ, ఎస్వీ వ్యవసాయ కళాశాల తిరుపతి ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం అడపారెడ్డిపల్లిలో రైతు సదస్సు నిర్వహించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి.

దేవతామూర్తుల వేషధారణలో కళాకారులు

గరుడుడు ప్రణమిల్లి.. పద్మాంబ శోభిల్లి

తిరుచానూరు: గరుడ వాహనంపై అమ్మవారు

గెలుపొందిన విద్యార్థులతో గీతం పాఠశాల ఛైర్మన్ వెంకటేశ్వర్లు, హెచ్ఎం శ్రీదేవి

చెడు విడనాడి.. విజ్ఞానం పెంచుకోండి

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: విద్యార్థులు చెడును విడనాడి విజ్ఞానం పెంచుకోవాలని గీతం, గేట్ విద్యాసంస్థల ఛైర్మన్ తమ్మినేని వెంకటేశ్వర్లు, ప్రతిభ హైస్కూల్ ప్రిన్సిపల్ బొమ్మి మిల్టన్ పేర్కొన్నారు. ఈ పాఠశాలల్లో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో వక్తృత్వ పోటీలు జరిగాయి. గీతం పాఠశాల విజేతలు వైష్ణవి(ప్రథమ), కె.శ్రీచరణ్(ద్వితీయ), ఎస్.వేదశృతి(తృతీయ), ప్రతిభ పాఠశాలలో ఐ.హేమంత్(ప్రథమ), టి.నీలిమ(ద్వితీయ), పి.మోక్షిత(తృతీయ)లకు బహుమతులు అందజేశారు.

విజేతలతో ప్రతిభ హైస్కూల్ హెచ్ఎం మిల్టన్, ఉపాధ్యాయురాలు అంజలీదేవి

గుంతలతో గుబులు

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: నగరంలోని పలు ప్రధాన రహదారులు మీద ప్రయాణం దడ పుట్టిస్తోంది. నగరంలోని పలు రహదారులు గుంతలతో నిండిపోగా.. కొన్ని నిర్మించిన రెండేళ్లకే ప్రయాణానికి ఇబ్బందిగా మారాయి. నగరపాలక సంస్థ అధికారులు రూ.4 కోట్లు వెచ్చించి కొనుగోలు చేసిన రోడ్ల డాక్టర్ వాహనానికి పనిచెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. డిసెంబరు నెలాఖరు వరకు వర్షాలు పడనున్నందున రోడ్లను నిర్మిస్తే తిరిగి దెబ్బతినే అవకాశం ఉందనేది అధికారుల ఆలోచన.

రోడ్లపై అధికారిక, అనధికార తవ్వకాలు

ప్రధాన రహదారులు సహా అంతర్గత రహదారుల్లో నీటి కుళాయి, యూడీఎస్ కనెక్షన్లు, వాటి మరమ్మతుల కోసం అధికారికంగా కొన్ని ప్రాంతాల్లో రోడ్లు తవ్వుతుండగా.. అనధికారికంగా తవ్వే వారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంటోంది. నగరంలోని సిమెంట్, తారు రోడ్లను విచ్చలవిడిగా తవ్వి వదిలేస్తున్నారు. ఇలా నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాంతంలో రోడ్డు కుంగి ప్రమాదాలకు కారణమవుతోంది. నగరపాలిక కార్యాలయం ప్రతినిధులుగా ఉన్న ప్లానింగ్ కార్యదర్శులు, శానిటరీ కార్యదర్శులు, నగరపాలిక శానిటేషన్, పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు, సిబ్బంది డివిజన్ స్థాయిలో నియంత్రించలేకపోతున్నారు.

ఎన్టీఆర్ కూడలిలో గుంతపై పెట్టిన బారికేడ్

నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు

తిరుపతిలోని తితిదే పరిపాలన భవనం, తుడా కార్యాలయం నుంచి గ్రూప్ థియేటర్స్, అన్నారావు కూడలి నుంచి ప్రకాశం పార్కు వరకు, పాత ప్రసూతి ఆసుపత్రి రోడ్డు, కేశవాయనగుంటలోని జగ్జీవన్‌రామ్ పార్కు రోడ్డు ఇలా అనేక రోడ్లను నిర్మించి రెండేళ్లు కూడా పూర్తి కాలేదు. కానీ అప్పుడే తారు లేచిపోయి కంకర తేలాయి. వాహనదారులు అదుపుతప్పి కింద పడుతున్నారు. పలు ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు గుంతలతో నిండాయి. గత ప్రభుత్వ పాలనలో నిర్మించిన అనేక రోడ్లకు ఇటీవలే అధికారులు బిల్లులు చెల్లించారు. చెల్లింపు ప్రక్రియ కొనసాగుతుండగానే రోడ్లు ఇలా దెబ్బతినడంతో వాటి నిర్మాణంలో డొల్లతనం, నాణ్యతపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

పంచమీతీర్థం భద్రతా ఏర్పాట్ల పరిశీలన

తిరుచానూరు: శ్రీపద్మావతీ అమ్మవారి పంచమీతీర్థం ఏర్పాట్లను శనివారం అధికారులు పరిశీలించారు. జేఈవో వీరబ్రహ్మం, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్వో మురళీకృష్ణ పుష్కరిణి పరిసర ప్రాంతాలను పరిశీలించి భద్రతపై చర్చించారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని శనివారం ఉదయం నందమూరి రామకృష్ణ, తెదేపా ఎమ్మెల్యే కూన రవికుమార్ దర్శించుకున్నారు. వీరికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు.

తిరుమలకు పెరిగిన భక్తుల రద్దీ

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద శనివారం ఉదయం నుంచి వాహనాలు బారులుతీరాయి. వారాంతం కావడంతో భక్తుల రద్దీ పెరిగింది. వాహనాల తనిఖీ కాస్త ఆలస్యమైంది.

వెంకన్నకు వెండి నక్షత్ర హారతి విరాళం

చంద్రగిరి: కల్యాణ వేంకటేశ్వరస్వామికి హైదరాబాదుకు చెందిన భక్తులు వెండి నక్షత్ర హారతిని విరాళంగా అందించారు. శనివారం దాతలు మణికుమార్, మయూర్, రాకేష్, రాజేష్ రూ.2.50 లక్షలు విలువ చేసే నక్షత్ర హారతిని ఆలయ అధికారి గోపీనాథ్, రాజేష్ కుమార్‌కు అందించారు.

మహారాజశ్రీ రాజంపేట మూడవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

E.P. No. 33/2025

O.S. No. 138/2012

గుడారు నాగయ్యనాయుడు, తండ్రి పాపయ్యనాయుడు, మిట్టమీదపల్లి గ్రామం, రాజంపేట మండలం, అన్నమయ్య జిల్లా. ...D.Hr

Vs

సూకల మాధవి, భర్త రమేష్‌బాబు, ప్రస్తుతం శ్రీనివాస సన్నిధి దగ్గర, పెట్రోల్ పంపు వెనుక, శ్రీ ఎంక్లేవ్ రోడ్డు, తిరుపతి టౌన్ మరియు మండలం, చిత్తూరు జిల్లా. ...J.Dr

D.Hr., J.Dr. అయిన మీపై అంబటి రజిని గారు పై గౌరవ కోర్టు వారి అకౌంట్లో డిపాజిట్ చేసిన డబ్బును అటాచ్‌మెంట్ కోరుతూ గౌరవ రాజశ్రీ వారి కోర్టులో పిటీషన్ దాఖలు చేయడం జరిగినది. కావున పై పిటీషన్‌లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల మీరు గానీ, మీ వకీలు గారి ద్వారా గానీ 04.12.2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు పైకోర్టు నందు హాజరై మనవి చేసుకోవలెను, లేనంతట మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలపడమైనది.

బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు

ఇట్లు: పి.వల్లభరావు

D.Hr. పరం వకీలు, రాజంపేట.

ఏజీపీగా నియామకం

మురళీ

పాకాల, న్యూస్‌టుడే: పాకాల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా మండలంలోని మొగరాల పంచాయతీ కృష్ణాపురానికి చెందిన కోరా మురళీ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర న్యాయ, శాసన వ్యవహారాల శాఖ కార్యదర్శి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన 3 ఏళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు.

బాధ్యతల స్వీకరణ

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ అదనపు ఎస్పీగా జె.కులశేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం టాస్క్‌ఫోర్స్ హెడ్, ఎస్పీ ఎల్.సుబ్బరాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. కులశేఖర్ గతంలో తిరుపతి ఏఎస్పీ(శాంతి భద్రతలు)గా పనిచేశారు.

ఎస్పీని కలిసిన ఏఎస్పీ

18 వేల టోకెన్ల జారీ.. తిరుపతి(తితిదే): తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద శనివారం 18వేల టోకెన్లు జారీ చేశారు. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు 2 వేల టోకెన్లు ఇచ్చారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

అండర్-14 హాకీ పోటీలు ప్రారంభం

చంద్రగిరి, న్యూస్‌టుడే: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో అండర్-14 హాకీ పోటీలు ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగాయి. శనివారం క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ.. క్రీడల్ని జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఇండియా హాకీ క్రీడాకారిణి రజని, ఏపీ ఎస్జీఎఫ్ కార్యదర్శి భానుమూర్తిరాజు, హాకీ అబ్జర్వర్ థామస్, తిరుపతి డీవైఈవో ఇందిరాదేవి, ఎంఈవో లలితకుమారి పాల్గొన్నారు. ● డోర్నకంబాల మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి భానుప్రకాష్ నిర్మించిన డిజిటల్ తరగతి గదిని ఎమ్మెల్యే నాని ప్రారంభించి, విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. భానుప్రకాష్ రెండు డిజిటల్ తరగతి గదులు, 20 మంది విద్యార్థులకు సైకిళ్ల వితరణ, కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు.

హరి నామమే కడు ఆనందకరము

అలిపిరి కాలినడక మార్గం నుంచి తిరుమల వెళ్లే భక్తుల్లో ఆధ్యాత్మిక భావం పెంపొందేలా పిల్లర్లకు తితిదే అధికారులు గోవిందనామాలు రాయించారు. భక్తులు గోవిందనామ స్మరణ చేస్తూ శ్రీవారి ఆలయం చేరుకుంటున్నారు. -ఈనాడు, తిరుపతి

ఆధ్యాత్మిక ఒడి.. జల సవ్వడి

రెండు రోజులుగా శేషాచల కొండల్లో కురుస్తున్న వర్షానికి తిరుపతిలోని కపిలతీర్థం జలపాతం శనివారం జాలువారింది. భక్తులు తిలకించి ఆనందిస్తున్నారు. -ఈనాడు, తిరుపతి

మొక్కలు నాటి.. రక్తదానం చేసి

తిరుపతి(గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని బీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ ఎన్‌సీసీ దినోత్సవం నిర్వహించారు. ఎన్‌సీసీ ఎయిర్ వింగ్‌కు చెందిన 32 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కళాశాలలో మొక్కలు నాటారు. కరస్పాండెంట్ శేషారెడ్డి, ప్రిన్సిపల్ సంపత్‌కుమార్, శివప్రసాద్‌రెడ్డి, ఎన్‌సీసీ ఏఎన్ఓలు సతీష్, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న సిబ్బంది, విద్యార్థులు

నైపుణ్యాల పెంపుతో రాణింపు

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలంటే నిరంతర సాధన, నైపుణ్యాల పెంపు అవసరమని జేఎన్‌టీయూ అనంతపురం వీసీ హెచ్.సుదర్శనరావు సూచించారు. తిరుపతి అర్బన్ మండలం మంగళం సమీపంలోని ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన ద్వితీయ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీటెక్ పూర్తి చేసుకున్న 1100 మంది, పీజీ పూర్తి చేసుకున్న 385 మంది విద్యార్థులకు పట్టాలు, 13 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. జేఎన్‌టీయూ అకడమిక్ ఆడిట్ డైరెక్టర్ బి.దుర్గాప్రసాద్, కళాశాల ఛైర్మన్ ఎ.గంగిరెడ్డి, వైస్ ఛైర్మన్ ప్రకాష్, కార్యదర్శి ప్రదీప్ పాల్గొన్నారు.

విద్యార్థికి పట్టా అందజేస్తున్న ఆచార్య సుదర్శనరావు

రిజిస్ట్రార్ భూపతినాయుడు, ప్రిన్సిపల్ నారాయణమ్మతో విద్యార్థినుల సంఘం

దృఢ సంకల్పంతో లక్ష్య సాధన

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: దృఢ సంకల్పంతో లక్ష్యాలు సాధించవచ్చని ఎస్వీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భూపతినాయుడు పేర్కొన్నారు. శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం విద్యార్థినుల నూతన సంఘం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ నారాయణమ్మ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో కళాశాలలో రూరల్ డెవలప్‌మెంట్, ఫుడ్ టెక్నాలజీ కోర్సులను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. స్టూడెంట్ కౌన్సిల్ ఇన్‌ఛార్జి జ్యోతి, వార్డెన్ మల్లీశ్వరి, అధ్యాపకులు విద్యుల్లత, సునీత, కృష్ణవేణి, విద్యార్థినులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాల నిరసన

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: కేంద్రం ప్రభుత్వం తీసుకున్న లేబర్ కోడ్‌ల రద్దు ఆర్డినెన్స్‌ను వెంటనే ఉప సంహరించుకోవాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, రాధాకృష్ణ, జయచంద్ర, సుబ్రహ్మణ్యం, రవి, మాధవ్, కేవైరాజా, శ్రీరాములు, శివకుమార్, శివ, మణి, గోవిందస్వామి తదితరులు పాల్గొన్నారు.

దినోత్సవంలో పాల్గొన్న కేడెట్లు

దేశభక్తి, సేవకు ప్రతీక ఎన్‌సీసీ

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: దేశభక్తి, సేవకు ప్రతీక ఎన్‌సీసీ అని వక్తలు అన్నారు. తిరుపతిలోని ఎన్‌సీసీ, గ్రూప్ ప్రధాన కార్యాలయం ఆధ్వర్యంలో శనివారం ఎన్‌సీసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఎన్‌సీసీ నగర్‌లో నిర్వహించిన వేడుకలకు తిరుపతిలోని అన్ని ఎన్‌సీసీ యూనిట్ల నుంచి అధికారులు, శిక్షణ బోధన సిబ్బంది, కేడెట్లు పాల్గొన్నారు. కవాతు, సాహస ప్రదర్శనలు, రక్తదానం, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టారు.



ఎర్రచందనం పట్టివేత

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: అటవీశాఖ తిరుపతి రేంజ్ అధికారులు రేణిగుంట మండలం ఆంజనేయపురం అటవీ తనిఖీ కేంద్రం వద్ద శనివారం దాడులు నిర్వహించారు. 10 ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం చేసుకున్నట్లు అటవీ క్షేత్రాధికారి సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

వేటగాడి అరెస్టు

యర్రావారిపాలెం, న్యూస్‌టుడే: మాలేవాళ్లపల్లికి చెందిన మల్లేశ్వర నాటు తుపాకీ కలిగి ఉండటంతో అరెస్టు చేసినట్లు ఎస్సై బాలకృష్ణ తెలిపారు.

వాహనాల తనిఖీ: కేసుల నమోదు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: మంగళం రోడ్డులో మోటారు వాహన ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసరావు, అతికానాజ్ శనివారం ద్విచక్ర వాహనాల తనిఖీ నిర్వహించారు. నిబంధనలు పాటించని 12 మంది వాహనదారులపై కేసులు నమోదు చేశారు.

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి • సత్యవేడు

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

వ్యాసాశ్రమ వ్యవస్థాపకుడు సద్గురు మలయాళ స్వామి విగ్రహాన్ని శనివారం ఊరేగించారు. ఆశ్రమం స్థాపించి వందేళ్లు పూర్తయిన నేపథ్యంలో పూర్వ విద్యార్థులు ఏర్పేడులోని వెంకటగిరి కొత్త బైపాస్ రోడ్డు వద్ద స్వామి విగ్రహం ప్రతిష్ఠించారు. ముందుగా ప్రత్యేక పూజలు చేసి ఏర్పేడు, ఆమందూరు, బాలకృష్ణాపురంలో ఊరేగించారు. భజనలు, కోలాటాల మధ్య ఉత్సవం చేపట్టారు. - న్యూస్‌టుడే, ఏర్పేడు

స్పందనకు వందనం

బోరు బాగు

సత్యవేడు, న్యూస్‌టుడే: వానెల్లూరు పంచాయతీ రంగనాథపురంలో తాగునీటి సమస్యలపై 'ఈనాడు'లో ఈనెల 18న వార్త ప్రచురితమైంది. సర్పంచి ఆశాలత స్పందించి మెట్ట ప్రాంతంలో బోరు బాగు చేయించారు. సమస్య పరిష్కరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

■ రేణిగుంట పంచాయతీ బిస్మిల్లానగర్‌లో వీధి దీపాలు వెలగడం లేదు. చీకట్లు అలుముకుంటున్నాయి. - కుమార్ ● పరిశీలించి ఆ ప్రాంతంలో దీపాలు ఏర్పాటు చేయిస్తాం. - నాగేశం, సర్పంచి - న్యూస్‌టుడే, రేణిగుంట

■ ఏర్పేడు మండలంలోని మునగలపాళెం జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. - శ్రీరాములు ● పంచాయతీ కార్యదర్శితో చర్చించి పారిశుద్ధ్య పనులు చేపడతాం.- రమణకుమార్, డిప్యూటీ ఎంపీడీవో - న్యూస్‌టుడే, ఏర్పేడు

■ శ్రీకాళహస్తి మండలంలోని బీవీపురం రోడ్డుపై మురుగు పారుతోంది. రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు. - శ్రీనివాస్ ● పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. - పద్మజ, డిప్యూటీ ఎంపీడీవో - శ్రీకాళహస్తి గ్రామీణం

■ సువర్ణముఖి నది స్నాన ఘట్టాల వద్ద భక్తులు వస్త్రాలు వదిలేస్తున్నారు. స్నానాలకు వచ్చేవారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.- శ్రీనివాసులు, శ్రీకాళహస్తి ●భక్తులు వదిలేసిన వస్త్రాలు తొలగిస్తాం. - కుమార్, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

■ రాజీవ్‌నగర్ హరిహరబావి వద్ద రోడ్డు గుంతలుగా మారింది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - హరనాథ్ ● రోడ్డు బాగుకు ప్రతిపాదనలు పంపించాం. - భవానీప్రసాద్, పుర కమిషనర్ - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

ప్రతిభ చాటి.. బహుమతులు సాధించి..

ఉపన్యాసం వింటున్న విద్యార్థినులు

విజేతలకు బహుమతులు ఇస్తున్న ప్రిన్సిపల్ నాగేశ్వరరావు

శ్రీకాళహస్తి పట్టణంలోని ఏపీ గిరిజన సంక్షేమ బాలికల ప్రతిభా పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అంశంపై బాలికలు ఉపన్యాసాలు ఇచ్చారు. దివ్యశ్రీ, ప్రియ, పరిమలబాయి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, అధ్యాపకులు విమల, శ్రీనివాసులు, శీనయ్య, ఈశ్వరయ్య బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

శిథిల గృహాల్లో.. భయం భయం

పెచ్చులూడిన భవనం

రేణిగుంట, న్యూస్‌టుడే: రోజంతా కష్టపడి పనిచేసే కార్మికులు తలదాచుకునే గూడు లేక అవస్థలు పడుతున్నారు. ఏళ్లుగా పాడైన ఇళ్లలోనే ఉంటూ భయం భయంతో ఉంటున్నారు. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని కార్మికులు వాపోతున్నారు.

భయం గుప్పిట్లో..

రేణిగుంట నుంచి శెట్టిపల్లి వెళ్లే మార్గంలో రైలు పెట్టెల మరమ్మతులు చేపట్టేందుకు క్యారేజీ రిపేరు షాప్‌ను (సీఆర్ఎస్) 1980లో ప్రారంభించారు. ఇక్కడ ఈస్ట్, వెస్ట్, నార్త్ కాలనీల్లో కార్మికులు, ఉద్యోగుల నివాసం కోసం గృహ సముదాయాలను రైల్వేశాఖ నిర్మించింది. సీఆర్ఎస్ కార్మికులు ఇక్కడ తక్కువ అద్దెలతో ఉండేలా చర్యలు చేపట్టారు. కానీ ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లు కావడంతో పాడయ్యాయి. మరమ్మతులు చేయకపోడంతో కార్మికులు భయం గుప్పిట్లో నిద్రలేని రాత్రులు గడపుతున్నారు.

అద్దెలు ఎక్కువ కావడంతో..

ఇక్కడ చాలా కాలనీల్లో ఇళ్ల పెచ్చులు ఊడిపోతున్నాయి. కొన్ని పూర్తిగా దెబ్బతిన్నాయి. తిరుపతి, రేణిగుంటలో అద్దెలు అధికం కావడంతో భయపడి కార్మికులు వీటిలో ఉండక తప్పడం లేదు. అయిదేళ్ల క్రితం వెస్ట్ కాలనీ సమీపంలో నిర్మించిన 100 ఇళ్లు సిబ్బందికి కేటాయించారు. ఇవి కాకుండా మరో మూడు కాలనీల్లో 524 ఇళ్లు 1985లో నిర్మించారు. ఇప్పటి వరకు వాటికి మరమ్మతులు సైతం చేపట్టలేదు. దీంతో కార్మికులకు శాపంగా మారింది.

129 పూర్తిగా శిథిలం..

సీఆర్ఎస్‌లో కార్మికులు 1,375 మంది ఉండగా ఇళ్లు మాత్రం 524 ఉన్నాయి. వీటిలో 129 పూర్తిగా పాడయ్యాయి. దీంతో ఇక్కడ నివాసం ఉన్న కుటుంబాలను అధికారులు ఖాళీ చేయించారు. మరో 39 ఇళ్లు దెబ్బతిని ప్రమాదకరంగా మారాయి. బడ్జెట్‌లో నిధులు కేటాయించి కొత్త అపార్ట్‌మెంట్లు నిర్మించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

మూత విరిగింది.. కారు ఇరుక్కుంది

రేణిగుంట అంబేడ్కర్ కూడలి సమీపంలోని కాలువపై ఏర్పాటు చేసిన మూత విరిగిపోయింది. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చిన తిరుపతికి చెందిన వారు దాన్ని గమనించకుండా వెళ్లడంతో కారు ముందు చక్రం ఇరుక్కుపోయింది. క్రేన్ తీసుకువచ్చి బయటకు తీయాల్సి వచ్చింది. పాడైన మూతలు బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రేణిగుంట

చేతిబోరు.. బాగుచేస్తే దాహార్తి తీరు

వీఆర్ కండ్రిగ ఎస్సీ కాలనీలో చేతిబోరు మరమ్మతులకు గురికావడంతో నిరుపయోగంగా మారింది. దీని చుట్టూ పరికిణి మొక్కలు పెరిగాయి. గ్రామంలో ఉన్న విద్యుత్తు బోరు సైతం అప్పుడప్పుడు మరమ్మతులకు గురికావడంతో కాలనీ వాసులు సమీప పొలాల్లో తాగునీరు తెచ్చుకుంటున్నారు. చేతి బోరును వినియోగంలోకి తెస్తే దాహార్తి సమస్య తీరుతుందని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సత్యవేడు

కాజ్‌వే దారి.. అధ్వానంగా మారి

నారాయణవనం మండలంలోని పాలమంగళం వద్ద కాజ్‌వే బురదగా మారింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఈ పరిస్థితి ఏర్పడింది. మొంథా తుపాను సమయంలో కొట్టుకుపోవడంతో అధికారులు తాత్కాలిక పనుల్లో భాగంగా గ్రావెల్ వేశారు. అది పాడవడంతో వాహనాలు జారిపోతున్నాయి. అధికారులు స్పందించాలని చోదకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నారాయణవనం

పనుల్లో జాప్యం.. విద్యార్థులకు శాపం

తొట్టంబేడు మండలంలోని బోనుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన అదనపు తరగతుల నిర్మాణం నిధుల్లేక ఆగిపోయింది. అవసరమైన బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో గుత్తేదారు పనులు చేపట్టకుండా వదిలేశాడు. దీంతో స్తంభాలకోసం ఏర్పాటు చేసిన ఇనుము తుప్పు పట్టి పాడవుతోంది. గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. - న్యూస్‌టుడే, తొట్టంబేడు

బస్సు రాక.. ప్రయాణికుల అవస్థలు

దూర ప్రాంతానికి వెళ్లాలి.. బస్టాండులో 2 గంటలు నిరీక్షించినా బస్సు జాడ లేకపోవడంతో శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. పిచ్చాటూరు వెళ్లేందుకు 7.15కు వారు వచ్చారు. 9 వరకు బస్సు రాకపోవడంతో పడిగాపులు కాశారు. అధికారులను అడిగితే సరైన సమాధానం రాలేదని వారు చెబుతున్నారు. చివరికి ప్రైవేటు వాహనాల్లో పలువురు ఇళ్లకు వెళ్లిపోయారు. - న్యూస్‌టుడే, తొట్టంబేడు

వనితలు.. వ్యాపార రాణులు

సత్యవేడు, న్యూస్‌టుడే: మహిళలు వినూత్న ఆలోచనలతో ఇంటి పట్టున ఉంటూ వ్యాపారం చేస్తున్నారు. ప్రభుత్వం అందించే వెలుగు, శ్రీనిధి, బ్యాంకు రుణాలు తీసుకుని ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారు సత్యవేడు మండల కేంద్రంలోని పలువురి మహిళలు.

పిండి, గానుగ మిల్లుతో..

మండలం కేంద్రంలోని తంబురాయి వీధికి చెందిన మల్లీశ్వరి భర్త రఘు వ్యవసాయం చేస్తారు. 10 ఏళ్ల క్రితం ఆమె డ్వాక్రాలో చేరి రూ.2 లక్షలు, శ్రీనిధి ద్వారా రూ.50 వేలు తీసుకుని పిండి యంత్రం కొనుగోలు చేశారు. వ్యాపారం అభివృద్ధి చెందడంతో గానుగ మిషన్ తీసుకున్నారు. మరో ఇద్దరికి ఉపాధి కల్పిస్తున్నారు. నెలకు రూ.30 వేలు వరకు మిగిల్చుకుంటున్నారు.

వ్యాపారంలో వృద్ధి..

సత్యవేడు మసీదు వీధికి చెందిన పరమేశ్వరి భర్తతో కలిసి రోజూ కూలి పనులకు వెళ్లేవారు. ఆ డబ్బులతో ఇళ్లు గడవడం కష్టం. రూ.2 లక్షల రుణం తీసుకుని బిస్కెట్లు, స్నాక్స్ తయారు చేసి వరదయ్యపాళెం, నాగలాపురం, సత్యవేడు, తడలోని కిరాణా దుకాణాలకు విక్రయించేవారు. ఖర్చులు పోనూ నెలకు రూ.50 వేలు మిగులుతోంది.

అన్ని దుకాణాలకు..

ఈమె పేరు కుప్పమ్మ. ఇద్దరు కుమారులు, సత్యవేడులోని గాంధీ బొమ్మ వద్ద నివాసం ఉంటున్నారు. కొన్నేళ్ల క్రితం భర్త చనిపోవడంతో ఇళ్లు గడవడం కష్టంగా మారింది. వెలుగులో చేరి రూ.2 లక్షలు, శ్రీనిధి ద్వారా రూ.లక్ష రుణం తీసుకుని ఇడ్లీ, దోసె పిండి యంత్రం కొనుగోలు చేశారు. పాలు, పెరుగుతో పాటు పిండిని దుకాణాలు, సూపర్ మార్కెట్‌లకు విక్రయిస్తూ నెలకు రూ.21 వేలు సంపాదిస్తున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

దినేష్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: మండలంలోని గోవర్ధనపురం జడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి దినేష్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. తిరుపతిలో శుక్రవారం జరిగిన అండర్-14 జిల్లాస్థాయి పోటీల్లో సత్తా చాటినట్లు హెచ్ఎం మొహిద్దీన్, పీడీ ముద్దుకృష్ణ తెలిపారు. విద్యార్థిని అభినందించారు.

ముక్కంటి సేవలో ఎన్టీఆర్ తనయుడు

ముక్కంటి ఆలయ ఆవరణలో నందమూరి రామకృష్ణ, ఎమ్మెల్సీ టి.జి.జనార్దన్‌తో తెదేపా శ్రేణులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ తనయుడు రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ టి.జి.జనార్దన్ శనివారం వాయులింగేశ్వరున్ని దర్శించుకున్నారు. వీరికి తెదేపా నేతలు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేయించారు. ట్రస్టు బోర్డు సభ్యుడు గోపి, నాయకులు శ్రీధర్‌వర్మ, చెంచయ్యనాయుడు, రమేష్ శ్రీనివాసులరెడ్డి, డిల్లీబాబు, జగన్నాథంనాయుడు, మునిరాజ పాల్గొన్నారు.

శని భగవానునికి పూజలు.. ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శని భగవానునికి విశేష పూజలు చేశారు. శనివారం తిల తైలం, గో క్షీరం, ద్రవ్యాలతో అభిషేకాలు చేపట్టారు. ప్రత్యేకంగా అలంకరించి ధూప, దీప, నివేదనలు సమర్పించారు.

చక్రేశ్వరునికి కిరీటం వితరణ

ముక్కంటి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీచక్రేశ్వరస్వామికి వెండి కిరీటాన్ని భక్తులు కానుకగా సమర్పించారు. రూ.4 లక్షలతో తయారు చేసిన ఆభరణాన్ని శనివారం వెంకటస్వామి యాదవ్ కుటుంబీకులు స్వప్న, హరీష్, శ్రీనివాసులు ఆలయ అర్చకులకు అందజేశారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

దోష పూజల్లో ఫోన్‌పే లొల్లి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలోని రూ.750 రాహు, కేతు మండపంలో ఫోన్‌పే లొల్లితో భక్తులు ఆవేదనకు గురయ్యారు. దోష పూజలు పూర్తయ్యాక దక్షిణ సమర్పించాలని అక్కడి వారు పట్టుపట్టినట్లు భక్తుడు చెప్పారు. డబ్బులు లేకపోవడంతో మరొకరి ఫోన్‌పేతో నగదు పంపించినట్లు చెప్పాడు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. మండపంలో ఉన్న వారు మాత్రం తాము అడగలేదని, భక్తుడు ఇష్టపూర్వకంగానే ఫోన్‌పే చేశాడని చెబుతున్నారు. అనధికార వసూళ్లకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

ఎర్రచందనం పట్టివేత

తిరుపతి: అటవీశాఖ తిరుపతి రేంజ్ అధికారులు రేణిగుంట మండలం ఆంజనేయపురం అటవీ తనిఖీ కేంద్రం వద్ద శనివారం దాడులు నిర్వహించారు. 10 ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం చేసుకున్నట్లు అధికారి సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

కరపత్రాల ఆవిష్కరణ

పిచ్చాటూరు: వరదయ్యపాళెంలో ఈనెల 30న జరగనున్న ఏఐటీయూసీ మహాసభకు ఆటో కార్మికులు హాజరు కావాలని సంఘ నేత అన్నాదురై పిలుపునిచ్చారు. బస్టాండు ఆవరణలో కరపత్రాలు, గోడప్రతులు ఆవిష్కరించారు.

అనుసంధానం.. అడుగడుగునా గండం

నారాయణవనం, వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అనుసంధాన రోడుల అధ్వానంగా మారాయి. కొన్నిచోట్ల గోతులుగా, మరికొన్ని గ్రామాల్లో కంకర తేలడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షం పడినా బురదగా మారడంతో అవస్థలు తప్పడం లేదు.

■ ప్రయాణం.. నరకప్రాయం..

వరదయ్యపాళెం మండలంలో శ్రీకాళహస్తి- తడ నుంచి మరదవాడ రోడ్డు, సంతవేలూరు పంచాయతీలో సాధనవారిపాళెం రహదారి, వరదయ్యపాళెం- పాండూరు, అరుదూరు, సంతవేలూరు వెళ్లే మార్గాలు గోతులుగా మారాయి. తడ- గోపాలరావుకాలనీ రోడ్డు పాడైంది. ● నాగలాపురం మండలంలో వెల్లూరు నుంచి అడవికండ్రిగ మీదుగా జంబుకేశ్వరపురం, నాగలాపురం- వినోబానగర్, కొత్తకాడు మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులు నరకం చూస్తున్నారు. ● బీఎన్‌కండ్రిగ మండలంలో శ్రీకాళహస్తి- తడ రహదారి నుంచి గాజులపెళ్లూరు, ఆర్.అనంతపురం, తంగెళ్లపాళెం- టీబీపురం, దామానెల్లూరు- పెద్దపాలవేడు రోడ్లు అధ్వానంగా మారాయి.

గుంతలుగా మారిన వరదయ్యపాళెం- పాండూరు మార్గం

■ గ్రామాల్లో ఇదీ పరిస్థితి..

కేవీబీపురం మండలంలో బక్కపోయినగుంట- కండ్లూరు, దిగువ పుత్తూరు నుంచి సిద్ధమనాయుడు కండ్రిగ, వగత్తూరు- శ్రీనివాసపురం మార్గాల్లో రోడ్లు దారుణంగా మారాయి. ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ● నారాయణవనం మండలంలో తుంబూరు- సుబ్బానాయుడుకండ్రిగ, పుత్తూరు- వెత్తలతడుకు, నారాయణవనం- ఎరుకంబట్టు రోడ్లపై కంకర తేలిపోయింది. ● సత్యవేడు మండలంలో కన్నావరం, అల్లపగుంట, కొల్లడం నుంచి పాలగుంట, సిరనంబుదూరు- కాదిరివేడు, దళవాయి అగ్రహారం నుంచి మాదరపాకం మార్గాల్లో ప్రయాణం అంటేనే ప్రజలు హడలి పోతున్నారు.

దశల వారీగా పనులు చేపడతాం..

ఇప్పటికే చాలా గ్రామాల్లో రహదారులు వేసేందుకు నిధులు మంజూరయ్యాయి. దశల వారీగా మిగిలిన గ్రామాల్లో అనుసంధాన రహదారులకు ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు మంజూరు చేసేలా ప్రభుత్వం ప్రతిపాదనలను సిద్ధం చేసింది. త్వరలో పనులు చేపట్టే అవకాశం ఉంది. - కె.ఆదిమూలం, ఎమ్మెల్యే, సత్యవేడు

మాదకద్రవ్యాల నియంత్రణకు కృషి

నారాయణవనం, న్యూస్‌టుడే: నషాముక్త్ భారత్ నిర్మాణానికి ప్రజల సహకారం అవసరమని వెలుగు ఏపీఎం ధనుంజయరెడ్డి అన్నారు. మండలంలోని అరణ్యం కండ్రిగ, భీముని చెరువు గ్రామాల్లో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. యువత తాత్కాలిక సంతోషం కోసం వ్యసనాలకు బానిసలై జీవితాలను పాడుచేసుకుంటున్నట్లు చెప్పారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాల వినియోగం గమనిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

రాయితీపై దాణా పంపిణీ

సత్యవేడు, న్యూస్‌టుడే: పాడి రైతులకు 50 శాతం రాయితీపై దాణా అందజేస్తామని ఇరుగుళం పశువైద్యాధికారి దయాకర్ శనివారం తెలిపారు. సత్యవేడు ఏడీ కార్యాలయంలో 90, ఇరుగుళంలో 190 సంచుల దాణా ఉందని, నవంబర్ 24న 100 సంచులు రానున్నట్లు చెప్పారు. ఒక ఆధార్‌కార్డుపై 2 సంచులు ఇస్తామన్నారు. వివరాలకు 95814 00505ను సంప్రదించాలన్నారు.

తూకాల్లో వ్యత్యాసాలు సహించం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో తయారు చేసి భక్తులకు విక్రయిస్తున్న ప్రసాదాల తూకాల్లో వ్యత్యాసం ఉండకూడదని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ సాయిప్రసాద్ అన్నారు. ఆలయ ఆవరణలోని లడ్డూ పోటు, ప్రసాదాల తయారీ కేంద్రాన్ని శనివారం తనిఖీ చేసి వివరాలు సేకరించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు.

బాధిత కుటుంబానికి చేయూత

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని తెలుగుగంగ కాలనీకి చెందిన రేవతి భర్తకు రెండు కిడ్నీలు పాడయ్యాయి. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ అండగా నిలిచింది. ఇడ్లీ దుకాణం నిర్వహణకు అవసరమైన ఉపకరణాలు, నిత్యావసర సరకులు శనివారం అందజేశారు. సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రమేష్‌నాథ్, సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ఆసక్తి పెంచేలా బోధన

బి.ఎన్.కండ్రిగ, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో ఆసక్తి పెంచేలా బోధన చేపట్టాలని ఉపాధ్యాయులకు ఎంఈవో చంద్రశేఖర్ నాయుడు సూచించారు. శనివారం బీఎన్‌కండ్రిగ ఉన్నత పాఠశాలలో సీఆర్పీలకు ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ.. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అందరికీ అర్థమయ్యేలా సులభంగా బోధన సాగాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు రవీంద్రనాథ్, ముని సుబ్రహ్మణ్యం, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

మనస్తాపంతో విద్యార్థి అదృశ్యం

మోహన్

శ్రీకాళహస్తి గ్రామీణం (ఏర్పేడు), న్యూస్‌టుడే: వార్డెన్ మందలించడంతో విద్యార్థి అదృశ్యమైన ఘటన మండలంలో చోటు చేసుకుంది. కొత్తూరుకు చెందిన మోహన్ తిరుచానూరు సమీపంలోని ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. నాలుగు రోజుల క్రితం వార్డెన్ మందలించడంతో పరారయ్యాడు. తరగతులకు హాజరు కాకపోవడంతో అధ్యాపకులు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. బంధువులతో కలిసి వెతికినా ఆచూకీ లభించలేదు.

శ్రీకాళహస్తిలో యువతి..

తొట్టంబేడు, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తికి చెందిన యువతి అదృశ్యమైన ఘటనపై రెండో పట్టణ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పట్టణ శివారు ప్రాంతానికి చెందిన యువతి(23) స్థానికంగా ఉన్న ఓ షాపింగ్ మాల్‌లో పనిచేస్తోంది. ఈనెల 20న యజమానితో మాట్లాడాలని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికినా కనిపించకపోవడంతో ఆమె తల్లి పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు.

మోసం చేసిన వ్యక్తి.. మళ్లీ విధుల్లోకి?

రేణిగుంట, న్యూస్‌టుడే: పంచాయతీ కార్మికులను మోసం చేసి, నిధులు కాజేసిన ఒప్పంద ఉద్యోగిని మళ్లీ విధుల్లోకి తీసుకోవడం రేణిగుంట పంచాయతీలో వివాదాస్పదమైంది. కార్మికుల వివరాల మేరకు.. గతంలో ఒప్పంద కార్మికుడిగా పనిచేసిన వ్యక్తిని కూటమి ప్రభుత్వం వచ్చాక బజార్ కలెక్షన్ పని అప్పగించింది. ఆయన పంచాయతీతో సంబంధం లేకుండా సొంతంగా పుస్తకాలు తయారుచేసి రూ.6 లక్షల వరకు నగదు వసూలు చేశాడని, పీఎఫ్ చెల్లిస్తానని 8 మంది కార్మికుల నుంచి రూ.80 వేలు నగదు తీసుకున్నట్లు ఆరోపణలున్నాయి. దీంతో అధికారులు ఆరు నెలల క్రితం ఆయనను విధుల నుంచి తొలగించారు. ఇప్పుడు మళ్లీ ఆయననే విధుల్లోకి తీసుకున్నారని, ఇది సరికాదని కొందరు సర్పంచి నాగేశం, ఈవో రమేష్‌బాబు వద్ద నిరసన తెలిపారు. ఆదివారం చర్యలు తీసుకుంటామని వారు చెప్పడంతో వెనుదిరిగారు.

ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. శ్రీకాళహస్తి పట్టణంలోని దర్గామిట్ట వీధిలో నివాసం ఉంటున్న శివయ్య ద్విచక్రవాహనంపై నాయుడుపేట నుంచి తిరిగి వస్తున్నారు. మండలంలోని సింగమాల సమీపంలో రేణిగుంట ప్రధాన రహదారిపై వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యాడు. తీవ్రగాయాల పాలైన ఆయనను స్థానికులు గుర్తించి 108లో ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

నమో.. లక్ష్మీనరసింహా!

నారాయణవనం, న్యూస్‌టుడే: నారాయణవనం మండలంలోని నాగిలేరులో లక్ష్మీనరసింహ ఆలయంలో శనివారం విశేష పూజలు చేపట్టారు. ఉదయం మూలవర్లకు అభిషేకాలు, నిత్యకైంకర్య పూజలు చేశారు. స్వామివారిని వివిధ రకాల పూలతో అలంకరించారు. అనంతరం పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు నరసింహ స్వామి దర్శనం కల్పించారు. వారికి తీర్థ ప్రసాదాలను అర్చకులు అందజేశారు.

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో ఎన్నో లాభాలు ఉన్నాయని ఏడీఏ రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఏపీసీడ్స్ కార్యాలయం ఆవరణలో శనివారం అయిదు మండలాల వ్యవసాయ సిబ్బందితో సమావేశమయ్యారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గించుకోవాలని, ప్రత్యామ్నాయంగా సేంద్రియ ఎరువులు వినియోగించాలన్నారు. క్షేత్రస్థాయిలో రైతుల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. సిబ్బంది రవికుమార్, మధు, వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏడీఏ రమేష్‌రెడ్డి

మహిళా సాధికారతకు ప్రాధాన్యం

ర్యాలీలో పాల్గొన్న డ్వాక్రా మహిళలు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: మహిళా సాధికారత, స్వావలంబనకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎంపీడీవో కార్యాలయ ఈవో ప్రసాద్ అన్నారు. వరదయ్యపాలెం వెలుగు కార్యాలయంలో శనివారం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భూదేవి ఆధ్వర్యంలో 'మన డబ్బులు- మన లెక్కలు' కార్యక్రమంపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా రుణాలు, పొదుపు చెల్లింపులపై అవగాహన కల్పించారు.

డాక్యుమెంట్ దారపోయినది

సత్యవేడు మండలం, చెరివి పంచాయతీలోగల PALS PLUSH INDIA PVT, LTD కు సంబంధించిన ప్రాపర్టీ డాక్యుమెంట్ తేది: 15-06-2024 న శ్రీసిటి నుండి తడ కు వెళ్ళు మార్గంలో ఉదయం 10:00 గంటలకు సమయంలో దారపోయినది. సర్వే నెంబర్లు: 94/2, 94/3, 94/4, 94/8, 94/9, 94/10, 94/11, 94/12, 94/23, 94/24, 94/25, 557/18, 557/20, 557/21, 557/22, 557/24, 557/27, 557/28, 557/29, 557/30, 557/31, 558/5, 558/6, 558/8, 558/9, 558/10, 558/20 పై సర్వే నెంబర్లుకు సంబంధించిన డాక్యుమెంట్ దారపోయినది ఎవర్కైనా దొరికినచో, ఆచూకి తెలిపిన వారికి నగదు పారితోషికం ఇవ్వబడును.

✆ 93442 97792

(c) eenadu

గూడూరు
• గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

వైభవంగా పల్లకిసేవ

చిల్లకూరు: కలవకొండ కొండపై వెలసిన శ్రీలక్ష్మీనర సింహస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు జరిగాయి. ఉదయం మూలవిరాట్‌కు అర్చకులు శాస్త్రోక్తంగా అభిషేకాలు జరిపించారు. మధ్యాహ్నం ఆలయ ధర్మకర్తలు దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం ఉత్సవమూర్తుల పల్లకిసేవను వైభవంగా నిర్వహించారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

తడ: అక్కంపేట విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని గడ్డగుంట, చేనిగుంట, కొండూరు, కాదలూరు, అంద గుండాల పంచాయతీల్లో ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు సరఫరా ఉండదని ఏఈ మురళీ తెలిపారు. గ్రామాల్లో ట్రిప్పేజ్ సరఫరా కోసం పనులు జరుగుతున్న నేపథ్యంలో విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు చెప్పారు.

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 21 నుంచి రూ. 30 వరకు
రెండో రకం: కిలో రూ. 10 నుంచి రూ. 20 వరకు

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్ (రైతు ధర)	124
లేయర్	130
బ్రాయిలర్	224
బ్రాయిలర్ స్కిన్‌లెస్	250
లేయర్ మాంసం	221

రాయితీపై దాణా పంపిణీ

సత్యవేడు, న్యూస్‌టుడే: పాడి రైతులకు 50 శాతం రాయితీపై దాణా అందజేస్తామని జరుగుకం పశువైద్యాధికారి దయాకర్ శనివారం తెలిపారు. ఏడీ కార్యాలయంలో 90, జరుగుకంలో 190 దాణా సంచులు ఉన్నాయన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే సీఎం లక్ష్యం

ఛైర్మన్ శివకుమార్‌ను అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని మహిళలు అందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్ కార్యాలయంలో వెలుగు, ఉపాధి హామీ అధికారులతో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఏపీడీ వరప్రసాద్, ఎంపీడీవో మధుసూదన్‌రావు పాల్గొన్నారు. పట్టణంలోని ధర్మరాజుల స్వామి వారి దేవస్థానంలో నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఛైర్మన్ వాటంబేటి శివకుమార్, సభ్యులుగా బొల్లినేని కేశవర్దన్ రావు, ఊకంటి లక్ష్మి జరావు, ముప్పాళ్ల సుబ్బరత్నం, సభ్యులు ప్రమాణం చేశారు.

సబ్ కలెక్టరా.. ఆర్డీవోనా?

✦ నెలరోజులుగా ఇన్‌ఛార్జి పాలన

గూడూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: గూడూరు రెవెన్యూ డివిజన్‌కు గత నెల రోజులుగా సబ్ కలెక్టర్ లేరు. ఇక్కడ పనిచేస్తున్న రాఘవేంద్ర మీనా అక్టోబరు 15న బదిలీపై వెళ్లిపోయారు. అప్పటి నుంచి శ్రీకాళహస్తి ఆర్డీవోగా పనిచేస్తున్న భానుప్రకాశ్‌రెడ్డిని ఇన్‌ఛార్జిగా కలెక్టర్ నియమించారు. అయితే ఆయన ఇక్కడి కార్యకలాపాలను సాగించడం కష్టంగా మారింది. కేవలం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహణకే పరిమితమయ్యారు.

ఇదీ పరిస్థితి

గూడూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాలు ఉండగా అందులోని 8 మండలాలు వస్తాయి. అలాగే గూడూరు పురపాలికకు పాలకవర్గం లేకపోవడంతో ప్రత్యేక అధికారిగా వ్యవహరించాలి. ఇంత పెద్ద డివిజన్‌కు ఉన్నతాధికారులు రెగ్యులర్ సబ్ కలెక్టర్‌ను నియమించకపోవడంతో వైరంతిన కార్యకలాపాలకు ఇబ్బందిగా మారింది. గూడూరుకు అసలు సబ్ కలెక్టర్ వస్తారా, లేక ప్రజాప్రతినిధులు ఆర్డీవోను నియమిస్తారా అన్నది వేచి చూడాల్సి ఉంది.

గూడూరులో సబ్ కలెక్టర్ కార్యాలయం

కొరవడిన పర్యవేక్షణ

డివిజన్‌లో అన్నీ శాఖల్లో పర్యవేక్షణ పూర్తిగా లోపించింది. ప్రధానంగా రెవెన్యూ శాఖలో ఎవరికి వారుగా వ్యవహరిస్తున్నారు. వీఆర్వోల నుంచి తహసీల్దార్ వరకు వారి ఇష్టానుసారంగా పనులు చక్కపెడుతున్నారు. ఇన్‌ఛార్జిగా నియమించిన ఆర్డీవో సైతం మొక్కుబడిగా వ్యవహరిస్తున్నారు. కింది స్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకోకుండానే ఇన్‌ఛార్జి ఆర్డీవో పనులను చక్కబెట్టడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పురపాలికలోనూ పర్యవేక్షణ పూర్తిగా లోపించింది. ఈ విషయమై ఇన్‌ఛార్జి ఆర్డీవో భానుప్రకాశ్‌రెడ్డిని వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు: 85002 02046
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966
సమయం: 10 AM TO 1 PM

న్యూస్‌టుడే, తడ: సమస్య: తడకండ్రిగ పంచాయతీ పరిధిలో జాతీయ రహదారి అండర్‌పాస్ వద్ద వర్షపునీరు రోడ్డుపై వర్షపునీరు నిలుస్తోంది. – కుమార్, స్థానికుడు
సమాధానం: వర్షపునీరు నిలవకుండా వెంటనే చర్యలు చేపడతాం. – గ్రావియేల్, తడకండ్రిగ పంచాయతీ కార్యదర్శి
గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: గాంధీనగర్‌లో వీధి దీపాలు వెలగడం లేదు. – వాసు, గూడూరు
సమాధానం: వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – వెంకటేశ్వర్లు, కమిషనర్
సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: సమస్య: డ్రైనేజీలు సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాల ప్రహరీ వద్ద కాలువపై ఉన్న బండలు విరిగిపోయాయి. – కె.సుబ్రహ్మణ్యం
సమాధానం: విరిగిన బండలు సిబ్బందితో తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – చిన్నయ్య, కమిషనర్

గురుకులంలో తాగునీటి వసతి ఏర్పాటు

గూడూరు పట్టణం: పట్టణ సమీపంలోని మినీ గురుకులంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు బి.శ్యామ్‌యాదవ్ దాతృత్వంతో తాగునీటి వసతులు వాటర్ ట్యాంకు, కొళాయిలు అమర్చి శనివారం ప్రారంభించారు. క్లబ్ సెక్రటరీ మల్లు విజయ్‌కుమార్‌రెడ్డి, హెచ్‌ఎం రజని, క్లబ్ ప్రతినిధులు దశరథరామిరెడ్డి, బాలకృష్ణంరాజు, నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మాక్ అసెంబ్లీ

స్పీకర్ వేషధారణలో విద్యార్థిని

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని లోతువానిగుంట ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు నిర్వహించిన మాక్ అసెంబ్లీ ఆకట్టుకుంది. అధ్యక్షా అంటూ అసెంబ్లీ సమావేశం మొదలైంది. కుర్చీలోంచి ప్రజా సమస్యలపై చర్చిస్తుండగా స్పీకర్ చేసిన సూచనలు పాటిస్తూ మంత్రులు, ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. సభా సమయాన్ని వృథా చేయవద్దని పలుమార్లు ఎమ్మెల్యేను స్పీకర్ వారించారు. తర్వాత ఒకే దేశం ఒకే పన్ను, ఒకే మార్కెట్‌పై చర్చించారు. ప్రధానోపాధ్యాయులు మీనాకుమారి ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, ఆనంద్, చెంచు కుమార్, సుబాష్ చంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

వాకాడు, న్యూస్‌టుడే: స్థానిక ఎస్‌ఏఎల్‌సీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 30 మంది పదో తరగతి విద్యార్థులకు భాజపా మండల మాజీ అధ్యక్షుడు వల్లీప్రసాద్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో పరీక్ష సామగ్రిని అందించారు. వీటిని తహసీల్దార్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్, ఎస్సై నాగబాబు చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు పిడుగు ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేతలతో జీఎన్‌ఆర్ పాఠశాల ఉపాధ్యాయులు, గెలుపొందిన విద్యార్థులతో శ్రీచైతన్య పాఠశాల ఉపాధ్యాయులు

చరవాణితో ప్రమాదంలో జీవితం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జీఎన్‌ఆర్ పురపాలక పాఠశాలలో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలను శనివారం నిర్వహించారు. 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు జరిగాయి. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను బి.హన్సిక, ఎస్‌కే.షెహనాజ్, వై.యశ్విత గెలుపొందారు. హెచ్‌ఎం మధుసూదన్, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, భగవాన్‌బాబ్జీ, రమీజా, లత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో

శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎస్‌కే.సిమ్రాన్, శ్రేష్ఠరెడ్డి, సుహాసిన్యలు సాధించారు. ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శ్రీహరి, హరిబ్రహ్మ యాదవ్, గాంధీ, కల్యాణి, పాల్గొన్నారు.

నేత్రదానం

సూళ్లూరుపేట (గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని గోపాలరెడ్డి పాళెం వాస్తవ్యులు పాకికె యుడు శ్రీనివాసులు రెడ్డి(57) మరణానంతరం వారి కార్నియాను కుటుంబ సభ్యుల అంగీకారంతో శనివారం ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ నెల్లూరు బ్రాంచి వారికి అందజేశారు. ఆచార్య భరద్వాజ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న మహోద్యమంలో వీరు 479 నేత్ర దాతగా నిలిచారు.

ఏంటీ దుర్గతి

కయ్యూరు పంచాయతీ సుబ్రహ్మణ్యం గ్రామంలో వెలసిన శ్రీవల్లీదేవసేన సమేత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయ బాగోగులు పట్టించుకునే వారే కరువయ్యారు. మూడు శతాబ్దాల క్రితం అప్పటి రాజులు గుడిని వైభవంగా నిర్మించారు. ఇటీవలి వర్షాలకు ఆలయ ప్రాంగణంలో నీరు నిలవడంతో బురదమయంగా మారింది. అలయానికి విశాలమైన మాడవీధులున్నా ఆక్రమణకు గురయ్యాయి. అధికారులు స్పందించి ఆలయం చుట్టూ శుభ్రతను మెరుగుపరచాల్సి ఉంది. – న్యూస్‌టుడే, బాలాయపల్లి

నిమ్మ లోడింగ్‌కు అనుమతి ఇప్పించండి

వెంకటగిరి, న్యూస్‌టుడే: తిరుపతి నుంచి వెళ్లే హౌరా ఎక్స్‌ప్రెస్‌లో నిమ్మకాయ బస్తాల లోడింగ్‌కు అనుమతి ఇప్పించాలని ఎంపీపీ తనూజారెడ్డి కోరారు. శనివారం తిరుపతిలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే రామకృష్ణ సూచనలతో పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. వెంకటగిరిలో కేరళ, నరసాపూర్ రైళ్లు నిలిచేలా అనుమతులు ఇప్పించాల్సిందిగా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎంపీ గురుమూర్తిని కోరినట్లు చెప్పారు.

సమావేశంలో పాల్గొన్న ఎంపీపీలు తనూజారెడ్డి, రాజశేఖర్

రసాయన ఎరువుల వాడకం వద్దు

నాయుడుపేట పట్టణం: రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకంతో ప్రజారోగ్యం దెబ్బతింటోందని ఏడీఏ నాగార్జునసాగర్ పేర్కొన్నారు. నాయుడుపేట ఐసీడీఎస్ కార్యాలయంలో శనివారం రైతు సేవా కేంద్రాల సిబ్బందికి ప్రకృతి వ్యవసాయంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం మొదలు పెట్టారు. గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పశు సంవర్ధక శాఖ సమావేశ కార్యాలయంలో శనివారం వీఏఏ, వీహెచ్‌ఏలకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ తరగతులు శనివారం నిర్వహించారు. ఏడీఏ గోపినాయక్ మాట్లాడుతూ ఏటీఎం ఏ గ్రేడ్ మోడల్‌పై వివరించారు. డీఏ రవిచంద్రప్రసాద్, ఏవోలు భవాని, రమేష్, వరప్రసాద్, రమాదేవి, తిరుమల, పూర్ణిమ, జైతున్‌బీ పాల్గొన్నారు.

ఇది తొగరాముడి.. పంట కాలువ

మండలంలోని తొగరాముడి ఎస్సీ కాలనీలో సిమెంటు రోడ్లపై మురుగు నిలిచి పంట కాలువను తలపిస్తోంది. ఇళ్లలోని వర్షపు నీరు, మురుగు రహదారిపైకి చేరి మురుగు కూపంగా మారింది. మురుగు కాలువలు నిర్మించకపోవడంతో నీరు ఇలా రోడ్డుపై నిలుస్తోంది. దీంతో రాకపోకలు సాగించడానికి స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై నీరు నిలవకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, దొరవారిసత్రం

అంగన్‌వాడీ కేంద్రం.. పశువుల ప్రాంగణం

సూళ్లూరుపేట మండలంలోని సామంతమల్లం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరింది. దీంతో గ్రామ సచివాలయం భవనంలో ఒక గదిని అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించారు. అయితే ఈ గది పిల్లలకు ఏమాత్రం సరిపోవడం లేదు. పాత భవనాన్ని స్థానికులు పశువులను కట్టేయడానికి ఉపయోగిస్తున్నారు. అధికారులు భవనానికి మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం

తూపిలిపాలెం.. రోడ్డుపై తిరగలేం

వాకాడు మండలం తూపిలిపాలెం బీచ్‌కు నిత్యం పర్యాటకులు కష్టాలు పడి చేరుకుంటున్నారు. ప్రధానంగా బీచ్ ఉన్న గ్రామంలో రోడ్డు దుస్థితికి చేరింది. కనీసం గుంతలను పూడ్చి మరమ్మతులు చేపట్టలేదు. బీచ్‌కు తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో తరలి వస్తుంటారు. అధికారులు స్పందించి రోడ్డుకు కనీసం మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వాకాడు

దమ్ము చక్రాలతో రహదారుణమే

గ్రామాల్లో రహదారులపై కొంతమంది దమ్ము చక్రాల ట్రాక్టర్లతో రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో రహదారులు ఛిద్రమవుతున్నాయి. ఆబాక గ్రామంలో వరినాట్ల నేపథ్యంలో దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు రోడ్ల పైకి తీసుకొస్తున్నారు. అధికారులు వీటి రాకపోకలపై నిఘా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వీటి మూలంగా రోడ్లపై గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బంది మారుతోంది. – న్యూస్‌టుడే, సూళ్లూరుపేట

విద్యార్థినుల ప్రతిభ

గూడూరు పట్టణం: పట్టణంలోని ఎస్‌కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు మునిలక్ష్మీ, శ్రావణిలు షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సింహాద్రి తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం అలవాటు చేయాలి

ప్రకృతి వ్యవసాయ సాగును పరిశీలిస్తున్న ఏడీఏ నాగార్జున సాగర్

నాయుడుపేట: రైతులకు ప్రకృతి వ్యవసాయ సాగు విధానాలు అలవాటు చేయాలని వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ ఏడీఏ ఎం.నాగార్జున్ సాగర్ గ్రామ వ్యవసాయ సహాయకులకు సూచించారు. శనివారం నాయుడుపేట ఐసీడీఎస్ కార్యాలయ భవనంలో గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకులకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరుగుతున్న ప్రకృతి వ్యవసాయ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా యాంకర్ రవి చంద్రప్రసాద్, మండల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు రెండో పట్టణం రైల్వేస్టేషన్ దక్షిణం వైపు కాలి నడక వంతెన సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి(48) మృతి చెందినట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ శ్రీనివాస్ వివరాల మేరకు మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదు. మృతదేహాన్ని మరణానంతర పరీక్షల నిమిత్తం ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తెదేపా నేతలకు ఎమ్మెల్యే పరామర్శ

కోట, న్యూస్‌టుడే: వాకాడు మండల తెదేపా నేత సన్నారెడ్డి విజయశేఖర్ రెడ్డి సోదరి వాణెమ్మ మూడు రోజుల కిందట మృతి చెందారు. శనివారం విద్యానగర్‌లోని వారి నివాసానికి ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పలువురి సంతాపం

తడ, న్యూస్‌టుడే: సీనియర్ పాత్రికేయులు పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి మృతికి పలువురు ప్రముఖులు శనివారం సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం రాత్రి తీవ్ర అస్వస్థతకు గురై ఆయన ప్రాణాలు కోల్పోయారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, బెస్త అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ బొమ్మన శ్రీధర్‌తోపాటు పలువురు ఆయన పార్థివదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

రుణం పొంది.. ఉపాధికి బాటవేసి

✦ పొదుపు మంత్రంతో దూసుకెళ్తున్న మహిళలు

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పొదుపు మహిళలు స్వయం ఉపాధితో ముందుకు సాగుతున్నారు. స్వశక్తితో ఎదుగుతూ ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. పొదుపులో సంఘాల్లో చేరి తీసుకున్న రుణంతో స్వయం ఉపాధి పొందడానికి వ్యాపారంలో పెట్టుబడిగా పెట్టారు. రుణాలను సక్రమంగా చెల్లిస్తూ విజయబాటలో నడుస్తున్నారు. కుటుంబ పోషణలో చేదోడువాదోడుగా ఉంటూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

కర్పూరం తయారు చేస్తూ

సూళ్లూరుపేట పట్టణ పరిధిలోని మన్నారుపోలూరులో ఓ స్వయం సహాయక బృందం నుంచి రూ.2 లక్షలు రుణం తీసుకొని కర్పూరం తయారు చేసే యంత్రాన్ని కొనుగోలు చేశారు. కావలసిన ముడిపదార్థాలు తెచ్చుకొని కర్పూరం తయారు చేసి దుకాణాలకు వేస్తూ నెలకు రూ.20 వేలు వరకు సంపాదిస్తున్నారు. – పార్వతి

మగ్గం వర్క్‌పై పెట్టుబడి

పట్టణ పరిధిలోని స్వతంత్రపురానికి చెందిన పి.విమల పొదుపు సంఘంలో ఉంటూ రుణాలు పొందారు. వచ్చిన రుణాన్ని మగ్గం వర్క్‌పై పెట్టుబడిగా పెట్టారు. స్వయం ఉపాధి పొందుతూ మరో 5 మందికి పని కల్పిస్తున్నారు. నెలకు రూ.20 వేలు సంపాదిస్తున్నారు. – విమల

భర్తకు చేదోడుగా

వట్రపాళేనికి చెందిన మీనాక్షి పొదుపు సంఘం నుంచి రూ.4 లక్షల వరకు రుణం తీసుకున్నారు. పుస్తకాల దుకాణం పెట్టుకొని నెలకు రూ.20 వేలు వరకు ఆదాయం పొందుతున్నారు. సెంట్రింగ్ పని చేస్తున్న భర్తకు చెదోడుగా నిలుస్తున్నారు. కుటుంబపోషణలో తన వంతు సహకారం అందిస్తున్నారు. – మీనాక్షి

మరొకరికి పని కల్పిస్తూ

పట్టణంలోని బాపుజీ కాలనీకి చెందిన మల్లీశ్వరి పొదుపు సంఘం నుంచి రూ.2 లక్షలు రుణం పొందారు. దుకాణాన్ని అద్దెకు తీసుకొని టైలరింగ్ మొదలుపెట్టారు. స్వయం ఉపాధి పొందుతూ మరొకరికి పని కల్పిస్తున్నారు. నెలకు రూ.15 వేలు సంపాదిస్తున్నారు. – మల్లీశ్వరి

కార్మిక చట్టాలు ఉపసంహరించుకోవాలి

నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నాయకులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను అమల్లోకి తీసుకురావడం అన్యాయమని, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ నాయకుడు బీవీ రమణయ్య తెలిపారు. పట్టణంలోని గడియార స్తంభం కూడలి వద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ కార్మికులు ఎన్నో ఏళ్లు పోరాడి సాధించుకున్న చట్టాలను కార్పొరేట్ ప్రయోజనాల కోసం ప్రభుత్వాలు తాకట్టు పెట్టడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. మణి, జోగి శివకుమార్, ప్రసాద్, వెంకట్రావు, రామయ్య పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

వెంకటగిరి: ఏర్పేడు - పెంచలకోన జాతీయ రహదారి మార్గంలో శనివారం సెంట్రల్ లైటింగ్ స్తంభం పడిపోయింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పోటుపాలెం కూడలి వద్ద ఓ వ్యక్తి మద్యం మత్తులో పక్కనే కల్వర్ట్‌పై నుంచి కాలువలో పడిపోయిన ఘటన శనివారం చోటు చేసుకుంది. అక్కడ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ నరేంద్ర స్థానికుల సహాయంతో ఆ వ్యక్తిని బయటకు తీసి రక్షించారు.

(c) eenadu

ఆంధ్ర కింగ్ తాలూకా.. హుషారుగా వేడుక

'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్ర బృందం శనివారం రాత్రి బీచ్ రోడ్‌లో ప్రచార కార్యక్రమం నిర్వహించింది. **హీరో రామ్, ప్రముఖ నటుడు ఉపేంద్ర** వేదికపై డ్యాన్స్‌తో సందడి చేశారు. హీరోయిన్ **భాగ్యశ్రీబోర్సే** ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిత్రంలోని పాటలను హీరో రామ్, గాయకులు పాడి అలరించారు. -న్యూస్‌టుడే, పెదవాల్తేరు

సరదా మిగిల్చిన విషాదం

సముద్రంలో ఇద్దరు విద్యార్థుల గల్లంతు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: సరదాగా బీచ్‌కు వచ్చిన ఇద్దరు విద్యార్థులు సముద్రంలో మునిగి గల్లంతయ్యారు. బుల్లయ్య కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న ఎనిమిది మంది విద్యార్థులు శనివారం సాయంత్రం ఫుడ్‌పార్కు లైట్‌హౌస్ వద్ద తీరానికి చేరుకున్నారు. ఇందులో నలుగురు స్నానానికి దిగారు. వారిలో నరేంద్రపు ఆదిత్య (20), మానేపల్లి తేజేష్ (20)లను రాకాసి అలలు సముద్రం లోపలికి లాక్కెళ్లిపోయాయి. మరో ఇద్దరు విద్యార్థులు బయటపడ్డారు. సమాచారం అందుకున్న మూడో పట్టణ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. సీఐ పైడయ్య మాట్లాడుతూ 8మంది విద్యార్థులు పర్యటనకు వచ్చారని, అందులో నలుగురు విద్యార్థులు ఉన్నారని తెలిపారు. గల్లంతయిన ఇద్దరు విద్యార్థుల కోసం గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. రాత్రయినా ఇద్దరి ఆచూకీ తెలియకపోవడంతో వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తేజేస్‌ది పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు. ఆదిత్యది రాజమహేంద్రవరం.

తేజేష్, ఆదిత్య (పాతచిత్రాలు)

నైపుణ్యాలు నేర్పిస్తాం.. ఉపాధి కల్పిస్తాం..!

★ మహిళలకు అండగా ఎన్టీఆర్ నైపుణ్యాభివృద్ధి కేంద్రం ★ వృత్తివిద్యా కోర్సుల్లో శిక్షణ

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు స్వయం ఉపాధి కోర్సుల్లో శిక్షణ ఇచ్చి వారి కాళ్లపై వారు నిలబడేలా చేస్తోంది ఆరిలోవలోని ఎన్టీఆర్ నైపుణ్యాభివృద్ధి సాధికారత కేంద్రం (మహిళా ప్రాంగణం). 10వ తరగతి వరకు చదివి, పై చదువులకు వెళ్లలేని బాలికలకు నర్సింగ్ కోర్సు(జీడీఏ)లో శిక్షణ ఇస్తోంది. అదే విధంగా మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్, రిటైల్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ (మగ్గం వర్క్), డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు.

నర్సింగ్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

★ బ్యూటీషియన్, టైలరింగ్ కోర్సులు చేసినవారు బ్యాంకులు, ఇతర సంస్థల నుంచి ఆర్థిక సహాయం పొందుతూ కేంద్రాలు స్థాపించుకుని స్వయం ఉపాధి పొందుతున్నారు.



శిక్షణ కాలంలో ఉచిత వసతి: నర్సింగ్ కోర్సుల్లో మూడు నెలలపాటు శిక్షణ ఇస్తారు. 15 రోజులపాటు హెల్త్‌సిటీలోని వివిధ కార్పొరేట్ ఆసుపత్రులు, విమ్స్ ఆసుపత్రిలో ప్రాక్టికల్స్ శిక్షణ ఇప్పిస్తారు. ఈ కాలంలో ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తారు. కోర్సు పూర్తి చేసిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి సంస్థ నుంచి ధ్రువపత్రం అందజేస్తారు. అదే విధంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తారు.

తమ్ముడిని చదివిస్తున్నా..: తండ్రి రోజు కూలి. తల్లి గృహిణి. 10వ తరగతి వరకు చదివా. పై చదువులకు వెళ్లేందుకు ఆర్థిక పరిస్థితి సహకరించలేదు. మహిళా ప్రాంగణంలో నర్సింగ్ కోర్సు గురించి స్నేహితురాలి ద్వారా తెలుసుకున్నా. 2024లో చేరి కోర్సు పూర్తి చేశా. ఓ ఆసుపత్రిలో ఉద్యోగం వచ్చింది. నెలకు రూ.21 వేల జీతం ఇస్తున్నారు. కుటుంబం ఆర్థిక పరిస్థితి మెరుగుపడింది. తమ్ముడిని చదివిస్తున్నా.
– మెరుగు జనని, మంగమారిపేట

90శాతం మందికి ఉపాధి అవకాశాలు: మహిళా ప్రాంగణంలో నర్సింగ్, బ్యూటీషియన్, కుట్టులో శిక్షణ తీసుకుంటున్న బాలికలు, మహిళల్లో 90శాతం ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుతం బ్యూటీషియన్ కోర్సుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. ఆసక్తి ఉన్నవారు 62812 61415 ఫోన్ నెంబరులో సంప్రదించాలి.
– పి.విమల, మేనేజర్, మహిళా ప్రాంగణం

మంచు సోయగం.. మది ఉల్లాసం!

జి.మాడుగుల మండలంలోని బీరం పంచాయతీ సంగం గిరిలో మంచు అందాలు అలరించాయి. శనివారం ఉదయం తొమ్మిది గంటలైనా దట్టంగా మంచు పరుచుకుని ఉంది. కొండల్లో 'హిమ' సోయగాలు ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకున్నాయి. -న్యూస్‌టుడే, జి.మాడుగుల

WANTED CIVIL ENGINEERS
B Tech/DCE Having Knowledge in execution of Major Building Projects, CC Roads, Drains etc with minimum 5 years experience having knowledge in handling the project individually and knowledge in taking levels to work at Jangareddygudem, Eluru District, A.P.
RVR INFRA DEVELOPERS
2-1-59, 4th floor, Rayanam's Complex, Opp Subhadra Arcade Complex, Bhanugudi Junction, KAKINADA.
E mail : rvrinfradevelopers@yahoo.com

దంతెవాడ వరకే కిరండూల్ రైళ్లు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ఈనెల 23 నుంచి 28 వరకు విశాఖ-కిరండూల్ (58501), 24 నుంచి 29 వరకు కిరండూల్- విశాఖ (58502) రైళ్లు దంతెవాడ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు తెలిపారు.

MANAGEMENT SEATS AVAILABLE
LLB 3years | BA . LLB 5years | LLM 2 years
D.Pharma B.Pharma M.Pharma
Cont : 8332978328, 9154087107

TEACHER REQUIREMENT
❖FRENCH TEACHER
❖PRE PRIMARY TEACHERS
❖PRIMARY SCIENCE TEACHER
INTERVIEWS ON 24th & 25th (MONDAY, TUESDAY) NOV. 2025
INTERNATIONAL DELHI PUBLIC SCHOOL NURSERY to 7th CLASS
D.No 39-19-7, Lalitha Nilayam, 60ft Road, Near Sree Kanaka DurgaFunctionHall, 48A Bus Stand, Madhavadhara, Vizag 530007
9581515159, 8142121219

WANTED
HR MANAGER
FERTILITY COUSELLOR
for a fertility centre
London IVF Centre Visakhapatnam
90003 05012

సాహస క్రీడలు.. జల విన్యాసాలు!

విశాఖలో ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్న సంస్థలు

పారాగ్లైడింగ్, క్రూజ్ పర్యాటకానికి పెద్దపీట

ఈనాడు, విశాఖపట్నం: వారాంతాల్లో విశాఖ తీరం సందర్శకులతో కిటకిటలాడుతుంది. దేశ నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి కుటుంబాలతో తరలివస్తారు. బీచ్‌లకు పరిమితమవుతున్న సందర్శకులకు కొత్త జోష్ అందించేందుకు, విభిన్న తరహా పర్యాటకాన్ని పరిచయం చేసేందుకు పలు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. దీంతో నగరంలో జల విన్యాసాలు, సాహస క్రీడల సందడి మరింత ఊపందుకోనుంది.

అదిగో విలాస నౌక: కార్డేలియా విలాస నౌక డిసెంబరులో నగరానికి రానుంది. రెండు, మూడు రోజుల పాటు విశాఖ క్రూజ్ టెర్మినల్‌లో దాన్ని నిలపనున్నారు. విశాఖ-చెన్నై-అండమాన్ మధ్య తిరిగేలా రెగ్యులర్ ప్యాకేజీలకు ప్రణాళిక చేస్తున్నారు. ఇది అమల్లోకి వస్తే తరచూ రాకపోకలు సాగిస్తుంది.

★ విశాఖ తీరం జల క్రీడలకు అనుకూలంగా ఉండడంతో సర్ఫింగ్, కయాకింగ్, స్కూబా డైవింగ్ విన్యాసాలకు ఎక్కువమంది ఆసక్తి చూపుతున్నారు. వారాంతాల్లో ఆన్‌లైన్ వెబ్‌సైట్లలో విరివిగా శోధిస్తున్నారు. భీమిలి, రుషికొండ, సాగర్‌నగర్ వద్ద మరిన్ని ఏర్పాటు చేయనున్నారు.

గోకార్టింగ్

హెలీ టూరిజం: గతంలో ఓ సంస్థతో కలిసి వీఎంఆర్‌డీఏ హెలీ టూరిజం నిర్వహించేది. అప్పట్లో టికెట్ ధర రూ.2,500తో నగరం చుట్టూ తిప్పేవారు. అరకులోనూ పర్యటించేలా ఆలోచన చేశారు. విశాఖ ఉత్సవ్‌లో కొనసాగించినా... తర్వాత నిలిపేశారు. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో దీనిపై మళ్లీ కదలిక వచ్చింది. విహంగ్ అడ్వెంచర్స్ సంస్థ హెలీ టూరిజానికి ఆసక్తి చూపుతున్నట్లు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. దీంతో ఈ డిసెంబరు, జనవరిలో జరిగే విశాఖ, అరకు ఉత్సవాల్లో విహంగ పర్యటనలకు అవకాశం ఉంది.

అడ్వెంచర్ థ్రిల్ సిటీ: 'విశాఖ నగరం సాహస క్రీడలకు ఎంతో అనుకూలం. కొత్తగా ఏ విన్యాసం ఏర్పాటు చేసినా స్పందన వస్తుంది. ఇప్పటికే అక్కయ్యపాలెం వద్ద అడ్వెంచర్ థ్రిల్ సిటీ నడుస్తోంది. విజయవాడలోని భవానీ ఐలాండ్‌లో పీపీపీ విధానంలో మరో థ్రిల్ సిటీ నిర్మిస్తున్నాం. ఇందుకు ప్రభుత్వం స్థలం కేటాయించింది. విశాఖలో వాటర్‌స్పోర్ట్స్, ప్రొఫెషనల్ గోకార్టింగ్ ఎరీనా ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక చేస్తున్నాం' అని విశ్వనాథ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్స్ డైరెక్టర్ **రాహుల్** పేర్కొన్నారు.

★ గోల్ఫ్‌కోర్సులు, స్నోపార్కులు, గోకార్టింగ్, మ్యూజియాలు, వాటర్‌పార్కులు, థీమ్ బేస్డ్ పార్కులు వంటివి రానున్నాయి. అలాగే హైథ్రిల్ రైడ్స్, జిప్‌లైన్, జెయింట్ స్వింగులు వస్తున్నాయి.

అరకులో పర్యాటక సందడి

గిరిజన మ్యూజియం వద్ద సందర్శకులు

అరకులోయ, న్యూస్‌టుడే: ఆంధ్రాఊటీ అరకులోయ శనివారం సందర్శకులతో కళకళలాడింది. పర్యాటక సీజన్ కావడంతో మంచు తెరల నడుమ అరకులోయ సోయగాలను ఆస్వాదించేందుకు పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తున్నారు. పొగమంచు అందాల నడుమ ఫొటోలు దిగుతూ అమితానందాన్ని పొందుతున్నారు. గిరిజన మ్యూజియం, కాఫీ తోటలు, ఉడెన్ బ్రిడ్జి, వ్యూపాయింట్, మాడగడ సన్‌రైజ్ పాయింట్ తదితరాలు కిటకిటలాడాయి.

వాహన సూపర్‌వైజర్ / మెకానిక్ / డి.సి. ఎలక్ట్రీషియన్ కావలెను
1. ట్రైలర్ సూపర్ వైజర్
కనీసం 2 సంవత్సరాల అనుభవం గల ట్రైలర్ వాహన సూపర్‌వైజర్ కావలెను.
అర్హత: ఇంటర్ మరియు ఆపైన
2. లారీ మెకానిక్స్ (ట్రైలర్స్)
కనీసం 2 సంవత్సరాల అనుభవం గల ట్రైలర్ మెకానిక్ కావలెను.
3. డి.సి. ఎలక్ట్రీషియన్ (BS-III) & BS (IV)
వయస్సు: 40 సంవత్సరాల లోపు
ఇంటర్వ్యూ తేది. 24 నవంబర్ 2025 (సోమవారం) (10 am - 5 pm)
శ్రావణ్ షిప్పింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
CFS-1, బ్లాక్-సి, IDA, చినములగాడ, విశాఖపట్నం. 530012
మొబైల్: 6281986433

SAMATA COLLEGE
Affiliated to Andhra University & Approved by AICTE, New Delhi
An ISO 9001:2015 Certified Institution | NAAC Accrediting Grade B ++
alwar das group
AN INSTITUTION OF READ
UNDER - GRADUATE B.Sc. HONOURS | B.Com. HONOURS | BBA HONOURS | BCA HONOURS
Maths | Statistics | AI | Physics | Computer Science | Data Science | Chemistry | Food Science & Nutrition
POST-GRADUATE M.Sc. Computer Science (With / Without APPGCET)
FEW SEATS AVAILABLE Under Management Quota / Spot Admission
Last Date for Admission 24.11.2025
Ph: 99891 23178, 93923 70507
Email: samatacollege@gmail.com
Website: www.samatacolleg.co.in

సత్యసాయి బాటలో... సత్యసాయి బాబా చూపిన మార్గంలో పయనిస్తూ ఎందరికో తమ సేవతో భక్తులు అండగా నిలుస్తున్నారు. ఆదివారం సత్యసాయి బాబా శతజయంతి నేపథ్యంలో ఉక్కునగరం సెక్టార్-2లోని సత్యసాయి ఆధ్యాత్మిక సేవా కేంద్రాన్ని విద్యుద్దీపాలతో కనుల పండువగా అలంకరించారు. –న్యూస్‌టుడే, ఉక్కునగరం

జలం... మా బలం రాష్ట్రస్థాయి వింటర్ సబ్‌జూనియర్, జూనియర్ ఆక్వాటిక్ ఈత పోటీలు శనివారం బీచ్‌రోడ్డులో ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు వివిధ విభాగాల్లో రాణించిన పలువురు ప్రశంసలు పొందారు. –న్యూస్‌టుడే, విశాఖ క్రీడలు

MG Great Deals! On MG CARS
ASTOR-MT | AUTOMATIC
HECTOR DIESEL MT |
PETROL AUTOMATIC
ZS EV ELECTRIC
MG VIZAG
R.K. BEACH
7702384455
7702384444

జ్ఞాపకం... కోవెలగా!

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక 74వ వార్డు దల్లివానిపాలెం ఉక్కు నిర్వాసితకాలనీకి చెందిన ఉక్కు ఉద్యోగి పాల వెంకటేశ్వర్లు దంపతులకు ముగ్గురు సంతానం. పెద్దవాడైన అప్పలరెడ్డికి బాల్యం నుంచే ఆర్మీలో చేరాలనే కాంక్ష ఉండేది. తన లక్ష్యాన్ని 18వ ఏటనే చేరుకున్నాడు. మధ్యప్రదేశ్, పంజాబ్, అసోంలో పనిచేశాడు. ఆ తర్వాత జమ్మూలోని లద్దాఖ్‌లో విధుల్లో ఉండగా.. అక్కడ తీవ్ర చలికి అస్వస్థతకుగురై 34వ ఏట మృతిచెందాడు. అప్పటికే అప్పలరెడ్డికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తమ ఆశల దీపం ఆరిపోవడం తట్టుకోలేని ఆ కుటుంబ సభ్యులు తమ ఇంటి ఆవరణలోనే అమరవీరుడికి గుడికట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఏటా జులై 24న జయంతి, ఏప్రిల్ 28న వర్ధంతినాడు ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అతని విగ్రహం వద్ద తల్లిదండ్రులు, సోదరులు, భార్య, పిల్లలు నిత్యారాధన, సంస్మరణ చేస్తుంటారు.

దల్లివానిపాలెంలో అమర జవాను పాల అప్పలరెడ్డి విగ్రహం

'ఐడీపీ' ఉందా... 160 దేశాల్లో రయ్‌రయ్!!

మాధవధార, న్యూస్‌టుడే: విశాఖ నగరం నుంచి ఉన్నత విద్య కోసం అధిక సంఖ్యలో విదేశాలకు వెళ్తుంటారు. వీరిలో చాలా మంది ఆయా దేశాలకు వెళ్లే ముందే కచ్చితంగా మన దేశానికి సంబంధించి అంతర్జాతీయ డ్రైవింగ్ పర్మిట్ (ఐడీపీ)ను పొందుతున్నారు. యుఎస్ఏ, కెనడా, యూకే, ఆస్ట్రేలియాలతో పాటు ఉద్యోగ, ఉపాధి కోసం మరికొన్ని దేశాలకు వెళ్లే ఎక్కువ మంది ఈ ఏడాది ఐడీపీలు పొందారని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది దాదాపు 600 మందికి ఐడీపీ జారీ చేసినట్లు జిల్లా అధికారులు తెలియజేశారు.

పొందాలంటే..

★ లైట్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలి.

★ పరివాహన్.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో రుసుం చెల్లించి, స్లాట్ బుక్ చేసుకోవచ్చు.

★ ఏడాది కాలానికి లైసెన్సు జారీ చేస్తారు. ఆ తర్వాత కూడా అక్కడ ఉంటే ఆ దేశ లైసెన్సు పొందాల్సి ఉంటుంది. ఈలోగా తిరిగి మన దేశానికి వస్తే రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది.

★ పాస్‌పోర్టు, వీసా, విద్య, ఉపాధి కోసం ఏ దేశం వెళ్తున్నారో ఆ దేశం జారీ చేసిన ధ్రువీకరణ పత్రం ఉండాలి.

గుర్తింపుతో పాటు.. డ్రైవింగ్‌కు అవకాశం: విద్యార్థులకు ఇతర దేశాల్లో మన ఐడీపీ గుర్తింపు కార్డుగా ఉపయోగపడుతోంది. విదేశాలకు వెళ్లేవారికి ఆయా ప్రాంతాల్లో మొదట్లో ఎటువంటి గుర్తింపు ఉండదు. దీంతో ఐడీపీని ఎక్కువగా వినియోగించుకుంటున్నారు. దీనిద్వారా ఏడాది పాటు విదేశాల్లో డ్రైవింగ్ చేసేందుకు అనుమతి ఉంటుంది. ద్విచక్ర వాహనం నుంచి అన్ని రకాల వాహనాలకు దీనిని వినియోగించుకోవచ్చు. ఏడాది తర్వాత ఆ దేశంలో డ్రైవింగ్ లైసెన్సులు పొందాల్సి ఉంటుంది. సాధారణంగా ఆయా దేశాల్లో లైసెన్సులు పొందాలంటే ఆరు రకాల పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. ఐడీపీ ఉంటే మూడు రకాల పరీక్షలతో లైసెన్సు పొందొచ్చు. 160 దేశాల్లో ఐడీపీ అన్ని విధాలుగా ఉపయోగపడుతుంది.

'కోడ్'.. తోడుగా!

గిగ్ వర్కర్లకు భద్రత

జిల్లాలో లక్ష మందికిపైగా ప్రయోజనం

ఈనాడు, విశాఖపట్నం: కార్మికులందరికీ సామాజిక భద్రత కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు కొత్త కార్మిక కోడ్‌లపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్లతో సహా మిగిలిన కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ ఇతర బీమా సౌకర్యాలు అమల్లోకి రానున్నాయి. నూతన కోడ్‌ల వద్ద లక్ష మందికిపైగా ప్రయోజనం పొందనున్నారు.

జిల్లాలో పెద్ద పరిశ్రమలు:	చిన్న, మధ్య తరహా పరిశ్రమలు:
51	20,516
పనిచేసే ఉద్యోగులు: 51,900	అందులో పనిచేసేవారు: 1,50,600
గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్లు:	లక్ష పైనే

నగర పరిధిలో: జిల్లాలో ఐటీ, బహుళజాతి సంస్థలు, ప్రైవేటు కంపెనీల్లో కింది స్థాయిల్లో పనిచేసేవారు అధికం. లక్షల మంది రోజువారి విధుల్లో పాల్గొంటారు. నగర వాసుల అవసరాల నేపథ్యంలో ఫుడ్ డెలివరీ, హోంఫుడ్, డైలీ నీడ్స్ డెలివరీ వర్కర్ల సంఖ్య గత కొంతకాలంగా పెరుగుతోంది. గతంలో పది వేల వరకు ఉండే ప్లాట్‌ఫాం కార్మికులు ఇప్పుడు 50 వేల వరకు ఉన్నారనేది అంచనా. గిగ్ వర్కర్లతో కలిపి ఆ సంఖ్య లక్ష పైనే ఉంటుందని కార్మికశాఖ అంచనా.

★ జిల్లాలో నర్సరీల్లో పనిచేసేవారు, డిజిటల్, ఆడియో, వీడియో వర్కర్లు, డబ్బింగు ఆర్టిస్టులు ఎక్కువే. పరిశ్రమల్లో పనిచేసేవారికి తప్పనిసరిగా వార్షిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలనే తప్పనిసరి నిబంధనతో వేల మందికి ఆరోగ్య రక్షణ కలగనుంది.

సామాజిక భద్రత: కొత్త చట్టాలతో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సులభతరం చేసినట్లయింది. గిగ్, ప్లాట్‌ఫాం వర్కర్లకు సామాజిక భద్రత కలగనుంది. ఎక్కడ ఎంతమందితో పనిచేయిస్తున్నారు, వారికి ఎంత చెల్లిస్తున్నారో గతంలో తెలిసేది కాదు. ఇప్పుడంతా అధికారికంగా సాగనుంది. దీంతో కనీస వేతనాలందుతాయి. – సునీత, కార్మికశాఖ, ఉపకమిషనర్

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు కళింగ వైశ్య అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

★ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' కళింగ వైశ్య అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం- నవంబరు 23న)** ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు **9154918858, 8008001616** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

–న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం



(c) eenadu

నిండుగా చారలు.. ఒక్కటిగా బారులు..!

మూడు జీబ్రాలు బారులు తీరినట్లు కనిపిస్తున్న దృశ్యం బీచ్‌రోడ్డు పై. ఎం.సి.ఎ. సమీపంలోనిది. ఇటీవలి సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా సందర్శకులను ఆకట్టుకోవడానికి బీచ్‌రోడ్డులో వీటి బొమ్మలను ఏర్పాటు చేశారు. దూరం నుంచి చూస్తే నిజం జీబ్రాలుగా కనిపిస్తుండటంతో అటుగా వెళ్లేవారు ఆసక్తిగా తిలకిస్తున్నారు. – పెదవాల్తేరు, న్యూస్‌టుడే

'ఆంధ్ర కింగ్ తాలుకా..' అలరిస్తాడు..

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: 'ఆంధ్ర కింగ్ తాలూకా' సినిమా ప్రేక్షకులను తప్పక అలరిస్తుందని హీరో పోతినేని రామ్ అన్నారు. ఆర్కేబీచ్‌లో శనివారం సాయంత్రం చిత్ర యూనిట్ సందడి చేసింది. ఈ సందర్భంగా గ్రాండ్ మ్యూజికల్ కన్సర్ట్‌ను అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ సమాజానికి మంచి సందేశం ఇచ్చే చిత్రాలు తీయాలని సూచించారు. హీరో రామ్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు నచ్చేలా ఈ సినిమా ఉంటుందన్నారు. 27న ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతుందన్నారు. ఈ సినిమాలో తాను ఓ పాట రాశానని చెప్పారు. అనంతరం స్వయంగా పాటపాడి ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. పాటలకు సీనియర్ నటుడు ఉపేంద్ర నృత్యాలు చేసి హుషారెత్తించారు. ఆయన మాట్లాడుతూ విశాఖ ప్రేక్షకులు ఇంత అభిమానం చూపిస్తారని అనుకోలేదన్నారు. ఈ వేడుక తనకు ఎప్పటికీ గుర్తుంటుందన్నారు. హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే మాట్లాడుతూ విశాఖ నగరం అద్భుతంగా ఉందన్నారు. నిర్మాత రవిశంకర్, డైరెక్టర్ మహేష్, చిత్రయూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న నిర్మాత రవిశంకర్, నటులు ఉపేంద్ర, రామ్, భాగ్యశ్రీ బోర్సే, దర్శకుడు మహేంద్ర, హోంమంత్రి అనిత, తదితరులు

బాలికల గృహానికి మైనర్ మావోయిస్టు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : విజయవాడ నగర పరిధిలో ఇటీవల అరెస్టయిన మావోయిస్టులలో బాలిక ఉండడంతో జువైనల్ కోర్టు డిసెంబర్ 5వ తేదీ వరకు రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. ఆమెను శనివారం తెల్లవారుజామున 4.30లకు విశాఖ గ్రామీణ తహసీల్దారు కార్యాలయం పక్కన గల బాలికల గృహానికి అధికారులు తీసుకొచ్చారు. ఆమె వివరాలు నమోదు చేసుకుని ప్రవేశం కల్పించామని బాలికల గృహం పర్యవేక్షణాధికారిణి నయోమి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిబంధనలు అనుసరిస్తామని చెప్పారు.

అంబరమంటిన అయ్యప్ప శరణుఘోష..

భజనల్లో పాల్గొన్న అయ్యప్పస్వాములు

పూజల్లో పాల్గొన్న మేయరు పీలాశ్రీనివాసరావు తదితరులు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట ముత్యమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన అయ్యప్పస్వామి అంబలం పూజ అంబరాన్నంటింది. గురుస్వామి గనిశెట్టి సూరిబాబు ఆధ్వర్యంలో గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం అయ్యప్పకు పంచామృతాభిషేకాలు, అర్చనలు చేశారు. జూనియర్ జేసుదాసుగా పేరుగాంచిన కృష్ణస్వామి పాడిన అయ్యప్ప భక్తిగీతాలు అయ్యప్ప స్వాములను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. భక్తుల శరణుఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగిపోయింది. సుమారు 2వేల మంది అయ్యప్పస్వాములు హాజరయ్యారు. మేయర్ పీలా శ్రీనివాసరావు, తెదేపా పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండిబాబ్జీ, కార్పొరేటర్లు బల్ల శ్రీనివాసరావు, రాపర్తి కన్నా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కొంత సొంతానికి.. మిగిలింది అమ్మకానికి..!

■ వైకాపా విద్యార్థి నేత కొండారెడ్డి వ్యవహార శైలి...
■ బెంగళూరు నుంచి శ్రీవాత్సవ్‌తో ఎండీఎంఏ సరఫరా

ఈనాడు – అమరావతి: బెంగళూరు నుంచి తెప్పించిన డ్రగ్స్‌లో వైకాపా నేత కొండారెడ్డి కొంత సొంతానికి వాడుకుని. మిగిలింది ఇతరులకు అమ్మేవాడు. ఎక్కడా తన ప్రమేయానికి సంబంధించి ఆధారాల్లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకునేవాడు. ఆర్డర్లు, విక్రయాలకు ఇతరుల నంబర్ల ద్వారా మాట్లాడి వ్యవహారాలు చక్కబెట్టేవాడని తేలింది. డబ్బులు కూడా నేరుగా తీసుకోకుండా ఇదే పద్ధతిని అనుసరించాడు. విజయవాడలో నమోదైన ఎండీఎంఏ కేసులో కొండారెడ్డిని నిందితుడిగా చేర్చడంతో పాటు పీటీ వారెంట్‌పై విజయవాడకు తెచ్చి కోర్టులో హాజరుపరిచే సన్నాహాల్లో పోలీసులు ఉన్నారు.

★ శ్రీవాత్సవ్, స్వరూప్‌రాజ్ ఫోన్ల నుంచి.. : బెంగళూరులోని మధుసూదన్ అలియాస్ మ్యాడీ ద్వారా విశాఖకు తరచూ కొండారెడ్డి డ్రగ్స్ తెప్పించుకునే వాడు. ఇందుకు శ్రీవాత్సవ్, స్వరూప్‌రాజ్ ఫోన్లను ఉపయోగించాడు. వారి వాట్సాప్ నంబర్ల నుంచి మ్యాడీకి కాల్ చేసి మాట్లాడేవాడు. ఎండీఎంఏను పార్సిల్లో తీసుకునేవారు. కొండారెడ్డి, గీత్ చరణ్, హర్షవర్ధన్, హవీలా, స్వరూప్‌రాజ్, తదితరులు సీతమ్మధార హిల్‌వ్యూ పార్కులోని ఓ పాన్‌షాప్ వద్ద డ్రగ్స్ వాడేవారు. మిగిలింది స్వరూప్‌రాజ్, కొండారెడ్డిలు విక్రయించేవారు. విశాఖలో డ్రగ్స్ కొనేవారి డ్రాప్ పాయింట్లను స్వరూప్‌రాజ్‌కు వైకాపా నేత పంపేవాడని లోహిత్ యాదవ్.. ఇంటరాగేషన్‌లో వెల్లడించాడు. తాను కొండారెడ్డి తరపున గీత్‌చరణ్, హర్షవర్ధన్‌లకు బీచ్‌రోడ్డు, డిఫెన్స్ హిల్‌వ్యూ పార్కుల వద్ద అందజేసే వాడినని లోహిత్ ఒప్పుకొన్నాడు.

★ లోహిత్ ఫోన్‌లో కీలక సమాచారం !: ఈ కేసులో నిందితుడైన లోహిత్ యాదవ్‌ను అరెస్టు చేసే సమయంలో అతని నుంచి యాపిల్ ఫోన్‌ను పోలీసులు సీజ్ చేశారు. దాని పేస్ లాక్ తీస్తే.. మరిన్ని ఆధారాలు లభించే వీలుందని భావిస్తున్నారు. ఆ ఫోన్‌లో బెంగళూరు, విశాఖలోని పలువురితో డ్రగ్స్ లావాదేవీలు, ఫోన్ సంభాషణలు, ఛాట్‌లు ఉన్నాయి. చాలా వరకు తొలగించినట్లు విచారణలో లోహిత్ చెప్పాడు. కొండారెడ్డికి సంబంధించి కూడా కొన్ని ఆధారాలు బయటకు వచ్చే వీలుంది. ఫోన్ తెరిచేందుకు ఒకటి, రెండు రోజుల్లో పోలీసులు కోర్టు అనుమతి కోసం పిటిషన్ దాఖలు చేయనున్నారు. అనుమతి వచ్చాక ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తీసుకెళ్లి తెరవనున్నారు. తన పుట్టినరోజు వేడుక కోసం కొండారెడ్డి సూచనతో 20 గ్రాముల డ్రగ్స్‌ను లోహిత్.. బెంగళూరు నుంచి తెప్పిస్తుండగా శ్రీవాత్సవ్, హవీలాలు పట్టుబడ్డారు. అందులో కొంత తీసుకుంటానని కొండారెడ్డి లోహిత్‌కు చెప్పాడు. దీంతో ప్రేమికులు విజయవాడలో పోలీసులకు దొరికిన రోజు కొండారెడ్డిలో కంగారు పెరిగింది. కొండారెడ్డి అప్రమత్తమై లోహిత్ యాదవ్ ద్వారా శ్రీవాత్సవ్ తల్లితో మాట్లాడించినట్లు తేలింది. అదే రోజు లోహిత్, కొండారెడ్డిల మధ్య చాలా కాల్స్ ఉండడమే ఇందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం

పబ్లిక్ నోటీసు

ఆర్‌సి నం 2609/2014/ACP-II, తేది 22-11-2025

ఈ పబ్లిక్ నోటీసు ద్వారా ప్రజలందరికీ ఇందుమూలంగా తెలియజేయునదేమనగా ఈ క్రింది షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తి మహానగరపాలక సంస్థ లేఅవుట్ L.P No 24/1994 ద్వారా సంక్రమించిన ... 2006 సంవత్సరంలో మధురవాడ గ్రామం విలీనమైనప్పటి నుండి GVMC ఆధీనంలో ఉండి పబ్లిక్ ఓపెన్ స్పేస్‌గా ... ఈ స్థలం విషయంలో ... వ్యక్తులు ... సంబంధించిన ఎటువంటి లావాదేవీలు, క్రయవిక్రయాలు చేయరాదని ... తెలియజేయడమైనది.

ఆస్తి షెడ్యూల్: విశాఖపట్నం (గ్రామీణ) మండలం, మధురవాడ(పి)లోని సర్వే నెం. 281(P)లో గల 3638 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలం లేఅవుట్ L.P. నెం.24/94లో కేటాయించబడిన Public Open Space ఈ క్రింద తెలిపిన సరిహద్దులలో ఉన్నది.

తూర్పు: మిథిలాపురి లేఅవుట్లో వుడా లేఅవుట్ ఖాళీ స్థలం, పశ్చిమం: 33 అడుగుల లేఅవుట్ రోడ్డు, ఉత్తరం: 33 అడుగుల లేఅవుట్ రోడ్డు, దక్షిణం: ఎస్ఎస్ ఇగ్నేష్ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్.

ఇట్లు... **కమీషనర్,**
మహానగర పాలక సంస్థ, విశాఖపట్నం

విశాఖ డిపో నుంచి శబరిమలకు బస్సు

జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ఆర్ఎం అప్పలనాయుడు, తదితరులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఈ ఏడాది విశాఖపట్నం డిపో నుంచి శబరిమల యాత్రకు మొదటి బస్సు ప్రయాణం ప్రారంభమైంది. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఆర్ఎం మాట్లాడుతూ అయ్యప్పస్వాములు ఆరు బస్సులు బుక్ చేసుకున్నారని తెలిపారు. ధనుర్మాసంలో పంచవైష్ణవ క్షేత్రాల దర్శనానికి ప్రత్యేక బస్సులు నడుపుతామన్నారు. కార్తిక మాసంలో పంచారామాల యాత్రకు భక్తుల నుంచి స్పందన లభించిందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ మెకానిక్ ఇంజినీర్ గంగాధర్, వర్క్ మేనేజర్ అరుణకుమారి, డిపో మేనేజర్ మణిమాధురి, తదితరులు పాల్గొన్నారు.

సెట్విస్ సీఈఓ బాధ్యతల స్వీకరణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లా సెట్విస్ ముఖ్యపరిపాలన అధికారి (సీఈఓ)గా ఎం.రమ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. 2016లో గ్రూప్-1 అధికారిగా ఎంపికైన ఆమె ప్రస్తుతం విశాఖలో కార్మికశాఖ సహాయ లేబర్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ, బదిలీపై సెట్విస్‌కు వచ్చారు. ఇన్నాళ్లు సెట్విస్ సీఈఓగా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీ కవిత ఇన్‌ఛార్జి బాధ్యతలు నిర్వహించారు.

డిప్లొమో కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం జర్నలిజం విభాగంలో సాయంకాలం నిర్వహిస్తున్న డిప్లొమో కోర్సులలో ప్రవేశానికి ఈనెల 24వ తేదీ వరకు గడువు ఉందని విభాగాధిపతి ఆచార్య ప్రేమానందం ఒక ప్రకటనలో తెలిపారు. 25వ తేదీ పెదవాల్తేరులోని ఏయూ అడ్మిషన్ కార్యాలయంలో ప్రవేశాలు నిర్వహిస్తామన్నారు. ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్, సాఫ్ట్ స్కిల్స్, ఫొటోగ్రఫీ కోర్సులు ఉన్నాయని పేర్కొన్నారు.

మహాసభల గోడ పత్రికల విడుదల

కొత్తూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిత్యం వివిధ రూపాల్లో కృషి చేస్తున్న భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) 25వ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 12 నుంచి మూడు రోజులు తిరుపతిలో జరుగుతాయని ఆ సంఘ జిల్లా కార్యదర్శి విజయ్, ఉపాధ్యక్షుడు గౌతమ్ అన్నారు. అనకాపల్లి కళాశాలల్లో శనివారం సభల పోస్టర్లను ఆవిష్కరించి, ఆహ్వాన కరపత్రాలను పంపిణీ చేశారు. అనకాపల్లి జిల్లా నుంచి డిసెంబర్ 11 న ఛలో తిరుపతి కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు.

'క్యాంటీన్ నిర్మాణం నిలిపేయాలి'

జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : తొట్లకొండ బౌద్ధక్షేత్రంపై వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న క్యాంటీన్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని బుద్ధిస్ట్ మాన్యుమెంట్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శనివారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకటరమణ మాట్లాడుతూ... కొండపై బౌద్ధ ధర్మ విశేషాల ప్రచారం కోసం రూ.2.5 కోట్ల వ్యయంతో ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశారని, అక్కడే క్యాంటీన్ ఏర్పాటు చేయడం సరైంది కాదన్నారు. ఇక్కడి భూముల పరిరక్షణపై హైకోర్టులో కేసులు విచారణ దశలో ఉన్నా, అధికారులు నిర్మాణాలు చేపట్టడం దారుణమన్నారు. ఆందోళనలో ప్రజాసంఘాల ప్రతినిధులు శివప్రసాద్, ధర్మారావు, నూకరాజు, వెంకటరావు, అప్పారావు, ఈశ్వరమ్మ, వాసు తదితరులు పాల్గొన్నారు.

రుణాల మంజూరుపై అవగాహన

కార్పొరేషన్, న్యూస్‌టుడే : సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎంఎస్‌ఎంఈలకు అందించే రుణ సదుపాయాలపై శనివారం వైజాగపట్నం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రుణ రాయితీలు, అర్హత ప్రమాణాలు, ప్రయోజనాలపై వివరించారు. ఉత్తరాంధ్ర, తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పార్వతీపురం జిల్లాల పరిధిలోని వినియోగదారులకు రూ.56 కోట్ల రుణాలు మంజూరు చేశారు. కార్యక్రమంలో నిర్వాహక ప్రతినిధులు సుబ్రహ్మణ్యం, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న నిర్వాహకులు, వినియోగదారులు

అమెరికా వర్సిటీతో గాయత్రి కళాశాల ఎంవోయూ

ఒప్పంద పత్రాలను చూపుతున్న బౌలింగ్ గ్రీన్ స్టేట్ వర్సిటీ అధ్యక్షుడు రోడ్నీ రోజర్స్, గాయత్రి కళాశాల ఉపాధ్యక్షుడు డి.దక్షిణమూర్తి, పి.సోమరాజు

కొమ్మాది, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులతో పాటు అధ్యాపకులు మరింత నైపుణ్యం సాధించేందుకు మధురవాడలోని గాయత్రి విద్యా పరిషత్ ఇంజినీరింగ్ కళాశాల అమెరికాలోని బౌలింగ్ గ్రీన్ స్టేట్ విశ్వవిద్యాలయంతో శనివారం అవగాహన ఒప్పందం(ఎంవోయూ) చేసుకుంది. ఈ సందర్భంగా గాయత్రి కళాశాల ఉపాధ్యక్షుడు డి.దక్షిణమూర్తి, కార్యదర్శి పి.సోమరాజు మాట్లాడుతూ అంతర్జాతీయ విద్య-పరిశోధన, కృత్రిమ మేధ(ఏఐ), ప్రయోగాత్మక పరిజ్ఞానం, పరిశోధన సహకారం, శిక్షణ, ఇంటర్న్‌షిప్, నైపుణ్యాభివృద్ధి కార్యశాలలు, విద్యార్థులు, అధ్యాపకులకు నైపుణ్యాలను వృద్ధి చేయడం వంటి కార్యక్రమాల కోసం అమెరికా వర్సిటీతో ఒప్పందం చేసుకున్నామన్నారు. బౌలింగ్ గ్రీన్ స్టేట్ వర్సిటీ అధ్యక్షుడు రోడ్నీ రోజర్స్ మాట్లాడుతూ మా భాగస్వామ్యం కేవలం విద్యా మార్పిడికే పరిమితం కాదని, రాబోయే టెక్నాలజీలో ప్రపంచానికి భారత-అమెరికా విద్యార్థులను సిద్ధం చేసే సమగ్ర అకడమిక్ మిషన్ అన్నారు. అనంతరం కళాశాలలోని రోబోటిక్స్ ల్యాబ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో అడ్వకేట్ సాంద్రా ఎర్లే, రామ్ వీరపనేని, వేల్‌ముఖ్తార్, వి.ఎస్.ఆర్.కె.ప్రసాద్, పి.రాజాగణపతి, డి.వి.ఎస్.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం మేరకు గిరిజన ఉత్పత్తుల విక్రయాలు

సమీక్షలో మాట్లాడుతున్న జీసీసీ ఎండీ కల్పనా కుమారి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: గిరిజన సహకార సంస్థ ఉత్పత్తులకు సంబంధించి 2025-26 వార్షిక ఏడాదికి రూ.62 లక్షల విక్రయాలు లక్ష్యంగా పెట్టుకోగా నవంబరు వరకు రూ.42 లక్షలు సాధించినట్లు జీసీసీ ఎండీ కల్పనాకుమారి తెలిపారు. త్వరలో లక్ష్యాన్ని అధిగమిస్తామన్నారు. బీచ్‌రోడ్డులోని జీసీసీ ప్రధాన కార్యాలయంలో శనివారం అరకు కాఫీ, గిరిజన ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలపై ఆమె అధికారులతో సమీక్షించారు. 2025-26 వార్షిక సంవత్సరానికి 1175 టన్నుల కాఫీని కొనుగోలు చేయాలని నిర్ణయించామన్నారు. అరబికా పార్చ్‌మెంట్ కిలో రూ.450, అరబికా చెర్రీలకు రూ.270 ధర నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

జోనల్ కమిషనర్‌కు వ్యతిరేకంగా ఉద్యోగుల ఆందోళన

అనకాపల్లి, న్యూస్‌టుడే: జీవీఎంసీ జోనల్ కమిషనర్ కె.చక్రవర్తికి వ్యతిరేకంగా ఉద్యోగులు జోనల్ కార్యాలయం వద్ద శనివారం ఆందోళన చేపట్టారు. ఆయనను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తొమ్మిదో సచివాలయం వార్డు వెల్ఫేర్, డెవలప్‌మెంటు కార్యదర్శికి సెలవు మంజూరు చేయలేదని, విపరీతమైన పని ఒత్తిడి, అమర్యాదగా మాట్లాడటంతో ఆయన మానసిక ఒత్తిడికి గురై ఈనెల 20న చనిపోయారన్నారు. సాంకేతిక, సామాజిక కారణాల వల్ల పనులు అవకపోయినా దుర్భాషలాడుతున్నారని ఆరోపించారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం

దేముడు (పాతచిత్రం)

గురుద్వారా, న్యూస్‌టుడే: జాతీయ రహదారి దాటే క్రమంలో ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన తాటిచెట్లపాలెం సమీపంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. దేముడు(58) పూర్ణమార్కెట్ ప్రాంతంలో చెత్త ఏరుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో తాటిచెట్లపాలెం లెప్రసీ కాలనీ వద్ద జాతీయ రహదారి దాటుతుండగా అక్కయ్యపాలెం వైపు ప్రయాణిస్తున్న 38 నెంబరు ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. తల పైనుంచి బస్సు చక్రాలు వెళ్లడంతో తలభాగం నుజ్జునుజ్జయింది. ప్రమాదం కారణంగా ట్రాఫిక్ స్తంభించిపోవడంతో ట్రాఫిక్ ఎస్సై వాణిశ్రీ అక్కడికి చేరుకుని చక్కదిద్దారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలులో భారీ చోరీ

210 గ్రాముల బంగారం ఉన్న బ్యాగు అపహరణ

కాచిగూడ, న్యూస్‌టుడే: రైలులో బంగారు ఆభరణాలున్న బ్యాగు చోరీపై కాచిగూడ రైల్వే పోలీసులు జీరో ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం... విశాఖపట్నంకు చెందిన శారదాంబ కుటుంబ సభ్యులతో కలిసి నగరంలో జరిగే నిశ్చితార్థ కార్యక్రమానికి విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలులో వస్తుంది. రైలు కాజీపేట స్టేషన్ వచ్చినప్పుడు బ్యాగు చూసుకోగా 80 గ్రాములున్న మూడు నల్లపూసల గొలుసులు, 30 గ్రాములున్న ఆరు జతల చెవి కమ్మలు, 40 గ్రాములున్న నవరత్న హారం, 60 గ్రాములున్న నెక్లెస్ ఉన్న బ్యాగు కనబడలేదు. శనివారం బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కాజీపేట రైల్వే పోలీసులకు బదిలీ చేశారు.

పసికందు హత్యపై కొనసాగుతున్న దర్యాప్తు

మాధవధార, న్యూస్‌టుడే: పసికందు శరీర భాగాలు ముక్కలుగా నరికేసి కాలువలో పడేసిన కేసులో పోలీసులు దర్యాప్తు కొనసాగుతుంది. జోన్-5 పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలతో కంచరపాలెం పోలీసులు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలపై ఆరా తీశారు. సంఘటన జరిగిన ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల పలు ప్రాంతాల్లో బాలింతల వివరాలను తెలుసుకోవాలని సూచించారు. శిశువు కాళ్లు, చేతులు ముక్కలుగా నరకడంతో మాంసం దుకాణదారులను కూడా పిలిచి విచారిస్తున్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : రైలు కిందపడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్టీల్‌ప్లాంటు స్టేషన్ పరిధిలో జరిగింది. దీనికి సంబంధించి స్టీల్‌ప్లాంట్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సీతానగరానికి చెందిన నంబారు అప్పారావు(33) శుక్రవారం ఉదయం నుంచి కనిపించడం లేదని అతని తల్లి వెతుకుతుండగా.. ఓ వ్యక్తి గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు సోషల్ మీడియాలో వచ్చింది. సహచరులు అది అప్పారావుగా గుర్తించి స్టీల్‌ప్లాంట్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. అయితే అప్పారావు మద్యం తాగుతూ.. బాధ్యతలు విస్మరించి తిరుగుతుండేవాడని పోలీసులు తెలిపారు. కేసును ఎస్ఐ పి.శంకరరావు దర్యాప్తు చేస్తున్నారు.

నంబారు అప్పారావు (పాతచిత్రం)

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	100	98
లైవ్	127	118
డ్రెస్డ్	184	206
స్కిన్‌లెస్	210	216

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking | సిండికేట్ Syndicate సిండికేట్

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ (13591), విశాఖపట్నం
మెలొడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాభాగ్, విశాఖపట్నం-530020,
ఫోన్: 8332956773, 7095199455, ఇ-మెయిల్: cb13591@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నం వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 09.12.2025న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 09.12.2025, మ॥ 01.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) | **ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 08.12.2025, సాయంత్రం 06.00 గం॥ల లోపు**

బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, బ్రాంచి మేనేజర్స్, కలెక్షన్ మేనేజర్స్, టీమ్‌లీడర్స్, టెలికాలర్స్ M/F వ॥ 25 సం॥లోపు. Qlf.: 10th to డిగ్రీ జీ॥ 15K to 45K. 9133309074

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు స్త్రీ/పురు॥ కావలెను. రిటైర్డ్ ఉద్యోగులు / హౌస్‌వైవ్స్‌కి ప్రాధాన్యత. ఫిక్స్‌డ్ శాలరీ + కమీషన్. ✆ 9462555999.

విశాఖపట్నం నందు హోటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, హౌస్‌కీపింగ్, బెల్ బాయ్స్, స్టాఫ్ కావలెను. సంప్రదించండి. ✆ 9246234599.

ఇంట్లో అన్ని పనులు చేయుటకు సీతమ్మధార దగ్గరలో ఉన్న 25 సం.లోపు పనిమనిషి కావలెను. టైమింగ్స్: ఉ.10:00- సా: 6:30. ఫోన్: 8977574803

మా కంపెనీలో పనిచేయుటకు Telecallers (F), Marketing Executives (M) Min. 1 Year.Exp. కావలెను. Ph: 9703398398.

అవుట్‌సోర్సింగ్/ కాంట్రాక్ట్ పద్ధతిలో వైజాగ్ VZM శ్రీకాకుళం జిల్లాల్లో ఉన్న సంస్థలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, కమర్షియల్ క్లర్క్స్, బుకింగ్ క్లర్క్స్. Jr./ రికార్డ్ అసిస్టెంట్స్. DFO's, స్టాఫ్ నర్స్, MNO, FNO, PO's క్లర్క్స్ ట్రైనీ ఇంజినీర్స్, అటెండర్స్. 10th, ఇంటర్, ఏదీ ITI, బి.టెక్, ఏదీ డిగ్రీ, MBA, MCA జీ: 20K to 50K Age: 18to42 ఇంటర్వ్యూ 24, 25, 26 10 to 5PM C: 7799992384, 7036613555

రామకృష్ణగ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు పేషంట్లసేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను భో+వ+మంచి జీతం ✆ 90631 72246, 82475 00792

MNC లైఫ్ ఇన్సూరెన్స్‌కు Managers కావలెను. M/F, Rtd, Bankers, CA, Doctors, M/F Agents F/P, Sly+Inc. ✆ 9391565225.

అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ సేల్ చేయుటకు డిజిటల్ మార్కెటింగ్ అనుభవం కలవారు (M/F) ఎగ్జిక్యూటివ్స్ మరియు టెలికాలర్ (F) కావలెను. మంచి జీతం. ఫోన్: 7075666399

DTP ఆపరేటర్స్ కావలెను. పేజ్‌మేకర్, ఫోటోషాప్‌లో అనుభవం కలిగి, ప్రింటింగ్ ప్రెస్‌లో. Q:డిగ్రీ, ఇంగ్లీష్ టైపింగ్ వచ్చి. 9390726345, 7799888956.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

ఆడ వంటమనిషి లాసన్స్‌బే కాలనీ గల ఇంటిలో పనిచేయుటకు కావలెను. చినవాల్తేరు, పెద్దవాల్తేరు, MVP పరిసరప్రాంతంవారు, జీ15,000/- 9603279985, 9704476856.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96769 01122.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

Wanted Computer ఆపరేటర్ టైపింగ్ తెలుగు,ఇంగ్లీషులో ప్రావీణ్యం కల్గి స్పీడుగా టైప్ చేయగల Exp. కావలెను. 9989765615, 9912208283

షర్ట్స్, జీన్స్ & T. షర్ట్స్ మార్కెటింగ్ చేయుటకు సేల్స్ బాయ్స్ కావలెను 2 వీలర్ ఉన్నవారికి ప్రాధాన్యం కలదు. జీతం + కమీషన్ ఇవ్వబడును. 7386521199.

బ్రాహ్మణ వంటవారు స్త్రీ / పురుషులు 45 సం॥ పైబడిన వారు సింహాచలం పుణ్యక్షేత్రం ప్రముఖ హోటల్‌లో పనిచేయుటకు కావలెను. ✆ 9963118899.

భీమిలి తిమ్మాపురం & MVP కాలనీ గెస్ట్ హౌస్ నందు పనిచేయుటకు రూమ్ బాయ్స్ & క్లీనింగ్ లేడీస్ కావలెను. వయస్సు 28 సం॥లు లోపు సెల్: 7036488899.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. జీతం: 10k+ఇన్సెంటివ్ కొత్తవారికి ప్రాధాన్యత. ✆ 7672016183, 7386796993

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ వైజాగ్ బ్రాంచ్‌లో 40 సం॥లు పైబడి M/F మార్కెటింగ్ చేయడానికి ఏజెంట్లు కావలెను. AGM's గా వర్క్ చేయడానికి రిటైర్డ్ పర్సన్స్ కావలెను. (MFI + ఇన్సెంటివ్స్ T&C apply) 93980 33529

ప్రముఖ కంపెనీ నందు మార్కెటింగ్ మేనేజర్స్‌గా (జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో) పనిచేయుటకు 10-15Yrs అనుభవం కలిగిన వారు కావలెను. ✆: 98491 22077.

ICICI, Axis, IDFC, Kotak, సిటీ యూనియన్, HDFC బ్యాంక్‌లో మేనేజర్, Asst. మేనేజర్, క్యాషియర్స్ కావలెను. (ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్) Q: డిగ్రీ, బి.టెక్, MBA Age: 30లోపు ✆ 8179805919.

కావలెను: వైజాగ్ రైల్వేస్టేషన్ దగ్గర ప్రముఖ లాడ్జిలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ జీ: 13 వేలు హౌస్‌కీపింగ్ & రూమ్ సర్వీస్ బాయ్స్ జీ: 10 వేలు. ✆ 9848150007

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

కళాసీలు & కౌంటర్ సేల్స్ మెన్స్ (Q: ఇంటర్/ డిగ్రీ వ: 30 సం॥లోపు) కావలెను. భువనేశ్వర్ పెయింట్స్ & హార్డ్వేర్, రామా టాకీస్, మర్రిపాలెం, వైజాగ్. 9703009555

ఆఫీస్‌బాయ్ కం॥ హెల్పర్ గత 40సం॥ నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛందసంస్థలో పనిచేయుటకు వ: 45 సం॥లోపు 10th P/F. ✆ 9676116243

ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను
కేబుల్ టీవి మరియు ఇంటర్‌నెట్ మార్కెటింగ్ చేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ మరియు MOBILE & TV లో NELEN AAP DOWNLODE చేయుటకు
భీమవరం, రాజమండ్రి, కాకినాడ, విజయవాడ, వైజాగ్ లో ఫీల్డ్ మార్కెటింగ్ చేయవలెను.
మరియు ఈ ఏరియాలో యాడ్‌రిప్రజెంటేటివ్స్ కావలెను.
Mail:jobs@bcndigitaltv.com
బి.భీమవరం కమ్యూనిటి నెట్ వర్క్
94 93 93 26 99
884 885 886 8

Walk in interview
ORA MOTORS PVT LTD
2 Wheeler BM (M) TL (M) and Sales Executives (M) Front Ofc (F) and Security Guard Location : Vizag
Qly: 10th and Above, Exp: 1yr, Age: 18 to 45.
Job Location: Vizag City, GWK, MDW Siripuram, Visakhapatnam
Ph:9281043702

MARKETING/ SALES

ప్రముఖ ఏజెన్సీ ద్వారా విశాఖపట్నం ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు స్కిల్డ్ ఎలక్ట్రానిక్స్ ఫిట్టర్స్ కావలెను. జీతం 20000 పైబడి +ESI అండ్ EPF 2 years అనుభవం ఉన్న అభ్యర్థులు సంప్రదించండి. సంప్రదించవలసిన నెంబరు: 8008004083, +91 99518 34444

FACULTY/ TEACHERS

Wanted Lecturers to teach B.com, M.Com Students on part-time basis: 9640054074. Experience compulsory.

Wanted Experienced & Trained Lady Teachers to Teach Physics & Maths for MID & High School. Candidates who have studied in English Medium Schools only. Need to appply. Olivet School, VSP. Ph: 0891-2569859, 9848498510.

Wanted Pre-Primary, Primary Teachers, Ayas, Scavengers (Contract Basis) Sri Raghavendra School, Srinagar, GWK. ✆ 7095646444.

Wanted Pre-Primary Teacher, Maths, Hindi Teachers and PRO's. Salary Negotiable. Contact: Sri Gayatri Vidyanilayam, Madhurawada Ph: 8885550429.

Wanted Teachers 1st -5th Maths,1st-10th Assistant Teachers (Female) 6th-10th Tutors (4.30-7.30 PM) Geethanjali School, Pedawaltair,Nr. Polmamba Temple. 9704115882, 8639915658

Req Receptionist. Sal. upto 15,000/-, Asst. Teachers, Eve Tutors, Mother EM School, Townkotharoad. ✆ 9063628999, 7396382603.

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

Wanted Parttime Teacher to Teach 6th- Maths, 8th to 10th- Physical Science. V.S.T. School, TIC Point, Arilova. ✆ 9701953346.

స్కూల్ టీచర్స్ & హెల్పింగ్ టీచర్స్ 20 నుండి 45 వయసున్న స్త్రీలు అర్జెంటుగా సంప్రదించండి. జీతం 15-25వేలు గాజువాక/ కూర్మన్నపాలెం. C: 8096767935.

ACCOUNTING

Wanted Accountants for CA's & Clients Direct Job ref for Sr. Accts. Training for freshers & Jr. Acct. in GST, Income Tax & TDS & Provide Job ref. placement fees from Salary after getting job. ✆ 9133036645.

మీరు డిగ్రీ చదువుకున్నారా? అకౌంటెంట్‌గా ఉద్యోగం చేయాలనుకుంటున్నారా? అయితే అకౌంటెంట్ ఉద్యోగంలో చేయవలసిన పనులను నేర్చుకోండి. ✆ 9292959527

HUMAN RESOURCES

Wanted Billing Boys, Gumasta, Male Helpers, Sales Girls (Surrounding People is preferable) Daliraju Super Market, Akkayyapalem main road, Visakhapatnam-16. Ph: 98482 98705, 99484 48459

SECRETARIAT- OFFICE STAFF

Data Entry With Office Work Required At Duvvada, Pydhibhimavaram And Parawada. Freshers Can Also Apply. Contact: 9885551250

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ (Male) కావలెను. అచ్యుతాపురం, APIIC ఇండస్ట్రియల్ ఏరియాలో పనిచేయడానికి డ్యూటీ 12 గంటలు. Ph: 9100988771.

TOURS AND TRAVELS

95 దివ్యదేశములు గంగాసాగర్ కామాఖ్య పంచద్వారకలు, కాశీ నేపాల్ ముక్తినాథ్ సంపూర్ణ యాత్ర రామేశ్వరం కర్ణాటక సాయిచరణ్ ట్రావెల్స్, ✆ 93983 36779.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

భీమిలి

16, 17 తేదీల్లో జాతీయ కార్యశాల

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డిసెంబరు 16, 17 తేదీలలో జాతీయ కార్యశాల నిర్వహించనున్నారు. సంబంధిత గోడపత్రికను ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ శనివారం విడుదల చేశారు. పర్యావరణం-అటవీ-క్లైమేట్ ఛేంజ్ మంత్రిత్వశాఖ, బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఈ కార్యశాలకు సహకారం అందిస్తున్నాయి. 'ప్రిజర్వింగ్ ద ప్లానెట్స్ గ్రీన్ హెరిటేజ్ - ద రోల్ ఆఫ్ ప్లాంట్ బయోడైవర్సిటీ కన్జర్వేషన్' అంశంపై ఈ కార్యశాల జరగనుంది. సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు, విభాగాధిపతి ఆచార్య డి.సంధ్యా దీపిక, కార్యశాల సమన్వయకర్త ఆచార్య ఎస్.బి.పడాల్, ఆచార్య పి.కె.రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కెరటాల తీవ్రత.. తీరం కోత..

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ, సాగర్‌నగర్ తదితర సందర్శనీయ బీచుల్లోని తీరం కోతకు గురయ్యాయి. వాతావరణ మార్పుల దృష్ట్యా శనివారం కెరటాల తీవ్రత సాధారణ రోజుల కంటే ఎక్కువగా ఉండటంతో సముద్రం కొంతమేర ముందుకు చొచ్చుకురావడంతో ఇసుక తిన్నెలు కోతకు గురయ్యాయి. వాహనాలు నిలుపుదల చేసే రహదారి కొంతవరకు ధ్వంసమైంది. ఈ నేపథ్యంలో వాహన చోదకుల సౌకర్యార్థం రహదారి కోతకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని పర్యాటకులు జిల్లా ప్రభుత్వ యంత్రాంగానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: ఖుషి షాపింగ్ మాల్(మిథిలాపురి వుడా కాలనీ) రోడ్డులోని 18బీ/3 నెంబరు స్తంభానికి ఉన్న విద్యుత్ దీపం వెలగక ఇబ్బందులు పడుతున్నాం. – వెంకట్రావు ✓: వీధి దీపాలకు మరమ్మతులు చేపడతాం. – సాయిరాం, విద్యుత్ ఏఈ

?: సాగర్‌నగర్ ప్రాంతాల్లో పలుచోట్ల స్పీడ్ బ్రేకర్స్‌పై స్టిక్కర్స్ లేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. – సాగర్‌నగర్ వాసులు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – ఆరిలోవ ట్రాఫిక్ పోలీసులు.

?: గొల్లల ఎండాడ నుంచి ముబారక్ కాలనీకి వెళ్లే దారిలో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. – కాలనీవాసులు ✓: శుభ్రతకు చర్యలు తీసుకుంటాం. – రవి, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్.

?: సన్ కళాశాల(ఎండాడ) నుండి సాగర్‌నగర్ వరకు విద్యుత్ దీపాలు వెలగడం లేదు. – పి.రవి ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – గాయత్రి, ఏఈ, విద్యుత్ శాఖ

?: తారకరామానగర్(రుషికొండ)లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. – శర్మ ✓: వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటాం. – రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి.

?: సాయిరాం కాలనీ(మధురవాడ)లో కనీస మౌలిక వసతులు లేక అవస్థలు పడుతున్నాం. – కాలనీవాసులు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – కనకమహాలక్ష్మి, జెడ్సీ.

స్పందనకు వందనం

దీపాలకు మరమ్మతులు చేపట్టారు

ఎండాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 8వ వార్డు పరిధి దసపల్లా లేఅవుట్(గొల్లల ఎండాడ) పార్కులో నెలరోజులుగా విద్యుత్ దీపాలు మరమ్మతులకు గురై స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తీసుకురాగా ఏఈ సాయిరాం స్పందించారు. తమ సిబ్బందితో దీపాలకు మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తెచ్చారు.

భక్తి చాటుతూ.. సేవల్లో తరిస్తూ..

పీఎంపాలెం, న్యూస్‌టుడే: వారికి ఏ పేరు ఉన్నా సాయిరాం అంటే చాలు తక్షణమే పలుకుతారు. తెల్లని దుస్తులు, మెడలో లోగో ఉన్న వస్త్రం వేసుకుని సత్యసాయి బోధనలు ఆచరిస్తూ సేవా మార్గంలో నడుస్తున్నారు. క్రమశిక్షణకు మారు పేరుగా గుండెల నిండా భక్తి నింపుకొని నిస్వార్థంగా ప్రజలకు సేవలందిస్తున్నారు. నగర సంకీర్తన పేరుతో ప్రతి రోజూ తెల్లవారు జామున సామూహిక భజనలు చేస్తున్నారు. నేడు భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి సందర్భంగా భక్తులు చేపడుతున్న సేవా కార్యక్రమాలపై కథనం..

పేదలకు నిత్యావసరాలు అందిస్తున్న సాయి భక్తులు

✦ **వందలాది మంది బృందాలుగా ఏర్పడి:** మధురవాడ, పీఎంపాలెం ప్రాంతాల్లో సత్యసాయి భక్తులు విరివిగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సాయి మందిరాలు, భజన మండళ్ల పేరుతో మధురవాడ, పీఎంపాలెం, మిధిలాపురి వుడా కాలనీ, ఎంవీపీ సిటీ కేంద్రాలుగా వందలాది మంది భక్తులు బృందాలుగా ఏర్పడ్డారు. పీఎంపాలెం సమితి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, సేవల్లో నిరంతరం భాగస్వాములవుతున్నారు. బాలవికాస్ పేరుతో పిల్లలకు తరగతులు నిర్వహించి వారిలో ఆధ్యాత్మికత పెంపొందించేందుకు బీజాలు వేస్తున్నారు. గత వంద రోజుల నుంచి సత్యసాయి జయంత్యుత్సవాల పేరుతో భజనలు, పూజలు, అంధ పాఠశాలల విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు.

✦ **అమృత కలశం పేరుతో:** ఏటా వేసవిలో సొంత నిధులు వెచ్చించి ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం, అమృత కలశం పేరుతో 24 రకాల నిత్యావసర వస్తువులను పేదలకు అందిస్తున్నారు. నారాయణ సేవ పేరిట వృద్ధులు, అనాథ ఆకలి తీర్చడం చేస్తున్నారు. భక్తుల పిలుపుతో వారి ఇంటికి వెళ్లి సామూహిక వ్రతాలు, భజనలు చేస్తున్నారు. ప్రధాన పండుగల సమయంలో ప్రముఖ ఆలయాల వద్ద సేవలు చేస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు.

నేడు సత్యసాయి జయంతి

భీమునిపట్నం, న్యూస్‌టుడే : భీమిలి సత్యసాయి సేవా సమితి మందిరంలో ఆదివారం భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి నిర్వహిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రత్యేక పూజలతో పాటు, మధ్యాహ్నం అన్నదానం ఉంటుందని, బాలలకు పోటీలు నిర్వహించి.. విజేతలకు బహుమతులు అందిస్తామని తెలిపారు.

సామాజిక మరుగుదొడ్లకు మరమ్మతులు

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ 5వ వార్డు గాంధీ నగర్‌లోని ప్రజామరుగుదొడ్లకు తలుపులు ఊడిపోయి అధ్వానంగా ఉండటంపై ఇటీవల 'ఈనాడు'లో 'స్వచ్ఛతకు విఘాతం' శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన జెడ్సీ కె.కనకమహాలక్ష్మి సిబ్బందికి ఆదేశాలు జారీ చేసి మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తీసుకొచ్చారు.

భవన నిర్మాణ వ్యర్థాల తొలగింపు

కొమ్మాది, న్యూస్‌టుడే: నిత్యం వందలాది మంది రాకపోకలు సాగించే మారికవలస ఐటీహిల్స్ మార్గం డంపింగ్‌యార్డులా తలపిస్తోందని 'ఈనాడు'లో 'డంపింగ్‌యార్డులా ఐటీహిల్స్ మార్గం' కథనానికి జీవీఎంసీ యంత్రాంగం స్పందించింది. గుట్టలుగా ఉన్న మట్టికుప్పలు, చెత్త, భవన నిర్మాణ వ్యర్థాలను రెండురోజుల పాటు శ్రమించి జేసీబీతో తొలగించి చదును చేశారు.

అనుమానితుల వివరాలపై ఆరా

పద్మనాభం, న్యూస్‌టుడే : విశాఖ సీపీ శంఖబ్రతబాగ్చీ ఆదేశాలతో పద్మనాభం పోలీసులు శనివారం ఉదయం కృష్ణాపురం జగనన్న కాలనీలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా తనిఖీలు నిర్వహించారు. పలువురి అనుమానితుల వివరాలపై ఆరా తీసి, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కాలనీలో సంచరించే కొత్త వ్యక్తుల వివరాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సీఐ సీహెచ్.శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలు

ఉత్సాహంగా స్వాగత వేడుకలు

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే : తగరపువలస అవంతి ఫార్మసీ కళాశాలలో శనివారం నిర్వహించిన స్వాగత వేడుకలు ఉత్సాహంగా సాగాయి. మాజీ మంత్రి, అవంతి విద్యాసంస్థల ఛైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఫార్మసీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉజ్వల భవిత ఉంటుందన్నారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి మాట్లాడుతూ.. వైద్యరంగంలో వైద్యులు, ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందించారు. నిర్వాహకులు, అతిథులు నరేశ్ కుమార్, తనూజ, ప్రియాంక, జ్ఞానేశ్వర్, చంద్రశేఖర్, విశ్వప్రసాద్, ప్రిన్సిపల్ పూర్ణ నాగశ్రీ పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తదితరులు

25న మహిళలపై హింస వ్యతిరేక దినం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఐక్యరాజ్య సమితి ప్రతి ఏడాది నవంబరు 25న మహిళలపై హింస వ్యతిరేక దినంగా ప్రకటించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బాల వికాస ఫౌండేషన్ రూపొందించిన కరపత్రాన్ని శనివారం ఏయూ సోషల్ వర్క్ విభాగం ఆవరణలో విభాధిపతి ఆచార్య ఎస్.హరనాథ్, బాల వికాస ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశరావు, సామాజిక కార్యకర్త రాజగోపాల్ కరపత్రం విడుదల చేశారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

తాటితూరు(తగరపువలస), న్యూస్‌టుడే : గత రెండేళ్లలో పదో తరగతి పరీక్షల ఫలితాల్లో ప్రతిభ చూపిన తాటితూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచి సిరిగిడి సంతోషి, ఈశ్వరరావు దంపతులు శనివారం నగదు ప్రోత్సాహకాలు అందించారు. ప్రతిభ చూపిన ఈగల దివ్య, రిత్విక్ రెడ్డి (ప్రథమ), జి.అప్పలరెడ్డి, సంపత్ వినాయక్ (ద్వితీయ), తిప్పల గీత, ఎస్.మనీష(తృతీయ)కు రూ.3 వేలు, రూ.2 వేలు, రూ.వెయ్యి చొప్పున నగదు బహుమతులు, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పాఠశాల కమిటీ ఛైర్మన్ సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నగదు అందిస్తున్న తాటితూరు సర్పంచి సంతోషి, తదితరులు

వీఆర్వోని అడ్డగించిన వారిపై కేసు

జేవీఅగ్రహారం (గ్రామీణ భీమిలి), న్యూస్‌టుడే : విధులు ముగించుకుని శుక్రవారం రాత్రి ఇంటికి వెళ్తున్న అమనాం వీఆర్వో వి.ప్రసాద్‌ను ఎర్రమట్టి దిబ్బల వద్ద అడ్డగించి దౌర్జన్యానికి పాల్పడిన వారిపై శనివారం భీమిలి పోలీసులు కేసు నమోదు చేశారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు జోడుగుళ్లపాలేనికి చెందిన గరికిన ఎల్లాజీ, విశాలాక్షినగర్‌కు చెందిన తరుణ్ కుమార్‌రెడ్డి, సాయికిరణ్‌ను బాధ్యులుగా గుర్తించారు. మహిళా ఎస్సై సూర్య ప్రకాశ్ దర్యాప్తు చేస్తున్నారని సీఐ తిరుమలరావు తెలిపారు.

నేడు శిల్పారామంలో నృత్య ప్రదర్శనలు

కొమ్మాది, న్యూస్‌టుడే: మధురవాడ శిల్పారామం(జాతర) కళావేదికపై ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నామని పరిపాలనాధికారి రమేశ్‌రెడ్డి తెలిపారు. నగరానికి చెందిన సిద్ధేంద్ర యోగి నాట్యాలయం చిన్నారులతో శాస్త్రీయ, జానపద నృత్యప్రదర్శనలు ఏర్పాటు చేశామన్నారు. అధికసంఖ్యలో సందర్శకులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఎక్కడికక్కడ వ్యర్థాలకు చెక్

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డు (సాగర్‌నగర్) ముఖ్య కూడలి సమీప మురుగుగెడ్డ కనిపించకుండా జీవీఎంసీ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. దీనిలో వ్యర్థాలు వేయకుండా ఉండేందుకు చుట్టూ ఇనుప జాలీలతో పాటు పచ్చని పరదాలను ఏర్పాటు చేశారు. ఇక్కడి గెడ్డ ద్వారా ఎగువ తాటిచెట్లపాలెం, గుడ్లవానిపాలెం, సుభాష్‌నగర్, ఎండాడ తదితర ప్రాంతాల్లోని వేలాది గృహాల నుంచి వెలువడే వాడుక నీరు సముద్రంలో కలుస్తోంది. ఈ నేపథ్యంలో పలువురు వ్యక్తులు రాత్రి వేళ వివిధ వాహనాల ద్వారా పశు కళేబరాలు, భవన నిర్మాణ సామగ్రి వంటి వ్యర్థాలను గెడ్డలో వేస్తుండేవారు. దీంతో పారిశుద్ధ్య సమస్యలతో బీచ్‌రోడ్డుకి విచ్చేసిన సందర్శకులకు అసౌకర్యకర పరిణామాలు తలెత్తేవి. దీంతో గెడ్డ కనిపించకుండా, చెత్త వేయకుండా బీచ్ రోడ్డు నుంచి తీరం వరకు చుట్టూ ఆహ్లాదకర రీతిలో పచ్చని పరదాలను ఏర్పాటు చేశారు.

మురుగుగెడ్డ కనిపించకుండా ఏర్పాటు చేసిన పరదాలు

విద్యుత్తు స్తంభాల ఏర్పాటు ఎప్పుడో..?

పద్మనాభం, న్యూస్‌టుడే : పద్మనాభంలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి కొండపైకి వెళ్లే ఘాట్‌రోడ్డులో విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు లేకపోవడంతో రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో విద్యుత్ అధికారులు స్పందించారు. సుమారు మూడున్నర కిలోమీటర్ల పొడవు ఉన్న రోడ్డు మార్గంలో 60 స్తంభాలు అవసరం అవుతాయని ప్రతిపాదనలు చేశారు. అయితే విద్యుత్తు శాఖకు ముందస్తుగా సుమారు రూ.19 లక్షల డిపాజిట్ చెల్లించాలనడంతో ఆ ప్రతిపాదన అలా మధ్యలోనే నిలిచిపోయింది. ఈ సమస్యపై ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

అనంత పద్మనాభస్వామి కొండపైకి వెళ్లే ఘాట్ రోడ్డు

26న సుబ్రహ్మణ్య షష్ఠి

భీమునిపట్నం, న్యూస్‌టుడే : భీమిలి శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో వేంచేసిన సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి వేడుకను 26న నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అర్చకులు ఎ.కృష్ణమాచార్యులు తెలిపారు.

పక్కా ప్రణాళికతో బోధన సాగాలి

అల్లిపురం, న్యూస్‌టుడే : పాఠశాలల ఉపాధ్యాయులంతా బోధనాంశాలపై శ్రద్ధ వహించాలని డీఈఓ ప్రేమకుమార్ అన్నారు. శనివారం అల్లిపురం సమీప ఎంజీఎం ఉన్నత పాఠశాలలో మహారాణిపేట మండలంలోని పది ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై డీఈఓ మాట్లాడుతూ... ప్రతి సబ్జెక్టులో విద్యార్థులు ముందుండేలా పక్కా ప్రణాళికతో బోధన సాగించాలన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు పుష్పరాగం, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని మహిళ మృతి

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: పాత అడివివరం - శొంఠ్యాం రహదారిలోని భైరవవాక వద్ద రోడ్డు దాటే క్రమంలో ఆటో ఢీ కొనడంతో ఒక మహిళ మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి మృతురాలి బంధువులు తెలిపిన వివరాలిలా.. అడివివరం గ్రామంలోని గాంధీనగర్ ప్రాంతానికి చెందిన ఇమంది వెంకటలక్ష్మి(52) భైరవవాక వద్ద రహదారిపై కొబ్బరికాయలు విక్రయిస్తూ జీవిస్తున్నారు. భర్త రాము పెయింటింగ్ పనులు చేస్తుంటారు. శనివారం ఉదయం కొబ్బరికాయలు విక్రయించడానికి ఆమె వెళ్లారు. ఆ మేరకు రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని ఆటో ఢీకొట్టింది. తలకు తీవ్రగాయాలు కావడంతో ఆమెను సింహాచలం గ్రామీణ ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. బంధువుల ఫిర్యాదు మేరకు గోపాలపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.

కమనీయం.. అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి నిత్య కల్యాణోత్సవం శనివారం సింహగిరిపై కమనీయంగా జరిపారు. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులు చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల వివాహ వేడుకను జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని ఆరాధించారు.

అలంకరణలో స్వామి, అమ్మవార్లు

సింహాద్రినాథుడికి గరుడ వాహన సేవ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామికి శనివారం గరుడ వాహన సేవ ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. అర్చకులు స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని వెండి గరుడ వాహనంపై కొలువుదీర్చారు. తులసి దళాలతో అష్టోత్తర శతనామార్చన జరిపారు. భక్తులు పాల్గొని స్వామికి ప్రదక్షిణలు చేశారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

స్వామికి సేవ చేస్తున్న అర్చకులు

వైభవంగా అయ్యప్పస్వామి అంబలం పూజ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గుడ్లవానిపాలెం ప్రభుత్వ పాఠశాల సమీపంలో పేర్ల నూకరాజు స్వామి ఆధ్వర్యంలో శనివారం అయ్యప్ప స్వామి అంబలం పూజను వైభవంగా నిర్వహించారు. దీపారాధనలు చేసి స్వామి మహిమలపై గీతాలాపనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిపారు. ఈ సందర్భంగా పుష్పాలతో తీర్చిదిద్దిన మండపం ఆకర్షణీయంగా నిలిచింది. పరిసర ప్రాంతాలకు చెందిన స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

పుష్పాలతో తీర్చిదిద్దిన మండపం

భక్తులకు అన్నదానం

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే : తగరపువలస బంగ్లామెట్టలోని శ్రీ దుర్గాలమ్మ అయ్యప్పస్వామి సేవా పీఠంలో శనివారం భీమిలి మాజీ మున్సిపల్ ఛైర్మన్ కొప్పల రమేష్, జీవీఎంసీ కో-ఆప్షన్ సభ్యురాలు ప్రభావతి దంపతుల ఆర్థికసాయంతో భక్తులకు అన్నదానం చేశారు. పీఠం నిర్వాహక గురు స్వాములు తమ్మిన సూరిబాబు, దొంతల పైడిరాజు, కొప్పల కృష్ణ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన

కొమ్మాది, న్యూస్‌టుడే: కార్మికులను కట్టు బానిసలుగా చేసి యజమానులకు ప్రయోజనాలు చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి, కార్మిక చట్టాలను కాపాడాలని జీవీఎంసీ జోన్-2 కార్యాలయం వద్దనున్న అంబేడ్కర్ విగ్రహం ఎదుట శనివారం పారిశుద్ధ్య కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ జోన్ అధ్యక్షుడు డి.అప్పలరాజు మాట్లాడుతూ కార్మికవర్గానికి తీవ్ర హాని చేసే లేబర్ కోడ్స్‌ను దేశ ప్రజలంతా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గాన్ని మరింత కష్టాలపాలు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.రామప్పడు, సీహెచ్.శేషుబాబు, బి.నర్సింగరావు, టి.జాన్, బాలకృష్ణ, రమణ, లక్ష్మి, కె.అచ్చియ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న పారిశుద్ధ్య కార్మికులు

సీపీఐ శత వార్షికోత్సవాల విజయవంతానికి పిలుపు

కొమ్మాది, న్యూస్‌టుడే: బడుగు, బలహీనవర్గాలు, రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు పేర్కొన్నారు. జీవీఎంసీ 5వ వార్డు నగరంపాలెంలో సీపీఐ సభ్యుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. 1925 డిసెంబరు 26న సీపీఐ ఆవిర్భవించిందని ఆనాటి నుంచి ఇప్పటివరకు పోరాటాలు సాగిస్తూనే ఉందన్నారు. వాడవాడలా సీపీఐ శత వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి వాండ్రాసి సత్యనారాయణ, సభ్యులు పి.వి.అప్పారావు, ఎం.ఎస్.పాత్రుడు, ఎం.వి.రమణ, వి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న సీపీఐ రాష్ట్ర సమితి ప్రతినిధులు, సభ్యులు

అవగాహన కల్పిస్తున్న శిశు గృహ అధికారులు, సిబ్బంది

చట్టబద్ధంగా దత్తత పొందడం శ్రేయస్కరం

మాధవధార, న్యూస్‌టుడే: పిల్లలు లేని దంపతులు చట్టబద్ధంగా దత్తత పొందడం శ్రేయస్కరమని శిశు గృహ మేనేజర్ ఏ.సుజాత అన్నారు. దత్తత మాసోత్సవంలో భాగంగా శనివారం ఆర్అండ్‌బీ వద్దనున్న శిశు గృహలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళారులు, మధ్యవర్తుల ద్వారా అక్రమంగా దత్తత తీసుకోవడం చట్టరీత్యా నేరమని, మూడేళ్ల వరకు జైలు శిక్షతో పాటు అపరాధ రుసుం విధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సోషల్‌వర్కర్ ఎస్.వి.ఎస్.రామలక్ష్మి, డీపీఓ శ్రీలత, సూపర్‌వైజర్ వెన్నీషా, బి.మమత, సులేఖ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

కళావిహీనం.. మురుగు నీటి శుద్ధి కేంద్రం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ బీచ్ రోడ్డులోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం సమీపంలో గతంలో పర్యాటక శాఖ అధికారులు నిర్మించిన మురుగు నీటి శుద్ధి కేంద్రం భవనం పిచ్చిమొక్కలతో కళావిహీనంగా మారింది. గత వైకాపా ప్రభుత్వంలో రుషికొండపై రూ.వందల కోట్ల ప్రజాధనంతో విలాసవంతమైన భవన సముదాయాల్ని నిర్మించిన సంగతి తెలిసిందే. ఆయా భవన సముదాయాల నుంచి వెలువడే వాడుకనీరు చేరుకునేలా రుషికొండ దిగువ బీచ్‌రోడ్డు పరిసరాల్లో సుమారు రూ.2 కోట్లు వ్యయంతో మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించారు. ఇక్కడ శుద్ధి చేసిన నీటిని తిరిగి ఆయా ప్యాలెస్ భవన సముదాయాల ప్రాంగణంలోని మొక్కల సంరక్షణకు వినియోగించేలా ఈ చర్యలు తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఈ విలాస భవనాలను ఏ విధంగా వినియోగించాలనే ఆలోచన చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో రుషికొండపై నిర్మించిన భవన సముదాయాల మాదిరిగానే వీటిని వదిలేయడంతో పిచ్చిమొక్కలు పెరిగి పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయి. ఉప్పు గాలులకు లోపల నిర్వహణ సామగ్రి దెబ్బ తినకుండా ఎప్పటికప్పుడు తగు పర్యవేక్షణ చేపడితే ప్రయోజనకరంగా ఉంటుందని స్థానికులు కోరుతున్నారు.

భవనం ప్రాంగణంలో ఇలా..

కట్టు తెగితే ప్రమాదమే!

క్లిక్ క్లిక్

కొమ్మాది, న్యూస్‌టుడే: కొందరి నిర్లక్ష్యం.. అజాగ్రత్త కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాలతో అమాయకులు చిక్కుల్లో పడుతుంటారు. ఓ తుక్కుదుకాణం నుంచి వస్తువులను మూటలు కట్టి వాహన పరిమితికి మించి ప్రమాదకరంగా ప్రయాణించడంతో ప్రయాణికులు భయాందోళన చెందారు. కొమ్మాది కూడలిలో శనివారం 'న్యూస్‌టుడే' ఈ దృశ్యాన్ని క్లిక్‌మనిపించింది. సన్నని తాడుతో పెద్ద పెద్ద మూటలు ఒకదానిపై ఒకటి కట్టి వేగంగా వెళ్తున్న సమయంలో కట్టు తెగితే పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కమ్మేసిన పొగమంచు

సింహాచలం, న్యూస్‌టుడే: ప్రస్తుతం చలి తీవ్రత పెరుగుతోంది. పొగమంచు నగరంలో కమ్ముకుంటోంది. సింహాచలం పరిసరాల్లో శనివారం ఉదయం 9 గంటలైనా సూర్యుడు కనిపించలేదు. దీంతో వాకర్స్, విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. ప్రయాణికులు తమ వాహనాలకు లైట్లు వేసుకుంటూ ప్రయాణాలు సాగించారు.

శనివారం ఉదయం 9 గంటల సమయంలో ఇలా..

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ 5వ వార్డు శివశక్తినగర్ రహదారిలో ముత్యాలమ్మ ఆలయం వద్ద శనివారం నియో విజన్, నియోస్కిన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య నిపుణులు బి.బాలకృష్ణ, ఎ.సుహాసిని రోగులకు నేత్ర, చర్మ వ్యాధి రోగులకు పరీక్షలు జరిపారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రతి శనివారం పలు ప్రాంతాల్లో ఉచితంగా రోగులకు పరీక్షలు చేపట్టి మందులు అందిస్తామని, ఆయా ప్రాంతీయులంతా సేవలను సద్వినియోగం చేసుకోవాలని బాలకృష్ణ కోరారు.

రోగులకు పరీక్షలు చేస్తున్న నిపుణులు

ఆదర్శమూర్తికి అశ్రుతాంజలి
మీతో గడిపిన ప్రతిక్షణం మా హృదయంలో చిరస్మరణీయం. మీ జీవన ప్రయాణంలో నడిచిన ప్రతి అడుగు మాకు సదా ఆచరణీయం. పరమేశ్వరుని సన్నిధిలో మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ...
భార్య: ఒమ్మి రమాదేవి
కుమారుడు - కోడలు: విశ్వనాథ్ మనోహర్ - నందిని
అల్లుడు - కుమార్తె: కొండ్ర రాజేష్ - స్నేహదీప్తి
మనుమలు, మనుమరాళ్ళు: షణ్ముక్, ఖుషి శ్రేష్ఠ, వైష్ణవి మరియు బంధుమిత్రులు
కీ॥శే॥ శ్రీ ఒమ్మి నరసింహ రావు గారు
Retd. STO, VZM
జననం: 05-01-1960 మరణం: 01-11-2025
పెద్దకర్మ: తేది. 23-11-2025 ఆదివారం
భీమిలి, జె.వి. అగ్రహారంలో మా స్వగృహము నందు జరుపబడును.
సెల్: 9966664992

(c) eenadu

విశాఖ తూర్పు

కళాభారతి పునః ప్రారంభం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పిఠాపురంకాలనీలోని కళాభారతి ఆడిటోరియాన్ని శనివారం పునః ప్రారంభించారు. ఇటీవల ఆడిటోరియాన్ని ఆధునికీకరించారు. ఆధునిక ధ్వని వ్యవస్థతోపాటు ఇతర సదుపాయాలతో సుందరంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో మృదంగం విద్వాంసుడు డాక్టర్ యల్లా వెంకటేశ్వర రావు (హైదరాబాద్), ఆర్.వి.ఆర్.ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ఛైర్మన్ ఆర్.వెంకటేశ్వరరావు, కళాభారతి నిర్వాహకులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఆర్.వెంకటేశ్వరరావు, కళాభారతి నిర్వాహకులు

ఉపన్యసిస్తున్న భారతి స్కూల్ విద్యార్థి, విజేతలతో కరస్పాండెంట్ ఎం.వి.రావు, ప్రిన్సిపల్ అఖిల

ఉపన్యాసంలో రాణించి..బహుమతులు గెలుచుకుని..!

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

ఆరిలోవ, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం పాఠశాల విద్యార్థులకు 'విద్యార్థుల జీవితంపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఆరిలోవ టీబీసీ పాయింట్ దగ్గర ఉన్న భారతి ఆంగ్ల మాధ్యమ పాఠశాల, ఆరిలోవ ప్రగతి గర్ల్‌లోని క్రిస్టియానా పబ్లిక్ స్కూల్‌లో ఆయా పోటీలు జరిగాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ★ భారతి ఆంగ్ల మాధ్యమం పాఠశాలలో జరిగిన పోటీల్లో ఎ.డి.నూమన్ అక్తర్ (8వ తరగతి) ప్రథమ, పి. ఉషా రాణి (9వ తరగతి) ద్వితీయ, డి.జి.ఎస్.వి. శేఖర్ (9వ తరగతి) తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ ఎం.వి.రావు, ప్రిన్సిపల్ ఎం.ఎల్.వి అఖిల బహుమతులు అందజేశారు. ★ క్రిస్టియానా పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన పోటీల్లో కె.ప్రజ్ఞ (9వ తరగతి) ప్రథమ, పి. షణ్ముఖ ప్రియ (8వ తరగతి) ద్వితీయ, బి. రక్షిత (9వ తరగతి) తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ సీహెచ్ మాధురి, ఉపాధ్యాయులు డి. కృష్ణశ్రీ, పి. నాగమణి, సూర్య బహుమతులు అందజేశారు.

ఉపన్యసిస్తున్న క్రిస్టియానా పబ్లిక్ స్కూల్ విద్యార్థిని, విజేతలతో ప్రిన్సిపల్ సీహెచ్ మాధురి, ఉపాధ్యాయులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 15వ వార్డు పాతవెంకోపాలెం ప్రాంతంలోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు నిలిచిపోయింది. దుర్వాసన వెదజల్లడంతోపాటు దోమలు వృద్ధి చెందుతున్నాయి.– శ్రీనివాస రావు, పాతవెంకోజీపాలెం ✓: తక్షణమే సిబ్బందిని పంపించి కాలువల్లో పూడికను తొలగిస్తాం. – కిషోర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: రామ్‌నగర్ నెహ్రూనగర్‌కాలనీ గ్రంథాలయం పార్కు వద్ద చెత్త పేరుకుపోయింది. – సూరి, స్థానికులు ✓: వెంటనే సిబ్బందితో చెత్తను తొలగిస్తాం. – సురేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: వెంకోజీపాలెం పెట్రోల్ బంకు వెనుక భాగంలోని డోబీ కాలనీలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. ప్రతిరోజు చెత్త వాహనం రావడం లేదు. దోమలు అధికమవుతున్నాయి. – కవిత, స్థానికులు ✓: కాలనీకి చెత్త సేకరణ వాహనం ప్రతిరోజు వెళ్లేలా చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరిస్తాం. – బోయిన శ్రీనివాస్, మలేరియా అధికారి.

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: పదోవార్డు బీసీకాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. కొండవాలు కావడంతో విష కీటకాలు సంచరిస్తున్నాయి. – నాగరాజు, కాలనీ సంఘం ప్రతినిధి ✓: పరిశీలించి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. – రామ్ శంకర్, పర్యవేక్షకుడు, వీధి దీపాల విభాగం

స్పందనకు వందనం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: పదోవార్డు రవీంద్ర నగర్, శాంతినగర్‌లలో రోజువిడిచి రోజు కుళాయిలు ఇస్తున్నారు, ధార కూడా చాలా తక్కువగా వస్తోందని స్థానిక పొదుపు సంఘాల మహిళలు 'ఈనాడు మేమున్నాం మీకుతోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై శనివారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి మంచినీటి సరఫరా విభాగ ఏఈ శ్రీనివాస్ స్పందించారు. సిబ్బందిని పంపించి కుళాయిల్లో ధార పెరిగేలా చర్యలు తీసుకున్నారు.

'సత్యసాయి'.. సేవకు ప్రతిరూపం..

మద్దిలపాలెం, న్యూస్‌టుడే

అందరినీ ప్రేమించండి, అందరినీ సేవించండని భగవాన్ సత్యసాయిబాబా ఉపదేశించారని, ఆయన చూపిన మార్గంలో తాము నడుస్తున్నామని ఎంవీపీకాలనీ సత్యసాయి సేవా సిటీ సమితి సభ్యులు చెబుతున్నారు. భగవాన్ సత్యసాయిబాబా శత వర్ష జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆదివారం నగరంలోని వృద్ధాశ్రమాల్లో, ప్రభుత్వాసుపత్రుల్లోని పేదలు, రహదారులు, బీచ్‌రోడ్డు, ఆర్టీసీకాంప్లెక్సు ఏరియా, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో ఉంటున్న నిరాశ్రయులకు చేయూత కార్యక్రమాలు చేపడుతున్నట్లు శ్రీసత్యసాయి సేవా సిటీ సమితి కన్వీనర్ బి.సాయికుమార్ తెలిపారు.

ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

➤ 50 మందితో ప్రారంభం: నగరంలో సత్యసాయి సేవా సంస్థను 1967లో 50మందితో ప్రారంభించారు. ప్రస్తుతం ఇందులో సుమారు 700మంది సభ్యులు ఉన్నారు. జిల్లాలో 13సమితిలు ఉన్నాయి. వాటిలో సుమారు 64 భజన మండళ్లు ఉన్నాయి. భక్తులు సుమారు 30వేలు ఉన్నారు. సత్యసాయి బాల వికాస్, యువజన విభాగం, సేవాదళ్ కమిటీల ఆధ్వర్యంలో ఏడాది పొడవునా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రధానంగా రహదారులపై నిరాశ్రయులుగా ఉన్న వారిని గుర్తించి క్షవరాలు చేయించడం, కాళ్లు, చేతి వేళ్ల గోళ్లు తీయడం, స్నానాలు చేయించడం, నూతన వస్త్రాలు అందజేయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

సత్యసాయి ప్రేమసదన్‌లో అన్నదానానికి సిద్ధంగా..

➤ ప్రభుతాసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు ఆహారం, పండ్లు పంపిణీ చేస్తున్నారు. అరకు, పాడేరు, లంబసింగి ప్రాంతాల్లోని గిరిజనులకు శీతాకాలంలో దుప్పట్లు, రగ్గులు అందజేస్తున్నారు. వృద్ధాశ్రమాల్లో ఉంటున్న అనాథ వృద్ధులను అప్యాయంగా పలకరించి రోజంతా వారితో గడుపుతున్నారు. వారి అవసరాలను తెలుసుకుని ఆయా వస్తువులను వితరణగా ఇస్తున్నారు. అదే విధంగా పేద గర్భిణులను గుర్తించి సీమంతాలు నిర్వహిస్తున్నారు.

విరాళాలతో చేయూత..

ఎంవీపీ సత్యసాయి విద్యామందిర్ విద్యార్థులు కూడా సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. వారంలో ఒక రోజు అనాథ ఆశ్రమాలను సందర్శిస్తున్నారు. వృద్ధులకు ప్రేమానురాగాలు పంచుతున్నారు. స్వచ్ఛందంగా సాయిరాం భక్తులు ఇచ్చిన సహాయంతోపాటు, సభ్యుల విరాళాలతో వస్తువులను కొనుగోలు చేసి పేదలకు అందజేస్తున్నారు. సత్యసాయిబాబా శత జయంతి వేడుకలతోపాటు, ఏడాది పొడవునా నగరంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ సభ్యులు తెలిపారు. మానవసేవే. మాధవ సేవ అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: డాక్టర్ వీఎస్‌కృష్ణా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిన బల్ల రాజశేఖర్‌కి రామ్‌నగర్ లయన్స్‌క్లబ్ సభ్యులు దుర్గాప్రసాద్ రూ.20వేల ఆర్థిక సహాయం చేశారు. శనివారం మద్దిలపాలెంలోని కృష్ణా జూనియర్ కళాశాల ప్రాంగణంలో నగదు అందజేశారు. రాజశేఖర్ రఘు ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్సు కోర్సులో ప్రవేశం పొందాడు. పేద విద్యార్థి కావడంతో రవాణాఖర్చుల నిమిత్తం నగదు అందజేశామని దుర్గాప్రసాద్ తెలిపారు.

కొత్త బస్సులు కొనుగోలు చేయాలని వినతి

మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని సత్కరిస్తున్న ఎన్‌ఎంయూ నాయకులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని ఆర్టీసీ ఎన్‌ఎంయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.వి.రమణారెడ్డి, వై.శ్రీనివాసరావు నేతృత్వంలో పలువురు నాయకులు శనివారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో విజయవాడలో నిర్వహించనున్న ఎన్‌ఎంయూ రాష్ట్ర మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరారు. ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకానికి రూ.400కోట్లు ప్రభుత్వం నుంచి కేటాయింపులు చేసినందుకు అభినందనలు తెలిపారు. కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.

సీఎం సహాయనిధి అందజేత

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైంది. శనివారం ఎంవీపీ కాలనీలోని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో బొత్స శ్యామ్‌కుమార్ (శ్రీకాంత్‌నగర్, ఆరిలోవ) రూ.66,901, బి.లలిత (ఆరిలోవ) రూ. 2,36,276, దారపురెడ్డి శ్రీధర్ (ఆరిలోవ సెక్టార్-5) రూ.1,38,240, పి.పెద్దిరాజు (దారపాలెం)లకు రూ.1,36,136 చొప్పున మంజూరు పత్రాలను ఎమ్మెల్యే వెలగపూడి అందజేశారు. నాయకులు వెలగపూడి ప్రతాప్‌రుద్ర, పాత్రకొండ ధర్మారావు, కె.సత్యనారాయణ, సురేష్, రమణి తదితరులు పాల్గొన్నారు.

మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, తదితరులు

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

పుస్తకాలు అందజేస్తున్న ఆనందరావు తదితరులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: సత్యసాయిబాబా శత జయంతి వేడుకల్లో భాగంగా ఎంవీపీకాలనీలోని నగర శాఖ గ్రంథాలయానికి శనివారం సత్యసాయిబాబా భక్తులు బి. ఆనందరావు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను వితరణ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని పోటీపరీక్షల్లో రాణించాలని కోరారు. విశ్రాంత జిల్లా గ్రంథాలయ సంస్థ సీనియర్ అసిస్టెంట్ పైడిరాజు, గ్రంథాలయాధికారి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పలకు అన్నసమారాధన

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : తొమ్మిదోవార్డు పరిధి పోలమాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో హరిహరపుత్ర అయ్యప్ప శబరి పీఠం ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విశాఖ యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, తెదేపా నాయకుడు అక్కరమాని వెంకటరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్ని అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారణ భక్తుల శరణుఘోషతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. పీఠం గురుస్వాములు సీతారాం, కోడిబోయిన అప్పలరాజు, బొని దిల్లి, రాపాల గోవింద్, శివకుమార్, కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నప్రసాదం అందిస్తున్న దృశ్యం

మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో పతకాల పంట

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఎంవీపీకాలనీకి చెందిన కె.లతాదాస్ ఇటీవల చెన్నైలో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ విభాగంలో పతకాల పంట పండించారు. 200మీటర్ల, 400 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకాలు, ట్రిపుల్ జంప్‌లో రజతం, పాల్‌వాల్ట్‌లో కాంస్య పతకం సాధించారు. దీంతో ప్రపంచ స్థాయి పోటీలకు అర్హత సాధించానని లతాదాస్ తెలిపారు. ఆమె అల్వార్దాస్ పబ్లిక్ స్కూల్‌లో వ్యాయామ ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమెను కళాశాల, పాఠశాలల ఛైర్మన్ సుంకరి రవీంద్ర, కరస్పాండెంట్ విజయరవీంద్ర, ప్రిన్సిపల్ లక్ష్మీసుధ, ఉపాధ్యాయులు అభినందించారు.

లతాదాస్

శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : పదోవార్డు ఇందిరానగర్‌లో రూ. 30లక్షల జీవీఎంసీ నిధులతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ 40ఏళ్ల క్రితం నుంచి ఇందిరానగర్ లోతట్టు ప్రాంతంలో ఉన్నందున భూగర్భ డ్రైనేజీ వ్యవస్థకు నోచుకోలేదన్నారు. ఇటీవల రహదారి పనులు జరుగుతున్నందున యూజీడీ పనులకు శ్రీకారం చుడుతున్నామన్నారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, నాయకులు వేమల వెంకటరావు, రాజశేఖర్, రాజేష్, దొంతరమణ, కొండమ్మ, రాజారమేష్ తదితరులు పాల్గొన్నారు.

జీవ వైవిధ్య ఉద్యానవనం సందర్శన

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదవాల్తేరు ఆర్సీడీ ఆసుపత్రి ఆవరణలోని జీవ వైవిధ్య ఉద్యానవనాన్ని ఛాతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.సునీల్‌కుమార్, వైద్యులు డాక్టర్ గాయత్రి, డాక్టర్ సూర్యకుమారి శనివారం సందర్శించారు. పార్కులోని అరుదైన మొక్కలను పరిశీలించారు. నిర్వాహకులు డాక్టర్ రామమూర్తి ఆయా మొక్కల ప్రత్యేకతలను వివరించారు. వాటిలోని ఔషధ గుణాలను తెలిపారు. కో ఆర్డినేటర్ మంగతాయి పాల్గొన్నారు.

ఉద్యానవనంలో డాక్టర్ సునీల్‌కుమార్, డాక్టర్ గాయత్రి, డాక్టర్ సూర్యకుమారి

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

హెచ్‌బీకాలనీ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 15వ వార్డు సింహాద్రిపురం కొండవాలు ప్రాంతంలో జెడీఎస్ ఆసుపత్రి (ఎ.ఎం.జి.) ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మధుమేహం, నేత్ర, దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది బుగత సత్యనారాయణ, తెదేపా నాయకులు రవికుమార్, బోర ధనరెడ్డి, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

శిబిరంలో పాల్గొన్న కాలనీవాసులు

30న భగవద్గీత కంఠస్థ పోటీలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ విశాఖపట్నం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 30 భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సత్యనారాయణ తెలిపారు. ఆరు నుంచి తొమ్మిది తరగతుల విద్యార్థులకు గుణత్రయ విభాగ యోగంలో (14వ అధ్యాయం), పది, ఇంటర్ విద్యార్థులకు దైవాసుర సంపద్విభాగ యోగం (16వ అధ్యాయం)లో కంఠస్థ పోటీలు జరుగుతాయన్నారు. వీరితోపాటు 18-45ఏళ్ల వారికి నిత్యజీవితంలో భగవద్గీత- భావ విశ్లేషణ అంశంపై పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీలకు సంబంధించిన బ్యానర్‌ను శనివారం ఎంవీపీకాలనీలోని హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యాలయంలో ఆవిష్కరించారు. వివరాలకు 85006 41729 ఫోన్ నెంబరులో సంప్రదించాలని కోరారు.

బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న సత్యనారాయణ తదితరులు

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యప్రదర్శనలు



కళాకారుల కూచిపూడి నృత్య ప్రదర్శన

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో శనివారం సాయంత్రం ఎండాడకు చెందిన నాట్యసన్నిధాలయ సంస్థ ఆధ్వర్యంలో హేరంబ డ్యాన్స్ ఫెస్టివల్ 2025 నిర్వహించారు. సన్నిధా రాజాసాగి, హర్షిత భూపతిరాజు, ఎం.శివకుమార్, మృదుల శివకుమార్ ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ఆహూతులను అలరించాయి. జయ జయ దుర్గా, మోహన కల్యాణి తిల్లాన, తిల్లాన, తదితర నృత్య రూపకాలు అలరించాయి. డెక్కన్ ఫైన్ కెమికల్ మేనేజింగ్ డైరెక్టర్ జి.ఎస్.రాజు, కళాభారతి నిర్వాహకులు ఎం.ఎస్.ఎన్.రాజు, కూచిపూడి కళాక్షేత్ర ప్రిన్సిపల్ హరి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

దిల్లీ సదస్సుకు జాయింట్ కమిషనర్ రమేష్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: దిల్లీ ఐఐటీలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ ఆధ్వర్యంలో ఈనెల 21, 22న నిర్వహించిన సదస్సుకు వీఎంఆర్డీఏ జాయింట్ కమిషనర్ కె.రమేష్ హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ తరపున ఆయన పాల్గొని ప్రజంటేషన్ ఇచ్చారు.

వేతనాలు సకాలంలో చెల్లించాలని వినతి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: తమకు వేతనాలు సకాలంలో చెల్లించాలని ఏయూ అతిథి అధ్యాపకులు కోరారు. ఈ మేరకు శనివారం రెక్టార్ ఆచార్య పులపాటి కింగ్‌ను కలిసి వినతి పత్రం అందించారు. అడ్జంట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్, ఛైర్ ప్రొఫెసర్‌లను నాలుగో సెమిస్టర్ నుంచి డిపార్టుమెంట్‌లలో కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కొన్ని విభాగాల్లో ఇంటర్వ్యూలకు హాజరుకానివారిని అతిథి అధ్యాపకులుగా నియమించారన్నారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. రెక్టార్ సానుకూలంగా స్పందించారని సంఘం ప్రతినిధి ఎం.సురేష్ మీనన్ తెలిపారు. కార్యక్రమంలో ప్రసాద్, విక్రమ్, శ్రీను, సురేంద్ర, మాథ్యూస్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

రెక్టార్ ఆచార్య కింగ్‌కు వినతిపత్రం అందిస్తున్న అతిథి అధ్యాపకులు

ఏయూ సమాచారం

మాట్లాడుతున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

మార్కులు మేధస్సుకు కొలమానం కాదు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: విశ్వవిద్యాలయంలో చేరిన తొలిరోజు నుంచే విద్యార్థులు కెరీర్ ప్లానింగ్ చేసుకోవాలని, ప్రతి సబ్జెక్టుపై పట్టు పెంచుకోవాలని ఏయూ ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ అన్నారు. కేవలం మార్కులు ఒక్కటే మేధస్సుకు కొలమానం కాదని, క్రీడలు సాంస్కృతి కార్యక్రమాల్లోనూ పాల్గొనాలని సూచించారు. ఏయూ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మొదటి సంవత్సరం విద్యార్థుల ఇండక్షన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎమ్.వి.ఆర్.రాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో పూర్తి సామర్థ్యాలను ప్రదర్శించి ఆలోచనలను వికసింపజేసుకోవాలని సూచించారు.

ఘనంగా స్వర్ణాంధ్ర..స్వచ్ఛాంధ్ర

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో శనివారం వర్సిటీలో 'స్వర్ణాంధ్ర..స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వీసీ ఆచార్య జీపీరాజశేఖర్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. విద్యార్థి వ్యవహారాల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో యువత చురుగ్గా పాల్గొనాలని కోరారు. విభాగాధిపతి ఆచార్య ఎస్.హరనాథ్, తదితరులు పాల్గొన్నారు.

16, 17 తేదీల్లో జాతీయ కార్యశాల

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డిసెంబరు 16, 17 తేదీలలో జాతీయ కార్యశాల నిర్వహించనున్నారు. సంబంధిత గోడపత్రికను ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ శనివారం విడుదల చేశారు. పర్యావరణం-అటవీ-క్లైమేట్ ఛేంజ్ మంత్రిత్వశాఖ, బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఈ కార్యశాలకు సహకారం అందిస్తున్నాయి. 'ప్రిజర్వింగ్ ద ప్లానెట్స్ గ్రీన్ హెరిటేజ్ - ద రోల్ ఆఫ్ ప్లాంట్ బయోడైవర్సిటీ కన్జర్వేషన్' అంశంపై ఈ కార్యశాల జరగనుంది. సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు, విభాగాధిపతి ఆచార్య డి.సంధ్యా దీపిక, కార్యశాల సమన్వయకర్త ఆచార్య ఎస్.బి.పడాల్, ఆచార్య పి.కె.రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

25న మహిళలపై హింస వ్యతిరేక దినం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఐక్య రాజ్య సమితి ప్రతి ఏడాది నవంబరు 25న మహిళలపై హింస వ్యతిరేక దినంగా ప్రకటించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బాల వికాస ఫౌండేషన్ రూపొందించిన కరపత్రాన్ని శనివారం ఏయూ సోషల్ వర్క్ విభాగం ఆవరణలో విభాగాధిపతి ఆచార్య ఎస్.హరనాథ్, బాల వికాస ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశరావు, సామాజిక కార్యకర్త రాజగోపాల్ విడుదల చేశారు.

కరపత్రం విడుదల చేస్తున్న ఆచార్య ఎస్.హరనాథ్ తదితరులు

ప్రమాణాలు పాటిస్తేనే ప్రగతి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో శనివారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ మాట్లాడుతూ సంస్థ అయినా, వస్తువైనా ప్రమాణాలు పాటిస్తేనే ప్రగతి సాధ్యపడుతుందన్నారు. సాంకేతికత అనుసంధానిత సమాజంలో మనం జీవిస్తున్నామన్నారు. ప్రమాణాలు లేని వస్తువులను గుర్తించి వాటికి ప్రమాణాలను సిద్ధం చేసే విధంగా యువత కృషి చేయాలన్నారు. రెక్టార్ ఆచార్య పి. కింగ్ మాట్లాడుతూ విభిన్న వ్యవస్థలలో ప్రమాణాలను రూపొందించి అమలు చేసే వ్యవస్థగా బీఐఎస్ పనిచేస్తోందన్నారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.శశిభూషణరావు, సదస్సు సమన్వయకర్త ఆచార్య వి.శ్రీదేవి, ఆచార్య పి.వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

శత జయంతి మహోత్సవ శుభాకాంక్షలు

అపర భగీరథుడు, నిస్వార్థసేవతో విద్య, వైద్య, అనంత దాహార్తిని తీర్చిన కలియుగ దైవం శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా వారి శత జయంతి మహోత్సవ శుభాకాంక్షలు. బాబావారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలని ఆశిస్తూ...

CHAITANYA DEGREE & PG COLLEGE FOR WOMEN
Estd:1996
Affiliated to Andhra University
Chaitanya Nagar, Old Gajuwaka Visakhapatnam-26.
Contact: 9247569901, 9160314464
❖ With or without AP PGCET Rank ❖ Hostel Facility available
❖ Merit Scholarships / Fees Concession for Poor and Merit Students

PG COURSES

M.Sc. Microbiology M.Sc. Organic Chemistry M.Sc. Mathematics
M.Sc. Analytical Chemistry M.Sc. Computer Science MHRM

ఆదర్శమూర్తికి అశ్రుతాంజలి

మీతో గడిపిన ప్రతిక్షణం మా హృదయంలో చిరస్మరణీయం. మీ జీవన ప్రయాణంలో నడిచిన ప్రతి అడుగు మాకు సదా ఆచరణీయం. పరమేశ్వరుని సన్నిధిలో మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ... భార్య: ఒమ్మి రమాదేవి
కుమారుడు - కోడలు: విశ్వనాథ్ మనోహర్ - నందిని
అల్లుడు - కుమార్తె : కోండ్రు రాజేష్ - స్నేహదీప్తి
మనుమలు, మనుమరాళ్ళు: షణ్ముక్, ఖుషి, శ్రేష్ఠ, వైష్ణవి మరియు బంధుమిత్రులు
కీ॥శే॥ శ్రీ ఒమ్మి నరసింహ రావు గారు
Retd. STO, VZM
జననం: 05-01-1960 మరణం: 01-11-2025
పెద్దకర్మ: తేది. 23-11-2025 ఆదివారం భీమిలి, జె.వి. అగ్రహారంలో మా స్వగృహము నందు జరుపబడును.
సెల్: 9966664992

STOCK MARKETలో
డబ్బులు సంపాదించడం ఎలా?
సులభంగా... సంతోషంగా

FREE SEMINAR
NOVEMBER 22nd SATURDAY 7 PM
NOVEMBER 23rd SUNDAY 11 AM 3 PM 7 PM
ELEGANT HOTEL Opp. 7 Hills Hospital, Waltair Main Road, Ram Nagar, Visakhapatnam.
KRISHNA KAILAS 703 280 4888 703 280 5888

(c) eenadu

16, 17 తేదీల్లో జాతీయ కార్యశాల

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డిసెంబరు 16, 17 తేదీలలో జాతీయ కార్యశాల నిర్వహించనున్నారు. సంబంధిత గోడపత్రికను ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్ శనివారం విడుదల చేశారు.

మృతుడి బంధువుల ఆందోళన

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: వైద్యం నిర్లక్ష్యం కారణంగా ఓ వ్యక్తి మృతి చెందారని బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేశారు. ఆ వివరాలు... అల్లిపురంలో నివాసం ఉంటున్న ఎం.రామకృష్ణ(45) 21న రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. దీంతో కుటుంబ సభ్యులు జిల్లా పరిషత్ సమీప ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. రామకృష్ణ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. దీంతో బంధువులు ఆందోళన చేసి, న్యాయం చేయాలని కోరారు. పోలీసులు అక్కడకు చేరుకుని ఇరువర్గాలకు సర్ది చెప్పారు.

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

అయ్యప్ప గురుస్వాములకు సత్కారం

మురళీనగర్, న్యూస్‌టుడే: సెక్టార్-7 ఈశ్వరీయ బ్రహ్మకుమారీస్ శాంతిధామంలో శనివారం అయ్యప్ప గురుస్వాములు, మాలధారణ భక్తులను ఘనంగా సత్కరించారు. ఆత్మ ఇన్‌ఛార్జి బి.కె.అపరంజి రాజయోగ ధ్యానంపై అవగాహన కల్పించారు. భగవంతుడి సమీపంలో ఉండేలా ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతపై శ్రద్ధపెట్టాలని సూచించారు.

అయ్యప్ప మాలధారణ భక్తులతో బ్రహ్మకుమారీలు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ.10 నుంచి మ. ఒంటి గంట మధ్య
విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

న్యూస్‌టుడే, గురుద్వారా ?: సమస్య: సీతమ్మధార కిమ్స్ ఆసుపత్రి సమీప ఫుట్‌పాత్‌పై దుకాణాలతో ప్రయాణాలకు ఆటంకం ఏర్పడుతుంది. - రాజు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - పట్టణ ప్రణాళిక విభాగం కార్యదర్శి

మురళీనగర్, న్యూస్‌టుడే: ?: సెక్టార్-8 బాలబాలికల విద్యాలయం సమీపంలోని 36D/8 స్తంభానికి ఉన్న వీధి దీపం వెలగడం లేదు. - సౌజన్య ✓: సమస్యను వెంటనే పరిష్కరిస్తాం. - అర్చన, వీధి దీపాల ఏఈ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 29వ వార్డు ప్రకాశరావుపేట ముఖద్వారం వద్ద ఉన్న స్తంభంపై వీధి దీపం ప్రమాదకరంగా వేలాడుతోంది. -ప్రభాకర్, స్థానికుడు ✓: పరిశీలించి, దీపాన్ని సరి చేయిస్తాం.- విద్యుత్ ఏఈ

స్పందనకు వందనం

గుంతల పూడ్చివేత

–న్యూస్‌టుడే, జగదాంబకూడలి: జీవీఎంసీ 31వ వార్డు జగదాంబకూడలి నుంచి డాబాగార్డెన్స్ వెళ్లే రహదారి మొత్తం గోతులమయంగా మారడంతో రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యపై పలుమార్లు 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించి, మరమ్మతులు చేపట్టారు.

సాయి బాటలో.. సేవా మార్గంలో..

నేడు సత్యసాయి శత జయంతి

మురళీనగర్, న్యూస్‌టుడే: భక్తి, ప్రేమతో చేసే సేవాభావమే సాయిని చేరుకునేందుకు తోవ అని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చేసిన బోధనలను అనుసరిస్తూ సత్య సాయి భజన మండలి సభ్యులు విస్తృతంగా సేవ

సేవా కార్యక్రమంలో పాల్గొన్న సమితి సభ్యులు

కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు అని సత్యసాయి చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకుని మూడు దశాబ్దాల క్రితం మాధవధార-మురళీనగర్ జంటకాలనీలలో భజన మండలి ఏర్పాటు చేసి స్వామి సేవలో తరిస్తున్నారు కొందరు భక్తులు. సత్యసాయి 70వ జన్మదినం నుంచి సాయి సేవకులుగా మారి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.

★ **పిల్లలో సద్గుణాలు అలవరిచేలా:** ప్రతినెల 9న పేద గర్భిణులకు సీమంతాలు, ప్రతిరోజు ఒక భక్తుడి ఇంట్లో భజనలు చేస్తున్నారు. ప్రతి గురువారం వైద్య శిబిరం నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు అందజేస్తున్నారు. ప్రతి గురువారం, ఆదివారం నగర సంకీర్తనలో భాగంగా భక్తి పాటలు ఆలపిస్తూ సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం, ఆశ్రమాలను సందర్శించి వృద్ధులకు, అనాథ పిల్లలకు సపర్యలు చేస్తూ మేమున్నామంటూ భరోసా కల్పిస్తున్నారు. చిన్నారులను పరిపూర్ణంగా ఎదిగి సమాజానికి పనికొచ్చేలా 6 నుంచి 15 ఏళ్ల వయసున్న పిల్లలకు బాలవికాస్ పేరుతో కార్యక్రమాలు జరిపి వారిలో సద్గుణాలను అలవరుస్తున్నారు. పట్టాభిరెడ్డితోట, కంచరపాలెం, మర్రిపాలెం, భీమ్‌నగర్, మురళీనగర్ ప్రాంతాలకు చెందిన 70కి పైగా కుటుంబాలు స్వామి సేవలో తరిస్తున్నారు.

ప్రేమతత్వమే నడిపిస్తోంది

భగవాన్ సత్య సాయి చూపిన ప్రేమతత్వమే మమ్మల్ని ఈ సేవా కార్యక్రమాల వైపు మొగ్గు చూపాయి. పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించి ఉన్నత విద్యాభ్యాసానికి సహకారం చేస్తున్నాం. గోదావరి పుష్కరాల్లో ప్రతిరోజు వెయ్యి మందికి భోజన సదుపాయం కల్పించాం. సమితి సభ్యుల సహకారంతో ఫుట్‌పాత్‌పై ఉంటున్న నిరాశ్రయులకు దుప్పట్లు, భోజన సదుపాయం కల్పిస్తున్నాం. సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా మానసిక సాంత్వన లభిస్తోంది. సభ్యుల్లో ఆరోగ్యాన్ని పెంపొందించేలా యోగా, ధ్యానం చేసుకునేందుకు సాయి సేవకులు, దాతల సహకారంతో సెక్టార్-8లో ధ్యాన మందిరాన్ని నిర్మించాం.

– బలరామరెడ్డి, నాగమణి దంపతులు, భజన మండలి సీనియర్ సభ్యులు

పోటీల్లో గెలిచి.. విజేతలుగా నిలిచి..

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

పోటీల్లో పాల్గొన్న ఎంఎస్ఎం విద్యార్థులు, విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థి దశలో చరవాణికి దూరంగా ఉండి శ్రద్ధగా చదువుకొని నైపుణ్యాలు పెంపొందించుకోవాలని అక్కయ్యపాలెంలోని ఎంఎస్ఎం పాఠశాల ప్రిన్సిపల్ పవన్‌కుమార్, ద్వారకానగర్‌లోని రవీంద్ర భారతి పాఠశాల ప్రిన్సిపల్ గాయత్రీదేవి పేర్కొన్నారు. 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల్లోని విద్యార్థులకు శనివారం వక్తృత్వ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై పోటీలు జరిపారు. ఎంఎస్ఎం విద్యార్థులు ఎస్.కావ్యశ్రీ(10వ తరగతి) ఆర్.గిరిష్(8వ తరగతి), వై.శశివర్ధన్‌కుమార్(9వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో కైవసం చేసుకుని విజేతలుగా నిలిచారు. రవీంద్ర భారతి పాఠశాలలో కె.తనుశ్రీ(7వ తరగతి), కె.శివాని(7వ తరగతి), యు.లాస్య(8వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, నిర్వాహకుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న రవీంద్ర భారతి విద్యార్థులు, విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి చేరుకోవచ్చు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకుని, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని గాయత్రి విద్యాపరిషత్తు ఉపాధ్యక్షుడు డి.దక్షిణామూర్తి కోరారు. ఎంవీపీ కాలనీ, ద్వారకానగర్ బ్రాంచిలకు చెందిన కంప్యూటర్ సైన్స్, బీకాం డిగ్రీ విద్యార్థుల స్వాగత వేడుకలను శనివారం ద్వారకానగర్ గాయత్రి కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు, క్రీడల్లో రాణించి మెరుగైన గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఆచార్య ప్రగడ రాజగణపతి మాట్లాడుతూ.. అధ్యాపకులు అంకిత భావంతో సేవలు అందిస్తున్నారని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల సంచాలకుడు డి.గిరిధర్, ఇతర ప్రతినిధులు డి.శేషపద్మ, కె.కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గాయత్రి విద్యాపరిషత్తు ఉపాధ్యక్షుడు దక్షిణామూర్తి

కుటుంబంలో స్త్రీ పాత్ర కీలకం

కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : కుటుంబం అభివృద్ధిలో స్త్రీ పాత్ర కీలకమని శ్రీకృష్ణ విద్యామందిర్ ప్రధానోపాధ్యాయురాలు వి.నర్మద అన్నారు. శనివారం ద్వారకానగర్ పాఠశాలలో మాతృమూర్తుల సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు డాక్టర్ పీకే.జయలక్ష్మి, ఎల్.ఉజ్వల, అంజలి ప్రసాద్ తదితరులను ఆహ్వానించి, సత్కరించారు. అనంతరం నర్మద మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజంలో గుర్తింపు తెచ్చుకోవడం అభినందనీయమన్నారు. డాక్టర్ ధరణిప్రియ, ఇతరులు ప్రసంగించారు.

'లేబర్ కోడ్స్ అమలు చేయొద్దు'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కి, నాలుగు లేబర్ కోడ్స్‌ను అమలు చేసేందుకు ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్న తీరు దారుణమని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ అన్నారు. శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో కార్పొరేట్ శక్తులకు అండగా నిలిచే లేబర్ కోడ్స్ అమలును నిలిపేయాలన్నారు. ఆందోళనలో సంఘం నాయకులు ఆదినారాయణ, అచ్యుతరావు, వెంకటరావు, మన్మథరావు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో పాల్గొన్న ఏఐటీయూసీ నాయకులు

సిరి వినాయక ఆలయ వార్షికోత్సవం

వినాయక ప్రతిమను ఊరేగిస్తున్న భక్తులు

అల్లిపురం, న్యూస్‌టుడే : అల్లిపురం సమీప నేరేళ్లకోనేరు సిరి వినాయక ఆలయ వార్షికోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ అర్చకులు కామేశ్వరరావు ఆధ్వర్యంలో స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం ఆలయంలో పూజలు చేశారు. 26న అన్నదానం ఏర్పాటు చేస్తామని ఆలయ ప్రతినిధి రమేష్ తెలిపారు.

● **కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యం**

కార్పొరేషన్, న్యూస్‌టుడే : దేశంలో కార్మిక చట్టాలను సవరించి, నాలుగు కోడ్స్‌గా అమల్లోకి తీసుకురావడం హర్షణీయమని సీనియర్ భాజపా నాయకుడు, జీవీఎంసీ కార్మిక సంఘం ప్రతినిధి వి.వి.వామనరావు పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ... అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చేలా కేంద్రం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.

● **పని చేసే వారికి గుర్తింపు**

కార్పొరేషన్, న్యూస్‌టుడే : కష్టపడే వారికి వైకాపాలో గుర్తింపు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. నగరానికి చెందిన రేయి డేవిడ్‌రాజు వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికైన సందర్భంగా, శనివారం ఆశీలుమెట్టలోని గణేష్‌కుమార్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పలువురు నాయకులు, కార్యకర్తలు కలిసి డేవిడ్‌రాజును అభినందించారు.

● **విరాళం అందజేత**

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 39వ వార్డు శ్రీ భూలోకమ్మ, పోలేరమ్మ, పోతురాజు స్వామి పండగకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ విరాళం అందించారు. శనివారం తన కార్యాలయంలో ఆలయ నిర్వాహకులకు రూ.10 వేలు ఇచ్చారు.

● **పార్టీ బలోపేతంపై దృష్టి**

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ రాష్ట్ర పరిశీలకులు మార్టిన్ లూథర్ అన్నారు. శనివారం జగదాంబకూడలిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని భాజపా అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై క్షేత్రస్థాయిలో ప్రచారం చేసి, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలన్నారు. పార్టీ నాయకులు రామారావు, కమలాకర్, రమణ, ప్రియాంక దండి తదితరులు పాల్గొన్నారు.

● **కాంప్లెక్స్‌లో గుర్తుతెలియని మృతదేహం**

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ఆర్టీసీ కాంప్లెక్స్‌లో శనివారం గుర్తుతెలియని మృతదేహాన్ని గుర్తించిన ప్రయాణికులు వెంటనే రెండో పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కాంప్లెక్స్ పరిసరాల్లో భిక్షాటన చేస్తూ, జీవనం సాగించే వ్యక్తిగా గుర్తించారు. ఇతర ఆధారాలు లభ్యం కాకపోవడంతో మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. బంధువులు ఎవరైనా ఉంటే స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

నిత్యం అందుబాటులో ఉంటా: ఎమ్మెల్యే

వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, అధికారులు

గురుద్వారా, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిత్యం అందుబాటులో ఉంటానని ఉత్తరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు పేర్కొన్నారు. సీతమ్మధారలోని భాజపా కార్యాలయంలో శనివారం ఉదయం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి, ప్రజా పనులు, జీవీఎంసీ, పారిశుద్ధ్యం, విద్యుత్, పట్టణ ప్రణాళిక, వీఎంఆర్‌డీఏ, రైతుబజార్ల సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో స్వర్ణాంధ్ర సభ్యులు అక్షయపాండ, చైతన్య, దివ్య, రామకృష్ణ, కూటమి నాయకులు ఈ.సుజాత, కె.వెంకటేశ్, రాంబాబు, శ్రీనివాస్, కీర్తి, బి.మోహన్, బంగారురాజు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

సీతంపేట, గురుద్వారా, న్యూస్‌టుడే: పాత్ర ఇండియా సంస్థ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై సత్యం కూడలిలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగులంతా కలసి 'సేఫ్ డ్రైవ్- సేవ్ లైఫ్' నినాదంతో వాహన చోదకుల దగ్గరికి వెళ్లి శిరస్త్రాణం, సీట్‌బెల్ట్ ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, డ్రైవింగ్‌లో మొబైల్ ఉపయోగించకుండా ఉండాలని అవగాహన కల్పించారు. ప్రజలకు భద్రతపై అవగాహన పెంచడమే తమ లక్ష్యమని ఉద్యోగులు తెలిపారు. సహకరించిన ట్రాఫిక్ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పాత్ర ఇండియా ఉద్యోగులు

'మధ్య తరగతి మందహాసం' పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వి.వి.రమణమూర్తి, తదితరులు

సీతంపేట, న్యూస్‌టుడే: దివంగత బెహరా వెంకట సుబ్బారావు రాసిన సర్వసభ్య రచనల సంపుటి 'మధ్య తరగతి మందహాసం' పుస్తకావిష్కరణ శనివారం విశాఖ పౌర గ్రంథాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రైటర్స్ అకాడమీ వ్యవస్థాపకుడు వి.వి.రమణమూర్తి హాజరై మాట్లాడారు. మానవతా విలువలు గల కథలు ఈ పుస్తకంలో ఉండటం గొప్ప విషయమన్నారు. మధ్య తరగతి జీవితం ఎలా ఉంటుందో ప్రతి కథలో దాగి ఉందని చెప్పారు. పుస్తక రచయిత కుమారుడు బెహరా సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ తన తండ్రికి విశాఖ ఉన్న అనుబంధం కారణంగా ఈ పుస్తకాన్ని ఇక్కడ విడుదల చేశామన్నారు. అరసం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు సభకు అధ్యక్షత వహించగా రచయితలు డి.వి.సూర్యారావు, జయంతి ప్రకాష్‌శర్మ, హనుమంతరావు పుస్తక సమీక్ష చేశారు.

దశల వారీగా అభివృద్ధి పనులు

అల్లిపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ పరిధి 32వ వార్డు అభివృద్ధికి దశల వారీగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం అల్లిపురం సమీప నేరేళ్లకోనేరు ప్రాంతంలోని కార్పొరేటర్ కందుల నాగరాజు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. చలువతోటలో కల్యాణ మండపం, ఏడుగుళ్ల ప్రాంత నివాసులకు గృహాలు నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం కార్పొరేటర్ నాగరాజు చొరవతో 170 మంది పేదలకు ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కళ్లద్దాలు అందిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, తదితరులు

పక్కా ప్రణాళికతో బోధన సాగాలి

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈఓ

అల్లిపురం, న్యూస్‌టుడే : పాఠశాలల ఉపాధ్యాయులంతా బోధనాంశాలపై శ్రద్ధ వహించాలని డీఈఓ ప్రేమ కుమార్ అన్నారు. శనివారం అల్లిపురం సమీప ఎంజీఎం ఉన్నత పాఠశాలలో మహారాణిపేట మండలంలోని పది ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై డీఈఓ మాట్లాడుతూ... ప్రతి సబ్జెక్టులో విద్యార్థులు ముందుండేలా పక్కా ప్రణాళికతో బోధన సాగించాలన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు పుష్యరాగం, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం ఏర్పాటు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : సూర్యాబాగ్ సమీప పాపాహోంలో ఆశ్రయం పొందుతున్న చిన్నారులకు శనివారం ప్రభుత్వ ఛాతీ, ఊపిరితిత్తుల ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. సూపరింటెండెంట్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో చిన్నారులకు అవసరమైన మందులు అందజేశారు. కార్యక్రమంలో పాపాహోం అధ్యక్షులు సూర్యప్రకాశరావు, ఉపాధ్యక్షులు పంపాన వెంకటేశ్వరరావు, రమేష్, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, తదితరులు

అయ్యప్ప స్వామికి అభిషేకం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలో శనివారం అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. శ్రీ మణికంఠ సేవా పీఠం గురుస్వామి గణేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని, భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. స్థానిక నాయకులు నర్సింహాచారి, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

మురళీనగర్: సెక్టార్-8 వాకర్స్ క్లబ్ సభా ప్రాంగణంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. ఉదయం 6:30 నుంచి 10:30 వరకు జరిగే ఈ శిబిరంలో ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ, వాసన్ ఐకేర్, క్లోవ్ డెంటల్ ఆసుపత్రి వైద్యులు పరీక్షలు చేసి మందులు అందజేస్తారన్నారు. కాలనీవాసులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

శత జయంతి మహోత్సవ శుభాకాంక్షలు

అపర భగీరథుడు, నిస్వార్థసేవతో విద్య, వైద్య, అనంత దాహార్తిని తీర్చిన కలియుగ దైవం శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా వారి శత జయంతి మహోత్సవ శుభాకాంక్షలు. బాబావారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలని ఆశిస్తూ...

CHAITANYA DEGREE & PG COLLEGE FOR WOMEN
Affiliated to Andhra University
Estd:1996
Chaitanya Nagar, Old Gajuwaka Visakhapatnam-26.
Contact: 9247569901, 9160314464
✣ With or without AP PGCET Rank ✣ Hostel Facility available
✣ Merit Scholarships / Fees Concession for Poor and Merit Students
PG COURSES
M.Sc. Microbiology M.Sc. Organic Chemistry M.Sc. Mathematics
M.Sc. Analytical Chemistry M.Sc. Computer Science MHRM

నేడు సత్యసాయి శత జయంతి వేడుకలు

సాయివ్రతాల్లో పాల్గొన్న కాలనీవాసులు

మురళీనగర్, న్యూస్‌టుడే: భగవాన్ శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సత్యసాయి భజన మండలి ప్రతినిధులు తెలిపారు. ఉదయం 5 గంటలకు మహానగర సంకీర్తన, 9 గంటలకు స్థానిక పాఠశాలల్లో మిఠాయిలు పంపిణీ, 10 గంటలకు సామూహిక సత్యసాయి సహస్రనామ పూజ, నామసంకీర్తన, 12 గంటలకు మహానారాయణ సేవ, సాయంత్రం 5:30కు నామ సంకీర్తన అనంతరం బాలవికాస్ చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, ఊయల సేవ, సామూహిక దీపారాధన ఉంటుందని పేర్కొన్నారు. శనివారం జరిపిన సత్యసాయి దివ్య వ్రతాల్లో సాయిభక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ప్రపంచానికి శాంతి, ప్రేమ గొప్పతనాన్ని చాటిచెప్పిన మహనీయుడు భగవాన్ సత్యసాయి బాబా అని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి అన్నారు. సత్యసాయి బాబా జయంతి సందర్భంగా శనివారం చినవాల్తేరు పట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేజీహెచ్ సుభోజనం కేంద్రంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ బి.బంగారయ్య, ఫౌండేషన్ సభ్యులు పట్టా రమేష్‌బాబు, వెంకటలక్ష్మి, భారతి, భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న డాక్టర్ వాణి, తదితరులు

అవగాహన కల్పిస్తున్న శిశు గృహ అధికారులు, సిబ్బంది

చట్టబద్ధంగా దత్తత పొందడం శ్రేయస్కరం

మాధవధార, న్యూస్‌టుడే: పిల్లలు లేని దంపతులు చట్టబద్ధంగా దత్తత పొందడం శ్రేయస్కరమని శిశు గృహ మేనేజర్ ఏ.సుజాత అన్నారు. దత్తత మాసోత్సవంలో భాగంగా శనివారం ఆర్అండ్‌బీ వద్దనున్న శిశు గృహలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళారులు, మధ్యవర్తుల ద్వారా అక్రమంగా దత్తత తీసుకోవడం చట్టరీత్యా నేరమని, మూడేళ్ల వరకు జైలు శిక్షతో పాటు అపరాధ రుసుం విధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సోషల్‌వర్కర్ ఎస్.వి.ఎస్.రామలక్ష్మి, డీపీఓ శ్రీలత, సూపర్‌వైజర్ వెన్నీషా, బి.మమత, సులేఖ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

30న అంబేడ్కర్ ఆలోచనలపై సదస్సు

సీతంపేట, న్యూస్‌టుడే: డా.బి.ఆర్.అంబేడ్కర్ ఆలోచనలపై భారీ సదస్సు నిర్వహించనున్నట్లు దళిత సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జి.వి.ప్రభాకర్ నేతృత్వంలో శనివారం సాయంత్రం రామాటాకీస్ రోడ్డులోని అంబేడ్కర్ భవన్‌లో వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ నెల 30న అంబేడ్కర్ భవన్‌లో భారతదేశ రాజకీయాలు - రాజ్యాంగ నైతికత - అంబేడ్కర్ ఆలోచనలపై సదస్సు ఉంటుందన్నారు. రచయిత, ఎకనామిస్ట్ పరకాల ప్రభాకర్, మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలం, ఎమ్మెల్సీ పి.రవీంద్రబాబు, ఆచార్య కె.పల్లవి హాజరవుతారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ కోశాధికారి గారా సత్యనారాయణ, పొన్నాడ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, స్టీల్‌ప్లాంట్ ఎస్సీ, ఎస్టీ సంఘం, భీమ్‌సేన, వివిధ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సదస్సు కరపత్రాలను విడుదల చేస్తున్న దళిత సంఘాల నాయకులు

మరమ్మతులు చేపడుతున్న సిబ్బంది

ఎట్టకేలకు తీగలు సరిచేశారు..

మాధవధార, న్యూస్‌టుడే: జీవీఎంసీ 51వ వార్డు అంబేడ్కర్ కాలనీలో ప్రధాన రహదారిపై కిందకు వాలుతూ ప్రమాదకరంగా ఉన్న 33 కేవీ విద్యుత్తు తీగలను విద్యుత్తు స్తంభాన్ని ఏర్పాటు చేసి సరి చేశారు. గత కొన్ని రోజులు విద్యుత్తు తీగలు వాలి ఉండటంతో భారీ వాహనాలు వెళ్లేటప్పుడు వాటిని తగలడంతో స్థానికులు నిత్యం భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వార్డు జనసేన అధ్యక్షుడు గుడివాడ అప్పారావు ఆధ్వర్యంలో కాలనీవాసులు విద్యుత్తుశాఖ అధికారులు విన్నవించడంతో స్పందించిన అధికారులు తీగలను సరిచేసి సమస్యను పరిష్కరించారు.

ఆదర్శమూర్తికి అశ్రుతాంజలి

మీతో గడిపిన ప్రతిక్షణం మా హృదయంలో చిరస్మరణీయం. మీ జీవన ప్రయాణంలో నడిచిన ప్రతి అడుగు మాకు సదా ఆచరణీయం. పరమేశ్వరుని సన్నిధిలో మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ... భార్య: ఒమ్మి రమాదేవి
కుమారుడు - కోడలు: విశ్వనాథ్ మనోహర్ - నందిని
అల్లుడు - కుమార్తె: కోండ్ర రాజేష్ - స్నేహదీప్తి
మనుమలు, మనుమరాళ్లు: షణ్ముక్, ఖుషి, శ్రేష్ఠ, వైష్ణవి మరియు బంధుమిత్రులు
కీ।।శే।। శ్రీ ఒమ్మి నరసింహ రావు గారు
Retd. STO, VZM
జననం: 05-01-1960 మరణం: 01-11-2025
పెద్దకర్మ: తేది. 23-11-2025 ఆదివారం భీమిలి, జె.వి. అగ్రహారంలో మా స్వగృహము నందు జరుపబడును.
సెల్: 9966664992

STOCK MARKETలో
డబ్బులు సంపాదించడం ఎలా?
సులభంగా... సంతోషంగా

FREE SEMINAR
NOVEMBER 22nd SATURDAY 7 PM
NOVEMBER 23rd 11 AM 3 PM SUNDAY 7 PM
ELEGANT HOTEL
Opp. 7 Hills Hospital, Waltair Main Road, Ram Nagar, Visakhapatnam.
KRISHNA KAILAS
703 280 4888
703 280 5888

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

నియామకపత్రాలు అందజేత

గాజువాక, న్యూస్‌టుడే : నోవల్ ఇన్ఫోటెక్ సంస్థ, మ్యాజిక్ బస్ ఆధ్వర్యంలో గాజువాకలో శనివారం మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఐటీ, బ్యాంకింగ్ రంగాలకు చెందిన పలు కంపెనీల యాజమాన్య ప్రతినిధులు మేళాలో పాల్గొన్నారు. నోవల్ ఇన్ఫోటెక్ అధినేత అభిలాష్, భాజపా గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు యువతకు నియామక పత్రాలను అందజేశారు. తెలుగు యువత కార్యదర్శి మొల్లి పెంటిరాజు, నాయకులు డి.కృష్ణంరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నియామకపత్రాలు అందజేస్తున్న ప్రతినిధులు కేఎన్ఆర్, అభిలాష్, తదితరులు

ఐకమత్యంతో హక్కుల సాధన

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ఐకమత్యంతో మత్స్యకారులు తమ హక్కుల సాధనకు ముందడుగు వేయాలని భాజపా రాష్ట్ర మత్స్యకార సెల్ మాజీ కన్వీనర్ గరికిన పైడిరాజు అన్నారు. ప్రపంచ మత్స్యదినం సందర్భంగా గంగవరం కూడలిలో జీబీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక సమావేశం, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భాజపా నగర ఉపాధ్యక్షుడు దీనంకొండ కృష్ణంరాజు, నాయకులు పావనీ, కె.పద్మమాధవి, పేర్ల సత్యారావు, నూకరాజు, తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్య దినోత్సవంలో పాల్గొన్న పైడిరాజు, తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ

సమస్య: జీవీఎంసీ 71వ వార్డు సుందరయ్య కాలనీ, శ్రీరామ్‌నగర్‌లో కొండప్రాంత కాలువల శుభ్రత లేకుండా పోయింది. వుడాకాలనీ టింపనీ స్కూలు ఎదురు రోడ్డులో కాలువలు చెత్తతో నిండి ఉన్నాయి. –సీహెచ్ వెంకటేశ్వర్లు, బీసీరోడ్డు, సాయి, వుడాకాలనీ,

సమాధానం: సిబ్బందికి తగిన ఆదేశాలిచ్చాం. – కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్

పూడిక సమస్యకు తెర..

స్పందనకు వందనం

నడుపూరు (గాజువాక), న్యూస్‌టుడే : పూడిక నిండిన కాలువల్లో వ్యర్థాలను జీవీఎంసీ సిబ్బంది తొలగించారు. 'ఈనాడు'లో శనివారం 'మేమున్నాం మీకుతోడుగా..'లో వచ్చిన వార్తలకు అధికారులు స్పందించారు. జేసీబీ సాయంతో నడుపూరు, బీసీ రోడ్డు కాలువల్లో పూడికను వెలికితీసి మురుగుపారేలా చేశారు.

సాయమందిస్తూ.. సేవలో తరిస్తూ..

నేడు సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు

మానసిక వికలాంగుడికి జుట్టు కత్తిరిస్తున్న సాయి భక్తులు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–2), న్యూస్‌టుడే: 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు' అన్న సత్యసాయిబాబా మాటలను సత్యసాయి సేవాసమితి ఆచరించి చూపిస్తోంది. ఉక్కునగరం సెక్టారు-2లోని శ్రీసత్యసాయి ఆధ్యాత్మిక సేవా కేంద్రం నిర్వహిస్తున్న పలు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలే దీనికి నిదర్శనం 1991 జనవరి 24న కేవలం ఆరుగురు భక్తులతో తొలుత భజన కేంద్రంగా ప్రారంభమై నేడు సుమారు 500 కుటుంబాలతో ఇందులో భాగస్వాములు కావటం విశేషం. ఆ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఇవే..

అమృత కలశం..: ప్రతి నెలా ఒక్కో నిరుపేద కుటుంబానికి 10 కేజీల బియ్యం, 1 కిలో కందిపప్పు, అరకిలో చింతపండు, 1 లీటరు నూనె అందిస్తారు. అలా సుమారు 110 కుటుంబాలు ఈ సేవలను ఇప్పటికి పొందాయి.

నారాయణ సేవ..: ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఆదివారం అవసరం ఉన్నవారికి, అచ్యుతాపురం దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలలో భోజనం అందిస్తారు. దీంతో పాటు నిత్యనారాయణ సేవ పేరుతో ఆలయంలో ప్రతి రోజూ ఇద్దరికి భోజనం పెడతారు.

దీన జనోద్ధరణ పథకం: ఆలయం ప్రాంగణంలోని గదుల్లో ఆరుగురు అనాథ పిల్లలను చేరదీసి వారి చదువులకు, ఆరోగ్యానికి, నివాసానికి సహాయం చేస్తున్నారు. వీరిలో కొంతమంది ఉన్నత చదువులకు చేరుకోగా, మరికొందరు ఉద్యోగాలలో స్థిరపడ్డారు.

వైద్యసేవలు..: ఏటా రెండు సార్లు ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించి అవసరమైన వారికి శస్త్రచికిత్సలకు సాయమందిస్తారు. మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. వీల్‌ఛైర్లు, ట్రైసైకిళ్లు, కళ్లద్దాలు, హియరింగ్ ఎయిడ్స్, క్యాలీపర్సులు అందజేస్తున్నారు.

స్వీయ ఉపాధి పథకాలు: నిరుద్యోగ మహిళలకు జూట్ బ్యాగుల తయారీపై శిక్షణ, ఉచిత టైలరింగ్ శిబిరాలు, సబ్బులు, ఫినాయిల్ తయారీపై శిక్షణ ఇస్తున్నారు. సుమారు 500 మంది మహిళలు లబ్ధిదారులుగా ఉన్నారు. 10 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు అందజేశారు.

పిల్లలకు బాల వికాస్ : యువత ప్రేరణ కోసం నెలకు ఒకసారి స్ఫూర్తి కార్యక్రమం నిర్వహిస్తుంటారు. ప్రతి ఆదివారం 6-15 ఏళ్ల పిల్లలకు బాలవికాస్ తరగతులు నిర్వహించి వారిని ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా తీర్చిదిద్దుతున్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలకు దుస్తులు అందించిన సమితి సభ్యులు

సాయి బోధనలు పాటిస్తూ..: సాయి బోధనలు మాకు ఎప్పుడూ స్ఫూర్తి మంత్రాలే. ఆయన చూపిన సేవా మార్గం ఆచరించటం మాకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నాం. ఇందులో ఎంతో మంది భాగస్వాములు అవుతున్నారు. పేదలకు సేవ చేయటం కంటే గొప్పపని ఏముంటుంది.

– జి.రామకృష్ణ, కన్వీనర్, సత్యసాయి సేవా సమితి

హెచ్‌టీ విద్యుత్తు లైన్ల సమస్య తీరింది

అక్కిరెడ్డిపాలెం (ఆటోనగర్), న్యూస్‌టుడే: జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాం గ్రామ ప్రజల అనేక ఏళ్ల సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. గ్రామంలో ఇళ్లపై నుంచి 33కేవీ విద్యుత్తు హెచ్‌టీ లైన్లు వెళ్తున్నాయి. దీంతో ఆయా ఇళ్లలో ఉండేవారు భయపడుతూ గడిపేవారు. సమస్య దీర్ఘకాలికంగా ఉండటంతో స్థానికులు పలుమార్లు అధికారులు, నాయకుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. శనివారం జోన్-2 ఈఈ బీకే నాయుడు, డీఈఈ రామకృష్ణ, శ్రీనివాస్, ఏఈ చంద్రశేఖర్, స్వర్ణ గ్రామంలో పర్యటించారు. ఆవాసాలపై నుంచి ఉన్న హెచ్‌టీ లైన్లు తొలగించి ప్రత్యామ్నాయ మార్గంలో తరలించామని అధికారులు పేర్కొన్నారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చొరవతో సమస్య పరిష్కారమయిందని కూటమి నాయకులు కరణం ముత్యాలనాయుడు తెలిపారు.

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

నేను సర్వసిద్ధి అనంతలక్ష్మి W/o వెంకటేశ్వరరావు D.No.1-5-127 అక్కిరెడ్డిపాలెం, గాజువాక, విశాఖపట్నం. తేది. 19-11-25న నేను అక్కిరెడ్డిపాలెం నుండి ఆటోనగర్ వెళ్ళుతుండగా మార్గమధ్యలో నా యొక్క భూమి యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి. డాక్యుమెంట్స్ No.1772/2021, 8481/2024 ఈ భూమి డాక్యుమెంట్స్ ఎవరికైన దొరికినయెడల ఈ క్రింది నెం.కి Contact చేయండి

Cell: 9704012409

PUBLIC NOTICE

Under the instructions of my client M/S SHRIRAM FINANCE LIMITED, NAD Cross road Branch, Visakhapatnam, I issue the following notice to general public. My client intends to grant loan to Mr. KUNDETI RAJ KUMAR S/o Kundeti Pydi Raju by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

Visakhapatnam District, Gopalapatnam Sub-District, Greater Visakhapatnam Municipal Corporation area, Purshothapuram village covered by S. No.31, Plot No.197 an extent of 175 Sq. yards or 146.32 Sq. meters of site together with ACC sheet shed is measured and bounded by:
East: Plot No.240 - 45 feet or 13.71 meters; South: Plot No.198- 35 feet or 10.66 meters; West: Road - 45 feet or 13.71 meters; North: Plot No.196 - 35 feet or 10.66 meters.

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar, Seethammadhara, Visakhapatnam-13.
Mobile No. 9885166648
Mail: sreenivaskoduri@gmail.com

Visakhapatnam
Dt.22.11.2025

‘లేబర్ కోడ్స్ అమలు చేయొద్దు’

కార్పొరేషన్, న్యూస్‌టుడే : పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కి, నాలుగు లేబర్ కోడ్స్‌ను అమలు చేసేందుకు ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్న తీరు దారుణమని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ అన్నారు. శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో కార్పొరేట్ శక్తులకు అండగా నిలిచే లేబర్ కోడ్స్ అమలును నిలిపేయాలన్నారు. ఆందోళనలో సంఘం నాయకులు ఆదినారాయణ, అచ్యుతరావు, వెంకటరావు, మన్మథరావు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమానికి ప్రాధాన్యం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : దేశంలో కార్మిక చట్టాలను సవరించి, నాలుగు కోడ్‌గా అమల్లోకి తీసుకురావడం హర్షణీయమని సీనియర్ భాజపా నాయకుడు, జీవీఎంసీ కార్మిక సంఘం ప్రతినిధి వి.వి.వామనరావు పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చేలా కేంద్రం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.

విజ్ఞాన్ కళాశాలలో డ్రోన్ ఎక్స్‌పో

డ్రోన్ ఎక్స్‌పోలో అధ్యాపకులు, విద్యార్థులు

అగనంపూడి, న్యూస్‌టుడే : దువ్వాడలోని విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం అక్షయ ఏరోస్పేస్ ఆధ్వర్యంలో డ్రోన్ ఎక్స్‌పో నిర్వహించారు. విద్యార్థులకు మానవ రహిత ఏరియల్ వాహనాలు, ఆకాశ మ్యాపింగ్ విధానాలు, డ్రోన్ తయారీ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ జె.సుధాకర్, రెక్టార్ మధుసూదనరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు

సింధియా (జవహర్‌నగర్), న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతంలో పలుచోట్ల శనివారం రాత్రి గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. స్థానిక జనతాకాలనీ, ఇందిరాకాలనీ, ఆర్కేపురంలో గౌరీ సేవా సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను చేశారు. సాయంత్రం నుంచి మల్కాపురం సీఐ గొలగాని అప్పారావు పర్యవేక్షణలో ప్రత్యేక సిబ్బందితో గస్తీ నిర్వహించారు.

ఇందిరాకాలనీలో గౌరీ పరమేశ్వర ఆలయం వద్ద పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు, తదితరులు

మల్కాపురం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 62వ వార్డు ప్రకాష్‌నగర్‌లో శ్రీ గౌరీ పరమేశ్వరుల స్వామివారిని వైకాపా పశ్చిమ సమన్వయకర్త మళ్ల విజయప్రసాద్ శనివారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలను చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ బల్లా లక్ష్మణరావు, స్థానిక గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బాలాజీకి ప్రత్యేక పూజలు

అక్కిరెడ్డిపాలెం (షీలానగర్), న్యూస్‌టుడే: షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీవారికి సుప్రభాతసేవ, తోమాలసేవ, అభిషేకం, అర్చన అనంతరం అలంకరణ చేసి విశిష్ట పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసమారాధన జరిగింది. సాయంత్రం శ్రీవారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అలంకరణ చేసి సహస్ర నామార్చన పూజ చేపట్టారు. భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

WANTED TEACHERS

We are looking for a well qualified LADY TEACHERS to handle all the subjects for Primary Classes.

Timings : 10:30 A.M to 4:00 p.m on working days

ATTRACTIVE SALARY.

HAMSAVAHINI ENGLISH MEDIUM SCHOOL
(Recognised by the Govt. of A.P)
Akkireddypalem, Nr. BHPV, Vizag.
Cell : 8008584176, 9160901544

స్తంభానికి మరమ్మతులు

ఈనాడు కథనానికి స్పందన

ఎన్ఏడీకూడలి (బుచ్చిరాజుపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 90వ వార్డు ఎన్ఏడీఎల్ 80 అడుగుల రహదారిలోని విద్యుత్తు స్తంభం రోడ్డువైపు ఒరిగిపోయి ఉంది.. దీనిపై 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు ఒరిగి ఉన్న స్తంభాన్ని సరిచేశారు.

గోపాలపట్నంలో సినిమాలు

శ్రీనరసింహ: 12ఏ రైల్వేకాలనీ, నరసింహ: జిగిరిస్ పార్వ్ ప్రేమంటే

ఎస్టీబీఎల్‌లో: స్క్రీన్-1: రోడ్డు టు రివేంజ్, స్క్రీన్-2: 12ఏ రైల్వే కాలనీ, స్క్రీన్-3: రాజు వెడ్స్ రాంబాయి, స్క్రీన్-4: ప్రేమంటే

మంచి ఫలితాలపై దృష్టిసారించాలి

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఈవో సోమేశ్వరరావు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ఈ ఏడాది పదోతరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రణాళికలు వేసుకోవాలని జిల్లా ఉప విద్యాశాఖాధికారి సోమేశ్వరరావు అన్నారు. శనివారం గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలుర, బాలికోన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. పదోతరగతి పరీక్షల షెడ్యూలు వచ్చినందున 100 రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలన్నారు.

ప్రసంగించి.. ప్రశంసలు పొంది..!

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న చైతన్య మహిళా జూనియర్ కళాశాల ప్రతినిధులు

ఉపన్యాసం ఇస్తున్న విద్యార్థిని

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాక చైతన్య మహిళా జూనియర్ కళాశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'కృత్రిమ మేధ (ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు..' అన్న అంశంపై నిర్వహించిన ఉపన్యాసం (స్పీచ్) పోటీల్లో బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన మీనాక్షి, షర్మిళ, కీర్తిలకు కళాశాల ప్రిన్సిపల్ ఆర్.రాధ, అధ్యాపకుడు నాయుడు చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

బాపూజీ విద్యానికేతన్‌లో..

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో దిబ్బపాలెం బాపూజీ విద్యానికేతన్ స్కూల్‌లో శనివారం విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అన్న అంశంపై నిర్వహించిన ఉపన్యాసం (స్పీచ్) పోటీల్లో విజేతలుగా నిలిచిన తనూజ, దీక్షిత, పవన్‌దీప్‌లకు పాఠశాల డైరెక్టర్ ఎం.వి.నాయుడు, ఇన్‌ఛార్జి శోభ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న బాపూజీ విద్యానికేతన్ ప్రతినిధులు

ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బాధిత కుటుంబాలకు సాయం

సరుకులు అందిస్తున్న ట్రస్టు సభ్యులు

అగనంపూడి, న్యూస్‌టుడే: గాజువాక పీఆర్ దరి శాంతినికేతన్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన రెండు బాధిత కుటుంబాలకు సాయం అందించడానికి అగనంపూడిలోని సర్వహిత ఛారిటబుల్ ట్రస్టు ముందుకొచ్చింది. శనివారం ఆయా కుటుంబాలను కలిసి నెలకు సరిపడా నిత్యావసరాలు, వస్త్రాలు, వంట సామగ్రి రూ.10 వేల నగదు అందజేశారు. ట్రస్టు వ్యవస్థాపకుడు గుదే సుశీలగజేంద్రరావు, ప్రతినిధులు పట్టా రామఅప్పారావు, ఎం.మస్తాన్ రెడ్డి, వి.వెంకటరమణ, లక్కరాజు రాము, కె.హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

[illegible]

చట్టరీత్యా బాధ్యులు కాగలరు మరియు సదరు వ్యవహారములు చెల్లనేరవు.

ఆస్తి వివరములు : గాజువాక మండలం, వడ్లపూడి గ్రామము, సర్వే నెం.87/1, 86/3 చేరిన 0.73 సెంట్లుకి హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణము: ఎం.లక్ష్మణరావు భూమి, పడమర: మా తాలూక స్థలము, ఉత్తరం: గెడ్డ.

ఇట్లు .. శశాంక్ ప్రగడ, అడ్వకేటు
(Cell : 7036918714)
ఫ్లాట్ నెం.301, సన్‌రైజ్ విహార్ అపార్టుమెంటు, విశాఖపట్నం–41.
Cell No: 9550202241

శస్త్రచికిత్స విజయవంతం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : షీలానగర్ కిమ్స్ ఆసుపత్రి వైద్యులు క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తిచేశారని ఆసుపత్రి పీఆర్వో గిరి ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల ప్రకారం.. విశాఖపట్నంకు చెందిన ఓ వ్యక్తి(60)కి పక్షవాతం రాగా ఆసుపత్రికి వచ్చారు. పరీక్షించగా.. మెదడులో ప్రధాన రక్తనాళం మూసుకుపోయి ఉంది. బ్రెయిన్‌స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉందని గుర్తించిన వైద్యులు గడ్డకట్టిన రక్తనాళాన్ని తొలగించేందుకు మెకానికల్ థ్రాంబెక్టమీ చికిత్స చేశారు. తొమ్మిది నిమిషాల్లో చికిత్సను విజయవంతంగా పూర్తి చేయడంతో రోగి రక్తప్రసరణ సాధారణ స్థితికి చేరుకుంది. రోగి కోలుకుంటున్నారని వైద్యులు పోతుల వెంకటేశ్ తెలిపారు.

పరిసరాల శుభ్రతపై అవగాహన

గోపాలపట్నం(కొత్తపాలెం), న్యూస్‌టుడే: పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని జీవీఎంసీ 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్, 8వ జోన్ కమిషనర్ శంకరరావు అన్నారు. 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్- స్వచ్ఛ విశాఖ'లో భాగంగా స్థానిక వార్డు పరిధిలోని ఎల్లపువానిపాలెంలో శనివారం పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, మలేరియా విభాగం, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆర్పీలు, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గురునాథరావుకు నివాళులు

అక్కిరెడ్డిపాలెం: మాజీమంత్రి, దివంగత గుడివాడ గురునాథరావు వర్ధంతి శనివారం ఆయన స్వగ్రామం మిందిలో జరిగింది. గుడివాడ అప్పన్న మెమోరియల్ ట్రస్టు, గుడివాడ అభిమానులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీమంత్రి గుడివాడ అమర్‌నాథ్ పాల్గొని గురునాథరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ట్రస్టు ఛైర్మన్ గుడివాడ అప్పలరామ్మూర్తి, మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకట్రామయ్య, నాయకులు గుడివాడ లతీశ్, పల్లా చిన్నతల్లి, సంగ్రాన నూకరాజు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవానికి తరలిరావాలి

రాజ్యాంగ దినోత్సవ గోడపత్రికలను విడుదల చేస్తున్న అంబేడ్కర్ అభిమాన సంఘం ప్రతినిధులు

సింధియా(నెహ్రూనగర్), న్యూస్‌టుడే : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఈనెల 26న నగరంలో నిర్వహిస్తున్న సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అంబేడ్కర్ అభిమాన సంఘాల ప్రతినిధులు తరలిరావాలని స్థానిక ఎస్సీ సంఘాల ప్రతినిధులు కోరారు. ఈ మేరకు శనివారం సాయంత్రం గుల్లలపాలెం మార్కెట్ వద్ద జైభీమ్ సంఘ నాయకులు నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో సంఘాల నాయకులు పూండి మల్లేశ్వరరావు, గుడాల బాబూరావు, సంపత్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

యువత ఉపాధికి కృషి

సింధియా, న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని భాజపా నాయకులు కె.బద్రీనాథ్ అన్నారు. ఈ మేరకు శనివారం పశ్చిమ ఎమ్మెల్యే గణబాబుని కలిశారు. గతంలో ఎన్నడూ లేనంతగా మెగాజాబ్ మేళాను స్వీయ పర్యవేక్షణలో నిర్వహించి 320 మందికి ఉపాధి చూపించిన ఘనత ఎమ్మెల్యే గణబాబుకే దక్కుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యేను వారు సత్కరించారు. కార్యక్రమంలో భాజపా నాయకులు జ్ఞానేశ్వర్, సంతోష్, సోమాదుల సురేష్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే గణబాబుని సత్కరిస్తున్న భాజపా నాయకులు బద్రీనాథ్, జ్ఞానేశ్వర్ తదితరులు

సదస్సుల సమయంలోనే సొబగులు

ఎన్ఏడీకూడలి (కాకానినగర్), న్యూస్‌టుడే : నగరంలో ఏదైనా భారీ సదస్సులు జరిగినప్పుడు మాత్రమే విమానాశ్రయ మార్గంలోని విగ్రహాలకు రంగులు వేస్తున్నారు. తర్వాత పట్టించుకునే వారు కరవవుతున్నారు. ఇటీవల విశాఖలో సి.ఐ.ఐ. భాగస్వామ్య సదస్సు జరిగిన సమయంలో విమానాశ్రయ కూడళ్లలోని విగ్రహాలకు రంగులు వేసి ముస్తాబు చేశారు. మిగతా రోజుల్లో ఈ విగ్రహాలు దుమ్ము పట్టి కళావిహీనంగా ఉంటున్నా అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు.

పైపులైను ధ్వంసం.. దారంతా అధ్వానం..!

ఫోకస్

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: భూగర్భ తాగునీటి పైపులైను పగిలిపోవడంతో పెదగంట్యాడ ప్రధాన మార్గం చెరువును తలపించింది. ఉదయం జీవీఎంసీ పంపు ఆపరేటర్లు కుళాయిలు వదిలేసరికి దుర్గవానిపాలెం శివాలయం గేటు ముందే పైపులైను జాయింట్ పగిలి నీరంతా ఎగజిమ్మి రహదారిని చిత్తడిగా మార్చింది. కాలం చెల్లిన పైపులను మార్చాలని పలుమార్లు నివాసితులు నీటిసరఫరా విభాగం అధికారులకు విన్నవించుకున్నా నేటికి లైన్లను మార్చలేదు. ప్రతిసారి లైన్ల లీకులతో తాగునీరు నేలపాలవుతోందని, కొత్త లైన్లు వేసి ఇక్కట్లు తీర్చాలని వీరంతా కోరుతున్నారు.

అటు తవ్వకాలు.. ఇటు ఇక్కట్లు

దర్పణం

కణితిరోడ్డు (గాజువాక), న్యూస్‌టుడే : నిత్యం రద్దీగా ఉంటే కణితిరోడ్డులో విద్యుత్తు లైన్ల పనుల కారణంగా ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఎదురెదురుగా వచ్చే వాహనాలతో ఒకటే రద్దీ కనిపిస్తోంది. జగ్గు సెంటర్ నుంచి వై.జంక్షన్‌కు వెళ్లే ఈ మార్గంలో ఒక వైపున పైపులైను, కేబుల్‌లైన్ల పనులు జరుగుతున్నాయి. ఆటోనగర్, గంగవరం పోర్టుకు ఉత్పత్తుల లోడింగ్, అన్‌లోడింగ్‌కు రాకపోకలు సాగించే భారీ వాహనాలతో పాదచారులు, వాహనచోదకులు అసౌకర్యం చెందుతున్నారు. శుక్రవారం ఉదయం, సాయంత్రం కిక్కిరిసిన రద్దీ కనిపించింది. త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

పర్యాటక మార్గంలో చిమ్మ చీకట్లు

క్లిక్ క్లిక్

మల్కాపురం, న్యూస్‌టుడే : ప్రముఖ పర్యాటక ప్రాంతమైన యారాడకు వెళ్లే ఘాట్ రోడ్డులో రాత్రయితే అంధకారం నెలకొంటోంది. నిత్యం యారాడ గ్రామస్థులతో పాటు బీచ్‌ను సందర్శించడానికి పెద్దసంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. ఆర్టీసీ బస్సులు కూడా ఈ మార్గాన వెళ్తుంటాయి. అయితే చీకటి వల్ల ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉంది. వాహనాల దీపాలే దిక్కవుతున్నాయి. ఈ మార్గంలో విద్యుత్తు దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

బాబా వారి 100 వ జన్మదినోత్సవ సందర్భముగా సత్యసాయి....భగవాన్ శ్రీ సత్యసాయి బాబా గా ఎందుకు కొలుస్తున్నారో అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. వారి ప్రభోదనలకనుగుణంగా జీవించాలి. ఆధ్యాత్మికతతో మానవ సేవ చేసిన మహనీయుడు, మనమందు నడయాడిన దైవస్వరూపమే..భగవాన్ శ్రీ సత్యసాయిబాబా.
క్షణాల్లో ప్రింటింగ్ అయ్యే జపాన్ మెషినరీ
బ్రోచర్లు, పోస్టర్లు, పాంప్లెట్స్, విజిటింగ్ కార్డులు, శుభలేఖలు, ప్రొడక్ట్ స్టిక్కర్లు, అన్ని ప్రింటింగ్ చేయబడును.
BHASKAR PRINT VISION THE COMPLETE PRINTING SOLUTIONS
Sunitha Complex, Behind Malabar Gold, Beside Srikanya, Gajuwaka
905 905 3888, 800 800 2666

100వ జయంతి శుభాకాంక్షలు
With Deep Devotion and Reverence, I humbly offer my pranams at the Divine Lotus Feet of Bhagawan Sri Sathya Sai Baba, Whose Teachings of Love, Service, Truth and Compassion continue to inspire Millions across the world. May Swami's blessings guide us toward righteousness, Peace and Service to humanity.
KINTALI VIJAY SHANKAR
B.Com, LLM
Senior Lawyer Civil & Criminal
Opp: Annapurna Theatre, KURMANNAPALEM, VSP-46
Cell: 9505544200
IMPERIAL CHAMBER OF LAW Panel Advocate cum standing Council for JBDEPL.; Swathi Promoters, Etor Ventures; Abhijeet Group of Companies; Peregrine Guarding Co: Mahendra Auto Finance; GSK, HORLICKS, SRIRAM HEAVY VEHICLES FINANCE & EXPERT IN DRT CASES

శత జయంతి మహోత్సవ శుభాకాంక్షలు
అపర భగీరథుడు, నిస్వార్థసేవతో విద్య, వైద్య, అనంత దాహార్తిని తీర్చిన కలియుగ దైవం శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా వారి శత జయంతి మహోత్సవ శుభాకాంక్షలు. బాబావారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలని ఆశిస్తూ...
CHAITANYA DEGREE & PG COLLEGE FOR WOMEN
Estd:1996 Affiliated to Andhra University
Chaitanya Nagar, Old Gajuwaka Visakhapatnam-26.
Contact: 9247569901, 9160314464
✣ With or without AP PGCET Rank ✣ Hostel Facility available
✣ Merit Scholarships / Fees Concession for Poor and Merit Students
PG COURSES
M.Sc. Microbiology M.Sc. Organic Chemistry M.Sc. Mathematics
M.Sc. Analytical Chemistry M.Sc. Computer Science MHRM

శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా వారి 100వ జయంతి శుభాకాంక్షలు (23-11-25)
'జన్మదిన సందేశం'
స్వామితత్వము విశ్వప్రేమయని మీరు తెలిసికొనియేయున్నారు. అయినను, మరల చెప్పుచున్నాను. నేను ప్రతివానిలోను ఉన్నాను. ప్రతి ప్రాణిలోను ఉన్నాను. కాబట్టి మీరెవరినీ ద్వేషించకండి. ఎవరిని నిందించకండి. అందరిని ప్రేమించండి. అదే మీరు నన్ను గౌరవించవలసిన సరియైన మార్గము.
ప్రార్థించే పెదవుల కన్నా.. సేవలు చేసే చేతులు మిన్న
గునిశెట్టి గున్నారావు
సాయిరామ్‌నగర్, కొత్త గాజువాక, విశాఖపట్నం -26

(c) eenadu

ఈనాడు విజయనగరం

ఆదివారం నవంబరు 23, 2025

అదో విషం.. అందుకే ఈ వేషం

'ఒకప్పుడు దర్జాగా ఉండేవాడ్ని.. గంజాయి అమ్ముకుని బతికేవాడ్ని.. చివరికి పోలీసులకు దొరికిపోయి ఇలా అయిపోయా.. నా ఆస్తులు సీజ్ చేసి పేదోడ్ని చేసేశారు.. మీరు నాలా కావొద్దు.. మత్తు పదార్థాలకు చిక్కొద్దు.. అదో విషం' అంటూ ఓ నిందితుడి జీవితం ఎలా మారిపోయిందో చెప్పారు ఎస్.కోట పట్టణానికి చెందిన పోలీసులు. శనివారం ఇలా నలుగురు వ్యక్తులను వేషధారణలతో ప్రజల ముందుంచి అవగాహన కల్పించారు. - న్యూస్‌టుడే, ఎస్.కోట

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

మాదిగ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, మాదిగ అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుం బీకులు నేడు (23 నవంబరు. 2025 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

లాహిరి.. లాహిరి.. లాహిరిలో!!

ఎత్తయిన కొండల నడుమ, చల్లని నీటిలో బోటు షికారంటే ఆ ఆనందమే వేరు కదూ.. తాటిపూడి జలాశయంలో కొన్ని నెలల క్రితం ప్రారంభమైన ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున స్పందన వస్తోంది. ఇక్కడ ప్రస్తుతం 12 బోట్లు ఉన్నాయి. పెడల్స్, స్పీడ్, కయాకింగ్ తదితర పడవల్లో లాహిరి.. లాహిరి.. లాహిరిలో అంటూ సందర్శకులు తెగ తిరిగేస్తున్నారు. - ఈనాడు, విజయనగరం

అందాలలో.. అహో.. మహోదయం

మబ్బు కొండలు.. వాటిపై భారీ చెట్ల రూపంలో పరచుకున్న పచ్చదనం.. మధ్యలో ఉషోదయాన్ని పంచే జలపాతాలు.. పక్షుల కిలకిల రావాలు.. వీటన్నింటినీ మించి పాలనురగల్లా కనిపించే తెల్లని మేఘాలు.. వెళ్లే పర్యాటకులకు ఉషోదయాన్ని పంచుతూ, రోజంతా ఆహ్లాదం అందేలా ఆకట్టుకుంటున్నాయి గంట్యాడ మండలం ఎగువ కొండపర్తి సమీపంలోని గిరిశిఖరాలు. ఇటీవల ఇక్కడ అనంత వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించారు. దీంతో పెద్దఎత్తున భక్తులు, సందర్శకులు తరలి వస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఇలా మేఘాలు కొండలపై దట్టంగా అలుముకుని అబ్బురపరుస్తున్నాయి. - న్యూస్‌టుడే, గంట్యాడ



నగరానికి పచ్చని గొడుగు

- న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

విజయనగరం నగరపాలక సంస్థను పచ్చనివనంలా మార్చనున్నారు. ఈమేరకు పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు ప్రణాళిక వేశారు. ఇందులో భాగంగా డివిజన్ల వారీగా ఫల, పుష్ప, ఔషధ గుణాలు కలిగిన మొక్కలను అందించనున్నారు.

అప్పట్లో వదిలేశారు..: వైకాపా హయాంలో పచ్చదనం కరవైంది. గతంలో హరిత నగరాల పేరిట 2,650 వరకు నాటారు. మెగా ప్లాంటేషన్ కింద రూ.52.95 లక్షలతో మరో 5,650 వేశారు. ఇందులో ఒక్కటీ కానరావడం లేదు. కేవలం హరిత నగరం కార్యక్రమానికే రూ.26 లక్షల ఖర్చు చూపించారు. ట్రీగార్డుల కోసం అదనంగా రూ.18.20 లక్షలు కేటాయించారు. నామ ఫలకాలు కొంటామని ఇంకో రూ.75 లక్షలు వెచ్చించారు. ఇవన్నీ ఏమయ్యాయో తెలియని పరిస్థితి.

మిద్దెకు ప్రోత్సాహం..: స్థానికంగా మిద్దె పంటలను సైతం ప్రోత్సహిస్తున్నారు. ఎరువుల అందజేతతో పాటు ఉద్యాన శాఖ సమన్వయంతో శిక్షణలు ఇస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛాంధ్ర అవార్డ్స్-2025లో స్వచ్ఛ ఎస్‌ఎల్‌ఎఫ్(స్లమ్ లెవెల్ ఫెడరేషన్) విభాగంలో జిల్లాస్థాయిలో ఐక్యమత్య మహిళా సమాఖ్య పురస్కారాలు దక్కించుకున్నాయి.

తాజాగా ఇలా..: కూటమి రాకతో ఈ ఏడాది జూలైలో 3 వేల మొక్కలు నాటారు. పార్కులు, చెరువులు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, సెంటర్ మీడియన్లు, రోడ్ల పక్కన వేశారు. తాజాగా ఎన్ క్యాప్ నిధులు రూ.20 లక్షలతో 50 వేల పండ్ల మొక్కలు వేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. తొలి విడతగా 5 వేల వరకు వేశారు.

అన్నిచోట్లా..: 'వివిధ వారీగా మరికొన్ని రోజుల్లోనే 45 వేల మొక్కలు నాటనున్నాం. రక్షణకు గానూ వెయ్యి ట్రీగార్డులు తెప్పిస్తున్నాం. కొత్త ప్రాంతాలకు తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నాం' అని కమిషనర్ నల్లనయ్య తెలిపారు.

ఎకరాకు రూ.లక్ష డిమాండు!!

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: విజయనగరంలోని అశోక్ బంగ్లాలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం ఎమ్మెల్యే అదితి గజపతిరాజుతో కలిసి ప్రజా దర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలపై 18 వినతులు స్వీకరించారు. మార్క్‌ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజు, ఓఎస్డీ శ్రీధర్‌రాజా, తహసీల్దారు కూర్మనాథం తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏడుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం రూ.6.30 లక్షలు అందజేశారు.

దివ్యాంగుడి సమస్యను వింటున్న మంత్రి, ఎమ్మెల్యే

పింఛను ఇప్పించరూ..

రాకోడుకు చెందిన బి.సంతోష్ కుమార్ దివ్యాంగుడు. బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో మంచానికే పరిమితమయ్యాడు. వృద్ధులైన తల్లిదండ్రులే పెద్దదిక్కయ్యారు. కూలి పనులు చేస్తూ కుమారుడి బాగోగులు చూస్తున్నారు. గ్రామస్థుల సహకారానికి తోడు అప్పులు చేసి కుమారుడి తల భాగానికి మూడు సార్లు శస్త్రచికిత్స చేయించారు. పింఛనిచ్చి ఆదుకోవాలని మంత్రిని కోరారు.

లంచం అడుగుతున్నారు..

గ్రామాల్లో రీసర్వే సరిగా జరగలేదని, మళ్లీ నిర్వహించాలని బి.నర్సింగరావు, జి.పోలినాయుడు ఆధ్వర్యంలో పలువురు రైతులు కోరారు. వివరాలు ఆన్‌లైన్ చేసేందుకు అధికారులు ఎకరాకు రూ.లక్ష డిమాండు చేస్తున్నారని రాకోడు గ్రామానికి చెందిన అన్నదాతలు వాపోయారు.

వీలైతే సొమ్ము.. కుదిరితే కొంత భూమి

- ఈనాడు, విజయనగరం

'వీఆర్వో సారూ నా భూమికి సంబంధించి మ్యుటేషన్‌కు దరఖాస్తు చేసుకున్నా. మీరు ఆర్ఐతో మాట్లాడితే నా పని జరుగుతుంది. మీ సార్‌కి కూడా చెప్పా.. కొద్దిగా చూడండి.' అని దరఖాస్తుదారు ప్రాధేయపడ్డారు. డబ్బులన్నీ వాళ్లకేనా.. మాకూ ఏదో ఒకటి చేస్తే బాగుంటుందని సదరు ఉద్యోగి డిమాండు చేశారు. విజయనగరం జిల్లాలోని ఓ మండలానికి చెందిన వీఆర్వో అన్న మాటలివి.

విలువ కట్టి.. కాసులు పట్టి

- భూముల ధరలకు అనుగుణంగా డిమాండు చేస్తున్నారని రైతులు చెబుతున్నారు.
- ఎకరానికి కనిష్ఠంగా రూ.5 లక్షల వరకు వసూలు చేస్తున్నారు
- బొబ్బిలిలో పనిచేసిన ఓ ఉద్యోగి గతంలో జగనన్న కాలనీలకు భూముల కొనుగోళ్ల విషయంలో చక్రం తిప్పారు. ఈ అక్రమాలపై విజిలెన్స్, సీఐడీ విచారణ జరిగింది.
- కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి సంబంధించి భూసేకరణలో భాగంగా పరిహారం చెల్లింపుల్లో వారిదే కీలక పాత్ర
- బాడంగి మండలంలో మహవీర్ కంపెనీకి చెందిన భూములు కబ్జా చేసేందుకు కన్నేసిన అక్రమార్కులకు అధికారులు సహకరిస్తున్నారని తెలుసుకున్న ఓ ప్రజాప్రతినిధి తీవ్రంగా హెచ్చరించారు.

విజయనగరంలోనే ఎక్కువ..

మ్యుటేషన్లు, పాస్ పుస్తకాల జారీ, ఆన్‌లైన్ చేయడం, బదిలీ, పేర్ల మార్పు, వారసులకు అనుసంధానించడం తదితర పనులకు దోచేస్తున్నారు. ఇలాంటి వ్యవహారంలోనే మూడు రోజుల కిందట కొత్తవలస తహసీల్దారు సస్పెండ్ అయ్యారు. గతంలో విజయనగరం మండల ఉప తహసీల్దారు, ఈ ఏడాది ముగ్గురు వీఆర్వోలు అనిశాకు చిక్కారు. ఎస్.కోట నియోజకవర్గంలోని ఓ మండల తహసీల్దారు కీలక ప్రజాప్రతినిధి అండదండలున్నాయని అక్రమాలకు పాల్పడుతున్నారు. మాటేసినా అనిశా అధికారులకు చిక్కకుండా తప్పించుకున్నారు. జిల్లాకు చెందిన ఓ అధికారిణి ఏకంగా భూమే అడుగుతున్నట్లు తెలుస్తోంది.

★ గతంలో జామి మండలంలో పనిచేసిన తహసీల్దారు అలమండ సంత సమీపంలో అయిదెకరాల గ్రామకంఠాన్ని వైకాపాకు చెందిన నాయకుడికి అప్పనంగా రాసిచ్చేశారని ఉన్నతాధికారులకు ఇప్పటికే ఫిర్యాదు అందింది.

రెవెన్యూ శాఖలో యథేచ్ఛగా వసూళ్ల పర్వం

- మన్యం జిల్లాలో గతంలో జియ్యమ్మవలస తహసీల్దారు, పార్వతీపురం ఆర్ఐ అవినీతి నిరోధక శాఖకు పట్టుబడ్డారు. సాలూరు తహసీల్దారు సస్పెన్షన్‌కు గురయ్యారు. మరికొందరు సిబ్బందిపై ఫిర్యాదులు అందాయి.

ఉమ్మడి జిల్లాలో కొందరు రెవెన్యూ ఉద్యోగుల తీరు విమర్శలకు తావిస్తోంది. దాదాపు అన్ని రకాల పనులకూ లంచాలు డిమాండు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఎక్కువ ఫిర్యాదులు వారిపైనే వస్తున్నాయి. దీంతో ఉన్నతాధికారులు సైతం చర్యలకు వెనకాడడం లేదు.

నేడు కలెక్టరేట్‌లో సత్యసాయి శత జయంత్యుత్సవాలు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: భగవాన్ శ్రీసత్యసాయిబాబా శత జయంత్యుత్సవాలను ఆదివారం ఉదయం 9.30 గంటలకు విజయనగరంలోని కలెక్టరేట్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి పండగగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో అధికారులంతా హాజరై, విజయవంతం చేయాలన్నారు.

తిన్నది వంటబట్టేలా..!!

● ఛార్జీలు పెంచిన ప్రభుత్వం

- న్యూస్‌టుడే, రాజాం

ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత పక్కాగా అమలు చేయనున్నారు. ఇప్పటికే సన్న బియ్యం, కొత్త మెనూతో బలవర్ధక ఆహారం అందుతోంది. పిల్లలు ఇష్టపడి తినేలా మార్పులు చేశారు.

● రెండు జిల్లాల్లో ఏడాది జూన్ నుంచి 3,166 పాఠశాలల్లోని విద్యార్థులకు భోజనం అందిస్తున్నారు. నెలకు రూ.2.96 కోట్ల వరకు ఖర్చువుతోంది. మరో రూ.20 కోట్లను వంట నిర్వాహకుల వేతనాలకు వెచ్చిస్తున్నారు.

తాజాగా నిత్యావసరాల ధరలు పెరగడంతో వంట నిర్వాహకులకు భారంగా మారుతుందని భావించిన ప్రభుత్వం ఆమేరకు ఛార్జీలను పెంచింది. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఈ పెంపు వర్తిస్తుంది.

ఒక్కో విద్యార్థికి ఇలా.. (రూ.లలో)

తరగతి	పాత ధర	కొత్తది
I-5	5.45	6.19
6 నుంచి ఇంటర్	8.17	9.29

ఇదిగో మెనూ..

సోమవారం: అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు, చిక్కీ

మంగళ: అన్నం, రసం, గుడ్డు కూర, రాగి జావ

బుధ: వెజ్ పలావ్, బంగాళదుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, చిక్కీ

గురు: అన్నం, సాంబారు, గుడ్డు కూర, రాగిజావ

శుక్ర: పులిహోరా, చట్నీ (గోంగూర, కూరగాయలు), ఉడికించిన గుడ్డు, చిక్కీ

శని: అన్నం, కూరగాయల కూర, రసం, రాగి జావ, తీపి పొంగల్

వర్తింపు అప్పటి నుంచే..

★ ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు ఫిబ్రవరి 19 నుంచి వర్తింపజేశారు

★ 9 నుంచి ఇంటర్ వరకు ఆగస్టు 8 నుంచి పరిగణిస్తారు

★ ఇంత వరకు అదనపు మెనూ ఛార్జీల కింద 1- 5 తరగతులు చదివే ఒక్కో విద్యార్థికీ రోజుకు 43 పైసలు, ఆరు నుంచి ఇంటర్ వరకు 40 పైసలు ఇచ్చేవారు. ఈ అదనపు ఛార్జీలను మినహాయించారు

★ అయిదో తరగతి వరకు ఒక్కొక్కరికీ రోజుకు రూ. 0.74, ఆరు నుంచి ఇంటర్ వరకు రూ.1.12 మేర పెంచిందని డీఈవో మాణిక్యం నాయుడు తెలిపారు.

మా వారిని విడిపించండి!!

మత్స్యకారుల ఆవేదన

ఈనాడు, విజయనగరం: సరిహద్దు జలాలు దాటి బంగ్లాదేశ్ కోస్టుగార్డులకు చిక్కిన పూసపాటిరేగ మండలానికి చెందిన ఎనిమిది మంది మత్స్యకారులు ఇంకా జిల్లాకు చేరుకోలేదు. అక్టోబరు 22న పట్టుబడి ఆ దేశ జైల్లో ఖైదీలుగా మగ్గుతున్నారు. నెల రోజులు గడిచినా ఎలాంటి సమాచారం లేకపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన జరిగిన తర్వాత కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా అధికారులు స్పందించారు. వారిని విడిపించి క్షేమంగా తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఈనెల 27న సీఎం చంద్రబాబును కలవనున్నట్లు ఎంపీ తెలిపారు. అన్నిరకాలుగా ప్రయత్నిస్తామని పేర్కొన్నారు.

MANAGEMENT SEATS AVAILABLE

LLB 3years | BA . LLB 5years | LLM 2 years

D.Pharma B.Pharma M.Pharma

Cont : 7382478328, 9491606933

POLYCAB LT/HT Power & Control Cables

Stockist:

SPARK ENTERPRISES

DABAGARDENS, VISAKHAPATNAM.

CELL: 9963223454, 9849022345

e-mail: spa_ark2004@yahoo.com

WANTED CIVIL ENGINEERS

B Tech/DCE Having Knowledge in execution of Major Building Projects, CC Roads, Drains etc with minimum 5 years experience having knowledge in handling the project individually and knowledge in taking levels to work at Jangareddygudem, Eluru District, A.P.

RVR INFRA DEVELOPERS

2-1-59, 4th floor, Rayanam's Complex, Opp Subhadra Arcade Complex, Bhanugudi Junction, KAKINADA.

E mail : rvrinfradevelopers@yahoo.com

నారాయణపురం కుడి ప్రధాన కాలువపై శిథిలమైన రెగ్యులేటర్

నారాయణ.. నారాయణ

● ఈసారైనా పనులు జరిగేనా ● జైకా నిధులకు గడువు పెంపు

సంతకవిటి, న్యూస్‌టుడే: నాగావళి నదిపై నారాయణపురం ఆనకట్ట ఆధునికీకరణ పనులకు ప్రభుత్వం మూడేళ్లు గడువు పొడిగించింది. ఆనకట్ట, కుడి, ఎడమ ప్రధాన కాలువలు శిథిలావస్థకు చేరడంతో ఆధునికీకరణకు 2018లో రూ.112.10 కోట్ల జైకా నిధులు మంజూరయ్యాయి. ప్యాకేజీ-1లో రూ.62.46 కోట్లను ఆనకట్ట, ఎడమ ప్రధాన కాలువకు.. ప్యాకేజీ- 2లో రూ.49.64 కోట్లను కుడి ప్రధాన కాలువకు కేటాయించారు. 2018 నుంచి 2025 మార్చి వరకు 35 శాతం పనులు పూర్తయ్యాయి. 2025 మార్చితో గడువు ముగియడంతో ప్రభుత్వం నిలిపేసింది. పొడిగించాలని జలవనరులశాఖ అధికారులు ప్రభుత్వాన్ని కోరారు. దీంతో 2028 వరకు పొడిగిస్తూ కూటమి ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఏయే పనులు చేయాలో గుర్తిస్తున్నామని, ఉన్నతాధికారులకు నివేదించి, ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని నారాయణపురం ఆనకట్ట ప్రాజెక్టు డీఈఈ రవీంద్రనాయుడు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

పాత ధరలతో చేయలేమంటూ..

ఏడేళ్లలో రూ.15 కోట్ల విలువైన పనులు చేపట్టారు. గత ప్రభుత్వం తీరుతో ఇంకా రూ.12 కోట్ల మేర గుత్తేదారుకు చెల్లించాల్సి ఉంది. బకాయిలు ఇవ్వకుండా, పాత ధరల ప్రకారం చేయలేమని అధికారులకు చెబుతున్నారు. మార్కెట్ ధరల ప్రకారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నారు.

బెదరగొడుతున్నారు

మొక్కజొన్న పంట దళారుల పాలు

న్యూస్‌టుడే- రాజాం

జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పంటకు మద్దతు ధర పొందలేక.. దాచుకునే అవకాశం లేక దళారుల బారిన పడుతున్నారు. క్వింటాకు రూ.500 వరకు నష్టపోతున్నారు. కోళ్ల దాణాతో పాటు ఇథనాల్ తయారీకి మొక్కజొన్న వినియోగం బాగా పెరిగినా లాభాలను కళ్లచూడలేకపోతున్నారు.

జిల్లా వ్యాప్తంగా 9,900 హెక్టార్లలో మొక్కజొన్న పంట సాగు చేశారు. 47,500 టన్నుల ఉత్పత్తి వస్తుందని మార్క్‌ఫెడ్ అంచనా వేసింది. ఇందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాకు రూ.2,400 అందిస్తే రైతులకు దోహదపడేది. పంట చేతికందిన సమయంలో వర్షాలు ముంచెత్తాయి. దీంతో నిల్వ చేసుకునే వెసులుబాటు లేకపోవడంతో చాలావరకు తుపాను సమయంలో దళారులకు ఇచ్చేశారు. క్వింటా రూ.2 వేలు, కొన్నిచోట్ల రూ. 1,900లకు మించి కొనలేదు. రాజాం పట్టణంలోని సారధిలో 60 ఎకరాల్లో మొక్కజొన్న సాగైతే.. ఒక్క రైతు వద్దా పంట నిల్వ లేదు. అందరూ రూ. 1,950కు విక్రయించి క్వింటాకు రూ.450 చొప్పున నష్టపోయారు.

ఎంజేవలస రహదారిపై పంట ఆరబోత

ప్రతిపాదనలు పంపాం..

జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మార్క్‌ఫెడ్ ఎండీకి జేసీ లేఖ రాశారు. ఇంకా అనుమతి రాలేదు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

- నడిపేన వెంకటేశ్వరరావు, డీఎం, మార్క్‌ఫెడ్

ఏం తినాలో.. వద్దో చెప్పేస్తారు!!

● అందుబాటులో వెల్‌నెస్ కేంద్రం
● సేవలన్నీ ఉచితం

- న్యూస్‌టుడే, విజయనగరం వైద్యవిభాగం

కొంతమంది అనారోగ్యం బారిన పడ్డాక మేల్కొంటారు. మరికొందరు ఆరోగ్యంగా ఉండాలంటే ఏం చేయాలో ఆలోచిస్తారు. ఈ రెండు వర్గాల వారికీ అవసరమైన సలహాలు, సూచనలు, వైద్యం, చికిత్స, కౌన్సెలింగ్ అందించేందుకు మన దగ్గర ఓ కేంద్రమే ఉంది. అదే వెల్‌నెస్ సెంటర్. విజయనగరంలోని మహారాజా ప్రభుత్వాసుపత్రిలోని ఓ విభాగంలో నడుస్తోంది.

ప్రస్తుతం చాలామంది అసంక్రమణ వ్యాధుల బారిన పడుతున్నారు. అయితే ఏ విధంగా చికిత్స తీసుకోవాలి.? ఎటువంటి ఆహారం తీసుకోవచ్చు.? ఏఏ మందులు వాడాలి.? వంటి విషయాలపై అవగాహన లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలో మధుమేహం, రక్తపోటు, ఊబకాయం, బరువు తగ్గడం, పెరగడం తదితర సమస్యలు తీవ్రమవుతున్నాయి. ఇలాంటి వారంతా కొన్ని ఆహార నియమాలు పాటించాలి. అవేంటో చెప్పడంతో పాటు ఔషధాల వినియోగం, దుష్పరిణామాలను ఇక్కడ వివరిస్తారు.

ఓపీ విభాగం వద్ద రోగులు

నేరుగానే ఓపీ..

ప్రభుత్వాసుపత్రిలో ఓపీ తీసుకుని నేరుగా ఈ కేంద్రానికి వెళ్లొచ్చు. జనరల్ మెడిసిన్ విభాగం వారు కూడా అవసరాన్ని బట్టి ఇక్కడకు రిఫర్ చేస్తారు. ఆధార్‌కార్డు, పాత రిపోర్టులు ఏవైనా ఉంటే తీసుకెళ్లడం మంచిది. వాటి ద్వారా త్వరితగతిన సేవలు అందుతాయి. వ్యాధి తీవ్రతను బట్టి సూచనలు చేస్తారు. అన్నివిధాలా వారే అండగా ఉంటారు. ఎన్‌సీడీ(నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) పరిధిలో ఈ విభాగం ఉంటుంది. ఈ ఏడాది సెప్టెంబరు 17 నుంచి వ్యాధిగ్రస్థులను గుర్తించేందుకు వారు ఇంటింటి సర్వే నిర్వహించారు. వారికి ప్రత్యేక సేవలు అందించనున్నామని సూపరింటెండెంట్ పద్మజ తెలిపారు.

ఎన్‌సీడీ సర్వే ప్రకారం..

వ్యాధి	బాధితులు
అధిక రక్తపోటు	35,066
మధుమేహం	24072
ఊబకాయం	10,045
గొంతు క్యాన్సర్	69
రొమ్ము క్యాన్సర్	82
గర్భాశయ క్యాన్సర్	90

వారానికి రెండు రోజులు..: ప్రతి సోమ, బుధవారాల్లో ఈ కేంద్రం తెరుచుకుంటుంది. చికిత్సలు చేసేందుకు ఇద్దరు వైద్య నిపుణులుంటారు. మందుల గురించి చెప్పేందుకు స్టాఫ్‌నర్సు ఉన్నారు. ఓ డైటీషియన్ వచ్చి ఎలాంటి ఆహారం తీసుకోవాలి.. ఏ సమయంలో తినాలో తెలియజేస్తారు. పరిసరాల శుభ్రత, ప్రవర్తన, దినచర్య, వ్యాయామ తదితర అంశాలపై లెక్చరర్ ఇన్ సోషల్ సైన్స్(ఎల్ఎస్ఎస్) ప్రతినిధి అవగాహన కల్పిస్తారు.

విజయనగరం జిల్లాలో మొట్ట మొదటిసారిగా ఫుల్‌టైం కన్సల్టెంట్ Rheumatologist ఇప్పుడు విజయనగరం సూర్య హాస్పిటల్స్ నందు పూర్తి సేవలు అందించబడును.

Dr.V.Akshay

Consultant Rheumatologist

M.D. (INT MED), PDF

Rheumatology and Clinical Immunology CMC VELLORE

అపాయింట్‌మెంట్ కోసం సంప్రదించండి:

8977057719

Timing: 9 AM to 5 PM

7.PM to 9 PM

సూర్య హాస్పిటల్స్

100ft రింగ్‌రోడ్, షిరిడి సాయిబాబా గుడిదరి, విజయనగరం

Cell: 7989965667, 8977057719

(c) eenadu

ప్రైవేటీకరణను ప్రోత్సహించింది వైకాపానే!

● విశాఖ ఉక్కు కర్మాగారంపై రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొండపల్లి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు కర్మాగారానికి గత అయిదేళ్లలో ఇబ్బందులున్నప్పుడు ఏం చేశారని రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వైకాపాను ప్రశ్నించారు. ప్రైవేటీకరణను ప్రోత్సహించి, స్థిరాస్తి వ్యాపారంతో దందా చేయాలని ఆలోచించారని విమర్శించారు. ఉద్యోగుల భవిష్యత్తును కూడా ఆలోచించకుండా దుర్మార్గంగా వ్యవహరించారన్న విషయం అందరికీ తెలుసన్నారు. క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానమంత్రిని ఒప్పించి కర్మాగారానికి రూ. 11,500 కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. కేంద్ర మంత్రి కూడా ప్రైవేటీకరణ ఆలోచన లేదని ప్రకటించిన విషయాన్ని ఉదహరించారు. 1994, 2000, 2024లో మూడుసార్లు కర్మాగారానికి కేంద్ర నిధులు తీసుకొచ్చిందన్నారు. గతంలో స్టీల్‌ప్లాంట్ 25 శాతం ఆపరేషన్‌లో ఉంటే, ఇప్పుడు 80 శాతం ఆపరేషన్‌లోకి వచ్చిందన్నారు. విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు తర్వాత ప్రపంచమంతా ఏపీవైపే చూస్తోందన్నారు. జిల్లాకు ఐటీ పరిశ్రమలు వస్తాయన్నారు. ఇందుకు సీఎం సుముఖంగా ఉన్నారన్నారు. రైతులు పండించే ప్రతి గింజ కొంటామని భరోసా ఇచ్చారు.

అందరికీ గృహయోగం

● 'ఈనాడు' ఫోన్‌ఇన్‌లో గృహ నిర్మాణశాఖాధికారి మురళీమోహన్

– న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్, ఉడాకాలనీ

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

సొంతిల్లు లేనివారు.. ఇల్లు మంజూరైనా నిర్మించని వారు.. స్థలం ఉండీ ఇల్లు లేని వారు.. నిర్మాణం సగంలో ఉన్నవారు నిరాశ చెందనవసరం లేదని, సంబంధిత కార్యాలయాలు, అధికారులను కలిసి దరఖాస్తు చేస్తే లబ్ధి చేకూరుతుందని, గృహయోగం కలుగుతుందని జిల్లా గృహనిర్మాణశాఖాధికారి జి. మురళీమోహన్ చెబుతున్నారు. 'ఈనాడు ఫోన్‌ఇన్' కార్యక్రమం ద్వారా పలువురు సమస్యలను తీసుకురాగా, వారి సందేహాలను ఆయన నివృత్తి చేశారు.

● రెండు నెలల కింద స్థలం కోసం దరఖాస్తు చేశాం. సచివాలయానికి వెళ్తే.. నా భర్త పేరున విద్యుత్తు మీటరు ఉందని అవ్వదన్నారు? మీటరు ఎలా వచ్చిందో మాకు తెలియదు?

- హేమ గణపతిరాజు, బొబ్బిలి

తహసీల్దారు, విద్యుత్తు సంస్థకు దరఖాస్తులు పెట్టండి? కాకుంటే పీజీఆర్ఎస్‌కు రండి.

స్థలం కావాలి

సొంత స్థలమున్న వారికే ఇల్లు ఇస్తామంటున్నారు? స్థలం, ఇల్లు కావాలని దరఖాస్తు పెట్టుకుంటే తిరస్కరిస్తోంది. గతంలో వీఎన్ఆర్ నంబరు ఉంది. నగరపాలక సంస్థకెళితే బ్లాక్‌లిస్ట్‌లో పెట్టామన్నారు. గతంలో స్థలం మంజూరై ఆగిపోయింది? ఏమి చేయాలి?

- ఈశ్వరరావు, ఎస్.కోట, - మదనాన శ్రీనివాసరావు, పురిటిపెంట, - డి.రుషికుమార్, ఎం.బూర్జివలస, -జగ్గారావు, అయ్యన్నపేట, గంటా స్వప్న, కామేశ్వరరావు, బూడి గోవింద, విజయనగరం

అధికారి: మొదట స్థలానికి ఆప్షను లేదు. కొన్నాళ్ల కిందటే ఇచ్చారు. ఇప్పుడు సచివాలయాల్లో ఆవాస్‌లో పేరు నమోదు చేసుకోవచ్చు. వీఎన్ఆర్ నంబరుంటే తహసీల్దారు వద్దకు వెళ్లండి.

● ఇంటి నిర్మాణం శ్లాబు వరకూ పూర్తయింది. బిల్లు రాలేదు.

- ప్రకాష్, చీపురుపల్లి,
- కర్రి సింహాచలం, బొబ్బిలి,
- రామానాయుడు, చింతలవలస,
- భాస్కరరావు, దెందేరు.

బిల్లు రావడానికి సమయం పడుతుంది. జియో ట్యాగింగ్ చేయడం లేదు.

● లేఅవుట్‌లో పట్టాలిచ్చారు. జియోట్యాగింగ్‌కు ఏఈలు చేయడం లేదు.

- ఎం.రాంబాబు, సర్పంచి, మిర్తివలస,

గతంలో ప్రకటించినట్లు కాకుండా పాత లేఅవుట్‌లో సెంటున్నర మాత్రమే స్థలం ఉంటుంది. లబ్ధిదారులు అంగీకరిస్తే ఇచ్చేందుకు అనుమతి వచ్చింది. ఏఈలకు తెలియజేస్తాం.

● మేం వేరే ప్రాంతం నుంచి వచ్చాం. ఇంటి స్థలం, ఇల్లు కోసం పెడితే నమోదు చేయడం లేదు. స్థలం మంజూరైనా పట్టా రాలేదంటున్నారు. **- షేక్ మదీనమ్మ, కొత్తవలస, - ఏకల రూప, మిర్తివలస**

ముందుగా హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ చేసుకుని, సచివాలయంలో దరఖాస్తు చేయండి. మ్యాపింగ్ మార్చాల్సి ఉంటుంది.

28 మందికి డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతి

కొత్తవలస, న్యూస్‌టుడే: జిల్లాలో గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులు, జిల్లా ప్రజాపరిషత్తు, మండల ప్రజా పరిషత్తుల్లో పనిచేస్తున్న సీనియర్ సహాయకులు 28 మందికి గెజిటెడ్ హోదా కల్పిస్తూ డిప్యూటీ ఎంపీడీవోలుగా ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. ఇందులో 15 మంది జిల్లాలోనే పని చేసేందుకు ఆప్షన్ ఎంచుకున్నారు. ఏడుగురు పార్వతీపురానికి, ఆరుగురు శ్రీకాకుళానికి బదిలీ కానున్నారు. వీరిని డిప్యుటేషన్‌పై గ్రామ, వార్డు సచివాలయాల్లో నియమించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కట్టమనేని భాస్కర్ 19న ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 660 మందికి పదోన్నతులు కల్పించారు. మూడంచెల విధానం అమలులో భాగంగా సచివాలయాల పర్యవేక్షణ, సమన్వయం, పనితీరుకు అవసరమయ్యేలా ఈ పోస్టులు మంజూరు చేశారు. జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి సొంత మండలంలోనే పని చేసుకునేందుకు అవకాశం కల్పించారు.

ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌పై ఫిర్యాదు

పార్వతీపురం గ్రామీణం: పార్వతీపురం మండలం పెదబొండపల్లికి చెందిన సీహెచ్.శ్రీదేవి రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్‌పై గ్రామీణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై సంతోషి శనివారం తెలిపారు. ఆయన తనకు వారసత్వంగా వచ్చిన పొలంలోకి అనుమతి లేకుండా కొంతమంది నాయకులు, ఎస్సీలతో కలిసి వెళ్లారని, పంట నష్టం కలిగించారని, తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు.

పారాది కాజ్‌వేకు మరమ్మతులు

బొబ్బిలి గ్రామీణం: ఇటీవల తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు వేగావతి నదిలో ప్రవాహం పెరిగి.. పారాది కాజ్‌వే పాడైపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీ వాహనాలు రామభద్రపురం, బాడంగి, బొబ్బిలి, తెర్లాం మీదుగా మళ్లించారు. రహదారులు బాగోలేక ఎక్కడికక్కడ వాహనాలు కూరుకుపోయాయి. కాజ్‌వే మరమ్మతులకు నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే బేబినాయన కలెక్టర్ రాంసుందర్‌రెడ్డిని కోరారు. రూ.15 లక్షలు మంజూరు చేయడంతో రెండు రోజులుగా మరమ్మతులు చేస్తున్నారు.

రూ.100 కోట్లతో సాలూరు పురపాలికలకు తాగునీరు

పైలెట్ ప్రాజెక్టు శుద్ధిప్లాంటును పరిశీలిస్తున్న ప్రభాకర్, ఇంజినీరింగ్ అధికారులు

పాచిపెంట, న్యూస్‌టుడే: అమృత్ తాగునీటి పథకంలో భాగంగా సాలూరు మున్సిపాలిటీకి రూ.100 కోట్లతో తాగునీరు సరఫరాకు మున్సిపాలిటీ, ప్రజా ఆరోగ్యశాఖ ఈఎన్‌సీ ప్రభాకర్(అమరావతి), ఇంజినీరింగు అధికారుల బృందంతో పాచిపెంట పెద్దగెడ్డ జలాశయాన్ని, అక్కడ నిర్వహిస్తున్న పైలెట్ ప్రాజెక్టు ప్లాంటు (తాగునీటిశుద్ధి పథకం)ను శనివారం పరిశీలించారు. జలాశయానికి ఆనుకుని ఉన్న కొండపై ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మిత ప్రదేశం, ఊటబావుల నిర్మాణం, నీటి నిల్వ సామర్థ్యం తదితర అంశాలను సమీక్షించారు. జలాశయం నుంచి భూగర్భ పైపుల అమరిక ద్వారా సాలూరు మున్సిపాలిటీకి తాగునీటి సరఫరాపై చర్చించారు. సాలూరులో శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పథకం వివరాలు తెలియజేశారు. పనులు వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఎస్ఈ కామేశ్వరరావు, ఈఈ జ్యోతి, డీఈ ప్రసాద్, పెద్దగెడ్డ జేఈ మోహనరావు పాల్గొన్నారు.

ప్రేమ జంట ఆత్మహత్యాయత్నం

● యువకుడి పరిస్థితి విషమం

రాజాం, న్యూస్‌టుడే: గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ప్రేమ జంట ఆసుపత్రి పాలైన ఘటన రాజాం ప్రాంతంలో చోటుచేసుకుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. రాజాం పట్టణానికి చెందిన ఓ యువకుడు.. గరివిడి మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. యువతి ఇంట్లో చెప్పగా ససేమిరా అన్నారు. దీంతో ఇద్దరూ శుక్రవారం ద్విచక్రవాహనంపై రాజాం వచ్చారు. ఓ హోటల్‌లో గది అద్దెకు తీసుకున్నారు. అక్కడే యువతి మెడలో తాళి కట్టాడు. యువకుడు ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగి కావడంతో ఎలాగైనా బతికేస్తామనుకున్నారు. ఇంతలోనే ఆలోచనలో పడ్డారు. ఇంట్లో తెలిస్తే పరువు పోతుందని భయపడ్డారు. తలెత్తుకోలేమని సంశయించారు. ద్విచక్రవాహనంపై గరివిడి వైపు వెళ్లేందుకు బయలుదేరారు. బొద్దాం సమీపంలోని మైదానంలో వెంట తెచ్చుకున్న గడ్డిమందు తాగేశారు. తొలుత యువతి కొంచెం నోట్లో వేసుకుని వెంటనే బయటకు ఉమ్మేసింది. తాగేసిందనే ఆందోళనలో యువకుడు తాగేశాడు. ఇంతలోనే ఎలాగైనా బతకాలని పరితపించారు. ద్విచక్రవాహనంపై రాజాం ప్రభుత్వాసుపత్రికి వెళ్లారు. యువతి కాస్త తేరుకున్నా.. యువకుడి పరిస్థితి కాస్త విషమంగా ఉన్నట్లు గుర్తించి శ్రీకాకుళం పంపించారు.

విద్యుత్తు తీగలు తగిలి పెయింటర్ మృతి

విజయనగరం పట్టణం: నగరంలోని పద్మావతినగర్-6లో విద్యుత్తు తీగలు తగిలి పెయింటర్ శామ్యూల్ రాజు మృతి చెందిన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. పెయింటింగ్ పనులు చేస్తుండగా విద్యుత్తు సర్వీస్ వైర్లు తగలడంతో మరణించినట్లు మృతుడి భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్‌కుమార్ తెలిపారు.

'ఏఐ టెక్నాలజీ ఇన్ లా' సర్టిఫికేషన్ కోర్సు

ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ఉప కులపతులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఏఐ టెక్నాలజీ ఇన్ లా (ఏజీఐపీఏఐటీఎల్) ఏడాది పీజీ సర్టిఫికేషన్ కోర్సు అందించేందుకు జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయం, విశాఖపట్నం దామోదర సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం మధ్య పరస్పర అవగాహన ఒప్పందం జరిగింది. ఏఐ టెక్నాలజీతో న్యాయపరమైన సేవలందించడం కోర్సు ఉద్దేశం. జేఎన్‌టీయూలో శనివారం రెండు విశ్వవిద్యాలయాల ఉప కులపతులు డా.వి.వి.సుబ్బారావు, డి.సూర్యప్రకాశరావు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ ఏడాది డిసెంబర్‌లో నోటిఫికేషన్ విడుదల చేస్తామని సుబ్బారావు తెలిపారు. అభ్యర్థులు మరిన్ని వివరాలకు వెబ్‌సైట్లను సంప్రదించవచ్చన్నారు.

30లోగా పదోతరగతి పరీక్ష ఫీజు చెల్లించాలి

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్, ప్రైవేటు విద్యార్థుల రుసుములను ప్రధానోపాధ్యాయులు ఈ నెల 30లోగా చెల్లించాలని జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యంనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. రూ.50 అపరాధ రుసుముతో డిసెంబరు 5లోగా, రూ.200 రుసుముతో డిసెంబరు 10లోగా, రూ.500 అపరాధ రుసుముతో డిసెంబరు 15 లోగా చెల్లించాల్సి ఉంది. రెగ్యులర్ విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు కలిపి రూ.125 చెల్లించాలని తెలిపారు. www.bse.ap.gov.in వెబ్‌సైట్‌లో పాఠశాల లాగిన్‌లో మాత్రమే చెల్లించాలని సూచించారు. మార్చి 16 నుంచి ఏప్రిల్ ఒకటి వరకు నిర్వహించనున్న ఈ పరీక్షల షెడ్యూల్ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు చెప్పారు.

మాక్ అసెంబ్లీకి విద్యార్థుల పయనం

విద్యార్థులతో డీఈవో, ఇతర అధికారులు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పోటీల్లో విజేతలైన 9, 10వ తరగతికి చెందిన 8 మంది విద్యార్థులు విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమానికి శనివారం పయనమయ్యారు. ఈ నెల 24న పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మాక్ అసెంబ్లీలో పాల్గొంటారు. ఎమ్మెల్యే, మంత్రి మండలి సభ్యులుగా వ్యవహరిస్తూ శాసనసభ నిర్వహణ, చర్చలు, ప్రశ్నోత్తరాలు వంటి ప్రజాస్వామ్య ప్రక్రియలపై ప్రత్యక్ష అనుభవం పొందుతారని డీఈవో మాణిక్యంనాయుడు తెలిపారు. తన ఛాంబర్లో విద్యార్థులకు సూచనలు చేశారు.

నియోజకవర్గం	విద్యార్థి పేరు	పాఠశాల
బొబ్బిలి	ఎల్.షణ్ముఖరావు	జడ్పీహెచ్ఎస్, పాల్తేరు
చీపురుపల్లి	జి.యశ్వంత్	జడ్పీహెచ్ఎస్, పాలవలస
గజపతినగరం	జి.పవన్‌కుమార్	ఎంజేపీ, కె.కొత్తవలస
నెల్లిమర్ల	జి.వర్షిత, కె.లోహిత్	ఏపీఎంఎస్, భోగాపురం, జడ్పీహెచ్ఎస్ జరజాపుపేట
రాజాం	వి.వెంకటేష్	ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్, ఉంగరాడ మెట్ట
ఎస్.కోట	వి.మనోజ్	జడ్పీహెచ్ఎస్, గంగుబూడి
విజయనగరం	కె.ధనుష్	జడ్పీహెచ్ఎస్, మలిచర్ల

విషాదాన్ని మిగిల్చిన సరదా

సముద్రంలో ఇద్దరు విద్యార్థుల గల్లంతు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: సరదాగా బీచ్‌కు వచ్చిన ఇద్దరు విద్యార్థులు సముద్రంలో మునిగి గల్లంతయ్యారు. వివరాలిలా ఉన్నాయి. బుల్లయ్య కళాశాలలో డిగ్రీ మూడో ఏడాది చదువుతున్న 8 మంది విద్యార్థులు శనివారం వుడాపార్కు లైట్ హౌస్ వద్ద తీరానికి చేరుకున్నారు. ఇందులో నలుగురు స్నానానికి దిగారు. వారిలో నరేంద్రపు ఆదిత్య (20), మానేపల్లి తేజేష్ (20)లను రాకాసి అలలు సముద్రం లోపలికి లాక్కెళ్లిపోయాయి. మరో ఇద్దరు బయటపడ్డారు. సమాచారం అందుకున్న మూడో పట్టణ పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. సీఐ పైడయ్య మాట్లాడుతూ 8మంది విద్యార్థులు పర్యటనకు వచ్చారని, అందులో నలుగురు విద్యార్థినులు ఉన్నారని తెలిపారు. గల్లంతయిన ఇద్దరు విద్యార్థుల కోసం గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. రాత్రయినా ఇద్దరి ఆచూకీ తెలియకపోవడంతో వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఈ ఘటనతో సహచర విద్యార్థులు విషాదంలో మునిగిపోయారు. తేజేస్‌ది పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు కాగా, ఆదిత్యది రాజమహేంద్రవరం.

అడ్వాన్స్‌మెంట్ పరీక్ష

విద్యావిభాగం: అర్హత గల ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులు, జేఐఎస్, ఇతర కేటగిరి వారికి ప్రొఫెషనల్ అడ్వాన్స్‌మెంట్ టెస్ట్-2026 జనవరిలో జరుగుతుందని డీఈవో యు.మాణిక్యం నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుము లేకుండా రూ.200 ఫీజు ఈ నెల 26, 27 తేదీల్లోగా చెల్లించాలన్నారు.

చికెన్ ధరలు

రకం	బ్యాగ్‌లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	118	206	216

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Precast compound walls now at best installation at any property Anakapalli to Srikakulam ✆ 8688031420.

IndiaStudent.Com AI-EdTech Pvt Ltd. Franchise Offer: @5L/Dist & Investors/Partners Welcome, Grow with Us: 9908981464

ఫెన్సింగ్ వేయబడును. మీ రియల్ ఎస్టేట్‌లో, మీ పొలంలో గానీ వేయబడును. అన్ని రకాల మొక్కలు 3 Years Warrantyతో వేయబడును. C: 8074323184.

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్ ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

BUILDING CONSTRUCTION

RCC Precast Compound Wall
STAND UP Strong
73820 13413
82002 36184
GAJANAND CEMENT PRODUCTS
Visakhapatnam

HEALTH & CARE

షుగర్ ఉన్నవారికి షుగర్ కంట్రోల్ రైస్ ఇచ్చట అమ్మబడును.
1కేజి, 5కేజి, 10కేజి, 26కేజి ప్యాకింగ్ లభించును
సంప్రదించవలసిన నెం: 9666687161,8639985849
బ్రాంచ్: ఆర్ & బి రైతుబజార్ ఎదురుగా, కలెక్టర్ ఆఫీస్ బెట్ గేట్ ఎదురుగా, విజయనగరం

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు
Dr.Nirmala Vangapandu M.D.(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician
R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు, VZM
FOR APPOINTMENT : 63054 71147

PEOPLE CARE

OLD AGE HOME

SVS Old age Home VZM. AC, Non AC రూమ్స్ డేఅండ్‌నైట్ ఆయా, నర్సింగ్ ఇంటి వద్దకే ఫిజియోథెరపీ సేవలు, రుచికరమైన భోజనం. ✆ 9440435006, 9347978375.

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ళ స్థలాలు. వెంచర్లు, పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్. కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

FLAT FOR SALE

FLATS FOR SALE
2 BHK 1125 SFT.
3 BHK 1750 SFT.
Deluxe Flats Near Kommadi jn., Highway facing. Paradesipalem, Opp. Audi Car Service Centre.
Club House & Swimming pool
FEW FLATS AVAILABLE No GST
9848948292
9908512090

Tallavalasa Near Tirumala School Close to Highway 950 Sft South Facing New Flats for sale. ✆ 7569397533.

విజయనగరం శ్రీనివాసనగర్ రింగ్ రోడ్డు దగ్గర్లో 2BHK 1160 Sft. కార్ పార్కింగ్‌తో 52 లక్షలు మాత్రమే. అర్జెంట్ సేల్. Ct.: 8249601154.

3BHK G2 1st ఫ్లోర్ E/F 1380 Sft భాగ్యలక్ష్మి ఎన్‌క్లేవ్, ఈజీఫై వెనుక రింగ్ రోడ్, విజయనగరం. for Sale. ✆ 9182650432.

HOUSE FOR SALE

House for sale located at Gundalavari street, D.No:18/3/24, Extent. 874 sq.y. (Negotiable) Direct Party. C:9441650941.

Villas at the cost of apartment, at most happening location of Vizag. Near INS Kalinga Chepalappda. ✆ 9989831259

House Sale/Rent 2bh NW Face 222sy vuda Appr plots sale 267sy SW&NW face VT Agraharam. ✆ 8897096792

2/3 BHK Duplex Villas/ Houses & Residential Villa Plots for Sale in KVR Estates. Sarvannivas, VZM ✆ 9493707594.

శ్రీకాకుళం ఎచ్చెర్ల రాజీవ్ స్వగృహ కార్పొరేషన్-అనమిత్ర టౌన్‌షిప్‌లో 5.50సెం||లో 3BHK డూప్లెక్స్ కంప్లీటెడ్ ఇల్లు కాంపౌండ్‌వాల్‌తో అమ్మకము. ✆ 9849373008

విజయనగరం RTC బస్టాండ్ ఎదురురోడ్డు బాలాజీనగర్ OPP ముత్యాలమ్మగుడి (తోటపాళెం) నందు స్కూల్స్ కాలేజీలు దగ్గర ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును(నో బ్రోకర్స్). ✆ 99854 14306.

LAND FOR SALE

ప్రైమ్ కమర్షియల్ ల్యాండ్ అరికతోట జంక్షన్, రామభద్రపురం (బొబ్బిలి సమీపంలో) వద్ద జాతీయ రహదారికి ఆనుకొని 10 ఎకరాల (N/F) కమర్షియల్ భూమి అమ్మకం. 9704298889, 7731955599

PLOT FOR SALE

33 ft X 66 ft Plot (Total: 242 Sq.Yards) Located at Bobbili Centre, behind 7th Day School. Bank Approved Property Price: Rs.35,000 per Sq.Yard Contact: 9052616313

Global IT Economy Future City Bhogapuram. VMRDA & RERA Approved Open Plots for sale. Cont: 8639765271.

Bhogapuram 1200 Sq. Yards Vizianagaram 1066 Sq. Yards for sale. Contact : 9398478060, 8688031420.

VMRDA with Swimming pool, Resort, Rain Dance, Box Cricket Nr to Collector Office, VZM. 80% Bank Loan C: 9154920207.

200 చ||గ|| S/F "శ్రీకృష్ణ నగర్ లే-అవుట్" JNTU జంక్షన్, VZM. 267 చ.గ. N/F "భాస్కర్ నగర్" తాటిగూడ గ్రామం, గరివిడి అమ్మబడును. ✆ 8802889988, 9542031332.

Chipurapalli From Main Road 3KM Nr. Manasadevi Temple 30 Acers VUDA Layout Nr. by R.S. & Bus Stop. Govt Offices. 9912474621

స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

High Way facing 261Sq.Y site (VMRDA approved) Akshaya Nagar in Nelivada Vill., Bondapalli Mdl, VZM for sale ✆ 9676743732.

15 Cents Plot for sale (1,75,000/- per Cent) at Pandrangi, Anandapuram. Near Google Data Centre 8639045966.

HOUSE PLOTS FOR SALE
Sq.Yard. Rs. 7000/-
10 KM to BHOGAPURAM AIRPORT, 2 KM to JONNADA RING ROAD, GVMC LIMITS, BHEEMILI REGISTRATION. VIZAG DISTRICT.
9151318111
8919189884

SITE FOR SALE
Running A+ Car wash Business on highway opposite Cricket Stadium with Site
Madhurawada Visakhapatnam
✆95816 58074

PLOT FOR SALE
415 sq.yards SALE / Development, Bhondulagudem, Vizianagaram, Very Near to Bypass Road.
Cont.: 9848197197, 9346377999, 9701388799

ఇళ్ళ స్థలాలు అమ్మకం
భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గర్లో 3జిల్లాల నడుమ ఇళ్ళ స్థలాలు
కేవలం గజం 3999/- మాత్రమే
(ఈ నెల వరకు మాత్రమే)
7095005999

భోగాపురం ఎయిర్‌పోర్ట్కు దగ్గరలో 200 చ||గ|| మరియు తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ దగ్గరలో 300, 200 చ||గ|| స్థలములు రీసేల్‌కు కలవు. Contact: 98668 20859.

విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్టు& ఆనందపురం Google చుట్టుప్రక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్‌లోన్‌తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.

Bogapuram Airport‌కి 3 Km డిస్టెన్స్ లో (గేటెడ్ కమ్యూనిటీ, Airport Residence) Open ప్లాట్స్ అందుబాటులో ఉన్నవి. 15,499 మాత్రమే. ✆ 98486 73474.

VZM సీతక్యాంక్ & MIMS ఊటగెడ్డ దగ్గర 200 గజముల Bits '2' కలవు. Contact: 7416816888.

నెల్లిమర్ల రైల్వేస్టేషన్ ఎదురుగా రాజ్ ఐలాండ్ వెంచర్ LP No: 28లో ఉత్తరం రోడ్డుగల 300 చ||గ|| స్థలం అమ్మకమునకు కలదు. ఫోన్: 9505759093.

VZM టౌన్‌లో సైట్స్, ఇల్లులు అమ్మకం. ఉడా VMRDA లే-అవుట్ వెంటనే రిజిస్ట్రేషన్. రెసిడెన్సీ & ఇన్వెస్ట్‌మెంట్‌కు మంచిది. ✆ 7799551096.

KVR Estates శక్తిధార్ ఫేజ్-1 రోడ్ పోటు ప్లాటు అమ్మకం. 33x65=238 గజాలు తక్కువ రేటుకే అమ్మకము. విజయనగరం. ✆ 9493707594.

LEASE/ RENT

ఖాళీ స్థలం ప్రహరీ గోడతో పార్వతీపురం హైవేకి ఆనుకొని వేర్‌హౌస్ గోడౌనులకు అనుకూలం. నీరు మరియు వాష్ రూం కలదు. C: 9398576625.

LEASE/ SALE

INDUSTRIAL LAND FOR SALE / LEASE
KOTHAVALASA - APIIC INDUSTRIAL PARK, KANTAKAPALLI
TOTAL AREA: 9.27 ACRES
ROAD ACCESS: 40 FT ROADS ON BOTH SIDES
BEST SUITABLE FOR: FACTORIES, WAREHOUSES, MANUFACTURING UNITS, LOGISTICS.
CLEAR TITLE - HASSLE FREE REGISTRATION.
9553955144

CONSULTANCY

విజయనగరం జిల్లాలో ఇండ్ల స్థలాలు డెవలప్‌మెంట్‌కు మరియు కమర్షియల్ సైట్లు అవుట్‌రేట్లకు ఇవ్వబడును. ✆ 7095641475, 9700280286.

AGRICULTURE LANDS

Agriculture lands for sale in kumili as well as Chollangipeta. 10 Km distance from Vizayanagaram and 15 Km from Bhogapuram international airport. Contact details Chandrasekhar: 7575969618

TO LET

Rent for House 2BHK in Bhavaninagar, K.L.Puram. Close to JNTU, RTO Office, Tribal University, VZM. ✆ 9014216552, 7382054630.

COMMERCIAL

Commercial Space for Rent/ Lease Ground floor (1200 Sft) & 1st Floor (1700 Sft) at Pradeep Nagar, VZM. C: 8332991662.

Ground floor 3600 Sft building near MR College suitable for clinics, Hospitals and Office spaces Ph:9000773333.

JOBS

బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, బ్రాంచి మేనేజర్స్, కలెక్షన్ మేనేజర్స్, టీమ్‌లీడర్స్, టెలికాలర్స్ M/F వ|| 25 సం||లోపు. Qlf.: 10th to డిగ్రీ జీ|| 15K to 45K. 9133309074

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అవుట్‌సోర్సింగ్/ కాంట్రాక్ట్ పద్ధతిలో వైజాగ్ VZM శ్రీకాకుళం జిల్లాల్లో ఉన్న సంస్థలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, కమర్షియల్ క్లర్క్స్, బుకింగ్ క్లర్క్స్, Jr./ రికార్డ్ అసిస్టెంట్స్, DFO's, స్టాఫ్ నర్స్, MNO, FNO, PO's క్లర్క్స్ ట్రైనీ ఇంజనీర్స్, అటెండర్స్. 10th, ఇంటర్, ఏనీ ITI, బి.టెక్, ఏనీ డిగ్రీ, MBA, MCA జీ: 20K to 50K Age: 18to42 ఇంటర్వ్యూ 24, 25, 26 10 to 5PM C: 7799992384, 7036613555

WANTED
A MULTI CRORE ORGANISATION REQUIRES - DYNAMIC, HIGH AMBITIOUS AREA MANAGERS
M/F : 40 Years+
Prefer : Retired, VRS, Public/Private Sector, Educated House Wives Also
Boarding & Lodging + Salary + Incentives - As per Norms
C.V.SATYANARAYANA
District Forest Office, Rtd./DGM
Seethammadhara, Visakhapatnam
9441123957, 70936 59282

Wanted Telecallers & Managers for Reputed Company, M/F, Work at Kottavalasa & Chipurupalli, Sal: 10 to 15K. ✆ 7893465656.

Wanted - Sales officer, Qfn: Any Degree / ITI. Contact: 91543 93851.

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

రామకృష్ణగ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు పేషంట్లసేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు వర్కర్లు కావలెను భో+వ+మంచి జీతం ✆ 90631 72246, 82475 00792

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96769 01122.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

Vision buzz కంపెనీలో డోర్ టూ డోర్ మార్కెటింగ్ చేయడానికి యువతి యువకులు స్టాఫ్ కావలెను. డైలీ Payment ఇవ్వబడును. ✆ 9550109729.

లలిత హోండా 2 వీలర్ షోరూమ్స్‌లో పనిచేయుటకు సిబ్బంది కావలెను. * బ్రాంచ్ మేనేజర్స్ - కొత్తూరు, పాలకొండ * కంప్యూటర్ ఆపరేటర్(M) - శ్రీకాకుళం బ్రాంచ్‌ల కొరకు ✆9492770556. 8498884111.

గెస్ట్‌హౌస్ నందు పనిచేయుటకు రూమ్ బాయ్స్ కావలెను. ఉచిత వసతి కలదు. జీతం: 8000+2000(భోజనం) వైజాగ్. Ph: 8374463155

విశాఖలో MVP కాలనీలో ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు చైనీస్ మాస్టర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + వసతి సదుపాయం. ✆ 9492261847.

ఇంటివద్దనే ఉండి మేడం దగ్గర ఇంటి పనులు & పర్సనల్ వర్క్ చేయుటకు అమ్మాయి కావలెను. జీతం+వసతి+భోజన సదుపాయం కలదు. ✆ 8790192999.

విజయనగరంలో టిఫిన్స్ మాస్టర్ కావలెను. సమయం ఉదయం 5 నుండి 11 గంటల వరకు చేయవలెను. ✆ 9849909628.

విజయనగరం బ్యాంకు వేల్యూర్ ఆఫీసు నందు పనిచేయుటకు Diploma Civil Engg. కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. C: 9505799599.

ICICI, Axis, IDFC, Kotak, సిటీ యూనియన్, HDFC బ్యాంక్‌లో మేనేజర్, Asst. మేనేజర్, క్యాషియర్స్ కావలెను. (ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్) Q: డిగ్రీ, బి.టెక్, MBA Age: 30లోపు ✆ 8179805919.

VZM 90రోజులు ఉచితంగా కంప్యూటర్ కోర్సు & ఎలక్ట్రానిక్స్ & హార్డ్‌వేర్ సెక్టార్‌లో ట్రైనింగ్‌తోపాటు, ఉద్యోగం కల్పించబడును. SSC (Pass), Inter, డిగ్రీ, ITI (పాస్/ఫెయిల్) Age: 18to35 ✆ 8919050156, 9493359472.

ప్రముఖ సంస్థలో పనిచేయుటకు Drivers (15000-18000), హెల్పర్స్ (12000-15000) విజయనగరం, బొబ్బిలి, సాలూరువారికి మాత్రమే. ✆ 6305450460.

భోగాపురం, తర్లువాడ, అయినాడ New Layouts మార్కెటింగ్ చేయుటకు Persons కావలెను. మంచి కమీషన్+ఇన్సెంటివ్స్+ Dubai Trip. Cont: 9440123604.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

ఆఫీస్‌బాయ్ కం హెల్పర్ గత 40సం|| నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛందసంస్థలో పనిచేయుటకు వ: 45 సం||లోపు 10th P/F. ✆ 9676116243

FACULTY/ TEACHERS

A Private School is seeking applications from Qual., & Exp., candidates for the positions of Teacher and H.M ✆ 9391446385

Wanted Lecturers to teach B.com, M.Com Students on part-time basis: 9640054074. Experience compulsory.

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary- SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

SECRETARIAT- OFFICE STAFF

Data Entry With Office Work Required At Duvvada, Pydhibhimavaram And Parawada. Freshers Can Also Apply. Contact: 9885551250

SECURITY GUARDS

Security Guards Required- Must Pass 10th Class. Contact: 7036636670.

కాకినాడ ఏరియాలో ఒంటిమామిడి ప్రాంతం ప్రముఖ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం భోజనం+ వసతి కలదు. డ్యూటీ: 8 గం|| జీతం: 18,500/- 26 రో|| ✆ 8374164245, 7893197794.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315/- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

(c) eenadu

బొబ్బిలి

• బొబ్బిలి • రాజాం • గజపతినగరం • చీపురుపల్లి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి- 80085 74348

? కిర్తుబర్తిలో అంగన్‌వాడీ చుట్టూ వ్యర్థాలు పేరుకుపోయాయి. - **స్థానికులు** ★ వ్యర్థాలు తొలగింపజేస్తాం. - **విజయ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో** – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

? చీపురుపల్లి పాత ప్రభుత్వ ఆసుపత్రి భవనం సమీపంలో గవిడి వీధికి వెళ్లే రోడ్డు పక్కన చెత్త వేస్తున్నారు. - **స్థానికులు** ★ చెత్త తొలగింపజేస్తాం. - **వేణుగోపాలరావు, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్** – చీపురుపల్లి

? రామభద్రపురం నుంచి వంగపండువలస ప్రధాన దారి పాడైపోయింది. ఇబ్బందులు పడుతున్నాం. - **స్థానికులు** ★ నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపిస్తాం. - **నాయుడు, ఏఈ** – న్యూస్‌టుడే, రామభద్రపురం

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

స్పందనకు వందనం

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఇసుక అక్రమ రవాణాపై 'గుట్టుగా కాదు.. గట్టిగానే తరలిస్తున్నారు' శీర్షికన శనివారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. తహసీల్దారు శ్రీను, ఆర్ఐ రాంకుమార్, వీఆర్వోలు శనివారం తనిఖీలు చేశారు. బొబ్బిలి మండలం అలజంగి వద్ద వేగావతి నదిలో ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని, తహసీల్దారు కార్యాలయానికి తరలించారు. ఒక్కో ట్రాక్టర్ యజమానికి రూ.10 వేలు చొప్పున అపరాధ రుసుము విధించారు.

26న డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు

గజపతినగరం, న్యూస్‌టుడే: గజపతినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీలో మిగులు సీట్లకు ఈనెల 26న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు ధ్రువపత్రాలతో హాజరుకావాలన్నారు. గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, మెంటాడ తదితర మండలాల విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

మాదకద్రవ్యాల నిర్మూలనే ధ్యేయం

తాటిపూడి చేరుకున్న సైకిల్ యాత్ర

గంట్యాడ, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా అభ్యుదయం సైకిల్ యాత్ర చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. యాత్ర శనివారం తాటిపూడి చేరుకుంది. విజయనగరం రూరల్ సీఐ లక్ష్మణరావు, ఎస్సై సాయికృష్ణ స్వాగతం పలికారు. విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు ర్యాలీలో పాల్గొన్నారు. మాదకద్రవ్యాలతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. గంట్యాడ పోలీసుస్టేషన్ వద్ద లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ సంఘీభావం తెలిపారు.

రాజాం.. సమస్యలదే రాజ్యం

న్యూస్‌టుడే– రాజాం

అభివృద్ధి పనులు నిలిపివేయడంతో దుర్గంధంగా మారిన ఎర్రచెరువు

రాజాం పట్టణం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. గడిచిన రెండు దశాబ్దాల్లో నగర పంచాయతీగా.. ఆపై మున్సిపాల్టీగా స్థాయి పెరిగినా అభివృద్ధి మాత్రం పంచాయతీ దశలోనే ఉండిపోయింది. ఇన్నేళ్లవుతున్నా పాలకవర్గం ఏర్పడలేదు. నిధులున్నా పనులు ఆచరణలోకి రావడం లేదు.

రాజాం, పొనుగుటివలస, కొత్తవలస, కొండంపేట, సారధి పంచాయతీలను విలీనం చేస్తూ 2005లో నగర పంచాయతీగా ఏర్పాటు చేశారు. అభివృద్ధి పరుగులు పెడుతుందని ప్రజలు ఆశించారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు ఇచ్చే పథకాలు దూరమవుతాయని ఆందోళన చెందారు. దీంతో అప్పట్లో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తరువాత దీన్ని కొలిక్కి తెచ్చినా.. మళ్లీ పొనుగుటివలస, కొత్తవలసకు చెందిన పలువురు న్యాయస్థానం తలుపుతట్టారు. దీంతో ఎన్నికలకు బ్రేక్ పడింది. 20 ఏళ్లుగా అధికారుల ఏలుబడిలోనే పట్టణం ఉంది.

ఉద్యానం.. అందనంత దూరం

రాజాంలో పార్కుల కొరత వెంటాడుతోంది. సారధి రహదారిలోని కోనేరును అప్పట్లో ఉద్యానంగా తీర్చిదిద్దినా ఆశించిన స్థాయిలో ప్రయోజనం కలగలేదు. చిన్నపాటి కోనేరు కావడంతో నీరు బయటకు పోయే మార్గం లేక నిల్వ ఉండిపోతోంది. ఇందులోనే వ్యర్థాలు వేస్తున్నారు. బొబ్బిలి కూడలిలోని ఎర్రచెరువును రూ.కోటితో అభివృద్ధి చేస్తామని చెప్పినా.. అది పూర్తికాలేదు. ఏపీ అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇప్పుడు థీమ్ పార్కుగా మార్చుతామని చెబుతున్నారు.

ప్రధాన రహదారుల్లో చీకట్లు..

ప్రధాన రహదారుల్లో చిమ్మచీకట్లు అలుముకుంటున్నాయి. రూ.20 కోట్లతో విస్తరణ పనులు చేపట్టిన స్తంభాలు, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయలేదు. జీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల నుంచి పాలకొండ కూడలి వరకు.. గాయత్రీ కాలనీ నుంచి బొబ్బిలి కూడలి వరకు ఏర్పాటు చేయాల్సిఉంది. చీకట్లలో ప్రమాదాల బారిన పడుతున్నారు.

పశువులతో తిప్పలు..

పశువులు రహదారులపై ఉంటున్నాయి. కొన్ని సందర్భాల్లో ఒక్కసారిగా రోడ్డుపైకి ఉరుకుతున్నాయి. చోదకులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పాలకొండ, చీపురుపల్లి, బొబ్బిలి ప్రధాన రహదారుల్లో ఎక్కడ చూసినా పదుల సంఖ్యలో పశువులు సంచరిస్తున్నాయి. పట్టణంలోని సమస్యలు తెలుసుకుంటున్నాం, త్వరలోనే పరిష్కారం చూపిస్తామని పురపాలక కమిషనర్ ఆకురాతి రామచంద్రరావు తెలిపారు. విద్యుత్తు దీపాలు ఏర్పాటు పనులు జరుగుతున్నాయన్నారు.

కేజీబీవీలో హాజరు శాతం పెంచాలి

మెంటాడ, న్యూస్‌టుడే: మెంటాడ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో హాజరు శాతం తక్కువగా ఉందని, పెంచాలని డిప్యూటీ డీఈవో మోహనరావు ఆదేశించారు. శనివారం ఎంఈవో వర్మరాజుతో కలిసి కేజీబీవీని సందర్శించారు. విద్యాలయంలో 239 మంది విద్యార్థులకు గాను.. శనివారం 184 మందే ఉండడంపై ఆరా తీశారు. హాజరు పెంచాలని ఎస్‌వో శారదను ఆదేశించారు. మంచి ఫలితాలు సాధించే దిశగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

దేవాడ గని కార్మికుల నిరసన

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి మండలం దేవాడ బ్లాక్‌లోని మాంగనీసు గని కార్మికులు 150 మంది శనివారం పనులు నిలిపివేశారు. గని యాజమాన్యం తమ గ్రూపునకు చెందిన మూడు సంస్థల ద్వారా పీఎఫ్ వాటాను జమచేస్తోంది. పనిచేస్తున్న గని పేరుమీద మాత్రమే జమచేయాలని కార్మికులు డిమాండు చేశారు. గనిలోని వాహన డ్రైవర్‌పై కార్మికులు దాడికి పాల్పడ్డారని యాజమాన్య ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు నిర్వహిస్తున్నామని ఎస్సై లోకేశ్వరరావు తెలిపారు.

బహుమతుల ప్రదానం.. బొండపల్లి: ఇటీవల గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా దేవుపల్లిలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. శనివారం హెచ్‌ఎంలు కె.ఎల్లంనాయుడు, వైవీ రమణ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు.

ప్రసంగం.. ప్రశంసనీయం

రాజాం పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ''ప్రతిభా పాటవ పోటీలు'' నిర్వహించారు. 'విద్యార్థుల జీవితంపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. తొమ్మిదో తరగతి విద్యార్థినులు డి.మానస, కె.సోఫియా, సీహెచ్ కృపారాణి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. హెచ్‌ఎం బి.మాధురి, ఉపాధ్యాయినులు కె.సూర్యకుమారి, ఎం.శ్రీవిద్య బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, రాజాం

బొబ్బిలిలో ఉత్తరాంధ్రస్థాయి వాలీబాల్ పోటీలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని డిసెంబరు 6, 7వ తేదీల్లో బొబ్బిలిలో ఉత్తరాంధ్ర స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు అంబేడ్కర్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సోరు సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.గోపాలరావు తెలిపారు. శనివారం బొబ్బిలిలో విలేకరులతో మాట్లాడారు. యువతలో క్రీడా స్ఫూర్తి పెంచేందుకు బొబ్బిలి రాజా కళాశాల మైదానంలో పోటీలు నిర్వహిస్తామన్నారు. మొదటి బహుమతి రూ.10 వేలు, ద్వితీయ రూ.5 వేలు, తృతీయ స్థానానికి రూ.2,500 అందజేయనున్నట్లు తెలిపారు. యువత అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

CHANGE OF NAME
I, undersigned **VELIGAPU SIRISHA** (New Name) W/o Veligapu Ramesh, resident of D.No. 22, Kusumuru Village, Therlam Mandal, Vizianagaram Dist -535124, AP, India. I have changed my name from **VEMPATAPU POLAMMA** (Old Name) to **VELIGAPU SIRISHA** (New Name) for all future purposes vide affidavit date 21-11-2025.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, BOBBILI Branch, Bobbili,** I issue the following notice to general public. My client intends to grant loan to **SMT. GULLIPILLI CHANDRIKA** W/o Paruvada Satish Kumar keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Vizianagaram District, Bobbili Sub-District, Sitanagaram Mandalam, Latchiyyapeta Gram panchayat and village accounls covered by S. Nos. 18-3-19-10 & 19-11 part, Western side of road leading from Bobbili to Parvathipuram, DHATRI NIVAS layout approved by Bobbili Urban Development Authority vide LP No.6/2021/1177/DTCP/DPM in which Plot No.193 West part, Plot No.194 East part, Plot No.175 East part and Plot No.176 West part totaling 800 Sq. yards are measured and bounded by:

Plot No.193 West part Measuring East to West 27.4 feet or 8.335 meters and North to South 60 feet or 18.300 meters totaling 182.2 Sq. yards or 152.31 Sq. meters:
Plot No.194 East part Measuring East to West 32.8 feet or 9.964 meters and North to South 60 feet or 18.300 meters totaling 217.8 Sq. yards or 182.08 Sq. meters:
Plot No.175 East part Measuring East to West 32.8 feet or 9.964 meters and North to South 60 feet or 18.300 meters totaling 217.8 Sq. yards or 182.08 Sq. meters:
Plot No.176 West part Measuring East to West 27.4 feet or 8.335 meters and North to South 60 feet or 18.300 meters totaling 182.2 Sq. yards or 152.31 Sq. meters:
Totaling 800 Sq. yards or 668.901 sq. meters into a single bit bounded by:
East: Plot nos. 193 & 176 Eastern part; **South:** 40 feet wide road with drain; **West:** Plot Nos. 184 & 175 Western part; **North:** 60 feet wide road with drain.

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu bazar, Seethammadhara, Visakhapatnam-13.
Mobile No. **9885166648**
Mail: **sreenivaskoduri@gmail.com**
Visakhapatnam
Dt. 22.11.2025

మత్స్య సహకార సంఘం ఎన్నిక ఏకగ్రీవం

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురంలోని చిన్నమ్మతల్లి మత్స్య సహకార సంఘానికి శనివారం ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా పత్తిగుళ్ల గోపాల్, ఉపాధ్యక్షుడిగా పత్తిగుళ్ల రమణ, డైరెక్టర్లుగా బర్రి పైడిరాజు, గలగట్ల రవి, కొట్టిశ బులకందొర, జలగాపు లక్ష్మణరావు, గుణసెట్టి చిన్నప్పడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా శ్రీనివాసరావు, కంచి వెంకటరావు వ్యవహరించారు. కొట్టక్కి, మర్రివలస, రొంపల్లి, సీతారాంపురం మర్రివలస, ఆరికతోట, రామభద్రపురం తదితర గ్రామాల మత్స్యకారులు పాల్గొన్నారు. నూతన పాలకవర్గాన్ని అభినందించారు.

సచివాలయ సిబ్బందిపై ఆగ్రహం

దస్త్రాలు పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి రమేష్

గజపతినగరం, న్యూస్‌టుడే: గజపతినగరం రెండో సచివాలయంలో సిబ్బంది పనితీరుపై మండల ప్రత్యేకాధికారి, జిల్లా సహకారశాఖ అధికారి బి.రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో దస్త్రాల నిర్వహణ సక్రమంగా లేకపోవడం.. సిబ్బంది పొంతనలేని సమాధానాలు చెప్పడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. భూముల సమస్యలు పరిష్కారం కాలేదని మధుపాడ సచివాలయంలో కొందరు తహసీల్దారు దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరిస్తామన్నారు. మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేకాధికారి పరిశీలించారు. పీఏసీఎస్ సీఈవో నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

వెల్‌నెస్ కేంద్రాల నిర్మాణాలకు నిధులు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: మిల్లర్లు క్వింటాకు 5 కిలోలు అదనంగా ధాన్యం అడుగుతున్నారని, రైతుకు నష్టం కలుగుతోందని నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బొబ్బిలి మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ శంబంగి లక్ష్మి అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖలపై జరిగిన చర్చలో మాట్లాడారు. మిల్లర్లతో సమావేశం నిర్వహించి, చర్యలు తీసుకుంటామని ఏవో శ్యామ్‌సుందర్, సీఎస్ డీటీ సాయికృష్ణ అన్నారు. కలవరాయి, అలజంగి, కృష్ణాపురం గ్రామాల్లో ఆగిపోయిన వెల్‌నెస్ కేంద్రాల నిర్మాణాలు పూర్తిచేయడానికి నిధులు మంజూరయ్యాయని ఏఈ రాజశేఖర్ తెలిపారు. ఎంపీడీవో రవికుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ రామలక్ష్మి

యాప్‌పై అవగాహన కల్పించాలి

బొబ్బిలి, న్యూస్‌టుడే: ఉద్యోగులు పురమిత్ర యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని పురపాలిక కమిషనర్ ఎల్.రామలక్ష్మి కోరారు. శనివారం పుర కార్యాలయంలో సచివాలయ, పురపాలిక ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. వార్డుల్లో పర్యటించి యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాలని ఆదేశించారు. దాని ఉపయోగాలను తెలియజేయాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

తూకంలో తేడాలుంటే కఠిన చర్యలు

వంగర, న్యూస్‌టుడే: తూనిక యంత్రాల్లో తేడాలుంటే చర్యలు తప్పవని బొబ్బిలి తూనికలు, కొలతల శాఖ పరిశీలకురాలు ఎస్.ఉమాసుందరి హెచ్చరించారు. శనివారం వంగరలోని దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓ బేకరీ, రెండు కిరాణా, ఓ ఎరువుల దుకాణాల్లో తూకంలో తేడాలు గుర్తించారు. కేసులు నమోదు చేశారు. అనంతరం ఎలక్ట్రానిక్ తూనిక యంత్రాలకు సీల్ వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. తప్పనిసరిగా సీల్ వేయించుకోవాలన్నారు. సాంకేతిక సిబ్బంది గోవిందరావు తదితరులు ఉన్నారు.

జనసేన బలోపేతానికి కృషి

సురేష్‌బాబును సత్కరిస్తున్న నాయకులు

వంగర, న్యూస్‌టుడే: జనసేన బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ సంయుక్త కార్యదర్శి పోగిరి సురేష్‌బాబు కోరారు. శనివారం వంగర మండలం మడ్డువలసలో పర్యటించారు. కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మండల కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం మడ్డువలస జలాశయం వద్ద లీకులు పరిశీలించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

ఆటో బోల్తా: యువకుడికి తీవ్ర గాయాలు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: ఆటో బోల్తాపడి యువకుడికి గాయాలైన ఘటన గంట్యాడ మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాలు ప్రకారం.. తగరపువలసకు చెందిన గోపి నరవ గ్రామంలోని ఓ అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. ఆర్మీలో ఉద్యోగం వచ్చిందనే విషయం తల్లిదండ్రులకు చెప్పేందుకు ఇంటికి వెళ్లేందుకు ఆటో ఎక్కాడు. డ్రైవరు అతివేగంగా నడపడంతో రామవరం కూడలి వద్ద ఆటో బోల్తా పడింది. యువకుడి నడుము, కాళ్లకు తీవ్ర గాయాలై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. స్థానికులు జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు.

బైకు, బస్సు ఢీ: ఇద్దరికి గాయాలు

గజపతినగరం, న్యూస్‌టుడే: గజపతినగరం మండలం మధుపాడ వద్ద జాతీయ రహదారిపై ద్విచక్రవాహనాన్ని బస్సు ఢీకొని ఇద్దరు గాయపడ్డారు. మెంటాడ మండలం వానిజ గ్రామానికి చెందిన గుమడం కిరణ్, దత్తిరాజేరు మండలం కోమటిపల్లికి చెందిన ఎల్దుర్తి దుర్గాప్రసాద్ శనివారం ద్విచక్రవాహనంపై కోమటిపల్లి నుంచి మధుపాడ వైపు వెళ్తుండగా.. ఎదురుగా వచ్చిన బస్సు ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడడంతో స్థానికులు 108లో స్థానిక ఆసుపత్రికి తరలించారు. కిరణ్ పరిస్థితి విషమంగా ఉండడంతో విజయనగరం తీసుకెళ్లారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ నాయుడు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు

రేగిడి, న్యూస్‌టుడే: రేగిడి మండలం ఉంగరాడ మెట్ట సమీపంలోని పెట్రోలు బంకు వద్ద శనివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా.. కొండవలసకు చెందిన తుమ్మి లక్ష్మునాయుడు మద్యం తాగి వాహనం నడుపుతూ దొరికాడని ఎస్సై బాలకృష్ణ తెలిపారు. రాజాం కోర్టు జూనియర్ సివిల్ జడ్జి నైమిష నిందితుడికి మూడు రోజుల జైలు శిక్ష విధించారన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

రాజాం, న్యూస్‌టుడే: రాజాం మండలం ముద్దాడజోగివలస గ్రామానికి చెందిన వీవోఏ కొయ్యాన జగదాంబ రహదారి ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబానికి సెర్ప్ నుంచి రూ.25 వేలు ఆర్థికసాయం అందించినట్లు ఏపీఎం డి.భవాని తెలిపారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వెంకటమ్మ, సభ్యులు చేతులమీదుగా శనివారం అందజేశారన్నారు.

స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు వ్యతిరేకంగా నిరసన

గుర్ల, న్యూస్‌టుడే: గుర్లలో ఏర్పాటు కానున్న స్టీల్‌ప్లాంటుకు వ్యతిరేకంగా గ్రామస్థులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. ప్లాంట్‌తో తమ పంట భూములు కోల్పోతామని వల్లాపురం, దమర్‌సింగి గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. 24న తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేపడతామన్నారు.

విద్యుత్తు తీగల దొంగలు అరెస్టు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణంలోని రామన్నదొరవలస వద్ద టిడ్కో సముదాయాల్లోని విద్యుత్తు తీగలను దొంగలించిన వారిని, ఆ సొత్తును కొనుగోలు చేసిన వారిని శనివారం అరెస్టు చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. సముదాయాల వద్ద తీగలు గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారని శుక్రవారం బంకురు గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు నిర్వహించామన్నారు. బొబ్బిలికి చెందిన మర్రి నాని, చెరుకుపల్లి రాము, మణికల అప్పడు, పిరిడి రాజేష్, పిరిడి చంటి.. చోరీ సొత్తు కొనుగోలు చేసిన పట్టణానికి చెందిన గెంబలి సురేష్, నారంశెట్టి మల్లికార్జునరావు, రేజేటి భద్రయ్యలను శనివారం అరెస్టు చేశామన్నారు.

శ్రద్ధాంజలి
మంచికి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి అందరి హృదయాలలో చిరస్మరణీయ స్థానం సంపాదించిన కీ॥శే॥ పల్లి చంద్రమ్మ గారు మరణం మాకు తీరనిలోటు.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటూ..
కీ॥శే॥ పల్లి చంద్రమ్మ
పల్లి సంజీవరావు మరియు కుటుంబ సభ్యులు

అమృతమూర్తికి అశ్రునివాళి
మంచికి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి, అందరి హృదయాలలో చిరస్మరణీయ స్థానం సంపాదించిన కీ॥శే॥ పల్లి చంద్రమ్మ గారి మరణం మాకు తీరని లోటు.
అరుణ్ మిల్స్ ప్రొడక్ట్స్, డి.ఎన్.ఆర్. టైర్లు సిబ్బంది, గజపతినగరం

భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి శతజయంతి మహోత్సవం
సకల జనుల ఆరాధ్యదైవం, కలియుగ ప్రత్యక్ష దైవం పుట్టపర్తి భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా గారి 100వ జయంతి శుభసందర్భంగా స్వామివారి చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సత్యసాయిబాబా వారిని ప్రార్థిస్తూ....
మేడూరి వెంకటశివరామకృష్ణ - శ్రీమతి శ్రీదేవి
భగవాన్ శ్రీసత్యసాయి సేవా సమితి, "సుందరం" అమ్మవారి కాలనీ రాజాం

భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి "సుందరం" అమ్మవారి కాలనీ - మెంటిపేట, రాజాం
ముప్పిడి శ్రీనివాసరావు, కన్వీనర్
మానం వెంకటేష్, సేవాదళ్
మరియు సభ్యులు - రాజాం

శత జయంతి వార్షికోత్సవం
నేడు సత్యసాయి బాబా వారి శత జయంతి సందర్భంగా భక్తులందరిపై బాబా కరుణ కటాక్షములు ఎల్లప్పుడూ ఉండాలని మనసారా బాబాని ప్రార్థిస్తూ...
డా॥ చింతా అప్పారావు, కరస్పాండెంట్
శ్రీ సత్యసాయి జూనియర్ కాలేజి, మహారాజపేట, బొబ్బిలి

నేడు సత్యసాయి బాబా వారి శత జయంతి సందర్భంగా భక్తులందరిపై బాబా కరుణ కటాక్షములు ఎల్లప్పుడూ ఉండాలని మనసారా బాబాని ప్రార్థిస్తూ...
శ్రీమతి & శ్రీ వాసిరెడ్డి అప్పారావు, సత్యవతి

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి మహోత్సవ శతజయంతి
సి.హెచ్. సంతోష్‌కుమార్

శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి శుభాకాంక్షలు
అందరిని ప్రేమించు.. అందరిని సేవించు..
ప్రేమవర్ష సత్యసాయి డెవోటీ నర్సుపల్లి ఉమాలక్ష్మి, తెర్లాం

శత జయంతి వార్షికోత్సవం
LOVE ALL SERVE ALL
HELP EVER HURT NEVER
కన్వీనర్ మరియు భక్త బృందం
భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి
పూల్‌బాగ్ రోడ్, బొబ్బిలి

హార్దిక శుభాకాంక్షలు
గౌ॥ శ్రీ బంటు అర్జునరావు గారు
మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు
గొల్లాది, బాడంగి మండలం
గొల్లాది, కామన్నవలస కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

మత్తు పదార్థాల వినియోగంతో ముప్పు తప్పదని పలువురు వక్తలు పేర్కొన్నారు. 'అభ్యుదయం' కార్యక్రమంలో భాగంగా విజయనగరం, ఎస్.కోటలో సైకిల్ ర్యాలీ చేపట్టారు. సీఐ నారాయణమూర్తి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లలితకుమారి జెండా ఊపి ప్రారంభించారు. ఆకులడిపో వద్ద విద్యార్థులు టోల్‌ఫ్రీ నంబరు 1972 ఆకారాన్ని ప్రదర్శించారు. – న్యూస్‌టుడే, శృంగవరపుకోట, విజయనగరం పట్టణం

జ్ఞానోదయం కావాలని 'అభ్యుదయం'



ఉపన్యాసంతో ఆకట్టుకుని.. ఆలోచింపజేసి..

గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్, ఉపాధ్యాయులు

ఎయిమ్స్ పాఠశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్, హెచ్ఎం

నగరంలోని ది నేషనల్, ఎయిమ్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లో శనివారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దీనిలో ది నేషనల్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న బి.రోహిత తనీష, బి.కావ్యశ్రీ, ఆర్.నందిని మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ఉప ప్రధానాచార్యుడు ఎం.దీపక్, ఇన్‌ఛార్జులు పి.ఆదినారాయణ, బి.ఉషారాణి, ఉపాధ్యాయిని పద్మావతి విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎయిమ్స్ పాఠశాలలో కె.సాయి వేదిక (తొమ్మిదో తరగతి), వి.దీక్షిత (తొమ్మిది), వి.సృజన (పది) విజేతలుగా నిలిచారు. పాఠశాల పరిపాలనాధికారులు బాలాజీ, కె.సురేష్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు బి.రమేష్, న్యాయనిర్ణేతలు ఎం.పరశురాములు, ఎస్.శ్రీనివాస్, సి.హెచ్.శ్రీలక్ష్మి, వి.వి.సత్యకుమార్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

ది నేషనల్ స్కూల్‌లో పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

రైతుల ఖాతాల్లో రూ.5.88కోట్లు జమ

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

మండలంలోని 8,933 మంది రైతుల ఖాతాలకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల కింద రూ.5.88కోట్లు జమైనట్లు మండల వ్యవసాయాధికారి కె.రవీంద్ర అన్నారు. శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఫోన్‌ఇన్' కార్యక్రమంలో రైతులతో మాట్లాడారు. అభ్యంతరాలుంటే రైతు సేవా కేంద్రాల్లో తెలియజేయాలన్నారు. -న్యూస్‌టుడే, శృంగవరపుకోట

ఫోన్లో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి రవీంద్ర

? భూమి వివరాలు 1-బిలో నమోదవుతున్నా ఏపీఎఫ్ఆర్ యాప్‌లో నమోదు కావడం లేదు. దీంతో అన్నదాత సుఖీభవ, రుణాలు మంజూరు కావడం లేదు. -డి.త్రినాథ్, న్యాయవాది, సంతగవిరమ్మపేట.

★ రైతుల వివరాలు ఏపీఎఫ్ఆర్‌లో నమోదు చేస్తున్నాం. భూఆధార్ ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నాం. ఆధార్ లింకు లేకపోవడం, ఒకే సర్వే నంబరు, ఒక రేషన్‌కార్డు ద్వారా ఇద్దరు దరఖాస్తు చేస్తుండడంతో ఇబ్బంది వస్తోంది. దీనిపై ఉన్నతాధికారులకు తెలియజేస్తాం.

? గతసారి రైతులకు గోనెలు, రవాణా, కళాసీల డబ్బులు పడలేదు. తుపాను నేపథ్యంలో టార్పాలిన్లు రాయితీపై ఇవ్వాలి. -శేషగిరి, ఎస్.కోట

★ గోనె సంచులకు, రవాణా, కళాసీలకు డబ్బులు ఖాతాల్లో వేశారు. ఎవరికైనా పడకుంటే మా దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటాం. ఆర్ఎస్‌కేల్లో టార్పాలిన్లు ఉన్నాయి.

? దూర ప్రాంతాల మిల్లులకు ధాన్యం తరలిస్తుండడంతో అధిక ఛార్జీలు అవుతున్నాయి. సమీపంలో ఉన్నవాటికి వేబిల్లులు ఇవ్వాలి. - యశ్వంత్‌కుమార్, తిమిడి

★ స్థానికంగా చిన్న మిల్లులు కావడంతో బ్యాంకు గ్యారంటీ తక్కువ ఇస్తున్నారు. ధాన్యం పంపిన వెంటనే గ్యారంటీ మొత్తం అయిపోతుంది. పెద్దమిల్లులకు ఎక్కువ ఇస్తుండడంతో అక్కడికే పంపిస్తున్నాం. రవాణా ఛార్జీలు రైతుల ఖాతాల్లో వేస్తున్నాం.

? తుపాను హెచ్చరికల నేపథ్యంలో వరి కోత, నూర్పిడి యంత్రాలు అందుబాటులో ఉంచాలి. - వెంకటరావు, ఎస్.కోట

★ వీటిపై ఎటువంటి రాయితీలు లేవు. ప్రైవేటు వ్యక్తుల వద్ద నుంచి అద్దెకు తెచ్చుకోవాలి.

? ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, ధరల వివరాలపై ప్రచారం చేయాలి. - డి.సూర్యారావు, ఎస్.కోట

★ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాం. సమీప ఆర్ఎస్‌కేలను సంప్రదించాలి. అవగాహన కల్పిస్తున్నాం.

? రైతులకు పెసలు, మినుముల విత్తనాలు ఇవ్వాలి. - శంకర్, ఎస్.కోట

★ ఆర్ఎస్‌కేల్లో అందుబాటులో ఉన్నాయి. మినుములు 4 కిలోల బ్యాగు రూ.387, పెసలు రూ.378 కింద ఇస్తున్నాం. కావాల్సినవారు ఆర్ఎస్‌కేకు వెళ్లాలి.

? రాయితీపై వ్యవసాయ పరికరాలు అందించాలి. -శివప్రసాద్ వర్మ, జడ్.కుమరాం

★ ప్రభుత్వం నుంచి ఆదేశాలొస్తే ఇస్తాం.

? రెండేళ్ల నుంచి సుఖీభవ డబ్బులు పడడం లేదు. -ఎస్.దేముడుబాబు, మార్లాపల్లి

★ అమ్మ పేరున ఉన్న భూమిని లబ్ధిదారు పేరిట ఆన్‌లైన్ చేయించుకొని, 1-బితో దరఖాస్తు చేసుకోవాలి.

? మాకు పీఎం కిసాన్ నిధులు రెండు విడతల నుంచి రావడం లేదు. -ఎం.నారాయణస్వామి, ఎస్.కోట

★ 1-బి, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతాతో లింక్ అయిన చరవాణి నంబరు తీసుకువస్తే, పరిశీలించి కారణం చెబుతాం.

వీఆర్యేల సమస్యలు పరిష్కరించాలి

వేపాడ: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వీఆర్యేలు శనివారం తహసీల్దారు రాములమ్మకు వినతి పత్రం అందించారు. పే స్కేలు, ఉద్యోగోన్నతులు కల్పించాలన్నారు. సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, హామీలు నెరవేర్చాలన్నారు. ఏపీ రాష్ట్ర వర్కింగు కమిటీ అధ్యక్షుడు జి.వెంకన్న, సభ్యులు జి.రాము, అప్పారావు, ఎం.మల్లమ్మ పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

★ ఎస్వీసీ: పాంచ్‌మినార్ ★ శ్రీసత్య: రాజు వెడ్స్ రాంబాయి ★ ఆదిత్య: కె. ర్యాంప్ ★ లీలామహల్: ప్రేమంటే ★ రంజనీ స్క్రీన్-1: 12a రైల్వే కాలనీ, కొదమ సింహం ★ శివరంజనీ స్క్రీన్-2: ప్రేమంటే ★ హిమగిరి: 12a రైల్వే కాలనీ ★ సప్తగిరి: శిశు, మస్తీ పోలీస్ – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

సీఎం సహాయనిధి అందజేత..

జామి, న్యూస్‌టుడే: రంభవీధికి చెందిన పి.అప్పారావుకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.1,70,000 చెక్కును మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు శనివారం విజయనగరంలో అందజేశారు.

NOTICE

As per the instructions of my client City Union Bank, Branch. Vizianagaram, I hereby issue this notice to general public that Sri Badam Venkata Yerakayya Setty, R/o Vizianagaram, applied for loan. He stated that he purchased below mentioned property, by way register sale deed dt. 18.10.2021, Document No.7016/21 of S.R.O., Vizianagaram. He stated that he lost is original register sale deed in a transit and gave police complaint for the same. He stated that he has not created any charge over the property covered by Doc. No. 7016/21 and not deposited in any bank/financial institution/individual for creation of mortgage. My client intends to grant loan on the basis of certified copy of register sale deed No. 7016/21 dt. 18.10.2021. Hence, those who are having any right, claim or objection on the property, if any, inform the same in written to the following address with in 7 days from the date of publication. If no claims/objections received within 7 days, my client proceed further, assuming that the property is free from encumbrances.

SCHEDULE OF THE PROPERTY: an undivided and unspecified share in the site measuring an extent of 36 Sq. yds out of 438 Sq. yds, along with flat No. "F" in First floor of Suvara Towers, B Block, T.S. No. 198, Zidduvari veedhi, Vizianagaram.

Boundaries for total Extent
East: building of Belagam Srinivasarao, **South:** Sri Rama Housing Complex, **West:** Building of Dr. BSR Murthy, **North:** Zidduvari Street

Boundaries for flat
East: Open to sky, **South:** Open to sky, **West:** Open to sky, **North:** Stair Case.

Vizianagaram
Dt. 21.11.2025

Pasumarthy Venkata Ganesh
Advocate, Kothagraharam,
Vizianagaram-535001
Cell No. 9848438506

547 యూనిట్ల రక్తదానం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే అదితి గజపతిరాజు పుట్టినరోజును పురస్కరించుకుని తెదేపా ఆధ్వర్యంలో శనివారం అశోక్‌బంగ్లాలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు వివిధ కళాశాలలకు చెందిన యువత, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్ రక్తదానం చేశారు. 547 యూనిట్లు రక్తం సేకరించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఎమ్మెల్యే అదితి వారిని అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్రోతు వెంకట నర్సింగరావు, నగర అధ్యక్షుడు రవి, మురళీనాయుడు, కుటుంబరావు, రామయ్య పంతులు, నాయకులు ఐవీపీ రాజు, రాజేష్‌బాబు, ప్రసాద్, పోతన్న, అనూరాధ బేగం, రాధామణి, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలకు పండ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే అదితి గజపతిరాజు

ఉద్యోగుల హక్కుల సాధనే ధ్యేయం

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర కార్యవర్గం పనిచేస్తుందని ఏపీజేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వరావు అన్నారు. విజయనగరం రెవెన్యూ హోమ్‌లో శనివారం రెవెన్యూ, ఇతర జేఏసీ నాయకులతో సమావేశమయ్యారు. ఉద్యోగులు ఐక్యంగా ఉండాలని, బకాయిలపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామన్నారు. నాయకులు గోవింద, సూర్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రెవెన్యూ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు, హాజరైన నాయకులు

ఈకేవైసీ తప్పనిసరి

ఎల్.కోట, ఎస్.కోట, నెల్లిమర్ల, వేపాడ: వేతనదారులు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలని, లేకుంటే వేతనాలు సక్రమంగా అందవని ఏపీడీ పద్మజ, ఏపీవో విజయలక్ష్మి తెలిపారు. శనివారం ఎల్.కోటలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడారు. ఎస్.కోటలో ఏపీవో రమ్య, నెలిమర్ల మండలం సీతారామునిపేటలో ఏపీవో రామారావు, వేపాడలో ఏపీవో ఆదిలక్ష్మి, ఎంపీపీ సత్యవంతుడు ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. కొత్త జాబ్‌కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మహాసభలకు సిద్ధం కావాలి... మయూరికూడలి: గీత కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర మహాసభలు డిసెంబరు 1న గుంటూరులో నిర్వహించనున్నట్లు యాత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాము పిలుపునిచ్చారు. విజయనగరం సంఘ భవనంలో ఆహ్వాన పత్రిక ఆవిష్కరించారు.

మహారాజశ్రీ విజయనగరం ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP 16/2021 IN OS 757/2014
గుడివాడ విశాలాక్షి — వాది/డిక్రీ హోల్డర్
Vs
దువ్వు అచ్చేయమ్మ — ప్రతివాది/జడ్జిమెంట్ డెటార్

వేలం ప్రకటన

యీ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తి యందు ప్రతివాది/జడ్జిమెంట్ డెటార్ గల 1/3 వంతు ఆస్తిని, డిక్రీ హోల్డర్ తన డిక్రీ సొమ్ము వడ్డీ ఖర్చులతో సహా పై అమలు పిటిషన్‌లో పొందుపరచబడిన ప్రకారము రాబట్టే నిమిత్తము. శ్రీ కోర్టు వారు 12.12.2025వ ఉదయం 10:30 గంటల లగాయతు బహిరంగముగా వేలం వేయుటకు నిర్ణయించినారు. కావున ఎవరైనా అట్టి ఆస్తిని అట్టి వేలములో క్రయపరచుకొనుటకు ఇష్టం ఉన్నవారు కోర్ట్ వారి షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును అని యిందుమూలముగా తెలియచేయడమైనది.
షెడ్యూల్: విజయనగరం మున్సిపల్ ఏరియా కొత్తపేట, గొల్ల వీధిలో గల సిమెంట్ రేకుల గల ఇల్లు డోర్. నెం 12-2-95; ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం. 24252, కొలతలతో యీ క్రింద వ్రాయడమైనది; తూర్పు నుండి పడమర వరకు ఉత్తరం వైపు: 21'.9", దక్షిణం వైపు: 10'.3", ఉత్తరం నుండి దక్షిణం వరకు తూర్పు వైపు: 41'.6", పడమర వైపు: 41'.6"
నిర్మించబడిన ప్రాంతం (1) తూర్పు నుండి పడమర వరకు 20', ఉత్తరం నుండి దక్షిణం వరకు 19'. (2) తూర్పు నుండి పడమర వరకు 13'.5", ఉత్తరం నుండి దక్షిణం వరకు 15'5"
మొత్తం నిర్మించబడిన ప్రాంతం: 590. చ. అడుగులు
సరిహద్దులు: తూర్పు: సమిష్టి రస్తా వెలుపల గల బమ్మిడి అప్పలనరసమ్మ వగైరా గల ఇల్లు, దక్షిణం: గుండు దాలప్పడు గారి పూరిల్లు మరియు నడక దారి, పడమర: యీ ఇంటికి మరియు దొప్ప శంకర్‌రావు గల ఇంటికి సమిష్టి గోడ, ఉత్తరం: సిమెంట్ రోడ్
సదరు యీ మొత్తం ఆస్తి యొక్క విలువ:
డిక్రీ హోల్డర్ విలువ : రూ. 5,00,000/- అమీను విలువ: రూ. 6,66,665/-
మార్కెట్ విలువ : రూ.10,07,440/- (శ్రీ కోర్టు వారి ఆమోదంతో)
కె. కృష్ణ మూర్తి, డిక్రీ హోల్డర్ తరఫున న్యాయవాది, కొత్తపేట, విజయనగరం సెల్: 9866185310

మానవ సేవే మాధవ సేవ

పుస్తకాలు అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్, ఎమ్మెల్యే తదితరులు

ఎస్.కోట: మానవ సేవే మాధవ సేవ అన్న సిద్ధాంతాన్ని సత్యసాయి ఆచరించి చూపారని మంత్రి కె.శ్రీనివాస్ అన్నారు. శనివారం చీడపాలెంలో సత్యసాయి శతజయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో 100 పడకల క్యాన్సర్ ఆసుపత్రి, 30 పడకల డయాలసిస్ కేంద్రం నిర్మిస్తుండడంతో అభినందనీయమని ఎమ్మెల్యే లలితకుమారి అన్నారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పేదలకు దుప్పట్లు అందజేశారు. డీసీఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ, ఎం.ముత్యాలనాయుడు, ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

రాళ్లు తేలిన దారులు.. శిథిల కాలువలు

విజయనగరం పట్టణం: నగర పాలక సంస్థ పరిధిలోని 5వ డివిజన్ బాబామెట్ట అధ్వాన రహదారులు, మురుగు కాలువలతో దర్శనమిస్తోంది. ఉద్యానాలు నిర్వహణ లేక దారుణంగా తయారయ్యాయి. రాజానగర్‌లో రోడ్లు పాడయ్యాయి. వీధి దీపాలు వెలగడం లేదు. డబ్బూరి ఫంక్షన్ హాలు నుంచి బాలికల పాఠశాలకు వెళ్లే మార్గంలో మురుగు రోడ్డుపై పారుతోంది. ఎస్‌బీఐ, ఫంక్షన్ హాలు ప్రధాన దారిలో వేగ నియంత్రికలు లేవు. పార్కింగ్ స్థలం లేదు. చర్యలు తీసుకుంటామని కమిషనరు పి.నల్లనయ్య తెలిపారు.

డబ్బూరీ ఫంక్షన్ హాలు వెనుక ఇలా..

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

మాట్లాడుతున్న డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్

మయూరి కూడలి, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల్లో మహిళలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్ పాణి అన్నారు. విజయనగరం టీటీడీసీలో సమాఖ్య భవనంలో వార్షిక యాక్షన్ ప్రణాళిక రూపకల్పనపై నిర్వహించిన శిక్షణలో పాల్గొన్నారు. మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)	
విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
భోగాపురం	70959 54646

? గుంకలాంలో అరకొర నీటి సరఫరాతో ఇబ్బందులు పడుతున్నాం. - **స్థానికులు** ★ పరిశీలించి సరఫరా మెరుగుపరుస్తాం. - **వెంకటరావు, ఎంపీడీవో** – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

? అక్కివరం నుంచి యాతపేట వెళ్లే రహదారి రాళ్లు తేలి అధ్వానంగా తయారైంది. - **స్థానికులు** ★ సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం. - **వై.భవాని, ఎంపీడీవో** – న్యూస్‌టుడే, డెంకాడ

అతిథి ఉపాధ్యాయుల కొలువులకు మౌఖిక పరీక్షలు

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: విజయనగరం, మన్యం జిల్లాలో డా.బి.ఆర్. అంబేడ్కర్ గురుకులం విద్యా సంస్థలో పార్ట్ టైం ప్రాతిపదికన అతిథి ఉపాధ్యాయులుగా పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులకు మౌఖిక పరీక్షలను నిర్వహించనున్నట్లు గురుకులం ఉమ్మడి జిల్లా సమన్వయాధికారిణి రూపావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఫిజిక్స్ (పార్వతీపురం), హిందీ (సాలూరు) ఖాళీలకు అర్హత కలిగిన పురుష అభ్యర్థులు, కామర్స్ (వియ్యంపేట), ఆంగ్లం (భామిని)లకు మహిళా అభ్యర్థులకు ఈ నెల 25న నెల్లిమర్ల గురుకులంలో మౌఖిక పరీక్షలు ఉంటాయని తెలిపారు.

అట్రాసిటీ కేసుపై విచారణ

భోగాపురం, న్యూస్‌టుడే: మండలంలోని ముంజేరులో బుధవారం జరిగిన వీధి కాలువ వివాదంపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై డీఎస్పీ ఎం.వీరకుమార్ శనివారం విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి కారణాలను తెలుసుకున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు, జరిమానా

డెంకాడ: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన నలుగురికి ఎక్సైజ్ న్యాయస్థానం మెజిస్ట్రేట్ శనివారం జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ఎస్సై ఎ.సన్యాసినాయుడు తెలిపారు. భోగాపురానికి చెందిన బి.శివకు ఐదు రోజులు జైలు శిక్ష, డెంకాడకు చెందిన ఎస్.గౌరీశంకర్, కె.లక్ష్మణరావు, గునుపూరుకు చెందిన ఎం.అప్పలనాయుడుకు రూ.10 వేలు చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు.

బస్సు అడ్డగింత

కొత్తవలస: ఎల్.కోట మండలం కళ్లేపల్లిరేగ వెళ్తున్న ఓ ట్రావెల్ బస్సు ఇష్టానుసారంగా నడుపుతుండడంతో ముసిరాంలో గ్రామస్థులు అడ్డుకున్నారు. బస్సు చోదకుడిని దింపి పరిశీలించగా పూటుగా మద్యం తాగి ఉన్నాడు. శబరిమలలోని అయ్యప్ప భక్తులను తీసుకొచ్చేందుకు వెళ్తున్నట్లు తెలిసింది. ఆయనను పోలీసులకు అప్పగించారు. డ్రైవర్ వివరాలు, చరవాణి స్వాధీనం చేసుకున్నారు. బస్సు యజమాని వేరే చోదకుడిని పంపడంతో కళ్లేపల్లిరేగ తీసుకెళ్లారు.

'కార్మికులకు మోసం తగదు'

మయూరి కూడలి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్‌లు వ్యతిరేకిస్తూ శనివారం విజయనగరం ఆర్టీసీ కూడలి వద్ద సిటూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జిల్లా కోశాధికారి ఏ.జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ లేబర్ కోడ్స్ అమలుతో కార్మిక వర్గం ఉన్న హక్కులను కోల్పోయి తీవ్రంగా నష్టపోతుందన్నారు. శేషు, రమణమ్మ పాల్గొన్నారు. నెల్లిమర్ల: కొండగుంపాంలో మండల కార్యదర్శి ఎం.పాపారావు, పి.సూరి పాల్గొన్నారు.

26న ఏపీఎన్‌జీవో ఎన్నికలకు నామినేషన్

నెల్లిమర్ల: నెల్లిమర్ల తాలూకా ఏపీఎన్‌జీవో ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈనెల 26న ప్రారంభం అవుతాయని ఎన్నికల అధికారులు వై.ఆనంద్‌కుమార్, ఎం.శ్రీనివాసరావు తెలిపారు. డిసెంబర్ 3న ఎన్నికలు ఉంటాయన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఎల్.కోట: సమగ్ర శిక్షా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం ఎంఈవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఎంఈవోలు కూర్మారావు, శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు.

మత్స్యకార సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక

నెల్లిమర్ల: సారిపల్లి పరదేశమ్మ స్వదేశీ మత్స్యకార సహకార సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా సింగిడి పాపారావు, సింగిడి దేశీ ఎన్నికయ్యారు. శనివారం వారిని మంత్రి శ్రీనివాస్, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజు అభినందించారు.

సమన్వయంతో ప్రగతి సాధ్యం

బడ్జెట్ చదువుతున్న ఎంపీడీవో ఎస్.అప్పారావు

ఎల్.కోట: సమన్వయంతో ప్రగతి సాధనకు కృషి చేయాలని ఎంపీపీ శ్రీనివాసరావు కోరారు. ఎంపీడీవో ఎస్.అప్పారావు అధ్యక్షతన ఎల్.కోట మండల ప్రజా పరిషత్తు బడ్జెట్ సమావేశం శనివారం జరిగింది. బడ్జెట్ చదివి వినిపించారు. 2025-26 ప్రారంభ నిల్వ రూ.45,72,880, 2026-27 ప్రారంభ నిల్వ అంచనా బడ్జెట్ రూ.51,72,880గా తెలిపారు. దీనికి సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. కొందరు సభ్యులు ప్రాదేశిక సభ్యుల గౌరవ వేతనం రాలేదని లేవనెత్తడంతో చర్యలు చేపడతామన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి పోటీలు

మందస, న్యూస్‌టుడే: శ్రీకాకుళం జిల్లా మందస మండలం సొండిపూడి ఉన్నత పాఠశాల క్రీడా మైదానం లో జరిగిన రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ క్రీడా పోటీలు శనివారం ముగిశాయి. ఇందులో అండర్-14 బాలికల విభాగంలో జిల్లాకు చెందిన కె.ఇందు, కె.కావ్య పతకాలు, జి.భారతి స్టాండ్‌బైగా బహుమతి పొందారు. పీఈటీ రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షుడు పి.తవిటయ్య పాల్గొన్నారు.

జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలతో విజేతలు, న్యాయ నిర్ణేతలు

సాహిత్యానికి పుట్టినిల్లు విజయనగరం

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొ. డీఎన్ రావు తదితరులు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: సాహిత్యానికి పుట్టినిల్లు విజయనగరమని సెంచూరియన్ విశ్వవిద్యాలయం వైస్ ప్రెసిడెంట్, ప్రొఫెసర్ డీఎన్ రావు కొనియాడారు. ప్రముఖ రచయిత రాసిన పుస్తకం 'ఏ దేశమేగినా' శనివారం ఆవిష్కరించారు. నోబెల్ బహుమతి పొందిన స్పెయిన్ రచయిత జోస్ ఎచేగరే రాసిన నాటకాన్ని తెలుగులోకి అనువదించి ఇందులో పొందుపరిచారు. ఛాన్సలర్ ప్రొ. జీఎస్ఎన్ రాజు, వైస్‌ఛాన్సలర్ ప్రశాంత్ కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి పాల్గొన్నారు.

శతజయంతి శుభాకాంక్షలు
నువ్వు ఇష్టపడింది చేయడంలో కాదు, నువ్వు చేసే పనిని ఇష్టపడటంలోనే ఆనందం యొక్క రహస్యం దాగి వుంది. - సత్యసాయిబాబా
శ్రీ సాయికృష్ణ హాస్పిటల్
జనరల్ - ఆర్థో - గైనకాలజీ
గాయత్రి దేవి గుడి ఎదురుగా, విశాఖ రోడ్డు, S. కోట
Cell: 9494855097, 7989605716, 7842821315
DR. R. KRISHNA KISHORE MDS., Dental Surgeon | DR. B. KIRAN KUMAR DNB., General Surgeon
DR. R. RAMA KARTHEEK M.S., Orthopaedics | DR. R. MOUNIKA M.D., Anaesthesia & Critical Care
DR. S. PHANI SRI, DGO., DNB, Obstetrician
Departments: ★ గైనకాలజీ & (ప్రసూతి & స్త్రీల వైద్య సేవలు) ★ ఆర్థోపెడిక్ ★ జనరల్ ఫిజీషియన్ ★ పీడియాట్రిక్స్ (చిన్న పిల్లల వైద్య నిపుణులు) ★ జనరల్ సర్జరీ, శస్త్ర చికిత్సలు మొ॥ వైద్య సేవలు అందుబాటులో కలవు.
Dr. రంధి త్రినాథరావు, జనరల్ ఫిజీషియన్, రిటైర్డ్ సూపరింటెండెంట్, గవర్నమెంట్ హాస్పిటల్, S. కోట
NTR వైద్యసేవలు — EHS, Insurance సదుపాయం కలదు

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శతజయంతి మహోత్సవం
మతములన్నియూ వేరు.. మార్గం ఒక్కటే దయగల హృదయమే.. దైవ మందిరం
డా॥ A. శ్రీరామమూర్తి M.S (Ortho) ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు, విజయనగరం
శ్రీసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, Nr. RTC కాంప్లెక్స్, విజయనగరం

శత జయంతి శుభాకాంక్షలు
అపర భగీరథుడు, నిస్వార్థ సేవతో విద్య వైద్య అనంత దాహార్తి తీర్చిన కలియుగ దైవం భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా వారి శత జయంతి మహోత్సవ శుభాకాంక్షలు తెల్పుతూ భక్తజన కోటికి స్వామివారి చల్లని దీవెనలు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటూ మీ భక్తులు...
కన్వీనర్ మరియు సభ్యులు
భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి సేవా సమితి, ఓం మందిరం విజయనగరం

శతవర్ష జన్మదినోత్సవ శుభాకాంక్షలు
కలియుగ దైవం శ్రీ భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి శత జయంతి మహోత్సవ శుభవేళ స్వామివారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా మానవాళి అందరిపై ఉండాలని ప్రార్థిస్తూ...
శ్రీమతి & శ్రీ కొరాడ సత్యం - లక్ష్మి | శ్రీమతి & శ్రీ M. విజయకుమార్ - రమాదేవి | శ్రీమతి & శ్రీ P. రామారావు - సత్యవతి
శ్రీ సత్యసాయి సేవా సమితి, ఉడాకాలనీ, విజయనగరం

శత జయంతి శుభాకాంక్షలు
అపర భగీరథుడు, నిస్వార్థ సేవతో విద్య వైద్య అనంత దాహార్తి తీర్చిన కలియుగ దైవం భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి మహోత్సవ శుభాకాంక్షలు తెల్పుతూ భక్తజన కోటికి స్వామివారి చల్లని దీవెనలు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటూ మీ భక్తులు...
కన్వీనర్ మరియు సభ్యులు
భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి సేవా సమితి, ఉడా కాలనీ
SSS సంకల్ప మందిరం, బొబ్బాదిపేట, విజయనగరం

(c) eenadu

సరైన ప్రణాళికతో సాగులో సత్ఫలితాలు

తాలు, తప్పలు వచ్చిన వరి దుబ్బులను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

మహదేవపట్నం (ఉండి), న్యూస్‌టుడే: సరైన ప్రణాళికతో సాగు చేస్తే సత్ఫలితాలు సాధించవచ్చని ఉండి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎన్.మల్లికార్జునరావు తెలిపారు. మహదేవపట్నంలో 'ఈనాడు-మీతోడు' ఆధ్వర్యంలో సర్పంచి వనిమా నాగ వెంకట సుబ్బలక్ష్మి అధ్యక్షతన శనివారం జరిగిన రైతుల వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో వరి పాలుపోసుకోవడం, గింజ తయారీ, పుష్పించే దశల్లో అధిక వర్షాలు పడటంతో మానిపండు తెగులు, తాలు, తప్పలు వంటి సమస్యలు వచ్చాయని వివరించారు. వాటి నివారణకు సిఫార్సు మేరకే ఎరువులు చల్లాలని సూచించారు. రబీకి ఎంటీయూ 1121, చిరు సంచుల్లోని ఎంటీయూ 1426, ఎంటీయూ 1293 రకాలు ఉన్నాయని, చిరుసంచి రకాల దిగుబడులపై పరిశీలన జరుగుతోందన్నారు.

వరి విత్తనోత్పత్తికి ఉత్సాహవంతులైన రైతులు ముందుకు రావాలని సూచించారు. ఉండి ఏడీఏ కె.ప్రతాప్ జీవన్ మాట్లాడుతూ నేల స్వభావాన్ని బట్టి రబీకి విత్తన రకాలు ఎంచుకోవాలన్నారు. నత్రజని ఎరువుల వాడకాన్ని తగ్గిస్తే పంటలో రసాయనాల అవశేషాలు తగ్గుతాయని తెలిపారు. ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ జిల్లా కన్వీనర్ గాదిరాజు వెంకటేశ్వరరాజు సేంద్రియ పద్ధతిలో ఎకరానికి 35 బస్తాల చొప్పున దిగుబడి సాధించానని తెలిపారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ బి.వెంకటేశ్వరరావు, ఏఈవోలు శివకృష్ణ, పరంజ్యోతి, హరిణి పాల్గొన్నారు.

కాస్త చోటిస్తారా.. దారి దాటిస్తారా!

తాడేపల్లిగూడెం

రాకపోకలు: వ్యాపార, వాణిజ్య కూడలి. విద్యా సంస్థలు ఉండటంతో స్థానిక, ఇతర ప్రాంతాల నుంచి నిత్యం 50 వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి.

రద్దీ ప్రాంతాలు: బ్రహ్మానంద మార్కెట్, కేఎన్ రోడ్, శేషమహల్‌రోడ్డు, ఎన్టీఆర్ చౌక్, జూబ్లీ రోడ్డు, నిట్ రహదారుల్లో ట్రాఫిక్ సమస్య వెంటాడుతోంది. అక్కడి నుంచి బయట పడాలంటే కనీసం 15 నిమిషాలు వేచి చూడాల్సి వస్తోంది.

పరిష్కారం: రహదారులపై ఆక్రమణలు తొలగించి, పార్కింగ్ సదుపాయం కల్పించాలి.
- ట్రాఫిక్ డైవర్షన్, రోడ్ల వెడల్పు చేయడం.

ఈనాడు డిజిటల్, భీమవరం, న్యూస్‌టుడే బృందం: ఏళ్ల తరబడి ప్రత్యామ్నాయ రోడ్ల విస్తరణకు నోచుకోకపోవడంతో జిల్లాలో రోజురోజుకూ ట్రాఫిక్ పెరిగిపోతోంది. రోడ్డెక్కితే.. సమయానికి గమ్యం చేరతామో లేదో తెలియని పరిస్థితి. ఇక.. పండగ సమయాలు, సెలవు దినాల్లో సమస్య జటిలంగా ఉండటంతో బయటకు రావాలంటేనే వాహనదారుల సహనానికి పరీక్షగా మారింది. ఇక పాఠశాలలు, కళాశాలల బస్సులు ప్రయాణించే ఉదయం, సాయంత్రం వేళల్లో అడుగుతీసి అడుగు వేయలేని రద్దీ ఉంటోంది.

పాలకొల్లు

- వస్త్ర వ్యాపారాలు, పంచారామ క్షేత్రానికి వచ్చే వారితో 40 వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి.
- లాకుల కూడలి, గాంధీ బొమ్మల సెంటర్, బస్టాండ్ నుంచి లయన్ కమ్యూనిటీకి వెళ్లే రహదారి, ఎడ్ల బజార్, మహాత్మాగాంధీ రోడ్డు. రహదారులు ఇరుకుగా ఉండటం, ఆక్రమణలు పెరగడంతో కనీసం 15 నిమిషాలు ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నారు.

నరసాపురం

పరిశీలన

- బంగారం దుకాణాలకు వచ్చిపోయే వారు, పంటు మీద ఉమ్మడి గోదావరి జిల్లాకు 30 వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి.
- అంబేడ్కర్ కూడలి, చర్చి రోడ్డు, బంగారు దుకాణ రహదారులు, పంజా సెంటర్, స్టీమర్ రోడ్డు. రహదారులు ఇరుకుగా ఉండటం, కాలిబాటలు లేకపోవడంతో కనీసం 15 నిమిషాలకు పైగా ట్రాఫిక్‌లో ఉండాల్సి వస్తోంది.

తణుకు

- వాణిజ్యపరంగా అన్ని ఆసుపత్రులు, విద్యాసంస్థలు ఒకే రహదారిని ఆనుకుని ఉండటంతో 50వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి.
- నరేంద్రకూడలి, జిల్లా ఆసుపత్రి దగ్గర, వెంకటేశ్వర కూడలి, సజ్జాపురం పైవంతెన, కప్పల వెంకన్న కూడళ్లు. ఆయా ప్రాంతాల్లో రాకపోకలు సాగించాలంటే కనీసం 20 నిమిషాలు పడుతోంది.
- గోస్తనీ నదిని ఆనుకుని చేపట్టిన బండ్ రోడ్డు నిర్మాణం వేగవంతం కావాలి.

ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు: ఐజీ

విలేకర్లతో మాట్లాడుతున్న అశోక్ కుమార్

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఏలూరు రేంజ్‌లో రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం తాడేపల్లిగూడెం డీఎస్పీ కార్యాలయం, గ్రామీణ పోలీస్ స్టేషన్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. శాంతి భద్రతల విషయంలో పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉందన్నారు. పది రోజులుగా ఎటువంటి ప్రమాదాలు జరగలేదన్నారు. వాహనాల తనిఖీలు చేస్తున్నామని, డ్రైవర్లు బస్సులు ఆపి ముఖం కడిగించి వారికి ఉత్తేజం పరుస్తున్నామని చెప్పారు. ఇటీవల ఏలూరులో ముందస్తు సమాచారం మేరకు నక్సలైట్లను అరెస్టు చేశామని చెప్పారు. ప్రస్తుతం ఎక్కడా వారి అలజడి లేదని, నిఘా కొనసాగుతుందన్నారు. నక్సలైట్లను విచారించి మరింత సమాచారం రాబడతామని తెలిపారు. డీఎస్పీ డి.విశ్వనాథ్, గ్రామీణ సీఐ రవికుమార్, టౌన్ సీఐ బి.ఆదిప్రసాద్, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు బ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (23 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 80086 21414 & 91549 18858 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

పది విద్యార్థులకు గ్రీవెన్స్ సెల్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామని డీఈవో ఇ.నారాయణ తెలిపారు. ఫీజు చెల్లింపు, నామినల్ రోల్స్ ఇచ్చే సమయంలో ఇబ్బందులు ఉంటే పరిష్కారానికి గ్రీవెన్స్ సెల్ అందుబాటులో ఉంచామన్నారు. పరీక్షల విభాగం సహాయ కమిషనర్ ఎన్.సత్యనారాయణ-99891 08476, కార్యాలయ పర్యవేక్షకుడు ఎన్.వి.ఎన్.కె తిరుపతి రాజు- 94919 69299, ఏఎస్‌వో డి.ఈస్టర్‌బాబు-90102 44677, సీనియర్ అసిస్టెంట్ పి.కుమారస్వామి-94414 85204, ఏపీవో డి.ఆశీర్వాదం-99496 36680 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

పది ఫలితాల్లో ప్రథమం సాధిద్దాం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలుపుదామని జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పది అభ్యసన సామగ్రి 'విజయకేతనం 3.0' పుస్తకాలను శనివారం ఆవిష్కరించి విద్యార్థులకు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. జిల్లాలో వెనుకబడిన పదో తరగతి విద్యార్థులకు విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ఆధారంగా 'విజయకేతనం 3.0' పుస్తకాలను రూపొందించామన్నారు. గతేడాది ఈ పుస్తకాల కారణంగా పదో తరగతి ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగిందన్నారు. జడ్పీ నిధులతో 30,327 పుస్తకాలు ముద్రించి విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఇడా ఛైర్మన్ శివప్రసాద్, ఎంపీపీ శ్రీనివాసరాజు, సీఈవో శ్రీహరి, డిప్యూటీ సీఈవో భీమేశ్వర్, డీఈవో వెంకటలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

పవన్ ఆదేశాలనే.. మట్టిలో కలిపేశారు

- ఐఎస్ జగన్నాథపురంలో అక్రమ తవ్వకాలపై అధికారుల తీరు

ఈనాడు-ఏలూరు: ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురంలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన మట్టి అక్రమ తవ్వకాలపై అధికారుల చర్యలు కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉన్నాయి. బాధ్యుల నుంచి ఒక్క రూపాయి కూడా అపరాధ రుసుము వసూలు చేయలేకపోయారు. వివరాల్లోకి వెళ్తే.. సరిగ్గా ఏడాది కిందట ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఐఎస్ జగన్నాథపురం లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వెళ్లారు. ఆ సమయంలో పవన్‌ను కలిసిన జనసైనికులతోపాటు గ్రామస్థులు అక్కడి కొండపోరంబోకు భూముల్లో అడ్డగోలుగా తవ్వేసిన వైనంపై ఫిర్యాదు చేశారు. దీనిపై తీవ్రంగా స్పందించిన ఆయన విచారణకు ఆదేశించారు. కొండలు, గుట్టలను పిండి చేసి ప్రకృతి వనరులను ధ్వంసం చేసిన వారిని విడిచిపెట్టరాదని హెచ్చరించారు. సోమవారం ఆయన మళ్లీ ఆ గ్రామానికి రానుండటంతో మట్టి అక్రమ తవ్వకాలపై నాటి ఆదేశాలను అనుసరించి ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నిస్తే యంత్రాంగం ఏం చెబుతుందో చూడాల్సి ఉంది.

ఒక్క రూపాయి వసూలు కాలేదు..

'ఉపముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంయుక్త సర్వే నిర్వహించి అక్రమాలను నిర్ధారించాం. తీసుకున్న తాత్కాలిక అనుమతులకు మించి ఎక్కువ విస్తీర్ణంలో తవ్వినట్లు గుర్తించి గుత్తేదారుడికి అపరాధ రుసుము విధించాం. దీనిపై గుత్తేదారు అప్పీల్ చేసుకున్నారు. ప్రభుత్వ నిర్ణయం ఏమిటన్నది ఇంకా రాలేదు. విధించిన అపరాధ రుసుముల్లో ఇప్పటి దాకా ఒక్క రూపాయి వసూలు కాలేదు' అని జిల్లా గనులశాఖ అధికారులు వెల్లడించారు.

అపరాధ రుసుము విధింపుతో..

ఐఎస్ జగన్నాథపురంలో సర్వే నంబరు 425లో 8.48 హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో మట్టి అక్రమ తవ్వకాలు జరిగినట్లు రెవెన్యూ, గనులశాఖ అధికారుల సంయుక్త సర్వేలో నిగ్గుతేల్చారు. అనధికారికంగా 6.15 లక్షలకు పైగా క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వేసి సొమ్ము చేసుకున్నారని గుర్తించారు. 2.50 హెక్టార్లలో తాత్కాలిక అనుమతులు తీసుకుని దాని చుట్టు పక్కల భూముల్లో అక్రమ తవ్వకాలు చేశారు. ఇదంతా కొండపోరంబోకు భూమి అని సర్వేలో తేల్చారు. అక్రమ తవ్వకాలతోపాటు రవాణా పర్మిట్లు, వేబిల్లుల దుర్వినియోగానికి పాల్పడినట్లు గుర్తించారు. నిబంధనలను అనుసరించి పది రెట్లు అపరాధ రుసుము విధించారు. ఒక్క అనధికార తవ్వకాలకే రూ.34.13 కోట్లు జరిమానా లెక్కగట్టి ప్రభుత్వానికి నివేదించారు. తర్వాత బాధ్యులకు షోకాజు నోటీసు ఇచ్చి వివరణ తీసుకున్నారు. గుత్తేదారు ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేకపోతే రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉన్నా నిర్లక్ష్యంగా వదిలేశారు.

శ్రీవారికి సహస్ర దీపాలంకరణ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మార్గశిర మాసం మొదటి శనివారం సందర్భంగా జువ్వలపాలెం రోడ్డులోని పద్మావతీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి ఉదయం విశేష పూజలు, రాత్రి ఉత్సవమూర్తులకు ఊయల సేవ, పుష్పార్చన, సహస్ర దీపాలంకరణ వైభవంగా నిర్వహించారు.

చూడరు.. పట్టించుకోరు..!

గురుకులాల్లో కొరవడిన పర్యవేక్షణ

ఈనాడు-ఏలూరు: గురుకులాలు, వసతి గృహాల్లో ఉండి చదువుకునే పిల్లలకు అక్కడ ఉండే ఉపాధ్యాయులే పెద్ద దిక్కు. వారి మంచి చెడులు తెలుసుకుంటూ ప్రేమ, ఆప్యాయతలు పంచితే పిల్లలు ఇంటి బెంగతోపాటు కుటుంబ సమస్యలను మరిచిపోతారు. ఇది లోపిస్తేనే పిల్లలు కఠిన నిర్ణయాలకు వెనకాడరు. తాజాగా జంగారెడ్డిగూడెం అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి కావ్య ఆత్మహత్య ఉదంతమే ఇందుకు నిదర్శనం. తల్లి అనారోగ్యంతో ఉందని బాధపడుతున్న ఆమెకు ఉపాధ్యాయులు కాస్త ధైర్యం చెప్పి ఉంటే ఈ దుర్ఘటన జరిగేది కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

- చింతలపూడిలో ముగ్గురు విద్యార్థులు కలిసి ఒక విద్యార్థిని పెన్సిళ్లు చెక్కే బ్లేడుతో తీవ్రంగా గాయపరిచారు. అనైతిక కార్యకలాపాలకు పాల్పడితే బాలనేరస్థులుగా మారతారని అవగాహన కల్పించలేదా.. అని విచారణాధికారులు ప్రశ్నిస్తే మాకు చెప్పలేదని వారు బదులిచ్చినట్లు తెలిసింది.

ఉపాధ్యాయులు ఏమైనట్లు..

మధ్యాహ్నం పిల్లలంతా భోజనానికి వచ్చి తిరిగి వారు తరగతి గదిలోకి వెళ్లే వరకూ ప్రతి క్లాస్ టీచర్ పిల్లలతో ఉండాలి. ప్రిన్సిపల్ తన ఛాంబర్‌లో ఉండి సీసీ కెమెరాల్లో ఏం జరుగుతుందో పర్యవేక్షించాలి. జంగారెడ్డిగూడెంలో విద్యార్థిని భోజనానికి రాకుండా చున్నీతో ఆత్మహత్య చేసుకునే వరకు ఎవరికీ పట్టలేదు. చింతలపూడిలో అర్ధరాత్రి పూట ముగ్గురు విద్యార్థులు కలిసి ఓ విద్యార్థిపై దాడికి పాల్పడినా మరుసటి రోజు దాకా తెలియదంటే పర్యవేక్షణ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

పనిచేయని నిఘా నేత్రాలు..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 11 గురుకులాల్లో 7 వేల మంది బాల, బాలికలు చదువుతున్నారు. ఇలాంటి చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని పర్యవేక్షించాలి. చింతలపూడిలో అయితే వాటి ఊసే లేదు. మిగిలిన చోట్ల ఉన్నా అవి సరిగా పనిచేయటం లేదు. దీంతో ఎక్కడ ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి.

మానసిక నిపుణుల జాడ లేదు..

పిల్లలకు మంచి, చెడులు వివరించటంతోపాటు మానసిక ఒత్తిడి అధిగమించేలా దిశా నిర్దేశం చేసే మానసిక నిపుణులు లేరు. గతేడాది పరీక్షల సమయంలో ఒక నెల వారిని నియమించారు. ఆ తర్వాత వారి ఆచూకీ లేదు. పిల్లలకు ఆటవిడుపుగా వారానికి ఒకసారి ఆటపాటలు ఏర్పాటు చేయాలి. ఆ ఊసే ఉండటం లేదు.

ఎలా జరిగిందో తెలుసుకుంటున్నాం..

'భోజనానికి పిల్లలను ఉపాధ్యాయులు వెంట ఉండి తీసుకెళ్తారు. కావ్య ప్లేట్ మరచిపోయానని చెప్పి వెనక్కు వెళ్లి ఇలా చేసుకుంది.. అసలు ఏం జరిగిందో తెలుసుకుంటున్నాం. సీసీ కెమెరాలు, మానసిక నిపుణుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.' అని జిల్లా సమన్వయకర్త ఉమాకుమారి తెలిపారు.

క్షణాల్లో సమస్త సమాచారం!

బడిలోనే అంతర్జాల సేవలు

ఆచంట, న్యూస్‌టుడే: పాఠశాలలకు సంబంధించిన సమాచారాన్ని జిల్లా కార్యాలయానికి పంపాలంటే గతంలో ఉపాధ్యాయులు ప్రైవేటు అంతర్జాల కేంద్రాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఈ సమస్యకు పరిష్కారం చూపేలా కూటమి ప్రభుత్వం స్కూల్ కాంప్లెక్స్ ఉన్నత పాఠశాలలకు అంతర్జాల సేవలు అందుబాటులోకి తెచ్చింది. జిల్లాలో 89 స్కూల్ కాంప్లెక్సులకు కంప్యూటర్లు అందించారు. దీంతో పాఠశాల సమాచారం, నివేదికలు వేగంగా, పారదర్శకంగా అందించే వెసులుబాటు లభించింది.

ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు.. స్కూల్ కాంప్లెక్సు కేంద్రంగా ఉన్న పాఠశాలకు కంప్యూటర్లు, ప్రింటర్లు, 5జీ రూటర్లు అందించారు. వీటి ఆధారంగా ఆయా కాంప్లెక్సుల పరిధిలో ఉన్న అన్ని పాఠశాలల సమాచారాన్ని పొందుపరిచేలా ప్రత్యేక వ్యవస్థ రూపొందించినట్లు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఒక్కో కాంప్లెక్సు పరిధిలో 7 నుంచి 15 పాఠశాలలున్నాయి. సగటున 50 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. వీరంతా 1,500 నుంచి 2,000 మంది విద్యార్థుల సమాచారం అందిస్తారు. పాఠశాలల్లో లక్ష్యాలు, ఉత్తీర్ణత మెరుగుకు తీసుకున్న చర్యలు, అందించిన రాయితీలు వంటి పూర్తి సమాచారం క్రోడీకరించాక జిల్లా, రాష్ట్ర స్థాయిలో విధాన నిర్ణయాలు అమలు చేస్తారని చెబుతున్నారు.

జిల్లాలో పాఠశాలలు ఇలా..	
ప్రాథమిక	1,069
ప్రాథమికోన్నత	87
ఉన్నత	212

సమగ్రశిక్షా ఆధ్వర్యంలో.. బడులకు అంతర్జాల సేవల సామగ్రిని సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో సమకూర్చారు. దీనికి అవసరమైన ప్రాథమిక శిక్షణ అందించి ఉపాధ్యాయులే నేరుగా రిపోర్టులు పంపించేలా చర్యలు తీసుకుంటున్నారు. కంప్యూటర్లను పాఠశాలల అవసరాలకు కూడా వినియోగించుకునే అవకాశం కల్పించారు. అంతర్జాలం ద్వారా విద్యా సంబంధ కార్యకలాపాల నిర్వహణను సులభతరం చేశారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. శనివారం ఆర్డీవోలు, తహసీల్దార్లు, డీటీలతో ఆయన జూమ్ సమావేశం నిర్వహించారు. పాత లేఅవుట్‌లో ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించి వీఆర్వోల లాగిన్‌లో సోమవారం లోగా నమోదు చేయాలన్నారు. జిల్లాలో 1,453 స్థలాలను తనిఖీ చేసి గుర్తించినట్లు వెల్లడించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారిలో ఇప్పటి వరకు 5,423 మందిని అర్హులుగా గుర్తించినట్లు పేర్కొన్నారు.

WANTED CIVIL ENGINEERS

B Tech/DCE Having Knowledge in execution of Major Building Projects, CC Roads, Drains etc with minimum 5 years experience having knowledge in handling the project individually and knowledge in taking levels to work at Jangareddygudem, Eluru District, A.P.

RVR INFRA DEVELOPERS

2-1-59, 4th floor, Rayanam's Complex,
Opp Subhadra Arcade Complex,
Bhanugudi Junction, **KAKINADA.**
E mail : rvrinfradevelopers@yahoo.com

కోటిలింగరాజు బాధ్యతల స్వీకరణ

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారిగా డాక్టర్ ఆర్.కోటిలింగరాజు శుక్రవారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ ఏడాది సెప్టెంబరు వరకు పనిచేసిన కె.మురళీకృష్ణ సంయుక్త సంచాలకుడిగా ఉద్యోగోన్నతిపై విజయనగరం బదిలీ అయ్యారు.

PYDAH COLLEGE OF PHARMACY

[Approved by PCI, AICTE & Affiliated to JNTUK, Kakinada]
An ISO 9001:2000 Certified College and Accredidated by NAAC 'A'
Telephone:7382251823/26 Website: - www.pydahpharmacy.edu.in

SPOT ADMISSION NOTIFICATION

A few Left over /Dropout Seats of B.Pharmacy, Pharm.D, Pharm.D(P B), M.Pharmacy(Pharmaceutics/Pharmaceutical Analysis/Pharmaceutical Quality Assurance) available for taking Admissions through SPOT Counselling of APEAPCET/APPGECET

ATTEND WITH ALL ORIGINAL CERTICATES

Last date: B.Pharmacy & Pharm.D : 29.11.2025.
M.Pharmacy & Pharm.D (P B) : 24.11.2025.

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి

జీఎస్‌టీ 5% అదనం

మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీస్‌లో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు.
ఆకాంక్షించండి... వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు...
తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు.

80080 12494

ఒకసారి రారా నాన్నా.. మా కన్నీళ్లు తుడవరా..

ఒరేయ్.. నాన్నా..
నేనురా.. మీ నాన్నను..
లేవరా.. నన్నొకసారి చూడరా..
నువ్వే మా సర్వమని..
మా ఆయుష్షు కూడా పోసుకుని..
నిండునూరేళ్లు జీవిస్తావని..
కడవరకు మా తోనే ఉంటావని..
కష్టసుఖాల్లో పాలు పంచుకుంటావని..
ఎన్నో.. మరెన్నో అనుకుంటే..
ఇలా వదిలేసి వెళ్లిపోయావు ఏమిటిరా..
చూడరా.. మీ అమ్మను.. అక్కను..
ఎలా వెక్కివెక్కి ఏడుస్తున్నారో..
మా కన్నీళ్లు తుడవడానికైనా
ఒకసారి బతికి రారా..

ఆకివీడు, న్యూస్‌టుడే

కూలి వ్యవసాయం చేస్తూ రెక్కల కష్టం మీద సుమారు నాలుగేళ్ల కిందట కుమార్తెకు పెళ్లి చేశారు ఆ ఇంటి పెద్దాయన. ఉన్న ఒక్క కుమారుడిని ఉన్నతంగా చదివించాలని భీమవరంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో చేర్పించారు. ప్రస్తుతం డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. చదువు పూర్తి చేసి మంచి కొలువు సాధిస్తాడని ఎంతో ఆశతో ఉన్న తల్లిదండ్రులకు ఆ కన్నబిడ్డ మరణ వార్త కలచి వేసింది.

సందీప్ మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు

వివరాల్లోకి వెళ్తే.. ఆకివీడు మండలం పెదకాపవరం గ్రామానికి చెందిన కఠారి సందీప్ (21) శనివారం కళాశాలకు సెలవు కావడంతో ఎప్పటిలాగానే తండ్రికి సహాయం చేద్దామని ఉదయం 11 గంటల సమయంలో గేదెలను కడిగేందుకు గంటలరాయుడుపేటలో పశువుల చెరువుకు తోలుకెళ్లాడు. వాటిని శుభ్రం చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారి చెరువులో మునిగిపోయాడు. గుర్తించిన స్థానికులు రక్షించే ప్రయత్నం చేసినా ఫలితం లేక పోయింది. అప్పటికే యువకుడు మృతి చెందాడు. ఈ ఘటనతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల రోదనలు మిన్నంటాయి.

చేపల వేటకు వెళ్లి మృతి

చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన ఘటన ఆకివీడులో జరిగింది. స్థానిక చినపల్లివీధికి చెందిన చిప్పల మల్లికార్జునరావు (44) శనివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో వెంకయ్యవయ్యేరు అనుబంధ కాల్వలో చేపలు పట్టేందుకు వెళ్లాడు. 11 గంటల సమయంలో అటుగా వెళ్లిన వారు కాలువలో విగతజీవిగా ఉన్న మల్లికార్జునరావును గుర్తించి అతని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయి, బురదలో కూరుకుపోవడంతో ఊపిరాడక మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. మృతుడికి భార్య ధనలక్ష్మి, కుమార్తె ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

డా. K.S. సూర్యప్రకాష్, MD. DM.
న్యూరాలజిస్ట్

న్యూరాలజీ వైద్య విభాగము

పక్షవాతం | వెన్నుపూస సమస్యలు |
మూర్ఛ | తల నొప్పి | తల తిరగడం |
మెదడు వాపు | వణుకుడు | మతిమరుపు |
మెదడు మరియు నరముల వ్యాధులకు
ప్రత్యేక సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు

భీమవరం హాస్పిటల్స్
గోదావరి సీమ ఆరోగ్య ప్రదాయిని
జె.పి. రోడ్, భీమవరం
221111, 22, 33
85005 24365

24 నుంచి రైతన్న మీకోసం

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ నాగరాణి తెలిపారు. ఈ నెల 24 నుంచి 29 వరకు నిర్వహించనున్న రైతన్న మీకోసం వారోత్సవాలపై జిల్లాలోని అధికారులతో ఆమె శనివారం జూమ్ సమావేశం నిర్వహించారు. అధికారులు సమన్వయంతో పని చేసి వాటిని విజయవంతం చేయాలని సూచించారు. జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి, ఇన్‌ఛార్జి డీఆర్వో శివన్నారాయణరెడ్డి పాల్గొన్నారు.

25న జడ్పీ సర్వసభ్య సమావేశం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు కార్యాలయంలో 25న ఉదయం 10 గంటలకు ఉమ్మడి జడ్పీ 1 నుంచి 7 వరకు స్థాయీ సంఘ సమావేశాలు.. మధ్యాహ్నం 2 గంటలకు సర్వసభ్య సమావేశం జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు సీఈవో ఎం.శ్రీహరి తెలిపారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కో-ఆప్షన్ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, అధికారులు విధిగా హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

(c) eenadu

EENADU Classifieds

AGRI BUSINESS

ప.గో. జిల్లా భీమవరానికి 12 కి.మీ. దూరంలో 10 1/2 చెరువు, 6 ఎకరములు వరిభూమి విడివిడిగా అమ్మకం. Cont: 92477 76006.

FOR SALE

దాళ్వా వరి విత్తనములు MTU 1293 PR126 మంచి వరి విత్తనములు అమ్మకమునకు కలవు. M. రాంబాబు, గోపన్నపాలెం. ✆ 94405 80759.

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

2006 మోడల్ Santro Xing పెట్రోల్ గ్రే కలర్ కార్ మంచి రన్నింగ్ కండిషన్‌లో వున్న రూ|| 90000 కే అమ్మబడును. ✆ 77802 23137.

2022 సొనాలికా ట్రాక్టర్ Di740 మోడల్ 700 గంటలు పనిచేసిన ట్రాక్టర్, సొనాలికా కంపెనీ రోటోవీటర్ కొత్తది, హేవీ ట్రక్‌తో అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ఏలూరు ✆ 94407 66789.

10 టైర్ టిప్పర్లు
విజయవాడలో అశోక్ లేలాండ్ U ట్రక్కు 10 టైర్ టిప్పర్లు 2012 మోడల్-2 డాక్యుమెంట్స్ రెడీగా అమ్మకమునకు కలవు
✆ 94911 23645

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

0-పెట్టుబడి ఆకర్షణీయ రాబడి పశ్చిమ గోదావరి జిల్లాలో మండలాల వారీగా డీలర్లు కావలెను. సోలార్ పవర్ 70137 19943.

మండలాల వారీగా డీలర్లు కావలెను. 0% పెట్టుబడి, ఆకర్షణీయమైన రాబడి ఏలూరు జిల్లాలో సోలార్ పవర్ బిజినెస్. Ph: 99088 39608.

నూతన వ్యాపారం కొరకు హెరిటేజ్ సంస్థ నందు డిస్ట్రిబ్యూషన్ చేయుటకు కావలెను. Cont: 91009 36531, 89190 24666, 91004 44721.

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech Pvt Ltd. Franchise Offer: @5L/Dist & Investors/Partners Welcome, Grow with Us: 9908981464

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్, ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

SOLAR PRODUCTS

PM సూర్యఘర్ 3KW సోలార్ 1.98 వేలు బ్యాంక్‌లోన్ 90%-100% Govt. సబ్సిడీ 78 వేలు మిగిలిన 1.20వేలకి 120 నెలలు EMI 97004 29623

BUILDING CONSTRUCTION

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజీ వర్క్స్ ★25 సం||ల అనుభవం ★5 సం||ల గ్యారంటీతో వర్క్స్ చేయబడును. ★బాత్‌రూమ్ లీకేజీకి గ్రౌటింగ్ ఎపాక్స్ పెట్టబడును. ✆ 94940 02285, 99516 07504.

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్‌కంట్రోల్ ★25సం|| అనుభవం, 5 సం||లు గ్యారంటీతో ★వాసనలేని ★ మరకలు పడని బేయర్ కెమికల్స్‌తో ★ చెదలు, బొద్దింకలు నివారణ. ✆ 94940 02285, 99516 07504.

PEOPLE CARE

OLD AGE HOME

ఏలూరు విజయ వృద్ధుల ఆశ్రమం. వృద్ధులు, పేషెంట్స్, మంచంపై ఉన్నవారిని ఆశ్రమంలో చేర్చుకోబడును. వైద్య సదుపాయం కలదు. సంప్ర|| 96033 38054.

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

సిటీ ప్రాపర్టీస్ ఇంజనీర్స్ పర్యవేక్షణలో జంగారెడ్డిగూడెం రాజమండ్రిలో స్థలంతో కలిపి 2BHK హౌస్ 40Lks, 3BHK డూప్లెక్స్ 60Lks నుండి ప్రారంభం. ✆ 89886 78222.

స్థలం, పొలం, ఇల్లు అపార్ట్‌మెంట్ కొనుగోలు/ అమ్మకం. ఇంటి నిర్మాణం అవసరం ఏదైనా సంప్రః వన్‌స్టెప్ కన్సల్టెన్సీ టి.పి. గూడెం. ✆ 79898 93080.

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ళ స్థలాలు. వెంచర్లు, పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్. కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

FLAT FOR SALE

Flat for Sale 3BHK Apt with Car Parking. East facing, Sri Nivas Apt, Sanjana Estate, Bhimavaram. ✆ 94901 10868.

ఏలూరు కట్టా సుబ్బారావుతోటలో 103-3BHK, 301-2BHK ఈస్ట్‌ఫేస్ డీలక్స్ ఫ్లాట్స్ 3 సైడ్ రోడ్స్, డికొలమ్ కబోర్డ్స్‌తో గృహప్రవేశానికి సిద్ధం. ✆ 84979 33999

ఏలూరుఆశ్రమం దగ్గర పిచ్చుకల నాగేశ్వరరావు వెంచర్ మహీమేన్షన్‌లో 2BHK 1300SFT అపార్ట్‌మెంట్స్ అమ్మకం. ✆ 94401 88188. 95539 66666

ఏలూరు ఆశ్రంహాస్పటల్ దగ్గర పిచ్చుకలనాగేశ్వరరావు వెంచర్‌లో సూర్యరెసిడెన్సీ 3BHK 2040 SFT అపార్ట్‌మెంట్స్ అమ్మకం. 9440188188, 9553966666.

భీమవరం చినఅమిరంలో సూర్య ఎన్‌క్లేవ్‌లో ఫుల్లీ ఫర్నిష్డ్ 2 B/R ఫ్లాట్ అన్ని వసతులతో అమ్మకం. ✆ 87628 98438, 98867 99125.

HOUSE FOR SALE

ఏలూరు- తూర్పు వీధి యూసఫ్ డాక్టర్ గారి సందులో 812 చ||గ||లలోని బిల్డింగ్ ఖాళీ స్థలము అమ్మబడును. ✆ 80748 55616, 94929 16634.

తణుకు- T.వేమవరంలో 150 గ||లలో G+2 డబుల్ బెడ్‌రూమ్ బిల్డింగ్ పడమర ఫేసింగ్ అమ్మకము. 50 గ|| పార్కింగ్ కలదు. Cont: 88854 63838.

ఏలూరు శనివారపుపేట దగ్గిరాల మెయిన్ రోడ్డుకి అతి సమీపంలో నూతనంగా నిర్మించిన డీలక్స్ 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ ఈస్ట్, వెస్ట్ ఫేసివి అమ్మకము. ✆ 73824 36722.

భీమవరం, మెంటే వారి తోట బైపాస్ రోడ్డు ప్రక్కన 9 సెంట్లు స్థలంలో, 2 ఫ్లోర్స్‌లో 12 పోర్షన్స్, నెలకు 72 వేలు అద్దె వచ్చే బిల్డింగ్ అమ్మకము. ✆ 9849787233

ఖండవల్లి గ్రామంలో కాముల్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం పైన షాపు గలది అమ్మకమునకు కలదు. సంప్ర సెల్: 93921 22526.

బిల్డింగ్ అమ్మకం
తణుకు- టీచర్స్ కాలనీలో (K.సావరం) 273 చ||గ||లో 3 అంతస్తులు ప్రతి ఫ్లోర్ 1250 చ||అ||లు విస్తీర్ణంతో 100% వాస్తు, మే 2025 ప్లాన్‌తో విశాలమైన 7 బెడ్‌రూమ్స్, 3 హాల్స్, 3 కిచెన్‌లు, హోమ్‌థియేటర్, అన్ని గదులు సీలింగ్, కబోర్డ్స్, 5 కార్లకు పార్కింగ్ సదుపాయాలతో ప్రతి ఫ్లోర్ విడివిడిగా గానీ లేదా బిల్డింగ్ మొత్తంగా అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు.
సెల్: 81061 70365

LAND FOR SALE

పాలకొల్లు నర్సాపురం రోడ్డులో 3.16 ఎకరములు రొయ్యల చెరువు అమ్మకము. ఎకరం 80 లక్షలు కాంటాక్ట్: 98481 25992.

ఏలూరు జిల్లా, ఉంగుటూరు మ||, ఉంగుటూరు గ్రామం జాతీయ రహదారికి దగ్గర్లో సర్వే నెం. 1218లో 55 లక్షల విలువగల ఎ. 3.81 సెంట్ల వ్యవసాయ భూమి (వరి) అమ్మకం. Cont: 6304291951, 9666441616

పొలం అమ్మకము
ఏలూరు జిల్లా పెదపాడు మండలం వసంతవాడ గ్రామములో య.28.50 సెంట్లు ఏకప్రతి పంట భూమి మొత్తంగా గాని/ విడిగా గాని అమ్మకము కలదు. కృష్ణా- ఏలూరు కాలువ క్రింద సాగు ఇతర రైతులతో సంబంధంలేని ప్రత్యేక నీటి వనరు, పొలంలోకి కారు వెళ్ళే సౌకర్యం కలదు.
98493 45590
79013 81590

PLOT FOR SALE

ఏలూరు RR పేట గుబ్బల వారి వీధిలో మోడరన్ బేకరీ ప్రక్కన తూర్పుఫేస్ 156 గ|| స్థలము అమ్మకమునకు కలదు. సెల్: 94917 17063.

ఏలూరు కొత్తపేట పవరుపేట దాసరి వారి వీధిలో 158 గ|| ఈస్ట్‌ఫేస్ స్థలం అమ్మకమునకు కలదు. ✆ 63093 70495, 77939 74822.

తాడేపల్లిగూడెం & పరిసర ప్రాంతములోని పెంటపాడు MPDO ఆఫీస్ దగ్గరలో DTCP అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకము. బ్యాంకు లోన్ సౌకర్యం ✆ 85559 22234.

ఏలూరు చాటపర్రు రోడ్ చైతన్య స్కూల్ ప్రక్కన 500 గ|| స్థలం వెస్ట్, సౌత్ రోడ్ ఫేస్ గలది అమ్మకమునకు కలదు. ✆ 98662 04106, 94410 70630

VJA హరివిల్లు క్వాలిటి డెవలప్‌మెంట్స్ గల అప్రూవ్డ్ ప్లాట్స్ మచిలీపట్నం, గన్నవరం, అంబాపురం, పరిటాలలో ప్లాట్స్ కంపెనీసేల్ ✆ 95427 56666.

ప.గో.జిల్లా వీరవాసరం మండలం రాయకుదురులో సర్వేనెం: 587/1, 587/2B, 587/6 లో 2.30 సెంట్లు అమ్మకం. ✆ 98480 34679, 85200 54506.

133.33 Sq.Yds కేవలం 1,00,000/- మాత్రమే వినుకొండ, పల్నాడు డిస్ట్రిక్ట్‌లో లిమిటెడ్ ఆఫర్. ఫోన్: 9133445755.

ఏలూరు వెంకటాపురం బ్లాక్ II LP 83/86 ప్లాట్ No 17, 257 గ, తంగెళ్ళమూడి నోవా కాలేజ్ వెనుక తూర్పు 562 గ, పంపులచెరువుకి వెనుక ఉత్తరం 167 గ, కొత్తూరు జూట్‌మిల్ స్కూల్ దగ్గర తూర్పు 222 గ, కండ్రికగూడెం గ్యాస్ గొడౌన్ లైన్లో 269 గ DTCP లేఅవుట్‌లోవి అమ్మకము. ✆ 94404 02257.

రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ రోడ్, స్థానిక కోలమూరు గ్రామం, మెయిన్‌రోడ్ చేరువలో 300 గజాల ఇండ్ల స్థలాలు అమ్మకమునకు కలవు. కాంటాక్ట్ సెల్: 63057 04648.

తణుకు, వేమవరం 10వ వార్డులో, చిట్టూరి బాపిబీడు గారి ఇంటి వెనుక లేఔట్‌లో తూర్పున పంటకాలువ ఉన్న N/E కార్నర్ ఈశాన్య ప్లాట్ (నెం.42) 253 చ||గజాలు అమ్మకానికి కలదు. మున్సిపాలిటీ వారిచే క్రమబద్ధీకరణ చేయించబడినది. ✆ 8639 779 569.

ఏలూరు జిల్లా, ఉంగుటూరు మండలం, చేబ్రోలు గ్రామంలో సర్వే నెంబర్ 246-2లో Cent 2.5 లక్షల విలువగల 0-20 సెంట్ల కన్వర్షన్ చేసిన భూమి అమ్మకం. Cont: 63042 91951, 96664 41616.

ప||గో||జిల్లా, పాలకోడేరు మ||, వేండ్ర గ్రామంలో సర్వే నెంబర్ 121/1లో మెయిన్‌రోడ్ ఆనుకొని చ||గ|| 12,000/- విలువగల 277.77 చ||గ||ల భూమి అమ్మకం. Cont: 6304291951, 9666441616.

తాడేపల్లిగూడెం, విద్యుత్‌నగర్ కాలనీ, కొండయ్య చెరువు రోడ్, పడమర 280 చ.గ 36x70 స్థలం అమ్మబడును. వివరాలకు: 9848191345

తాడేపల్లిగూడెం RTC బస్టాండ్ వెనుక FCI కాలనీ 6 రోడ్‌లో 300 గ|| DTCP E/w ప్లాట్ (ఫుల్లీ డవలప్డ్ ఏరియా) అమ్మకము. ✆ 81797 27899.

ఏలూరు నూజివీడు రోడ్‌లో దుగ్గిరాల వద్ద రోడ్‌కి సమీపంలో G.K. కన్వెన్షన్ హాలు తరువాత రాజా దాబా ఎదురుగా 600 చ||గ|| స్థలం అమ్మబడును. నో బ్రోకర్స్ ✆ 9393011900/ 9490014810.

T.P.Gudem సంతమార్కెట్ పెట్రోల్ బంక్ ప్రక్కన 100 అ|| మెయిన్ రోడ్ ఫేసింగ్ 90x135' మొత్తం 1350 గ|| స్థలం అమ్మకం. Cont: 99895 89595, 99852 76777.

ఏలూరు దుగ్గిరాలలో M.G. బ్రదర్స్ DTCP లేఅవుట్ అప్రూవల్ గల 220 గ||లు స్థలం అమ్మకమునకు సంప్రదించండి. సెల్: ✆ 98856 61999.

భీమవరం భారతి విద్యాభవన్ స్కూల్ దగ్గరలో 200 చ||గ|| స్థలం ఫెన్సింగ్‌తో ఉన్నది అమ్మకమునకు కలదు. సంప్ర: సెల్: 93921 22526.

ఏలూరు సత్రంపాడు సీతారామపురం రోడ్, తారురోడ్డుకు ఆనుకొని దక్షిణ ఫేస్ 1000 గ|| స్థలం (80X113) డెవలప్‌మెంట్/అమ్మకము. ✆ 97033 45533.

TO LET

ఏలూరు పవర్‌పేట రైల్వేస్టేషన్స్, ఓల్డ్ బస్టాండ్, కాలేజీలకు దగ్గరలో కొత్తపేట, సబ్బవరపువారి వీధిలో 3BHK ఫ్లాట్స్ అద్దె 15 వేలు. ✆ 7386936789.

COMMERCIAL

BANK PREMISES For RENT/LEASE IN BHIMAVARAM- 534202 A.P.
(Kranthi Residency, Juvvalapalem road, near old bus stand)
Carpet Area: Ground/ 1st: 1500Sft + 1000 Sft Extn.
AMENITIES: Power 25KVW. Strong room (9'X 22.5') 24/7 Water & Common Generator
Contact
98491 33003
(5th floor: 1850 sft. Ideal for Offices Etc..)

TO.LET
విద్యా సంస్థలకు, ఆఫీసులకు
12000 వేలు చ||అ కమర్షియల్ స్పేసు అద్దెకు ఇవ్వబడును.
దాసరి కమర్షియల్ కాంప్లెక్సు
జె.పి.రోడ్,భీమవరం-2
94408 70986
94403 56099

SECOND SALE

T.P.గూడెం కొబ్బరితోట తులసీ నర్సింగ్‌హోమ్ చౌదరిగారి హాస్పటల్‌లో ఎగ్జిక్యూటివ్ కుర్చీలు: 2, ఇనుపమంచాలు: 4, ల్యాప్రోస్కోపిక్ పరికరాలు అమ్మకం. 94410 62166.

JOBS

Wanted Marketing Executive: Male 15-20K, Store Manager: M/F 10-15K, Sales Persons M/F 8-10K. Resume Send Whatsapp: 95050 66887.

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

VACANCY for full time Gynecologist with minimum 1 Year Experience in Sri Bikkina Nursing Home. Well Reputed multi Speciality. Dr. Gopal Krishna M.S., Mandapeta. Cont: 93927 23555, 93902 39866.

ఏలూరు సాయిసుధా ఏజన్సీస్ నందు కోల్గేట్, Zydus కంపెనీలకు పని చేయుటకు సేల్స్‌మేన్ కావలెను. ✆ 94403 21333, 94401 85556.

ఏలూరు జ్ఞాపికా TVS షోరూమ్‌లో వర్క్ చేయుటకు షోరూమ్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సర్వీస్ ఎగ్జిక్యూటివ్స్, సీనియర్ టెక్నీషియన్స్, హెల్పర్స్ కావలెను. సంప్రదించండి ✆ 94922 25959.

రామకృష్ణ గ్రూప్ VJA HYD. న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+మంచిజీతం . ఇంటర్వ్యూ VJA ✆ 95736 91122.

PRO's మార్కెటింగ్ డెవలప్‌మెంట్ టీచర్స్ క్యాంపెయిన్ మేనేజర్స్ PET లు M/F కావలెను. అర్హత అనుభవం గల వార్కి ప్రాధాన్యత. సోమవారం-శనివారం వరకు స్వయంగా సంప్రదించండి. శ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ, శ్రీరామ్‌నగర్ 10 వ రోడ్, ఏలూరు, సెల్: 73968 36142, 80743 46345.

రామకృష్ణగ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు పేషంట్లసేవకు ఇంటి/వంట బేబికేర్‌కు వర్కర్లు కావలెను భో+వ+మంచి జీతం ✆ 90631 72246, 82475 00792

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96769 01122.

లక్ష్మీ మోటార్స్ (YAMAHA షోరూమ్) తణుకు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, ఏలూరు నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 96667 14613.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్‌ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్‌ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

రాజమండ్రి హెయిర్ క్లినిక్ నందు పనిచేయుటకు నర్సులు ("ఫ్రెషర్స్") కావలెను. (నో నైట్ డ్యూటీస్) Contact Cell: 76749 99906

భారత్ ఇంజనీరింగ్ ఎంటర్‌ప్రైజెస్ ఏలూరు పవరుపేట నందు క్లర్క్‌గా పనిచేయుటకు కంప్యూటర్ అనుభవం కలిగి డిగ్రీ చేసిన లేడీ అభ్యర్థులు కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్రః ✆ 93983 12369.

భీమడోలు జంక్షన్ శ్రీ అమృత హోటల్ నందు టిఫిన్ మాస్టర్స్, ఫ్రైడ్‌రైస్ మాస్టర్ కావలెను. Cont: 99632 98773.

Sales executives కావలెను భీమవరం, ఉండి, నర్సాపురం, పాలకొల్లు, ఆచంట,తణుకు, తాడేపల్లి గూడెం. జీతం+ఇన్సెంటివ్ వయస్సు 35లోపు. 70137 19943.

Sales executives కావలెను ఏలూరు, ఉంగుటూరు, భీమడోలు, పోలవరం, చింతలపూడి, నూజివీడు, కైకలూరు. మంచిజీతం+ఇన్సెంటివ్ వయస్సు 35లోపు.Ph: 9908839608.

రాజధాని అమరావతిలోని క్వారీలో పనిచేయుటకు సూపర్‌వైజర్లు 10 మంది కావలెను. Qual: ఇంటర్, ఉచిత వసతి+ భోజనం. మంచి జీతం ✆ 9492568685

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

EXP **నర్సులు/** ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

ఆఫీస్‌బాయ్ కం|| హెల్పర్ గత 40సం|| నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛందసంస్థలో పనిచేయుటకు వ: 45 సం||లోపు 10th P/F. ✆ 9676116243

ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను
కేబుల్ టివి మరియు ఇంటర్‌నెట్ మార్కెటింగ్ చేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ మరియు MOBILE & TV లో NELEN AAP DOWNLODE చేయుటకు భీమవరం, రాజమండ్రి, కాకినాడ, విజయవాడ, వైజాగ్ లో ఫీల్డ్ మార్కెటింగ్ చేయవలెను.
మరియు ఈ ఏరియాలో యాడ్‌రిప్రజెంటేటివ్స్ కావలెను.
Mail:jobs@bcndigitaltv.com
ది.భీమవరం కమ్యూనిటి నెట్ వర్క్
94 93 93 26 99
884 885 886 8

SIVA MEDICAL SYSTEMS
#75-7-21, Beside Kamalakar Hospital, Prakashnagar, RAJAHMUNDRY.
WANTED
OFFICE INCHARGE: with a minimum of 2 years of experience in office administration to manage and oversee daily office operations.
SALES EXECUTIVE: with a minimum of 2 years of experience in selling Pharma / Medical / OT equipment.
SERVICE EXECUTIVE: with a minimum of 2 years of experience in servicing Electrical / Medical / OT equipment.
Please send your CV to hr@sivamedicalsystems.in
For further information contact : 7077776560

FACULTY/ TEACHERS

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary-SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

TOURS AND TRAVELS

డిసెంబర్ 5 - Feb 10 నేపాల్, కాశి, అయోధ్య, గయ, బుద్ధగయ, కాఠ్మాండు, లుంబిని, కలకత్తా, గంగాసాగర్, పుష్కరయాత్ర స్లీపర్ 19500. ✆ 9848782131.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.45 పై||
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

నెల్లూరు జిల్లా టీమ్ సభ్యులతో ఎమ్మెల్సీ గోపీమూర్తి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి తెలిపారు. ఏలూరు జిల్లా నూజివీడులో శనివారం జరిగిన రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ జట్టు ఎంపిక పోటీలను ఆయన వీక్షించారు. క్రీడాకారులు, కోచ్‌లు, నిర్వాహకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నెల్లూరు, గుంటూరు క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. బాలికల విభాగంలో చిత్తూరు - విజయనగరం జట్ల మధ్య జరిగిన పోటీలో 26-02 స్కోరుతో చిత్తూరు బృందం విజయం సాధించింది. గుంటూరు - పశ్చిమ గోదావరి 36-24, కర్నూలు - శ్రీకాకుళం 20-02, విశాఖపట్నం- ప్రకాశం 13-0, కృష్ణా, నెల్లూరు 19-0, బాలుర పోటీల్లో చిత్తూరు- తూర్పుగోదావరి 31-20, విశాఖపట్నం- శ్రీకాకుళం 23-16, గుంటూరు - నెల్లూరు 29- 12, అనంతపురం - విజయనగరం 29-0, కర్నూలు - ప్రకాశం 17-2తో విజయం సాధించారని కోచ్ వాకా నాగరాజు తెలిపారు.

నేడు సత్యసాయి శత జయంతి వేడుకలు

ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నాగరాణి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో సత్యసాయి బాబా శతజయంతి వేడుక లను ఆదివారం అధికారికంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ నాగరాణి తెలిపారు. జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి, సత్య సాయి సేవా సంస్థ ప్రతినిధు లతో కలిసి ఆహ్వానపత్రాన్ని శనివారం ఆవిష్కరించారు. భీమవరంలోని శ్రీరాంపురం, ఆకు లవారి వీధిలో ఆ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డీఆర్వో శివనారాయణరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల్లో అభ్యసన స్థాయి పెంచాలి

మాట్లాడుతున్న డీఈవో నారాయణ

ఇరగవరం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో అభ్యసన స్థాయి పెంచాలని జిల్లా విద్యాశాఖాధికారి ఇ.నారాయణ సూచించారు. ఇరగవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన క్లస్టర్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు. గతేడాది వచ్చిన ఫలితాలను పాఠశాలల వారీగా పరిశీలించారు. ప్రతీ సబ్జెక్టులోను మార్కులు సులభంగా సాధించే విధంగా తర్ఫీదు ఇవ్వాలన్నారు. ఒకటి నుంచి అయిదో తరగతి వరకు విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలందరూ పాఠశాలల్లోనే మధ్యాహ్న భోజనం తినేలా చూడాలన్నారు. విద్యా సంబంధిత విషయాల్లో ఇరగవరం మండలం ప్రథమ స్థానంలో నిలవడం పట్ల ఉపాధ్యాయులను అభినందించారు. సమావేశంలో ఎంఈవోలు ప్రసాదరావు, శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు మునీంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉమ్మడి జిల్లా క్రికెట్ పోటీలు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, 17 బాలుర జిల్లా క్రికెట్ జట్ల ఎంపిక పోటీలు ఈ నెల 24న ఏలూరు జిల్లా వంగూరు ఎస్‌ఎంఎస్ క్రికెట్ అకాడమీ మైదానంలో నిర్వహిస్తున్నట్లు ఫెడరేషన్ జిల్లా కార్యదర్శులు కె.అలివేలుమంగ, డి.సునీల్, కె.దుర్గాప్రసాద్, పీఎస్ ఎన్.మల్లేశ్వరరావు శనివారం తెలిపారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు మైదానానికి ఉదయం 9 గంటలకు చేరుకోవాలన్నారు. ఇతర వివరాలకు సెలక్షన్స్ ఆర్గనైజర్ రమేష్‌రాజును ఫోన్ నంబరు 98853 24848లో సంప్రదించాలని సూచించారు.

ఆశ్రం వైద్య కళాశాలలో టేబుల్ టెన్నిస్..

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఆశ్రం వైద్య కళాశాలలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య కళాశాల టేబుల్ టెన్నిస్ జట్టు ఎంపికలు శనివారం ఉత్సాహంగా సాగాయి. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ వైద్య కళాశాల విద్యార్థులు తరలి వచ్చారు. డాక్టర్ ఈ.తిరుమూర్తి, బి.శ్రీనివాస్, వీవీఎస్‌ఎం శ్రీనివాసరాజు ఎంపిక కమిటీ సభ్యులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను విశాఖపట్నంలోని గీతం విశ్వవిద్యాలయంలో డిసెంబరు 9 నుంచి 11 వరకు నిర్వహించనున్న దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఆశ్రం కళాశాల ప్రధానాచార్యుడు చేబ్రోలు శ్రీనివాస్, సీఈవో డాక్టర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. **జట్టు సభ్యులు:** ఎం.సుభాషిణి, ఎన్.యామిని, టి.సాత్విక, ఎ.ఖ్యాతి, జి.కల్యాణి **స్టాండ్ బై:** ఎ.సుమన్‌రాయ్, జి.సిరి, ఎన్.ఎన్.శ్రీస్వపంతి.

పాండిచ్చేరి విశ్వవిద్యాలయం కోర్టు సభ్యుడిగా రవికిరణ్ శాస్త్రి

ఏపీనిట్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ఏపీనిట్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఆచార్యుడు జి.రవికిరణ్ శాస్త్రి పాండిచ్చేరి విశ్వవిద్యాయం కోర్టు సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నామినేట్ చేశారు. రవికిరణ్ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతిగా, డీన్ అకడమిక్స్‌గా సేవలు అందించారు. ప్రస్తుతం డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీగా, ఏఎన్ఆర్ఎఫ్ సమన్వయకర్తగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ద్రౌపది ముర్ముకు, కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు రవికిరణ్ శాస్త్రి కృతజ్ఞతలు తెలిపారు. ఏపీనిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ ఎన్వీ రమణారావు, రిజిస్ట్రార్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్‌లు సందీప్, జయరామ్, కార్తిక్ శేషాద్రి, వీరేశ్, హిమబిందు, పలువురు విభాగాధిపతులు, ఆచార్యులు, రవికిరణ్‌కు అభినందనలు తెలిపారు.

15 రోజుల పాటు రైల్వే గేటు మూసివేత

ఆటపాక(కైకలూరు), న్యూస్‌టుడే: కైకలూరు మండలం ఆటపాకలోని ఎల్‌సీ నంబరు 83 రైల్వే గేటును 15 రోజుల పాటు మూసి వేస్తున్నట్లు కైకలూరు రైల్వే సెక్షన్ ఇంజినీరు అబ్దుల్ రహమాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే ట్రాక్‌కు అత్యవసర మరమ్మతులు నిర్వహించాల్సిన నేపథ్యంలో ఈ నెల 24న ఉదయం 7 గంటల నుంచి డిసెంబరు 8 సాయంత్రం 7 గంటల వరకు ఈ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిపేస్తున్నట్లు చెప్పారు. సమీప గ్రామాల ప్రజలు, ఇతర వాహనదారులు గమనించి ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలని సూచించారు.

25 నుంచి వీరవాసరం – నవుడూరు మధ్య.. **భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే:** వీరవాసరం - నవుడూరు రోడ్డులోని రైల్వే గేటును ఈ నెల 25 ఉదయం 7 గంటల నుంచి 29వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు మరమ్మతుల నిమిత్తం మూసి వేస్తున్నట్లు భీమవరం రైల్వే ఇంజినీరింగ్ విభాగం సీనియర్ అధికారి కె.శ్రీనివాస్ తెలిపారు. ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాల్లో రాకపోకలు సాగించాలని సూచించారు.

జాతీయ స్థాయి క్లాసికల్ సంగీత పోటీలకు ఎంపిక

మోదుగగుంట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: విజయవాడ ఘంటసాల వెంకటేశ్వరరావు సంగీత కళాశాలలో శనివారం నిర్వహించిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ రాష్ట్ర స్థాయి సంగీత పోటీల్లో తాడేపల్లిగూడెం మండలం మోదుగగుంట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు బడుగు చంద్రశేఖర్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. జాతీయ స్థాయి సంగీత పోటీలకు అర్హత సాధించారు.

న్యాయవాదులకు వైద్య బీమా కల్పించాలి

మాట్లాడుతున్న రాజగోపాల్

తణుకు, న్యూస్‌టుడే: న్యాయవాదులకు వైద్య బీమా కల్పించాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏఐఎల్‌యు) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శనివారం స్థానిక బార్ అసోసియేషన్ భవనంలో ఏఐఎల్‌యూ జిల్లా స్థాయి సమావేశం డి.విజయ్ భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దిగుబాటి రాజగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 50 వేల న్యాయవాదులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ప్రతీ మండల పరిధిలో ఒక కోర్టు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు కామన మునిస్వామి, కౌరు వెంకటేశ్వర్లు, మేకా ఈశ్వరయ్య, సత్యవతి, పెద్దిరాజు, లక్ష్మి, లలిత కుమారి, మణికంఠ పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

స్థానిక నాయకులతో ఎమ్మెల్యే వెంకటరాజు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఈ నెల 24న ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురం శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రానుండటంతో అక్కడి ఏర్పాట్లను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు శనివారం పరిశీలించారు. హెలిప్యాడ్ నిర్మాణం, భద్రతా చర్యలు, గ్రామంలో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణ పనులను స్వయంగా పర్యవేక్షించారు. త్వరితగతిన డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేయాలని, పవన్‌కల్యాణ్ వాటిని ప్రారంభించనున్నారని చెప్పారు. మండల వివిధ శాఖల అధికారులు, దేవస్థానం అధికారులతో సమీక్షించారు.

ఠాణాలో పోలీసులపై దాడికి యత్నం

రామారెడ్డి, న్యూస్‌టుడే: ఓ కేసు విషయంలో విచారణ కోసం వచ్చిన పోలీసులపై కొందరు దాడికి యత్నించారు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా రామారెడ్డి ఠాణా పరిధిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామానికి చెందిన రమేష్ గతంలో దుబాయ్ వెళ్లాడు. అక్కడ భీమవరం ప్రాంతానికి చెందిన మహిళను రమేష్ ప్రేమించాడు. కొన్ని నెలల కిందట అతను స్వగ్రామం మద్దికుంట వచ్చాడు. ప్రేమ పేరుతో లోబర్చుకుని మోసం చేశాడని భీమవరం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు చేశారు. దీంతో రమేష్‌ను విచారించడానికి రూరల్ ఎస్సై వీరరాజు, మరో ఇద్దరు కానిస్టేబుళ్లు శుక్రవారం రాత్రి మద్దికుంట గ్రామానికి వచ్చారు. వారు సివిల్(సాధారణ) దుస్తుల్లో ఉండటంతో రమేష్‌ను ఎటు తీసుకెళ్తున్నారంటూ ఆయన బంధువులు భీమవరం పోలీసులతో గొడవకు దిగారు. పోలీసులు వారికి సర్దిచెప్పి రమేష్‌ను రామారెడ్డి ఠాణాకు తీసుకొచ్చారు. కొంతసేపటికి నిందితుడి బంధువులు రామారెడ్డి ఠాణాకు చేరుకుని పోలీసులతో మళ్లీ గొడవకు దిగారు. వారి విధులకు ఆటంకం కలిగించి దాడి చేసేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న కామారెడ్డి, మాచారెడ్డి ఠాణాల పోలీసులు హుటాహుటిన రామారెడ్డి పోలీస్‌స్టేషనుకు చేరుకొని గొడవను అదుపు చేశారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన రఘుపతి, రాములు, నర్సయ్య, అంజల్‌రెడ్డి, బాల్‌రాజు, సంజీవ్, రామస్వామి, సురేష్ మరో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజశేఖర్ శనివారం తెలిపారు.

స్నేహితుడిని కలిసి తిరుగు ప్రయాణంలో అనంతలోకాలకు..

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

తేజేంద్ర ఫణికుమార్

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: స్నేహితుడిని కలిసి తిరుగు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన కేపీహెచ్‌బీ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మౌనికరెడ్డి వివరాల ప్రకారం.. యలమంచలి మండలం వైవీ లంకకు చెందిన ఎన్.తేజేంద్ర ఫణికుమార్(26) కొండాపూర్‌లో ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. శుక్రవారం స్నేహితుడు జానకిరామ్‌తో కలిసి అర్ధరాత్రి మరో స్నేహితుడిని కలవడానికి ద్విచక్ర వాహనంపై కేపీహెచ్‌బీ వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్ పై వంతెన ఎక్కుతుండగా వాహనం అదుపు తప్పి విభాగినిని ఢీకొట్టింది. ఫణికుమార్ తలకు తీవ్రగాయాలయ్యాయి. జానకిరామ్ మోకాలు కింద గాయమైంది. ఇద్దరిని మాదాపూర్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా ఫణికుమార్ చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతిచెందాడు. ఫణికుమార్ తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -103 రిటైల్ ధర 130 చికెన్ విత్ స్కిన్ - 189, చికెన్ స్కిన్‌లెస్ - 215. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 122, 131, 142 చికెన్ విత్ స్కిన్ - 232 చికెన్ స్కిన్‌లెస్ - 242.

MUNICIPAL CORPORATION, ELURU

e-PROCUREMENT TENDER NOTICE No: 186-206/General & SCC/2025-26, DATED. 22.11.2025.

The Commissioner, Municipal Corporation, Eluru invites tenders from interested, eligible bidders for **"Providing BT Pot Holes, Construction of Compound Wall, Supply and Delivery of RCC NP3 Pipes, Providing Culverts, Providing 160 & 110mm dia HDPE Distribution Pipe Line, Supply and Delivery of Ferric Alum & Chlorine Gas Cylinders, Construction of Dog Legged Stair Case, Supply of 400 Ltrs. Two-Wheeler and Construction of CC Roads at various palaces in Municipal Corporation, Eluru"** Total No of works is 21 with an amount of Rs.277.37 Lakhs.

Tender schedules are available on e-procurement market place from 25.11.2025 Last date of receipt of tenders is 01.12.2025. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner, Municipal Corporation, Eluru, Eluru District (Phone / Fax: 08812-245990).

Sd/- **Commissioner, Municipal Corporation, Eluru**

నేడు చెకుముకి సంబరాలు

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: చినఅమిరం ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ఆదివారం జరగనున్నాయి. పొత్తూరి బాపిరాజు (బోంబే స్వీట్స్) సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు పోటీల కన్వీనర్ వెంకన్నబాబు తెలిపారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి, డీఈవో నారాయణ హాజరవుతారని పేర్కొన్నారు.

92.7 FM Rajamahendravaram
92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ|| 5 - ఉ|| 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ|| 7 - ఉ|| 9
రాశివాసి	ఉ|| 9 - ఉ|| 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ|| 10 - మ|| 2
ఈవారం అతిథి	మ|| 2 - సా|| 5
టెస్ట్ డ్రైవ్	సా|| 5 - సా|| 7
హ్యాష్ ట్యాగ్	సా|| 7 - రా|| 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా|| 9 - ఉ|| 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

(c) eenadu

భీమవరం

● భీమవరం ● ఉండి

వసతుల కల్పనలో రాజీ వద్దు

శౌచాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ నాగరాణి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ ప్రయాణికుల కోసం మెరుగైన వసతుల కల్పనలో రాజీ పడొద్దని కలెక్టర్ నాగరాణి సూచించారు. భీమవరం ఆర్టీసీ బస్టాండ్‌లో నూతనంగా నిర్మించిన శౌచాలయాలను ఆమె శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, ప్రయాణికులతో మాట్లాడి స్త్రీశక్తి పథకం అమల్లోకి వచ్చాక పరిస్థితి ఎలా ఉందంటూ ఆరా తీశారు. బస్టాండ్ ఆవరణలో మొక్కలు నాటారు. జిల్లా ప్రజా రవాణాధికారి వరప్రసాద్, ఆర్టీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, తహసీల్దార్ రావి రాంబాబు పాల్గొన్నారు.

మావుళ్లమ్మకు బంగారం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయానికి పట్టణానికి చెందిన మానేపల్లి సత్యవతి కాసు బంగారం, కత్తవపాడుకు చెందిన కె.కొండలరావు రెండు గ్రాముల బంగారం శనివారం సమర్పించారు.

నేడు ఘటాల సంప్రోక్షణ

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరంలోని పోతురాజు స్వామి ఘటాల సంప్రోక్షణ ఆదివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద హోమం, విశేష పూజలు నిర్వహించనున్నారు.

సమన్వయంతో పనిచేస్తే సత్ఫలితాలు

మాట్లాడుతున్న దొసిరెడ్డి

ఆకివీడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు అమలు అయ్యేలా.. ఇంటి పన్నుల వసూలు తదితర అంశాల్లో ఉద్యోగులు సమన్వయంతో పని చేస్తే సత్ఫలితాలు సాధించవచ్చని డీఎల్‌పీవో దొసిరెడ్డి పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులకు సూచించారు. శనివారం ఆకివీడు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపీడీవో బాబూరావు, ఉప ఎంపీడీవో మార్కండేయరావు పాల్గొన్నారు.

దారి చూపిన దాతృత్వం

దాతల సహకారంతో నిర్మించిన వంతెన

పెదఅమిరం (కాళ్ల), న్యూస్‌టుడే: ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని దాతృత్వం చూపిన కనుమూరు రామకృష్ణంరాజు, గోపాలరాజును సర్పంచి దొక్కు సోమేశ్వరరావు శనివారం అభినందించారు. కాళ్ల మండలం పెదఅమిరం నాగులకోడు డ్రెయిన్‌పై అన్నా ఆదర్శనగర్‌కు వెళ్లేందుకు వారు ముందుకొచ్చి వంతెన నిర్మించడం ఆనందంగా ఉందన్నారు. రూ.3 లక్షలతో వంతెనతో పాటు బోర్డును కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

బీసీల ఐక్యతకు కృషి చేస్తా

కృష్ణవేణికి నియామక పత్రం అందజేత

నందమూరుగరువు (వీరవాసరం), న్యూస్‌టుడే: బీసీల ఐక్యత, సంక్షేమానికి కృషి చేస్తానని ఆర్.కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు రొంగల కృష్ణవేణి అన్నారు. నందమూరుగరువులో ఈమెను జిల్లా అధ్యక్షురాలిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ముద్దాడ గణేష్ భవానీ యాదవ్ శనివారం నియామక పత్రం అందజేశారు.

24న సమన్వయ సమావేశం

పాలకోడేరు, న్యూస్‌టుడే: ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా మండలంలో జరిగిన పనులపై సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ నెల 24న మండల పరిషత్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వి.రెడ్డియ్య తెలిపారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచి, పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం:	80085 74471	10 AM to 1 PM	
భీమవరం మండలం:	80085 74533	నరసాపురం:	80085 74475
పాలకోడేరు:	80085 74467	ఆచంట:	80085 74526
ఆకివీడు:	80085 74525	కాళ్ల:	94401 04042

వీరవాసరం, న్యూస్‌టుడే: ? వీరవాసరం 15వ వార్డు రహదారి అంచుల్లో ఎత్తుగా మట్టి పేరుకుపోవడంతో మురుగునీరు నిలిచిపోతోంది. ఆ ప్రాంతంలో ఆక్రమణలు తొలగించి మురుగు నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలి. - రమేష్, స్థానికుడు, వీరవాసరం

✔ రహదారి అంచుల్లో ఉన్న మట్టిని తొలగించేలా చర్యలు తీసుకుంటా. -కె.లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి, వీరవాసరం

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ? చినఅమిరం పంచాయతీ తమ్మిరాజులవారిపేటలో డ్రెయినేజీ శుభ్రం చేయించాలి. - రాంబాబు

✔ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటా. - దుర్గాప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, చినఅమిరం

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ? రాయలంలోని బ్రహ్మంగారి గుడి సమీపంలో నెల రోజులుగా పలుచోట్ల వీధి దీపాలు పగలు, రాత్రి వెలుగుతున్నాయి. పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదు. - స్థానికులు

✔ వెంటనే సమస్య పరిష్కరిస్తా. - పద్మావతి, పంచాయతీ కార్యదర్శి

స్పందనకు వందనం

అండలూరు (వీరవాసరం), న్యూస్‌టుడే: అండలూరు - నవుడూరు రహదారిలో ప్రధాన పైపులైను లీకై తాగునీరు వృథాగా పోతోంది. దీనిపై ఈ నెల 14న 'సోమాన్యు చూడరు.. అరికట్టరు' శీర్షికన ప్రచురితమైన వార్తకు పంచాయతీ కార్యదర్శి మాణిక్యం స్పందించి సమస్య పరిష్కరించారు.

వీరవాసరం, న్యూస్‌టుడే: 165 జాతీయ రహదారి వెంబడి వీరవాసరంలోని స్థానిక వ్యాపారాలు, పారిశుద్ధ్య కార్మికులు గుట్టలుగా చెత్త వేస్తున్నారు. దీనిపై 'ఈనాడు'లో ఈ నెల 16న 'రహదారి డంపింగ్ యార్డు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి పంచాయతీ కార్యదర్శి కె.లక్ష్మి స్పందించారు. రహదారి వెంబడి చెత్తను జేసీబీ సహాయంతో తొలగించారు.

బంతి దొరికిందో.. వలలో పడట్టే

నెట్‌బాల్‌లో రాణిస్తున్న గ్రామీణ యువత

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: నెట్‌బాల్ పోటీలంటే జిల్లా క్రీడాకారులదే పైచేయి. స్కూల్‌గేమ్స్‌లో వరుసగా ఐదుసార్లు ప్రథమంలో నిలిచారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన 12 మంది రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటారు. పదుల సంఖ్యలో పతకాలు సొంతం చేసుకున్నారు.

ఆడుతున్న బాలికలు

భీమవరానికి పేరు తెస్తా

మాది వ్యవసాయ కుటుంబం. సీనియర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్నా. రాష్ట్ర స్థాయిలో [illegible] ఆడాను. జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సొంతం చేసుకోవాలనుకుంటున్నాను. క్రీడాకారిణిగా భీమవరానికి పేరు తీసుకొస్తాను. - ఎం.బేబీరాణి

ఉద్యోగమే లక్ష్యం

గొరగనమూడి పాఠశాలలో ఏడో తరగతి నుంచి ఆడుతున్నా. కళాశాలలో చేరిన తర్వాత శిక్షకుడు దావూద్‌ఖాన్ ఇచ్చిన సూచనలు పాటించాను. రాష్ట్రస్థాయిలో ఆరు పతకాలు వచ్చాయి. అండర్-19 స్కూల్‌గేమ్స్‌లో జిల్లా జట్టు ద్వితీయస్థానం సాధించడానికి నా వంతు కష్టపడ్డా. క్రీడా కోటాలో ఉద్యోగం నా లక్ష్యం. - ఎన్.వెంకట రేష్మ

జట్టుకు కెప్టెన్

రాష్ట్రస్థాయిలో ఆరుసార్లు పతకాలు అందుకున్నా. అండర్-14లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించాను. అండర్-17 జిల్లాజట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించా. వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సంపాదించి మరికొందరు క్రీడాకారులను తయారు చేస్తా. - ఎస్.వివియం

పోలీసుగా స్థిరపడతా

తమిళనాడులో జరిగిన సబ్ జూనియర్ పోటీల్లో జాతీయ స్థాయిలో ఏపీ జట్టుకు ప్రాతినిధ్యం వహించాను. అండర్-17లో పతకాలు అందుకున్నా. ఆరు రాష్ట్రస్థాయి బహుమతులు సొంతం చేసుకున్నా. చదువుతూనే క్రీడల్లో రాణించి పోలీసుగా స్థిరపడాలనుకుంటున్నాను. - జి.త్రినాథ్

ఆలయాభివృద్ధికి కృషి చేయాలి

ప్రమాణ స్వీకారం చేస్తున్న ధర్మకర్తల మండలి సభ్యులతో రామాంజనేయులు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆలయాభివృద్ధికి పాలకవర్గం కృషి చేయాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. భీమవరం రెండో పట్టణం శ్రీరామపురంలోని రామలింగేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఛైర్మన్‌గా గుండు త్రివిక్రమమూర్తి, సభ్యులుగా జి.గురుమూర్తి, ఎస్.వెంకటసత్యవతి, జి.వెంకటకృష్ణప్రసాద్, కె.కుమారి, కె.రామకృష్ణ, ఎం.సీతామహాలక్ష్మి, పి.రవితేజలతో దేవాదాయ శాఖ డివిజన్ ఆలయాల తనిఖీదారు వి.వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ, ఈవో డి.వి.కృష్ణంరాజు, ఈవోలు ఎం.సత్యనారాయణమూర్తి, తోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉపన్యాసంలో అదరగొట్టారు

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

బహుమతులు అందుకున్న విద్యార్థినులతో పాఠశాల యాజమాన్యం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలను భీమవరంలోని వండర్‌కిడ్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శనివారం నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై విద్యార్థులు ఉపన్యాసంతో ఆకట్టుకున్నారు. సీహెచ్ చార్విశ్రీ(9వ తరగతి), ఎ.రేష్మ(9వ తరగతి) పి.లాస్య(8వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా పాఠశాల ఛైర్మన్, డైరెక్టర్ ఎ.రామకృష్ణ, వనజాక్షి, వంశీకృష్ణ, ప్రిన్సిపల్ టి.వాణి బహుమతులు అందజేశారు.

శిరస్త్రాణం తప్పనిసరి

అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాసు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రయాణంలో శిరస్త్రాణం ధరించడం తప్పనిసరి అని భీమవరం ట్రాఫిక్ సీఐ శ్రీనివాసు సూచించారు. ప్రమాదాల్లో తలకు గాయమై మృత్యువాత పడుతున్న సంఘటనలు ఎక్కువగా ఉన్నాయన్నారు. సమాజానికి మంచి సందేశం ఇచ్చేలా యువత శిరస్త్రాణం ధరించి ప్రయాణికుల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు. ఎస్సైలు గరాటరాజు, మురళీకృష్ణ, ఏఎస్సై సీహెచ్ దాలయ్య పాల్గొన్నారు.

దోమలు వృద్ధి చెందకుండా చూడండి

ఉప్పులూరులో జ్వర పీడితులతో మాట్లాడుతున్న గీతాబాయి

ఉప్పులూరు (ఉండి), న్యూస్‌టుడే: దోమలు వృద్ధి చెందకుండా ఉప్పులూరులో మరిన్ని మెరుగైన చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో జి.గీతాబాయి ఆదేశించారు. జ్వరాల బారిన పడిన ఉప్పులూరులో శనివారం ఆమె పర్యటించారు. జ్వర పీడితుల నివాసాలకు వెళ్లి వైద్యశాఖ పరంగా తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. ప్రధాన పాఠశాల సమీపంలోని చెరువు, గ్రామంలోని ఖాళీ ప్రదేశాలను పరిశీలించి దోమలు వృద్ధి చెందకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ అంశంపై ఎంపీడీవో శ్రీనివాస్‌తో ఆమె ఫోన్‌లో మాట్లాడారు. ఖాళీ ప్రదేశాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని, దోమల లార్వా వృద్ధి చెందకుండా అన్నిరకాల చర్యలు చేపట్టాలని కోరారు. జ్వరాల బారిన పడిన రోగులకు అందుతున్న వైద్యసేవలను జిల్లా మలేరియా అధికారి క్రాంతికుమార్, యండగండి పీహెచ్‌సీ వైద్యాధికారులు జెస్సి శామ్యూల్, ఎస్.కిరణ్, ఎంపీహెచ్‌ఈవో వెంకటేశ్వరరావులు వివరించారు. గ్రామంలో మరో ఐదు రోజులు వైద్య శిబిరాన్ని కొనసాగించాలని, వైద్య సిబ్బందిని పెంచాలని ఆమె ఆదేశించారు. [illegible] సర్పంచి దుర్గారావు, ఎంపీవో నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణ విద్య ప్రారంభం

పాలకోడేరు, న్యూస్‌టుడే: బాలికల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు విద్యాశాఖ, సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్షణ విద్యను శనివారం శృంగవృక్షం జడ్పీ పాఠశాలలో డీఈవో నారాయణ, సమగ్ర శిక్షా ఏపీసీ శ్యామ్‌సుందర్ ప్రారంభించారు. శిక్షకుడు తేజ బృందం 8 నుంచి 10 తరగతుల బాలికలకు శిక్షణ ఇచ్చింది. సీసీడీవో దీవెనమ్మ, ఏఎంవో చంద్రశేఖర్, ఎంఈవో నాగరాజు పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి పట్టాభి

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రాబ్యాంకు వ్యవస్థాపకుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి అని పలువురు కొనియాడారు. వెంకట్రామ దేవిటెక్ సమావేశ మందిరంలో పట్టాభి జయంత్యుత్సవాలను బీఎల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు గన్నాబత్తుల శ్రీనివాస్, భాజపా సీనియర్ నాయకుడు ఆరేటి ప్రకాశ్ ప్రారంభించారు. కన్వీనర్ చెరువాడ రంగసాయి మాట్లాడుతూ మూడు రోజులు జయంత్యుత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అరసవల్లి సుబ్రహ్మణ్యం, భట్టిప్రోలు శ్రీనివాసరావు, టీవీవీ ప్రసాద్ పాల్గొన్నారు.

రహదారిపై గుంత.. ప్రయాణానికి చింత

రైతు బజార్ రోడ్డు పరిస్థితి ఇదీ

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం భీమవరంలో పలు రహదారులు అధ్వానంగా ఉండడంతో వాహనదారులు, బాటసారులు నిత్యం నానా అవస్థలు పడుతున్నారు. నాచువారి కూడలి నుంచి రైతు బజారు మీదుగా జంక్షన్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై భారీ గుంతలు, రాళ్లు పైకి లేచిపోవడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. దాని పక్కన సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో చిన్నపాటి వర్షం వస్తే గోతుల్లో నీరు నిలిచి కొలనులుగా మారుతున్నాయి. దీంతో రైల్వే స్టేషన్‌కు, రైతు బజార్‌కు వెళ్లే వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయమై పురపాలక ఏఈ వి.మణి మాట్లాడుతూ పుష్కర నిధులు సుమారు రూ.3.5 కోట్లతో సీసీ రహదారి, డ్రెయినేజీ నిర్మించాలని ఉన్నతాధికారులు అంచనాలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

వంతెన ఇరుకు.. ప్రయాణం బెరుకు

వాండ్రం (ఉండి), న్యూస్‌టుడే: బొండాడ మేజర్ డ్రెయిన్‌పై వాండ్రంలోని ఇరుకు వంతెనపై రాకపోకలు సాగించేందుకు వాహన చోదకులు చాలాకాలంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. వాండ్రం-పెదపుల్లేరు గ్రామానికి చేరేందుకు ఇదో దగ్గరి మార్గం. ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో ఈ రహదారిలో వంతెన విస్తరణ చేపట్టాలని ప్రయాణికులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. ఉండిలో 165 జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు ఏమాత్రం అంతరాయం కలిగినా ఈ మార్గాన్నే ప్రత్యామ్నాయంగా ప్రయాణికులు వినియోగించుకుంటారు. ఉండిలో ఆర్వోబీ నిర్మాణంతో వాండ్రం - పెదపుల్లేరు ఆర్‌అండ్‌బీ రహదారిలో వాహనాల రద్దీ బాగా పెరిగింది. ఇరుకు వంతెనను విస్తరిస్తే అటు పెదపుల్లేరు.. ఇటు వాండ్రం మధ్య భారీ వాహనాల రాకపోకలు సులభతరమవుతాయి. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్థానికులు మొరపెట్టుకుంటున్నారు. ఆర్‌అండ్‌బీ ఏఈ శ్రీహరిరాజు స్పందిస్తూ వంతెన నిర్మాణంపై ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు.

విస్సాకోడేరుకు డివిజన్ కార్యాలయం

విస్సాకోడేరు (పాలకోడేరు), న్యూస్‌టుడే: భీమవరం కలెక్టరేట్‌కు సమీపంలో ఉన్న విస్సాకోడేరుకు పంచాయతీరాజ్ డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం రానుంది. ఇప్పటికే ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వన్‌స్టాప్ సఖి, శిశు గృహ వంటి జిల్లా కార్యాలయాలను ఇక్కడ ఏర్పాటు చేశారు. తాజాగా శిశు గృహ కార్యాలయం సమీపంలో ఉన్న గ్రామ సచివాలయ భవనంలో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయం ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఈ గ్రామంలో ప్రధాన కార్యాలయాలను ఏర్పాటు చేస్తుండటంతో ప్రజలకు ప్రయాణపరంగా అనువుగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. త్వరలోనే కొత్త కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు సర్పంచి బొల్లా శ్రీనివాస్ తెలిపారు.

చేపల లోడు లారీ బోల్తా

చోదకుడికి గాయాలు

సింగాపురంలో తిరగబడిన వాహనం

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు మండలం సింగాపురం జాతీయ రహదారి-165పై చేపల లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో లారీ చోదకుడు రమేశ్‌కు స్వల్పంగా గాయాలయ్యాయి. లారీ చోదకుడు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గుంటూరుకు చెందిన లారీ పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు నుంచి ఉత్తరాఖండ్‌కు చేపల లోడుతో వెళ్తుంది. ఈ క్రమంలో సింగాపురం వద్దకు వచ్చే సమయానికి ఎదురుగా వస్తున్న వాహనానికి దారి ఇవ్వబోయి చోదకుడు రోడ్డు మార్జిన్ దిగాడు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా డ్రెయినేజీ నిర్మాణం కోసం తవ్విన భారీ గుంతను గమనించకపోవడంతో లారీ గుంతలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. భారీ శబ్దం రావడంతో నివాసాల నుంచి బయటకు వచ్చిన స్థానికులు హుటాహుటిన చోదకుడిని బయటకు తీసి సపర్యలు చేసి ఆశ్రయం కల్పించారు. గడిచిన 9 నెలల్లో ద్విచక్ర వాహన ప్రమాదాలు అటుంచితే ఈ ప్రమాదంతో నాలుగు లారీలు ఇదే ప్రాంతంలో బోల్తా పడటం గమనార్హం

ఇంజినీరింగ్ సహాయకుడిపై ఫిర్యాదు

ఆకివీడు, న్యూస్‌టుడే: అజ్జమూరు సచివాలయంలో ఇంజినీరింగ్ సహాయకుడిగా పనిచేస్తున్న నరసింహస్వామి సకాలంలో కార్యాలయానికి హాజరు కావడం లేదని, విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదని, విచారణ చేసి చర్యలు తీసుకోవాలని సర్పంచి చలపతిరావు, రాంబాబు, లక్ష్మీవరప్రసాద్, చల్లారావు, గ్రామస్థులు శనివారం ఎంపీడీవో బాబూరావు, ఎస్సై నాగరాజుకు ఫిర్యాదు చేశారు.

బోనస్ ఇచ్చి ధాన్యం కొనాలి

మాట్లాడుతున్న బలరాం

కాళ్ల, న్యూస్‌టుడే: రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బి.బలరాం డిమాండ్ చేశారు. కాళ్ల పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మాసూళ్లు జరుగుతున్న నేపథ్యంలో రైతులకు గోనెలు ఇవ్వాలన్నారు. కొన్ని రాష్ట్రాలు క్వింటాకు రూ.500 అదనంగా ఇచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నాయని, ఏపీలో కూడా రూ.600 బోనస్ కలిపి క్వింటా పంటను రూ.3 వేలకు కొని రైతుకు మేలు చేకూర్చాలన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి జి.రామకృష్ణ ఉన్నారు.

శృంగవృక్షంలో రాష్ట్రస్థాయి పోటీలు

పాలకోడేరు, న్యూస్‌టుడే: పాలకోడేరు మండలం శృంగవృక్షం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈ నెల 27 నుంచి మూడు రోజుల పాటు జరిగే నెట్‌బాల్ అండర్-14 రాష్ట్రస్థాయి పోటీలకు వేదిక కానుంది. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీలకు రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాల నుంచి బాలురు, బాలికల జట్లు హాజరు కానున్నట్లు పీడీలు చిట్టిబాబు ఖుద్దీష్ తెలిపారు. అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలను ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, కలెక్టర్ నాగరాణి తదితరులు ప్రారంభించనున్నారు.

జాతీయ స్థాయికి రమాదేవి ఎంపిక

ఉండి, న్యూస్‌టుడే: జనవరిలో గోవాలో జరగనున్న జాతీయ స్థాయి యోగా పోటీలకు చెరుకువాడ ఉన్నత పాఠశాల హిందీ పండితురాలు హెచ్.రమాదేవి ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు అక్బర్ చక్రవర్తి తెలిపారు. విజయవాడలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఈమె ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని ఆందోళన

ప్రకాశం చౌక్ వద్ద ఆందోళన చేస్తున్న నాయకులు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌ల రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నాయకులు శనివారం భీమవరంలో ఆందోళనలు నిర్వహించారు. ప్రకాశం చౌక్ వద్ద సిటూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజా రామ్మోహన్‌రాయ్ మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన అన్ని సంస్కరణలు ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. పురపాలక కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కిలారి మల్లేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెల్లబోయిన రంగారావు మాట్లాడుతూ లేబర్ కోడ్లను రద్దు చేసి పోరాడి తెచ్చుకున్న 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఉండి, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌లను తక్షణమే కేంద్రం రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గోపాలన్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధాన వంతెన కూడలిలో జీవో ప్రతులను దహనం చేశారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆకివీడులోని గాంధీ విగ్రహం కూడలిలో శనివారం నిరసన తెలిపారు. జిల్లా మాజీ అధ్యక్షుడు బి.బలరాం, రామకృష్ణ, డి.లక్ష్మి, వర్మ, రవి పాల్గొన్నారు.

గుత్తేదారుల ధర్నా వాయిదా

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పురపాలక సంఘంలో పూర్తిచేసిన అభివృద్ధి పనులకు బిల్లు బకాయిలు వెంటనే చెల్లిస్తామనే హామీతో ఈ నెల 24 నుంచి చేపట్టాల్సిన ధర్నాను వాయిదా వేశామని గుత్తేదారులు తెలిపారు. సమస్య పరిష్కారానికి కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ఉన్నతాధికారులతో మాట్లాడగా సానుకూలత రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

మానసిక రోగులకు సేవలందించాలి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: బయట తిరిగే మానసిక రోగులను గుర్తించి సంరక్షించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నాగరాణి సూచించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ - మనోబంధు ఫౌండేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మొబైల్ వాహనాన్ని రాయలంలో ఆమె శనివారం ప్రారంభించారు. రోగులను గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించే కార్యక్రమం ఈ నెల 24 వరకు అన్ని మున్సిపాలిటీల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో శివరామభద్రిరాజు, బీఆర్‌కే రాజు, వబిలిశెట్టి కనకరాజు పాల్గొన్నారు.

ఆహ్వాన వేడుక

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: డీఎన్నార్ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో చేరిన విద్యార్థులకు ఆహ్వాన వేడుకను శనివారం నిర్వహించారు. విద్యతో పాటు ఉపాధి పొందేలా విద్యార్థులు కష్టపడాలని కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు సూచించారు. ప్రిన్సిపల్ జి.మోజెస్, డీఎన్నార్ విద్యాసంస్థల ఉపాధ్యక్షుడు జి.పాండురంగరాజు, పరిపాలన అధికారి పి.రామకృష్ణంరాజు, సంయుక్త కార్యదర్శి కె.రామకృష్ణంరాజు పాల్గొన్నారు.

గ్రామ బహిష్కరణపై నిరసన

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: కులాంతర వివాహం చేసుకున్నందుకు తమ కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాకలగరువుకు చెందిన వాతాడి ధనుంజయరావు ఆరోపించారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద శనివారం నిరసన తెలిపి న్యాయం చేయాలంటూ కలెక్టర్ నాగరాణికి వినతిపత్రం అందజేశారు.

లీకులు.. తాగునీటి పైపులైన్ల సోకులు

● అన్నపూర్ణ థియేటర్ ఎదురుగా కొన్ని నెలలుగా నీరు డ్రెయిన్‌లోకి వెళ్తోంది. పైపులైను పగిలిపోయినా పట్టించుకోవడం లేదు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన భీమవరంలో ఎక్కడచూసినా పైపులైన్ల లీకేజీలు, మరమ్మతుల కోసం తవ్విన గోతులే కనిపిస్తాయి. రూ.లక్షలు పోసి మరమ్మతులు చేసినా సమస్యకు శాశ్వత పరిష్కారం ఉండటం లేదు. పైగా రహదారులు బురదతో చిత్తడిగా మారుతున్నాయి.

నర్సయ్యఅగ్రహారం, చినరంగనిపాలెం, మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీ, బ్యాంకు కాలనీ, శ్రీరామపురం తదితర ప్రాంతాల్లోని పైపులైన్ల లీకేజీలతో నీరు వృథా అవుతోంది. నర్సయ్య అగ్రహారం, అన్నపూర్ణ థియేటర్ ఎదురుగా, బుధవారం మార్కెట్ కూడలి, జాతీయ రహదారి పొడవునా బస్ డిపో దగ్గర నుంచి విస్సాకోడేరు వంతెన వరకు తరచు గోతులు తవ్వి పైపులైన్లు బాగు చేస్తున్నారు. గోతులను పూడ్చిన కొన్ని రోజులకే మళ్లీ లీకులతో నీళ్లు పైకి ఉబికి వస్తున్నాయి. ఈ పనులకు ఏటా రూ.10 లక్షలకు పైగా ఖర్చు చేస్తున్నారు. వేసవి సమీపించే నాటికి పైపులైన్ల మరమ్మతులపై అధికారులు దృష్టి సారించకపోతే పలు కాలనీల ప్రజలకు దాహార్తి తప్పదు. పనులు ఎప్పటికప్పుడు చేస్తున్నామని ఎంఈ పి.త్రినాథరావు తెలిపారు. అన్ని చోట్లా ఒకేసారి పనులు పూర్తి చేయించడానికి కార్యాచరణను అమలు చేస్తున్నామన్నారు.

● ఎఫ్‌సీఐ గోదాములు ఎదురుగా పైపులైను పగిలిపోగా, నీరు రహదారిపైకి చేరుతుంది.

వార్డులు	నిత్యం నీటి సరఫరా	నీటి వృథా	పైపులైన్ల మరమ్మతులున్నవి
39	19 ఎంఎల్‌డీలు	దాదాపు 2 ఎంఎల్‌డీలు	దాదాపు 17 ప్రాంతాలు

CHANGE OF NAME

I, VANKA RAMAKRISHNA GOWD (New Name) S/o. Vanka Surya Rao, Previously Called **VANKA RAMA KRISHNA GOUD** (OLD NAME) Residential of H.No.2-54, Near Ramalayam Opp: Old Water Tank, Chinamiram, Bhimavaram Mandal, West Godavari, A.P. Pin 534 204 (Address) Now changed my name from **VANKA RAMAKRISHNA GOUD** (Old name) To **VANKA RAMAKRISHNA GOWD** (NEW NAME) Hence forth I will be called as **VANKA RAMAKRISHNA GOWD** (NEW NAME) for all purposes.

CHANGE OF NAME

I, CHITIKENA SINDHURA (New Name) W/o. Vanka RamaKrishna Gowd, Previously Called **VANKA SINDHURA** (OLD NAME) Residential of H.No.2-54, Near Ramalayam Opp: Old Water Tank, Chinamiram, Bhimavaram Mandal, West Godavari, A.P. Pin 534 204 (Address) Now changed my name from **VANKA SINDHURA** (Old name) To **CHITIKENA SINDHURA** (NEW NAME) Hence forth I will be called as **CHITIKENA SINDHURA** (NEW NAME) for all purposes.

(c) eenadu

నరసాపురం
• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

'ఉపాధి' జాబితాలో 3,852 పేర్లు తొలగింపు

పోడూరు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ జాబ్ కార్డు పొంది ఇప్పటి వరకు ఉపయోగించుకోని వారి పేర్లను జాబితా నుంచి తొలగించినట్లు ఆ పథకం మండల అదనపు అధికారి కె.బాబూరావు పేర్కొన్నారు. పోడూరు పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం సర్పంచి చెట్టిబత్తుల సువర్ణరాజు అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. చనిపోయిన, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారు, వృద్ధులు, దివ్యాంగులు, గృహ నిర్మాణ లబ్ధిదారుల పేర్లను తొలగించినట్లు చెప్పారు. మండలంలోని 16 గ్రామాల పరిధిలో 1,643 జాబ్‌కార్డుల్లోని 3,852 పేర్లు తొలగిస్తూ గ్రామ సభల్లో తీర్మానించినట్లు తెలిపారు.

కొత్త స్తంభం ఏర్పాటు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు గ్రామీణ పంచాయతీ పరిధి నాగరాజుపేట మూడో వీధిలో విద్యుత్తు స్తంభం ఒరిగిపోయి ప్రమాదకరంగా మారిన తీరుపై 'నేడు.. రేపో.. పడటం ఖాయం' శీర్షికతో ఈ నెల 21న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై విద్యుత్తుశాఖ ఏడీఈ పిటకాని రామకృష్ణ స్పందించి అక్కడ కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయించారు.

వరాల వేంకన్నకు అభిషేకాలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పాత బజారు వద్ద భూ సమేత వరాల వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. ఆదికేశవ ఎంబెరుమానార్ స్వామి ఆలయంలో అభిషేకాలు, సహస్ర నామార్చనలు చేశారు. స్వామిని తులసి, పుష్పమాలలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

పాలకొల్లు గ్రామీణ, పెనుగొండ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం వాలమర్రులో, పెనుగొండ నగరేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలోని ఉపాలయంలో కొలువైన వేంకటేశ్వర స్వామికి విశేష పూజలు, అభిషేకాలు చేశారు.

ప్రాణాలు తోడేస్తున్న గుంతలు!

మెరుగుపడని జాతీయ రహదారి నిర్వహణ

■ నరసాపురం పట్టణంలో ఈ నెల 22న జరిగిన రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు మృత్యువాత పడ్డారు. రహదారిపై గుంతను తప్పిస్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన వాహనం ఢీకొట్టడమే ఈ ప్రమాదానికి కారణమని అధికారులు గుర్తించారు.

■ మొగల్తూరు పోలీస్‌స్టేషన్ సమీపాన జాతీయ రహదారిపై ఉన్న కూడలిలో ఏర్పడిన గుంత కారణంగా ఇటీవల ద్విచక్రవాహనంపై వెళ్తున్న యువకుడు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో వాహనం వెనుక కూర్చున్న మహిళ తీవ్రంగా గాయపడ్డారు.

మొగల్తూరు, నరసాపురం, న్యూస్‌టుడే: జిల్లా పరిధిలో 216వ నంబరు జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రజల ప్రాణాలు తోడేస్తున్నా గుత్తేదారు సంస్థ నిర్వహణను మెరుగు పరచడం లేదు. ఆ శాఖ అధికారులు నోటీసులు జారీ చేస్తున్నా సంబంధిత సంస్థ ప్రతినిధుల స్పందన అంతంతమాత్రంగానే ఉంది. దీంతో వాహన చోదకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది.

జిల్లా పరిధిలో యలమంచిలి మండలం చించినాడ నుంచి భీమవరం మండలం లోసరి వరకు సుమారు 42 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి విస్తరించి ఉంది. ఇది పేరుకు జాతీయ రహదారి అయినా నిర్వహణలో మాత్రం తీసికట్టుగా మారింది. ఈ మార్గంలో పలుచోట్ల తరచూ భారీ గుంతలు ఏర్పడుతున్నాయి. ఈ రోడ్డును చించినాడ నుంచి నరసాపురంలో పాలకొల్లు రోడ్డు వరకు గతంలోనే రెండు వరుసలుగా విస్తరించి అభివృద్ధి చేశారు. చిట్టవరం నుంచి లోసరి వరకు సుమారు 32 కిలోమీటర్ల పరిధిలో పదేళ్లుగా ఈ పనులు పూర్తికాలేదు.

★ ఈ మార్గంలో సీతారామపురం వద్ద టోల్‌గేటు ఏర్పాటు చేసి రుసుములు వసూలు చేస్తున్నా నిర్వహణను పట్టించుకోవడం లేదు. నరసాపురం పట్టణం, సగంచెరువు, సీతారామపురం లేసుపార్కు సమీపాన, మొగల్తూరు, కొత్తోట తదితర ప్రాంతాల్లో గుంతలు ఏర్పడ్డాయి. మొగల్తూరు- ముత్యాలపల్లి, ముత్యాలపల్లి- కొత్తోట గ్రామాల మధ్య ఉప్పుటేరు వంతెనలపై గుంతలు ఏర్పడి ఊచలు పైకి లేచాయి. ఈ నేపథ్యంలో జాతీయ రహదారి అభివృద్ధి సంస్థ మచిలీపట్నం ప్రాజెక్టు అధికారులు ఈ నెల 19న నిర్వహణ సంస్థకు అత్యవసర నోటీసులు జారీ చేసినా పరిస్థితిలో మార్పులేదు.

ముత్యాలపల్లి- కొత్తోట వంతెనపై రోడ్డు దెబ్బతిని బయటపడిన ఇనుప చువ్వలు

పూర్తిస్థాయిలో మరమ్మతులు

జాతీయ రహదారిపై గుంతలను పూర్తిస్థాయిలో పూడ్చేందుకు మరమ్మతులు చేసేలా గుత్తేదారు సంస్థకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాం. త్వరలోనే ఈ పనులు పూర్తిచేయిస్తాం. **- వెంకటరమణ, జాతీయ రహదారుల సంస్థ ఏఈ**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	:80085 74504	ఆచంట	:90631 44737
పాలకొల్లు	:80085 74510	పెనుగొండ	:80085 74469
పోడూరు	:90631 44741	పెనుమంట్ర	:91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? మంగినవారి నగర్‌లో డ్రెయిన్ పూడిపోయి మురుగు నిలిచిపోతోంది. దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నాం. **- డి. నర్సయ్య, స్థానికుడు, నరసాపురం**

✔ శుభ్రం చేయిస్తాం. **- పాత్రుడు, పారిశుద్ధ్య విభాగం అధికారి**

పెనుగొండ, న్యూస్‌టుడే: ? చెరుకువాడ పరిధి బాపూజీపురంలో మూడు వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. **- బి.రాంబాబు, స్థానికుడు**

✔ చర్యలు తీసుకుంటాం. **- టి.సూర్యనారాయణ మూర్తి, ఎంపీడీవో**

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? పాలకొల్లు మండలం భగ్గేశ్వరం అంబేడ్కర్ కాలనీలో డ్రెయిన్లు పూడిపోయి రహదారిపై మురుగు నిలిచిపోతోంది. **- రాజేశ్, స్థానికుడు**

✔ డ్రెయిన్లలో పూడిక తొలగిస్తాం. **- సుబీనాబీ, పంచాయతీ కార్యదర్శి**

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ? చినమల్లంలో ప్రభుత్వ లేఅవుట్‌లో కుళాయిలు దిగువన ఉండటంతో బకెట్టు, బిందెలతో నీళ్లు పట్టుకోవడానికి ఇబ్బంది పడుతున్నాం. **- స్థానికుడు**

✔ కాలనీలో రోడ్లను మెరక వేయడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. కుళాయిలు ఎత్తు పెంచేలా చర్యలు తీసుకుంటాం. **- చిట్టూరి సుబ్రహ్మణ్యం, సర్పంచి**

వ్యర్థాల తొలగింపు..

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ సంత మార్కెట్ ఆవరణలో చెత్త సమస్యపై ఈ నెల 8న 'ఈనాడు- మేమున్నాం.. మీకు తోడుగా'లో ప్రచురితమైన వార్తకు సర్పంచి శ్యామలా సోని, ఎంపీడీవో టి.సూర్యనారాయణమూర్తి స్పందించారు. ఆ ప్రాంతంలో ఇటీవల చెత్త తొలగింపు పనులు చేయించారు.

మత్స్యనారాయణుడికి విశేష పూజలు

మొగల్తూరు, న్యూస్‌టుడే: పేరుపాలెంసౌత్ పరిధి కనకదుర్గాబీచ్ వద్ద ఉన్న మత్స్యనారాయణ స్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు, అర్చనలు చేశారు. స్వామిని నేత్రపర్వంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

3న విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నరసాపురం పట్టణంలోని ఎన్టీఆర్ ఘాట్‌లో వచ్చే నెల 3న నిర్వహించనున్నట్లు మదర్ థెరిస్సా దివ్యాంగుల సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చిక్కాల వాసు తెలిపారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

ఉచిత హోమియో వైద్య శిబిరం

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ తేతలివారి వీధిలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శనివారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుడు కె.సత్యనారాయణ 90 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.

పేదల సొంతింటి కల నెరవేరుస్తాం: మంత్రి

ద్విచక్ర వాహనంపై టిడ్కో ప్రాంగణానికి వచ్చి అధికారులకు సూచనలిస్తున్న రామానాయుడు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పేదల సొంతింటి కల నెరవేర్చేలా కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని, టిడ్కో గృహ సముదాయాల్లో అసంపూర్తి పనులను త్వరలోనే పూర్తి చేయిస్తామని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పట్టణంలో ఆయన శనివారం ద్విచక్ర వాహనంపై పర్యటిస్తూ టిడ్కో గృహ సముదాయం, ప్రభుత్వ ఆసుపత్రి, క్రిస్టియన్ శ్మశానవాటిక, రామగుండం పార్కు, ముస్లిం షాదీఖానా తదితర అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో ప్రతి లబ్ధిదారుడికి రూ.ఆరు లక్షలతో గృహాలను నిర్మిస్తే.. వైకాపా సర్కారు వాటిని అప్పగించకుండా గాలికి వదిలేసిందన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: కొప్పర్రు జడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ శనివారం జరిగింది. రైల్వేశాఖ సీనియర్ ఆడిట్ అధికారి బొల్లాప్రగడ పద్మరాజు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. సర్పంచి నల్లి వరలక్ష్మి, గ్రంథాలయాధికారి జీఎస్ఎల్ కుమారి, అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పోలిశెట్టి రమేశ్, సహాధ్యక్షుడు చినమిల్లి వీరబాబు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సహాయకుల నియామకానికి దరఖాస్తులు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: ఐసీడీఎస్ పెనుమంట్ర ప్రాజెక్టు పరిధిలో వివిధ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సహాయకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీవో ఎ.కృష్ణకుమారి తెలిపారు.

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

పాలకొల్లు మార్కెట్, గ్రామీణ, న్యూస్‌టుడే: మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా వైద్యాధికారులు పని చేయాలని. అప్పుడే పేదల ఆరోగ్యానికి భరోసా లభిస్తుందని కలెక్టర్ సీహెచ్ నాగరాణి అన్నారు. ఆమె శనివారం పాలకొల్లు ప్రభుత్వాసుపత్రి, గురుకుల పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి రోగులు, విద్యార్థులతో మాట్లాడారు. ఆసుపత్రిలో వైద్య సేవల తీరు, సమస్యలపై రోగులను ఆరా తీశారు. నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి భవనంలో అన్ని విభాగాలను పరిశీలించారు. అనంతరం గురుకుల పాఠశాలకు వెళ్లి పిల్లలకు పెడుతున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. డీసీహెచ్ఎస్ పి.సూర్యనారాయణ, ఆసుపత్రి పర్యవేక్షకురాలు వై.మాధురి, ఆర్ఎంవో జనార్దన్‌బాబు, తహసీల్దారు వై.దుర్గాకిశోర్, పురపాలక కమిషనర్ బి.విజయసారథి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

కూడళ్లలో సీసీ కెమెరాలతో నిఘా: డీఎస్పీ

వాహనాలను పరిశీలిస్తున్న శ్రీవేద అరవింద

పెనుగొండ, న్యూస్‌టుడే: కేసులను త్వరితగతిన ఛేదించడంతో పాటు రికవరీ శాతాన్ని మరింత పెంచాలని నరసాపురం డీఎస్పీ జి.శ్రీవేద అరవింద పోలీసు అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం పెనుగొండ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఆమె రికార్డులను పరిశీలించి, కేసుల దర్యాప్తులో పురోగతిపై ఆరా తీశారు. స్టేషన్ పరిధిలోని ముఖ్య కూడళ్లలో నిఘా కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల భద్రతకు భరోసా కల్పించేలా విజిబుల్ గస్తీపై దృష్టి సారించాలన్నారు. పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించిన బాధితుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని, వారితో మర్యాదగా మెలగాలని సూచించారు. సైబర్ నేరాలు, మహిళల చట్టాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. సీఐ రాయుడు విజయకుమార్, ఎస్సై కె.గంగాధర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా భాగస్వామ్యంతోనే స్వచ్ఛత

యలమంచిలి, న్యూస్‌టుడే: ప్రజా భాగస్వామ్యంతోనే సంపూర్ణ స్వచ్ఛత సాధ్యమని ఇన్‌ఛార్జి ఎంపీడీవో జేడీవీ ప్రసాద్ పేర్కొన్నారు. యలమంచిలిలో పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన మెగా పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమం రెండో రోజైన శనివారం కొనసాగింది. స్థానిక ప్రజాప్రతినిధులు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొని పరిసరాల శుభ్రతపై స్థానికులకు అవగాహన కల్పించారు.

ప్రధానోపాధ్యాయినికి చెక్కు అందిస్తున్న దాతలు

ప్రయోగశాల ఏర్పాటుకు రూ.5 లక్షల విరాళం

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరు మండలం కేపీపాలెం నార్తు జడ్పీ ఉన్నత పాఠశాల (హైస్కూల్ ప్లస్)లో ఇంటర్ విద్యార్థులకు అవసరమయ్యే ప్రయోగశాల ఏర్పాటుకు దాత రూ.5 లక్షల విరాళం అందించారు. పేరుపాలెంసౌత్‌కు చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి, వైద్యుడు మేళం పాండురంగారావు, యతిరాజవల్లీతాయారు దంపతులు ఈ మేరకు చెక్కును ప్రధానోపాధ్యాయిని పితాని ఇందిరకు శనివారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులు సతీశ్‌బెనర్జీ, నాగచంద్రశేఖర్, ప్రసూన, నీలిమ, పులపర్తి దుర్గాప్రసాద్, పద్మలావణ్య, హర్షిత్ పాల్గొన్నారు.

మెరుగైన బోధనతో ఉత్తమ ఫలితాలు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: మెరుగైన బోధనతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఎంఈవోలు జి.వీరాస్వామి, శర్మ అన్నారు. పాలకొల్లు బీఆర్ఎంవీఎం ఉన్నత పాఠశాలలో క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఎంఈవోలు మాట్లాడుతూ ఎస్ఏ-1 పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్యను పెరిగేలా కృషి చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.

జూదరుల అరెస్టు

పోడూరు, న్యూస్‌టుడే: పోడూరు మండలం వద్దిపర్రులో జూద శిబిరంపై శనివారం దాడి చేసి ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై సుధాకరరెడ్డి తెలిపారు. వారి నగదుతో పాటు ఆరు చరవాణులు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

ఎదురొస్తే.. ఇరుక్కున్నట్లే..!

బుధవారపు వీధిలో నిలిచిన పాఠశాల వాహనాలు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణంలో ట్రాఫిక్ సమస్య నానాటికీ జటిలమవుతోంది. నిత్యం రద్దీ వేళల్లో ప్రజలు ట్రాఫిక్ రద్దీలో ఇరుక్కుపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గాంధీ బొమ్మల కూడలి నుంచి లాకుల వరకు ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. కొన్నిచోట్ల ప్రధాన రహదారులు సైతం ఇరుకుగా ఉండటంతో ఎదురెదురుగా బస్సులు, వ్యాన్లు వస్తే తప్పించలేని పరిస్థితి ఏర్పడుతోంది. మారుతీ థియేటర్ నుంచి బుధవారపువీధి వరకు తరచూ ఈ సమస్య తలెత్తుతోంది. అధికారులు చర్యలు తీసుకుని రద్దీ వేళల్లో వాహనాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

గట్టు జారితే.. దారి గల్లంతే!

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: సముద్ర తీర ప్రాంత గ్రామాల ప్రజలకు ఆధారమైన ఈ మార్గంలో దర్బరేవు కాలువపై ఉన్న తూరల వంతెన గతంలోని శిథిలస్థితికి చేరింది. ఇది మరింత దెబ్బతినకుండా సర్వీ బాదులు, వెదురు తడికెలతో తాత్కాలిక చర్యలు చేపట్టారు. ఈ వంతెన మీదుగా తూర్పుతాళ్లు, పెదమైనవానిలంక, వేములదీవి, కేపీ పాలెం తదితర గ్రామాల ప్రజలు, పాఠశాలలు, ఆర్టీసీ బస్సులు, ఆటోలు రాకపోకలు సాగిస్తాయి. ఇక్కడ పక్కా వంతెన నిర్మించాలని తీర ప్రాంత గ్రామాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా పాలకులకు విన్నవిస్తున్నా ఫలితం లేకపోయింది. ఈ అంశంపై ఆర్అండ్‌బీ డీఈ జీవీఎస్ కిరణ్‌కుమార్ స్పందిస్తూ ఇక్కడ రూ.2 కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు.

మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

IP No. 41/2025

పిటీషనర్: దిరిశాల వీరవెంకట సత్యనారాయణ, S/o. వెంకటేశ్వరరావు, సా॥ భీమవరం

రెస్పాండెంట్లు: 1. శ్రీమతి ధనాని కృష్ణవేణి, W/o. సత్యనారాయణ, సా॥ పెనుగొండ, 2. ధనాని సత్యనారాయణ, S/o. రామస్వామి, సా॥ పెనుగొండ, 3. ధనాని రాము, S/o. సత్యనారాయణ, సా॥ పెనుగొండ, 4. బూర్లు రమాదేవి, W/o. సూరిబాబు, సా॥ భీమవరం, 5. పడాల శ్రీనివాసారెడ్డి, S/o. రామకృష్ణ, సా॥ పెనుగొండ, 6. The Official Receiver, Eluru.

పిటిషనర్ వేయించిన ప్రకటన

ఈ నెంబర్ పిటిషన్‌లోని పిటిషనర్ అయిన దిరిసాల వీరవెంకట సత్యనారాయణ గారికి పెనుగొండ కాపురస్తుడు ధనాని జనార్ధన వెంకట శ్రీనివాసరావు మా క్లయింటుకు ది. 07-07-2024వ సం॥ తేదీన వ్రాయించి ఇచ్చిన ప్రోనోటు బాకీ అయివుండి సదరు ధనాని జనార్ధన వెంకట శ్రీనివాసరావు ఇంటెస్టేటుగా ది. 30-03-2025 సం. తేదీన చనిపోయినందున 1 to 4 రెస్పాండెంట్లు వారసులుగా 5వ రెస్పాండెంటు పేరున ఈ దిగువ షెడ్యూల్ దాఖలు ఆస్తిని ది. 07-07-2025 సం. తేదీన లాలూచీగా దస్తావేజును పెనుగొండ సబ్ రిజిస్ట్రర్ ఆఫీస్‌లో రిజిస్ట్రర్ కాబడిన దస్తావేజు నంబర్ 2435/2025 దస్తావేజును రద్దుపరిపించవలసినదిగా కోరుచూ పై కోర్టు వారి వద్ద పిటిషనర్, పిటిషన్‌ను దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌పై పెనుగొండ గ్రామ ప్రజలుకి యావన్మంది పురప్రజలకు గాని, సదరు పిటిషన్‌పై ఏవిధమయిన ప్రజానీకానికి గాని అభ్యంతరములు ఉన్నను ది. 09-12-2025 తేదిన ఉ. 10.30 ని. పై కోర్టు వారి ఎదుట స్వయముగాని అడ్వకేటు గారి ద్వారా గాని హాజరుఅయ్యి ఆక్షేపణలు లిఖితపూర్వకంగా తెలియపరచుకోగలరు. లేనియెడల పిటిషనర్ తరపున పరోక్షముగా తీర్మానించబడునని యావన్మంది ప్రజానీకానికి తెలియపరచుచున్నాను.

షెడ్యూలు: పశ్చిమగోదావరి జిల్లా, శ్రీ భీమవరం జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయ పరిధిలోని శ్రీ పెనుగొండ సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయ పరిధికి చెందిన పెనుగొండ మండలం, పెనుగొండ గ్రామ పంచాయతీ ఏరియాలోని పెనుగొండ రెవెన్యూ గ్రామం తాలూకు రివిజన్ సర్వే నెం. 329రు పూరా య. 4.88 ట్లులో డోర్ నెం. 11-14రుకు సమీపమున గల చ.గ. 211 లుకు సరియైన చ.మీ. 176.41ర్లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు, కొలతలు.
తూర్పు: అడ్డగర్ల నాగేశ్వరరావు గారి స్థలం అ. 50.00లు, **పడమర:** పోడూరి వెంకట అప్పారావు గారి స్థలం 50.00లు, **ఉత్తరం:** రోడ్ నెం. 38.00లు, **దక్షిణం:** జవ్వాది లక్ష్మణనాయుడు గారి స్థలం అ. 38.00లు.

యీ హద్దుల మధ్యన చ.గ. 211 లుకు సరియైన చ.మీ. 176.41ర్లు ఖాళీయున్నూ అందలి రివాజు మార్గపు హక్కులు, మురుగు నీటి వాళ్ళు, యావత్తు యీజ్‌మెంట్ హక్కులున్ను, సర్వస్వం సహాయున్ను.

Sd/- **G.N.V.S.Ch.Y.PRASAD,** Advocate
Tanuku, Cell: 77992 35999, 92480 11366

రహదారి ప్రమాదంలో యువకుడి మృతి

ఫణీంద్ర (దాచిన చిత్రం)

నరసాపురం, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడిని ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. నరసాపురం పట్టణ ఎస్సై సీహెచ్ జయలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం.. మొగల్తూరుకు చెందిన మన్నె ఫణీంద్ర (26) పాలకొల్లులోని ఓ ప్రయివేటు సంస్థలో పనిచేస్తున్నారు. ఆయన శనివారం మధ్యాహ్నం పాలకొల్లు నుంచి ద్విచక్ర వాహనంపై మొగల్తూరు వస్తుండగా నరసాపురం పట్టణంలో జాతీయ రహదారిపై వెనుక వచ్చిన వ్యాను ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఫణీంద్రను నరసాపురం ప్రాంతీయ ఆసుపత్రికి.. అక్కడి నుంచి భీమవరంలోని ప్రయివేటు వైద్యశాలకు తీసుకువెళ్తుండగా మధ్యలోనే మృతిచెందారు. దీనిపై మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ నిరసన

ఆందోళనకారులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ నాయకర్

నరసాపురం, న్యూస్‌టుడే: వైద్యుల నిర్లక్ష్యం వల్లే ఫణీంద్ర మృతి చెందారంటూ అతడి స్నేహితుడు, బంధువులు శనివారం జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. గాయపడిన వ్యక్తిని నరసాపురం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స చేయలేదని.. కనీసం ఆక్సిజన్ కూడా అందించలేదని వారు తెలిపారు. సమాచారం అందుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆ ప్రాంతానికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

అన్నదాతలను ఆదుకోండి

వేదికపై ఎంపీపీ సూర్యకుమారి, జడ్పీటీసీ సభ్యుడు సురేశ్‌బాబు, అధికారులు

ఆచంట, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో నేల వాలిన వరి చేలకు తెగుళ్లు సోకి అన్నదాతలకు అపార నష్టం వాటిల్లిందని, ఎకరానికి 10 బస్తాల వరకు దిగుబడి తగ్గిపోతోందని పలువురు ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఎంపీపీ సూర్యకుమారి అధ్యక్షతన ఆచంట మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం జరిగింది. జడ్పీటీసీ సభ్యుడు ఉప్పలపాటి సురేశ్‌బాబు మాట్లాడుతూ తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అధికారిక కార్యక్రమాల నిర్వహణ సమయంలో గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులకు ఉద్యోగులు తగిన గౌరవం ఇవ్వడం లేదని కొందరు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎంపీడీవో కృష్ణమోహన్, తహసీల్దార్ కనకరాజు స్పందిస్తూ.. గ్రామాల్లో ఏ కార్యక్రమం జరిగినా ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులకు సమాచారం, గుర్తింపు ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు.

ఆలయాలకు షష్ఠి శోభ

కల్యాణోత్సవాలకు సర్వం సిద్ధం

పోడూరు, పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: పలు ప్రాంతాల్లో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల్లో షష్ఠి కల్యాణ మహోత్సవాలకు ముస్తాబయ్యాయి. ఆలయాలకు రంగులు వేసి విద్యుద్దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. పోడూరు మండలం గుమ్మలూరు శివారు రావిగొప్పు, పెనుగొండ మండలం నడిపూడి ఆలయాల్లో వేడుకల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేశారు. రావిగొప్పులోని ఆలయ ప్రాంగణంలో వందేళ్ల నాటి వేప వృక్షం వద్ద కొలువైన నవనాగులు, 40 అడుగుల కుమారస్వామి విగ్రహాన్ని దర్శించుకొనేందుకు దూర ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తుంటారు.

మలేసియాలో ఉన్న కుమారస్వామి విగ్రహం తరహాలో ఇక్కడ 12 ఏళ్ల క్రితం ప్రతిమను తీర్చిదిద్దారు. దీని కోసం భక్తులు రూ.3 కోట్ల వరకు విరాళాలు సమకూర్చారు. ఈ ఆలయంలో ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం గ్రామోత్సవంతో వేడుకలను ప్రారంభిస్తారు. రాత్రి 8 గంటలకు కల్యాణం, 26న తెల్లవారుజామున నుంచి అభిషేకాలు, 28న ఉదయం పాశుపత రుద్రాభిషేకం, 108 లీటర్ల ఆవుపాలతో అభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పెన్మెత్స నరసింహరాజు, అర్చకుడు బాదంపూడి చిన్న తెలిపారు.

నడిపూడి: వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

★ నడిపూడిలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 24న అంకురార్పణ, ధ్వజారోహణ, 25న కల్యాణం, గ్రామోత్సవం జరుగుతాయని ధర్మకర్తల మండలి ఛైర్మన్ నెక్కంటి సురేశ్‌బాబు, ఈవో ఆదిమూలం వెంకట సత్యనారాయణ తెలిపారు. 26న మధ్యాహ్నం 3 గంటలకు రథోత్సవం, 27న కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శన, 28న త్రిశూల స్నానం, మహా పూర్ణాహుతి, పుష్పయాగోత్సవం, 30న ఉదయం మహాపూర్ణాహుతి, శక్తి ఆయుధాలకు తీర్థ స్నానాలు, రాత్రి పుష్పయాగోత్సవం జరుగుతాయని పేర్కొన్నారు.

రావిగొప్పు: 40 అడుగుల కుమారస్వామి విగ్రహం

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

ప్రసంగించి.. అబ్బుర పరచి..

తణుకు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌కేఎస్‌డీ మహిళా జూనియర్ కళాశాలలో శనివారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'కృత్రిమ మేధ (ఏఐ)తో భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డి.తేజ, టి.ప్రసన్న, వి.గీత వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి, ప్రిన్సిపల్ భూపతిరాజు హిమబిందు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకురాలు ఎస్.గృహలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్నవారితో ఉపాధ్యాయులు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం సుబ్బారావుపేట వద్ద ఆంగ్లో ఇండియన్ ఆంగ్లమాధ్యమ పాఠశాలలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్ ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో బీపీఎస్ పుష్కల్‌రాయ్, ఎం.చరణ్, బి.శిరీషా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి పాఠశాల ప్రిన్సిపల్ కె.రాకేష్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

★ 'ఈనాడు' ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం మహాలక్ష్మినగర్‌లోని ఆదిత్య ఆంగ్లమాధ్యమ పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్ ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎ.సాయి సృజన, జె.ధనుష్ సత్యసాత్విక్, ఎ.విజయలక్ష్మిలకు పాఠశాల ప్రిన్సిపల్ కె.వాసుదేవ్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

సేవే పరమావధిగా..

ప్రభుత్వాసుపత్రిలో సహాయకులకు ఉచిత భోజనం

నేడు సత్యసాయి శతజయంతి

తణుకు, న్యూస్‌టుడే

అందరినీ ప్రేమించు..అందరికీ సేవ చేయు... అని పుట్టపర్తి సత్య సాయి బాబా చెప్పిన ప్రవచనాలను ఆయన భక్తులు ఆచరణలో పాటిస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు ప్రభుత్వమే భోజనం అందిస్తుంది. వారితో ఉండే సహాయకులకూ భోజనం అందించాలనే ఉద్దేశంతో అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ కాటమనేని భాస్కర్ 2017లో తణుకు జిల్లా ఆసుపత్రిలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భోజనశాల ఏర్పాటు చేయించారు. సాయి భక్తులు సేవే పరమావధిగా భావిస్తూ ఎనిమిదేళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు.


భోజనం వడ్డిస్తున్న భక్తులు

రోజూ వంద మందికి..

రోజూ ఉదయమే ఆసుపత్రిలో ఆయా వార్డులకు వెళ్లి రోగుల వద్ద ఉండే సహాయకులను భోజనానికి వస్తారా అని అడుగుతారు. వారు దానికి అంగీకరిస్తే టోకెన్లు ఇస్తారు. ఉదయం 11 గంటల నుంచి ఆసుపత్రి ఆవరణలో ఉన్న సత్యసాయి భోజనశాలలో ఆహారాన్ని అందిస్తారు. రోజూ సుమారు 100 మంది వరకు ఇక్కడ ఉచితంగా భోజనం చేస్తారు. ప్రతి రోజు ఒక రోటి పచ్చడి, కూర, సాంబారు, పెరుగు ఉంటాయని, కొన్ని ప్రత్యేక రోజుల్లో స్వీటు, పులిహోర అందిస్తామని నిర్వాహకులు చెబుతున్నారు.

స్వచ్ఛందంగా..

భోజనశాలలో వంట వండేందుకు ఒక వ్యక్తిని జీతానికి నియమించారు. కూరగాయలు తరగడం, ఆహార సామగ్రి శుభ్రం చేయడం, భోజనం వడ్డించడం వంటి పనులు చేసేందుకు నియోజకవర్గంలోని రోజుకో గ్రామం నుంచి అయిదుగురు సాయి భక్తులు స్వచ్ఛందంగా సేవ చేయడం విశేషం. మరో ఐదుగురు సభ్యులు నిత్యం అక్కడ నిర్వహణ ఏర్పాట్లు పర్యవేక్షిస్తుంటారు.

ఆధార్ కేంద్రాల పరిశీలన

తణుకు, న్యూస్‌టుడే: తణుకు మండలంలోని సచివాలయాల్లో నిర్వహిస్తున్న ఆధార్ క్యాంపులను శనివారం మండల పరిషత్తు కార్యాలయ ఏవో వి.కృష్ణ చంద్రరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఆధార్ నమోదు, సవరణలో సమస్యలు ఎదురవుతున్నాయా? యంత్రాల పనితీరు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమల పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని పరిశీలిస్తున్న చంద్రరావు

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM
తాడేపల్లిగూడెం : 99488 53114
తణుకు : 85558 50851
తణుకు గ్రామీణం: 63005 79402
అత్తిలి : 91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం గొల్లగూడెం సెంటరులోని పాత బడేటి షామియానా రోడ్డు గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - రాజా, స్థానికుడు

✔ రహదారికి మరమ్మతులు చేపట్టేలా చర్యలు చేపడతాం. - ఎం.ఏసుబాబు పురపాలక కమిషనర్

? బ్రహ్మానందరెడ్డి మార్కెట్ నుంచి సవిత్రుపేటకు వెళ్లే రోడ్డులో చెత్త పేరుకుని రహదారిలోకి వస్తోంది. - వినయ్, స్థానికుడు

✔ రహదారిలో చెత్తను తొలగించేలా చర్యలు చేపడతాం. - సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

'కార్మిక కోడ్‌లతో కార్పొరేట్లకు లాభాలు'

తణుకు, న్యూస్‌టుడే: మోదీ ప్రభుత్వం కార్పొరేట్ల లాభాలు పెంచడం కోసమే నాలుగు కార్మిక కోడ్‌లను అమల్లోకి తీసుకొచ్చిందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్ విమర్శించారు. దీనికి నిరసనగా శనివారం స్థానిక నరేంద్ర కూడలి వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి పట్టణంలో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా కార్మిక కోడ్ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహారావు, అజయకుమార్, గోపి, ఆదినారాయణ బాబు, రమేష్, రామకృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ★ కార్మిక కోడ్‌లను నిరసిస్తూ స్థానిక నరేంద్ర కూడలి వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం సాగిస్తున్న కార్మిక, రైతు ప్రజావ్యతిరేక నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 26న రైతు, కార్మిక సంఘాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఆందోళనలు, నిరసనలకు పూనుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి నాగరాజు, ఏఐటీయూసీ నాయకులు పుష్పకుమార్, నాయకులు పాల్గొన్నారు.

పత్రాలను దహనం చేస్తున్న సీఐటీయూ నాయకులు

శ్రీవారికి ప్రత్యేక పూజలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలం ఈడూరులో కొలువైన వరాల వెంకన్న, అత్తిలి రైల్వేస్టేషన్ వెళ్లే మార్గంలో కొలువైన భూ సమేత వేంకటేశ్వరుడికి, ఉరదళ్లపాలెంలో శ్రీభూ సమేత వేంకటేశ్వరుడికి శనివారం ఆలయ అర్చకులు వాడపల్లి శేఖరాచార్యులు, సత్యనారాయణాచార్యులు, హనుమంతాచార్యులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం రకరకాల పుష్పాలు, తులసి మాలలు, స్వర్ణాభరణాలతో శోభాయమానంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

రాజ్యాంగ విలువలు నేర్పాలి

తణుకు, న్యూస్‌టుడే: అధ్యాపకులు రాజ్యాంగాన్ని, దాని విలువలను విద్యార్థులకు బోధించాలని జిల్లా రాజ్యాంగ ప్రచారవేదిక కన్వీనర్ డి.వి.వి.ఎస్.వర్మ విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక ఎస్వీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అధ్యాపకుల, ప్రజా సంఘాల ప్రతినిధుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని సంస్థలు నవంబరు 26 రాజ్యాంగ దినోత్సవంలో పాల్గొనాలని కోరారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్.ఏడుకొండలు, వేదిక సభ్యులు రమేష్ చంద్రబాబు, సంకు మనోరమ, సత్యనారాయణ, మురళీకుమార్ పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో వైద్యం

తణుకు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి వచ్చిందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల తణుకులో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా ఇప్పటి వరకు 663 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందించడంతోపాటు 47 మందికి శస్త్రచికిత్సలు చేయించినట్లు చెప్పారు. నియోజకవర్గంలో తణుకు పట్టణంతో పాటు, తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాలలో ఇప్పటి వరకు సుమారు 2 వేల మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారని చెప్పారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: భాగ్యలక్ష్మీపేటలోని తెదేపా విభిన్న కార్యాలయంలో శనివారం ఏపీ భవన, ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ 26 మంది లబ్ధిదారులకు రూ.17,03,763 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కిలపర్తి వెంకట్రావు, ఆకేళ్ల స్వామి, గొర్రెల శ్రీధర్, ముత్యాల సత్యనారాయణ, పద్మనాభం మురళి, గురుజు సూరిబాబు, దాసరి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న బాబ్జీ తదితరులు

అర్హులైన శ్రామికులకు జాబ్ కార్డులు

ఇరగవరం, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డు ఇవ్వాలని ఇరగవరం ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకం గ్రామ సభలు మండలంలోని అన్ని పంచాయతీల్లో నిర్వహించారు. ఇరగవరంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో టిపి థామస్, ఈసీ రాజేశ్, సిబ్బంది, సర్పంచులు, కార్యదర్శులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పేదలను ఆదుకునేది కూటమి ప్రభుత్వమే

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పేదలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నియోజకవర్గంలో ఏడాది వ్యవధిలోనే రూ.3 కోట్లు కేటాయించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శనివారం తన విడిది కార్యాలయంలో 47 మంది లబ్ధిదారులకు రూ.19,91,138 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందించారు. ★ తాడేపల్లిగూడెం మాజీ కౌన్సిలర్ సింగం సుబ్బారావు తన అనుచరులతో కలిసి పాత రేలంగి సినిమా హాలు నుంచి ప్రదర్శనగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేనలో చేరారు. ఎమ్మెల్యే ఆయనకు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వివాదరహితంగా ఉంటూ కూటమి అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సుబ్బారావును జనసేనలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

డిసెంబరు 16న సీసీఎల్‌ఏ ముట్టడి

తణుకు, న్యూస్‌టుడే: వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వచ్చేనెల 16న విజయవాడలోని సీసీఎల్ఏ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేఏసీ స్టీరింగ్ కమిటీ కార్యదర్శి బి.గణేశ్వరరావు కోరారు. తాడేపల్లిగూడెం డివిజన్ వీఆర్ఏలతో ఇరగవరంలో మండల అధ్యక్షుడు కట్టుంగ కోటేశ్వరరావు అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అటెండర్, నైట్ వాచ్‌మెన్, వీఆర్వో డ్రైవర్ పోస్టులను వీఆర్ఏల ద్వారా భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు బి.వి.ఏ.వి.పండు, జిల్లా సెక్రటరీ మూటూరి మోషే, భీమవరం డివిజన్ ప్రెసిడెంట్ సుబ్బారావు, తాడేపల్లిగూడెం డివిజన్ అధ్యక్షుడు లంకపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం యాగర్లపల్లి ఏరియాలో ఉన్న రెండో వైవంతెన రెయిలింగ్ ఒకవైపు విరిగిపోయి ప్రమాదకరంగా వుంది. వంతెన ఫుట్‌పాత్‌పై నడిచే పాదచారులు ఏమరుపాటుగా వంతెన గోడకు ఆనుకుంటే కాలువలో పడిపోయే ప్రమాదం వుంది. ముఖ్యంగా చిన్నపిల్లలు కాలువలోకి తొంగిచూస్తే కిందకి పడిపోయే ప్రమాదం వుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి విరిగిపోయిన రెయిలింగ్‌ను వెంటనే నిర్మించాలని కోరుతున్నారు.

డ్రగ్స్‌పై సమాచారం ఉంటే చెప్పండి

తణుకు, న్యూస్‌టుడే: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం తణుకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు పట్టణంలోని పాలిటెక్నిక్, ఎస్వీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, శ్రీ సాయి ఎడ్యుకేషన్ సొసైటీ కళాశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎవరైనా డ్రగ్స్ లేదా గంజాయి తాగడానికి అలవాటు పడ్డారా? గంజాయి విక్రయిస్తున్నారా? తదితర అంశాలపై ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్‌తో ఎక్సైజ్ సీఐ సత్తి మణికంఠరెడ్డి చర్చించారు. ఎవరిమీదైనా అనుమానం ఉంటే తమకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు బి.లక్ష్మి, ఆర్.మధుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్‌తో మాట్లాడుతున్న అధికారులు

ఈసీసీఈపై అవగాహన

కార్యక్రమంలో పాల్గొన్న తల్లులు, చిన్నారులు, సిబ్బంది

తణుకు, న్యూస్‌టుడే: ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ (ఈసీసీఈ) కార్యక్రమంలో భాగంగా తణుకు మూడో వార్డు జంగంచెరువులోని అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ పి.మహాలక్ష్మి ఆధ్వర్యంలో ప్రీ స్కూల్ విద్యార్థులు, తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి మాట్లాడుతూ ప్రీ స్కూల్ ప్రాముఖ్యత, పౌష్టికాహారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాలు

తాడేపల్లిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాథమిక పాఠశాలలకు సహ-స్థానం(కోలొకేషన్)లో భాగంగా జిల్లాలో పెంటపాడు మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారని ఐసీడీఎస్ తాడేపల్లిగూడెం ప్రాజెక్టు సీడీపీవో టీఎల్ సరస్వతి తెలిపారు. ఈ మేరకు కమిటీ ఏర్పాటు చేసేందుకు పెంటపాడులోని పోస్టు బేసిక్ పాఠశాలలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 57 పాఠశాలలు, 74 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు. నూతన విద్యావిధానం-2020లో భాగంగా 70 అంగన్‌వాడీ కేంద్రాలను 54 పాఠశాలలకు అనుసంధానం చేశామన్నారు. కమిటీ ఛైర్మన్‌గా ఎంఈవో, కో-ఛైర్మన్‌గా సీడీపీవో వ్యవహరిస్తారని చెప్పారు. అలాగే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఛైర్మన్లు, అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో పని చేసే స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు సభ్యులుగా ఉంటారని వివరించారు. ఎంఈవో శ్రీనివాస్, సెక్టారు పర్యవేక్షకులు దుర్గా భవాని, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీడీపీవో సరస్వతి

ప్రజానాట్యమండలి కళాకారులకు శిక్షణ తరగతులు

పోలీస్ ఐలాండ్‌కూడలి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలు డిసెంబరు 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో నిర్వహిస్తున్న సందర్భంగా తాడేపల్లిగూడెం పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ప్రజానాట్యమండలి కళాకారులకు రెండు రోజులపాటు సీఐటీయూ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని సంఘ రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు డీఎన్‌వీడీ ప్రసాద్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా నాట్యమండలి సాంస్కృతిక, రాజకీయ ఉద్యమమని అన్నారు. ఉమ్మడి పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల వారికి శిక్షణ నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను వర్గీకరించడాన్ని వ్యతిరేకిస్తూ పోలీస్‌ఐలాండ్ కూడలిలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సభ్యుడు కర్రి నాగేశ్వరరావు, ప్రజానాట్య మండలి కళాకారుడు షేక్‌వల్లి, రంగా, ఉమ్మడి పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల కళాకారులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఉద్యోగ, కార్మిక సంఘాలు

CHANGE OF NAME
I, KADALI JAYA NARASIMHA, S/o Kadali Veeranna previously called KADALI NARASIMHA RAO(Old Name), Resident of 10-13-7 F-403 Swathi Flora Apartment Konda lamma Punta Old Town Tanuku Andhra Pradesh Pin 534211, Now Changed my name from KADALI NARASIMHA RAO (Old Name) To KADALI JAYA NARASIMHA (New Name).Hence forth I will Be called as KADALI JAYA NARASIMHA (New Name) for all purpose.

WANTED TEACHERS
High School: Telugu, Maths, Phy & Chem with (IIT)
Primary: Maths, LKG, Mother Teacher
Non-teaching: Vice Principal (or) Academic Incharge, PET, Floor Incharges
Gowtham Model School, Tanuku
Cell: 92480 94824, 91827 78479 (Whatsapp)

అస్మిత పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

తణుకు, న్యూస్‌టుడే: అస్మిత జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో దువ్వ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ప్రతిభ కనబరచినట్లు ప్రధానోపాధ్యాయుడు బండి ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ పోటీల్లో కిడ్స్ జావెలిన్‌లో సీహెచ్ నాగ శిరీష, కె.వి.సాహిత్యాలు, హైజంప్‌లో ఎం.మల్లి, ద్వితీయ స్థానంలో నిలిచారు. హైజంప్‌లో ఆర్‌డీహెచ్.ముకేశ్వరి, ట్రైథాలన్‌లో టి.దుర్గా గాయత్రి, కిడ్స్ జావెలిన్‌లో ఎం.నాగజ్యోతి తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను, శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు కటికతల బాబూరావు, స్వరూపారాణి, డి.అనిల్‌కుమార్‌లను అభినందించారు.

ప్రతిభ చాటిన విద్యార్థినులను అభినందిస్తున్న ఆంజనేయులు

కైకరంలో షష్ఠి ఉత్సవాలకు ఏర్పాట్లు

కైకరం (ఉంగుటూరు), న్యూస్‌టుడే: కైకరంలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి(నాగమ్మ తల్లి) షష్ఠి ఉత్సవాలను సమర్థంగా నిర్వహించాలని ఇన్‌ఛార్జి తహసీల్దారు వై.పూర్ణచంద్రప్రసాద్ సూచించారు. స్థానిక ఆలయ ప్రాంగణంలో షష్ఠి ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, వైద్య, విద్యుత్తు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ, ర.భ.శా. అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. శాఖల వారీగా చేపట్టాల్సిన పనులపై చర్చించారు.

డ్రెయిన్ల నిర్మాణం ఎప్పుడో..?

తణుకుగ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు మండలం కొమరవరంలో పారిశుద్ధ్య సమస్య వేధిస్తోంది. గ్రామంలో అధిక భాగం కచ్చా డ్రెయిన్లు ఉన్నాయి. దీనికి తోడు కొందరు గ్రామస్థులు, వ్యాపారులు వ్యర్థాలను వాటిలో వేస్తుండటంతో నిర్వహణ కష్టమవుతోందని పారిశుద్ధ్య కార్మికులు వాపోతున్నారు. స్థానిక బృందావన గార్డెన్స్ ప్రాంతంలో ఇటీవల సిమెంటు రోడ్డు నిర్మించి డ్రెయిన్ల నిర్మాణం చేపట్టలేదు. దీంతో రోజుల తరబడి మురుగు నిల్వ ఉండి దుర్వాసనతో పాటు దోమలు విజృంభించి తరచూ జ్వరాల బారినపడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై స్పందించిన పంచాయతీ కార్యదర్శి ఎస్.కె.ఎం.చిష్టి మాట్లాడుతూ బృందావన గార్డెన్స్ ప్రాంతంలో సిమెంటు డ్రెయిన్ల నిర్మాణానికి రూ.6 లక్షల నిధులు మంజూరయ్యాయని, త్వరలో నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు.

పురపాలక ఉద్యోగిని మృతి

వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటున్న బంధువులు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పురపాలక కార్యాలయంలో సీనియర్ సహాయకురాలు కంచర్ల శ్రావణి(35) శనివారం మృతి చెందారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఆమె మృతి చెందారని బంధువులు ఆరోపించారు. మృతురాలి మేనమామ ఐ.రంగబాబు తెలిపిన వివరాల ప్రకారం.. సాయంత్రం ఆరుగంటలకు శ్రావణికి ఛాతీలో నొప్పిగా ఉందని చెప్పడంతో కుటుంబ సభ్యులు పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. కొంతసేపటికి ఆమె మృతిచెందారు. సరైన వైద్యం అందించకపోవడంతోనే మృతి చెందారంటూ బంధువులు ఆసుపత్రి వద్ద సిబ్బందితో గొడవకు దిగారు. సమాచారం తెలుసుకున్న పట్టణ పోలీసులు ఆసుపత్రి వద్దకు చేరుకుని గొడవ సద్దుమణిగేలా చేశారు. శ్రావణికి భర్త, కుమారుడు ఉన్నారు. అందరితో కలిసిమెలిసి ఉండే శ్రావణి ఇక లేరనే విషయాన్ని స్నేహితులు, బంధువులతో పాటు సహ ఉద్యోగులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆమె మృతదేహం వద్ద కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ ఘటనపై రంగబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తాడేపల్లిగూడెం పట్టణ ఎస్సై నాగరాజు తెలిపారు.

శ్రావణి (పాత చిత్రం)

హెచ్చరిక బోర్డు పక్కనే చెత్త

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక నిట్ కళాశాల నుంచి జాతీయ రహదారికి వెళ్లే దారిలో ఎటువంటి చెత్తవేయరాదని మున్సిపాలిటీవారు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. కానీ దానిపక్కనే రాత్రి సమయాల్లో పెద్దఎత్తున భవన శిథిలాలను ట్రాక్టర్లపై తీసుకొచ్చి పారబోసి గుట్టు చప్పుడు కాకుండా వెళ్లిపోతున్నారు. ప్లాస్టిక్, చెత్తను నిర్లక్ష్యంగా అక్కడే వేస్తున్నారు. వాటిలో కొంతభాగాన్ని కాల్చివేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బోర్డు వద్ద వ్యర్థాలు వేయకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

శ్రీ సత్యసాయిబాబా శతజయంతి శుభాకాంక్షలు
డా॥ ప్రసాద్ గారి దివ్య ఆశీస్సులతో వారి పెద్ద కుమారుడు - కోడలు
వైద్యరంగంలో మరిన్ని సేవలందించేందుకు
FAB
Fertility and Bone Hospital ప్రారంభించారు.
డా॥ వెంకట్ M.S. Ortho
Fellowship in Arthroscopy and Sports Medicine
Fello in Arthroplasty (France)
డా॥ మృదుల
MD Gynaec & OBG MRCOG (UK), IVF
Fellowship in Reproductive Medicine SRMC, Chennai
Arthroscopy, IVF మా హాస్పటల్ ప్రత్యేకతలు
సోమవారం నుండి శనివారం వరకు
దేవి చౌక్ సెంటర్, సిద్ధార్థ చిన్నపిల్లల ఆసుపత్రి ప్రక్కన, రాజమండ్రి
మన తాడేపల్లిగూడెంలో ప్రతి ఆదివారం, బుధవారం
ఉదయం నుండి రాత్రి వరకు
ప్రసాద్ హాస్పిటల్స్ లో డాక్టర్లు అందుబాటులో ఉందురు.
ఇట్లు: డా॥ శోభారాణి, ప్రసాద్ హాస్పిటల్స్, ఫోన్: 08818 - 221379

దోమల దండయాత్ర

మొక్కుబడిగా ఫాగింగ్

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణంలో దోమల నివారణకు ఏటా రూ.కోట్లు వెచ్చిస్తున్నా క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలు రావడంలేదు. ఫాగింగ్ పేరిట ఖర్చు చేసే నిధులన్నీ పొగలో కలిసిపోతున్నాయి. ఒక్కో పరికరానికి కార్మికుడు, సహాయకుడు, ఇందనం అందించేందుకు మరొకరు ఉండాలి. కానీ ఒక్కరే ఫాగింగ్, ఇందనం నింపడం, సంతకాలు తీసుకోవడం వరకు అన్ని పనులు చేయాల్సి వస్తోంది. మూడు నెలలకు ఒక సారి మాత్రమే ఫాగింగ్ చేస్తున్నారని తాళ్ళముదునూరుపాడు, యాగర్లపల్లి, కడకట్ల, హౌసింగ్‌బోర్డు కాలనీవాసులు వాపోతున్నారు.

మూలకు చేరిన పరికరాలు..

తాడేపల్లిగూడెం పురపాలక సంఘ పరిధిలోని 35 వార్డుల్లో సుమారు 1.30 లక్షల మంది జనాభా ఉన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఖాళీ స్థలాల్లో నీరు నిలిచింది. దీంతో దోమలు దండయాత్ర చేస్తున్నాయి. సిబ్బంది గుర్తొచ్చినప్పుడు తూతూమంత్రంగా ఫాగింగ్ చేస్తున్నారు. గతంలో ఉన్న హ్యాండ్ ఫాగింగ్, స్ప్రేయింగ్ యంత్రాలు మూలకు చేరాయి. వాటిస్థానంలో ఆరు ఫాగింగ్ యంత్రాలు కొనుగోలు చేయడానికి ప్రతిపాదనలు పంపారు. అందుబాటులో ఉన్న ఒక్క మెగా ఫాగింగ్ యంత్రాన్ని పూర్తి స్థాయిలో వినియోగించక పోవడం గమనార్హం. అధికారులు శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో చిత్రాలు తీసి సరిపెట్టుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నివారణకు చర్యలు.. పట్టణంలో దోమల నివారణకు చర్యలు చేపట్టాం. ప్రస్తుతం జువ్వలపాలెంలో ప్రారంభించాం. ముందుగా శివారు కాలనీలు, సమస్య ఉన్న ప్రాంతాల్లో ఫాగింగ్ నిర్వహిస్తాం. - ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్

శ్రద్ధాంజలి

మా అందరి హృదయాలలో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న మీరు మా నుండి భౌతికంగా దూరమైనా మీ జ్ఞాపకాలు మా హృదయాలలో ఎప్పటికీ చిరస్మరణీయం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..
కీ॥శే॥ చుండూరి వెంకట సుబ్బారావు గారు
జననం: 16-12-1958, మరణం: 14-11-2025
కోరుమిల్లి, పెంటపాడు మండలం
భార్య: శ్రీమతి శ్రీదేవి
తల్లి: వుండవల్లి బుల్లెమ్మ
కుమారుడు: చుండూరి సుధీర్ కోడలు: యామిని
కుమార్తె: యడ్లపల్లి ప్రణీత అల్లుడు: ప్రదీప్‌కుమార్
మనుమడు: చుండూరి జితిన్
మనుమరాండ్రు: యడ్లపల్లి వర్షిక, వర్ణిక
అక్కాచెల్లెళ్ళు: గారపాటి పుష్పావతి - జగన్‌మోహన్‌రావు (లేటు)
పువ్వాడ విజయలక్ష్మి - నాగేశ్వరరావు
పసుమర్తి అరుణకుమారి - అంకినీడు
యడ్లపల్లి సువర్ణలక్ష్మీరాణి - సువర్ణరామం
తమ్ముడు: వుండవల్లి మురళీధరరావు - వెంకటలక్ష్మి
బావమరిది: దండమూడి రాజయోగనందమూర్తి - శ్రీలక్ష్మి
తోడల్లుళ్ళు: గారపాటి రామకృష్ణారావు - చంద్రావతి (లేటు)
అల్లూరి సత్యనారాయణ - వెంకటలక్ష్మి
వియ్యంకుడు: చిట్టూరి మురళీకృష్ణ - పద్మ
పెద్దకార్యం: ది. 24-11-2025 సోమవారం కోరుమిల్లి గ్రామంలో మా స్వగృహమునందు జరుగును. కావున తెలియపర్చడమైనది.

పాలనంతా కపట జగన్నాటకం

గత ప్రభుత్వంలో ఇష్టారీతిన వ్యవహారం

అక్రమాలపై కడిగేసిన శాసన సభా పక్షం

పులివెందులలో పర్యాటక శాఖ కొనుగోలు చేసిన ప్రైవేట్ భవనం

ఈనాడు, కడప: వైకాపా హయాంలో ప్రభుత్వ శాఖలను కొందరు వ్యక్తులు తమ స్వప్రయోజనాలకు వినియోగించుకున్నారు. ఈ అక్రమ వ్యవహారాలు మరిన్ని వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా జిల్లా పర్యటనకు వచ్చిన ఆయుదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ నేతృత్వంలోని శాసన సభా పబ్లిక్ అండర్‌టేకింగ్ కమిటీ మరిన్ని గుర్తించింది. పలు శాఖల లోపాలను ఎత్తిచూపింది.

పర్యాటకులే లేరు.. కొనేశారు

గత ప్రభుత్వంలో పులివెందులలో విజయ హోమ్స్‌కు చెందిన క్లబ్ హౌస్‌ని పర్యాటక శాఖ రూ. 12.87 కోట్లతో కొనుగోలు చేసింది. పర్యాటక ప్రాంతమే కాని.. సందర్శకులు రాని చోట స్టార్ హోటల్‌కు కొనుగోలు చేయడంపై అండర్‌టేకింగ్ కమిటీ పర్యాటక శాఖ అధికారుల్ని ప్రశ్నించగా సమాచారం లేదంటూ దాటవేశారు. పార్నపల్లె వద్ద పర్యాటక శాఖ నోడల్ ఏజెన్సీగా పాడా కింద నిర్మించిన భవనం గురించీ అధికారులకు సమాచారం లేకపోయింది.

ఆ ప్రశ్నలకు లేదు బదులు:

యోగి వేమన విశ్వవిద్యాలయంలో రాజకీయ నేతల విగ్రహాల ఏర్పాటుకు అనుమతులున్నాయా అనే కమిటీ ప్రశ్నకు వీసీ సమాధానం చెప్పలేకపోయారు. విద్యార్థులకు కేటాయించిన సీట్లలో 42 శాతమే భర్తీ అయ్యాయని.. విద్యార్థులు- అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది నిష్పత్తిలో భారీ వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఇష్టారాజ్యంగా అవసరానికి మించి పోస్టులు భర్తీ చేయడం పైనా నిలదీశారు. భర్తీలోనూ రిజర్వేషన్లు పాటించకపోవడం, వైకాపా సానుభూతిపరులతో నింపేయడంపై కమిటీ మండి పడింది.

- ఆర్కిటెక్చర్ వర్సిటీలో 60 మందికి గాను ఇద్దరు విద్యార్థులే ప్రవేశం పొందారు. వైవీయూ కింద ఉన్న ప్రొద్దుటూరు ఇంజినీరింగ్ కళాశాలలో 42 శాతం మందే చేరారు. మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఈ దుస్థితి తలెత్తినట్లు ప్రశ్నించగా వర్సిటీ అధికారులు సమాధానం ఇవ్వలేకపోయారు.

నిధుల వినియోగం పైనా అభ్యంతరాలు

పులివెందులలో ఏపీ కార్ల్‌కు చెందిన రూ. 12.65 కోట్ల నిధుల్ని పదేళ్ల కింద ఏపీఐఐసీ ఖాతాకు బదిలీ చేశారు. ఈ విభాగం తరపున నిర్మాణాలు, మౌలిక వసతుల కోసం నిధులు వెచ్చించకపోగా గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. ఈ విషయంపై ప్రశ్నించగా సమాధానం రాలేదు. పాడా, కుడా, టూరిజం, యోగి వేమన, ఆర్కిటెక్చర్ వర్సిటీల ఆడిటింగ్ సక్రమంగా చేయకపోవడం, ప్రజాధనానికి జవాబుదారీగా లేకపోవడంపై కమిటీ ఆక్షేపించింది.

స్వామి దర్శనం ప్రత్యేకం

మార్గశిర మాసాన్ని పురస్కరించుకుని బద్వేలు పురపాలక పరిధిలోని వల్లెలవారిపల్లెలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో భక్తులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. తొలుత స్వామి వారిని పూలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం అన్నదానం చేశారు.

- న్యూస్‌టుడే, బద్వేలు గ్రామీణ

బతుకులకు తుపాను గండం

అరవిందనగర్ (కడప), బద్వేలు- న్యూస్‌టుడే: వాయుగుండం ప్రభావంతో జిల్లావ్యాప్తంగా శనివారం వర్షం కురిసింది. కడప నగరంలోని కోఆపరేటివ్ కాలనీలో భారీ వృక్షం నేలకొరిగింది. రెండు విద్యుత్తు స్తంభాలు నేలమట్టమై సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అధికారులు వృక్షాన్ని తొలగించి సరఫరా పునరుద్ధరించారు. బద్వేలు పురపాలకలోని బయనపల్లె చెరువులో అనుమతులు లేకుండా వెలసిన ఇళ్లను వర్షపు నీరు చుట్టిముట్టింది. దీంతో అందులో నివాసం ఉంటున్న వారు సామగ్రి సర్దుకుని బతుకుజీవుడా అంటూ బయటికి పరుగులు తీశారు. పెండ్లిమర్రిలో అత్యధికంగా 37.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. వేముల 35, కడపలో 27.6, అట్లూరులో 24.2, సీకే.దిన్నెలో 23.4, జమ్మలమడుగులో 20.4 మి.మీ చొప్పున వర్షం కురిసింది.

శబరిమల వెళ్తారా! ఇదిగో ఆర్టీసీ బస్సు

గోపాల్‌రెడ్డి, ఆర్ఎం, ఆర్టీసీ

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: అయ్యప్ప స్వాముల సౌకర్యార్థం కడప జిల్లాలోని ఆరు డిపోల నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆ సంస్థ ఆర్ఎం గోపాల్‌రెడ్డి తెలిపారు. 'న్యూస్‌టుడే'తో కడపలోని తన కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. అయిదు, ఆరు, ఏడు రోజుల ప్యాకేజీలుగా విభజించి అద్దె ప్రాతిపదికన బస్సులు ఇవ్వనున్నట్లు చెప్పారు. కిలో మీటరు ప్రాతిపదికన అద్దె వసూలు చేయనున్నట్లు తెలిపారు. మార్గమధ్యంలోని ఆలయాలు, పుణ్యక్షేత్రాలనూ దర్శించుకోవచ్చని సూచించారు. బుక్ చేసిన ఏజెంట్లు, ఇతరులకు కమీషన్ ఉంటుందని, కన్యస్వాములు, వంట మనుషులు ఏడుగురు అదనంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు వివరించారు.

సర్వీసు	అద్దె(కి.మీ.. రూ.లలో)
అమరావతి ఏసీ	120
ఇంద్ర ఏసీ	79
స్టార్ లైనర్	66
సూపర్ లగ్జరీ	57
ఎక్స్‌ప్రెస్	62
సప్తగిరి ఎక్స్‌ప్రెస్	62
అల్ట్రా పల్లె వెలుగు	62
అల్ట్రా డీలక్స్	61
పల్లె వెలుగు	52

ధైర్యం.. నూరిపోద్దాం

- తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్, ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. ఉపాధ్యాయులు సిలబస్ పూర్తిచేసే పనిలో ఉన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. విద్యార్థి జీవితంలో మొదటిసారి ఎదుర్కొనే పబ్లిక్ పరీక్షలు కావడంతో కొందరు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో వారికి ధైర్యం చెప్పి మంచి ఫలితాలు సాధించేలా చేయడంలో గురువులతో పాటు తల్లిదండ్రులూ పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది.

ప్రోత్సాహం అవసరం

పిల్లల బలాలు, బలహీనతలను తల్లిదండ్రులు గుర్తించాలి. ఇళ్ల వద్ద వారికి చదువుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించాలి. చదివితే పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తారన్న ధైర్యాన్ని నూరి పోయాలి. ప్రోత్సహించేలా మంచి మాటలు చెప్పాలి.

పదో తరగతి ఉత్తీర్ణత...		
సంవత్సరం	విద్యార్థులు	ఉత్తీర్ణులు
2018	35,660	34,008
2019	36,536	33,943
2022	38,035	27,018
2023	27,097	21,524
2024	27,729	25,538
2025	27,802	22,361

చరవాణులు వీడనిద్దాం

కొందరు విద్యార్థులు చరవాణులకు అలవాటు పడి సమయం వృథా చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో ఎక్కువ సేపు గడపకుండా పర్యవేక్షణ అవసరం. ఇంకొందరు ఖాళీ సమయం దొరికితే చాలు టీవీలకు అతుక్కుపోయి కాలం గడుపుతుంటారు. దీనివల్ల ఏకాగ్రత లోపించే ప్రమాదముంది. తల్లిదండ్రులు కూడా విద్యార్థులు చదువుకునే సమయంలో టీవీలకు దూరంగా ఉండటం మంచిది.

ఆరోగ్యం ప్రధానం

పరీక్ష వేళ విద్యార్థులకు తల్లిదండ్రులు అందించే ఆహారంపై ప్రత్యేక దృష్టిసారించాలి. సమయానికి భోజనం, నీరు తీసుకునేలా చూడాలి. నిద్ర మేలుకునేందుకు టీ, కాఫీలు తీసుకుని ఆహారం మానేయటం మంచిది కాదనే విషయాన్ని అంతా గుర్తించాలి. తగినంత సమయం తప్పకుండా నిద్రకు కేటాయించాలి.

వరికి సిరి

ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం వరి రైతుకు తీపి కబురు అందించింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటను సాధారణం, ఏ గ్రేడ్‌లుగా విభజించి ధరను కేటాయించింది. మద్దతు ధరకు విక్రయించుకునేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది.

24,718 హెక్టార్లలో సాగు

జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో 24,718 హెక్టార్లలో వరి సాగైంది. పంట కొన్ని చోట్ల బాగా వచ్చింది. కొన్ని చోట్ల వర్షానికి దెబ్బతింది. ప్రస్తుతం పంటంతా దాదాపు కోతకు వచ్చింది.

మద్దతు ధర రెండు రకాలు:

ధాన్యాన్ని రెండు రకాలుగా విభజించి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. గ్రేడ్- ఎ రకం క్వింటాకు రూ. 2,389, సాధారణ రకం రూ. 2,369కి కొనుగోలు చేయాలని సూచించింది. ఈ- పంట కింద నమోదు చేయించుకున్న రైతులు మాత్రమే అర్హులుగా నిబంధనల్లో పేర్కొంది.

ఇక్కడ కేంద్రాలు

కొండాపురం, ఖాజీపేట, బి.కోడూరు, బి.మఠం, పోరుమామిళ్ల, చక్రాయపేట, ప్రొద్దుటూరు, చాపాడు, రాజుపాళెం, చెన్నూరు, మైదుకూరు, సీకేదిన్నె, సిద్దవటం, దువ్వూరు, కాశినాయన, జమ్మలమడుగు, వల్లూరు, కడప, వేంపల్లె, కమలాపురం, ఒంటిమిట్ట, పెండ్లిమర్రి, ఎర్రగుంట్ల, బద్వేలు, కలసపాడు మండలాల్లో కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు ప్రారంభించినట్లు జేసీ అదితిసింగ్ తెలిపారు.

ఇవీ నిబంధనలు

- ఈ- పంటతో పాటు ఈ -కేవైసీ చేయించుకుని ఉండాలి.
- ప్రభుత్వం సూచించిన నిబంధనలు పాటించాలి.
- రవాణా ఖర్చును రైతే భరించాలి. ఆ తర్వాత రైతు ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుంది.
- హమాలీ, గోనె సంచులను పౌర సరఫరాల సంస్థ సరఫరా చేస్తుంది. రైతులే సమకూర్చుకుంటే ప్రభుత్వం ఆ ఖర్చును అదనంగా చెల్లిస్తుంది.
- మట్టి, రాళ్లు, ఇసుక వంటివి 1 శాతానికి మించకూడదు.
- గడ్డి, చెత్త వంటివీ ఒక శాతానికి మించరాదు. రంగు మారిన, మొలకెత్తిన, పురుగు తిన్న గింజలు 5 శాతానికి మించి ఉండకూడదు. పక్వానికి రానివి, ముడుచుకు పోయిన గింజలు 3 శాతం, తాలు రకం 6 శాతం, తేమ లేక నెమ్ము 17 శాతానికి మించకూడదు.

కమ్మిన మేఘం.. కొండ మాయం

జిల్లాలో రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వాన కురుస్తోంది. వాతావరణంలో అనూహ్య మార్పులొచ్చాయి. నింగి నుంచి మేఘాలు దిగొచ్చి గిరులు కనిపించకుండా కప్పేసి శ్వేత వర్ణంలో మురిపిస్తున్నాయి. ఇక్కడ కనిపిస్తున్న దృశ్యం పెన్నా నది పరివాహక ప్రాంతాలైన లింగంపల్లె, చలమారెడ్డిపల్లెలో శనివారం ఉదయం కనిపించాయి.

- న్యూస్‌టుడే, అరవిందనగర్(కడప)

ఇంతి.. కానుంది ఆర్థిక శక్తి

ఏకరూప వస్త్రధారణలో కనిపిస్తున్న ఈ మహిళలంతా గ్రామీణులు. త్వరలో స్వయం ఉపాధి వైపు అడుగులు వేయనున్నారు. కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో 31 రోజులపాటు టైలరింగ్‌లో తర్ఫీదు పొందారు. ముగింపు రోజైన శనివారం ధ్రువపత్రాలు అందుకున్నారు. వీరికి బ్యాంకుల ద్వారా రుణం ఇచ్చేలా ప్రయత్నం చేస్తామని.. ఇతరులకూ ఉపాధి కల్పించాలని శిక్షణ పొందిన మహిళలకు ఆ సంస్థ డైరెక్టర్ ఆరీఫ్ సూచించారు. ఏపీజీబీ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్, శిక్షణ కేంద్రం సమన్వయకర్తలు కార్యక్రమానికి హాజరయ్యారు.

- న్యూస్‌టుడే, కడప ఏడురోడ్లు

కేంద్ర కారాగారం.. భద్రత ప్రశ్నార్థకం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: రాయలసీమలోని జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల రిమాండ్, శిక్ష ఖైదీలను కడప కేంద్ర కారాగారానికే వస్తుంటారు. ఐఎస్ఐ తీవ్రవాదులు, పీడీ యాక్ట్ నిందితులు, కరుడుగట్టిన రౌడీషీటర్లు కూడా ఇక్కడే ఉన్నారు.. శిక్ష అనుభవిస్తున్నారు. ఇలాంటి చోట భద్రత ఎంతో ముఖ్యం. క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తే ఈ విషయమై అనుమానాలు రేకెత్తుతున్నాయి. సిబ్బంది కొరత వేధిస్తోంది. ఉన్న వారితోనే అధికారులు నెట్టుకొస్తున్నారు.

- కేంద్ర కారాగారంలో ఖైదీల సామర్థ్యం వెయ్యి. ప్రస్తుతం 470 మంది శిక్ష పడిన వారు, 153 మంది రిమాండ్ ఖైదీలు ఇక్కడ ఉన్నారు.
- అనునిత్యం ఖైదీల మధ్య ఉండి విధులు నిర్వహించేది వార్డర్లు, హెడ్ వార్డర్లు. నిబంధనల ప్రకారం ఇక్కడ 172 మంది ఉండాల్సి ఉండగా. . 108 మందే ఉన్నారు. వీరిలో 15 మంది పెట్రోల్ బంకు, కేఫే, పాడిపరిశ్రమ, గ్యాస్ తదితర విభాగాల్లో పని చేస్తున్నారు. మరో 93లో సగం మంది రాత్రి, మిగిలిన సగం మంది పగటి వేళల్లో విధులు నిర్వహించాల్సిన దుస్థితి.
- ఏదేని ఘటన చోటుచేసుకుంటే 623 మంది ఖైదీలకు 93 మంది సిబ్బంది పరిరక్షించగలరా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్న సిబ్బందిపై అదనపు భారం పడడంతో పలువురు మానసికంగా కుంగిపోతున్నారు.
- కేంద్ర కారాగారం వద్ద అయిదుగురు ఏఆర్ సిబ్బంది అనునిత్యం ఉండాలి. ఖైదీల్లో ఎవరైనా అనారోగ్యానికి గురైనా.. ఇతర సమస్యల బారిన పడినా ఆసుపత్రికి తీసుకెళ్లాలంటే ఏఆర్ సిబ్బంది బందోబస్తు అవసరం. ఇక్కడ అటువంటి వారు లేకపోవడంతో జైలు సిబ్బందే పంపాల్సి వస్తోంది.
- ఈ విషయాలపై కడప జైలు అధికారి రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ఉన్న సిబ్బందితో క్షేత్రస్థాయిలో విధులు చేయించుకుంటున్నట్లు చెప్పారు. సిబ్బంది కొరత విషయమై ఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలిపారు.



భళా గండికోట అనేలా చేద్దాం

ప్రణాళికల వివరాలు పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీధర్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రపంచం గండికోట వైపు తొంగి చూసేలా అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామని.. ఆ దిశగా పనులు చేపట్టినట్లు కడప కలెక్టర్ శ్రీధర్ తెలిపారు. గండికోట పర్యాటక అభివృద్ధిపై సంబంధిత అధికారులతో కడప కలెక్టరేట్‌లో ఆయన శనివారం సమీక్షించారు. సాస్కి పథకంలో భాగంగా ఇప్పటికే అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. జనవరిలో నిర్వహించే ఉత్సవాలకు ముందుగానే వీటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గండికోట వ్యూ పాయింట్‌తో పాటు చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించేలా శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని, బోటింగ్, లైటింగ్, ఎకో ఫ్రెండ్లీ టెంట్ సిటీ వంటి వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. హెలి రైడ్స్ కూడా ఉంటుందని వివరించారు. సమీక్షలో రెవెన్యూ, పర్యాటక, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

(c) eenadu

రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు పయనం

కడప రైల్వేస్టేషన్ వద్ద వెళ్లేందుకు సిద్ధంగా విద్యార్థులు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఒంగోలులో ఈ నెల 23, 24 తేదీల్లో జరుగనున్న రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో సత్తా చాటేందుకు జిల్లా నుంచి ఎంపికైన బాలబాలికలు బయలుదేరారు. వ్యాయామ ఉపాధ్యాయులు మహబూబ్‌బాషా, ప్రశాంతి రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైన బాలబాలికలను కడప రైల్వేస్టేషన్‌కు శనివారం సాయంత్రం తీసుకొచ్చి వారిని తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కించారు. కడప నగరంలోని వైఎస్సార్ ఇండోర్ స్టేడియంలో అండర్-14, 17 వయసు విభాగాలకు సంబంధించి జిల్లా స్థాయి యోగా ఎంపికలు చేపట్టిన విషయం విదితమే. ఇందులో ప్రతిభ చాటిన బాలబాలికలు యోగా రాష్ట్ర స్థాయి పోటీలకు పయనమయ్యారు. వారి వెంట ఇదుపులపాయ యోగా హెచ్‌వోడీ లక్ష్మీభారతి, ప్రొద్దుటూరు ఖాదరాబాద్ జడ్పీహెచ్‌ఎస్ వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్ బాబు ఉన్నారు.

రాష్ట్ర రగ్బీ పోటీలకు పరిశీలకునిగా గణేష్‌బాబు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: కర్నూలులో ఆదర్శ పాఠశాలలో ఈ నెల 23, 24 తేదీల్లో జరుగనున్న ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్-19 రగ్బీ పోటీలకు అబ్జర్వర్‌గా కడప నగరానికి చెందిన పోలంకి గణేష్‌బాబు నియమితులయ్యారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఉత్తర్వులు జారీ చేశారు. చెన్నూరు మండలం రామనపల్లె జడ్పీహెచ్ఎస్‌లో వ్యాయామ ఉపాధ్యాయునిగా పని చేస్తున్న ఆయన రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో ఏపీ జట్టును ఎంపిక చేయనున్నారు. ఎంపికైన ఏపీ జట్టు డిసెంబరు 24 నుంచి 29వ తేదీ వరకు దిల్లీలో జరిగే జాతీయ స్థాయి అండర్-19 పోటీల్లో పాల్గొన్నాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

నేడు సత్యసాయి జయంతి వేడుకలు

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఈ నెల 23న ఆదివారం సత్యసాయిబాబా శత జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ నిశాంత్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలతో మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో నిర్వహించే వేడుకల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధుల నేతృత్వంలో ఎక్కడికక్కడ సమన్వయంతో ఈ వేడుకలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లా, మండల స్థాయి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశామన్నారు.

25 నుంచి జోనల్ క్రికెట్ పోటీలు ప్రారంభం

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఏసీఏ అండర్-14 ఇంటర్ జోనల్ మల్టీ డే క్రికెట్ మ్యాచ్‌లు ఈ నెల 25 నుంచి డిసెంబర్ 8వ తేదీ వరకు వైఎస్‌రాజారెడ్డి-ఏసీఏ స్టేడియం, కేఎస్ఆర్ఎం, కేఓఆర్ఎం క్రికెట్ మైదానాల్లో నిర్వహించనున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రెడ్డిప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో సౌత్‌జోన్, నార్త్‌జోన్, సెంట్రల్‌జోన్ విజేతల జట్లతో పాటు, రెస్ట్ ఆఫ్ సౌత్‌జోన్, రెస్ట్ ఆఫ్ నార్త్‌జోన్, రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్ జట్లు పోటీపడతాయన్నారు. మొత్తం ఆయిదు రౌండ్లలో క్రికెట్ పోటీలు జరుగుతాయని చెప్పారు.

డిగ్రీ ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల (అర్బన్) డిగ్రీ మొదటి సంవత్సరం తక్షణ ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ రవీంద్రనాథ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బీఏ (స్పెషల్ తెలుగు, హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, స్పెషల్ ఉర్దూ), బీకాం జనరల్, బీబీఏ, కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీ (బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఆనలిటికల్ కెమిస్ట్రీ, మ్యాథ్స్, జువాలజీ, బయోటెక్నాలజీ, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సుల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. ఈ నెల 24వ తేదీలోగా ఆసక్తి గల విద్యార్థులు కళాశాలలో నేరుగా సంప్రదించి అడ్మిషన్లు పొందాలని కోరారు.

ముక్తియార్‌కు అభినందనల వెల్లువ

రాష్ట్ర షేక్ సంక్షేమ, అభివృద్ధి సొసైటీ ఛైర్మన్‌గా నియమితులైన ముక్తియార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: రాష్ట్ర షేక్ సంక్షేమ, అభివృద్ధి సొసైటీ ఛైర్మన్‌గా నియమితులైన తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్‌కు పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. ముక్తియార్ 1987లో తెదేపా నుంచి పురపాలక కౌన్సిలర్‌గా గెలుపొందారు. మూడు సార్లు తెదేపా నుంచి కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గ పార్టీ పరిశీలకుడిగా పనిచేశారు. ప్రస్తుతం తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ పదవి రావడంపై సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారాలోకేష్, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నిధులు పుష్కలం అభివృద్ధికి అవకాశం

ఏఎంసీల్లో రూ.207 కోట్లతో 35 నియోజకవర్గాల్లో రైతుబజార్లు

ఎనిమిది జిల్లాల పరిధిలో..

పీలేరు, న్యూస్‌టుడే: రైతులు పండించిన పంటలను గిట్టుబాటు ధరలకు విక్రయించుకునేందుకు ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో (ఏఎంసీలు) నిధులు పుష్కలంగా ఉండడంతో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. రాయలసీమలోని ఎనిమిది జిల్లాలకు కడపలో ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేశారు. ఈ జిల్లాల్లోని యార్డుల్లో రుసుముల వసూళ్లు, అభివృద్ధి పనులను మార్కెట్ కమిటీల సంయుక్త సంచాలకులు రామాంజనేయులు (జేడీ), డిప్యూటీ మార్కెట్ కమిటీ డైరెక్టరు లావణ్య పర్యవేక్షిస్తున్నారు.

పీలేరులో రైతుబజారు ఏర్పాటుకు ఎంపిక చేసిన స్థలం వద్ద చైర్మన్ రామ్మూర్తితో మాట్లాడుతున్న లావణ్య

జిల్లాలు	నియోజకవర్గాలు	నిధుల నిల్వ :	కడప : రూ.
8	55	రూ.207.57 కోట్లు	17.09 కోట్లు

అన్నమయ్య : రూ.13.81

ఎనిమిది జిల్లాల పరిధిలో ఉన్న ఏఎంసీల్లో వసూలయ్యే రుసుముల రోజూ బ్యాంకులో జమ చేస్తారు. వీటిని ప్రభుత్వ ఆర్థిక అవసరాలు, నియంత్రణ, నియమించిన వీరు నేరుగా కమిటీ నిధులు డ్రా చేసి పనులు చేసే అధికారం లేదు.

పాలకమండలి సమావేశం నిర్వహించి అందులో సభ్యులు తీర్మానించిన పనులు చేపట్టేందుకు ప్రతిపాదించిన పనులను జిల్లా మార్కెట్ కమిటీల సహాయ సంచాలకుల ద్వారా కడప ప్రాంతీయ కార్యాలయానికి పంపుతారు. అక్కడి నుంచి రాష్ట్ర మార్కెటింగ్ కమిటీలకు ఏపీఎస్ అధికారి ప్రద్యుమ్న ప్రతిపాదనలు పరిశీలించి నిధులు మంజూరు చేసిన తర్వాత కమిటీల పరిధిలో పనులు చేపడతారు.

ప్రస్తుతం అత్యవసరంగా ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక రైతుబజారు ఏర్పాటుకు నిర్ణయించింది. ఈ మేరకు కడప రీజియన్ పరిధిలోని ఎనిమిది జిల్లాల్లో 55 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా 35 కమిటీల్లో రైతుబజార్ల ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు.

ప్రస్తుత కమిటీల్లో ఉన్న స్థలాలను పరిశీలించే పనుల్లో అధికారులు ఉన్నారు. ఎనిమిది జిల్లాల్లో 2025-26 ఏడాదికి రూ.145.35 కోట్ల రుసుములు వసూలు చేయాలన్న లక్ష్యానికి గాను ఇప్పటి వరకు రూ.68.96 కోట్లు వసూలు చేసి 47.45 శాతం లక్ష్యాలను సాధించారు. వచ్చే ఏడాది మార్చి చివరకు లక్ష్యాలను సాధించాలని కమిటీల సిబ్బంది కసరత్తు చేస్తున్నారు.

జిల్లాలో నాయకత్వ ఎంపికకు కమిటీ రాక

మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ పటిష్టమైన నాయకత్వాన్ని కోరుకుంటోందని అందుకు ఒక కమిటీ జిల్లాకు రానుందని డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలంగా తయారు చేసేందుకు ఒక కమిటీని అధిష్ఠానం ఏర్పాటు చేసిందన్నారు. ఏఐసీసీ, పీసీసీ, జిల్లా నుంచి ఒకరు చొప్పున ఆయుధుల సభ్యులతో కూడిన 'సంఘటన్ సృజన్ అభియాన్' బృంద కమిటీ జిల్లాలో ఈ నెల 24 నుంచి పర్యటిస్తుందని చెప్పారు. ఆసక్తి ఉన్నవారు సదరు కమిటీకి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కేంద్రడ ప్రభుత్వం వారికి ఇష్టం వచ్చినట్లు పరిపాలన సాగిస్తోందని ఆరోపించారు. పార్టీ నాయకులు సిరాజుద్దీన్, సుశీల్‌కుమార్, గౌస్ పీర్, బాబు, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

విశ్వబ్రాహ్మణ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు విశ్వబ్రాహ్మణ వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' విశ్వబ్రాహ్మణ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, నవంబర్ 23న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

లీగల్ ఎయిడ్ విధులపై సమీక్ష

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ యామిని, చిత్రంలో న్యాయవాదులు

కడప, చిన్నచౌకు, న్యూస్‌టుడే: లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు తదితర అంశాలపై శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని న్యాయవాదులతో సమీక్షించారు. ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. న్యాయవాదులతో పలు లీగల్ ఎయిడ్ అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్.హరిబాబు, ఉప కౌన్సిల్స్ ఎం.శాంత, వినయ్‌కుమార్, చంద్రకాంతమ్మ, మనోహర్, సౌజన్య, నీలకంఠేశ్వరరెడ్డి, షేక్ అక్బర్ అలీ, రవితేజ, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

యాటగిరి రాంప్రసాద్‌కు తెదేపా నేతల సత్కారం

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: రాష్ట్రంలో పలువురికి రాష్ట్ర ఛైర్మన్లుగా నియమిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కడప నగరానికి చెందిన యాటగిరి రాంప్రసాద్‌కు ఫిషరీస్ కో ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ ఛైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి పని చేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. తన నియామకానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. తెదేపా నాయకులు ఆయన్ను సత్కరించారు.

యాటగిరి రాంప్రసాద్‌ను సన్మానిస్తున్న తెదేపా నేతలు

EENADU eClassifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

2022 September Model 12 Nos Bolero Neos, 01 No. Scorpi, 02 Nos Tata Electric Cars for Sale M: 92931 07575, 7386109141.

Sundaram Finance Ltd. ESCORTS KUBOTA POWERTRAC 439 Plus Model 2025, AP-39-WD-9220 ఎక్కడ ఎలా ఉన్నా కండీషన్లో ట్రాక్టర్ అమ్మకం కలదు. Cell : 8500667209.

BUSINESS SERVICES

BUSINESS OFFER

IndiaStudent.Com AI-EdTech Pvt Ltd. Franchise Offer: @5L/ Dist & Investors/ Partners Welcome, Grow with Us: 9908981464

పెట్టుబడికి పూర్తి భద్రతతో ప్రతిరోజు అధిక ఆదాయం పొందే అవకాశం. గోల్డ్ ట్రేడింగ్, FMCG, ఫార్మా, టూరిజం Etc. 7659977788, 9966457579.

TENDER

KSRM కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (A) కడప నందు గల 215 ఎయిర్ కండీషనర్ యూనిట్‌లకు ఒక (1) సంవత్సరం పాటు సర్వీస్ చేయుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు కళాశాలకు విచ్చేసి కొటేషన్ అప్లికేషన్ నింపి ఇవ్వగలరని ఆశిస్తున్నాము. చివరి తేదీ: 01-12-2025. 9666670005

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

కడపలో రెసిడెన్సియల్, కమర్షియల్ నిర్మాణాలకు ఆసక్తి ఉన్నవారు నిర్మాణ రంగంలో 30 సం॥ అనుభవం Er. M.శ్రీనివాసులు AMIE, BSc, LCE Sr. సివిల్ ఇంజినీర్. 8297757827.

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ యూరాలజీ & ఐవీఎఫ్ సెంటర్ 548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2220244, 7659077770 కిడ్నీలో రాళ్ళు? ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్లు, కోత లేకుండా చికిత్స. కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు. యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపీ, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్. Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్ స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల. శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి. గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్. డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు 0877-2222606 7337556382

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st లైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్

CARDIOLOGY

డా॥సి.వెంకటరమణ, M.D., D.M., (కార్డియాలజి) ప్రముఖ గుండె వైద్యనిపుణులు, సంపూర్ణ గుండె చికిత్స ఇ.సి.జి. 2D& కలర్ డాప్లర్, పీడియాట్రిక్, చిన్నపిల్లల గుండె స్కానింగ్, పేస్‌మేకర్, ఇంప్లాంటేషన్, 24 గం.లు ఇంటెన్సివ్‌కేర్ సదుపాయం. ప్రముఖ స్త్రీ వైద్యనిపుణులు డా॥ ఆర్.నిరుపమ MBBS, D.G.O. (24గం.లు ఎమర్జెన్సీ, ICU, Cathalab CTOT Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు.) Dr. ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ, EHS, WJHS, All Types of Insurance Available. APSPDCL, ప్రభుత్వ ఉద్యోగులకు రీ ఎంబర్స్‌మెంట్స్ సౌకర్యం కలదు. వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్, రెడ్డి& రెడ్డికాలనీ, తిరుపతి. ✆ 0877-2258183, 94901 09100.

RHEUMATOLOGY

డా॥ దామోదరం, MD, DM (NIMS), సీనియర్ రుమటాలజిస్ట్, కీలవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజీ హాస్పిటల్, Opp: Raj Tyres, రామానుజ సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. సంప్ర॥ ✆ 77023 22499.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్ ★ పక్షవాతం, మూర్ఛ వ్యాధి ★ తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి ★ నరములు, కండరముల జబ్బులు ★ మెదడు & వెన్నెముక ఇన్ఫెక్షన్ ★ తల, కాళ్ళు చేతులు వణుకుట ★ మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు. డా॥ యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు. 10-3-206/a2, వెంకటరమణ హార్ట్ మెటర్నిటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి 0877-2250600 9246770603

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro. పక్షవాతం Stokes, I.C.U (24 hrs), పిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

కొనబడును, అమ్మబడును: వ్యవసాయ భూములు, ఇళ్ళ స్థలాలు. వెంచర్లు, పాత వెంచర్లు, ఓపెన్ ప్లాట్స్ & ఫార్మ్‌ల్యాండ్స్. కొనుగోలు మరియు అమ్మకానికి. ✆ 93926 02024.

LAND FOR SALE

Land For Sale: 20.4 ఎకరాల పొలం అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి 10Km, చెన్నై రోడ్. 9444174822, 9840037133, 7904825478

PLOT FOR SALE

కడప కలెక్టర్ ఆఫీసు ఎదురుగా గల ARP కాలనీలో 33x66 కొలతలు గల 5 సెంట్లు ఉత్తర ముఖం స్థలం అమ్మబడును. సం॥ 9963288480.

తిరుపతి -A రంగంపేట మోహన్‌బాబు స్కూల్ వెనుక 30x44 అం॥ ఈస్ట్/ వెస్ట్ ఫేసింగ్ ప్లాట్స్ అమ్మబడును. ✆ 73828 81119, 90147 27359.

CONSULTANCY

తిరుపతి మరియు తిరుపతి పరిసర ప్రాంతాలలో స్థలం కొనాలన్నా అమ్మాలన్నా మమ్మల్ని సంప్రదించగలరు. Ph: 99890 76007, 90320 76007.

JOBS

Wanted Sr. Technician (Instrumentation) ITI + 8Yrs exp. and DM Plant Lab Technician, B.Sc. - Chem. + 5Yrs exp. @ Vizag. 9866500432.

Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

NIT కేరళలో EEE B.Tech చదువుతున్న నడవలేని విద్యార్థినిని (PWD) చూసుకొనుటకు B.Tech చదువుకొని 35 సం॥లోపు వయస్సు ఉన్న ఒంటరి మహిళలు కావలెను. భోజనం, వసతి కల్పించి జీతం ఇవ్వబడును. Cell: 9866432259.

రాయచోటిలో వర్క్ చేయుటకు డిప్లమా ITI సర్టిఫికెట్ అనుభవము గల ఎలెక్ట్రీషియన్స్ కావలెను. వెంటనే సంప్ర॥ Cell : 9989997361, 9989987462

రామకృష్ణ గ్రూప్ VJA ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంట బేబికేర్‌కు వర్కర్లు కావలెను. భో+వ+మంచి జీతం 82475 00574, 92814 52838

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95736 91122.

TVS మోటార్స్ ఆటో AP & TG వాక్ఇన్ ఇంటర్వ్యూ సేల్స్ & సర్వీస్‌లో వివిధ రోల్స్‌కు ఫ్రెషర్స్ & ఎక్స్‌పీరియన్స్ కలిగిన వారికి వాక్ఇన్ ఇంటర్వ్యూ మీ సమీప TVS ఆటో షోరూమ్‌లో జరుగుచున్నవి సంప్రదించండి: 7418699978 (AP), 7418477742 (TG)

ప్రముఖ కంపెనీ నందు మార్కెటింగ్ మేనేజర్స్‌గా (జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో) పనిచేయుటకు 10-15Yrs అనుభవం కలిగిన వారు కావలెను. ✆: 98491 22077.

ప్రముఖ ఫ్యాక్టరీలో పనిచేయుటకు 4సం॥ అనుభవం కల్గిన సేల్స్ రెప్రజెంటేటివ్స్ కావలెను. అర్హత ఎనీ డిగ్రీ & ఇంగ్లీష్ కంప్యూటర్ పరిజ్ఞానం ✆ 63024 32657.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

ఆఫీస్‌బాయ్ కం॥ హెల్పర్ గత 40 సం॥ నుండి హైదరాబాద్‌లో పనిచేస్తున్న స్వచ్ఛందసంస్థలో పనిచేయుటకు వ: 45 సం॥లోపు 10th P/F. ✆ 9676116243

FACULTY/ TEACHERS

Wanted: English, Maths, Physics, Pet, Computer Operator, Receptionist Pre Primary-SRIVIDHATHRI WORLD SCHOOL. ✆ 8019676724

కడప పట్టణంలో ప్రముఖ స్కూల్ నందు నర్సరీ నుండి UKG వరకు బోధించుటకు 5 & 10 సం॥ అనుభవం కలిగిన టీచర్స్ కావలెను. Cell : 6281155858, 9966149515.

SAVE TIME AND MONEY BY BOOKING EENADU CLASSIFIED

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తలను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పోలీసులా... ప్రైవేట్ వ్యక్తులా!

❖ బంగారం వ్యాపారి అదృశ్యంపై దుమారం ❖ ప్రొద్దుటూరులో నాటకీయ పరిణామం

ఈనాడు, కడప, న్యూస్‌టుడే- ప్రొద్దుటూరు నేరవార్తలు: ప్రొద్దుటూరు పోలీసుల తీరు వివాదాస్పదమవుతోంది. ఓ ప్రముఖ బంగారం వ్యాపారిని వారు అదుపులోకి తీసుకోవడం.. ఈ విషయాన్ని బయటకు పొక్కకుండా వ్యవహరించారని తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి బంగారం వర్తకం, నగల తయారీ వ్యాపారం చేస్తుంటారు. అతనికి 2015 నుంచి ప్రొద్దుటూరులోని ఓ ప్రముఖ బంగారం వ్యాపారితో పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి హైదరాబాద్ నుంచి బంగారం వస్తువులు తయారు చేసి ప్రొద్దుటూరులోని వ్యాపారికి పంపించేవారు. ఈ క్రమంలో ఇద్దరికి స్నేహం ఏర్పడింది. ఈ క్రమంలో 2018లో దాదాపు పది కిలోల బంగారం వస్తువులను వ్యాపారికి పంపారు. ఆ నగలకు సంబంధించిన డబ్బులివ్వకపోవడంతో ఇద్దరి మధ్య వివాదం నడుస్తోంది. పలుమార్లు ఫోన్ చేసి అడగగా బెదిరింపులకు దిగారు. ఈ క్రమంలో బాధితుడు పోలీసు ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో ప్రొద్దుటూరు పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి బంగారం దుకాణం మూసి భార్యతో కలిసి ఇంటికి ద్విచక్ర వాహనంలో వెళ్తున్న వ్యాపారిని మఫ్టీలో ఉన్న పోలీసులు శివాలయం కూడలిలో అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి రహస్య ప్రాంతానికి తరలించారు. అతని భార్య పోలీసుల వద్దకు వెళ్లి ఆరా తీసినా ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. శనివారం మధ్యాహ్నం వరకు తమకు తెలియదని చెప్పిన పోలీసులు ఆ తర్వాత తమ అదుపులోనే ఉన్నట్లు ఆమెకు సమాచారం అందించారు. తన భర్తను చూపించాలంటూ ఆమె పట్టుబట్టినా అనుమతి ఇవ్వలేదు. దీంతో ఆమె ఒకటో పట్టణ ఠాణాకు వెళ్లి గుర్తు తెలియని వ్యక్తులు తన భర్తను కారులో బలవంతంగా తీసుకెళ్లారంటూ ఫిర్యాదు చేశారు. తన భర్తను కారులో తీసుకెళ్లింది పోలీసులా?.. ప్రైవేట్ వ్యక్తులా అని ఆమె ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనంతరం డీఎస్పీ భావనను సైతం కలిసి ఫిర్యాదు చేసినా స్పందన లేదని తెలిసింది. ఈ విషయం ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి దృష్టికి వెళ్లడంతో స్పష్టత ఇవ్వాలంటూ ఆయన పోలీసు అధికారులకు సూచించారు. ఈ వ్యవహారం ప్రొద్దుటూరు పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

గ్రీవెన్స్ అర్జీలు వెంటనే పరిష్కరించాలి

సమీక్షిస్తున్న కలెక్టర్ శ్రీధర్, జేసీ అదితిసింగ్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి బాధ్యతాయుతంగా స్పందించాలని అప్పుడే పెండింగ్ లేకుండా పరిష్కరించవచ్చని కలెక్టర్ శ్రీధర్ స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో శనివారం పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలపై జేసీ అదితిసింగ్‌తో కలిసి సంబంధిత అధికారులతో దృశ్య మాధ్యమంలో సమీక్ష చేశారు. వినతులపై పొంతనలేని సమాధానాలు అందించకుండా ఉండాలన్నారు. సరైన సమాధానాలు సూటిగా ఇవ్వాలని, ఫిర్యాదు అందిన 24 గంటల్లో ఎండార్స్‌మెంట్ చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, ఎస్డీసీలు వెంకటపతి, రంగస్వామి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మొల్ల సాహితీ పీఠానికి ఉత్తమ సేవా పురస్కారం

అరవిందనగర్(కడప), న్యూస్‌టుడే: వైఎస్సార్ కడప జిల్లా గోపవరంలోని మొల్ల సాహితీ పీఠానికి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. గడిచిన రెండు దశాబ్దాలుగా విభిన్న రీతిలో సేవలందిస్తున్న మొల్లసాహితీ పీఠం సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి, మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ సంయుక్త విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో మొల్ల సాహితీపీఠం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గానుగపెంట హనుమంతరావు, మనోజ్‌కుమార్‌లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

శ్రీనివాసులురెడ్డి (పాత చిత్రం)

రాజుపాలెం, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో ఒకరు మృతి చెందిన ఘటన కొర్రపాడులో శనివారం చోటుచేసుకుంది. రైతు యత్తపు శ్రీనివాసులురెడ్డి (49) ఇంటిలో విద్యుత్తు అవసరాల కోసం ఇన్వర్టర్ బ్యాటరీ ఏర్పాటు చేసుకున్నారు. మరమ్మతుల కోసం ప్రొద్దుటూరు తీసుకెళ్లేందుకు తీగలు తొలగిస్తుండగా షాక్ కొట్టడంతో కిందపడ్డారు. భార్య రామసుబ్బమ్మ, కుమారుడు నితిన్‌రెడ్డి, స్థానికులు ప్రొద్దుటూరు ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

స్మార్ట్ కిచెన్ నిర్మాణ విషయమై తెదేపా, భాజపా ఘర్షణ

ముద్దనూరు, న్యూస్‌టుడే: ముద్దనూరు బాలుర ఉన్నత పాఠశాలలో చేపట్టిన స్మార్ట్ కిచెన్ నిర్మాణ పనుల విషయమై తెదేపా, భాజపా నాయకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. సీఐ దస్తగిరి కథనం మేరకు.. రాజులగురివాయిపల్లెకు చెందిన సురేంద్రనాథ్‌రెడ్డి కొద్ది రోజుల కిందట స్మార్ట్ కిచెన్ నిర్మాణ పనులు చేపట్టారు. ముద్దనూరుకు చెందిన శ్రీకాంత్ అదే పాఠశాలలో మరో చోట స్మార్ట్ కిచెన్ నిర్మాణ పనులు చేపట్టేందుకు శనివారం భూమి పూజకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. భాజపా వర్గానికి చెందిన వినోద్‌కు కత్తి పోటు తగలడంతో గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఫ్లాష్.. ఫ్లాష్.. రోడ్డు ప్రమాదం.. ఇద్దరి దుర్మరణం

లారీ క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్

నుజ్జునుజ్జు అయిన బస్సు ముందు భాగం

← దెబ్బతిన్న బస్సు వెనుకవైపు భాగం

ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణ, న్యూస్‌టుడే: కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై శనివారం అర్ధరాత్రి తర్వాత 1.30 గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆళ్లగడ్డ సమీపంలోని పేరాయపల్లెమెట్ట వద్ద మైత్రి ప్రైవేటు ట్రావెల్స్‌కు చెందిన బస్సు హైదరాబాదు నుంచి పుదుచ్చేరికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మొదట బస్సు డ్రైవరు ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టాడు. వెంటనే వెనుకాల వస్తున్న మరో లారీ ఆగిన బస్సును వెనుకవైపు నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు వెనుకాల కూర్చొన్న ఇద్దరు మృతి చెందినట్లు సమాచారం. ప్రమాదంలో మరో పది మంది గాయపడ్డారు. మూడు 108 వాహనాల్లో క్షతగాత్రులను ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో నలుగురి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. బస్సులో వెనుకవైపు కూర్చొన్న ఇద్దరు అందులోని ఇరుక్కుని మృతి చెందగా వారి మృతదేహాలను బయటకు తీసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదంలో ఇరుక్కున్న లారీ డ్రైవరును అతి కష్టం మీద బయటకు తీసి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన ఖాదర్‌వలి, అతని భార్య ఆసిఫా, వైఎస్సార్ కడప జిల్లా ఖాజీపేట మండలం మిద్దూరుకు చెందిన దొరస్వామి ఉన్నారు.

(c) eenadu

ప్రొద్దుటూరు

● ప్రొద్దుటూరు ● జమ్మలమడుగు ● బద్వేలు ● మైదుకూరు

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

చోదకులతో మాట్లాడుతున్న డీఎస్పీ రాజేంద్రప్రసాద్, సీఐ రమణారెడ్డి

మైదుకూరు, న్యూస్‌టుడే : మైదుకూరులోని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల బస్సులను శనివారం డీఎస్పీ రాజేంద్రప్రసాద్, సీఐ కె.రమణారెడ్డి తనిఖీ చేశారు. బస్సులకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించారు. బస్సులో అగ్నిమాపక పరికరాలు, ప్రథమ చికిత్స పెట్టెలు తనిఖీ చేశారు. రహదారి నిబంధనలు పాటించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని వినతి

తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్టీయూ నాయకులు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎస్టీయూ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల పరిధిలోని దేవగుడిలో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డిని ఎస్టీయూ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్యను విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విన్నవించారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు గురుకుమార్, గౌస్, శివరాం, శివరామిరెడ్డి, రాజశేఖర్, ఓబులేసు, కుమారస్వామి, దామోదర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైదుకూరు : విజేతలతో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

ప్రొద్దుటూరు వసంతపేట పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులతో హెచ్ఎం గుర్రప్ప, ఉపాధ్యాయులు

ఉపన్యాస పోటీల్లో విద్యార్థుల సత్తా

మైదుకూరు, న్యూస్‌టుడే : ఈనాడు ఆధ్వర్యంలో మైదుకూరు పట్టణంలోని శాంతినికేతన్ హైస్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'విద్యార్థుల జీవితాల్లో సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. శాంతినికేతన్ హైస్కూల్‌లో నిర్వహించిన పోటీలో ఎస్.ఆఫ్రీన్, బి.సుచరిత్ర, వి.ప్రణీతాదేవి విజేతలుగా నిలిచారు. కరస్పాండెంట్ జి.మదన్‌మోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ పి.కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు సురేంద్రారెడ్డి విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలో డి.మహేష్, డీకే చైతన్య రామ్, ఎన్.చెన్నకేశవులు విజేతలుగా నిలిచారు. వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఖలియాజ్ అహ్మద్, ఉపాధ్యాయులు జి.రాముడు, జి.రామమోహన్, ఎ.శ్రీనివాసులు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు.

ప్రొద్దుటూరు విద్య: 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా ప్రొద్దుటూరు వసంతపేట పురపాలక ఉన్నత పాఠశాలలో 'విద్యార్థుల జీవితాల్లో సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. సారిక (ఆర్ తరగతి), అలియా (ఏవ్ తరగతి), హారిక (తొమ్మిదో తరగతి) విద్యార్థులు విజేతలుగా నిలిచారు. హెచ్ఎం గుర్రప్ప, ఉపాధ్యాయులు బహుమతులు అందించారు.

★ ప్రొద్దుటూరు విద్యావికాస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల జీవితాల్లో సెల్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించగా వంశీరెడ్డి (9వ తరగతి), తహా (8వ తరగతి), సనా తబసుమ్ (9వ తరగతి) విజేతలుగా నిలిచారు. పాఠశాల కరస్పాండెంట్ రాజాయాదవ్, ప్రిన్సిపల్ లక్ష్మీప్రసన్న బహుమతులు అందించారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో ప్రొద్దుటూరు విద్యావికాస్ పాఠశాల కరస్పాండెంట్ రాజా యాదవ్, ప్రిన్సిపల్ లక్ష్మీప్రసన్న

మైదుకూరు: బహుమతులు అందుకున్న విజేతలతో శాంతినికేతన్ పాఠశాల ఉపాధ్యాయులు

శ్రీవారి కల్యాణోత్సవం 13న

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే : పట్టణంలో నిర్వహించే వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం ఆహ్వాన పత్రికను శనివారం ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఆవిష్కరించారు. డిసెంబరు 13న గోవిందస్వాముల ఆధ్వర్యంలో పురపాలక అనిబిసెంటు ఉన్నత పాఠశాల మైదానంలో కల్యాణోత్సవాన్ని ఏర్పాటు చేశామని భక్తులు తెలిపారు.

కల్యాణోత్సవ ఆహ్వాన పత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, భక్తులు

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

మైదుకూరు, న్యూస్‌టుడే : వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులను పాటించి అధిక దిగుబడులను సాధించేలా రైతులు చైతన్యవంతులు కావాలని కడప కేవీకే ప్రోగ్రాం ఆఫీసర్ అంకయ్య కుమార్ తెలిపారు. జాతీయ సేవా పథకంలో భాగంగా తిరుపతి వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల విద్యార్థులతో మైదుకూరు మండలం అన్నలూరులో రైతు సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జోత్స్న, ఏరువాక కేంద్రం సమన్వయకర్త కృష్ణప్రియ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎన్.వాణి తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు గ్రామీణ : ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు సాగు చేసే అధిక దిగుబడి వస్తుందని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ ఎం.టీ శ్యామ్ సుందర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని సిరిగేపల్లెలో రైతు గురుమూర్తి సాగుచేసిన వరిలో పంటకోత ప్రయోగం చేశారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌ఛార్జి బాలనారాయణ, ఐసీఆర్పీలు విజయమ్మ, గౌతమి, నాగేశ్వర తదితరులు పాల్గొన్నారు.

అన్నలూరులో ప్రసంగిస్తున్న కేవీకే శాస్త్రవేత్త అంకయ్య కుమార్

ఉప కారాగారం తనిఖీ

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: స్థానిక ఉప కారాగారాన్ని జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి భార్గవి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖైదీలతో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గదిలో సరకులను పరిశీలించి, నాణ్యతలో ఎక్కడా రాజీ పడొద్దని సంబంధిత అధికారులకు సూచించారు. డిసెంబరు 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జైలర్ హర్షవర్దన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఖైదీల గదిని పరిశీలిస్తున్న జడ్జి భార్గవి

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని డిప్యూటీ డీఎంహెచ్‌వో వి.మల్లేష్ పేర్కొన్నారు. బద్వేలు ఎస్జీవో కార్యాలయంలో జిల్లా స్థాయి కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయ భవనానికి భూమిపూజ

భూమిపూజ చేస్తున్న తెదేపా మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, నాయకులు

దువ్వూరు, న్యూస్‌టుడే: మండలంలోని మాచనపల్లెలో రూ.32 లక్షలతో నూతన పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి తెదేపా మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి శనివారం భూమి పూజ చేశారు. పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, తెదేపా నాయకులు రామసుబ్బారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, సర్పంచి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన

ఖాజీపేట, న్యూస్‌టుడే: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు మాట్లాడుతూ.. మానసిక సమస్యలకు సంబంధించిన కౌన్సిలింగ్ కోసం టోల్ ఫ్రీ నంబర్ 14416 అందుబాటులో ఉందన్నారు.

వైద్యసేవలపై డీఎంహెచ్‌వో ఆరా

సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో నాగరాజు

దువ్వూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వాసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా గర్భిణులకు అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌వో నాగరాజు తెలిపారు. శనివారం స్థానిక పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, టీకాల కార్యక్రమాలపై ఆరా తీశారు. వైద్యాధికారులు రోషిణి, హేమలత పాల్గొన్నారు.

ఉద్యోగుల జీతాలు ఆపడం అన్యాయం

పెద్దముడియం, న్యూస్‌టుడే: ఉద్యోగులకు మంచి చేయాలని ప్రభుత్వం భావిస్తుంటే అధికారులు మాత్రం సచివాలయం ఉద్యోగుల జీతాలను ఆపడం అన్యాయమని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మస్తాన్, జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు రాజకుళాయిరెడ్డిలు పేర్కొన్నారు. శనివారం పెద్దముడియంలో సంఘం ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులతో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏవో విమలకు వినతిపత్రం అందజేశారు. మండల అధ్యక్షుడు నాగేంద్ర, ఉద్యోగులు పాల్గొన్నారు.

సీఎస్ఐ చర్చి పరిసరాల పరిశీలన

కలసపాడు, న్యూస్‌టుడే: కలసపాడు మండల కేంద్రంలోని పురాతన సీఎస్ఐ చర్చి పరిసరాలను శనివారం పోరుమామిళ్ల సీఐ హేమసుందర్‌రావు పరిశీలించారు. డిసెంబరు 2, 3 తేదీల్లో భారీ ఎత్తున జరిగే చర్చి 138వ వార్షికోత్సవ ఏర్పాట్లపై డీనరీ ఛైర్మన్ ఎం.ఆనంద్‌కుమార్, కమిటీ బృందంతో చర్చించారు. ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, పోలీసు భద్రత తదితర అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సైలు యోగేంద్ర, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లతో రైతులకు మరిన్ని సేవలు

అట్లూరు, న్యూస్‌టుడే : జిల్లాలోని సహకార పరపతి సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సేవలందించేందుకు కార్యాచరణ చేపట్టినట్లు డీసీసీబీ ఛైర్మన్ మంచూరి సూర్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం అట్లూరు సహకార పరపతి సంఘ కేంద్రంలో రైతులతో సమావేశమయ్యారు. రైతులకు వ్యవసాయ పరికరాలు, యంత్రాలు తక్కువ ధరకే అందుబాటులో ఉంచుతామన్నారు. ఎరువులు కూడా సహకార పరపతి సంఘాల్లో లభించేలా చేస్తున్నామన్నారు. పరపతి సంఘం డైరెక్టరు రాధాకృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు చిన్న గంగయ్య, తెదేపా నాయకులు శ్రీనువాసులరెడ్డి, పోతిరెడ్డి రెడ్డయ్య, నరసింహ, ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

మైదుకూరు, న్యూస్‌టుడే : మైదుకూరులో బాలశివయోగీంద్ర డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్‌సీసీ డే పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఎన్‌సీసీ అధికారి భూమిరెడ్డి రవికల్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్మీ సైనికుడు హా రోహన్ గురుంగు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు కవాతు నిర్వహించారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారి జి.భారతి పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకారం

కలసపాడు, న్యూస్‌టుడే: మండలంలోని తెల్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు శనివారం సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పోలు రామ్మోహన్‌రెడ్డి, సౌజన్య దంపతులు రూ.40 వేల విలువైన కంప్యూటర్, ప్రింటర్‌ను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరెడ్డి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం దాతలను ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచి ఈశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు జోజిరావు, ప్రసాద్, ప్రభుకుమార్, మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటరు, ప్రింటర్‌ను అందజేస్తున్న దాతలు

వైకాపా గెలుపునకు కృషి చేస్తా

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగులో ఎలాంటి వర్గాలు లేవని వైకాపా సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక వైకాపా కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి జమ్మలమడుగు అసెంబ్లీ టిక్కెట్టు ఎవరికిచ్చినా వారి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. తాను వైకాపాలోనే కొనసాగుతానన్నారు. అయితేఇక్కడ వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రామసుబ్బారెడ్డి పేరును ప్రస్తావించకపోవడం గమనార్హం. వైకాపా నాయకులు పోరెడ్డి మహేశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి, బడిగించల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

చెరువు ఆక్రమిత స్థలంలోకి నీరు

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు పురపాలక పరిధిలోని బయనపల్లె చెరువులో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న నివాసాల్లోకి శనివారం నీరు చేరింది. దీంతో అక్కడ నివాసం ఉంటున్న వారు సామగ్రిని సర్దుకుని బయటకు వెళ్లారు. చెరువు ఖాళీ జాగాలో పేదలు గతంలో షెడ్లను ఏర్పాటు చేసుకుని నివాసం ఉంటున్నారు. బ్రహ్మంసాగర్ జలాశయం నీటిని చెరువులకు వదలడంతో ఈ పరిస్థితి నెలకొంది. తమకు సమాచారం ఇవ్వకుండా చెరువులోకి నీటిని నింపడం అన్యాయమని ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

సోమశిల వెనుక జలాలతో ముంపునకు గ్రామాలు

వేములూరు వంతెనపై నీరు నిల్వ ఉండటంతో నిలిచిన రాకపోకలు

చింతువాండ్లపల్లె వీధిలోకి చేరిన సోమశిల వెనుక జలాలు

అట్లూరు, న్యూస్‌టుడే : నెల్లూరు జిల్లాలోని సోమశిల జలాశయంలో 75 టీఎంసీలు ఉండటంతో అట్లూరు మండలంలోని ఆకుతోటపల్లె, చింతువాండ్లపల్లెలు ముంపునకు గురయ్యాయి. వెనుక జలాలతో వీధుల్లోకి నీరు చేరడంతో విషపురుగులు సంచరిస్తున్నాయి. వేములూరు వంతెనపై నాలుగు అడుగులపైన నీరు ఉండటంతో 28 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రస్తుతం తుపాన్ ప్రభావంతో వెనుక జలాలు మరింత పెరిగితే ఇళ్లలోకి నీరు చేరుతుందని ముంపువాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మైదుకూరు, చాపాడు, కలసపాడు, పోరుమామిళ్ల, రాజుపాలెం: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు. శనివారం చాపాడు, అన్నవరం, కలసపాడు మండలం చింతలపల్లె, మైదుకూరు మండలం శివపురం, రాజుపాళెం మండలం వెలవలి, పోరుమామిళ్ల ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.

పక్కాగా రేషన్ పంపిణీ చేయాలి

ప్రొద్దుటూరు గ్రామీణ: చౌకదుకాణాల పరిధిలో వృద్ధులకు ప్రతి నెల 26 నుంచి 30 వరకు ఇళ్ల వద్దకు వెళ్లి రేషన్ సరకులు పంపిణీ చేయాలని, అక్రమాలకు పాల్పడితే డీలర్లపై కేసులు నమోదు చేస్తామని తహసీల్దారు గంగయ్య హెచ్చరించారు. శనివారం రెవెన్యూ కార్యాలయంలో డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. డీటీ శివప్రసాదు, ఆర్ఐ మహేంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ అయిన వై.యస్.ఆర్. కడప జిల్లా, ముద్దనూరు మండలం, వేల్పుచర్ల గ్రామ నివాసియైన శ్రీమతి దిబ్బగాండ్ల లక్ష్మమ్మ, భర్త సునీల్‌కుమార్ గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయటం ఏమనగా మా క్లయింట్ దిగువ షెడ్యూలు ఆస్తిని దిబ్బగాండ్ల సునీల్‌కుమార్ గారి నుండి సెటిల్‌మెంట్ దస్తావేజు నెం : 2621/2025, SRO, ముద్దనూరు ద్వారా 05-11-2025వ తేదీన పొంది అనుభవించుకొనుచున్నారు. అయితే సదరు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం : 281/2007 ముద్దనూరు సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు వద్ద పోయినది. సదరు పోయిన లింక్ దస్తావేజు పైగాని, ఆస్తిపై గాని ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, సెక్యూరిటీలు, హక్కులు వగైరాలున్నచో 7 రోజులలో వ్రాతపూర్వకముగా ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు. గడువులోపల ఎటువంటి క్లెయిమ్‌లు తెలియనిచో నిస్సందేహంగా ఆస్తిగా భావించి మా క్లయింట్ సదరు ఆస్తిని తనఖా ఉంచి ఋణము పొందుదురని మరియు గడువు అనంతరం వచ్చు ఆక్షేపణలు వగైరాలు మా క్లయింట్ హక్కులను కాలరాయవు అని తెలుపుచున్నాము.

షెడ్యూలు

వై.యస్.ఆర్. కడప జిల్లా, ముద్దనూరు సబ్-డిస్ట్రిక్ట్, ముద్దనూరు మండలం, ముద్దనూరు గ్రామ పొలం, పూర్వపు వార్డు నెం : 5 ప్రస్తుత వార్డు నెం : 10, సర్కారు ఖుష్కి సర్వే నెం : 385/2, 385/3ఎ పైకి Ac 126.66 Squar yards గల ప్లాటు నెం : 9లో కొంతభాగం దక్షిణ దిశన మరియు ప్లాటు నెం : 10 గల జాగాయున్ను ఉండలి డోర్ నెం : 10/62, అసెస్‌మెంట్ నెం : 1862 గల ఆర్‌సీసీ స్లాబ్ ఇల్లు.

దిశలు : తూర్పు : సిమెంట్ రోడ్డు, **పడమర :** దుడుముల విజయభాస్కర్‌రెడ్డి మరియు జె.ఫక్రుద్దీన్ గార్ల జయలు జాగా. **ఉత్తరం :** షేక్ గైబూషా అక్రం గారి ఇల్లు. **దక్షిణం :** దిబ్బగాండ్ల జయాకర్ గారి రాతి గోడ ఇల్లు.

ఇట్లు : **ఆర్.వి.భాస్కరరావు**
అడ్వకేట్, ప్రొద్దుటూరు. Cell : 9440725885

పెట్టుబడి సాయం.. రైతులకు వరం

● పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకం నిధుల మంజూరుపై హర్షం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: అన్నదాతలకు అండగా నిలుస్తామని ఎన్నికల సమయంలో భరోసా ఇచ్చిన కూటమి ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం కింద ఆదుకుంటోంది. ఒక్కో రైతు కుటుంబానికి రూ.20 వేల (రాష్ట్ర ప్రభుత్వం రూ. 14,000, కేంద్ర ప్రభుత్వం రూ. 6,000) చొప్పున మూడు విడతల్లో సాయం అందిస్తున్నారు. మొదటి విడత ఆగస్టులో రూ. 7 వేలు రైతు ఖాతాల్లో జమ చేయగా, రెండో విడత ఈ నెల 19న మరో రూ.7 వేలు జమ చేశారు. రబీ సీజన్ ప్రారంభంలో నిధులు జమ కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 35,184 మంది రైతుల ఖాతాల్లో రూ. 23.81 కోట్లు జమమయ్యాయి.

సన్న, చిన్నకారు కర్షకులకు మేలు

నాకున్న 2.20 ఎకరాల పొలంలో శనగ సాగు చేసేందుకు పొలాన్ని సిద్ధం చేసుకుంటున్నాను. ఈ సమయంలో కూటమి ప్రభుత్వం పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత కింద రూ.7 వేలు చేసింది. ఈ సాయం సన్న, చిన్నకారు రైతులకు ప్రయోజనంగా ఉంటుంది.

- వై.రాజశేఖర్‌రెడ్డి, నవాబుపేట, మైలవరం మండలం

హామీ నెరవేర్చారు

నాకున్న ఆరు ఎకరాల పొలంలో వరి, శనగ, కంది, మినుము వంటి పంటలు సాగు చేశాను. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా చెప్పిన సమయానికి నిధులు విడుదల చేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఈ మొత్తం సాగు పెట్టుబడులకు ఉపయోగపడతాయి.

- సంజీవయ్య, తలమంచిపట్నం, మైలవరం మండలం

రెండు విడతల్లో రూ.14 వేల సాయం

కొన్నేళ్లుగా వ్యవసాయం ఏ మాత్రం లాభసాటిగా లేదు. సాగులో చాలా కష్టాలు చూశాం. కూటమి ప్రభుత్వం ప్రతి రైతు కుటుంబానికి రూ.20 వేలు సాయం చేసేలా ముందుకు రావడం సంతోషంగా ఉంది. ఇచ్చిన మాట ప్రకారం మూడు నెలల వ్యవధిలో రెండు విడతల్లో రూ.14 వేల సాయం చేసింది.

- సురేష్, గూడెంచెరువు, జమ్మలమడుగు మండలం





(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్

నేత్రపర్వంగా అభిషేకం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయంలో వేదపండితుల మంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల అభిషేకం క్రతువు ఆద్యంతం నేత్రపర్వంగా సాగింది. రాములోరి సన్నిధిలో శనివారం సుప్రభాత సమయాన పురుషోత్తముడికి ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్ వస్త్రాలు సమర్పించారు. అర్చకులు వీణా రాఘవాచార్యులు, మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా అభిషేకించారు.

ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు

కడప విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధించగలరని కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సలీంబాషా అన్నారు. స్థానిక కళాశాలలో శనివారం డిపార్ట్‌మెంట్ ఆఫ్ బోటనీ ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం విద్యార్థులకు 'మోటివేషనల్ క్లాస్' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. జీవితంలో ఎలా నడుచుకోవాలి, క్రమశిక్షణతో ఎలా మెలగాలి.. ఏ విధంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనే అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో బోటనీ విభాగాధిపతి సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.



విద్యార్థినులతో మాట్లాడుతున్న కోటిరెడ్డి మహిళా కళాశాల ప్రిన్సిపల్ సలీంబాషా

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్

వేంపల్లె, న్యూస్‌టుడే : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్ అన్నారు. వేంపల్లె మండలంలో శనివారం ఆయన పర్యటించారు. ఇడుపులపాయ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. అలిరెడ్డిపల్లె, కుమ్మరాంపల్లె, ఇడుపులపాయ తదితర గ్రామాల్లో రైతులు పెద్ద ఎత్తున వరిని సాగు చేశారన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఏ-గ్రేడ్ రకం ధాన్యాన్ని క్వింటా రూ. 2,389తో కొనుగోలు చేస్తున్నామన్నారు. ఈ కేంద్రాలను ధాన్యం పండించే రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పులివెందుల ఏడీఏ ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దార్ హరనాథరెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి మల్లికార్జున, సురేఖ, శివ పాల్గొన్నారు. **పులివెందుల:** రైతులకు పలు రకాల రాయితీలు అందజేసి రైతు ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని చంద్రానాయక్ అన్నారు. పులివెందులలోని ఎంపీడీవో సభా భవనంలో రైతులకు వేరుసెనగ విత్తనాలు పంపిణీ చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోండి

కమలాపురం, న్యూస్‌టుడే: రైతు సేవా కేంద్రాలలో ధాన్యం కొనుగోలును రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కడప ఆర్డీవో జాన్ ఎర్విన్ అన్నారు. స్థానిక నాలుగో రైతు సేవా కేంద్రంలో శనివారం ధాన్యం కొనుగోలుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రైతులు తమ పంటలు అమ్ముకునేందుకు దళారుల చేతిలో మోసపోతున్నారని ఏ రైతు మోసపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం స్వగ్రామంలోనే రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. దీని ద్వారా ఏ రైతు కూడా నాణ్యతా ప్రమాణాల ప్రకారం, తమ పంటను కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ పంట నమోదు చేసుకుని ఈకేవైసీ చేసుకున్న రైతుల నుంచి కొనుగోలు చేస్తారన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు వారి ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాలో నగదు జమ చేస్తారన్నారు. తహసీల్దారు శివరామిరెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్డీవో జాన్ ఎర్విన్

భవనం.. సక్రమం చేసుకుందాం!

నిర్మాణాల క్రమబద్ధీకరణకు అవకాశం

నగర పంచాయతీ కార్యాలయం

కమలాపురం, న్యూస్‌టుడే: అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలకు ఒకేసారి క్రమబద్ధీకరించుకునేందుకు బీపీఎస్‌ను తీసుకొచ్చింది. ఎప్పటి నుంచో చాలా మంది దీని కోసం ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో అవకాశం ఇవ్వకపోవడంతో ఇబ్బంది పడ్డారు. ఎట్టకేలకు వెసులుబాటు కల్పించడంతో పట్టణాల్లో రూ. కోట్లలో ఆదాయం సమకూరే అవకాశముంది. కమలాపురం నగర పంచాయతీలో అనుమతులు లేని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భవనాలను ప్రణాళికా విభాగం అధికారులు గుర్తిస్తున్నారు. వారికి నోటీసులు ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. అవకాశాన్ని వినియోగించుకోపోతే కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. నగర పంచాయతీకి రూ. 30 లక్షలు నుంచి రూ. 40 లక్షల వరకు ఆదాయం సమకూరే అవకాశముందని అధికారులు లెక్కిస్తున్నారు.

ఈ పత్రాలు ఉండాలి..

★ రిజిస్టర్ సేల్ డీడ్ కాపీ, ఈసీ, మార్కెట్ విలువలను ధ్రువీకరించే పత్రం. ★ ప్లాను (ఉంటే) ★ స్ట్రక్చర్ ఇంజినీర్ నుంచి భవన నాణ్యత పత్రం ★ ఎన్‌క్లూజర్-4 పత్రం ★ గుర్తింపు పొందిన సాంకేతిక పర్సన్ (ఎల్‌టీపీ) ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

రుసుములు ఇలా..

★ దరఖాస్తు సమయంలో రూ.10 వేలు చెల్లించాలి. మార్కెట్ విలువ మేరకు నివాస సముదాయాలకు చదరపు అడుగుకు రూ.40 నుంచి రూ.200. వాణిజ్య సముదాయాలకు చదరపు అడుగుకు రూ.80 నుంచొ రూ. 400 వరకు ఉంటుంది.

నోటీసులు జారీకి సిద్ధం..

1985 జనవరి 1 నుంచి 2025 ఆగస్టు 31 మధ్య నిర్మించిన ఇళ్లకు బీపీఎస్ కింద దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ, దేవదాయ, నదులు, కాలువ భూముల్లో, మాస్టర్ ప్లాన్ రోడ్లు, ప్రభుత్వ ఖాళీ స్థలాలు, పార్కింగ్‌కు కేటాయించిన స్థలాల్లో నిర్మించిన ఇళ్లకు ఈ పథకం వర్తించదు. ఎన్ని అక్రమ భవనాలున్నాయి? ఎన్ని నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారో గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ప్లానులు మంజూరు చేసి నిర్మించిన వాటిలో 40 భవనాలు, ప్లానులు లేకుండా నిర్మించినవి మరో 30 వరకు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, నోటీసులు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

గడువు పెంపు

అక్రమ కట్టడాల యజమానులకు ఇచ్చేందుకు నోటీసులు సిద్ధం చేస్తున్నాం. క్షేత్రస్థాయిలో సచివాలయ ఉద్యోగులతో సర్వే చేయించి గుర్తిస్తాం. ఆ మేరకు క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలి. అప్పటికీ ముందుకు రాకుంటే క్రిమినల్ చర్యలు నమోదు చేస్తాం. ఇది మంచి అవకాశం వినియోగించుకోవాలి. అన్ని గ్రామ పంచాయతీలలో అనధికార లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు వచ్చే ఏడాది జనవరి 23 వరకు గడువు పొడిగించారు.

- ప్రహ్లాద్, నగర పంచాయతీ కమిషనర్, కమలాపురం

ముగ్గురిపై కేసు నమోదు

సిద్దవటం : భాకరాపేటకు చెందిన ముగ్గురు వ్యక్తులు శనివారం బహిరంగంగా మద్యం తాగుతుండగా పోలీసులు అరెస్టు చేశారు. వారిపై కేసు నమోదు చేశామని వారు వివరించారు.

CHANGE OF NAME

I, Domala Naga Swetha (Old Name), W/o Domala Prasad, residing at D.No.39/367 Om Shanthi Nagar, Kadapa District, A.P. 516002, hereby declare that I have changed my surname to **Amanchi Naga Swetha** (New Name), Henceforth, I shall be known as Amanchi Naga Swetha for all purposes.

PASSPORT పోయినది

PASSPORT No. S7639014 GONGAL REDDY YATEESH REDDY, S/o G.దివాకర్‌రెడ్డి, డి.నెం.15/439-6, శ్రీనగర్ కాలనీ, అప్పాయపల్లె, కమలాపురం, కడప జిల్లా, ఏ.పి - 516289, ఆధార్ నెంబరు 608696391724 అను నాకు సంబంధించిన పాస్‌పోర్టు, నేను 06.11.2025 తేదీన బెంగుళూరు నుండి ప్రొద్దుటూరుకు వచ్చినప్పుడు బస్టాండు నందు బస్సు కోసం వేచి వుండగా పోయినది. కావున దొరికిన వారు క్రింద తెలిపిన సెల్ నెంబర్‌కు తెలియజేసినా, తగిన పారితోషికం పొందగలరని మనవి.

ఇట్లు: G.YATEESH REDDY
సెల్: 7013765636.

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కడప

H.M.O.P. No:6/2025

రాజుల మహేశ్వర్‌రెడ్డి, తండ్రి మల్లారెడ్డి, హిందూ, వయసు సుమారు 30 సం.లు, డోర్ నెం.1/29ఎ, లింగారెడ్డిపల్లి, కొలుములపల్లి, కడప జిల్లా. ...పిటీషనర్

మరియు

మంజుల రాఘవ, తండ్రి బాల అంకన్న, హిందూ, వయసు సుమారు 25 సం.లు, దిగువలపల్లి గ్రామం, లింగాల మండలం, కడప జిల్లా. ...రెస్పాండెంట్ నెం.2

నోటీసు

పై కేసును విడాకులు కోరుచూ పిటీషను దాఖలు చేసినందున ఇందు విషయమై మీకు ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టులో 08.12.2025వ తేదీన ఉదయం 10.30 ని.లకు ఖుద్దున గానీ, వకీలు వారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను, లేని యెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు
సం/- ఎం.నాగిరెడ్డి
పిటీషనర్ తరుపు న్యాయవాది.

IN THE COURT OF THE IInd ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KADAPA.

E.P. No : 192/2024 in O.S.No: 338/2022

P. Subbarayudu, S/o. P. Narasimhulu, Hindu, aged 48 years, Door No: 18/114, Sathuchenganna Street, Kadapa Town. ...Petitioner-Dhr

Vs

G.V.Bhargav, S/o. G.Krishnaiah, Hindu, aged 28 years, Door No: 20/150, Akula Street, Kadapa Town. - Respondent-Jdr

విక్రయ నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా పై కనపరచిన D.H.R, ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని I.A.No: 236/2022 in O.S.No: 338/2022 అటాచ్ చేసి ఉన్నారు. సదరు ఆస్తిని కోర్టుద్వారా విక్రయించుటకు పై E.P. దాఖలు చేసి ఉన్నాము. సదరు E.P. వాయిదా 04-12-2025వ తేదీన ఉన్నది. కావున మీరు 10-30 గంటలకు పైకోర్టులో హాజరయి ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల స్వయముగా కాని లేదా వకీలు ద్వారా తెలుపవలెను, లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

SCHEDULE

Kadapa Division, Kadapa urban sub-division., Kadapa Municipal Corporation area, Kadapa Town, Sadhuchenganna Street, Door No: 18/117, Assessment No: 1013019246, old Dantela house building, vacant site etc., Kadapa Town in land: Sarkaru punji D.No:30/2B/1A1. Ru up E down measurements 73.33 square gajamulu site and Dantela house building and vacant site measurements Boundaries:- East : Upputuru Subbarayudu house Door No: 18/116., West: Kosuru Ramulamma house Door No: 18/118, South Upputuru Subbaiah house Doddi., North Kosuru Ramulamma house arrivals and rasta Ramakrishna house, Door No: 18/119, and Sandu rasta., Within between boundaries: - East-west :- 22 feets or 6.71 meters, South-North: 30 feets or 9.15 meters, Measurements 73.83 square gajamulu site, site situated:, East-west :- 11 feets or 3.35 meters,,, South-north :- 17 feets or 5.18 meters, Measurements 187 chadaram dantela house building.

Sd/- G.NARASIMHA RAJU, B.A.B.L.
ADVOCATE FOR D.H.R. KADAPA

చిన్నారులపై వివక్ష తగదు

అంగన్‌వాడీ కేంద్రంలో దస్త్రాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలోని శివాలయం సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి శనివారం తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారుల హాజరు శాతం, ఆహార నిల్వల దస్త్రాలు తనిఖీ చేశారు. దీంతో కార్యకర్త లావణ్య పది రోజులుగా హాజరు దస్త్రంలో సంతకాలు చేయకపోవడాన్ని గమనించి ఎందుకు ఇలా చేస్తున్నారని సూపర్‌వైజర్ వసంతను ప్రశ్నించారు. విధులకు సక్రమంగా హాజరుకాని వారిపై చర్యలు తీసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్‌కు సూచించారు. చిన్నారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. అనంతరం వైఎస్ఆర్ క్రీడా మైదానంలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ కడప, పులివెందుల ఆధ్వర్యంలో అంతర్ జిల్లాల పోటీలను ఆయన ప్రారంభించారు.

త్వరితగతిన పరిహారం చెల్లింపు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: హిట్ అండ్ రన్ కేసుల్లో త్వరితగతిన పరిహారం చెల్లించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బాబా ఫకృద్దీన్ అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి. యామిని ఆదేశాలతో శనివారం కోర్టు ఆవరణలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హిట్ అండ్ రన్ కేసులపై జిల్లా స్థాయి అధికారులతో ఆయన మాట్లాడారు. పరిహారం విషయంలో అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి బాబా ఫకృద్దీన్

పోటీలో ఉపన్యసిస్తున్న విద్యార్థి

ప్రతిభ చాటి.. బహుమతి పొంది

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరం బాలాజీనగర్‌లోని శ్రీభాష్యం పబ్లిక్ స్కూల్‌లో శనివారం ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై విద్యార్థులకు ఉపన్యాసం (స్పీచ్) పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో ఎన్. అభినవ్ శ్రీరామ్ (10వ తరగతి), బి. జ్ఞానేశ్వర్‌రెడ్డి (9వ తరగతి), పి. వేదవందన (8వ తరగతి) నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ నాగసుబ్బారెడ్డి, డైరెక్టర్ దేవి, విశ్వనాథం బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేస్తున్న కరస్పాండెంట్ నాగసుబ్బారెడ్డి, విశ్వనాథం

నారా లోకేశ్ చొరవ సంతోషకరం

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ఉమ్మడి కడప జిల్లాలోని మాజీ సైనికులలో అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మంత్రి నారా లోకేశ్‌ను కలిసి కోరినట్లు జైజవాన్ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వరరావులు అన్నారు. కడప మృత్యుంజయకుంటలోని వారి కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. తమ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీలో 250 మంది మాజీ సైనికులుండగా ఇప్పటికీ ఇళ్ల స్థలాలు అందలేదన్నారు. ఈ విషయమై మంగళగిరిలో మంత్రి లోకేశ్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించగా వెంటనే ఆయన కలెక్టర్‌కు అర్జీని బదలాయించారన్నారు. 20 నిమిషాల వ్యవధిలోనే కలెక్టర్ శ్రీధర్ స్పందించి పరిశీలించి న్యాయం చేస్తామని రిప్లై ఇచ్చారన్నారు. మంత్రి చొరవ తమకెంతో సంతోషాన్ని ఇచ్చిందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ సైనికులు శ్రీనివాసులు ఉన్నారు.

మాట్లాడుతున్న గోవర్ధన్‌రెడ్డి చిత్రంలో మాజీ సైనికులు

గంజాయి బ్యాచ్ ఎవరో నిగ్గు తేల్చాలి?

బిల్టప్, కడప : ఎమ్మెల్యే మాధవిరెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా విరుచుకుపడ్డారు. స్థానిక తన కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలో తెదేపా నేతలు దండుపాళ్యం బ్యాచ్‌ని నడుపుతున్నారని విమర్శించారు. నగరంలోని బార్లు, తోపుడు బండ్ల నుంచి కూడా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. 2009లో తెదేపా తరపున పోటీ చేయాలని ఆ పార్టీ నేతలు అభ్యర్థించిన తిరస్కరించానని చెప్పారు. తమ పార్టీ కార్యకర్తలకు అన్యాయం జరిగితే ఉపేక్షించనన్నారు.

విద్యుత్తు తీగల దొంగల అరెస్టు

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందుల నియోజకవర్గంలోని పలు మండలాల్లోని రైతుల వ్యవసాయ పొలాల్లో మోటార్లకు సంబంధించిన విద్యుత్తు తీగలను చోరీ చేసిన ఇద్దరు దొంగలను అరెస్టు చేసినట్లు పులివెందుల డీఎస్పీ మురళీనాయక్ శనివారం తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. లింగాల, సింహాద్రిపురం, తొండూరు మండలాల్లోని రైతులకు సంబంధించిన వ్యవసాయ పొలాల్లో బోరుబావుల వద్ద ఉన్న కేబుల్ వైర్లను దొంగతనంగా తీసుకెళ్లి విక్రయించేవారని ఆయన చెప్పారు. లింగాల ఎస్ఐ అనిల్‌కుమార్ వాహన తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకున్నామని డీఎస్పీ చెప్పారు. వారి నుంచి రూ. 2.90 లక్షలు విలువ జేసే విద్యుత్తు తీగలను సీజ్ చేసినట్లు తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ మురళీనాయక్

క్రిమినల్ కేసుల నమోదుకు డిమాండ్

కడప చిన్నచౌకు : ప్రభుత్వానికి అబద్ధాలు చెప్పిన వైవీయూ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర డిమాండ్ చేశారు. కడపలోని సీపీఐ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. విశ్వవిద్యాలయంలో జరిగిన నియామకాల్లో రిజర్వేషన్లు, నిబంధనలు పాటించామని అధికారులు అబద్ధాలు చెబుతున్నారన్నారు. వీసీ బెల్లంకొండ రాజశేఖర్ సైతం పట్టించుకోలేదన్నారు. వైవీయూలో అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విరమించుకోవాలి

కడప విద్య, న్యూస్‌టుడే : ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక పాతబస్టాండ్ సమీపంలో శనివారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలు మంజూరు చేశారన్నారు. వాటిలో 5 కళాశాలలను నిర్మాణ పనులు పూర్తిచేసి తరగతులను నిర్వహిస్తున్నారన్నారు. మిగిలిన కళాశాలల నిర్మాణ పనులు నిలిచిపోయాయన్నారు. జీవో నెంబర్ 107, 108 లను రద్దు చేయకుండా ప్రైవేటీకరణ చేయడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు.

ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

కడప విద్య : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని యోగివేమన విశ్వవిద్యాలయం అధ్యాపకుడు రమణ ఆకాంక్షించారు. స్థానిక ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్) ఆడిటోరియంలో శనివారం జువాలజీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నూతన విద్యార్థులతో 'స్టూడెంట్ ఫెస్ట్' నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నూతన విద్యావిధానం అనుసరించి నైతిక విలువలతో మెలుగుతూ ఉన్నత స్థితికి చేరాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ... విద్యార్థులు విద్యలో పురోగతి సాధిస్తూ చదువుకున్న కళాశాలకు మంచి పేరు తేవాలన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

కార్మిక చట్టాల ప్రతుల దహనం

అంబేడ్కర్ కూడలి వద్ద ప్రతులను దహనం చేస్తున్న సీఐటీయూ-ఏఐటీయూసీ నాయకులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: కార్మికులు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రం నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం అంబేడ్కర్ కూడలి వద్ద ఏఐటీయూసీ, సీఐటీయూసీ ఆధ్వర్యంలో వాటి ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ, సీఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగసుబ్బారెడ్డి, మనోహర్‌లు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందన్నారు. బ్రిటిష్ కాలంలో కార్మికులు పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నాలుగు చట్టాలుగా చేయడం సరైంది కాదన్నారు. ఏఐటీయూసీ, సీఐటీయూసీ నాయకులు వేణుగోపాల్, బాదుల్లా, హుస్సేన్‌ఖాదర్, నారాయణ, సుబ్బరాయుడు, మల్లికార్జున్, రాంమోహన్‌రెడ్డి తదితరులున్నారు.

ఉద్యోగాలకు నైపుణ్యం తప్పనిసరి

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు కలిగి ఉన్న వారే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సొంతం చేసుకుంటారని బెంగళూరు ఎస్ఈఏ కళాశాల ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రొఫెసర్ ఎస్బీ అనిల్‌కుమార్ అన్నారు. కడప వైవీయూలో శనివారం వాణిజ్య శాస్త్ర శాఖలో కమ్యూనికేషన్స్ స్కిల్స్‌పై కార్యశాల నిర్వహించారు. సబ్జెక్టుకు సంబంధించి విషయ పరిజ్ఞానం ఎంత ఉన్నప్పటికీ దాన్ని వెల్లడించే నైపుణ్యం లేకపోతే అవకాశాలు దూరమవుతాయని చెప్పారు. కామర్స్ శాఖ విభాగాధిపతి రఘునాథ్‌రెడ్డి, అధికారులు ప్రొఫెసర్ విజయశాంతి విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ అనిల్‌కుమార్‌ను సత్కరిస్తున్న వైవీయూ అధికారులు

వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: వ్యవసాయ రంగంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని తెదేపా వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి అన్నారు. కడపలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 24వ తేదీన ఉంచి రైతన్నా మీ కోసం అనే మహత్తర కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సీఎం రూపొందించిన పంచ సూత్రాలతో వ్యవసాయానికి నవశకం రానుందన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి స్పష్టం చేశారు. కడప నగరంలోని తన కార్యాలయంలో శనివారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి పరిష్కార మార్గం చూపారు. కమలాపురం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి సారించామన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి

మహిళల భద్రతపై అవగాహన

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మహిళా భద్రతపై పోలీసులు పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా శనివారం రెండో పట్టణ ఠాణా పరిధిలోని ఓ పాఠశాలలో ఎస్సై హుస్సేన్ విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. సైబర్‌మోసాలు, సామాజిక మాధ్యమాలు తదితర వాటి వల్ల కలిగే నష్టాలను తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఫేస్ వాష్ గో కార్యక్రమాన్ని చేపట్టారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా... బంగాళదుంప-45, క్యాబేజీ-30, క్యారెట్-70, బీన్స్-45, బీట్‌రూట్-50, కీర-30, దోస-40, దొండకాయలు-50, ముల్లంగి-40, అల్లం-60, 80, కాలీఫ్లవర్-50, క్యాప్సికం-70, టమాట-32, 35, మిరపకాయలు 45, వంకాయలు-35, బెండకాయలు-40, బీర-48, కాకర- 50, మటిక్కాయ-45, చిక్కుడు-60, అలసందకాయలు-50, అనపకాయలు-65, ఉల్లిపాయలు-20, 25, మునగకాయలు-60.

వృద్ధురాలికి తీవ్ర గాయాలు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప తాలూకా ఠాణా పరిధిలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధురాలికి తీవ్ర గాయాలయ్యాయి. కడప శివారులోని రామరాజుపల్లెకు చెందిన గంగమ్మ(60) రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వాహనంపై ఉన్న ఇద్దరు యువకులు వాహనాన్ని అక్కడే వదిలేసి పరారయ్యారు.

ప్రమాదకర గుంతల పూడ్చివేత

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: మండలంలో మల్లేశ్వరపురం గ్రామం వద్ద కడప-రేణిగుంట జాతీయ రహదారిలో ప్రమాదకరంగా ఉన్న గుంతలను ఒంటిమిట్ట ఎస్.ఐ ప్రణయ్‌కుమార్‌రెడ్డి పరిశీలించి పూడ్చివేశారు. ఇక్కడ శనివారం రాత్రి ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తా పడటంతో ఇద్దరు గాయపడినట్లు ఎస్.ఐ దృష్టికి వచ్చింది. వెంటనే ఎస్.ఐ స్పందించారు. సిబ్బందితో కలిసి ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. రెండు పెద్ద గుంతలను చరవాణి వెలుతురులో గుర్తించారు. ప్రమాదాలు జరగకుండా పూడ్చివేశారు.

మల్లేశ్వరపురం వద్ద రహదారిపై ఏర్పడిన గుంతను పరిశీలిస్తున్న ఎస్.ఐ ప్రణయ్‌కుమార్‌రెడ్డి

ప్రమాదవశాత్తు కిందపడి ఒకరికి..

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: మండలంలోని మలకాటిపల్లెలో మేకలను మేత కోసం అడవిలోకి తోలుకుని వెళ్లిన మనోజ్ (18) అనే యువకుడు ప్రమాదవశాత్తు జారిపడటంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు 108 వాహనంలో కడప ప్రభుత్వ సర్వజనాసుపత్రికి తరలించినట్లు సిబ్బంది శనివారం తెలిపారు.

20వ వర్ధంతి

అజరామరమైన కీర్తి ప్రతిష్ఠలు.
ఉన్నతమైన వ్యక్తిత్వం మీ సొంతం.
నిస్వార్థ జీవితాన్ని గడుపుతూ పదిమందికీ దాన ధర్మాలతో అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచారు. మీ పవిత్రాత్మకు భగవంతుని సన్నిధిలో శాంతి కలగాలని దేవుని ప్రార్థిస్తూ.. అశ్రునయనాలతో...

కీ॥శే॥ గొట్టిటి పెద్దగురవయ్య గారు
ల్యాండ్ లార్డ్, ఎస్.ఓ.కాలనీ, కడప.
మరణం : 23.11.2006

భార్య:
శ్రీమతి G.వెంకటలక్ష్మమ్మ
మరియు కుటుంబ సభ్యులు

ఎలక్ట్రీషియన్స్ కావలెను

A.R. POULTRY FORMS (P) LTD
గోపవరం గ్రామం, చెన్నూరు మండలం, Y.S.R జిల్లా
ఎలక్ట్రీషియన్స్ కావలెను I.T.I. కాని పాలిటెక్నిక్‌లో గాని ఎలక్ట్రీషియన్ చదివి అనుభవజ్ఞులైన టెక్నీషియన్స్ కావలెను.
సంప్రదించండి సెల్: 7702445006

భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా వారి శత వర్ష మహోత్సవ శుభాకాంక్షలు
కలియుగ దైవం భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి శత జయంతి మహోత్సవ శుభవేళ స్వామి వారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా అందరిపై ఉండాలని ప్రార్థిస్తూ...
HELP EVER HURT NEVER
శ్రీ యన్.శ్రీనివాసులు,
శ్రీమతి యన్.గాయత్రి,
Love All Serve All

శత జయంతి మహోత్సవ శుభాకాంక్షలు
కలియుగ దైవం భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి శతజయంతి మహోత్సవ శుభవేళ స్వామి వారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా మాపై ఉండాలని ప్రార్థిస్తూ..
శ్రీ సత్య సాయి
గోకుల్ డెంటల్
సూపర్ స్పెషాలిటీ డిజిటల్ డెంటల్ క్లినిక్
గోకుల్ కాంప్లెక్స్, గోకుల్ సర్కిల్, మద్రాసు రోడ్డు, కడప. సెల్ : 9866881045
డా॥ సందా సూర్య ప్రకాష్, B.D.S
డా॥ సందా మహాలక్ష్మి, M.D. (OBG & GYN)
డా॥ సందా ఉపజ్ఞ, M.S. (Opth)
డా॥ మామిళ్ళ హరీష్, M.S. (G.S)
డా॥ సందా ఆకాష్, M.D.S (ENDO)
డా॥ సందా కావ్య, B.D.S.,
డా॥ సందా సాయి దేవస్మిత, M.S. (ENT)

(c) eenadu